దారుణంగా దారి

మన్యంలోని మారుమూల గ్రామాల్లో రోడ్లు దారుణంగా తయారయ్యాయి. పెదబయలు మండలం అరడకోట పంచాయతీ పందిగుంట నుంచి వనభంగి వరకు రోడ్డు ఛిద్రమైంది. ఇక్కడి గిరిజనులు మండల కేంద్రానికి రావాలంటే ఈ రహదారి మీదుగా ప్రయాణించాలి. ఈ దారంతా దారుణంగా తయారవడంతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పందిగుంట ఘాటీ సమీపంలో సుమారు మూడడుగుల మేర గోతి పడింది. ఇక్కడ ఏమాత్రం ఆదమరిచినా లోయలోకి జారిపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

– పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

పాపికొండల సందర్శనకు వెళ్లేందుకు సిద్ధంగా పర్యాటక బోట్లు

పాపికొండల్లో క్రిస్మస్ సందడి

దేవీపట్నం, న్యూస్‌టుడే: పాపికొండల విహారయాత్రలో గురువారం క్రిస్మస్ సందడి నెలకొంది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన పర్యాటకులతో పోశమ్మగండి కిటకిటలాడింది. గండిపోశమ్మ అమ్మవారి ఆలయం నుంచి 15 బోట్లలో 949 మంది పర్యాటకులు పాపికొండల అందాలను తిలకించేందుకు వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు చెప్పారు. రాజమహేంద్రవరం నుంచి పోశమ్మగండి చేరుకున్న పర్యాటకులు తొలుత కొండపై నుంచి గండిపోశమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. దేవీపట్నం పోలీసుల తనిఖీల అనంతరం పర్యాటక బోట్లకు అధికారులు పచ్చజెండా ఊపారు. అధికారుల బృందం ఓ బోటులో పాపికొండల సందర్శనకు వెళ్లింది. మూడు రోజులుగా రద్దీ కొనసాగుతోందని బోటు నిర్వాహకులు పేర్కొన్నారు.

సీలేరులో ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

రంపచోడవరంలో అలరించిన చిన్నారుల నృత్యాలు

దయామయుడా.. స్వాగతం!

సీలేరు, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సీలేరు యూసీఐఎం చర్చిలో మతబోధకుడు జి.మనస్సె ఆధ్వర్యంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెంతుకొస్తు, కల్వరి చర్చి, గెత్సమనే ప్రార్థనా మందిరంలో వేడుకలు అంబరాన్నంటాయి. గెత్సమనే ప్రార్థనా మందిరంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ధారకొండ, దుప్పిలవాడ, బూసికొండ, శాండికోరి ప్రాంతాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆలపించిన గీతాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అంబా.. ఆదుకోరూ!

మూగజీవాల అక్రమ రవాణా

ఈనాడు డిజిటల్, పాడేరు
పెదబయలు, న్యూస్‌టుడే

జిల్లాలో పశువుల అక్రమ రవాణా నిత్యకృత్యంగా మారింది. నిబంధనలు పాటించకుండా మూగజీవాలను తరలిస్తూ దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. వారపు సంతలను ఆదాయ వనరులుగా మార్చుకుని అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. స్థానికంగా ఉన్న మధ్యవర్తులు.. బయట నుంచి వచ్చిన దళారులతో కుమ్మక్కయి అక్రమ రవాణా సాగిస్తున్నారు.

దుంబ్రిగుడలో పట్టుకున్న గోవులు

మన్యంలో పశుగ్రాసం తక్కువగా ఉండటంతో.. రైతులు పశుపెంపకంపై ఆసక్తి చూపడంలేదు. దీన్ని ఆసరాగా చేసుకుని దళారులు గ్రామాల్లో తిరుగుతూ.. రైతుల వద్ద తక్కువ ధరకు దూడలు, ఆవులు, ఎద్దులను కొనుగోలు చేస్తారు. వారాంతపు సంతల ముందురోజు సంత సమీపంలో రహస్య ప్రాంతాల్లో వీటిని ఉంచి వ్యాన్లు, లారీలు, ఇతర వాహనాల్లో ఎక్కించి తెలంగాణ, ఒడిశా ప్రాంతాల్లోని కబేళాలకు తరలించేస్తున్నారు. వారానికి సగటున 500 పైగా పశువులు కబేళాలకు తరలిస్తున్నారు. నెలకు రూ. లక్షల్లో వ్యాపారం సాగుతున్నట్లు అంచనా.

సంతలే ఆదాయవనరుగా..

ఏజెన్సీలో పశువుల అక్రమ రవాణాకు సంతలే వేదికగా మారుతున్నాయి. గుత్తులపుట్టు, అరకు, కించుమడ, సుంకరమెట్ట, జి.మాడుగుల, హుకుంపేట, అన్నవరం, చింతపల్లి సంతల్లో పశువుల అక్రమ వ్యాపారం అధికంగా జరుగుతోంది. కొన్నాళ్ల క్రితం డుంబ్రిడ మండలం కొర్రాయిలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ అక్రమంగా తరలిస్తున్న గోవుల లారీని పట్టుకున్నారు. పశువుల అక్రమ తరలింపుపై నిఘా పెట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించినా అమలు కాలేదు.

అక్రమంగా తరలిస్తే చర్యలు

పశువుల అక్రమ రవాణాకు సంబంధించి పక్కా సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు చేరవేయండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. ఫిర్యాదులు వచ్చిన వెంటనే చర్యలు చేపడతాం. అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసులు పెడతాం.

– అమిత్ బర్దార్, ఎస్పీ, అల్లూరి జిల్లా

మళ్లీ మొదలెట్టేశారు!

దేవీపట్నం, న్యూస్‌టుడే: గోదావరిలో నీటిమట్టం తగ్గి నాలుగు రోజులు కాలేదు. అప్పుడే స్థానికేతర మత్స్యకారులు చిన్న చేపల వేటకు పోశమ్మగండి వద్ద గోదావరి నదిలో వాలిపోయారు. నిషేధిత వలలను వాహనాలపై పోశమ్మగండి తరలించి అక్కడ నుంచి గోదావరి నది మధ్యలో ఉన్న వీరవరపులంక చేరుకుని మకాం వేశారు. పోలవరం ప్రాజెక్టు (బ్యాక్‌వాటర్) వెనుకజలాల్లో చిన్న చేపల వేటను జోరుగా సాగిస్తున్నారు. రాత్రి ఏడు గంటల నుంచి తెల్లవారుజామున రెండు గంటల వరకూ వేట సాగుతోంది. అప్పుడే పుట్టిన చేప నుంచి దాదాపు వంద గ్రాముల చేపలు వరకూ పట్టేస్తున్నారు. వీటిని ఐస్ బాక్సుల్లో ప్యాకింగ్ చేసి రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌కు తరలిస్తున్నట్లు సమాచారం. ఒక జట్టులో దాదాపు 20 మంది వరకూ ఉంటున్నారు. వీరు మూడు నుంచి నాలుగు టన్నుల వరకూ చిన్నచేపలను పట్టేస్తున్నారని స్థానిక మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు.

★ ఈ వ్యవహారంలో రాజకీయ నాయకుల పేర్లను బాగా వాడేస్తున్నారు. చేపల వేటకు అనుమతులు ఉన్నాయని ఏకంగా ప్రచారం చేస్తున్నారు. దీన్ని నిలిపివేయాలని కోరుతూ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిని కలవనున్నామని స్థానిక గిరిజనులు చెబుతున్నారు. ఈ అక్రమ వ్యవహారంలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. పోశమ్మగండి, పూడిపల్లి, దేవీపట్నం పరిసర ప్రాంతాల్లో ఈ వేట సాగుతోంది. మరో మూడు జట్లు చిన్న చేపల వేటకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సరిహద్దుల్లో ఉద్రిక్తత

సీలేరులో పోలీసుల తనిఖీలు

సీలేరు, న్యూస్‌టుడే: ఆంధ్ర- ఒడిశా సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఒడిశాలో బుధవారం రాత్రి, గురువారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందడంతో సరిహద్దుల్లో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ ఎదురుకాల్పుల నుంచి మావోయిస్టులు తప్పించుకుని సరిహద్దుల్లోకి ప్రవేశించే అవకాశమున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించడంతో సాయుధ బలగాలను సరిహద్దుల్లో మోహరించారు. గురువారం ఉదయం నుంచి సరిహద్దు కూడలిలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. అనుమానితులను ప్రశ్నించి విడిచిపెట్టారు. గ్రామాల్లో అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించొద్దని కోరారు.

గిరిజన ఉద్యోగ సంఘం ఎన్నిక 4న

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అల్లూరి జిల్లా ఎన్నికలు జనవరి 4న నిర్వహించనున్నట్లు ప్రధాన ఎన్నికల అధికారి, విశ్రాంత ఉపాధ్యాయుడు పలాసి కృష్ణారావు తెలిపారు. స్థానిక గిరిజన భవన్‌లో ఎన్నికల ప్రధాన అధికారులు కృష్ణారావు, జీవీవీ ప్రసాద్, రామ్మూర్తినాయుడు, గంగన్న పడాల్, జంపరంగి ప్రసాద్ గురువారం సమావేశమై షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 27న అభ్యంతరాల స్వీకరణ, 28న తుది జాబితా విడుదల, 29న నామినేషన్ల స్వీకరణ, 30న ఉపసంహరణ, జనవరి 4న పోలింగ్ ఉంటుందన్నారు. అరకులోయ, పాడేరు, పెదబయలు, చింతపల్లిలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

ప్రైవేటు వ్యాపారులదే హవా

చింతపల్లి, పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా అరకు కాఫీకి ఎంతో ఆదరణ లభిస్తోంది. గిరిజనుల జీవితాల్లో పెనుమార్పులు తీసుకువచ్చిన కాఫీ పంట ఖ్యాతిని ఖండాంతరాల్లో ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన తోడ్పాటు అందిస్తోంది. పంట సేకరణ, కొనుగోళ్లలో జీసీసీ, మాక్స్ వంటి ప్రభుత్వరంగ సంస్థలు కీలకంగా ఉన్నా ఈసారీ ప్రైవేటు వ్యాపారుల హవా కనిపిస్తోంది.

చింతపల్లి ఏకో పల్పింగ్ యూనిట్ వద్ద కాఫీ ఆరబోత పనులు

★ ఈఏడాది ఐటీడీఏ ఆధ్వర్యంలో మాక్స్ మన్యంవ్యాప్తంగా 1600 టన్నుల వరకూ కాఫీ పండ్లను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గిరిజన సహకార సంస్థ 200 మెట్రిక్ టన్నుల కాఫీ సేకరించాలని నిర్ణయించింది.

మన్యంలో కాఫీ సాగు	: 2.5 లక్షల ఎకరాలు
ఏటా దిగుబడి	: 18 వేల టన్నులు
ప్రభుత్వ సంస్థలు కొంటోంది	: 1,800 టన్నులు

★ విశాఖ చింతపల్లి ట్రైబల్ కాఫీ ప్రొడ్యూసర్ (మాక్స్) పేరిట ట్రైబల్ నిధులతో ఏర్పాటైన కొండ చింతపల్లిలో తొలిసారిగా ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏకో కాఫీ పల్పింగ్ పరిశ్రమ నెలకొల్పారు. రైతులందరినీ సమూహంగా ఏర్పాటు చేసి వారు పండించిన పంటను ఇక్కడే శుద్ధిచేసి ఎగుమతికి వీలుగా అనువైన పార్చిమెంటుగా మార్చి తయారు చేస్తున్నారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల నుంచే కాకుండా మన్యంవ్యాప్తంగా 11 మండలాల్లో కాఫీ పండ్లను కొనుగోలు చేసి వాటన్నింటినీ చింతపల్లిలోని పరిశ్రమకు తరలిస్తున్నారు. ఈ ఏడాది కేజీ పండ్ల ధరను రూ. 70గా ఐటీడీఏ నిర్ణయించి కొనుగోలు చేస్తోంది. రెండో రకానికి రూ.65గా ధర నిర్ణయించారు.

★ మన్యంలో కాఫీ దిగుబడి విస్తారంగా ఉన్నా మాక్స్, జీసీసీ నామమాత్రంగానే కొనుగోళ్లు చేపడుతున్నాయి. రైతుల నుంచి కొనుగోలు చేసి ఎగుమతి చేస్తున్నది అధిక భాగం ప్రైవేటు వ్యాపారులే. అసలు మన్యంలో వ్యాపారులు ఎంతమేర రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు, ఎంత ఎగుమతి చేస్తున్నారన్న దానిపై స్పష్టత రావడంతోపాటు ప్రభుత్వపరంగా నిర్దేశించిన విధివిధానాలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్నదానిపై ఇంతవరకు ఎలాంటి స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మన్యంలో కాఫీ వ్యాపారులంతా తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సులు పొందాలంటూ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.

లక్ష్యసాధనకు చర్యలు

జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారుల ఆదేశాల మేరకు ఈ ఏడాది చింతపల్లి ఏకో పల్పింగ్ పరిశ్రమ ద్వారా నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించే ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రస్తుతానికి రోజుకు నాలుగునుంచి ఐదు టన్నుల వరకూ పండ్లు ప్రాసెస్ చేస్తున్నాం. శుద్ధి చేసిన పార్చిమెంటుకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి ధరలు లభిస్తుండటంతో డిసెంబరు నుంచి పండ్ల సేకరణ ఊపందుకుంది. వచ్చిన లాభాల ఆధారంగా ఐటీడీఏ రైతులకు బోనస్ చెల్లిస్తుంది.

– బొంజుబాబు, ఐటీడీఏ కాఫీవిభాగం ఏడీ

కొత్తగా వ్యాపారం ప్రారంభిస్తున్నారా?

రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం పొందండిలా..

సుకోసం

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తగా వ్యాపారం ప్రారంభిస్తున్నవారిలో చాలామందికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ) ఎక్కడ పొందాలి.. ఎలా దరఖాస్తు చేయాలో అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారు. జీఎస్టీ రాక ముందు క్లిష్టంగా ఉన్న ప్రక్రియను కేంద్రం సులభతరం చేసింది. మీరు చేయాల్సిందల్లా..

★ అద్దె ఖరారు పత్రం, ఆధార్, పాన్ నంబర్లతో పాటు ఇంటి యజమాని ఆధార్ నంబరు, ఆ ఇంటి పన్ను రసీదు, జీఎస్టీ రిజిస్ట్రేషన్ సైట్‌లో పొందుపరచాలి.

★ అనంతరం దరఖాస్తుదారుడి ఫోన్ నంబరుకు వచ్చిన ఓటీపీని నమోదు చేయాలి.

★ తరువాత ఆన్‌లైన్‌లో కాంపోజిషన్ డీలర్ లేదా రెగ్యులర్ డీలర్ (జీఎస్టీ వ్యాపారం) అని ఎంపిక చేయాలి.

★ నెలకు రూ. 2.50 లక్షల్లోపు ఐటీసీ (ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్) కోరే వ్యాపారులైతే కాంపోజిషన్ డీలర్‌గా, రూ. 2.50 లక్షలకు మించి ఐటీసీ కోరే వారైతే రెగ్యులర్ డీలర్ (జీఎస్టీ)గా లైసెన్సు తీసుకోవాలి.

★ ఏ తరహా వ్యాపారం చేయనున్నారు, విక్రయించే సరకులు, మరిణా చిరునామా వివరాలను అప్‌లోడ్ చేయాలి.

★ దరఖాస్తు చేసిన వారం లోగా లైసెన్సు మంజూరు అవుతుంది.

★ కాంపోజిషన్ డీలర్ అయితే ప్రతి మూడు నెలలకు ఒకసారి అమ్మకాల్లో ఒక శాతం పన్ను చెల్లిస్తూ ఆన్‌లైన్‌లో రిటర్న్లు దాఖలు చేయాలి.

★ రెగ్యులర్ డీలర్ అయితే ప్రతి నెలా 20వ తేదీలోపు గత నెలలో జరిపిన అమ్మకాలు, కొనుగోళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలి.

★ జీఎస్టీ చెల్లిస్తూ రిటర్న్స్ దాఖలు చేయాలి. అలా చేయకపోతే రూ.2500 వరకు జరిమానా విధిస్తారు.

రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం

అడ్డతీగల, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగ చూసుకొని ఇంటికి వెళుతున్న దంపతులను మృత్యువు బస్సు రూపంలో కబళించింది. అడ్డతీగల మండలం కొట్టంపాలెం సమీపంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా విషాదం నింపింది. అడ్డతీగల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చెరుకుంపాలెం సచివాలయంలో వ్యవసాయ సహాయకుడిగా పనిచేస్తున్న కె.నవీన్‌కుమార్(27), ఆయన భార్య బేబీ కళ్యాణి (20) అడ్డతీగల మండలం వేటమామిడిలో బుధవారం రాత్రి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం బైక్‌పై తిరిగి నివాసానికి బయలుదేరారు. కొట్టంపాలెం గ్రామ శివారున ఎదురుగా వస్తున్న ప్రైవేటు బస్సు వీరిని అతివేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవీన్‌కుమార్ ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. కళ్యాణిని అడ్డతీగల ఆసుపత్రికి తరలించిన కొంతసేపటికి మృతి చెందిందని గ్రామస్థులు తెలిపారు. వై.రామవరం మండలం ఎర్రంరెడ్డిపాలెంకు చెందిన నవీన్‌కుమార్‌కు, అదే మండలానికి చెందిన చింతకర్రపాలెం బేబీ కళ్యాణికి ఏడాది క్రితం వివాహం జరిగింది. పెళ్లయిన ఏడాదిలోనే ఈ దంపతులకు నిండు నూరేళ్లు నిండిపోయాయా అంటూ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. అడ్డతీగల పోలీసులు బస్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25 వేలు ఆయన చేతులమీదుగా అందజేశారు.

నవీన్‌కుమార్, బేబీ కళ్యాణి (పాతచిత్రం)

మన్యంలో న్యాయమూర్తుల పర్యటన

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అనంతగిరి మండలంలోని కాశీపట్నం ఉమారామలింగేశ్వర దేవాలయాన్ని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనంత్ రామ్‌నాథ్ హెగ్డే గురువారం కుటుంబసమేతంగా సందర్శించారు. ముందుగా పాడేరులో మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకుని.. పూజలు చేసిన అనంతరం నేరుగా కాశీపట్నం చేరుకున్నారు. డ్వాక్రా మహిళలు వారికి స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం స్థానిక డ్వాక్రా సంఘాల మహిళలతో మాట్లాడి ఇక్కడి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాటిపూడి జలాశయానికి వెళ్లారు. తహసీల్దార్ వీరభద్రాచారి, అరకులోయ కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలతో మాట్లాడుతున్న జడ్జి

మోదకొండమ్మ సన్నిధిలో రాజస్థాన్ హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరులోని మోదకొండమ్మ అమ్మవారిని రాజస్థాన్ హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి, మహారాష్ట్ర రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రైబ్యునల్ ఛైర్‌పర్సన్ జస్టిస్ శంభాజీ శివాజీ షిండే ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటినాయుడు, అడ్వకేట్ తమర్బ ప్రసాదరావు నాయుడు.. న్యాయమూర్తి దంపతులకు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వారిని సత్కరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.

SRI DHANALAKSHMI JEWELLERY
We're HIRING
SRI DHANALAKSHMI JEWELLERY Leader in TUNI Region Lookiing for Talented & Dynamic Youngsters. Please attend for Walk-In-Interview with Original Certificates and resume on 28-12-2025 10 AM to 4 PM
BRANCH MANAGER (M)
Min. 10 yrs Experience in Jewellery
ASSISTANT MANAGERS (M/F)
Min. 5 yrs Experience in Jewellery
SALES EXECUTIVES (M)
Min. 3 yrs Experience in Jewellery
RECEPTIONISTS (F)
SRI DHANALAKSHMI JEWELLERY
Main Road, Tuni - Kakinada District,
Cont: 99494 19777
Mail ID: dnl916.vc@gmail.com

పాత వాహనాలతో పరేషాన్!

కొనే ముందే చూస్కోకుంటే ఇబ్బందే

అనంతగిరి, న్యూస్‌టుడే: ప్రస్తుతం ప్రతి ఇంట్లో ద్విచక్రవాహనం ఉంది. కొత్త వాహనాల ధరలు అధికంగా ఉండటంతో సెకెండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలుకు కొందరు మొగ్గు చూపిస్తుంటారు. దీనినే ఆసరాగా తీసుకుని వాహనాల విక్రయదారులు ఆఫర్ల పేరిట కొనుగోలుదారులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తుంటారు. పాత వాహనాలను కొనుగోలు చేసేవారు కొన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అనేక ఇబ్బందుల నుంచి బయటపడొచ్చు.

▶▶ డుంబ్రిగుడ మండలానికి చెందిన ఓ వ్యక్తి విశాఖపట్నంలో ఓ సెకెండ్ హ్యాండ్ బైకును కొనుగోలు చేశారు. అది డుంబ్రిగుడ తీసుకొచ్చి రెండు, మూడు రోజులు వాడిన తరువాత ఇంజిన్‌లో సమస్య తలెత్తింది. మెకానిక్ వద్దకు వెళితే ఇంజిన్ బాగు చేయాలని చెప్పటంతో కంగుతిన్న అతను తిరిగి వాహనం విక్రయించిన షోరూంనకు వెళ్లి గొడవ పడ్డాడు. కొనేముందే చూసుకోవాలని, ఇప్పుడేం చేయలేమని షోరూం నిర్వాహకులు చేతులెత్తేశారు.

అనంతగిరి మండలానికి చెందిన ఓ వ్యక్తి తన ద్విచక్రవాహనాన్ని కంటిన్యూ ఫైనాన్స్‌తో మరో వ్యక్తికి విక్రయించాడు. కొనుగోలు చేసిన వ్యక్తి వరుసగా దానికి సంబంధించిన నెల వారీ ఈఎంఐలు కట్టకపోవటంతో ఫైనాన్స్ కంపెనీవారు వాహనం మొదట కొనుగోలు చేసిన వ్యక్తి వద్దకు వెళ్లి లీగల్ నోటీసులు ఇస్తామని చెప్పడంతో చేసేదేమీ లేక కొంత సొమ్ము అతను చెల్లించాల్సి వచ్చింది.

పత్రాలు సరి చూసుకోవాలి : పాత వాహనాలను కొనుగోలు చేసే వ్యక్తులు ముందుగా సరిచూసుకోవాల్సింది వాహనాలకు సంబంధించిన రికార్డులు. అన్ని రకాల పత్రాలను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.

▶▶ కొందరు దొంగిలించిన వాహనాలకు సంబంధించిన ఛాసిస్, ఇంజిన్ నంబర్లను చెరిపేసి వాటికి నకిలీ రికార్డులను సృష్టించి విక్రయిస్తుంటారు. వీటి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆర్‌సీలో ఉన్న ఛాసిస్ నంబరు, బండి మీద ఉన్న ఛాసిస్ నంబరు ఒకటా.. కాదా.. అనేదానిని పరిశీలించాలి.

▶▶ కొనుగోలు చేస్తున్న వాహనంపై పోలీసుస్టేషన్‌లో ఏవైనా కేసులు ఉన్నాయా లేదా అనే దానిని పరిశీలించుకోవడంతోపాటు ఏమైనా చలానాలు ఉన్నాయా... అనే దానిని పరిశీలించుకోవాలి.

▶▶ ఫైనాన్స్ ఉందా.. క్లియర్ అయిందా.. ఉంటే ఎంత ఉంది అనేది ఫైనాన్స్ కంపెనీ ద్వారా ధ్రువీకరించుకోవాలి. క్లియర్ అయితే ఫైనాన్స్ కంపెనీ వారు క్లియరెన్స్ పత్రాలు ఇచ్చారా.. లేదా.. అనేది పరిశీలించాలి. వాహనం ఎవరి పేరిట ఉందనే దానిని ఆర్టీఓ కార్యాలయం ద్వారా తెలుసుకోవాలి.

ఇంజిన్‌పరంగా...

ప్రతి వాహనానికి ఇంజిన్ గుండెకాయ వంటిది. పాత వాహనాలు కొనుగోలు చేసే వ్యక్తులు ఇంజిన్ కండిషన్ ఏ విధంగా ఉందో తెలుసుకోవటం ముఖ్యం. ఇందుకోసం వాహనం కొనుగోలు చేసే ముందే నమ్మకమైన మెకానిక్‌ను తీసుకుని వెళ్లి వాహనాన్ని తనిఖీ చేయించాలి. మైలేజీ, విడిభాగాల ఖరీదు ఎలా ఉంటుంది.. వాహనం పూర్తి స్థాయిలో కండిషన్‌గా ఉందో లేదో అనే దానిని పరిశీలించుకోవలసిన అవసరం ఉంది. టైర్లు కూడా ఎంత శాతం ఉన్నాయో అనే దానిని పరిశీలించుకోవాలి.

ఈసారీ కందిపప్పు లేనట్టే!

జిల్లాలోని రేషన్ డిపోలు:	1069
రేషన్ కార్డుల సంఖ్య:	5,43,146
లబ్ధిదారులు :	15,30,619
అవసరమైన కందిపప్పు:	543 మెట్రిక్ టన్నులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖ జిల్లాలోని అన్ని రేషన్ డిపోలకు కందిపప్పు సరఫరా నిలిపివేశారు. బహిరంగ మార్కెట్‌లో కేజీ కందిపప్పు రూ. 120 వరకూ ఉంది. పౌరసరఫరాల సంస్థ ద్వారా కేజీ రూ. 67 కే అందిస్తున్నారు. వచ్చేనెలలో సంక్రాంతి పండగ ఉన్నందున కార్డుదారులంతా ఎంతో ఆశగా సరకు వస్తుందని ఎదురుచూశారు. కానీ ఈసారి పండగకు పప్పన్నం తినాలంటే బయట మార్కెట్‌లో అధికధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో సంక్రాంతి ముందు కందిపప్పు, పచ్చిశనగలు, బెల్లం, పంచదార, గోధుమ పిండి, వంటనూనె, నెయ్యి ప్యాకెట్ కానుకగా ఇచ్చేవారు. ఇప్పుడు కందిపప్పు సరఫరా సైతం నిలిచిపోవడంతో పేదలపై ఆర్థిక భారం పడుతోంది. జనవరి నెలకు సంబంధించి రేషన్ కార్డుదారులకు బియ్యం 7700 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయాల్సి ఉండగా.. 7799 మెట్రిక్ టన్నులు సరఫరా అయింది. పంచదార 300 మెట్రిక్ టన్నులకుగాను పూర్తిగా వచ్చింది. కొత్తగా గోధుమ పిండి కూడా అందించనున్నారు. కందిపప్పు మాత్రం సరఫరా కాలేదు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం: వచ్చే నెల రేషన్‌కు కందిపప్పు రాలేదు. జనవరిలో ఇవ్వాల్సిన సరకులన్నీ ఈనెల 25 లోగానే ఆయా ప్రాంతాలకు చేరిపోతాయి. ప్రజల వినతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం. – కె.వి.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా పౌరసరఫరాల అధికారి

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
8008709638



ఉచిత విద్యుత్తుకు..
దరఖాస్తు ఇలా!

విశాఖపట్నం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు ఆర్థిక ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకుంది. సెలూన్‌లు నిర్వహించే నాయీ బ్రాహ్మణులకు నెలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉపయోగిస్తే ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదంది. నవంబరు నుంచే జీవో అమల్లోకి వచ్చింది.

★ ఈ పథకానికి ఎలా దరఖాస్తు చేయాలి? ఎవరికి దానిని ఇవ్వాలో తెలియక పలువురు దుకాణ నిర్వాహకులు సంబంధం లేని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అర్హులైన వారు అనుసరించాల్సిన విధానాలేంటో తెలుసుకుందాం..

★ లబ్ధిదారుడు తనకు ఈ పథకం వర్తింపచేయాలంటూ తాను దుకాణం నిర్వహిస్తున్న ప్రాంత విద్యుత్తు శాఖ ఏఈకి అభ్యర్థన (దరఖాస్తు) తయారు చేసి ఇవ్వాలి. దానికి దుకాణ లేబర్ లైసెన్సు, దుకాణం ఎదుట లబ్ధిదారు నుంచున్న ఫొటో, అప్పటి వరకు వచ్చిన విద్యుత్తు బిల్లు నకలు, తహసీల్దారు కార్యాలయం నుంచి పొందిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, రేషన్‌కార్డు నకలు, అద్దె ఖరారునామా (అద్దె ఒప్పందపత్రం) జత చేయాలి. అద్దెలో లేనివారు.. తాను సొంత భవనంలో నిర్వహించుకుంటున్నట్లు అఫిడవిట్ పొందుపరచాలి.

★ విద్యుత్తు ఏఈకి అందిన దరఖాస్తు అడ్మినిస్ట్రేటివ్ అధికారులకు పంపిస్తారు. వారు ఆమోదించాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం వర్తిస్తుంది.

నేటి నుంచి మళ్లీ ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025' టోర్నీలో గురువారం విరామం తరువాత.. శుక్రవారం నుంచి క్రికెట్ మ్యాచ్‌లు మళ్లీ జరగనున్నాయి.

26న జరిగే మ్యాచ్‌లు: ★ **ఉదయం 8 గంటలకు :** గాయత్రీ విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ పీజీ కోర్సెస్- అటానమస్(ఎంవీపీకాలనీ) × అలెయన్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్. ★ **10 గంటలకు :** డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ × అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ. ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ × ఉషోదయ డిగ్రీ కాలేజ్ (చోడవరం).

27న జరిగే మ్యాచ్‌లు: ★ **ఉదయం 8 గంటలకు :** సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్ × గీతం యూనివర్సిటీ. ★ **10 గంటలకు :** గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్(రుషికొండ) × విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నరవ). ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఎన్ఎస్ఆర్ఐటీ కాలేజ్ (శొంఠ్యాం) × ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ (పెందుర్తి).

బ్యాంకు దోపిడీలతో కలవరం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: 2018లో కొత్తూరులోని బ్యాంకులోకి రాత్రి సమయంలో ప్రవేశించిన దుండగులు వంద తులాల బంగారు వస్తువులను కాజేశారు. ఈ కేసులో నిందితులను ఇతర రాష్ట్రాలకు వెళ్లి మరీ పోలీసులు పట్టుకుని చోరీ చేసిన బంగారాన్ని రాబట్టారు.

★ కశింకోట మండలం నర్సింబిల్లిలోని బ్యాంకులోకి పట్టపగలే ప్రవేశించిన దుండగుడు బ్యాంకు సిబ్బందిని బెదిరించి రూ 3.03 లక్షల నగదును ఎత్తుకు పోయాడు. 2022లో జరిగిన ఈ సంఘటనలో ద్విచక్రవాహనంపై పరారైన నిందితుడి ఆచూకీ నేటికి గుర్తించలేకపోయారు.

★ అనకాపల్లి రింగురోడ్డులోని బ్యాంకులో పట్టపగలే దుండగులు దోపిడీ యత్నానికి పాల్పడ్డారు. సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి అలారమ్ మోగించడంతో దుండగులు పరారయ్యారు.

❖ బ్యాంకులే లక్ష్యంగా చేసుకుని దుండగులు చోరీలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా బ్యాంకుల వద్ద భద్రత కొరవడటం వల్లనే తరచూ చోరీలు జరుగుతున్నాయని పోలీసు అధికారులు అభిప్రాయపడుతున్నారు. అనకాపల్లిలో వారం క్రితం జరిగిన బ్యాంకు దోపిడీ యత్నంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే బ్యాంకులోకి ప్రవేశించిన దుండగులు డమ్మీ తుపాకీలతో బెదిరించి డబ్బులు కాజేయాలనుకున్నారు. అలారం మోగడంతో ఏడుగురు నిందితులు మూడు ద్విచక్ర వాహనాలపై పరారయ్యారు.

బ్యాంకు దోపిడీకి యత్నించి బయటకు వస్తున్న దుండగులు

❖ నిందితుల ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆచూకీ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. తెలుగు స్పష్టంగా మాట్లాడారని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో ఏ ప్రాంతానికి చెందిన వారా అన్నదానిపై ఆరా తీస్తున్నారు. పోలీసు బృందాలను ఏర్పాటుచేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా ప్రాంతాల్లో గాలిస్తున్నారు. సీసీ టీవీ ఫుటేజీ పోటీలు మరింత స్పష్టంగా వచ్చేలా చెన్నైకు వీడియోను పంపారు.

❖ ఎస్పీ తుహిన్‌సిన్హా నేతృత్వంలో దుండగులను వీలైనంత త్వరగా పట్టుకునేలా పోలీసు బృందాలు గాలింపు చేపట్టాయి. బ్యాంకుల రోబరీకి సంబంధించి పాత నేరస్థుల కదలిక, వారి వివరాలను ఆరా తీస్తున్నారు. మూడు రాష్ట్రాల్లోని పోలీస్‌స్టేషన్‌ల సిబ్బంది సహకారాన్ని తీసుకుని పరారైన దుండుగుల ఆచూకిని గుర్తించే పనిలో పోలీసులు పడ్డారు. ఈ బ్యాంకు దోపిడీ యత్నంకి పాల్పడిన ఏడుగురు నిందితులను పట్టుకోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ కేసును త్వరగా ఛేదించేలా పోలీసులు ముమ్మర గాలింపు చేపడుతున్నారు.

నేటి నుంచి ఆన్‌లైన్‌లో ఉత్తరద్వార దర్శనం టికెట్లు

సింహాచలం, న్యూస్‌టుడే: ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహగిరిపై జరగనున్న అప్పన్న స్వామి దర్శన ద్వార దర్శనానికి సంబంధించిన టికెట్లు శుక్రవారం నుంచి ఆన్‌లైన్‌లు అందుబాటులో ఉంటాయని ఈవో ఎన్.సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. రూ.100, రూ.300, రూ.500 టికెట్లు ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో లభిస్తాయని వివరించారు. భక్తులు www.aptemples.ap.gov.in వెబ్‌సైట్‌తో పాటు మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా పొందవచ్చని తెలియజేశారు. ఉత్తర ద్వార దర్శనం టికెట్లు కౌంటర్లలో అందుబాటులో ఉండవని పేర్కొన్నారు. 30న ఉత్తర ద్వార దర్శనం ముగిసిన తర్వాత సాధారణ దర్శనం టికెట్లు సింహగిరిపై కౌంటర్లలో లభ్యమవుతాయని వివరించారు.

28 నుంచి నాటకోత్సవాలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని జార్జి క్లబ్ ఆవరణలో ఈ నెల 28 నుంచి 30 వరకు ఉభయ రాష్ట్రాల నాటకోత్సవాలు జరగనున్నాయి. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బీఎస్ఎంకే జోగినాయుడు, బుద్ద కాశీవిశ్వేశ్వరరావు, కోశాధికారి విల్లూరి చంద్రశేఖర్ తదితరులు గురువారం నాటకోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కొణతాల వెంకట నారాయణమ్మ కళా ప్రాంగణంలో మహతి క్రియేషన్స్ ఎం.సుబ్బరాయశర్మ (హైదరాబాద్) ఆధ్వర్యంలో నాటక ప్రదర్శనలు జరుగుతాయన్నారు. 28వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు మొదటి ప్రదర్శన గుంటూరు అభినయ ఆర్ట్స్ 'సమయం', మల్లేశ్వరి ఆర్ట్స్ హైదరాబాద్ 'సువ్వో సగం.. నేనో సగం' నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు. 29న హైదరాబాద్ వారిచే 'స్త్రీమాత్రేనమః', కాకినాడ వారిచే 'కన్నీటికి విలువెంత' నాటక ప్రదర్శన జరుగుతుందన్నారు. 30న శ్రీకాకుళం జిల్లా వారిచే 'మాయాజాలం', పెందుర్తి వారిచే 'నీళ్లు నీళ్లు' నాటిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. క్లబ్ సభ్యులు వెంకట్రావు వాసు, రామఅప్పారావు, వీరభద్రరావు పాల్గొన్నారు.

నాటకోత్సవాల కరపత్రాలను విడుదల చేస్తున్న జార్జి క్లబ్ సభ్యులు

30న జిల్లాస్థాయి భజన పోటీలు

మునగపాక, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకదశి సందర్భంగా ఈనెల 30న నాగులాపల్లిలో నిర్వహించే జిల్లాస్థాయి భజన పోటీలలో కళాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కోరారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విజయకుమార్ భజనపోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా నలుమూలలకు చెందిన కళాభిమానులు పాల్గొంటున్నారని సహకార సంఘం ఛైర్‌పర్సన్ యల్లపు వెంకట భాస్కరరావు తెలిపారు. కార్యక్రమంలో పెతకంశెట్టి రాజునాయుడు, శరగడం సత్యనారాయణ, కర్రి వాసు, గుళ్లిపల్లి హరి పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సింహాచలం దేవస్థానం పూర్వ అనువంశిక ధర్మకర్త పీవీజీ రాజు సతీమణి మాధురీ గజపతిరాజు 90వ పుట్టిన రోజు సందర్భంగా ఆలయానికి విచ్చేశారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సతీసమేతంగా అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. వీరికి ఏఈఓ తిరుమలేశ్వరరావు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకొని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ప్రముఖులను ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాలు అందజేశారు.

మాధురి గజపతిరాజుకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో తిరుమలేశ్వరరావు

'స్వర్ణభారతి'... ప్రైవేటుకేనా..?

విశాఖపట్నం, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థకు చెందిన స్వర్ణభారతి ఇండోర్ స్టేడియాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.18.50 కోట్లతో స్టేడియాన్ని అభివృద్ధి చేశారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అప్పటి ప్రతిపక్ష నాయకులు, ప్రస్తుత కూటమి నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. కొత్త ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.20 కోట్లు ఖర్చు అవుతుండగా, పాత దాన్ని పునరుద్ధరించేందుకు రూ.18.50 కోట్లు ఖర్చు చేయడం ఏంటని ప్రస్తుత మేయర్ పీలా శ్రీనివాసరావు అప్పట్లో కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించారు. అభివృద్ధి పనులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

★ ఇప్పుడు కూటమి నాయకులు అధికారంలోకి వచ్చినా.. ప్రైవేటు ప్రయత్నాలను అడ్డుకోలేకపోతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. జీవీఎంసీ నిధులతో అభివృద్ధి చేసిన బీచ్‌రోడ్డులోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎంవీపీకాలనీలో స్పోర్ట్స్ ఎరీనా ఇప్పటికే 'ప్రైవేటు' వ్యక్తులకు ఇచ్చేయడంతో... అధిక ఫీజులు చెల్లించలేని సామాన్యులు వాటిని ఆశ్రయించలేకపోతున్నారు. ఇప్పుడు స్వర్ణభారతిని కూడా అప్పగించేస్తే పేద, మధ్యతరగతి పిల్లలు క్రీడలకు దూరం అవుతారు.

★ ఎంవీపీ స్పోర్ట్స్ ఎరీనా నిర్వహణ చూస్తున్న గుత్తేదారు రూ.1.20 కోట్లు జీవీఎంసీకి చెల్లించాల్సి ఉన్నా... అధికారులు ఆ ఒప్పందాన్ని రద్దు చేయకుండా, మరిన్ని రాయితీలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుండటం గమనార్హం.

క్రైస్తవుల సంక్షేమానికి ప్రాధాన్యం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. జగదాంబకూడలి సమీప ట్రినిటీ లూథరన్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. క్రీస్తు బోధనలు అనుసరణీయమని, ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో పయనించాలని సూచించారు. చర్చిల నిర్మాణానికి చేయూత ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో చర్చి ఫాదర్ ఎన్.జేసురత్నకుమార్, కో-కన్వీనర్ వీఎన్.మూర్తి, కమిటీ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

'రుషికొండ భవనాలపై ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకోవాలి'

ఈనాడు-విశాఖపట్నం: 'తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా వంటి సంస్థలకు రుషికొండ ప్యాలెస్ ఇద్దామని సూచనప్రాయంగా మంత్రుల [illegible] ... ఇస్తే.. సామాన్యులకు [illegible] ఉండదు' అని విశాఖ ఉత్తరం [illegible] విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యాని[illegible]పరంగా చెప్పడం లేదని, తన [illegible]ప్రాయమని గురువారం [illegible]కొండకు ఎదురుగా తిరుమల తిరుపతి దేవస్థానం ఉంది. రుషికొండపై భవనాలు భక్తులకు కల్యాణ మండపం, కన్వెన్షన్‌లకు ఉపయోగపడేలా ఇవ్వొచ్చు. [illegible] అభిప్రాయ సేకరణ చేయలేదు. కనీసం స్థానిక ఎమ్మెల్యేల అభిప్రాయాలే తీసుకోలేదు. బీచ్ రోడ్డులో పర్యాటకుల అభిప్రాయాలు సేకరించి ఓ నిర్ణయం తీసుకోవాల్సింది. రుషికొండను భవిష్యత్‌లో సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయం తీసుకోవాలి' అని పేర్కొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: కొత్తూరు రామాపురంలో జన సైనికుల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. [illegible]

పోటీల ప్రారంభోత్సవంలో భీమరశెట్టి రామకృష్ణ

నమో నారసింహా

కశింకోట, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కశింకోట శ్రీవేంకటేశ్వర ధ్యానమందిరంలో గురువారం నరసింహావతారంలో స్వామి [illegible]



మెగా జాబ్‌మేళా 27న

[illegible] అభ్యర్థులు https:///naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. రిఫరెన్స్ నంబరు, బయోడేటా, ఆధార్‌కార్డు, విద్యా అర్హత ధ్రువ పత్రాలతో శనివారం ఉదయం 9 గంటలకు జాబ్‌మేళాకు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 82475 05171 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

స్థానికంలోనూ విజయబావుటా ఎగరేస్తాం

తెదేపా జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబు

అనకాపల్లి, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో విజయ బావుటా ఎగురవేస్తామని తెదేపా జిల్లా అధ్యక్షుడు [illegible]

మాట్లాడుతున్న తాతయ్యబాబు

బాలికపై వ్యాపారి అత్యాచారం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: [illegible] గతి బాలికపై ఓ వ్యాపారి [illegible] ఘటన విశాఖపట్నంలో [illegible] మూడో పట్టణ పోలీస్ [illegible] హోటల్‌లో బాలికను వెంగళనాయుడు వద్ద విడిచిపెట్టి ఆమె బయటకు వెళ్లగా అత్యాచారానికి పాల్పడ్డాడు. అలాగే తనకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని వెంగళనాయుడు కూడా ఫిర్యాదు చేయడంతో ఇరువర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

వివాహిత మాయలోపడి రూ.3 లక్షలు పోగొట్టుకున్న యువకుడు

సీపీ చొరవతో తిరిగి రాబట్టిన వైనం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : వివాహిత మాయలో పడి పోగొట్టుకున్న రూ.3లక్షలను నగర సీపీ చొరవతో తిరిగి దక్కించుకున్న విషయం గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన సురేంద్ర రెడ్డి విశాఖ పారిశ్రామిక ప్రాంతంలో తన అక్క ఇంట్లో ఉంటున్నాడు. రోజూ అక్క పిల్లలను స్కూల్‌కు తీసుకెళుతుండగా అక్కడ ఓ మహిళ పరిచయం అయ్యింది. క్రమంగా ఫోన్‌లో మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. అయితే మనం మాట్లాడుకోవడం తన భర్తకు తెలిసిపోయిందంటూ ఆ మహిళ బ్లాక్‌మెయిల్ చేయటం మొదలుపెట్టింది. ఈ విధంగా రూ. 3 లక్షల వరకు దంపతులిద్దరూ కలిసి యువకుడి నుంచి కాజేశారు. ఇంకా మరికొంత మొత్తం ఇవ్వాలని డిమాండు చేయగా సదరు బాధితుడు నగర సీపీ శంఖబ్రత బాగ్చీని కలిశాడు. ఆయన ఆదేశాల మేరకు పోలీసులు మోసం చేసిన వారిని గుర్తించి రూ. 3 లక్షలు వసూలు చేసి యువకుడికి ఇప్పించారు.

అంత్యక్రియల ఏర్పాట్లు చేస్తూ తిరిగిరాని లోకాలకు..

గంటల వ్యవధిలో ఇద్దరు బంధువుల మృతి

చోడవరం, న్యూస్‌టుడే: గంటల వ్యవధిలో ఇద్దరు బంధువులు మృతి చెందిన దుర్ఘటన చోడవరం పట్టణంలో చోటుచేసుకుంది. వాసవీ యూత్ క్లబ్ కోశాధికారి ఆరేపు శ్రీనివాసు భార్య రాధ (39) అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మృతి చెందారు. శ్రీనివాస్ బావ కల్లేపల్లి గోవిందు చోడవరంలో చిరువ్యాపారం చేస్తూ.. పట్టణాన్ని ఆనుకుని ఉన్న గోవింద మ్మకాలనీలో నివాసముంటారు. రాధ అంత్యక్రియలకు చేస్తున్న ఏర్పాట్లలో గురువారం తెల్లవారుజాము వరకు పాల్గొన్నారు. పనులన్నీ చక్కబెట్టి అక్కడే ఉన్న ఓ ఆటోలో నిద్రపోయారు. ఏదో పని విషయమై బంధువులు నిద్రిస్తున్న గోవిందును లేపేందుకు ప్రయత్నించగా ఎలాంటి స్పందనా లేదు. పరిశీలించి చూడగా అప్పటికే ప్రాణంపోయింది. అప్పటికే రాధ మరణంతో శోకంలో ఉన్న కుటుంబానికి స్వల్ప సమయంలోనే మరో విషాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతిలోకి నెట్టేసింది. విషయం తెలిసిన శ్రీనివాసరావును వాసవీ క్లబ్, యూత్ క్లబ్ ప్రతినిధులు, వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ ప్రతినిధులు, శ్రీనివాస యోగా స్కిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి సంతాపం తెలిపారు. కల్లేపల్లి గోవిందుకు అంత్యక్రియల నిమిత్తం వాసవీ క్లబ్, యూత్ క్లబ్ తరుపున రూ.20,000 అందజేశారు.

నెయ్యి కంటైనర్ పట్టివేత

రూ.1.2 లక్షలు సెస్ చెల్లించిన వ్యాపారి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: మార్కెటింగ్ సెస్ చెల్లించకుండా తరలిస్తున్న నెయ్యి కంటైనర్‌ను బలిఘట్టం వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్‌పోస్టు వద్ద సిబ్బంది గురువారం రాత్రి పట్టుకున్నారు. నర్సీపట్నం నుంచి అస్సోం రాష్ట్రానికి తరలిస్తున్న ఈ నెయ్యి విలువ రూ.1.2 కోట్లుగా అంచనా వేసిన సిబ్బంది సెస్ చెల్లించి తీసుకువెళ్లాలని వ్యాపారికి స్పష్టం చేశారు. దీంతో అప్పటికప్పుడు రూ.1,20,458 సెస్‌ను ఆన్‌లైన్‌లో చెల్లించడంతో కంటైనర్‌ను విడుదల చేసినట్లు సిబ్బంది చెప్పారు.

నెయ్యి లోడుతో వెళుతున్న కంటైనర్

సాగర అన్వేషణకు రంగం సిద్ధం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: సముద్రంలో ఖనిజాల అన్వేషణ, మత్స్యసంపద, ఔషధ మూలాలు కనుగొనడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఇండస్ట్రియల్ రీసెర్చి వంటి అంశాలను అధ్యయనం చేయడానికి సీఎస్ఐఆర్ - నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషినోగ్రఫీ (సముద్ర అధ్యయన సంస్థ) లేబొరేటరీని రుషికొండ బీచ్‌రోడ్డుకు ఆనుకుని నిర్మిస్తున్నారు. మూడు నెలల క్రితం ఎన్ఐఓ ప్రధాన కేంద్రం (గోవా) డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్‌కుమార్ సింగ్, దిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చి (సీఎస్ఐఆర్) చీఫ్ ఇంజినీర్ అతుల్‌కుమార్ గోయల్ క్షేత్రస్థాయిలో నిర్మాణ తీరుతెన్నులను పరిశీలించారు. చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ వీవీఎస్ఎస్ శర్మకు పలు సూచనలు చేశారు. సుమారు రూ.30 కోట్ల వ్యయంతో రెండ స్తుల్లో చేపడుతున్న ఈ పనులు చివరి దశకు చేరుకున్నాయి. మరో నెలరోజుల్లో పూర్తికానున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఫార్మసీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు జోన్-1 విశాఖ పరిధిలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 9 ఫార్మసీ అధికారుల పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. అర్హత గల అభ్యర్థులు ఈనెల 26వ తేదీ నుంచి 2026 జనవరి 9వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో జోన్-1 కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని ప్రకటనలో కోరారు.

ఇరు వర్గాల కొట్లాట.. ముగ్గురికి గాయాలు

రావికమతం, న్యూస్‌టుడే: కొత్తకోటలో ఇంటిస్థలం విషయమై రేగిన వివాదంలో ఇరువర్గాలు మధ్య కొట్లాటకు దారితీసింది. పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. కొత్తకోట ఎస్సై శ్రీనివాసరావు కథనం ప్రకారం.. కొత్తకోటకు చెందిన అడ్డూరి ఆనంద్, కలం రాజమోహన్ కుటుంబాల మధ్య కొన్నాళ్లగా ఇంటి స్థలం వివాదం నడుస్తోంది. వివాదాస్పద స్థలంలో గురువారం రాజమోహన్ నిర్మాణ పనులు చేపడుతుండగా గొడవ జరిగింది. గాయపడిన ముగ్గురినీ నర్సీపట్నం ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాల ఫిర్యాదుతో కేసులు నమోదు చేశారు.

మందలిస్తారు.. మందులిస్తారు!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టేలా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. రవాణాదారులను గుర్తించి కటకటాలవెనక్కి నెడుతున్నారు. ఈ క్రమంలో ఈ మత్తు పదార్థం స్థానికంగా ఎవరు వినియోగిస్తున్నారో ప్రత్యేకంగా ఆరా తీస్తున్నారు. దీనికి అలవాటు పడిన వారిలో విద్యార్థులు, యువత ఎక్కువగా ఉండటం గుర్తించారు. వారికి అవసరమైన వైద్యచికిత్స అందించి ఈ వ్యసనం నుంచి బయటపడేందుకు సహాయం అందిస్తున్నారు.

ఆసుపత్రిలో వ్యసన విముక్తి వార్డు

★ అనకాపల్లి ఆసుపత్రిలోని వ్యసన విముక్తి వార్డులో 15 పడకలు ఉన్నాయి. ఇక్కడ వైద్యాధికారితోపాటు ముగ్గురు కౌన్సెలర్లతో కలిసి 14 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. దీన్ని ఆధునికీకరించేలా ఆర్‌హెచ్ఐ మెగ్నాసిటా ఇండియా కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులు కేటాయించింది. మార్చిలోగా ఈ వార్డుకు ఆధునిక హంగులు అమరనున్నాయి.

గంజాయి వాడకంపై గత ప్రభుత్వ హయాంలో పెద్దగా నిఘా పెట్టలేదు. దీంతో పట్టణాలే కాదు.. గ్రామాల్లోనూ చిన్నచిన్న ప్యాకెట్ల రూపంలో తయారుచేసి అమ్మకాలు చేయడం ఎక్కువైంది. వీటిని కొనుగోలు చేస్తున్న యువతను గుర్తించి మాన్పించేలా పోలీసులు చర్యలు చేపట్టారు. తీరు మార్చుకోకపోతే కేసులు నమోదు చేస్తామని మందలించి.. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలోని వ్యసన విముక్తి కేంద్రానికి తరలించేలా ఈ ఏడాది చర్యలు చేపట్టారు. ఈ ప్రయత్నం సత్ఫలితాలు ఇస్తోంది. ఈ ఏడాది జిల్లాలో 15 మంది గంజాయికి బానిసైన వారిని పోలీసులు గుర్తించి వారిని చికిత్స కేంద్రానికి తీసుకొచ్చారు. స్వచ్ఛందంగా మరో ఎనిమిది మంది బాధితులు వచ్చారు.

గంజాయి నిర్మూలనకు గట్టి

నిఘా: జిల్లాలో గంజాయి నిర్మూలనకు గట్టి నిఘా పెట్టాం. చాలావరకు అరికట్టాం. గంజాయి తాగే అలవాటు చేసుకున్న వారితో మాన్పించేలా చికిత్స అందిస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా చేపడుతున్న చర్యలు ఫలితాలు ఇస్తున్నాయి. యువత గంజాయి బారిన పడి భవిష్యత్‌ను నిర్వీర్యం చేసుకోవద్దని అవగాహన కల్పిస్తున్నాం.

– తుహిన్‌సిన్హా, ఎస్పీ

చికిత్సతో ఫలితాలు:

అనకాపల్లిలోని వ్యసన విముక్తి కేంద్రంలో గంజాయి, మద్యం తాగే అలవాటు ఉన్న వారికి దీన్ని మాన్పించేలా చికిత్స అందిస్తున్నాం. కౌన్సెలింగ్ చేసి అవసరమైన వారిని వార్డులో ఉంచి ప్రత్యేక పర్యవేక్షణతో వైద్యం అందిస్తున్నాం. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతాం.

– డాక్టర్ కృష్ణచంద్ర, వ్యసన విముక్తి కేంద్రం, అనకాపల్లి

అక్రమంగా తరలిస్తున్న పశువుల స్వాధీనం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ అప్పన్న కథనం ప్రకారం.. అనుమతి లేకుండా పశువులను తరలిస్తున్న రెండు వాహనాల్లో 27 ఆవులను గోశాలకు అప్పగించామన్నారు. పి.ఎల్.పురం మార్కెట్ యార్డులో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని యువకుడి మృతి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: పైడిపాల శ్మశానం సమీపంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. బూరుగుపాలెంకు చెందిన **వానపల్లి లోవరాజు** (23) స్థానిక పయనీరు పరిశ్రమలో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. గురువారం ఉదయం విధులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళ్తుండగా పైడిపాల శ్మశానం వద్ద రహదారి మలుపులో గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు స్కూటీపై ఎదురుగా వస్తూ ఢీకొన్నారు. లోవరాజు కిందపడటంతో తలకు తీవ్రగాయమైంది. 108 వాహనంలో నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి, అక్కడి నుంచి విశాఖపట్నం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై దామోదరనాయుడు చెప్పారు.

చికిత్స పొందుతూ మృతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి సమీపంలోని కొత్తూరు వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. కశింకోట మండలం ఉగ్గినపాలెం గ్రామానికి చెందిన **పప్పల జ్ఞానకేశ్వరరావు** (31) బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వస్తూ రహదారి పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన ఆయన్ను విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడని ట్రాఫిక్ ఎస్సై శేషగిరిరావు చెప్పారు.

రక్త సంబంధీకులు వస్తే బిడ్డను అప్పగిస్తాం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పట్టణంలో బుధవారం జరిగిన హత్య కేసులో నిందితుడు రాకేష్‌ను పోలీసులు గురువారం అరెస్టు చూపారు. సీఐ ధనుంజయరావు పట్టణ పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ.. తల్లి మాయ హత్యకు గురవడం, తండ్రి అరెస్టు కావడంతో పసిబిడ్డను అనకాపల్లిలోని శిశుసంరక్షణ కేంద్రంలో ఉంచామన్నారు. రక్త సంబంధీకులు ఎవరైనా వస్తే బిడ్డను వారికి అప్పగిస్తామన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. వారు వచ్చే వరకు పోస్టుమార్టం చేసే పరిస్థితి లేదన్నారు. పట్టణ ఎస్సై సావిత్రి, ఏఎస్సై చెల్లారావు పాల్గొన్నారు.

నిందితుడితో సీఐ ధనుంజయరావు, ఎస్సై సావిత్రి

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	126	125
లైవ్	153	145
డ్రెస్డ్	222	260
స్కిన్‌లెస్	252	270

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ?: సున్నంపాడు వద్ద రహదారిపై వేగ నిరోధకాలు లేకపోవడంతో వాహనాలు వేగంగా వస్తున్నాయి. ఈ క్రమంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. – లక్ష్మి, సున్నంపాడు ✓: పరిశీలించి వేగ నిరోధకాలు ఏర్పాటుకు చర్యలు చేపడతాం.– ప్రదీప్, ఏఈ, ర.భ.శాఖ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ?: మాకవరం నుంచి బోంద్రుగుడ మీదుగా జోలాపుట్టు వెళ్లే రహదారి ఛిద్రమైంది. మరమ్మతులు చేయాలి. – నర్సింగరావు పడాల్, స్థానికుడు ✓: ఈ రహదారిని పరిశీలించాం. మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని ప్రతిపాదనలు పంపించాం. – మురళీకృష్ణ, మండల ఇంజినీరు, ముంచంగిపుట్టు

వైటీసీలో జాబ్‌మేళా 27న

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న యువతకు ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్‌రాజ్ పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏలో పీవో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈనెల 27న స్థానిక వైటీసీలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని, వివిధ కార్పొరేట్ సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ. 10 వేల నుంచి రూ. 20 వేల వరకు వేతనం లభిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ మేళా నిర్వహిస్తున్నట్లు పీవో చెప్పారు.

మాట్లాడుతున్న పీవో స్మరణ్‌రాజ్

'ముస్తాబు' అదిరింది!

వ్యక్తిగత శుభ్రత పాటించేలా ప్రత్యేక కార్యక్రమం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తూ 'ముస్తాబు' పేరుతో కూటమి ప్రభుత్వం పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతిగృహాల్లో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 20న ఇది ప్రారంభమైంది. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టారు. తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండి బాగా చదవడానికి దోహదపడుతుంది.

పార్వతీపురం మన్యం జిల్లాలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందడానికి వ్యక్తిగత శుభ్రత లేకపోవడమే కారణంగా గుర్తించిన అక్కడి కలెక్టర్ ప్రభాకరరెడ్డి 'ముస్తాబు' పేరిట కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఇది మంచి ఫలితాలు ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థులు భోజనానికి ముందు, తర్వాత, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తరువాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం తప్పనిసరి చేశారు. క్రమం తప్పకుండా గోళ్లు తీయించుకోవాలని, యూనిఫాం, బూట్లు శుభ్రంగా ఉంచుకునేలా ఉపాధ్యాయులతో పర్యవేక్షణ ఏర్పాటు చేశారు.

చేతులు శుభ్రం చేసుకుంటున్న చింతపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు

జిల్లాలో వివరాలిలా..

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు	210
గిరిజన గురుకులాలు	25
యూపీ	605
ఉన్నత	1715
ఏకలవ్య	22
ప్రభుత్వ కళాశాలలు	25

విద్యార్థులే పర్యవేక్షకులు

అల్లూరి జిల్లాలో రోజూ ఏదో ఒక ఆశ్రమ పాఠశాల నుంచి జ్వరం, తామర, తలనొప్పి తదితర కారణాలతో విద్యార్థులు వైద్యం కోసం ఆసుపత్రులకు వస్తుంటారు. పదో తరగతి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే పరీక్షలు బాగా రాయగలుగుతారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతిగృహాల్లో ముస్తాబు కార్నర్లు ఏర్పాటు చేశారు. అద్దం, దువ్వెన, పౌడరు, సబ్బు, హ్యాండ్‌వాష్, టవల్, పేపర్‌న్యాప్‌కిన్స్ నెయిల్ కట్టర్, నీటి బకెట్, జగ్గు అందుబాటులో ఉంచారు. కార్నర్‌ను పరిశుభ్రమైన ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిబంధన విధించారు. విద్యార్థుల నుంచి పరిశుభ్రత నాయకులను నియమించారు. వీరు చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రతలను పరిశీలిస్తారు.

అవగాహన కల్పిస్తున్నాం

మరుగుదొడ్ల వినియోగంపై విద్యార్థులకు అర్థమయ్యేలా పోస్టర్లు ఏర్పాటు చేశాం. రక్షిత నీరు తాగేలా అవగాహన కల్పిస్తున్నాం. కౌమారదశ బాలికలకు రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు వసతుకు తగిన శుభ్రత పద్ధతులను పాటించేలా ఉపాధ్యాయులను నేర్పిస్తారు – జయనాగలక్ష్మి, ఏటీడబ్ల్యూవో, చింతపల్లి

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పాడేరు, న్యూస్‌టుడే: ఈనెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఎంపపల్లివలస సబ్ స్టేషన్ ఫీడర్ మరమ్మతుల నిమిత్తం అరకు-పాడేరు ఫీడర్ సర్క్యూట్‌-2లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని పాడేరు ఏఈ పి.వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

కొయ్యూరు, న్యూస్‌టుడే: జనవరి నెలకు సంబంధించిన పింఛనును ఒక రోజు ముందుగానే పంపిణీ చేయనున్నట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీవో ప్రసాదరావు తెలిపారు. ఇన్నాళ్లూ లబ్ధిదారుల ఆధార్ మేరకు బ్యాంకులో 30న బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసి.. 31న పంపిణీ చేయాలని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించామన్నారు.

27 నుంచి ఉచిత కుట్టు శిక్షణ

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మహిళలు టైలరింగులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సీఐ గోపీ నరేంద్రప్రసాద్ చెప్పారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో గుర్తేడు స్టేషన్ పరిధిలోని మహిళలకు ఈ నెల 27 నుంచి రెండు వారాలు శిక్షణ ఇవ్వడం కొనసాగుతుందన్నారు. మారేడుమిల్లిలోని గిరిజన యువత శిక్షణ కేంద్రంలో జరిగే ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మలుపుల్లో తుప్పలు.. తొలగించక ఇక్కట్లు

ముంచంగిపుట్టు నుంచి పాడేరు వెళ్లే రహదారిలో మాకీ మార్గంలో ఉన్న మలుపుల్లో తుప్పలు పెరిగి వాహనచోదకుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. కిలగాడ మాకీ మలుపుల్లో తుప్పలతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. కొత్తూరు నుంచి కుజబంగి వరకు ఉన్న ఏడు కి.మీ.ల రహదారిలో ఈ సమస్య అధికంగా ఉంది. తుప్పల కారణంగా మూడు నెలల క్రితం కిలగాడ మాకీ మలుపులో వ్యాన్ బోల్తాపడింది. గతంలో బియ్యం లారీ ప్రమాదానికి గురైంది. ఏప్రిల్లో కూడలి వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరు మృతి చెందారు. మరో మలుపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఉపాధ్యాయునికి గాయాలయ్యాయి. ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.
– ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

సూచిక.. కనిపించక!

పెదబయలు నుంచి ఇటు ముంచంగిపుట్టు, అటు పాడేరు వెళ్లే మార్గంలో పలుచోట్ల సూచిక బోర్డులు నామరూపాలు లేకుండా పోయాయి. చాలాచోట్ల ఇవి పొదల్లో కనిపించడం లేదు. ప్రయాణికులకు ఇబ్బంది తప్పడం లేదు. ప్రస్తుతం పర్యాటక సీజన్ కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు వస్తున్నారు. సూచికబోర్డులు ఈ పరిస్థితిలో ఉండటంతో అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు. – పెదబయలు, న్యూస్‌టుడే

అయిదేళ్లుగా.. అదే స్థితిలో!

పెదబయలు మండలం అరడకోటలో సచివాలయ భవన నిర్మాణం ఐదేళ్లుగా అసంపూర్తిగా దర్శనమిస్తోంది. వైకాపా ప్రభుత్వం తొలుత కొంత నిధులు మంజూరుచేసినా గుత్తేదారుల నిర్లక్ష్యం కారణంగా నత్తనడకన పనులు సాగాయి. ఆ తరువాత నిధుల కొరత కారణంగా పనులు నిలిచాయి. కూటమి ప్రభుత్వం స్పందించి వీటిని పూర్తి చేయాలని సిబ్బంది, గ్రామస్థులు కోరుతున్నారు. – పెదబయలు, న్యూస్‌టుడే

జాతీయ రహదారిపై ధాన్యం ఆరబోత

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు ఎక్కడా కల్లాలు లేవు. దీంతో బహిరంగ ప్రదేశాల్లోనే ఆరబోసుకుంటున్నారు. అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో అధికంగా వరి సాగు చేస్తున్నారు. చేతికంది వచ్చిన ధాన్యాన్ని జాతీయ రహదారిపై ఆరబెడుతున్నారు. ఇలా చేయొద్దంటూ పోలీసులు రైతులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. దీనిపై జడ్డంగి ఎస్సై చినబాబును వివరణ కోరగా ప్రస్తుతం విపరీతమైన మంచు పడుతుండటంతో ఉదయం 10 గంటల సమయం దాటినా జాతీయ రహదారి కనిపించడం లేదన్నారు. రోడ్డుపై ఆరబెట్టుకున్న ధాన్యం కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులను హెచ్చరించామని, త్వరలో నోటీసులు జారీ చేస్తామని చెప్పారు.

రైతులను హెచ్చరిస్తున్న పోలీసులు

అ వీ ఇ వీ

సూర్యఘర్ యోజనను సద్వినియోగం చేసుకోండి

మోతుగూడెం, న్యూస్‌టుడే: పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వన ఐశ్వర్య గ్రీన్ సంస్థ ఎండీలు శరత్‌చంద్ర, రాజేష్ కుమార్ గురువారం సూచించారు. ఈ పథకంలో రాయితీపై సౌర యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 94916 39491, 94943 24349 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

పెసా కమిటీ నిర్ణయాలే కీలకం

రంపచోడవరం, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో పెసా కమిటీ నిర్ణయాలే కీలకమని రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు రమణ చెప్పారు. స్థానిక మార్క్స్ ఏంగిల్స్ భవనంలో ఏఐకేఎంఎస్, పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులతో గురువారం సమావేశమయ్యారు. మాజీ సర్పంచులు బాలురెడ్డి, ఆదిలక్ష్మి, సంఘాల నాయకులు జోగమ్మ, ధర్మారెడ్డి, వెంకటలక్ష్మి, పండమ్మ, ప్రసాద్‌దొర పాల్గొన్నారు.

పాఠశాల మరమ్మతులకు సాయం

దేవీపట్నం, న్యూస్‌టుడే: పాఠశాల మరమ్మతులు కోసం విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భాజపా నాయకులు కంబాల శ్రీనివాసరావు రూ. 50 వేల చెక్కును అందజేశారు. దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో ఉన్న ఎయిడెడ్ పాఠశాల పైకప్పు శిథిలస్థితికి చేరుకోవడంతో విద్యార్థులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల సమస్యను ఉపాధ్యాయుడు రాంబాబు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన గురువారం ఉదయం గోకవరం సీఎండీ కార్యాలయంలో చెక్కు అందజేశారు.

చెక్కును అందజేస్తున్న కంబాల శ్రీనివాసరావు

ట్రాక్టర్ల యజమానుల నిరసన

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సొంత భూముల నుంచి ఇళ్ల నిర్మాణాలకు మట్టి, కంకర తీసుకువెళ్తున్నా.. ఏఎంఆర్ కంపెనీ సిబ్బంది ట్రిప్పునకు రూ.410 చొప్పున సీనరేజ్ వసూలు చేస్తున్నారని ట్రాక్టర్ల యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలోని గాంధీ విగ్రహం వద్ద గురువారం వారంతా సమావేశమై నిరసన తెలిపారు. శ్రీను, గణేష్, నారాయణరావు తదితరులు మాట్లాడుతూ.. ఇలాంటి విధానాలు అమలు చేస్తే జీవనోపాధి దెబ్బతింటుందన్నారు. అడ్డగోలు వసూళ్లు వద్దని సభాపతి అయ్యన్న చెబుతున్నా బేఖాతర్ చేస్తున్నారని ఆరోపించారు.

బస్తర్ ధర తగ్గుముఖం

సీలేరు(గూడెంకొత్తవీధి), న్యూస్‌టుడే: బస్తర్(తెల్ల చిక్కుళ్లు) పిక్కల ధర గురువారం ఒక్కసారిగా తగ్గిపోయింది. గత వారం కంటే రూ.30 తగ్గడంతో గిరి రైతులు నిరాశ వ్యక్తం చేశారు. గూడెంకొత్తవీధిలోని వారపు సంతలో గురువారం కేజీ రూ.60 పలికింది

సందడిగా క్రిస్మస్ వేడుకలు

తడిగిరిలో చిన్నారుల ప్రదర్శన

కొత్తపాడిలో వేడుకలు

హుకుంపేటలో వృద్ధులకు దుస్తుల పంపిణీ

అనంతగిరిలో దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి, విజయభాస్కర్ దంపతులు

పాడేరు/పట్టణం, చింతపల్లి గ్రామీణం, కొయ్యూరు, సీలేరు: క్రిస్మస్ పండగను జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. పాడేరులోని కారుణ్య, యేసుక్రీస్తు ప్రార్థనా మందిరం, సీబీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. హుకుంపేట మండలం తడిగిరి ఫిష్ ఇవంజికల్ ఫెలోషిప్ చర్చిలో చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కందులగాదె చర్చిలో పాస్టర్ శోభన్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొండగోకిరి పంచాయతీ కొత్తపాడి గ్రామంలోని చర్చిలో పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు జోషెఫ్, పాస్టర్ జె.రాజ్‌కుమార్ దంపతులు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్వీనగర్‌లోని నెతన్యా ప్రార్థనా మందిరంలో జరిగిన వేడుకల్లో సర్పంచి రామకృష్ణ పాల్గొన్నారు.

హుకుంపేట, డుంబ్రిగుడ, పెదబయలు, న్యూస్‌టుడే: హుకుంపేట బేతేస్థ, జేసీఈఎఫ్ చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సర్పంచి పూర్ణిమ పాల్గొన్నారు. వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. డుంబ్రిగుడలోని సీయోను, యూసీఐఎం, షారోను ప్రార్థనా మందిరాల్లో క్రైస్తవులు వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. పెదబయలులోని చర్చిలను సుందరంగా అలంకరించారు.

రాజవొమ్మంగి: మానవాళి రక్షణ కోసం క్రీస్తు భువిపై జన్మించిన శుభదినమే క్రిస్మస్ అని ఎమ్మెల్యే శిరీషాదేవి అన్నారు. అనంతగిరిలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయ భాస్కర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. వస్త్రదానం చేశారు.

రంపచోడవరం, మోతుగూడెం, న్యూస్‌టుడే: రంపచోడవరం లూథరన్ చర్చిలో పాస్టర్ ఎర్నెస్టుబాబు క్రిస్మస్ ఆరాధన నిర్వహించారు. లోయరు సీలేరు ప్రాజెక్టు పరిధిలోని సీఎస్ఐ, యూసీఐఎం, గెరిజియం, ఐపీసీ ప్రార్థన మందిరాల్లో వేడుకలు నిర్వహించారు.

కూనవరం, ఎటపాక: బొజ్జరాయిగూడెంలో జరిగిన వేడుకలో తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సోడే మధుసూదనరావు, సర్పంచి రామారావు పాల్గొన్నారు. గన్నేరు కొయ్యపాడు, గౌరిదేవిపేట, గన్నవరం, నెల్లిపాక, తోటపల్లి, కాపవరం చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.

గౌరిదేవిపేట చిన్నారుల నృత్యం

డుంబ్రిగుడలో ..

రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు ఛిన్నాభిన్నం

సీలేరు(గూడెంకొత్తవీధి), న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో గురువారం పోలీసులు ఆకస్మికంగా వాహన తనిఖీలు నిర్వహించారు. సుమారు 20మందికిపైగా యువకులు లైసెన్సులు, శిరస్త్రాణాలు లేకుండా వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. వారికి సీఐ సుధాకర్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రాణం ఎంతో విలువైనదని.. అనుకోని ప్రమాదాలు జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా లైసెన్సు, ప్రమాద బీమా వంటి ధ్రువపత్రాలను ఉంచుకోవాలని పేర్కొన్నారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: వాహనచోదకులంతా శిరస్త్రాణాలు ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ ఉంటుందని ఎస్సైలు వెంకటరావు, భూషణం సూచించారు. ఐ.పోలవరం కూడలిలో గురువారం ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనచోదకులకు అవగాహన కల్పించారు. శిరస్త్రాణం ధరించకపోవడం వల్ల, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల బారినపడుతున్నారన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఐ.పోలవరం కూడలిలో వాహనచోదకులకు సూచనలు చేస్తున్న ఎస్సైలు వెంకటరావు, భూషణం

అజాత శత్రువు వాజ్‌పేయీ

కొయ్యూరు, న్యూస్‌టుడే: మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయీ జయంతిని రత్నంపేట గ్రామంలో భాజపా నేతలు గురువారం ఘనంగా నిర్వహించారు. భాజపా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎ.రాజు, సొసైటీ డైరెక్టర్ ఆర్.చంద్రరావు తదితరులు వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. దేశ రాజకీయాల్లో ఆయన అజాత శత్రువుగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన దేశానికి, భాజపాకు చేసిన సేవలను కొనియాడారు. రామారావు, పి.దేముడు, సంతోష్ పాల్గొన్నారు.

రత్నంపేటలో వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

పాడేరు పట్టణం: పాడేరులోని పార్టీ కార్యాలయంలో భాజపా జిల్లా కార్యదర్శి నందోలి ఉమామహేష్ ఆధ్వర్యంలో వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులర్పించారు. దేశానికి అటల్‌జీ అందించిన సేవలను స్మరించుకున్నారు. భాజపా నాయకులు కుడుముల వెంకటరమణ, చల్లా రామకృష్ణ, పెనుమాక రవికుమార్, కిజియారాణి పాల్గొన్నారు.

పాడేరులో..

తెదేపా బలోపేతానికి కృషి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సుదీర్ఘకాలంగా తెదేపాకు సేవలందించిన తనను గుర్తించి పార్లమెంట్ ఉపాధ్యక్షురాలి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. పార్టీ నాయకులతో కలసి గురువారం కేక్ కట్ చేశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నాయకులు చల్లంగి లక్ష్మణరావు, రీమల ఆనంద్, గాంధీ, పడాల అప్పారావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అరకులోయ పార్లమెంట్ అధికార ప్రతినిధులుగా నియమితులైన బీంపోలు సర్పంచి గెమ్మెల బిమాలమ్మ, పాంగి రాధిక మాట్లాడుతూ.. ఈ పదవులు తమ బాధ్యతను మరింత పెంచాయన్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు శక్తి వంచన లేకుండా శ్రమిస్తామన్నారు. సీఎంతో పాటు ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర, జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వీరి నియామకంపై పార్టీ నాయకులు ఈశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షులు సుబ్బారావు, హర్షం వ్యక్తం చేశారు.

చింతపల్లిలో కేక్ కట్ చేస్తున్న తెదేపా అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు జ్ఞానేశ్వరి, నేతలు

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: హిందూ ధర్మాన్ని పరిరక్షించడానికి రాష్ట్రీయ స్వయం సేవక్ కృషి చేస్తోందని ఆర్‌ఎస్‌ఎస్ విశాఖ సేవక్ సోమేశ్వరరావు అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ శత వసంతాల సందర్భంగా గురువారం జోలాపుట్ పంచాయతీ బోంద్రుగుడ రామాలయం వద్ద హిందూ సమ్మేళనం నిర్వహించారు. సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ రఘునాథ్, ధర్మప్రచారక్ బుద్దు, వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం ప్రముఖ్ జగన్నాథం, జోలాపుట్ సర్పంచి నీలకంఠం, దొరగురు, జలమంగు పాల్గొన్నారు.

బోంద్రుగుడలో మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: పురాతన సంస్కృతి పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి అన్నారు. మారేడుమిల్లిలో హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్‌ఎస్‌ఎస్ గోదావరి విభాగ్ ప్రముఖ్ రాచకొండ ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. నారాయణరెడ్డి, గురునాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మారేడుమిల్లిలో ర్యాలీ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి ముత్యాలమ్మ ఆలయం వద్ద హిందూ సమ్మేళనం నిర్వహించారు. అఖిల భారత ధర్మ జాగరణ ప్రముఖ్ శ్యామ్‌కుమార్, దూనబోయిన రమణ పాల్గొన్నారు.

సెలవుల వేళ.. సందర్శక హేల

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతంలో గురువారం సందడి వాతావరణం నెలకొంది. క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

డుడుమ వ్యూపాయింట్ వద్ద పర్యాటకులు

అరకులోయ/పట్టణం, డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరకులోయకు పెద్ద సంఖ్యలో సందర్శకులు వచ్చారు. గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యానం, వ్యూపాయింట్, కాఫీ తోటలు కళకళలాడాయి. గిరిజన మ్యూజియాన్ని రెండున్నర వేలకు పైగా సందర్శించినట్లు సిబ్బంది తెలిపారు. చాపరాయి జలవిహారిలో సందడి నెలకొంది.

ముంచంగిపుట్టు గ్రామీణం: డుడుమ జలపాతం గురువారం పర్యాటకులతో కిక్కిరిసింది. 232 కార్లు, 72 ద్విచక్రవాహనాల్లో సందర్శకులు ఇక్కడకు వచ్చారు.

సీలేరు, మోతుగూడెం, న్యూస్‌టుడే: దోనుగుమ్మల జలపాతం వద్ద గురువారం సందడి నెలకొంది. పాడేరు డివిజన్ పరిధిలోని గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇక్కడ వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. మోతుగూడెం ప్రాంతానికి సందర్శకులు తరలివచ్చారు.

అరకులోయ గిరిజన మ్యూజియం వద్ద..

చిట్టినాయుడు సేవలు చిరస్మరణీయం

చిట్టినాయుడు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తదితరులు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: మన్యం అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్లి చిట్టినాయుడు అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన కుమార్తె, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. చిట్టినాయుడు వర్ధంతి సందర్భంగా గురువారం ఆర్టీసీ కాంప్లెక్సు రోడ్డులో చిట్టినాయుడు విగ్రహానికి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. కుటుంబసభ్యులు డాక్టర్ తమర్బ నర్సింగరావు, దొర, కొట్టగుళ్లి సుబ్బారావు, సింహాచలంనాయుడు, గంగన్న పడాల్, పలాసి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని దారెల సర్పంచి పాండురంగస్వామి అన్నారు. రంగిలిసింగి, మురళిపుట్టు గ్రామాలకు రూ. 70 లక్షల వ్యయంతో చేపట్టిన తారురోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఆయన భూమిపూజ చేశారు. గతంలో తెదేపా పాలనలో మంజూరైన తారురోడ్డు నిర్మాణాలను వైకాపా ప్రభుత్వం నిలిపివేసిందని పేర్కొన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారుల నిర్మాణాలు ఊపందుకున్నాయన్నారు. దారెల పంచాయతీలో 80 శాతం గ్రామాలకు తారురోడ్లు నిర్మిస్తున్నామన్నారు. ఎంపీటీసీ సభ్యులు మల్లికార్జున్, గోపాలం, మధు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న పాండురంగస్వామి తదితరులు

ఘనంగా సంస్కృతి దీక్ష

యజ్ఞంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ప్రతినిధులు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: సొలభం పంచాయతీ పెద్దపొలం గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సంస్కృతి దీక్ష యజ్ఞం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆరు గ్రామాలకు చెందిన 62 మంది స్వధర్మంలోకి తిరిగి ప్రవేశించారు. స్వధర్మంలోకి వచ్చిన వారికి వస్త్రాలు అందజేశారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా ధర్మప్రచార ప్రముఖ్ అప్పలరాజు, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పరమహంస, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా భజరంగ్‌దళ్ నాయకులు వెంకటరమణ, లక్ష్మయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

సీలేరు(గూడెంకొత్తవీధి), న్యూస్‌టుడే: అవగాహనతోనే సైబర్ నేరగాళ్ల వల నుంచి తప్పించుకునే అవకాశం ఉందని, దీనిపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించుకోవాలని అల్లూరి జిల్లా సైబర్ నేరనియంత్రణ విభాగం సీఐ వెంకటరమణ అన్నారు. గూడెంకొత్తవీధిలోని ఏకలవ్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విద్యార్థులకు గురువారం సీఐ అవగాహన కల్పించారు. గ్రామాలకు వెళ్లినప్పుడు తల్లిదండ్రులకు ఈ విషయాలను వివరించారు. గూడెంకొత్తవీధి సీఐ సుధాకర్, ప్రిన్సిపల్ రమణారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సైబర్ విభాగం సీఐ వెంకటరమణ, వేదికపై సీఐ సుధాకర్ తదితరులు

(c) eenadu

శాంతి తార అరుదెంచె అంబరాన..

విశ్వానికి శాంతిని పంచిన కరుణామయుడి జనన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని క్రిస్మస్‌ను గురువారం ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. గుంటూరు నగరం, తెనాలి సహా అనేక ప్రాంతాల్లో ప్రార్థనాలయాలు విశ్వాసులతో కిటకిటలాడాయి. గుంటూరులోని వెస్ట్‌ప్యారిస్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఫాదర్ చక్రధరరావు, పాల్గొన్న విశ్వాసులు. - న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం

నార్త్ ప్యారిస్ చర్చిలో పెద్ద స్టార్

రాజధానిలో 'సుపరిపాలన' సంబరం

భారీగా తరలి వచ్చిన కూటమి శ్రేణులు, ప్రజలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి కమలనాథుల కోలాహలంతో కొత్త కళ సంతరించుకుంది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా వెంకటపాలెం సమీపంలో గురువారం నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం, వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భాజపా శ్రేణులతోపాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. సభా ప్రాంగణంలో వాజ్‌పేయీ జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు తిలకించారు. మంగళగిరి చేనేత వస్త్రాల స్టాల్‌ను శివరాజ్‌సింగ్ చౌహాన్ సందర్శించి పట్టు వస్త్రాలను కొనుగోలు చేశారు. వేడుకల్లో భాగంగా బహిరంగ సభలో నేతలు ప్రసంగించారు. తొలుత వారు వాజ్‌పేయీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. రాజధానిలో ఏర్పాటు చేసే అటల్ స్మృతి వనం నిర్మాణ వివరాలు, ఆయన జీవిత విశేషాలతో కూడిన వీడియోలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను సీఎం చంద్రబాబు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లు శాలువ కప్పి సత్కరించారు. సభకు హాజరైన వారికి నిర్వాహకులు తాగు నీరు, అల్పాహారం, భోజనాలు ఏర్పాటు చేశారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ బందోబస్తు, కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌కు జ్ఞాపిక అందిస్తున్న సీఎం చంద్రబాబు. వేదికపై కేంద్రమంత్రులు శ్రీనివాసవర్మ, పెమ్మసాని, రాష్ట్ర మంత్రులు నారాయణ, సత్యకుమార్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు

వాజ్‌పేయీ చిత్ర ప్రదర్శన తిలకిస్తున్న కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు

దేశంలో సుపరిపాలనకు ఆద్యుడు.. బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. సత్య నిష్ఠతో దేశంలో సుపరిపాలనకు పునాది వేసిన నేత వాజ్‌పేయీ అని కొనియాడారు. చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో జాతీయ రహదారులు, టెలికం, అణు శక్తి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. ఆయన జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.

స్థానిక నేతలను పరిచయం చేసిన సీఎం.. వేదికపైకి వెళ్లే ముందు సీఎం చంద్రబాబు.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి స్థానిక నేతలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌చౌహాన్‌కు పరిచయం చేశారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ కోటేశ్వరరావు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన ఎన్టీఆర్ హయాం నుంచి తెలుగుదేశం పార్టీలో ఉన్నారని, అంకిత భావంతో పనిచేస్తున్నారని వివరించారు.

★ కేంద్ర సహాయ మంత్రులు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ సి.ఎం రమేష్, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్‌యాదవ్, పొంగూరు నారాయణ, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దోమల పని పట్టేలా...



న్యూస్‌టుడే – నగరపాలక సంస్థ

దోమల పని పట్టేందుకు గుంటూరు నగరపాలక సంస్థ ప్రత్యేక పరికరాల వినియోగిస్తోంది. మశకాల ద్వారా వ్యాధులు సంక్రమిస్తున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ఏఐ, ఐవోటీ సెన్సార్ బేస్డ్ మస్కిటో ట్రాపర్ (జాప్ గార్డ్)లను ఏర్పాటు చేస్తోంది. ఎంపిక చేసినచోట రెండు రకాల మిషన్లు పెట్టింది. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్న ప్రజారోగ్య, మలేరియా విభాగ అధికారులు.. త్వరలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు రూ.కోటిన్నర ఖర్చు చేస్తున్నారు.

మస్కిటో ఎలిమినేషన్ ట్రాపర్....

- ఇందులో బయోజెంట్ ఎంజైమ్ ఉంటుంది.
- మానవ శరీరం నుంచి వచ్చే చెమటలా వాసన వస్తుంది. ఇది దోమలను ఆకర్షిస్తుంది.
- దీనికి 500 మీటర్ల పరిధిలోని దోమలు ఆ వాసనను పసిగట్టి మిషన్ వద్దకు రాగానే ప్రత్యేక సెక్షన్‌లోకి లాగేస్తుంది.
- ఈ మిషన్లను జీజీహెచ్ కార్యాలయంతోపాటు ప్రభుత్వ సమగ్రాసుపత్రి, ఐడీ హాస్పిటల్, జిల్లా కోర్టు, గాంధీ పార్కు, ఆర్టీసీ బస్టాండ్, ఎన్టీఆర్ స్టేడియం, కోబాల్ట్‌పేట 6వ లైన్, శ్రీనివాసరావుపేట యూపీహెచ్‌సీ, కృష్ణబాబుకాలనీ యూపీహెచ్‌సీ, బాలాజీనగర్ 5వలైన్ హిందూ హైస్కూల్, స్వర్ణభారతినగర్, వెంగయ్య నగర్ 2వ లైన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు.

మస్కిటో ఐవోటీ సెన్సార్ మిషన్...

- ఎన్ని రకాల దోమలున్నాయో గుర్తిస్తుంది.
- ఇది సెన్సార్ ద్వారా దోమల లార్వాలను కనిపెడుతుంది.
- ఈ డేటా ఆధారంగా డ్రోన్ టెక్నాలజీతో వాటిని నాశనం చేస్తారు.
- ఈ మిషన్లను జీజీహెచ్, ఐడీ హాస్పిటల్, ఇస్లాంపేట యూపీహెచ్‌సీ, వసంతరాయపురం రిజర్వాయర్, రామిరెడ్డితోట 3వ లైన్ పాఠశాల, దాసరిపాలెం రాజీవ్‌గృహకల్ప ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ శాఖలకు పట్టని రూ.11.16 కోట్లు

న్యూస్‌టుడే – కలెక్టరేట్

ఒకటా.. రెండా... రూ.11.16 కోట్లు... అనేక ఏళ్లుగా ఉమ్మడి జిల్లాలోని వివిధ బ్యాంకుల్లో మూలుగుతున్న వివిధ ప్రభుత్వ శాఖల సొమ్ము ఇది. 'మీ డబ్బు.. మీ హక్కు' పేరుతో బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేయకుండా మూలుగుతున్న నగదును కేంద్ర ఆర్థిక శాఖ గత నవంబరులో గుర్తించింది. ఆయా వివరాలను జిల్లాలకు పంపించి ప్రభుత్వ శాఖల్లోని నగదును సంబంధిత ఖాతాదారులు తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించింది. గత నెలలోనే ఈ ప్రక్రియ మొదలైనా.. ప్రభుత్వానికి సంబంధించిన ఖాతాల్లో సొమ్మును వెనక్కి తీసుకునేందుకు యంత్రాంగం ఆసక్తి కనబరచడం లేదు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలెక్టర్లతో నిర్వహించిన సదస్సులో ఈ విషయం చర్చకు రాగా.. మళ్లింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఆ మొత్తాలపై వడ్డీ వస్తుందా? లేదా? సంబంధిత వర్గాలతో చర్చించాలని సూచించారు.

జిల్లాల వారీగా...

జిల్లా	ఖాతాలు	రూ.కోట్లలో
గుంటూరు	2,575	7.50
పల్నాడు	2,541	1.97
బాపట్ల	1,512	1.69

వివిధ పనులు, పథకాల కోసం ప్రభుత్వ శాఖలు బ్యాంకుల్లో ఖాతాలు తెరిచాయి. ప్రభుత్వం నుంచి ఆయా ఖాతాల్లో నగదు జమయ్యేది. అప్పటి అవసరాలు, పరిస్థితులకు తగ్గట్టుగా అధికారులు వినియోగించేవారు. ఖర్చవగా మిగిలిన మొత్తాలను యంత్రాంగం పట్టించుకోలేదు. దీంతో సంవత్సరాలుగా నగదు అలాగే ఉండిపోయింది. ఈ మొత్తాలను ఏమైనా అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవచ్చు.

ఫౌంటెయిన్ మురుగుకూపమై..

నగర సుందరీకరణలో భాగంగా పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన ఫౌంటెయిన్లు మురుగు కూపాలను తలపిస్తున్నాయి. కార్పొరేషన్ సిబ్బంది ఏళ్ల తరబడి నిర్వహణను వదిలేశారు. గుజ్జనగూళ్ల ఇందిరాగాంధీ కూడలిలోని పాచిపట్టి దుర్వాసన వెదజల్లుతోంది. - ఈనాడు అమరావతి

1300 గురువారాలు.. నిర్విరామంగా నివాళి

పద్మశ్రీ ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ అరుదైన ఘనత

ఎన్టీఆర్ విగ్రహానికి పూలాభిషేకం చేస్తున్న సంఘ నేతలు

గుంటూరు(పట్టాభిపురం), న్యూస్‌టుడే: గుంటూరులోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి 1300 గురువారాలు.. నిర్విరామంగా నివాళులర్పించామని పద్మశ్రీ ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రావిపాటి సత్యనారాయణ పేర్కొన్నారు. ఎన్టీఆర్ గురువారం కన్నుమూశారని, 2000, డిసెంబరు 18 నుంచి ఆర్టీసీ బస్టాండ్ వద్ద విగ్రహానికి ప్రతి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ విధంగా పాతికేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పద్మశ్రీ ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్, రైలుపేట అభిమానుల ఆధ్వర్యంలో గురువారం పూలాభిషేకం చేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుజాతికి చేసిన సేవల్ని భావితరాలకు తెలియజెప్పాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కొవిడ్ సమయంలోనూ కొనసాగించామన్నారు. సంఘ అధ్యక్షుడు జుజ్జూరు మల్లికార్జునరావు మాట్లాడుతూ గుంటూరులో 1969లో అభిమాన సంఘాన్ని ఏర్పాటు చేశామని, దీనిని ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. అప్పటి నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పాశం సాంబయ్య, సభ్యులు ఎం.ఆంజనేయులు, కేతేపల్లి సాంబశివరావు, చిర్రావూరి సాంబయ్య, శివప్రసాద్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆ చెట్టంటే ఎంత ప్రేమో..!

పెదకొండూరులో శివాలయం గోడ పక్కనే ఉన్న వందేళ్ల నాటి ఆ చెట్టును కాపాడుకోవాలని గ్రామస్థులు కొందరు భావించారు. ఒకప్పుడు దాని కింద చిన్న చిన్న పాకలు వేసుకుని సంచార ప్రజలు నివసించేవారు. కొన్నేళ్లుగా ఎవరూ పట్టించుకోకపోవడంతో వృక్షం చుట్టూ పశువుల్ని కట్టేయడం, వ్యర్థాలు వేయడం చేస్తున్నారు. ఫలితంగా ఆ తరువు ఉనికికే ప్రమాదం ఏర్పడింది. దీంతో గ్రామానికి చెందిన కానుమోలు శివనాగేశ్వరరావు, మొలబంటి ధనుంజయరావు, కానుమోలు సత్యనారాయణలు రెండేళ్ల క్రితం చెట్టు చుట్టూ అరుగు కట్టించారు. దీంతో తరవును కాపాడినట్లయింది.. కొందరికి ఆవాసంగానూ ఉంది.

– న్యూస్‌టుడే, పెదకొండూరు(దుగ్గిరాల)

రైల్వేలో సౌర వెలుగులు

గుంటూరు రైల్వే డివిజన్ ఏర్పాటు: 2003
దీని పరిధిలోని స్టేషన్లు: 30కుపైగానే
నిత్యం రాకపోకలు సాగించే రైళ్లు: 90+

ఈనాడు – అమరావతి

సంప్రదాయ ఇంధన వనరులైన సౌర, పవన విద్యుత్తు ఉత్పత్తిని పెంచుకునే దిశగా రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. ఎల్‌ఈడీ దీపాల వినియోగం ద్వారా బిల్లుల భారం తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే అన్ని రైల్వే డివిజన్లకు సమాచారం అందగా.. గుంటూరు రైల్వే డివిజన్ అధికారులు ఆ దిశగా దృష్టి పెట్టారు. ప్రధాన రైల్వే స్టేషన్లు, జంక్షన్ల వద్ద భవనాలు, ప్లాట్‌ఫామ్‌ల పైకప్పుపై విరివిగా సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేస్తున్నారు. వీటిని దశలవారీగా విస్తరించనున్నారు.

గుంటూరు రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సౌర విద్యుదుత్పత్తి ప్లాంటు

గుంటూరు రైల్వేస్టేషన్‌లో...

- 500 కేడబ్ల్యూపీ ఆన్-గ్రిడ్ సౌర విద్యుత్తు ప్లాంటును ఇటీవల డీఆర్‌ఎం సుదేష్ణసేన్ ప్రారంభించారు.
- ఇది ఏడాదికి సుమారు 8.10 లక్షల యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. తద్వారా ఏటా ఆదా అయ్యే మొత్తం సుమారు రూ.61.96 లక్షలు.
- నెలవారీ ఖర్చులో సుమారు 45% తగ్గుతుందని భావిస్తున్నారు.
- దీనిద్వారా ఏడాదికి సుమారు 4,882 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని, ఏటా 2.19 లక్షల చెట్లను పెంచినంత ప్రయోజనమని చెబుతున్నారు.
- ఈ స్టేషన్‌ను పూర్తిగా ఎనర్జీ న్యూట్రల్ చేసే క్రమంలో అదనంగా మరో 600 కేడబ్ల్యూపీ సౌర విద్యుత్తు ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటుకు ప్రతిపాదించారు.
- రేపల్లె, తెనాలి సహా పల్నాడు జిల్లాలోని అనేక స్టేషన్లలో విస్తరించనున్నారు.

ఎల్‌ఈడీ దీపాల వాడకం.. అన్ని స్టేషన్లలోనూ ఎక్కువ మొత్తంలో విద్యుత్తును వినియోగించుకునే దీపాలకు స్వస్తి పలికి.. ఎల్‌ఈడీ లైట్లను వాడుతున్నారు. కార్యాలయాలు, రైల్వే స్టేషన్లు, ప్లాట్‌ఫామ్స్, కోచెస్‌లో ఇలా అన్నిచోట్లా ఈ మార్పులు చేస్తున్నారు.

వందేళ్ల విద్యా కుసుమం

శత వసంతాలు పూర్తి చేసుకున్న కేసీ ఉన్నత పాఠశాల

ఎంతోమందికి విద్యా బుద్ధులు నేర్పించి వారిని ఉన్నత స్థాయికి ఎదిగేలా చేసిన కొండవీటి కమిటీ పాఠశాల శత వసంతాలు పూర్తి చేసుకుంది. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెంలో 'శ్రీవిద్యాభివర్ధినీ' సంఘం ఆధ్వర్యంలో 1925 డిసెంబరు 25న కేసీ పాఠశాలను స్థాపించారు. ఇక్కడ చదువుకున్న ఎంతోమంది దేశవిదేశాల్లో ఇంజినీర్లుగా.. వైద్యులుగా స్థిరపడ్డారు. పూర్తి స్థాయిలో ప్రభుత్వ సహకారం లేనప్పటికీ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఏర్పాటు చేసుకుని జీతాలిస్తున్నారు. దాతలు, పూర్వ విద్యార్థుల సహకారంతో అదనపు గదులు, విద్యా సామగ్రి సమకూర్చుకుంటున్నారు. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ఫ్లెక్సీలు, కరపత్రాలను ఆవిష్కరించారు. జనవరి 11న జరిగే శత వసంతోత్సవాలకు దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు హాజరయ్యేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎంతోమందికి విద్యను అందిస్తూ..

100 సంవత్సరాల పాటు కమిటీ ఆధ్వర్యంలో ఎయిడెడ్ పాఠశాలలను నిర్వహించడం కష్టం. ఈ పాఠశాలలోనే ప్రాథమిక విద్యను పూర్తి చేశాను. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం అదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేస్తున్నా. ఎయిడెడ్ పాఠశాలలు సుదీర్ఘ కాలం పని చేయడం కష్టతరమైన ఈ రోజుల్లో.. గ్రామంలో ఎంతో మంది పేదలకు ఈ పాఠశాల విద్యను అందించడం హర్షణీయం. - శేఖర్ రెడ్డి

– న్యూస్‌టుడే, చేబ్రోలు

కళ్లెదుటే ఆరిపోయిన కంటిదీపం

● ఆటోకు సడన్ బ్రేక్ ● జారి పడి బాలుడి దుర్మరణం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆ తండ్రి ఆటో తోలుతూ రెక్కల కష్టం మీద కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజంతా శ్రమించి ఆ రోజు సాయంత్రం భార్య, ఇద్దరు కుమారులను ఆటోలో సరదాగా బయటకు తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో జరిగిన సంఘటనతో ఆ తండ్రి గుండెను ముక్కలు చేసింది. తల్లికి కడుపుకోత మిగిల్చింది. అప్పటిదాకా కబుర్లు చెబుతున్న చిన్న కుమారుడిని తమ కళ్లముందే విధి కర్కశంగా బలి తీసుకుంటుందని ఆ దంపతులు ఊహించలేకపోయారు. మంగళగిరి గ్రామీణం పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నవులూరు గ్రామ ఎన్టీఆర్ కాలనీలో నివాసముంటున్న టి.ఫణిబాబు ఆటో నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. కుటుంబంతో కలిసి టిఫిన్ చేసేందుకు బుధవారం రాత్రి యర్రబాలెం గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యంలో యర్రబాలెం రైస్‌మిల్ వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఫణిబాబు బ్రేక్ వేశారు. ముందు సీటులో తన పక్కనే కూర్చున్న చిన్న కుమారుడు వెంకటసాయి **మణికంఠ**(7) జారి రోడ్డుపై పడ్డాడు. తలకు బలంగా దెబ్బ తగలడంతో తీవ్ర రక్తస్రావమైంది. ఎయిమ్స్‌లో చేర్చగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇంట్లో సందడి చేసే కుమారుడు ఇక లేడనే నిజాన్ని జీర్ణించుకోలేని ఆ అమ్మానాన్నల బాధను చూసి చూపరులను కంటతడి పెట్టించింది.

పాత వంతెన కూల్చివేతకు పక్కా ప్రణాళిక

ఈనాడు – అమరావతి

25 రోజుల్లో పని పూర్తి చేసేలా ప్రతిపాదనలు

గుంటూరు నగరంలో కీలకమైన శంకర్ విలాస్ పైవంతెన నిర్మాణ పనులు ప్రణాళికాయుతంగా సాగడానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఇప్పటివరకు రైల్వేట్రాక్‌కు ఇరువైపులా పాత వంతెన తొలగించారు. మొత్తం 22 పిల్లర్లకుగాను ఇప్పటికే పది పూర్తిగా, 3 పాక్షికంగా నిర్మించారు. ప్రస్తుతం రైల్వేమార్గంపై ఉన్న పాతవంతెన భాగాన్ని తొలగించాల్సి ఉంది.

నిర్మాణంలో ఉన్న శంకర్‌విలాస్ వంతెన

చేయాల్సిందిదీ...

- రైల్వే ట్రాక్‌లపై 64 మీటర్ల పొడవులో మూడు వెంట్లు ఉన్నాయి.
- ట్రాక్‌పై ఉన్న వంతెన భాగాన్ని తొలగించాలంటే రైళ్ల రాకపోకలు నిలిపివేయాల్సి ఉంటుంది. మూడు వెంట్లను తొలగించేక్రమంలో ఎక్కడైతే పనులు చేస్తారో ఆ వెంటు వరకు రైళ్లను ఆపి మిగిలిన ట్రాక్‌ల్లో రాకపోకలు సాగేలా చూస్తారు.
- రోజుకు 3 నుంచి 4 గంటల చొప్పున పనులు చేసుకునేందుకు రైల్వేశాఖ అనుమతిస్తుంది. ఆ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారు.

అమలు ఇలా...

- తొలుత పంపిన ప్రతిపాదనల ప్రకారం రైల్వేట్రాక్‌పై ఉన్న వంతెన తొలగించడానికి 37 రోజులు అవసరమని అంచనా వేశారు. ఇందుకు 300 టన్నుల సామర్థ్యం ఉన్న క్రేన్ ఉపయోగిస్తామని పేర్కొన్నారు.
- 500, 300 టన్నుల సామర్థ్యం ఉన్న క్రేన్లను సిద్ధంగా ఉంచుకోవాలని రైల్వేశాఖ సూచించింది.
- 500 టన్నుల సామర్థ్యం ఉన్న క్రేన్ ఉపయోగిస్తే 25 రోజుల్లోనే పాతవంతెన కూల్చివేత పనులు పూర్తవుతాయని అంచనా. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.
- రైల్వేట్రాక్‌పై ఉన్న మూడు వెంట్లలో మధ్యలోని వెంటు మినహా మిగిలిన రెండింటిపై వంతెన తొలగించే ప్రక్రియ తొందరగానే పూర్తవుతుందని చెబుతున్నారు. మధ్యలో ఉన్న వెంటుపై వంతెన కూల్చడానికి ఎక్కువ శ్రమించాల్సి వస్తుందని ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లు చెబుతున్నారు.
- మరోవైపు రైల్వేట్రాక్‌పై 64 మీటర్ల మేర ప్రీ ఫ్యాబ్రికేటెడ్ వంతెన అమర్చి పనులు కొనసాగేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించి రైల్వే మార్గదర్శకాల ప్రకారం ముందుకెళ్తారు.
- రైల్వే నుంచి అనుమతి వచ్చాక మిగిలిన ప్రక్రియ పూర్తి చేసి ఫిబ్రవరిలో పాతవంతెన తొలగింపు పనులు చేపడతామని ఆర్‌అండ్‌బీ ఇంజినీరు ఒకరు తెలిపారు.

సాగర్ నీటిమట్టం 566 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయ నీటి మట్టం గురువారం సాయంత్రం 7 గంటలకు 566.40 అడుగులకు చేరింది. ఇది 247.5422 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి సాగర్‌కు 51,426 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

JAYABHERI AUTOMOTIVES PVT. LTD. MARUTI SUZUKI ARENA
WALK-IN-INTERVIEW
WE ARE HIRING FOR THE BELOW DESIGNATIONS:
❖RELATIONSHIP MANAGERS: Minimum 01 yrs experience in Automobile Sales. Qualification: Any Graduate
❖TECHNICIANS: Minimum 01 yrs experience. Qualification: ITI Motor Mechanic or Diesel Mechanic
Walk in interview on 26th & 27th Dec 2025
LOCATION: Gorantla, Near Hossana Mandir, Opp: Canara Bank, Amaravathi Road, Guntur- 522034. Email: hrhead-ap@jayabheriauto.com
Contact: 8008333229, 8977796685

మందులు కొనాలన్నా.. బారులు తీరాల్సిందే..

ఈ చిత్రంలో క్యూలైన్లలో బారులు తీరిన వారిని చూస్తే ప్రభుత్వ ఆస్పత్రిలో ఓపీ కోసమో.. లేక ఉచితంగా ఇచ్చే మందుల కోసమో బారులు తీరారేమో అనుకుంటారు. కానీ మందులు డబ్బులు పెట్టి కొనుక్కోవడానికే ఇలా భారీ క్యూలైన్లలో గంటల తరబడి రోగులు నిలబడాల్సి వస్తోంది. మంగళగిరిలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎయిమ్స్ ఆసుపత్రిలోని దృశ్యమిది. ఇక్కడ అమ్రిత్, జన ఔషధి పేర్లతో రెండు మందుల దుకాణాలు ఏర్పాటు చేశారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా కౌంటర్లు పెంచడం, లేదా కూర్చునే సదుపాయం కల్పించి టోకెన్లు కేటాయించి పిలవడం చేస్తే రోగులకు ఈ బాధలు తప్పుతాయి. - ఈనాడు, అమరావతి

మందుల కోసం క్యూలైన్లలో బారులు తీరిన రోగులు, వారి బంధువులు

విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక గ్రీవెన్స్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతుల సమస్యలను తెలుసుకునేందుకు ప్రత్యేకించి గ్రీవెన్స్‌ను నిర్వహించేందుకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల దివ్యాంగులు పీజీఆర్ఎస్‌కు వచ్చిన నేపథ్యంలో.. వారి సమస్యలకు ప్రత్యేకించి ఒక రోజు కేటాయిస్తామని ఆమె ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రతి నెలా నాలుగో శనివారం విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

శ్రద్ధాంజలి

మా ఇంటి ఇలవేల్పు, వైద్యురాలిగా ఎంతో మందికి ఎనలేని సేవలందించిన డా॥ వీరగంధం సువర్ణ పద్మావతి గారు ది.24-12-2025 బుధవారం స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీమతి డా॥ వీరగంధం సువర్ణ పద్మావతి గారు
పద్మావతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు.
జననం : 01-07-1937 మరణం : 24-12-2025

భర్త: డా॥ వీరగంధం వెంకట సుబ్బారావు
కుమారుడు - కోడలు : డా॥ VSV. రమేష్ - డా॥ సుమన్ .PV
మనుమరాండ్రు, మనుమడు: V.శృతి, V.ప్రీతి, V.కృష్ణ
కుమార్తె - అల్లుడు : డా॥ YS.లక్ష్మి - డా॥ Y.శ్రీనివాస్
మనుమడు : డా॥ Y.విజయ్-డా॥ Y.విద్య
మనుమరాలు : డా॥ స్వాతి - మాధ్యూ
ముని మనుమలు, ముని మనుమరాలు : Y.రిషికృష్ణ, Y.మీరాపార్వతి, జోసఫ్ రవి, క్రిష్టఫర్ నిఖిల్

అంతిమయాత్ర : ది.27-12-2025 శనివారం మధ్యాహ్నం 01 గం.లకు గుంటూరు, కొత్తపేట, పెదపోస్టాఫీస్ ఎదురుగాగల మా స్వగృహము నుండి స్తంభాలగరువు మహాప్రస్థానమునకు బయలుదేరును. కావున తెలియజేయడమైనది.

(c) eenadu

వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో ఈ నెల 30వ తేదీ జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవం సందర్భంగా నిర్వహించే ఉత్తర ద్వార దర్శనానికి సంబంధించిన ఏర్పాట్లు అధికారులు విస్తృతంగా చేస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల సౌకర్యార్థం ఆలయ మాడ వీధుల్లో, బంగారు దక్షిణావృత శంఖం తీర్థం తీసుకునేందుకు వెళ్లేందుకు అవసరమైన క్యూలైన్లు నిర్మించారు. క్యూలైన్లో వచ్చే భక్తులకు ఎండ పడకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులతో పాటు రూ. వంద, రూ. రెండు వందలు టిక్కెట్ ధర ఏర్పాటు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు క్యూలైన్లో నిలబడకుండా ఉండే విధంగా ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చారు. ఇప్పటికే సుమారు 300 మంది భక్తులు రూ.500 ఆన్‌లైన్లో చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు. ఉదయం ఐదు గంటల నుంచి ఆరు గంటల మధ్య ప్రతి అరగంటకు ఒక స్లాట్‌ను ఆన్‌లైన్ భక్తులకు కేటాయించారు. పెద్దసంఖ్యలో తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం వివిధ శాఖలు వారికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తిచేశారు. పోలీసు ఔట్‌పోస్టు నెలకొల్పారు. ఉత్తర గోపురాన్ని రంగురంగుల దీపాలతో అలంకరించారు. 30వ తేదీ తెల్లవారుజాము 4 గంటలకు స్వామివారు ఉత్తరద్వారం నుంచి భక్తులకు దర్శనమిస్తారు. ఇందుకోసం భక్తులు 29వ తేదీ రాత్రి జాగరణ నిర్వహించి వేకువజామునే స్వామివారి దర్శనం చేసుకుంటారు.

సిద్ధం చేసిన క్యూలైన్లు

నైపుణ్య పరిశీలనకు 450 మంది హాజరు

సంకీర్తనలు ఆలపిస్తున్న భజన బృందం సభ్యులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే), హిందూ ధర్మప్రచార పరిషత్తు (హెచ్‌డీపీపీ) ఆధ్వర్యంలో గుంటూరు రాజాగారితోటలోని తితిదే కల్యాణమండపంలో అఖండ హరి నామ సంకీర్తన భజన బృందాలకు నైపుణ్య పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి 30 బృందాలకు చెందిన 450 మంది హాజరయ్యారు. న్యాయనిర్ణేతల ఎదుట భజన బృందాల సభ్యులు శ్రీవారి సంకీర్తనాలపించారు. తితిదే, హెచ్‌డీపీపీ అధికారి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త అమ్మడు, కల్యాణశ్రీరామ్‌లు కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సమరానికి సై

ఈనాడు క్రికెట్ స్పోర్ట్స్ లీగ్ టోర్నమెంట్

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే

ఈనాడు ఆధ్వర్యంలో మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ మ్యాచ్‌లు ఒక్కరోజు విరామం అనంతరం శుక్రవారం జరగనున్నాయి. మొత్తం ఆరు మ్యాచ్‌ల్లో 12 కళాశాలల జట్లు తలపడనున్నాయి.

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner: ఈనాడు.నెట్

TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

నేడు జరిగే మ్యాచ్‌లు.. **వేదిక: చలపతి హిల్‌వ్యూ స్టేడియం**

గ్రౌండ్-1: ★ **ఉదయం 8 గంటలకు** ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట)- హిందూ డిగ్రీ కళాశాల (గుంటూరు) ★ **ఉదయం 11 గంటలకు** సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల (చీరాల)- యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల (డోకిపర్రు) ★ **మధ్యాహ్నం 2 గంటలకు** చలపతి ఇంజినీరింగ్ కళాశాల (మోతడక)-కేబీఆర్ డిగ్రీ కళాశాల (నరసరావుపేట).

గ్రౌండ్-2: ★ **ఉదయం 8 గంటలకు** చిప్స్ కళాశాల (చౌడవరం)- ఎన్నారైటీ ఇంజినీరింగ్ కళాశాల (విశదల). ★ **ఉదయం 11 గంటలకు** ఆర్వీఆర్‌అండ్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల(చౌడవరం)-జేకేసీ డిగ్రీ కళాశాల (గుంటూరు). ★ **మధ్యాహ్నం 2 గంటలకు** ఎన్ఈసీ కళాశాల(నరసరావుపేట) -కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(దాసరిపాలెం).

రాజధాని రైతుల సమస్యలపై సమష్టి పోరాటం

సమావేశంలో చర్చిస్తున్న రాజధాని రైతులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు, రైతుకూలీలు, స్థానికుల సమస్యల పరిష్కారానికి సమష్టిగా పోరాడతామని రాజధాని ఐకాస నాయకులు, రైతులు సమాలోచన చేశారు. ఈ మేరకు గురువారం తుళ్లూరులోని హెచ్ఎస్ఆర్ కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఇకపై రాజధాని గ్రామాల్లో రైతు సంక్షేమ సొసైటీల ద్వారా సమస్యలపై పనిచేయాలనే అంశపై రైతులు చర్చించారు. ఐకాస నాయకుడు మాదాల వాసు మాట్లాడుతూ గతంలో రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించి సీఆర్డీఏ, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లామని, వాటిలో సుమారు 60 శాతం వరకు పరిష్కారం అయ్యాయమన్నారు. సీఆర్డీఏ కార్యాలయాల్లో కింది స్థాయిలో అవినీతి జరుగుతుందని చెప్పినా అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. రిటర్నబుల్ ప్లాట్లపై బ్యాంకు రుణాలు, వీధి పోట్లు, జరీబు, మెట్ట భూములు, సమస్యాత్మక భూముల్లో వచ్చిన ప్లాట్ల కేటాయింపులతో పాటు వివిధ సమస్యలపై త్వరలో కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు.

ప్రతి నెలా సీఆర్డీఏ అధికారులు గ్రామాల్లో పర్యటించాలి..

గత వైకాపా ప్రభుత్వంలో అమరావతి అంశంలో కోర్టుల్లో ఉన్న కేసుల పరిష్కారం, రాష్ట్ర రాజధానిగా అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత, రాజధానిలో ఆర్-5 జోన్ కేసులు, గతంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో వేసిన కేసులు తదితర అంశాలపై చర్చించారు. గ్రామ కంఠాల సమస్యలపై అధికారులు కసరత్తు చేస్తున్నారని చెప్పారు. రాజధాని గ్రామాల్లోని వివిధ రకాల సమస్యలపై ప్రతి నెలా 10 రోజుల పాటు సీఆర్డీఏ అధికారులు గ్రామాల్లో పర్యటించి పరిష్కరించాలి. ఐకాస నాయకులు జమ్ముల శ్యాంకిషోర్, బాలమురళీకృష్ణ, బెల్లంకొండ నరసింహారావు, జొన్నలగడ్డ కిరణ్, కొమ్మినేని వరలక్ష్మి, కొమ్మినేని సత్యనారాయణ, కాటా అప్పారావు, ఇడుపుల పాటి సీతారామయ్య, జూజాల చలపతి రావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో బ్యాంకుల బలోపేతం

మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

కొల్లిపర, న్యూస్‌టుడే: బ్యాంకుల బలోపేతానికి కూటమి ప్రభుత్వ చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కొల్లిపర మండల పరిధిలోని అత్తోట, కొల్లిపర పీఏసీఎస్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 'సహకార బ్యాంకుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత తక్కువ వడ్డీకి నిధులు సమకూర్చుతున్నాయి. సహకార బ్యాంకులు కేవలం పంట రుణాలకే పరిమితం కాదు. రైతుల పిల్లల ఉన్నత చదువుకు, గృహనిర్మాణానికి కూడా రుణాలు ఇస్తాయి. గత ప్రభుత్వంలో సహకార బ్యాంకుల్లోని సొమ్మును వైకాపా నేతలు దోచుకున్నారు. నిధుల కొరతను అధిగమిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం' అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. 'వ్యవసాయ రంగంలో రైతులను బలోపేతం చేయడంలో కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుంది. యూరియా కొరతను అధిగమించాం. ధాన్యం కొనుగోలులో జిల్లాలో ముందున్నాం' అని తెలిపారు. అనంతరం కొల్లిపర పీఏసీఎస్ అధ్యక్షులుగా భీమవరపు చినకోటిరెడ్డి, డైరెక్టర్లుగా జి.పద్మావతి, భీమవరపు కిశోర్ రెడ్డి, అత్తోట పీఏసీఎస్ అధ్యక్షులుగా కొరారు ఆంజనేయులు, డైరెక్టర్లుగా దేశబోయిన శివగోపి, పెద్దిశెట్టి వరప్రసాద్‌తో పీఏసీఎస్ డివిజన్ అధికారి టి.రామారావు ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మల్లికార్జునరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ హరిబాబు, తెదేపా రైతుసంఘం నాయకులు వంగా సాంబిరెడ్డి, సీఈవోలు శివనాగిరెడ్డి, జి.విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధురాలు అరుంధతీదేవి కన్నుమూత

ముప్పాళ్ల అరుంధతీదేవి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధురాలు, శతాధిక వృద్ధురాలు ముప్పాళ్ల అరుంధతీదేవి (101) స్థానిక పలకలూరు రోడ్డులోని సత్య మౌంట్‌ఎడ్జ్ అపార్టమెంట్స్‌లో గురువారం తెల్లవారుజామున కన్నుమూశారు. గుంటూరుకు చెందిన అరుంధతీదేవి.. గాంధీ మహాత్ముడి పిలుపు మేరకు చిన్నతనంలోనే ఉద్యమానికి ఆకర్షితులయ్యారు. అనంతరం స్వాతంత్ర్య పోరాటంలో ఆమె విరివిగా పాల్గొన్నారు. ఎనిమిది మంది సంతానం, 30 మంది మనవలు, మనవరాళ్లు, ముని మనవలు, మనవరాళ్లతో ఆమె సంపూర్ణ జీవితం గడిపారని మనవడు హైకోర్టు న్యాయవాది కవివరపు పట్టాభిరాముడు తెలిపారు. విద్యావంతురాలైన ఆమె పెద్దబాలశిక్షతో పాటు రామాయణం, భారత, భాగవతాలను నిత్యం పఠిస్తుండేవారిని పేర్కొన్నారు. గుంటూరులో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.

హోటళ్లలో జీఎస్టీ అధికారుల తనిఖీలు

హార్డ్‌డిస్క్‌లు స్వాధీనం

పట్నంబజారు, న్యూస్‌టుడే: పన్నుల ఎగవేతదారులను గుర్తించేందుకు జీఎస్టీ అధికారులు రంగంలోకి దిగారు. ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా హోటళ్లలో తనిఖీలు చేశారు. ఇందులో భాగంగానే గుంటూరు నగరంలోనూ రెండు రోజుల కిందట తనిఖీలు చేసిన అధికారులు పలు ఆసక్తికర విషయాలను గుర్తించారు. కొందరు హోటళ్ల నిర్వాహకులు జొమాటో.. స్విగ్గీ తదితర సంస్థల ద్వారా డెలివరీ చేసిన అమ్మకాలను లెక్కల్లో చూపించి.. నగదు కౌంటర్లలోని లావాదేవీలను చూపకుండా పన్నుల ఎగవేతకు పాల్పడినట్టు వెల్లడైంది. దీంతో హోటళ్ల నిర్వాహకులు గతంలో ఆదాయపు పన్ను, వాణిజ్య పన్నులశాఖలకు దాఖలు చేసిన రిటర్న్స్ వివరాలను అధికారులు పరిశీలించారు. హోటళ్లలో ఎంతమంది పని చేస్తున్నారు? ఏ మేరకు జీతాలు చెల్లిస్తున్నారు? నెలవారీ విద్యుత్తు బిల్లుల చెల్లింపు, రోజువారీ సరకుల కొనుగోళ్లు, అద్దె చెల్లింపులు తదితర వివరాలను సేకరించి టర్నోవర్ అంచనా వేసి ఏటా ఎంతమేర అమ్మకాలుంటున్నాయో నిర్ధారించి జీఎస్టీ ఎంతవరకు ఎగ్గొట్టారో లెక్క తేలుస్తున్నారు. ఇందుకోసం గుంటూరు 1, 2 డివిజన్ల పరిధిలోని మొత్తం 12 హోటళ్ల నుంచి కంప్యూటర్ల హార్డ్‌డిస్క్‌లను స్వాధీనం చేసుకున్నారు. తేడాలున్నవారిని గుర్తించి జీఎస్టీతోపాటు అపరాధ రుసుము కూడా వసూలు చేస్తామని జీఎస్టీ అధికారులు చెప్పారు.

బడ్జెట్ రూపకల్పన ఎలా?

నిధుల విడుదలలో జాప్యంతో ఇబ్బందులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు 2026-27 అంచనా బడ్జెట్‌తో పాటు 2025-26 సవరణ బడ్జెట్ రూపొందించడంలో జడ్పీ అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. డిసెంబరు నెలాఖరులో జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించి వీటిని ఆమోదింపజేయాలని పాలకవర్గం, అధికారులు భావించినా లెక్కలు తేలకపోవడంతో సమావేశం ఏర్పాటుపై నిర్ణయం తీసుకోలేదు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు వస్తాయని భావించి అంచనాలు రూపొందించారు. అయితే 15వ ఆర్థిక సంఘం నిధులు జడ్పీకి 10 శాతం తగ్గించడంతో అంచనాలకు, వాస్తవానికి తేడా కనిపిస్తోంది. 2026-27 బడ్జెట్ రూపొందించే విషయంలో ఇదే సమస్యగా మారింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విడుదలైన నిధులు ఆధారంగా వచ్చే ఏడాది బడ్జెట్‌లో అంచనా వేసి నిధులను చూపుతారు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో కోతతో జడ్పీకి ఆదాయ వనరులు పడిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని సర్‌ఛార్జి నిధులు రూ.35.71 కోట్లు విడుదల కాలేదు. రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు- రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని జడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా కలిసి పెండింగ్ నిధులు విడుదల చేయాలని విన్నవించారు. సీఈవో వి.జ్యోతిబసు కూడా ప్రభుత్వానికి లేఖ రాశారు.

వివరం	2025-26 అంచనా బడ్జెట్	ఉమ్మడి జిల్లాపరిషత్తు బడ్జెట్
ఆదాయం	రూ.643,80,68,000	రూ.71,11,57,000
వ్యయం	రూ.640,74,13,000	రూ.69,10,87,000
మిగులు	రూ.3,06,55,000	రూ.2,00,70,000

ఆదాయ వనరులు తగ్గిపోయి..

2025-26లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 30 కోట్లు వస్తాయని అంచనా వేయగా.. కోత పడింది. ఇసుక సీనరేజి నిధులు విడుదల చేయకపోవడంతో జడ్పీకి ప్రధాన ఆదాయ వనరు లేకుండా పోయింది. ➡ 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించేందుకు రెండు సార్లు జడ్పీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినా వైకాపా జడ్పీటీసీ సభ్యులు గైర్హాజరుతో ఆమోదించలేదు. దీంతో ఛైర్‌పర్సన్ సూచనతో సీఈవో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించగా.. ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో ఇబ్బందులు తొలిగాయి. ➡ 2026-27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను రూపొందించడంలోనే అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ప్రతిపాదించిన పనులు ఆమోదించనందుకు నిరసనగా జడ్పీ స్థాయీ సంఘ సమావేశాల్లో ఒకటో కమిటీ సభ్యులు డిసెంట్ నోటీస్ ఇవ్వడంతో ముందస్తుగా ఆమోదించిన పనుల విషయంలో గందరగోళం నెలకొంది. నిబంధనల ప్రకారం జడ్పీ సర్వసభ్య సమావేశంలో డిసెంట్ నోటీస్‌ను అజెండాలో చేర్చి మెజారిటీ సభ్యులు తిరస్కరిస్తేనే బిల్లుల చెల్లింపులకు వీలవుతుంది. సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలంటే 15 రోజుల ముందు సభ్యులకు అజెండా నోటీసులు ఇవ్వాలి. ఈ ఏడాది మరో 10 రోజులే ఉండడంతో 2026, జనవరిలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు.

అ'పూర్వ' వేడుక.. ఆత్మీయ కానుక

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం వేడుకగా జరిగింది. వీసీ డా. సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశ పురోభివృద్ధికి విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. జ్ఞాపకాల దొంతరలను నెమరు వేసుకుంటూ ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టే వినూత్న కార్యక్రమంగా సమ్మేళనాన్ని అభివర్ణించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నూతన అంకుర సంస్థలను స్థాపించి పారిశ్రామిక రంగంలో కృషి చేస్తున్న ఇంద్రకిరణ్ కుమార్, గీతికలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు లభించాయి. ఉత్తమ ఫ్యాకల్టీలుగా ఎంపికైన మరికొంత మందికి అవార్డులు, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.ఆర్.ప్రేమ కుమార్, డీన్‌లు డా.విష్ణుపథ్, గురుప్రీత్ సింగ్ నారంగ్, పూర్వ విద్యార్థుల సంఘం ప్రెసిడెంట్ ఇంద్రకిరణ్ పాల్గొన్నారు.

పెళ్లి విషయం దాచి యువతితో కానిస్టేబుల్ ప్రేమాయణం

వేధిస్తుండడంతో పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

గుంటూరు(పట్టాభిపురం), న్యూస్‌టుడే: వివాహమైన విషయాన్ని దాచి పెట్టి ఒక యువతితో ప్రేమాయణం నడిపి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన ఈస్ట్ ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం. . పల్నాడు జిల్లా నాదెండ్లకు చెందిన కత్తి శ్రీను గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. పల్నాడు జిల్లా దాచేపల్లికి చెందిన ఓ యువతి బ్రాడీపేటలో ప్రైవేటు వసతిగృహంలో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. మూడేళ్ల క్రితం వారి మధ్య పరిచయం ఏర్పడింది. తనకు పెళ్లి కాలేదని మాయమాటలు చెప్పి దగ్గరయ్యాడు. పెళ్లి చేసుకోవాలని యువతి ఒత్తిడి తీసుకురావడంతో వాయిదాలు వేస్తూ వచ్చాడు. దీంతో ఆమె ఆరా తీయగా కానిస్టేబుల్ శ్రీనుకు వివాహం జరిగినట్లు తేలింది. దీంతో ఆమె కానిస్టేబుల్‌కు దూరంగా ఉండడానికి ప్రయత్నించినప్పటికీ వెంటపడి వేధిస్తూ ఇబ్బందులు పెడుతున్నాడు. హాస్టల్ వద్దకు వచ్చి ఆమెతో గొడవ పడి దాడి చేశాడు. చంపుతానని బెదిరిస్తున్నాడు. మోసం చేయడమే కాకుండా దాడి చేసి ఇబ్బందులు పెడుతున్న కానిస్టేబుల్ శ్రీనుపై ఆగ్రహించిన యువతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

బీసీ బిల్లు సాధనకు కృషి చేద్దాం

విజయవాడ: ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా 5లక్షల మందితో రాష్ట్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని భాజపా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు సాధించే ఉద్యమం దేశ వ్యాప్తంగా ఉద్ధృతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రతి బీసీ తమ ఆత్మగౌరవ పోరాటంగా భావించి బీసీ బిల్లు సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడ గురునానక్ రోడ్డులో రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.మారేష్ అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణయ్య మాట్లాడుతూ ప్రధాని మోదీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. త్వరలో విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ వేదికలుగా బీసీ కుల సంఘాల సమావేశం ఏర్పాటు చేయబోతున్నామని, త్వరలో జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటించబోతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీసీ కుల సంఘాలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో కులగణన ప్రక్రియ ప్రారంభించి బీసీల జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు.

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

SSD SRI SAI DEVELOPERS

11 ANNIVERSARY CELEBRATING

భూమి మీద పెట్టుబడి... ఓ ఖచ్చితమైన రాబడి...

11 సంవత్సరాలుగా మమ్ములను ఆదరించి, మా వెన్నంటి నిలిచిన మా కస్టమర్లకు, మార్కెటింగ్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

శ్రీసాయి డెవలపర్స్ వారి

శ్రీలక్ష్మీ నివాసము @ నంబూరు

LP NO.129/2025

గుంటూరు-విజయవాడ మధ్యలో... రాజధాని అమరావతికి అతి చేరువలో.. నేషనల్ హైవేకు 1 కి.మీ. దూరంలో..

కాకుమాను కృష్ణ చైర్మన్

కాకుమాను రాజేష్ మేనేజింగ్ డైరెక్టర్

శ్రీ షిరిడి సాయి బృందావనము ఎవెన్యూస్ ప్రై. లిమిటెడ్

3-1-236, 3వ ఫ్లోర్, గార్లపాటి శ్రీశ్రీ హైట్స్, పట్టాభిపురం, హోండా షోరూమ్ ప్రక్కన, 10వ లైను, కృష్ణనగర్, గుంటూరు.

ఇంద్రప్రస్థ అపార్ట్‌మెంట్, 6/14, బ్రాడీపేట, గుంటూరు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

మంచిరన్నింగ్‌లో ఆదాయం వున్న ప్రముఖ కిచెన్ అప్లయన్సెస్ డీలర్‌షిప్ మంగళగిరి నందు అమ్మకము. ఇన్వెస్ట్‌మెంట్ 25L-30L. ✆ 84649 33085.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

970sft Sri Raja Rajeswari Towers Flat No 106 Undivided Share 39.77 Sqyards SVN College Extension 4th Line Vaishnavi Nagar Guntur. Contact : 8008156709.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

LEASE/ RENT

GENERAL

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +9187909 45555, +9187123 45233.

TO LET

COMMERCIAL

పేరేచర్ల, క్రికెట్ స్టేడియం ఎదురు, 25000 బాయిలర్ కోళ్ల సామర్థ్యం గల పౌల్ట్రీ 5 షెడ్స్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. 98662 50965.

JOBS

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్లు కావలెను. కంప్యూటర్‌నాలెడ్జి ఉండి ఇంటర్ ఆపైన. అనుభవంబట్టి జీతం 98486 52221. గుంటూరు.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ ఫుల్ టైం బిజినెస్ పార్టనర్‌గా చేరండి అధిక కమిషన్ పొందండి. అః 10th, వ: 30-65 సం॥. 79892 46788.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము : 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు : ఇంటర్ నుండి పి.జి వరకు. వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర॥ 91000 69089.

గుంటూరు జిల్లాలోని మా కంపెనీ వర్క్‌సైట్‌లకు అనుభవం గల సూపర్‌వైజర్లు/సివిల్ సూపర్‌వైజర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 86869 35606.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్ లేదు, కనీస జీతం 10K+ ఇన్సెంటీవ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. ✆ 91770 56787.

గుంటూరు, RTO ఆఫీసు దగ్గర ఇంట్లో 8AM-2PM పనిచేయుటకు పనిమనిషి(F) కావలెను. (హిందువులు మాత్రమే) వయస్సు: 25-40 సం॥లోపు ✆ 9849955558.

డ్యూటి డాక్టర్స్, రిసెప్షనిస్ట్, నర్సింగ్ స్టాఫ్ (MPHW), వాచ్‌మెన్ కావలెను. కొత్తవారికి కూడ ప్రాధాన్యత. ఆహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 9246427459.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం: అర్హత, అనుభవమునుబట్టి 16-35 వేల వరకు. 9394667788.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

91.9FM Vijayawada ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

తెనాలి

•తెనాలి •పొన్నూరు

వాజ్‌పేయీ సేవలు ఎనలేనివి

వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు, గ్రామస్థులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: విలువలకు కట్టుబడి.. తన రాజకీయ ప్రస్థానాన్ని సాగించిన మాజీ ప్రధాని వాజ్‌పేయీ దేశానికి అందించిన సేవలు ఎనలేనివని భాజపా మండల అధ్యక్షుడు కడియాల నందకిశోర్ పేర్కొన్నారు. వాజ్‌పేయీ జయంతి సందర్భంగా గురువారం తెనాలి మండలం అంగలకుదురులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజధాని ప్రాంతంలో నిర్వహించిన విగ్రహావిష్కరణకు తరలి వెళ్లారు. రాఘవయ్య, బుల్లెయ్య, మల్లికార్జునరావు, హరి తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా సైన్సు ప్రదర్శనకు ఎంపిక

నమూనాను పరిశీలిస్తున్న కృష్ణారెడ్డి

చేబ్రోలు, న్యూస్‌టుడే: దక్షిణ భారత సైన్సు ప్రదర్శనకు కొత్తరెడ్డిపాలెం కేసీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివే విద్యార్థులు జి.చందు, ఎస్‌.విజయ్ రూపొందించిన నమూనా ఎంపికైందని ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 24న విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రదర్శనలో ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారికి గైడ్ టీచర్‌గా వ్యవహరించిన శివశంకర్‌ను ఎంఈవోలు చలపతిరావు, సుబ్బారావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా : శంకర్

చేబ్రోలు, న్యూస్‌టుడే: గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గ తెదేపా అధికార ప్రతినిధిగా మండల పరిధి నారాకోడూరుకు చెందిన బీసీ నాయకుడు తాటి శంకర్‌ను నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియామకానికి కృషి చేసిన పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విధానాలను.. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం నిర్వహించి.. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 పోటీలు భోగి ఎస్టేట్స్‌లో ఐదో రోజు గురువారం కోలాహలంగా జరిగాయి. క్రిస్మస్ కావడంతో రెండు మ్యాచ్‌లు మాత్రమే నిర్వహించారు. లెజెండ్స్ లెవెన్ వర్సెస్ సంజయ్ సీసీ మధ్య జరిగిన మ్యాచ్‌లో సంజయ్ సీసీ జట్టు, క్లాసిక్ లెవెన్ జట్టుపై వైడ్ బాల్ వారియర్స్ విజయం సాధించాయి.

పల్లె బాలిక.. వాలీబాల్‌లో భళా

చేబ్రోలు, న్యూస్‌టుడే:

చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తున్నారు ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినులు. చేబ్రోలు మండలంలోని వేజండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు బీచ్ వాలీబాల్, వాలీబాల్ క్రీడలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై గెలుపే లక్ష్యంగా సిద్ధమవుతున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు నిత్యం ప్రత్యేక తర్ఫీదునిస్తున్నారు.

సత్తా చాటుతున్న వేజండ్ల విద్యార్థినులు

వాలీబాల్ ఆడుతున్న బాలికలు

జాతీయ స్థాయిలో రాణించాలని.. - నందిని

వేజండ్లకు చెందిన గోపీ, లీలావతి దంపతుల కుమార్తె నందిని. చిన్నప్పటి నుంచి వాలీబాల్ క్రీడపై ఇష్టంతో అటువైపుగా అడుగులు వేసింది. వాలీబాల్, బీచ్ వాలీబాల్ క్రీడల్లో శిక్షణ తీసుకుంటూ ప్రతిభ కనబరుస్తోంది. ఇప్పటి వరకు అండర్ 14 విభాగంలో మూడుసార్లు వాలీబాల్‌లో, ఒకసారి బీచ్ వాలీబాల్ రాష్ట్ర స్థాయి జట్టులో ఆడి మూడు బంగారు, ఒకసారి వెండి పతకం సాధించి రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించింది. జనవరిలో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొననుంది. జాతీయస్థాయిలో రాణించడమే తన కల అని చెబుతోంది.

సైకిల్‌పై వస్తూ సాధన.. - జయ సంజన

సుద్దపల్లికి చెందిన వెంకటేశ్వర్లు కృష్ణవేణి దంపతులు వ్యవసాయం చేస్తూ ముగ్గురు కుమార్తెలను చదివిస్తున్నారు. మూడో కుమార్తె అయిన జయ సంజన నిత్యం ఉదయం 6 గంటలకే మూడు కిలోమీటర్లు సైకిల్‌పై వేజండ్లలోని పాఠశాలకు చేరుకుని శిక్షణ తీసుకుంటున్నారు. అండర్ 17 విభాగంలో రెండు సార్లు జాతీయ స్థాయిలో.. మూడు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని రెండు బంగారు, ఒక వెండి పతకం సాధించింది.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే... - నాగమల్లేశ్వరి

వేజండ్ల క్వారీ ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి, బ్రహ్మేశ్వరి దంపతుల కుమార్తె నాగమల్లేశ్వరి. ఆటలో ప్రతిభతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం లభించడంతో వాలీబాల్‌లో రాణిస్తుంది. అండర్ 17 విభాగంలో జాతీయ స్థాయిలో ఒకసారి, రాష్ట్రస్థాయిలో మూడు సార్లు ఆడి రెండు బంగారు, ఒక వెండి పతకం సాధించింది.

వ్యాయామ ఉపాధ్యాయురాలిగా స్థిరపడాలని.. - నాగూర్ బీ

వేజండ్లకు చెందిన పెద మీరయ్య, బీబీ జాన్ దంపతులు తాపీ, కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారి కుమార్తె నాగూర్ బీ అండర్ 14 విభాగంలో రాష్ట్ర స్థాయిలో నాలుగు సార్లు వాలీబాల్ పోటీల్లో, ఒకసారి బీచ్ వాలీబాల్ పోటీలో పాల్గొని నాలుగు బంగారు, ఒక వెండి పతకం సాధించింది. జనవరిలో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొననుంది. వ్యాయామ ఉపాధ్యాయురాలిగా స్థిరపడాలనేది తన లక్ష్యమని చెబుతోంది.

పరశురామావతారంలో వైకుంఠుడు

పట్టణ పరిధిలోని వైకుంఠపురంలో కొలువైన శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి దశావతార మహోత్సవాలు కనులపండువగా కొనసాగుతున్నాయి. గురువారం స్వామివారు పరశురామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. - **న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)**

వృద్ధాశ్రమానికి స్టీలు కుర్చీల వితరణ

తెనాలి మండలం నందివెలుగు మహర్షి దయానంద వృద్ధాశ్రమానికి తెనాలి మానవత సంస్థ వారు 12 స్టీలు కుర్చీలతో కూడిన నాలుగు స్టీలు బెంచ్‌లను గురువారం వితరణగా అందించి.. నిర్వాహకులైన రవీంద్ర, కల్యాణి దంపతులను అభినందించారు. సంస్థ ఛైర్మన్ కొలసాని రాంచంద్, వాసు, వెంకట్, సోమయ్యశాస్త్రి, ఎస్వీ శర్మ, అర్జున్, వెంకట్రామయ్య, సాంబశివరావు, సూర్యనారాయణ, నాగేశ్వరరావు, మల్లికార్జునరావు, శివరాజకుమారి తదితరులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

జెండా ఆవిష్కరణలో నాయకులు

ఘనంగా సీపీఐ శతవార్షికోత్సవాలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: సీపీఐ ఆవిర్భావం నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆ పార్టీ నాయకులు చెరుకుమల్లి సింగారావు పేర్కొన్నారు. గురువారం ముత్తంశెట్టిపాలెంలో సీపీఐ శత వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులతో కలిసి ఆయన ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేయొద్దు

చేబ్రోలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేయాలన్న కేంద్ర ప్రభుత్వం విరమించుకునే వరకు తమ పోరాటం ఆగదని సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. మండలంలోని శలపాడులో గురువారం ఆ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. శుక్రవారం గుంటూరులోని లాడ్జీ సెంటర్ నుంచి ప్రారంభమయ్యే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

కాలమానిని ఆవిష్కరిస్తున్న కాంతారావు, చక్రధర్, శ్రీనివాసబాబు, రమణయ్య

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కొల్లిపర మండలం కుంచవరంలోని వారాహి అమ్మవారి దేవాలయ 2026 సంవత్సర కాలమానిని గురువారం తెనాలి కాకతీయ కోఆపరేటివ్ సొసైటీలో గౌరవ ఛైర్మన్ దావులూరి లక్ష్మీకాంతారావు ఆవిష్కరించారు. ఛైర్మన్ దావులూరి చక్రధర్, పోస్టు చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు తన్నీరు శ్రీనివాస బాబు, యోగా గురువు ముద్దాభక్తుని రమణయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

గోదాదేవికి సారె సమర్పణ

ధనుర్మాసం సందర్భంగా మారీసుపేటలోని గోదాదేవి అమ్మవారికి గురువారం భక్తులు సారె సమర్పించారు. దుర్గాపూర్ణకుమారి మండలి సభ్యులు తిరుప్పావై పారాయణం చేశారు. సాకినేని విజయలక్ష్మి శ్రీరామభక్త హనుమాన్ బృందం కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. - **న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)**

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రమోహన్, వేదికపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ తదితరులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, సహకార సంఘాల ద్వారా మరింత మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామని, దుగ్గిరాల శీతల గోదాము అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చేస్తామని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. తెనాలి మండలం గుడివాడలో గురువారం రాత్రి జరిగిన సహకార సంఘ ప్రమాణ స్వీకార వేడుకలో ఆయన పాల్గొన్నారు. సంఘ ఛైర్మన్ కాపూరు చంద్రమోహన్, సభ్యులు సాంబశివరావు, దుర్గారావుల ప్రమాణ స్వీకారం అనంతరం వారిని అభినందించారు. కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, సర్పంచి రాకేష్, నాయకులు పాల్గొన్నారు.

బసవ మందిర స్థలంపై వినతిపత్రం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి నందులపేటలోని బసవ మందిరానికి చెందిన ఎకరం భూమిని ఇతరులకు కేటాయించొద్దని జంగమ సంక్షేమ సంఘ ప్రతినిధులు కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందించారు. కొల్లిపర మండలం అత్తోటలో గురువారం వారు మంత్రిని కలిశారు.

కల్లూరి తులశమ్మ సేవలు చిరస్మరణీయం



విగ్రహానికి నివాళులు అర్పించిన గ్రామ పెద్దలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధురాలు 'కల్లూరి తులశమ్మ' జీవిత పయనం స్ఫూర్తిదాయకమని.. ఆమె సేవలు చిరస్మరణీయమని గ్రామ పెద్దలు కొనియాడారు. కల్లూరి తులశమ్మ జయంతి సందర్భంగా గురువారం తెనాలి మండలం పెదరావూరులో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శాఖమూరి తిరుమలనాయుడు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో [illegible] పాలడుగు సురేంద్ర, జాస్తి నరేంద్ర, కొడాలి పూర్ణచంద్రరావు, సుబ్బారావు, రాంబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతులను మోసగించిన వ్యాపారిపై కేసు

పొన్నూరు, న్యూస్‌టుడే: రైతులకు ఇవ్వాల్సిన నగదు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న మొక్కజొన్న వ్యాపారిపై గురువారం పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణ పరిధిలోని తెలగాపాలెంకు చెందిన కొంత మంది రైతులు మొక్కజొన్న పైరు సాగు చేశారు. పంటను మొక్కజొన్న వ్యాపారి కూన వెంకటేశ్వర్లుకు విక్రయించారు. ఈ క్రమంలో మొక్కజొన్న వ్యాపారి రైతులకు నగదు చెల్లించకుండా కాలయాపన చేశాడు. 13 మంది రైతులకు రూ.40 లక్షలు చెల్లించకుండా కాలయాపన చేస్తూ ఉండగా ఇవ్వకపోవడంతో.. రైతులు అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరనాయక్ తెలిపారు.

నందివెలుగులో దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

నిత్య సహాయ మాత మందిరంలో ప్రార్థనలు..

టౌన్ చర్చిలో క్రీస్తు సందేశం వినిపిస్తూ..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లో గురువారం క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో జరిగిన ప్రార్థనలకు పెద్ద సంఖ్యలో విశ్వాసులు హాజరయ్యారు. పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని అందించారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలు చోట్ల పేదలకు అన్న, వస్త్రదానాలు చేశారు. - **న్యూస్‌టుడే బృందం**

పొన్నూరులో..

చినరావూరులో...

పెదకాకాని లూథర్‌గిరి కాలనీలో..

దాడి ఘటనలో కేసు నమోదు

కొల్లిపర, న్యూస్‌టుడే: కొల్లిపర ప్రభుత్వ ఆసుపత్రి ఫర్నీచర్ ధ్వంసం, వ్యక్తిపై దాడి చేసిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స నిమిత్తం వచ్చిన తోట సూర్యనారాయణపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. అప్పుడు అక్కడే సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న తిరుపతిరావు వారిని అడ్డుకోగా.. అతనిపై కూడా దాడి చేశారు. ఈ క్రమంలో ఆసుపత్రి ప్రాంగణంలోని ఫర్నీచర్ ధ్వంసమైంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఎన్‌సీ ప్రసాద్ తెలిపారు.

NOTICE

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION):: REPALLE

I.P No: 4 / 2025

BETWEEN :

Tummala Madhavi Latha ...Petitioner

And

Guntupalli Srinivasa Rao & 5 Others ...Respondents

To,

R-2:Nalluri Srinivasa Rao, S/o. Sesha Giri Rao, R/o.D.No:4-414, Sivalayam Road, Pedakakani(PO), Guntur(Dt.), Andhra Pradesh - 522509.

R-3:Shaik Nagur Basha, S/o.Baji, R/o. D.No: 01-01-54, Nazarpet, Tenali (PO), Guntur(Dt.), Andhra Pradesh- 522201.

R-6:Yatati Rajasekhar, S/o.Prasada Rao, R/o.D.No:11-3-26, Benjimen Street,Ponnurtown,Guntur(Dt.), Andhra Pradesh-522005.

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కొరుచూ దాఖలు చేసిన పిటీషనులో రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించడం జరిగినది మరియు శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం మీకు తెలియజేయమని ది.07-01-2026నకు వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:07-01-2026

యస్. రామకృష్ణ,

పిటీషనరు తరపు అడ్వకేట్, బ్రాంచ్ : రేపల్లె

రహదారి నిర్మాణం పూర్తి

ఈనాడు కథనానికి స్పందన

గత వైకాపా పాలనలో గుంటూరు-బాపట్ల ప్రధాన రహదారిలో పొన్నూరు పురపాలక సంఘ కార్యాలయం నుంచి మండల పరిధి ములుకుదురు వరకు రహదారి గోతులమయంగా మారింది. రహదారి మరమ్మతులకు నిధులు మంజూరు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గతేడాది డిసెంబరులో రహదారి మరమ్మతులకు రూ.40 లక్షలు కేటాయించింది. సంక్రాంతి పండగ లోపు పనులు పూర్తి చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గుత్తేదారుడు పనులు చేపట్టకపోవడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో ఈ ఏడాది మార్చి 11న 'పనుల్లో జాప్యం.. ప్రయాణికులకు శాపం' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో రెండు నెలల కిందట జిల్లా ఉన్నతాధికారులు పొన్నూరు పురపాలక సంఘం నుంచి చింతలపూడి వరకు నూతన రహదారి నిర్మాణ పనులకు రూ.2 కోట్లు నిధులు మంజూరు చేసి.. ఆ నిధులతో రహదారి నిర్మాణ పనులను పూర్తి చేశారు. చింతలపూడి శివారు నుంచి ములుకుదురు వరకు రహదారిపై ఏర్పడిన గోతులకు మరమ్మతులు నిర్వహించారు. - **న్యూస్‌టుడే, పొన్నూరు**

వాహనాల భద్రత ప్రశ్నార్థకం..!

తెనాలి రైల్వే స్టేషన్ ప్రాంగణంలో నిలిపారిలా..

విజయవాడ-చెన్నై మార్గంలో కీలక జంక్షన్‌గా ఉన్న తెనాలి రైల్వే స్టేషన్‌లో వాహనాలకు భద్రత లేకుండా పోయింది. రైళ్లలో రాకపోకలు సాగించే ప్రయాణికులు తమ వాహనాలను ఆవరణలోని పార్కింగ్ కేంద్రం వద్ద నిర్ణీత రుసుము చెల్లించి నిలిపి ఉంచేవారు. దాంతో తగిన రక్షణ ఏర్పాట్లు ఉండేవి. అయితే సుమారు నెల రోజుల కిందట పార్కింగ్ కేంద్ర నిర్వాహకుడైన గుత్తేదారు వెళ్లిపోయారు. అప్పటి నుంచి వాహనాల పర్యవేక్షణ ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలో పోలీస్ కానిస్టేబుల్ వాహనంతో పాటు.. ఇతరుల వాహనాలు చోరీకి గురయ్యాయి. మరో వంక పట్టించుకునే వారు లేక.. క్రమశిక్షణ లోపించి ఎక్కడ పడితే అక్కడ నిలుపుతున్నారు. యావత్తు అంశాలపై ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రైల్వే అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని స్థానిక పర్యవేక్షక అధికారులు చెబుతున్నారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

ఆగండి.. చూసి వెళ్లండి

పట్టణ పరిధిలోని నిడుబ్రోలులో వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. వాహనాలు ఎదురెదురుగా వచ్చిన సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని చోదకులు భయపడుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, పొన్నూరు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి పట్టణ బస్టాండ్ నుంచి కాలువ కట్ట వెంబడి ప్రకాశం బజార్‌కు వెళ్లే ప్రాంతంలో మలుపు వద్ద వ్యర్థాల గుట్టలు పడి ఉంటున్నాయి. ఇక్కడ బహిరంగ మూత్ర విసర్జన చేస్తున్నారు. రాకపోకలు సాగించే వారికి చాలా ఇబ్బందిగా ఉంది. - **నరసింహారావు, తెనాలి** ✔ వ్యర్థాలను తొలగింపజేస్తాం. ఇతర సమస్యలనూ పరిష్కరిస్తాం. ? పట్టణ మారీసుపేట మఠం బజారులో వీధి దీపాలు వెలగడం లేదు. - **సౌజన్య, గంగానమ్మపేట** ✔ సత్వరం మరమ్మతులు చేయిస్తాం. - **రామఅప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్** – న్యూస్‌టుడే, తెనాలి టౌన్

? పొన్నూరు 28వ వార్డులో సిమెంటు రహదారి లేక ఇబ్బందులు పడుతున్నాం. నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కరించాలి. - **షేక్ రియాజ్, 28వ వార్డు** ✔నిధులు మంజూరు కాగానే రహదారి నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటాం. - **షేక్ హసీనా, సహాయ ఇంజినీరు** ? పొన్నూరులోని బాలాజీనగర్‌లో రెండు రోజులుగా చెత్తను తొలగించడం లేదు. - **కె.నవీన్‌కుమార్, బాలాజీనగర్** ✔ చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. - **పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి** – న్యూస్‌టుడే, పొన్నూరు

స్పందనకు వందనం.. ✦ తెనాలి రైతు బజార్లలో బోర్డుల మీది ధరల కంటే కొన్ని కూరగాయలకు అధిక ధరలు చెబుతున్నారని అందిన ఫిర్యాదు మేరకు రైతు బజార్ల పర్యవేక్షణాధికారి విక్రయదారులతో మాట్లాడారు. ఎవరైనా అలా అడిగితే ఫిర్యాదు చేయాలని బోర్డులు ఏర్పాటు చేశారు. ✦ తెనాలి గంగానమ్మపేట నుంచి నెహ్రూ రోడ్డుకు వెళ్లే రోడ్డులో వాహనాలు నిలిపి ఉంచడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందనే ఫిర్యాదుపై ట్రాఫిక్ పోలీసులు స్పందించి.. ఆ వాహనాలను తొలగింపజేశారు. – న్యూస్‌టుడే, తెనాలి టౌన్ ✦ పట్టణ పరిధి ముబారక్‌నగర్‌లోని మురుగు నీటి కాలువలో పేరుకున్న వ్యర్థాలను తొలగించడం లేదని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులతో పూడిక తీయించారు. ✦ పాత పొన్నూరులో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు. – న్యూస్‌టుడే, పొన్నూరు

ఏడుగురు జూదరుల అరెస్టు

పెదకాకాని, న్యూస్‌టుడే: జూదం ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నంబూరులోని పంచాయతీ కార్యాలయం వెనుక పాత భవనంలో కొందరు జూదం ఆడుతున్నట్లు సమాచారం అందింది. సిబ్బందితో వెళ్లి ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.5200 నగదు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడు..

మేడికొండూరు, న్యూస్‌టుడే: ఇంట్లో దొంగతనం చేసిన కేసులో నిందితుడ్ని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు డోకిపర్రుకు చెందిన సంకు స్వప్నకుమారి కుటుంబం కొన్నాళ్లుగా పేరేచర్లలో అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. ఈ నెల 6వ తేదీ ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా చోరీ జరిగింది. సుమారు రూ.1.10లక్షలు విలువ గల సొమ్ము మాయమైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పట్లో కేసు నమోదైంది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన యర్రారం షేక్ ఖాదర్ బాషా ఒక దొంగతనం కేసులో పోలీసులకు పట్టుబడ్డాడు. విచారించగా పేరేచర్లలో చోరీ చేసినట్లు అతడు ఒప్పుకొన్నాడు.

వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రత్తిపాడు(కాకుమాను): మండలంలోని ఈదులపాలెం వద్ద జాతీయ రహదారిపై గురువారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం జరిగినట్లు ఎస్సై నరహరి తెలిపారు. గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని చెప్పారు. మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు.

అఖండ హరేరామ సప్తాహ మహోత్సవం ప్రారంభం

నాగులపాడు(పెదనందిపాడు): నాగులపాడులోని శృంగేరి శారద పీఠపాలిత కోదండ రామాంజనేయస్వామి దేవాలయంలో గురువారం అఖండ హరేరామ తృతీయ సప్తాహ మహోత్సవం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. నగర సంకీర్తన, గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ మండపారాధన, ఇతర పూజలు వేదపండితులు నిర్వహించారు.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

తాడేపల్లి, న్యూస్‌టుడే: ? సీతానగరం నుంచి రేవేంద్రపాడు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వెంటనే పనులు పూర్తి చేయాలి. **-సాంబిరెడ్డి, మెల్లెంపూడి**

✔ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి సమస్య పరిష్కరిస్తాం. **- ఆర్‌అండ్‌బీ అధికారులు, మంగళగిరి.**

స్పందనలు: మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నూతక్కి గ్రామ చైతన్య నగర్‌లోని డ్రెయిన్ వ్యర్థాలతో పూడిపోయింది. సమస్యను స్థానికులు శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి పూడిక తీయించి.. బ్లీచింగ్ జల్లించారు.

మేడికొండూరు, న్యూస్‌టుడే: విశదల - మందపాడు రోడ్డులోని విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగి ప్రమాదకరంగా మారింది. స్థానికులు ఆ విషయాన్ని విద్యుత్తు శాఖ ఏఈ పుల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సిబ్బందితో స్తంభాన్ని సరిచేయించారు.

తాడికొండ, న్యూస్‌టుడే: మోతడక గ్రామంలోని తాగునీటి ట్యాంక్‌లో పాచి పట్టింది. సమస్యను స్థానికులు పంచాయతీ కార్యదర్శి అనిల్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి సిబ్బందితో ట్యాంక్‌ను శుభ్రం చేయించారు. క్లోరినేషన్ చేయించారు.

జనవరి 5న సంక్రాంతి సంబరాలు

పుల్లడిగుంట(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ జనవరి 5 నుంచి రెండు రోజుల పాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని వీటిని ప్రారంభిస్తారని కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు తెలిపారు. సాయంత్రం కొర్నెపాడులోని రైతునేస్తం ఫౌండేషన్‌ను ఆయన సందర్శిస్తారని నిర్వాహకులు తెలిపారు. అక్కడి సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని, చిరుధాన్యాల ఉప ఉత్పత్తులను పరిశీలిస్తారని చెప్పారు.

డొంక రోడ్లకు ఎప్పటికి మోక్షం..?

మేడికొండూరు, న్యూస్‌టుడే

మేడికొండూరు పరిధిలో ఇలా..

వివరాలిలా..

మండలం	డొంక రోడ్లు	దెబ్బతిన్నవి (కి.మీలలో)
మేడికొండూరు	27	24
ఫిరంగిపురం	35	50
తాడికొండ	50	50
తుళ్లూరు	10	06

పల్లెల్లో డొంక రోడ్లు అధ్వానంగా మారాయి. దీంతో రాకపోకలకు కర్షకులు ఇబ్బందులు పడుతున్నారు. వీరు పొలాలకు వెళ్లేందుకు, ఎరువులు, పంట ఉత్పత్తులు రవాణా చేసేందుకు ఈ రోడ్లే ఆధారం. అలాంటి కీలకమైన దారులను గత వైకాపా ప్రభుత్వ హయాంలో పట్టించుకున్న పాపన పోలేదు. ప్రస్తుతం రోడ్లు పాడైపోయి గుంతలమయంగా మారాయి. వర్షం కురిస్తే నీరు నిలిచి బురద మయంగా మారుతుంది. రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. దీంతో ఎరువులు, పంట ఉత్పత్తులు తరలించేందుకు నరకయాతన అనుభవిస్తున్నారు. ఏదైనా పొలం వద్దకు తీసుకెళ్లాల్సి వస్తే నెత్తిన పెట్టుకుని మోసుకుపోవాల్సి వస్తోంది. ఒక్కోసారి నడవడానికి కూడా దారి వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ దారుల్లో కూలీలు పనికి రావాలన్నా ఆలోచిస్తున్నారు. ఒక వేళ వచ్చినా రెట్టింపు కూలీలు అడుగుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మహిళలకు క్రిస్మస్ కానుక

చింతలపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా చింతలపూడి షెకినా ప్రార్థనా మందిరంలోని మహిళలకు విశ్రాంత ఉపాధ్యాయుడు వెలివెల కృష్ణారావు సమకూర్చిన చీరలను కూటమి నాయకులు గురువారం పంపిణీ చేశారు. పాస్టర్ ఎం.ఐజయ్య ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ ప్రార్థనల్లో తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, జనసేన నాయకుడు తిరుమలశెట్టి కొండలరావు, రంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగ సందర్భంగా గురువారం పెదనందిపాడు మండలం నాగులపాడు చర్చిలో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘానికి చెందిన వివిధ శాఖల ఉద్యోగులు 220 మందికి దుప్పట్లను పంపిణీ చేశారు ఆ సంఘ అధ్యక్షుడు డాక్టర్ ఆనందప్రకాష్, సభ్యులు బుల్లెయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగులపాడులో వృద్ధులకు దుప్పట్లు అందజేస్తున్న ఉద్యోగులు

సీఎం సహాయ నిధితో భరోసా

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పెదవడ్లపూడికి చెందిన దాసరి కృష్ణకుమారికి నారా లోకేశ్ చొరవతో ఎల్‌వోసీ చెక్కును మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ గురువారం రూ. 6,75,300 విలువైన ఎల్‌వోసీ చెక్కును అందజేశారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు యేళ్ల శివరామయ్య, మాదల రమేష్ బాబు, చింతల ఏడుకొండలు, కంచర్ల బద్రి, షేక్ ఖాసి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న జవ్వాది కిరణ్‌చంద్

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 పోటీలు భోగి ఎస్టేట్స్‌లో ఐదో రోజు గురువారం కోలాహలంగా జరిగాయి. క్రిస్మస్ కావడంలో రెండు మ్యాచ్‌లు మాత్రమే నిర్వహించారు. లెజెండ్స్ లెవెన్ వర్సెస్ సంజయ్ సీసీ మధ్య జరిగిన మ్యాచ్‌లో సంజయ్ సీసీ జట్టు, క్లాసిక్ లెవెన్ జట్టుపై వైడ్ బాల్ వారియర్స్ విజయం సాధించాయి. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ రూ. 3000 నగదు అందజేశారు.

కాసులు కురిపిస్తున్న క్యాలీఫ్లవర్

మంచికలపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: క్యాలీఫ్లవర్ కాసులు కురిపిస్తోంది. ఎకరాకు పెట్టుబడి రూ. 50 వేలు నుంచి రూ. 60 వేలు అవుతుండగా ప్రస్తుతం కొనుగోలుదారులు ఎకరం పంటను రూ. లక్ష నుంచి రూ.1.2 లక్షలకు కొంటున్నారు. దుగ్గిరాల మండలం మంచికలపూడి, కంఠంరాజుకొండూరు, మంగళగిరి మండలం పెదవడ్లపూడి, చినవడ్లపూడి, నూతక్కి తదితర గ్రామాల్లో క్యాలీఫ్లవర్ సాగవుతోంది.

క్యాలీఫ్లవర్ దిగుబడిని మార్కెట్‌కు తరలిస్తున్న రైతు

హరేరామ సప్తాహ మహోత్సవం ప్రారంభం

నాగులపాడు(పెదనందిపాడు) న్యూస్‌టుడే: నాగులపాడులోని శృంగేరి శారద పీఠపాలిత కోదండ రామాంజనేయస్వామి దేవాలయంలో గురువారం అఖండ హరేరామ తృతీయ సప్తాహ మహోత్సవం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. నగర సంకీర్తన, గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ మండపారాధన, ఇతర పూజలు వేదపండితులు నిర్వహించారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర భజనమండలి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

నగర సంకీర్తన చేస్తున్న భక్తులు

దుగ్గిరాల చర్చిలో ప్రార్థనకు హాజరైన భక్తులు

ప్రసంగిస్తున్న పాస్టర్

చినకాకానిలో..

పెదనందిపాడు: చర్చిలో ప్రార్థనలు చేస్తున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు, తదితరులు

క్రీస్తు మార్గం అనుసరణీయం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మానవాళికి ప్రేమ, శాంతి, కరుణలను బోధించిన క్రీసు మార్గం అనుసరణీయమని దైవ జనులు పేర్కొన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా గురువారం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. విశ్వాసులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఊరేగింపులు జరిగాయి. ★ పెదనందిపాడు లూథరన్ చర్చిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలసి ప్రార్థనలు నిర్వహించారు. పారిశ్రామికవేత్తలు కృష్ణమూర్తి, రాఘవయ్య, చర్చి సంఘ పెద్దలు సుధాకర్, మోహనరావు, రవి, రాజబాబు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వాక్యోపదేశం చేస్తున్న గుంటూరు పీఠాధిపతి బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య

మేడికొండూరు: ఫిరంగిపురం బాలయేసు కెథడ్రల్ దేవాలయంలో బుధవారం రాత్రి గుంటూరు పీఠాధిపతి బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య ఆధ్వర్యంలో జాగరణ, దివ్యపూజాబలి నిర్వహించారు. అనంతరం గురువారం తెల్లవారుజామున విచారణ క్రైస్తవుల కొరకు దివ్యపూజాబలి, ఉదయం కొవ్వొత్తుల సమర్పణ జరిగాయి. రాత్రి తేరు ఉత్సవం కనులపండువగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విశ్వాసులు కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు.

వట్టిచెరుకూరు: బేరాకాచర్చి ఆధ్వర్యంలో..

వట్టిచెరుకూరు: పుల్లడిగుంట సీతామహాలక్ష్మి అన్న క్యాంటీన్‌లో..

తుళ్లూరు: ఉద్దండరాయునిపాలెంలో ఊరేగింపు

NOTICE

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION):: REPALLE

I.P No: 4 / 2025

BETWEEN :
Tummala Madhavi Latha ...Petitioner
And
Guntupalli Srinivasa Rao & 5 Others ...Respondents

To,
R-1: Guntupalli Srinivasa Rao,S/o. Guntupalli Naga Bhushanam,R/o. D.No.04-118,KornePadu(V),Vattich erukuru(M), Korena Padu (P.O), Guntur (Dt.), Andhara Pradesh-522017.
R-4: Ponakala Ramakrishna, S/o. Samba Siva Rao, R/o.D.No:1-62, Sivalayam Bazar, bank back side, Yanamadala, Pratipadu(M),Guntur (Dt.), Andhra Pradesh-522019.
R-5: Cherukuri Ashok Kumar, S/o. Ranga Rao, R/o.D.No.15-3, Vengalaya Palem, Guntur(Dt), Andhra Pradesh-522005.

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుచూ దాఖలు చేసిన పిటిషనులో రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించడం జరిగినది మరియు శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం మీకు తెలియజేయమని **ది.07-01-2026**నకు వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:07-01-2026

యస్. రామకృష్ణ,
పిటీషనరు తరపు అడ్వకేట్, బ్రాంచ్ : రేపల్లె

వామ్మో.. కొండ రాళ్లు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్డు పటిష్ఠ రక్షణ చర్యలు కరవయ్యాయి. ఈ మార్గంలో తరచూ కొండ రాళ్లు జారిపడుతున్నాయి. కొండ వెంబడి రిటైనింగ్ వాల్ నిర్మించాలని భక్తులు కోరుతున్నారు. కొంతమంది వేగంగా వాహనాలతో దూసుకువస్తున్నారని, స్పీడ్ లిమిట్ బోర్డులు, మలుపుల వద్ద మిర్రర్లు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. కొండపై కార్లు పార్కింగ్ చేసే ప్రదేశంలో మురుగు నీరు నిలిచి దుర్వాసన వ్యాపిస్తోందని పలువురు చెబుతున్నారు. సంబధిత అధికారులు స్పందించి ఎగువ సన్నిధిలో సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి సునీల్‌ను వివరణ కోరగా రూ. 2.70 కోట్లతో టెండర్లు పిలిచామని, సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ సివిల్ ఇంజినీర్ (విజయవాడ) వారితో సర్వే చేయించినట్లు తెలిపారు. రాళ్లు జారిపడకుండా నెట్ ఏర్పాటు చేస్తామని, కొండ మట్టిని పరీక్షలకు పంపామని, ఆయన పనులు 2026 ఫిబ్రవరిలో మొదలుపెడతామని తెలిపారు.

జారిపడుతున్న రాళ్లు

కొండపైన స్తంభించిన మురుగునీరు

క్యాలెండర్ ఆవిష్కరణ

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి పట్టణ పరిధిలో శాంతిదూత మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సైమన్ మెమోరియల్ ప్రేయర్ హాల్‌లో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఇందిరానగర్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పి. అనూష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను మినిస్ట్రీస్ ప్రతినిధి కె. కవిత సత్కరించారు. నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

కార్యవర్గంలో చోటుపై హర్షం

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: తెదేపా పార్లమెంటరీ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శిగా చిలువూరుకు చెందిన మేళం ఆనంద్ మోహన్ నియమితులయ్యారు. తనకు ఈ అవకాశం కల్పించిన అధిష్ఠానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ముట్లూరు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: తెదేపా జిల్లా పార్లమెంటరీ కమిటీ అధికార ప్రతినిధిగా వట్టిచెరుకూరు మండలం ముట్లూరు గ్రామానికి చెందిన వీరిశెట్టి జగన్‌మోహన్‌రావును నియమితులయ్యారు. గతంలోనూ జిల్లా స్థాయిలో ఆయన పలు పదవులు నిర్వహించారు. తనకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు, ఎంపీ పెమ్మసాని, ఎమ్మెల్యే రామాంజనేయులుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 1985 నుంచి ఆయన తెదేపాలో కొనసాగుతున్నారు.

మట్టి కుప్పలు.. ప్రజల తిప్పలు

గుత్తేదారులు తమ పనులు జరిగితే చాలు ప్రజలకు ఇబ్బంది ఎదురైనా, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగినా తమకు సంబంధంలేదన్న రీతిన వ్యవహరిస్తున్నారు. కర్నూలు- గుంటూరు జాతీయ రహదారి నల్లపాడు రోడ్డులోని తిరుమల కోల్డ్ స్టోరేజి వద్ద నిల్వ చేసిన మట్టికుప్పలు ప్రమాదకరంగా ఉన్నాయి. దీని వల్ల వాహనాలకు ఆటకం కలుగుతోంది. ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు, కార్లు వేల సంఖ్యలో ఇటుగా నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. హౌసింగ్ బోర్డు నుంచి నల్లపాడు వరకు ప్రధాన మురుగు కాల్వ నిర్మాణం చేపట్టిన గుత్తేదారుడి నిర్లక్ష్యానికి రహదారిపై పోసిన మట్టి కుప్పలు నిదర్శనం. వాహనాలు ఓవర్ టేక్ చేసే సమయంలో రహదారిపై ఇవి అడ్డుగా ఉండటంతో ముందు వెళ్లే వాహనాలను అధిగమించే క్రమంలో రెండు రోజుల వ్యవధిలో మూడు ద్విచక్రవాహనాలు ప్రమాదానికి గురయ్యాయని స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై మట్టి కుప్పలు తొలగించేలా చర్యలు ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గుంటూరు రూరల్**

మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: చినకాకాని గ్రామ పరిధిలోని ఎన్‌ఆర్‌ఐ జంక్షన్ వద్ద గురువారం మంగళగిరి రూరల్ ఎస్.ఐ చిరుమామిళ్ల వెంకట్ ఆదేశాల మేరకు నూతన ఎస్.ఐలు సురేష్, హరికృష్ణ, రవితేజ 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులకు మాదక ద్రవ్యాల వినియోగంతో అనర్థాలను వివరించి ప్రతిజ్ఞ చేయించారు. సిబ్బంది రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: యువత డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని గుంటూరు సౌత్ డీఎస్పీ భానోదయ అన్నారు. రూరల్ మండలం అడవి తక్కెళ్లపాడులోని టిడ్కో గృహ సముదాయంలో గురువారం రాత్రి మాదకద్రవ్యాలపై వీడియోల ద్వారా అవగాహన కల్పించి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కొవ్వొత్తులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసినా, వినియోగించినా కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. నల్లపాడు ఎస్సైలు శిరీష, మహేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అడవితక్కెళ్లపాడులో కొవ్వొత్తుల ప్రదర్శనలో డీఎస్పీ భానోదయ, ఎస్సైలు, మహిళలు

మేడికొండూరు, న్యూస్‌టుడే: మేడికొండూరులో ఎస్‌ఐ సుబ్బారావు మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాల వాడకం అనర్థాలకు దారి తీస్తుందన్నారు. అమ్మినా, వాడినా చట్టరీత్యానేరమన్నారు. సీఐ నాగూర్‌మీరా సాహెబ్ ఆధ్వర్యంలో 'సంకల్పం' కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

చినకాకానిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్.ఐ సురేష్, హరికృష్ణ, రవితేజ

రాజధానికి తరలిన భాజపా శ్రేణులు

మేడికొండూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి వెంకటపాలెంలో గురువారం జరిగిన దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణకు ప్రజలు తరలివెళ్లారు. జిల్లా భాజపా ట్రెజరర్ ఆమతి వెంకరటరమణ, మండలాధ్యక్షుడు బాషా, కార్యకర్తలు ఆయా పనులు పర్యవేక్షించారు.

దుగ్గిరాల, న్యూస్‌టుడే: వెంకటపాలెంలో జరిగిన మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు దుగ్గిరాల నుంచి భాజపా నాయకులు, కార్యకర్తలు గురువారం తరలి వెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు అడపా వెంకట్రావ్ ఆధ్వర్యంలో కొంగర జోగేంద్రప్రసాద్, బీఎస్ఆర్, కొండపనేని రవీంద్రరావు, చుండూరు ఉమామహేశ్వరరావు తదితరులు వెళ్లారు.

దుగ్గిరాల నుంచి బయలుదేరుతూ..

మేడికొండూరులో...

27న అఖండ-2 విజయోత్సవ సంబరాలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరులో 27న అఖండ-2 చిత్ర విజయోత్సవం నిర్వహించనున్నట్లు బాలయ్య యువసేన అధ్యక్షుడు నెలకుదిటి చందు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను స్థానిక తులసి థియేటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేకు కోసి.. అభిమానులతో సినిమాను వీక్షిస్తారని ఆయన చెప్పారు.

గోపాలకృష్ణయ్య వర్ధంతి

ముట్లూరు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: ముట్లూరు గ్రామంలో దివంగత కళాకారుడు మేడికొండూరు గోపాలకృష్ణయ్య వర్ధంతిని ఆయన అభిమానులు నిర్వహించారు. శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సహచర కళాకారులు ఆయన జ్ఞాపకార్థం భజనలు చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: నగరంలో పనులు దొరక్కపోవడంతో యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన నెల్లూరు నగరంలో చోటు చేసుకుంది. సంతపేట పోలీసుల కథనం మేరకు.. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం వడ్డేశ్వరం గ్రామానికి చెందిన అమీర్ వలి బేల్దారీ పనులు చేస్తుంటారు. అక్కడ పనులు లేకపోవడంతో మూడు రోజుల క్రితం నెల్లూరుకు వచ్చారు. నగరంలో తిరిగినా ఎవరూ పని ఇవ్వలేదు. దీంతో మనస్తాపం చెంది గురువారం స్థానిక కనకమహల్ సెంటరు వద్ద చిన్న కత్తితో మెడ, కడుపు భాగాల్లో కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అపస్మారక స్థితికి చేరి పడిపోవడంతో స్థానికులు గుర్తించి డయల్ 112కు సమాచారం అందించారు. సంతపేట పోలీసులు వచ్చి జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి నిలకడగా ఉందని, ప్రాణాపాయం లేదని ఇన్‌స్పెక్టర్ వైవీ సోమయ్య తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రత్తిపాడు(కాకుమాను):ఈదులపాలెం వద్ద జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగినట్లు ఎస్సై నరహరి తెలిపారు. గుర్తు తెలియని వాహనం గుర్తు తెలియని వ్యక్తి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

స్కూటీ దగ్ధం

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తూ మంటలు వచ్చి స్కూటీ కాలిపోయిన ఘటన గురువారం విజయవాడ పశ్చిమ బైపాస్ వంతెనపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజధాని గ్రామం ఉద్దండరాయునిపాలెం గ్రామానికి చెందిన విజయకుమార్ ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి నుంచి స్కూటీపై గడ్డిమోపు తీసుకు వస్తున్నారు. ఆ సమయంలో గడ్డి సైలెన్సర్‌పై పడటంతో ఆ వేడికి ఒక్కసారిగా మంటలు వ్యాపించి వాహనం పూర్తిగా దగ్ధమైంది. బండిపై ఉన్న ఆయన స్కూటీని వదిలేసి పక్కకు వచ్చేయడంతో ప్రమాదం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారని పోలీసులు తెలిపారు.

నులకపేటలో చోరీ

తాడేపల్లి: నులకపేటలో తెల్లవారుజామున ఓ ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆనంద్ తన కుటుంబ సభ్యులతో కలిసి రాత్రి 11:30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా ప్రార్థనకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి వెనుక తలుపు పగలగొట్టి లోనికి ప్రవేశించిన దుండగులు బీరువాలోని రూ.2 లక్షలు నగదు అపహరించుకుపోయారు. బాధితుడు వెంటనే 112కు ఫోన్‌చేసి సమాచారం అందించారు. రాత్రి గస్తీలో ఉన్న పోలీసులు ఘటనా ప్రదేశానికి చేరుకుని విచారణ చేపట్టారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

మేడికొండూరు: ఇంట్లో దొంగతనం చేసిన కేసులో నిందితుడ్ని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు డోకిపర్రుకు చెందిన సంకు స్వప్నకుమారి కుటుంబం కొన్నాళ్లుగా పేరేచర్లలో అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. ఈ నెల 6వ తేదీ ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా చోరీ జరిగింది. సుమారు రూ. 1.10లక్షలు విలువ గల సొమ్ము మాయమైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పట్లో కేసు నమోదైంది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన యర్రారం షేక్ ఖాదర్ బాషా ఒక దొంగతనం కేసులో పోలీసులకు పట్టుబడ్డాడు. విచారించగా పేరేచర్లలో చోరీ చేసినట్లు అతడు ఒప్పుకొన్నాడు. బుధవారం అరెస్టు చేసి గుంటూరు కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించారని పోలీసులు తెలిపారు.

ప్రకటన

నా క్లయింట్ The Chief Manager, State Bank of India, SME Patamata Branch, Vijayawada వారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

"PVR BHAVISHYAHILLS" (Reg No. 317/2024) (PAN: ABGFP2893P) తరపున మేనేజింగ్ పార్ట్‌నర్ : తుమ్మల (లేటు) ఉదయ భాస్కరరావు గారి కుమారుడు తుమ్మల వంశీకృష్ణ గారు

(1) 1. బచ్చు వెంకటేశ్వరరావు గారి కుమారుడు బచ్చు వెంకట శివజ్యోతి నాగమల్లేశ్వరరావు గారు 2. బచ్చు వెంకట శివజ్యోతి నాగమల్లేశ్వరరావు గారి కుమారుడు బచ్చు పవన్ కుమార్ గారు, 3. బచ్చు వెంకట శివజ్యోతి నాగమల్లేశ్వరరావు గారి కుమారుడు బచ్చు అనిల్ కుమార్ గారలున్నూ కలిసి డెవలప్‌మెంట్ అగ్రిమెంటు కం-జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజును ది. 02-01-2025వ తేదీన వ్రాయించుకొని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకము, దస్తావేజు నెం. 94/2025 దుగా యున్నూ,

(2) 1. బచ్చు వెంకటేశ్వరరావు గారి కుమారుడు బచ్చు నాగేశ్వరరావు గారు, 2. బచ్చు నాగేశ్వరరావు గారి భార్య బచ్చు సాయి వెంకట కల్పన జ్యోతిర్మయి గారు, 3. బచ్చు నాగేశ్వరరావు గారి కుమార్తె బచ్చు సుగుణశ్రీ గారు, 4. బచ్చు నాగేశ్వరరావు గారి కుమార్తె బచ్చు లోహిత గారలున్నూ కలిసి డెవలప్‌మెంటు ఎగ్రిమెంటు కం-జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజును ది. 02-01-2025వ తేదీన వ్రాయించుకొని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకము, దస్తావేజు నెం. 95/2025రుగా యున్నూ,

(3) బచ్చు లక్ష్మీనారాయణ గారి కుమారుడు బచ్చు తిరుమలరావు గారున్నూ కలిసి డెవలప్‌మెంటు ఎగ్రిమెంటు కం-జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజును ది. 02-01-2025వ తేదీన వ్రాయించుకొని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకము, దస్తావేజు నెం. 96/2025రుగా యున్నూ,

(4) బచ్చు వీర వెంకట సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్రహ్మణ్యం గారి కుమారుడు బచ్చు వెంకట శైలేంద్ర గారున్నూ కలిసి డెవలప్‌మెంటు ఎగ్రిమెంటు కం-జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజును ది.02-01-2025వ తేదీన వ్రాయించుకొని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకము, దస్తావేజు నెం. 92/2025రుగా యున్నూ,

(5) గొట్టిపాటి శ్రీరాములు గారి కుమారుడు గొట్టిపాటి వెంకటేశ్వరరావు గారు, 11. గొట్టిపాటి శ్రీరాములు గారి కుమారుడు గొట్టిపాటి రామకృష్ణ గారలున్నూ కలిసి డెవలప్‌మెంటు ఎగ్రిమెంటు కం-జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజును ది.22-01-2025వ తేదీన వ్రాయించుకొని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకము, దస్తావేజు నెం. 982/2025రుగా యున్నూ,

(6) దండమూడి పాపయ్య గారి కుమారుడు దండమూడి సత్యశీల వీర విజయ భాస్కరరావు గారున్నూ కలిసి డెవలప్‌మెంటు ఎగ్రిమెంటు కం-జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజును ది. 27-01-2025వ తేదీన వ్రాయించుకొని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకము, దస్తావేజు నెం. 1368/2025రుగా యున్నూ,

(7) ద్రాక్షారాం ఆనందరావు గారి కుమారుడు ద్రాక్షారాం సురేష్ బాబు గారున్నూ కలిసి డెవలప్‌మెంటు ఎగ్రిమెంటు కం-జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజును ది. 22-01-2025వ తేదీన వ్రాయించుకొని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకము, దస్తావేజు నెం. 980/2025రుగా యున్నూ,

(8) కాట్రగడ్డ సాంబశివరావు గారి కుమారుడు కాట్రగడ్డ వీర వసంతరావు గారున్నూ కలిసి డెవలప్‌మెంటు ఎగ్రిమెంటు కం-జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజును ది. 23-01-2025వ తేదీన వ్రాయించుకొని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకము, దస్తావేజు నెం. 1073/2025రుగా యున్నూ,

(9) గుండిమెడ (లేటు) కృష్ణమూర్తి గారి కుమారుడు గుండిమెడ శ్రీశైల మల్లిఖార్జునరావు గారున్నూ కలిసి డెవలప్‌మెంటు ఎగ్రిమెంటు కం-జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజును ది. 02-01-2025వ తేదీన వ్రాయించుకొని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకము, దస్తావేజు నెం. 93/2025రుగా యున్నూ,

(9) పులివర్తి హనుమంతరావు గారి కుమారుడు పులివర్తి శ్రీనివాసరావు గారున్నూ కలిసి డెవలప్‌మెంటు ఎగ్రిమెంటు కం-జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజును ది. 23-01-2025వ తేదీన వ్రాయించుకొని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకము, దస్తావేజు నెం.1072/2025 రుగా పై తెలిపిన వారలతో దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో పి.వి.ఆర్. భవిష్య హిల్స్ అను పేరుతో అపార్టుమెంటు నిర్మించదలచి 16 మందితో కలసి ది.03-09-2025వ తేదీన డెవలప్‌మెంటు ఎగ్రిమెంటు కం జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజులు అన్నిటికి కలిపి ఆనగా చ.గ. 27,636.40లకు ఒక సప్లిమెంటరీ దస్తావేజును వ్రాయించుకొని దానిని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం 13631/2025రుగా రిజిస్టరు చేసుకొని దర్శిలా నా క్లయింటు బ్యాంక్ నందు ప్రాజెక్టు లోను కోసం దరఖాస్తు చేసి ఉన్నారు. సదరు లోనుకు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని హామీగా ఉంచుటకు ఆమోదం తెలిపినారు.

యీ దిగువ షెడ్యూలు ఆస్తి పై తెలిపిన 16 మందికి వివిధ దస్తావేజుల ద్వారా సంక్రమించి వారికే మాత్రము సర్వ సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవించుచున్నారని తెలియజేసినారు.

కావున యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి యందు ఎవరికి అయిననూ చెల్లదగు కోర్టు వారి జప్తులు కానీ, మరి ఏమైనా క్రయములు కానీ, వారసత్వ హక్కులు గానీ, తనఖా హక్కులు కానీ, సరిహద్దు గొడవలు కానీ, మనోవర్తి బాకీలు గానీ మరి ఏవిధమైన హక్కులు కానీ ఉన్న యెడల ఈ దిగువ తెలిపిన చిరునామాకు అభ్యంతరములును యీ తేదీ నుండి ఏడు (7) రోజులలోపు తిరుగు రశీదు ద్వారా తెలియజేయవలెను. లేని యెడల నా క్లయింటు బ్యాంక్ పరిగణనలోకి తీసుకొనజాలదు.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి పరిధిలోని, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, తాడేపల్లి మండలం, కొలనుకొండ గ్రామ పంచాయితీ ఏరియాలో చేరినటువంటిన్నీ, కొలనుకొండ గ్రామ రీ.సర్వే నెం. 84/1ఎ, 84/1బి, 84/2ఎ, 84/2బి, 84/3, 84/4ఎ, 84/4బి, 84/5, 84/6ఎ, 84/6బి, 84/6సి, 84/7ఎ, 84/7బి, 84/7సి, 84/8, 84/9ఎ, 84/9బి, 84/9సి, 84/10ఎ, 84/10బి, 84/10సి ర్లు దాఖలా చ.గ. 27,636.40ల స్థిరాస్తికి **హద్దులు: తూర్పు:** మాదుటి గార్డెన్స్ లే అవుట్ దాఖలా ఓపెన్ స్పేస్ కొంత, రోడ్డు కొంత, ఉత్తరపు ఆస్తి కొంత, **దక్షిణం:** అ. 9.0లు వెడల్పు గల కాలువ, **పడమర:** పంట కాలువ, **ఉత్తరం:** కె.డి.యమ్. హైట్స్ అపార్టుమెంటు వారి అస్తి కొంత, రోడ్డు కొంత. యీ హద్దుల మధ్య చ.గ. 27,636.40లు లేక చ.మీ. 23,106.79 ల స్థిరాస్తి నివేశన స్థలము.

ఇట్లు: **B.V.Satish,** Advocate, D.No.40-7-28, 1st Floor, Behind South Indian Bank, Gokaraju Street, Mogalrajapuram, Vijayawada-520010, Mob: 93939 92979, 92904 26012.
Vijayawada, Dt: 25-12-2025.

(c) eenadu

గుంటూరు తూర్పు

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 47, వంగ 19, బెండ 34, పచ్చిమిర్చి 37, కాకర 30, క్యారెట్ 29, క్యాబేజి 24, బీర 32, దొండ 39, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుడు 48, దోస 36, పొట్ల 38, చామదుంప 24, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర 20, కొత్తిమీర 20, బీట్‌రూట్ 26, కీర 35, క్యాప్సికం 55, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 79, సొర 15, అరటి 8. - న్యూస్‌టుడే, పట్నంబజారు

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

మంగళగిరి గ్రామీణం: మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 పోటీలు బోగి ఎస్టేట్‌లో గురువారం కోలాహలంగా జరిగాయి. లెజెండ్స్ లెవెన్ వర్సెస్ సంజయ్ సీనీ మధ్య జరిగిన మ్యాచ్‌లో సంజయ్ సీనీ జట్టు, ఫ్యాక్ లెవెన్ జట్టుపై వైట్ బాల్ వారియర్స్ విజయం సాధించాయి.

జీఎంసీ పాలకవర్గం సాధారణ సమావేశం రేపు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పాలకవర్గం సాధారణ సమావేశం శనివారం కౌన్సిల్ హాల్‌లో జరగనుంది. మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశంలో డివిజన్లలో నెలకొన్న స్థానిక సమస్యలతోపాటు అభివృద్ధి పనులపై చర్చించనున్నారు. జీఎంసీ పరిధిలోని మరో 11 గ్రామాలను విలీనం చేయాలన్న ప్రతిపాదనపై ఇటీవల మేయర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి సభ్యుల అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నారు. ఆ ప్రతిపాదనపై మరోమారు కౌన్సిల్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. జాతీయ రహదారి పక్కగా 53 ఎకరాల సువిశాల స్థలంలో ఉన్న మానస సరోవరం శిథిలావస్థలో ఉన్నందున దానికి పూర్వ వైభవం తెచ్చేలా చేపట్టనున్న కార్యాచరణ, శంకర్‌విలాస్ ఆర్వోబీ అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలు సమావేశంలో చర్చకు రానున్నాయి. నగరంలో అనుమతి లేని ప్రకటన బోర్డులపై పట్టణ ప్రణాళిక విభాగం తీసుకున్న చర్యలు, గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతుండడంపైనా చర్చ జరిగే అవకాశం ఉంది. గడ్డిపాడు చెరువును వాకింగ్ ట్రాక్‌గా అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనలు, గోరంట్ల అమృత్ తాగునీటి పథకం పూర్తితో, వజ్రాలవారి కార్యక్రమం వెల్నెస్ సెంటర్ స్థలంలో పార్కు అభివృద్ధి, వాకింగ్‌ట్రాక్ పనులు, రెడ్ ట్యాంక్ దుకాణ సముదాయ అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
94406 38515, 80085 73097

★ ఆదిత్యనగర్ ప్రధాన రోడ్డులో చెత్త కుప్పలను తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు నరసింహారావు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో ట్రాక్టర్ పంపి చెత్తకుప్పలు తీయించి డంపింగ్ యార్డుకు తరలించారు.

★ గుంటూరువారితోట 5వ లైన్ సైడు కాలువల్లో పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని, దోమల వ్యాప్తి అధికంగా ఉంటోందని స్థానికుడు వేణు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పూడికలు తీయించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

వాజ్‌పేయీ సేవలు మరువలేనివి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని వాజ్‌పేయీ దేశానికి అందించిన సేవలు మరువలేమని పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో తలపెట్టిన వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు పశ్చిమ నియోజకవర్గం నుంచి భారీగా కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. అక్కడకు పయనమైన వాహనాలను ఆమె గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ వాజ్‌పేయీ ప్రధాన మంత్రిగా మాత్రమే కాకుండా సామాజిక సంస్కర్తగా, రచయితగా దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. ఆయన గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవాలు

రామావతారంలో స్వామి కల్యాణోత్సవం

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల అన్నపూర్ణనగర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో దశావతార కల్యాణ మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం రామావతారంలో స్వామివారికి కల్యాణోత్సవం జరిపారు. ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవం కనులపండువగా సాగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కంచర్ల ఆంజనేయులు, అధ్యక్షుడు యర్రంశెట్టి వేణుగోపాల్, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

హాజరైన భక్తులు

ఈసారైనా తరలిస్తారా.. మధ్యలో వదిలేస్తారా..

నగరంలో రోడ్లపై అడ్డదిడ్డంగా ఆవులు

గోరంట్ల, నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరంలోని పలు ప్రధాన రహదారులపై పశువుల సంచారం ఎక్కువగా ఉంటుంది. అసలే శంకర్ విలాస్ పైవంతెన నిర్మాణం నేపథ్యంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఈ క్రమంలో రోడ్లపైనే అడ్డంగా ఆవులు నిల్చిపోయి ఉండడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండే సమయాల్లో అయితే రోడ్లపై పశువులు అడ్డుగా నిలబడి వాహనచోదకులు హారన్లు కొట్టినా కూడా పక్కకు తప్పించుకోలేని పరిస్థితి ఉంటోంది. కొన్నిసార్లు రోడ్డు మధ్యలో కూర్చున్న ఆవులను తప్పించబోయి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మరికొన్ని సందర్భాల్లో ఎదురు తిరుగుతున్నాయని వాపోతున్నారు.

☛ నగరంలో నుంచి ఆవులను వెంగాయపాలెంలో నగరపాలక సంస్థ గోశాలకు తరలించాలని పాలకవర్గం నిర్ణయించినా.. ఆ ఆదేశాలు అమలు కావడం లేదు. దీంతో నగరంలో రోడ్లపై ఆవుల సంచారం నానాటికీ ఇబ్బందికరంగా మారింది. పలు సందర్భాల్లో అవి రోడ్లపైనే వాటిని తగులుకుని ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు నగరంలో ఎక్కువగా సంచరిస్తున్న ఆవులను ఒకచోటుకు చేర్చి వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని నగరంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చోదకులు, ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం నగరంలోని ఆవులను వెంగాయపాలెం గోశాలకు తరలించే కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే పూర్తిగా ఆవులను తరలిస్తారా లేదా అనేది వేచి చూడాలి.

దొండకోడ్డులో వాహనాల రాకపోకలకు అడ్డుగా రోడ్డుపై నిలిచిన ఆవులు

పోటీ పడుతుండడం చోదకులకు మాత్రమే కాదు స్థానికులకు కూడా భయాందోళనలకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ఎక్కడెక్కడంటే..

ముజ్జుగూడెం, అరండల్‌పేట, దొంకరోడ్డు, మూడు వంతెనల వద్ద, లక్ష్మీపురం, అమరావతి రోడ్డు, బృందావనగార్డెన్స్, గుజ్జనగుండ్ల, పట్టాభిపురం తదితర ప్రాంతాల్లో ఆవుల సంచారం ఎక్కువగా ఉంటోంది. అవి రోడ్లపై పడుకున్న సమయంలో చోదకులు వాటిని గమనించక

మూడు బృందాలతో తరలింపునకు చర్యలు

నగరం, శివారు ప్రాంతాలలోనూ ఆవులను పెంచుకుంటున్న రైతులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశాం. వారు తీసుకెళ్లకపోతే వాటిని వెంగాయపాలెంలోని గోశాలకు తరలిస్తాం. నగరంలో రోడ్లపై ఉంటున్న పశువులను తరలించేందుకు మూడు బృందాలు ఏర్పాటు చేశాం. తొలుత ప్రధాన రోడ్లపై తిరుగుతున్న వాటిని తీసుకెళ్తున్నాం. క్రమంగా అన్నింటినీ గోశాలకు తరలించేందుకు చర్యలు చేపడతాం.

- లక్ష్మీనారాయణ, ఎంహెచ్‌వో

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణే లక్ష్యం

గోరంట్ల, న్యూస్‌టుడే: జిల్లాలోని అంజుమన్ ఏ ఇస్లామియా, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణే లక్ష్యమని వైకాపా నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్ తెలిపారు. బస్టాండ్ సమీపంలోని పార్టీ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలు, నాయకులతో గురువారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా నూరి ఫాతిమా, గులాం రసూల్ మాట్లాడుతూ ఇటీవల చినకాకానిలో అంజుమన్ ఏ ఇస్లామియాకు చెందిన 71.57 ఎకరాల భూమిని ఐటీ పార్క్ కోసం పన్నుతున్న కుట్రలను అడ్డుకునేందుకు జేఏసీ ఏర్పాటుకు సిద్ధం కావాలన్నారు. అంజుమన్ ఆస్తుల పరిరక్షణకు ఎంతటి దూరమైనా వెళ్లేందుకు ముస్లిం సంఘాలు, మత పెద్దలు, పూర్వ అంజుమన్ కమిటీ సభ్యులంతా ఏకం కావాలన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసేందుకు ముస్లిం పార్టీలకతీతంగా కలిసి రావాలన్నారు. సమావేశంలో ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు, హైకోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉద్యానవనాల్లో సమస్యల తిష్ఠ

ప్రజలకు ఆహ్లాదం కరవు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే

ఉరుకుల పరుగుల జీవితంలో కాస్త ఖాళీ సమయం దొరికితే సేద తీరేందుకు అనువైన ప్రాంతం కోసం ప్రజలు వెతుకుతుంటారు. ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన పార్కులు సమీపంలో ఉంటే.. ఎంతో ఆనందపడతారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని కొన్ని పార్కులు ఆహ్లాదకరంగా ఉన్నా.. మరికొన్ని చిట్టడవులను తలపిస్తున్నాయి. దీంతో నగర ప్రజలకు ఆహ్లాదం కరవైంది. దీనికి తోడు కొన్ని పార్కుల్లో తుప్పలు పెరిగి విష సర్పాలకు నిలయాలుగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా..

నగరంలోని కొన్ని ఉద్యానవనాల్లో విద్యుత్తు దీపాలు లేక రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయి. మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వానంగా ఉండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమలు విజృంభించడంతో సాయంత్రం కొద్దిసేపు సేదదీరే పరిస్థితులు ఉండడంలేదు.

హౌసింగ్ బోర్డులోని కరెంట్ ఆఫీసు వెనుక వైపు పార్కులో..

వాటర్ ట్యాంక్ వెనుక వైపు పార్కులో..

పార్కుల తీరు ఇలా..

హౌసింగ్ బోర్డు కాలనీలో రెండు పార్కులు ఉన్నాయి. యునైటెడ్ క్రిస్టియన్ పాఠశాల దగ్గర నీటి ట్యాంకు వెనుక వైపున్న ఉద్యానవనంలో వర్షం వస్తే మొత్తం నీటితో నిండిపోతుంది. నెలల తరబడి ముంపు తొలగకపోవడంతో వాపోతున్నారు. ఆక్సిజ్ బల్లలు సైతం కూర్చునేందుకు వీలుగా లేవని విశ్రాంత ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆట పరికరాలు పాడైపోయాయి. ✷ హౌసింగ్ బోర్డు కాలనీలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం వెనక వైపు కొత్త పార్కు నిర్మించారు. దీనిలో క్రీడా పరికరాలు బిగించినా.. వాకింగ్ ట్రాక్ లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పార్కు చిట్టడవిని గుర్తు చేస్తుంది. ✷ కృష్ణనగర్, ఎన్జీవో కాలనీలోని పార్కుల్లో కొన్ని ఆట పరికరాలు పాడయ్యాయి. ఉద్యాన వనంలో ఉదయం, సాయంత్రం ఆడుకోవడానికి వచ్చే పిల్లలు దెబ్బతిన్న ఆట వస్తువులు చూసి నిరుత్సాహంగా వెనుతిరుగుతున్నారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

చుట్టుగుంట పార్కు పనులు నత్తనడకన సాగుతున్నాయి. పార్కు అభివృద్ధి పనుల కోసం ఓపెన్ జిమ్ తొలగించారు. రెండేళ్లు కావస్తున్నా పనులు పూర్తికాలేదు. ఓపెన్ జిమ్‌కు సంబంధించిన పరికరాలను మూలన పడేశారు. పార్కుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటి అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నిర్మించినా ఏం ఉపయోగం?

విజయవాడ రోడ్డు శ్రీనివాసకాలనీ ప్రధాన రోడ్డులో ఇటీవల కాలువల నిర్మాణం పూర్తి చేశారు. డ్రెయిన్లకు అనుసంధానంగా అవి లేకపోవడంతో అపార్ట్‌మెంట్ వరకు నిర్మించి వదిలేశారు. దీనివల్ల మురుగునీరు ముందుకు వెళ్లలేక ఖాళీ స్థలాల్లోకి చేరుతోంది. కాలువలు నిర్మించినా ఉపయోగమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అనుసంధాన కాలువను వాసవినగర్ వైపు నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

అపరిశుభ్ర ఖాళీ స్థలాలతో అవస్థలు

తారకరామనగర్‌లో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా ఉండటంతో చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. కాలనీలోకి వచ్చే మార్గంలోనే లోతట్టుగా స్థలం ఉండటంతో మురుగునీరు చేరి నెలల పాటు అలాగే ఉండిపోతోంది. దుర్వాసనకు చుట్టుపక్కల నివాసాల్లో ఉండలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. అపరిశుభ్ర ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులిచ్చి జీఎంసీ ప్రజారోగ్య విభాగం కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

ప్రమాదకరంగా మెయిన్ డ్రెయిన్

పాతగుంటూరు వినోభనగర్‌లోని కొత్త వంతెన వద్ద మెయిన్ డ్రెయిన్ కోతకు గురైంది. కొద్ది నెలల కిందట కురిసిన భారీ వర్షానికి ఆరు డివిజన్లలోని వ్యర్థపునీరు మెయిన్ డ్రెయిన్‌లోకి రావటంతో రెండు వైపులా గట్టు కోతకు గురైంది. వినోభనగర్, జాకీర్‌హుస్సేన్‌నగర్ ప్రాంతాలకు వెళ్లే వారంతా ఇటువైపు నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. ఇటీవల ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకుడు మెయిన్ డ్రెయిన్‌లో పడ్డాడు. ఇటువంటివి పునరావృతం కాకుండా అధికారులు స్పందించి గట్లకు మరమ్మతులు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

ఇవేం పనులు?

నగరంలోని పలు ప్రాంతాల్లో రూ. కోట్ల నిధులతో చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడింది. గుత్తేదారులేమో ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారు. శాఖల మధ్య కనీస సమన్వయం కొరవడింది. తూర్పు నియోజకవర్గం పరిధిలో ఐపీడీ కాలనీ నుంచి సాయిబాబా ట్రస్ట్‌కు వెళ్లే రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఇక్కడ గతంలో ఒకవైపు సిమెంట్ రోడ్డు నిర్మించగా ప్రస్తుతం మరో వైపు మట్టిరోడ్డును సీసీ రోడ్డుగా మారుస్తున్నారు. ఈ రోడ్డులో విద్యుత్తు స్తంభాలు అడ్డుగా ఉన్నా.. వాటిని తొలగించకుండానే సిమెంట్ రోడ్డు నిర్మించారు. వాటిని తొలగించాలని గుత్తేదారుడుగానీ, అధికారులుగానీ తమ దృష్టికి తీసుకురాలేదని విద్యుత్తు శాఖ అధికారులు చెబుతున్నారు. నగరంలో నుంచి బొంతపాడు వెళ్లే రోడ్డులో స్తంభాలు కూడా రహదారి మధ్యలో ఉన్నాయి. వీటిని తొలగించకుండానే రోడ్డు పనులు చేస్తున్నారు.

బొంతపాడు వెళ్లే రోడ్డులో...

సాయిబాబా ట్రస్ట్‌కు వెళ్లే మార్గంలో స్తంభాలు తొలగించకుండానే నిర్మించిన సీసీ రోడ్డు

- న్యూస్‌టుడే, గుంటూరు నగరం

తప్పని ట్రాఫిక్ కష్టాలు

కొల్లి శారద హోల్‌సేల్ సెంటర్‌లో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనాలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: కొల్లి శారద హోల్‌సేల్ మార్కెట్ సెంటర్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. నిత్యం ఉదయం వేళల్లో ఈ ప్రాంతంలో కొందరు వ్యాపారులు రోడ్లపై వ్యాపారాలు చేస్తున్నారు. బస్టాండు ముందు భాగంలో ఆటోలు నిలిపేస్తున్నారు. బస్సులు బయటకు వచ్చేటప్పుడు ట్రాఫిక్ నిలిచిపోతోంది. విద్యార్థులు ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

స్వీట్స్ తయారీదార్లు లైసెన్సు తీసుకోవాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ నేపథ్యంలో బహిరంగ ప్రదేశాల్లో స్వీట్స్ తయారు చేసినా.. అమ్మినా కేసులు నమోదు చేస్తామని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నూతలపాటి పూర్ణ చంద్రరావు తెలిపారు. గురువారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ తయారీదార్లు విధిగా ఆహార భద్రత నియంత్రణ శాఖ నుంచి ఫుడ్ లైసెన్సు తీసుకోవాలన్నారు. అది లేకుండా తయారు చేస్తే రూ.5 లక్షల వరకు అపరాధ రుసుం వసూలు చేస్తామని వివరించారు. పరిమితికి మించి రంగులు కలపకూడదని స్పష్టం చేశారు.

ప్రేమ.. కరుణ... క్రీస్తు అందించిన సద్గుణాలు

వసంతరాయపురంలో ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్...

పొన్నూరు రోడ్డులోని తన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి, భాగ్యరాజు, మోషే, బుజ్జి, రత్తయ్య

పాతగుంటూరు క్రిస్టియన్‌పేటలో చర్చిలో కార్పొరేటర్ ఇర్రి ధనలక్ష్మి, జ్యోతుల జస్వంత్ తదితరులు..

నెహ్రూనగర్ హోప్ చర్చిలో...

కుగ్లర్ ఆసుపత్రిలో విశ్రాంత న్యాయమూర్తి జేసురత్నకుమార్, రెవ. ప్రొఫెసర్ బి.రమేష్, రెవ. దైవాశీర్వాదం, పి. రమేష్, లెనిన్, గ్రేస్

సంజీవనగర్‌లోని తెలుగు బాప్టిస్టు చర్చిలో....

ఏసుక్రీస్తు జీవితం మానవాళికి గొప్ప వరమని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. గురువారం వసంతరాయపురంలో క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రార్థనలు చేశారు. సమానత్వం, ప్రేమ, కరుణ వంటి సద్గుణాలను క్రీస్తు మానవ జాతికి అందించారన్నారు. నగరవ్యాప్తంగా గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రార్థనాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

- న్యూస్‌టుడే, పట్నంబజారు, నెహ్రూనగర్, ఎన్టీఆర్ సర్కిల్

బి.ఫార్మసీ విద్యార్థి అదృశ్యం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: బి.ఫార్మసీ చదువుతున్న విద్యార్థి అదృశ్యమైనట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. వరుణ్‌సాయి ఒక కళాశాలలో బి.ఫార్మసీ చదువుతున్నాడు. కళాశాలకు సక్రమంగా వెళ్లడం లేదని తల్లి లక్ష్మీదేవి మందలించారు. దీంతో వరుణ్‌సాయి మంగళవారం ఇంట్లో చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయాడు. కుమారుడి ఆచూకీ నిమిత్తం తల్లి పలు ప్రాంతాల్లో గాలించారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వాడేస్తున్నారు.. పడేస్తున్నారు

న్యూస్‌టుడే, గుంటూరు నగరం

గుట్టలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు

పొన్నూరు రోడ్డులోని సాయిబాబా దేవాలయం సమీపంలో కాలువలో వ్యర్థాలు

రత్నగిరినగర్‌లోని ప్రధాన కాలువలో...

నగర పరిధిలో ప్లాస్టిక్ భూతం పెనుముప్పుగా పరిణమిస్తోంది. ప్లాస్టిక్ నిషేధం అమలు నామమాత్రంగా ఉండటంతో వ్యాపారులు బహిరంగంగానే విక్రయిస్తున్నారు. నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, టీ స్టాళ్లు, మాంసం, చికెన్ దుకాణాల్లో ప్లాస్టిక్ వాడకం ఏమాత్రం తగ్గలేదు. వినియోగం అనంతరం ఎక్కడబడితే అక్కడ పడేయడం సమస్యగా ఉంది. దీంతో ప్రధాన మురుగు కాలువలు, అంతర్గత వీధుల్లో రహదారుల పక్కన వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోంది. రోజుల తరబడి నిల్వలు పేరుకుపోవడంతో కాలువల నుంచి దుర్వాసన వస్తోంది.

★ ఇళ్ల నుంచి చెత్త సేకరణ నిత్యం జరగకపోవడంతో చాలా మంది వ్యర్థాలను మురుగుకాలువల్లో, రోడ్ల పక్కన పడేస్తున్నారు. వీటిని తిని మూగజీవాలు అనారోగ్యం పాలవుతున్నాయి.

★ స్వచ్ఛాంధ్ర పేరుతో యంత్రాంగం ప్రచారం చేస్తోంది. రద్దీ కూడళ్లలో ప్రచార బోర్డులు పెట్టించింది. సరిపడా కార్మికులున్నా అధికారుల పర్యవేక్షణ లేక పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.

అమ్మో.. పరీక్ష భవనమా?

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: విద్యాశాఖ పరిధిలోని పాతబస్టాండ్ పరీక్ష భవన్ వద్ద సమస్యలతో ఉద్యోగులకు అవస్థలు తప్పడం లేదు. పరీక్ష భవన్ హాల్‌లో తరచూ సమావేశాలు నిర్వహిస్తుంటారు. వీటికి విద్యాశాఖ అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరవుతుంటారు. ఇదే భవనంలో జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డీసీఈబీ) కార్యాలయం, ఏపీ ఓపెన్ స్కూల్ రాష్ట్ర కార్యాలయం ఉన్నాయి. పరీక్ష భవన్ వద్ద పాడైన పరికరాలు, సామగ్రిని వరండాలో ఉంచారు. పారిశుద్ధ్యం దారుణంగా ఉండడంతో వీధికుక్కలు సైతం ఇక్కడ తిరుగుతున్నాయి. కార్యాలయ సిబ్బంది కోసం ఉన్న మరుగుదొడ్డి సంగతి చెప్పక్కర్లేదు. ఫ్లోరింగ్ కుంగిపోయి టైల్స్ పూర్తిగా పగిలిపోయాయి. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. టైల్స్ కాళ్లలోకి గుచ్చుకునే ప్రమాదం ఉంది. మరుగుదొడ్ల లోపల శుభ్రత లేదు. దుర్వాసన వస్తోంది. పరీక్ష భవన్ ప్రాంగణం లోతట్టుగా ఉండటంతో వర్షం పడితే నీరు నిలిచిపోయి రోజులపాటు నిల్వ ఉండిపోతోంది. పక్కనే ప్రభుత్వ ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల ఉండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు.

మరుగుదొడ్డి వద్ద కుంగిన ఫ్లోరింగ్ టైల్స్

పశు వైద్యశాల నిర్మాణానికి ఎదురుచూపులు

న్యూస్‌టుడే - పట్నంబజారు

శివారు ప్రాంతమైన పాతగుంటూరులో పశువైద్య సేవలు కనుమరుగయ్యాయి. దాదాపు లక్షన్నరకు పైగా జనాభా ఉండగా.. ఇందులో మూడొంతుల మంది పశుపోషణపైనే ఆధారపడి జీవిస్తున్నారు. మూగజీవాలకు గాలికుంటు వంటి వ్యాధులు సోకినప్పుడు దాదాపు మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తపేటలోని పశు వైద్యశాలను ఆశ్రయించాల్సి వస్తోంది. మినీ లారీల్లో అక్కడికి తరలించేందుకు రూ. వెయ్యి నుంచి రూ.1,500 వరకు వెచ్చించాల్సి వస్తోందని పశువుల యాజమానులు చెప్పారు. గతంలో పాతగుంటూరు మెయిన్‌రోడ్డులోని ఆంజనేయస్వామిగుడి సెంటర్లో పశువైద్యశాల ఉండేది. ఆ ప్రాంతంలో నూతన భవంతిని నిర్మించే క్రమంలో అధికారులు ఆ పశువుల వైద్యశాలను తొలగించి సుద్దపల్లి డొంక రోడ్డులో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఏళ్లు గడుస్తున్నా ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. మురికివాడగా పేరొందిన పాతగుంటూరులోని మారుతీనగర్, బాలాజీనగర్, మణిహోటల్ సెంటర్, కొండయ్యకాలనీ, ఏకావారి వీధి, కొండావారివీధి, విజయశాంతి నగర్ ప్రాంతాల్లో అధికశాతం మంది పశు పోషకులున్నారు. మూగజీవులు వ్యాధుల బారిన పడినప్పుడు ఆర్థికంగా బాగున్నవారు పశు వైద్యులను ఇళ్లకు పిలిపించి వైద్యం చేయిస్తున్నారు. పేదలు దుకాణాలకెళ్లి మందులు తీసుకొచ్చి వాడుతున్నారు. ఇటీవల మారుతీనగర్‌కు చెందిన ఒకరు పశువుకు సొంతంగా వైద్యం చేయడంతో రూ.80 వేలు ఖరీదు చేసే ఆ మూగజీవి మృత్యువాత పడింది. ఇటువంటి సంఘటనలు జరుగుతున్నా అధికారులు ఇంతవరకు పాతగుంటూరులో పశు వైద్యశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవటం లేదు. ఇప్పటికే పశుపోషకుల వివరాలు సేకరించారు.

ఉన్న స్థలాన్నైనా కాపాడుకుంటారా?

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

నగరంలో అనేక ప్రభుత్వ, పబ్లిక్ స్థలాలు ఆక్రమణల బారిన పడుతున్నా జీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారు. నందివెలుగురోడ్డు చిన్నేరుకుంట ప్రాంతంలో రెండేళ్ల క్రితం నాటి పాలకవర్గం హయాంలో చుట్టూ గోడ, నడక దారి నిర్మాణం, గ్రీనరీ ఏర్పాటుకు పనులు ప్రారంభించారు. కుంట చుట్టూ రక్షణ గోడ నిర్మించకుండానే చుట్టూ ఉన్న స్థలం చదును చేసి వాకింగ్‌ట్రాక్‌కు అనువుగా మార్చారు. జీఎంసీలో పాలకవర్గం మారడంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. గతేడాది వినాయక చవితి పేరుతో 200 గజాలకు పైగా స్థలంలో కొంతమంది వేడుకలు చేశారు. ఇందుకోసం చుట్టూ ప్రహరీ నిర్మించారు. అప్పట్లోనే ఈ విషయాన్ని 'ఈనాడు' వెలుగులోకి తీసుకొచ్చింది. ఆలయాన్ని కదిలించడానికి స్థానికులు అంగీకరించకపోవడంతో దాన్ని అలాగే ఉంచి చిన్నేరుకుంట చుట్టూ రక్షణ గోడ నిర్మించాల్సి ఉంది. చుట్టుగుంట వద్ద కూడా ఇలాగే ఉంది. చెరువు వద్ద అమ్మవారి ఆలయం ఉన్నందున పక్కనే వాకింగ్‌ట్రాక్ నిర్మాణం చేపట్టారు. చిన్నేరుకుంట వద్ద పరిస్థితిపై ఇంజినీరింగ్ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవకుంటే ఉన్న వాకింగ్‌ట్రాక్ స్థలం పూర్తిగా కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా రక్షణ గోడ నిర్మాణానికి వెంటనే అంచనాలు తయారు చేసి పనులు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు.



వాకింగ్‌ట్రాక్‌లో ఏర్పాటు చేసిన ఆలయం

(c) eenadu

గుంటూరు పశ్చిమ

వాజ్‌పేయీ సేవలు మరువలేనివి

జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని వాజ్‌పేయీ దేశానికి అందించిన సేవలు మరువలేమని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో తలపెట్టిన వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు పశ్చిమ నియోజకవర్గం నుంచి భారీగా కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. అక్కడకు పయనమైన వాహనాలను ఆమె గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ వాజ్‌పేయీ ప్రధానమంత్రిగా మాత్రమే కాకుండా సామాజిక సంస్కర్తగా, రచయితగా దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. ఆయన గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

జీఎంసీ పాలకవర్గం సాధారణ సమావేశం రేపు

నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ పాలకవర్గం సాధారణ సమావేశం శనివారం కౌన్సిల్ హాల్‌లో జరగనుంది.. మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశంలో డివిజన్లలో నెలకొన్న స్థానిక సమస్యలతోపాటు అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించనున్నారు. జీఎంసీ పరిధిలోని మరో 11 గ్రామాలను విలీనం చేయాలన్న ప్రతిపాదనపై ఇటీవల మేయర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సభ్యుల అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నారు. ఆ ప్రతిపాదనపై మరోమారు కౌన్సిల్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. జాతీయ రహదారి పక్కగా 53 ఎకరాల సువిశాల స్థలంలో ఉన్న మానస సరోవరం శిథిలావస్థలో ఉన్నందున దానికి పూర్వ వైభవం తెచ్చేలా చేపడుతున్న కార్యాచరణ, శంకర్‌విలాస్ ఆర్వోబీ అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలు సమావేశంలో చర్చకు రానున్నాయి. నగరంలో అనుమతి లేని ప్రకటన బోర్డులపై పట్టణ ప్రణాళిక విభాగం తీసుకున్న చర్యలు, గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతుండడంపైనా చర్చ జరిగే అవకాశం ఉంది. గడ్డిపాడు చెరువును వాకింగ్ ట్రాక్‌గా అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనలు, గోరంట్ల అమృత్ తాగునీటి పథకం పురోగతి, వల్లూరివారితోట కార్మికశాఖ వెల్ఫేర్ సెంటర్ స్థలంలో పార్కు అభివృద్ధి, వాకింగ్‌ట్రాక్ పనులు, రెడ్ ట్యాంక్ దుకాణ సముదాయ అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

? చుట్టుగుంట సెంటర్ నుంచి చిలకలూరిపేటకు వెళ్లే దారిలో యేసుభక్తనగర్ ప్రాంతంలో రహదారి పక్కనున్న డ్రెయిన్‌లో మురుగు ముందుకు కదలడంలేదు. దీంతో దుర్వాసన, దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. **- స్థానికులు** ✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి డ్రెయిన్లలో పూడిక తీసేలా చర్యలు తీసుకుంటాం. **- నాగేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్** ? కన్నవారితోట రైల్వే క్వార్టర్స్ దగ్గర రహదారి వెంబడి కాలువలు పూడుకుపోయాయి. దీంతో కాలువల్లో మురుగు ముందుకు సాగడంలేదు. దుర్వాసనతో ఆ మార్గంలో వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నాం. **-స్థానికులు** ✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించేలా చర్యలు తీసుకుంటాం. **- అంగడి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, జీఎంసీ** ? వికలాంగుల కాలనీలో రహదారి పక్కనున్న డ్రెయిన్ పూడుకుపోయి మురుగు ముందుకు కదలడంలేదు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు బెడద ఎక్కువైంది. **- స్థానికులు** ✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి డ్రెయిన్లలో పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- బుల్లయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్** ? జడ్పీ ప్రాంగణంలోని అరబిందో సొసైటీ ఎదురుగా కుండీ దగ్గర చెత్త పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది **- స్థానికులు** ✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్త తరలించేలా చర్యలు తీసుకుంటాం. **- అంగడి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

ధర వరలు



కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 49, వంగ 24, బెండ 35, పచ్చిమిర్చి 38, కాకర 49, బీర 50, క్యాలీఫ్లవర్ 28, క్యాబేజి 24, క్యారెట్ 34, దొండ 38, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుళ్లు 43, దోస 36, సొర 23, పొట్ల 35, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 40, చామదుంప 25, బీట్‌రూట్ 26, కీరదోసకాయ 35, బీన్స్ 80, క్యాప్సికమ్ 49, కొత్తిమీర 20, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 25, అల్లం 75, వెల్లుల్లి 150. **-న్యూస్‌టుడే, పట్టాభిపురం**

ఉద్యానవనాల్లో సమస్యల తిష్ఠ

ప్రజలకు ఆహ్లాదం కరవు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే

ఉరుకుల పరుగుల జీవితంలో కాస్త ఖాళీ సమయం దొరికితే సేద తీరేందుకు అనువైన ప్రాంతం కోసం ప్రజలు వెతుకుతుంటారు. ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన పార్కులు సమీపంలో ఉంటే.. ఎంతో ఆనందపడతారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని కొన్ని పార్కులు ఆహ్లాదకరంగా ఉండగా.. మరికొన్ని చిట్టడవులను తలపిస్తున్నాయి. దీంతో నగర ప్రజలకు ఆహ్లాదం కరవైంది. దీనికి తోడు కొన్ని పార్కుల్లో తుప్పలు పెరిగి విష సర్పాలకు నిలయాలుగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా..

నగరంలోని కొన్ని ఉద్యానవనాల్లో విద్యుత్తు దీపాలు లేక రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయి. మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వానంగా ఉండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమలు విజృంభించడంతో సాయంత్రం కొద్దిసేపు సేదదీరే పరిస్థితులు ఉండడంలేదు.

హౌసింగ్ బోర్డులోని పార్కులో ఇలా..

పార్కులో ఆట పరికరాల పరిస్థితి ఇదీ..

పార్కుల తీరు ఇలా..

హౌసింగ్ బోర్డు కాలనీలో రెండు పార్కులు ఉన్నాయి. యునైటెడ్ క్రిస్టియన్ చర్చి దగ్గర నీటి ట్యాంకుల వెనుక వైపున్న ఉద్యానంలో వర్షం వస్తే మొత్తం నీటితో నిండిపోతుంది. నెలల తరబడి ముంపు తొలగడంలేదని వాపోతున్నారు. అక్కడి బల్లలు సైతం కూర్చునేందుకు వీలుగా లేవని విశ్రాంత ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆట పరికరాలు పాడైపోయాయి. ✱ హౌసింగ్ బోర్డు కాలనీలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం వెనుక వైపు కొత్త పార్కు నిర్మించారు. దీనిలో క్రీడా పరికరాలు బిగించినా.. వాకింగ్ ట్రాక్ లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పార్కు చిట్టడవిని గుర్తు చేస్తుంది. ✱ కృష్ణనగర్, ఎన్జీవో కాలనీలోని పార్కుల్లో కొన్ని ఆట పరికరాలు పాడయ్యాయి. ఉద్యాన వనంలో ఉదయం, సాయంత్రం ఆడుకోవడానికి వచ్చే పిల్లలు దెబ్బతిన్న ఆట వస్తువులు చూసి నిరుత్సాహంగా వెనుతిరుగుతున్నారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

చుట్టుగుంట పార్కు పనులు నత్తనడకన సాగుతున్నాయి. పార్కు అభివృద్ధి పనుల కోసం ఓపెన్ జిమ్ తొలగించారు. రెండేళ్లు కావస్తున్నా పనులు పూర్తికాలేదు. ఓపెన్ జిమ్‌కు సంబంధించిన పరికరాలను మూలన పడేశారు. పార్కుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటి అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఉన్న స్థలాన్నైనా కాపాడుకుంటారా?

వాకింగ్‌ట్రాక్‌లో ఏర్పాటు చేసిన ఆలయం

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

నగరంలో అనేక ప్రభుత్వ, పబ్లిక్ స్థలాలు ఆక్రమణల బారిన పడుతున్నా జీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారు. నందివెలుగురోడ్డు చిన్నేరుకుంట ప్రాంతంలో రెండేళ్ల క్రితం నాటి పాలకవర్గం హయాంలో చుట్టూ గోడ, నడక దారి నిర్మాణం, గ్రీనరీ ఏర్పాటుకు పనులు ప్రారంభించారు. కుంట చుట్టూ రక్షణ గోడ నిర్మించకుండానే చుట్టూ ఉన్న స్థలం చదును చేసి వాకింగ్‌ట్రాక్‌కు అనువుగా మార్చారు. జీఎంసీలో పాలకవర్గం మారడంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. గతేడాది వినాయక చవితి పేరుతో 200 గజాలకుపైగా స్థలంలో కొంతమంది వేడుకలు చేశారు. ఇందుకోసం చుట్టూ ప్రహరీ నిర్మించారు. అప్పట్లోనే ఈ విషయాన్ని 'ఈనాడు' వెలుగులోకి తీసుకొచ్చింది. ఆలయాన్ని కదిలించడానికి స్థానికులు అంగీకరించకపోవడంతో దాన్ని అలాగే ఉంచి చిన్నేరుకుంట చుట్టూ రక్షణ గోడ నిర్మించాల్సి ఉంది. చుట్టుగుంట వద్ద కూడా ఇలాగే ఉంది. చెరువు వద్ద అమ్మవారి ఆలయం ఉన్నందున పక్కనే వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టారు. చిన్నేరుకుంట వద్ద పరిస్థితిపై ఇంజినీరింగ్ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవకుంటే ఉన్న వాకింగ్‌ట్రాక్ స్థలం పూర్తిగా కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా రక్షణ గోడ నిర్మాణానికి వెంటనే అంచనాలు తయారు చేసి పనులు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవాలు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల అన్నపూర్ణనగర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో దశావతార కల్యాణ మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం రామావతారంలో స్వామివారికి కల్యాణోత్సవం జరిపారు. ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా సాగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ ఛైర్మన్ కంచర్ల ఆంజనేయులు, అధ్యక్షుడు యర్రంశెట్టి వేణుగోపాల్, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

హాజరైన భక్తులు

స్వామి కల్యాణ క్రతువు జరిపిస్తూ..

బెంబేలెత్తిస్తున్న కుక్కలు

నగరంలో కుక్కల బెడద వేధిస్తోంది. ప్రధానంగా అన్నపూర్ణనగర్ 5వలైన్ తూర్పు వైపు సాయిబాబా గుడి దగ్గర ఇవి ఎక్కువగా ఉండడంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. సమస్య తీవ్రంగా ఉందని, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

వ్యర్థాలతో రోగాల ముప్పు

మల్లికార్జునపురం కాలనీలో వ్యర్థాలు తీసుకొచ్చి పడేయడంతో రోగాల ముప్పు పొంచి ఉంది. స్థానికుల గృహాల్లో శుభ, అశుభ కార్యక్రమాలు జరిగినప్పుడు భోజనాలు పెట్టిన తర్వాత ఆహారపు వ్యర్థాలు, తిన్న తర్వాత ఎంగిలి ఆకులను తీసుకొచ్చి రోడ్డు పక్కన పడేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. దీములు, దోమలు, ఈగలు వృద్ధి చెంది ఇళ్లలోకి చేరి ఆహార పదార్థాలపై చేరడంతో వాటిని తిన్న తర్వాత రోగాల బారిన పడే అవకాశం ఉండడంతో ఆందోళన చెందుతున్నారు. వ్యర్థాలు స్థానికంగా వేయకుండా జీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు వ్యర్థాలను ఎత్తివేసేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, జిల్లా పరిషత్తు**

తవ్వి వదిలేస్తే ఎలా..?

నవభారత్‌నగర్ ఒకటో లైను మూడో అడ్డ రోడ్డును మంచినీటి పైపులైను నిమిత్తం తవ్వారు. మలుపు తిరిగే చోట తవ్వి వదిలేయడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. సిమెంట్ రోడ్డును పగలగొట్టి.. ఆ రాళ్లను ప్రధాన రహదారి వైపు, తవ్విన మట్టిని మూడో అడ్డరోడ్డులో వదిలేసి చేతులు దులిపేసుకున్నారు. పనులు పూర్తయిన వెంటనే గుంతను పూడ్చకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాహనచోదకులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, పట్టాభిపురం**

పొంచి ఉన్న ప్రమాదం



ఏటీ అగ్రహారం 13వ లైన్‌లో విద్యుత్తు తీగలకు చెట్టు కొమ్మలు తగులుతున్నాయి. రాత్రి సమయంలో గాలి వీచినప్పుడు నిప్పు రవ్వలు వస్తున్నందున ఆ వైపు వెళ్లాలన్నా భయపడుతున్నారు. తరచూ.. కరెంటు హెచ్చుతగ్గులుగా వస్తుండడంతో విద్యుత్తు ఉపకరణాలు పాడైపోయే అవకాశం ఉందంటున్నారు. అధికారులు చెట్టు కొమ్మలు తొలగించి.. సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

ఈసారైనా తరలిస్తారా.. మధ్యలో వదిలేస్తారా..

నగరంలో రోడ్లపై అడ్డదిడ్డంగా ఆవులు

గోరంట్ల, నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరంలోని పలు ప్రధాన రహదారులపై పశువుల సంచారం ఎక్కువగా ఉంటుంది. అసలే శంకర్ విలాస్ పైవంతెన నిర్మాణం నేపథ్యంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఈ క్రమంలో రోడ్లపైనే అడ్డంగా ఆవులు నిల్చిపోయి ఉండడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండే సమయంలో ఆయా రోడ్లపై పశువులు అడ్డుగా నిలబడి వాహనచోదకులు హారన్లు కొట్టినా కూడా పక్కకు తప్పించుకోలేని పరిస్థితి ఉంది. కొన్నిసార్లు చోదకులు వాహనాలు ఆపి వాటిని పక్కకు తరిమినా కూడా అవి అక్కడే ఉండిపోతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో ఎదురు తిరుగుతున్నాయని చోదకులు వాపోతున్నారు.

☛ నగరంలో నుంచి ఆవులను వెంగళాయపాలెంలో నగరపాలక సంస్థ గోశాలకు తరలించాలని పాలకవర్గం నిర్ణయించినా.. ఆ ఆదేశాలు అమలు కావడం లేదు. దీంతో నగరంలో రోడ్లపై ఆవుల సంచారం నానాటికీ ఇబ్బందికరంగా మారింది. పలు సందర్భాల్లో అవి రోడ్డుపైనే పోటీ పడుతుండడం చోదకులకు మాత్రమే కాదు స్థానికులకు కూడా భయాందోళనలకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

డొంకరోడ్డులో వాహనాల రాకపోకలకు అడ్డుగా రోడ్డుపై నిలిచిన ఆవులు

ఎక్కడెక్కడంటే..

ముఖ్యంగా అరండల్‌పేట, డొంకరోడ్డు, మూడు వంతెనల వద్ద, లక్ష్మీపురం, అమరావతి రోడ్డు, బృందావనగార్డెన్స్, గుజ్జనగుండ్ల, పట్టాభిపురం తదితర ప్రాంతాల్లో ఆవులు సంచారం ఎక్కువగా ఉంటోంది. ఆవులు రోడ్డుపై పడుకున్న సమయంలో చోదకులు వాటిని గమనించక వాటిని తగులుకుని ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు నగరంలో ఎక్కువగా సంచరిస్తున్న ఆవులను ఒకచోటకు చేర్చి వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, నగరంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చోదకులు, ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం నగరంలోని ఆవులను వెంగళాయపాలెం గోశాలకు తరలించే కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే పూర్తిగా వాటిని తరలిస్తారా లేదా అనేది వేచి చూడాలి.

మూడు బృందాలతో తరలింపునకు చర్యలు

నగరం, శివారు ప్రాంతంలోనూ ఆవులను పెంచుకుంటున్న రైతులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశాం. వారు తీసుకెళ్లకపోతే వాటిని వెంగళాయపాలెంలోని గోశాలకు తరలిస్తాం. నగరంలో రోడ్లపై ఉంటున్న పశువులను తరలించేందుకు మూడు బృందాలు ఏర్పాటు చేశాం. తొలుత ప్రధాన రోడ్లపై తిరుగుతున్న వాటిని తీసుకెళ్తున్నాం. క్రమంగా అన్నింటినీ గోశాలకు తరలించేందుకు చర్యలు చేపడతాం.
- లక్ష్మీనారాయణ, ఎంహెచ్‌ఓ

ఆనందాల వేడుక.. క్రిస్మస్

చర్చిలో క్రీస్తు సందేశం అందిస్తున్న ఫాదర్, పాల్గొన్న విశ్వాసులు

విశ్వాసులనుద్దేశించి మాట్లాడుతున్న నార్త్ ప్యారిస్ చర్చి ఫాదర్ బాబూరావు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగను గురువారం నగరంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు చర్చిలు, ప్రార్థనా మందిరాల వద్ద బుధవారం అర్ధరాత్రి నుంచే సందడి మొదలైంది. చర్చిలన్నీ విద్యుత్తు దీపాలతో కళకళలాడాయి. క్రీస్తు జనన వృత్తాంతాన్ని తెలిపేలా పశువుల పాకలో బాలయేసు ఉదయించినట్లు అలంకరించారు. విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిల్లో గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు విశ్వాసులతో కిటకిటలాడాయి. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలతో పాటు క్రీస్తు సందేశాన్నిచ్చారు. ప్రేమ, శాంతి, దయతో మెలగాలన్న ఏసుక్రీస్తు బోధనలు అందరూ అనుసరించాలని చెప్పారు. క్రైస్తవ సోదరుల ఇళ్ల వద్ద స్టార్‌ల ఏర్పాటుతో కళకళలాడాయి. మిఠాయిలు పంచుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణే లక్ష్యం

గోరంట్ల, న్యూస్‌టుడే: జిల్లాలోని అంజుమన్ ఏ ఇస్లామియా, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణే లక్ష్యమని వైకాపా నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్ తెలిపారు. బస్టాండ్ సమీపంలోని పార్టీ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలు, నాయకులతో గురువారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా నూరి ఫాతిమా, గులాం రసూల్ మాట్లాడుతూ ఇటీవల చినకాకానిలో అంజుమన్ ఏ ఇస్లామియాకు చెందిన 71.57 ఎకరాల భూమిని ఐటీ పార్కు కోసం ప్రభుత్వం, వక్ఫ్‌బోర్డు సీఈఓ, నియోజకవర్గ ఎమ్మెల్యే పన్నుతున్న కుట్రలను అడ్డుకునేందుకు జేఏసీ ఏర్పాటుకు సిద్ధం కావాలన్నారు. అంజుమన్ ఆస్తుల పరిరక్షణకు ఎంతటి దూరమైనా వెళ్లేందుకు ముస్లిం సంఘాలు, మత పెద్దలు, పూర్వ అంజుమన్ కమిటీ సభ్యులంతా ఏకం కావాలన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసేందుకు ముస్లింలు పార్టీలకతీతంగా కలిసి రావాలన్నారు. సమావేశంలో ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు, హైకోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రత్తిపాడు (కాకుమాను), న్యూస్‌టుడే: మండలంలోని ఈదులపాలెం వద్ద జాతీయ రహదారిపై గురువారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం జరిగినట్లు ఎస్సై నరహరి తెలిపారు. గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని చెప్పారు. మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ సుపత్రికి తరలించామన్నారు.

రాకపోకలు సాగించేదెలా..?

బ్రాడీపేట 6వ లైను అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పక్కనున్న మార్గంలోకి పాదచారులు, వాహనచోదకులు వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలే ఇరుకు రహదారి, ఆపై పైపులైన్ పనుల నేపథ్యంలో రోడ్డుపైకి నీరు పొంగి పొర్లింది. పైపులైన్ పనులు పూర్తయ్యాక గుంతలను పూడ్చకుండా వదిలేశారు. దీంతో స్థానికంగా ఉన్న వాల్వ్ నుంచి నీరు గుంతల్లో నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గోరంట్ల**

బాలికల క్రికెట్ విజేత గుంటూరు

ట్రోఫీ అందుకుంటున్న గుంటూరు బాలికల జట్టు

విజయవాడ క్రీడలు: ఎన్టీఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నున్నలోని గ్రీన్ ఫీల్డ్స్ మైదానంలో జరిగిన 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 బాలికల క్రికెట్ టోర్నీలో గుంటూరు జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో గుంటూరు జట్టు 16 పరుగుల ఆధిక్యంతో చిత్తూరు జట్టుపై గెలుపొందింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు అయిదు వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది. గుణచంద్రిక 39 పరుగులతో రాణించింది. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 62 పరుగులు చేసింది.

బి.ఫార్మసీ విద్యార్థి అదృశ్యం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: బి.ఫార్మసీ చదువుతున్న విద్యార్థి అదృశ్యమైనట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. వరుణ్‌సాయి ఒక కళాశాలలో బి.ఫార్మసీ చదువుతున్నాడు. కళాశాలకు సక్రమంగా వెళ్లడం లేదని తల్లి లక్ష్మీదేవి మందలించారు. దీంతో వరుణ్‌సాయి మంగళవారం ఇంట్లో చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయాడు. కుమారుడి ఆచూకీ నిమిత్తం తల్లి పలు ప్రాంతాల్లో గాలించారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అమ్మో.. పరీక్ష భవనమా..!

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: విద్యాశాఖ పరిధిలోని పాతబస్టాండ్ పరీక్ష భవన్ వద్ద సమస్యలతో ఉద్యోగులకు అవస్థలు తప్పడం లేదు. పరీక్ష భవన్ హాల్‌లో తరచూ సమావేశాలు నిర్వహిస్తుంటారు. వీటికి విద్యాశాఖ అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరవుతుంటారు. ఇదే భవనంలో జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డీసీఈబీ) కార్యాలయం, ఏపీ ఓపెన్ స్కూల్ రాష్ట్ర కార్యాలయం ఉన్నాయి. పరీక్ష భవన్ వద్ద పాడైన పరికరాలు, సామగ్రిని వరండాలో ఉంచారు. పారిశుద్ధ్యం దారుణంగా ఉండడంతో వీధికుక్కలు సైతం ఇక్కడ తిరుగుతున్నాయి. కార్యాలయ సిబ్బంది కోసం ఉన్న మరుగుదొడ్డి సంగతి చెప్పక్కర్లేదు. ఫ్లోరింగ్ కుంగిపోయి టైల్స్ పూర్తిగా పగిలిపోయాయి. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. టైల్స్ కాళ్లలోకి గుచ్చుకునే ప్రమాదం ఉంది. మరుగుదొడ్ల లోపల శుభ్రత లేదు. దుర్వాసన వస్తోంది. పరీక్ష భవన్ ప్రాంగణం లోతట్టుగా ఉండటంతో వర్షం పడితే నీరు నిలిచిపోయి రోజులపాటు నిల్వ ఉండిపోతోంది. పక్కనే ప్రభుత్వ ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల ఉండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు.

పరీక్ష భవన్ వరండాలో పాతసామగ్రి

మరుగుదొడ్డి వద్ద కుంగిన ఫ్లోరింగ్ టైల్స్

మరమ్మతులు చేశారు.. మట్టి తొలగించడం మరిచారు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: నగరంలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేస్తున్న గుత్తేదారుల నుంచి తాగునీటి పైపులైన్లు, రహదారులకు మరమ్మతులు చేసే సిబ్బంది వరకు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వీరు చేస్తున్న పనులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోవడంలేదు. బ్రాడీపేటలో తాగునీటి సరఫరా పైపులైన్లకు ఏర్పడిన లీకులకు మరమ్మతులు చేసి తవ్విన మట్టిని అలానే రోడ్డుపై వదిలేశారు. మట్టికుప్పలు రోడ్డుపై ఉండడంతో వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి నూతన పైపులైన్లు వేసిన చోట గుంతలు పూడ్చించి రహదారిపై మట్టికుప్పలు తొలగించి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యతకు తూట్లు.. రెండేళ్లకే గుంతలు..

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

వైకాపా ప్రభుత్వం హయాంలో నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పాతర వేశారు. ఇంజినీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పనులు చేసి నిధులు దండుకున్నారు. ప్రజాప్రతినిధులకు సంబంధించిన వ్యక్తులు గుత్తేదారుల అవతారమెత్తి నగరంలో ఎక్కువ శాతం పనులు వారే చేశారు. వైకాపా ఐదేళ్ల పాలనలో నగరపాలక సంస్థ మేయర్, కార్పొరేటర్లు.. అదే పార్టీకి చెందినవారు కావడంతో అభివృద్ధి ముసుగులో నాసిరకంగా పనులు చేసి ప్రజాధనం అందినకాడికి దోచుకున్నారు. వైకాపా ప్రభుత్వం హయాంలో జరిగిన పనుల్లో ఎంత నాణ్యత ఉందో ఎంపీ క్యాంపు కార్యాలయం ఎదుట ఉన్న రహదారిని పరిశీలిస్తే అర్థమవుతుంది.

★ వైకాపా హయాంలో జేకేసీ కళాశాల రోడ్డులో పలు అంతర్గత రహదారులు నిర్మించారు. అదే సమయంలో నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం ప్రజాప్రతినిధి క్యాంపు కార్యాలయానికి వెళ్లే రోడ్డు వేశారు. క్యాంపు కార్యాలయానికి వచ్చేవారితో పాటు ఈ మార్గంలో 200కు పైగా నివాస గృహాలున్నాయి. 2023లో రూ.15 లక్షలు ఖర్చుచేసి బీటీ రోడ్డు నిర్మించారు. రెండేళ్లయినా పూర్తికాకుండానే రోడ్డు గుంతలమయంగా మారింది.

గుంతలమయమై ప్రమాదకరంగా రహదారి

నెలలుగా ఇదే పరిస్థితి..: రోడ్డులో పెద్దపెద్ద గుంతలు పడి నెలలు గడుస్తున్నా పట్టించుకున్న నాథుడు లేడు. ఎంపీ క్యాంపు కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలతో పాటు ఇటుగా రాకపోకలు సాగించే స్థానికులు అవస్థలు పడాల్సి వస్తోంది. వైకాపా హయాంలో జరిగిన నాసిరకం పనులతో రెండేళ్లు గడవకముందే మళ్లీ రోడ్డు వేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం ఈ రోడ్డులో ప్రయాణించాలంటే వాహనచోదకులు సర్కస్ ఫీట్లు చేయాల్సిందే. రహదారి అంతా గుంతలు పడడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రి సమయాల్లో చోదకులు పడిపోతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

(c) eenadu

28న.. 'ఈనాడు 50, ఈటీవీ 30' వసంతాల వేడుకలు

ఈనాడు - అమరావతి: తెలుగువారి ప్రియపుత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తిచేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ✦ ఈ సందర్భంగా ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలకు విజయవాడ వేదిక కాబోతోంది. ఈనెల 28న నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వేడుకలు సాయంత్రం 6 గంటల నుంచి అంగరంగ వైభవంగా జరగబోతున్నాయి. ✦ సినీ గీతాలు, కడుపుబ్బ నవ్వించే హాస్యం, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు ఈ వేడుకల్లో ఉంటాయి. ✦ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాస్యబ్రహ్మ బ్రహ్మానందం హాజరవుతున్నారు. ప్రముఖ సినీ నేపథ్య గాయనీ గాయకులు విజయ్‌ప్రకాష్, నేహా, సమీరా భరద్వాజ్, మంగ్లీ, రిషిల్, దినకర్, హరిప్రియ, రేవంత్ తదితరులు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ✦ సినీ నటి మానసచౌదరి, బొమ్మరిల్లు శిరీష డ్యాన్స్‌లతో అలరిస్తారు. బుల్లితెర నటి, ప్రయోక్త సుమ యాంకర్‌గా వ్యవహరిస్తారు. ✦ ఆద్యంతం వినోద భరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే.. పాస్‌లు తప్పనిసరి.

రేపు పాస్‌ల పంపిణీ...

✦ డిసెంబర్ 27న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం వద్ద పాస్‌లు పంపిణీ చేస్తారు.
✦ పాస్‌తోపాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్ బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

ఆన్‌లైన్ టికెట్ల విక్రయాల్లో ప్రథమం

ఇంద్రకీలాద్రి: ఆన్‌లైన్లో దర్శనం టిక్కెట్ల విక్రయాల్లో దుర్గగుడి ప్రథమ స్థానంలో నిలిచింది. గురువారం సెలవు కావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ఆన్‌లైన్ సేవలను వినియోగించుకున్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం 4218 టికెట్లు విక్రయించి ప్రథమస్థానంలో.. శ్రీశైలంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానం 3,835 టికెట్లు, అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం 2410 టికెట్లతో వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయని దేవస్థానం అధికారులు తెలిపారు.

తెలుగు చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు

మల్కాపట్నం ఎల్ఈఎఫ్ చర్చిలో గీతాలు ఆలపిస్తున్న యువతులు

కరుణ కాంతులు

జిల్లాలో పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసును కీర్తిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పశువుల పాకలు ఏర్పాటు చేసి, క్రీస్తు జనన ఘట్టాన్ని వివరించారు. అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

-మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

మల్కాపట్నం కూడలిలో నిర్వహించిన వేడుకల్లో కేకు కోస్తున్న మంత్రి రవీంద్ర తదితరులు

అక్రమం జోరు.. అన్నదాత బోరు!

ఈనాడు, అమరావతి

★ కనెక్షన్ కావాలంటే సమర్పించాల్సిందే
★ వీఆర్వోలు, లైన్‌మెన్ల వసూళ్ల దందా

"వ్యవసాయ బోర్ల అనుమతులతో వసూళ్ల దందా పెచ్చుమీరుతోంది. రెవెన్యూ, భూగర్భ జలాలు, విద్యుత్తు శాఖల అధికారులు, సిబ్బంది కుమ్మక్కయి దోచుకుంటున్నారు. సొమ్ములు తీసుకుని నిబంధనలు తుంగలో తొక్కి అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్నారు. డబ్బులు ఇవ్వకున్నా.. సిఫార్సులు చేయించినా.. కొర్రీలు పెట్టి ముప్పుతిప్పలు పెడుతున్నారు."

నిబంధనలు ఇలా...

● ఉమ్మడి జిల్లాలో 1,49,309 వ్యవసాయ సర్వీసులు ఉన్నాయి. ఈ ఏడాది 3,819 కొత్త సర్వీసులు ఇచ్చారు. 4,348 మంది దరఖాస్తు చేసుకున్నారు. ● వాల్టా చట్టం ప్రకారం బోరు ఉన్న ప్రాంతానికి 250 మీటర్ల దూరంలో మరో బోరు లేకుంటేనే భూగర్భ జలాల శాఖ అనుమతి ఇవ్వాలి. తహసీల్దార్ పొజిషన్ ధ్రువ పత్రం ఇవ్వాలి. ఈ రెండు ఉంటేనే విద్యుత్తు శాఖ సర్వీసు ఇవ్వాలి.

ఉల్లంఘనలు అలా.. ✪ ఇవన్నీ కాగితాల్లో తప్ప క్షేత్రంలో కనిపించడం లేదు. 100 మీటర్ల దూరంలోనే చాలా ప్రాంతాల్లో 2, 3 విద్యుత్తు సర్వీసులు ఉన్నాయి. మూడు శాఖల్లో సిబ్బందికి సమర్పించుకుంటే చాలు.. ఆ అర్హత లేకున్నా బోరు అనుమతి వస్తుంది. లేకుంటే అన్నీ సక్రమంగా ఉన్నా పట్టించుకోరు. ✪ తెర ముందు వీఆర్వోలు, లైన్‌మెన్లు కనిపిస్తున్నా తెర వెనుక విద్యుత్తు ఏఈలు, రెవెన్యూ అధికారులు చక్రం తిప్పుతున్నారు.

కలెక్టర్లు ఏమన్నారంటే...

ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల కలెక్టర్లు లక్ష్మీశ, బాలాజీ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారమే బోర్లకు విద్యుత్తు సర్వీసులు ఇవ్వాలి. అతిక్రమించి అనుమతులు ఇచ్చినా.. లంచాలు తీసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటాం.. వసూళ్లపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

సమర్పిస్తేనే సమ్మతి

☛ మైలవరం మండలంలో ఓ రైతు బోరు కోసం దరఖాస్తు చేశారు. రోజులు గడుస్తున్నా స్పందన లేదు. వీఆర్వోను సంప్రదించగా ఆ భూమికి అనుమతులు రావు.. రూ.30 వేలు చూసుకో.. అన్నీ నేనే చూసుకుంటాను అని బేరం పెట్టారు. మరో దారి లేక అడిగినంతిచ్చి అనుమతులు తెచ్చుకున్నారు. ☛ తిరువూరులో ఓ రైతు తన 3 ఎకరాల పొలానికి విద్యుత్తు కనెక్షన్ కోసం దరఖాస్తు చేసినా అనుమతి రాలేదు. లైన్‌మెన్‌ను అడిగితే రూ. 25 వేలు ఇవ్వనిదే పరిశీలన లేదన్నారు. సొమ్ము నాకివ్వండి మీకు అనుమతులు ఇప్పిస్తానన్నారు. అంత ఇచ్చుకోలేనంటే రూ.22 వేలకు బేరం మాట్లాడారు. ☛ బాపులపాడు మండలంలో గతంలో భారీగా వసూళ్లు చేస్తున్న విషయం వెలుగులోకి రావడంతో ఓ విద్యుత్తు శాఖ అధికారి సస్పెండ్ అయ్యారు. వసూళ్లు పూర్తిగా తగ్గలేదు. గతంలో రూ.30 వేలు డిమాండ్ చేసే పరిస్థితి నుంచి రూ.15 వేలకు తగ్గించారు.

వ్యాసుడి తపస్సు ఫలం.. లక్ష్మీపతి క్షేత్రం!

మొవ్వ మండలం పెదముత్తేవిలో వ్యాస భగవానుడు ప్రతిష్ఠించిన పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మీపతిస్వామి ఆలయం. శ్రీమన్నారాయణుని సాక్షాత్కారాన్ని కోరుతూ అప్పట్లో వ్యాసమహర్షి తపస్సు చేశారు. ప్రత్యక్షమైన స్వామిని ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండేందుకు లక్ష్మీదేవి సమేతంగా కొలువై ఉండాలని కోరడంతో స్వామి స్వయంభువుగా ఆవిర్భవించినట్లు స్థలపురాణం చెబుతోంది. కాలగర్భంలో కలిసిపోయిన ఈ స్వామి వారు తిరిగి 16వ శతాబ్దంలో ముత్తీవి వంశస్థుల మూలపురుషుడైన పేరరాజు స్వప్న సాక్షాత్కారంతో తిరిగి ప్రతిష్ఠించారు.

పెదముత్తేవి శ్రీలక్ష్మీపతి స్వామి ఆలయం

ప్రాచీన లక్ష్మీనారాయణుల క్షేత్రాల్లో ఇది ఒకటిగా విలసిల్లుతోంది. మిగిలిన నాలుగు క్షేత్రాలు నల్లూరు, రామారు, అవనిగడ్డ, నడకుదురులలో కలిసిపోయాయి. లక్ష్మీసమేతుడైన స్వామివారి ఎడమ తొడ మీద కూర్చుని రాజ్యలక్ష్మీదేవిగా అమ్మ అనుగ్రహిస్తుండగా చతుర్భుజుడైన స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షించేందుకు రెండు కళ్లు చాలవు. ముక్తిని ప్రసాదించే క్షేత్రం కావడం వలన ముక్తేవి(పెదముత్తేవి) అనే పేరు వచ్చింది. ఈ క్షేత్రానికి క్షేత్రపాలకుడు వినాయకుడు. ప్రతి సంవత్సరం కల్యాణ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ముత్తీవి వంశం వ్యవస్థాపక ధర్మకర్తలు కాగా, ప్రస్తుతం ఆ వంశానికి చెందిన ముముక్షున మహా పీఠాధిపతిగా, ముత్తీవి సీతారామ్ గురుదేవుల కుమారుడు గౌరకృష్ణ ధర్మకర్తగా కొనసాగుతున్నారు.

– న్యూస్‌టుడే, పెదముత్తేవి(కూచిపూడి)

సురక్షిత ప్రయాణం.. ఆనంద విహారం

'ఆంధ్రా ట్యాక్సీ' యాప్ ప్రారంభం

పాయకాపురం: ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తి అయిన సేవారంగంలో కీలకమైన పర్యాటకంలో జిల్లాను నంబర్-1గా నిలిపేందుకు ఆంధ్రా ట్యాక్సీ యాప్ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఆటో ట్యాక్సీ యూనియన్‌ల ప్రతినిధులు, రవాణాశాఖ, పర్యాటకశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. 'ఆంధ్రా ట్యాక్సీ' యాప్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం పర్యాటకరంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలో పర్యాటకులకు అందుబాటు ధరల్లో.. సురక్షితమైన ప్రయాణానికి, సంతోషకరమైన విహార యాత్రలకు ఈ యాప్‌ను తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఇందులో పర్యాటక ప్రాంతాలు, వ్యవసాయ డ్రోన్, రవాణా, పోలీస్ స్టేషన్‌కు అనుసంధానమైన ఎస్‌వోఎస్ సేవలు ఉన్నాయని వివరించారు. అలాగే క్యూఆర్‌కోడ్, వాట్సప్, వెబ్‌సైట్ ద్వారా ఆటో, ట్యాక్సీలను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో.. పర్యాటక ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయన్నారు. ఆటో, ట్యాక్సీలను నడిపే చోదకులు.. జిల్లా పర్యాటక రాయబారులుగా అభివర్ణించారు. కలెక్టర్ ఈ యాప్ ద్వారా ఆటోను బుక్ చేసుకుని కలెక్టరేట్ నుంచి బెంజిసర్కిల్ వరకు అందులో ప్రయాణించారు. జిల్లా పర్యాటక శాఖాధికారి ఎ.శిల్ప, ఇన్‌ఛార్జి ఆర్టీవో కె.వెంకటేశ్వరరావు, విజయవాడ ట్యాక్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



చోదకులతో కలిసి యాప్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

రాజధానిలో సుపరిపాలన సంబరం

భారీగా తరలి వచ్చిన కూటమి శ్రేణులు, ప్రజలు

వాజ్‌పేయీ జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి కమలనాథుల కోలాహలంతో కొత్త కళ సంతరించుకుంది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా వెంకటపాలెం సమీపంలో గురువారం నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం, వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భాజపా శ్రేణులతోపాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. సభా ప్రాంగణంలో వాజ్‌పేయీ జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు తిలకించారు. బహిరంగ సభలో నేతలు మాట్లాడుతూ వాజ్‌పేయీ సేవలను కొనియాడారు. తొలుత వారు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

డబ్బులు ఆదా.. సౌకర్యవంతం

విజయవాడకు చెందిన ఓ కుటుంబానికి చెందిన యువతికి హైదరాబాద్‌లో పెళ్లి జరిగింది. పెళ్లివారంతా నాలుగు బస్సుల్లో వెళ్లారు. ఇంకా రెండు బస్సుల జనం ఉన్నా కుదరలేదు. అదే రైల్లో అయితే అందరూ కలిసి ఒక బోగీని బుక్ చేసుకొని వెళ్లేవారు. కేవలం బోగీ మాత్రమే కాదు రైలు మొత్తం బుక్ చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉంది. దీన్ని ఫుల్ టారిఫ్ రేట్ (ఎఫ్‌టీఆర్) అంటారు. రైలు బోగీ బుక్ చేసుకోవాలనుకునే వారు ఐఆర్‌సీటీసీ ద్వారా ఆన్లైన్‌లో నేరుగా చేసుకోవచ్చు. రైల్లోని అన్ని బోగీలు కావాలంటే కనిష్ఠంగా 18, గరిష్ఠంగా 24 బోగీలు ఎంచుకోవాలి. సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన వారం లోపు కన్ఫర్మ్ వస్తుంది. మనం ఎంచుకునే బోగీలను బట్టి డిపాజిట్ చెల్లించాలి. ఒకటి నుంచి 24 బోగీల వరకు బుక్ చేసుకోవచ్చు. ప్రయాణం, దూరం బట్టి ధర నిర్ణయిస్తారు. ఒక్కో బోగీకి డిపాజిట్ రూ.50 వేలు చెల్లించాలి. 18 బోగీలు ఉన్న రైలుకు రూ. 9 లక్షలు చెల్లించాలి. సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన మొత్తం ప్రయాణం పూర్తి అయ్యాక అందుతుంది. ఆహారం కూడా ఐఆర్‌సీటీసీ అందిస్తుంది.

బోగి లేదా రైలు మొత్తాన్ని బుక్ చేసుకోవచ్చు

ఎలా నమోదు చేయాలంటే..

రైలు బోగీ లేదా మొత్తం రైలును బుక్ చేసుకోవడానికి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ కి వెళ్లి రిజిస్టర్ లాగిన్ అవ్వాలి. అక్కడ 'ఫుల్ టారిఫ్ రేట్(ఎఫ్ టీ ఆర్) విభాగంలో బోగీ లేదా రైలు కావాలా అని ఎంచుకోవాలి. తేదీలు, స్టేషన్లు, కోచ్ రకం (స్లీపర్ 1, 2, 3 టైర్ ఏసీ మొదలైనవి) వివరాలు ఇవ్వాలి. అనంతరం సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించి బుక్ చేసుకోవచ్చు. గరిష్ఠంగా 6 నెలలు, కనిష్ఠంగా 30 రోజుల ముందు బుక్ చేసుకోవచ్చు. ఈ బుకింగ్‌లకు ప్రయాణికుల రాయితీలు వర్తించవు. ఇతర వివరాలకు రైల్వే అధికారులను సంప్రదించవచ్చు.

-న్యూస్‌టుడే, విజయవాడ రైల్వే

నాటి సాయం.. నిత్య ఆరాధనాభావం

కరోనా విజృంభణ కారణంగా లాక్‌డౌన్ విధించడంతో రవాణా సదుపాయం లేక 2020లో ముంబయిలో తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎంతోమంది చిక్కుకుపోయారు. ఆ సమయంలో సినీనటుడు సోనూసూద్ ప్రత్యేకంగా రవాణా సదుపాయాలు ఏర్పాటు చేసి వారిని గమ్యస్థానాలకు చేర్చారు. అలా ఆయన సాయం పొందిన వారిలో విజయవాడ వాంబేకాలనీకి చెందిన పట్టా శ్రీనివాసరావు ఒకరు. ఆ కృతజ్ఞతతో ఆయన లాక్‌డౌన్ అనంతరం బీఆర్‌టీఎస్ రోడ్డులో మొదటగా ఏర్పాటు చేసిన ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ బండికి సోనూసూద్ పేరు పెట్టారు. అలా ఇప్పటివరకు ఐదు దుకాణాలు పెట్టగా.. అన్నింటికీ సోనూసూద్ పేరే పెట్టారు. ఈ విషయం సోనూసూద్‌కు తెలిసి.. ఆయనతో వీడియో కాల్ మాట్లాడారు. విజయవాడకు వచ్చినపుడు కలిస్తే.. ఆర్థిక సాయం కావాలా అని అడిగారని, ఏమీ వద్దని తనకు కరోనాలో మీరు చేసిన సాయానికే జీవితాంతం రుణపడి ఉంటానని బదులిచ్చినట్లు శ్రీనివాసరావు తెలిపారు. -ఈనాడు, అమరావతి

ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

దర్శనానికి మూడు గంటలు

కొండ చుట్టూ హెడ్ వాటర్ వర్క్స్ వరకు నిలిపిన వాహనాలు

క్యూలైన్లో కిక్కిరిసి..

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ దర్శనానికి గురువారం భక్తులు పోటెత్తారు. క్రిస్మస్ సందర్భంగా సెలవులు ప్రకటించడంతో కళాశాల, పాఠశాలల విద్యార్థులు, ఉద్యోగులు దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చారు. కుమ్మరిపాలెం సెంటరు నుంచి కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి వరకు ఆరు గంటల పాటు వాహనాలు నిలిచి పోయాయి. అమ్మవారిని దర్శనానికి మూడు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తుల వాహనాలతో ఘాట్‌మార్గం, కనకదుర్గానగర్ నిండిపోయాయి. 80 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని అధికారులు తెలిపారు. క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు తాగునీరు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.

మ్యాజిక్ డ్రెయిన్ల పరిశీలన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ మండలం సోమవరం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్లను గురువారం కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ జాయింట్ సెక్రటరీ రాజేష్‌కుమార్‌సింగ్ పరిశీలించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో తక్కువ ఖర్చుతో నిర్మించిన ఈ డ్రెయిన్ల ఉపయోగాలను విజయవాడ డీఎల్‌పీవో కేవీ రాఘవన్ వివరించారు. ఈ డ్రెయిన్ల నిర్మాణంతో నీరంతా భూమిలో ఇంకిపోవడంతో పాటు బురద, దోమల సమస్యలేదని చెప్పారు. స్థానికులను ఈ డ్రెయిన్లతో ఎలాంటి మార్పు ఉందని ప్రశ్నించగా..గతంలో రహదారి వెంట మురుగునీరు నిలిచి దోమలు ఉండేవని, ప్రస్తుతం ఎక్కడా మురుగు నీరు లేదని చెప్పారు. మ్యాజిక్ డ్రెయిన్ల ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలించారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచనతో ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో తక్కువ ఖర్చుతో ఈ డ్రెయిన్లు నిర్మించామని అధికారులు ఆయనకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్వీఎస్ ప్రసాదరావు, వీబీ-జీ రామ్‌జీ ఏపీడీ బీఎల్ లక్ష్మీకుమారి, ఏపీవో శరత్‌బాబు, సాంకేతిక సహాయకులు శ్రీనివాస్, నీటిసంఘం అధ్యక్షుడు గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గట్టు జారుతోంది.. పట్టు కోరుతోంది

కాలువలోకి జారిపోతున్న గట్టు

దెబ్బతిన్న కాంక్రీట్ లైనింగ్

కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేయడంతో పాటు ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి జిల్లాల ఆయకట్టుకు నీరందించే పోలవరం కుడి కాలువ గట్ల పరిస్థితి దారుణంగా తయారైంది. గన్నవరం మండలం వీరపనేని గూడెం సమీపంలో కాలువ పొడవునా గండ్లు పడిన దృశ్యాలే కనిపిస్తున్నాయి. గత ఐదేళ్లు జరిగిన అక్రమ తవ్వకాలకు సంబంధించిన మట్టిని వందల కొద్దీ టిప్పర్ల ద్వారా కాలువ గట్లపై నుంచే తరలించడంతో కాంక్రీట్ లైనింగ్ దెబ్బతింది. దీనికి తోడు గత రెండు నెలల్లో కురిసిన వర్షాలకు మరిన్ని గండ్లు పడ్డాయి. ప్రభుత్వం స్పందించి మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు. -ఈనాడు, కృష్ణా

నిమ్మకూరుకు నారా భువనేశ్వరి రాక నేడు

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: దివంగత ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరి తన స్వగ్రామమైన నిమ్మకూరుకు శుక్రవారం వస్తున్నారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా గురువారం తెలిపారు. 'ఉదయం 10.30కి స్థానిక ఎన్టీఆర్, బసవతారకం కాంస్య విగ్రహాలకు నివాళులర్పిస్తారు. అనంతరం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి పక్కనే ఉన్న 30 పడకల సీహెచ్‌సీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. స్థానిక గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థులు నిర్మించిన బాలుర వసతిగృహానికి ప్రారంభోత్సవం చేసి కల్యాణ మండపంలో గ్రామస్థులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారని' ఎమ్మెల్యే పేర్కొన్నారు. మధ్యాహ్నం 12.45కి స్థానిక మహిళా ప్రాంగణాన్ని సందర్శించి, అక్కడి నుంచి శ్రీ గంగాపార్వతి సమేత బుద్దేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంటారని తెలిపారు.

నవ.. యువ.. రాకెట్లు..!

చిరుతను మించిన వేగం.. మెరుపును తలపించే టైమింగ్‌తో.. బ్యాడ్మింటన్ క్రీడాకారులు అద్భుత ప్రతిభను చాటుతున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన క్రీడాకారుల నైపుణ్య ప్రదర్శనతో మైదానం వెలుగులీనింది. ఈ సందర్భానికి.. విజయవాడలో నిర్వహిస్తున్న 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025 వేదికైంది. - ఈనాడు, అమరావతి

మారుతాళంతో తీస్తారు.. జల్సాలు చేస్తారు..

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

ఇటీవల పోలీసులు పట్టుకున్న ద్విచక్ర వాహనాలు

జూదాలు, విలాసాలు, వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బులు సంపాదించాలని కొందరు చోరీలకు పాల్పడుతున్నారు. ఆలయాలు, ఆస్పత్రులు, ఫంక్షన్ హాళ్లు తదితర రద్దీ ప్రదేశాల్లో నిలిపిన వాహనాలను మారుతాళంతో తీసుకెళ్లి తక్కువ ధరకు అమ్మేసుకుని జల్సా చేసుకుంటున్నారు. పోలీసులు చాకచక్యంగా ఛేదించి కూపీ లాగితే ఒక్కో వ్యక్తి వద్ద పదుల సంఖ్యలో దొంగిలించిన ద్విచక్ర వాహనాలు లభ్యమవుతున్నాయి. తక్కువ ధరకు వాహనం వస్తుందని ఒరిజినల్ పత్రాలు లేకపోయినా.. వాహనంపై కేసులు ఉన్నాయో లేదో చూసుకోకుండా గుడ్డిగా కొంటే డబ్బులు ఇచ్చి ముప్పు కొని తెచ్చుకున్నట్టే.

కృష్ణా జిల్లాలో 2024 నుంచి 2025 నవంబరు వరకు నమోదైన బైక్ చోరీలు: 510

ఈ జాగ్రత్తలు పాటిద్దాం

ద్విచక్ర వాహనానికి హ్యాండిల్ లాక్‌తో పాటు చక్రాలకు విడిగా చైన్‌లాక్, డిస్క్‌లాక్ వాడడం మంచిది. * వీలైనంత వరకు వాహనాన్ని సీసీ కెమెరాలు ఉండే ప్రాంతంలో నిలిపితే మేలు.

26 కేసులు..45 వాహనాలు..

ఇటీవల పామర్రు ఠాణా పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా వారిని చూసి భాస్కర్‌రెడ్డి అనే వ్యక్తి పారిపోతుండగా పట్టుకున్నారు. పోలీసు పద్ధతిలో విచారిస్తే ఏడు నెలల్లో 45 ద్విచక్ర వాహనాలు దొంగిలించినట్టు చెప్పాడు. ఇతడిపై పామర్రు, గుడివాడ, మచిలీపట్నం, ఉయ్యూరు, కంకిపాడు, విజయవాడ తదితర ఠాణాల పరిధిలో 26 కేసులు నమోదయ్యాయి. రూ.22.50లక్షల విలువైన వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ✪ కొన్నాళ్ల కిందట మచిలీపట్నం డివిజన్ పరిధిలో 40 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకోగా.. నిందితులపై పదుల సంఖ్యలో కేసులూ ఉన్నాయి. బందరుకు చెందిన ఇద్దరు స్నేహితులు వ్యసనాలకు అలవాటుపడి రాయల్‌ఎన్‌ఫీల్డ్, పల్సర్ తదితర ఖరీదైన బైకులు కొట్టేసి సొమ్ము చేసుకున్నారు. పోలీసుల తనిఖీల్లో వీరు దొరికిపోగా 25 వాహనాలు బయటకు వచ్చాయి. పెడనకు చెందిన శ్రీనివాస్, భీమవరానికి చెందిన దుర్గారావుతో కలిసి దొంగిలించిన 15 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు.

అడ్డుకట్ట వేస్తున్నాం: విద్యాసాగర్‌నాయుడు, ఎస్పీ

వ్యసనాలకు అలవాటుపడి వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నారు. సాంకేతికత, ఇతర పద్ధతుల్లో వాటికి అడ్డుకట్ట వేస్తున్నాం. పదే పదే నేరాలకు పాల్పడేవారిపై ప్రత్యేక నిఘా పెడుతున్నాం.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

బీసీ బిల్లు సాధనకు కృషి చేద్దాం

కరెన్సీనగర్‌: ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా బీసీ బిల్లు సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. విజయవాడ గురునానక్‌ రోడ్డులో రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు ఎన్‌.మారేష్‌ అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీసీ కుల సంఘాలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో కులగణన ప్రక్రియ ప్రారంభించి బీసీల జనాభా ఆధారంగా బడ్జెట్‌ కేటాయించాలని, బీసీ కార్పొరేషన్లు ప్రకటించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో 139 పైగా ఉన్న బీసీ కులాల గణన కోసం ఎదురుచూస్తున్నామని, ఆ తేదీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని పలువురు కుల సంఘాల నాయకులు డిమాండ్‌ చేశారు.

బ్రాయిలర్ ధరలు

-135 రిటైల్‌ ధర 162 చికెన్‌ విత్‌ స్కిన్‌ - 235, చికెన్‌ స్కిన్‌లెస్‌ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్‌ & ట్రేడర్స్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌: బ్రాయిలర్‌ ఫారం ట్విటింగ్‌ ధర - 152, 161, 172 చికెన్‌ విత్‌ స్కిన్‌ - 294 చికెన్‌ స్కిన్‌లెస్‌ - 304.

ఎల్‌ఐసి హౌసింగ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌

LIC HFL LIC HOUSING FINANCE LTD with you, for your dream home

విజయవాడ ఏరియా ఆఫీస్‌: #27-10-1/1, ఫస్ట్‌ ఫ్లోర్‌, ఉమియా నివాస్‌, అత్తారత్తయ్య స్ట్రీట్‌, గవర్నర్‌పేట, విజయవాడ-520002. ఫోన్స్‌: 9951534212, 9704020357

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్‌.ఐ.సి. హౌసింగ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్‌ మరియు రీకన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ అస్సెట్స్‌ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్‌ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్‌ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్‌ 13(4) మరియు సెక్షన్‌ 14తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద స్వాధీనము చేసికొనియున్నారు.

1 ఋణగ్రహీత: శ్రీ లాజర్‌ అందుగుల, లోన్‌ అకౌంట్‌ నెం. 711400007278, ఏరియా ఆఫీస్‌: విజయవాడ,
ఆస్తి యొక్క వివరము: ఆస్తి చిరునామా: 25-09-2019 తేదీగల విక్రయ దస్తావేజు నెం.5777/2019 ప్రకారము ఆస్తి. కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్‌ రిజిష్ట్రార్‌ యిలాకా, పెనమలూరు మండలం, పోరంకి గ్రామపంచాయతీ ఏరియా, పోరంకి గ్రామము, సమీప డోర్‌ నెం.6-75, ఆర్‌.యస్‌.నెం.155/2 నందు 255.0 చ॥గ॥ లేదా 213.20 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్‌ నెం.4 స్థలము ఆస్తికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: 1వ అయిటమ్‌: తూర్పు: 33 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: మాధిరాజు సత్యనారాయణరాజు యొక్క ప్లాట్‌ నెం.3 ఆస్తి; పడమర: తోటకూర కోటేశ్వరరావు యొక్క ఆస్తి; ఉత్తరం: మాధిరాజు పూర్ణచంద్రరావు యొక్క ఆస్తి.
బ్యాంక్‌ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC HOUSING FINANCE LIMITED COLLECTION A/C VIJAYAWADA. Branch Name: HDFC BANK, Account Number: LHFLVW711400007278, IFSC Code: HDFC0000109
స్వాధీనత స్వభావము: లాంఛనముగా స్వాధీనము
రిజర్వుధర: రూ.50,17,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.5,01,700/-, బిడ్‌ పెంపుదల మొత్తం: రూ.10,000/-

2 ఋణగ్రహీత: శ్రీ మీసాల విజయకుమార్‌ & శ్రీమతి మీసాల పావని, లోన్‌ అకౌంట్‌ నెం. 711400009416, ఏరియా ఆఫీస్‌: విజయవాడ,
ఆస్తి యొక్క వివరము: షెడ్యూలు-ఎ ఆస్తి చిరునామా: 12-10-2021 తేదీగల విక్రయ దస్తావేజు నెం.7489/2021 లోని ఆస్తి. కృష్ణా జిల్లా, విజయవాడ, తూర్పు గుణదల జిల్లా రిజిష్టార్‌, విజయవాడ రూరల్‌ మండలం, రామవరప్పాడు గ్రామపంచాయతీ ఏరియా, సబ్‌-డివిజన్‌ యస్‌.నెం.73/1ఎ, ఆర్‌.యస్‌.నెం.73/2, సబ్‌ డివిజన్‌ యస్‌.నెం.73/2ఎ, రామవరప్పాడు గ్రామ యస్‌.నెం.73/1 నందు 246.49 చ॥గ॥ లేదా 206.09 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలములో "శ్రీ మణికంఠ ఎన్‌క్లేవ్‌-3" పేరుతో నిర్మించిన రెసిడెన్షియల్‌ ఆస్తి మరియు అవిభాజ్యపు భాగమైన 29 చ॥గ॥ లేదా 24.24 చ॥మీ॥ స్థలము. దీనికిహద్దులు: ఫస్ట్‌ అయిటమ్‌: తూర్పు: కాళిశెట్టి దుర్గారావు యొక్క మిగిలిన ఆస్తి; దక్షిణం: 33 అ॥ వెడల్పుగల రోడ్డు; పడమర: యెనత్తల అప్పలనాయుడు యొక్క మిగిలిన ఆస్తి; ఉత్తరం: సిహెచ్‌.దత్తారావు యొక్క ఆస్తి. షెడ్యూలు-బి: "శ్రీ మణికంఠ ఎన్‌క్లేవ్‌-3" రెండవ అంతస్తులో 922 చ॥అ॥ (కామన్‌ ఏరియా మరియు ప్లింత్‌ ఏరియా కలుపుకొని) విస్తీర్ణములోని ఫ్లాట్‌ నెం.SF-2 మరియు 96 చ॥అ॥ కార్‌ పార్కింగ్‌. దీనికి హద్దులు: తూర్పు: శూన్యాకాశము; దక్షిణం: మెట్లు మరియు లిఫ్ట్‌; పడమర: శూన్యాకాశము; ఉత్తరం: శూన్యాకాశము.
బ్యాంక్‌ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC HOUSING FINANCE LIMITED COLLECTION A/C VIJAYAWADA. Branch Name: HDFC BANK, Account Number: LHFLVW711400009416, IFSC Code: HDFC0000109
స్వాధీనత స్వభావము: భౌతిక స్వాధీనము
రిజర్వుధర: రూ. 33,23,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.3,32,300/-, బిడ్‌ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్‌	https://bankauctions.in
ఆస్తి డాక్యుమెంట్స్‌ ఫోటో కాపీలు తనిఖీ కొరకు తేది & సమయం మరియు ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	23.01.2026 ఉ॥ 10.30 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్‌ బిడ్‌ సమర్పించుటకు చివరి తేది	27.01.2026 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్‌ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	28.01.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్‌ / ఆస్తులు (SARFAESI, చట్టం 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్‌.ఐ.సి. హెచ్‌.ఎఫ్‌.ఎల్‌ వారు ఆన్‌లైన్‌ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నాము.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించే వీలులేని" ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్‌" విధానము ద్వారా ఇ-వేలం ఎల్‌.ఐ.సి. హౌసింగ్‌ ఫైనాన్స్‌ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్‌ ప్రొవైడర్‌ M/s.4Closure వారిచే నిర్వహించబడును. 2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్‌ https://bankauctions.in నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్‌ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితంగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్‌ శిక్షణ కొరకు ఆసక్తిగల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు M/s.4Closure, సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ టి.జయప్రకాష్‌రెడ్డి, ఫోన్‌: 8142000064, ఇ-మెయిల్‌ ఐడి: prakash@bankauctions.in & info@bankauctions.in నందు సంప్రదించగలరు. 3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్‌ ప్రొవైడర్‌ M/s.4Closure వారి https://bankauctions.in వెబ్‌సైట్‌ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును. వేలానికి సంబంధించిన ఇతర నియమ నిబంధనలు అధికారిక వెబ్‌సైట్‌ https://online.lichousing.com/eauction/ లోని అనుబంధం-2 లో పేర్కొనబడినవి. 4) మరిన్ని వివరముల కోసం దయచేసి సంప్రదించండి: 9951534212, 9704020357.

తేది: 24.12.2025, ప్రదేశము: విజయవాడ సం/- అధీకృత అధికారి, ఎల్‌.ఐ.సి. హౌసింగ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ (LIC HFL)

ఎల్‌ఐసి హౌసింగ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌

LIC HFL LIC HOUSING FINANCE LTD with you, for your dream home

విజయవాడ ఏరియా ఆఫీస్‌: #27-10-1/1, ఫస్ట్‌ ఫ్లోర్‌, ఉమియా నివాస్‌, అత్తారత్తయ్య స్ట్రీట్‌, గవర్నర్‌పేట, విజయవాడ-520002. ఫోన్స్‌: 9951534212, 9704020357

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్‌.ఐ.సి. హౌసింగ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్‌ మరియు రీకన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ అస్సెట్స్‌ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్‌ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్‌ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్‌ 13(4) మరియు సెక్షన్‌ 14తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద భౌతికంగా స్వాధీనము చేసికొనియున్నారు.

1 ఋణగ్రహీత: మారీదు మహారాణి (ఋణగ్రహీత), మారీదు నాగరాజు (సహ-ఋణగ్రహీత) లోన్‌ అకౌంట్‌ నెం. 711400008188, ఏరియా ఆఫీస్‌: విజయవాడ
ఆస్తి యొక్క వివరము: షెడ్యూలు-ఎ ఆస్తి: విక్రయ దస్తావేజు నెం.4136/2020 లోని ఆస్తి. కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్‌-రిజిష్ట్రార్‌ ఇలాకా, పెనమలూరు మండలం, వణుకూరు గ్రామపంచాయతీ, వణుకూరు గ్రామము, సమీప డోర్‌ నెం.1-1, విజిటియమ్‌ ఉడా ఫైల్‌ నెం.సి8-1031/2011, యల్‌పి నెం.35/11, ఆర్‌యస్‌ నెం.210/1, 213 నందు ఆర్‌కేస్‌ శ్రీ లక్ష్మీప్రియ నగర్‌ నందు 1148 చ॥గ॥ లేదా 959.87 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్‌ నెం.12, 13, 14 & 15 స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 47 చ॥గ॥ లేదా 39.29 చ॥మీ॥ స్థలము మరియు మొత్తం స్థలములో నిర్మించిన "నవయుగాస్‌ ఆర్‌కె రెసిడెన్సీ" ఈ దిగువ హద్దులలో: తూర్పు: 40 అ॥ రోడ్డు; దక్షిణం: ఇతరుల స్థలము మరియు చెరువు ఉరగాభరణ శ్రీనివాసమూర్తి యొక్క ప్లాట్‌ నెం.16 లో మిగిలిన పార్ట్‌ హద్దు; పడమర: 40 అ॥ రోడ్డు; ఉత్తరం: 40 అ॥ రోడ్డు. షెడ్యూలు-బి ఆస్తి: "నవయుగాస్‌ ఆర్‌కె రెసిడెన్సీ" మొదటి అంతస్తులో 868 చ॥అ॥ (ప్లింత్‌ ఏరియా+కామన్‌ ఏరియా) లోని ఫ్లాట్‌ నెం.204 మరియు 217 చ॥అ॥ కార్‌ పార్కింగ్‌ ఏరియాతో సహా యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: శూన్యాకాశము; దక్షిణం: శూన్యాకాశము మరియు ఉమ్మడి వరండా; పడమర: శూన్యాకాశము; ఉత్తరం: శూన్యాకాశము.
బ్యాంక్‌ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BANK Account Number: LHFLVW711400008188 IFSC Code: HDFC0000109 Property Id: VW711400008188
రిజర్వుధర: రూ.19,53,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.1,95,300/-, బిడ్‌ పెంపుదల మొత్తం: రూ.10,000/-

2 ఋణగ్రహీత: ప్రసాద్‌ బాబు కురెళ్ళ, లోన్‌ అకౌంట్‌ నెం. 711400006929, ఏరియా ఆఫీస్‌: విజయవాడ,
ఆస్తి యొక్క వివరము: 30-05-2019 తేదీగల విక్రయ దస్తావేజు నెం.3318/2019 లోని ఆస్తి. కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్‌ రిజిష్ట్రార్‌ యిలాకా, పెనమలూరు మండలం, పోరంకి గ్రామపంచాయతీ ఏరియా, సమీప డోర్‌ నెం.6-75, పోరంకి గ్రామ ఆర్‌.యస్‌.నెం.155/2 నందు 254.7 చ॥గ॥ లేదా 212.96 చ॥మీ॥ విస్తీర్ణము గల ప్లాట్‌ నెం.3 కు సంబంధించిన యావదాస్తి. దీనికిహద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: పిచుక రోహిణి కుమారి యొక్క ప్లాట్‌ నెం.2 ఆస్తి; పడమర: తోటకూర కోటేశ్వరరావు యొక్క ఆస్తి; ఉత్తరం: నల్లూరు వెంకట శ్రీనివాసరావు యొక్క ఆస్తి.
బ్యాంక్‌ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BANK Account Number: LHFLVW711400006929 IFSC Code: HDFC0000109 Property Id: VW711400006929
రిజర్వుధర: రూ.60,16,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.6,01,600/-, బిడ్‌ పెంపుదల మొత్తం: రూ.10,000/-

3 ఋణగ్రహీత: శ్రీ వెంకట నాగభూషణం చిరువెల్ల & శ్రీమతి హసీనా, లోన్‌ అకౌంట్‌ నెం. 720100000971, ఏరియా ఆఫీస్‌: విజయవాడ,
ఆస్తి యొక్క వివరము: ఆస్తి షెడ్యూలు-ఎ: కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామపంచాయతీ ఏరియా, సమీప డి.నెం. 29-41, ఆర్‌.యస్‌.నెం.35/4 నందు 228.0 చ॥గ॥ లేదా 190.63 చ॥మీ॥ మొత్తం విస్తీర్ణముగల స్థలము రెసిడెన్షియల్‌ స్థిరాస్తికి సంబంధించిన యావత్తు. దీనికిహద్దులు: తూర్పు: మాదల హేమంత్‌కుమార్‌కు చెందిన ఆస్తి; దక్షిణం: మంచికలపూడి పార్వతికి చెందిన ఆస్తి; పడమర: 21 అ॥ వెడల్పుగల పంచాయతీ రోడ్డు; ఉత్తరం: చెరుకూరి మురళీకృష్ణకి చెందిన ఆస్తి. ఆస్తి షెడ్యూలు-బి: కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామపంచాయతీ, పోలీస్‌ కాలనీ, సమీప డి.నెం.29-41, ఆర్‌.యస్‌.నెం.35/4 నందు హదస్సా టవర్స్‌, గ్రౌండ్‌ ఫ్లోర్‌లో 663 చ॥అ॥ (ప్లింత్‌ ఏరియా), 108 చ॥అ॥ (కామన్‌ ఏరియా) మరియు స్టిల్ట్‌ ఫ్లోర్‌లో 120 చ॥అ॥ (పార్కింగ్‌) మొత్తం 891 చ॥అ॥ మొత్తం విస్తీర్ణముగల ఫ్లాట్‌ నెం.జిఎఫ్‌-2 మరియు అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 30 చ॥గ॥ లేదా 25.08 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలముతో సహా యావత్తు. దీనికిహద్దులు: తూర్పు: శూన్యాకాశము; దక్షిణం: ఉమ్మడి వరండా; పడమర: శూన్యాకాశము; ఉత్తరం: శూన్యాకాశము.
బ్యాంక్‌ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BANK Account Number: LHFLVW720100000971 IFSC Code: HDFC0000109 Property Id: VW720100000971
రిజర్వుధర: రూ.27,00,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.2,70,000/-, బిడ్‌ పెంపుదల మొత్తం: రూ.10,000/-

4 ఋణగ్రహీత: శ్రీ ఉమాకాంత్‌ సాగల, లోన్‌ అకౌంట్‌ నెం. 720100001245, ఏరియా ఆఫీస్‌: విజయవాడ,
ఆస్తి యొక్క వివరము: ఆస్తి షెడ్యూలు-ఎ: కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, యలమలకుదురు గ్రామపంచాయతీ ఏరియా, యనమలకుదురు గ్రామము, ఆర్‌.యస్‌. నెం.35/4, డోర్‌ నెం.29-41 కి సమీపంలో 228.0 చ॥గ॥ లేదా 190.63 చ॥మీ॥ మొత్తం విస్తీర్ణముగల స్థలము స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు: మాదల హేమంత్‌కుమార్‌కు చెందిన ఆస్తి; దక్షిణం: మంచికల పార్వతీకి చెందిన ఆస్తి; పడమర: 21అ॥ వెడల్పుగల రోడ్డు; ఉత్తరం: చెరుకూరి మురళీకృష్ణకు చెందిన ఆస్తి.
ఆస్తి షెడ్యూలు-బి: కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, యలమలకుదురు గ్రామపంచాయతీ ఏరియా, యనమలకుదురు గ్రామము, పోలీస్‌ కాలనీ, యమ్‌విఆర్‌ హోటల్‌ సమీపంలో, డోర్‌ నెం.29-41 కి సమీపంలో హదస్సా టవర్స్‌ అపార్ట్‌మెంట్‌ రెండవ అంతస్తులో 663 చ॥అ॥ (ప్లింత్‌ ఏరియా), 108 చ॥అ॥ (కామన్‌ ఏరియా) మరియు 120 చ॥అ॥ (స్టిల్ట్‌ ఫ్లోర్‌లో కార్‌ పార్కింగ్‌) వెరశి మొత్తము 891 చ॥అ॥ విస్తీర్ణములోని ఫ్లాట్‌ నెం.SF-2 మరియు అవిభాజ్యపు భాగమైన 30 చ॥గ॥ లేదా 25.08 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలముతో సహా యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు: శూన్యాకాశము; దక్షిణం: ఉమ్మడి వరండా; పడమర: శూన్యాకాశము; ఉత్తరం: శూన్యాకాశము.
బ్యాంక్‌ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BANK Account Number: LHFLVW720100001245 IFSC Code: HDFC0000109 Property Id: VW720100001245
రిజర్వుధర: రూ.28,50,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.2,85,000/-, బిడ్‌ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్‌	https://bankauctions.in
ఆస్తి డాక్యుమెంట్స్‌ ఫోటో కాపీలు తనిఖీ కొరకు తేది & సమయం మరియు ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	12.01.2026 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్‌ బిడ్‌ సమర్పించుటకు చివరి తేది	19.01.2026 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్‌ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	20.01.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్‌ / ఆస్తులు (SARFAESI, చట్టం 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్‌.ఐ.సి. హెచ్‌.ఎఫ్‌.ఎల్‌ వారు ఆన్‌లైన్‌ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నాము.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించే వీలులేని" ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్‌" విధానము ద్వారా ఇ-వేలం ఎల్‌.ఐ.సి. హౌసింగ్‌ ఫైనాన్స్‌ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్‌ ప్రొవైడర్‌ M/s.4Closure వారిచే నిర్వహించబడును. 2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్‌ https://bankauctions.in నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్‌ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితంగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్‌ శిక్షణ కొరకు ఆసక్తిగల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు M/s.4Closure, సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ టి.జయప్రకాష్‌రెడ్డి, ఫోన్‌: 8142000064, ఇ-మెయిల్‌ ఐడి: prakash@bankauctions.in & info@bankauctions.in నందు సంప్రదించగలరు. 3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్‌ ప్రొవైడర్‌ M/s.4Closure వారి https://bankauctions.in వెబ్‌సైట్‌ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును. వేలానికి సంబంధించిన ఇతర నియమ నిబంధనలు అధికారిక వెబ్‌సైట్‌ https://online.lichousing.com/eauction/ లోని అనుబంధం-2 లో పేర్కొనబడినవి. 4) మరిన్ని వివరముల కోసం దయచేసి సంప్రదించండి: 9951534212, 9704020357.

తేది: 24.12.2025, ప్రదేశము: విజయవాడ సం/- అధీకృత అధికారి, ఎల్‌.ఐ.సి. హౌసింగ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ (LIC HFL)

బౌలింగ్‌లో శ్రీవిష్ణువర్ధన్‌ విజృంభణ

ఎస్‌ఆర్‌కే ఇంజినీరింగ్‌ కళాశాల జట్టు విజయం

న్యూస్‌టుడే-విజయవాడ క్రీడలు: కానూరులోని కేసీపీ సిద్ధార్థ ఆదర్శ్‌ రెసిడెన్షియల్‌ స్కూల్‌ మైదానంలో జరుగుతున్న ధనిక్‌ భారత్‌ ఎడ్యుకేషనల్‌ ఇన్‌స్టిట్యూషన్స్‌ 'ఈనాడు స్పోర్ట్స్‌ లీగ్‌(ఈఎస్‌ఎల్‌)-2025'లో భాగంగా గురువారం జరిగిన సీనియర్స్‌ విభాగం మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌కే ఇంజినీరింగ్‌ కళాశాల జట్టుకు చెందిన పి.విష్ణువర్ధన్‌ తన బౌలింగ్‌ మాయాజాలంతో ప్రత్యర్థి ఎంఆర్‌ఆర్‌ పాలిటెక్నిక్‌ కళాశాల జట్టు బ్యాటింగ్‌ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ఫలితంగా ఎస్‌ఆర్‌కే ఇంజినీరింగ్‌ కళాశాల జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో ఎంఆర్‌ఆర్‌ పాలిటెక్నిక్‌ జట్టుపై విజయం సాధించింది. టాస్‌ గెలిచి బ్యాటింగ్‌ దిగిన ఎంఆర్‌ఆర్‌ పాలిటెక్నిక్‌ జట్టు నిర్ణీత 9.1 ఓవర్లలో 34 పరుగులకు ఆలౌటైంది. ప్రత్యర్థి బౌలర్‌ పి.శ్రీవిష్ణువర్ధన్‌ నాలుగు పరుగులు ఇచ్చి నాలుగు(హ్యాట్రిక్‌) వికెట్లు కూల్చాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన ఎస్‌ఆర్‌కే ఇంజినీరింగ్‌ కళాశాల జట్టు 5.1 ఓవర్లలో రెండు వికెట్లు నష్టపోయి 35 పరుగులతో విజయకేతనం ఎగురవేసింది. జట్టులో ఎం.చైతన్య 12, సిహెచ్‌ నాగార్జున నాయుడు పది పరుగులతో రాణించారు. ప్రత్యర్థి బౌలర్‌ సిహెచ్‌ ఉదయ్‌ మూడు పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ధనిక్‌ భారత్‌ ఎడ్యుకేషనల్‌ ఇన్‌స్టిట్యూషన్స్‌ మ్యాన్‌ ఆఫ్‌ ద మ్యాచ్‌గా పి.విష్ణువర్ధన్‌ ఎంపికయ్యారు.

ధనిక్‌ భారత్‌ ఎడ్యుకేషనల్‌ ఇన్‌స్టిట్యూషన్స్‌ స్టార్‌ క్రికెటర్‌ ఆఫ్‌ ది మ్యాచ్‌

శ్రీవిష్ణువర్ధన్‌

నేటి మ్యాచ్‌ల వివరాలు

- ఆంధ్రా లయోలా జూనియర్‌ కళాశాల x అవంతి జూనియర్‌ కళాశాల (జూనియర్స్‌ ఉదయం 8 గంటలకు)
- ఎల్బీఆర్‌ ఇంజినీరింగ్‌ కళాశాల x వాసవి ఇంజినీరింగ్‌ కళాశాల (సీనియర్స్‌, ఉదయం 11 గంటలకు)
- అమృత ఇంజినీరింగ్‌ కళాశాల x ఎస్సార్‌ అండ్‌ సీవీఆర్‌ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (సీనియర్స్‌ మధ్యాహ్నం ఒంటి గంటకు)

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్‌ ఎగ్‌ కో-ఆర్డినేషన్‌ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P.
Beverage Partner: CMR SHOPPING MALL
Digital Partner: ఈనాడు.నెట్‌ FM Partner TV Partner
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Organised by ఈనాడు

★ ఉదయం పోటీ శ్రీరాములు దల వాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్‌ కళాశాల, గుడ్లవల్లేరు ఇంజినీరింగ్‌ కళాశాల జట్ల మధ్య జరగాల్సిన తొలి మ్యాచ్‌లో గుడ్లవల్లేరు జట్టు గైర్హాజరవడంతో ప్రత్యర్థి పోటీ శ్రీరాములు కళాశాల జట్టును విజేతగా ప్రకటించారు.

★ మధ్యాహ్నం ఎస్సార్‌ అండ్‌ సీవీఆర్‌ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కృష్ణా విశ్వవిద్యాలయం పార్వసీ కళాశాల జట్ల మధ్య జరగాల్సిన మరో మ్యాచ్‌లో కృష్ణా వర్సిటీ ఫార్మసీ జట్టు గైర్హాజరవడంతో ప్రత్యర్థి ఎస్సార్‌ జట్టును అంపైర్లు విజేతగా ప్రకటించారు.

విజేతగా నిలిచిన ఎస్‌ఆర్‌కే ఇంజినీరింగ్‌ కళాశాల జట్టు

27న ఉమ్మడి కృష్ణా జిల్లా రగ్బీ జట్ల ఎంపిక పోటీలు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: ప్రసాదంపాడులోని శ్రీవివేకానంద ఆంగ్ల మాధ్యమ హైస్కూల్‌లో ఈ నెల 27వ తేదీన ఉమ్మడి కృష్ణా జిల్లా సబ్‌ జూనియర్‌ బాలబాలికల రగ్బీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్పన గాంధీ, కార్యదర్శి ఎన్‌.చంద్రశేఖర్‌ తెలిపారు. 2010, 2011, 2012 సంవత్సరాల్లో జన్మించినవారు పోటీలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్‌ కార్డు, పుట్టిన తేదీ ధ్రువపత్రంతో ఉదయం 10 గంటలకు స్కూల్‌ ప్రాంగణంలో హాజరవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్‌ 78933 22468 నంబరుకు సంప్రదించాలన్నారు.

విశిష్టతలకు మారుపేరు ఈ తటాకం

విశిష్టతలకు మారుపేరు పెదకళ్లేపల్లిలో స్వయంభువుగా వెలసిన శ్రీదుర్గానాగేశ్వరస్వామి సమీపంలోని నాగేశ్వరస్వామి తటాకం..! ఈ తటాకం ... చెరువు తామరపువ్వులతో కనువిందు చేస్తోంది. ... 21.5 ఎకరాలు. దీనికి సంబంధించిన ఓ సామెత ఉంది. అదే 'కడుపు కళ్లేపల్లి చెరువు' అన్నది. ఎంత తిన్నా, తాగినా కడుపు నిండకపోవడంతో ఇలా అంటారు. ఆలాంటి వారిని ఉద్దేశించి ఇది ఓ చక్కని సామెత..!

\- పెదకళ్లేపల్లి (మోపిదేవి), న్యూస్‌టుడే

స్థలం ఉంది.. పనులే ఆలస్యం!

అన్నిశాఖల సమన్వయం అవసరం

మోపిదేవి, న్యూస్‌టుడే

దేవస్థాన పంట పొలాలు

దేవాలయం పక్కనే నిలిపిన వాహనాలు

మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అయినా రాజగోపురం అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వ విధానం వల్ల భక్తుల సంఖ్య పురోభివృద్ధి సాధించింది. ప్రధానంగా ఆది, మంగళ, గురు, శనివారాల్లో ట్రాఫిక్‌ సమస్య తీవ్రతరం అవుతోంది. కార్తిక మాసం, మార్గశిర కల్యాణం తదితర ఉత్సవాల సమయంలో ఆర్టీసీ బస్సులు దేవాలయం వరకు రాకుండా కిలోమీటరు దూరంలో నిలిపేస్తున్నారు. ఈ తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

★★ భక్తుల కార్లు, ద్విచక్ర వాహనాలను రోడ్డుకు ఇరువైపులా పెడుతున్నారు. దీనివల్ల వ్యాపారులకు తలనొప్పిగా మారింది. కొన్ని సమయాల్లో గొడవలకు దారితీస్తోంది.

★★ శిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపం పక్కనే 11 ఎకరాల మాగాణి భూమి పడిపిడ్డం ఖాళీగా ఉంది. అది దేవస్థానానికి సంబంధించిన స్థలం. పార్కింగ్‌కు అనువైన ప్రదేశం. 11వ నెంబరు పంటకాల్వకు సంబంధించిన జలవనరుల శాఖ, 216 జాతీయ రహదారి పక్క నుంచి అనుమతి తీసుకుని రోడ్డు నిర్మాణం చేస్తే పార్కింగ్‌ సమస్య తీరుతుంది. ఈ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధుల తోడ్పాటుతో 2026 శివరాత్రి బ్రహ్మోత్సవాల లోపు పనులు ప్రారంభించేలా ముందడుగు వేయాలని భక్తులు ఆశిస్తున్నారు.

★★ జిల్లా సివిల్‌ మెష్మా పీడీ, నియోజకవర్గ అభివృద్ధి అధికారి పి.సాయిబాబు ఆ 11 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. పోలీసు, రెవెన్యూ, దేవస్థానం, పంచాయతీ అధికారులతో సమాలోచనలు చేశారు. కార్యాచరణ రూపొందిస్తే భక్తులకు ఊరట లభిస్తుంది.

ఆర్టీసీ డ్రైవర్‌పై ఇద్దరు యువకుల దాడి

కోమూరు (కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ నుంచి మచిలీపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సును కోసూరులో అడిగినా ఆపకుండా వెళ్తున్నందుకు ఆగ్రహంతో బస్సును ఆపి తనపై ఇద్దరు యువకులు దాడి చేశారని డ్రైవర్‌ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కూచిపూడి ఎస్సై పి.శిరీష కథనం ప్రకారం.. ఈ నెల 20న మచిలీపట్నం ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ కమ్‌ కండక్టర్‌గా ఉప్పాల రామ్మోహన్‌ విధులు నిర్వర్తిస్తూ మొవ్వ నుంచి మచిలీపట్నం వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఈ నేపథ్యంలో మచిలీపట్నం నుంచి మొవ్వకు తిరుగుతున్న రెండు బస్సులు నిలిపివేయడంతో ప్రయాణికులు, మొవ్వలోని కళాశాలలకు వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఆర్టీసీ బస్సులు నడపాలంటూ ప్రయాణికులు కోరుతున్నారు.

తీరప్రాంత అభివృద్ధిని యువతకు చేరువ చేస్తాం

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: తీరప్రాంత అభివృద్ధి అవకాశాలను యువతకు చేరువ చేస్తామని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. గురువారం రాత్రి కోడూరులో ప్రముఖ పారిశ్రామికవేత్త, సినీ నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్రిస్మస్‌ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ తిరుపతి శ్రీనివాసరావు సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పులిగడ్డ-పెనుమూడి వారధి, ఉల్లిపాలెం-భవానీపురం వారధి నిర్మించి దివిసీమ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఉల్లిపాలెం-భవానీపురం ప్రధాన రహదారి కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి జిల్లా కేంద్రానికి దూరాన్ని తగ్గిస్తామని చెప్పారు. ... అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి తీరప్రాంత అభివృద్ధిని యువతకు చేరువ చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా తిరుపతి శ్రీనివాసరావు కలిసి క్రిస్మస్‌ కేక్‌ కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోస్టల్‌ శాఖ తిరుపతి శ్రీనివాసరావు పేరిట విడుదల చేసిన పోస్టల్‌ స్టాంపును మంత్రి ఆవిష్కరించారు. వివిధ రంగాల్లో సేవలందించిన పలువురిని సత్కరించారు. ... రాష్ట్ర అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్‌ చైర్మన్‌ ... జనసేన నేత మండలి రాజేష్‌ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్న సమారాధన నిర్వహించారు.

తిరుపతి శ్రీనివాసరావుతో కలిసి కేక్‌ కోస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ఉత్సాహంగా బ్యాడ్మింటన్‌ పోటీలు

హోరాహోరీగా తలపడుతున్న షట్లర్లు

విజయవాడ (క్రీడలు): 87వ జాతీయ సీనియర్‌ బ్యాడ్మింటన్‌ ఛాంపియన్‌షిప్‌లో పతకాలలో సీహెచ్‌ఆర్‌కే ఇండోర్‌ స్టేడియం, సాయి సందీప్‌ బ్యాడ్మింటన్‌ అకాడమీలో పండగ వాతావరణం నెలకొంది. రెండు రోజులుగా జరుగుతున్న ఛాంపియన్‌షిప్‌లో భాగంగా గురువారం సీహెచ్‌ఆర్‌కే ఇండోర్‌ స్టేడియంలో మహిళల సింగిల్స్‌, డబుల్స్‌ పోటీలు జరుగుతున్నాయి. సాయి సందీప్‌ బ్యాడ్మింటన్‌ అకాడమీలో పురుషుల సింగిల్స్‌, డబుల్స్‌, మిక్స్‌డ్‌ డబుల్స్‌ పోటీలు ఉత్కంఠంగా సాగాయి. శుక్రవారం రెండు వేదికల్లో పురుషుల, మహిళల, డబుల్స్‌ విభాగాల్లో పాటు మిక్స్‌డ్‌ డబుల్స్‌లోనూ క్వార్టర్‌ ఫైనల్స్‌ మ్యాచ్‌లు జరుగనున్నాయి. పోటీలు ఈ నెల 28వ తేదీన ముగియనున్నాయి.

91.9 FM Vijayawada
ఈటీవీ ఎఫ్‌ఎమ్‌ కార్యక్రమాలు
For Advertising on Eenadu FM Contact 8008003297

ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీలోని ఆర్సీఎం హైస్కూల్‌లో ఉపాధ్యాయ ఖాళీ పోస్టుల భర్తీకి అర్హులైన క్రిస్టియన్‌ మైనార్టీ మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయిని రత్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక, గణితం, హిందీ సబ్జెక్టుల ఒక్కొక్కటి, తెలుగు సబ్జెక్ట్‌-2, ఎస్‌జీటీ-2 పోస్టులకు క్రిస్టియన్‌ మైనార్టీ మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఫోన్‌ నంబరు 87902 76246లో సంప్రదించాలని తెలిపారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్‌ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్‌ ✆81422 92071

PERSONAL CLASSIFIEDS

LOST

డాక్యుమెంట్లు పోయినవి

ది. 24-12-2025వ తేదీన ఉదయం 11 గంటల సమయంలో షేక్‌ ఫర్హాన W/o ఖలీల్‌ అను నేను విజయవాడ గవర్నరుపేట మమత హోటల్‌ నుండి గాంధీనగర్‌ సబ్‌ రిజిస్ట్రారు ఆఫీసు వద్దకు నడిచి వచ్చుచుండగా నా చేతిలో ప్లాస్టిక్‌ సంచిలో నుండి నాకు సంబంధించిన కొంపెల్ల రామనాథం గారి కుమారుడు విశ్వేశ్వరరావుగారి పేరున వున్న డాక్యుమెంట్‌ నెం. 8806/1982, 278-67 గజముల స్థలము ఒరిజినల్‌ దస్తావేజులు జారిపడి పోయినవి. ఎవరికైనా దొరికినచో అందచేసిన ఎడల తగిన పారితోషికము ఇవ్వబడును.
✆ 83412 91974

REAL ESTATE

PLOT FOR SALE

Sale 750 Sq.Yds, West Facing Residential Plot, Road # 7, Beside Lords Apartment, Bharathinagar. ✆ 70325 30657, 95507 17832

JOBS

Walk-in-Interview మార్కెటింగ్‌ డిగ్రీతో 1 లేదా 2 సం॥ల అనుభవం ఉన్న స్త్రీ/ పురుషులు ఉద్యోగము కొరకు ఇంటర్వ్యూకు వ్యక్తిగతంగా హాజరు కాగలరు. లోకేష్‌ ఇండస్ట్రీస్‌, మంతెన గ్రామము, ఉప్పులూరు రైల్వేస్టేషన్‌ రోడ్డు. ✆ 94935 79226.

గుంటూరులోని యాడ్‌ఏజెన్సీనందు చేయుటకు ఫోటోషాప్‌, కొరల్‌డ్రా, వీడియో ఎడిటింగ్‌ డిజైనర్స్‌ కావలెను. జీతం అనుభవాన్నిబట్టి 25-35 వేలు రూంఫ్రీ. ✆ 99883 99499.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్‌ ఎగ్జిక్యూటివ్స్‌ కావలెను. టార్గెట్‌ లేదు, కనీస జీతం 10K+ ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. ✆ 91770 56787.

ప్రముఖ రియల్‌ ఎస్టేట్‌ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్‌చే యుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం: అర్హత, అనుభవమును బట్టి 16-35 వేల వరకు. 93946 67788.

SS డెంటల్‌ విజయవాడ, గన్నవరంలో వర్కు చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్‌, నర్సింగ్‌ అసిస్టెంట్‌ కావలెను. Qul: 10th & ANM. ✆ 99662 76688.

కబేళాలో పెయింట్స్‌ గోడౌన్‌ నందు పనిచేయుటకు లేడీ గోడౌన్‌ ఇన్‌చార్జ్‌/ అకౌంటెంట్‌ కావలెను. ✆ 98490 83215.

నిరుద్యోగులకు లైఫ్‌టైం అవకాశం. వ: 21 to 39, Qul: 10th+ M/F, మొదటి 42 మందికి మాత్రమే అవకాశం. వర్క్‌ ఫ్రమ్‌ హోం. ✆ 90909 00069

MARKETING/ SALES

Wanted: FMCG field sales executive. Min exp 2 years. 360 clean - Call: 91009 40494

FACULTY/ TEACHERS

Walk-in Interviews for Teachers from LKG to 5th Class at Kamyyathopu Center, VJA. ✆ 93463 05511, 93903 33335

DRIVERS

కె ఎల్‌ డీమ్డ్‌ యూనివర్శిటీ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన కారు డ్రైవర్లు కావలెను. ఆసక్తి గల వారు 27.12.2025, 10.00 గం. లకు ఇంటర్వ్యూకి హాజరు కాగలరు. డోర్‌ నెం. 29-36-38, మ్యూజియం రోడ్‌, విజయవాడ. ఫోన్‌: 0866-3500143

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్‌.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్‌ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మచిలీపట్నం
•మచిలీపట్నం •పెడన

నేడు డయల్ యువర్ డీఎం

మచిలీపట్నం కార్పొరేషన్: ప్రజారవాణా శాఖ పరంగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని.. వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 26న 'ఈనాడు' ఆధ్వర్యంలో డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంలో ఇబ్బందులు, గుర్తింపు కార్డుల విషయంలో సందేహాలు, వివిధ స్టాపుల్లో బస్సులు ఆపకపోవడం, అవసరమైన సర్వీసులతో పాటు సలహాలు, సూచనలు.. నేరుగా డీఎం దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించారు. మచిలీపట్నం డిపో మేనేజరు టి.పెద్దిరాజు అందుబాటులో ఉంటారు. సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చు.

99592 25462 — శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు

ధర వరలు

టమాట 48, వంగ 18, బెండ 34, పచ్చిమిర్చి 40, కాకర 48, క్యాబేజీ 22, క్యారెట్ 32, దొండ 36, బంగాళదుంప 28, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుడు 40, దోస 40, సొర 20,18, అరటికాయ 7,8, చిక్కుళ్లు 30,బీర 38, చామదుంప 26,మునగ 15/14, కంద 40, బీట్‌రూట్ 30, కీరదోస 40, బీన్స్ 76, క్యాప్సికం 56, అలసందలు 40, చిలకడదుంప 38, కొత్తిమీర 14/07, పుదీనా 15/05 శుక్రవారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి, ఫోన్ 9182361295లో సంప్రదించవచ్చు.

సినిమాలు

రేవతి: ఈషా
మినీరేవతి: శంబాల
సిరికృష్ణ: అఖండ–2
సిరివెంకట్: ఛాంపియన్
మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే:

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

★ నగరంలోని ఖొజ్జిల్లిపేటలో రహదారి సమీపంలో చెత్త మేట తొలగించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు.

★ నగరంలోని వలందపాలెంలో ప్రధాన రహదారి పక్కన చెత్త తొలగించకపోవడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు.

-మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

26న ప్రజా దర్బార్

మచిలీపట్నంకార్పొరేషన్, న్యూస్‌టుడే:నగరంలోని తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో వెల్లడించాయి. ప్రజల నుంచి మంత్రి స్వయంగా అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తడి అందేనా.. పంట దక్కేనా?

గూడూరు, న్యూస్‌టుడే:

అపరాల సాగు లాభదాయకమని రైతులు భావిస్తారు. ప్రధానంగా కౌలుకు చేసే వారు వరి పంట ఆదాయం అంతా పెట్టుబడికి సరిపోయినా.. అపరాల్లో మిగులు ఉంటుందని ఆశతో ఉంటారు. గతంలో ఇలా అనేక మంది లాభాలు కూడా పొందారు.

రెండోసారి విత్తనాలు చల్లి

బందరు, పెడన నియోజకవర్గాల్లో రబీలో ఎక్కువ శాతం మంది అపరాల సాగుచేస్తారు. ఈ ఏడాది విత్తనాలు చల్లాక తుపాను కారణంగా కురిసిన వర్షాలతో పంట దెబ్బతినడంతో రెండోసారి చల్లాల్సి వచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఖరీఫ్ వరి కోతలు యంత్రాలతో కోయించారు. గూడూరు మండలం గూడూరు, మల్లవోలు, తరకటూరు, కంకటావ, ఆర్వీపల్లి, రామన్నపేట, ఆకుమర్రు, రామరాజుపాలెం, లేళ్లగరువు, ముక్కొల్లు, పెడన మండలం చెన్నూరు, చేవెంద్ర, పెనుమల్లి, నందిగామ తదితర ప్రాంతాలతో పాటు బందరు, బంటుమిల్లి, కృత్తివెన్ను ఇలా అన్ని ప్రాంతాల్లోనూ యంత్రాలతోనే కోయించారు. అనంతరం పొలాన్ని దమ్ము చేసి అపరాలు చల్లారు.

గూడూరు మండలం మల్లవోలులో బీటలు వారిన మినుము పొలం

ప్రస్తుతం ఆ పొలాలకు తడి అందించేందుకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు.

దాదాపు 50వేల ఎకరాల్లో..

★ రెండు నియోజకవర్గాల పరిధిలో దాదాపు 50 వేల ఎకరాల్లో అపరాలు సాగు చేశారు. ప్రస్తుతం పలు ప్రాంతాల్లోని పొలాలు బీటలు వారాయి. మోటారు ఇంజిన్ల ద్వారా వేలాది మీటర్ల పొడవునా పైపులు ఏర్పాటు చేసి చేలకు నీళ్లు పెట్టేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. డీజిల్ కోసం అదనపు వ్యయం అవుతున్నా, మంచి దిగుబడులు వస్తాయన్న ఆశతో కాలువల్లో నీరు తోడి పంటకు అందిస్తున్నారు. బందరు, పెడన, గూడూరు తదితర మండలాల్లో ఎక్కడ చూసినా పొలాల వద్ద మోటారు ఇంజిన్లు ఏర్పాటు చేసి పైపుల ద్వారా నీరు అందిస్తూ కనిపిస్తున్నారు.

★ గూడూరు మండలంలో మేజరు పంచాయతీ మల్లవోలు పరిసర ప్రాంతాల్లో మోటారు ఇంజిన్లతో తోడటానికి కూడా కాలువల్లో నీరు లేక ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో అధికారులను సంప్రదించినా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దమ్ము చేసిన పొలాలకు రెండు నుంచి మూడు సార్లు తడి అందించాల్సి ఉంటుంది. అధికారులు, పాలకులు స్పందించి సాగునీరు అందించాలని కోరుతున్నారు.

'మనకోసం మనం ట్రస్ట్'కు రూ.లక్ష విరాళం

విరాళం చెక్కును అందజేస్తున్న వైద్య దంపతులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: స్వచ్ఛ సుందర చల్లపల్లి సేవలు నిరంతరాయంగా 11 సంవత్సరాలుగా కొనసాగించడం స్ఫూర్తిదాయకమని ఒంగోలుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ పురుషోత్తం-డాక్టర్ ఉదయిని దంపతులు అన్నారు. గురువారం 3693వ రోజు స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో కుమార్తె డాక్టర్ స్వాతి, అల్లుడు డాక్టర్ సందీప్‌లతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దొప్పలపూడి వెంకటేశ్వర్లు దంపతులు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొని సేవలందించి వైద్య దంపతులు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్-డాక్టర్ పద్మావతి, కార్యకర్తల సేవలను కొనియాడారు. వైద్యబృందం అంతా కలిసి మొక్కలు నాటారు. ట్రస్ట్‌కు డాక్టర్ పురుషోత్తం-డాక్టర్ ఉదయిని దంపతులు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు.

ఐవీఎం సురేష్‌కు సేవారత్న అవార్డు

చల్లపల్లి: నిరుపేదల విద్యాభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పురిటిగడ్డకు చెందిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు డాక్టర్ వేములపల్లి సురేష్ సేవారత్న అవార్డును అందుకొన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కోడూరులో టీఎస్ఆర్ గ్రూప్ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర నుంచి అవార్డు అందుకొన్నారు. ఐవీఎం సేవలను మంత్రి ప్రశంసించారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: ఉయ్యూరు ఏజీఎస్జీఎస్ కళాశాలలో రెండ్రోజుల పాటు నిర్వహించిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల బాలుర బ్యాడ్మింటన్ పోటీల్లో.. విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా వారిని ఉపకులపతి ఆచార్య రాంజీ అభినందించారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని సూచించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.విజయకుమారి, పీడీ పి.గోపి తదితరులు పాల్గొన్నారు.

తృతీయ స్థానం దక్కించుకున్న ఇంజినీరింగ్ విద్యార్థులు

అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పూజలు అందుకున్న స్వామి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని చెమ్మనగిరిపేట అయ్యప్పస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు సహస్రకలశాభిషేకం, హోమం, దివ్య పడిపూజ తదితర పూజలు నిర్వహించారు. అయ్యప్ప దీక్షాధారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీధర్మశాస్త భక్త బృంద ప్రతినిధులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

పడిపూజలో భక్తులు

30న ఉద్యోగ మేళా

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, పట్టణ విజయానందా డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో పెడనలో ఈ నెల 30న నియోజకవర్గ స్థాయి ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.మధుసూదనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, డిగ్రీ పీజీ చదివిన 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసున్న వారు అర్హులని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నంబర్లు 88977 72488, 99664 89796 సంప్రదించాలని తెలిపారు.

పదవికి వన్నె తెచ్చేలా నడుచుకోండి

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గోపు సత్యనారాయణ గురువారం మంత్రి రవీంద్రను, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావును వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణను రవీంద్ర, నారాయణరావు శాలువాలు కప్పి సత్కరించారు. పదవికి వన్నె తెచ్చేలా నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పామర్తి లక్ష్మణ్, గోపు నరేష్, చిన్నం శేఖర్, అమ్మిరెడ్డి శివయ్య, గోపు మహేష్, కొండేటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధికార ప్రతినిధిగా ఎంపికైన కూనసాని వెంకటరత్నాకరరావు(చిన్నా)కు పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు గురువారం అభినందనలు తెలిపారు. చిన్నా గతంలో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, కార్యదర్శిగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సత్యనారాయణను సన్మానిస్తున్న మంత్రి రవీంద్ర

పెడన, న్యూస్‌టుడే: తెదేపా మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్‌గా పెడనకు చెందిన రెహ్మాన్‌బేగ్(పూలబాబు) నియమితులయ్యారు. బుధవారం ప్రకటించిన కార్యవర్గంలో ఆయనకు స్థానం లభించింది. గతంలో మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్‌గా బేగ్ పనిచేశారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పార్టీలో గుర్తింపు పొందారు.

మురుగు.. రహదారిపై పరుగు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని జిల్లా కోర్టు సెంటర్ నుంచి నాయర్‌బడ్డీ సెంటర్‌కు వెళ్లే రహదారి పక్కన డ్రెయిన్ పూడిపోవడంతో మురుగు రోడ్డుపై పారుతోంది. దీంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

గోతులు.. కాలనీవాసుల అవస్థలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. గోతుల మయంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే నీరు చేరి గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. వైకాపా హయాంలోనే రోడ్లు అభివృద్ధి చేయాలని మొరపెట్టుకున్నారు. అయినా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో క్రమేపీ అస్తవ్యస్తంగా మారాయి. కూటమి ప్రభుత్వ హయాంలో అయినా అభివృద్ధి చేస్తారన్న ఆశతో ఎదురు చూస్తున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నాయ్ పట్టించుకోండి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని ఈడేపల్లి ప్రాంతంలో కొన్నిచోట్ల కల్వర్టులకు రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. శక్తి ఆలయం ప్రాంతంలో ప్రధాన డ్రెయిన్ రక్షణ గోడ అసంపూర్తిగా వదిలేశారు. ఆ పక్కనే నిర్మించిన మరొకటి కూడా పగిలిపోయింది. బస్టాండ్ వెనుక నుంచి ఈడేపల్లి వెళ్లే దారిలో డ్రెయిన్ కల్వర్టు నిర్మించారు. కానీ రక్షణ చర్యలు తీసుకోలేదు. ఒక్కోసారి రాత్రి సమయాల్లో వాహనదారులు డ్రెయిన్‌లోకి వెళ్లిపోతున్నారని ఆ ప్రాంత వాసులు చెబుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

ఈడేపల్లి శక్తి ఆలయం సమీపంలో..

తెలుగు చర్చిలో క్రీస్తు గీతాలు ఆలపిస్తున్న మహిళలు

రుద్రవరంలో ప్రార్థన చేస్తున్న పాస్టర్ తిమోతి

పెడన: క్రిస్మస్ వేడుకల్లో బాలల నృత్యాలు

కృత్తివెన్నులో..

బంటుమిల్లిలో దివ్య బలి పూజలో ఫాదర్స్ మహేష్‌కుమార్, కిరణ్‌కుమార్

క్రీస్తు జననం.. లోక పావనం

మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలు అని పలువురు మత గురువులు పేర్కొన్నారు. నగరంలోని పలు చర్చిల్లో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి.. క్రిస్మస్ సందేశం అందించారు. మంత్రి కొల్లు రవీంద్ర, మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాదు, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, గుమ్మడి విద్యాసాగర్, చిట్టూరి యువరాజ్, మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు. మత పెద్దలు, ప్రముఖులు మాట్లాడుతూ.. మానవాళి పాప విమోచనకే క్రీస్తు జన్మించారని తెలిపారు. ★ గూడూరులో నిర్వహించిన వేడుకల్లో డీసీ ఛైర్మన్ పోతన స్వామి తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం రూరల్: రుద్రవరం, పెదపట్నం, చిన్నాపురం, మంగినపూడి తదితర గ్రామాల్లో చర్చిల్లో విశ్వాసులు ఏసుక్రీస్తును స్తుతించారు.

పెడన, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినాన్ని పెడనలో ఘనంగా నిర్వహించారు. బంటుమిల్లి రోడ్డులో నిర్వహించిన వేడుకల్లో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ అనంతలక్ష్మి పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా వేడుకలు అట్టహాసంగా జరిగాయి.

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: కృత్తివెన్ను ఇమ్మాన్యుయేల్స్ మినిస్ట్రీస్, మన్నా, లక్ష్మీపురం చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

విగ్రహావిష్కరణకు తరలిన మహిళలు

పెడన: అమరావతిలో గురువారం నిర్వహించిన మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు పెడన నుంచి మహిళలు తరలివెళ్లారు. స్థానిక తోటమూలలోని వెలుగు కార్యాలయం నుంచి ఏపీఎం శ్రీదేవి నేతృత్వంలో ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల నుంచి మెప్మా అధికారి ఆనంద్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

సేవాభావం అలవరచుకోవాలి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవా భావం అలవరచుకోవాలని వీర్నాల ఫౌండేషన్ ప్రతినిధులు అన్నారు. ఇటీవల అగ్నిప్రమాదం కారణంగా సర్వం కోల్పోయిన కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ తరఫున రూ.10 వేలు ఆర్థిక సాయం గురువారం అందజేశారు. వారి కుటుంబానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

మురళీకృష్ణ ప్రసాదు సేవలు ఆదర్శనీయం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: దివీస్ లేబొరేటరీస్ సంస్థ అధినేత దివి మురళీకృష్ణప్రసాదు సేవలు ఆదర్శనీయమని మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆశాలత అన్నారు. దివీస్ సంస్థ కేటాయించిన సీఎస్సార్ నిధులతో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగుల అవసరాల నిమిత్తం అడిగిన వెంటనే నాలుగు ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేసి మురళీకృష్ణప్రసాద్ తన సేవా భావాన్ని చాటుకున్నారన్నారు. మురళీకృష్ణప్రసాదు స్నేహితుడు విశ్రాంత ఉద్యోగి దోరడ్ల హేమప్రకాష్ మాట్లాడుతూ.. అవసరమని చెప్పిన వెంటనే దాదాపు రూ.36 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న సూపరింటెండెంట్ ఆశాలత తదితరులు

ఊహలకు రూపం.. ఆవిష్కరణలకు ఊతం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నిత్య జీవితంలో వినియోగించే అనేక వస్తువులు, ఇతర సౌకర్యాలు అన్నీ గతంలో పలువురు శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనల ఫలితమే. అలాంటి ఆలోచనలు ఉన్న విద్యార్థులకు కాస్త ప్రోత్సాహం అందిస్తే చాలు సమాజానికి అవసరమైన అనేక నమూనాలు అందుబాటులోకి వస్తాయి. మచిలీపట్నంలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి రాష్ట్రీయ బాలవైజ్ఞానిక ప్రదర్శనలో బందరు, పెడన నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు తమ ఊహలకు రూపాలు ఇచ్చి ప్రత్యేకత చాటుకున్నారు. ఆలోచింపజేస్తున్న పలువురు విద్యార్థులు తీర్చిదిద్దిన నమూనాల గురించి తెలుసుకుందాం.

వృద్ధులకు ఆసరాగా.. బహుళ ప్రయోజనకారిగా..

వృద్ధాప్యంలో అనేక మంది చేతికర్ర సాయం లేకుండా బయటకు వెళ్లలేని పరిస్థితి. ఊతంగా కర్ర ఉన్నా ఎక్కుసేపు నిలబడలేక అవస్థలు పడుతుంటారు. ఈ సమస్యకు పరిష్కారం చూపారు.. పెడన మండలం నంది గామ జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థినులు **వై.వర్షిణి, ఆర్.గాయత్రి.** వారు తీర్చిదిద్దిన ఇన్నోవేటివ్ హ్యాండ్‌స్టిక్ చేతి కర్రగానే కాకుండా ఎక్కువ సేపు నిలబడాల్సి వచ్చినప్పుడు కుర్చీ మాదిరిగా కూడా వినియోగించుకోవచ్చు. ఎండ తీవ్రంగా ఉంటే గొడుగు, గాలి లేకపోతే ఫ్యాను, చీకటిగా ఉంటే లైటు వెలిగేలా రూపొందించిన నమూనా వృద్ధులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెబుతున్నారు.

పనికి రాని టైర్లు పారేయవద్దు

చాలామంది సైకిల్, బైక్‌లు, కార్లు తదితర వాహనాల టైర్లు కాల్చడం వలన కార్బన్‌మోనాక్సైడ్ విడుదలవుతుంది. దీని వలన పర్యావరణ కాలుష్యం పెరిగి మానవాళి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వాటిని పారేయకుండా మొక్కలు పెంపకానికి వినియోగించుకోవచ్చని గూడూరు మండలం తరకటూరు జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు **కె.శృతి, షేక్ సమీరా,** వినయ్ చెబుతున్నారు. టైరు లోపల మట్టి వేసి మొక్కలు పెంచుకుంటే మట్టి కోతకు గురవకుండా ఉంటుంది. దీంతో పాటు దిమ్మెలుగా, అలంకరణగా ఇలా అనేక రకాలుగా వినియోగించుకుంటే ఇంటి ప్రాంగణం ఆకర్షణీయంగా ఉండటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని చెబుతున్నారు.

ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలి

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో ఎలక్ట్రీషియన్ల కోసం ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని వారు కోరారు. నగరంలో గురువారం మచిలీపట్నం ఎలక్ట్రీషియన్స్ సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మహాలక్ష్మి ఎలక్ట్రికల్స్ అధినేత మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ.. ఎలక్ట్రీషియన్స్ సమస్యల పరిష్కారంపై మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన వారికి నగరంలో స్థలం కేటాయించి గృహ నిర్మాణాలకు సహకారం అందించాలన్నారు. సంఘ న్యాయ సలహాదారు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా కార్మికులు వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ ఎలక్ట్రీషియన్లు వెంకటేశ్వరరావు, వీరశివాజీ, ఈశ్వర్, దుర్గాప్రసాద్‌లను సత్కరించారు.

మాట్లాడుతున్న బాలాజీ, వేదికపై మురళీకృష్ణ

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

చల్లపల్లి, న్యూస్‌టుడే : విద్యుదాఘాతానికి పూరిల్లు దగ్ధమైన ఘటన మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ రామానగరంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. బడ్డీ కొట్టు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న వెలగం అనూరాధకు చెందిన తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతవడంతో ఆమె, ఇద్దరు కుమార్తెలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. ఆమెకు భర్త లేకపోవడంతో బడ్డీకొట్టుతో జీవన భృతి సంపాదించుకుంటోంది.

దేశం గర్వించదగ్గ నేత వాజ్‌పేయీ

హౌసింగ్ బోర్డు వద్ద విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు

చిలకలపూడిలో భాజపా స్తూపం వద్ద..

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసిన మహనీయుడు ఏబీ వాజ్‌పేయీ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. మాజీ ప్రధాని, దివంగత వాజ్‌పేయీ జయంతిని నగరంలోని వివిధ ప్రాంతాల్లో గురువారం నిర్వహించారు. హౌసింగ్‌బోర్డు కాలనీ వద్ద కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిలకలపూడి పాండురంగ పాఠశాల సమీపంలోని భాజపా స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రామీణ సడక్ యోజన ద్వారా పల్లె సీమల రూపురేఖలు మార్చిన అభ్యుదయవాది వాజ్‌పేయీ అని ప్రశంసించారు. సంక్షేమ పథకాల అమలు, దేశ రక్షణ విషయంలో ఆయన చూపిన చొరవ నేటి తరం నాయకులకు ఆదర్శనీయమన్నారు. భాజపా నాయకులు పంతం వెంకటగజేంద్రరావు, సోడిశెట్టి బాలాజీ, రంగనాథ్, రామకృష్ణ, హరి, అయోధ్యరామయ్య, హరికృష్ణ, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

పెడనలో..

పెడన: దేశం గర్వించదగ్గ నేతల్లో మాజీ ప్రధాని, దివంగత వాజ్‌పేయీ ఒకరని మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ భీముని అనంతలక్ష్మి అన్నారు. వాజ్‌పేయీ జయంతి సందర్భంగా కమిటీ ఆవరణలో గురువారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మట్టా శివ పావనీ, అట్టూరి శ్రీను, ఎండీ ఖలీల్ బాషా, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సంక్షేమానికి సీఎం హామీ

గుడివాడ(సత్యనారాయణపురం): గ్రామీణ వైద్యుల సంక్షేమం కోసం కమిటీని ఏర్పాటు చేయాలని సంఘ నాయకులు కోరగా ఈమేరకు ఆయన హామీ ఇచ్చారని గ్రామీణ వైద్యుల ఫెడరేషన్ల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అమరావతిలో ఈమేరకు కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం డైరీని ఆవిష్కరించారు. జేఏసీ నాయకులు డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, డాక్టర్ నర్రా లోకనాథరావు, తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి లంకదాసరి ప్రసాదరావు, యామర్తి నాగేశ్వరరావు, కె.గణపతిరావు, సీఎస్ కుమార్, ఎంఎన్ రాజా, బల్లా శ్రీనివాసరావు, టి.రాజా సిద్ధార్థ, జీఎస్ ప్రసాద్, ఎం.సుధాకర్, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుతో గ్రామీణ వైద్యుల బృందం

బీసీ సంఘ మహిళా నేతగా నాగరాణి

గుడివాడ, న్యూస్‌టుడే: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుడివాడకు చెందిన దారం నాగరాణిని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ మారేష్ గురువారం నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడివాడలో బీసీల అభ్యున్నతికి కృషి చేసిన దివంగత దారం నరసింహారావు ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. బీసీల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

కేంద్ర మంత్రికి స్వాగతం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: అమరావతి పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం ఉదయం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, ఇతర అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి ఎంపీ సీఎం రమేష్, సీఎస్‌ఓ ధర్మేందర్‌తో కలిసి కేంద్ర మంత్రి అమరావతి వెళ్లారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం: కానూరు మురళీనగర్‌లో గత కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా కమిషనర్ షేక్‌నజీర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కమిషనర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. - న్యూస్‌టుడే, కానూరు

బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

నున్న (పి.నైనవరం), న్యూస్‌టుడే : పి.నైనవరం నాగ సాయిబాబా దీక్షా మందిరంలో గురువారం బాబా విగ్రహానికి గ్రామస్థులు పూజలు చేశారు. పల్లకి సేవ నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.

వెంకటనరసమ్మకు నివాళి

నరసమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రవీంద్రకుమార్

పెద్దఅవుటపల్లి (గన్నవరం (గ్రామీణం), న్యూస్‌టుడే : తెదేపా సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్ తల్లి వెంకట నరసమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న భారత ప్రభుత్వ అదనపు సొలిసిటర్ జనరల్ కనకమేడల రవీంద్రకుమార్, ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగోపాల్, పితాని సత్యనారాయణ, మాజీ ఎంపీ కేశినేని నాని, ఇతర నేతలు ఆమె చిత్రపటానికి గురువారం నివాళి అర్పించారు. రామ్మోహన్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

అయ్యప్ప ఆలయంలో ఉత్సవాలు ప్రారంభం

పూజాలు అందుకున్న స్వామి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని చెమ్మనగిరి పేట అయ్యప్పస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు సహస్ర కలశాభిషేకం, హోమం, దివ్య పడిపూజ తదితర పూజలు నిర్వహించారు. అయ్యప్ప దీక్షాధారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీధర్మశాస్త భక్త బృంద ప్రతినిధులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

అధిక లోడు.. అవస్థలు చూడు

పెనమలూరు, న్యూస్‌టుడే: పరిమితికి మించి ఇసుకను రవాణా చేస్తున్న టిప్పర్ల కారణంగా రహదారి ప్రమాదాలు పెరుగుతున్నాయి. అధిక లోడు, ఇసుక రవాణాపై అధికార యంత్రాంగం నియంత్రణ, పర్యవేక్షణ లేకపోవడంతో టిప్పర్ల దూకుడు మితిమీరినట్లు ఆరోపణలు వస్తున్నాయి. చోడవరం క్వారీ నుంచి ఈ టిప్పర్లు 60 నుంచి 70 టన్నుల ఇసుకను రవాణా చేస్తున్నట్లు పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధిక లోడు టిప్పర్లలోని ఇసుక జారి రహదార్ల మలుపులు, అంచుల్లోనూ కుప్పలుగా పేరుకుపోతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇసుక కారణంగా ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి ఇసుకలో జారి పోతుండడంతో ప్రమాదాలు జరిగి పలువురు తీవ్ర గాయాలపాలవుతున్నారు. చోడవరం, పెనమలూరు, పెదపులిపాక, తాడిగడప, కరకట్ట మార్గాల్లో ఈ తరహా ప్రమాదాలు రోజుకు రెండు నుంచి మూడు చొప్పున జరుగుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల పెనమలూరులో ఇదే తీరులో ఓ యువతి ద్విచక్రవాహనం జారిపోవడంతో ఈమెకు తీవ్రగాయాలు కాగా ఆసుపత్రి పాలైంది. చోడవరం, పెదపులిపాక, తాడిగడపల్లో వారం రోజుల్లో ఇదే తరహాలో ఐదు ప్రమాదాలు జరిగాయి. నలుగురికి బలమైన గాయాలయ్యాయి. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా టిప్పర్లు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తుండడంతో పాదచారులు, వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని హడలెత్తిపోతున్నారు.

అధిక లోడుతో టిప్పర్

రహదారిపై జారిపడిన ఇసుక కుప్పలు

గ్రామీణ వైద్యుల సంక్షేమానికి సీఎం హామీ

గుడివాడ(సత్యనారాయణపురం): గ్రామీణ వైద్యుల సంక్షేమం కోసం కమిటీని ఏర్పాటు చేయాలని సంఘ నాయకులు కోరగా ఈమేరకు ఆయన హామీ ఇచ్చారని గ్రామీణ వైద్యుల ఫెడరేషన్ల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అమరావతిలో ఈమేరకు కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం డైరీని ఆవిష్కరించారు. జేఏసీ నాయకులు డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, డాక్టర్ నర్రా లోకనాథరావు, తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి లంకదాసరి ప్రసాదరావు, యామర్తి నాగేశ్వరరావు, కె.గణపతిరావు, సీఎస్ కుమార్, ఎంఎన్ రాజా, బల్లా శ్రీనివాసరావు, టి.రాజా సిద్ధార్థ, జీఎస్ ప్రసాద్, ఎం.సుధాకర్, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుతో గ్రామీణ వైద్యుల బృందం

'మనకోసం మనం ట్రస్టు'కు రూ.లక్ష విరాళం

చల్లపల్లి, న్యూస్‌టుడే: స్వచ్ఛ సుందర చల్లపల్లి సేవలు నిరంతరాయంగా 11 సంవత్సరాలుగా కొనసాగించడం స్ఫూర్తిదాయకమని ఒంగోలుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ పురుషోత్తం-డాక్టర్ ఉదయిని దంపతులు అన్నారు. గురువారం 3693వ రోజు స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో కుమార్తె డాక్టర్ స్వాతి, అల్లుడు డాక్టర్ సందీప్‌లతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దొప్పలపూడి వెంకటేశ్వర్లు దంపతులు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొని సేవలందించి వైద్య దంపతులు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్-డాక్టర్ పద్మావతి, కార్యకర్తల సేవలను కొనియాడారు. వైద్యబృందం అంతా కలసి మొక్కలు నాటారు. ట్రస్టుకు డాక్టర్ పురుషోత్తం- డాక్టర్ ఉదయిని దంపతులు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు.

మూడేళ్ల కిందటే నివేదిక పంపాం

కంకిపాడు, న్యూస్‌టుడే : కంకిపాడు మండలం గొల్లగూడెంలో ఎంపీపీ పాఠశాల కొత్త భవనం నిర్మాణానికి 'నాడు-నేడు' నిధులు మంజూరు చేయాలని 2022 నవంబర్ నెలలోనే సమగ్రా శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌కు నివేదిక పంపారని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న 'ఈనాడు'లో 'మమ్మల్ని పట్టించుకోండి సారూ..' శీర్షికతో ప్రచురితమైన కథనంపై కంకిపాడు ఎంఈవో శ్రీనివాసరావు వివరణను ఉటంకించారు. అయితే నిధులు మంజూరైందీ, లేనిదీ, నిర్మాణం చేపట్టకపోవడానికి కారణాలను స్పష్టం చేయలేదు.

దేశ ప్రగతికి బాటలు వేసిన వాజ్‌పేయీ

కంకిపాడు: వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న భాజపా నాయకులు

హనుమాన్‌జంక్షన్‌లో..

కంకిపాడు, కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : మాజీ ప్రధాని అటల్‌బిహారీవాజ్‌పేయి దేశ ప్రగతికి బాటలు వేసి భారత ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపజేశారని భాజపా నాయకులు కొనియాడారు. శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం పార్టీ మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చిన్మయ, షేక్ చిన్నా, దీవి రోహిణీకుమార్, గుళ్లపూడి శ్రీనివాసరావు, పువ్వాడ కృష్ణమోహన్, గుడిపాటి హరికృష్ణ, కంకిపాటి సురేష్, యు.గంగాధరరావు, చక్కా కుమార్, వక్కలగడ్డ నాగేంద్ర, కొండపల్లి రాజా, జనసేన జిల్లా కమిటీ ప్రతినిధి పులి కామేశ్వరరావు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ : మాజీ ప్రధాని, భాజపా అగ్రనేత అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి సందర్భంగా గురువారం హనుమాన్ జంక్షన్‌లో ఆ పార్టీ నాయకులు, కూటమి ప్రతినిధులు నివాళి అర్పించారు. కూడలిలో వాజ్‌పేయీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, దేశానికి ఆయన చేసిన సేవల్ని కొనియాడారు. భాజపా నాయకులు తోట మురళీధర్, ఎదురువాడ శ్రీనివాసరావు, జింకా నలగామరాజు, జనసేన నియోజకవర్గ బాధ్యుడు చలమలశెట్టి రమేష్ పాల్గొన్నారు.

పేదలకు ట్రస్టు చేయూత

తోపుడుబండ్లు అందజేస్తున్న బోడే వెంకట్రామ్

పెనమలూరు, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పెనమలూరు నియోజకవర్గంలోని పలుగ్రామాలకు చెందిన పేద మహిళలకు బోడేప్రసాద్ ఛారిటబుల్ ట్రస్టు తరఫున పేదమహిళల జీవనోపాధి నిమిత్తం రూ.2 లక్షల విలువైన తోపుడు బండ్లను ట్రస్టు అధ్యక్షుడు బోడే వెంకట్రామ్ గురువారం అందజేశారు. పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెదేపా నేతలు తుమ్మలపల్లి హరికృష్ణ, అనంతనేని ఆజాద్, ముసునూరు శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక చికిత్సకు దాత తోడ్పాటు

బాలిక కుటుంబానికి భరోసా ఇస్తున్న సతీష్‌కుమార్

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే : తల్లిదండ్రులు అల్లారుముద్దుగా పెంచుకున్న ఆ బాలిక పాఠశాలకు వెళ్లే వయసులోనే క్యాన్సర్ బారిన పడింది. శస్త్రచికిత్స చేయించాలని వైద్యులు చెప్పడంతో కన్నవారు కలవరం చెందారు. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో అప్పుడే పుట్టిన బిడ్డకు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స చేయించారు. అయినా కొంతకాలం నిరంతరాయంగా కీమో థెరపీ చేయించాలని వైద్యులు చెప్పడంతో దిక్కుతోచలేదు. బాపులపాడు మండలం పెరికీడు గ్రామానికి చెందిన లారీ డ్రైవరు అబ్బూరి రెడ్డి కుమార్తె (16) దీనగాథ ఇది.. ఈ పరిస్థితుల్లో పెరికీడు శివాలయం కమిటీ సభ్యుడు నక్కా బాబు చొరవ తీసుకుని విశ్వహిందూ పరిషత్తు జాతీయ ట్రస్టీ, పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ పుట్టగుంట సతీష్‌కుమార్‌ను ఆశ్రయించారు. బాలిక పరిస్థితి తెలుసుకుని ఆయన చలించిపోయారు. వైద్యానికి ఎంత ఖర్చయినా భరిస్తానని, బాలిక కీమోథెరపీ చికిత్స బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆ ప్రకారం గురువారం విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి వర్గాలతో మాట్లాడి, చికిత్సకు ఏర్పాట్లు చేశారు.

బీసీ సంఘం మహిళా నేతగా నాగరాణి

గుడివాడ, న్యూస్‌టుడే: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుడివాడకు చెందిన దారం నాగరాణిని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ మారేష్ గురువారం నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడివాడలో బీసీల అభ్యున్నతికి కృషి చేసిన దివంగత దారం నరసింహారావు ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. బీసీల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కంకిపాడు: ఆరోగ్యమాత చర్చిలో..

ఉయ్యూరు: కేకు కోస్తున్న పురపాలక సంఘం ఛైర్మన్ సత్యనారాయణ, చిత్రంలో జాన్‌డేవిడ్ తదితరులు

మంతెన సీఎస్ఐ చర్చిలో దుస్తులు అందజేస్తున్న స్థానిక ప్రతినిధులు

వేలేరు కల్వరి ప్రార్థనా మందిరంలో..

హనుమాన్ జంక్షన్ జ్యోతినగర్ చర్చిలో..

గన్నవరం మండలం బీబీగూడెంలో..

న్యూస్‌టుడే బృందం: పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లోని అన్ని చర్చిల్లో క్రిస్మస్ సందడి నెలకొంది. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని బోధించారు. ప్రార్థనా మందిరాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. మరియ మాత ఒడిలో బాలఏసు బొమ్మలు, ఆకృతులతో కూడిన పశువుల పాక(క్రిబ్స్)లు ఆకట్టుకున్నాయి.

చిన ఓగిరాలలో కేకు కోస్తున్న ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్, కుటుంబరావు తదితరులు

నున్న ఫెయిత్ టెంపుల్‌లో ప్రార్థనలు

పెద్దఆవుటపల్లిలో..

పోరంకి: వేడుకల్లో పాల్గొన్న బోడే వెంకట్రామ్, సాల్మన్‌రాజు తదితరులు

కానూరు: కార్మెల్ చర్చిలో..

ఆర్థిక సహాయం అందజేత

అయ్యప్ప భక్తులకు నగదు అందజేస్తున్న బీవీఆర్ ట్రస్టు ఛైర్మన్ బి.వెంకటరెడ్డి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: విద్య, ఆధ్యాత్మిక సేవల్లో భాగంగా అయ్యప్ప భక్తులకు, పలువురు విద్యార్థులకు బీవీఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బొమ్మారెడ్డి వెంకటరెడ్డి రూ.లక్ష ఆర్థిక సహాయం అందించారు. స్థానిక బీవీఆర్ కార్యాలయంలో గురువారం ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన అయిదుగురు అయ్యప్ప భక్తులకు ప్రయాణ ఖర్చులుగా రూ.25 వేలు అందజేశారు. అలాగే స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో చదివే ముగ్గురు పేద విద్యార్థులకు రూ.75 వేలు ప్రోత్సాహకంగా అందజేశారు. ఆ విద్యార్థులకు గతేడాది ఫీజు చెల్లించగా, ఈ ఏడాది కూడా ఫీజు నిమిత్తం ఆర్థిక సాయం అందిసున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీవీఆర్ యూత్ అధ్యక్షుడు శ్యామ్, ప్రతినిధి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కనకమేడలకు అభినందన

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వ అదనపు సొలిసిటర్ జనరల్‌గా(ఏఎస్‌జీ) నియమితులైన సీనియర్ న్యాయవాది, రాజ్యసభ మాజీ సభ్యులు కనకడమేడల రవీంద్రకుమార్‌కు ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అభినందనలు తెలిపారు. గురువారం లబ్బీపేటలోని తన నివాసంలో కనకమేడలను కలిసి సత్కరించారు. విద్యాసాగర్ మాట్లాడుతూ రవీంద్రకుమార్ నియామకం తెలుగు ప్రజలతో పాటు దక్షిణ భారతదేశానికి లభించిన గౌరవం అని పేర్కొన్నారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర కోశాధికారి భారతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

30న ఉద్యోగ మేళా

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, పట్టణ విజయానందా డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో పెడనలో ఈ నెల 30న నియోజకవర్గ స్థాయి ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.మధుసూదనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, డిగ్రీ పీజీ చదివిన 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసున్న వారు అర్హులని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నంబర్లు 88977 72488, 99664 89796 సంప్రదించాలని తెలిపారు.

ఆదర్శనీయుడు కాకాని

విగ్రహానికి నివాళి అర్పిస్తున్న చలసాని ఆంజనేయులు

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే : రాజకీయ నాయకుడిగా, సేవా తత్పరుడిగా ప్రసిద్ధి చెందిన దివంగత కాకాని వెంకటరత్నం తరతరాలకు ఆదర్శనీయుడని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన వర్ధంతి పురస్కరించుకుని గురువారం హనుమాన్ జంక్షన్ కాకాని భవనంలో కార్యక్రమాలు నిర్వహించారు. విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో కాకాని వెంకటరత్నం విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉక్కు మనిషిగా ప్రసిద్ధి చెందిన వెంకటరత్నం వ్యవసాయ, పాడి పరిశ్రమ మంత్రిగా రైతాంగానికి ఎనలేని సేవలందించారని కొనియాడారు. విజయ డెయిరీ క్లస్టర్ మేనేజర్ మాగంటి హరిబాబు, పాల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

వెంకటరత్నం విగ్రహానికి నివాళి అర్పించిన ఆకునూరు సర్పంచి వసంత్‌కుమార్, విజయ్‌కుమార్ తదితరులు

ఆకునూరు (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాటం, జై ఆంధ్ర ఉద్యమంలో కాకాని వెంకటరత్నం చేసిన పోరాటాలు చిరస్మరణీయమని ఆకునూరు సర్పంచి గోలి వసంత్ కుమార్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి కాకాని వెంకటరత్నం వర్ధంతి సందర్భంగా గురువారం ఆకునూరులోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాకాని వెంకటరత్నం మనవడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు వెంకటరత్నం అని, ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కంతంనేని కుటుంబరావు, కాకాని చంద్రం, కోటేశ్వరరావు, సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం గ్రామీణం : గన్నవరం మండలం ముస్తాబాదలో దివంగత నేత కాకాని వెంకటరత్నం వర్ధంతి గురువారం నిర్వహించారు. తెలుగు రైతు విభాగం గ్రామ అధ్యక్షుడు పాలడుగు రత్నారావు ఆధ్వర్యంలో రైతులు గరిమెళ్ల సుబ్బారావు, కడియాల కృష్ణారావు, గరిమెళ్ల సాంబశివరావు, వెంకట రామకుమార్ తదితరులు కాకాని చిత్రపటానికి నివాళి అర్పించి ఆయన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో తెదేపా గ్రామాధ్యక్షుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా జిల్లా కమిటీలో కంకిపాడుకు పెద్దపీట

హరికృష్ణ



కామేశ్వరరావు

కంకిపాడు, న్యూస్‌టుడే : తెదేపా జిల్లా నూతన కార్యవర్గంలో కంకిపాడు మండలానికి చెందిన ముగ్గురికి స్థానం లభించింది. సామాజిక వర్గాల కోణంలోనూ సమతూకం పాటించారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అనుచరుడిగా గత పదేళ్లుగా పార్టీలో కీలక పాత్ర వహిస్తున్న దస్తావేజు లేఖరి వృత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి హరికృష్ణని అధికార ప్రతినిధిగా నియమించారు. మంత్రి కొలుసు పార్థసారథి ప్రధాన అనుచరుడైన సీడీసీ మాజీ ఛైర్మన్ నెరుసు సతీష్ భార్య, కంకిపాడు ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి ఎన్నికలకు ముందు వైకాపా నుంచి తెదేపాలో చేరారు. వివాదాలకు దూరంగా ఉండే ఈమెను జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించారు. మూడు పర్యాయాలు మండల తెదేపా అధ్యక్షుడిగా పనిచేసిన నెప్పల్లి మాజీ సర్పంచి బత్తుల కామేశ్వరరావు 2019 ఎన్నికలకు ముందు వైకాపాలో చేరారు. మంత్రి పార్థసారథితోపాటు తిరిగి తెదేపాలో చేరిన బత్తులకు గతంలో పార్టీతో ఉన్న అనుబంధం, వాగ్ధాటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు తెలుస్తోంది.

బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ

తృతీయ స్థానం దక్కించుకున్న ఇంజినీరింగ్ విద్యార్థులు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: ఉయ్యూరు ఏజీఎస్జీఎస్ కళాశాలలో రెండ్రోజుల పాటు నిర్వహించిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల బాలుర బ్యాడ్మింటన్ పోటీల్లో.. విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా వారిని ఉపకులపతి ఆచార్య రాంజీ అభినందించారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని సూచించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.విజయకుమారి, పీడీ పి.గోపి తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

భవానీపురం, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసై.. మహిళ మెడలోని గొలుసును లాక్కుని వెళ్లిన యువకుడిని భవానీపురం పోలీసులు పట్టుకున్నారు. విద్యాధరపురం చెరువుసెంటర్ వద్ద పి.శ్రీదేవి నివాసం ఉంటున్నారు. రోజు ఉదయం వాకింగ్ చేస్తుంటారు. ఈనెల 24న ఉదయం ఆమె వాకింగ్‌కు వెళ్తుండగా.. లేబర్‌కాలనీలో నివాసం ఉండే గుణాపు సాయిరంగా(30) ద్విచక్రవాహనంపై వచ్చి ఆమె మెడలోని ఐదు కాసుల గొలుసును లాక్కుని పారిపోయాడు. దీంతో ఆమె పోలీసులకు సమాచారం అందించగా.. వారు సీసీ కెమెరాలను పరిశీలించారు. సాయిరంగా దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించి గురువారం ఊర్మిళానగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకున్నట్లు సీఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేశామని చెప్పారు.

నేడు ప్రజా దర్బార్

మచిలీపట్నంకార్పొరేషన్, న్యూస్‌టుడే:నగరంలోని తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో వెల్లడించాయి. ప్రజల నుంచి మంత్రి స్వయంగా అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే : హనుమాన్ జంక్షన్‌లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. చల్లగాలి శ్రీకర్ (52) స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రోడ్డు దాటుతుండగా వేగంగా దూసుకొచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో కిందపడిన శ్రీకర్‌కు బలమైన గాయాలయ్యాయి. తొలుత స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి, తర్వాత చిన్నఅవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేస్తుండగానే శ్రీకర్ మృతి చెందాడు. ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని బ్యాంకు ఉద్యోగినికి తీవ్ర గాయాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: కారు ఢీకొట్టిన సంఘటనలో ఓ బ్యాంకు ఉద్యోగినికి బలమైన గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కానూరుకు చెందిన నారవ దుర్గాభవాని ఓ ప్రైవేటు బ్యాంకులో పనిచేస్తున్నారు. ఈనెల 19న ఆమె ఇంటి నుంచి బయల్దేరి తిరుపతమ్మ గుడి వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి ఓ కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఈమెకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స పొందుతూ గురువారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

ఐవీఎం సురేష్‌కు సేవారత్న అవార్డు

మంత్రి రవీంద్ర నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ వేములపల్లి సురేష్

చల్లపల్లి: నిరుపేదల విద్యాభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పురిటిగడ్డకు చెందిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు డాక్టర్ వేములపల్లి సురేష్ సేవారత్న అవార్డును అందుకున్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కోదాడలో టీసీఆర్ గ్రూప్ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర నుంచి అవార్డు అందుకున్నారు. ఐవీఎం సేవలను మంత్రి ప్రశంసించారు.

బీసీ సంఘం మహిళా నేతగా నాగరాణి

నాగరాణికి నియామక పత్రాన్ని అందజేస్తున్న కృష్ణయ్య

గుడివాడ, న్యూస్‌టుడే: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుడివాడకు చెందిన దారం నాగరాణిని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు ఆర్. కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ మారేష్ గురువారం నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడివాడలో బీసీల అభ్యున్నతికి కృషి చేసిన దివంగత దారా నరసింహారావు ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. బీసీల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

✔ గుడివాడ పట్టణం చౌదరిపేట కేటీఆర్ కళాశాల రహదారి వద్ద మురుగు కాలువలో పూడిక తొలగించకపోవడంతో మురుగు నిలిచి దుర్వాసన వస్తుందని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన అధికారులు పూడికను తొలగించారు. ✔ గుడివాడ పట్టణం కోగంటి రాజారామయ్య చౌక్ మలుపులో ఏర్పడిన గుంతలను తప్పించే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి సమయంలో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నామని 'మేమున్నాం మీకుతోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన అధికారులు గుంతలను తాత్కాలికంగా పూడ్చారు. - గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే

రూ.3 కోట్లు మంజూరై.. మూడేళ్లు!

టెండర్ల దశలోనే వసతిగృహ భవన నిర్మాణం

న్యూస్‌టుడే, మొవ్వ (కూచిపూడి)

డైనింగ్ హాలులో పెచ్చులూడి పడుతూ ఇలా..

శిథిల భవనంలోనే టీవీ చూస్తున్న విద్యార్థులు

మొవ్వలో ఎస్సీ బాలుర వసతిగృహం నూతన భవన నిర్మాణం ఎప్పుడు చేపడతారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ భవనం నిర్మించి 28 ఏళ్లు కావడంతో శిథిలమైంది. వర్షం పడితే గోడలు ఉరుస్తున్నాయి. పైకప్పు నుంచి నీరు కారుతోంది. గదుల్లో కిటికీలు దెబ్బతిన్నాయి. డైనింగ్ హాలులో పెచ్చులు ఊడిపడటంతో ఆరుబయటే కూర్చుని చదువుకుంటున్నారు. ఈ ఏడాది 100 మంది ఎస్సీ విద్యార్థులు జిల్లా నలుమూలల నుంచి వచ్చి ఈ వసతిగృహంలో చదువుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి 2022-2025 మధ్యకాలంలో రూ. 3.14కోట్లు మంజూరయ్యాయి. కలెక్టర్ కూడా శిథిల భవనాన్ని తొలగించి నూతన భవనం పునర్నిర్మించాలని ఆదేశించారు. దీంతో సెప్టెంబరులో టెండరు ప్రకటన ఇచ్చారు. ఇప్పుడు ఉన్న వసతి గృహం శ్మశానభూమిలో ఉంది. గతంలో రెవెన్యూ అధికారులు పేదలకు నివేశన స్థలాలు ఇచ్చేందుకు ముందుకు రావడంతో శ్మశాన భూమిలో నివేశన స్థలాలు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ పలువురు అప్పటి ఉమ్మడి హైకోర్టును ఆశ్రయించారు. ఆ భూమిలో ఏవిధమైన నిర్మాణాలు చేయవద్దని స్టేటస్‌కో ఉత్తర్వులు అందించింది. దీంతో మరో ప్రాంతంలో భూమి కొని లబ్ధిదారులకు స్థలాలిచ్చారు. అదే సర్వే నంబరులో ఉన్న వసతిగృహాన్ని పునర్నిర్మాణం చేయాలంటే ... శిథిల భవనంలోనే విద్యార్థుల వసతిగృహం నడుస్తోంది. సంబంధిత శాఖ మంజూరైన నిధులతో కొంతభూమి అయినా కొని భవన నిర్మాణం చేసి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇటీవల ప్రభుత్వం అందించిన తాగు నీటి ఫిల్టర్ పనిచేయక నిరుపయోగంగా ఉంది.

30న ఉద్యోగ మేళా

పెడన గ్రామీణం: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, పట్టణ విజయానంద డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో పెడనలో ఈ నెల 30న నియోజకవర్గ స్థాయి ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.మధుసూదనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, డిగ్రీ పీజీ చదివిన 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసున్న వారు అర్హులని పేర్కొన్నారు.

'మనకోసం మనం ట్రస్ట్'కు రూ.లక్ష విరాళం

విరాళం చెక్కును అందజేస్తున్న వైద్య దంపతులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: స్వచ్ఛ సుందర చల్లపల్లి సేవలు నిరంతరాయంగా 11 సంవత్సరాలుగా కొనసాగించడం స్ఫూర్తిదాయకమని ఒంగోలుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ పురుషోత్తం-డాక్టర్ ఉదయిని దంపతులు అన్నారు. గురువారం 3693వ రోజు స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో కుమార్తె డాక్టర్ స్వాతి, అల్లుడు డాక్టర్ సందీప్‌లతో కలసి పాల్గొన్నారు. రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దొప్పలపూడి వెంకటేశ్వర్లు దంపతులు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొని సేవలందించి వైద్య దంపతులు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్-డాక్టర్ పద్మావతి, కార్యకర్తల సేవలను కొనియాడారు. వైద్యబృందం అంతా కలసి మొక్కలు నాటారు. ట్రస్టుకు డాక్టర్ పురుషోత్తం-డాక్టర్ ఉదయిని దంపతులు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు.

గుత్తా చంటిని అభినందిస్తున్న నాయకులు

నాగాంజనేయులను అభినందిస్తున్న అగ్నికుల క్షత్రియ నాయకులు

తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడిగా గుత్తా చంటి

గుడివాడ, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడిగా గుడివాడ మండలం బొమ్ములూరుకు చెందిన గుత్తా శివరామకృష్ణ(చంటి) నియమితులయ్యారు. గతంలో చంటి ఎంపీపీగా, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్‌గా సేవలందించారు. పార్టీ నేతలు సమ్మెట బ్రహ్మాజీ, మరికొందరు వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు.

నాగాయలంక: నాగాయలంకకు చెందిన తెదేపా సీనియర్ నేత అగ్నికుల క్షత్రియుల సంక్షేమ సంఘం నాయకులు లకనం నాగాంజనేయులు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులవడం పట్ల తెదేపా, అగ్నికులక్షత్రియ నాయకులు కర్రి కృష్ణమూర్తి, నాగాడి తాతారావు, లంకే శ్రీనివాసరావు, లంకే శివరామప్రసాద్, సైకం విజయ భాస్కరరావు, అంబటి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. గురువారం లకనం స్వగృహంలో కలిసి దుశ్శాలువా కప్పి సత్కరించారు.

తెదేపా జిల్లా కార్యదర్శిగా అవనిగడ్డ ప్రకాశం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అవనిగడ్డకు చెందిన అవనిగడ్డ ప్రకాశం, మోదుమూడికి చెందిన తోట వెంకట నాగలక్ష్మి తెదేపా జిల్లా కార్యదర్శులుగా నియమితులవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీరు తెదేపాలో చిరకాలంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రకాశం బీసీ సామాజిక వర్గానికి చెందినవారు కాగా, నాగలక్ష్మి ఓసీ సామాజికి వర్గ మహిళ.

పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా..

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: తెదేపా మచిలీపట్నం పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా తోట్లవల్లూరు మండలం పాములలంక గ్రామానికి చెందిన పాముల ప్రకాష్‌రావును నియమించడంపై ఆ పార్టీ కార్యకర్తలు గురువారం హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలువురు కార్యకర్తలు ప్రకాష్‌రావుని కలిసి అభినందనలు తెలిపారు.

వాజ్‌పేయీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భాజపా నేతలు

పామర్రు మండల భాజపా నాయకుల ఆధ్వర్యంలో..

గ్రామాల అభివృద్ధికి వాజ్‌పేయీ ఎనలేని కృషి

గుడివాడ, న్యూస్‌టుడే: దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ గ్రామీణ సడక్ యోజన పేరుతో పలు రహదారులను నిర్మించి గ్రామాల అభివృద్ధికి ఎనలేని సేవలందించారని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామినేని వెంకట కృష్ణ పేర్కొన్నారు. స్థానిక భాజపా కార్యాలయంలో గురువారం వాజ్‌పేయీ జయంతి ఘనంగా నిర్వహించారు. పట్టణ భాజపా 2వ అధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు యర్రపోతు అర్జున్, జిల్లా నాయకుడు సూరే లక్ష్మీనారాయణ(గాంధీ), శలంకాయల లీలాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

పామర్రు, న్యూస్‌టుడే: దేశ హితం కోరిన మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయీ అని భాజపా పామర్రు మండల అధ్యక్షుడు ముదునూరి శివకృష్ణ అన్నారు. గురువారం స్థానిక హితమ్ పాఠశాలలో నిర్వహించిన వాజ్‌పేయీ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ ఉపాధ్యక్షుడు బడే కేశవరావు, ఏఎంసీ డైరెక్టర్ కమలకుమారి, యార్లగడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీరంకిలాకు (పమిడిముక్కల), న్యూస్‌టుడే: వాజ్‌పేయీ జయంతిని గురువారం వీరంకిలాకులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంకా వినయ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు భాజపాలో చేరారు. భాజపా జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్, నాయకులు మట్టా మోహన్, పోలన అశోక్ కుమార్, బవిరిశెట్టి నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంకలో వాజ్‌పేయీ జయంతి ఘనంగా జరిగింది. గుడివాక శివాజీ చన్నగిరి లతామోహన్, తుంగల మురళీకృష్ణ, బండ్రెడ్డి బోసు వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కార్యక్రమంలో భాజపా నాయకులు

గ్రామీణ వైద్యుల సంక్షేమానికి సీఎం హామీ

డైరీని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుతో గ్రామీణ వైద్యుల బృందం

గుడివాడ (సత్యనారాయణపురం), న్యూస్‌టుడే : గ్రామీణ వైద్యుల సంక్షేమం కోసం కమిటీని ఏర్పాటు చేయాలని సంఘ నాయకులు కోరగా ఈమేరకు ఆయన హామీ ఇచ్చారని గ్రామీణ వైద్యుల ఫెడరేషన్ల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అమరావతిలో ఈమేరకు కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం డైరీని ఆవిష్కరించారు. జేఏసీ నాయకులు డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, డాక్టర్ నర్రా లోకనాథరావు, తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి లంకదాసరి ప్రసాదరావు, యామర్తి నాగేశ్వరరావు, కె.గణపతిరావు, సీఎస్ కుమార్, ఎంఎన్ రాజా, బల్లా శ్రీనివాసరావు, టి.రాజా సిద్ధార్థ, జీఎస్ ప్రసాద్, ఎం.సుధాకర్, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

జూదం నిందితుల అరెస్టు

నాగాయలంక, న్యూస్‌టుడే: కమ్మనమోలు గ్రామంలో గురువారం తెల్లవారుజామున జూదం ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో నాగాయలంక ఎస్సై కె.రాజేష్ హుటాహుటిన తన సిబ్బందితో స్థావరంపై మెరుపు దాడి చేసి 8 మంది జూదగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.6,800 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మూడు శాఖల సిబ్బందికి ఒకటే గది

ఇరుకుగా ఉన్న సచివాలయ గది

మూడు శాఖలకు చెందిన 10 మంది పైగా ఉద్యోగులు ఒకే గదిలో విధులు నిర్వహిస్తున్నారు. బల్లలు, కుర్చీలకు చోటుచాలక నిల్చొని విధులు నిర్వర్తించాల్సి వస్తోందని కృష్ణాపురం గ్రామ సచివాలయం, రైతుసేవా కేంద్రం, ఇంజినీరింగు విభాగం ఉద్యోగులు వాపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న పంచాయతీ కార్యాలయ భవనం స్థానే సచివాలయ నిర్మాణం ప్రారంభించారు. అక్కడి సామగ్రిని స్థానిక సహకారసంఘ కార్యాలయ ఆవరణలోని గోదాము గదిలోకి మార్చారు. అందులోనే పై మూడు విభాగాల ఉద్యోగుల బల్లలు, కుర్చీలు. బీరువాలు, ఇతర పరికరాలు చేర్చటంతో సిబ్బంది చోటుచాలక అవస్థలు పడుతున్నారు. మరో చోట భవనం అద్దెకు తీసుకొని సిబ్బందిని మార్చమంటే పట్టించుకునే అధికారి లేరని సహకార సంఘ ఛైర్మన్ రాజులపాటి శ్రీనివాసరావు ఆరోపించారు. ఎంపీడీఓ సీతారామరాజు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘ నిధులతో అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనానికి అత్యవసర పనులు పూర్తిచేసి సిబ్బందిని అక్కడకు మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. **- కృష్ణాపురం(పమిడిముక్కల), న్యూస్‌టుడే**

నత్తనడకన సచివాలయ భవన నిర్మాణం

నిర్మాణం పూర్తికాని లింగారెడ్డిపాలెం సచివాలయ భవనం

మండల పరిధిలోని లింగారెడ్డిపాలెంలో సచివాలయ భవన నిర్మాణం గత ఆరేళ్లుగా అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు, ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.40 లక్షల అంచనాతో ప్రారంభించిన రెండంతస్తుల భవనానికి స్లాబ్, గోడలు పూర్తయినప్పటికీ మిగిలిన పనులు జరగకుండానే నిర్మాణం నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ముగింపు దశకు చేరిన భవనాలు పూర్తి చేస్తే బిల్లులు చెల్లిస్తామని పంచాయతీ రాజ్ శాఖ చెప్పినప్పటికీ ఏ మాత్రం పూర్తిచేయడం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ప్రభుత్వ భవనాలు లేక కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్య ఉపకేంద్రం, పాలకేంద్రాలలోని భవనంలో ఒక గదిలో అరకొర వసతులతో నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా పూర్తిచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే

రెయిలింగ్ ధ్వంసం.. ప్రమాదం అంచున జనం

రెయిలింగ్‌ను ఆనుకుని ఉన్న విద్యార్థులు

దశాబ్దాల క్రితం నిర్మించిన గుడివాడ పెద కాలువ వంతెనపై రెయిలింగ్ పెను ప్రమాదంలో ఉంది. చుట్టు పక్కల ప్రాంతాల వారు బస్సులు, ఆటోలు ఎక్కేందుకు ఇక్కడే ఆగుతారు. ఎటు చూసినా వంతెనను ఆనుకుని విద్యార్థులు, చిరుద్యోగులు ఉదయం నుంచి బారులుతీరి కనిపిస్తారు. ఇక్కడ అందరూ ఆ వంతెన రెయిలింగ్‌ను ఆనుకుని నిలబడి ఉంటారు. ఇప్పటికే అది పూర్తిగా పాడైంది. పెచ్చులూడి పడిపోతుంది. అయినా ఎవరూ దీని ప్రమాద తీవ్రతను పట్టించుకోవడం లేదు. కొంతమేరకు కర్రలతో దానిపై కంచె మాదిరి కట్టారు. ఒకవేళ అకస్మాత్తుగా కూలితే పెద్ద ప్రమాదమే జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ రోడ్డులో పైవంతెన నిర్మాణం చేస్తుండటంతో చుట్టుపక్కల ఎక్కడా నిలబడటానికి స్థానం లేక ఈ చోటులోనే జనం ఎదురుచూస్తుంటారు. ఉన్నతాధికారులు ఈ విషయం గమనించి వెంటనే వంతెన రెయిలింగ్‌ను అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- గుడివాడ, న్యూస్‌టుడే**

సీనియర్ నేత వెంకటదాస్ మృతి

వెంకటదాస్ భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

నాగాయలంక, న్యూస్‌టుడే: పర్రచివర శివారు బిల్లీ గ్రాహం నగర్‌కి చెందిన డీసీసీ మాజీ కార్యదర్శి మంచాల వెంకటదాస్(92) మృతి చెందారు. ఈయన దివంగత మండలి వెంకట కృష్ణారావుకు సన్నిహితులు. గురువారం ఆయన భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, వెంకట్రామ్, తలశిల స్వర్ణలత, బండ్రెడ్డి హరి సందర్శించి నివాళులు అర్పించారు. వెంకటదాస్ కుమారుడు, తెదేపా మండల నాయకులు మంచాల తిరుపతి వరప్రసాద్(బాబు), మనవడు టీఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకుడు మంచాల మహేంద్రకుమార్ రాజా, సర్పంచి మంచాల శ్రావణి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

చల్లపల్లి, న్యూస్‌టుడే : విద్యుదాఘాతానికి పూరిల్లు దగ్ధమైన ఘటన మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ రామానగరంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. బడ్డీ కొట్టు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న వెలగం అనూరాధకు చెందిన తాటాకు ఇల్లు అగ్నికి ఆహూతవడంతో ఆమె, ఇద్దరు కుమార్తెలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. ఆమెకు భర్త లేకపోవడంతో బడ్డీకొట్టుతో జీవన భృతి సంపాదించుకుంటోంది. ఇంటర్ చదువుతున్న చిన్నకుమార్తె ఫీజు కోసం తీసుకొన్న అప్పు రూ.15 వేలు కూడా మంటల్లో కాలిపోయినట్లు బాధితులు చెబుతున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

పెదమద్దాలిలో క్రీస్తు జననంపై ప్రసంగిస్తున్న పాస్టర్ కృష్ణపాల్

పామర్రు : చర్చి ఆఫ్ గాడ్‌లో ప్రత్యేక ప్రార్థనలు

తోట్లవల్లూరులోని దైవ స్వరూప చర్చి వద్ద...

పెదపారుపూడి సాల్వేషన్ ఆర్మీ చర్చిలో..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పామర్రు, పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పామర్రు, మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్‌సీఎం చర్చి వద్ద ఏర్పాటు చేసిన క్రిస్మస్ స్టార్ అందరినీ ఆకర్షిస్తోంది. చర్చి ఆఫ్ గాడ్ వద్ద పాస్టర్ స్టీఫెన్ జార్జి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదలకు వస్త్రదానం చేశారు.

పెదపారుపూడి: పెదపారుపూడిలోని సాల్వేషన్ ఆర్మీ చర్చిలో మేజర్ విజయ్‌కుమార్ క్రీస్తు సువార్తను అందించారు. వెంట్రప్రగడలో ఆర్‌సీఎం, రీచ్ ఆల్ నేషన్స్ చర్చిలలో ప్రార్థనలు జరిగాయి. మేజర్ రూతుకుమారి, సంఘ పెద్దలు దగాని జోసఫ్, జి.భాస్కరరావు, పీకా పద్మ, దగాని గ్రేసు, ఏసుమరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి: మొవ్వ ఆర్సీఎం చర్చి ఫాదర్ పులపాక జాకబ్‌ప్రసాద్ పర్యవేక్షణలో వేడుకలు జరిగాయి. పెదపూడి బేతేల్ చర్చి ఫాదర్ అప్పికట్ల ఇమానియేల్, మొవ్వలో లైఫ్ గివర్స్ నేత యేసే జవాబులో పాస్టర్ వేమూరి పరిశుద్ధరాజు, హోసన్నా మందిర్ ఫాదర్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

చల్లపల్లి: చల్లపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాలిపేట ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ బిరుదగడ్డ రవికుమార్ ప్రసంగించారు. పురిటిగడ్డ గోల్డెన్‌క్యాండిల్ చర్చిలో ఐవీఎం డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్-రోజా దంపతులు క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు.

చల్లపల్లి: సంచార జాతుల చిన్నారులతో కలసి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్‌బాబు క్రిస్మస్ కేక్ కోశారు.

క్రీస్తును పోలి జీవించాలి

గుడివాడ, న్యూస్‌టుడే : క్రైస్తవులు సమాజానికి ప్రేమను పంచుతూ ఎదుటి వారికి ఆదర్శంగా క్రీస్తును పోలి జీవించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నియోజకవర్గంలోని ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ చర్చిలకు కేకుల్ని తెదేపా నేతల ద్వారా పంపిణీ చేశారు. ☛ జనసేన పార్టీ కార్యాలయంలో బూరగడ్డ శ్రీకాంత్ కేక్ కోశారు. నేతలు మజ్జి శ్రీనివాస్, వేమూరి త్రినాథ్, శాయన రాజేష్, పాల్గొన్నారు.

మేడూరు (పమిడిముక్కల), న్యూస్‌టుడే: మేడూరు సీబీసీఎన్ చర్చిలో రెవ. పి.రాజారత్నం క్రిస్మస్ తాత వేషధారణలో భక్తులకు సందేశం ఇచ్చారు. పమిడిముక్కల, లంకపల్లి, కృష్ణాపురం పరిసర గ్రామాల చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

పెదపూడి బేతేల్ చర్చిలో పాస్టర్ ఇమానియేల్

మొవ్వలో ఊరేగింపు

చల్లపల్లి మండలం సాలిపేట ఆర్‌సీఎం చర్చిలో..

అవనిగడ్డ ఆర్సీఎం చర్చిలో సందేశమిస్తున్న ఫాదర్ సురేష్ మెర్లో, సునీల్ రాజు

గుడివాడ జనసేన కార్యాలయంలో..

లోకానికి వెలుగు

ప్రసంగిస్తున్న ఫాస్టర్ నిరంజన్

ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు

గుడివాడ: లోకంలో పాపపు అంధకారం నుంచి ప్రజల్ని రక్షించడానికి క్రీస్తు ఏసు వెలుగుగా లోకానికి వచ్చారని హైదరాబాద్‌లోని ఆంధ్ర క్రైస్తవ దివ్యజ్ఞాన కళాశాల ఆచార్యుడు పాస్టర్ ఎన్.నిరంజన్ పేర్కొన్నారు. సీఎస్ఐ క్రైస్ట్ చర్చిలో ఆయన ప్రసంగించారు. పాస్టర్లు ఎం.జాషువా, బీఎస్.ఉదయ్ భూషణ్, పెద్దలు పాల్గొన్నారు. ఏలూరు రోడ్డులోని మౌంట్ కార్మేలు ఆర్‌సీఎం చర్చిలో మైఖేల్, ప్రతాప్ క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన తేరేజమ్మ దేవాలయం, గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్, హోసన్నా మినిస్ట్రీస్, ఫుల్ గాస్పెల్ చర్చి ఆఫ్ ఇండియా తదితర ప్రాంతాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

వృద్ధులు, వితంతువులకు చీరల పంపిణీ

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాలలో సీఎస్ఐ, ఐఈఆర్ఎఫ్ చర్చిలలోని విశ్వాసులకు చీరలు పంపిణీ చేశారు. విందు ఏర్పాటు చేశారు. దీనికి ఇమ్మానియేలు చారిటబుల్ ట్రస్టు అధినేతలు అనూష-ప్రదీప్‌ల కుమార్తె నీసా కేట్లిన్ విరాళమిచ్చారు. ట్రస్టు అధ్యక్షుడు గద్దె కోటినాగులు-సుభాషిణి దంపతులు కేక్ కోశారు. పాస్టర్లు సురేష్, యేసుపాదం, అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అవనిగడ్డ: ఏసు క్రీసు చూపిన సన్మార్గంలో పయనించాలని పారిశ్రామికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు చెప్పారు. విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ కార్యాలయంలో పాస్టర్ గాలం ప్రకాష్‌పాల్‌తో కలసి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. విక్కుర్తి రాంబాబు, వి.రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, పోతన ఆంజనేయులు పాల్గొన్నారు.

చీరల పంపిణీలో కోటినాగులు-సుభాషిణి దంపతులు

పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తూ..

(c) eenadu

28న.. 'ఈనాడు 50, ఈటీవీ 30' వసంతాల వేడుకలు

ఈనాడు - అమరావతి: తెలుగువారి ప్రియపత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తిచేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ✦ ఈ సందర్భంగా ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలకు విజయవాడ వేదిక కాబోతోంది. ఈనెల 28న నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వేడుకలు సాయంత్రం 6 గంటల నుంచి అంగరంగ వైభవంగా జరగబోతున్నాయి. ✦ సినీ గీతాలు, కనువిందు నృత్యాలతో హాస్యం, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించే పలు కార్యక్రమాలు ఈ వేడుకల్లో ఉంటాయి. ✦ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాస్యబ్రహ్మ బ్రహ్మానందం హాజరవుతున్నారు. ప్రముఖ సినీ నేపథ్య గాయనీ గాయకులు విజయ్‌ప్రకాశ్, నేహా, సమీరా భరద్వాజ్, మంగ్లీ, రిషిల్, దినకర్, హారిణిలు, రేవంత్ తదితరులు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ✦ సినీ నటి మానస చౌదరి, బొమ్మరిల్లు శిరీష డ్యాన్స్‌తో అలరిస్తారు. బుల్లితెర నటి, ప్రయోక్త సుమ యాంకర్‌గా వ్యవహరిస్తారు. ✦ ఆద్యంతం వినోద భరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే.. పాస్‌లు తప్పనిసరి.

రేపు పాస్‌ల పంపిణీ..
✦ డిసెంబర్ 27న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం వద్ద పాస్‌లు పంపిణీ చేస్తారు.
✦ పాస్‌తోపాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్ బ్యాండ్‌ను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

ఆన్‌లైన్ టికెట్ల విక్రయాల్లో ప్రథమం

ఇంద్రకీలాద్రి: ఆన్‌లైన్ దర్శనం టికెట్ల విక్రయాల్లో దుర్గగుడి ప్రథమ స్థానంలో నిలిచింది. గురువారం సెలవు కావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ఆన్‌లైన్ సేవలను వినియోగించుకున్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం 4218 టికెట్ల విక్రయంతో ప్రథమస్థానంలో.. శ్రీశైలంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానం 3,835 టికెట్లు, అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం 2410 టికెట్లతో వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయని దేవస్థానం అధికారులు తెలిపారు.

విజయవాడ సెయింట్ పాల్స్ కెథడ్రల్ చర్చిలో ..

దివ్య పూజాబలి సమర్పిస్తున్న మతపెద్ద

గుణదల చర్చిలో ప్రార్థనలు...

కరుణ కాంతులు

నగరంలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసును కీర్తిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలువురు పాటలు ఏర్పాటు చేసి, క్రీస్తు జనన మట్టాన్ని వివరించారు. అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

-ఈనాడు, అమరావతి

వేదన తీర్చేలా.. వెలుగు నింపేలా!

శరవేగంగా కృష్ణా జలాల ట్రయల్‌రన్... జనవరిలో ప్రాజెక్టు ఆరంభానికి అడుగు

ఈనాడు, అమరావతి

స్వచ్ఛ జలాల కోసం దశాబ్దాలుగా తపిస్తున్న ఎ.కొండూరు కల సాకారం కానుంది. రూ.50 కోట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నిర్మిస్తున్న కృష్ణా జలాల ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. 21 పంచాయతీల్లో 38 తండాలు, గ్రామాలకు నీరివ్వాలనేది లక్ష్యం. వీటిలో 30 ప్రాంతాలకు ట్రయల్‌రన్‌లో భాగంగా కుడవ సంపు నుంచి పైప్‌లైన్ల ద్వారా 15 లక్షల లీటర్ల నీరిస్తున్నారు. కేవలం రెండు సంపుల పరిధిలో ఎనిమిది తండాలకే అందడం లేదు. ఈ సంపుల నిర్మాణమూ పూర్తయింది. మోటార్లను బిగించే పనులు చేపడుతున్నారు. వీటికి నెలాఖరులోగా నీరివ్వనున్నారు. ఎ.కొండూరు పరిధిలో కిడ్నీ వ్యాధులతో పదేళ్లలో 300 మందిపైగా గిరిజనులు చనిపోయారు. తమకు స్వచ్ఛజలాలు అందించమని వీరు పోరాడారు. తాగునీరే బలిగొంటోందని వేడుకున్నా.. వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. యుద్ధప్రాతిపదికన పనులు పట్టాలెక్కించింది. నిర్దేశిత లక్ష్యం ప్రకారం.. 2025 జూన్ లోపే పనులవ్వాలి. జాతీయ రహదారి, అటవీ, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్న చోట అనుమతుల్లో జాప్యం జరిగింది. ఎట్టకేలకు అడ్డంకులను దాటి.. పైప్‌లైన్ పనులు పూర్తిచేశారు.

ప్రయోజనమిదీ..

- ★ లక్ష్యం: రోజుకు 32 లక్షల లీటర్లు
- ★ ట్రయల్‌రన్‌లో ఇస్తోంది: 15 లక్షల లీటర్లు
- ★ లబ్ధిపొందే పంచాయతీలు: 21
- ★ తండాలు, ప్రాంతాలు: 38
- ★ మేలు పొందే జనాభా: 50 వేలు
- ★ పంపిణీ లక్ష్యం: జనవరి 2026

కుడవలో కృష్ణా జలాల సంపు వద్ద పంపింగ్ హౌస్, కొండపై ప్రధాన ట్యాంకు

రెండుచోట్ల పూర్తయితే..

గోపాలపురం, లక్ష్మీపురంలో సంపులు కట్టేసి.. నీటితో నింపుతున్నారు. మోటార్లు బిగిస్తున్నారు. ఇక్కడ 8 తండాలు, గ్రామాలున్నాయి. వీటికీ కూడా 1.2 రోజుల్లో మోటార్లు బిగించి ట్రయల్‌రన్ వేయనున్నారు. తర్వాత.. మొత్తం ప్రాజెక్టు కలిపి.. జనవరిలో ఆరంభించేలా సన్నాహాలు చేస్తున్నారు. ★ ట్రయల్‌రన్‌లో అక్కడక్కడా పైప్‌లైన్ల లీకేజీ, నీళ్లు రంగు మారుతున్నాయి. ఒక్కొక్కటిగా పరిష్కరించి.. జనవరిలో ప్రాజెక్టును ఆరంభించి.. రోజుకు 32 లక్షల లీటర్ల స్వచ్ఛజలాలు 50 వేల మందికి ఇవ్వనున్నారు.

వ్యాసుడి తపస్సు ఫలం.. లక్ష్మీపతి క్షేత్రం!

మొవ్వ మండలం పెదముత్తేవిలో వ్యాస భగవానుడు ప్రతిష్ఠించిన పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మీపతిస్వామి ఆలయం. శ్రీమన్నారాయణుడి సాక్షాత్కారాన్ని కోరుతూ అప్పట్లో వ్యాస మహర్షి తపస్సు చేశారు. ప్రత్యక్షమైన స్వామిని ఈ ప్రాంతంలోనే సుస్థిరంగా ఉండేందుకు లక్ష్మీదేవి సమేతంగా కొలువై ఉండాలని కోరడంతో స్వామి స్వయంభువుగా ఆవిర్భవించినట్లు స్థలపురాణం చెబుతోంది. కాలగర్భంలో కలిసిపోయిన ఈ స్వామి వారు తిరిగి 16వ శతాబ్దంలో ముత్తేవి వంశస్థుల మూలపురుషులైన 'పేరంరాజు స్వప్న సాక్షాత్కారంతో తిరిగి ప్రతిష్ఠించారు.

పెదముత్తేవి శ్రీలక్ష్మీపతి స్వామి ఆలయం

ప్రాచీన లక్ష్మీనారాయణుల క్షేత్రాల్లో ఇది ఒకటిగా విలసిల్లుతోంది. మిగిలిన నాలుగు క్షేత్రాలు నల్లూరు, రాచూరు, అవనిగడ్డ, నడకుదురులలో కనిపిస్తాయి. లక్ష్మీసమేతుడై స్వామివారి ఎడమ తొడ మీద కూర్చుని రాజ్యలక్ష్మీదేవిగా అమ్మ అనుగ్రహిస్తుండగా చతుర్భుజుడైన స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షించేందుకు రెండు కళ్లు చాలవు. ముక్తిని ప్రసాదించే క్షేత్రం కావడం వలన ముక్తేవి(పెదముత్తేవి)కి ఆ పేరు వచ్చింది. ఈ క్షేత్రానికి క్షేత్రపాలకుడు వినాయకుడు. ప్రతి సంవత్సరం కల్యాణ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ముత్తేవి వంశం వ్యవస్థాపక ధర్మకర్తలు కాగా, ప్రస్తుతం ఆ వంశానికి చెందిన ముముక్షున మహా పీఠాధిపతిగా, ముత్తేవి సీతారామ్ గురుదేవుల కుమారుడు గౌరకృష్ణ ధర్మకర్తగా కొనసాగుతున్నారు.

– న్యూస్‌టుడే, పెదముత్తేవి(కూచిపూడి)

సురక్షిత ప్రయాణం.. ఆనంద విహారం

'ఆంధ్రా ట్యాక్సీ' యాప్ ప్రారంభం

పాయకాపురం: ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తి అయిన సేవారంగంలో కీలకమైన పర్యాటకంలో జిల్లాను నంబర్-1గా నిలిపేందుకు ఆంధ్రా ట్యాక్సీ యాప్ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఆటో ట్యాక్సీ యూనియన్ల ప్రతినిధులు, రవాణాశాఖ, పర్యాటకశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. 'ఆంధ్రా ట్యాక్సీ' యాప్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం పర్యాటకరంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలో పర్యాటకులకు అందుబాటు ధరల్లో.. సురక్షితమైన ప్రయాణానికి, సంతోషకరమైన విహార యాత్రలకు ఈ యాప్‌ను తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఇందులో పర్యాటక ప్రాంతాలు, వ్యవసాయ డ్రోన్, రవాణా, పోలీస్ స్టేషన్‌కు అనుసంధానమైన ఎస్‌వోఎస్ సేవలు ఉన్నాయని వివరించారు. అలాగే క్యూఆర్‌కోడ్, వాట్సప్, వెబ్‌సైట్ ద్వారా ఆటో, ట్యాక్సీలను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో.. పర్యాటక ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయన్నారు. ఆటో, ట్యాక్సీలను నడిపే చోదకులు.. జిల్లా పర్యాటక రాయబారులుగా అభివర్ణించారు. కలెక్టర్ ఈ యాప్ ద్వారా ఆటోను బుక్ చేసుకుని కలెక్టరేట్ నుంచి బెంజిసర్కిల్ వరకు అందులో ప్రయాణించారు. జిల్లా పర్యాటక శాఖాధికారి ఎ.శిల్ప, ఇన్‌ఛార్జి ఆర్టీవో కె.వెంకటేశ్వరరావు, విజయవాడ ట్యాక్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



చోదకులతో కలిసి యాప్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

రాజధానిలో సుపరిపాలన సంబరం

భారీగా తరలి వచ్చిన కూటమి శ్రేణులు, ప్రజలు

వాజ్‌పేయీ జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి కమలనాథుల కోలాహలంతో కొత్త కళ సంతరించుకుంది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా వెంకటపాలెం సమీపంలో గురువారం నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం, వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భాజపా శ్రేణులతోపాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. సభా ప్రాంగణంలో వాజ్‌పేయీ జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు తిలకించారు. బహిరంగ సభలో నేతలు మాట్లాడుతూ వాజ్‌పేయీ సేవలను కొనియాడారు. తొలుత వారు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

డబ్బులు ఆదా.. సౌకర్యవంతం

విజయవాడకు చెందిన ఓ కుటుంబానికి చెందిన యువతికి హైదరాబాద్‌లో పెళ్లి జరిగింది. పెళ్లి వారంతా నాలుగు బస్సుల్లో వెళ్లారు. ఇంకా రెండు బస్సుల జనం ఉన్నా కుదరలేదు. అదే రైల్లో అయితే అందరూ కలిసి ఒక బోగీని బుక్ చేసుకొని వెళ్లేవారు. కేవలం బోగీ మాత్రమే కాదు రైలు మొత్తం బుక్ చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉంది. దీన్ని ఫుల్ టారిఫ్ రేట్ (ఎఫ్‌టీఆర్) అంటారు. రైలు బోగీ బుక్ చేసుకోవాలనుకునే వారు ఐఆర్‌సీటీసీ ద్వారా ఆన్లైన్‌లో నేరుగా చేసుకోవచ్చు. రైల్లోని అన్ని బోగీలు కావాలంటే కనిష్ఠంగా 18, గరిష్ఠంగా 24 బోగీలు ఎంచుకోవాలి. సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన వారం లోపు కన్ఫర్మ్ వస్తుంది. మనం ఎంచుకునే బోగీలను బట్టి డిపాజిట్ చెల్లించాలి. ఒకటి నుంచి 24 బోగీల వరకు బుక్ చేసుకోవచ్చు. ప్రయాణం, దూరం బట్టి ధర నిర్ణయిస్తారు. ఒక్కో బోగీకి డిపాజిట్ రూ.50 వేలు చెల్లించాలి. 18 బోగీలు ఉన్న రైలుకు రూ. 9 లక్షలు చెల్లించాలి. సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన మొత్తం ప్రయాణం పూర్తి అయ్యాక అందుతుంది. ఆహారం కూడా ఐఆర్‌సీటీసీ అందిస్తుంది.

బోగి లేదా రైలు మొత్తాన్ని బుక్ చేసుకోవచ్చు

ఎలా నమోదు చేయాలంటే..

రైలు బోగీ లేదా మొత్తం రైలును బుక్ చేసుకోవడానికి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ కి వెళ్లి రిజిస్టర్ లాగిన్ అవ్వాలి. అక్కడ 'ఫుల్ టారిఫ్ రేట్(ఎఫ్ టీ ఆర్) విభాగంలో బోగీ లేదా రైలు కావాలా అని ఎంచుకోవాలి. తేదీలు, స్టేషన్లు, కోచ్ రకం (స్లీపర్ 1, 2, 3 టైర్ ఏసీ మొదలైనవి) వివరాలు ఇవ్వాలి. అనంతరం సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించి బుక్ చేసుకోవచ్చు. గరిష్ఠంగా 6 నెలలు, కనిష్ఠంగా 30 రోజుల ముందు బుక్ చేసుకోవచ్చు. ఈ బుకింగ్‌లకు ప్రయాణికుల రాయితీలు వర్తించవు. ఇతర వివరాలకు రైల్వే అధికారులను సంప్రదించవచ్చు.

-న్యూస్‌టుడే, విజయవాడ రైల్వే

నాటి సాయం.. నిత్య ఆరాధనాభావం

కరోనా విజృంభణ కారణంగా లాక్‌డౌన్ విధించడంతో రవాణా సదుపాయం లేక 2020లో ముంబయిలో తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎంతోమంది చిక్కుకుపోయారు. ఆ సమయంలో సినీనటుడు సోనూసూద్ ప్రత్యేకంగా రవాణా సదుపాయాలు ఏర్పాటు చేసి వారిని గమ్యస్థానాలకు చేర్చారు. అలా ఆయన సాయం పొందిన వారిలో విజయవాడ వాంబేకాలనీకి చెందిన పట్టా శ్రీనివాసరావు ఒకరు. ఆ కృతజ్ఞతతో ఆయన లాక్‌డౌన్ అనంతరం బీఆర్‌టీఎస్ రోడ్డులో మొదటగా ఏర్పాటు చేసిన ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ బండికి సోనూసూద్ పేరు పెట్టారు. అలా ఇప్పటివరకు ఐదు దుకాణాలు పెట్టగా.. అన్నింటికీ సోనూసూద్ పేరే పెట్టారు. ఈ విషయం సోనూసూద్‌కు తెలిసి.. ఆయనతో వీడియో కాల్ మాట్లాడారు. విజయవాడకు వచ్చినపుడు కలిస్తే.. ఆర్థిక సాయం కావాలా అని అడిగారని, ఏమీ వద్దని తనకు కరోనాలో మీరు చేసిన సాయానికే జీవితాంతం రుణపడి ఉంటానని బదులిచ్చినట్లు శ్రీనివాసరావు తెలిపారు. -ఈనాడు, అమరావతి

పనులు పంచుకో.. నిధులు నంజుకో

నగరంలో చేపట్టే అభివృద్ధి, ఇతర పనుల ప్రతిపాదనల అంచనాలను వైకాపా పాలకపక్షం నిబంధనలకు విరుద్ధంగా ముక్కలుగా విభజించి స్థాయీ సంఘంలో ఆమోదించుకుంటోంది. రూ.50లక్షలకు మించి విలువైన పనుల అంచనాలు, ప్రతిపాదనలను కౌన్సిల్లో మాత్రమే ఆమోదించాలి. దీనికి భిన్నంగా అనేక ప్రతిపాదిత అంచనాలను విపక్షాలకు తెలియకుండానే స్థాయీ సంఘం ముందుంచి ఏకపక్షంగా ఆమోదిస్తున్నారు. పాలకుల వైఖరిని కౌన్సిల్లో విపక్షాలు ఎండగట్టినా మార్పు రావడం లేదు.

– న్యూస్‌టుడే, విజయవాడ నగరపాలక సంస్థ

ఇవీ నిబంధనలు.. మొదట చేపట్టాల్సిన పనులు గుర్తించి అంచనాలు రూపొందించాలి. రూ.50లక్షలు దాటితే కౌన్సిల్ ఆమోదానికి పంపాలి. అంతకన్నా తక్కువుంటే స్థాయీ సంఘం ఆమోదానికి పంపాలి. పనులపై సభ్యులు, విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా లేదా అవసరం లేదని భావించినా ఆఫీసు రిమార్కులకు పంపాలి. ఆపై అధికారుల నుంచి వచ్చిన అదనపు వివరాలతో తిరిగి కౌన్సిల్లో ఆమోదించుకోవాలి. స్థాయీ సంఘంలో ప్రస్తుతం అందరూ వైకాపా సభ్యులే ఉన్నారు. దీంతో ఎటువంటి చర్చ లేకుండా పనులను విభజించి ఏకపక్షంగా స్థాయీ సంఘం ముందుపెట్టి ఆమోదించుకుంటున్నారు.

తాజాగా విభజించి ఆమోదించినవి..

★ హెడ్‌వాటర్ వర్క్స్‌లోని 16 ఎంజీడీ ప్లాంట్ ఫిల్టర్ మీడియాను తొలగించి, కొత్తవి మార్చాలి. ఇందుకు రూ.1.23కోట్లు అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఈ ప్రతిపాదనను కౌన్సిల్‌కు రాకుండా ఉండేలా రూ.40.30 లక్షలు, రూ.39.06లక్షలు, రూ.44.26 లక్షలుగా విభజించి స్థాయీ సంఘం ముందుంచి ఆమోదించారు. ★ 43వ డివిజన్లో రెండు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేశారు. ఇందుకు రూ.64.5లక్షలు అవుతుందని లెక్కించారు. ఈ ప్రతిపాదనను కౌన్సిల్‌కు రాకుండా ఉండేలా రూ.25లక్షలు, రూ.39.50లక్షలుగా విభజించి స్థాయీ సంఘంలో ఆమోదించుకున్నారు. ★ పశ్చిమలో రెండుచోట్ల సిమెంట్ డ్రెయిన్ల నిర్మాణానికి రూ.92.86లక్షలు అవుతుందని అంచనా వేశారు. ఆయా పనుల అంచనా వ్యయాన్ని రూ.46.36లక్షలు, రూ.46.50లక్షలుగా విభజించారు. ★ 63వ డివిజన్లో పలు రహదార్ల నిర్మాణానికి రూ.86.27లక్షలు అవుతుందని లెక్కించారు. అనంతరం అంచనాలను రూ.49.99 లక్షలు, రూ.36.28లక్షలుగా విభజించారు.

★ నగరంలోని రెండు భూగర్భ డ్రెయినేజీ పంపింగ్ స్టేషన్లలోని సంపుల పునరుద్ధరణ పనులకు రూ.66.30లక్షలు అవుతుందని అంచనా వేశారు. వాటిని రూ.36.30లక్షలు, రూ.30లక్షలుగా విభజించి కౌన్సిల్‌కు పంపకుండా స్థాయీ సంఘంలో ఆమోదించారు.



నవ.. యువ.. రాకెట్లు..!

చిరుతను మించిన వేగం.. మెరుపును తలపించే టైమింగ్‌తో.. బ్యాడ్మింటన్ క్రీడాకారులు అద్భుత ప్రతిభను చాటుతున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన క్రీడాకారుల నైపుణ్య ప్రదర్శనతో మైదానం వెలుగులీనింది. ఈ సంరంభానికి... విజయవాడలో నిర్వహిస్తున్న 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025 వేదికైంది.

- ఈనాడు, అమరావతి

స్పందించు.. సంధించు..

'పురమిత్ర' యాప్‌తో సమస్యల పరిష్కారం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

'పురమిత్ర'... సమస్యల పరిష్కారానికి ప్రజల చేతిలో పాశుపతాస్త్రంగా మారింది. నగరపాలక సంస్థలో 3 కేటగిరిల్లో 122 రకాల సేవలను అందిస్తున్నారు. మురుగునీటి సమస్య, తొలగించని చెత్త కుప్పలు, వెలగని వీధి దీపాలు, అక్రమ కట్టడాల నిర్మాణం, పైపులైను లీకేజీలు... వంటి సమస్యలను యాప్‌లో నమోదు చేస్తే.. తక్షణం వాటిని పరిష్కరిస్తారు.

ప్లే స్టోర్ నుంచి... యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని చరవాణి నంబరుతో రిజిస్టర్ చేసుకోవాలి. గ్రీవెన్స్ (ఫిర్యాదులు), సర్వీసెస్ (సేవలు), పేమెంట్స్ 'చెల్లింపులు' అనే మూడు కేటగిరీలు కనిపిస్తాయి. సర్వీసెస్‌లో నగరపాలక సంస్థ సేవలు.. అంటే కొత్త పన్నులు వేయడం, కొత్త వాటర్ కనెక్షన్ ఇవ్వడం వంటివి ఉంటాయి. చెల్లింపులు విభాగంలో.. పన్నులు ఉంటాయి.



సమస్య పరిష్కరించి ఇలా ఫొటోలు పెడతారు

కీలకం.. గ్రీవెన్స్ విభాగం: ఈ యాప్‌లో అత్యంత కీలకమైంది గ్రీవెన్స్. ఇందులో 8 రకాల కేటగిరీలు ఉంటాయి. సమస్య ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలి, సమస్య ఏంటో వివరించాలి. వాయిస్ రికార్డ్ ద్వారా కూడా నమోదు చేయవచ్చు. సబ్మిట్ నొక్కితే.. సంబంధిత విభాగానికి వెళుతుంది. సదరు సమస్యను అధికారి పరిష్కరించి దానికి సంబంధించిన ఫొటోను మీకు పంపిస్తారు.

రీ ఓపెన్ చేయొచ్చు: సమస్య పరిష్కరించిన తర్వాత మళ్లీ అది పునరావృతమైతే.. 'రీ ఓపెన్' అనే ఆప్షన్ ఉంటుంది. దాన్ని నొక్కితే. మళ్లీ అధికారుల వద్దకు వెళుతుంది. ఇటీవలే దీన్ని కొత్తగా యాడ్ చేశారు. ఒకే ప్రాంతం నుంచి ఒకే సమస్యపై అయిదుగురు మించి ఫిర్యాదు చేస్తే.. సదరు ఫిర్యాదు సరాసరి మున్సిపల్ కమిషనర్ వద్దకు వెళుతుంది.

నిమ్మకూరుకు నారా భువనేశ్వరి రాక నేడు

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: దివంగత ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరి తన స్వగ్రామమైన నిమ్మకూరుకు శుక్రవారం వస్తున్నారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా గురువారం తెలిపారు. 'ఉదయం 10.30కి స్థానిక ఎన్టీఆర్, బసవతారకం కాంస్య విగ్రహాలకు నివాళులర్పిస్తారు. అనంతరం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి పక్కనే ఉన్న 30 పడకల సీహెచ్‌సీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. స్థానిక గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థులు నిర్మించిన బాలుర వసతిగృహానికి ప్రారంభోత్సవం చేసి కల్యాణ మండపంలో గ్రామస్థులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారని' ఎమ్మెల్యే పేర్కొన్నారు. మధ్యాహ్నం 12.45కి స్థానిక మహిళా ప్రాంగణాన్ని సందర్శించి, అక్కడి నుంచి శ్రీ గంగాపార్వతి సమేత బుద్దేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంటారని తెలిపారు.

అక్రమం జోరు.. అన్నదాత బోరు!

ఈనాడు, అమరావతి

★ కనెక్షన్ కావాలంటే సమర్పించాల్సిందే
★ వీఆర్వోలు, లైన్‌మెన్ల వసూళ్ల దందా

"వ్యవసాయ బోర్ల అనుమతుల్లో వసూళ్ల దందా పెచ్చుమీరుతోంది. రెవెన్యూ, భూగర్భ జలాలు, విద్యుత్తు శాఖల అధికారులు, సిబ్బంది కుమ్మక్కయి దోచుకుంటున్నారు. సొమ్ములు తీసుకుని నిబంధనలు తుంగలో తొక్కి అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్నారు. డబ్బులు ఇవ్వకున్నా.. సిఫార్సులు చేయించినా... కొర్రీలు పెట్టి ముప్పుతిప్పలు పెడుతున్నారు."

నిబంధనలు ఇలా...

● ఉమ్మడి జిల్లాలో 1,49,309 వ్యవసాయ సర్వీసులు ఉన్నాయి. ఈ ఏడాది 3,819 కొత్త సర్వీసులు ఇచ్చారు. 4,348 మంది దరఖాస్తు చేసుకున్నారు. ● వాల్టా చట్టం ప్రకారం బోరు ఉన్న ప్రాంతానికి 250 మీటర్ల దూరంలో మరో బోరు లేకుంటేనే భూగర్భ జలాల శాఖ అనుమతి ఇవ్వాలి. తహసీల్దార్ పొజిషన్ ధ్రువపత్రం ఇవ్వాలి. ఈ రెండు ఉంటేనే విద్యుత్తు శాఖ సర్వీసు ఇవ్వాలి.

ఉల్లంఘనలు అలా.. ✪ ఇవన్నీ కాగితాల్లో తప్ప క్షేత్రంలో కనిపించడం లేదు. 100 మీటర్ల దూరంలోనే చాలా ప్రాంతాల్లో 2, 3 విద్యుత్తు సర్వీసులు ఉన్నాయి. మూడు శాఖల్లో సిబ్బందికి సమర్పించుకుంటే చాలు.. ఏ అర్హత లేకున్నా బోరు అనుమతి వస్తుంది. లేకుంటే అన్నీ సవ్యంగా ఉన్నా పట్టించుకోరు. ● తెర ముందు వీఆర్వోలు, లైన్‌మెన్లు కనిపిస్తున్నా తెర వెనుక విద్యుత్తు ఏఈలు, రెవెన్యూ అధికారులు చక్రం తిప్పుతున్నారు.

కలెక్టర్లు ఏమన్నారంటే...

ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల కలెక్టర్లు లక్ష్మీశ, బాలాజీ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారమే బోర్లకు విద్యుత్తు సర్వీసులు ఇవ్వాలి. అతిక్రమించి అనుమతులు ఇచ్చినా.. లంచాలు తీసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటాం.. వసూళ్లపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

సమర్పిస్తేనే సమ్మతి

☛ మైలవరం మండలంలో ఓ రైతు బోరు కోసం దరఖాస్తు చేశారు. రోజులు గడుస్తున్నా స్పందన లేదు. వీఆర్వోను సంప్రదించగా ఇలా తిరిగితే అనుమతులు రావు.. రూ.30 వేలు చూసుకో. . అన్నీ నేనే చూసుకుంటానని బేరం పెట్టాడు. మరో దారి లేక అడిగిందిచ్చి అనుమతులు తెచ్చుకున్నారు. ☛ తిరువూరులో ఓ రైతు తన 3 ఎకరాల పొలానికి విద్యుత్తు కనెక్షన్ కోసం దరఖాస్తు చేసినా అనుమతి రాలేదు. లైన్‌మెన్‌ను అడిగితే రూ.25 వేలు ఇవ్వనిదే ఫలితం లేదన్నారు. సొమ్ము నాకివ్వండి మీకు అనుమతులు రప్పిస్తానన్నారు. అంత ఇచ్చుకోలేనంటే రూ.22 వేలకు బేరం మాట్లాడారు. ☛ బాపులపాడు మండలంలో గతంలో భారీగా వసూళ్లు చేస్తున్న విషయం వెలుగులోకి రావడంతో ఓ విద్యుత్తు శాఖ అధికారి సస్పెండ్ అయ్యారు. వసూళ్లు పూర్తిగా తగ్గలేదు. గతంలో రూ.30 వేలు డిమాండ్ చేసే పరిస్థితి నుంచి రూ.15 వేలకు తగ్గించారు.

(c) eenadu

బౌలింగ్‌లో శ్రీవిష్ణువర్ధన్ విజృంభణ

ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల జట్టు విజయం

న్యూస్‌టుడే-విజయవాడ క్రీడలు: కానూరులోని కేసీపీ సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో జరుగుతున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025లో భాగంగా గురువారం జరిగిన సీనియర్స్ విభాగం మ్యాచ్‌ల్లో ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల జట్టుకు చెందిన పి.విష్ణువర్ధన్ తన బౌలింగ్ మాయాజాలంతో ప్రత్యర్థి ఎంఆర్ఆర్ ఫార్మసీ కళాశాల జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ఫలితంగా ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో ఎంఆర్ఆర్ ఫార్మసీ జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఎంఆర్ఆర్ ఫార్మసీ జట్టు నిర్ణీత 9.1 ఓవర్లలో 34 పరుగులకు ఆలౌటైంది. ప్రత్యర్థి బౌలర్ పి.శ్రీవిష్ణువర్ధన్ నాలుగు పరుగులు ఇచ్చి నాలుగు(హ్యాట్రిక్) వికెట్లు కూల్చాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల జట్టు 5.1 ఓవర్లలో రెండు వికెట్లు నష్టపోయి 35 పరుగులతో విజయకేతనం ఎగురవేసింది. జట్టులో ఎం.చైతన్య 12, సీహెచ్ నాగార్జున నాయుడు పది పరుగులతో రాణించారు. ప్రత్యర్థి బౌలర్ సీహెచ్ ఉదయ్ మూడు పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా పి.శ్రీవిష్ణువర్ధన్ ఎంపికయ్యాడు.

★ ఉదయం పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల, గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరగాల్సిన తొలి మ్యాచ్‌లో గుడ్లవల్లేరు జట్టు గైర్హాజరవడంతో ప్రత్యర్థి పొట్టి శ్రీరాములు కళాశాల జట్టును విజేతగా ప్రకటించారు.

★ మధ్యాహ్నం ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కృష్ణా విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల జట్ల మధ్య జరగాల్సిన మరో మ్యాచ్‌లో కృష్ణా వర్సిటీ ఫార్మసీ జట్టు గైర్హాజరవడంతో ప్రత్యర్థి ఎస్సార్ఆర్ జట్టును అంపైర్లు విజేతగా ప్రకటించారు.

శ్రీవిష్ణువర్ధన్

విజేతగా నిలిచిన ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల జట్టు

EENADU SPORTS LEAGUE 2025
KAMINENI HOSPITALS VIJAYAWADA
Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P.
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Digital Partner: ETV BHARAT ఈనాడు.నెట్
FM Partner: ఈ FM Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Organised by ఈనాడు

నేటి మ్యాచ్‌ల వివరాలు

- ఆంధ్రా లయోలా జూనియర్ కళాశాల × అవంతి జూనియర్ కళాశాల (జూనియర్స్ ఉదయం 8 గంటలకు).
- ఎల్బీఆర్ ఇంజినీరింగ్ కళాశాల × వాసవి ఇంజినీరింగ్ కళాశాల (సీనియర్స్, ఉదయం 11 గంటలకు).
- అమృత ఇంజినీరింగ్ కళాశాల × ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (సీనియర్స్ మధ్యాహ్నం ఒంటి గంటకు)

కనకమేడలకు సన్మానం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమితులైన కనకమేడల రవీంద్రకుమార్‌ను తెదేపా లీగల్‌సెల్ న్యాయవాదులు గురువారం ఘనంగా సన్మానించారు. తెదేపా ప్రొఫెసర్, న్యాయవాది నెల్లిబండ బాలస్వామి, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ తదితరులు ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. బాలస్వామి మాట్లాడుతూ.. బెజవాడ బార్ నుంచి న్యాయవాదులుగా ప్రాక్టీస్ ప్రారంభించి, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వరకు ఎదిగిన వారు ఇద్దరు ఉన్నారని గుర్తు చేశారు. వారిలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసిన జస్టిస్ ఎన్.వి.రమణ, కేంద్ర ప్రభుత్వ అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమితులైన కనకమేడల రవీంద్ర కుమార్ అని అన్నారు. విజయవాడ కీర్తిని ప్రపంచానికి చాటారని కొనియాడారు. కార్యక్రమంలో మోటేపల్లి సత్యనారాయణ, వజ్జ రవి, ముక్కపల్లి భాను ప్రసాద్, టీడీపీ ప్రధాన కార్యదర్శి కె.వి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రకుమార్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందిస్తున్న బాలస్వామి, రామకృష్ణప్రసాద్ తదితరులు

ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

దర్శనానికి మూడు గంటలు

కొండ చుట్టూ హెడ్ వాటర్ వర్క్స్ వరకు నిలిపిన వాహనాలు

క్యూలైన్లో కిక్కిరిసి..

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ దర్శనానికి గురువారం భక్తులు పోటెత్తారు. క్రిస్మస్ సందర్భంగా సెలవులు ప్రకటించడంతో కళాశాల, పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చారు. కుమ్మరిపాలెం సెంటరు నుంచి కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి వరకు ఆరు గంటల పాటు వాహనాలు నిలిచి పోయాయి. అమ్మవారిని దర్శనానికి మూడు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తుల వాహనాలతో మోడల్‌గెస్ట్‌హౌస్, భవానీపురం పార్కింగ్ ప్రాంతాలు నిండిపోయాయి. 80 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని అధికారులు తెలిపారు. క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు తాగునీరు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.

త్రిసభ్య కమిటీలో చోటు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: దేశంలో ఫుట్‌బాల్ ఐ-లీగ్ ఏర్పాటుకు అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య నియమించిన త్రిసభ్య కమిటీలో రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్‌కు స్థానం లభించిందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.డానియేల్ ప్రదీప్ తెలిపారు. ఒక నూతన వ్యవస్థ ఏర్పాటుకు తీసుకున్న చర్యల్లో భాగంగా ఐ లీగ్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులతో ఈ త్రిసభ్య కమిటీ చర్చలు జరిపి త్వరలోనే ఈ లీగ్ ప్రారంభానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్రిసభ్య కమిటీలో సభ్యుడిగా శ్రీధర్‌కు స్థానం దక్కడంపై జిల్లా ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు వై.శేషగిరిరావు, కార్యదర్శి బి.చక్రవర్తి, ఎస్వీఎస్ నివృత రావులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీధర్

ఉత్సాహంగా బ్యాడ్మింటన్ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలో ఓ వైపు క్రిస్మస్ వేడుకలతో సందడి వాతావరణం నెలకొని ఉండగా.. మరో వైపు 87వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌తో పటమటలోని సిహెచ్ఆర్కే ఇండోర్ స్టేడియం, సాయి సందీప్ బ్యాడ్మింటన్ అకాడమీలో పండగ వాతావరణం నెలకొంది. రెండు రోజులుగా జరుగుతున్న ఛాంపియన్‌షిప్‌లో భాగంగా గురువారం సిహెచ్ఆర్కే ఇండోర్ స్టేడియంలో మహిళల సింగిల్స్, డబుల్స్ పోటీలు జరుగుతుండగా.. సాయి సందీప్ బ్యాడ్మింటన్ అకాడమీలో పురుషుల సింగిల్స్ డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ పోటీలు ఆసక్తికరంగా సాగాయి. సిహెచ్ఆర్కే ఇండోర్ స్టేడియాన్ని సందర్శించిన పలువురు ప్రేక్షకులు మహిళా మ్యాచ్‌లను తిలకించారు. శుక్రవారం స్త్రీ, పురుషుల వ్యక్తిగత, డబుల్స్ విభాగాలతో పాటు మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. పోటీలు ఈ నెల 28వ తేదీన ముగియనున్నాయి.

హోరాహోరీగా తలపడుతున్న షట్లర్లు

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.ల్లో)

విజయవాడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -155 పెద్దకోడి ధర 162 లైవ్ స్కిన్ - 235, విత్ స్కిన్‌లెస్ - 267. ఉభయ గోదావరి జిల్లాలు: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 లైవ్ స్కిన్ - 294 విత్ స్కిన్‌లెస్ - 304.

జగన్మాత సేవలో హైకోర్టు న్యాయమూర్తి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. అధికారులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

జస్టిస్ కృష్ణమోహన్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో శీనానాయక్

ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీలోని ఆర్సీఎం హైస్కూల్లో ఉపాధ్యాయ ఖాళీ పోస్టుల భర్తీకి అర్హులైన క్రిస్టియన్ మైనార్టీ మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయిని రత్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక, గణితం, హిందీ సబ్జెక్టులకు ఒక్కొక్కటి, తెలుగు సబ్జెక్ట్-2, ఎస్జీటీ-2 పోస్టులకు క్రిస్టియన్ మైనార్టీ మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు ఆన్‌లైన్లో 2026 జనవరి 4వ తేదీలోపు హైస్కూల్ కరస్పాండెంట్ పేరుతో పంపాలని కోరారు. వివరాలకు ఫోన్ నంబరు 87902 76246లో సంప్రదించాలని తెలిపారు.

స్వామివారికి వెండి కవచం వితరణ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని దక్షిణ సీతారామచంద్రస్వామి దేవస్థానం (పెద్దరామాలయం)లో స్వామి వారికి సుమారు రూ.10 లక్షల విలువ చేసే వెండి కవచాన్ని పలువురు భక్తులు వితరణ చేశారు. గురువారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చేతుల మీదగా ఈ కవచాన్ని దేవస్థానం కమిటీ ప్రతినిధులు ఆలయ ఈవో హరి దుర్గానాగేశ్వరరావుకు అందించారు. పూజల అనంతరం స్వామివారికి కవచాన్ని అలంకరించారు.

కవచం అలంకరించిన ఆలయ అర్చకులు

మ్యాజిక్ డ్రెయిన్ల పరిశీలన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ మండలం సోమవరం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్లను గురువారం కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ జాయింట్ సెక్రటరీ రాజేష్‌కుమార్‌సింగ్ పరిశీలించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో తక్కువ ఖర్చుతో నిర్మించిన ఈ డ్రెయిన్ల ఉపయోగాలను విజయవాడ డీఎల్‌పీవో కేవీ రాఘవన్ వివరించారు. ఈ డ్రెయిన్ల నిర్మాణంతో నీరంతా భూమిలో ఇంకిపోవడంతోపాటు బురద, దోమల సమస్యలేదని చెప్పారు. స్థానికులను ఈ డ్రెయిన్లతో ఎలాంటి మార్పు ఉందని ప్రశ్నించగా. .గతంలో రహదారి వెంట మురుగునీరు నిలిచి దోమలు ఉండేవని, ప్రస్తుతం ఎక్కడా మురుగు నీరు లేదని చెప్పారు. మ్యాజిక్ డ్రెయిన్ల ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలించారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచనతో ఎన్ఆర్‌జీఎస్ నిధులతో తక్కువ ఖర్చుతో ఈ డ్రెయిన్లు నిర్మించామని అధికారులు ఆయనకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్వీఎస్ ప్రసాదరావు, వీబీ-జీ రామ్‌జీ ఏపీడీ బీఎల్ లక్ష్మీకుమారి, ఏపీవో శరత్‌బాబు, సాంకేతిక సహాయకులు శ్రీనివాస్, నీటి సంఘం అధ్యక్షుడు గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న కేంద్ర పంచాయతీరాజ్ శాఖ జాయింట్ సెక్రటరీ రాజేష్‌కుమార్‌సింగ్

కాకాని జీవితం ఆదర్శనీయం

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: కాకాని వెంకటరత్నం జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు అన్నారు. కాకాని ఆశయ సాధన సేవా సమితి అధ్యక్షుడు తరుణ్ కాకాని ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కాకాని వెంకటరత్నం వర్ధంతి గురువారం బెంజిసర్కిల్‌లో నిర్వహించారు. కాకాని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ జై ఆంధ్ర ఉద్యమంలో కాకాని పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తరుణ్ కాకాని మాట్లాడుతూ కృష్ణా నది తీరాన కాకాని వెంకటరత్నం స్మారకవనం ఏర్పాటు చేస్తామని, బెంజిసర్కిల్‌లో విగ్రహాన్ని తొలగించినప్పుడు ఇచ్చిన హామీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర చైల్డ్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ ఏవీ నాగేశ్వరరావు, భాజపా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, ఆచార్య ఎన్జీ రంగా ట్రస్ట్ ఛైర్మన్ గొగినేని ధనశేఖర్, అక్కినేని ఆనంద్, సుధా, వేమూరి నాగేశ్వరరావు, న్యాయవాది ముళ్లపూడి సత్యనారాయణ, స్టార్ మా కామెంటరీ దొడ్డపనేని కల్యాణ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి తదితరులు వెంకటరత్నం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

వెంకట రత్నం వర్ధంతి కార్యక్రమంలో వసంత నాగేశ్వరరావు, తరుణ్ కాకాని తదితరులు

లాటరీ పద్ధతిలో భూ విక్రయం

అడ్డుకున్న పోలీసులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని ఓ రైతు తన భూమి అమ్మేందుకు వినూత్న ఆలోచించి.. లాటరీ పద్ధతిలో మునేరు పక్కనున్న 92 సెంట్ల భూమిని అమ్ముకునేందుకు ప్రయత్నాలు చేశారు. దీని కోసం లాటరీ విధానాన్ని ఎన్నుకున్నారు. ఒక్కో టికెట్ రూ.500 చొప్పున 3200 టికెట్లు విక్రయించారు. మొత్తం 15 వేల టికెట్లతో అమ్మి రూ.1.50 కోట్లు పొందేందుకు పథకం వేశారు. సంక్రాంతి పండగ రోజు లాటరీ తీసి విజేతకు భూమిని రిజిస్ట్రార్ చేస్తానని ప్రకటించడంతో ఆశావాహులు కొనుగోలు చేశారు. ఈ విషయం ఎస్సై అర్జున్‌కు తెలియడంతో సదరు రైతును పిలిపించి మాట్లాడారు. లాటరీ విధానంలో భూమి అమ్మకం చట్ట విరుద్ధమని చెప్పారు. వెంటనే నిలిపి వేయాలని, ఇప్పటి వరకు విక్రయించిన టికెట్లు డబ్బులు తిరిగి ఇచ్చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం లాటరీ విధానంతో ప్రజలు మోసపోతున్న తరుణంలో ఎస్సై అప్రమత్తమై అడ్డుకట్ట వేశారు.

బీసీ బిల్లు సాధనకు కృషి చేద్దాం

కరెన్సీనగర్: ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా 5లక్షల మందితో రాష్ట్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని భాజపా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు సాధించే ఉద్యమం దేశ వ్యాప్తంగా ఉద్ధృతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రతి బీసీ తమ ఆత్మగౌరవ పోరాటంగా భావించి బీసీ బిల్లు సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడ గురునానక్ రోడ్డులో రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.మారేష్ అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణయ్య మాట్లాడుతూ ప్రధాని మోదీ బీసీ పక్షపాతి అని ఆయనతోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. త్వరలో విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ వేదికలుగా బీసీ కుల సంఘాల సమావేశం ఏర్పాటు చేయబోతున్నామని, త్వరలో జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటించబోతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీసీ కుల సంఘాలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో కులగణన ప్రక్రియ ప్రారంభించి బీసీల జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని, బీసీ కార్పొరేషన్లు ప్రకటించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో 139 పైగా ఉన్న బీసీ కులాల గణన కోసం ఎదురుచూస్తున్నామని, ఆ తేదీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని పలువురు కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

27న ఉమ్మడి కృష్ణా జిల్లా రగ్బీ జట్ల ఎంపిక పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రసాదంపాడులోని శ్రీవివేకానంద ఆంగ్ల మాధ్యమ హైస్కూల్‌లో ఈ నెల 27వ తేదీన ఉమ్మడి కృష్ణా జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల రగ్బీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్పన గాంధీ, కార్యదర్శి ఎన్.చంద్రకళ తెలిపారు. 2010, 2011, 2012 సంవత్సరాల్లో జన్మించినవారు పోటీలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్‌కార్డు, పుట్టిన తేదీ ధ్రువపత్రంతో ఉదయం 10 గంటలకు స్కూల్ ప్రాంగణంలో హాజరవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 78933 22468 నంబరుకు సంప్రదించాలన్నారు.

91.9 FM Vijayawada ఈ FM Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. ✆81422 92071

PERSONAL CLASSIFIEDS

LOST

డాక్యుమెంట్లు పోయినవి

ది. 24-12-2025వ తేదీన ఉదయం 11 గంటల సమయంలో షేక్ ఫర్హాన W/o ఖకీల్ అను నేను విజయవాడ గవర్నరుపేట మమత హోటల్ నుండి గాంధీనగర్ సబ్ రిజిస్ట్రారు ఆఫీసు వద్దకు నడిచి వచ్చుచుండగా నా చేతిలో ప్లాస్టిక్ సంచిలో నుండి నాకు సంబంధించిన కొంపెల్ల రామనాధం గారి కుమారుడు విశ్వేశ్వరరావుగారి పేరున వున్న డాక్యుమెంట్ నెం. 8806/1982, 278-67 గజముల స్థలము ఒరిజినల్ దస్తావేజులు జారిపడి పోయినవి. ఎవరికైనా దొరికినచో అందచేసిన ఎడల తగిన పారితోషికము ఇవ్వబడును.
✆ 83412 91974

REAL ESTATE

PLOT FOR SALE

Sale 750 Sq.Yds, West Facing Residential Plot, Road # 7, Beside Lords Apartment, Bharathinagar. ✆ 70325 30657, 95507 17832

JOBS

Walk-in-Interview మార్కెటింగ్ డిగ్రీతో 1 లేదా 2 సం||ల అనుభవం ఉన్న స్త్రీ/ పురుషులు ఉద్యోగము కొరకు ఇంటర్వ్యూకు వ్యక్తిగతంగా హాజరు కాగలరు. లోకేష్ ఇండస్ట్రీస్, మంతెన గ్రామము, ఉప్పులూరు రైల్వేస్టేషన్ రోడ్డు. ✆ 94935 79226.

గుంటూరులోని యాడ్‌ఏజన్సీనందు చేయుటకు ఫోటోషాప్, కోరల్‌డ్రా, వీడియో ఎడిటింగ్ డిజైనర్స్ కావలెను. జీతం అనుభవాన్నిబట్టి 25-35 వేలు రూంఫ్రీ. ✆ 99883 99499.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్ లేదు, కనీస జీతం 10K+ ఇన్సెంటీవ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. ✆ 91770 56787.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్‌చే యుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం: అర్హత, అనుభవమును బట్టి 16-35 వేల వరకు. 93946 67788.

SS డెంటల్ విజయవాడ, గన్నవరంలో వర్కు చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, నర్సింగ్ అసిస్టెంట్ కావలెను. Qul: 10th & ANM. ✆ 99662 76688.

కబేళాలో పెయింట్స్ గోడౌన్ నందు పనిచేయుటకు లేడీ గోడౌన్ ఇన్‌చార్జ్/ అకౌంటెంట్ కావలెను. ✆ 98490 83215.

నిరుద్యోగులకు లైఫ్‌టైం అవకాశం. వ: 21 to 39, Qul: 10th+ M/F, మొదటి 42 మందికి మాత్రమే అవకాశం. వర్క్ ఫ్రమ్ హోం. ✆ 90909 00069

MARKETING/ SALES

Wanted: FMCG field sales executive. Min exp 2 years. 360 clean - Call: 91009 40494

FACULTY/ TEACHERS

Walk-in Interviews for Teachers from LKG to 5th Class at Kamyyathopu Center, VJA. ✆ 93463 05511, 93903 33335

DRIVERS

కె ఎల్ డీమ్డ్ యూనివర్శిటీ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన కారు డ్రైవర్లు కావలెను. ఆసక్తి గల వారు 27.12.2025, 10.00 గం. లకు ఇంటర్వ్యూకి హాజరు కాగలరు. డోర్ నెం. 29-36-38, మ్యూజియం రోడ్, విజయవాడ. ఫోన్: 0866-3500143

BOOK YOUR COLOUR CLASSIFIED ₹ 1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

గోదా రంగనాయకస్వామికి తిరుప్పావడ సేవ

గంపలగూడెం : పూజలో మహిళలు

తిరువూరు : అలంకరణలో వేంకటాచలస్వామి

గంపలగూడెం, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల్లో వైష్ణవాలయాల్లో గోదా రంగనాయకులకు అర్చకులు విశేష పూజలు చేశారు. తిరువూరు వేంకటాచలస్వామి గుడిలో తిరుప్పావడోత్సవం నిర్వహించారు. భక్తులు గోదాదేవి తిరుప్పావై పాశురాలు ఆలపించారు.

సత్యాలపాడు నుంచి భద్రాచలానికి పాదయాత్ర

పాదయాత్రగా వెళ్తున్న భక్తులు

సత్యాలపాడు (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని సత్యాలపాడులోని శ్రీసత్యాంబకేశ్వర్ గురుస్థాన్ నుంచి తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి 520 మంది భక్తులు గురువారం కాషాయ జెండాలతో శ్రీరామ నామస్మరణ చేస్తూ పాదయాత్ర చేపట్టారు. గురుస్థాన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.హనుమంతరాజు, టి.రామరాజు పర్యవేక్షణలో సీతారాముల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. ముక్కోటి ఏకాదశి నాడు భద్రాద్రిలో తెప్పోత్సవం, ఉత్తరద్వారంలో స్వామిని దర్శించుకుని తిరుగు పయనమవుతామని వారు తెలిపారు.

పాఠశాలకు సామగ్రి వితరణ

అందజేసిన సామగ్రితో బ్యాంకు అధికారులు

మైలవరం, న్యూస్‌టుడే : మండలంలోని చంద్రాల ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు ఐడీబీఐ నూజివీడు శాఖ ద్వారా సామగ్రి వితరణగా అందజేశారు. రూ.70 వేలతో బీరువా, బల్ల, కుర్చీలను బుధవారం అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో నూజివీడు, చంద్రాల బ్రాంచి మేనేజర్లు విజయ్ ప్రదీప్, బంగారుబాబు, విశ్రాంత ఉపాధ్యాయుడు పి.గోపాల్, సుధాకర్, సీఆర్‌పీ జమలయ్య పాల్గొన్నారు.

చింతలనర్వలో నేత్రదానం

పూర్ణయ్య (పాతచిత్రం)

చింతలనర్వ (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని చింతలనర్వకు చెందిన యనమద్ది పూర్ణయ్య (89) గురువారం మృతి చెందారు. ఆయన నేత్రాలను కుమారులు నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు ఖమ్మం నేత్ర నిధి ఆసుపత్రికి దానం చేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధి జి.కృష్ణారెడ్డి చొరవతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు. నిపుణులు చింతలనర్వ వచ్చి పూర్ణయ్య కళ్లలోని కార్నియా తీసుకెళ్లారు. ఆయన మృతదేహాన్ని నియోజకవర్గంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళి అర్పించారు.

ఆట అటకెక్కింది

★ క్రీడా సామగ్రి ఉన్నా సమయం ఇవ్వరు ★ ఆడేవారు లేక మైదానాలు వెలవెల

మైలవరం, న్యూస్‌టుడే

క్రీడలు శారీరక దారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి దోహద పడతాయంటూ.. క్రీడోత్సవాల సందర్భంగా ప్రజాప్రతినిధుల ఉపన్యాసాలు వింటూనే ఉంటాం. అందుకు కావాల్సిన క్రీడా సామగ్రి, ఆట వస్తువులు అందుతూనే ఉన్నాయి. కానీ, పోటీ ప్రపంచంలో సబ్జెక్టుల ఉత్తీర్ణతే ప్రామాణికంగా విద్యావ్యవస్థ మారటంతో ఆటలు ఆడలేక మైదానాలు వెలవెలబోతున్నాయి. అదనపు తరగతులు చదువుకే కేటాయిస్తుంటే ఆటల నిర్వహణ అంతంత మాత్రంగా సాగుతోంది. తాజాగా ప్రతి పాఠశాలకు కావాల్సిన ఆట వస్తువులను ప్రభుత్వం పంపినా ఇంకా ఆటలు మొదలవలేదు.

★ నియోజకవర్గవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా సామగ్రి సరఫరా చేశారు. ప్రధానంగా వాలీబాల్, టెన్నికాయిట్, యోగా మ్యాట్లు, క్రికెట్ కిట్లు, నెట్లు అందాయి. వాటితో నిత్యం సాధన చేయిస్తే విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుంది. కానీ.. అందరి దృష్టి మార్కులపై ఉండటంతో, ఎంత సామగ్రి ఉన్నా ఉపయోగం అంతంత మాత్రమేనన్న విమర్శలు వస్తున్నాయి.

సబ్జెక్టులకే అదనపు తరగతులు

ప్రస్తుతం ప్రతి ఉన్నత పాఠశాలలో సాయంత్రం గంట అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి ఒకరిద్దరు వ్యాయామోపాధ్యాయులు ఉంటున్నారు. కానీ ఆటల్లో శిక్షణకు సమయం కేటాయించడం లేదు. అదనపు సమయం సైతం తరగతుల నిర్వహణకే సరిపోతోంది. దీంతో చాలా పాఠశాలల్లో వ్యాయామోపాధ్యాయులు, ఉదయం ప్రతిజ్ఞ, మధ్యాహ్న భోజనం, క్రమశిక్షణపై పర్యవేక్షణకే పరిమితమవుతున్నారు. చేసేది లేక క్రీడల్లో ప్రతిభ చాటుతున్న విద్యార్థులకే తర్ఫీదు ఇస్తూ, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా ప్రయత్నిస్తున్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల్లోనూ సత్తా చాటే వారి సంఖ్య చాలా స్వల్పంగా ఉంది. దీంతో విలువైన క్రీడా పరికరాలను అందజేసినా, ఆశించిన స్థాయిలో సమయం లేక క్రీడలు ముందుకు సాగటం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

ఇటీవల చంద్రాల కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలకు క్రీడా సామగ్రిని అందజేస్తున్న ఉపాధ్యాయులు

నియోజకవర్గంలో ఇలా..

మొత్తం ప్రభుత్వ పాఠశాలలు :	147
అందులో ఉన్నత పాఠశాలలు :	42
విద్యార్థుల సంఖ్య :	14,550

హిందూ సమ్మేళనం జయప్రదానికి సమావేశం

మైలవరం, న్యూస్‌టుడే: మైలవరంలో వచ్చే నెల 3న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని హిందూ ధర్మప్రచార మండలి సభ్యుడు వి.బాలాజీ ప్రసాద్ పేర్కొన్నారు. సమ్మేళనంలో భాగంగా గురువారం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. వివిధ భజన సమాజాలు, కుల సంఘాలు, లయన్స్ క్లబ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో వెంకటనారాయణ, వెంకటేశ్వరరావు, ఈశ్వర్, మణి, శ్రీను, సుధాకరరెడ్డి పాల్గొన్నారు.

తెదేపా జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శిగా అప్సర్

కొండపల్లి, న్యూస్‌టుడే : కొండపల్లికి చెందిన మైనార్టీ నాయకుడు అప్సర్‌కు తెదేపా జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి పదవి దక్కింది. ఆయన పురపాలిక కో- ఆప్షన్ సభ్యుడి పదవి ఆశించగా పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు పోటీ నుంచి విరమించుకున్నారు. సమర్థంగా బాధ్యతలు నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.

అమరేంద్ర ప్రసాద్ సేవలు ఎనలేనివి

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేసిన తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్ తదితరులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : తెదేపా సీనియర్ నాయకుడు, విస్సన్నపేట కాకతీయ కమ్మ సేవా సమితి మాజీ అధ్యక్షుడు, ఉమ్మడి కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ పాలక మండలి సభ్యుడు వీరమాచినేని అమరేంద్ర ప్రసాద్ విగ్రహావిష్కరణ స్థానిక కాకతీయ కమ్మ కల్యాణ మండపంలో తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు తొండెపు దశరథ జనార్దన్ చేతుల మీదుగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి కూటమి పార్టీల నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో టీడీ జనార్దన్ మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్‌గా తనతో పాటు మిత్రుడు ప్రసాద్‌రావు కలిసి పని చేశారని వెల్లడించారు. ఈ ప్రాంత రైతాంగానికి బ్యాంకు రుణాలు ఇప్పించారని.. ఆయన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. తిరువూరు నియోజకవర్గం తెదేపా యువ నాయకుడు, ప్రవాసాంధ్రుడు వల్లభనేని గిరిబాబు వితరణతో ఉన్నత చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించారు. తెదేపా మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావు, సీనియర్ నాయకులు ఎన్‌టీ వెంకటేశ్వరరావు, డాబా శ్రీను, బుడ్డయ్య, కపులూరి రాజా, ఆకుల రాధా కృష్ణ, నాగమణి, కాకతీయ కమ్మ సేవా సమితి అధ్యక్షుడు చలసాని వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

ముచ్చనపల్లిలో జూదరుల అరెస్టు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ముచ్చనపల్లి గ్రామంలో జూదం ఆడుతున్న వారిపై రెడ్డిగూడెం ఎస్సై ఎస్.శ్రీను, సిబ్బంది గురువారం దాడి చేశారు. నలుగురిని అరెస్టు చేసి.. రూ.5,030 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

బౌద్ధ స్తూపం సందర్శన

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ధనంబోర్డు బౌద్ధ స్తూపాన్ని కేంద్ర పంచాయతీరాజ్ జాయింట్ సెక్రటరీ రాజేష్ కుమార్‌సింగ్ గురువారం తహసీల్దార్ మనోహర్, మున్సిపల్ డీఈ శివకోటేశ్వరరావు, ఏఈ హనుమంతరావులతో కలిసి సందర్శించారు. స్తూపం ప్రాముఖ్యత గురించి రాజేష్‌కుమార్‌కు వివరించారు.

ఎలా పడితే అలా.. ప్రమాదం జరిగితే ఎలా?

ట్రాఫిక్ మధ్యలో పశువులు

పట్టణంలో ప్రధాన రహదారులు, వీధుల్లో ఆవులు తిరుగుతూ వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. కూరగాయల మార్కెట్, బస్టాండ్, పాఠశాలలు, కళాశాలల సమీప ప్రాంతాల్లో ఇవి అకస్మాత్తుగా రోడ్డుపైకి వస్తున్నాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు హడలి పోతున్నారు. పశువుల నియంత్రణ బాధ్యత వహించాల్సిన మున్సిపల్ శాఖకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. పశు యజమానులపై చర్యలు, గోశాలకు తరలింపు అన్నవి కాగితాలకే పరిమితమవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు రోడ్లపై పశువుల సంచారాన్ని అరికట్టాలని.. లేకపోతే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, తిరువూరు టౌన్

పట్టాలు కట్టరు.. జాగ్రత్తలు పాటించరు

జి.కొండూరు లోయ ప్రాంతం నుంచి నిత్యం టిప్పర్ లారీలతో కంకర జిల్లా నలుమూలలకు సరఫరా అవుతోంది. టిప్పర్ లారీలు సామర్థ్యానికి మించి లోడు చేసుకుని కంకరను వేరే ప్రాంతాలకు రవాణా చేస్తుంటాయి. కంకర అధికలోడు చేసినా పట్టాలు కట్టకుండా.. జాగ్రత్తలు వహించకుండా అవి వెళుతున్నాయి. దీంతో రహదారి వెంబడి కంకర పడుతోందని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

- జి.కొండూరు, న్యూస్‌టుడే

కూలితేనే... పట్టించుకుంటారా?

ఏళ్ల కిందట నిర్మించిన మూలపాడు పశు వైద్యశాల భవన నిర్వహణ విస్మరించడంతో శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. భవనం వర్షాలకు ఉరుస్తుండటంతో సిబ్బంది ఇబ్బందిగా విధులు నిర్వహిస్తున్నారు. పైకప్పు పెచ్చులూడుతుండటంతో బిక్కుబిక్కుమంటూ పని చేస్తున్నామని వాపోతున్నారు. చుట్టుపక్కల ఆరు గ్రామాల నుంచి పాడి రైతులు పశువులను వైద్యం కోసం ఇక్కడికే తీసుకొస్తారు. ఉన్నతాధికారులు కనీసం ప్రభుత్వ, ప్రజల భాగస్వామ్యంతో నూతన భవనాలను నిర్మించాలని పశు పోషకులు కోరుతున్నారు.

- ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

వ్యర్థాలు.. నిత్యం ఎన్నో అనర్థాలు

జూపూడి నుంచి కాచవరం వరకు జాతీయ రహదారికి ఇరువైపులా నిర్మించిన కాలువల్లో వ్యర్థాలు పేరుకుని అధ్వానంగా ఉన్నాయి. ఫలితంగా మురుగు నిలిచి.. దుర్వాసనతో పాటు దోమలు వ్యాప్తి చెంది వ్యాధుల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. మురుగు కాలువ శుభ్రత తమ పరిధిలో లేదని పంచాయతీలు, జాతీయ రహదారి సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

-ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

రూ. లక్షల వ్యయం.. నిరుపయోగం

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేయని శుద్ధజల కేంద్రాలు

నిర్వహణ లేక మూలకు..

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటి కష్టాలు తీరడం లేదు. వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పథకంలో రూ.లక్షలు వెచ్చించి పాఠశాలల్లో నీటి శుద్ధి యంత్రాలను అమర్చినా నిర్వహణ గాలికి వదిలేయడంతో అవి మూలకు చేరాయి. దీంతో రూ.లక్షలు వ్యయం వృథా అవుతోంది. ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలంతో పాటు కొండపల్లి పురపాలికలో 31 ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రెండు, మూడు పాఠశాలల్లో ఇవి పని చేస్తున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

★ నాడు- నేడు పథకంలో భాగంగా రెండు విడతల్లో నీటి శుద్ధి యంత్రాలు ఏర్పాటు చేశారు. ఇవి పనిచేయక విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. గుత్తేదారులకు పలుమార్లు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని ఉపాధ్యాయులు తెలిపారు. దీంతో విద్యార్థులు ఇంటి నుంచి సీసాలతో తాగునీరు తెచ్చుకుంటున్నారు. అవి ఉదయం నుంచి సాయంత్రం వరకు సరిపోక అవస్థలు పడుతున్నారు. మధ్యాహ్న భోజనం సమయంలో మరింత ఇబ్బంది కలుగుతోందని వాపోతున్నారు. వివరాలు ఉన్నతాధికారులకు నివేదించామని, తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని ఉపాధ్యాయులు చెప్పారు.

చిలుకూరు ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా..

కరుణామయుడు అరుదెంచిన వేళ..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మైలవరం ఆర్సీఎం చర్చిలో దివ్యబలి పూజ చేస్తున్న పాస్టర్లు

తిరువూరు : మండలం రోలుపడి చర్చిలో వేడుకలో విశ్వాసులు

న్యూస్‌టుడే, బృందం : జిల్లాలో గురువారం క్రీస్తు జన్మదిన వేడుకలను విశ్వాసులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. క్రైస్తవాలయాల్లో మతబోధకులు క్రీస్తు జన్మ వృత్తాంతం వివరించి, బైబిల్ సందేశం అందించారు. కేకులు కోసి మిఠాయిలు పంచారు. పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

రెడ్డిగూడెం ఆర్‌సీఎం చర్చిలో కేకు కోస్తున్న నాగేశ్వరరెడ్డి, తెదేపా నాయకులు

జి.కొండూరులో ప్రార్థన చేస్తున్న జాన్ కోటేశ్వరరావు తదితరులు

తిరువూరు : నృత్యం చేస్తున్న బాలికలు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందనకు వందనం : ★ పట్టణంలోని మధిర రోడ్డు ఆర్‌సీఎం చర్చి వద్ద చెత్త పేరుకుని అపరిశుభ్రంగా ఉందని బాబూరావు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మున్సిపల్ పారిశుద్ధ్య విభాగ అధికారి సిబ్బందిని పంపి చెత్త శుభ్రం చేయించారు. ★ పట్టణంలోని సీఎస్ఐ చర్చి వద్ద కాలువల్లో మురుగు నిలిచి దోమలు పెరుగుతున్నాయని ప్రకాశ్‌రావు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ అధికారులకు తెలిపారు. మున్సిపల్ పారిశుద్ధ్య విభాగ అధికారి సిబ్బందిని పంపి పూడిక తీయించి.. దోమల మందు పిచికారీ చేయించారు. **-తిరువూరు టౌన్, న్యూస్‌టుడే**

? చెవుటూరు ఎస్సీ కాలనీలో కోతుల బెడద ఎక్కువై స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. త్వరగా వాటిని పట్టించాలి. **-పి.రోహిత్**

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. ఉన్నతాధికారులతో చర్చించి.. సిబ్బందితో కోతులను తరిమేసేందుకు చర్యలు చేపడతాం. **-బసవ లింగేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి -జి.కొండూరు, న్యూస్‌టుడే**

నిబద్ధతకు దక్కిన గౌరవం

రాధాకృష్ణ, నాగమణిని సన్మానిస్తున్న నాయకులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విజయవాడ పార్లమెంటు తెదేపా కార్య నిర్వాహక కార్యదర్శిగా నియమితులైన బీసీ నాయకుడు ఆకుల రాధాకృష్ణ, కోశాధికారిగా ఎంపికైన నాదెళ్ల నాగమణిని తాతకుంట్లలో పార్టీ సీనియర్ నాయకుడు నక్కెళపు వెంకటేశ్వరరావు (బద్దె) నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా బద్దె మాట్లాడుతూ తెదేపాలో నిబద్ధతకు దక్కిన గౌరవం ఈ పదవులు అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావు, డాబా శ్రీను, ఎన్‌టీ వెంకటేశ్వరరావు వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో రూ.2 లక్షల ఆస్తి నష్టం

కాలిపోయిన పాక, ద్విచక్ర వాహనం

పోలిశెట్టిపాడు (ఎ.కొండూరు), న్యూస్‌టుడే: మండలంలోని పోలిశెట్టిపాడులో బుధవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో అత్తునూరి కృష్ణారెడ్డికి చెందిన పశువుల పాక కాలిపోయింది. అందులోని మూడు పాడి గేదెల చర్మానికి మంటలు తగిలి తీవ్రంగా గాయపడ్డాయి. ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయింది. ప్రమాదంలో రూ.2 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లింది. ప్రమాదానికి కారణాలు తెలియలేదని కృష్ణారెడ్డి తెలిపారు.

వాజ్‌పేయీ సేవలు మరువలేనివి

గంపలగూడెంలో చిత్రపటానికి నివాళి

గొల్లపూడిలో వాజ్‌పేయీ చిత్రపటానికి నమస్కరిస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమా

గొల్లపూడి, న్యూస్‌టుడే : దేశానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ అందించిన సేవలు మరువలేనివని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. వాజ్‌పేయీ జయంతిని గొల్లపూడిలోని కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించిన వాజ్‌పేయీ కష్టపడి దేశ ప్రధాని అయ్యారని తెలిపారు. దేశంలో సుపరిపాలనకు నాంది పలికారని వెల్లడించారు. వాజ్‌పేయీ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

గంపలగూడెం : మండల కేంద్రంలో భాజపా నాయకులు వి.సుజాత, ఎ.క్రాంతికుమార్, ఎన్.యుగంధర్, కె.సూర్యప్రకాశ్ తదితరుల ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళి అర్పించి, దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు.

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలో వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా నాయకుడు రఘునాథరెడ్డి మాట్లాడుతూ వాజ్‌పేయీ పాలన జనరంజకమని, దేశంలో విప్లవాత్మక మార్పులకు ఆయన కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆనంద్, బాలకోటేశ్వరరావు, మాధురి, భవాని, యుగంధర్, కీర్తి, నగీన పాల్గొన్నారు.

కారు ఢీకొని మహిళ దుర్మరణం

గోపాలపురం (ఎ.కొండూరు), న్యూస్‌టుడే : మండలంలోని గోపాలపురం వద్ద గురువారం రహదారి ప్రమాదంలో గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ భూక్యా శ్రీకమల (38) దుర్మరణం చెందింది. ఎస్సై జి.మహాలక్ష్మణుడు వివరాల మేరకు.. ఉదయం చిక్కుడు తోటలో కాయలు కోసి శ్రీకమల ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా కారు ఆమెను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. భర్త శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారును పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు.

31న రాత్రి నిబంధనలు పాటించాల్సిందే

మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ సురేష్

గొల్లపూడి, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం దుకాణాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ సురేష్ పేర్కొన్నారు. మద్యం దుకాణాల నిర్వాహకులతో గొల్లపూడిలోని మైలురాయి సెంటర్ వద్ద ఉన్న కార్యాలయంలో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ డిసెంబరు 31న రాత్రి మద్యం దుకాణాల వద్ద మద్యం తాగేందుకు అనుమతించవద్దని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగి.. అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.

మట్టి అక్రమంగా తరలిస్తున్న లారీలపై కేసు

పోలీస్‌స్టేషన్ వద్ద లారీలు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మద్దులపర్వ నుంచి మైలవరం మండలంలోని గణపవరంలో ఇటుక బట్టీలకు అక్రమంగా ఐదు లారీల్లో మట్టి తరలిస్తుండగా రెడ్డిగూడెం ఎస్సై ఎస్.శ్రీను, సిబ్బంది బుధవారం గుర్తించారు. లారీలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తమకు అనుమతులు ఉన్నాయని లారీ యజమానులు ముందు చెప్పగా చూపించాలని కోరారు. వారు చూపించక పోవడంతో కేసు నమోదు చేశారు.

అదనంగా మరో రెండు సరకులు

చౌక దుకాణాల్లో వచ్చే ఏడాదిలో జొన్నలు, గోధుమపిండి పంపిణీ

గంపలగూడెం, న్యూస్‌టుడే

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కొత్త ఏడాది నుంచి రేషన్ కార్డుదారులకు పంచదార, బియ్యంతో పాటు అదనంగా గోధుమపిండి, జొన్నలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నుంచి కార్డుదారులకు దీనిపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఐదేళ్ల వైకాపా పాలనలో రేషన్ వ్యవస్థలో అరకొర సేవలతో కార్డుదారులు ఇబ్బందిపడ్డారు. దీంతో రేషన్ వ్యవస్థలో సంస్కరణలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కొందరు కార్డుదారులకు డిసెంబరు నుంచే గోధుమల సరఫరా చేపట్టారు. తిరువూరు రెవెన్యూ డివిజన్‌లో జొన్నలు, గోధుమపిండి సరఫరాపై డీలర్లకు అధికారుల నుంచి సమాచారం అందింది. పౌర సరఫరాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో చౌక ధరల దుకాణాల నిర్వాహకులు అదనపు సరకులకు డీడీలు తీసుకుని అధికారులకు అందజేయాల్సి ఉంది. మండల స్థాయి నిల్వ కేంద్రాలకు గోధుమపిండి, జొన్నలు చేరగానే డీలర్లకు సరఫరా చేస్తారు.

★ తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లో 180 రేషన్ దుకాణాలు ఉండగా 97,339 మంది కార్డుదారులు ఉన్నారు. వయో వృద్ధులకు ఇళ్ల వద్దనే సరకులు అందిస్తున్నారు. మిగిలిన వారు 1 నుంచి చౌక ధరల దుకాణాల్లో తీసుకుంటున్నారు. గోధుమ పిండి బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.62 ఉండగా ప్రభుత్వం కార్డుదారులకు రూ.16కు అందించనుంది. కిలోకు రూ.46 వరకు రాయితీ లభించనుంది. అలాగే చక్కెర వ్యాధి బాధితులకు ఉపయుక్తంగా ఉంటుందని జొన్నలు 3 కిలోలు ఉచితంగా సరఫరా చేస్తున్నారు. వాటి స్థానంలో కోటా బియ్యంలో 3 కిలోలు తగ్గిస్తారు. ఇప్పటికే పంచదార కిలో రూ.17కు, బియ్యం ఉచితంగా అందిస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ తూర్పు

రాణిగారితోట: సందేశమిస్తున్న ఫాదర్ ఆంథోని

క్రీస్తు జననాన్ని వివరిస్తూ ఏర్పాటు చేసిన పశువుల పాక

క్రీస్తు బోధనలు అనుసరణీయం

క్రీస్తురాజపురంలో కేక్ కోస్తున్న భవకుమార్ తదితరులు

చుట్టుగుంట: తెదేపా కార్యాలయంలో గంగాధర్, సూరిబాబు తదితరులు

కృష్ణలంక, న్యూస్‌టుడే: క్రీస్తు జననం మానవాళికి శుభసూచకమని, ఆయన బోధనలు ప్రపంచాన్ని శాంతిమార్గం వైపు నడిపించేందుకు దోహదపడతాయని రాణిగారితోట ఆర్‌సీఎం చర్చి ఫాదర్ ఇంటి ఆంథోని సందేశాన్నిచ్చారు. గురువారం రాణిగారితోట ఆర్‌సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అందరూ సోదరభావం, శాంతి, సహనం, త్యాగం ప్రేమ, క్షమాగుణాలను కలిగి ఉండాలన్నారు. బుధవారం రాత్రి నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: క్రీస్తురాజపురంలోని తూర్పు నియోజకవర్గ ఎమ్మార్పీస్ అధ్యక్షుడు మామిడి రాంబాబు ఆధ్వర్యంలో 5వ డివిజన్ ఆర్‌సీఎం చర్చి వద్ద కేక్ కోశారు. ముఖ్యఅతిథిగా తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, డివిజన్ మాజీ అధ్యక్షుడు దేవానంద్, బొబ్బిలి విజయ్, శంకర్, ఎమ్మార్పీస్ నాయకులు పాల్గొన్నారు.

చుట్టుగుంట, న్యూస్‌టుడే: చుట్టుగుంటలోని స్థానిక ఆరో డివిజన్ బ్రహ్మానందరెడ్డినగర్‌లోని డివిజన్ తెదేపా కార్యాలయంలో డివిజన్ తెదేపా అధ్యక్షుడు పడాల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు నేమాల సూరిబాబు, పెరికల రాఘవ, ప్రభాకర్, సప్ప శ్రీనివాస్, మొకర గురునాథం, పి.నాగు, గార్లపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఎంజీ రోడ్డులోని జనసేన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు, పార్టీ ఉపాధ్యక్షుడు కె.సోమనాథం, మేరీ, ప్రదీప్‌రాజు, రామకృష్ణ, చినబాబు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్, న్యూస్‌టుడే: ఏసు రక్తంతో మానవుని పాపాలకు క్షమాపణ లభించిందని మెస్సీయ ఫెలోషిప్ ఛైర్మన్ సజ్జా రత్నకుమార్ అన్నారు. గురువారం ఆటోనగర్ వందడుగుల రోడ్డులోని మెస్సీయ ఫెలోషిప్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఎంజీ రోడ్డులోని జనసేన కార్యాలయంలో మాట్లాడుతున్న పాస్టర్ కరుణాకర్

మాట్లాడుతున్న మెస్సీయ ఫెలోషిప్ ఛైర్మన్ రత్నకుమార్

కాసులిచ్చుకో.. కొనసాగించుకో!

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరపాలక సంస్థ పాలకపక్షం అవినీతి, అక్రమాలపై విమర్శలు చెలరేగుతుండగా, ఈ నెలలో ఉద్యోగ విరమణ చేస్తున్న ఓ వైద్యాధికారిని ఒప్పంద పద్ధతిపై కొనసాగించేలా తీర్మానించడంపై ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంలో కాసులు చేతులు మారినట్లు ప్రచారం సాగుతోంది. ✪ ప్రజారోగ్య విభాగంలో సహాయ వైద్య అధికారుల పోస్టులు రెండు ఉన్నాయి. పాలనా సౌలభ్యం పేరుతో అదనంగా ఇద్దరు ఆయుర్వేదిక్ మెడికల్ అధికారులను సహాయ వైద్య అధికారులు (ఏఎంవోహెచ్)గా కొనసాగిస్తున్నారు. అందులో ఇద్దరు ఉద్యోగ విరమణ చేశారు. ✪ ప్రస్తుతం ఆయుర్వేదిక్ వైద్య అధికారి సీహెచ్.బాబూశ్రీనివాసన్ సహాయ వైద్య అధికారిగా అదనపు బాధ్యతల్లో ఉన్నారు. ఈ నెల 31న అతను ఉద్యోగ విరమణ చేయనుండగా, ఓ ముఖ్య ప్రజాప్రతినిధి అండతో తిరిగి కొనసాగేలా గత నెలలో సభ్యులు తీర్మానించారు. ✪ నెలకు గౌరవ వేతనంగా రూ.37,100 చొప్పున ఏడాదికి రూ.4,45,200 చెల్లించేందుకు నిర్ణయించారు. ఆ తీర్మానాన్ని అకౌంట్సు అధికారి(ఏవో)కి పంపగా, ప్రభుత్వ ఉత్తర్వులు లేనిదే నిధుల మంజూరు కుదరదని అభ్యంతరం తెలిపారు. ✪ వాస్తవాలపై ప్రజారోగ్య, అకౌంట్సు అధికారులను పిలిచి కమిషనర్ మాట్లాడగా, ఉద్యోగ విరమణ చేసిన అధికారిని ఒప్పంద పద్ధతిపై కొనసాగింపునకు ప్రభుత్వ ఉత్తర్వులు తప్పనిసరని తేల్చారు. దాంతో ప్రతిపాదన ప్రవేశపెట్టిన అధికారులపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేయగా.. ముఖ్య ప్రజాప్రతినిధి ఒత్తిడితోనే పెట్టామంటూ వివరణ ఇచ్చుకున్నారు.

> కార్పొరేషన్లో 12 మంది ఆయుర్వేదిక్, ఇద్దరు యునానీ వైద్య అధికారులు ఒప్పంద పద్ధతిపై పని చేస్తున్నారు. పాలకపక్షం కాసులు దండుకుని వారిని కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

కన్సల్టెంట్‌గా తీసుకుంటున్నాం..

ముఖ్య అధికారి అభిప్రాయానికి అనువుగా నిర్ణయం తీసుకుంటాం. బాబూ శ్రీనివాసన్‌ను ఏఎంవోహెచ్‌గా కొనసాగించం. కన్సల్టెంట్‌గా తీసుకోవాలనుకుంటున్నాం. వేతనం చెల్లింపు అడ్డంకులు, ఆరోపణలపై నిబంధనలు పరిశీలించి పాటిస్తాం.

- కె.అర్జునరావు, చీఫ్ మెడికల్ అధికారి

కనకమేడలకు సన్మానం

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వ అదనపు సొలిసిటర్ జనరల్‌గా(ఏఎస్‌జీ) నియమితులైన సీనియర్ న్యాయవాది, రాజ్యసభ మాజీ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్‌కు ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అభినందనలు తెలిపారు. గురువారం లబ్బీపేటలోని తన నివాసంలో కనకమేడలను కలిసి సత్కరించారు. విద్యాసాగర్ మాట్లాడుతూ రవీంద్రకుమార్ నియామకం కేవలం తెలుగు ప్రజలతో పాటు దక్షిణ భారత దేశానికి లభించిన గౌరవం అని పేర్కొన్నారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర కోశాధికారి భారతి ప్రసాద్, మాజీ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయుడు, పశ్చిమ కృష్ణా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సత్యనారాయణ, రెడ్డి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



రవీంద్రకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యాసాగర్

టెన్నిస్ టోర్నీలో ప్రతిభ

రాష్ట్ర పురుషుల బృందం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో ఈ నెల 16 నుంచి 22వ తేదీ వరకు జరిగిన ఆలిండియా సివిల్ సర్వీసెస్ (ఏసీఎస్) టెన్నిస్ టోర్నీలో రాష్ట్ర సివిల్ సర్వీసెస్ జట్టు తొలి ఎనిమిది స్థానాల్లో చోటు దక్కించుకుంది. దేశవ్యాప్తంగా రీజన్ స్పోర్ట్స్ బోర్డుతో సహా 28 జట్లు వీటిలో పాల్గొన్నాయి. ప్రతిష్ఠాత్మక టోర్నీలో రాష్ట్ర బృందం వరుసగా మూడో సంవత్సరం ఎనిమిదో స్థానంలో నిలిచి తన ప్రతిభను చాటుకుంది. వ్యక్తిగత విభాగం పురుషుల ఓపెన్ కేటగిరీలో ఎస్.శ్రీరాఘవ క్వార్టర్స్, బి.శివకృష్ణ ప్రీ క్వార్టర్స్‌కు, 45+ పురుషుల విభాగంలో సి.హెచ్.శివ ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా.. 45+ కేటగిరీలో టి.రామారావు పసిడి పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ప్రతిభ చాటిన రాష్ట్ర జట్టు సభ్యులను పలువురు టెన్నిస్ క్రీడాకారులు అభినందించారు.

అస్తవ్యస్త పార్కింగ్‌కు అడ్డుకట్ట వేయరేం?

పర్యావరణ పరిరక్షణ, రహదారులకు అందమైన మార్జిన్లు ఉండాలన్న సంకల్పంతో వీఎంసీ ఏర్పాటు చేసిన పేవర్ బ్లాక్స్ ఆక్రమణకు గురయ్యాయి. కృష్ణలంక 20వ డివిజన్ నిర్మలా శిశుభవన్ సమీపంలో ఏర్పాటు చేసిన పేవర్ బ్లాక్స్‌పై ఆటోలు, ఇతరత్రా వాహనాలను రోజుల తరబడి పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఆ ప్రదేశంలో శుభ్రం చేసేందుకు అవకాశం ఉండడం లేదని పారిశుద్ధ్య సిబ్బంది చెబుతున్నారు. వాహనాలను నిలిపివేయడం వల్ల రోడ్డు కుంచించుకుపోయి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సంబంధిత విభాగాలు స్పందించి అస్త వ్యస్త పార్కింగ్‌కు అడ్డుకట్ట వేయాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కృష్ణలంక

శిశుభవన్ సమీపంలో నిలిపివేసిన వాహనాలు

ఇళ్ల రిజిస్ట్రేషన్లకు శ్రీకారం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : స్థానిక 58వ డివిజన్, నందమూరినగర్‌లో గత 45 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ సమస్యకు పరిష్కారం లభించింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కృషితో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైందని మాజీ కార్పొరేటర్లు ఎరుబోతు శ్రావణి రామారావు, పిరియా జగదాంబ తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేస్తున్నారు. మొదటి రోజే ఆరు ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని, మిగిలిన అన్ని ఇళ్లకు త్వరలో జరగనున్నాయని చెప్పారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన కృషి జీవితాంతం గుర్తుండిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెదేపా అధికార ప్రతినిధి ఎరుబోతు రామారావు, చిలుకూరి బాలకృష్ణ, దొండపాటి ఈశ్వరరావు, గొర్రె రాజేష్, పసుపులేటి శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చెత్త తరలించక దుర్గంధం

పారిశుద్ధ్య సిబ్బంది వ్యర్థాల తరలింపులో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు 16వ డివిజన్ ప్రజలు చెబుతున్నారు. వీధుల్లో చెత్త తొలగించనందున కుక్కలు రోడ్ల మీదకు ఈడుస్తున్నాయి. అపరిశుభ్రత, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని, వెంటనే తొలగించాలని కోరుతున్నారు. - కృష్ణలంక, న్యూస్‌టుడే

శిథిల మెట్లతో అవస్థలు

ఏడో డివిజన్‌లోని దనకొండ ఆలయానికి వెళ్లే మార్గం సమీపంలోని ఓ అంతర్గత రహదారిపై మెట్లు శిథిలావస్థకు చేరాయి. కొంత దెబ్బతిన్నాయి. రాకపోకలకు అసౌకర్యం కలుగుతోంది. అధికారులు సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. - మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే

రాకపోకలకు అడ్డుగా స్తంభాలు

ఆటోనగర్ వర్సిటీ నుంచి రామవరప్పాడు రింగుకు వెళ్లే హైవే సర్వీస్ రోడ్డు మలుపుల వద్ద విద్యుత్తు స్తంభాలతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ మార్గంలో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. వాటిని తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

పెచ్చులూడి.. విద్యార్థులపై పడి

విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాల వెనుక విద్యార్థులకు మెస్ ఉంది. అది శిథిలావస్థకు చేరింది. శ్లాబు పెచ్చులూడి వంట మనుషులపైన, విద్యార్థులపైన పడుతోంది. మెస్‌ను మరొక చోటికి మార్చేలా అధికారులు చొరవ చూపాలని వారంతా కోరుతున్నారు. - విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

★ **స్పందన:** మూడో డివిజన్ గుణదల అశోక్‌నగర్ రెండో రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానిక నివాసి రంగనాయకమ్మ మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి పారిశుద్ధ్య కార్మికుని పంపి పూడిక తీయించారు. ★ 3వ డివిజన్ నాగార్జుననగర్ దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి పూర్ణచంద్రరావు.. మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపి దోమల నివారణ మందు చల్లించారు. ★ 4వ డివిజన్ కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ 4-6/151 విద్యుత్తు స్తంభానికున్న దీపం వెలగడంలేదని స్థానిక నివాసి రంజిత్.. మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

ఆ కూడలంటే హడల్..

పాత ఐదో నంబరు రూట్ నుంచి క్రీస్తురాజపురం రహదారి కలిసే చోట తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అమ్మ కల్యాణ మండపం, క్రీస్తురాజపురం వైపు నుంచి వచ్చే వాహనాలు వేగంగా దూసుకురావడం వల్ల పాదచారులను ఢీకొని గాయాలపాలైన ఘటనలు ఉన్నాయి. వేగ నిరోధకాలు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మొగల్రాజపురం(విజయవాడ సిటీ)

రహదారి మధ్యలో డస్ట్‌బిన్

పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులో సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల సమీప రహదారిపై డస్ట్‌బిన్ ఏర్పాటు చేశారు. ఇది కొంత మేర ఆక్రమించడం వల్ల అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులకు అసౌకర్యం కలుగుతోంది. ఈ సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మొగల్రాజపురం(విజయవాడ సిటీ)

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

నిధులు ఎగ్గొట్టి.. ఎత్తు తగ్గించి..

ఠ గత వైకాపా ప్రభుత్వ నిర్వాకం ✤ నిలిచిన నిర్మాణం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

> **కా**ర్పొరేషన్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి గత వైకాపా ప్రభుత్వం నిధులు ఎగ్గొట్టడంతో గుత్తేదారు సంస్థ మధ్యలోనే పనులు వదిలేసింది. ఇక బిల్లుల కోసం కోర్టును ఆశ్రయించింది. అప్పటి ప్రభుత్వ వైఖరితో భవనం ఎత్తు పెరగకపోగా.. కార్పొరేషన్‌పై రూ.కోట్ల భారం పడింది.

కార్పొరేషన్ ప్రాంగణంలో గత తెదేపా పాలకపక్షం రూ.32 కోట్ల వ్యయంతో సెల్లార్, జీ+9 భవన నిర్మాణానికి చర్యలు చేపట్టింది. సెల్లార్, రెండంతస్తులు పూర్తి కాగా.. వైకాపా అధికారంలోకి వచ్చాక పనులు ముందుకు సాగలేదు. భవన నిర్మాణానికి రూ.50.96 కోట్లు కేటాయిస్తున్నట్టు వైకాపా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో రూ.8 కోట్లతో టెండర్లు పిలిచి పనులు అప్పగించారు. గుత్తేదారు సంస్థ 12 నెలల్లో పనులు పూర్తి చేసేందుకు ముందుకొచ్చింది. అనంతరం కొంతవరకు పనులు పూర్తయ్యాయి. పార్టు బిల్లు రూ.56,89,112 కోసం గత ప్రభుత్వానికి సీఎఫ్‌ఎంఎస్ ద్వారా పంపగా.. నిధులు విడుదల చేయలేదు. అయినా పనులు కొనసాగిస్తూ రెండవ పార్టు బిల్లు సొమ్ము రూ.1,45,77,374 కోసం గుత్తేదారు సంస్థ తిరిగి ప్రభుత్వానికి పంపింది. నాటి ప్రభుత్వం స్పందించకపోవడంతో పనులు నిలిపేసి గుత్తేదారు సంస్థ హైకోర్టును ఆశ్రయించగా.. నిర్దేశిత వ్యవధిలో బిల్లు విడుదల చేయాలని కోర్టు ఆర్థిక శాఖను ఆదేశించింది. దీంతో రూ.1.38 కోట్లు, రూ.33.75 లక్షలు ప్రభుత్వం చెల్లించింది. బిల్లుల కోసం కోర్టుకెక్కాల్సి రావడం, చెల్లింపుల్లో వైకాపా ప్రభుత్వం తీవ్ర జాప్యం, అనుసరించిన తీరుపై అసహనంతో గుత్తేదారు సంస్థ అప్పటి వరకు చేసిన పనుల బిల్లు మొత్తం ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని కోరినా స్పందించకపోవడంతో అగ్రిమెంట్ ముగిస్తూ తిరిగి కోర్టుకెక్కింది.

అసంపూర్తిగా వీఎంసీ ప్రధాన కార్యాలయ భవనం

✤ **బడ్జెట్‌లో కేటాయింపేలేదు..:** కూటమి ప్రభుత్వం వచ్చాక వైకాపా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.50.96 కోట్ల పద్దులో నూతన భవన నిర్మాణానికి ప్రత్యేక కేటాయింపు చేయలేదని తేల్చింది. దీంతో బడ్జెట్ కేటాయింపు లేనికారణంగా నిధులు విడుదల సాధ్యపడదంటూ కార్పొరేషన్ కమిషనర్‌కు తాజాగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్(సీడీఎంఏ) లేఖ రాసింది. చేసేదిలేక బిల్లుల పెండింగ్ సొమ్ము రూ.16,51,254తో పాటు, డిపాజిట్ సొమ్ము రూ.20 లక్షలు కలిపి రూ.36,51,254 కార్పొరేషన్ సాధారణ నిధుల నుంచి గుత్తేదారుకు చెల్లించాల్సి వచ్చింది.

✤ **పనులు ఆగమ్యం..:** వైకాపా ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు చెప్పి ఇవ్వకపోవడంతో నూతన భవన నిర్మాణం పనులు అగమ్యగోచరంగా మారాయి. తిరిగి పూర్తి చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తేవడం ద్వారా నిధులు విడుదల చేయించుకోవాల్సి ఉంది. లేదా 2026-27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో కేటాయింపులు చేసుకుని సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇది జరిగితేనే పనులు పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుంది.

కేకు కోస్తున్న నటుడు రాజ్‌కుమార్. పక్కన బాషా, రంగారావు తదితరులు

బీబీఏ హాల్లో సంబరాలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : బెజవాడ బార్ అసోసియేషన్ హాల్లో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సినీనటుడు రాజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా, ప్రధాన కార్యదర్శి కె.వి.రంగారావు, తెదేపా ఫ్లోర్‌లీడర్ న్యాయవాది నెల్లిబండ్ల బాలస్వామి, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ తదితరులతో కలిసి కేకు కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన మొదటి సినిమా 'అమ్మ రాజీనామా' విజయవాడలోనే షూటింగ్ జరిగిందని గుర్తు చేసుకున్నారు. మొత్తం 27 సినిమాల్లో హీరోగా నటించానని తెలిపారు. మొత్తం 74 సినిమాలతో పాటు అనేక టీవీ సీరియల్స్‌లో ప్రముఖ పాత్రలు పోషించినట్లు వివరించారు. తన రెండో కుమారుడు వేల్పుల ఆదిత్య సుప్రీం కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు వేముల హజరత్తయ్య గుప్తా, ఆది, రాజ్యలక్ష్మి, షేక్ అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

భవానీపురం, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసై.. మహిళ మెడలోని గొలుసును లాక్కుని వెళ్లిన యువకుడిని భవానీపురం పోలీసులు పట్టుకున్నారు. విద్యాధరపురం చెరువుసెంటర్ వద్ద పి.శ్రీదేవి నివాసం ఉంటున్నారు. రోజు ఉదయం వాకింగ్ చేస్తుంటారు. ఈనెల 24న ఉదయం ఆమె వాకింగ్‌కు వెళ్తుండగా.. లేబర్‌కాలనీలో నివాసం ఉండే గుణాపు సాయిరంగా(30) ద్విచక్రవాహనంపై వచ్చి ఆమె మెడలోని ఐదు కాసుల గొలుసును లాక్కుని పారిపోయాడు. దీంతో ఆమె పోలీసులకు సమాచారం అందించగా.. వారు సీసీ కెమెరాలను పరిశీలించారు. సాయిరంగా దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించి గురువారం ఊర్మిళానగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకున్నట్లు సీఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేశామని చెప్పారు.

వేధిస్తున్న భర్తపై కేసు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం మానవ మందిరంరోడ్డులో ఎం.కల్యాణి, వెంకటేష్ దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి తొమ్మిదేళ్ల కిందట వివాహమైంది. వెంకటేష్ మెడికల్ రిప్రజంటేటివ్‌గా పని చేస్తున్నారు. మద్యానికి బానిసై కొన్నాళ్లుగా భార్యను వేధిస్తున్నాడు. ఈనెల 14న మద్యం తాగి భార్యపై దాడి చేశాడు. దీంతో విసిగిపోయిన కల్యాణి పోలీసులను ఆశ్రయించగా. . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై ఆసక్తి

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

నిత్యావసర వస్తువుల ధరలు, పిల్లల ఫీజులకయ్యే ఖర్చులు పెరిగిపోయాయి. కేవలం భర్త తెచ్చే ఆదాయంతోనే ఇంటి నిర్వహణ కొనసాగించడం చాలా కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన మహిళలు చేతి వృత్తులపైన, ముఖ్యంగా ఇందులో డిమాండ్ ఉన్న కోర్సులపై ఆసక్తి చూపుతున్నారు. వివిధ రకాల బొమ్మలు, డిజైన్లతో అందంగా.. ఆకర్షణీయంగా కనిపించడంతో ప్రస్తుతం ఎక్కువ మంది మహిళలు, యువతులు వివిధ రకాల చీరలు, డ్రస్‌లు, బ్లౌజ్‌లపై ఫ్యాబ్రిక్ పెయింటింగ్ వేయించుకుంటున్నారు. దీనికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో మొగల్రాజపురం జనశిక్షణ సంస్థాన్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో గృహిణులు నేర్చుకుంటున్నారు. శిక్షణ పూర్తవగానే దుకాణం పెట్టుకుని ఈ రంగంలోనే స్థిరపడతామని, మరో కొంతమందికి ఉపాధి కల్పిస్తామని చెబుతున్నారు.

రెండు నెలలుగా శిక్షణ...

– ఎ.శశిరేఖ, మొగల్రాజపురం

రెండు నెలల నుంచి శిక్షణ తీసుకుంటున్నా. చీరలు, బ్లౌజులు, డ్రస్‌లపై పెయింటింగ్ ఎలా వేయాలో శిక్షణ ఇచ్చారు. చీరలపై వివిధ రకాల చిత్రాలు వేస్తున్నా. బయట మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. పూర్తి స్థాయిలో నేర్చుకుంటా. ఇంటి వద్దే ఉంటూ ఆర్డర్లపై వర్క్ చేస్తున్నా.

ఆర్థికంగా ఎదగడానికి దోహదం

- ఎ.పూర్ణిమ, జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్

పెట్టుబడి పెట్టకుండా ఇంటి వద్దే ఉంటూ ఆదాయం వచ్చే కుట్టు, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ కోర్సుల్లో చేరేవారి సంఖ్య పెరుగుతోంది. అనుభవజ్ఞులైన శిక్షకులతో శిక్షణ ఇస్తున్నాం. ఎప్పటికప్పుడు వస్తున్న ఆధునిక విధానాలను తెలియజేస్తున్నాం. పూర్తిగా నేర్చుకునేలా శిక్షణ ఇచ్చి సొంతంగా ఉపాధి పొందేలా చేస్తున్నాం. వీటివల్ల ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు అవకాశం కలుగుతుంది.

సినిమాలు

● **శంబాల, ఛాంపియన్, ఈషా:** జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్ (గవర్నర్‌పేట), తారా స్ర్కీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ● **అఖండ-2:** జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్ (గవర్నర్‌పేట), తారా స్ర్కీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్ (పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ● **వృషభ, దండోర:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ● **బ్యాడ్ గర్ల్స్:** ఊర్వశి ఐనాక్స్ (గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు). ● **అఖండ-2:** అలంకార్, శైలజ. ● **శంబాల:** జయరామ్. – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

లేబర్‌కోడ్‌ల రద్దుకు డిమాండ్

భవానీపురం, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను హరించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని బోయి సత్యబాబు పేర్కొన్నారు. భవానీపురం 40వ డివిజన్‌లోని పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కార్మిక హక్కులను హరించే లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఉద్యోగ విరమణ ప్రయోజనాల కింద రూ.10 లక్షలు ఇవ్వాలని, నెలకు రూ.10 వేల పింఛను ఇవ్వాలని కోరారు. కార్మికుల హక్కుల రక్షణకు సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని, జనవరి 4న విశాఖపట్నానికి తరలి వెళ్లాలని పేర్కొన్నారు.

కారు ఢీకొని బ్యాంకు ఉద్యోగినికి తీవ్ర గాయాలు

పెనమలూరు: కారు ఢీకొట్టిన సంఘటనలో ఓ బ్యాంకు ఉద్యోగినికి బలమైన గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కానూరుకు చెందిన నారవ దుర్గాభవాని ఓ ప్రైవేటు బ్యాంకులో పనిచేస్తున్నారు. ఈనెల 19న ఆమె ఇంటి నుంచి బయల్దేరి తిరుపతమ్మ గుడి వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి ఓ కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఈమెకు బలమైన గాయాలయ్యాయి.

డాక్యుమెంట్ పోయినది

కోనేరు సుధారాణి, W/o కోనేరు బాలసుబ్రహ్మణ్యం D.No: 57-13-15/12, ప్లాట్ నెం: 403, శ్రీనిలయ రెసిడెన్సీ, న్యూ పోస్టల్ కాలనీ, పటమట, విజయవాడ, NTR జిల్లా వాస్తవ్యులు తెలియజేయునది ఏమనగా.. పటమట SRO పరిధిలో ఉన్న నా ఆస్తికి సంబంధించిన 4748/1978 నెంబరుగల డాక్యుమెంట్ మా స్వగృహము నుండి పటమట సెంటర్‌కు జిరాక్స్ కోసం వెళ్ళుతుండగా పోయినది. దొరికినవారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

✆ 94410 94961

(c) eenadu

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

వక్తృత్వ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ శ్రీవిద్య ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్.సాత్విక జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఈనెల 23న నిర్వహించిన రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీల్లో ప్రథమంగా నిలిచింది. గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విద్యార్థినికి కలెక్టర్ లక్ష్మీశ రూ.10 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, షీల్డ్ అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థినిని పాఠశాల ఛైర్మన్ కందుల మల్లికార్జునరావు, డైరెక్టరు మేకల రాము, ఆర్.రవి, ప్రిన్సిపల్ ఐ.చిన్నజోష్, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్యాలపాడు నుంచి భద్రాచలానికి పాదయాత్ర

పాదయాత్రగా వెళ్తున్న భక్తులు

సత్యాలపాడు (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని సత్యాలపాడులోని శ్రీసత్యాంబకేశ్వర్ గురుస్థాన్ నుంచి తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి 520 మంది భక్తులు గురువారం కాషాయ జెండాలతో శ్రీరామ నామస్మరణ చేస్తూ పాదయాత్ర చేపట్టారు. గురుస్థాన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.హనుమంతరాజు, టి.రామరాజు పర్యవేక్షణలో సీతారాముల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. ముక్కోటి ఏకాదశి నాడు భద్రాద్రిలో తెప్పోత్సవం, ఉత్తరద్వారంలో స్వామిని దర్శించుకుని తిరుగు పయనమవుతామని వారు తెలిపారు.

గోదా రంగనాయకస్వామికి తిరుప్పావడ సేవ

గోదా రంగనాయక పూజలో భక్తులు

గంపలగూడెం, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం తిరువూరు, గంపలగూడెం, వి.కొండూరు మండలాల్లో వైష్ణవ ఆలయాల్లో గోదా రంగనాయకులకు అర్చకులు విశేష పూజలు చేశారు. తిరువూరు వేంకటాచలస్వామి గుడిలో తిరుప్పావడోత్సవం నిర్వహించారు. భక్తులు గోదాదేవి పాశురాలు ఆలపించారు.

అలంకరణలో వేంకటాచలస్వామి

బౌద్ధ స్తూపం సందర్శన

జగ్గయ్యపేట గ్రామీణం: పట్టణంలోని ధనంబోడు బౌద్ధ స్తూపాన్ని కేంద్ర పంచాయతీరాజ్ జాయింట్ సెక్రటరీ రాజేష్ కుమార్‌సింగ్ గురువారం తహసీల్దార్ మనోహర్, మున్సిపల్ డీఈ శివకోటేశ్వరరావు, ఏఈ హనుమంతరావులతో కలిసి సందర్శించారు. స్తూపం ప్రాముఖ్యత గురించి రాజేష్‌కుమార్‌కు వారు వివరించారు. ఈ స్తూపాన్ని అభివృద్ధి చేయడానికి తగు చర్యలు తీసుకుంటామని రాజేష్ కుమార్‌సింగ్ హామీ ఇచ్చారు. మునగచర్ల, గుమ్మడిదూరు బౌద్ధ స్తూపాలతో కలిపి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని అధికారులు ఆయనకు వివరించారు.

మిర్చి పంటకు నల్లతామర బెడద

నందిగామ గ్రామీణం, జగ్గయ్యపేట, న్యూస్‌టుడే

మార్కెట్లో గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు నష్టపోతున్నారు. గత ఏడాది శీతల గిడ్డంగుల్లో నిల్వచేసిన మిర్చికి ఆశించిన మేర ధర రాలేదు. దీంతో ఈ ఖరీఫ్‌లో సాగుచేసిన కాయలను కల్లాల్లోనే ఆరబెట్టి విక్రయిస్తున్నారు. నల్లతామరపురుగు ఉద్ధృతితో మిరపతోటలు నల్లబారి దిగుబడి తగ్గిందని రైతులు వాపోతున్నారు. ఆ పురుగును అరికట్టేందుకు మందుల పిచికారీకి అధికంగా ఖర్చుపెడుతున్నారు.

నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో 14,350 ఎకరాల్లో మిర్చిపంట సాగుచేశారు. ఎన్నెస్పీ, మునేరు కాలువల ఆయకట్టులో, నీటివసతి ఉన్న రైతులు ఈ పంటను సాగుచేస్తున్నారు. ఇప్పటికే ఎకరానికి రూ.1.50 లక్షలు పెట్టుబడి పెట్టారు. మొదటి కోత కాయలను ఆరబెట్టి దళారులకు విక్రయిస్తున్నారు. సన్నరకం కాయలు క్వింటా రూ.14 వేల ధర పలుకుతున్నాయని రైతులు తెలిపారు. రెండేళ్ల క్రితం క్వింటాలుకు రూ.23 వేల ధర పలికింది. గత ఏడాది గిట్టుబాటు ధర లేక శీతల గిడ్డంగుల్లో పంటను రైతులు నిల్వ చేశారు. శీతలగిడ్డంగుల అద్దె పెరిగినా.. మిర్చి ధరలో పెరుగుదల లేక రైతులు నష్టానికి విక్రయించారు. ఈ అనుభవంతో ప్రస్తుత సీజన్లో శీతల గిడ్డంగులకు తరలించకుండా కల్లాల్లోనే విక్రయిస్తున్నారు. చందర్లపాడు, వీరులపాడు, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో మిర్చిని అధికంగా సాగుచేశారు.

రామిరెడ్డిపల్లి వద్ద కల్లంలో ఆరబెట్టిన మిరపకాయలు

పడిపోతున్న దిగుబడులు.. నల్లతామర పురుగుతో దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి 25 క్వింటాళ్ల దిగుబడి రావాలని, ఈసారి 15 క్వింటాళ్ల మాత్రమే దిగుబడి వస్తుందని అంచనా. నల్లతామర పురుగు నివారణకు వారంలో రెండుసార్లు పురుగుమందులు పిచికారీ చేస్తున్నారు. ఎకరానికి నెలలో ఎనిమిది సార్లు పురుగు మందు పిచికారీకి రూ.20 వేలు ఖర్చవుతోందని రైతు కె.శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికొచ్చే సరికి మొత్తంగా ఎకరానికి రూ.2.50 లక్షల వరకు పెట్టుబడి అవుతుందని, ఈసారి కూడా పెట్టుబడులు చేతికొచ్చే పరిస్థితి లేదని చెబుతున్నారు. కేవీకే శాస్త్రవేత్తలు, గుంటూరు లాంఫాం శాస్త్రవేత్తలు ఇటీవల మిరప తోటలను పరిశీలించి నల్లతామర ఉద్ధృతి తగ్గించడానికి రైతులకు సూచనలు చేశారు. అయితే ఇప్పటికే పంటకు నష్టం జరిగిందని కర్షకులు వాపోతున్నారు.

3న శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం

కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తదితరులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గయ్యపేటలోని పెద్దరామాలయంలో జనవరి 3న యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, యాదగిరిగుట్ట దేవస్థాన సహాయ కార్యనిర్వాహణాధికారి జె.కృష్ణ, ప్రధాన అర్చకులు బి.సురేంద్రచార్యులు, కిరణ్‌కుమార్ తదితరులు తెలిపారు. దేవస్థానంలో కల్యాణోత్సవ కరపత్రాలను వారు ఆవిష్కరించారు. యాదగిరిగుట్ట ప్రధాన అర్చకుడు సురేంద్రచార్యులు మాట్లాడుతూ.. స్వామివారి ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలంగాణ పలు చోట్ల, ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారి జగ్గయ్యపేటలో నిర్వహిస్తున్నామని తెలిపారు. పెద్దరామాలయం ఈవో హరిదుర్గానాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి వాజ్‌పేయీ విశేష కృషి

వాజ్‌పేయీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

నందిగామ, న్యూస్‌టుడే: భారతరత్న, మాజీ ప్రధాని వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాలను నందిగామలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీసెంటర్‌లో గురువారం భాజపా ఆధ్వర్యంలో నాయకులు వాజ్‌పేయీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో రహదారులు, సాంకేతిక అభివృద్ధికి వాజ్‌పేయీ బాటలు వేశారన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు తొర్లికొండ సీతారామయ్య, షేక్ సైదా, పులిపాటి లక్ష్మణరావు, కామేశ్వరరావు, పోరుగంటి నరసింహరావు, ఆంజనేయులు, కేధార్‌నాథ్, శ్రీహరి, తెదేపా నాయకుడు మండవ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కాకాని వెంకటరత్నం జీవితం ఆదర్శం

కాకాని విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి కాకాని వెంకటరత్నం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత సినిమా హాలు సెంటర్‌లో, పాఠశాలలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో కాకాని తనవంతు పోరాటం చేశారన్నారు. మంత్రిగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేనేపల్లి గోపాలకృష్ణమూర్తి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు కాకాని శ్రీనివాసరావు, సర్పంచి వేల్పుల పద్మకుమారి, తెదేపా మండల అధ్యక్షుడు చింతల వెంకటసీతారామయ్య, సొసైటీ అధ్యక్షుడు కర్ల వెంకటనారాయణ, నాయకులు కాకాని కోటేశ్వరరావు, శివరాంప్రసాద్, రఘురామయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు నివాళి

నందిగామ, న్యూస్‌టుడే: మనిషిని మనిషిగా చూడని మను ధర్మశాస్త్రం మాకు వద్దంటూ 1927 డిసెంబరు 25న రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా గురువారం నందిగామ గాంధీసెంటర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పిల్లి జయరాజు మాట్లాడుతూ అన్ని రంగాల్లో సమానత్వాన్ని అంబేడ్కర్ కోరుకున్నారన్నారు. కార్యక్రమంలో వేల్పుల రాజ్‌కుమార్, కె.ప్రభాకర్, ఎమ్.వై.దాస్, దామాల కిషోర్, గోరంట్ల దర్శన్, నల్లపు శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై విత్తనాలు ఇవ్వాలి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: రబీలో రైతులకు అవసరమైన విత్తనాలను ప్రభుత్వం రాయితీపై ఇవ్వాలని మాగల్లు గ్రామానికి చెందిన ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మాచారపు రామకోటేశ్వరరావు కోరారు. ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలు తుపాన్‌కు దెబ్బతిన్నాయని, రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం రాలేదని తెలిపారు. ఈ పరిస్థితిలో రబీలో రైతులకు అవసరమైన విత్తనాలు లావు, సన్నరకాల వరి, మొక్కజొన్న, చిరుధాన్యాల విత్తనాలను రాయితీపై ఇవ్వాలని ఒక ప్రకటనలో కోరారు. ముఖ్యమంత్రి స్పందించి పెట్టుబడి సాయం ఇవ్వాలని, ధాన్యం లాగే ఇతర పంట ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు.

హిందూ సమ్మేళనం జయప్రదం చేయాలి

మైలవరం, న్యూస్‌టుడే: మైలవరంలో వచ్చే నెల 3న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని హిందూ ధర్మప్రచార మండలి సభ్యుడు వి.బాలాజీ ప్రసాద్ పేర్కొన్నారు. సమ్మేళనంలో భాగంగా గురువారం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. వివిధ భజన సమాజాలు, కుల సంఘాలు, లయన్స్ క్లబ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో వెంకటనారాయణ, వెంకటేశ్వరరావు, ఈశ్వర్, మణి, శ్రీను, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కంచికచర్ల, న్యూస్‌టుడే: కంచికచర్ల శ్రీవెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం వార్షికోత్సవం సందర్భంగా కంచికచర్లలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో నందిగామ ఐకాన్ కేర్ ఆసుపత్రి వైద్యులు రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

వత్సవాయి స్టేషన్ ఆకస్మిక తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న డీసీపీ లక్ష్మీనారాయణ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ డీసీపీ బి.లక్ష్మీనారాయణ గురువారం జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో పోలీస్ స్టేషన్ సిబ్బంది సమస్యల గురించి స్వయంగా చర్చించారు. అనంతరం స్టేషన్‌లో వివిధ రికార్డులు పరిశీలించారు. మండలంలోని గ్రామాల గురించి ఎస్సైను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఏసీపీ తిలక్, జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు, వత్సవాయి ఎస్సై ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నందిగామ: సందేశమిస్తున్న విజయ్‌కుమార్, సురేష్

విలియంపేట చర్చిలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

చందర్లపాడు: సీఎస్ఐ చర్చిలో కొవ్వొత్తి వెలిగిస్తున్న సంఘ పెద్దలు, పాస్టర్

కేకు కోస్తున్న సంఘకాపరి మరియన్న, తిరుపతయ్య తదితరులు

వీరులపాడు: పొన్నవరం చర్చిలో..

కొణతమాత్మకూరులో చీరల పంపిణీ

ప్రార్థనలకు హాజరైన సంఘస్థులు

న్యూస్‌టుడే బృందం: నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో గురువారం క్రిస్మస్ పండగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థన మందిరాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. సంఘకాపరులు దైవ సందేశం ఇచ్చారు.

అమ్మో..ఆ దారులు

ప్రాణాంతకంగా కంకర, ఇసుక టిప్పర్లు

కంచికచర్ల, న్యూస్‌టుడే

కంచికచర్ల, వీరులపాడు మండలాల్లోని పలు రహదారులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. అక్రమ సంపాదనపై అత్యాశతో టిప్పరు యజమానులు, గుత్తేదారులు పరిమితికి మించి సాగిస్తున్న కంకర, ఇసుక రవాణాతో ఈ మార్గాలు వాహనదారుల పాలిట ప్రాణాంతకంగా మారాయి.

కంచికచర్ల మండలంలోని దొనబండ క్రషర్స్ నుంచి నిత్యం వందలాది టిప్పర్లతో కంకర ఇతర ప్రాంతాలకు రవాణా అవుతోంది. తెలంగాణ ప్రాంతంలోని పలు ప్రాంతాలకు కంకర కంచికచర్ల నుంచి వీరులపాడు మండలం మీదుగా వెళుతోంది. కంకర రవాణాదారులు తమ టిప్పర్లలో పరిమితికి మించి లోడు చేస్తున్నారు. టిప్పరుకు అదనంగా 20 టన్నులపైనే రవాణా చేస్తున్నారు. దీంతో రహదారుల మలుపుల వద్ద కంకర కుప్పలుగా పడుతూ ద్విచక్ర వాహనచోదకులకు ప్రమాదకరంగా మారింది.

వీరులపాడు మండలం జగన్నాథపురం వద్ద రహదారి మలుపులో ప్రమాదకరంగా కంకర

పట్టించుకోరే..! ఇంత జరుగుతున్నా..సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనలు మీరుతున్నారంటూ చిన్న వాహనదారులపై హడావుడి చేసే రవాణా, పోలీసు, రెవెన్యూ, గనుల శాఖల అధికారులు. ఈ విషయంలో అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడానికి భారీగా అందుతున్న ముడుపులే కారణమంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అదనపు లోడుతో..

కంచికచర్ల మండలంలోని ఇసుక రీచ్‌ల నుంచి జిల్లాలోని పలు ప్రాంతాలకు, తెలంగాణకు ఇసుక రవాణా జోరుగా సాగుతోంది. ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్న కొంత మంది అక్రమ సంపాదనపై మోజుతో టిప్పర్లలో అనుమతి ఇచ్చిన దాని కన్నా అదనంగా రవాణా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అదనపు లోడుతో వెళ్లే టిప్పర్ల నుంచి ఇసుక జాతీయ రహదారిపై జారిపడుతోంది. ఇది ప్రమాదాలకు కారణమవుతోంది.

చేలల్లోనే పత్తి పంట వదిలేసి...

కంచికచర్ల వద్ద ఇలా..

నందిగామ డివిజన్‌లోని పత్తి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అధిక వర్షాలతో తగ్గిన దిగుబడులు, పెరిగిన చీడపీడలతో రెట్టింపైన పెట్టుబడుల నడుమ రైతు చివరకు పత్తి తీయించలేక, చేలోనే వదిలేయలేక సతమతమవుతున్నాడు. పత్తి తీతకు సకాలంలో కూలీలు దొరకక.. దొరికినా తీసిన పత్తి కూలీల ఖర్చుకు కూడా సరిపోయే పరిస్థితి లేకపోవడంతో రైతులు పంటను చేలల్లోనే వదిలేస్తున్నారు. దీంతో డివిజన్ పరిధిలో పలు చోట్ల పత్తి చేలల్లోనే కనిపిస్తూ రైతు దీన స్థితిని తెలియజేస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోకపోతే సాగు కష్టమని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - **కంచికచర్ల, న్యూస్‌టుడే**

కమ్మేస్తున్న పొగ మంచు

గత వారం రోజులుగా పెరుగుతున్న చలి తీవ్రతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చలి తీవ్రతతోపాటు దట్టమైన పొగ మంచు రహదారులను కమ్మేస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. పెరిగిన చలి తీవ్రతకు పలువురు గొంతు నొప్పి, జలుబు, జ్వరాలతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. - **కంచికచర్ల, న్యూస్‌టుడే**

నిరుపయోగం.. వ్యర్థాల నిర్వహణ కేంద్రం

రామిరెడ్డిపల్లిలో కేంద్రం దుస్థితి

మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో నిర్మించిన వ్యర్థాల నిర్వహణ కేంద్రం నిరుపయోగంగా మారింది. గ్రామానికి దూరంగా కొండవద్ద ఇందుకు సంబంధించిన షెడ్డు నిర్మించారు. వ్యర్థాల నిర్వహణకు ఇది ఉపయోగపడడం లేదు. దీని ఎదురుగా మద్యం దుకాణం ఉంది. దీంతో ఇది మందుబాబులకు అడ్డాగా మారింది. మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు, నీటి ప్యాకెట్లు తీసుకొచ్చి ఇందులోనే తాగుతున్నారు. ప్లాస్టిక్ గ్లాసులను అక్కడే పడేస్తున్నారు. తడి, పొడి చెత్తను విభజించాల్సిన షెడ్డులోనే ప్లాస్టిక్ గ్లాసులు పడేస్తున్నా పంచాయతీ పట్టించుకోని పరిస్థితి. ఈ షెడ్డును వినియోగంలోకి తెచ్చేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- **నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే**

కారు ఢీకొని మహిళ దుర్మరణం

గోపాలపురం (ఎ.కొండూరు), న్యూస్‌టుడే : మండలంలోని గోపాలపురం వద్ద గురువారం రహదారి ప్రమాదంలో గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ భూక్యా శ్రీకమల (38) దుర్మరణం చెందింది. ఎస్సై జి.మహాలక్ష్మణుడు వివరాల మేరకు.. ఉదయం చిక్కుడు తోటలో కాయలు కోసి శ్రీకమల ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా కారు ఆమెను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. భర్త శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారును పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు.

మర్యాదపూర్వక కలయిక

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మాజీ రాజ్యసభ సభ్యుడు, అడిషనల్ సొలిసిటర్ జనరల్ కనకమేడల రవీంద్రబాబును విజయవాడలోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, నోముల రఘు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు.

తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా అప్సర్

కొండపల్లి: కొండపల్లికి చెందిన మైనార్టీ నాయకుడు అప్సర్‌కు తెదేపా జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి పదవి దక్కింది. ఆయన పురపాలిక కో- ఆప్షన్ సభ్యుడి పదవి ఆశించగా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పోటీ నుంచి విరమించుకున్నారు. సమర్థంగా బాధ్యతలు నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అమరేంద్ర ప్రసాద్ సేవలు ఎనలేనివి

విస్సన్నపేట, న్యూస్‌టుడే : తెదేపా సీనియర్ నాయకుడు, విస్సన్నపేట కాకతీయ కమ్మ సేవాసమితి మాజీ అధ్యక్షుడు, ఉమ్మడి కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ పాలక మండలి సభ్యుడు వీరమాచినేని అమరేంద్ర ప్రసాద్ విగ్రహావిష్కరణ స్థానిక కాకతీయ కమ్మ కల్యాణ మండపంలో తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు తొండెపు దశరథ జనార్దన్ చేతుల మీదుగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి కూటమి పార్టీల నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో టీడీ జనార్దన్ మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్‌గా తనతో పాటు మిత్రుడు ప్రసాద్‌రావు కలిసి పని చేశారని వెల్లడించారు. ఈ ప్రాంత రైతాంగానికి బ్యాంకు రుణాలు ఇప్పించారని.. ఆయన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. తిరువూరు నియోజకవర్గం తెదేపా యువ నాయకుడు, ప్రవాసాంధ్రుడు వల్లభనేని గిరిబాబు వితరణతో ఉన్నత చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించారు. తెదేపా మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావు, సీనియర్ నాయకులు ఎన్‌టీ వెంకటేశ్వరరావు, డాబా శ్రీను, బుడ్డయ్య, కవులూరి రాజా, ఆకుల రాధా కృష్ణ, నాగమణి, కాకతీయ కమ్మ సేవా సమితి అధ్యక్షుడు చలసాని వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

3lన నిబంధనలు పాటించాల్సిందే



మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ సురేష్

గొల్లపూడి, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం దుకాణాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ సురేష్ పేర్కొన్నారు. మద్యం దుకాణాల నిర్వాహకులతో గొల్లపూడిలోని మైలురాయి సెంటర్ వద్ద ఉన్న కార్యాలయంలో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ డిసెంబరు 31న రాత్రి మద్యం దుకాణాల వద్ద మద్యం తాగేందుకు అనుమతించవద్దని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగి.. అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.

పాఠశాలకు సామగ్రి వితరణ

మైలవరం: మండలంలోని చంద్రాల ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు ఐడీబీఐ నూజివీడు శాఖ ద్వారా సామగ్రి వితరణగా అందజేశారు. రూ.70 వేలతో బీరువా, బల్ల, కుర్చీలను బుధవారం అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో నూజివీడు, చంద్రాల బ్రాంచి మేనేజర్లు విజయ్ ప్రదీప్, బంగారుబాబు, విశ్రాంత ఉపాధ్యాయుడు పి.గోపాల్, సుధాకర్, సీఆర్‌పీ జమలయ్య పాల్గొన్నారు.

చింతలనర్వలో నేత్రదానం

చింతలనర్వ (గంపలగూడెం) : మండలంలోని చింతలనర్వకు చెందిన యనమద్ది పూర్ణయ్య (89) గురువారం మృతి చెందారు. ఆయన నేత్రాలను కుమారులు నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు ఖమ్మం నేత్ర నిధి ఆసుపత్రికి దానం చేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధి జి.కృష్ణారెడ్డి చొరవతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు. నిపుణులు చింతలనర్వ వచ్చి పూర్ణయ్య కళ్లలోని కార్నియా తీసుకెళ్లారు. ఆయన మృతదేహాన్ని నియోజకవర్గంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళి అర్పించారు.

కోలుకున్న పిల్లలు

నందిగామ: స్థానిక ముక్కపాటినగర్‌కు చెందిన పిల్లలు ఏరియా వైద్యశాలలో చికిత్స అనంతరం కోలుకున్నారు. స్థానిక రైతుపేట డౌన్ నేపాళం చెట్టు కాయలు తినడంతో మహిళతోసహా ఎనిమిది మంది పిల్లలు అస్వస్థతకు గురైన విషయం విదితమే. వీరందరికీ వైద్యులు పూర్తిస్థాయిలో వైద్యం అందించారు. గురువారం అందరూ ఆరోగ్యంగా ఉండడంతో వైద్యులు వారిని ఇంటికి పంపించారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు దగ్గరుండి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మంగొల్లు గ్రామానికి చెందిన కోట ఉదయ్‌చరణ్, కొంగర జగన్‌లు ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పనుల నిమిత్తం గౌరవరం వస్తున్నారు. అదే సమయంలో గౌరవరం సమీపంలో ద్విచక్ర వాహనంపై నుంచి జగన్ జారి పడడంతో గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో క్షతగాత్రుడిని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేయలేదని తెలిపారు.

మట్టి అక్రమంగా తరలిస్తున్న లారీలపై కేసు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మద్దులపర్వ నుంచి మైలవరం మండలంలోని గణపవరంలో ఇటుక బట్టీలకు అక్రమంగా ఐదు లారీల్లో మట్టి తరలిస్తుండగా రెడ్డిగూడెం ఎస్సై ఎస్.శ్రీను, సిబ్బంది బుధవారం గుర్తించారు. లారీలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తమకు అనుమతులు ఉన్నాయని లారీ యజమానులు ముందు చెప్పగా చూపించాలని కోరారు. వారు చూపించక పోవడంతో కేసు నమోదు చేశారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

27న అయ్యప్ప మండల పూజ

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆంజనేయవాగు సెంటర్‌లోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలోని అయ్యప్పస్వామి సన్నిధిలో ఈనెల 27న సాయంత్రం 6 గంటలకు మండల పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈవో వై.సీతారామయ్య తెలిపారు. ఆలయ ఛైర్మన్ నందిపాటి నాగవెంకట శ్రీనివాసరావు పర్యవేక్షణలో అర్చకుడు విన్నకోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. అయ్యప్పలు, శివస్వాములు, భక్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కనకమేడలకు అభినందన

రవీంద్రకుమార్‌ను సత్కరిస్తున్న విద్యాసాగర్

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వ అదనపు సొలిసిటర్ జనరల్‌గా(ఏఎస్‌జీ) నియమితులైన సీనియర్ న్యాయవాది, రాజ్యసభ మాజీ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్‌కు ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అభినందనలు తెలిపారు. గురువారం లబ్బీపేటలోని తన నివాసంలో కనకమేడలను కలిసి సత్కరించారు. విద్యాసాగర్ మాట్లాడుతూ రవీంద్రకుమార్ నియామకం కేవలం తెలుగు ప్రజలతో పాటు దక్షిణ భారతదేశానికి లభించిన గౌరవం అని పేర్కొన్నారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర కోశాధికారి భారతి ప్రసాద్, మాజీ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయుడు, పశ్చిమ కృష్ణా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సత్యనారాయణ, రెడ్డి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

● బ్రాహ్మణవీధి మినరల్ వాటర్‌ట్యాంక్ కూడలిలో రోడ్డుపై చెత్త ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్త తీయించారు. ● భవానీపురం శివాలయం వీధిలో పార్కు పక్కన ఉన్న మురుగు కాలువలో పూడిక పేరుకుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? సొరంగమార్గం వద్ద గంగానమ్మ ఆలయం పక్క కాలువలో పూడిక పేరుకుంది. **- రాజ్యలక్ష్మి, స్థానికురాలు**

✔ పూడిక తీయిస్తాం. **- నరసింహారావు, స్థానిక శానిటరీ అధికారి**

? పాతరాజరాజేశ్వరీపేట కంసాలిపేట ప్రాంతంలో రంగు మారిన మంచినీరు సరఫరా అవుతోంది. **- కన్నారావు, స్థానికుడు**

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- రామకృష్ణ, మంచినీటి విభాగం, ఏఈ** – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

హిందూ సమ్మేళనం జయప్రదానికి సమావేశం

మైలవరం, న్యూస్‌టుడే: మైలవరంలో వచ్చే నెల 3న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని హిందూ ధర్మప్రచార మండలి సభ్యుడు వి.బాలాజీ ప్రసాద్ పేర్కొన్నారు. సమ్మేళనంలో భాగంగా గురువారం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. వివిధ భజన సమాజాలు, కుల సంఘాలు, లయన్స్ క్లబ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో వెంకటనారాయణ, వెంకటేశ్వరరావు, ఈశ్వర్, మణి, శ్రీను, సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లే.. మరుగుదొడ్లుగా మారాయ్!

పలుచోట్ల బహిరంగంగా మూత్ర విసర్జన

చిట్టినగర్, న్యూస్‌టుడే

'బహిరంగంగా మల, మూత్ర విసర్జన చేయకూడదు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి.. ఆరోగ్యమే మహాభాగ్యం' అని పలు సందర్భాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతుంటారు. కానీ ఆచరణలో మాత్రం వాటిపై దృష్టి పెట్టడం లేదు. ఎక్కడబడితే అక్కడ బహిరంగంగా మూత్ర విసర్జన చేస్తున్నా పట్టించుకునే వారే లేరు. కొన్ని చోట్ల పరిసరాలు అధ్వానంగా ఉంటున్నాయి. ప్రజలతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు అమలు చేస్తే 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' సాధ్యమవుతుందని పలువురు పర్యావరణ ప్రేమికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ముక్కు మూసుకొని వస్తున్న మహిళలు

సాయిరాం థియేటర్ సెంటర్‌లో..

46వ డివిజన్‌కు ప్రధాన కూడలి. నిత్యం జన సంచారం ఉండే ప్రాంతం. బస్‌స్టాప్ కూడా అక్కడే ఉంది. వివిధ పనులపై నగరంలోకి వెళ్లేందుకు ఆ కూడలికి జనం వస్తారు. అక్కడ ఉన్న 4 థియేటర్లకు కనీసం రోజు సుమారు 1200 మంది తగ్గకుండా వస్తుంటారు. వీరే కాకుండా మరికొందరు వ్యక్తిగత పనుల నిమిత్తం వస్తుంటారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడ కూడా మరుగుదొడ్లు లేవు.. దీంతో బహిరంగంగానే మూత్ర విసర్జన చేస్తున్నారు.

● సౌమ్య థియేటర్‌కు ఆనుకుని రాజీవ్‌శర్మనగర్‌లో సుమారు 800 కుటుంబాలకు పైగా ఉన్నాయి. వారంతా సాయిరాం థియేటర్ సెంటర్‌కు రావాలంటే ద్విచక్రవాహనాలపై గానీ, నడక ద్వారా రావాల్సిందే. మహిళలు, యువతులు వస్తున్నా ఆ రోడ్డులో బహిరంగంగా మూత్ర విసర్జన చేయడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మేయర్ దృష్టి సారించాలి

ఆ ప్రాంతం మేయర్‌గా ఉన్న రాయన భాగ్యలక్ష్మి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎన్నికల్లో మోడల్ డివిజన్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పారు. సాయిరాం సెంటర్‌లో కనీసం మరుగుదొడ్లు కూడా నిర్మించలేదు. స్థలాభావం వల్ల అవకాశం లేదని చెబుతున్నారు. ప్రజల ఇబ్బందులపై మేయర్ దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

తెదేపా జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శిగా అప్సర్

కొండపల్లి, న్యూస్‌టుడే : కొండపల్లికి చెందిన మైనార్టీ నాయకుడు అప్సర్‌కు తెదేపా జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి పదవి దక్కింది. ఆయన పురపాలిక కో- ఆప్షన్ సభ్యుడి పదవి ఆశించగా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పోటీ నుంచి విరమించుకున్నారు. సమర్థంగా బాధ్యతలు నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.

31న రాత్రి నిబంధనలు పాటించాల్సిందే

మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ సురేష్

గొల్లపూడి: నూతన సంవత్సరం సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం దుకాణాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ సురేష్ పేర్కొన్నారు. మద్యం దుకాణాల నిర్వాహకులతో గొల్లపూడిలోని మైలవరం సెంటర్ వద్ద ఉన్న కార్యాలయంలో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ డిసెంబరు 31న రాత్రి మద్యం దుకాణాల వద్ద మద్యం తాగేందుకు అనుమతించవద్దని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని, మద్యం దుకాణాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగి.. అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.

భవానీపురం నుంచి అమరావతికి బయలుదేరుతున్న నాయకులు

చిట్టినగర్‌లో..

బూత్ స్థాయిలో పార్టీ పటిష్ఠతకు కృషి

తెదేపా రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌తో తెదేపా నాయకులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: తెదేపాను బూత్‌స్థాయి నుంచే పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తామని, పార్టీకి బూత్ స్థాయిలో కార్యకర్తల బలమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన 55, 56వ డివిజన్‌ల్లో పర్యటించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి ధనేకుల వెంకట సుబ్బారావు సారథ్యంలో క్లస్టర్ తెదేపా నాయకులతో మాట్లాడారు. డివిజన్ల అభివృద్ధి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్‌సుందర్, వెంకటహరికృష్ణ, రియాజ్, పద్మాకర్, లక్ష్మీ, రసూల్, బడేషా తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్‌కు మరమ్మతులు

లంబాడీపేట, ఎస్‌డీఏ పర్వివీధిలో తాగునీటి పైపులైను లీకై రక్షిత నీరు వృథా పోతున్న నేపథ్యంలో ఈనెల 23న 'ఈనాడు' విజయవాడ పశ్చిమ 'పేజీలో 'పైపులైను లీక తాగునీరు వృథా' అనే చిత్ర కథనం ప్రచురితమైంది. లీకవుతున్న పైపులైనుకు మరమ్మతులు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

రాకపోకలు సులభం

చిట్టినగర్ నుంచి ప్రైజర్‌పేట రహదారి గోతులమయంగా మారడంతో మరమ్మతులు చేపట్టారు. ఈ రహదారిలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. గోతుల వల్ల ప్రమాదాలకు తావిస్తున్న నేపథ్యంలో మరమ్మతులు చేపట్టారు. పైగా ఆ రోడ్డులో తెలుగు బాప్టిస్టు చర్చి ఉంది. క్రిస్మస్ పండగ కావడంతో క్రైస్తవ సోదరులతో రద్దీగా ఉంటుంది. రోడ్డుకు మరమ్మతులు చేయడంతో వాహనచోదకులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అజాత శత్రువు మాజీ ప్రధాని వాజ్‌పేయీ

సామారంగం చౌక్‌లో వాజ్‌పేయీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చిట్టినగర్, భవానీపురం, విద్యాధరపురం, న్యూస్‌టుడే: రాజకీయాల్లో అజాత శత్రువు అటల్ బిహారీ వాజ్‌పేయీ అని మాజీ కార్పొరేటర్ ఉత్తమ్ భండారి పేర్కొన్నారు. వాజ్‌పేయీ జయంతి పురస్కరించుకుని పాతబస్తీలోని సామారంగం చౌక్‌లో ఆయన చిత్రపటానికి పలువురు కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మువ్వల సుబ్బయ్య, పొట్టి శ్రీహరి, పీయూష్ దేశాయ్, పోతిన ఉమ్మరయ్య, అల్లాడి మురళి, సుబ్బారావు పాల్గొన్నారు. ★ 48వ డివిజన్ చిట్టినగర్ కూడలిలో భాజపా చిట్టినగర్ మండల అధ్యక్షుడు దేవిన హరిప్రసాద్ ఆధ్వర్యంలో వాజ్‌పేయీ జయంతి నిర్వహించారు. భాజపా నాయకుడు పోతిన బేసుకులేశ్వరుడు మాట్లాడుతూ.. దేశానికి వాజ్‌పేయీ అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం పేదలకు పండ్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. నాయకులు జేజీబాబు, ప్రవీణ్‌కుమార్, ఉప్పాడి రాము, రామారావు పాల్గొన్నారు. ★ భవానీపురం హెచ్‌బీకాలనీలో వాజ్‌పేయీ ఉద్యానంలో ఉన్న విగ్రహానికి పూల మాల వేసి నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం అమరావతిలో మాజీ ప్రధాని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. రామయ్య, శివశర్మ, శ్రీనివాస్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వేధిస్తున్న భర్తపై కేసు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం మానవ మందిరంరోడ్డులో ఎం.కల్యాణి, వెంకటేష్ దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి తొమ్మిదేళ్ల కిందట వివాహమైంది. వెంకటేష్ మెడికల్ రిప్రజంటేటివ్‌గా పని చేస్తున్నారు. మద్యానికి బానిసై కొన్నాళ్లుగా భార్యను వేధిస్తున్నాడు. ఈనెల 14న మద్యం తాగి భార్యపై దాడి చేశాడు. దీంతో విసిగిపోయిన కల్యాణి పోలీసులను ఆశ్రయించగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినిమాలు

● **శంబాల, ఛాంపియన్, ఈషా:** జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా ప్రీమియర్స్(గవర్నర్‌పేట), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ● **అఖండ-2:** జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా ప్రీమియర్స్(గవర్నర్‌పేట), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ● **వృషభ, దండోరా:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ● **బ్యాడ్ గర్ల్స్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు). ● **అఖండ-2:** అలంకార్, శైలజ. ● **శంబాల:** జయరామ్. – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

నాడు.. నేడు పునాదులే..

తుప్పు పట్టిన ఇనుప చువ్వలు

భవానీపురం, న్యూస్‌టుడే: జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలోని గృహాలు పునాదులకే పరిమితం అవుతున్నాయి. గత కొన్నేళ్లుగా కొన్ని గృహాల నిర్మాణం ముందుకు సాగని పరిస్థితి. విజయవాడలోని పేదలకు నివాసాలను కేటాయించాలనే ఉద్దేశంతో జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో గత యూపీయే ప్రభుత్వ హయాంలో జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకం కింద నివాసాల నిర్మాణాలు ప్రారంభించారు. నగరంలోని కాల్వ గట్లు, రహదారులను ఆక్రమించి నివాసం ఉంటున్న వారికి, కరకట్టల వెంట తదితర ప్రాంతాల్లోని ప్రజలకు ఆ గృహాలను కేటాయించారు. విజయవాడ నగరంలో ఇల్లు లేక అద్దె ఇళ్లలో కాలం వెళ్లదీస్తున్న కుటుంబాలు అనేకం ఉన్నాయి. అద్దెల భారం మోయలేక, సొంత ఇల్లు లేక వారంతా మదనపడుతున్నారు.

కలగని మోక్షం..: కొన్ని గృహాల నిర్మాణం పూర్తయ్యాయి. గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల హయాంలో ఏ ఒక్క గృహాన్ని కేటాయించలేదు. దీంతో ఆకతాయిలు, బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లకు గృహాలు వేదికగా మారాయి. పగలు, రాత్రి తేడా లేకుండా అసాంఘిక శక్తులు గృహాల వద్దకు చేరి గొడవలకు దిగుతున్నారు. అడపాదడపా పోలీసులు వస్తున్నా పరిస్థితిలో ఏమాత్రం మార్పు ఉండడం లేదు. పట్టించుకోకపోవటంతో గృహాల వద్ద పిచ్చి మొక్కలు మొలిచి అధ్వానంగా మారాయి. కొందరు ఆకతాయిలు అక్కడికి చేరి గృహాలను పాడు చేస్తున్నారు. గృహాల కిటికీ అద్దాలను పగలగొట్టి.. మరుగుదొడ్ల తలుపులు పీకేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

పూర్తయిన గృహాలు:	800పైగానే
అసంపూర్తిగా:	400
పునాదుల స్థాయిలో ఉన్న గృహాలు...	400

ఆ రోడ్డంతా గోతులే

చిట్టినగర్ సొరంగం మార్గంలోని పాత విజయశాంతి కాన్వెంట్, టేనర్‌పేట అడ్డరోడ్డు నుంచి లంబాడీపేట వసతి గృహం వరకు దాదాపు కిలో మీటరు దూరంలో రోడ్డంతా గోతులమయంగా మారింది. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వాహనచోదకులు, బాటసారులు వాపోతున్నారు. ఆంజనేయ స్వామి గుడి వద్ద, నందిపాటి జీవరత్నం వీధి వెంకట దుర్గ శారీస్, టైలరింగ్ షాపు వద్ద పంపింగ్ బూస్టర్, పీర్‌సాహెబ్ వీధి, ఉప్పు వెంకటనారాయణవీధి తదితర వీధుల్లో గోతుల వల్ల అవస్థలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో మరింత ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గోతులకు మరమ్మతులు చేయాలని ఆయా ప్రాంతవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

బ్లేడ్ బ్యాచ్‌ల ఆగడాలు.. భయాందోళనలు

ఖుద్దూస్‌నగర్ వైపు వెళ్లే రహదారి

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఖుద్దూస్‌నగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే రహదారి బ్లేడ్, గంజాయి బ్యాచ్‌కు అడ్డాగా మారింది. ఈ రహదారి మీదుగా నిత్యం పెద్ద సంఖ్యలో రైల్వే ఉద్యోగులు, పరిసర ప్రాంత వాసులు రాకపోకలు సాగిస్తుంటారు. రైల్వేస్టేషన్ నుంచి డీజిల్ లోకోషెడ్డు, ఖుద్దూస్‌నగర్, కేదారేశ్వరపేట, అయోధ్యనగర్‌కు ఇదే రహదారిని వినియోగించుకుంటారు. అయితే రాత్రి సమయాల్లో ఈ రహదారిపై ప్రయాణించాలంటే భయపడుతున్నారు. ముఖ్యంగా రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము 3 వరకు నిర్మానుష్యంగా ఉంటుంది. గతంలో ఇక్కడ దాడులు జరిగిన సంఘటనలు ఉన్నాయి. రైల్వే పోలీసులు ఈ ప్రాంతంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని రైల్వే ఉద్యోగులు కోరుతున్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

భవానీపురం, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసై.. మహిళ మెడలోని గొలుసును లాక్కుని వెళ్లిన యువకుడిని భవానీపురం పోలీసులు పట్టుకున్నారు. విద్యాధరపురం చెరువుసెంటర్ వద్ద పి.శ్రీదేవి నివాసం ఉంటున్నారు. రోజు ఉదయం వాకింగ్ చేస్తుంటారు. ఈనెల 24న ఉదయం ఆమె వాకింగ్‌కు వెళ్తుండగా.. లేబర్‌కాలనీలో నివాసం ఉండే గుణాపు సాయి రంగా(30) ద్విచక్రవాహనంపై వచ్చి ఆమె మెడలోని ఐదు కాసుల గొలుసును లాక్కుని పారిపోయాడు. దీంతో ఆమె పోలీసులకు సమాచారం అందించగా.. వారు సీసీ కెమెరాలను పరిశీలించారు. సాయిరంగా దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించి గురువారం ఊర్మిళానగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకున్నట్లు సీఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేశామని చెప్పారు.

వాడవాడలా క్రిస్మస్ శోభ

పెజ్జోనిపేట: ఆర్సీఎం చర్చిలో..

దీపాల వెలుగులో తెలుగు బాప్టిస్టు చర్చి

చిట్టినగర్, భవానీపురం, పెజ్జోనిపేట, విద్యాధరపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో క్రిస్మస్ పండగ వాతావరణం సందడి సందడిగా నెలకొంది. ప్రైజర్‌పేటలోని 95 ఏళ్ల చరిత్ర కలిగిన తెలుగు బాప్టిస్టు చర్చి విద్యుత్తు దీపాలతో శోభిల్లుతుంది. పలు చోట్ల ఏర్పాటు చేసిన స్టార్స్‌తో వీధులన్నీ కళకళలాడుతున్నాయి. ◆ భవానీపురం ఆర్టీసీ వర్క్ షాపురోడ్డులోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకులు కేకు కోశారు.◆ 41వ డివిజన్ హరిజనవాడలోని చర్చిలో జోసెఫ్ ప్రార్థనలు చేశారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు. ◆ పాతబస్తీలోని సెయింట్ పాల్స్ సెంటనరీ చర్చి, ఆర్సీఎం చర్చి, కుమ్మరిపాలెం సెంటర్‌లోని షాలేమ్ మినిస్ట్రీస్ చర్చి, కబేళా సెంటర్‌లోని ఫిలదెల్ఫియా చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ◆ పెజ్జోనిపేట, బాప్టిస్ట్‌పాలెం, ఖుద్దూస్‌నగర్, కేదారేశ్వరపేట, అయోధ్యనగర్ తదితర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది.

41వ డివిజన్ హరిజనవాడలో..

సాయి అరుణా పాఠశాలలో చిన్నారుల నృత్యం

కబేళా సెంటరులో..

భవానీపురంలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో కేకు కోస్తున్న నాయకులు

కాసులిచ్చుకో.. కొనసాగించుకో!

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరపాలక సంస్థ పాలకపక్షం అవినీతి, అక్రమాలపై విమర్శలు చెలరేగుతుండగా, ఈ నెలలో ఉద్యోగ విరమణ చేస్తున్న ఓ వైద్యాధికారిని ఒప్పంద పద్ధతిపై కొనసాగించేలా తీర్మానించడంపై ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంలో కాసులు చేతులు మారినట్లు ప్రచారం సాగుతోంది.

✪ ప్రజారోగ్య విభాగంలో సహాయ వైద్య అధికారుల పోస్టులు రెండు ఉన్నాయి. పాలనా సౌలభ్యం పేరుతో అదనంగా ఇద్దరు ఆయుర్వేదిక్ మెడికల్ అధికారులను సహాయ వైద్య అధికారులు (ఏఎంవోహెచ్)గా కొనసాగిస్తున్నారు. అందులో ఇద్దరు ఉద్యోగ విరమణ చేశారు.

✪ ప్రస్తుతం ఆయుర్వేదిక్ వైద్య అధికారి సీహెచ్.బాబూశ్రీనివాసన్ సహాయ వైద్య అధికారిగా అదనపు బాధ్యతల్లో ఉన్నారు. ఈ నెల 31న అతను ఉద్యోగ విరమణ చేయనుండగా, ఓ ముఖ్య ప్రజాప్రతినిధి అండతో తిరిగి కొనసాగేలా గత నెలలో సభ్యులు తీర్మానించారు. ✪ నెలకు గౌరవ వేతనంగా రూ.37,100 చొప్పున ఏడాదికి రూ.4,45,200 చెల్లించేందుకు నిర్ణయించారు. ఆ తీర్మానాన్ని అకౌంట్సు అధికారి(ఏవో)కి పంపగా, ప్రభుత్వ ఉత్తర్వులు లేనిదే నిధుల మంజూరు కుదరదని అభ్యంతరం తెలిపారు. ✪ వాస్తవాలపై ప్రజారోగ్య, అకౌంట్సు అధికారులను పిలిచి కమిషనర్ మాట్లాడగా, ఉద్యోగ విరమణ చేసిన అధికారిని ఒప్పంద పద్ధతిపై కొనసాగింపునకు ప్రభుత్వ ఉత్తర్వులు తప్పనిసరని తేల్చారు. దాంతో ప్రతిపాదన ప్రవేశపెట్టిన అధికారులపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేయగా.. ముఖ్య ప్రజాప్రతినిధి ఒత్తిడితోనే పెట్టామంటూ వివరణ ఇచ్చుకున్నారు.

> కార్పొరేషన్లో 12 మంది ఆయుర్వేదిక్, ఇద్దరు యునానీ వైద్య అధికారులు ఒప్పంద పద్ధతిపై పని చేస్తున్నారు. పాలకపక్షం కాసులు దండుకుని వారిని కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

కన్సల్టెంట్‌గా తీసుకుంటున్నాం..

ముఖ్య అధికారి అభిప్రాయానికి అనువుగా నిర్ణయం తీసుకుంటాం. బాబూ శ్రీనివాసన్‌ను ఏఎంవోహెచ్‌గా కొనసాగించం. కన్సల్టెంట్‌గా తీసుకోవాలనుకుంటున్నాం. వేతనం చెల్లింపు అడ్డంకులు, ఆరోపణలపై నిబంధనలు పరిశీలించి పాటిస్తాం.

- కె.అర్జునరావు, చీఫ్ మెడికల్ అధికారి

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్‌టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

తెదేపా నియోజకవర్గ ఎస్టీ సెల్ కమిటీ నియామకం

శ్రీనివాస్ నాయక్

భవానీ

నసీమా

పద్మ

విజయవాడ వన్‌టౌన్, విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఎంపీ కేశినేని శివనాథ్ సారథ్యంలో నియోజకవర్గ ఎస్టీ సెల్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఎంపీ క్యాంపు కార్యాలయం గురువారం ప్రకటించింది. ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా తేజోనోత్ శ్రీనివాస్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఇట్టా భవానీలను నియమించినట్లు ప్రకటించారు. వీరితో పాటు మరో 16 మందితో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

◆ **తెలుగు మహిళల..** పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీని పాతబస్తీలోని ఎంపీ క్యాంపు కార్యాలయం అధికారులు గురువారం ప్రకటించారు. తెలుగు మహిళా అధ్యక్షురాలిగా షేక్ నసీమా, ప్రధాన కార్యదర్శిగా పితాని పద్మలతోపాటు మరో 16 మందితో కమిటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సారి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా ముస్లిం మహిళను నియమించారని తెదేపా ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ పతావుల్లా చెప్పారు.

లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలి

భవానీపురం, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను హరించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని బోయి సత్యబాబు పేర్కొన్నారు. భవానీపురం 40వ డివిజన్‌లోని పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక హక్కులను హరించే లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఉద్యోగ విరమణ ప్రయోజనాల కింద రూ.10 లక్షలు ఇవ్వాలని, నెలకు రూ.10 వేల పింఛను ఇవ్వాలని కోరారు. కార్మికుల హక్కుల రక్షణకు సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని, జనవరి 4న విశాఖపట్నానికి తరలి వెళ్లాలని పేర్కొన్నారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయవాడ మధ్య

27న అయ్యప్ప మండల పూజ

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆంజనేయవాగు సెంటర్‌లోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలోని అయ్యప్పస్వామి సన్నిధిలో ఈనెల 27న సాయంత్రం 6 గంటలకు మండల పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈవో వై.సీతారామయ్య తెలిపారు. ఆలయ ఛైర్మన్ నందిపాటి నాగవెంకట శ్రీనివాసరావు పర్యవేక్షణలో అర్చకుడు విన్నకోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. అయ్యప్పలు, శివస్వాములు, భక్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

బూత్ స్థాయిలో పార్టీ పటిష్ఠతకు కృషి

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: తెదేపాను బూత్‌స్థాయి నుంచే పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తామని, పార్టీకి బూత్ స్థాయిలో కార్యకర్తలే బలమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన 55, 56వ డివిజన్లలో పర్యటించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి ధనేకుల వెంకట సుబ్బారావు సారథ్యంలో క్లస్టర్ తెదేపా నాయకులతో మాట్లాడారు. డివిజన్ల అభివృద్ధి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్‌సుందర్, వెంకటహరికృష్ణ, రియాజ్, పద్మాకర్, లక్ష్మి, రసూల్, బడేషా తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి స్వాగతం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: అమరావతి పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం ఉదయం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, ఇతర అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి ఎంపీ సీఎం రమేష్, సీఎస్‌ఓ ధర్మేందర్‌తో కలిసి కేంద్ర మంత్రి అమరావతి వెళ్లారు.

ఆహ్లాదం తిరిగొచ్చింది..!

పార్కు ఆధునికీకరణ

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే

పేరు : ఏఎస్‌రాజు, శిష్లా రామలింగమూర్తి నగరపాలక సంస్థ పార్కు **డివిజన్ :** 33, **జనాభా :** 25వేల మంది
మొత్తం వ్యయం : రూ.70లక్షలు
సమీప ప్రాంతాలు : సత్యనారాయణపురం, ముత్యాలంపాడు

స్పందనకు వందనం

అసాంఘిక కార్యకలాపాలతో మూతపడిన పార్కు.. ఆధునికీకరణతో నేడు కొత్త హంగులతో చక్కని రూపుదిద్దుకుంది. సత్యనారాయణపురం, జీఎస్ రాజు రోడ్డు, మూడో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఈ పార్కు.. ఒకప్పుడు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా ఉండేది. దాన్ని మూసివేసి ఉంచడంతో.. చాలా ఏళ్లు బ్లేడ్, గంజాయి బ్యాచ్‌కు ఆవాసంగా మారింది. అటువైపుగా రాకపోకలు సాగించాలంటేనే ప్రజలు భయపడేవారు. రాత్రివేళ.. కొందరు మద్యం తాగేవారు. స్థానిక కార్పొరేటర్ శర్వాణిమూర్తి.. దీనిపై కౌన్సిల్‌లో ప్రతిపాదనలు చేశారు. ఆధునికీకరణకు నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. ప్రారంభించిన కొద్ది నెలలకే నిధులు చాలక పనులు నిలిచిపోయాయి. దీనిపై గతంలో 'ఈనాడు'లో వచ్చిన కథనాలకు అధికారులు స్పందించారు. కూటమి ప్రభుత్వం రావడంతో ఎమ్మెల్యే బొండా ఉమా ప్రత్యేక దృష్టిపెట్టి.. నిధులు మంజూరు చేయించారు. వాటితో పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎలాంటి పార్కు లేకపోవడంతో డివిజన్ ప్రజలు బీఆర్‌టీఎస్ రోడ్డు సమీపంలోని ఆంధ్రరత్న పార్కుకు వెళుతున్నారు. చాలా ఏళ్ల తర్వాత పార్కు వినియోగంలోకి రానుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 27వ తేదీ శనివారం ఉదయం ఎమ్మెల్యే ఉమా చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు.

మొక్కలతో ఏర్పాటు చేసిన లాన్..

ఓపెన్ జిమ్‌లో యంత్ర పరికరాలు

ఇసుకతో వాకింగ్ ట్రాక్..

నగరంలో అన్ని పార్కులు సిమెంటు, మట్టితో ఉండగా.. ఇక్కడ ఇసుకతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయించారు. చుట్టూ అత్యాధునిక విద్యుద్దీపాలు ఉన్నాయి. ప్రాంగణంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. పచ్చదనాన్ని ఆహ్లాదంగా తీర్చిదిద్దారు. పిల్లలు ఆడుకునేందుకు, పెద్దలు సేద తీరేలా అభివృద్ధి చేశారు.

కాసులిచ్చుకో.. కొనసాగించుకో!

నగరపాలక సంస్థ, పాయకాపురం

నగరపాలక సంస్థ పాలకపక్షం అవినీతి, అక్రమాలపై విమర్శలు చెలరేగుతుండగా, ఈ నెలలో ఉద్యోగ విరమణ చేస్తున్న ఓ వైద్యాధికారిని ఒప్పంద పద్ధతిపై కొనసాగించేలా తీర్మానించడంపై ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంలో కాసులు చేతులు మారినట్లు ప్రచారం సాగుతోంది.

✪ ప్రజారోగ్య విభాగంలో సహాయ వైద్య అధికారుల పోస్టులు రెండు ఉన్నాయి. పాలనా సౌలభ్యం పేరుతో అదనంగా ఇద్దరు ఆయుర్వేదిక్ మెడికల్ అధికారులను సహాయ వైద్య అధికారులు (ఏఎంవోహెచ్)గా కొనసాగిస్తున్నారు. అందులో ఇద్దరు ఉద్యోగ విరమణ చేశారు.

✪ ప్రస్తుతం ఆయుర్వేదిక్ వైద్య అధికారి సీహెచ్.బాబూశ్రీనివాసన్ సహాయ వైద్య అధికారిగా అదనపు బాధ్యతల్లో ఉన్నారు. ఈ నెల 31న అతను ఉద్యోగ విరమణ చేయనుండగా, ఓ ముఖ్య ప్రజాప్రతినిధి అండతో తిరిగి కొనసాగేలా గత నెలలో సభ్యులు తీర్మానించారు. ✪ నెలకు గౌరవ వేతనంగా రూ.37,100 చొప్పున ఏడాదికి రూ.4,45,200 చెల్లించేందుకు నిర్ణయించారు. ఆ తీర్మానాన్ని అకౌంట్సు అధికారి(ఏవో)కి పంపగా, ప్రభుత్వ ఉత్తర్వులు లేనిదే నిధుల మంజూరు కుదరదని అభ్యంతరం తెలిపారు. ✪ వాస్తవాలపై ప్రజారోగ్య, అకౌంట్సు అధికారులను పిలిచి కమిషనర్ మాట్లాడగా, ఉద్యోగ విరమణ చేసిన అధికారిని ఒప్పంద పద్ధతిపై కొనసాగింపునకు ప్రభుత్వ ఉత్తర్వులు తప్పనిసరని తేల్చారు. దాంతో ప్రతిపాదన ప్రవేశపెట్టిన అధికారులపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేయగా.. ముఖ్య ప్రజాప్రతినిధి ఒత్తిడితోనే పెట్టామంటూ వివరణ ఇచ్చుకున్నారు.

> కార్పొరేషన్లో 12 మంది ఆయుర్వేదిక్, ఇద్దరు యునానీ వైద్య అధికారులు ఒప్పంద పద్ధతిపై పని చేస్తున్నారు. పాలకపక్షం కాసులు దండుకుని వారిని కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

కన్సల్టెంట్‌గా తీసుకుంటున్నాం..

ముఖ్య అధికారి అభిప్రాయానికి అనువుగా నిర్ణయం తీసుకుంటాం. బాబూ శ్రీనివాసన్‌ను ఏఎంవోహెచ్‌గా కొనసాగించం. కన్సల్టెంట్‌గా తీసుకోవాలనుకుంటున్నాం. వేతనం చెల్లింపు అడ్డంకులు, ఆరోపణలపై నిబంధనలు పరిశీలించి పాటిస్తాం.
- కె.అర్జునరావు, చీఫ్ మెడికల్ అధికారి

క్రీస్తు మార్గం అనుసరణీయం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : నగరంలోని పలు చోట్ల క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాంబే కాలనీలో తెదేపా నాయకుడు బొండా సిద్ధార్థ పాల్గొన్ని కేకు కోశారు. విశ్వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. న్యూరాజరాజేశ్వరి పేటలోని వేడుకల్లో రాష్ట్ర నాగవంశ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు, సిద్ధార్థలు పాల్గొని పాస్టర్లను శాలువాతో సత్కరించారు. ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో 60వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి కంచి ధనశేఖర్, తెదేపా నాయకులు రామరాజు, షేక్ కబీర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొండా ఉమా

కేకు కోస్తున్న సిద్ధార్థ

గాంధీనగర్: క్రిస్మస్ పండగ సందర్భంగా చర్చిల్లో గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముత్యాలంపాడు, దుర్గాపురం, బావాజీపేట, శాంతినగర్, బసవతారకనగర్, అయోధ్యనగర్ తదితర ప్రాంతాల్లోని చర్చిల్లో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఫాదర్లు ఏసు క్రీస్తు సందేశాన్ని ఇచ్చారు. కులం, మతాలకతీతంగా ఎదుటి వారికి సేవలు అందించాలని సూచించారు. పండగ నేపథ్యంలో అన్ని కూడళ్లలో సందడి నెలకొంది. పెద్ద సంఖ్యలో యువత సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

★ దుర్గాపురం హూలీ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని సూచించారు. పాస్టర్ బెన్‌హామ్ మాట్లాడుతూ.. చర్చి అభివృద్ధితో పాటు సంఘస్థుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఉమా అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో దివి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ముత్యాలంపాడు చర్చిలో..

సత్యసాయి మందిరంలో..

సీతారాంపురం, న్యూస్‌టుడే : స్థానిక సీతారాంపురంలోని శ్రీసత్యసాయి సేవా సమితిలో గురువారం క్రిస్మస్ సందర్భంగా బాలవికాస్ విద్యార్థులు సందడి చేశారు. క్రీస్తు జననం వృత్తాంతాన్ని ప్రదర్శించారు. ఈ నాటిక భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. శాంతాక్లాజ్, క్రిస్మస్ తాతయ్య వేషధారణలో విద్యార్థులు.. ఆకట్టుకున్నారు. శ్రీసత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర సేవాదళ్ సమన్వయకర్త శ్యామ్‌ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు సాయి విశ్వనాథం, సమితి కన్వీనర్ ఎన్వీఎల్ నరసింహారావు, సమితి పదాధికారులు సుబ్బరత్నం, విజయలక్ష్మి, నారాయణరావు, తులసీరామ్, తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపురంలో.. బాలవికాస్ విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

పాయకాపురం, న్యూస్‌టుడే : స్థానిక శాంతినగర్, ఎన్టీఆర్ బొమ్మ కూడలిలో రోడ్డుపై చెత్త పేరుకుపోయింది. దీనిని తరలించడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై గురువారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు.. కార్మికులతో చెత్తను తరలించారు.

? అజిత్‌సింగ్‌నగర్ విహారి హోండా వెనుక వీధిలో రంగు మారిన మంచినీరు సరఫరా అవుతోంది. **- ప్రశాంతి, స్థానికురాలు** ✔ మంచి నీటి పరీక్షలు నిర్వహిస్తాం. **- సతీష్, ఏఈ, సర్కిల్-2** ? తోటవారి వీధి 13వ లైన్‌లో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదు. **- చాందిని, స్థానికురాలు** ✔ సిబ్బంది తరచూ చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటాం. **- బాబూ శ్రీనివాసన్, ఏఎంవోహెచ్, సర్కిల్-2**
- న్యూస్‌టుడే, పాయకాపురం

కనకమేడల నియామకం.. రాష్ట్రానికే గర్వకారణం

విజయవాడ(గాంధీనగర్): నాలుగు దశాబ్దాల పాటు న్యాయవాద వృత్తిలో అకింత భావంతో సేవలు అందించిన రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్.. అదనపు సోలిసిటర్ జనరల్‌గా నియమితులు కావడం రాష్ట్రానికే గర్వకారణమని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అన్నారు. గురువారం విద్యాసాగర్ నేతృత్వంలో పలువురు నేతలు రవీంద్రకుమార్‌ను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలుగు ప్రజలకు దక్కిన గౌరవమే కాకుండా.. దక్షిణ భారత దేశానికే లభించిన గౌరవమని కొనియాడారు. ఆయన నియామకం దేశ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేస్తుందన్నారు. రాష్ట్రానికి మరింత ఖ్యాతి తెచ్చిపెడుతుందని చెప్పారు. సంఘం రాష్ట్ర నాయకులు భారతీప్రసాద్, పురుషోత్తమనాయుడు, పశ్చిమ కృష్ణా నాయకులు డి.సత్యనారాయణరెడ్డి, రమేష్, చంద్రశేఖరరెడ్డి, చంద్రమోహన్, బి.వెంకటేష్‌బాబు, ఎం.రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర కుమార్‌ను సత్కరిస్తున్న విద్యాసాగర్, నాయకులు

విజయవాడతో విడదీయని అనుబంధం

గవర్నర్‌పేట: బెజవాడ బార్ అసోసియేషన్ హాల్లో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సినీనటుడు రాజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా, ప్రధాన కార్యదర్శి కె.వి.రంగారావు, తెదేపా ఫ్లోర్‌లీడర్ న్యాయవాది నెల్లిబండ్ల బాలస్వామి, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ తదితరులతో కలిసి కేకు కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన మొదటి సినిమా 'అమ్మ రాజీనామా' విజయవాడలోనే షూటింగ్ జరిగిందని గుర్తు చేసుకున్నారు. మొత్తం 27 సినిమాల్లో హీరోగా నటించానని తెలిపారు. మొత్తం 74 సినిమాలతో పాటు అనేక టీవీ సీరియల్స్‌లో ప్రముఖ పాత్రలు పోషించినట్లు వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు వేముల హజరత్తయ్య గుప్తా, ఆది, రాజ్యలక్ష్మి, షేక్ అనీఫ్ పాల్గొన్నారు.

కేకు కోస్తున్న నటుడు రాజ్‌కుమార్. పక్కన బాషా, రంగారావు తదితరులు

నిధులు ఎగ్గొట్టి.. ఎత్తు తగ్గించి..

గత వైకాపా ప్రభుత్వ నిర్వాకం ✤ నిలిచిన నిర్మాణం

విజయవాడ నగరపాలక సంస్థ, మధురానగర్

కార్పొరేషన్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి గత వైకాపా ప్రభుత్వం నిధులు ఎగ్గొట్టడంతో గుత్తేదారు సంస్థ మధ్యలోనే పనులు వదిలేసింది. ఇక బిల్లుల కోసం కోర్టును ఆశ్రయించింది. అప్పటి ప్రభుత్వ వైఖరితో భవనం ఎత్తు పెరగకపోగా.. కార్పొరేషన్‌పై రూ.కోట్ల భారం పడింది.

కార్పొరేషన్ ప్రాంగణంలో గత తెదేపా పాలకపక్షం రూ.32 కోట్ల వ్యయంతో సెల్లార్, జీ+9 భవన నిర్మాణానికి చర్యలు చేపట్టింది. సెల్లార్, రెండంతస్తులు పూర్తి కాగా.. వైకాపా అధికారంలోకి వచ్చాక పనులు ముందుకు సాగలేదు. భవన నిర్మాణానికి రూ.50.96 కోట్లు కేటాయిస్తున్నట్టు వైకాపా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో రూ.8 కోట్లతో టెండర్లు పిలిచి పనులు అప్పగించారు. గుత్తేదారు సంస్థ 12 నెలల్లో పనులు పూర్తి చేసేందుకు ముందుకొచ్చింది. అనంతరం కొంతవరకు పనులు పూర్తయ్యాయి. పార్టు బిల్లు రూ.56,89,112 కోసం గత ప్రభుత్వానికి సీఎఫ్‌ఎంఎస్ ద్వారా పంపగా.. నిధులు విడుదల చేయలేదు. అయినా పనులు కొనసాగిస్తూ రెండవ పార్టు బిల్లు సొమ్ము రూ.1,45,77,374 కోసం గుత్తేదారు సంస్థ తిరిగి ప్రభుత్వానికి పంపింది. నాటి ప్రభుత్వం స్పందించకపోవడంతో పనులు నిలిపేసి గుత్తేదారు సంస్థ హైకోర్టును ఆశ్రయించగా.. నిర్దేశిత వ్యవధిలో బిల్లు విడుదల చేయాలని కోర్టు ఆర్థిక శాఖను ఆదేశించింది. దీంతో రూ.1.38 కోట్లు, రూ.33.75 లక్షలు ప్రభుత్వం చెల్లించింది. బిల్లుల కోసం కోర్టుకెక్కాల్సి రావడం, చెల్లింపుల్లో వైకాపా ప్రభుత్వం తీవ్ర జాప్యం, అనుసరించిన తీరుపై అసహనంతో గుత్తేదారు సంస్థ అప్పటి వరకు చేసిన పనుల బిల్లు మొత్తం ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని కోరినా స్పందించకపోవడంతో అగ్రిమెంట్ ముగిస్తూ తిరిగి కోర్టుకెక్కింది.

అసంపూర్తిగా వీఎంసీ ప్రధాన కార్యాలయ భవనం

✤ **బడ్జెట్‌లో కేటాయింపేలేదు..:** కూటమి ప్రభుత్వం వచ్చాక వైకాపా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.50.96 కోట్ల పద్దులో నూతన భవన నిర్మాణానికి ప్రత్యేక కేటాయింపు చేయలేదని తేల్చింది. దీంతో బడ్జెట్ కేటాయింపు లేనికారణంగా నిధులు విడుదల సాధ్యపడదంటూ కార్పొరేషన్ కమిషనర్‌కు తాజాగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్(సీడీఎంఏ) లేఖ రాసింది. చేసేదిలేక బిల్లుల పెండింగ్ సొమ్ము రూ.16,51,254తో పాటు, డిపాజిట్ సొమ్ము రూ.20 లక్షలు కలిపి రూ.36,51,254 కార్పొరేషన్ సాధారణ నిధుల నుంచి గుత్తేదారుకు చెల్లించాల్సి వచ్చింది.

✤ **పనులు ఆగమ్యం..:** వైకాపా ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు చెప్పి ఇవ్వకపోవడంతో నూతన భవన నిర్మాణం పనులు అగమ్యగోచరంగా మారాయి. తిరిగి పూర్తి చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తేవడం ద్వారా నిధులు విడుదల చేయించుకోవాల్సి ఉంది. లేదా 2026-27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో కేటాయింపులు చేసుకుని సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇది జరిగితేనే పనులు పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుంది.

ఇనుప గేటుకు తాళ్లు

జలవనరుల శాఖ ఆవరణలోకి అడుగుడితే కట్లు కట్టిన ఇనుప గేటు దర్శనమిస్తోంది. ఆవరణలోకి ఇతరులు చొరబడి వాహనాలు పార్కింగ్ చేయకుండా కట్టడి చేయడానికి ఇలా బారికేడ్లు, పాత చెక్కలు తదితరాలతో తాత్కాలికంగా గేటును తాళ్లతో కట్టి వేసి నియంత్రిస్తున్నారు. **- ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే**

తుప్పలు ఇలా.. రాకపోకలెలా?

మధురానగర్ ఆర్‌యూబీ సర్వీసు రోడ్డులో నుంచి రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారంపైకి వెళ్లే మార్గం ఇబ్బందికరంగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో విషపు పురుగులకు నిలయంగా మారింది. ఇవి సమీప ఇళ్లలోకి వచ్చేస్తున్నాయి. పిచ్చిమొక్కలు తొలగించి మార్గం సుగమం చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మధురానగర్**

మహనీయుడు.. వాజ్‌పేయీ

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఉచితాలతో ఆశ పెట్టే రాజకీయాలు మానేసి.. ప్రజలకు జీవనోపాధి మార్గాలు చూపినప్పుడే సుపరిపాలన సాధ్యమవుతుందని, అలా చేసి చూపిన మహనీయుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ అని న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. వాజ్‌పేయీ జయంతి సందర్భంగా గురువారం గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో కవి సమ్మేళనం, కవితల పోటీలు నిర్వహించారు. శ్రీరంగ భువన విజయం సేవా సంఘం, గాయకుడు గొట్టుపల్లి రేణు నాగ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. వీటికి అధ్యక్షత వహించిన గుప్తా మాట్లాడుతూ.. ప్రజావసరాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తూ ప్రజల మన్ననలు పొందిన నాయకుడు వాజ్‌పేయీ అని కొనియాడారు. నాయకుడు ధీరోదాత్తుడిగా, దేశభక్తితో కూడిన పాలన సాగించినప్పుడే పరిపాలనా సౌలభ్యం ఉంటుందని నిరూపించారని పేర్కొన్నారు. ప్రజా నాయకుడైన ఆయన్ని ఆదర్శంగా తీసుకుని.. ప్రజాభీష్టానికి అనుగుణంగా పాలన సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహారావు, పుప్పాల సుబ్బారావు, రమణ అతిథులుగా పాల్గొని.. పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురు గాయకులు వివిధ చిత్రాల్లోని పాటలు పాడి అలరించారు.

మాట్లాడుతున్న హజరత్తయ్య గుప్తా

ఆదర్శ ప్రధాని.. అటల్

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : భారతదేశపు అత్యుత్తమ, ఆదర్శ ప్రధానమంత్రిగా పేరొందిన భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ తన జీవితాన్ని దేశసేవకే అంకితం చేశారని హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఛైర్మన్ దాసరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మహాత్మాగాంధీరోడ్డులోని రామ్మోహన గ్రంథాలయంలో వాజ్‌పేయీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి వక్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దాసరి మాట్లాడుతూ.. దేశ ఔన్నత్యం, ప్రగతి కోసం, ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలకు ఆయన శ్రీకారం చుట్టారని కొనియాడారు. 14 సార్లు లోక్‌సభకు, 2 సార్లు రాజ్యసభ్యకు ఎన్నికయ్యారని, 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అవార్డు అందుకున్నారని గుర్తు చేశారు. ఆయన జయంతి రోజును సుపరిపాలనాదివస్‌గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో వాజ్‌పేయీ ఆదర్శనీయుడని ప్రశంసించారు. రామ్మోహన గ్రంథాలయం అధ్యక్షుడు చింతలపూడి కోటేశ్వరరావు.. ప్రజలకు సుపరిపాలనా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రావి శారద, దమ్మాల రామచంద్రరావు, పావులూరి చిదంబరేశ్వరరావు, తంగిరాల రఘురాం తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న శ్రీనివాసరావు

సినిమాలు

● **శంబాల, ఛాంపియన్, ఈషా:** జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ● **అఖండ-2:** జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్ (గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్ (పటమట), పవర్ వన్ మాల్(కానూరు).
● **వృషభ, దండోరా:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ● **బ్యాడ్ గర్ల్స్:** ఊర్వశి ఐనాక్స్ (గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు).
● **అఖండ-2:** అలంకార్, శైలజ. ● **శంబాల:** జయరామ్.
– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

టెన్నిస్ టోర్నీలో ప్రతిభ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో ఈ నెల 16 నుంచి 22వ తేదీ వరకు జరిగిన ఆలిండియా సివిల్ సర్వీసెస్ (ఏసీఎస్) టెన్నిస్ టోర్నీలో రాష్ట్ర సివిల్ సర్వీసెస్ జట్టు తొలి ఎనిమిది స్థానాల్లో చోటు దక్కించుకుంది. దేశవ్యాప్తంగా రీజన్ స్పోర్ట్స్ బోర్డుతో సహా 28 జట్లు వీటిలో పాల్గొన్నాయి. ప్రతిష్ఠాత్మక టోర్నీలో రాష్ట్ర బృందం వరుసగా మూడో సంవత్సరం ఎనిమిదో స్థానంలో నిలిచి తన ప్రతిభను చాటుకుంది. వ్యక్తిగత విభాగం పురుషుల ఓపెన్ కేటగిరీలో ఎస్.శ్రీరాఘవ క్వార్టర్స్, బి.శివకృష్ణ ప్రీ క్వార్టర్స్‌కు, 45+ పురుషుల విభాగంలో సి.హెచ్.శివ ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా.. 45+ కేటగిరీలో టి.రామారావు పసిడి పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ప్రతిభ చాటిన రాష్ట్ర జట్టు సభ్యులను పలువురు టెన్నిస్ క్రీడాకారులు అభినందించారు.

రాష్ట్ర పురుషుల బృందం

ఇళ్ల రిజిస్ట్రేషన్లకు శ్రీకారం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : స్థానిక 58వ డివిజన్, నందమూరినగర్‌లో గత 45 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ సమస్యకు పరిష్కారం లభించింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కృషితో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైందని మాజీ కార్పొరేటర్లు ఎరుబోతు శ్రావణి రామారావు, పిరియా జగదాంబ తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేస్తున్నారు. మొదటి రోజే ఆరు ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని, మిగిలిన అన్ని ఇళ్లకు త్వరలో జరగనున్నాయని చెప్పారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన కృషి జీవితాంతం గుర్తుండిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెదేపా అధికార ప్రతినిధి ఎరుబోతు రామారావు, చిలుకూరి బాలకృష్ణ, దొండపాటి ఈశ్వరరావు, గొర్రె రాజేష్, పసుపులేటి శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

భవానీపురం, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసై.. మహిళ మెడలోని గొలుసును లాక్కుని వెళ్లిన యువకుడిని భవానీపురం పోలీసులు పట్టుకున్నారు. విద్యాధరపురం చెరువు సెంటర్ వద్ద పి.శ్రీదేవి నివాసం ఉంటున్నారు. రోజు ఉదయం వాకింగ్ చేస్తుంటారు. ఈనెల 24న ఉదయం ఆమె వాకింగ్‌కు వెళ్తుండగా.. లేబర్‌కాలనీలో నివాసం ఉండే గుణావు సాయిరంగా(30) ద్విచక్రవాహనంపై వచ్చి ఆమె మెడలోని ఐదు కాసుల గొలుసును లాక్కుని పారిపోయాడు. దీంతో ఆమె పోలీసులకు సమాచారం అందించగా.. వారు సీసీ కెమెరాలను పరిశీలించారు. సాయిరంగా దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించి గురువారం ఊర్మిళానగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకున్నట్లు సీఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేశామని చెప్పారు.

కెమెరా కన్ను చూస్తోంది... జాగ్రత్త!

సూర్యారావుపేట, న్యూస్‌టుడే

నగరానికి చెందిన ఒక ఆటోడ్రైవర్ రవాణాశాఖ పరివాహన్ సైట్లో తన ఆటోపై ఎన్ని ఇ-చలాన్‌లు ఉన్నాయో తనిఖీ చేసుకున్నారు. ఆటోపై 16 ఇ-చలాన్‌లు కనపడటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏంటా చలాన్‌లు అని పరిశీలిస్తే అన్నీ స్టాప్‌లైన్ దాటి ఆటో నిలిపిన కేసులే. నిత్యం తాను తిరిగే కూడళ్లలో రెడ్ లైటు వెలిగినప్పుడు.. స్టాప్ లైన్ దాటి ఆపినట్లు నమోదైయ్యాయి. మొదటి తప్పు కింద రూ.150లు చలాన్ వేశారు. మిగిలిన 15 చలాన్‌లు ఒక్కోటి రూ.300లు ఉండటంతో గుండెలు బాదుకుంటున్నారు.

కెమెరాలు ఇలా ఫొటోలు తీస్తాయి..

నగరంలో కూడళ్లు : 12	సీసీ కెమెరాలు : 24
ఇ చలాన్‌లు : రోజుకు సుమారు 200	

గీత దాటితే కేసే...

నగరంలోని కూడళ్లలో సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటిని రవాణాశాఖ కమిషనర్ కార్యాలయం పర్యవేక్షిస్తోంది. రెడ్ సిగ్నల్ పడినపుడు ఏ వాహనమైనా స్టాప్‌లైన్ దాటితే.. పైన ఉన్న సీసీ కెమెరాలు ఫొటో తీస్తాయి. ఒక కెమెరా రెడ్‌లైట్‌తో పాటు వాహనం లైను దాటిన ఫొటో తీస్తే.. రెండో కెమెరా నంబరు ప్లేటు కనబడేలా తీస్తుంది. ఈ రెండింటిని పరిశీలించి సదరు వాహనం నంబరుపై ఇ-చలాన్ వేస్తారు.

ఆదమరిస్తే కాలువలోకే..!

అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైఓవర్ సమీపంలోని ఓపెన్ డ్రైనేజీ.. ప్రయాణికుల పాలిట ప్రమాదకరంగా మారింది. ఇటుగా రోజూ ఉదయం వేళలో వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ఫ్లైఓవర్ కింది దారి వెంబడి డ్రైనేజీ వద్ద ఎలాంటి రక్షణ గోడ లేదు. ఏమాత్రం అజాగ్రత్త వహించినా.. రద్దీ సమయంలో అదుపు తప్పినా.. కాలువలోకి పడిపోతామని చోదకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రక్షణ గోడ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్

(c) eenadu

శాంతిసందేశం.. పరిశుద్ధ మార్గం

జగతికి శాంతిసందేశం అందిస్తూ.. మానవాళికి మహోన్నత మార్గం చూపిన పరిశుద్ధాత్ముడు లోకానికి అరుదెంచిన పర్వదినాన్ని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో చేసుకున్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా గురువారం అన్ని చర్చిల్లో ప్రార్థనలు ఘనంగా జరిగాయి. దైవజనులు వాక్యోపదేశం చేశారు. ఏసుక్రీస్తు చూపించిన బాటలో నడవాలని ఉపదేశించారు. – అచ్యుతాపురం, న్యూస్‌టుడే

జనహితం.. సేవల నేస్తం

'మన మిత్ర'తో ఎన్నో ప్రయోజనాలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

మన మిత్ర యాప్ జనహితంగా మారింది. నేస్తంలా సేవలందిస్తోంది. పాలనలో డిజిటలీకరణకు ప్రాధాన్యం ఇస్తున్న కూటమి ప్రభుత్వం ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆయా శాఖల సేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఒక్క క్లిక్‌తో పొందవచ్చు. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ముందుగా 95523 00009 నంబరు సేవ్ చేసుకుని వాట్సాప్‌లో 'హాయ్' అనే మెసేజ్ పెడితే సెల్‌ఫోన్ తెరపై కనిపించే సేవల్లో మనకు కావాల్సింది ఎంచుకోవాలి.

ఎఫ్ఐఆర్ కోసం.. : పోలీస్ స్టేషన్లో నమోదయ్యే కేసుల ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) పత్రాన్ని ఆ శాఖ సేవలను ఎంపిక చేసుకుని పొందవచ్చు. జిల్లా, పోలీస్ స్టేషన్, ఎఫ్ఐఆర్ నంబరు, సంవత్సరం వివరాలు నమోదు చేస్తే చరవాణికి ఓటీపీ వస్తుంది. ఆ నంబరును ధ్రువీకరించిన వెంటనే పీడీఎఫ్ రూపంలో ఎఫ్ఐఆర్ పత్రం వాట్సాప్‌కు వస్తుంది. వాహనంపై ఉన్న ఈ-చలానాల వివరాలనూ నమోదు చేసి ఆన్‌లైన్లో బ్యాంకు కార్డుతో చెల్లింపులు చేస్తే రసీదు పొందవచ్చని నర్సీపట్నం సీఐ రేవతమ్మ సూచిస్తున్నారు.



బస్టాండుకు రాకుండానే.. : ఆర్టీసీలో టికెట్ బుక్ చేయడానికి బస్టాండు వరకు రావాల్సిన పనిలేదు. ఆర్టీసీ వెబ్‌సైట్‌లో టికెట్ బుక్ చేసుకునే సౌలభ్యం ఉన్నా చాలా మందికి అవగాహన లేదు. 'మన మిత్ర'లో ఇలాంటి సేవలన్నీ సులువుగా పొందవచ్చు. టికెట్ బుకింగ్, రద్దు ఆప్షన్లు ఉన్నాయి. యూపీఐ, ఇతర పద్ధతుల్లో చెల్లింపులు చేయవచ్చని నర్సీపట్నం డిపో మేనేజర్ ధీరజ్ చెప్పారు.

రేషన్ సమస్యలపై..: పౌర సరఫరాల సేవలూ అందుబాటులోకి వచ్చాయి. రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవడంతోపాటు చౌక దుకాణాల్లో అక్రమాలపై ఫిర్యాదు చేయవచ్చు. ధాన్యం అమ్మకాల్లో ఇబ్బందులు, మిల్లర్ల అవకతవకలపైనా ఫిర్యాదు చేయవచ్చని నర్సీపట్నం పౌర సరఫరాల డీటీ చందనరేఖ సూచించారు.

మెప్మాలోనూ..: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో అన్ని రకాల రుణాల వివరాలను తెలుసుకోవచ్చు. ఈ సంస్థ సిబ్బంది సమాచారంతో పాటు ఆడిట్ నివేదికలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సభ్యులు తమ పొదుపు, రుణాలు తదితర అన్నింటినీ చూసుకోవచ్చని మెప్మా పీడీ సరోజిని చెప్పారు. ఇవే కాకుండా పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పారదర్శక సేవల కోసం క్యూఆర్ కోడ్‌లు అందుబాటులో ఉన్నాయి.

బీసీలకు రాయితీపై సౌర వెలుగులు

రూ. 20 వేల రాయితీ అందించేందుకు చర్యలు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సూర్యఘర్ పథకం మరింత మందికి వర్తించేలా చర్యలు చేపట్టింది. ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీలకు వర్తింపజేసిన సౌర విద్యుత్తు వెలుగుల యూనిట్‌ను వెనుకబడిన వర్గాల వారి ఇళ్లకు ఏర్పాటు చేసుకుంటే కూటమి ప్రభుత్వ రూ. 20 వేలు రాయితీ ఇచ్చేందుకు చర్యలు తీసుకోబోతోంది. దీనికి సంబంధించి కార్యచరణ సంబంధిత విద్యుత్తు శాఖ అధికారులు రూపొందిస్తున్నారు. ఇందుకుగానూ జిల్లాలో బీసీ వర్గాలకు అవగాహన కల్పించి వారి జాబితాను సిద్ధం చేస్తున్నారు.

- ★ పట్టణ పరిధిలో విద్యుత్తు సర్వీసులు 16 వేలు
- ★ గృహ వినియోగదారులు- 14 వేలు
- ★ ఎస్సీ వినియోగదారులు- 1400 మంది
- ★ ఇప్పటివరకు సోలార్ పలకలు ఏర్పాటు- 125
- ★ దరఖాస్తులు - 400

● సూర్యఘర్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రెండు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ఉచితంగా అమర్చుతున్నారు.

● గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వాడుతున్న విద్యుత్తు అవసరాలకు అనుగుణంగా 2కిలోవాట్ల నుంచి 3 కిలోవాట్ల వరకు రూఫ్‌టాప్ పలకలు బిగిస్తున్నారు. ఇంటి అవసరాలకు వాడుకున్న తరువాత మిగిలిన విద్యుత్తును సంస్థలే కొనుగోలు చేస్తాయి.

● బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ. 60 వేల రాయితీకి అనుగుణంగా మరో రూ. 20 వేల రాష్ట్ర వాటా కలిపి రూ. 80 వేల వరకు ప్రోత్సాహం అందుతుంది. సోలార్ వ్యవస్థ బిగించిన తరువాత నేరుగా లబ్ధిదారుని వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు నగదు జమ అవుతుంది.

బీసీ వర్గాలను గుర్తిస్తున్నాం...: పాయకరావుపేట పట్టణ పరిధిలో బీసీ వర్గాలను సూర్యఘర్ సోలార్ విద్యుత్ పథకం కోసం గుర్తిస్తున్నాం. లబ్ధిదారులు బ్యాంకు ఖాతా నంబర్, ఆధార్ సంఖ్య, నిరభ్యంతర (ఎన్‌ఓసీ) ధ్రువపత్రం అందజేయాలి. వివరాలు ఆన్‌లైన్ చేసిన తరువాత ఉత్తర్వులు వచ్చిన వెంటనే మంజూరు చేస్తాం. – మహంకాళీశ్వరరావు, పాయకరావుపేట ఏఈ

అంతా అడ్డగోలు.. అయినా అడ్డుకోరు!

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

జిల్లాలో అనకాపల్లి, రోలుగుంట, మాకవరపాలెం, సబ్బవరం మండలాల్లో గ్రావెల్, క్రషర్, నల్లరాయి, మెటల్ క్వారీలు అధికంగా ఉన్నాయి. ఈ క్వారీల నుంచి వెళ్లే వాహనాలను చెక్‌పోస్టుల్లో తనిఖీ చేసి.. వాహనాలకు వేబిల్లు లేకపోతే వాటి నుంచి సీనరేజ్ వసూలు చేయాలి. ప్రభుత్వం ఈ బాధ్యతను ఏఎంఆర్ సంస్థకు అప్పగించింది. ఇందుకోసం ఈ సంస్థ జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసింది. ఇటీవల కాలంలో ఈ సంస్థ ప్రతినిధుల ఆగడాలు మితిమీరుతున్నాయి. చాలాచోట్ల చిన్నచిన్న అవసరాలకు మట్టి, గ్రావెల్ తరలిస్తున్నా వీరు వాటిని ఆపి, తమకు సీనరేజ్ చెల్లించాల్సిందే అంటూ వాహనం వదలనీయడం లేదు. దీంతో ఈ పేచీలతో తోడక.. కొన్నిచోట్ల వాహనదారులు అడిగిన మొత్తం ఇచ్చి వెళ్తున్నారు. మరి కొన్నిచోట్ల వాహనదారులు ఆందోళనకు దిగుతున్నారు.

నర్సీపట్నంలో ట్రాక్టర్ యజమానుల నిరసన

■ నక్కపల్లి మండలం వేంపాడులో స్థానికులు కొందరు ఇంటి నిర్మాణాలు, సొంత అవసరాల కోసం మట్టి తరలిస్తుంటే.. ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులమంటూ కొందరు వచ్చి అడ్డుకున్నారు. సొమ్ము కట్టకుండా ఎలా తరలిస్తారంటూ వాగ్వాదానికి దిగారు. దీంతో స్థానిక నేతలు కలగజేసుకుని.. పోలీసులకు ఫిర్యాదు చేస్తామంటూ హెచ్చరించడంతో వారు వెనుదిరిగారు.

■ గొలుగొండ మండలం చీడిగుమ్మలలో కొంతమంది రైతులు తమ పొలంలో సొంత అవసరాలకు మట్టి తవ్వి తరలిస్తుండగా ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులు అడ్డుకున్నారు. దీంతో వివాదం చెలరేగింది. రైతులు ట్రాక్టర్ యజమానులతో కలిసి రోడ్డుపై ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న గనులశాఖ జియాలజిస్టు వెంకట్రావు సంఘటనా స్థలానికి చేరుకుని.. ఆందోళనను సద్దుమణిగేలా చేశారు.

స్పీకర్ ఆదేశాలు బేఖాతరు: గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులమంటూ వాహనాలు నిలుపుదల చేస్తున్నారని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు దృష్టికి సైతం వెళ్లింది. జీవీఎంసీ కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జరిగిన డీఆర్సీ సమావేశంలోనూ ఆయన ఈ సమస్యను లేవనెత్తారు. బలవంతంగా మైనింగ్ సీనరేజ్ వసూలు చేస్తున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానీ ఇప్పటికీ అధికారులు ఈ సంస్థ ఆగడాలకు కళ్లెం వేయలేదు. ఫలితంగా తట్టెడు మట్టి తవ్వినా తమకు డబ్బు చెల్లించాలంటూ కంపెనీ ప్రతినిధులు దందా సాగిస్తున్నారు. పోనీ వేబిల్ వేసి, వచ్చిన బరువు ఆధారంగా సీనరేజ్ వసూలు చేస్తున్నారా అంటే అదీ లేదు. వాస్తవానికి ఈ చెల్లింపులు ఆన్‌లైన్ రూపంలోనే జరగాలి. కానీ ఇష్టానుసారం లెక్కేసి చేతికిస్తారు. వాహనం నంబర్, సమయం, తేదీ, చెక్‌పాయింట్ పేరు రాసి అదే రసీదుగా డ్రైవర్ చేతిలో పెడుతున్నారు. నర్సీపట్నంలో గురువారం ట్రాక్టర్ యజమానులు ఏఎంఆర్ సంస్థ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. కొద్దిరోజుల క్రితం మార్టూరులోనూ ఆందోళన చేశారు.

పరిశీలిస్తాం: ప్రభుత్వ అనుమతులతోనే జిల్లా పరిధిలో సీనరేజ్ వసూళ్ల ప్రైవేటు సంస్థకు అప్పగించారు. ఇసుకను మినహాయించి.. అన్ని రకాల గనులపై సీనరేజ్ వసూలు చేసుకోవచ్చు. కానీ.. వాహనదారులను ఇబ్బందులకు గురిచేసి బలవంతంగా వసూలు చేయకూడదు. ఈ విషయం మా దృష్టిలో ఉంది. పరిశీలిస్తాం. కంపెనీ ప్రతినిధులకు కూడా బలవంతపు వసూళ్లు చేయకూడదని సూచిస్తాం. – శ్రీనివాస్, మైనింగ్, ఏడీ, అనకాపల్లి

మాకో పంచాయతీ కావాలి!

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే

పంచాయతీల పునర్విభజనకు కూటమి ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో కొత్తగా పంచాయతీల ఏర్పాటుకు డిమాండు పెరుగుతోంది. ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో 2020లో కొత్తగా 50 నూతన పంచాయతీలు ఏర్పాటయ్యాయి. వీటిలో 49 అనకాపల్లి జిల్లాలోనే ఉన్నాయి. ప్రస్తుతం శివారు గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. వీలుకాకపోతే పాలనా సౌలభ్యం కోసం మార్పులు చేయనున్నారు.

కశింకోట మండలం జి.భీమవరం గ్రామాన్ని పంచాయతీగా ప్రకటించాలని కలెక్టరేట్ వద్ద గ్రామస్థుల నిరసన

● కశింకోట మండలంలో సింగవరం గ్రామాన్ని పంచాయతీగా ప్రకటించాలని స్థానికులు ఇటీవల తీర్మానం చేసి అధికారులకు అందజేశారు. ఈ గ్రామం ప్రస్తుతం జి.భీమవరం పంచాయతీలో ఉంది. సింగవరంలో 1250 మంది జనాభా, 650 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. కోటవురట్ల మండలం తంగేడు పంచాయతీ శివారు గ్రామమైన పాత తంగేడు గ్రామాన్ని పంచాయతీగా ప్రకటించాలని గ్రామస్థులు ఫ్లెక్సీలతో ర్యాలీ చేసి సచివాలయంలో వినతిపత్రం ఇచ్చారు.

● పంచాయతీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో మరికొన్ని గ్రామాల్లో కొత్త పంచాయతీలపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. శివారు గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే కలిగే లాభనష్టాలను నాయకులు బేరీజు వేసుకుంటున్నారు. జనాభా, వనరుల ఆధారంగా కొత్త పంచాయతీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

● నూతన పంచాయతీల ఏర్పాటు కోరుతూ గ్రామసభలు ఏర్పాటు చేసి తీర్మానాలు చేస్తున్నారు. జనాభా, ఓటర్లు, ఆదాయం, మౌలిక వసతుల ఆధారంగా శివారు గ్రామాలతో కొత్త పంచాయతీని ప్రకటించాలని అధికారులకు వినతులు అందజేస్తున్నారు.

● జిల్లాలోని 48 మేజరు పంచాయతీల్లోని శివారు గ్రామాల నుంచి ఎక్కువగా డిమాండ్ వినిపిస్తోంది. అనకాపల్లి మండలంలో మేజర్ పంచాయతీ తుమ్మపాలలో వార్డు జనాభా ఆధారంగా కొత్త పంచాయతీలు చేయాలని ఇటీవల సమావేశం నిర్వహించారు. బవులువాడను ప్రత్యేక పంచాయతీగా చేయాలని అక్కడి గ్రామస్థులు ఇటీవల ఎంపీడీవోను కలిసి వినతి పత్రం ఇచ్చారు. రాంబిల్లి మండలం గోకివాడ నుంచి మూలకొత్తరును విభజించి పంచాయతీ చేయాలని వినతులు వచ్చాయి.

● కొత్త పంచాయతీల ఏర్పాటు, విభజనలు, మార్పులు, చేర్పులపై వస్తున్న వినతులను స్వీకరిస్తున్నట్లు డీపీవో సందీప్ చెప్పారు. కలెక్టర్ ద్వారా కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపి ఆదేశాలు రాగానే తదుపరి చర్యలు చేపడతామన్నారు.

కొత్తపల్లి కళకళ

జి.మాడుగుల మండలంలోని కొతపల్లి జలపాతంలో గురువారం సందడి వాతావరణం నెలకొంది. క్రిస్మస్ సెలవు కావడంతో అధిక సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. కుటుంబాలు, స్నేహితులతో వచ్చి ఇక్కడ ఆనందంగా గడిపారు. ఫొటోలు దిగుతూ సందడి చేశారు. – న్యూస్‌టుడే, జి.మాడుగుల

సౌకర్యాలు భక్తులకు కాదా..?!

ఈనాడు, విశాఖపట్నం: సింహాచలం అప్పన్న స్వామి దర్శనానికి వచ్చే వృద్ధులు, దివ్యాంగులు కొన్ని సార్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు వృద్ధులు, దివ్యాంగులు క్యూలైన్లలో వెళ్లలేక రాజగోపురం వద్దకు వచ్చి లిఫ్టులో వెళ్లి స్వామిని దర్శించుకోవాలనుకున్నా కుదరడం లేదు. అక్కడ రూ.300 టికెట్ చూపించాలని సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకుంటున్నారు. ముగ్గురు వెళ్తే కనీసం రెండు టికెట్లయినా తీసుకోవాలంటున్నారు. గతంలో ప్రశాంతంగా లిఫ్టు సౌకర్యం ఉపయోగించుకొని దర్శనం చేసుకునేవాళ్లమని ఇప్పుడు దరిదాపుల్లోకైనా పంపడం లేదని వృద్ధులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

బ్యాటరీ వాహనం ఎవరి కోసం..

ఆలయ ప్రాంగణంలో సేవలందించడానికి బ్యాటరీ వాహనాన్ని అందుబాటులో ఉంచినా దాన్ని కొందరికే పరిమితం చేస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగులు కోరినా తీయడం లేదు. చాలా మంది బ్యాటరీ వాహనం దగ్గరకి వచ్చి సంప్రదిస్తున్నా పట్టించుకునే వారే ఉండడం లేదు. దాతల సహకారంతో అందుబాటులో ఉంచిన వాహనాన్ని భక్తుల కోసం కాకుండా మరెవరి కోసం ఉపయోగిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితులపై అధికారులు దృష్టిసారించాలని భక్తులు కోరుతున్నారు.

దేవాలయ ప్రాంగణంలో ఉంచిన బ్యాటరీ వాహనం

విద్యుత్తు వాహనాలు రయ్‌రయ్!

ఈ ఏడాది పెరిగిన కొనుగోళ్లు

మాధవధార, న్యూస్‌టుడే: వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న పలు నిర్ణయాలు, పన్నుల మినహాయింపులతో విద్యుత్తు వాహనాల (ఈవీ) వినియోగం పెరుగుతోంది. జిల్లాలో గత ఏడాదికంటే ఈ ఏడాది వీటి కొనుగోళ్లలో వృద్ధి కనిపించింది.

★ గతేడాది సుమారు 19,000 ఈ-వాహనాలు కొనుగోలు చేయగా ఈ ఏడాది ఇప్పటి వరకు సుమారు 27 వేలకు పైగా కొనుగోలు చేశారు. ఏపీలో రిజిస్ట్రేషన్ అయిన ఐదు రకాల ఈవీ వాహనాలకు మాత్రమే పన్నులు మినహాయింపులు ఇచ్చారు.

జనవరి నుంచి ఇప్పటివరకు కొనుగోళ్లు ఇలా..

- కార్లు: 2,622
- ఆటోలు (గూడ్స్): 292
- ఆటోలు (ప్యాసింజర్): 414
- ద్విచక్ర వాహనాలు: 22,297
- బస్సులు, క్యాబ్‌లు, గూడ్స్, దివ్యాంగుల వాహనాలు: 1820
- మొత్తం: 27,445

ఈసారి కందిపప్పు లేనట్టే!

ఎలమంచిలి, అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖ జిల్లాలోని అన్ని రేషన్ డిపోలకు కందిపప్పు సరఫరా నిలిపివేశారు. బహిరంగ మార్కెట్‌లో కేజీ కందిపప్పు రూ. 120 వరకూ ఉంది. పౌరసరఫరాల సంస్థ ద్వారా కేజీ రూ. 67 కే అందిస్తున్నారు. వచ్చేనెలలో సంక్రాంతి పండగ ఉన్నందున కార్డుదారులంతా ఎంతో ఆశగా సరకు వస్తుందని ఎదురుచూశారు. కానీ ఈసారి పండగకు పప్పన్నం తినాలంటే బయట మార్కెట్‌లో అధికధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో సంక్రాంతి ముందు కందిపప్పు, పచ్చిశనగలు, బెల్లం, పంచదార, గోధుమ పిండి, వంటనూనె, నెయ్యిప్యాకెట్ కానుకగా ఇచ్చేవారు. ఇప్పుడు కందిపప్పు సరఫరా సైతం నిలిచిపోవడంతో పేదలపై ఆర్థిక భారం పడుతోంది. జనవరి నెలకు సంబంధించి రేషన్ కార్డుదారులకు బియ్యం 7700 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయాల్సి ఉండగా.. 7799 మెట్రిక్ టన్నులు సరఫరా అయింది. పంచదార 300 మెట్రిక్ టన్నులకుగాను పూర్తిగా వచ్చింది. కొత్తగా గోధుమ పిండి కూడా అందించనున్నారు. కందిపప్పు మాత్రం సరఫరా కాలేదు. ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించినా గుత్తేదారులు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

జిల్లాలోని రేషన్ డిపోలు:	1069
రేషన్ కార్డుల సంఖ్య:	5,43,146
లబ్ధిదారులు :	15,30,619
అవసరమైన కందిపప్పు:	543 మెట్రిక్ టన్నులు

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం: వచ్చే నెల రేషన్‌కు కందిపప్పు రాలేదు. జనవరిలో ఇవ్వాల్సిన సరకులన్నీ ఈనెల 25 లోగానే ఆయా ప్రాంతాలకు చేరిపోతాయి. రాష్ట్రంలో ఏ జిల్లాకి సరఫరా కాలేదు. ప్రజల నుంచి వస్తున్న వినతులను దృష్టికి తీసుకెళతాం. – కె.వి.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా పౌరసరఫరాల అధికారి

నమో నారసింహా

కశింకోట, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కశింకోట శ్రీవేంకటేశ్వర ధ్యానమందిరంలో గురువారం నరసింహావతారంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు రేజేటి శ్రీరామచరణాచార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజామున సుప్రభాత సేవ, అర్చన, అలంకరణ, సహస్ర నామార్చన, తిరుప్పావై పారాయణ, పాశురవిన్నపం, శాతుమర్రై సేవ కొనసాగాయి. రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వామికి ధనుర్మాస పూజలు నిర్వహించారు.



మెగా జాబ్‌మేళా 27న

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అడ్డురోడ్డులోని ఎస్వీఎస్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27న మెగా జాబ్ మేళా జరగనుంది. పదో తరగతి, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ చదివి, 18 - 40 ఏళ్ల వయసున్న యువతీ యువకులు అర్హులని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎన్.గోవిందరావు చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు https:///naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. రిఫరెన్స్ నంబరు, బయోడేటా, ఆధార్‌కార్డు, విద్యా అర్హత ధ్రువపత్రాలతో శనివారం ఉదయం 9 గంటలకు జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 82475 05171 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

DNL SRI DHANALAKSHMI JEWELLERY

We're HIRING

SRI DHANALAKSHMI JEWELLERY Leader in TUNI Region Looking for Talented & Dynamic Youngsters. Please attend for Walk-In-Interview with Original Certificates and resume on 28-12-2025 10 AM to 4 PM

BRANCH MANAGER (M)
Min. 10 yrs Experience in Jewellery
ASSISTANT MANAGERS (M/F)
Min. 5 yrs Experience in Jewellery
SALES EXECUTIVES (M)
Min. 3 yrs Experience in Jewellery
RECEPTIONISTS (F)

SRI DHANALAKSHMI JEWELLERY
Main Road, Tuni - Kakinada District,
Cont: 99494 19777
Mail ID: dnl916.vc@gmail.com

మందలిస్తారు.. మందులిస్తారు!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టేలా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. రవాణాదారులను గుర్తించి కటకటాల వెనక్కి నెడుతున్నారు. ఈ క్రమంలో ఈ మత్తు పదార్థం స్థానికంగా ఎవరు వినియోగిస్తున్నారో ప్రత్యేకంగా ఆరా తీస్తున్నారు. దీనికి అలవాటు పడిన వారిలో విద్యార్థులు, యువత ఎక్కువగా ఉండటం గుర్తించారు. వారికి అవసరమైన వైద్యచికిత్స అందించి ఈ వ్యసనం నుంచి బయటపడేందుకు సహాయం అందిస్తున్నారు.

వ్యసన విముక్తి వార్డు

గంజాయి వాడకంపై గత ప్రభుత్వ హయాంలో పెద్దగా నిఘా పెట్టలేదు. దీంతో పట్టణాలే కాదు.. గ్రామాల్లోనూ చిన్నచిన్న ప్యాకెట్ల రూపంలో తయారుచేసి అమ్మకాలు చేయడం ఎక్కువైంది. వీటిని కొనుగోలు చేస్తున్న యువతను గుర్తించి మాన్పించేలా పోలీసులు చర్యలు చేపట్టారు. తీరు మార్చుకోకపోతే కేసులు నమోదు చేస్తామని మందలించి.. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలోని వ్యసన విముక్తి కేంద్రానికి తరలించేలా ఈ ఏడాది చర్యలు చేపట్టారు. ఈ ప్రయత్నం సత్ఫలితాలు ఇస్తోంది.

ఈ ఏడాది జిల్లాలో 15 మంది గంజాయికి బానిసైన వారిని పోలీసులు గుర్తించి వారిని చికిత్స కేంద్రానికి తీసుకొచ్చారు. స్వచ్ఛందంగా మరో ఎనిమిది మంది బాధితులు వచ్చారు.

★ అనకాపల్లి ఆసుపత్రిలోని వ్యసన విముక్తి వార్డులో 15 పడకలు ఉన్నాయి. ఇక్కడ వైద్యాధికారితోపాటు ముగ్గురు కౌన్సెలర్లతో కలిసి 14 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. దీన్ని ఆధునికీకరించేలా ఆర్‌హెచ్ఐ మెగ్నాసిటా ఇండియా కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులు కేటాయించింది. మార్చిలోగా ఈ వార్డుకు ఆధునిక హంగులు అమరనున్నాయి.

గంజాయి నిర్మూలనకు గట్టి నిఘా: జిల్లాలో గంజాయి నిర్మూలనకు గట్టి నిఘా పెట్టాం. చాలావరకు అరికట్టాం. గంజాయి తాగే అలవాటు చేసుకున్న వారితో మాన్పించేలా చికిత్స అందిస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా చేపడుతున్న చర్యలు ఫలితాలు ఇస్తున్నాయి. యువత గంజాయి బారిన పడి భవిష్యత్‌ను నిర్వీర్యం చేసుకోవద్దని అవగాహన కల్పిస్తున్నాం. – తుహిన్‌సిన్హా, ఎస్పీ



చికిత్సతో ఫలితాలు: అనకాపల్లిలోని వ్యసన విముక్తి కేంద్రంలో గంజాయి, మద్యం తాగే అలవాటు ఉన్న వారికి దీన్ని మాన్పించేలా చికిత్స అందిస్తున్నాం. కౌన్సెలింగ్ చేసి అవసరమైన వారిని వార్డులో ఉంచి ప్రత్యేక పర్యవేక్షణతో వైద్యం అందిస్తున్నాం. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతాం. – డాక్టర్ కృష్ణచంద్ర, వ్యసన విముక్తి కేంద్రం, అనకాపల్లి

స్థానికంలోనూ విజయబావుటా ఎగరేస్తాం

తెదేపా జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబు

అనకాపల్లి, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో విజయబావుటా ఎగురవేస్తామని తెదేపా జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు ధీమా వ్యక్తం చేశారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడుతో కలిసి గురువారం మాట్లాడారు. 'సార్వత్రిక ఎన్నికలకు ముందు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పని చేశాం. అధిష్ఠానం మరోసారి అవకాశం ఇచ్చింది. కూటమిలో భాగంగా మూడు ఎమ్మెల్యే స్థానాలు జనసేనకు, ఎంపీ సీటు భాజపాకు ఇచ్చాం. అందర్నీ సమన్వయం చేసుకుని అన్ని స్థానాలను కైవసం చేసుకున్నాం. స్థానిక సంస్థల ఎన్నికలలోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించేలా కృషి చేస్తాం. ఇప్పటివరకు జిల్లా కమిటీలో 34 మంది సభ్యులు ఉండే వారు. ఇప్పుడు ఆ సంఖ్య 42కి పెరిగింది. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది. తెదేపా జిల్లా కార్యాలయ భవనానికి ప్రభుత్వం రెండు ఎకరాల స్థలం కేటాయించింది. త్వరలోనే మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేస్తార'ని చెప్పారు. కార్యాలయ కార్యదర్శి సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రయ్యనాయుడు, శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ స్రవంతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తాతయ్యబాబు

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
8008709638

(c) eenadu

ఉచిత విద్యుత్తుకు.. దరఖాస్తు ఇలా!

విశాఖపట్నం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు ఆర్థిక ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకుంది. సెలూన్లు నిర్వహించే నాయీ బ్రాహ్మణులకు నెలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉపయోగిస్తే ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదంది. నవంబరు నుంచే జీవో అమల్లోకి వచ్చింది.

★ ఈ పథకానికి ఎలా దరఖాస్తు చేయాలి? ఎవరికి దానిని ఇవ్వాలో తెలియక పలువురు దుకాణ నిర్వాహకులు సంబంధం లేని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అర్హులైన వారు అనుసరించాల్సిన విధానాలేంటో తెలుసుకుందాం..

★ లబ్ధిదారుడు తనకు ఈ పథకం వర్తింపచేయాలంటూ తాను దుకాణం నిర్వహిస్తున్న ప్రాంత విద్యుత్తు శాఖ ఏఈకి అభ్యర్థన (దరఖాస్తు) తయారు చేసి ఇవ్వాలి. దానికి దుకాణ లేబర్ లైసెన్సు, దుకాణం ఎదుట లబ్ధిదారు నుంచున్న ఫొటో, అప్పటి వరకు వచ్చిన విద్యుత్తు బిల్లు నకలు, తహసీల్దారు కార్యాలయం నుంచి పొందిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, రేషన్‌కార్డు నకలు, అద్దె ఖరారునామా (అద్దె ఒప్పందపత్రం) జత చేయాలి. అద్దెలో లేనివారు.. తాను సొంత భవనంలో నిర్వహించుకుంటున్నట్లు అఫిడవిట్ పొందుపరచాలి.

★ విద్యుత్తు ఏఈకి అందిన దరఖాస్తు అడ్మినిస్ట్రేటివ్ అధికారులకు పంపిస్తారు. వారు ఆమోదించాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం వర్తిస్తుంది.

నేటి నుంచి మళ్లీ ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025' టోర్నీలో గురువారం విరామం తరువాత.. శుక్రవారం నుంచి క్రికెట్ మ్యాచ్‌లు మళ్లీ జరగనున్నాయి.

26న జరిగే మ్యాచ్‌లు: ★ **ఉదయం 8 గంటలకు :** గాయత్రీ విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ పీజీ కోర్సెస్- అటానమస్(ఎంవీపీకాలనీ) × అలెయన్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్. ★ **10 గంటలకు :** డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ × అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ. ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ × ఉషోదయ డిగ్రీ కాలేజ్ (చోడవరం).

27న జరిగే మ్యాచ్‌లు: ★ **ఉదయం 8 గంటలకు :** సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్ × గీతం యూనివర్సిటీ. ★ **10 గంటలకు :** గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్(రుషికొండ) × విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నరవ). ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఎన్ఎస్ఆర్ఐటీ కాలేజ్ (శొంఠ్యాం) × ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ (పెందుర్తి).

నేటి నుంచి ఆన్‌లైన్‌లో ఉత్తరద్వార దర్శనం టికెట్లు

సింహాచలం, న్యూస్‌టుడే: ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహగిరిపై జరగనున్న అప్పన్న స్వామి దర్శన ద్వార దర్శనానికి సంబంధించిన టికెట్లు శుక్రవారం నుంచి ఆన్‌లైన్లు అందుబాటులో ఉంటాయని ఈవో ఎన్.సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. రూ.100, రూ.300, రూ.500 టికెట్లు ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో లభిస్తాయని వివరించారు. భక్తులు www.aptemples.ap.gov.in వెబ్‌సైట్‌తో పాటు మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా పొందవచ్చని తెలియజేశారు. ఉత్తర ద్వార దర్శనం టికెట్లు కౌంటర్లలో అందుబాటులో ఉండవని పేర్కొన్నారు. 30న ఉత్తర ద్వార దర్శనం ముగిసిన తర్వాత సాధారణ దర్శనం టికెట్లు సింహగిరిపై కౌంటర్లలో లభ్యమవుతాయని వివరించారు.

బ్యాంకు దోపిడీలతో కలవరం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: 2018లో కొత్తూరులోని బ్యాంకులోకి రాత్రి సమయంలో ప్రవేశించిన దుండగులు వంద తులాల బంగారు వస్తువులను కాజేశారు. ఈ కేసులో నిందితులను ఇతర రాష్ట్రాలకు వెళ్లి మరీ పోలీసులు పట్టుకుని చోరీ చేసిన బంగారాన్ని రాబట్టారు.

★ కశింకోట మండలం నర్సింబిల్లిలోని బ్యాంకులోకి పట్టపగలే ప్రవేశించిన దుండగుడు బ్యాంకు సిబ్బందిని బెదిరించి రూ 3.03 లక్షల నగదును ఎత్తుకు పోయాడు. 2022లో జరిగిన ఈ సంఘటనలో ద్విచక్రవాహనంపై పరారైన నిందితుడి ఆచూకీ నేటికి గుర్తించలేకపోయారు.

★ అనకాపల్లి రింగురోడ్డులోని బ్యాంకులో పట్టపగలే దుండగులు దోపిడీ యత్నానికి పాల్పడ్డారు. సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి అలారమ్ మోగించడంతో దుండగులు పరారయ్యారు.

❖ బ్యాంకులే లక్ష్యంగా చేసుకుని దుండగులు చోరీలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా బ్యాంకుల వద్ద భద్రత కొరవడటం వల్లనే తరచూ చోరీలు జరుగుతున్నాయని పోలీసు అధికారులు అభిప్రాయపడుతున్నారు. అనకాపల్లిలో వారం క్రితం జరిగిన బ్యాంకు దోపిడీ యత్నంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే బ్యాంకులోకి ప్రవేశించిన దుండగులు డమ్మీ తుపాకీలతో బెదిరించి డబ్బులు కాజేయాలనుకున్నారు. అలారం మోగడంతో ఏడుగురు నిందితులు మూడు ద్విచక్ర వాహనాలపై పరారయ్యారు.

బ్యాంకు దోపిడీకి యత్నించి బయటకు వస్తున్న దుండగులు

❖ నిందితుల ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆచూకీ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. తెలుగు స్పష్టంగా మాట్లాడారని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో ఏ ప్రాంతానికి చెందిన వారా అన్నదానిపై ఆరా తీస్తున్నారు. పోలీసు బృందాలను ఏర్పాటుచేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా ప్రాంతాల్లో గాలిస్తున్నారు. సీసీ టీవీ ఫుటేజీ పోటీలు మరింత స్పష్టంగా వచ్చేలా చెన్నైకు వీడియోను పంపారు.

❖ ఎస్పీ తుహిన్‌సిన్హా నేతృత్వంలో దుండగులను వీలైనంత త్వరగా పట్టుకునేలా పోలీసు బృందాలు గాలింపు చేపట్టాయి. బ్యాంకుల రోబరీకి సంబంధించి పాత నేరస్థుల కదలిక, వారి వివరాలను ఆరా తీస్తున్నారు. మూడు రాష్ట్రాల్లోని పోలీస్‌స్టేషన్ల సిబ్బంది సహకారాన్ని తీసుకుని పరారైన దుండుగుల ఆచూకిని గుర్తించే పనిలో పోలీసులు పడ్డారు. ఈ బ్యాంకు దోపిడీ యత్నంకి పాల్పడిన ఏడుగురు నిందితులను పట్టుకోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ కేసును త్వరగా ఛేదించేలా పోలీసులు ముమ్మర గాలింపు చేపడుతున్నారు.

28 నుంచి నాటకోత్సవాలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని జార్జి క్లబ్ ఆవరణలో ఈ నెల 28 నుంచి 30 వరకు ఉభయ రాష్ట్రాల నాటకోత్సవాలు జరగనున్నాయి. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బీఎస్ఎంకే జోగినాయుడు, బుద్ద కాశీవిశ్వేశ్వరరావు, కోశాధికారి విల్లూరి చంద్రశేఖర్ తదితరులు గురువారం నాటకోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కొణతాల వెంకట నారాయణమ్మ కళా ప్రాంగణంలో మహతి క్రియేషన్స్ ఎం. సుబ్బరాయశర్మ (హైదరాబాద్) ఆధ్వర్యంలో నాటక ప్రదర్శనలు జరుగుతాయన్నారు. 28వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు మొదటి ప్రదర్శన గుంటూరు అభినయ ఆర్ట్స్ 'సమయం', మల్లేశ్వరి ఆర్ట్స్ హైదరాబాద్ 'నువ్వో సగం.. నేనో సగం' నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు. 29న హైదరాబాద్ వారిచే 'స్త్రీమాత్రేనమః', కాకినాడ వారిచే 'కన్నీటికి విలువెంత' నాటక ప్రదర్శన జరుగుతుందన్నారు. 30న శ్రీకాకుళం జిల్లా వారిచే 'మాయాజాలం', పెందుర్తి వారిచే 'నీళ్లు నీళ్లు' నాటిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. క్లబ్ సభ్యులు వెంకట్రావు వాసు, రామఅప్పారావు, వీరభద్రరావు పాల్గొన్నారు.

నాటకోత్సవాల కరపత్రాలను విడుదల చేస్తున్న జార్జి క్లబ్ సభ్యులు

30న జిల్లాస్థాయి భజన పోటీలు

మునగపాక, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకదశి సందర్భంగా ఈనెల 30న నాగులాపల్లిలో నిర్వహించే జిల్లాస్థాయి భజన పోటీలలో కళాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కోరారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విజయకుమార్ భజనపోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా నలుమూలలకు చెందిన కళాభిమానులు పాల్గొంటున్నారని సహకార సంఘం ఛైర్‌పర్సన్ యల్లపు వెంకట భాస్కరరావు తెలిపారు. కార్యక్రమంలో పెత కంశెట్టి రాజునాయుడు, శరగడం సత్యనారాయణ, కర్రి వాసు, గుళ్లిపల్లి హరి పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సింహాచలం దేవస్థానం పూర్వ అనువంశిక ధర్మకర్త పీవీజీ రాజు సతీమణి మాధురీ గజపతిరాజు 90వ పుట్టిన రోజు సందర్భంగా ఆలయానికి విచ్చేశారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సతీసమేతంగా అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. వీరికి ఏఈఓ తిరుమలేశ్వరరావు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకొని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ప్రముఖులను ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాలు అందజేశారు.

మాధురి గజపతిరాజుకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో తిరుమలేశ్వరరావు

'స్వర్ణభారతి'... ప్రైవేటుకేనా..?

విశాఖపట్నం, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థకు చెందిన స్వర్ణభారతి ఇండోర్ స్టేడియాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.18.50 కోట్లతో స్టేడియాన్ని అభివృద్ధి చేశారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అప్పటి ప్రతిపక్ష నాయకులు, ప్రస్తుత కూటమి నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. కొత్త ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.20 కోట్లు ఖర్చు అవుతుండగా, పాత దాన్ని పునరుద్ధరించేందుకు రూ.18.50 కోట్లు ఖర్చు చేయడం ఏంటని ప్రస్తుత మేయర్ పీలా శ్రీనివాసరావు అప్పట్లో కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించారు. అభివృద్ధి పనులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

★ ఇప్పుడు కూటమి నాయకులు అధికారంలోకి వచ్చినా.. ప్రైవేటు ప్రయత్నాలను అడ్డుకోలేకపోతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. జీవీఎంసీ నిధులతో అభివృద్ధి చేసిన బీచ్‌రోడ్డులోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎంవీపీకాలనీలో స్పోర్ట్స్ ఎరీనా ఇప్పటికే 'ప్రైవేటు' వ్యక్తులకు ఇచ్చేయడంతో... అధిక ఫీజులు చెల్లించలేని సామాన్యులు వాటిని ఆశ్రయించలేకపోతున్నారు. ఇప్పుడు స్వర్ణభారతిని కూడా అప్పగించేస్తే పేద, మధ్యతరగతి పిల్లలు క్రీడలకు దూరం అవుతారు.

★ ఎంవీపీ స్పోర్ట్స్ ఎరీనా నిర్వహణ చూస్తున్న గుత్తేదారు రూ.1.20 కోట్లు జీవీఎంసీకి చెల్లించాల్సి ఉన్నా... అధికారులు ఆ ఒప్పందాన్ని రద్దు చేయకుండా, మరిన్ని రాయితీలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుండటం గమనార్హం.

క్రైస్తవుల సంక్షేమానికి ప్రాధాన్యం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. జగదాంబకూడలి సమీప ట్రినిటీ లూథరన్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. క్రీస్తు బోధనలు అనుసరణీయమని, ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో పయనించాలని సూచించారు. చర్చిల నిర్మాణానికి చేయూత ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో చర్చి ఫాదర్ ఎన్. జేసురత్నకుమార్, కో-కన్వీనర్ వీఎన్.మూర్తి, కమిటీ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

'రుషికొండ భవనాలపై ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకోవాలి'

ఈనాడు–విశాఖపట్నం: 'తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా వంటి సంస్థలకు రుషికొండ ప్యాలెస్ ఇద్దామని సూచనప్రాయంగా మంత్రుల కమిటీ తెలిపింది. రుషుల తపస్సు చేసిన నేపథ్యంలో రుషికొండకు ఆ పేరు వచ్చింది. సామాన్యులు అక్కడికి వెళ్లి ప్రకృతిని ఆస్వాదించేవారు. పర్యాటకులకు అతి తక్కువ ధరలకు అన్నీ దొరికేవి. స్టార్ హోటళ్లకు ఇప్పుడు రుషికొండ ప్యాలెస్ ఇస్తే.. సామాన్యులకు వెళ్లడానికి అవకాశం ఉండదు' అని విశాఖ ఉత్తర భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యానించారు. ఇది పార్టీ పరంగా చెప్పడం లేదని, తన వ్యక్తిగత అభిప్రాయమని గురువారం పేర్కొన్నారు. 'రుషికొండకు ఎదురుగా తిరుమల తిరుపతి దేవస్థానం ఉంది. రుషికొండపై భవనాలు భక్తులకు కల్యాణ మండపం, కన్వెన్షన్లకు ఉపయోగపడేలా ఇవ్వొచ్చు. నిర్వహణ ఇబ్బంది అనుకుంటే తితిదేకు అప్పగించవచ్చు. తిరుమల సంప్రదాయం తెలిసేలా కొన్ని భవనాలను మ్యూజియంగానూ మార్చొచ్చు. ఈ నిర్ణయంతో ఆధ్యాత్మిక హబ్‌గానూ మార్చవచ్చు. మంత్రుల కమిటీ ప్రజల నుంచి ఎలాంటి అభిప్రాయ సేకరణ చేయలేదు. కనీసం స్థానిక ఎమ్మెల్యేల అభిప్రాయాలు తీసుకోలేదు. బీచ్ రోడ్డులో పర్యాటకుల అభిప్రాయాలు సేకరించి ఓ నిర్ణయం తీసుకోవాల్సింది. రుషికొండను భవిష్యత్తులో సామాన్యులకు అందుబాటులో ఉండేలా నిర్ణయం తీసుకోవాలి' అని పేర్కొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: కొత్తూరు రామాపురంలో జన సైనికుల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 54 జట్లు వచ్చాయని, జనవరి 3 వరకు మ్యాచ్‌లు జరుగుతున్నాయని తెలిపారు. విజేతలకు జనవరి 4న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ బహుమతులు అందజేస్తారని చెప్పారు. సత్య గోవింద్, గణేష్, రాజు పాల్గొన్నారు.

పోటీల ప్రారంభోత్సవంలో భీమరశెట్టి రామకృష్ణ

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI

అచ్యుతాపురం బ్రాంచ్, సాయి విహార్ అపార్ట్‌మెంట్స్, వెదురువాడ, అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా-531011. ఫోన్ : 08924-253686 ఇ-మెయిల్ : Atchutapuram.Visakhapattnam@bankofindia.co.in

సెక్యూరిటైజేషన్ చట్టం నెం.54/2002 ప్రకారం ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా, అచ్యుతాపురం బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): శ్రీ చోడిపల్లి మహేష్ & శ్రీమతి చోడిపల్లి దేవి వారు చెల్లించవలసిన బకాయి రూ.37,35,209.67 + తేది.30.03.2025 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 28.01.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు తెలియజేయడమైనది. డిమాండ్ నోటీసు తర్వాత చెల్లింపులు ఏమైనా ఉన్నచో తీసివేయబడతాయి.

సదరు వేలం అమ్మకం ఆన్‌లైన్ ద్వారా బ్యాంక్ యొక్క సర్వీస్ ప్రొవైడర్: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇ-వేలం పోర్టల్: https://baanknet.com వెబ్‌సైట్ ద్వారా క్రింది పేర్కొన్న తేదీ, సమయంలో జరుగునని ఇందుమూలంగా ప్రకటన. ఆసక్తిగల బిడ్డర్లు ఇ-మెయిల్ చిరునామా, పాన్ కార్డు మరియు ఇ-వ్యాలట్ కలిగియుండవలెను. ఆన్‌లైన్ శిక్షణ, ఇ-వ్యాలట్ ద్వారా ఇఎమ్‌డి సొమ్ము డిపాజిట్ చేసేందుకు మరియు ఇ-వేలంలో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించగలరు: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet). వెబ్‌పోర్టల్ https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com. ఇ.ఎం.డి. సొమ్మును చెల్లించి, బిడ్స్ కాపీలు, పాన్‌కార్డ్ కాపీ, యుటిఆర్ నెం. తెలియజేస్తూ దిగువ తెలిపిన అధీకృత అధికారికి పంపవలెను.

ఇ-వేలం తేది & సమయం: 28.01.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం॥ వరకు
(అమ్మకం ముగిసే వరకు బిడ్డింగ్ కొనసాగితే 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ పెవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ధరావత్తును RTGS/NEFT ద్వారా చలాన్‌లోని ఖాతా వివరములుకు పొందుపరిచి జమచేయాలి

స్థిరాస్తి వివరములు

అనకాపల్లి జిల్లా, అనకాపల్లి జిల్లా రిజిస్ట్రార్, యలమంచిలి ఎస్.ఆర్.ఓ పరిధి, అచ్యుతాపురం మండలం, వెదురువాడ గ్రామం & పంచాయితీ వద్ద సర్వే నెం.58-5, 58-4F, 58-4G నందు మొత్తం విస్తీర్ణం 3081.32 చ॥గ॥లు లేదా 2576.37 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్ధిష్టపరచని వాటా 37 చ॥గ॥లు లేదా 30.94 చ॥మీ॥లు స్థలంతో "శ్రీ వైభవ్ గణేష్ రెసిడెన్సీ" యొక్క నాల్గవ అంతస్తులోని విస్తీర్ణం 940 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) మరియు కార్ పార్కింగ్ 80 చ॥అ॥ కలిగిన ఫ్లాట్ నెం.407. మొత్తం ఆస్తికి హద్దులు : ఉత్తరం: వెండర్ మరియు ఇతరులు మరియు వెంకటేశ్వర బిల్డర్స్ అపార్ట్‌మెంట్‌కి చెందిన స్థలం, దక్షిణం: రాయల్ హోమ్స్ అపార్ట్‌మెంట్స్, తూర్పు: మార్టూరుకు వెళ్ళు 80 అ॥ల రోడ్డు, పడమర: వెండర్ మరియు ఇతరులకు చెందిన స్థలం. నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.407 యొక్క హద్దులు : ఉత్తరం : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం.409, పడమర : మెట్లు & ఫ్లాట్ నెం.405.

రిజర్వు ధర: రూ. 27,61,000/- | ధరావత్తు: రూ. 2,76,100/- | బిడ్ పెంపుదల: రూ. 50,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ https://www.bankofindia.co.in/tenders లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి లేదా బ్యాంక్ ఆఫ్ ఇండియా, అచ్యుతాపురం బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలో సంప్రదించగలరు. ఫోన్ నెం: 97904 38590.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.

తేది: 24.12.2025, ప్రదేశం: అచ్యుతాపురం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

బాలికపై వ్యాపారి అత్యాచారం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: తొమ్మిదో తరగతి బాలికపై ఓ వ్యాపారి అత్యాచారం చేసిన ఘటన విశాఖపట్నంలో చోటుచేసుకుంది. మూడో పట్టణ పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి నిందితుణ్ని అరెస్టు చేశారు. సీఐ పైడయ్య తెలిపిన వివరాలు.. రాజమహేంద్రవరంలో నివాసముంటున్న వ్యాపారి దార వెంగళనాయుడు (57) తన పాఠశాలకు చెందిన బాలికను బుధవారం విశాఖ తీసుకొచ్చాడు. బీచ్‌రోడ్డులోని ఓ హోటల్‌లో గది అద్దెకు తీసుకున్నాడు. అక్కడ బాలికపై అత్యాచారం చేయగా.. సమాచారం మేరకు మూడో పట్టణ పోలీసులు దాడులు చేసి నిందితుణ్ని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా బాలిక బంధువుతో వెంగళనాయుడు వివాహేతర సంబంధం నడుస్తోంది. దీంతో ఆయన దఫదఫాలుగా సుమారు రూ. 2.40 కోట్లు ఆమెకు అప్పుగా ఇచ్చాడు. వాటిని తిరిగి ఇవ్వకపోవడంతో ఆమె బంధువైన బాలికపై కన్నేశాడు. ఈ క్రమంలో బాలికతో పాటు ఆమెను రాజమహేంద్రవరం నుంచి విశాఖకు తీసుకొచ్చాడు. హోటల్‌లో బాలికను వెంగళనాయుడు వద్ద విడిచిపెట్టి ఆమె బయటకు వెళ్లగా అత్యాచారానికి పాల్పడ్డాడు. అలాగే తనకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని వెంగళనాయుడు కూడా ఫిర్యాదు చేయడంతో ఇరువర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

వివాహిత మాయలోపడి రూ.3 లక్షలు పోగొట్టుకున్న యువకుడు

సీపీ చొరవతో తిరిగి రాబట్టిన వైనం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : వివాహిత మాయలో పడి పోగొట్టుకున్న రూ.3లక్షలను నగర సీపీ చొరవతో తిరిగి దక్కించుకున్న విషయం గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన సురేంద్ర రెడ్డి విశాఖ పారిశ్రామిక ప్రాంతంలో తన అక్క ఇంట్లో ఉంటున్నారు. రోజూ అక్క పిల్లలను స్కూల్‌కు తీసుకువెళ్తున్న క్రమంలో అక్కడ ఓ మహిళ పరిచయం అయ్యింది. క్రమంగా ఫోన్‌లో మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. అయితే ఆమె తన భర్తకు తెలిసిపోయిందంటూ ఆ మహిళ బ్లాక్‌మెయిల్ చేయడం మొదలుపెట్టింది. ఈ విధంగా రూ. 3 లక్షల వరకు దండుకున్నారు. ఇంకా మరికొంత మొత్తం ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు నగర సీపీని కలిశారు. ఆయన ఆదేశాల మేరకు పోలీసులు మోసం చేసిన వారిని గుర్తించి రూ. 3 లక్షలు వసూలు చేసి యువకుడికి ఇప్పించారు.

అంత్యక్రియల ఏర్పాట్లు చేస్తూ తిరిగిరాని లోకాలకు..

గంటల వ్యవధిలో ఇద్దరు బంధువుల మృతి

చోడవరం, న్యూస్‌టుడే: గంటల వ్యవధిలో ఇద్దరు బంధువులు మృతి చెందిన దుర్ఘటన చోడవరం పట్టణంలో చోటుచేసుకుంది. వాసవీ యూత్ క్లబ్ కోశాధికారి ఆర్రేపు శ్రీనివాసు భార్య రాధ (39) అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మృతి చెందారు. శ్రీనివాస్ బావ కల్లేపల్లి గోవింద చోడవరంలో చిరువ్యాపారం చేస్తూ.. పట్టణాన్ని ఆనుకుని ఉన్న గోవిందమ్మకాలనీలో నివాసముంటారు. రాధ అంత్యక్రియలకు చేస్తున్న ఏర్పాట్లలో గురువారం తెల్లవారుజాము వరకు పాల్గొన్నారు. పనులన్నీ చక్కబెట్టి అక్కడే ఉన్న ఓ ఆటోలో నిద్రపోయారు. ఏదో పని విషయమై బంధువులు నిద్రిస్తున్న గోవిందును లేపేందుకు ప్రయత్నించగా ఎలాంటి స్పందనా లేదు. పరిశీలించి చూడగా అప్పటికే ప్రాణంపోయింది. అప్పటికే రాధ మరణంతో శోకంలో ఉన్న కుటుంబానికి స్వల్ప సమయంలోనే మరో విషాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతిలోకి నెట్టేసింది. విషయం తెలిసిన శ్రీనివాసరావును వాసవీ క్లబ్, యూత్ క్లబ్ ప్రతినిధులు, వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ ప్రతినిధులు, శ్రీనివాస యోగా స్కిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి సంతాపం తెలిపారు. కల్లేపల్లి గోవిందుకు అంత్యక్రియల నిమిత్తం వాసవీ క్లబ్, యూత్ క్లబ్ తరుపున రూ.20,000 అందజేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక ఋణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE

15x10 **కంటైనర్** గ్లాస్ డోర్ అమ్మకానికి కలదు. సిరిపురంలో మిలినియం HP పెట్రోల్ బంక్ వద్ద కంటైనర్ అందుబాటులో ఉంది. ✆ 9949351351.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లోGovt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీవడ్డీకి పర్సనల్‌లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి 7386201191

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

నేను ABDULLA, s/o. SHAIK.ALI అను నేను నా పేరు SHAIK . ABDULLA , s/o. SHAIK . ALI గా మార్చుకొనుచున్నాను. చిరునామా : 45-2-27/11, ముస్లిం తాటిచెట్లపాలెం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 530016.

REAL ESTATE

PLOT FOR SALE

BHOGAPURAM

160 to 600 SqYds VUDA Approved Plots Nr. Pydi Bhemavaram, Per SqYd: 7200/- Ready for Construction. ✆ 9849123546, 9849361666

JOBS

Wanted Salesman for Dawaat Basmati Rice Sales experience must. Venkata Lakshmi Enterprises, NAD, VSP. ✆ 9849566813, 9154102137.

JOBS: PART TIME/ FULL-TIME A well reputed company is looking for experienced people as PROJECT MANAGERS (M/F), preferably Rtd/ Insurence Agents/ Home makers above 30yrs, monthly income 80k and above ✆ 9347777899/ 9030030411.

JOB MELA
On FRIDAY & SATURDAY for
❖ADMINISTRATIVE OFFICERS - 5 No's
❖OFFICE INCHARGES - 2 No's
❖FIELD OFFICERS - 10 No's
❖PART TIME JOBS - 20 No's
☞Age and experience no bar
☞Priority given to persons in any dept.
☞Package: 30,000 to 1,00,000 PM
☞Above packages & Posts will be declared same day
Interviews on 26th & 27th Dec. 25
C. RAMA KRISHNA, DGM
SEETHAMMADHARA, VIZAG
✆9676811666

అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్ వైజాగ్‌లో పనిచేయుటకు * లోన్ ఆఫీసర్స్ M/F కావలెను. కంప్యూటర్‌లో అనుభవం కలిగిన Female అభ్యర్థినులు కావలెను. జీతం: 18,000 to 25,000 నోటార్గెట్స్, ఇన్సెంటివ్. 2 వీలర్ మస్ట్ ✆ 7093267891

ప్రముఖ పేరుపొందిన సంస్థలో పనిచేయుటకు 10th classపై విద్యార్హత కలిగిన యువతీ యువకులు కావలెను ఆసక్తి కలవారు వెంటనే ✆ 7702277711

SECURITY GUARDS

మధురవాడలో ప్రముఖ డిగ్రీ కాలేజ్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూ॥ 12 గం॥. జీ॥ 14,000/-, 10th క్లాస్, వ॥ 45 సం॥లోపు & వైజాగ్ సిటీ ఏరియాలో గార్డ్స్ కావలెను. 7997895389, 6303364553, 7893197794.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల స్వాధీనం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ అప్పన్న కథనం ప్రకారం.. అనుమతి లేకుండా పశువులను తరలిస్తున్న రెండు వాహనాల్లో 27 ఆవులను గోశాలకు అప్పగించామన్నారు. పి.ఎల్.పురం మార్కెట్ యార్డులో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

నెయ్యి కంటైనర్ పట్టివేత

రూ.1.2 లక్షలు సెస్ చెల్లించిన వ్యాపారి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: మార్కెటింగ్ సెస్ చెల్లించకుండా తరలిస్తున్న నెయ్యి కంటైనర్‌ను బలిఘట్టం వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్‌పోస్టు వద్ద సిబ్బంది గురువారం రాత్రి పట్టుకున్నారు. నర్సీపట్నం నుంచి అస్సోం రాష్ట్రానికి తరలిస్తున్న ఈ నెయ్యి విలువ రూ.1.2 కోట్లుగా అంచనా వేసిన సిబ్బంది సెస్ చెల్లించి తీసుకువెళ్లాలని వ్యాపారికి స్పష్టం చేశారు. దీంతో అప్పటికప్పుడు రూ.1,20,458 సెస్‌ను ఆన్‌లైన్‌లో చెల్లించడంతో కంటైనర్‌ను విడుదల చేసినట్లు సిబ్బంది చెప్పారు.



నెయ్యి లోడుతో వెళుతున్న కంటైనర్

సాగర అన్వేషణకు రంగం సిద్ధం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: సముద్రంలో ఖనిజాల అన్వేషణ, మత్స్యసంపద, ఔషధ మూలాలు కనుగొనడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఇండస్ట్రియల్ రీసెర్చి వంటి అంశాలను అధ్యయనం చేయడానికి సీఎస్ఐఆర్ - నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషినోగ్రఫీ (సముద్ర అధ్యయన సంస్థ) లేబొరేటరీని రుషికొండ బీచ్‌రోడ్డుకు ఆనుకుని నిర్మిస్తున్నారు. మూడు నెలల క్రితం ఎన్ఐఓ ప్రధాన కేంద్రం (గోవా) డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్‌కుమార్ సింగ్, దిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చి (సీఎస్ఐఆర్) చీఫ్ ఇంజినీర్ అతుల్‌కుమార్ గోయల్ క్షేత్రస్థాయిలో నిర్మాణ తీరుతెన్నులను పరిశీలించారు. చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ వీవీఎస్ఎస్ శర్మకు పలు సూచనలు చేశారు. సుమారు రూ.30 కోట్ల వ్యయంతో రెండస్తుల్లో చేపడుతున్న ఈ పనులు చివరి దశకు చేరుకున్నాయి. మరో నెలరోజుల్లో పూర్తికానున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఫార్మసీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు జోన్-1 విశాఖ పరిధిలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 9 ఫార్మసీ అధికారుల పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. అర్హత గల అభ్యర్థులు ఈనెల 26వ తేదీ నుంచి 2026 జనవరి 9వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో జోన్-1 కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని ప్రకటనలో కోరారు.

ఇరు వర్గాల కొట్లాట.. ముగ్గురికి గాయాలు

రావికమతం, న్యూస్‌టుడే: కొత్తకోటలో ఇంటిస్థలం విషయమై రేగిన వివాదంలో ఇరువర్గాలు మధ్య కొట్లాటకు దారితీసింది. పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. కొత్తకోట ఎస్సై శ్రీనివాసరావు కథనం ప్రకారం.. కొత్తకోటకు చెందిన అడ్డూరి ఆనంద్, కలం రాజమోహన్ కుటుంబాల మధ్య కొన్నాళ్లగా ఇంటి స్థలం వివాదం నడుస్తోంది. వివాదాస్పద స్థలంలో గురువారం రాజమోహన్ నిర్మాణ పనులు చేపడుతుండగా గొడవ జరిగింది. గాయపడిన ముగ్గురినీ నర్సీపట్నం ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాల ఫిర్యాదుతో కేసులు నమోదు చేశారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని యువకుడి మృతి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: పైడిపాల శ్మశానం సమీపంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. బూరుగుపాలెంకు చెందిన **వానపల్లి లోవరాజు** (23) స్థానిక పయనీరు పరిశ్రమలో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. గురువారం ఉదయం విధులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళ్తుండగా పైడిపాల శ్మశానం వద్ద రహదారి మలుపులో గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు స్కూటీపై ఎదురుగా వస్తూ ఢీకొన్నారు. లోవరాజు కిందపడటంతో తలకు తీవ్రగాయమైంది. 108 వాహనంలో నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి, అక్కడి నుంచి విశాఖపట్నం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై దామోదరనాయుడు చెప్పారు.

చికిత్స పొందుతూ మృతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి సమీపంలోని కొత్తూరు వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. కశింకోట మండలం ఉగ్గినపాలెం గ్రామానికి చెందిన **పప్పల జ్ఞానకేశ్వరరావు** (31) బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వస్తూ రహదారి పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన ఆయన్ను విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడని ట్రాఫిక్ ఎస్సై శేషగిరిరావు చెప్పారు.

రక్త సంబంధీకులు వస్తే బిడ్డను అప్పగిస్తాం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పట్టణంలో బుధవారం జరిగిన హత్య కేసులో నిందితుడు రాకేష్‌ను పోలీసులు గురువారం అరెస్టు చూపారు. సీఐ ధనుంజయరావు పట్టణ పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ.. తల్లి మాయ హత్యకు గురవడం, తండ్రి అరెస్టు కావడంతో పసిబిడ్డను అనకాపల్లిలోని శిశుసంరక్షణ కేంద్రంలో ఉంచామన్నారు. రక్త సంబంధీకులు ఎవరైనా వస్తే బిడ్డను వారికి అప్పగిస్తామన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. వారు వచ్చే వరకు పోస్టుమార్టం చేసే పరిస్థితి లేదన్నారు. పట్టణ ఎస్సై సావిత్రి, ఏఎస్సై చెల్లారావు పాల్గొన్నారు.



నిందితుడితో సీఐ ధనుంజయరావు, ఎస్సై సావిత్రి

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	126	125
లైవ్	153	145
డ్రెస్డ్	222	260
స్కిన్‌లెస్	252	270

అనకాపల్లి
• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **ఈషా** రామచంద్ర: **అఖండ-2,** వెంకటేశ్వర: **శంబాల,** పర్తిసాయి: **అవతార్3,** సత్యనారాయణ స్క్రీన్1: **ఛాంపియన్** స్క్రీన్2, **అవతార్3, దండోరా** షిర్డిసాయి: **వృషభ, అనకొండ** **అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **ఛాంపియన్,** స్క్రీన్-2: **వృషభ**

గౌరీపరమేశ్వరుల జాతర అనుమతికి వినతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో దశాబ్దాలుగా నిర్వహిస్తున్న గౌరీపరమేశ్వరుల జాతరకు ఈ ఏడాది అనుమతి ఇవ్వాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఎస్పీ తుహిన్‌సిన్హాను కోరారు. ఈ మేరకు గురువారం జాతర పోస్టర్‌ను ఎస్పీకి అందజేశారు. అనకాపల్లిలో కుంచావారి గౌరీ పరమేశ్వరులు, వేల్పులవీధి, గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అచ్యుతాపురం, మునగపాక, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల నిర్వహణ, మరమ్మతు పనుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ రాజశేఖర్ చెప్పారు. పెదపాడు, ఖాజీపాలెం, తిమ్మరాజుపేట, పెదపాడు, జగ్గన్నపేట, దుప్పితూరు, దిబ్బపాలెం సెజ్ కాలనీ, మోసయ్యపేట గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

▪ మునగపాక విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం పదినుంచి మధ్యాహ్నం మూడు గంటలవరకు విద్యుత్తు నిలుపుదల చేస్తున్నట్టు ఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ తెలిపారు. నాగులాపల్లి ఫీడర్‌లో బ్రేకర్ల మరమ్మతులు చేపడుతామన్నారు. ఉమ్మలాడ, నాగులాపల్లి, ఒంపోలు, అరబుపాలెం, మునగపాకకు విద్యుత్తు అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని రామకృష్ణ కోరారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామికి పుష్పార్చన

స్వామివారికి పుష్పార్చన చేస్తున్న అర్చకులు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: గవరపాలెం దిబ్బవీధిలోని శ్రీవరహాలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో స్వర్ణ సంపెంగ పుష్పార్చన కనులపండువగా జరిగింది. సింహాచలం దేవస్థానం అర్చకులు నరసింహాచార్యుల ఆధ్వర్యంలో గోపాలకృష్ణమాచార్యులు, శ్రీరామచార్యులు పుష్పార్చన చేశారు. దేవస్థానం గౌరవాధ్యక్షుడు డీవీ సత్యనారాయణ, అధ్యక్షుడు శ్రీరామచంద్రమూర్తి, త్రినాథ్, దాసు, కృష్ణారావు పాల్గొన్నారు.

నరసింహావతారంలో శ్రీవారు

కొత్తూరు (అనకాపల్లి): గాంధీనగరం అంజయ్య కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మూలమూర్తిని ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం నరసింహ అవతారంలో అలంకరించారు. ప్రధాన అర్చకులు రేజేటి చక్రవర్తి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి.

రామావతారంలో..

పాయకరావుపేట: పేటలో పాండురంగ స్వామి ఆలయంలో స్వామివారు రామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

అశ్వవాహన సేవ

నక్కపల్లి: ఉపమాక వెంకన్న గురువారం సతీ సమేతంగా అశ్వవాహనంపై తిరువీధుల్లో ఊరేగారు. అర్చకులు విశేష పూజలనంతరం స్వామి, అమ్మవార్లను అశ్వవాహనంపై, గోదాదేవిని పల్లకీలో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

ఆసుపత్రికి తీరనున్న విద్యుత్తు కష్టాలు

నక్కపల్లి, న్యూస్‌టుడే

నక్కపల్లి 50 పడకల ప్రభుత్వాసుపత్రిలో విద్యుత్తు కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. నిత్యం వందల మంది రోగులు వచ్చే వైద్యాలయానికి భారీ జనరేటర్ సమకూరింది. జిల్లాలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ప్రభుత్వాసుపత్రుల్లో నక్కపల్లి, అగనంపూడి మాత్రమే ఉన్నాయి.

ఆసుపత్రి ఆవరణలో జనరేటర్

▼ నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల పరిధిలో రోడ్డు, ఇతర ప్రమాదాల్లో గాయపడినవారు..ఇతర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ఇక్కడికే వస్తుంటారు. మంత్రి అనిత ఆసుపత్రిలో నూతన ఎక్స్‌రే యంత్రం చేయించారు. అదేవిధంగా సీఎస్ఆర్ కింద వైద్య శస్త్ర చికిత్స పరికరాలు, వైద్య సదుపాయాలను మెరుగుపరిచారు. ఇవన్నీ ఉన్నా ఏ సందర్భంలోనైనా విద్యుత్తు సరఫరా ఆగిపోతే వైద్య సేవలతో పాటు, ఆసుపత్రి నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఎక్స్‌రే సేవలు, ఆపరేషన్లకు ఆటంకం ఏర్పడుతుంది. వీటికోసం దూర ప్రాంతాలనుంచి వచ్చిన రోగులంతా నానా అవస్థలు పడుతున్నారు. పనిపూర్తయ్యే వరకు ఇక్కడే పడిగాపులు కాయాల్సి వస్తుంది.

▼ ప్రస్తుతం ఆసుపత్రిలో నెలకు సుమారు తొమ్మిది వేల ఓపీ నమోదవుతుంది. దీంతో రోగుల ఇబ్బందుల సమస్య మంత్రి అనిత దృష్టికి చేరడంతో జనరేటర్ ఏర్పాటుకు సీఎస్ఆర్ కింద హెటెరో మందుల పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడారు. దీంతో వీరు స్పందించి దాదాపు రూ. 10లక్షల ఖర్చుతో 30 కేవీ సామర్థ్యం కలిగిన జనరేటర్ ఏర్పాటు చేశారు. ఇది ప్రస్తుతం ఆసుపత్రికి చేరింది. దీన్ని జనరేటర్ గదిలో పెట్టి, విద్యుత్తు లైన్లకు అనుసంధానం చేయాల్సి ఉంది. ఈ సమస్యపై హెటెరో ఛైర్మన్ పార్థసారథిరెడ్డి స్పందించి జనరేటర్ ఏర్పాటు చేశారని కంపెనీ ముఖ్య ప్రతినిధులు కుల్లాయ్‌రెడ్డి, సుబ్బారెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

సనాతన ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

ఎస్.రాయవరంలో ర్యాలీ

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సనాతన ధర్మాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్వామిజీ శంకర్ విద్యానంద సరస్వతి పేర్కొన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పులపర్తిలో గురువారం హిందూ సమ్మేళన సభ ఏర్పాటైంది. భారత సనాతన ధర్మం, హైందవ సంప్రదాయం గొప్పతనాన్ని వివరించారు. హరిదాసులు, కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి. సంఘ్ పరివార్ పెద్దలు సన్యాసిరావు, నాగేంద్ర, శ్రీరాములు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్ అన్నారు. ఎస్.రాయవరంలో గురువారం హిందూ సమ్మేళన ర్యాలీ నిర్వహించారు. మహిళల కోలాటం ఆకట్టుకుంది. సమరసేవా ఫౌండేషన్ జిల్లా మహిళా ప్రముఖ్ రంగారావు, చిట్టిబాబు, వైస్ ఎంపీపీ గోవిందరావు, వెంకటేశ్వరరావు, రాజు, గోవిందరావు పాల్గొన్నారు.

నక్కపల్లి: ఉపమాకలో శనివారం సనాతన హిందూ సమ్మేళనం జరగనుంది. నక్కపల్లి నుంచి ఉపమాక వరకు శోభాయాత్ర నిర్వహించనున్నారు. భారతీయ ధర్మ పరిషత్తు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శ్రీకృష్ణ చరణానంద భారతీస్వామి హాజరుకానున్నారు.

తులసి మొక్కల పంపిణీ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పట్టణంలో తులసి దినోత్సవాన్ని గురువారం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఆలయాల వద్ద మహిళలకు తులసి మొక్కలు పంపిణీ చేశారు. విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ వీటిని సమకూర్చారు. మళ్ల కొండబాబు, సుప్రభాత బృంద మహిళలు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి 82వ వార్డు ఉమ్మలాడ కూడలి ప్రాంతానికి చెందిన **కాండ్రేగుల అప్పయ్యమ్మ** (104) గురువారం మృతి చెందారు. ఆమెకు నలుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు. తెదేపా నాయకులు డాక్టర్ కె.కె.వి.ఎ.నారాయణరావు, మళ్ల లక్ష్మీప్రసాద్, దాడి భోగలింగేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు. గవరపాలెం హిందూ శ్మశానంలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

ఆయుర్వేద వైద్యంతో సాంత్వన

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆయుర్వేద వైద్యంతో రోగులకు సాంత్వన చేకూరుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు బుద్ధ శ్రీనివాసరావు చెప్పారు. క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సిద్ధి ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటైంది. 200 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. క్లబ్ కార్యదర్శి ప్రకాశరావు, ప్రోగ్రాం ఛైర్మన్ సత్యనారాయణ, రమణాజీ, నారాయణరావు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో 150 మందికి పరీక్షలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: గోకివాడలో గురువారం ఏర్పాటైన మెగా వైద్యశిబిరంలో 150 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. మాజీ సర్పంచి ద్వారపురెడ్డి అప్పారావు జయంతి సందర్భంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఎలమంచిలి వెంకటేశ్వర ఆసుపత్రి అధినేత శంకర్, సత్యవేణి దంపతులు, విజ్జు డెంటల్ ఆసుపత్రి నిర్వాహకులు పెనుగంటి సింహాద్రినాయుడు సహాయంతో లయన్స్ క్లబ్ కోశాధికారి నాగేశ్వరరావు శిబిరం ఏర్పాట్లను పర్యవేక్షించారు. సర్పంచి శారద, ఎంపీటీసీ సభ్యుడు నాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు శివశంకర్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: దేముని గుమ్మం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 30 ముక్కోటి ఏకాదశి సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్ గురువారం పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈవో మురళీకృష్ణ, ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావుకు సూచించారు.

ఉపాధి హామీ చట్టంపై గ్రామసభలు

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్తగా తీసుకొచ్చిన వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్‌పై శుక్రవారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఏపీడీ మణికుమార్ చెప్పారు. ఉపాధి హామీ సిబ్బందితోపాటు శ్రామికులు హాజరుకావాలని సూచించారు.

మండలంలో వాయిదా

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం మార్పునకు సంబంధించి మండలంలోని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం జరగాల్సిన వీబీ జీ రామ్ జీ గ్రామసభలు వాయిదా పడినట్లు ఎంపీడీవో చైతన్య తెలిపారు. ఎప్పుడు నిర్వహించేదీ త్వరలో వెల్లడిస్తామన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

కశింకోట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేటకు చెందిన యు.సూర్యనారాయణకు రూ.37 వేలు, సోమవరం గ్రామానికి చెందిన గొంతిన శాంతికుమారికి రూ.24 వేలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరయ్యాయి. ఈ మొత్తాన్ని చెక్కుల రూపేణా తెదేపా మండల అధ్యక్షుడు గొంతన శ్రీనివాసరావు అందజేశారు. చిరంజీవి, అప్పలనాయడు, నూకునాయుడు పాల్గొన్నారు.

నూరీ మసీదు పూర్వ అధ్యక్షుడు షరీఫ్ మృతి

కశింకోట, న్యూస్‌టుడే: స్థానిక నూరీ మసీదు పూర్వ అధ్యక్షుడు, హోమియో వైద్యుడు ఐఎం షరీఫ్ అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. వక్ఫ్‌బోర్డు భూముల పరిరక్షణకు ఆయన కృషి చేశారు. భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

భయం నీడలో చదువులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పట్టణంలోని అయోధ్యపురి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. పైనుంచి పెచ్చులు ఊడి పడుతుండటంతో విద్యార్థులు గాయపడుతున్నారు. ఇక్కడ 26 మంది చదువుతున్నారు. ఒక్కటే తరగతి గది ఉంది. ఈ భవనం పైకప్పు స్లాబ్ పాడై పెచ్చులు ఊడి పడుతున్నాయి. శిథిలావస్థకు చేరుకున్న వీటిని తొలగించి కొత్త భవనాలు నిర్మించాలని కాలనీవాసులు చాలాకాలంగా కోరుతున్నా నిధులు మంజూరు కాలేదు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆనకట్ట ముంచెత్తిన చెత్తగుట్ట

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ముతా ఆనకట్టకు చెత్తతో ముప్పు వాటిల్లుతోంది. పేట పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంతో ఆనకట్ట ముందు భాగంలో చెత్తను గుట్ట పడేస్తుండటంతో నీటి ప్రవాహానికి అడ్డంకులు ఎదురవుతున్నాయి. కరణంగారి వీధి ప్రాంతంలోని తాండవ నదిలో ముతా ఆనకట్ట మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. పట్టణంలో సేకరించిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను ఆనకట్ట ముందుభాగంలో వేస్తుండటంతో చిన్నసైజు కొండలా మారింది. అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కోరుతున్నారు.

రోడ్డు మరమ్మతు చేయరూ..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: సీసీ రోడ్డు మరమ్మతుకు గురవడంతో రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కశింకోటలోని మర్రి చెట్టు నుంచి నీటి ట్యాంకు వైపు వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు అధ్వానంగా మారింది. మరమ్మతు చేపట్టి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

తాగునీరు వృథా

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: చేపల బజారులో రామాలయం రహదారిని ఆనుకొని ఉన్న ఇళ్లకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. పైపులైను దెబ్బతినడంతో నీరంతా వృథాగా పోతోంది. జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. పైపులైన్ మరమ్మతు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

రామాలయంలో సంప్రోక్షణ పూజలు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: దార్లపూడి రామాలయంలో గురువారం సంప్రోక్షణ పూజలు జరిగాయి. ఇటీవల ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టారు. సీతారామలక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలకు అర్చకులు సంప్రోక్షణ పూజలు చేశారు. అనంతరం గణపతి, సరస్వతి విగ్రహాలను ప్రతిష్ఠించి హోమం నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వినోద్‌రాజు, సర్పంచి సుభాషిణి, తెదేపా మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, ఉప సర్పంచి శ్రీనివాసరావు, నాయకులు పెదఈశ్వరరావు, రాము, మాణిక్యం తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నసంతర్పణ నిర్వహించారు. మహిళలు భక్తి గీతాలు ఆలపించారు.

స్వామివారిని దర్శించుకున్న నాయకులు, పోలీసులు

అలరించిన సంగీత విభావరి

గీతాలు ఆలపిస్తున్న ప్రదీప్, సాయిబాబా

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక న్యూకాలనీ పాలూరి చిదంబరం రోటరీ మెమోరియల్ హాల్‌లో గురువారం రాత్రి జరిగిన 'జిందగీ ప్యార్ కా గీత్ హై' కార్యక్రమం అలరించింది. గాయకులు సాయిబాబా (సింగపూర్), ప్రదీప్ (హైదరాబాద్) ఆలపించిన మెలోడీ గీతాలు ఆకట్టుకున్నాయి. క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి ప్రకాశ్‌రావు, కోశాధికారి సర్వారావు, శర్మ, దొడ్డిబాబు, ప్రసాద్, సత్యనారాయణ, నాయుడు, రమణాజీ, త్రినాథ్ పాల్గొన్నారు.

అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అడ్డుకోలేరు

అచ్యుతాపురం, రాంబిల్లి, న్యూస్‌టుడే: అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అడ్డుకోలేరని సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు రొంగలి రాము అన్నారు. నక్కపల్లికి చెందిన అప్పలరాజుపై పీడీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అచ్యుతాపురంలో గురువారం ఆందోళన చేపట్టారు. రాంబిల్లి కూడలిలో సీపీఎం మండల కార్యదర్శి దేవుడునాయుడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

నక్కపల్లి, ఎస్.రాయవరం: అప్పలరాజు అరెస్టులో రాజకీయ కుట్ర ఉందని గొర్రెల, మేకల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవనాయుడు ఆరోపించారు. ధర్మవరం-అగ్రహారంలో అప్పలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఈప్రాంత రైతులకు మద్దతుగా అప్పలరాజు నిలిచారని వైకాపా రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ అన్నారు. రాజయ్యపేటలో సీపీఎం నాయకుడు మైలపల్లి మహేష్‌బాబు ఆధ్వర్యంలో స్థానికులు నిరసన తెలిపారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

తుమ్మపాలలో మహిళలకు చీరలు అందజేస్తున్న పీలా

అనకాపల్లి పట్టణం, గ్రామీణం, నెహ్రూచౌక్, కొత్తూరు (అనకాపల్లి), కశింకోట, న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయమని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. తుమ్మపాల చర్చిలో పాస్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆర్‌సీఎం చర్చిలో క్రీస్తు జననాన్ని వివరిస్తూ ఏర్పాటు చేసిన పశువుల పాక సెట్టింగ్ ఆకట్టుకుంది. సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్తూరు నరసింగరావుపేట, కొప్పాక, సిరసపల్లి, బవులువాడ గ్రామాల్లోని చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించారు. సిరసపల్లి ఊటల మినిస్ట్రీ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సత్యనారాయణపురం పంచాయతీ డీబీ కాలనీలో జిల్లా పరిషత్తు కోఆప్షన్ సభ్యుడు పెతకంశెట్టి శివసత్యనారాయణ జోసఫ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విశాఖ డెయిరీ డైరెక్టర్ రమణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వస్థత ప్రార్థన మందిరంలో జరిగిన వేడుకల్లో పాస్టర్ సత్యానందం, ప్రసాద్, శ్రీకాంత్ ఇంటింటికీ వెళ్లి చీరలు పంపిణీ చేశారు. ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, పాలు అందజేశారు. కశింకోటలోని గోవింద రావు కాలనీలో ఏసు క్రీస్తు ప్రార్థనా మందిరంలో పాస్టర్ మూర్తిజేమ్స్ క్రీస్తు బోధనలు వివరించారు. బాలబాలికలు, మహిళలు ప్రార్థనా గీతాలను ఆలపించారు.

ఎలమంచిలి, గ్రామీణం, మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి: ఎలమంచిలి ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆర్‌సీఎం చర్చి, మన్నా చర్చి, తిరుకుటుంబ దేవాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. మునగపాక, గంగాదేవిపేట, ఒంపోలు చర్చిల్లో బొడ్డేడ ప్రసాద్, గణపర్తి చర్చిలో పాస్టర్ శామ్యూల్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. పేదలకు చీరలు పంపిణీ చేశారు. చర్చిల నిర్మాణం, క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చెప్పారు.

కొత్తపేట చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయకుమార్

కొత్తపేట చర్చిలో క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నేవీ పునరావాస కాలనీలో వీధిదీపాల ఏర్పాటుకు తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు లాలం భరత్ రూ. 18 వేల ఆర్థిక సాయం అందించారు. అచ్యుతాపురంలోని ఫిలిదెల్ఫియా మందిరంతోపాటు కొండకర్ల, పూడిమడక, పెదపాడు, హరిపాలెం, ఆవసోమవరం, మడుతూరు, తంతడి, ఇరువాడ, దిబ్బపాలెం సెజ్ కాలనీలో వేడుకలు ఘనంగా జరిగాయి. దేవదూతల వేషధారణలో చిన్నారులు సందడి చేశారు. పులపర్తి, జంపపాలెం, కొక్కిరాపల్లి చర్చిల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పాయకరావుపేట, కోటవురట్ల, నక్కపల్లి, ఎస్.రాయవరం: పేట పట్టణంలోని నాగరాజుపేట, రాజీవ్‌నగర్‌కాలనీ, కంటోన్మెంట్ ప్రాంతాల్లోని చర్చిల్లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పెదతీనార్ల చర్చిలో చిన్నారులు క్రీస్తుగీతాలను ఆలపించారు. ధర్మవరం-అగ్రహారంలో చిన్నారులకు బహుమతులు అందజేశారు. వెంకటాపురం చర్చిలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

కోటవురట్ల గొల్లపేట యోహాన్ చర్చిలో..

అచ్యుతాపురంలో..

స్టేషన్ రికార్డుల తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేట పోలీసు స్టేషన్‌ను నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు గురువారం సందర్శించారు. ఆయా కేసులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగులో భాగంగా ఫిర్యాదుదారులు, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలన్నారు. సీఐ అప్పన్న, ఎస్సైలు పురుషోత్తం, ఆలీ పాల్గొన్నారు.

అచ్యుతాపురం: అచ్యుతాపురం స్టేషన్‌ను పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ తనిఖీ చేశారు. చోరీలు, రోడ్డు ప్రమాదాలు, రాత్రి గస్తీ, నేరస్థులపై నిఘా వాటిపై చర్చించారు. స్టేషన్ నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణపై చర్చించారు. సీఐ చంద్రశేఖరరావు, ఎస్సైలు సుధాకరరావు, వెంకటరావు పాల్గొన్నారు.

ఎలమంచిలి/ గ్రామీణం: జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని డీఎస్పీ విష్ణుస్వరూప్ సూచించారు. ఎలమంచిలి గ్రామీణ స్టేషన్, సర్కిల్ కార్యాలయాలను సందర్శించారు. సీఐ ధనుంజయరావు, గ్రామీణ ఎస్సై ఉపేంద్రలకు శాంతి భద్రతలపై పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ స్పష్టం చేశారు. వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

వాజ్‌పేయీ సేవలు చిరస్మరణీయం

అచ్యుతాపురం, ఎలమంచిలి, న్యూస్‌టుడే: చరిత్ర ఉన్నంతవరకు మాజీ ప్రధాన వాజ్‌పేయీ సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజాన సన్యాసినాయుడు అన్నారు. అచ్యుతాపురం, ఎలమంచిలిలో వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అచ్యుతాపురంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాయుడుబాబు, శ్రీరాములు, రాజు, రాజుబాబు, వెంకటస్వామినాయుడు, రాజు, నాయుడు, జోగినాయుడు, చిరంజీవి, అప్పారావు, రామజోగినాయుడు, రమణ, రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఎలమంచిలి పట్టణంలోని భాజపా కార్యాలయంలో కేకు కోసి మిఠాయిలు పంచారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భక్తసాయిరాం, ఈశ్వరరావు, వర్మ, దాసుబాబు, శివశంకర్, కుమారస్వామి, బాబ్జీ, నూకరాజు పాల్గొన్నారు.

వేడుకల్లో భాజపా నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

అనకాపల్లి, గవరపాలెం ఆదివారం సంత ప్రాంతంలో మురుగు కాలువలు లేవు. తరచూ మురుగునీరు రహదారిపైకి చేరుతోంది. – **కర్రి రాముడు, అనకాపల్లి,** ✓: పరిశీలించి కాలువల నిర్మాణానికి చర్యలు చేపడతాం. – **కె. చక్రవర్తి, జోనల్ కమిషనర్**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జీవీఎంసీ కార్యాలయం సమీపంలోని ఉడ్‌పేట వద్ద పైపులైన్ నుంచి నీరు లీకవుతోంది. – **ఆదిబాబు, అనకాపల్లి,** ✓: సిబ్బందిని పంపి మరమ్మతు చేయిస్తాం. – **హరీష్, ఏఈ, జీవీఎంసీ తాగునీటి విభాగం**

పాయకరావుపేట: పాయకరావుపేటలో కుక్కల బెడద అధికంగా ఉంది. వాహనాలపై వెళ్తుంటే వెంబడిస్తున్నాయి. వాటి నుంచి తప్పించుకునే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నాం. – **ఎన్.సురేష్, పాయకరావుపేట,** ✓: పరిష్కారంపై చర్చిస్తున్నాం. – **కె.డేవిడ్, ఈవో**

పాయకరావుపేట: స్థానిక దేవీనగర్‌లో డ్రైనేజీలు నిర్మించాలి. మురుగు పోయేందుకు కాలువల్లేక ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లోకి చేరుతోంది. – **వర్మ, పాయకరావుపేట,** ✓: డ్రైనేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. – **కె.డేవిడ్, ఈవో**

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి పైపులు మురుగు కాలువల్లో ఉన్నాయి. పైపులు లీకవుతుండటంతో తాగునీరు కలుషితమవుతోంది. – **రమణ ఎలమంచిలి,** ✓: రక్షిత తాగునీటి ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభంకానున్నాయి. కొత్త పైపులైను వేస్తాం. – **ప్రసాదరాజు కమిషనర్ ఎలమంచిలి**

ఎలమంచిలి: పట్టణంలో బైక్‌లపై వేగంగా దూసుకుపోతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. నివారణకు చర్యలు చేపట్టాలి. – **వి.జయ ఎలమంచిలి,** ✓: స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వేగంగా వెళ్లే వారిపై కేసులు నమోదు చేస్తూ జరిమానా విధిస్తున్నాం. – **సావిత్రి, పట్టణ ఎస్సై**

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఆవరాజం గ్రామానికి వెళ్లే దారితో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో చీకటిగా ఉంటోంది. – **సన్యాసిరావు, ఆవరాజం** ✓: పంచాయతీ నిధులతో దీపాలు ఏర్పాటు చేస్తాం. – **రమణ, పంచాయతీ కార్యదర్శి**

గడ్డి ట్రాక్టర్ దగ్ధం

రాంబిల్లి, ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తూరు వద్ద గురువారం గడ్డి లోడుతో నిలిపిన ట్రాక్టర్‌కు మంటలు అంటుకున్నాయి. మంటలు చెలరేగడంతో ట్రక్కు నుంచి ట్రాక్టర్‌ను వేరు చేశారు. ఎలమంచిలి అగ్నిమాపక సిబ్బంది శకటంతో అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. ట్రక్కు స్వల్పంగా కాలిపోయింది.

❖ జాతీయ రహదారిపై పులపర్తి సమీపంలో గురువారం తెల్లవారుజామున లారీలో మంటలు రావడంతో దగ్ధమైంది. గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అన్నవరంలో బొగ్గును అన్‌లోడ్ చేసి విశాఖపట్నం తిరిగి వస్తుండగా మార్గమధ్యలో డ్రైవర్ రోడ్డు పక్కన లారీ నిలిపి బహిర్భూమికి వెళ్లాడు. ఒక్కసారిగా మంటలు చెలరేగి మంటల్లో కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసినప్పటికీ లారీ కాలిపోయింది.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

నైతిక విలువలు నేర్పాలి

విజేతకు బహుమతి అందజేస్తున్న రాజు తదితరులు

నర్సీపట్నం అర్బన్: పిల్లలకు నైతిక విలువలు, దేశభక్తి నేర్పాలని 'సువిధ' ప్రతినిధి యూపీఎస్ఎన్ రాజు తల్లిదండ్రులకు సూచించారు. జీవిత సువిధ సంస్థ ఆధ్వర్యంలో నర్సీపట్నం లోని వివిధ పాఠశాలల విద్యార్థులకు దేశభక్తి గీతాలు, శ్లోకాలు, శ్రీమద్రామాయణం, వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు గురువారం పాఠశాలల గురుదే వుల ఆశ్రమంలో బహుమతులు అందజేశారు. ఆశ్రమ నిర్వా హకుడు రమణమూర్తి, సువిధ నిర్వాహకులు పాల్గొన్నారు.

బాక్సింగ్ కోచ్‌గా కృష్ణవేణి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఒంగోలు స్పోర్ట్స్ అథారిటీలో ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్‌గా నర్సీపట్నానికి చెందిన కోలు కృష్ణవేణి నియమితులయ్యారు. ఈ పోస్టు భర్తీకి నిర్వహించిన ఇంటర్వ్యూలో ఆమె ఎంపి కయ్యారని శాప్ కోచ్ అబ్బు చెప్పారు. 14 జాతీయ బాక్సింగ్ పోటీల్లో పాల్గొన్నారని, పది స్వర్ణ పతకాలు సాధించారని పేర్కొన్నారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: ఈషా, దండోరా, ప్రదేశం, ఆనకొండ ఆడి 2: ఛాంపియన్, అనకొండ, ఆడి3: శంబాల, బ్యాడ్ గాళ్స్ ఆడి 4: అవతార్, అనకొం డ రాజు: అఖండ-2, బంగార్రాజు: ఈషా, శంబాల చోడవరం: శ్రీసాయిలక్ష్మీ: ఆంధ్రా కింగ్ తాలూకా, సాయిలక్ష్మీ: ఛాంపియన్, మినీ కే. పూర్ణా: అఖండ2

చర్చిల్లో క్రిస్మస్ సందడి

నర్సీపట్నం అర్బన్, మాకవరపాలెం, న్యూస్‌టుడే: సమాజానికి ఏసుక్రీస్తు ప్రేమ, శాంతి, క్షమా పణ నేర్పించారని వక్తలు పేర్కొన్నారు. క్రిస్మస్ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నర్సీపట్నంలోని సీఎస్ఐ కాంపౌండ్‌లోని రెండు పురాతన చర్చిలు, పెదబొడ్డేపల్లిలోని ఆర్‌సీఎం చర్చి తోపాటు అన్ని చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరిం చారు. మాకవరపాలెం బీసీ కాలనీలోని పెంతుకోస్తు, ఎల్ఈఎఫ్ చర్చిల్లో దైవజనులు ప్రార్థనలు చేశారు. పెంతుకోస్తు మందిరంలో పాస్టర్లు వెంకటరత్నం, విక్టర్‌పాల్ బైబిల్‌లోని వాక్యాలను వినిపించారు.

నాతవరం: నాతవరం ఎన్.వై.సి. చర్చి వద్ద పేదలకు వస్త్రదానం చేశారు. విశాఖపట్నం నుంచి విచ్చేసిన జాస్మిన్ దైవ సందేశం వినిపించారు. వి. జకర్యా, జీవన్ తిమోతి పాల్గొన్నారు.

నర్సీపట్నం చర్చిలో ప్రార్థనలు

రావికమతం: కొత్తకోట, రావికమతం, దొండ పూడి, మేడివాడ, గుమ్మిడి, టట్లబంద, గర్నికం, కొమిర, తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థ నలు, ఆరాధనలు జరిగాయి.

రోలుగుంట: బుచ్చెంపేట, ఎన్.కొత్తూరు, కె. నాయుడిపాలెం, కొవ్వూరు, శరభవరం, బలిజిపాలెం, జె.నాయుడిపాలెం, కుసర్లపూడి తదితర గ్రామాల్లోని ప్రార్థనా మందిరాల్లో ఉపవాస కూడికలు జరిగాయి.

మాడుగుల గ్రామీణం, కె.కోటపాడు, చోడవరం గ్రామీణం: మాడుగుల మండలంలోని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సత్యవరంలో ఎంపీపీ మండల పరిషత్ అధ్యక్షులు తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

★గాంధీగ్రామం ఆర్సీఎం చర్చిలో ప్రార్థనలు జరి గాయి. ఫాదర్ గోన ప్రసాద్ బైబిల్ సందేశాన్ని విని పించారు. కోటవీధి, ద్వారకానగర్, ఖండేపల్లి, గోవాడ, వెంకన్నపాలెం తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.

దేవరాపల్లి, న్యూస్‌టుడే: కాశీపురం సియోను ప్రార్థనా మందిరంలో పాస్టర్ గొర్లె టైటస్, గ్రేసి దంపతుల ఆధ్వర్యంలో దేవరాపల్లి సర్పంచి సబ్బవ రపు పెంటమ్మ తదితరులు సమకూర్చిన దుస్తుల్ని ఎస్ఐ పి.సత్యనారాయణ తదితరులు పేదలకు అందజేశారు. ఎ.కొత్తపల్లిలో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి దంపతులు పాల్గొన్నారు. దేవరాపల్లిలో ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు జ్వాల ఆధ్వర్యంలో వేడుకల్లో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు తది తరులు పాల్గొన్నారు.

కాశీపురంలో..

కొత్తకోట ఆర్‌సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు

రోలుగుంటలో చిన్నారుల సందడి

గాంధీగ్రామం ఆర్సీఎం చర్చిలో సందేశం

దండిగా చేపలు.. ఆరుబయటే నిల్వలు

చోడవరం, న్యూస్‌టుడే: నాటి వైకాపా ప్రభుత్వంలో పచ్చి చేపల నిల్వలకు వ్యక్తి గత కోల్డ్ స్టోరేజీల నిర్మా ణాలకు నిధులు మంజూరు యితే ఆనాటి పాలకులు, అధికారులు పట్టించుకోలేదు. దీంతో ఆ నిధుల కాస్తా వెనక్కి వెళ్లిపోయాయి. దీంతో చేపల అమ్మకాలు, నిల్వలో ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోలేని పరిస్థితి నెలకొంది. ఫలితంగా ఐస్ పెట్టెల్లో ఉంచుకోవాల్సిన పరిస్థి తులు తలెత్తాయి. రూ.లక్షల్లో జరుగుతున్న ఈ వ్యాపారాన్ని అధికారులు పూర్తిగా చిన్నచూపు చూస్తున్నారు. నిల్వల విషయంలో సరైన ప్రమాణాలు పాటించకపోయినా చూసీచూడనట్లు ఉంటున్నారు.

చీడికాడ రోడ్డులో ఆరుబయటే నిల్వ ఉంచిన పెట్టెలు

★ జిల్లాలోని పూడిమడక తీరంతో పాటు విశాఖ నుంచి చేపల వ్యాపారులు సరకును వేర్వేరు మండలాలకు తీసుకొ స్తుంటారు. ముఖ్యంగా ఆది, మంగళవా రాలలో రూ.50 లక్షలకు పైగా వ్యాపారం జరుగుతుంది. నియోజకవర్గ కేంద్రమైన చోడవరం పట్టణంలో పచ్చి చేపల టోకు వ్యాపారం చేసేవారు అయి దుగురు ఉన్నారు. వీరిలో కొందరు కొనుగోలు చేసిన చేపలను గిరిజన ప్రాంతాలకు తరలించి అక్కడ వ్యాపారం చేస్తుంటారు. చోడవరంలో గౌరీ మత్స్యకా రుల సహకార సంఘం, పచ్చి చేపల వ్యాపారుల సంఘం ఉన్నాయి. సహకార సంఘంలో 212 మందికి పైగా మత్స్యకా రులు సభ్యులుగా ఉన్నారు. పచ్చి చేపల వ్యాపారుల సంఘంలో 43 మంది వరకు సభ్యులుగా చేపల వ్యాపారం చేసేవారు 20 మంది.

ప్రమాణాలకు నీళ్లు

మార్కెట్‌లో తాజా చేపలు దొరకడం గగనమైపోయింది. కనీసం నాలుగైదు రోజులపాటు నిల్వ ఉంచిన తర్వాతే బజా ర్‌లో విక్రయానికి వస్తున్నాయి. వ్యాపా రుల సౌలభ్యం కోసం దుకాణంతోపాటు కోల్డ్‌స్టోరేజ్ నిర్మాణానికి మత్స్యశాఖ అర్థి కసాయం చేస్తోంది. గత వైకాపా ప్రభుత్వం 15 మందికి దీన్ని మంజూరు చేసింది. ఒక్కొక్కరికి పదిలక్షల చొప్పున చెల్లించేందుకు అధికారులు ముందుకు వచ్చారు. చోడవరంలో వీటి నిర్మాణానికి స్థలం చూపించకపోవడంతో కల నెరవేర లేదు. దీంతో ప్రస్తుతం ఎక్కడికక్కడే అమ్మ కాలు జరుగుతున్నాయి. ఫలితంగా దుర్వా సన వ్యాప్తి చెందుతోంది. వ్యాపారాలు చేస్తు న్నచోట పరిసరాలు జుగుప్సాకరంగా కనిపి స్తున్నాయి. ధరల విషయంలోనూ ఓ పద్ధ తిలేదు. అధిక ధరకు నాలుగైదు రోజుల నిల్వ చేసిన చేపలను కొని పట్టణవాసులు ఆనారోగ్య సమస్యలను తెచ్చుకుంటున్నా మని పలువురు చెబుతున్నారు.

షార్టు సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

కాలిపోయిన నగదు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి మండలం ముకలపల్లిలో గురువారం షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో షేక్ ఈశ్వర మ్మకు చెందిన ఇల్లు అగ్నికి ఆహుతైంది. దీంతో మంటలు వ్యాపించి ఎస్ఐ పి.సత్యనారాయణ చేరుకుని కాలిపోయిన ఇంటిని పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ ఈశ్వరమ్మ ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంటలు చెలరేగడంతో ఇంట్లోని సామగ్రి అంతా పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేశారు. ఆస్తినష్టం దాదాపు రూ. 25లక్షలు వాటిల్లినట్లు అంచనావేశారు. కుటుంబం మొత్తం కట్టుబట్టలతో రోడ్డున పడటం చూసి స్థానికులు కంటతడి పెట్టుకున్నారు.

మాడుగులలోని కూటమి నాయకుల వేడుకలు

రోలుగుంటలో వాజ్‌పేయీ చిత్రపటం వద్ద నివాళులు

భరతమాత ముద్దుబిడ్డ వాజ్‌పేయీ

మాడుగుల గ్రామీణం, చోడవరం, రోలుగుంట, న్యూస్‌టుడే: మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ 101వ జయంతి వేడుకలు మాడుగుల బస్టాండ్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. భాజపా పిలుపు మేరకు చిత్రపటానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. మాడుగులలో వ్యవ సాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పల రాజు, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పుట్టా గంగయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

చోడవరంలో సీనియర్ నాయకుడు శర్మకు సత్కారం

కేజీబీవీకి అదనపు వసతులు

రోలుగుంటలో నిర్మాణదశలో అదనపు భవనం

రోలుగుంట, న్యూస్‌టుడే: కస్తూర్బా గాంధీ విద్యాలయాలు మరింత విశాలవంతం కానున్నాయి. మెరుగైన విద్యా వసతులను అందిం చడంలో భాగంగా వీటికి మంచిరోజులు రాను న్నాయి. ఇందుకు తగిన ట్టుగా అదనపు భవన నిర్మాణాలు సమకూరుతు న్నాయి. ఈ కారణంగా బాలికవిద్య మరింత పటిష్ఠం కానుంది.

★ జిల్లాలో 20వరకూ విద్యాలయాలు ఉన్నాయి. వీటికి దశలవారీగా వస తులను కల్పించడానికి కూటమి నిధులను కేటాయిస్తోంది. ఇందులో భాగం గానే సుమారు 300మంది విద్యార్థులున్న రోలుగుంట కేజీబీవీకి ఇప్పటివ రకూ విశాలమైన రెండు భవనాలుండగా కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మరో అదనపు భవనానికి రూ.1.68లక్షలను మంజూరు చేసింది.

★ ఈ నిధులతో భవన నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నారు. రోలుగుంటలోని భవనానికి సంబంధించి ఇప్పటికే 2వ అంతస్తు శ్లాబ్ స్థాయి పనులకు సంబంధించి జాప్యం లేకుండా సకాలంలో భవనాన్ని విని యోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఎస్ఏ డీఈ సుబ్బలక్ష్మి, ఏఈ ప్రసాద్‌లు తెలిపారు.

ఆరోగ్యకేంద్రాల నిర్మాణం చకచకా

జానకిరాంపురంలో అసంపూర్తి భవన నిర్మాణాలు

రోలుగుంట, న్యూస్‌టుడే: ప్రజలవద్దకే ఆరో గ్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే ఆలోచనకు శ్రీకారం చుట్టిన గత వైకాపా పాలకులు ఆచర ణలోకి తీసుకురావడంలో విఫలమయ్యారు. తద్వారా లక్ష్యం అయితే కాగితాలకే పరిమితమై అమలులో మాత్రం అడుగు ముందుకు వేయ లేకపోయింది. తద్వారా అనేక సచివాలయాల్లో హెల్త్‌క్లినిక్ భవనాలు అసంపూర్తిగానే మిగిలిపో యాయి. వీటి నిర్మాణానికి ఒక్కొక్క భవనానికి సుమారు రూ.24లక్షలను కేటాయిస్తూ పను లను ప్రారంభించారు. తరువాత డబల్ ఇంజిన్ సర్కారు అధికారం చేపట్టిన తరువాత అసం పూర్తిగా మిగిలిన క్లినిక్‌లను జాతీయ ఆరోగ్య మిషన్ నిధులను కేటాయించడానికి ముందుకొ చ్చిందని పీఆర్ ఏఈ ఉమామహేశ్వరావు తెలి పారు. తద్వారా త్వరలోనే వైద్యం మరింత చేరువకానుంది.

★ రోలుగుంట, రావికమతం మండలాల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన హెల్త్ క్లినిక్‌లను పరిశీలిస్తే.. కొంతలం, జానకిరాంపురం, గుండు బాడు, అడ్డసరం, కొండపాలెం, ఎం.కె.పట్నం, కె.నాయుడిపాలెం, నిండుగొండ, జగ్గంపేట, శర భవరం రావికమతం మండలానికి సంబంధించి గొంప, గర్నికం, మేడివాడ, కన్నంపేట, జెడ్. బెన్నవరం తదితర సచివాలయాల్లో ఆరోగ్యకేం ద్రాలు అసంపూర్తిగా ఉన్నాయని వీటిని పూర్తిచే యడానికి సగటున ఒక్కోదానికి రూ.10లక్షల చొప్పున నిధులను కేటాయిస్తున్నట్లు ఏఈ ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ ప్రక్రియ మొదలైతే త్వరలోనే గ్రామీణ ప్రాంతాల్లోని రోగులకు వైద్యం మరింత చేరువ కానుంది.

పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

సింహాద్రప్పడును సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజు

చోడవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పార్టీ క్యాడర్‌ను పటిష్ఠం చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధులు కావాలని స్థానిక ఎమ్మెల్యే కె. ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ పదవులు వరించిన తమరాని సింహాద్రప్పడును గురువారం క్యాంపు కార్యాల యంలో సత్కరించారు. బుచ్చెయ్యపేట మండల పార్టీ నాయకుల సమక్షంలో అభినందనలు తెలిపారు. డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, గోకివాడ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితు లైన మాజీ ఎంపీపీ గూనూరు కొండతల్లి, కార్యదర్శిగా నియమితులైన పప్పు శ్రీను పలువురు అభినందించారు.

★ జిల్లా తెదేపా అధ్యక్షుడిగా మరోమారు నియమితు లైన బత్తుల తాతయ్యబాబును వడ్డాదిలోని ఆయన స్వగృహంలో పప్పు శ్రీను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. చోడవరం ఆసుపత్రి అభి వృద్ధి కమిటీ ఛైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, బాలికోన్నత పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ గుమ్మిడి సత్య, పార్థురాజు, ఎలకా మల్లిబాబు, న్యాయవాది కృష్ణ వేణి, అప్పలరాజులు ఉన్నారు.

తాతయ్యబాబును కలిసిన జిల్లా కార్యదర్శి శ్రీను, పట్టణ తెదేపా నాయకులు

దీక్షలకు అనుమతి ఇవ్వరా...!

చోడవరం, న్యూస్‌టుడే: చక్కెర కర్మాగారం నడిపించే విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై అఖిలపక్షం నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గోవాడలో చక్కెర కర్మాగారం వద్ద గానుగాట చేయించాలంటూ అఖి లపక్షం సమావేశం రైతుకూలీ సంఘం కార్యదర్శి అప్పలరాజు ఆధ్వర్యంలో గురు వారం జరిగింది. ఆయన మాట్లాడుతూ కర్మాగారాన్ని తెరిపించుకోవడానికి తలపెట్టిన దీక్షలకు పోలీసులు అనుమతించకపో వడం శోచనీయమన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఏడువాక సత్యారావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు సేనాపతి సత్యారావులు మాట్లాడారు. సీఐ టీయూ జిల్లా నాయకుడు వి.వి.శ్రీనివాస రావు, సర్పంచి మూడెడ్ల శంకరరావు, కోన మోహన్, నాయనిబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు

సమస్యల పరిష్కారానికి జనవాణి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి రోజూ జనవాణి నిర్వహించను న్నట్లు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సూర్యచంద్ర చెప్పారు. స్థానిక రామరావుపే టలో గురువారం నాయకులతో కలిసి జనవాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై పలువురు వినతులు అందజేశారు. హరినాథ్, సురేష్, దొరబాబు, చంటిబాబు, వెంకటరమణ పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న జనసేన నాయకులు

దేశభక్తిని అలవరచుకోవాలి

రోలుగుంట, న్యూస్‌టుడే: ప్రతి హిందువూ సమాజానికి అవసరమైన ధర్మబోధన, దేశభక్తి, దైవభక్తిని అలవరుచుకోవాలని భారతీయ సహ ధర్మ జాగరణ ప్రముఖ్ ఆలేశ్యామ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం రోలుగుంటలో ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్త యిన సందర్భంగా నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతి థిగా పాల్గొని ప్రసంగించారు. హిందువులంతా దేశసేవలో భాగస్వామ్యం కావాలన్నారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మమే మనల్ని కాపా డుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజ నేయ భజన బృందం నిర్వహించిన భజనలు, సంప్రదాయ నృత్యాలు, కోలాటాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమానికి రోలుగుంట తోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సహధర్మజాగరణ ప్రముఖ్ ఆలేశ్యామ్‌కుమార్

భోజన పథకం ప్రైవేటుకు ఇవ్వొద్దు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను ప్రైవేటుపరం చేయవద్దని ఆ పథకం కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గురు వారం సంఘ జిల్లా కమిటీ సభ్యురాలు ప్రసన్న మాట్లాడారు. ప్రభుత్వం భోజన పథకాన్ని స్మార్ట్ కిచెన్ల పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని యోచిస్తోందన్నారు. నూకరాజు, సత్యవతి, లక్ష్మి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో సంఘ జిల్లా నాయకులు

ఆలయానికి రూ.50 వేల విరాళం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలం లోని ఎం.కోడూరు గ్రామంలో జాజిమొగ్గలవారి కల్లాలు వద్ద ఉన్న గోసంతల్లి అమ్మవారి గుడి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి పాడేరు మోదమాంబ హైస్కూల్ ప్రిన్సిపల్ గొల్లవిల్లి నాగమణి, ఆమె భర్త వరాహమూర్తి జ్ఞాపకార్థం రూ. 50 వేలు విరాళం కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు.

తోపుడు బండ్లు వచ్చేశాయ్!

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య విభాగానికి అవసరమైన వాహనాలను అధికా రులు సమకూరుస్తున్నారు. రూ.3 లక్షలతో 19 పుష్‌కార్టులను ఇటీవల కొనుగోలు చేశారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి త్వరలో ఈ-ఆటోలు ఆరు రానున్నాయి.

'అప్పలరాజును విడుదల చేయాలి'

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.అప్పలరాజుపై పీడీ యాక్ట్ పెట్టి అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ గురువారం చోడవరంలో ఆపార్టీ నాయకులు కొత్తూరు కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు వి.వి.శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమకారులపై పీడీ యాక్టును ప్రయోగించి అక్రమ నిర్బంధం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గూనూరు వరలక్ష్మి, గండి నాయనబాబు, ఎస్.వి.నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ, సాంబశివరావు, దేవుళ్లు, రమణ పాల్గొన్నారు.

చోడవరంలోని కొత్తూరు కూడలిలో రాస్తారోకో

ట్రాక్టర్ల యజమానుల నిరసన

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సొంత భూముల నుంచి ఇళ్ల నిర్మాణాలకు మట్టి, కంకర తీసుకువెళ్తున్నా.. ఏఎంఆర్ కంపెనీ సిబ్బంది ట్రిప్పు నకు రూ.410 చొప్పున సీనరేజ్ వసూలు చేస్తున్నా రని ట్రాక్టర్ల యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలోని గాంధీ విగ్రహం వద్ద గురువారం వారంతా సమావేశమై నిరసన తెలిపారు. శ్రీను, గణేష్, నారాయణరావు తదితరులు మాట్లాడుతూ.. ఇలాంటి విధానాలు అమలు చేస్తే జీవనోపాధి దెబ్బతింటుందన్నారు. అడగోలు వసూళ్లు వద్దని సభాపతి అయన్న చెబు తున్నా బేఖాతర్ చేస్తున్నారని ఆరోపించారు.

రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు ఛిన్నాభిన్నం

సీలేరు(గూడెంకొత్తవీధి), న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో గురువారం పోలీసులు ఆకస్మికంగా వాహన తనిఖీలు నిర్వహిం చారు. సుమారు 20మందికిపైగా యువకులు లైసెన్సులు, శిరస్త్రాణాలు లేకుండా వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. వారికి సీఐ సుధాకర్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రాణం ఎంతో విలువైనదని.. అనుకోని ప్రమాదాలు జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా లైసెన్సు, ప్రమాద బీమా వంటి ధ్రువపత్రాలను ఉంచుకోవాలని పేర్కొన్నారు.

రంపచోడవరం: వాహనచోదకులంతా శిరస్త్రాణాలు ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ ఉంటుందని ఎస్సైలు వెంకటరావు, భూషణం సూచించారు. ఐ.పోలవరం కూడలిలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనచోదకులకు అవగాహన కల్పించారు. శిరస్త్రాణం ధరించకపోవడం వల్ల, మద్యం మత్తులో వాహనాలు నడపడంతో ప్రమాదాల జరుగుతున్నాయి.

బాలుర వసతి గృహంలో అభివృద్ధి పనులు

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తకోటలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో వసతులు కల్పనపై అధికారులు దృష్టి సారించారు. స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.18 లక్షల నిధులు కేటాయించారు. ఇక్కడి ఎస్సీ బాలుర వసతి గృహం భవనం శిథిలావస్థలో ఉంది. 100 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్లు లేవు. ఈ మేరకు కొత్తగా 12 స్నానపు గదులు, 12 మరుగుదొడ్ల చొప్పున మొత్తం 24 నిర్మించేందుకు ఉపాధి హామీ నిధులు రూ. 18 లక్షలు కేటాయించారు. గదుల నిర్మాణ పనులకు గురువారం స్థానిక కూటమి నాయకులు భూమిపూజ చేశారు. సర్పంచి కోన లోవరాజు, తెదేపా నాయ కులు కోట గోవిం దరావు, సత్యనారా యణ, ఉగ్గిన శ్రీని వాసరావు, జన సేన నాయకుడు చింతల కిషోర్ తదితరులు పాల్గొ న్నారు.

భూమి పూజ చేసిన కూటమి నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో కె.కాలనీ ప్రాథమిక పాఠ శాల వెనక ఉన్న శ్రీనివాస అపార్ట్ మెంటు వద్ద తాగునీటి కొళాయి పైపు పగిలి నీరు వృథాగా పోతుంది. స్థాని కులు తాగునీరు పట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. – అప్ప లరాజు, స్థానికుడు, ✓: తాగునీటి కొళాయి పైపు పగిలిపోయిన విషయం మా దృష్టికి రాలేదు. సిబ్బందిని పంపించి బాగుచేయిస్తాం. – శ్రీనివాస రావు, పంచాయతీ కార్యదర్శి

చోడవరం, న్యూస్‌టుడే: వెంకన్నపాలెంలో బీసీ కాలనీలో కాలువలు, రోడ్లు సరిగా లేవు. సమస్య పరిష్కరించండి. – వెంకటరమణ, వెంకన్నపాలెం, చోడవరం మండలం, ✓: బీసీ కాలనీలో కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే రాజు రూ.30 లక్షలు ఉపాధి నిధులు మంజూరు చేయించారు. నిధులు విడుదల కాగానే నిర్మాణ పనులు చేపడతాం. – గంగా ధర్, కార్యదర్శి, వెంకన్నపాలెం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: గవరవరం-కాశీపురం వయా తారువ మీదుగా ఆర్ అండ్ బీ రోడ్డు విస్తరణ పనులు అర్ధాం తరంగా నిలిపేశారు. దీని వల్ల రోడ్డుపై రాళ్లు తేలడంతో పాటు గోతులు తీసి మట్టి రోడ్డు మీద వేసి వదిలేయడంతో పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. అధికారులు స్పందించాలి. – రాంబాబు, ✓: ఈ రోడ్డు పనులకు సంబంధించి బిల్లులు రావాల్సి ఉంది. అవి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. – ర.భ.శాఖ అధికారి, దేవరాపల్లి మండలం

రెండు బైకులు ఢీ : ఇద్దరికి గాయాలు

రావికమతం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా బి.ఎన్ రోడ్డు మార్గంలో టి.అర్జాపురం శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. వి.మాడుగుల మండలానికి చెందిన కోన జగ్గారావు, శెట్టి నాయుడు గురువారం ద్విచక్ర వాహనంపై నర్సీపట్నం వైపు వెళ్తున్నారు. అదే సమయంలో కొత్తకోట నుంచి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో కొత్తకోట వాసులకు గాయాలయ్యాయి. వారిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రెండు వాహనాలను స్టేషన్‌కు తరలించారు. కేసునమోదు చేసినట్లు కొత్తకోట ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

ఘనంగా సంస్కృతి దీక్ష

జి.మాడుగుల: సోలభం పంచాయతీ పెద్ద పొలం గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వ ర్యంలో సంస్కృతి దీక్ష యజ్ఞం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆరు గ్రామాలకు చెందిన 62 మంది స్వధర్మంలోకి తిరిగి ప్రవేశించారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా ధర్మప్రచార ప్రముఖ్ అప్ప లరాజు, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పరమహంస, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ ప్రీమ్స్-1: శంబాలా (మార్నింగ్, ఫస్ట్ షో), ఈషా (మ్యాట్నీ, సెకండ్ షో)
ప్రీమ్స్-2: ఛాంపియన్

మొగలిపురంలో 'మన పల్లెకు మన ఎమ్మెల్యే'

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మొగలిపురంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు 'మన పల్లెకు మన ఎమ్మెల్యే' కార్యక్రమం జరుగుతుందని సబ్బవరం జనసేన అధ్యక్షుడు కర్రి కనకరాజు, సబ్బవరం ఎంపీడీవో పి. పద్మజ తెలిపారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరవుతారన్నారు. తర్వాత బాటజంగాలపాలెం, అంతకాపల్లి గ్రామాల్లో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

శునకాల స్వైర విహారం.. యంత్రాంగం నిస్తేజం

దొగ్గవానిపాలెంలో గుంపుగా సంచరిస్తున్న వీధికుక్కలు

పెందుర్తి, న్యూస్‌టుడే

పెందుర్తి మండలంలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామీణ, జీవీఎంసీ వార్డు పరిధిలో ఏ వీధిలో చూసినా శునకాల సంచారం ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. కుక్కలన్నీ గుంపులుగా సంచరిస్తూ దాడులకు పాల్పడుతున్నాయి. ఈ క్రమంలో బాధితుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇంత జరుగుతున్నా యంత్రాంగం మాత్రం నిస్తేజంగా వ్యవహరిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు.

★ పెందుర్తి మండలం గుర్రమ్మపాలెం పంచాయతీ అక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన అనుపోజు వరహాలమ్మ (55) కుక్క కాటుకు గురై చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మరణించినట్లు గ్రామస్థులు తెలిపారు. పదిహేను రోజుల క్రితం పిచ్చికుక్క ఆమెపై దాడి చేయడంతో తల, కంటికి తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు చికిత్స పొందుతూనే పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు కేజీహెచ్‌లో చేర్పించారు. అక్కడ వైద్యం పొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయింది. గ్రామంలో వీధికుక్కల సంచారం విపరీతంగా ఉన్నా పట్టించుకునే నాథుడు లేకపోయాడని గ్రామస్థులు వాపోయారు.

నియంత్రణ అంతంత మాత్రమే..: జీవీఎంసీ వార్డు పరిధిలో కాస్తో కూస్తో శునక నియంత్రణ చర్యలు అడపాదడపా కనిపిస్తున్నా.. పంచాయతీల పరిధిలో కానరావడం లేదు. దీంతో శునకాల సంతతి దినదినాభివృద్ధి చెందుతోంది. ఏ గ్రామంలో చూసినా పదుల సంఖ్యలో వీధి కుక్కలు సంచరిస్తున్నాయి. పిల్లలు, ఒంటరి వ్యక్తులపై దాడి చేస్తున్నాయని నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల నేపథ్యంలో వీధికుక్కల నియంత్రణపై జీవీఎంసీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు దృష్టి సారించకుంటే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కుక్కకాటు చికిత్స పొందిన వారు

ఆసుపత్రి	సంఖ్య
పెందుర్తి సీహెచ్‌సీ	1741
పెందుర్తి యూపీహెచ్‌సీ	104
చినముషిడివాడ యూపీహెచ్‌సీ	93
పురుషోత్తపురం యూపీహెచ్‌సీ	89
మొత్తం	2,027

ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటి వరకు పెందుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో 1741 మంది కుక్కకాటుతో వ్యాక్సిన్లు తీసుకున్నారు. వీరు కాకుండా 3,122 మందికి చికిత్స కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు పదుల సంఖ్యలో కుక్కకాటు బాధితులు ఆసుపత్రులకు వస్తున్నారు. ఈ గణాంకాలను పరిశీలిస్తే తీవ్రత ఎలా ఉందో అర్థమవుతోంది.

బరిలోకి దిగితే పతకాలే..

బాక్సింగ్‌లో రాణిస్తున్న విద్యార్థినులు

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్‌స్కూల్ విద్యార్థులు బాక్సింగ్ క్రీడ పట్ల ఆసక్తి పెంచుకుని సత్తా చాటుతున్నారు. తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది ప్రోత్సాహంతో కోచ్‌ల వద్ద క్రమం తప్పకుండా సాధన చేస్తూ...చిచ్చర పిడుగుల్లా దూసుకుపోతున్నారు. నైపుణ్యాలు పెంచుకుని పోటీల్లో పతకాలు సాధిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబరులో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పలువురు విజేతల మనోగతం వారి మాటల్లోనే..

సాధన చేస్తున్న క్రీడాకారిణులు

మా స్వస్థలం శ్రీకాకుళం. చదువుతో పాటు క్రీడలు అవసరమని బాక్సింగ్ పట్ల ఆసక్తి పెంచుకున్నా. ఈఏడాది విశాఖలో జరిగిన సబ్‌జూనియర్ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించి దిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా. గతేడాది విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పసిడి పతకం సొంతం చేసుకుని మహారాష్ట్రలో జరిగిన ఆలిండియా మహిళా బాక్సింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించా. –కె.కోవిద, 9వతరగతి

◆ బాక్సింగ్ పట్ల ఉన్న ఆసక్తితో మూడేళ్లుగా కోచ్ వద్ద తర్ఫీదు పొందుతున్నా. స్వగ్రామం ఝార్ఖండ్. ప్రతిరోజు గంట పాటు సాధన చేస్తున్నా. ఈ ఏడాది అక్టోబరులో రాజమహేంద్రవరంలో జరిగిన పోటీల్లో పసిడి పతకం సాధించి వచ్చే ఏడాది జనవరిలో బెంగళూరులో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. గతేడాది ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించి జాతీయ మహిళా పోటీల్లో పాల్గొన్నా. జిల్లా స్థాయి పోటీల్లో రెండు పసిడి పతకాలు సాధించా. –శ్రిష్టి పర్మార్, 11వ తరగతి

◆ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆత్మరక్షణ కోసం బాక్సింగ్ శిక్షణ తీసుకుంటున్నా. స్వగ్రామం పిఠాపురం. ఈఏడాది అక్టోబరులో విశాఖలో జరిగిన పోటీల్లో బంగారు పతకం, రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పసిడి పతకం సాధించి జనవరిలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించా. గతేడాది జిల్లా స్థాయిలో రజత పతకం సాధించా. తొలిసారిగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉంది. –మధురిమ, 11వ తరగతి

◆ చదువుతో పాటు బాక్సింగ్ లోనూ రాణిస్తున్నా. ప్రపంచ క్రీడాకారిణి మేరీకోమ్‌ను ఆదర్శంగా తీసుకుని ఆసక్తి పెంచుకున్నా. తొలుత కొంత భయపడ్డా. కోచ్‌లు ధైర్యం చెప్పడంతో ముందడుగు వేశా. ఈఏడాది రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ పోటీల్లో బంగారు పతకం సాధించి అరుణాచల్‌ప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా. గతేడాది జిల్లా, రాష్ట్ర స్థాయిలో పసిడి పతకాలు సాధించి తర్వాత జాతీయస్థాయి పోటీల్లో రజత పతకం కైవశం చేసుకున్నా. –క్రితిపర్మార్, 10వ తరగతి

రంగా వర్ధంతికి ఏర్పాట్లు

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం జింక్ ఆంజనేయస్వామి గుడి వద్ద ఉన్న వంగవీటి రంగా విగ్రహం వద్ద రంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఏడు వార్డుల సమన్వయకర్త విశ్వనాథుల దినకర్ తెలిపారు. ఈనెల 26న ఉదయం 10 గంటలకు విగ్రహం వద్ద నివాళి అర్పించి అనంతరం పేదలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఏడు వార్డుల నుంచి కృష్ణదేవరాయ సేవా సంఘాల ప్రతినిధులు, సభ్యులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం వంగలి సమీపంలోని మారిటైం, పెట్రో యూనివర్సిటీకి వెళ్లే దారి అధ్వానంగా ఉంది. –హేమంత్, వంగలి ✓: అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. –అకుల శ్రీహేమ, సర్పంచి, సబ్బవరం

?: సబ్బవరం చింతలగనగర్ కాలనీలో మురుగు పేరుకుపోయి దుర్వాసన, దోమల బెడద వెంటాడుతోంది. –జి.వెంకటేశ్వరరావు, చింతలగనగర్ కాలనీ, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 95వవార్డు సీమలాపల్లి ప్రధాన కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నాం. –అప్పారావు, వెంకటరావు, స్థానికులు ✓: కాలువల్లో మురుగు తొలగించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. –రమణమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం పరిసర గ్రామాల్లో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ తెలిపారు. దీనివల్ల గండివానిపాలెం, నక్కవానిపాలెం, విజయరాంపురం, పచ్చికోరువానిపాలెం, ఈ.మర్రిపాలెం, గొన్నవానిపాలెం, ఫార్మాసిటీ పునరావాసకాలనీ, కన్నూరు, మంత్రిపాలెం, లంకెలపాలెం, వినాయకనగర్, శ్రీరామ్ నగర్‌కాలనీ, గంజిపేట, శ్రీరంగనగర్, గొల్లపేట, గంగిరెడ్లకాలనీ తదితర గ్రామాలకు ఆయా సమయాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు.

తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం గొర్లెవానిపాలెం తెదేపా కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు మండల తెదేపా అధ్యక్షుడు కన్నూరు వెంకటరమణ తెలిపారు. నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

నూతన నియామకం

వేపగుంట, సబ్బవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల తెదేపా కమిటీలను ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రకటించిన సంగతి తెలిసిందే. అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెదేపా ఉపాధ్యక్షులుగా **గవర సత్తిబాబు**ను రాష్ట్ర కమిటీ నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. నాయకులు మొల్లి ముత్యాలనాయుడు, కర్రి కోటేశ్వరరావు తదితరులు సత్తిబాబును అభినందించారు.

★ పెందుర్తి నియోజకవర్గం నుంచి తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శిగా సబ్బవరం మండలం మొగలిపురం గ్రామానికి చెందిన **అంగటి లక్ష్మి** నియమితులయ్యారు. ఈమేరకు ఆమె పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, యువనేత గండి వంశీదీప్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

సీపీఐ ర్యాలీ విజయవంతానికి పిలుపు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా శుక్రవారం నగరంలో జరగనున్న ర్యాలీని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం సుజాతనగర్ సమీప గిరిప్రసాద్‌నగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సమాజంలో హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ అంకితం కావాలని, అప్పుడే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని ఆర్ఎస్ఎస్ నగర ప్రధాన కర్త పీవీఎల్ఎన్ రాజు అన్నారు. గురువారం ఆర్ఎస్ఎస్ గంట్యాడనగర్ ఆధ్వర్యంలో హౌసింగ్‌బోర్డుకాలనీ సూర్యదేవాలయ ప్రాంగణంలో హిందూ ధర్మ సమ్మేళనం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాజు మాట్లాడుతూ.. హిందూ ధర్మమంటే ఒక కులం, మతం కాదని అది భారతీయుల జీవనవిధానమని గుర్తుచేశారు. ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు వీవీఎల్ శ్రీనివాస్, వినోద్‌కుమార్, శంకరరావు, ప్రమోద్‌కుమార్ సారంగి, గొందేశి గురప్పరెడ్డి, పద్మావతి, యాదవ్, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని శివాజీపాలెం ప్రాంతానికి చెందిన కాశిన వెంకటేశ్వరరావు కుటుంబం గురువారం రూ.1,00,116 విరాళంగా సమర్పించింది. విరాళాన్ని నగదు రూపంలో పీఆర్వో కార్యాలయంలో సీనియర్ సహాయకుడు వి.సూర్యనారాయణకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు పంచకర్ల ప్రసాద్ తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాసకాలనీ కొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు తన సొంత నిధులు రూ.5లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు రహదారి నిర్మాణ పనులకు జనసేన పార్టీ మండల ఇన్‌ఛార్జి పంచకర్ల ప్రసాద్, స్థానిక నాయకులు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొద్దపు శ్రీనివాసరావు, మోటూరు సన్యాసినాయుడు, కూటమి నాయకులు అట్టా సన్యాసిఅప్పారావు, గోవింద, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అంతకాపల్లి శివారు రావులమ్మపాలెంలో సబ్బవరపు రామునాయుడు ఇంటి నుంచి గెడ్డ వరకు మండల పరిషత్ నిధుల నుంచి రూ.5లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి భాజపా నేత చొక్కాకుల వెంకట్రావు గురువారం శంకుస్థాపన (భూమిపూజ) చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు ఊపందుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రొంగలి దేముడు, ఎంపీటీసీ సభ్యులు చొక్కాకుల గోవింద, గొంప రమణ, జక్కాన శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజలో పాల్గొన్న స్థానిక నాయకులు, ప్రజలు

వాజ్‌పేయీ సేవలు మరువలేనివి

సబ్బవరం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని ఎ.బి. వాజ్‌పేయీ దేశానికి అందించిన సేవలు మరువలేనివని భాజపా నేత చొక్కాకుల వెంకట్రావు అన్నారు. వాజ్‌పేయీ శత జయంత్యుత్సవాల్లో భాగంగా సబ్బవరంలో గురువారం ఏర్పాటు చేసిన పెందుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా వాజ్‌పేయీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. శంకరరావు, ముమ్మన దేముడు తదితర నాయకులు పాల్గొన్నారు.

సందడిగా రుషికొండ బీచ్

సాగర్‌నగర్: క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో రుషికొండ బీచ్‌కు గురువారం అధిక సంఖ్యలో సందర్శకులు తరలిరావడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. మత్స్యరాశుల పార్కు, పోలీసు టవర్, బోటింగ్ కేంద్రం తదితర ఆహ్లాదకర ప్రదేశాల్లో ఉత్సాహంగా గడిపారు. సముద్ర స్నానాలు చేసేవారిని లోపలికి వెళ్లరాదంటూ మెరైన్ పోలీసులు, టూరిజం బ్లూఫ్లాగ్ బీచ్, జీవీఎంసీ లైఫ్‌గార్డులు ప్రచారమాధ్యమాల ద్వారా అప్రమత్తం చేశారు.

విజేతకు అభినందన

పిట్టవానిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వవార్డు పరిధి పిట్టవానిపాలెం గ్రామానికి చెందిన యువకుడు డి.గంగరాజు ఇటీవల తగరపువలసలో జరిగిన మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో 55 కేజీల విభాగంలో పాల్గొని ప్రథమస్థానం సాధించి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నాడు. ఈమేరకు గురువారం రాత్రి నమ్మిదొడ్డిలో జరిగిన కార్యక్రమంలో గంగరాజును వార్డు తెదేపా సీనియర్ నాయకుడు యలమంచిలి రాజేశ్ తదితర నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత పాల్గొన్నారు.

గంగరాజును అభినందిస్తున్న రాజేశ్ తదితర నాయకులు

క్రీస్తు మార్గం ప్రపంచానికి ఆదర్శం

మాట్లాడుతున్న రౌతు శ్రీనివాసరావు

పరవాడ, న్యూస్‌టుడే: లంకెలపాలెం చర్చిలో జరిగిన వేడుకల్లో 79వవార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కోసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పందివానిపాలెం, తానాం, పరవాడ, చింతలగొర్లెవానిపాలెం, దీపాంజలినగర్, జాజులవానిపాలెం, దేశపాత్రునిపాలెం, పి.భోనంగి తదితర గ్రామాల్లోని చర్చిలను సుందరంగా తీర్చిదిద్దారు. చిన్నారులు వివిధ వేషధారణల్లో సందడి చేశారు. పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం కల్వరీ అపోస్టలిక్ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ప్రార్థనలు చేపట్టారు. అనంతరం పాస్టర్ ఎం.జాన్‌పాల్ కేక్ కోసి అందరికీ తినిపించారు. తర్వాత వృద్ధులకు, వితంతువులకు, అనాథలకు చీరలు పంపిణీ చేశారు.

సబ్బవరం రోమన్ క్యాథలిక్ చర్చిలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

పందివానిపాలెం చర్చిలో..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అంతకాపల్లి శివారు రావులమ్మపాలెం గ్రేస్ ఆఫ్ గాడ్ చర్చిలో పాస్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. భాజపా నేత చొక్కాకుల వెంకట్రావు, చొక్కాకుల గోవింద అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. కేకు కోసి అందరికీ తినిపించారు. అనంతరం అతిథులను సత్కరించారు. అంతకుముందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందించారు.

★ సబ్బవరం రోమన్ క్యాథలిక్ చర్చిలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కోసి అందరికీ తినిపించారు. పి.మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కోస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు ప్రపంచానికి అందించిన ప్రేమ, దయ, క్షమాగుణం అందరికీ ఆదర్శనీయమని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. పెందుర్తిలోని పెంతుకోస్తు చర్చిలో గురువారం ఫాదర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవులు క్రీస్తు బోధనలను అనుసరిస్తూ ప్రపంచ శాంతికి కృషి చేయాలన్నారు. క్రిస్మస్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

వేడుకల్లో పాల్గొన్న గండి బాబ్జీని సత్కరిస్తున్న నిర్వాహకులు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర ప్రాంతాల్లోనూ ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. వేపగుంట సూర్యచంద్రనగర్ కొండపై, ముత్యమాంబ కాలనీలో, ఎరుసలేం, వేపగుంట హైస్కూలు వద్ద, నాయుడుతోట, వేపగుంట కూడలి, బంటా కాలనీ, వరలక్ష్మీనగర్, అప్పలనర్సయ్యకాలనీల్లోని చర్చిల్లో ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ వేడుకల్లో నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

★ మొగలిపురంలో పాస్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో స్థానిక నాయకులు గండి రవికుమార్, యడ్ల నాయుడు, వాసు, పాస్టర్లు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న పాస్టర్ జాన్‌పాల్

సేవలకు గుర్తింపు

బండారు దత్తాత్రేయతో సరస్వతి

పెందుర్తి, న్యూస్‌టుడే: విజయవాడకు చెందిన ప్రచారం మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్త్రీ శక్తి పురస్కారాల ప్రదానం కార్యక్రమంలో పెందుర్తికి చెందిన నార సంచుల తయారీ సంస్థ వ్యవస్థాపకురాలు వానా సరస్వతిని ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఈనెల 22, 23 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హిమాచల్‌ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు అతిథులుగా పాల్గొని సరస్వతికి సంబంధిత పురస్కారం అందజేశారు. మహిళల స్థిరమైన అభివృద్ధికి నార సంచుల ఉత్పత్తి ద్వారా చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారం అందించినట్లు సరస్వతి పేర్కొన్నారు.

ఘనంగా విశ్వవిజ్ఞాన పీఠం వార్షికోత్సవం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం భీమిలి శాఖ వార్షికోత్సవం గురువారం భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. పిఠాపురానికి చెందిన ఈ పీఠం పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా భక్తులనుద్దేశించి మాట్లాడుతూ యాంత్రిక జీవనంలో ప్రతీ వ్యక్తి ఆధ్యాత్మిక తత్వాన్ని అలవర్చుకున్నట్లయితే ఆనందమయమైన జీవనాన్ని సాగించవచ్చని అనుగ్రహ భాషణం చేశారు. 40 మంది పేదలకు నిత్యావసరాలు, దుప్పట్లను పంపిణీ చేశారు. సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ జి.ఎస్.ఎన్.రాజు, పరవస్తు ఫణిశయన సూరి, ఆచార్య డి.వెంకటరావు ప్రసంగించారు. అనంతరం పండితుడు గోరుగొంతు అక్కుబొట్లు శర్మకు హుస్సేన్ షా కవి స్మారక పురస్కారాన్ని అందించారు.


పేదలకు నిత్యావసరాలు అందిస్తున్న పిఠాపురం పీఠాధిపతి డా.ఉమర్‌ఆలీషా

విజేతకు ఘన స్వాగతం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్‌స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి జంగం జయదీప్ ఈనెల 21వ తేదీన కర్ణాటక రాష్ట్రం మంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి ఫిన్ స్విమ్మింగ్ పోటీల్లో రజత పతకం కైవసం చేసుకుని కోచ్ హరినాథ్‌రెడ్డితో కలిసి గురువారం దువ్వాడ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. ఈమేరకు స్పోర్ట్స్ డైరెక్టర్ మధుబాబు, అధ్యాపకులు, విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. దువ్వాడ స్టేషన్ నుంచి పాఠశాల వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కోచ్‌లు పాల్గొన్నారు.


రైల్వేస్టేషన్‌లో జయదీప్, కోచ్ హరినాథరెడ్డితో వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు

'లోకావలోకనం' పుస్తకావిష్కరణ

గాజువాక, న్యూస్‌టుడే: కలం స్నేహితులు కళావేదిక ఆధ్వర్యంలో రచయిత శేఖరమంత్రి ప్రభాకర్ రచించిన 'లోకావలోకనం' కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఈమేరకు గాజువాక కళావేదిక సభ్యులు హైదరాబాద్‌లో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పుస్తకాన్ని విడుదల చేశారు. ప్రతినిధులు బలివాడ సత్యారావు, డబ్బీరు గోవిందరావు, కె.గౌరీ ప్రసాద్, హరిబాబు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యవారి సేవలో తరించిన భక్తజనం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా గురువారం అయ్యవారి సేవ, అమ్మవారి తిరువీధి శోభాయమానంగా జరిగాయి. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని దేవేరుల సమేతంగా పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో అలంకరించి బంగారు తొళక్కియాన్ పల్లకీలో అధిష్ఠింపజేశారు. అధ్యాపకుల పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడామండపంలో దేవతామూర్తులను వయ్యారి నడకలతో ఊరేగించారు. భక్తజనం స్వామిని దర్శించుకున్నారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా తిరుప్పావై సేవాకాలం వేడుకగా జరిగింది. అర్చకులు ధూపదీప సేవలు జరిపి విశేష నివేదనలు సమర్పించారు.

శ్రీనివాసుడి దర్శనం.. భక్తజన పరవశం

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చక పరివారం వేకువజామున శ్రీవారికి ప్రాతఃకాల పూజలు జరిపారు. తిరుప్పావై సేవాకాలం నిర్వహించి పదవ పాశుర విన్నపం చేశారు. అశేష భక్తజనం సేవాకాలంలో పాల్గొని సామూహిక తిరుప్పావై పారాయణం చేశారు. అనంతరం సామూహిక ప్రసాద వితరణ చేపట్టారు.

పూజలందుకున్న శ్రీనివాసుడు, ఆండాళ్ అమ్మవారు

ఘనంగా ధనుర్మాసోత్సవాలు

అలంకరణలో గోదాదేవి

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాసోత్సవ పూజలు ఘనంగా జరిగాయి. లక్ష్మీపురం పోర్టుకాలనీ కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో, వేపగుంట, సింహపురికాలనీ ఆలయాల్లోనూ ఈ వేడుకలు జరిగాయి. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు పవన సుతునికి ప్రత్యేక పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జేఎన్‌ఫార్మాసిటీలోని కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ తెలిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, మన్యుసూక్త హోమం, గోత్రనామాలతో అర్చనలు ఉంటాయన్నారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

అమ్మవారి ఆలయానికి ఊయల బహూకరణ

ముత్యమాంబ ఆలయంలో దాతలు ఏర్పాటు చేసిన ఊయల

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట ముత్యమాంబ అమ్మవారి ఆలయానికి దాతలు ఊయల బహూకరించారు. పావడ గ్రామానికి చెందిన ముకుంద, హిమజ దంపతులకు కుమారుడు జన్మించడంతో మొక్కు తీర్చుకునే క్రమంలో దీన్ని తయారు చేయించి అర్చకులు శేషాద్రిశర్మకు అందజేశారు. వారు తమ కుమారుడిని గురువారం సాయంత్రం సంబంధిత ఊయలలో వేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ భక్తులెవరైనా తమ చిన్నారులను ఆలయ ప్రాంగణంలోని ఊయలలో వేసి అమ్మవారి అనుగ్రహం పొందవచ్చునని పేర్కొన్నారు.

ఘనంగా శ్రీ సత్యసాయి సేవాసదన్ వార్షికోత్సవం

మల్కాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 40వ వార్డు హిందుస్థాన్ షిప్‌యార్డుకాలనీలో శ్రీ సత్యసాయి మందిరం 19వ వార్షికోత్సవాన్ని గురువారం ట్రస్ట్ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బాలవికాస్ పిల్లలతో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

(c) eenadu

ఈనాడు
అనంతపురం
శుక్రవారం డిసెంబరు 26, 2025

బ్యాటర్ల విజృంభణ



ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సమర్పణలో కొనసాగుతున్న ఈనాడు ఈఎస్ఎల్-2025 సీనియర్ విభాగం క్రికెట్ పోటీల్లో పలు జట్లలోని బ్యాటర్లు సిక్సర్లు, బౌండరీలతో సత్తా చాటుతున్నారు. జట్టు విజయంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. గురువారం అనంత క్రీడాగ్రామంలో క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగాయి.

-న్యూస్‌టుడే, అనంతపురం క్రీడలు

... వివరాలు 6లో

ఫ్యాక్షన్ గ్రామంలో సోదాలు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : మండలంలోని ఫ్యాక్షన్ గ్రామం మేడిమాకులపల్లిలో గురువారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎస్పీ ఆదేశాలతో ఆధ్వర్యంలో పోలీసు బలగాలు గ్రామంలో ఉన్న ప్రధాన పార్టీల నాయకులు, అనుమానితులు, రౌడీషీటర్ల ఇళ్లతోపాటు వామిదొడ్డి, ఇతర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని కాలనీల్లో పర్యటించారు. గొడవలకు దిగకుండా ప్రశాంత జీవనం సాగించాలని పోలీసులు హితవు పలికారు.

ముక్కోటి ఏకాదశికి పటిష్ఠ బందోబస్తు

కదిరి, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఇబ్బంది లేకుండా బందోబస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఈనెల 30న ముక్కోటి ఏకాదశి వైకుంఠ ద్వారంలో భాద్రీశుని దర్శనం కల్పిస్తారు. పెద్దఎత్తున భక్తులు హాజరవుతారు. వేకువజాము నుంచే దర్శనం మొదలు కానుంది. అందుకే క్యూలైన్లు, కిక్కిరిసిన జనం తోపులాటలు, ఇతర ఇబ్బందులు లేకుండా బారికేడ్ల ఏర్పాట్లపై ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డితో చర్చించారు. తగిన ఏర్పాట్లతో ప్రశాంత దర్శనం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఈవో తెలిపారు.

ఏర్పాట్లపై ఆరాతీస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

పురపాలికకు.. వ్యవసాయం

● ఖాళీ స్థలాల్లో పంటల సాగు
● రాబడి పెంచుకొనే యోచనతో ప్రయోగం

మురుగు శుద్ధి కేంద్రం-2లోని ఖాళీ స్థలంలో ఆకుకూరల సాగు

పురపాలిక : తాడిపత్రి
పంటల సాగుకు సేకరించిన స్థలం : 10 ఎకరాలు
ప్రత్యేకత : ప్రకృతి వ్యవసాయం
వార్షిక ఆదాయ లక్ష్యం : రూ.15 లక్షలు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి పురపాలికలో ఏది చేసినా ప్రత్యేకంగానే ఉంటుంది. ఇంటింటి చెత్త సేకరణ, ప్లాస్టిక్ నిషేధం, పచ్చని చెట్ల సంరక్షణతో జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక పురస్కారాలు సొంతం చేసుకుంది. ఇటీవల విద్యుత్తు ఆదాలోనూ బంగారు పతకాన్ని అందుకోవడం విశేషం. ప్రస్తుతం దేశంలోనే ఎక్కడా లేని విధంగా పురపాలికలో ఉన్న ఖాళీ స్థలాల్లో పంటలను సాగు చేస్తూ ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు శ్రీకారం చుట్టారు.

● తాడిపత్రి పురపాలికలో 2015లో అప్పటి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి పురపాలికకు వ్యవసాయం ద్వారా కూడా ఆదాయాన్ని తీసుకురావాలని సుమారు ఆరు ఎకరాల్లో అల్లనేరేడు తోట సాగు చేశారు. దీని ద్వారా ఆదాయం బాగా ఉండేది. తరువాత ప్రభుత్వం మారడంతో గాలికొదిలేయడంతో ఆ చెట్లన్నీ ఎండిపోయాయి. అప్పట్లోనే చెత్త నిల్వ కేంద్రంలో సుమారు ఎకరాలో కూరగాయలు సాగు చేసి కొన్నిలక్షలు, మున్సిపల్ సిబ్బంది ఆకుకూరలు, కూరగాయలు అందించారు. ప్రస్తుతం అదే తరహాలో పంటల సాగుకు శ్రీకారం చుట్టారు.

ఏవి సాగు చేస్తున్నారంటే..

పురపాలికలోని మురుగునీటి శుద్ధికేంద్రం-2, చెత్తనిల్వ కేంద్రంలో సుమారు రెండున్నర ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. బోర్లు వేయించి ప్రత్యేక సిబ్బందితో నీటితడులు అందిస్తున్నారు.

● ప్రస్తుతం తోటకూర, పాలకూర, గోంగూర, పలకలాకు తదితర ఆకుకూరలు, బెండకాయ వంకాయ, మొటిక్కాయ, గోరు చిక్కుడు, ముల్లంగి, టమాట, క్యారెట్ వంటి కూరగాయలు, చామంతి, బంతిపూలు కూడా సాగు చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ తరహాలో చెత్త నిల్వ కేంద్రంలో తయారు చేస్తున్న వర్మికంపోస్ట్, సేంద్రియ ఎరువులతోనే సాగు చేపడుతుండటం విశేషం.

● ఇటీవల ఆకుకూరలు కోతకు రావడంతో వాటిని తొలగింపు 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. భవిష్యత్తులో విపణిలో విక్రయించి సుమారు రూ.15 లక్షల వరకు రాబడి గడించాలన్న యోచనలో ఉన్నారు.

ప్రత్యేక ప్రణాళికతో ముందుకు..

-శివరామకృష్ణ, మున్సిపల్ కమిషనర్

మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సూచనలతో ఈపాటికి ఖాళీ స్థలాల్లో పలు రకాల పంటలు సాగు చేశాం. ప్రస్తుతం తక్కువగా సాగు చేపట్టినా వచ్చే ఏడాదికంతా పది ఎకరాల్లో పంటలు సాగు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నాం. పురపాలికకు వ్యవసాయంతోనూ రాబడి తీసుకొస్తాం.

శ్మశానవాటిక కబ్జా

చదును చేశాడిలా..

వైకాపా నాయకుడి దందా

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు దహన సంస్కారాలకు కేటాయించిన స్థలాలను కూడా వదలడం లేదు. ధనార్జనే ధ్యేయంగా దందా సాగిస్తున్నారు. వైకాపా హయాంలో బరితెగించి అక్రమాలు సాగించారు. ఇటీవల ఓ శ్మశానవాటికకు కేటాయించిన స్థలాన్ని ఓ వైకాపా నాయకుడు దర్జాగా కబ్జా చేశాడు. యంత్రాలతో ఆ ప్రదేశాన్ని చదును చేయించాడు. కళ్యాణదుర్గం మండలం నారాయణపురం గ్రామంలోని సర్వేనంబరు 75లో ఐదెకరాల స్థలాన్ని ఎస్సీలకు క్రైస్తవ శ్మశానవాటికకు కేటాయిస్తూ పంచాయతీలో తీర్మానం చేశారు. అప్పటి నుంచి అక్కడ అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన ఓ వైకాపా నాయకుడు కన్నుపడింది. ఇటీవల రాత్రికిరాత్రే యంత్రాలతో ఆ ప్రాంతంలోని సమాధులను తొలగింపు చేసి చదును చేయించడం గమనార్హం. దీంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలను ఖననం చేసే స్థలాన్ని కూడా వదలరా అని ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై తహసీల్దారు భాస్కర్‌ను వివరణ కోరగా శ్మశానవాటిక కబ్జా అయినట్లు తమ దృష్టి వచ్చింది. బాధ్యులపై చర్యలు తప్పవు. సర్వే చేయించి... కంచె ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటాం.

కొలువుదీరిన నకిలీలు!

■ వైకాపా హయాంలో పోస్టుల భర్తీ

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: అక్రమమార్గంలో కొలువు దక్కించుకున్న వారు దర్జాగా పని చేసుకుంటున్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఉద్యోగం చేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవటంతో పలు అనుమనాలు వ్యక్తమవుతున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో డీసీహెచ్ఎస్ పరిధిలోని ప్రాంతీయ ఆసుపత్రులు, సీహెచ్‌సీ కేంద్రాలలో పని చేసేందుకు 2021, 2022లో రెండు నోటిఫికేషన్లు ఇచ్చారు. వివిధ రకాల పోస్టులు 242 మేరకు భర్తీ చేశారు. వాటిలో ల్యాబ్‌టెక్నీషియన్, ఫార్మసిస్ట్, ఈసీజీ టెక్నీషియన్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్ తదితర పోస్టులను భర్తీ చేశారు. సదరు కొలువులకు దరఖాస్తు చేసుకున్న కొందరు కొవిడ్ సమయంలో కర్నూలు, అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పని చేసినట్లు నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి ఉద్యోగాలు పొందారు. మరికొందరు నకిలీ విద్యార్హత, వికలత్వ ధ్రువపత్రాలతో దక్కించుకోవడం గమనార్హం.

★ ధర్మవరం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ వ్యక్తి నకిలీ ధ్రువపత్రం సమర్పించి ఉద్యోగం పొందాడు. ఈ విషయంపై కొందరు ఆధారాలతో అధికారులకు ఫిర్యాదు చేశారు. సదరు ఉద్యోగిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

★ గుంతకల్లు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో పని చేసే మరొకరిది అదే తీరు. సదరు ఉద్యోగికి అధికారులు నోటీసు ఇచ్చినా ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం.

● ఈ అంశంపై అర్హత ఉన్నప్పటికీ ఉద్యోగాలు రాని కొందరు అభ్యర్థులు సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలను సేకరించారు. దీంతో నకిలీల బాగోతం వెలుగులోకి వచ్చింది. ఆధారాలు సమర్పించి ఆరు నెలలు గడుస్తున్నా అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పోస్టుల భర్తీ ప్రక్రియలో కొందరు అధికారులు, ఉద్యోగుల పాత్ర కూడా ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి.

నిబంధనలకు నీళ్లు..

అప్పట్లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో ల్యాబ్ టెక్నీషియన్‌కు ఇంటర్మీడియట్‌లో కెమిస్ట్రీ సబ్జెక్ట్ పూర్తిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని ఉన్నప్పటికీ... నిబంధనలకు విరుద్ధంగా కొందరికి పోస్టులు కట్టబెట్టేశారు. మరికొందరి నుంచి రూ. లక్షలు దండుకుని ఉద్యోగాలు ఇచ్చారని వెలుగులోకి వచ్చింది. దీంతో కొలువుల భర్తీలో కీలకంగా వ్యవహరించిన ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. కొన్ని నెలల తరువాత వారు తిరిగి ఉద్యోగం చేస్తూ పదోన్నతులు పొందటం గమనార్హం. నకిలీ ధ్రువపత్రాలు అందించి ఉద్యోగం పొందిన ఆరుగురు తమపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనే భయంతో రాజీనామా చేశారు. మిగిలిన వారు అలాగే కొనసాగుతున్నారు.

ఐదుగురికి తొలగింపు ఉత్తర్వులు ఇచ్చాం

-డాక్టర్ డేవిడ్ సిల్వరాజ్,
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయకర్త

కొందరు నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందినట్లు ఫిర్యాదులు అందిన మాట వాస్తవమే. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టాం. కొవిడ్ సమయంలో కర్నూలు ప్రభుత్వ వైద్యకళాశాలలో పని చేసినట్లు కొందరు నకిలీ ధ్రువపత్రాలు సృష్టించినట్లు గుర్తించాం. ఈమేరకు ఐదుగురికి తొలగింపు ఉత్తర్వులు ఇచ్చాం. ఇతరులకు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటాం.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

జిల్లాలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని చర్చిల్లో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మతపెద్దలు ఏసుక్రీస్తు సందేశాన్ని వినిపించారు. అనంత నగరంలోని అరవిందనగర్‌లో ఉన్న చర్చిలో క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

- న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం

జాతీయ స్థాయి గోల్‌షాట్ పోటీలకు ఎంపిక

రిషికేశ్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లులో మాంటిస్సోరి హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న రిషికేశ్ ఆల్ ఇండియా ఫెడరేషన్ గోల్‌షాట్ పోటీలకు ఎంపికయ్యాడు. గత వారంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచాడని కరస్పాండెంట్ నాగార్జున పేర్కొన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు తమిళనాడులో జరిగే జాతీయ స్థాయి గోల్‌షాట్ పోటీల్లో ఆడనున్నట్లు కరస్పాండెంట్ తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ప్రసాద్‌బాబు, మహేశ్వరిలతో పాటు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరుడి కల్యాణం

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్ఎల్‌వీ మార్కెట్‌లో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వళ్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరుల కల్యాణోత్సవం కనుల పండువగా జరిపారు. సుబ్రహ్మణ్య షష్ఠి పురస్కరించుకొని రెండు రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. శుక్రవారం రథోత్సవం నిర్వహించనున్నారు.

కేజీబీవీ విద్యార్థుల్లో ఆనందం

కాస్మెటిక్, రవాణా ఛార్జీలు చెల్లింపు

● అనంత జిల్లాలో కేజీబీవీలు: 32
● కేజీబీవీల్లో మొత్తం (6 నుంచి ఇంటర్ వరకు) విద్యార్థినులు: 8,596
● చెల్లించిన కాస్మెటిక్ ఛార్జీలు: రూ.85,96,000
● రవాణాకు..: రూ.11,96,300

ఎస్కేయూ, న్యూస్‌టుడే: కేజీబీవీ విద్యార్థినుల్లో ఆనందం వెల్లివిరిస్తోంది. వైకాపా ప్రభుత్వం హయాంలో ఒక్కసారి కూడా కాస్మెటిక్ ఛార్జీలు అందలేదు. ఈసారి కాస్మెటిక్, రవాణా ఛార్జీలు ఒకేసారి రావడంతో విద్యార్థినులు, వారి తల్లులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినులకు కాస్మెటిక్ ఛార్జీల కింద ప్రతి నెలా రూ.100లు చెల్లించాలి. కానీ గత ప్రభుత్వం ఈఛార్జీలు అటకెక్కించింది. గత 6 సంవత్సరాలుగా విద్యార్థులకు అందలేదు. కూటమి ప్రభుత్వం బుధవారం కాస్మెటిక్ ఛార్జీలు తల్లుల ఖాతాలో జమ చేసింది. అవి 2019 నుంచి అందించడం లేదు. అంతకుముందు ఒక్కో విద్యార్థినికి నెలకు రూ.100 చెల్లించేవారు. ప్రస్తుతం 10 నెలలకు ఒకేసారి విడుదల చేశారు. విద్యార్థినులు సబ్బులు, నూనె, పౌడరు తదితర వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి నిధులు జమ చేసినట్లు జిలా సమగ్ర శిక్షా ఏపీసీ శైలజ తెలిపారు.

ముందుగానే రవాణా ఛార్జీలు

కేజీబీవీల్లోని 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థినులు పబ్లిక్ పరీక్షలు రాయడానికి ఇతర కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుంది. వారికి ప్రభుత్వమే పరీక్షకు వెళ్లేందుకు రవాణా ఛార్జీలు చెల్లిస్తుంది. ఒక్కో విద్యార్థినికి రూ. 350 చొప్పున ఇస్తారు. గతంలో పరీక్షలు ముగిసిన తరువాత చెల్లించారు. ఈ సంవత్సరం పరీక్షలు ఆరంభం కాక ముందే తల్లుల ఖాతాలో జమ కావడం విశేషం. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులు 3,418 మంది ఉన్నారు. వారి అందరికి సంబంధించి నిధులు విడుదలయ్యాయి. తల్లికి వందనం పథకానికి బ్యాంకు ఖాతాలు సేకరించారు.

పెళ్లిచూపులు.. విపత్కర పరిణామాలు!

■ మ్యాట్రిమోని వెబ్‌సైట్లతో జాగ్రత్త

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలో పెళ్లి సంబంధం ఖాయమైంది. జంట ఫోన్ నంబర్లు ఇచ్చి పుచ్చుకున్నారు. ఆమె ఫోన్ ఎప్పుడూ బిజీగా ఉన్నా, కాల్ ఎంగేజ్ వచ్చినా యువకుడు అనుమానించేవాడు. ఈ విషయాన్ని యువతి తమ ఇంట్లో చెప్పడంతో పెళ్లి రద్దు అయింది. పరిణామాన్ని అవమానంగా భావించిన పెళ్లి కొడుకు వాట్సప్ గ్రూపుల్లో ఆమె గురించి అసభ్యకరంగా పోస్టులు పెట్టాడు. అంతటితో ఆగకుండా విషప్రచారానికి దిగడంతో యువతి నవ్వుల పాలైంది. చివరికి యువతి సోదరుడి ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగి కేసు నమోదు చేశారు.

ముంచుతున్నాయ్.. ప్రీ వెడ్డింగ్ షూట్లు

● అనంతపురం నగరానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినికి తల్లిదండ్రులు అమెరికా సంబంధం చూశారు. మధ్యవర్తి ద్వారా ఓ యువకుడితో పెళ్లి చూపులు ఏర్పాటు చేశారు. పెళ్లికి ముందు వెడ్డింగ్ షూట్‌లో అతడు అసభ్యకరంగా ప్రవర్తించటం యువతికి నచ్చలేదు. పైగా రెండ్రోజులు లాంగ్ రైడ్ వెళ్దామంటూ ఒత్తిడి చేయడంతో ఆమె భయపడిపోయింది. విషయం ఇంట్లో చెప్పగానే ఇద్దరి అభిప్రాయాలు వేర్వేరుగా ఉన్నాయని, జోడీ కలవదంటూ అమ్మాయి తల్లిదండ్రులు పెళ్లికి నిరాకరించారు. అతడు కోపంతో వెడ్డింగ్ షూట్‌లో తీసుకున్న ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా, పోర్న్‌సైటులలో పెట్టడంతో పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది.

● పై రెండు ఉదంతాలే కాదు.. ఉమ్మడి జిల్లాలో ఈ తరహా ఘటనలు తరచూ వెలుగు చూస్తున్నాయి. ఇలాంటి ఫొటో మార్ఫింగ్ కేసులు ఇటీవల జిల్లాలోని పలు స్టేషన్లలో నమోదయ్యాయి. ఫిర్యాదులు కూడా ఎక్కువగానే వస్తున్నాయని పోలీసు అధికారులు వెల్లడిస్తున్నారు.

● అమ్మాయి తరపు కుటుంబం వివిధ కారణాలతో పెళ్లిని తిరస్కరిస్తే కొందరు జీర్ణించుకోలేక దారుణాలకు ఒడిగడుతున్నారు. ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధపడుతూ నేరాలకు పాల్పడుతున్నారు. యువతీ యువకులు ఓ అభిప్రాయానికి రాకముందే ఫోన్ నంబర్లు మార్చుకుంటున్నారు. ఒకరి మనసు ఒకరు తెలుసుకుంటారనే అభిప్రాయంతో తల్లిదండ్రులు ఏర్పాటు చేస్తున్న ప్రీ వెడ్డింగ్ షూట్లు అసలు విషయాన్ని పక్కన పెట్టేలా సాగుతున్నాయి.

ధైర్యంగా ఫిర్యాదు..

ఇలా పెళ్లి చూపులు పూర్తవగానే అలా అన్ని వివరాలు ఇచ్చుకోవాల్సిన అవసరం లేదని పోలీసులు సూచిస్తున్నారు. అమ్మాయి తరపు కుటుంబీకులు వ్యక్తిగత వివరాలు, కుటుంబ విషయాలు, ఫోన్ నంబర్లు ఇవ్వొద్దని చెప్తున్నారు. తల్లిదండ్రుల ఇచ్చిన స్వేచ్ఛ దుర్వినియోగం చేసుకోవద్దని, పెళ్లి ముసుగులో కొందరు ప్రదర్శించే వికృతాలను గుర్తించినపుడు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని భరోసా ఇస్తున్నారు.

ఇలా మోసగిస్తారు..

మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో నకిలీ డీపీలు యువతీ యువకులకు శాపంగా మారాయి. వ్యక్తిగత వివరాలతోపాటు ఉద్యోగం, ఆస్తి గురించి కూడా సమాచారం ఇస్తూ.. పెళ్లి సంబంధాల కోసం ఎదురు చూస్తున్న వారిని కొందరు నిలువునా ముంచుతున్నారు. విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నామంటూ గొప్పలు చెబుతున్నారు. కొంతమంది తెలివిగా అందమైన చిత్రాలను డీపీలుగా పెట్టి మోసగిస్తున్నారు.

డయాలసిస్ కేంద్రంలో మెరుగైన సేవలు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు వల్ల స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు డా.నరసింహులు అన్నారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి ఏడాది అయిన సందర్భంగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకొని ధర్మవరంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. కేంద్రం వైద్య సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డా.సోనియా, గుండా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి బహుమతి అందజేస్తున్న నరసింహులు

ప్రమాదాలు జరుగుతున్నా పట్టదా?

గుత్తి మండల పరిధిలోని 67వ జాతీయ రహదారి పరిస్థితి అధ్వానంగా తయారైంది. దాదాపు ఐదేళ్లకు పైగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. రజాపురం గ్రామ సమీపంలో నిత్యం ప్రమాదాలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల గుంతకల్లు నుంచి గుత్తి ద్విచక్రవాహనంపై వస్తుండగా.. రహదారిపై వేసిన మట్టికుప్పను ఢీకొనడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

-న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

నాడు తొలగించారు.. నేడు చేరుస్తున్నారు!

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, ఉరవకొండ: గత వైకాపా ప్రభుత్వం తీవ్ర అన్యాయానికి గురైన అసైన్డ్ రైతులకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. వేలాది మంది అన్నదాతలకు సంబంధించిన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు చర్యలు మొదలుపెట్టారు. కూడేరు మండలం మరుట్ల, ఉదిరిపికొండ, కూడేరు, ఇప్పేరు, కలగల్ల తదితర గ్రామాల్లో ప్రభుత్వ భూముల్ని సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వనున్నారు. కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారానికి ప్రత్యేక బృందాన్ని నియమించారు. ఇప్పటికే మరుట్లలో గ్రామసభ నిర్వహించారు.

ఆర్థిక మంత్రి ఆదేశాలతో..

కూడేరు మండలంలో బాధిత రైతులు ఇటీవల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి సమస్యను వివరించారు. స్పందించిన మంత్రి... కలెక్టర్ ఆనంద్‌తో చర్చించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సాగులో ఉన్న రైతులకు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా కొత్త పట్టాలు ఇవ్వాలని సూచించారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబు, రెవెన్యూ మంత్రితో చర్చించి త్వరలోనే భూపంపిణీ కమిటీని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

అసైన్డ్ రైతులకు న్యాయం దిశగా చర్యలు

● అనంతపురం ఆర్డీవో నేతృత్వంలోని కమిటీ మరుట్ల, ఉదిరిపికొండ, కూడేరు, ఇప్పేరు, కలగల్ల గ్రామాల్లో ప్రతి సర్వే నంబరును పరిశీలిస్తారు. సాగులో ఉంటూ పట్టాలు లేని వారికి డి.పట్టా ఇచ్చేలా అసైన్‌మెంట్ కమిటీకి సిఫార్సు చేస్తారు. ఇప్పటికే డి.పట్టా కలిగి ఉండి.. సాగులోనూ ఉంటే అర్హతను పరిశీలిస్తారు. వారి కుటుంబానికి ఇంకెక్కడా భూమి లేకపోతే అర్హులుగా గుర్తించి పేర్లను ఆన్‌లైన్‌లో ఎక్కిస్తారు. దీంతోపాటు సాగులో లేకుండా ఆన్‌లైన్‌లో ఉన్న పేర్లను పరిశీలించి అక్రమమని తేలితే వాటిని తొలగిస్తారు.

పట్టించుకోని వైకాపా సర్కారు

వైకాపా ప్రభుత్వం వచ్చాక కూడేరు మండలంలో పలుచోట్ల నకిలీ పాసుపుస్తకాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు అక్రమార్కులు బ్యాంకుల్లో రుణాల కోసం పట్టాదారు పాసుపుస్తకాలు అక్రమంగా పొందారు. అప్పటి ప్రభుత్వం విచారణ పేరుతో 1380 మంది రైతులకు సంబంధించిన పేర్లను ఆన్‌లైన్ నుంచి తొలగించింది. ఇందులో 80 శాతానికి పైగా అర్హులే ఉన్నారు. పేర్లు తొలగించడంతో భూములు సాగు చేసుకుంటున్న రైతులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఐదేళ్లపాటు దూరమయ్యారు. తాము సాగుచేసుకుంటున్న భూములకు హక్కులు ఇవ్వాలని పలుమార్లు అర్జీలు ఇచ్చినా వైకాపా సర్కారు అప్పట్లో పట్టించుకోలేదు.



(c) eenadu

హోరాహోరీగా ఈఎస్ఎల్ సీనియర్ క్రికెట్ పోటీలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సమర్పణలో నిర్వహిస్తున్న ఈఎస్ఎల్-2025 సీనియర్ విభాగం క్రికెట్ పోటీల్లో బ్యాటర్ల జోరు కొనసాగుతోంది. వివిధ కళాశాలల జట్లు అద్భుత ఆటతీరుతో ఆకట్టుకుని ప్రీక్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాయి. గురువారం అనంత క్రీడాగ్రామంలో జరిగిన కొన్ని పోటీలు ఏకపక్షంగా ముగియగా.... మరికొన్ని పోటీలు ఉత్కంఠను రేకెత్తించాయి. బ్యాటర్లు సిక్సర్లు, బౌండరీల జోరుతో బౌలర్లను హడలెత్తించారు.

సునాయాసంగా నెగ్గిన ఆర్ట్స్ కళాశాల, తాడిపత్రి జట్లు

● హాకీ మైదానంలో జరిగిన పోటీలో అనంతపురం ఆర్ట్స్ కళాశాల జట్టు బుక్కపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టును 63 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్ట్స్ కళాశాల జట్టు శంకర్‌నారాయణ (24 పరుగులు; 2 వికెట్లు) ప్రతిభతో నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్లకు 122 పరుగులు చేసింది. తర్వాత బుక్కపట్నం కళాశాల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 59 పరుగులు చేసి ఇంటిదారి పట్టింది. ● ఇదే మైదానంలో జరిగిన మరో పోటీలో తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాల జట్టు 36 పరుగుల తేడాతో కదిరి మాతా జయలక్ష్మి డిగ్రీ కళాశాల జట్టుపై ఘనవిజయం సాధించింది. తాడిపత్రి జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్లకు 109 పరుగులు చేసింది. బ్యాటర్ జయవర్ధన్ 42 పరుగులు, 4 వికెట్లు పడగొట్టి ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కదిరి జట్టు 6 వికెట్లకు 73 పరుగులు చేసి ఓడింది. అమరేశ్వర్‌నాయక్ (25) బ్యాటింగ్‌లో ఒంటరిపోరు కొనసాగించినా ప్రభావితం చేయలేకపోయాడు. ● మరో పోటీలో జేఎన్‌టీయూ ఓటీపీఆర్ఐ జట్టు హిందూపురం సప్తగిరి డిగ్రీ కళాశాల జట్టును 8 పరుగుల తేడాతో మట్టి కరిపించింది. తొలుత బ్యాటింగ్ చేసిన జేఎన్‌టీయూ జట్టు హరికృష్ణ (46), చైతన్య (25) చక్కటి బ్యాటింగ్‌తో 10 ఓవర్లలో 6 వికెట్లకు 106 పరుగులు చేసింది. హిందూపురం జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 98 పరుగులు చేసి పోటీల నుంచి నిష్క్రమించింది. బ్యాటర్లు శివ (26), ముఖేష్ (23) కాసేపు పోరాడినా ఫలితాన్ని ప్రభావితం చేయలేక చతికిలబడ్డారు.

గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ కళాశాల జట్టు విజయానందం

హర్షిత మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ 1వ క్రాస్, మారుతి నగర్, అనంతపురం.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్

జయవర్ధన్ (25 బంతుల్లో 42 పరుగులు, 4 వికెట్లు)

వివేకానంద, ఎస్ఎస్‌జీఎస్, ఎస్‌వీజీఎం డిగ్రీ కళాశాలలు విజయకేతనం

● విన్సెంట్ మైదానంలో ఉదయం జరిగిన పోటీలో కళ్యాణదుర్గం వివేకానంద డిగ్రీ కళాశాల జట్టు అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల జట్టును 8 వికెట్ల తేడాతో చిత్తుచేసింది. అనంతలక్ష్మి కళాశాల జట్టు 10 ఓవర్లలో 52 పరుగులకే కుప్పకూలింది. వివేకానంద జట్టు కేవలం 4.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అధిగమించింది. ఓపెనర్ రఘు (32; 12 బంతుల్లో) కదంతొక్కడంతో విజయం ఖరారైంది. ● ఇంకో పోటీలో గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల జట్టు 82 పరుగుల భారీ తేడాతో అనంతపురం వివేకానంద డిగ్రీ కళాశాల జట్టును చిత్తుచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన గుంతకల్లు జట్టు పి.నీలేంద్ర (71), ఎం.షాహిద్ (51) బ్యాటింగ్‌లో చెలరేగడంతో 10 ఓవర్లలో 2 వికెట్లకు 154 పరుగులు చేసింది. భారీ లక్ష్యాన్ని ఛేదించలేక వివేకానంద జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 72 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. ● మరో పోటీలో కళ్యాణదుర్గం ఎస్‌వీజీఎం డిగ్రీ కళాశాల జట్టు 45 పరుగుల తేడాతో కదిరి వివేకానంద డిగ్రీ కళాశాల జట్టును మట్టి కరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన కళ్యాణదుర్గం జట్టు అరవింద్ (40), సాయి వివేక్ (33) చక్కటి బ్యాటింగ్ చేయడంతో 10 ఓవర్లలో 3 వికెట్లకు 129 పరుగులు భారీస్కోరు సాధించింది. కదిరి వివేకానంద జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లకు 84 పరుగులు చేసి నిష్క్రమించింది.

EENADU SPORTS LEAGUE 2025

అనంతలక్ష్మి ఎంబీఏ కళాశాల జట్టు..

హాకీ మైదానంలో నేటి ప్రీక్వార్టర్ ఫైనల్ పోటీల వివరాలు ఇలా....

● ఉదయం 9 గంటలకు జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల × రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల, ● ఉదయం 11 గంటలకు శింగనమల ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల × అనంతపురం ఎస్వీ డిగ్రీ కళాశాల, ● మధ్యాహ్నం 1 గంటకు అనంతపురం శ్రీవాణి డిగ్రీ కళాశాల × పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, ● మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురం ఆర్ట్స్ కళాశాల × జేఎన్‌టీయూ ఓటీపీఆర్ఐ

ఫుట్‌బాల్ మైదానంలో..

● ఉదయం 9 గంటలకు తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాల × ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ● అనంతలక్ష్మి ఎంబీఏ కళాశాల × కదిరి బ్లూమూన్ డిగ్రీ కళాశాల, ● కళ్యాణదుర్గం శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల × గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల, ● ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల × కళ్యాణదుర్గం ఎస్‌వీజీఎం డిగ్రీ కళాశాల

ఉరవకొండ, అనంతలక్ష్మి, బ్లూమూన్ డిగ్రీ కళాశాలల జట్లు ఘనవిజయం

● ఫుట్‌బాల్ మైదానంలో ఉదయం జరిగిన పోటీలో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు నలంద డిగ్రీ కళాశాల జట్టుపై 33 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఉరవకొండ జట్టు వన్నూరుస్వామి (31) బ్యాటింగ్ నైపుణ్యంతో 10 ఓవర్లలో ఏడు వికెట్లకు 131 పరుగులు సాధించింది. అనంతపురం నలంద డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 98 పరుగులు చేసి ఓటమిపాలైంది. ● ఇదే మైదానంలో జరిగిన మరో పోటీలో అనంతలక్ష్మి ఎంబీఏ కళాశాల జట్టు 23 పరుగుల తేడాతో పెనుకొండ శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాల జట్టుపై గెలిచింది. అనంతలక్ష్మి కళాశాల జట్టు మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 3 వికెట్లకు 111 పరుగులు చేసింది. వంశీ (62), గణేష్‌బాబు (26) అద్వితీయమైన బ్యాటింగ్‌తో జట్టు స్కోరును మూడంకెలు దాటించారు. పెనుకొండ జట్టులో సురేష్‌నాయక్ (27) రాణించినా 5 వికెట్లకు 88 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలైంది. ● మధ్యాహ్నం జరిగిన పోటీలో కదిరి బ్లూమూన్ డిగ్రీ కళాశాల జట్టు రాయదుర్గం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టుపై 21 పరుగుల తేడాతో పోరాడి గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన కదిరి జట్టు షాదన్ (75) అద్భుత బ్యాటింగ్‌తో నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్లకు 126 పరుగులు చేశాడు. ఈ బ్యాటరు ఏడు సిక్సర్లు, ఏడు బౌండరీలు కొట్టడం విశేషం. అనంతరం బ్యాటింగ్ చేసిన రాయదుర్గం జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 105 పరుగులు చేసి స్వల్ప తేడాతో ఓడింది. చివర్లో చరణ్ (27) బ్యాట్ ఝుళిపించినా పరిస్థితి చేయిదాటింది.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం ✆ 7382114647.

REAL ESTATE

FLAT FOR SALE
క్రిస్మస్, నూతన సంవత్సర స్పెషల్ ఆఫర్ 3 BHK, 2BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111

HOUSE FOR SALE
ATP అనంతటౌన్ షిప్ నందు పంగళ్ రోడ్డు దగ్గర (Opp శిల్పా లేపాక్షినగర్) 2 BHK గల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 8008538019

PLOT FOR SALE
హిందూపురంలో వెల్‌డెవలప్ ఓపెన్ ప్లాట్స్ బెంగళూరు రోడ్‌లో, లేపాక్షి రోడ్‌లో, సేవామందిర్ రోడ్‌లో కావాలనుకునే వారు 8143917999కి కాల్ చేయ్యండి.

JOBS
Required accountants with experience in Manufacturing Industry will more than 3 years in Tally and MS Office. Work Location Anantapur. Contact: 9989700050 Email: gudipatiandco@gmail.com

Mypatta: Hiring for Business Development Executive role (BDE) in Dharmavaram, Qualification: MBA & Sales Experience is Mandatory Cell: 9177458818.

FACULTY/ TEACHERS
Wanted: JL's (Mat, Phy, Che), Floor Incharges. Montessori Elite Junior College, Jesus Nagar, Anantapur. Contact: 9846359069.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు: 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్: 1వ అంతస్తు, విష్ణు ప్రియ కాంప్లెక్స్, సుభాష్ రోడ్డు, అనంతపూర్.
(రూల్ 8 (1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం [illegible]
తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు
[illegible]
తేది: 20-12-2025 ప్రదేశం: అనంతపూర్ అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్: 1వ అంతస్తు, విష్ణు ప్రియ కాంప్లెక్స్, సుభాష్ రోడ్డు, అనంతపూర్.
(రూల్ 8 (1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[illegible]
తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు
[illegible]
తేది: 20-12-2025 ప్రదేశం: అనంతపూర్ అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

'వాజ్‌పేయీ దేశసేవ చిరస్మరణీయం'

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి కార్యక్రమాన్ని జిల్లా భాజపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గుత్తిరోడ్డులో ఇటీవల ఆవిష్కరించిన వాజ్‌పేయీ విగ్రహానికి గురువారం భాజపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర భాజపా అనుబంధ విభాగాల కన్వీనరు కనుంపల్లి చిరంజీవిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్‌గౌడు, డి.లక్ష్మీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు పి.నాగరాజు, మారుతీ గోవింద ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, మండల అధ్యక్షులు, ఇతర నాయకులు హాజరై వాజ్‌పేయీ గొప్పతనాన్ని చాటి చెప్పారు. దేశం కోసం త్యాగం చేసిన గొప్ప నాయకుడిగా వాజ్‌పేయీ నిలిచిపోయారని కొనియాడారు. నెహ్రూ ప్రధానిగా ఉన్నపుడు అనేక సంస్కరణలకు పార్లమెంటులో సలహాలు అందించిన మేధావిగా గుర్తింపు పొందారని వారు తెలిపారు. ప్రధానిగా వాజ్‌పేయీ పనిచేసిన కాలంలో అంతర్జాతీయ సంబంధాలు మన దేశానికి మెరుగుపడ్డాయన్నారు. పోఖ్రాన్‌లో అణుపరీక్షలు నిర్వహించడాన్ని అనేక దేశాలు వ్యతిరేకించినా వెనక్కి తగ్గలేదని తెలిపారు. సర్వశిక్షా అభియాన్, మధ్యాహ్న భోజనం, నాలుగు వరుసల రహదారులు ఇలా అనేక పథకాలను అమలు చేశారని వారు గుర్తుచేశారు.

నివాళి అర్పిస్తున్న భాజపా నాయకులు

నసనకోటలో పురాతన శాసనం వెలుగులోకి

శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం నసనకోటలో గుర్తించిన విజయనగర సామ్రాజ్య చక్రవర్తి సంగమవంశానికి చెందిన మొదటి బుక్కరాయల కాలం నాటి రాగి పలక శాసనాన్ని గుర్తించినట్లు చరిత్రకారుడు మైనాస్వామి వెల్లడించారు. చరిత్ర అధ్యాపకుడు ప్రతాప్ ఆహ్వానం మేరకు గురువారం పరిశోధకుడు శ్రీధర్‌తో కలసి మైనాస్వామి నసనకోటలో పర్యటించారు. 1352లో నసన గ్రామం, పరిసర గ్రామాలకు గౌడ, దేశిగౌడ అనే గ్రామాధికారులను నియమిస్తూ చక్రవర్తి బుక్కరాయలు రాగి పలక శాసనాన్ని రాయించారన్నారు. గుత్తిరాజ్యం పాలెజ స్థలం కనగానపల్లి పరిధి నసనగ్రామం గౌడగా చోడమరెడ్డిని రాజు నియమించారు. పేరూరు కొమర గుండు, భైరవతిప్ప, ముష్టికోవెల, వల్లూరు, వకజంక, కేతగానిచెర్ల, వరగెర, తిరుమణి, బల్ల సముద్రం తదితర గ్రామాలకు దేశి గౌడలను గ్రామాధికారులుగా పేర్కొంటూ వారందరికీ పెద్ద గౌడగా పెద్ద చోడమరెడ్డిని నియమించినట్లు శాసనం చెబుతోందని మైనాస్వామి తెలిపారు. పెన్నా నది పరిసర గ్రామాల భూముల దానం చేయడం, కాలువల ద్వారా పెన్నా నీటిని మళ్లించి వ్యవసాయ అభివృద్ధికి విజయనగర పాలకులు ఎంతగానో పాటుపడినట్లు శాసనం తెలుపుతోందన్నారు. **- న్యూస్‌టుడే, రామగిరి**

పెళ్లికి అంగీకరించలేదని.. బాలుడి దారుణ హత్య

మడకశిర, అగళి: పెళ్లికి యువతి కుటుంబ సభ్యులు అంగీకరించలేదని కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి ఆంధ్రాకు చెందిన మేనల్లుడిని దారుణ హత్య చేసిన ఘటన పావగడ తాలుకాలో ఆలస్యంగా వెలుగుచూసింది. నందరాజనపల్లికి చెందిన ఈరన్న, లక్ష్మమ్మలకు కూతురు ఇంచన, కుమారుడు వీరేశ్(13) ఉన్నారు. బాలుడు వీరేష్ హిందూపురంలోని సరస్వతి విద్యా మందిరంలో 6వ తరగతి చదువుతున్నాడు. వీరి కుటుంబం కర్ణాటక రాష్ట్రం గౌడనహట్టిలో నివాసం ఉంటున్నారు. తండ్రి ఈరన్న గొర్రెలు మేపుకొంటూ వలస వెళ్తూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన వరుసకు మేనమామ అయిన దొడ్డయ్య మృతుడి అక్క ఇంచనను తనకు ఇచ్చి పెళ్లి చేయాలని ఆమె తల్లిదండ్రులతో పలుమార్లు గొడవ చేసేవాడు. ఆమె మైనర్ అని నీకు ఇచ్చి పెళ్లి చేయడం కుదరదని వారు తెగేసి చెప్పారు. 25 రోజుల క్రితం వీరేశ్ జాతర ఉందని గౌడనహట్టి వచ్చాడు. దీంతో ఈ నెల 1వ తేదీన దొడ్డయ్య పగ పెంచుకొని వీరేశ్ కుటుంబ సభ్యులందరూ జాతరకు వెళ్లగా ఇంట్లో ఒక్కడే ఉన్నాడని గమనించి అతడిని రోకలితో తలపై బలంగా కొట్టాడు. బాలుడి అరుపులు వినిపించడంతో చుట్టుపక్కల వారు గమనించి కేకలు వేయడంతో నిందితుడు పారిపోయాడు. ఇంట్లోకి వెళ్లి చూస్తే బాలుడి తలకు బలమైన గాయాలు కావడంతో వెంటనే ప్రయివేటు వాహనంలో బెంగళూరులోని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అక్కడి నుంచి తుమకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తుండగా బుధవారం రాత్రి మృతి చెందాడు. నిందితుడు దొడ్డయ్యను అరెస్టు చేసి మధుగిరి సబ్‌జైలుకు తరలించామని పోలీసులు తెలిపారు.

ఖాద్రీశుని సేవలో హైకోర్టు జడ్జి

న్యాయమూర్తికి చిత్రపటం అందిస్తున్న ఈవో శ్రీనివాసరెడ్డి

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామిని హైకోర్టు జడ్జి జస్టిస్ కిరణ్మయ్ మండవ గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన జడ్జికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గర్భాలయ ప్రదక్షిణల అనంతరం శ్రీవారికి జరిపిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అమృతవల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ ప్రాశస్త్యాన్ని, నృసింహస్వామి విశిష్టతలను వివరించారు. స్వామివారి శేష వస్త్రం, చిత్రపటం, లడ్డూ ప్రసాదాలను అర్చకులు, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి అందజేశారు.

అనంతపురం వాసికి ఆటా పురస్కారం

అనంత సాంస్కృతికం: అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) అనంత నగరానికి చెందిన **డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి**కి ఆటా ఎక్సలెన్స్ అవార్డును ప్రకటించారు. రెండు దశాబ్దాలుగా సాహితీ, సాంస్కృతిక రంగాల్లో ఆయన చేస్తున్న కృషిని ఆటా గుర్తించి అవార్డును ప్రకటించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈనెల 27న అవార్డు అందుకోనున్నారు. డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి రాయలసీమ ప్రాంతాల్లో వెలుగులోకి రాని అనేక సాహితీ సాంస్కృతిక అంశాలను, పత్రికలను వెలుగులోకి తెచ్చారు. సాధన పత్రికపై ఈయన వెలువరించిన పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ వారి పురస్కారం అందుకున్నారు. సాహిత్య పరిశోధనతోపాటు నిరంతరం రాయల సామాజిక సమకాలీన విషయాలపై ఎన్నో వ్యాసాలు రాశారు. సాహిత్య పరిశోధనలకే పరిమితం కాకుండా వేమన అధ్యయన, అభివృద్ధి కేంద్రం, రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన ఫౌండేషన్ తదితర సంస్థలు స్థాపించి విస్తృతంగా సాహితీ కార్యక్రమాలు, రాయలసీమ సాంస్కృతికోద్యమ కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారు.

సెల్‌ఫోన్ గొడవలో ఒకరి హతం

హిందూపురం: హిందూపురం పట్టణం అంబేడ్కర్ కూడలిలోని ఓ బెడ్డింగ్ కేంద్రంలో గురువారం రాత్రి కర్ణాటక ప్రాంతం మిడిగేసి మండలం కేతగానిచెరువుకు చెందిన మహిపాల్(40) సెల్‌ఫోన్ విషయంలో హత్యకు గురైనట్లు పట్టణ వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. స్థానిక మార్కెట్‌లో పనిచేస్తున్న మహిపాల్ సురేశ్, వాసు, మరో ముగ్గురు ఉదయం సెల్‌ఫోన్ విషయంలో గొడవపడ్డారు. రాత్రి బెడ్డింగ్ కేంద్రంలో మరోసారి గొడవపడ్డారు. మహిపాల్ తలపై బలంగా కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు.

COACHES AND INSTRUCTORS REQUIRED
National Academy of Customs, Indirect Taxes & Narcotics (NACIN), Palasamudram, invites applications from eligible and experienced candidates for empanelment of Part-Time Coaches / Instructors on a purely temporary and need-based basis in the following disciplines:
Gym Trainer (2), Tennis (1), Football (1), Badminton (1), Volleball (1), Vocal Music (1), Instrumental Music (2), Classical Dance (1), Modern/Contemporary Dance (1), Zumba (1), Yoga (1). Eligible candidate may submit their applications by 15-01-2026 to the Additional Director General, NACIN, Palasamudram, Sri Satyasai Dist., AP - 515 241. For detailed Notice pls visit www.nacin.gov.in or www.cbic.gov.in.
Sd/- Joint Director (Admin), NACIN, Palasamudram.

మద్యం మత్తులో కత్తితో దాడి

బాధితుడికి సర్వజనాసుపత్రిలో చికిత్స

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: మిత్రుల మధ్య చోటు చేసుకున్న గొడవ హత్యాయత్నానికి దారి చేసింది. ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐషర్ వాహన యజమాని సుధాకర్‌పై అతని మిత్రుడు జనార్దన్‌రెడ్డి కత్తితో దాడి చేసి గాయపరిచాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సుధాకర్, జనార్దన్‌రెడ్డిలు మిత్రులు. వీరు ఐషర్ వాహనాల యజమానులు. గురువారం క్రిస్మస్ పండగ సందర్భంగా వారి మిత్రుడు నాయక్‌నగర్‌లో ఉన్న రవికుమార్ ఇంటికి భోజనానికి ఆహ్వానించాడు. అక్కడ సుధాకర్, జనార్దన్‌రెడ్డిల మధ్య చిన్నపాటి వాగ్వాదం తలెత్తింది. సుధాకర్.. జనార్దన్‌రెడ్డిపై చేయి చేసుకున్నాడు. తోటి మిత్రులు సర్దిచెప్పి ఇద్దరినీ అక్కడి నుంచి పంపారు. వారిద్దరూ మళ్లీ సాయంత్రం స్థానిక గుత్తిరోడ్డుకు వెళ్లాక గొడవకు దిగారు. జనార్దన్‌రెడ్డి స్టిక్కర్లు కత్తిరించే కత్తితో సుధాకర్ గొంతు కోశాడు. గమనించిన స్థానికులు గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

రైలుకిందపడి వ్యక్తి బలవన్మరణం


గంగానాయుడు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి మండంలోని చల్లవారిపల్లి గ్రామ సమీపంలో రైలుకిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం జరిగింది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ వరప్రసాద్ తెలిపిన వివరాల మేరకు తాడిపత్రిలోని కడప రోడ్డులో సాయినగర్ కాలనీకి చెందిన మదమంచి గంగానాయుడు(61) బస్టాండులోని అనంతపురం రోడ్డులో కిరాణా దుకాణం పెట్టుకుని జీవనం సాగించేవాడని తెలిపారు. కొద్దికాలంగా ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో తీవ్ర అవస్థలు పడుతుండేవాడని, ఈ నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని ఆయన తెలిపారు. గంగానాయుడికి భార్య లక్ష్మీదేవి, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ వివరించారు.

బస్సుల్లో చోరీలకు పాల్పడే అంతర్‌జిల్లా ముఠా అరెస్ట్

12 తులాల ఆభరణాలు స్వాధీనం

కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హేమంత్‌కుమార్

బత్తలపల్లి, న్యూస్‌టుడే: బస్సులు ఎక్కుతున్న సమయంలో మహిళల బ్యాగుల్లోని బంగారు ఆభరణాలను గుర్తించి దొంగిలించే అంతర్‌జిల్లా ముఠాను బత్తలపల్లి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 12 తులాల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. బత్తలపల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్, సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్‌తో కలసి కేసు వివరాలు వెల్లడించారు. ఆదోని పట్టణంలోని భారత్‌నగర్‌లో నివాసం ఉంటున్న వనర్సీ కోటయ్య, వనర్సీ పిలీషా, సంధ్య, శాంతితో పాటు మరో ముగ్గురు బాలురు బస్సుల్లో ప్రయాణికుల వద్ద నుంచి బంగారు ఆభరణాల చోరీలకు పాల్పడేవారు. వీరంతా బత్తలపల్లిలోని ధర్మవరం రోడ్డులో ఉన్నారని సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 23న బత్తలపల్లి మండలం కాటంకుంట్ల గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి బస్సు ఎక్కుతున్న సమయంలో 4 తులాల బంగారు గొలుసును దొంగలు ఎత్తుకెళ్లారు. అలాగే తాడిపత్రి రోడ్డులో బస్సు ఎక్కుతున్న మరో మహిళా బ్యాగులో 4 తులాల బంగారు గాజులు, ఈ నెల 12న ధర్మవరం నుంచి అనంతపురం వెళ్తున్న బస్సులో ఓ మహిళా బ్యాగులో బంగారు గొలుసు, ఉంగరం, జత కమ్మలు, డాలర్ చోరీకి గురికావడంతో కేసు నమోదైంది. దొంగలను పట్టుకొని కేసులను ఛేదించిన ఎస్ఐ సోమశేఖర్, కానిస్టేబుల్ సుదర్శన్‌నాయుడు, అనిల్‌కుమార్, నాగార్జున, హోంగార్డ్ అస్మాను డీఎస్పీ అభినందించారు.

రాయదుర్గం

• రాయదుర్గం • కళ్యాణదుర్గం • ఉరవకొండ

లాలెప్పను సత్కరిస్తున్న తెదేపా నాయకులు

తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం

కణేకల్లు, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన లాలెప్పను మండల తెదేపా నాయకులు గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా తెదేపా మండల కన్వీనర్ వన్నూర్ రెడ్డి, నాయకులు ఆనందరాజు, చంద్రశేఖర గుప్త, రమేష్, నాగభూషణ, నాగప్ప, చాంద్, గోపాల్, వెంకటేష్ చౌదరి, నాగరాజు, మహమ్మద్ తదితరులు పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీలకు ఎంపిక

భారతిని అభినందిస్తున్న డీఈవో మల్లోల

బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ మండలం శింగానహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని భారతి రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవోలు ఈరన్న, మల్లికార్జున తెలిపారు. అనంతపురంలో డిజిటల్ న్యాయ పాలన ద్వారా సత్వర పరిష్కారం అనే అంశంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎదగడం అభినందనీయం అని ప్రధానోపాధ్యాయులు ప్రహ్లాద్, ఉపాధ్యాయులు అన్నారు. డీఈవో మల్లోల, ఏపీసీ చంద్రశేఖర్ రెడ్డి అభినందించి రూ.2000 బహుమతిని అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985666861
ఉరవకొండ: 8008573071

సమస్య: కంబదూరు మండలం పాళ్లూరు పంచాయతీ ఎర్రంపల్లి గ్రామ వీధుల్లో అపరిశుభ్రత నెలకొంది. -స్థానికుడు గంగప్ప

సమస్య: కొత్తమిద్దె గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణంతో పాటు వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రత నెలకొంది -గ్రామస్థుడు మారెన్న

సమాధానం: పై రెండు గ్రామాలను పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించి సమస్యను పునరావృతం కాకుండా చూస్తాం -సురేష్, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, కంబదూరు

బీపీఎస్‌కు మొగ్గు చూపని పట్టణవాసులు

ఓ ఇంటికి మార్కింగ్ ఇచ్చిన ప్రణాళికా విభాగం అధికారులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం బీపీఎస్(బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం) మార్చి 11 వరకు అవకాశం కల్పించింది. ఈ పథకంతో యజమానులకు హక్కులు కల్పించనున్నారు. ప్రజలు ఎల్‌ఆర్‌ఎస్‌కు ప్రజలు మొగ్గు చూపుతూ బీపీఎస్‌కు ముందుకు రావడంలేదు. ఇప్పటి దాకా బీపీఎస్‌కు దరఖాస్తులు రాగా ఎల్‌ఆర్‌ఎస్‌కు 64 వచ్చాయి. గత వైకాపా పాలనలో అనుమతి లేని కట్టడాల వల్ల పురపాలక ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడింది. కూటమి ప్రభుత్వం రాకతో అక్రమాలపై దృష్టి సారించింది. వాటిని సక్రమం చేసేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తోంది. వచ్చిన నిధులను పట్టణ అభివృద్ధికి వెచ్చించనున్నారు.

సర్వే నిర్వహిస్తున్నాం

అక్రమ కట్టడాలను సచివాలయ సిబ్బందితో సర్వే నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం కల్పించిన బీపీఎస్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటి వరకు 148 మందికి రెడ్ నోటీసులు ఇచ్చాం. క్రమబద్ధీకరించకపోతే కేసులు నమోదు చేయిస్తాం. - వి.దివాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, రాయదుర్గం

దుర్గంలో 300 దాకా

పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 148 భవనాలను ప్రణాళికా విభాగం అధికారులు గుర్తించి రెడ్ నోటీసులు జారీ చేశారు. ఇతర వార్డుల్లో సర్వే నిర్వహిస్తున్నారు. పట్టణంలో మొత్తం 300లకు పైగా ఇలాంటి నిర్మాణాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వాటిని క్రమబద్ధీకరిస్తే పురపాలికకు రూ.30లక్షల దాకా ఆదాయం సమకూరనుంది.

● గతంలో రూ.10వేలు రుసుం చెల్లించి దరఖాస్తు చేస్తే సరిపోయేది. అధికారులు పరిశీలించి నిర్మాణాల విలువను లెక్కించి మిగతా రుసుం చెల్లించి సక్రమం చేసుకునేవారు. ఇప్పుడు బీపీఎస్‌లో నిర్మాణానికి చెందిన డాక్యుమెంట్లు పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన తర్వాతనే జరిమానా చెల్లించటానికి అవకాశమిచ్చారు. యజమానుల వద్ద భూమిహక్కు పత్రాలు, నిర్మాణ ప్లాను సైట్ ప్లేట్ వంటివి ఉండటం లేదు. ఫలితంగా బీపీఎస్‌కు దరఖాస్తులకు ముందుకు రావడం లేదు. కొంత మంది రెండు అంతస్తులకు అనుమతులు తీసుకుని మరో అంతస్తు ఎక్కువ నిర్మిస్తున్నారు. అలాంటి వారికి కొందరు నాయకులు అండగా ఉండటంతో దరఖాస్తు చేయడం లేదు. వంద గజాలలోపు ఉన్న రెండంతస్తుల నివాస భవనాలకు బీపీఎస్ అవసరం లేదు. ఇదే అదనుగా వాణిజ్య భవనాలను నివాస గృహాలుగా చూపించి దరఖాస్తులు చేయటంలేదు.

రాయదుర్గం: మిస్సమ్మ మిరాకిల్ చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

కళ్యాణదుర్గం: సీవాజీయం చర్చిలో గీతాలు ఆలపిస్తున్న మహిళలు

మిన్నంటిన క్రిస్మస్ సంబరాలు

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాలలోని అన్ని మండలాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా చోట్ల స్థానికుల చర్చిల్లో ప్రార్థనలు చేశారు. జీసస్ బోధనలు మానవాళికి ఎంతో ఉపయోగకరం అని పలువురు ప్రస్తావించారు. ఆయా చోట్ల ప్రజాప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే బృందం

ఉరవకొండ: సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు

నూతన ఎస్సైల బాధ్యతల స్వీకరణ

మహేష్

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండల పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా మహేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు మండల ఎస్సైగా పనిచేసిన నరేష్ కళ్యాణదుర్గం పట్టణ ఎస్సైగా బదిలీ అయ్యారు. గత మూడు నెలలుగా మండలంలో ట్రైనీ ఎస్సైగా పనిచేస్తున్న చిన్నరాయుడు గుమ్మఘట్ట మండలానికి బదిలీ అయినట్లు పోలీసులు తెలిపారు.

బ్రహ్మసముద్రంలో సాయికుమార్..

బ్రహ్మసముద్రం: బ్రహ్మసముద్రం మండలం నూతన ఎస్సైగా సాయికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న నరేంద్రకుమార్ అనంతపురం ట్రాఫిక్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో పీఎస్సైగా సాయికుమార్ శిక్షణ పొంది బ్రహ్మసముద్రం స్టేషన్ ఎస్సైగా ఉత్తర్వులు ఇచ్చారు.

శెట్టూరులో సుమన్..

శెట్టూరు: శెట్టూరు మండలం నూతన ఎస్సై గా సుమన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న రాంభూపాల్ సెలవుపై వెళ్లడంతో పీఎస్సైగా వచ్చిన నరసింహారెడ్డి కొంతకాలం విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త ఎస్సై మాట్లాడుతూ అందరి సహకారంతో మండలం శాంతిభద్రతల రక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కృషి చేస్తానన్నారు.

వాజ్‌పేయీకి ఘన నివాళి

కళ్యాణదుర్గం, కణేకల్లు, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి వేడుకలను స్థానిక భాజపా నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం టీ కూడలిలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా ఉపాధ్యక్షులు ముష్టూరి దేవరాజ్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇచ్చి, తిరుగులేని శక్తిగా ఎదగడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ కిరణ్ మోర్య జిల్లా కార్యదర్శి తలారి కిష్టప్ప, భాజపా జిల్లా కార్యదర్శి కరణం నరేంద్రస్వామి, సీనియర్ నాయకులు చెక్క సుబ్రహ్మణ్యం, పొణ్ణం రంగనాథరెడ్డి, సునీల్, సత్యనారాయణ, తిప్పేస్వామి, నాయకులు హనుమంతరాయుడు, బండి సుధా, మహిళా మోర్చా నాయకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

పాలాభిషేకం చేస్తున్న భాజపా నాయకులు

'హైందవ ధర్మ పరిరక్షణకు కృషి'

మాట్లాడుతున్న గురుసేవానందస్వామి

బెళుగుప్ప, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో శ్రీనివాస విద్యానికేతన్ ఆవరణలో హిందూ సమ్మేళనాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వజ్రకరూరు మండలం కమలపాడుకు చెందిన గురు సేవానందస్వామి, ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్‌కు చెందిన లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో మాట్లాడుతూ హైందవ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

శెట్టూరు: ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే హిందూ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశమని ఉరవకొండ గవిమఠం కరిబసవ రాజేంద్ర స్వామి పేర్కొన్నారు. గురువారం శెట్టూరు గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు మంజునాథ్, అయ్యాగౌడ్ పల్లి సర్పంచి భారతి, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు, పాల్గొన్నారు.

కణేకల్లు: భావితరాలు మనుగడ సాగించేలా హిందువుల జీవన విధానమైన సనాతన ధర్మాన్ని ఆచరించి, పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బళ్లారి కమ్మురచేడు సంస్థాన మఠం పీఠాధిపతి కళ్యాణ్ స్వామీజీ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చిక్కణ్ణేశ్వర స్వామి వేడుకల ప్రాంగణంలో హిందూ సమ్మేళనం జరిగింది. ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్‌జీ, జిల్లా కుటుంబ ప్రబోధన్ కారుమంచి, హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు ఆదెప్ప రామిరెడ్డి, ఉపాధ్యక్షులు రామచంద్రగుప్తా, మరియప్ప, కార్యదర్శులు మృత్యుంజయ శాస్త్రి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి మృతి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పాలవాయి జడ్పీ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేస్తున్న రామ్మోహన్ (61) బుధవారం రాత్రి మృతి చెందారు. ఆయన అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో ప్రధానోపాధ్యాయులు వెంకటేశులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ప్రహరీ నిర్మించరూ..

ఉరవకొండలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం-19 చుట్టూ ప్రహరీ లేక అపరిశుభ్రంగా మారింది. ఫలితంగా ఆ ప్రదేశంలో తీవ్ర దుర్వాసన నెలకొంది. దోమల ఉద్ధృతి కూడా ఎక్కువగా ఉంది. పిల్లలు కేంద్రంలో ఉండేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఉరవకొండ

మరమ్మతుకు ఇంకెన్నాళ్లో!

విడపనకల్లు మండలం పెద్ద కొట్టాలపల్లి బీసీ కాలనీలో కొన్ని నెలలుగా తాగునీటి మినీ ట్యాంకు నిరుపయోగంగా మారింది. మోటారు మరమ్మతుకు గురవడంతో నీటి సరఫరా ఆగింది. దీంతో కాలనీ వాసులు, సాయిబాబా ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా బాగు చేయించి తాగునీరు సరఫరా చేయాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, విడపనకల్లు

గోదాం.. నిరుపయోగం

కుందుర్పి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం-2 వద్ద రైతులు తమ పంట ఉత్పత్తులు నిల్వ చేసుకునేందుకు నిర్మించిన సహకార శాఖ గోదాము నిరుపయోగంగా మారింది. ఏడాదిన్నర క్రితం దీన్ని నిర్మించారు. ఇప్పటి వరకూ ప్రారంభించలేదు. ప్రస్తుతం ముళ్ల కంప చెట్లు, పిచ్చిమొక్కలు పెరిగాయి. దీనిపై సహకార సంఘం సొసైటీ కార్యదర్శి జనార్దన్ దృష్టికి తీసుకెళ్లగా 'నిర్మాణ గుత్తేదారు భవనాన్ని ఇంకా జిల్లాలో అప్పగించలా. త్వరలో ప్రారంభించి అందుబాటులోకి తెస్తాం' అని తెలిపారు. -న్యూస్‌టుడే, కుందుర్పి

ఆదమరిస్తే ప్రమాదమే

ఉరవకొండలో కామన్నకట్ట నుంచి వెలిగొండ వైపు వెళ్లే ప్రధాన దారిలో మురుగు కాలువపై ఉన్న కల్వర్టు ఓ వైపు శిథిలం అయ్యింది. ఆ దారిలో నిత్యం వాహన రాకపోకలు, జన సంచారం ఉంటుంది. చోదకులు ఆదమరిస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు కల్వర్టుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు, చోదకులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఉరవకొండ

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

కుందుర్పి: మండలంలోని తెనగల్లు గ్రామంలోని పంచాయతీరాజ్ ప్రధాన రహదారిపై రెండు వరుసల సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం తెదేపా నాయకులు, అధికారులు భూమి పూజ నిర్వహించారు. రూ.99 లక్షల వ్యయంతో.. గ్రామశివారులోని శ్రీమైలార లింగేశ్వర స్వామి ఆలయం నుంచి, చన్నరాయప్ప పాఠశాల వరకూ నిర్మిస్తున్నట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

వంశీ

వజ్రకరూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం బోల్తాపడి యువకుడు మృతి చెందిన ఘటన వజ్రకరూరు మండలంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలిలా.. మండలంలోని గడేహోతూరు గ్రామానికి చెందిన వంశీ (23). గురువారం గుంతకల్ నుంచి గడేహోతూరుకు వస్తుండగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపాన మట్టి దిబ్బలు ఉండటంతో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. అటుగా వస్తున్న ద్విచక్ర వాహనచోదకులు గమనించి సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి తరలించారు. తలకు తీవ్ర గాయాలైనందున మెరుగైన వైద్యం కోసం ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. అమ్మ తిప్పమ్మ, నాన్న తిరుపాలు వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. వంశీ రెండవ కుమారుడు.

చిరుత దాడిలో ఆవు మృతి

కుందుర్పి, న్యూస్‌టుడే: మండలంలోని రుద్రంపల్లి గ్రామానికి చెందిన ఈరన్న అనే రైతుకు చెందిన పాడి ఆవును గురువారం ఉదయం పొలం వద్ద చిరుత పులి దాడిచేసి చంపేసినట్లు బాధిత రైతు తెలిపారు. బాధితుడు అటవీ అధికారులను నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

తెదేపా కార్యకర్త ఆటో దగ్ధం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పార్వతీనగర్‌లో నివాసం ఉంటున్న తెదేపా కార్యకర్త నరేంద్రకుమార్‌కు చెందిన ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో కాలిపోయింది ఆయన అన్నారు. నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో బాధితుడికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తామన్నారని వివరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆరా తీస్తున్నామని సీఐ తెలిపారు.

జూదరుల అరెస్టు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ శివారు గుంతకల్లు రహదారిలోని పొలాల్లో జూదం ఆడుతున్న ఆరు మందిని గురువారం అరెస్టు చేసినట్లు సీఐ మహానంది, ఎస్‌ఐ జనార్దన్‌నాయుడు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి రూ. 43150 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిని కోర్టులో హాజరు పరచాల్సి ఉందన్నారు.

నాలుగు రోజులైనా లభ్యం కాని అనూషా ఆచూకీ

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మండలంలోని నేమకల్లు గ్రామానికి చెందిన కల్లప్ప అనే అతని ఇద్దరు కూతుళ్లు ఆదివారం ఎల్ఎల్‌సీ కాలువలోకి తోసేసిన ఘటనలో గల్లంతైన అనూషా అనే ఐదో తరగతి విద్యార్థిని ఆచూకీ కోసం డ్రోన్ కెమెరాతో గురువారం బొమ్మనహాళ్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బొమ్మనహాళ్ ఎస్సై నబిరసూల్, శిక్షణ ఎస్సై నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కర్ణాటకలోని శిరిగేరి క్రాస్ నుంచి కాలువ వెంబడి 50 కిలోమీటర్ల మేర డ్రోన్ కెమెరాతో గాలించారు. ఆయినా ఆచూకీ తెలియరాలేదు.

వంట గదుల్లేక అగచాట్లు

కణేకల్లు బాలుర ఉన్నత పాఠశాలలో రేకుల షెడ్డు కింద మధ్యాహ్న భోజన తయారీ

కణేకల్లు, బొమ్మనహాళ్, రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: రాయదుర్గం నియోజకవర్గంలోని 308 పైగా ప్రభుత్వ పాఠశాలల్లో వంటగదుల కొరత వేధిస్తోంది. ఏళ్ల గడుస్తున్నా వంట గదులు సమకూర్చ తడిసేలా కొట్టం, ఆరుబయటే మధ్యాహ్న భోజనం తయారు చేయాల్సిన దుస్థితి నెలకొంది. దుమ్ము, ధూళి పడి ఆహారం కలుషితం అయ్యే ప్రమాదముందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పాత తరగతి గదులలో కమ్ముకొంటోంది. వర్షాకాలంలో పొయ్యి సక్రమంగా వెలగక నానా తంటాలు పడుతున్నట్లు వంట ఏజెన్సీ నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎక్కడెక్కడంటే

కణేకల్లు మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాల, కణేకల్లు బాలుర, యర్రగుంట, బ్రహ్మసముద్రం, హాలీకెర, మాల్యం, గంగలాపురం, కొత్తపల్లి ఉన్నత పాఠశాలలు, 43ఉడేగోళం, బ్రహ్మసముద్రం, బెణికల్లు ప్రాథమిక పాఠశాలలో వంట గదులు లేక ఆరుబయట, చెట్ల కొట్టం, రేకుల షెడ్డు కింద వంట తయారు చేసి కాలం వెళ్లదీస్తున్నారు.

●బొమ్మనహాళ్ మండలంలోని ఉంతకల్లు, నేమకల్లు, చంద్రగిరి, కలుహాళ్, శింగానహళ్లి, గోనేహాళ్, దేవగిరి ఉన్నత పాఠశాలల్లో వంట గదులు లేక ఆరుబయటే వంట తయారు చేస్తున్నారు. రాయదుర్గం పట్టణం, డి.హీరేహాళ్ మండలాల్లోనూ పలు పాఠశాలల్లో వంట గదులు లేక ఆరుబయట వంట తయారీకి అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ ఇదే పరిస్థితి.

● ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందిస్తూ వంట గదులు లేని పాఠశాలల వివరాలు ఇది వరకే ప్రభుత్వానికి నివేదించామని, ఈమేరకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే పనులు చేపడతామన్నారు.

నేటి నుంచి ఏపీఎస్ మహిళా క్రికెట్ పోటీలు

అనంతపురం క్రీడలు: అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ కప్ ఆహ్వాన మహిళా క్రికెట్ పోటీలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పోటీల్లో 8 జట్లు వివిధ ప్రాంతాల నుంచి పాల్గొంటున్నాయి. అనంతపురం నుంచి రెండు జట్లు, యూఏస్‌ఏ జట్టు, బెంగళూరు సంప్రదాయ అకాడమీ జట్టు, విజయవాడ, ఒంగోలు, కడప, చిత్తూరు జిల్లాల నుంచి జట్లు పాల్గొంటున్నాయి. ఈ పోటీల కోసం రాయలసీమ, అనంతపురం క్రికెట్ మైదానాలను సిద్ధం చేశారు. రౌండ్ రాబిన్ పద్ధతిలో టీ20 పోటీలు ఈ జట్ల మధ్య జరుగుతాయని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఏ.యుగంధర్‌రెడ్డి తెలిపారు.

గ్రామాల్లో పోలీసుల తనిఖీలు

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న గ్రామీణ సీఐ, పోలీసులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన కఠిన చర్యలు తప్పవని పట్టణ, గ్రామీణ సీఐలు హరినాథ్, గఫేష్‌లు హెచ్చరించారు. గురువారం మండలంలోని గోళ్ల, ముదిగల్లు గ్రామాల్లో కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. రౌడీషీటర్లు, పాత నేరగాళ్ల, అనుమానితుల ఇళ్లల్లో సోదాలు చేశారు. ముదిగల్లులో అంజనేయులు, జయరాములు అనే వారు అనుమతి లేకుండా విక్రయించేందుకు ఉంచిన 12 బీర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేశామన్నారు.

విడపనకల్లు: మండల కేంద్రంలోని ఎరుకల కాలనీలో ఎస్సై ఖాజాహుస్సేన్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉరవకొండ: గ్రామాల్లో అనవసర వివాదాలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, నేర పూరిత కృత్యాలకు పాల్పడటం లాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జనార్దన్‌నాయుడు పేర్కొన్నారు. గురువారం ఉరవకొండ మండలం చిన్నముష్టూరులో నాకాబందీ నిర్వహించారు. గ్రామస్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ప్రెస్‌క్లబ్‌లో కార్యకలాపాలు

కమలానగర్: అనంతపురం నగరంలో ఉన్న ప్రెస్‌క్లబ్‌లో సమావేశాలు, కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని జిల్లా డీపీఆర్వో, అధికారులు పేర్కొన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రెస్‌క్లబ్ మూసివేసిన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి ప్రెస్‌క్లబ్ తలుపులు తీశారు. మీడియా మిత్రుల రాకపోకలు, సమావేశాలు నిర్వహించుకొనేందుకు అవకాశం కల్పించారు. ఉదయం 7 నుంచి 1, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు సమావేశాలకు అవకాశం ఉంటుందని తెలిపారు.

IN THE COURT OF THE Ist Addl. DISTRICT JUDGE ANANTAPURAMU E.P.No. 486/2024 in A.C.P (CNICA-FIVE-STAR) No: 150/ 2023

Between:
M/s. Five Star Business Finance Limited, Chennai and Branch Office at Rayadurgam. Rep. by its Authorized Signatory G.Giddaiah. ... Petitioner/ D.Hr

V/S

J.Dr 1. Mrs. Shaik Hussain Bi, W/o Shaik Abdul Rafik, J.Dr 2. Mr. Shaik Abdul Rafik, S/o Shaik Abdul Mazeed, Both are R/o H. No. 3-5, B.C Colony, Tallakera (Village), Gummagatta (M), Anantapur Dist. ... Respondents/ J.Drs

వేలం ప్రకటన

అనంతపురం E.P. విషయమై రాబట్టుకు J.Drsకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలముతో పాల్గొనదలచినవారు 09-01-2026న ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE
All the Piece and Parcel of Land and Building Bearing D.No. 3-5, situated at Tallakera Grama Panchayathi & Village, Gummagatta Mandalam, Anantapur District. A.P. Comprised in S.No. 218, Land Measuring an extent of 166.66 Sq. Yards and Demolished House site. Bounded on: North By: House of S.Ajmut Ullah, South By: Open Site of Inayath, East By: Open Site of Yellappa, West By: Road. The above property situated within the RD of Anantapuramu Sub District of Rayadurgam

DHr Value Rs.5,00,000/-
Ameena Value:4,50,000/-
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

M.SURESH KUMAR, Advocate, Ananthapuramu. Cell:9441168233

పొదుపు రుణంతో స్వయం ఉపాధి

● నా పేరు మారెక్క. మా ఊరు కళ్యాణదుర్గం మండలం గరుడాపురం. నేను శ్రీ శివ సాయి మహిళా సంఘంలో 15 సంవత్సరాలుగా సభ్యురాలిగా ఉన్నాను. సంఘం ద్వారా రూ.5లక్షలు, బ్యాంకులో రూ. 4లక్షలు రుణం తీసుకొని చిరుతిండ్ల తయారీ, హోల్‌సేల్ వ్యాపారాన్ని ప్రారంభించాను. పరిశ్రమను ఏర్పాటు చేసుకొని మరో ముగ్గురికి ఉపాధి కల్పిస్తున్నాను. ముడిసరుకును బళ్లారి నుంచి తీసుకొచ్చి ఇక్కడ తయారుచేసి చుట్టు పక్కల గ్రామాల్లో దుకాణాలకు హోల్‌సేల్‌లో విక్రయిస్తున్నా. పలువురికి ఉపాధి ఇస్తున్నా. ఇతర ఖర్చులు, కూలీలు పోను రూ.2,100 వరకు మిగులుతోంది.

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం (గ్రామీణం, ఉరవకొండ): గతంలో పెద్దగా ఆదాయంలేని పంటలు సాగు చేసి నష్టాలు వచ్చాయి. దీంతో వ్యాపారం వైపు మొగ్గు చూపారు. పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉంటూ.. దాని ద్వారా తీసుకుంటున్న రుణంతో స్వయం ఉపాధి పొందుతూ కుటుంబ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నారు ఈ మహిళలు. అలా పనిచేస్తున్న మహిళల విజయ గాథలు.

● నా పేరు జ్యోతి. నేను ఉరవకొండలోని కాలనీలో నివాసం ఉంటున్నా. ఎస్ఎల్ఎన్ 20ఏళ్లుగా పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉంటున్నాను. ఈ ఏడాది రూ.లక్ష రుణం తీసుకొని, అదనపు కుట్టు మిషన్‌ను సమకూర్చుకున్నా. ఇంటివద్దనే పాటు జీన్స్ ఫ్యాంట్లు, జాకెట్లు కుట్టడం, జిగ్‌జాగ్ వర్కులు చేస్తూ నెలకు రూ.10వేల వరకు సంపాదిస్తున్నాను. బళ్లారి నుంచి జీన్స్ వస్త్రాలను సంబంధించిన సామగ్రిని తెప్పించుకుని ఇక్కడ కుట్టి, ఆర్డర్లకు పంపుతున్నాను. కుటుంబ పోషణలో భర్తకు తోడుగా ఉంటూ తమ ముగ్గురు పిల్లలను చదివిస్తున్నాను. భవిష్యత్తులో మరింత వృద్ధి చేయాలనేది కోరిక.

షామీర్ ఎంపికపై హర్షం

షామీర్‌ను సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా షామీర్ ఎంపికై పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఆయనను పూలమాలలు, శాలువాలతో తెదేపా నాయకులు, కార్యకర్తలు సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామాంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, రమేష్, హనుమంతరెడ్డి, రామాంజనేయులు,మంజునాథరెడ్డి, రాజు, మంజు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: హమాలీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ చట్టం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో గురువారం ఏఐటీయూసీ అనుబంధ నగర హమాలీ యూనియన్ రెండో మహాసభ నిర్వహించారు. రాజారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా ఉన్న హమాలీ కార్మికులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏళ్లుగా ఉద్యమిస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచుతూ చట్టం పరిధిలోకి తీసుకు రావాలన్నారు. కార్మికులకు ఇంటి స్థలాలు పంపిణీ, పక్కా ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. బీమా సౌకర్యం కల్పించాలన్నారు.

భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం

తాడిపత్రి: సజ్జలదిన్నె గ్రామంలో భూగర్భ మురుగునీటి కాలువ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. స్థానిక అదానీ ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులు రూ.44.19 లక్షలతో పనులు ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పాల్గొని భూగర్భ మురుగు కాలువ పనులకు సంబంధించి శంకుస్థాపన చేశారు. తెదేపా నాయకులు, అదానీ సిమెంట్ పరిశ్రమ ప్రతినిధులు అంకుర్ అగర్వాల్, వెంకటస్వామి, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: పాత గుంతకల్లులో జాతీయ రహదారిలో శివాలయం దగ్గర రోడ్డులో గుంతలు ఏర్పడటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది.
- సుబ్బరాయ, వాహన చోదకుడు

సమాధానం: మరమ్మతులు చేయిస్తాం.
- కోటేశ్వరరెడ్డి, జేఈ, ఎన్‌హెచ్ విభాగం
- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

గుదిబండలా.. నీటి పన్ను బకాయిలు!

• పురపాలిక ప్రగతి పనులకు అవరోధం

గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి, న్యూస్‌టుడే: గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి పురపాలికల్లో నీటి పన్ను బకాయిలు ఏడాదికేడాది పేరుకుపోతున్నాయి. ప్రైవేట్ కుళాయిల నుంచి అధికారులు పూర్తి స్థాయిలో వసూలు చేయలేకపోతున్నారు. పన్నుల వసూలు అధికారులు తగిన చర్యలు తీసుకోలేకపోతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఐదేళ్ల కిందట వరకు గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి పురపాలికల్లో బిల్లు కలెక్టర్లే ప్రజల నుంచి కుళాయిల పన్నులు రాబట్టేవారు. ఇప్పుడు వార్డు సచివాలయాలు వచ్చాయి. ఆస్తి, నీటి పన్నుల వసూలుకు రెవెన్యూ విభాగం అధికారులతోపాటు సచివాలయం ఉద్యోగులను వినియోగించుకుంటున్నారు. అయినా వసూలులో పురోగతి కనిపించడం లేదు. ఫలితంగా ఏటా రూ.కోట్లల్లో బకాయిలు పేరుకుపోతున్నాయి. చిన్నచిన్న పనులకు సైతం పురపాలికల్లో నిధుల కొరత ఏర్పడుతోంది. తద్వారా ప్రగతి పనులు కుంటుపడుతున్నాయి.

ప్రత్యేక దృష్టి సారిస్తాం

ప్రైవేట్ కుళాయిల పన్ను బకాయిలను వసూలు చేస్తాం. ఇందుకు గాను ఉద్యోగులతోపాటు తాము కూడా ఇళ్ల వద్దకు వెళుతూ పన్నును రాబడుతున్నాం. సమృద్ధిగా తాగునీరు అందించలేకపోతుండంతోనే ప్రజల్ని అడగలేకపోతున్నాం. ఇప్పుడు తాగునీటి సరఫరాను మెరుగుపరిచాం. ప్రజలకు వైటీచెరువు, సత్యసాయి పథకాల నుంచి నీరు ఇస్తున్నాం.
- జబ్బార్‌మియా, కమిషనర్, గుత్తి

క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి

మూడు పట్టణాల్లో ప్రైవేట్ కుళాయిలకు పన్నును పెంచడం లేదు. వాణిజ్య అవసరాలకు కుళాయిలను వాడుకుంటున్నా కేవలం గృహ కనెక్షన్ల కింద మాత్రమే పన్నును విధిస్తూ వస్తున్నారు. గుత్తిలో 6,792 ప్రైవేట్ కుళాయిలు ఉన్నాయి. నెలకు కేవలం రూ.75 మాత్రమే ప్రజల నుంచి పన్ను విధిస్తున్నారు. ఇంత చిన్న మొత్తాన్ని కూడా ప్రజల నుంచి వసూలు చేయలేకపోతున్నారు. గుంతకల్లులో రూ.120వసూలు చేస్తున్నారు. తాడిపత్రిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. హోటళ్లు, భవంతులకు కుళాయి కనెక్షన్లను ప్రజలు తీసుకుంటున్నారు. అధికారులు వాణిజ్య అవసరాలకు సంబంధించిన కుళాయిలకు డిపాజిట్లను రూ.7 వేలకు పెంచారు.

వసూలుపై శ్రద్ధ ఏదీ?...

✦ నీటిపన్నుల వసూలుపై అధికారులు, ఉద్యోగులు తగిన శ్రద్ధ తీసుకోవడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి. మూడు పురపాలికల్లో తాగునీటి కుళాయిల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. ప్రజా కుళాయిలను గాలికి వదిలేశారు. ప్రైవేట్ కుళాయిల నుంచి పన్నును సక్రమంగా వసూలు చేయడం లేదు.

✦ గుత్తిపురపాలికలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. 15రోజులకోసారి తాగునీరు సరఫరా అవుతోంది. నీళ్లు అందించలేకపోతుండటంతో ఇక్కడ పన్ను సక్రమంగా వసూలు కావడం లేదు. గుంతకల్లులో ఐదురోజులకోసారి తాగునీరు అందిస్తున్నారు. తాడిపత్రిలో రెండురోజులకోసారి నీరు ఇస్తున్నారు.

చెంద్రాయని కుంటకు జలకళ

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్న చెంద్రాయని కుంటకు జలకళ సంతరించుకుంది. దీంతో రబీలో సాగు చేసిన పంటలకు సాగునీరు పుష్కలంగా అందనుంది. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రత్యేక చొరవ చూపడంతో ప్రస్తుతం ఆయకట్టుకు నీరు అందుతోంది. ఈ రిజర్వాయర్ కింద దాదాపు పది గ్రామాలు, 7వేల ఎకరాలు, 800 మంది రైతులకు ప్రయోజనకరంగా మారింది. ఐదేళ్ల వైకాపా పాలనలో రిజర్వాయర్‌ను పట్టించుకోకపోవడంతో సాగునీరు వృథాగా పోయింది. ఐదేళ్లుగా జలాశయ షెల్టర్ మరమ్మతులకు గుర్తైనా పట్టించుకోలేదు. సాగునీటి కాలువల చుట్టూ ముళ్లపొదలు భారీగా పెరిగి సాగునీరు ముందుకు కదిలే పరిస్థితి ఉండేది కాదు. దీంతో ఎమ్మెల్యే సాగునీటి కాలువలు మరమ్మతులు చేయించి ప్రస్తుతం రైతుల పొలాలకు సాగునీరు అందిస్తున్నారు. దీంతో రైతులు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సైల బాధ్యతల స్వీకరణ

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: పెద్దపప్పూరు పోలీసు స్టేషన్ నూతన ఎస్సైగా చంద్రశేఖర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దవడుగూరులో శిక్షణ ఎస్సైగా విధులు నిర్వహించిన చంద్రశేఖర్‌రెడ్డి ఎస్సైగా మొదటి సారి బాధ్యతలు చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. నూతన ఎస్సైకి పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

చంద్రశేఖర్‌రెడ్డి

గుంతకల్లు పట్టణం: గుంతకల్లు గ్రామీణం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాలముని గురువారం బాధ్యతల చేపట్టారు. గుంతకల్లు మండలం కసాపురం పోలీస్ స్టేషన్‌లో ప్రొబేషనరీ ఎస్సైగా 5 నెలల పాటు పని చేశారు. నూతన ఎస్సైకు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

బాలముని

గుత్తి : గుత్తి ఎస్సై-2గా అమీర్‌ఖాన్ గురువారం బాధ్యతలు తీసుకున్నారు. విడపనకల్లులో పీఎస్ఐగా ఉంటూ శిక్షణ పూర్తి చేసుకున్న ఆయన్ను ఉన్నతాధికారులు ఇక్కడికి పోస్టింగ్ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని ఆయన 'న్యూస్‌టుడే'కు తెలిపారు. అనంతరం ఆయన మర్యాదపూర్వకంగా సీఐ రామారావును కలిశారు.

అమీర్‌ఖాన్

పేదల పక్షాన నిర్విరామ పోరాటం

యాడికి, న్యూస్‌టుడే : యాడికిలో గురువారం సీపీఐ శతాబ్ది వేడుకలను మండల కార్యదర్శి జూటూరు రఫీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నారాయణస్వామి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి.జాఫర్ మాట్లాడుతూ నిరుపేదలు, కార్మికులు, రైతుల పక్షాన ఉంటూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తూ ఫలాలు అందించడంలో సీపీఐ ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు. అనంతరం పార్టీ కోసం ప్రాణత్యాగాలు, సుదీర్ఘకాలం సేవలు అందించిన కుటుంబ సభ్యులకు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, నాయకులు రంగయ్య, వెంకటరాముడు యాదవ్, సూర్యనారాయణరెడ్డి, శ్రీరాములు, వీకే ప్రదీప్‌రెడ్డి, ఓబిరెడ్డి తదితరులు పాల్గన్నారు.

సభలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాఫర్

నేటి నుంచి ఏఎస్‌ఏ మహిళా క్రికెట్ పోటీలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ కప్ ఆహ్వాన మహిళా క్రికెట్ పోటీలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఐదు రోజులపాటు అనంత క్రీడాగ్రామంలో జరిగే ఈ పోటీలకు సర్వం సిద్ధం చేశారు. ఈ పోటీల్లో 8 జట్లు వివిధ ప్రాంతాల నుంచి పాల్గొంటున్నాయి. అనంతపురం నుంచి రెండు జట్లు, యూఎస్‌ఏ అట్లాంట జట్టు, బెంగళూరు సంప్రసిద్ది అకాడమీ జట్టు, విజయవాడ, ఒంగోలు, కడప, చిత్తూరు జిల్లాల నుంచి జట్లు పాల్గొంటున్నాయి. ఈ పోటీల కోసం రాయలసీమ, అనంతపురం క్రికెట్ మైదానాలను సిద్ధం చేశారు.

మురుగు కాలువలు నిర్మించరూ!

చెన్నంపల్లి దారిలో పారుతున్న మురుగు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: చెనంపల్లి గ్రామ రహదారుల్లో మురుగు ఏరులై పారుతోంది. ప్రస్తుతం గ్రామంలో 600 కుటుంబాల్లో 3 వేలమందికి పైగా ప్రజలు నివాసం ఉంటున్నారు. గ్రామంలో మురుగునీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇళ్లలోని మురుగరంతా రోడ్లపైకి వచ్చి చేరుతోంది. దీంతో ప్రజలు రహదారుల్లో నడవలేని పరిస్థితి ఉంది. పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని గ్రామంలో మురుగు కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

హౌసింగ్‌బోర్డు రహదారులు అధ్వానం

పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో 20 సంవత్సరాల కిందట వేసిన తారురోడ్లు అధ్వానంగా ఉన్నాయి. రోడ్లు ధ్వంసం కావడంతో కంకర తేలింది. ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడుతున్నాయి. పాదచారులు పడుతున్న బాధలు అన్నీఇన్నీకావు. కాలనీలో ఇంకా పలు రోడ్ల పరిస్థితి కూడా ఇలాగే ఉంటోంది. వర్షం వచ్చిన సమయంలో మట్టిదారులు బురదమయం అవుతున్నాయి. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, గుంతకల్లు

రాకపోకలకు ఇబ్బందులు

గుంతకల్లులో ప్రైవేటు ఇళ్ల నిర్మాణాలకు రహదారుల్లో ఇసుక, కంకర పోసి కాంక్రీట్ పనుల చేస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. గురువారం మున్సిపల్ కూరగాయల మార్కెట్ వెనుక రోడ్డులో ఒకరు ఇంటి నిర్మాణ చేపట్టడంతో ప్రధాన రహదారిలో అడ్డంగా కర్రెలు పెట్టి యంత్రంతో కాంక్రీట్ పనుల చేపట్టారు. మధ్యాహ్నం వరకు పనులు చేయడంతో మార్కెట్‌కు వచ్చేవారు ఇబ్బందులు పడ్డారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయా పనులు చేసుకోవాలని నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

తాడిపత్రి మండలంలోని గన్నెవారిపల్లి కాలనీ పంచాయతీలో ఔటర్ బైపాస్ మలుపులో కడప జాతీయ రహదారిలోకి కలిసే చోట రహదారి ప్రమాదకరంగా ఉంది. రహదారి దెబ్బతిని గొయ్యి ఏర్పడింది. మలుపులో మార్గం దెబ్బతినడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. తరచూ ఎంతో మంది ప్రమాదాల బారినపడి ఆసుపత్రుల పాలయ్యారు. ఇప్పటికైన సంబంధింత అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

బాధితులకు ఆర్థిక సాయం

గుంతకల్లు, న్యూస్‌టుడే : మండలంలోని నక్కనదొడ్డి గ్రామంలో గత బుధవారం విద్యుత్తు ప్రమాదం కారణంగా హోటల్ కాలిపోవడంతో బాధితుడు కేశవ్‌కు తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి గురువారం రూ. 10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు రామన్నచౌదరి పాల్గొన్నారు.

పాతికేళ్ల తరువాత కలిశారు

అనంతపురం విద్య: పాతికేళ్ల క్రితం వారంతా ఒకే పాఠశాలలో పదో తరగతి చదువుకున్నారు. 1999-2000 సంవత్సరంలో అనంత నగరంలోని క్రీసెంట్ పాఠశాలలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం గురువారం ఆ పాఠశాలలో నిర్వహించారు. ఆనాటి మధుర స్మృతులను నెమరువేసుకొన్నారు.

హుండీలో నగదు చోరీ

యాడికి, న్యూస్‌టుడే : యడికి మండలం కోనలో రామలింగేశ్వరస్వామి ఆలయంలోని హుండీని గుర్తు తెలియని దొంగలు పగులకొట్టి నగదు చోరీ చేశారు. స్థానికులు వివరాల మేరకు.. బుధవారం అర్ధరాత్రి దొంగలు ఆలయ తలుపులకు ఉన్న తాళాలను చాకచక్యంగా తొలగించి లోపలికి ప్రవేశించారు. అక్కడ ఉన్న హుండీని సగం వరకు కోసి కొంత నగదు మాత్రమే ఎత్తుకెళ్లారు. హుండీలో ఇంకా నగదు ఉన్నా తీసుకెళ్లలేదు. నగదు మిగిల్చిన వైనంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

మొలకలపెంటలో ఒకరిపై దాడి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : మొలకలపెంట గ్రామంలో బుధవారం రాత్రి భాస్కర్ అనే వ్యక్తిపై ఇద్దరు దాడి చేసి గాయపరచడంతో గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బాధితుడి చికిత్స పొందుతున్నాడు. గురువారం బంధువులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలో వచ్చే నెలలో దేవర కార్యక్రమం ఉందని, బీసీ కాలనీలోని రహదారి మీద ఉన్న సిమెంటు బెడ్డింగ్ ఎత్తుగా ఉందని రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని గ్రామపెద్దలు తొలగించారన్నారు. దీన్ని భాస్కర్ తొలగించాడని ఆయన ఇంటి ఎదురుగా ఉన్న హనుమేశ్, చిన్నరాయుడు రాయితో దాడి చేసి గాయపరిచారని బంధువులు తెలిపారు. ఈఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామని భార్య పద్మావతి తెలిపారు.

గుంతకల్లు పట్టణం : గంటా చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్

పెద్దవడుగూరులో కేకు కోస్తున్న పాస్టర్ జాన్‌డేవిడ్

గుత్తిలో.. క్రిస్మస్ సంబరాల్లో క్రైస్తవులు

యాడికిలో..

ఏసు జననం.. శాంతి సందేశం

గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో గురువారం క్రిస్మస్ పండగ సంబరాలు మిన్నంటాయి. క్రైస్తవ సోదరులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకను వైభవంగా నిర్వహించారు. ఆయా చర్చిల్లో పాస్టర్లు ఏసు సందేశాన్ని వినిపించారు. క్రైస్తవ సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

- న్యూస్‌టుడే బృందం

కల్లూరులోని చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P. No: 24/2023 in O.S. No: 11/2022

Between:

సి.రామబయపరెడ్డి S/o లేట్ రామసుబ్బరెడ్డి, పుట్లూరు గ్రామము మరియు మండలము, ప్రస్తుతము డోర్.నెం: 3/1085-3, టైలర్స్ కాలని, తాడిపత్రి టౌన్, అనంతపురముల జిల్లా నివాసము **...పిటిషనరు/డిహెచ్ఆర్**

మరియు

వి.రామసుబ్బయ్య S/o పెద్దపుల్లన్న, వడ్డెవారి వీధి, పుట్లూరు గ్రామము మరియు అనంతపురం జిల్లా **...రెస్పాండెంటు/జెడిఆర్**

వేలం ప్రకటన

పై E.P.లో అర్జీదారుడు లోగడన పై కోర్టువారు ఇచ్చిన డిక్రీ మొత్తమును రాబట్టుకొను నిమిత్తము నీ అనుభవం మరియు హక్కు కలిగి ఉన్న క్రింది షెడ్యూలు దాఖల భూమిని వేలమునకు తెచ్చియున్నాము. వేలములో పాలగొనవలసినవారు కోర్టు షరతులు మేరకు 05-01-2026 తేదీన ఉదయం 10.30 గంటల నుండి సయంత్రం 5.00 గంటలలోపు పాలగొనవచ్చును.

షెడ్యూలు: అనంతపురం ఆర్.డి., తాడిపత్రి ఎస్.ఆర్.డి., పుట్లూరు గ్రామ పొలంలో ఉన్న వ్యవసాయ భూమి.

S.No:	Sy.No:	Full extent	Actual extent	Dhr Value
1.	1793-A	Ac 2.58 Cents	Ac 2.58 Cents	1,50,000/-

చెక్కుబంది : తూర్పు : నాగేశ్వరరెడ్డి గారి భూమి, **పడమర :** నరేష్ నాయుడు మరియు ఇతరుల భూమి, **ఉత్తరం :** రోడ్డు **దక్షిణం :** మధునాయుడు భూమి, **అమీన విలువ :** 10,32,000/- సబ్, **రిజిస్టర్ విలువ :** రూ॥ 3,09,600/-

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ.సి.రమేష్ నాథ్ రెడ్డి, కె.శంకరరెడ్డి, తరపు న్యావాదులు, అనంతపురం.

నీరందించని ట్యాంకు

గుంతకల్లు, న్యూస్‌టుడే : పట్టణంలోని హనుమేశ్‌నగర్‌లో ఎస్‌ఎస్‌జీఎస్ జూనియర్ కళాశాల సమీపంలో నీటి ట్యాంకు అలంకారప్రాయంగా మిగిలింది. కాలనీ వాసులకు నీటిని అందించడానికి బోరుకు మోటారును ఏర్పాటు చేసి ట్యాంకుకు నీటిని నింపేవారు. అయితే ప్రస్తుతం మోటారు, పైపులు అడ్రస్‌లేకుండా పోయాయి. ఫలితంగా ఉత్తి నీటి సింటెక్స్ ట్యాంకు మాత్రం మిగిలింది. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

శిథిలావస్థలో పశువైద్యశాల

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: కొర్రపాడులో ఏర్పాటైన ప్రభుత్వ పశువైద్యశాల శిథిలావస్థకు చేరింది. మండలంలోని 18 పంచాయతీల్లో పశువులకు, గొర్రెలకు ఈ వైద్యశాలలోనే చికిత్సలు చేయాల్సి ఉంది. ఈ భవనం 40 ఏళ్ల క్రితం నిర్మించడంతో ప్రస్తుతం ఎక్కడికక్కడ చీలి కూలడానికి సిద్ధంగా మారింది. దీనికితోడు భవనంపై పిచ్చిమొక్కలు మొలిచాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి నూతన పశువైద్యశాల భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

శిక్షణ ఎస్సైకి ఘన సన్మానం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : పెద్దవడుగూరు పోలీసు స్టేషన్‌లో శిక్షణ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖరరెడ్డి పదోన్నతిపై పెద్దపప్పూరు ఎస్సైగా వెళ్లడంతో గురువారం స్థానిక పోలీసు సిబ్బంది శిక్షణ ఎస్సైకి ఘన సన్మానంగా సన్మానించారు. ఎస్సై ఆంజనేయులు, ఏఎస్సై మధుసూదనరావు, జమేదార్లు నబిరసూలు, రామకృష్ణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎడ్లబండిని ఢీకొన్న కారు.. రైతుకు గాయాలు

గుత్తి, న్యూస్‌టుడే : వన్నేదొడ్డి సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ రైతు తీవ్రంగా గాయపడగా ఎద్దు మృత్యువాత పడింది. ఈఘటన ఎడ్లబండి పూర్తిగా దెబ్బతినింది. వన్నేదొడ్డికి చెందిన మల్లికార్జున తన పొలానికి ఎడ్లబండిలో వెళ్లి తిరిగి హైవేలో వస్తుండగా హైదరాబాదు నుంచి బెంగళూరుకు వెళుతున్న కారు ఢీకొంది. గాపడిన రైతును అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సుబ్రహ్మణ్యేశ్వరా.. పాలకమండలికి మోక్షమెన్నడు?

దెబ్బతిన్న కట్ట పరిస్థితి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లాలో పేరు గాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గార్లదిన్నె మండల పరిధిలోని కోటంక గ్రామ సమీపంలోని గుంటి శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి దాదాపు ఏడేళ్లుగా పాలక మండలి లేదు. ఉత్సవాల నిర్వహణ, ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలను చేపట్టే బాధ్యత కమిటీకి ఉంటుంది. సహజంగానే అధికారపార్టీకి చెందిన వారినే ధర్మకర్తల మండలిలో స్థానం కల్పించడం ఆనవాయితీ వస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చి ఇంతకాలం అవుతున్నా కమిటీ ఏర్పాటు ఊసేలేకుండాపోయింది. పాలక మండలిని నియమించడానికి రెండు సార్లు ప్రకటన విడుదల చేశారు. కొందరు దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు కమిటీని నియమించలేదు. రానున్న మాఘమాసంలో గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఆలోపైనా ప్రజాప్రతినిధులు స్పందించి పాలకమండలిని నియమించాలని భక్తులు కోరుతున్నారు.

ఆలయ ప్రగతిపై ప్రభావం

కమిటీ ఉన్నట్లైతే ఆలయ అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఆలయంలో రక్షణగోడ మెట్లు పడిపోయి పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో వైకాపా ప్రభుత్వంలో భూమి పూజ చేసి పునాదులు తీశారు. ఆ తర్వాత అతీలేదు గతీలేదు. ఉత్సవాలకు సమయం దగ్గర పడుతోంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, నాయకులు స్పందించి కమిటీ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా వాజ్‌పేయీ జయంతి

గుంతకల్లు: వాజ్‌పేయీకి నివాళులర్పిస్తున్న కూటమి నాయకులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : దివంగత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయీ అన్ని వర్గాల ప్రజలు మెచ్చుకునే నాయుడని పట్టణ తెదేపా ఇన్‌ఛార్జి నారాయణస్వామి, భాజపా జిల్లా నాయకుడు కె.రామాంజనేయులు అన్నారు. వాజ్‌పేయీ జయంతి కార్యక్రమం గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగింది. నాయకులు వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు రక్తదానం చేశారు. రక్తదాతలకు నాయకులు ప్రశంసాపత్రాలను అందజేశారు. వాజ్‌పేయీ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. భాజపా నాయకులు పట్టణ భాజపా కార్యదర్శి రమేశ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వృద్ధాశ్రమంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో భాజపా జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యుడు హరిహరనాథ్, పార్టీ నాయకులు రవిబాబు, శ్రీదేవి, విశ్వనాథ్, రంగన్న, శేకన్న, మహేశ్, సూర్యనారాయణ, తెదేపా డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షురాలు హిమబిందు, నాయకులు మస్తాన్‌యాదవ్, హనుమంతు, మస్తానప్ప తదితరులు పాల్గొన్నారు.

పామిడి: పామిడిలోని భాజపా కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతి వేడులకను మండల భాజపా నాయకులు ఘనంగా నిర్వహించారు.

వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ పాలనలో ఆయన చేసిన ఆర్థిక సంస్కరణలు, సేవలను కొనియాడారు. మండల నాయకులు కుమారస్వామి, మనోజ్‌కుమార్, వెంకటరామిరెడ్డి, మల్లికార్జునాచారి తదితరులు పాల్గొన్నారు.

పామిడి: వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మండల భాజపా నాయకులు

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా క్రింది షెడ్యూలు ఆస్తుల నందు భాగపరిష్కారము కొరకై మా కక్షిదారుడైన K.సతీష్ కుమార్ S/o K.వెంకటరావు R/o గుత్తి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు గుత్తిలో దావా O.S.No: 277/2023 దాఖలు చేసియున్నారు. సదరు దావా ప్రతివాదులుకు నోటీసు కొరకు వాయిదా వేయబడియున్నది. సదరు దావా Pending నందు ఉండగా క్రింది షెడ్యూలు ఆస్తులు 2వ ప్రతివాది (K.శ్రీనివాసరావు S/o Late K.సుబ్బారావు) అమ్మకమునకు ప్రయత్నించుచున్నారని తెలిసినది. క్రింది షెడ్యూలు ఆస్తులపై ఎలాంటి క్రయవిక్రయాలు మరియు ఏవిధమైన లావాదేవీలు జరిగినచో అవి చట్టరిత్యా చెల్లనేరవు. కావున క్రింది షెడ్యూలు ఆస్తుల యందు ఎవరైన క్రయవిక్రయాలు మరియు ఏవిధమైన లావాదేవీలు జరిపినచో వారిపై మా కక్షిదారుడు చట్టపరమైన చర్యలు తీసుకొని సదరు క్రయవిక్రయాలు రద్దు చేయుటకు హక్కు కల్గియున్నారని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూలు

అనంతపురం రి.డి., గుత్తి సబ్.రి.డికి చేరి గుత్తి గ్రామపొలము నందలి గుత్తి మండలం ఆస్తుల వివరం.

బాబు	సర్వేనెం.	విస్తీర్ణం	H.C
సుపుంజి	79-A	4.43 పూరా	1.792
సుపుంజి	185-A	0.49 పూరా	0.198
సుపుంజి	185-C	0.98 పూరా	0.396

మరియు సదరి సబ్.రి.డి చేరిన కొత్తపేట గ్రామ పొలంలోని జమీను వివరం.

బాబు	సర్వేనెం.	విస్తీర్ణం	H.C
సుపుంజి	259-A2	3.54 పూరా	1.433

జి.విజయభాస్కర్, అడ్వకేట్, గుత్తి
సెల్: 9441074591.

(c) eenadu

బస్సులో పోగొట్టుకున్న సొమ్ము భద్రంగా అందజేత

అనంతపురం ఆర్టీసీ, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న సొమ్ము, కార్డులను బస్‌స్టేషన్ ఇన్‌ఛార్జి మేనేజరు రామాంజినేయులు ఆధ్వర్యంలో బాధితులకు భద్రంగా అందజేశారు. కురుగుంటకు చెందిన అనూష ఆమె కూతురు తగరకుంటకు వెళ్లి అనంతపురం బస్టాండ్‌లో దిగారు. బస్సులో పర్సును మరచిపోయారు. సంబంధిత బస్సు ఉరవకొండకు బయలుదేరి వెళ్లింది. స్పందించిన ఆర్టీసీ అధికారులు కండక్టరు కె.కె.రావుకు ఫోను చేశారు. బస్సు వెనుక సీట్లో బాధితులు కూర్చున్నట్లు తెలపగానే పరిశీలించి పర్సు ఉన్నట్లు గుర్తించారు. రూ.3,450 నగదు, ఏటీఎం, పాన్, ఆధార్ కార్డులను బాధితులకు అందజేశారు. ఆర్టీసీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జి వెంకటస్వామి, హెచ్‌సీఐ సమక్షంలో బాధితులకు ఇచ్చారు.

హమాలీల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు డిమాండ్

ఆజాద్‌నగర్: హమాలీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ చట్టం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో గురువారం ఏఐటీయూసీ అనుబంధ నగర హమాలీ యూనియన్ రెండో మహాసభ నిర్వహించారు. రాజారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఉన్న హమాలీ కార్మికులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు ఉద్యమిస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచుతూ వేతనం పరిధిలోకి తీసుకు రావాలన్నారు. కార్మికులు ఇంటి స్థలాల పంపిణీ, పక్కా ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

లక్ష్మీనగర్: 9849771687
అరవిందనగర్: 8008573004
రాప్తాడు: 6304766286

సమస్య: అనంతపురం నగరం కొవ్వూరునగర్ నాలుగవ క్రాస్‌లో మూడేళ్లుగా చెత్త తీసుకెళ్లే వాహనం రావడంలేదు. - **సత్యానంద, కొవ్వూరునగర్**

సమస్య: అనంతపురం నగరం రాంనగర్ 5వ క్రాస్ 6-2-575 ఇంటి నంబరు సమీపంలో కాలువ శుభ్రం చేయకపోవడంతో నిండి బయటకు మురుగు పారుతోంది. - **ఈశ్వరీదేవి (రాంనగర్)**

సమస్య: పాపంపేట రెవెన్యూ గ్రామం కళ్యాణదుర్గంరోడ్డులోని జ్యుడిషియల్ షాపింగ్ మాల్ ముందు మలుపులో ఫ్లెక్సీ తొలగించకుండా ఉన్నారు. - **నారాయణస్వామి (పాపంపేట)**

సమాధానాలు: కొవ్వూరునగర్ నాలుగో క్రాస్‌లో వాహనం పంపించి చెత్తను తొలగిస్తాం. రాంనగర్ 5వ క్రాస్‌లో సిబ్బందిని పంపించి కాలువ శుభ్రం చేస్తాం. క్రాస్‌లోని ఫ్లెక్సీని తొలగిస్తాం.

పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి పావని, అనంతపురం గ్రామీణం ఎ.నారాయణపురం ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి వెంకటనాయుడు సమాధానం ఇచ్చారు.

- న్యూస్‌టుడే, రాంనగర్ (అనంతపురం)

ప్రమాదం తప్పించారు..

కమలానగర్, న్యూస్‌టుడే: నగరంలోని ఆదిమూర్తి నగర్ పర్యాటకశాఖ మ్యూజియం నుంచి ఆర్ అండ్ బీ అతిథి భవనానికి వెళ్లే దారి మలుపులో రోడ్డుపై బారికేడు కిందపడింది. వాహనదారులకు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. 'మలుపులో జరజాగ్రత్త' శీర్షికన 24న ఈనాడులో వార్త రావటంతో అధికారులు స్పందించి బారికేడ్‌ను తరలించారు.

తెరపై ఈనాడు

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే: గాయత్రి : **ఈషా**, గౌరి : **అఖండ-2**, నీలిమ, ఎస్వీ సినిమా : **అవతార్ ఫైర్ అండ్ యాష్**, త్రివేణి : **శంబాల**, శాంతి : **ఛాంపియన్**

నగరంలో నేడు

కమలానగర్: శ్రీనగర్, గంగానగర్ ప్రాంతాల్లో 'మీ ఇంటికి.. మీ ఎమ్మెల్యే' కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్..

టీ కేఫ్‌లు.. గంజాయి అడ్డాలు!

పట్టుబడిన గంజాయి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో అనంతపురం నగరంలో విచ్చలవిడిగా గంజాయి లభించేది. కొందరు ధనార్జనే ధ్యేయంగా గతంలో పెద్ద ఎత్తున ఏజెన్సీ ప్రాంతాల నుంచి జిల్లాకు తరలించి సొమ్ము చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గంజాయి నియంత్రణ కోసం ఈగల్ లాంటి వ్యవస్థను తీసుకు వచ్చారు. ప్రారంభంలో గంజాయికి బ్రేక్ పడినా తర్వాత చాపకింద నీరులా నగరంలో విస్తరిస్తోంది. ఇటీవల నగరంలో సీఐ శ్రీకాంత్‌పై కత్తితో దాడి చేసిన యువకుడు గంజాయి వ్యసనపరుడని తేలింది.

అమ్మకాలు ఇక్కడే : అనంతపురం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి విపరీతంగా వినియోగంలో ఉంటోంది. పాతూరులోని రాణీనగర్, కృష్ణదేవరాయనగర్, మున్నానగర్, టీవీ టవర్ సమీపంలోని ఎన్టీఆర్ కాలనీ, జేఎన్టీయూ రోడ్డు, బుడ్డప్పనగర్ ప్రాంతాల్లో గంజాయి వాడకం ఎక్కువని తెలుస్తోంది. గత అక్టోబరులో జేఎన్టీయూ రోడ్డు సైపుల్లా శ్మశాన వాటికలో గంజాయిని విక్రయిస్తూ 8 మంది పట్టుబడ్డారు. అందులో మైనర్లు ఉన్నారు. వీరిలో కొందరు కోస్తా ఏజెన్సీ ప్రాంతాల నుంచి రైళ్లలో నగరానికి తెచ్చి పొట్లాలుగా మార్చి నగరంతో, శివారు కాలనీల్లో అమ్ముతున్నారు. ఇటీవల నగరంలోని ఎర్రనేల కొట్టాల, ఆరోరోడ్డు, తపోవనం, కళ్యాణదుర్గం రోడ్డు ప్రాంతాలకు చెందిన ఏడుగురిని మూడో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి నాలుగున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

తనిఖీలు చేయిస్తాం

ఇప్పటికే పాత నేరస్థులను అరెస్టు చేసి కేసులు నమోదు చేశాం. కేఫ్‌లపై దృష్టి సారిస్తాం. రాత్రి వేళలో కేఫ్‌లను తనిఖీలు చేయిస్తాం. **- వెంకటేశ్వర్లు, సీఐ, వన్‌టౌన్**

వంద గ్రాములు రూ.2 వేలు

ఆదాయం, వ్యాపార దృష్టితో చూస్తున్న కొందరు ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లి కొనుగోలు చేసి రైళ్లు, బస్సుల్లో తరలిస్తున్నారు. వాటిని 50, 100 గ్రాముల చొప్పున పొట్లాలు చుట్టి రహస్యంగా యువతకు చేరవేస్తున్నారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యార్థులు సైతం కొందరు గంజాయిని అలవాటు పడినట్లు సమాచారం. 100 గ్రాముల పొట్లం రూ.2 వేలకు విక్రయిస్తున్నట్లు సమాచారం.

● రద్దీ ప్రాంతాలు, జనసమూహం ఉన్న ప్రాంతాల్లో రవాణా, విక్రయాలకు ఇబ్బందిగా ఉండటంతో కేఫ్‌లను ఎన్నుకున్నారు. నగరంలోని ఆర్టీవో కార్యాలయం రోడ్డులో ఉన్న పలు కేఫ్‌ల్లో చీకటి పడగానే గుంపులుగా యువకులు చేరి గంజాయిని సేవిస్తున్నారు. ప్రైవేటు కళాశాల వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలంలో చెట్లపొదల్లో రాత్రి పొద్దుపోయే దాకా గంజాయి తాగుతూ తూలుతున్నారు. అటువైపు స్థానికులు వెళ్లడానికి భయపడుతున్నారు.

అడ్డంగా వస్తే అంతరాయమే..

కమలానగర్, న్యూస్‌టుడే: భారీ వాహనాలకు నగరంలోకి అనుమతి లేకున్నా కొన్ని వాహనాలు ఇరుకు వీధుల్లోకి వచ్చి ఇబ్బందులు సృష్టిస్తున్నాయి. ఇంటి నిర్మాణాలకు తెచ్చే క్రమంలో రాత్రిపూట భారీ వాహనాలు రావటానికి అనుమతి ఉంటుంది. కానీ ఓ ఇసుక టిప్పర్ లారీ సాయంత్రం అనంత నగరంలోని అరవిందనగర్‌కు రావటంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. రోడ్డుకు అడ్డంగా వచ్చి ఇసుకను వదిలే క్రమంలో ఇరుక్కుపోయింది. దీంతో జేసీబీ వాహనంతో లారీని ముందుకు లాగి సమస్యను పరిష్కరించారు. దాదాపు అరగంటకు పైగా ట్రాఫిక్ అంతరాయంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా పోలీసులు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రేమామృతం.. క్రీస్తు జనన సందేశం

భక్తులతో కిటకిటలాడుతున్న సీఎస్ఐ చర్చి

పిల్లలతో కేకు కట్ చేయిస్తున్న ఎస్పీ జగదీశ్

పి.యాలేరు చర్చిలో ఏర్పాటు చేసిన క్రీస్తు జనన వృత్తాంత నమూనా

ఆకట్టుకుంటున్న 30 అడుగుల క్రిస్మస్ ట్రీ

గాస్పెల్ చర్చిలో సందేశం వినిపిస్తున్న పాస్టర్ ఆదినారాయణ

చిన్నారులతో క్రిస్మస్ కేకు కట్ చేస్తున్న జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు నెహెమ్యా నాగరాజు

అనంత సాంస్కృతికం: సర్వమానవాళికి ప్రేమ, దయ, కరుణ మార్గాలను ప్రబోధించిన క్రీస్తు పుట్టుకను పురస్కరించుకుని గురువారం క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. క్రైస్తవ మత పెద్దలు బైబిల్ పఠనం, ప్రభువు సందేశాలు, కొవ్వొత్తుల వెలుగులు, ఆరాధన కార్యక్రమాలతో జిల్లా అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అర్ధరాత్రి నుంచే ప్రార్థనా మందిరాలు విద్యుద్దీపాల కాంతులతో విరాజిల్లాయి.

● సప్తగిరి కూడలి ఎస్ఐయూ చర్చి, రామచంద్రనగర్‌లోని కార్మెల్ మాతా మందిరం, అరవిందనగర్‌లోని సీఎస్ఐ హోలీ చర్చి, ఎల్ఈఎఫ్ చర్చి, కోర్టు రోడ్డులోని గాస్పెల్ చర్చిల్లో ఫాదర్లు వేడుకలను ప్రారంభించారు.

● అరవిందనగర్ సీఎస్ఐ చర్చి, సప్తగిరి కూడలి ఎస్ఐయూ చర్చి, కోర్టు రోడ్డులోని గాస్పెల్ చర్చిల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మార్కెట్ యార్డు ఛైర్మన్ బల్లా పల్లవి, మాజీ మంత్రి శమంతకమణి ముఖ్య అతిథులుగా హాజరై ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనంతపురం నుంచి జెరూసలెం యాత్రకు వెళ్లే క్రైస్తవులకు వంతుగా సాయం చేస్తున్నారు.

ఆజాద్‌నగర్: జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్ చర్చిలో ఎస్పీ పి.జగదీశ్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు, పోలీసు అధికారులు, సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఆర్ఐ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: మండలంలోని పి.యాలేరు, వై.కొత్తపల్లి గ్రామాల్లో ఏసుక్రీస్తు ఊరేగింపు చేపట్టారు.

తపోవనం: అనంత గ్రామీణం రాచానపల్లి ఏషియన్ మందిరంలో పేదలకు దుస్తులు, దుప్పట్లు వితరణ చేశారు. జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు నెహెమ్యా నాగరాజు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఎ.నారాయణపురంలో అన్నదానం చేశారు. రాచానపల్లిలో పాస్టర్ల సంఘం తరపున పేదలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు.

8న ఏఎంసీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్‌ను గజమాలతో సన్మానిస్తున్న బల్లాపల్లి, బల్లా సురేశ్ తదితరులు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ నియామకానికి సహకరించిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు ఛైర్‌పర్సన్ బల్లాపల్లవి, బల్లాసురేశ్, ఇతర డైరెక్టర్లు అభినందనలు తెలియజేశారు. గురువారం అనంతపురం అర్బన్ తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యేకు గజమాలతో సన్మానించారు. వచ్చే నెల 8న అనంతపురం ఆవరణలో నూతన కమిటీ ప్రమాణస్వీకారం ఉంటుంది. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారని, ఆదేరోజు పదవీ బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుంది. కార్యక్రమం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఛైర్‌పర్సన్ బల్లాపల్లవి, ఇతర డైరెక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు. నాయకులు సరిపూటి రమణ, నెట్టెం బాలకృష్ణ, నాయుడమ్మ పాల్గొన్నారు.

సమ్మేళనంలో స్వరార్చన

సినీ గీతాలు ఆలపిస్తున్న గాయనీ గాయకులు

అనంత సాంస్కృతికం: నగరంలోని వనమిత్ర పార్కులో చిత్రలహరి మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన గాయనీ గాయకుల సమ్మేళనం ఆకట్టుకుంది. నిర్వాహకుడు మాయకుంట్ల ఓబులరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీఆర్వో మాలోల, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, డీఎంఓ ఓబులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రిస్మస్, నూతన సంవత్సరం పురస్కరించుకుని నిర్వహించిన సీమలోని పలు ప్రాంతాల గాయనీ గాయకులు పాల్గొని స్వరార్చన చేశారు. సంగీత స్వరార్చనలో వారితోపాటు వెంకట్, హైమ, బాలమురళి, సుబ్రహ్మణ్యం, సతీశ్‌కుమార్ సినీగీతాలు ఆలపించి ఆకట్టుకున్నారు.

ముళ్లపొదల్లో గోదాము

రాప్తాడు మండల కేంద్రంలోని వ్యవసాయ గోదాము ఇది.. దీని చుట్టూ కంపచెట్లు పెరిగి అధ్వానంగా మారింది. రోడ్డు సరిగా లేక గోదాము చుట్టూ ముళ్లపొదలు ఏపుగా పెరిగి ఉండటంతో రైతులు బస్తాలు తీసుకొని వెళ్లడానికి అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి ముళ్లపొదలు తొలగించి రోడ్డు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రాప్తాడు

మినీ డంపింగ్ యార్డులా కాలువ గట్టు!

నగరంలోని ఇందిరానగర్ దాటిన అనంతరం బైపాస్‌కు వెళ్లే దారిలో హెచ్ఎల్‌సీ కాలువ గట్టు మినీ డంపింగ్ యార్డును తలపిస్తోంది. పలు ప్రాంతాల్లోని చెత్తను ఇక్కడే పడేస్తున్నారు. కాలువ మీద ఉన్న దారి పక్కనే పడేస్తున్నారు. ఆ ప్రాంతంలో వెళ్లే వారు అక్కడకు వెళ్లగానే ముక్కు మూసుకోవాల్సిన దయనీయ పరిస్థితి ఉంది.

- న్యూస్‌టుడే, అశోక్‌నగర్

కల్వర్టు శిథిలం.. ప్రమాదకరం

స్థానిక హరిహర దేవాలయం వెనుక, జీసస్ నగర్‌లోని ది ట్రెల్లిస్ స్కూల్ ఎదుట రోడ్డు ధ్వంసమై రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. కల్వర్టుపై సిమెంటు లేచిపోయి గుంతలమయమైంది. పాఠశాల విద్యార్థులు ఆడుకునే సమయంలో గాయాలవుతున్నాయి. అలాగే వాహన చోదకులు సమీపంలోకి వచ్చేవరకు కనిపించకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్య పరిష్కారించాలని స్థానికులు కోరుతున్నారు. **- శారదానగర్, న్యూస్‌టుడే**

ఉద్యానంలో మట్టి దిబ్బ!

రాంనగర్ వెంకటేశ్వర ఆలయం సమీపంలో ఉన్న చిన్నపిల్లల ఉద్యానంలో మట్టిదిబ్బ పేరుకుపోయింది. ప్రహరీ లేకపోవడంతో బయట నుంచి వేసే చెత్త అంతా ఉద్యానంలోకి వస్తోంది. పాములు వచ్చే ఆస్కారం ఉంది. పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. దెబ్బతిన్న ప్రాంతంలో ప్రహరీ నిర్మిస్తే ఉపయుక్తంగా ఉంటుంది. పూల మొక్కల కోసం ఏర్పాటు చేసిన కుండీలు అక్కడే ఉంచడంతో పిల్లలు ఆడుకోవడానికి ఇబ్బందికరంగా ఉంటోంది. **- న్యూస్‌టుడే, అశోక్‌నగర్**

తెరుచుకున్న ప్రెస్‌క్లబ్

కమలానగర్: అనంతపురం నగరంలో ఉన్న ప్రెస్‌క్లబ్‌లో సమావేశాలు, కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని జిల్లా డీఐపీఆర్ఓ అధికారులు పేర్కొన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రెస్‌క్లబ్ మూసివేసిన విషయం తెలిసిందే. ప్రెస్‌క్లబ్‌లో కార్యకలాపాల నిర్వహణ కొనసాగటానికి బుధవారం రాత్రి ప్రెస్‌క్లబ్ తలుపులు తీశారు. మీడియా మిత్రుల రాకపోకలు, సమావేశాలు నిర్వహించటానికి అవకాశాలు కల్పించారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు, సాయంత్రం 4 నుంచి 8 వరకు సమావేశాలకు అవకాశం ఉంటుందని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగటానికి వీలు లేదన్నారు. నిర్వహణ ప్రెస్‌క్లబ్ సమస్య పరిష్కారం అయ్యే వరకు డీఐపీఆర్ అధికారులు పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.

నేటి నుంచి ఏఎస్‌ఏ మహిళా క్రికెట్ పోటీలు

సాధన చేస్తున్న మహిళలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ కప్ ఆహ్వాన మహిళా క్రికెట్ పోటీలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఐదు రోజులపాటు అనంత క్రీడాగ్రామంలో జరిగే ఈ పోటీలకు సర్వం సిద్ధం చేశారు. ఈ పోటీల్లో 8 జట్లు వివిధ ప్రాంతాల నుంచి పాల్గొంటున్నాయి. అనంతపురం నుంచి రెండు జట్లు, యూఎస్ఏ అట్లాంట జట్టు, బెంగళూరు సంప్రసిద్ధి అకాడమీ జట్టు, విజయవాడ, ఒంగోలు, కడప, చిత్తూరు జిల్లాల నుంచి జట్లు పాల్గొంటున్నాయి. ఈ పోటీల కోసం రాయలసీమ, అనంతపురం క్రికెట్ మైదానాలను సిద్ధం చేశారు. గురువారం అనేక జట్లు అనంతపురం చేరుకుని నెట్ ప్రాక్టీస్‌లో పాల్గొన్నాయి. రౌండ్ రాబిన్ పద్ధతిలో టీ20 పోటీలు ఈ జట్ల మధ్య జరుగుతాయని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి తెలిపారు.

'ఎమ్మెల్యే చొరవ అభినందనీయం'

కనగానపల్లి, న్యూస్‌టుడే: రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత తీసుకున్న చొరవ అభినందనీయమని కనగానపల్లి గ్రామ తెదేపా నాయకులు బాలయ్య, చల్లా సోమశేఖర్, నాగభూషణ పేర్కొన్నారు. మండల కేంద్రం ముసలమ్మ కట్ట నుంచి తిరుమల దేవర ఆలయం వరకు మట్టితో రోడ్డును చదును చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక చొరవ తీసుకొని సొంత సొమ్ము రూ.2 లక్షలు వెచ్చించి మట్టితో రోడ్డును ఏర్పాటు చేయించి చదును చేయించారని తెలిపారు.

కంకర ఇలా.. రాకపోకలు ఎలా?

అనంతపురం నగరం 37వ డివిజన్‌లోని రాంనగర్‌లో సిద్ధార్థ పార్కు సమీపంలో ఓ యజమాని భవనం నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. రహదారిపై ఇసుక, కంకరలు పెద్ద కుప్పలుగా పోసుకున్నారు. వాహనదారులకు, స్థానికులు కాలినడకన వెళ్లేందుకు దారి లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులూ పట్టించుకోకపోవడం లేదని వాపోయారు. **- న్యూస్‌టుడే, రాంనగర్ (అనంతపురం)**

దేశ సమగ్రతపై సీపీఐ రాజీలేని పోరాటం

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీశ్

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: దేశసమగ్రత, సమైక్యతకు సీపీఐ అనేక సమరశీల పోరాటాలు చేసిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్ పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర పార్టీకి ఉందని ఆయన గుర్తుచేశారు. గురువారం అనంతపురం గ్రామీణ మండలం మన్నీలలో సీపీఐ శతవసంత ఉత్సవాలను పురస్కరించుకుని స్తూపాన్ని ఆవిష్కరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925లో ఆవిర్భవించిందని వందేళ్లలో ఎన్నో పోరాటాలు చేసి దేశవ్యాప్తంగా అనేక సమస్యలకు పరిష్కారం చూపిందని తెలిపారు. నిర్బంధాలు, అరెస్టులు, నిషేధాలను కూడా లెక్కచేయకుండా పోరాటాలు చేసిన చరిత్ర ఉందన్నారు. వచ్చే నెల 18న ఖమ్మంలో జరగనున్న శతవసంత ఉత్సవాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభుడు పి.రామకృష్ణ, గ్రామీణ మండల కార్యదర్శి నరేష్, రైతు సంఘం నాయకులు పాల్గొని స్తూపాన్ని ఆవిష్కరించారు.

మనుస్మృతి పత్రాలకు నిప్పు పెట్టి నిరసన తెలుపుతున్న నాయకులు

'మనువాద ఆలోచనలు మానుకోవాలి'

కమలానగర్, న్యూస్‌టుడే : దేశంలో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలపై దాడులు చేస్తూ మనువాద ఆలోచనలతో ముందుకు వెళుతోందని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ అధ్యక్షుడు సాకే హరి, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా అధ్యక్ష కార్యదర్శి వేమన, శ్రీరాములు పేర్కొన్నారు. మనువాదాన్ని ఖండిద్దాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.. అనే నినాదంతో గురువారం నగరంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మనుస్మృతి పత్రాలకు నిప్పుపెట్టి నిరసన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని, సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని కించపరుస్తున్న భావజాలానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు కొనసాగిస్తామన్నారు.

కబ్జాదారులను కఠినంగా శిక్షించాలి

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం నగరంలోని శారదానగర్‌కు చెందిన కనకదుర్గమ్మ ఇంటిని కొందరు అధికార పార్టీకి చెందిన వారు కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారనీ, వారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు డీఎస్పీ శ్రీనివాసరావును కోరారు. వారు బాధితులతో కలిసి డీఎస్పీని కలిసి సమస్య వివరించారు. కబ్జాదారుల దగ్గర ఎలాంటి పత్రాలు లేనప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మ్యుటేషన్ ఇచ్చారని మండిపడ్డారు. ఈనెల 21న కొందరు రౌడీమూకలు ఇంటి ముందు ఉన్న సీసీ కెమెరాలను, విద్యుత్తు మీటర్లను పగులగొట్టి బీభత్సం చేశారన్నారు. ఈ చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించాలని కోరారు.

సమస్యల వలయంలో గుల్జార్‌పేట

కోర్టు రోడ్డు నుంచి కాలనీకి వెళ్లే దారిలో..

అనంతపురం (గుల్జార్‌పేట) న్యూస్‌టుడే : అనంత నగరానికి టవర్‌క్లాక్ సమీపంలో ఉన్న గుల్జార్‌పేట కాలనీలో మురుగు కాలువలు, కల్వర్టులు అధ్వానంగా ఉన్నాయి. దీంతో తీవ్ర దుర్వాసనతో ముక్కుమూసుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడింది. నిత్యం వందల సంఖ్యలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారు. 18వ డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ కాలనీలో దాదాపు 600 ఇళ్లు, 4 వేల జనాభా ఉన్నారు. మురుగు కాలువలకు మరమ్మతులు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

● కోర్టు రోడ్డు నుంచి గుల్జార్‌పేట కాలనీకి వెళ్లే దారిలో మురుగు కాలువ మరమ్మతుకు గురైంది. దీంతో మురుగు అస్తవ్యస్తంగా పారుతోంది. పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. దోమలు వ్యాప్తి చెంది, రోగాలు వస్తున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● గుల్జార్‌పేట కాలనీలో మసీదుకు వెళ్లే దారిలో కల్వర్టుకు ఆనుకొని ఉన్న మురుగు కాలువ రెండేళ్ల క్రితం భారీ వాహనం రావటంతో దెబ్బతింది. అప్పటి నుంచి మరమ్మతు చేయకపోవడంతో మురుగు అస్తవ్యస్తంగా పారుతోంది. కాలువలోనే పిచ్చి మొక్కలు పెరగడంతో అక్కడే పేరుకుపోయింది. దీంతో తీవ్ర దుర్వాసన వస్తోంది.

మసీదుకు వెళ్లే దారిలో

పాతికేళ్ల తరువాత కలిశారు

ఎస్కేయూ: పాతికేళ్ల క్రితం వారంతా ఒకే పాఠశాలలో పదో తరగతి చదువుకున్నారు. ఉన్నత విద్య, ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లారు. కొందరైతే ఇతర దేశాల్లో స్థిరపడ్డారు. అందరూ ఒకసారి కలవాలని భావించారు. 1999-2000 సంవత్సరంలో అనంత నగరంలోని క్రీసెంట్ పాఠశాలలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం గురువారం ఆ పాఠశాలలో నిర్వహించారు. ఆస్ట్రేలియా, దుబాయ్, సౌది అరేబియా దేశాల నుంచి, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అనంత జిల్లాలో ఉంటున్న ఆ పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థులు సమావేశంలో పాల్గొన్నారు. ఆనాటి మధుర స్మృతులను నెమరువేసుకొన్నారు.

కాయగూరల ధరలు

అరవిందనగర్, న్యూస్‌టుడే: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 40, రెండో రకం 20, ఉల్లిగడ్డలు 40, రెండోరకం20, బంగాళాదుంపలు 40, మిరపకాయలు 40, బెండకాయలు 30, వంకాయలు 20, ముల్లంగి 20, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళేకాయలు 30, చిక్కుడు కాయలు 40, క్యారెట్ 50, బీన్స్ 40, క్యాబేజీ 30

డాక్యుమెంట్ పోయినది

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా యొక్క క్లైంట్ **కాకర్ల గేలయ్య** S/o కాకర్ల రామాంజినేయులు, R/o డోర్ నెం: 1-530, ASR నగర్, A నారాయణపురం గ్రామం, అనంతపురము రూరల్ & జిల్లా వాసిగా ఉంటూ నారాయణపురం రెవిన్యూ గ్రామం & పంచాయతీ, అనంతపురము మండలం, అనంతపురము జిల్లా, సర్వే నెం: 125/1 విస్తీర్ణం: A.C 8-42 పైకి A.C 4.41 పైకి A.C 0.05, ప్లాట్ నెం: 62 కలిగిన ఆస్థికి 5002/2002 నెంబర్ గల సేల్ డీడ్ మరియు దానికి లింక్ పత్రము నెంబర్: 4211/1986 ద్వారా సర్వహక్కులు పొందివున్నారు.
సదరి **లింక్ పత్రము నెంబర్: 4211/1986,** 02-12-2025వ తేదీన మధ్యాహ్నం 12.00 గంగల సమయమున A నారాయణపురం ASR నగర్ లోని మా స్వగృహం నుండి వేరే ఇంటికి మారుతున్న సమయములో పోగొట్టుకోవడమైనది. సదరి డాక్యుమెంట్ ఎవరికైన దొరికిన యెడల నాయొక్క క్లైంట్ (సెల్ నెం: 9052820935) కి గాని, నాకు గాని అందజేయగలరు.
మైలవరం మల్లా రెడ్డి అడ్వకేట్ & నోటరీ, అనంతపురము, సెల్ నెం: 9440944495

(c) eenadu

ఈనాడు అన్నమయ్య
శుక్రవారం డిసెంబరు 26, 2025 5

ధ్రువతార అరుదెంచె.. కరుణామృతం జ్వలించె!

మదనపల్లెలో ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన విశ్వాసులు

రాయచోటి, మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లావ్యాప్తంగా ప్రధాన చర్చిలు ప్రత్యేక ప్రార్థనలు, పాటలతో మార్మోగాయి. క్రిస్మస్ సందర్భంగా అర్ధరాత్రి వరకు క్రీస్తు సందేశాలను మత పెద్దలు వినిపించారు. విద్యుద్దీపాలంకరణతో చర్చిలు దేదీప్యమానంగా వెలిగాయి. ఇంటింటా క్రీస్తు జననానికి సూచికగా ధగధగలాడే స్టార్లు ఏర్పాటు చేశారు. క్రైస్తవ మత ప్రబోధకులు క్రిస్మస్ కేకులు కోసి విశ్వాసులకు పంచి పెట్టారు. పలుచోట్ల కూటమి నాయకులు జిల్లాలోని క్రైస్తవ సోదరులకు ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు తెలిపారు.

అందం చూడరయా.. ఆనందించరయా



ఈ చిత్రం చూశారా.. శివయ్య వాహనం నందీశ్వరుడు రాళ్లను తనలో పులుముకుని దిట్టంగా కూర్చున్నట్టు లేదూ! ఈ దృశ్యాన్ని చూసిన వారంతా తమ మనసులో నందీశ్వరుడిని తలచుకుంటూ ఒకింత ఆశ్చర్యానికి గురవుతున్నారు. కడప శివారులోని వాటర్‌గండి వద్ద ఉన్న ఓ కొండ వద్ద కనిపిస్తున్న రూపవిన్యాసమిది. ప్రకృతి చెక్కిన ఆ నందిని చూసి మీరూ ఆనందించండి. - ఈనాడు, కడప

పరిహారం.. పరిహాసం

రెండేళ్లుగా బాధిత రైతుల ప్రదక్షిణ
పనులు జరుగుతున్నా పైసలందక ఇక్కట్లు

రాజంపేట మండలం కారంపల్లి వద్ద జరుగుతున్న జాతీయ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు పనులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: కడప - రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ రహదారి కోసం 318 హెక్టార్ల భూమిని రైతుల నుంచి రెవెన్యూశాఖ అధికారులు సేకరించారు. రైతులు కూడా తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించి భూములను అప్పగించారు. పరిహారం పంపిణీలో తేడాలు రావడం, కొంత మంది చిన్న చిన్న కారణాలతో రూపాయి కూడా నష్ట పరిహారం అందక పోవడంతో అధికారుల తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 70 ఏళ్లగా రైతుల ఆధీనంలో ఉన్న భూములకు నష్ట పరిహారం ఇవ్వడం లేదని, న్యాయం చేయాలని రెవెన్యూ అధికారుల చుట్టూ రెండేళ్లుగా ప్రదక్షిణ చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్ట పరిహారం తర్వగా మంజూరు చేస్తారన్న నమ్మకంతో ముడుపులు (లంచాలు) కూడా ఇచ్చామని, డబ్బులు తీసుకున్నా కూడా న్యాయం జరగలేదని రైతులు వాపోతున్నారు.

చెల్లింపుల్లో తేడాలపై అనుమానాలు

- రోడ్డు నిర్మాణ పనులకు విలువైన భూములు ఇచ్చినప్పటికీ రైతులకు నష్ట పరిహారం చెల్లించడంలో తేడాలున్నాయి. ఒక పంచాయతీలోనే మూడు రకాలుగా నష్ట పరిహారం మంజూరు చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ ధరల్లో తేడాలు ఉండడం వల్ల కూడా రైతులు తీవ్రంగా నష్టపోయారు.
- రాజంపేట మండలం కారంపల్లి, మన్నూరు, చెర్లోపల్లి, హస్తీవారిపల్లి, బహారాపల్లి గ్రామాల్లో చాలా తేడాలు ఉన్నాయి. మన్నూరు, కారంపల్లి పంచాయతీల్లో ఎకరం విలువ రూ.8 లక్షలు, బహారాపల్లిలో ఎకరం రూ.2 లక్షలు, కూచివారిపల్లి రూ.10 లక్షల వరకు ఉంది.
- కారంపల్లి పంచాయతీ పరిధిలోని హస్తీవారిపల్లిలో వెంకటరాజు, చిన్న సుబ్బరాజు, వెంకటేశ్వరరాజు, పద్మావతమ్మ, పిచ్చిరాజు, శ్రీనివాసరాజు, సుబ్బరాజు, వెంకట సుబ్బమ్మ, వెంకట్రాజు, సుబ్బమ్మ, నారాయణమ్మ, గంగురాజు, లీలావతి, రామరాజు, రెడ్డెమ్మలకు చెందిన భూముల్లో రోడ్డు పనులు జరుగుతున్నా ఇంత వరకు ఒక్క రూపాయి కూడా నష్ట పరిహారం అందలేదు.

● రాజంపేట మండలం బ్రాహ్మణపల్లి, కూచివారిపల్లి, కారంపల్లి, చెర్లోపల్లి, బహారాపల్లి, హస్తీవారిపల్లి, నందలూరు, పుల్లంపేట మండలాల్లో నష్ట పరిహారం అందని రైతులు రెండేళ్లుగా వారే కావడం గమనార్హం.

80 సెంట్లు తీసుకున్నారు : నా పేరు వెంకటరాజు, మాది హస్తీవారిపల్లె. నాకు రెండెకరాల భూమి ఉంది. ఇందులో 80 సెంట్లు జాతీయ రహదారి కోసం తీసుకున్నారు. నష్ట పరిహారం మాత్రం ఇవ్వలేదు. చాలా సార్లు తహసీల్దార్, వీఆర్వోల వద్దకు వెళ్లి మా సమస్యలను చెప్పాం. త్వరగా నష్టపరిహారం వచ్చేలా చేస్తామని రెవెన్యూ అధికారులు చెప్పడంతో కొంత డబ్బులు కూడా ఇచ్చాం. అయినా మాకు మాత్రం న్యాయం జరగలేదు. కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలి. లేదంటే రోడ్డు పనులను అడ్డుకుంటాం.

సాగు లేదు.. సాయం అందలేదు : నా పేరు సుబ్బరాజు. మా ఊళ్లో రోడ్డుకు భూములిచ్చిన రైతులకు డబ్బులు పడ్డాయి. నాకు మాత్రం రాలేదు, ఎందుకు రాలేదని అధికారులను అడిగితే సరైన సమాధానం చెప్పడం లేదు. మా కుటుంబానికి 75 ఏళ్లగా వారసత్వంగా అందిన భూమి 65 సెంట్లు ఉండగా అందులో 38 సెంట్లు రోడ్డుకు తీసుకున్నారు. ఉన్న భూమిని ఎలా సాగు చేయాలో అర్థం కావడం లేదు. నష్ట పరిహారమైనా త్వరగా ఇస్తారనుకుంటే రెండేళ్లగా నరకం చూపుతున్నారు.

దయచేసి వినండి.. సీట్లు ఖాళీ లేవండి!

కిటకిటలాడుతున్న కడప రైలు నిలయం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : సంక్రాంతికి రైళ్లన్నీ రద్దీగా ఉన్నాయి. దాదాపుగా అన్ని రైళ్లలో నిరీక్షణ జాబితాలే కనిపిస్తోంది. ఈ ఏడాది జులై నుంచి రిజర్వేషన్ సమయం రెండు నెలలకు కుదించడంతో టికెట్లన్నీ నెలరోజుల క్రితమే అయిపోయాయి. ఏ రైలు చూసినా చాంతాడంత వెయిటింగ్ లిస్ట్ కనబడుతోంది. గతంలో సంక్రాంతికి ప్రత్యేక రైళ్లను నడిపే దక్షిణ మధ్య రైల్వే ఈ ఏడాది ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో తత్కాల్ టికెట్లపైనే ఆశలు పెట్టుకున్నారు.

● **ఉమ్మడి కడప జిల్లాలో పరిస్థితి ఇలా.. :** కడప మీదుగా వివిధ ప్రాంతాలకు రోజువారీ రైళ్లు 26, వారాంతపు రైళ్లు 32 వెళుతున్నాయి. సంక్రాంతి పండగ నేపథ్యంలో జనవరి 10 నుంచి 18వ తేదీ వరకు రైళ్లలో స్లీపర్ టికెట్లన్నీ అమ్ముడుపోయాయి. అలాగే త్రీటైర్ ఏసీ టికెట్లు కూడా దాదాపుగా రిజర్వ్ అయ్యాయి. ● ఉమ్మడి కడప జిల్లా నుంచి ఎక్కువ మంది ఉపాధి, ఉద్యోగం, చదువు నిమిత్తం విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్, చెన్నై, పుణె, ముంబయి, బెంగళూరులలో ఉంటున్నారు. ● హైదరాబాద్ నుంచి కడపకు వచ్చేందుకు రోజువారీ వెంకటాద్రి (12797), రాయలసీమ ఎక్స్‌ప్రెస్ (12794), చెంగల్‌పట్టు (17653) రైళ్లు అందుబాటులో ఉన్నాయి. ● విశాఖపట్నం, విజయవాడ నుంచి నేరుగా కడపకు రావాలంటే తిరుమల ఎక్స్‌ప్రెస్ (18522) ఒక్కటే ఉంది. మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్‌ప్రెస్ (17215) జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల, కొండాపురం వరకు వస్తుంది. ● చెన్నై నుంచి కడపకు వచ్చేందుకు చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్ (17651), మెయిల్ (22158), సూపర్‌ఫాస్ట్ (12164), చెన్నై ఎక్స్‌ప్రెస్ (22160) ఉన్నాయి. బస్సులతో పోల్చుకుంటే రైల్లో స్లీపర్ టికెట్ల ధరలు తక్కువ.

● **ప్రత్యేక రైళ్లపై దృష్టి ఏదీ..! :** సంక్రాంతి పండగకు ప్రత్యేక రైళ్లను గతంలో నడిపేవారు. కడప, ఎర్రగుంట్ల, కమలాపురం, ప్రొద్దుటూరు, రాజంపేట, నందలూరు, కోడూరు, జమ్మలమడుగు రైలు నిలయాల నుంచి ప్రతి నెల ప్రయాణికుల నుంచి దాదాపు రూ.2.5 కోట్ల ఆదాయం రైల్వేశాఖకు సమకూరుతోంది. ఈ ప్రాంతాల నుంచి సాధారణ రోజుల్లో సుమారుకు ప్రతిరోజూ పది వేల మందికి పైగా ప్రయాణం చేస్తుంటారు. అదే పండుగ వేళలో పదిహేను వేల మంది ప్రయాణం సాగిస్తుంటారని అంచనా. ప్రత్యేక రైళ్లను నడపాలని ఉన్నతాధికారులను నివేదిస్తామని రైల్వేశాఖ సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు.

బస్సులో మంటలు.. ప్రయాణికుల పరుగులు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు బస్సు దిగి పరుగులు తీసిన ఘటన మదనపల్లె-2వ డిపో పరిధిలో గురువారం మధ్యాహ్నం జరిగింది. రెండో డిపోకు చెందిన బస్సు పీలేరుకు బయలుదేరగా టీబీ శానిటోరియం వద్దకు రాగానే ఇంజిన్ నుంచి మంటలు రావడంతో ప్రయాణికులు ఆందోళన చెంది గట్టిగా కేకలు వేయడంతో డ్రైవరు వెంటనే బస్సును ఆపేశారు. ఈ క్రమంలో ప్రయాణికులు బస్సులో నుంచి కిందకు దూకి పరుగులు తీశారు. అనంతరం సిబ్బంది ఇంజిన్‌లోకి నీళ్లు పోయడంతో మంటలు ఆరిపోయాయి. అనంతరం బస్సును డిపోకు చేర్చి మరో బస్సును నడిపారు. సమస్యను డీఎం అమరనాథ్ దృష్టికి తీసుకెళ్లగా ఇంజిన్ వేడిక్కి మంటలు చెలరేగాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

60 అడుగుల అద్భుతం

ములకలచెరువు మండలం సోంపాళ్యంలో 16వ శతాబ్దంలో విజయనగర రాజులు చెన్నకేశవ స్వామి ఆలయాన్ని నిర్మించారు. హంపీ, లేపాక్షిలలో కనిపించే అద్భుతమైన శిల్పాలు, తైలవర్ణ చిత్రాలను తలపించేలా ఇక్కడ కల్యాణ మండపంతో పాటు 60 అడుగుల ఏకశిలా ధ్వజ స్తంభాన్ని నిర్మించారు. అప్పట్లో సమీప ప్రాంతాల్లో ఒకే రాయి లభించకపోవడంతో తమిళనాడు సరిహద్దు ప్రాంతాల నుంచి అడుగుల ఏకశిలా రాయిని అద్భుతమైన శిల్పాలతో చెక్కించి ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఇప్పటికీ చెక్కు చెదరకుండా పర్యాటకులను ఇది విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ స్తంభానికి నాలుగు దిక్కులా తెలుగులో విజయ సంవత్సరం అని, పశ్చిమ భాగాన గరుడ, దక్షిణాన వింజామరలు విసురుతున్న స్త్రీ, తూర్పున నర్తకుడు, ఉత్తరం వైపు వీణాధారుడి శిల్పాలున్నాయి. పురావస్తుశాఖ పరిధిలో ఉన్న ఈ ఆలయం వివరాలను జాతీయ రహదారిపై సూచికగా ఉంచితే పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ములకలచెరువు

రీఛార్జి చేస్తే రాజమార్గమే

రాయచోటి, న్యూస్‌టుడే: జాతీయ రహదారులపై ఉన్న టోల్ ఛార్జీలతో వాహనదారుల టోలు వలుస్తున్నారు. అధిక ఛార్జీలు భరించలేక వాహనదారులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారికి ఉపశమనం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం 'రాజ్ మార్గ్ యాత్ర' యాప్‌ను ప్రవేశపెట్టింది. ఒకసారి రూ.3 వేలు రీఛార్జి చేస్తే చాలు 200 సార్లు దేశంలోని ఏ టోల్‌గేట్‌నైనా దాటొచ్చు. ఫాస్టాగ్ ఉన్న వారు స్మార్ట్‌ఫోన్‌లోకి వెళ్లి ప్లేస్టోర్ నుంచి రాజ్‌మార్గ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇందులో వాహనం నంబరు (తెల్లబోర్డు ఉన్నవే), వివరాలు నమోదు చేయాలి. రవాణాశాఖ నుంచి వాణిజ్యేతర వాహనాల వివరాలు ఈ యాప్‌లో ఉంటాయి. హైవేలపై సగటున 80-90 కిలోమీటర్ల లోపు ఒక టోల్‌గేట్ ఉంటుంది. నాలుగు చక్రాల వాహనాలకు రూ.80-130 మధ్య టోల్ రూపంలో ఛార్జి చేస్తారు. 200 సార్లు టోల్‌గేట్లు దాటితే కనీసం రూ.20 వేలు పైబడి టోల్ ఛార్జీల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌లో చేరితే కేవలం రూ.15లకే ఒక మారు టోల్ దాటొచ్చు. రూ.3 వేలు చెల్లించి రూ.20 వేలు విలువైన టోల్ ఛార్జీల రాయితీని పొందొచ్చు.

ఎక్కడెక్కడున్నాయి: కడప-కర్నూలు, రాయచోటి-మదనపల్లె, రాయచోటి-పీలేరు, రాయచోటి-కడప మార్గాల్లో ఉమ్మడి కడప జిల్లా పరిధిలో నాలుగు టోల్‌గేట్లు ఉన్నాయి.

● వీటిని దాటడానికి వాహనదారులు రూ.200-300 వరకు టోల్ ఛార్జీ చెల్లించాల్సి ఉంది.

శ్రీరామ నీ నామం ఎంతో రుచి

పవిత్ర ధనుర్మాసంలో భాగంగా ఏడో రోజైన గురువారం ఒంటిమిట్ట కోదండ రామాలయంలో అధ్యయనోత్సవాలు తితిదే పాంచరాత్ర ఆగమ శాస్త్రం అనుసరించి శాస్త్రోక్తంగా సాగాయి. రంగమండపంలో సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, పుష్పమాలికలు, ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. రుత్వికులు రుగ్వేదం, యజుర్వేదం, సామ వేదం, అధర్వణ వేదాలను భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు. శ్రీరామ నామం ప్రతి హృదిలో పరమ పావనమై విరాజిల్లుతున్నట్లు వేద పండితులు తెలిపారు. దివ్య మంగళ స్వరూపుడు జగదభిరాముడికి ప్రణమిల్లి మంగళ హారతులు సమర్పించారు. పవిత్రమూర్తులు తేజోవంతంగా ప్రకాశించడంతో సందర్శకులు దర్శించి మురిసిపోయారు. అర్చకులు ఎ.శ్రావణ్‌కుమార్, వీణా రాఘవాచార్యులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

దారి లేని బడి.. కబ్జాల ఒరవడి

గాలివీడు మండల కేంద్రంలోని రాయచోటి రోడ్డులో చక్కావాండ్లపల్లె ఎంపీపీ పాఠశాల ఉంది. ఇక్కడ 86 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. తరగతి గదులు అంతంత మాత్రమే. ఈ ప్రాంతంలో మూర స్థలం రూ.లక్షల్లో పలుకుతోంది. ప్రభుత్వ స్థలంలో ఉన్న పాఠశాల పొడవునా ప్రైవేటు వ్యక్తుల నివాసాలు ఉన్నాయి. పాఠశాల స్థలాన్ని ఆక్రమించి శాశ్వత నిర్మాణాలు చేపట్టారు. మరి కొందరు ఏటా వేసవి సెలవుల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతుండడంతో పాఠశాలకు దారి లేకుండా పోయింది. తరగతి గది నుంచే మరో గదిలోకి వెళ్లాలి. ఈ ఆవరణలోనే అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. వారూ పాఠశాల తరగతి గది నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. ఆక్రమణలు తొలగించకుంటే పాఠశాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. - **న్యూస్‌టుడే, గాలివీడు**

దక్షిణ భారత ప్రదర్శనకు తిమ్మసముద్రం నమూనా

విజయవాడలో రాష్ట్రస్థాయిలో గణిత నమూనాలో ప్రథమ స్థానంలో నిలిచి అధికారుల నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న తిమ్మసముద్రం విద్యార్థులు, గైడ్ టీచర్

సుండుపల్లి, న్యూస్‌టుడే: విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సులో తిమ్మసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన గణిత నమూనా ప్రథమ స్థానంలో నిలిచింది. జనవరిలో హైదరాబాద్‌లో జరగనున్న దక్షిణ భారత వైజ్ఞానిక సదస్సుకు ఎంపికైంది. 8వ తరగతి విద్యార్థులు వినయ్, హరి ప్రియ, గైడ్ టీచర్ పి.అశోకరాజు ఆధ్వర్యంలో త్రీడీ ఆకారాలపై నమూనాను ప్రదర్శించారు. ఈ మేరకు విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందజేశారు. గైడ్ అశోకరాజు, విద్యార్థులు వినయ్, హర్షప్రియలను జిల్లా విద్యాధికారి సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్షా అభియాన్ ఏపీడీ కోఆర్డినేటర్ అనూరాధ, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.

అన్న క్యాంటీన్లపై నిరంతర పర్యవేక్షణ

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శ్రామికులు, సామాన్యులు, కార్మికుల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకొచ్చింది. రూ.5కే రుచికరంగా, శుచిగా ఆహారం అందించేందుకు చర్యలు చేపట్టింది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నారు. నగర, పట్టణాల్లో, మున్సిపల్ కమిషనర్ ఒక్కరే వాటిని పర్యవేక్షిస్తున్నారు. పాలనాపరమైన విధులు, బాధ్యతలు నిర్వర్తిస్తున్న కమిషనర్లు నామమాత్రంగా క్యాంటీన్లను సందర్శిస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో క్యాంటీన్ల పరిసరాల శుభ్రతపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్‌లో కొన్ని క్యాంటీన్ల నిర్వహణ సరిగ్గా లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ మేరకు పరివేక్షణకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.

● జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, మాండవ్య నది పక్కన ఉన్న మార్కెట్ యార్డులో అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయి. రెండు క్యాంటీన్లలో మూడు పూటలా సుమారు 1,750 మంది వరకు భోజనం చేస్తున్నారు.

● జిల్లాలోని పలు ప్రాంతాల ఉంచి వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి నిత్యం వందలాది మంది వస్తుంటారు. స్థానికంగా ఉండే సామాన్యులు, కార్మికులు, శ్రామికులతో పాటూ దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇవి ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయి.

● రాయచోటి పట్టణంలోని రెండు అన్న క్యాంటీన్లకు రాష్ట్ర రవాణా క్రీడా యువజనశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సహకారంతో నగదు తీసుకోకుండా ఉచితంగా భోజనం అందిస్తున్నారు.

లోపాలు సరిచేసేలా..

అన్న క్యాంటీన్ల నిర్వహణ సలహాల కమిటీ ఛైర్మన్‌గా మున్సిపల్ ఛైర్మన్, ఆ డివిజన్ కార్పొరేటర్ వ్యవహరిస్తారు. సచివాలయ, పారిశుద్ధ్య కార్యదర్శి, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి, ఎన్జీవో ప్రతినిధి, డ్వాక్రా మహిళా, నోడల్ అధికారి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీలు నిత్యం ఆహార నాణ్యత, శుభ్రత, మెనూ అమలును పర్యవేక్షించడంతో పాటూ ఆహార పరీక్ష, సీసీ టీవీ ఫుటేజీ, దస్త్రాలు, ఎఫ్ఆర్ఎస్ పరిశీలన, లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తారు. నిశితంగా గమనించి లోపాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి లోపాటు సరి చేసేందుకు చర్యలు చేపడతారు.

బిహార్ గంజాయి.. రాజంపేటలో ఎంజాయ్

పట్టుబడిన ఏడుగురు నిందితులు, 10 కిలోల గంజాయితో రాజంపేట పోలీసులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: బిహార్ రాష్ట్రం నుంచి గంజాయి తెచ్చి రాజంపేటలో విక్రయిస్తున్న ముఠాను మన్నూరు పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సీఐ ప్రసాద్ బాబు అందించిన సమాచారం మేరకు.. బిహార్‌కు చెందిన రంజిత్ కుమార్, మహదేవ్‌లు రాజంపేట మండలం బోయనపల్లి క్రాస్ రోడ్డులోని ఓ డాబాలో పనిచేస్తున్నారు. అక్కడి నుంచి గంజాయిని తెప్పించి రాజంపేట పరిసర ప్రాంతాలు, డాబాలోనూ అమ్మకాలు సాగిస్తున్నారు. తిరుపతి, కోడూరు, రాజంపేట, పుల్లంపేట మండలాలకు సరకును పంపుతూ మరో అయిదుగురి ద్వారా అమ్మకాలు సాగిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆకస్మిక దాడులు చేసి వీరి వద్ద నుంచి 10 కిలోల గంజాయి, రూ.3 వేల నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టు ఆదేశాల మేరకు ఏడుగురిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

వెలిగల్లు 4.64/4.23

వెలిగల్లు జలాశయంలో నీటి మట్టం తగ్గుతోంది. గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 4.64 టీఎంసీలు కాగా గురువారం 4.23 టీఎంసీలకు చేరింది. పాపఘ్ని నది ఎగువ నుంచి నీటి రాక ఆగింది. ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా 110 క్యూసెక్కులు, ఎడమ కాలువకు రెండు క్యూసెక్కులు, రాయచోటి, గాలివీడు రక్షిత మంచినీటి పథకాలకు ఆరు క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. జలాశయంలో నీటి మట్టం పెరగడంతో పర్యాటకులు అధికంగా వస్తున్నారు. ఉద్యానవనం, గండిమడుగు క్షేత్రం, పరిసర ప్రాంతాలు సందర్శకులను ఆకట్టుకుంటోంది. - **న్యూస్‌టుడే, గాలివీడు**

వంతెన కల.. సాకారమిలా!

ములకలచెరువు మండలంలోని పెద్దపాళ్యం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వంతెన ఆరేళ్ల తర్వాత పనులు పూర్తి కావడంతో గురువారం నుంచి రెండు వైపులా రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఒక వైపు పనులు పూర్తి కావడంతో రాకపోకలు సాగించారు. గత ప్రభుత్వం 2019లో ఈ పనులను ప్రారంభించింది. అయితే మధ్యలో రెండేళ్ల పాటు పనులు నిలిచిపోగా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫ్లైఓవర్ (ఆర్‌వోబీ) పనులు ఊపందుకునేలా చర్యలు చేపట్టారు. ఒక వైపు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గడ్డర్లను జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. - **న్యూస్‌టుడే, ములకలచెరువు**

నైపుణ్యాలే.. కొలువుకు యువసత్వాలు

అందుబాటులో ఆన్‌లైన్ కోర్సులు

ప్రస్తుతం సామాజిక మాధ్యమాల, సాంకేతికతను వినియోగించుకుని విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవచ్చు. గ్లోబల్ సర్టిఫికేషన్ కోసం పలు సంస్థలు ఆన్‌లైన్‌లో కోర్సులు అందిస్తున్నాయి. ఇందులో అమేజాన్, మైక్రోసాఫ్ట్, పెగా, సాఫ్ట్ ల్యాబ్, సిస్కో, నెట్‌వర్క్ తదితర సంస్థలు వివిధ వెబ్‌సైట్ల ద్వారా కోర్సులు అందిస్తున్నాయి. శిక్షణ ఇచ్చి పరీక్షలు నిర్వహించి అర్హత పత్రం జారీ చేస్తున్నాయి. దీనికి రూ.20 వేల వరకు, కొన్ని సంస్థలు రూ.లక్ష వరకు ఫీజు తీసుకుంటున్నాయి.

రాయచోటి, వీరబల్లి, రామాపురం, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రాంగణ మేళాలు మోగాయి. విద్యార్థులు ఆసక్తిగా హాజరవుతున్నారు. తుది పరీక్షల్లో నెగ్గుతున్న వారు 20 శాతం మంది కూడా ఉండడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అదనపు నైపుణ్యాలు లేకపోవడమే. ఉమ్మడి జిల్లాలో 10 ఇంజినీరింగ్ కళాశాలలుండగా సుమారు 6,800 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఏటా 5 వేల మంది పట్టాలు అందుకుంటున్నారు. చాలా మందిలో ఉద్యోగాల సాధనకు అవసరమైన నైపుణ్యాలు లేక పోవడం, అదనపు కోర్సులు చేయకపోవడం, ఇతర అంశాల్లో వెనుకబాటు వల్లే ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చూపలేక పోతున్నారు. మొదటి ఏడాది నుంచే గ్లోబల్ సర్టిఫికేషన్, కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఇతర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరితే ఉద్యోగాల సాధన సులభమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

వీటిపై ప్రత్యేక దృష్టి అవసరం

● కోడింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్ కమ్యూనికేషన్ స్కిల్స్, పలు కంపెనీలు నిర్వహించే హ్యాకథాన్‌లో పాల్గొనడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాల్సిన అవసరం ఉంది. ● సివిల్ మెకానికల్ విద్యార్థులు థర్మోడైనమిక్స్, స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్‌పై పట్టు సాధించాలి. కంప్యూటర్ సైన్సు విద్యార్థులు ఆల్గారిథం, ఆపరేటింగ్ సిస్టమ్స్, కంప్యూటర్ నెట్‌వర్క్, డీబీఎంఎస్ తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాల్సి ఉందని జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి నాగార్జున వివరించారు.

ఉచితంగానూ నేర్చుకోవచ్చు

న్యాప్టాల్ స్వయం: ఇంజినీరింగ్‌తో పాటు డిగ్రీ ఇతర కోర్సులు చదివే వారికి ఉపయోపడే కామర్స్, ఆర్ట్స్, గణితం తదితర అంశాలపై శిక్షణ ఉంటుంది. పరీక్ష ఫీజు రూ.100 వరకు ఉంటుంది.

కోర్‌సెరా: వివిధ విశ్వ విద్యాలయాలు సంస్థలకు సంబంధించిన కోర్సులు, ప్రాజెక్టులు ఉంటాయి. రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు పరీక్ష ఫీజు ఉంటుంది.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్య చ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
స్మృతి, వర్ధంతి, జయంతి ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప: 99899 97626
మదనపల్లి: 80080 01768

(c) eenadu

మూడు మండీల లైసెన్సులు రద్దుకు సిఫారసు

గుర్రంకొండ, న్యూస్‌టుడే : స్థానిక వ్యవసాయ మార్కెట్లో ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకుండా జాక్‌పాట్ నిర్వహిస్తూ.. అధిక శాతం కమిషన్ వసూలు చేస్తున్న మూడు మండీల లైసెన్స్ రద్దు చేసి, ఆ రూములను స్వాధీనం చేసుకోవడానికి కమిషనర్‌కు జిల్లా మార్కెట్ శాఖాధికారులు సిఫార్సు చేసినట్లు సమాచారం. మండీ యజమానులు జాక్‌పాట్, అధిక శాతం కమిషన్ వసూలు చేస్తుండటంతో నిరసిస్తూ.. పలుమార్లు రైతులు రాస్తారోకోలు, జాతీయ రహదారిపై బైఠాయించారు. మండీ యజమానుల తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. వాటిపై విచారణ చేసిన అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. దీంతో మూడు మండీలపై చర్యలకు ఉన్నతాధికారులు ఉపక్రమించారు. అందులో భాగంగా లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేశారు. ఈ విషయంపై మార్కెట్ సీనియర్ సహాయకుడు సునీల్‌ను వివరణ కోరగా అధికారుల నుంచి ఆదేశాలు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

వైద్యులపై చర్యలకు డిమాండ్

ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఐ, సీపీఎం నాయకులు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో విధి నిర్వహణ సమయంలో వైద్యులు అందుబాటులో లేకుండా రోగులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ, సీపీఎం నాయకులు ఆరోపించారు. ఈ మేరకు గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట వారు నిరసన తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులు గంటల తరబడి వేచి ఉండలేక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్, నాయకులు రామాంజులు, సిద్ధిగాళ్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

పీలేరు సీఐ యుగంధర్ తీరుపై ఆందోళన

పీలేరు, న్యూస్‌టుడే : పీలేరు సీఐ కార్యాలయానికి ఒక కేసు విషయంలో వెళ్లిన న్యాయవాది షౌకత్‌అలిని కించపరుస్తూ మాట్లాడిన పీలేరు సీఐ యుగంధర్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పీలేరు న్యాయవాదుల సంఘం డిమాండు చేసింది. పీలేరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం అధ్యక్షుడు బీసీ పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, న్యాయవాదులు మధుసూదనరెడ్డి, రామసుబ్రహ్మణ్యం మాట్లాడారు. ఒక కేసు విషయంలో వెళ్లిన న్యాయవాది షౌకత్‌అలిపై సీఐ దౌర్జన్యం చేయబోయారని ఆరోపించారు. అనవసరంగా ఇల్లీగల్‌గా ఒకరిని ఏలా డిటెంషన్ చేస్తారని న్యాయవాది అడగ్గా.. 'ఇది నీ కోర్టు కాదు నా స్టేషన్ నువ్వు ప్రశ్నించనవసరం లేదు. న్యాయవాదులు నావద్దకు రానవసరంలేదు. ఇక్కడి నుంచి లేచిపో' అని సీఐ గదమాయించారని ఆరోపించారు. ఆయన తీరుపై ఉన్నతాధికారుల ఫిర్యాదు చేయడంతోపాటు న్యాయస్థానంలో కేసు కూడా వేస్తామని, లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు. న్యాయవాదుల ఆరోపణపై పీలేరు సీఐ యుగంధర్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఒక కేసు విషయంలో ఒకరిని విచారిస్తుండగా.. న్యాయవాది షౌకత్‌అలి విచారణలో తలదూర్చారన్నారు. తాను విచారణలో ఉండగా మీరు వచ్చి మాట్లాడడం సబబు కాదని సున్నితంగా న్యాయవాదితో చెప్పినట్లు పేర్కొన్నారు. న్యాయవాది చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.

జిల్లాస్థాయి కెరీర్ ఎక్స్‌పో 27న

రాయచోటి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో భవిష్యత్తుపై అవగాహన పెంపొందించడానికి విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించే జిల్లాస్థాయి కెరీర్ ఎక్స్ పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ అనురాధ తెలిపారు. గత వారం రోజులుగా మండల స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలియజేశారు. సుమారు 60 రకాల పోటీలు ఉంటాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైల్వేస్టేషన్‌లో అధికారుల తనిఖీలు

రైల్వేకోడూరు: పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో గురువారం జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ మధుసూదన్‌రావు, కోడూరు సీఐ తులసి ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు చేపట్టారు. స్టేషన్ ప్రాంగణంలోని ప్రయాణికులతో పాటు రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలులో కడప వరకు ప్రయాణించి పరిశీలించారు. సంక్రాంతి సమీపిస్తున్న నేపథ్యంలో అక్రమ మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణాను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు.

28న అండర్-12 జిల్లా స్థాయి క్రికెట్ ఎంపికలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: కడప వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలోని క్రికెట్ నెట్స్‌లో ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉదయం 7.30 గంటలకు అండర్-12 బాలుర జిల్లా స్థాయి ఎంపికలు చేపడుతున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రెడ్డి ప్రసాద్ తెలిపారు. 01-09-2013 తర్వాత పుట్టిన వారు ఎంపికలకు అర్హులన్నారు. ఎంపికలకు హాజరయ్యే వారు తమతో పాటు ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్ (ఫారం-5), మూడు సంవత్సరాల ప్రోగ్రెస్ కార్డు, స్టడీ సర్టిఫికెట్‌తో పాటు ఒక పాస్‌పోర్టు సైజ్ ఫోటో తీసుకు రావాలన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

JOBS

ప్రముఖ కంపెనీలో ఫుడ్ డెలివరీ జాబ్స్, డ్రైవర్స్ కార్ & బైక్ నడుపుటకు అర్జెంటుగా కావలెను. Ph: 8978670153.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చటపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

వసతి గృహాలపై ప్రభుత్వం దృష్టి

- తల్లిదండ్రుల అభిప్రాయాలు సేకరణ
- ఐవీఆర్ఎస్‌తో పనితీరుపై ఆరా

కంబంవారిపల్లి, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థలో పలు మార్పులు తీసుకొచ్చింది. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, ప్రతి పాఠశాలలో [illegible] వంటి కార్యక్రమాలు చేపట్టింది. తాజాగా వసతిగృహాల పనితీరుపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. వాటి నిర్వహణపై ఆరా తీస్తోంది. సదుపాయాలు, వార్డెన్ల విధుల తీరు తదితర అంశాలపై పరిశీలన కొనసాగుతోంది. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం (ఐవీఆర్ఎస్) ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. వీటి ఆధారంగా సేవలు సంతృప్తికరంగా లేనిచోట, అవి మెరుగుపడేలా చర్యలు తీసుకోనున్నారు. అధికారులు మరింత బాధ్యతగా పనిచేసేలా చర్యలు చేపట్టనున్నారు. దీంతో వార్డెన్లు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.

కంబంవారిపల్లె వసతిగృహంలో భోజనం తింటున్న విద్యార్థులు

ప్రక్షాళనకు చర్యలు

వసతిగృహాల అభివృద్ధికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోంది. జిల్లాలో ఎస్సీ వసతిగృహాలు 55 ఉండగా.. అందులో 4,432 మంది విద్యార్థులున్నారు. బీసీ వసతిగృహాలు 43 ఉండగా.. అందులో 3,224 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 3 ఎస్టీ వసతిగృహాల్లో 203 మంది విద్యార్థులున్నారు. గతంలో వసతిగృహాల నిర్వహణ అధ్వానంగా ఉండేది. అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉండేవి. దీంతో విద్యార్థులు పలు సమస్యలతో ఇబ్బందులు పడేవారు. వాటిని గుర్తించిన ప్రభుత్వం వసతిగృహాల ప్రక్షాళనకు చర్యలు తీసుకుంది. ఆ చర్యలు అమలవుతున్నాయా..? లేదా..? అని తెలుసుకునేందుకు ఐవీఆర్ఎస్‌ను వినియోగిస్తున్నారు. ఈ కారణంగా అధికారులు వసతిగృహాల్లో అన్నీ పక్కాగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

ఏం తెలుసుకుంటున్నారంటే..

హస్టళ్లలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా..? స్వచ్ఛమైన తాగునీరు సమకూరుస్తున్నారా..? భవనాల పరిస్థితి ఎలా ఉంది..? వార్డెన్ సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా..? పారిశుద్ధ్యం ఎలా ఉంది..? అనే ప్రశ్నలకు ఐవీఆర్ఎస్ ద్వారా తల్లిదండ్రుల నుంచి సమాధానాలు తెలుసుకుంటున్నారు.

మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తున్న వార్డెన్లు

ఐవీఆర్ఎస్‌లో తమకు వ్యతిరేకంగా సమాచారం వెళ్లే పరిస్థితి రాకుండా వార్డెన్లు ముందస్తుగా అప్రమత్తమవుతున్నారు. వార్డెన్లు విద్యార్థుల తల్లిదండ్రులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో వారితో నిర్లక్ష్యంగా వ్యవహరించేవారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో జిల్లాలో వేలాది మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. ప్రస్తుతం అమలవుతున్న ఫీడింగ్ శాతాన్ని ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తారు.

కచ్చితమైన సమాచారం ఇవ్వాలి

ఐవీఆర్ఎస్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు కచ్చితమైన సమాచారం ఇవ్వాలి. దాని ఆధారంగా వసతిగృహాలను అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమం వసతిగృహాల్లో సేవలు మెరుగు పరచడానికి దోహదపడుతుంది.

- కృష్ణ, సహాయ సంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ, పీలేరు.

సేవలతోనే యువతకు తగిన గుర్తింపు

మాట్లాడుతున్న ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రామలింగారెడ్డి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : వెల్‌విషర్స్ కమిటీ సభ్యుడు గిరీష్ చేసిన సేవలకు తగినంత గుర్తింపు రావడం అభినందనీయమని ఆదిత్య కళాశాల ప్రిన్సిపల్ రామలింగారెడ్డి కొనియాడారు. గురువారం మదనపల్లెలో ఒక ప్రైవేటు పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడంలో విశేష కృషి చేసిన వెల్ విషర్స్ సేవా సంస్థ నిర్వాహకుడు గిరీష్‌కు, ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు ఒంగోలులో జరిగిన ఏబీవీపీ రాష్ట్ర మహాసభల ముగింపు కార్యక్రమంలో 'జన మంచి గౌరీశంకర్ యువ పురస్కార్'ను అందజేశారన్నారు. ఒడిశా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు పురస్కారంతో పాటు రూ.50 వేలు నగదు అందజేశారన్నారు. పురస్కార గ్రహీత గిరీష్ మాట్లాడుతూ ఈ పురస్కారం వెల్ విషర్స్ సభ్యులు, రక్తదాతల సమిష్టి కృషి సహకారం వల్లే వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కూరపర్తి సాయిప్రసాద్, ప్రసాద్ నిర్వాహకులు పద్మనాభరెడ్డి, ఎస్.ఏ.రమాదేవి, రమణాచారి, వెల్‌విషర్స్ సభ్యులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

హిందువులు ఐకమత్యంతో మెలగాలి

చింతకొమ్మదిన్నె: సీకేదిన్నెలోని శివాలయంలో గురువారం నిర్వహించిన హిందూ సమ్మేళనానికి విశేష స్పందన లభించింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమాతంగి [illegible] పీఠాధిపతి శ్రీమాతంగ గిరి హాజరు కావడంతో ఆయనకు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. హిందువులు ఐకమత్యంగా ఉంటే సాధించని లేనిదంటూ ఏమీ లేదన్నారు.

జిల్లా సాధనకు చెయ్యేరులో జలదీక్ష

జలదీక్ష చేస్తున్న జేఏసీ నేతలు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం గుండ్లూరు వద్ద ఉన్న చెయ్యేరు నదిలో గురువారం జేఏసీ నేతలు జలదీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జేఏసీ నేతలు మాట్లాడుతూ రాజంపేటను జిల్లా కేంద్రంగా చేసే వరకు ఉద్యమం ఆపేది లేదన్నారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు డాక్టర్ నవీన్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ విజయసాగర్, తాళ్లపాక చెరువు సంఘం అధ్యక్షుడు అదృష్టదీపుడు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఆధిక్యంలో సౌరాష్ట్ర

- మ్యాచ్ గెలిస్తేనే ఆంధ్రా ముందుకు

లోహిత్ లక్ష్మీనారాయణ

మోహిత్

రుద్ర

కడప క్రీడలు, న్యూస్‌టుడే: సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో సాధించిన 286 పరుగులకు దీటుగా ఆంధ్రా ఆటగాళ్లు తమ బ్యాటింగ్ ప్రారంభించారు. ఒక దశలో 200 పరుగులకు అయిదు వికెట్లు మాత్రమే కోల్పోయిన ఆంధ్రా జట్టు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధిస్తుందని అంతా భావించారు. అయితే 47 పరుగుల వ్యవధిలో చివరి అయిదు వికెట్లను ఆంధ్రా జట్టు కోల్పోయింది. దీంతో సౌరాష్ట్రకు 38 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. కడప నగరంలోని వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో జరుగుతున్న కూచ్ బెహర్ అండర్-19 ఆంధ్రా-సౌరాష్ట్ర స్టేట్ క్రికెట్ మ్యాచ్‌లో రెండో రోజు అయిన గురువారం మ్యాచ్ వివరాలు ఇలా ఉన్నాయి.

- ఒక వికెట్ నష్టానికి 42 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు బ్యాటింగ్‌ను ఆరంభించిన ఆంధ్రా జట్టు 71 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జట్టు ఓపెనర్ లోహిత్ లక్ష్మీనారాయణ 77, ఆనంద్ జోషియా 40, తోషిత్ యాదవ్ 29 పరుగులు సాధించారు.
- సౌరాష్ట్ర బౌలర్లు మోహిత్ 3 వికెట్లు తీసుకోగా.. పుష్పరాజ్ జడేజా, వట్సల్ పటేల్ చెరో రెండు వికెట్లు దక్కించుకున్నారు. ఆపై రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన సౌరాష్ట్ర జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 25 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసింది.
- సౌరాష్ట్ర ఓపెనర్ రుద్ర అజేయంగా 57 పరుగులు చేశాడు. ఆంధ్రా బౌలర్ తోషిత్ యాదవ్ మరోసారి చక్కగా బౌలింగ్ చేసి రెండు వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటికే సౌరాష్ట్రకు 145 పరుగుల ఆధిక్యం ఉంది. ఈ నేపథ్యంలో మూడో రోజు వీలైనంత త్వరగా సౌరాష్ట్రను ఆలౌట్ చేయాల్సి ఉంది. ఇప్పటికే సౌరాష్ట్ర జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఉండడంతో... ఈ మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు ముందుకు వెళ్లాలంటే తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కరెంటోళ్ల నిర్లక్ష్యం.. బాలికకు విద్యుదాఘాతం

చికిత్స పొందుతున్న బాలిక రెడ్డిప్రసన్న

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : విద్యుదాఘాతానికి బాలిక గాయపడ్డ ఘటన గురువారం మండలంలోని బాబుకాలనీలో జరిగింది. విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ఘటన జరిగిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని కోళ్లబైలు-2 పంచాయతీ బాబుకాలనీకి చెందిన అనంద్ కుమార్తె రెడ్డి ప్రసన్న (9) గురువారం ఉదయం తమ ఇంటి పక్కన ఉన్న మిద్దెపైకి ఎక్కింది. ఆ మిద్దెపై నుంచి వెళ్తున్న 33 కేవీ విద్యుత్తు తీగలు ప్రమాదవశాత్తు బాలిక తగిలి విద్యుదాఘాతానికి గురై అపస్మారక స్థితికి చేరింది. గుర్తించిన స్థానికులు హుటాహుటిన బాలికను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వైద్యులు తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసు, విద్యుత్తు శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేశారు. వారం రోజుల కిందట విద్యుత్తు స్తంభాలన్ని నాటారని, ఇంత వరకు తీగలు మార్పు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని స్థానికులు తెలిపారు. వారి నిర్లక్ష్యం వల్లే బాలిక విద్యుదాఘాతానికి గురైనట్లు వాపోయారు. ఇదే ప్రాంతంలో మరో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉందని తెలిపారు.

కుటుంబ సమస్యలతో యువకుడి ఆత్మహత్య

హరినాథ్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : కుటుంబ సమస్యల కారణంగా వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కోళ్లబైలు పంచాయతీలో బుధవారం రాత్రి జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు... కోళ్లబైలు-1 వైఎస్ఆర్ కాలనీకి చెందిన హరినాథ్ (32)కు తంబళ్లపల్లె మండలం మూలపల్లెకు చెందిన గంగాదేవితో నాలుగేళ్ల కిందట వివాహమైంది. వీరిద్దరూ బెంగళూరులోని ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. కుటుంబ సమస్యలతో భార్యాభర్తలు మూడేళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు. దీంతో హరినాథ్ వైఎస్‌కాలనీలోని తల్లిదండ్రుల వద్ద ఉంటున్నాడు. దీంతోపాటు ఆర్థిక ఇబ్బందులు, భార్య దూరంగా ఉంటడం వంటి కారణాలతో మనస్తాపం చెందిన అతను బుధవారం రాత్రి ఇంటి వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు తాలూకా ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేసి, అతని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

30 ఎర్రచందనం దుంగల స్వాధీనం

పట్టుబడిన వాహనం, ఎర్రచందనం దుంగలను చూపుతున్న అటవీ అధికారులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: రాయవరం అటవీ పరిధి వాన రాచపల్లి బీట్ తాటిమాను పెంట ప్రాంతంలో బుధవారం రాత్రి వాహనంతో పాటు 30 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు సానిపాయి అటవీశాఖాధికారి వై.సి. రెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల సమాచారం మేరకు బుధవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇద్దరు వాహనాన్ని వదిలి పొదల్లోకి పారిపోయారు. వారి కోసం గాలించినా ఆచూకీ లభించలేదు. వాహనంతో పాటు రూ. 11,82,620ల విలువైన 30 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాయవరం డీఆర్వో రమేష్‌బాబు, సానిపాయి సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

గుర్రంకొండలో ఉద్రిక్తత

- పోలీసుల అదుపులో వైకాపా నాయకులు

పోలీస్‌స్టేషన్ వద్ద పహారా కాస్తున్న పోలీసులు

గుర్రంకొండ, న్యూస్‌టుడే : మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు కత్తులు తిప్పుతూ కేకు కోసిన వైకాపా నాయకులను గురువారం రాత్రి అదుపులోకి తీసుకోవడంతో గుర్రంకొండ పోలీస్‌స్టేషన్ వద్ద కొంత సేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. పుట్టిన రోజున కేకు కోయడానికి వైకాపా నేతలు పెద్ద పెద్ద తల్వార్లు లాంటి కత్తులను ఉపయోగించారు. ఆ సమయంలో కత్తులు తిప్పి పురవీధులు తిరిగారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మాజీ సర్పంచి జమీర్ అలీఖాన్, మండల కన్వీనర్ ముక్తియార్‌అలీఖాన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. దీంతో వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పరిస్థితి గమనించిన పోలీసు అధికారులు పీలేరు, కలకడ, వాల్మీకిపురం తదితర ప్రాంతాల నుంచి పోలీసు సిబ్బంది రప్పించడంతో వైకాపా శ్రేణులు పలాయనం చిత్తగించారు. పోలీసు స్టేషన్ పరిసరాల్లో ఎవరూ లేకుండా తరిమివేశారు. దీంతో సద్దుమణిగింది. ● శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తూ, చట్టాన్ని ధిక్కరించి మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు కత్తులతో కేసు కోసిన వైకాపా నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాలకృష్ణ గురువారం చెప్పారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

నీటి సమస్య పరిష్కారం

బోరు బావిలో నీరు రావడంతో హర్షం ప్రకటిస్తున్న గ్రామస్థులు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే : మండలంలోని రంగసముద్రం పంచాయతీ సాలే వాండ్లపల్లెలో పంచాయతీ నిధులతో కొత్తగా బోరు వేయడంతో నీటి సమస్య పరిష్కారమైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాలచంద్రాచారి తెలిపారు. ఏడాదిన్నర క్రితం బోరు బావి ఎండిపోవడంతో గ్రామంలో నీటి సమస్య నెలకొందని గ్రామస్థులు ఆందోళన చేశారు. ఈ క్రమంలో పంచాయతీ నిధులు మంజూరు కావడంతో పంచాయతీ సర్పంచి శివప్రసాద్ బోరు బావిని తవ్వించారు. ఎట్టకేలకు బావిలో నీరు సమృద్ధిగా రావడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

రాములోరి సేవలో చిత్తూరు జిల్లా న్యాయమూర్తి

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని చిత్తూరు జిల్లా న్యాయమూర్తి అరుణ సారిక, డీఆర్వో కె.మోహన్‌కుమార్ వేర్వేరుగా గురువారం సందర్శించారు. రామయ్య క్షేత్రానికి విచ్చేసిన న్యాయమూర్తి, డీఆర్వోకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భాలయంలో సీతారామలక్ష్మణమూర్తులను దర్శించారు. ఆలయ చారిత్రక వైభవం, ప్రాశస్త్యాన్ని అర్చకులు వివరించారు. వేదాశీర్వచనం చేశారు. శిల్ప సంపద చాలా అద్భుతంగా ఉందని వారు చెప్పారు.

వ్యవసాయ బోర్ల వద్ద తీగలు చోరీ

ములకలచెరువు, న్యూస్‌టుడే : ములకలచెరువు, తంబళ్లపల్లె మండలాల్లో సుమారు 40 మంది రైతుల వ్యవసాయ బోర్ల తీగలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన చోటు చేసుకుంది. రైతుల కథనం మేరకు.. ములకలచెరువు మండలంలోని దేవుళచెరువు, పర్తికోట గ్రామాల్లో రోడ్డు మార్గంలో ఉన్న వ్యవసాయ బోర్ల వద్ద మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తీగలు దొంగిలించారు. అదేవిధంగా తంబళ్లపల్లె మండలంలోని గుండ్లపల్లి, గోపిదిన్నె పంచాయతీల్లో వ్యవసాయ బోర్లతోపాటు పంచాయతీ తాగునీటి బోర్లకు చెందిన వైరును చోరీ చేశారు. బుధవారం రాత్రి తంబళ్లపల్లె మండలంలోని బోయపల్లి, కొత్తపల్లి, బోరెడ్డివారికోట, ఉప్పులూరివాండ్లపల్లి, చెట్లవారిపల్లెల్లో వ్యవసాయ బోర్లకు రైతులు ఏర్పాటు చేసుకున్న వైరును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీనిపై రైతులు ఆయా పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు.

టెంపో వాహనం బోల్తా

సంబేపల్లె, న్యూస్‌టుడే: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొని టెంపో వాహనం బోల్తా పడిన ఘటన గురువారం రాత్రి జరిగింది. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలానికి చెందిన 16 మంది అయ్యప్ప భక్తులు ఈ నెల 22న శబరిమలకు టెంపో వాహనంలో వెళ్లారు. అక్కడ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో అన్నమయ్య జిల్లా సంబేపల్లె జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొని టెంపో వాహనం బోల్తా పడింది. అయితే ఇందులో ఉన్న అయ్యప్ప భక్తులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

కడప-బెంగళూరు రైల్వేలైన్ వద్దని లేఖ ఇచ్చిన జగన్

పులివెందుల, న్యూస్‌టుడే: కడప-బెంగుళూరు రైల్వే ట్రాక్ నిర్మాణాలు వద్దని గతంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రానికి లేఖ ఇచ్చారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. పులివెందులలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ మిథున్‌రెడ్డి కడప-బెంగుళూరు రైల్వే లైన్ పనుల నిర్మాణాల కోసం కేంద్రం వద్దకు వెళ్తే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వలేదని చెప్పిందని.. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను చెల్లించాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వ వైకాపా పాలనలో ఏనాడైనా రైల్వే లైన్ నిర్మాణాల కోసం ఒక్క లేఖ అయినా కేంద్రానికి పంపారా అని ప్రశ్నించారు.

టమాట మార్కెట్ కార్యదర్శి సస్పెన్షన్

గుర్రంకొండ, న్యూస్‌టుడే : స్థానిక టమాట మార్కెట్ కార్యదర్శి టి.కుమార్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక వ్యవసాయ టమాట మార్కెట్‌లో మండీ యజమానులు జాక్‌పాట్, బుట్టలపై టమాటాలు ఎక్కువగా వేయడం, కమీషన్ 4 శాతానికి బదులు 10 శాతం వసూలు చేస్తున్నా కార్యదర్శి ఉదాశీనంగా వ్యవహరించారు. ఈ క్రమంలో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని కలెక్టరుకు ఫిర్యాదులు వెళ్లాయి. కార్యదర్శి మండీ యజమానులకు అనుకూలంగా వ్యవహరించాడని నిర్ధారించి.. అతన్ని సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు వాల్మీకిపురం మార్కెట్ కమిటీ పరిధిలో సీనియర్ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న సునీల్‌కు ఇన్‌ఛార్జి కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పారు.

హార్సిలీహిల్స్‌లో పోలీసుల ఆంక్షలు

డీఎస్పీ మహేంద్ర

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హార్సిలీహిల్స్‌లో పోలీసుల ఆంక్షలు విధించినట్లు డీఎస్పీ మహేంద్ర తెలిపారు. గురువారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఈ నెల 31 ఉదయం నుంచి జనవరి 1 తేదీ రాత్రి వరకు ద్విచక్ర, త్రీచక్ర వాహనాలు కొండపైకి అనుమతి లేదన్నారు. కార్లు, ఆర్టీసీ బస్సులు మాత్రమే అనుమతిస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, హార్సిలీహిల్స్‌లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నిషేధించామన్నారు. పర్యటకులను ఇబ్బందులకు గురిచేయరాదని, కొత్త సంవత్సర సంబరాలు రాత్రి 12 గంటలకు ముగించాలన్నారు. డ్రోన్, సీసీ కెమెరాలతో నిఘా ఉంటుందన్నారు. హోటల్ గదుల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ మద్యం తాగకుండా యజమానులు చూసుకోవాలన్నారు. పర్యటకులు పోలీసు అధికారులకు సహకరించి నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ కోరారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

పొక్లెయిన్‌తో తొలగిస్తున్న అక్రమ నిర్మాణాలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రభుత్వం, ప్రజాప్రయోజనాల నిమిత్తం కేటాయించిన స్థలాల్లో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు అడ్డుకుని తొలగింపు చర్యలు చేపట్టారు. ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం కథనం మేరకు.. పట్టణంలోని బీకేపల్లెలో ఇందిరమ్మ కాలనీలో ప్రజాప్రయోజనాల నిమిత్తం కేటాయించిన స్థలంతోపాటు సర్వేనం: 551, 539, 546ల్లోని ప్రభుత్వ స్థలాలను కొందరు ఎటువంటి పట్టాలు లేకుండా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టారు. దీనిపై తహసీల్దారు కిశోర్‌కుమార్‌రెడ్డికి ఫిర్యాదులు వెళ్లాయి. ఆయన ఆదేశాల మేరకు ఆర్ఐతోపాటు వీఆర్వో ప్రవీణ్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. రెవెన్యూ దస్త్రాలు పరిశీలించారు. అక్రమ నిర్మాణాలుగా గుర్తించారు. భవన నిర్మాణాలను పొక్లెయిన్‌తో తొలగింపు చర్యలు చేపట్టారు. నిర్మాణాలు చేపట్టినా, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్నా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరికలు చేశారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

మనువాద ప్రతులను దహనం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : అంబేడ్కర్ స్ఫూర్తితో మనువాదాన్ని ఓడిద్దామని మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధరణికుమార్ పిలుపునిచ్చారు. మనువాద వ్యతిరేక దినం సందర్భంగా పీలేరులో గురువారం మనువాద ప్రతులకు దహనం చేశారు. మనువాదం మానవాళికి మరణ శాసనం లాంటిదని ఆయన అన్నారు. అంటరానితనం, వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా 1927 డిసెంబరు 25న అంబేడ్కర్ మనువాద ప్రతులను దహనం చేశారని ఆయన గుర్తు చేశారు. అంబేడ్కర్ సిద్ధాంతాలను కాపాడుతామని ఆయన తెలిపారు. నాయకులు మల్లికార్జున, గంగాధర్, చిరంజీవి పాల్గొన్నారు.

సుస్థిర రాజకీయం బిజివేముల వీరారెడ్డి సొంతం: మంత్రి

దివంగత మంత్రి వీరారెడ్డి విగ్రహానికి గజమాలతో నివాళులర్పిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నాయకులు

బద్వేలు, గోపవరం, న్యూస్‌టుడే: సుస్థిర రాజకీయం దివంగత మంత్రి బిజివేముల వీరారెడ్డి సొంతం అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కొనియాడారు. బద్వేలులో గురువారం జరిగిన వీరారెడ్డి 25వ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్షామపీడిత నియోజకవర్గానికి తెలుగు గంగ జలాలను తీసుకొచ్చిన ఘనత వీరారెడ్డిదేనని గుర్తు చేశారు. ప్రజల మధ్య నుంచి ఆయన దూరమై పాతికేళ్లు గడిచినా అందరి గుండెల్లో నిలిచి ఆదరాభిమానాలు పొందారన్నారు. ఇక్కడ విద్యా సంస్థలను స్థాపించి ఎనలేని కృషి చేశారన్నారు. అనంతరం మంత్రి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, డాక్టర్ రవికుమార్‌రెడ్డి, రితేష్‌రెడ్డి కైవల్య కుటుంబ సభ్యులతో కలిసి గజమాలతో వీరారెడ్డి విగ్రహానికి, సమాధికి నివాళులర్పించారు. పలువురు పార్టీ నాయకులు మంత్రిని కలిసి ఘనంగా సత్కరించారు. బీవీఆర్ కళాశాలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలువురు రక్తదానం, అన్నదానం చేశారు.

(c) eenadu

మదనపల్లె

•మదనపల్లె •పీలేరు •తంబళ్లపల్లె

క్రీడల్లో కళాశాల విద్యార్థుల ప్రతిభ

క్రీడల్లో ప్రతిభను చాటుకున్న క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : రీజినల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో మదనపల్లె పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు తిరుపతిలో జరిగిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో మదనపల్లెకు చెందిన జీఎంఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు కబడ్డీ, చెస్, బాల్ బాడ్మింటన్ పోటీల్లో రన్నర్స్‌గా నిలిచారు. అలాగే లాంగ్ జంప్‌లో మూడో స్థానంలో నిలిచారు. క్రీడాకారులకు జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద ప్రసాద్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కె.నాగేశ్వరరావు, జట్టు మేనేజరు జి.తులసీరామయ్య అభినందించారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయీ సేవలు అజరామరం

వాజ్‌పేయీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మంచి పరిపాలనా దక్షత కలిగిన రాజకీయ నాయకుడిగా దివంగత మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పేయీ పేరుతెచ్చుకున్నారని భాజపా రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యల్లంపల్లె ప్రశాంత్ కొనియాడారు. వాజ్‌పేయీ శతజయంతి వేడుకలను గురువారం మదనపల్లెలో ఘనంగా నిర్వహించారు. పట్టణ శివారు ప్రాంతం అన్నమయ్య కూడలిలో ఏర్పాటు చేసిన వాజ్‌పేయీ విగ్రహానికి పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు. సొసైటీ కాలనీలోని పార్టీ కార్యాలయంలో అటల్ స్మృతి సమ్మేళనం నిర్వహించారు. వాజ్‌పేయీ వ్యక్తిత్వం, వివిధ రంగాల్లో ఆయన సాధించిన విజయాలను స్మరించుకున్నారు. భాజపా నాయకులు నరేంద్రకుమార్‌రెడ్డి, కృష్ణమూర్తి, అజ్మతుల్లాఖాన్, రవికుమార్, నారదరెడ్డి, సి.కృష్ణమూర్తి, పిల్లస్వామినాయక్, బొజ్జప్ప, వెంకటరమణారెడ్డి, కిరణ్‌కుమార్, భవానీ తదితరులు పాల్గొన్నారు.

బి.కొత్తకోట : బి.కొత్తకోటలో గురువారం మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతిని భాజపా నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు ముకుందబాబు, నాయకులు రమేశ్, రంగారెడ్డి, మురళి, రాము, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
మదనపల్లె : 8008574611
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 8008574612

?: మదనపల్లె మండలంలోని నిమ్మనపల్లె, రామసముద్రం మండల కేంద్రాలకు వెళ్లే మార్గం గుంతలతో అధ్వానంగా మారింది. నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోడ్డు మరమ్మతులు చేపట్టాలి. - చలపతి, కమ్మగడ్డవీధి, మదనపల్లె

✓: మదనపల్లె - నిమ్మనపల్లెకు రూ.4.50 కోట్లతో రెన్యూవల్ సింగిల్ లేయర్ పనులు ప్రారంభించాం. త్వరలో పూర్తి చేస్తాం. రామసముద్రం మార్గంలో కూడా పనులు చేపడతాం. - అరవిందాదేవి, ఈఈ, రహదారులు, భవనాలశాఖ, మదనపల్లె

?: మండలంలోని కొత్తిండ్లు పంచాయతీలో కాలువల్లో చెత్త, పూడికతో పూడిపోయి మురుగు పారడంలేదు. - బాషా, కొత్తిండ్లు

✓: పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - తాజ్‌మస్రూర్, ఎంపీడీవో, మదనపల్లె. - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

?: గుర్రంకొండ మండలం ఖండ్రిగ పంచాయతీలో మురుగు కాలువల్లో చెత్తా చెదారం పేరుకుపోయింది. మురుగు పారక నిలిచి కంపుకొడుతోంది. - రహమత్‌బాషా, ఖండ్రిగ

✓: కాలువలను శుభ్రం చేసి కంపు లేకుండా చేస్తాం. - పరమేశ్వరరెడ్డి, ఎంపీడీవో, గుర్రంకొండ. - న్యూస్‌టుడే, గుర్రంకొండ

?: పీలేరు గుడిపాటి నగర్‌లో సిమెంటు రోడ్డు లేవు. వర్షాకాలం వచ్చిందంటే బురదలో నడవాల్సి వస్తోంది. - సానికులు

✓: సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే పనులు చేస్తాం. - బ్రహ్మారెడ్డి, ఈవో, పీలేరు

?: పీలేరులో గత మూడేళ్లుగా ఆర్వోబీ పనులు నత్తనడకన సాగుతుండటంతో రోడ్లన్నీ తప్పేదారు. దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. - నారాయణరెడ్డి, పీలేరు.

✓: పీలేరులో జరుగుతున్న ఆర్వోబీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఒత్తిడి తీసుకొస్తున్నాం. - బ్రహ్మారెడ్డి, ఈవో, పీలేరు. - న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

సమస్య : ములకలచెరువులోని వినాయకనగర్‌లో కుక్కల బెడద అధికంగా ఉంది. దీంతో వాహనచోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుక్కలు తరలించాలి. - రామ్, ప్రభుత్వ ఉద్యోగి, వినాయక నగర్.

సమాధానం : వినాయక నగర్‌లో కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకుంటాం. - మోహన్‌ప్రతాప్, ఈవోపీఆర్డీ, ములకలచెరువు. - న్యూస్‌టుడే, ములకలచెరువు

ఆహ్లాదం.. ఆనందం.. దూరం

కూటమి ప్రభుత్వం పైనే ప్రజల ఆశలు

కలికిరిలో ఉద్యాన వనం ఏర్పాటుకు సిద్ధం చేసిన స్థలం

కలికిరి, న్యూస్‌టుడే : కలికిరి పట్టణంలో ఆహ్లాద వాతావరణానికి నెలవైన ఉద్యానవనాల ఏర్పాటుకు అటు పాలకులు.. ఇటు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఏడాదికేడాది పీలేరులో జనాభా పెరిగింది.. పట్టణ విస్తీర్ణం కూడా పెరుగుతోంది. ప్రజలు సేదతీరేందుకు పచ్చటి వాతావరణం.. సాయం సంధ్యా వేళల్లో పిల్లలు ఆడుకునేందుకు అవకాశం లేదు. ఆడుకునేందుకు పిల్లలు పాఠశాలలు, కళాశాల్లోని మైదానాలను ఆశ్రయించాల్సి వస్తోంది. మేజరు పంచాయతీకి పన్నుల ద్వారా ఆదాయం సమకూరుతున్నా.. పాలకులు ఆహ్లాదం అందించే ఉద్యానవనాల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా ప్రజలకు ఆహ్లాదం, ఆనందం, ఉల్లాసం కరవైంది.

నిర్మాణంలో జాప్యం

దినదినాభివృద్ధి చెందుతున్న కలికిరి మేజరు పంచాయతీలో సచివాలయం-3 ఎదురుగా ఉద్యానవనానికి ఏడు ఎకరాల స్థలం ఎంపిక చేశారు. ఈ స్థలాన్ని పంచాయతీ నిధులు రూ.10 లక్షలు వెచ్చించి అభివృద్ధి పరిచారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికలు రావడంతో నిర్మాణం ఆగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజల్లో ఉద్యానవనం నిర్మాణంపై ఆశలు చిగురిస్తున్నాయి. సేకరించిన స్థలాన్ని అభివృద్ధి పరిచి ప్రజలకు ఆహ్లాదం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

నిరాశే మిగిల్చింది

కలికిరిలో గత కొన్నేళ్లుగా పార్క్ నిర్మాణం కోసం ఎదురుచూశాం. ఇక్కడ నిర్మాణానికి స్థలం సేకరించి అభివృద్ధి పరిచారు. తరువాత పట్టించుకోవడం లేదు. పార్క్ ఊసే లేకపోవడంతో పట్టణ ప్రజలకు నిరాశే మిగిలింది. - అక్బర్, కలికిరి

ఉల్లాసం కరవు

వేసవిలో కాసేపు సేదతీరుదామంటే సరైన వసతులేక పాఠశాలలు, కళాశాలల్లోని మైదానాలను ఆశ్రయించాల్సి వస్తోంది. మేజరు పంచాయతీలో పాలకులు ఆహ్లాదం అందించే ఉద్యానవనం అభివృద్ధిపై నిర్లక్ష్యం చూపిస్తున్నారు. ప్రజలకు ఆహ్లాదం, ఆనందం, ఉల్లాసం కరవైంది. కూటమి ప్రభుత్వం ఉద్యానవనం నిర్మాణం చేపట్టాలి. - శ్యామల, కలికిరి.

ఎన్‌సీసీ క్యాడెట్‌కు అభినందనలు

ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందిస్తున్న యూనివర్సిటీ ఉప కులపతి యువరాజ్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : ఉత్తరాఖండ్‌లోని నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి అడ్వెంచర్, మౌంట్‌నీరింగ్ క్యాంపును విజయవంతంగా పూర్తి చేసిన మూడో సంవత్సరం బీటెక్ విద్యార్థి, ఎన్‌సీసీ క్యాడెట్ ఆర్.లాస్యప్రియను మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ సి.యువరాజ్ ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. ఆ శిబిరానికి దేశం నలుమూలల నుంచి 400 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు హాజరైనట్లు తెలిపారు. లాస్యప్రియ పర్వతారోహణం, రాక్‌క్లైంబింగ్, ట్రెక్కింగ్ వంటి శిక్షణలో ప్రతిభ చాటుకుని ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు. విద్యార్థినిని యూనివర్సిటీ ఫౌండర్ విజయభాస్కరచౌదరి, ప్రో ఛాన్సలర్ ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎన్.నవీన్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

కంబాలపల్లెలో రైతుపై దాడి.. కేసు నమోదు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోట మండలం కంబాలపల్లెకు చెందిన రైతు శంకర (40)పై గురువారం దాడి జరిగినట్లు స్థానిక సీఐ గోపాల్‌రెడ్డి తెలిపారు. కంబాలపల్లెలో వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్న శంకరకు అదే గ్రామానికి చెందిన చెవిరెడ్డి కుటుంబంతో ఇంటి స్థలం విషయమై వివాదం ఉంది. ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అప్పట్నుంచి శంకరను చంపుతానని చెవిరెడ్డి బెదిరిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ఆరు గంటల సమయంలో శంకరపై చెవిరెడ్డి కొడవలితో దాడి చేశాడు. అతని తలతో పాటు ఎడమ చేతిపై రక్తగాయాలయ్యాయి. ఈలోగా అక్కడున్న గ్రామస్థులు లలిత, రెడ్డెప్ప, నారాయణస్వామిలు చెవిరెడ్డిని అడ్డుకుని శంకరను కాపాడారు. బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం మదనపల్లె ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు బాధితుడి భార్య అశ్విని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు.

ప్రమాదంలో పర్యాటక ఉద్యోగికి గాయాలు

బి.కొత్తకోట: బి.కొత్తకోట మండలం అమరనారాయణపురం వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పర్యాటకశాఖ ఒప్పంద ఉద్యోగిగంగరాజు (40) తీవ్రంగా గాయపడ్డారు. హార్సిలీహిల్స్ నుంచి మదనపల్లెకు ద్విచక్ర వాహనంపై అతను వెళ్తున్నాడు. ఇదే సమయంలో ట్రాక్టర్ అడ్డంగా రావడంతో దాన్ని ఢీకొని రోడ్డుపై పడిపోయాడు. తల, కుడి కన్నుకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు కారులో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తంగా బెంగళూరులో ఓ ప్రైవేటు ఆసుపత్రికి పంపారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని..

మదనపల్లె గ్రామీణ: కాండ్లమడుగు క్రాస్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. మండలంలోని బసినికొండ పంచాయతీ గంగన్నగారిపల్లెకు చెందిన గంగరాజు (45) హార్సిలీహిల్స్ నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వస్తుండగా బి.కొత్తకోట మండలం కాండ్లమడుగు క్రాస్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది.

పదవులు అలంకారప్రాయం కారాదు

ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను సన్మానిస్తున్న నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : పార్టీలోని నాయకులకు పదవులు అలంకారప్రాయం కారాదని, పార్టీ అభివృద్ధి కోసం సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచించారు. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ పార్టీ కమిటీలో పదవులు పొందిన నిమ్మనపల్లె మండల తెదేపా నాయకులు గురువారం ఎమ్మెల్యేను కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించుకునే బాధ్యత మీదే అని అన్నారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు.

నిమ్మనపల్లె: రాజంపేట పార్లమెంటరీ మీడియా కోఆర్డినేటర్‌గా నిమ్మనపల్లె మండలం ఉప్పరపల్లెకు చెందిన శ్రీపతి నియమితులయ్యారు. గురువారం తెదేపా కార్యాలయం నుంచి నియామక ఆదేశాలు అందాయి. శ్రీపతిని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అభినందించారు. కష్టపడి పని చేసే వారికి తెదేపాలో పదవులు వెతుక్కుంటూ వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాధ్యతగా పనిచేసి ప్రజల్లో మమేకమై పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల తెదేపా మాజీ అధ్యక్షుడు రాజన్న, బాహుదా ఛైర్మన్ దేవేంద్రరెడ్డి, మాజీ సర్పంచి రమణ పాల్గొన్నారు.

అధ్యక్షుడిని కలిసిన మహిళా నాయకులు

మదనపల్లె పట్టణం : కొత్తగా ఎంపికైన రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం తెదేపా అధ్యక్షుడు ప్రసాద్‌బాబుకు మదనపల్లె తెదేపా మహిళా నాయకురాళ్లు అభినందనలు తెలిపారు. గురువారం రాయచోటిలోని ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేశారు. అభినందనలు తెలిపిన వారిలో రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం తెదేపా ఉపాధ్యక్షురాలు రాధ, అధికార ప్రతినిధి విజయ, ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయం కమిటీ సభ్యురాలు నాగమణి, మాజీ కౌన్సిలర్ పులిమహాలక్ష్మి, రాణి తదితరులు ఉన్నారు.

అందరం సమన్వయంతో పనిచేద్దాం

తెదేపా ప్రధాన కార్యదర్శిని సన్మానిస్తున్న తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : రాజంపేట పార్లమెంటు నియోజకవర్గంలో తెదేపాను మరింత బలోపేతం చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు పేర్కొన్నారు. పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన పఠాన్‌ఖాదర్‌ఖాన్ గురువారం చినబాబు ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. చినబాబు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అందరం సమన్వయంతో పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ఎం.ప్రభాకర్, శశికుమార్‌నాయుడు, వరప్రసాద్, ప్రకాశ్‌నాయుడు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: MADANAPALLE
O.S. No.145 OF 2024
BETWEEN
P.Reddy Nagajyothi - PLAINTIFF
AND
Shaffi Ahamed - DEFENDANT
SUMMON TO DEFENDANT/ RESPONDENT
Shaffi Ahamed, S/o T.Syed Saheb, Door No. 10-4-1, Mysore Bank Colony, Eguva Kuravanka, Madanapalle Town and Mandal, Annamayya District, Andhra Pradesh, PIN : 517 325.
Now Working at : Senior Assistant, Primary Health Centre, Peddamandyam Village and Mandal, Annamayya District, AP, PIN : 517 297.
Please take notice that the plaintiff has filed the above suit against you for recovery of suit amount basing on the promissory note and the said suit and take notices in I.A No.54 OF 2024 is posted to 21-01-2026 for your appearance before the court by 10-30 A.M. either in person or through an advocate and to file your objections if any, failing which exparte orders will be passed against you.
(BY ORDER OF THE COURT)
COUNSEL FOR PLAINTIFF
Smt. C.ROSHANARA BEE, LL.B., ADVOCATE, MADANAPALLE - 517325.
Cell No. 9492854022

IN THE COURT OF THE 2nd ADDITIONAL JUNIOR CIVIL JUDGE : MADANAPALLI
O.S. No. 396 OF 2023
Ankkirddy Subbi Reddy - Plaintiff
Vs
K.Chandrasekhar Babu - Defendant
Summon to defendant
K.Chandrasekhar Babu, S/o K.V.Narayana, Door No. 3-161-3-A1, S.B.I. Colony, Madanapalli-517325, Annamayya District.
Please take notice that the Plaintiff has filed the above suit against you for recovery of suit amount basing on the promissory note and the said suit is posted to 20-01-2026 for your appearance before the Court by 10-30 A.M. either in person or through an advocate and to file your objections if any, failing which exparte orders will be passed against you.
(By order of the Court)
Sri G.Bayya Reddy, B.A., B.L., Advocate,
H.No. 3-146-C-2-17, Sapthagiri Nagar, Madanapalli-517325.

జనసేన కార్యకర్తల సందడి

జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సాయినాథ్‌కు కేకు తినిపిస్తున్న కార్యకర్తలు

ములకలచెరువు: తంబళ్లపల్లె జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పోతుల సాయినాథ్ జన్మదిన వేడుకలు గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ములకలచెరువులో జనసేన కార్యకర్తలు బాణ సంచా పేల్చి సాయినాథ్‌చే కేకు కోయించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తమిచ్చారు. తంబళ్లపల్లె, పీటీఎం, కురబలకోట మండలాల్లో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌ఐల బాధ్యతలు స్వీకరణ

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : మదనపల్లె పట్టణం, తాలూకా పరిధిలో ఎస్‌ఐలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వన్ టౌన్ -1 ఎస్‌ఐగా వెంకటేశ్వర్లు, తాలూకా ఎస్ఐ -1 రామకృష్ణారెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. ఈ మేరకు వీరు డీఎస్పీ మహేంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.

తంబళ్లపల్లె, ములకలచెరువు : తంబళ్లపల్లె ఎస్‌ఐగా అనిల్‌కుమార్ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ ఉమామహేశ్వర్‌రెడ్డి బదిలీపై రామసముద్రానికి వెళ్లగా.. ఆ స్థానంలోకి రాయచోటిలో పనిచేస్తున్న అనిల్‌కుమార్ వచ్చారు.

వాల్మీకిపురం : వాల్మీకిపురం ఎస్‌ఐగా తిప్పేస్వామి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన అన్నమయ్య జిల్లా రాయచోటి సైబర్ క్రైంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ బదిలీపై అన్నమయ్య జిల్లా రాయచోటి సైబర్ క్రైంకు వెళ్లారు.

రామసముద్రం : రామసముద్రం ఎస్‌ఐగా ఉమామహేశ్వర్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. తంబళ్లపల్లె నుంచి ఆయన ఇక్కడికి బదలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ దిలీప్‌కుమార్ మదనపల్లె-1టౌన్‌కు బదిలీ అయ్యారు.

పెద్దమండ్యం : మండలానికి కొత్త ఎస్‌ఐగా శ్రావణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె జిల్లా కేంద్రం నుంచి ఇక్కడికి బదిలీ కాగా, ఈ స్థానంలోని వెంకటేశ్వర్లు బదిలీ అయ్యారు.

పీలేరు మండల సమావేశం నేడు

పీలేరు, న్యూస్‌టుడే : పీలేరు మండల సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు పీలేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కంభం సతీశ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు పీలేరు ఎంపీడీవో శివశంకరయ్య తెలిపారు.

ఏసు జననం... లోక హితం

పీలేరు : ఏసు సూక్తులను వివరిస్తున్న పాస్టర్ హెలెన్ ప్రశాంతి

బి.కొత్తకోట : శంకరాపురంలో ప్రత్యేక ప్రార్థనలు

క్రీస్తు చూపిన శాంతి, దయ, కరుణ మార్గాలు అనుసరణీయమని పాస్టర్లు పేర్కొన్నారు. గురువారం క్రిస్మస్ పురస్కరించుకుని మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయమే ప్రార్థనామందిరాలకు చేరుకుని ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. అనంతరం ప్రార్థనలు చేసి.. ప్రభువును స్తుతి గీతాలను ఆలపించారు. పాస్టర్లు ఏసు సందేశాలను వినిపించారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అని జీసస్ సందేశమిచ్చారన్నారు. ఏసు తన జీవితాన్నే సందేశంగా జనులకు ఇచ్చారని వివరించారు. శాంతాక్లాజ్ వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. చర్చిలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. - న్యూస్‌టుడే బృందం

వాల్మీకిపురంలో...

ములకలచెరువు : క్రిస్మస్ వేడుకల్లో తెదేపా నాయకులు

మదనపల్లె : జేసీఎం చర్చిలో గీతాలాపన

రాజకీయ కుట్రలో భాగమే అరెస్ట్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : ఏపీ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న స్వర్గీయ డీకే ఆదికేశవులునాయుడు కుటుంబాన్ని రాజకీయంగా దెబ్బతీయడానికే డీకే శ్రీనివాస్, డీకే కల్పజ, హ్యూమన్ రైట్స్ డీఎస్పీ మోహన్‌లను అరెస్టు చేశారని పారిశ్రామికవేత్త అమర్నాథ్ అన్నారు. గురువారం సీటీఎం రోడ్డు దేవతానగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీకే ఆదికేశవులునాయుడు కుటుంబం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిందన్నారు. గత ఆరేళ్లక్రితం డీకె శ్రీనివాస్, కల్పజ వద్ద పనిచేసే డ్రైవర్ మరణిస్తే, నేడు ఆ కేసును వీరిద్దరికీ అంటగట్టడం మంచిదికాదన్నారు. డీకే కుటుంబానికి సంబంధించిన ఆస్తులను కాజేయడానికి జరుగుతున్న కుట్రలో భాగమేనన్నారు. డీకే శ్రీనివాసులు, కల్పజలు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కేసుపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి వారికి తగు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గణి, చంద్రశేఖర్, జి.బాస్కర్, నసీబ్, నరేశ్ నాయుడు, సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి న్యాయస్థానంలో : మదనపల్లె
E.P. No. 48 OF 2015 / O.S. No. 116 OF 2014
డిక్రీ హోల్డర్ : కె.చంద్ర శేఖర్
తీర్పు రుణ గ్రహీత : కె.నాగ రత్నమ్మ
వేలం ప్రకటన
పై ఎగ్జిక్యూషన్ పిటిషన్‌లో జారీ చేయబడిన ఆదేశాల ప్రకారం, ఎగ్జిక్యూషన్ పిటిషన్ మొత్తాన్ని రాబట్టడం కోసం షెడ్యూల్ ఆస్తిని గౌరవనీయ న్యాయస్థానం ఎదుట 21.01.2026వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య వేలం వేయనున్నట్లు ప్రజలకు తెలియజేయడమైనది. షెడ్యూల్ ఆస్తి యొక్క నిబంధనలు, షరతులు మరియు విలువను గౌరవనీయ న్యాయస్థానం ఆస్తి వేలం సమయంలో నిర్ణయిస్తుంది. ఆసక్తి గల వ్యక్తులు గౌరవనీయ న్యాయస్థానం ఎదుట నిర్వహించబడే ఈ బహిరంగ వేలంలో పాల్గొనవచ్చు.
//కోర్టు ఆదేశాల మేరకు//
షెడ్యూల్
అన్నమయ్య జిల్లా (పూర్వపు చిత్తూరు జిల్లా)- మదనపల్లె ఉపజిల్లా, మదనపల్లె మున్సిపాలిటీ, కమ్మపల్లె రెవెన్యూ గ్రామం, వార్డు నెం. 15 - కమ్మగడ్డ వీధి - సర్వే నెం : 61-2 (పాత డి.నెం. 12-161), RCC మొల్డింగ్ భవనం ప్రస్తుతం డి.నెం. 15-152.
చెక్కుబందులు : తూర్పు : కమ్మగడ్డ వీధికి వెళ్ళే దారి,
పడమర : వెంపల్లె మునిరామయ్య గారి ఖాళీ స్థలం,
ఉత్తరం : రామప్ప ఇల్లు మరియు ఖాళీ స్థలం,
దక్షిణం : పి.గురుమూర్తి గారి ఇల్లు మరియు ఖాళీ స్థలం.
ఈ చెక్కుబందీల మధ్యలో తూర్పు పడమర ఇరువైపులా 33 అడుగులు లేదా 10.67 మీటర్లు, ఉత్తర దక్షిణం ఇరువైపులా 32 అడుగులు లేదా 9.76 మీటర్లు, పశ్చిమ వైపున దక్షిణం మరియు దక్షిణంకు 54 అడుగులు లేదా 16.45 మీటర్ల మొత్తం కొలతలు గల చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మింపబడిన RCC మొల్డింగ్ ఇల్లు, తలుపులు, ద్వార బంధనములు, కిటికీలు, విద్యుత్ పరికరాలు, స్నానాల గదులు, మెట్లతో సహా పూరా.
డిక్రీ హోల్డర్ విలువ : రూ. 5,00,000/-
కోర్టు విలువ : రూ. 40,00,000/-
తీర్పు రుణగ్రస్తుడి విలువ : ఇవ్వబడలేదు
కంచి మంజునాథ రెడ్డి, ఆర్.శశిరేఖ
న్యాయవాదులు,
కె.ఎం.ఆర్. కాంప్లెక్స్, బెంగుళూరు రోడ్, మదనపల్లె.

పిల్లలకు విద్యా సామగ్రి అందజేత

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : 'వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను సంరక్షించాల్సిన బిడ్డలు వృద్ధాశ్రమంలో వదిలేయడం బాధాకరం. ఇలా నిరాదరణకు గురైన వృద్ధులను ఆదుకోవడం కోసమే వాల్మీకిపురంలో శ్రీనివాస చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేశాం' అని ట్రస్టు అధ్యక్షుడు, తిరుపతి పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు అన్నారు. గురువారం ట్రస్టు ఆధ్వర్యంలోని కొత్తగా నిర్వహిస్తున్న శివసాయికృప వృద్ధాశ్రమం వద్ద నిరుపేద పిల్లలకు మాజీ సర్పంచి రాజేంద్రచారిచే విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం పిల్లలతో కలిసి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రమేశ్ బాబు, తెదేపా నాయకులు రమేశ్ బాబు, కేకే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వసతి భవనం ఏర్పాటుకు చర్యలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం రైతు భవన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా హామీ ఇచ్చారు. మండీవ్యాపారుల పిలుపుమేరకు గురువారం ఎమ్మెల్యే టమాట మండీలో పర్యటించి రైతులతో, వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. మార్కెట్‌యార్డులో వ్యాపారులు, రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రత్యేక భవన్‌తోపాటు మరుగుదొడ్ల ఏర్పాటుకు చేస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

సంబేపల్లె, న్యూస్‌టుడే: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. కలికిరి మండలం గజ్జలోళ్లపల్లెకు చెందిన షేక్ ఖాదర్‌బాషా ద్విచక్రవాహనంపై రాయచోటికి వచ్చి తిరిగి వెళ్తుండగా ఆగి ఉన్న లారీని ఢీకొన్నాడు. గాయపడిన అతడిని రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు

రామసముద్రం, న్యూస్‌టుడే : రామసముద్రంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. షష్ఠి సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు చేసి పుష్ప అలంకారం చేశారు. భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

అలంకారప్రాయంగా స్తంభాలు

కలికిరి, న్యూస్‌టుడే : కలికిరి బాపూజీ వీధి శివారు ప్రాంతంలో విద్యుత్తు దీపాలు లేక ఆ ప్రాంతం వాసులు ఇబ్బందులు పడుతున్నారు. చుట్టూ పిచ్చిమొక్కలు, కంప చెట్లు పెరగడంతో విష సర్పాల సంచారం అధికంగా ఉంది. దీంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఈ మేరకు ఆ ప్రాంతంలో విద్యుత్తు స్తంభాలను పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసినా.. దీపాలు అమర్చడంలో జాప్యం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి దీపాలు అమర్చి వెలుగు సౌకర్యం కల్పించి విష పురుగుల బారి నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను ఈవో అశోక్ దృష్టికి తీసుకెళ్లగా. . వెంటనే వీధిలో దీపాలు అమర్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రహదారిపై మురుగు

ఈశ్వరమ్మకాలనీ పంచాయతీ రెహ్మత్‌నగర్ విస్తరణ ప్రాంతంలో కాలువలు, అంతర్గత రహదారులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాలువలు లేకపోవడంతో ఇళ్లల్లో నుంచి వచ్చే వృథా నీరంతా రహదారులపై, ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో నిలుస్తున్నాయి. దీంతో అవి దోమలకు నిలయంగా మారాయి. వాహనాల రాకపోకలతో రహదారులు బురదగా మారుతున్నాయి. అధికారులు కాలువలు, రోడ్ల నిర్మించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో తాజ్ మస్రూర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి కాలువలు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

సౌమ్యనాథ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే

ఆలయంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూటమి నాయకులు

నందలూరు, న్యూస్‌టుడే: నందలూరు సౌమ్యనాథ స్వామి ఆలయాన్ని రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సందర్శించారు. ఆయనతో పాటు మాడ చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయసాగర్, నందలూరు సర్పంచి రాము, పక్షాల సాయినాథ్, వాసు, గంగాధర్, సురేష్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీబీ- జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయండి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకొచ్చిన వీబీ- జీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోంలో సీపీఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలన్నారు. ప్రజా సంఘాల నాయకులు రామాంజులు, శ్రీనివాసులు, మహేష్, సిద్ధిగాళ్ల శ్రీనివాసులు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

వీధి దీపాలకు మరమ్మతులు

గాలివీడులోని వీధి దీపాలకు మరమ్మతులు చేశారు. ఇక్కడి సమస్యపై 'మేమున్నాం మీకోసం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి లక్ష్మీదేవి, కార్యదర్శి ఆంజనేయులునాయక్ సమస్యను పరిష్కరించారు. - న్యూస్‌టుడే, గాలివీడు

ట్యాంకర్‌తో నీటి సరఫరా

స్పందనకు వందనం

వీరబల్లి మండలంలోని జింకా హరిజనవాడలో ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఇక్కడి సమస్యపై ఈనాడులో 'సారు.. తాగడానికి నీరు లేవు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో జ్యోతీశ్వర్‌రాజు, ఏఈ ప్రసాద్ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. తాగునీటి పథకాల మోటార్లను పరిశీలించి మరమ్మతులు చేయించారు. ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయించారు. - న్యూస్‌టుడే, వీరబల్లి

రామాలయంలో పూజలు

సంబేపల్లె, న్యూస్‌టుడే: శ్రీరాముడి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముదినేనివాండ్లపల్లెలో గురువారం రామాలయం మండల పూజ నిర్వహించారు. ఇందుకు ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నాడు-నేడు.. చతికిలబడింది చూడు

అసంపూర్తిగా అదనపు తరగతి గదులు

సంబేపల్లె, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో విద్యాభివృద్ధికి పెద్దపీట వేశామని ఊదరగొట్టారు. అయితే క్షేత్రస్థాయిలో కనీస వసతులు కల్పించకుండా అరకొర వసతులు కల్పించి మమ అనిపించారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పిస్తామన్న వారి మాటలు పాఠశాలల్లో గదులను పరిశీలిస్తే అందులోని డొల్లతనం తేటతెల్లం అవుతుంది. సంబేపల్లె మండల పరిధిలో ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా, అంబేడ్కర్ గురుకులం, మోడల్ పాఠశాలలున్నాయి. ఇందులో అధికారుల గణాంకాల ప్రకారం 2,042 మంది విద్యార్థులున్నారు. సంబేపల్లె, దేవపట్ల, అంబేడ్కర్ గురుకులాల్లో అదనపు తరగతి గదులు, ల్యాబ్, ఇతరత నిర్మాణాలు చేపట్టారు. అయితే గదుల నిర్మాణం పూర్తయినా అందులో మౌలిక వసతులు కల్పించకుండా తరగతి గదులను వినియోగంలోకి తీసుకురాలేదు.

● కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు విద్యార్థుల ప్రవేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో క్రమంగా పెరిగాయి. అయితే అవసరమైన మేరకు సౌకర్యాల్లేక ఇక్కట్లు పడుతున్నారు.

● సంబేపల్లె జడ్పీ హైస్కూల్‌లో రూ.లక్షలు వెచ్చించి అదనపు గదులు నిర్మించినా లోపల ఫ్లోరింగ్, వైరింగ్ పనులు చేయకపోవడంతో గదులు నిరుపయోగంగా మారాయి. దేవపట్ల అంబేడ్కర్ బాలికల గురుకులంలో దాదాపు దశాబ్దం కిందట నిర్మించిన ల్యాబ్, డార్మెటరీ పనులు పూర్తికాకపోవడంతో భవనాలు నిరుపయోగంగా మారాయి. దేవపట్ల ఉన్నత పాఠశాలలోనూ అదనపు గదుల నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది. గత కొన్నేళ్లుగా పదో తరగతి పరీక్షా కేంద్రంగా సేవలందించిన సంబేపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో డెస్కులు లేకపోవడంతో 2026లో జరిగే పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని మోడల్ స్కూల్‌కు తరలించారు. అధికారులు స్పందించి ఈ విద్యా సంవత్సరంలోనైనా అదనపు గదులను సిద్ధం చేసి మౌలిక వసతులు కల్పించి పాఠశాలల దుస్థితిని మార్చాల్సిన అవసరం ఉంది.

దేవపట్ల అంబేడ్కర్ గురుకులంలో అసంపూర్తిగా భవనాలు

సంబేపల్లె జడ్పీ హైస్కూల్‌లో చెట్ల కింద విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు

ఎస్‌ఐలు బాధ్యతల స్వీకరణ

వీరబల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఆయా ప్రాంతాల్లో గురువారం ఎస్‌ఐలు బాధ్యతలు స్వీకరించారు. సుస్మిత (వీరబల్లి), నరసింహారెడ్డి(గాలివీడు), జి.శోభ (లక్కిరెడ్డిపల్లె) ఆయా ఠాణాల పరిధిలో విధుల్లో చేరారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

సుస్మిత

నరసింహారెడ్డి

శోభ

తిరుమలకు భక్తుల పాదయాత్ర

వీరబల్లి, న్యూస్‌టుడే: తిరుమలకు పాదయాత్రగా దిగువరాచపల్లి ఆర్యమాంబ ఆలయం నుంచి గురువారం ఉదయం బయలు దేరారు. వీరికి వీరబల్లిలో కూటమి నాయకులు స్వాగతం పలికారు. తేనీటి విందు అందజేశారు. ఈ యాత్ర రామ్మోహన్, భూషణ్, శ్రీనివాసులు, రాధా ఆధ్వర్యంలో చేపట్టారు. కూటమి నాయకులు భానుగోపాల్‌రాజు, నరేంద్రగౌడ్, గుగ్గిళ్ల వెంకటేసు పాల్గొన్నారు.

వీరబల్లి : వంగిమళ్ల చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి

పెనగలూరు : తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడికి కేకు తినిపిస్తున్న పాస్టర్

లక్కిరెడ్డిపల్లెలో శాంతి సందేశమిస్తున్న ఫాదర్ విజయ్‌మోహన్‌రెడ్డి

వేడుకగా క్రిస్మస్ సంబరాలు

రైల్వేకోడూరులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న విశ్వాసులు

రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కేకు కోసి పంచిపెట్టారు. శాంతి సందేశాన్ని ఆయా చర్చిల్లో పాస్టర్లు వివరించారు. వీరబల్లి మండలం వంగిమళ్ల చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి పాల్గొని కేకు కోసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రైల్వేకోడూరులో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. పెనగలూరు మండలం అనంతంపల్లి ప్రార్థనా మందిరంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు పాల్గొని ప్రార్థనలు చేశారు. - న్యూస్‌టుడే, రాయచోటి క్లస్టర్ బృందం

ప్రతిభ చాటి.. బహుమతులు సాధించి

సత్తా చాటిన వారితో గౌరీశంకర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గోపీనాథ్, ఉపాధ్యాయులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ గౌరీశంకర్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్‌పై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థినులు ఎ.లక్ష్మశ్రీ, కె.హాసిని (8వ తరగతి), ఎస్.ప్రణీత (9వ తరగతి) విజేతలుగా నిలిచారు. కరస్పాండెంట్ అదనుకోట గోపీనాథ్ వారికి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ మాధవి, డైరెక్టర్ పుష్పలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● పట్టణంలోని శ్రీ గురుదేవ వశిష్ట జూనియర్ కళాశాలలో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్‌పై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి.రిత్విక్, కె.లోకేష్, పి.కీర్తినందు విజేతలుగా నిలిచారు. ప్రిన్సిపల్ వై.రమేష్, అధ్యాపకులు వారికి బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకున్న వారితో సందీప్ వీఎంహెచ్ పాఠశాల హెచ్‌ఎం జగన్ మోహన్‌రెడ్డి

విజేతలతో శ్రీ గురుదేవ వశిష్ట జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్, అధ్యాపకులు

రాయచోటి గ్రామీణ: రాయచోటి పట్టణంలోని శ్రీ సందీప్ వీఎంహెచ్ పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై ప్రతిభా పాటవ పోటీలు(క్విజ్) నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో పి.జశ్వంత్ ఆదిత్య (ఎనిమిదో తరగతి), వై.వైష్ణవి(తొమ్మిదో తరగతి), కె.వైష్ణవి(పదో తరగతి) విజేతలుగా నిలిచారు. వీరికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్ మోహన్‌రెడ్డి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజంపేట జిల్లా సాధనకు పోరాటం

రిలే దీక్షలో పాల్గొన్న హెచ్.చెర్లోపల్లి, గుండ్లూరు ప్రజలు

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ ఐకాస తలపెట్టిన రిలే దీక్షలు గురువారానికి 16వ రోజుకు చేరుకున్నాయి. రాజంపేట మండలంలోని గుండ్లూరు, హెచ్.చెర్లోపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు దీక్షలో పాల్గొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు.

రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని ఐకాస నాయకులు గురువారం పట్టణంలోని టోల్‌గేట్ వద్ద రోడ్డుపై వంటావార్పు కార్యక్రమంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ జేఏసీ అధ్యక్షుడు ముత్యాల పెంచలయ్య, సభ్యులు ఎస్ ఎన్ శ్రీనివాసులు, గోపీనాథ్, ప్రదీప్, ఐకాస నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, హేమరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడే భోజనాలు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని కోరారు.

రైల్వేకోడూరు టోల్‌గేట్ వద్ద వంటావార్పు నిర్వహిస్తున్న ఐకాస నాయకులు

డాక్టరేట్ గ్రహీతకు సన్మానం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం ఆలయ ధర్మకర్త సుదర్శనశర్మను హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. సమితి అధ్యక్షుడు అదనుకోట నరసింహులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సుదర్శన శర్మ బ్రాహ్మణులు, సమాజంలోని పేదల కోసం చేస్తున్న సేవలను గుర్తించి ఇటీవల ఆయనకు దిల్లీకి చెందిన యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిందన్నారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, మనోహర్ ఆచారి, చలపతి, గంగన్నయాదవ్, రామలింగాచారి పాల్గొన్నారు.

వీరబల్లిలో వాహనాల తనిఖీ

వీరబల్లి, న్యూస్‌టుడే: రాయచోటి-వీరబల్లి రోడ్డు మార్గంలో ఎస్సై సుస్మిత గురువారం వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైసెన్సులు లేని వాహనాలకు, శిరస్త్రాణం లేని వారికి జరిమానా విధించారు.

సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయం

పుల్లంపేట, చిన్నమండెం, గాలివీడు, న్యూస్‌టుడే: సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని హిందువులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయా ప్రాంతాల్లో హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించారు. పుల్లంపేట ఎస్‌బీవీడీ సభా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి లలితాపీఠం వ్యవస్థాపకులు శ్రీ స్వరూపానందగిరి స్వామీజీ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నమండెం మండల పరిధిలోని రెడ్డివారిపల్లె బస్టాండ్ సమీపంలోనిర్వహించిన సమ్మేళనానికి కలిచెర్ల గీతాశ్రమ పీఠాధిపతి శ్రీ చిదానందగిరి స్వామి పాల్గొని ప్రసంగించారు. గాలివీడు రామాలయం వద్ద సమావేశం నిర్వహించారు.

పుల్లంపేటలో మాట్లాడుతున్న లలితాపీఠా వ్యవస్థాపకులు శ్రీ స్వరూపానందగిరి స్వామీజీ

గాలివీడులో ర్యాలీ చేస్తున్న హిందువులు

పేదలకు చీరల పంపిణీ

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని పాత రాయచోటిలో వెలసిన అగస్త్యేశ్వర స్వామి ఆలయం ధర్మకర్త, విశ్రాంత పీఈటీ మండ్ల భక్తవత్సలం సతీమణి రమాదేవి జయంతిని పురస్కరించుకుని గురువారం పాతరాయచోటిలోని పేద మహిళలకు 320 చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్డి రూపేష్, పావని, దాతృత్, జోస్టిత, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు అందజేస్తున్న దాతలు

ఆదర్శ పాఠశాల... అసంపూర్తి ప్రహరీ

మూడేళ్ల కిందట మొదలు పెట్టిన చిన్నమండెం ఆదర్శ పాఠశాల ప్రహరీ పనులు అసంపూర్తిగా ఉండిపోయాయి. దీంతో ఆవరణలోకి పశువులు, పందులు లోపలికి వస్తున్నాయి. పాఠశాలలో 750 మంది విద్యార్థులు ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్నారు. ఇక్కడే బాలికల వసతి గృహం కూడా ఉంది. గత ప్రభుత్వ హయాంలో పనులు మొదలు పెట్టి పనులు అర్ధాంతరంగా ఆపేశారు. - న్యూస్‌టుడే, చిన్నమండెం

ధర్మాపురం.. పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

మురుగు కాలువల్లో వ్యర్థాలు నిండి అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. పంచాయతీ సిబ్బంది చెత్త తరలించకపోవడంతో డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఇక్కడ సుమారు 600 కుటుంబాలు, 2000 వేలకు మించి జనాభా ఉంది. ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలను ఖాళీ స్థలాల్లో పడేస్తున్నారు. ఈ విషయమై సర్పంచి బుడిగి శివయ్య మాట్లాడుతూ చెత్తను తొలగించి పారిశుద్ధ్య పనులు చేయిస్తామన్నారు. ఖాళీ స్థలాల యజమానులు చర్యలు చేపడితే కొంత ప్రయోజనం ఉంటుందని వివరించారు. - న్యూస్‌టుడే, రైల్వేకోడూరు

నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

ఓబులవారిపల్లె మండల పరిధిలోని బొమ్మవరం చెరువు వద్ద విద్యుత్తు నియంత్రిక, స్తంభానికి తీగలు అల్లుకుపోయాయి. దీంతో పంట పొలాల వద్ద ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొరపాటున ఎవరైనా పిచ్చి తీగలను తాకినా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె

స్థల వివాదమై ఇరు వర్గాల ఘర్షణ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పదో వార్డులోని స్థలాల వద్ద గురువారం ఘర్షణ చోటు చేసుకుంది. ఇక్కడి భూములను కొందరు ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేయగా అరుంధతివాడ గ్రామస్థులు తమ స్థలాలని కొద్ది కాలంగా గొడవ పడుతున్నారు. ఇటీవల రెవెన్యూ, పోలీస్ అధికారులు సర్వే నిర్వహించి కొనుగోలు దారులకు స్థలాలు చూపించారు. ఈ క్రమంలో వారు తమ స్థలాల్లో నీటిపైపు లైన్ల ఏర్పాటుకు ప్రయత్నించగా వ్యతిరేక వర్గం వారు అడ్డుకున్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరు వర్గాల వారికి సర్దిచెప్పి పంపించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

సంబేపల్లె: రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. కలికిరి మండలం గజ్జులోళ్లపల్లెకు చెందిన షేక్ ఖాదర్‌బాషా బైకుపై రాయచోటికి సొంత పనుల నిమిత్తం వచ్చి తిరిగి వెళ్తుండగా ఆగి ఉన్న లారీని ఢీకొన్నాడు. గాయపడిన అతడిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

తెదేపా బలోపేతానికి కృషి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: తెదేపా బలోపేతానికి కృషి చేస్తానని తెదేపా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా ఎంపికైన బొజ్జావారిపల్లెకు చెందిన కొమ్మా శివ గురువారం తెలిపారు. ఇటీవల పార్టీ అధిష్ఠానం పార్లమెంట్ కమిటీని నియమించింది. ఇందులో చోటు దక్కడంపై కొమ్మా శివ హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఏదైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని ఆయన కోరారు.

కొమ్మా శివ

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

వాజ్‌పేయీకి ఘన నివాళి

రైల్వేకోడూరు, వీరబల్లి, లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: భారత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయీ జయంతి కార్యక్రమాన్ని ఆయా ప్రాంతాల్లో గురువారం నిర్వహించారు. రైల్వేకోడూరులోని బత్యాల భవన్‌లో భాజపా మండల అధ్యక్షుడు సాయం శ్రీధర్, నాయకులు వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. వీరబల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు ఎం.భానుగోపాల్‌రాజు, భాజపా మండల అధ్యక్షుడు అనంతరాజు, నాయకులు పాల్గొన్నారు. లక్కిరెడ్డిపల్లెలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ షఫీ నాయక్, భాజపా మండల ఇన్‌ఛార్జి జానం బాలాజీ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.

రైల్వేకోడూరులో అంజలి ఘటిస్తున్న భాజపా నాయకులు

లక్కిరెడ్డిపల్లెలో వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కూటమి నాయకులు

వీరబల్లిలో నినాదాలు చేస్తున్న నాయకులు

చట్టాలపై అవగాహన అవసరం

సంబేపల్లె, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రాయచోటి రూరల్ సీఐ రోషన్ అన్నారు. గురువారం సంబేపల్లె మండల పరిధిలోని కొండవాండ్లపల్లెలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. బాల్యవివాహాలు, మహిళలపై వేధింపులు తదితర అంశాలపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు వంటి ఆన్‌లైన్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నేరాలకు దూరంగా ఉండి శాంతియుత వాతావరణంలో జీవించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రవికుమార్, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
బాపట్ల
శుక్రవారం డిసెంబరు 26, 2025 5

చీరాల సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చిలో కొవ్వొత్తులు ప్రదర్శిస్తున్న విశ్వాసులు

క్రీస్తు జననం.. లోకానికి సుదినం

బాపట్ల, బాపట్ల వెస్ట్, చీరాల అర్బన్, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బాపట్ల సీబీజెడ్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పాల్గొన్నారు. లోక రక్షకుని జననం మానవాళికి సుదినమని కృష్ణప్రసాద్ అన్నారు. నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ శాంతి, దయ, కరుణ గుణాలు కలిగి ఉండి పొరుగువారిని ప్రేమించాలన్నారు. రక్షణ సైన్యం, ఫాదర్ హయ్యర్ లూథరన్ చర్చిల్లో క్రైస్తవులు సామూహిక ప్రార్థనలు చేశారు. రెవరెండ్ పవిత్రకుమార్, బెంజిమెన్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. పేదలకు వస్త్ర, అన్నదానం చేశారు.

బాపట్ల సీబీజెడ్ చర్చిలో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఈ నెల 30న జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవం సందర్భంగా నిర్వహించే ఉత్తర ద్వార దర్శనానికి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ మాడ వీధుల్లో, బంగారు దక్షిణావృత శంఖం తీర్థం తీసుకునేందుకు వెళ్లేందుకు అవసరమైన క్యూలైన్లు నిర్మించారు. క్యూలైన్లో వచ్చే భక్తులకు ఎండ పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు క్యూలైన్లో నిలబడకుండా ఉండే విధంగా ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చారు. ఇప్పటికే సుమారు 300 మంది భక్తులు రూ.500 ఆన్‌లైన్లో చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు. ఉదయం ఐదు గంటల నుంచి ఆరు గంటల మధ్య ప్రతి అరగంటకు ఒక స్లాట్‌ను ఆన్‌లైన్ భక్తులకు కేటాయించారు. భక్తుల సౌకర్యార్థం వివిధ శాఖలు వారికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తిచేశారు.

క్యూలైన్లు సిద్ధం

రహదారికి కోత.. రాకపోకలకు వెత

చినగంజాం, న్యూస్‌టుడే: సంతరావూరు నుంచి నందిగుంటపాలెం వయా రంగప్పనాయుడుపాలెం గ్రామాల మధ్య సుమారు రెండు కిలోమీటర్ల పరిధిలోని జిల్లా పరిషత్తు రోడ్డు మొంథా తుపాను వరద తాకిడికి కోతకు గురై, పూర్తిగా దెబ్బతింది. వాహన చోదకులు, ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సంతరావూరు నుంచి కారంచేడుకు సుమారు 14 కిలోమీటర్లు ఉంటుంది. రెండు కి.మీ. మార్గం దెబ్బతినగా.. కారంచేడు వరకు మిగిలిన 12 కిలోమీటర్లు బాగుంది. ఉన్నతాధికారులు పరిశీలించి త్వరగా రోడ్డును అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పీఐయూ జేఈ చల్లా వీరారెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా రహదారి అభివృద్ధికి నిధుల మంజూరు కోసం నివేదిక పంపించామని, నిధులు రాగానే బాగు చేస్తామని తెలిపారు.

సంతరావూరు- నందిగుంటపాలెం మధ్య ఇలా..

పర్యాటక ప్రగతి మార్గం

బాపట్ల- పాండురంగాపురం రోడ్డు విస్తరణకు రూ.15.20 కోట్లు

బాపట్ల, న్యూస్‌టడే: జిల్లాలో పర్యాటక రంగాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. జాతీయ రహదారులు 216ఏ, 167ఏలను కలుపుతూ బాపట్ల- చీరాల మండలాల్లోని తీర ప్రాంతాన్ని రవాణా పరంగా అనుసంధానం చేసేందుకు ముందడుగు పడింది. బాపట్ల- పాండురంగాపురం ఆర్‌అండ్‌బీ రోడ్డు విస్తరణకు రూ.15.20 కోట్లు మంజూరు చేస్తూ ఆర్‌అండ్‌బీ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు జీవో జారీ చేశారు. ప్రస్తుతం ఒక వరుసగా ఉన్న రహదారిని రెండు వరుసలుగా విస్తరించనున్నారు. త్వరలో టెండర్ పిలిచి పనులు ప్రారంభించనున్నారు. సీఎం చంద్రబాబు, ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి జనార్దన్‌రెడ్డిని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పలుమార్లు కలిసి పర్యాటక ప్రగతి కోసం రోడ్డు విస్తరణ ఆవశ్యకతను వివరించారు. ఆయన కృషి ఫలించి నిధులు కేటాయించి అనుమతులు మంజూరు చేశారు.

రెండు వరుసలుగా..

బాపట్ల పట్టణ శివారున 216ఏ బైపాస్ నుంచి మరుప్రోలువారిపాలెం, పాండురంగాపురం, అడవి పల్లెపాలెం మీదుగా వాడరేవు వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డు చిన్నదిగా ఉంది. వాడరేవు-పిడుగురాళ్ల 167ఏ ఎన్‌హెచ్ 98 శాతం పూర్తయ్యింది. రెండు ఎన్‌హెచ్‌లను అనుసంధానిస్తే హైదరాబాద్, అమరావతి, విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుంచి పర్యాటకులు వేగంగా తీరానికి చేరుకుంటారు. సూర్యలంక- పాండురంగాపురం- కృపానగర్-వాడరేవు బీచ్ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే నరేంద్రవర్మ ఏడాది కిందట ప్రభుత్వానికి ప్రతిపాదించారు. దీనిలో భాగంగా ఈపూరుపాలెం స్ట్రయిట్‌కట్ కాలువపై రూ.11 కోట్లతో త్వరలో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. బాపట్ల నుంచి పాండురంగాపురం వరకు 8 కి.మీ. రెండు వరుసలుగా రహదారి విస్తరణ పూర్తయితే రవాణా సులభతరమవుతుంది.

పర్యాటక హబ్‌గా అభివృద్ధి: ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్లను పర్యాటక హబ్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. సూర్యలంకలో రూ.97.52 కోట్లతో బీచ్ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. జిల్లా కేంద్రం బాపట్ల నుంచి పాండురంగాపురానికి రోడ్డు విస్తరణ ఆవశ్యతను తెలియజేయగానే సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేశారు. రానున్న రెండు, మూడేళ్లలో కొత్త ప్రాజెక్టులతో ఈ ప్రాంత పర్యాటక ముఖచిత్రం మారిపోనుంది.

తీరం.. ఎంత భద్రం?

- కానరాని యంత్రాంగం రక్షణ చర్యలు
- సునామీ సంభవించి నేటికి 21 ఏళ్లు

బాపట్ల, న్యూస్‌టుడే

జిల్లాలో 74 కిలోమీటర్ల తీర ప్రాంతం సునామీ ముప్పును ఎదుర్కొంటోంది. సునామీ వచ్చి 21 ఏళ్లు గడిచింది. మరోసారి అలాంటి విపత్తు సంభవిస్తే సమర్థంగా ఎదుర్కోవడానికి యంత్రాంగంలో పూర్తిస్థాయి సన్నద్ధత కనిపించడం లేదు. 2004 డిసెంబరు 26న రాకాసి అలలు విరుచుకుపడి పెను విధ్వంసాన్ని సృష్టించాయి. వేటపాలెం మండలం పొట్టిసుబ్బయ్యపాలెం, రామాపురంలో 12 మంది మృత్యువాత పడ్డారు. వేట పడవలు, వలలు కొట్టుకుపోయి మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారు. వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

● బాపట్ల, కర్లపాలెం, నిజాంపట్నం, నగరం, రేపల్లె, చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల్లో 42 గ్రామాలు తుపాన్లు, సునామీ వంటి ప్రకృతి విపత్తులకు ప్రభావితమవుతుంటాయి. ఇవి సముద్ర తీరం నుంచి అయిదు కి.మీ.లోపే ఉన్నందున విపత్తు వేళ ఆయా ప్రాంతవాసులకి తుపాను రక్షిత భవనాల్లో పునరావాసం కల్పిస్తుంటారు. అయితే సరైన నిర్వహణ లేనందున రక్షిత భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఎనభై శాతం భవనాలు వినియోగించడానికి వీలు లేకుండా ఉన్నాయి. సూర్యలంకలో రూ. రెండున్నర కోట్లతో నిర్మించిన తుపాను రక్షిత భవనం నిరుపయోగంగా మారి దెబ్బతింటోంది.

దానవాయిపేటలో సముద్రానికి సమీపంలో పూరి గుడిసెలు

ప్రమాదకరంగా నివాసాలు.. బాపట్ల మండలం దానవాయిపేటలో సముద్రానికి వంద, రెండు వందల మీటర్ల దూరంలోని పూరిగుడిసెల్లో మత్స్యకారులు ప్రమాదకర పరిస్థితుల్లో నివాసం ఉంటున్నారు. వీరిలో కొందరికి దూరంగా పక్కా గృహాలు నిర్మించినా చేపల వేట కోసమని అక్కడే ఉంటున్నారు. విపత్తు ప్రభావం తీవ్రంగా ఉండే తీర గ్రామాల్లో ప్రజలందరికీ పక్కాగృహాలు నిర్మించాల్సి ఉంది. తీరానికి ఐదు వందల మీటర్ల దూరంలో నివాస గృహాలు లేకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

● మడ అడవులు తుపాన్ల సమయంలో రక్షణ కవచాలుగా తీర ప్రాంతాల్ని కాపాడుతున్నాయి. చినగంజాం మండలం.., బాపట్ల మండలం సూర్యలంక నుంచి రేపల్లె మండలం లంకెవానిదిబ్బ వరకు ఇవి విస్తరించి ఉన్నాయి. 1977 దివిసీమ ఉప్పెన సమయంలో, 2004 సునామీ సమయంలో పెనుగాలులు, అలల తాకిడి ప్రభావాన్ని ఇవి తగ్గించి తీరాన్ని కాపాడాయి. మూడు దశాబ్దాల క్రితం ఎనిమిది వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న మడ అడవులు క్రమేణా తగ్గిపోతున్నాయి. కొందరు స్వార్థపరులు వీటిని నరికివేసి చెరువులుగా మార్చివేశారు. గతంలో తీరంలోని ఎత్తైన ఇసుకగుట్టలు అలల ఉధృతి, పెనుగాలుల తీవ్రతను తగ్గించేవి. అక్రమ తవ్వకాల కారణంగా ఆ గుట్టలు కరిగిపోయాయి.

● విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు తీరంలో ఏర్పాట్లు కనిపించడం లేదు. తుపాన్లపై ప్రజలను అప్రమత్తం చేయడానికి సమయం ఉంటుంది. కానీ సునామీ కొద్ది గంటల్లోనే దూసుకొస్తుంది. వేగంగా ముప్పును గుర్తించి ప్రజల్ని అప్రమత్తం చేసేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి హెచ్చరికల వ్యవస్థల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచించి విపత్తు నివారణ చర్యలు రూపొందించాలని నిపుణులు సూచిస్తున్నారు. వసతులు మెరుగుపరిచి.. విపత్తుల నుంచి తీర గ్రామాలను రక్షించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పక్కాగా అమలు చేయాలని.. లేదంటే తీవ్ర నష్టాలను చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

హోటళ్లలో జీఎస్టీ అధికారుల తనిఖీలు

గుంటూరు: పన్నుల ఎగవేతదారులను గుర్తించేందుకు జీఎస్టీ అధికారులు రంగంలోకి దిగారు. ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా హోటళ్లలో తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా గుంటూరులోనూ రెండు రోజుల కిందట తనిఖీలు చేసిన అధికారులు పలు ఆసక్తికర విషయాలను గుర్తించారు. కొందరు హోటళ్ల నిర్వాహకులు జొమాటో.. స్విగ్గీ తదితర సంస్థల ద్వారా డెలివరీ చేసిన అమ్మకాలను లెక్కల్లో చూపించి.. నగదు కౌంటర్లలోని లావాదేవీలను చూపకుండా పన్నుల ఎగవేతకు పాల్పడినట్టు వెల్లడైంది. దీంతో హోటళ్ల నిర్వాహకులు గతంలో ఆదాయపు పన్ను, వాణిజ్య పన్నుల శాఖలకు దాఖలు చేసిన రిటర్న్స్ వివరాలను అధికారులు పరిశీలించారు. గుంటూరు 1, 2 డివిజన్ల పరిధిలోని మొత్తం 12 హోటళ్ల నుంచి కంప్యూటర్ల హార్డ్ డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నారు. తేడాలున్నవారిని గుర్తించి జీఎస్టీతో పాటు అపరాధ రుసుము వసూలు చేస్తామని జీఎస్టీ అధికారులు తెలిపారు.

ఎరువు.. బరువు

- పెరిగిన ధరలు
- రబీ పంటల సాగుపై ప్రభావం

బాపట్ల, న్యూస్‌టుడే

రబీలో పంటలు సాగు చేస్తున్న అన్నదాతలపై ఎరువుల ధరల పెరుగుదల ప్రభావం పడనుంది. బస్తాకు రూ.100 నుంచి రూ.150 వరకు పెరగడంతో జిల్లాలోని రైతులు రూ. కోట్ల భారం మోయాల్సి వస్తోంది. ముడి సరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి రావడం, అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరగడం దీనికి కారణమని వ్యాపారులు చెబుతున్నారు. యూరియా, డీఏపీ ధరల్లో మార్పు లేకున్నా.. మిగిలిన ఎరువుల ధరలు పెరిగాయి.

జిల్లాలో రబీ సీజన్లో 80 వేల హెక్టార్లలో వివిధ పంటలు, ఏడు వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. రైతులు వరి, మొక్కజొన్న, అపరాలు, శనగ, మిర్చి, వేరుశనగ, పచ్చిమిర్చి, కూరగాయలు, ఆకుకూరలు, పూలు, పండ్ల తోటలు వేశారు. ఆయా పంటలకు ఎరువుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఎకరానికి ఆరు నుంచి 10 బస్తాల వరకు ఎరువులు వేయాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. ఇందులో యూరియా 30 శాతం, పొటాష్, సూపర్ ఫాస్ఫేట్, మిశ్రమ ఎరువులు 70 శాతం వినియోగిస్తారు. మిశ్రమ ఎరువుల్లో పొటాష్, ఫాస్పరస్ వంటివి ఎక్కువగా ఉంటాయి. దేశీయంగా వీటి లభ్యత లేక ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు. వీటి ధరలు బాగా పెరగడంతో అన్ని రకాల ఎరువులపై ప్రభావం పడుతోంది.

వ్యాపారులు ఎమ్మార్పీకే ఎరువులు విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌ఛార్జి డీఏవో అన్నపూర్ణ అన్నారు. ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ధరల పెరుగుదల ఇలా (రూపాయల్లో)..

ఎరువు	ఖరీఫ్‌లో	ప్రస్తుతం
పొటాష్	1700	1800
10:26:26	1720	1950
28:28:0	1800	1900
14:35:14	1800	1950
20:20:0.13	1350	1450
15:15:15 16:16:16	1450	1600

రైల్వేలో... సౌర వెలుగులు

స్టేషన్ల వారీగా విస్తరణకు కసరత్తు

ఈనాడు - అమరావతి

సంప్రదాయ ఇంధన వనరులైన సౌర, పవన విద్యుత్తు ఉత్పత్తిని పెంచుకునే దిశగా రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. ఎల్ఈడీ దీపాల వినియోగం ద్వారా బిల్లుల భారం తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే అన్ని రైల్వే డివిజన్లకు సమాచారం అందగా.. గుంటూరు రైల్వే డివిజన్ అధికారులు ఆ దిశగా దృష్టి పెట్టారు. ప్రధాన రైల్వేస్టేషన్లు, జంక్షన్ల వద్ద భవనాలు, ప్లాట్‌ఫామ్‌ల పైకప్పుపై విరివిగా సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేస్తున్నారు. వీటిని దశలవారీగా విస్తరించనున్నారు.

గుంటూరు రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సౌర విద్యుదుత్పత్తి ప్లాంటు

గుంటూరు రైల్వేస్టేషన్‌లో... ● 500 కేడబ్ల్యూపీ ఆన్-గ్రిడ్ సౌర విద్యుత్తు ప్లాంటును ఇటీవల డీఆర్ఎం సుధేష్ణసేన్ ప్రారంభించారు. ● ఇది ఏడాదికి సుమారు 8.10 లక్షల యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. తద్వారా ఏటా ఆదా అయ్యే మొత్తం సుమారు రూ.61.96 లక్షలు. ● నెలవారీ ఖర్చులో సుమారు 45% తగ్గుతుందని భావిస్తున్నారు. ● దీనిద్వారా ఏడాదికి సుమారు 4,882 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని, ఏటా 2.19 లక్షల చెట్లను పెంచినంత ప్రయోజనమని చెబుతున్నారు. ● ఈ స్టేషన్‌ను పూర్తిగా ఎనర్జీ న్యూట్రల్ చేసే క్రమంలో అదనంగా మరో 600 కేడబ్ల్యూపీ సౌర విద్యుత్తు ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటుకు ప్రతిపాదించారు. ● రేపల్లె, తెనాలి సహా పల్నాడు జిల్లాలోని అనేక స్టేషన్లలో విస్తరించనున్నారు.

గుంటూరు రైల్వే డివిజన్ ఏర్పాటు: 2003
దీని పరిధిలోని స్టేషన్లు: 30కుపైగానే
నిత్యం రాకపోకలు సాగించే రైళ్లు: 90+

ఎల్ఈడీ దీపాల వాడకం.. అన్ని స్టేషన్లలోనూ ఎక్కువ మొత్తంలో విద్యుత్తును వినియోగించుకునే దీపాలకు స్వస్తి పలికి.. ఎల్ఈడీ లైట్లను వాడుతున్నారు. కార్యాలయాలు, రైల్వేస్టేషన్లు, ప్లాట్‌ఫామ్స్, కోచెస్‌లో ఇలా అన్నిచోట్లా ఈ మార్పులు చేస్తున్నారు.

మూత రంగులో నీటి గుట్టు

నరసరావుపేట, న్యూస్‌టుడే

మంచినీటి కోసం గతంలో చెరువులు, బావులు, బోర్లపై ఆధారపడేవాళ్లం. ఇప్పుడు మార్కెట్లో ఎక్కడ చూసినా నీళ్ల డబ్బాలు, సీసాలే కనిపిస్తున్నాయి. ఇంటికే డబ్బాలు వచ్చేస్తున్నాయి. శుభ కార్యాలు, పండగల్లో డబ్బానీళ్లు పెట్టడం ఫ్యాషన్‌గా మారింది. ప్రయాణాలు, ఇతర సందర్భాల్లోనూ డబ్బా నీళ్లపైనే ఆధారపడుతున్నాం. ఇలా జిల్లాలో రోజూ నీళ్ల వ్యాపారం రూ.కోట్లలో ఉంటోంది. అయితే నీటి గుట్టు.. మూత రంగులో ఉందనే విషయం చాలామందికి తెలియదు. మనం కొనే సీసాల మూతలు వివిధ రంగుల్లో కనిపిస్తుంటాయి. ఆ మూతల రంగు అర్థం తెలుసుకుని తాగితే ఆరోగ్యానికి మంచిది.

రంగు ప్రత్యేకత, ప్రయోజనాలు ఇలా..

నీలం: సహజ మినరల్స్ ఉన్న వనరుల నుంచి తీసుకొచ్చిన నీరు. ఆరోగ్యానికి ఈ నీరు మంచిదిగా పరిగణిస్తారు. జిల్లాలో ఈ రంగు మూత ఉన్న నీటి వాడకం ఎక్కువ. **నలుపు:** ఆల్కలైన్ నీరు. ఇందులో ఎక్కువ మినరల్స్ ఉంటాయి. ఇవి ఖరీదెక్కువ. కిడ్నీ, మూత్రపిండాల సమస్యలున్నవారు వైద్యుల సిఫార్సుతో వీటిని తాగాల్సి ఉంటుంది. **ఆకుపచ్చ:** ఫ్లేవర్ నీరు ఉందని అర్థం. రుచి కోసం ఈ నీటిని తాగుతారు. ఇది కూడా సురక్షిత నీరే. **పసుపు:** విటమిన్లు, ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉన్న ఈ జలం శరీరానికి శక్తిని ఇస్తుంది. **తెలుపు:** ఆర్వో ప్లాంటు ద్వారా ఫిల్టర్ చేసిన ఈ నీటిలో ఖనిజాలు తక్కువగా ఉంటాయి.

లేత గులాబీ వర్ణుడు.. వామనరూపుడు

ప్రత్యేకాలంకరణలో స్వామి

చెరుకూరు (పర్చూరు), న్యూస్‌టుడే: శ్రీమహావిష్ణువు అవతారాల్లో వామన అవతారానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. గొప్ప దానశీలి బలిచక్రవర్తిని పాతాళానికి తొక్కిన గాథను పురాణాల్లో వినే ఉంటాం. స్వయంగా ఆ గాథను తెలియజేసేలా ఆ వామన రూపంతో ఆ మహావిష్ణువు కొలువై, లేత గులాబీ వర్ణంతో శ్రీ త్రివిక్రమస్వామిగా అవతరించిన స్వయంభూ ఆలయం ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఒకే ఒక్కటి జిల్లాలోని పర్చూరు మండలం చెరుకూరులో ఉంది. ఇక్కడ స్వామివారు 9.30 అడుగుల ఎత్తున నాలుగున్నర అడుగుల వెడల్పుతో మూడు పాదాలతో ఏకశిలపై దర్శనమిస్తారు. ఈ శిలపై ఎందరో దేవతామూర్తులు, గురువులు కొలువై ఉన్నారు. ఆలయంలో స్వామి వారి గర్భ గుడి వెలుపల రామాయణం, భాగవతంలోని ముఖ్యఘట్టాల శిల్పాలు చెక్కారు. గర్భాలయాన్ని పూర్తిగా రాళ్లతో నిర్మించారు. నిత్యం వైఖానస ఆగమనం ప్రకారం పూజలు చేయడంతో పాటు వామన జయంతి, వైకుంఠ ఏకాదశి, శ్రీరామనవమి, ధనుర్మాస పూజలను రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిపిస్తోంది.

నేడు ప్రత్యేక పీజీఆర్ఎస్

బాపట్ల: విభిన్న ప్రతిభావంతులు, ఎస్టీల సమస్యలపై కలెక్టరేట్లో శుక్రవారం ప్రత్యేక పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. సమస్యలపై అర్జీలు అందజేసే విధానంలో సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

JAYABHERI AUTOMOTIVES PVT. LTD. MARUTI SUZUKI ARENA
WALK-IN-INTERVIEW
WE ARE HIRING FOR THE BELOW DESIGNATIONS:
❖RELATIONSHIP MANAGERS: Minimum 01 yrs experience in Automobile Sales. Qualification: Any Graduate
❖TECHNICIANS: Minimum 01 yrs experience. Qualification: ITI Motor Mechanic or Diesel Mechanic
Walk in interview on 26th & 27th Dec 2025
LOCATION: Gorantla, Near Hossana Mandir, Opp: Canara Bank, Amaravathi Road, Guntur- 522034. Email: hrhead-ap@jayabheriauto.com
Contact: 8008333229, 8977796685

బడ్జెట్ రూపకల్పన ఎలా?

నిధులు విడుదలలో జాప్యంతో ఇబ్బందులు

వివరం	2025-26 అంచనా బడ్జెట్	ఉమ్మడి జిల్లాపరిషత్తు బడ్జెట్
ఆదాయం	రూ.643,80,68,000	రూ.71,11,57,000
వ్యయం	రూ.640,74,13,000	రూ.69,10,87,000
మిగులు	రూ.3,06,55,000	రూ.2,00,70,000

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు 2026-27 అంచనా బడ్జెట్‌తో పాటు 2025-26 సవరణ బడ్జెట్ రూపొందించడంలో జడ్పీ అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. డిసెంబరు నెలాఖరులో జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించి వీటిని ఆమోదింపజేయాలని పాలకవర్గం, అధికారులు భావించినా లెక్కలు తేలకపోవడంతో నిర్ణయం తీసుకోలేదు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు వస్తాయని భావించి అంచనాలు రూపొందించారు. అయితే 15వ ఆర్థిక సంఘం నిధులు జడ్పీకి 10 శాతం తగ్గించడంతో అంచనాలకు, వాస్తవానికి తేడా కనిపిస్తోంది. 2026-27 బడ్జెట్ రూపొందించే విషయంలో ఇదే సమస్యగా మారింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విడుదలైన నిధులు ఆధారంగా వచ్చే ఏడాది బడ్జెట్‌లో అంచనా వేసి నిధులను చూపుతారు.

ఆదాయ వనరులు తగ్గిపోయి..

2025-26లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.30 కోట్లు వస్తాయని అంచనా వేయగా.. కోత పడింది. ఇసుక సీనరేజి నిధులు విడుదల చేయకపోవడంతో జడ్పీకి ప్రధాన ఆదాయ వనరు లేకుండా పోయింది. ● 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించేందుకు రెండుసార్లు జడ్పీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినా వైకాపా జడ్పీటీసీ సభ్యులు గైర్హాజరుతో ఆమోదించలేదు. దీంతో ఛైర్‌పర్సన్ సూచనతో సీఈవో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించగా.. ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో ఇబ్బందులు తొలిగాయి. ● 2026-27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను రూపొందించడంలోనే అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ప్రతిపాదించిన పనులు ఆమోదించనందుకు నిరసనగా జడ్పీ స్థాయీ సంఘ సమావేశాల్లో ఒకటో కమిటీ సభ్యులు డిసెంట్ నోటీస్ ఇవ్వడంతో ముందస్తుగా ఆమోదించిన పనుల విషయంలో గందరగోళం నెలకొంది. నిబంధనల ప్రకారం జడ్పీ సర్వసభ్య సమావేశంలో డిసెంట్ నోటీస్‌ను అజెండాలో చేర్చి మెజారిటీ సభ్యులు తిరస్కరిస్తేనే బిల్లుల చెల్లింపులకు వీలవుతుంది. సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలంటే 15 రోజుల ముందు సభ్యులకు అజెండా నోటీసులు ఇవ్వాలి. ఈ ఏడాది మరో 10 రోజులే ఉండడంతో 2026, జనవరిలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు.

శ్రద్ధాంజలి
మా ఇంటి ఇలవేల్పు, వైద్యురాలిగా ఎంతో మందికి ఎనలేని సేవలందించిన డా॥ వీరగంధం సువర్ణ పద్మావతి గారు ది.24-12-2025 బుధవారం స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భర్త: డా॥ వీరగంధం వెంకట సుబ్బారావు
కుమారుడు - కోడలు: డా॥ VSV. రమేష్ - డా॥ సుమన్.PV
మనుమరాళ్లు, మనుమడు: V.శృతి, V.ప్రీతి, V.కృష్ణ
కుమార్తె - అల్లుడు: డా॥ YS.లక్ష్మి - డా॥ Y.శ్రీనివాస్
మనుమడు: Y.విజయ్-డా॥ Y.విద్య
మనుమరాలు: డా॥ స్వాతి - మాధ్యూ
ముని మనుమలు, ముని మనుమరాలు: Y.రిషిక్షిత్, Y.మీరాపార్వతి, జోసెఫ్ రిచ్, క్రిష్టఫర్ నిఖిల్

కీ॥శే॥ శ్రీమతి డా॥ వీరగంధం సువర్ణ పద్మావతి గారు
పద్మావతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు.
జననం : 01-07-1937 మరణం : 24-12-2025
అంతిమయాత్ర
ది.27-12-2025 శనివారం
మధ్యాహ్నం 01 గం.లకు గుంటూరు, కొత్తపేట, పెదపోస్టాఫీస్ ఎదురుగాగల మా స్వగృహము నుండి స్తంభాలగరువు మహాప్రస్థానమునకు బయలుదేరును. కావున తెలియజేయుచున్నాము.

(c) eenadu

అర్జీ ఇద్దాం.. రాయితీ ఇంజిన్లు పొందుదాం..

ముంతావారి సెంటర్, పేరాల (చీరాల అర్బన్), న్యూస్‌టుడే

మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచి ఆర్థికంగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం చేయూతనివ్వడానికి ముందుకొచ్చింది. దీనిలో భాగంగా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) అమలుకు శ్రీకారం చుట్టింది. గంగపుత్రులకు రాయితీపై వేట సామగ్రి అందజేస్తోంది. ఇప్పటికే అనేక మంది దీన్ని సద్వినియోగం చేసుకోగా మరింత మంది అర్హులకు అందజేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు. వైకాపా పాలనలో రాయితీపై మత్స్యకారులకు ఇంజిను, వలలు, తెప్పలు అందించే పథకాన్ని అటకెక్కించింది. ఆ సమయంలో పీఎంఎంఎస్‌వై ఉన్నా ఇంజిన్, తెప్ప, వల కలిపి ఒకే యూనిట్ కింద ఇచ్చేవారు. దీంతో చాలామంది వీటిని తీసుకోవడానికి ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వీటిని వేర్వేరుగా ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడటంతో అర్హులైన వారి నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

వేటకు వెళుతున్న మత్స్యకారులు

జిల్లాలో	
తీరప్రాంతం:	74 కిలోమీటర్లు
తీర ప్రాంత మండలాలు:	8
మత్స్యకార గ్రామాలు:	63
నమోదైన బోట్ల సంఖ్య:	2852

రాయితీ ఇలా.. రాయితీపై వేట పరికరాలు పొందాలంటే విధిగా సొంత బోటుతో పాటు లైసెన్సు ఉండాలి. ఒక్కో ఇంజిన్ ఖరీదు రూ.83,300 ఉంది. ఇందులో రాయితీ 40 శాతం అంటే రూ.33,200 పోను మిగిలిన మొత్తాన్ని డీడీ రూపంలో మత్స్యకారుడు తన వాటా కింద అందజేయాలి.

ఆరు దరఖాస్తులు: ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. - **శ్రీనివాస్ నాయక్, జిల్లా మత్స్యశాఖాధికారి, బాపట్ల**

మహిళల కబడ్డీ విజేత విశాఖపట్నం

ఫైనల్‌లో తలపడుతున్న ప్రకాశం-విశాఖపట్నం జట్లు

విజేతకు బహుమతి ప్రదానం చేస్తున్న నేతలు

కొండమంజులూరు (జె.పంగులూరు), న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో కొండమంజులూరు వేదికగా మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి మహిళ కబడ్డీ పోటీల్లో విశాఖపట్నం జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్స్‌లో ప్రకాశం, విశాఖపట్నం జట్లు తలపడగా ప్రకాశం ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. తృతీయ స్థానంలో చిత్తూరు, విజయనగరం జట్లు సంయుక్తంగా నిలిచాయి. పోటీలకు న్యాయనిర్ణేతలుగా పుల్లయ్య, వెంకయ్య, సురేష్‌బాబు వ్యవహరించగా వ్యాఖ్యాతగా సందిపోగు శరత్ వ్యవహరించారు. విజేతలకు గ్రామ పెద్ద చింతల సహదేవుడు, తెదేపా మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బహుమతులు అందజేశారు. బత్తుల వెంకట్రావు, బొబ్బ వెంకటేశ్వర్లు, బొప్పూడి రాజేష్, సందిపోగు శరత్, కొలకలూరి సుబ్బయ్య, కుక్కపల్లి ఏడుకొండలు, రావూరి రమేష్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధురాలు అరుంధతీదేవి కన్నుమూత

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధురాలు, శతాధిక వృద్ధురాలు ముప్పాళ్ల అరుంధతీదేవి (101) స్థానిక పలకలూరు రోడ్డులోని సత్య మౌంట్‌ఎడ్జ్ అపార్ట్‌మెంట్స్‌లో గురువారం తెల్లవారుజామున కన్నుమూశారు. గుంటూరుకు చెందిన అరుంధతీదేవి.. గాంధీ మహాత్ముడి పిలుపు మేరకు చిన్నతనంలోనే ఉద్యమానికి ఆకర్షితులయ్యారు. అనంతరం స్వాతంత్ర్య పోరాటంలో ఆమె విరివిగా పాల్గొన్నారు.

గోంగూర సాగుతో జీవనోపాధి

న్యూస్‌టుడే, చినగంజాం, వేటపాలెం

చినగంజాం, వేటపాలెం మండలాల్లోని ఇసుక భూముల్లో విస్తారంగా గోంగూర సాగు చేస్తున్నారు. ఏడాది పొడవునా రెండు మండలాల్లో సుమారు 40 ఎకరాల్లో వందలాది మంది చిన్నచిన్న కమతాల్లో సాగు చేస్తుంటారు. చినగంజాం మండలంలోని పూలవారిపాలెం, కడవకుదురు, రాజుబంగారుపాలెం, కొత్తపాలెం, మున్నంవారిపాలెం, మూలగానివారిపాలెం, మోటుపల్లి, వేటపాలెం మండలంలోని కొత్తరెడ్డిపాలెం తదితర గ్రామాల్లో ఇది ఎక్కువ. సెంటు భూమిలో కిలో విత్తనాలు రూ.150, దుక్కి, ఎరువు ఇతర ఖర్చులు రూ.200 కలిపి రూ.350 అవుతుంది. సెంటు విస్తీర్ణంలో 300 కట్టలు పీకుతారు. ఒక కట్ట సరాసరిన మూడు రూపాయల వంతున రూ.900 ఆదాయం వస్తుంది. అన్ని ఖర్చులుపోగా రూ.550 ఆదాయం మిగులుతుంది. రెండు మండలాల నుంచి ఒక్క ఏటా మార్కెట్‌కు రోజుకు సుమారు ఐదు వేల గోంగూర కట్టలు ఎగుమతి అవుతాయని రైతులు తెలిపారు. శనివారం రోజున పది వేల కట్టలు ఎగుమతి జరుగుతుంటాయి. అలాగే చీరాల, ఒంగోలు తదితర పట్టణాల్లోని మార్కెట్లకు తీసుకెళ్లి అమ్ముతారు. వీటితో పాటు ఇంటింటికి తిరిగి మహిళలు నెత్తిమీద తట్టల్లో పెట్టుకుని విక్రయిస్తుంటారు. వీరు కట్ట రూ.5కు అమ్ముతుంటారని రైతులు తెలిపారు. ఇలా చాలా మంది మహిళలు జీవనోపాధి పొందుతున్నారు.

గోంగూర తోటపై నీరు కొడుతున్న రైతు కోటేశ్వరరావు

ప్రస్తుతం ధర తక్కువ.. నా పేరు **యు.కోటేశ్వరరావు.** మాది చింతగుంపల. పూలవారిపాలెంలోని సొంత భూమి ఉంది. విద్యుత్తు మోటారు కింద అరెకరం భూమిలో గోంగూర సాగు చేశాను. ప్రస్తుతం తక్కువ ధర ఉంది. ఒక కట్ట మూడు రూపాయలు నడుస్తోంది. అన్ని ఖర్చులుపోగా ఆదాయం బాగానే వస్తుంది. చాలా మంది గోంగూర సాగుతో జీవనోపాధి పొందుతున్నారు.

బొప్పాయికి ప్రభుత్వ తోడ్పాటు

కొమ్మాలపాడు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: బొప్పాయి సాగుకు ప్రభుత్వం తోడ్పాటు ఇస్తోంది. బాపట్ల జిల్లాలో 535 ఎకరాలు సాగు కాగా అందులో సింహభాగం సంతమాగులూరు మండలంలో 335 ఎకరాల్లో సాగైంది. బల్లికురవలో 85, మార్టూరులో 28 ఎకరాలు ఈ ఏడాది సాగైంది. రైతులకు ప్రోత్సాహకం మంజూరుచేయడంతో, సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు హెక్టారుకు సాధారణ సాగు విధానంలోనైతే రూ.18 వేలు, మల్చింగ్ విధానంలోనైతే రూ.20 వేల వంతున ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నట్లు మార్టూరు ఉద్యాన అధికారి బి.హనుమంత్‌నాయక్ తెలిపారు. ఈ ఏడాది బల్లికురవ మండలంలో సాగు చేసిన బొప్పాయి రైతులకు సర్కారు ఆర్థిక తోడ్పాటు అందించినట్లు చెప్పారు. 90 రోజుల్లో పంట చేతికొస్తోందని, ఎకరానికి 30 నుంచి 40 టన్నుల కాయ దిగుబడి వస్తుందని ఆయన చెప్పారు. ఉద్యాన శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలతో అనుకూలమైన నేలల ఎంపిక, యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక లాభాలు గడించవచ్చని సూచించారు. నాణ్యమైన బొప్పాయి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే అవకాశం ఉండటం వల్ల టన్ను ధర రూ.50 వేల నుంచి రూ.1.20 లక్షల వరకు దక్కే అవకాశముందని తెలిపారు. రైతులు బొప్పాయి సాగు విస్తరణ పెంచేందుకు ఉపక్రమించాలని ఆయన సూచించారు.

బొప్పాయి తోటను పరిశీలిస్తున్న ఉద్యాన శాస్త్రవేత్తలు

రైతు ప్రశ్న - నిపుణుల జవాబు

? వరిలో ఆకుముడత తెగులు వస్తే ఏమందు పిచికారీ చేయాలి. - జనార్దన్, జంగమహేశ్వరపురం

✔ ఎకరానికి అసిఫేటు క్లోరిపైరిఫాస్ పిచికారీ చేయాలి.

? శనగ పంటలో కొమ్మలపై గోధుమ రంగు మచ్చలు కనిపిస్తున్నాయి. నివారణకు ఏం వాడాలి. - సాంబయ్య, గురజాల

✔ ఎకరానికి హెక్సాకొనజోల్ 400 మిల్లీ లీటర్లు లేదా ప్రోపికొనజోల్ 200 మి.లీ పిచికారీ చేయడంతో తెగులు నివారించే అవకాశం ఉంది.



శ్రీకృష్ణదేవరాయలు, ఏడీఏ, పిడుగురాళ్ల

? బీర పంటలో బూడిద తెగులు ఆశించడంతో పూత, పిందె రాలిపోతున్నాయి. ఎలా నివారించాలి. - శ్రీను, గురజాల

✔ బీర పంటలో బూడిద తెగులు నివారణకు హైక్సాకొనజోల్ 5శాతం, హైడ్రోపోలిస్ 0.4మి.లీ, క్లోరోథలోనిల్ 40 శాతం లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- గురజాల గ్రామీణం, న్యూస్‌టుడే

వరిలో ప్రధాన పోషకం నత్రజని

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వరి సాగుకు నత్రజని ప్రధాన పోషకమని, నత్రజని ధాతువు మొక్కలు పెరిగేందుకు, దుబ్బులు కట్టేందుకు గింజల్లో మాంసకృత్తుల వృద్ధికి ఉపయోగపడుతుందని వినుకొండ మండల వ్యవసాయాధికారి వరలక్ష్మి తెలిపారు. వరిలో నత్రజని లోపం, ఎదురయ్యే సమస్యలు, ఎరువు వాడకం గురించి వివరించారు. నత్రజని లోపిస్తే మొక్క ఎదుగుదల తగ్గి పసుపు పచ్చగా మారి ఆకులు ఎండిపోతాయి. ఎక్కువైతే పైరు ఏపుగా పెరిగి, ఆకులు నీలి రంగుతో కూడిన ముదురు ఆకుపచ్చ రంగు కలిగి ఉంటాయి. దీంతో పంట ఆలస్యంగా కోతకు వస్తుంది. రోగనిరోధక శక్తి తగ్గి పురుగులు, తెగుళ్ల ఆశిస్తాయి. సేంద్రియ ఎరువుల రూపంలో 50 శాతం, మిగిలినది రసాయన ఎరువుల రూపంలో పంటకు అందించాలి. సార్వాలో ఎకరాకు 24-36 కిలోల నత్రజని ఇచ్చే ఎరువు వేయడం ద్వారా ఆశించిన దిగుబడి పొందవచ్చు. ఈ ఎరువును పైరు కీలక దశలోనే వేయాలి. వేయాల్సిన మొత్తాన్ని మూడు భాగాలుగా విడదీసుకుని మొదటి భాగం ఆఖరి దమ్ము లేదా నాటే సమయంలో, మరో భాగం పిలక తొడిగి దుబ్బు చేసే సందర్భంలో, మిగిలిన వంతు అంకురం ఏర్పడిన దశలో వేయాలి. దీనివల్ల బాగా దుబ్బులు కట్టి వెన్నుల సంఖ్య, గింజల సంఖ్య పెరిగి దిగుబడులు బాగుంటాయని వివరించారు.

బహుళ పంటల సాగు.. ఆదాయం బాగు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

తెనాలి మండలం కొలకలూరుకు చెందిన అల్లంశెట్టి వెంకట నాగరాజు పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన వ్యవసాయాన్నే నమ్ముకున్నారు. సొంతంగా ఉన్న ఎకరంన్నర పొలానికి తోడు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని సేద్యం చేస్తున్నారు. రెండున్నర ఎకరాల మాగాణిలో వరి, మొక్కజొన్న, మిగిలిన మూడెకరాల మెట్టలో విభిన్న పంటలు వేస్తున్నారు. అరటి, పసుపు, కూరగాయలు, ఆకుకూరలకు తోడు ఏడాదిగా బంతిపూలు వేస్తున్నారు. వరి, మొక్కజొన్న, పసుపు, అరటి పంటలు దీర్ఘకాల ఆదాయ వనరుగా కౌలు చెల్లింపులు, ఇతర ఖర్చులకు ఉపయోగిస్తున్నారు. ఇక సుమారు 30 నుంచి 40 రోజుల్లో కోతకు వచ్చే పూలు, ఆకుకూరలు, కూరగాయలతో నిత్యం ఆదాయం పొందుతున్నారు. బహుళ పంటల ఆదాయం ఇటు కుటుంబం, అటు ప్రధాన పంటల ఖర్చులకు ఉపయోగపడుతుందని, ఏడాది మొత్తం మీద అన్ని ఖర్చులు పోను ఎకరానికి రూ.50 వేల వరకు మిగులుతుందని రైతు వెంకటనాగరాజు తెలిపారు.

దోస తోట

సమరానికి సై

ఈనాడు క్రికెట్ స్పోర్ట్స్ లీగ్ టోర్నమెంట్

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే

ఈనాడు ఆధ్వర్యంలో మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ మ్యాచ్‌లు ఒక్కరోజు విరామం అనంతరం శుక్రవారం జరగనున్నాయి. మొత్తం ఆరు మ్యాచ్‌ల్లో 12 కళాశాలల జట్లు తలపడనున్నాయి.

Aster Ramesh HOSPITALS

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT

TV Partner: ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

నేడు జరిగే మ్యాచ్‌లు.. **వేదిక: చలపతి హిల్‌వ్యూ స్టేడియం**

గ్రౌండ్-1: ★ **ఉదయం 8 గంటలకు** ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట)- హిందూ డిగ్రీ కళాశాల (గుంటూరు)
★ **ఉదయం 11 గంటలకు** సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల (చీరాల)- యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల (డోకిపర్రు)
★ **మధ్యాహ్నం 2 గంటలకు** చలపతి ఇంజినీరింగ్ కళాశాల (మోతడక)-కేబీఆర్ డిగ్రీ కళాశాల (నరసరావుపేట).

గ్రౌండ్-2: ★ **ఉదయం 8 గంటలకు** చిప్స్ కళాశాల (చౌడవరం)- ఎన్నారైటీ ఇంజినీరింగ్ కళాశాల (విశదల).
★ **ఉదయం 11 గంటలకు** ఆర్వీఆర్అండ్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల(చౌడవరం)-జేకేసీ డిగ్రీ కళాశాల (గుంటూరు).
★ **మధ్యాహ్నం 2 గంటలకు** ఎన్ఈసీ కళాశాల(నరసరావుపేట) -కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(దాసరిపాలెం).

ఉచిత విద్యుత్తు వరం.. ఇలా దరఖాస్తు చేసుకోండి

నాయీబ్రాహ్మణులకు 200 యూనిట్లు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం హామీ నిలబెట్టుకుంది. నాయీబ్రాహ్మణులకు నెలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు వినియోగిస్తే ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం జీవో ఇచ్చింది. ఇది గత నెల నుంచే అమల్లోకి వచ్చింది. చెట్టుకింద పెట్టుకున్న బడ్డీ దగ్గర నుంచి అద్దెకు తీసుకున్న దుకాణం వరకూ దేనికైనా ఉచిత విద్యుత్తు పొందవచ్చు. ఈ రాయితీ పొందడానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఏ పత్రాలు సమర్పించాలి, ఎవరికి ఇవ్వాలో తెలియక దళారులను ఆశ్రయించి చాలా మంది డబ్బులు పోగొట్టుకుంటున్నారు. అనుసరించాల్సిన విధానాలు తెలుసుకుందాం.. ★ లబ్ధిదారులు ముందుగా విద్యుత్తు శాఖ ఏఈకి దరఖాస్తు చేసుకున్నట్లు అభ్యర్థన లేఖ తయారు చేసుకోవాలి.★ కార్మిక శాఖ విడుదల చేసిన లైసెన్స్ దుకాణం ఎదుట లబ్ధిదారుడు నిలుచుని తీయించుకున్న ఫొటోతో విద్యుత్తు బిల్లు జిరాక్స్ పత్రం, తహసీల్దారు నుంచి పొందిన కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు జతచేయాలి. ★ దుకాణం అద్దెకు తీసుకున్నది అయితే షాపు యజమాని ఆధార్ కార్డు, అద్దె ఒప్పంద పత్రం తీసుకోవాలి. అద్దెకు తీసుకోకుండా రోడ్డు పక్కన బడ్డీలు పెట్టుకున్న వారు సొంతంగా అఫడవిట్ సమర్పించాలి. పూర్తి చేసిన దరఖాస్తును ఏఈకి అందజేయాలి. ఇక్కడి నుంచి పరిపాలనా అధికారి వద్దకు చేరుతుంది. ఆమోదం అనంతరం ఉచిత పథకం వర్తిస్తుంది.

నైపుణ్య పరిశీలనకు 450 మంది హాజరు

గుంటూరు, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే), హిందూ ధర్మప్రచార పరిషత్తు (హెచ్‌డీపీపీ) ఆధ్వర్యంలో గుంటూరు రాజాగారితోటలోని తితిదే కల్యాణమండపంలో అఖండ హరినామ సంకీర్తన భజన బృందాలకు నైపుణ్య పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి 30 బృందాలకు చెందిన 450 మంది హాజరయ్యారు. న్యాయనిర్ణేతల ఎదుట భజన బృందాల సభ్యులు శ్రీవారి సంకీర్తనాలపించారు. తితిదే, హెచ్‌డీపీపీ అధికారి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల సమన్వయ కర్త అమ్మడు, కల్యాణశ్రీరామ్‌లు కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

పొలాల్లో విద్యుత్తు టవర్లు నిర్మించొద్దు

గుత్తేదారు సంస్థ మేనేజరు సురేష్‌కుమార్‌తో మాట్లాడుతున్న రైతులు

అద్దంకి: పొలాల్లో విద్యుత్తు టవర్లు నిర్మించొద్దని దక్షిణ అద్దంకి రైతులు బీకేవీ(బెంగళూరు-కడప-విజయవాడ) రహదారి గుత్తేదారు సంస్థ మేనేజరుతో అన్నారు. గురువారం వేలమూరిపాడు సమీపంలో ఇది చోటు చేసుకుంది. పొదిలి నుంచి పర్చూరు వరకు ఉన్న భారీ విద్యుత్తు టవర్లు బీకేవీ రహదారి మధ్యలో నుంచి వెళుతున్నాయి. సుమారు 15 అడుగుల ఎత్తులో రహదారి నిర్మించారు. దీనివల్ల భారీ వాహనాలు ప్రయాణించినపుడు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రమాదం లేకపోలేదు. ఈ నేపథ్యంలో టవర్లను పొలాల్లో నుంచి ఏర్పాటు చేయాలని భావించారు. ఆమేరకు రైతులతో మాట్లాడాలని గుత్తేదారు యాజమాన్య సంస్థ ప్రతినిధులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మేనేజరు సురేష్‌కుమార్‌తో కర్షకులు మాట్లాడారు. అవసరమైతే టవర్ల ఎత్తు పెంచుకోవాలని, తమ పొలాల్లో నుంచి తీగలు వెళితే పంటలు పండించడం సాధ్యం కాదన్నారు. సుబాబుల్, జామాయిల్ వంటి చెట్లను తీగల కింద బతికించలేమన్నారు. తద్వారా నష్టపోతామన్నారు. నర్రావారిపాలేనికి చెందిన నర్రా శ్రీనివాసరావు, రావిపాటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ పురుషుల తుది జట్టు ఎంపిక

చినగంజాం: చినగంజాం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం జిల్లా కబడ్డీ పురుషుల తుది జట్టును ఎంపిక చేసినట్లు కబడ్డీ సంఘం జిల్లా కార్యదర్శి మంతెన సుబ్బరాజు తెలిపారు. ఈ నెల 18న 20 మంది ప్రాబబుల్స్‌ను ఎంపిక చేయగా వారం రోజుల శిక్షణలో క్రీడా ప్రతిభ కనపర్చిన 14 మందితో తుది జట్టును ఎంపిక చేసినట్లు చెప్పారు. వీరు ఈ నెల 26 నుంచి కర్నూలు జిల్లాలో జరిగే 72వ అంతర్ జిల్లాల పోటీల్లో పాల్గొంటారని వివరించారు. కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్షుడు నక్కల అర్జునరావు, సంయుక్త కార్యదర్శి మరకా సాయికుమార్ పాల్గొన్నారు. జట్టులోని క్రీడాకారులకు క్రీడా దుస్తులను తెలంగాణ రాష్ట్రం మల్కాజిగిరిలోని మిషన్ సంస్థ వ్యవస్థాపకుడు, ఎక్సైజ్ శాఖ సీఐ కొట్టే ఏడుకొండలు సమకూర్చగా వాటిని చినగంజాం హెడ్‌కానిస్టేబుల్ పెర్నేటి పేరిలింగేశ్వరరావు అందజేశారు.

జట్టు: కోటా హరిప్రసాద్‌రెడ్డి (కెప్టెన్), గాలి లక్ష్మణ్‌రెడ్డి, కుంచాల శ్రీకాంత్‌రెడ్డి, పెల్లేటి బ్రహ్మారెడ్డి, కాపూరి జనార్దనరెడ్డి, పగడం లీలాగణేష్‌రెడ్డి, సైకం నాగూర్, ఆట్ల అశోక్‌కుమార్‌రెడ్డి, భోగిరెడ్డి భవానీశంకర్‌రెడ్డి, నిద్ర ముత్యాలరెడ్డి, ఆర్జిలి రాజు, ముడుగు మణికంఠరెడ్డి, కాటూరి వెంకట నాగదుర్గాసాయి, చప్పడి శివసాయి కృష్ణ

క్రీడాకారులతో పోలీస్ సిబ్బంది

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

మంచిరన్నింగ్‌లో ఆదాయం వున్న ప్రముఖ కిచెన్ అప్లయన్సెస్ డీలర్‌షిప్ మంగళగిరి నందు అమ్మకము. ఇన్వెస్ట్‌మెంట్ 25L-30L. ✆ 84649 33085.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

970sft Sri Raja Rajeswari Towers Flat No 106 Undivided Share 39.77 Sqyards SVN College Extension 4th Line Vaishnavi Nagar Guntur. Contact : 8008156709.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

LEASE/ RENT

GENERAL

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +9187909 45555, +9187123 45233.

TO LET

COMMERCIAL

పేరేచర్ల, క్రికెట్ స్టేడియం ఎదురు, 25000 బాయిలర్ కోళ్ల సామర్థ్యం గల పౌల్ట్రీ 5 షెడ్స్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. 98662 50965.

JOBS

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్లు కావలెను. కంప్యూటర్‌నాలెడ్జి ఉండి ఇంటర్ ఆపైన. అనుభవంబట్టి జీతం: 98486 52221. గుంటూరు.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ ఫుల్ టైం బిజినెస్ పార్ట్‌నర్‌గా చేరండి అధిక కమిషన్ పొందండి. అ: 10th, వ: 30-65 సం||. 79892 46788.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము : 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు : ఇంటర్ నుండి పి.జి వరకు. వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర|| 91000 69089.

గుంటూరు జిల్లాలోని మా కంపెనీ వర్క్‌సైట్‌లకు అనుభవం గల సూపర్‌వైజర్లు/సివిల్ సూపర్‌వైజర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 86869 35606.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్ లేదు, కనీస జీతం 10K+ ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. ✆ 91770 56787.

గుంటూరు, RTO ఆఫీసు దగ్గర ఇంట్లో 8AM-2PM పనిచేయుటకు పనిమనిషి(F) కావలెను. (హిందువులు మాత్రమే) వయస్సు: 25-40 సం||లోపు ✆ 9849955558.

డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్, నర్సింగ్ స్టాఫ్ (MPHW), వాచ్‌మెన్ కావలెను. కొత్తవారికి కూడ ప్రాధాన్యత. అహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 9246427459.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం: అర్హత, అనుభవమునుబట్టి 16-35 వేల వరకు. 9394667788.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

91.9FM Vijayawada Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

ఫిబ్రవరిలో వాలీబాల్ టోర్నమెంట్

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: టీఎంరావు ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 14, 15 తేదీల్లో పులికొండ రాధాకృష్ణమూర్తి, కొసనా సుబ్బారావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాఠశాలలో చదువుకొన్న క్రీడాకారులు పాల్గొనవచ్చని తెలిపారు. ఇది 1972-73 సంవత్సరంలో చదివిన విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు.

మినుముకు తెలికపాటి నీటి తడులు అందివ్వాలి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: మినుము సాగు చేసే రైతులు 30 నుంచి 40 రోజుల దశలో తేలికపాటి నీటి తడులు అందిస్తే మంచి దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయాధికారి ఎండీ ఫారుక్ తెలిపారు. తడులు అందించిన అనంతరం ఎకరాకు 350 గ్రాముల మాంకోజెబ్ మందును 200 లీటర్ల నీటిలో కలిపి పైరుపై పిచికారీ చేయడం ద్వారా ఆకుమచ్చ, బూడిద తెగుళ్ల నివారించవచ్చని తెలిపారు. తేలికపాటి నీటి తడులు అందించటం ద్వారా పైరు బెట్ట రాకుండా నివారించవచ్చని అన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

మోపర్రు, (అమృతలూరు), న్యూస్‌టుడే: మోపర్రు ఏఆర్బీ వసతి గృహం విద్యార్థులకు దాత, హాస్టల్ నిర్వాహకుడు రాజు తన తండ్రి సుందరరావు జ్ఞాపకార్థం దుస్తులు పంపిణీ చేశారు. మైనేని రత్న ప్రసాద్, కూచిపూడి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు అవార్డు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: అద్దేపల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు బొలిశెట్టి శ్రీనివాసరావుకు మనం ఫౌండేషన్ వారు భారత సేవా రత్న అవార్డు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. విద్యారంగంలో, సమాజసేవలోనూ తాను కీలకపాత్ర వహించినందుకు అవార్డు వరించింది. భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్, గ్రామంలోని పలు దేవాలయాల అభివృద్ధికి కమిటీ సభ్యునిగా పనిచేసి కృషిచేశారు. ఈనెల 27న హైదరాబాద్‌లో అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు.

4న హిందూ సమ్మేళనం

రేపల్లె అర్బన్, చెరుకుపల్లి, న్యూస్‌టుడే: రేపల్లె నెహ్రూ బొమ్మ సెంటర్, చెరుకుపల్లి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు జనవరి 4 సాయంత్రం 4 గంటలకు నిర్వహించే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆర్ఎస్ఎస్ బాపట్ల జిల్లా కార్యదర్శి శివగోపి, ఖండ కార్యవాహ ఉప్పు సాంబశివరావు కోరారు. గురువారం రేపల్లెలో కరపత్రాలు ఆవిష్కరించారు. అందరూ కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. హేమశంకరరావు, సత్యనారాయణ, కోటేశ్వరరావు, శ్యాంప్రసాద్, మురళీకృష్ణ, సాంబశివరావు పాల్గొన్నారు.

సాహితీ సేవ అమోఘం

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: కవి తుమ్మల సీతారామ్మూర్తి, రచయిత ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ తమ రచనలతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని సాహితీ భారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ అన్నారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో తుమ్మల, ఊటుకూరి జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇద్దరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ సీతారామ్మూర్తి, లక్ష్మీకాంతమ్మ ఈ ప్రాంత వాసులు కావటం గర్వకారణమన్నారు. రచయితలు ఆదం షఫీ, మాల్యాద్రి, జాకబ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జూద స్థావరంపై దాడి

కర్లపాలెం, న్యూస్‌టుడే: పెదపులుగువారిపాలెం సమీపంలోని అడవిలో నిర్వహిస్తున్న కోడిపందెం స్థావరంపై కర్లపాలెం పోలీసులు గురువారం దాడి చేశారు. 16 మంది జూదరులను పట్టుకుని ఆరు పందెం కోళ్లు, రూ.14,200 స్వాధీనం చేసుకున్నామని ఎస్సై రవీంద్ర తెలిపారు.

దుప్పట్లు అందజేత

బాపట్ల వెస్ట్: మానవ సేవ దైవసేవతో సమానమని సర్వజన సంక్షేమ సేవా సొసైటీ అధ్యక్షుడు మాతంగి అబ్రహాం అన్నారు. క్రిస్మస్ సందర్భంగా సొసైటీ ఆధ్వర్యంలో మూర్తి రక్షణ నగర్‌లో వృద్ధులు, వితంతువులకు చీరలు, దుప్పట్లు, పండ్లు, ఆహారాన్ని ఆయన గురువారం పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు సమాధానం, ఐజక్, సుగుణ, జాయ్ క్లైలాస్ తదితరులు పాల్గొన్నారు.

చెట్ల తీగలు తొలగింపు

బాపట్ల టౌన్: కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం పంచాయతీ యారంవారిపాలెంలో విద్యుత్తు స్తంభానికి చెట్ల తీగలు అల్లుకున్నాయి. ఈనెల 24న అల్లుకున్న నిర్లక్ష్యం అన్న శీర్షికతో ఈనాడులో కథనం ప్రచురితమైంది. దీనికి ఆ శాఖ వెంటనే స్పందించింది. గురువారం సిబ్బంది చెట్ల తీగలను తొలగించి సమీప చెట్లను నరికివేశారు.

తరగతిలో ఉపాధ్యాయినులు... మైదానంలో క్రీడాకారిణులు

బాపట్ల టౌన్, బాపట్ల, కేబీపాలెం, న్యూస్‌టుడే

వారు కష్టపడి ఉపాధ్యాయినులయ్యారు. విద్యార్థులకు పాఠాలు చెబుతూనే ఆటల్లో రాణిస్తున్నారు. ఇటీవల ఖాజీపాలెంలో జరిగిన జిల్లాస్థాయి ఉపాధ్యాయుల పోటీల్లో కర్లపాలెం మండలం జట్టు త్రోబాల్ పోటీల్లో ప్రతిభ చూపించింది. త్వరలో మంగళగిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచేందుకు సిద్ధం అవుతున్నారు. వారిలో కొందరు తమ అభిప్రాయాలు పంచుకున్నారు.

5 పదుల వయసులోనూ..

జమ్ములపాలేనికి చెందిన వీరజ్యోతి కర్లపాలెం ఉన్నత పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఆమెకు పాఠశాల స్థాయినుంచే క్రీడలపై మక్కువ. డిగ్రీ చదువుకునే రోజుల్లో క్యారమ్స్ పోటీల్లో జాతీయ స్థాయిలో, పెదనందిపాడు కళాశాలలో చెస్ పోటీల్లో విజేతగా నిలిచారు. ప్రస్తుతం 5 పదుల వయసులో త్రోబాల్ జిల్లా జట్టుకు ఎంపికై విజయమే లక్ష్యంగా సిద్ధం అవుతున్నారు. విద్యార్థులతో ఆటలు ఆడుతూ వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

-వీరజ్యోతి, కర్లపాలెం ఉన్నత పాఠశాల

త్రోబాల్ పోటీలో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక

జట్టును ముందుండి నడిపించి..

యాజలి ఉన్నత పాఠశాలలో వ్యాయామోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మెర్సీ మహిళా త్రోబాల్ జట్టును ముందుండి నడిపించారు. క్రీడల్లో తనకున్న నైపుణ్యాన్ని తన తోటి జట్టు సభ్యులకు తెలుపుతూ వారికి శిక్షణ ఇస్తున్నారు. త్రోబాల్ పోటీల్లో తాను రాష్ట్రస్థాయిలో పాల్గొనటం సంతోషంగా ఉందని తెలిపారు.

-మెర్సీ, యాజలి ఉన్నత పాఠశాల

చిన్ననాటి నుంచి మక్కువ

పెదగొల్లపాలెం పంచాయతీ బత్తువారిపాలేనికి చెందిన భవానీ. కర్లపాలెం ఇందిరానగర్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. చిన్ననాటి నుంచి మండల, జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. మహిళా త్రోబాల్ పోటీల్లో జిల్లా స్థాయిలో జట్టుకు విజయం అందేలా ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయి జట్టులోనూ ప్రతిభ చూపి విజయం అందిస్తామని ఆమె తెలిపారు.

-భవానీ, ఎంపీపీ పాఠశాల, ఇందిరా నగర్

వాజ్‌పేయీ జయంతి

వాజ్‌పేయీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న భాజపా నేతలు

బాపట్ల, న్యూస్‌టుడే: దేశానికి సుపరిపాలన అందించి ప్రగతి దిశగా నడిపిన గొప్ప ప్రధానిగా అటల్ బిహారి వాజ్‌పేయీ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచారని భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ అన్నారు. భాజపా ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ శత జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పడమర బాపట్లలో ఆయన విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి రమేష్‌కుమార్ మాట్లాడుతూ అటల్ ఆశయాల సాధనకు ప్రధాని నరేంద్రమోదీ అంకితభావంతో కృషి చేస్తున్నారన్నారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె భాజపా కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పట్టణ అధ్యక్షుడు శివరామ్‌ప్రసాద్, వెంకటేశ్వరరావు, సాంబశివరావు, కిశోర్‌బాబు, మాణిక్యారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

రూ.10 కోట్లతో పక్కా రోడ్డు నిర్మించారు

ఈనాడు కథనానికి స్పందన

నిర్మించిన తర్వాత

నగరం, న్యూస్‌టుడే: నగరం- పిట్టలవానిపాలెం ఆర్అండ్‌బీ రోడ్డు ఛిద్రమై ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని ఈనాడులో నవంబరు 3న ప్రచురితమైన దారుల్లో అగాధాలు..అవస్థల ప్రయాణాలు కథనానికి అధికారులు స్పందించారు. నగరం శివారు బాలయేసు ఉన్నత పాఠశాల నుంచి పిట్టలవానిపాలెం వరకు సుమారు పది కిలోమీటర్ల మేర రూ.10 కోట్లతో బీటీ రోడ్డు నిర్మించారు. వైకాపా హయాంలో అభివృద్ధి చేయక పోవడంతో తీరం ప్రజలు చాలా ఇబ్బందులు, ప్రమాదాలకు గురయ్యారు. ఈనాడు కథనాలకు అధికార యంత్రాంగం స్పందించి పక్కా రోడ్డు నిర్మించడంతో తీరం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెలుగు సాహిత్య చరిత్రలో సుస్థిర స్థానం



లక్ష్మీకాంతమ్మ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఫోరం కార్యదర్శి సాయిబాబు, ప్రతినిధులు

బాపట్ల, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యోద్యమంలో ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ తన రచనలతో ప్రజలను చైతన్యవంతుల్ని చేసి బ్రిటీషర్లకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం చేసేలా కృషి చేశారని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పీసీ సాయిబాబు అన్నారు. ప్రముఖ రచయిత్రి లక్ష్మీకాంతమ్మ జయంతి సందర్భంగా టౌన్‌హాలులోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

వేమూరులో కేకు కోస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

కొల్లూరు లూథరన్ చర్చిలో..

అమృతలూరు: బాప్టిస్టు చర్చిలో ప్రార్థనలు

క్రీస్తు జననం.. మానవాళికి శుభదినం

సీబీజెడ్ చర్చిలో ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్రవర్మ

న్యూస్‌టుడే, బృందం: క్రిస్మస్ పండగను క్రైస్తవులు గురువారం ఘనంగా నిర్వహించారు. బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లోని ప్రార్థనామందిరాలు క్రైస్తవ సోదరులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు క్రీస్తు పుట్టుక గురించి వివరించారు. చర్చిలు విద్యుద్దీపాల అలంకరణతో ముస్తాబయ్యాయి. వృద్ధులకు దుస్తులు, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. వేమూరు తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ఆనందబాబు కార్యకర్తలతో కలసి క్రిస్మస్ కేకును కత్తిరించారు. క్రీస్తు జననంపై ఉల్లిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చిత్రలేఖనం ఉపాధ్యాయుడు బాబూరావు చిత్రాన్ని చిత్రించారు. చెరుకుపల్లి మండలంలోని క్రైస్తవ సోదరులకు మంత్రి అనగాని సత్యప్రసాద్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెల్పుతూ చర్చిలకు మిఠాయిలు పంపారు. మంత్రి ఆదేశాల మేరకు చెరుకుపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు శౌరి సుబ్బయ్య, నాయకులు వాటిని అందజేశారు.

నత్తలవారిపాలెం చర్చిలో కొవ్వొత్తులతో..

అమృతలూరు: మూల్పూరులో...

కనక నాగవరపమ్మ సేవలో ఎమ్మెల్యే వర్మ

వేటపాలెం, న్యూస్‌టుడే: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, తనయుడు రాకేష్ వర్మలు గురువారం రావూరిపేట శివారులోని కనక నాగవరపమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ మర్యాదలతో ఈవో శ్రీనివాసరావు, కమిటీ ఛైర్మన్ వలేటి ఆంజనేయులు స్వాగతం పలికారు. ధర్మకర్తలి మండలి సభ్యులు గుత్తి వీరప్రసాద్, చప్పిడి వెంకట్రావు, గోవింద సుబ్బారావు, యర్రా శివనాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

అన్‌లోడ్ చేయాలంటే అవస్థలే

చెరుకుపల్లి వద్ద జాతీయ రహదారిపై బారులు తీరిన ధాన్యం ట్రాక్టర్లు

మండల కేంద్రం చెరుకుపల్లిలోని రైస్ మిల్లు వద్ద దించడానికి తీసుకు వచ్చిన ధాన్యం లోడు ట్రాక్టర్లు ఇవి. తీరంలో ఖరీఫ్ వరి సాగు కోతలు చివరి దశకు చేరాయి. దాదాపు 99శాతం కోత, నూర్పిడి పూర్తైంది. వ్యవసాయశాఖ సేకరిస్తున్న ధాన్యం మిల్లులకు తరలిస్తున్నారు. ఓ మిల్లు వద్దకు వచ్చిన ధాన్యం లోడు ట్రాక్టర్లు ఇలా జాతీయ రహదారిపై బారులు తీరాయి. అన్‌లోడ్ చేయడానికి దాదాపు 10గంటలకు పైగా సమయం పడుతుండటంతో వాహనాలు ఇలా రోడ్డు పక్కనే నిలిచిపోతున్నాయి. **- న్యూస్‌టుడే, చెరుకుపల్లి గ్రామీణ**

మట్టి దిబ్బలు పోసి.. ఇరుకుగా చేసి

మండలంలోని ఖాజీపాలెం ప్రధాన రహదారి నుంచి పొలాలకు వెళ్లే రహదారిపై మురుగు కాలువ తవ్విన మట్టి దిబ్బలుగా వేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకుగా ఉన్న సీసీ రహదారిపై వేయడంతో ధాన్యం లోడుతో వచ్చే వాహనాలు అవస్థలు పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే మట్టి దిబ్బలు తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయమై కార్యదర్శి ప్రసాదరావు మాట్లాడుతూ పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. **- పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే**

పాఠశాలకు ప్రహరీ లేక ఇబ్బందులు

ఖాజీపాలెం పంచాయతీ పరిధిలోని మండేవారిపాలెంలో రహదారి పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రద్దీ ఉంటే వీధిలో ఉన్న పాఠశాల ముందు విద్యార్థులు ఆటలు ఆడుకునే పరిస్థితి లేదు. గాలికి చుట్టూ పక్కల చెత్త చెదారం, కాగితాలు వచ్చి పాఠశాల గదుల్లోకి వస్తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం)**

వెనుకబడిన వారిని తగ్గించేలా.. సంకల్పం నెరవేరేలా

ఇంటర్ విద్యార్థుల నూరుశాతం ఉత్తీర్ణతకు ప్రణాళిక

కావూరు, కనగాల (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే

ఇంటర్ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ఏడాది నుంచి 50 రోజుల ప్రణాళిక చేపట్టింది. 'సంకల్ప్' అనే కార్యక్రమం ద్వారా 50 రోజుల్లో ప్రతి విద్యార్థి అన్ని విభాగాల్లో పట్టు సాధించేలా చూస్తారు. ఇంటర్ విద్యాశాఖ ఏ రోజుకు ఆ రోజు పాఠ్యాంశాల వారీగా ఏఏ అంశాలను చదవాలో ఆ రోజు సూచిస్తారు. దీనిప్రకారం ఆ రోజున నిర్దేశించి పాఠ్యాంశాలను పునశ్చరణ విద్యార్థులు చేయాలి. ఇందుకు తగిన సమయం కేటాయిస్తారు. ఈ పునశ్చరణ పూర్తి కాగానే అధ్యాపకులకు ప్రశ్నపత్రాన్ని చరవాణికి పంపిస్తారు. అందులో ఉండే చిన్న, పెద్ద ప్రశ్నలతో కూడిన పరీక్షను వారు విద్యార్థులకు నిర్వహిస్తారు. ఈ పరీక్ష పూర్తి కాగానే వెంటనే విద్యార్థులు రాసిన జవాబు పత్రాలను దిద్దిన అధ్యాపకులు వారి మార్కుల వివరాలను అప్‌లోడ్ చేస్తారు. మార్కుల వారీగా విద్యార్థుల స్థితిగతులను విశ్లేషించి వెనుకబడిన విద్యార్థులపై తీసుకోవలసిన చర్యలను ఉన్నతాధికారులు అధ్యాపకులకు సూచిస్తున్నారు. ఈ 'సంకల్ప్' కార్యక్రమం ప్రస్తుతం జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ నిర్వహిస్తున్నారు.

జిల్లాలో ఇది పరిస్థితి

జిల్లాలో మొత్తం ఇంటర్ కళాశాలలు	69
ఇంటర్ తొలి ఏడాది విద్యార్థులు	10,800
ద్వితీయ	10,200
పరీక్షా కేంద్రాలు	25

కావూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు

ఎంతో ఉపయోగం

ప్రభుత్వం చేపట్టిన సంకల్ప్ కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చదివే విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుంది. ఈ కార్యక్రమం కింద 50 రోజుల పాటు నిత్యం విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారు. చదివించడం..రాయించడం ద్వారా వారికి పరీక్షల్లో ఆయా పాఠ్యాంశాలపై వచ్చే ప్రశ్నలు..వాటి జవాబులపై అవగాహన ఉంటుంది. తద్వారా చివరి పరీక్షలు ఉత్తీర్ణత సాధించగలరు. ఇప్పటికే ఈ కార్యక్రమం నడుస్తోంది.

-జుబేర్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, బాపట్ల

లారీ ఎక్కిన రైలు పెట్టె

నామ్ రహదారిపై చెన్నై నుంచి హైదరాబాద్‌కు లారీపై రైలు పెట్టెను తరలించారు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో పట్ట కప్పి ఉంచిన రైలు పెట్టెతో వెళుతుండగా భవానీకూడలి నుంచి శింగరకొండ వెళ్లేవరకు ప్రజలు, ప్రయాణికులు ఆసక్తిగా గమనించారు. **- అద్దంకి, న్యూస్‌టుడే**

పేద మహిళలకు కుట్టుమిషన్ల వితరణ

అద్దంకి, న్యూస్‌టుడే: భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో నలుగురు పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. గోపాలరావు వీధిలోని రోటరీ కార్యాలయం వద్ద గురువారం వీటిని అందించారు. బాచిన శివధర పూర్ణచంద్రరావు, అళహరి హరిప్రసాద్, తమ్మన శ్రీనివాసరావు, సంధిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, పీఎల్‌వీ.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో చందోలు

అసంపూర్తిగా షాదీఖానా

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: మండలంలోని మేజర్ పంచాయతీ చందోలు సమస్యల వలయంలో చిక్కుకుంది. రూపురేఖలు మార్చేశామని గతం ప్రభుత్వంలో వైకాపా నాయకులు గొప్పలు చెప్పుకొన్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు. ప్రధాన రహదారులకు రెండు వైపులా సీసీ కాలువలు లేక పోవడంతో వ్యర్థాలతో నిండిపోయి రహదారిపైకి మురుగు పారుతోంది. కొన్నిచోట్ల మురుగు నిలిచిపోవడంతో దుర్వాసన, దోమలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రూ.8 లక్షలతో నిర్మించిన డంపింగ్ యార్డు నిరుపయోగంగా ఉంది.

పూర్తికాని షాదీఖానా : పదేళ్ల క్రితం గ్రామంలో ముస్లింలు శుభ కార్యక్రమాలు చేసుకునేందుకు షాదీఖానా నిర్మించారు. ఒక అంతస్తు ఉంటడంతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో గతంలో తెదేపా ప్రభుత్వం రెండో అంతస్తు నిర్మించుకునేందుకు రూ.8 లక్షలు మంజూరు చేసింది. 2019లో ఎన్నికలు రావడంతో బిల్లులు మంజూరు కాకపోవటంతో నిర్మాణం ఆగిపోయింది. ఇప్పటికీ అది పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉంది. వృద్ధులు అయినా సరే గ్రామం బయట ఉన్న చేతి పంపుల దగ్గర నుంచి తెచ్చుకోవాల్సిందే. ఈ విషయమై ఎంపీడీవో శేఖర్ మాట్లాడుతూ పరిశీలించి ప్రజాప్రతినిధులతో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ధనుర్మాస పూజలు

బాపట్ల: భక్తి గీతాలు పాడుతున్న చిన్నారులు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : ధనుర్మాసం పురస్కరించుకొని చెరుకుపల్లి శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీ రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి, ప్రసన్నాంజనేయస్వామి వార్ల దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ధనుర్మాసం సందర్భంగా నిర్వహిస్తున్న పూజలు తొమ్మిదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా గోదారంగనాథ, ప్రసన్నాంజనేయస్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. చెన్నకేశవస్వామి కోవెలలో ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణ చేసి మహిళలు సామూహికంగా హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు.

బాపట్ల: భావనారాయణ స్వామి ఆలయంలో వారణాసి సత్ సేవా సంఘం ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఘనంగా రంగనాయక స్వామికి అభిషేకం

పూజలందుకున్న ఆళ్వారులు

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి, రంగనాయక స్వామితో పాటు విష్ణు భక్తులైన ఆళ్వారులు పూజలందుకున్నారు. స్వామికి అభిషేకం, అలంకరణ చేశారు. తెల్లవారుజామునే భక్తులు ఆలయానికి చేరుకుని పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గోదాదేవి వైభవం

అలంకరణలో అమ్మవారు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: అల్లూరు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆళ్వారు దివ్య ప్రబంధ ప్రాజెక్ట్, తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో తిరుప్పావై సేవా కార్యక్రమాలు, ప్రవచనాలు, మంగళశాసనాలు, తీర్థగోష్ఠి నిర్వహించారు. అనంతరం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేపి కార్యక్రమాలను తిలకించారు.

గోమాతకు సీమంతం

ధూళిపూడి(నగరం), న్యూస్‌టుడే: ప్రతి ఇంట సుఖశాంతులు, సిరిసంపదలు ప్రసాదించాలని కోరుతూ గోమాతకు సీమంతం నిర్వహించారు. ధూళిపూడి గ్రామంలో వేద పండితులు జానపాటి లీలా వేణుగోపాల శర్మ, స్థానికులు గోమాతకు శ్రీమంతం వేడుక నిర్వహించి తాంబూలాలు పంపిణీ చేశారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం

అద్దంకి: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసింది యూటీఎఫ్(ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) అని జిల్లా కార్యదర్శి పి.రామాంజనేయులు అన్నారు. యూటీఎఫ్ కార్యవర్గ సమావేశం గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మండల స్థాయి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భీమని వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శిగా బేతాళం ఎన్నికయ్యారు.

అనుసంధాన రోడ్లు.. నరకానికి నకళ్లు

రాంభొట్లపాలెం (చెరుకుపల్లి గ్రామీణ), నిజాంపట్నం, న్యూస్‌టుడే

ఛిద్రమైన రహదారి

గ్రామాలను కలుపుతున్న అనుసంధాన మార్గాలు ఛిద్రమై రాకపోకలను నరకప్రాయం చేస్తున్నాయి. మండలంలోని తుమ్మపాలెం నుంచి మెరవాగుపాలెం వరకు ఉన్న అనుసంధాన రోడ్డు ఎంతో ముఖ్యమైనది. తుమ్మలపాలెం, పిట్టు సీతారామిరెడ్డిపాలెం, పిట్టు కోటిరెడ్డిపాలెం, మోరవాగుపాలెం ప్రాంతాలతో పాటు వాటిని అనుకుని ఉన్న మరో పది గ్రామాలకు ఈ రోడ్డు కీలకమైనది. మెరవాగుపాలెం వద్ద తెనాలి- నిజాంపట్నం ఆర్అండ్‌బీ రోడ్డును కలుపుతుంది. ఆయా గ్రామాల ప్రజలు పిట్టలవానిపాలెం, నిజాంపట్నం, ఖాజీపాలెం తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ రోడ్డు ఒక్కటే దిక్కు. మొత్తం 4కి.మీ మార్గంలో 1.500కి.మీల మేరకు సీసీ రోడ్డు ఉంది. మిగిలినది తారు రోడ్డు. మూడు దశాబ్దాల క్రితం రోజ్‌గార్ యోజన కింద ఈ రోడ్డును దశల వారీగా అభివృద్ధి పరిచారు. ప్రస్తుతం ఈ తారు రోడ్డు పూర్తిగా పాడైపోయింది. తూర్పు మోరవాగుపాలెం నుంచి పడమర మెరవాగుపాలెం వరకు ఇసుక లారీలు, ట్రాక్టర్లు గత నాలుగేళ్లుగా తిరగడంతో రోడ్డు ధ్వంసమైంది. తారు లేచిపోయింది. కొన్ని చోట్ల రోడ్డు ఎత్తు పల్లాలుగా మారడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. వేసవి వస్తే ఇసుక, మట్టి తరలింపుతో ఈ మార్గం రూపు కోల్పోతోంది. ఇసుక తరలించే వాహనాలు పంచాయతీలకు పన్ను చెల్లించాలి. కానీ ఎక్కడ ఈ నిబంధన అమలు కావడం లేదు.

మరమ్మతులకు ఆదేశిస్తాం

గ్రామాల్లో అనుసంధాన రోడ్ల మరమ్మతులకు ఆయా శాఖల అధికారులతో మాట్లాడతాం. ఆర్ అండ్‌బీ రోడ్లైతే ఆ శాఖ వారితో, పంచాయతీ రోడ్లయితే సిబ్బంది మాట్లాడి తగిన ప్రతిపాదనలు తయారు చేయిస్తాం. అనుగుణంగా నిధులు, అనుమతుల కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేస్తాం. **-షేక్ మహబుబ్ సుభానీ, ఎంపీడీవో, చెరుకుపల్లి**

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

దేశాభివృద్ధిలో వాజ్‌పేయీ పాత్ర ప్రశంసనీయం

బంగ్లారోడ్డులో వాజ్‌పేయీ చిత్రపటం వద్ద కూటమి నేతలు

అద్దంకి, బల్లికురవ, చినగంజాం, పర్చూరు న్యూస్‌టుడే: భారతదేశాభివృద్ధిలో దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ పాత్ర ప్రశంసనీయమని భాజపా అద్దంకి నియోజకవర్గ బాధ్యుడు జాగర్లమూడి యల్లమందరావు అన్నారు. బంగ్లారోడ్డులో గురువారం వాజ్‌పేయీ శతజయంతి నిర్వహించారు. పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాల్లో అజాతశత్రువుగా నిలిచారన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలేషాబాబు, వాసు గురుస్వామి, తెదేపా నేత కోనేటి అనిల్, గుంజి గోవిందు, సురేష్ పాల్గొన్నారు. బల్లికురవ మండలం వైదనలో వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులర్పించారు. యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమదాని శ్రీరామ్, పార్టీ మండల అధ్యక్షురాలు మీరాబి, నేతలు తిరుపతయ్య, బాలయ్య పాల్గొన్నారు. చినగంజాం పరిధి సోపిరాలలోని ఆ పార్టీ మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉల్చి రాజేష్‌కుమార్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రేపాక మంగతాయారు, నేతలు శిఖరం కోటయ్య, ఉల్చి ఏసుబాబు, అమరా మోహనరావు, లక్కాకుల తిరుపతిరావు, అనుమాలశెట్టి శ్రీనివాసరావు, మెట్టు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు. పర్చూరు వృద్ధాశ్రమంలో వృద్ధులకు పీపీఎస్ అధ్యక్షుడు విన్నకోట సతీష్ దుప్పట్లు పంపిణీ చేశారు.

గ్రామీణులకు కార్పొరేట్ వైద్యసేవలు

లబ్ధిదారులకు ఎల్వోసీ పత్రాలు అందిస్తున్న హరిబాబు, శ్రీనివాసరావు తదితరులు

ఇసుకదర్శి (మార్టూరు), న్యూస్‌టుడే: గ్రామీణ రోగులకు కార్పొరేట్ వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తోందని తెదేపా సీనియర్ నేతలు కామేపల్లి హరిబాబు, పెంటేల శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు నియోజకవర్గంలోని నాగండ్ల, ద్రోణాదుల గ్రామాలకు చెందిన పేదరోగులకు సీఎంవో ద్వారా ఎల్వోసీ పత్రాలు మంజూరుచేయించి, గురువారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఎరమాసు శ్రీనివాసరావుకు వైద్యఖర్చుల కింద రూ. 8 లక్షలు, పెంటేల ఆదిలక్ష్మికి రూ. 2.50 లక్షలకు చెందిన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. బాలగంగాధర్ తిలక్, ఈదల అనిల్ ఉన్నారు.

ఒంగోలుకు ఆర్టీసీ బస్సు నడపరూ..

డిపో మేనేజరుతో మాట్లాడుతున్న రామకృష్ణ

ధేనువకొండ (అద్దంకి), న్యూస్‌టుడే: గుండ్లకమ్మ జలాశయం ముంపు గ్రామం ధేనువకొండ వాసులకు అటు ఒంగోలు, ఇటు అద్దంకి చేరుకునేలా ఆర్టీసీ బస్సు నడపాలని రాష్ట్ర వ్యవసాయ మిషన్ సంచాలకుడు నాగినేని రామకృష్ణ అన్నారు. గురువారం ప్రయాణికుల డిమాండ్ మేరకు ధేనువకొండ మార్గం పరిశీలనకు అద్దంకి ఆర్టీసీ డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు, సిబ్బంది కొండలు, వలి వెళ్లారు. ఈసందర్భంగా పేరాయపాలెం నుంచి ధేనువకొండ వరకు రహదారి విస్తరణ, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరో వారం రోజుల్లో ఆర్టీసీ బస్సు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని వివరించారు. డిపో మేనేజరు రామ్మోహనరావు మాట్లాడుతూ కొత్త బస్సులు వచ్చిన వెంటనే అద్దంకి నుంచి ధేనువకొండ మీదుగా ఒంగోలుకు సర్వీసులు ప్రయోగాత్మకంగా నడుపుతామని హామీ ఇచ్చారు. యల్లమందారెడ్డి, అన్నాబత్తిన వేణుబాబు, బోడపాటి మురళి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

లారీ ఎక్కిన రైలు పెట్టె

అద్దంకి, న్యూస్‌టుడే: నామ్ రహదారిపై చెన్నై నుంచి హైదరాబాద్‌కు లారీపై రైలు పెట్టెను తరలించారు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో పట్ట కప్పి ఉంచిన రైలు పెట్టెతో వెళుతుండగా భవానీకూడలి నుంచి శింగరకొండ వెళ్లేవరకు ప్రజలు, ప్రయాణికులు ఆసక్తిగా గమనించారు.

వేలము ప్రకటన

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP 24/2023 in OS 72/2017
Between: పల్లభరెడ్డి పద్మావతి ... DHR
ఎదిరి
శిఖాకొల్లి శ్రీనివాసరావు ... JDR

పై నెంబరు అమలు పిటీషన్‌లో దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని వేలము నిమిత్తం శ్రీ కోర్టు వారు ది 23.01.2026వ తేదికి వాయిదా వేసియున్నారు. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం పాట పాడుకొనుటకు ఆసక్తి గలవారు ది. 23-01-2026వ తేదిన శ్రీ కోర్టు నందు ఉదయం 10.30 ని॥లకు హాజరు అయి శ్రీ కోర్టు వారు విధించు షరతులకు లోబడి వేలం పాట పాడుకొనవలసింది.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా - ప్రస్తుతం బాపట్ల జిల్లా, నాయనిపల్లి, వేటపాలెం మండలం S.No. 176/3 విస్తీర్ణం Ac. 1.00 మెరక భూమి హద్దులు. **తూర్పు:** చల్లారెడ్డిపాలెం డొంక, **ఉత్తరం:** పల్లపోతు వెంకటేష్ భూమి, **దక్షిణం:** మిగులు భూమి, **పడమర:** సొనాల తోట. **DHR విలువ:** 4,00,000/-లు, **అమిన విలువ:** 9,00,000/-లు **వేలం తేది:** 23-01-2026, **తదుపరి విచారణ:** 30-01-2026

T.J. Sai Babu, A.Kondamma, DHR Advocates
Chirala, Cell No. **98487 04919.**

ప్రకటన

బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, వాసవినగర్ వాస్తవ్యులు వల్లేటి నాగభూషణం గారి కుమారుడు శివనారాయణ, ఈయన కుమారుడు కళ్యాణ్ మైనర్ అయినందున గార్డియన్ తండ్రి శివనారాయణ ఇచ్చిన సంజాయిషీ మేరకు యావత్ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్లు 1వ వారు మామ గారు, 2వ వారి తాత గారు నర్రా హనుమంతరావు, S/o. రామమూర్తి గారు జాయింటు కుటుంబ ద్రవ్యంతో ఆయన పేరు మీద ఆయన భార్య అన్నపూర్ణమ్మ పేరుమీద షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేసి ఎట్టి వ్రాతలు వ్రాయకుండా చనిపోయినారు. ఆయన మరణానంతరం మా క్లయింటు నెంబరు 1 అత్త గారు 2వ వారి అమ్మమ్మ గారు నర్రా అన్నపూర్ణమ్మ గారు షెడ్యూలు ఆస్తిని మా క్లయింటులకు తెలియకుండా, భాగ పంపిణీ జరగకుండా ఇతరులకు అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నట్లు తెలియవచ్చినది. కనుక ఎవరు అయినా మా క్లయింటులకు తెలియకుండా కొనుగోలు చేసిన యెడల అట్టి ఆస్తిపై వారికి ఎటువంటి హక్కులు సిద్ధించవనియు, నా క్లయింట్లను బద్ధపరచవనియు తెలియపరుచుచున్నాము.

షెడ్యూలు: బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, ఉత్తర అద్దంకి గ్రామ సర్వే నెంబరు 984/1లోని య. 6-13 సెంట్లలోని బ్లాక్ నెంబరు 32లోని డోర్ నెంబరు 32-93 ప్రక్కన గల య. 0-20 సెంట్ల భూమికి హద్దులు. **తూర్పు:** NSP కాలువ, **దక్షిణం:** స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా హౌసింగ్ కాలని, **పడమర:** చిన్ని పెద్ద అంజిబాబు వగైరాల స్థలం, **ఉత్తరం:** కూరపాటి నరశింహరావు వగైరాల స్థలం.

అద్దంకి
తేది: 26-12-2025
కరి రామకృష్ణా రావు, బి.ఏ., యల్.యల్.బి.,
అడ్వకేటు, అద్దంకి, 98492 35720

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన దివంగత స్వర్ణ రామసుబ్బారెడ్డి మరియు దివంగత స్వర్ణ గౌరికుమారి గారల ద్వితీయ సంతానమైన జాగర్లమూడి విద్యుల్లత ప్రస్తుతము నెం.14, సెకండ్ క్రాస్ స్ట్రీట్, సన్‌రైజ్ అవెన్యూ, నీలాంకరై, చెన్నై - 600115 నందు నివసించుచున్నారు. నా క్లయింట్ తండ్రి గారైన స్వర్ణ రామసుబ్బారెడ్డి గారికి, బాపట్ల జిల్లా, చీరాల టౌన్ మరియు కొత్తపేట గ్రామములో యున్న వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలములు మరియు భవనాలతో కూడిన అనేక స్థిరాస్తులు తే. 04-11-1957 (డా.నెం. 2270/1057) రిజిస్టర్ విభజన దస్తావేజు ద్వార సంక్రమించడమైనది. వివిధ రిజిస్టర్ సేల్ డీడ్ల మూలమున బాపట్ల జిల్లా, కారంచేడు గ్రామం మరియు విశాఖ జిల్లా గుడిలోవ గ్రామములోని వ్యవసాయ భూములు నా క్లయింట్ తల్లి గారి స్వార్జితములు. ఆమెకు బంగారం, వెండి, ప్రామిసరీ నోట్లు కూడ కలవు. పై విభజన దస్తావేజుతో పాటు, పార్టీలు (మా క్లయింట్ బంధువులు వగైరా) గతంలో అనగా 28-2-1984న అవగాహన ఒప్పందాన్ని ఒంగోలులో నోటరీ చేయగా, అందు వివరించిన కొన్ని వ్యవసాయ భూముల విభజన మరియు కేటాయింపులకు సంబంధించి వారి పరస్పర ఒప్పందాన్ని రుజువు చేయుచున్నది. మా క్లయింట్ తండ్రి గారు 16-10-1967న, నా క్లయింట్ తల్లి గారు 22-9-2025న మరణించిన పిదప వారి సంతానమైన నా క్లయింట్ సోదరుడు స్వర్ణ రామకోటారెడ్డి, ద్వితీయ సంతానమైన జాగర్లమూడి విద్యుల్లత, వారి సోదరి రెండాంగట్ల సుహాసిని వారసులై ఉన్నారు. అందువలన నా క్లయింట్ జాగర్లమూడి విద్యుల్లత యొక్క తల్లిదండ్రులకు చెందిన స్థిరచరాస్తులన్నిటిలో జాగర్లమూడి విద్యుల్లతకు 1/3 అవిభక్త వాటా యున్నది. కానీ నా క్లయింట్ యొక్క సోదరుడు స్వర్ణ రామకోటారెడ్డి మరియు ఆయన బంధువులు, పట్టా మరియు రెవెన్యూ రికార్డులను అసత్య సమాచారం ఆధారముగా చూపి, వారి పేరున బదిలీ చేయుటకు ప్రయత్నిస్తున్నట్లు, నా క్లయింట్ జాగర్లమూడి విద్యుల్లత ప్రమేయము లేకుండా ఆస్తులను మూడవ వ్యక్తికి విక్రయించబోతున్నట్లు తెలియడమైనది.

పైన సూచించిన నా క్లయింట్ తండ్రి, మరియు తల్లిగార్లకు చెందిన అన్ని స్థిరచరాస్తులలో జాగర్లమూడి విద్యుల్లతకు 1/3 అవిభక్త భాగమున్నదనియు, ఇతరులెవరైనా కొనుగోలు చేసిన యెడల చట్టప్రకారము సదరు కొనుగోలు చెల్లదనియు హెచ్చరించడమైనది. విభజన సామరస్య పూర్వకంగా జరుగని పక్షములో నా క్లయింటు న్యాయస్థానం ద్వారా విభజన చేసుకొంటుందని ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

కౌంటర్ సంతకం
జాగర్లమూడి విద్యుల్లత
చెన్నై, సెల్: 9840247046

సం/- పి.హర్షవర్ధన్‌రెడ్డి, B.A., LLB.,
అడ్వకేట్,
డో.నెం. 16/3/264-1, రామ్మూర్తినగర్, మినిబైపాస్,
నెల్లూరు - 524003
ఫోన్: 2333632, సెల్: 9440242656

వృథాగా తాగునీరు

చిత్రంలో మీరు చూస్తున్న నీరు వర్షపు కాదు. అలా అనుకుంటే మీరు పొరబడినట్లే. పందిళ్లపల్లి నుంచి కొత్తరెడ్డిపాలేనికి వెళ్లే తాగునీటి పైపు లీకు ద్వారా అక్కడ నీరు నిలుస్తోంది. గడిచిన పదిరోజులుగా ఇదే పరిస్థితి అక్కడ నెలకొనడంతో తాగునీరు సక్రమంగా అందడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పైపును బాగుచేసి, నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, పందిళ్లపల్లి (వేటపాలెం)

ప్రేమ.. శాంతి.. సేవాభావం ఆచరిద్దాం

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

చీరాల సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చిలో ఎంపీ కృష్ణప్రసాద్ దంపతులు

గరటయ్య కాలనీ బిలీవర్స్ చర్చిలో ప్రార్థనలు

ముప్పవరం చర్చిలో..

న్యూస్‌టుడే బృందం: క్రిస్మస్ పర్వదినాన్ని విశ్వాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. క్రీస్తు రాకను స్వాగతిస్తూ బుధవారం అర్ధరాత్రి నుంచే చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. మతబోధకులు క్రీస్తు మార్గం అనుసరణీయమని చెప్పారు. గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకతను చాటాయి. విద్యుత్తు దీప అలంకరణల్లో చర్చిలు కొత్తరూపు సంతరించుకున్నాయి. చీరాలలోని సెయింట్‌మార్క్స్ లూథరన్ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో ఎంపీ టి.కృష్ణప్రసాద్, సతీమణి శిరీషకుమారి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఏసుప్రభువు సందేశమైన ప్రేమ, శాంతి, సేవాభావం ప్రతిఒక్కరు ఆచరించాలని సూచించారు. అద్దంకి కట్టకిందపాలెం వద్ద డానియేలు, ఎంజే.స్టాలిన్ దైవ సందేశం ఇచ్చారు. పసుమర్తిపాలెం చర్చిలో సంఘకాపరి ఏసుబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. రాజీవ్ కాలనీలో ఇటికాల యోహాను, గరటయ్య కాలనీ బిలీవర్స్ చర్చి వద్ద సంఘకాపరి కాంతారావు ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. జె.పంగులూరు మండలం ముప్పవరం చర్చిలో తెదేపా అద్దంకి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు గరిమిడి జగన్మోహనరావు ఆధ్వర్యంలో కేకు కోసి, పంచారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పాస్టర్ బాబూరావు మాట్లాడారు. చినగంజాం మండలం పెదగంజాం చర్చిలో పాస్టర్ కట్టెంపూడి జాషువ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. పర్చూరులోని అంబేడ్కర్‌నగర్‌లో లూథరన్‌చర్చి, కారంచేడులోని లూర్దు మాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నాగులపాలెంలో సుమారు 100మంది వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ✦ కారంచేడు మండలం స్వర్ణలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో క్రీస్తు జెండా ఊరేగిస్తూ యువత గ్రామ వీధుల్లో ప్రత్యేక పాట కచేరీతో ర్యాలీ నిర్వహించారు.

యద్దనపూడి చర్చిలో..

చినగంజాం: పెదగంజాంలో..

స్వర్ణ: క్రీస్తు జెండాను ఊరేగిస్తున్న యువత

కుట్టుమిషన్ల పంపిణీ

అద్దంకి: భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో నలుగురు పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. గోపాలరావు వీధిలోని రోటరీ కార్యాలయం వద్ద గురువారం వీటిని అందించారు. బాచిన శివధర పూర్ణచంద్రరావు, అళహరి హరిప్రసాద్, తమ్మన శ్రీనివాసరావు, సంధిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, పీఎల్వీ. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణం ప్రమాదకరం

కారంచేడు: ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని నడిపితే చర్యలు తప్పవని ఎస్సై ఖాదర్‌బాషా హెచ్చరించారు. గురువారం పిడుగురాళ్ల-వాడరేవు జాతీయ రహదారిపై పలువురు ఆటో డ్రైవర్లకు, కూలీలకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.

పట్టువీడిన పంచాయతీ కార్మికులు

ఇంకొల్లు: సకాలంలో వేతనాలు చెల్లించని కారణంగా బుధవారం విధులు బహిష్కరించిన ఇంకొల్లు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పట్టువీడి గురువారం విధుల్లోకి చేరారు. నవంబరు నెలకు సంబంధించి వేతనాల దస్త్రంపై సర్పంచి సంతకం చేయకపోవడంతో చెల్లింపులో జాప్యం జరిగింది. ప్రస్తుతం కార్మికులకు రూ. 7 లక్షల చెల్లించాలి. వేతనాలు చెల్లించే వరకు విధులకు హాజరుకామని భీష్మించారు. బుధవారం రాత్రి పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో కార్మికులకు కొంత చెల్లించడంతో కొంతమంది గురువారం విధులకు హాజరై, ప్రధాన రహదారుల్లో కొన్నింటిని శుభ్రం చేశారు

కనక నాగవరపమ్మ సేవలో ఎమ్మెల్యే వర్మ

అమ్మవారిని దర్శించుకుంటున్న బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ

వేటపాలెం, న్యూస్‌టుడే: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, తనయుడు రాకేష్ వర్మలు గురువారం రావూరిపేట శివారులోని కనక నాగవరపమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ మర్యాదలతో ఈవో శ్రీనివాసరావు, కమిటీ ఛైర్మన్ వలేటి ఆంజనేయులు స్వాగతం పలికారు. ధర్మకర్తలి మండలి సభ్యులు గుత్తి వీరప్రసాద్, చప్పిడి వెంకట్రావు, గోవిందు సుబ్బారావు, యర్రా శివనాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

అద్దంకి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసింది యూటీఎఫ్(ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) అని జిల్లా కార్యదర్శి పి. రామాంజనేయులు అన్నారు. యూటీఎఫ్ కార్యవర్గ సమావేశం గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మండల స్థాయి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భీమని వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శిగా బేతాళం పూర్ణచంద్రరావు, గౌరవాధ్యక్షుడిగా కేఎన్‌జీ. శ్రీనివాసరావు, కోశాధికారిగా ఉలిచి రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా తేలుకుట్ల ప్రసాద్, ఉపాధ్యక్షురాలిగా సుద్దపల్లి అనూషను ఎన్నుకున్నారు.

కొణిదెన బీసీ కాలనీలో విషాదఛాయలు

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని కొణిదెన బీసీ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన రారాజు భార్య విజయలక్ష్మి బుధవారం హైదరబాద్‌లో మృతిచెందగా గురువారం స్వగ్రామంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. రారాజు దంపతులు పని నిమిత్తం హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. బుధవారం భార్యపై భర్త దాడి చేయడంతో గాయపడిన విజయలక్ష్మి మృతిచెందారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కన్నీటి పర్యంతమయ్యారు.

నాస్తికోద్యమ యోధుడు హరిబాబు

మాట్లాడుతున్న హనుమంతరావు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: మూఢనమ్మకాలపై అవిశ్రాంత పోరాటం చేసిన హరిబాబు నాస్తికోద్యమకారులకు ఆదర్శమని భారత హేతువాద సంఘం అధ్యక్షుడు కుర్రా హనుమంతరావు పేర్కొన్నారు. స్థానిక రాడికల్ హ్యూమనిస్టు సెంటర్‌లో గురువారం జరిగిన కరి హరిబాబు సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. భారత హేతువాద సంఘ కార్యదర్శి మేడూరి సత్యనారాయణ మాట్లాడుతూ రావిపూడి వెంకటాద్రి అనుచరుడిగా హరిబాబు హేతువాద ఉద్యమానికి అందించిన సేవలను కొనియాడారు. చుంచు శేషయ్య, దరియావలి, ఉస్మాన్‌వలి, రాజశేఖర్, రవీంద్ర, వెంకటసుబ్బయ్య, కరి సుబ్బారావు, భారతి, నబీసాహబ్ రాధాకృష్ణ, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు పలువురు పాల్గొని హరిబాబుకు నివాళులర్పించారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

చీరాల గ్రామీణం: ఈపూరుపాలెం నలబై ఇళ్ల వద్ద గుట్టుగా కోడి పందేలు నిర్వహిస్తున్న శిబిరంపై ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు దాడిచేశారు. ఇద్దరు వ్యక్తులతో పాటు రెండు కోళ్లను స్వాధీనం చేసుకున్నారు.

దుప్పట్ల పంపిణీ

మార్టూరు, న్యూస్‌టుడే: స్థానిక అమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు బల్లికురవ గ్రామానికి చెందిన హిత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. వీరకుమారి, చందు పాల్గొన్నారు.

నిరసన

మార్టూరు: స్థానిక మార్టూరులోని గన్నవరం రహదారిలో కుల నిర్మూలన వేదిక ఆధ్వర్యంలో మనుస్మృతి దహనం సందర్భంగా నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు మహ్మద్‌బాషా మాట్లాడుతూ దళిత, మైనార్టీ, పీడిత ప్రజలు మనువాదానికి వ్యతిరేకంగా పోరాడినప్పుడే న్యాయం జరుగుతుందన్నారు.

అపీ ఇవీ

తెదేపా కార్యకర్తల సంబరాలు

వెల్లలచెరువు (సంతమాగులూరు): తెదేపా బాపట్ల పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షునిగా వెల్లలచెరువుకు చెందిన ఆలూరి శ్రీనివాసరావు ఎంపికపై స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వగ్రామంలో గురువారం రాత్రి సంబరాలు చేసుకున్నారు. శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. కేకు కోసి అందరికీ పంచారు.

శ్రీనివాసరావుకు కేకు తినిపిస్తున్న తెదేపా నేతలు

శ్రద్ధాంజలి



మీ రూపం మాకళ్ళెదుట ఉంది. మీ మాటలు మాకు వినిపిస్తూనే ఉన్నాయి. చెరగని చిరునవ్వుతో చిరస్థాయిగా అందరి హృదయాలలో నిలిచిన మీ మరణం మాకు తీరనిలోటు...
అమృతమూర్తికి అశ్రునయనాలతో...

మరణం: 16-12-2025

కీ॥శే॥ అంగలకుదిటి నాగవీరభద్రాచారి గారు
రిటైర్డ్ ప్రిన్సిపాల్, B.B.H డిగ్రీ కళాశాల, వేటపాలెం
'మానవతా' స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, చీరాల
సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా కోశాధికారి

ఆకిశెట్టి పూర్ణ చంద్ర నాగేశ్వరరావు, విశ్రాంత తహశీల్దార్, చీరాల
బత్తుల బ్రహ్మారెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్, బత్తుల సర్వీస్ ట్రస్ట్, చీరాల
కొమ్మూరి వీరాంజనేయులు, Rtd ప్రధానోపాధ్యాయులు, కొత్తపేట, చీరాల
వలివేటి మురళీకృష్ణ, గీత సర్వీస్ ట్రస్టు, చీరాల
మద్దు బదరీనారాయణ, షాపు నెం: 113, MGC మార్కెట్, చీరాల
ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్, చీరాల
శ్రీ రాధాకృష్ణ మందిర కమిటి, పాపారాజుతోట, చీరాల
NR & PM హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్, చీరాల
నెరేళ్ళ పార్థసారథి, AR రోడ్డు, చీరాల
కొల్లూరు ప్రసాదరావు, బెస్తపాలెం, చీరాల
రంగా హనుమంతరావు, ముత్యాలపేట, చీరాల
ఆదిమూలం ప్రభాకరరావు (Ex-Army), కొత్తపేట, చీరాల
"మానవతా" స్వచ్ఛంద సేవా సంస్థ, చీరాల
బండారుపల్లి హేమంతకుమార్, అడ్వకేట్, చీరాల

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 01-07-1958
మరణం: 16-12-2025

కీ॥శే॥ అంగలకుదిటి నాగవీరభద్రాచారి గారు
Rtd. ప్రిన్సిపాల్, BBH డిగ్రీ కళాశాల, వేటపాలెం
'మానవతా' స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, చీరాల
సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా కోశాధికారి

మానవ సేవయే మాధవ సేవగా భావించి, జనహితమే పరమావధిగా అందరి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకుని ఎందరో విద్యార్థులకు విలువలతో కూడిన బంగారు భవిష్యత్తునిచ్చిన
కీ॥శే॥ అంగలకుదిటి నాగవీరభద్రాచారి గారి
ఆకస్మిక మరణం మాకు తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం...

భార్య: అంగలకుదిటి భ్రమరాంబ
కుమార్తెలు - అల్లుళ్లు:
వెలగలేటి భార్గవి - దుర్గాప్రసాద్
వెలుగు నిహారిక - కాశీరావు
బావమరిది: కందుకూరి శ్రీనివాసాచారి - ఉమా గాయత్రి
మేనల్లుడు: సాయితేజ, మేనకోడలు: నవ్య
మనుమలు - మనుమరాండ్రు: ఆదిత్య, చార్లీ, శ్రేష్ఠ, శ్రేయ, శాన్వి

అంగలకుదిటి పార్వతీశం చారిటబుల్ ట్రస్ట్, చీరాల

పెద్దకర్మ: ది.26-12-2025, శుక్రవారం, వేటపాలెం మండలం కొత్తపేట గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

సమయం లేదు మిత్రమా.. ఉన్నదంతా ఊడ్చేద్దామా..!

జేబులు నింపుకొనే పనిలో కొందరు సర్పంచులు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: పదవీ కాలం ముగింపు దశకు చేరుకోవడంతో ఉన్న నిధులు ఖర్చు చేసి అవకాశం ఉన్న మేరకు జేబులు నింపుకోవాలని కొందరు సర్పంచులు ఆరాటపడుతున్నారు. అవసరం లేని పనులు చేపడుతున్నారు. లెక్కకు మించి బిల్లులు పెట్టాలని పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి చేస్తున్నారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మొదట విడత 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. చిత్తూరు జిల్లాలోని 696 గ్రామ పంచాయతీలుండగా, ఎన్నికలు జరగని 13 పంచాయతీలు మినహాయించి మిగిలిన వాటికి సాధారణ నిధి (అన్‌టైడ్) కింద రూ. 11,40,81,966; టైడ్ నిధి కింద రూ. 17,11,22,917.. మొత్తం రూ. 28,52,04,883ను విడుదల చేశారు.

యాదమరి మండలం భూమిరెడ్డిపల్లి పంచాయతీలో వెలగని వీధి దీపాలు

పంచాయతీల్లో నిధులిలా..

- ఒక్కో గ్రామ పంచాయతీకి రూ. 2 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకూ నిధులు అందాయి. వీటితో పాటు ఇది వరకు విడుదలైన నిధులు, స్థానిక ఆదాయ వనరులతో సమకూరిన మొత్తాలు ఆయా పంచాయతీల ఖాతాల్లో ఉన్నాయి.
- జీడీ నెల్లూరు మండలంలోని ఓ పంచాయతీలో తాగునీటి బోరు స్టార్టరు మరమ్మతుకు గురైంది. బాగు చేయడానికి రూ. 3 వేలు వ్యయం చేశారు. అయితే మోటారు పంపునూ మరమ్మతు చేసినట్లు రూ. 20 వేలు బిల్లు పెట్టాలని తనపై సర్పంచి ఒత్తిడి చేస్తున్నట్లు సంబంధిత కార్యదర్శి అధికారులకు సమాచారమిచ్చారు.
- బంగారుపాళ్యం మండలంలో వైకాపాకు చెందిన ఓ సర్పంచి కార్యదర్శితో కలిసి పనులు చేయకుండానే నకిలీ బిల్లులు పెట్టి రూ. 4 లక్షలు నిధులు స్వాహా చేశారు. స్థానికుల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన అధికారులు సదరు కార్యదర్శిని సస్పెండ్ చేశారు.

చేయాల్సిన పనులివీ..

- అన్‌టైడ్ నిధులను విద్యుత్ ఛార్జీలు, ఎల్ఈడీ లైట్ల నిర్వహణ, సీసీ రోడ్ల నిర్మాణం, శ్మశానవాటికల అభివృద్ధి, ఇతర అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
- టైడ్ నిధులను 50 శాతం పారిశుద్ధ్య కార్యక్రమాలకు, మిగిలిన 50 శాతం నిధులను తాగునీటి అవసరాలకు వెచ్చించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

త్వరలో మార్గదర్శకాలు

పంచాయతీ నిధులు ఇష్టానుసారం డ్రా చేస్తే కార్యదర్శిని బాధ్యులను చేసి చర్యలు చేపడతాం. ఆరోపణల నేపథ్యంలో ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం ఒకట్రెండు రోజుల్లో స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయనుంది. ప్రతి పనికీ లెక్క ఉండాలి. పారదర్శకంగా లేకుంటే చర్యలు చేపట్టడంతో పాటు నిధులు రికవరీ చేయిస్తాం.

– సుధాకర్‌రావు, డీపీవో

వాట్సప్‌లోనే ఆర్టీసీ టికెట్లు బుకింగ్

పలమనేరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు టికెట్లను ఇకపై వాట్సప్‌లోనే బుక్ చేసుకోవచ్చని పలమనేరు ఆర్టీసీ డీఎం అల్తాఫ్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రయాణికులు ఇక కౌంటర్ల వద్ద వేచి ఉండాల్సిన పని లేదన్నారు. వాట్సప్ నంబరు 95523 00009కు సందేశం పంపి టికెట్ బుక్ చేసుకోవచ్చన్నారు. కార్గో సర్వీసు కూడా ఇంటి వద్దకే వస్తుందన్నారు.

ఏడుకొండల వాడా..!

భూదేవి కాంప్లెక్స్ వద్ద రద్దీ

క్యూలైన్లో ఇబ్బంది పడుతున్న బాలుడు

అలిపిరి వద్ద బారులు తీరిన వాహనాలు

రోదిస్తున్న చిన్నారి

వరుస సెలవులతో తిరుమల భక్తులు పోటెత్తారు. స్వామి దర్శనానికి టోకెన్లు పొందడానికి తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. భక్తులు భారీగా తరలిరావడంతో భూదేవి కాంప్లెక్స్ వద్ద స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. – న్యూస్‌టుడే, తిరుపతి (తితిదే)

నేడు సీఎం చంద్రబాబు పర్యటన

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నాయుడు ఒకరోజు పర్యటన నిమిత్తం శుక్రవారం తిరుపతికి రానున్నారు. ఉదయం 8.10 గంటలకు ఉండవల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 9.35 గంటలకు ఎస్వీ వ్యవసాయ కళాశాలకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి 10.05 గంటలకు సంస్కృత విద్యాపీఠానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు భారతీయ విజ్ఞాన సమ్మేళనం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.10 గంటలకు జిల్లా పోలీసు నూతన కార్యాలయం ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1.35 గంటలకు బైరాగిపట్టెడలోని తెదేపా మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ నివాసానికి వెళ్లి ఎన్టీఆర్ రాజు కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. మధ్యాహ్నం 2.05 గంటలకు తిరుగు ప్రయాణం కానున్నారు. నగరంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.



కొత్త వ్యాపారానికి ఆర్‌సీ పొందొచ్చిలా..!

ముకోసం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కొత్తగా వ్యాపారం చేయాలని భావించే వారికి ఏ విధంగా ప్రారంభించాలన్న విషయమై ఎన్నో సందేహాలుంటాయి. ప్రధానంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ) ఎక్కడ పొందాలి..? ఎలా పొందాలన్న వివరాలకు తికమక పడుతుంటారు. జీఎస్టీ అమలుకు ముందు వీటి కోసం నానా తంటాలు పడాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఆర్‌సీ పొందే ప్రక్రియను కేంద్రం మరింత సులభతరం చేసింది.

- అద్దె, చిరునామా ఆధార్, పాన్ నంబర్లతో పాటు ఇంటి యజమాని ఆధార్ నంబరు, ఆ ఇంటి తాలూకు మున్సిపల్ పన్ను రసీదు వివరాలను జీఎస్టీ రిజిస్ట్రేషన్ సైట్‌లో పొందుపరచాలి.
- అనంతరం దరఖాస్తుదారుని ఫోన్ నంబరుకు వచ్చిన ఓటీపీని జీఎస్టీ రిజిస్ట్రేషన్ సైట్‌లో నమోదు చేయాలి.
- తర్వాత ఆన్‌లైన్‌లో కాంపోజిషన్ డీలరు లేదా, రెగ్యులర్ డీలర్ (జీఎస్టీ వ్యాపారం) అని ఎంపిక చేసుకోవాలి.
- నెలకు రూ. 2.50 లక్షలలోపు ఐటీసీ (ఇన్‌టాక్స్ క్రెడిట్) కోరే వ్యాపారులైతే కాంపోజిషన్ డీలరుగా.. రూ. 2.50 లక్షలకు మించి, ఐటీసీ కోరేవారైతే రెగ్యులర్ డీలరు(జీఎస్టీ)గా లైసెన్సు తీసుకోవాలి.
- ఏ తరహా వ్యాపారం చేయనున్నారో, విక్రయించే సరకులు, దుకాణ చిరునామా వివరాలు పొందుపరచాలి.
- దరఖాస్తు చేసిన వారంలోగా లైసెన్సు మంజూరవుతుంది.
- కాంపోజిషన్ డీలర్ అయితే ప్రతి మూడు నెలలకోసారి అమ్మకాలపై ఒక శాతం పన్ను చెల్లిస్తూ ఆన్‌లైన్‌లో రిటర్న్సు దాఖలు చేయాలి.
- రెగ్యులర్ డీలర్ అయితే ప్రతి నెలా 20వ తేదీలోగా గత నెలలో అమ్మకాలు, కొనుగోళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచి జీఎస్టీ చెల్లిస్తూ రిటర్న్సు దాఖలు చేయాలి. లేకుంటే రూ. 2500 వరకు జరిమానా విధిస్తారు.

ఏసు జననం.. లోక పావనం

చిత్తూరు సీఎస్ఐ టౌన్ చర్చిలో సందేశమిస్తున్న రెవరెండ్ డాల్విన్ క్రిస్టిదాస్

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండగను జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. చిత్తూరులోని సీఎస్ఐ టౌన్ చర్చిలో రెవరెండ్ డాల్విన్ క్రిస్టిదాస్ దేవ సందేశాన్ని ఉపదేశించారు. లోక రక్షకుడి చల్లని దీవెనలతో ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, చుడా ఛైర్‌పర్సన్ హేమలత, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. గిరింపేటలోని షకీనా ప్రార్థనా మందిరం, పలమనేరు రోడ్డులోని జాన్ బాస్కో చర్చి, లక్ష్మీనగర్ కాలనీలోని సెయింట్ లూక్ చర్చి, రీడ్స్‌పేట చర్చిలలో ఆరాధన కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టారు.

కొవ్వొత్తులు వెలిగిస్తున్న క్రైస్తవులు

భూసారం.. పరీక్షలు నిస్సారం

ఫలితాల జారీలో తీవ్ర జాప్యం

న్యూస్‌టుడే, చిత్తూరు(వ్యవసాయం): ఏ పంటకు ఏ భూమి అనుకూలం.. అందులో ఏం సాగు చేయొచ్చు. సారం ఎంత..? ఏ లోపం ఉంది..? ఎంత మోతాదులో ఎరువులు వినియోగించాలి తదితర అంశాలు భూసార పరీక్షల ఫలితాల ద్వారానే తెలుసుకోవచ్చు. కొందరు జిల్లా స్థాయి అధికారుల అలసత్వం ఫలితంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.. జిల్లాలో నెలలు గడుస్తున్నా భూసార పరీక్ష ఫలితాలు అందజేయక పోవడమే ఇందుకు నిదర్శనం.

ఏప్రిల్‌లో మట్టి నమూనాలు సేకరిస్తున్న వ్యవసాయాధికారులు

ఎనిమిది నెలలైనా..: ఖరీఫ్ సీజన్‌కు ముందే భూసార పరీక్ష ఫలితాలు ఇస్తామని అధికారులు చెప్పిన మాటలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఖరీఫ్ పూర్తయ్యి.. రబీ ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా నేటికీ ఫలితాల కార్డులు రైతులకు అందలేదు. ఏప్రిల్, మే నెలలో లక్ష్యం మేరకు భూసార పరీక్షల కోసం మట్టి నమూనాలు సేకరించారు.

అధికంగా యూరియా వినియోగం..

జిల్లాలో ప్రధానంగా వరి, వేరుసెనగ, చెరకు, ఉద్దులు, పెసలు, రాగి, కంది పంటలతో పాటు ఉద్యాన పంటలు మామిడి, టమాటా, అరటి, పూలు, కూరగాయల పంటలను రైతులు సాగు చేస్తున్నారు. భూమిలో పరిస్థితులు తెలియక వరి, ఇతర పంటలకు రైతులు యూరియాను అధికంగా వినియోగిస్తున్నారు. దీంతో అవసరానికి మించి వాడటంతో కొరత ఏర్పడుతోంది. ఇప్పటికే భూసార పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు పంపిణీ చేసి అవగాహన కల్పిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని పలువురి అభిప్రాయం.

సేకరణ ఇలా..

- రైతు సేవా కేంద్రాలు: 502 (ఏప్రిల్ నాటికి)
- సేకరించిన నమూనాలు: 28 వేలు

నెలలు గడిచినా పరీక్షలెన్నడో..?

చిత్తూరులోని కట్టమంచి మార్కెట్ యార్డులోని భూసార పరీక్ష ఫలితాల ప్రయోగశాల పునఃప్రారంభానికి నోచుకోలేదు. ఎనిమిది నెలల క్రితం రూ. 16 లక్షలు విడుదల చేశారు. అయినా ఈ ప్రయోగశాల వినియోగంలోకి రాకపోవడం ఇక్కడి అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళీకృష్ణను వివరణ కోరగా.. త్వరలోనే ఫలితాల కార్డులు అందిస్తామన్నారు.

అక్రమాలకు రామ్‌రామ్‌జీ

అవినీతికి అడ్డుకట్ట..

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి హామీ పథకం.. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్(వీబీజీ రామ్‌జీ) పథకంగా మారింది. దీంతో పాటే పథకం అమల్లో సమూల మార్పులను కేంద్ర ప్రభుత్వం రూపొందించి కొత్త చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. మార్గదర్శకాలను జిల్లాల వారీగా జారీ చేయాలని రాష్ట్రాల సీఎస్‌లను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. తద్వారా ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని స్పష్టం చేసింది.

ఉపాధిహామీలో సమూల మార్పులు

- 2006 నుంచి జరిగిన సామాజిక తనిఖీలు: 19 విడతలు
- గుర్తించిన అక్రమాలు: రూ. 4.85 కోట్లు
- రికవరీ చేసిన మొత్తం: రూ. 3.27 కోట్లు
- చేయాల్సింది: రూ. 1.59 కోట్లు

ఉపాధి హామీ పథకంలో అక్రమాలు అనేకం. చేయని పని చేసినట్లు మస్టర్లు వేయడం, నాయకులకు అనుకూలమైన పేర్లు అప్‌లోడ్ చేసి వారి ఖాతాల్లో వేతనాలు జమ చేయించడం. ఎంతో కొంత వారికిచ్చి మిగిలిన మొత్తాన్ని కాజేయడం. మరోవైపు యంత్రాలతో గోతులు తీసి, మనుషులతో నగిషీలు చెక్కించి పలుగు, పారతో పనిచేసినట్లు చిత్రాలు తీసి, రూ. కోట్లలో స్వాహా చేశారు.

ఇలా చేస్తారు..

- మస్టర్లు, వివరాలను రియల్ టైమ్‌లో జియోట్యాగ్ ఫొటోలతో అప్‌డేట్ చేస్తారు.
- ఇప్పటికే శ్రామికుల జాబ్‌కార్డ్‌తో ఈకేవైసీని అనుసంధానించారు.
- పని ప్రదేశంలో ఉదయం, సాయంత్రం శ్రామికుల ఫొటోలు అప్‌లోడ్ చేయాలి.
- ఎవరైనా బినామీ పేర్లతో పనిచేసినా, ఫొటోలు తీసినా ప్రత్యేక యాప్ గుర్తించి తిరస్కరిస్తుంది.
- కొత్త చట్టం, నిబంధనలపై గ్రామాల్లో విరివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది.

వివరాలు..

- జిల్లాలో జాబ్‌కార్డులు: 2.67 లక్షలు
- వేతనదారులు: 4.79 లక్షల మంది
- అవసరాన్ని బట్టి పనికి హాజరవుతున్నవారు: 2 నుంచి 3 లక్షలు
- గతంలో రోజూ సగటున పనికి వచ్చినవారు: 35 వేలు
- ప్రస్తుతం రోజుకు హాజరవుతున్న శ్రామికులు: 15 వేలు

17 పంచాయతీల విభజనకు ప్రతిపాదనలు

చిత్తూరు(జిల్లా పంచాయతీ): పంచాయతీల పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో జిల్లాలో లెక్కకు మించి దరఖాస్తులు వచ్చాయని డీపీవో సుధాకర్‌రావు గురువారం తెలిపారు. అయితే వీటితో పంచాయతీల విభజన, విలీనం వీలుకాదని, ఆయా పంచాయతీల గ్రామసభల తీర్మానం సహా స్పష్టమైన కారణాలు, అర్హత ఉండాలని స్పష్టం చేశారు. దరఖాస్తులు స్క్రూట్నీ చేసి 17 పంచాయతీల్లో విభజన, విలీన దరఖాస్తులు ప్రభుత్వానికి నివేదించనున్నామని, వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఆధ్యాత్మికత.. ఆధునికత.. విజ్ఞాన వీచిక

ఈనాడు డిజిటల్, తిరుపతి; తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్రాచీన భారతీయ జ్ఞాన సంపదకు, ఆధునికశాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలకు మధ్య వారధిని నిర్మిస్తూ.. దేశ వైజ్ఞానిక సత్తాను ప్రపంచానికి చాటేందుకు తిరుపతి వేదిక సిద్ధమైంది. 'విజ్ఞాన భారతి' ఆధ్వర్యంలో కేంద్రం సహకారంతో నిర్వహిస్తున్న 'భారతీయ విజ్ఞాన సమ్మేళనం (బీవీఎస్) - 2025' ఈనెల 26 నుంచి 29 వరకు తిరుపతిలోని సంస్కృత విశ్వవిద్యాలయంలో అట్టహాసంగా జరగనుంది. 'సమగ్ర వికాసానికి భారతీయ దృక్పథం' అనే ప్రధాన లక్ష్యంతో ఆధ్యాత్మిక నగరిలో ఈ వైజ్ఞానిక కుంభమేళా కొలువుదీరనుంది.

ప్రత్యేక ఆకర్షణలు ఇలా

- బి.వి.ఎస్. ఎక్స్‌పో: ఇస్రో, డీఆర్డీఓ, సీఎస్ఐఆర్, ఐఐటీల నుంచి ఆధునిక సాంకేతిక ప్రదర్శనలు
- సైన్స్ బుక్ ఫేర్: వెయ్యికి పైగా శాస్త్రీయ గ్రంథాలతో నిర్వహించే ఈ ప్రదర్శన పుస్తకప్రియులకు కనువిందు చేయనుంది.
- సైన్స్ మ్యాజిక్ షో: నిత్యజీవితంలో సైన్స్ గొప్పతనాన్ని వివరించే అద్భుత ప్రయోగాలు.
- దేశ వ్యాప్తంగా 6 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం 'నో యువర్ హెరిటేజ్' పేరుతో పోటీలు.

చర్చించనున్న 12 విభిన్న అంశాలు

- **నిరామయత్వం (వన్‌హెల్త్):** ఆయుర్వేదం, వృక్ష, పశు ఆయుర్వేదాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం.
- **గణితం – ఖగోళశాస్త్రం:** సున్నా, దశాంశ పద్ధతి వంటి భారతీయుల గొప్పతనంపై విశ్లేషణ.
- **వాస్తు విజ్ఞానం:** ప్రకృతికి అనుగుణంగా భవన నిర్మాణ శాస్త్రం.
- **భాషా విజ్ఞానం:** భారతీయ భాషల పరిణామం, శాస్త్రీయత.
- **కృషి–పశుపాలన:** సంప్రదాయ వ్యవసాయం, పశుసంవర్ధకంలో మెలకువలు.
- **ధాతు విజ్ఞానం (మెటలర్జీ):** లోహశాస్త్రంలో భారతదేశం సాధించిన ప్రగతి.
- **పర్యావరణ పరిరక్షణ:** ప్రకృతిని కాపాడుకునే ప్రాచీన జీవన విధానాలు.
- **వాయుమండల – సాగర విజ్ఞానం:** వాతావరణం, సముద్ర శాస్త్రాల్లో భారతీయ వారసత్వం.
- **కళా విజ్ఞానం:** నృత్యం, సంగీతం వెనుక ఉన్న భౌతికశాస్త్ర సూత్రాలు.
- **లోక పరంపర:** గ్రామీణ వృత్తులు, హస్తకళల్లో దాగి ఉన్న విజ్ఞానం.
- **అక్షయ శక్తి:** పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం.
- **నీతి – వార్త:** శాస్త్ర సాంకేతిక విధానాలు, మేధో సంపత్తి హక్కులు.

నాణ్యత నవ్వులపాలు

- రూ.7 కోట్లతో అంతరాష్ట్ర రహదారి పనులు
- పూర్తికాకముందే బయటపడుతున్న లోపాలు

జిల్లా సరిహద్దులోని చిత్తూరు-గుడియాత్తం అంతరాష్ట్ర రహదారి దుస్థితి మళ్లీ మొదటికొచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్డు నిర్మాణానికి రూ. 7 కోట్లు మంజూరు చేసింది. రూ. 5.90 కోట్ల ఉపాధి హామీ నిధులు, రూ. 1.10 కోట్ల ఆర్‌అండ్‌బీ నిధులు కేటాయించారు. యుద్ధ ప్రాతిపదికన రహదారి పనులు ప్రారంభించారు. జోడిచింతల వద్ద పోలీసుస్టేషన్ నుంచి రాష్ట్ర సరిహద్దు కన్నికాపురం వరకు 8 కి.మీ.ల మేర మరమ్మతులు చేపట్టారు. నిర్ణీత వ్యవధిలో వాటిని పూర్తి చేయకపోవడంతో గుత్తేదారుపై కలెక్టర్ పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పనులు మమ అనిపించారు. కాశిరాళ్ల కొత్తూరు వద్ద కల్వర్టు నిర్మించి అటు, ఇటు రోడ్డు వేయకుండా అలానే వదిలేశారు.

కొత్తూరు వద్ద అసంపూర్తిగా రహదారి నిర్మాణం

8 కిమీ మేర గుంతలు..

కాశిరాళ్లలో సీసీరోడ్డు నిర్మించి. . దాన్ని తారు రోడ్డుకు కలపకుండా వదిలేశారు. కొత్తగా వేసిన తారు నాసిరకంగా ఉండటంతో మంగళపల్లి, భూమిరెడ్డిపల్లి బస్టాపు వద్ద రోడ్డు దెబ్బతింది. 8 కిమీ పొడవునా మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. ఇలాగే వదిలేస్తే పరిస్థితి మరింత దిగజారిపోయేలా ఉంది. ఈసారి మరమ్మతులు కాకుండా కొత్తగా రోడ్డు నిర్మించాలని రెండు, రాష్ట్రాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై ర.భ.శాఖ ఏఈఈ ఆదికేశవులు మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేస్తామని, దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, యాదమరి

ఉపాధ్యాయుడి ఇంట్లో భారీ చోరీ

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని తొలిమిట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు కృష్ణయ్య ఇంట్లో బుధవారం రాత్రి భారీ చోరీ జరిగిందని ఎస్సై ఏడుకొండలు తెలిపారు. గురువారం ఇంటి తలుపులు తెరచి ఉండటాన్ని స్థానికులు గమనించి ఉపాధ్యాయుడికి చెప్పారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. కృష్ణయ్య బుధవారం తిరుపతిలో చదువుతున్న కుమార్తె వద్దకు వెళ్లారు. ఇదే అదనుగా దొంగలు ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉంచిన 63 సవర్ల బంగారు ఆభరణాలు, అర కిలో వెండి, రూ. 2.50 లక్షల నగదు చోరీ చేశారు.

కంగుంది దుర్గం.. వెయ్యేళ్ల చరిత్రకు సాక్ష్యం

పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

దుర్గం చుట్టూ రక్షణ కోట.. బురుజులు



త్రిరాష్ట్ర కూడలిలోని కుప్పం ప్రాంతంలో పలు చారిత్రక కట్టడాలు నాటి పాలెగాళ్లు, జమీందారీల పాలనను నేటి తరానికి గుర్తు చేస్తూ.. సజీవ సాక్ష్యాలుగా నిలిచాయి. దాదాపు వెయ్యేళ్ల కిందట.. 1066- 1132 మధ్య కాలంలో కంగి- కంగడు అనే దంపతులు కుప్పం ప్రాంతానికి అధిపతులుగా పాలన సాగించారు. తూర్పు ప్రాంతంలో. . తమిళనాడు సరిహద్దున దట్టమైన అటవీ ప్రాంతంలో దాదాపు వెయ్యి అడుగుల ఎత్తైన సహజ సిద్ధ దుర్గంపై స్థావరాన్ని నిర్మించుకున్నారు. రాళ్లతో కూడిన బురుజుపై ఉన్న ఆలయాలు, బావులు, ఫిరంగి నేటికీ చెక్కుచెదరలేదు. చుట్టూ ఎత్తైన కోట, బురుజులు నాటి జమీందారీల పాలనను గుర్తుకు తెస్తున్నాయి. నాటి కంగి- కంగడు దంపతుల పేరును చిరస్థాయిగా నిలిపే విధంగా కోట పరిసర ప్రాంతానికి 'కంగుంది' దుర్గం అని నామాన్ని నాటి రాజు కంబినాయుడు ప్రకటించినట్లు స్థానికులు చెబుతుంటారు. సీఎం చంద్రబాబు చొరవతో కంగుంది కోట, పరిసర ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. – న్యూస్‌టుడే, కుప్పం.

వరసిద్ధుడి దర్శనానికి ఐదు గంటలు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దర్శనానికి వరుస సెలవుల నేపథ్యంలో భక్తులు గురువారం పోటెత్తారు. ఉదయం నుంచి వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. దర్శనానికి ఐదు గంటల సమయం పట్టింది. చిన్నారులు, వృద్ధులు వెళ్లేందుకు ఎలాంటి క్యూలైన్లు లేకపోవడం, భక్తుల రద్దీ బాగా ఉండటంతో వారు దర్శనానికి ఎటు వెళ్లాలో తెలియక చాలా ఇబ్బంది పడ్డారు.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు, ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...
పూర్తి వివరాలకు:
80085 13290

(c) eenadu

ఈఎస్‌ఎల్ క్రీడా సంబరానికి సై

నేటి నుంచి క్రికెట్ పోటీలు

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల కళాశాల క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన 'ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్)- 2025'కు రంగం సిద్ధమైంది. క్రికెట్‌లో ప్రతిభావంతుల్ని వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'ఈఎస్‌ఎల్' పండగకు సమయం ఆసన్నమైంది. వర్ధమాన క్రికెటర్ల ప్రతిభకు వేదికగా నిలుస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్న 'ఈనాడు' క్రికెట్ శుక్రవారం ప్రారంభం కానుంది.

❖ తిరుపతి జిల్లా సీనియర్, జూనియర్ జట్ల మధ్య పోటీలకు శ్రీవేంకటేశ్వర ఉన్నత పాఠశాల మైదానం, ఎస్వీయూ స్టేడియం వేదిక కానున్నాయి. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ విభాగంలో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, మెడికల్, ఫార్మా కళాశాలల జట్లు తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. తొలుత జిల్లాస్థాయిలో మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం ప్రాంతీయ స్థాయిలో మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు. చివరి అంచె పోటీలు రాష్ట్రస్థాయిలో జరగనున్నాయి.

Title Sponsor
Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY — MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner FM Partner TV Partner
Organised by

26.12.2025 నేడు

(గ్రౌండ్-1: ఎస్వీ ఉన్నత పాఠశాల మైదానం (సీనియర్స్))

- **ఉదయం 8.00 గంటలకు:** శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల, తిరుపతి x ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల, తిరుపతి
- **ఉదయం 10.30 గంటలకు:** ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి x సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, పుత్తూరు
- **మధ్యాహ్నం 2.00 గంటలకు:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాకాల x శ్రీవిద్యానికేతన్ ఇంజినీరింగ్ కళాశాల, తిరుపతి

(గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం (సీనియర్స్))

- **ఉదయం 8.00:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కుప్పం x ఎస్వీయూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ ఇన్ ఎడ్యుకేషన్, తిరుపతి
- **ఉదయం 10.30:** వేము డిగ్రీ కళాశాల, పి.కొత్తకోట x శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, చిత్తూరు
- **మధ్యాహ్నం 2.00:** శ్రీవెంకటేశ పెరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ, పుత్తూరు x ఎన్‌బీకేఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, విద్యానగర్

27.12.2025 రేపు

(గ్రౌండ్-1: ఎస్వీ ఉన్నత పాఠశాల మైదానం (సీనియర్స్))

- **ఉదయం 8.00:** ఎస్వీ వైద్య కళాశాల, తిరుపతి x అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, తిరుపతి
- **ఉదయం 10.30:** శ్రీపద్మావతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, తిరుపతి x ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల, తిరుపతి
- **మధ్యాహ్నం 2.00:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కార్వేటినగరం x పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చిత్తూరు

(గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం (సీనియర్స్))

- **ఉదయం 8.00:** కృష్ణతేజ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, తిరుపతి x గేట్ డిగ్రీ కాలేజ్, తిరుపతి
- **ఉదయం 10.30:** మదర్‌థెరిసా డిగ్రీ కళాశాల, పలమనేరు x ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి
- **మధ్యాహ్నం 2.00:** సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, సి.గొల్లపల్లి x కుప్పం ఇంజినీరింగ్ కళాశాల, కుప్పం

చిట్టి మెదడు.. గొప్ప ఆవిష్కరణ

- పర్యావరణహిత ప్రాజెక్టులు రూపొందించిన బాలలు
- జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపిక

రామకుప్పం, కల్లూరు, న్యూస్‌టుడే: వారివి చిట్టి మెదళ్లే కానీ.. గట్టి ఆలోచనలు చేశారు.. చదువుకునే వయసులోనే పర్యావరణ హితులుగా మారారు. పాఠ్యాంశాల్లో నేర్చుకున్న అంశాలతో ప్రకృతి ప్రయోజనకరమైన ఆవిష్కరణ దిశగా తమ ప్రాజెక్టులు రూపొందించారు. జాతీయ స్థాయి ప్రదర్శనకు వీరి ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. వీరిలో ఒకరు. మహిళలు రుతుస్రవ సమయంలో వాడే ప్యాడ్లు మట్టిలో కలవాలంటే చాలా ఏళ్లు పడుతుందని గ్రహించి దీనికి పరిష్కార మార్గం చూపారు. మరో ఇద్దరు సౌరశక్తితో అన్నదాతలకు అవసరమైన విద్యుత్తు సరఫరాకు ప్రాజెక్టు రూపొందించారు. అందరి మన్నన అందుకున్నారు.

ప్రాజెక్టుతో జుల్ఫాన్

- ■ **ప్రయోగం:** ఆరోగ్య సంరక్షణలో శానిటరీ ప్యాడ్ల ప్రాముఖ్యం
- ◆ **విద్యార్థి పేరు:** జుల్ఫాన్
- ❖ **తల్లిదండ్రులు:** నజియా, ఖయ్యూమ్
- ● **పాఠశాల:** రామకుప్పం జడ్పీ బాలికోన్నత
- ○ **గైడ్ టీచర్:** రోజారాణి
- ❑ **రూపకల్పన:** మొక్కల నార వాడి తక్కువ వ్యయంతో శానిటరీ ప్యాడ్లు
- ✪ **ప్రయోజనం:** పర్యావరణానికి హాని లేకుండా త్వరగా మట్టిలో కలిసిపోవడం.

ప్రాజెక్టుతో విద్యార్థినులు

- ■ : స్మార్ట్ అగ్రికల్చర్
- ◆ : వి.తోరణ, పి.ద్రాక్షయణి
- ● : ఎల్లంకివారిపల్లె జడ్పీ ఉన్నత
- ○ : వి.వాసుదేవ రెడ్డి
- ❑ : సౌర ఫలకాలతో సాగుకు అవసరమైన విద్యుదుత్పత్తి
- ✪ : విద్యుత్తు ఛార్జీలు కట్టలేక బాధపడుతున్న రైతులకు ఉపశమనం.

హనుమాన్ చాలీసా ఆలపిస్తున్న భక్తబృందం

హనుమాన్ చాలీసా శ్రవణంతో సకల పాప హరణం

కాణిపాకం, న్యూస్‌టుడే: హనుమాన్ చాలీసా శ్రవణంతో సకల పాపాలు హరిస్తాయని వరసిద్ధి వినాయకస్వామి ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఎం.మణినాయుడు తెలిపారు. ఆలయ ఆస్థాన మండపంలో 11వ వార్షిక హనుమాన్ చాలీసా మహాయజ్ఞ భజన గానామృతాన్ని గురువారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఉదయకుమారశర్మ, జగదీష్, భాస్కరరావు, భక్తులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం వాయిదా

కాణిపాకం, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు కల్పించాల్సిన వసతులపై జిల్లా స్థాయి అధికారులతో శుక్రవారం నిర్వహించాల్సిన సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు శనివారానికి మార్పు చేశారు. ఈ విషయాన్ని ఆలయ ఈవో పెంచల కిశోర్ గురువారం తెలిపారు.

మ్యాన్‌హోల్.. గుండె హడల్..!

చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శివాలయం వీధికి వెళ్లే మార్గంలో ప్రమాదం పొంచి ఉంది. నాలుగు రోడ్ల కూడలిలోని మ్యాన్‌హోల్ స్థానికులు సహా వాహన చోదకులను హడలెత్తిస్తోంది. చిన్నారులు అటుగా వెళ్లారంటే పెద్దల గుండెలు గుభేల్‌మంటున్నాయి. ద్విచక్ర వాహన చోదకులు రాత్రివేళ ఈ గొయ్యి కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ వీధిలో పాఠశాలలు సైతం ఉండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. - ఈనాడు, చిత్తూరు

దేశం గర్వించదగ్గ మహానేత వాజ్‌పేయీ

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ దేశం గర్వించదగ్గ మహానేత అని భాజపా జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు తెలిపారు. వాజ్‌పేయీ జయంతి సందర్భంగా గురువారం చిత్తూరులోని గాంధీ విగ్రహ కూడలి వద్ద చిత్తూరు సెంట్రల్ అధ్యక్షుడు షణ్ముగం.. నగరంలోని 400 మంది పేదలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక గంగినేని చెరువు పార్కు ప్రాంగణంలో వాజ్‌పేయీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, నారాయణస్వామినాయుడు, రామభద్ర తదితరులు పాల్గొన్నారు.

దుప్పటి అందజేస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు

కాటేజీ నిర్మాణానికి రూ.9.5 లక్షల విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి సంబంధించి వినాయక సదన్‌లో ఓ కాటేజీ నిర్మాణానికి యాదమరి మండలం లక్ష్మయ్యకండ్రిగకు చెందిన షణ్ముఖ పౌల్ట్రీ ఫార్మ్స్ యజమాని పూల జయలక్ష్మి, సుబ్రహ్మణ్యం రూ.9.5 లక్షల డీడీని ఏఈవో రవీంద్రబాబుకు గురువారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు, పండితులు వేదాశీర్వచనం చేశారు. సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న పూల జయలక్ష్మి, సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు

రైల్వే డివిజన్ సాధనకు 28న ర్యాలీ

తిరుపతి (భవానీనగర్) న్యూస్‌టుడే: బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 28న తిరుపతి నగరంలో భారీ ర్యాలీ (ద్విచక్ర వాహనాలు, ఆటోలు) జరగనుందని సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో టిప్కో ఛైర్మన్ వేణుగోపాల రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజలు, యువత, విద్యార్థులు ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. టిప్కో అధ్యక్షులు వై.ఎస్.బాబు, ఉపాధ్యక్షులు బుజ్జిబాబు నాయుడు, చింతకాయల కృష్ణయ్య పాల్గొన్నారు.

వైకుంఠ దర్శనాలకు తితిదే విస్తృత ఏర్పాట్లు

ఏర్పాటు చేస్తున్న ఆలయ సెట్టింగ్

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో ఈనెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాలను వైభవంగా నిర్వహించేందుకు తితిదే విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. శ్రీవారి ఆలయం ఎదుట ఆధ్యాత్మిక ఉట్టిపడేలా పలు నమూనాలతో సెట్టింగ్ నిర్మిస్తున్నారు.

COACHES AND INSTRUCTORS REQUIRED

National Academy of Customs, Indirect Taxes & Narcotics (NACIN), Palasamudram, invites applications from eligible and experienced candidates for empanelment of Part-Time Coaches / Instructors on a purely temporary and need-based basis in the following disciplines: Gym Trainer (2), Tennis (1), Football (1), Badminton (1), Volleball (1), Vocal Music (1), Instrumental Music (2), Classical Dance (1), Modern/Contemporary Dance (1), Zumba (1), Yoga (1). Eligible candidate may submit their applications by 15-01-2026 to the Additional Director General, NACIN, Palasamudram, Sri Satyasai Dist., AP - 515 241. For detailed Notice pls visit www.nacin.gov.in or www.cbic.gov.in.

Sd/- Joint Director (Admin), NACIN, Palasamudram.

'వైకాపా పాలనలో అవినీతి'

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఐదేళ్ల వైకాపా పాలనలో అనేక అవినీతి, అక్రమాలు జరిగాయని తితిదే పాలకవర్గ సభ్యుడు శాంతారామ్ ఆరోపించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పక్కన పెట్టి, అసత్య ప్రచారాలు చేయడం సబబు కాదన్నారు. అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శాంతారామ్ మాట్లాడుతూ.. తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా కొందరు సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్, పుర ఛైర్మన్ సెల్వరాజ్ పాల్గొన్నారు.

ఆలస్యం.. తప్పని సంకటం

ముక్కంటి ఆలయానికి భారీగా తరలివచ్చిన జనం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తజన సంద్రంగా మారింది. గురువారం ఉదయం నుంచి రాత్రి ఆలయం మూత వేసే సమయానికి ముప్పై వేలకు పైగా భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. రాహు, కేతు పూజలు, ప్రవేశ దర్శనం, ప్రసాద విక్రయ టికెట్లు భారీగా అమ్ముడుపోయాయి. ఆన్‌లైన్ సేవలను భక్తులు మరింతగా ఉపయోగించుకున్నారు.

ముక్కంటి దర్శనార్థం వచ్చిన భక్తులతో గురువారం ఆలయంలోని అన్ని క్యూలైన్లు నిండిపోయాయి. దర్శనానికి భక్తులు భారీగా తరలివెళ్తున్నా ఆలయం నుంచి బయటకు వచ్చే వాళ్లు తక్కువగా ఉండటం, వీలైనంత మేర ఆలయంలోనే ఉండి పోవడంతో రద్దీ నెలకొంటోంది.

ముక్కంటి ఆలయ క్యూలైన్లలో భక్తుల నిరీక్షణ

దర్శనం పూర్తయిన భక్తులను వీలైనంత త్వరగా బయటకు పంపే దిశగా చర్యలు చేపట్టకపోవడంతో రద్దీ నెలకొంది. దీనికి తోడు అంతరాలయ దర్శనాలు, వీవీఐపీ దర్శనాలతో రద్దీ కొనసాగుతూనే వచ్చింది.

తగ్గని మహిళల రద్దీ..: గతంలో భక్తుల రాకకు తగ్గట్టుగా రాహు, కేతు పూజలు రికార్డు స్థాయిలో నమోదయ్యేవి. రాష్ట్రంలో శ్రీశక్తి పథకం అమల్లోకి రావడంతో ఆలయానికి రద్దీ పెరిగినా దోష నివారణ పూజలు సాధారణంగా ఉన్నాయి. ప్రస్తుతం వారంలో నాలుగైదు రోజులు రద్దీ తగ్గుముఖం పట్టడం లేదు. ఈ పరిస్థితుల్లో భక్తులకు సంతృప్తికర దర్శనం ప్రధాన లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాల్సి ఉంది.

జస్టిస్ మనోజ్‌కుమార్ తివారీకి జ్ఞాపిక అందజేస్తున్న ఏఈవో రవీంద్రబాబు

గణనాథుడి సేవలో ఉత్తరాఖండ్ హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని ఉత్తరాఖండ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్‌కుమార్ తివారీ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం రాత్రి దర్శించుకున్నారు. ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శనం అనంతరం వారికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ రవి పాల్గొన్నారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

న్యూ ప్రాజెక్ట్: బయో మాగ్నెటిక్ మాట్రిసెస్ హైడ్రోజన్ వాటర్ బాటిల్‌ను డైరెక్ట్ మార్కెటింగ్ చేయడం కొరకు టీంలీడర్స్ కావలెను. ప్రతిరోజు ఆదాయం. # 9959974159.

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ తిరుపతి & అనంతపురం జిల్లాల్లో ఫీల్డ్ నందు Filed Technician - ITI Electrician/ Elec Mechanics/ Electr & Welder కావలెను. Q: 2 వీలర్, డ్రైవింగ్ లైసెన్స్, జీతం, TA, DA, PF, ESI & Bonus, career@shreejamilk.com. ✆ 91542 82113.

Primary and Pre Primary Teachers all సబ్జెక్ట్స్, వార్డెన్, ఆయాలు కావలెను. శ్రీ మాతృశ్రీ హైస్కూల్, రైల్వేకాలనీ, తిరుపతి. 94407 29853.

REAL ESTATE

LEASE/ RENT

GENERAL

హౌస్ లీజుకు ఇవ్వాలనుకుంటున్నారా? రెంటుకు ఇవ్వాలనుకుంటున్నారా? మమ్మల్ని సంప్రదించండి. skbvrealestate@gmail.com. ✆ 98664 37896.

JOBS

TELECALLERS in Tirupati, Freshers Only. Salary + Incentives Confident in Communication & Target Oriented. ✆ 83318 15717.

Wanted Male Counselors as Admin Staff Qualification any Degree, Age Limit: 25 to 45 years (Must be Married) having experience in Educational organisations will be preferable. Salary upto: 18,000/-. Working Location. Master Minds College, Tirupati. Contact: 89781 80843.

TELE CALLERS Female Qua: Any Degree & Basic System Knowledge. N Sreenath Reddy Recovery Agency, Bairagi patteda, TPT. 9032801545.

EENADU THE Ec WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వంద ఎకరాల్లో దివ్య వృక్షాలు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ఆలయాలతో పాటు దేశవ్యాప్తంగా నిర్మించే ఆలయాలకు ధ్వజస్తంభాలు, రథాల నిర్మాణం కోసం అవసరమైన దివ్య వృక్షాలు పెంచడానికి కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో సభ్యులు ఈ ప్రాజెక్టును తీర్మానించి ఆమోదించారు. దేశంలో తొలిసారిగా ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా దివ్య వృక్షాల పెంపకాన్ని తితిదే ప్రారంభించనుంది.

పలమనేరులోని గోసంరక్షణ కేంద్రం

పరీక్షలు చేసి

పలమనేరులోని తితిదే గోశాల ప్రాంగణం ఐదు వందల ఎకరాలు ఉంది. ఈ ప్రాంతం వృక్షాలు పెంచడానికి అనువైందా? కాదా? అని గుర్తించేందుకు అటవీశాఖ డీఎఫ్‌వో ఫణికుమార్ నాయుడు ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించారు. అన్ని విధాలా ఇది అనుకూలమైనదని తేలడంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టారు. మొదట వంద ఎకరాల్లో వీటిని నాటనున్నట్లు అధికారులు తెలిపారు.

శాస్త్రీయంగా..

ప్రస్తుతం తితిదే పెంచనున్న దివ్య వృక్షాలను ఆధ్యాత్మిక, జ్యోతిష విధానాలకు అనుగుణంగా ఎంపిక చేస్తారు. ధ్వజస్తంభాల కోసం టేకు, అగిశ లేదా ఇండియన్ కినో, టెర్మినేలియా, షోరియా జాతికి చెందిన వృక్షాలను పెంచుతారు.. ఇవి నిటారుగా, బలంగా, ఎక్కువ కాలం ఉండే స్వభావం కలిగి ఉంటాయి.

తగ్గిపోతున్న వృక్ష సంపద

ప్రస్తుతం అడవుల్లో ధ్వజస్తంభం ఏర్పాటు చేసేందుకు అవసరమైన వృక్షాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కొన్ని అడవుల్లో ఉన్నా వాటిని తీసుకురావడం కష్టంగా ఉంది. పెరిగిన భవన నిర్మాణ అవసరాలకు వృక్షాలను పెద్దయెత్తున వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవారి ఆలయంతో పాటు తితిదే పరిధిలోని 60కి పైగా ఉన్న ఆలయాల అవసరాలకు వీలుగా ఈ వృక్షాల పెంపకాన్ని చేపట్టనుంది.

హెచ్‌ఎస్‌ఆర్‌పీతో వాహనాలు భద్రం

రేణిగుంట, న్యూస్‌టుడే: 'హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్' (హెచ్‌ఎస్‌ఆర్‌పీ).. ఇది నిజంగా మన వాహనాలకు కవచమే అని చెప్పాలి.. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన ఈ విధానం చాలా అద్భుతం. నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. దీని గురించి తెలుసుకుందామా..!

వాహన చోరీలు, నకిలీ నంబర్ ప్లేట్లతో నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో వీటి కట్టడికి కేంద్ర రవాణా శాఖ ప్రతి వాహనానికి ఈ హెచ్‌ఎస్‌ఆర్‌పీని తప్పనిసరి చేసింది. 2019 ఏప్రిల్ 1వ తేదీకి ముందు రిజిస్ట్రేషన్ చేసిన వాహనాలకు కూడా వీటిని అమర్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది. రవాణా శాఖ అధికారులు కూడా వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా 15 ఏళ్లలోపు రిజిస్ట్రేషన్ చేసిన వాహనాలకు వెబ్‌సైట్ ద్వారా ఈ తరహా నంబర్ ప్లేట్లు పొందేలా అవకాశం కల్పించింది.

ప్రత్యేకతలు..

■ **ట్యాంపర్-ప్రూఫ్:** రిఫ్లెక్టివ్ షీటింగ్‌తో అల్యూమినియంతో తయారు చేసిన దీనిని నకిలీ చేయడం కష్టం. ■ **లేజర్ కోడ్:** ప్రతి ప్లేట్‌పై యూనిక్ లేజర్ ఐడీ ఉంటుంది. ■ **క్రోమియం హోలోగ్రామ్:** నకిలీగా మార్చలేని విధంగా దీన్ని రూపొందించారు. ■ **నాన్-రిమూవబుల్ స్నాప్ లాక్:** ఒకసారి అమర్చితే ఇక తొలగించడం సాధ్యం కాదు. ■ **ప్రత్యేక ఐడీ:** 10-అంకెల లేజర్-చెక్కబడిన సీరియల్ నంబర్ వాహన రిజిస్ట్రేషన్‌కు లింక్ చేస్తుంది. నేర విచారణలో పోలీసులకు పూర్తి సమాచారం అందుతుంది. ■ **ఐఎన్‌డీ, బ్లూబ్యాండ్:** దేశవ్యాప్తంగా ఏకరూపత.

పొందడం ఎలా?

bookmyhsrp.com లేదా www.siam.in వెబ్‌సైట్‌లో పేరు, మెయిల్ ఐడీ, రాష్ట్రం, వాహన రిజిస్ట్రేషన్ నంబర్, ఫోన్ నంబర్, జిల్లా వివరాలు నమోదు చేయాలి. ■ ఆపై వాహనం నంబర్, ఛాసిస్ నంబర్ లేదా ఇంజిన్ నంబర్ వివరాలు నింపాలి. ■ కంపెనీలను బట్టి నంబర్ ప్లేట్లు ద్విచక్ర వాహనాలకు రూ.320 నుంచి రూ.500 వరకు, నాలుగు చక్రాల వాహనాలకు రూ.600 నుంచి రూ.3 వేల వరకు ఉన్నాయి. ■ వీటిలో కావాల్సింది ఎంపిక చేసుకుని ఓటీపీ ద్వారా ఆన్‌లైన్‌లోనే నగదు చెల్లించాలి. 15 రోజుల తర్వాత ఎంపిక చేసిన షోరూమ్‌కు వెళితే ఈ ప్లేట్‌ను బిగిస్తారు. నిర్దేశిత సమయంలో ప్లేట్లను అమర్చుకోకపోతే తనిఖీల సమయాల్లో వాహనాన్ని బట్టి రూ.500 నుంచి రూ.5 వేల వరకు జరిమానా వసూలు చేసే అవకాశం ఉంటుంది.

పోలీసుల ఆకస్మిక తనిఖీలు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరులో పోలీసు అధికారులు గురువారం లాడ్జిల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎస్పీ ఆదేశాలతో చిత్తూరు రెండో పట్టణ సీఐ నెట్టికంఠయ్య తన బృందంతో కలిసి నగరంలోని అన్ని లాడ్జిల్లో రిజిస్టర్లు, గుర్తింపు కార్డులు పరిశీలించారు. అనుమానం ఉన్న వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసి.. వారి ఆధార్ కార్డు వివరాలు నమోదు చేసుకుని పంపారు. నగర శివారులో వాహనాలు తనిఖీ చేశారు. రికార్డులు లేని వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

చిత్తూరులోని లాడ్జిలో రిజిస్టర్ పరిశీలిస్తున్న టూటౌన్ సీఐ నెట్టికంఠయ్య

తిరుమలకు వెళ్తూ కానరాని లోకాలకు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న వృద్ధుడిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మృతి చెందిన ఘటన మండలంలో గురువారం జరిగింది. ఎస్సై నాగేశ్వరరావు వివరాల మేరకు.. పుంగనూరు మండలం ప్రసన్నయ్యగారిపల్లెకు చెందిన గుండ్లపల్లె శ్రీరాములు(62) తిరుమలకు భక్తుల సహకారంతో పాదయాత్రగా బయలుదేరారు. పుంగనూరు-చౌడేపల్లె ప్రధాన రహదారిలో వెళ్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొంది. ఘటనలో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

రూ.3 కోట్లతో అర్బన్ డివిజన్ కార్యాలయం

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: స్థానిక గాంధీరోడ్డులోని చిత్తూరు అర్బన్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో రూ.3 కోట్లతో నూతన డివిజన్ కార్యాలయ భవనాన్ని నిర్మించనున్నారు. పనుల నిర్వహణకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. వారంలో గుత్తేదారుకు పనులను అప్పగించనున్నారు. వీలైనంత త్వరగా పనులు చేస్తామని ఎస్పీడీసీఎల్ సివిల్ ఇంజినీర్లు తెలిపారు.

(c) eenadu

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

28న ఉచిత కంటి వైద్య శిబిరం

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: జైన్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న నగరంలోని రాముడువారివీధి వీధిలోని జైన్ ప్రార్థన మందిరంలో ఉదయం 7 నుంచి 10 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నామని ఆ సంఘ కార్యదర్శి సుభాష్‌జైన్ గురువారం తెలిపారు. ఎంపికైన వారికి తిరుపతిలోని ఎస్వీ అరవింద కంటి ఆస్పత్రిలో ఉచితంగా శస్త్రచికిత్స చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దుస్తుల పంపిణీ

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఆస్పత్రి వైద్యాధికారిణి శిరీష, ల్యాబ్ టెక్నీషియన్ జయచంద్ర, ఆస్పత్రి సిబ్బంది సుమితబాయ్, బాబు పాల్గొన్నారు.

రామానుజన్‌లా ఆవిష్కరణలు చేయాలి

చిత్తూరు(క్రీడలు): విద్యార్థులు గణిత శాస్త్రవేత్త రామానుజన్‌లా నూతన ఆవిష్కరణలు చేయాలని ఎమ్మెల్యే జగన్మోహన్ కోరారు. కొంగారెడ్డిపల్లెలోని సిప్ అబాకస్ సంస్థలో గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా 11 లెవల్స్ పూర్తి చేసిన విద్యార్థులకు గురువారం జ్ఞాపికలు, స్నాతకోత్సవ ధ్రువపత్రాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) చిత్తూరు నగరం: 80085 74598, నగరి: 9866112017, గంగాధరనెల్లూరు: 80085 74605, పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం: సమస్య: కట్టమంచిలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. -స్థానికులు

సమాధానం: కాలువల్లో పూడిక తొలగింపజేస్తాం. -లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ

న్యూస్‌టుడే, కార్వేటినగరం: సమస్య: కార్వేటినగరం బజారు వీధిలోని బస్టాండ్ వద్ద పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. - ముజీబ్, స్థానికుడు

సమాధానం: చెత్త కుప్పలు వెంటనే తొలగింపజేస్తాం. -స్వెన్, కార్యదర్శి, కార్వేటినగరం

న్యూస్‌టుడే, గుడిపాల: సమస్య: చిత్తపార నుంచి దర్గాకాలువపురం గ్రామానికి వెళ్లే రోడ్డులో గుంతలు పూడ్చాలి. - గోవిందయాదవ్, స్థానికుడు

సమాధానం: వెంటనే గుంతలు పూడ్పింపజేస్తాం. -ప్రసాద్‌నాయుడు, ఏఈ, పీఆర్

సీఎం సహాయనిధితో అభాగ్యులకు తోడ్పాటు

మదన్‌కుమార్ కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

పుత్తూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అభాగ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్నామని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరు, విజయపురం, వడమాలపేట, నగరి మండలాలకు చెందిన 9 మందికి రూ.10 లక్షలకు సంబంధించిన చెక్కులు గురువారం ఆయన అందజేసి మాట్లాడారు. పుత్తూరు గోవిందపాళెం చెందిన మదన్‌కుమార్‌కు రూ.5 లక్షలు, గేటుపుత్తూరుకు చెందిన దోని గణేష్‌కు రూ.48 వేలు, గేటుపుత్తూరుకు చెందిన బాబుకు రూ.20 వేలు, విజయపురం మండలం పాతార్కాడుకు చెందిన తులశమ్మకు రూ.82 వేలు, సీఎన్‌కండ్రిగకు చెందిన అరుల్‌మణికి రూ.20 వేలు, పన్నూరుకు చెందిన కృష్ణయ్యకు రూ.89 వేలు, జగన్నాథపురానికి చెందిన లతాపతికి రూ.44 వేలు అందజేశారు. వడమాలపేట మండలం పూడికి చెందిన మునిరత్నంకు రూ.61 వేలు, నగరికి చెందిన జ్ఞానసుందరికి రూ.1.40 లక్షలు పంపిణీ చేశారు. తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గణేష్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ దనపాల్, తెదేపా నాయకుడు డీజే దనపాల్ పాల్గొన్నారు. **విజయపురం:** మహారాజపురంలో ముఖ్యమంత్రి పాప అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన జీఆర్ పార్కన్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలకు కప్పు సహా రూ.10 వేలు నగదు బహుమతిని ఎమ్మెల్యే భానుప్రకాష్ అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన మహారాజపురం టీమ్ జట్టుకు రూ.5వేలు, తృతీయ స్థానంలో నిలిచిన కాంజి పాడి అజిత్ జట్టుకు రూ.3 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రమేష్‌రాజు, బాబుయాదవ్, బాలసుబ్రహ్మణ్యం రాజు, పురుషోత్తం, మునిభాస్కర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

రవిరాజుకు జ్ఞాపిక అందజేస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

ప్రతీ గ్రామంలో నడక సంఘం ఏర్పాటు

పుత్తూరు: ప్రతీ గ్రామంలో నడక సంఘం ఏర్పాటు తమ లక్ష్యమని ఇపిఏ దయా నడక సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ కోనేటి రవిరాజు పేర్కొన్నారు. అంతర్జాతీయ నడక సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ రవిరాజును గురువారం సంఘ సభ్యులు ఘనంగా సత్కరించి మాట్లాడుతూ తమ సంఘ గౌరవాధ్యక్షుడిని 1850వ అంతర్జాతీయ నడక సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం గర్వకారణమన్నారు. రవిరాజు మాట్లాడుతూ గ్రామాలను దత్తత తీసుకుని ప్రజలకు సేవ చేయనున్నామని, ప్రతిఒక్కరూ 45 నిమిషాలు నడక అలవాటు చేసుకోవాలన్నారు. అధ్యక్షులు బాబు, ఉపాధ్యక్షులు చంద్రబాబు, కార్యదర్శి రామ్మోహన్‌రావర్మ, కోశాధికారి రమేష్‌రాజు, సభ్యులు పాల్గొన్నారు.

గాలికొదిలేశారు..

చిత్తూరు సమీప గంగాసాగరం వద్ద పట్టు పరిశ్రమ శాఖ ఏడీ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న పట్టు రీలింగ్ యూనిట్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వైకాపా ప్రభుత్వంలో రీలింగ్ యూనిట్ నిర్వహణను ఓ ఔత్సాహిక నిరుద్యోగికి కట్టబెట్టగా కొద్దికాలం బాగానే జరిగింది. ఆపై పలు కారణాలతో రెండేళ్లుగా యూనిట్ కొనసాగడం లేదు. అక్కడే ఏడీ, సాంకేతిక అధికారులు సైతం ఉన్నా ఆ యూనిట్ వైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది

పట్టు పరిశ్రమకు చెందిన మరో రీలింగ్ యూనిట్ గంగాసాగరం సమీప హైవేకు కొద్దిదూరంలో ఐదెకరాల్లో ఉంది. పది బేసిన్లు ఉన్న ఈ యూనిట్‌ను కొన్నేళ్ల క్రితం మరో ఔత్సాహిక పారిశ్రామికవేత్తకు లీజు విధానంలో అప్పగించారు. కొన్నేళ్లు కొందరికి ఉపాధి కల్పించి ఉత్తమ రీలింగ్ యూనిట్‌గా నిలిచింది. అధికారుల పర్యవేక్షణ కొరవడి రెండు నెలలుగా ఇది సక్రమంగా కొనసాగడం లేదు.

- పత్తాలేని పట్టు రీలింగ్ యూనిట్ల నిర్వహణ
- కొద్ది నెలలుగా మూసివేత
- అధికారుల అలసత్వంతో లక్ష్యానికి తూట్లు

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)

పట్టు సాగు విస్తరించి పట్టు దారం ఉత్పత్తి పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు ప్రోత్సాహక రాయితీలు ఇస్తున్నాయి.. ఈ క్రమంలోనే పట్టుగూళ్ల నుంచి దారం తీసే రీలింగ్ యూనిట్ల స్థాపనను ప్రోత్సహించేందుకు కొన్నేళ్ల క్రితం చిత్తూరు నగర సమీప గంగాసాగరం వద్ద ప్రభుత్వమే రెండు పట్టు రీలింగ్ యూనిట్లు ఏర్పాటు చేసింది.. వీటిని అద్దె ప్రాతిపదికన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందజేసి ఆ ప్రాంత వాసులకు ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా పట్టు సాగు ప్రోత్సహించాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో లీజు యజమానులు రీలింగ్ యూనిట్ల నిర్వహణ గాలికొదిలేయడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది.

పర్యవేక్షణ కరవు..

రీలింగ్ యూనిట్ల నిర్వహణపై ఆ శాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందనే ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ఆయా యూనిట్లు లీజు ప్రాతిపదికన ఇచ్చేశాం.. ఆపై తమకేమీ సంబంధం లేదన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. నెలవారీ అద్దె చెల్లిస్తున్నారా..? యూనిట్ నిర్వహణ ఎలా ఉంది..? ఎంత దారం తీస్తున్నారు..? తదితర అంశాలపై అధికారులు కనీస దృష్టి సారించలేదు. నెలవారీ మామూళ్లతో కొందరు అధికారులు యూనిట్ల నిర్వహణ గాలికొదిలేశారని ఆ శాఖ ఉద్యోగుల నుంచే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

నిర్వహణకు చర్యలు తీసుకుంటాం..

పట్టుగూళ్ల ధరలు ఇటీవల అమాంతంగా పెరిగాయి. దీంతో నష్టం వస్తోందని తాత్కాలికంగా రీలింగ్ యూనిట్లు నిలిపేశారు. త్వరలో పూర్తిస్థాయిలో వీటి నిర్వహణకు చర్యలు తీసుకుంటాం.

-పద్మమ్మ, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారిణి



విరాళం అందజేస్తున్న లోకేశ్వర, కుప్పుస్వామినాయుడు కుటుంబ సభ్యులు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

కాణిపాకం: వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి తవణంపల్లె మండలం తెల్లగుండ్లపల్లెకు చెందిన లోకేశ్వర, కుప్పుస్వామినాయుడు రూ.లక్ష, కడప జిల్లా పులివెందులకు చెందిన లక్ష్మీదేవి రూ.లక్ష వేర్వేరుగా ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఏఈవో రవీంద్రబాబుకు గురువారం అందజేశారు. దాతలు, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. సూపరింటెండెంట్ వాసు పాల్గొన్నారు.

సమావేశమైన విశ్వహిందూ పరిషత్తు నాయకులు

విశ్వగురువుగా భారతదేశం

పుత్తూరు, న్యూస్‌టుడే: దేశానికి ఆత్మ హిందూ ధర్మమని, హిందూ సంస్కృతి, సమాజాన్ని చైతన్యవంతం చేసే సమైక్య పరివర్తనే దేశాన్ని విశ్వగురువుగా మార్చుతుందని ప్రాంత కళాశాల విద్యార్థి వేములపాటి రవి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీధర్మరాజుల ఆలయ ఆవరణలో గురువారం విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 1925లో విజయదశమి రోజున ఆర్‌ఎస్ఎస్ ఆవిర్భవించిందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా మన విజయగాథలు గుర్తుచేసుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు. కులం ఇంటి వరకే పరిమితమని, అది గడప దాటితే మనం అందరం హిందువులమని చాటి చెప్పాలన్నారు. కార్యక్రమంలో రాచపాళెం ఆశ్రమం పీఠాధిపతి శివానందస్వామి, ఆలూరు రామకృష్ణ, విశ్వ హిందూ పరిషత్తు నాయకులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు

నింద్ర, న్యూస్‌టుడే: నెల క్రితం కురిసిన భారీ వర్షాల సమయంలో దెబ్బతిన్న తారు రోడ్డుపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు ప్రారంభించారు. నింద్ర సినిమా థియేటర్ నుంచి నెట్టెమ్ పుత్తూరు కూడలి వరకు నగరి-నాగలాపురం రోడ్డుపై ఏర్పడిన గుంతలను తారుతో పూడ్చారు. ఎమ్మెల్యే భానుప్రకాష్ చొరవతో నింద్ర సినిమా థియేటర్ వద్ద నుంచి కొత్త ఆరూరు వరకు పూర్తిగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి నిధులు మంజూరయ్యాయని గుత్తేదారు రమణయ్య తెలిపారు.

• పూర్ణిమ • రవియాదవ్ • నరసింహులునాయుడు

తెదేపా కమిటీల్లో పలువురికి చోటు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడిగా కార్వేటినగరానికి చెందిన రవియాదవ్ నియమితులయ్యారు. పార్టీకి అందించిన సేవలను గుర్తింపుగా తనకు ఈ పదవి లభించిందన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే థామస్, తెదేపా జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. **శ్రీరంగరాజపురం:** తెదేపా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పుల్లూరు గ్రామానికి చెందిన పూర్ణిమను అధిష్ఠానం నియమించింది. తనకు ఈ పదవి రావడానికి కారణమైన అధిష్ఠానానికి, ఎమ్మెల్యే థామస్, మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. **ఐరాల:** చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా ఉపాధ్యక్షుడిగా కాణిపాకం పంచాయతీ కాకర్లవారిపల్లెకు చెందిన నరసింహులునాయుడిని నియమించారు. ఆయన గతంలో పార్లమెంట్ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శిగా చేసిన సేవలు గుర్తించి మరోసారి పదవి కట్టబెట్టారు. ఎమ్మెల్యే మురళీమోహన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

తొలగిన పూడిక

సంతపేట విజయలక్ష్మి కాలనీలోని కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన, దోమల సమస్యపై స్పందించిన ప్రజారోగ్య విభాగం అధికారులు కాలువల్లో పూడికతీత పనులు పూర్తిచేశారు. • గిరింపేట భజనగుడి ఆలయం వీధిలో ఇళ్ల మధ్య చెత్త, వ్యర్థాల సమస్యపై స్పందించిన అధికారులు వ్యర్థాలు తొలగించి పారిశుద్ధ్యం మెరుగుపరిచారు. - న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

వెలిగిన వీధి దీపాలు

ఇందిరమ్మ కాలనీ, టి.ఆర్.కండ్రిగలో వీధిదీపాలు వెలగని సమస్యపై అధికారులు స్పందించి మరమ్మతులు చేసి వెలిగించారు. కొన్నిచోట్ల నూతన దీపాలు అమర్చారు. - న్యూస్‌టుడే, నగరి

కాలువల ఏర్పాటు

వడమాలపేట నుంచి వడమాలకు వెళ్లే రోడ్డుపై చెరువు ఊటనీరు చేరి అధ్వానంగా ఉన్న చిత్ర కథనంపై అధికారులు స్పందించారు. ఊటనీరు రోడ్డుపైకి రాకుండా జేసీబీతో కాల్వలు తీయించారు. ఆ నీరు కాలువ ద్వారా దిగువ ప్రాంతానికి వెళ్తోంది. - న్యూస్‌టుడే, వడమాలపేట

వ్యవసాయ గిడ్డంగి.. స్తంభాలతో ఆగి

రైతులకు మెరుగైన సేవలు అందించడానికి రూ.21 లక్షలతో నిర్మించ తలపెట్టిన వ్యవసాయ గిడ్డంగి నిర్మాణం స్తంభాలకే పరిమితమైంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పాపసముద్రం వద్ద స్థానిక నాయకుడొకరు ఐదేళ్ల క్రితం దీని నిర్మాణం చేపట్టారు. స్తంభాల వరకు చురుగ్గా చేసి ఆపై పనులు వదిలేయడంతో అదికాస్తా ముళ్లపొదలతో నిండిపోయింది. భవనం సకాలంలో పూర్తయితే స్థానిక రైతులకు మెరుగైన సేవలందేవి. అధికారులు ఈ భవనాన్ని పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుడిపాల

క్రికెట్‌కు రైతన్న తోడ్పాటు

శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీమోహన్, తెదేపా నాయకులు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: బొమ్మాయిలపల్లెకు చెందిన రైతు తులసీ వజ్రాలపురం వద్ద రెండు ఎకరాల భూమిలో క్రికెట్ మైదానం ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించడం అభినందనీయమని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. ఆయన మైదానాన్ని ప్రారంభించి మాట్లాడారు. కొద్దిసేపు యువతతో కలిసి క్రికెట్ ఆడారు. రూ.20 లక్షలతో మైదానం ఏర్పాటు చేసిన రైతును నాయకులు అభినందించారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, తెదేపా నాయకులు జయప్రకాష్‌నాయుడు, ధరణీప్రసాద్‌నాయుడు, కార్యదర్శి జనార్దన్ హేమచంద్రనాయుడు, నాగరాజు పాల్గొన్నారు.

మహనీయుడు వాజ్‌పేయీ

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయీ జయంతి వేడుకలు కొంగారెడ్డిపల్లెలో ఘనంగా నిర్వహించారు. భాజపా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుత్తా ప్రభాకర్ నాయుడు, కాణిపాకం దేవస్థానం పాలకవర్గ సభ్యులు సుబ్బారెడ్డి, నాయకులు జయకుమార్, వెంకటేష్ పాల్గొన్నారు. **పుత్తూరు:** భాజపా జిల్లా కార్యదర్శి బాబు ఆధ్వర్యంలో 15వ వార్డులో వేడుకలు నిర్వహించారు. వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళి అర్పించారు. నియోజకవర్గ కన్వీనర్ హరిబాబు, సీనియర్ నాయకులు ఎంఎస్ శేఖర్, మహదేవరాయలు, డిల్లీబాబు, సుబ్రహ్మణ్యంరాజు, జగదీశ్వరరాజు, మండల అధ్యక్షుడు జైగిరిప్రసాద్, చెన్నకేశవ పాల్గొన్నారు. **గుడిపాల:** భాజపా మండల మాజీ అధ్యక్షుడు బండి సోమనాథ్ ఆధ్వర్యంలో కొత్తఇండ్లు గ్రామంలో వేడుకలు జరిగాయి. మండల పార్టీ అధ్యక్షురాలు రమ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నంది మాధవ్, నాయకులు సుధాకర్ నాయుడు, శేఖర్ పాల్గొన్నారు.

పుత్తూరు: వాజ్‌పేయీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న భాజపా నాయకులు

కార్వేటినగరం: స్థానికంగా భాజపా నాయకులు వాజ్‌పేయీ జయంతి ఘనంగా నిర్వహించారు. జిల్లా నాయకుడు రాజశేఖర్, నాయకులు రోశయ్య, శిరీష, కుమార్, చిరంజీవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **పూతలపట్టు, న్యూస్‌టుడే:** మాజీ ప్రధాని వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, మిఠాయిలు పంచారు. భాజపా మండల అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు భాస్కర్, శంకర్‌నాయుడు, తెదేపా నాయకుడు గుంటూరు మురళీ తదితరులు పాల్గొన్నారు.

గుడిపాల: వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

కార్వేటినగరంలో..

కలెక్టరేట్: సీఎస్ఐ టౌన్ చర్చిలో భక్తులు

సంతపేట: నరిగపల్లె చర్చి వద్ద మహిళకు దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

రక్షకుడి రాక.. వెలుగుల వేళ

వాడవాడలా క్రిస్మస్ సంబరాలు

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే, క్లస్టర్ బృందం

లోక రక్షకుడి రాకతో లోకాన వెలుగులు నిండిన వేళ క్రిస్మస్ పండుగను నగరంలో వైభవంగా నిర్వహించారు. చిత్తూరు నగరంలోని 12వ డివిజన్ నరిగపల్లె చర్చిని ఎమ్మెల్యే జగన్మోహన్ దర్శించారు. పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. నాయకులు గోపి, రవి, హరీష్ పాల్గొన్నారు. మండలంలోని కుర్చివేడు, అనంతాపురం, గువ్వకల్లు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు మందిరాల వద్ద కొవ్వొత్తులు వెలిగించి క్రీస్తును స్తుతిస్తూ ఆరాధనలు చేపట్టారు. వాడవాడలా పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ, అన్నదానం చేశారు. **జీడీనెల్లూరు, పుత్తూరు, నగరి, పూతలపట్టు, బంగారుపాళ్యం, పెనుమూరు, జీడీనెల్లూరు, కార్వేటినగరం** ప్రాంతాల్లోని చర్చిలలో నిర్వహించిన వేడుకల్లో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, మాజీ మంత్రి రోజా, గాలి జగదీష్, వివిధ పార్టీల నేతలు, అధికారులు, ప్రముఖులు వేర్వేరుగా పాల్గొన్నారు.

కార్వేటినగరం.. బేతేల్ షారోన్ చర్చిలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎస్సై తేజస్వి
● ఐరాలక్రాస్ చర్చిలో ప్రార్థనలు ● పుత్తూరు: కేబీఆర్‌పురంలో చీరలు అందజేస్తున్న గంజి మాధవయ్య

ఆలోచన.. అద్భుతం

యువ ఇంజినీర్ల ప్రయోగాలు

హిల్ ఏరియాలో రోడ్డు భద్రత ప్రాజెక్టుతో విద్యార్థులు

పర్వత ప్రాంతాల్లో రోడ్డు భద్రత..

ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు లక్ష్మీప్రియ, మాలవ్య, మునేంద్ర, లోకేష్, హిమసాగర్.. గైడ్ డాక్టర్ జనార్ధనరాజు నేతృత్వంలో కొండలు, పర్వత ప్రాంతాల్లో రోడ్డు భద్రత కోసం ప్రాజెక్టు రూపొందించారు. అల్ట్రాసోనిక్ సెన్సార్, ఐఆర్ సెన్సార్, ఈఎస్పీ-32 మోడల్ కెమెరా, ఆడియో బ్రాండ్, ఎల్ఈడీ బజర్, ఎల్‌సీడీ పరికరాలతో టెలిగ్రామ్ యాప్ సాఫ్ట్‌వేర్, ప్లాట్‌ఫామ్ ఉపయోగించి దీన్ని తయారు చేశారు. కొండ ప్రాంతాల్లో ఉపయోగించుకోవడం ద్వారా ఎదురుగా వస్తున్న వాహనాలకు సంబంధించి ముందస్తుగానే డ్రైవర్‌కు ఎల్ఈడీ బజర్ ద్వారా సమాచారం ఇస్తుంది. తద్వారా వాహన వేగాన్ని తగ్గించుకుని ప్రమాదాలు తప్పించుకోవచ్చు. ఏదైనా ప్రమాదం జరిగితే సెన్సార్ ద్వారా దగ్గరలోని ఎమర్జెన్సీ సర్వీసుకు సమాచారం చేరవేస్తుందని, త్వరగా క్షతగాత్రులకు వైద్య సేవలు అందించవచ్చని విద్యార్థులు పేర్కొన్నారు.

న్యూస్‌టుడే, పుత్తూరు

నేడు ఇంజినీరింగ్ విద్యార్థులు మార్కెట్‌లోకి వస్తున్న వివిధ రకాల ఇన్నోవేషన్స్ అందిపుచ్చుకుని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు.. తద్వారా నూతన ఆవిష్కరణలు తయారుచేసి తమ ప్రతిభ చూపుతున్నారు. కళాశాలలో ఏటా నిర్వహించే కార్యక్రమాల్లో తమ మెదడుకు పదును పెట్టి వినూత్న ప్రాజెక్టులు ఆవిష్కరించి తమ సత్తా చాటుతున్నారు పుత్తూరు సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు.

ప్రాణాపాయ సమయంలో..

ప్రాణాపాయ సమయంలో అన్ని వివరాలు తెలుసుకునేలా విద్యార్థులు లావణ్య, శ్రీకాంత్, శ్వేతప్రియ, దామోదర రెడ్డి, వీరేష్ గైడ్ లక్ష్మణ సుధీర్ నేతృత్వంలో ప్రాజెక్టు రూపొందించారు. కొండలు పర్వతాలు ఎక్కే సమయంలో సరిగ్గా ఆక్సిజన్ అందకున్నా, ప్రమాదం జరిగితే వేర్ స్టేషన్‌కు సమాచారం చేరవేయడం ద్వారా వెంటనే చికిత్స అందించవచ్చు. హార్ట్‌బీట్, శరీర ఉష్ణోగ్రతల సమాచారం తెలుసుకుని చికిత్స అందించవచ్చు. దీనికితోడు మనం ఉన్న లొకేషన్‌ను వేర్‌స్టేషన్‌కు అనుసంధానిస్తుంది. దీంతో ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చని విద్యార్థులు చెబుతున్నారు.

అగ్ని ప్రమాదాలు ముందుగానే గుర్తించి..

ప్రస్తుతం రోడ్డుపై ప్రయాణ సమయంలోనే అగ్నిప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. కొందరు క్షతగాత్రులవుతున్నారు. వీటిని ముందుగానే గుర్తించడం వల్ల ఎన్నో అనర్థాల నుంచి బయట పడవచ్చని తెలిపే ప్రాజెక్టును విద్యార్థులు మల్లికార్జున రెడ్డి, వాణి, వెంకటేశులు.. జ్యోతి గైడ్ రీగన్ నేతృత్వంలో రూపొందించారు. ఆడినో డీసీ మోటారు, వైఫై మోడల్ టెంపరేచర్ సెన్సార్, వోల్టేజి సెన్సార్, రిలే మోడల్ పరికరాలతో కలిపి దీన్ని తయారుచేశారు. దీని ద్వారా బ్యాటరీ టెంపరేచర్, వోల్టేజీ, హ్యుమిడిటీ, ఫ్లేమ్స్ తదితరాలు గుర్తించి ఎల్‌సీడీ స్క్రీన్ ద్వారా డిస్‌ప్లే, యూబిడాట్స్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తమవుతుంది. దాన్ని మనం క్లియర్ చేసుకోవచ్చు. ఓవర్ వోల్టేజీ, టెంపరేచర్ ఎక్కువగా ఉంటే ఆటోమేటిక్‌గా డీసీ మోటారు ఆఫ్ అవుతుంది. మెయిల్‌కు సమాచారం వచ్చి అలర్ట్ చేస్తుంది. తద్వారా బ్యాటరీ లైఫ్‌టైమ్ పెరుగుతుంది. అగ్ని ప్రమాదాలు తగ్గుతాయి. కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు.

విష ప్రయోగంతో నాటు కోళ్ల మృతి

పూతలపట్టు, న్యూస్‌టుడే: తలపలపల్లె పంచాయతీ వడ్డిపల్లెలో సుబ్రహ్మణ్యంకు చెందిన 20 నాటు కోళ్లకు విషం ఇవ్వడంతో మృతి చెందాయి. దీంతో బాధితుడు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో సుబ్రహ్మణ్యం, చరణ్‌ల మధ్య విభేదాలున్నాయి. గురువారం సుబ్రహ్మణ్యం కోళ్లకు చరణ్ విషమివ్వడంతో మృతి చెందాయని బాధితుడు ఫిర్యాదు చేయగా చరణ్, మునిలక్ష్మి, దేవేంద్ర, పూజపై కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కార్వేటినగరం: ఆర్‌కేవీబీపేట పంచాయతీ ఇందిరా కాలనీకి చెందిన జయపాల్ బుధవారం రాత్రి తన ద్విచక్ర వాహనంలో కొల్లాగుంటకు వస్తుండగా తురకమిట్ట వద్ద ఎదురుగా వస్తున్న వ్యాను ఢీకొంది. ఈ ప్రమాదంలో జయపాల్‌కు తీవ్ర గాయాలవడవంతో 108 వాహనంలో పుత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి ఆపై తిరుపతి రుయాసుపత్రికి తరలించారు. ఎస్సై తేజస్విని కేసు నమోదు చేశారు.

ప్రయాణానికి చింత

ఛిద్రమైన గ్రామీణ రోడ్లు

ఐరాల, న్యూస్‌టుడే: ఇటీవలి భారీ వర్షాలకు గ్రామాల్లో పలుచోట్ల రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఫలితంగా ప్రయాణం కష్టతరమైంది. గత వైకాపా ప్రభుత్వం రోడ్ల మరమ్మతులు విస్మరించడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పూతలపట్టు నియోజకవర్గంలోని ఐరాల, తవణంపల్లె, బంగారుపాళ్యం, యాదమరి, పూతలపట్టు మండలాల్లోని గ్రామాలకు వెళ్లే రహదారులపై ఏర్పడిన గుంతలతో తరచూ ప్రమాదాలు సంభవించి ఎంతోమంది ఆసుపత్రులపాలవుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామీణులు డిమాండ్ చేస్తున్నారు.

ఐరాల మండలంలోని కుల్లంపల్లె-పుత్రమద్ది మధ్య దెబ్బ తిన్న రోడ్డు

● ఐరాల మండలం కుల్లంపల్లె-పుత్రమద్ది, తవణంపల్లె మండలం పల్లెచెరువుకు వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రయాణం నరకంగా మారింది.

● యాదమరి మండలం చిత్తూరు-గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారి, మాదిరెడ్డిపల్లె, పత్రపల్లె గ్రామాలకు వెళ్లే రోడ్లు దెబ్బతిన్నాయి. మరమ్మతులు చేయాలని అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యమని స్థానికులు వాపోతున్నారు.

● బంగారుపాళ్యం మండలం బోడబండ్ల, శెట్టేరి గ్రామాల రోడ్లు దెబ్బతిని గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు.

● తవణంపల్లె మండలం గాజుపల్లె నుంచి సరకల్లు, అరగొండ నుంచి ఎ.గొల్లపల్లె వరకు ఉన్న రోడ్డు మరమ్మతులకు గురై ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

● పూతలపట్టు మండలంలో దుస్థితికి చేరిన డి.మిట్టూరు నుంచి వెంకటాపురం, కూటంవారిపల్లె నుంచి శ్రీరంగాపురం రోడ్లు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం •పుంగనూరు

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే

పాస్టర్లకు కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పాత చర్చి, కొత్త చర్చితో పాటు శ్రీనగర్ కాలనీలోని క్రిస్టియన్ అసెంబ్లీ చర్చిల్లో చేపట్టిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పాల్గొన్నారు. గురువారం క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కోశారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

నగరవనంలో టికెట్ కౌంటర్ ప్రారంభం

పలమనేరు, న్యూస్‌టుడే: మండలంలోని ముసిడిపల్లె నగరవనంలో టికెట్ కౌంటర్‌ను అటవీశాఖ అధికారి నారాయణ గురువారం ప్రారంభించారు. సందర్శకులు టికెట్ కొనుగోలు చేసి వనాన్ని సందర్శించవచ్చన్నారు. ఉదయం 9 నుంచి 11 వరకు, తిరిగి సాయంత్రం 3 నుంచి 6 వరకు సందర్శకులకు అనుమతి ఉంటుందని తెలిపారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అనుమతి ఉంటుందన్నారు.

టికెట్లు విడుదల చేస్తున్న అటవీ సిబ్బంది

సౌర విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటుకు సహకరించాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌర విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటుకు రైతులు సహకరించాలని కుప్పం ఆర్డీవో శ్రీనివాసరాజు కోరారు. గురువారం కడపల్లె పంచాయతీ శిలామాకులరాయి గ్రామం వద్ద రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సోలార్ విద్యుత్తు ప్లాంట్ల స్థాపనతో కలిగే ప్రయోజనాలు వివరించారు. తహసీల్దార్ ప్రకాష్‌బాబు, రెవెన్యూ సిబ్బందితో పాటు రాష్ట్ర విద్యుత్ కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసరాజు

నియామకం

రెడ్డెప్పనాయుడు

పుంగనూరు, న్యూస్‌టుడే: మండలంలోని వనమలదిన్నెకు చెందిన పాలడుగు రెడ్డెప్పనాయుడిని తెదేపా రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.

పల్లెలు కనుమరుగు..!

- వసతులు లేకపోయినా పట్టణస్థాయిలో పన్నుల వసూలు
- పెరుగుతున్న కాంక్రీట్ జంగిల్

పలమనేరు, కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: అందమైన పల్లెలు నేడు కనుమరుగవుతున్నాయి. ఎటు చూసినా కాంక్రీట్ జంగిల్ కనిపిస్తున్నాయి. ఒకప్పుడు చిన్న పంచాయతీగా గడిసెలు, పొలాలతో పచ్చగా కనిపించిన పలమనేరు పురపాలికలోని గంగవరం ఇప్పుడు నగర సంస్కృతిని సంతరించుకుని పెద్ద పట్టణంలా విస్తరిస్తోంది. పలమనేరు, గంగవరం రెండూ వేర్వేరు మండలాలు. అయితే పలమనేరు కంటే గంగవరం ఇప్పుడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. పట్టణాన్ని ఆనుకుని ఉన్న పంచాయతీ ఇప్పుడు పట్టణ రూపురేఖలతో కనిపిస్తోంది. పేరుకు పంచాయతీ అయినా ఆదాయం మాత్రం పన్నుల రూపంలో రూ.కోట్లకు పెరిగింది.

గంగవరంలోని దుకాణ సముదాయాలు

సమీపాన్ని మరిచి.. దూరాన్ని విలీనం చేసి..

కుప్పం మేజర్ పంచాయతీతో పాటు మరో ఏడు పంచాయతీలను కలిపి కుప్పం పురపాలికగా వైకాపా ప్రభుత్వంలో ఏర్పాటు చేశారు. పురపాలిక పరిధిలో 25 వార్డులు 58,648 జనాభా నివాసముంటోంది. అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న నారాయణపురాన్ని కుప్పం పురపాలికలో విలీనం చేశారు. పట్టణ స్థాయి వసతులు లేకపోయినా ఆ స్థాయిలో పన్నులు కట్టక తప్పడం లేదు. మొదట్లో గ్రామీణ మండలంలోని పెద్దబంగారునత్తం, గుడుపల్లె మండలంలోని గుండ్లసాగరం, శెట్టిపల్లె గ్రామ పంచాయతీలను కలిపేందుకు యోచించారు. అయితే వైకాపా ప్రభుత్వం సరైన రీతిలో పురపాలికలో విలీనం చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కృష్ణగిరి-పలమనేరు జాతీయ రహదారిలోని శెట్టిపల్లె, [illegible] పల్లె పంచాయతీలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ గ్రామాలు పురపాలికలో విలీనమై ఉంటే.. పురపాలికకు మరింత ఆదాయం సమకూరేది.

పలమనేరులో పెండింగ్..

గంగవరం పంచాయతీని పలమనేరు మున్సిపాలిటీలో విలీనం చేసే ప్రక్రియ పెండింగ్‌లో ఉంది. ఇందుకోసం మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేయాలి. ఈ పంచాయతీకి చెందిన కొన్ని వీధులు ఇప్పటికే పలమనేరు పట్టణంలోనే ఉన్నాయి. రెండు కంట్ల, బోయవీధిలోని కొంత భాగం పట్టణంలో ఉంటుంది. కొన్ని వీధులను ఇప్పటికే మున్సిపల్ సిబ్బందే శుభ్రం చేస్తున్నారు. పలమనేరు పేరుతో ఉన్న ప్రైవేటు కళాశాలలు చాలా వరకు గంగవరంలోనే ఉన్నాయి. వీటి నుంచి వచ్చే పన్నులు మొత్తం ఆ పంచాయతీకే చెందుతోంది. ఈ పంచాయతీని పలమనేరులో కలిపితే నెలకు రూ.1.5 కోట్ల ఆదాయం వచ్చే అవకాశముంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని బోయ గులబల్లె వీధిలో కాలువల నుంచి తీసేసిన మురుగును రోడ్డు పక్కనే పడేశారు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. **- జబీనా, పలమనేరు**

సమాధానం: మురుగు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. **- ఎస్వీ రమణారెడ్డి, కమిషనర్**

శాంతిపురం, న్యూస్‌టుడే: సమస్య: రేగడదిన్నెపల్లె పంచాయతీ కేంద్రంలోని డ్రైనేజీ కాలువలో పూడిక పేరుకుపోవడంతో మురుగు నిల్వలతో అసౌకర్యం ఎదురవుతోంది. **- శ్రీరాములు, గ్రామస్థుడు**

సమాధానం: పూడికను తొలగించి పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. **- గోపాల్, సర్పంచి**

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: శాంతి లే-అవుట్ నుంచి గుడుపల్లె లింకు రోడ్డు వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు. **- నగేష్, కుప్పం**

సమాధానం: పరిశీలించి దీపాలు ఏర్పాటు చేస్తాం. **- శ్రీనివాసరావు, కమిషనర్**

రొంపిచెర్ల వాసికి ఆహ్వానం

రఘునాథ్

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో డిసెంబర్ 26, 27 తేదీల్లో జరిగే అన్నమయ్య సంకీర్తనల కార్యక్రమానికి రొంపిచెర్లకు చెందిన రఘునాథ్‌కు అవకాశం దక్కింది. రఘునాథ్ అన్నమయ్య సంకీర్తనలపై పీహెడీ చేశారు. జాతీయ స్థాయిలో రెండు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావడం సంతృప్తినిస్తోందన్నారు. ముందుగా ఎంపిక చేసిన వారికే అక్కడ వ్యాసాలు, రచనలు, గీతాలాపన చేసే అవకాశం ఉంటుందని రఘునాథ్ వివరించారు.

శునకాలతో పరేషాన్...!

మండల కేంద్రంలో శునకాలతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంపులు గుంపులుగా తిరుగుతూ కనిపించిన వారిపై దాడులు చేయడంతో వృద్ధులు, పిల్లలు బయటకు రావాలంటే భయాందోళన చెందుతున్నారు. అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కుక్కలను నివారించేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, పెద్దపంజాణి

కల్లూరు: బీసీ కాలనీ క్రైస్ట్ చర్చిలో...

ఘనంగా క్రిస్మస్

పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని చర్చిల్లో గురువారం క్రిస్మస్‌ను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు బైబిల్ పఠనం చేసి క్రిస్మస్ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. పలుచోట్ల అన్నదానం ఏర్పాటు చేశారు. **కుప్పం పట్టణం:** మస్రిమాను వీధి, శాంతినగర్, దళవాయికొత్తపల్లె, కొత్తపేట, ఎన్టీఆర్ కాలనీ, కుప్పం పట్టణంలోని చర్చిలలో క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మస్రిమాను వీధిలోని చర్చిలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం క్రైస్తవులతో కలిసి కేక్ కోసి సంబరాల్లో పాల్గొన్నారు.

పుంగనూరులో..

విన్నారు.. పరిష్కరించారు..!

స్పందనకు వందనం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక సమస్యలపై 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో ప్రచురించడంతో అధికారులు స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ◆ పట్టణంలోని హెచ్‌పీ రోడ్డు నుంచి పైబాటకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారడంతో కమిషనర్ బాగు చేయించారు. ◆ పైబాటలోని విద్యుత్తు స్తంభంపై చెట్టు కొమ్మలు పడటంతో ప్రమాదకరంగా కొమ్మలను తొలగించారు. ◆ ప్యాలెస్ రోడ్డులో తాగునీటి పైపులను బాగు చేయించారు. ◆ కుప్పం ప్రధాన రహదారిలో ట్రాఫిక్ నియంత్రణకు అర్బన్ సీఐ శంకరయ్య ప్రత్యేక చర్యలు చేపట్టారు. ◆ కుప్పం పాతపేట విజయలక్ష్మి రోడ్డులో పిచ్చిమొక్కలను పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. ◆ కృష్ణగిరి రోడ్డు కూడలిలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. **పలమనేరు:** పట్టణంలోని బసవన్నకట్ట వీధిలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు తొలగించారు.

తెదేపా నేతకు సత్కారం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన సుబ్రహ్మణ్యంరెడ్డిని మండల తెదేపా నాయకులు గురువారం ఘనంగా సత్కరించారు. మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సుబ్రహ్మణ్యంరెడ్డికి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం, జయరామిరెడ్డి, అరుణ్ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యంరెడ్డిని సత్కరిస్తున్న తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు, నాయకులు

శ్మశానంలో శుభ్రత పనులు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని అగర్‌బత్తీ కాలనీలోని హిందూ శ్మశానవాటికలో గాండ్ల సంక్షేమ సంఘం సభ్యులు గురువారం పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలు శుభ్రం చేశారు. సభ్యులు అమర, షణ్ముగం, కుమార్, కోదండయ్య, సోమశేఖర్ పాల్గొన్నారు.

నేడు పడిమెట్ల పూజ

సదుం: మండలంలోని ఎర్రాతివారిపల్లెలో అయ్యప్పస్వామి ఆలయంలో పడిమెట్ల పూజోత్సవం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు గురువారం తెలిపారు.

కోలాహలంగా ముందస్తు సంక్రాంతి

సదుం: మండలంలోని సదుం, జాండ్రపేటలో ముందస్తు సంక్రాంతి వేడుకలు కోలాహలంగా జరిగాయి. నిర్వాహకులు ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పుచ్చలవారిపల్లెలో సంబరాలు

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పుచ్చలవారిపల్లెలో గురువారం ఎద్దుల పరస పెద్దఎత్తున జరిగింది. వివిధ ప్రాంతాలకు చెందిన ఎద్దులు రావడంతో వాటిని తిలకించేందుకు ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు.

'కార్యకర్తలకు అండగా ఉంటా'

సోమల, న్యూస్‌టుడే: వైకాపా నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో వారు పర్యటించారు. మాజీ ఎంపీ రెడ్డెప్ప, ఎంపీపీ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకరు వస్తేనే నీరు

పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీలో మెట్ట ప్రాంతంలో పైపులైన్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పురపాలిక వాటర్ ట్యాంకరు ద్వారానే నీటిని పట్టుకోవాల్సిన పరిస్థితి. పాఠశాల వీధి, సచివాలయం వీధిలో పైపులైన్లను ఏర్పాటు చేస్తేనే ప్రజలకు నీటి సమస్య తప్పుతుంది. ట్యాంకరు వస్తే నీటిని పట్టుకునేందుకు స్థానికులు ఇలా డ్రమ్ములను ఉంచారు. అధికారులు స్పందించి పైపులైన్లు విస్తరింపచేయాలని కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, పుంగనూరు**

కరవు తీరి.. నారుమడి మెరిసే..!

కుప్పం ప్రాంతాన్ని దశాబ్దాల తరబడి పట్టి పీడిస్తున్న నీటి కరవుకు 'హంద్రీ-నీవా' కృష్ణా జలాలతో శాశ్వత పరిష్కారం చేకూరింది. ఇది వరకు సాగునీటి ఎద్దడితో ఆరుతడి.. ఉద్యాన పంటలకే పరిమితమైన రైతులు ప్రస్తుతం వరి సాగుకు శ్రీకారం చుట్టారు. భూగర్భ జలాలు వృద్ధి చెందడంతో ఇతర ధాన్యపు పంటల సాగుకు సన్నాహాలు చేపడుతున్నారు. శాంతిపురం, కుప్పం, రామకుప్పం మండలాల్లో వరినాట్లను ఉత్సాహంగా చేపడుతున్నారు. **– న్యూస్‌టుడే, శాంతిపురం**

గువ్వల రమేష్‌రెడ్డికి సత్కారం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: దిగువపల్లె పంచాయతీలో నూతనంగా ఎంపికైన తెదేపా మండల అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డిని పలువురు తెదేపా నాయకులు గురువారం సత్కరించారు. పంచాయతీ నాయకులు సుబ్రహ్మణ్యం, పాలెం రెడ్డెప్ప, గోపి, సోమశేఖర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాల పరామర్శ

పెద్దపంజాణి, వి.కోట, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన బాధిత కుటుంబీకులను ఎమ్మెల్యే అమరనాథరెడ్డి గురువారం పరామర్శించారు. ముదరంపల్లెకు చెందిన సీనియర్ తెదేపా నాయకుడు గణపతినాయుడు గుండెపోటుతో మృతి చెందారు. ఆకులవారిపల్లెకు చెందిన మునిరత్నంరెడ్డి, అప్పినపల్లెకు చెందిన వాసు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించారు. నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, ఆనంద్, మురహరిరెడ్డి, శ్రీరాములు, రామకృష్ణ, భానుప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

28న హిందూ సమ్మేళనం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక కల్యాణ గంగమ్మ ఆలయం వద్ద ఈ నెల 28న హిందూ సమ్మేళన మహాసభను నిర్వహించనున్నట్లు పుంగనూరు నియోజకవర్గ ఆర్ఎస్ఎస్ ప్రచారక్ కుమార్, భాజపా మండల అధ్యక్షుడు మనోహర్ గురువారం తెలిపారు. **రామకుప్పం, న్యూస్‌టుడే:** హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు భాజపా మండల అధ్యక్షురాలు రాణి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు.

28న ఉచిత కంటి వైద్య శిబిరం

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: జైన్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న నగరంలోని రాములవారి గుడి వీధిలోని జైన్ ప్రార్థనా మందిరంలో ఉదయం 7 నుంచి 10 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నామని ఆ సంఘ కార్యదర్శి సుభాష్ జైన్ గురువారం తెలిపారు. ఎంపికైన వారికి తిరుపతిలోని ఎస్వీ అరవింద కంటి ఆస్పత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్స చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దుప్పట్ల పంపిణీ

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలో ఆలయాలు, ప్రధాన కూడళ్లు, చర్చిల వద్ద ఉంటున్న నిరాశ్రయులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం 150 దుప్పట్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు గణేశ్, కార్యదర్శి రాజారెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు. **చౌడేపల్లె:** క్రిస్మస్‌ను పురిష్కరించుకుని చిట్రెడ్డిపల్లెకు చెందిన దాత వెంకట్రమణ కుటుంబీకులు 250 మందికి గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు.

శిరస్త్రాణంపై ప్రజలకు అవగాహన

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పోలీసులు శిరస్త్రాణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పలమనేరు ఎస్సై లోకేశ్‌రెడ్డి గురువారం ఆటోలో స్పీకర్ ఏర్పాటు చేసి ప్రచారం చేశారు. కరపత్రాల పంపిణీ చేపట్టారు.

ప్రచారం చేస్తున్న పోలీసులు

ఘనంగా వాజ్‌పేయీ జయంతి

రామకుప్పం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీజయంతిని గురువారం రామకుప్పంలో నిర్వహించారు. భాజపా నాయకులు వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు రాణి జనార్దన్‌రెడ్డి, నాయకులు ఆంజనేయప్ప, జయరాం రెడ్డి పాల్గొన్నారు. **పుంగనూరు:** స్థానిక పార్టీ కార్యాలయంలో భాజపా నాయకులు వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళి అర్పించారు. నాయకులు జగదీష్‌రాజు, బాబు, మల్లికారాణి, రాజాజెట్టి పాల్గొన్నారు. **కుప్పం పట్టణం:** అటల్ బిహారి వాజ్‌పేయీ జయంతి వేడుకలను భాజపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుప్పం ఆర్టీసీ బస్టాండు కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, భాజపా ఇన్‌ఛార్జి తులసీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కుప్పం పట్టణం: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, భాజపా ఇన్‌ఛార్జి తులసినాథ్

పలమనేరులో..

కూడళ్లలో ఎల్ఈడీ వెలుగులు

కుప్పం నియోజకవర్గంలోని మండల కేంద్రాలతో పాటు ముఖ్య కూడళ్లలో ఎల్ఈడీ విద్యుత్తు వెలుగులు విరజిమ్ముతున్నాయి. కుప్పం మున్సిపాలిటీలో ఇప్పటికే అధునాతన విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం మండల కేంద్రాల్లోనూ వీధి దీపాల స్థాపనకు శ్రీకారం చుట్టింది. శాంతిపురం, గుడుపల్లె, రామకుప్పం మండల కేంద్రాల్లో దాదాపు వంద అడుగుల స్తంభాలకు నలుదిక్కులా ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కుప్పం-పలమనేరు జాతీయ రహదారిలోని ప్రధాన కూడళ్లలో వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. శాంతిపురం మండలానికి 2,400 వీధిదీపాలు సరఫరా అయినట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు. **- న్యూస్‌టుడే, కుప్పం**

విద్యుత్తు పొదుపు అందరి బాధ్యత

✦ వృథా అరికట్టాలని అవగాహన

పుంగనూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు గృహోపకరణాలు లేని ఇల్లంటూ లేదు. కొందరు అవసరం మేరకు వీటిని ఉపయోగిస్తుంటే ..మరి కొందరు అవసరం ఉన్నా, లేకున్నా నిరంతరాయంగా వినియోగిస్తున్నారు. ఇలా వినియోగిస్తే గృహోపకరణాలు త్వరగా పాడవడంతో పాటు విద్యుత్తు వినియోగం అధికమవుతోంది. దీనిపై ఇటీవల విద్యుత్తు అధికారులు అవగాహన కార్యక్రమాలు సైతం చేపట్టారు. మనమూ మన బాధ్యతను గ్రహించి విద్యుత్తు పొదుపునకు ముందడుగు వేయాల్సిన అవసరముంది.

పుంగనూరులో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యుత్తుశాఖ అధికారులు, సిబ్బంది

కేటగిరి	❖	●
గృహ విద్యుత్తు	1,71,711	103
వాణిజ్యం	20,041	26
పరిశ్రమలు	1,430	10
వీధిదీపాలు, బోర్లు	6,700	32
వ్యవసాయ	51,173	4

● వినియోగం యూనిట్లు లక్షల్లో
❖ సర్వీసుల సంఖ్య

ఇలా చేద్దాం పొదుపు

అవసరమైనప్పుడే టీవీలు, బల్బులు, ఫ్యాన్లు వినియోగించడం, సంప్రదాయ దీపాల స్థానంలో అధునాతన ఎల్ఈడీ బల్బులు వాడటం, ఫ్రిడ్జ్ తెరిచే సమయంలో తలుపు ఎక్కువ సేపు ఉంచకుండా చూసుకోవడం ఇలా అవసరం మేరకు వినియోగిస్తే విద్యుత్తును పొదుపు చేసిన వారమవుతాం.

కోతల నివారణకు కృషి

ఇప్పటి నుంచే విద్యుత్తును పొదుపుగా వాడుకుంటే వేసవిలో కోతలను నివారించే అవకాశం ఉంది. గృహ, వాణిజ్య, పరిశ్రమలు, వీధిదీపాలు, తాగునీటి బోర్లు, వ్యవసాయ సర్వీసుదారులందరూ విద్యుత్తు పొదుపుపై దృష్టి సారించాలనేది విద్యుత్తుశాఖ లక్ష్యం.

ఇదీ పరిస్థితి

పుంగనూరు డివిజన్ పరిధిలో పుంగనూరు, పలమనేరు, సదుం సబ్ డివిజన్‌లలో గృహ, వాణిజ్య, పరిశ్రమలు, తాగునీరు, వీధిదీపాలు, వ్యవసాయ రంగాలకు చెందిన 2,51,055 సర్వీసులు ఉన్నాయి. ప్రస్తుతం నెలకు 1.77కోట్ల యూనిట్లు విద్యుత్తు వినియోగిస్తున్నారు. వేసవిలో ఈ వినియోగం 40 శాతం పెరుగుతోంది. విద్యుత్తు వినియోగంలో పొదుపు పాటిస్తే సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని అధికారులు చెబుతున్నారు.

వినియోగదారులు సహకరించాలి

విద్యుత్తు పొదుపుపై విద్యుత్తుశాఖ అధికారులు, సిబ్బంది సూచనలను పాటిస్తూ వినియోగదారులు సహకరించాలి. సోలారు విద్యుత్తు ప్లాంట్‌లను రాయితీపై అందిస్తున్నాం. అందరూ సద్వినియోగం చేసుకోవాలి.
- శ్రీనివాసమూర్తి, ఈఈ, విద్యుత్తుశాఖ

క్రికెట్‌కు రైతన్న తోడ్పాటు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: బొమ్మాయిలపల్లెకు చెందిన రైతు తులసీ వజ్రాలపురం వద్ద రెండు ఎకరాల భూమిలో క్రికెట్ మైదానం ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించడం అభినందనీయమని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. ఆయన మైదానాన్ని ప్రారంభించి మాట్లాడారు. కొద్దిసేపు యువతతో కలిసి క్రికెట్ ఆడారు. రూ.20 లక్షలతో మైదానం ఏర్పాటు చేసిన రైతును నాయకులు అభినందించారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, తెదేపా నాయకులు జయప్రకాష్ నాయుడు, ధరణీప్రసాద్‌నాయుడు, కార్యదర్శి జనార్దన్ హేమచంద్రనాయుడు, నాగరాజు పాల్గొన్నారు.

దుస్తుల వితరణ

బంగారుపాళ్యం: ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఆస్పత్రి వైద్యాధికారిణి శిరీష, ల్యాబ్ టెక్నీషియన్ జయచంద్ర, ఆస్పత్రి సిబ్బంది సుమితబాయ్, బాబు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న లోకేశ్వరి, కుప్పుస్వామినాయుడు కుటుంబ సభ్యులు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

కాణిపాకం: వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి తవణంపల్లె మండలం తెల్లగుండ్లపల్లెకు చెందిన లోకేశ్వరి, కుప్పుస్వామినాయుడు రూ.లక్ష, కడప జిల్లా పులివెందులకు చెందిన లక్ష్మీదేవి రూ.లక్ష వేర్వేరుగా ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఏఈవో రవీంద్రబాబుకు గురువారం అందజేశారు. దాతలు, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. సూపరింటెండెంట్ వాసు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

పుంగనూరు: హైదరాబాద్‌లతో జనవరి 5, 6, 7 జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు పట్టణానికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇబ్రహీం తెలిపారు. గురువారం స్థానికంగా జరిగిన విద్యార్థుల అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు.

విద్యార్థులను సత్కరించిన ఇబ్రహీం

రామానుజన్‌లా ఆవిష్కరణలు చేయాలి

చిత్తూరు(క్రీడలు): విద్యార్థులు గణిత శాస్త్రవేత్త రామానుజన్‌లా నూతన ఆవిష్కరణలు చేయాలని ఎమ్మెల్యే జగన్మోహన్ అన్నారు. కొంగారెడ్డిపల్లెలోని సిప్ అబాకస్ సంస్థలో గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా గురువారం 11 లెవల్స్ పూర్తిచేసిన విద్యార్థులకు జ్ఞాపికలు, స్నాతకోత్సవ ధ్రువపత్రాలు అందజేశారు.

(c) eenadu

క్రీస్తు జననం.. శాంతి సందేశం

కోనసీమ జిల్లా వ్యాప్తంగా గురువారం క్రిస్మస్ పండగ వేడుకగా జరిగింది. ప్రార్థనాలయాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రేమ, దయ, శాంతితో జీవించాలని పాస్టర్లు వాక్యోపదేశం చేశారు. క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని వివరించారు. యువత గీతాలను ఆలపించారు. అమలాపురం మన్నా జూబ్లీ చర్చిలో జరిగిన వేడుకలను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, కోనసీమ

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస ఉత్సవాలు

ఆత్రేయపురం: వాడపల్లిలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం తిరుప్పావై 10వ పాశుర విన్నపం జరిగింది. అర్చకులు పాశుర విశేషాన్ని భక్తులకు వివరించారు. తొలుత శ్రీవారికి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. తీర్థగోష్ఠి జరిపి ప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారిని దర్శించి పులకించారు.

ప్రగతి పథం.. నిధుల వరం

కూటమి ప్రభుత్వ రాకతో...

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో గుంతల రోడ్లపై ప్రయాణం సాగించేందుకు ప్రజలు పడరాని పాట్లు పడ్డారు. నాటి సర్కారు మరమ్మతులు, ఆధునికీకరణను పూర్తిగా గాలికొదిలేసింది. 2024లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో ప్రజలు రాకపోకలు సాగించేందుకు అనువుగా రహదారులను పలు దశల్లో అభివృద్ధి చేస్తున్నారు.

అధ్వానంగా మలికిపురం-విశ్వేశ్వరరాయపురం రోడ్డు

గత సెప్టెంబరులో రాష్ట్ర విపత్తు ఉపశమన నిధి(ఎస్‌డీఆర్‌ఎఫ్) నుంచి జిల్లాకు రూ.18 కోట్లు మంజూరు చేశారు. వీటితో మొత్తం 395 కి.మీ. మేర గుంతల పూడ్చివేత, అత్యవసర మరమ్మతులు నిర్వహించారు. ఇటీవల పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రహదారులను ఆధునికీకరణ చేసేందుకు రూ.130 కోట్లు విడుదల చేసింది. తాజాగా రూ.21.80 కోట్లు విడుదల చేసింది. త్వరితగతిన గుత్తేదారుల ఎంపిక, పనులు పూర్తిచేసి రహదారులను అందుబాటులోకి తీసుకువస్తామని ఆర్‌అండ్‌బీ ఈఈ బి.రాము తెలిపారు.

జిల్లాలో ఇలా: మొత్తం రోడ్లు: 19 | అభివృద్ధి చేయనున్న కి.మీ.: 142.92 | మంజూరైన నిధులు: రూ.21.80 కోట్లు

ప్రధానంగా ఇవీ...

◆ ర్యాలీ-వాడపల్లి రహదారి 2వ కి.మీ. నుంచి 3వ కి.మీ వరకు రూ.3.80 కోట్లు. ◆ ఆలమూరు నుంచి కోటిపల్లి వరకు 18 కి.మీ. మేర మరమ్మతులు చేసేందుకు రూ.3.10 కోట్లు విడుదల చేశారు. ◆ మలికిపల్లి-తూర్పుపాలెం, మలికిపురం-కేశవదాసుపాలెం, కేఎస్‌ఎఫ్ రోడ్డు-అంతర్వేది రోడ్లను 10.20 కి.మీ. మేర మరమ్మతులకు రూ.2.40 కోట్లు విడుదలైంది. ◆ కోటిపల్లి-పిల్లంక రోడ్డు 14 కి.మీ., పామర్రు-ఊట్రుమిల్లి రోడ్డు 7 కి.మీ. అభివృద్ధికి రూ.4.10 కోట్లు విడుదలయ్యాయి.

తీరంలో మృత్యుఘోష

న్యూస్‌టుడే, అల్లవరం

ఓడలరేవు-వాసాలతిప్ప తీరానికి కొట్టుకొచ్చిన ఆలివ్‌రిడ్లే కళేబరం

అరుదైన సముద్ర తాబేళ్లకు(ఆలివ్‌రిడ్లే)కు రక్షణ కరవైంది. గుడ్లు పెట్టేందుకు తీరానికి వస్తున్న సమయంలో మృత్యువాత పడుతున్నాయి. జిల్లాలో సుమారు 93 కి.మీ. మేర సముద్ర తీరం ఉంది.

బోట్లకు తగిలి...

◆ తీరం నుంచి 8 నాటికల్ మైళ్ల దూరం వరకు సంప్రదాయ వేట సాగించాల్సి ఉండగా, ఇతర జిల్లాల నుంచి వేటకు వస్తున్న మత్స్యకారులు నిషేధిత వలలు వినియోగిస్తుండటంతో వాటిల్లో చిక్కుకుని మృత్యువాత పడుతున్నాయి. టెడ్ వలలు వినియోగిస్తే ప్రమాద తీవ్రత తగ్గే అవకాశం ఉంది.

◆ మరపడవల వేట కారణంగా ప్రతి సంవత్సరం 10 వేలకు పైగా ఆలివ్‌రిడ్లే తాబేళ్లు మృతి చెందుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

సంరక్షణ చర్యలు

ఏటా డిసెంబరు నుంచి మార్చి వరకు కాట్రేనికోన, వాసాలతిప్ప, నీళ్లరేవు, గచ్చకాయలపోర ప్రాంతాల్లో తీరానికి వచ్చి బొరియలు చేసి సుమారు 4 లక్షల వరకు గుడ్లు పెడతాయి. అటవీశాఖ ఆధ్వర్యంలో సంరక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం..

సముద్ర తాబేళ్ల సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నాం. మెకనైజ్డ్ బోట్ల ద్వారా వేట సాగించే వారికి టెడ్ వలలను అందించాం. వీటిలో తాబేళ్లు చిక్కుకున్నా సురక్షితంగా బయటకు వచ్చే ఏర్పాటు ఉంటుంది.

-పీవీ శ్రీనివాసరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి

వాడపల్లి.. వెతలు తీరాలి

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులకు ఆన్‌లైన్‌లో పరోక్షంగా.. ఆఫ్‌లైన్ ద్వారా ప్రత్యక్షంగా సేవలందుతున్నాయి. ఏడాదికి 30 లక్షల మంది దర్శనానికి వస్తుండగా వార్షిక ఆదాయం రూ.50 కోట్లకు చేరింది. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత సదుపాయం కల్పించడంతో రద్దీ ఇంకా పెరిగింది. అయితే పలు వసతులు పూర్తికాక ఇబ్బందులు తప్పడంలేదు.

వెంకన్న దేవస్థానం అభివృద్ధి పనుల్లో జాప్యం

కార్యరూపం దాల్చని వసతి గదులు

నిత్యం దేవస్థానానికి వచ్చే భక్తులు కొద్ది సమయం విశ్రాంతి తీసుకునేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆయా భవనాలు రూ.45 కోట్లతో నిర్మించాలని యోచిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న అన్నదాన భవనం పక్కన నిర్మాణాలకు స్థలం చదును చేసి ఊరుకున్నారు. నేటికీ కార్యరూపం దాల్చకపోవడంతో భక్తులు వ్యయ ప్రయాసలతో ప్రైవేటు విశ్రాంత భవనాలను ఆశ్రయిస్తున్నారు. రూ.38 లక్షలతో స్వామివారి రథం షెడ్ నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభించారు.

వకుళమాత నిత్యాన్నదాన భవనం లోపల అసంపూర్తిగా..

ముందుకు సాగక ఇక్కట్లు

తిరుమల తరహాలో ఒకేసారి 3 వేల మంది అన్నప్రసాదం స్వీకరించేందుకు వీలుగా రూ.7 కోట్లతో చేపట్టిన వకుళమాత నిత్యాన్నదాన భవనం పనులు నత్తనడకన సాగుతున్నాయి. భక్తులు తాత్కాలిక షెడ్‌లో నిల్చుని బఫే పద్ధతిలో తినాల్సి వస్తోంది. శనివారం నాడు 15 వేల మంది వరకు అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ భవనం నిర్మాణం పూర్తయితే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. రూ.2.80 కోట్లతో చేపట్టిన కోనేరు నిర్మాణ పనులు నెలలు గడుస్తున్నా ముందుకు సాగడం లేదు.

దశల వారీగా చేస్తున్నాం

అభివృద్ధి పనులు దశలవారీగా పూర్తి చేస్తున్నాం. ప్రస్తుతం దర్శనాల పరంగా భక్తులకు ఇబ్బంది లేదు. ద్వారాలు వెడల్పు చేయడంతో దర్శనాలు సునాయాసమవుతున్నాయి. వసతి గదులు, డార్మిటరీ నిర్మాణ పనులు కూడా త్వరలో చేపట్టి పూర్తిచేస్తాం. ఇందుకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సహకరిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటాం.

-నల్లం సూర్యచక్రధరరావు, ఈవో, వాడపల్లి దేవస్థానం

చదువులమ్మ చెంత.. ముచ్చటగా రచ్చబండ

పి.గన్నవరం మండలం ముంగండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చెరుకూరి రామనాథం, శేషారత్నం దంపతులు, వెంకటరామనాథం జ్ఞాపకార్థం కుటుంబీకులు నిర్మించిన రచ్చబండ ఇది. ఈ పాఠశాలకు చెందిన స్థలంలో సుమారు 50 సంవత్సరాల నుంచి ఆరు మామిడి మొక్కలు ఒకేచోట ఉన్నాయి. క్రీడా మైదానాన్ని ఆనుకుని ఉన్న ఈ చెట్లు విద్యార్థులకు చక్కగా నీడనిస్తున్నాయి. ఆరు మామిడి చెట్లకు ఎలాంటి నష్టం కలగకుండా విశాలమైన రచ్చబండ నిర్మించారు. దాతలకు ప్రధానోపాధ్యాయిని దామిశెట్టి గీతాకల్యాణి కృతజ్ఞతలు తెలిపారు.

– న్యూస్‌టుడే, పి.గన్నవరం



డ్రెడ్జింగ్ చేస్తేనే బోటు వచ్చేది!

న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

అంతర్వేది మినీ ఫిషింగ్ హార్బర్ మొగలో డ్రెడ్జింగ్ చేసి పూడికను తొలగించాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. గంగపుత్రుల జీవనాన్ని మెరుగుపరచడానికి 2016-19 మధ్యలో తెదేపా ప్రభుత్వం రూ.32 కోట్లతో ఈ హార్బర్ నిర్మించింది. అప్పట్లో గోదావరి నది నుంచి 150 మీటర్ల భూభాగంలోకి పాటు సమయం ఉన్నప్పుడు 3 మీటర్ల లోతు ఉండేలా డ్రెడ్జింగ్ చేశారు. ఈ లోతులో సోనాబోట్లు సులువుగా వెళ్లడం.. రావడం జరిగేవి. 2017-25 మధ్యలో వచ్చిన వరదలు, గోదావరికి పోటు పాటు వల్ల పూడిక ఏర్పడింది. పాటు సమయంలో 1.5 మీటర్ల లోతు ఉండటం వల్ల బోట్లు రావడానికి ఇబ్బందిగా మారింది. పోటునీరు వచ్చేంత వరకు రెండు గంటల వరకు మధ్యలోనే ఉండిపోవలసి వస్తోందని, ఆ సమయంలో చేపలను విక్రయించడానికి అవకాశం లేక మరోరోజు వరకు ఐస్‌లో నిల్వ చేయవలసి వస్తోందని అంటున్నారు. దీనివల్ల ధర తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి హార్బర్‌లో డ్రెడ్జింగ్ చేయాలని కోరుతున్నారు.

హార్బర్ మధ్యలో నిలిచిపోయిన బోట్లు

ప్రతిపాదనలు చేస్తాం...

హార్బర్‌లో పూడిక ఏర్పడిందని, దీనివల్ల బోట్లు లోపలికి రావడానికి ఇబ్బందిగా ఉందని మత్స్యకారులు ఇటీవల కలెక్టర్ మహేష్‌కుమార్‌తో పాటు మాదృష్టికి తీసుకొచ్చారు. దీనిపై జలవనరులశాఖ అధికారులతో కలిసి పరిశీలించి డ్రెడ్జింగ్ చేయడానికి ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి పంపిస్తాం. పూడిక తీసేలా కృషి చేస్తాం.

- సిద్ధార్థవర్దన్, మత్స్యశాఖ ఏడీ రాజోలు

కొత్తగా వ్యాపారం ప్రారంభిస్తున్నారా..

ఆర్‌సీ ఇలా తీసుకోవచ్చు

న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

కొత్తగా వ్యాపారం ప్రారంభిస్తున్న వారిలో చాలామందికి రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం(ఆర్‌సీ) ఎక్కడ పొందాలి, ఏవిధంగా దరఖాస్తు చేయాలో తెలియక ఇబ్బందులు పడుతుంటారు. ఇప్పటివరకు క్లిష్టతరంగా ఉన్న ఈ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం సులభతరం చేసింది.

మీరు చేయాల్సింది ఏమిటంటే..

మీ కోసం

◆ అద్దె ఖరారు పత్రం, ఆధార్, పాన్ నంబరుతో పాటు ఇంటి యజమాని ఆధార్ నంబరు, ఆ ఇంటి తాలూకా ట్యాక్స్ రశీదు, జీఎస్టీ రిజిస్ట్రేషన్ సైట్‌లో పొందుపరచాలి. ◆ అనంతరం దరఖాస్తుదారుడి ఫోన్ నంబరుకు వచ్చిన ఓటీపీ నమోదు చేయాలి. ◆ కాంపోజిషన్ డీలర్ లేదా రెగ్యులర్ డీలర్ జీఎస్టీ వ్యాపారం అని ఎంపిక చేసుకోవాలి. ◆ నెలకు రూ.2.50 లక్షల లోపు (ఐటీసీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్) కోరే వ్యాపారులైతే కాంపోజిషన్ డీలర్‌గా, అంతకుమించి కోరే వారైతే రెగ్యులర్ డీలర్‌గా లైసెన్సు తీసుకోవాలి. ◆ ఏ తరహా వ్యాపారం చేయనున్నారు, విక్రయించే సరకులు, దుకాణ చిరునామా వివరాలు అప్‌లోడ్ చేయాలి. అనంతరం వారంలోగా లైసెన్స్ మంజూరవుతుంది.

నివాళి అర్పిస్తున్న అయ్యాజీవేమ, నాయకులు

వాజ్‌పేయీ సేవలు చిరస్మరణీయం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రధానిగా అటల్ బిహారీ వాజ్‌పేయీ దేశంలో హైవేలను నిర్మించి రవాణా వ్యవస్థను మెరుగుపరచారని మాజీ ఎమ్మెల్యే, భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడు మానేపల్లి అయ్యాజీ వేమ పేర్కొన్నారు. వాజ్‌పేయీ జయంతిని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం 'సుపరిపాలన దినోత్సవం' నిర్వహించారు. అమలాపురం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అయ్యాజీవేమ, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్‌కుమార్ పాల్గొని వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. బాషా, శ్రీనివాసరావు, కస్తూరి పాల్గొన్నారు.

ఖాళీ స్థలమా.. కొట్టేద్దాం.. కట్టేద్దాం

జలవనరుల శాఖ ఆస్తులు అన్యాక్రాంతం

ఈనాడు, అమలాపురం; న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం: ఎంతో విలువైన జలవనరుల శాఖకు చెందిన స్థలాలవి. ఇప్పుడు చూస్తే కాలువగట్టు పొడవునా ఆక్రమణలే.. రోజురోజుకు పుట్టుకొస్తున్న దుకాణాలే. మండపేట మండలం జడ్.మేడపాడు కూడలి వద్ద కనిపించే పరిస్థితి ఇది. గతంలో విశాలంగా ఉన్న ఇక్కడి కూడలి ఆక్రమణలతో కుంచించుకుపోయి కనీసం నిలబడేందుకు అవకాశం లేని పరిస్థితి.

జడ్.మేడపాడు వద్ద కాలువ గట్టుపై వెలసిన దుకాణాలు

తూర్పు కెనాల్ పొడవునా...

వేమగిరి నుంచి సామర్లకోట మీదుగా కాకినాడ వెళ్లే కెనాల్ రహదారి రద్దీగా ఉంటోంది. జడ్.మేడపాడు కూడలి నుంచి కుడివైపు వేమగిరి.. ఎడమ సామర్లకోట.. ఇటువైపు మండపేట రహదారి కావడంతో అధికంగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కాలువగట్టుకు ఇరువైపులా ఆక్రమణదారులు సుమారు 22 దుకాణాలు నిర్మించారు.

రోడ్లపై సామగ్రి పేర్చడంతో కొనుగోలుకు వచ్చేవారితోపాటు, వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ చిక్కులు నిత్యకృత్యమయ్యాయి.

❖ దశాబ్దాల నుంచి కాలువగట్టును ఆక్రమించి దుకాణాలు నిర్మించుకొని పంచాయతీ, జలవనరుల శాఖకు ఎటువంటి రుసుము చెల్లించడంలేదు. కబ్జాకు గురైతే పట్టించుకోవాల్సిన జలవనరుల శాఖ తమది కాదన్నట్లు వ్యవహరిస్తోంది. ❖ కెనాల్ మార్గంలో అనపర్తి, బిక్కవోలు, కడియం, సామర్లకోట పరిధిలో ఆక్రమణలున్నాయి. అనపర్తి పరిసరాల్లో కొన్ని చోట్ల జలవనరుల శాఖ స్థలాలను గుర్తించి మార్కింగ్ ఇచ్చారు. అయినా కబ్జాలను తొలగించలేదు. ❖

❖ ప్రధాన కూడళ్లలో అవకాశం ఉన్నచోట దుకాణ సముదాయాలు నిర్మించడం లేదా స్థలాలు లీజు ప్రాతిపదికన ఇస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తద్వారా ఆక్రమణలూ అడ్డుకోవచ్చని చెబుతున్నారు.

ఏఈఈ వరప్రసాద్ వద్ద ప్రస్తావించగా జడ్.మేడపాడు కూడలిలోని కాలువ గట్టు ప్రాంతంలో జలవనరుల శాఖ స్థలాలు ఆక్రమించి దుకాణాలు నిర్మించిన విషయం తమ దృష్టిలో ఉందన్నారు. విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

పరుగెడితే పతకమే..

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

నాగ శ్రీరామరాజు

ఆయన పరుగు పెడితే చాలు పతకం వచ్చినట్టే. మారథాన్, ట్రైఅథ్లెట్ క్రీడా పోటీల్లో సత్తా చాటుతున్నారు ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామానికి చెందిన మాజీ సైనికుడు డాట్ల నాగ శ్రీరామరాజు. ఈయన 2003లో భారత సైన్యంలో చేరారు. 16 సంవత్సరాలు సర్వీసు పూర్తయిన (పదవీ విరమణ) తర్వాత యూనియన్ బ్యాంక్‌లో మాజీ సైనిక కోటాలో ఉద్యోగం సాధించారు. ఉద్యోగం చేస్తూనే ఇప్పటివరకు 64 ఈవెంట్లలో పాల్గొని 30 విజయాలను సొంతం చేసుకున్నారు. ఇందులో 15 మొదటి స్థానాలు, తొమ్మిది ద్వితీయ స్థానాలు, ఆరుసార్లు తృతీయ స్థానాలు సాధించారు. మారథాన్‌తో పాటు సైకిల్ తొక్కడం, ఈతకొట్టడం ప్రీతిపాత్రం. కాలక్రమేణా ఆయా పోటీల్లో కూడా పాల్గొని ట్రైఅథ్లెట్‌గా(ఆఫ్ ఐరన్ మ్యాన్) పేరు గాంచారు. రన్నర్, ట్రైల్‌రన్నర్‌గా రూపాంతరం చెందారు. వీటితో పాటుగా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండాలంటే నేటి యువత కనీసం నిత్యం 30 నిమిషాల నుంచి గంటపాటు వ్యాయామం చేయాలన్నారు. ముఖ్యంగా నడక, పరుగు ద్వారా ఇది సాధ్యమవుతుందన్నారు.

చకాచకా ఎక్కేస్తారు.. కాయలు దించేస్తారు

పొడవాటి కొబ్బరి చెట్టుపై కాయలను దించాలంటే చాలా నేర్పు, ఓర్పు ఉండాల్సిందే. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా పెనుప్రమాదమే. ఇలా దించినందుకు కాయకు రూ.2 వరకు కార్మికునికి దక్కుతుంది. గతంలో తాటి నారతో చేసిన మోకులను చెట్టుకు ఎక్కడానికి ఉపయోగించి ప్రయాసపడేవారు. ప్రస్తుతం ఇనుప ఊచలు, టోకెన్ పగ్గంతో చేసిన యంత్రంతో చకచకా చెట్టు పైవరకూ నడుస్తూ కాయలను దించుతున్నారు. ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లిలో కనిపించిన దృశ్యమిది. ఇలా చెట్టుపైకి చేరుకుని కాయలను దించడం సులువుగా ఉందని దింపు కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వీటి ఉపయోగంపై అంబాజీపేట మార్కెట్ యార్డువారు అవగాహన కల్పించి రైతులకు శిక్షణ ఇచ్చారు. - న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

అన్నీ ఉన్నా.. పురోగతి సున్నా..

ముందుకు కదలని అటవీ అకాడమీ పనులు

రాజానగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అకాడమీ భవన నిర్మాణానికి జిల్లాలోని రాజానగరం మండలం దివాన్‌చెరువు పశ్చిమ అభయారణ్యంలో రాష్ట్ర అటవీ పరిశోధన కేంద్రం కేంద్రం ప్రాంగణంలో 12 ఎకరాలు కేటాయించారు. ఇక్కడ సదరు భవన నిర్మాణాలకు జూన్ 26న భూమిపూజ చేశారు. రూ.30 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. ఈ మొత్తాన్ని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ నుంచి అప్పుగా తీసుకోడానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. మొదటి దశగా కొన్ని భవన నిర్మాణాలకు రూ.18 కోట్లు ముందస్తుగా సిద్ధం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. శంకుస్థాపన చేసి ఆరు నెలలు గడుస్తున్నా నిర్మాణ పనులకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు..

అటవీ అకాడమీ భవన నిర్మాణాలకు సంబంధించి అయిదుగురు సాంకేతిక, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటైంది. భవన నిర్మాణాలను ఆధునికంగా నిర్మింపజేసే వివిధ ప్రభుత్వ భవన నిర్మాణ సంస్థలను సంప్రదించారు. ఇందులో భాగంగా కేంద్ర పీడబ్ల్యూడీకి నిర్మాణ పనుల బాధ్యతలను అప్పగించే యోచనలో ఉన్నారు. రాష్ట్ర అటవీ అకాడమీ భవన నిర్మాణాలకు కేటాయించిన 12 ఎకరాల్లో మొదటి దశగా ఆరు ఎకరాల్లో శిక్షణ పొందే అటవీ సిబ్బంది ఉండేందుకు 60 వసతి గృహాలు, పరిపాలనా భవనం, తరగతి గదులు నిర్మిస్తామని రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ శ్రీహరిగోపాల్ తెలిపారు. రెండో దశలో మిగిలిన ఎకరాల్లో అటవీ అకాడమీ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్లు, ఇతర అధికారుల కార్యాలయ భవనాల నిర్మిస్తామన్నారు.

బంగారం, వెండి వర్తకుల ఆందోళన

అమలాపురం పట్టణం: తమ వద్ద వడ్డీకి తీసుకున్న డబ్బులను తిరిగి కొందరు ఇవ్వడం లేదని అమలాపురం పట్టణంలోని బంగారం, వెండి వర్తకులు వాపోయారు. ముగ్గురు వ్యక్తుల నుంచి మొత్తం రూ.7 కోట్లు రావాల్సి ఉందన్నారు. పదిరోజులైనా సమాధానం చెప్పడం లేదని, వీరిలో ఒక వ్యక్తి పరారీలో ఉన్నాడని చెబుతున్నారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. దీనిపై గురువారం బంగారం, వెండి వర్తక సంఘ నాయకుల వివరణ కోరగా డబ్బులు తిరిగి వస్తాయని పేర్కొన్నారు.

మరింత నాణ్యతతో సత్యదేవుని ప్రసాదాలు

అన్నవరం: అన్నవరం సత్యదేవుని ప్రసాదం మరింత నాణ్యతతో భక్తులకు అందించాలని ఈవో వి.త్రినాధరావు ఆ విభాగ అధికారులను ఆదేశించారు. నాణ్యత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రసాదం నాణ్యతపై సామాజిక మాధ్యమాల్లో ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆయన స్పందించారు. ఆ విభాగ అధికారులు, సిబ్బంది, వంట స్వాములతో గురువారం సమీక్షించారు. ప్రసాదం తయారీకి వినియోగించే గోధుమ నూక, నెయ్యి, పంచదార తదితర సరకులు ఏ పరిమాణంలో వాడుతున్నారో ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నాణ్యమైన గోధుమలు కొనుగోలు చేయాలని, దిట్టం ప్రకారం (అధికారుల నిర్ణయించిన పరిమాణం) తయారీకి సరకులు వినియోగించాలని ఆదేశించారు. ఆకస్మికంగా ప్రసాదం విక్రయ కౌంటర్ నుంచి ప్యాకెట్లు తెప్పించుకున్నారు. నాణ్యత, రుచి పరిశీలించారు. ఎక్కువ కాలం నిల్వ ఉండటం లేదన్న ఆరోపణల నేపథ్యంలో కొన్ని ప్యాకెట్లను ఉంచుకున్నారు. రెండ్రోజుల తర్వాత కూడా వాటి రుచిని పరిశీలించనున్నారు. ప్రసాదం తయారీ విధానాన్ని ఆయన పర్యవేక్షించనున్నారు. ప్యాకింగ్ సిబ్బందికి అందుతున్న కమిషన్, దేవస్థానం నుంచి చెల్లింపుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

SRI DHANALAKSHMI JEWELLERY
We're HIRING
SRI DHANALAKSHMI JEWELLERY Leader in TUNI Region Lookiing for Talented & Dynamic Youngsters. Please attend for Walk-In-Interview with Original Certificates and resume on 28-12-2025 10 AM to 4 PM
BRANCH MANAGER (M)
Min. 10 yrs Experience in Jewellery
ASSISTANT MANAGERS (M/F)
Min. 5 yrs Experience in Jewellery
SALES EXECUTIVES (M)
Min. 3 yrs Experience in Jewellery
RECEPTIONISTS (F)
SRI DHANALAKSHMI JEWELLERY
Main Road, Tuni - Kakinada District,
Cont: 99494 19777
Mail ID: dnl916.vc@gmail.com

ఆత్రేయపురం: వద్దిపర్రు చర్చిలో ప్రార్థన చేస్తున్న విశ్వాసులు

అంబాజీపేటలో క్రీస్తు జన్మవృత్తాంతాన్ని వివరిస్తున్న బాలలు

కాట్రేనికోనలో చిన్నారుల నృత్యాలు

శోభాయమానం.. క్రిస్మస్ పర్వదినం

పశువుల పాకలో పుట్టి.. గొర్రెల కాపరిగా పెరిగి.. ప్రేమ, కరుణను విశ్వవ్యాప్తం చేసిన యేసు త్యాగాలను అంతా స్మరించుకున్నారు. క్రిస్మస్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా గురువారం ఉదయం నుంచి సందడి వాతావరణం నెలకొంది. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంఘకాపరులు క్రీస్తు సందేశం వినిపించారు. ప్రత్యేక వేషధారణల్లో చిన్నారులు, నృత్యాలు, గీతాలతో యువత ఆకట్టుకున్నారు. ప్రభువు జనన వృత్తాంతాల నమూనాలు పలు చోట్ల ఆకర్షించాయి. చర్చిలు, నివాస గృహాలు విద్యుత్తు కాంతులీనాయి. – న్యూస్‌టుడే బృందం

పి.గన్నవరం: పోతవరంలో క్రీస్తు జననఘట్టం

కన్నతల్లిని మించిన దైవం లేదు..

సమ్మేళనంలో అనుగ్రహభాషణ చేస్తున్న రామచంద్రశేఖర స్వామీజీ

వివేకానందుడు, ఛత్రపతి శివాజీ వేషధారణలో ఆకటుకుని..

రామచంద్రపురం, న్యూస్‌టుడే: అమ్మా అనే పిలుపే.. కన్నతల్లికి ఆయుష్షును పెంచుతుందని.. ఆ పిలుపు జగన్మాత దుర్గాదేవికి చెందుతుందని పరిపూర్ణానంద సరస్వతి స్వామీజీ ప్రియశిష్యులు, రామచంద్రశేఖర స్వామీజీ వ్యాఖ్యానించారు. పట్టణంలోని వీఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది మహోత్సవాలు, మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. భా అంటే కాంతి, ర అంటే రమించి, త అంటే తరింపజేసేదని వివరిస్తూ ఆ పదాలతోనే భారత దేశం పుణ్యభూమిగా వినుతికెక్కిందని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ సహ సంయోజక్ ప్రధాన వక్త వడ్డాది వెంకటసుబ్బారావు మాట్లాడుతూ హిందూ దేశాన్ని ఎవరూ దోచుకోలేరని చెప్పారు. అందుకు ఆర్ఎస్ఎస్ నిత్య పరిరక్షణే కారణమన్నారు. డాక్టర్ కోట సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన నాటికలు, భారతీయ ప్రముఖుల నాటకాలు అలరించాయి. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కె.తాతారెడ్డి అధ్యక్షతన జరిగిన సమ్మేళనాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి జ్యోతి వెలిగించి ప్రారంభించగా ఆర్టోస్ ఎండీ అడ్డూరి సంతోష్‌వర్మ, మోడరన్ విద్యా సంస్థల అధినేత జి.వి.రావు, డాక్టర్ కోట సతీష్‌కుమార్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వర్దినీడి లలిత, చేకూరి తులసీరామ్ శిష్యరికంలో నృత్య కళాకారులు, కోలాట బృందాల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గొర్రెల శ్రీనివాస్, శిరిగినీడి దుర్గాప్రసాద్ ఛత్రపతి శివాజీ, వివేకానందుని వేషధారణలో అలరించారు. చెరుకుపల్లి గణేష్‌శర్మ, ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌లు సంతోష్ వర్మ, ఆరాద్ధి హనుమంతు, నేమాని శర్మ, ఆరాద్ధి కృష్ణసాయి, గొల్లపల్లి సుజిత్‌కిషన్, వికాస్ రమణ తదితరులు మాట్లాడారు.

కామనగరువులో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి సుభాష్ తదితరులు

'మెట్ల' సేవలు చిరస్మరణీయం

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణరావు సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా అమలాపురం మండలం కామనగరువులోని హైవే వద్ద గురువారం నివాళి అర్పించారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి మంత్రిగా ఎదిగి నిరుపేదలకు ఎన్నో సేవలు చేశారని గుర్తుచేశారు. ఎంపీ హరీష్‌మాధుర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సత్యనారాయణరావు నిరంతరం పాటుపడ్డారని కొనియాడారు. ఆయన ఆలోచన విధానాలతోనే జిల్లా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, ఏఎంసీ ఛైర్‌పర్సన్ అధికారి జయవెంకటలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, చిక్కాల వినాయకరావు, యాళ్ల వెంకటరామ్మోహనరావు, పెచ్చెటి విజయలక్ష్మి, కంచిపల్లి అబ్బులు, బోనం సత్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కలిసిరాని కాలం.. రబీ సాగు జాప్యం

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ఖరీఫ్ సీజన్‌లో పంట చేతికొచ్చే సమయంలో విపత్తులు సంభవించి రైతులకు నష్టం వాటిల్లడమే కాకుండా ఆ ప్రభావం రబీ సీజన్‌పైనా పడుతోంది. బంగాళాఖాతంలో ఎప్పుడు అల్పపీడనం ఏర్పడినా.. అది ఎటువైపు దారి మళ్లినా.. కోనసీమపై ఎంతో కొంత ప్రభావం చూపకుండా తీరడంలేని పరిస్థితి. ఖరీఫ్ సీజన్‌లో కోతల సమయంలో తుపాను ప్రభావంతో మాసూళ్లు ఆలస్యమై రబీ జాప్యమవుతోంది.

ఈ ఏడాది ఖరీఫ్‌లో..

ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి దిగుబడి పెరుగుతుందని ఆశించిన రైతులకు మొంథా తుపాను ప్రభావంతో చేలు నీట మునిగి.. దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. తర్వాత కోత దశకు వచ్చిన సమయంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆకాశం మేఘావృతంగా మారడంతో రైతులు పంట కోతలను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. తర్వాత కురిసిన వర్షాలకు కోతలు మరింత ఆలస్యమయ్యాయి. దీంతో డిసెంబరు 15వ తేదీ వరకు మాసూళ్లు జరుగుతూనే ఉన్నాయి.

జిల్లాలో ఇలా
- రబీ సాగు విస్తీర్ణం: **1.84** లక్షల ఎకరాలు
- ఇప్పటి వరకు వేసిన నారుమళ్లు: **1600** ఎకరాలు
- వెదజల్లే పద్ధతిలో సాగు: **5** వేల ఎకరాలు

1600 ఎకరాల్లోనే నారుమళ్లు..

ఈ ఏడాది రబీ సాగు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. జిల్లాలో 1.84 లక్షల ఎకరాల్లో రబీ సాగవుతుండగా ఇప్పటి వరకు 1600 ఎకరాల్లోనే నారుమళ్లు పడ్డాయి. అంటే 40 వేల ఎకరాలకు నారు సరిపోతుంది. 5 వేల ఎకరాల్లో వెదజల్లే పద్ధతిలో రైతులు సాగు చేపట్టారు. అంటే జిల్లాలో సాగు 30 శాతం కూడా ముందుకు సాగలేదు. రబీలో 120 నుంచి 135 రోజుల కాల పరిమితితో పంట చేతికొచ్చే వరి వంగడాలను రైతులు వేస్తారు. ఈ లెక్కన కోతలు మే నెల దాటి గానీ వచ్చే అవకాశం లేదు. అప్పటికి ఎండలు తీవ్రతరం కావడం.. అల్పపీడనాలు ఏర్పడడానికి అవకాశం ఉండడం వంటి సమస్యలు రైతులకు ఎదురవుతాయి. దీని ప్రధాన కారణం ఖరీఫ్‌లో మాసూళ్ల ఆలస్యం కావడమే. ఇలా సాగు కాలం గతి తప్పడంతో వేసవిలో మూడో పంటగా వేసే అపరాల సాగును కోల్పోవాల్సి వస్తుంది. గతంలో అపరాల సాగు చేపట్టడం ద్వారా నేల సారవంతంగా ఉండేంది. గత 10 ఏళ్లుగా అపరాల సాగు పూర్తిగా వదిలేయడంతో నేల స్వభావం మారిపోయి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

ముమ్మిడివరంలో నారుమడిలో విత్తనాలు చల్లుతున్న రైతులు

వెదజల్లే పద్ధతిలో సాగు చేపట్టాలి..

తుపానుల ప్రభావంతో ఖరీఫ్ కోతలు ఆలస్యం కావడంతో ఆ ప్రభావం రబీపై పడింది. ప్రస్తుతం జిల్లాలో నారుమళ్లు వేగంగా పడుతున్నాయి. రబీలో ఎక్కువగా రైతులు వెదజల్లే పద్ధతిలో సాగు చేపడతారు. ఈ విధానమై మంచిది.. దీని వల్ల 10 రోజులు ముందుగా పంట కోతకు వస్తుంది. బొండాలు రకం కాకుండ అలాగే స్వల్పకాలిక వరివంగడాలను రైతులు సాగు చేయాలి.

- వి.బోసుబాబు, జిల్లా వ్యవసాయాధికారి, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

లక్కీ సిగ్నేచర్‌తో మహిళల అందం ద్విగుణీకృతం

- కాకినాడలో మాల్‌ను ప్రారంభించిన నటి మీనాక్షిచౌదరి

షాపింగ్‌మాల్‌ను రిబ్బను కత్తిరించి ప్రారంభిస్తున్న సినీ నటి మీనాక్షి చౌదరి, మాల్ నిర్వాహకులు శ్రీనివాస్, మణికంఠ తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: మహిళల అందాన్ని మరింత ద్విగుణీకృతం చేసేలా లక్కీ సిగ్నేచర్ మాల్‌లోని వస్త్రాలు ఉన్నాయని సినీ నటి మీనాక్షి చౌదరి అన్నారు. కాకినాడ మెయిన్‌రోడ్డులో అపోలో ఆసుపత్రి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ ఫస్ట్ సిగ్నేచర్ మాల్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం షోరూం లోని వివిధ అంతస్తుల్లో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పట్టు, ఫ్యాన్సీ చీరలు, లెహంగాలు, గాగ్రా తదితర వస్త్ర సముదాయాలను పరిశీలించారు. లక్కీ షాపింగ్ మాల్స్ అధినేతలు శ్రీను రత్తయ్య, స్వామి, యువ వ్యాపారవేత్తలు శ్రీనివాసు, మణికంఠ మాట్లాడుతూ కాకినాడ పరిసర ప్రాంతాల మహిళలకు ప్రత్యేకంగా తమ షోరూంలో అత్యాధునిక మోడల్ వస్త్రాలను, అతి తక్కువ ధరలకే అందిస్తామన్నారు. యువతుల మనసును దోచే లెహెంగాలు, గాగ్రాస్ వంటివి అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం మీనాక్షి చౌదరి చేతుల మీదుగా పోటీలో విజేతలుగా నిలిచిన మహిళలకు చీరలను అందజేశారు. ఎమ్మెల్యేలు చినరాజప్ప, కొండబాబు, నానాజీ, ఎమ్మెల్సీ రాజశేఖరం వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

చిన్నాయిపాలెం కుర్రోడి ప్రతిభ

- వికసిత్ భారత్ యంగ్ లీడర్ సంవాదంలో స్థానం
- ప్రధాని మోదీతో ఆలోచనలను పంచుకునే అవకాశం

కోటనందూరు, న్యూస్‌టుడే: దేశ రాజధాని న్యూదిల్లీలోని భారత్ మండపంలో జనవరి 10 నుంచి 12 వరకూ జాతీయ యువజనోత్సవం జరగనుంది. శాస్త్రీయ పరిశోధన, స్మార్ట్, సుస్థిర సాగు పద్ధతులను ఏకీకృతం చేయడం ద్వారా సహజ వనరులను పరిరక్షిస్తూ ఉత్పాదకతను మెరుగుపరిచే అంశాలపై చర్చించనున్నారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వీబీవైఎల్‌డీ) పేరిట యువభారత్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలకు కేఈచిన్నాయిపాలేనికి చెందిన కొరుప్రోలు శివ మణికంఠ ఎంపికయ్యారు. ఇందులో ప్రధాని నరేంద్ర మోదీతో ఆలోచనలను పంచుకునే అరుదైన అవకాశం దక్కింది.

ఎంపిక ప్రక్రియ జరిగిందిలా..

శివ విజయనగరం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్రంలో ఆనర్స్ డిగ్రీ మూడో ఏడాది చదువుతున్నాడు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖకు చెందిన మేరా యువ భారత్ ఆధ్వర్యంలో దేశాభివృద్ధి, పురోగతికి అనుసరించాల్సిన వ్యూహాలపై మోదీతో వీబీవైఎల్‌డీ 2026లో చర్చించనున్నారు. ఈ పోటీలో పాల్గొనేందుకు ఉత్సాహంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి... ఆపై నాలుగు స్థాయిలు దాటి హస్తినకు చేరాడు. 20 మార్కులకు జరిగిన క్విజ్ పోటీల్లో 19 మార్కులు సాధించి తర్వాత దశకు చేరుకున్నాడు. 'ఆధునిక పద్ధతుల ద్వారా సాగు రంగంలో తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం' అనే అంశంపై వ్యాసరచనలో ప్రతిభ చూపి 50 మంది నుంచి రాష్ట్రస్థాయి ప్రెజెంటేషన్‌కు ఎంపికయ్యారు. ఈనెల 14న గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఈ పోటీకి అర్హత సాధించిన ఎనిమిది మందిలో ఒక్కరుగా నిలిచారు. చివరిగా ముఖాముఖి ఎదుర్కొని పోటీకి అర్హత సాధించారు.

శివ మణికంఠ

శ్రీనివాసనగేశ్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం

మలికిపురం: మలికిపురం, సఖినేటిపల్లి మండలాల వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, జిల్లా వినియోగదారుల ప్రొటెక్ట్ కౌన్సిల్ సభ్యుడు మాలే శ్రీనివాసనగేశ్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం దక్కింది. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఎండీ డిల్లీరావు, కృష్ణా జిల్లా కలెక్టర్ జి.లక్ష్మి చేతులమీదుగా పురస్కారం అందుకున్నట్లు ఆయన తెలిపారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

కొత్తకొబ్బరి కురిడీ వరుసలో 17,000 అని ముద్రించి ఉంది.

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్ట్	235-00
స్కిన్‌లెస్	267-00

ఏకాదశ రుద్రుల తీర్థం విజయవంతం చేద్దాం

- జి.అగ్రహారంలో ఉత్సవకమిటీల సమావేశం

మాట్లాడుతున్న వాసుదేవానందభారతిస్వామిజీ

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేట మండలం మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో జనవరి 16న నిర్వహించే ప్రభల ఉత్సవాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేద్దామని వక్కలంకకు చెందిన వాసుదేవానందభారతిస్వామిజీ పిలుపునిచ్చారు. సంక్రాంతి, కనుమ రోజున ఈ ప్రభల ఉత్సవాన్ని మునుపటికంటే ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. గంగలకుర్రుఅగ్రహారంలోని ఉమాపార్వతీ వీరేశ్వర, భూదేవి, శ్రీదేవి సమేత కేశవస్వామివార్ల ఆలయ ప్రాంగణంలో మూడు మండలాలకు చెందిన 11 గ్రామాల ప్రభల తీర్థం కమిటీల సమావేశం ఉప సర్పంచి బందన రాంబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. వాసుదేవానందభారతిస్వామిజీతో పాటు పలువురు వక్తలు మాట్లాడారు. కోనసీమలో 450 ఏళ్ల చరిత్ర కలిగిన జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ఈ ఏడాది రాష్ట్ర పండగగా గుర్తించేందుకు కూటమి సర్కారు చర్యలు తీసుకోవటం అభినందనీయమన్నారు. మాజీ ఎంపీపీ, ఉత్సవ కమిటీ సభ్యుడు దాసరి వీరవెంకటసత్యనారాయణ మాట్లాడుతూ జగ్గన్నతోట ప్రభల ఉత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సొంతంగా భూమిని కొనుగోలు చేయాలన్నారు. లక్షలాది మంది భక్తులు ప్రభల ఉత్సవానికి వస్తున్న తరుణంలో ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేసే విధంగా కలెక్టర్, ఎస్పీలకు వినతిపత్రాలు అందజేయాలని సమావేశం తీర్మానం చేసింది. కమిటీ నిర్వాహకులు ఎం.ఎం.శెట్టి, అల్లాడ రవి, విత్తనాల ఇంద్రశేఖర్, గుమ్మడి వెంకటేశ్వరరావు, చిరావర్జుల సూర్యారావు, వ్యాఘ్రి శ్రీనివాస్, బులుసు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల అంతర్గత బదిలీలకు చర్యలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో పలు విభాగాల్లో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిని అంతర్గత బదిలీలు చేయడానికి చర్యలు చేపట్టారు. ఒకే విభాగంలో ఏడాదికి పైగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల జాబితాను గురువారం సిద్ధం చేశారు. ఇలా 50 మంది వరకు ఉన్నారని సమాచారం. ఆయా అధికారులు, సిబ్బందిని రొటేషన్ పద్ధతిలో విభాగాలు మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు, మూడు రోజుల్లో బదిలీలు జరగవచ్చు.

పవన్‌కల్యాణ్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఫిర్యాదు

సీఐ వీరబాబుకు ఫిర్యాదు పత్రం అందిస్తున్న జనసేన కౌన్సిలర్లు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై బొజ్జా ఐశ్వర్య అనే మహిళ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ కౌన్సిలర్లు కోరారు. ఈ మేరకు గురువారం అమలాపురం పట్టణ సీఐ వీరబాబుకు ఫిర్యాదు పత్రం అందజేశారు. మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు యేడిద శ్రీను మాట్లాడుతూ పవన్‌కల్యాణ్‌పై సామాజిక మాధ్యమాలు, బహిరంగ వేదికల ద్వారా వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు చేస్తూ ప్రజల్లో ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. పిండి రాజా, గొలకోటి విజయలక్ష్మి, తిక్కా సత్యలక్ష్మి, గండి అంజి, పడాల నానాజి తదితరులు పాల్గొన్నారు.

ఆస్తులు కొంటున్నారా... జాగ్రత్త సుమీ!

- హక్కుదారు నిర్ధారణలో జాగ్రత్తలు తప్పనిసరి

న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

మీ కోసం

ఇంటి స్థలం, వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు చేయాలంటే రిజిస్ట్రేషన్ ముఖ్యం. హక్కుదారు ఎవరు? నిబంధనల ప్రకారం వివరాలు ఉన్నాయా.. లేవా అన్న వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. లేదంటే తర్వాత పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. కొనుగోళ్ల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణుల సూచనలివి.

▲ గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో లే అవుట్‌లలో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసేటప్పుడు ఆయా స్థలాలను వ్యవసాయ భూమి నుంచి వ్యవసాయేతరగా మార్చారా లేదా అన్నది తెలుసుకోవాలి. వెంచర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయో లేదో చూడాలి. ఆయా భూములు అక్కడ కార్యాలయాల రిజిస్టర్‌లో నమోదు కావడం ముఖ్యం. మదింపు రిజిస్టర్‌లో సంబంధిత అంశాలు పరిశీలించాలి.

▲ ఏదైనా ఆస్తి కొనుగోలు సమయంలో హక్కుదారు, ఏమైనా బకాయిలు ఉన్నాయా.. అన్న విషయం నిర్ధరించుకోవాలి.

▲ మీ భూమి వెబ్‌సైట్ ద్వారా భూ యాజమాన్య హక్కు పత్రం అడంగల్, 1బీ తనిఖీ చేసి అమ్మకందారు పేరిట ఆస్తి ఉందా.. లేదా అన్నది సరిచూసుకోవాలి.

▲ దస్తావేజు ప్రతులు, ఈసీ ద్వారా ఆస్తిపై హక్కు ఎవరిది. వారికి ఎలా సంక్రమించిదన్న విషయాలు తెలుసుకునే వీలుంది.

▲ పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా ఆస్తి పొందిన వ్యక్తి అమ్మకం చేస్తున్నప్పుడు హక్కులు ఉన్నాయా లేవా అన్నది చూడాలి.

▲ వివాదాలు, ఇతరులకు హక్కులు లేవన్న విషయం క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకున్నాకే ముందడుగు వేయాలి.

▲ క్రయ దస్తావేజు రాసుకునే సమయానికి సదరు ఆస్తికి సంబంధించి ఆస్తి, నీటి పన్నులు, విద్యుత్తు బిల్లుల బకాయిలు లేకుండా చూసుకోవాలి.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం బ్యాంకుల్లో, ముత్తూట్, మనప్పురం ఏ ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీవడ్డీకి పర్సనల్‌లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ 7386201191

JOBS

అమృత సెక్యూరిటీ సర్వీస్, రాజమండ్రి పరిసరాల్లో సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 hrs: 12000, 12hrs: 15000 సూపర్‌వైజర్స్, అకౌంటెంట్ కావలెను. 6301630433

EENADU for Advertisement Contact: 8008597607

EENADU eClassifieds

రాజమండ్రి తమిళనాడు కాంచీపురం పట్టు కేంద్రంలో ఉద్యోగ అవకాశం. మహిళలకు మాత్రమే. జీ: 8 to 10 వేలు, అర్హత: ఇంటర్, ఏదైనా డిగ్రీ. ✆ 9361398511.

రాజమండ్రి మా ఆఫీస్ నందు పనిచేయుటకు అకౌంటెంట్ కమ్ మార్కెటింగ్ సూపర్‌వైజర్ కావలెను. ✆ 99488 65936, 94947 11544.

WANTED
Godavari Renewable Green Energy ఉమ్మడి East Godavari జిల్లా నందు పనిచేయుటకు Sales Executives, Technicians కావలెను. ఆసక్తి ఉన్నవారు K.Sai Ramya 73309 41619 నెంబరుకి కాల్ చేయవచ్చును. Mail: kadalikonda62@gmail.com కి వారి అనుభవంతో కూడిన Resumeని పెట్టగలరు. జీతము 20,000/- రూ॥లు మరియు Incentives ఇవ్వబడును. ఇది వారి Interview నందు వారి ఆసక్తి, పనితనముపై ఆధారపడి నిర్ణయించడము జరుగును.
Interview Dt: 28-12-2025.
K.Sai Ramya
D.No.59-8-6A, P&T Colony, Behind Raja Theatre, Rajahmundry
Cell: 73309 41619, 96187 54588

మా ఆఫీస్‌నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌చార్జెస్, క్యాషియర్స్, Male, Female కావలెను. ✆ 96423 75791

రాజమండ్రిలో మా ఆఫీస్‌నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (F) & టెలికాలింగ్ (M&F) మరియు ఆఫీస్ అసిస్టెంట్స్ (M) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. పాతసోమాలమ్మ గుడి రోడ్డు, దివ్య హాస్పిటల్ దగ్గర. ✆ 8500644978, 9346145948.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **6-65** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మెట్ల పైనుంచి జారిపడి కళాకారిణి దుర్మరణం

▲ కుంతలేశ్వరి అమ్మవారి ఉత్సవ ప్రారంభ వేడుకల్లో ఘటన

పాలపర్తి భవ్యశ్రీ (పాత చిత్రం)

రాజోలు, న్యూస్‌టుడే: ప్రదర్శన ఇచ్చేందుకు వచ్చిన కళాకారిణి ప్రమాదవశాత్తు పైఅంతస్తు నుంచి జారిపడి మృతి చెందిన ఘటన రాజోలు మండలంలో గురువారం చోటుచేసుకుంది. సీఐ నరేష్‌కుమార్ వివరాల ప్రకారం.. శివకోటిలోని పుంతలో ముసలమ్మ అనే కుంతలేశ్వరి అమ్మవారి తీర్థ మహోత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రదర్శన ఇచ్చేందుకు రాజమహేంద్రవరం నుంచి 12 మందితో కూడిన నాట్య బృందం గురువారం తెల్లవారుజామున వచ్చింది. వీరికి ఆలయం ఎదురుగా ఉన్న మండపంలో పైఅంతస్తులోని గదులను కేటాయించారు. బృందంలో ఓ కళాకారిణి పాలపర్తి భవ్యశ్రీ (17) ప్రదర్శన ఇవ్వడానికి తయారై భవనం నుంచి దిగి వస్తుండగా కాలుజారి కిందపడిపోవడంతో తలకు తీవ్రగాయమైంది. ఆలయ కమిటీ సభ్యులు రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందింది. ఆమె వేసుకున్న పాదరక్షలు ఎత్తుగా ఉండటం వల్ల అదుపు తప్పి జారిపడినట్లు మిగిలిన వారు చెప్పారు. మెట్లకు ఏ విధమైన రక్షణ గోడలు లేక పోవడంతో ఇంత ఘోరం జరిగిందని ఆమె సోదరి పాలపర్తి మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ప్రమాదం జరిగిన భవనం

ఆసుపత్రి వద్ద మిన్నంటిన రోదనలు..

కుమార్తె మృతి చెందడంతో ఆసుపత్రి వద్ద తల్లి చినపాప రోదనలు మిన్నంటాయి. తోటి కళాకారిణి దూరం కావడంతో బృంద సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఈవెంట్‌లోని మిగిలిన వారంతా దాదాపు మైనర్లు కావడం గమనార్హం.

మానవహక్కుల వేదిక నాయకుల ఫిర్యాదు..

ఈ దుర్ఘటనలో బాధిత కుటుంబాన్ని కలిసి వివరాలు తెలుసుకునేందుకు ఆసుపత్రికి వచ్చిన తమపై శివకోటికి చెందిన ఓ వ్యక్తి దాడి చేశారని మానవహక్కుల వేదిక జిల్లా కార్యవర్గ సభ్యుడు జనిపల్లి సత్యానందం, బీఎస్పీ రాజోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆకుమర్తి భూషణం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ దాడిని మానవహక్కుల వేదిక నాయకుడు ముత్యాల శ్రీనివాసరావు ఖండించారు.

గుండెపోటుతో పోలవరం ప్రాజెక్టు కార్మికుడి మృతి

నల్లా సత్యసురేశ్‌బాబు (పాత చిత్రం)

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టులో ఫోర్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి గుండెపోటుతో బుధవారం రాత్రి మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కండ్రిగ గ్రామానికి చెందిన నల్లా సత్యసురేశ్‌బాబు (48) ఈనెల 16న ప్రాజెక్టులో పనిచేయడానికి వచ్చారు. సాయంత్రం భార్య ఫోన్ చేసినా ఎత్తలేదు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారని, వెంటనే వెళ్లి చూడాలని అక్కడే పనులు చేస్తున్న భర్త సోదరుడు భీమారావుకు ఆమె సమాచారమిచ్చారు. అచేతనంగా మంచంపై పడి ఉన్న అన్నను చూసి ఆయన వెంటనే పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి గుండెపోటుతో మృతి చెందినట్లు వెల్లడించారు. గురువారం భీమారావు ఫిర్యాదు మేరకు ఎస్సై పవన్‌కుమార్ కేసు నమోదుచేశారు.

నరసింహమూర్తి (పాత చిత్రం)

కౌలురైతు..: ఉప్పలగుప్తం: మండలంలోని గోపవరానికి చెందిన కౌలురైతు ములపర్తి నరసింహమూర్తి(55) గురువారం గుండెపోటుతో మృతిచెందారు. స్థానికుల కథనం మేరకు.. కిత్తనచెరువు గ్రామంలో నరసింహమూర్తి కౌలుకు పొలం తీసుకుని సాగు చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో వరిపంట దెబ్బతినడం, రబీ పెట్టుబడికి సొమ్ములు లేకపోవడంతో గత కొన్ని రోజులుగా దిగులుపడుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటు వచ్చి మృతిచెందారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రైతు నాయకులు అయితాబత్తుల వెంకటకృష్ణారావు, ఉమామహేశ్వరరావు, ఆకుల వెంకటరమణ, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, సర్పంచి కుంచే బుల్లియ్య తదితరులు సంతాపం తెలిపారు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

గంగలకుర్రు(అగ్రహారం)లో పల్లకి సేవ

ధనుర్మాస పల్లకీ సేవ..

ధనుర్మాసంలో ఆ ఊరి ప్రజలు అంతా ఏకమై స్వామివారి సేవలో నిమగ్నమౌతారు. స్థానికంగా ఉన్న ఉమాపార్వతీ వీరేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సమేత కేశవస్వామివార్ల ఆలయాల్లో ఈ ధనుర్మాసంలో జరిపే సేవల్లో వీరు పాల్గొనటంతో ఇక్కడ ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుంది. ప్రతి రోజు వేకువ జాము నుంచే ఈ తంతును కొనసాగిస్తుంటారు. శివకేశవ యూత్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

ఆనందరావుకు అభినందనలు

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలం లక్ష్మిపోలవరం గ్రామానికి చెందిన మాసాబత్తుల ఆనందరావు అమలాపురం పార్లమెంట్ తెదేపా అధికార ప్రతినిధిగా ఎంపిక కావడంతో పలువురు అభినందనలు తెలిపారు. గ్రామస్థులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రెవెన్యూ పరమైన సమస్యలా?

మలికిపురం: 'ఈనాడు' ఆధ్వర్యంలో మలికిపురం తహసీల్దార్ టి.శ్రీనివాసరావుతో 'ఫోన్ ఇన్' కార్యక్రమం జరుగుతుంది. గ్రామాల్లో నెలకొన్న భూ సంబంధిత, పట్టాదారు పాస్‌పుస్తకాల్లో లోపాలు, జనన, మరణ ధ్రువీకరణాల సంబంధిత సమస్యలను వివరించాలి. మండలంలోని ఇతర రెవెన్యూ పరమైన సమస్యలను సైతం ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం తెలుసుకోవచ్చు.

తేదీ: నేడు (శుక్రవారం)
సమయం: ఉదయం 11 నుంచి 12 గంటల వరకు
చరవాణి నంబరు: 98499 03892

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన పథకానికి భీమవరానికి చెందిన గ్రంధి ధర్మారావు, పద్మావతి దంపతులు రూ.40,116 విరాళాన్ని గురువారం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఈవో ఎన్ఎస్ చక్రధరరావు అభినందించారు.

సిద్ధివినాయక అఖిలాండనాయక

అయినవిల్లి: సిద్ధివినాయక స్వామివారి దర్శనానికి గురువారం భక్తులు బారులు తీరారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకున్నారు. నూతన వాహనాలకు పూజలు చేశారు. వివిధ రుసుముల ద్వారా రూ.2,65,521 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

డ్వాక్రా రుణాలతో మహిళల ప్రగతి

న్యూస్‌టుడే, సఖినేటిపల్లి, మలికిపురం

సఖినేటిపల్లి, మలికిపురం మండలాల్లోని పలువురు డ్వాక్రా సంఘాల మహిళలు ప్రభుత్వ రుణాల ద్వారా స్వయం ఉపాధి పొంది ఆర్థిక స్వావలంబన పొందుతూ కుటుంబాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. సఖినేటిపల్లి మండలంలోని 16 గ్రామాల్లో 1650 సంఘాలుండగా వాటిలో 16500 మంది మహిళలు ఉన్నారు. వీరందరూ బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి, గ్రామ్య సంఘం ద్వారా రూ.36కోట్లు రుణాలు పొందారని ఏపీఎం మురళి వెల్లడించారు. వీటితో చేపలు, జీడిపప్పు, కిరాణా, ప్లాస్టిక్‌డబ్బాల తదితర వ్యాపారాలు చేసుకుంటున్నారు. మలికిపురం మండలంలోని 21 గ్రామాలు 1624 సంఘాలు, 16058 మంది సభ్యులున్నారు. రూ.52 కోట్లు రుణాలు తీసుకున్నారని ఏపీఎం షేక్ సయ్యద్ తెలిపారు.

చేపల వ్యాపారంతో..

అంతర్వేది పల్లిపాలెంలో డ్వాక్రా మహిళలు సుమారు రూ.50వేలు నుంచి రూ.2లక్షల వరకు రుణాలు తీసుకున్నారు. వీటితో మినీ ఫిషింగ్‌హార్బర్‌లో ఎండు, పచ్చి చేపలను కొనుగోలు చేసుకుని ఇతర ప్రాంతాల్లోని మార్కెట్‌లకు తీసుకెళ్లి విక్రయించి లాభాలను పొందుతున్నారు.

ప్లాస్టిక్ డబ్బాలు, సిమెంట్ కుండీలతో..

సఖినేటిపల్లి మండలం వివిమెరక చెందిన గోడి రామలక్ష్మి డ్వాక్రా గ్రూపులో సభ్యురాలుగా ఉండి బ్యాంకు లింకేజీ ద్వారా రూ.2లక్షలు రుణం తీసుకున్నారు. ప్లాస్టిక్‌డబ్బాలు, సిమెంట్ కుండీల వ్యాపారం చేసుకుంటున్నారు. తనకి నెలకి రూ.10వేలు వరకు లాభం వస్తోంది. దీంతో కుటుంబ అవసరాలు తీర్చుకుంటున్నానని తెలిపారు.

పూతరేకులు తయారీలో..

మలికిపురం మండలంలోని రామరాజులంక గ్రామానికి చెందిన తిరుమల దుర్గాభవాని స్త్రీనిధి నుంచి రూ.40 వేల రుణం తీసుకున్నారు. తిరుమల స్పెషల్ నేతి పూతరేకులు పేరుతో పూతరేకుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఇంటి వద్దే ఆమె మరో ముగ్గురు మహిళలతో కలిసి పూతరేకుల తయారు చేసి వాణిజ్య దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. మలికిపురం, రాజోలు, మామిడికుదురు, సఖినేటిపల్లి, పి.గన్నవరం మండలాల్లోని దుకాణాలతో పాటు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు అందిస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో ఉంటున్న వారు ఇక్కడ తయారు చేసే పూత రేకులను ప్రత్యేకంగా ప్యాకింగ్ చేయించుకుని అక్కడికి పట్టుకెళ్తారు. రోజుకి 500 నుంచి 600 వరకు పూతరేకులు తయారు చేస్తున్నామని, ఖర్చులు, జీతాలు పోను నెలకి రూ.25 వేల వరకు ఆదాయం పొందుతున్నానని దుర్గాభవాని తెలిపారు.

చెక్కు అందజేస్తున్న జనసేన నాయకులు

ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ

అంబాజీపేట: గంగలకుర్రు గ్రామానికి చెందిన యల్లమిల్లి కాన్సీ (3) చిన్నారి బ్రెయిన్‌కు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ కాకినాడ ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఇంటికి సురక్షితంగా వచ్చింది. ఈ బాలిక వైద్యఖర్చుల కోసం రూ.3.18 లక్షల సంబంధించిన చెక్కును తండ్రి చిట్టిరెడ్డికి గురువారం జనసేన నాయకులు అందజేశారు. అల్లాడ రవి, దొమ్మేటి సాయికృష్ణ, రాము, నాని, బాబ్జి, చినవెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ. 10 - మ. 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

వీధి దీపాలు వెలిగాయ్

స్పందనకు వందనం

పులిదిండి గ్రామంలో పలు చోట్ల వీధి దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నామంటూ స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచి కనుమూరి సూర్యసుందర సీతామహాలక్ష్మి వద్ద ప్రస్తావించగా స్పందించారు. విద్యుత్తు లైట్లను మరమ్మతులు చేయించి వీధి దీపాలు వెలిగించారు. -న్యూస్‌టుడే, ఆత్రేయపురం

రోడ్డు చెంత వ్యర్థాల తొలగింపు

లొల్ల, ఆత్రేయపురం ర.భ రోడ్డు చెంతన డ్రెయిన్‌లో పూడిక, మట్టి, ప్లాస్టిక్ వ్యర్థాలను తీసి తరలించకుండా వదిలేశారు. దీంతో చెత్త ఎగిరి రహదారిపైకి చేరుతుండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారంటూ ఈనెల 25న 'వ్యర్థం.. తొలగింపునకు అనర్థం' శీర్షికన ఈనాడులో వెలువడిన కథనానికి లొల్ల సర్పంచి కరుటూరి జగన్నాథం, కార్యదర్శి కృష్ణమాచార్యులు స్పందించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని పొక్లెయిన్ సాయంతో తొలగించారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

మలుపు వద్ద దీపాల ఏర్పాటు

ఈనాడు కథనానికి స్పందన

రాజోలు: రాజోలు జాతీయ రహదారి ఒన్‌వే మలుపు వద్ద విద్యుత్తు లైట్లు వెలగకపోవడంతో 'మలుపు వద్ద అంధకారం' శీర్షికతో ఈ నెల 22న ఈనాడులో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. కార్యదర్శి రెహ్మాన్ చొరవతో స్తంభంపై ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయించారు.

రాజోలు రోడ్ల అభివృద్ధికి రూ.8.5 కోట్లు

మలికిపురం: ఎండీఆర్ అండ్ ఎస్‌హెచ్ ప్లాన్ (మేజరు డిస్ట్రిక్ట్ రోడ్స్ అండ్ స్టేట్ హైవేస్ ప్లాన్) కింద నియోజకవర్గంలోని పలు రోడ్లకు రూ.8.5 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ గురువారం చెప్పారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 55 కిలోమీటర్ల మేర వీటిని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. మలికిపురం కూడలి నుంచి వయా మోరి శృంగవరప్పాడు సరిహద్దు వరకు రూ.75 లక్షలు, టేకిశెట్టిపాలెం నుంచి సఖినేటిపల్లి కూడలి వరకు రూ.2.30 కోట్లు, మలికిపల్లి నుంచి మెరకపాలెం వంతెన వరకు రూ.45 లక్షలు, మూడు శాఖలు రోడ్డు(అంతర్వేది కర వైపు) రూ.1.20 కోట్లు, మలికిపల్లి కూడలి నుంచి గోగన్న మఠం వరకు రూ.60 లక్షలు, ఈదరాడ ఎస్‌హెచ్ నుంచి కొమరాడ వరకు రూ.90 లక్షలు, మెరకపాలెం వంతెన నుంచి గూడపల్లి గంటాలమ్మ గుడివరకు రూ.25 లక్షలు, కేశవదాసుపాలెం మెయిన్ రోడ్డు నుంచి అంతర్వేది గుర్రాలక్క గుడి వరకు(దండుపుంత రోడ్డు) మరమ్మతులకు రూ.40 లక్షలు, సఖినేటిపల్లి కూడలి నుంచి సఖినేటిపల్లిలంక రేవు వరకు మరమ్మతులకు రూ.40 లక్షలు మంజూరయ్యాయి. విశ్వేశ్వరాయపురం శ్రీధరగిరి మలుపు నుంచి అబ్బిరాజు మంగళవారం సంత వరకు.. ఐరును సరిహద్దు నుంచి గోగన్నమఠం(వయా గూడపల్లి ద్వీపాలెం, కాట్రేనిపాడు) వరకు 15.68 కిలోమీటర్ల మేర మరమ్మతులకు రూ.1.20 లక్షలు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు.

ఆలమూరు: ఆలమూరు మండలంలో జొన్నాడ - మండపేట ప్రధాన రహదారికి సంబంధించి కొత్తూరు సెంటర్ నుంచి గుమ్మిలేరు వరకూ రహదారి మరమ్మతుల నిమిత్తం రూ.80లక్షలు, చింతలూరు నుంచి సూర్యారావుపేట వరకూ రూ.30 లక్షలు మొత్తం రూ.1.10కోట్ల నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు.

ఆనందోత్సాహాలతో క్రిస్మస్

– న్యూస్‌టుడే, బృందం

క్రిస్మస్ పర్వదినాన్ని ఆరాధకులు రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లోని అన్ని చర్చిల్లో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. యేసు క్రీస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా యువత, చిన్నారులు క్రీస్తు గేయాలను ఆలపించారు. పాస్టర్లు క్రీస్తు పుట్టుకను భక్తులకు వివరించారు. చిన్నారులు శాంతాక్లాజ్, దేవదూతల వేషధారణల్లో అలరించారు. కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు.

ఆర్‌సీఎం చర్చిలో బాల యేసు

కొత్తపేటలో అందంగా ముస్తాబైన ఆర్‌సీఎం చర్చి

నర్సిపూడిలో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బండారు

అంబాజీపేటలోని కల్వరి మందిరంలో ప్రార్థనలు

అంతర్వేదిలో క్రీస్తు గీతాలాపన

రావులపాలెంలో ప్రార్థనలు చేస్తున్న మహిళలు

మగటపల్లి చర్చిలో చిన్నారుల నృత్యం

రంగులు వేశారు.. అసంపూర్తిగా వదిలేశారు

మామిడికుదురు పరిధి ఈర్లచెరువులో గత వైకాపా పాలనలో రూ.17 లక్షల వ్యయంతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణం పనులు పూర్తి కాకుండానే హడావుడిగా రంగులు వేసి చివరి దశ పనులను వదిలేశారు. పనులు పూర్తి కాకపోవడంతో వెలవెలబోతోంది. పంచాయతీరాజ్ ఏఈ ఆనంద్ దృష్టికి తీసుకువెళ్లగా ప్రతిపాదనలు చేసి పంపామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

ముందుకు కదలని మురుగు

అంబాజీపేట పశువుల ఆసుపత్రి ఎదురుగా ఉన్న కాలువ వెంబడి చెత్త, వ్యర్థాలు పేరుకుపోవటంతో మురుగునీరు ముందుకు కదలటంలేదు. స్థానిక పశువుల ఆసుపత్రికి వచ్చేవారికి ఇబ్బందికరంగా ఉంది. దుర్వాసనతో ఇక్కడికి వచ్చిన వారు ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితులు దాపురించాయి. దీనిపై పంచాయతీ కార్యదర్శి కె.వి.వి.సత్యనారాయణను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

శిథిలావస్థకు చేరిన వంతెన

కొండుకుదురు గ్రామంలో ముక్తేశ్వరం ప్రధాన పంట కాలువపై సుమారు 40 ఏళ్ల కిందట నిర్మించిన కాలిబాట వంతెన శిథిలావస్థకు చేరింది. రైతులు, గ్రామస్థులు సమీపంలోని అమ్మవారి ఆలయానికి నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. వంతెన కిందిభాగంలో స్లాబు పెచ్చులూడి, ఇనుప చువ్వలు బయటకు వస్తున్నాయి. పరిశీలించి మరమ్మతులు చేపడతామని ర.భ శాఖ జేఈ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

నిలువునా విడిపోయిన సిమెంటు రోడ్డు

బొబ్బర్లంక ప్రధాన కాలువ చెంతన రాజవరం వంతెన నుంచి ఎత్తిపోతల పథకం వరకు ఉన్న సిమెంటు రోడ్డు నిలువునా విడిపోయింది. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి సైక్లిస్టులు గాడిలో పడి గాయాలపాలవుతున్నారు. ఎంపీడీవో వెంకటరామన్ వద్ద ప్రస్తావించగా ఇంజినీరింగ్ అధికారులచే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పంటకాలువ ఇలా.. నీరు పారేదెలా ?



సఖినేటిపల్లి మండలంలోని శృంగవరప్పాడులో పంటకాలువ గుర్రపుడెక్క, పచ్చని తీగజాతి మొక్కలతో నిండిపోయింది. దీంతో సాగునీరు పారేదెలా అని తీర ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిని శుభ్రం చేసి నీరు సక్రమంగా దిగువకు పారేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇరిగేషన్ జేఈ రమేష్‌బాబును వివరణ కోరగా కాలువలోని పిచ్చి మొక్కలను తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

ఊబలంక విద్యార్థులకు అభినందన

రావులపాలెం పట్టణం, గ్రామీణం: రావులపాలెం మండలం ఊబలంక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన 'సోలార్ బేస్డ్ పవర్ జనరేషన్ ఫర్ స్కూల్స్' అనే ప్రాజెక్టు దక్షిణ భారతదేశ సైన్స్ పోటీలకు ఎంపికయ్యింది. విజయవాడలో ఈనెల 24న జరిగిన ప్రదర్శనలో విద్యార్థులు ఈ ప్రాజెక్టును ప్రదర్శించారు. దీంతో ఈ ప్రాజెక్టు రూపొందించిన కె. ఈశ్వర్, సందీప్, సి.హెచ్.పవన్‌సాయి, ఎ.నోకీరర్, సైన్స్ ఉపాధ్యాయురాలు సి.హెచ్.విజయలక్ష్మిలను ఎస్ఎంసీ ఛైర్మన్ మేడపాటి సురేశ్వరరెడ్డి, సీఆర్సీ ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి వీరాఘవరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు చిట్టిరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. హైదరాబాద్‌లో జనవరి 19న జరిగే ఎగ్జిబిషన్‌లో ఈ ప్రాజెక్టును ప్రదర్శించనున్నారు.

విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు

ముకరమ్‌కు తెదేపా శ్రేణుల పరామర్శ

మామిడికుదురు: మాతృ వియోగంతో ఉన్న మామిడికుదురు మండలం నగరానికి చెందిన రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ముకరమ్‌హుస్సేన్‌ను గురువారం తెదేపా శ్రేణులు పలువురు పరామర్శించారు. ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, తెదేపా రాజోలు నియోజకవర్గం ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, రోడ్డు, భవనాల కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

మలికిపురం: తమతో చదువుకొని రోడ్డు ప్రమాదానికి గురైన రాపాక రవి కుమార్‌కి వైద్య చికిత్స నిమిత్తం పూర్వ విద్యార్థులు రూ.25 వేల ఆర్థిక సాయం సమకూర్చారు. ఈ మొత్తాన్ని తమకు చదువు చెప్పిన విశ్రాంత అధ్యాపకుడు తాడి మోహన్ చేతుల మీదుగా ఈ మొత్తాన్ని రవికుమార్ కుటుంబసభ్యులకు గురువారం అందజేశారు. 1999-2001 విద్యాసంవత్సరంలో మలికిపురం ఏఎఫ్‌డీటీ జూనియర్ కళాశాలలో తమతో కలిసి చదువుకున్న రాపాక రవికుమార్ రోడ్డు ప్రమాదానికి గురై తలలో రక్తం గడ్డ కట్టిన పరిస్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు.

కొత్తపేటలో హిందూ సమ్మేళనం

మాట్లాడుతున్న సాయిదత్త నాగానంద స్వామీజీ

కొత్తపేట: దేహానికి ఆత్మ ఎలాంటిదో దేశానికి ధర్మం అలాంటిదేనని సాయిదత్త నాగానంద సరస్వతి స్వామీజీ అన్నారు. గురువారం కొత్తపేటలో ఆర్యవైశ్య కల్యాణ మండపంలో చింతం కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మహా యజ్ఞాన్ని స్వీకరించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. హిందూ ధర్మం సనాతనమైనదని, ధర్మ పరిరక్షణ ద్వారానే సమాజంలో శాంతి, సద్భావన నెలకొంటాయన్నారు. పాలూరి సత్యానందం, నంబూరి రెడ్డియ్య, టి.ఎస్.ఆర్.ఆంజనేయులు, పాలాటి మాధవస్వామి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వాజ్‌పేయీ ఆశయాలు అందరికీ మార్గదర్శకం

మామిడికుదురు: మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయీ ఆశయాలు అందరికీ మార్గదర్శకంగా నిలిచాయని భాజపా జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా అన్నారు. మామిడికుదురులోని 216 జాతీయ రహదారి కూడలిలో చిత్రపటానికి గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. మండల శాఖ అధ్యక్షుడు భైరిశెట్టి దుర్గారామకృష్ణ, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేషా హుస్సేన్, నాయకులు మెండా ఆదినారాయణ, కంకిపాటి సుబ్బారావు, సత్తిబాబు పాల్గొన్నారు. ✦ **కొత్తపేట:** కొత్తపేటలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంపతి కనకేశ్వరరావు, పాలూరి జయప్రకాష్, పి.మాధవస్వామి, కె.సుబ్రహ్మణ్యం, కె.దామోదరం పాల్గొన్నారు. ✦ **రాజోలు:** రాజోలులో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు చెల్లింగి త్రినాథ్, వడ్లమూడి ప్రకాశ్, గోపాలకృష్ణ, నిరంజనరావులు పార్టీ స్థూపం వద్ద ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళి అర్పించారు. మనో వికాస కేంద్రంలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ✦ **మలికిపురం:** మలికిపురం మండలం లక్కవరంలో భాజపా జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ వాజ్‌పేయీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాలే శ్రీనివాసనగేశ్, చెల్లింగి త్రిమూర్తులు, శృంగారపు సూర్యప్రకాశరావు, మేడిచర్ల చాణక్య, కొమరగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

లక్కవరంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ

ఆపదలో ఉన్న కుటుంబానికి చేయూత

పి.గన్నవరం: మండలంలోని కఠార్లంక గ్రామానికి చెందిన కొమ్మన విజయదుర్గ బ్రెయిన్‌స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. భర్త సత్యంతోపాటు ఇద్దరు కుమార్తెలు దివ్యాంగులు. నిరుపేద కుటుంబం. భార్య విజయదుర్గ రెక్కలకష్టంతో కుటుంబాన్ని పోషిస్తుంది. అలాంటి పేదకుటుంబానికి చెందిన విజయదుర్గ బ్రెయిన్‌స్ట్రోక్‌తో ఆసుపత్రి పాలవ్వటంతో వైద్య ఖర్చులనిమిత్తం పలువురు దాతలు ముందుకొచ్చి చేయూతనందిస్తున్నారు. జిల్లా మానవహక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు కొండ్రెడ్డి బాలాజీ, ప్రధానకార్యదర్శి లావణ్య, ఆర్థిక కార్యదర్శి పోల్నాటి నాగప్రసాద్ గురువారం ఈ కుటుంబానికి రూ.26,500లు సహాయం అందించారు. మండల ఎస్టీయు అధ్యక్షురాలు కొప్పుల సత్యవేణి, ప్రధాన కార్యదర్శి కాపవరపు గోపాలకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ నల్లా బాలాజీ రూ.20వేలు అందించారు.

సనాతన ధర్మాన్ని ఆచరించాలి

ఆలమూరు: హిందువులంతా మౌనం పాటించాల్సిన సమయం పోయిందని, సంఘటితమై పోరాడాల్సిన సమయం వచ్చిందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త పరవస్తు సత్యగోపీనాథ్‌దాస్ ప్రభూజీ పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ చొప్పెల్ల శాఖ ఆధ్వర్యంలో గురువారం చెముడులంకలో జరిగిన హిందూసమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సనాతన ధర్మాన్ని ఆచరించడం, భావితరాలకు అందించడం ద్వారా మాత్రమే హిందూధర్మపరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ భగవద్గీత, రామాయణం చదవాలన్నారు. ఆర్ఎస్ఎస్ గోదావరి జిల్లా సహకార్యవహ్ గెడ్డం రాంబాబు, విహెచ్‌పి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి వెంకట గనిరాజు, భాజపా మండలాధ్యక్షుడు సుంకర శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సత్యగోపీనాథ్ దాస్ ప్రభూజీ

మార్మోగుతున్న రుగ్వేదపారాయణం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: మండలంలో మునిఖండ గ్రామంగా ప్రసిద్ధిపొందిన ముంగండలో రుగ్వేద పారాయణం మార్మోగుతోంది. స్థానిక ఆశ్వలాయన మహర్షి రుగ్వేద పరిషత్ ఆధ్వర్యంలో పాంచాహ్నిక దీక్షతో మొదలైన జాతీయస్థాయి తొమ్మిదో వార్షిక రుగ్వేదసభలు గురువారం నాటికి రెండోరోజుకు చేరుకున్నాయి. చింతామణిగణపతి మందిరంలో జరుగుతున్న రుగ్వేద సభలకు తెలుగురాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలనుంచి పండితులు విచ్చేసి రుగ్వేదపారాయణం చేస్తున్నారు. రుగ్వేదానికి సంబంధించి మొత్తం 10,500 మంత్రాలకుగాను తొలిరోజు 2,500 మంత్రాలతో పారాయణం గావించారు. రెండో రోజు గురువారం 2,400 మంత్రాలను ఉచ్ఛరించారు. రెండో రోజు 'ప్రియఆరుశ్యతి మంత్రం నుంచి మొదలై స్తుశేనరా' మంత్రంతో ముగించారు.

పదో ఏట నుంచి ప్రవేశం

నేను మూడో తరగతి వరకు చదువుకుని పదో ఏట వచ్చేసరికి కుంబకోణంలోని రాజా వేద పాఠశాలలో చేరి 10 సంవత్సరాలపాటు రుగ్వేదాన్ని నేర్చుకున్నాను. మా పూర్వీకుల నుంచి రుగ్వేద పండితులు. నేను కూడా రుగ్వేదంలో ఘనాపాఠి అయ్యాను. తమిళనాడుతోపాటు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన పలు సభల్లో పాల్గొని రుగ్వేదపారాయణం చేశాను. ముంగండకు రావటం ఇది తొలిసారి.

- శరవణ ఘనాపాఠి, కుంబకోణం, తమిళనాడు

ముంగండలో రుగ్వేద పారాయణం చేస్తున్న పండితులు

శంకరమఠంలో నేర్చుకున్నాను

కర్ణాటక రాష్ట్రంలోని చానురాజుపేటవద్దగల శంకరమఠంలో 10 సంవత్సరాలు ఉండి రుగ్వేదాన్ని నేర్చుకుని ఘనాపాఠి అయ్యాను. దీనిని ఆది వేదం అంటారు. వేదం సృష్టిధర్మాలను విశ్లేషిస్తుంది. లోకకల్యాణార్థం ఇలాంటి రుగ్వేద సభలు నిర్వహించటం అభినందనీయం. తిరుమల తిరుపతి దేవస్థానంలో రుగ్వేదపారాయణం చేసేందుకు నిర్వహించిన పరీక్షకు హాజరయ్యాను. ముఖాముఖీ పూర్తయ్యింది. అక్కడ ఉద్యోగం కోసం నిరీక్షిస్తున్నాను.

- ఎన్.కార్తికేయ ఘనాపాఠి, బెంగళూరు, కర్ణాటక

అజాత శత్రువు సత్యనారాయణరాజు

మలికిపురం: మలికిపురం సర్పంచిగా నాలుగు పర్యాయాలు వరుసగా గెలిచి 20 సంవత్సరాలపాటు ఆ పదవిలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిన రుద్రరాజు సత్యనారాయణరాజు అజాత శత్రువుగా అందరి మన్ననలు పొందారని పలువురు వక్తలు పేర్కొన్నారు. మలికిపురంలోని ఆయన నివాసంలో సంతాప సభ నిర్వహించారు. ఏవీ సూర్యనారాయణరాజు, రాపాక వరప్రసాదరావు, గొల్లపల్లి సూర్యారావు, పెద్దకాపు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సాయిబాబారాజు, మహలక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

సత్యనారాయణరాజు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

రైతుబజార్‌లో ధరలు (కిలో రూ.లలో)

టమాటా: 44, వంగ(నలుపు/తెలుపు): 34/30, బెండ: 50, పచ్చిమిర్చి: 45, కాకర: 44, బీర: 52, క్యాలీఫ్లవర్: 26, క్యాబేజి: 32, క్యారెట్: 26/36, దొండ: 38, బంగాళదుంప: 22, ఉల్లి: 22/32, గోరుచిక్కుళ్లు: 45, దోస: 26, చిక్కుడు: 34, చామదుంప: 43, కంద: 45, బీట్‌రూట్: 36, కీరదోస: 35, అల్లం: 75, క్యాప్సికం: 70, చిలకడదుంప: 40, గుమ్మడి: 30, ముల్లంగి: 45, ఉసిరి: 80, ఆనప: 28, పొట్ల: 25, అరటి(1): 6, మునగ(1): 20, కొత్తిమీర(కట్ట): 15, కొబ్బరికాయ: 25. – న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

పేదల ఇళ్ల నిర్మాణానికి సాయం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పేదలు ఇళ్లు నిర్మించుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయం చేస్తున్నారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. అమలాపురం హౌసింగ్‌బోర్డు కాలనీ తెదేపా కార్యాలయంలో లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను గురువారం అందజేశారు. అమలాపురం పట్టణంలో 70 మందికి రుణాలు ఇచ్చామని, త్వరలో మరికొందరికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జిల్లా తెలుగు మహిళాధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి వెంకటలక్ష్మి, కౌన్సిలర్లు బొర్రా వెంకటేశ్వరరావు, భాస్కర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: వడ్డిగూడెంలో చెట్లకొమ్మలను నరికి రహదారి, మురుగు కాలువలో పడేశారు. అటుగా వెళ్లే వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. – చక్రవర్తి, వ్యాపారి

సమస్య: మద్దాలవారిపేట శివారులో చుట్టుపక్కల వారు చెత్తను పడేయడంతో దుర్వాసన వస్తోంది. – స్త్రాబరి, స్థానికురాలు

స్పందనకు వందనం

సమస్య: ఎత్తురోడ్డు వెంకటకృష్ణాపురం కాలనీ మురుగు కాలువపై పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో మురుగు కదలక అవస్థలు పడుతున్నాం. – జగదీశ్, వ్యాపారి

సమస్య: సూర్యనగర్ శివారులో చెత్తను తొలగించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. – గోపాల్, స్థానికుడు

పరిష్కారం: సమస్యలను ఆయా వార్డు సచివాలయ కార్యదర్శుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగింపజేశారు. రహదారిపై, మురుగు కాలువల్లో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. – న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

✆ ఉ10 - మ1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

బడి బాగుకోసం..

– న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

● పూర్వ విద్యార్థుల చేయూత

చీకట్లపాలెంలో సమకూర్చిన ఆట పరికరాలపై విద్యార్థులు

వారంతా వృత్తి, ఉద్యోగాల రీత్యా ఇతర పట్టణాలు, విదేశాల్లో ఉంటున్నారు. తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నారు. అప్పట్లో తాము పడిన కష్టాలు మరెవరూ పడకూడదనే ఉద్దేశంతో పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి శ్రీకారం చుడుతున్నారు. వీరికి ఉపాధ్యాయులు, గ్రామస్థులు సహకారం అందిస్తున్నారు.

తనలా అందరూ చదవాలని..

ఉప్పలగుప్తం పంచాయతీ చీకట్లపాలేనికి చెందిన మట్టపర్తి ఉమామహేశ్వర సత్యనారాయణ స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుకున్నారు. ఇటీవల విద్యార్థులు ఆడుకోవడానికి వీలుగా రూ.లక్షతో జారుడు బల్ల, రంగుల రాట్నం, నిచ్చెన, ఊయల వంటి పరికరాలు సమకూర్చారు. ఆవరణను మెరక చేయించారు. గతంలో తరగతి గదుల్లో టైల్స్ వేయించారు. స్వగ్రామానికి వచ్చినప్పుడల్లా పాఠశాలను సందర్శించి చిన్నారులకు ఉపయోగపడే వస్తువులు ఇస్తుంటారు. ఈ ఏడాది నుంచి ఎక్కువ మార్కులు తెచ్చుకున్న మొదటి ముగ్గురికి సైకిళ్లు ఇస్తానని ప్రోత్సహించడం గమనార్హం. నెల కింద గ్రామంలోని కొత్తచెరువు పాఠశాలకు పంకాలు, కుర్చీలు, ఆట పరికరాలు అందజేశారు.

సామంతకుర్రులో నిర్మించిన ప్రహరీ

ప్రహరీ నిర్మాణం

అల్లవరం మండల సామంతకుర్రు గ్రామానికి చెందిన కాకిలేటి సంజీవిరెడ్డినాయుడు ఉద్యోగ రీత్యా విదేశాల్లో ఉంటున్నారు. ఆయన స్వగ్రామంలో అభివృద్ధి పనులకు సహాయ పడుతుంటారు. ఇటీవల గ్రామానికి వచ్చినప్పుడు తాను చదివిన పాఠశాలకు ప్రహరీ లేక చిన్నారులు ఇబ్బందులు పడటాన్ని గుర్తించారు. వెంటనే తన తండ్రి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం సుమారు రూ.3 లక్షలతో ప్రహరీ నిర్మాణం పూర్తి చేసి ఇనుప గేటును ఏర్పాటు చేయించారు.

వాట్సాప్ గ్రూపుగా ఏర్పడి..

1997-98లో గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులు వాట్సాప్ గ్రూపుగా ఏర్పడ్డారు. వీరంతా ఏటా పాఠశాలలో కలుస్తూ అవసరమైన పరికరాలు సమకూరుస్తున్నారు. గత ఏడాది భవనం పై అంతస్తుకు వెళ్లే మార్గం వద్ద రక్షణగా ఇనుప గేటు నిర్మించారు.

వాజ్‌పేయీకి నేతల నివాళి

అమలాపురం పట్టణం, ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని వాజ్‌పేయీ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని భాజపా రాష్ట్ర నాయకుడు ఆర్వీ నాయుడు తెలిపారు. అమలాపురం యర్రమిల్లివారి వీధిలోని పట్టణ పార్టీ కార్యాలయంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మోకా సుబ్బారావు అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు యాళ్ల దొరబాబు వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడపా శ్రీను, సుంకర సాయి, కర్రి తాతారావు, అరిగెల తేజ తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద భాజపా, తెదేపా నాయకులు

● అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతిని ఐ.పోలవరం మండలం గుత్తెనదీవిలో నిర్వహించారు. ముమ్మిడివరం ఏఎంసీ ఉపాధ్యక్షులు గొలకోటి వెంకటరెడ్డి వాజ్‌పేయీ చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి పూలమాల వేసి నివాళులర్పించారు.

తెదేపా జిల్లా అధ్యక్షుడికి సత్కారం

ముమ్మిడివరం, కాట్రేనికోన, న్యూస్‌టుడే: జిల్లా తెదేపా అధ్యక్షుడిగా నియమితులైన గుత్తుల సాయిని ఆయన స్వగ్రామం ముమ్మిడివరం మండలం గాడిలంకలో జనసేన, భాజపా నాయకులు గురువారం కలిశారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు బొంతు రాజేశ్వరరావు, రవ్వ పతంగాలవిష్ణ సంస్థ మాజీ ఛైర్మన్ యాళ్ల దొరబాబు, భాజపా మాజీ ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావులతో పలువురు కలిసి సత్కరించారు.

గుత్తుల సాయికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

ఉపాధ్యక్షుడికి..

కాట్రేనికోన, న్యూస్‌టుడే: జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన కాశి శ్రీనివాస్‌ను గురువారం పల్లంకుర్రులో పలువురు నాయకులు సత్కరించారు. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఐ.వెంకటేశ్వరరావు, బడుగు పుల్లారావు, ఐ.వెంకటరమణ పాల్గొన్నారు.

పల్లంకుర్రులో సత్కారం

కరాటేలో రవిశంకరి సత్తా

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణానికి చెందిన అడపా రవిశంకరి అండర్-16 48 కేజీల విభాగంలో వెండి పతకం సాధించినట్లు చీఫ్ కోచ్ పలాల అంజి తెలిపారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 19 నుంచి 23 వరకు జరిగిన జాతీయస్థాయి జూజిట్సు ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని సత్తా చాటినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రవిశంకరిని పలువురు అభినందించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన పథకానికి భీమవరానికి చెందిన గ్రంథి ధర్మారావు, పద్మావతి దంపతులు రూ.40,116 విరాళాన్ని గురువారం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఈవో ఎన్‌ఎస్ చక్రధరరావు అభినందించారు.

సిద్ధివినాయక.. అఖిలాండనాయక

అయినవిల్లి: సిద్ధివినాయక స్వామివారి దర్శనానికి గురువారం భక్తులు బారులు తీరారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. కొబ్బరి కాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకున్నారు. నూతన వాహనాలకు పూజలు చేశారు. వివిధ రుసుముల ద్వారా రూ.2,65,521 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

డిగ్రీ కళాశాల నిర్మాణానికి చర్యలు

ముమ్మిడివరం: ముమ్మిడివరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. స్థానిక డా. ఎంజీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి రూ.కోటి సీఎస్ఆర్ నిధులు విడుదల అయ్యాయన్నారు. దీనికి సంబంధించి పనులను గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కట్టా సత్తిబాబు, విల్ల వీరస్వామినాయుడు, దొమ్మేటి రమణకుమార్, నిమ్మకాయల విష్ణు ఉన్నారు.

అధికార ప్రతినిధిగా ఎంపికపై హర్షం

రావులపాలెం (గ్రామీణం): రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన మసాబత్తుల ఆనందరావు అమలాపురం పార్లమెంట్ తెదేపా అధికార ప్రతినిధిగా ఎంపిక కావడంతో పలువురు అభినందనలు తెలిపారు. గ్రామస్థులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అమలాపురం పట్టణం, ఐ.పోలవరం, అల్లవరం, కాట్రేనికోన, ముమ్మిడివరం, యానాం, న్యూస్‌టుడే: అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలుపుతూ కేకులు కోశారు. పలువురు సేవా కార్యక్రమాలు చేపట్టారు. క్రీస్తు జన్మ వృత్తాంతం తెలిపే నాటకాలు, గీతాలు, నృత్యాలు చేశారు. చిన్నారులు, యువతీ యువకుల ప్రత్యేక వేషధారణలతో అలరించారు. ప్రత్యేక ఆరాధనలు జరిగాయి. క్రిస్మస్ విందు ఏర్పాటు చేశారు.

కొమరగిరి చర్చిలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

ముమ్మిడివరంలో వేడుకలు

పల్లంరాజుకు కేకు తినిపిస్తున్న మంత్రి సుభాష్

అమలాపురం మిరియం కళాశాల మైదానంలో ..

కాట్రేనికోనలో ప్రార్థనలు

అమలాపురం పట్టణం మద్దాలవారిపేట బీఎస్ఆర్ కాలనీలో జరిగిన వేడుకల్లో మంత్రి సుభాష్, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మించారు.. మూతలు మరిచారు

ఎస్.యానాంలో మూడేళ్ల క్రితం జడ్పీ ఉన్నత పాఠశాల రహదారిలో ప్రాథమిక పాఠశాల గోడను ఆనుకుని డ్రెయినేజీ నిర్మించారు. అప్పటి నుంచి దానిపై పలకలను అమర్చకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు నిత్యం సంచరించే ఈ రహదారిలో ప్రమాదాలు చోటుచేసుకోక ముందే డ్రెయినేజీపై పలకలు అమర్చాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

చేతికందే ఎత్తులో విద్యుత్తు తీగలు

గొల్లవిల్లి-సన్నవిల్లి రహదారిలో విద్యుత్తు తీగలు చేతికందే ఎత్తులో భయం గొల్పుతున్నాయి. రహదారి చెంతనే ఉన్న మొక్కల్లో కలిసిపోయి ప్రమాదాన్ని తలపిస్తున్నాయి. అటుగా పోయే పశువులు, మనుషులు తాకితే ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. అధికారులు పరిశీలించి తీగలను సరైన ఎత్తులో బిగించాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

'ప్రభ'వించిన ఉత్సాహం

ఏటా సంక్రాంతి సందర్భంగా కోనసీమలో కనుమ రోజు ప్రభల ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ముమ్మిడివరం మండలం తాణేలంక పంచాయతీ వరగల్లంక గ్రామానికి చెందిన ప్రభ నమూనాను చిన్నారులు తయారు చేసి గురువారం గ్రామంలో ఊరేగిస్తూ ఆకట్టుకున్నారు. ఆనవాయితీగా కొన్ని గ్రామాలకు మాత్రమే ప్రభలను తీసుకెళ్లే అవకాశం ఉండటంతో ఈ ఉత్సవానికి ఎంతో ప్రత్యేకత ఉంది. – న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ప్రమాదకరంగా రహదారి..

అమలాపురం మండలం పేరూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారింది. మధ్య భాగంలో విరిగిపోవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఆరోగ్య కేంద్రానికి వెళ్లే వారికి అవస్థలు తప్పడం లేదు. అధికారులు చొరవ తీసుకుని మరమ్మతులు చేపట్టాలని వారంతా కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

కాలువ ఇలా.. నీరు పారేదెలా ?

సఖినేటిపల్లి మండలంలోని శృంగవరప్పాడులో పంట కాలువ గుర్రపుడెక్క, పచ్చని తీగజాతి మొక్కలతో నిండిపోయింది. దీంతో సాగునీరు పారేదెలా అని తీర ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిని శుభ్రం చేసి నీరు సక్రమంగా దిగువకు పారేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇరిగేషన్ జేఈ రమేష్‌బాబును వివరణ కోరగా కాలువలోని పిచ్చి మొక్కలను తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

కొత్తపేటలో హిందూ సమ్మేళనం

మాట్లాడుతున్న సాయిదత్త నాగానంద స్వామీజీ

కొత్తపేట: దేహానికి ఆత్మ ఎలాంటిదో దేశానికి ధర్మం అలాంటిదేనని సాయిదత్త నాగానంద సరస్వతి స్వామీజీ అన్నారు. గురువారం కొత్తపేటలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో చింతం కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మహా యజ్ఞాన్ని స్వీకరించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. హిందూ ధర్మం సనాతనమైనదని, ధర్మ పరిరక్షణ ద్వారానే సమాజంలో శాంతి, సద్భావన నెలకొంటాయన్నారు. పాలూరి సత్యానందం, నంబూరి రెడ్డియ్య, టి.ఎస్.ఆర్.ఆంజనేయులు, పాలాటి మాధవస్వామి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

హిందువులంతా మౌనాన్ని వీడాలి

ఆలమూరు: హిందువులంతా మౌనం పాటించాల్సిన సమయం పోయిందని, సంఘటితమై పోరాడాల్సిన సమయం వచ్చిందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పరవస్తు సత్యగోపీనాథ్‌దాస్ ప్రభూజీ పిలుపునిచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ చొప్పెల్ల శాఖ ఆధ్వర్యంలో గురువారం చెముడులంకలో జరిగిన హిందూసమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సనాతన ధర్మాన్ని ఆచరించడం, భావితరాలకు అందించడం ద్వారా మాత్రమే హిందూధర్మపరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ భగవద్గీత, రామాయణం చదవాలన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ గోదావరి జిల్లా సహకార్యవహ్ గెద్దం రాంబాబు, విహెచ్‌పి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి వెంకట గనిరాజు, భాజపా మండలాధ్యక్షుడు సుంకర శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి నిధుల మంజూరు

మలికిపురం, న్యూస్‌టుడే: రాజోలు నియోజకవర్గంలోని పది రోడ్లకు రూ.8.5 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ గురువారం చెప్పారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 55 కిలోమీటర్ల మేర వీటిని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. మలికిపురం కూడలి నుంచి వయా మోరి శృంగవరప్పాడు సరిహద్దు వరకు రూ.75 లక్షలు, టేకిశెట్టిపాలెం నుంచి సఖినేటిపల్లి కూడలి వరకు రూ.రూ.2.30 కోట్లు, ములికిపల్లి నుంచి మెరకపాలెం వంతెన వరకు రూ.45 లక్షలు, మూడు తూములు రోడ్డు(అంతర్వేది కర వైపు) రూ.1.20 కోట్లు, ములికిపల్లి కూడలి నుంచి గోగన్నమఠం వరకు రూ.60 లక్షలు, ఈదరాడ ఎన్‌హెచ్ నుంచి కొమరాడ వరకు రూ.90 లక్షలు, మెరకపాలెం వంతెన నుంచి గూడపల్లి గంటాలమ్మ గుడివరకు రూ.25 లక్షలు, కేశవదాసుపాలెం మెయిన్ రోడ్డు నుంచి అంతర్వేది గుర్రాలక్క గుడి వరకు(దండుపుంత రోడు) మరమ్మతులకు రూ.40 లక్షలు, సఖినేటిపల్లి కూడలి నుంచి సఖినేటిపల్లిలంక రేవు వరకు మరమ్మతులకు రూ.40 లక్షలు మంజూరయ్యాయి. విశ్వేశ్వరాయపురం ప్లీడరుగారి మలుపు నుంచి లక్కవరం మంగళవారం సంత వరకు.. ఇరుసుమండ సరిహద్దు నుంచి గోగన్నమఠం వరకు 15.68 కిలోమీటర్ల మేర మరమ్మతులకు రూ.1.20 లక్షలు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు.

ఊబలంక విద్యార్థుల ఘనత

రావులపాలెం పట్టణం, గ్రామీణం: రావులపాలెం మండలం ఊబలంక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన 'సోలార్ బేస్డ్ పవర్ జనరేషన్ ఫర్ స్కూల్స్' అనే ప్రాజెక్టు దక్షిణ భారతదేశ సైన్స్ పోటీలకు ఎంపికయ్యింది. విజయవాడలో ఈనెల 24న జరిగిన ప్రదర్శనలో విద్యార్థులు ఈ ప్రాజెక్టును ప్రదర్శించారు. దీంతో ఈ ప్రాజెక్టు రూపొందించిన కె.ఈశ్వర్, సందీప్, సి.హెచ్.పవన్‌సాయి, ఎ.నోకీరర్, సైన్స్ ఉపాధ్యాయురాలు సి.హెచ్.విజయలక్ష్మిలను ఎస్ఎంసీ ఛైర్మన్ మేడపాటి సురేశ్వరరెడ్డి, సీఆర్పీ ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి వీరాఘవరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు చిట్టిరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. హైదరాబాద్‌లో జనవరి 19న జరిగే ఎగ్జిబిషన్‌లో ఈ ప్రాజెక్టును ప్రదర్శించనున్నారు.

విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు

'మెట్ల' ఆశయానికి కృషి చేస్తాం

అమలాపురం పట్టణం, అల్లవరం, న్యూస్‌టుడే: మెట్ల ఆశయ సాధనకు కృషి చేస్తామని ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. అమలాపురం పట్టణంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆధ్వర్యంలో మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణరావు వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, జనసేన పార్టీ నాయకులు నల్లా శ్రీధర్, తెదేపా జిల్లా మహిళాధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, కౌన్సిలర్లు బొర్రా వెంకటేశ్వరరావు, ఏడిద శ్రీను, వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు. ● మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణరావుకు కూటమి నేతలు ఘన నివాళి అర్పించారు. కొమరగిరి పట్నం మెట్ల రామమూర్తి సహకార సంఘ కార్యాలయం వద్ద ఉన్న విగ్రహానికి పూలమాల వేశారు. గునిశెట్టి రోహిణీకుమార్, నరసింహారావు, బాబులు, రామకృష్ణ శెట్టి, బళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్యే ఆనందరావు తదితరులు

కొమరగిరిపట్నంలో నివాళి అర్పిస్తూ..

ప్రారంభించడమే తరువాయి

– న్యూస్‌టుడే, కాట్రేనికోన

కాట్రేనికోన మండలం పల్లంకుర్రులో నూతనంగా నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రం పనులు పూర్తయ్యాయి. పల్లంకుర్రు శివారుతో పాటు కందికుప్ప తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యలతో ప్రజలు, ఆక్వా రైతులు ఏళ్లతరబడి తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీనిపై గత ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. రూ.4 కోట్ల నిధులతో ఉపకేంద్రం నిర్మించేలా ఈ ఏడాది మే నెలలో బులవారిపేటలో శంకుస్థాపన చేశారు. ఈ పనులు శరవేగంగా పూర్తయ్యాయి. రెండు రోజుల క్రితం ట్రయల్‌రన్ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు ప్రారంభించడమే మిగిలింది. దీంతో విద్యుత్తు సమస్యకు పరిష్కారం దొరకడంతో శివారు గ్రామాల్లో ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నూతనంగా నిర్మించిన ఉపకేంద్రం

మనుస్మృతి ప్రతుల దహనం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: దేశంలో మనుస్మృతి పోయి మానవతావాదం రావాలని ఆర్‌పీఐ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ముమ్మిడివరం పోలమ్మ చెరువుగట్టు వద్ద ఆర్.పి.ఐ., జన చైతన్య మండలి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను గురువారం దహనం చేశారు. బుద్ధాపార్కు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బుడితి శరత్, వడ్డి నాగేశ్వరరావు, చీకురుమిల్లి శ్రీనివాస్, పంతగడ నరసింహమూర్తి, జె.బాలకృష్ణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి 'సర్' ప్రత్యేక శిబిరాలు

యానాం, న్యూస్‌టుడే: యానాం అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ నెల 27 నుంచి ప్రత్యేక సమగ్ర పునఃసమీక్ష(ఎస్ఐఆర్)-2026 శిబిరాలు జరుగుతాయని ఈఆర్ఓ అంకిత్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పోలింగ్ బూత్ స్థాయిలో బీఎల్ఓలను సంప్రదించి క్లెయిమ్, అభ్యంతరాలను దాఖలు చేయడానికి, ఓటర్ల జాబితా ముసాయిదాను పరిశీలించడానికి అవకాశం ఉందన్నారు. ఈ నెల 27, 28 జనవరి 1, 4, 10, 11 తేదీల్లో ఈ ప్రత్యేక శిబిరాలు ఉంటాయన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

యానాం: చమురు సంస్థల కార్యకలాపాల వల్ల తమకు ఎదురవుతున్న ఇబ్బందులు, ఉపాధి కోల్పోతున్న నేపథ్యంలో పరిహారం అందించాలని పలు గ్రామాల ప్రజలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. యానాంలోని దరియాలతిప్ప, సీతారామనగర్, దొమ్మేటిపేట, బాలయోగి కాలనీ గ్రామాలకు చెందిన ప్రజలు చేపట్టిన దీక్షలు గురువారం నాటికి 73వ రోజుకు చేరాయి. దరియాలతిప్ప ఐలాండ్-5 సమీపంలో ఓఎన్‌జీసీ సంస్థ గ్యాస్ పైపులైన్ అగ్నిప్రమాదం సంభవించి నాలుగు నెలలు గడుస్తున్నా గ్రామస్థులకు న్యాయం చేయకుండా తాత్సారం చేస్తున్నారని వారు ఆరోపించారు.

(c) eenadu

మండపేట

•మండపేట •రామచంద్రపురం

మనుస్మృతి ప్రతుల దహనం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: దేశంలో మనుస్మృతి పోయి మానవతావాదం రావాలని ఆ గ్రంథాన్ని భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ దహనం చేశారని ఆర్‌పీఐ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ముమ్మిడివరం పోలమ్మ చెరువుగట్టు వద్ద ఆర్‌పీఐ, జనచైతన్య మండలి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మనుప్రతులను గురువారం దహనం చేశారు. తొలుత బుద్ధాపార్కు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బుడితి శరత్, వడ్డి నాగేశ్వరరావు, చీకురుమిల్లి శ్రీనివాస్, పంతగడ నరసింహమూర్తి, జె.బాలకృష్ణ, యలమించిలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రితో మాజీ ఎమ్మెల్సీ భేటీ

రాయవరం: ముఖ్యమంత్రి చంద్రబాబును మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి (అబ్బు) గురువారం రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయడానికి గెజిట్ నోటిఫికేషన్ జారీచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విలీన ప్రక్రియను వీలైనంత త్వరగా ఆచరణలోకి తీసుకురావాలని కోరుతూ వినతిపత్రం అందించారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు.

కోటిపల్లిలో ఆశీర్వచనం అందుకుంటున్న న్యాయమూర్తి దంపతులు

కోటిపల్లి శివాలయంలో తెలంగాణ న్యాయమూర్తి పూజలు

పామర్రు, న్యూస్‌టుడే: ప్రముఖ శైవక్షేత్రం కోటిపల్లి ఛాయాసోమేశ్వరస్వామిని తెలంగాణకు చెందిన అదనపు న్యాయమూర్తి శ్రీవాణి దంపతులు గురువారం దర్శించుకున్నారు. దేవస్థానం సిబ్బంది వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ చరిత్రను అర్చకుల నుంచి తెలుసుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు.

భీమేశ్వరాలయంలో..

ద్రాక్షారామ: న్యాయమూర్తి శ్రీవాణి కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ద్రాక్షారామ భీమేశ్వరస్వామిని దర్శించారు. ఆలయ సిబ్బంది వారికి సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారిని, మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకుని వారు ప్రత్యేక పూజలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191
కపిలేశ్వరపురం: 97044 16418 పామర్రు: 80085 74228
ద్రాక్షారామ : 80085 74192 ద్వారపూడి : 91543 96553

వ్యర్థాలు తొలగించారు..

సమస్య: కేశవరం గ్రామంలోని దేవుడుతాళ్లు కాలనీ రెండో వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసనతో పాటు దోమలతో నిద్ర పట్టడం లేదు.
- వుండమట్ల సుబ్బారావు, కేశవరం

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎన్. సుబ్బారావుకు తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందితో చెత్త తొలగించే పనులు చేయించారు.
- న్యూస్‌టుడే, ద్వారపూడి

కళాకారులను అభినందిస్తున్న మంత్రి సుభాష్

మార్గం.. సుగమం..

ప్రధాన రహదారులకు రూ.7.05 కోట్లతో మరమ్మతులు

మండపేట, న్యూస్‌టుడే: ఎట్టకేలకు మండపేట నియోజకవర్గం పరిధిలోని ప్రధాన, అంతర్గత రహదారుల అభివృద్ధి పనులకు పచ్చజెండా ఊపారు. ఆయా మార్గాలన్నింటినీ గుంతలు లేకుండా.. సుందరంగా తీర్చిదిద్దనున్నారు. పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడానికి రూ.7.05 కోట్ల నిధులు మంజూరైనట్లు రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు గురువారం ప్రకటించారు. వర్షాకాలంలో భారీ గుంతలు ఏర్పడిన నాటి నుంచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిలో పడి గాయాలపాలవడమే కాకుండా వాహనాలు కూడా పూర్తిగా దెబ్బతిన్న ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో రహదారులను బాగుచేయాలని ప్రజాప్రతినిధులను, అధికారులను కోరుతూనే ఉన్నారు. ఎమ్మెల్యే కృషితో ఎట్టకేలకు నిధులు మంజూరుచేశారు.

కేటాయించిన నిధులు..

ఇప్పనపాడు నుంచి పాలతోడు, వెలగతోడు మీదుగా మెర్నిపాడు వరకు రహదారి నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరయ్యాయి. తాపేశ్వరం నుంచి జిల్లా పరిషత్ పాఠశాల, పేకేటిపాకలు మీదుగా వెలగతోడు వెళ్లే రహదారికి రూ.40 లక్షలు, మండపేటలో టోల్ గేట్ నుంచి గుమ్మిలేరు, కొత్తూరు, ఆలమూరు మీదుగా జొన్నాడ వరకు, మండపేట నుంచి రామచంద్రపురం ద్రాక్షారామ మీదుగా యానం వరకు కలిపి రూ.2.30 కోట్లు మంజూరయ్యాయి. మండపేట నుంచి నేలటూరు, వల్లూరు, వెదురుమూడి మీదుగా కపిలేశ్వరపురం వరకు రూ.85 లక్షలు. జొన్నాడ నుంచి ఆలమూరు, తాతపూడి, కపిలేశ్వరపురం, కోరుమిల్లి మీదుగా కూళ్ల వరకు గోదావరి నది ఏటిగట్టు రహదారి 18 కిలోమీటర్ల పొడవునా మరమ్మతులు చేసేందుకు రూ.3.10 కోట్లు మంజూరయ్యాయి. ప్రస్తుత రహదారులను బట్టి మరికొన్ని రోడ్లకు మరమ్మతు చేసేందుకు నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉంది.

మరమ్మతులు చేయనున్న జొన్నాడ-కపిలేశ్వరపురం ఏటిగట్టు రహదారి

పుష్కరాల నిధులతో పటిష్ఠం..

ప్రస్తుతం తాత్కాలిక మరమ్మతులు చేపట్టనున్నాం. జొన్నాడ కోటిపల్లి ఏటిగట్టు రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఇసుకర్యాంపులు తెరిచే అవకాశం ఉన్నందున భారీ వాహనాల రాకపోకలకు వీలుగా పూర్తి స్థాయిలో రోడ్లు నిర్మించాలి. రాబోయే పుష్కరాల పనులకు నిధులు విడుదలైతే రహదారులను పూర్తి స్థాయిలో పటిష్ఠం చేసే అవకాశం ఉంది. - కె.సూర్యనారాయణ, డీఈ, ర.భ. శాఖ, రామచంద్రపురం

మానవత్వం, సేవాగుణం అవసరం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: మానవత్వం, సేవాగుణం ప్రతీ ఒక్కరికి ఉండాలని, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. వీఎస్ఎం కళాశాలలో గురువారం సాయంత్రం హిందూ సమ్మేళన కార్యక్రమంలో రామచంద్రశేఖర స్వామీజీతో పాటు పలువురు కళాకారులను మంత్రి సత్కరించారు. దేశ సమైక్యత, హిందూధర్మ పరిరక్షణకు సమ్మేళనాలు ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, సలాది నాయుడు, కొవ్వూరి తాతారెడ్డి, అడ్డూరి సంతోష్‌వర్మ, చెరుకుపల్లి గణేష్‌శర్మ, కొట్టువాడ హరిబాబు, కంచుమర్తి బాబూరావు, డాక్టర్లు కోట సతీష్‌కుమార్, గొల్లపల్లి సుజిత్‌కిషన్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో రుణాలు రద్దుచేయాలని డిమాండ్

మండపేట, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు టిడ్కో రుణాలను ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని శాసనమండలి సబార్డినేట్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు డిమాండ్ చేశారు. గురువారం వైకాపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు ఒత్తిడి తెస్తున్నారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఫేజ్-2 గృహాలు అందించేందుకు వచ్చిన మంత్రి సుభాష్‌కు తమ ఇబ్బందులతో పాటు రుణాల మాఫీ కోరుతూ వినతిపత్రం అందించాలని లబ్ధిదారులు వస్తే పోలీసులు దగ్గరకు రానీయలేదన్నారు. టిడ్కో ఇళ్లు వదులుకున్నవారు చెల్లించిన రూ.లక్ష, రూ.50 వేలను వడ్డీతో తిరిగి చెల్లించాలని కోరారు. సమావేశంలో కోఆప్షన్ సభ్యుడు రెడ్డి రాధాకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

దేవు వెంకటరాజుకు మిఠాయి తినిపిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

తెదేపాలో పదవులు.. నేతల్లో ఉత్సాహం

మండపేట, రాయవరం, రామచంద్రపురం, న్యూస్‌టుడే: తెదేపా అమలాపురం పార్లమెంటరీ కమిటీలో పలువురికి పదవులు దక్కడంతో పార్టీ నేతల్లో ఉత్సాహం నెలకొంది. అధికార ప్రతినిధిగా నియమితులైన దేవు వెంకటరాజు తన అనుచరులతో కలిసి గురువారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ పటిష్ఠానికి కృషి చేయాలని సూచించారు. ● రాయవరం మండలం వెదురుపాక గ్రామానికి చెందిన సత్తి శ్రీనివాసరెడ్డి పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా, వెల్లకు చెందిన మాజీ వైస్ ఎంపీపీ దేవు వెంకటరాజు (దేవు శ్రీను) జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. శ్రీనివాసరెడ్డి దాదాపు 15 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించి ఈ పదవి లభించింది. ● రామచంద్రపురం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈమె 2014 నుంచి క్రియాశీల కార్యకర్తగా సేవలందిస్తున్నారు. ● కె.గంగవరం మండలం కుందూరు గ్రామానికి చెందిన సిర్రా సురేష్‌కు పార్లమెంట్ కార్యదర్శిగా చోటు లభించింది. సాధారణ ఎన్నికల నాటి నుంచి మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ముఖ్య అనుచరుడిగా ఆయన కొనసాగుతున్నారు.

రాయవరంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డా.నీరజ

మండపేట ఆర్సీఎం చర్చిలో ప్రార్థన

కపిలేశ్వరపురంలో పశువుల పాక

క్రిస్మస్ వేడుకలు.. ప్రత్యేక ప్రార్థనలు

మండపేట, మండపేట గ్రామీణం, రామచంద్రపురం, పామర్రు, ద్రాక్షారామ, అంగర, రాయవరం: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలతో వేడుకలు నిర్వహించారు. చిన్నారులు శాంతాక్లజ్ వేషధారణలతో అలరించారు. ఏసు జనన వృత్తాంతాన్ని తెలిపేలా కేశవరం, ఏడిదల్లోని ట్రినిటీ లూథరన్ చర్చిలు, ద్వారపూడిలోని క్రీస్తు రక్షణాలయంలో పశువుల పాకలను ప్రత్యేకంగా అలంకరించారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి విశ్వాసులకు ఆశీస్సులు అందజేశారు. ● క్రీస్తును స్మరిస్తూ క్రైస్తవ సోదరులు ప్రార్థనాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం రాత్రి నుంచి వేడుకలు నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వృద్ధులు, నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ● కపిలేశ్వరపురం మండలంలోని నేలటూరు, వల్లూరు, అంగర, మాచర, కాలేరు, వాకతిప్ప, టేకి, పడమర ఖండ్రిక గ్రామాల్లోని చర్చిల వద్ద పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులు, మహిళలు భక్తిగీతాలు ఆలపించారు. కేకులు కోసి సంబరాలు చేసుకున్నారు. టేకి పెంతెకొస్తు చర్చి సభ్యులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ● క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పురాతన సెంటినరీ బాప్టిస్టు చర్చి, ఆర్‌సీఎం చర్చిలతో పాటు హరిజనపేటలో వివిధ కూడళ్లలో ప్రత్యేక వేదికలు ఏర్పాటుచేసి కేకులు కోశారు. పాస్టర్లు క్రీస్తు సందేశం వినిపించారు. చిన్నారులు, యువతీ యువకులు వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. క్రిస్మస్ సందర్భంగా క్రీస్తు ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శంకవరం, జగన్నాధగిరి, కాజులూరు, గొల్లపాలెం, కోలంక, నామవరపుపాలెం తదితర గ్రామాల్లో చర్చిలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ఉదయం నుంచి ఆట పాటలతో చిన్నారులు సందడి చేశారు. సండే స్కూల్ విద్యార్థులు, యువతీ, యువకులు క్రీస్తు జీవిత చరిత్ర తెలిపే నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.



విద్యుత్తు దీపాలతో అలంకరించిన గొల్లపాలెం మహిమ చర్చి

ద్వారపూడిలో క్రీస్తు రక్షణాలయం చర్చిలో ప్రార్థనలు

ద్రాక్షారామ గుడ్‌న్యూస్ మినిస్ట్రీస్ చర్చిలో..

ద్వారపూడి-కేశవరం రోడ్డుకు మరమ్మతులు

ద్వారపూడి, న్యూస్‌టుడే: ద్వారపూడి నుంచి కేశవరం వెళ్లే రహదారిలో గుంతలు పూడ్చే పనులను గురువారం ప్రారంభించారు. స్వల్పకాలిక పనులకు రూ.2.30 లక్షలు మంజూరు చేయడంతో 4.5 కిలోమీటర్ల పొడవులో రోడ్డును సరిచేస్తున్నారు. నిన్న, మొన్నటి వరకు గుంతలతో నిండి అధ్వానంగా ఉన్న ఈ మార్గంలో వాహనచోదకులు, విద్యార్థులు రాకపోకలు సాగించే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వర్షం కురిసినప్పుడు, రాత్రిపూట గుంతలు కనిపించక ఎక్కువ మంది ప్రమాదాలకు గురయ్యేవారు. మూడు రోజుల క్రితం ఓ గుంతలో ద్విచక్ర వాహనం పడి భార్యాభర్తలు తీవ్రగాయాలపాలయ్యారు. సామర్లకోట నుంచి రాజమహేంద్రవరం వెళ్లే ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ‘ఈనాడు’లో ప్రచురించడంతో అధికారులు స్పందించి పనులు ప్రారంభించారు.

మరమ్మతులు చేస్తున్న మార్గం

నిలువునా మునిగి.. వ్యర్థాలు తొలగించి

ఏ పనిచేసినా నిబద్ధత ఉంటేనే సాధ్యమవుతుంది.. అంకితభావంతో పనిచేస్తే ఫలితం ఉంటుందనడానికి ఈ చిత్రమే నిదర్శనం. మండపేట బైపాస్ రోడ్డుతో పాటు గొల్లపుంతలోని వరి పొలాలకు తాపేశ్వరం లాకుల నుంచి రామచంద్రుడు పంటకాలువ ద్వారా నీరు ప్రవహిస్తుంది. పట్టణంలోని 8 వార్డుల మీదుగా సాగే ఈ కాలువలో వ్యర్థాలు అధికంగా చేరుతాయి. అవన్నీ ప్రవాహానికి తరచుగా అడ్డుగా నిలిచి సాగుదారులకు ఇబ్బందులు సృష్టిస్తున్నాయి. ఇటీవల నీరు విడుదల చేయడంతో పంటకాలువలో వ్యర్థాల తొలగింపునకు పురపాలక సంఘం రంగంలోకి దిగింది. పంటకాలువలోకి సిబ్బంది నిలువునా దిగి వ్యర్థాలు తొలగించి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చేశారు. – న్యూస్‌టుడే, మండపేట

వరాహావతారంలో గోవిందుడు

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న దశావతార మహోత్సవాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అంగర శోభనాచార్యులు ఆధ్వర్యంలో మూలవిరాట్‌కు అభిషేకాలు, అర్చనలు జరిపించారు. అనంతరం వరాహావతారంలో వేంకటేశ్వరస్వామిని అలంకరించి భక్తులకు దర్శనాలు కల్పించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ప్రదర్శించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

ప్రత్యేక పూజల అనంతరం వేంకటేశ్వరస్వామి

ఆలయానికి తాగునీటి యంత్రం వితరణ

పామర్రు: కె.గంగవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయానికి స్థానికులు మామిడి జోగయ్య, సాధువు వాటర్ కూలర్‌ను బహూకరించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో దాతలు, ఆలయ కార్యవర్గ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు, కూడలిలోని ప్రయాణికులకు సురక్షిత తాగునీటిని అందించాలని దీన్ని సమకూర్చినట్లు దాతలు పేర్కొన్నారు.

అజాత శత్రువు సత్యనారాయణరాజు

మలికిపురం: మలికిపురం సర్పంచిగా నాలుగు పర్యాయాలు వరుసగా గెలిచి 20 సంవత్సరాల పాటు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిన రుద్రరాజు సత్యనారాయణరాజు అజాత శత్రువుగా అందరి మన్ననలు పొందారని పలువురు వక్తలు పేర్కొన్నారు. మలికిపురంలోని ఆయన నివాసంలో సంతాప సభ నిర్వహించారు. ఏవీ సూర్యనారాయణరాజు, రాపాక వరప్రసాదరావు, గొల్లపల్లి సూర్యారావు, పెద్దకాపు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సాయిబాబారాజు, మహలక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

బాల్య వివాహ ముక్త భారత్‌పై అవగాహన

కాజులూరు: బాల్య వివాహ ముక్త భారత్ పేరిట 100 రోజులు నిర్వహించే ప్రచారంలో భాగంగా కాకినాడ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సీడీపీవో శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. గొల్లపాలెం శ్రీకాకతీయ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ చక్రవర్తి బాల్య వివాహాలతో ఎదురయ్యే అనర్థాలను వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్‌వర్కర్ చినబాబు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిస్తే ప్రభుత్వ అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నంబరుకి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సంధ్య, సూరారెడ్డి, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్యానర్ పదర్శిస్తున్న నిర్వాహకులు

వాజ్‌పేయీ సేవలు చిరస్మరణీయం

మండపేట, రామచంద్రపురం బృందం, న్యూస్‌టుడే: భారతదేశ ముద్దుబిడ్డగా మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ అందించిన సేవలు చిరస్మరణీయమని భాజపా నాయకులు కొనియాడారు. గురువారం పెదకాలువ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకు కోసి మిఠాయిలు పంపిణీచేశారు. నియోజకవర్గం ఇన్‌ఛార్జి కేవీవీ సాయిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు రామారావు, చాత్రాతి జానకి రాంబాబు, నాళం ఫణిప్రకాష్, కోటిపల్లి కృష్ణమాచార్యులు, గొడవర్తి రామచంద్రరావు, కడియాల సుబ్బారావు, కంకటాల మురళి పాల్గొన్నారు.

● కాజులూరులో భాజపా మండల అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నండూరి శ్రీనివాస్ దంపతుల సహకారంతో కేకు కట్‌చేసి వృద్ధులకు అందించారు. దుప్పట్లు, పండ్లు, మిఠాయిలు పంపిణీచేశారు.

మండపేట గ్రామీణం: మండపేట మండలం ద్వారపూడిలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతిని భాజపా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలు, ప్రవేశపెట్టిన పథకాలను నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో కంకటాల మురళి, నీలా సత్యనారాయణ, తెల్లాకుల శివప్రసాద్, ముత్యం మణికంఠ, సుధీర్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

రామచంద్రపురం: పట్టణంలోని హిందూ సమ్మేళన వేదిక వద్ద వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొట్టువాడ హరిబాబు, కుప్పెల సూర్యనారాయణ, సతీష్‌నాయుడు, పడాల సూరిబాబు, దొడ్డా దుర్గాప్రసాద్, కేశవ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

● పామర్రు, కె.గంగవరం, కోటిపల్లిలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కర్రి చిట్టిబాబు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, పేదలు దుస్తులు పంపిణీ చేశారు. ఏలూరుకు చెందిన తపన ఫౌండేషన్ నిర్వాహకుడు గారపాటి సీతారామాంజనేయ చౌదరి సహకారంతో వీటిని ఇచ్చారు.

మండపేటలో వాజ్‌పేయీ విగ్రహం వద్ద కేక్ కోస్తున్న భాజపా నాయకులు

వినియోగదారుల ఫోరం ఈసీ అభిరామ్‌కు పురస్కారం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: వినియోగదారుల ఫోరం రాష్ట్ర ఈసీగా పనిచేస్తున్న దేవులపల్లి అభిరామ్ అమరావతిలో బుధవారం ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. ద్రాక్షారామకు చెందిన ఆయన కోనసీమ డీసీపీసీగా, రాష్ట్ర ఈసీగా సేవలందిస్తున్నారు. వినియోగదారుల సమస్యలు గుర్తించడం, వాటిని పరిష్కరించడంలో అందిస్తున్న సేవలకు పురస్కారం అందించినట్లు గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా, ఐఏఎస్ అధికారులు గోవిందరావు, ప్రభుత్వ ఎక్స్‌అఫీషియో సభ్యుడు డిల్లీరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆయనను పలువురు అభినందించారు.

అధికారుల నుంచి అవార్డు అందుకొంటున్న అభిరామ్

ఇక ప్రయాణం.. సాఫీగా

మలికిపురం: ఎండీఆర్ అండ్ ఎస్‌హెచ్ ప్లాన్ (మేజరు డిస్ట్రిక్ట్ రోడ్స్ అండ్ స్టేట్ హైవేస్ ప్లాన్) కింద నియోజకవర్గంలోని పది రోడ్లకు రూ.8.5 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ గురువారం చెప్పారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 55 కిలోమీటర్ల మేర వీటిని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. మలికిపురం కూడలి నుంచి వయా మోరి శృంగవరప్పాడు సరిహద్దు వరకు రూ.75 లక్షలు, టేకిశెట్టిపాలెం నుంచి సఖినేటిపల్లి కూడలి వరకు రూ.రూ.2.30 కోట్లు, మలికిపల్లి నుంచి మెరకపాలెం వంతెన వరకు రూ.45 లక్షలు, మూడు తూములు రోడ్డు(అంతర్వేది కర వైపు) రూ.1.20 కోట్లు, మలికిపల్లి కూడలి నుంచి గోగన్నమఠం వరకు రూ.60 లక్షలు, ఈదరాడ ఎస్‌హెచ్ నుంచి కొమరాడ వరకు రూ.90 లక్షలు, మెరకపాలెం వంతెన నుంచి గూడపల్లి గంటాలమ్మ గుడివరకు రూ.25 లక్షలు, కేశవదాసుపాలెం మెయిన్ రోడ్డు నుంచి అంతర్వేది గుర్రాలక్క గుడి వరకు(దండుపుంత రోడు) మరమ్మతులకు రూ.40 లక్షలు, సఖినేటిపల్లి కూడలి నుంచి సఖినేటిపల్లిలంక రేవు వరకు మరమ్మతులకు రూ.40 లక్షలు మంజూరవ్వగా విశ్వేశ్వరాయపురం ఫ్లీడరుగారి మలుపు నుంచి లక్కవరం మంగళవారం సంత వరకు.. ఇరుసుమండ సరిహద్దు నుంచి గోగన్నమఠం(వయా గూడపల్లిపల్లిపాలెం, కాట్రేనిపాడు) వరకు 15.68 కిలోమీటర్ల మేర మరమ్మతులకు రూ.1.20 లక్షలు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు.

సనాతన ధర్మాన్ని ఆచరించాలి..

ఆలమూరు: హిందువులంతా మౌనం పాటించాల్సిన సమయం పోయిందని, సంఘటితమై పోరాడాల్సిన సమయం వచ్చిందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త పరవస్తు సత్యగోపీనాథ్‌దాస్ ప్రభూజీ పిలుపునిచ్చారు. ఆర్‌ఎస్ఎస్ చొప్పెల్ల శాఖ ఆధ్వర్యంలో గురువారం చెముడులంకలో జరిగిన హిందూసమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సనాతన ధర్మాన్ని ఆచరించడం, భావితరాలకు అందించడం ద్వారా మాత్రమే హిందూధర్మ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ భగవద్గీత, రామాయణం చదవాలన్నారు. ఆర్‌ఎస్ఎస్ గోదావరి జిల్లా సహకార్యవహ గెడ్డం రాంబాబు, విహెచ్‌పి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి వెంకట గనిరాజు, భాజపా మండలాధ్యక్షుడు సుంకర శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మార్మోగుతున్న రుగ్వేదపారాయణం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: మండలంలో మునిఖండ గ్రామంగా ప్రసిద్ధిపొందిన ముంగండలో రుగ్వేద పారాయణం మార్మోగుతోంది. స్థానిక ఆశ్వలాయన మహర్షి రుగ్వేద పరిషత్ ఆధ్వర్యంలో పాంచాహ్నిక దీక్షతో మొదలైన జాతీయస్థాయి తొమ్మిదో వార్షిక రుగ్వేదసభలు గురువారం నాటికి రెండోరోజుకు చేరుకున్నాయి. చింతామణిగణపతి మందిరంలో జరుగుతున్న రుగ్వేద సభలకు తెలుగురాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలనుంచి పండితులు విచ్చేసి రుగ్వేదపారాయణం చేస్తున్నారు. రుగ్వేదానికి సంబంధించి మొత్తం 10,500 మంత్రాలకుగాను తొలిరోజు 2,500 మంత్రాలతో పారాయణం గావించారు. రెండో రోజు గురువారం 2,400 మంత్రాలను ఉచ్చరించారు. రెండో రోజు ‘ప్రియఆరుశృతి మంత్రం నుంచి మొదలై స్తుశేనరా’ మంత్రంతో ముగించారు.

పదో ఏట నుంచి ప్రవేశం

నేను మూడో తరగతి వరకు చదువుకుని పదో ఏట వచ్చేసరికి కుంబకోణంలోని రాజా వేద పాఠశాలలో చేరి 10 సంవత్సరాలపాటు రుగ్వేదాన్ని నేర్చుకున్నాను. మా పూర్వీకుల నుంచి రుగ్వేద పండితులు. నేను కూడా రుగ్వేదంలో ఘనాపాఠి అయ్యాను. తమిళనాడుతోపాటు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన పలు సభల్లో పాల్గొని రుగ్వేదపారాయణం చేశాను. ముంగండకు రావటం ఇది తొలిసారి.
- శరవణ ఘనాపాఠి, కుంబకోణం, తమిళనాడు

ముంగండలో రుగ్వేద పారాయణం చేస్తున్న పండితులు

శంకరమఠంలో నేర్చుకున్నాను

కర్ణాటక రాష్ట్రంలోని చానురాజుపేటవద్దగల శంకరమఠంలో 10 సంవత్సరాలు ఉండి రుగ్వేదాన్ని నేర్చుకుని ఘనాపాఠి అయ్యాను. దీనిని ఆది వేదం అంటారు. వేదం సృష్టిధర్మాలను విశ్లేషిస్తుంది. లోకకల్యాణార్థం ఇలాంటి రుగ్వేద సభలు నిర్వహించటం అభినందనీయం. తిరుమల తిరుపతి దేవస్థానంలో రుగ్వేదపారాయణం చేసేందుకు నిర్వహించిన పరీక్షకు హాజరయ్యాను. ముఖాముఖీ పూర్తయ్యింది. అక్కడ ఉద్యోగం కోసం నిరీక్షిస్తున్నాను.
- ఎన్.కార్తికేయ ఘనాపాఠి, బెంగళూరు, కర్ణాటక

క్రీస్తు జననం.. శాంతి సందేశం

క్రైస్ట్ వర్షిప్ సెంటర్‌లో ప్రార్థనలు

నగరంలోని ఐఎల్‌టీడీ వద్ద విద్యుద్దీపాల అలంకరణలో చర్చి

తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా గురువారం క్రిస్మస్ పండగ వేడుకగా జరిగింది. ప్రార్థనాలయాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రేమ, దయ, శాంతితో జీవించాలని పాస్టర్లు వాక్యోపదేశం చేశారు. క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని వివరించారు. - న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

తరువు తరలొచ్చే.. కొమ్మ చిగురించే..

రహదారుల విస్తరణ సమయంలో, తుపాను సమయంలో నేలకూలిన వృక్షాలను కడియంలోని కొన్ని నర్సరీలు సేకరిస్తాయి. వాటి కొమ్మలను తీసేసి ఇనుప జాలీతో కుండీ లాంటి ఆకారం చేసి అందులో ఎర్రమట్టిని పోసి ప్రత్యేక పద్ధతిలో బతికేలా చేస్తారు. కార్పొరేట్ కార్యాలయాలు, పెద్ద పెద్ద హోటళ్లలో అలంకరణలో భాగంగా వీటిని ఉపయోగిస్తున్నారు. రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల(అటానమస్) మైదానంలో నూతన భవనాల ప్రారంభోత్సవం సందర్భంగా వీటిని ఇలా నాటారు. - ఈనాడు, రాజమహేంద్రవరం

కనిపించని కాలువలు.. పెచ్చుమీరిన ఆక్రమణలు

న్యూస్‌టుడే, అనపర్తి(బిక్కవోలు), కడియం, కోరుకొండ

అక్రమార్కులు పంట కాలువలను సైతం వదలట్లేదు. కాలువే కదా అని కొంచెం కొంచెంగా ఆక్రమించేశారు. కొందరు శాశ్వత నిర్మాణాలు చేసుకోగా, ఇంకొందరు దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. మరికొందరు కాలువ స్థలాలు ఆక్రమించుకుని వారి స్వాధీనంలో పెట్టుకుని మరొకరికి విక్రయాలు చేస్తూ సొమ్ములు ఆర్జిస్తున్నారు. జిల్లాలో పలుచోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. దీనిపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం.

వేమగిరి నుంచి కడియం వరకు..

వేమగిరి నుంచి కడియం వరకు తూర్పు ప్రధాన కాలువ గట్టు ఆక్రమణలతో కొట్టుమిట్టాడుతోంది. అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. గ్రావెల్‌తో చదును చేసి ఆపై సిమెంట్ భవనాలుగా నిర్మిస్తున్నారు. వేమగిరి నుంచి ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ, వేమగిరి నుంచి కడియం శివారు వరకు ఇదే పరిస్థితి. గ్రామాల్లో సేకరించిన వ్యర్థాలను గట్లపై వేసి నిప్పుపెట్టడంతో అటుగా వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

శాశ్వత నిర్మాణాలతో ఇక్కట్లు..

బిక్కవోలులోని నాలుగో నంబరు ఛానల్ పరిధిలో దాదాపు 2000 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ పంట కాలువ మూడు భాగాలుగా విడిపోయి వేర్వేరు ప్రాంతాలకు సాగునీరు అందిస్తుంది. ఇందులో మూడు కాలువల గట్లు ఆక్రమణకు గురయ్యాయి. 2 కి.మీ వరకు ప్రయాణించి బిక్కవోలు శివారు జి.మామిడాడ వరకు సాగు నీరందించాలి. కానీ రాజారావు పేటలో ఆక్రమణలకు గురైంది. అరుగులు, గోడలు, మరుగుదొడ్లు కట్టారు. మరి కొందరు వాడకపు నీటిని ఇందులోకి విడిచిపెడుతున్నారు. ఈ నీరంతా కలుషితమై పొలాలకు చేరుతోంది. దీనిపై జలవనరుల శాఖ డీఈఈ ఆనంద్‌కుమార్‌ను సంప్రదించగా నీటి వనరుల ఆక్రమణలపై ఓ కమిటీ వేశారని, సర్వే జరుగుతోందన్నారు. నోటీసులు ఇచ్చి తొలగిస్తామన్నారు.

కాలువలో నిర్మించిన గోడ

30 అడుగులకు కుంచించుకు పోయింది..

కోరుకొండ కృష్ణమాచారి చెరువు నుంచి జంబూపట్నం బలరామయ్య చెరువు 2.5 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. అందులో కిలోమీటరు ఆక్రమణకు గురైంది. గతంలో కాలువ 50 అడుగుల వెడల్పు ఉండగా ప్రస్తుతం 20 అడుగులకు కుచించుకు పోయింది. కృష్ణమాచారి చెరువు నిండిన తర్వాత సాగునీరు బలరామయ్య చెరువుకు వెళ్లేది. కాలువకు ఆనుకుని కొందరు పలు కట్టడాలు, దుకాణాలు ఏర్పాటు చేశారు. దీంతో నీరు ముందుకు వెళ్లక గండ్లు పడుతున్నాయి. ఏటా 250 ఎకరాల పంట ముంపునకు గురవడంతో రైతులు నష్టపోతున్నారు. కాలువను సర్వే చేస్తే ఆక్రమణలు బయటపడతాయని, అధికారులు దృష్టి సారించాలని కృష్ణమాచారి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు కాటూరి మోహనరావు కోరుతున్నారు.

కృష్ణమాచారి చెరువు నుంచి నీరు వెళ్లే కాలువ దుస్థితి

అన్నీ ఉన్నా.. పురోగతి సున్నా..

రాజానగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అకాడమీ భవన నిర్మాణానికి జిల్లాలోని రాజానగరం మండలం దివాన్‌చెరువు పశ్చిమ అభయారణ్యంలో రాష్ట్ర అటవీ పరిశోధన కేంద్రం కేంద్రం ప్రాంగణంలో 12 ఎకరాలు కేటాయించారు. ఇక్కడ సదరు భవన నిర్మాణాలకు జూన్ 26న భూమిపూజ చేశారు. రూ.30 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. ఈ మొత్తాన్ని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ నుంచి అప్పుగా తీసుకోడానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. మొదటి దశగా కొన్ని భవన నిర్మాణాలకు రూ.18 కోట్లు ముందస్తుగా సిద్ధం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. శంకుస్థాపన చేసి ఆరు నెలలు గడుస్తున్నా నిర్మాణ పనులకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

స్టేట్ ఫారెస్ట్ అకాడమీ భవన నిర్మాణాలకు వేసిన శిలాఫలకం

ముందుకు కదలని అటవీ అకాడమీ పనులు

రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు..

అటవీ అకాడమీ భవన నిర్మాణాలకు సంబంధించి అయిదుగురు సాంకేతిక, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటైంది. భవన నిర్మాణాలను ఆధునికంగా నిర్మింపజేసే వివిధ ప్రభుత్వ భవన నిర్మాణ సంస్థలను సంప్రదించారు. ఇందులో భాగంగా కేంద్ర పీడబ్ల్యూడీకి నిర్మాణ పనుల బాధ్యతలను అప్పగించే యోచనలో ఉన్నారు. నిర్మాణ బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి 18 నెలల్లో పూర్తి చేసి అప్పగించాలని నిర్ణయించారు.

వచ్చే నెలలో ప్రారంభం..

కేంద్ర పీడబ్ల్యూడీ నిర్మించేలా అటవీ శాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. రాష్ట్ర అటవీ అకాడమీ భవన నిర్మాణాలకు కేటాయించిన 12 ఎకరాలలో మొదటి దశగా ఆరు ఎకరాలలో శిక్షణ పొందే అటవీ సిబ్బంది ఉండేందుకు 60 వసతి గృహాలు, పరిపాలనా భవనం, తరగతి గదులు నిర్మిస్తారు. వచ్చే నెలలో పనులు ప్రారంభమవుతాయి. - శ్రీహరి గోపాల్, రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్

పరాజయాలు ఎదురైనా ముందుకెళ్లండి

ముఖాముఖి

నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్ సాధించా -జిల్లా సంయుక్త కలెక్టర్ మేఘా స్వరూప్

ఈనాడు, రాజమహేంద్రవరం: 'ప్రణాళికతో కృషి చేస్తే విజయాలు మన వెంట పరుగెడతాయి' అంటున్నారు జిల్లా సంయుక్త కలెక్టర్ మేఘాస్వరూప్. పరాజయాలు ఎదురైనా లోపాలను సరిదిద్దుకుని ముందుకెళ్లాలే తప్ప, గమనం మార్చితే గందరగోళం తప్పదన్నారు. ఇటీవల జిల్లా జేసీగా బదిలీపై వచ్చిన ఆయన 'ఈనాడు'తో పలు అంశాలు పంచుకున్నారు.

ఆత్మస్థైర్యంతో అడుగులు వేశా..

ఐఏఎస్‌గా ప్రజలకు సేవ చేస్తూ మంచి గుర్తింపు పొందాలనే ఆకాంక్ష ఉండేది. ప్రైవేటు రంగం ఎలా ఉంటుందో కూడా తెలుసుకోవాలనుకున్నా. వారణాసిలో ఐఐటీ అయ్యాక దిల్లీలో నాలుగేళ్ల సామ్‌సంగ్‌లో ఇంజినీరింగ్ రీసెర్చ్ విభాగంలో ఉద్యోగం చేశా. ఆ తరువాత సివిల్స్‌కు సన్నద్ధమయ్యా.

31వ ర్యాంకుతో ఐఏఎస్‌కు ఎంపిక

2017లో సివిల్స్ ప్రిలిమ్స్ నెగ్గలేకపోయా. 2018లో మెయిన్స్ దగ్గర ఆగా. కొన్ని సబ్జెక్టులకు శిక్షణ తీసుకుని, పాత పేపర్లు, ఆన్‌లైన్ పరీక్షలు, మాక్ ఇంటర్వ్యూలకు హాజరై 2019లో 98వ ర్యాంకుతో ఐపీఎస్ (మహారాష్ట్ర క్యాడర్) సాధించా. ఆ శిక్షణ పూర్తిచేస్తూనే 2020లోనూ సివిల్స్ రాయగా 31వ ర్యాంకుతో ఐఏఎస్‌కు ఎంపికయ్యాను.

కచ్చితత్వం ఉండాలి..

ప్రాథమిక దశలో ఎంచుకున్న రంగంపై పట్టు సాధించాలి. దాని పూర్వ, వర్తమాన, భవిష్యత్తుపై అంచనా వేయాలి. ఇంటర్ నుంచే ప్రయత్నిస్తే గ్రాడ్యుయేషన్ నాటికి గమనం సులభమవుతుంది. తల్లిదండ్రులు పిల్లల అభిరుచులను ప్రోత్సహించి, తగిన వనరులు సమకూర్చాలి.

ఆన్‌లైన్‌లో విస్తృత వివరాలు..

మనకు ఆసక్తి ఉన్న రంగంపై ఆన్‌లైన్‌లో విస్తృత సమాచారం లభిస్తుంది. శోధించి సొంతంగా నోట్స్ రాసుకోవాలి. ఎక్కువ పుస్తకాలు చదవాలి. సామాజిక మాధ్యమాలను మంచి కోణంలో చూస్తే చాలా తెలుసుకోవచ్చు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేక సందేహాలను నివృత్తి చేస్తోంది.

మెరుగైన సేవలందిస్తా..

అనంతపురం మున్సిపల్ కమిషనర్, మదనపల్లి సబ్ కలెక్టర్, ఇప్పుడు తూర్పుగోదావరి జేసీగా పనిచేస్తున్నా. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తాను. పథకాల అమలు, అభివృద్ధిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తాను.

ఇదీ నా చదువు

మాది నంద్యాల. పది వరకు గుత్తి కేంద్రీయ విద్యాలయంలో చదివాను. ఇంటర్ తరువాత వారణాసి (బీహెచ్‌యూ)లో ఐఐటీ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చేశాను. నాన్న చంద్రశేఖర్ పవర్‌గ్రిడ్‌లో సీనియర్ జనరల్ మేనేజర్‌గా చేశారు. అమ్మ అరుణాదేవి గృహిణి. తమ్ముడు సందీప్ ఎంబీబీఎస్. నేను మా బ్యాచ్‌కు చెందిన సహచరినే వివాహం చేసుకున్నా. మాకు ఓ పాప.

● నాకు బ్యాడ్మింటన్, రన్నింగ్ ఇష్టం కావడంతో నిత్యం సాధన చేస్తాను. వ్యాయామం, క్రీడలు మనిషి జీవితంలో భాగం కావాలి. రోజులో కనీసం అర్ధగంట నుంచి గంట కేటాయించాలి.

మాటే మంత్రం.. ఓపికే ఔషధం..!

కంటిపాపలతో కాసేపు గడపాలంటున్న నిపుణులు

● రాజమహేంద్రవరం క్వారీ మార్కెట్ ప్రాంతానికి చెందిన బాలిక(16) వారం కిందట కళాశాలకు వెళ్లొస్తానని చెప్పి ఇంటికి రాలేదు.

● రాజేంద్రనగర్‌కు చెందిన ముగ్గురు బాలికలు ఈ నెల 24వ తేదీ నుంచి కనిపించడం లేదని వారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

న్యూస్‌టుడే, కంబాలచెరువు(రాజమహేంద్రవరం)

తమకు స్వేచ్ఛ కావాలని కొందరు.. ప్రేమకు ఆకర్షితులై మరికొందరు.. తల్లిదండ్రులు తిట్టారని, చదువు ఒత్తిడి.. ఇలా పలువురు బాలబాలికలు, యువత ఇంటి నుంచి వెళ్లిపోతున్నారు. దీంతో కనిపెంచిన తల్లిదండ్రులు, కళ్లల్లో పెట్టుకుని చూసుకునే కుటుంబ సభ్యులు ఆవేదనతో పోలీసులను ఆశ్రయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 145 మంది అదృశ్యమవగా 95 శాతం మందిని వారంలోపే పోలీసులు ఇళ్లకు చేర్చారు. ప్రవర్తనలో మార్పు గమనిస్తూ వారిలో ప్రేమానురాగాలు నింపితే ఇలాంటివాటికి ఆస్కారం ఉండదని నిపుణులు చెబుతున్నారు.

ప్రేమ పేరిట వల..

ఆకతాయిల వలలో పడి కొందరు బాలికలు తల్లిదండ్రులను వదిలి వెళ్లిపోతున్నారు. మోసపోయామని తెలుసుకుని కొందరు పశ్చాత్తాపంతో తిరిగొస్తున్నారు. 12-18 ఏళ్ల పిల్లలు సులభంగా అన్నింటికీ ఆకర్షితులవుతారు. జాగ్రత్తగా సంరక్షించుకోవాలని..వారికి మంచి, చెడులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వివరించి చెబితే సన్మార్గంలో పయనిస్తారని పెద్దలు సూచిస్తున్నారు.

వాటికి దూరంగా ఉంచాలి..

ప్రస్తుతం బాలబాలికలు, యువత సామాజిక మాధ్యమాలకు అలవాటయ్యారు. వీలైనంత మేరకు వాటికి దూరంగా ఉంచాలి. ఎవరితో స్నేహం చేస్తున్నారు.. ఎలా చదువుతున్నారో గమనించాలి. వారు చదువుతున్న విద్యాసంస్థకు వెళ్లి ఆరా తీయాలి. పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం. గతంలో అమ్మమ్మ, నాన్నమ్మలు పెంపకంలో కీలకపాత్ర పోషించేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. - డి.నరసింహకిషోర్, ఎస్పీ, రాజమహేంద్రవరం

వినాలి..పరిష్కారం చూపాలి

తల్లిదండ్రులు పిల్లలు చెప్పేవి వినాలి. వారి ఇష్టాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. సమస్యలకు పరిష్కారం చూపాలి. చదువుతోపాటు ఇష్టమైన అంశాల్లో శిక్షణ ఇప్పించాలి. నిత్యం ఏదో ఒక పనిలో నిమగ్నమయ్యేలా చూడాలి. హార్మోన్ల మార్పుతో సంతోషమైనా, కోపమైనా వారికి త్వరగా వచ్చేస్తుంది. బయట వారితో అన్నీ చెబుతున్నారంటే ఇంట్లో చెప్పలేని పరిస్థితి ఉందని అర్థం. -డాక్టర్ కమలాంజలి, మానసిక వైద్య నిపుణులు, రాజమహేంద్రవరం

శుద్ధికేంద్రం పనులు కొలిక్కి

టి.నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ఆవ ప్రాంతంలో ఎస్‌టీపీ (మురుగు నీటి శుద్ధి కేంద్రం) నిర్మాణ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. దీనిపై ఇప్పటికే 'ఈనాడు' వరుస కథనాలు ప్రచురించింది. ప్రస్తుతం నాలుగు సంప్‌ల నిర్మాణం కొలిక్కి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నమామి గోదావరి ప్రాజెక్టులో భాగంగా 50 ఎంఎల్‌డీ సామర్థ్యం ఉన్న ప్లాంట్‌ను నిర్మిస్తున్నారు. గత ఏడాది నిర్మాణం చేపట్టగా 80 శాతం పనులు పూర్తి చేసినట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఇది పూర్తయితే నగరంలో మురుగు శుద్ధి చేసిన తర్వాతే నదిలో కలుపుతారు. వచ్చే మార్చికి పనులు పూర్తవుతాయని ఇంజినీర్లు తెలిపారు. నల్లాఛానల్, ఆవ ఛానల్ ద్వారా నీరు గోదావరిలో కలవకుండా నేరుగా పైపులైన్ల ద్వారా ప్లాంట్‌కు పంపేవిధంగా ఏర్పాటు చేస్తున్నారు. శుద్ధి చేసిన నీటిని వివిధ అవసరాలకు వినియోగిస్తారు.

ఈనాడు మీ తోడు

పరుగెడితే పతకమే..

నాగ శ్రీరామరాజు

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ఆయన పరుగు పెడితే చాలు పతకం వచ్చినట్టే. మారథాన్, ట్రైఅథ్లెట్ క్రీడా పోటీల్లో సత్తా చాటుతున్నారు ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామానికి చెందిన మాజీ సైనికుడు డాట్ల నాగ శ్రీరామరాజు. ఈయన 2003లో భారత సైన్యంలో చేరారు. 16 సంవత్సరాలు సర్వీసు పూర్తయిన (పదవీ విరమణ) తర్వాత యూనియన్ బ్యాంక్‌లో మాజీ సైనిక కోటాలో ఉద్యోగం సాధించారు. ఉద్యోగం చేస్తూనే ఇప్పటివరకు 64 ఈవెంట్లలో పాల్గొని 30 విజయాలను సొంతం చేసుకున్నారు. ఇందులో 15 మొదటి స్థానాలు, తొమ్మిది ద్వితీయ స్థానాలు, ఆరు సార్లు తృతీయ స్థానాలు సాధించారు. మారథాన్‌తో పాటు సైకిల్ తొక్కడం, ఈతకొట్టడం ప్రీతిపాత్రం. కాలక్రమేణా ఆయా పోటీల్లో కూడా పాల్గొని ట్రైఅథ్లెట్‌గా(ఆఫ్ ఐరన్ మ్యాన్) పేరుగాంచారు. రన్నర్, ట్రైల్ రన్నర్‌గా రూపాంతరం చెందారు. వీటితో పాటుగా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండాలంటే నేటి యువత కనీసం నిత్యం 30 నిమిషాల నుంచి గంటపాటు వ్యాయామం చేయాలన్నారు. ముఖ్యంగా నడక, పరుగు ద్వారా ఇది సాధ్యమవుతుందన్నారు.

వాజ్‌పేయీ హయాంలోనే సుపరిపాలనకు పునాదులు

ఎంపీ పురందేశ్వరి

వాజ్‌పేయీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎంపీ పురందేశ్వరి, భాజపా నాయకులు

దేవీచౌక్, న్యూస్‌టుడే: అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడే దేశంలో సుపరిపాలనకు పునాది వేశారని రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి అన్నారు. వాజ్‌పేయీ జయంతిని భాజపా సుపరిపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం స్థానిక గోరక్షణపేట సెంటర్‌లోని ఆయన విగ్రహానికి ఎంపీ, భాజపా నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. పురందేశ్వరి మాట్లాడుతూ స్వర్ణచతుర్భుజి జాతీయ రహదారుల నిర్మాణం, సర్వశిక్ష అభియాన్ ప్రారంభం, పోఖ్రాన్ అణుపరీక్షలు వాజ్‌పేయీ హయాంలోనే జరిగాయన్నారు. తెదేపా సీనియర్ నాయకుడు గన్ని కృష్ణ వాజ్‌పేయీ విగ్రహానికి నివాళులర్పించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, నాయకులు బొమ్ముల దత్తు, కె.హారిక, అడబాల రామకృష్ణారావు, కాలెపు సాయిరాం, ఎనుముల రంగబాబు, పరిమి రాధాకృష్ణ, రజని, వీరా వీరాంజనేయులు, రవిశంకర్, బండి ప్రసాద్, తగరం సురేష్, రోహిణి, భవానీ పాల్గొన్నారు.

వసతి గృహాలకు స్వచ్ఛ సేవకులు

పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వసతి కల్పించడంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల పాత్ర కీలకం. కారణాలేమైనా వీటిలో శుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ ప్రహసనంగా మారుతోంది. ఏళ్ల తరబడి ఉన్న ఈ ఇబ్బందిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. తాజాగా అన్ని వసతి గృహాల్లో సమగ్ర పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు పొరుగు సేవల నుంచి సిబ్బందిని నియమించేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ● తూర్పు గోదావరి జిల్లాలో 37 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఉండగా ప్రస్తుతం 32 మాత్రమే పని చేస్తున్నాయి. ప్రతి వసతి గృహానికి ఒక్కరు చొప్పున 32 మంది పారిశుద్ధ్య పనులు చేసే సిబ్బంది రానున్నారు. **వెతలు తీరేలా..:** ప్రభుత్వ తాజా నిర్ణయంతో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల శుభ్రత పనులు చేసేందుకు సిబ్బంది రావడంతో ఇబ్బంది తప్పనుంది. త్వరలోనే ప్రతి వసతి గృహానికి శుభ్రత పనులు చేసే వారు రానున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మహ్మద్ గయాజుద్దీన్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఈ పోస్టులు భర్తీ అయితే వసతి గృహాల్లో స్వచ్ఛ సంకల్పం ఆశయం నెరవేరుతుందన్నారు. - న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, చాగల్లు

DNL Sri Dhanalakshmi Jewellery

We're HIRING

SRI DHANALAKSHMI JEWELLERY Leader in TUNI Region Lookiing for Talented & Dynamic Youngsters. Please attend for Walk-In-Interview with Original Certificates and resume on 28-12-2025 10 AM to 4 PM

BRANCH MANAGER (M)
Min. 10 yrs Experience in Jewellery
ASSISTANT MANAGERS (M/F)
Min. 5 yrs Experience in Jewellery
SALES EXECUTIVES (M)
Min. 3 yrs Experience in Jewellery
RECEPTIONISTS (F)

SRI DHANALAKSHMI JEWELLERY
Main Road, Tuni - Kakinada District,
Cont: 99494 19777
Mail ID: dnl916.vc@gmail.com

వాడపల్లి.. వెతలు తీరాలి

వెంకన్న దేవస్థానం అభివృద్ధి పనుల్లో జాప్యం

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులకు ఆన్‌లైన్‌లో పరోక్షంగా.. ఆఫ్‌లైన్ ద్వారా ప్రత్యక్షంగా సేవలందుతున్నాయి. ఏడాదికి 30 లక్షల మంది దర్శనానికి వస్తుండగా వార్షిక ఆదాయం రూ.50 కోట్లకు చేరింది. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత సదుపాయం కల్పించడంతో రద్దీ ఇంకా పెరిగింది. అయితే పలు వసతులు పూర్తికాక ఇబ్బందులు తప్పడంలేదు.

కార్యరూపం దాల్చని వసతి గదులు

నిత్యం దేవస్థానానికి వచ్చే భక్తులు కొద్ది సమయం విశ్రాంతి తీసుకునేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆయా భవనాలు రూ.45 కోట్లతో నిర్మించాలని యోచిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న అన్నదాన భవనం పక్కన నిర్మాణాలకు స్థలం చదును చేసి ఊరుకున్నారు. నేటికీ కార్యరూపం దాల్చకపోవడంతో భక్తులు వ్యయ ప్రయాసలతో ప్రైవేటు విశ్రాంత భవనాలను ఆశ్రయిస్తున్నారు. రూ.38 లక్షలతో స్వామివారి రథం షెడ్ నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభించారు.

ముందుకు సాగక ఇక్కట్లు

తిరుమల తరహాలో ఒకేసారి 3 వేల మంది అన్నప్రసాదం స్వీకరించేందుకు వీలుగా రూ.7 కోట్లతో చేపట్టిన వకుళమాత నిత్యాన్నదాన భవనం పనులు నత్తనడకన సాగుతున్నాయి. శనివారం నాడు 15 వేల మంది వరకు అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ భవనం నిర్మాణం పూర్తయితే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. రూ.2.80 కోట్లతో చేపట్టిన కోనేరు నిర్మాణ పనులు నెలలు గడుస్తున్నా ముందుకు సాగడం లేదు.

వకుళమాత నిత్యాన్నదాన భవనం లోపల అసంపూర్తిగా..

దశల వారీగా చేస్తున్నాం

అభివృద్ధి పనులు దశలవారీగా పూర్తి చేస్తున్నాం. ప్రస్తుతం దర్శనాల పరంగా భక్తులకు ఇబ్బంది లేదు. ద్వారాలు వెడల్పు చేయడంతో దర్శనాలు సునాయాసమవుతున్నాయి. వసతి గదులు, డార్మిటరీ నిర్మాణ పనులు కూడా త్వరలో చేపట్టి పూర్తిచేస్తాం. ఇందుకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సహకరిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందు లేకుండా చర్యలు తీసుకుంటాం. -నల్లం సూర్యచక్రధరరావు, ఈవో, వాడపల్లి దేవస్థానం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

శోభాయమానం.. క్రిస్మస్ పర్వదినం

ఉండ్రాజవరంలో కొవ్వొత్తులతో ప్రదర్శన

రాజమహేంద్రవరం జాంపేట సెయింట్ పాల్ చర్చిలో కేకు కోస్తున్న రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

కాంతులీనుతున్న ఆల్కట్ గార్డెన్స్ వద్ద లూథరన్ చర్చి

పశువుల పాకలో పుట్టి.. గొర్రెల కాపరిగా పెరిగి.. ప్రేమ, కరుణను విశ్వవ్యాప్తం చేసిన యేసు త్యాగాలను అంతా స్మరించుకున్నారు. క్రిస్మస్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా గురువారం ఉదయం నుంచి సందడి వాతావరణం నెలకొంది. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంఘకాపరులు క్రీస్తు సందేశం వినిపించారు. ప్రత్యేక వేషధారణల్లో చిన్నారులు, నృత్యాలు, గీతాలతో యువత ఆకట్టుకున్నారు. ప్రభువు జనన వృత్తాంతాల నమూనాలు పలు చోట్ల ఆకర్షించాయి. చర్చిలు, నివాస గృహాలు విద్యుత్తు కాంతులీనాయి. - న్యూస్‌టుడే బృందం

కొవ్వూరులోని సెయింట్ పాల్స్ లూథరన్ చర్చిలో ప్రార్థనలు

సగరులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

ప్రమాణస్వీకారం చేసిన సంఘ జిల్లా కార్యవర్గ సభ్యులు

కాకినాడ నగరం: రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన సగరులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని సగర సాధికారిత సమితి రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్ కోరారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సగర సంఘ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం స్థానిక సూర్యకళా మందిర్‌లో జరిగింది. వీరశ్రీనివాస్‌తో పాటు రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్లు ములికి సూరిబాబు, గజ్జల గణేష్, ముగిలి అప్పారావు, గుర్రం నూకరాజు తదితరులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సగరులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని, స్థానిక ఎన్నికల్లోనూ టిక్కెట్లు కేటాయించాలని కోరారు. బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి చేర్చాలని కోరారు. ఈ సందర్భంగా సంఘ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా గుర్రం మహాలక్ష్మి (బాబు), గౌరవాధ్యక్షునిగా ములికి సత్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నక్కా కిషోర్, ప్రధాన కార్యదర్శిగా కర్నాట అప్పలస్వామి, ఉప ప్రధాన కార్యదర్శిగా నక్కా వీరవెంకట్రావు, కోశాధికారిగా తంగెళ్ల అప్పారావుతో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోండి: ఎంపీ

విజేతలతో ఎంపీ పురందేశ్వరి, కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు, రుడా ఛైర్మన్ వెంకటరమణ, ఆర్డీవో కృష్ణనాయక్ తదితరులు

దేవీచౌక్, న్యూస్‌టుడే: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో సంసద్ ఖేల్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పురందేశ్వరి మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందన్నారు. యువశక్తిని సరైన మార్గంలో నడిపిస్తే దేశం మరింత పురోగతి సాధిస్తుందన్నారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ మాట్లాడుతూ భవిష్యత్తులో క్రీడాపోటీలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించాలని కోరారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలో క్రీడా మహోత్సవ్‌ను నిర్వహించిన ఎంపీ పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ తరహా క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. సభకు అధ్యక్షత వహించిన ఆర్డీవో కృష్ణనాయక్ ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి శేషగిరిరావు, క్రీడల నిర్వహణ ప్రతినిధి హసీనా షేక్, డీఈఓ కె. వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

అక్కడ నేర్చుకుని.. ఇక్కడ నేర్పుతూ..

- వ్యవసాయ, ఉద్యాన సాగు పరిశీలనలో విద్యార్థులు

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, చాగల్లు

మూడేళ్లపాటు తరగతి గదిలో నేర్చుకున్న సిద్ధాంతాలు ఆచరణాత్మక అమలు గురించి తెలుసుకుని.. అన్నదాతలతో మమేకమై తెలిసినవి చెబుతూ.. తెలియనివి నేర్చుకుంటూ పొలం బాట పట్టారు శ్రీకాకుళంలోని నైరా వ్యవసాయ, తాడేపల్లిగూడెం వెంకట్రామన్నగూడెం ఉద్యాన కళాశాలల్లో చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులు. క్షేత్రస్థాయి సాగును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పంటలు, తోటల నిర్వహణ, పంటల సాగు విధానాలు, నర్సరీలు, ప్రదర్శన క్షేత్రాల ఏర్పాటు, ఆధునిక సాంకేతికతలను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు. ఏరువాక కేంద్రం రాజమహేంద్రవరం ప్రధాన శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో వివిధ పంటల దశలు, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం తదితర అంశాలపై అవగాహన పెంచుకుంటున్నారు. సేంద్రియ సాగుపై అవగాహన కల్పిస్తూ ఇప్పటికే పాటిస్తున్న వారి నుంచి నూతన పద్ధతులను తెలుసుకుంటున్నారు. భవిష్యత్తులో వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో రాణిస్తామని ధీమాగా చెబుతున్నారు.

6 గ్రామాలు.. 36 మంది ..: కొవ్వూరు నియోజకవర్గంలోని పశివేదల, వేములూరు, మలకపల్లి, నెలటూరు, కలవలపల్లి, తోగుమ్మి గ్రామాలకు 36 మంది శిక్షణ కోసం వచ్చారు. గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం (రావెప్)లో భాగంగా ఈ ఏడాది సెప్టెంబరు 18న వచ్చిన వారంతా వ్యవసాయం, అనుబంధ రంగాల్లో గ్రామీణ భాగస్వామ్యం విశ్లేషణ చేస్తున్నారు.

సాగు క్షేత్రం ప్రదర్శనలో వ్యవసాయ విద్యార్థినులు

రైతులూ శాస్త్రవేత్తలే..

నెలటూరులో రైతులను చూస్తే శాస్త్రవేత్తల్లా కనిపిస్తున్నారు. వాడాల్సిన, వాడకూడని మందులు, సాగు రీతులపై క్షుణ్ణంగా చెబుతున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ఆసక్తి చూపుతున్నారు. - గాడి లక్ష్మీశ్రావణ దివ్య

కొత్త విషయాలు నేర్చుకున్నాం..

పురుగు మందులు పిచికారీ చేసే కంటే సేంద్రియ సాగు విధానంతో ఆశాజనకమైన ఉత్పత్తులు వస్తాయి. రైతులతో కలిసి జీవామృతం, కషాయాల తయారీ, డ్రోన్ సహకారంతో పిచికారీ పద్ధతుల్లో భాగస్వాములం అయ్యాం. ప్రదర్శన క్షేత్రాలు, రైతు సమావేశాలు పెట్టాం. - కె.భాగ్యశ్రీ, షేక్‌జాన్‌బీ

అంతర పంటల సాగుతో..

అంతర పంటల సాగుతో రైతు ఆదాయం మెరుగవుతుంది. పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా వ్యవసాయ వ్యర్థాలను పునరుత్పాదన చేయాలి. సరైన యాజమాన్య పద్ధతులను అనుసరిస్తూ సాగు చేపట్టేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. - కె.జయశ్రీ, కె.దివ్యకీర్తన

రైతులతో పనిచేయడం ఆనందం..

రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పని చేయడం ఆనందంగా ఉంది. వ్యవసాయాధికారి, శాస్త్రవేత్త కావాలన్న కోరిక నెరవేర్చుకోవడంలో వ్యవసాయ అనుభవ కార్యక్రమం తోడ్పడుతుంది. సమూహ చర్చ ద్వారా రైతుల అభిప్రాయాలు, సూచనలు, పద్ధతులను తెలుసుకుంటున్నాం. - ఎస్.రామలక్ష్మి

లక్కీ సిగ్నేచర్‌తో మహిళల అందం ద్విగుణీకృతం

- కాకినాడలో మాల్‌ను ప్రారంభించిన నటి మీనాక్షిచౌదరి

గాంధీనగర్, న్యూస్‌టుడే: మహిళల అందాన్ని మరింత ద్విగుణీకృతం చేసేలా లక్కీ సిగ్నేచర్ మాల్‌లోని వస్త్రాలు ఉన్నాయని సినీ నటి మీనాక్షి చౌదరి అన్నారు. కాకినాడ మెయిన్‌రోడ్డులో అపోలో ఆసుపత్రి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ ఫస్ట్ సిగ్నేచర్ మాల్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం షోరూంలోని వివిధ అంతస్తుల్లో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పట్టు, ఫ్యాన్సీ చీరలు, లెహంగాలు, గాగ్రా తదితర వస్త్ర సముదాయాలను పరిశీలించారు. లక్కీ షాపింగ్ మాల్స్ అధినేతలు శ్రీను రత్తయ్య, స్వామి, యువ వ్యాపారవేత్తలు శ్రీనివాసు, మణికంఠ మాట్లాడుతూ కాకినాడ పరిసర ప్రాంతాల మహిళలకు ప్రత్యేకంగా తమ షోరూంలో అత్యాధునిక మోడల్ వస్త్రాలను, అతి తక్కువ ధరలకే అందిస్తామన్నారు. యువతుల మనసును దోచే లెహెంగాలు, గాగ్రాస్ వంటివి అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం మీనాక్షి చౌదరి చేతుల మీదుగా పోటీలో విజేతలుగా నిలిచిన మహిళలకు చీరలను అందజేశారు. ఎమ్మెల్యేలు చినరాజప్ప, కొండబాబు, నానాజీ, ఎమ్మెల్సీ రాజశేఖరం వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

షాపింగ్‌మాల్‌ను రిబ్బను కత్తిరించి ప్రారంభిస్తున్న సినీ నటి మీనాక్షి చౌదరి, మాల్ నిర్వాహకులు శ్రీనివాస్, మణికంఠ తదితరులు

చిన్నాయిపాలెం కుర్రోడి ప్రతిభ

- వికసిత్ భారత్ యంగ్ లీడర్ సంవాదంలో స్థానం
- ప్రధాని మోదీతో ఆలోచనలు పంచుకునే అవకాశం

కోటనందూరు, న్యూస్‌టుడే: దేశ రాజధాని న్యూదిల్లీలోని భారత్ మండపంలో జనవరి 10 నుంచి 12 వరకూ జాతీయ యువజనోత్సవం జరగనుంది. శాస్త్రీయ పరిశోధన, స్మార్ట్, సుస్థిర సాగు పద్ధతులను ఏకీకృతం చేయడం ద్వారా సహజ వనరులను పరిరక్షిస్తూ ఉత్పాదకతను మెరుగుపరిచే అంశాలపై చర్చించనున్నారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వీబీవైఎల్‌డీ) పేరిట యువభారత్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలకు కేఈచిన్నాయిపాలేనికి చెందిన కొరుప్రోలు శివ మణికంఠ ఎంపికయ్యారు. ఇందులో ప్రధాని నరేంద్ర మోదీతో ఆలోచనలను పంచుకునే అరుదైన అవకాశం దక్కింది.

ఎంపిక ప్రక్రియ జరిగిందిలా..

శివ విజయనగరం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్రంలో ఆనర్స్ డిగ్రీ మూడో ఏడాది చదువుతున్నాడు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖకు చెందిన మేరా యువ భారత్ ఆధ్వర్యంలో దేశాభివృద్ధి, పురోగతికి అనుసరించాల్సిన వ్యూహాలపై మోదీతో వీబీవైఎల్‌డీ 2026లో చర్చించనున్నారు. ఈ పోటీలో పాల్గొనేందుకు తొలిత ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి... ఆపై నాలుగు స్థాయిలు దాటి హస్తినకు చేరాడు. 20 మార్కులకు జరిగిన క్విజ్ పోటీల్లో 19 మార్కులు సాధించి తర్వాత దశకు చేరుకున్నాడు. 'ఆధునిక పద్ధతుల ద్వారా సాగు రంగంలో తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం' అనే అంశంపై వ్యాసరచనలో ప్రతిభ చూపి 50 మంది నుంచి రాష్ట్ర స్థాయి ప్రెజెంటేషన్‌కు ఎంపికయ్యారు. ఈనెల 14న గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఈ పోటీకి అర్హత సాధించిన ఎనిమిది మందిలో ఒక్కరుగా నిలిచాడు. చివరిగా ముఖాముఖి ఎదుర్కొని పోటీకి అర్హత సాధించాడు.

శివ మణికంఠ

కేశఖండనశాల ఉద్యోగి సస్పెన్షన్

అన్నవరం: అన్నవరం దేవస్థానం కేశఖండన శాల సిబ్బందిలో ఒకరిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో త్రినాధరావు ఆదేశాలిచ్చారు. ఈనెల 3న చిన్నారికి తలనీలాలు సమర్పించే సమయంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఆ చిన్నారి చెవి తెగి గాయమైంది. చిన్నారి తల్లి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆవేదనను వెల్లడించారు. ఈ విషయం సామాజిక మాధ్యమాల ద్వారా దేవాదాయశాఖ మంత్రి దృష్టికి వెళ్లింది. ఆయన ఆదేశాలతో సీసీ ఫుటేజీ పరిశీలించారు. దీంతో బాధ్యుడు టి. శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలిచ్చారు.

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

ఉత్సాహంగా వైద్యులు, క్రికెట్ ఫ్యాన్స్ మ్యాచ్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ, ఆర్ఎంసీ క్రీడా మైదానంలో గురువారం డాక్టర్స్ క్రికెట్ ప్లేయర్స్, కాకినాడ క్రికెట్ ఫ్యాన్స్ జట్ల మధ్య మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. న్యాయవాది పి. రామచంద్రరాజు, గాంధీనగర్ క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో ఎంఎస్ఆర్ మూర్తి, డా. వి. సీతారామరాజు, పీఎస్ రాజు జ్ఞాపకార్థం దీనిని ఏర్పాటుచేశారు. కాకినాడ సీ పోర్ట్సు లిమిటెడ్ సీఈవో ఎం. మురళీధర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు తలాటం హరీష్, కార్యదర్శి నక్కా వెంకటేష్, కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చక్కపల్లి వీరభద్రరావు(చంటి) హాజరై మ్యాచ్ ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన క్రికెట్ ఫ్యాన్స్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 89 పరుగులు చేయగా, డాక్టర్స్ క్రికెట్ జట్టు లక్ష్యాన్ని ఛేదించి విజేతగా నిలిచింది. అనంతరం హెల్త్ యూనివర్సిటీ మాజీ వీసీ డా. ఐవీ రావు తదితర విజేతలకు, రన్నర్స్ జట్టుకు ట్రోఫీలను అందజేశారు. డాక్టర్స్ జట్టులో డాక్టర్‌ఐవీ రావు, డా. గిరి, రవి, కేశవరాజు, బి. శ్రీధర్, బీహెచ్ వీర్రాజు, ముత్తా నవీన్, కల్యాణ్ చక్రవర్తి, ఎస్ఎస్ మూర్తి, వై. కమలేంద్రనాథ్, డా. శేషగిరి రావు, అశోక్‌కుమార్, రాఘవ రాజు ఉన్నారు. కాకినాడ క్రికెట్ ఫ్యాన్స్ జట్టుకు కేవీవీ సత్యనారాయణ రాజు (చైతన్యరాజు), డి. ప్రసాద్‌వర్మ, ఫణి పేర్రాజు, కె. సుబ్బరాజు, టీవీఎస్ రాజు, డి. శ్రీహరిరాజు, కె. సురేష్, యు. శ్రీనివాసరాజు, ఎ. శివాజీ, పి. కృష్ణంరాజు, ఎంవీవీఎస్ఎన్ రాజు, కె. రాజు, ఎంవీఎస్ శ్రీనివాసవర్మ తదితరులు ప్రాతినిధ్యం వహించారు.

డా॥ ఐ.వి.రావును సన్మానిస్తున్న చైతన్యరాజు, హరీష్ తదితరులు

ఆస్తులు కొంటున్నారా... జాగ్రత్త సుమీ!

- హక్కుదారు నిర్ధారణలో జాగ్రత్తలు తప్పనిసరి

న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

మీ కోసం

ఇంటి స్థలం, వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు చేయాలంటే రిజిస్ట్రేషన్ ముఖ్యం. హక్కుదారు ఎవరు? నిబంధనల ప్రకారం వివరాలు ఉన్నాయా.. లేవా అన్న వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. లేదంటే తర్వాత పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. కొనుగోళ్ల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణుల సూచనలివి.

▲ గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో లే అవుట్లలో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసేటప్పుడు ఆయా స్థలాలను వ్యవసాయ భూమి నుంచి వ్యవసాయేతరగా మార్చారా లేదా అన్నది తెలుసుకోవాలి. వెంచర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయో లేదో చూడాలి. ఆయా భూములు అక్కడ కార్యాలయాల రిజిస్టర్‌లో నమోదు కావడం ముఖ్యం. మదింపు రిజిస్టర్‌లో సంబంధిత అంశాలు పరిశీలించాలి.

▲ ఏదైనా ఆస్తి కొనుగోలు సమయంలో హక్కుదారు, ఏమైనా బకాయిలు ఉన్నాయా.. అన్న విషయం నిర్ధరించుకోవాలి.

▲ మీ భూమి వెబ్‌సైట్ ద్వారా భూ యాజమాన్య హక్కు పత్రం అడంగల్, 1బీ తనిఖీ చేసి అమ్మకందారు పేరిట ఆస్తి ఉందా.. లేదా అన్నది సరిచూసుకోవాలి.

▲ దస్తావేజు ప్రతులు, ఈసీ ద్వారా ఆస్తిపై హక్కు ఎవరిది. వారికి ఎలా సంక్రమించిదన్న విషయాలు తెలుసుకునే వీలుంది.

▲ పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా ఆస్తి పొందిన వ్యక్తి అమ్మకం చేస్తున్నప్పుడు హక్కులు ఉన్నాయా లేవా అన్నది చూడాలి.

▲ వివాదాలు, ఇతరులకు హక్కులు లేవన్న విషయం క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకున్నాకే ముందడుగు వేయాలి.

▲ క్రయ దస్తావేజు రాసుకునే సమయానికి సదరు ఆస్తికి సంబంధించి ఆస్తి, నీటి పన్నులు, విద్యుత్తు బిల్లుల బకాయిలు లేకుండా చూసుకోవాలి.

అదనపు ఎస్పీ (అడ్మిన్) బదిలీ

కంబాలచెరువు: జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్)గా విధులు నిర్వహిస్తున్న ఎన్‌బీఎం మురళీకృష్ణను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు ఇచ్చింది. ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ పోలీసు కమీషనరేట్‌లో అదనపు డీసీపీ(శాంతిభద్రతలు-1)గా నియమించింది.

ఏకాదశ రుద్రుల తీర్థం విజయవంతం చేద్దాం

అంబాజీపేట: అంబాజీపేట మండలం మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో జనవరి 16న నిర్వహించే ప్రభల ఉత్సవాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేద్దామని వక్కలంకకు చెందిన వాసుదేవానందభారతిస్వామిజీ పిలుపునిచ్చారు. సంక్రాంతి, కనుమ రోజున ఈ ప్రభల ఉత్సవాన్ని మునుపటి కంటే ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. గంగలకుర్రుఅగ్రహారంలోని ఉమాపార్వతీ వీరేశ్వర, భూదేవి, శ్రీదేవి సమేత కేశవస్వామివార్ల ఆలయ ప్రాంగణంలో మూడు మండలాలకు చెందిన 11 గ్రామాల ప్రభల తీర్థం కమిటీల సమావేశం ఉప సర్పంచి బంధన రాంబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. వాసుదేవానందభారతిస్వామిజీతో పాటు పలువురు వక్తలు మాట్లాడారు. కోనసీమలో 450 ఏళ్ల చరిత్ర కలిగిన జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ఈ ఏడాది రాష్ట్ర పండగగా గుర్తించేందుకు కూటమి సర్కారు చర్యలు తీసుకోవటం అభినందనీయమన్నారు. మాజీ ఎంపీపీ, ఉత్సవ కమిటీ సభ్యుడు దాసరి వీరవెంకటసత్యనారాయణ మాట్లాడుతూ జగ్గన్నతోట ప్రభల ఉత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సొంతంగా భూమిని కొనుగోలు చేయాలన్నారు. లక్షలాది మంది భక్తులు ప్రభల ఉత్సవానికి వస్తున్న తరుణంలో ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేసే విధంగా కలెక్టర్, ఎస్పీలకు వినతిపత్రాలు అందజేయాలని సమావేశం తీర్మానం చేసింది.

పొగమంచులో స్తంభాన్ని ఢీకొని యువకుడి దుర్మరణం

సతీష్ (పాతచిత్రం)

జగ్గంపేట గ్రామీణం: దట్టమైన పొగమంచు ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. చేతికందొచ్చిన కుమారుడు ఇక లేడని తెలిసి ఆ తల్లి దండ్రులు బోరుమంటున్నారు. పోలీసులు తెలిపిన వివరాలివీ.. జగ్గంపేట మండలం రాజపూడికి చెందిన కర్నాటి పెద దుర్గయ్య, లోవమ్మలకు ఇద్దరు కుమారులు. రోజుకూలీలుగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పెద్ద కుమారుడు కర్నాటి సతీష్ (26) కూలిపనులు చేస్తూ తల్లిదండ్రుల కష్టాల్లో తోడుగా నిలుస్తున్నాడు. ఉపాధి కోసం వేరే ప్రాంతానికి వెళ్లిన సతీష్ గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై స్వగ్రామం రాజపూడి వెళుతుండగా దట్టమైన పొగమంచు కారణంగా రోడ్డు కనిపించక విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని రోడ్డుపక్కనే పడిపోయాడు. అటుగా వస్తున్న వ్యక్తి గమనించి సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా తీవ్ర గాయాలతో కొనఊపిరితో ఉన్నాడు. స్థానిక సీహెచ్‌సీకి, అక్కడ నుంచి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. సోదరుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు.

ఉద్యోగుల అంతర్గత బదిలీలకు చర్యలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో పలు విభాగాల్లో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిని అంతర్గత బదిలీలు చేయడానికి చర్యలు చేపట్టారు. ఒకే విభాగంలో ఏడాదికి పైగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల జాబితాను గురువారం సిద్ధం చేశారు. ఇలా 50 మంది వరకు ఉన్నారని సమాచారం. ఆయా అధికారులు, సిబ్బందిని రొటేషన్ పద్ధతిలో విభాగాలు మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు, మూడు రోజుల్లో బదిలీలు జరగవచ్చు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం బ్యాంకుల్లో, ముత్తూట్, మనప్పురం ఏ ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీవడ్డీకి పర్సనల్‌లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ 7386201191

JOBS

అమృత సెక్యూరిటీ సర్వీస్, రాజమండ్రి పరిసరాల్లో సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 hrs: 12000, 12hrs: 15000 సూపర్‌వైజర్స్, అకౌంటెంట్ కావలెను. 6301630433

EENADU for Advertisement Contact: 8008597607

EENADU e Classifieds

రాజమండ్రి తమిళనాడు కాంచీపురం పట్టు కేంద్రంలో ఉద్యోగ అవకాశం. మహిళలకు మాత్రమే. జీ: 8 to 10 వేలు, అర్హత: ఇంటర్, ఏదైనా డిగ్రీ. ✆ 9361398511.

రాజమండ్రి మా ఆఫీస్ నందు పనిచేయుటకు అకౌంటెంట్ కమ్ మార్కెటింగ్ సూపర్‌వైజర్ కావలెను. ✆ 99488 65936, 94947 11544.

WANTED
Godavari Renewable Green Energy ఉమ్మడి East Godavari జిల్లా నందు పనిచేయుటకు Sales Executives, Technicians కావలెను. ఆసక్తి ఉన్నవారు K.Sai Ramya 73309 41619 నెంబరుకి కాల్ చేయవచ్చును. Mail: kadalikonda62@gmail.com కి వారి అనుభవంతో కూడిన Resumeని పెట్టగలరు. జీతము 20,000/- రూ॥లు మరియు Incentives ఇవ్వబడును. ఇది వారి Interview నందు వారి ఆసక్తి, పనితనముపై ఆధారపడి నిర్ణయించడము జరుగును.
Interview Dt: 28-12-2025.
K.Sai Ramya
D.No.59-8-6A, P&T Colony, Behind Raja Theatre, Rajahmundry
Cell: 73309 41619, 96187 54588

మా ఆఫీస్‌నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌చార్జెస్, క్యాషియర్స్, Male, Female కావలెను. ✆ 96423 75791

రాజమండ్రిలో మా ఆఫీస్‌నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (F) & టెలికాలింగ్ (M&F) మరియు ఆఫీస్ అసిస్టెంట్స్ (M) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. పాతసోమాలమ్మ గుడి రోడ్డు, దివ్య హాస్పిటల్ దగ్గర. ✆ 8500644978, 9346145948.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-65 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించదమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బాలికపై వ్యాపారి అత్యాచారం

విశాఖపట్నం (పెదవాల్తేరు), న్యూస్‌టుడే: తొమ్మిదో తరగతి బాలికపై ఓ వ్యాపారి అత్యాచారం చేసిన ఘటన విశాఖపట్నంలో చోటుచేసుకుంది. ఈ మేరకు మూడోపట్టణ పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి నిందితుడ్ని అరెస్టు చేశారు. సి.ఐ పైడయ్య తెలిపిన వివరాలిలా.. రాజమహేంద్రవరంలో నివాసముంటున్న వ్యాపారి దార వెంగళనాయుడు (57) అదే ప్రాంతానికి చెందిన 9వ తరగతి చదువుతున్న బాలికను బుధవారం విశాఖకు తీసుకొచ్చాడు. బీచ్‌రోడ్డులోని ఓ హోటల్‌లో గది అద్దెకు తీసుకున్నాడు. అక్కడ బాలికపై అత్యాచారం చేశాడు. దీనిపై సమాచారం అందుకున్న మూడో పట్టణ పోలీసులు దాడులు చేసి నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా బాలిక బంధువుతో వెంగళనాయుడుకు వివాహేతర సంబంధం ఉంది. దీంతో అతను దఫదఫాలుగా సుమారు రూ. 2.40 కోట్లు ఆమెకు అప్పుగా ఇచ్చాడు. వాటిని తిరిగి ఇవ్వకపోవడంతో ఆమె బంధువైన బాలికపై కన్నేశాడు. ఈ క్రమంలో బాలికతో పాటు ఆమెను రాజమహేంద్రవరం నుంచి విశాఖకు తీసుకొచ్చాడు. హోటల్‌లో బాలికను వెంగళనాయుడు వద్ద విడిచిపెట్టి ఆమె బయటకు వెళ్లగా అత్యాచారానికి పాల్పడ్డాడు. వెంగళనాయుడు కూడా తనకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడంటూ ఫిర్యాదు చేయడంతో ఇరు వర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

బ్యాంకు ఖాతా నుంచి రూ.1.30 లక్షలు మాయం

నిడదవోలు, న్యూస్‌టుడే: మండలంలోని కాటకోటేశ్వరానికి చెందిన కొత్తలంక మణికంఠ బ్యాంకు ఖాతాను హ్యాక్ చేసి నగదు అపహరించారు. మణికంఠ గ్రామంలోని శివాలయంలో అర్చకుడు. అతనికి నిడదవోలు ఎస్‌బీఐ ప్రధాన శాఖలో ఖాతా ఉంది. ఈనెల 23న ఇతని ఖాతాను హ్యాక్ చేశారు. ఫైజన్ అనే వ్యక్తికి రూ. 81వేలు, రాహుల్ అనే వ్యక్తికి రూ. 49,999 మణికంఠ ఖాతా నుంచి డెబిట్ అయ్యినట్లుగా మొత్తం రూ. 1,30,999 చూపిస్తుంది. దీంతో మణికంఠ బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా అతని ఖాతా నుంచి నగదు డెబిట్ అయ్యినట్లుగా గుర్తించారు. దీనిపై అతను గురువారం సైబర్ పోలీసులకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసి, సమిశ్రగూడెం పోలీసులకు కూడా ఫిర్యాదు చేశాడు.

బాలికల అదృశ్యంపై కలకలం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఒకే వీధికి చెందిన ముగ్గురు బాలికలు అదృశ్యమైన ఘటన రాజమహేంద్రవరంలోని ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. నగరంలోని రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలు స్నేహితులు. ఈ నెల 24న సాయంత్రం నుంచి వారు కనిపించడం లేదు. తల్లిదండ్రులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరిలో ఇద్దరు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా ఒకరు పదో తరగతి పూర్తయాక ఇంట్లోనే ఉంటున్నారు. ముగ్గురు కలిసి ఎక్కడికెళ్లారో.. ఎందుకు వెళ్లారో తెలియని పరిస్థితి. పోలీసులు బృందాలుగా ఏర్పడి వారి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

(c) eenadu

రాజమహేంద్రవరం

ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా సత్తిరాజు

రాజానగరం: రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయు) రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎల్.సత్తిరాజు ఎంపికయ్యారని సంఘ నాయకులు ఎస్‌జే.త్రినాథ్‌బాబు తెలిపారు. గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సత్తిరాజు గతంలో రాజానగరం మండల శాఖ అధ్యక్షుడిగా, జిల్లా కౌన్సిలర్‌గా వ్యవహరించారు. ఉపాధ్యాయ పోరాటాల్లో ముందుంటే వారు. ఆయన ఎంపికపై సంఘ నాయకులు బవడి ధర్మరాజు, సుబ్రహ్మణ్యం, వీరబాబు హర్షం వ్యక్తం చేశారు.

పుణ్యక్షేత్రంలో ఉచిత వైద్య శిబిరం

రాజానగరం: భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి సందర్భంగా మండలంలోని పుణ్యక్షేత్రంలో గురువారం భాజపా జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు పేపకాయల కాశీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. భాజపా సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి ప్రారంభించారు. సుమారు 230 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో భాజపా నాయకులు ఏపీఆర్ చౌదరి, కూటమి నాయకులు మద్దిరెడ్డి చినవెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు మద్దిరెడ్డి బాబులు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
83282 39927, 80089 02897
95735 25987, 83416 88010

సమస్య: స్థానిక వెంకటేశ్వనగర్ చెరుకూరి గార్డెన్ ఎదుటి వీధిలో రెండు నెలలుగా వీధిదీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రివేళలో అంధకారంగా ఉంటుంది.
– రామకృష్ణ, స్థానికుడు

సమస్య: స్థానిక పీఅండ్‌టీ కాలనీ సాయి బాలజీ పాఠశాల ఎదుట రోడ్డులో వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు.
– సాయి, స్థానికుడు

సమాధానం: సిబ్బందిని పంపించి వీధిదీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – విమల, ఎలక్ట్రికల్ ఏఈ, ఆర్ఎంసీ

సమస్య: నగరంలోని స్థానిక జాంపేటలోని గాంధీబొమ్మ సెంటర్ దగ్గరలోని ఆశపు వీధిలో విద్యుత్తు తీగలు కిందకి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి.
– రాజు, స్థానికుడు

సమాధానం: సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం- రమేష్, ఏఈ

సమస్య: రాజమహేంద్రవరం నగరంలోని దానవాయిపేటలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. - రాంబాబు

సమాధానం : సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
–మున్సిపల్ అధికారి
–న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

స్పందనకు వందనం

నగరంలోని లాలాచెరువు రోడ్డులో నారాయణపురం ఆర్టీవో కార్యాలయం సమీపంలోని విద్యుత్తు స్తంభం అడుగు భాగం దెబ్బతింది. దీనిపై ఈ నెల 2వ 'ఈనాడు'లో 'ఒరిగిన స్తంభం' శీర్షికన ప్రచురించిన చిత్ర కథనానికి సంబంధితఅధికారులు స్పందించి స్తంభాన్ని తొలగించారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మహోన్నతం.. కళల ఔన్నత్యం..

సంగీత, నృత్య పాఠశాల స్వర్ణోత్సవానికి ఏర్పాట్లు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : భారతీయ సంప్రదాయ కళలు విశ్వవ్యాప్తంగా కీర్తిగాంచాయి. ఎందరో మహర్షులు రూపొందించిన నృత్య సంప్రదాయాలు, వాయిద్య సంగీతం, కర్ణాటక సంగీతం, వీణానాదం దేశానికి గర్వకారణంగా నిలిచాయి. ఒకనాటితో పోల్చితే ఆధునిక కాలంలో కళలకు ఆదరణ పెరుగుతోంది. ఇక్కడి నృత్యరూపకాలు, వీనుల విందుగా సాగే సంగీతం ఆస్వాదిస్తున్న విదేశీయులు సైతం భారతీయ కళలపై ఆసక్తితో నేర్చుకునేందుకు ముందుకొస్తున్నారు. రాజమహేంద్రవరం నగరంలోని విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 2 నుంచి 4 వరకు ఆనంకళా కేంద్రంలో స్వర్ణోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాసశర్మ పాఠశాల ప్రస్థానం, వేడుకల వివరాలు వివరించారు.

కూచిపూడి నృత్య సాధన చేస్తున్న విద్యార్థులు

పాఠశాల ప్రస్థానం

నాట్యాచార్య నార్ని కేదారేశ్వరుడు 1971లో విజయ శంకర సంగీత పాఠశాల ప్రారంభించి అయిదేళ్లపాటు ఉచితంగా నడిపారు. అప్పట్లో మొదటి ప్రిన్సిపల్‌గా సంగీత విద్వాంసుడు ఎం.ఎస్.బాలసుబ్రహ్మణ్యశర్మ సేవలందించారు. 1975లో పాఠశాలను ప్రభుత్వపరం చేసేందుకు టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు లేఖ రాయడంతో 1976లో ప్రభుత్వ అధీనంలోకి వచ్చింది. నాటి నుంచి విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల పేరుతో నిర్వహిస్తున్నారు. 2003లో ప్రభుత్వం సొంత భవన నిర్మాణానికి స్థలం కేటాయించింది. భాషా సాంస్కృతికశాఖ, ఆంధ్రా పేపర్ మిల్స్, ఎంపీ, ఎమ్మెల్యేల నిధులతో భవన నిర్మాణం పూర్తి చేశారు. 2014 ఫిబ్రవరి నుంచి నూతన భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. నార్ని కేదారేశ్వరుడి ద్వారా నెలకొల్పిన విద్యాలయం కావడంతో ఆయన స్మృతిగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వేడుక ఇలా..

● నూతన ఏడాది ప్రారంభంలో జనవరి 2న ఉదయం 7.30 గంటలకు నగర సంకీర్తనతో ప్రారంభించి 8.30 గంటలకు నాదస్వరం, వేదస్వస్తి, ప్రార్థనా గీతాలు, 10 గంటలకు సభా ప్రారంభం అవుతుంది. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, అధికారుల సమక్షంలో ప్రఖ్యాత సంగీత విద్వాంసులు, ప్రథమ ప్రిన్సిపల్ పద్మశ్రీ అన్నవరపు రామస్వామి, కె.వి.రంగనాయకమ్మకు పౌర సన్మానం, దిల్లీకి చెందిన నాగజ్యోతి నృత్య ప్రదర్శన ఉంటాయి. మధ్యాహ్నం 3 గంటల నుంచి విద్యార్థుల వీణాకచేరీ, నృత్య రూపకాలు జరుగుతాయి.

● 3వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సంగీత, నృత్య కార్యక్రమాలు, 11 గంటలకు కవితా సదస్సు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సంగీత, నృత్య కార్యక్రమాలు ఉంటాయి ● 4న ఉదయం 9 గంటల నుంచి పంచరత్న సేవ, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, వీణా కచేరీ, వాయిద్య కచేరీ, రాత్రి 7 గంటల నుంచి స్మారక పురస్కారాల ప్రదానంతో వేడుక ముగుస్తుంది.

వేలాది మందికి శిక్షణ..

సంగీత, నృత్య పాఠశాల ప్రారంభం నుంచి ఇప్పటి వరకు సుమారు 15 వేల మంది విద్యార్థులకు పైగా శిక్షణ ఇచ్చారు. 50 ఏళ్ల కాలంలో ఇక్కడ సంగీత, నృత్య, వాయిద్య అంశాల్లో సర్టిఫికెట్, డిప్లొమో పూర్తి చేసిన సుమారు వెయ్యి మందికి పైగా కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. అందులో కొందరు పదవీ విరమణ పొందారు. సొంతంగా శిక్షణ సంస్థల ద్వారా ఉపాధి పొందుతున్న వారు నాలుగు వేలమంది ఉంటారు. ఆసక్తితో చేరి అభ్యసిస్తేనే కళ సొంతమవుతుంది. పాఠశాల 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగే స్వర్ణోత్సవం నిష్ణాతులకు పురస్కారాలు అందిస్తున్నాం. - పసుమర్తి శ్రీనివాసశర్మ, ప్రిన్సిపల్, విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల, రాజమహేంద్రవరం

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతులకు శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దానవాయిపేట, తితిదే రోడ్డు, గానుగ వీధి, గాంధీపార్కు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆందోళన చేస్తున్న నాయకులు

మనుస్మృతి ప్రతుల దహనం అడ్డగింత

టి.నగర్, న్యూస్‌టుడే: బహుజన సమాజ్ పార్టీ, జన చైతన్య మండలి ఆధ్వర్యంలో గోకవరం బస్టాండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం మనుస్మృతి దహన దినోత్సవాన్ని పోలీసులు అడ్డుకొన్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పోలీసుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. అర్బన్ ఇన్‌ఛార్జి ఇసుకపట్ల రాంబాబు, జన చైతన్య మండలి అధినేత పెయ్యల పావన ప్రసాద్ మాట్లాడుతూ ఇది మానవ హక్కులను హరించడమేనన్నారు. మద్రి బాబ్జి, పరమట గణేశ్వరరావు, నక్కా వెంకటరత్నం, కొంకి రమేష్, కొనాల లాజరు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడిగా గోపీయాదవ్

నిడదవోలు : ఆర్.కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడిగా నిడదవోలుకు చెందిన గంగుల గోపీయాదవ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేశ్ భవానియాదవ్ గురువారం నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పట్టణ బీసీ నాయకులు మీసాల శ్రీనివాసరావు, మజ్జి సూరిబాబు, తీర్థాల ఆంజనేయబాబు పాల్గొన్నారు.

క్రీస్తు సందేశం.. శాంతికి మార్గం

టి.నగర్, న్యూస్‌టుడే:

నగరంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా హోలీ ట్రినిటీ, ఆర్‌సీఎం, జాంపేట సెయింటు పాల్స్, దానవాయిపేట సెయింటు పీటర్స్, ఐఎల్‌టీడీ లూథరన్, శానిటోరియం వద్ద లూథరన్ ప్రార్థనాలయాల్లో వేడుకలు నిర్వహించారు.

★ మానవాళి రక్షణ కోసం క్రీస్తు ఈ లోకంలో జన్మించారని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు ప్రార్థనాలయాల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకు కోసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ, దయ, శాంతికి క్రిస్మస్ ప్రతీకన్నారు. క్రైస్తవుల సమస్యలపై కూటమి చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.

విద్యానగర్‌లోని ఏలీము సీయోను ప్రార్థనామందిరంలో..

ప్రార్థనలు చేస్తున్న విశ్వాసులు

★ మత విద్వేషాలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీ పురందేశ్వరి అన్నారు. దహించు అగ్ని మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడారు. అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. అనంతరం పేదలకు వస్త్రాలు అందజేశారు.

రాజమహేంద్రవరం సాంస్కృతికం: లాలాచెరువులోని స్వర్ణాంధ్రా వృద్ధుల కేంద్రంలో క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు. ఆశ్రమం ముందు రంగవల్లులతో అలంకరించి వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంచారు. సంస్థ నిర్వాహకుడు గుబ్బల రాంబాబు వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

స్నేహితుల గెలుపు కూత

కడియం, హుకుంపేట, న్యూస్‌టుడే: ఆ ఇద్దరికీ కబడ్డీ అంటే ఇష్టం. అదే వారిద్దరినీ కలిపింది. ఆపై ప్రాణస్నేహితులుగా మార్చింది. దివాన్ చెరువుకు చెందిన వీరిద్దరూ 8వ తరగతి నుంచి కలిసి సాధన చేస్తున్నారు. నేడు కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బీచ్ కబడ్డీ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర సీనియర్స్ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా తమ అభిప్రాయాలు పంచుకున్నారిలా..

కబడ్డీతో పాటు రెజ్లింగ్‌లోనూ..

ఇంజినీరింగ్ పూర్తి చేశాను. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో రాణిస్తున్నా. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరఫున ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ విభాగం-2025లో రెజ్లింగ్‌లో జాతీయస్థాయి పోటీల్లో తలపడ్డాను. తాజాగా ఈనెల 26 నుంచి 28 వరకు కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నా. రోజూ ఉదయం, సాయంత్రం కలిపి 4 గంటలు సాధన చేస్తాను. నిపుణుల సలహాలు తీసుకోవడంతో పాటు అంతర్జాలంలో చూసి కొత్త విషయాలు నేర్చుకుంటా. జాతీయ జట్టులో చోటు సంపాదించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా.

– చప్పిడి మనోజ్‌కుమార్

కొలువు సాధించాలని..

డిగ్రీ పూర్తి చేశాను. ఓవైపు ఉన్నత చదువులు అభ్యసిస్తూనే ఆటల్లోనూ దూసుకెళ్తున్నా. పదేళ్లుగా సాధన చేస్తున్నా. ఏడాది క్రితం జేఎన్‌టీయూకే నిర్వహించిన సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరఫున ఆడాను. పలు రాష్ట్ర, జిల్లాస్థాయి బహుమతులు సాధించాను. తాజాగా స్టేట్ బీచ్ కబడ్డీ సీనియర్స్ జట్టులో స్థానం సాధించాను. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించాలనేది నా ధ్యేయం.

– కోనేటి రవిరాజు

మార్గం..అధ్వానం

రాజమహేంద్రవరంలో నిత్యం రద్దీగా ఉండే మార్గాల్లో జాంపేట గాంధీ బొమ్మ రోడ్డు ఒకటి. ఈ ప్రాంతాలలో నందం గనిరాజు కూడలి నుంచి జాంపేట గాంధీ బొమ్మ వరకు ఉన్న రోడ్డు గుంతల మయంగా మారింది. ఈ రోడ్డులో ప్రయాణం ప్రమాద భరితంగా ఉంది. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

పలక.. సరిగా లేక..!

నగరంలోని ప్రధాన జనావాస ప్రాంతాల్లో ఒకటైన ఆనాల వెంకట అప్పారావు రోడ్డులో మహాలక్ష్మీ ఆలయ సమీపంలోని మలుపులో కాలువపై పలకలు సరిగా లేవు. నిత్యం పాదచారులు, చిన్నారులతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో పలకలు ఈ విధంగా ఉండటంలో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

నిఘా నేత్రం.. భద్రత కట్టుదిట్టం

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన చర్చిలు, ప్రార్థన మందిరాల వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా యంత్రాంగం గస్తీ నిర్వహించింది. డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టి అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై తనిఖీలు చేపట్టారు.

ధనుర్మాస పూజలు

పెదపూడి: సంపరలోని శ్రీభూసమేత జనార్దన స్వామికి, వేంకటేశ్వర స్వామికి గురువారం ధనుర్మాసం సందర్భంగా లక్షతులసి పూజలు చేశారు. నిత్యపూజలు, పంచామృతాభిషేకాలు, అమ్మవారికి శ్రీచూర్ణంపూజాహోమం, మహాపూర్ణాహుతి, శాంతికల్యాణం జరిగాయి.

రంగంపేట: ధనుర్మాసాన్ని పురస్కరించుకని ప్రసిద్ధి చెందిన రంగంపేట మండలం వడిశలేరులోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీభజేనారాయణ స్వామి ఆలయంలో దశావతార మహోత్సవాలు జరుగుతున్నాయి. గురువారం స్వామి వారు వామన అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో రాంబాబురెడ్డి, కమిటీ ఛైర్మన్ మలిరెడ్డి శ్రీనివాస్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వడిశలేరులో..

రైతు బజారులో నిన్నటి ధరలు (రూ.లో)

దేవీచౌక్: టమాట-38, వంకాయలు నలుపు-20/గులాబీ-28/తెలుపు-24/దొమ్మేరు-36, బెండ-36, కాకర-42, బీర పందిరి-48, దొండ-32, క్యారెట్-28, బీట్‌రూట్-25, గోరు చిక్కుళ్లు-34, దోస-36, ఆనబకాయ-25, చిక్కుళ్లు-28, పచ్చిమిర్చి-40, బంగాళదుంపలు-18, ఉల్లిపాయలు-22

రైలు ఢీకొని యువకుడి దుర్మరణం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే : రైలు ఢీకొని గుర్తు తెలియని ఒక యువకుడు మృతి చెందారు. ధవళేశ్వరం హార్లిక్స్ ఫ్యాక్టరీ సమీపంలో గురువారం ఉదయం 8.30 గంటల సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. రాజమహేంద్రవరం జీఆర్పీ హెచ్‌సీ విజయభాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. 25 ఏళ్ల వయసు ఉండే యువకుడు ఇక్కడ పట్టాలు దాటుతుండగా ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ ఢీ కొంది. తీవ్రంగా గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మృతుడు ముదురు నీలం రంగు టీషర్టు, షార్టు ధరించి ఉన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 0883-2442821, 94948 19898, 94414 75999 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు.

తితిదే గోశాలకు పశుగ్రాసం తరలింపు

గోకవరం, న్యూస్‌టుడే: తితిదే గోశాలకు ఏడాదికి సరిపడే ఎండుగడ్డిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తితిదే దేవస్థానం పాలకమండలి సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఇటికాయలపల్లి గ్రామం నుంచి గురువారం సాయంత్రం ఆరు గడ్డి లారీలను తరలించారు. స్థానిక నాయకులతో కలిసి ఆయన జెండా ఊపి ఈ లారీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 26 లారీల గడ్డిని తరలించామన్నారు. ఈ సీజన్ ముగిసేసరికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 లారీల గడ్డిని తరలిస్తామన్నారు. నాయకులు పిల్లా చంటిబాబు, గాజింగం సత్తిబాబు, దాసరి తమ్మనదొర తదితరులు పాల్గొన్నారు.

వారు పట్టించుకోరు.. వీరు చెప్పుకోలేరు..

బొమ్మూరు పరిధిలోని వైటీసీ ప్రాంగణంలో సుమారు 16 జిల్లా కార్యాలయాలు ఉన్నాయి. పీడీలు, ఉన్నతాధికారులు, సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఇక్కడే విధులు నిర్వహిస్తుంటారు. జిల్లా పరిశ్రమల శాఖ, అగ్నిమాపక, ఏపీఎస్ఎస్‌డీసీ కార్యాలయ సిబ్బంది ఉపయోగించుకునే మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయి. పట్టించుకునే నాథుడు లేక తలుపులు పాడైపోయి, పైపుల నుంచి నీరు బయటకు వస్తుంది. కుక్కలు అక్కడే సంచరిస్తున్నాయి. అత్యంత దుర్భర పరిస్థితిల్లోనే వాటిని వినియోగించుకుంటున్నారు. ఉద్యోగినులు సమీపంలో ఉన్న శౌచాలయాలను ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి. ఏ శాఖ వారు పట్టించుకోకపోవటంతో కనీస నిర్వహణ లేక రోజురోజుకూ అధ్వానంగా మారుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హుకుంపేట

బొమ్మూరు వైటీసీలో అధ్వానంగా మరుగుదొడ్లు

సమష్టిగా ముందుకెళ్లాలి

నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న సభ్యులు

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(పెవా) తూర్పుగోదావరి జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమానిని, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం నగరంలో దానవాయిపేటలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా అఖిల భారత ఆమంచి ఆంజనేయ గురుస్వామి, ప్రముఖ నాట్యాచారులు సప్పా దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ సమయంలో సంఘ బలోపేతానికి సభ్యులు ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. సంఘ సభ్యులు సమష్టిగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సంఘ సభ్యురాలు మోటూరి మంగారాణిని సత్కరించారు. పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్లు తంగెళ్ళ హరికిషోర్, శివప్రసాద్, సంఘ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి గోపి, జిల్లా కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అద్దేపల్లి ప్రభుకు సాహిత్య పురస్కారం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : సాహితీ వేదిక వార్షిక సమావేశం గురువారం గౌతమీ ప్రాంతీయ గ్రంథాలయంలో జరిగింది. ఉదయం నుంచి రెండు విభాగాలుగా జరిగిన సమావేశంలో ముందుగా సభ్యుల ఇష్టాగోష్ఠి కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం మల్లాప్రగడ రామారావు, కుప్పిలి పద్మ నిర్వహణలో జరిగిన సభలో సాహిత్య పురస్కారం ప్రదానం చేశారు. రచయితలను ప్రోత్సహించాలనే భావనతో ఏటా నగదు పురస్కారం ఇవ్వాలని నిర్ణయించిన నేపథ్యంలో తొలి పురస్కారాన్ని రచయిత అద్దేపల్లి ప్రభుకి అందించారు. ఆయనకు సన్మాన పత్రం, జ్ఞాపికతో పాటు రూ.20వేలు కానుకగా అందజేశారు. అవార్డు గ్రహీత అద్దేపల్లి ప్రభ కవిత్వంపై సుంకర గోపాలయ్య, కథలపై కుప్పిలి పద్మ విశ్లేషించారు. వాడ్రేవు చినవీరభద్రుడు రచించిన రాజమండ్రి డైరీని మల్లాప్రగడ రామారావు, బాలా త్రిపుర సుందరి ఆవిష్కరించగా మేడిశెట్టి తిరుమల కుమార్ సమీక్షించారు. బాలా త్రిపుర సుందరి రచించిన 'ఆరనీకుమా తడి'ని వాడ్రేవు చినవీరభద్రుడు ఆవిష్కరించారు. జంధ్యాల శరత్ బాబు సమీక్ష చేశారు. కల్లూరి భాస్కరం రచించిన 'నది నడిచిన దారి' పుస్తకాన్ని మల్లాప్రగడ ఆవిష్కరించారు. రెంటాల వెంకటేశ్వరరావు పుస్తక పరిచయం చేశారు. సత్యభాస్కర్ రచించిన 'మళ్లీ మొదలైన వాన' పుస్తకాన్ని మల్లాప్రగడ ఆవిష్కరించారు. సాహితీ వేదిక సభ్యులు కొప్పర్తి వెంకట రమణమూర్తి, పులగుర్త వెంకట కృష్ణారావు, ఎర్రాప్రగడ రామకృష్ణ, ఎమ్మెస్ సూర్యనారాయణ, జోరా శర్మ, సీహెచ్.కూర్మయ్య, నల్లగొండ రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రచయిత ప్రభుని సత్కరిస్తున్న సాహితీ వేదిక సభ్యులు

ప్రకటన

మా క్లయింటు, రాజమహేంద్రవరం, కాపురస్తులు లేటు నక్కెళ్ళ అప్పారావు గారి కుమారుడు నక్కెళ్ళ బాబురావు గారు యిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునదేమనగా,

మా క్లయింటు ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని ఏలూరు కాపురస్తులు లేటు సత్యనారాయణ గారి కుమారులు 1. కేశవరపు వెంకట భాస్కర రామారావు, 2. కేశవరపు రామా మోహనరావు, 3. కేశవరపు చంద్రశేఖరరావు, 4. శ్రీరామకృష్ణ గారి భార్య నందివాడ శ్రీలక్ష్మి దేవి, 5.లేటు రామకృష్ణ రావు గారి భార్య కేశవరపు సీతారామలక్ష్మి, 6. లేటు రామకృష్ణ రావు గారి కుమారుడు కేశవరపు జయ అభినవ్, 7. లేటు రామకృష్ణ రావు గారి కుమార్తె కేశవరపు ఋూన సంహిత వారి వద్ద నుండి క్రయము పొందుటకు, మా క్లయింటు అగ్రిమెంటు పొందియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి యందు పై వారికి లేటు నందివాడ శ్రీరాములు గారు Doc. No. 1911/1976, ది.23-6-1976 కంఠమణి శ్రీరామకృష్ణ గారి ద్వారా క్రయం పొంది, దర్మిల ది.7-4-1987న వ్రాసిన వీలునామా రీత్యా మరియు కేశవరపు లక్ష్మి నరసమ్మ గారు Doc. No. 1912/1976, ది.23-6-1976 కంఠమణి శ్రీరామకృష్ణ గారి ద్వారా క్రయం పొంది, దర్మిలా ది.29-4-2005న వ్రాసిన వీలునామా ద్వారా సంపూర్ణ హక్కులతో దఖలుపడినది. షెడ్యూల్ ఆస్తి గురించి ఎవరికీ ఏవిధమైన క్లెయిములు మరియు ఆక్షేపణలు ఉన్నయెడల ఈ ప్రకటన విడుదల నాటి నుండి ఏడు దినములలో తెలియచేయగలరు. లేనిచో సదరు షెడ్యూల్ ఆస్తి నిర్వివాద, నిష్పేచీ ఆస్తి అని మా క్లయింటు సక్రమముగా క్రయము పొందెదరు.

షెడ్యూల్

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీస్, రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలోని 8వ వార్డ్, కోటిలింగాలపేట, టి.యస్.వార్డ్ నెం.4, బ్లాకు నెం.7, టి.యస్.నెం. 139, డో.నెం.12-9-16 గల రేకుల షెడ్డు, బంగాళా పెంకుటిల్లు షెడ్డు స్థలం పగిరాలు శిథిలమై పూర్తిగా తొలగించబడిన స్థలము ఇందు ప్రతులకు హద్దులు, కొలతలు వివరాలు.

ఎ- షెడ్యూల్ : తూర్పు : రాజవీధి (81.6); దక్షిణం : 12-9-15 దాఖలా ఆస్తి; పడమర : గోదావరి గట్టు (81.6); ఉత్తరం : 2వ ప్రతి ఆస్తి (192.9) ఈ హద్దుల మధ్య 1678. 2/3 చ.గ స్థలమును

బి- షెడ్యూల్ : 1వ ప్రతి ఉత్తర దిశ స్థలం : తూర్పు: రాజవీధి ముక్కోణం; దక్షిణం : యిందలి ఏ షెడ్యూల్ ఆస్తి192.9; పడమర : యీ దిగువ 2వ ప్రతి స్థలం 35; ఉత్తరం : రాజవీధి 195;

2వ ప్రతి పడమర దిశ స్థలం : తూర్పు: యిందలి ఏ షెడ్యూల్ స్థలం కొంత మరియు 1వ ప్రతి కొంత 116.6; దక్షిణం: 12-9-15 ముక్కోణం; పడమర : గోదావరి గట్టు 122; ఉత్తరం: రాజవీధి 11.11;

పై బి షెడ్యూల్ దాఖలా రెండు ప్రతులు వెరసి 2170.23 చ.గ. స్థలము అందలి మామూలు యిజిమెంటు హక్కులతో సహా.

మద్దూరి శివ సుబ్బారావు, మద్దూరి శివ రామ శశిభూషణ్,
వి.శ్రీనివాసరావు, పి.ఆర్.పి.యాదవ్
అడ్వకేట్స్,
రాజమహేంద్రవరం,
ది. 25-12-2025.
D.No.46-11-34, దానవాయిపేట, రాజమహేంద్రవరం.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

జె.యన్.రోడ్ బ్రాంచ్, డి.నెం.79-4-1/2, తిలక్ రోడ్, రాజమండ్రి. ఫోన్ నెం: 0883-2466084

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6) మరియు (6) నిబంధనల ప్రకారము జారీచేయబడినది)

సర్ఫేసి చట్టం 2002 ప్రకారం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6) r/w 9(1) కింద నోటీసు

ఇక్కడ షెడ్యూల్‌లో పేర్కొన్న బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన సురక్షిత ఆస్తులు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల వ్యవధి ముగిసిన తర్వాత ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయని దయచేసి గమనించండి. ఇ-వేలం ద్వారా ఆస్తిని వేలం వేయాలని బ్యాంక్ నిర్ణయించింది మరియు బ్యాంకు ప్రత్యేక పబ్లిక్ ఇ-వేలం నోటీసు పంపబడుతుంది.

క్ర.సం.	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా మరియు ఆస్తి వివరములు
1)	ఋణగ్రహీత : శ్రీ రొక్కం వెంకటరమణ, తండ్రి : లక్ష్మణరావు, మరణించిన ఋణగ్రహీత యొక్క చట్టపరమైన వారసులు: 1) శ్రీమతి రొక్కం పార్వతి, (కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్ ప్రకారం చట్టపరమైన వారసులు), ..., రాజమండ్రి, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., 2) శ్రీమతి యెర్నాగుల లక్ష్మి, (కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్ ప్రకారం చట్టపరమైన వారసులు), ... వెంకటరమణ, డి.నెం: 14-220, వివిఎల్ పురం, రాజమండ్రి, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ... తండ్రి : రొక్కం వెంకట రమణ, డి.నెం. 14-220, వివిఎల్ పురం, రాజమండ్రి, తూ.గో.జిల్లా, ఆం.ప్ర. బకాయి మొత్తం : ADVIMMOV LOAN A/C NO: 32 కు సంబంధించి ది.30.04.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.8,55,717/- ... మరియు తేది.01.05.2025 నుండి ... డిమాండ్ నోటీసు తేది : 15.05.2025; ముందస్తు అమ్మకం ప్రకటన నోటీసు తేది. : 19-11-2025; స్వాధీనం తీసుకున్న తేది: 01.10.2025. షెడ్యూలు ఆస్తుల వివరములు: ... సర్వే నెం.328 ... 52 చ.గజాల ... సౌత్ : 20 అడుగుల రోడ్డు ... ఈ మధ్య ... 52 చదరపు గజాల ఆస్తి ...
2)	ఋణగ్రహీత : శ్రీ సిరిపురం శ్రీకాంత్ (1132), తండ్రి : రాము గారు, డి.నెం. 85-13-6/4, ... కాలనీ, సాయి బాబా దేవాలయం దగ్గర, రాజమండ్రి-533105. బకాయి మొత్తం : ADVMMOV A/C NO: 95 కు సంబంధించి ది.31.09.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.10,92,626/- ... మరియు తేది.01.10.2024 నుండి ... డిమాండ్ నోటీసు తేది : 18.10.2024; ముందస్తు అమ్మకం ప్రకటన నోటీసు తేది : 19-11-2025; స్వాధీనం తీసుకున్న తేది: 01.10.2025. షెడ్యూలు ఆస్తుల వివరములు : ... 7726/2018, తేది: 30-07-2018 ప్రకారం సిరిపురం శ్రీకాంత్ ... 46.18 చదరపు గజాల ఆస్తి ...

తేది : 24.12.2025, ప్రదేశం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

(c) eenadu

సమష్టిగా ముందుకెళ్లాలి

ఏపీపీ రోడ్డు, న్యూస్‌టుడే: ఏపీ దృశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(పెప్‌వా) తూర్పుగోదావరి జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమానిని, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం నగరంలో దానవాయిపేటలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా అఖిల భారత ఆమంచి ఆంజనేయ గురు స్వామి, ప్రముఖ నాట్యాచార్యులు సప్పా దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ సమయంలో సంఘ బలోపేతానికి సభ్యులు ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. సంఘ సభ్యులు సమష్టిగా ముందుకు సాగాలన్నారు.

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

తితిదే గోశాలకు పశుగ్రాసం తరలింపు

గోకవరం, న్యూస్‌టుడే: తితిదే గోశాలకు ఏడాదికి సరిపడే ఎండుగడ్డిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తితిదే దేవస్థానం పాలకమండలి సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఇటికాయలపల్లి గ్రామం నుంచి గురువారం ఆయన గడ్డి లారీలను తరలించారు. స్థానిక నాయకులతో కలిసి ఆయన జెండా ఊపి ఈ లారీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 26 లారీల గడ్డిని తరలించామన్నారు. ఈ సీజన్ ముగిసేసరికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 లారీల గడ్డిని తరలిస్తామన్నారు. నాయకులు పిల్ల చంటిబాబు, గాజింగం సత్తిబాబు, దాసరి తమ్మనదొర తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల గెలుపు కూత

కడియం, హుకుంపేట, న్యూస్‌టుడే: ఆ ఇద్దరికి కబడ్డీ అంటే ఇష్టం. అదే వారిద్దరిని కలిపింది. ఆపై ప్రాణస్నేహితులుగా మార్చింది. దివాన్‌చెరువుకు చెందిన వీరిద్దరూ 8వ తరగతి నుంచి కలిసి సాధన చేస్తున్నారు. నేడు కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బీచ్ కబడ్డీ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి జట్టులో చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా తమ అభిప్రాయాలు పంచుకున్నారిలా..

కబడ్డీతో పాటు రెజ్లింగ్‌లోనూ..

ఇంజినీరింగ్ పూర్తి చేశాను. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో రాణిస్తున్నా. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరఫున ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ విభాగం-2025లో రెజ్లింగ్‌లో జాతీయస్థాయి పోటీల్లో తలపడ్డాను. తాజాగా ఈనెల 26 నుంచి 28 వరకు కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నా. రోజూ ఉదయం, సాయంత్రం కలిపి 4 గంటలు సాధన చేస్తాను. నిపుణుల సలహాలు తీసుకోవడంతో పాటు అంతర్జాలంలో చూసి కొత్త విషయాలు నేర్చుకుంటా. జాతీయ జట్టులో చోటు సంపాదించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా. - చప్పిడి మనోజ్‌కుమార్

కొలువు సాధించాలని..

డిగ్రీ పూర్తి చేశాను. ఉన్నత చదువులు అభ్యసిస్తూనే ఆటలోనూ దూసుకెళ్తున్నా. పదేళ్లుగా సాధన చేస్తున్నా. ఏడాది క్రితం జేఎన్‌టీయూకే నిర్వహించిన సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీల్లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరఫున ఆడాను. పలు రాష్ట్ర, జిల్లాస్థాయి బహుమతులు సాధించాను. తాజాగా స్టేట్ బీచ్ కబడ్డీ సీనియర్స్ జట్టులో స్థానం సాధించాను. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించడమే నా ధ్యేయం. - కోనేటి రవిరాజు

బహుమతులు అందుకుంటున్న బాలికలు

అనపర్తి విద్యార్థినుల ప్రతిభ

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో జరిగిన సంసద్ ఖేల్ మహోత్సవ్ జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో అనపర్తి ద్వారంపూడి బుల్లమ్మాయి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్యాణి గురువారం తెలిపారు. యోగాలో జి.అశ్విని ప్రథమస్థానం, వి.హేమవసంత ద్వితీయ స్థానం సాధించారని అన్నారు. టెన్నికాయిట్‌లో జి.అనురాధ ద్వితీయ స్థానం, జి.అశ్విని తృతీయ స్థానం సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

మాటలతో గారడీ.. చేతలు తడబడి

– న్యూస్‌టుడే, అనపర్తి, కోరుకొండ, రాజానగరం, కడియం

పరిశీలన

విద్యాభివృద్ధికి పెద్దపీట అంటూ గత సర్కారు పెద్ద గొప్పగా నాడు-నేడు పనులు ప్రారంభించింది. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేసినట్లు ఆ నేతలు కబుర్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ లేక, నిధులు సరిపోక చాలా చోట్ల పనులు అసంపూర్ణంగానే మిగిలాయి. ఈ క్రమంలో కొన్నిచోట్ల నిర్మాణ సామగ్రి సైతం పక్కదారి పట్టిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సగం సగం నిర్మాణాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవస్థలు తప్పట్లేదు.

అసంపూర్తి గదులతో...

కోరుకొండ మండలంలోని 10 పాఠశాలల్లో నాడు- నేడు పనులు పూర్తి కాలేదు. కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు భవనాలు అసంపూర్తిగా నిలిచాయి. సుమారు 10 గదులు నిర్మాణాలు పూర్తవ్వకుండా మధ్యలోనే ఆగాయి. ✦ నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం నాలుగేళ్లుగా పూర్తి కాలేదు. పైఅంతస్తులో గదులు సగం నిర్మించి వదిలేశారు. ప్రహరీ నిర్మాణానికి స్తంభాల ఊచలు పెట్టి వదిలేశారు. గేటు కూడా లేదు.

కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం

90 శాతం పూర్తయినా..

గౌడాలలోని ఉన్నత పాఠశాలలో మూడంతస్తుల భవన నిర్మాణం 90 శాతం పూర్తయింది. కింది రెండు విభాగాల్లో రంగులు వేయలేదు. మూడో అంతస్తులో గదులు కేటాయించకుండా స్లాబు వేసి వదిలేశారు. ఇదే పాఠశాలలో ప్లస్ టు ఉంది. బాలికలకు ఇంటర్ విద్య జరుగుతుంది. ఉన్న పాఠశాల గదుల్లోనే ఇంటర్ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. మిగిలిన పది శాతం పనులు పూర్తయితే ఇబ్బందులు తీరుతాయి.

రాజానగరం మండలంలో 15 పాఠశాలల్లో నూతన తరగతి గదులు, మరుగుదొడ్లు, భవనాలు కట్టేందుకు నిర్ణయించారు. కానీ అసలు ప్రారంభమే కాలేదు. మిగిలిన చోట్ల అసంపూర్తిగా ఉన్నాయి. దివాన్‌చెరువులోని ఎంపీపీ నంబరు-2 పాఠశాల తరగతి గదులలో పైకప్పు స్లాబు పెచ్చులుగా ఊడిపోయి ఇనుప ఊచలు కనిపిస్తున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు భయం భయంగా గడుపుతున్నారు. మరుగుదొడ్లు, భోజన వంటశాల నిర్మాణం అసంపూర్తిగా ఉన్నాయి.

భయం.. భయం..

దివాన్‌చెరువు నంబరు-2 పాఠశాలలో పెచ్చులూడుతున్న పైకప్పు

వేధిస్తున్న నిధుల సమస్య..

అనపర్తి నియోజకవర్గంలో 72 తరగతి గదుల నిర్మాణానికి అనుమతులు వచ్చాయి. అందులో 34 మాత్రమే పూర్తయ్యాయి. మిగిలినవి మధ్యలోనే నిలిచాయి. నిధులు సక్రమంగా ప్రారంభించే పరిస్థితి లేదు. ● అనపర్తి మండలంలో 23 పాఠశాలలకు 24 గదులు మంజూరవ్వగా 14 మాత్రమే పూర్తయ్యాయి. ● బిక్కవోలు మండలంలో 21 పాఠశాలల్లో 19 చోట్ల పూర్తి చేశారు. రూ.3.75 కోట్లు ఖర్చు చేశారు. నిధుల సమస్యతో బిక్కవోలు, ఊలపల్లి ప్రధాన పాఠశాలల గదుల నిర్మాణం పూర్తి కాలేదు. ● రంగంపేట మండలంలో 27 గదులు మంజూరు కాగా ఒక్కటీ కూడా పూర్తి కాలేదు. ఒకటి మాత్రమే ఆఖరి దశకు వచ్చింది. మిగిలినవన్నీ సగంలోనే ఉన్నాయి.

క్రీస్తు సందేశం అనుసరణీయం

కడియం, రాజానగరం, మోరంపూడి: కడియం ఆర్‌సీఎల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. కడియం మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, చర్చి పాస్టర్ రెవరెండ్ డీఎల్ మూడి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శప్రాయమని వాక్యోపదేశాన్ని అందించారు. జేగురుపాడు జగనన్న కాలనీలో బైబిలుమిషన్ ప్రార్థనామందిరంలో పాస్టర్ సీహెచ్ రత్నరాజ్ ఆధ్వర్యంలో పాస్టర్ సంతోష్‌కుమార్ అధ్యక్షత వహించి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సర్పంచి యాదల సతీశ్‌చంద్రస్టాలిన్ పాల్గొని శుభవచనాలు పలికారు. ఉప సర్పంచి వెలుగుబంటి రఘురామ్ పాల్గొన్నారు. ● రాజానగరం సమీపంలో జాతీయరహదారిని ఆనుకుని ఉన్న కల్వరి గ్లోరీ చర్చిని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ● శాటిలైట్ సిటీ సి-బ్లాక్‌లోని శాంతి మందిరంలో ఉపాధ్యాయిని విజయకుమారి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. డైజమనులు రెవ.డా.టీవీ వినోదారావు క్రీస్తు జననం గురించి వివరించారు. చిన్నారుల నాటక ప్రదర్శన, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. మార్టిన్ పాల్, ఎం. ప్రసాద్‌బాబు, పాస్టర్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

కడియంలో ప్రత్యేక ప్రార్థనలు

శాటిలైట్ సిటీలో చిన్నారుల ప్రదర్శన

వారు పట్టించుకోరు.. వీరు చెప్పుకోలేరు..

బొమ్మూరు పరిధిలోని వైటీసీ ప్రాంగణంలో సుమారు 16 జిల్లా కార్యాలయాలు ఉన్నాయి. పీడీలు, ఉన్నతాధికారులు, సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇక్కడే విధులు నిర్వహిస్తుంటారు. జిల్లా పరిశ్రమల శాఖ, అగ్నిమాపక, ఎమ్మెస్ఎమ్ఈ కార్యాలయ సిబ్బంది ఉపయోగించుకునే మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయి. పట్టించుకునే నాథుడు లేక తలుపులు పాడైపోయి, పైపుల నుంచి నీరు బయటకు వస్తుంది. కుళాయిలు అక్కడే పడి ఉన్నాయి. అత్యంత దుర్భర పరిస్థితిలో వాటిని వినియోగించుకుంటున్నారు. ఉద్యోగినులు సమీపంలో ఉన్న శౌచాలయాలను ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి. ఏ శాఖ వారూ పట్టించుకోకపోవడంతో కనీస మరమ్మతులు లేక రోజురోజుకూ అధ్వానంగా మారుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, హుకుంపేట

బొమ్మూరు వైటీసీలో అధ్వానంగా మరుగుదొడ్లు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం రేపు

బిక్కవోలు: బిక్కవోలు మండలం బలభద్రపురం విద్యుత్తు ఉపకేంద్రానికి వార్షిక మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రాజమహేంద్రవరం రూరల్ విద్యుత్తు శాఖ ఈఈ జె.పి.బి.నటరాజన్ వినియోగదారులకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న (శనివారం) కేంద్రం పరిధిలోని బలభద్రపురం, పారిశ్రామిక, వ్యవసాయ, కాపవరం, గంగులూరి పాకలులోని వినియోగదారులకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

రాజానగరం: పల్లకడియం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్తు సరఫరా జరుగుతుందని ఈఈ జేపీబీ నటరాజన్ గురువారం తెలిపారు. వ్యవసాయ పనులకు తెల్లవారుజామున 4 గంటల నుంచి సరఫరా చేస్తామన్నారు.

అడుగడుగునా నిర్లక్ష్యం

రంగంపేటలో నిరుపయోగంగా ఇంకుడు గుంత

పరిసరాల శుభ్రతకు, ఆరోగ్యకర సమాజానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కానీ రంగంపేట మండల పరిషత్తు కార్యాలయ పరిసరాలు అపరిశుద్ధ్యానికి చిరునామాగా నిలుస్తున్నాయి. ఈ కార్యాలయంలోనే ఉపాధి హామీ, ఆర్.డబ్ల్యు.ఎస్, పంచాయతీరాజ్ శాఖలను నిర్వహిస్తున్నారు. దీనికి ఆనుకుని విద్యుత్తు ఉపకేంద్రం, మండల విద్యాశాఖ కార్యాలయం ఉన్నాయి. ● భూగర్భజలాల వృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఇంకుడు కొలనులోకి వచ్చే కాలువ పూడుకుపోయిన నిరుపయోగంగా ఉండగా దానిలో గొట్టాలను భద్రపరుస్తున్నారు. మరోవైపు నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన బోరు మట్టితో పూడుకుపోయింది. దానిని పట్టించుకునే వారే కరవయ్యారు. ● ఎంఈవో కార్యాలయం మరమ్మతులతో కార్యాలయంలోని సామగ్రిని ఆరుబయటే వదిలేశారు. ఎండకు ఎండి, వానకు తడిస్తున్నాయి. సర్పాలు, విషకీటకాలకు నిలయంగా మారుతున్నాయి. కొందరు ఉద్యోగులు భోజనాలు తిన్న తర్వాత వ్యర్థాలను కిటికీల్లోంచే బయట పడేస్తున్నారు. అవి కుళ్లి దుర్వాసన వస్తోంది. ● ఈ కార్యాలయాల చుట్టూ తుప్పలు మొలిచి సర్పాల సంచారం ఎక్కువగా ఉంది. నియోజకవర్గ, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలతో నిత్యం సందడిగా ఉండే ఈ కార్యాలయాల పరిసరాలను ఇప్పటికైనా పరిశుభ్రంగా ఉంచాలని పలువురు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, రంగంపేట

విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో పడేసిన సామగ్రి

రాకపోకలు సాగించేదెలా..?

సీతానగరం మండలం తొర్రేడు వద్ద ప్రధాన రహదారిపై ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సుమారు 20 రోజులుగా ఇక్కడ సొసైటీ ఎదురుగా ఉన్న రహదారిపై నీరు నిలిచి వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఇక్కడ నిలిచిన నీటిని అధికారులు తొలగించినా, పేరుకుపోయిన బురద నీరు వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ఇక్కడ రహదారిపై పేరుకుపోయిన బురద నీటిని తొలగించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సీతానగరం(కోరుకొండ)

ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా సత్తిరాజు

రాజానగరం, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయు) రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎల్.సత్తిరాజు ఎంపికయ్యారని సంఘ నాయకులు ఎస్‌జే.త్రినాథ్‌బాబు తెలిపారు. గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సత్తిరాజు గతంలో రాజానగరం మండల శాఖ అధ్యక్షుడిగా, జిల్లా కౌన్సిలర్‌గా వ్యవహరించారు. ఉపాధ్యాయ పోరాటాల్లో ముందుండే వారు. ఆయన ఎంపికపై సంఘ నాయకులు బవడి ధర్మరాజు, సుబ్రహ్మణ్యం, వీరబాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

భగవద్గీత పోటీల్లో విద్యార్థి ప్రతిభ

రంగంపేట, న్యూస్‌టుడే: భగవద్గీత పఠనంపై రాష్ట్రస్థాయి పోటీలు గురువారం విజయవాడలో జరిగాయి. అందులో రంగంపేటకు చెందిన సాలా నిహాల్ గౌతమ్ సత్తా చాటాడు. ద్వితీయస్థానం దక్కించుకున్నాడు. నగదు బహుమతి, ప్రశంసాపత్రాన్ని అందుకున్నాడు. స్థానిక జ్ఞానలహరి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో మూడో తరగతి చదువుతున్న చిన్నారిని కరస్పాండెంట్ నాగుల పాటి శ్రీనివాస్, ప్రిన్సిపల్ ఎన్.మల్లీశ్వరి అభినందించారు.

తెదేపా నేతల మృతికి సంతాపం

ధవళేశ్వరం, కడియం, న్యూస్‌టుడే: ధవళేశ్వరానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు కరణం రామారావు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందడంపై ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. ✦ కడియంకు చెందిన రాష్ట్ర దర్జీల సంఘం కోశాధికారి, జిల్లా పద్మశాలీ సంఘం ప్రధాన కార్యదర్శి బడిగంటి సూర్యనారాయణ (భూసియ్య) ఇటీవల మృతిచెందారు. ఆయన కుటుంబాన్ని మండల తెదేపా అధ్యక్షుడు వెలుగుబంటి రఘురామ్‌తో కలిసి రాష్ట్ర తెదేపా వైద్యవిభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవి రామ్‌కిరణ్ పరామర్శించారు.

వాజ్‌పేయీ జీవితం యువతకు ఆదర్శం

అనపర్తి గ్రామీణం: రామవరంలో వాజ్‌పేయీ జయంతి గురువారం నిర్వహించారు. అనపర్తి మండల భాజపా అధ్యక్షుడు కర్రి బుల్లిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రరెడ్డి కూటమి నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నాయకులు గోపాలకృష్ణారెడ్డి, గొల్లు హేమతులసి, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

రామవరంలో వాజ్‌పేయీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

మోరంపూడి: శాటిలైట్ సిటీలో భాజపా మండల అధ్యక్షుడు మట్టా నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అటల్ పాలనలో జరిగిన జాతీయ రహదారుల అభివృద్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు నిచ్చెన కొళ్ల సత్తిబాబు, సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రంలో ఉచిత వైద్య శిబిరం

రాజానగరం: భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి సందర్భంగా మండలంలోని పుణ్యక్షేత్రంలో గురువారం భాజపా జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు పేపకాయల కాశీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. భాజపా సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి ప్రారంభించారు. సుమారు 230 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో భాజపా నాయకులు ఏపీఆర్ చౌదరి, కూటమి నాయకులు మద్దిరెడ్డి చిన వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు మద్దిరెడ్డి బాబులు, మోది సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు

సంపర వేంకటేశ్వర స్వామి

పెదపూడి: సంపరలోని శ్రీభూ సమేత జనార్దన స్వామికి, వేంకటేశ్వర స్వామికి గురువారం ధనుర్మాసం సందర్భంగా లక్షతులసి పూజలు చేశారు. నిత్యపూజలు, పంచామృతాభిషేకాలు, అమ్మవారికి శ్రీచూర్ణంపూజా హోమం, మహాపూర్ణాహుతి, శాంతి కల్యాణం జరిగాయి.

రంగంపేట: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధి చెందిన రంగంపేట మండలం వడిశలేరులోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీభజేనారాయణ స్వామి ఆలయంలో దశావతార మహోత్సవాలు జరుగుతున్నాయి. గురువారం స్వామి వారు వామన అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో రాంబాబురెడ్డి, కమిటీ ఛైర్మన్ మలిరెడ్డి శ్రీనివాస్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వడిశలేరులో..

రైలు ఢీకొని యువకుడి దుర్మరణం

వి.ఎల్.పురం: రైలు ఢీకొని గుర్తు తెలియని ఒక యువకుడు మృతి చెందారు. ధవళేశ్వరం హార్లిక్స్ ఫ్యాక్టరీ సమీపంలో గురువారం ఉదయం 8.30 గంటల సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. రాజమహేంద్రవరం జీఆర్పీ హెచ్‌సీ విజయభాస్కర్ రెడ్డి తెలిపిన వివరాలు.. 25 ఏళ్ల వయసు ఉండే యువకుడు ఇక్కడ పట్టాలు దాటుతుండగా ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ ఢీ కొంది. తీవ్రంగా గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మృతుడు ముదురు నీలం రంగు టీషర్టు, షార్టు ధరించి ఉన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 0883-2442821, 94948 19898, 94414 75999 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు.

బహిరంగ వేలం

Vizag Auction తేది: 27-12-2025 (శనివారం)

Veh. No.	Vehicle Description	Year
AP16DP2034	JCB3DX	2016

వేలం జరుగు ప్రదేశం

శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., 1-438, NHAI దగ్గర, టోల్‌ప్లాజా, తరువాడ పంచాయతీ, ఆనందపురం మండలం, విశాఖపట్నం - 530052

శ్రీరామ్ ఫైనాన్స్ Ltd.,

D.No. 54-9-8, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి

0883-2465088, 98499 81384

నియంత్రికలో రాగితీగ అపహరణ

రాజానగరం: పల్లకడియంలోని పామాయిల్ తోటలో విద్యుత్తు నియంత్రికలో రాగితీగను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని కౌలు రైతు కొప్పిశెట్టి వీరబాబు రాజానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేశామని సీఐ ప్రసన్న వీరయ్య గౌడ్ తెలిపారు. రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, కడియం నియోజకవర్గాల్లో ఈ తరహా ఘటనలు ఎక్కువగా ఉన్నాయని, అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రకటన

నా క్లయింటు కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, గొల్లలమామిడాడ గ్రామం, మున్సిబ్ గారి వీధి, డోర్.నెం.4-14 కాపురస్తులు వేండపాటి పాపారెడ్డిగారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

తూ॥గో॥జిల్లా, బిక్కవోలు మం॥, పూలపల్లి గ్రామం, డోర్.నెం.5-44 కాపురస్తులు సంగిశెట్టి ప్రేమానందం గారి భార్య సంగిశెట్టి అన్నపూర్ణ గారికి చెందిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింటు కొనుగోలు చేయుటకు క్రియ అగ్రిమెంట్ పొంది యున్నారు. కావున సదరు క్రియ అగ్రిమెంట్ పై కాని షెడ్యూల్ ఆస్తిపై కాని ఏవరికైనా ఎటువంటి క్లయిములు, హక్కులు etc., అభ్యంతరాలు ఉన్న యెడల ఈ పేపరు ప్రకటన వెలువడిన 3 రోజులలోపు వ్రాతపూర్వకంగా తగిన ఆధారములతో తెలియజేయవలసినది అని కోరుచున్నాము.

షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు మండలం, బిక్కవోలు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన, పూలపల్లి గ్రామపంచాయితీకి చెందిన, పూలపల్లి గ్రామం తాలూకు

1వ ప్రతి:- జిరాయితీ పల్లం సర్వే నెం.268-3రు పూరా య.1-83ట్లులో తూర్పు వైపు య.0-89ట్లు భూమికి దర్మిలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సమగ్ర భూసర్వే చేసి మాలో 1వ వారి పేరున సర్వే నెం.268-3రుకు ఎల్.పి.నెం.2480రు దాఖలా య.0-8900ట్లు భూమికి హద్దులు. **తూర్పు:** పాతూరి అచ్చన్న గారి భూమి. **పడమర:** యిందలి 2వ ప్రతి భూమి. **ఉత్తరం:** పుంత. **దక్షిణం:** పంపన పోతురాజు వగైరాల భూమి.

సదరు హద్దుల మధ్యస్థమైన య.0-8900ట్లు భూమిన్నీ.

2వ ప్రతి:- జిరాయితీ పల్లం సర్వే నెం.268-3రు పూరా య.1-83ట్లులో పడమర వైపు య.0-94ట్లు భూమికి దర్మిలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సమగ్ర భూసర్వే చేసి మాలో 1వ వారి పేరున సర్వే నెం.268-3రుకు ఎల్.పి.నెం.2481రు దాఖలా య.0-9410ట్లు భూమికి హద్దులు. **తూర్పు:** యిందలి 1వ ప్రతి భూమి. **పడమర:** పంపన పోతురాజు గారి భూమి. **ఉత్తరం:** పుంత. **దక్షిణం:** పంపన పోతురాజు వగైరాల భూమి.

సదరు హద్దుల మధ్యస్థమైన య.0-9410ట్లు భూమిన్నీ.

డా॥ మేడపాటి ధర్మారెడ్డి, Ph.D in Law, అడ్వకేట్

డో.నెం. 64-2-2, ధనలక్ష్మి నిలయం, వాటర్ ట్యాంక్ మెయిన్ గేట్ ఎదురుగా, ప్రతాప్‌నగర్, కాకినాడ. సెల్: 8099505050.

మురుగుతో ముప్పుతిప్పలు

శిథిలమైన కాలువలో నుంచి వస్తున్న మురుగు నీరు

కాలనీ కష్టాలు

మోరంపూడి, హుకుంపేట, న్యూస్‌టుడే: పిడింగొయ్యి పంచాయతీ పరిధిలోని వేంకటేశ్వర నగర్ ప్రధాన మురుగు కాలువ శిథిలమై మురుగు నీరు రహదారి పైకి చేరుతోంది. రోజుల తరబడి అక్కడే నీరు నిలిచి ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తోంది. దోమల బెడద విపరీతంగా పెరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2019లోనే ఈ కాలనీకి మురుగు కాలువలు నిర్మించాలని కాలనీ వాసులంతా కలిసి సంతకాలు సేకరించి ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా ఇప్పటివరకు తమ సమస్య పరిష్కారం కాలేదని చెబుతున్నారు. దానికి తోడు ఇటీవల ప్రధాన మురుగు కాలువ శిథిలమవ్వడంతో సమస్య తీవ్రత పెరిగింది. ✦ మోరంపూడి పైవంతెన దిగువన జాతీయ రహదారి నుంచి ఇంజినీరింగ్ కాలేజీకి వెళ్లే మార్గంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ✦ రాజరాజేశ్వరీ నగర్, రావిచెట్టు సెంటర్, కొంతమూరు-కాతేరు మార్గంలో శ్రీరామ్‌నగర్, బ్రాహ్మణ అగ్రహారం, భవానీపురం తదితర ప్రాంతాల్లో సుమారు 5వేల మంది నివసిస్తున్నారు. కానీ ఇక్కడ కాలువల వ్యవస్థ లేదు. వాడకపు నీరంతా ఆ చుట్టుపక్కలే ఉంటుంది. ✦ బొమ్మూరు పరిధి మురళీకొండలో కేవలం ప్రధాన మార్గంలోనే ఉన్నాయి. మిగిలిన చోట లేవు. ✦ హుకుంపేటలో నిత్యం ఈ సమస్య వేధిస్తుంది.

అధికారులు పట్టించుకోవాలి..

కొన్ని రోజులుగా సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఇంట్లోని వాడకపు నీరు బయటకు వెళ్లక పోగా బయట నుంచి ఇళ్ల ముందు నిలిచిపోతోంది. ఈ సమస్యపై అధికారులు దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవట్లేదు. ఇంట్లో ప్రశాంతంగా ఉండలేకపోతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

- అలుగోళ్ల భాస్కర్‌రావు, వేంకటేశ్వరనగర్

ప్రతి అణువులోనూ దైవత్వం

బిక్కవోలు, న్యూస్‌టుడే: దైవం పరిపూర్ణమైనప్పుడు ఆ దైవస్వరూపలైన మానవులందరూ కూడా పరిపూర్ణులేనని ఆధ్యాత్మిక గురువు వివేకానంద పేర్కొన్నారు. బిక్కవోలు మండలం బలభద్రపురం ఎమ్ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్న ట్రూత్ వివేకామృతం విజయోత్సవ వేడుకలు గురువారం కొనసాగాయి. ఈ సందర్భంగా భక్తులకు శాంత్రి మంత్రంలోని అంతరార్థాన్ని, దాని విశిష్టతను వివేకానంద వివరించారు. బేధభావాలకు తావులేదని, భగవంతుడు సర్వాంతర్యామి అని అన్నారు. కులమతాలు, లింగభేదాలు వర్తించవని చెప్పారు. సృష్టిలోని ప్రతి అణువులోను దైవత్వం నిండి ఉందన్నారు. అనంతరం సాధకులు అడిగిన పలు ధర్మసందేహాలను నివృత్తి చేశారు. అదేవిధంగా ఈనెల 27న భగవద్గీతపై వివేకానంద ప్రత్యేక ప్రవచనం చేస్తారన్నారు. భగవద్గీతను సామాన్యులకు చేరువ చేయాలన్న సంకల్పంతోనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

(c) eenadu

కొవ్వూరు
•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

విద్యుత్తు సరఫరాకు అంతరాయం రేపు

బిక్కవోలు, రాజానగరం: బిక్కవోలు మండలం బలభద్రపురం విద్యుత్తు ఉపకేంద్రానికి వార్షిక మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రాజమహేంద్రవరం రూరల్ విద్యుత్తు శాఖ ఈఈ జె.పి.బి.నటరాజన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న (శనివారం) కేంద్రం పరిధిలోని బలభద్రపురం, పెద్దిపాలెం, వ్యవసాయ, కాపవరం, గంగవరం పాకలు విద్యుత్తు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. ● పల్లకడియం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్తు సరఫరా జరుగుతుందని ఈఈ జేపీబీ నటరాజన్ గురువారం తెలిపారు. వ్యవసాయ పనులకు తెల్లవారుజామున 4 గంటల నుంచి సరఫరా చేస్తామన్నారు.

తితిదే గోశాలకు పశుగ్రాసం తరలింపు

గోకవరం, న్యూస్‌టుడే: తితిదే గోశాలకు ఏడాదికి సరిపడే ఎండుగడ్డిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తితిదే దేవస్థానం పాలకమండలి సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఇటికాయలపల్లి గ్రామం నుంచి గురువారం సాయంత్రం ఆరు గడ్డి లారీలను తరలించారు. స్థానిక నాయకులతో కలిసి ఆయన జెండా ఊపి ఈ లారీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 26 లారీల గడ్డిని తరలించామన్నారు. ఈ సీజన్ ముగిసేసరికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 లారీల గడ్డిని తరలిస్తామన్నారు. నాయకులు పిల్లా చంటిబాబు, గాజింగం సత్తిబాబు, దాసరి తమ్మనదొర తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498
ఉ॥ 10 - మ॥ 1 | ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

వ్యర్థాలతో ఇక్కట్లు..

సమస్య: రైల్వే బైపాస్ రహదారికి ఇరువైపులా చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలను విచ్చలవిడిగా పోస్తున్నారు. చెత్తలో పందులు, కుక్కలు సంచరిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. **- డి.ధర్మరాజు, కొవ్వూరు**

సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి చెత్త, ఇతర వ్యర్థాలు తొలగించి, ఇకపై పోయకుండా చర్యలు తీసుకుంటాం. **- రవికుమార్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి** - న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

లీకుకు మరమ్మతులు

ఈనాడు స్పందన

నిడదవోలు, న్యూస్‌టుడే: మండలంలోని కలవచర్ల వద్ద ఉన్న పైపులైన్‌కు మరమ్మతులు చేశారు. గ్రామ శివారు ఉన్న పైపులైన్ లీకులు ఉండటంతో ఈనెల 24న 'ఈనాడు'లో 'లీక్.. నీటి సరఫరా పాట్లు' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన పంచాయతీ అధికారులు లీకు తక్షణమే మరమ్మతులు చేశారు.

సమస్య: నల్లాకులవారిపాలెం జాతీయరహదారి నుంచి ముక్కామల తూము రోడ్డు మీదుగా ముత్యాలవారి పాలెం వెళ్లే రోడ్డు గోతుల మయంగా ఉంది. మరమ్మతులు చేసిన మళ్లీ ఇదే పరిస్థితి. ఈ సమస్యను పరిష్కరించాలి. **- నాగేశ్వరరావు, న్యాయవాది, ముక్కామల, పెరవలి మండలం**

సమాధానం: నల్లాకులవారిపాలెం నుంచి ముక్కామల మీదుగా ఎర్రవంతెన వరకు, కానూరు-గోపవరం రోడ్డుకు కలిపి నిధులు రూ.4.20కోట్లు విడుదలయ్యాయి. ఈ రోడ్డు నల్లాకులవారిపాలెం నుంచి ముక్కామల తూము కూడలి వరకు 5.5 మీటర్ల మేర సిమెంటు రోడ్డు, అక్కడ నుంచి ఎర్రవంతెన వరకు తారు రోడ్డు మంజూరైంది. దీనికి టెండర్ల ప్రక్రియ పూర్తియ్యిందని పనులు త్వరలో మొదలుపెడతాం. **- శ్రీనివాసు, ఏఈ - న్యూస్‌టుడే, పెరవలి**

గడ్డర్లున్నా.. లేనట్లే

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం సమిశ్రగూడెం వద్ద పశ్చిమడెల్టా ప్రధాన కాలువపై 94 ఏళ్ల(1931)లో వంతెన నిర్మించిన పురాతన వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో భారీ వాహనాలు నిలువరించేందుకు అధికారులు వంతెనకు అటు ఇటు గడ్డర్లు ఏర్పాటు చేసినా ప్రయోజనం మాత్రం నామమాత్రంగానే ఉంది. ఈ వంతెనను బ్రిటిష్ వారు ఆనాటి ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా నిర్మించారు. నేటికి వినియోగంలో ఉంది. వంతెనపై నుంచి కేవలం 10 టన్నుల బరువు.. 15 కేఎంపీహెచ్ వేగంలో మాత్రమే వాహనాలు వెళ్లాల్సి ఉంది. రక్షణ చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలం కావడంతో నిత్యం గడ్డర్ల వద్ద సమస్య. ఒకటి సమిశ్రగూడెం వంతెన దగ్గర ఒక గడ్డర్ ఏర్పాటు చేయగా, మరొకటి నిడదవోలు వైపు ఆర్వోబీ వద్ద ఏర్పాటు చేశారు. వీటి వద్ద పోలీసులను నియమిస్తే తప్ప వీటికి రక్షణ ఉండి భారీ వాహనాలను నిలువరించే అవకాశం ఉంటుంది. వంతెన వద్ద గతంలో కానిస్టేబుల్ ఉండేవారు. ప్రస్తుతం చాలా సందర్భాల్లో ఉండటం లేదు. దీంతో భారీ వాహనాలు గడ్డర్లను బలంగా ఢీకొన్న సంఘటనలూ లేకపోలేదు. అయితే ప్రస్తుతం నిడదవోలులో నిర్మాణంలో ఉన్న ఆర్వోబీ పనుల నిమిత్తం సిమెంట్‌ను కలిపే భారీ వాహనం వెళ్లేందుకు అటు ఇటు గడ్డర్ల పైభాగం పైకి.. కిందకు.. లేచేలా ఏర్పాటు చేశారు. దీంతో వాటి కింద నుంచి భారీ వాహనాలు కూడా రాకపోకలు సాగించడంతో వాటిని ఢీకొని అవి పూర్తిగా విరిగిపోయాయి. ప్రస్తుతం సమిశ్రగూడెం వంతెన వద్ద, నిడదవోలు వైపు గడ్డర్‌కు అసలు అడ్డకమ్మీలు లేవు. దీంతో వంతెనపై నుంచి భారీ వాహనాలు యథావిధిగా రాకపోకలు సాగిస్తున్నాయి. సమిశ్రగూడెం వైపు పగలు అప్పుడప్పుడు పోలీసులు ఉండటంతో వాహనాల రాకపోకలు కొంత నిలువరించినా రాత్రి సమయంలో మామూలు పరిస్థితే.

సమిశ్రగూడెం పురాతన వంతెన వద్ద గడ్డర్‌పై లేని అడ్డుకట్ట

వంతెనపై రాత్రి సమయంలో దూసుకువెళ్తున్న భారీ వాహనం

అందెల రవళి.. నాట్య మయూరి

నిడదవోలు, న్యూస్‌టుడే: హిందూ సమ్మేళనం నేపథ్యంలో గురువారం నిడదవోలు భ్రమరీ కూచిపూడి నాట్య నిలయం నాట్య గురు పోతల పావని ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన కూచిపూడి, భరత నాట్యం, వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దానితో పాటు రాయపేట వేదవ్యాస సంస్కృత పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, దాసర్ల యోగా గురువు గణేష్ గరుడ జమ యోగా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి.

నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న కళాకారులు

హిందూధర్మ పరిరక్షణకు కృషి

శ్రీధర్ స్వామీజీని సత్కరిస్తున్న సమ్మేళన సభ్యులు

నిడదవోలు, న్యూస్‌టుడే: హిందూ ధర్మ సంస్కృతి పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలని యజ్ఞపురాధీశ్వరి ప్రపంచ వాసవీ మహా పీఠాధీశ్వరులు శ్రీధర్ స్వామీజీ అన్నారు. మండలంలోని తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మతల్లి ఆలయ ఆవరణలో గురువారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలను ఆధ్యాత్మిక క్షేత్రాలుగా తీర్చిదిద్దేందుకు గోమాతల్ని, మన ఇతిహాసాలను సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, దత్తపీఠాధిపతి తమ్మిన అనంత కృష్ణ, సురేష్‌శాస్త్రి, నిర్వహణ సమితి అధ్యక్షుడు దేవులపల్లి రవిశంకర్, కార్యదర్శి గాలి బంగారయ్య, కోశాధికారి వలివేటి వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుక.. సందేశ వీచిక

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : కొవ్వూరు పట్టణం, గ్రామీణంలో గురువారం క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. ప్రార్థనా మందిరాలు దేదీప్యమాన కాంతులతో శోభాయమానంగా కాంతులీనాయి. మానవాళి భయాలను దూరం చేసి శాంతి, సమాధానాల కోసం క్రీస్తు పరిశుద్ధాత్మతో జన్మించారని బోధకులు ఉపన్యసించారు. స్థానిక క్రిస్టియన్‌పేట సెయింట్ పాల్స్ లూథరన్, టౌన్, ఇమ్మానియేల్, బ్రిడ్జిపేట సువార్త నిలయం తదితర చర్చిల్లో బుధవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు, యేసు మహిమలను తెలిపే నాటికలు, నృత్య ప్రదర్శనలు కొనసాగించారు. చిన్నారులు బైబిల్ పఠనం చేసి గీతాలు ఆలపించారు. చిన్నారులు దేవదూతలు, క్రిస్మస్ తాతల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి లూథరన్ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్నారు.

క్రీస్తు సందేశం వినిపిస్తున్న పాస్టర్

గోపాలపురంలో చిన్నారుల ర్యాలీ

చాగల్లు: చాగల్లు, మల్లవరం, బ్రాహ్మణగూడెం తదితర ప్రాంతాల్లో చిన్నారులు క్రిస్మస్ తాత వేషధారణలో కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘస్థులకు బహుమతులు అందించారు.

తాళ్లపూడి: వేగేశ్వరపురం గోదావరి మేరిమాత, లూథరన్ తదితర చర్చిల్లో వేడుకలు జరిగాయి. అధిక సంఖ్యలో విశ్వాసులు హాజరై ప్రార్థనలు చేశారు. విద్యుద్దీపాలతో చర్చిలను అలంకరించారు.

గోపాలపురం, దేవరపల్లి: క్రిస్మస్‌ను పురస్కరించుకుని గోపాలపురం, దేవరపల్లి మండలాల పరిధిలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. గౌరీపట్నం నిర్మలగిరి పుణ్యక్షేత్రంలో క్షేత్రం డైరెక్టర్ ఫాదర్ జాన్‌పీటర్ ఆధ్వర్యంలో మేరిమాత ఆలయం వద్ద కేకు కోశారు. గోపాలపురంలోని లూథరన్, ఆర్‌సీఎం, షాలెం మందిరాల వద్ద వేడుకలు జరిగాయి.

నల్లజర్ల: చీపురుగూడెం గ్రామానికి చెందిన సామాజిక వేత్త వసంతాడ ఆనంద్‌స్వరూప్ దంపతులు నల్లజర్ల పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న కాలనీలో చిన్నారులకు స్వీట్లు పంచారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

నల్లజర్ల: సమాజంలో ప్రతీ ఒక్కరూ మంచి ప్రవర్తన కలిగిఉండాలని చీపురుగూడెం విన్ ఆఫ్ ప్రేయర్‌హౌస్ పాస్టర్ మరపట్ల జోజి అన్నారు. గురువారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

ఉండ్రాజవరం: బన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, పండ్లు గురువారం పంపిణీ చేశారు. ఉండ్రాజవరం, వేలివెన్ను, తాడిపర్రు, చిలకపాడు, వడ్లూరు, చివటం, పాలంగి చర్చిల్లో కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. కొవ్వొత్తులతో ప్రదర్శన చేసి అన్నసమారాధనలు చేపట్టారు.

చాగల్లులో కేకు కోస్తున్న చిన్నారులు

గోస్తనదితోటలో రగ్గులు పంపిణీ చేస్తున్న బన్ని

అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ పార్కు ప్రారంభం

నిడదవోలు, న్యూస్‌టుడే: మండలంలోని సమిశ్రగూడెం అరుంధతీపేటలో తృప్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.13 లక్షలతో ఏర్పాటు చేసిన బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్‌ల పార్కును ట్రస్ట్ ఛైర్మన్ వడ్లమూడి దేవదాసు, రాకడ సుదర్శనరాజులు ప్రారంభించారు. అనంతరం బాబూ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేశాబత్తుల జ్యోత్స్నప్రియాంక, వైస్ ఎంపీపీ వడల రత్నకుమారి, సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ముప్పిడి రాజారత్నం, కొల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు. ● నిడదవోలు పట్టణంలోని కృపాధార సెంటినరీ లూథరన్ దేవాలయంలో నిర్వహించిన సంధ్యా క్రిస్మస్‌లో సినడ్ ఫార్మర్ బిషప్ యు.జెకర్యా, ఆరాధనలో బెంగళూరు యునైటెడ్ థియోలాజికల్ కళాశాల రీసెర్చి స్కాలర్ కె.జాన్ సైకలాబ్‌లు పాల్గొన్నారు.

ఉద్యానాన్ని ప్రారంభిస్తున్న దేవదాసు, సుదర్శనరాజు

తేలిన రాళ్లు.. ప్రమాదాలకు ఆనవాళ్లు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మండలంలోని పాలంగి నుంచి ఉండ్రాజవరం వెళ్లే రహదారి ఆశ్రమం ప్రాంతంలో పాడైంది. రాళ్లు లేచి ఛిద్రంగా తయారైంది. ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. మరమ్మతు పనులు చేయించాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు. రహదారిని పరిశీలించి మరమ్మతులు చేయిస్తామని ఆర్‌అండ్‌బి ఏఈ శ్రీనివాసు తెలిపారు.

బంకు ప్రాంతంలో దెబ్బతిన్న రహదారి

హరిబాబుకు సత్కారం

చాగల్లు : తెదేపా రాజమహేంద్రవరం పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఆళ్ల హరిబాబుకు నాయకులు గురువారం శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందిగం శ్రీను, తాళ్లూరి హరిశ్చంద్రప్రసాద్, ఈ.మురళి, కె.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క.. ప్రవాహం ఎట్టా

జంగారెడ్డిగూడెం నుంచి నల్లజర్ల మీదుగా ఉంగుటూరు వెళ్లే తాడిపూడి కాలువ గట్టు సింగరాజుపాలెం, వెంకట్రామన్నగూడెం పరిసరాల్లో గుర్రపుడెక్కతో పూడిపోయింది. పూడికతీతలు లేక గుర్రపుడెక్కతో పాటు పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నాయని రైతులు వాపోతున్నారు. అధికారులు చొరవచూపి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నల్లజర్ల

ఆసుపత్రి చుట్టూ చెత్తే...

నిడదవోలు, న్యూస్‌టుడే: మండలంలోని సమిశ్రగూడెంలో గ్రామ సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మధ్య ఉన్న ఖాళీ స్థలం చెత్తకు నిలయంగా మారింది. పీహెచ్‌సీ పక్కన పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా మారింది. చెత్త కుప్పల కారణంగా వస్తున్న దుర్వాసనతో ఆసుపత్రిలోని వైద్యులు, రోగులు, సచివాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విపరీతంగా పెరిగిన గడ్డి నుంచి పీహెచ్‌సీలోకి పాములు చేరుతున్నాయని ఆసుపత్రి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను గ్రామ కార్యదర్శి కె.శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

సమిశ్రగూడెం సచివాలయం-పీహెచ్‌సీల మధ్య చెత్తకుప్పలు

ఆసుపత్రి పక్కనే పేరుకుపోయిన పిచ్చిమొక్కలు

రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు పెద్దాపురం బాలిక

గోపాలపురం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా నున్నలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ ఎంపిక పోటీల్లో గోపాలపురం మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన **తానింకి యశశ్రీ** ప్రతిభ చూపింది. వారం రోజుల పాటు క్రికెట్ అండర్-17 విభాగంలో 13 జిల్లాల నుంచి వచ్చిన జట్ల మధ్య హోరాహోరీగా మ్యాచ్‌లు సాగాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జట్టు తరపున పాల్గొన్న యశశ్రీ మంచి ప్రతిభ చూపడంతో సెలక్టర్లు ఎంపిక చేశారు. వచ్చే నెల జరిగే పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున ఆల్‌రౌండర్‌గా ఆడనున్నట్లు ఆమె తల్లిదండ్రులు సత్యవతి, సత్తిబాబు తెలిపారు. చిన్నారిని గ్రామస్థులు, శిక్షకులు నాగరాజు, రమాదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.

బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడిగా గోపీయాదవ్

నియామకపత్రాన్ని అందుకుంటున్న గోపీయాదవ్

నిడదవోలు : ఆర్.కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడిగా నిడదవోలుకు చెందిన గంగుల గోపీయాదవ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేశ్ భవాని యాదవ్ గురువారం నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పట్టణ బీసీ నాయకులు మీసాల శ్రీనివాసరావు, మజ్జి సూరిబాబు, తీర్థాల ఆంజనేయబాబు పాల్గొన్నారు.

సుపరిపాలనకు వాజ్‌పేయీ మార్గదర్శకం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమ సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన ఘనత మాజీ ప్రధాని వాజ్‌పేయీకి దక్కుతుందని భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అన్నారు. ఆయన జయంతి సందర్భంగా సుపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని కొవ్వూరులోని నూలు వారి సత్రంలో గురువారం నిర్వహించారు. వాజ్‌పేయీ చిత్రపటానికి నాగేంద్ర, నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సుపరిపాలన, సంస్కారవంతమైన జీవన విధానానికి వాజ్‌పేయీ మార్గదర్శకంగా నిలుస్తారన్నారు. కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు తాడిమళ్ల విజయవాణి, బీవీ ముత్యాలరావు, తురగ భాస్కరరావు, దేగల సునీత, ముప్పరాజు శ్రీనివాసరావు, మాట్ల ఆంజనేయులు, సాయిరాజు, కొండపల్లి రత్నసాయి తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో నాయకుల నివాళి

ఉండ్రాజవరం : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతిని భాజపా నాయకుల ఆధ్వర్యంలో ఉండ్రాజవరంలోని లింగాలదిబ్బలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు బూరుగుపల్లి వెంకటేశ్వర్లు, అక్కిన గోపాలకృష్ణ, సుంకవల్లి సూర్యనారాయణ, ఆకెళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయీ జయంతి వేడుకలు

పెరవలి : మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతిని మండలంలోని తీపర్రులో కిసాన్‌మోర్చా అధ్యక్షుడు సింహాద్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కరుటూరి సుబ్బారావు, నందమూరి నారాయణరావు, శ్రీనివాసు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరులో నినాదాలు చేస్తున్న భాజపా నేతలు

వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులర్పించిన భాజపా నాయకులు

పేదలకు రగ్గులు అందజేత

నిడదవోలు : మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతిని పురస్కరించుకుని మండలంలోని తాళ్లపాలెంలో భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగా వెంకటేశ్వరరావు గురువారం పేదలు, వృద్ధులకు రగ్గులు అందజేశారు. పట్టణ అధ్యక్షుడు మోర్త ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రా రామకృష్ణ, నాయకులు పినిశెట్టి సూర్యచంద్రరావు, కొప్పుల సత్యనారాయణ, బొర్రా ఉమాసత్యనారాయణ, తోరం జయశ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదలకు రగ్గులు అందిస్తున్న రంగా వెంకటేశ్వరరావు

ట్రక్ ఆటో, ద్విచక్రవాహనం ఢీ

తాళ్లపూడి, న్యూస్‌టుడే : మండలంలోని బల్లిపాడు- పెద్దేవం రహదారి మధ్యలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనచోదకుడికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల వివరాలు ప్రకారం ఏలూరు జిల్లా పోలవరానికి చెందిన ఆర్.సురేష్‌కుమార్ ద్విచక్ర వాహనంపై నిడదవోలు నుంచి తాళ్లపూడి మీదుగా స్వగ్రామానికి వెళుతుండగా ఆయన నడుపుతున్న వాహనం, తాళ్లపూడి నుంచి పెద్దేవం వెళ్తున్న ట్రక్ ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో సురేష్‌కుమార్ తల, కాలుపై తీవ్రగాయాలు కావడంతో 108 వాహనంలో కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

శిల్పి సాయిబాబా మృతి

పెరవలి, న్యూస్‌టుడే: బండారు సత్యం శిల్పకళా నిలయం శిల్పి **బండారు సాయిబాబా** (65) గురువారం కన్నుమూశారు. మండలంలోని కొత్తపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన ఈయన శిల్పిగా గాంధీ, నెహ్రూ, అంబేడ్కర్, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, వంగవీటి మోహనరంగా, ఎన్టీరామారావు, వాజ్‌పేయి, వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలు తయారు చేశారు. ఆంజనేయస్వామి, గరుత్మంతుని అతిపెద్ద విగ్రహాలు పెరవలి, ఏలూరు దగ్గర కలపర్రు, తిరుపతి, ద్వారాకాతిరుమల వద్ద 40 నుంచి 60 అడుగుల ఎత్తయిన విగ్రహాలు రూపొందించారు. సాయిబాబా మృతదేహానికి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మెన్ బూరుగుపల్లి శేషారావు పూలదండ వేసి నివాళులర్పించారు. మంత్రి కందుల దుర్గేష్, తెదేపా నాయకులు మారిశెట్టి పోతురాజు, సలాది కృష్ణమూర్తి, బొడ్డు రామాంజనేయులు, అతికాల వెంకటరామకృష్ణమ్మ, కేతా నాగేశ్వరరావు తదితరులు సంతాపం తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ
ఇద్దరు యువకులకు గాయాలు

చాగల్లు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ఇద్దరు యువకులు గాయపడినట్లు గ్రామీణ ఎస్సై కె.శ్రీహరి తెలిపారు. వివరాల ప్రకారం.. గోపాలపురం మండలం వెంకటాయపురానికి చెందిన ఎం.అనిల్, స్నేహితుడు జి.వెంకటేష్ బుధవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై నిడదవోలు వెళుతుండగా కొవ్వూరు మండలం పంగిడి వద్ద లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో వారిద్దరూ గాయపడడంతో చికిత్స నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్రీడా వికాస కేంద్ర నిర్మాణం పూర్తయ్యేనా...

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పట్టణంలో కాసేపు సేదదీరడానికి సరైన పార్కు లేని దుస్థితి. దీని నుంచి విముక్తి కలిగించి ఆహ్లాదం కల్పించే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. పట్టణానికి మంజూరైన 14వ ఆర్థిక సంఘం రూ.26 లక్షలతో విద్యానగర్‌లో ఉద్యానం అభివృద్ధి చేసేందుకు 2016లోనే ప్రణాళిక సిద్ధంచేసినా కార్యరూపం దాల్చలేదు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరుచేసింది. స్టేడియం నిర్మాణానికి స్థలం అందుబాటులో లేకపోవడంతో విద్యానగర్‌లోని ఉద్యానాన్ని ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కేటాయిస్తూ కౌన్సిల్‌లో తీర్మానం చేశారు. 2018 నవంబరు 15న అప్పటి ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు శంకుస్థాపన చేయగా రూ.40 లక్షల వరకు వ్యయం చేశారు. అనంతరం వైకాపా ప్రభుత్వం రావడంతో పనులు నిలిచిపోయాయి.

నిడదవోలులో మధ్యలోనే నిలిచిన క్రీడా వికాస కేంద్ర నిర్మాణం

పార్కు పోయి.. పనుల నిలిచి..

స్టేడియం నిర్మాణంతో ఆహ్లాదం కరవవుతుందని విద్యానగర్, బాలాజీనగర్ తదితర ప్రాంతాల వారు గతంలోనే ఆవేదన వ్యక్తంచేసినా స్టేడియం నిర్మాణానికి సహకరించారు. 2016లో విద్యానగర్ పార్కు అభివృద్ధికి రూ.5 లక్షలు మంజూరుచేసినా అప్పట్లో పనులు పూర్తిస్థాయిలో జరగలేదు. దీంతో ప్రస్తుతం ఉద్యానం లేదు... క్రీడా వికాస కేంద్రం లేదన్నట్లుగా మారింది.

అప్పటి సీఎం చేతుల మీదుగా ప్రారంభం..

విద్యానగర్ ఉద్యానవనాన్ని 2005 జులై 3న ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం అధికారుల నిర్లక్ష్యంతో అధ్వానస్థితికి చేరుకుంది. 2013లో కాలిబాట, 5 బెంచీలు, విద్యుదీపాలు, నీటి సరఫరాకు మోటార్‌ను ఏర్పాటుచేశారు. ఉద్యానవన ఆవరణంతా మొక్కలు నాటారు. గోదావరి పుష్కరాల సమయంలో రూ.3 లక్షల పుష్కర, మున్సిపల్ సాధారణ నిధులు రూ.2 లక్షలతో పనులు చేపట్టారు. 2015-16, 2016-17 సంవత్సరాల నిధులతో పార్కుల అభివృద్ధికి ప్రభుత్వం ఆమోదం తెలిపినా పనులేమీ జరగలేదు. ఈ పరిస్థితుల్లో ఇండోర్ స్టేడియాన్ని రూ.2 కోట్ల నిధులతో చేపట్టడంతో ఆనందం వ్యక్తమైనా ప్రస్తుతం నిరాశ తప్పడంలేదు. అధికారులు స్పందించి నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రకటన

మా క్లయింట్ తూ॥గో॥ జిల్లా, దేవరపల్లి (మం), సంగాయగూడెం గ్రామస్తులు అయిన లేటు గద్దే ప్రకాశం గారి కుమారుడు కోటేశ్వరరావు గారి సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునదేమనగా,
కుటుంబ పరిష్కారం ప్రకారం నా క్లయింట్ తండ్రి గారు యర్నగూడెం రెవెన్యూలోని R.S.No.613/2లో య.4-00 భూమి మరియు ఇతర ఆస్తులు తీసుకునియున్నారు. ఆయన అనంతరం సదరు భూమి ముగ్గురు కుమారులు తీసుకొనేలా ఏర్పాటు కాబడినది. కాని ఆయన జీవితకాలములో సదరు భూమిని తన భార్యకు చెందేలా దస్తావేజు వ్రాసియున్నారు. అది చెల్లనేరదు. సదరు భూమిలో నా క్లయింట్కు 1/3 వంతు హక్కు కలదు. కానీ నా క్లయింట్ తల్లి మరియు తమ్ముళ్లు కలిసి లాలూచీగా భూమిని తల్లిగారి ద్వారా అమ్మించి క్రియ సొమ్ము మొత్తం తీసుకొనే ప్రయత్నంలో ఉన్నట్లు తెలియవచ్చినది. కావున సదరు భూమిని ఎవరు కొన్ననూ ఎట్టి లావాదేవీలు జరిపిననూ నా క్లయింటును బైండు చేయజాలవని, నష్టపోవుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వల్లభనేని వెంకట సుబ్బారావు, అడ్వకేట్
కొవ్వూరు, సెల్: **94403 44152**

(c) eenadu

కారుచీకట్లో మృత్యుకేక

● అగ్నికీలల్లో ప్రయాణం
● బతుకుబండి భస్మీపటలం

(న్యూస్‌టుడే, చిత్రదుర్గం, శివాజీనగర)

ఇటు క్రిస్మస్ పండగ.. ఆ చివర ఆదివారం. వరుసగా నాలుగు రోజుల వారాంతపు సెలవులు! ఉల్లాసంగా గడపాలని కదిలిన వారి విహారం.. హృదయ విదారకంగా మారింది. నిత్యం వేలాది వాహనాలతో కిటకిటలాడుతూ కనిపించే బెంగళూరు- పుణె రహదారి భగ్గున మండినంత పనైంది. బెంగళూరు ఆనందరావు కూడలి నుంచి బుధవారం రాత్రి యలహంక, గురుగుంటపాళ్య, నెలమంగళ మీదుగా 33 మందితో గోకర్ణ గమ్యస్థానంగా ప్రయాణాన్ని ప్రారంభించిన 'సీబర్డ్' విలాసవంత బస్సు.. నెలమంగళ టోల్‌ను 11.16 గంటలకే అధిగమించింది. శిర- హిరియూరు పట్టణాల మధ్య గొర్లత్తు గ్రామ కూడలిలో నిప్పుల కొలిమిలా మారిందనే చేదువార్త గురువారం తెలతెలవారకనే ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది. అర్ధరాత్రి రెండు-మూడు గంటల మధ్య అగ్నిదేవుడి అట్టహాసాన్ని ఆపేవారే కరవయ్యారు. ఆ మార్గంలో వెళుతున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన సరకు రవాణా లారీ ఓ వైపు నుంచి అదుపుతప్పి.. మరోవైపు వెళుతున్న బస్సు మీదకు దూసుకొచ్చిన తీరు భయానకం. ఓ బాలిక, లారీ డ్రైవర్‌తో పాటు ఆరుగురు మంటల్లో కాలిపోయి.. మిగిలిన వారు ప్రాణాలతో బయటపడిన తీరు వేటికవే హృదయ విదారకం. చిత్రదుర్గం జిల్లా ఎస్పీ రంజిత్ కుమార్ బండారు వెల్లడించిన సమాచారం ప్రకారం.. ప్రమాద సమయంలో విపరీతమైన పొగమంచు చుట్టుముట్టింది. ప్రమాదానికి ఇదీ ఓ కీలక కారణం. ఆ సమస్యతోనే లారీ చోదకుడు అదుపుతప్పాడని అనుమానిస్తున్నారు. ఓవైపు నుంచి లారీ.. మరోవైపు వెళుతున్న బస్సు డీజిల్ ట్యాంకు ఒక్కసారిగా ఢీకొన్న వేళ.. భయానక శబ్దం వినిపించిందని అక్కడి వారు వివరించారు. బస్సు పూర్తిగా కాలిపోగా.. లారీ ముందుభాగం బుగ్గిగా మారింది. బస్సులో గుర్తించలేనంతగా మారిపోయిన మృతదేహాల వివరాలు తేల్చడానికి వైద్య నిపుణులు గురువారం మధ్యాహ్నం వరకు శ్రమించారు. ఆపై కుటుంబసభ్యులకు అప్పగించారు.

నెలమంగల సమీపాన రాత్రి 11.16 గంటలకు టోల్ గేట్ దాటుతున్న 'సీబర్డ్'

విలాసవంత 'సీబర్డ్' బస్సు.. చివరికిలా మారింది

బస్సు ప్రమాద స్థలాన్ని సూచించే చిత్రపటం

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రంజిత్‌కుమార్

● ప్రమాదం అనంతరం.. బాధితులను వేగంగా గుర్తించడానికి బుకింగ్ వివరాలు ఉపకరించాయి. ఈ ప్రయాణికుల్లో 29 మంది టికెట్లు తీసుకోగా.. బిందు అనే మహిళ తన కుమార్తె రియా (5)ను వెంట తీసుకెళ్లి ప్రమాదంలో చిక్కారు. ప్రయాణికుల్లో ఇద్దరు శివమొగ్గ, మరో ఇద్దరు కుమట, మిగిలిన వారు గోకర్ణ వరకు ప్రయాణించాలనుకున్నారు.

● ప్రమాదాన్ని గుర్తించిన ఆ మార్గంలో వెళ్లేవారు, స్థానికులు అప్రమత్తమయ్యారు. ఆగిపోయిన బస్సు కిటికీలు బద్దలుగొట్టడానికి సాహసించారు. ఎక్కువ మంది వేగంగా కిందకు దూకేయడంతో బతికిపోయారు. లేదంటే మృతుల తీవ్రత పెరిగేది. హిరియూరు నుంచి అగ్నిమాపక యంత్రం వచ్చేలోగా బస్సును మంటలు చుట్టుముట్టాయి. దావణగెరె బీజేపీ రవికాంతేగౌడ, చిత్రదుర్గం ఎస్పీ రంజిత్‌కుమార్ తదితరులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రహదారి పక్కన.. ప్రస్తుతం బస్సు రూపమిలా మిగిలింది..

ప్రమాదానికి కారణమైన కంటైనర్ వాహనాన్ని తొలగిస్తున్న క్రేన్

నిప్పు కణికను తలపించిన వాతావరణం..

అత్యవసర ద్వారాల్లో అలసత్వం

పై ద్వారాలూ పని చేయాల్సిందే

ఈనాడు, బెంగళూరు : ఏడాది చివరి వారంలో మరో బస్సు ప్రమాదం రాష్ట్ర ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది. జాతీయ రహదారి 48లో గురువారం వేకువజామున సంభవించిన బస్సు ప్రమాదంలో ఆరు మంది బూడిద కాగా మరో నలుగురు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారు. సరిగ్గా రెండు నెలల కిందట బెంగళూరుకు వస్తున్న ఓ ప్రైవేటు బస్సు కర్నూలు శివార్లలో ఇదే తరహా ప్రమాదానికి గురైన సంఘటన మరువక ముందే మరో బస్సు ప్రమాదం సుదూర ప్రయాణాలంటే హడలెత్తించేలా చేస్తోంది. డ్రైవర్ నిర్లక్ష్యం, జాగ్రత్తలతో సంబంధం లేకుండానే అగ్ని ప్రమాదాల్లో ప్రయాణికుల ప్రాణాలకు భద్రత లేని పరిస్థితి. అది కేఎస్ఆర్టీసీ అయినా, ప్రైవేటు బస్సులైనా భద్రతలో రాజీపడితే ఆ ప్రయాణం ఆందోళనకరమే.

ఆ వ్యవస్థలే రక్ష..

అక్టోబరు 24 నాటి కర్నూలు బస్సు ప్రమాదంతో పోలిస్తే చిత్రదుర్గంలో జరిగిన తాజా ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య తక్కువ అన్న సమాచారం ఊరట కల్గించేదే. కర్నూలు బస్సు ప్రమాదం, తాజా ప్రమాదాల్లో బస్సు డ్రైవర్ల తప్పిదం దాదాపు లేదు. వేళకాని వేళ మార్గ మధ్యలో ఆకస్మికంగా ఎదురైన వాహనాల వల్ల ఈ రెండు సంఘటనల్లో బస్సుల్లో అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. రెండు సంఘటనల్లోనూ బస్సుల డీజిల్ ట్యాంకర్లే ప్రమాదానికి కారణమయ్యాయి. కానీ ఈ రెండు సంఘటనల్లో మరణాల సంఖ్య వేర్వేరుగా ఉండేందుకు ఆ బస్సుల్లో అనుసరించిన భద్రతా వ్యవస్థలే. తాజా చిత్రదుర్గ సంఘటనలో దాదాపు 20మంది అత్యవసర ద్వారాల నుంచి

మారిన పరిస్థితిలో సీట్ల కన్నా ద్వారాలే ముఖ్యం

ప్రయాణికుల ప్రాణాలకు రక్షణేదీ?

బయటపడగలిగారంటే ఆ బస్సుల్లో మూడు అత్యవసర ద్వారాలు ఉండటం కారణం. పైగా ఆ బస్సుల్లో అద్దాలు పగులగొట్టే సామగ్రి కూడా ప్రతి సీటు వద్ద ఉండటం ప్రయాణికుల ప్రాణాలకు రక్షగా మారింది.

ఆదాయం కోసమే..

కేఎస్ఆర్టీసీ స్లీపర్ కోచ్‌తో పాటు ఏదైనా సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో కనీసం మూడు అత్యవసర ద్వారాలు ఉండాలన్న నిబంధన అమలులో ఉంది. ప్రైవేటు బస్సుల్లోనూ ఇదే తరహా వ్యవస్థలుండాలన్న నిబంధన ఉన్నా ఈ ద్వారాల వల్ల నాలుగు సీట్లు తీసేయాల్సి వస్తోందని ప్రైవేటు యాజమాన్యం ఆలోచిస్తోంది. దూర ప్రాంతాలకు ఓ సీటుకు సగటున రూ.వేయి టికెట్ ధర ఉండగా అత్యవసర ద్వారాల వల్ల రూ.4వేల నష్టం వస్తుందని ఆ ద్వారాలను అమర్చలేకపోతున్నారు. పైగా ఏళ్ల క్రితం తయారైన బస్సుల్లో భారతీయ మోటారు వాహన చట్టం ప్రకారం మూడు అత్యవసర ద్వారాలు ఉండాల్సి ఉన్నా వాటిని తొలగించి అక్రమంగా ఫిట్‌నెస్ ధ్రువీకరణ పత్రాలు(ఎఫ్‌సీ) పొందుతున్నట్లు తెలుస్తోంది. 15ఏళ్ల సర్వీసున్న బస్సులను అనివార్యంగా రద్దు చేసే నిబంధనను కూడా ఎక్కువ ప్రైవేటు యాజమాన్యాలు పెడచెవిన పెడుతున్నాయి.

ఎర్రబస్సుల్లోనూ అత్యవసర ద్వారాలు

ఆడిటింగ్ తప్పనిసరి

కేఎస్ఆర్టీసీ బస్సులను ప్రతి రెండు నెలలకు ఓసారి ఆడిటింగ్ చేస్తాం. ఈ సమయంలో బిగుసుకుపోయిన కిటికీలు, అత్యవసర ద్వారాలను బాగుచేస్తాం. ప్రైవేటు బస్సుల్లోనూ ఇదే తరహా ఆడిటింగ్ చేపట్టాలని ఆదేశించాం. ఇప్పటికీ కొన్ని బస్సులు తమ త్రైమాసిక ఆడిటింగ్ నివేదికలు ఇవ్వలేదు. ఇకపై తప్పనిసరి ఆడిటింగ్‌తో పాటు అత్యవసర ద్వారాల నిర్వహణ చేయని బస్సులకు ఎఫ్‌సీ నిలిపివేస్తాం. ప్రయాణాలకు ముందుగా డ్రైవర్ల మానసిక, శారీరక పరిస్థితిని పరిశీలించటం, మంచు అధికంగా ఉన్న మార్గాల్లో వేగాన్ని నియంత్రించే నిబంధనలు జారీ చేస్తాం.

-రామలింగారెడ్డి, రవాణాశాఖ మంత్రి

నా బిడ్డను ఎక్కడైనా చూశారా..

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : చక్కని సెలవులను ఆస్వాదించాలనుకున్న వారే 'సీబర్డ్' బస్సులో పయనించి చేదు అనుభవానికి గురయ్యారు. ఆహ్లాదానికి నెలవైన గోకర్ణ సముద్ర తీరంలో విహరించాలనుకున్న వారు బతుకు జీవుడా అంటూ ఆర్తనాదాలు చేయాల్సి వచ్చింది.

● ఈ బస్సులో పయనించిన మిలన, నవ్య, మానస.. బెంగళూరులో ప్రముఖ ఐటీ సంస్థ ఉద్యోగులు. ముగ్గురూ వారాంతపు సెలవులను గడపడానికి గోకర్ణను ఎంచుకుని బస్సులో బయలు దేరారు. వారిలో మిలన అదృష్టం బాగుండి కిటికీలోంచి దూకి ప్రాణాలు రక్షించుకుంది. మానస, నవ్య.. మృతదేహాలు గుర్తుపట్ట లేని పరిస్థితి. వారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించడం సంఘటన స్థలంలో చూసిన వారి హృదయాలు ద్రవించాయి.

● హాసన జిల్లా చన్నరాయపట్టణానికి చెందిన మానస తండ్రి చంద్రేగౌడ తన బిడ్డ కోసం కన్నీరు మున్నీరయ్యారు. ఆమె ఫొటో చూపిస్తూ.. ఎక్కడైనా కనిపిస్తుందేమోనని అందరినీ అడగడం గుండెలను పిండేసింది. వచ్చే మార్చిలో ఆమె పెళ్లికి ఆయన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇలాంటి అనుభవమే నవ్య తండ్రి మంజునాథ్ ఎదుర్కొన్నారు. హిరియూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కూతురు నవ్య ఫొటో చూపుతూ.. 'నా బిడ్డ ఈమె.. ఎక్కడైనా కనిపించిందా..' అంటూ వేడుకుంటూ సాగారు. వీరిద్దరి ప్రశ్నలకు ఉత్తరం లభించే సమయానికి మానస, నవ్యలు ఈ లోకాన్నే వదిలి వెళ్లారు. బూడిద కుప్పలుగా వారి మృతదేహాలను చూసి.. కన్నవారు కోలుకోలేక కుప్పకూలారు. మానస ధరించిన బంగారు గొలుసు, వినాయకుని లాకెట్ ఆధారంగా తండ్రి గుర్తించారు. నవ్య ధరించిన బంగారు గొలుసు ఆధారంగా మారింది. నవ్య, మానస మంచి స్నేహితులు. తరచుగా గొలుసులు మార్చుకుని ధరించేవారట. ఆ కారణంగా ఇద్దరి మృతదేహాల భాగాలను డీఎన్ఏ పరీక్షకు పంపుతున్నామని ఎస్పీ రంజిత్‌కుమార్ వివరించారు.

● బ్యాచలర్ పార్టీకి బయలు దేరిన బిందు, ఆమె తనయ కానరాని లోకాలకే చేరారు. ఓ బంధువు పిలుపుతో గోకర్ణకు బయలు దేరిన బిందు, గ్రేయ ఈ ప్రమాదంలో సజీవ దహనమయ్యారు.

ప్రమాదంలో మరణించిన బిందు, గ్రేయ, మానస, నవ్య, రష్మి మహలె

ప్రమాదంలో మరణించిన నవ్య తండ్రి మంజునాథ్ ఆవేదన

బాధితులకు వైద్యసేవలు

చిత్రదుర్గం: బస్సు ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులతో పాటు వాహన సిబ్బందిని వైద్య సేవల కోసం వివిధ ఆసుపత్రులకు తరలించారు. వారిలో చిత్రదుర్గంలో ఇద్దరు, హిరియూరులో 12 మంది, శిరాలో ఐదుగురు, తుమకూరులో ఆరుగురు చికిత్స కోసం చేరారు. తీవ్ర గాయాలపాలైన వారిని బెంగళూరు ఆసుపత్రులకు తరలించారు. వారికి వేగంగా వైద్యసేవలు అందించేలా అధికారులు కదిలారు.

● గాయపడిన వారిలో మంజునాథ్, సంధ్య, శశాంక్, దిలీప్, ప్రతీశ్వరన్, కవిత, అనిరుద్, అమృత, ఇశా, సూరజ్, మానస, మిలన్, హేమరాజ్, కల్పన, కిరణ్ పాల్, కీర్తన, నందితా, అభిషేక్, దేవిక, రక్షిత, గగశ్రీ, అదిత్య, వరుణ్, మస్రత్ ఉన్నీసా, సయ్యద్ జమీర్ గౌస్, బస్సు చోదకుడు మహమ్మద్ రఫీక్, క్లీనర్ మహమ్మద్ సాధిక్ ఉన్నారు.

● ప్రమాదంలో కన్నుమూసిన బిందు, ఆమె తనయ గ్రేయ, మానస, నవ్య, రష్మి మృతదేహాలను హిరియూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిత్రదుర్గం ఎంపీ గోవిందకారజోళ గురువారం ఉదయం హిరియూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బాధితులకు ధైర్యం చెప్పారు. ఆయా కుటుంబాల వారిని పరామర్శించారు.

హిరియూరు ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రులకు ఎంపీ గోవిందకారజోళ పరామర్శ

ద్విచక్రవాహనంపై ఆ నలుగురు..

ఫ్లాష్.. ఫ్లాష్..

బెంగళూరు గ్రామీణ, చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : ఒకే ద్విచక్రవాహనంపై నలుగురు కూలీ కార్మికులు ప్రయాణిస్తూ ప్రమాదంలో చిక్కారు. చిక్కబళ్లాపుర సమీప అజ్జాపుర శివార్లలో గురువారం రాత్రి వారు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని టిప్పర్ ఢీకొంది. ఆ తాకిడికి నలుగురూ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. చిక్కబళ్లాపుర నుంచి మనోజ్, నరసింహ, అరుణ్, నందీశ్ అనే కార్మికులు అజ్జాపుర వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి, మృతదేహాలను అక్కడి నుంచి ఆసుపత్రికి తరలించారు. ఆ నలుగురూ విపరీతమైన వేగం, అదుపులేని డ్రైవింగ్ ప్రమాదాన్ని తెచ్చిపెట్టిందని అనుమానిస్తున్నా.. టిప్పర్ దూకుడుపైనా ఆందోళన వ్యక్తమవుతోంది. మృతుల్లో నరసింహమూర్తి (25) కుటుంబం పరిస్థితి దయనీయంగా మారింది. ఆయనకు ఆరు నెలల కిందటే వివాహమైంది. ఇటీవలే కొత్త కాపురం పెట్టారు. అంతలోనే మృత్యువు కబళించడంతో బంధువులంతా కన్నీరు మున్నీరయ్యారు.

సచిన్.. సమయ ప్రజ్ఞ

డ్రైవర్ సచిన్

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : హిరియూరు సమీపాన 'సీబర్డ్' బస్సు బుగ్గిగా మారిన ఘటన నేపథ్యంలో ఓ అంశం అందరినీ ఊపిరి పీల్చుకునేలా చేసింది. మూడు వరుసల రహదారిపై ఆ ప్రమాద సమయంలో- కాలిపోయిన బస్సుతోపాటు సమాంతరంగా.. అదే వేగంతో ఓ పాఠశాల వాహనం కదులుతోంది. బెంగళూరు దాసరహళ్లికి చెందిన 42 మంది పాఠశాల బాలలు అందులో ప్రయాణించారు. వారంతా దాండేలికి పర్యటనకు బయలుదేరారు. లారీ- సీబర్డ్ బస్సు మధ్య ఘర్షణ మొదలైన సమయంలో ఈ పాఠశాల బస్సుకూ ప్రమాదం ముంచుకొచ్చింది. 'సీబర్డ్' తాకిడికి పాఠశాల బస్సు వెనుకవైపు ముప్పు ఎదుర్కొంది. అది ఢీకొనేలోపే పాఠశాల వాహన చోదకుడు సచిన్ అప్రమత్తమయ్యాడు. వాహనాన్ని వేగంగా పక్కకు పోనిచ్చి.. ప్రమాదం తప్పించాడు. ఫలితంగా.. బాలల బండి కంచె దాటుకుని సర్వీస్ రహదారిపైకి మళ్లింది. అక్కడికి కొద్ది దూరం వరకు పోనిచ్చి.. సురక్షిత ప్రాంతంలో నిలిపేసిన సచిన్.. వేగంగా తన వారితో కలిసి 'సీబర్డ్' వద్దకు చేరుకుని సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. చేతికి దొరికిన వస్తువులతో బస్సు కిటకీలు బద్ధలుగొట్టి.. లోపల ఉన్న వారిని రక్షించడానికి శ్రమించారు. సచిన్ సమయ ప్రజ్ఞతో వ్యవహరించడంతో విద్యార్థులంతా సురక్షితంగా ఒడ్డున పడగా.. ప్రయాణికులూ కొందరు బతికిపోయారు.

భర్తను కడతేర్చిన భార్య

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : పనికి వెళ్లకుండా, నిత్యం మద్యం తాగి వచ్చి గొడవ పడుతున్న అసోంకు చెందిన రాజీవ్ రాజపుత్ (28) అనే వ్యక్తిని అతని భార్య రుబినా కౌర్ (27) దారుణంగా కడతేర్చింది. ఎనిమిదేళ్ల కిందట వివాహమైన వీరికి ఒక బిడ్డ ఉంది. వర్తూరు పరిధి మునేనకొళలు శిరిడీ సాయిబాబా లేవుట్‌లో ఉంటున్నారు. రుబినా పనికి వెళ్లి వస్తుండగా, ఆమె సంపాదనతోనే రాజీవ్ నిత్యం మద్యం తాగి వచ్చి భార్యతో గొడవపడేవాడు. బుధవారం అర్ధరాత్రి ఇలానే గొడవ పడుతున్న భర్తపై దాడి చేసి కత్తితో పొడవడంతో అతను అక్కడికక్కడే మరణించాడు. నిందితురాలిని వర్తూరు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు.

నవ వివాహిత ఆత్మహత్య

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : సరిగ్గా నెల కిందటే వివాహమైన ఐశ్వర్య (26) బలవన్మరణానికి పాల్పడింది. ఆమె భర్త, అత్తింటి వారే హత్య చేసి, బలవన్మరణంగా చిత్రీకరించారని బాగలగుంటె ఠాణాలో గురువారం ఇచ్చిన ఫిర్యాదులో ఐశ్వర్య తల్లిదండ్రులు మమత, కృష్ణమూర్తి పేర్కొన్నారు. బాగలగుంటెలోని పైప్‌లైన్ మల్లసంద్ర నివాసి లిఖిత్ సింహతో నవంబరు 29న ఆమెకు వివాహమైంది. మొదటి నుంచీ భర్తతో ఆమెకు పొసగకపోవడంతో గొడవ పడుతూ వచ్చింది. ఇరు కుటుంబాల పెద్దలు బుధవారం ఉదయం కూడా రాజీ పంచాయితీ చేశారు. బుధవారం రాత్రి మళ్లీ ఆమెపై దాడి చేసి, హత్య చేశారని ఐశ్వర్య తల్లిదండ్రులు ఆరోపించారు. బాలగగుంటె ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మాటల మనిషిని కాదు

మల్లికార్జునఖర్గేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న డీకే

ఈనాడు, బెంగళూరు : కుర్చీలో కూర్చుని, ఊకదంపుడు ప్రసంగాలిచ్చే నేతను నేను కాదని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఆయన గురువారం బెంగళూరులో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'నేను ఈ భేటీ సందర్భంగా రాజకీయాలు మాట్లాడలేదన్నారు. ఈనెల 27న దిల్లీలో మన్‌రేగా పథకంలో గాంధీ పేరు తొలగింపును వ్యతిరేకిస్తూ చేపట్టే ఆందోళనపై చర్చించానన్నారు. పార్టీ కార్యకలాపాలు తప్ప మరే అంశంపైనా చర్చించలేదని డీకే స్పష్టం చేశారు. ఇతర వ్యవహారాలపై మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే నేను, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. అధిష్ఠానం ఏం చెబితే అది పాటిస్తామని చెప్పామని గుర్తు చేశారు. అదే మాట మీద ఉన్నామని ప్రకటించారు.

● నేను కుర్చీలో కూర్చుని ప్రసంగాలకు పరిమితమయ్యే నేతను కానన్నారు. పార్టీకి జీవితకాల సభ్యుడినని డీకే ఓ ప్రశ్నకు బదులిచ్చారు. 'ఈ పార్టీ జెండాలు మోశాను, పోస్టర్లు అంటించాను. కార్యాలయాల్లో చెత్త కూడా ఊడ్చాను. ఇంత కన్నా పార్టీకి ఏం చేయాలి? అన్నీ చేసినా నాకు ఇతర హోదాలతో పని లేదు' అన్నారు. కష్టానికి ఫలితం దక్కుతుందా? అన్న ప్రశ్నకు.. ఇలాంటి వాటికి బదులివ్వనన్నారు. ఈనెల 27న పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశానికి ఆహ్వానం రాలేదా? అన్న ప్రశ్నకు డీకే బదులిస్తూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మాత్రమే ఈ సమావేశానికి ఆహ్వానం దక్కిందన్నారు. ఉపముఖ్యమంత్రులకు ఆహ్వానం లేదన్నారు. ఈ సమావేశం తర్వాత దిల్లీలో చేపట్టే ఆందోళనకు పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యత నెరవేరుస్తానన్నారు.

నేడు దిల్లీకి సీఎం..

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం దిల్లీకి బయలుదేరనున్నారు. సాయంత్రం ఏడు గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరే ముఖ్యమంత్రి రాత్రి 9:30గంటలకు దిల్లీ చేరుకుంటారు. శనివారం పార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొని అనంతరం పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమవుతారు. ఈ సమావేశాల్లో రాజకీయ అంశాలపైనా ముఖ్యమంత్రి చర్చిస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. రెండు రోజుల క్రితం దిల్లీకి వెళ్లిన డీకే శివకుమార్ పార్టీ అగ్రనేతలతో భేటీ కాకపోవటం చర్చనీయాంశంగా మారినా గురువారం బెంగళూరులో మల్లికార్జున ఖర్గేతో భేటీ సందర్భంగా రాజకీయాలపై చర్చించినట్లు తెలుస్తోంది.


ఘనచరిత: మాజీ ప్రధానమంత్రి ఏబీ వాజ్‌పేయీ జయంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్ర పుస్తకాన్ని బెంగళూరులో గురువారం ఆవిష్కరిస్తున్న భాజపా రాష్ట్రాధ్యక్షుడు బీవై విజయేంద్ర, మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్ తదితరులు (న్యూస్‌టుడే, బెంగళూరు)

శాంతి సందేశం

భక్తుల చెంత క్రిస్మస్ తాత సందడి

రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రార్థనాలయాలు సందడిగా మారాయి. బెంగళూరు శివాజీనగరలోని సెయింట్ బెసిలికా (చిత్రంలో) మొదలు.. అటు మంగళూరు, కార్వార, హాసన, బళ్లారి, హుబ్బళ్లి, బెళగావి, మైసూరు చర్చిల్లోనూ సందడి నెలకొంది. (న్యూస్‌టుడే, శివాజీ నగర)

చిన్నారి బాబు మరణానికి కారణాలేంటి?

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : చేళూరులో ఒక బాలిక (17) 40 రోజుల కిందట ప్రసవించిన ఒక మగబిడ్డ ఈ నెల 21న అనుమానాస్పదంగా మరణించాడు. ఆ బిడ్డను బాలిక అమ్మమ్మ హత్య చేసి ఉంటుందని చేళూరు ఠాణా పోలీసులు అనుమానిస్తున్నారు. పూడ్చి పెట్టిన శిశువు మృతదేహాన్ని చేళూరు తహసీల్దారు శ్వేత బయటకు తీయించి మహజరు చేయించారు. మరో కులానికి చెందిన యువకుడ్ని బాలిక రహస్యంగా వివాహం చేసుకుందని సమాచారం. ఆమెకు బిడ్డ పుట్టడంతో వివాహం విషయం వెలుగులోకి వచ్చింది. చేళూరు ఠాణా పోలీసులు ఆ యువకుడ్ని పోక్సో చట్టం కింద ఇప్పటికే అరెస్టు చేశారు. తన అమ్మమ్మ సంరక్షణలో బిడ్డను ఉంచగా.. అనుమానాస్పదంగా బాలుడు మరణించాడు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu



శివాజీనగర చర్చి ఆవరణలో భక్తుల సందడి

వాక్యం వినిపిస్తున్న క్రైస్తవ మతగురువులు

సెయింట్ బెసిలికా చర్చి ఆవరణలో భక్తుల రద్దీ

శాంతి, సహనమే పరమావధి

మధ్యాహ్నం క్రిస్మస్ ప్రార్థనలు

శివాజీనగర, యలహంక, న్యూస్‌టుడే : క్రిస్మస్‌ను పురస్కరించుకుని బెంగళూరు నగర చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. శివాజీనగరలోని సెయింట్ మేరీ బెసిలికా చర్చి వద్ద గురువారం మధ్యాహ్నం వరకు ప్రార్థనలు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వరుస ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనాలయ ఆవరణలో కొందరు కొవ్వొత్తులు వెలిగించి తమ మొక్కులు తీర్చుకోగా.. మరికొందరు కోర్కెలు విన్నవించి వేడుకున్నారు. చర్చి వెలుపలి వీధుల్లో క్రిస్మస్ తాత, పవిత్ర చెట్టు బొమ్మలతో పాటు, కొత్త దుస్తులు, బహుమతులను భక్తులు కొనుగోలు చేసుకున్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని శివాజీనగర చుట్టుపక్కల వీధుల్లో సాయంత్రం వరకు వాహన సంచారాన్ని నిలిపివేశారు.

చర్చి ఆవరణలో కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేసుకుంటున్న మహిళలు

అన్ని చోట్లా సందడి: క్రిస్మస్‌ను పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రధాన చర్చిలు, ప్రార్థన మందిరాల వద్ద పోలీసులు భద్రతను కల్పించారు. మంగళూరు, కార్కళ, కనకపుర, మైసూరుల్లోని చర్చిలలో బుధవారం రాత్రి నుంచే సామూహిక ప్రార్థనలకు అవకాశం కల్పించారు. ప్రార్థనలకు వచ్చిన భక్తులు ఒకరికి మరొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కొత్త దుస్తులు ధరించి వచ్చిన కరుణామయుడికి నీరాజనాలు పలుకుతూ తమ ఉపవాస దీక్షలను విరమించారు. ప్లమ్ కేకులు, ద్రాక్షసవం కొనుగోళ్లు కొనసాగాయి. మంగళూరు, మైసూరులకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు చరిత్ర ప్రసిద్ధ చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేసుకున్నారు. శాంతి, సహనం, సోదరభావంతో ప్రజలంతా మెలగాలని మత గురువులు ఉద్బోధించారు.

పవిత్ర క్రిస్మస్ చెట్టు ముంగిట వేడుక

మానవాళికి మార్గదర్శం ఏసుక్రీస్తు సందేశాలు

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. బుధవారం రాత్రి నుంచే చర్చిల్లో పండగ వేడుకలు మొదలయ్యాయి. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సామూహిక ప్రార్థనలు చేశారు. జిల్లా కేంద్రంలోని అగాపె, మెథడిస్టు, కాన్వెంట్ స్కూల్ దగ్గర్లోని ప్రార్థనా స్థలాలు, శక్తినగర్ లోని చర్చిలు క్రైస్తవులతో కిటకిటలాడాయి. స్థానిక ఆశాపూరు రహదారిలోని అగాపె చర్చిలో సంబరాలు అంబరాన్ని తాకాయి. పాస్టర్ వరప్రసాద్ ప్రార్థనలు చేయించారు. ఏసుక్రీస్తు సందేశాలను విన్పించారు. యువజన కాంగ్రెస్ నాయకుడు రవి బోసురాజు, సీనియర్ నాయకుడు జయణ్ణ తదితరులు ఆగాపెలో కేకు కత్తిరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మానవాళి శాంతికి ఏసుక్రీస్తు విలువైన సందేశాలు బోధించారని తెలిపారు. ఆ మహనీయుడు చూపిన మార్గంలో మనమంతా నడుద్దామని పిలుపునిచ్చారు. ఈ చర్చిలోకి వస్తే కొత్త అనుభూతి కలుగుతుందన్నారు. క్రైస్తవ సమాజం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పాస్టర్ మాట్లాడుతూ రాయచూరు నగరంలో ప్రగతి శరవేగంతో జరగాలని ఆకాంక్షించారు. రాయచూరుకు ఎయిమ్స్ మంజూరు అవుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మెథడిస్టులో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్ పాల్గొన్నారు.

వడివడిగా పొగలేని బండి..

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దూసుకెళుతున్న బెంగళూరు నగర వాతావరణాన్ని కాలుష్య తీవ్రత నుంచి రక్షించడానికి ప్రజారవాణా వ్యవస్థ- బీఎంటీసీ పూర్తిగా విద్యుత్తు ఆధారిత బస్సులనే వినియోగంలోకి తేవాలని సంకల్పించింది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహకారంతో ఈ-బస్సుల కొనుగోలు జోరందుకుంది. త్వరలోనే 4500 వాహనాల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ప్రస్తుతం ఈ తరహా బస్సులు 1600 వరకు నగర వీధుల్లో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. డీజిల్ బస్సులను రద్దుచేసి, విద్యుత్తు వాహనాల వినియోగానికి వీలుగా నగరంలో 179 చోట్ల ఛార్జింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయడం చక్కని పరిణామం.

-న్యూస్‌టుడే, యలహంక

రాజధాని వీధులకే రాజసం.. విద్యుత్తు వాహనాలు

ఉమారామలింగేశ్వర సన్నిధిలో జస్టిస్ అనంత్ హెగ్డే

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని కాశీపట్నం ఉమారామలింగేశ్వర దేవాలయాన్ని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనంత్ రామ్‌నాథ్ హెగ్డే గురువారం కుటుంబసమేతంగా సందర్శించారు. ముందుగా పాడేరు మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకుని.. నేరుగా కాశీపట్నం చేరుకున్నారు. డ్వాక్రా మహిళలు వారికి స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం స్థానిక డ్వాక్రా సంఘాల మహిళతో మాట్లాడి ఇక్కడి స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాటిపూడి జలాశయానికి వెళ్లారు. తహసీల్దార్ వీరభద్రచారి, అరకులోయ కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

సండూరు ఐటీఐ కళాశాలలో ఎలక్ట్రికల్ శిక్షణ కేంద్రం

సండూరు (బళ్లారి), న్యూస్‌టుడే: సండూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రారంభమైన జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ కొత్త ఎలక్ట్రికల్ శిక్షణ కేంద్రాన్ని గురువారం లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ ప్రారంభించి మాట్లాడారు. జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ నైపుణ్య అభివృద్ధి చొరవతో యువతకు ఉద్యోగాలు పొందడానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను నేర్పించడం దీని ప్రధాన లక్ష్యం. ఈ శిక్షణ కార్యక్రమం కింద 120 మంది యువతకు ఎలక్ట్రికల్ వైరింగ్, భద్రత చర్యలు, సాధనాల వినియోగం, ఆచరణాత్మక క్షేత్రం అనుభవంపై శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ తర్వాత ఉద్యోగ సంసిద్ధతను పెంచడానికి ఉద్యోగ మద్దతు అందిస్తారన్నారు. గతంలో సండూరులో ఐటీఐ కళాశాల మారుమూల ప్రాంతంలో ఉండేది. నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత కొత్త ఐటీఐ కళాశాల, కొత్త డిగ్రీ కళాశాల గదులు నిర్మించినట్లు తెలిపారు. విద్యార్థులకు శిక్షణతో పాటు మెరుగైన ఉద్యోగాలు పొందడానికి సహాయపడే శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. తాము చదివే రోజుల్లో సౌకర్యాలు లేవు. ప్రస్తుతం మంచి గదులు, శిక్షణ కేంద్రాలను నిర్మించినట్లు తెలిపారు. జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ అధ్యక్షురాలు సంగీత జిందాల్ నాయకత్వంలో మా అభ్యర్థన మేరకు నిర్వహించినట్లు ఎంపీ తెలిపారు. అధికారులు మణి భూషణ్ సింగ్, శ్రీకాంత్ హెగ్డే, ఐటీఐ కళాశాల ప్రధాన ఆచార్యులు నాగన గౌడ, అధ్యాపకులు శ్రేష్ఠ, సురేష్ బాబు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్, తదితరులు

నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ శిక్షణ కేంద్రంలో విద్యార్థులు

స్వామి విగ్రహాలకు విశేష అలంకరణ

విగ్రహ ఊరేగింపు సందర్భంగా సముదాయ ప్రజలు, మహిళలపై పొక్లైన్లతో పూల వర్షం కురిపిస్తూ..

ఊరేగింపులో ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, వాల్మీకి సముదాయ ప్రముఖులు

గనినాడులో వాల్మీకి వైభవం!

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరానికి గురువారం ఉదయం వాల్మీకి విగ్రహం చేరుకుంది. మొదట స్థానిక కోటె ప్రదేశంలో మల్లేశ్వర, కోటె ఆంజినేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, మేయర్ పూజారి గాదెప్ప, లోక్‌సభ మాజీ సభ్యుడు సణ్ణ పక్కీరప్ప, సముదాయ ప్రముఖులు ఊరేగింపులో పాల్గొన్నారు. విగ్రహం ముందు 1001 మంది మహిళలు కలశాలతో ఊరేగింపు ప్రారంభమైంది. పొక్లైన్ల సాయంతో రహదారికి ఇరువైపులా పూల వర్షం కురిపించారు. ఊరేగింపు ఆలయం నుంచి దేవినగర ప్రధాన ప్రధాన రహదారి మీదుగా వాల్మీకి కూడలికి చేరుకుంది. అక్కడ ఉదయం నుంచి వాల్మీకి ప్రముఖులు హోమాలు నిర్వహించారు. అనంతరం క్రేన్ సాయంతో కృష్ణ శిలతో సిద్ధం చేసిన ఎనిమిది అడుగుల ఎత్తులో ఉన్న వాల్మీకి విగ్రహాన్ని వాల్మీకి కూడలిలో ప్రత్యేకంగా నిర్మించిన పీఠంపై ప్రతిష్ఠించారు. అయోధ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ రూపశిల్పి, మైసూరుకు చెందిన అరుణ్ యోగిరాజ్ ఎనిమిది అడుగుల ఎత్తులో వాల్మీకి విగ్రహం రూపొందించారు. జనవరి 3న వాల్మీకి కూడలిలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సముదాయ ప్రముఖులు పేర్కొన్నారు. సముదాయం ప్రముఖులు రామ్‌ప్రసాద్, చిన్నాయప్ప, ఓబలేశ, మీనాళ్లి తాయణ్ణ, సదాశివప్ప, మీనాళ్లి వెంకటేశ్, పరశురామ్, జగన్నాథ, మల్లికార్జున, హనుమంతప్ప, దొడ్డ ఎర్రిస్వామి, గోవింద, వి.ఎన్.శ్రీనాథ్, రుద్రప్ప, జయరాం, ముదిమల్లయ్య, సత్యనారాయణ, విజయకుమార్, దుర్గామోహన్ పాల్గొన్నారు.

వాల్మీకి కూడలిలో విగ్రహాన్ని క్రేన్ సాయంతో కిందకు దింపుతున్న దృశ్యం

మంత్రాలయానికి భక్తుల పాదయాత్ర

సిరుగుప్ప, న్యూస్‌టుడే: పట్టణంలోని భక్తులు మంత్రాలయానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. గురు రాఘవేంద్ర మంత్రాలయ పాదయాత్ర సమితి ఆధ్వర్యంలో గురువారం ఉదయం పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో వేద పండితులు పూజలు నిర్వహించి, గోపూజ చేసి పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 300 మంది భక్తులు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. మధ్యలో కొత్తలచింత హనుమంత అవధూత మఠంలో బస చేసి అక్కడ దీపోత్సవం, భజనలు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడో రోజు మంత్రాలయం చేరుకుని రాఘవేంద్ర స్వామిని దర్శనం చేసుకుంటామని భక్తులు పేర్కొన్నారు.

మంత్రాలయానికి పాదయాత్రగా బయలుదేరుతున్న భక్తులు

రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్రాధ్యక్షుడు కోడిహళ్లి చంద్రశేఖర్

హొసపేటె, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ వారి సంక్షేమాన్ని పూర్తిగా గాల్లోకి వదిలాయని కర్ణాటక రైతు సంఘం, హరిత సేన రాష్ట్రాధ్యక్షుడు కోడిహళ్లి చంద్రశేఖర్ దుయ్యబట్టారు. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నానాటికీ రైతుల సమస్యలు రెట్టింపవుతున్నా ఈ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. రైతుల ఉత్పత్తులకు సరైన మద్దతు ధర లభించక కుదేలవుతున్నారు. పెట్టుబడులు కూడా దక్కక ఏడాదికేడాది నష్టాల్లో, అప్పుల్లో కూరుకుపోతున్నారు. రైతులు సమస్యల పరిష్కారానికి డాక్టర్ స్వామినాథన్ కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక సక్రమంగా అమలుకావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు నష్టాల్లో కూరుకుపోతే, పెట్టుబడిలో సగానికి మూడింతలు పరిహారం ఇవ్వాలని స్వామినాథన్ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాలు పెట్టుబడిలో సగమైనా ఇవ్వడం లేదని వాపోయారు. స్థానికంగా చక్కెరమిల్లు మూతబడి పదేళ్లవుతోంది, జిల్లా బాధ్యమంత్రి, ఎమ్మెల్యేలు రైతుల ముక్కుకు వెన్నరాసుకుంటూ వెళ్తున్నారని దుయ్యబట్టారు. జిల్లాధ్యక్షుడు తళవార్ నాగరాజ్, ప్రముఖులు ఖాజాహుసేన్ నియాజి, సణ్ణక్కిరుద్రప్ప, జడియప్ప పాల్గొన్నారు.

భర్తను హత్య చేసినా.. కరుణించిన న్యాయాలయం

మంగళూరు, న్యూస్‌టుడే : బెళ్తంగడి తాలూకా నావూరుకు చెందిన యొహోనన్ అనే వ్యక్తిని ఆయన భార్య ఎలియమ్మ 2022 జులై 5న కత్తితో పొడిచి హత్య చేసింది. కేసు విచారణలో తానే హత్య చేశానని అంగీకరించడంతో బెళ్తంగడి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. పలువురు సాక్షులు కూడా ఎలియమ్మ హత్య చేసిందని న్యాయస్థానం ముందుకు వచ్చి చెప్పారు. ఆమె పలు సంవత్సరాలుగా మానసిన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటోందని, శిక్ష బదులుగా చికిత్సకు అనుమతించాలని ఎలియమ్మ తరపు న్యాయవాది ఎ.విక్రమ్ రాజ్ వాదనలు వినిపించారు. ఆమెను బాధితురాలిగా పరిగణించి, చికిత్స కోసం నిమ్హాన్స్‌కు పంపించాలని న్యాయమూర్తి జేఎస్ మోహన్ తీర్పు ఇచ్చారు.

ట్రాన్స్‌ఫార్మర్ పేలి చెలరేగిన మంటలు

హొసపేటె, న్యూస్‌టుడే: జెస్కాం వారు బిగించిన ట్రాన్స్‌ఫార్మర్ ఆకస్మికంగా పేలడంతో వ్యాపించిన మంటలతో పక్కనే పొలం పనులు చేస్తున్న రైతుకు తీవ్ర కాలిన గాయాలయ్యాయి. ఈ ఘటన కొట్టూరు తాలూకా హారాళులో జరిగింది. రైతు మాళిగి కరిబసప్ప పొలం అంచున జెస్కాంవారు 110 కేవీ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారు. రైతు పొలంలో పనులు చేస్తుండగా అది పేలింది. దానిద్వారా చెలరేగిన మంటలు పక్కనే పనులు చేస్తున్న రైతు మాళిగి కరిబసప్పకు వ్యాపించి, కాలు, చేతులకు గాయాలయ్యాయి. ఆయన ధరించిన స్వెటర్ కాలిపోయింది. మేల్కొన్న రైతు అక్కడి నుంచి పరుగులు తీయడంతో ప్రాణాలతో బయటపడ్డారు. జెస్కాం సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. తీవ్ర గాయాలైన రైతును మెరుగైన వైద్యం కోసం దావణగెరెకు తరలించారు. కొట్టూరు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

సింధనూరు విద్యార్థినులకు ర్యాంకులు

సింధనూరు, న్యూస్‌టుడే: విజయపురలోని కర్ణాటక రాష్ట్ర అక్కమహాదేవి మహిళా విశ్వ విద్యాలయం బీకాం, బీఎస్సీ 2024-2025 ఏడాది స్నాతకోత్సవ ర్యాంకులు విడుదల చేసింది. ఇందులో రెండు ర్యాంకులను స్థానిక పాటిల్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు సొంతం చేసుకున్నారు. బీకాంలో లక్ష్మీ అనే విద్యార్థిని మొత్తం 4,150 మార్కులకుగాను 3,920 మార్కులు తెచ్చుకుని అయిదో ర్యాంకు పొందింది. పాటిల్ కళాశాలలోని బీఎస్సీ విద్యార్థిని శ్వేత మేటి 4,150 మార్కులకుగాను 3,882 మార్కులతో ఏడో ర్యాంకు దక్కించుకుంది. విద్యార్థినుల ప్రతిభను మెచ్చుకుంటూ పాటిల్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు పంపాపతి, ఆర్.సి.పాటిల్, అభివృద్ధి సమితి అధ్యక్షుడు న్యాయవాది శరణబసవ, పాలనాధికారి భారతీకృష్ణ నెక్కంటి అభినందించారు.

లక్ష్మీ, శ్వేతా మేటి

ఇంటింటికీ గ్రంథాలయం ప్రారంభించాలి

బళ్లారి, న్యూస్‌టుడే: కన్నడ పుస్తక ప్రాధికార, బళ్లారి కన్నడ సాహిత్య పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కన్నడ భవనంలో ఏర్పాటు చేసిన ఇంటికి ఒక గ్రంథాలయం అనే కార్యక్రమాన్ని బెంగళూరు కన్నడ పుస్తక ప్రాధికార అధ్యక్షుడు డా.మానస ప్రారంభించి మాట్లాడారు. కన్నడ పుస్తక ప్రాధికార ఆధ్వర్యంలో ఇంటింటికీ గ్రంథాయం ప్రారంభించాలని అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సాహితీ ప్రియుల కొరత లేదు. వారిని వెన్నుతట్టి ప్రోత్సహించడం లేదన్నారు. భాను ముష్తాఖ్ రాసిన హార్ట్‌ల్యాంప్ పుస్తకం రూ.5 కోట్ల లావాదేవీలు చేసిందన్నారు. కన్నడ పుస్తక ప్రాధికారి లక్ష ఇళ్లలో గ్రంథాలయం ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు నిష్ఠిరుద్రప్ప మాట్లాడుతూ ఇంటింటికీ పుస్తకాలను పరిచయం చేయడానికి బళ్లారి నగరంలో రెండు రోజులపాటు పుస్తక ప్రదర్శన నిర్వహించాలని కోరారు. కన్నడ సాంస్కృతిక శాఖ ఉప నిర్దేశకులు నాగరాజు, అబ్దుల్ హై, బసవరాజ్, వీరేంద్ర రవిహాళ్, దస్తగిరి సాబ్ దిన్ని, తిప్పేరుద్ర, మంజునాథ్ పాల్గొన్నారు.

పుస్తకాలను విడుదల చేస్తున్న కన్నడ పుస్తక ప్రాధికార అధ్యక్షుడు డా.మానస, నిష్ఠిరుద్రప్ప తదితరులు

దొంగనోట్ల చెలామణి కేసులో ఆరుగురి అరెస్టు

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా హరపనహళ్లి తాలూకా అరసీకెరెలో రూ.500 ముఖ విలువగల దొంగనోట్లను చెలామణి చేసిన కేసులో పోలీసులు ఆరుగురు నిందితులను గురువారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.500 ముఖ విలువగల 80 దొంగనోట్లు, ఓ వాహనం, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు అరసీకెరెవాసులు మహ్మద్ రిహాన్(18), నరేంద్ర ప్రసాద్(19), ఉచ్చంగి దుర్గకి చెందిన మహ్మద్ అఖిల్(18), కూడ్లిగి వాసి బి.బాబు, మొళకాల్మూరు తాలూకా రాంపురవాసి టి.కుమారస్వామి, మరో బాలనేరస్థుడిగా గుర్తించారు. వీరు మూడు రోజుల క్రితం అరసీకెరెలో ఏర్పాటు చేసిన అమ్యూస్‌మెంట్ పార్క్‌లో రూ.500 ముఖ విలువగల రెండు నోట్లను చెలామణి చేశారు. అవి దొంగనోట్లని తెలియడంతే అమ్యూస్‌మెంట్ నిర్వాహకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అరసికెరె పోలీసులు డీఎస్పీ డాక్టర్ సంతోష్‌చవాణ్ నేతృత్వంలో సీఐలు మహాంతేశ్ సజ్జన్, వికాస్ లమాణి, ఎస్సైలు విజయ కృష్ణ, కిరణ్, సిబ్బంది కూపీ లాగి నిందితులను అరెస్టు చేశారు. కేసును ఛేదించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని విజయనగర ఎస్పీ ఎస్.జాహ్నవి అభినందించారు.

అరసీకెరె పోలీసులు స్వాధీనం చేసుకున్న దొంగనోట్లు, వాహనాలు

పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించాలి

సిరుగుప్ప: పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించాలని హాళేకోట మఠ్రిస్వామి మఠం మఠాధిపతి సిద్ధబసవ మహాస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని జంగమ వేద పాఠశాలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరశైవ ధర్మం సంస్థాపకుడు జగద్గురు రేణుకాచార్య చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమంలో ఆయన ఆశీర్వచనం చేశారు. జంగమ అనేది ఒక వ్యక్తి కాదు శక్తి, మన సంస్కృతిలో భాగమైన లింగపూజ, వైదికం, సంగీతం, నృత్యం, విద్య వంటివి పిల్లలకు నేర్పిస్తే వారు సంస్కారవంతులుగా రూపుదిద్దుకుంటారని పేర్కొన్నారు. బసవమఠం బసవభూషణ స్వామి, వీరశైవ సమాజ ప్రతినిధులు వీరభద్ర శర్మ, శాంతమూర్తి స్వామి, మల్లికార్జున స్వామి పాల్గొన్నారు.

రేణుకాచార్య చిత్రపటానికి పూజ చేస్తున్న స్వామీజీలు

బీపీఎస్సీ పాఠశాల ఆవరణలో వాజ్‌పేయీ జయంతి ఆచరణలో పాల్గొన్న మాజీ శాసనసభ్యుడు సోమశేఖరరెడ్డి, తదితరులు

అజాతశత్రువు వాజ్‌పేయీ

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ గొప్ప రాజనీతిజ్ఞుడని మాజీ శాసనసభ్యుడు గాలి సోమశేఖరరెడ్డి పేర్కొన్నారు. గురువారం బసవరాజేశ్వరీ పబ్లిక్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వాజ్‌పేయీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి మాట్లాడారు. దేశానికి అటల్‌జీ అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, ఉపన్యాసకులు, తదితరులు పాల్గొన్నారు.

కారటగి,. న్యూస్‌టుడే: కారటగి భాజపా కార్యాలయంలో భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జన్మదినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పూజలు జరిపారు. అనంతరం ప్రభుత్వ సముదాయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. సిద్ధరామయ్య హిరేమఠ తాత, పార్టీ మండల అధ్యక్షుడు మంజునాథ మస్కి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రత్న కుమారి, నాయకులు దేవరాజ్ నాయక్, ఎం.ఆనంద్, శరణబసవ రెడ్డి, శివలీల, హొన్నూరప్ప మడివాళ, పురసభ సభ్యులు, వివిధ విభాగాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కారటగి: నివాళి అర్పిస్తున్న భాజపా నాయకులు

మాన్వి, న్యూస్‌టుడే : దేశం గర్వించదగ్గ నాయకుల్లో వాజ్‌పేయీ ముందువరుసలో ఉంటారని పలువురు భాజపా ప్రముఖులు కొనియాడారు. వాజ్‌పేయీ జయంత్యుత్సవం సందర్భంగా భాజపా కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వీరభద్రప్ప గౌడ, జాలాది సుధాకర్, శరణప్పగౌడ నక్కుంది, ఉమేశ్‌సజ్జన్, కుమారస్వామి, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

గంగావతి,న్యూస్‌టుడే: దివంగత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయీ రాజకీయరంగంలో అజాతశత్రువని గంగావతి శాసనసభ్యుడు గాలి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. భాజపా కార్యాలయంలో ఆయన గురువారం వాజ్‌పేయీ జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మచ్చలేని రాజకీయాలు చేసి భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ప్రధానిగా ఆయన సేవలను స్మరించారు. మాజీ శాసనసభ్యుడు పరణ్ణ మునవళ్ళి, సిద్ధరామస్వామి, జి.శ్రీధర్, సింగనాళ విరూపాక్షప్ప పాల్గొన్నారు.

హొసపేటె, న్యూస్‌టుడే: భారతీయులు కలకాలం గుర్తుంచుకునే ఉత్తమ ప్రధాని, అప్రతిమ దేశభక్తుడు అటల్ బిహారి వాజ్‌పేయీ అని భారతీయ జనతాపార్టీ మండలాధ్యక్షుడు శంకర్‌మేటి అభివర్ణించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాజ్‌పేయీ శతజయంత్యుత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆయన చూపిన అడుగు జాడల్లో పార్టీ నడుస్తోందని వివరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు అశోక్ జీరె, రాఘవేంద్ర, కసాటి ఉమాపతి, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

హొసపేటె: మాజీ ప్రధాని వాజ్‌పేయీ శతజయంత్యుత్సవంలో పాల్గొన్న భాజపా ప్రముఖులు

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ రాజనీతజ్ఞుడు అని మాజీ శాసనసభ్యుడు ఎం.ఎస్.సోమలింగప్ప పేర్కొన్నారు. పట్టణంలోని అభయ ఆంజినేయ స్వామి ఆలయంలో భారతీయ జనతా పార్టీ, యువ మోర్చా ఆధ్వర్యంలో గురువారం వాజ్‌పేయి చిత్ర పటానికి పూల మాల వేసి జయంతి ఆచరించారు. ఈ సందర్భంగా సోమలింగప్ప మాట్లాడారు. తాలూకా అధ్యక్షుడు కుంట్నాళ్ మల్లికార్జున స్వామి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగావతిలో వాజ్‌పేయీ చిత్రపటానికి పుష్పార్చన చేస్తున్న గాలి జనార్దన్‌రెడ్డి

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

పాదయాత్రను విజయవంతం చేద్దాం

పాదయాత్ర పోస్టర్లను ప్రదర్శిస్తున్న నాయకులు

కంప్లి: 27న కంప్లి రానున్న నిర్మల తుంగభద్ర అభియాన్ మూడోవిడత పాదయాత్రను విజయవంతం చేద్దామని అభియాన్ తాలూకా సంచాలకుడు డాక్టర్ భట్టా రామాంజనేయులు పిలుపునిచ్చారు. పేటె బసవేశ్వర ఆలయంలో గురువారం జరిగిన సిద్ధతా సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో జరిగే పాదయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. సమితి దక్షిణ భారత సంచాలకుడు మాదవన్, నాయకులు హిమయ్య స్వామి, వాలి కొట్రప్ప, కల్లుకు విశ్వనాథ్, డి.వి.సత్యనారాయణ, ఎస్.ఎం.నాగరాజ్, బి.వి.గౌడ, డాక్టర్ జగన్నాథ హిరేమఠ, అక్కి మహాదేవి మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయింది

సింధనూరు: ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న రాష్ట్రంలోని సిద్దరామయ్య ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయింది ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే కాలం ఆసన్నమైందని సింధనూరు సీనియర్ భాజపా నాయకుడు కె.కరియప్ప పేర్కొన్నారు. గురువారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయి జయంతిని ఆచరించి అనంతరం రాష్ట్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. నాయకులు ఎం.దొడ్డబసవరాజ్, సిద్దరామేశ్ మన్నాపూర, యంకోబ నాయక్ పాల్గొన్నారు.

బాధ్య తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న భాజపా నాయకులు

శ్రీరామనగర్‌లో ఇంటింటి ప్రచారం

శ్రీరామనగర, న్యూస్‌టుడే: నిర్మల తుంగభద్ర అభియాన్ మూడోవిడత పాదయాత్ర 27న శ్రీరామనగర రానున్న దృష్ట్యా గురువారం అభియాన్ ప్రతినిధులు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రైతులు, వ్యాపారులు, ప్రజల ఇళ్లకు వెళ్లి అభియాన్ పత్రికలను పంపిణీ చేశారు. రోజురోజుకూ కలుషితమవుతున్న తుంగభద్రమ్మను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. గ్రామంలో జరిగే పాదయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఇంటింటికీ వెళ్లి నిర్మల తుంగభద్ర అభియాన్ పత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

ఎండు మిరప ఘాటెక్కుతోంది

✦ దిగుబడి తగ్గినా పెరిగిన ధర ✦ 2023 నుంచి నిల్వ చేసిన సరకును విక్రయిస్తున్న రైతులు

బళ్లారి, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు సరిగ్గా లేకపోవడం.. తెగుళ్లు వ్యాపించడంతో మిరప దిగుబడి తగ్గుముఖం పట్టింది. వినియోగానికి తగ్గనంత దిగుబడి రాకపోవడంతో ధరలు పెరిగాయి. 2023లో బళ్లారిలోని 40 శీతలీకరణ గిడ్డంగుల్లో నిల్వ చేసిన సుమారు 13 లక్షల ఎండుమిరప బస్తాలను రైతులు తాజాగా విక్రయించారు. 2024లో దిగుబడి సాధించిన ఎండు మిరప 20 లక్షల బస్తాలను కూడా రైతులు విక్రయించుకుంటున్నారు. రెండేళ్లపాటు ధర కోసం పడిగాపులు కాసిన రైతులు కొద్దిగా పెరిగిన ధరలకు విక్రయించుకుంటే కనీసం పెట్టుబడి చేతికి అందుతుందని రైతులు భావిస్తున్నారు.

కన్న నయం: 2022-23లో జిల్లాలో 37,963 హెక్టార్లలో మిరపను సాగు చేశారు. ఎకరాకు సుమారు 15 నుంచి 20 బస్తాలు దిగుబడి సాధించినా.. 20 లక్షల క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించారు. ఎక్కువ మంది రైతులతో పాటు వ్యాపారులు మిరపను కొనుగోలు చేసి శీతలీకరణ గిడ్డంగుల్లో నిల్వ చేశారు. అనంతరం గుంటూరు రకం క్వింటాలు ధర రూ.8 వేల నుంచి రూ.8,500 ధర ఉండగా, కడ్డీ బ్యాడగి క్వింటాల్ రూ.10వేల నుంచి రూ.12వేలకు విక్రయించారు. ఈ ధరలకు విక్రయిస్తే కనీసం పెట్టుబడి కూడా చేతికి అందడం కష్టమని రైతులు శీతలీకరణ గిడ్డంగుల్లో నిల్వ చేశారు. ప్రస్తుతం గుంటూరు రకం మిర్చి క్వింటాల్ ధర రూ.13వేల నుంచి రూ.16వేలు, కడ్డీ బ్యాడగి రూ.16 వేల నుంచి రూ.21వేల వరకు పలుకుతోంది. డబ్బీ బ్యాడగి రూ.40వేల నుంచి రూ.45 వేల ధర ఉంది. దీంతో పాటు 2024లో సుమారు 40 వేల హెక్టార్లలో మిరప సాగు చేశారు. దిగుబడి కూడా ఆశించిన స్థాయిలో వచ్చింది. అప్పట్లో గుంటూరు రూ.8వేలు, కడ్డీ బ్యాడగి రూ.10వేలు పలుకుతుండటంతో విక్రయించడం ఇష్టంలేక రైతులు నిల్వ చేశారు. ప్రస్తుతం ధర పెరగడంతో గిడ్డంగుల్లో నిల్వ చేసిన సరకును విక్రయిస్తున్నారు.

పెరగని సాగు విస్తీర్ణం

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, కర్ణాటకలో ఎక్కువ విస్తీర్ణంలో మిరపను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది వాతావరణంలో మార్పులు రావడంతో పాటు, మిరపకు పరిస్థితులు అనుకూలించకపోవడంతో నల్ల తామర(త్రిప్స్) ఇతర తెగుళ్లు వ్యాపించాయి. ఫలితంగా గుంటూరు మిరప రకం ఎకరాకు 25 క్వింటాళ్లకుగాను సగానికి తగ్గింది. కడ్డీ బ్యాడగి రకం 12 నుంచి 15 క్వింటాళ్లు కాకుండా సగానికి తగ్గింది. కడ్డీ బ్యాడగి 5 నుంచి 8 క్వింటాళ్లు, గుంటూరు రకం 7 నుంచి 10 క్వింటాళ్లకు తగ్గుముఖం పట్టింది.

తేమశాతం తగ్గించడానికి ఆరబోసిన ఎండు మిరప

ఖాళీగా శీతలీకరణ గిడ్డంగులు

రెండేళ్ల తర్వాత ఎండు మిరప ధరలు కొద్దిగా పెరగడంతో ఇప్పటికే 2023లోని సుమారు 15 లక్షలకు పైగా బస్తాలను విక్రయించారు. 2024లో నిల్వ చేసిన మిరపను కూడా విక్రయిస్తున్నారు. ఈ ఏడాది జనవరి 15 నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది. నిల్వ చేయకుండా పొలంలోనే విక్రయించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. నగరంలో 40కిపైగా శీతలీకరణ గిడ్డంగులు ఉన్నాయి. వీటిలో 50 లక్షల నుంచి 60 లక్షల బస్తాలను నిల్వ చేయవచ్చు. ఈ ఏడాది శీతలీకరణ గిడ్డంగులు ఖాళీగా ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

- సత్యబాబు, శీతలీకరణ గిడ్డంగుల సంఘం అధ్యక్షుడు, బళ్లారి

దేవి క్యాంపులో గ్రంథాలయం ప్రారంభం

కారటగి, న్యూస్‌టుడే: కారటగి పురసభ పరిధి దేవి క్యాంపులో గ్రంథాలయం ప్రారంభమైంది. పురసభ అధ్యక్షురాలు ఎ.రేఖ గురువారం గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల విజ్ఞానం పెంపొందుతుంది. విద్యార్థులు రోజూ కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలన్నారు. గ్రంథాలయానికి దిన పత్రికలతోపాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను త్వరలో సమకూరుస్తామన్నారు. ఉపాధ్యక్షురాలు దేవమ్మ, స్థాయి సమితి అధ్యక్షుడు ఈశప్ప ఇట్టంగి, సభ్యులు జి.అరుణ దేవి, సౌమ్య కందగల్, ముఖ్యాధికారి డాక్టర్ సాబణ్ణ, నాగరాజ్ అరళి, సుప్రియ, రాజు, శంకర్ పవార్ పాల్గొన్నారు.

గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న పురసభ అధ్యక్షురాలు రేఖ

సుకోబ్యాంకు క్యాలెండర్ విడుదల

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరంలో సుకో బ్యాంకు ప్రధాన కార్యాలయంలో 2026 ఏడాది క్యాలెండర్‌ను గురువారం బ్యాంకు నిర్దేశకులు శ్వేతమస్కి విడుదల చేశారు. బ్యాంకు ఖాతాదారులకు ఉపయోగపడే విధంగా క్యాలెండర్‌ను సిద్ధం చేసినట్లు తెలిపారు. బ్యాంకు నుంచి అందజేస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో సరోజ్‌కుమార్ క్రేజివాల్, రవి జైనంది, గాదిలింగనగౌడ, రమేశ్, సునీల్‌కుమార్ పాల్గొన్నారు

క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న బ్యాంకు నిర్దేశకులు శ్వేత మస్కి, తదితరులు

నేత్రపర్వంగా.. అయ్యప్ప మండల పూజలు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: గొల్ల నరసప్ప కాలనీ గణపతి ఆలయ ఆవరణలో ధర్మశాస్త్ర మందిర సేవాట్రస్ట్ 26వ వార్షిక అయ్యప్ప మండల పూజలు గురువారం నేత్రపర్వంగా జరిపారు. వినాయకస్వామికి అయ్యప్పకు, సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు చేపట్టారు. గణపతి హోమం చేశారు. పూరిజగన్నాథ మందిరంలోని బలరామ, సుభద్ర, కృష్ణయ్య రూపంలో అలంకరించి అయ్యప్ప పూజలు ఆచరించారు. పుష్పాలతో విగ్రహాలను అలంకరించారు. అయ్యప్ప మాలధారులు భక్తిగీతాలాపన చేశారు. భజన కీర్తనలను ఆలపించారు. గురుస్వామి సత్యనారాయణ పూజలను శాస్త్రోక్తంగా జరిపారు. ఆయన మాట్లాడుతూ గత 40 రోజులుగా కఠిన నియమాలతో అయ్యప్పదీక్షను ఆచరిస్తున్నామని తెలిపారు. వచ్చే నెల 10న సుమారు 200మందికిపైగా అయ్యప్పలు శబరి దర్శనానికి వెళ్తున్నామన్నారు. భక్తులందరికీ అన్న సంతర్పణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

సమసమాజ నిర్మాణమే అంబేడ్కర్ ధ్యేయం

హొసపేటె, న్యూస్‌టుడే: సమ సమాజం నిర్మాణం కావాలి, అన్ని వర్గాలవారు శాంతియుతంగా జీవించాలి, అందరికీ ఉచితంగా విద్య అందాలని అంబేడ్కర్ తీవ్ర ప్రయత్నాలు చేశారని రాజ్యాంగ సంరక్షణ సమితి ప్రముఖుడు బణ్ణదమనె సోమశేఖర్ పేర్కొన్నారు. సమితి ఆధ్వర్యంలో గురువారం బాబాసాహెబ్ అంబేడ్కర్ కూడలిలో 'మనుస్మృతి దహన దినోత్సవ' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 1927 డిసెంబరు 25న మహాడ్ సత్యాగ్రహం సందర్భంగా అసమానతలపై అంబేడ్కర్ తీవ్రంగా మండిపడుతూ మనుస్మృతిని దహనం చేశారని గుర్తుచేశారు. కులపద్ధతులు, స్త్రీ వ్యతిరేక ధోరణలతో కలిగిన మనస్మృతి తమకి అవసరంలేదని అంబేడ్కర్ తేల్చిచెప్పారని వివరించారు. ఈ సందర్భంగా సమితి ప్రముఖులు మరడి జంబయ్యానాయక, శివకుమార్, తాయప్ప నాయక, రామచంద్రబాబు, వెంకటరమణ, బిసాటి మహేశ్ పాల్గొన్నారు.

హొసపేటె: పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో నిరసన తెలుపుతున్న రాజ్యాంగ సంరక్షణ సమితి ప్రముఖులు

కన్నడ పరిశోధనలకు శంభాజోషి సేవలు అనన్యం

రాయచూరు, న్యూస్‌టుడే : కన్నడ పరిశోధనలకు సంబంధించి శంభాజోషి అందించిన సేవలు అపారమని వాల్మీకి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య శివానంద కెళగినమని కొనియాడారు. గురువారం విశ్వవిద్యాలయం సభాభవనంలో ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. ఉపకులపతి జ్యోతిని వెలిగించి మాట్లాడుతూ మూల కన్నడిగులు ఎవరన్న అంశం, చారిత్రక స్థలాల అధ్యయనాల ఆధారంగా, శాస్త్రవేత్తలతో చర్చించి జోషి కర్ణాటక సంస్కృతిక పూర్వ పీఠికను రచించారని వివరించారు.

27న విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర జెస్కాం ఉప విభాగం-2 వ్యాప్తిలోని 110/11 కె.వి. విద్యుత్తు కేంద్రంలో మరమ్మతులు జరుగుతుండటంతో ఈ నెల 27న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగిస్తున్నట్లు జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. దీని వ్యాప్తిలోకి వచ్చే కప్పగల్లు రహదారి, సిద్ధార్థ నగర, హౌసింగ్ బోర్డు కాలనీ, బీచినగర, కె.ఇ.బి. వసతి గృహాలు, భగత్‌సింగ్ నగర, ఎర్రితాత నగర, పార్వతినగర, మారుతి కాలనీ, మోకా రహదారి, రైల్వేస్టేషన్ వాల్మీకి భవనం, తదితర చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని పేర్కొన్నారు.

గ్రామీణ పరిధిలోనూ.. బళ్లారి: బళ్లారి గ్రామీణ జెస్కాం ఉప విభాగం వ్యాప్తిలోని 110/11 కె.వి. బిసిలహళ్లి ఉప కేంద్రంలో మరమ్మతులు జరుగుతుండటంతో ఈ నెల 27న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం వ్యాప్తిలోని తిరుమలనగర, శంకరబండ, ఇబ్రాహింపుర, బుర్రనాయకనహళ్లి, బొబ్బుకుంట, ఎత్తినబూదిహాళ్, బెంచి కొట్టాలు, మించేరి ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

28న సోమసముద్రం వ్యాప్తిలో.. బళ్లారి : బళ్లారి గ్రామీణ జెస్కాం ఉప విభాగం 110/11కె.వి. సోమసముద్రం ఉప విభాగం వ్యాప్తిలో మరమ్మతులు జరుగుతుండటంతో ఈ నెల 28న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం వ్యాప్తిలోకి వచ్చే బాలాజీనగర క్యాంపు, కొర్లగొంది, విజయనగర క్యాంపు, జాలిబెంచి, జ్యాలిబెంచి సోమసముద్రం, వక్రాణిక్యాంపు, లక్ష్మీనగర క్యాంపు, వీరాంజినేయ క్యాంపు, కోళూరు, మదిరె, కొళగల్లు, మల్లారెడ్డి క్యాంపు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని చెప్పారు.

బంగ్లాదేశ్‌లో మైనార్టీలకు రక్షణ కల్పించాలి

బళ్లారి, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లోని మైనార్టీలుగా ఉంటున్న హిందువులను రక్షించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చర్చించాలని ప్రజ్ఞావంత నాగరిక వేదిక సభ్యులు జిల్లా పాలనాధికారి, రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం ముందు సత్యాగ్రహం నిర్వహించారు. వేదిక అధ్యక్షుడు కె.ఎం.మహేశ్వరస్వామి నేతృత్వంలో గాంధీ విగ్రహం ముందు బైఠాయించి నిరసన తెలియజేసి మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో హిందు సమాజానికి చెందిన యువకుడిని పోలీసులు సమక్షంలో చిత్రహింసలకు పాల్పడ్డారు. ఇతర హిందువులపై కూడా దాడికి పాల్పడ్డారు. బంగ్లాదేశ్ మైనార్టీలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించే పరిస్థితి నెలకొందన్నారు. ప్రాణాలు తీయడమే కాకుండా ఆస్తులకూ నష్టం కలిగిస్తున్నారు. దీనిపై ప్రధాన నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితిలో చర్చించి బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సభ్యులు లింగనగౌడ పాటీల్, దరూరు పురుషోత్తమగౌడ, మల్లనగౌడ, గంగన్న, బండేగౌడ, దొడ్డబసప్ప, అమరేంద్రనాథ చౌదరి, శాంతనగౌడ, చంద్రమౌళి, కొట్రేష్, నీలకంఠప్ప, గాదిలింగనగౌడ, తిప్పేరుద్రప్ప పాల్గొన్నారు.

డీసీ కార్యాలయంలో నిరసన తెలియజేస్తున్న వేదిక సభ్యులు

నేడు యువ సంభ్రమ కార్యక్రమం

హొసపేటె: స్థానిక సఖీ ట్రస్టు ఆధ్వర్యంలో 26న పట్టణంలో యువ సంభ్రమ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగర ఎస్పీ ఎస్.జాహ్నవి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

రేఖకు బంగారు పతకం

కారటగి, న్యూస్‌టుడే: విజయపుర అక్క మహాదేవి మహిళా విశ్వవిద్యాలయం ప్రకటించిన పట్టభద్ర ఫలితాల్లో కారటగి కస్తూరిబా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని కె.రేఖ పరశురామ్ బీకాంలో 95.06 శాతం మార్కులతో విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రథమంగా నిలిచి బంగారు పతకం సాధించింది. ఆమెను కళాశాల ఉపన్యాసకులు, తోటి విద్యార్థులు అభినందించారు.

విద్యార్థిని రేఖ

ప్రభుత్వ పాఠశాలను మూసివేయడం సరికాదు

బళ్లారి, న్యూస్‌టుడే: మ్యాగ్నెట్ పేరుతో తాలూకాలోని అమరాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను మూసివేయకూడదు. గ్రామంలో వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులకు పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన చేయాలని కోరుతూ ఏఐడీఎస్‌వో నేతృత్వంలో బుధవారం రాత్రి అమరాపురం గ్రామంలో నిరసన తెలిపారు. నిరసనలో ఏఐడీఎస్‌వో జిల్లా కార్యదర్శి కంబళి మంజునాథతో పాటు పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐడీఎస్‌వో కార్యదర్శి మాట్లాడుతూ కేపీఎస్ మ్యాగ్నెట్ పథకం కింద రాష్ట్రంలో 40 వేల కంటే ఎక్కువ ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. తాలూకాలోని కక్కబేవినహళ్లి పాఠశాల మ్యాగ్నెట్ పాఠశాలలోకి అమరాపురం పాఠశాలను మార్చలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 100 మంది విద్యార్థులు చదువులకు దూరమవుతారని తెలిపారు. తల్లిదండ్రులు కేపీఎస్ మ్యాగ్నెట్ పాఠశాలలు వద్దు...ప్రస్తుతం ఉన్న పాఠశాలలను కొనసాగించాలన్నారు. ఏఐడీఎస్‌వో జిల్లా అధ్యక్షుడు ఈరణ్ణ, సభ్యులు కాంతేశ్, తిప్పేస్వామి, బసవరాజ్, నాగరాజ్, మేటి సోమనాథ్ పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఏఐడీఎస్‌వో సభ్యులతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు

క్రీడలతో మానసిక ఉల్లాసం, దృఢత్వం

రాయచూరు, న్యూస్‌టుడే : మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వానికి నిత్య జీవితంలో ఆటను ఒక భాగంగా చేసుకోవాలని ప్రొబెషనరీ ఐఏఎస్ అధికారి పురురాజ సింగ్ సోలంకి కోరారు. జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాచార పౌర సంబంధాల శాఖ, జిల్లా పత్రికల సంపాదకుల సంఘం, రాయచూరు రిపోర్టర్స్ గిల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మహాత్మగాంధీ మైదానంలో పాత్రికేయులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, ఆర్టీసీ ఉద్యోగుల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించారు. పురురాజ సింగ్ బ్యాటింగ్ చేసి ఆటను ప్రారంభించి మాట్లాడారు. పనుల ఒత్తిడితో తీరిక లేకున్నా కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు. కలబురగి విభాగం సమాచార కమిషనర్ వెంకటసింగ్ ప్రసంగిస్తూ మీడియాలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఏఎస్పీ కుమారస్వామి ఉపన్యసిస్తూ విలేకర్లకు తరచూ పోటీలు జరపాలని, దీంతో ఆత్మవిశ్వాసంతో ఉత్సాహంగా పనిచేస్తారని చెప్పారు. రిపోర్టర్స్ గిల్డ్ అధ్యక్షుడు విజయకుమార్ జాగటకల్, మాజీ అధ్యక్షుడు చెన్నబసవణ్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ హూగార, కోశాధికారి సణ్ణ ఈరణ్ణ, క్రికెట్ పోటీల బాధ్యుడు శ్రీకాంత్ సావూరు తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

25-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1612.28	1627.82
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	130	429
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	8,752	7,432
నీటి నిల్వ (టి.ఎం.సి)	42.268	86.098

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

బళ్లారి : తెలుగు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు, కోటె ప్రదేశంలోని తెలుగు చర్చిలో ప్రార్థనలు చేయిస్తున్న ఫాదర్ కె.ఎం.జెఫ్రీకుమార్,

మేయర్ పూజారి గాదెప్ప, రవికుమార్‌ను సత్కరిస్తున్న జోసెఫ్

మేరీ చర్చిలో ప్రార్థనల అనంతరం భక్తులను ఆశీర్వదిస్తున్న పీటర్

సీఎస్ఐ చర్చిలో భక్తులను ఆశీర్వదిస్తున్న ఫాదర్

తేరువీధిలోని ప్రార్థనా మందిరం ముందు భక్తుల సందడి

కరుణామయా.. కరుణించవయా

బళ్లారి, న్యూస్‌టుడే: మానవత్వానికి ప్రతిరూపమైన ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను గురువారం క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ప్రార్థనా మందిరాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. కోట ప్రాంతంలోని సీఎస్ఐ తెలుగు చర్చిలో గురువారం ఉదయం 8 గంటలకు ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ఫాదర్ జఫ్రికుమార్ తరలివచ్చిన భక్తులతో ప్రార్థనలు చేయించారు. విద్యార్థులు ఏసుక్రీస్తుపై భక్తి పాటలు పాడారు. మేయర్ పూజారి గాదెప్ప చర్చికి చేరుకుని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తేరువీధిలోని 200 ఏళ్ల చరిత్ర కలిగిన సీఎస్ఐ కన్నడ చర్చి భక్తులతో నిండిపోయింది. ఫాదర్ రవిజోషఫ్ భక్తులతో ప్రార్థనలు చేయించారు. మేయర్ పూజారి గాదెప్ప, క్రిస్టియన్ అభివృద్ధి మండలి సభ్యుడు రవికుమార్ ఫాదర్‌ను సన్మానించారు. కంటోన్మెంట్ విమానాశ్రయ రహదారిలోని మదర్‌చర్చిలో మేరీమాత ప్రార్థనలు చేశారు. కోటె ప్రదేశంలోని తెలుగు, కన్నడ, తమిళ, ఆంగ్ల చర్చిల్లో క్రిస్మస్ పండగను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. రేడియో పార్క్‌లోని అంథోని హాల్ సమీపంలోని కేథడ్రల్ చర్చిలో క్రైస్తవ మత గురువు డా.హెన్రీ డిసౌజా, ఇతర ఫాదర్లు ప్రార్థనలు చేసి భక్తులను ఆశీర్వదించారు. బీఎంసీఆర్‌సీ సమీపంలోని కింగ్‌డమ్ చర్చిలో భక్తులు ప్రార్థనలు చేశారు. చర్చి ముందు బాలఏసు జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శన ఆకట్టుకుంది.

మాన్వి: చిన్నారులతో కేకు కోయిస్తున్న విజయ్‌పాల్

మాన్వి: పట్టణంలోని బైబిల్ మిషన్ మహిమా మందిరం, సెయింట్ మేరీస్ చర్చి, మెథోడిస్టు చర్చిలు, తాలూకా వ్యాప్తంగా క్యాంపులు, సిరివార, పోత్నాళ, కవితాళ పట్టణ పంచాయతీల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రైసవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. యేసు నామస్మరణలతో చర్చిల్లో సందడి నెలకొంది. కేకులు కోశారు. ప్రత్యేక అన్నసంతర్పణ చేశారు. బైబిల్ మిషన్ చర్చి నిర్వాహకుడు పాస్టర్ విజయ్‌పాల్ ఆధ్వర్యంలో పట్టణంలో శాంతి శుభవార్త ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్, వివిధ పార్టీల ప్రముఖులు క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. క్రైస్తవులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

కంప్లి: కంప్లి పట్టణంలోని చర్చిల్లో గురువారం క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఎల్-షడ్డాయ చర్చిలో ఎమ్మెల్యే గణేశ్ కేకు కోసి సముదాయ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతోనే ప్రగతి సాధ్యం. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. చర్చి ఫాదర్ పాల్ పంపాపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా భావం అలవర్చుకోవాలి. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సూచించారు. భక్తి గీతాలు ఆలపించారు. జడ్పీ మాజీ సభ్యుడు కె.శ్రీనివాస రావు, వీరశైవ లింగాయత యువ వేదిక జిల్లా అధ్యక్షుడు హొసకోటె జగదీశ్, నాయకులు షణ్ముఖప్ప, సి.ఆర్.హనుమంత, ఉస్మాన్, సిద్ధప్ప, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంప్లి చర్చిలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే గణేశ్

సిరుగుప్ప: ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం తెలిపే బొమ్మలు

సిరుగుప్ప: మానవీయ విలువలతో జీవనం సాగించడమే నిజమైన ధర్మ సందేశమని ఫాదర్ సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సిరుగుప్ప, తెక్కెలకోట పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో గురువారం క్రిస్మస్ పండగను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. చర్చి ప్రాంగణాల్లో ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతం తెలిపే బొమ్మలు ప్రతిష్ఠించి, వివిధ సందేశాలతో కూడిన చిత్రాలతో అలంకరించారు. బుధవారం రాత్రి నుంచి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. గురువారం ఉదయం పట్టణంలోని విజయమేరి పాఠశాల ప్రాంగణంలో గల లిటిల్ ఫ్లవర్ చర్చిలో ఫాదర్ సునీల్‌కుమార్ క్రిస్మస్ సందేశాలను అందించారు. ప్రపంచమంతా సుఖ సంతోషాలతో ఉండాలనేది ఏసుక్రీస్తు మనకు అందించిన సందేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

బళ్లారి: చర్చి వద్ద స్వీయ చిత్రం తీసుకుంటున్న యువతులు

మేరీమాత చర్చిలో మేరీమాతకు విశేష అలంకరణ

గంగావతి: క్రిస్మస్ వేడుకలను గంగావతిలో క్రైస్తవులు ఘనంగా ఆచరించారు. ఈసీఐ, బాల ఏసు మందిరాల్లో సామూహిక ప్రార్థనలు చేశారు. శాసన సభ్యుడు గాలి జనార్దన్‌రెడ్డి, రాజవంశీకులు లలితారాణి శ్రీరంగదేవరాయలు ప్రార్థనల్లో పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

గంగావతి ఈసీఐ చర్చిలో క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాజవంశీకులు లలితారాణి

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
H.M.O.P.No. 122/2025
Between:
దాసరి శ్రీనివాసులు ...పిటీషనర్
మరియు
శ్రీమతి ఉమామహేశ్వరి అలియాస్ శ్రావణి ...రెస్పాండెంటు
To
శ్రీమతి ఉమామహేశ్వరి అలియాస్ శ్రావణి W/o దాసరి శ్రీనివాసులు D/o N.తిమ్మప్ప, ANM, గవర్నమెంట్ హాస్పిటల్, H.No.25, Ward No. 34, 2nd link Road, 5th క్రాస్, కురుబర హాస్టల్ దగ్గర, దేవినగర్, బళ్ళారి.

రెస్పాండెంటుకు నోటీసు

పై దావాలోని పిటీషనర్ పై దావాను హిందూ వివాహ చట్టం 1955 ప్రకారం పిటీషనర్‌కు నీకు హిందూ సాంప్రదాయం ప్రకారం జరిగిన వివాహాన్ని రద్దు పరచి విడాకులు మంజూరు చేయవలసినదిగా కోరుతూ దాఖలు చేసియున్నాడు. పై దావాను కోర్టువారు నీ యొక్క హాజరు కొరకు వాయిదా తేది: 20-01-2026న వేసినారు. పై దావా విషయంలో నీకేమైనా అభ్యంతరాలు ఉన్న యెడల పై కోర్టునందు పై తేదీన ఉదయం 10.30 గంటలకు స్వతహాగా గాని వకీలు ద్వారా గాని హాజరై తెలుపుకొనవచ్చును. లేని యెడల పై దావా మీ పరోక్షములో తీర్మానింపబడును.

జి.లక్ష్మీపతి, అడ్వకేట్
గుంతకల్లు, ఫోన్ నెం. 9848679113

(c) eenadu

శివాజీనగర చర్చి ఆవరణలో భక్తుల సందడి

వాక్యం వినిపిస్తున్న క్రైస్తవ మతగురువులు

సెయింట్ జోసెఫ్ చర్చి ఆవరణలో భక్తుల రద్దీ

శాంతి, సహనమే పరమావధి

మధ్యాహ్నం క్రిస్మస్ ప్రార్థనలు

శివాజీనగర, యలహంక, న్యూస్‌టుడే : క్రిస్మస్‌ను పురస్కరించుకుని బెంగళూరు నగర చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. శివాజీనగరలోని సెయింట్ మేరీ బెసిలికా చర్చి వద్ద గురువారం మధ్యాహ్నం వరకు ప్రార్థనలు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వరుస ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనాలయ ఆవరణలో కొందరు కొవ్వొత్తులు వెలిగించి తమ మొక్కులు తీర్చుకోగా.. మరికొందరు కోర్కెలు విన్నవించి వేడుకున్నారు. చర్చి వెలుపలి వీధుల్లో క్రిస్మస్ తాత, పవిత్ర చెట్టు బొమ్మలతో పాటు, కొత్త దుస్తులు, బహుమతులను భక్తులు కొనుగోలు చేసుకున్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని శివాజీనగర చుట్టుపక్కల వీధుల్లో సాయంత్రం వరకు వాహన సంచారాన్ని నిలిపి వేశారు.

అన్ని చోట్లా సందడి: క్రిస్మస్‌ను పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రధాన చర్చిలు, ప్రార్థన మందిరాల వద్ద పోలీసులు భద్రతను కల్పించారు. మంగళూరు, కార్వార, ఉడుపి, మైసూరులోని చర్చిలలో బుధవారం రాత్రి నుంచే సామూహిక ప్రార్థనలకు అవకాశం కల్పించారు. ప్రార్థనలకు వచ్చిన భక్తులు ఒకరికి మరొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త దుస్తులు ధరించి వచ్చిన కరుణామయుడికి నీరాజనాలు పలుకుతూ తమ ఉపవాస దీక్షలను విరమించారు. ప్లమ్ కేకులు, ద్రాక్షసవం కొనుగోళ్లు కొనసాగాయి. మంగళూరు, మైసూరులకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు చరిత్ర ప్రసిద్ధ చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేసుకున్నారు. శాంతి, సహనం, సోదరభావంతో ప్రజలంతా మెలగాలని మత గురువులు ఉద్బోధించారు.

పవిత్ర క్రిస్మస్ చెట్టు ముంగిట వేడుక

మానవాళికి మార్గదర్శం ఏసుక్రీస్తు సందేశాలు

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. బుధవారం రాత్రి నుంచే చర్చిల్లో పండగ వేడుకలు మొదలయ్యాయి. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సామూహిక ప్రార్థనలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఆగాపే, మెథడిస్ట్, కాన్వెంట్ స్కూల్ దగ్గరి ప్రార్థన స్థలాలు, శక్తినగర్‌లోని చర్చిలు క్రైస్తవులతో కిటకిటలాడాయి. స్థానిక ఆశాపూర రోడ్డులోని ఆగాపే చర్చిలో సంబరాలు అంబరాన్నంటాయి. పాస్టర్ వరప్రసాద్ ప్రార్థనలు చేయించారు. ఏసుక్రీస్తు సందేశాలు వినిపించారు. యువజన కాంగ్రెస్ నాయకుడు రవి బోసురాజు, సీనియర్ నాయకుడు జయణ్ణ తదితరులు ఆగాపేలో కేక్ కత్తిరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మానవాళి శాంతికి ఏసుక్రీస్తు విలువైన సందేశాలు బోధించారని తెలిపారు. ఆ మహనీయుడు చూపిన మార్గంలో మనమంతా నడవాలని పిలుపునిచ్చారు. ఈ చర్చిలోకి వస్తే కొత్త అనుభూతి కలుగుతుందన్నారు. క్రైస్తవ సమాజం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పాస్టర్ మాట్లాడుతూ రాయచూరు నగరంలో ప్రగతి శరవేగంతో జరగాలని ఆకాంక్షించారు. రాయచూరుకు ఎయిమ్స్ మంజూరు అవుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మెథడిస్టులో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

హొసపేటె, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ వారి సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలాయని కర్ణాటక రైతు సంఘం, హరిత సేన రాష్ట్రాధ్యక్షుడు కోడిహళ్లి చంద్రశేఖర్ దుయ్యబట్టారు. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నానాటికీ రైతుల సమస్యలు పెరిగిపోతున్నా ఈ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. రైతు ఉత్పత్తులకు సరైన మద్దతు ధర లభించక కుదేలవుతున్నారు. పెట్టుబడులు కూడా దక్కక ఏడాదికేడాది నష్టాల్లో, అప్పుల్లో కూరుకుపోతున్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి డాక్టర్ స్వామినాథన్ కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక సక్రమంగా అమలుకావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు నష్టాల్లో కూరుకుపోతే, పెట్టుబడిలో సగానికి మించకుండా పరిహారం ఇవ్వాలని స్వామినాథన్ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాలు పెట్టుబడిలో సగమైనా ఇవ్వడంలేదని వాపోయారు. కేంద్ర, రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా రైతులకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. జిల్లా బాధ్యమంత్రి, ఎమ్మెల్యేలు రైతుల సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. జిల్లాధ్యక్షుడు తాయప్ప నాగరాజ్, ప్రముఖులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్రాధ్యక్షుడు కోడిహళ్లి చంద్రశేఖర్

భర్తను హత్య చేసినా.. కరుణించిన న్యాయాలయం

మంగళూరు, న్యూస్‌టుడే : బెళ్తంగడి తాలూకా నావూరుకు చెందిన యోహానన్ అనే వ్యక్తిని ఆయన భార్య ఎలియమ్మ 2022 జులై 8న కత్తితో పొడిచి హత్య చేసింది. కేసు విచారణలో తానే హత్య చేశానని అంగీకరించడంతో బెళ్తంగడి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. పలువురు సాక్షులు కూడా ఎలియమ్మ హత్య చేసిందని న్యాయస్థానం ముందుకు వచ్చి చెప్పారు. ఆమె పలు సంవత్సరాలుగా మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటోందని, శిక్ష బదులుగా చికిత్స అవసరమని ఎలియమ్మ తరఫు న్యాయవాది ఎ.విక్రమ్ రాజ్ వాదనలు వినిపించారు. ఆమెను బాధితురాలిగా పరిగణించి, చికిత్స కోసం నిమ్హాన్స్‌కు పంపించాలని న్యాయమూర్తి జేఎస్ మోహన్ తీర్పు ఇచ్చారు.

ప్రమాదాలతో చిక్క హడల్

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై కీలకమైన చిక్కబళ్లాపుర జిల్లాలో ఈ ఏడాతది 75 ప్రమాదాలు సంభవించాచి. ఈ ప్రమాదాల్లో 33 మంది మరణించగా, 79 మంది గాయపడ్డారు. చలి తీవ్రత, అర్ధరాత్రి దాటిన అనంతరం పొగమంచు కారణంతోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని నిపుణులు గుర్తించారు. చిక్కబళ్లాపుర సమీపంలో ఆదియోగ కేంద్రం, నందిబెట్టకు ఎక్కువ మంది పర్యాటకులు వచ్చి వెళుతుంటారు. చింతామణి, గౌరీబిదనూరు ప్రాంతాల్లో జాతీయ రహదారులను అనుసంధానం అయ్యే రాష్ట్ర రహదారులు ఉండడంతో వాహన సంచారం ఎక్కువగా ఉంటుంది. ఇదే క్రమంలో ప్రమాదాలు సంభవిస్తున్నాయని పోలీసులు తెలిపారు.

భాజపా కార్యకర్తల ధర్నా

బెళగావి, న్యూస్‌టుడే : విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు, మాటలపై నిర్బంధం విధిస్తూ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టాన్ని వ్యతిరేకిస్తూ బెళగావి చెన్నమ్మ కూడలిలో భాజపా కార్యకర్తలు బుధవారం సాయంత్రం ధర్నాకు దిగారు. ఇది భావ ప్రకటన హక్కును కాలరాయడమేనని ఆందోళనకారులు ఆక్రోశించారు. ఈ బిల్లుపై సంతకం చేయకుండా వెనక్కు తిప్పిపంపాలని తాము గవర్నర్‌ను కోరతామని ఆందోళనకారులు తెలిపారు.

జ్యోతిర్లింగ.. గాన తరంగ!

లాఠీ పట్టిన చేతులే పాటలతో కళారాధన

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : హుబ్బళ్లి మహిళా ఠాణాలో పోలీసు ఇన్‌స్పెక్టర్ డాక్టర్ జ్యోతిర్లింగ చంద్రామ హొనకట్టి ఓ అద్భుత కళాకారుడు! ఆయన 23 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారు. బీఎస్సీ, ఎంఏ అనంతరం పోలీసుగా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. గత ఏడాది శిగ్గావి తాలూకా గోటగోడిలోని ప్రపంచంలోని ఏకైక జానపద విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. ఒక చేతిలో తంబూరీ పట్టుకుని జానపద గీతాలను పాడడం అంటే ఆయనకు చాలా ఇష్టం. రెండు దశాబ్దాలుగా తనకు అవకాశం ఇచ్చిన వేదికలపై.. ప్రతిసారీ జానపద గీతాలను ఆలాపిస్తూ వేలాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. చక్కని స్వరం, దానికి తగినట్లు అభినయంతో వీక్షకులను ఆకట్టుకుంటారు. విజయపుర జిల్లా ఇండి తాలూకా హరళయ్యన హట్టికి చెందిన ఆయనకు కర్ణాటక 'జానపద అకాడమీ' పురస్కారాన్ని ఇటీవలే ప్రకటించారు. తండ్రి జానపద కళాకారుడని, ఆయన స్ఫూర్తితోనే పాటలు పాడుతున్నానని జ్యోతిర్లింగ చెప్పారు. ఇప్పటి వరకు పలు ఛానెళ్లు, కళాశాలల్లో జానపదానికి సంబంధించి 200కు పైగా ఉపన్యాసాలు ఇచ్చారు. గాయకునిగా, పాటల రచయితగా రాణిస్తున్నారు. జానపద బుత్తి, అప్ప హాడిద హాడుగళు, గోవు ఉళిదరె నావు ఉళిదేవు, హొనకట్టియ హొన్న సాలుగళు, 'బెనకనహళ్లి నింద మస్కత్ వరగె' తదితర పుస్తకాలను ఆయన రచించారు.

పోలీస్ దుస్తుల్లో.. (ఎడమ), పాట పాడుతూ జ్యోతిర్లింగ (కుడి)

ఉద్యాననగరికి మరో భారీ సేతువు!

తీరనున్న సిల్క్‌బోర్డు కూడలి కష్టాలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగర ప్రధాన రహదారుల్లో సంచార రద్దీ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం మరో పథకాన్ని సిద్ధం చేసింది. అత్యాధునిక ప్రత్యేకతలతో 10.8 కిలోమీటర్ల పొడవైన ఉపరితల వంతెన నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసింది. సంచార రద్దీ ఎక్కువగా ఉండే సిల్క్‌బోర్డు కూడలి- ఎలక్ట్రానిక్‌సిటీ- పాత మద్రాసు రహదారులను కలిపేలా ఈ ఉపరితల వంతెన నిర్మాణం చేపడతారు. దేశంలోనే సంచార రద్దీ ఎక్కువగా కనిపించే ఈ కూడలి నుంచి పాత మద్రాసు రహదారి వరకు ప్రయాణించడానికి వాహనదారులకు నరకం కనిపిస్తుంది. ఒక్కోసారి ఏదైనా కారణంతో వాహనాలు నిలబడితే ముందుకు కదిలేందుకు గంటల తరబడి పడిగాపులు కాయాల్సిందే. వాహనదారులు ఇటుగా సంచరించేందుకే వెనకంజ వేస్తున్నారు. సిల్క్‌బోర్డు కూడలి, హెచ్‌ఎస్‌ఆర్ లేఔట్, అగర, సర్జాపుర, బెళ్లందూరు, మారతహళ్లి, దొడ్డనెక్కుంది, మహదేవపుర, కె.ఆర్.పురం, భట్రహళ్లి వరకు ఈ ఉపరితల వంతెనలు విస్తరించనున్నాయి. పొరుగు రాష్ట్రంలోని సరిహద్దు పట్టణం హోసూరుతో పాటు ఐటీ, బీటీ సంస్థలు విస్తరించిన ప్రాంతాల ఉద్యోగులకు ఉపరితల వంతెన ఎంతో ఉపయోగపడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వీలైనంత త్వరగా టెండర్ల ప్రక్రియ ముగించి వంతెన నిర్మిస్తామని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార అధికారులు తెలిపారు. సిల్క్‌బోర్డు కూడలి నుంచి కె.ఆర్.పురం వరకు మెట్రో సంచారం ప్రారంభంతో పాటు ఉపరితల వంతెన వస్తే సంచార రద్దీ అదుపులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

సిల్క్‌బోర్డు కూడలి-పాతమద్రాస్ రహదారి మధ్య రూపుదాల్చనున్న ఉపరితల వంతెన (ఊహాచిత్రం)

ప్రస్తుత సిల్క్‌బోర్డు కూడలిలో రద్దీ ఇలా

వడివడిగా పొగలేని బండి..

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దూసుకెళుతున్న బెంగళూరు నగర వాతావరణాన్ని కాలుష్య తీవ్రత నుంచి రక్షించడానికి ప్రజారవాణా వ్యవస్థ- బీఎంటీసీ పూర్తిగా విద్యుత్తు ఆధారిత బస్సులనే వినియోగంలోకి తేవాలని సంకల్పించింది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహకారంతో ఈ-బస్సుల కొనుగోలు జోరందుకుంది. త్వరలోనే 4500 వాహనాల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ప్రస్తుతం ఈ తరహా బస్సులు 1600 వరకు నగర వీధుల్లో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. డీజిల్ బస్సులను రద్దుచేసి, విద్యుత్తు వాహనాల వినియోగానికి వీలుగా నగరంలో 179 చోట్ల ఛార్జింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయడం చక్కని పరిణామం.

-న్యూస్‌టుడే, యలహంక

రాజధాని వీధులకే రాజసం.. విద్యుత్తు వాహనాలు

పేలిన ట్రాన్స్‌ఫార్మర్

హొసపేటె, న్యూస్‌టుడే: జెస్కాం వారు బిగించిన ట్రాన్స్‌ఫార్మర్ ఆకస్మికంగా పేలడంతో వ్యాపించిన మంటలతో పక్కనే పొలం పనులు చేస్తున్న రైతుకు తీవ్ర కాలిన గాయాలయ్యాయి. ఈ ఘటన కొట్టూరు తాలూకా హారాళులో జరిగింది. రైతు మాళిగి కరిబసప్ప పొలం అంచున జెస్కాంవారు 110 కేవీ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారు. రైతు పొలంలో పనులు చేస్తుండగా అది పేలింది. దానిద్వారా చెలరేగిన మంటలు పక్కనే పనులు చేస్తున్న రైతు మాళిగి కరిబసప్పకు వ్యాపించి, కాలు, చేతులకు గాయాలయ్యాయి.

బెంగళూరులోనూ ఓట్ల అక్రమం

వాజ్‌పేయీ విగ్రహం వద్ద అశోక్, ఇతర నేతలు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : బెంగళూరులోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 10 నుంచి 15 మంది ఓటర్లను అక్రమంగా చేర్చారని విపక్ష నేత ఆర్. అశోక్ ఆరోపించారు. వాజ్‌పేయీ 101వ జయంతిని పురస్కరించుకుని పద్మనాభనగరలోని విగ్రహం వద్ద పార్టీ నాయకులతో కలిసి గురువారం నివాళి అర్పించి విలేకరులతో మాట్లాడారు. ఓట్ల అక్రమాలపై తాము కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు దాఖలాలతో సహా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. పాలికె ఎన్నికల్లో అడ్డదారిలో గెలుపొందేందుకు అధికార పార్టీ కుట్రకు తెరతీసిందని ఆరోపించారు.

పేలిన నైట్రోజన్ సిలిండర్

మైసూరు, న్యూస్‌టుడే : మైసూరు అంబావిలాస్ ప్యాలెస్ వెలుపల గురువారం రాత్రి నైట్రోజన్ సిలిండర్ పేలిపోయింది. పేలుడు తీవ్రతకు ఇద్దరి దేహాలు ఛిద్రమయ్యాయి. మరో నలుగురు గాయపడగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. గాయపడిన వారిని చికిత్స కోసం కృష్ణరాజ ఠాణా పోలీసులు ఆసుపత్రికి తరలించారు. బెలూన్లతో నింపేందుకు చిరు వ్యాపారి సైకిల్‌కి సిలిండరు కట్టుకుని వచ్చిన సందర్భంలో ఈ పేలుడు సంభవించింది. మృతుల వివరాలను గుర్తించవలసి ఉందని పోలీసులు తెలిపారు.

దొరికిన నిందితుడు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : బెంగళూరు-హైదరాబాద్ మధ్య సంచరించే ఆర్టీసీ బస్సులో రూ.55 లక్షల నగదు దొంగిలించిన అస్లాం ఖాన్ అనే వ్యక్తిని చిక్కబళ్లాపుర ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మునీర్ ఖాన్, అబ్బాఖాన్, షేరు కోసం గాలింపు తీవ్రం చేశారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన నిందితులు బస్సుల్లో ప్రయాణిస్తూ బంగారం, నగదు దొంగిలించేవారు. డిసెంబరు 8న బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న బస్సులో వెంకటేశ్వరరావు అనే ప్రయాణికుడిని చెందిన నగదు సంచిని దొంగిలించారు. భోజనానికి బస్సును బీచగానహళ్లి క్రాస్ వద్ద నిలిపినప్పుడు వెంకటేశ్వరరావు నగదు సంచిని అక్కడే వదిలి వెళ్లగా, వారు దొంగిలించి పరారయ్యారు. అరెస్టు చేసిన నిందితుడి నుంచి పెద్ద మొత్తాన్ని జప్తు చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	65
క్యారెట్-	65
బీరకాయలు-	55
క్యాబేజి-	50
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	70
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	55
టమాటా(సాధారణ)-	45
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

సండూరు ఐటీఐలో ప్రత్యేక శిక్షణ కేంద్రం

సండూరు (బళ్లారి), న్యూస్‌టుడే: సండూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రారంభమైన జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ కొత్త ఎలక్ట్రికల్ శిక్షణ కేంద్రాన్ని గురువారం లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ ప్రారంభించి మాట్లాడారు. జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ నైపుణ్య అభివృద్ధి చొరవతో యువతకు ఉద్యోగాలు పొందడానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను నేర్పించడం దీని ప్రధాన లక్ష్యం. ఈ శిక్షణ కార్యక్రమం కింద 120 మంది యువతకు ఎలక్ట్రికల్ వైరింగ్, భద్రత చర్యలు, సాధనాల వినియోగం, ఆచరణాత్మక క్షేత్రం అనుభవంపై శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ తర్వాత ఉద్యోగ సంసిద్ధతను పెంచడానికి ఉద్యోగ మద్దతు అందిస్తారన్నారు. గతంలో సండూరులో ఐటీఐ కళాశాల మారుమూల ప్రాంతంలో ఉండేది. నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత కొత్త ఐటీఐ కళాశాల, కొత్త డిగ్రీ కళాశాల గదులు నిర్మించినట్లు తెలిపారు. విద్యార్థులకు శిక్షణతో పాటు మెరుగైన ఉద్యోగాలు పొందడానికి సహాయపడే శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. తాము చదివే రోజుల్లో సౌకర్యాలు లేవు. ప్రస్తుతం మీ కోసం మంచి గదులు, శిక్షణ కేంద్రాలను నిర్మించినట్లు తెలిపారు. జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ అధ్యక్షురాలు సంగీత జిందాల్ నాయకత్వంలో మా అభ్యర్థన మేరకు నిర్వహించినట్లు ఎంపీ తెలిపారు. అధికారులు మణి భూషణ్‌సింగ్, శ్రీకాంత్ హెగ్డే, ఐటీఐ కళాశాల ప్రధాన ఆచార్యులు నాగనగౌడ, అధ్యాపకులు శ్రేష్ఠ, సురేష్‌బాబు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్, తదితరులు

వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న శోభా కరంద్లాజె


విక్రయానికి ఉంచిన వాజ్‌పేయీ పుస్తకాన్ని పరిశీలిస్తున్న విజయేంద్ర

వాజ్‌పేయీ గ్రంథాలయం ప్రారంభం

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : మహాలక్ష్మి లేఅవుట్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కె.గోపాలయ్య ఏర్పాటు చేసిన వాజ్‌పేయీ గ్రంథాలయాన్ని భాజపా రాష్ట్రాధ్యక్షుడు బీవై విజయేంద్ర, కేంద్ర మంత్రి శోభాకరంద్లాజె సంయుక్తంగా ప్రారంభించారు. వాజ్‌పేయీ గ్రంథాలయంలో మోదీ, వాజ్‌పేయీ, ఆర్‌ఎస్‌ఎస్ నేతలు, కేంద్ర మంత్రులు, మాజీ మంత్రుల జీవిత చరిత్ర పుస్తకాలు చదివేందుకు, విక్రయానికి అందుబాటులో ఉంటాయని గోపాలయ్య తెలిపారు. నియోజకవర్గానికి అధ్యక్షునిగా ఎంపికైన డాక్టర్ నాగేంద్ర, ఇతర ప్రతినిధులు ప్రమాణ పత్రాలు అందజేశారు. స్థానికంగా చేసిన కార్యక్రమంలో క్షయ రోగులకు టీబీ కిట్, వృద్ధులు, వితంతువులకు వేతన ఆదేశ పత్రాలను వితరణ చేశారు. పార్టీ నాయకులు చలువాది నారాయణ స్వామి, ఎస్ హరీశ్, నెల నరేంద్ర బాబు, మాజీ ఎమ్మెల్సీ ఎండీ లక్ష్మీ నారాయణ, మాజీ ఉప మేయరు హేమలత తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

డబ్బు పంపకంలో వివాదం

నడి రోడ్డులో హత్య

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : కలఘటగి తాలూకా హుణసికట్టి గ్రామంలో విఠల కరాడె (29) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడని సంబంధిత అధికారులు ధ్రువీకరించారు. మంగళవారం రాత్రి ఆ వ్యక్తిని హత్య చేసిన పుండలీక భీమణ్ణ తెగ్గణ్ణనవర, అణ్ణప్ప కురడిలను కలఘటగి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. వృత్తి రిత్యా డ్రైవరైన కరాడె కొద్ది రోజులుగా దొంగతనాలు చేస్తున్నట్లు సమాచారం. దొంగిలించిన బైకులను విక్రయించగా వచ్చిన సొమ్ము పంచుకునే విషయంలో జరిగిన గొడవలోనే అతన్ని హత్య చేశారని ప్రాథమిక విచారణలో గుర్తించామని ధార్వాడ ఎస్పీ గుంజన్ ఆర్య తెలిపారు. నిందితుల అరెస్టుకు వేగంగా కదిలిన పోలీస్ సిబ్బందిని ఆయన గురువారం అభినందించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరికాదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

ఉమారామలింగేశ్వర సన్నిధిలో జస్టిస్ అనంత్ హెగ్డే

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని కాశీపట్నం ఉమారామలింగేశ్వర దేవాలయాన్ని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనంత్ రామ్‌నాథ్ హెగ్డే గురువారం కుటుంబసమేతంగా సందర్శించారు. ముందుగా పాడేరు మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకుని.. నేరుగా కాశీపట్నం చేరుకున్నారు. డ్వాక్రా మహిళలు వారికి స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం స్థానిక డ్వాక్రా సంఘాల మహిళతో మాట్లాడి ఇక్కడి స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాటిపూడి జలాశయానికి వెళ్లారు. తహసీల్దార్ వీరభద్రచారి, అరకులోయ కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద హైకోర్టు జడ్జి కుటుంబసభ్యులు

స్వామి విగ్రహాలకు విశేష అలంకరణ

విగ్రహం ఊరేగింపునకు తరలివచ్చిన వాల్మీకి సముదాయం ప్రజలు, మహిళలపై పూలు చల్లుతున్న దృశ్యం

గనినాడులో వాల్మీకి వైభవం!

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరానికి గురువారం ఉదయం వాల్మీకి విగ్రహం చేరుకుంది. మొదట స్థానిక కోటె ప్రదేశంలో మల్లేశ్వర, కోటె ఆంజినేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, మేయర్ పూజారి గాదెప్ప, లోక్‌సభ మాజీ సభ్యుడు సణ్ణ పక్కీరప్ప, సముదాయ ప్రముఖులు ఊరేగింపులో పాల్గొన్నారు. విగ్రహం ముందు 1001 మంది మహిళలు కలశాలతో రాగా ఊరేగింపు ప్రారంభమైంది. పొక్లెన్ల సాయంతో రహదారికి ఇరువైపులా పూల వర్షం కురిపించారు. ఊరేగింపు ఆలయం నుంచి దేవినగర ప్రధాన ప్రధాన రహదారి మీదుగా వాల్మీకి కూడలికి చేరుకుంది. అక్కడ ఉదయం నుంచి వాల్మీకి ప్రముఖులు హోమాలు నిర్వహించారు. అనంతరం క్రేన్ సాయంతో కృష్ణ శిలతో సిద్ధం చేసిన ఎనిమిది అడుగుల ఎత్తులో ఉన్న వాల్మీకి విగ్రహాన్ని వాల్మీకి కూడలిలో ప్రత్యేకంగా నిర్మించిన పీఠంపై ప్రతిష్ఠించారు. అయోధ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ రూపశిల్పి, మైసూరుకు చెందిన అరుణ్ యోగిరాజ్ ఎనిమిది అడుగుల ఎత్తులో వాల్మీకి విగ్రహం రూపొందించారు. జనవరి 3న వాల్మీకి కూడలిలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సముదాయ ప్రముఖులు పేర్కొన్నారు. సముదాయం ప్రముఖులు రామ్‌ప్రసాద్, చిన్నాయప్ప, ఓబలేశ, మీనాళ్లి తాయణ్ణ, సదాశివప్ప, మీనాళ్లి వెంకటేశ్, పరుశురామ్, జగన్నాథ, మల్లికార్జున, హనుమంతప్ప, దొడ్డ ఎర్రిస్వామి, గోవింద, వి.ఎన్.శ్రీనాథ్, రుద్రప్ప, జయరాం, ముదిమల్లయ్య, సత్యనారాయణ, విజయకుమార్, దుర్గామోహన్ పాల్గొన్నారు.

(c) eenadu

బెంగళూరు

• బెంగళూరు • కోలారు • మైసూరు • హోసూరు • చిక్కబళ్లాపుర • తుమకూరు

విజేతలకు బహుమతుల ప్రదానం

నమూనాలు, ఉపాధ్యాయురాలితో విద్యార్థులు

చిక్కబళ్లాపుర : శిడ్లఘట్ట తాలూకా చీమంగల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు నమూనాలను రూపొందించిన వారికి తాలూకా విద్యా శాఖాధికారి సీపీ నరేంద్రకుమార్ బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఆర్ మంజుశ్, గణిత బోధకుడు జీటీ మంజునాథ్, శ్రీనివాస పాల్గొన్నారు. వైభవ్, యశస్విని, ఎం.కీర్తనలు నగదు ప్రోత్సాహకాలు, ప్రమాణ పత్రాలను అందుకున్నారు.

పట్టణ పంచాయతీ ఎన్నికల్లో భాజపా విజయం

మంగళూరు, న్యూస్‌టుడే : హొన్నావరలోని మంకి, మంగళూరు పరిధి జప్పు పట్టణ పంచాయతీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించింది. ఉత్తర కన్నడ జిల్లా మంకి పట్టణ పంచాయతీలో 20 వార్డుల్లో 12 చోట్ల భాజపా అభ్యర్థులు ఘన విజయం సాధించారు. రెండు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవం కాగా, మరో ఆరు చోట్ల ఆ పార్టీ అభ్యర్థులు గెలిచారు. దక్షిణ కన్నడ జిల్లా జప్పులో 19 స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా భాజపా 11 చోట్ల, కాంగ్రెస్ నాలుగు, ఎస్‌డీపీఐ మూడు, స్వతంత్ర అభ్యర్థి ఒక చోట గెలిచారు.

నేతలు, కార్యకర్తల విజయోత్సవాలు

హో సూ రు క బు ర్లు

వైభవంగా క్రిస్మస్ వేడుకలు

చిన్నారులతో కలిసి ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ తదితరులు

చర్చి వద్ద బహుమతులు అందజేస్తున్న బాలకృష్ణారెడ్డి, తదితరులు

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు తాలూకా బేరికెలోని చర్చిలో డి.ఎం.కె. నాయకుడు కె.నాగేష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హోసూరు ఎమ్మెల్యే వై.ప్రకాశ్ క్రైస్తవులు, చిన్నారులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.ప్రకాశ్ మాట్లాడుతూ అందరు సామరస్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ లోకేశ్‌రెడ్డి, కాటి నాయకనదొడ్డి రామచంద్రప్ప తదితర ప్రముఖులు పాల్గొన్నారు. క్రిస్మస్ సందర్భంగా గురువారం హోసూరులోని చర్చిల్లో పండగ వాతావరణం కనిపించింది. శాంతినగరులోని మేరీ చర్చి, సీఎస్ఐ చర్చి, మాకండపల్లిలోని గ్రిగోరియన్ చర్చి, శాంతపురంలోని బృహత్ చర్చిలో క్రైస్తవులు సామూహిక ప్రార్థలను చేశారు. మాజీ మంత్రి పి.బాలకృష్ణారెడ్డి నేతృత్వంలో మత్తిగెరి చర్చిలో ప్రార్థలను చేశారు. కార్యక్రమం ప్రముఖులు లావణ్య చిట్టి జగదీష్, మిడిగిరిపల్లి సురేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

డెంకణీకోట: క్రిస్మస్ సందర్భంగా డెంకణీకోట 4వ వార్డులో కౌన్సిలర్ సుమతి పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా దుస్తులు, కేకులు పంపిణీ చేశారు. పట్టణ పంచాయతీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఈఓ మంజునాథ్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ కలాం తదితరులు ఆమెను అభినందించారు. పట్టణాన్ని నిత్యం శుభ్రం చేసే కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు సుమతి తెలిపారు.

డెంకణీకోటలో దుస్తులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ సుమతి

వానమంగలం, (బేరికె), న్యూస్‌టుడే : బేరికె సమీపంలోని వానమంగలం గ్రామం చర్చిలో ఫాదర్ గుణశేఖర్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండగ జరిగింది. కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలతో కార్యక్రమం ప్రారంభించారు. ఆశీర్వాదం, ప్రజలకిచ్చిన శాంతి బోధనలు, సాధనలు వినిపించారు. చర్చి నిర్వాహకులు సతీష్‌బాబు, రాజమ్మ, జొన్నప్ప, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు కరుణామయుడి ఆరాటం

బెంగళూరు (యలహంక) : బాలలతో కలిసి కేకు కత్తిరిస్తున్న మోసెస్, తదితరులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : అసమానతలతో కూడిన సమాజంలో సమానత కోసం కరుణామయుడు ఏసుక్రీస్తు ప్రజల్లో మార్పు తెచ్చేందుకు చివరి వరకు పోరాటం చేశారని, సమాజ శ్రేయస్సుకు ఆరాటపడ్డారని తెలుగు బాప్టిస్ట్ చర్చి (టీబీసీ) పాస్టర్ రెవరెండ్ ఎం.బి.మోసెస్ తెలిపారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని రామచంద్రపురలోని టీబీసీ చర్చిలో బుధవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేకు కత్తిరించి కొవ్వొత్తులతో క్రీస్తు రాకకు ఆహ్వానం పలికారు. గురువారం ఉదయం చర్చిని వివిధ పువ్వులు, విద్యుత్తు దీపాలతో అలంకరించారు. చర్చికి వచ్చిన తెలుగు ప్రజలకు ఆయన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలతో కూడిన సమాజాన్ని మార్చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమాజంలో శాంతి కోసం శ్రమించాలన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు కె.ఎస్.రావు, బాలసుందరం తదితరులు పాల్గొన్నారు.

తుమకూరు: క్రిస్మస్ సందర్భంగా తుమకూరు నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా పండగను ఆచరించుకున్నారు. సీఎస్ఐ వెస్లీ చర్చి, హొరపేటెలోని సంత లూర్దుమాతే, సీఎస్ఐ లేఅవుట్ చర్చి, రైల్వేరోడ్డులోని దేవనూరు చర్చి, శిరగేట్‌లోని టామ్లిసన్ చర్చిలు, వివిధ బడావణెల్లోని చర్చిల్లో క్రైస్తవులు ఉదయం నుంచే ప్రార్థనలు ప్రారంభించారు. చర్చిలను రంగురంగుల విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

ముళబాగిలు : ప్రపంచానికి శాంతి సందేశాన్ని వ్యాప్తి చేసిన క్రిస్మస్ పండగను జిల్లాలో వైభవంగా జరుపుకొన్నారు. కోలార సిటీ థియేటర్ ఎదురుగా ఉన్న మెథడిస్ట్ చర్చి, మేరీ చర్చి, బెథాని చర్చి, ఎలామ్ చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేజీఎఫ్‌లో అత్యధిక సంఖ్యలో క్రైస్తవులు వున్నారు. బ్రిటిష్ కాలం నుంచి ఇక్కడ క్రిస్టియన్స్ కాలనీ అత్యధిక సంఖ్యలో చర్చిలు ఉన్నాయి. మాలూరు, శ్రీనివాసపుర, ముళబాగిలు తాలూకాలోని గూకుంటి గ్రామంలో 170 ఏళ్ల పురాతన చర్చి, జమ్మనహళ్లి దర్శన్ మిషన్ చర్చిల్లో వేడుకలు ఘనంగా జరిగాయి.

ముళబాగిలు : క్రిస్మస్ వేడకల్లో పాల్ వెనునాథన్ ఉన్నారు

పావగడ : ఫ్రాన్సిస్ జేవియర్ మిషన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు వైభవంగా నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నుంచే సామూహిక ప్రార్థనలు మొదలయ్యాయి. చర్చి ప్రాంగణమంతా రంగురంగుల విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ఫాదర్ కనికాదాస్ ఆధ్వర్యంలో క్రైస్తవ భక్తిగీతాలు, ప్రార్థనలు నిర్వహించారు.

బెంగళూరు (యలహంక) : కొవ్వొత్తులు వెలిగించి క్రీస్తును ఆహ్వానిస్తున్న క్రైస్తవులు

తుమకూరు : సామూహిక ప్రార్థనలు చేస్తున్న భక్తులు

పావగడ: ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

క్రీడారంగానికి ప్రత్యేక నిధులు

తుమకూరు : క్రీడారంగం పురోభివృద్ధి, దేశవ్యాప్తంగా క్రీడాకారుల సామర్థ్యాలను పెంచాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ సంసత్ క్రీడా మహోత్సవం అభియాన్‌ను ప్రారంభించారని కేంద్ర జలశక్తి, రైల్వే సహాయ మంత్రి వి.సోమణ్ణ తెలిపారు. తుమకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంసత్ క్రీడా మహోత్సవంలో భాగంగా గురువారం కబడ్డీ, ఖోఖో పోటీలను మంత్రి ప్రారంభించారు. కామన్‌వెల్త్, ఒలంపిక్స్ పోటీల్లో క్రీడాకారులు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. గతంలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వలేదని, ప్రస్తుతం రూ.3700 కోట్లు క్రీడారంగానికి కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఎమ్మెల్యేలు జ్యోతిగణేష్, బి.సురేశ్‌గౌడ, నాయకులు రవిశంకర్ హెబ్బాక, హులినాయక్, అంబికా హులినాయక్, హుచ్చయ్య, చిదానంద్, ప్రదీప్‌కుమార్, భైరణ్ణ తదితరులు పాల్గొన్నారు. భూమి, చాముండేశ్వరి జట్ల మధ్య జరిగిన కబడ్డీ పోటీల్లో చాముండేశ్వరి జట్టు గెలుపు సాధించింది. ఖోఖో పోటీల్లో వివేకానంద జట్టు గెలిచింది. విజేతలకు మంత్రి సోమణ్ణ బహుమతులు అందజేశారు.

విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న సోమణ్ణ, ఎమ్మెల్యేలు తదితరులు

ముగిసిన స్వదేశీ ఉద్యమ జాగృతి జాతా

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : యూత్ ఫర్ నేషన్, స్వదేశీ జాగరణ పేరిట బెంగళూరు, గ్రామీణ కర్ణాటక స్వదేశీ ఉద్యమ జాగృతి మిషన్ నేతృత్వంలో 15 రోజుల సైకిల్ జాతాకు గురువారం తెర పడింది. బెంగళూరు నుంచి కార్వార వరకు వివిధ జిల్లాల్లో 900 కి.మీ. జాతా మొదటి విడత కొనసాగింది. విశ్రాంత యోధులు, ఔత్సాహిక యువత, బోధకులు, విద్యార్థులు జాతాలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రాలు, పట్టణాలు, గ్రామాల్లో స్వదేశీ ఉత్పత్తుల వినియోగం తదితర అంశాలపై జాగృతి కల్పించారు. తదుపరి రెండు విడతల్లో మరో 2600 కి.మీ. ప్రయాణిస్తామని పరిపూర్ణ సనాతన ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏవీ శ్రీనివాస్, ట్రస్టు ప్రతినిధి, విశ్రాంత బ్రిగేడియర్ రవి మునిస్వామి తెలిపారు. తమ జాతాకు క్రీడాభారతి, భారతీయ కిసాన్ సంఘం, స్వదేశీ జాగరణ మంచ్ మద్దతు ఇచ్చాయని పేర్కొన్నారు.

సైకిల్ జాతాలో ఔత్సాహికులు

కారాగారాల్లో సోదాలు : డీఐజీ

మంగళూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని అన్ని కారాగారాల్లో సోదాలను ముమ్మరం చేశామని డీఐజీ అలోక్ కుమార్ తెలిపారు. కృత్రిమ మేధస్సుతో పనిచేసే సాంకేతికతను దశల వారీగా అమలు చేస్తున్నామని చెప్పారు. మంగళూరులోని కారాగారంలో అధికారులతో ఆయన ముఖాముఖి అయ్యారు. పరప్పన అగ్రహారతో పాటు రాష్ట్రంలో 54 కారాగారాలు ఉన్నాయని గుర్తు చేశారు. చరవాణులు, మాదకద్రవ్యాలు, మద్యం, సిగరెట్లు తదితరాలను కారాగారంలోకి తీసుకెళ్లకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కారాగారాల్లో గొడవ చేసే ఖైదీలకు ప్రత్యేక బ్యారక్‌లు కేటాయిస్తున్నామన్నారు. జామర్లను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

సెల్‌ఫోన్ గొడవలో ఒకరి హత్య

హిందూపురం : శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణం అంబేడ్కర్ కూడలిలోని ఓ బెడ్డింగ్ కేంద్రంలో గురువారం రాత్రి కర్ణాటక ప్రాంతం మిడిగేసి మండలం కేతగానిచెరువుకు చెందిన మహిపాల్ (40) సెల్‌ఫోన్ విషయంలో హత్యకు గురైనట్లు పట్టణ వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. స్థానిక మార్కెట్‌లో పనిచేస్తున్న మహిపాల్, సురేశ్, వాసు, మరో ముగ్గురు ఉదయం సెల్‌ఫోన్ విషయంలో గొడవపడ్డారు. రాత్రి బెడ్డింగ్ కేంద్రంలో మరోసారి గొడవపడ్డారు. మహిపాల్ తలపై బలంగా కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటన జరిగిన వెంటనే నిందితులు అక్కడి నుంచి పారిపోగా పోలీసులు సురేశ్, వాసులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

31 నుంచి జాతీయ ఖోఖో పోటీలు

బెంగళూరు (క్రీడలు): గుంజూరు ఖోఖో క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 31 నుంచి 44వ జాతీయస్థాయి జూనియర్ ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నట్టు కర్ణాటక రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షుడు లోకేశ్వర్, గుంజూరు ఖోఖో క్లబ్ అధ్యక్షుడు జి.టి.నాగేశ్ తెలిపారు. పోటీలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డి.కె..శివకుమార్ ప్రారంభించనున్నారు.

నేడు అంత్య సుబ్రహ్మణ్య రథోత్సవం

తాలూకాలోని నాగలమడక అంత్య సుబ్రహ్మణ్యస్వామి రథోత్సవం శుక్రవారం మధ్యాహ్నం నిర్వహిస్తారు. ఉత్సవాలను సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. పావగడ నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. - న్యూస్‌టుడే, పావగడ

క్రికెట్ జట్టు సారథిగా అన్వయ్‌ద్రావిడ్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : గుజరాత్ వల్సాద్‌లో జనవరి ఒకటి నుంచి ప్రారంభం కానున్న కూచ్‌బెహర్ ట్రోఫీ క్రికెట్ కర్ణాటక జట్టుకు అన్వయ్‌ద్రావిడ్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీ ఆటగాళ్ల జాబితాను కర్ణాటక క్రికెట్ సంఘం గురువారం ప్రకటించింది. అదేశ్ డి.అరసు, ధృవ్‌కృష్ణన్, మణికంఠశివానంద, కృషవ్‌సోమసుందర్, అథర్వ్.ఎం.వరుణ్‌పాటిల్-వికెట్‌కీపర్, అక్షత్‌ప్రభాకర్, బి.ఆర్.రతన్, ధ్యాన్‌మహేశ్‌హిరేమఠ్, వైభవ్‌శర్మ, ఇసాహకీంపుత్తిగె, విరాట్ గన్యా, కులదీప్‌సింగ్, సిద్ధార్థఅఖిల్ పాల్గొంటారు.

క్రికెట్ పోటీల్లో విద్యానికేతన్ జట్టు విజయం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో గురువారం జరిగిన బి.టి.రామయ్య షీల్డ్ క్రికెట్ పోటీలో వ్యూమ్‌నాయుడు సాధించిన డబుల్ సెంచరీ (283 పరుగులు)తో విద్యానికేతన్ జట్టు 410 పరుగుల భారీ తేడాతో కార్మెల్ పాఠశాల జట్టుపై విజయం సాధించింది.

డబుల్ సెంచరీ చేసిన వ్యూమ్‌నాయుడు

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

పావగడ, న్యూస్‌టుడే : పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భైరాపురం క్రాస్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సత్యసాయి జిల్లా రామగిరి మండలం కొండాపురం గ్రామానికి చెందిన యువకుడు పాల నరసింహులు తీవ్రంగా గాయపడ్డాడు. రొద్దం మండలం ఎల్‌జీబీ నగర్‌కు చెట్లను కత్తిరించడానికి ద్విచక్రవాహనంపై వెళుతుండగా అదుపు తప్పి కిందపడ్డారు. తీవ్రంగా గాయపడిన యువకుడిని పోలీసులు పావగడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బస్సు ప్రమాదంపై ఖర్గే ఆవేదన

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : హిరియూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు సజీవంగా కాలిపోవడం దురదృష్టకరమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మృతులు, బాధితుల ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

పరిశుభ్రంగా వర్తూరు చెరువు కాలువలు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగరంలో అతిపెద్దదిగా గుర్తింపు పొందిన వర్తూరు చెరువు కాలువలను బెంగళూరు అభివృద్ధి ప్రాధికార (బీడీఏ) శుభ్రం చేసింది. రాజకాలువల ద్వారా నీరు చెరువులోకి ప్రవహిస్తుంది. కాలువలు చెత్త, మట్టితో నిండిపోవడంతో నీరు చెరువులోకి రావడం కష్టంగా మారింది. ఎక్కువగా వర్షమొస్తే కాలువలు పొంగి నివాస ప్రదేశాల్లో నీరు చేరి ముంపునకు గురవుతున్నాయి. దీంతో చెరువులోకి నీరు ప్రవహించడం లేదు. ఈ సమస్యను గుర్తించిన బీడీఏ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. చెరువులోకి వస్తున్న కాలువల్లో ఉన్న చెత్తను తొలగించారు. అనంతరం పూడిక తొలగించి నీరు సాఫీగా వెళ్లే విధంగా పనులు చేపట్టారు. దీంతో నీరు సాఫీగా కాలువల ద్వారా ప్రవహిస్తుందని అధికారులు తెలిపారు. 1089 ఎకరాల విస్తీర్ణం కలిగిన చెరువు నిండితే ఆనీరు తమిళనాడులోకి వెళుతుంది. హరిత న్యాయస్థానం ఆదేశాల మేరకు బీడీఏ అధికారులు చెరువును శుద్ధీకరించడంతో పాటు పూడిక తొలగించారు. మురికి నీరు చెరువులోకి రాకుండా శుద్ధీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు వాననీటి కాలువలను శుభ్రం చేశారు.

శుభ్రం చేసిన తర్వాత కాలువ ఇలా

వాయుమాలిన్యం నియంత్రణ చర్యలు

బెంగళూరు (బాణసవాడి): బెంగళూరు నగరాన్ని వాయుమాలిన్యం నుంచి సంరక్షించే చర్యలను గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) చేపట్టింది. దేశ రాజధాని ఢిల్లీ తరహాలో వాయుమాలిన్యం నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. వీటి నియంత్రణకు ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. యంత్రాల ఏర్పాటుకు రూ.15 కోట్లు వ్యయం చేస్తామన్నారు. మరోవైపు చక్కని గాలి, వాతావరణం కోసం ఉత్తర భారతం నుంచి అనేక మంది బెంగళూరు నగరానికి వచ్చి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వాహనాలతో వాయు మాలిన్యం మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేశారు. వాయుమాలిన్య నియంత్రణ చర్యలు చేపట్టాలని కొందరు నిపుణులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారని, దాన్ని దృష్టిలో పెట్టుకుని నియంత్రణ చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ పథకాన్ని సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సూచనల మేరకు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రతినిధులతో చర్చించామని తెలిపారు. ఢిల్లీ తరహాలో బెంగళూరు నగరంలో భవన నిర్మాణాలపై ఆంక్షలు విధించాలని ప్రతినిధులు సూచించారని, ప్రతి వార్డుతో పాటు బస్టాండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, మెట్రో స్టేషన్ల వద్ద గాలి శుద్ధీకరణ యంత్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చీఫ్ కమిషనర్ వివరించారు.

30 మందికి కర్ణాటక జానపద అకాడమీ పురస్కారాలు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : కర్ణాటక జానపద అకాడమీ 1980 నుంచి జానపద కళాకారులు, పండితులకు పురస్కారాలు అందిస్తోంది. ఈ ఏడాదికి రాష్ట్రంలోని 31 జిల్లాల నుంచి 30 మంది సీనియర్ జానపద కళాకారులకు ప్రశస్తులు, ఇద్దరు జానపద విద్వాంసులకు తజ్ఞ ప్రశస్తి, ఇద్దరికి పుస్తక బహుమతులు అందిస్తున్నట్టు ప్రకటించింది. కళాకారులకు ప్రశస్తి కింద రూ.25 వేలు, పండితులకు రూ.50 వేలు, పుస్తక బహుమతులకు రూ.25 వేలు అందజేస్తారు. ఎంపికైన వారి వివరాలు : సిద్ధరాజు, బచ్చమ్మ, సిద్ధరాజయ్య, సీతమ్మ, కె.ఎం.నారాయణస్వామి, రేవణ్ణ, పరమేశ్వరప్ప, జి.ఎన్.విరూపాక్ష, చిక్కణ్ణయణ్ణెకట్టి, హెచ్.టి.పూతే తదితరులకు పురస్కారాలు అందించనున్నారు.

ఆకట్టుకుంటున్న సిల్క్ ఇండియా ప్రదర్శన

పట్టుచీరలను తిలకిస్తున్న మహిళలు

బెంగళూరు (యశ్వంతపుర) : దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఖ్యాతి పొందిన పట్టు వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా నగరంలో సిల్క్ ఇండియా ప్రదర్శన ప్రారంభమైంది. జేపీనగర రింగ్ రోడ్డు, సారక్కి మొదటి పేస్‌లో ఉన్న సింధూర్ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రదర్శన వినియోగదారులకు ఆకట్టుకుంటోంది. రాజస్థాన్, గుజరాత్, పశ్చిమబెంగాల్, తెలంగాణ, మధ్యప్రదేశ్, అసోం, మణిపూర్ రాష్ట్రాల్లో ఉత్పత్తి అవుతున్న పట్టు, పత్తి, చీరలతో పాటు చూడీదార్లు, కుర్తాలు, అల్లిక దుస్తులు ప్రదర్శనలో ఉంచారు. 22 రాష్ట్రాలకు సంబంధించిన 150 దుకాణాలు ఏర్పాటు చేశారు. ఉదయం పది గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈనెల 28 వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

రామకృష్ణమఠంలో ప్రత్యేక పుస్తక ప్రదర్శన

ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఆత్మవిదానందజీ, తదితరులు

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : బసవనగుడిలోని రామకృష్ణమఠంలో ప్రత్యేక పుస్తక ప్రదర్శనను గురువారం స్వామి ఆత్మవిదానందజీ ప్రారంభించారు. ప్రదర్శన జనవరి 12వ తేదీ వరకు కొనసాగనుంది. రామకృష్ణ, వివేకానందుడు సాహిత్యంతో పాటు వేదాంత సాహిత్యం, ధ్యానం, యోగాలను గురించి గ్రంథాలు, వ్యక్తిత్వవికాసం, చరిత్ర నిర్మాణం, బాల రామాయణం, మహాభారతం తదితర పురాణ కథలతో కూడిన పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. జనవరి ఒకటి నుంచి 11వ తేదీ వరకు మఠం ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు.

బసవనగుడి నేషనల్ కళాశాల మైదానంలో అవరేమేళా

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : శ్రీవాసవీ కాండిమెంట్స్ ఆధ్వర్యంలో అవరేమేళా (అనపకాయలమేళా) ఈనెల 27 నుంచి జనవరి నాలుగు వరకు బసవనగుడి నేషనల్ కళాశాల మైదానంలో జరగనుంది. 25 ఏళ్ల నుంచి నిర్వహిస్తున్న ఈ మేళాలో అనపకాయలను నేరుగా వినియోగదారులకు అందించడంతో పాటు వైవిధ్యమైన వివిధ రకాల ఆహారపదార్థాలను అందిస్తారు. అనపకాయలతో చేసే నీరుదోసె, సాంబారు, గులాబ్‌జామ్, ఐస్‌క్రీం, పూరి, పోళీలు, హల్వా తదితర వంటకాలు ఆహారప్రియులను ఆకట్టుకోనున్నాయి. 5డీ థియేటర్ 360 డిగ్రీ సినిమా అనుభూతి పొందేలా ఏర్పాటు చేశారు. బాలలకు, యువకులకు వినోదాలను కల్పించనుంది.

అనపకాయల దోసలు

సంప్రదాయ కళలను కాపాడుకోవాలి

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : సంప్రదాయ కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీనియర్ భరతనాట్య కళాకారిణి పూర్ణిమగురురాజ తెలిపారు. శ్రీవాణి కేంద్ర కళా సంస్థ, కన్నడ సంస్కృతి శాఖ ఆధ్వర్యంలో విద్యాపీఠ ఐటీఐ లేఅవుట్ కళాసింధు అకాడమీ ఆవరణంలో సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. సీనియర్ మృదంగ విద్వాంసుడు వాసుదేవరావ్ మాట్లాడుతూ సాంస్కృతిక కళలను చూడడమే కాదని, అంతరంగంలో అనుభవించాలని సూచించారు. కార్యక్రమంలో కన్నడ సంస్కృతి శాఖ సంయుక్త డైరెక్టర్ అశోకచలవాది, విదూషి వసుధాబాలకృష్ణ, నిర్వాహకులు విద్వాన్ బాలకృష్ణ పాల్గొన్నారు. అమెరికాకు చెందిన కళాకారిణి శ్రీదేవి జగన్నాథ, దుబాయికి చెందిన రోహిణీ అనంత, అస్సోంకు చెందిన సత్రియలతో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనత కళాభిమానుల మన్ననలు పొందింది. విద్వాన్ సత్యనారాయణరాజు, తంజావూరు సహోదరుల రచనలు, కృష్ణ అష్టోత్తరాల నుంచి ఎంపిక చేసిన వర్ణాలను అద్భుతంగా అభినయించి కళారసికుల ప్రశంసలందుకున్నారు.

నృత్య ప్రదర్శనలో శ్రీదేవి, రోహిణీ

వాజపేయీ గొప్ప దేశ భక్తుడు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : దేశం గర్వించదగిన ప్రతిభావంతుడైన గొప్పదేశభక్తుడు మాజీ ప్రధాని దివంగత అటల్‌బిహారి వాజపేయీ అని భాజపా ఎమ్మెల్యే ఎస్.రఘు వ్యాఖ్యానించారు. వాజపేయీ జయంతి సందర్భంగా గురువారం ఇక్కడ సీవీరామన్ నగర కగ్గదాసపుర ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన మొక్క నాటి ప్రారంభించారు. అనంతరం కేకు కత్తిరించారు. వాజపేయి అధికారంలో ఉండగా కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు జాతీయ రహదారులను అభివృద్ధి చేశారని, పేదలకు అంత్యోదయ ఆహార ధాన్యాల పథకాన్ని అమలులోకి తెచ్చారని గుర్తు చేశారు. భారత దేశాన్ని తనదైన శైలిలో ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. కార్యక్రమంలో భాజపా బెంగళూరు కేంద్ర జిల్లా ఉపాధ్యక్షుడు విజయకుమార్ మండల అధ్యక్షుడు రాజారెడ్డి, జయరాజరెడ్డి, ఓంశక్తి మంజునాథ్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రఘు, తదితరులు

హాకీ పోటీ విజేతగా రైజింగ్ స్టార్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక హాకీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సీడివిజన్ హాకీ పోటీల్లో రైజింగ్ స్టార్ జట్టు ఛాంపియన్స్‌గా నిలిచింది. కర్ణాటక హాకీ సంఘం మైదానంలో జరిగిన ఫైనల్స్‌లో విజేత జట్టు 3-1 గోల్స్ తేడాతో జెర్మెనైట్ అకాడమీ జట్టుపై విజయం సాధించింది. కరమ్‌పాల్ రెండు గోల్స్, షాన్ ఒక్క గోల్ సాధించి జట్టు విజయానికి కారకులయ్యారు. ఓటమి జట్టులో మహమ్మద్ ఒక్క గోల్ చేశారు. బెస్ట్ ఫార్వర్డ్ ఆటగాడిగా మహమ్మద్, బెస్ట్ డిఫెండర్‌గా మనోజ్, బెస్ట్‌హాఫ్‌గా చమన్‌మందణ్ణ, ఉత్తమ గోల్‌కీపర్‌గా అర్మన్, ఉత్తమ ఆటగాడిగా రితేశ్ వ్యక్తిగత ప్రశస్తులందుకున్నారు. ఫేర్‌ప్లే ట్రోఫీని బెళగాం జిల్లా హాకీ సంఘం అందుకొంది.

జ్ఞాపికతో ఛాంపియన్స్ రైజింగ్‌స్టార్ జట్టు

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

ఇద్దరు పోలీసులపై వేటు

హుబ్బళ్ళి, న్యూస్‌టుడే : హుబ్బళ్ళి తాలూకా ఇనాం వీరాపుర్‌లో జరిగిన పరువు హత్య కేసులో కానిస్టేబుల్ సంగమేశ సాగర, బీట్ కానిస్టేబుల్ చంద్రకాంత రాథోడ్‌లను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ గుంజన్ ఆర్య ఆదేశాలు జారీ చేశారు. మాన్య పాటిల్ హత్యకు గురికాగా, ఆమె భర్త వివేకానంద దొడ్డమని, అతని కుటుంబ సభ్యులపై దాడి జరిగింది. వివేకానంద కుటుంబ సభ్యులకు జిల్లాధికారి దివ్య ప్రభు, జిల్లా జాగృతి సమితి సభ్యులు మాలా తుర్వీహాళ్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి ప్రియదర్శిని హిరేమఠ తదితరులు నిత్యావసరాలను అందజేశారు. ఈ కేసులో ఇప్పటికే ఆరుగురిని అరెస్టు చేయగా, మరో ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్నామని గుంజన్ ఆర్య తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాలని సూచించారు.

రైళ్లలో పెరిగిన రద్దీ.. బెర్తులు ఖాళీలేవ్

రాయచూరు, న్యూస్‌టుడే : ఆరు రోజుల్లో నూతన సంవత్సరం.. ఆపై సంక్రాంతి పండగ ఉన్నందున రాయచూరు మీదుగా సంచరిస్తున్న రైళ్లలో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. రాయచూరు-ముంబయి, రాయచూరు-బెంగళూరు మధ్య తిరుగుతున్న రైళ్ల టిక్కెట్లు బుక్కైపోతున్నాయి. సాధారణ బోగీల్లో కాలు మోపలేని పరిస్థితి. ముంబయికి వెళ్లాలంటే నెలన్నర ముందు, బెంగళూరుకు మూడు వారాల ముందు రిజర్వ్ చేసుకోవాలి. ఒక రోజు ముందు ఇచ్చే తత్కాల్ టికెట్ దొరకడం లేదు. వేలాది మంది జిల్లా వాసులు బెంగళూరులో ఉద్యోగాలు చేస్తున్నారు. లక్షలాదిమంది కూలీలు, కార్మికులు రాజధాని కడుపు నింపుతోంది. దేవదుర్గ, సిరివార, లింగసూగూరు నుంచి వలస వెళ్లిన ఎన్నో కుటుంబాలు ముంబయిలో ఉపాధి పొందుతున్నాయి. జిల్లా కేంద్రం ప్రజలకు మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల్లో బంధువర్గం ఉంది. కొత్త ఏడాది, సంక్రాంతికి సొంతూరుకు రావడం, ఇక్కడి నుంచి వెళ్లడం సహజం. ప్రస్తుత స్లీపర్ల నుంచి ఏసీ కోచ్‌ల్లో కూడా రిజర్వేషన్ దొరక్క అవస్థలు పడుతున్నారు. కొందరైతే ప్రయాణాలు వాయిదా వేసుకుంటున్నారు. జనరల్ బోగీల్లో ప్రయాణం నరకమైనా గత్యంతరం లేక కొందరు వాటినే ఆశ్రయిస్తున్నారు. రాయచూరు నుంచి ముంబయి, పుణెకు ఉన్న ఒకటో, రెండో ఆర్టీసీ బస్సులు రద్దీకి సరిపోవడం లేదు.

కృష్ణా రైల్వేస్టేషన్

మధ్యాహ్నం ముంబయికి రైలు అవసరం

రాయచూరు నుంచి ముంబయికి వేకువజామున 5.30కు నాగర్‌కోయిల్, సాయంత్రం 4.30కు మెయిల్, రాత్రి 10.30కు మెయిల్ బయలుదేరుతాయి. వీటిలో రెండు రైళ్లు ఉదయం వేళలో ఉన్నాయి. మూడు రైళ్లలో ఒకటి మధ్యాహ్నం వదిలేలా లేక అదనంగా మూడో రైలు నడిపితే రద్దీ తగ్గుతుందని ప్రయాణికులు చెబుతున్నారు. అలా సాధ్యం కాకపోతే గతంలో మాదిరి కన్యాకుమారి రైలు మధ్యాహ్నం (ప్రస్తుత పూట వరకు) పొడిగించాలని కోరుతున్నారు.

ఈ రైళ్లలో స్లీపర్ల సంఖ్యను పెంచాలని రాయచూరు పర్యటనకు విచ్చేసిన సికింద్రాబాద్ రైల్వే జోన్ ఉన్నతాధికారులకు వాణిజ్యోద్యమ సంఘం అనేకసార్లు మనవి చేసినా ప్రయోజనం లేకపోయింది. ఎనిమిది స్లీపర్ బోగీలు ఉన్న లింక్‌కు 15, ఎనిమిది బోగీలు కల్గిన ఉద్యాన్ అదనంగా రెండు, తొమ్మిది బోగీలు ఉన్న షోలాపూరుకు 11, పన్నెండు బోగీలు కల్గిన బసవకు 14 ఏర్పాటు చేస్తే సులువుగా బర్త్ లభిస్తుందని రైల్వే యూనియన్ ప్రతినిధులు విశ్లేషిస్తున్నారు.

బోగీల సంఖ్య పెంచితేనే బెంగళూరుకు..

బెంగళూరుకు అనేక రైళ్లు ఉన్నా సరిపోవడం లేదు. రాత్రి 6.30 నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య రాయచూరు స్టేషన్‌లో ప్రవేశించే లింక్, ఉద్యాన్, షోలాపూరు, బసవ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించేందుకు అత్యధిక మంది మొగ్గు చూపుతారు.

సంక్రాంతి వరకూ ప్రత్యేక రైళ్లు నడపాలి



నెల నుంచి ప్రయాణికుల సంఖ్య పెరిగినా స్లీపర్ బోగీల సంఖ్యను పెంచకపోవడం, అదనపు రైళ్లు తిప్పకపోవడం శోచనీయం. బస్సులతో పోలిస్తే ఛార్జీలు తక్కువైనందున, సుఖ ప్రయాణమైనందున సామాన్య, మధ్య తరగతి ప్రజలు రైళ్లలో వెళ్లేందుకు మొగ్గు చూపుతారు. సంక్రాంతి పండగ ముగిసే వరకు రాజధానులకు ప్రత్యేక రైళ్లను నడపాలి. **- గొడవర్తి బ్రహ్మయ్య చౌదరి (ప్రయాణికుడు, రాయచూరు)**

శాంతి, సహనమే పరమావధి

సెయింట్ బెసిలికా చర్చి ఆవరణలో భక్తుల రద్దీ

పవిత్ర క్రిస్మస్ చెట్టు ముంగిట వేడుక

మాన్వి : చిన్నారులతో కేకు కోయిస్తున్న విజయ్‌పాల్

వాక్యం వినిపిస్తున్న క్రైస్తవ మతగురువులు

శివాజీనగర, యలహంక, న్యూస్‌టుడే : క్రిస్మస్‌ను పురస్కరించుకుని బెంగళూరు నగర చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. శివాజీనగరలోని సెయింట్ మేరీ బెసిలికా చర్చి వద్ద గురువారం మధ్యాహ్నం వరకు ప్రార్థనలు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వరుస ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనాల ఆవరణలో కొందరు కొవ్వొత్తులు వెలిగించి తమ మొక్కులు తీర్చుకోగా.. మరికొందరు కోర్కెలు విన్నవించి వేడుకున్నారు. చర్చి వెలుపలి వీధుల్లో క్రిస్మస్ తాత, పవిత్ర చెట్టు బొమ్మలతో పాటు, కొత్త దుస్తులు, బహుమతులను భక్తులు కొనుగోలు చేసుకున్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని శివాజీనగర చుట్టుపక్కల వీధుల్లో సాయంత్రం వరకు వాహన సంచారాన్ని నిలిపి వేశారు.

అన్ని చోట్లా సందడి

క్రిస్మస్‌ను పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రధాన చర్చిలు, ప్రార్థన మందిరాల వద్ద పోలీసులు భద్రతను కల్పించారు. మంగళూరు, కార్కళ, కనకపుర, మైసూరుల్లోని చర్చిలలో బుధవారం రాత్రి నుంచే సామూహిక ప్రార్థనలకు అవకాశం కల్పించారు. ప్రార్థనలకు వచ్చిన భక్తులు ఒకరికి మరొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కొత్త దుస్తులు ధరించి వచ్చిన కరుణామయుడికి నీరాజనాలు పలుకుతూ తమ ఉపవాస దీక్షలను విరమించారు. ప్లమ్ కేకులు, ద్రాక్షసవం కొనుగోళ్లు కొనసాగాయి. మంగళూరు, మైసూరులకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు చరిత్ర ప్రసిద్ధ చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేసుకున్నారు. శాంతి, సహనం, సోదరభావంతో ప్రజలంతా మెలగాలని మత గురువులు ఉద్బోధించారు.

మానవాళికి మార్గదర్శం ఏసుక్రీస్తు సందేశాలు

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. బుధవారం రాత్రి నుంచే చర్చిల్లో పండగ వేడుకలు మొదలయ్యాయి. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సామూహిక ప్రార్థనలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఆగాపే, మెథడిస్టు, కాన్వెంట్ స్కూల్ దగ్గరలోని ప్రార్థనా స్థలాలు, శక్తినగర్ లోని చర్చిలు క్రైస్తవులతో కిటకిటలాడాయి. స్థానిక ఆశాపూర రహదారిలోని ఆగాపే చర్చిలో సంబరాలు అంబరాన్నంటాయి. పాస్టర్ వరప్రసాద్ ప్రార్థనలు చేయించారు. ఏసుక్రీస్తు సందేశాలను వివరించారు. యువజన కాంగ్రెస్ నాయకుడు రవి బోసురాజు, సీనియర్ నాయకుడు జయణ్ణ తదితరులు ఆగాపెలో కేక్ కత్తిరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మానవాళి శాంతికి ఏసుక్రీస్తు విలువైన సందేశాలు బోధించారని తెలిపారు. ఆ మహనీయుడు చూపిన మార్గంలో మనమంతా నడుద్దామని పిలుపునిచ్చారు.

ఈ చర్చిలోకి వస్తే కొత్త అనుభూతి కలుగుతుందన్నారు. క్రైస్తవ సమాజం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పాస్టర్ మాట్లాడుతూ రాయచూరు నగరంలో ప్రగతి శరవేగంతో జరగాలని ఆకాంక్షించారు. రాయచూరుకు ఎయిమ్స్ మంజూరు అవుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మెథడిస్టులో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్ పాల్గొన్నారు.

మాన్వి : పట్టణంలోని బైబిల్ మిషన్ మహిమా మందిరం, సెయింట్ మేరీస్ చర్చి, మెథోడిస్టు చర్చిలు, తాలూకా వ్యాప్తంగా క్యాంపులు, సిరివార, పోత్నాళ, కవితాళ పట్టణ పంచాయతీల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రైసవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. బైబిల్ మిషన్ చర్చి నిర్వాహకుడు పాస్టర్ విజయ్‌పాల్ ఆధ్వర్యంలో పట్టణంలో శాంతి శుభవార్త ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే హంపయ్యానాయక్, మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్, ప్రముఖులు క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు

రాయచూరు : ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

రాయచూరు : మాట్లాడుతున్న రవి బోసురాజు

సహకార సంఘాలపై అవగాహన అవసరం

రాయచూరు, న్యూస్‌టుడే : సహకార సంఘాల కార్యకలాపాలపై అధికారులు, సిబ్బంది, డైరెక్టర్లకు సంపూర్ణ అవగాహన కల్పించాల్సిన అవసరముందని జిల్లా సహకార ఒక్కూట అధ్యక్షుడు విజయకుమార్ పాటిల్ పేర్కొన్నారు. నగరంలోని జేసీ భవన్‌లో వివిధ సహకార సంఘాల అధ్యక్షులు, సీఈవోలకు ప్రత్యేక శిక్షణ సదస్సు జరిగింది. అధ్యక్షత వహించిన విజయకుమార్ ప్రసంగిస్తూ సంఘాల గురించి లోతుగా తెలుసుకుంటే ఉపయోగాలు ఎన్నో ఉన్నాయని వివరించారు. సహకార ఎన్నికల్లో డైరెక్టర్లుగా పోటీ చేయటానికి కుటుంబ ఆస్తులను వెల్లడించాలని సహకార చట్టంలో మార్పులు చేశారని తెలిపారు. విశ్రాంత సహాయ రిజిస్ట్రార్ లియాఖత్ అలి తన ఉపన్యాసంలో పరిపాలన మండలి సభ్యుల హక్కులు-బాధ్యతలు, అధ్యక్షుల

ప్రసంగిస్తున్న విజయకుమార్, ప్రముఖులు

పాత్ర, పాలనా నిర్వహణ గురించి వివరించారు. సహకార సంఘాల సహాయ రిజిస్ట్రార్ షేక్ హుస్సేన్, జిల్లా సహకార ఒక్కూట సీఈవో గాయత్రి, నిర్దేశకుడు ఎస్. జి. కల్లయ్యస్వామి, నిర్దేశకుడు శశిధర్ పాటిల్, రాగూరు స్మారక విద్యా సంస్థ నిర్దేశకుడు శరణరెడ్డి, సహకార రంగ ఉపాధ్యయురాలు మంజుళ పాల్గొన్నారు.

ఇంటికో గ్రంథాలయం కరపత్రం విడుదల

రాయచూరు, న్యూస్‌టుడే : గ్రంథాలయాల ప్రాధాన్యం ప్రచారం చేసేందుకు జిల్లా కన్నడ సాహిత్య పరిషత్, కన్నడ పుస్తక ప్రాధికార (బెంగళూరు) సంయుక్తంగా బుధవారం రాత్రి ఇక్కడి కన్నడ భవనంలో 'ఇంటికో గ్రంథాలయం' ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ప్రాధికార అధ్యక్షుడు డాక్టర్ మానస్ మాట్లాడుతూ ప్రచారం కోసం జిల్లా స్థాయిలో చైతన్య సమితికి సభ్యులను నియమించామని తెలిపారు. వీరు నూతన గ్రంథాలయాల స్థాపన, కొత్త పుస్తకాల గురించి గ్రంథపాలకుల దృష్టికి తీసుకొస్తారని చెప్పారు. ఇతర ప్రాంతాల నుంచి పర్యటనకు వచ్చే కళాకారులు, సాహితీవేత్తలను కలసి వారు రచించిన గ్రంథాలయాలపై సమావేశాలు నిర్వహిస్తారన్నారు. గ్రంథాలయాలను

నియామక పత్రాలతో చైతన్య సమితి సభ్యులు

అభివృద్ధి చేయటానికి, ఆకర్షించేందుకు రాష్ట్రంలోని నాలుగు విభాగాల్లో నలుగురు విద్వాంసుల పేరిట నాలుగు పురస్కారాలను ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కసాప అధ్యక్షుడు రంగణ్ణ పాటిల్, సాహితీవేత్త వీరహనుమాన్, సరిహద్దు అభివృద్ధి ప్రాధికార సభ్యుడు భగత్‌రాజ్ నిజామకరి, కసాప ప్రతినిధులు విజయ రాఘవేంద్ర, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయింది

సింధనూరు, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న రాష్ట్రంలోని సిద్ధరామయ్య ప్రభుత్వం ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోయింది ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే కాలం ఆసన్నమైందని సింధనూరు సీనియర్ భాజపా నాయకుడు కె. కరియప్ప పేర్కొన్నారు. గురువారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలసి మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయీ జయంతిని ఆచరించి అనంతరం రాష్ట్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. ఈ మేరకు తహసీల్దారుకు వినతిపత్రాన్ని అందించారు. నాయకులు ఎం. దొడ్డబసవరాజ్, సిద్ధరామేశ్ మన్నాపూరు, యంకోబ నాయక్ పాల్గొన్నారు.

తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న సింధనూరు భాజపా నాయకులు

కన్నడ పరిశోధనలకు శంభాజోషి సేవలు అనన్యం

రాయచూరు, న్యూస్‌టుడే : కన్నడ పరిశోధనలకు సంబంధించి శంభాజోషి అందించిన సేవలు అపారమని వాల్మీకి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య శివానంద కెళగినమని కొనియాడారు. గురువారం విశ్వవిద్యాలయం సభా భవనంలో ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. ఉపకులపతి జ్యోతిని వెలిగించి మాట్లాడుతూ మూల కన్నడిగులు ఎవరన్న అంశం, చారిత్రక స్థలాల అధ్యయనాల ఆధారంగా, శాస్త్రవేత్తలతో చర్చించి జోషి కర్ణాటక సంస్కృతిక పూర్వ పీఠికను రచించారని వివరించారు. రాణి చెన్నమ్మ విశ్వవిద్యాలయం కన్నడ అధ్యయన విభాగం అధ్యాపకుడు గంగాధరయ్య ఉపన్యసిస్తూ కన్నడ సంస్కృతినే భారతీయ సంస్కృతి అని, భారత ధర్మమంటే మానవ ధర్మమని చాటిన మానవతా మూర్తిగా అభివర్ణించారు. రిజిస్ట్రార్ చెన్నప్ప మాట్లాడుతూ దేశ సంస్కృతి, సంప్రదాయాలను యువ తరానికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. డీన్ పార్వతి, అధ్యాపకులు శరణప్ప, రాజేశ్వరి, గీతాంజలి, సహ అధ్యాపకురాలు లతా, కన్నడ విభాగం సంయోజకుడు శివరాజ్, కన్నడ సాహిత్య సంఘం కార్యాధ్యక్షురాలు శివలీలా పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలనలో ఉప కులపతి, తదితరులు

క్రీడలతో మానసిక ఉల్లాసం, దృఢత్వం

రాయచూరు, న్యూస్‌టుడే : మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వానికి నిత్య జీవితంలో ఆటను ఒక భాగంగా చేసుకోవాలని ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారి పురురాజ సింగ్ సోలంకి కోరారు. జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాచార పౌర సంబంధాల శాఖ, జిల్లా పత్రికల సంపాదకుల సంఘం, రాయచూరు రిపోర్టర్స్ గిల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మహాత్మగాంధీ మైదానంలో పాత్రికేయులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, ఆర్టీసీ ఉద్యోగుల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించారు. పురురాజ సింగ్ బ్యాటింగ్ చేసి ఆటను ప్రారంభించి మాట్లాడారు. పనుల ఒత్తిడితో తీరిక లేకున్నా కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు. కలబురగి విభాగం సమాచార కమిషనర్ వెంకటసింగ్ ప్రసంగిస్తూ మీడియాలో పని చేసే ప్రతి ఒక్కరూ ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఏఎస్పీ కుమారస్వామి ఉపన్యసిస్తూ విలేకర్లకు తరచూ పోటీలు జరపాలని, దీంతో ఆత్మవిశ్వాసంతో ఉత్సాహంగా పనిచేస్తారని చెప్పారు. రిపోర్టర్స్ గిల్డ్ అధ్యక్షుడు విజయకుమార్ జాగటకల్, మాజీ అధ్యక్షుడు చెన్నబసవణ్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ హూగార, కోశాధికారి సణ్ణ ఈరణ్ణ, క్రికెట్ పోటీల బాధ్యుడు శ్రీకాంత్ సావూరు, జిల్లా దినపత్రికల సంపాదకుల సంఘం అధ్యక్షుడు చెన్నబసవ బాగలవాడ, ప్రధాన కార్యదర్శి ఖాన్‌సాబ్ మోమిన్ పాల్గొన్నారు.

బ్యాటింగ్ చేస్తున్న సోలంకి, తదితరులు

భర్తను కడతేర్చిన భార్య

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : పనికి వెళ్లకుండా, నిత్యం మద్యం తాగి వచ్చి గొడవ పడుతున్న అసోంకు చెందిన రాజీవ్ రాజపుత్ (28) అనే వ్యక్తిని అతని భార్య రుబినా కౌర్ (27) దారుణంగా కడతేర్చింది. ఎనిమిదేళ్ల కిందట వివాహమైన వీరికి ఒక బిడ్డ ఉంది. వర్తూరు పరిధి మునేనకొళలు శిరడి సాయి బాబా లేవుట్‌లో ఉంటోంది. రుబినా పనికి వెళ్లి వస్తుండగా, ఆమె సంపాదనతోనే రాజీవ్ నిత్యం మద్యం తాగి వచ్చి భార్యతో గొడవ పడేవాడు. బుధవారం అర్ధరాత్రి ఇలానే గొడవ పడుతున్న భర్తపై దాడి చేసి కత్తితో పొడవడంతో అతను అక్కడికక్కడే మరణించాడు. నిందితురాలిని వర్తూరు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు.

నవ వివాహిత ఆత్మహత్య

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : సరిగ్గా నెల కిందటే వివాహమైన ఐశ్వర్య (26) బలవన్మరణానికి పాల్పడింది. ఆమె భర్త, అత్తింటి వారే హత్య చేసి, బలవన్మరణంగా చిత్రీకరించారని బాగలగుంటె ఠాణాలో గురువారం ఇచ్చిన ఫిర్యాదులో ఐశ్వర్య తల్లిదండ్రులు మమత, కృష్ణమూర్తి పేర్కొన్నారు. బాగలగుంటెలోని పైప్‌లైన్ మల్లసంద్ర నివాసి లిఖిత్ సింహతో నవంబరు 29న ఆమెకు వివాహమైంది. మొదటి నుంచీ భర్తతో ఆమెకు పొసగకపోవడంతో గొడవ పడుతూ వచ్చింది. ఇరు కుటుంబాల పెద్దలు బుధవారం ఉదయం కూడా రాజీ పంచాయితీ చేశారు. బుధవారం రాత్రి మళ్లీ ఆమెపై దాడి చేసి, హత్య చేశారని ఐశ్వర్య తల్లిదండ్రులు ఆరోపించారు. బాలగగుంటె ఠాణా పోలీసులు దర్యాప్తు

'ఆమె అనైతికత భరించలేకే హత్య'

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : భార్య భువనేశ్వరి మరొకరితో వివాహేతర సంబంధాన్ని పెట్టుకోవడంతోనే హత్య చేశానని టెకీ బాలమురుగన్ బసవేశ్వర నగర ఠాణా పోలీసులకు తెలిపాడు. వీరిద్దరూ తమిళనాడులోని సేలానికి చెందిన వారు. కొద్ది రోజుల కిందటే తన ఉద్యోగానికి బాలమురుగన్ రాజీనామా చేశాడు. తుపాకీని కొనుగోలు చేసుకున్నానని చెబుతున్నప్పటికీ.. దాన్ని ఎక్కడ నుంచి తీసుకువచ్చాడో గుర్తించే ప్రయత్నం చేస్తున్నామని పోలీసులు గురువారం వెల్లడించారు. హత్యకు బాకు కూడా తెచ్చుకున్నాడని సమాచారం.

వంశపారంపర్య వైద్యుడికి ప్రశస్తి

కలబురగి (రాయచూరు), న్యూస్‌టుడే : కలబురగిలోని వంశపారంపర్య వైద్యుడు, హిందూ మహాసభ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు దినకరరావ్ నారాయణరావ్ కులకర్ణి అష్టగి 'శ్రేష్ట జీవమానవ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఇతని సామాజిక, ధార్మిక, సాంస్కృతిక సేవలను గుర్తించిన విశ్వదర్శన్ సంస్థ (హుబ్బళ్లి) 2025-26 ఏడాది ప్రశస్తికి ఎంపిక చేసింది. దావణగెరెలోని కువెంపు కన్నడ భవన్‌లో ఈ నెల 27వ తేదీన ఆరో భావైక్య సమ్మేళనంలో ప్రదానం చేస్తామని నిర్వాహకుడు డాక్టర్ ఎస్. ఎస్. పాటిల్ వెల్లడించారు. పురస్కారానికి ఎంపికైన నారాయణరావ్‌ను కలబురగిలోని ప్రముఖులు అభినందించారు.

కులకర్ణి

శిశువు మృతిపై అనుమానాలు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : చేళూరులో ఒక బాలిక (17) 40 రోజుల కిందట ప్రసవించిన ఒక మగబిడ్డ ఈ నెల 21న అనుమానాస్పదంగా మరణించాడు. ఆ బిడ్డను బాలిక అమ్మమ్మ హత్య చేసి ఉంటుందని చేళూరు ఠాణా పోలీసులు అనుమానిస్తున్నారు. పూడ్చి పెట్టిన శిశువు మృతదేహాన్ని చేళూరు తహసీల్దారు శ్వేత బయటకు తీయించి మహజరు చేయించారు. మరో కులానికి చెందిన యువకుడ్ని బాలిక రహస్యంగా వివాహం చేసుకుందని సమాచారం. ఆమెకు బిడ్డ పుట్టడంతో వివాహం విషయం వెలుగులోకి వచ్చింది. చేళూరు ఠాణా పోలీసులు ఆ యువకుడ్ని పోక్సో చట్టం కింద ఇప్పటికే అరెస్టు చేశారు. తన అమ్మమ్మ సంరక్షణలో బిడ్డను ఉంచగా.. అనుమానాస్పదంగా బాలుడు మరణించాడు.

బీకాం, బీఎస్సీలో సింధనూరు విద్యార్థినులకు ర్యాంకులు

సింధనూరు, న్యూస్‌టుడే: విజయపురలోని కర్ణాటక రాష్ట్ర అక్కమహాదేవి మహిళా విశ్వవిద్యాలయం బీకాం, బీఎస్సీ 2024-2025 ఏడాది స్నాతకోత్సవ ర్యాంకులు విడుదల చేసింది. ఇందులో రెండు ర్యాంకులను స్థానిక పాటిల్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు సొంతం చేసుకున్నారు. బీకాంలో లక్ష్మీ అనే విద్యార్థిని మొత్తం 4,150 మార్కులకుగాను 3,920 మార్కులు తెచ్చుకుని అయిదో ర్యాంకు పొందింది. పాటిల్ కళాశాలలోని బీఎస్సీ విద్యార్థిని శ్వేత మేటి 4,150 మార్కులుకు గాను 3,882 మార్కులతో ఏడో ర్యాంకు అందుకుంది. విద్యార్థినుల ప్రతిభను మెచ్చుకుంటూ పాటిల్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు పంపాపతి, ఆర్. సి. పాటిల్, అభివృద్ధి సమితి అధ్యక్షుడు న్యాయవాది శరణబసవ, పాలనాధికారి భారతీకృష్ణ నెక్కంటి అభినందించారు.

బీకాంలో అయిదో ర్యాంకు సాధించిన విద్యార్థిని లక్ష్మీ

బీఎస్సీలో ఏడో ర్యాంకు సాధించిన విద్యార్థిని శ్వేతా మేటి

జ్యోతిర్లింగ.. గాన తరంగ!

పోలీస్ దుస్తుల్లో.. (ఎడమ), పాట పాడుతూ జ్యోతిర్లింగ (కుడి)

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : హుబ్బళ్లి మహిళా ఠాణాలో పోలీసు ఇన్‌స్పెక్టర్ డాక్టర్ జ్యోతిర్లింగ చంద్రామ హొనకట్టి ఓ అద్భుత కళాకారుడు! ఆయన 23 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారు. బీఎస్సీ, ఎంఏ అనంతరం పోలీసుగా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. గత ఏడాది శిగ్గావి తాలూకా గోటగోడిలోని ప్రపంచంలోని ఏకైక జానపద విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. ఒక చేతిలో తంబూరి పట్టుకుని జానపద గీతాలను పాడడం అంటే ఆయనకు చాలా ఇష్టం. రెండు దశాబ్దాలుగా తనకు అవకాశం ఇచ్చిన వేదికలపై.. ప్రతిసారీ జానపద గీతాలను ఆలాపిస్తూ వేలాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. చక్కని స్వరం, దానికి తగినట్లు అభినయంతో వీక్షకులను ఆకట్టుకుంటారు. విజయపుర జిల్లా ఇండి తాలూకా హరళయ్యనహట్టికి చెందిన ఆయనకు కర్ణాటక 'జానపద అకాడమీ' పురస్కారాన్ని ఇటీవలే ప్రకటించారు. తండ్రి జానపద కళాకారుడని, ఆయన స్ఫూర్తితోనే పాటలు పాడుతున్నానని జ్యోతిర్లింగ చెప్పారు. ఇప్పటి వరకు పలు ఛానెళ్లు, కళాశాలల్లో జానపదానికి సంబంధించి 200కు పైగా ఉపన్యాసాలు ఇచ్చారు. గాయకునిగా, పాటల రచయితగా రాణిస్తున్నారు. జానపద బుత్తి, అప్ప హాడిద హాడుగళు, గోవు ఉళిదరె నావు ఉళిదేవు, హొనకట్టియ హొన్న సాలుగళు, 'బెనకనహళ్లి నింద మస్కత్ వరగె' తదితర పుస్తకాలను ఆయన రచించారు.

మెట్రోలో అసభ్య ప్రవర్తన

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : నమ్మ మెట్రోలో ఒక వృద్ధుడు తన శరీర భాగాలను తాకుతూ అసభ్యంగా ప్రవర్తించాడని ఒక యువతి ఆరోపించింది. ఎన్నిసార్లు చెప్పినా అతను పట్టించుకోకపోవడంతో చరవాణిలో రికార్డు చేసుకుంది. ఆ వీడియోను మెట్రో అధికారులకు అందించింది. ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న మెట్రో సిబ్బంది, ఆ వృద్ధుడిని గుర్తించేందుకు ప్రయత్నాలు చేపట్టారు.

వాజ్‌పేయీ ఆదర్శాలను పాటించాలి

మాన్వి, న్యూస్‌టుడే : దేశం గర్వించతగ్గ నాయకుల్లో వాజ్‌పేయీ ముందువరుసలో ఉంటారని పలువురు భాజపా ప్రముఖులు కొనియాడారు. వాజ్‌పేయీ జయంత్యుత్సవం సందర్భంగా భాజపా కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి నివాళులర్పించి మాట్లాడారు. దేశంలో అజాతశత్రువుగా పేరుగాంచిన ఆయన అధికార, ప్రతిపక్షం అన్న తేడాలేకుండా ప్రతి ఒక్కరి హృదయంలో మిగిలిపోయారన్నారు. భాజపా కార్యకర్తలు వాజ్‌పేయీని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు వీరభద్రప్పగౌడ, జాలాది సుధాకర్, శరణప్పగౌడ నక్కుంది, ఉమేశ్‌సజ్జన్, కుమారస్వామి, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

కారుచీకట్లో మృత్యుకేక

• అగ్నికీలల్లో ప్రయాణం
• బతుకుబండి భస్మీపటలం

(న్యూస్‌టుడే, చిత్రదుర్గం, శివాజీనగర)

● ఇటు క్రిస్మస్ పండగ.. ఆ చివర ఆదివారం. వరుసగా నాలుగు రోజుల వారాంతపు సెలవులు! ఉల్లాసంగా గడపాలని కదిలిన వారి విహారం.. హృదయ విదారకంగా మారింది. నిత్యం వేలాది వాహనాలతో కిటకిటలాడుతూ కనిపించే బెంగళూరు- పుణె రహదారి భగ్గున మండినంత పనైంది. బెంగళూరు ఆనందరావు కూడలి నుంచి బుధవారం రాత్రి యలహంకం, గురుగుంటపాళ్య, నెలమంగళ మీదుగా 33 మందితో గోకర్ణ గమ్యస్థానంగా ప్రయాణాన్ని ప్రారంభించిన 'సీబర్డ్' విలాసవంత బస్సు. నెలమంగళ టోల్‌ను 11.16 గంటలకే అధిగమించింది. శిర- హిరియూరు పట్టణాల మధ్య గొర్లత్తు గ్రామ కూడలిలో నిప్పుల కొలిమిలా మారిందనే చేదువార్త గురువారం తెలతెలవారకనే ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది. అర్ధరాత్రి రెండు- మూడు గంటల మధ్య అగ్నిదేవుడి అట్టహాసాన్ని ఆపేవారే కరవయ్యారు. ఆ మార్గంలో వెళుతున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన సరకు రవాణా లారీ ఓ వైపు నుంచి అదుపు తప్పి.. మరోవైపు వెళుతున్న బస్సు మీదకు దూసుకొచ్చిన తీరు భయానకం. ఓ బాలిక, లారీ డ్రైవర్‌తో పాటు ఆరుగురు మంటల్లో కాలిపోయి.. మిగిలిన వారు ప్రాణాలతో బయటపడిన తీరు వేటికవే హృదయ విదారకం. చిత్రదుర్గం జిల్లా ఎస్పీ రంజిత్ కుమార్ బండారు వెల్లడించిన సమాచారం ప్రకారం.. ప్రమాద సమయంలో విపరీతమైన పొగమంచు చుట్టుముట్టింది. ప్రమాదానికి ఇదీ ఓ కీలక కారణం. ఆ సమస్యతోనే లారీ చోదకుడు అదుపుతప్పాడని అనుమానిస్తున్నారు. ఓవైపు నుంచి లారీ.. మరోవైపు వెళుతున్న బస్సు డీజిల్ ట్యాంకు ఒక్కసారిగా ఢీకొన్న వేళ.. భయానక శబ్దం వినిపించిందని అక్కడి వారు వివరించారు. బస్సు పూర్తిగా కాలిపోగా.. లారీ ముందుభాగం బుగ్గిగా మారింది. బస్సులో గుర్తించలేనంతగా మారిపోయిన మృతదేహాల వివరాలు తేల్చడానికి వైద్య నిపుణులు గురువారం మధ్యాహ్నం వరకు శ్రమించారు. ఆపై కుటుంబసభ్యులకు అప్పగించారు.

● ప్రమాద అనంతరం.. బాధితులను వేగంగా గుర్తించడానికి బుకింగ్ వ్యవస్థ ఉపకరించింది. ఈ ప్రయాణికుల్లో 29 మంది టికెట్‌తీసుకోగా.. బిందు అనే మహిళ తన కుమార్తె రియా (5)ను వెంట తీసుకెళ్లి ప్రమాదంలో చిక్కారు. ప్రయాణికుల్లో ఇద్దరు శివమొగ్గ, మరో ఇద్దరు కుమట, మిగిలిన వారు గోకర్ణ వరకు ప్రయాణించాలనుకున్నారు.

విలాసవంత 'సీబర్డ్' బస్సు.. చివరికిలా మారింది

రహదారి పక్కన.. ప్రస్తుతం బస్సు రూపమిలా మిగిలింది..

పరుగులు తీయాల్సిన బస్సు.. నడిరోడ్డుపై నిలువునా బుగ్గి

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
H.M.O.P.No. 122/2025
Between:
దాసరి శ్రీనివాసులు ...పిటీషనర్
మరియు
శ్రీమతి ఉమామహేశ్వరి అలియాస్ శ్రావణి ...రెస్పాండెంటు
To
శ్రీమతి ఉమామహేశ్వరి అలియాస్ శ్రావణి W/o దాసరి శ్రీనివాసులు D/o N.తిమ్మప్ప, ANM, గవర్నమెంట్ హాస్పిటల్, H.No.25, Ward No. 34, 2nd link Road, 5th క్రాస్, కురుబర హాస్టల్ దగ్గర, దేవినగర్, బళ్ళారి.
రెస్పాండెంటుకు నోటీసు
పై దావాలోని పిటీషనర్ పై దావాను హిందూ వివాహ చట్టం 1955 ప్రకారం పిటీషనర్‌కు నీకు హిందూ సాంప్రదాయం ప్రకారం జరిగిన వివాహాన్ని రద్దు పరచి విడాకులు మంజూరు చేయవలసినదిగా కోరుతూ దాఖలు చేసియున్నాడు. పై దావాను కోర్టువారు నీ యొక్క హాజరు కొరకు వాయిదా తేది: 20-01-2026న వేసినారు. పై దావా విషయంలో నీకేమైనా అభ్యంతరాలు ఉన్న యెడల పై కోర్టు నందు పై తేదీన ఉదయం 10.30 గంటలకు స్వతహాగా గాని వకీలు ద్వారా గాని హాజరై తెలుపుకొనవచ్చును. లేని యెడల పై దావా మీ పరోక్షములో తీర్మానింపబడును.
జి.లక్ష్మీపతి, అడ్వకేట్
గుంతకల్లు, ఫోన్ నెం. 9848679113

(c) eenadu

ఈనాడు ఒడిశా
శుక్రవారం డిసెంబరు 26, 2025

రాష్ట్ర ప్రముఖుల స్వగ్రామాల్లో అభివృద్ధి పనులు

- 5 ఐటీఐలకు అత్యాధునిక యంత్ర సామగ్రి
- స్మార్ట్ మీటర్లకు ప్రాధాన్యం: క్యాబినెట్ సమావేశంలో నిర్ణయాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రానికి, దేశానికి ఎనలేని సేవలందించి చరితార్థులుగా నిలిచిన 25 మంది జన్మించిన గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. గ్రామాల ఆధునికీకరణ, స్మృతి పీఠాలు, కాంస్య విగ్రహాలు ఏర్పాటవుతాయి. బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) మనోజ్ అహుజా విలేకరులకు వివరాలు తెలియజేశారు.

క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి మోహన్, మంత్రులు, అధికారులు

రూ.345 కోట్ల కేటాయింపు

ప్రముఖుల గ్రామాల అభివృద్ధి, విగ్రహాల ఏర్పాటుకు రూ.345 కోట్లు కేటాయించారని, ఒక్కో గ్రామానికి రూ.15 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. మహనీయుల గ్రామాల గౌరవం పెంచి వైభవం కల్పించాలన్నది ప్రభుత్వాశయమన్నారు. సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పనులు జరుగుతాయని, కొద్ది రోజుల్లో సమగ్ర నివేదిక (డీపీఆర్) సిద్ధమవుతుందని చెప్పారు.

ఐటీఐకి కొత్త రూపు

పూరీ, బొలంగీర్, అంబగుడి, రాజ్‌కనికా, రవుర్కెలాల్లోని ఐటీఐలకు కొత్త రూపు కల్పించాలని నిర్ణయించారని, అత్యాధునిక యంత్రసామగ్రి, ల్యాబొరేటరీలు, స్మార్ట్ తరగతి గదులు, డిజిటల్ మాధ్యమంలో బోధన ఆధునికీకరణ జరుగుతుందని చెప్పారు.

వికసిత్ గావ్ కార్యక్రమంలో మార్పులు

'వికసిత్ గావ్-వికసిత్ ఒడిశా' పథకంలో క్యాబినెట్ స్వల్ప సవరణలు చేసిందన్నారు. ఆయా పంచాయతీల ప్రజాప్రతినిధులు, పౌరులు అభివృద్ధి పనులకు సంబంధించి సూచనలు చేస్తారని, ఇవి పాలనాధికారులు పరిశీలించి ఆమోదిస్తారన్నారు. రూ.10 లక్షలు అంతకు మించి వ్యయంతో నిర్మాణమయ్యే ప్రాజెక్టుల పనులు పూర్తయ్యాక మరో మూడేళ్లవరకు గుత్తేదారు సంస్థలు మెయింటెనెన్స్ చేయాలని తీర్మానించారు.

ఝార్సుగుడకు హిరాకుడ్ నీరు

హిరాకుడ్ జలాశయం నుంచి ఝార్సుగుడ జిల్లాలోని 75 గ్రామాలకు చెందిన 6,360 ఎకరాల పంట పొలాలకు నీటి పారుదల ధ్యేయంగా కాలువల తవ్వకానికి రూ.176.87 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఝార్సుగుడలోని మరో 101 గ్రామాల సేద్యానికి బెడెన్, ఈబ్ నదుల సంగమ స్థలంలో రూ.180.72 కోట్ల వ్యయంతో ఆనకట్ట నిర్మాణమవుతుందన్నారు. కలహండి జిల్లాలోని సందుల బ్యారేజీ సామర్థ్యం పెంచి మరో 5 వేల హెక్టార్లకు నీరు విడుదల చేయడానికి రూ.162.46 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

ఛార్జీలుండవు

ముఖ్యమంత్రి శక్తి వికాస్ యోజన కింద రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ మీటర్లు అమలవుతాయని, విద్యుత్తు వినియోగదారులపై ఎలాంటి భారం పడదన్నారు. 2 కిలోవాట్ల వరకు ఛార్జీలుండవని, ఈ ఏడాదిలో 11,53,100 స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు నిర్ణయమైందన్నారు.

చాంద్‌బలి ఘటన రెడ్‌ఫ్లాగ్‌లో: డీజీపీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భద్రక్ జిల్లా చాంద్‌బలిలో పదేళ్ల బాలికపై అత్యాచారం, హత్య ఘటనను రెడ్‌ఫ్లాగ్‌లో చేర్చామని, నిందితుడికి త్వరగా శిక్ష ఖరారయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ **యోగేష్ బహదూర్ ఖురానియా** చెప్పారు. గురువారం కటక్‌లో డీజీపీ విలేకరులతో మాట్లాడుతూ... బాలిక హత్యాచారం ఘటనలో ముఖ్య నిందితుడు అరెస్టు కాగా భద్రక్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్నారు. మరోవైపు దీనికి నిరసనగా బిజద, కాంగ్రెస్ నేతలు చాంద్‌బలిలో ఉదయం 6 నుంచి 12 గంటల వరకు బంద్ నిర్వహించారు. రాకపోకలు నిలిచిపోగా, దుకాణాలు మూతపడ్డాయి. భాజపా రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడుతూ... ఘటన జరిగిన వెంటనే పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేశారని, ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారన్నారు.

వాజ్‌పేయీ మహోన్నత నేత: సీఎం

అటల్ చిత్రపటం వద్ద సీఎం మోహన్ శ్రద్ధాంజలి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఆధునిక భారత నిర్మాత, దార్శనికుడు మాజీ (దివంగత) ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ మహోన్నత నేత అని, భావితరాలకు ఆయన మార్గదర్శి అని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అభివర్ణించారు. భారతరత్న వాజ్‌పేయీ 101వ జయంతి పురస్కరించుకుని గురువారం భువనేశ్వర్‌లో సుపరిపాలనా వేడుకలు జరిగాయి. తొలుత భాజపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం మోహన్, ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, భాజపా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ తదితర నేతలు పాల్గొన్నారు. తర్వాత ఎయిమ్స్ ఆసుపత్రి ఆవరణలో జరిగిన మరో కార్యక్రమంలో వాజ్‌పేయీ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన మోహన్ మాట్లాడుతూ... భువనేశ్వర్‌లో ఆసుపత్రికి భూమిపూజ చేసిన విషయం గుర్తు చేశారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ సాంకేతిక విశ్వవిద్యాలయం (ఓయూఏటీ) ఆవరణలో జరిగిన సుపరిపాలన వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. అటల్‌ను అమరజీవిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా జరిగిన రక్తదాన శిబిరం సందర్శించిన సీఎం రక్తదాతల్ని అభినందించారు.

క్రిస్మస్ శుభ సందేశం...

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా అంతటా గురువారం క్రిస్మస్ వేడుకలు జరుపుకొన్నారు. పర్లాఖెముండి పట్టణంతోపాటు వివిధ ప్రాంతాల్లో క్రైస్తవ ప్రార్థనా మందిరాలను విద్యుత్తు దీపాలతో ముస్తాబు చేశారు.

పర్లాఖెముండిలో ఏసుక్రీస్తు జనన ఘట్టం

మధురగా మారిన బరగఢ్

- ప్రపంచంలోనే అతిపెద్ద ఓపెన్ థియేటర్ జాతర

ఆకర్షణగా మారిన రాజ దర్బార్

సింహాసనంపై కంసుడు

బరగఢ్, న్యూస్‌టుడే: ప్రపంచ ప్రసిద్ధ బరగఢ్ 78వ ధనుర్ జాతర బుధవారం రాత్రి అధికారికంగా ప్రారంభమైంది. జాతర కమిటీ అధ్యక్షుడు బరగఢ్ కలెక్టర్ ఆదిత్య గోయల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి బరగఢ్ శాసనసభ్యుడు అశ్విని సడంగి ముఖ్యఅతిథిగా హాజరై జాతర ప్రారంభించారు. బరగఢ్ గాంధీచౌక్ నుంచి వందల మంది కళా నాట్య బృందాలతో ఊరేగింపుగా జాతర ప్రారంభమైంది. ఈ ఊరేగింపు బరగఢ్ శ్యామలేశ్వరి మందిరానికి చేరింది. అక్కడ అగ్రసేనుడు కంస పాత్రధారితోపాటు కళాకారులందరూ శ్యామలేశ్వరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు ఏనుగులు, గుర్రాలు, ఒంటెలపై ఎక్కి వాయిద్యాలతో భారీ ఊరేగింపుగా హాట్‌పదాల్లో ఉన్న కంసుని రాజ దర్బార్‌కు చేరుకున్నారు. అక్కడ బరగఢ్ ఎంపీ ప్రదీప్ పురోహిత్, ఎమ్మెల్యే ఆచార్య నిహార్ మహానంద్, కలెక్టర్ ఆదిత్య గోయల్, అధికారులు, జాతర కమిటీ సభ్యులు రాజ దర్బార్ ప్రారంభించారు. అనంతరం వివిధ సన్నివేశాలు తిలకించడానికి ప్రజలు హాజరయ్యారు.

జగన్నాథునికి బంగారు కానుక

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ శబరి శ్రీ క్షేత్రంలో జగన్నాథునికి బ్రహ్మపురకు చెందిన భక్తుడు 35 గ్రాముల బంగారు కానుక సమర్పించుకున్నారు. ఈ మేరకు మందిర ట్రస్టీ భవాని ఆచార్య తెలిపారు.

సక్రమంగా బాధ్యతలు నెరవేరుస్తా: అనూగార్గ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సమర్థంగా బాధ్యతలు నిర్వహిస్తానని వికసిత్ భారత్, వికసిత్ ఒడిశా కార్యక్రమాలు అమలు కీలకమని అనూగార్గ్ చెప్పారు. అభివృద్ధి కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమె జనవరి 1న సీఎస్‌గా కొత్త బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమ అమలు కీలకమని, ఈ దిశగా దృష్టి సారిస్తానన్నారు. వివిధ హోదాల్లో విధులు నిర్వహించిన తాను అనుభవంతో సీఎస్‌గా అందరి సహకారంతో పనులు చేస్తానన్నారు.

వరేతర పంటలపై రైతులు దృష్టి సారించాలి

ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో పారదర్శకత పాటించాలని, మండీల్లో ఎలాంటి ఇబ్బందులకు తావీయరాదని, అధికారులు అన్నదాతలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ఆదేశించారు. బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో సీఎం అధ్యక్షతన ఖరీఫ్ పంట కొనుగోళ్లకు సంబంధించి సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రులు కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడ, ఇతర క్యాబినెట్ మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహుజా, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ... రైతులకు సకాలంలో టోకెన్లు జారీ, పంట కొనుగోలు, సొమ్ము చెల్లింపులు చేయాలన్నారు. అన్నదాతలు వరి పంటకే పరిమితం కాకుండా, రాగి, పప్పులు, నూనె గింజల సాగుపై వ్యవసాయశాఖ రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇంతవరకు 12 జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని, జనవరి 10 లోగా మిగతా 18 జిల్లాల్లో ఈ ప్రక్రియ ప్రారంభం కానుందని సమీక్షలో వెల్లడైంది. ఇంతవరకు 1,11,128 మంది రైతుల నుంచి 4,97,594 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని, రూ.1056.08 కోట్ల చెల్లింపులు జరిగాయని సీఎం వివరించారు.

నమో వెంకటేశాయ..



పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ధనుర్మాసంలో పదోరోజు నవనీత లేపన సేవలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని కేవిటీ వీధిలో ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నైపుణ్యాలకు నెలవు..
పరిశోధనల కొలువు...

KL (DEEMED TO BE UNIVERSITY) VIJAYAWADA | KLH (DEEMED TO BE UNIVERSITY) HYDERABAD ● Azeez Nagar ● Bowrampet

ఆధునిక సాంకేతిక విద్యా సౌరభం కెఎల్ విశ్వవిద్యాలయం

ప్రపంచ సాంకేతిక సవాళ్లకు అనుగుణంగా... సమగ్ర నైపుణ్యాల అభివృద్ధి దిశగా కెఎల్ యూనివర్సిటీ విద్యా ప్రణాళిక

ఉన్నత విద్యా రంగంలో మేరు శిఖరం 46 వసంతాల కెఎల్ యూనివర్సిటీ

PROUDLY ANNOUNCING 8000+ PLACEMENT OFFERS IN 2025

75 LAKHS CTC HIGHEST PACKAGE OFFERED BY TOP MNC

8.1 LAKHS CTC MEDIAN PAY PACKAGE

5000+ Unique Placements in 500+ Companies During 2025 Academic Year

IMPECCABLE PLACEMENT TRACK RECORD SINCE 2005

Marquee Companies with Salaries around	60 Lakhs
Super Dream Companies with Salaries around	40 Lakhs
Dream Companies with Salaries around	10 Lakhs

నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పన దిశగా క్యాంపస్‌లోనే పరిశ్రమల ఏర్పాటు..

- పరిశోధనలకు అగ్ర ప్రాధాన్యం
- 75 లక్షల అత్యధిక ప్యాకేజీతో రికార్డు
- 16 సంవత్సరాలుగా అర్హులైన విద్యార్థులకు 100% క్యాంపస్ ప్లేస్‌మెంట్స్
- 2025 విద్యా సంవత్సరంలో 8000 మందికి పైగా విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఆఫర్స్
- శాటిలైట్స్ ప్రయోగాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు..
- విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకులలో జాతీయ స్థాయిలో 26వ ర్యాంకు
- విద్యార్థులకు నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన దిశగా క్యాంపస్ ప్రాంగణంలోనే కంపెనీల ఏర్పాటు..
- మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా 100 కోట్ల రూపాయల విలువైన స్కాలర్‌షిప్స్ ద్వారా ఫీజులో రాయితీ..
- జె ఇ ఇ మెయిన్స్ లో 98 పర్సెంటైల్ దాటిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ కింద 100% ఫీజు మినహాయింపు..
- విదేశాల్లోనూ ప్రఖ్యాత కంపెనీలలో ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్న విద్యార్థులు..
- విద్యార్థులకు అనువైన, సౌలభ్యకరమైన విద్యా విధానం..
- పారిశ్రామిక, పరిశోధనాత్మక శిక్షణ
- విద్యా ప్రణాళిక, ప్లేస్‌మెంట్స్ అంశాల్లో విదేశీ యూనివర్సిటీలు, కంపెనీలతో ఒప్పందాలు

మెరిట్ విద్యార్థుల కోసం కె ఎల్ యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కె ఎల్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారథి వర్మ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు

Pre-Placement offer for 2026 batch
B. Lakshmi Sailaja
B.Tech-CSE
Secured Super Dream Offer in a reputed MNC with
CTC: 58 Lakhs
internship stipend of 1.25 Lakhs per month

నింగిలోకి 3 శాటిలైట్స్
కె ఎల్ యూనివర్సిటీ విద్యార్థుల ఆవిష్కరణ

ENGINEERING PROGRAMS
CSE | CS&IT | AI&DS | ME | CE | EEE | ECE | IOT | BT
M.TECH PROGRAMS: ALL ENGINEERING PROGRAMS
B.TECH - LATERAL ENTRY : ALL ENGINEERING PROGRAMS

MHS PROGRAMS:
BBA | BCA (HONS) | B.COM (HONS) | BBA-LL.B.(HONS) | BA WITH CIVIL SERVICES ORIENTATION | B.ARCH | B.SC ANIMATION & GAMING, FOOD TECHNOLOGY (HONS) | B.SC (HONS) AGRICULTURE | B.PHARMACY | PHARM-D | MCA | MBA

RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC STATUTORY BODY OF MHRD | nirf 26 AMONG ALL UNIVERSITIES

DIRECTOR OF ADMISSIONS 949 036 1111 | KL Engineering Entrance Exam -Phase 2 JAN 3rd, 4th, 5th 2026 | 100 CRORES SCHOLARSHIP FOR MERIT STUDENTS | Apply Now www.kluniversity.in

ADVERTISEMENT

(c) eenadu

శ్రీక్షేత్రాన్ని కప్పేసిన మంచు

జగన్నాథ ఆలయం వద్ద గురువారం ఉదయం ఇలా..

గోపాల్‌పూర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రం గురువారం మంచు దుప్పటి కప్పుకొంది. ఉదయం 8 గంటల వరకు ఆలయ శిఖరాన పతిత పావన జెండా కనిపించలేదు. సెలవు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో జగన్నాథ దర్శనానికొచ్చి ఈ దృశ్యం తిలకించారు. భువనేశ్వర్, కటక్, బాలేశ్వర్, అనుగుల్, ఖుర్దా, సువపడ, సంబల్‌పూర్, ఝార్సుగుడ తదితర కేంద్రాల్లోనూ మంచుకురిసినట్లు గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం (ఐఎండీ) అధికారి ఉమాశంకర్ దాస్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా చలిగాలులు వీస్తున్నాయని, కొరాపుట్ జిల్లా సిమిలిగుడలో అత్యల్ప ఉష్ణోగ్రత 6.1 డిగ్రీలుగా నమోదు కాగా, కొంధమాల్ జిల్లా కేంద్రం ఫుల్బాణిలో 7 డిగ్రీలు నమోదైందని, రాష్ట్రంలోని మరో 10 కేంద్రాల్లో 10 డిగ్రీలలోపు ఉందన్నారు. శుక్రవారం మయూర్‌భంజ్, కేందుఝర్, బాలేశ్వర్, భద్రక్, కేంద్రపడ, జగత్సింగ్‌పూర్, నయాగఢ్, ఖుర్దా, కటక్, అనుగుల్, దెంకనాల్, బౌద్ధ్, కలహండి, కొంధమాల్, కొరాపుట్, సుందర్‌గఢ్, సోన్‌పూర్, సంబల్‌పూర్ బొలంగీర్, గంజాం జిల్లాల్లో మంచు కురిసే సూచనలున్నాయని తెలిపారు.

కోటియా గ్రామాల్లో అభివృద్ధి పనులిక ముమ్మరం

కోటియా గ్రామాలపై అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలోని కోటియా గ్రామాల్లో అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలని, ప్రభుత్వ పథకాలు ఆదివాసీల ముంగిటకు చేరేలా అధికారులు చిత్తశుద్ధి చూపాలని రెవెన్యూ, విపత్తు నివారణ శాఖల మంత్రి సురేష్ పుజారి ఆదేశించారు. ఈ గ్రామాలను ఆంధ్రప్రదేశ్ తమ రాష్ట్రంలో కలుపుకోవాలని ఎత్తుగడ జఠ సాగదని, పటిష్ఠ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో ఈ గ్రామాల పరిస్థితిపై మంత్రి సురేష్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. కార్యక్రమంలో ప్రభుత్వశాఖల ప్రిన్సిపల్ కార్యదర్శులు పాల్గొన్నారు. కోటియా ప్రాంతంలో కాఫీ, కూరగాయలు, చింతపండు, స్ట్రాబెర్రీ, డ్రాగన్ ఫలాలు, పసుపు పంటలు విస్తారంగా విక్రయానికి అధికారులు ప్రోత్సహించాలని మంత్రి ఆదేశించారు. కోటియా గ్రామాల్లో ఉన్నతాధికారులు సందర్శించి క్షేత్రస్థాయిలో ఇబ్బందులు అధ్యయనం చేసి వెంటనే పరిష్కరించాలన్నారు.

ఘనంగా వార్షికోత్సవాలు

మధుర గీతం ఆలపిస్తున్న సంఘం ప్రతినిధి. చిత్రంలో అతిథులు, నిర్వాహకులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని పురాతన 'గోల్కొండ వ్యాపారి శ్రీవైశ్య సంఘం' 119వ వార్షికోత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక గాంధీనగర్ వీధిలోని సంఘ భవనంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వేడుకలు నిర్వహించారు. నిర్వాహక సంఘం అధ్యక్షుడు ఎన్.వి.రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి బచ్చు రామ్ ప్రసాద్ (హైదరాబాదు), మేడవల్లి రవి శర్మ (విశాఖపట్నం) అతిథులుగా హాజరయ్యారు. శతాబ్దానికిపైగా సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, సమాజానికి అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. నిర్వాహక సంఘం కార్యదర్శి జి.వి.రంగా రావు తదితరులు పర్యవేక్షించారు. పలువురు ఔత్సాహిక గాయనీ, గాయకులు పాల్గొని మధుర గీతాలు ఆలపించారు. తిరుప్పావై, భగవద్గీత పఠనం, విష్ణు సహస్రనామ పారాయణం, పోతన, వేమన పద్యాలు, భక్తిగీతాలాపనలు, లలిత సంగీతం తదితర కార్యక్రమాలు జరిగాయి.

యువతకు మార్గదర్శి వివేకానందుడు

యువతీ యువకులతో శపథం చేయిస్తున్న మంత్రి సూర్యవంశీ, అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: యువతీ యువకుల్లో ఆత్మస్థైర్యం ప్రోదిచేసి కర్తవ్య బోధ చేసిన స్వామి వివేకానందుని ఆదర్శాలను నడిచి వికసిత్ భారత్, వికసిత్ ఒడిశా లక్ష్య సాధనకు చేరువవ్వాలని యువజన సర్వీసులు, క్రీడలు, సాంస్కృతిక, ఉన్నత విద్యాశాఖల మంత్రి సూర్యవంశీ సూరజ్ పేర్కొన్నారు. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం వేదికగా మూడు రోజులు 'యువ ఉత్సవాలు-2025' బుధవారం ప్రారంభమయ్యాయి. రెండోరోజు గురువారం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ... యువత ఈ దేశం మాకేమిచ్చిందన్న స్వార్థం వీడి జన్మభూమికి మనమేం చేశామన్నది ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో యువజన క్రీడలు, సర్వీసులశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సచిన్ రామచంద్ర యాదవ్, సంచాలకుడు డాక్టర్ యేడల విజయ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నారాయణి స్కూల్లో వార్షికోత్సవాలు

వేదికపై వివిధ వేషధారణలో చిన్నారులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో ఉన్న నారాయణి ఇంగ్లిష్ మీడియం స్కూల్ వార్షికోత్సవాలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా వైద్యులు డా.కేదారినాథ్ చౌదరి, డా.శ్రీలత సాహు, బీజేపీ చందన్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల వేషధారణలు, నృత్య ప్రదర్శనలు అలరించాయి.

బినాయక ఆచార్య క్రికెట్ టోర్నీ ప్రారంభం

బ్యాటింగ్ చేస్తున్న మంత్రి జెనా

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర జూనియర్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరో బినాయక ఆచార్య స్మారక క్రికెట్ టోర్నీ గురువారం ప్రారంభమైంది. స్థానిక బినాయక ఆచార్య కళాశాల మైదానంలో రానున్న జనవరి 4 వరకు జరుగుతున్న ఈ పోటీలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వివిధ జట్ల క్రీడాకారులతో ఆయన కరచాలనం చేశారు. బ్యాటింగ్ చేసి తొలి మ్యాచును ప్రారంభించారు. ఇందులో దిగపాహండి క్రికెట్ క్లబ్, ఛత్రపురం క్రికెట్ క్లబ్, జూనియర్ క్రికెట్ క్లబ్, రాయల్ క్రికెట్ క్లబ్, కళ్లికోట స్పోర్ట్స్ క్లబ్, పానాసోనిక్ క్రికెట్ క్లబ్, లీడ్స్ స్పోర్టింగ్ క్లబ్, బీస్ట్ క్రికెట్ అకాడమీ, రామేశ్వర్ స్పోర్టింగ్ క్లబ్, ఆస్కార్ స్పోర్టింగ్ క్లబ్‌ల జట్లు తలపడుతున్నాయి. తొలిరోజు దిగపాహండి, ఛత్రపురం జట్ల మధ్య మ్యాచు జరిగింది. ప్రారంభ కార్యక్రమంలో బీఈఎంసీ కార్పొరేటర్ సబితా సాహు, భాజపా నాయకులు కన్హు చరణ్ పతి, సునీల్‌సాహు తదితరులు పాల్గొన్నారు. నిర్వాహక క్లబ్ అధ్యక్షుడు పవిత్ర మహంతి, కార్యదర్శి మనోజ్ కుమార్ బెహరా ఇతర ప్రతినిధులు టోర్నీని పర్యవేక్షిస్తున్నారు.

ముగిసిన ఎంపీ లోక్‌సభస్థాయి క్రీడా పోటీలు

విజేతలకు బహుమతులందజేస్తున్న ఎంపీ పాణిగ్రహి, ఎమ్మెల్యే అనిల్‌కుమార్: చిత్రంలో ఎమ్మెల్యే మహాపాత్ర్, కమిషనర్ రాజేషిర్కె

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక మహాత్మాగాంధీ క్రీడా మైదానం, స్పోర్ట్స్ ఎరీనా ప్రాంగణాలలో అయిదురోజులు జరిగిన బ్రహ్మపుర ఎంపీ లోక్‌సభ స్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా మైదానంలో నిర్వహించిన ముగింపు వేడుకల్లో ముఖ్యఅతిథిగా బ్రహ్మపుర ఎంపీ ప్రదీప్ కుమార్ పాణిగ్రహి, గౌరవ అతిథులుగా ఎమ్మెల్యేలు కె.అనిల్ కుమార్ (బ్రహ్మపుర), సిద్ధాంత్ మహాపాత్ర్ (దిగపాహండి), కార్పొరేటరు సబితా సాహు, బీఈఎంసీ కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజేషిర్కె, ఉపకమిషనర్ ఆశీర్వాద్‌పరిడా పాల్గొన్నారు. వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన బాలబాలికలు, యువతీయువకులకు అతిథులు బహుమతులు అందజేశారు. మొత్తం పోటీల్లో బీఈఎంసీ, కుకుడాఖండి, పాత్రపురం, ఛత్రపురం, రొంగాయిలొండా క్రీడాకారులు ఉత్తమ స్థానాల్లో నిలిచారు.

పారిశుద్ధ్య కార్మికులకు రగ్గులు అందజేత

రాయగడ, న్యూస్‌టుడే: పట్టణంలో 12వ వార్డు కౌన్సిలర్ ఏ వాణిశ్రీ భర్త ఆనందరావులో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు రగ్గులు అందజేశారు.

సేవా దృక్పథం కలిగి ఉండాలి

వేదికపై ఇన్‌ఛార్జి కలెక్టర్ మునీంద్రా, సబ్ కలెక్టర్ అనూప్ పండా తదితరులు

కాశీనగర్, న్యూస్‌టుడే: కాశీనగర్ పట్టణంలోని శ్రీరామ డిగ్రీ కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహించే జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) జిల్లా స్థాయి యువ నాయకత్వం -2025 కార్యక్రమం గురువారం ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం, సామాజిక బాధ్యత, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలన్నారు. సబ్ కలెక్టర్ అనూప్ పండా పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జయపురం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు

రాయగడ చర్చిలో పాల్గొన్న విద్యార్థినులు

రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో వేడుకలు జరిగాయి. వేషధారణలో చిన్నారులు అలరించారు. శాంతాక్లాజ్ వేషాలు అందరినీ ఆకట్టుకున్నాయి. - న్యూస్‌టుడే బృందం

బ్రహ్మపురలో క్రిస్మస్ వేడుకల్లో శాంతాక్లాజ్ వేషధారులతో బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ కుమార్. చిత్రంలో బాలాశ్రమ నిర్వాహకులు

సిమిలిగుడ: దమన్‌జోడిలో చర్చి అలంకరణ

కొరాపుట్: క్రీస్తు జనన వేడుకలు

బ్రహ్మపుర నగరం: శాంతాక్లాజ్ వేషధారుల సందడి

కాశీనగర్‌లో క్రైస్తవ మత పెద్దలతో నగరపాలక అధ్యక్షురాలు

సుందర్‌గఢ్‌కు గంజాం మూగ, బధిరుల క్రికెట్ జట్టు

ఎమ్మెల్యే నాయక్‌తో జిల్లా జట్టు క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: సుందరగఢ్‌లో శుక్రవారం నుంచి ప్రారంభంకానున్న రాష్ట్రస్థాయి మూగ, బధిరుల క్రికెట్ టోర్నీకి గంజాం జిల్లా జట్టు సిద్ధమైంది. ఈమేరకు జిల్లా జట్టు క్రీడాకారులు గురువారం సుందరగఢ్‌కు బయలుదేరి వెళ్లినట్లు గంజాం జిల్లా మూగ, బధిరులు సంఘం ప్రతినిధులు సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. ఛత్రపురం ఎమ్మెల్యే కృష్ణ చంద్రనాయక్ జట్టు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఛత్రపురంలోని క్రీడామైదానంలో కొద్దిరోజులుగా నిర్వహించిన శిక్షణ శిబిరంలో జట్టు క్రీడాకారులు శిక్షణ పొందినట్లు వారు తెలిపారు. మొదటిసారిగా సంఘం తరపున మొత్తం పదహారుమందితో కూడిన జట్టును సిద్ధం చేసి పోటీలకు పంపుతున్నట్లు వారు తెలిపారు.

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ

రాయగడలో ర్యాలీ చేపడుతున్న కార్యకర్తలు

రాయగడ, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ గురువారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. జగన్నాథ మందిరం నుంచి రైల్వే స్టేషన్ వరకూ ర్యాలీ సాగింది. అధ్యక్షుడు డాక్టర్ బాబూరావు మహంతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండీలు ప్రారంభించక రైతుల ఆందోళన

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడు ప్రాంతంలో మండీలు ప్రారంభమై 13 రోజులు గడిచినా నేటికీ మండీల వద్ద ధాన్యం కొనుగోలు చేయకపోవటంతో వందల బస్తాల ధాన్యం మండీల వద్ద ఉన్నాయి. ఎప్పుడు మండీలు ప్రారంభమవుతాయని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండీల వద్ద ధాన్యం పరీక్షలు చేసే యంత్రాలు లేవని, దీంతో ఎఫ్ఏక్యూ నాణ్యత లేకపోవటంతో ఇటీవల దంగిరి మండీ వద్ద 5 వేలు క్వింటాళ్ల ధాన్యం తిరిగి పంపించారు. యంత్రాలు ఏర్పాటుతో పాటు ధాన్యం కొనుగోలు చేయకపోతే రానున్న రోజుల్లో రాస్తారోకో చేస్తామని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రెండు రోజుల్లో ఖాతాల్లోకి నగదు

ధాన్యం మండీ ప్రారంభిస్తున్న పాలనాధికారి

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: జిల్లాలో ధాన్యం మండీ ప్రారంభమైంది. గురువారం పాలనాధికారి సోమేశ్ కుమార్ ఉపాధ్యాయ్ రెగ్యులేటెడ్ మార్కెట్ కమిటీ కార్యాలయం పరిధిలో ధాన్యం మండీ ప్రారంభించారు. ఈ సంవత్సరం మొత్తం 68 ప్రాంతాల్లో ధాన్యం మండీలు ఏర్పాటు చేసామని, మొత్తం 47,770 మంది రైతుల పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని చెప్పారు. ప్రతి రైతుకు ధాన్యం అమ్మిన 48 గంటల్లో బ్యాంక్ ఖాతాకి నగదు జమవుతాయని తెలిపారు.

సరస్వతి విద్యా మందిర్‌లో మెగా ఆహార ప్రదర్శన

ఆహార ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడకు చెందిన సరస్వతి శిశుమందిర్‌లో గురువారం మెగా ఆహార ప్రదర్శనను ఏర్పాటు చేశారు. విద్యార్థులలో ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించడానికి నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్కూల్ అధ్యక్షుడు ప్రకాష్ పాత్ర్ ప్రారంభించారు. 300 మంది విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఉత్తమ ఆహార పదార్థాలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు.

సుపరిపాలనకు మరోపేరు అటల్ జీ: గవర్నరు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సుపరిపాలనకు మరోపేరు అటల్ బిహారీ వాజ్‌పేయీ అని, ఆ మహనీయుడు సేవలు చిరస్మరణీయమని గవర్నరు కంభంపాటి హరిబాబు చెప్పారు. గురువారం భువనేశ్వర్‌లోని లోక్‌భవన్‌లో అటల్‌జీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి హరిబాబు శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు.

వాజ్‌పేయీ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న గవర్నరు హరిబాబు

రెండో ఉత్తమ సమితిగా జయపురం

పురపాలిక కార్యాలయం వద్ద అధికారులు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్‌లో జరుగుతున్న జిల్లా స్థాయి పరబ్ ఉత్సవాల్లో జయపురం రెండో ఉత్తమ సమితిగా నిలిచింది. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సస్మితా మెలక, ఎమ్మెల్యేలు రఘురాం మచ్చో, రామచంద్ర కడం, పవిత్ర శాంత, పాలనాధికారి మనోజ్ సత్యవాన్ ట్రోఫీని సమితి అధ్యక్షురాలు తిలోత్తమ, బీడీవో శక్తి మహాపాత్ర్‌కు అందజేశారు.

రైతుల ఆందోళన ఉద్ధృతం చేస్తాం

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలో ఇప్పటి వరకు నాలుగు సమితుల్లో రైతు మహాసంఘం తరపున ఆందోళనలు జరిగాయి. గురువారం ఉమ్మర్‌కోట్ జిల్లా రైతు సభ, ఆదివాసీ మోర్చా ఎడిటర్ రాజేష్ జానీ నేతృత్వంలో మీడియా సమావేశం జరిగింది. జిల్లాలో ధాన్యం కొనుగోలు చేయకుంటే మిగిలిన సమితుల్లో కూడా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సభ్యులు రబిశాంటా, బిశ్వజిత్ జానీ పాల్గొన్నారు.

తెలంగాణపై ఒడిశా గెలుపు

మ్యాచులో ఒడిశా, తెలంగాణ క్రీడాకారుల ఆట

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌లోని ఆర్‌కేఎం ఆశ్రమ్ క్రీడామైదానంలో కొనసాగుతున్న 79వ సీనియర్ పురుషుల జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో ఒడిశా మరో మ్యాచు గెలుపొందింది. బుధవారం జరిగిన మ్యాచులో ఒడిశా 1-0 గోల్ల తేడాతో తెలంగాణపై గెలుపొందింది. రాష్ట్ర జట్టు కెప్టెన్ కార్తిక్ గోల్ కొట్టి మ్యాచు విజయంలో కీలకంగా నిలిచాడు. ఇదే టోర్నీలో ఇంతకుముందు నిర్వహించిన మ్యాచులో ఒడిశా జట్టు మధ్యప్రదేశ్‌పై గెలుపొందిన సంగతి తెలిసిందే.

వాజ్‌పేయీ పాలనలో దేశాభివృద్ధి...

బ్రహ్మపురలోని రామలింగేశ్వర పార్కులోని వాజ్‌పేయీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బ్రహ్మపుర ఎంపీ, ఎమ్మెల్యే. చిత్రంలో ఇతరులు

రాయగడలో విద్యార్థినికి బహుమతి అందిస్తున్న అదనపు కలెక్టర్ కొహార్

పర్లాఖెముండి, రాయగడ, బ్రహ్మపుర నగరం, జయపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అన్ని చోట్ల మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాలకు ప్రధానమంత్రి షడక్ యోజన వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన వాజ్‌పేయికి పలు ప్రాంతాల్లో నివాళులర్పించారు.

జయపురం: కార్యాలయంలో నివాళులర్పిస్తున్న భాజపా నేతలు

పర్లాఖెముండి విద్యార్థికి ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపిక అందజేస్తున్న అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝి

శాంతాక్లాజ్ సైకత శిల్పం

● ప్రపంచ రికార్డు నమోదు

సుదర్శనుని శాంతాక్లాజ్ సైకత శిల్పం, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ధ్రువపత్రం

గోపాలపూర్, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ శిల్పి సుదర్శన్ పట్నాయక్ బుధవారం సాయంత్రం పూరీ నీలాద్రి తీరంలో ప్రపంచ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా శాంతాక్లాజ్ సైకత శిల్పం తన శిష్యులతో కలిసి తీర్చిదిద్దారు. ప్రపంచ శాంతి, సమైక్యత కోరి శిల్పి 1.5 లక్షల టన్నుల ఇసుకతో 60 అడుగుల పొడవు, 45 అడుగుల వెడల్పు, 22 అడుగుల ఎత్తులో ఈ కళా రూపం తీర్చిదిద్దారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గురువారం దీనికి స్థానం లభించింది.

అటల్‌జీకి నివాళి.... భారత రత్న, మాజీ (దివంగత) ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని శిల్పి సుదర్శన్ పట్నాయక్ ఆ మహనీయునికి శ్రద్ధాంజలి ఘటిస్తూ పూరీ గోల్డెన్ బీచ్‌లో సైకత శిల్పం తీర్చిదిద్దారు.



అటల్ సైకత శిల్పం

వలస కార్మికుడి హత్య

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సంబల్‌పూర్‌లో పనులు చేస్తున్న పశ్చిమ్‌బెంగాల్ వలస కార్మికుడు జ్యూయల్‌షేక్ (30) బుధవారం రాత్రి తాను పనులు చేస్తున్న శాంతినగర్ నుంచి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో ఆరుగురు ఆపి బీడీ ఇమ్మని అడిగారు. తర్వాత కొట్టి పారిపోయినట్లు ఒయితాపల్లి పోలీసులు తెలిపారు. తర్వాత జ్యూయల్‌ను ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స జరుగుతుండగా మృతి చెందినట్లు ఉత్తర మండల ఐజీ హిమాంశులాల్ గురువారం విలేకరులకు చెప్పారు. నిందితులందర్నీ అరెస్ట్ చేసినట్లు తెలిపారు. దీనిపై పశ్చిమ్‌బెంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీ స్పందించింది. తమ రాష్ట్ర కార్మికుడ్ని బంగ్లాదేశ్ పౌరునిగా అనుమానించి భాజపా ఈ దారుణానికి ఒడిగట్టినట్లు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొంది. దీనిపై ఐజీ మాట్లాడుతూ హత్యకు గురైన వ్యక్తి ఏ ప్రాంతానికి చెందిన వాడన్నది అప్రస్తుతమని అన్నారు.

సాయి విహార్‌లోని ఇంట్లో భారీ చోరీ

అల్మిరాను తెరిచి సామగ్రిని చెల్లాచెదురుగా పడేసిన దొంగలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా నిమ్మఖండి ఠాణా పరిధిలో సాయి విహార్‌లోని తాళం వేసి ఉన్న సుధాంశు శేఖర్ పాణిగ్రహి అనే ప్రైవేటు ఉద్యోగి ఇంట్లో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 1.44 గంటల సమయంలో దొంగలు పడ్డారు. గురువారం ఉదయం పొరుగింటి వారు పూలు కోస్తున్న సమయంలో పాణిగ్రహి ఇంటి తాళం విరిచి, తలుపులు తెరిచి ఉండటం గుర్తించారు. వారు వీధి అభివృద్ధి కమిటీ ప్రతినిధులు సమీర్ కుమార్ రథ్ తదితరులు తెలియజేశారు. వారు నిమ్మఖండి ఠాణా అధికారులకు తెలియజేయగా, వారు చేరుకుని, చోరీ జరిగిన వైనాన్ని పరిశీలించారు. శాస్త్రీయ బృందంతో ఆధారాలు సేకరించారు. ఇంటి బయట వీధిలో అమర్చిన సీసీటీవీ కెమెరాను పోలీసులు పరిశీలించగా, ఇద్దరు దొంగలు పాణిగ్రహి ఇంటి తాళాలు విరిచి లోపలికి వెళ్లినట్లు గుర్తించారు. బాధితుడు పాణిగ్రహి బుధవారం రాత్రి సుమారు ఎనిమిది గంటల సమయంలో ఇంటికి తాళం వేసి కుటుంబంతో జయపురం వెళ్లారని కమిటీ ప్రతినిధి సమీర్ రథ్ మధ్యాహ్నం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. ప్రాథమికంగా ఇంట్లోని సుమారు పది తులాల బంగారు ఆభరణాలు, సమీప బంధువు (బామ్మర్ది) ఓ స్థలం కొనుగోలుకు పాణిగ్రహి వద్ద ఉంచిన రూ.పది లక్షలకుపైగా నగదు చోరీ జరిగినట్లు తెలిసిందని రథ్ పేర్కొన్నారు.

పులిచర్మాలు స్వాధీనం: అయిదుగురి అరెస్టు

నిందితులతో పాటు పులిచర్మాలు

రాయగడ గ్రామీణం, మునిగుడ, న్యూస్‌టుడే: రాయగడ, కలహండి అటవీ అధికారులు సంయుక్తంగా కాశీపూర్‌లో బుధవారం నిర్వహించిన దాడిలో పులిచర్మాలు విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్నారు. వారి నుంచి పులిచర్మాలు స్వాధీనం చేసుకుని, అయిదుగురిని అరెస్టు చేశారు. రేంజర్ అనిల్ పాణిగ్రహి తెలిపిన వివరాల ప్రకారం.. కాశీపూర్‌కు సమీపంలో హనుమాన్ మందిరం వద్ద వీటిని విక్రయిస్తున్నట్లు తెలియడంతో వీరిపై దాడి చేసినట్లు అనిల్ తెలిపారు. నిందితులు కాశీపూర్ సమితి సుంగేరు గ్రామానికి చెందిన గోపిగౌడ, గుప్తేశ్వర గౌడ, అమరసింగ్ గ్రామానికి చెందిన ఈశ్వర నాయక్, పురుగోసిల్ గ్రామానికి చెందిన సువరసింగ్ మాఝి, కొడిపారి గ్రామానికి చెందిన కాలుమఝిలను అరెస్టు చేశారు.

ఎలక్ట్రిక్ షాప్‌లో అగ్నిప్రమాదం

ఖరగ్‌పూర్: పట్టణంలోని మలంచా ప్రాంతంలో అతుల్మని పాఠశాల దగ్గరలో ఎలక్ట్రిక్ షాపులో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపులోకి తెచ్చారు. ఆస్తినష్టం జరిగింది. కారణాలు తెలిసిరాలేదు.

స్వచ్ఛంద రక్తదానంపై ఉద్యమానికి పాతికేళ్లు

● ఘనంగా ఏవీబీడీ, ఒడిశా రజతోత్సవాలు

స్వచ్ఛంద రక్తదానాలు నిర్వహిస్తున్న 'ఫ్రెండ్స్ వెల్ఫేర్ క్లబ్' ప్రతినిధులకు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేస్తున్న అతిథులు, నిర్వాహకులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురతో పాటు గంజాం జిల్లా, రాష్ట్రంలో స్వచ్ఛంద రక్తదానంపై పాతికేళ్లుగా విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, మెగా స్వచ్ఛంద రక్తదానాలతో రికార్డులు సాధించి, ప్రతీ ఇంటా రక్తదాత నినాదంతో ఎన్నో సంస్థలు, వ్యక్తుల్లో 'అసోసియేషన్ ఆఫ్ వాలంటరీ బ్లడ్ డోనర్స్' (ఏవీబీడీ) ఒడిశా స్ఫూర్తిని రగిల్చిందని అతిథులన్నారు. ఏవీబీడీ, ఒడిశా 'రజతోత్సవాలు' గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రేమనగర్ మెయిన్ రోడ్డులోని రోటరీ సామాజిక భవనంలో జరిగిన వేడుకలకు నిర్వాహక సంస్థ అధ్యక్షుడు బసంత కుమార్ సాహు అధ్యక్షత వహించారు. అతిథులుగా స్థానిక ఎమ్కేసీజీ వైద్య కళాశాల ఆసుపత్రి ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రశ్మితా పాణిగ్రహి, రోటరీ క్లబ్ ఆఫ్ బ్రహ్మపుర అధ్యక్షుడు ఈ.వెంకట ఆనంద్, ఫ్రెండ్స్ హెల్పింగ్ క్లబ్ అధ్యక్షుడు సత్యకామ్ పాత్ర్ పాల్గొన్నారు. గంజాం జిల్లాతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో స్వచ్ఛంద రక్తదానంపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, ముమ్మరంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న యాభైకి పైగా సంస్థల ప్రతినిధుల్ని వారు సత్కరించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

బ్రహ్మపురలో అటల్ బిహారీ వాజ్‌పేయీ క్రికెట్ టోర్నీ

రిబ్బను కత్తిరించి టోర్నీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్: చిత్రంలో శత్పథి తదితరులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక రాజ్‌పుత్ క్లబ్ ఆధ్వర్యంలో భారత రత్న అటల్ బిహారి వాజ్‌పేయీ స్మారక రెండో టీ-20 క్రికెట్ టోర్నీ గురువారం రాత్రి ప్రారంభమైంది. స్థానిక మహాత్మాగాంధీ క్రీడా మైదానంలో ఏర్పాటైన దీన్ని బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మైదానంలో పిచ్ వద్ద రిబ్బను కత్తిరించి పోటీలకు శ్రీకారం చుట్టి విన్నర్ ట్రోఫీని ఆవిష్కరించారు. ఇతర అతిథులుగా గంజాం జిల్లా క్రీడాధికారి తపస్ కుమార్ సామల్, ఎమ్కేసీజీ కళాశాల, ఆసుపత్రి సూపరింటెండెంట్ దుర్గా మాధవ్ శత్పథి, ఎంపీ, ఎమ్మెల్యేల ప్రతినిధులు, గంజాం జిల్లా అథ్లెటిక్ సంఘం కార్యదర్శి జె.కామేశ్వరరావు, టోర్నీ కమిటీ ప్రతినిధులు పార్థొపాడి, రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇందులో ప్రగతి స్పోర్టింగ్ క్లబ్ (భువనేశ్వర్), వీడీసీపీ (ఛత్తీస్‌గఢ్), రైజింగ్ స్టూడెంట్స్ (కటక్), జేసీసీ (భద్రక్), కెసింగ (కలహండి), సంబల్‌పూర్ డీసీపీ, ముక్తేశ్వర సీసీ (భువనేశ్వర్), టమాండో సీసీ (భువనేశ్వర్), సుందరగఢ్ సీసీ, గంజాం ఎలెవెన్, జగదీష్ రావు సీసీ (మల్కాన్‌గిరి), రుస్తం సీపీ (కోల్‌కతా) జట్లు తలపడుతున్నాయి. విద్యుత్తు దీపాల మధ్య డే అండ్ నైట్‌లో అన్ని మ్యాచులు జరుగుతాయని, విన్నర్ జట్టుకు ట్రోఫీతోపాటు రూ.లక్ష నగదు, రన్నర్ జట్టుకు ట్రోఫీతోపాటు రూ.50వేల నగదు పారితోషికాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు ప్రగతి స్పోర్టింగ్, వీడీసీపీ జట్ల మధ్య ప్రారంభ మ్యాచు జరిగింది.

అధినేత ఏం చెప్పారో... మేమేం చేయాలో?

- నవీన్ నిర్ణయానికి అంతా ఎదురుచూపు
- నేడు బిజద ఆవిర్భావ దినోత్సవం


నవీన్ పట్నాయక్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బిజద బలోపేతానికి, మళ్లీ అధికారం చేజిక్కించుకోవడానికి పార్టీ అధినేత నవీన్ పట్నాయక్ ఏం చర్యలు తీసుకుంటారో ఎలాంటి ఎత్తుగడలు వేస్తారోనని పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. సుజాత కార్తికేయన్‌ను బిజదలో చేర్చుకుని బాధ్యతలేవైనా అప్పగిస్తారా అన్న దానిపై పార్టీ నేతల్లో జోరుగా చర్చ జరుగుతోంది. శుక్రవారం బిజద ఆవిర్భావ దినోత్సవం నిర్వహించనున్నారు. ఈ వేదికపైనుంచి ఆయన దిశా నిర్దేశం చేస్తారని నేతలు చెబుతున్నారు.

భూపిందర్ సింగ్

నేతల్లో భిన్నాభిప్రాయాలు

వి.కార్తికేయ పాండ్యన్ భార్య సుజాత కార్తికేయన్ బిజదలో చేరుతారని, ఆమెకు అధినేత కీలక బాధ్యతలు అప్పగిస్తారన్న సమాచారం ఇప్పుడు చర్చనీయాంశమైంది. దీనిపై నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గడిచిన వారం రోజుల్లో అనంతపుర్ నేతలు భువనేశ్వర్ పరిధిలోని చండకా, లింగరాజ్ ప్రాంతాల్లో 'బందుమిలన్' పేరిట కార్యక్రమాలు చేపట్టారు. కొందరు నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. పాండ్యన్ పేరెత్తని వారు ఆయన నిర్వాకం వల్లే బిజద ఈ దుస్థితిలో ఉందని అంటారు. మరోవైపు పాండ్యన్ భార్య సుజాతను అధినేత పార్టీలో చేర్చుకుంటారన్న ప్రచారాన్ని పలువురు వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. పాండ్యన్ సమర్థిస్తున్న వారూ లేకపోలేదు.

సమష్టి నిర్ణయాల సమయమిది

బిజద అగ్రనేత భూపిందర్ సింగ్ గురువారం భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడుతూ... పార్టీ మనుగడ సాగించాలంటే ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకూడదని, సమష్టిగా ముందుకెళ్లాలని చెప్పారు. అందరూ కలిసి పార్టీలో స్థానం కల్పిస్తే ఇబ్బంది ఉండదు అని, సుజాత ప్రవేశం గురించి పరోక్షంగా చెప్పారు.

నైతిక విలువలు పెంచడమే హిందూ సమ్మేళన ధ్యేయం

సమావేశంలో మాట్లాడుతున్న స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి

సోంపేట, న్యూస్‌టుడే: బాలల్లో నైతిక విలువలు పెంచి దేశం, సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడమే హిందూ సమ్మేళనం ప్రధాన కర్తవ్యమని స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి, స్వామి ప్రజ్ఞానంద సరస్వతి అన్నారు. సోంపేటలో గురువారం నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో వారు పాల్గొని దేవాలయాల ఆస్తులు సంరక్షించాలని, పంచపరివర్తనలో అంతా భాగస్వాములు కావాలని కోరారు. కులాలు, ప్రాంతాలకు అతీతంగా హిందువులు అంతా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. బాల గురుకులాల పిల్లలు భగవద్గీత శ్లోకాల పారాయణం, సాంప్రదాయ నృత్యాలు, కోలాటం, దేశభక్తి గీతాలతో అలరించారు. హిందూ సంఘాల ప్రతినిధులు రవికుమార్, బాలకృష్ణ, ధర్మరాజు, సాయిరాం, నారాయణ, శంకరరావు పాల్గొన్నారు.

అలరించిన 'రాష్ట్ర యువ మహోత్సవాలు'

యువతుల జానపద నృత్య హొయలు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: యువతీయువకుల కళా ప్రదర్శనలు, నూతన ఆవిష్కరణలు, చర్చా వేదికలు, ప్రతిభ ప్రదర్శనలతో ఆ ప్రాంగణం కళకళలాడింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన యువతతో కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సందడి నెలకొంది. ఇవన్నీ రాష్ట్రస్థాయి యువ మహోత్సవాల్లో దృశ్యాలు. రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో భువనేశ్వర్‌లోని కళింగ మైదానంలో ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం బుధవారం రాత్రి జరిగింది. రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ ముఖ్యఅతిథిగా హాజరై వీటిని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత ప్రగతిపథంలో ముందుకు సాగుతూ భవిష్యత్తును ఉత్తమ మార్గంలో తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేయాలని మంత్రి సూర్యవంశీ పిలుపునిచ్చారు. క్రీడాశాఖ కార్యదర్శి సచిన్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటైన వేడుకల్లో ఇతర అతిథులుగా క్రీడా శాఖ సంచాలకుడు విజయ్ ఎద్దుల, అదనపు కార్యదర్శి బిజయకుమార్ స్వాయిన్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

బాలేశ్వర్ యువతుల విజ్ఞాన ప్రదర్శనను పరిశీలించి మాట్లాడుతున్న క్రీడాశాఖ అధికారి బీకేస్వయిన్

ప్రతిభ ప్రకాశించిన వేళ: మూడు రోజులు నిర్వహిస్తున్న యువ మహోత్సవాల్లో అన్ని జిల్లాలకు చెందిన ఎనిమిది వందల మంది యువతీయువకులు తమ ప్రతిభను చాటుకుంటున్నారు. ఊరేగింపులో వివిధ జిల్లాల యువత తమ సంప్రదాయ నృత్యాలతో అందర్నీ ఆకట్టుకున్నారు. ఇందులో యువతీయువకులకు కవితా రచన, కథా రచన, జానపద పాటలు, నృత్యాలు, చిత్ర కళలు, విజ్ఞాన ప్రదర్శనలు, బృంద చర్చలు తదితర అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. తొలి రోజు రాత్రి ప్రదర్శించిన ఐఎన్ఎస్ చిలికా నేవల్ బ్యాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

రైలు ఎక్కుతూ జారిపడి యువకుడి మృతి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సొంతూరుకు వెళ్లేందుకు నడుస్తున్న రైలులో ఎక్కుతూ ప్రమాదవశాత్తు రైలు, ప్లాట్‌ఫాం మధ్య పడిపోయిన విజయ్ రత్నం(29) అక్కడికక్కడే మృతి చెందాడు. తెలంగాణలోని సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల వివరాల ప్రకారం.. విజయ్ రత్నం జీవనోపాధి కోసం కుటుంబంతో హైదరాబాద్ వచ్చి అన్నోజిగూడలో ఉంటున్నారు. భార్యను బంధువుల ఇంట్లో ఉంచి సొంతూరుకు వెళ్లేందుకు మంగళవారం సాయంత్రం చర్లపల్లి రైల్వేస్టేషన్‌కు వచ్చారు. టికెట్ తీసుకుని అప్పుడే బయలుదేరిన ముజఫర్‌పుర్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఎక్కే ప్రయత్నంలో జారి రైలు, ప్లాట్‌ఫాం మధ్య పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది స్టేషన్‌కు చేరుకుని పరీక్షించగా అప్పటికే విజయ్ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆయన వద్ద ఉన్న గుర్తింపు కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం తెలియజేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా ఏర్పాటుకు మద్దతు అవసరం

పలాస, న్యూస్‌టుడే: పలాస కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ కోరారు. ఈ మేరకు పలాస ఇందిరాచౌక్ కూడలి వద్ద గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. పలాస కేంద్రంగా జిల్లా ఏర్పాటైతే భవిష్యత్తు తరాలకు మేలు చేకూరుతుందని అవగాహన కల్పించారు. కాలమానిని, శర్మ సాయిబాబా పోట్నాల పాల్గొన్నారు.


పలాస ఇందిరాచౌక్ వద్ద కరపత్రాలు అందజేస్తున్న సాధనకమిటీ కన్వీనర్ శ్రీధర్

యువత జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

హైకోర్టు న్యాయమూర్తి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్‌రాయ్ సూచించారు. పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం గొరడలో గురువారం వావిలాల-బాపూజీ స్మారక వ్యవసాయ విజ్ఞాన సమాచార కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డప్పుల సందడితో గిరిజనులు ఘన స్వాగతం పలికారు. రిబ్బను కత్తిరించి ఆయన స్టాల్‌ను పరిశీలించారు. మాట్లాడారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ముస్సోరి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి మెచ్చుకున్నారని, విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలలకు జిల్లా న్యాయమూర్తులను పంపించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మానవేంద్రనాథ్‌రాయ్‌కు వావిలాల-బాపూజీ స్ఫూర్తి పతకాన్ని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి చేతులమీదుగా ప్రదానం చేసి, సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ఎం.బబిత, అడిషనల్ జిల్లా న్యాయమూర్తి ఎస్.దామోదర్‌రావు, ఎస్పీ మాధవరెడ్డి, జట్టు సంస్థ వ్యవస్థాపకుడు పారినాయుడు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ డొంకాడ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పురాతన వస్తువులు పరిశీలిస్తున్న న్యాయమూర్తి మానవేంద్రనాథ్‌రాయ్, విప్ జగదీశ్వరి, ఎస్పీ తదితరులు

అడవి పంది.. కొబ్బరి సాగుకు ఇబ్బంది

మొక్క దశలోనే ధ్వంసం

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

కొన్నేళ్ల కిందట వంశధార శివారు పంట భూముల్లో భారీ వర్షాలు లేక సకాలంలో కాలువ గుండా సాగునీరందితేనే కర్షకులు పొలంలో అడుగు పెట్టేవారు. దీంతో ఒక్క పంట కూడా సరిగ్గా పండే పరిస్థితి ఉండేది కాదు. దీంతో పంట పొలాల్ని బీడు భూముల్లా వరి సాగుపై ఆశలు వదులు కోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆదాయం పొందేందుకు రైతులు ప్రత్యామ్నాయం వేసుకుని ఉన్న పొలంలో కొంత భాగం కొబ్బరి సాగును సిద్ధం చేసుకున్నారు.

★ ఈ తరుణంలో గత నాలుగేళ్లలో ఒక వైపు తుపానులు, మరో వైపు పిడుగుల కారణంగా పదుల సంఖ్యలో కాసే చెట్లు నాశనమవుతున్నాయి. దీనికి తోడు అడవి పందులు బెడద కూడా వెంటాడుతోంది. ఇవి సమీప కొండలు నుంచి గుంపులు గుంపులుగా వచ్చి కొబ్బరి మొక్కలు మొదలుకొని చెట్ల వరకు ధ్వంసం చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కొబ్బరి చెట్లను ఎలా సంరక్షించుకోవాలో తెలియడం లేదంటూ కర్షకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీతాపురం సమీప తోటలో ధ్వంసమైన కొబ్బరి చెట్టు

నివారణ చర్యలు తీసుకుంటాం

అడవి పందుల నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం. వీటిపై రైతులకు అవగాహన కల్పిస్తాం. ఏవైనా పంటలకు నష్టం కలిగితే ఉన్నతాధికారులకు నివేదిక పంపించి పరిహారం అందే విధంగా చొరవ తీసుకుంటాం. – రజనీకాంత్, అటవీ శాఖ సెక్షన్ అధికారి, వజ్రపుకొత్తూరు

ఇదీ పరిస్థితి

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని కొండలు, గెడ్డలు అనుకుని ఉన్న ప్రదేశాల్లో అడవి పందులు జోరుగా సంచరిస్తున్నాయి. పొలాలు, ఉద్యాన తోటల్లోకి చొరబడి బీభత్సం సృష్టిస్తున్నాయి. నియోజకవర్గం పరిధిలో సుమారు 35 వేల ఎకరాల్లో కొబ్బరి తోటలు విస్తరించున్నాయి. ఇందులో గెడ్డలు, కొండలు సమీప ప్రాంతాల్లో దాదాపు 500 ఎకరాలు సాగవుతోంది. సుమారు 2వేల మంది రైతులు ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. వీరంతా అడవి పందుల కారణంగా ఏటా నష్టపోతున్నారు. కొబ్బరితోపాటు వరి, కూరగాయల పంటలను ధ్వంసం చేస్తున్నాయి.

ఎక్కడెక్కడంటే..

వజ్రపుకొత్తూరు మండలం పెద్దబొడ్డపాడు, సీతాపురం, కొండపల్లి, కొల్లిపాడు, కూర్మనాథపురం, బెండి, పల్లిపూడి, మేఘపురం, సీఎంపురం, తాడివాడ, శశాంకపురం, మందస మండలం బిడిమి, బేతాళపురం, రట్టి, గంగువాడ, పలాస రంగోయి, సువర్ణపురం, గుడ్డిభద్ర, ఇచ్ఛాపురం మండలం కొలిగాం, బొడ్డుపడ, కవిటి మండలం ప్రగాడపుట్టుగ, ముత్యాలపేట, కపాసుకుద్ది, బైరిపురం, రాజపురం, జల్లుపుట్టుగ, జగతి తదితర గ్రామాల్లో అధికంగా కొబ్బరి పంటల నాశనమవుతున్నాయి.

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ...

ఎంఎస్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థుల సైకిళ్లు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ పాడవుతున్నాయి. అధికారులు స్పందించి సైకిళ్లు నిలుపుకోవడానికి పాఠశాల ఆవరణలో రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

లీకులు.. తప్పని తిప్పలు

తేలుకుంచి ఎస్సీ వీధిలో తాగునీటి పైపులైన్లు మరమ్మతులకు గురైంది. దీంతో నెల రోజులుగా నీరు వృథాగా పోతోంది. దీంతో స్థానికులు రాకపోకలు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ప్రజాప్రతినిధులతోపాటు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య తీరలేదు. ఈ విషయమై గ్రామీణ నీటి సరఫరా విభాగం జేఈ విష్ణుమూర్తిని వివరణ కోరగా సమస్య తమ వద్దకు రాలేదని, త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అప్రోచ్ దెబ్బతిని.. వాహనాలు అదుపుతప్పి

ఇచ్ఛాపురం పుర పరిధి కరణంవీధి ముఖద్వారం ప్రమాదకరంగా మారింది. కొత్తగా వేసిన రోడ్డును బ్రాహ్మణవీధి రోడ్డుతో అనుసంధానం చేయకుండా వదిలేశారు. వర్షాలకు అది మరింత దెబ్బతింది. దీంతో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. సమస్యను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని పుర ఏఈ వీరకిశోర్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కాలువపై విరిగిన పలక

మందస మండలం మకరజోల వద్ద జాతీయ రహదారికి సంబంధించిన సర్వీసు రోడ్డు పక్కన కాలువపై పలక విరిగి గొయ్యి ఏర్పడింది. రాత్రి పూట చీకట్లో ఇది కనిపించక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విరిగిన పలక అడ్డుగా ఉండటంతో మురుగు కదలక దుర్వాసన వెదజల్లుతోందని వాపోతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు.

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

ప్రమాదకరంగా బస్సు షెల్టర్

కవిటి మండలం అగ్రహారం వద్ద ఉన్న బస్సు షెల్టర్ శిథిలావస్థకు చేరుకుంది. ప్రస్తుతం మరింత ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కొత్త భవనం నిర్మించాలని కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో ఎల్.త్రినాథ్‌ను వివరణ కోరగా.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

100 కాదు 125

- ఉపాధి పని దినాల పెంపుతో వేతనదారులకు అదనపు లబ్ధి

న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకంలో సవరణ చేసి కొత్త మార్పులు తీసుకొచ్చింది. 'వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజగర్ అండ్ ఆజీవికా మిషన్(వీబీజీ రాంజీ) పేరుతో బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. అందులో పని దినాలను 100 నుంచి 125కు పెంచేందుకు నిర్ణయం తీసుకుంది. వేతన దారుడు 8 గంటల పని దినాల్లో రూ.307 వరకు దినసరి కూలీ సంపాదించొచ్చు.

బైరివానిపేట చెరువులో ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు

- వంద రోజులు పనిదినాలు పూర్తిచేసిన కుటుంబాలు 750 ఉన్నాయి. వీరికి ఇంకా పని కల్పించాలి. దీంతో 125 రోజుల మార్పు చేయడంతో వేతనదారులకు మరింత ఉపయోగకరంగా ఉంటుంది. కొన్ని కారణాలతో పనులకు హాజరుకాని వాళ్లు పని దినాల పెంపుతో ఆదాయాన్ని పొందొచ్చు.

- ఏటా ఏప్రిల్ నుంచి రాష్ట్ర సీపీఐ-ఏఎల్(కన్జ్యూమర్ ప్రిన్స్ ఇండెక్స్ ఫర్ అగ్రికల్చర్ లేబరర్స్) ఆధారంగా వేతనాన్ని మారుస్తుంటారు. ఈ విధానం బతుకుదెరువు కష్టంగా మారుతున్న నిరుపేద కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తుందని ప్రభుత్వ భావిస్తుంది.

- సాగునీటి కాలువలు, చెరువుల్లో పూడిక తీత, మొక్కలు నాటే పనులు, రహదారులు, భవనాలు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టవచ్చు. సామూహిక నర్సరీలు, గ్రామంలో పేరుకుపోయిన పనికిరాని తుప్పలు, పంటకుంటల మరమ్మతులు వంటివి సందర్భానుచితం అధికారుల అనుమతితో చేయొచ్చు.

శ్రీకాకుళం గ్రామీణం	ప్రస్తుతం ఉన్నవి	హాజరైనది	కానివారు
జాబ్ కార్డులు	14,655	22,421	2,000
వేతనదారులు	12,686	17,683	3,060

అవగాహన కల్పిస్తాం.. ఉపాధి పనుల పెంపుతో గ్రామీణ ప్రజల ఆదాయంలో స్పష్టమైన పెరుగుదల కనిపిస్తుంది. ఈ అదనపు పని దినాల గురించి క్షేత్ర స్థాయిలు అవగహన కల్పిస్తాం. సమర్థంగా అమలు చేసేందుకు కృషి చేస్తాం. – కిల్లారి సీతారం, మండల ఏపీవో

తూనికల్లో మోసాలకు పాల్పడితే చర్యలు

అధికారులు స్వాధీనం చేసుకున్న తూనిక యంత్రాలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: తూనికలు, కొలతల్లో వినియోగదారులను మోసగిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఆ శాఖ సహాయ కంట్రోలర్ రంగారెడ్డి హెచ్చరించారు. గురువారం మన్యం జిల్లాలో చేపలు, మాంసం విక్రయదారులు వినియోగిస్తున్న తూనిక యంత్రాలను తనిఖీ చేసి, తక్కువ తూకం వేస్తున్న 8 మందిపై కేసులు నమోదు చేశారు. అలాగే యంత్రాలకు సీళ్లు వేయించని వారిని గుర్తించారు. పార్వతీపురంలో 14 కేసులను నమోదు చేసినట్లు తెలిపారు. సరకుల ప్యాకెట్లపై తయారీ తేదీ, ఇతర వివరాలు లేని వాటిని గుర్తించి, ఐదు కేసులు నమోదు చేశారు. మన్యం జిల్లా ఇన్‌స్పెక్టర్ రత్నరాజు, విజయనగరం జిల్లా ఇన్‌స్పెక్టరు ఉమాసుందరి సిబ్బంది పాల్గొన్నారు.

ధనుర్మాసం విశిష్టమైనది

సూరిపుట్టుగలో కరపత్రాలు అందజేస్తున్న వికాస తరంగిణి ప్రతినిధి రమణమూర్తి

కవిటి, న్యూస్‌టుడే: ధనుర్మాసం విష్ణుమూర్తికి ఎంతో పవిత్రమైదని జిల్లా వికాస తరంగణి ప్రతినిధి రమణమూర్తి అన్నారు. గురువారం ఆయన సూరిపుట్టుగలో గోదాదేవి వైభవం, ధనుర్మాస విశిష్టతలను ప్రజలకు వివరించారు. అనంతరం కరపత్రాలు అందజేశారు. ధనుర్మాసంలో 30 రోజులు అమ్మవారిని కొలిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. సూరి రుక్మాంగధర్, ఉమాపతి, మహిళలు పాల్గొన్నారు.

లేబర్‌కోడ్‌లు రద్దయ్యేవరకు పోరాటం

కరపత్రాలు విడుదల చేస్తున్న అఖిలపక్ష నాయకులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ముకాసి కార్మిక ఉద్యమాలు అణచివేసేలా జీవోలు తీసుకొస్తున్నాయని సిటు, ప్రజా సంఘ నాయకులు అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో కరపత్రాలు విడుదల చేశారు. లేబర్ కోడ్‌లు రద్దు అయ్యే వరకు పోరాడతామన్నారు. జనవరి 4న విశాఖలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. డి.రమణారావు, వై.మన్మథరావు, కె.గంగునాయుడు, శ్రీదేవి, లక్ష్మి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల ఆత్మీయ కలయిక

కవిటికి చెందిన శ్రీవాణిగాన కళాసమితి సంగీత కళాకారులు 110 మంది గురువారం పుక్కళ్లపాలెం బీచ్‌లో ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు అక్కడే వంటలు చేసుకుని సామూహిక భోజనాలు చేశారు. అనంతరం కళాసమితిలో గురువులు, సీనియర్ కళాకారులైన బొంతలకోటి కృష్ణారావు, లోళ్ల కృష్ణారావు, గొనప చందనం, పండి దేవేంద్రమూర్తులను సీనియర్ కళాకారుడు పండి తిరుపతి ఆధ్వర్యంలో సత్కరించారు. అనంతరం బీచ్‌లో ఆనందరంగా గడిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

సీపానకు అభినందనల వెల్లువ

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కవిటి మండలానికి చెందిన సీనియర్ నాయకుడు సీపాన వెంకటరమణను నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు. రామయ్యపుట్టుగలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నాలుగు మండలాల కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందన్నారు. 20 ఏళ్లుగా వెంకటరమణ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు.


రామయ్యపుట్టుగలో ప్రభుత్వ విప్ అశోక్ సమక్షంలో సీపాన వెంకటరమణను అభినందిస్తున్న కార్యకర్తలు

కాలమానిని ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్‌టీఏ)కు సంబంధించిన కాలమానినిని కాశీబుగ్గలో గురువారం ఆవిష్కరించారు. ప్రముఖ వైద్యుడు టి.బాలకృష్ణ ఆసుపత్రిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వైద్యురాలు జ్యోత్స్న, సంఘ నాయకులు టి.చందనరావు, విష్ణుమూర్తి, చక్రపాణి, శ్రీనివాస బాబ్జీ, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

వివాహిత అదృశ్యం

సీతానగరం, న్యూస్‌టుడే: మండలానికి చెందిన వివాహిత(21) ఈనెల 24న మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

కొండగూటికి కందికొత్తలు

నేటినుంచి ఉత్సవాలు

పక్షుల కిలకిలలు.. కొండలపై నుంచి జాలువారే జలపాతాలు.. పచ్చని సోయగాల నడుమ అడవితల్లి ఒడిలో బతికే ఆదివాసీలు ఆచార సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారు. ఇందుకు నిదర్శనమే ఏటా డిసెంబరులో గిరిజన గూడెంలో వైభవంగా నిర్వహించే కంది కొత్తల ఉత్సవాలు. శుక్రవారం నుంచి వేడుకలు ప్రారంభం కానున్నాయి.

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

పశువైద్యం.. కడుదైన్యం

న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

ఆమదాలవలస నియోజకవర్గంలో పశువైద్య కేంద్రాలు శిథిలావస్థకు చేరుకోవడంతో సిబ్బంది, పాడి రైతులకు అవస్థలు తప్పడం లేదు. ఏళ్ల కింద నిర్మించిన భవనాలు కావడంతో మరమ్మతులు చేయాలని పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని అధికారులు అంటున్నారు. దీంతో మెరుగైన సేవలు అందక రైతులు ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


శిథిలావస్థకు చేరుకున్న షళంత్రి గ్రామీణ పశు వైద్యశాల

- పొందూరు మండలంలో లోలుగు, తోలాపి గ్రామాల్లో పశు వైద్య కేంద్రాలు ఉన్నా సేవలు అందించలేని పరిస్థితి ఉంది. సరుబుజ్జిలి, బూర్జ మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

- ఆమదాలవలస పట్టణంలో ఉన్న ప్రాంతీయ పశు వైద్య కేంద్రం నిర్మాణం చేపట్టి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోకపోవడంతో పాత, కొత్త భవనాలు పైకప్పులు పాడై లీకవుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కేంద్రాల్లోని మందులు, దస్త్రాలు తడిచి నిరుపయోగంగా మారుతున్నాయి. మండలంలో వంజంగి, దూసి గ్రామాల్లో భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కనుగులవలస, కొర్లకోట, అక్కులపేటలోని కొత్త భవనాలు నిర్మించినప్పటికీ వాటి పరిస్థితీ అలానే ఉంది.

ఆమదాలవలస నియోజకవర్గం వివరాలు

మండలం	ఆమదాలవలస	పొందూరు	సరుబుజ్జిలి	బూర్జ
ప్రాంతీయ పశువైద్య కేంద్రాలు	1	1	-	-
ఆసుపత్రులు	5	2	3	3
రైతు సేవా కేంద్రాలు	9	27	7	16
గ్రామీణ ప్రాంతాల వైద్య కేంద్రాలు	-	2	1	4

చర్యలు తీసుకుంటాం..

నాలుగు మండలాల్లో భవనాలు వర్షాలు కురిస్తే అందులోనే తడుస్తూ సేవలు అందించాల్సి వస్తోంది. ఇప్పటికే శిథిల భవనాలపై జిల్లా అధికారులకు నివేదించాం. నిధులు మంజూరు కాగానే చర్యలు తీసుకుంటాం. – రఘునాథరావు, నారాయణరావు, ఆనందరావు, పొందూరు, ఆమదాలవలస, సరుబుజ్జిలి ప్రాంతీయ సహాయ సంచాలకులు, పశుసంవర్ధకశాఖ

క్రిస్మస్ సందర్భంగా గురువారం చెన్నై శాంథోం చర్చిలో క్రైస్తవుల ప్రార్థన

భక్తులకు పవిత్ర అప్పం అందజేస్తున్న ఫాదర్

కోయంబత్తూర్: యేసు జననాన్ని వివరించే నమూనా

యువతకు మరింత దగ్గరయ్యేందుకు ముఖ్యమంత్రి స్టాలిన్ 'వైబ్ విత్ ఎంకేఎస్' కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి చెందిన యువ అంతర్జాతీయ క్రీడాకారులతో భేటీ అయ్యారు. క్రీడాకారులు అడిగిన ఆసక్తికర ప్రశ్నలకు తన మనసులో దాగున్న సమాధానాల్ని బయటపెట్టారు. ఆ విషయాలు ఆయన మాటల్లోనే..

ఈనాడు-చెన్నై

నాన్నతో క్రికెట్ ఆడా

- లక్ష్య సాధనకు నిరంతర సాధన తప్పనిసరి
- మొబైల్‌తో సమయం వృథా చేయొద్దు
- క్రీడాకారులతో భేటీలో ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్

రాజకీయాలు నాకు కొత్త కాదు. మా కుటుంబ నేపథ్యమూ అదే. నేను 14ఏళ్లలోనే ఈ రంగంలోకి వచ్చాను. తొలినాళ్లలో క్లిష్టంగా ఉండేవి. చాలా ఒత్తిళ్లు ఎదుర్కొన్నాను. క్రమేణా ఇలాంటి ఒత్తిళ్లు రాజకీయాల్లో సహజమని తెలుసుకున్నా. నెమ్మదిగా అలవాటుపడ్డా. అప్పటి నుంచి ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు ప్రత్యామ్నాయ మార్గాల్ని ఎంచుకున్నా. చదవడం, టీవీ చూడటం, సంగీతం వినడంలాంటివాటికి దగ్గరయ్యా. జీవితాన్ని సమతూకంగా తీసుకెళ్లడానికి ఇవి దోహదపడ్డాయి.

మాట్లాడుతున్న సీఎం స్టాలిన్

ఈ లక్షణాలుండాలి

ఆటలో గెలుపు, ఓటములు సహజం. ఓటమి వచ్చిందని నిరాశపడకూడదు. ఆ అనుభవాలు విజయానికి సోపానాలుగా మలచుకోగలిగే స్థైర్యం ప్రతి ఆటగాడిలో అవసరం. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా.. అనుకున్న లక్ష్యంపైనే పూర్తి దృష్టితో ముందుకు సాగిపోవాలి. ఇందుకోసం నిరంతరం సాధన చేయాలి. ఆటగాళ్లలో ఈ లక్షణాలు తప్పనిసరి. మొబైల్‌తో సమయం వృథా చేయొద్దు.

ధోనీ ఆట ఇప్పటికీ చూస్తా

చిన్నప్పటి నుంచి ఎంతోమంది క్రికెటర్లు నన్ను ప్రభావితం చేశారు. మొదట్లో కపిల్‌దేవ్, సునీల్ గావస్కర్, సచిన్ తెందూల్కర్, ఇప్పుడు ఎంఎస్ ధోనీ నా అభిమాన ఆటగాళ్లు. ధోనీ కెప్టెన్‌గానేకాక నాయకత్వ లక్షణాల్లో, నవ్వులో, స్టైల్‌లో ఎంతో ఆకట్టుకున్నారు. తనొక ఆదర్శ క్రీడాకారుడు. ఇతరులతో అతడ్ని పోల్చకూడదు. భావి క్రీడాకారులకు అతనో మార్గదర్శి. నాకు ఇన్నేళ్లొచ్చినా అతని ఆటను చూసేందుకు ఇష్టపడుతుంటా.

ఉన్నత శిఖరాలు చేరాలి

క్రీడాకారుల్ని అమితంగా ప్రోత్సహించాలి. అది తమిళనాడుకు చెందినవారైనా, ఇతర రాష్ట్రాలవారైనా సరే. వారు అంతర్జాతీయస్థాయిలో ఉన్నతశ్రేణులకు వెళ్లాలని ఆకాంక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల్ని ఎంతో ప్రోత్సహిస్తోంది. ప్రత్యేకించి ఉదయనిధి స్టాలిన్ క్రీడాభివృద్ధి శాఖను తీసుకున్నాక ఆటలకు ప్రాధాన్యం మరింత పెరిగింది. ఆధునిక, సంప్రదాయ ఆటల్లో సమతూకం ప్రదర్శిస్తున్నారు. క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన నిధుల్ని సమకూర్చడం, వారిని సరైనరీతిలో గౌరవించుకోవడం, విజేతలకు భారీ క్యాష్ అవార్డులివ్వడం, ఉద్యోగాలు కల్పించడం లాంటి ఎన్నో కార్యక్రమాల్ని రాష్ట్రంలో చేపడుతున్నాం.

పేజీ నెంబర్లతో పరుగులు..

ఆటలంటే చాలా ఇష్టం. ప్రత్యేకించి క్రికెట్. నేను ఆఫ్ స్పిన్ బౌలర్‌ని. చిన్నప్పుడు గల్లీ క్రికెట్ ఆడేందుకు ఎంతో ఇష్టపడేవాడ్ని. ఒక్కోసారి నాన్న కరుణానిధితోనూ ఆడేవాడ్ని. ఆయనకు బౌలింగ్ చేయడమంటే ఎంతో సరదాగా ఉండేది. పాఠశాలలో మిత్రులతో సరదాగా పుస్తకాల్లోని పేజీ నెంబర్లతో క్రికెట్ ఆడేవాళ్లం. ఒక్కో బాల్‌కు ఒక్కో పేజీ లెక్కన.. ఆ పేజీ నెంబరులోని చివరి అక్షరాన్ని పరుగులుగా లెక్కకట్టేవాళ్లం. అలా సిక్సర్, ఫోర్ కొట్టేవాళ్లం. సినీ తారలతోనూ కలిసి క్రికెట్ ఆడాను. శింబు, నెపోలియన్‌లాంటివాళ్లూ నాతో ఆడారు. ఓ మ్యాచ్‌లో బౌలర్‌గా 3 వికెట్లు తీశాను. నేను హాకీ ఆటగాడ్ని కూడా. సీరియస్‌గా తీసుకుని ఆడింది మాత్రం ఈ ఆటనే. ఎంసీసీ స్కూల్‌లో చదివేటప్పుడు తొలిసారిగా మైదానంలో హాకీ ఆడాను. హాకీ మరింత వృద్ధి చెందడం దేశానికి ఎంతో అవసరం. అంతర్జాతీయ ఆటగాళ్లు సైతం ఇక్కడికొచ్చి టోర్నీలు ఆడాలి. అప్పుడు ఈ ఆటకు మరింత గౌరవం పెరుగుతుంది.

ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పునకు ప్రత్యేక శిబిరాలు

- వారాంతపు రోజుల్లో ఏర్పాటు

చెన్నై, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పునకు వారాంతపు రోజుల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. 'ఎస్ఐఆర్' పనులు ముగిసి ఈ నెల 19న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో 97.38 లక్షల ఓటర్ల పేర్లు తొలగించిన నేపథ్యంలో అర్హులైన ఓటర్లు మళ్లీ తమ పేర్లు చేర్చుకునేందుకు ఫారం-6ని పూర్తి చేసి సమర్పించాలని ప్రకటించారు. ఆ మేరకు బుధవారం వరకు ఆరు రోజుల్లో 1.68 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలోని పేర్లకు అభ్యంతరం తెలిపేందుకు, తొలగించడానికి ఫారం-7ను ఇప్పటి వరకు 1,211 మందికి సమర్పించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ తెలిపారు. పేర్ల చేర్పునకు వారాంతపు రోజుల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లలోనూ ఈ నెల 27, 28, జనవరి 3, 4 తేదీల్లో ఈ ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

13 మంది ఐఏఎస్‌లకు పదోన్నతి

చెన్నై, న్యూస్‌టుడే: ఐఏఎస్ అధికారులు 13 మందికి పదోన్నతి లభించింది. చెన్నై మెట్రోరైలు లిమిటెడ్ ఎండీ సిద్ధిక్, ఫైనాన్స్, స్టాటిస్టిక్స్ విభాగం కమిషనర్ ఆర్.జయ, ఆరోగ్యశాఖ కార్యదర్శి సెంథిల్‌కుమార్, టిడ్కో ఛైర్మన్ సంధ్య వేణుగోపాల్ శర్మ, ఆర్థికశాఖ కార్యదర్శి ఉదయచంద్రన్, కేంద్ర ప్రభుత్వ సేవల్లో ఉన్న హితేశ్‌కుమార్ మక్వానా, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి చంద్రమోహన్ ముఖ్యకార్యదర్శి నుంచి అదనపు ప్రధానకార్యదర్శిగా పదోన్నతి పొందారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్, విపత్తు నిర్వహణ కమిషనర్ సి.జి.థామస్ వైద్యన్, మానవ వనరుల నిర్వహణశాఖ కార్యదర్శి సమయమూర్తి, ముఖ్యమంత్రి కార్యదర్శి ఎం.ఎస్.షణ్ముగం, ప్రభుత్వ రంగ కార్యదర్శి రీటా హరీశ్ తక్కర్, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి జయ మురళీధరన్‌లు ముఖ్యకార్యదర్శిగా పదోన్నతి పొందినట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

శ్రేణుల నిర్ణయం మేరకే కూటమి: ప్రేమలత

చెన్నై, న్యూస్‌టుడే: డీఎండీకే నిర్వాహకులు, కార్యకర్తల నిర్ణయం మేరకే ఎన్నికల కూటమి ఏర్పాటు చేస్తామని ప్రధాన కార్యదర్శి ప్రేమలత తెలిపారు. కోయంబేడులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. డీఎండీకేకు 6 సీట్లు కేటాయించాలని అన్నాడీఎంకే, భాజపా చర్చల్లో మాట్లాడినట్లు వస్తున్న వార్తలను తోసిపుచ్చారు. అధికారికంగా తెలిసిన తర్వాతే స్పందిస్తానన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన విషయాన్ని ఆధారంగా చేసుకుని ముఖ్యమైన వార్తగా ప్రసారం చేశారంటూ మాధ్యమాల తీరును ఖండించారు. విజయకాంత్ రెండో వర్ధంతి ఆహ్వానపత్రికను అన్నాడీఎంకే ప్రధానకార్యదర్శి ఎడప్పాడి పళనిసామికి అందించనున్నట్లు, ముఖ్యమంత్రి సమయం కేటాయిస్తే ఆయనకూ ఆహ్వానం పలకనున్నట్లు పేర్కొన్నారు. భాజపా, టీవీకే, ఎన్టీకే తదితర అన్ని పార్టీలకూ ఆహ్వానపత్రిక అందిస్తామని తెలిపారు. ● **చెన్నై:** కోయంబేడులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో గురువారం ప్రధానకార్యదర్శి ప్రేమలత క్రిస్మస్ కేక్ కోసి పిల్లలకు అందించారు. మహిళా విభాగం నిర్వాహకులకు చీరలు పంపిణీ చేశారు. పార్టీ కోశాధికారి ఎల్.కె.సుదీశ్, కార్యదర్శి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

బాలుడికి కేక్ తినిపిస్తున్న ప్రేమలత

అల్లరిమూకలను అణచివేయడం అందరి బాధ్యత: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: దేశ ప్రజలను విభజించాలని భావించే అల్లరిమూకలను ఉక్కుపాదంతో అణచివేయడం అందరి బాధ్యత, కర్తవ్యమని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... ప్రధాని క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేటప్పుడే మెజారిటీలుగా చెప్పుకొనే అల్లరిమూకలు దాడులకు పాల్పడటం దేశ ప్రజలకు తప్పుడు సందేశాన్ని ఇస్తుందన్నారు. మణిపూర్ అల్లర్ల తర్వాత ప్రస్తుతం జబల్పూర్, రాయ్‌పూర్, ఇతర ప్రాంతాల్లోని మైనారిటీలపైన దాడులు జరగడం సామరస్యతను కాంక్షించే దేశ ప్రజలు అంగీకరించరని తెలిపారు. కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీలపై విద్వేష వ్యాఖ్యలు 74శాతం పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఇది భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రజలను విభజించి చలి కాచుకోవాలని భావించే అల్లరిమూకలను ఉక్కుపాదాలతో అణచివేయాల్సిన బాధ్యత, కర్తవ్యం అందరికీ ఉందన్నారు.

మైనారిటీలపై దాడులను మోదీ ఖండించాలి

చెన్నై: క్రిస్మస్ సంబరాలు చేసుకుంటున్న మైనారిటీలపై జరిగిన దాడులను ప్రధాని మోదీ ఖండించాలని టీవీకే ప్రచార ప్రధానకార్యదర్శి అరుణ్‌రాజ్ డిమాండ్ చేశారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో.. మతసామరస్యత కలిగిన భారతదేశంలో ప్రస్తుతం ప్రపంచ నీతి, సహజత్వానికి వ్యతిరేకంగా జరిగిన కొన్ని ఘటనలు దేశ సమైక్యత, సామరస్యతకు సవాల్ చేసేలా ఉన్నాయని తెలిపారు. దిల్లీలో శంతాక్లాజ్ టోపీ ధరించిన మహిళను ఓ ముఠా తరిమి కొట్టిందని, ఒడిశాలో క్రిస్మస్ టోపీలు విక్రయించిన నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడిని దారుణంగా కొట్టారని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో అంధ బాలికను భాజపా నేత కించపరిచారని, ఉత్తరాఖండ్‌లోని ఓ హోటల్‌లో క్రిస్మస్ వేడుకలు జరగకుండా అడ్డుకున్నారని, కేరళలోని పాలకాడులో క్రిస్మస్ శుభాకాంక్షల పాట పాడిన చిన్నారులపై ఆర్ఎస్ఎస్, భాజపాకు చెందినవారు దాడులకు పాల్పడ్డారని తెలిపారు. వాటిని టీవీకే తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

నాగూర్ హనీఫా చిరస్మరణీయులు

చెన్నై: డీఎంకే మాజీ ఎమ్మెల్సీ, దివంగత గాయకుడు నాగూర్ హనీఫా చిరస్మరణీయులని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. కలైవాణర్ ఆడిటోరియంలో జరిగిన నాగూర్ హనీఫా శతాబ్ది వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రత్యేక సంచిక ఆవిష్కరించారు. అనంతరం ప్రసంగిస్తూ... 'ఓడి వరుగిరాన్ ఉదయ సూరియన్' అనే నాగూర్ హనీఫా గళం ధ్వనించకుండా డీఎంకే కార్యక్రమాలు మొదలైంది లేదన్నారు. కల్లకుడి పోరాట సమయంలో రైలు పట్టాలపై కరుణానిధి తలపెట్టి పడుకున్న ఘటనను 'కల్లకుడి కొండ కరుణానిధి వాళ్గవే' అంటూ తన గళంతో ప్రజల మధ్యకు తీసుకెళ్లారని తెలిపారు. 1949లో డీఎంకే ప్రారంభోత్సవంలో పాడి పార్టీ కార్యకర్తగా తన జీవితాన్ని ఆయన ప్రారంభించారని పేర్కొన్నారు. ఉద్యమాల్లో పాల్గొని 10సార్లకు పైగా జైలుకెళ్లారన్నారు. ఎమ్మెల్సీగా, వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా సేవలందించిన ఆయన కలైమామణి, కలైజ్ఞర్ పురస్కారాలనూ అందుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో పలు పార్టీల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రత్యేక సంచిక ప్రతులతో ముఖ్యమంత్రి తదితరులు

రైల్వే స్టేషన్లలో మొబైల్ ఛార్జింగ్‌కు ఇక్కట్లు

- దెబ్బతిన్న బాక్సులు
- వేలాడుతున్న విద్యుత్తు తీగలు

వడపళని, న్యూస్‌టుడే: రైల్వేస్టేషన్లలో ఏర్పాటు చేసిన మొబైల్ ఛార్జింగ్ బాక్సులు పాడయ్యాయి. కొన్నిచోట్ల ఇవి పనిచేయకపోగా, మరికొన్ని స్టేషన్లలో కనిపించడం లేదు. చెన్నై బీచ్, ఫోర్ట్, ఎగ్మూరు, చేట్‌పేట్‌లాంటి స్టేషన్లలో మొబైల్ ఛార్జింగ్ బాక్సుల పరిస్థితి అధ్వానంగా ఉందని ప్రయాణికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. బాక్సులోపల స్విచ్‌లు, విద్యుత్తు తీగలు బయటకు వేలాడుతుండటంతో ప్రమాదాలు ఎదురవుతున్నాయి.

ప్రయాణికులకు పాట్లు..

రోజూవారీ ప్రయాణికులు టికెట్ బుకింగ్, నావిగేషన్, సమాచారం తెలుసుకునేందుకు మొబైల్ ఫోన్లపై ఆధారపడుతుండగా స్టేషన్లలో ఛార్జింగ్ సౌకర్యాల్లేకపోవడం సమస్యగా మారింది. దూరప్రాంతాలకు వెళ్లేవారికి, రాత్రిపూట ప్రయాణాలు చేసే వారికి ఛార్జింగ్ పాయింట్లు సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ● రైల్వే అధికారులు మాట్లాడుతూ.. చాలా స్టేషన్లలో నిర్వహణ పనులు సరిగా లేకపోవడంతో వైర్లు పాడయ్యాయని, తాత్కాలికంగా తొలగించామన్నారు. ఫిర్యాదులను రైల్వే విద్యుత్తు విభాగానికి పంపామని, అవసరమైన మరమ్మతులు వీలైనంత త్వరగా చేపడతామని పేర్కొన్నారు.



పనిచేయని ఛార్జింగ్ బాక్సు

కొన్నిచోట్ల మాత్రమే..

పలు స్టేషన్లలో స్టేషన్‌మాస్టర్ లేదా అధికారుల గదుల వద్ద ఏర్పాటు చేసినవి మాత్రమే పని చేస్తున్నాయని పలువురు ప్రయాణికులు గుర్తించారు. పార్క్, సైదాపేట, గిండి, సెయింట్ థామస్ మౌంట్ వంటి ప్రధాన స్టేషన్లలోనూ కొన్ని ఛార్జింగ్ బాక్సులు మాత్రమే పని చేస్తున్నాయి.

ప్రతి ఓటు అమూల్యమే

- టీవీకే అధ్యక్షుడు విజయ్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ప్రతి ఓటు అమూల్యమేనని టీవీకే అధ్యక్షుడు విజయ్ కార్యకర్తలకు సూచించారు. ఈ మేరకు ఆయన గురువారం ప్రకటన విడుదల చేశారు. కుట్రల ద్వారా తమను పడగొట్టాలని చూసిన వారి ప్రజావ్యతిరేక కార్యకలాపాల కారణంగా చెప్పలేని బాధ అనుభవించిన తర్వాత కాంచీపురం, పుదుచ్చేరి, ఈరోడ్‌లో మూడు బహిరంగసభలు నిర్వహించామని తెలిపారు. ఈరోడ్ సమావేశానికి లెక్కలేనన్ని షరతులు విధించి అడ్డుకోవాలనుకున్నారని ఆరోపించారు. సభకు వచ్చిన ప్రజలను చూసి ఆశ్చర్యపోయారని, వారి మెదడు స్తంభించి పోయిందన్నారు. ఓటు హక్కు ఉన్నవాళ్లందరూ జాబితాలో పేరు ఉందా అని నిర్ధారించుకోవాలని సూచించారు.

అభివృద్ధి పథంలో దూసుకెళుతున్న భారత్

ప్రసంగిస్తున్న కేంద్ర సహాయ మంత్రి మురుగన్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: భారత్ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని, త్వరలో అగ్రస్థానం కైవసం చేసుకుంటుందని కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్ అన్నారు. కోయంబత్తూరులో జరిగిన క్రీడా మహోత్సవం-2025 ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు ఒలింపిక్స్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాబోయే సంవత్సరాల్లో మరిన్ని భారీస్థాయి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఉంటుందని తెలిపారు.

ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం: అన్నామలై

టీనగర్, న్యూస్‌టుడే: కడలూరు జిల్లా దిట్టకుడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై భాజపా తమిళనాడు మాజీ అధ్యక్షుడు అన్నామలై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవడంపై సంతాపం ప్రకటించారు. ఈ ఘోరానికి డీఎంకే ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వ బస్సులు ప్రమాదాలకు గురవడం పరిపాటిగా మారిందన్నారు. బస్సుల నిర్వహణ లోపం, డ్రైవర్ల పని గంటల ఒత్తిడి, భద్రతా నియమాలను తుంగలో తొక్కడమే కారణమన్నారు. ప్రభుత్వ బస్సుల నిర్వహణకు కేటాయిస్తున్న నిధులు ఎక్కడికి వెళ్తున్నాయని ప్రశ్నించారు.

రాష్ట్రానికి 9న అమిత్‌షా రాక

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: రాష్ట్ర భాజపా అధ్యక్షుడు నయినార్ నాగేందర్ చేపట్టిన 'తమిళగం తలై నిమిర తమిళనిన్ పయణం' యాత్ర జనవరి 9న పుదుకోట్టైలో ముగియనుంది. ఇందులో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఎన్డీయే కూటమిలో మరికొన్ని పార్టీలను చేర్చే విషయాన్ని కూడా చర్చించనున్నట్లు తెలిసింది.

ట్రాన్స్‌జెండర్లకు శిక్షణ

చెన్నై, న్యూస్‌టుడే: ఆసియా అభివృద్ధి బ్యాంకు మద్దతుతో అమలు చేస్తున్న సమీకృత పట్టణ వరద నిర్వహణ ప్రాజెక్టులో భాగంగా ట్రాన్స్‌జెండర్లకు విపత్తు ముప్పు తగ్గింపు శిక్షణను రిప్పన్ బిల్డింగ్ ప్రాంగణంలో నిర్వహించారు. జీసీసీ వాననీటి కాలువ సూపెరింటెండెంట్ ఇంజినీరు మురుగన్ ప్రారంభించారు. విపత్తు సమయాల్లో తమను కాపాడుకోవడంతో పాటు సమాజానికి సహాయపడే బాధ్యతాయుతమైన భాగస్వాములుగా ట్రాన్స్‌జెండర్లను తీర్చిదిద్దే ఉద్దేశంతో శిక్షణ అందించారు.

టీవీకేలో చేరనున్న అన్నాడీఎంకే ప్రముఖులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: అన్నాడీంకేలోని కొందరు ప్రముఖులు త్వరలో టీవీకేలో చేరతారని ఆ పార్టీ నిర్వాహక కమిటీ ప్రధాన సమన్వయకర్త సెంగోట్టైయన్ అభిప్రాయపడ్డారు. వీరవనిత వేలు నాచ్చియార్ స్మారక దినోత్సవం గురువారం ఈరోడ్ జిల్లా గోపి కరట్టూర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. వేలునాచ్చియార్ చిత్రపటానికి మాలవేసి అంజలి ఘటించారు. సెంగోట్టైయన్ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వేలునాచ్చియార్ ఆంగ్లేయులను ఎదిరించిన తీరును వివరించారు.

వేలునాచ్చియార్ చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న సెంగోట్టైయన్, నిర్వాహకులు

దినకరన్, ఓపీఎస్‌లతో మాట్లాడుతున్నది నిజమే

ట్రిప్లికేన్: ఓపీఎస్, టీటీవీ దినకరన్‌లతో మాట్లాడుతున్నది నిజమేనని, వారు ఎప్పుడు నిర్ణయాలు తీసుకుంటారో తెలియదని టీవీకే ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రధాన సమన్వయకర్త సెంగోట్టైయన్ తెలిపారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒ.పన్నీర్‌సెల్వం తన మద్దతుదారులతో జరిగిన సంప్రదింపుల సందర్భంగా ఎక్కువ మంది టీవీకేతో పొత్తుకు మొగ్గు చూపినట్లు తెలిసిందన్నారు.

సుపరిపాలనే కూటమి లక్ష్యం

మాట్లాడుతున్న నయినార్ నాగేంద్రన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: సంక్రాంతి తర్వాత బలమైన కూటమి ఏర్పడుతుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ పేర్కొన్నారు. కృష్ణగిరి జిల్లాలో 'తమిళగం తలై నిమిర తమిళనిన్ పయణం' పేరిట బుధవారం రాత్రి కృష్ణగిరిలో ప్రచారసభ నిర్వహించారు. సెంగోట్టైయన్ మాట్లాడుతూ.. గంజాయి వ్యసనం నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు డీఎంకే ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన ఏర్పాటు చేయడమే ఎన్డీయే కూటమి లక్ష్యమన్నారు.

టీవీకే భవిష్యత్తు ప్రశ్నార్థకం

- దివ్యా సత్యరాజ్

చెన్నై, న్యూస్‌టుడే: టీవీకే భవిష్యత్తు ప్రశ్నార్థకమని నటుడు సత్యరాజ్ కుమార్తె, డీఎంకే ఐటీ విభాగం ఉపకార్యదర్శి దివ్యా సత్యరాజ్ తెలిపారు. ఆమె తన ప్రకటనలో.. తమిళ మహిళలు గురించి రాజకీయ వేదికలపై గొప్పగా మాట్లాడుతూ సినిమాల్లో మాత్రం తమిళ నాయికలను విజయ్ నిరాకరిస్తున్నారని తెలిపారు. పార్టీలోని పది మంది కార్యకర్తలు కూడా ఆయనకు తెలియదని, ఆ పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకమేనన్నారు. ఆ పార్టీ వ్యక్తులు ఇతర పార్టీల్లోని మహిళలను చంపేస్తామని, ముఖంపై యాసిడ్ పోస్తానని బెదిరిస్తున్నారని, దీనిని విజయ్ ఖండించి అదుపు చేయాలని పేర్కొన్నారు.

స్టాన్లీ ఆస్పత్రి ప్రాంగణంలో గంజాయి మొక్క

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నై వన్నారపేట్టైలోని స్టాన్లీ ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో గంజాయి మొక్క పెరగడం కలకలం సృష్టించింది. ఆస్పత్రికి నిత్యం వేలసంఖ్యలో రోగులు వస్తుంటారు. ప్రాంగణంలో చెట్లు, మొక్కలు ఉన్నాయి. అక్కడ గంజాయి వాసన వస్తున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులకు ఫిర్యాదు అందింది. అక్కడ సోదా చేయగా మూడడుగుల ఎత్తులో గంజాయి మొక్క పెరిగినట్లు గుర్తించారు. సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వేరుతో సహా తొలగించారు. అక్కడ ఎలా పెరిగిందనే విషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పీఎంకేలో ముదిరిన నాయకత్వ పోరు

సేలం సమావేశంపై అన్బుమణి వర్గం అభ్యంతరం

టీనగర్, న్యూస్‌టుడే: పాట్టాళి మక్కల్ కట్చి(పీఎంకే)లో నాయకత్వ పోరు ముదురుతోంది. ఈనెల 29న సేలంలో నిర్వహించతలపెట్టిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ, సర్వసభ్య సమావేశం ఇప్పుడు వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. సమావేశానికి పీఎంకే పేరుతో అనుమతివ్వకూడదని కోరుతూ అన్బుమణి వర్గం సేలం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. అందులో పలు కీలక విషయాలు ప్రస్తావించారు. న్యాయస్థానాల తీర్పు ప్రకారం అన్బుమణి రామదాస్ మాత్రమే పీఎంకే అధికారిక అధ్యక్షుడని పేర్కొన్నారు. పార్టీ నిబంధనల ప్రకారం సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసే లేదా దానికి అధ్యక్షత వహించే అధికారం కేవలం అన్బుమణికి మాత్రమే ఉందని, ఇతరులు పీఎంకే పేరుతో సమావేశం నిర్వహించడం చట్టవిరుద్ధమని వారు పేర్కొన్నారు. డిసెంబరు 29న సేలంలో జరిగే సమావేశానికి పీఎంకే పేరును ఉపయోగించకుండా అడ్డుకోవాలని పోలీసులను కోరారు. మరోవైపు పార్టీ వ్యవస్థాపకుడు రామదాస్ వర్గంలోని జీకే మణి తదితరులు ఈ సమావేశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల వ్యూహరచన, పార్టీ బలోపేతంపై చర్చించేందుకే ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. అన్బుమణి పదవీకాలం ముగిసిందని, రామదాస్ సూచనల మేరకే పార్టీ నడుస్తుందని వాదిస్తున్నారు.

సేలం పోలీసు కమిషనరేట్ వద్ద అన్బుమణి వర్గీయులు

ఎన్నికల కూటమి 29న వెల్లడిస్తాం: జీకే మణి

టీనగర్, న్యూస్‌టుడే: సేలంలో 29న జరుగనున్న పార్టీ రాష్ట్ర కార్యవర్గ, సర్వసభ్య సమావేశంలో పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్ పొత్తులపై నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ సీనియర్ నేత జీకే మణి వెల్లడించారు. గురువారం సమావేశం ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కూటమిలో చేరడమా లేదా ఒంటరి పోటీయా అన్న సందిగ్ధతకు సమావేశంలో ముగింపు పలకాలని రామదాస్ భావిస్తున్నట్లు తెలిపారు. వ్యవస్థాపక నాయకత్వాన్ని ధిక్కరించి చేసే ఏ ప్రకటనకైనా విలువ ఉండదని ఆయన పరోక్షంగా అన్బుమణి వర్గాన్ని ఉద్దేశించి పేర్కొన్నారు.

బర్డ్ ఫ్లూ వ్యాప్తి

సరిహద్దు జిల్లాల్లో నిఘా

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కేరళలోని పలు జిల్లాల్లో బర్డ్ ఫ్లూ వ్యాప్తిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. బర్డ్ ఫ్లూ రాకుండా అడ్డుకునేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా కేరళ సమీపాన ఉన్న జిల్లాల్లో నిఘా పెట్టింది. తెన్‌కాశి సమీపంలో పశుసంవర్ధకశాఖ అధికారులు వాహనాలను సోదాలు చేసి పంపిస్తున్నారు. కోవై, నీలగిరి, తేని, కన్నియాకుమరి జిల్లా సరిహద్దులలో ప్రవేశించే వాహనాల్లో కోళ్లకు సంబంధించిన వస్తువులు తెస్తున్నారా, లేదోనని తనిఖీలు జరుపుతున్నారు. క్రిమినాశిని మందు పిచికారీ చేసిన తర్వాత వాహనాలను అనుమతిస్తున్నారు.

వాహనంపై క్రిమినాశిని మందు పిచికారీ చేస్తున్న దృశ్యం

(c) eenadu

విజయ్‌కు ఎదురుదెబ్బ ఖాయం: కరుణాస్

పేదలకు సాయం అందజేస్తున్న కరుణాస్

పొన్నేరి, న్యూస్‌టుడే: జనన్ని మూసి మరిసి పోయే టీవీకే అధ్యక్షుడు విజయ్ రానున్న శాసన సభ ఎన్నికల్లో ఎదురు దెబ్బ తినడం ఖాయమని ప్రముఖ హాస్య నటుడు, ముక్కులత్తోర్ పులిప్పడై కట్చి రాష్ట్ర అధ్యక్షుడు కరుణాస్ పేర్కొన్నారు. తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపంలోని ఇబ్రూరులో డీఎంకే బహిరంగ సభ బుధవారం రాత్రి నిర్వహించారు. ఎమ్మెల్యే సుదర్శనం అధ్యక్షతన కరుణాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో డీఎంకే కూటమి ఘన విజయం సాధించి స్టాలిన్ రెండోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పేదలకు సాయం అందజేశారు.

బిహార్ ఎత్తులు తమిళనాట ఫలించవు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా వేసిన ఎత్తులు తమిళనాట సాధ్యంకావని ఎస్‌డీపీఐ రాష్ట్ర అధ్యక్షుడు నెల్లై ముబారక్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'ఎస్‌ఐఆర్'తో తమిళనాట 97 లక్షల మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించడం దారుణమన్నారు. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వ చేతిలో కీలుబొమ్మగా మారిందనడానికి ఇది నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడానికి ముఖ్యమంత్రి స్టాలిన్ తక్షణమే చర్యలు చేపట్టాలని, లేకుంటే శాసనసభ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తిరుప్పరంకుండ్రం వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు స్వాగతనీయమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని భాజపా చేస్తున్న ప్రయత్నాలు ఫలించవన్నారు.

ఐలాండ్ గ్రౌండ్స్‌లో తాత్కాలిక బస్ టెర్మినస్

- ఎంటీసీ తరఫున పనులు
- ఏడాది చివరికల్లా పూర్తి

ఐలాండ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న పనులు

- న్యూస్‌టుడే, వడపళని

చెన్నై నగరంలో తిరిగే ఎంటీసీ బస్సులకు తాత్కాలిక బస్ టెర్మినస్ ఐలాండ్ గ్రౌండ్స్‌లో నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ ఏడాది చివరిలోగా పూర్తవుతాయని చెన్నై మహానగర కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఎంటీసీ బస్సులు బ్రాడ్వే టెర్మినస్‌లో ఆగుతున్నాయి. ఈ టెర్మినస్‌ను రూ.870 కోట్లతో మల్టీ మోడల్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌గా అభివృద్ధి చేయడానికి చెన్నై మహానగర అభివృద్ధి ప్రాధికార సంస్థ(సీఎండీఏ) ప్రణాళికలు రూపొందించింది. ఈ క్రమంలోనే బ్రాడ్వే టెర్మినస్‌ను తాత్కాలికంగా ఐలాండ్ గ్రౌండ్స్‌కు మార్చేందుకు పనులు జరుగుతున్నాయి.

30 బస్ బేలు

కొన్ని నెలల క్రితం రాయపురంలో తాత్కాలిక టెర్మినస్ పనులు పూర్తయ్యాయి. వచ్చే ఏడాది ప్రారంభంలో రెండు టెర్మినస్‌ల నుంచి సేవలు మొదలు కానున్నాయి. ఈ ఏడాది చివరికల్లా ఐలాండ్ గ్రౌండ్స్‌లో కూడా పనులు పూర్తవుతాయని కార్పొరేషన్ కమిషనర్ జె.కుమరగురుబరన్ పేర్కొన్నారు. రాయపురంలో ఉన్న మాదిరిగానే ఇక్కడ సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. 1.15 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐలాండ్ గ్రౌండ్స్‌లో తాత్కాలిక టెర్మినస్ రానుందని, 30 బస్ బేలు, పురుషులు, మహిళలు, దివ్యాంగులు, పిల్లలకు ప్రత్యేక మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. 60 మంది కూర్చునేందుకు వీలుగా సీట్లు, రెండు ఏటీఎంలు, నాలుగు నీటి ట్యాంకులు ఉన్నాయని, ఒక్కో ట్యాంకు 2,000 లీటర్ల సామర్థ్యంతో ఉంటుందని చెప్పారు.

రాయపురంలోనూ నిర్మాణం

రాయపురంలోని కొత్త టెర్మినల్ 3.45 ఎకరాల విస్తీర్ణంలో రెండు ప్రవేశ, బయటికి వెళ్లే మార్గాలను రూ.7.5 కోట్లతో నిర్మించారు. ఇక్కడ కూడా అందరికీ వీలుగా మరుగుదొడ్లు, శిశువులకు పాలిచ్చేందుకు ప్రత్యేక గదులు, ప్రథమ చికిత్స గది, సిబ్బందికి విశ్రాంతి గది, 55 బస్సులు ఆగే విధంగా నిర్మాణం జరిగింది. ఇక్కడి నుంచి కన్నగినగర్, సెమ్మంచేరి, పెరుంబాక్కం, సైదాపేట వెస్ట్, కెల్లత్తూరు, కిలాంబాక్కం, సాలిగ్రామం, పూనమల్లి, రెడ్‌హిల్స్, తాంబరం వైపు వెళ్లే బస్సులు ప్రారంభం కోసం వేచి ఉన్నాయి. ఐలాండ్ గ్రౌండ్స్‌లో పనులు పూర్తి కాగానే బ్రాడ్వే నుంచి బయలుదేరే బస్సులు రాయపురం, ఐలాండ్ గ్రౌండ్స్ నుంచి తాత్కాలిక టెర్మినస్‌గా సేవలందిస్తాయని ఎంటీసీ మేనేజింగ్ డైరెక్టర్ టి.ప్రభు శంకర్ పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొళత్తూరు, పొన్నేరి ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలగనుంది. ఈ మేరకు విద్యుత్తుశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ● **రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే:** తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీపం పంజెట్టి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలు ప్రాంతాల్లో సరఫరా ఉండదు. పొన్నేరిలోని హరిహరన్ వీధి, ఎన్జీవో నగర్, వేలమ్మాళ్‌నగర్, బాలాజీనగర్, ఆండార్‌కుప్పం, కృష్ణాపురం, కేటీకే నగర్, ఆమూరు, వడక్కుపట్టు, అక్కరంబేడు, బాలాజీనగర్, కలోమేడు, చిన్నకావణం, పెద్దకావణం, ఉప్పళం, వెన్‌పాక్కం, తడపెరుంబాక్కం, సింగిలిమేడు, పళ్లిపాళం, ఉత్తండికండిగై, ఇలవంబేడు, మేట్టుపాళ్యం, అనుపంపట్టు, మారిచ్చంబేడు, సానార్‌పాళ్యం, కావల్‌పట్టి, పంజట్టి, అత్తిపట్టు, తచ్చూరు, పేరవళ్లూరు, కీకోమేని, చిన్నంపట్టి, తచ్చూరు తదితర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వ సాయం వెల్లడి

చెన్నై, న్యూస్‌టుడే: కడలూరు జిల్లా ఎళుత్తూర్‌లోని తిరుచ్చి-చెన్నై జాతీయ రహదారిలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది మరణించడంపై ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారికి మెరుగైన చికిత్సలు అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.3లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నవారికి రూ.లక్ష చొప్పున సీఎం పబ్లిక్ రిలీఫ్ ఫండ్ నుంచి అందించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా ఆరోగ్య మిషన్ సమావేశం

ఆస్పత్రికి వైద్య ఉపకరణాలు అందజేస్తున్న మేయర్ ప్రియ

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలకసంస్థ ప్రజారోగ్యం, వైద్య సేవల విభాగం తరఫున జిల్లా ఆరోగ్య మిషన్ సమావేశం మేయర్ ప్రియ అధ్యక్షతన తండయార్‌పేట్టలోని కమ్యూనికబుల్ డిసీజెస్ ఆస్పత్రి ప్రాంగణంలో గురువారం జరిగింది. గర్భిణులు, హృద్రోగుల కోసం 19 ఆస్పత్రులకు రూ.89.73 లక్షల విలువైన వైద్య ఉపకరణాలను మేయర్ అందజేశారు. అక్కడి ప్రాంగణంలో రూ.5.25 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నర్సుల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. వెంట ఎమ్మెల్యే ఎబినేజర్, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

జనవరి 15లోగా హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోవాలి

మాట్లాడుతున్న మౌలానా షంషుద్దీన్ ఖాసిమి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది పవిత్ర హజ్‌యాత్రకు వెళ్లేవారు జనవరి 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తమిళనాడు హజ్ కమిటీ సభ్యుడు మౌలానా షంషుద్దీన్ ఖాసిమీ తెలిపారు. ఆయన చెన్నై చేపాక్కంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారతదేశం నుంచి ఏటా 1.75 లక్షల మంది హజ్ యాత్రకు వెళ్తారని గుర్తు చేశారు. వీరిలో 1.23 లక్షల మంది హజ్ కమిటీల ద్వారా, 52 వేల మంది కేంద్ర ప్రభుత్వ లైసెన్సు పొందిన ప్రైవేటు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా వెళ్తారని వివరించారు. మామూలుగా ఏటా మే, జూన్ నెలల్లో యాత్రకు దరఖాస్తు చేసుకుంటారని, కానీ ఈసారి వచ్చే నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.

భారీగా తగ్గిన కొబ్బరి నూనె ధరలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఉత్తరాది రాష్ట్రాలలో కురుస్తున్న మంచు కారణంగా కొబ్బరి నూనె వినియోగం చాలా వరకు తగ్గడంతో 15 కిలోల కొబ్బరి నూనె టిన్ను ధర రూ.2 వేలకు తగ్గింది. కోవై, తిరుప్పూర్ తదితర 20 జిల్లాలలో కొబ్బరి సాగు అధికంగా ఉంది. పొల్లాచ్చి, ఉడుమలైపేట్టై ప్రాంతాలలో ఉత్పత్తి అవుతున్న కొబ్బరిని ప్రాసెస్ చేసి కాంగేయం మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. అక్కడ నూనె ఉత్పత్తి చేసి పొరుగు రాష్ట్రాలకు, విదేశాలకు పంపుతున్నారు. గత రెండేళ్లుగా కేరళలో కొబ్బరి చెట్లకు తెగుళ్ల కారణంగా ఉత్పత్తి తగ్గింది. దీంతో కొబ్బరి నూనె ధర అధికమైంది. ఈ నేపథ్యంలో ఉత్తరాది రాష్ట్రాలలో మంచు ప్రభావం కారణంగా వినియోగం తగ్గడంతో నూనె ధర కూడా తగ్గినట్టు వ్యాపారులు చెబుతున్నారు.

పొన్నేరి మున్సిపల్ సమావేశం రసాభాస

అధ్యక్షురాలు పరిమళంతో వాగ్వాదం చేస్తున్న కౌన్సిలర్లు

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి మున్సిపాలిటీ కౌన్సిలర్ల సమావేశం బుధవారం సాయంత్రం జరిగింది. ఛైర్‌పర్సన్ పరిమళం అధ్యక్షత వహించారు. అన్నాడీఎంకే కౌన్సిలర్లు మాట్లాడుతూ.. భారీ వర్షాలతో దెబ్బతిన్న 30కి పైగా రోడ్లను బాగు చేయకపోవడం ఛైర్‌పర్సన్ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. పర్యవేక్షణ కరవవడంతో మున్సిపాలిటీలోని పార్కులు కళావిహీనంగా దర్శనమిస్తున్నాయని, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించక పోవడంతో పట్టణవాసులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నామని పరిమళంతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో డీఎంకే, అన్నాడీఎంకే కౌన్సిలర్ల మధ్య తీవ్రవాగ్వాదం చోటుచేసుకుంది.

చెన్నైలో దట్టమైన పొగమంచు

ఆలస్యంగా నడిచిన రైళ్లు

టీనగర్, న్యూస్‌టుడే: చెన్నై మహానగరాన్ని గురువారం దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పొగమంచు కారణంగా సబర్బన్ రైళ్ల సేవలకు ఆటంకం కలిగింది. ముఖ్యంగా చెన్నై సెంట్రల్-అరక్కోణం, చెన్నై-తిరువళ్లూర్, చెంగల్పట్టు మార్గాల్లో నడిచే రైళ్లు 15 నుంచి 30 నిమిషాలు ఆలస్యంగా నడిచాయి. దీంతో స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ పెరిగింది. జీఎస్టీ రోడ్, ఓఎమ్మార్ రోడ్, ఈసీఆర్ మార్గాల్లో వాహనదారులు లైట్లు వేసుకుని తక్కువ వేగంతో ప్రయాణించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. రానున్న రెండు మూడు రోజులు పగటిపూట ఇదేవిధంగా ఉంటుందని, ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ కేంద్రం సూచించింది.

సొంత నియోజకవర్గంలో ఆక్రమణలు తొలగించండి

స్టాలిన్‌కు భాజపా డిమాండ్

టీనగర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన సొంత నియోజకవర్గమైన చెన్నై కొళత్తూర్‌లో నీటి వనరుల ఆక్రమణల తొలగింపుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు తక్షణమే అమలు చేయాలని తమిళనాడు భాజపా ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆయన గురువారం విడుదల చేసిన ప్రకటనలో.. కొలత్తూర్‌లోని పెరవళ్లూరు పరిసరాల్లో సుమారు 350 ఎకరాల ప్రభుత్వ భూమి, వణ్ణాన్ కుళం వంటి నీటి వనరులు ఆక్రమణకు గురయ్యాయని దాఖలైన పిటిషన్‌పై మద్రాసు హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆక్రమణలను యుద్ధప్రాతిపదికన తొలగించాలని రెవెన్యూ, మున్సిపల్ శాఖలను ఆదేశించిందన్నారు. 2011 నుంచి కొళత్తూర్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న స్టాలిన్ నీటి వనరుల రక్షణపై ఇచ్చిన హామీలను 15 ఏళ్లుగా అమలు చేయలేదన్నారు. గతంలో డీఎంకే, కాంగ్రెస్ నాయకులే ఈ ప్రాంతాల్లో చెరువులు ఆక్రమించారని, వారిపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనకాడుతోందని ఆరోపించారు.



ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు చెబుతున్న అరుణ్ ● వి.జి.సంతోషం..

ముఖ్యమంత్రికి ప్రముఖుల క్రిస్మస్ శుభాకాంక్షలు

చెన్నై, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి స్టాలిన్‌ను గురువారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మైనారిటీల కమిషన్ ఛైర్మన్ అరుణ్ కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వీజీపీ గ్రూపు ఛైర్మన్ వి.జి.సంతోషం, ఎండీ వీజీపీ రవిదాస్, వీజీపీ రాజాదాస్, క్రైస్తవ నల్లెణ్ణ ఇయక్కం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఇనిగో ఇరుదయరాజ్, డీఎంకే రాజ్యసభ ఎంపీ విల్సన్, క్రైస్తవ మత పెద్దలు పాల్‌భారతి, జోసెఫ్ ఫెడరిక్, జాన్, సీనియర్ న్యాయవాదులు అరుళ్ వడివేల్, విక్టర్ తదితరులు కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

కొలీజియం ప్రతిపాదనలకు మధ్యంతర స్టే విధించాలంటూ వ్యాజ్యం

చెన్నై, న్యూస్‌టుడే: న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించి కొలీజియం ప్రతిపాదనలకు మధ్యంతర స్టే విధించాలని కోరుతూ మద్రాసు హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. న్యాయవాది ప్రేమ్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌లో.. మద్రాసు హైకోర్టు కొలీజియం ఇటీవల చేపట్టిన న్యాయమూర్తి నియామక ప్రతిపాదనలు రాజ్యాంగం విధానాలకు విరుద్ధమన్నారు. మద్రాసు హైకోర్టు మూడో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ జె.నిషాభాను(జె3) కేరళ హైకోర్టుకు బదిలీ ఉత్తర్వులు పొందినా అక్కడ బాధ్యతలు చేపట్టిన సమయంలో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగానే కొనసాగారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఆమెను కొలీజియంలో చేర్చకుండా నాలుగో సీనియర్ న్యాయమూర్తిని జె3గా కొలీజియం ఏర్పాటు చేసి న్యాయమూర్తి నియామక ప్రతిపాదనలు చేసిందన్నారు. ఇది 'ప్రధాన న్యాయమూర్తి+ ఇద్దరు న్యాయమూర్తులు' అనే రాజ్యాంగ ప్రాథమిక నిబంధనను అతిక్రమించినట్లని తెలిపారు. న్యాయమూర్తులుగా ప్రతిపాదించిన కరుణానిధి, రాజేశ్ వివేకానందన్, మనోహరన్, రమేశ్, ముత్తుకుమార్, రవికుమార్, అయ్యప్పరాజ్, దిలీప్‌కుమార్, ఎడ్విన్ ప్రభాకర్, గోవిందరాజన్, కార్తికేయన్, రజ్నీశ్ బాదియల్, అనిత ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజకీయ పార్టీలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారని, ఇది న్యాయశాఖ విశిష్టతను, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని తెలిపారు. కొలీజియం ప్రతిపాదనలపై చర్యలు చేపట్టడానికి మధ్యంతర స్టే విధించాలని, ప్రతిపాదనలను పునఃపరిశీలించాలంటూ ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్ న్యాయమూర్తులు జస్టిస్ ఎస్.ఎం.సుబ్రమణియం, జస్టిస్ ధనపాల్ సమక్షంలో శుక్రవారం విచారణకు రానుంది.

ఆదిపరాశక్తి ఊరేగింపు

ఆలయ ప్రాంగణంలో భక్తులు

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టులో మేల్‌మరువత్తూరు ఆదిపరాశక్తి భక్తులు దీక్ష చేపట్టారు. బుధవారం రాత్రి ఆదిపరాశక్తి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి పట్టణ వీధుల్లో ఊరేగించారు. స్థానిక శోళింగర్ రోడ్డులోని ఆదిపరాశక్తి భజన మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు.

అమ్మవారి చిత్రపటం

పళని ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వరుస సెలవుల నేపథ్యంలో పళని దండాయుధపాణి ఆలయానికి గురువారం భక్తులు పోటెత్తారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. స్వామివారి దర్శనానికి 4 గంటల సమయం పట్టింది. వించ్ రైలు, రోప్‌కార్ ఎక్కడానికి రెండు గంటలు పట్టింది.

సీఎం కళ్లకురిచ్చి పర్యటన 26న

27న తిరువణ్ణామలై జిల్లాలో..

చెన్నై, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి స్టాలిన్ శని, ఆదివారాలు కళ్లకురిచ్చి, తిరువణ్ణామలై జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్నారు. కళ్లకురిచ్చి జిల్లా వీరచోళపురంలో అన్ని శాఖలు ఒకేచోట కొనసాగేలా రూ.139.41 కోట్లతో నిర్మించిన 8 అంతస్తుల కలెక్టరేట్‌ను శనివారం ప్రారంభించనున్నారు. పలు అభివృద్ధి పనులను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. రూ.386.48 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేసి పలువురికి రూ.1,041.41 కోట్ల విలువైన సంక్షేమ సహాయాలు పంపిణీ చేయనున్నారు. ఆదివారం తిరువణ్ణామలై జిల్లాలోని మలపాంపాడి కలైజ్ఞర్ గ్రౌండ్‌లో జరిగే ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని రూ.631.48 కోట్ల వ్యయంతో చేపట్టిన 314 పనులను ప్రారంభించి పలువురు లబ్ధిదారులకు రూ.1,400 కోట్ల విలువైన ప్రభుత్వ సంక్షేమ సహాయాలు అందించనున్నారు.

బ్యాంకు చెక్కులతో విద్యార్థులు

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

చెన్నై, న్యూస్‌టుడే: కార్పొరేషన్ బడ్జెట్ ప్రకటన మేరకు జాతీయ, రాష్ట్ర, జోన్, జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొన్న చెన్నై పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహకాలను మేయర్ ప్రియ అందించారు. వివిధ స్థాయిల్లో పాల్గొన్న క్రీడాకారులకు బ్యాంకు చెక్కులను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు విద్యా ఉపకరణాలు..

చెన్నై: మాంటిస్సోరి శిక్షణ పొందిన చెన్నై పాఠశాల ఉపాధ్యాయులకు ధ్రువపత్రాలు, మాంటిస్సోరి విద్యా ఉపకరణాలను మేయర్ ప్రియ అందించారు. జీసీసీలోని 19 చెన్నై నర్సరీ పాఠశాలల్లోని 37 తరగతుల్లో పనిచేసే 37 మంది తాత్కాలిక మాంటిస్సోరి ఉపాధ్యాయులకు శ్రీరామచరణ్ ఫౌండేషన్ తరఫున శిక్షణ అందించారు. ఎస్వీ ఫౌండేషన్ తరఫున రూ.60లక్షల విలువైన మాంటిస్సోరి విద్యా ఉపకరణాలు, కాగ్నిజంట్ ఫౌండేషన్ తరఫున శిక్షణ ఆర్థిక సాయాన్ని మేయర్ ప్రియ అందించారు.

అన్నాడీఎంకే నుంచి ఇదివరకు వైదొలిగిన ఇంజినీర్ చంద్రశేఖర్ ఆదివారం మాజీ మంత్రి ఎస్పీ వేలుమణి సమక్షంలో గురువారం తిరిగి అన్నాడీఎంకేలో చేరారు.

- కోయంబత్తూరు, న్యూస్‌టుడే

చర్చిలపై దాడులు సరికాదు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: దేశంలో క్రైస్తవ మందిరాలపై దాడులకు పాల్పడిన దుండగులను రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదంతో అణచివేయాలని ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో డిమాండ్ చేశారు. ఆయన గురువారం విడుదల చేసిన ప్రకటనలో.. దేశంలోని రాయ్‌పూర్, జబల్‌పూర్, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో ఉన్న చర్చిలపై, క్రైస్తవులపై దాడులకు పాల్పడటం అమానుషమని తెలిపారు. మతోన్మాదులను సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదంతో అణచివేయాలని కోరారు.

గ్రామస్థుల ఆందోళన

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం వళ్లియూరులో పురాతన సెల్వ వినాయక ఆలయం ఉంది. ఈ క్షేత్రంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 8న కుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఇందుకోసం గ్రామస్థులు యాగశాల ఏర్పాటు పనులు ప్రారంభించారు. ఈ స్థలంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించనున్నారు. కావున యాగశాల ఏర్పాటుకు తహసీల్దారు అనుమతివ్వలేదు. ఇందుకు నిరసనగా గ్రామ ప్రజలు పంచాయతీ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళనకు దిగారు.

ఆందోళనలో పాల్గొన్న గ్రామ ప్రజలు

'తిట్టకుడి ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం'

గిండి, న్యూస్‌టుడే: తిట్టకుడి ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని పీఎంకే నేత అన్బుమణి తెలిపారు. ఆయన గురువారం విడుదల చేసిన ప్రకటనలో.. ప్రమాదానికి పూర్తి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని, బస్సుల నిర్వహణ సరిగాలేని కారణంగానే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

పళ్లిపట్టు: మిఠాయిలు పంచిపెడుతున్న డాక్టర్ కిరణ్ ● టీనగర్: పేద మహిళలకు గ్యాస్ స్టౌలు అందజేస్తున్న దృశ్యం

వాజ్‌పేయీకి ఘన నివాళి

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టులో దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ 101వ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి భాజపా పళ్లిపట్టు పట్టణ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ అధ్యక్షత వహించారు. అతిథిగా జిల్లా వైద్య విభాగ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ పాల్గొని మిఠాయిలు పంచిపెట్టారు. భాజపా ప్రముఖులు కుష్‌చంద్ మెహతా తదితరులు పాల్గొన్నారు. **టీనగర్:** భాజపా సేలం జిల్లా విభాగం తరఫున గురువారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద నిరుపేద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్టౌలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు శశికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

అంబేడ్కర్, పెరియార్ విగ్రహాలను మళ్లీ ప్రతిష్ఠించాలి

గిండి, న్యూస్‌టుడే: రహదారుల విస్తరణ కోసం తొలగించిన పెరియార్, అంబేడ్కర్ విగ్రహాలను వెంటనే ప్రతిష్ఠించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన గురువారం విడుదల చేసిన ప్రకటనలో.. కాలానుగుణంగా అవసరాలకు తగ్గట్టు రహదారులను విస్తరించడం అవసరమేనని, అయితే వడలూరులో సంఘ సంస్కర్తలైన అంబేడ్కర్, పెరియార్ వంటివారి విగ్రహాలను వేరే చోటుకు మార్చడం బాధాకరమన్నారు. వారి సిద్ధాంతాలను పాటిస్తూ వారి విగ్రహాలను పట్టించుకోకపోవడం సరికాదన్నారు. వెంటనే వారి విగ్రహాలను ప్రతిష్ఠించాలని కోరారు.

పలు రైళ్లకు శ్రీరంగంలో తాత్కాలిక హాల్ట్

వడపళని, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం పలు రైళ్లు తాత్కాలికంగా శ్రీరంగం స్టేషనులో ఆగుతాయని దక్షిణ రైల్వే బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ● **12633** చెన్నై ఎగ్మూరు-కన్నియాకుమరి 29 నుంచి 31వ తేదీ వరకు, **12634** కన్నియాకుమరి-ఎగ్మూరు 28 నుంచి 30, **16102** కొల్లం-తాంబరం 28 నుంచి 30, **16101** తాంబరం-కొల్లం 29 నుంచి 31, **12693** ఎగ్మూరు-ట్యుటికోరిన్ 28 నుంచి 30, **12694** ట్యుటికోరిన్-ఎగ్మూరు 28 నుంచి 30, **12637** ఎగ్మూరు-మదురై 28 నుంచి 30, **12638** మదురై-ఎగ్మూరు 28 నుంచి 30 వరకు రెండు నిమిషాల పాటు శ్రీరంగం స్టేషనులో ఆగుతాయి.

ఈపీఎస్‌ను మళ్లీ సీఎంను చేయడమే లక్ష్యం

ఆటో డ్రైవర్ల సంఘం సమావేశంలో తీర్మానం

టీనగర్, న్యూస్‌టుడే: ప్రస్తుత డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించి, రాబోయే ఎన్నికల్లో అన్నాడీఎంకేను గెలిపించాలని ఎడప్పాడి పళనిస్వామిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ఆటో డ్రైవర్లు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తీర్మానించారు. సేలం అన్నాడీఎంకే కార్యాలయంలో అన్నా తొళిల్ సంఘం ఆటో డ్రైవర్ల విభాగం 25వ వార్షిక సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. డ్రైవర్ల సంక్షేమం, రాజకీయ వ్యూహాలపై కీలక తీర్మానాలు చేశారు. ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుందరపాండ్యన్ తదితరులు పాల్గొన్నారు.

కోతికి ముద్దు పెడుతున్నట్లుగా తలపించే ఈ అపురూప దృశ్యం చెన్నై చేపాక్ క్రికెట్ స్టేడియం పక్కనే కనిపించింది. ఈ వృద్ధురాలు తాను పెంచుకుంటున్న కోతికి చిట్టి కోతి పుట్టడంతో అపురూపంగా చూసుకుంటోంది. అరటిపండు తినేందుకు ఆ పసికోతి ఇబ్బంది పడుతున్న తరుణంలో తన నోటి నుంచి ఇలా అందించి కడుపు నింపింది. తినడం అలవాటుపడేదాకా ఇలాగే చేస్తుంటానని ఆమె చెప్పింది. **ఈనాడు-చెన్నై**

కడలూర్ రోడ్డు ప్రమాద ఘటనలో బస్సు డ్రైవర్ అరెస్టు

క్షతగాత్రులకు మంత్రుల పరామర్శ

క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న మంత్రులు శివశంకర్, గణేశన్ ● అరెస్టైన డ్రైవర్ అలీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కడలూర్ రోడ్డు ప్రమాద ఘటనకు సంబంధించి బస్సు డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తిట్టకుడి సమీపంలోని ఎలుత్తూర్ వద్ద తిరుచ్చి-చెన్నై జాతీయ రహదారిలో తిరుచ్చి నుంచి చెన్నై వెళ్తున్న ప్రభుత్వ బస్సు ముందు టైరు పేలడంతో డివైడర్‌ను ఢీకొని అటువైపు మార్గంలోకి వెళ్లి ఎదురుగా వస్తున్న రెండు కార్లను ఢీకొట్టింది. రెండుకార్లలో ఉన్న ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన నలుగురు పెరంబలూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి కారణమైన ప్రభుత్వ బస్సు డ్రైవర్ తాహా అలీని పోలీసులు అరెస్టు చేశారు. మృతుల్లో తిరుచ్చి జిల్లా కాట్టూర్‌కు చెందిన ముహ్మద్ ఫరూక్, అబ్దుల్, గురుజిత్ ఫాతిమా, రియానా, పరితా, కారు డ్రైవర్ దురైరాజ్, కరూర్‌కు చెందిన రాజరత్నం, రాజేశ్వరి, జయకుమార్ ఉన్నారు. పెరంబలూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం మృతదేహాలకు పోస్ట్‌మార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు. ఆస్పత్రి వద్దకు చేరుకున్న మంత్రులు శివశంకర్, గణేశన్ మృతులకు నివాళులర్పించి, వారి కుటుంబీకులను పరామర్శించారు. క్షతగాత్రులతో మాట్లాడారు.

పొరునై మ్యూజియంలో సందర్శకుల సందడి

టీనగర్, న్యూస్‌టుడే: తమిళనాడు సంస్కృతి, నాగరికతకు నిలువుటద్దంగా నిలిచే తిరునెల్వేలి జిల్లాలోని పొరునై పురావస్తు మ్యూజియం ప్రారంభమైన రెండో రోజే సందర్శకుల సంఖ్య రికార్డు స్థాయికి చేరింది. బుధవారం ఒక్కరోజు 3,300 మంది సందర్శించారు. గురువారం కూడా భారీ సంఖ్యలో చేరుకున్నారని అధికారులు తెలిపారు. తిరునెల్వేలి రెడ్డియార్‌పట్టి సమీపంలో రూ.67 కోట్లతో నిర్మించిన అత్యాధునిక మ్యూజియాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ ఇటీవల ప్రారంభించిన విషయం తెలిసిందే. తవ్వకాల్లో లభించిన అరుదైన వస్తువులను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు.

ప్రజాస్వామ్యం ఉందా?: సీమాన్

టీనగర్, న్యూస్‌టుడే: ఓటుహక్కును కాపాడుకోవడానికి పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందని, అసలు ఇది ప్రజాస్వామ్య దేశమేనా అనే అనుమానం కలుగుతోందని నామ్ తమిళర్ కట్చి(ఎన్టీకే) సమన్వయకర్త సీమాన్ మండిపడ్డారు. వేలు నాచ్చియార్ వర్ధంతి సందర్భంగా గురువారం శివగంగైలో నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 'సర్' ప్రక్రియ పొలంలో కలుపు తీయడానికి బదులు మొత్తం పొలాన్నే దున్నేసినట్లు ఉందని ఎద్దేవా చేశారు. తమిళనాడులో సుమారు కోటి మంది ఓటర్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. శివగంగై నియోజకవర్గ ఎన్టీకే అభ్యర్థి పేరునే మరణించిన వారి జాబితాలో చేర్చి తొలగించారంటే ఈ ప్రక్రియ ఎంత అస్తవ్యస్తంగా ఉందో అర్థమవుతోందన్నారు. తిరుప్పరంకుండ్రంపై ఇన్నాళ్లు లేని భక్తి రాజకీయ పార్టీలకు ఇప్పుడు ఎన్నికల కోసం వచ్చిందని, మత సామరస్యంతో ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఫిబ్రవరి 21న జరగనున్న మహాసభలో అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన పార్టీ అభ్యర్థుల పూర్తి జాబితా ప్రకటిస్తామన్నారు.

(c) eenadu

పరాశక్తి ముందుగానే విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్, శ్రీలీల జంటగా నటించిన 'పరాశక్తి' జనవరి 14న పొంగల్ సందర్భంగా విడుదలకు సిద్ధమైన విషయం తెలిసిందే. డాన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రంలో అధర్వ మురళి, రవి మోహన్, ఫహద్ జోసెఫ్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. ఇది శివకార్తికేయన్‌కు 25వ చిత్రం కావడం, జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందించడం వంటి కారణాలతో చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో చిత్రాన్ని ముందుగానే విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఆ మేరకు జనవరి 10న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. జనవరి 9న విజయ్ నటించిన 'జననాయగన్' విడుదల కానుండటం గమనార్హం. సంగంకుల్లోని వళ్ళువర్‌కోట్టంలో ఏర్పాటు చేసిన 'వరల్డ్ ఆఫ్ పరాశక్తి' ప్రదర్శనను రెండోసారిగా మూడు రోజులకు పొడిగించారు. ఆ మేరకు 28వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగనుంది.

భయానక దృశ్యాలతో ఇమ్మోర్టల్ టీజర్

చెన్నై: మారియప్పన్ చిన్నా దర్శకత్వంలో జీవీ ప్రకాశ్‌కుమార్, కయాదు లోహర్ జంటగా నటిస్తున్న చిత్రం 'ఇమ్మోర్టల్'. సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రానికి శ్యామ్ సి.ఎస్. సంగీతం అందిస్తున్నారు. అరుణ్‌కుమార్ ధనశేఖరన్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్రం టీజర్‌ను చిత్రబృందం బుధవారం సాయంత్రం విడుదల చేసింది. ఇందులో భయానక, రొమాంటిక్ సన్నివేశాలు చోటు చేసుకుని చిత్రంపై అంచనాలను పెంచుతోంది.

టీజర్‌లోని ఓ సన్నివేశ దృశ్యం

ధనుష్ చిత్రానికి శ్యామ్ సి.ఎస్ సంగీతం

చెన్నై: విజయ్ నటించిన 'జననాయగన్' చిత్రం తర్వాత హెచ్.వినోద్ నటుడు ధనుష్‌తో చిత్రాన్ని రూపొందించనున్నారు. సెవన్ స్క్రీన్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చిత్రానికి శ్యామ్ సి.ఎస్ సంగీతం అందించనున్నట్లు వార్తలు వినిపించగా దానిని ఆయన ధ్రువీకరించారు.

హీరో కన్నా కథకే ప్రాధాన్యత: దర్శకుడు హారూన్

చెన్నై: మణి తెలంగాటి దర్శకత్వంలో మహేంద్రన్, శ్రద్ధ దాస్, సౌజాలి అవన్యా హీరోహీరోయిన్లుగా నటించిన 'భీమ్' చిత్రం ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం చెన్నై నగరంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న దర్శకుడు కేబిల్ శంకర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది తమిళ సినిమా రంగానికి లాభసాటిగానే ఉందన్నారు. చిన్న బడ్జెట్ సినిమాలు బాగుంటున్నాయని, అవి కూడా ఎక్కువగా విడుదల కావాలని ఆకాంక్షించారు. తెలుగులో పౌరాణిక చిత్రాలను అద్భుతంగా తెరకెక్కిస్తున్నారని ప్రశంసించారు. ఈ చిత్రం మహేంద్రన్‌కు కీలకం కానుందన్నారు. దర్శకుడు హారూన్ మాట్లాడుతూ... తెలుగులోలాగే పలు కథలు ఉన్న తమిళాన్ని వెతుక్కుంటూ నిర్మాత వచ్చారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో హీరో కన్నా కథకు ప్రాధాన్యత ఉందని తెలిపారు. దర్శకుడు మణి తెలంగాటి మాట్లాడుతూ.. కుమరి జిల్లాలో జరిగేలా ఓ కల్పిత కథగా చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. సినిమా చూసేటప్పుడు టైటిల్‌కు అర్థం తెలుస్తుందన్నారు. మహేంద్రన్‌కు సౌత్ ఇండియన్ స్టార్ బిరుదు నప్పుతుందని తెలిపారు. మహేంద్రన్ మాట్లాడుతూ... తెలుగులో తనకు 'మాస్టర్' మంచి గుర్తింపునిచ్చిందని పేర్కొన్నారు. సినిమా రంగం తనకు చాలా ఇచ్చిందన్నారు.

ట్రైలర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నటుల క్రిస్మస్ సంబరాలు

చెన్నై: నటుడు శివకార్తికేయన్ తన పిల్లలతో కలిసి క్రిస్మస్ సంబరాలు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. ప్రస్తుతం అవి వైరల్‌వుతున్నాయి. నటుడు సంతానం శాంటా క్లాజ్‌తో ఉన్న వీడియోను తన 'ఎక్స్' పేజీలో పంచుకుని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

పిల్లలతో సరదాగా గడుపుతున్న శివకార్తికేయన్

● శాంటాక్లాజ్‌తో సంతానం

చెన్నై ఎగ్మోర్‌లో బాలయేసుకు మొక్కుతున్న భక్తురాలు ● విల్లివాక్కం: పెరంబూర్ వాటర్‌బరీ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ముఖ్య అతిథి లూకాకు జ్ఞాపిక అందజేస్తున్న సంఘ నిర్వాహకులు ● వేలూరు: కస్బా వర్జిన్ మేరీ మందిరంలో బాల యేసు ప్రతిమతో ఊరేగింపుగా వెళ్తున్న క్రైస్తవులు

క్రీస్తు బోధనలు అనుసరణీయం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. చెన్నై నగరంలోని మైలాపూర్ లజ్, పుదుపేట్టై సెయింట్ ఆంథోనియార్, పెరంబూర్ లూర్దు అన్నైతో పాటు కొరట్టూర్, కొళత్తూర్, విల్లివాక్కం, అయనావరం, పెరంబూర్, కాట్పాడి, అన్నానగర్, జేజేనగర్‌లోని పలు తెలుగు చర్చిల్లో వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రిప్లికేన్: కోయంబత్తూరు టౌన్ హాల్‌లోని సెయింట్ మైకెల్స్ చర్చిలో కోయంబత్తూరు ఆర్చ్ డయోసెస్ బిషప్ థామస్ ఆక్వినాస్ నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేలూరు: వేలూరు సమీపం కస్బా ప్రాంతంలోని వర్జిన్ మేరీ చర్చిలో క్యాథలిక్ డయోసెస్ బిషప్ ఆంబ్రోస్ పిచ్చైముత్తు నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా బాల యేసు ప్రతిమతో ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా అన్నాసాలైలోని సీఎస్ఐ సెంట్రల్ చర్చి, రాణిపేట, ఆర్కాడు, వాలాజాపేట, మేల్పాడి, ఆరక్కోణం పట్టణాల్లోని అన్ని మందిరాల్లో వేడుకలు జరిగాయి.

భక్తజన సంద్రం.. శ్రీకాళహస్తీశ్వరాలయం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయం గురువారం భక్తజన సంద్రంగా మారింది. ఉదయం నుంచి రాత్రి ఆలయం మూసే సమయానికి దాదాపు 30 వేల మందికిపైగా భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. రాహు, కేతు పూజలు, ప్రవేశ దర్శనం, ప్రసాద విక్రయ కేంద్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయంలోని అన్ని క్యూలైన్లు నిండిపోయాయి. దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. దర్శనం పూర్తయిన భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. దీనికి తోడు అంతరాలయ దర్శనాలు, వీఐపీ దర్శనాల కారణంగా రద్దీ కొనసాగింది.

దర్శనానికి క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తులు

గుడియం గుహకు వెళ్లేందుకు వసతులు కల్పించాలి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పూండి సమీపం గుడియంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో గుహ ఉంది. సుమారు 2 వేల మంది కూర్చొనేందుకు వీలున్న గుహ ప్రాంతంలో పురావస్తు పరిశోధన శాఖ నిపుణుడు రాబర్ట్ బ్రూస్ ఫుట్ 50 ఏళ్ల కిందట పరిశోధనలు నిర్వహించగా రాతి పరికరాలు లభించాయి. ఒకప్పుడు ఆదిమానవులు నివసించిన ప్రాంతంగా గుర్తించారు. రాతియుగం మానవులు ఇక్కడ నివసించారని, వారు జంతువులను వేటాడేందుకు రాతి పరికరాలను ఉపయోగించినట్లు పరిశోధనల్లో తేలింది. రాతి పరికరాలను పూండిలోని మ్యూజియంలో ఉంచారు. అల్లికుళి మెయిన్ రోడ్డు నుంచి గుడియం గుహ సుమారు 6 కి.మీ దూరంలో ఉంది. అక్కడి కాలినడకన చేరుకోవాల్సి ఉంది. బస్సు సౌకర్యం కల్పించాలని పర్యాటకులు కోరుతున్నారు. గుహ ఉన్న ప్రాంతాన్ని తెలిపే బోర్డు శిథిలావస్థకు చేరుకుందని, కొత్తది ఏర్పాటుకు అటవీశాఖ, పురావస్తు శాఖాధికారులు చర్యలు చేపట్టాలని విన్నవించారు.

గుడియం గుహ

రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: రైళ్లలోని ఏసీ బోగీల్లో ప్రయాణిస్తూ ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని బ్యాగుల్లోని నగలు, నగదును అపహరిస్తున్న ఇద్దరిని ఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.25 లక్షల విలువైన 210 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను జీఆర్పీ, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్లు గురువారం వివరించారు. బెంగళూరుకు చెందిన కోకిల మణిరాజు(39) అనే వివాహిత గతంలో తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో చోరీ కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లి వచ్చారు. ఆమె బంధువైన తిరుపత్తూరుకు చెందిన ఎస్.దిన(27) అనే వ్యక్తితో కలిసి ప్రయాణికుల రైళ్లలో తిరుగుతూ ప్రయాణికుల బ్యాగుల్లోని నగలు, నగదు చోరీకి పాల్పడుతున్నారు. ఈనెల 2వ తేదీ విశాఖపట్నం నుంచి చర్లపల్లికి వస్తున్న నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలులో టికెట్లు రిజర్వేషన్ చేసుకుని ఎక్కారు. రాత్రి సమయంలో ప్రయాణికులు నిద్రిస్తుండగా వారి బ్యాగుల్లోని పర్సుల్లో ఉన్న నగలను వీరు అపహరించారు. అనంతరం చర్లపల్లి వద్ద రైలు దిగి పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గురువారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో సికింద్రాబాద్ స్టేషన్‌లోని 2వ నంబరు గేట్ వద్ద వీరిద్దరూ అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించడంతో నేరాలు అంగీకరించారు. వారి నుంచి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు.

చెన్నైలో డ్రగ్స్ ముఠాల అరెస్టు

అరెస్టయిన నిందితులు

టీనగర్, న్యూస్‌టుడే: చెన్నై పులియంతోపు ప్రాంతంలోని ఓ వీధిలో బుధవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 110 మత్తుమాత్రలు, 2.6 కిలోల గంజాయి, ఐదు సిరంజ్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు అదే ప్రాంతానికి చెందిన సుగుణేష్(23), సూర్య(23), ఎడిసన్(25), శివలింగం(21), భరత్(25), కార్తిక్(22), అరవింద్(25), భరత్(20)గా గుర్తించారు.

టీనగర్: చెన్నై నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం పోలీసులు జరిపిన దాడుల్లో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 210 మత్తుమాత్రలు, గుట్కా ప్యాకెట్లు, ఐఫోన్లు, నగదు స్వాధీనం చేసుకున్నారు. మెరీనా పోలీస్ స్టేషన్ పరిధిలోని నొచ్చికుప్పం బీచ్ ప్రాంతంలో జరిపిన తనిఖీలో మైలాపూర్‌కు చెందిన తులుక్కాణం(24), తిరువల్లిక్కేణికి చెందిన మహ్మద్ సుభాన్(27)ను అరెస్టు చేశారు. వారి నుంచి 150 మత్తుమాత్రలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా వన్నారపేటలో జరిపిన దాడుల్లో మత్తుమాత్రలు విక్రయిస్తున్న మహ్మద్ బాసిల్(30), అమీర్ హుస్సేన్(19), ఫెరోజ్(19), బిహార్‌కు చెందిన లల్లా(20)లను అరెస్టు చేశారు. వారి నుంచి 60 మత్తుమాత్రలు, 1.1 కిలోల గుట్కా, ద్విచక్ర వాహనాలు, నగదు స్వాధీనం చేసుకున్నారు. మహ్మద్ బాసిల్ మాంసం దుకాణం నడుపుతున్నాడని, ఆ వ్యాపారం ముసుగులో మత్తుమాత్రలను హోల్‌సేల్‌గా కొనుగోలు చేసి, మిగిలిన నిందితుల ద్వారా యువతకు విక్రయిస్తున్నాడని తేలింది. ఈ కేసుతో సంబంధమున్న పరారీలో ఉన్న మరికొందరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

వ్యభిచార కేంద్రం నడుపుతున్న వ్యక్తి...

ఫరాబీ గాజీ

టీనగర్: చెన్నై ఎంకేబీ నగర్ పరిధిలోని ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు అక్కడ తనిఖీ చేశారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఫరాబీ గాజీ(27) అనే వ్యక్తిని అరెస్టు చేశారు. వ్యభిచార కూపంలో చిక్కుకున్న ఇద్దరు మహిళలను కాపాడారు. ఇంటిని అద్దెకు తీసుకున్న వ్యక్తి పరారీలో ఉన్నట్లు తేలింది. అరెస్టయిన నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు.

గంజాయి తరలిస్తున్న కేరళ యువకుడు...

వేలూరు: తిరుపత్తూరు జిల్లా క్రైమ్ ఇంటెలిజెన్స్ యూనిట్ పోలీసులకు బుధవారం రాత్రి గంజాయి రవాణా జరుగుతోందని సమాచారం అందింది. ఆ మేరకు పోలీసులు వాణియంబాడి బస్టాండ్ వద్ద నిఘా ఉంచారు. అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. సోదా చేసి 14 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు కేరళ రాష్ట్రం పాలక్కాడ్ ప్రాంతానికి చెందిన అస్పాక్(28)గా తెలిసింది. అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు.

క్రైం కార్నర్

ప్రేమ వివాహానికి వ్యతిరేకత

ఇంట్లో పెట్రోల్ బాంబు విసిరేసిన వైనం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: మదురై జిల్లా తిరుమంగళం చోళవందాన్ రోడ్డుకు చెందిన సెల్వం కుమారుడు అశ్వంత్(25), పళనియాపురానికి చెందిన కవిరాజన్ కుమార్తె అనిత(23) నాలుగేళ్లుగా ప్రేమించుకుంటూ నాలుగు నెలల కిందట వివాహం చేసుకున్నారు. వారి ప్రేమను అనిత ఇంట్లో అంగీకరించలేదు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో జరిగిన చర్చల్లో అనిత తల్లిదండ్రులతో వెళ్లడానికి నిరాకరించి భర్త వెంట వెళ్లింది. ఇరు కుటుంబాలకు తరచూ గొడవలు జరుగుతుండటంతో సెల్వం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సెల్వం పెద్ద కుమార్తె ప్రియదర్శిని అత్త అనారోగ్యం కారణంగా మదురైలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. సెల్వం కుటుంబీకులు ఆమెను చూసేందుకు బుధవారం ఆస్పత్రికి వెళుతుండగా ఇరువర్గాలకు గొడవలు జరిగాయి. ఆ రోజు రాత్రి 11గంటల సమయంలో ఎట్టుపట్టరై ప్రాంతంలోని ప్రియదర్శిని ఇంట్లో దుండగుడు కిటికీలో నుంచి పెట్రోల్ బాంబ్ విసిరేసి పారిపోయాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం చోటుచేసుకోలేదు. ఇల్లు మొత్తం మంటలు అంటుకొని వస్తువులు బూడిదయ్యాయి. రూ.2లక్షల నగదు, 35 సవర్ల నగలు మంటల్లో కాలిపోయాయి. సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పారు. పెట్రోల్ బాంబ్ విసిరింది కవిరాజన్ కుమారుడు కౌశిక్‌గా గుర్తించి దర్యాప్తు చేస్తున్నారు.

పూరిల్లు దగ్ధం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపం కొడిపళ్లానికి చెందిన రాజా వ్యవసాయ కూలీ. ఈయన తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం రాత్రి నిద్రిస్తుండగా తన పూరి గుడిసెకు నిప్పంటుకుంది. ఇంట్లోని వారంతా బయటకు పరుగులు తీయడంతో ప్రాణాపాయం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. చోళవరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పర్యాటక వ్యాను బోల్తా.. 20 మందికి గాయాలు

ప్రమాదానికి గురైన వ్యాను

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా అరూర్ సమీపం మొండుకుళి ప్రాంతానికి చెందిన అన్బళగన్ ఇటీవల మృతి చెందాడు. ఆయన అంత్యక్రియల్లో పాల్గొనేందుకు సుమారు 40 మందికి పైగా అరూర్ ప్రాంతంలోని 2 ప్రైవేట్ పర్యాటక వ్యానులను అద్దెకు తీసుకొని బుధవారం హొగినేకల్‌కు బయల్దేరారు. కణవాయ్ ప్రాంతంలో ఆంజనేయస్వామి ఆలయం సమీపంలోని రెండో మలుపులో ఓ వ్యాను అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదంలో అందులో ఉన్న సుమారు 20 మంది గాయపడ్డారు. వారిని అటుగా వెళ్తున్నవారు పెన్నాగరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా ఆ మార్గంలో సుమారు 2 కి.మీ మేర వాహనాలు నిలిచిపోయాయి.

బస్సు డివైడర్‌ను ఢీకొనడంతో 12 మందికి...

అరక్కోణం: తిరుపత్తూరు సమీపం కందిలి నుంచి బుధవారం 108 మంది ప్రయాణికులతో మేల్‌మరువత్తూరు ఆదిపరాశక్తి ఆలయానికి ఓ బస్సు బయలుదేరింది. తిరుపత్తూరుకు చెందిన పుష్పలింగం(30) డ్రైవరు. బస్సు రాణిపేట జిల్లా ఆర్కాడు సమీపం అరప్పాకం వద్ద వెళ్తుండగా అదుపుతప్పి జాతీయ రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొంది. ప్రమాదంలో 12మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వాలాజాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రత్నగిరి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ బస్సును ఢీకొన్న కారు

ముగ్గురి దుర్మరణం

ప్రమాదానికి గురైన కారులో కనకవల్లి మృతదేహం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: ప్రభుత్వ బస్సును కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు మృతిచెందిన ఘటన తిరువణ్ణామలై జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు. . తిరువణ్ణామలై సమీపం కాల్‌వేంగికాల్ ప్రాంతానికి చెందిన శక్తివేల్.. తన తల్లి పవునుఅమ్మాళ్(70)కు అనారోగ్యంగా ఉండటంతో చికిత్స కోసం విల్లుపురంలోని ఆస్పత్రికి కారులో గురువారం బయల్దేరారు. వెంట ఆయన భార్య కనగవల్లి (36), తమ్ముడు గోవిందరాజ్ (42), మామ కళైవానన్(60) కూడా ఉన్నారు. కారు తిరువణ్ణామలై సమీపం రాజంతాంగల్ ప్రాంతంలో వెళుతుండగా అదుపుతప్పి ఎదురుగా విల్లుపురం నుంచి తిరువణ్ణామలై వైపు వస్తున్న ప్రభుత్వ బస్సును ఢీకొంది. ప్రమాదంలో బస్సు ముందుభాగంలో కారు చిక్కుకోవడంతో కొద్ది దూరం వరకు బస్సు లాక్కెళ్లింది. అందులో ఉన్న కనకవల్లి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన గోవిందరాజ్, కళైవానన్, పవునుఅమ్మాళ్‌ను స్థానికులు తిరువణ్ణాలై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కళైవానన్, పవునుఅమ్మాళ్ మృతి చెందారు. వేటవలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు బస్సుల మధ్య చిక్కుకున్న ద్విచక్ర వాహనం

ఇద్దరు కళాశాల విద్యార్థుల మృతి

ఆర్కేనగర్: రెండు ప్రభుత్వ బస్సుల మధ్య చిక్కుకొని ఇద్దరు కళాశాల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల కథనం మేరకు... చెన్నై వండలూర్ సమీపం కట్టాంగొళత్తూర్‌లోని ప్రైవేట్ కళాశాలలో నామక్కల్‌కు చెందిన లోకేష్ (22), వందవాసికి చెందిన సాహిత్ బరాన్(22) ఎంసీఏ రెండో ఏడాది చదువుతున్నారు. స్నేహితులైన ఇద్దరూ బుధవారం రాత్రి మహేంద్ర సిటీ ప్రాంతానికి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరుగు పయమయ్యారు. మహేంద్ర సిటీ వద్ద ఓ ప్రభుత్వ బస్సు వెనుక వెళ్తుండగా వారి వెనుక దిండివనం నుంచి మాధవరం వెళ్తున్న మరో బస్సు ఢీకొంది. రెండు బస్సుల మధ్య చిక్కుకొని సాహిత్ బరాన్, లోకేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ అదుపుతప్పి కిందపడి యువకుడు...

వేలూరు: తిరుపత్తూరు నగరంలోని అవ్వాయ్ నగర్‌కు చెందిన గణేశన్(24) గురువారం పుదుపెట్టూరు వద్ద ఉన్న టాస్మాక్ దుకాణంలో మద్యం కొనుగోలు చేసి స్నేహితులతో కలిసి ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. కలెక్టరేట్ సమీపంలో వాహనంలో ముందు సంచిలో ఉన్న మద్యం సీసా కిందపడుతుండగా పట్టుకునే క్రమంలో బైక్ అదుపుతప్పి కిందపడింది. తీవ్రంగా గాయపడిన గణేశన్ అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

నిరసనలో పాల్గొన్న వృద్ధురాలు...

ట్రిప్లికేన్: అన్నూర్ వద్ద డీఎంకే నిర్వహించిన నిరసనలో పాల్గొన్న 75ఏళ్ల వృద్ధురాలు మృతిచెందింది. పోలీసుల వివరాల మేరకు.. కేంద్ర ప్రభుత్వం 100రోజుల ఉపాధి హామీ పథకానికి తీసుకొచ్చిన సవరణలను వ్యతిరేకిస్తూ కోయంబత్తూరు జిల్లా అన్నూర్ వద్ద ఒట్టార్‌పాళైయంలో ఉత్తర యూనియన్ డీఎంకే కార్యదర్శి పళనిసామి ఆధ్వర్యంలో ఆదివారం నిరసన జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వృద్ధులను వాహనాల్లో తీసుకొచ్చారు. మేల్‌కినరుకి చెందిన పొన్నమ్మాళ్(75) ఎండలో చాలాసేపు నిల్చోవడంతో స్పృహతప్పి పడిపోయింది. సమీప ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గంమధ్యలోనే మృతి చెందింది. ఈ ఘటనను భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై తన 'ఎక్స్' పేజీలో ఖండించారు.

విశ్రాంత నావికాదళ అధికారి ఇంట్లో చోరీ

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా తిరువళం సమీపం కందిపేడుకు చెందిన గుణశేఖరన్(63) విశ్రాంత భారత నావికాదళ అధికారి. ఇదిలా ఉండగా ఈనెల 24వ తేదీ రాత్రి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న గదిలో ఆయన నిద్రించారు. మేడపై గది నుంచి శబ్దం రావడంతో వెళ్లి చూడగా బీరువా తలుపులు తెరచి ఉన్నాయి. అందులో ఉన్న 45 సవర్ల బంగారు నగలు, రూ.1.5లక్షల నగదు, 500 గ్రాముల వెండి వస్తువులు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు గురువారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కోవై విమానాశ్రయంలో డ్రోన్ల స్వాధీనం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: విదేశాల నుంచి డ్రోన్లను అక్రమంగా తీసుకొస్తున్నట్లు కోయంబత్తూరు విమానాశ్రయ ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్‌కు ఆదివారం సమాచారం అందింది. ఆ మేరకు దుబాయ్, సింగపూర్ నుంచి వచ్చిన ప్రయాణికుల వద్ద తనిఖీ చేశారు. కొందరి వద్ద రూ.1.15 కోట్ల విలువైన 272 డ్రోన్‌లను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టీవీకే నిర్వాహకురాలి ఆత్మహత్యాయత్నం

అజిత ఆగ్నస్ (పాతచిత్రం)

చెన్నై, న్యూస్‌టుడే: తూత్తుకుడికి చెందిన అజిత ఆగ్నస్ టీవీకే నిర్వాహకురాలు. పార్టీ జిల్లా కార్యదర్శి పదవి కోసం ప్రయత్నిస్తుండగా ఆ పదవిని మరొకరికి ఇస్తున్నట్లు తెలిసి తన మద్దతుదారులతో కలిసి కొన్ని రోజుల కిందట పనైయూర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేసింది. ఆమెను, ఆమె మద్దతుదారులను డీఎంకే కిరాయి ముఠాగా ఆరోపిస్తూ సామాజిక మాధ్యమాల్లో టీవీకే అభిమానులు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ఇంట్లో నిద్రమాత్రలు మింగి అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. తర్వాత తమిళ్ రోడ్డులోని మరో ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా ఐసీయూలో ఆమెకు చికిత్స అందిస్తున్నారు. మూడు రోజులుగా మానసిక ఒత్తిడిలో ఉన్న ఆమె ఈ నిర్ణయం తీసుకుందని, సుమారు 15 నిద్రమాత్రలు మింగిందని సమాచారం.

స్నేహితుడిని హత్య చేసిన వ్యక్తి కోసం గాలింపు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కాంచీపురం సమీపం వదియూర్ గ్రామానికి చెందిన కూలీ లింగేశ్వరన్, సుమిత్ర దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. తండలం ప్రాంతానికి చెందిన స్నేహితుడు సురేష్ వద్ద లింగేశ్వరన్ రూ.32 వేలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు తీర్చాలని సురేష్ అడుగుతున్న నేపథ్యంలో గురువారం లింగేశ్వరన్ బంగారు నగలు కుదువపెట్టి మరో స్నేహితుడు పల్లూర్ ప్రాంతానికి చెందిన శరత్, సురేష్‌లను తీసుకుని మద్యం తాగడానికి వెళ్లాడు. మద్యం మత్తులో వారి మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన సురేష్ కత్తితో శరత్‌పై దాడికి యత్నించగా అడ్డుకోబోయిన లింగేశ్వరన్ గొంతులో దిగింది. వెంటనే శరత్ అతన్ని కాంచీపురం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాంచీపురం తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకొని పరారీలో ఉన్న సురేష్ కోసం గాలిస్తున్నారు.

పోక్సో కేసులో దోషికి రెండు జీవిత ఖైదులు

బిశ్వకర్మ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం ఆరంబాక్కంలో ఈ ఏడాది జులై 12న సాయంత్రం మూడో తరగతి చదివే బాలిక పాఠశాల ముగించుకుని ఇంటికి నడిచి వెళ్తోంది. ఓ వ్యక్తి చాక్లెట్ కొనిస్తానని రోడ్డు పక్కన మామిడి తోటలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆరంబాక్కం పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి అసోం రాష్ట్రానికి చెందిన బిశ్వకర్మ (35) అనే నిందితుడిని జులై 25న అరెస్టు చేసి తిరువళ్లూరులోని పోక్సో కోర్టులో కేసు దాఖలు చేశారు. కేసు విచారణ బుధవారం సాయంత్రం ముగిసింది. నేరం రుజువు కావడంతో బిశ్వకర్మకు రెండు జీవిత ఖైదులతో పాటు రూ.1.45 లక్షల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఉమామహేశ్వరి తీర్పునిచ్చారు. శిక్షను ఏకకాలంలో అనుభవించాలని ఆదేశించారు.

రైల్వే విద్యుత్తు లైన్ స్తంభంపై మంటలు

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా అరక్కోణం, పులియమంగళం రైల్వే స్టేషన్ల మధ్య ఓవర్‌హెడ్ హైఓల్టేజీ విద్యుత్ లైన్‌పై అడ్డంగా ఉన్న స్తంభంపై మంటలు ఎగిసిపడుతున్నట్లు గురువారం ఉదయం రైల్వే అధికారులకు సమాచారం అందింది. ఆ మేరకు అధికారులు, పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. పక్షులు విద్యుదాఘాతానికి గురికాకుండా ఏర్పాటు చేసిన వల తగలబడినట్లు తెలిపారు. ఈ క్రమంలో రైళ్లు దాదాపు 30 నిమిషాలు ఆలస్యంగా నడిచాయి.

అగరబత్తీల కర్మాగారంలో భారీ అగ్నిప్రమాదం

దగ్ధమవుతున్న కర్మాగారం

సేలం, న్యూస్‌టుడే: సేలం జిల్లా కిచ్చిపాళయం సమీపం ఎరుమపాళయంలో ఉన్న కోయాస్ ఫెర్ఫ్యూమరీ వర్క్స్ అనే అగరబత్తీల తయారీ పరిశ్రమలో గురువారం భారీ ఆస్తినష్టం సంభవించింది. ఉదయం కర్మాగారంలో పని జరుగుతున్న సమయంలో హఠాత్తుగా మంటలు రేగాయి. క్షణాల్లో కర్మాగారమంతా వ్యాపించాయి. కార్మికులు అప్రమత్తమై వెంటనే బయటకు పరుగులు తీయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న సేలం సెవ్వాయ్‌పేట అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సుమారు 4 గంటల పాటు శ్రమించి మంటల్ని అదుపులోకి తెచ్చారు. అప్పటికే లక్షలాది రూపాయల విలువైన అగరబత్తీలు, ముడిసరుకు, యంత్రాలు కాలి బూడిదయ్యాయని పోలీసులు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు అనుమానిస్తున్నారు. కిచ్చిపాళయం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

40 కిలోల గంజాయి పట్టివేత

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం ఎలావూరులో ఆరంబాక్కం పోలీసులు గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరు నుంచి చెన్నై వెళ్తున్న కారులో సోదా చేసి 40 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వాహనంలో ఉన్న కేరళ రాష్ట్రానికి చెందిన సదకతుల్లా అనే వ్యక్తిని అరెస్టు చేశారు.

ఇద్దరిపై కత్తితో దాడి

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండికి చెందిన రామ్‌కుమార్ వెల్డర్. ఈయన ఇంటి పక్కన విజయ్, భువనేశ్ అనే వ్యక్తులు నివసిస్తున్నారు. వీరి మధ్య పాతకక్షలు ఉన్నాయి. బుధవారం రాత్రి ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆవేశంతో విజయ్ కత్తితో దాడి చేయడంతో భువనేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. అడ్డుకోబోయిన రామ్‌కుమార్ కూడా గాయపడ్డాడు. క్షతగాత్రులను స్థానికులు చెన్నై స్టాన్లీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గుమ్మిడిపూండి పోలీసులు కేసు నమోదు చేసి పరారీలో ఉన్న విజయ్ కోసం గాలిస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

భీమవరం డీఎస్పీ జయసూర్య బదిలీ

సాధారణ సానచలనమా.. వేటా అంటూ సర్వత్రా చర్చ

ఈనాడు డిజిటల్, భీమవరం, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వివిధ ఫిర్యాదుల నేపథ్యంలో భీమవరం డీఎస్పీ ఆర్.జి.జయసూర్యపై బదిలీ వేటు పడింది. ఆయన స్థానంలో రఘువీర్‌విష్ణుని నియమించారు. జయసూర్యను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

జయసూర్య

రఘువీర్ విష్ణు

భీమవరం సబ్ డివిజన్ పరిధిలో జూద శిబిరాలు పెరిగాయని, సివిల్ వివాదాల్లో ఆయన జోక్యం చేసుకుంటున్నారని, కొందరిపట్ల పక్షపాతం చూపుతున్నారని కొంతమంది కూటమి నాయకులు అక్టోబరులో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై స్పందించిన పవన్ ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి ఫోన్‌చేసి మాట్లాడారు. ఫిర్యాదుల నేపథ్యంలో విచారణ చేసి నివేదిక పంపించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా ఇప్పుడు బదిలీ చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగానే జరిగిందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. మరో వైపు విచారణ చేసేందుకు సమయం పట్టిందని, స్థానిక సిబ్బందితో పాటు డీజీపీ కార్యాలయం నుంచి ఒకటి రెండు బృందాలు విచారణ చేసి నివేదికను పంపాయనే వాదనలూ వినిపిస్తున్నాయి.

మర్చిపోయాక.. డీఎస్పీ జయసూర్యకు పనితీరులో మంచి ట్రాకు రికార్డు ఉందని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు అనడం, దాన్ని భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమర్థించడంతో అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. తర్వాత చెక్క పెట్టెలో శవం కేసును అతి తక్కువ సమయంలో ఛేదించినందుకు జాతీయ పురస్కారం అందుకున్న బృందంలో ఈయన ఉండటం, సైబర్ నేరాలకు సంబంధించిన కాంబోడియాలో ఉన్న ముఠాను పట్టుకోవడం వంటివి వెంటనే జరగడంతో అంతా విచారణ విషయాన్ని మరిచిపోయారు. ఇదిలా ఉండగా.. జూదాలకు అనుమతులు, సివిల్ వ్యవహారాలకు దూరంగా ఉండాల్సి ఉన్నా అవేమీ పట్టనట్లు వ్యవహరించడంతో విషయం పెద్దలకు చేరిందని, ఓ క్లబ్‌లో జూదాల నిర్వహణకు ఆయన సహకరించారని, ఇవన్నీ జయసూర్య కొంప ముంచాయని సొంత శాఖలో కొందరు గుసగుసలాడుకుంటున్నారు.

కేంద్రమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: పీఎంలంకలో ఈ నెల 28న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ పర్యటనకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సభావేదిక, ఇతర ఏర్పాట్లను జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో దాసి రాజు గురువారం పర్యవేక్షించారు. మంత్రి ఉదయం 11 గంటలకు గ్రామానికి చేరుకుని ప్రధాని నరేంద్రమోదీ నిర్వహించనున్న మన్‌కీబాత్‌లో ప్రజలతో మమేకమవుతారు.

ఏలూరు సెయింట్ థెరిసా కళాశాల చర్చిలో వాక్యోపదేశం చేస్తున్న బిషప్ జయరావు ★ మన్నా చర్చిలో ప్రార్థనలు చేస్తున్న విశ్వాసులు

క్రీస్తును స్తుతించి.. జనులు పులకించి

ఏలూరు జిల్లావ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చర్చిలు, ప్రార్థనా మందిరాలకు విశ్వాసులు తరలివచ్చారు. ఏసుక్రీస్తును స్తుతిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిల ప్రాంగణాల్లోని పశువుల పాకల్లో ఏర్పాటు చేసిన బాలఏసును సందర్శించారు. ఏలూరు సెయింట్ థెరిసా కళాశాల చర్చిలో బిషప్ పొలిమేర జయరావు వాక్యోపదేశం చేశారు. శాంతినగర్ మన్నా చర్చిలో బిషప్ ఎలీషారాజు, పాస్టర్ జ్యోతిరాజు క్రీస్తు సందేశం వినిపించారు. నూజివీడు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, కైకలూరు తదితర పట్టణాల్లోనూ క్రిస్మస్ వేడుకలు మిన్నంటాయి. **- న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ**

మాతో ప్రయోగాలా?

- ఇంటర్ కళాశాలల్లో రసాయనాలు, పరికరాల కొరత
- పరీక్షలకు సన్నద్ధం ఎలా అంటున్న విద్యార్థులు

మండవల్లి, ముదినేపల్లి, కలిదిండి, ముసునూరు, కైకలూరు న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రయోగాత్మక బోధన అంతంత మాత్రమే అన్నట్లు ఉంది. చాలా చోట్ల ల్యాబ్‌లకు సరైన గదులు లేవు. ఇవి ఉన్న చోట పూర్తిస్థాయి రసాయనాలు, పరికరాలు లేవు. విద్యార్థులకు నేర్చుకోవాలనే తపన ఉన్నా.. ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ప్రైవేటు కళాశాలల్లో ప్రయోగ నమూనా పరీక్షలు కాగితాలపైనే అన్నట్లు ఉంది. ఫిబ్రవరి మొదటి వారం నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు సమాయత్తమవుతోంది.

ఆగిరిపల్లిలో జువాలజీకి సంబంధించిన చార్టులు, రసాయనాలు అవసరం ఉంది. ఈదర, ముసునూరు ప్రభుత్వ పాఠశాల ప్లస్‌లలో ల్యాబ్‌లు లేకపోవడంతో 7 కిలోమీటర్లు వెళ్లి ప్రయోగాలు చేయాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరిశీలన

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ల్యాబ్‌లను సరిగ్గా వినియోగించకపోవడంతో దుమ్ముకొట్టుకు పోతున్నాయి. ప్రాక్టికల్ పరీక్షలకు పదిరోజులకు ముందు ఉన్న వనరులతో హడావిడిగా ప్రయోగాలు చేయిస్తున్నారు. ముందు నుంచి సన్నద్ధం చేయడం లేదు. ల్యాబ్‌ల నిర్వహణకు అవసరమైన నిధుల కొరతతో ఇలా జరుగుతోందని అధ్యాపకులు చెబుతున్నారు. దీనిపై ఆర్ఐవో యోహాన్ వివరణ కోరగా 'విద్యార్థులు చెల్లించే ప్రత్యేక ఫీజుల నిధుల నుంచి రసాయనాలు కొనుగోలు చేసుకోవచ్చు. ల్యాబ్‌లు అందుబాటులో లేని చోట పక్కనే ఉన్న కళాశాలల్లో ప్రయోగాలు చేసేలా చర్యలు తీసుకుంటాం' అని వివరించారు.

➤ **ముదినేపల్లిలో** ల్యాబ్ అందుబాటులో ఉన్నా.. ప్రయోగ పరీక్షలకు స్థానికంగా ఉన్న ప్రైవేటు కళాశాలలకు పంపిస్తున్నారు. 17 మంది విద్యార్థులు ఉండటంతోనే అలా చేస్తున్నట్లు ప్రిన్సిపల్ మూర్తి తెలిపారు.

➤ **కలిదిండిలో** రసాయనాలు అందుబాటులో లేక ప్రయోగాలు మమ అనిపిస్తున్నారు.

➤ **భుజబలపట్నం** ఉన్నత పాఠశాల ప్లస్‌లో ల్యాబ్ అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ప్రయోగాల కోసం కైకలూరుకు వెళ్లాల్సి వస్తోంది.

మండవల్లి జూనియర్ కళాశాలలో ల్యాబ్ నిర్వహణకు నిధులు మంజూరు కావడం లేదు. దీంతో రసాయనాలు, పరికరాలు సరిపడా లేవు.

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 59

సంవత్సరాలవారీగా విద్యార్థుల సంఖ్య: మొదటి 3871 ద్వితీయ 3813

నాడు ఇచ్చారు.. నేడు పడేశారు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: 'నాడు-నేడు'లో పాఠశాలలకు ఇచ్చిన మూడు రంగుల డ్యూయల్ డెస్కులు పట్టుమని రెండేళ్లు కూడా కాకుండానే మూలకు చేరుతున్నాయి. డెస్కుల కాళ్లు విరిగిపోవడం, జాయింట్లు ఊడిపోవడం, ఎక్కడికక్కడ విరిగిపోతుండటంతో పాఠశాలల్లో మూలకు చేరుస్తున్నారు. జంగారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలకు వైకాపా హయాంలో 200 డెస్కులు వరకు వచ్చాయి. వీటిలో సుమారు 30 పాడయ్యాయి. పాఠశాలకు గతంలో దాతలు ఇచ్చిన బల్లలు బాగానే ఉన్నాయి. కానీ రెండేళ్ల కిందట రూ.లక్షలు వెచ్చించి ప్రభుత్వం కొన్న డెస్కులు మాత్రం మూలకు చేరుతుండటం గమనార్హం. తగిన నాణ్యత లేకపోవడమే కారణమన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాడైన వాటితో విద్యార్థులకు ఇబ్బందులు కలగవచ్చని బయట పెట్టించినట్లు ప్రధానోపాధ్యాయుడు పట్నాల సోమశేఖర్ తెలిపారు. వీటిలో ఏవైనా ఉపయోగపడేవి ఉంటే మరమ్మతులు చేయిస్తామన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో నస్రత్ ఎం.మండ్రూపాకర్ తెలిపారు. జనవరి 12న నాందేడ్- కాకినాడ టౌన్ (07452), 13న కాకినాడ టౌన్- నాందేడ్ (07453), 19న కాకినాడ టౌన్- వికారాబాద్ (07450), 20న వికారాబాద్- కాకినాడ టౌన్ (07451) రైళ్లు నడుస్తాయని చెప్పారు.

సేవల పొడిగింపు.. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగించినట్లు నస్రత్ ఎం.మండ్రూపాకర్ చెప్పారు. జనవరి 16, 19, 23, 30 తేదీల్లో కాకినాడ టౌన్- మైసూర్(07033); 17, 20, 24, 27, 31 తేదీల్లో మైసూర్- కాకినాడ టౌన్ (07034) రైళ్లు నడుస్తాయని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వేదాల్లోనే కాదు.. క్రికెట్‌లోనూ పండితులమే..

భీమవరం సాంస్కృతికం, కాళ్ల, న్యూస్‌టుడే

వారంతా పండితులు.. వేదాల్లో ఆరితేరిన ఘనులు. నిత్యం పూజలు, హోమాలు చేస్తూనే ఇష్టమైన క్రికెట్లో రాణిస్తున్నారు. కోహ్లీ, రోహిత్‌లా బ్యాటింగ్‌లో తమదైన శైలిలో పరుగుల వరద పారిస్తున్న వారు కొందరైతే.. బుమ్రా, హార్దిక్ పాండ్యాలా మెరుపు వేగమైన బంతులతో వికెట్లను కుప్పకూలుస్తున్నారు మరికొందరు. అంతే కాదండోయ్ కప్‌లు కూడా అందుకున్నారు.

భీమవరం గన్నాబత్తుల వారి క్రీడా మైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రికెట్ (సీజన్-3) లీగ్ పోటీల్లో ఆంధ్రా, తెలంగాణ, తమిళనాడుకు చెందిన పురోహితులు.. వేద పండితులు.. అర్చకులు తమ ఆటతో మెరిపిస్తున్నారు.

ప్రతిష్ఠా కల్ప పూర్తి చేశా

ఇప్పటికే 60 మ్యాచ్‌లు ఆడా. కెప్టెన్‌గా 4 కప్‌లు అందుకున్నా. వాలీబాల్‌లో జోనల్ స్థాయిలో సుమారు 50 మ్యాచ్‌ల్లో ఆడా. అంతర్జాతీయ స్థాయిలో ఒక కప్ సాధించా. బీఎస్సీ పూర్తి చేసి వేదంలో 'ప్రతిష్ఠా కల్ప' పూర్తి చేశా. ఏడు గ్రామాల్లో పురోహితుడిగా సేవలు అందిస్తున్నా. **- ఆర్.వెంకటసాయికుమార్, పార్వతీపురం మన్యం కెప్టెన్**

నాలుగు కప్‌లు సాధించా

వేదంలో తిరుపతి శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో స్మార్త ఎంఏ పూర్తి చేశా. సచిన్ అంటే అభిమానం. దాంతో క్రికెట్‌పై ఆసక్తి పెంచుకున్నా. 10 టోర్నమెంట్లు, సుమారు 40 మ్యాచ్‌లు ఆడా. 4 కప్‌లు అందుకున్నా. ఆల్‌రౌండర్‌గా గుర్తింపు పొందా. అంతర్జాతీయ క్రీడాకారుడిగా గుర్తింపు పొందాలనేది నా ఆకాంక్ష. **- నౌడూరు సుబ్రహ్మణ్య శర్మ, హైదరాబాద్**

విదేశాల్లో పూజలు చేయిస్తా

పురోహితుడిగా జీవనం సాగిస్తూనే క్రికెట్‌ను ఆరోప్రాణంగా భావిస్తా. నేను స్మార్త విద్య పూర్తి చేశా. యూఎస్ఏ, యూకే వెళ్లి సీతారామ కల్యాణం, హోమాలు చేయిస్తుంటా. 12 టోర్నమెంట్లలో పాల్గొని నాలుగు కప్‌లు సాధించా. మూఢం, అధిక మాసంలో పురోహితులకు ఖాళీ. ఆ సమయంలో క్రికెట్‌లో గుర్తింపు పొందాలని ఆడుతుంటాం. **- ముక్కరాల సిద్ధార్థశర్మ, హైదరాబాద్ జట్టు కెప్టెన్**

బ్యాటింగ్ అంటే ఇష్టం

వేదంలో కృష్ణ యజుర్వేదం పూర్తి చేశా. ఎల్ఎల్‌బీ చదువుతున్నా. క్రికెట్‌పై ఆసక్తితో ఖాళీ సమయాల్లో నేర్చుకున్నా. సుమారు 40 మ్యాచ్‌లు, 3 టోర్నమెంట్లలో పాల్గొని రెండు కప్‌లు సాధించా. బ్యాటింగ్ అంటే ఇష్టం. **- గంగాధర గౌతమకుమార్ శర్మ అవధాని, నాగోలు**

పాపం నమ్మారు!!

అక్కరకు రాని బాలికా సంరక్షణ పథకం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆడ పిల్ల పుడితే భయపడాల్సిన పని లేదు.. వారి ఉన్నతికి ఆర్థికంగా సహకారం అందిస్తామని అప్పటి ప్రభుత్వం చెప్పుకొచ్చింది. అందుకు అనుగుణంగా 2005లో బాలికా సంరక్షణ పథకం ప్రారంభించింది. ఒకరు, ఇద్దరు పిల్లలు ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. తర్వాత వచ్చిన సర్కారు 2013లో ఆ పథకం పేరు 'బంగారు తల్లి'గా మార్చింది. కానీ ఒక్కరికి కూడా రూపాయి అందలేదు. కాలక్రమంలో ఆ పథకమే ఎత్తివేశారు.

బాలికా సంరక్షణ పథకం ద్వారా ఒక ఆడపిల్ల ఉంటే 20 సంవత్సరాలు నిండిన తర్వాత రూ.లక్ష అందుతుంది. అదే ఇద్దరు బాలికలు అయితే ఒక్కొక్కరికీ రూ.30 వేల చొప్పున వస్తుంది. అమ్మాయి తల్లి లేదా తండ్రి సహజ మరణం పొందితే రూ.30 వేలు, ప్రమాదవశాత్తు మరణించినా లేదా శాశ్వత వైకల్యం కలిగితే రూ.75 వేలు, ప్రమాదవశాత్తు కొంత భాగం శాశ్వత వైకల్యం అయితే రూ.37 వేలు బీమా నగదు జమ అవుతుంది. బాలికలు 10వ తరగతి నుంచి ఇంటర్ రెండో సంవత్సరం విద్య పూర్తయ్యే వరకు ఏటా ఒక్కొక్కరికీ రూ.1200 చొప్పున ఉపకార వేతనం పొందవచ్చు. పథకం లబ్ధి ఇదీ. ఇంత వరకు బాగున్నా.. ఇంత వరకు ఏ ఒక్క లబ్ధి కూడా పిల్లలకు అందలేదు. దీంతో నిర్ణీత కాలపరిమితి పూర్తయిన బాండ్లు పట్టుకుని కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

వేలల్లో లబ్ధిదారులు.. నిబంధనల మేరకు ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిలో బాండ్లు కాలపరిమితి పూర్తయిన లబ్ధిదారులు వేలల్లో ఉన్నారు. ఒక ఆడపిల్ల ఉన్న లబ్ధిదారులు 2,357 మంది, ఇద్దరు పిల్లలు 26,731 మంది ఉన్నారు. ఇందులో పథకం కాల పరిమితి పూర్తయిన ఒక ఆడపిల్లలు 812, ఇద్దరు 3,679 మంది ఉన్నారు.

ఆకివీడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆకివీడు, ఉండి, కాళ్ల, పాలకోడేరు మండలాల పరిధిలో ఒకరు 183 మంది, ఇద్దరు 3,019 మంది ఉన్నారు. వీరిలో కాలపరిమితి అయిపోయిన ఒక ఆడపిలల్లు-74, ఇద్దరు అమ్మాయిలు-152 మంది కాగా వీరికి సుమారు రూ.3 కోట్లు రావాలి.

ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం.. బాలికా సంరక్షణ పథకానికి సంబంధించి కాలపరిమితి పూర్తయిన బాండ్లు, లబ్ధిదారుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేసి పంపుతున్నాం. త్వరలోనే నగదు అందే అవకాశం ఉంది. **- వాణీవిజయరత్నం, సీడీపీవో, ఆకివీడు**

మువ్వల సవ్వడులై.. మురిపించే రవళై!

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం సందర్భంగా ఏలూరు వైఎంహెచ్ఏ హాలులో.. గురువారం పంచరత్న కృతుల సేవా శాస్త్రీయ సంగీత, నృత్య మహోత్సవం నిర్వహించారు. తొలుత త్యాగరాజస్వామి చిత్రపటానికి నిర్వాహకులు పుష్పాంజలి ఘటించారు. కళాదీపిక నృత్య అకాడమీ బాలికలు పంచరత్న కీర్తనలకు నృత్య ప్రదర్శనలిచ్చి ప్రేక్షకులను రంజింపజేశారు. వారి హావభావాలు, ముఖకవళికలు మంత్రముగ్ధుల్ని చేశాయి. **- న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ**

రైతేరాజు సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా! 6లో

ఈనాడు-ఏలూరు: జిల్లాలో రబీ సాగుకు.. వేసవిలో తాగునీటి అవసరాలకు నీటి కొరత తలెత్తకుండా ప్రణాళికలు రూపొందించడంలో జల వనరుల శాఖ ఇంకా నిర్లిప్తంగానే వ్యవహరిస్తోంది. సమస్య వచ్చాక పరుగులు పెట్టడం కాదు. ముందుగానే ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించుకోవాలని ఈనెల 16న జరిగిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ దిశగా అడుగు పడలేదు.

మంత్రి ఆదేశించినా.. నీళ్లు నమ్ములుతున్నారే!

తాగు, సాగు నీటికి కార్యాచరణ ప్రణాళికేదీ?

400 ఇస్తే ఏ మూలకు?.. విజయవాడ బుడమేరు హెడ్ రెగ్యులేటరీ పనులు జనవరిలో ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఈ ఏడాది కృష్ణా కెనాల్ నుంచి ఏలూరుకు తాగునీటి అవసరాల నిమిత్తం 800 క్యూసెక్కులకు బదులు 400లే సరఫరా చేస్తామని చెబుతున్నారు. అదే విషయాన్ని సాగునీటి సలహా మండలి సమావేశంలో జిల్లా జలవనరుల అధికారులు చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే చింతమనేని అభ్యంతరం వ్యక్తం చేశారు. 'కృష్ణా కెనాల్ నుంచి 800 క్యూసెక్కులొస్తేనే మా నియోజకవర్గంలోని శివారు గ్రామాలకు తాగునీటి సమస్య వస్తోంది. 400 క్యూసెక్కులిస్తే ఆ నీళ్లు పెదపాడు వద్దకు కూడా రావు. వేసవిలో ఏలూరు నగరంతో సహా దెందులూరు, పెదవేగి, పెదపాడు మండలాల్లోని లక్ష మందికి నీటి సమస్య తప్పదు' అని పేర్కొన్నారు.

వారం గడిచినా.. ఎంత నీరు విడుదల చేయాలనేది మంత్రుల స్థాయిలో జరగాల్సిన నిర్ణయం కదా? 400 క్యూసెక్కులిస్తామంటే ఆ విషయం నా దృష్టికి ఎందుకు తీసుకురాలేదని అధికారులను మంత్రి మనోహర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే చింతమనేనితో సంప్రదించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించి వారం గడిచినా అతీగతి లేదు.

చెరువుల్లో జలాలు ఫిబ్రవరి వరకే.. రబీ గట్టెక్కడానికి 90 టీఎంసీల నీళ్లు అవసరం. కానీ జిల్లాలో ఉన్న నీటి వనరులతో సహా సీలేరు నుంచి తీసుకున్నా 73 టీఎంసీలకు మించి వచ్చే పరిస్థితి లేదు. ప్రస్తుతం చెరువుల్లో ఉన్న నీళ్లు ఫిబ్రవరి దాకా వస్తాయి. దీనిపై జిల్లా ఎస్ఈ దేవప్రకాశ్ మాట్లాడుతూ సీలేరు నుంచి 19.9 టీఎంసీల నీళ్లు తీసుకునేలా లేఖ రాశామన్నారు. తాగు, సాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రైతన్నగా రామానాయుడు

పాలకొల్లు, న్యూస్‌టుడే: క్రిస్మస్ సెలవు కావడంతో మంత్రి నిమ్మల రామానాయుడు స్వగ్రామం పాలకొల్లు మండలం ఆగర్తిపాలెంలో గురువారం తన పొలంలో పార చేతబట్టి పొలం పనులు చేశారు. పవర్ టిల్లర్‌తో దమ్ము చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరూ ఖాళీ సమయంలో వ్యవసాయ పనులు చేస్తే.. రైతుల కష్టం ఏమిటో అర్థమవుతుందని అభిప్రాయపడ్డారు.

సైబర్ నేరగాళ్లు పంథా మార్చారు

పరివాహన్ ఆర్టీవో చలానా పేరుతో లింకులు

ఈనాడు-ఏలూరు: సైబర్ నేరాల పంథా మారింది. ఇప్పటి దాకా డిజిటల్ అరెస్టు పేరుతో భయపెట్టి బ్యాంకు ఖాతా, పాస్‌వర్డ్ వివరాలు చెప్పించుకుని ఖాతాల్లో ఉన్న సొమ్ములను ఊడ్చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా వాహనాలకు చలానాలు పెండింగ్ ఉన్నాయని నకిలీ చలనాలు పంపి మోసగించే ప్రయత్నం చేసిన ఉదంతాలు పోలీసుల దృష్టికి వచ్చాయి. మీ వాహనంపై చలానాలు పెండింగ్ ఉన్నాయి. ఏక మొత్తంగా చెల్లించే వారికి 50 శాతం రాయితీ పేరుతో ఇటీవల ఏలూరు పడమట వీధికి చెందిన ఒకరికి వాట్సాప్‌లో 'పరివాహన్ ఆర్టీవో చలానా' పేరుతో నకిలీ ఏపీకే ఫైల్స్ పంపారు. అది చూసిన సదరు వ్యక్తి అనుమానించి ఎస్పీ కార్యాలయాన్ని సంప్రదించారు.

నాలుగు రోజుల క్రితం ఏలూరు గ్రామీణ పరిధిలో ఉండే చిరుద్యోగి ఒకరికి చలానాలు పెండింగ్ ఉన్నాయంటూ లింకు పంపారు. వాటిని వెంటనే చెల్లించకపోతే మీ వాహన వివరాలు పోలీసులకు పంపి సీజ్ చేయిస్తామని వాట్సాప్‌లో పేర్కొన్నారు. సదరు వ్యక్తికి ఈ మోసాలపై అవగాహన ఉండటంతో లింకు తెరవలేదు. మరోసారి పంపగా...చలానాలు పెండింగ్ లేవని రవాణాశాఖ, పోలీసు అధికారులతో ధ్రువీకరించుకున్నారు. ఆ లింకును పోలీసులకు చూపగా అది మోసపూరిత లింక్ అని క్లిక్ చేయరాదని సూచించారు. 'మనకు తెలియని వ్యక్తులు లింక్ పంపితే అనుమానించాలి. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ప్రభుత్వశాఖలు చలానా రుసుముల స్వీకరణకు లింకులు పంపవు. అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే కట్టించుకుంటాయి' అని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ తెలిపారు.

పుస్తకాల్లేవు.. పోటీ పరీక్షలు రాసేదెలా!

కొయ్యలగూడెం, చింతలపూడి, న్యూస్‌టుడే: విజ్ఞాన భాండాగారాలుగా వెలుగొందాల్సిన గ్రంథాలయాలు వెలవెలబోతున్నాయి. చాలాచోట్ల దిన పత్రికలు, దశబ్దాల కిందటి నవలలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. గత వైకాపా ప్రభుత్వం పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను సరఫరా చేయలేదు. ప్రస్తుతం సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువత వాటి కోసం వేచి చూస్తున్నారు. త్వరలో ప్రభుత్వ శాఖలకు చెందిన రిక్రూట్‌మెంట్లు జరగనున్న నేపథ్యంలో అవసరమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకొస్తే యువత సద్వినియోగం చేసుకుంటుంది.

కొయ్యలగూడెం గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు చాలా తక్కువ ఉన్నాయి. అవి కూడా ఎప్పటివో కావడంతో ప్రస్తుతం వాటితో పెద్దగా ఉపయోగం లేదని నిరుద్యోగ యువత చెబుతోంది. రోజూ ఈ గ్రంథాలయానికి దాదాపు 20 మంది వరకు వస్తుండేవారు. ఇటీవల వారి సంఖ్య నలుగురైదుగురికి మించి రావడం లేదు.

చింతలపూడి శాఖా గ్రంథాలయం చాలా కాలంగా అభివృద్ధికి దూరంగా ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు పుస్తకాలు అందుబాటులో లేకపోవడంతో యువత గ్రంథాలయానికి రావడం మానేశారు. గ్రంథాలయాల్లో ఏ పుస్తకాలు అవసరమో గుర్తిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శేఖర్ బాబు తెలిపారు.

గ్రంథాలయాలు: ఏలూరు జిల్లా- 29, పశ్చిమ గోదావరి- 31

పంచాయతీలపై పంచాయితీ!

కొత్తవి ఏర్పాటులో సందిగ్ధం

ఉంగుటూరు, కొయ్యలగూడెం గ్రామీణ- న్యూస్‌టుడే: స్థానిక పాలనకు కేంద్ర బిందువులైన కొత్త పంచాయతీల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. శివారు గ్రామాలను నూతన పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించింది. దీంతో ఆశావహ గ్రామాల ప్రజలు అధికారులు, పీజీఆర్ఎస్‌లో వినతులు అందజేశారు. మరికొందరు విభజనను వ్యతిరేకిస్తున్నారు. ఫలితంగా కొత్త పంచాయతీల ఏర్పాటుపై సందిగ్ధం నెలకొంది.

2011 లెక్కల ప్రకారం.. జిల్లావ్యాప్తంగా 27 మండలాల పరిధిలో 547 పంచాయతీలున్నాయి. ప్రభుత్వ సడలింపుల ప్రకారం పంచాయతీని రెండింటిగా విభజించడం, రెండింటిని ఒకటిగా కలపడం, ఒక పంచాయతీలోని గ్రామాన్ని మరో దాంట్లోకి విలీనం చేయొచ్చు. తదనుగుణంగా కొత్త పంచాయతీ ఏర్పాటుకు దరఖాస్తులొచ్చాయి. క్షేత్రస్థాయిలో అధికారులు పంచాయతీల విభజనపై 2011 లెక్కల ప్రకారం జనాభా, ప్రస్తుత ఓటర్లు, ఆదాయ వనరులపై ఆరా తీస్తున్నారు. ప్రస్తుత పంచాయతీ, ప్రతిపాదిత గ్రామానికి మధ్య దూరం, రెవెన్యూ సర్వే నంబర్ల విభజన తదితరాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. వాటికి పాలకవర్గం తప్పనిసరిగా తీర్మానం చేయాల్సి ఉంది.

ఉంగుటూరు మండలంలో 27 పంచాయతీలున్నాయి. కైకరం, వెల్లమిల్లి, నల్లమాడు, నాచుగుంటను విభజించి.. తిమ్మయ్యపాలెం, గొల్లగూడెం పరిధిలోని కొత్తగూడేనికి పంచాయతీగా ఏర్పాటు చేయడంపై డిప్యూటీ ఎంపీడీవో, ఆర్ఐ, ముగ్గురు గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులు సర్వే చేశారు. ఆయా గ్రామాల్లో పర్యటించి సాధ్యాసాధ్యాలపై ఆరా తీయగా.. పలు అభ్యంతరాలు వచ్చాయి.

కొయ్యలగూడెం మండలంలో 17 పంచాయతీలుండగా.. వంకాబొత్తప్పగూడెం, కిచ్చప్పగూడెం, గంగవరం కేంద్రాలుగా మూడు పంచాయతీలకు తీర్మానాలొచ్చాయి. యర్రంపేట నుంచి గంగన్నగూడెం పంచాయతీ ఏర్పాటు ప్రతిపాదనను మెజార్టీ సభ్యులు వ్యతిరేకించారు. మండల కేంద్రం కొయ్యలగూడేన్ని నగర పంచాయతీగా ఏర్పాటు చేయడంపై గవరవరం గ్రామస్థులు వ్యతిరేకించారు.

భిన్నాభిప్రాయాలు.. పంచాయతీ కేంద్రాలకు తమ గ్రామాలు దూరంగా ఉంటున్నాయని.. అభివృద్ధికి నోచుకోవడం లేదని కొందరు పేర్కొంటున్నారు. మరోవైపు ఆదాయ వనరుల విభజనతో పాత పంచాయతీలు నష్టపోతాయని మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. 'కొత్త పంచాయతీల ఏర్పాటుకు ఈ నెల 22 వరకు పదకొండు దరఖాస్తులొచ్చాయి. సమగ్ర సమాచారం లేకపోవడంతో అయిదింటిని వెనక్కి పంపాం. ఇంకా దరఖాస్తులు అందాల్సి ఉంది' అని ఇన్‌ఛార్జి డీపీవో అమ్మాజీ తెలిపారు.

మిన్నకుండీ ప్రాణం తీశారు!

ఉంగుటూరు, న్యూస్‌టుడే: తల్లి ఒడిలో ఆడుకుంటూ.. తండ్రి ఎదపై సేదదీరుతూ.. హాయిగా, ఆనందంగా గడిపాల్సిన ఆ బాలుడి జీవితం అర్ధాంతరంగా ముగిసిపోయింది. అతడిని కుండీ రూపంలో మృత్యువు కబళించింది. ఈ విషాద ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. చేబ్రోలు పోలీసుల కథనం మేరకు.. నాచుగుంట రైల్వే గేటు సమీప కాలనీలో కలిదిండి జాన్, భవాని దంపతులు నివాసముంటున్నారు. నత్తలు పట్టి విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. వీరికి ఇద్దరు తనయులు కాగా, బుధవారం పెద్ద కుమారుడిని అత్తారింట్లో దించిన జాన్.. నత్తలు పట్టేందుకు చిన్న కుమారుడు జయరాజు(18 నెలలు)ను వెంట తీసుకెళ్లారు. వాటిని పట్టి.. నాచుగుంట వద్ద జాతీయ రహదారి పక్కన విక్రయించారు. ఇంటికి వెళ్దామనుకొని కుమారుడిని చూడగా.. అక్కడ కనిపించలేదు. చుట్టుపక్కల గాలించగా గేట్‌వాల్వ్ కుండీలో బాలుడు మునిగిపోతూ కనిపించాడు. వెంటనే అతడిని బయటకు తీసి ద్విచక్ర వాహనంపై తాడేపల్లిగూడెంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కణ్నుంచి ప్రాంతీయాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు బాలుడు మృతి చెందాడని నిర్ధారించారు. తండ్రి జాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చేబ్రోలు ఎస్సై సూర్యభగవాన్ తెలిపారు.

ఊపిరి పోయాక మూత వేసి.. నాచుగుంటలో సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకం(సీపీడబ్ల్యూఎస్) ఉంది. దీని నిర్వహణ అధ్వానంగా ఉంది. పథకం సైతం నిరుపయోగంగా మారింది. ఏలూరు కాలువ గట్టు పక్కనున్న గేట్ వాల్వ్ కుండీకి మూత లేకపోవడంతో బాలుడు అందులో పడి మృతి చెందాడు. సీపీడబ్ల్యూఎస్ సిబ్బంది నిర్లక్ష్యం పసిప్రాణాన్ని బలితీసుకుంది. గురువారం కుండీకి మూత వేశారు.

(c) eenadu

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
25న రాత్రి 10గంటల సమయానికి	26న	27న
ధర్మప్పారాయ నిలయం	40	83
తితిదే సత్రం	02	16
రాణీ చిన్నమ్మారావు సత్రం	24	26
కాటేజీలు	25	27
బాలాజీ	05	05

సంప్రదించాల్సిన నంబర్లు:
90375 69891, 90375 67892
ఆన్‌లైన్ బుకింగ్ కోసం: www.aptemples.ap.gov.in

దళితులకు ప్రత్యేక పంచాయతీలు అవసరం

చింతలపూడి, న్యూస్‌టుడే: ప్రతి దళితవాడను పంచాయతీగా చేయాలని ఎయిమ్ అధ్యక్షుడు పీవీ సునీల్ కుమార్ అన్నారు. గురువారం చింతలపూడి పట్టణంలోని ఆర్సీఎం, సీఎస్ఐ చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ సంబంధ వ్యాఖ్యలు చేశారు. ప్రతీ దళిత వాడకు రూ.2 కోట్ల నిధులు రావాలని పదేళ్లుగా కృషి చేస్తున్నానన్నారు. దళితులకు అధికారం రావాలి - దళిత వాడలకు నిధులు కావాలని అడిగే విధంగా ప్రతి వ్యక్తిలో చైతన్యం రావాలన్నారు. ప్రతీ ఒక్కరికీ లీగల్ ఎవేర్‌నెస్ ఉండాలని వివరించారు.

బ్యాట్లు ఝుళిపించి.. వికెట్లు పడగొట్టి!

హోరాహోరీగా సాగుతున్న పోటీలు

గెలుపొందిన నూజివీడు ట్రిపుల్ ఐటీ జట్టు (జూనియర్ విభాగం)

విజయం సాధించిన ఏలూరు రామచంద్ర కళాశాల జట్టు

విజేతగా నిలిచిన నూజివీడు ట్రిపుల్ ఐటీ జట్టు (సీనియర్ విభాగం)

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ప్రజెంట్స్' 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్- 2025 క్రికెట్ పోటీలు ఏలూరు ఆశ్రం వైద్య కళాశాల క్రీడా మైదానంలో గురువారం కొనసాగాయి. నాలుగో రోజు బ్యాటర్లు బ్యాట్లు ఝుళిపించగా.. బౌలర్లు వికెట్లు పడగొట్టారు. అంపైర్లుగా సన్నిధి బ్రహ్మాజీ, శింగవరపు రవితేజ, స్కోరర్‌గా ముత్యాల మేఘనాథ్ వ్యవహరించారు.

ట్రిపుల్ ఐటీ ధమాకా.. ఉదయం జూనియర్ విభాగంలో సీఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల(ఏలూరు), ట్రిపుల్ ఐటీ(నూజివీడు) మధ్య తొలి మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ట్రిపుల్ ఐటీ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత పది ఓవర్లకు 107 పరుగులు చేసింది. ఆ జట్టులో ఆర్. చందు నాయక్ 43 పరుగులతో రాణించారు. ఛేదనలో సీఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల తడబడింది. 82కే పరిమితమై 25 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. నూజివీడు జట్టులో అశోక్ మూడు వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టును దెబ్బతీశారు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ప్లేయర్స్ ఆఫ్ ది డే జయంత్ సాయి(44 పరుగులు), శ్రీహర్ష(3 వికెట్లు)

రామచంద్రదే విజయం.. సీనియర్ విభాగంలో సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల(ఏలూరు), రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల(ఏలూరు) జట్ల మధ్య రెండో మ్యాచ్ నిర్వహించారు. తొలుత బ్యాటింగ్ చేసిన రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల జట్టు 73 పరుగులు చేసింది. జయంత్ 44 పరుగులతో కీలకపాత్ర పోషించారు. 74 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 45 పరుగులకే పరిమితమైంది. శ్రీహర్ష మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో ముఖ్య భూమిక పోషించారు.

విజృంభించిన లోవరాజు.. మధ్యాహ్నం సీనియర్ విభాగంలో ట్రిపుల్ ఐటీ(నూజివీడు), ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్(ఏలూరు) మధ్య మూడో మ్యాచ్ జరిగింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ట్రిపుల్ ఐటీ జట్టు 93 పరుగులు చేసింది. ఆ జట్టు బ్యాటర్ లోవరాజు కేవలం 11 బంతుల్లో 32 పరుగులు చేసి సత్తా చాటారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల జట్టు 56 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ట్రిపుల్ ఐటీ జట్టు బౌలర్లు కె.గణేశ్ మూడు, పరమేశ్వర్, సతీశ్‌రాయ్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

మ్యాచ్‌ల వివరాలు 26-12-2025 (శుక్రవారం) ఆశ్రం మెడికల్ కాలేజ్, ఏలూరు గ్రౌండ్‌లో
ఉదయం 8 గం॥లకు: శ్రీ శారద జూనియర్ కాలేజ్, నూజివీడు X హేలాపురి పాలిటెక్నిక్ కాలేజ్, ఏలూరు
ఉదయం 11.00 గం॥లకు: రామచంద్ర ఇంజినీరింగ్ కాలేజ్, ఏలూరు X ట్రిపుల్ ఐటీ ఇంజినీరింగ్ కాలేజ్, నూజివీడు
మధ్యాహ్నం 2 గం॥లకు: ట్రిపుల్ ఐటీ జూనియర్ కాలేజ్, నూజివీడు X 26వ తేదీ ఉదయం 8 గంటలకు గెలిచిన జట్టు



నైపుణ్యాలుంటే.. కొలువులు మీ వెంటే

నిట్ శిక్షణ, ఉపాధి కల్పన విభాగాధిపతి వీరేశ్‌కుమార్

ఈనాడు డిజిటల్, భీమవరం - న్యూస్‌టుడే, ఏపీ నిట్ (తాడేపల్లిగూడెం అర్బన్)

పుస్తకాల్లోని అంశాలను బట్టీ పడితే మార్కులొస్తాయి.. ఉద్యోగాలు రావు. వాటిలోని విజ్ఞానంతోపాటు మారుతున్న సాంకేతికతను తెలుసుకొని వ్యక్తిగత నైపుణ్యాలు మెరుగుపరుచుకుంటేనే మనమేంటనేది తెలుస్తుంది. అలాంటప్పుడే పరిశ్రమలే యువతను వెతుక్కుంటూ వస్తాయంటున్నారు జాతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ (నిట్-ఆంధ్రప్రదేశ్) శిక్షణ, ఉపాధి కల్పన సెల్ విభాగాధిపతి డాక్టర్ వీరేశ్‌కుమార్ జీబీ. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అవకాశాలను నేటి యువతరం అందిపుచ్చుకోవాలని ఆయన సూచిస్తున్నారు.

మార్కెట్ అవసరాలు గుర్తించాలి..
ఎంచుకున్న కోర్సుల్లో వ్యక్తిగత నైపుణ్యం మెరుగుపర్చుకోవాలి. ప్రపంచం అరచేతిలో గ్యాడ్జెట్లా మారిపోయింది. మార్కెట్ అవసరాలు గుర్తించి వాటికనుగుణంగా మన ప్రయత్నాలు సాగాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆలోచించాలి. సివిల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, బయో టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్.. ఇలా ఏ గ్రూపు చూసినా అన్నింటా సాంకేతికత ముడిపడి ఉంది. వాటిపై అవగాహన పెంచుకొని పట్టు సాధించాలి.

లోపాలు సరిచేసుకోవాలి
ప్రాంగణ నియామకాలకు వచ్చే సంస్థల గురించి పూర్తిగా తెలుసుకోవాలి. రెజ్యూమ్‌లో మీ గురించి ఎలా వివరించారు? వివిధ వేదికలపై మీ సామర్థ్యాలను ఎలా చూపుతున్నారు, నిర్వహణ నైపుణ్యాలు ఎలా ఉన్నాయి, నాయకత్వ లక్షణాలు ఎలా ప్రజెంట్ చేస్తున్నారనే దానిపై దృష్టి సారించాలి. ప్రాంగణ నియామకాలకు సిద్ధమయ్యేనాటికి అన్ని ప్రాథమిక అంశాల్లో దృఢంగా ఉండాలి. అకడమిక్‌గా, నైపుణ్యాలపరంగా లోపాలు సరిదిద్దుకోవాలి.

ఉద్యోగం రాకుండా బయటకెళ్తే..
నిట్‌లో 90 శాతం మంది ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారు. వారిలో కొంతమంది అత్యధిక ప్యాకేజీలు పొందుతున్నారు. ఒకవేళ ఉద్యోగం రాకుండా కళాశాల నుంచి బయట కొచ్చేవారు ఉన్నత చదువుపై దృష్టి సారించాలి. ఎంటెక్ చేస్తే రెండేళ్ల పాటు స్టైపెండ్ వస్తుంది. ఆర్థిక వెసులుబాటు ఉండడంతో లోపాలు అధిగమించాలి. లేదా కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేస్తే అనుభవం వస్తుంది. మంచి ఆలోచన ఉంటే అంకురం మొదలుపెట్టొచ్చు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి హామీ లేకుండానే రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తోంది.

ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా
నిట్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇంక్యుబేషన్ సెంటర్ ఉంది. వారి ఆలోచనలకు ఇక్కడ ప్రాణం పోయొచ్చు. వారికి ఆర్థిక సహకారం కూడా అందుతుంది. నిర్ణీత కాలంలో ప్రాజెక్టు పూర్తయిన తర్వాత వాటిని చెల్లించాలి.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

రైతేరాజు

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

పాలు పోసుకున్న వడ్ల గింజలు

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

★ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

సహ్యాద్రి సిందూర బియ్యం

అమ్మవారిని దర్శించుకుంటున్న శ్రీనివాసరావు, చిత్రంలో ఎమ్మెల్యే చంటి తదితరులు

గంగానమ్మ సేవలో పల్లా

ఏలూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: స్థానిక దక్షిణపు వీధిలో గంగానమ్మ జాతర నేత్రపర్వంగా కొనసాగుతోంది. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే బడేటి చంటి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు జాతర కమిటీ సభ్యులు శ్రీనివాసరావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జ్ఞాపిక అందజేసి శాలువాతో సత్కరించారు.

పెరిగిన విద్యార్థులు.. పెరగని కేంద్రాలు!

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఈ ఏడాది మొత్తం 24,285 మంది పరీక్ష రాయనున్నారు. రుసుం చెల్లింపు, నామినల్ రోల్ ప్రక్రియ పూర్తవడంతో.. ప్రభుత్వ పరీక్షల విభాగం తుది జాబితా విడుదల చేసింది. జిల్లాలో గతేడాది పరీక్ష రాసిన వారి కంటే ఈ దఫా 1,920 మంది పెరిగారు. వచ్చే ఏడాది మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి.

పది పరీక్షలకు 24,285 మంది నమోదు

గతంలో పరీక్షలు రాసిన వారి వివరాలు

సంవత్సరం	విద్యార్థులు
2023– 24	23,163
2024– 25	22,365

కేంద్రాలు 133.. జిల్లాలో పరీక్షల నిర్వహణకు 133 కేంద్రాలు ఏర్పాటు చేశారు. గతేడాది అవే కేంద్రాలు కొనసాగాయి. విద్యార్థుల సంఖ్య పెరిగినా.. పరీక్ష కేంద్రాల సంఖ్య మాత్రం పెంచలేదు. అందుబాటులోని కేంద్రాల్లోనే విద్యార్థులను సర్దుబాటు చేయనున్నారు.

అత్యధికులు ఆంగ్ల మాధ్యమమే.. పరీక్షలకు హాజరవుతున్న వారిలో అత్యధికులు ఆంగ్ల మాధ్యమం విద్యార్థులే. సుమారు 94 శాతం మంది ఆంగ్ల మాధ్యమంలోనే రాయనున్నారు. పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్ల కేటాయింపులో కొత్త మార్పులు చేసింది. పారదర్శకతకు ఆన్‌లైన్ విధానం ద్వారా ఇన్విజిలేటర్లు, ముఖ్య పర్యవేక్షకులు, విభాగాధికారులను నియమించనున్నారు. మూల్యాంకనం, మార్కుల లెక్కింపులో తప్పుల్లేకుండా ఉండేందుకు ఈసారి ట్యాబ్‌ల ద్వారా మార్కులు నమోదు చేయనున్నారు.

ప్రశ్న: కోకో పంటలో ఆకులు, పిందెలు పసుపుపచ్చ, తెల్లగా మారుతున్నాయి. నివారణ ఎలా?
- ఈశ్వర నారాయణ, జంగారెడ్డిగూడెం

డా. పి.విజయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం
మీరు అడగాల్సిన నంబరు: 73826 33692

సమాధానం: ఇనుము, జింక్ సూక్ష్మ ధాతు లోపాల వలన ఆకులు, పిందెలు రంగు మారతాయి. నివారణకు ప్రతి చెట్టుకు 25 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ నేలకు అందించాలి. లేదా నిమ్మ ఉప్పుతో కలిపిన 10 శాతం అన్నబేది పిచికారీ చేస్తే ఇనుప ధాతువు లోపాన్ని నివారించవచ్చు. జింకు ధాతు లోప నివారణకు 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

చలిగాలులతో ఆక్వాకు నష్టం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఆక్వాసాగులో వనామీ రొయ్యలపై చలిగాలులు తీవ్ర ప్రభావం చూపి అవి వ్యాధుల బారిన పడి మృతి చెందుతున్నాయి. ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా నష్టాన్ని నివారించవచ్చని ఆక్వా నిపుణుడు అడబాల గోపాలరావు సూచించారు. ప్రస్తుత పరిస్థితిలో సాగుకు వేచి చూడటమే మేలని, వాతావరణ పరిస్థితులతో రొయ్యలకు వ్యాధినిరోధక శక్తి సన్నగిల్లి అవి వైరస్ బారిన పడే ప్రమాదం ఉందన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో సాగు చేయాల్సి వస్తే నష్ట నివారణకు పలు జాగ్రత్తలు పాటించాల్సి ఉందన్నారు.

నేల కనబడేలా ఆరబెట్టాలి.. చెరువులో నీరు మొత్తం బయటకు తోడి నేల కనబడేలా చేయాలి. అలా పది నుంచి పదిహేను రోజులు ఆరబెట్టాలి. అనంతరం నేల దున్నాలి. తర్వాత భూసార పరీక్ష చేయించాలి. నిర్ధారించిన మేర ఎరువులు, ముగ్గు, జింకు తదితర వాటిని నేలపై చల్లాలి. చెరువును నీటితో నింపి జియోలైట్ వంటి వాటిని చల్లాలి. చెరువు నేలపై చల్లిన వాటి ప్రభావం లేదని నిర్ధారించుకున్న అనంతరం రొయ్య పిల్లలు వదలాలి. చెరువులో రొయ్య పిల్లలకు చాలినంత ఆక్సిజన్ అందేందుకు వీలుగా నిరంతరం ఏరియేటర్లు తిప్పాలి. చెరువులో చెక్‌నెట్‌లు ఏర్పాటు చేసి మేత తినేదానికి అనుగుణంగానే అందించాలి. మేత వృథా చేయకూడదు.

మిరప పంటలో సస్యరక్షణ

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: మిరప సాగులో పంటకు తెగుళ్లు, పురుగులు ఎక్కువగా ఆశిస్తుండటంతో అన్నదాతలు అధిక దిగుబడులు సాధించలేకపోతున్నారు. సరైన సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించొచ్చని ఉద్యానశాఖాధికారిణి ప్రసన్న తెలిపారు.

తామర పురుగు: రెక్కల పురుగులు ఆకుల అడుగున చేరి రసాన్ని పీల్చడం వల్ల ఆకులు పైకి ముడుచుకుంటాయి. పిందెలు రాగి రంగులోకి మారి పూత నిలిచిపోతుంది. దీని నివారణకు లీటరు నీటికి ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు. లేదా డైఫెన్‌థియూరాన్ 1.5 గ్రాములు లేదా స్పైనోసాడ్ 0.25 మి.లీ. చొప్పున కలిపి ఆకుల అడుగు భాగం తడిచేలా పిచికారీ చేయాలి.

నల్ల తామర పురుగు ఉద్ధృతి నవంబరు-డిసెంబరు మాసాల్లో ఎక్కువ ఉంటుంది. సిఫార్సు చేసిన మోతాదులో 260 కిలోల యూరియా, 150 సింగిల్ సూపర్ ఫాస్పేట్ మరియు 48 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి. నత్రజని ఎరువులను సిఫార్సుకు మించి వాడితే ఈ పురుగు ఉద్ధృతి పెరుగుతుంది. ఎకరానికి 20 లేదా 30 జిగురు పూసిన నీలి, పసుపు రంగు అట్టలను పొలంలో అమర్చాలి.

తెల్లనల్లి పురుగు.. రసం పీల్చితే ఆకు పైకి ముడుచుకుంటుంది. ఆకుల కాడలు సాగి ముదురు ఆకుపచ్చగా మారతాయి. మొక్కల పెరుగుదలను దెబ్బ తీస్తుంది. దీని నివారణకు నీళ్లలో కరిగే గంధకం 3 గ్రాములు, ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. పైన, కింది ముడత ఎక్కువగా ఉంటే లీటరు నీటికి స్పైరోమెసిఫెన్ 0.8 మి.లీ లేదా క్లోరోఫెనాపైర్ 2 మి.లీ చొప్పున పిచికారీ చేయాలి.

కొమ్మఎండు, కాయకుళ్లు తెగులు.. ముదురుకొమ్మల బెరడుపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. కొమ్మలు పై నుంచి కిందకు ఎండుతాయి. పండుకాయల మీద నల్లటి మచ్చలు ఏర్పడి కాయలు కుళ్లిపోతాయి. ఈ లక్షణాలు కనపడితే లీటరు నీటికి ప్రొపికొనజోల్ 1 మి.లీ లేదా డైఫెన్‌కొనజోల్ 0.5 మి.లీ లేదా అజాక్సీస్ట్రోబిన్ 1.0 మి.లీ , 5% పైర్లోస్ట్రోబిన్+55% మెటిరమ్(కాబ్రియోటాప్ 3 గ్రా) చొప్పున కలిపి పూత, కాయలు పండుబారే సమయంలో పిచికారీ చేయాలి. కాయకుళ్లు తెగులు సోకిన మొక్కల నుంచి విత్తనం సేకరించకూడదు.

మొక్కఎండు.. ఇది సోకిన మొక్కలు వడలిపోయి, ఎండిపోయి, పూత పిందె, ఆకులు రాలిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపిన ద్రావణంతో వడలిపోయిన చెట్టు మొదలు, చుట్టుపక్కల ఉన్న మొక్క మొదలు తడిపి నత్రజని మరియు నీటి తడులు తగ్గించాలి. పంట మార్పిడి తప్పనిసరిగా చేయడంతో ఈ తెగులును నివారించవచ్చు.

డిజైన్.. బ్రాండ్‌కు మౌన రాయబారి

కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధ్యాపకులు, గ్రాఫిక్ డిజైనర్ ప్రతాప్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: డిజైన్ అనేది ఒక బ్రాండ్‌కు మౌన రాయబారి అని ప్రముఖ గ్రాఫిక్ డిజైనర్ కేవీ.ప్రతాప్ తెలిపారు. గురువారం నూజివీడు ట్రిపుల్ ఐటీలో పీయూసీ విద్యార్థులకు గ్రాఫిక్ డిజైనింగ్‌పై కార్యశాల నిర్వహించారు. టెక్‌జైట్ 25- క్వాంటమ్ టెక్నాలజీస్ 2.0లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ గ్రాఫిక్ డిజైన్, దాని మౌలిక సూత్రాలు, ఉపయోగించే రంగాలు, వివిధ డిజైన్ టూలింగ్ టూల్స్, కాన్సెప్ట్, స్ట్రాటజీ వంటి అంశాలపై ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో పీయూసీ విద్యార్థులు పాల్గొన్నారు. టెక్‌జైట్ నిర్వాహకులు ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్, ఏవో లక్ష్మణరావు, డీన్ చిరంజీవి పర్యవేక్షించారు.

పూడిక తీసి.. గుట్టలా పోసి!

ఏలూరు - జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారిలోని తంగెళ్లమూడి సమాధులతోట ఎదురు మురుగు కాలువలో ఇటీవల పూడిక తీశారు. దాన్ని రోడ్డుపై కుప్పలా పోసి వదిలేశారు. రోజులు గడుస్తున్నా తొలగించకపోవడంతో రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు అపరిశుభ్రత నెలకొనడంతో పాటు దుర్వాసన వస్తోందని వారు వాపోతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి పూడిక తొలగించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, తంగెళ్లమూడి(ఏలూరు గ్రామీణ)

ఆంధ్రప్రదేశ్ :: దేవదాయ ధర్మదాయ శాఖ
ఇ. ప్రొక్యూర్‌మెంట్ నోటీసు
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఏలూరు టౌన్ మరియు జిల్లా నందుగల శ్రీ జనార్దన స్వామి & శ్రీ నగరేశ్వర కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవాలయమునకు రీ-ప్లాస్టరింగ్ చేయుటకు రూ. 30.00 లక్షలకు టెండరు పిలుచుట జరుగుచున్నది. ఇతర వివరములకు వెబ్‌సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.
25-12-2025 సం/- కార్యనిర్వహణాధికారి, సెల్: 98665 75779

ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులకు అన్నిరకాలుగా ప్రోత్సాహం కల్పిస్తుందని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ కె.బుచ్చిరామ్‌ప్రసాద్ అన్నారు. భీమవరంలోని గన్నాబత్తుల క్రీడా మైదానం, కేజీఆర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పురోహిత క్రికెట్ లీగ్ పోటీల్లో ఐదో రోజైన గురువారం ఆయన మ్యాచ్‌ని తిలకించి మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో ప్రారంభించిన పోటీల ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవుతారని నిర్వాహకులను అభినందించారు. కార్పొరేషన్ సభ్యులు చెరుకుపల్లి సంతోష్, ఫణికుమార్, క్రికెట్ పోటీల ఆర్గనైజర్లు బ్రహ్మజోశ్యుల సుబ్రహ్మణ్యంశర్మ, సత్యప్రసాద్‌శర్మ, చందూరి కామేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా పోటీలు.. రాష్ట్రస్థాయి పురోహిత క్రికెట్ లీగ్ పోటీల్లో గురువారం అమలాపురం, తిరుపతి జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి.

శ్రీవారి గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు

దొరసానిపాడులో మట్టి రోడ్డు చదును చేస్తూ..

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలలో ఈ నెల 29న జరిగే శ్రీవారి గిరి ప్రదక్షిణకు ఆలయ అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం కొండ దిగువన దొరసానిపాడు టోల్ గేట్ నుంచి రాళ్లకుంట సెయింట్ గ్జేవియర్ పాఠశాల వరకు ఉన్న మట్టి రోడ్డును అభివృద్ధి చేస్తున్నారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు, గోవింద స్వాములకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు గోతుల్లో మట్టి పోసి చదును చేస్తున్నారు. కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ జరిగే మార్గంలో దాతల సహకారంతో భక్తులకు, గోవింద స్వాములకు అల్పాహారం, పండ్లు, మంచి నీరు, పాలు వంటివి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పాలనా దక్షుడు వాజ్‌పేయీ

విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలనా దక్షుడు, అజాత శత్రువు మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయీ అని భాజపా జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్ అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి సందర్భంగా.. స్థానిక ఆశ్రం కూడలిలోని ఆయన విగ్రహానికి గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు కురెళ్ల సుధాకర్, మాలతీరాణి, తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

శతాధిక వృద్ధురాలి మృతి

రాఘవమ్మ (పాతచిత్రం)

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెదపాలపర్రుకు చెందిన శతాధిక వృద్ధురాలు కోడూరు రాఘవమ్మ (102) గురువారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆమెకు ఆరుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పలువురు నాయకులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. **6.65** పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

శిథిల వంతెన... ప్రమాదం చెంతన

లోతువాగు వద్ద...

వేలేరుపాడు మండలం ఇప్పలగుంపు - కోయమాధారం మధ్యలో ఉన్న లోతు వాగు వంతెన శిథిలావస్థకు చేరింది. రక్షణ గోడలు విరిగిపోయాయి. అశ్వారావుపేటకు వెళ్లే ప్రధాన మార్గంలోని వంతెన కావడంతో.. నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. ఎప్పుడు కూలుతుందోనని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. అలాగే పోలవరం నుంచి తాలూకా ఆఫీసుకి వెళ్లే మార్గంలో బ్రిటీష్‌వారి హయాంలో నిర్మించిన వంతెన గోడలు బీటలు వారాయి. అయిదు పంచాయతీల్లోని 22 గ్రామాల ప్రజలు నిత్యం దీనిపై నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఊహించని ప్రమాదం జరగకముందే కనీసం మరమ్మతులైనా చేసి తమ ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ, పోలవరం

పోలవరం- తాలూకా ఆఫీసుకు వెళ్లే మార్గంలో వారధి ఇలా...

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

అలరించిన నృత్య హేల

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తూర్పువీధి గంగానమ్మ జాతర సందర్భంగా.. గురువారం అభినయ నృత్యభారతి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు వివిధ గీతాలకు ప్రదర్శించిన నృత్యాలు చేస్తూ.. భక్తులను మంత్రముగ్ధుల్ని చేశారు. అనంతరం నిర్వాహకులు వారిని అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత మహాసభల బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక సంఘ కార్యాలయంలో గురువారం గోడపత్రికలు ఆవిష్కరించారు. ప్రతి మూడేళ్లకోసారి అఖిల భారత మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాజాగా జనవరి 4న విశాఖపట్నం వేదికగా బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు వివరించారు. అఖిల భారత అధ్యక్షుడు డాక్టర్ కె.హేమలత, ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, నాయకులు ప్రసంగిస్తారని.. కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాల నాయకులు తరలిరావాలని ఆయన కోరారు.

పాకలో జన్మించి.. లోకాన్ని రక్షించి!

భీమడోలు అర్చిఎం చర్చిలో ప్రసంగిస్తున్న ఫాదర్లు

భీమడోలులో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

దుగ్గిరాలలో కేక్ కోస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ తదితరులు

ఏలూరు ఐసీఎం కథెడ్రల్ చర్చిలో వాక్యోపదేశం చేస్తున్న బిషప్ రాజు

సెయింట్ పాల్స్ లూథరన్ చర్చిలో ఎమ్మెల్యే చంటి

లూథరన్ చర్చిలో బాల ఏసును ప్రార్థిస్తున్న విశ్వాసులు

ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజక వర్గాల్లో క్రిస్మస్ సంబరాలు గురువారం అంబరాన్నంటాయి. అన్ని ప్రాంతాల్లోని చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏలూరు అమీనాపేట సెయింట్ పాల్స్ లూథరన్ చర్చి, అప్పలస్వామి కాలనీ ఎరూషలెం ప్రార్థనా మందిరంలో ఎమ్మెల్యే బడేటి చంటి భారీ కేక్ కోసి.. విశ్వాసులు శుభాకాంక్షలు తెలిపారు. ఆల్ సెయింట్స్ ఐసీఎం కథెడ్రల్ చర్చిలో బిషప్ జయరాజు వాక్యోపదేశం చేశారు. పెదవేగి మండలం దుగ్గిరాలలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ క్రిస్మస్ కేక్ కోసి.. అందరికీ పంచిపెట్టారు. రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి కేక్ కోశారు. గణపవరం మరనాథ స్వస్థలంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పాల్గొని ప్రార్థనలు చేశారు. దెందులూరు, పెదపాడు, భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు తదితర మండలాల్లోనూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని చర్చిల్లో విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపనలు చేశారు. - న్యూస్‌టుడే బృందం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ? సత్రంపాడు యాదవ నగర్ కాలనీలో వీధి దీపం ఏర్పాటు చేయలేదు. ఇక్కడ కొత్త విద్యుత్తు స్తంభం వేసి.. దీపం అమర్చకుండా వదిలేశారు. రాత్రివేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. పిల్లలు బయటకొచ్చేందుకు భయపడుతున్నారు. - **స్థానికుడు**

✔ సమస్య నా దృష్టికి రాలేదు. కాలనీలో వీధి దీపం ఏర్పాటు చేసేలా సిబ్బందిని ఆదేశిస్తా. - **పవన్, విద్యుత్తు ఏఈ, నగరపాలక సంస్థ**

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ? రామచంద్రరావుపేట గోసంరక్షణ సమితి వీధిలోని అన్న క్యాంటీన్ సమీపంలో వీధి కుక్కల బెడద ఎక్కువ ఉంటోంది. గుంపులుగా తిరుగుతూ స్థానికులపై దాడి చేస్తున్నాయి. వాహనదారుల వెంటపడుతున్నాయి. - **ప్రసాద్, వైద్యుడు**

✔ రామచంద్రరావుపేటలో కుక్కల సమస్య పరిష్కరిస్తాం. వాటికి సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయిస్తాం. - **భానుప్రతాప్, కమిషనర్**

నిడమర్రు, న్యూస్‌టుడే: ? పెదనిండ్రకొలను- నిడమర్రు గ్రామాల మధ్య 1.6 కి.మీ. మేర రహదారి అధ్వానంగా తయారైంది. ఈ మార్గంలో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. - **కూనపరాజు కృష్ణంరాజు**

✔ రోడ్డు నిర్మాణానికి రూ.80 లక్షలతో ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే రహదారి నిర్మిస్తాం. వాహనదారులకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం. - **భాస్కరరావు, ర.భ.శా. ఏఈ, నిడమర్రు**

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ?అడవికొలను కాలనీలో మురుగు కాలువలు పూడికతో నిండిపోయాయి. వాడుకపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. దోమలు విజృంభిస్తున్నాయి. - **కృష్ణ,**

✔ కాలువల్లో వెంటనే పూడిక తీయిస్తాం. దుర్గంధం రాకుండా బ్లీచింగ్, దోమల నివారణ మందులు పిచికారీ చేయిస్తాం. - **స్వామి, ఈవోపీఆర్డీ**

నిండిన చెరువు.. **నిడమర్రు, న్యూస్‌టుడే:** పెదనిండ్రకొలనులోని చెరువును పూర్తి స్థాయిలో నింపారు. 'తగ్గిన నీరు.. తప్పని బేజారు' శీర్షికన ఈ నెల 18న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి పంచాయతీ సిబ్బంది స్పందించారు. గ్రామస్థులకు ఇబ్బందుల్లేకుండా చెరువును నింపారు.

మట్టి పోసి.. మమ అనిపించేసి!

రోడ్డు పనుల్లో నాణ్యతకు తిలోదకాలు

ఏలూరు వంగాయగూడెం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో.. పొక్లెయిన్‌తో రోడ్డు అంచు చదును చేస్తున్న దృశ్యమిది. వాస్తవానికి కంకర వేసి అంచు పటిష్ఠం చేయాల్సి ఉండగా.. మట్టి పోసి మమ అనిపిస్తున్నారు.

దెందులూరు, ఏలూరు గ్రామీణ- న్యూస్‌టుడే: దెందులూరు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి పనులు వేగంగా చేపడుతున్నారు. సంక్రాంతి నాటికి గుంతలు రహిత రహదారుల ఏర్పాటే లక్ష్యంగా.. కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులేస్తోంది. కొన్నిచోట్ల గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రధానంగా ఏలూరు వంగాయగూడెం నుంచి పెరికీడు వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలిచ్చారు. రూ.52 కోట్ల ఎన్డీబీ నిధులతో రెండేళ్ల కిందట పనులు ప్రారంభించారు. గత ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడంతో గుత్తేదారులు పనులు ఆపేశారు.

గ్రావెల్ వేయకుండానే.. ఇటీవల కూటమి సర్కారు ఈ రోడ్డు నిర్మాణాన్ని వేగవంతం చేసింది. వంగాయగూడెం నుంచి క్యాన్సర్ ఆసుపత్రి సమీపం, కొత్తూరు, వసంతవాడ తదితర ప్రాంతాల్లో సీసీ రహదారులు నిర్మిస్తున్నారు. ప్రధాన రహదారి రెండు భాగాలకు ఓవైపు సీసీ రోడ్డు నిర్మించారు. అంచుల్లో గ్రావెల్ వేసి చదును చేయాల్సి ఉండగా.. రహదారి ఏర్పాటులో భాగంగా తవ్విన మట్టితో మమ అనిపిస్తున్నారు. ఫలితంగా అంచుల్లో త్వరితం కుంగిపోయే ప్రమాదముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కన్నెత్తి చూడక.. నియోజకవర్గంలో బీటీ రోడ్లు నిర్మించే ప్రాంతాల్లోనూ మట్టితోనే పొక్లెయిన్ల సాయంతో అంచులు పూడ్చేస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షించాల్సిన అధికారులు.. ఆ దిశగా చొరవ చూపడం లేదు. ఇదే అదనుగా గుత్తేదారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 'ప్రస్తుతం పనులు నిర్మాణ దశలో ఉన్నాయి. అంచనాల్లో పేర్కొన్నట్లే పనులు సాగుతున్నాయి. ఇంకా పూర్తిగా పనులు కాలేదు. ఆలోపు నాణ్యత ప్రమాణాలతో పనులు చేయిస్తాం' అని ర.భ.శా. ఎస్ఈ శంకర్ రెడ్డి తెలిపారు.

మండల కేంద్రం పెదపాడు సమీప బీటీ రోడ్డు అంచుల్లో మట్టి పోసి వదిలేసిన చిత్రమిది. భారీ వర్షం కురిస్తే అంచుల్లోని మట్టి కొట్టుకుపోయే పరిస్థితి నెలకొంది.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కేవీ గుడివాకలంక ఉపకేంద్రం పరిధిలో 33 కేవీ విద్యుత్తు తీగలు లాగుతున్నందున.. శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు. కొక్కిరాయిలంక, పైడిచింతపాడు, ప్రత్తికోళ్లలంక, కోమటిలంక, పెద్దయగిరిపల్లి, చిన్నయగిరిపల్లి గ్రామాలకు సరఫరా ఉండదని.. వినియోగదారులు గమనించి సహకరించాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు.

దివ్యాంగుడికి బడేటి చేయూత

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక హనుమాన్ నగర్‌కు చెందిన దివ్యాంగుడు శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే బడేటి చంటి చేయూతనిచ్చారు. తన సొంత నిధులతో బడ్డీ కొట్టు ఏర్పాటు చేయించి గురువారం ప్రారంభించారు. చంటి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు వైకాపా నాయకులు శ్రీనివాస్ దుకాణాన్ని తొలగించారన్న విషయం తన దృష్టికొచ్చిందన్నారు. దాంతో కొత్త బడ్డీ కొట్టు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు.

ఏలూరు అర్బన్: తెదేపా జిల్లా కమిటీలో నియోజకవర్గానికి చెందిన ఏడుగురు చోటు దక్కించుకున్నారు. స్థానిక బడేటి విడిది కార్యాలయంలో వారిని ఎమ్మెల్యే చంటి గురువారం సన్మానించారు. మేయర్ నూర్జహాన్, నాయకులు పార్థసారథి, శివప్రసాద్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అజాత శత్రువు వాజ్‌పేయీ

ఉంగుటూరు, న్యూస్‌టుడే: మాజీ ప్రధానమంత్రి దివంగత వాజ్‌పేయీ దేశం గర్వించదగ్గ నేతని... ఆయనో అజాత శత్రువని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. స్థానిక విడిది కార్యాలయంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్మరాజు మాట్లాడుతూ.. వాజ్‌పేయీ దూరదృష్టి వల్లే భారత్ ప్రపంచ దేశాలతో పోటీ పడుతోందని కొనియాడారు. భాజపా నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి, మండలాధ్యక్షుడు వంజరపు దుర్గారావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అడపా శోభారాణి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ పాతూరి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ధర్మరాజు, మాలతీరాణి తదితరులు

తెదేపా బలోపేతానికి కృషి: గన్ని

ఉంగుటూరు, న్యూస్‌టుడే: తెదేపా మరింత బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు సూచించారు. స్థానిక విడిది కార్యాలయంలో ఆయన్ను గురువారం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తెదేపా జిల్లా కార్యవర్గంలో చోటు దక్కించుకున్న ఉపాధ్యక్షులు వంగపండు సత్యనారాయణ(సీతారామపురం), కవల కోదండ రాంబాబు(జల్లి కొమ్మర), అధికారి ప్రతినిధి సలగాల గోపి(కైకరం), కార్యదర్శి అంబళ్ల కృష్ణ కుమారి(నిడమర్రు), కోశాధికారి యర్రా వెంకట లక్ష్మి(వెల్లమిల్లి) తదితరులు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి చొరవ చూపాలన్నారు. పదవులు హోదాగా కాకుండా బాధ్యతగా పరిగణించి పని చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

వీరాంజనేయులుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

సంపద.. నిర్లక్ష్యమే కదా!

ఉంగుటూరు మండలం రావులపర్రులోని సంపద కేంద్రం నిర్లక్ష్యానికి చిరునామాగా మారింది. పైకప్పు పూర్తిగా దెబ్బతింది. పిచ్చిమొక్కలతో పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. అధికారులు కేంద్రానికి వినియోగంలోకి తేవాల్సి ఉంది. - **న్యూస్‌టుడే, ఉంగుటూరు**

సూచిక.. పెట్టలేక

పెదవేగి మండలం జానంపేటలోని ఓ పాఠశాల సమీప మలుపు ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ సూచికలు లేకపోవడంతో.. ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రాత్రివేళ మలుపు వద్ద చోదకులు వాహనాలను అదుపు చేయలేక ప్రమాదాలకు గురవుతున్నారు. - **న్యూస్‌టుడే, జానంపేట(పెదవేగి)**

కార్యదర్శి లేక.. సేవలందక

మండల కేంద్రం నిడమర్రులో పంచాయతీ కార్యదర్శి పోస్టు ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఇన్‌ఛార్జితో నెట్టుకొస్తున్నారు. నిత్యం కార్యదర్శి కుర్చీ ఖాళీగా ఉండటంతో.. వివిధ పనుల నిమిత్తం దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. - **న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

పుంత దారి.. ఛిద్రంగా మారి

పెదపాడు నుంచి కలపర్రు వెళ్లే పుంతరోడ్డు ఛిద్రంగా మారింది. దారంతా మట్టితో పేరుకుపోయి రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. చిన్నపాటి వర్షానికి మరింత అధ్వానంగా తయారవుతోంది. ఈ రోడ్డులో వ్యవసాయోత్పత్తులు తరలించలేక రైతులు అవస్థలు పడుతున్నారు. - **న్యూస్‌టుడే, పెదపాడు**

శౌచాలయం.. శోచనీయం

నిడమర్రు శ్మశానవాటిక సమీపాన ప్రజల సౌకర్యార్థం నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు వినియోగానికి దూరంగా ఉన్నాయి. నిర్వహణ లోపంతో అపరిశుభ్రత నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో ఒంటికి, రెంటికి వెళ్లేందుకు స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

క్రీడాకారులకు వితరణ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కర్నూలు వేదికగా నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులకు చింతలపూడికి చెందిన కె.నాగు గురువారం టీషర్టులు వితరణ చేశారు. జట్టు సభ్యులు గురువారం రైలులో కర్నూలు బయల్దేరి వెళ్లగా.. వారి రవాణా ఖర్చులను విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడు ఎం.అచ్యుతరావు భరించారు. కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.శ్రీనివాస్, కె.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వృద్ధురాలికి గాయాలు

భీమడోలు, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం వసంత నగర్‌కు చెందిన వృద్ధురాలు ఉప్పల విజయలక్ష్మి ఇటీవల బంధువుల ఊరెళ్లారు. గురువారం ఇంటికి తిరిగొస్తూ పోలసానిపల్లి శివారులో బస్సు దిగారు. గ్రామానికి నడుచుకుంటూ వెళ్తున్న ఆమెను గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ముఖం, చేతులకు గాయాలయ్యాయి. ఆమెకు పోలసానిపల్లి సర్పంచి షేక్ రహీమాబేగం హసీనా ఆధ్వర్యంలో స్థానికులు సపర్యలు చేశారు. వృద్ధురాలి వద్ద నున్న ఆధార్‌లోని చిరునామా ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. అనంతరం 108 వాహనంలో ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	ఫైటర్స్
సాయి బాలాజీ	మోగ్లీ
బాలాజీ	అన్నగారు వస్తారు
సత్యనారాయణ 1	అవతార్ 3
సత్యనారాయణ 2	అఖండ 2
సత్యనారాయణ 3	మారియో
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	గుర్రం పాపిరెడ్డి
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఆంధ్రా కింగ్ తాలూకా
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	అఖండ 2
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఆంధ్రా కింగ్ తాలూకా
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	అఖండ 2
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	మోగ్లీ

పని దినాలు పెంచి.. సాంత్వన చేకూర్చి!

ఉపాధి శ్రామికులకు ప్రభుత్వం అండ

మండలం	జాబ్‌కార్డులు	శ్రామికులు
ఉంగుటూరు	13,317	22,535
భీమడోలు	14,874	26,091
నిడమర్రు	8,955	15,134
గణపవరం	8,887	14,057
దెందులూరు	19,493	35,626
పెదపాడు	15,468	28,434
పెదవేగి	25,015	43,044
ఏలూరు	10,971	18,213

ఉంగుటూరు, న్యూస్‌టుడే

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ పథకం కింద పని చేస్తున్న శ్రామికులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ప్రస్తుతం అమలవుతున్న కుటుంబానికి ఏడాదికి 100 పని దినాలను 125కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అదనంగా 25 పని దినాలు కేటాయించడంతో.. పండగలు, వాతావరణ ప్రతికూలత, వర్షాకాలం మినహాయిస్తే ఏడాది పొడవునా పని లభించనుంది. వ్యవసాయ, ఉద్యాన పంటలకు పథకాన్ని అనుసంధానం చేయడంతో రైతులు, శ్రామికులకు మేలు జరగనుంది.

వలసల నివారణకు.. పల్లెల్లో వలసలు నివారించి.. స్థానికంగానే పనులు కల్పించాలన్న ఉద్దేశంతో.. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(నరేగా)ను కేంద్ర ప్రభుత్వం 2005లో తీసుకొచ్చింది. తాజాగా వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్(గ్రామీణ్) (వీబీ-జీ, రామ్‌జీ)గా పేరు మార్చి కొన్ని సవరణలు చేసింది. వీటిపై గ్రామ సభలు నిర్వహించనుంది.

దినసరి వేతనం పెంచి.. ఉంగుటూరు, దెందులూరు నియోజకవర్గాల్లో చెరువులు, పంట కాలువలు పూడికతీత, ఆయిల్ పామ్ మొక్కల చుట్టూ పళ్లాలు(రింగ్ ట్రెంచ్), ఇంకుడు గుంతలు, సేద్యపు కుంటలు తవ్వకాలు తదితర పనులు చేపడుతున్నారు. జాబ్‌కార్డున్న వారందరికీ దినసరి వేతనం రూ.307కు పెంచడంతో.. ఇంటిల్లిపాదీ ఉపాధిహామీ పనుల మొగ్గు చూపుతున్నారు. నవంబరులో సగటున గరిష్ఠంగా రోజుకు రూ.298 వరకు వేతనం పొందారు. పని దినాలు పెంచడంతో ఇకపై ఉపాధి పెరగడంతో పాటు గరిష్ఠ ఆదాయం పొందవచ్చు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం: సీపీఐ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ అన్నారు. స్థానిక 1, 15వ డివిజన్లలో గురువారం పార్టీ శతాబ్ది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని జిల్లా సమితి సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యోద్యమంలో సీపీఐ కీలకంగా వ్యవహరించిందన్నారు. సంస్థానాలను విలీనం చేయడంలోనూ పెద్దఎత్తున పోరాటాలు చేసిందని పేర్కొన్నారు. నాయకులు ఉప్పులూరి హేమశంకర్, కురెళ్ల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

శ్రీవారి ఆలయంలో రద్దీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం భక్తుల రద్దీ నెలకొంది. సెలవు రోజు కావడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. దీంతో ఆలయ పరిసరాలతోపాటు శ్రీవారి దర్శన క్యూలు, ప్రసాదాల కౌంటర్లు, కేశఖండనశాల, అన్నదానం క్యూలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

మందలపర్రులో శాస్త్రోక్తంగా రుద్రహోమం

నిడమర్రు, న్యూస్‌టుడే: మందలపర్రులో ఈ నెల 22న ప్రారంభమైన అతిరుద్ర మహా యజ్ఞం నిర్విరామంగా కొనసాగుతోంది. నాలుగో రోజైన గురువారం సుమారు 66 మంది వేద పండితులు రుద్ర హోమం చేపట్టారు. బ్రహ్మశ్రీ వెంకట చాగంటి(యూఎస్ఏ) ఆశీస్సులతో అక్కిన ప్రగడ రాఘవేంద్ర సాయిశర్మ, పూడి పెద్ది నరసింహశర్మ, వింజమూరి సత్యనారాయణ పర్యవేక్షణలో యజ్ఞం సాగుతోంది. హోమ క్రతువును తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. వారికి నిర్వాహకులు భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు.

అలంకరణలో నీలకంఠేశ్వరుడు

హోమం చేస్తున్న వేద పండితులు

సమగ్ర పురుగు నియంత్రణతో ఉద్ధృతి తగ్గింపు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొబ్బరి సాగులో సమగ్ర పురుగు నియంత్రణ చర్యలతో ఉద్ధృతి తగ్గించవచ్చని జిల్లా ఉద్యాన శాఖాధికారి షాజానాయక్ తెలిపారు. జిల్లాలో మొత్తం 13,650 హెక్టార్లలో కొబ్బరి సాగవుతోందని, ఏడాదికి 2.22 కోట్లు కాయల దిగుబడి అవుతోందన్నారు. ప్రస్తుత రుగోస్ స్పైరలింగ్ వైట్‌ఫ్లై(తెల్లదోమ) పురుగు దాడి తక్కువ ఉందని, రాబోయే మూణ్నెల్లలో వాతావరణంలో ఉష్ణోగ్రత, తేమ ఎక్కువై పురుగు ఉద్ధృతి పెరిగే అవకాశముందన్నారు. ఆకుల దిగువ భాగంలో తెల్లని మైనపు పదార్థం ఏర్పడి.. కిరణ జన్య సంయోగ క్రియ తగ్గే ప్రమాదం ఉందన్నారు. రైతులు ఎప్పటికప్పుడు తోటలను గమనిస్తూ.. ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది సలహాలు, సూచనలు పాటించాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పేదల కాలనీ.. కష్టాల కహానీ!

సదుపాయాల కల్పనలో అధికారుల విఫలం

పెదపాడు మండలం జయపురం పేదల కాలనీలో ముళ్ల కంపలు ఏపుగా పెరిగిన దృశ్యమిది. గ్రామానికి 3 కిలోమీటర్ల దూరంలో 53 మందికి స్థలాలు కేటాయించారు. ఇక్కడ సౌకర్యాలు లేకపోవడంతో ఒకరు మాత్రమే ఇల్లు నిర్మించుకున్నారు. సుమారు 30కి పైగా ఇళ్లు పునాదుల దశలో నిలిచిపోయాయి. అక్కడ పిచ్చిమొక్కలు, ముళ్ల చెట్లు పెరిగిపోయి చిట్టడవిని తలపిస్తున్నాయి.

పెదపాడు, న్యూసటుడే

పెదపాడు మండలంలోని పేదల కాలనీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గత ప్రభుత్వం వాగువంకలు, కొండకోనల్లో స్థలాలు పంపిణీ చేయడం.. ఇళ్లు నిర్మించకపోతే స్థలాలు రద్దు చేస్తామని బెదిరించడంతో.. లబ్ధిదారులు అప్పులు చేసి గృహాలు నిర్మించుకున్నారు. అక్కడ సదుపాయాలు కల్పించకపోవడంతో.. పలువురు అర్ధాంతరంగా నిర్మాణాలు ఆపేశారు. మరికొందరు వివిధ దశల్లో వదిలేసి వెళ్లిపోయారు.

1,731 ఇళ్లు ప్రారంభించక.. పెదపాడు మండలంలో మొత్తం 22 గ్రామ సచివాలయాలున్నాయి. వాటి పరిధిలో 45 పేదల కాలనీలు ఏర్పాటు చేశారు. 2,873 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. వారిలో 420 మంది నిర్మాణాలు పూర్తి చేశారు. మరో 1,142 మంది లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించినా.. వసతుల లేమితో వివిధ దశల్లో నిలిపివేశారు. ఇంకో 1,731 మంది పునాదులు కూడా వేయలేదు. కొత్త ముప్పర్రులోని కాలనీలో 53కి పది మంది మాత్రమే పనులు ప్రారంభించారు. వారూ వివిధ దశల్లో వదిలేశారు. '2014-19 మధ్య అపరిష్కృత బిల్లులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నాం. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అసంపూర్తి గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా చూస్తాం' అని గృహ నిర్మాణ శాఖ డీఈ వివేకానంద తెలిపారు.

వట్లూరులోని పేదల కాలనీలో ఇళ్ల మధ్య పిచ్చిమొక్కలు పెరిగిన చిత్రమిది. ఇక్కడ సుమారు 500కి పైగా లబ్ధిదారులకు పట్టాలిచ్చారు. వారిలో సగం మంది నిర్మాణాలు ప్రారంభించగా.. కేవలం 48 మంది మాత్రమే పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేశారు. సరైన రోడ్లు లేకపోవడంతో వర్షాకాలంలో కాలనీ నుంచి బయటకు వచ్చేందుకు నానా తంటాలు పడుతున్నారు.

(c) eenadu

పోలవరం
•పోలవరం •చింతలపూడి

లక్ష్మీనృసింహస్వామికి పూజలు

పోలవరం, న్యూస్‌టుడే: గూటాల లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేత్సవాల సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అండాళ్ అమ్మవారి కుంకుమార్చన పూజలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నెల 30న ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం అనంతరం నాలుగు వాహనాలపై గ్రామోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

గూటాల గ్రామంలో స్వామికి అలంకరణ

మాకూ చేయాలి చికిత్స

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: వేలేరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ విరిగిన పరికరాలు, ఇతర వ్యర్థాలతో అధ్వానంగా కనిపిస్తోంది. రోగులు పడుకునే బెడ్‌లు, స్ట్రెచర్లు తుప్పు పట్టి మూలకు చేరాయి. దట్టమైన పొదలతో ఎక్కడా పరిశుభ్రత కనిపించడం లేదు. అక్కడకు వచ్చే రోగులు అపరిశుభ్ర వాతావరణంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ

ఉచిత ప్రసాదం క్యూలలో రద్దీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం భక్తుల రద్దీ నెలకొంది. సెలవు రోజు కావడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. దీంతో ఆలయ పరిసరాలతోపాటు శ్రీవారి దర్శన క్యూలు, ప్రసాదాల కౌంటర్లు, కేశఖండనశాల, అన్నదానం క్యూలు భక్తులతో కిటకిటలాడాయి. సామాన్య భక్తులు స్వామిని దర్శించుకోవడానికి సుమారు 3 గంటలకు పైగా సమయం పట్టింది. వీఐపీల తాకిడి కూడా ఎక్కువగా ఉండటంతో సామాన్య భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి తూర్పు వైపున ఉన్న అనివేటి మండపంలో నిర్వహించిన కోలాట భజనలు ఆకట్టుకున్నాయి. భక్తులు ఆసక్తిగా కోలాటాన్ని తిలకించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఎర్రకాలువ ఆయకట్టు రైతులకు కడగండ్లు

సాగునీటికి తప్పని కష్టాలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: అయిదు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఎర్రకాలువ ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. ప్రధాన కాలువ సుమారు 7.50 కి.మీ. మేర ఉంది. ఈ కాలువ మొత్తం ఎక్కడికక్కడ మరమ్మతులకు గురైంది. ఈ కాలువలో పలు చోట్ల గట్లు కోతకు గురై గండ్లు పడ్డాయి. ఈ కారణంగా సాగు నీరు సక్రమంగా పంట చేలకు చేరడం లేదు. ఎన్నో ఏళ్లుగా ఇదే దుస్థితి.

తాత్కాలిక మరమ్మతులు.. ఎడమ కాలువలో 9ఆర్ సమీపంలో గండి పడి చాలా కాలమైంది. దీనిని ఇరిగేషన్ అధికారులు పట్టించుకోలేదు. దీంతో ఇక్కడి రైతులే స్వచ్ఛందంగా గురువారం గండిని మట్టితో పూడ్చించారు. కాలువ వదిలితే నీరు వృథాగా పోవడంతోపాటు పంట చేలు మునిగిపోతాయన్న భయంతో రైతులు సుమారు రూ.పది వేలు వెచ్చించి తాత్కాలికంగా పూడ్చించారు.

ఎడమ ప్రధాన కాలువలో 9ఆర్ సమీపంలో గురువారం రైతులు సొంత ఖర్చులతో పూడ్చిన గండి

ఇసుక బస్తాలే గతి.. కాలువ పొడవునా పలు చోట్ల గండ్లు పడ్డాయి. ఇసుక బస్తాలు వేసి నీరు పోకుండా తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నారు. అయితే గత ఖరీఫ్ సీజన్ ముగిసి కాలువలు కట్టేయగానే ఈ గండ్లు పూడ్చించాలి. ఈ పనులేమీ చేయకుండానే మళ్లీ రబీ వచ్చింది. ఇలా చాలా సీజన్ల నుంచి నెట్టుకొస్తున్నారు.

ఎడమ గట్టుకు కాంక్రీట్ కొట్టుకు పోయి పడిన తొర్ర, అడ్డుగా పెట్టిన ఇసుక బస్తాలు

నిర్వహణ అధ్వానం.. ప్రధాన కాలువ నుంచి ఉప కాలువల్లోకి నీరు ఆఫ్‌టేక్ ఛానల్స్ గుండా వెళ్తోంది. ఇవి సుమారు 16 ఉన్నాయి. దాదాపు అన్నీ పాడయ్యాయి. నీటి నిర్వహణ కోసం మూడు చోట్ల క్రాస్ రెగ్యులేటర్లు ఉన్నాయి. వీటికి గేట్లు లేవు. దీని వల్ల ఎక్కడా నీరు ఆపే అవకాశం లేదు. చివరి వరకు నీరు చేరడం కోసం సుమారు 15 చోట్ల డ్రాప్‌లు ఉండేవి. ఇవి కూడా పాడయ్యాయి. మొత్తంగా నిర్వహణ లేక అన్ని కట్టడాలు దెబ్బతిన్నాయి. చాలా ఏళ్ల కిందట కాంక్రీట్ లైనింగ్ చేశారు. ప్రస్తుతం ఈ లైనింగ్ ఎక్కడికక్కడ పెచ్చులూడిపోయింది.

జాప్యం చేస్తూ.. ఏటా ఈ పాటికే కాలువలు వదులుతున్నారు. ఈ ఏడాది ఆలస్యం చేస్తున్నారు. ఎడమ కాలువపై 2ఆర్ వద్ద పనులు చేస్తున్నారు. కాలువలు కట్టిన వెంటనే ఈ పనులు చేపట్టకుండా నీళ్లు వదిలే సమయంలో మొదలు పెట్టి, దీనిని సాకుగా చూపుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామంలో ప్రధాన రహదారి, వేంకటేశ్వరస్వామి ఆలయం రోడ్డులో మురుగు కాలువలు చెత్తతో నిండి మురుగు పారడం లేదు. - **వెంకట్, లక్కవరం**

✔ పూడికతీయిస్తాం. - **కొండలరావు, కార్యదర్శి**

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ? జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఉప్పలమెట్ట నుంచి రావూరి జంక్షన్‌కు వెళ్లే రహదారి వెంబడి ప్రధాన డ్రెయినేజీ చెత్తతో నిండి మురుగు సక్రమంగా పారడం లేదు. - **అశోక్, జంగారెడ్డిగూడెం**

✔ పూడిక తీయించి మురుగు పారేలా చూస్తాం. - **కేవీ రమణ, కమిషనర్**

? జంగారెడ్డిగూడెం పట్టణంలోని రాజులకాలనీ, సుబ్బారెడ్డి కాలనీల్లో విద్యుత్తు దీపాలు సక్రమంగా వెలగడం లేదు. - **రాజు, జంగారెడ్డిగూడెం**

✔ సమస్య గుర్తించి చర్యలు తీసుకుంటాం. - **కేవీ రమణ, కమిషనర్**

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ? పాత ఆర్టీవో కార్యాలయం రోడ్డులో వీధి దీపాలు చాలా రోజులుగా వెలగడం లేదు. - **ప్రకాశ్**

✔ దీపాలు వెంటనే వెలిగించేందుకు చర్యలు తీసుకుంటాం. - **కె.వి.రమణ, మున్సిపల్ కమిషనర్, జంగారెడ్డిగూడెం**

చింతలపూడి, న్యూస్‌టుడే: ? చింతలపూడి నుంచి టి.నరసాపురం వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. పెద్ద గోతులు పడటంతో ఈ మార్గంలో ప్రయాణం చేయాలంటేనే భయం వేస్తోంది. - **ముత్యాలరావు, చింతలపూడి.**

✔ ఇటీవలే ఈ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశాం. త్వరలోనే పనులు మొదలుపెడతాం. -**శ్రీకర్, ఆర్అండ్‌బీ డీఈ.**

ఏలూరు రోడ్డుకు నిధులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం పట్టణంలో అధ్వానంగా ఉన్న ఏలూరు రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరైనట్లు డీఈ హరికృష్ణ గురువారం తెలిపారు. పట్టణంలో ఏలూరు రోడ్డులో విభాజకం ఉన్న అమెరికన్ ఆసుపత్రి నుంచి జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు 790 మీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. దేవులపల్లి నుంచి కామవరపుకోట వరకు సుమారు 5 కి.మీ. రోడ్డు నిర్మిస్తారన్నారు. బాగా పాడైన ప్రధాన రహదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఇందులో భాగంగా ఇవి మంజూరయ్యాయని డీఈ తెలిపారు.

జంగారెడ్డిగూడెం - ఏలూరు రోడ్డు

మూత ఏర్పాటు చేయరూ..!

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీనివాసపురం రోడ్డులో మంచినీటి గేటువాల్వు ప్రమాదకరంగా మారింది. గేటువాల్వుపై సిమెంటు మూతలు శిథిలం కావడంతో కొద్ది నెలలుగా చెత్త, పిచ్చి మొక్కలతో నిండి అధ్వానంగా మారుతోంది. రహదారికి సమాంతరంగా గేటువాల్వు ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గేటువాల్వు గొయ్యి కనిపించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూతలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారి పక్కకు దూసుకెళ్లిన లారీ

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: రమణక్కపేట సమీపాన జాతీయ రహదారిపై మలుపులో గురువారం ఉదయం ఓ లారీ ప్రమాదవశాత్తు అదుపు తప్పి పక్కకు దూసుకుపోయింది. ఆ లారీ హైదరాబాద్ నుంచి కాకినాడకు సుద్ద లోడుతో వెళ్తుండగా మంచు కారణంగా ఈ ఘటన జరిగినట్లు చెబుతున్నారు. లారీ కొద్దిగా పక్కకు ఒరిగి నిలిచింది. ఎవరికీ ఏమీ కాకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. కొద్ది సమయం తర్వాత లారీ వెళ్లింది.

క్రీస్తు జననం.. మానవాళికి శుభదినం

చింతలపూడి, పోలవరం, వేలేరుపాడు గ్రామీణ, బుట్టాయగూడెం, టి.నరసాపురం,ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి నుంచే ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు గురువారం ఉదయం కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. మహిళలు, యువత, చిన్నారులు చర్చిలలో క్రీస్తు జనన వృత్తాంతాన్ని వెల్లడిస్తూ.. సందడి చేశారు. క్రిస్మస్ కేకులను కోసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా చర్చిలలో అన్నసమారాధనలు నిర్వహించారు. చింతలపూడి పట్టణం, మండలంలోని ఆర్సీఎం, సీఎస్ఐ, పెంతుకోస్తు, పెనూయేలు, లూథరన్ తదితర ప్రార్థనాలయాల్లో పెద్దఎత్తున ప్రార్థనలు చేశారు. బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, టి.నరసాపురం, బొర్రంపాలెం, ప్రకాష్ నగర్ గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడు ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో మరియమ్మ ఊరేగింపు నిర్వహించారు.

చింతలపూడిలోని ఆర్సీఎం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న మతగురువు కామా మాధ్యూ

పోలవరం బైబిల్ మిషన్ సిందూర మందిరంలో క్రిస్మస్ సందడి

వేలేరుపాడు చర్చిలో

దొరసానిపాడులో మరియమ్మ ఊరేగింపు

శిరస్త్రాణం తలకెక్కకుంటే ప్రమాదం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం ధరించడం అలవాటుగా మార్చుకోవాలని ఏఎస్పీ సుస్మిత తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎస్సై వీరప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. శిరస్త్రాణం ధరించని వారితో పాటు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ సుస్మిత మాట్లాడుతూ.. జరిమానాలకు బదులు శిరస్త్రాణం లేని చోదకులతో వాటిని కొనుగోలు చేయించినట్లు చెప్పారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలకు నూతన ప్లేట్లు బిగించేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అనంతరం హెల్మెట్ కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐ సుభాష్, ఎస్సై ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ

దాలయ్యకు సత్కారం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: తెదేపా రాజమహేంద్రవరం పార్లమెంట్ అధికార ప్రతినిధిగా నియమితులైన ద్వారకాతిరుమల మాజీ ఎంపీపీ యేపూరి దాలయ్యను మండల తెదేపా నాయకులు గురువారం ఘనంగా సత్కరించారు. తిమ్మాపురంలో తన నివాసంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. తన పదవి రావడానికి కృషి చేసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు దాలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

యేపూరిని సన్మానిస్తున్న తెదేపా నాయకులు

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: దొరమామిడి పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు క్రిస్మస్ పండగను పురస్కరించుకుని ప్రజాహెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కడిమి రాజేష్‌కుమార్ దుస్తులు పంపిణీ చేశారు.

కూలేదాకా.. పట్టించుకోరా..!

శిథిలస్థితిలో లక్కవరం పశువైద్యశాల

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం పశువైద్యశాల భవనం శిథిలస్థితికి చేరింది. భవనం పైకప్పు పూర్తిగా పాడైపోవడంతో పాటు తలుపులు, కిటికీలు చెదలు పట్టి అధ్వానంగా మారాయి. గోడలు బీటలు వారి పోవడంతో వాసాలు సైతం విరిగిపోయి వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. వర్షం కురిస్తే విలువైన మందులతోపాటు ఇతర సామగ్రి తడిచిపోతోందని సిబ్బంది చెబుతున్నారు. 1969లో నిర్మించిన పెంకుటింట్లోనే నేటికీ సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. లక్కవరం గ్రామంలోని సుమారు 3 వేల వరకు పశువులు, 4 వేలు గొర్రెలు, మేకలకు సంబంధించి అత్యవసర వైద్యానికి ఈ వైద్యశాలే దిక్కు. జంగారెడ్డిగూడెం మండలంలోని 20 గ్రామాల రైతులకు కావాల్సిన మందులు వైద్యుడి సలహాలు, సూచనలకు ఇక్కడికే రావాల్సి ఉంటుంది. 'భవనం శిథిలం కావడంతో నూతన భవనం నిర్మాణం విషయమై ఉన్నతాధికారులకు విన్నవించాం..'అని మండల పశువైద్యాధికారి ఎం.భీమేశ్వరరావు తెలిపారు.

కాజ్‌వే.. కల్వర్టు మారి..

మండలంలోని బోడిగూడెం పంచాయతీ బర్కిట్‌నగరం, గోపాలపురం మండలం రేగులకుంట మధ్య కొండవాగుపై ఉన్న లోలెవల్ కాజ్‌వే సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. వర్షాల సమయంలో వాగు వరద తాకిడికి గంటల తరబడి రాకపోకలు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వరద ఉద్ధృతికి కాజ్‌వే కొట్టుకుపోవడంతో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరిగిన ఘటనలు కోకొల్లలు. ఇదే విషయమై గతంలో పలు పర్యాయాలు 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. తాజాగా లోలెవల్ కాజ్‌వే స్థానంలో ర.భ.శాఖ అధికారులు రోడ్ లెవల్ పైపు కల్వర్టును నిర్మించారు. వరదల సమయంలోనూ రహదారిపై నిరాటంకంగా రాకపోకలకు వీలు కలగడంతో వాహన చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

రూ.2 కోట్లతో గిరిజన గ్రామాలకు నాణ్యమైన విద్యుత్తు

పోలవరం, న్యూస్‌టుడే: మన్యం గ్రామాలకు రూ.2 కోట్లతో త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా పనులు చేపట్టినట్లు విద్యుత్తుశాఖ ఆపరేషన్ డీఈ జక్ కన్‌స్ట్రక్షన్ ఏడీఈ యువరాజ్ చెప్పారు. పోలవరం మండలంలోని వింజరం, జిల్లెళ్లగూడెం పంచాయతీల పరిధిలోని 15 గ్రామాలకు రూ.2 కోట్లతో పనులు ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు వ్యవసాయం, వీధిదీపాల కోసం వేసిన లైన్ల మీదుగా ఇళ్లకు విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్నారు. ఇక నుంచి వ్యవసాయంతో సంబంధం లేకుండా ప్రత్యేక లైన్ వేస్తున్నామని ఇందుకోసం స్తంభాలు పలుచోట్ల సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే రేపల్లెవాడ నుంచి వింజరం వరకు స్తంభాలు వేసి కొంత మేర తీగలు లాగడం జరిగిందన్నారు. జిల్లెళ్లగూడెం పరిధిలో స్తంభాలు వేసే పనులు జరుగుతున్నాయన్నారు. రెండు పంచాయతీల పరిధిలో 28 కి.మీ. పొడవునా స్తంభాలు వేస్తున్నామన్నారు. రెండు నెలల్లో పనులు పూర్తిచేసి విద్యుత్తు సరఫరా చేయాలని అధికారులు నిర్దేశించారని, ఎల్ఎన్డీపేట విద్యుత్తు ఉపకేంద్రంలో ప్రత్యేకంగా ఫీడర్‌తోపాటు బ్రేకర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏడీఈ పేర్కొన్నారు.

రెడ్డికుంకాల సమీపంలో వేసిన స్తంభాలు

వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

హోమం చేస్తున్న వేద పండితులు

నిడమర్రు, న్యూస్‌టుడే: మండలపర్రులో ఈ నెల 22న ప్రారంభమైన అతిరుద్ర మహా యజ్ఞం నిర్విరామంగా కొనసాగుతోంది. నాలుగో రోజైన గురువారం సుమారు 66 మంది వేద పండితులు రుద్రహోమం చేపట్టారు. బ్రహ్మశ్రీ వెంకట చాగంటి(యూఎస్ఏ) ఆశీస్సులతో అక్కిన ప్రగడ రాఘవేంద్ర సాయిశర్మ, పూడి పెద్ది నరసింహశర్మ, వింజమూరి సత్యనారాయణ పర్యవేక్షణలో యజ్ఞం సాగుతోంది. హోమ క్రతువును తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. వారికి నిర్వాహకులు భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు.

ట్రక్ ఆటో, ద్విచక్ర వాహనం ఢీ

ఒకరికి తీవ్ర గాయాలు

తాళ్లపూడి, న్యూస్‌టుడే : తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలంలోని బల్లిపాడు- పెద్దేవం రహదారి మధ్యలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనచోదకుడికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం ఏలూరు జిల్లా పోలవరానికి చెందిన ఆర్.సురేష్‌కుమార్ ద్విచక్ర వాహనంపై నిడదవోలు నుంచి తాళ్లపూడి మీదుగా స్వగ్రామానికి వెళుతుండగా ఆయన నడుపుతున్న వాహనం, తాళ్లపూడి నుంచి పెద్దేవం వెళ్తున్న ట్రక్ ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో సురేష్‌కుమార్ తల, కాలుపై తీవ్రగాయాలు కావడంతో 108 వాహనంలో కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

జూదరుల అరెస్టు

కామవరపుకోట, న్యూస్‌టుడే: జీలకర్రగూడెంలో జూద శిబిరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేశారు. తడికలపూడి ఎస్సై చెన్నారావు సిబ్బందితో కలిసి గురువారం జూద స్థావరంపై దాడి చేసి జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.6500 స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గుండెపోటుతో ప్రాజెక్టులో కార్మికుడి మృతి

నల్లా సత్య సురేశ్‌బాబు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టులో ఫోర్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి గుండెపోటుతో బుధవారం రాత్రి మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబేడ్కర్ కొనసీమ జిల్లా కొత్తపేట మండలం కండ్రిగ గ్రామానికి చెందిన నల్లా సత్యసురేశ్‌బాబు (48) ఈ నెల 16న ప్రాజెక్టులో పనిచేయడానికి వచ్చాడు. సాయంత్రం భార్య ఫోన్ చేసింది. అతను ఎత్తక పోవడంతో కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారని వెంటనే వెళ్లి చూడమని ఆమె.. అక్కడే పనులు చేస్తున్న భర్త సోదరుడికి చెప్పటంతో వెంటనే వెళ్లాడు. అచేతనంగా మంచంపై పడి ఉన్న అన్నను చూసి వెంటనే పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పరీక్షించి గుండెపోటుతో మృతి చెందినట్లు వెల్లడించారు. మృతుడి తమ్ముడు భీమారావు గురువారం ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్సై పవన్‌కుమార్ కేసు నమోదు చేశారు. పోస్టుమార్టమ్ అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

తుది దశకు నిర్మాణ పనులు

ధర్మాజీగూడెం(చింతలపూడి), న్యూస్‌టుడే: లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో నిర్మాణ దశలో ఉన్న 132/33 కేవీ విద్యుత్తు కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరాయి. మండలంలో విద్యుత్తు అవసరాలకు సరిపడా సరఫరా లేక తరచూ అంతరాయం ఏర్పడుతోంది. దీంతో 132/33 కేవీ విద్యుత్తు కేంద్రాన్ని గత ప్రభుత్వం లింగపాలెం మండలానికి మంజూరు చేసింది. మండలంలో రంగాపురం, ధర్మాజీగూడెంలో రెండు విద్యుత్తు సెక్షన్ కార్యాలయాలున్నాయి. లింగపాలెం, ధర్మాజీగూడెం, నర్సన్నపాలెం, రంగాపురం, ఆశన్నగూడెం, అయ్యపరాజుగూడెంలో మొత్తం ఆరు సబ్‌స్టేషన్లు ఉన్నాయి. ఇవన్నీ 33/11 కేవీ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. ధర్మాజీగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న 132/33 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం నుంచి ఈ ఆరు ఉపకేంద్రాలకు సరఫరా జరగనుంది. మండలంలో మొత్తం 18 వేల గృహ, 10 వేల వ్యవసాయ విద్యుత్తు సర్వీసులున్నాయి. గత పదేళ్లలో వ్యవసాయ, గృహ వినియోగ సర్వీసులు పెరగడంతో ఆయా సబ్‌స్టేషన్లపై విద్యుత్తు లోడ్ బాగా పెరిగింది. రంగాపురం, లింగపాలెం, అయ్యపరాజు, ధర్మాజీగూడెంలో తరచూ ట్రిప్ అవుతూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. 132/33 కేవీ నిర్మాణ పనులు పూర్తయితే మండలంలో విద్యుత్తు సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. ధర్మాజీగూడెంలో నిర్మాణ దశలో ఉన్న 132/33 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం పనులు పూర్తయితే మండల ప్రజలకు నాణ్యమైన సరఫరా అందుబాటులోకి వస్తుందని రంగాపురం సెక్షన్ ఏఈ కె.శ్రీనివాస్ తెలిపారు.

ధర్మాజీగూడెంలో చివరి దశకు చేరిన 132/33 విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణం

దేశం గర్వించదగ్గ స్ఫూర్తిప్రదాత వాజ్‌పేయీ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయీ దేశం గర్వించదగ్గ గొప్ప స్ఫూర్తిప్రదాత అని భాజపా ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల అన్నారు. వాజ్‌పేయీ జయంతిని మెట్టగూడెంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కాంచనమాల, భాజపా నియోజకవర్గ కన్వీనర్ కొండే పాటి రామకృష్ణ, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ అభివృద్ధికి వాజ్‌పేయీ ఎనలేని కృషి చేశారని వీరు కొనియాడారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

వాజ్‌పేయి జయంతి వేడుకల్లో భాజపా నాయకులు

కామవరపుకోట, న్యూస్‌టుడే: సుపరిపాలకుడు వాజ్‌పేయీ అని భాజపా నాయకులు కాకి సురేష్ కుమార్ తెలిపారు. గురువారం వాజ్‌పేయీ 101వ జయంతి సందర్భంగా కామవరపుకోటలో సుపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆశాజనకంగా మిరపసాగు

ముమ్మరంగా వ్యవసాయ పనులు

వేలేరుపాడు, న్యూస్‌టుడే: పుట్టిన చోటల్లా అప్పులు చేసి సాగు చేసిన మిరప పంట ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఈ ఏడాది సుమారు 3 వేల ఎకరాల్లో మిరప సాగు చేశారు. అయితే మొక్కలు నాటిన తొలి నాళ్లలో అధిక వర్షాలు, గోదావరి వరదలకు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. మళ్లీ మొక్కలు కొనుగోలు చేసి పంట సాగు చేయగా, తెగుళ్ల బాధ లేకుండా ఏపుగా పెరుగుతున్నాయి.

రేపాకగొమ్ము సమీపంలో ఏపుగా పెరిగిన మిరప మొక్కలు

కంటికి రెప్పలా కాపాడుకుంటూ.. రెండు మండలాల్లోని గోదావరి పరీవాహకంలోని రుద్రంకోట, రేపాకగొమ్ము, తాట్కూరుగొమ్ము, చిగురుమామిడి, నార్లవరం, తిరుమలాపురం, గొమ్ముగూడెం, దాచారం, కుక్కునూరు, వింజరం, కొండపల్లి, అమరవరం తదితర గ్రామాల సమీపంలోని నల్లరేగడి, గొమ్ము నేలల్లో మిరప సాగు చేశారు. ఇప్పటికే ఎకరాకు రూ.లక్షకు పైగా పెట్టుబడి పెట్టారు. చీడపీడలు ఆశించకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎప్పటికప్పుడు ఎరువులు, క్రిమిసంహారక మందులు పిచికారీ చేస్తున్నారు. దీంతో మొక్కలు ఏపుగా పెరిగి పూత, కాత దశలో ఉన్నాయి. పలు చోట్ల పండు మిరపకాయలు కోసి కల్లాల్లో ఆరబోశారు. దీంతో ప్రకృతి వైపరీత్యాలు, ఆశించిన మేరకు ధర లేకపోవడంతో రెండేళ్లుగా తీవ్ర నష్టాలు చవిచూసిన అన్నదాతలు ఈ ఏడాదైనా అప్పుల ఊబి నుంచి బయట పడతామనే గంపెడాశతో క్షణం తీరిక లేకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు మిరపతోటల్లో ముమ్మరంగా పనులు చేస్తున్నారు.

కూలీల కొరతతో అవస్థలు.. ఈ ఏడాది రెండు మండలాల్లో అధిక విస్తీర్ణంలో మిరపతోపాటు కంది, మినుము, సెనగ, మొక్కజొన్న పంటలు సాగు చేయడంతో కూలీల కొరత ఏర్పడింది. దీంతో పరిసర గ్రామాల నుంచే కాక, అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం, వినాయకపురం, గుమ్మడవల్లి, అనంతారం, నందిపాడు తదితర గ్రామాల నుంచి ఆటోలు, ట్రాక్టర్లలో కూలీలను తరలిస్తున్నారు. పలువురు రైతులు అడ్వాన్స్‌గా కొంత నగదు చెల్లించి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున కూలీలను రప్పించారు.

వణికిస్తున్న చలి

వేలేరుపాడులో కమ్ముకున్న మంచు తెరలు

మన్యంలో తగ్గిన ఉష్ణోగ్రతలు

వేలేరుపాడు, న్యూస్‌టుడే: మన్యంలో చలి పంజా విసురుతోంది. గత కొన్ని రోజులుగా వేలేరుపాడు, కుక్కునూరు, జీలుగుమిల్లి మండలాల్లో చలి తీవ్రత అధికమవడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు మంచు తెరలు కమ్ము కోవడంతో వృద్ధులు, చిన్నారులు ఇళ్లకే పరిమితం అవుతున్నారు. వ్యవసాయ కూలీలు నానా అవస్థలు పడుతున్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే వాహనచోదకులు లైట్లు వేసుకుని ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో వృద్ధులు చలి మంటలు వేసుకుని ఉపశమనం పొందుతున్నారు.

జాతీయ రహదారిపై గుంతల పూడిక

'జాతీయ గుంతల రహదారి' శీర్షికన గత నెల 30న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ర.భ.శాఖ(ఎన్‌హెచ్) డీఈఈ శ్రీనివాస్ స్పందించారు. అచ్యుతాపురం నుంచి జంగారెడ్డిగూడెం వరకు 516డి జాతీయ రహదారిపై గుంతలను డీఈ ఆదేశాలతో గుత్తేదారు సిబ్బంది ఇటీవల పూడ్చారు. - కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

నేడు భూ సమస్యలపై వినతుల స్వీకరణ

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ వైఫల్యంతో రీ సర్వేలో గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. ఈమేరకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి కైకలూరు ట్రావెలర్స్ బంగ్లాలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌గౌడ, ఆర్డీవో అచ్యుత అంబరీష్, రెవెన్యూ అధికార యంత్రాంగంతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కలిసి 22ఏ, ఇతర భూ సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కైకలూరు, మండవల్లి, కలిదిండి, ముదినేపల్లి మండలాల్లో భూ సమస్యలున్న రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సాయిబాబా ఆలయానికి భక్తుల తాకిడి

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెంలో గురువారం భక్తుల రాకతో ఆలయం కిటకిటలాడింది. అర్చకుడు దీపక్ పాండ్యే స్వామిని ప్రత్యేకంగా అలకరించి అభిషేకాలు, హారతులు, అర్చనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించారు. దాతలు కలపాల ఏడుకొండలు, వెంకటేశ్వరమ్మ దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని వదర్లపాడు నుంచి సీతనపల్లి వెళ్లే రోడ్డు మార్గంలో పంచాయతీ వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. దీనిపై గ్రామస్థుడు మోహన్ 'ఈనాడు' 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి జీవన్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన వెలగని వాటిస్థానంలో కొత్తవి ఏర్పాటు చేయించారు.

అక్రమ తవ్వకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రాత్రి సమయాల్లో, సెలవు రోజుల్లో నూజివీడు, ఆగిరిపల్లి మండలాల్లో కొండలు, గుట్టలు తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. దాంతో ఈనెల 24న 'ఈనాడు'లో 'ఏ కన్నూ చూడదు..కొండలూ మిగలవు..!' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి తహసీల్దారు పీఎస్వీ ప్రసాద్ స్పందించారు. అక్రమ తవ్వకాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

కాలువపై పలకల ఏర్పాటు.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి ఎస్సీ కాలనీలో డ్రెయిన్‌పై పలకలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. 'ఈనాడు'లో ఈనెల 23న 'కాలువ దాటాలంటే.. సాహసం చేయాల్సిందే..!' శీర్షికన కథనం ప్రచురితమైంది. డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్‌బాబు స్పందించారు. ఆయన ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కాలువపై సిమెంట్ పలకలు ఏర్పాటు చేశారు.

ఎన్నో కష్టాలు

కైకలూరు నియోజకవర్గం ఆక్వా ఆధారిత ప్రాంతం కావడంతో భారీ వాహనాలు నిరంతరం రాకపోకలు సాగిస్తుంటాయి. కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి, మండవల్లి మండలాల్లో పెద్ద గుంతల కారణంగా దిగబడిపోతున్నాయి. చేపలు, రొయ్యల ఎగుమతుల సమయంలో మొరాయించడంతో రైతులు, వాహనదారులు వ్యయప్రయాసలకోర్చాల్సి వస్తోంది.

పల్లెబాటకు నవోదయం

కైకలూరు నియోజకవర్గానికి రూ.10.65 కోట్లు

అధ్వానంగా కొట్టాడ- జంగంపాడు రోడ్డు

కైకలూరు, న్యూస్‌టుడే: పల్లెబాటల నవోదయానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. వైకాపా అయిదేళ్ల పాలనలో నరకానికి చిరునామాగా మారిన గ్రామీణ ప్రాంత రహదారులకు ఎట్టకేలకు మోక్షం కలిగించింది. అధ్వాన రోడ్ల ఆధునికీకరణకు రాష్ట్ర మూలధన పెట్టుబడుల ప్రత్యేక సహాయ పథకం (సాస్కీ)లో నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

సుమారు 18 కి.మీ. పొడవునా..

సాస్కీ పథకం కింద నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 17.93 కి.మీ. మేర 11 ప్రధానమైన రహదారుల అభివృద్ధికి రూ.10.65 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో కైకలూరు మండలం కొట్టాడ- జంగంపాడు, తామరకొల్లు-వడాలి, కలిదిండి మండలం పెదలంక-కొండంగి-అమరావతి, పెదలంక- చిన్నపుట్లపూడి, మండవల్లి మండలంలో ఏలూరురోడ్డు-లోకుమూడి-చావలిపాడు, పెరికెగూడెం-కొత్తూరు, ఏలూరురోడ్డు- చింతపాడు అప్రోచ్ రోడ్డు, ముదినేపల్లి మండలంలో ఎన్‌వీకే రోడ్డు- నారాయణపురం, ముదినేపల్లి- బొబ్బిలిగూడెం ఆర్అండ్‌బీ రోడ్డు, బొమ్మినంపాడు- ఈడేపల్లి, వైవాక అప్రోచ్ రోడ్డు- వైవాక కాలనీ రోడ్లకు మోక్షం లభించింది. ప్రమాదభరితంగా ఉన్న రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు కావడంతో ప్రజలు, వాహనదారులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేగంగా పనులు పూర్తి చేసి గుంతలు లేని రోడ్లను అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్‌శాఖ డీఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

నియోజకవర్గంలో ఇలా..

మండలం	పనులు	కి.మీ.	నగదు (రూ.కోట్లలో)
కైకలూరు	2	2.75	1.52
కలిదిండి	2	5.82	3.2
ముదినేపల్లి	4	5.75	3.93
మండవల్లి	3	3.6	2

మీసాల వేంకన్నకు లక్ష తులసి పూజ

కైకలూరు, న్యూస్‌టుడే: ధనుర్మాస మహోత్సవాలను పురస్కరించుకుని కైకలూరులోని భూసమేత వెంకటేశ్వరస్వామి (మీసాల వేంకన్న) దేవస్థానంలో స్వామికి గురువారం లక్ష తులసి పూజ వైభవంగా నిర్వహించారు. రమాసాయి ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి దేవస్థానంలో ఉత్తరద్వార దర్శనం కల్పించినట్లు ఈవో వీఎన్‌కే.శేఖర్ తెలిపారు.

స్వామివారి సేవలో భక్తులు

విశ్వబ్రాహ్మణ సంఘ ప్రమాణ స్వీకారం

ఆదరణలో రుణాలు మంజూరు చేయాలి

చాట్రాయి, న్యూస్‌టుడే: విశ్వ బ్రాహ్మణులకు ఆదరణ పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని నియోజకవర్గ సంఘ అధ్యక్షుడు అరిగే పిచ్చయాచారి కోరారు. చాట్రాయిలో మండల సంఘ ప్రమాణ స్వీకారంలో గురువారం ఆయన పాల్గొన్నారు. మండల సంఘాధ్యక్షుడిగా గ్రంథాల నాగ మన్మథరావు, కార్యదర్శిగా కోడూరి పురుషోత్తం, ఉపాధ్యక్షుడిగా ఆయంచి సతీష్‌కుమార్, కోశాధికారిగా పువ్వాడ మోహనాచారి ప్రమాణ స్వీకారం చేశారు.

కూలడానికి సిద్ధంగా.. ప్రమాదానికి చేరువగా

భవనంపై పెరిగిన చెట్లు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కొర్రగుంటపాలెం మండల పరిషత్తు మోడల్ ప్రైమరీ పాఠశాలలో రెండు భవనాలు శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. పాత భవనం పెచ్చులూడి, గోడలపై చెట్లు పెరిగాయి. మరోపక్క రేకులు షెడ్డు కూలడానికి సిద్ధంగా ఉంది. విద్యార్థులు తరగతి గదులకు వెళ్లాలంటే వీటి పక్కనుంచే వెళ్లాలి. దీంతో వీటిని ప్రస్తుతం వినియోగించకపోయినా.. కూలితే మాత్రం పెను ప్రమాదం తప్పదని తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. కూలక ముందే వాటిని తొలగించాలని కోరుతున్నారు. దీనిపై పాఠశాల హెచ్ఎం బత్తిన శ్రీనివాసరావును సంప్రదించగా సమస్యను మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వరరావును సంప్రదించగా వెంటనే తొలగింపునకు చర్యలు చేపడతామన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం చిల్లబోయినపల్లికి చెందిన జనసేన నాయకుడు పేరం రాజేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. గురువారం జనసేన నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. నాయకులు పాశం నాగబాబు, బళ్ల వీరస్వామి, నాగరాజు, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: అనారోగ్యంతో గురువారం మృతిచెందిన పెదపాలపర్రు ఎస్సీ కాలనీకి చెందిన ఎం.వీర్రాజు అంత్యక్రియలకు అమరావతి బ్రాండ్ అంబాసిడర్ వైష్ణవి రూ.5 వేల సాయం అందించారు. ఆమె తండ్రి, వైద్యుడు మనోజ్ కుటుంబాన్ని పరామర్శించి నగదును సర్పంచి గంటా రాకేశ్ చేతుల మీదుగా అందించారు.

ఎన్‌ఎస్‌ఎస్ క్యాడెట్ల ప్రదర్శన

ధూమపానం దుష్పరిణామాలపై అవగాహన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్‌కు చెందిన జాతీయ సేవా పథకం-9(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలు నాలుగో రోజుకు చేరాయి. మండలంలోని సుంకొల్లు, యనమదల, గొడుగువారిగూడెం, యానాది కాలనీల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పీవీ.లక్ష్మణరావు, తెలుగు విభాగ అధ్యాపకులు జె.సీతాపతి, భౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకులు పి.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు ఆయా గ్రామాల్లో డ్రగ్స్, మద్యపానం, ధూమపానంతో కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.

దేశానికి వాజ్‌పేయీ సేవలు అమూల్యం: ఎమ్మెల్యే

కైకలూరు, కలిదిండి, మండవల్లి, నూజివీడు రూరల్, చాట్రాయి, న్యూస్‌టుడే: భారతదేశ ప్రగతికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ అందించిన సేవలు అమూల్యమని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. వాజ్‌పేయీ శత జయంతిని పురస్కరించుకుని గురువారం మండలంలోని వరహాపట్నం నివాసంలో కూటమి శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రహదారుల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడ్డారని, సర్వశిక్షా అభియాన్ పథకంలో పలు ప్రభుత్వ భవనాలు నిర్మించారని కొనియాడారు. కేంద్రం వాజ్‌పేయీ జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు.

నూజివీడు: వేడుకల్లో భాజపా నాయకులు, కార్యకర్తలు

★ భాజపా కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కీర్తి వెంకటరాంప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీబొమ్మ కూడలిలో వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ★ కలిదిండిలో వాజ్‌పేయీ చిత్రపటానికి భాజపా మండలాధ్యక్షుడు అంకాల దుర్గాప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చిట్టూరి రవీంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ మండవల్లిలో భాజపా శ్రేణులు వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. గంగునేని వరప్రసాద్, దివాకర్, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

కైకలూరు: చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కామినేని, భాజపా నాయకులు

★ నూజివీడులో వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలే నివాళులర్పించారు. కార్యక్రమంలో భాజపా నూజివీడు పట్టణ అధ్యక్షురాలు ఎం.నాగరాణి, నాయకులు బి.అప్పారావు, ఎస్.వసుంధరదేవి, ఎం.ప్రసాద్, బి.పుల్లారావు, కె.కృష్ణ పాల్గొన్నారు. ★ చనుబండలో వాజ్‌పేయీ శత జయంతి వేడుకల్లో భాజపా నాయకులు బుర్రి శేఖర్, ద్రోణంరాజు శ్రీనివాసావు, ఓబిళ్లనేని రాజా, గడ్డం సంజీవరెడ్డి పాల్గొన్నారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	అఖండ 2
సత్యనారాయణ మినీ	ఈషా
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	శంబాల
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	అవతార్ ఫైర్ అండ్ యాష్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	అవతార్ ఫైర్ అండ్ యాష్
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తెలుసు కదా
కైకలూరు: శ్రీవిజయలక్ష్మి జీ3	ఛాంపియన్
మాగంటి సినిమాస్	ఈషా
శ్రీవెంకటరమణ సినిమాస్	అఖండ-2
ముదినేపల్లి: పూర్ణిమ	అఖండ-2

లోక రక్షకుడు ఉదయించె..!

ఆగిరిపల్లి, నూజివీడు, రూరల్, ముసునూరు, చాట్రాయి, న్యూస్‌టుడే: నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు గురువారం ఘనంగా జరుపుకొన్నారు. లోక రక్షణార్థం క్రీస్తు జన్మించాడని, ప్రేమతత్వమే క్రీస్తు మార్గం అని పలువురు పాస్టర్లు చెప్పారు. క్రైస్తవులకు హిందువులు, ముస్లింలు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం అర్ధరాత్రి నుంచే భక్తులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. తెల్లవారుజామున గ్రామ పురవీధుల్లో క్రీస్తు నేడు పుట్టెను, హల్లెలూయ.. లోక రక్షకుడు నేడు పుట్టెను హల్లెలూయ.. అంటూ నినాదాలు చేస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. సువార్త క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో నూజివీడు కృష్ణవిలాస్ కల్యాణ మండపం, పలు ప్రార్థన మందిరాల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హాజరై కేక్ కోసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమం కోసం రూ.150 కోట్లు కేటాయించిందన్నారు. అనంతరం క్రీస్తు ప్రతిమతో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ★ ఆగిరిపల్లి బెరాకా ప్రార్థన మందిరం, సీఎస్సై చర్చి, ఎస్.ఎఫ్.ఎస్, ఈదర, తదితర గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ ప్రార్థనలు నిర్వహించారు. ★ ముసునూరు మండల వ్యాప్తంగా పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాల్లో వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఏసుక్రీస్తును స్మరిస్తూ భక్తిగీతాలు ఆలపించారు. ★ చాట్రాయి మండలంలో చర్చిల్లో క్రైస్తవులు సాముహిక ప్రార్థనలు చేశారు.

కైకలూరు, ముదినేపల్లి, కలిదిండి, మండవల్లి, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు చూపిన మార్గాన్ని జనులంతా అనుసరించి సమాజాభివృద్ధి కోసం పాటు పడాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. ఏసుక్రీస్తు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా పలు ప్రార్థనా మందిరాల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ★ కొర్రగుంటపాలెం ఇమ్మానియేలు చర్చిలో ఎస్సై వీరభద్రరావు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. * కోరుకొల్లు, కలిదిండి, భాస్కరరావుపేట ఆర్‌సీఎం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ★ మండవల్లి మండలంలోని మండవల్లి, భైరవపట్నం, ఉనికిలి, కానుకొల్లు, పెరికెగూడెం తదితర గ్రామాల్లోని ప్రార్థనామందిరాల్లో మహిళలు, చిన్నారులు, పెద్దలు పేదలకు పండ్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

నూజివీడు: క్రిస్మస్ కేకు కోస్తున్న మంత్రి పార్థసారథి

కనసానపల్లి సీఎస్సై చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు, చిన్నారులు

కొర్రగుంటపాలెంలో కేకు కోస్తున్న ఎస్సై వీరభద్రరావు

సి.గుడిపాడు ఆర్‌సీఎం చర్చిలో సామూహిక ప్రార్థన

చెక్‌డ్యాంలపై నిర్లక్ష్యం.. సాగుకు కష్టం

ముసునూరు, న్యూస్‌టుడే: పంట పొలాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో కుంటలు, వాగులు, కాల్వల నీటిని నిల్వ చేసుకునేందుకు రూ.లక్షలు వెచ్చించి అవసరమైన చోట్ల చెక్‌డ్యామ్‌లు నిర్మించారు. వాటి నిర్వహణను పాలకులు పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. నూజివీడు నియోజకవర్గంలో పోతురెడ్డిపల్లి రాములేరు వాగుపై, ముసునూరు మండలం లోపూడి తమ్మిలేరులో నిర్మించిన చెక్ డ్యాంల పరిస్థితి దారుణంగా ఉంది. బలివే పంచాయతీ వెంకటాపురం తమ్మిలేరులో ఉన్న చెక్‌డ్యాం 2019లో వచ్చిన తుపాను ఉద్ధృతికి కొట్టుకుపోయింది. వెంకటాపురం పరిధిలో బలివే, వెంకటాపురం, వేల్పుచర్ల గ్రామాల రైతులు సాగు చేస్తున్న 2,600 ఎకరాలు నీట మునగడంతోపాటు కాల్వలకు గండ్లు పడ్డాయి. ఈ సమస్యపై గత ప్రభుత్వ హయాంలో రైతులు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోలేదు.

తమ్మిలేరులో వరద ఉద్ధృతికి కొట్టుకుపోయిన చెక్‌డ్యాం

అధికారుల అలసత్వం

వర్షాకాలం వచ్చిందంటే చెక్‌డ్యాంలో నీరు నిల్వ ఉండి కొంతైనా రైతులకు ఉపయోగపడేవి. పశువులకు తాగడానికి వీలుగా ఉండేవి. నిర్మించినప్పటి నుంచి వాటి స్థితిగతులపై అధికారులు ఆరా తీయలేదు. గత ఎన్నికల సమయంలో వెంకటాపురంలో కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లగా ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వారు ఏడాది కిందట క్షేత్రస్థాయిలో పరిశీలించి వెళ్లారే తప్ప పురోగతి సాధించలేదు. 'నూజివీడు నియోజకవర్గంలో శిథిలావస్థలో ఉన్న చెక్‌డ్యాంలు గుర్తించాం. వెంకటాపురంలో వరద ఉద్ధృతికి కొట్టుకుపోయిన చెక్‌డ్యాం నిర్మించడానికి రూ.3.50 లక్షలు అంచనా వేసి నిధుల కోసం ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరైన వెంటనే మరమ్మతులు, నిర్మాణాలు చేపడతాం' అని జలవనరులశాఖ ఏఈ విజయ్ కుమార్ తెలిపారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత మహాసభల బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక సంఘ కార్యాలయంలో గురువారం గోడపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి మూడేళ్లకోసారి అఖిల భారత మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాజాగా జనవరి 4న విశాఖపట్నం వేదికగా బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు వివరించారు. అఖిల భారత అధ్యక్షుడు డాక్టర్ కె.హేమలత, ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, నాయకులు ప్రసంగిస్తారని.. కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాల నాయకులు తరలిరావాలని ఆయన కోరారు.

సర్కారు వైద్యం.. అందని దైన్యం

చాట్రాయి, న్యూస్‌టుడే: చనుబండలో పీహెచ్‌సీ భవనాల నిర్మాణానికి స్థలం, నిధులు అందుబాటులో ఉన్నా భవనాల నిర్మాణం ముందుకు సాగడం లేదు. దీంతో సర్కారు వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారింది. వైద్యులు, సిబ్బంది ఉన్నా పీహెచ్‌సీ అద్దె భవనాల్లో వసతులేమితో నడుస్తోంది. 2021లో పీహెచ్‌సీ మంజూరు చేసి వైద్యులు, సిబ్బందిని ఇచ్చారు. నిధుల మంజూరుకు స్థల సమస్య ఆటంకంగా మారింది. దీంతో ఎన్నారై శ్రీనివాస్ ముందుకొచ్చి రూ.28 లక్షలతో స్థలాన్ని కొనిచ్చారు. అనంతరం ఆ స్థలం అనువైంది కాదని, మరోచోట నిర్మించాలని నాయకులు ప్రయత్నించినా సఫలం కాలేదు. దీంతో పేదలకు సరైన వసతులతో కూడిన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారు.

చనుబండలో పీహెచ్‌సీ కోసం దాత ఇచ్చిన స్థలం

నిధులు మంజూరైనా.. పీహెచ్‌సీ నిర్మాణానికి అప్పట్లో రూ.2.48 కోట్లు మంజూరయ్యాయి. వైకాపా పాలనలో చేసిన పనులకు బిల్లులు అవ్వక గుత్తేదారులు టెండర్ వేసేందుకు ముందుకు రాలేదు. ఎన్టీఆర్ జిల్లా కొర్లమండ రోడ్డులో ఎన్నారై సమకూర్చిన స్థలంలో భవనాన్ని నిర్మిస్తే పీహెచ్‌సీలో గ్రామాలకు దూరమై నిర్మాణానికి అనువైంది కాదనే విమర్శలు వచ్చాయి. కూటమి పాలన వచ్చాక నరసింహారావుపాలెం రోడ్డులో మరో చోట నిర్మించాలని తెదేపా నేతలు ప్రయత్నించినా సానుకూలత రాలేదు. ఇటీవల మంత్రి పార్థసారథి ఎన్నారై ఇచ్చిన స్థలాన్ని స్వయంగా పరిశీలించి దానిని ఖరారు చేయాలన్ని ఉన్నతాధికారులకు సూచించారు. వైద్య, ర.భ.శాఖ పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

విధులకు ఇబ్బందులే.. ప్రస్తుతం ఉప కేంద్రంలో పీహెచ్‌సీ నడుస్తోంది. సిబ్బందికే గది చాలడం లేదు. కావాల్సిన మందులు చాట్రాయి నుంచి తేవాలి. పీహెచ్‌సీలో వైద్యులున్నా ఇతర ఆరోగ్య పరీక్షలకు ఎలాంటి పరికరాల్లేవు. రక్త పరీక్ష చేయాలన్నా చాట్రాయి వెళ్లక తప్పదు. పీహెచ్‌సీ భవనంపై జిల్లా అధికారులదే నిర్ణయమని ఉన్న అద్దె భవనంలో పీహెచ్‌సీ నిర్వహిస్తున్నామని వైద్యాధికారిణి విజయలక్ష్మి తెలిపారు.

శ్రీవారి ఆలయంలో రద్దీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం భక్తుల రద్దీ నెలకొంది. సెలవు రోజు కావడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. దీంతో ఆలయ పరిసరాలతో పాటు శ్రీవారి దర్శన క్యూలు, ప్రసాదాల కౌంటర్లు, కేశఖండనశాల, అన్నదానం క్యూలు భక్తులతో కిటకిటలాడాయి. సామాన్య భక్తులు స్వామిని దర్శించుకోవడానికి సుమారు 3 గంటలకు పైగా సమయం పట్టింది. వీఐపీల తాకిడి కూడా ఎక్కువగా ఉండటంతో సామాన్య భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి తూర్పు వైపున ఉన్న అనివేటి మండపంలో నిర్వహించిన కోలాట భజనలు ఆకట్టుకున్నాయి. భక్తులు ఆసక్తిగా కోలాటాన్ని తిలకించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ముగుస్తున్న అదనపు లోడు క్రమబద్ధీకరణ గడువు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: గృహ విద్యుత్తు వినియోగంలో అదనపు లోడు క్రమబద్ధీకరణ గడువు డిసెంబరు 31తో ముగుస్తుందని ఈఈ ఎ.సత్యనారాయణ తెలిపారు. పరిమితికి మించి లోడు వినియోగిస్తే ఎదురయ్యే సమస్యలను నివారించాలనే ఉద్దేశంతో క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ ప్రకటించారన్నారు. కైకలూరు నియోజకవర్గంలో మొత్తం సర్వీసులు 1,74,536 ఉండగా ఇప్పటి వరకు 2602ను క్రమబద్ధీకరించుకున్నట్లు చెప్పారు. దీని నిమిత్తం రూ.60,56,760 చెల్లించినట్లు పేర్కొన్నారు. అదనపులోడు 1 కిలో వాట్‌కు పాత, కొత్త ధరలు రూపాయల్లో ఈ విధంగా ఉన్నాయన్నారు.

కిలో వాట్‌కు	పాత	కొత్త
1	2,250	1,250
2	4,450	2,450
3	6,650	3,650
4	8,850	4,850
5	11,050	6050

సమగ్ర పురుగు నియంత్రణతో ఉద్ధృతి తగ్గింపు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొబ్బరి సాగులో సమగ్ర పురుగు నియంత్రణ చర్యలతో ఉద్ధృతి తగ్గించవచ్చని జిల్లా ఉద్యాన శాఖాధికారి షాజానాయక్ తెలిపారు. జిల్లాలో మొత్తం 13,650 హెక్టార్లలో కొబ్బరి సాగవుతోందని, ఏడాదికి 2.22 కోట్లు కాయల దిగుబడి అవుతోందన్నారు. ప్రస్తుత రుగోస్ స్పైరలింగ్ వైట్‌ఫ్లై(తెల్లదోమ) పురుగు దాడి తక్కువ ఉందని, రాబోయే మూణ్నెల్లలో వాతావరణంలో ఉష్ణోగ్రత, తేమ ఎక్కువై పురుగు ఉద్ధృతి పెరిగే అవకాశముందన్నారు. ఆకుల దిగువ భాగంలో తెల్లని మైనపు పదార్థం ఏర్పడి.. కిరణ జన్య సంయోగ క్రియ తగ్గే ప్రమాదం ఉందన్నారు. రైతులు ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది సలహాలు, సూచనలు పాటించాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు

చోద్యం చూస్తున్న అధికారులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వరి పంట చేతికందే సమయంలో తుపాన్లు వెంటాడుతుండటంతో రైతులు వరుస నష్టాలు చవిచూస్తున్నారు. దీంతో వాటిని చెరువులుగా మార్చేస్తున్నారు. ఏటా వేసవిలో మార్చి నుంచి చెరువుల తవ్వకాలు చేపడతారు. ఈ సారి దాళ్వా సాగు లేకపోవడంతో డిసెంబరులోనే గుట్టు చప్పుడు కాకుండా అనుమతులు లేకుండానే చెరువుల తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. పర్యావరణం, భూగర్భ జలాలు, కాలువల నీరు కలుషితమవుతున్నాయని సరిహద్దు రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సగానికి తగ్గిన వరిసాగు

కైకలూరు నియోజకవర్గంలో పదేళ్ల క్రితం దాదాపు 48 వేల ఎకరాల్లో వరి సాగవ్వగా.. ప్రస్తుతం 23 వేల ఎకరాలకు పరిమితమైపోయింది. క్రమేపీ పొలాలన్నీ చేపలు, రొయ్యల చెరువులుగా మారుతున్నాయి. గతంలో ముదినేపల్లి మండలంలో 32 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా.. ప్రస్తుతం 14,537 ఎకరాల్లో మాత్రమే చేస్తున్నారు. కైకలూరులో 2506, కలిదిండిలో 1812, మండవల్లిలో 4307 ఎకరాల్లో సాగవుతోంది. ప్రస్తుతం ముదినేపల్లిలో అత్యధిక విస్తీర్ణం ఉండటంతో చెరువుల అక్రమ తవ్వకాలకు ఉపక్రమిస్తున్నారు.

అనుమతులు లేకుండా..

చెరువు తవ్వకం చేయాలంటే దానికి మండల, జిల్లా స్థాయి నుంచి వివిధ శాఖల కమిటీ అనుమతి ఇవ్వాలి. తర్వాత సర్వేయర్ రహదారి, మంచినీటి చెరువులు, ఆలయాల, శ్మశానాలను బట్టి నిర్ణీత మీటర్ల దూరం వదిలి గట్లు వేసుకునేలా మార్కింగ్ ఇస్తారు. ఎటువంటి అనుమతులు లేకుండానే గట్లు, మురుగు, పంట కాలువలు, పుంత పోరంబోకులను ఆక్రమించుకుని తవ్వకాలు చేస్తున్నారు.

ఫిర్యాదుల వెల్లువ

చెరువుల తవ్వకాలపై అధికార పార్టీ నాయకుడు జేసీకి ఫిర్యాదు చేశారు. 112కు కాల్‌వెళ్లగా అధికారులు ఓ చెరువు తవ్వకం నిలుపుదల చేసి గట్టుపైకి పొక్లెయిన్ చేర్చారు. గత వైకాపా నాయకులే నేటి కూటమి ముసుగులో ఈ చెరువు తవ్వకాలకు మధ్యవర్తులుగా మారి అక్రమ తవ్వకాలు ప్రోత్సహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బొమ్మినంపాడు, కొర్రగుంటపాలెం, వాడవల్లి, కాకరవాడ, వైవాకలో చెరువు తవ్వకాలు సాగుతున్నాయి. దీనిపై తహసీల్దారు లతీఫ్ పాషాను సంప్రదించగా అనుమతులు లేకుండా చెరువు తవ్వకాలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

(c) eenadu

ఈనాడు
కాకినాడ
శుక్రవారం డిసెంబరు 26, 2025 5

మరియ తనయ.. మధుర హృదయ

బాల ఏసు ప్రతిమ వద్ద చిన్నారులు

కరుణామయుడి పుట్టిన రోజున.. క్రిస్మస్ పర్వదినాన్ని గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రార్థనాలయాల్లో అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో క్రైస్తవులు హాజరై క్రీస్తు రాకను స్వాగతించారు. బాలయేసు ప్రతిమల వద్ద కొవ్వొత్తులు వెలిగించారు. ఆయా చర్చిలను ప్రత్యేకంగా అలంకరించారు. క్రీస్తుబోధనల సారాంశాన్ని మతపెద్దలు వివరించారు. - ఈనాడు, కాకినాడ

కాకినాడ జడ్పీ కూడలి వద్ద ఉన్న కల్వరి టెంపుల్‌లో ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు

మిలమిల.. మీనా

సినీ హీరోయిన్ మీనాక్షిచౌదరి గురువారం కాకినాడలో లక్కీ సిగ్నేచర్ మాల్‌ను ప్రారంభానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో అభిమానులు ఆమెను చూడడానికి తరలివచ్చారు. సినిమా పాటలకు మీనాక్షి నృత్యంచేసి వారిని ఉత్సాహపరిచారు. ఆమెతో పలువురు సెల్ఫీలు తీసుకున్నారు.
- ఈనాడు, కాకినాడ

దేవుడి మాన్యం.. అక్రమార్కుల పరం

భావనారాయణస్వామి ఆలయ భూములు మాయం

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, సర్పవరం

ఆలయాల్లో ధూపదీప నైవేద్యాల కోసం వందల ఎకరాల భూములను దానం చేసినవారిని చూస్తుంటాం. వాటి లీజులతో వచ్చిన ఆదాయాన్ని అక్కడి అవసరాలకు వినియోగిస్తుండేవారు. ఇటువంటి ఉన్నత లక్ష్యానికి కొందరు అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. ఆ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారు. నేతల అండదండలతో రికార్డులను తారుమారు చేసి తమ పేరిట పట్టాలు మార్చుకుంటున్నారు.

భావనారాయణపురంలో మూడు రోజుల క్రితం అధికారులు హెచ్చరించినా ఆగని నిర్మాణ పనులు

ఈనాడు పరిశీలన

కాకినాడ నగరాన్ని ఆనుకుని ఉన్న సర్పవరంలో భావనారాయణ స్వామి ఆలయ భూములు సగానికి పైగా ఆక్రమణదారుల చెరలో ఉన్నాయి. ఇటీవల జిల్లా అధికారులు వాటి లెక్కలన్నీ తిరగేసి గుర్తించారు. భావనారాయణపురంలో నిర్మాణదశలో ఉన్న కొన్నింటిని నిలుపుచేయాలని ఆదేశించినా లెక్క చేయడం లేదు. ఓ మాజీ కార్పొరేటర్, కూటమి నేత ఒకరు ఈ నిర్మాణదారుల్లో ఉన్నారు. ఈ ఆలయానికి 436 ఎకరాల భూములున్నట్లు రికార్డుల్లో ఉన్నా, 350 ఎకరాలకు పైగా ఆక్రమణలకు గురయ్యాయి. దేవుడి ఆస్తులని తెలిసీ దళారుల వద్ద కొందరు కొంటున్నారు. అడ్డుకుంటే కోర్టుల్లో కేసులు వేసి భవంతులు నిర్మిస్తున్నారు.

సర్వే నంబర్లతో మాయాజాలం..

✦ ఆలయ భూముల సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో పెట్టించారు. అయినా క్రయ విక్రయాలు జరిగిపోతున్నాయి. రెవెన్యూ, పంచాయతీ అధికారులను మచ్చిక చేసుకుని కొత్త సర్వే నంబర్లతో రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. ✦ ఇటీవల గుడికి చెందిన సర్వే నంబర్ 74-1, 74-2లలో ఇళ్ల నిర్మాణాలు చేయడాన్ని గుర్తించి అధికారులు అడ్డుకున్నారు. ఇవి తాము కొనుగోలు చేసిన భూములని.. సర్వే నంబర్ 74-2ఎ, 2బి సబ్ డివిజన్ చేసి ఉన్నాయని డాక్యుమెంట్లు చూపిస్తున్నారు. వాటిపై విచారణ జరిపేవరకు నిర్మాణాలు ఆపాలని ఆదేశించినా ఆగలేదు.

స్వామి భూముల ఆక్రమణలిలా..

మండలం	గ్రామం	విస్తీర్ణం (ఎకరాల్లో)
కాకినాడ గ్రామీణం	సర్పవరం	191.50
కాకినాడ గ్రామీణం	తిమ్మాపురం	8.41
సామర్లకోట	పనసపాడు	2.34
కాకినాడ అర్బన్	మేడలైను	15.82
పిఠాపురం	పిఠాపురం	56.84

నోటీసులు జారీ చేస్తాం

దేవుడిభూముల్లో నిర్మాణాలు సాగిస్తున్నవారికి 83(2) సెక్షన్ కింద నోటీసులు జారీచేస్తాం. ఆస్తులు కాపాడుకోవడంపై ప్రత్యేక దృష్టిసారించాం.
- శ్రీనివాసరావు, ఆలయ ఈవో

ట్రాఫిక్ ఇక్కట్లు తీరే దారేది?

కాకినాడ నగరంలోని ప్రధాన మార్గాల్లో ఒకటైన మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ వెతలతో ప్రజలకు యాతన తప్పడం లేదు. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గం వరుస పండగలతో నూతన వస్త్రాలు, ఇతర వస్తువుల కొనుగోలు చేసేందుకు వచ్చిన వారితో పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. ఒక కూడలి నుంచి మరో కూడలి చేరేందుకు వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనాలను రహదారికి ఓ వైపు మొత్తం నిలపడంతో మిగిలిన సగం రోడ్డులో రాకపోకలు తిప్పలు పడాల్సి వస్తోంది. ట్రాఫిక్ పోలీసులు సమస్య నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. - ఈనాడు, కాకినాడ

సెట్ చేస్తే.. యువత రాజ్!

న్యూస్‌టుడే, రయణయ్యపేట (కాకినాడ గ్రామీణం)

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో యువత ఉపాధి అవకాశాలు దక్కించుకునేలా శిక్షణ కార్యక్రమాలతో ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన సంస్థ సెట్రజ్. ప్రస్తుతం రోజురోజుకూ ప్రాభవం కోల్పోతోంది. నిధుల కొరత తదితర కారణాలతో గతంలో దీని పరిధిలో 10 పథకాలు ఉండగా ప్రస్తుతం అయిదు మాత్రమే కొనసాగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 370 యువజన సంఘాలు నమోదయ్యాయి.

జిల్లా స్థాయి యువజనోత్సవంలో సాంస్కృతిక ప్రదర్శన

గతమెంతో వైభవం

సెట్రజ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా యువతకు 10 రకాల పథకాలు అమలు చేసేవారు. రాజీవ్ యువశక్తి పథకం ద్వారా యువతకు ఉపాధికోసం రూ.లక్ష రాయితీ రుణాలు అందించేవారు. యూత్ పార్లమెంట్, యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం ద్వారా మన యువతను ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు పంపి అక్కడి వారి జీవన విధానం, ఆచార వ్యవహారాలు తెలుసుకునేవారు. ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ ద్వారా ఇతర రాష్ట్రాలు, జిల్లాల యువతను ఒక చోట చేర్చి వారిలో జాతీయ సమైక్యతా భావం తదితర విషయాలు తెలిపేవారు. ప్రీ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించి ఎంపికైన యువతకు వసతితో కూడిన శిక్షణ అందించేవారు. ప్రస్తుతం ఈ పథకాలు అమలు కావడం లేదు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో యువజనోత్సవాలు నిర్వహిస్తున్నారు. గతంలో నియోజకవర్గం, డివిజన్ స్థాయిలోనూ నిర్వహించేవారు.

నిధుల కొరతే సమస్య..

కాకినాడ, తూర్పుగోదావరి, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలకు రూ.7,20,000 మాత్రమే మంజూరవుతున్నాయి. వ్యక్తిత్వ వికాస, కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించే శిక్షకుల గౌరవ వేతనాలు తదితరాలకే అవి సరిపోతున్నాయి. బిల్లులు అప్‌లోడ్ చేసినా నిధులు విడుదల కావడం లేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సెట్రజ్ ఆధ్వర్యంలో యువతకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీఈవో కాశీవిశ్వేశ్వరరావు పేర్కొన్నారు.

తరువు తరలొచ్చే.. కొమ్మ చిగురించే..

ఎక్కడైనా మొక్కలు నాటుతారు.. చెట్టుని ఎలా నాటారు అనుకొంటున్నారా.. ఇది నిజమే. రహదారుల విస్తరణ సమయంలో, తుపాను సమయంలో నేల కూలిన వృక్షాలను తూర్పుగోదావరి జిల్లా కడియంలోని కొన్ని నర్సరీలు సేకరిస్తాయి. వాటి కొమ్మలను తీసేసి ఇసుక జాతితో కూడిన ఆకారం చేసి అందులో ఎర్రమట్టిని పోసి ప్రత్యేక పద్ధతిలో వాటిని బతికేలా చేస్తారు. ఇలా పెంచిన వృక్షాలకు ప్రస్తుతం మంచి గిరాకీ ఉంది. కార్పొరేట్ కార్యాలయాలు, పెద్ద పెద్ద హోటళ్లలో అలంకరణలో భాగంగా వీటిని ఉపయోగిస్తున్నారు. రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల(అటానమస్) మైదానంలో ఇటీవల నూతన భవనాల ప్రారంభోత్సవం సందర్భంగా ఈ వృక్షాలను నాటారు. - ఈనాడు, రాజమహేంద్రవరం

సృజన వేదిక.. ఆలోచనల దీపిక

పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లతో ప్రయోజనం

ల్యాబ్‌లో ప్రయోగం చేస్తున్న విద్యార్థినులు

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించి, తద్వారా వారిని శాస్త్ర సాంకేతిక రంగాల వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఇందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు దోహదపడుతున్నాయి. జిల్లాలో ఎంపిక చేసిన 49 పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేశారు. విద్యార్థులు కొత్త కొత్త ఆలోచనలపై దృష్టి సారించేలా చర్యలు చేపడుతున్నారు. దీనికి సంబంధించి ఇటీవలే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. - న్యూస్‌టుడే, కాకినాడ నగరం

ఇవీ సౌకర్యాలు..

● ఎలక్ట్రానిక్స్, రోబోటిక్ పరికరాలు, సెన్సార్లు, త్రీడీ ప్రింటర్లు, ఓపెన్ సోర్స్ మైక్రో కంట్రోలర్ బోర్డులు, అధునాతన కంప్యూటర్లు ల్యాబ్‌లో ఏర్పాటు చేశారు. ● విజ్ఞాన ప్రదర్శనలు, జాతీయ, ప్రాంతీయ పోటీలను నిర్వహిస్తారు. ● ప్రయోగ శాలల్లో ఆకృతుల తయారీ, కంప్యూటర్ యానిమేషన్, ఏఐ సాంకేతిక, ఉపగ్రహాలు, డ్రోన్లు, రాడార్ వ్యవస్థల పనితీరుపై అవగాహన కల్పిస్తారు. వాటిపై ప్రయోగాలు చేయిస్తారు.

నిధులు మంజూరు ఇలా..

ల్యాబ్‌లు మంజూరు కావాలంటే ఆయా పాఠశాలలకు కనీస సదుపాయాలుండాలి. జిల్లాలో ప్రస్తుతం 43 ప్రభుత్వ, 6 ప్రైవేటు పాఠశాలల్లో ఏర్పాటు చేశారు. తొలుత పరికరాల కొనుగోలుకు రూ.8 లక్షలు, మౌలిక సదుపాయాలకు రూ.2 లక్షలు చొప్పున నిధులు మంజూరవుతాయి. ఏడాది పాటు నిర్వహణకు మరో రూ.2 లక్షలు విడుదల అవుతాయి. వీటిని ఖర్చుచేసిన తర్వాత నాలుగేళ్లకు రూ.8లక్షలు ఇస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి..

అటల్ ల్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. కొత్త ప్రయోగాలు జరిగేలా ఉపాధ్యాయులు కృషిచేయాలి. జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనల్లో ఈ ల్యాబ్‌లున్న పాఠశాలల విద్యార్థులు మంచి ప్రాజెక్టులను ప్రదర్శించారు.
- పిల్లి రమేష్, డీఈవో

సత్యదేవుని ప్రసాదం నాణ్యతే ప్రధానం

అన్నవరం: అన్నవరం సత్యదేవుని ప్రసాదం మరింత నాణ్యతతో భక్తులకు అందించాలని ఈవో వి.త్రినాధరావు ఆ విభాగ అధికారులను ఆదేశించారు. నాణ్యత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆ విభాగ అధికారులు, సిబ్బంది, వంట స్వాములతో గురువారం సమీక్షించారు. ప్రసాదం తయారీకి వినియోగించే గోధుమ నూక, నెయ్యి, పంచదార తదితర సరకులు ఏ పరిమాణంలో వాడుతున్నారో ఆరా తీశారు. ఆకస్మికంగా ప్రసాదం విక్రయ కౌంటర్ నుంచి ప్యాకెట్లు తెప్పించుకున్నారు. నాణ్యత, రుచి పరిశీలించారు. ఎక్కువ కాలం నిల్వ ఉండటం లేదన్న ఆరోపణల నేపథ్యంలో కొన్ని ప్యాకెట్లను ఉంచుకున్నారు. రెండ్రోజుల తర్వాత కూడా వాటి రుచిని పరిశీలించనున్నారు. ప్రసాదం తయారీ విధానాన్ని పర్యవేక్షించనున్నారు. ప్యాకింగ్ సిబ్బందికి అందుతున్న కమిషన్, దేవస్థానం నుంచి చెల్లింపుపై అడిగి తెలుసుకున్నారు.

మూడు విచారణలు.. ఆరు ఆరోపణలు

కాకినాడ జీజీహెచ్ సిబ్బందిపై చర్యలు శూన్యం

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సిబ్బంది తీరుపై గత కొంత కాలంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నారు. అవసరం లేకపోయినా శస్త్రచికిత్స చేశారని, ఒక పక్క బదులు, మరో పక్క చేశారని, పలు కారణాలతో ఉద్యోగులను సస్పెండ్ చేయడం, జీఎన్ఎం పరీక్షల్లో మాస్ కాపీయింగ్, ఆసుపత్రిలో అన్యమత ప్రచారాలు, ద్విచక్రవాహనాలు, చరవాణుల చోరీలు, ముందే చెప్పినా పడని ఇంజక్షన్ చేయడం... ఇలా వరుస ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై విచారణ చేపడుతున్న అధికారులు నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు. దీంతో సిబ్బంది తీరులో మార్పు రావడం లేదు. రోగులకు ఇక్కట్లు తప్పడం లేదు.

భరోసా ఏదీ?

ఫిర్యాదులు చేయడంతోనే కమిటీలు వేయగా ఈ ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఫిర్యాదు చేయకుండా వదిలేసినవి, వెలుగులోకి రాని ఘటనలు ఇంకా చాలా ఉన్నాయి. వైద్యాధికారులు చెప్పిన మాటలు సిబ్బంది పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యం, మర్యాదగా నడుచుకోకపోవడం తదితర కారణాలతోనే ఈ ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో రోగులు, వారి సహాయకులు.. ఆసుపత్రిపై నమ్మకం, భరోసా కోల్పోతున్నారు. ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి ప్రక్షాళనకు చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తిచేస్తున్నారు.

ఇవీ ఘటనలు..

మూడు నెలల కిందట ఆసుపత్రిలో పీపీపీ పద్ధతిన నిర్వహిస్తున్న సిటీస్కాన్‌లో అవసరం లేకపోయినా ఫిలింలు రూ.300 తీసుకుని అంటకడుతున్నారని బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సైతం వైద్యాధికారులు విచారణ కమిటీని నియమించారు. దీంతో అవసరమైన వారికీ ఫిల్మ్ ఇవ్వడం నిలిపివేశారు.

● ఈ ఏడాది ఓ గర్భిణి కడుపులో నొప్పి వస్తుందని ఆసుపత్రి రాగా ఆమెకు పరీక్షలు చేసి పిండం ట్యూబ్‌లో ఉందని చెప్పి ఆపరేషన్ చేశారు. తర్వాత గర్భవతి కాదని తేల్చి డిశ్చార్జి చేసారు. మరలా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా, పరీక్షలు చేసి గర్భవతి అని చెప్పారు. అనవసరంగా శస్త్రచికిత్స చేశామని వైద్యులు, సిబ్బంది పేర్కొనడంతో తనకు అన్యాయం జరిగిందని బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. విచారణ చేపట్టారు. దీనిపై ఏం చర్యలు తీసుకున్నారో తెలియదు.

● పెదపూడి మండలానికి చెందిన ఓ వ్యక్తి చేయికి గాయమైతే ఏప్రిల్‌లో శస్త్రచికిత్స చేశారు. రెండు వారాల తరువాత అతని చెయ్యి అచేతనంగా మారింది. చిటికిన వేలు పూర్తిగా ముడుచుకుపోయింది. దీనిపై వైద్యులను అడిగితే ఫిజియోథెరపీ అవసరమన్నారు. చేయించుకున్నా ఫలితం లేదు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లగా మోచేతిలో బాల్ వంటి నిర్మాణాన్ని తీసేశారని తెలిపారు. అతడు జీజీహెచ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. సంబంధిత వైద్యులను పిలిచించి మాట్లాడగా చెయ్యి రాదు, పెన్షన్ రాయిస్తా అని నిర్లక్ష్యంగా మాట్లాడారని బాధితుడు ఆరోపించారు. దీనిపై కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస ఉత్సవాలు

ఆత్రేయపురం: వాడపల్లిలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం తిరుప్పావై 10వ పాశుర విన్నపం జరిగింది. అర్చకులు పాశుర విశేషాన్ని భక్తులకు వివరించారు. తొలుత శ్రీవారికి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. తీర్థగోష్ఠి జరిపి ప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారిని దర్శించి పులకించారు.



అన్నీ ఉన్నా.. పురోగతి సున్నా..

ముందుకు కదలని అటవీ అకాడమీ పనులు

రాజానగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అకాడమీ భవన నిర్మాణానికి జిల్లాలోని రాజానగరం మండలం దివాన్‌చెరువు పశ్చిమ అభయారణ్యంలో రాష్ట్ర అటవీ పరిశోధన కేంద్రం కేంద్రం ప్రాంగణంలో 12 ఎకరాలు కేటాయించారు. ఇక్కడ సదరు భవన నిర్మాణాలకు జూన్ 26న భూమిపూజ చేశారు. రూ.30 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. ఈ మొత్తాన్ని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ నుంచి అప్పుగా తీసుకోడానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. మొదటి దశగా కొన్ని భవన నిర్మాణాలకు రూ.18 కోట్లు ముందస్తుగా సిద్ధం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. శంకుస్థాపన చేసి ఆరు నెలలు గడుస్తున్నా నిర్మాణ పనులకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు..

అకాడమీ భవన నిర్మాణాలకు సంబంధించి అయిదుగురు సాంకేతిక, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటైంది. భవన నిర్మాణలను ఆధునికంగా నిర్మింపజేసే వివిధ ప్రభుత్వ భవన నిర్మాణ సంస్థలను సంప్రదించారు. ఇందులో భాగంగా కేంద్ర పీడబ్ల్యూడీకి నిర్మాణ పనుల బాధ్యతలను అప్పగించే యోచనలో ఉన్నారు. రాష్ట్ర అటవీ అకాడమీ భవన నిర్మాణాలకు కేటాయించిన 12 ఎకరాల్లో మొదటి దశగా ఆరు ఎకరాల్లో శిక్షణ పొందే అటవీ సిబ్బంది ఉండేందుకు 60 వసతి గృహాలు, పరిపాలనా భవనం, తరగతి గదులు నిర్మిస్తామని రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ శ్రీహరిగోపాల్ తెలిపారు.

వాడపల్లి.. వెతలు తీరాలి

నత్తనడకన దేవస్థానం అభివృద్ధి పనులు

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో భక్తులకు ఆన్‌లైన్‌లో పరోక్షంగా.. ఆఫ్‌లైన్ ద్వారా ప్రత్యక్షంగా సేవలు అందుతున్నాయి. ఏడాదికి 30 లక్షల మంది దర్శనానికి వస్తుండగా వార్షిక ఆదాయం రూ.50 కోట్లకు చేరింది. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం సదుపాయం కల్పించడంతో రద్దీ విపరీతంగా ఉంటోంది.

కార్యరూపం దాల్చని వసతి గదులు

నిత్యం దేవస్థానానికి వచ్చే భక్తులు కొద్ది సమయం విశ్రాంతి తీసుకునేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆయా భవనాలు రూ.45 కోట్లతో నిర్మించాలని యోచిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న అన్నదాన భవనం పక్కన నిర్మాణాలకు స్థలం చదును చేసి ఊరుకున్నారు. నేటికీ కార్యరూపం దాల్చకపోవడంతో భక్తులు వ్యయ ప్రయాసలతో ప్రైవేటు విశ్రాంత భవనాలను ఆశ్రయిస్తున్నారు. రూ.38 లక్షలతో స్వామివారి రథం షెడ్ నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభించారు.

వకుళమాత నిత్యాన్నదాన భవనం లోపల పనులు ఇలా

తిరుమల తరహాలో ఒకేసారి మూడు వేల మంది అన్నప్రసాదం స్వీకరించేందుకు వీలుగా సుమారు రూ.7 కోట్లతో చేపట్టిన వకుళమాత నిత్యాన్నదాన భవనం పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో భక్తులు తాత్కాలిక షెడ్‌లో నిల్చుని బఫే పద్ధతిలో తినాల్సి వస్తోంది. శనివారం నాడు 15 వేల మంది వరకు అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ భవనం నిర్మాణం పూర్తయితే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. రూ.2.80 కోట్లతో చేపట్టిన కోనేరు నిర్మాణ పనులు నెలలు గడుస్తున్నా ముందుకు సాగడం లేదు.

దశల వారీగా పనులు

అభివృద్ధి పనులు దశలవారీగా పూర్తి చేస్తున్నాం. ప్రస్తుతం దర్శనాల పరంగా భక్తులకు ఇబ్బంది లేదు. ద్వారాలు వెడల్పు చేయడంతో దర్శనాలు సునాయసంగా అవుతున్నాయి. వసతి గదులు, డార్మిటరీ నిర్మాణ పనులు కూడా త్వరలో చేపట్టి పూర్తి చేస్తాం. ఇందుకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సహకరిస్తున్నారు.
- నల్లం సూర్యచక్రధరరావు, ఈవో, వాడపల్లి దేవస్థానం

(c) eenadu

బీసీ ఉద్యోగులు సంఘటితం కావాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: బీసీ ఉద్యోగులు సంఘటితం కావాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం అన్నారు. కాకినాడలో గురువారం జిల్లా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంఘ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి కామేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సభకు అతిథులుగా వీరబ్రహ్మం, డ్వామా ఏపీడీ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోను పర్యటించి సంఘాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 4న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బీసీ, ఓబీసీ ఉద్యోగ సంఘ రాష్ట్ర మహాసభ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వీరబ్రహ్మం తెలిపారు. కరపత్రాలు, బ్రోచర్లను ఆవిష్కరించారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్దంకి వెంకన్నబాబు, రామరాఘవ, ముల్లు సత్యనారాయణ, గౌరవ సలహాదారు దొమ్మేటి సుధాకరరావు, ప్రొఫెసర్ ఐ.దోసగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల సమావేశంలో సంఘీభావం తెలుపుతున్న నాయకులు

తేటగుంట పార్టీ కార్యాలయంలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే దివ్య, చిత్రంలో యనమల

పిఠాపురం: పెనుయేలు ప్రార్థనా మందిరంలో చిన్నారుల నృత్యం

గొల్లప్రోలు: ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న విశ్వాసులు

శోభాయమానం.. క్రిస్మస్ పర్వదినం

పశువుల పాకలో పుట్టి.. గొర్రెల కాపరిగా పెరిగి.. ప్రేమ, కరుణను విశ్వవ్యాప్తం చేసిన యేసు త్యాగాలను అంతా స్మరించుకున్నారు. క్రిస్మస్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా గురువారం ఉదయం నుంచి సందడి వాతావరణం నెలకొంది. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంఘకాపరులు క్రీస్తు సందేశం వినిపించారు. ప్రత్యేక వేషధారణల్లో చిన్నారులు, నృత్యాలు, గీతాలతో యువత ఆకట్టుకున్నారు. ప్రభువు జనన వృత్తాంతాల నమూనాలు పలు చోట్ల ఆకర్షించాయి. చర్చిలు, నివాస గృహాలు విద్యుత్తుకాంతులీనాయి. - న్యూస్‌టుడే బృందం

ప్రత్తిపాడు ఆర్‌సీఎం చర్చిలో క్రీస్తు జన్మ మందిరం నమూనా

ఏకాదశ రుద్రుల తీర్థం విజయవంతం చేద్దాం

జి.అగ్రహారంలో ఉత్సవకమిటీల సమావేశం

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేట మండలం మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో జనవరి 16న నిర్వహించే ప్రభల ఉత్సవాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేద్దామని పవిత్రలంకకు చెందిన వాసుదేవానందభారతిస్వామీజీ పిలుపునిచ్చారు. సంక్రాంతి, కనుమ రోజున ఈ ప్రభల ఉత్సవాన్ని ముసుపుదిబంటి మనంగా నిర్వహించాలని ఆయన కోరారు. గంగలకుర్రు అగ్రహారంలోని ఉమా పార్వతీ వీరేశ్వర, బూడిద, శ్రీదేవి సమేత కేశవస్వామివార్ల ఆలయ ప్రాంగణంలో మూడు మండలాలకు చెందిన 11 గ్రామాల ప్రభల తీర్థం కమిటీల సమావేశం ఉప సర్పంచి బంధన రాంబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. వాసుదేవానందభారతిస్వామీజీ పాటు పలువురు వక్తలు మాట్లాడారు. కోనసీమలో 450 ఏళ్ల చరిత్ర కలిగిన జగ్గన్నతోట ప్రభల ఉత్సవానికి ఈ ఏడాది రాష్ట్ర పండగగా గుర్తించడంతో కూటమి సర్కారు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. మాజీ ఎంపీపీ, ఉత్సవ కమిటీ సభ్యుడు దాసరి వీర వెంకటసత్యనారాయణ మాట్లాడుతూ జగ్గన్నతోట ప్రభల ఉత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సొంతంగా భూమిని కొనుగోలు చేయాలన్నారు. లక్షలాది మంది భక్తులు ప్రభల ఉత్సవానికి వస్తున్న తరుణంలో ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేసే విధంగా కలెక్టర్, ఎస్పీలకు వినతిపత్రాలు అందజేయాలని సమావేశం తీర్మానం చేసింది. కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నాయిపాలెం కుర్రోడి ప్రతిభ

- వికసిత్ భారత్ యంగ్ లీడర్ సంవాదంలో స్థానం
- ప్రధాని మోదీతో ఆలోచనలు పంచుకునే అవకాశం

కోటనందూరు, న్యూస్‌టుడే: దేశ రాజధాని న్యూదిల్లీలోని భారత్ మండపంలో జనవరి 10 నుంచి 12 వరకు జాతీయ యువజనోత్సవం జరుగనున్నాయి. శాస్త్రీయ పరిశోధన, స్మార్ట్, సుస్థిర సాగు పద్ధతుల విశ్లేషణ చేయడం ద్వారా సూక్ష వనరులను పరిరక్షిస్తూ ఉత్పాదకతను మెరుగుపరిచే అంశాలపై చర్చించనున్నారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వీబీవైఎల్‌డీ) పేరిట యువభారతి ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలకు కేఈచిన్నాయిపాలేనికి చెందిన కొరుప్రోలు శివ మణికంఠ ఎంపికయ్యారు. ఇందులో ప్రధాని నరేంద్ర మోదీతో ఆలోచనలను పంచుకునే అరుదైన అవకాశం దక్కింది.

ఎంపిక ప్రక్రియ జరిగిందిలా..

శివ విజయనగరం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో వ్యవసాయంలో బీఎస్సీ డిగ్రీ మూడో ఏడాది చదువుతున్నాడు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖకు చెందిన మేరా యువ భారత్ ఆధ్వర్యంలో దేశాభివృద్ధి, పురోగతికి అనుసరించాల్సిన వ్యూహాలపై మోదీతో వీబీవైఎల్‌డీ 2026లో చర్చించనున్నారు. ఈ పోటీలో పాల్గొనేందుకు ఉత్సాహంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి... ఆపై నాలుగు స్థాయిలు దాటి హస్తినకు చేరాడు. 20 మార్కులకు జరిగిన క్విజ్ పోటీల్లో 19 మార్కులు సాధించి తర్వాత దశకు చేరుకున్నాడు. 'ఆధునిక పద్ధతుల ద్వారా సాగు చేపట్టి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం' అనే అంశంపై వ్యాసరచనలో ప్రతిభ చూపి 50 మంది రాష్ట్రస్థాయి ప్రెజెంటేషన్‌కు ఎంపికయ్యారు. ఈనెల 14న గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఈ పోటీకి అర్హత సాధించిన ఎనిమిది మందిలో ఒక్కరుగా నిలిచాడు. చివరిగా ముఖాముఖి ఎదుర్కొని పోటీకి అర్హత సాధించాడు.

శివ మణికంఠ

బహుమతుల ప్రధానోత్సవంలో ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్సీలు రాజశేఖరం, పద్మశ్రీ, ఎమ్మెల్యే నానాజీ

ముగిసిన సంసద్ ఖేల్ మహోత్సవం

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ డీఎస్ఏ ఆధ్వర్యంలో సంసద్ ఖేల్ మహోత్సవం సందర్భంగా ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకూ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, హాకీ, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్, యోగా తదితర క్రీడాంశాల్లో బాలబాలికలు, పురుషులు, మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. గురువారం కాకినాడ డీఎస్ఏలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతి సందర్భంగా ఖేల్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ తంగెళ్ల ఉదయశ్రీనివాస్, గ్రామీణ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ హాజరై విజేతలకు పతకాలు అందజేశారు. డీఎస్‌డీవో సతీష్‌కుమార్, పీడీ వి.రవిరాజు, డీఎస్ఏ కోచ్‌లు ఎన్.సురేష్, అప్పలనాయుడు, నాగేంద్రకుమార్, మహ్మద్ అలీష షరీఫ్, వెంకటతేజ పాల్గొన్నారు.

ఔరా.. వారంలో ఒకరోజేనట..!

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పురపాలికలో సర్వే దరఖాస్తులు పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ శాశ్వత ప్రాతిపదికన నియమించిన సర్వేయర్ నిరంజన్‌కు ఉన్నతాధికారులు సుమారు 45 కిలోమీటర్ల దూరంలోని తాళ్లరేవు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ఆయన పురపాలికలో అందుబాటులో లేకపోవడంతో దరఖాస్తుదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. సర్వే కోరుతూ రుసుము చెల్లించి తమకీ ఇబ్బందులేంటని వారు ప్రశ్నిస్తున్నారు. కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డిని వివరణ కోరగా ఆయన వారంలో ఒకరోజు పెద్దాపురంలో సేవలందిస్తారని, దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు.

పరాజయాలు ఎదురైనా ముందుకెళ్లండి

నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్ సాధించా ★ జిల్లా సంయుక్త కలెక్టర్ మేఘాస్వరూప్

ముఖాముఖి

ఈనాడు, రాజమహేంద్రవరం: 'ప్రతి ఒక్కరికీ పదో తరగతి నుంచే ఏదో ఒక రంగంపై ఆసక్తి ఏర్పడుతుంది.. ఇంటర్‌లో స్పష్టత వస్తుంది.. అప్పటినుంచి ప్రణాళికతో కృషి చేస్తే విజయాలు మన వెంట పరుగెడతాయి' అంటున్నారు తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కలెక్టర్ మేఘాస్వరూప్. పరాజయాలు ఎదురైనా లోపాలను సరిదిద్దుకుని ముందుకెళ్లాలే తప్ప, గమనం మార్చితే గందరగోళం తప్పదన్నారు. ఇటీవల జిల్లా జేసీగా బదిలీపై వచ్చిన ఆయన 'ఈనాడు'తో పలు అంశాలు పంచుకున్నారు.

ఆత్మస్థైర్యంతో అడుగులు వేశా..

ఐఏఎస్‌గా ప్రజలకు సేవ చేస్తూ మంచి గుర్తింపు పొందాలనే ఆకాంక్ష ఉండేది. ప్రైవేటు రంగం ఎలా ఉంటుందో కూడా తెలుసుకోవాలనుకున్నా. వారణాసిలో ఐఐటీ అయ్యాక దిల్లీలో నాలుగేళ్లు సామ్‌సంగ్‌లో ఇంజినీరింగ్ రీసెర్చ్ విభాగంలో ఉద్యోగం చేశా. ఆ తరువాత సివిల్స్‌కు సన్నద్ధమయ్యా.

తొలి ప్రయత్నంలో విఫలం..

2017లో సివిల్స్ ప్రిలిమ్స్ నెగ్గలేకపోయా. 2018లో మెయిన్స్ దగ్గర ఆగా. కొన్ని సబ్జెక్టులకు శిక్షణ తీసుకుని, పాత పేపర్లు, ఆన్‌లైన్ పరీక్షలు, మాక్ ఇంటర్వ్యూలకు హాజరై 2019లో 98వ ర్యాంకుతో ఐపీఎస్ (మహారాష్ట్ర క్యాడర్) సాధించా. ఆ శిక్షణ పూర్తిచేస్తూనే 2020లోనూ సివిల్స్ రాయగా 31వ ర్యాంకుతో ఐఏఎస్‌కు ఎంపికయ్యాను.

కచ్చితత్వం ఉండాలి..

ప్రాథమిక దశలో ఎంచుకున్న రంగంపై పట్టు సాధించాలి. దాని పూర్వ, వర్తమాన, భవిష్యత్తుపై అంచనా వేయాలి. ఇంటర్ నుంచే ప్రయత్నిస్తే గ్రాడ్యుయేషన్ నాటికి గమనం సులభమవుతుంది. తల్లిదండ్రులు పిల్లల అభిరుచులను ప్రోత్సహించి, తగిన వనరులు సమకూర్చాలి.

ఆన్‌లైన్‌లో విస్తృత వివరాలు..

మనకు ఆసక్తి ఉన్న రంగంపై ఆన్‌లైన్‌లో విస్తృత సమాచారం లభిస్తుంది. శోధించి సొంతంగా నోట్స్ రాసుకోవాలి. ఎక్కువ పుస్తకాలు చదవాలి. సామాజిక మాధ్యమాలను మంచి కోణంలో చూస్తే చాలా తెలుసుకోవచ్చు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేక సందేహాలను నివృత్తి చేస్తోంది.

ఇదీ నా చదువు

మాది నంద్యాల. పది వరకు గుత్తి కేంద్రీయ విద్యాలయంలో చదివాను. ఇంటర్ తరువాత వారణాసి (బీహెచ్‌యూ)లో ఐఐటీ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చేశాను. నాన్న చంద్రశేఖర్ పవర్‌గ్రిడ్‌లో సీనియర్ జనరల్ మేనేజర్‌గా చేశారు. అమ్మ అరుణాదేవి గృహిణి. తమ్ముడు సందీప్ ఎంబీబీఎస్. నేను మా బ్యాచ్‌కు చెందిన సహచరినే వివాహం చేసుకున్నా. మాకు ఓ పాప.

మెరుగైన సేవలందిస్తా..

అనంతపురం మున్సిపల్ కమిషనర్, మదనపల్లి సబ్ కలెక్టర్, ఇప్పుడు తూర్పుగోదావరి జేసీగా పనిచేస్తున్నా. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తాను. పథకాల అమలు, అభివృద్ధిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తాను.

■ నాకు బ్యాడ్మింటన్, రన్నింగ్ ఇష్టం కావడంతో నిత్యం సాధన చేస్తాను. వ్యాయామం, క్రీడలు మనిషి జీవితంలో భాగం కావాలి. రోజులో కనీసం అర్ధగంట నుంచి గంట కేటాయించాలి.

లక్కీ సిగ్నేచర్‌తో మహిళల అందం ద్విగుణీకృతం

కాకినాడలో మాల్‌ను ప్రారంభించిన నటి మీనాక్షిచౌదరి

షాపింగ్‌మాల్‌ను ప్రారంభిస్తున్న సినీ నటి మీనాక్షి చౌదరి, మాల్ నిర్వాహకులు శ్రీనివాస్, మణికంఠ తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: మహిళల అందాన్ని మరింత ద్విగుణీకృతం చేసేలా లక్కీ సిగ్నేచర్ మాల్‌లోని వస్త్రాలు ఉన్నాయని సినీ నటి మీనాక్షి చౌదరి అన్నారు. కాకినాడ మెయిన్‌రోడ్డులో అపోలో ఆసుపత్రి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ ఫస్ట్ సిగ్నేచర్ మాల్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం షోరూంలోని వివిధ అంతస్తుల్లో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పట్టు, ఫ్యాన్సీ చీరలు, లెహంగాలు, గాగ్రా తదితర వస్త్ర సముదాయాలను పరిశీలించారు. లక్కీ షాపింగ్ మాల్స్ అధినేతలు శ్రీను రత్తయ్య, స్వామి, యువ వ్యాపారవేత్తలు శ్రీనివాసు, మణికంఠ మాట్లాడుతూ కాకినాడ పరిసర ప్రాంతాల మహిళలకు ప్రత్యేకంగా తమ షోరూంలో అత్యాధునిక మోడల్ వస్త్రాలను, అతి తక్కువ ధరలకే అందిస్తామన్నారు. యువతుల మనసును దోచే లెహెంగాలు, గాగ్రాస్ వంటివి అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం మీనాక్షి చౌదరి చేతుల మీదుగా పోటీలో విజేతలుగా నిలిచిన మహిళలకు చీరలను అందజేశారు. ఎమ్మెల్యేలు చినరాజప్ప, కొండబాబు, నానాజీ, ఎమ్మెల్సీ రాజశేఖరం వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిలో భగవద్గీత పఠనం జరగాలి

బహుమతులు అందిస్తున్న రాధామనోహర్‌దాస్

సర్పవరం, న్యూస్‌టుడే: హిందువులకు కులం, పార్టీ తారతమ్యాలు లేవని, హిందూ మతానికి మద్దతు ఇచ్చినవారికి మాత్రమే హిందూ బంధువులంతా అండగా నిలుస్తారని, మరింత ఐక్యత రావాల్సిన సమయం వచ్చిందని ఆధ్యాత్మికవేత్త రాధా మనోహర్‌దాస్ పిలుపునిచ్చారు. కాకినాడ గ్రామీణం వాకలపూడి గంగాలమ్మ ఆలయ ప్రాంగణంలో గురువారం ఆర్‌ఎస్‌ఎస్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని యర్రమిల్లి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన రాధామనోహర్‌దాస్ ముఖ్యఅతిథిగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. భారతమాతకు పూజలు నిర్వహించారు. దాస్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో నిత్యం భగవద్గీత పఠనం జరగాలని, పిల్లలకు తప్పనిసరిగా నేర్పించాలని కోరారు. వేదికపై చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఆదిత్యశర్మ, బిందుశ్రీ ప్రసంగించారు. నిర్వాహకులు రామరాజు, కంచుమర్తి పెద్దఅప్పాజీ, డీఎస్ఎంఆర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు. సీఐ పెద్దిరాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

కేశఖండనశాల ఉద్యోగి సస్పెన్షన్

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానం కేశఖండన శాల సిబ్బందిలో ఒకరిని విధుల నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ ఈవో త్రినాధరావు ఆదేశాలిచ్చారు. ఈనెల 3న చిన్నారికి తలనీలాలు సమర్పించే సమయంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఆ చిన్నారి చెవి తెగి గాయమైంది. చిన్నారి తల్లి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆవేదనను వెల్లడించారు. ఈ విషయం సామాజిక మాధ్యమాల ద్వారా దేవాదాయశాఖ మంత్రి దృష్టికి వెళ్లింది. ఆయన ఆదేశాలతో సీసీ ఫుటేజీ పరిశీలించారు. దీంతో బాధ్యుడు టి.శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలిచ్చారు.

ఉత్సాహంగా వైద్యులు, క్రికెట్ ఫ్యాన్స్ మ్యాచ్

డా॥ ఐ.వి.రావును సన్మానిస్తున్న చైతన్యరాజు, హరీష్ తదితరులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ, ఆర్ఎంసీ క్రీడా మైదానంలో గురువారం డాక్టర్స్ క్రికెట్ ప్లేయర్స్, కాకినాడ క్రికెట్ ఫ్యాన్స్ జట్ల మధ్య మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. న్యాయవాది పి.రామచంద్రరాజు, గాంధీనగర్ క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో ఎంఎస్ఆర్ మూర్తి, డా.వి.సీతారామ రాజు, పీఎన్ రాజు జ్ఞాపకార్థం దీనిని ఏర్పాటుచేశారు. కాకినాడ సీ పోర్ట్సు లిమిటెడ్ సీవోవో ఎం.మురళీధర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు తలాటం హరీష్, కార్యదర్శి నక్కా వెంకటేష్, కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చక్కపల్లి వీరభద్రరావు(చంటి) హాజరై మ్యాచ్ ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన క్రికెట్ ఫ్యాన్స్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 89 పరుగులు చేయగా, డాక్టర్స్ క్రికెట్ జట్టు లక్ష్యాన్ని ఛేదించి విజేతగా నిలిచింది. అనంతరం హెల్త్ యూనివర్సిటీ మాజీ వీసీ డా.ఐవీ రావు తదితర విజేతలకు, రన్నర్స్ జట్టుకు ట్రోఫీలను అందజేశారు. డాక్టర్స్ జట్టులో డాక్టర్ ఐవీ రావు, డా.గిరి, రవి, కేశవ రాజు, బి.శ్రీధర్, బీహెచ్ వీర్రాజు, ముత్తా నవీన్, కల్యాణ్ చక్రవర్తి, ఎన్ఎస్ మూర్తి, వై.కమలేంద్రనాథ్, డా.శేషగిరిరావు, అశోక్‌కుమార్, రాఘవ రాజు ఉన్నారు. కాకినాడ క్రికెట్ ఫ్యాన్స్ జట్టుకు కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు), డి.ప్రసాద్‌వర్మ, ఫణి పేర్రాజు, కె.సుబ్బరాజు, టీవీఎన్ రాజు, డి.శ్రీహరిరాజు, కె.సురేష్, యు.శ్రీనివాసరాజు, ఎ.శివాజీ, పి.కృష్ణంరాజు, ఎంవీవీఎస్ఎన్ రాజు, కె.రాజు, ఎంవీఎస్ శ్రీనివాసవర్మ తదితరులు ప్రాతినిధ్యం వహించారు.

ఆస్తులు కొంటున్నారా... జాగ్రత్త సుమీ!

- హక్కుదారు నిర్ధారణలో జాగ్రత్తలు తప్పనిసరి

– న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

మీ కోసం

ఇంటి స్థలం, వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు చేయాలంటే రిజిస్ట్రేషన్ ముఖ్యం. హక్కుదారు ఎవరు? నిబంధనల ప్రకారం వివరాలు ఉన్నాయా.. లేవా అన్న వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. లేదంటే తర్వాత పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. కొనుగోళ్ల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణుల సూచనలివి.

▲ గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో లే అవుట్‌లలో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసేటప్పుడు ఆయా స్థలాలను వ్యవసాయ భూమి నుంచి వ్యవసాయేతరగా మార్చారా లేదా అన్నది తెలుసుకోవాలి. వెంచర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయో లేదో చూడాలి. ఆయా భూములు అక్కడ కార్యాలయాల రిజిస్టర్‌లో నమోదు కావడం ముఖ్యం. మదింపు రిజిస్టర్‌లో సంబంధిత అంశాలు పరిశీలించాలి.

▲ ఏదైనా ఆస్తి కొనుగోలు సమయంలో హక్కుదారు, ఏమైనా బకాయిలు ఉన్నాయా.. అన్న విషయం నిర్ధరించుకోవాలి.

▲ మీ భూమి వెబ్‌సైట్ ద్వారా భూ యాజమాన్య హక్కు పత్రం అడంగల్, 1బీ తనిఖీ చేసి అమ్మకందారు పేరిట ఆస్తి ఉందా.. లేదా అన్నది సరిచూసుకోవాలి.

▲ దస్తావేజు ప్రతులు, ఈసీ ద్వారా ఆస్తిపై హక్కు ఎవరిది. వారికి ఎలా సంక్రమించిదన్న విషయాలు తెలుసుకునే వీలుంది.

▲ పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా ఆస్తి పొందిన వ్యక్తి అమ్మకం చేస్తున్నప్పుడు హక్కులు ఉన్నాయా లేవా అన్నది చూడాలి.

▲ వివాదాలు, ఇతరులకు హక్కులు లేవన్న విషయం క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకున్నాకే ముందడుగు వేయాలి.

▲ క్రయ దస్తావేజు రాసుకునే సమయానికి సదరు ఆస్తికి సంబంధించి ఆస్తి, నీటి పన్నులు, విద్యుత్తు బిల్లుల బకాయిలు లేకుండా చూసుకోవాలి.

సగరులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

ప్రమాణస్వీకారం చేసిన సంఘ జిల్లా కార్యవర్గ సభ్యులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన సగరులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని సగర సాధికారిత సమితి రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్ కోరారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సగర సంఘ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం స్థానిక సూర్యకళా మందిర్‌లో జరిగింది. వీరశ్రీనివాస్‌తో పాటు రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్లు ములికి సూరిబాబు, గజ్జల గణేష్, ముగిలి అప్పారావు, గుర్రం నూకరాజు తదితరులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సగరులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని, స్థానిక ఎన్నికల్లోనూ టిక్కెట్లు కేటాయించాలని కోరారు. బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి చేర్చాలని కోరారు. ఈ సందర్భంగా సంఘ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా గుర్రం మహాలక్ష్మి (బాబు), గౌరవాధ్యక్షునిగా ములికి సత్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నక్కా కిషోర్, ప్రధాన కార్యదర్శిగా కర్నాట అప్పలస్వామి, ఉప ప్రధాన కార్యదర్శిగా నక్కా వీరవెంకట్రావు, కోశాధికారిగా తంగెళ్ల అప్పారావుతో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

ఉద్యోగుల అంతర్గత బదిలీలకు చర్యలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో పలు విభాగాల్లో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిని అంతర్గత బదిలీలు చేయడానికి చర్యలు చేపట్టారు. ఒకే విభాగంలో ఏడాదికి పైగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల జాబితాను గురువారం సిద్ధం చేశారు. ఇలా 50 మంది వరకు ఉన్నారని సమాచారం. ఆయా అధికారులు, సిబ్బందిని రొటేషన్ పద్ధతిలో విభాగాలు మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు, మూడు రోజుల్లో బదిలీలు జరగవచ్చు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం బ్యాంకుల్లో, ముత్తూట్, మనప్పురం ఏ ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీవడ్డీకి పర్సనల్‌లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ 7386201191

JOBS

అమృత సెక్యూరిటీ సర్వీస్, రాజమండ్రి పరిసరాల్లో సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 hrs: 12000, 12hrs: 15000 సూపర్‌వైజర్స్, అకౌంటెంట్ కావలెను. 6301630433

EENADU for Advertisement Contact: 8008597607

EENADU Classifieds

రాజమండ్రి తమిళనాడు కాంచీపురం పట్టు కేంద్రంలో ఉద్యోగ అవకాశం. మహిళలకు మాత్రమే. జీ: 8 to 10 వేలు, అర్హత: ఇంటర్, ఏదైనా డిగ్రీ. ✆ 9361398511.

రాజమండ్రి మా ఆఫీస్ నందు పనిచేయుటకు అకౌంటెంట్ కమ్ మార్కెటింగ్ సూపర్‌వైజర్ కావలెను. ✆ 99488 65936, 94947 11544.

WANTED
Godavari Renewable Green Energy ఉమ్మడి East Godavari జిల్లా నందు పనిచేయుటకు Sales Executives, Technicians కావలెను. ఆసక్తి ఉన్నవారు K.Sai Ramya 73309 41619 నెంబరుకి కాల్ చేయవచ్చును. Mail: kadalikonda62@gmail.com కి వారి అనుభవంతో కూడిన Resumeని పెట్టగలరు. జీతము 20,000/- రూ॥లు మరియు Incentives ఇవ్వబడును. ఇది వారి Interview నందు వారి ఆసక్తి, పనితనముపై ఆధారపడి నిర్ణయించడము జరుగును.
Interview Dt: 28-12-2025.
K.Sai Ramya
D.No.59-8-6A, P&T Colony, Behind Raja Theatre, Rajahmundry
Cell: 73309 41619, 96187 54588

మా ఆఫీస్‌నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జెస్, క్యాషియర్స్, Male, Female కావలెను. ✆ 96423 75791

రాజమండ్రిలో మా ఆఫీస్‌నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (F) & టెలికాలింగ్ (M&F) మరియు ఆఫీస్ అసిస్టెంట్స్ (M) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. పాతసోమాలమ్మ గుడి రోడ్డు, దివ్య హాస్పిటల్ దగ్గర. ✆ 8500644978, 9346145948.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-65 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,000-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

పొగమంచులో స్తంభాన్ని బైక్ ఢీకొని యువకుడి దుర్మరణం

సతీష్ (పాతచిత్రం)

జగ్గంపేట గ్రామీణం: దట్టమైన పొగమంచు ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. చేతికందొచ్చిన కుమారుడు ఇక లేడని తెలిసి ఆ తల్లిదండ్రులు బోరుమంటున్నారు. పోలీసులు తెలిపిన వివరాలివీ.. జగ్గంపేట మండలం రాజపూడికి చెందిన కర్నాటి పెద దుర్గయ్య, లోవమ్మలకు ఇద్దరు కుమారులు. రోజుకూలీలుగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పెద్ద కుమారుడు కర్నాటి సతీష్ (26) కూలిపనులు చేస్తూ తల్లిదండ్రుల కష్టాల్లో తోడుగా నిలుస్తున్నాడు. ఉపాధి కోసం వేరే ప్రాంతానికి వెళ్లిన సతీష్ గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై స్వగ్రామం రాజపూడి వెళుతుండగా దట్టమైన పొగమంచు కారణంగా రోడ్డు కనిపించక విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని రోడ్డుపక్కనే పడిపోయాడు. అటుగా వస్తున్న వ్యక్తి గమనించి సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా తీవ్ర గాయాలతో కొనఊపిరితో ఉన్నాడు. స్థానిక సీహెచ్‌సీకి, అక్కడ నుంచి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. సోదరుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ: ఇద్దరికి గాయాలు

రావికమతం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా బి.ఎన్ రోడ్డు మార్గంలోని టి.అర్జాపురం శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. వి.మాడుగుల మండలానికి చెందిన కోన జగ్గారావు, శెట్టి నాయుడు గురువారం ద్విచక్ర వాహనంపై నర్సీపట్నం వైపు వెళ్తున్నారు. అదే సమయంలో కాకినాడ జిల్లా అన్నవరం సమీపంలోని ధర్మవరానికి చెందిన షేక్ మీరా సాహెబ్, ఒమ్మంగికి చెందిన వాసు పాడేరు వైపు వెళుతుండగా వారి ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. కాకినాడ జిల్లా వాసులకు గాయాలయ్యాయి. వారిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వాహనాలను స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు కొత్తకోట ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 36, వంకాయలు- 30, 36, 40, బెండకాయలు- 54, పచ్చిమిర్చి- 42, 48, 60, కాకరకాయ- 56, బీర- 60, క్యాలిఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 36, క్యారెట్- 28, దొండకాయలు- 35, 40, బంగాళదుంపలు- 22, 25, ఉల్లి- 28, 32, దోసకాయలు- 34, చిక్కుళ్లు- 26, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 26, కీరదోస- 30, బీన్స్‌కాయలు- 60, అల్లం- 68, క్యాప్సికం- 54, బొబ్బర్లు- 36, చిలకడదుంపలు- 35, ఒకటి చొప్పున ఆనపకాయ- 20, 25, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 5, 7, మునగకాడ- 12, 15, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 18, 25.

కాకినాడ

నగరంలో సినిమాలు గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4(స్క్రీన్స్)- ఈషా, అనకొండ, అఖండ 2, అవతార్ ఫైర్ అండ్ యాష్, దురంధర్, దేవీ మల్టీప్లెక్స్ 4(స్క్రీన్స్)- ఛాంపియన్, అనకొండ, పతంగ్, లక్ష్మీ- ఈషా, సత్యగౌరి - అనకొండ, అవతార్ ఫైర్ అండ్ యాష్(ఇం/తె), అవతార్ ఫైర్ అండ్ యాష్(ఇం), తిరుమల- వృషభ, సినీపోలిస్ 1- దండోరా, సినీపోలిస్ 2- శంబాల, శ్రీప్రియ - ఛాంపియన్, పద్మప్రియ- అఖండ 2, సూర్య1(వాకలపూడి) - ఛాంపియన్, సూర్య 2- శంబాల.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

వెలగని వీధి దీపం

సమస్య: కాకినాడ ఆర్‌ఆర్ నగర్‌లోని ఎన్‌ఎఫ్‌సీఎల్ రోడ్డు కాపు కల్యాణ మండపం దగ్గర డో.నెం.70-17-26/1 వద్ద గల వీధి దీపం గత కొన్నిరోజులుగా వెలగడం లేదు. రాత్రి చీకటి కారణంగా ఇబ్బందులు పడుతున్నాం. -వీకే రాజు, ఆర్‌ఆర్ నగర్

సమాధానం: సిబ్బందిని పంపి వీధి దీపం వెలిగేలా చర్యలు తీసుకుంటాం -అర్జున్, ఏఈ, నగరపాలకసంస్థ

పూడిక తొలగించారు..

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ నగర నడిబొడ్డున్న ఉన్న శ్రీనగర్‌లో కాలువలో పూడిక కారణంగా మురుగు స్తంభించింది. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి కథనం అధికారులు స్పందించి కాలువలో పూడికను తొలగించారు.

స్లాబురాయి ఏర్పాటు

మసీదుసెంటర్: కాకినాడ టూటౌన్ వెనుక వీధిలో ఓ కూడలి వద్ద కాలువపై ఉన్న స్లాబురాయి ప్రమాదకరంగా ఉందని ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. కొత్తది ఏర్పాటుచేశారు.

జగన్నాథపురం సెయింట్ ఆన్స్ ఆర్‌సీఎం చర్చిలో ఆశీస్సులు అందిస్తున్న ఫాదర్

సెయింట్ థామస్ చర్చిలో క్రీస్తు బోధనలను వినిపిస్తూ..

అన్నమ్మఘాటీ సమీపంలోని గోపీకృష్ణ కాలనీలో క్రీస్తు గీతాలు ఆలపిస్తున్న చిన్నారులు, మహిళలు

దుమ్ములపేటలో భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్సీ పద్మశ్రీ

క్రిస్మస్ పండగ.. ఆనందం నిండుగా..

గాంధీనగర్, సాంబమూర్తినగర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కరుణామయుడి పుట్టిన రోజున... దయామయుడి రాకతో వెలుగులు నిండిన వేళ... క్రిస్మస్ పండగను నగరవాసులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో బిషప్‌లు, పాస్టర్‌లు, సంఘకాపరులు ఏసుక్రీస్తు సందేశాలను వివరించారు. నగరంలోని జగన్నాథపురంలో సెయింట్ ఆన్స్ ఆర్‌సీఎం, రోమన్ కాథలిక్, సెయింట్ థామస్, బాప్టిస్టు చర్చిలతోపాటు గాంధీనగర్, రామారావుపేట, బాలాజీచెరువు సెంటర్, సూర్యనారాయణపురం, సాంబమూర్తినగర్, గొడారిగుంట, మెహర్‌నగర్, శ్రీనగర్, వెంకట్‌నగర్, పల్లంరాజునగర్, డెయిరీఫారంసెంటర్, దుమ్ములపేట తదితర ప్రాంతాల్లో ప్రత్యేక ప్రార్థనలకు పెద్దసంఖ్యలో విశ్వాసులు హాజరయ్యారు. కేకులు కోశారు. పలు చర్చిల వద్ద సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు.

సెంటినరీ ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

అంతా ఇష్టారాజ్యం

● నిబంధనలకు విరుద్ధంగా ఈ-స్టాంప్ కౌంటర్

న్యూస్‌టుడే, గాంధీనగర్

గత ప్రభుత్వ హయాంలో నాన్ జ్యుడీషియల్ స్టాంపుల కొరతతో ఈ-స్టాంపుల వినియోగానికి ఆదేశించారు. ఈక్రమంలో ఆఘమేఘాల మీద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే ప్రైవేటు వ్యక్తులు వీటిని విక్రయించుకునేందుకు అవకాశం కల్పించింది. కూటమి ప్రభుత్వం వచ్చాక స్టాంపు పేపర్లు అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన కౌంటర్లను తొలగించాలని సూచించారు. కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో మాత్రం ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం లెక్క చేయకుండా దానిని కొనసాగిస్తున్నారు.

అద్దె లేకుండా.. విద్యుత్తు వాడుకుంటూ..

ఇటీవల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆ శాఖ డీఐజీ సీహెచ్. జానకీదేవి తనిఖీలు చేశారు. ఆ సమయంలో మెట్ల మార్గంలో ప్రైవేటు వ్యక్తి నిర్వహిస్తున్న కౌంటర్ వద్ద జనం గుమికూడడం, ఇతరులకు ఇబ్బందిగా ఉండడం గమనించారు. దానిని వెంటనే తొలగించాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు. అయినా ఇంకా కొనసాగిస్తున్నారు. గతంలోనే సబ్ రిజిస్ట్రార్లు ఈ కౌంటర్‌ను బయటకు తరలించాలని సంబంధిత వ్యక్తికి సూచించినా పట్టించుకోలేదు. పైగా ఇప్పటివరకూ రూపాయి అద్దె కూడా చెల్లించలేదు. కార్యాలయ విద్యుత్తునూ ఉచితంగా వినియోగించుకుంటున్నారని ఇక్కడి ఉద్యోగులే చెబుతున్నారు.

జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటు ఈ-స్టాంపు కౌంటర్

వెనక ఎవరున్నారో?

ఇక్కడ కేవలం ఈ-స్టాంపులు మాత్రమే అమ్మాలని కౌంటర్ ఏర్పాటుకు అవకాశమిచ్చారు. వాటితో పాటు నిబంధనలకు విరుద్ధంగా చలానాలు తీయడం, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లతోపాటు, మీసేవ సర్వీసులను అందిస్తున్నారు. మరోవైపు రూ.10, 20 అమ్మడం లేదని, రూ.50, రూ.100 మాత్రమే ఇస్తున్నారని, అదీ ఎక్కువ రేటుకు అమ్ముతున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. కౌంటర్‌ను తీసేయాలని చెప్పినా.. స్పందించకపోవడం వెనుక ఎవరున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ అమలు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

27, 28 తేదీల్లో ఎస్‌ఎఫ్‌ఐ సాంస్కృతికోత్సవం

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీల్లో కాకినాడ అంబేడ్కర్ భవన్‌లో జరిగే కల్చరల్ ఫెస్ట్‌ను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కోరారు. గురువారం పాతబస్టాండ్ వద్ద అంబేడ్కర్ భవన్‌లో కార్యక్రమ పోస్టర్‌లను జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లోవరాజు, ఎం.గంగాసూరిబాబు తదితరులు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ నేటి యువత యువత, విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని తెలియజేయాలన్న సంకల్పంతో ఈ ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. నగర కార్యదర్శి పి.సత్యం, నాయకులు సంతోష్‌కుమార్, కుమార్, జయరాం, తేజు, మణికంఠ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

బ్రోచర్‌ను విడుదల చేస్తున్న యంగ్‌మెన్స్ హ్యాపీక్లబ్ సభ్యులు

28న మట్టిమనిషి నాటక ప్రదర్శన

గాంధీనగర్: ది యంగ్‌మెన్స్ హ్యాపీక్లబ్, అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలోని దంటు కళాక్షేత్రంలో ఈ నెల 28వతేదీ ఆదివారం సాయంత్రం ప్రదర్శించే మట్టి మనిషి నాటక ప్రదర్శన బ్రోచర్‌లను గురువారం క్లబ్ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి పి.వి.రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంస్థ కార్యదర్శి సిహెచ్.రవి ఆనంద్, సహాయ కార్యదర్శి మార్ని జానకిరామ్ చౌదరిలు మాట్లాడుతూ మట్టికి, మనిషికి సామాజికంగా ఉండే సంబంధాలను, తరాలు మారే కొద్దీ ఆ సంబంధాల్లో వస్తున్న మార్పులపై వాసిరెడ్డి సీతాదేవి రచించిన మట్టిమనిషి నవలను అరసం జాతీయ అధ్యక్షుడు వల్లూరి శివప్రసాద్ నాటకీకరణ చేశారన్నారు. క్లబ్ సాంస్కృతిక కార్యదర్శి కెర్ల పుల్లారావు, అరసం జిల్లా అధ్యక్షుడు పి.సుబ్బరాజు, క్లబ్ ఉపాధ్యక్షులు కేవీఎస్.సీతారాం, ఎం.విశ్వేశ్వరరావు, కోశాధికారి నాని, మాజీ కార్యదర్శి ప్రభుదాస్, కట్టా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ బాటలో ఉద్యమం

కాకినాడ నగరం: సమాజంలో నెలకొన్న కుల వ్యవస్థ, అణచి వేతలు, అసమానత్వాలను రూపు మాపేందుకు బీఆర్ అంబేడ్కర్ చూపిన మార్గంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) రాష్ట్ర అధ్యక్షుడు పిట్టా వరప్రసాద్ తెలిపారు. స్థానిక ఎల్విన్‌పేట ఆర్పీఐ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం మనుధర్మశాస్త్రానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతులను దహనం చేశారు.

కమిటీ ప్రతినిధులకు సన్మానం

సర్పవరం: కాకినాడ గ్రామీణం పరిధిలో గురువారం వెంకటప్రభాకర్ ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. కాకినాడ 47వ డివిజన్‌లోని తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రతినిధులు చంద్రు వెంకన్నరావు చౌదరి, కౌజు నెహ్రూ, రాందేవు సీతయ్య దొర, దేవు వెంకటేశ్వరరావు, పలివెల వెంకటగాయత్రి సన్మానం పొందారు. ప్రకాష్‌గౌడ్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ ముక్త్ భారత్‌పై అవగాహన

కాజులూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహ ముక్త్ భారత్ పేరిట 100 రోజులు నిర్వహించే ప్రచారంలో భాగంగా కాకినాడ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సీడీపీవో శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. గొల్లపాలెం శ్రీకాకతీయ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ చక్రవర్తి బాల్య వివాహాలతో ఎదురయ్యే అనర్థాలను వివరించారు. సోషల్‌వర్కర్ చినబాబు మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడానికి అందరూ ముందుకు రావాలన్నారు. ఎక్కడైనా ఇలాంటివి జరుగుతున్నట్లు తెలిస్తే ప్రభుత్వ అధికారులకు లేదా ఛైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నంబరుకి సమాచారం అందించాలని కోరారు. ఎంఎల్‌హెచ్‌పీ సంధ్య, సూరారెడ్డి, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుంతల దారి.. ప్రమాదకరంగా మారి

కాకినాడ సాంబమూర్తినగర్ పైవంతెన దిగువ నుంచి డెయిరీఫారం వెళ్లే రహదారిలో కూడలి వద్ద రోడ్డు శిథిలమై ప్రమాదకరంగా మారింది. ఆ ప్రాంతంలో గుంతల కారణంగా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వృద్ధులు, మహిళలు అదుపు తప్పి కింద పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

విద్యుత్తు పెట్టె.. ముట్టుకుంటే తంటా

కాకినాడ శ్రీరామ్‌నగర్‌లోని ఓ వీధిలో విద్యుత్తు స్తంభానికి ఏర్పాటు చేసిన ఫ్యూజ్ బాక్స్ మూతలేకుండా ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. చేతికి అందే ఎత్తులో ఉండటం, వైర్లు పైకి వేలాడటంతో ఎప్పుడు ఏ ప్రమాదం బారిన పడతామోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

పూడిక తొలగించరూ..

కాకినాడ సూర్యారావుపేట, భారత మాతసెంటర్ వద్ద రహదారి పక్కన ఉన్న కాలువ అధ్వానంగా దర్శనమిస్తోంది. పూడిక తీయక, వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు పారే వీలులేకుండా ఉంది. దాంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలవ్యాప్తి చెంది వ్యాధులబారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

మరమ్మతులు చేపట్టండి..

కాకినాడ పోస్టల్ కాలనీ మూడో వీధి మలుపు వద్ద కాలువపై ఏర్పాటు చేసిన స్లాబు రాయి దెబ్బతిని రంధ్రం ఏర్పడింది. రాత్రి మలుపు తిరిగే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నామని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

చేనేత సంఘాలకు ఎన్నికలు జరిపించాలి

పిఠాపురం: న్యాయపరమైన చిక్కులతో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిలిచిపోయాయని, అడ్డంకులు తొలగించి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని ఆల్ ఇండియా చేనేత ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు పప్పు దుర్గారమేష్ డిమాండ్ చేశారు. గురువారం పిఠాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

మాట్లాడుతున్న దుర్గా రమేష్

చేనేత సంఘాలకు ప్రభుత్వం రూ.170 కోట్ల బకాయి ఉందన్నారు. తక్షణం అవి చెల్లించి, ఆప్కో నుంచి వస్త్రాల కొనుగోలు ప్రారంభించాలన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఉచిత విద్యుత్తు అందించాలని, నేతన్న భరోసా రూ.25 వేలు ఇవ్వాలన్నారు. నాయకులు కోమాకుల సత్యనారాయణ, పడాల అప్పారావు, ఇసుకపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కావాలి

నిరసన తెలుపుతున్న మహిళ

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: తనకు న్యాయం కావాలి అంటూ ఓ వివాహిత ఒడిలో పసిబిడ్డను పెట్టుకుని కాకినాడ మహిళా పోలీసుస్టేషన్ బయట గురువారం నిరసన తెలిపారు. బాధితురాలి కథనం ప్రకారం.. జగన్నాథపురానికి చెందిన మల్లాడి సునీతను బంధువైన సూర్యప్రకాష్ ప్రేమించి 2021లో పెళ్లి చేసుకున్నాడు. కొంత కాలం బాగానే చూసుకున్నా అత్తమామలు, బావతో కలిసి రూ.4లక్షలు అదనపు కట్నం కావాలని, లేకపోతే వేరే వివాహం చేసుకుంటానని బెదిరించాడు. 2021లో మహిళా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. తర్వాత మనోవర్తి కేసు వేయడంతో బాగా చూసుకుంటానని, నమ్మించి కేసు రాజీ చేయించాడు. తర్వాత కూడా కాపురానికి తీసుకెళ్లలేదు. మరోసారి సునీత పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయినా ఫలితం లేకపోయింది. తనకు న్యాయం చేయాలని నిరసన చేపట్టారు. పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి అదృశ్యంపై కాకినాడ రెండో పట్టణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. కొండయ్యపాలానికి చెందిన ఓ వ్యక్తి ఈనెల 19న ఆలమూరు వెళ్తానని తల్లితో చెప్పి వెళ్లాడు. ఇంతవరకు ఇంటికి రాలేదు. అతని ఆచూకీ కోసం బంధువులు వెతికినా లభ్యం కాలేదు. అతని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆదర్శనీయుడు వాజ్‌పేయీ

గాంధీనగర్, న్యూస్‌టుడే: దేశభక్తి, రాజనీతిజ్ఞత, విలువలతో కూడిన రాజకీయాలకు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ మారుపేరుగా నిలుస్తారని భారతీయజనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అన్నారు. గురువారం వాజ్‌పేయీ 101 జయంతి సందర్భంగా రామారావుపేటలోని విగ్రహానికి భాజపా నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నీతివంతమైన రాజకీయాలు, దేశభక్తి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు పాటుపడతామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సుపరిపాలన దినోత్సవాన్ని గాంధీనగర్ పార్కులో సెంట్రల్ మండలాధ్యక్షురాలు గోడి సత్యవతి అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ యెనిమిరెడ్డి మాలకొండయ్య, దువ్వూరి సుబ్రహ్మణ్యం, యార్లగడ్డ రాంకుమార్, దాట్ల సాహితీవర్మ, కె.సాయికుమార్ యాదవ్, జ్యోతుల రాజేష్, ముసలిగంటి సురేష్, మణిబాల, కవికొండల భీమశంకర్ తదితరులున్నారు. ● అలయెన్స్ క్లబ్ శరవణ్ ఆధ్వర్యంలో వాజ్‌పేయీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వాజ్‌పేయీ విగ్రహానికి నివాళులర్పించిన భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన, నాయకులు

శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ద్విచక్రవాహనదారులంతా విధిగా హెల్మెట్ ధరించాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్ అన్నారు. గురువారం స్థానిక కల్పనా సెంటర్ వద్ద వాహనదారులకు, పాదచారులకు నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేగంగా వాహనాలు నడపవద్దని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ రమేష్

ఆలయాల్లో ధనుర్మాస పూజలు

బుద్ధుడి అలంకరణలో వేణుగోపాలస్వామి

గాంధీనగర్, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాలను నగరంలోని వైష్ణవ ఆలయాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. మెయిన్‌రోడ్డు రామాలయంలో గురువారం స్వామివారిని బలరాముడి అవతారంలో అలంకరించారు. దేవాలయం వీధిలోని వేణుగోపాల స్వామి ఆలయంలో సాయంత్రం బుద్ధుడి అవతారంలో పూజలందుకున్నారు. టూటౌన్ శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంతోపాటు గాంధీనగర్, వెంకట్‌నగర్, టూటౌన్, జగన్నాథపురం, సినిమారోడ్డు, శ్రీరామ్‌నగర్, మెహర్‌నగర్ తదితర ప్రాంతాల్లోని శ్రీవేంకటేశ్వర స్వామి, వైష్ణవ ఆలయాల్లో గోదాదేవికి పూజలు, సామూహిక తిరుప్పావై, పారాయణలు జరిగాయి.

బలరామావతారంలో సీతారామస్వామి

వైభవంగా సత్యదత్త వ్రతం

పిఠాపురం: పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహాసంస్థానంలో గురువారం సత్యదత్త వ్రతం జరిగింది. స్వామివారికి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీపాద వల్లభుడిని దర్శించుకున్నారు. గోపూజ, అన్నదానం నిర్వహించారు. ఈవో సౌజన్య ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది

నేను అనగా జెట్టి శిరీష, D/o జెట్టి వెంకటేశ్వరరావు, D.No.8-12-2/1, ఇంద్రపాలెం పోలీసుస్టేషన్ వెనుక, గాంధీనగర్, కాకినాడ. నా యొక్క స్థిరాస్తికి చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం. 499/2013, ప్లాట్ నెం.13, L.P.No.10/2007 సంబంధించిన దస్తావేజును జిరాక్స్ నిమిత్తం ది.05-12-2025న భానుగుడి సెంటర్ మీదుగా తిమ్మాపురం ఫంక్షన్‌కు వెళ్ళగా అక్కడ పడిపోయినది. తిరిగి ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనను దొరికినయెడల పైన తెలిపిన చిరునామాకు అందజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

జెట్టి వెంకటేశ్వరరావు
గాంధీనగర్, కాకినాడ, సెల్: 94405 35645

అసాంఘిక శక్తులపై నిఘా

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లాలో అసాంఘిక శక్తులను అణచివేయడానికి గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ బిందుమాధవ్ పేర్కొన్నారు. బహిరంగ మద్యపానం, డ్రంక్ అండ్ డ్రైవ్, ఈవ్ టీజింగ్‌లకు పాల్పడే వారిని గుర్తించడానికి డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నామన్నారు. కాకినాడ పోర్టు పరిధి, జగన్నాథపురం చర్చిస్క్వేర్, మెయిన్‌రోడ్డు, సర్పవరం, తిమ్మాపురం, తొండంగి, అన్నవరం, పెద్దాపురం, కరప, సామర్లకోట, తదితర పోలీసుస్టేషన్ల పరిధిలో మహిళలు, బాలికలకు భద్రత కల్పిస్తూ వారికి సురక్షితంగా ఉన్నామనే నమ్మకాన్ని కలిగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

కాకినాడ మెయిన్‌రోడ్డులో డ్రోన్ చిత్రం

ప్రకటన

నా క్లయింటు **పురం (లేటు) వెంకట నారాయణ గారి కుమారుడు పురం మాణిక్యాలరావు గారు** ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు **సొల్లేటి వీరవెంకట సత్యగోపాలకృష్ణ గారి భార్య 1) సొల్లేటి వెంకట నాగలక్ష్మి, సొల్లేటి నారాయణ గారి కుమారుడు 2)సొల్లేటి వీర వెంకట సత్యగోపాలకృష్ణ గారు** యొక్క ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింటుకు అమ్మజూపగా, నా క్లయింటు సదరు ఆస్తిని ఖరీదు చేయుటకును ఇరుపార్టీల వారు అగ్రిమెంట్ అయివున్నారు. సదరు ఆస్థిపై యిరువురుకి తప్ప వేరే యితరులు ఎవ్వరికిని ఎటువంటి హక్కులు లేవనియ్ని, మరియు సదరు షెడ్యూలు ఆస్థిపై విశాఖపట్టణం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ బ్రాంచ్ వారికి తనఖా గలదని, సదరు తనఖా తప్ప ఏ ఇతర కోర్టు లావాదేవీలు, Attachments, భాగ భరణములు లేని నిర్వివాద నిష్కచి ఆస్థి అని మా క్లయింటుకు తెలియజేసియున్నారు. కావున సదరు వ్యవహారము పై ఎవ్వరికైననూ ఎటువంటి అభ్యంతరములు యున్ననూ **ది.05-01-2026వ** తేదిలోపు వ్రాతపూర్వకముగా ఆధారములతో తెలియచేయవలెను. లేని యెడల షెడ్యూలు దాఖలా ఆస్తిని మా క్లయింటు క్రమమైన క్రయదస్తావేజు ద్వారా పొందగలరని యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్: తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ, గంజాంవారి వీధికి చెర్చి డో.నెం. **26-6-7 గల ఆస్తికి హద్దులు, కొలతలు: తూర్పు:** అ.58.6 అం.లు లేక 17.831మీ.లు – మహమ్మద్ రోషన్ జమీరుల్లాఖాన్, ఎమ్.డి. అబ్బుల్లాఖాన్, ఎమ్.అయూబ్ ఖాన్ గార్లకు, గ్రంధి గోపాలకృష్ణ గారికి ఉమ్మడి సందుమార్గము; **పడమర:** అ. 58.6 అం.లు లేక 17.831మీ.లు – మన్యం కనకయ్యగారి స్థలం; **ఉత్తరం:** అ.11.6 అం.లు లేక 3.505మీ.లు – గంజాంవారి వీధి; **దక్షిణం:** అ.11.6అం.లు లేక 3.505మీ.లు – గ్రంధి గోపాలకృష్ణ గారి షాపు.
సదరు హద్దుల మధ్యస్థమైన ఆస్తి మరిన్ని యావత్తు ఈజిమెంటు హక్కులతో సహా.

CHEKKA N.V.S SRINIVAS, B.Com, B.L,
ADVOCATE,
KAKINADA. Mobile: 98482 93766

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

చట్టపరమైన చర్యలకు గురికావొద్దు

గొల్లప్రోలు: కోడిపందేలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే, పాల్గొనేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని పిఠాపురం సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. ఎ.కె.మల్లవరంలో గురువారం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కమిటీ ప్రతినిధులకు సన్మానం

సర్పవరం: కాకినాడ గ్రామీణం పరిధిలో గురువారం వెంకటప్రభాకర్ ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. కాకినాడ 47వ డివిజన్‌లోని తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రతినిధులు చంద్రు వెంకన్నరావుచౌదరి, కొజు నెహ్రూ, రాందేవు సీతయ్యదొర, దేవు వెంకటేశ్వరరావు, పలివెల వెంకటగాయత్రి సన్మానం పొందారు. ప్రకాష్‌గౌడ్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనా మందిరం.. ప్రభువుకు స్వాగతం

పిఠాపురం: ఏబీసీ చర్చిలో కేక్ కోస్తున్న జనసేన నేతలు

తిమ్మాపురం సీబీఎం చర్చిలో నూతన వస్త్రాలు పంచుతున్న తాతాజీ

పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణంలోని అన్ని చర్చిలు, గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను గురువారం నిర్వహించారు. తాళ్లరేవు, పెదపూడి, కాజులూరుల్లోనూ ప్రార్థనలు జరిగాయి. క్రైస్తవులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వెరసి ఏసుక్రీస్తు ఆగమనాన్ని స్వాగతిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

పిఠాపురం: పిఠాపురం ఏబీసీ చర్చిలో మాజీ ఎమ్మెల్యే వర్మ కేక్ కోసి సంఘ అధ్యక్షుడు సాల్మన్‌రాజు, పాస్టర్ థియోఫిలస్‌లకు తినిపించారు. బీబీసీ చర్చి, కత్తులగూడెం, రథాలపేట, ఇందిరానగర్, జగ్గయ్య చెరువు, అయితేనగర్ చర్చిల్లో ప్రార్థనలు చేశారు. గోకివాడలోని ఏసుక్రీస్తు ప్రార్థనామందిరం, పట్టణంలో పెనుయేలు ప్రార్థనా మందిరం, జములపల్లిలో ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరంలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. జనసేన ఫైవ్‌మెన్ కమిటీ నాయకులు రామస్వామి, దొరబాబు, కిషోర్ పిఠాపురం ఏబీసీ, మాధవపురం రోడ్డులోని సేవియర్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తరఫున పేదలకు చీరలు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ✦ **గొల్లప్రోలు:** గొల్లప్రోలులోని బేతేలు మందిరంలో చిన్నారులు నాటికలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఎస్సీపేటలోని ఆర్సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు కొనసాగించారు. దైవసన్నిధి చర్చిలో వేడుకలు జరిగాయి. ✦ **సామర్లకోట:** పట్టణంలోని సెంటినరీ, ఆంధ్రా జూబ్లీ, ట్రూగాస్పెల్ బాప్టిస్టు చర్చి, లూథరన్, ఆర్సీఎం, వాక్‌విత్ క్రైస్ట్, బెరాకా చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. ✦ **పెద్దాపురం:** సెయింట్‌జాన్ లూథరన్ చర్చి, కట్టమూరు రహదారి, కొండయ్యపేట, పాతపెద్దాపురం చర్చిల్లో ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొన్నారు. ✦ **కరప:** కరపలోని హోప్ చర్చిలో ఎలీషా రాజు ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. ✦ **సర్పవరం:** తిమ్మాపురంలో సీబీఎం చర్చిలో మాదారపు ట్రస్టు అధ్యక్షుడు తాతాజీ 500 మందికి నూతన వస్త్రాలు అందించారు.

గొల్లప్రోలులోని బేతేలు ఆరాధన మందిరంలో సందేశాత్మక నాటిక

తాళ్లరేవు: తూర్పుపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

పెద్దాపురం: క్రిస్మస్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే చినరాజప్ప

ఎమ్మెల్యే నానాజీ పంపిన కేకులను విశ్వాసులకు సంఘ కాపరులు అందించారు.

మధ్యాహ్నం వంట.. నీడలేక తంటా

న్యూస్‌టుడే, కరప

ప్రభుత్వ పాఠశాలల్లో గదులు లేక మధ్యాహ్న భోజన పథకం వంటకు ఏజెన్సీల మహిళలు ఇబ్బందిపడుతున్నారు. ఈ పథకం ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా.. నేటికీ సౌకర్యాల కొరతతో నిర్వాహకులు పడరాని పాట్లు పడాల్సివస్తోంది. కొన్ని చోట్ల రేకులతో నిర్మించిన షెడ్లలో వంట వండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాలు వస్తే తరగతి గదుల్లో ఒకదానిని వంట గదిగా మార్చుకునే దుస్థితి పలుచోట్ల నెలకొంది. తరగతి గదుల్లో వంట చేస్తే పక్కనే ఉన్న గదుల్లోని విద్యార్థులకు పొగతో తంటా తప్పదు. కరప మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలు, ఎంపీయూపీ, ఎంపీపీ పాఠశాలలు 64 ఉన్నాయి. ఇందులో 24 పాఠశాలల్లో వంట షెడ్లు లేకపోవడంతోపాటు మరో 14 పాఠశాలల్లో అనుకూలమైన స్థలాలు లేవు. దీంతో ఆరుబయట, చెట్ల కింద ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారు. ఉన్న కొన్నిచోట్ల వంట గదులు ఇరుకుగా ఉండడంతో సామగ్రి పెట్టేందుకు వీలుగా ఉండడం లేదు. కొన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తున్నా.. ఉన్నత పాఠశాలల్లో మాత్రం కట్టెల పొయ్యిపైనే వండుతున్నారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటంతో ఒక్కో సిలిండర్ రెండుమూడు రోజులకు మించి రావడం లేదు. ఇలా నెలకు 8 నుంచి 10 సిలిండర్ల వరకు అవసరం ఉంటుంది. నిర్వాహకులకు, సిలిండర్లు, కూరగాయలు, ఆకుకూరలు ఇతర సరకులకు ఒక్కో విద్యార్థికి రూ.ఆరు నుంచి రూ.తొమ్మిది చొప్పున ఇస్తున్నారు. ఇది ఏమాత్రం సరిపోకపోవడంతో నిర్వాహకులు కట్టెల పొయ్యినే వాడుతున్నారు. సమస్యపై ఎంఈవో బులికృష్ణవేణిని అడగ్గా వంట గదుల నిర్మాణానికి కావాల్సిన నిధులకోసం ఉన్నతాధికారులకు తెలిపామన్నారు.

కరప జడ్పీ ఉన్నత పాఠశాలలో చెట్టు కిందే వంటకాలు

దేశానికి వాజ్‌పేయీ సేవలు అపూర్వం

సామర్లకోట: దేశానికి మాజీ ప్రధాని, దివంగత వాజ్‌పేయీ చేసిన సేవలు ఎనలేనివని భాజపా జిల్లా నాయకులు గోరకపూడి చిన్నయ్యదొర, సుంకవిల్లి బాపిరాజు అన్నారు. గురువారం సామర్లకోట భాజపా కార్యాలయంలో వాజ్‌పేయీ జయంతి నిర్వహించి, నివాళి అర్పించారు. అర్జునుడు, గణేష్, సత్తిరాజు, రామకృష్ణ, విజయలక్ష్మి, మార్క్స్ పాల్గొన్నారు. ● **కొత్తపల్లి:** పార్టీ మండల అధ్యక్షుడు శేష ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సూర్యనారాయణరాజు, శ్రీనివాస్, వరలక్ష్మి, నారాయణ తదితరులు పాల్గొన్నారు. ● **పిఠాపురం:** కొండలరావు ఆధ్వర్యంలో పిఠాపురంలో వేడుకలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యం, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. ● **గొల్లప్రోలు:** గొల్లప్రోలులో నాయకులు మధు, డీవీఎస్ రాజు, ఓలేటి వెంకటేశ్వరరావు, సీతారామాంజనేయులు, మహేష్, సత్యనారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రమణయ్యపేటలో నివాళి అర్పిస్తున్న నాయకులు

సామర్లకోటలో నివాళి అర్పిస్తున్న భాజపా నాయకులు

కాజులూరు: కాజులూరులో భాజపా నేత శివాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నందూరి శ్రీనివాస్ దంపతుల సహకారంతో కేకు కట్‌చేసి వృద్ధులకు అందించారు. దుప్పట్లు, పండ్లు, మిఠాయిలు పంపిణీచేశారు. ● **సర్పవరం:** రమణయ్యపేటలో వాజ్‌పేయీ జయంతిని భాజపా పార్లమెంట్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.

చేనేత సంఘాలకు ఎన్నికలు జరిపించాలి

పిఠాపురం: న్యాయపరమైన చిక్కులతో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిలిచిపోయాయని, అడ్డంకులు తొలగించి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని ఆల్ ఇండియా చేనేత ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు పప్పు దుర్గారమేష్ డిమాండ్ చేశారు. గురువారం పిఠాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చేనేత సంఘాలకు ప్రభుత్వం రూ.170 కోట్ల బకాయి ఉందన్నారు. తక్షణం అవి చెల్లించి, ఆప్కో నుంచి వస్త్రాల కొనుగోలు ప్రారంభించాలన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఉచిత విద్యుత్తు అందించాలని, నేతన్న భరోసా రూ.25 వేలు ఇవ్వాలన్నారు. నాయకులు కోమాకుల సత్యనారాయణ, పడాల అప్పారావు, ఇసుకపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దుర్గా రమేష్

బాల్య వివాహ ముక్త్ భారత్‌పై అవగాహన

కాజులూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహ ముక్త్ భారత్ పేరిట 100 రోజులు నిర్వహించే ప్రచారంలో భాగంగా కాకినాడ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సీడీపీవో శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. గొల్లపాలెం శ్రీకాకతీయ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ చక్రవర్తి బాల్య వివాహాలతో ఎదురయ్యే అనర్థాలను వివరించారు. సోషల్‌వర్కర్ చినబాబు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిస్తే ప్రభుత్వ అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నంబరుకి సమాచారం అందించాలని కోరారు. ఎంఎల్‌హెచ్‌పీ సంధ్య, సూరారెడ్డి, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బ్యానర్ ప్రదర్శిస్తున్న నిర్వాహకులు

వైభవంగా సత్యదత్త వ్రతం

పిఠాపురం: పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహాసంస్థానంలో గురువారం సత్యదత్త వ్రతం జరిగింది. స్వామివారికి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీపాద వల్లభుడిని దర్శించుకున్నారు. గోపూజ, అన్నదానం నిర్వహించారు. ఈవో సౌజన్య ఏర్పాట్లు పర్యవేక్షించారు.

29న కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం: పెద్దాపురం పురపాలిక కౌన్సిల్ సాధారణ, అత్యవసర, బడ్జెట్, కాంట్రాక్టు కమిటీ సమావేశాలు ఈ నెల 29న ఉదయం 10 గంటల నుంచి పురపాలిక అధ్యక్షురాలు తులసీమంగతాయారు అధ్యక్షతన జరుగుతాయని కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. సమావేశానికి కౌన్సిల్, కోఆప్షన్, వివిధ విభాగాల అధికారులు విధిగా హాజరుకావాలన్నారు.

నిరసన ర్యాలీ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట రహదారిపై మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మనుస్మృతి దహన కార్యక్రమం గురువారం జరిగింది. నాయకులు కన్నీడి వెంకటరమణ, కసుమ శ్రీనివాస్, జక్కల ప్రసాదబాబు సమక్షంలో మనుప్రతులను దహనం చేశారు. చెరువుగట్టు కూడలి వరకు నిరసన ర్యాలీ చేశారు. కమిడి ఈశ్వరీబాయి, గోడి భాస్కరరావు, నక్కా సత్యనారాయణ, దడాల జగదీష్, రేవు నాగేశ్వరరావు, పినిపే నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మలుపులో ప్రమాదకరంగా దారి

పిఠాపురం మండలం నరసింగపురం, జములపల్లి, గోకివాడ గ్రామాల్లో ఏడాది క్రితం వరదలకు ర.భ.శాఖ రహదారి పలుచోట్ల కోతకు గురైంది. ఇటీవల ఆ మార్గంలో రోడ్డు నిర్మించారు. కోతకుగురైన చోట్ల మరమ్మతులు చేయలేదు. దాంతో ప్రమాదాలకు ఆస్కారం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ఏఈ లోవరాజు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, పిఠాపురం**

నీరు కాదు.. నిర్లక్ష్యంతో నిండిన చెరువు

కొత్తపల్లి సెంటర్ వద్ద నున్న ఊర చెరువు నిండా పూడికతో నిరుపయోగంగా కనిపిస్తోంది. చెరువంతా పూడికతో నిండినా అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో పశువులు నీరు తాగేందుకు ఉపయోగపడేది. ప్రస్తుతం అలా లేకపోవడంపై పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణకు చెప్పగా చర్యలు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, కొత్తపల్లి**

మురుగు తరలేలా లేదీ.. కాలువ

పెద్దాపురం పట్టణం రామారావుపేటలో బ్రాహ్మణ కల్యాణ మండపం వద్ద మురుగు కాలువ వ్యవస్థ అధ్వానంగా తయారైంది. పందులు దొర్లి పాడుచేస్తున్నాయి. రాత్రుళ్లు దోమల బెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జనం వాపోతున్నారు. కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డిని అడగ్గా డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, పెద్దాపురం**

రక్షణకు దూరంగా ఉందీ.. వంతెన

గొల్లప్రోలు శివారు ఏలేరు కాలువపై వంతెన రక్షణ గోడలు శిథిలమై ప్రమాదకరంగా మారాయి. కత్తిపూడి-కాకినాడ ప్రధాన మార్గంలో ప్రమాదకరంగా మారిన ఈ వంతెనపై ప్రయాణం అంటేనే వాహనదారులు హడలిపోతున్నారు. వంతెనల రక్షణ గోడలకు మరమ్మతులు చేపట్టేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని ఏఈ లోవరాజు తెలిపారు. **- న్యూస్‌టుడే, గొల్లప్రోలు**

మేమున్నాం.. మీకు తోడుగా

ఫోన్ చేయండి: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ|| 10 - మ|| 1 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: స్థానిక వీర్రాజుపేటలో చెత్త తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. వెంటనే చర్యలు తీసుకోవాలి. - సుబ్బారావు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు సమస్య వివరించగా కార్మికులతో తొలగించారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: కొండెవరం ప్రధాన రహదారి వెంట చెత్త పేరుకుపోయి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంటోంది. - ప్రయాణికులు

పరిష్కారం: ఎంపీడీవో లక్ష్మిరెడ్డి సిబ్బందిని పంపించి పేరుకుపోయిన చెత్తను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: కరప మండలం గురజనాపల్లి ఎస్సీకాలనీ దారిలో వ్యర్థాలు పేరుకుని దుర్వాసనతో ఇబ్బందిపడుతున్నాం. - భద్రరావు

పరిష్కారం: డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావుకు చెప్పగా సిబ్బందితో వ్యర్థాలు తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, కరప

సమస్య: కాకినాడ గ్రామీణం గంగనాపల్లి ఎస్సీకాలనీలో మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. - ధనరాజు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్‌చౌదరికి చెప్పగా సిబ్బందితో శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, సర్పవరం

సేవలు చిరస్మరణీయం

పిఠాపురం: పట్టణాభివృద్ధికి బాదం మాధవరావు ఎంతో కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. గురువారం పిఠాపురంలో మాధవరావు జయంతి వేడుకలు పీఠికాపుర సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్యతిథిగా హాజరైన తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ డైరెక్టర్ డా.ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ మాధవరావు పేరున సాహితీ పురస్కారం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. గ్రంథాలయ కార్యదర్శి శంకరరావు, గోరీనాయుడు, కృష్ణదేవరాయలు, చక్రధరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి కృషి

పిఠాపురం: యాదవుల అభ్యున్నతికోసం సంక్షేమ సంఘం ఏర్పాటైందని అధ్యక్షుడు గింజాల రామకృష్ణ అన్నారు. గురువారం పిఠాపురం లయన్స్ క్లబ్ కల్యాణ మండపంలో ఆ సంఘ సమావేశం జరిగింది. పట్టణ కమిటీ ఎన్నిక నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా ఈగల కొండబాబు, అధ్యక్షుడిగా గింజాల రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా మతం లోవరాజు, ప్రధాన కార్యదర్శిగా కుండల నాగసురేష్‌కుమార్, కోశాధికారిగా కొల్లుబోయిన దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా కొల్లు అప్పలరాజు, గింజాల నాని, మొల్లి శివశంకర్‌ప్రసాద్, గౌరవ సలహాదారుగా ఈగల త్రిమూర్తులను ఎన్నుకున్నారు. యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా మతం సతీష్, కొయ్యన ఫణీంద్రలకు బాధ్యతలు అప్పగించారు.

మీ సమస్యలు పరిష్కరిస్తాం: వర్మ

కొత్తపల్లి: మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలిపి పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. గురువారం యు.కొత్తపల్లి మండలం తీర ప్రాంత గ్రామాల్లో పర్యటించారు. మత్స్యకారులతో సమావేశమయ్యారు. నాయకులు సూరాడ రాజు, నాగేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

తెదేపా జిల్లా అధికార ప్రతినిధికి సత్కారం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధికార ప్రతినిధిగా తాళ్లరేవు మండలం పెదబొడ్డువెంకటాయపాలేనికి చెందిన వాడ్రేవు వీరబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను గురువారం రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, తెదేపా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పొన్నమండ రామలక్ష్మి, కోడూరి ఆదినారాయణచౌదరి, జవ్వాది తాతాజీ, గ్రామస్థులు సత్కరించారు.

నేడు

దివిలిలో ఎమ్మెల్యే గ్రీవెన్స్

పెద్దాపురం: దివిలి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే చినరాజప్ప ఆధ్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మొయిళ్ల కృష్ణమూర్తి తెలిపారు. కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి ఫిర్యాదులు, అర్జీలు ఇవ్వవచ్చని పేర్కొన్నారు.

పెద్దాపురంలో హిందూ సమ్మేళనం

పెద్దాపురం: పెద్దాపురం పట్టణం రామారావుపేటలోని శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్‌లో శుక్రవారం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు రాజుగారివీధిలోని మట్టే ఆదినారాయణ, నాగమణి ఆర్య వైశ్య సేవాసంఘ భవనం నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి వేదిక వద్ద కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు.

ప్రకటన

నా క్లయింటు కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, గొల్లలమామిడాడ గ్రామం, మున్సిఫ్ గారి వీధి, డోర్.నెం.4-14 కాపురస్తులు వేదపాటి పాపారెడ్డి గారు నాకు ఇచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా. [illegible]

ప్రకటన

[illegible]

CHEKKA N.V.S SRINIVAS, B.Com. B.L.,
ADVOCATE,
KAKINADA. Mobile: 98482 93766

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

గొల్లప్రోలు: గొల్లప్రోలు ఈబీసీకాలనీకి చెందిన విద్యార్థి అడపా హేమంత్(16) హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతూ నెల క్రితం పురుగుమందు తాగి అస్వస్థతకు గురికాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ మృతిచెందగా కేసు నమోదు చేసి శవ పరీక్ష అనంతరం హేమంత్ మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. గురువారం ఉదయం గొల్లప్రోలులో అంత్యక్రియలు నిర్వహించారు.

బతుకు ముగిసినా.. బాధ ముగియలే..

- న్యూస్‌టుడే, గొల్లప్రోలు, పిఠాపురం, కాకినాడ గ్రామీణం

మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. శ్మశానాలకు వెళ్లేందుకు సరైన మార్గంలేక, వసతులు లేక దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. ఆవరణలు పిచ్చిమొక్కలతో నిండి పాముల సంచారంతో భయాందోళన కలిగిస్తున్నాయి. కొన్ని చోట్ల శ్మశాన స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. పిఠాపురం, కాకినాడ గ్రామీణం, పెద్దాపురం నియోజకవర్గాల్లో శ్మశాన వాటికలు దారుణ స్థితిలో ఉండడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● గొల్లప్రోలు మండలం వన్నెపూడి ఎస్సీల శ్మశాన వాటికకు వెళ్లేందుకు మార్గంలేక పంట పొలాల నుంచి మృతదేహాలను మోసుకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితులు దారుణంగా ఉంటాయిక్కడ. దుర్గాడ, చేబ్రోలులో స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. దుర్గాడలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాల సమీపంలోని వాటిక చుట్టూ ప్రహరీ లేక విద్యార్థులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కొడవలిలో ప్రాథమిక పాఠశాల ఎదుట రోడ్డుపక్కన స్థలాన్ని వాటికగా వినియోగిస్తున్నారు. ● పిఠాపురం మండలంలో జగపతిరాజపురంలో రోడ్డు పక్కన స్థలంలో, భోగాపురంలో పుంతరోడ్డు పక్కనే మృతదేహాలు ఖననం చేస్తున్నారు. దారి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. జములపల్లిలో ఏలేరు గొర్రిఖండి కాలువ గట్టునే శ్మశానంగా వినియోగిస్తున్నారు. కోలంకలో శ్మశానం ఆక్రమణకు గురవుతోంది. ● కరప మండలంలోని వేములవాడ, పెదకొత్తూరు, యండమూరు, వాకాడ, పాతర్లగడ్డ గ్రామాల్లో ఖననం చేసేందుకు భూమిలేక చెరువు గట్లు, రహదారుల పక్కన చేస్తున్నారు. నీడ సౌకర్యంలేక అంత్యక్రియల్లో పాల్గొనేవారు యాతన పడుతున్నారు. ● పెద్దాపురం నుంచి ఆర్బీపట్నం దారిలోని వాటిక పిచ్చిమొక్కలు పెరిగి దుర్భరంగా మారింది. ● సామర్లకోట పట్టణంలో పశువులమ్మగుడి దగ్గర ఏలేరు కాలువవైపు శ్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురవుతోంది. ప్రహరీలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

వన్నెపూడిలో ఎస్సీల శ్మశాన వాటికకు పొలాల్లోంచి ఇబ్బందిగా మృతదేహం తరలింపు

దారి స్థలాలకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం..

శ్మశానాల స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపడతాం. వన్నెపూడి ఎస్సీపేట శ్మశానానికి దారికోసం భూసేకరణ చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

- రామ్‌కుమార్, తహసీల్దార్, గొల్లప్రోలు

(c) eenadu

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

తీరంలో సందర్శకుల సందడి

దానవాయిపేట తీరంలో సందర్శకులు

తొండంగి, న్యూస్‌టుడే: దానవాయిపేట సముద్ర తీరంలో గురువారం సందడి వాతావరణం నెలకొంది. క్రిస్మస్, సెలవు రోజు కావడంతో ఇతర గ్రామాలు, పట్టణాల నుంచి వచ్చిన వారు సముద్ర తీరం వద్దకు వచ్చి సరదాగా స్వీయచిత్రాలు తీసుకుంటూ గడిపారు.

మత్తుపదార్థాల జోలికి వెళ్లొద్దు: సీఐ

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: డ్రగ్స్, మత్తుపదార్థాలను అలవాటు చేసుకుని అనారోగ్యానికి గురికావద్దని సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ సూచించారు. మల్లిసాల, రాజపూడి గ్రామాల్లో పర్యటించిన ఆయన ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించారు. ఇంట్లో ఎదిగిన పిల్లల నడవడికపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలన్నారు. ఎస్సై రఘునాథరావు, ఎస్సై శేఖర్, సిబ్బంది సోమరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మల్లిసాలలో ప్రజలతో మాట్లాడుతున్న సీఐ

మార్గదర్శకుడు వాజ్‌పేయీ

సిరిపురంలో వాజ్‌పేయీ చిత్రపటం వద్ద భాజపా నాయకుల నివాళి

ఏలేశ్వరం, ప్రత్తిపాడు, కిర్లంపూడి, న్యూస్‌టుడే: విలువలతో కూడిన రాజకీయాలకు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ ఆదర్శనీయుడని భాజపా నాయకులు అన్నారు. ప్రత్తిపాడులో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సింగిలిదేవి సత్తిరాజు, సిరిపురంలో పార్టీ నాయకుడు కొల్లా శ్రీనివాస్, భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర నేత యల్లపు సూర్యనారాయణ ఆధ్వర్యంలో వాజ్‌పేయీ జయంతి సందర్భంగా సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాయకులు దేవర రామకృష్ణ, మదినే బాబ్జీ, తటవర్తి విజయరామన్నదొర పాల్గొన్నారు.

ఉద్యమ్.. వ్యాపారాలకు ఊతం

రౌతులపూడి, కోటనందూరు, తొండంగి, న్యూస్‌టుడే: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను, గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారం, స్వయం ఉపాధి పొందుతున్న మహిళల వ్యాపారాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించింది. పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించడం, ఆదాయం పెంపు, రుణాలు కల్పన వంటి అంశాలు లక్ష్యంగా ఉద్యమ్ నమోదుపై అవగాహన కల్పిస్తున్నారు. ఉద్యమ్ నమోదుతో కలిగే ప్రయోజనాలు, ప్రోత్సాహకాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రత్యేక శిబిరాల ద్వారా ఉద్యమ్ ఆధార్ నమోదు చేస్తున్నారు.

విడతల వారీగా నమోదు

వ్యాపారాలు చేసేవారు, కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి పొందుతున్న వారికి అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఉద్యమ్ ఆధార్‌ను ప్రవేశపెట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ, నమోదు చేసి మహిళా సమాఖ్య కార్యాలయాల ద్వారా కార్డులు అందిస్తున్నారు. రౌతులపూడి, కోటనందూరు, తొండంగి మండలాల్లో ఇప్పటికే రెండు విడతల్లో రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. మండలాల్లో ఆరు విడతల్లో ఈప్రక్రియ జరగనుంది. కార్డు పొందాలనుకునే వారు మహిళా సమాఖ్య కార్యాలయంలో నమోదు అయ్యేందుకు ఆధార్, పాన్, ఆధార్ లింకైన చరవాణి తీసుకెళ్లాలి. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగానే ఈప్రక్రియ చేస్తున్నారు. పీఎంఈజీపీ(ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం), ఎంఎస్ఎంఈ(మైక్రో స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్) పథకాల్లో రాయితీ రుణాలు పొందేందుకు కార్డు తప్పనిసరి అని అధికారులు పేర్కొన్నారు.

నమోదు వివరాలివే

మండలం	మొదటి విడత	రెండో విడత
రౌతులపూడి	100	100
కోటనందూరు	100	100
తొండంగి	90	60

రౌతులపూడిలో నమోదు పత్రం అందిస్తున్న అధికారులు

అవగాహన కల్పిస్తున్నాం

స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యాపారం చేసే మహిళలకు, ప్రజలకు ఉద్యమ్ నమోదుపై అవగాహన కల్పిస్తున్నాం. విడతల వారీగా ఉచితంగా నమోదు కార్యక్రమాన్ని చేపట్టాం. ఇది వ్యాపారులకు గుర్తింపు కార్డుగానూ పనిచేస్తుంది. రుణాలు పొంది వ్యాపార విస్తరణకు ఉపకరిస్తుంది.
- సూర్యకుమారి, ఏపీఎం, కోటనందూరు

వసతి సముదాయానికి రూ.5 లక్షలు విరాళం

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో డోనర్ స్కీంలో భాగంగా ఓ వసతి గదికి ఓ దాత రూ.5 లక్షలు విరాళాన్ని గురువారం అందజేశారు. హైదరాబాదుకు చెందిన కె. వినోద్ రెడ్డి ఈ విరాళాన్ని ఈఈకి అందించారు. హరిహరసదన్ వసతి సముదాయంలో 318 గదిని కేటాయించారు.

విరాళాన్ని ఈఈకి అందిస్తున్న దాత

వృద్ధులకు దుప్పట్లు అందజేత

రౌతులపూడి: బీబీపట్నంలో వృద్ధులకు గురువారం దుప్పట్లు అందజేశారు. తెదేపా యువనేత పైల రామకృష్ణ, ద్రాక్షరపు అప్పన్న తదితరులు దుప్పట్లు పంపిణీలో పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066
ఉ॥ 10 - మ॥ 1

వీధి దీపాలు లేక ఇబ్బందులు

సమస్య : తిరుమాలిలో పలు వార్డుల్లో వీధి దీపాలు వెలగడం లేదు. పొలాల సమీపాన ఇళ్లల్లో ఉన్న వారు విష పురుగుల భయంతో ఉంటున్నారు. **- రాకేష్, తిరుమాలి**

సమాధానం : వార్డుల్లో పర్యటిస్తా. అవసరం ఉన్న ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటుచేయించేందుకు చర్యలు తీసుకుంటాం.
- సూతి కృష్ణ ప్రసాద్, సర్పంచి, తిరుమాలి

కాలువలు నిర్మించాలి

సమస్య: సీతంపేట గ్రామంలో మురుగు, వాడకపు నీరు పారేందుకు డ్రైయినేజీలు లేవు. రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తుంది. **- వరలక్ష్మి, స్థానికురాలు.**

సమాధానం: గ్రామంలో డ్రైయినేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం.
- చాందిని, కార్యదర్శి, సీతంపేట.

వ్యర్థాలను తరలించరూ..!

సమస్య: మండలంలోని ఎ. కొత్తపల్లి ప్రధాన రహదారి పక్కనే చెత్తకుప్పలు పేరుకుపోయాయి. అధికారులు స్పందించి చెత్త తీయించాలి. **- రాజేష్, గ్రామస్థుడు**

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి చెత్త కుప్పలు తీయించి సమస్య పరిష్కరిస్తాం.
- రాము, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, ఏలేశ్వరం, శంఖవరం, తొండంగి

తితిదే గోశాలకు పశుగ్రాసం తరలింపు

గడ్డి లారీల వద్ద ఎమ్మెల్యే నెహ్రూ, నాయకులు

గోకవరం, న్యూస్‌టుడే: తితిదే గోశాలకు ఏడాదికి సరిపడే ఎండుగడ్డిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తితిదే దేవస్థానం పాలకమండలి సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఇటికాయలపల్లి గ్రామం నుంచి గురువారం సాయంత్రం ఆరు గడ్డి లారీలను తరలించారు. నాయకులు పిల్లా చంటిబాబు, గాజింగం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానంలో రద్దీ..

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం దేవస్థానంలో గురువారం రద్దీ నెలకొంది. భక్తులు ప్రతమాచరించి, స్వామిని దర్శించుకున్నారు. శని, ఆదివారాలు కూడా రద్దీ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా సత్యదేవుని ఉత్తరద్వార దర్శనానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

వైభవంగా సత్యదత్త వ్రతం

పిఠాపురం: పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహా సంస్థానంలో గురువారం సత్యదత్త వ్రతం జరిగింది. స్వామివారికి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీపాద వల్లభుడిని దర్శించుకున్నారు. గోపూజ, అన్నదానం నిర్వహించారు. ఈవో సౌజన్య ఏర్పాట్లు పర్యవేక్షించారు.

జ్యోతుల నవీన్‌ను సత్కరిస్తున్న ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు

తెదేపా జిల్లా అధ్యక్షుడికి సత్కారం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన జ్యోతుల నవీన్‌ను ఆర్యవైశ్య సేవా సంఘం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రావులమ్మనగర్‌లో క్యాంప్ కార్యాలయంలో గురువారం వేద పండితులు ఆశీర్వచనం చేసి వేంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పాలకుర్తి సురేష్ మానేపల్లి బంగార్రాజు, కంచర్ల శ్రీనివాస్, నాగసత్య, చిత్రపు బాబు తదితరులు ఉన్నారు.

తెదేపా జిల్లా ఉపాధ్యక్షురాలు వరలక్ష్మికి..

రౌతులపూడి, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఎంపికైన గొల్లు వరలక్ష్మిని గురువారం తెదేపా శ్రేణులు ఘనంగా సత్కరించారు. తెదేపా యువ నేత ఇటంశెట్టి అశోక్, తెదేపా మండల మహిళాధ్యక్షురాలు లాలం కృష్ణవేణి, పైల దివాణం తదితరులు వరలక్ష్మి దంపతులకు అభినందనలు తెలిపారు.

మేకా సుబ్బారావు కుటుంబానికి పరామర్శ

గండేపల్లి: జడ్.రాగంపేట గ్రామానికి చెందిన వీహెచ్‌పీ మాజీ జిల్లా అధ్యక్షుడు మేకా సుబ్బారావు ఇటీవల మృతి చెందారు. హిందూ ధర్మం కోసం, కృషి చేసిన మహోన్నత వ్యక్తి సుబ్బారావు అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఎమ్మెల్యే గురువారం సుబ్బారావు కుమారుడు డా.బాలగంగాధర్‌ను పరామర్శించారు. నాయకులు జీను మణిబాబు, అప్పలరాజు ఉన్నారు.

శిథిలమే పదిలమా..?

పాతభవనాలతో బేజారు..

న్యూస్‌టుడే-ప్రత్తిపాడు, ఏలేశ్వరం

సుదీర్ఘ కాలం సేవలు అందించిన ప్రజా భవనాలను తొలగించడంలో జాప్యం ఊళ్లలో అవస్థగా మారుతోంది. కొత్తవి నిర్మించాక పాతవాటి వైపు చూడటం లేదు. ఇవి చుట్టుపక్కల వారికి తీవ్ర అసౌకర్యంగా ఉంటున్నాయి. విషజంతువులు, అసాంఘిక శక్తులకు నిలయంగా మారాయి.. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు భవనాలు, అతిథి గృహాలు శిథిలమైనవి చూపరులను భయపెడుతున్నాయి. పదేళ్ల కిందటే తొలగించమని ఇంజినీర్లు ధ్రువీకరించిన భవనాలను వదిలేశారు. ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం మండల కేంద్రాలతో సహా పలు గ్రామాల్లో 35 వరకూ ఇలా శిథిల నిర్మాణాలు యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉన్నాయి.

చినశంకర్లపూడిలో వదిలేసిన పాఠశాల భవనం

అయినా వాటిలోనే..

కాలం చెల్లిన కట్టడాలను తొలగించాలని దశాబ్దం కిందటే నిర్ణయించిన వాటిలోనే సిబ్బంది మనుగడ సాగిస్తున్నారు. ప్రమాదాల బారిన పడిన ఘటనలు జరుగుతున్నాయి. ఏలేశ్వరంలోని పట్టణ ఆరోగ్య కేంద్రం కొత్తభవనం కట్టినా వినియోగంలోకి తేని దుస్థితి ఉంది. దీంతో పాతభవనంలో ఇటీవలే ఓ ఉద్యోగినిపై స్లాబ్ పెచ్చు పడి గాయపడ్డారు. శంఖవరం మండల పరిషత్ భవనం 20 ఏళ్ల కిందటే కొత్తది కట్టాలి. మండల సమావేశం జరుతున్నపుడు పెచ్చులూడి కిందపడటంతో సిబ్బంది భయపడి పరుగులు తీసిన ఘటన జరిగింది. ప్రతిపాడు తహసీల్దార్ కార్యాలయ గోడలు నాని పాకిస్తే ఉద్యోగులు కంగారుపడ్డారు. వేరే భవనంలోకి మార్చుచేసినా అదే గూడులో 108 సిబ్బంది తలదాచుకుంటున్నారు. గ్రంథాలయ భవనం శిథిలమవ్వగా ఆక్రమణల బెడద పట్టుకుంది. ఏలేశ్వరంలో జలవనరుల శాఖ కార్యాలయం, మత్స్య శాఖ కార్యాలయం, జడ్పీ, ఏలేరు అతిథి గృహాలు శిథిలావస్థలో ఉన్నాయి. పది పాఠశాలలో పాత భవనాలు తొలగించడానికి యంత్రాంగం దృష్టిపెట్టడం లేదు.

ఇదో చిత్రం..

నిధులు లేక..అసలు గూడే చెదిరిపోయి అనేక కార్యాలయాలు వేరేచోట తలదాచుకుంటుంటే ప్రత్తిపాడులో 2003లో కట్టిన మండల పరిషత్ కార్యాలయానికి పాలకవర్గం మారినపుడల్లా, ప్రజాప్రతినిధులకు తోచినపుడల్లా వారి ఆసక్తికి అనుగుణంగా నవీకరిస్తూనే ఉన్నారు. భవన నిర్మాణ వ్యయం కంటే ఎక్కువ వ్యయం మార్పులు, చేర్పులకే అవుతుందనేది వాస్తవం.

దుమ్ములేపుతున్న భారీ వాహనాలు

తుని గ్రామీణ మండలం తాళ్లూరు కూడలి సమీపం నుంచి లోవకు వెళ్లే మార్గం పూర్తిగా ధ్వంసమై మట్టితో నిండిపోయింది. దీంతో భారీవాహనాల రాకపోకలతో దుమ్ము లేస్తుండడంతో వెనుక వచ్చే వాహనచోదకులు అవస్థ పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాల్సిందిగా వాహనచోదకులు, స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుని గ్రామీణం

అపరిశుభ్రంగా శౌచాలయాలు

జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయి. 900 మంది విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్ల కనీస నిర్వహణ లేదు. సమీపంలో ఆర్టీసీ కాంప్లెక్‌ను ఆనుకుని ఉన్న వీటిని బయటి వ్యక్తులు అపరిశుభ్రంగా చేస్తున్నారని విద్యార్థులు వాపోతున్నారు. బాధ్యులు వీటి నిర్వహణను మెరుగుపరిచి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం.

ప్రధాన రహదారిపై మురుగు ప్రవాహం

తుని గ్రామీణ మండలం లోవకొత్తూరు ప్రధాన రహదారికి ఇరువైపుల మురుగుకాలువ వ్యవస్థ లేకపోవడంతో రహదారిపై ప్రవహిస్తోంది. లోవ ఆలయానికి వెళ్లే ఈ మార్గంలో రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కనీసం రోడ్డుకు ఇరువైపులా కచ్చా కాలువలైనా నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, తుని గ్రామీణం

పోలవరం వంతెన వద్ద రక్షణ చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

జగ్గంపేట గ్రామీణ మండలం రామవరం నుంచి మర్రిపాక వెళ్లే మార్గంలో పోలవరం కాలువ వంతెన వద్ద రక్షణ చర్యలు చేపట్టారు. వంతెన అంచుల వద్ద ప్రమాదకరంగా మారడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, పశువులు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. దీనిపై పలుమార్లు ఈనాడులో కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో స్పందించిన అధికారులు రెండువైపులా వంతెన పొడవు పెంచుతూ కాంక్రీటు నిర్మాణం చేపట్టారు. దీంతో స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం.

ఏలేశ్వరం మూడో వార్డులో ఉద్యాన ప్రాంగణం దుస్థితి ఇదీ

ఏలేశ్వరం... కానరాని ఆహ్లాదం

దుస్థితిలో ఉద్యానవనాలు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ప్రస్తుత యాంత్రిక ప్రపంచంలో కాస్తంత ఆటవిడుపుగా ఉండే ప్రదేశాలు కరవవుతున్నాయి. పట్టణీకరణ పెరగడంతో ఆహ్లాదాన్ని ఇచ్చే ప్రదేశాలుగా ఉద్యానాలే వేదికలుగా నిలుస్తున్నాయి. కాని అధికారుల ఉదాసీనతతో పట్టణాల్లో పార్కులు అస్తవ్యస్తంగా మారిపోయాయి. నలభై వేల మంది నివసించే ఏలేశ్వరంలో .. ఉద్యానాల దుస్థితే ఇందుకు నిదర్శనం. నగర పంచాయతీలో ఉన్న మూడు పార్కులు పూర్తి స్థాయిలో వినియోగానికి దూరంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

తుప్పలే అధికం.. మూలకు చేరిన సామగ్రి

ఏలేశ్వరంలోని మూడో వార్డులో 2014- 2019 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో అప్పటి పాలకవర్గం విశాలమైన స్థలాన్ని పార్కు కోసం కేటాయించింది. వ్యాయామం, ఆట పరికరాలు, సామగ్రిని సమకూర్చారు. అనంతర పరిణామాల్లో ఆహ్లాదకరంగా ఉండాల్సిన ఉద్యానం దుస్థితికి చేరుతూ వచ్చింది. ప్రస్తుతం ప్రాంగణంలో పిచ్చి మొక్కలు పెరిగి, పరికరాలు మూలకు చేరాయి. సందర్శకులు తగ్గిపోయారు.. ఇకనైనా అధికారులు స్పందించి ఉద్యానం నిర్వహణను మెరుగుపరచాలి. లేని పక్షంలో విలువైన సామగ్రి, పరికరాలు కొరగాకుండా పోయే ప్రమాదం ఉందని స్థానికులు అంటున్నారు. ఉన్నతాధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకుని చర్యలు చేపట్టాలి.

పేరుకే పెద్ద వీధి పార్కు

ఏలేశ్వరం పెద్ద వీధిలో పార్కు పేరుకే ఉంది. ప్రాంగణం వినియోగానికి దూరమైంది. ఏ విధమైన పరికరాలు సమకూర్చకపోవడంతో స్థలం వృథాగా ఉంది. నగర పంచాయతీ అధికారులు స్థలాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యానంగా అభివృద్ధి చేయాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఏలేశ్వరంలోని రెండో వార్డులో ఉన్న పార్కుపై పర్యవేక్షణ కొరవడుతోంది. ఇక్కడ పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

ప్రత్తిపాడు, ఏలేశ్వరం, తుని గ్రామీణం, తుని, గండేపల్లి, కోటనందూరు, రౌతులపూడి, తొండంగి, శంఖవరం, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికి ఆచరణయోగ్యమని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, ప్రత్తిపాడు వరుపుల సత్యప్రభ, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, పేర్కొన్నారు. కోడాడ చర్చి, ప్రత్తిపాడు ఆర్‌సీఎం చర్చిలో జరిగిన ప్రార్థనల్లో ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఏసుక్రీస్తు పుట్టుక, శాంతి, ఇతరులపై ప్రజలు చూపించాల్సిన విషయాలపై పలు బోధనలు చేశారు. చిన్నారులు నృత్యాలు అలరించాయి. చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. శాంతాక్లాజ్, దేవదూతల వేషధారణలు, చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. క్రైస్తవ సోదరులకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో ఎంపీ పాల్గొన్నారు. రాఘవపట్నంలో యాదగిరి జ్యోతిబాబు ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఏలేశ్వరం లూథరన్ చర్చి, జడ్.రాగంపేట, మురారి, సూరంపాలెం, నీలాద్రిరావుపేట ప్రార్థనా మందిరాల్లో వేడుకలు నిర్వహించారు. ● కోటనందూరు సీబీఎం చర్చిలో జరిగిన వేడుకలో నందిక సురేష్, ఎం.మరిడయ్య క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ● రౌతులపూడిలో ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ● తేటగుంట కార్యాలయంలో వేడుకలు జరిగాయి. అన్నవరం గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. వీరవరం, కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం తదితర గ్రామాల్లో శాంతాక్లాజ్‌లు సందడిచేశారు. ఈసందర్భంగా పలుచోట్ల ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాజుపాలెంలో క్రీస్తు పశువుల పాకలో జన్మించిన ఘట్టాన్ని సుందరంగా ఏర్పాటుచేశారు.

జగ్గంపేట లూథరన్ చర్చిలో ప్రార్థనలు

జడ్.రాగంపేట చర్చిలో చిన్నారుల సందడి

ప్రత్తిపాడు ఆర్‌సీఎం చర్చిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

తొండంగి: చీరలు పంపిణీ చేస్తు న్న ఎమ్మెల్యే దివ్య

బ్లెస్సింగ్ చర్చిలో పాస్టర్ పావని ఆధ్వర్యంలో కాలమాని ఆవిష్కరణ

తుని వీరవరపుపేట వేడుకల్లో 'పుర'ఛైర్‌పర్సన్

యుద్ధ విద్యలో తర్ఫీదు

న్యూస్‌టుడే – తుని

పోటీ ప్రపంచంలో రాణించేందుకు విద్యార్థులు కష్టపడుతూ రోజూ కొంత సమయం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో కరాటే, బాక్సింగ్‌లో శిక్షణ పొంది జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించి సత్తా చాటుతున్నారు. పట్టణంలోని జపాన్ కరాటే మార్షియల్ ఆర్ట్స్ క్లబ్ గోజురే స్టైల్, షోటోకాన్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షకుడు డి.సతీష్ వద్ద సాధన చేస్తూ, వివిధ బెల్ట్‌లు సాధించి ఆత్మరక్షణ విద్యలో ఆరితేరుతున్నారు.

కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

మూడు పసిడి పతకాలు

రెండేళ్లుగా కరాటే నేర్చుకుంటున్న నేను బాపట్లలో 2023లో, ఈ ఏడాది అనపర్తి, సామర్లకోటలో జాతీయ, రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల్లో మూడు బంగారు పతకాలు సాధించాను. భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. - ఎం.బిందు మనుశ్రీ, తుని

పోలీస్ కావాలనేది లక్ష్యం

బాగా చదువుకుని, మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొంది పెద్దయ్యాక పోలీస్ కావాలనేది నా లక్ష్యం. దీనికి అనుగుణంగా రోజూ సాధన చేస్తున్నాను. ఇప్పటికి ఆయా ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించడం ఆనందంగా ఉంది. - ఎం.దీపక్ కుమార్, తుని

పచ్చని పొదరిల్లు

పచ్చని పొదలతో నిండిన పొదరిల్లు ఆ ప్రాంతంలోని చిన్నపాటి వ్యాపార కేంద్రంగా కొనసాగుతుంది. తుని గ్రామీణ మండలంలోని సుబద్రయమ్మపేట సమీపంలో ఉన్న కూరగాయల దుకాణం కాస్తా పచ్చనిపొదులతో నిండి ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది. ఆ దిశగా వెళ్లే వాహనచోదకులు ఆ దుకాణాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. – న్యూస్‌టుడే, తుని గ్రామీణం

(c) eenadu

రంగనాథుడికి తిరుప్పావడ సేవ

ధనుర్మాసాన్ని పురస్కరించుకుని కర్నూలు నగర శివారులోని గోదాగోకుల క్షేత్రంలో గురువారం తిరుప్పావడ సేవ (అన్నకూటోత్సవం) వైభవంగా జరిగింది. రంగనాథస్వామికి వివిధ రకాల పిండి వంటలతో కూడిన నైవేద్యాలు, పండ్లు, పుష్పాలతో అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు.

– న్యూస్‌టుడే, కర్నూలు ఆధ్యాత్మికం

గెలుపు సంబరం

కర్నూలు నగరంలో ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు ఉత్కంఠగా కొనసాగుతున్నాయి. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ప్రెజెంట్స్) 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' క్రికెట్ పోటీలు రెండోరోజుకు చేరాయి. బ్యాటర్లు పరుగుల హోరు పారిస్తున్నారు. వికెట్లు తీసేందుకు బౌలర్లు శ్రమిస్తున్నారు.

– ఈనాడు, కర్నూలు

అమ్మా అనలేదు.. నాన్నతో ఆడలేదు

ఆడుతూ పాడుతూ బాల్యాన్ని గడపాల్సిన ఆ చిన్నారి కదల్లేని స్థితిలో ఆరేళ్ల రిషిక మంచానికే పరిమితమైంది.. అమ్మా అన లేదు.. నాన్నతో ఆడలేదు.. అమ్మమ్మతాతలే సపర్యలు చేస్తున్నారు.. ఆ చిన్నారి వైద్యం కోసం వృద్ధులు ఇప్పటికే రూ.3 లక్షల వరకు అప్పులు చేశారు.. ప్రస్తుతం పూటగడవడం కష్టంగా మారింది. చిన్నారికి సదరం(దివ్యాంగుల) పత్రం ఉన్నా పింఛన్ ఇవ్వడం లేదు.. కనీసం పింఛనైనా అందిస్తే చిన్నారి నెలవారి ఔషధాలకు అక్కరకొస్తాయని ఆ వృద్ధులు విన్నవిస్తున్నారు.

★ బేతంచెర్ల పట్టణంలో బేగరిపేట కాలనీకి చెందిన ఆ చిన్నారికి ప్రస్తుతం ఆరేళ్లు.. తల్లి చిన్నప్పుడే మృతి చెందింది. తండ్రి ఊరొదిలి వెళ్లిపోయారు. నోటమాట రాని ఆ చిన్నారి ఆలనాపాలనా అమ్మమ్మతాతలైన మల్లేశ్వరి, వెంకటేశ్వర్లు చూస్తున్నారు. వీరు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. చిన్నారి మెదడు ఎదుగుదల లేదు.. కాళ్లూచేతులు వంకర్లు పోయి ఎదుగుదల లేక మంచానికే పరిమితమైంది. ఆకలైనా, బాధ కలిగినా నోరు తెరిచి చెప్పలేని పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో కూలీనాలీ చేసుకునే ఆ వృద్ధులకు చిన్నారి వైద్య ఖర్చులు భరించడం భారంగా మారింది.

– న్యూస్‌టుడే, బేతంచెర్ల

విన్నపం వినిపించుకోరు
కాసులిస్తే కాదనరు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గత వైకాపా సర్కారు రీసర్వే పేరుతో భూమాయ చేసింది.. విస్తీర్ణాలు తగ్గించి రైతుల మధ్య తగాదాలు పెట్టింది.. 'కూటమి' ప్రభుత్వం వచ్చిన తర్వాత రీసర్వే 2.0కు శ్రీకారం చుట్టింది. గత తప్పులు సరిదిద్దకుండా అధికారులు ఇష్టానుసారంగా ముందుకెళ్తున్నారు. విస్తీర్ణంలో తేడాలు రావడం.. ఒకరి భూమి మరొకరిపై నమోదు చేయడం.. రైతుల మధ్య చిచ్చుపెట్టేలా సర్వేయర్లు వ్యవహరిస్తున్నారు. యజమానులు లేకుండానే సర్వే చేసేస్తున్నారు. అర్జీల పరిష్కారంలో 75 శాతం మందికిపైగా బాధితులు అసంతృప్తితో ఉన్నారంటే సర్వే ఏస్థాయిలో జరుగుతుందో అర్థమవుతోంది.

ముగింపు దశలో మూడో విడత

- ఈ ఏడాది జనవరి నుంచి రీసర్వే 2.0 చేపడుతున్నారు.. ప్రస్తుతం మూడో విడత కొనసాగుతోంది.. గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ పూర్తై ఎల్పీఎంలను జనరేట్ చేస్తున్నారు. కర్నూలులో 32 గ్రామాలకుగాను 26 ప్రాంతాల్లో 60,710 ఎల్పీఎంలు, నంద్యాలలో 35 గ్రామాలకుగాను 19 ప్రాంతాల్లో 55,753 ఎల్పీఎంలను జనరేట్ చేశారు. ఎల్పీఎంల మ్యుటేషన్, డేటా ఎంట్రీ ప్రక్రియను నెలాఖరుకు పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు.
- ఇదిలా ఉండగా జనవరి నుంచి జూన్ వరకు నాలుగో విడత రీసర్వే ప్రారంభం కానుంది. కర్నూలులో 60 గ్రామాల పరిధిలో 2,68,201.8 ఎకరాలు, నంద్యాలలో 53 గ్రామాల్లో 2,73,539.92 ఎకరాలు సర్వే చేయాలని నిర్ణయించారు. ఇందుకు 241 రోవర్లు, 482 మంది విలేజ్ సర్వేయర్ల సేవలు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు.

నాలుగో విడత భూసర్వేకు సన్నద్ధం

- గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లాలో 459 గ్రామాల్లో రీసర్వే పూర్తైంది. ప్రక్రియ మొత్తం తప్పుల కుప్పలా మారింది. సరిదిద్దేందుకు గతేడాది అక్టోబరు నుంచి నవంబరు వరకు గ్రామసభలు నిర్వహించగా 32,659 అర్జీలు వచ్చాయి. ఇందులో సర్వే శాఖకు సంబంధించి 24,432, రెవెన్యూ విభాగానివి 8,227 వరకు ఉన్నాయి.
- గతేడాది డిసెంబరు 6 నుంచి ఈ ఏడాది జనవరి 8వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ గ్రామసభలు జరగ్గా 11,566 దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటినీ పరిష్కరించినట్లు రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు రాసేసుకున్నారు.
- రీసర్వేలో తలెత్తిన తప్పులను సరిదిద్దే ప్రక్రియలో కాసుల పంట పండుతోంది. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్‌లో అర్జీలిచ్చినా ముడుపులు ముట్టజెప్పాల్సిందే. లేకుంటే ఏదో ఒక సాకుతో సిబ్బంది ముప్పుతిప్పలు పెడుతున్నారు. ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు సర్వేయర్లు అడుగుతున్నారని రైతులు పేర్కొంటున్నారు.

రీసర్వే 2.0 (విడతలు)	కర్నూలు (ఎంపిక చేసిన పల్లెలు)	నంద్యాల
మొదటి	25	28
రెండు	24	30
మూడు	32	35

మా ప్రమేయం లేకనే సర్వే : కిష్టప్ప, మద్దికెర

మద్దికెరలో సర్వే నంబర్లు 432-1ఏలో 1.20 ఎకరాలు, 432లో 3.80 ఎకరాలు కలిపి 5.0 ఎకరాల భూమి నా భార్య సోమేశ్వరి పేరున ఉంది. మా ప్రమేయం లేకుండా రీసర్వే చేసి 4.70 ఎకరాలు మాత్రమే ఉందని సర్వేయర్లు చెబుతున్నారు. మండల కేంద్రంలో రెవెన్యూ అధికారులకు సమస్యను విన్నవించినా పట్టించుకోలేదు. చివరికి కలెక్టరేట్‌లో మొరపెట్టుకునేందుకు వచ్చా. మరో సారి సర్వే చేసి తమ 5.0 ఎకరాలకు హద్దులు చూపి ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఇతరుల పేరుతో ఆన్‌లైన్ చేశారు

– బి.రాముడు, ఉల్చాల

కర్నూలు గ్రామీణ మండలం ఉల్చాల గ్రామంలో సర్వే నంబరు 854లో 3.80 ఎకరాల భూమిని ఎనిమిది దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నా. అందులో 90 సెంట్లను గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నాడు. మా భూమికి సర్వే చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. సర్వే చేయించేందుకు మూడుసార్లు చలానా కట్టినా సర్వేయర్లు స్పందించడం లేదు. వెంటనే నాకు న్యాయం చేయాలి.

జనవరి 2 నుంచి కొత్త పాసు పుస్తకాల పంపిణీ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రీసర్వే చేసిన గ్రామాల్లో వచ్చే జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ డా.ఎ.సిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్దేశించిన రోజున రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించి గతంలో పంపిణీ చేసిన భూహక్కు పత్రాలను వెనక్కి తీసుకుని రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. గ్రామసభల తేదీలను రెవెన్యూ అధికారులు ముందుగానే తెలియజేస్తారని, ఆ రోజున రైతులు హాజరవ్వాలని కోరారు.

☛ గత వైకాపా ప్రభుత్వంలో కర్నూలు జిల్లాలో 255, నంద్యాల జిల్లాలోని 204 గ్రామాల్లో భూ రీసర్వే పూర్తి చేశారు. ఉమ్మడి జిల్లాలో 1.45 లక్షల మంది రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాల్సి ఉంది.

బరువు పెరిగితే బజర్

- వినూత్న ప్రాజెక్టు రూపకల్పన
- రాష్ట్రస్థాయిలో మెరిసిన ఆత్మకూరు విద్యార్థి
- దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

నెత్తు'రోడ్డు'తున్న ప్రమాదాలు ఆ బాలుడిని కలిచివేశాయి.. వాహనదారులకు 'ఊపిరి'నిచ్చే ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎ.ఎస్.జహీర్. ఒకేషనల్ ఆటోమోటివ్ గైడ్ అబ్దుల్ కలాం నేతృత్వంలో 'ఓవర్‌లోడ్ అండ్ రిపోర్టింగ్ సిస్టం ఇన్ టూవీలర్' ప్రాజెక్టు రూపొందించారు.

ఉద్దేశం: రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వాహనదారులను అప్రమత్తం చేసేలా ప్రాజెక్టును తీర్చిదిద్ది విజయవాడలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉంచాడు. ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపికైంది. జనవరిలో 19 నుంచి 23వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో దీనికి స్థానం లభించడం విశేషం.

పనిచేసే విధానం: ద్విచక్ర వాహనం వెనక భాగంలో ఉన్న షాక్ అబ్జర్వర్‌కు ఒక లిమిట్ స్విచ్‌ను అనుసంధానించారు. వాహనంపై నిర్ణీత బరువు 130-140 కిలోలు దాటినప్పుడు ఈ స్విచ్ యాక్టివేట్ అయ్యేలా చేశారు.

★ బరువు దాటిన వెంటనే స్విచ్ ఆన్ అయ్యి రైడర్‌కు శబ్ద హెచ్చరిక (బజర్), దృశ్య హెచ్చరిక (మెరిసే ఎరుపు రంగు ఎల్ఈడీ లైట్)లు ఇస్తుంది.

★ జీపీఎస్ లేదా జీఎస్ఎం మాడ్యూల్‌ను వినియోగించడం ద్వారా నిబంధనల ఉల్లంఘన జరిగినప్పుడు వాహన స్థానం, వాహన రిజిస్ట్రేషన్ వివరాలు, రియల్ టైం డేటాను ట్రాఫిక్ అధికారులకు ఎస్ఎంఎస్ రూపంలో పంపుతుంది.

– న్యూస్‌టుడే, ఆత్మకూరు, ఆత్మకూరు పట్టణం

ప్రేమ స్వరూపం.. శాంతి సందేశం

ఆదోనిలోని ఆర్‌సీఎం చర్చిలో ఏర్పాటు చేసిన క్రీస్తు జననం నమూనా

జిల్లావ్యాప్తంగా క్రిస్మస్‌ను క్రైస్తవులు ఆనందోత్సాహాల నడుమ నిర్వహించుకొన్నారు. గురువారం ఉదయమే ప్రార్థనాలయాలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు సందేశమిచ్చారు. ప్రతిఒక్కరూ క్రీస్తు మార్గంలో నడవాలని పేర్కొన్నారు. పలువురు క్రీస్తు గీతాలను ఆలపించారు. పలు మందిరాలు క్రైస్తవులతో కిటకిటలాడాయి. సాయంత్రం పలు చర్చిల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, కర్నూలు బృందం

కర్నూలు సీఎస్ఐ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న మహిళలు, సందేశమిస్తున్న నంద్యాల డయాసిస్ బిషప్ సంతోశ్ ప్రసన్నరావు

కొత్త సంచుల్లో పాత బియ్యం

- మధ్యాహ్న భోజనంపై పర్యవేక్షణ కరవు

నగరంలోని దామోదరం సంజీవయ్య స్మారక నగరపాలక పాఠశాలలో కొత్త సంచిలో ఉన్న పాత బియ్యం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ బడికి వచ్చే ప్రతి విద్యార్థికి చదువుతోపాటు నాణ్యమైన భోజనం అందించే ఉద్దేశంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద పాఠశాలలకు మేలు రకం సన్న బియ్యాన్ని కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తోంది. సన్న బియ్యం వచ్చిన వెంటనే నిల్వ ఉన్న పాత బియ్యం బస్తాలను వెనక్కి పంపాలని ఆదేశించింది. చాలా పాఠశాలల్లో పాత బియ్యానికి సంబంధించిన లెక్కల పద్దు కానరావడం లేదు. దీనిపై పర్యవేక్షించాల్సిన జిల్లా మధ్యాహ్న భోజన పథకం విభాగం గాలికి వదిలేసిందన్న విమర్శలున్నాయి.

ఫిర్యాదు చేసినా..

జిల్లా పరిధిలో 1,448 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలున్నాయి. 2.70 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రాథమిక స్థాయిలో ఉన్న ఒక్కో విద్యార్థికి 100 గ్రాములు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదివే ఒక్కో పిల్లాడికి 150 గ్రాముల చొప్పున బియ్యం సరఫరా అవుతోంది. ఇంతవరకు బాగానే ఉన్నా మేలురకం సన్న బియ్యం వచ్చిన తర్వాత పాత బియ్యం లెక్కలు సేకరించలేదు. చాలా విద్యాలయాల్లో నిల్వ ఉన్న పాత బియ్యాన్ని కిలో రూ.20-రూ.30 చొప్పున విక్రయించినట్లు సమాచారం. దీనిపై తల్లిదండ్రుల కమిటీ సభ్యులు జిల్లా విద్యాశాఖకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది.

వందల క్వింటాళ్లు మాయం

సుమారు 500 పాఠశాలలకు చెందిన పాత బియ్యం లెక్క కానరావడం లేదు. జిల్లా అధికారుల వద్ద సమాచారం లేదు. ఒక్కో విద్యాలయానికి సంబంధించి 2 నుంచి 4 క్వింటాళ్ల బియ్యం లెక్క తేలాల్సి ఉంది. కొన్ని ప్రాంతాల్లో తీపి పొంగల్ చేసి విద్యార్థులకు వడ్డించినట్లు హెచ్ఎంలు లెక్కలు చూపారు. మరికొన్ని బడుల్లో కొత్త సంచుల్లో పాత బియ్యం నింపారు. దీంతోనే పిల్లలకు వండి పెడుతున్నారని తల్లిదండ్రుల కమిటీ సభ్యులు.. డీఈవో కార్యాలయంలో మౌఖికంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. లిఖితపూర్వకంగా ఇస్తే పిల్లలపై ప్రభావం పడుతుందన్న ఉద్దేశంతో మౌఖికంగా ఫిర్యాదు చేసినట్లు డీఈవో కార్యాలయంలోని ఓ అధికారి తెలిపారు. "ప్రభుత్వ పాఠశాలల్లో పాత బియ్యాన్ని వెనక్కి ఇవ్వాలని అప్పట్లో ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. పాత బియ్యం నిల్వలకు సంబంధించి కమిటీ వేస్తాం. ఇందులో అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం" అని డీఈవో సుధాకర్ చెప్పారు.

అధికారుల తాత్సారం..
హక్కుదారుల భూపోరాటం

- ప్రైవేటు భూమిని పేదలకు పంచిన యంత్రాంగం
- న్యాయం కోసం ఏళ్లుగా బాధితుల ఎదురుచూపులు

ఈనాడు, కర్నూలు : కర్నూలు నగర రెవెన్యూ అధికారులు పలువురు మధ్య తరగతి ప్రజలను నిలువునా ముంచారు. ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన అధికారులే స్థలాల వివాదాలు సృష్టించారు. వచ్చే ఆదాయంలో ప్రతినెలా కొంత మొత్తాన్ని వాయిదాల కింద చెల్లించి స్థలాల్ని కొనుగోలు చేస్తే.. వాటిని గుడ్డిగా ఇతరులకు కేటాయించి కొనుగోలుదారులకు ఇబ్బందుల్లోకి నెట్టేశారు.

రూ.30 కోట్ల జాగాలో పట్టాల పంపిణీ

- వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జొహరాపురం పరిధిలోని 45 ఎకరాల్లో పేదలకు స్థలాలిచ్చారు. వారికి భూమి కేటాయించినప్పుడు గాయత్రీ నగర్‌కు చెందిన అత్యధిక స్థలాన్ని ప్రభుత్వ భూమిగా చూపారు.
- లేఅవుట్‌లోని భూమి మొత్తాన్ని చదును చేసి ప్లాట్లు వేసి అడ్డగోలుగా పేదలకు పట్టాలిచ్చేశారు. దీంతో గాయత్రీనగర్లోని భూమితో పాటు మరికొందరు ప్రైవేటు వ్యక్తులకు చెందిన మొత్తం 11 ఎకరాల్లోని ప్లాట్లు పేదల పరమయ్యాయి. ఈ భూమి ప్రస్తుతం రూ.30 కోట్లపైనే విలువ చేస్తుంది.

న్యాయస్థానం ఆదేశాలూ బేఖాతరు

జొహరాపురంలో గాయత్రీనగర్ లేఅవుట్ ఉన్న ప్రాంతం ఇదే

- రెవెన్యూ అధికారుల నిర్వాకం కారణంగా నష్టపోయిన పలువురు కొనుగోలుదారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వారికి అనుకూలంగా తీర్పురావడంతో నాటి ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు చేసింది. అక్కడ కూడా బాధితులకే అనుకూలంగానే తీర్పు వచ్చింది. అయినప్పటికీ నేటి వరకు రెవెన్యూ అధికారులు కొనుగోలుదారుల సమస్యను పరిష్కరించలేదు.
- అధికారుల తీరుతో గాయత్రీనగర్ వెంచర్లో స్థలాలు కొనుగోలు చేసిన వారికి చట్ట ప్రకారం ప్లాట్లు ఉన్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఇతరులున్నారు. వాటిలో పలువురు ఇళ్లు కూడా నిర్మించుకున్నారు. తమవద్ద దస్తావేజులున్నా ఆ స్థలాలను విక్రయించుకోలేని దుస్థితని కొనుగోలుదారులు వాపోతున్నారు. "పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని" తహసీల్దార్ డి.రవికుమార్ తెలిపారు.

వాయిదాల పద్ధతిలో కొనుగోలు

- నగర శివారులోని జొహరాపురం పరిధిలో 2002లో 'శ్రీ గాయత్రీదేవి నగర్' (బ్లాక్ ఎ, బి) పేరుతో 5.82 ఎకరాల్లో ఆ లేఅవుట్ వేశారు. జొహరాపురంలోని 67/9, 67/11, 67/12, 67/13, 67/14, 67/17బీ, 68/1, 68/2ఎ సర్వే నంబర్లలో ఈ లేఅవుట్ విస్తరించి ఉంది.
- నగర శివారులో లేఅవుట్ వేస్తుండటంతో కర్నూలుకు చెందిన పలువురు ప్లాట్లు కొనుగోలు చేశారు. ఆయా స్థలాల కోసం లేఅవుట్ వేసిన వారికి ప్రతినెలా కొంత మొత్తాన్ని వాయిదాల రూపంలో ఏళ్లపాటు చెల్లించి స్థలాల్ని సొంతం చేసుకున్నారు. ఆయా ప్లాట్లకు లేఅవుట్ వేసిన వారు రిజిస్ట్రేషన్లు కూడా చేయించి కొనుగోలుదారులకు అప్పగించారు.
- కొనుగోలుదారులందరూ చిరుద్యోగులు, చిరువ్యాపారులే కావడం.. అప్పట్లో ఆ ప్రాంతం పెద్దగా అభివృద్ధి చెందకపోవడంతో చాలామంది ఇళ్లు నిర్మించుకోలేదు. భవిష్యత్తులో ఇళ్ల నిర్మాణం చేసుకోవాలన్న ఉద్దేశంతో వాటిని అలాగే వదిలేశారు.

సైబర్ నేరగాళ్ల నూతన ఎత్తుగడ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం సమీపిస్తుండటంతో సైబర్ నేరగాళ్లు పలు పంథాల్లో మోసాలకు యత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు వారి మాయలో పడకుండా ఉండేందుకు పోలీసు అధికారులు ముందస్తు అవగాహన సదస్సులు నిర్వహించి అప్రమత్తం చేస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉచితంగా కానుకలు పంపుతున్నామని లింకులు పంపటం, పలు బ్రాండెడ్ ఉత్పత్తులను భారీ రాయితీకి ఇస్తున్నట్లు ఎర వేయటం, చరవాణి నంబరుకు లాటరీ ద్వారా బహుమతి తగిలిందని ఫోన్ చేయటం, ప్రముఖ సంస్థల పేరుతో నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి నమ్మించటం తదితర పలు రూపాల్లో మోసాలకు పాల్పడుతున్నారు.

ఏకంగా రూ.35.50 లక్షల స్వాహా

గతంలో కృష్ణగిరి మండలానికి చెందిన ఓ వ్యక్తికి మీషో సంస్థ నుంచి రూ.15.51 లక్షలు మొదటి బహుమతి తగిలినట్లు సైబర్ నేరగాళ్లు నమ్మించారు. సదరు మొత్తం పొందేందుకు ముందుగా రూ.15,510 పంపాలని చెప్పగా నమ్మి ఫోన్‌పే చేశారు. చివరికి ఆయన ఖాతా నుంచి ఏకంగా రూ.35.50 లక్షలు కాజేశారు. పోలీసులు దర్యాప్తు చేయగా సైబర్ నేరగాళ్లు పశ్చిమ బెంగాల్ నుంచి నేరానికి పాల్పడినట్లు గుర్తించారు.

1930కు ఫోన్ చేయండి

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేవారు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే నకిలీ లింకులను పొరపాటున కూడా క్లిక్ చేయొద్దని సూచిస్తున్నారు. నగదు బహుమతి తగిలిందని నమ్మించి బ్యాంకు ఖాతా, ఓటీపీ, ఇతరత్రా వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వొద్దని హెచ్చరిస్తున్నారు. ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడు చేసుకోవద్దని, తెలియని యాప్‌లు ఇన్‌స్టాల్ చేసుకోవద్దని సూచిస్తున్నారు. గిఫ్ట్ కార్డు గెలుచుకున్నారని, ఆఫర్ క్లెయిమ్ చేసుకోవాలంటూ వచ్చే మోసపూరిత సమాచారాన్ని నమ్మొద్దని పేర్కొన్నారు. మోసపోయిన బాధితులు వెంటనే టోల్‌ఫ్రీ నంబరుకు 1930కు ఫోన్ చేయాలన్నారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ సూచించారు.

గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలు పొడిగింపు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: గుంటూరు- డోన్ ఎక్స్‌ప్రెస్ రైలును నరసాపురం నుంచి ధర్మవరం వరకు పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వేశాఖ నుంచి గురువారం ఉత్తర్వులు వచ్చాయని స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

✦ నరసాపురంలో ఉదయం 6.15 గంటలకు బయల్దేరి డోన్‌కు సాయంత్రం 7.50 గంటలకు వస్తుందన్నారు. మళ్లీ ధర్మవరంలో తెల్లవారుజామున 4.30 గంటలకు బయల్దేరి డోన్‌కు ఉదయం 8.10 గంటలకు చేరుకుంటుందన్నారు. పొడిగింపు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందో త్వరలో ఉత్తర్వులు వెలువడుతాయన్నారు.

వసతి ఎలా ఉంది

- విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించింది. వసతి గృహాల్లో విద్యుత్తు, మూత్రశాలలు, ఫ్లోరింగ్, తాగునీరు, ప్రహరీలు బాగుచేయించి మౌలిక వసతులు కల్పించారు. పారదర్శకత కోసం విద్యార్థులకు ముఖ గుర్తింపును తప్పనిసరి చేసింది. విద్యార్థుల పరిశుభ్రత కోసం 'ముస్తాబు'కు శ్రీకారం చుట్టారు. అక్కడి వసతులపై విద్యార్థుల తల్లిదండ్రులకు ఐవీఆర్ఎస్ ద్వారా ఫోన్ చేసి ఆరా తీస్తున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా.. స్వచ్ఛమైన తాగునీరు సమకూర్చారా.. భవనాల పరిస్థితి ఎలా ఉంది.. వార్డెన్ సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా.. పారిశుద్ధ్యం ఎలా ఉంది వంటి ప్రశ్నలు అడుగుతున్నారు. నంద్యాల పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ బాలుర పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో ముస్తాబు కార్యక్రమం చేపట్టలేదని విద్యార్థులు చెబుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలు 172 ఉన్నాయి. వాటిలో 2,719 మంది విద్యార్థులు ఉంటున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతు నగరం

చిక్కులకు చికిత్స.. వైద్యానికి రక్ష

ఆదోని వైద్య కళాశాలకు మోక్షం

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే: పశ్చిమ పల్లెలకు అత్యవసర చికిత్స అందాలంటే చిక్కులే. అపాయం తప్పించాలంటే.. వంద కి.మీ. ప్రయాణించాల్సిందే. ఆసుపత్రికి చేరుకునేలోగా దారిలోనే పలువురు మృత్యుఒడికి చేరిన ఘటనలెన్నో. ఇలాంటి చిక్కుముడులు విప్పేస్తూ.. ఆటంకాలను తప్పిస్తూ.. వైద్యవిద్య కళాశాల భవన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.

ప్రస్తుతం వంద కి.మీ. వెళ్లాల్సిందే

- ఆదోని డివిజన్ పరిధిలోని 17 మండలాలు.. 14 లక్షల మందికి ఆదోని ప్రభుత్వ ఆస్పత్రే ఆధారం. వైద్యాలయంలో రోజువారీ ఓపీ 700-800, ఐపీ 30 వరకు ఉంటుంది. గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, మెదడు, కాలేయ వ్యాధుల బారిన పడిన వారితోపాటు రహదారి, అగ్నిప్రమాదాలు, పురుగు మందు, పాము కాటు ప్రభావిత తదితర కేసులు.. నిత్యం 10-15 వస్తుంటాయి. వైద్య నిపుణుల కొరతతో పలువురిని ఇతర ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారు.
- ఇక్కడి నుంచి మరో వంద కి.మీ. దూరంలోని కర్నూలు, 80 కి.మీ. దూరంలోని బళ్లారికి తీసుకెళ్లాల్సి వస్తోంది. ఈ క్రమంలో పలువురి ప్రాణాలు పోయిన ఘటనలున్నాయి.

మధ్యలో ఆగిపోయిన వైద్య కళాశాల భవనం పనులు

వైద్య కళాశాల మంజూరు : 2022 డిసెంబరు
పనులు పూర్తి చేయాల్సింది : 2025 జూన్
నిర్మాణ నిధులు : రూ.355 కోట్లు

ఆధునిక సేవలు అందించేలా..

- వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. పీపీపీ (పబ్లిక్-ప్రైవేటు-పార్టనర్) విధానంలో పనులు చేపట్టాలని భావించింది.
- హైదరాబాద్‌కు చెందిన కిమ్స్ సంస్థ ఆదోని వైద్య కళాశాల నిర్మాణ పనులు దక్కించుకుంది.
- త్వరలో సంస్థ బృందాలు ఆదోనిలో పర్యటించి పనులు ముమ్మరం చేసే అవకాశం ఉంది.

ఆర్భాటం చేసి వదిలేసిన వైకాపా

- వైద్య కళాశాల నిర్మాణానికి ఆదోని మండలం ఆరేకల్ గ్రామ సమీపంలో 167వ జాతీయ రహదారి పక్కనే 58.44 ఎకరాలను గత వైకాపా ప్రభుత్వం సేకరించింది. ఇందులో రూ.355.59 కోట్లతో ఎన్నికల ముందు హడావుడిగా ఆస్పత్రి, పరిపాలన విభాగం, వైద్య కళాశాల, విద్యార్థి, వైద్యుల వసతిగృహాల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.
- ఏడాదిన్నరగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం, రాష్ట్ర వాటా సర్దుబాటు చేయకపోవడం, ఇచ్చిన నిధులు ఇతరత్రా వాటికి మళ్లించడంతో వైద్య కళాశాల నిర్మాణంపై ప్రభావం చూపింది.
- భవన నిర్మాణం పూర్తికాక మునుపే వైద్య కళాశాలకు ప్రొఫెసర్లు, సహాయ ప్రొఫెసర్లను గత ప్రభుత్వం నియమించింది. వీరికి వసతి లేకపోవడంతో స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిని జీజీహెచ్‌గా మార్చి అందులోని గదులు కేటాయించింది. ఏడాదిపాటు తరగతులు లేకుండానే రూ.లక్షల జీతాలు చెల్లించింది. మరోవైపు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం ఆదోని కళాశాలను సందర్శించి అసంతృప్తి వ్యక్తం చేసింది.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు
శుభాకాంక్షలు తెలపండి



జీఎస్టీ 5% అదనం
మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా?
తెలియజేయండి ఈనాడు ద్వారా ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు.
పూర్తి వివరాలకు: కర్నూలు: 99899 97628, 80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

బ్యాటర్ల జోరు.. పరుగుల హోరు

ఉత్కంఠగా సాగుతున్న ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

★ వంశీకృష్ణ (42 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సులతో 101 పరుగులు)

MEDICOVER HOSPITALS KURNOOL

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (లెజెండ్) 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' క్రికెట్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. మూడోరోజు గురువారం పలు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఫోర్లు, సిక్సులు హోరెత్తించారు. కర్నూలు మెడికల్ కళాశాల జట్టు ఆటగాళ్లు విజృంభణతో రన్‌రేట్ ఓవర్‌కు 15కు చేరువ గమనార్హం. ఈ జట్టు ఆటగాడు 42 బంతుల్లోనే సెంచరీ చేయడం విశేషం. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు పరుగుల వరద పారించాయి. లక్ష్య ఛేదనకు దిగిన జట్లు తడబడ్డాయి. తక్కువ పరుగులకే కుప్పకూలాయి.

కేఎంసీ మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ముఖ్యఅతిథి, కీర్తి సోలార్ పవర్ ఏజెన్సీస్ ఎండీ ఎస్.జనార్దన్‌రెడ్డి

ఎస్వీఆర్ డిప్లొమా కళాశాల దూకుడు

పుల్లారెడ్డి కళాశాల మైదానంలో.. ఉదయం మొదటి మ్యాచ్ ఎస్వీఆర్ డిప్లొమా కళాశాల (నంద్యాల), శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల (బనగానపల్లి) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఎస్వీఆర్ కళాశాల జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది. నందకిషోర్ 13 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో 29 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీ సాయి సిద్ధార్థ కళాశాల జట్టు ఐదు వికెట్లు కోల్పోయి 85 పరుగులే చేయగలిగింది. ఈ జట్టులో మహమ్మద్ 15 బంతుల్లో 4 ఫోర్లతో 26 పరుగులు చేశాడు. నంద్యాల ఎస్వీఆర్ డిప్లొమా కళాశాల జట్టు 12 పరుగుల తేడాతో గెలుపొందింది.

నేటి మ్యాచ్‌లు

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో..

- ఉదయం 8 గంటలకు: ఉస్మానియా డిగ్రీ కళాశాల (కర్నూలు) Vs కర్నూలు వైద్య కళాశాల
- ఉదయం 10 గంటలకు: ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ (కర్నూలు) Vs ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల బేతంచర్ల
- మధ్యాహ్నం 12 గంటలకు: సాయిశ్రీ డిగ్రీ కళాశాల (డోన్) / శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల (కర్నూలు)

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో..

- ఉదయం 8 గంటలకు: డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం (కర్నూలు) Vs ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల (కర్నూలు)
- ఉదయం 10 గంటలకు: మహానంది వ్యవసాయ కళాశాల Vs శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (నంద్యాల)
- మధ్యాహ్నం 12 గంటలకు: సిల్వర్ జూబ్లీ కళాశాల (కర్నూలు) Vs సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల (కర్నూలు)

సాయిసుధ కళాశాల సత్తా

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో.. ఉదయం మొదటి మ్యాచ్ కృష్ణవేణి బీఈడీ కళాశాల (కర్నూలు), సాయిసుధ జూనియర్ కళాశాల (డోన్) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సాయిసుధ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. భావదీప్ 15 బంతుల్లో 1 ఫోర్‌తో 20 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కృష్ణవేణి బీఈడీ కళాశాల జట్టు 3 వికెట్లు కోల్పోయి 42 పరుగులే చేసింది. సాయిసుధ జట్టు 41 పరుగుల తేడాతో గెలిచింది.

సాయిసుధ జూనియర్ కళాశాల జట్టు సంబరం

విజేతగా నిలిచిన బృందావన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ జట్టు

బృందావన్ కాలేజ్ జట్టు బాదుడు

మరో మ్యాచ్ బృందావన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కర్నూలు), కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల (ఆళ్లగడ్డ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బృందావన్ కళాశాల జట్టు 6 వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసింది. ఫయాజ్ 25 బంతుల్లో 2 ఫోర్లతో 29 పరుగులు చేశాడు. ప్రత్యర్థి జట్టు బౌలర్ అబీ 24 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల జట్టు 8 వికెట్లు కోల్పోయి 63 పరుగులు చేసింది. బృందావన్ కళాశాల జట్టు 19 పరుగుల తేడాతో విజయం సాధించింది.

కర్నూలు మెడికల్ కళాశాల తడాఖా

కర్నూలు మెడికల్ కళాశాల జట్టు విజయానందం

రెండో మ్యాచ్ కర్నూలు మెడికల్ కళాశాల, శాంతిరామ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (నంద్యాల) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన కర్నూలు వైద్య కళాశాల జట్టు బ్యాటర్లు చెలరేగిపోయారు. ఓవర్‌కు 15 నెట్ రన్‌రేట్ తగ్గకుండా ఆడారు. ఈ జట్టు రెండు వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. వంశీకృష్ణ 42 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సర్లతో సెంచరీ పూర్తి చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన శాంతిరామ్ ఫార్మసీ కళాశాల జట్టు 36 పరుగులకే ఆలౌటైంది. కేఎంసీ జట్టు బౌలర్లు దినేష్, గోకుల్ చెరో మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. కర్నూలు వైద్య కళాశాల జట్టు 114 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.

Title Sponsor
Dhanik Bharat Educational Institutions
The Lloyd Group Initiative
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY
MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner
ఈనాడు.నెట్
ETV BHARAT
TV Partner
ETV ఆంధ్రప్రదేశ్
Organised by
ఈనాడు

మంత్రాలయానికి పోటెత్తిన భక్తులు

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రాలయానికి భక్తులు పోటెత్తారు. వరుస సెలవులు కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలొస్తున్నారు. దీంతో ఆలయం, శ్రీమఠం మధ్వకారిడార్, రాయచూరు, ఎమ్మిగనూరు, నందవరం రహదారుల్లో కి.మీ. మేర వాహనాలు బారులుతీరాయి. ఈ నేపథ్యంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు పర్యవేక్షించారు. గురువారం రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు. మృత్తికా బృందావనాన్ని స్వర్ణ పల్లకిలో ఉంచి ఊరేగించారు. భక్తులను సుబుదేంద్రతీర్థులు ఆశీర్వదించారు.

భక్తులతో కిక్కిరిసిన శ్రీమఠం మధ్వకారిడార్

అలంకరణలో రాఘవేంద్రస్వామి

ప్రకృతి అభిమానులు



పత్తికొండ ప్రధాన రహదారిలో ఓ ఇంటి ఆవరణ తొలగించకుండా ఉంచిన భారీ వేప వృక్షం

తేరుబజారు వీధిలో ఇంటి నిర్మాణం లోనూ తొలగించని మరో చెట్టు

ప్రకృతి సంపదపై పత్తికొండ వాసులు ఎనలేని ప్రేమాభిమానాలు 'పెంచుకున్నారు'. ఇళ్ల నిర్మాణాల్లో అడ్డుగా ఉన్నా.. వాటిని తొలగించేందుకు మనసు రాక వాటిని రక్షించుకుంటున్నారు. చెట్లకు అనుగుణంగా ఇంటి ఆకృతి మార్చుకొని నిర్మించుకున్నారే తప్ప.. కనీసం చెట్ల కొమ్మలు సైతం కొట్టలేదని ఈ ప్రాంత వాసులు చెపుతున్నారు. పత్తికొండలోని ప్రధాన రహదారిలో ప్రతి ఇంటి ఆవరణలో ఇలాంటి భారీ వృక్షాలు నేటికీ ఉండటమే ఇందుకు నిదర్శనం. – న్యూస్‌టుడే, పత్తికొండ

గ్రామీణ వైద్యుల సంఘం దైనందిని ఆవిష్కరణ

డైరీని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు. పాల్గొన్న టి.డి.జనార్దన్, డాక్టర్ గోవిందరెడ్డి తదితరులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : గ్రామీణ వైద్యుల సంఘం 2026 నూతన సంవత్సర డైరీని అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏపీఆర్‌జేఏసీ గౌరవాధ్యక్షుడు టి.డి.జనార్దన్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.జి.గోవిందరెడ్డితో డాక్టర్ గోవిందరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులకు గుర్తింపు, వృత్తి భద్రత విషయమై త్వరలో అధ్యయన కమిటీ వేస్తామని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు. సంఘం రాష్ట్ర రాజకీయ, న్యాయ సలహాదారులు లంకదాసరి ప్రసాదరావు, డాక్టర్ ఎల్ఎన్ రావు, రాష్ట్ర కన్వీనర్లు వై.నాగేశ్వరరావు, కరెళ్ల గణపతి రావు, సీఎస్ ఉమర్, జీఎస్ ప్రసాద్, గ్రామీణ వైద్యుల ప్రతినిధులు బళ్లా శ్రీను, సుధాకర్ రాయల్, వినోద్‌కుమార్, జి.శ్రీనివాస్ ఉన్నారు.

తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసిన కృష్ణమ్మ, తదితరులు

అంకిత భావంతో పనిచేస్తా

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా అభివృద్ధి, తెదేపా బలోపేతానికి అంకిత భావంతో పనిచేస్తామని కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును మంగళగిరిలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అధిష్ఠానం దిశానిర్దేశాల మేరకు పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గాడితప్పిన పాఠం!

▶▶ పుట్టగొడుగుల్లా డ్రైవింగ్ స్కూళ్లు ▶▶ వేలల్లో డబ్బులు వసూళ్లు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో డ్రైవింగ్ స్కూళ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నాలుగు చక్రాల వాహన శిక్షణ పేరుతో వ్యాపారం చేస్తున్నాయి. చాలావాటికి రిజిస్ట్రేషన్లు కూడా ఉండడం లేదు. కేవలం ఆర్టీఏ కార్యాలయాల్లో ముందస్తుగా చేసుకున్న ఒప్పందంతోనే ఇవి ఏర్పాటవుతున్నాయి. జనం ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి.

శిక్షణా వాహనం

అనుమతులు లేకనే ఏర్పాటు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో డ్రైవింగ్ స్కూళ్లను పరిశీలిస్తే కర్నూలు డివిజన్‌లో 10, నంద్యాల డివిజన్‌లో ఎనిమిది, ఆదోని డివిజన్‌లో ఆరింటికి మాత్రమే ప్రభుత్వ అనుమతులున్నాయి. ఎమ్మిగనూరు, ఆళ్లగడ్డ, బనగానపల్లి, ఆత్మకూరు, నందికొట్కూరు, ఆలూరు తదితర ప్రాంతాల్లో ఏర్పాటైన వాటికి అనుమతులు లేవు. మరికొన్నింటికి రెన్యువల్స్ లేవు. నిబంధనల మేరకు డ్రైవింగ్ స్కూళ్ల నిర్వాహకులు కనీసం 45 రోజుల నుంచి 60 రోజుల పాటు వివిధ రకాల శిక్షణ ఇవ్వాలి. శిక్షణ థియరీ, ప్రాక్టికల్స్ చేయించాలి. కానీ చాలా ప్రాంతాల్లో పైపై పాఠాలు చెప్పి స్టీరింగ్ పట్టిస్తున్నారు.

నిబంధనలు ఏం చెబుతున్నాయ్

- డ్రైవింగ్ స్కూళ్లు నిర్వహించేవారికి విశాలమైన ప్రాంగణాలు ఉండాలి. ఫోర్ వీలర్ శిక్షణ ఇచ్చేవారికి ఎకరా స్థలం ఉండాలి. తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు ఉండాలి. శిక్షకుడు కనీసం డిప్లొమా గానీ. . ఆ రంగంలో కనీసం ఐదేళ్ల అనుభవం ఉంటేనే లైసెన్సు ఇస్తారు.
- డ్రైవింగ్ స్కూల్ నిర్వహించాలంటే ట్రేడ్ మార్కు నమోదు చేసుకోవాలి. ఎంఎస్ఎంఈ, బీమా పాలసీ, పాన్, టాన్‌లతో పాటు సంబంధిత ఆర్టీవో నుంచి డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ లైసెన్సు పొందాలి.
- తరగతుల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలి. ముందుగా వారం పాటు తరగతులు నిర్వహించాలి. థియరీ కోసం కనీసం 8 గంటలైనా కేటాయించాలి.
- క్లచ్, బ్రేక్, యాక్సిలేటర్ తదితరాలు ఎలా ఉపయోగించాలో వివరించాలి. శిక్షణ తరగతుల్లో వాటిని చూపాలి. సిగ్నల్స్, రోడ్ మార్కింగ్, సైన్ బోర్డుల గురించి శిక్షణ తరగతుల్లో వివరించాలి.

రహదారులపైకి తీసుకొచ్చేస్తున్నారు..

- చాలా డ్రైవింగ్ స్కూళ్లలో ఇవేమీ ఉండవు. చిన్నపాటి గదుల్లో కార్యాలయాలు నడుపుతున్నారు. థియరీ తరగతులు మమ అనిపించేసి డ్రైవింగ్ నేర్పిస్తున్నారు. వాహనంలో శిక్షకుడు ముందుండి నడిపే విధానాన్ని మాత్రమే వివరిస్తుంటాడు. నెల రోజుల్లో శిక్షణ పూర్తి చేసుకుంటున్న వారికి పది పేజీల మెటీరియల్ ఇచ్చి ఎల్ఎల్ఆర్ ఉత్తీర్ణత సాధించేలా చూసుకుంటున్నారు.
- ముందుగా ఖాళీ స్థలంలో శిక్షణ ఇవ్వాలి. డ్రైవింగ్ బాగా వచ్చిన తర్వాతే రోడ్డుపైకి రావాలి. ఉమ్మడి జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా రోడ్లపైనే శిక్షణ వాహనాలు కనపడుతుంటాయి. మరోవైపు పాత వాహనాల్లో ప్రమాదకరంగా శిక్షణ ఇస్తున్నారు.
- సాధారణంగా శిక్షణ ఇచ్చే సమయంలో కనిష్ఠంగా ఇద్దరు.. గరిష్ఠంగా ముగ్గురు మాత్రమే వాహనంలో ఉండాలి. శిక్షణ వాహనాల్లో ఐదుగురు, ఆరుగురు అభ్యర్థులు ఉంటుండటం గమనార్హం.

ఇష్టానుసారంగా రుసుములు

ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ లైసెన్సులకు రూ.3 వేల వరకు ఖర్చవుతుండగా.. శిక్షణనిచ్చే సంస్థలు రూ.8 వేల వరకు వసూలు చేస్తున్నాయి. కచ్చితమైన లైసెన్సు ఇప్పిస్తామని చెబుతూ అదనంగా మరో రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నారు. ముందుగానే ఆర్టీఏ కార్యాలయాల్లో ఒప్పందం చేసుకుని లెర్నింగ్ పరీక్షకు సంబంధించి కంప్యూటర్ ముందు కూర్చోబెట్టి కొంతమంది సిబ్బంది ద్వారానే రాయిస్తున్నారు. డ్రైవింగ్ పరీక్ష సమయంలో కారులో కూర్చుని కొద్దిదూరం నడిపితే చాలు అన్నట్లు చేస్తున్నారు. ఇలా పెద్దఎత్తున అక్రమాలు జరుగుతున్నా డ్రైవింగ్ స్కూళ్లలో మాత్రం తనిఖీలు కానరావడం లేదు.

మద్యం మత్తులో వాహనం నడిపితే చర్యలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : మద్యం మత్తులో వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబరు 20 వరకు 9,025 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. నిందితులకు నెల రోజులు జైలుశిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పది పరీక్షల సన్నద్ధతపై సమీక్ష నేడు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : పదో తరగతి పబ్లిక్ పరీక్షల సన్నద్ధతపై ఈనెల 26వ తేదీన సమీక్ష నిర్వహిస్తున్నట్లు డీఈవో సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో కలెక్టర్ సిరి అధ్యక్షతన సమీక్ష ఉంటుందన్నారు. 361 పాఠశాలలకు కేటాయించిన 361 మంది మెంటార్లు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. పునరావృత బోధన, పునశ్చరణ, సాధన పరీక్షలు, క్రమశిక్షణ పెంపొందించడం వంటి అంశాలపై సమీక్ష ఉంటుందన్నారు.

ప్రధాన వీధుల్లో భక్తుల సందడి

శ్రీగిరిలో పోటెత్తిన భక్తజనం

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే: ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రానికి గురువారం భక్తులు పోటెత్తారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ప్రధాన వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల వాహనాలు వలయ రహదారితోపాటు నంది సర్కిల్, ఆర్టీసీ బస్టాండు, సత్రాల సమీపంలో నిలిచిపోయాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. వసతిగదులు దొరక్క భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్వామి అమ్మవార్ల దర్శనాలకు గంటల సమయం పట్టింది. చరవాణులు, బ్యాగులు, చెప్పుల కౌంటర్ల వద్ద సైతం భక్తులకు గంటల కొద్దీ వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వర్చువల్ బోధన.. ఒట్టిమాటేనా

☛ పది నెలలైనా ఒక్క తరగతి నిర్వహించలేదు

వీ-లెర్నింగ్ స్టూడియోలోకి వెళ్తున్న విద్యార్థులు (పాతచిత్రం)

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్న చోట డిజిటల్ తరగతులు నిర్వహించాలన్న లక్ష్యంతో గత విద్యా సంవత్సరంలో వీ-లెర్నింగ్ విధానానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోనే తొలిసారిగా కర్నూలు నగరంలోని ఎస్‌బీఐకాలనీలో ఉన్న నగరపాలక సమావేశ భవనం పైఅంతస్తులో 'వర్చువల్ లెర్నింగ్ డిజిటల్ స్టూడియో' ప్రారంభించారు. గతేడాది పదో తరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిన వీ-లెర్నింగ్ స్టూడియోను ఈ విద్యా సంవత్సరం నిరుపయోగంగా వదిలేశారు.

అప్పుడు ఇలా..

స్టూడియో ఏర్పాటు, కెమెరాలు, తెర, కుర్చీల కోసం సుమారు రూ.40 లక్షల నిధులు వెచ్చించారు. ఇక్కడి నుంచి ఒకేసారి దాదాపుగా 300 పాఠశాలల విద్యార్థులకు బోధన చేసేలా స్టూడియోను తీర్చిదిద్దారు. గత విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థుల కోసం పాఠ్యాంశాలతో కూడిన వీడియోలు రూపొందించారు. 80 వీడియోలను 'మనబడి కర్నూలు' యూట్యూబ్ ఛానెల్‌లో అప్‌లోడ్ చేశారు. తర్వాత ఇప్పటి వరకు ఒక్క వీడియో కూడా రూపొందించలేదు. దీంతో పాటు వర్చువల్ విధానంలో ఒక్క తరగతి కూడా బోధించిన దాఖలాల్లేవు.

☛ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో వర్చువల్ తరగతులు నిర్వహించడంలో ఈ ఏడాది అధికారులు విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యంతో డిసెంబరు మొదటి వారం నుంచి వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారు. ఇప్పటి నుంచైనా వీ-లెర్నింగ్ స్టూడియోను అందుబాటులోకి తెచ్చి ఉపాధ్యాయుల కొరత ఉన్న బడుల్లో పాఠాలు చెప్పిస్తే ప్రయోజనం ఉంటుందని విద్యావేత్తలు చెబుతున్నారు.

నిర్వహణ గాలికి

వీ-లెర్నింగ్ స్టూడియో నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. ప్రస్తుతం ఇక్కడ ల్యాప్‌టాప్‌లు అందుబాటులో లేవు. వాటి నిర్వహణ కష్టం కావడంతో ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లను ఆయా పాఠశాలలకు ఇచ్చేసినట్లు సమాచారం. ఇన్ని లక్షల రూపాయలు వెచ్చించి రూపొందించిన స్టూడియో ఉపాధ్యాయుల సమావేశాలు, సమీక్షలకు మాత్రమే వినియోగిస్తుండటం గమనార్హం. అక్కడ ఎవరూ లేకపోవడంతో బల్లలు దుమ్ముపట్టాయి. ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులను దృష్టిలోపెట్టుకునైనా ఈ స్టూడియోను వినియోగంలోకి తేవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ఆదోని జిల్లా సాధించే వరకు పోరాటం

రిలే దీక్షల్లో భాజపా మహిళా నేతలు

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం భాజపా ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆ పార్టీ నాయకురాలు, 37వ వార్డు కౌన్సిలర్ లలితామధుసూదన్‌శర్మ, మార్కెట్ యార్డు డైరక్టర్ రత్నాబాయి తెలిపారు. స్థానిక కోట్ల కూడలిలో గురువారం జిల్లా సాధన సమితి నేతృత్వంలో చేపట్టిన రిలే దీక్షల్లో భాజపా మహిళా విభాగం ఆధ్వర్యంలో కూర్చున్నారు. కార్యక్రమంలో 32వ వార్డు కౌన్సిలరు పద్మ, వినితాగుప్తా, సుశీలమ్మ, భాగ్యలక్ష్మి, ఉషారాణి, కామేశ్వరి, అంజలి, సుశీల, శ్యామల, తిమ్మక్క, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం గురువారం రాత్రి ఆదోని పట్టణంలో ఎమ్మెల్సీ బి.టి.నాయుడు స్వగృహంలో ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు భేటీ అయ్యారు. ఆదోని జిల్లాగా ప్రకటించే విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, అశోకానందరెడ్డి, కుంకునూరు వీరేశ్, లలితమ్మ, నూర్‌అహ్మద్ తదితరులు ఎమ్మెల్సీని కోరారు. ఈ నెల 29వ తేదీన విజయవాడలో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఆదోని జిల్లా అంశాన్ని తీసుకెళ్లాలని, మంత్రులను కలిసి విన్నవించేలా చూడాలని ఐకాస నాయకులు కోరారు. ఇందుకు ఎమ్మెల్సీ బి.టి. నాయుడు సానుకూలంగా స్పందించారు. సోమవారం సాయంత్రం ఆదోని పట్టణంలో ఐకాస ఆధ్వర్యంలో ఆదోని జిల్లా సాధనకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తామని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

'జూదం ఆడిస్తున్నానని ఎస్సై కొట్టారు'

గాయాన్ని చూపిస్తున్న బాధితుడు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తాను జూదం ఆడిస్తున్నాని అర్ధరాత్రి హొళగుంద ఎస్సై, పోలీసులు తీసుకెళ్లి విచక్షణా రహితంగా కొట్టారని బాధితుడు మల్లికార్జున ఆవేదన చేశారు. గురువారం ఆలూరులో విలేకరులతో మాట్లాడారు. గత ఆదివారం పోలీసులు దాడులు చేశారని, ఆ సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో బంధువులను పరామర్శించేందుకు వచ్చానని, అదే రోజు రాత్రి వచ్చి పట్టుకెళ్లారని తెలిపారు. రెండు రోజుల పాటు ఉదయం నుంచి రాత్రి వరకు స్టేషన్‌లో కూర్చోబెట్టేవారన్నారు. తనకు జూదం ఆడటం కూడా రాదని చెప్పినా ఎస్సై, పోలీసులు తనను కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. 13 మందిని పిలిపించి ఒక్కొక్కరితో రూ.8 వేలు వసూలు చేసి, తర్వాత అందరినీ బయటకు పంపారని చెప్పారు. ఈ విషయమై హొళగుంద ఎస్సై దిలీప్‌కుమార్ మాట్లాడుతూ.. 13 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.96 వేలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశాం.. తాము ఎవరినీ కొట్టలేదని, జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించామన్నారు.

మహిళ అనుమానాస్పద మృతి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు బైపాస్ రహదారి సమీపంలోని పొలాల్లో ఓ గుర్తుతెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. మూడో పట్టణ సీఐ రామలింగమయ్య తెలిపిన వివరాల మేరకు.. పట్టణ శివారులోని ఓ గోదాంలో పనిచేసే మహిళ గురువారం రాత్రి సమీపంలోని పొలాల్లో బహిర్భూమికి వెళ్లిన సమయంలో గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించారన్నారు. పోలీసులకు సమాచారం అందించడంతో మూడో పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలి వయసు సుమారు 30 నుంచి 35 ఏళ్ల వయస్సు ఉంటుందని, మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి శవ పరీక్ష నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

JOBS
ఇనోవిజన్ సంస్థ నందు పని చేయుటకు ఆఫీస్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, సర్వర్స్ కావలెను. ✆ 63090 10779, 80088 69176, 99896 85272.

EENADU THE ఈ WAY CLASSIFIEDS
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

హాలహర్వి, న్యూస్‌టుడే : ?: బేవినహాల్ నుంచి సాకిబండ గ్రామానికి వెళ్లే దారిలో కాల్వలు లేక మురుగు దారి పైకి చేరుతోంది. –నాగరాజు, బేవినహాల్

✔: మురుగు కాల్వలు ఏర్పాటు కోసం ప్రతి పాదనలు పంపాం. నిధులు వచ్చిన వెంటనే పనులు చేయిస్తాం. ప్రస్తుతం తాత్కాలిక పరిష్కారం చూపుతాం.

– ఓం ప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెర సాయినగర్ కాలనీలో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు వెనుక వ్యర్థాలు పేరుకు పోయాయి. తొలగించాలి. నీరు కలుషితం అవుతుందని ఆందోళనగా ఉంది.

– లక్ష్మీనారాయణ, మద్దికెర

✔: పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. వెంటనే పారిశుద్ధ్య పనులు చేపడతాం.

– విజయ్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

దరఖాస్తుల స్వీకరణ

వెల్దుర్తి, న్యూస్‌టుడే: భూద స్త్రాల సమస్యల పరిష్కారానికి గ్రామాల వారీగా తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తులు స్వీక రిస్తామని తహసీల్దారు చంద్రశేఖ ర్‌వర్మ అన్నారు. 26న నార్లా పురం, మల్లెపల్లి, చెరుకులపాడు, 27న రామళ్లకోట, పుల్లగుమ్మి, కలుగొట్ల, బుక్కాపురం, 29న సర్పరాజ పురం, నర్సాపురం, బొయినపల్లి, 30న సూదేపల్లి, పేరేముల, గోవర్ధనగిరి, 31న లక్ష్మీనగరం, బోగోలు, వెల్దుర్తి గ్రామాలకు సంబంధించిన రైతుల దర ఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు.

తుగ్గలి, న్యూస్‌టుడే: చెన్నంపల్లి, కడమకుంట్ల గ్రామాల్లో శుక్రవారం ఫిర్యాదులు స్వీకరిస్తామని తహసీల్దారు రవి తెలిపారు.

ముఖద్వారం ఏర్పాటుకు భూమిపూజ

ముఖద్వారం ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న గ్రామస్థులు

ఆస్పరి, న్యూస్‌టుడే : ములుగుందం గ్రామంలో దస్తగిరి స్వామి ముఖద్వారం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. దర్గా నిర్వాహకులు, గ్రామస్థులు ఆదోని మండలం ఆరేకల్లు గ్రామ సమీపంలో ములుగుందానికి వెళ్లే దారిలో ఈ ముఖద్వారం ఏర్పాటు చేయనున్నారు. ములుగుందం గ్రామస్థులు శ్రీనివాస రెడ్డి, మల్లికార్జునరెడ్డి, నాయని కృష్ణమూర్తి, చిన్నాయప్ప, నర్సిరెడ్డి, మనోహ ర్‌రెడ్డి, రవికుమార్, గాలిపెంట భీమన్న, కడివెళ్ల లింగన్న, కొండయ్య, రహ మతుల్లా, శంషాద్దీన్, నిజాముద్దీన్ దీని ఏర్పాటుకు ముందుకు వచ్చారు.

కార్యనిర్వాహక కార్యదర్శికి సన్మానం

అబ్దుల్ సుభాన్‌ను సన్మానిస్తున్న తెదేపా కూటమి నాయకులు

హొళగుంద, న్యూస్‌టుడే: తెదేపా కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన హొళగుంద మండల తెదేపా సీనియర్ నాయకులు బి.అబ్దుల్ సుభాన్‌ను కూటమి నాయకులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ తిపయ్య, తెలుగు యువత మండల అధ్యక్షుడు వీరేష్, నాయకులు గోవింద గౌడ్, దుర్గయ్య, వెంకటేష్, ఆదం బాషా, రాముడు, అశోక్, భాజపా నాయకులు చిదానంద, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఆలయంలో హోమం

హోమం చేస్తున్న భక్తులు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం టీబీపీ కాలనీలో వెలసిన వర సిద్ధి వినాయక స్వామి దేవాలయ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో వెలసిన స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాజేశ్, రాజశేఖర్, అనిల్, శ్రీనివాసులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి

హొళగుంద, న్యూస్‌టుడే: విద్యార్థి దశనుంచే పోటీతత్వం అలవర్చుకోవాలని ఉషోదయ గ్రామీణ సంస్థ అధ్యక్షుడు నాగరాజు అన్నారు. స్థానిక సీజనల్ వసతి గృహంలో రామానుజన్ జయంతి సందర్భంగా గణిత పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సొహెల్, దుర్గయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రుల దృష్టికి నియోజకవర్గ సమస్యలు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి తెలిపారు. విజయవాడలోని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ర.భ.శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డితో పలు సమస్యలపై చర్చించామన్నారు.

గ్రామాల్లో సమావేశాలు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదోని మండలంలోని రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26 నుంచి 31వ తేదీ వరకు తహసీల్దారు కార్యాలయంలో ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు శేషఫణి తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. 26న విరుపాపురం, దిబ్బనకల్, గొనబావి, హువ్వనూరు, బసరకోడు, సలకలకొండ, ఆదోని, 27న నాగనాథనహళ్లి, చాగి, నారాయణపురం ఢణాపురం, కల్లుబావి, పర్వాతపురం, ఇస్వీ, నాగలాపురం, కపటి, 29న అరేకల్, చిన్నహరివాణం, చిన్నగోనేహాళ్, బైచిగేరి, ఎస్. కొండాపురం, నెట్టేకల్, సాంబగల్, మండిగిరి, 30న దొడ్డనగేరి, మాంత్రికి, దయ్యాల గుడ్డం, కడితోట, జి. హసళ్లి, హనువాళు, గణేకల్, కుప్పగల్, బసాపురం, వి.కొండాపురం, బల్లెకల్, 31న మదిరె, పెద్దహరివాణం, పెద్దతుంబళం, సంతేకుడ్లూరు, యడవల్లి, బలదురు గ్రామాల రైతులు దరఖాస్తులు సమర్పించాలన్నారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: మండలంలో 26న హాలహర్వి, మాచనూరు, అర్దగేరి, మేదేహాల్, 27న కామినహాల్, ఎంకేపల్లి. చింతకుంట, శిరగాపురం, 28న బేవినహాల్, టి.సాకిబండ, శ్రీధరహాల్, కొక్కరచేడు, 29న బాపురం, నిట్రవట్టి, జె.హొసళ్లి, గూళ్యం, 30న సిద్ధాపురం, అమృతాపురం, బల్లూరు, పచ్చారపల్లి, 31న బిలేహాల్, విరుపాపుర, బొలగోట కుర్లేహళ్లి గ్రామాల రైతులు అర్జీలు సమర్పించాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: మండలంలో 26న పొట్లపాడు, కుంకనూరు, దేవనకొండ, వెలమకూరు, 27న కప్పట్రాళ్ల, కరివేముల, మాచాపురం, 29న గుండ్లకొండ, నల్లచెలిమల, జిల్లడబుడకల, 30న పి.కోటకొండ, చెల్లెలచెలిమల, 31న తెర్నేకల్, పాలకుర్తిలో సదస్సులు నిర్వహిస్తామని తహసీల్దార్ సుదర్శనం తెలిపారు.

పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీ కేఈ శ్యామ్‌కుమార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు

1. పత్తికొండ నియోజకవర్గంలో ౬౮ చెరువులు నింపడానికి మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కేఈ క్రిష్ణమూర్తి గారు ఆరంభిస్తే ఆతర్వాత వచ్చిన ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే ఎమ్మెల్యే అయిన మొదటి రోజు నుండి ఆ ప్రాజెక్ట్ మీద శ్రద్ద వహించి అధికారుల మీద, మంత్రుల మీద ఒత్తిడి చేసి మా రైతులకు నీరు ఇవ్వండి మా రైతులు బంగారు పంటలు పండిస్తారు అని ఒప్పించి మరికొన్ని నిధులు తెప్పించి ఆ ప్రాజెక్ట్‌ను గాడికి తీసుకొచ్చి గత ప్రభుత్వంలో చేసిన తప్పును సరిదిద్దుతూ ప్రస్తుతానికి చెరువులకు పైపులైను ద్వారా నీరు వచ్చే విధంగా తండ్రి తలచిన భగీరథ ప్రయత్నాన్ని నెరవేర్చిన శ్రీ కేఈ శ్యామ్‌కుమార్ గారికి ధన్యవాదములు తెలుపుతూ వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ కేఈ శ్యామ్‌కుమార్ గారితో శ్రీధర్‌రెడ్డి

2. పత్తికొండ పట్టణానికి త్రాగునీరు కోసం మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కేఈ క్రిష్ణమూర్తి గారు పందికోన రిజర్వాయర్ నుండి కొత్తపల్లి దగ్గర ఫిల్టర్‌బెడ్ ఏర్పాటు చేసి ఫిల్టర్ వాటర్‌ను పత్తికొండ ప్రజలకు దాహార్తి తీర్చినారు. అది సరిపోలేదని మరోక ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి దాని పనులు సక్రమంగా అయ్యేటట్లు చూసి దానిని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీ కేఈ శ్యామ్‌కుమార్ గారు ప్రారంభించినారు. ఇంకా మీదట రోజు వారీగా పత్తికొండ పట్టణ ప్రజలకు మంచినీళ్ళు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేసినారు. త్వరలో పత్తికొండ ప్రజలకు రోజువారీగా ఫిల్టర్ నీళ్ళు కొళాయిల ద్వారా వస్తాయి. శాశ్వత అభివృద్ధే ఆలోచనగా ఉన్నత విద్యావంతుడైనా ఎమ్మెల్యే శ్రీ కేఈ శ్యామ్‌కుమార్ ఆలోచనసరళితో ముందుకు పత్తికొండ నియోజకవర్గాన్ని తీసుకుపోతున్నారు. ఇటువంటి శాశ్వతమైన అభివృద్ధి పనులు మరెన్నో చేస్తూ.. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ.....

తేరుబజార్‌లో సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ కేఈ శ్యామ్‌కుమార్ గారు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు కె.సాంబశివారెడ్డి

తేరుబజార్‌లో సీసీ రోడ్డు వేసిన చిత్రం

కె.శ్రీధర్‌రెడ్డి టీడీపీ నాయకులు
కె.హరిత సర్పంచ్, పుచ్చకాయలమాడ గ్రామం, పత్తికొండ మం॥.

కొత్త ఫిల్టర్ బెడ్

3. పత్తికొండ తేరుబజారులో ఇరుకుగా ఉన్న రోడ్డును ఎంతోమంది పాలకులు పట్టించుకోకపోయిన ఎమ్మెల్యే గారు తన దూరదృష్టితో స్వయంగా పరిశీలించి ఎమ్మెల్యే అయిన వెంటనే రోడ్డు విస్తరణ చేసి సీసీ రోడ్డు వేయించి తేరుబజారుని ఆధునీకరించి అందంగా తీర్చిదిద్ది ప్రజల కష్టాలు తీర్చినారు వారికి పత్తికొండ పట్టణ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదములు.

-ADVERTISEMENT

పాత ఫిల్టర్ బెడ్

కొత్త ఫిల్టర్ బెడ్

(c) eenadu

బ్యాటర్ల జోరు.. పరుగుల హోరు

ఉత్కంఠగా సాగుతున్న ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

★ వంశీకృష్ణ (42 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సలతో 101 పరుగులు)

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' క్రికెట్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. మూడోరోజు గురువారం పలు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఫోర్లు, సిక్సలు హోరెత్తించారు. కర్నూలు మెడికల్ కళాశాల జట్టు ఆటగాళ్ల విజృంభణతో రన్‌రేట్ ఓవర్‌కు 15కు చేరడం గమనార్హం. ఈ జట్టు ఆటగాడు 42 బంతుల్లోనే సెంచరీ చేయడం విశేషం. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు పరుగుల వరద పారించాయి. లక్ష్య ఛేదనకు దిగిన జట్లు తడబడ్డాయి. తక్కువ పరుగులకే కుప్పకూలాయి.

MEDICOVER HOSPITALS KURNOOL

కేఎంసీ మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ముఖ్యఅతిథి, కీర్తి సోలార్ పవర్ ఏజెన్సీస్ ఎండీ ఎస్.జనార్దన్‌రెడ్డి

ఎస్వీఆర్ డిప్లొమా కళాశాల దూకుడు

పుల్లారెడ్డి కళాశాల మైదానంలో.. ఉదయం మొదటి మ్యాచ్ ఎస్వీఆర్ డిప్లొమా కళాశాల (నంద్యాల), శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల (బనగానపల్లి) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఎస్వీఆర్ కళాశాల జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది. నందకిషోర్ 13 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో 29 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీ సాయి సిద్ధార్థ్ కళాశాల జట్టు ఐదు వికెట్లు కోల్పోయి 85 పరుగులే చేయగలిగింది. ఈ జట్టులో మహమ్మద్ 15 బంతుల్లో 4 ఫోర్లతో 26 పరుగులు చేశాడు. నంద్యాల ఎస్వీఆర్ డిప్లొమా కళాశాల జట్టు 12 పరుగుల తేడాతో గెలుపొందింది.

నేటి మ్యాచ్‌లు

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో..

- **ఉదయం 8 గంటలకు :** ఉస్మానియా డిగ్రీ కళాశాల (కర్నూలు) Vs కర్నూలు వైద్య కళాశాల
- **ఉదయం 10 గంటలకు :** ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ (కర్నూలు) Vs ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జూనియర్ కళాశాల బేతంచెర్ల
- **మధ్యాహ్నం 12 గంటలకు :** సాయిశ్రీ డిగ్రీ కళాశాల (డోన్) / శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల (కర్నూలు)

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో..

- **ఉదయం 8 గంటలకు :** డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం (కర్నూలు) Vs ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల (కర్నూలు)
- **ఉదయం 10 గంటలకు :** మహానంది వ్యవసాయ కళాశాల Vs శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (నంద్యాల)
- **మధ్యాహ్నం 12 గంటలకు :** సిల్వర్ జూబ్లీ కళాశాల (కర్నూలు) Vs సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల (కర్నూలు)

EENADU SPORTS LEAGUE 2025

సాయిసుధ కళాశాల సత్తా

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో.. ఉదయం మొదటి మ్యాచ్ కృష్ణవేణి ఐటీఐ కళాశాల (కర్నూలు), సాయిసుధ జూనియర్ కళాశాల (డోన్) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సాయిసుధ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. భావదీప్ 15 బంతుల్లో 1 ఫోర్‌తో 20 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కృష్ణవేణి ఐటీఐ కళాశాల జట్టు 3 వికెట్లు కోల్పోయి 42 పరుగులే చేసింది. సాయిసుధ జట్టు 41 పరుగుల తేడాతో గెలిచింది.

సాయిసుధ జూనియర్ కళాశాల జట్టు సంబరం

విజేతగా నిలిచిన బృందావన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ జట్టు

బృందావన్ కాలేజ్ జట్టు బాదుడు

మరో మ్యాచ్ బృందావన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కర్నూలు), కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల (ఆళ్లగడ్డ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బృందావన్ కళాశాల జట్టు 6 వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసింది. ఫయాజ్ 25 బంతుల్లో 2 ఫోర్లతో 29 పరుగులు చేశాడు. ప్రత్యర్థి జట్టు బౌలర్ అలీ 24 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల జట్టు 8 వికెట్లు కోల్పోయి 63 పరుగులు చేసింది. బృందావన్ కళాశాల జట్టు 19 పరుగుల తేడాతో విజయం సాధించింది.

కర్నూలు మెడికల్ కళాశాల తడాఖా

కర్నూలు మెడికల్ కళాశాల జట్టు విజయానందం

రెండో మ్యాచ్.. కర్నూలు మెడికల్ కళాశాల, శాంతిరామ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (నంద్యాల) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన కర్నూలు వైద్య కళాశాల జట్టు బ్యాటర్లు చెలరేగిపోయారు. ఓవర్‌కు 15 నెట్ రన్‌రేట్ తగ్గకుండా ఆడారు. ఈ జట్టు రెండు వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. వంశీకృష్ణ 42 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సలతో సెంచరీ పూర్తి చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన శాంతిరామ్ ఫార్మసీ కళాశాల జట్టు 36 పరుగులకే ఆలౌటైంది. కేఎంసీ జట్టు బౌలర్లు దినేష్, గోకుల్ చెరో మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. కర్నూలు వైద్య కళాశాల జట్టు 114 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

మహిళ అనుమానాస్పద మృతి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు బైపాస్ రహదారి సమీపంలోని పొలాల్లో ఓ గుర్తుతెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. మూడో పట్టణ సీఐ రామలింగమయ్య తెలిపిన వివరాల మేరకు.. పట్టణ శివారులోని ఓ గోదాంలో పనిచేసే మహిళ గురువారం రాత్రి సమీపంలోని పొలాల్లో బహిర్భూమికి వెళ్లిన సమయంలో గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించారన్నారు. పోలీసులకు సమాచారం అందించడంతో మూడో పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలి వయసు సుమారు 30 నుంచి 35 ఏళ్ల వయస్సు ఉంటుందని, మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి శవ పరీక్ష నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

ప్రకృతి అభిమానులు



పత్తికొండ ప్రధాన రహదారిలో ఓ ఇంటి ఆవరణ తొలగించకుండా ఉంచిన భారీ వేప వృక్షం



తేరుబజారు వీధిలో ఇంటి నిర్మాణం లోనూ తొలగించని మరో చెట్టు

ప్రకృతి సంపదపై పత్తికొండ వాసులు ఎనలేని ప్రేమాభిమానాలు 'పెంచుకున్నారు'. ఇళ్ల నిర్మాణాల్లో అడ్డుగా ఉన్నా.. వాటిని తొలగించేందుకు మనసు రాక వాటిని రక్షించుకుంటున్నారు. చెట్లకు అనుగుణంగా ఇంటి ఆకృతి మార్చుకొని నిర్మించుకున్నారే తప్ప.. కనీసం చెట్ల కొమ్మలు సైతం కొట్టలేదని ఈ ప్రాంత వాసులు చెపుతున్నారు. పత్తికొండలోని ప్రధాన రహదారిలో ప్రతి ఇంటి ఆవరణలో ఇలాంటి భారీ వృక్షాలు నేటికీ ఉండటమే ఇందుకు నిదర్శనం. – న్యూస్‌టుడే, పత్తికొండ

అంకిత భావంతో పనిచేస్తా



తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసిన కృష్ణమ్మ, తదితరులు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా అభివృద్ధి, తెదేపా బలోపేతానికి అంకిత భావంతో పనిచేస్తామని కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును మంగళగిరిలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అధిష్ఠానం దిశానిర్దేశాల మేరకు పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో జీవించాలి

ప్రవచనాలు చెబుతున్న పీఠాధిపతి సిద్ధలింగ దేవరు

నారాయణపురం (ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజలు సత్ప్రవర్తనతో జీవనం సాగించాలని ఆదోని కల్లు మఠం పీఠాధిపతి సిద్ధలింగ దేవరు, కర్ణాటకలోని ధార్వాడ్ స్వామిజీ సర్వభూషణ స్వామి అన్నారు. నారాయణపురం గ్రామంలో గురువారం సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించారు.

క్రీడాకారిణులకు అభినందన

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని భీమా ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా చదువుతున్న ముగ్గురు క్రీడాకారిణులు టేబుల్ టెన్నిస్ పోటీలో ప్రతిభ చాటినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపల్ మురళీకృష్ణ తెలిపారు. నంద్యాలలో ఈ నెల 23వ తేదీన జరిగిన జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో కళాశాల విద్యార్థినులు బి.శిరీష, డి.దీప్తి, శిరీష ప్రతిభ చాటి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. క్రీడాకారిణులను, వ్యాయామ ఉపాధ్యాయుడు వి.రాజును అభినందించారు.

బహుమతి అందుకుంటున్న క్రీడాకారిణి

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

JOBS
ఇనోవిజన్ సంస్థ నందు పని చేయుటకు ఆఫీస్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, సర్వర్స్ కావలెను. ✆ 63090 10779, 80088 69176, 99896 85272.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వైకుంఠ ద్వార దర్శనం 30న

హనుమాన్‌నగర్(ఆదోని పాతపట్టణం), న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని ఇస్వీ బైపాస్ రహదారిలో నల్లకొండ గుహలో కొలువైన రుక్మిణిపాండురంగస్వామి ఆలయంలో ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని.. వైకుంఠ ద్వార దర్శనం ఉంటుందని ఆలయ పెద్దలు అశ్వర్థనారాయణ గురువారం తెలిపారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల రథోత్సవం, పల్లకి సేవ ఉంటుందన్నారు. భక్తులు పాల్గొన్ని దర్శించకోవాలని కోరారు.

(c) eenadu

చాంపియన్స్


వైభవ్

అందరి దృష్టీ అతడిపైనే. ఎక్కడ చూసినా అతడి గురించి చర్చే! బ్యాటు పట్టాడంటే బాదుడే బాదుడు. క్రీజులో అడుగుపెట్టాడంటే విరుచుకుపడుతున్నాడు. అలవోకగా సిక్స్‌లు, ఫోర్లు దంచేస్తున్నాడు. సునాయాసంగా సెంచరీలు కొడుతున్నాడు. వయసు 14 ఏళ్లే అయినా.. పరిచయం అక్కర్లేని పేరుగా మారిపోయాడు. అతడే దేశవాళీలో ప్రకంపనలు సృష్టిస్తోన్న బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ. వయసు తక్కువే అయినా.. ఆట చూస్తుంటే అతణ్ని సీనియర్ జట్టుకు ఎంపిక చేయాల్సిన సమయం ఆసన్నమైందా అన్న ప్రశ్న తలెత్తుతోంది!

టైమొచ్చిందా..?

ఈనాడు క్రీడావిభాగం

అది ఈ ఏడాది ఏప్రిల్ నెల. క్రికెట్ అభిమానులంతా ఐపీఎల్ మ్యాచ్‌లను ఆస్వాదిస్తున్నారు. హఠాత్తుగా ఓ రోజు వైభవ్ పేరు మార్మోగిపోయింది. మ్యాచ్‌లను చూడాలనే ఉత్సాహం చూపే వయసులో ఏకంగా ఆడే అవకాశమే దక్కించుకున్నాడు ఆ బాలుడు. రెండు మ్యాచ్‌ల ముందు మాత్రమే అరంగేట్రం చేసిన ఆ చిన్నోడు రాజస్థాన్ రాయల్స్ ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా అందిపుచ్చుకున్నాడు. తన మూడో మ్యాచ్‌లో అనుభవజ్ఞుడిలా విరుచుకుపడ్డాడు. ప్రత్యర్థి గుజరాత్ టైటాన్స్‌కు షాకిస్తూ.. క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరుస్తూ సంచలన రీతిలో 35 బంతుల్లోనే మూడంకెల స్కోరును అందుకున్నాడు. ఐపీఎల్‌లో వేగంగా శతకం సాధించిన భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. ప్రత్యర్థి జట్టులో సిరాజ్, ఇషాంత్, ప్రసిద్ధ్, సుందర్, రషీద్ ఖాన్ వంటి బౌలర్లు ఉండడం గమనార్హం. వైభవ్ అంతటితో ఆగిపోతే ఇప్పుడీ కథ ఉండేదే కాదు. తన విధ్వంసక శతకం కేవలం గాలివాటం కాదని నిరూపిస్తూ.. వయసు చిన్నదే అయినా అత్యున్నత స్థాయిలో క్రికెట్ ఆడే టెక్నిక్, దృక్పథం తనలో ఉన్నాయని చాటుకుంటూ అదిరే ప్రదర్శను కొనసాగించాడు వైభవ్. బ్యాటింగ్ ఇంత తేలికా అనిపిస్తుంది అతడి నిర్భీతి ఆటను చూస్తుంటే. ఈ ఏడాది నవంబరులో ఆసియాకప్ రైజింగ్‌స్టార్స్ టోర్నమెంట్లో భారత్-ఎ తరఫున వైభవ్ చెలరేగిపోయాడు. 4 మ్యాచ్‌ల్లో 59.75 సగటుతో 239 పరుగులు చేశాడు. స్ట్రైక్‌రేట్ 243.87 అంటే అతడి విధ్వంసం ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు. ఓ మ్యాచ్‌లో యూఏఈపై 42 బంతుల్లోనే 144 కొట్టాడు. అదే జోరులో ఆసియాకప్-19 వన్డే టోర్నీలోనూ వైభవ్ విరుచుకుపడ్డాడు 5 మ్యాచ్‌ల్లో 52.20 సగటు, 182.52 స్ట్రైక్‌రేట్‌తో 261 పరుగులు చేశాడు. టోర్నీలో అతడు 18 ఫోర్లు, 20 సిక్స్‌లు బాదడం విశేషం. యూఏఈపై అయితే ఆకాశమే హద్దుగా విరుచుకుపడ్డాడు. ప్రత్యర్థి బౌలింగ్‌ను తుత్తునియలు చేసిన అతడు.. 95 బంతుల్లో 14 సిక్స్‌లు, 9 ఫోర్లతో 171 పరుగులు సాధించాడు. యూత్ వన్డేల్లో భారత్ తరఫున రెండో వేగవంతమైన సెంచరీని నమోదు చేశాడు. అత్యధిక స్కోరు సాధించిన అంబటి రాయుడు రికార్డు (177)కు కేవలం ఆరు పరుగుల దూరంలో నిలిచిపోయాడు. ముస్తాక్ అలీ టీ20 టోర్నీలోనూ తనదైన ముద్ర వేసిన వైభవ్.. ఇప్పుడు విజయ్ హజారే వన్డే టోర్నీలో పరుగుల వరద పారిస్తున్నాడు. ఈ టోర్నీతో చిన్నోడి విధ్వంసం పరాకాష్ఠకు చేరింది. బిహార్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ సంచలనం.. అరుణాచల్‌ప్రదేశ్‌పై నిర్దాక్షిణ్యంగా రెచ్చిపోయాడు. కళ్లు చెదిరే స్ట్రోక్ ప్లేతో 84 బంతుల్లోనే 190 పరుగులు కొట్టాడు. ఈ క్రమంలో 16 ఫోర్లు, 15 సిక్స్‌లతో అలరించాడు. లిస్ట్-ఎ క్రికెట్లో సెంచరీ బాదిన అత్యంత పిన్నవయస్కుడిగా (14 ఏళ్ల 272 రోజులు)గా వైభవ్ రికార్డు సృష్టించాడు. కేవలం 36 బంతుల్లోనే అతడు మూడంకెల స్కోరును అందుకోవడం గమనార్హం. సీనియర్ క్రికెట్లో వన్డే ఫార్మాట్లో అతడికి ఇదే తొలి సెంచరీ. ముందు ముందు అతడి నుంచి మరిన్ని సునామీ ఇన్నింగ్స్‌లను చూస్తామనడంలో సందేహం లేదు.

సీనియర్ జట్టులోకి తీసుకోవాలా?

పరుగుల వరద పారిస్తున్న వైభవ్ సూర్యవంశీ ఏదో ఒక రోజు టీమ్‌ఇండియాలో చోటు సంపాదించడం ఖాయం. అయితే సూపర్ ఫామ్‌లో ఉన్న అతణ్ని సీనియర్ జట్టులోకి తీసుకోవాల్సిన సమయం ఇప్పటికే వచ్చేసిందా అన్నది ఇప్పుడు ఉదయిస్తున్న ప్రశ్న! ప్రతిభావంతుడే అయినా.. వయసు మరీ చిన్నదని, ఫస్ట్‌క్లాస్ క్రికెట్లో అతడు అనుభవం సంపాదించాల్సివుందని చాలా మంది నిపుణుల అభిప్రాయపడుతున్నారు. వైభవ్ అంతర్జాతీయ క్రికెట్లో ఆడడానికి వయసు అడ్డంకి కాదనే వాళ్లూ ఉన్నారు. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందుల్కర్ 16 ఏళ్ల వయసులోనే అరంగేట్రం చేశాడు. బహుశా.. వైభవ్ కూడా ఆ వయసు వచ్చేటప్పటికి పిలుపు అందుకునే అవకాశముంది. జనవరి-ఫిబ్రవరిలో జింబాబ్వే, నమీబియాలో జరిగే అండర్-19 ప్రపంచకప్‌నకు వైభవ్ ఎంపిక కావడం ఖాయం. ఆ తర్వాత ఐపీఎల్‌లోనూ నిలకడ కొనసాగిస్తే.. సెలక్షన్ కమిటీ అతడిపై సీరియస్‌గా దృష్టిపెట్టే అవకాశముంది.

రాత్రి 7 నుంచి
స్మృతి మంధాన

సిరీస్ పట్టేయాలని..

- జోరుమీదున్న భారత్
- శ్రీలంకతో మూడో టీ20 నేడు

తిరువనంతపురం: బ్యాటింగ్‌లో ఎదురులేదు.. బౌలింగ్‌లో తిరుగులేదు.. వరుసగా రెండు టీ20ల్లో మనమ్మాయిలదే హవా. శ్రీలంకతో అయిదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంకా మూడు మ్యాచ్‌లున్నాయి. కానీ మూడో టీ20లోనే సిరీస్‌ను పట్టేయాలన్న పట్టుదలతో ఉంది టీమ్‌ఇండియా. విశాఖలో తొలి రెండు మ్యాచ్‌ల్లో ఘన విజయం సాధించిన హర్మన్‌సేన.. శుక్రవారం తిరువనంతపురంలో మూడో టీ20లో లంకను ఢీకొననుంది. సూపర్ ఫామ్‌లో ఉన్న భారత జట్టును ఎదుర్కోవడం లంకకు సవాలే. క్రమశిక్షణతో బౌలింగ్ చేస్తున్న స్పిన్నర్లు శ్రీచరణి, వైష్ణవిశర్మ పేసర్ క్రాంతి గౌడ్.. లంక బ్యాటర్లను క్రీజులో నిలబడనీయడం లేదు. తొలి మ్యాచ్‌లో 121కే పరిమితమైన లంక.. రెండో మ్యాచ్‌లో 128 పరుగులే చేసింది. మూడో మ్యాచ్‌లోనూ బౌలర్లు అత్యుత్తమ ప్రదర్శన చేస్తే జట్టుకు తిరుగులేనట్లే. బ్యాటర్లలో స్మృతి మంధాన నుంచి జట్టు పెద్ద ఇన్నింగ్స్ ఆశిస్తోంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆమె తక్కువ స్కోరు(25, 14)కే వెనుదిరిగింది. జెమీమా, షెఫాలి వర్మ అర్ధసెంచరీలతో జోరుమీదున్నారు. టాప్ ఆర్డరే విజయాలను అందించడంతో మిగతా బ్యాటర్లకు ఆడే అవకాశమే రాలేదు. మరోవైపు సిరీస్‌లో అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలని శ్రీలంక కోరుకుంటోంది

క్వార్టర్స్‌లో తన్వీ

దీపిక, స్రవంతి

ఈనాడు, అమరావతి: జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో జూనియర్ స్టార్ తన్వీ శర్మ క్వార్టర్స్‌ఫైనల్లో అడుగుపెట్టింది. ప్రిక్వార్టర్స్‌లో ఆమె 21-11, 10-21, 21-10తో దేవిక సిహాగ్‌పై విజయం సాధించింది. టాప్ సీడ్ ఉన్నతి హుడా, రెండో సీడ్ అనుపమ ఉపాధ్యాయ కూడా తుది ఎనిమిదిలో చోటు దక్కించుకున్నారు. ఉన్నతి 19-21, 21-14, 21-12తో మేఘన రెడ్డిని ఓడించగా.. అనుపమ 21-13, 21-15తో అన్వి రాఠోడ్‌పై గెలిచింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సూర్యచరిష్మ కూడా ముందంజ వేసింది. ఆమె 21-8, 21-10తో జమ్ముకశ్మీర్ షట్లర్ కృషిక మహాజన్‌పై విజయం సాధించింది. మహిళల డబుల్స్‌లో దీపిక- స్రవంతి (ఆంధ్రప్రదేశ్) జంట 21-12, 21-8తో జెస్సికా-యానియా (అరుణాచల్‌ప్రదేశ్) ద్వయంపై నెగ్గింది.

బీడబ్ల్యూఎఫ్ అథ్లెట్ల కమిషన్ ఛైర్‌పర్సన్‌గా సింధు

సింధు

దిల్లీ: రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు బీడబ్ల్యూఎఫ్ అథ్లెట్ల కమిషన్ ఛైర్‌పర్సన్ (2026-29)గా ఎన్నికైంది. ఆమె బీడబ్ల్యూఎఫ్ కౌన్సిల్ సభ్యురాలిగా కూడా ఉంటుంది. "ఎంతో బాధ్యతతో కొత్త బాధ్యతలు తీసుకుంటున్నా. అథ్లెట్ల కమిషన్ ఛైర్‌పర్సన్‌గా అథ్లెట్ల తరపున నిలబడతా. అథ్లెట్లు, పాలకులకు మధ్య వారధిలా ఉంటా" అని సింధు చెప్పింది. సింధు 2020 నుంచి బీడబ్ల్యూఎఫ్ ఇంటిగ్రిటీ రాయబారిగా ఉంటోంది.

వారి కళ్లలో పతకాల వెలుగు

ఈనాడు డిజిటల్ - హైదరాబాద్

ఆ అమ్మాయిలకు పుట్టుకతో చూపు లేదు. ఎక్కడికి వెళ్లాలన్నా ఎవరో ఒకరు తోడు రావాలి. ఏం చేయాలన్నా ఎవరో ఒకరు సహాయం చేయాలి. ప్రతి క్షణం.. మరొకరిపై ఆధారపడే జీవితం. అయినా వారి తల్లిదండ్రులు పిల్లల్ని భారంగా భావించలేదు. తామే వారికి కళ్లుగా మారారు. వాళ్లలో గుండె ధైర్యం నింపారు. ఈనాడు సీఎస్ఆర్ కార్యక్రమం 'లక్ష్య' కూడా తోడవడంతో ఆ అమ్మాయిలకు కొండంత అండ దొరికినట్లయింది. అంతే.. ఆకాశమే హద్దుగా రాణించిన వారిద్దరు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు కొల్లగొట్టారు. దుబాయ్‌లో జరిగిన యూత్ ఆసియా పారా క్రీడల్లో జి.శ్రుతి (1500 మీటర్ల పరుగు), బొర్రా అక్షయ అనురాధ (షాట్‌పుట్) కాంస్య పతకాలతో సత్తాచాటారు.

శ్రుతి ఆశయం

శ్రుతి

కర్నూలు జిల్లాకు చెందిన శ్రుతి తల్లిదండ్రులు వరలక్ష్మి, జయరాములు కూలీ పనులు చేస్తుంటారు. హైదరాబాద్‌లోని నేత్ర కళాశాలలో శ్రుతి ఇంటర్ చదువుతోంది. 2024లో డిస్కస్ త్రో ఆడటం ప్రారంభించింది. మొదట్లో చాలా ఇబ్బందులు పడింది. 'ఆడపిల్లకు ఎందుకు ఇవన్నీ.. ఇంట్లోనే ఉంచండి.. తనకి ఏం కనిపిస్తుంది' అంటూ ఊళ్లో ఇరుగు పొరుగు వాళ్లు అనేవాళ్లు. అమ్మానాన్న మాత్రం అందరి పిల్లల్లా తమ కుమార్తె ఆగిపోకూడదని భావించారు. కుమార్తె పట్టుదలకు మద్దతుగా నిలిచారు. శ్రుతికి ధైర్యాన్ని అందించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయని శ్రుతి.. 2024లో అనంతపురంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో డిస్కస్ త్రోలో బంగారు పతకం సాధించింది. అనంతరం రంగారెడ్డి జిల్లాలో జాతీయ టోర్నీలో రజతం గెలుచుకుంది. ఈ ఏడాది మంగళగిరిలో రాష్ట్రస్థాయి టోర్నీలో డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, 100 మీటర్ల పరుగులో మూడు బంగారు పతకాలను సొంతం చేసుకుంది. 'లక్ష్య' అండగా నిలవడంతో అక్కడ్నుంచి వెనుదిరిగి చూడలేదు. అప్పటి వరకు ఎన్నో ఆర్థిక ఇబ్బందులతో సతమతమైన శ్రుతి ఆత్మవిశ్వాసం రెట్టింపయింది. విశాఖపట్నం, మధ్యప్రదేశ్‌లలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో షాట్‌పుట్, డిస్కస్ త్రో విభాగాల్లో రజతాలు.. 1500 మీటర్ల పరుగులో బంగారు పతకాలను సాధించింది. ఇటీవల దుబాయ్‌లో యూత్ ఆసియా పారా క్రీడల్లో 1500 మీ పరుగులో కాంస్యంతో మెరిసింది. మొదటిసారి పతకాన్ని ఇంటికి తీసుకెళ్లి అమ్మానాన్నలకు చూపించినప్పుడు వాళ్ల ఆనందానికి అవధుల్లేవు. మరిన్ని అంతర్జాతీయ పతకాలు గెలుచుకుని.. ఉద్యోగం సంపాదించి అమ్మానాన్నలను బాగా చూసుకోవాలన్నది శ్రుతి ఆశయం.

అక్షయ లక్ష్యం

అక్షయ

అక్షయ తండ్రి రమేష్ సెక్యూరిటీ గార్డుగా.. తల్లి దేవి ఓ షాపులో పని చేస్తుంటారు. ఆమె నేత్ర కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. 2019లో షాట్‌పుట్, జావెలిన్ త్రోతో పాటు పరుగులో శిక్షణ ప్రారంభించింది. 2020 కాకినాడలో రాష్ట్రస్థాయి పోటీల్లో షాట్‌పుట్‌లో బంగారు పతకం గెలుచుకుంది. 2022 నవంబరులో వైజాగ్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడు స్వర్ణాలు సాధించింది. అదే ఏడాది గుజరాత్‌లో జాతీయ స్థాయి టోర్నీలో షాట్‌పుట్‌లో స్వర్ణం.. 100 మీటర్ల పరుగులో కాంస్య పతకాలు నెగ్గింది. బెంగళూరులో షాట్‌పుట్‌లో బంగారు, జావెలిన్ త్రోలో కాంస్యాలు సాధించింది. 2024 నవంబర్‌లో అనంతరపురంలో జాతీయ స్థాయి టోర్నీలో షాట్‌పుట్, డిస్కస్ త్రోలో వరుసగా స్వర్ణం, రజతం గెలుచుకుంది. అనంతరం బెంగళూరులో జాతీయ స్థాయి టోర్నీలో షాట్‌పుట్‌లో స్వర్ణం, 100 మీ పరుగులో కాంస్యం సొంతం చేసుకుంది. 'లక్ష్య' సహకారంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీల్లో అక్షయకు ఎదురులేకుండా పోయింది. ఇటీవలి యూత్ ఆసియా పారా క్రీడల్లో షాట్‌పుట్‌లో ఆమె కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. 2028 పారాలింపిక్స్‌లో దేశానికి బంగారు పతకాన్ని అందించాలన్నది అక్షయ లక్ష్యం.

ఏసు వాక్యం.. ఆదర్శ మార్గం

- ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మద్దికెర: రోమన్ క్యాథలిక్ చర్చిలో ఏసు జనన దృశ్యాలతో బొమ్మల కొలువు

వెల్దుర్తి: ప్రార్థనలు చేస్తున్న మహిళలు

పత్తికొండ గ్రామీణం: బేతస్త ప్రార్థన మందిరంలో బోధనలు వినిపిస్తున్న రెవరెండ్ సరోజమ్మ, తదితరులు

చర్చిలను అందంగా అలంకరించారు.. ఏసును స్తుతిస్తూ గేయాలు ఆలపించారు.. భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని గురువారం క్రైస్తవులు వేడుకలు నిర్వహించారు. ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లోని చర్చిల్లో అర్ధరాత్రి నుంచే ప్రార్థనలు చేశారు. – న్యూస్‌టుడే, బృందం

ఆదోని గ్రామీణం: సాంబగల్‌లో బాలఏసు ప్రతిమలతో పల్లకి ఊరేగింపు

ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న యేరూసలేం ప్రార్థనా మందిరం నిర్వాహకులు

చిప్పగిరి: రామదుర్గం చర్చి ఆధ్వర్యంలో ఊరేగింపు

హాలహర్వి: చింతకుంట చర్చిలో ప్రార్థనలు

దేవనకొండ: తెర్నేకల్‌లో కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న నిర్వాహకులు

వాజ్‌పేయీ సేవలు చిరస్మరణీయం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: దేశంలో రాజకీయ పరిస్థితుల్లో కీలక మార్పులు తెచ్చిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయీ అని భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు దేశాయి చంద్రన్న అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం వాజ్‌పేయీ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజుగౌడ్, విజయ్‌కృష్ణ, నాగార్జున, మాబాషా, ఉషారాజ్, అంజయ్‌కుమార్, రమాకాంత్, చెన్నబసప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆదోని పాతపట్టణం: నివాళి అర్పిస్తున్న భాజపా నాయకులు

హొళగుంద: వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుందలో నిర్వహించిన వాజ్‌పేయీ జయంతి వేడుకల్లో భాజపా రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ చిదానంద, హొళగుంద సింగిల్ విండో డైరెక్టర్ ప్రసాద్, కాశీ విశ్వనాథ్ గౌడ, ఉలిగన్న, బిశ్వాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండలో భాజపా సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు కరణం చంద్రన్న, జయరాముడు, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

గుంత పూడ్చారు.. ఇబ్బందులు తొలగించారు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని బావాజీపేటలో తాగునీటి పైపులైను కోసం తవ్విన గుంతను పురపాలక సంఘం సిబ్బంది పూడ్చి, సిమెంటు వేశారు. ఈ నెల 22వ తేదీన 'గుంతలు పూడ్చడం ఇలాగేనా?' అనే శీర్షికన కథనం ప్రచురించింది. ఇందుకు స్పందించిన ఆదోని పురపాలక కమిషనరు కృష్ణ, డీఈ రామ్మూర్తి సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఆదోని జిల్లా సాధించే వరకు పోరాటం

రిలే దీక్షల్లో కూర్చున్న భాజపా మహిళలు

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం భాజపా ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆ పార్టీ నాయకురాలు, 37వ వార్డు కౌన్సిలర్ లలితామధుసూదన్‌శర్మ, మార్కెట్ యార్డు డైరెక్టర్ రత్నాబాయి తెలిపారు. స్థానిక కోట్ల కూడలిలో గురువారం జిల్లా సాధన సమితి నేతృత్వంలో చేపట్టిన రిలే దీక్షల్లో భాజపా మహిళా విభాగం ఆధ్వర్యంలో కూర్చున్నారు. కార్యక్రమంలో 32వ వార్డు కౌన్సిలరు పద్మ, వినితాగుప్తా, సుశీలమ్మ, భాగ్యలక్ష్మి, ఉషారాణి, కామేశ్వరి, అంజలి, సుశీల, శ్యామల, తిమ్మక్క, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీతో ఐకాసా నాయకుల భేటీ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం గురువారం రాత్రి ఆదోని పట్టణంలో ఎమ్మెల్సీ బి.టి.నాయుడు స్వగృహంలో ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు భేటీ అయ్యారు. ఆదోని జిల్లాగా ప్రకటించే విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, అశోకానందరెడ్డి, కుంకునూరు వీరేశ్, లలితమ్మ, నూర్‌అహ్మద్ తదితరులు ఎమ్మెల్సీని కోరారు. ఈ నెల 29వ తేదీన విజయవాడలో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఆదోని జిల్లా అంశాన్ని తీసుకెళ్లాలని, మంత్రులను కలిసి విన్నవించేలా చూడాలని ఐకాస నాయకులు కోరారు. ఇందుకు ఎమ్మెల్సీ బి.టి.నాయుడు సానుకూలంగా స్పందించారు. సోమవారం సాయంత్రం ఆదోని పట్టణంలో ఐకాస ఆధ్వర్యంలో ఆదోని జిల్లా సాధనకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తామని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే : ఆదోనిని జిల్లాగా ప్రకటిస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వాల్మీకి సంఘం నాయకులు వాల్మీకి అర్జున్, వరుణ్, వెంకటేశ్వర్లు, తిక్కస్వామి అన్నారు. ఆలూరులోని ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలో గురువారం వారు కూర్చున్నారు. వారు మాట్లాడుతూ ఆదోనిని జిల్లాగా చేస్తే పరిపాలనకు సౌలభ్యంగా ఉంటుందని, ప్రభుత్వం అందించే పథకాలు అందరికీ అందుతాయని, వెనుకబడిన పశ్చిమప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కురుకుంద శ్రీరాములు, రమేశ్, ఎల్లప్ప, వీరేశ్, మధు, గురుప్రసాద్, మల్లేశ్, నరసన్న, సురేశ్, భాస్కర్ జేఏసీ నాయకులు భూపేశ్, కత్తిరామాంజినేయులు, ఎల్లప్ప, రామాంజి, చాపలగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూరులో దీక్షలో కూర్చున్న వాల్మీకి సంఘాల నాయకులు

కదలొచ్చిన.. పల్లె ప్రజలు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దహరివాణం మండలంలో తమ గ్రామాలను విలీనం చేయొద్దని డిమాండు చేస్తూ చేపట్టిన దీక్షలు గురువారం నాలుగో రోజుకు చేరాయి. ఆదోని పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దీక్షాశిబిరానికి నారాయణపురం గ్రామానికి చెందిన వందలాది మంది మహిళలు, నాయకులు తరలివచ్చి మద్దతు పలికారు. దీక్షలో మహిళలు గర్జమ్మ, నాగలక్ష్మి, బంధమ్మ, ఈశ్వరమ్మ, అంజినమ్మ, వివిధ గ్రామాల నాయకులు మల్లికార్జున, కారెప్ప, పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్, పంపారెడ్డి, గిరెప్ప, భాస్కర్, నాగప్ప, గురునాథరెడ్డి, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో రిలే దీక్షల్లో మహిళలు

- ఆదోనిలో ఎమ్మెల్సీ బీటీ నాయుడును వివిధ గ్రామాల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, రామస్వామి, సత్యనారాయణ, ప్రసాద్, వెంకటేశ్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైకాపా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.

పేదల అభ్యున్నతే ఎర్రజెండా లక్ష్యం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పేదల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటేనని ఆ పార్టీ రాష్ట్రనేత పి.రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. సీపీఐ శత వసంతాల సంబరం సందర్భంగా పత్తికొండ, మండలంలోని వివిధ గ్రామాల్లో పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కారుమంచి, రామాంజనేయులు, పెద్ద ఈరన్న, తిమ్మయ్య, కారన్న, రాజాసాహెబ్, సురేంద్రకుమార్, నెట్టేకంఠయ్య ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్రహారం, (మద్దికెర), న్యూస్‌టుడే: సీపీఐ వందేళ్ల పండగను ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుకొన్నారు. అగ్రహారంలో గురువారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, ఆ పార్టీ మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు కారన్న, రాజాసాహెబ్ తదితరులు జెండాను ఆవిష్కరించారు.

పత్తికొండలో జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ రాష్ట్ర నేత రామచంద్రయ్య

'జూదం ఆడిస్తున్నానని ఎస్సై కొట్టారు'

గాయాన్ని చూపిస్తున్న బాధితుడు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తాను జూదం ఆడిస్తున్నాని అర్ధరాత్రి హొళగుంద ఎస్సై, పోలీసులు తీసుకెళ్లి విచక్షణా రహితంగా కొట్టారని బాధితుడు మల్లికార్జున ఆవేదన చేశారు. గురువారం ఆలూరులో విలేకరులతో మాట్లాడారు. గత ఆదివారం పోలీసులు దాడులు చేశారని, ఆ సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో బంధువులను పరామర్శించేందుకు వచ్చానని, అదే రోజు రాత్రి వచ్చి పట్టుకెళ్లారని తెలిపారు. రెండు రోజుల పాటు ఉదయం నుంచి రాత్రి వరకు స్టేషన్‌లో కూర్చోబెట్టేవారన్నారు. తనకు జూదం ఆడటం కూడా రాదని చెప్పినా ఎస్సై, పోలీసులు తనను కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. 13 మందిని పిలిపించి ఒక్కొక్కరితో రూ.8 వేలు వసూలు చేసి, తర్వాత అందరినీ బయటకు పంపారని చెప్పారు. ఈ విషయమై హొళగుంద ఎస్సై దిలీప్‌కుమార్ మాట్లాడుతూ.. 13 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.96 వేలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశాం.. తాము ఎవరినీ కొట్టలేదని, జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించామన్నారు.

(c) eenadu

ఎమ్మెల్యే బీవీని సన్మానిస్తున్న చంద్రశేఖర్ తదితరులు

పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: తెదేపా బలోపేతానికి కృషి చేద్దామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి నూతనంగా ఎంపికైన జిల్లా ఉపాధ్యక్షులు, నాయకులకు సూచించారు. ఎమ్మెల్యే నివాసంలో గురువారం ఎమ్మెల్యే బీవీని వారు సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కొత్తగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, తెదేపా నాయకులు రామకృష్ణనాయుడు, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు: స్వయం ఉపాధిలో రాణించేందుకు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల యువకులకు రాయితీ కింద వాహనాలు పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే బీవీ పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన వాహనాన్ని లబ్ధిదారుడికి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐటీడీపీ పాలసీ కింద ఎస్సీ, ఎస్టీలకు 45 శాతం రాయితీతో ఉపాధి పథకాలను అమలు చేస్తోందన్నారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తెదేపా పాలనలో బీసీలకు ప్రాధాన్యం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: తెదేపా పాలనలో బీసీలకు ప్రాధాన్యత ఉంటుందని మండల తెదేపా నాయకులు తిరుపతయ్య, రమణ, రామాంజినేయులు, తిమ్మారెడ్డి, బేతాలబడేసాబ్, చంద్రశేఖర్, నజీర్‌సాహెబ్, మహల్ రహ్మతుల్లా అన్నారు. జిల్లా కార్యవర్గంలో పదవులు దక్కిన సర్పంచి హైమావతి, సీనియర్ తెదేపా నాయకుడు కృష్ణమనాయుడుతో పాటు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన చంద్రశేఖర్‌ను తెదేపా మండల కమిటీ సభ్యులు సన్మానించారు. వారు మాట్లాడుతూ.. జిల్లా తెదేపా నూతన కార్యవర్గంలో గోనెగండ్లకు ఎమ్మెల్యే బీవీ ప్రాముఖ్యత కల్పించడంతోనే పదవులు దక్కాయన్నారు.

నేతలను సత్కరిస్తున్న తెదేపా మండల కమిటీ సభ్యులు

చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా మాజీ ప్రధాని జయంతి

ఎమ్మిగనూరు గ్రామీణం: పట్టణంలో గురువారం వేర్వేరుగా మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతిని నిర్వహించారు. వీవర్స్ కాలనీలో భాజపా కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి హాజరయ్యారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎస్‌బీహెచ్ కాలనీలోని భాజపా కార్యాలయంలో ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వాజ్‌పేయీ జయంతిని నిర్వహించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

గూడూరు గ్రామీణం: గూడూరు నగరపంచాయతీలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతిని భాజపా నాయకులు కడియాల గజేంద్ర గోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

నేటి నుంచి వినతుల స్వీకరణ

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: భూసమస్యల పరిష్కారానికి శుక్రవారం నుంచి గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేష్ నాయక్ తెలిపారు. 26న గూడూరు, గుడిపాడు, 27న పెంచికలపాడు, కె.నాగలాపురం, బూడిదపాడు, 28న చనుగొండ్ల, ఆర్.ఖానాపురం, 29న పొన్నకల్లు, జూలకల్లు, 30న మునగాల, మల్లాపురం గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

తరగని చెత్త గుట్టలు

★ ఖాళీ చేస్తే.. పార్కు అభివృద్ధి సాధ్యం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అక్టోబరు నాటికి కంపోస్టు యార్డులన్నీ ఖాళీ మైదానాలుగా మార్చి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సంకల్పించింది. కానీ ఆ సంకల్పం కాస్తా నీరు గారిపోతుంది. చెత్త శుద్ధి చేసేందుకు చేపట్టిన పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. చెత్త గుట్టలుగా నిల్వ ఉండడంతో గుత్తేదారులు చేపట్టిన పనుల వరకు చేసి వదిలేస్తున్నారు.

ఆగిపోయిన పనులు

రోజు చెత్త సేకరణ: 56 మెట్రిక్ టన్నులు
కంపోస్టుయార్డు విస్తీర్ణం: దాదాపు 6 ఎకరాలు
నిల్వ ఉన్న చెత్త : 60 వేల మెట్రిక్ టన్నులు

కొలిక్కిరాని పనులు

ఎమ్మిగనూరు పురపాలక సంఘంలో సోగనూరు రహదారిలోని కంపోస్టుయార్డులో దాదాపు 40 ఏళ్లుగా చెత్త నిల్వల ఉన్నాయి. ప్రభుత్వం పురపాలక సంఘంలో యంత్రాలు తెప్పించి చెత్త శుద్ధికి పనులు చేపట్టింది. టన్నుకు రూ.840 చెల్లించింది. పట్టణంలో దాదాపు 40వేల మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేసింది. మిగిలిన 60వేల మెట్రిక్ టన్నుల చెత్త యార్డులో నిల్వ ఉంది. శుద్ధి చేసిన మట్టిని పొలాలకు ఎరువు, మండే స్వభావం ఉన్న చెత్తను పరిశ్రమలకు, శుద్ధికాని దానిని పూడ్చేలా ప్రణాళికలు చేసింది. కానీ ఆ పనులు కొలిక్కిరాలేదు. దాదాపు రెండు నెలలు అయినా పూర్తి కాలేదు. పనుల సగంలో వదిలేశారు. టెండర్లు పాడిన వరకు పనులు పూర్తి చేసినట్లు గుత్తేదారులు తెలిపారు.

ప్రజలకు తప్పని అవస్థలు

పట్టణంలో నిత్యం 56 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతోంది. చెత్త నిల్వకు స్థలాలు లేక రహదారుల పొడవునా పడేస్తున్నారు. పట్టణంలోని శివన్ననగర్ కాలనీ సమీపంలో, మంత్రాలయం, ఆదోని, కర్నూలు, గూడూరు రహదారుల సమీపంలో చెత్త నిల్వలు కుప్పలుగా పారబోస్తున్నారు. ఆ ప్రాంతాల్లో దాదాపు 20 మెట్రిక్ టన్నులు చెత్తను వేస్తున్నారు. అక్కడ నిల్వ ఉన్న చెత్తతో వాహనదారులకు దుర్వాసన వస్తోందని వాపోతున్నారు. రహదారుల పక్కన నిల్వ ఉన్న చెత్త, కంపోస్ట్ యార్డులోని చెత్తను శుద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

శుద్ధి చేసేందుకు ఒత్తిడి చేస్తున్నాం

- గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

చెత్త నిల్వలు శుద్ధి చేసేందుకు కాంట్రాక్టర్ గడువు తీరింది. దాదాపు 40వేల మెట్రిక్ టన్నులు శుద్ధి చేశారు. మిగిలిన టన్నులను శుద్ధి చేసేందుకు ఒత్తిడి చేస్తున్నాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: సాయినగర్‌లో మట్టి రోడ్లతో ఇబ్బందులు పడుతున్నాం. సమస్య పరిష్కరించండి. - శివారెడ్డి, కాలనీవాసి

✔: ముందుగా డ్రైనేజీలు నిర్మించి, రహదారిని వేస్తాం. - గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

?: 17వ వార్డులో వీధి దీపం వెలగడం లేదు. రాత్రి చీకటిగా ఉంటోంది. - మహబూబ్‌బాషా, కాలనీవాసి

✔: కొత్త వీధి దీపం వేయిస్తాం. -నీరజ, డీఈ

?: మహబూబ్‌నగర్ కాలనీలో మురుగు కాల్వలు అధ్వానంగా ఉన్నాయి. -రంగన్న, కాలనీవాసి

✔: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. - శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: కోడుమూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో కుళాయి పైపులైన్ లీకై నీరు నిలుస్తోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. - అయ్యన్న, స్థానికుడు

✔: సమస్య పరిష్కరిస్తాం. -మంజుల, ఈఓఆర్‌డీ

నందవరం, న్యూస్‌టుడే: ?: మండలంలోని మాచాపురం ఎస్సీ కాలనీలో మురుగు రహదారిపై ప్రవహిస్తోంది. - జనార్దన్, కాలనీవాసి. ✔: సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తాం. - ఈవోఆర్డీ సందీప్, నందవరం మండలం

పెద్దకడుబూరు, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని తారాపురం గ్రామంలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. - అంజనయ్య, తారాపురం. ✔: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీలో నిధులను అనుసరించి పారిశుద్ధ్య పనులు చేపడతాం. - ప్రభావతీదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: గంజహళ్లి రోడ్డు గుంతలమయంగా ఉంది. మరమ్మతులు చేయాలి. - రంగన్న, వాహనదారుడు. ✔: రహదారికి మరమ్మతులు చేయిస్తాం. - గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

?:అబ్బాస్ కాలనీలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. - సోమేష్, కాలనీవాసి

✔: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. - శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?:సంజీవ్‌నగర్ కాలనీలో శివారున వీధి దీపం వెలగడం లేదు. - రంగన్న, కాలనీవాసి ✔: కొత్త వీధి దీపం అమర్చుతాం. - నీరజా, డీఈ

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగి మండలం జుమ్మాలదిన్నె గ్రామంలో మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. దోమల బెడద అధికంగా ఉంది. - నాగరాజు, జుమ్మాలదిన్నె

✔:మురుగు కాలువల్లో వ్యర్థాలను సిబ్బందితో తొలగిస్తాం. - మహబూబ్‌బాషా, ఎంపీడీవో, కోసిగి

అధికారుల నిర్లక్ష్యం.. నిర్వహణ శూన్యం

నందవరంలో ప్రధాన రహదారి పక్కన చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో దోమలకు నిలయంగా మారింది. రహదారి పక్కన చెత్తను తొలగించాలని పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు పరిష్కరించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులపై జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. - న్యూస్‌టుడే, నందవరం

కాల్వలు లేక.. మురుగు కదలక

నందవరం మండలంలోని మాచాపురం గ్రామంలోని చావిడి సమీపంలో మురుగు నీరు రహదారిపై నిలిచింది. దాంతో కాలనీవాసులకు ఇబ్బందిగా మారింది. మాచాపురం-ఇబ్రహీంపురం కొట్టాల రహదారి సమీపంలో మురుగు కాల్వలు లేవు. ఫలితంగా మురుగు రోడ్డుపైనే నిలుస్తోంది. దీంతో దోమల బెడద అధికంగా ఉందని స్థానికులు వాపోయారు. రోడ్డుకు ఇరువైపులా మురుగు కాలువలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, మాచాపురం (నందవరం)

దారికి అడ్డంగా కంకర రాళ్లు

మండలంలోని గవిగట్టు గ్రామం వద్ద వంతెన నిర్మాణం పనుల్లో భాగంగా కంకర వేశారు. పనులు మధ్యలో నిలిచిపోయాయి. దాంతో ఆ కంకర రహదారిపైకి చేరింది. దాంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఆ దారిలో నిత్యం ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయానికి భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. అమావాస్య, సోమ, గురువారాల్లో ఆ దారి భక్తులతో రద్దీ ఉంటుంది. అధికారులు గుత్తేదారు ద్వారా రహదారికి అడ్డుగా ఉన్న కంకరను తొలగించాల్సి ఉంది. - న్యూస్‌టుడే, పెద్దకడబూరు

వీధి దీపాలు లేక.. వెలుగు రాక

ఎమ్మిగనూరులోని జీఎం పెట్రోల్ బంకు వెనుక కాలనీలో విద్యుత్తు స్తంభాలకు దీపాలు లేవు. అక్కడ దాదాపు 70కిపైగానే ఇళ్లు ఉన్నాయి. గత వైకాపా హయాంలో స్థానికులే సొంతంగా విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసుకున్నారు. అందుకు ప్రతి ఇంటికి రూ.15వేల నుంచి రూ.30వేల వరకు వెచ్చించారు. ఆ కాలనీలో దాదాపు 35కిపైగానే స్తంభాలకు దీపాలు లేక అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాల్సి ఉంది. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కంబదహాల్(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కంబదహాల్ గ్రామంలో సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. సాయిబాబా ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. పోలకల్‌లో సద్గురు శింగరయ్య ఆలయంలో సర్వజ్యోతి పీఠాధిపతి రాజరత్నంశెట్టి ఆధ్వర్యంలో నాగదోషనివారణ, అభిషేక పూజలు నిర్వహించారు.

మరింత బాధ్యతగా పనిచేస్తా

కేడీసీసీబీ ఛైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సురేష్

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా లోక్‌సభ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా అమడగుంట్ల గ్రామానికి చెందిన పడిగే సురేష్‌ను తెదేపా ప్రకటించింది. ఈ మేరకు గురువారం కేడీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే దస్తగిరిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. సురేష్ మాట్లాడుతూ.. తనపై ఈ పదవి మరింత బాధ్యత పెంచిందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రమేష్, చంద్ర, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి

గూడూరు గ్రామీణం: హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హిందూ సమ్మేళనం సభ్యులు పిలుపునిచ్చారు. మండలంలోని కె.నాగలాపురంలో గురువారం ఆంజనేయస్వామి ఆలయలంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. హిందూ సమ్మేళనం సభ్యులు కోదండ రామయ్య, లోకేష్, రేణుక హాజరై మాట్లాడారు. పెంచికలపాడు, నాగలాపురం, బూడిదపాడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రేణుక

శాంతిదూత సందేశం.. అందరికీ ఆదర్శం

మంత్రాలయం: తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డికి కేకు తినిపిస్తున్న రెవరెండ్ జాన్ వెస్లీ

ఎమ్మిగనూరు: ఎంబీ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న మహిళలు

లోక రక్షకుడు, ప్రభువైన ఏసుక్రీస్తు జన్మదిన వేడుక క్రిస్మస్ సంబరాలు బుధవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమయ్యాయి. ఎమ్మిగనూరు, కోడుమూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో క్రైస్తవ మందిరాలు కిటకిటలాడాయి. క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అర్ధరాత్రి 12 గంటలకు కేకు కోసి పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పాస్టర్లు ప్రసంగిస్తూ.. ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమన్నారు. శాంతి దూత సందేశం అందరికీ ఆదర్శమని సూచించారు. ప్రేమ, కరుణ పంచడమే క్రిస్మస్ ముఖ్య ఉద్దేశమన్నారు.
- న్యూస్‌టుడే, బృందం

గోనెగడ్ల: అల్వాలలో వేషధారణలో చిన్నారులు

కోడుమూరు: చనుగొండ్ల గ్రామంలో చర్చిలో ప్రసంగిస్తున్న పాస్టర్

ఎమ్మిగనూరు గ్రామీణం: క్రిస్మస్ ప్రార్థనల్లో క్రైస్తవులు

అరవై ఐదేళ్లపైబడి

★ నిన్నటి విద్యార్థులే.. నేటి దాతలు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాల దాదాపు అరవై ఐదేళ్లకు పైబడిన పాఠశాలగా గుర్తింపు చాటుకుంది. తమకు వెలుగు చూపిన పాఠశాలకు వెలుగులు నింపాలన్న కృతజ్ఞత భావంతో పాఠశాల పూర్వ విద్యార్థులు నేడు దాతలుగా మారారు. అక్కడ చదివిన ఎందరో విదేశాల్లో ఉపాధి పొందుతున్నారు. మరికొందరు డాక్టర్లు, పోలీసులు, ఉపాధ్యాయ తదితర ఉద్యోగాల్లో ఉన్నారు. ఇటీవల జరిగిన మెగా డీఎస్సీలో 13 మంది ఉపాధ్యాయులు, 23 మంది పోలీసు ఉద్యోగాలు సాధించారు.

గోనెగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాల

పాఠశాల ప్రగతికి చేయూత..

ప్రస్తుతం పాఠశాలలో 1763 మంది విద్యార్థులకు 61 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల బృందాలు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తూనే ఉన్నారు. అదే పాఠశాలలో చదివి అక్కడే వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న జాకీర్‌సాహెబ్ రూ.6లక్షలతో ప్రహరీ, సమావేశాలకు స్టేజీ, ప్రత్యేక విద్యుత్తు లైను వంటి వాటితో పాఠశాలకు కొత్త రూపు తీసుకొచ్చారు. దాంతో గ్రామస్థులంతా ఆయన్ను అభినందిస్తున్నారు.

పలువురు దాతల సహకారం

విద్యార్థులే కాకుండా ఆ పాఠశాలలో పని చేసిన అప్పటి ఉపాధ్యాయులు నాగప్ప, బసప్ప, రంగయ్య గదుల నిర్మాణాల కోసం ఎంతో కృషి చేశారు. నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త టి.సుబ్బరామిరెడ్డి పాఠశాల అభివృద్ధికి కంపెనీ తరుపున రూ.4016 వేలు నగదు విరాళంగా ఇచ్చారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన వ్యాపారి గట్టు రహ్మంతుల్లా సాహెబ్ ఎకరంన్నర పొలం విరాళంగా ఇచ్చారు. గ్రామ పెద్దలు రూ.1016 నుంచి రూ.200 వరకు 25 మంది విరాళాలు ఇచ్చిన పట్టిక నేటికీ పాఠశాలలో ఉంది.

క్రికెట్ విజేత ఇండియన్ సోల్జర్ జట్టు

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని హాల్వి గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఇండియన్ సోల్జర్ జట్టు ప్రథమ, కర్ణాటకలోని మాన్వికి చెందిన రైనసీసీ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి.. వారికి మొదటి బహుమతి తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ఉలిగయ్య కుమారుడు సతీష్‌నాయుడు రూ.40 వేలు అందజేశారు. రెండో బహుమతి హాల్వి గ్రామ కూటమి నాయకులు రూ.20 వేలు అందజేశారు. కార్యక్రమంలో చిన్న సిద్దయ్య, రామలింగ, ఈడిగ హనుమంతుగౌడు, కురువ నాగేష్, సోము, వీరేష్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుతో నాయకులు

హోరాహోరీగా గిరక బండ్ల పోటీలు

నందవరం, న్యూస్‌టుడే: మండలంలోని మాచపురంలో క్రిస్మస్ సందర్భంగా గురువారం రాష్ట్రస్థాయి ఎద్దుల బండ్ల గిరక పోటీలు నిర్వహించారు. పోటీల్లో 16 జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కాశీంవలి పోటీలను ప్రారంభించారు. కర్నూలు జిల్లా పి.కోటకొండకు చెందిన బలరాం ఎద్దులు రూ.20వేలు, మంత్రాలయం మండలం లచ్చుమారికి చెందిన గౌడ్ ఎద్దులు రూ.15వేలు, హనుమాపురానికి చెందిన గోవింద్ ఎద్దులు రూ.10 వేలు గుడికల్లుకు చెందిన ఆకుల మంగలయ్య ఎద్దులు రూ.8వేలు, గద్వాల జిల్లా గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన అనుమయ్య ఎద్దులు రూ.5వేలు, దేవనకొండ మండలం మాచపురానికి చెందిన సురేంద్ర ఎద్దులకు రూ.3వేలు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్సై తిమ్మారెడ్డి, నాయకులు పిర్‌సాబ్, బడేసాబ్ వలి, కిశోర్, సద్దమ్, ఎంబి చర్చి యూత్ ఆర్గనైజం తదితరులు పాల్గొన్నారు.

బహుమతి అందుకుంటున్న విజేత

ఆశయం ఘనం.. నిర్వహణ అధ్వానం

★ సక్రమంగా అందని తాగునీరు

జారిన కట్ట బండ పరుపు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎస్.నాగలాపురం నీటి పథకం నిర్వహణ అధ్వానంగా మారింది. ఏటా రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. నిర్దేశించిన గ్రామాలకు సక్రమంగా నీరు అందడం లేదు. దాంతో ప్రజలకు తాగునీటి కోసం తిప్పలు తప్పడం లేదు.

నిర్వహణకు రూ.46 లక్షలు

ఎస్.నాగలాపురం నీటి పథకం ద్వారా మండలంలోని ఎస్.నాగలాపురం, గుడేకల్, కందనాతి, కడివెళ్ల, మసీదుపురం, మాసుమాన్‌దొడ్డి, వెంకటగిరి, గ్రామాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. ఆ పథకం నీటి నిల్వ సామర్థ్యం 2.25 లక్షల క్యూబిక్ మీటర్లు. నిర్వహణకు ఏడాదికి రూ.46 లక్షలు వెచ్చిస్తున్నారు. కానీ చాలా చోట్ల తాగునీటి పైపులు పగిలాయి. లీకేజీతో నీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. కొన్ని గ్రామాలకు రెండు, మూడు రోజులకు ఒకసారి నీరు అందుతుంది. ఫలితంగా ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

బండ పరుపు దెబ్బతిని..

ట్యాంకు కట్టకు ఒక వైపు మట్టి జారింది. దాంతో కట్ట బలహీన పడింది. బండ పరుపు మూడు చోట్ల జారీ పోయింది. కట్ట అంచున ముళ్లకంప మొలిచింది. ట్యాంకులో ఫిల్టర్ బెడ్లు గడ్డి పెరిగి అధ్వానంగా మారాయి. ఆ పథకం కింద పలు గ్రామాల్లో జల జీవన్ మిషన్ కింద కుళాయిలు ఏర్పాటు చేశారు. అవి చాలా వరకు విరిగి పని చేయడం లేదని గ్రామస్థులు తెలిపారు. తాగునీరు సవ్యంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

ఆదోని జిల్లా సాధనకు పోరాటాలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంతాలకు తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులతో పాటు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా చేయాలని ప్రజా సంఘాల కన్వీనర్ డా.గణేష్ పేర్కొన్నారు. వైఎస్సార్ సర్కిల్‌లో నిర్వహిస్తున్న దీక్షలు 16వ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో గణేష్ మాట్లాడుతూ.. ఆదోని జిల్లా కేంద్రంగా ప్రకటించాలన్నారు. కూటమి ప్రభుత్వం రాయలసీమలోని పశ్చిమ ప్రాంతానికి ద్రోహం చేసిందని ఆరోపించారు. జిల్లా కేంద్రం చేసే వరకు ఉద్యమాలు ఆపేది లేదన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నీలకంఠ, అనీఫ్, సత్యన్న, బాలరాజు, ప్రసాద్, ఏసేపు, బాబు, ఉదయ్, శ్రీకృష్ణ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

దీక్షలు చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

నాటుసారా స్థావరంపై పోలీసుల దాడులు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గూడూరు గ్రామంలోని నీలిషికారి కాలనీ దగ్గర ఓ పోరంబోకు స్థలంలో నాటుసారా తయారీ స్థావరంపై గురువారం కర్నూలు జిల్లా అబ్కారీ పోలీసులు దాడులు నిర్వహించారు. 8 ప్లాస్టిక్ డ్రమ్ములు, రెండు బిందెల్లోని సుమారు 830 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. నాటుసారా తయారు చేసే వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. నాటుసారా తయారీ, విక్రయాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కర్నూలు అబ్కారీ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఎస్సై తేజ, కోడుమూరు అబ్కారీ ఎస్సైలు ఎం.చంద్రమోహన్, జె.లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న అబ్కారీ పోలీసులు

అనారోగ్యంతో మాజీ ఎంపీపీ మృతి

ఎం.దేవరాజ్ (పాతచిత్రం)

పోలకల్ (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని పోలకల్ గ్రామంలో గురువారం మాజీ మండలాధ్యక్షుడు ఎం.దేవరాజ్ (76) అనారోగ్యంతో మృతిచెందారు. కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి, కేడీసీసీబీ ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే ఎ.మణిగాంధీ, సి.బెళగల్ సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, తెదేపా, వైకాపా నాయకులు తదితరులు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతునికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. ప్రసుత్తం మృతుని భార్య పోలకల్ సర్పంచిగా సేవలు అందిస్తున్నారు. కాగా దేవరాజ్ 2004లో కాంగ్రెస్ పార్టీ తరపున మండలాధ్యక్షుడిగా, అంతకముందు పోలకల్ గ్రామ సర్పంచిగా పనిచేశారు.

విష ద్రావణం తాగి మహిళ ఆత్మహత్య

కోసిగి, న్యూస్‌టుడే: జీవితంపై విరక్తి చెంది ఓ మహిళ విష ద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన కోసిగి మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై రమేష్‌రెడ్డి వివరాల మేరకు. .కోసిగి గ్రామానికి చెందిన నర్సమ్మ(48) స్థానికంగా వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ డబ్బాలు సేకరిస్తూ జీవనం సాగించేవారు. అయితే ఆమెను కొన్నేళ్ల నుంచి ఆమెను మధుమేహం, మోకాళ్ల నొప్పులు వేధిస్తున్నాయి. దీనికి తోడు మద్యం సేవించే అలవాటూ ఉండటంతో ఆరోగ్యం మరింత క్షీణించింది. గురువారం ఇంట్లో ఆమె విష ద్రావణం తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆదోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక మృతి చెందారు. మృతురాలి పెద్ద కుమారుడు గుండేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు • పాణ్యం

భక్తిశ్రద్ధలతో తిరుప్పావడ సేవ

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : కర్నూలు నగరం పాతబస్తీలోని దండిగేరి కాలనీలో ఉన్న సీతారాముల ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గురువారం తిరుప్పావడ సేవ జరిగింది. పలు రకాల పిండివంటలు, నైవేద్యాలు, పండ్లు, పుష్పాలతో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా నైవేద్యం సమర్పించి, మంగళహారతి ఇచ్చారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి అన్నప్రసాదం అందచేశారు.

పిండిపదార్థాలు, పండ్లు, పూలతో స్వామివారికి అలంకరణ

నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో నగరంలోని నిరాశ్రయులకు కృష్ణానగర్ సీనియర్ సిటిజన్ల సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. రైల్వేస్టేషన్, సర్వజన ఆసుపత్రి, వినాయక ఆలయం, కేసీ కాల్వ గట్టుపై ఉంటున్న నిరాశ్రయులకు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు విశ్వేశ్వరయ్య, కార్యదర్శి శివకుమార్, గౌస్‌బాషా, రాము తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: చల్లావారివీధి, కృష్ణానగర్‌లలో మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. శుభ్రం చేయాలి. - **వరుణ్**

?: స్వామిరెడ్డినగర్‌లో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ చేయించాలి. - **స్థానికులు**

✔: కాలువలు శుభ్రం చేయిస్తాం. దోమల నివారణకు ఫాగింగ్ చేస్తాం. - **నగరపాలక అధికారులు**

పోటీల్లో పాల్గొన్న ఆదిత్య విద్యానిలయం విద్యార్థులు

ప్రతిభ చాటారు.. బహుమతులు గెలిచారు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా కల్లూరులోని ఆదిత్య విద్యా నిలయంలో గురువారం క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో బి.వరుణ్ సందేశ్ (ఎనిమిదో తరగతి), కె.మేఘన, సి.విష్ణుప్రియ (పదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ బి.వాసుదేవయ్య, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకున్న విజేతలు

అభివృద్ధిలో శివారు.. సమస్యలతో పోరు

◆ దశాబ్దాలైనా సమకూరని సీసీరోడ్లు, మురుగు కాలువలు ◆ అవస్థలు పడుతున్న ప్రజలు

కల్లూరు పట్టణం వీకర్‌సెక్షన్ కాలనీ సమీపంలో అభివృద్ధికి నోచుకోని మట్టిరోడ్డు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగర శివారు కాలనీల్లో అభివృద్ధి కలగా మారింది. దశాబ్దాలుగా అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో.. సమస్యలు తిష్టవేశాయి. మౌలిక వసతులు కరవయ్యాయి. కనీసం ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు సరైన రహదారులు లేవు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో జనావాసాలు, ఖాళీ స్థలాల్లో మురుగు నిల్వ చేరి తీవ్ర అపరిశుభ్రత వేధిస్తోంది. చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి పారిశుద్ధ్యం కలగా మారింది. వీధిదీపాలు సైతం సరిగ్గా వెలగక కాలనీలు అంధకారంలో మగ్గుతున్నాయి. పన్నులు కడుతున్నా అవస్థలు తప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు.

2 లక్షల మంది సతమతం

నగర శివారులోని నందికొట్కూరు, బి.తాండ్రపాడు, గుత్తి రోడ్డు, సంతోష్‌నగర్, పెద్దపాడు, సుంకేసుల రోడ్డు, జొహరాపురం రస్తాలో 200కు పైగా శివారు కాలనీలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో 2 లక్షల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. కల్లూరు, కోడుమూరు వార్డుల పరిధిలో రోజు రోజుకు కాలనీలు విస్తరిస్తున్నాయి. జనాభా పెరుగుతోంది. జనాభాకు సరిపడా సదుపాయాలు మాత్రం కల్పించడం లేదు. శివారు ప్రాంతాల్లో మట్టిరోడ్లే దిక్కుగా మారాయి. మురుగునీటి కాలువలు లేవు. దీంతో ఖాళీ స్థలాల్లో మురుగునీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి.

29వ వార్డు అరుణానగర్ సమీపంలో కాలువ దుస్థితి

విలీన గ్రామాల వేదన

కల్లూరులోని పందిపాడు, పెద్దపాడు, లక్ష్మీపురం, దూపాడు గ్రామాలు నగరపాలకలోకి విలీనమయ్యాయి. కోడుమూరు పరిధిలోని మామిదాలపాడు, మునగాలపాడు, స్టాంటన్‌పురం, మాసమసీదు ప్రాంతం విలీనమై ఏళ్లు కావస్తున్నా వసతులు మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నాయి. గ్రామ పంచాయతీ కాలంలోని రోడ్లు, కాలువలు, పాత పైపులైన్లే నేటికీ ఉండటంతో జనాలకు అవస్థలు తప్పడం లేదు.

తాగునీటికీ ఇక్కట్లే..

పలు కాలనీల్లో తాగునీటి సరఫరా అంతంతమాత్రంగానే ఉంది. రెండు మూడు రోజులకు ఒకసారే తాగునీరు ఇస్తున్నారు. దీంతో అవసరాలకు నీళ్లు సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలక ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నా అవీ సరిపోవడం లేదు. పైపులైన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

నేడు న్యాయవాదుల విధుల బహిష్కరణ

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : జిల్లాలోని న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించాలని నిర్ణయించారు. ఈనెల 24వ తేదీన పత్తికొండ కోర్టులో గంజాయి కేసులో లొంగిపోయేందుకు వెళ్తున్న నిందితున్ని పోలీసులు బలవంతంగా లాక్కెళ్లడాన్ని అడ్డుకునేందుకు యత్నించిన న్యాయవాది రవికుమార్ పట్ల చిప్పగిరి, పత్తికొండ ఎస్సైలు అనుచితంగా ప్రవర్తించారని న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు హరినాథ్‌చౌదరి, బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆరోపించారు. న్యాయవాది పట్ల ఎస్సైల అనుచిత ప్రవర్తనను నిరసిస్తూ ఈనెల 26వ తేదీన జిల్లాలోని న్యాయవాదులంతా కోర్టు విధులకు దూరంగా ఉండాలని కమిటీ తీర్మానించినట్లు వెల్లడించారు.

పార్కు స్థలాలు విక్రయిస్తున్నారంటూ నిరసన

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : నగర శివారులోని నందికొట్కూరు రోడ్డులో ఉన్న తమ వెంచరులో పార్కుల కోసం కేటాయించిన స్థలాల్లో యజమాని ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారని ఏఎస్ఆర్‌ఫై రెసిడెన్సీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, అధ్యక్షులు రాధికారెడ్డి, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకుడు ఇ.పుల్లారెడ్డి ఆరోపించారు. కాలనీ ప్రజలతో కలిసి గురువారం వారు నిరసన తెలిపారు. నగరపాలక అధికారులు, పాలకులు స్పందించి పార్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.

హోసన్నా మందిరంలో ప్రసంగిస్తున్న పాస్టర్ ఫ్రెడ్డీపాల్.. ప్రార్థనకు హాజరైన క్రైస్తవులు

మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న నంద్యాల డయాసిస్ బిషప్ సంతోష్ ప్రసన్నరావు

కోల్స్ చర్చిలో భక్తి గీతాలను ఆలపిస్తూ..

క్రీస్తు బోధనలు.. శాంతికి బాటలు

◆ భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

సి.క్యాంపులోని ప్రార్థన మందిరంలో ప్రసంగిస్తున్న పాస్టర్ ఆర్‌పీ సజీవన్.. పాల్గొన్న భక్తులు

ఏసు క్రీస్తు మానవాళికి ప్రేమ, శాంతి, కరుణ విలువలను బోధించారని పాస్టర్లు తెలిపారు. కర్నూలు నగరం, కర్నూలు రూరల్, కల్లూరు, ఓర్వకల్లు మండలాల వ్యాప్తంగా గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో గురువులు బైబిల్ సందేశం వినిపించారు. నగరంలోని కోల్స్ చర్చి, సీఎస్ఐ చర్చి, రాక్‌వుడ్ చర్చి, హోరేబు, హోసన్నా ప్రార్థన మందిరం, సి.క్యాంపులోని ప్రార్థన మందిరం, బిషప్ చర్చి, షమ్మా చర్చి, స్టాంటాన్ చర్చి తదితర కాలనీలు, ఓర్వకల్లు మండలంలోని క్రీస్తు మందిరాలలో క్రిస్మస్ ప్రార్థనలను చేశారు. పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే, కల్లూరు గ్రామీణ, ఓర్వకల్లు

హోరేబు టెంపుల్‌లో క్రీస్తు సందేశాన్ని బోధిస్తున్న సమ్సోనన్న

ఓర్వకల్లు : హుసేనాపురం చర్చిలో ప్రార్థనలు

చదువంటే ఇష్టం.. కళాశాలకెళ్లాలంటే కష్టం

● కేవీఆర్ కళాశాల విద్యార్థినులకు రవాణా సమస్య ● విద్యార్థి బస్సు ఏర్పాటు చేయాలని వినతి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఉన్నత విద్యను అభ్యసించాలన్న సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు కర్నూలు కేవీఆర్ కళాశాలలో చేరారు. నగరంలోని సంక్షేమ వసతిగృహాల్లో ఉంటూ నిత్యం కళాశాలకు వెళ్లి చదువుకుంటున్నారు. పట్టుదలతో చదువుకుంటూ విద్యలో ప్రతిభ చూపుతున్న వీరు.. రోజూ కళాశాలకు వెళ్లొచ్చేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. వీరికి రవాణా వసతి లేకపోవడంతో ఆటోల్లో రాకపోకలు సాగిస్తున్నారు. వందలాది మంది విద్యార్థినులకు కొన్ని ఆటోలు మాత్రమే ఉండటంతో కళాశాల వదిలాక అందరూ వసతిగృహాలకు చేరుకునే సరికి రాత్రవుతోందని అమ్మాయిలు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ సమస్య పరిష్కరించాలని విన్నవిస్తున్నారు.

చీకటి పడ్డాక ఆటోలో ప్రమాదకరంగా వెళ్తున్న విద్యార్థినులు

అమలుకు నోచుకోని హామీలు

నగరంలోని కేవీఆర్ మహిళా జూనియర్ కళాశాలలో మొదటి, రెండో ఏడాదిలో సుమారు 1,200 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. వీరిలో సుమారు 400 మంది విద్యార్థినులు ఇతర ప్రాంతాలకు చెందినవారు. వీరంతా బి.క్యాంపు, కృష్ణానగర్‌లోని ప్రభుత్వ వసతిగృహాల్లో ఉంటున్నారు. అక్కడి నుంచి కళాశాలకు చేరుకునేందుకు.. సాయంత్రం తిరిగివెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

◆ తమ కళాశాలకు విద్యార్థి బస్సు ఏర్పాటు చేయాలని ఎంపీలు, ఆర్టీసీ అధికారులకు విద్యార్థినులు పలుమార్లు వినతులు ఇచ్చారు. ప్రజాప్రతినిధులు కళాశాలను సందర్శించినప్పుడల్లా రవాణా కష్టాలు తీరుస్తామని హామీలు ఇస్తున్నారు. ఇంతవరకు పట్టించుకున్న దాఖలాల్లేవు.

నెలకు రూ.2 లక్షల భారం

విద్యార్థినులు బి.క్యాంపు, కృష్ణానగర్‌లోని వసతిగృహాల నుంచి కళాశాలకు చేరుకునేందుకు.. తిరిగి సాయంత్రం హాస్టళ్లకు వెళ్లేందుకు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. రవాణా ఖర్చు కింద ఒక్కో విద్యార్థిని రూ.500 చెల్లిస్తోంది. ఇలా నెలకు రూ.2 లక్షలుపైగా ఖర్చు చేస్తున్నారు. పాఠశాలలకు దూరంగా ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం రవాణా భత్యం కింద నెలకు రూ.600 చెల్లిస్తోంది. ఇంటర్మీడియట్ విద్యార్థినులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని వీరు విన్నవిస్తున్నారు.

ప్రమాదకరంగా ప్రయాణం

400 మంది విద్యార్థినులు పది ఆటోల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఒక్కో ఆటో నాలుగు ట్రిప్పులు తిరగాల్సి వస్తోంది. సుమారు 3 కి.మీ ప్రయాణించాల్సి ఉండటంతో రానుపోను అరగంటకు పైగా పడుతుంది. అందరూ గమ్యం చేరుకునేందుకు 2-3 గంటల సమయం పడుతోందని విద్యార్థినులు చెబుతున్నారు. కళాశాల వదిలాక చివరిగా వెళ్లే అమ్మాయిలు హాస్టల్‌కు చేరుకునే సరికి రాత్రవుతోందని వాపోతున్నారు. ఒక్కో ఆటోలో పదిమందికి పైగా ఇరుకిరుగ్గా కూర్చుని ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు.

వాజ్‌పేయీ జీవితం యువతకు ఆదర్శం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్ బిహారి వాజ్‌పేయీ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ పిలుపునిచ్చారు. వాజ్‌పేయీ జయంతి సందర్భంగా నగరంలోని గౌరీ గోపాల్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి భాజపా నాయకులతో కలిసి టీజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వాజ్‌పేయీ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీజీ వెంకటేష్

కర్నూలు వి.క్యాంపు, న్యూస్‌టుడే: దేశ అభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు వాజ్‌పేయీ అని భాజపా నాయకుడు, మాజీ కార్పొరేటర్ రంగస్వామి కొనియాడారు. మాజీ ప్రధాని జయంతి సందర్భంగా గురువారం సర్వజన వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పీటీ సాయిప్రదీప్, జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ని వెంకటేశ్వర్లు, భాజపా నాయకులు సందడి సుధాకర్, ఉమామహేశ్వరప్ప, కేశవ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : కల్లూరులోని భాజపా కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతి వేడుకలు నిర్వహించారు. భాజపా నాయకుడు నాగరాజు యాదవ్, విశ్రాంత ప్రిన్సిపల్ కొట్టె చెన్నయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రామ్మోహన్‌రెడ్డి, దిలీప్‌శర్మ, మోహన్, రూరల్ అధ్యక్షుడు మధుకుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కురువలు రాజకీయంగా ఎదగాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కురువలు ఆర్థికంగా. రాజకీయంగా ఎదగాలని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో గెలుపొందాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అభిలషించారు. స్థానిక పెద్దపాడులోని బీర లింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం కురువ సంఘం 2026 నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు, కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు పత్తికొండ శ్రీనివాసులు, ఎంకే రంగస్వామి, ఉమ్మడి జిల్లా గౌరవ, మేకల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు కె.శ్రీనివాసులు, కల్లూరు సహకార సంఘం అధ్యక్షుడు పర్ల దేవుళకంటి శేఖర్, సంఘం గౌరవాధ్యక్షుడు కె.కిష్టన్న, దిశ కమిటీ సభ్యులు కె.దేవశంకర్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలీలమ్మ తదితరులు క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం కొత్తగా ఉపాధ్యాయులు, కానిస్టేబుళ్లుగా ఉద్యోగాలు సాధించిన జిల్లాకు చెందిన కురువ కులస్థులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాబోయే మూడేళ్లలో [illegible] సిటీ హాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రేమట సర్పంచి వెంకన్న, పర్ల ఎంపీటీసీ సభ్యుడు మేకల శేషన్న, కురువ సంఘం జిల్లా గౌరవ [illegible], పెద్దపాడు ధనుంజయ, కె.టి.ఉరుకుందు, బి.వెంకటేశ్వర్లు, బి.సి.తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు, కురువ సంఘం నేతలు

ప్రజానగర్ వాసిపై దాడి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు మండలం ప్రజానగర్‌కు చెందిన జలీల్‌పై దాడి జరిగింది. ఇద్దరు వ్యక్తులు ఇతనిపై దాడి చేసి గాయపరచడంతో బాధితుడు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు విచారిస్తున్నారు.

IN THE COURT OF HONORABLE DISTRICT AND SESSIONS JUDGE: WANAPARTHY
I.A.NO.250/2024 IN O.S.NO.23/2022
Between,
Savaramma died by Lrs Somu bhupal and others - **Plaintiffs**
Vs
Ramulamma died by Lrs somakka kakke and others - **Defendants**
Notice to Respondent No 4
To,
Respondent 4. Akula Laksmi W/o Late Pedda Basanna S/o Late Somanna H.No.73/136, Krishna Nagar, Kurnool Town and Kurnool District.
Where as the above named petitioner/ plaintiff filed the above petition I.A. 250/2024 in O.S. 23/2022 for partition the above petition is for your appearance. Hence you are required to answer before this court on 30-12-2025 at 10.30 a.m in person or through your advocate and answer the said petition, otherwise the matter will be decided exparty.
(By Court Order)
Bethapalli Suryanarayana,
Advocate, High Court of A.P,
Amaravathi. Cell: 81799 26336

అయ్యప్పస్వామికి మెట్లపూజ

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : స్థానిక సప్తగిరినగర్‌లో ఉన్న మణికంఠ అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం రాత్రి మెట్ల పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని 18 మెట్లను పుష్పాలు, దీపాలతో అలంకరించి పూజలు చేశారు. ఇస్కాన్ ఆలయ నిర్వాహకుడు రఘునందన్ ప్రభుజీ ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. కర్నూలుకు చెందిన రమేశ్, మధుసూదన్‌రెడ్డి, మోహన్, పరశురాం మిత్ర బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగన్న, కోశాధికారి తుంగా రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్లపూజ నిర్వహిస్తున్న మాలధారులు

అనుమతి నిరాకరించడం అప్రజాస్వామికం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా సమావేశం నిర్వహించుకునేందుకు అనుమతి నిరాకరించడం అప్రజాస్వామికమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు పేర్కొన్నారు. స్థానిక సీఆర్ భవన్‌లో జన విజ్ఞాన వేదిక కన్వీనర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో సీపీఐ, సీపీఎం, వివిధ ప్రజా సంఘాలు, రైతు కూలీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ. . బొల్లవరం గ్రామంలో ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా శాంతియుతంగా ర్యాలీ, సమావేశం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇది ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థల చేతుల్లో కీలుబొమ్మలుగా మారాయని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, విప్లవ రచయితల సంఘ నాయకులు పాణి, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకుడు అల్లాబకాష్, రాయలసీమ విద్యావంతుల వేదిక కోకన్వీనర్ రత్నం ఏసేపు, నాయకులు సుంకన్న, రామాంజనేయులు రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు

అలరించిన బండలాగుడు పోటీలు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని ఓర్వకల్లులో గురువారం నిర్వహించిన బండలాగుడు పోటీలు అలరించాయి. ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ సభ్యుడు రంగనాథగౌడ్ పోటీలను ప్రారంభించారు. ఉమ్మడి

పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 25 జతల వృషభాలు పోటీలో తలపడ్డాయి. ఎస్.కొత్తూరుకు చెందిన బీఎస్ఎస్ రెడ్డి ఎద్దులు ప్రథమ, తృతీయ బహుమతులు గెలుపొందాయి. వెంకటగిరికి చెందిన వృషభాలు ద్వితీయ, కర్ణాటకకు చెందిన చిన్నయ్య ఎడ్లు నాలుగో బహుమతి సాధించాయి. వాటి యజమానులకు దాతలు నగదు బహుమతులు అందజేశారు. నిర్వాహకులు వందనాలు, దానమయ్య, రాజు, పృథ్వీరాజు, శేఖర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడి అరెస్టు దారుణం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : అనకాపల్లి జిల్లా రాజయ్యపేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పరిశ్రమ వల్ల తలెత్తుతున్న కాలుష్యం సమస్యపై జరుగుతున్న ఆందోళనలో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అప్పలరాజును అరెస్టు చేసి పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకి పంపించడం దారుణమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి ఖండించారు.

స్పందించారు.. సమస్యలు పరిష్కరించారు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'ఈనాడు' ప్రచురిస్తున్న కథనాలు, చిత్రవార్తలకు అధికారులు స్పందిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. దీంతో నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బళ్లారి రోడ్డులోని రేడియోస్టేషన్ సమీపంలో ప్రధాన రహదారిపై పెద్దగుంత ఏర్పడింది. దీనివల్ల వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఈనెల 19న 'గోతులు తీస్తారు.. గండాల్లో తోస్తారు' శీర్షికన చిత్రం ప్రచురితమైంది. సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డుపై గుంతను తారుతో పూడ్చారు.

◗ మునగాలపాడులో మంచినీళ్ల ట్యాంకు పాచిపట్టి తీవ్ర అపరిశుభ్రంగా ఉండేది. దీనిపై ఈనెల 20న 'పాచి పట్టి.. అపరిశుభ్రంగా మారి' శీర్షికతో చిత్ర కథనం ప్రచురితమైంది. నగరపాలక అధికారులు స్పందించి ట్యాంకును, పరిసరాలను శుభ్రం చేయించారు.

◗ జొహరాపురంలో మురుగు కాలువల్లో మంచినీటి పైపులైన్లు లీకవుతుండటంతో నీళ్లు కలుషితం అవుతున్నాయని ప్రజలు ఆందోళన చెందేవారు. ఈ సమస్యపై ఈనెల 20న 'నిత్యం లీకే'జల' పర్వం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. నగరపాలక అధికారులు స్పందించి పైపులకు మరమ్మతులు చేశారు.

సంతోష్‌నగర్ మూడో రోడ్డులో పైపులైను పగిలిపోయి పెద్దఎత్తున తాగునీరు వృథాగా పోయేది. దీనిపై ఈనెల 22న 'నిర్లక్ష్యం ఏరులు.. ప్రజలకు కష్టాలు' శీర్షికతో చిత్రకథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు పైపులైనుకు మరమ్మతులు చేయించారు.

శివమాలధారిని దుర్భాషలాడిన కానిస్టేబుల్

కర్నూలు నేరవిభాగం: నగరానికి చెందిన ఓ కానిస్టేబుల్ అనుచిత ప్రవర్తన వివాదాస్పదంగా మారింది. స్థానిక సప్తగిరినగర్ సమీపంలో నివసిస్తున్న మహేష్ గతంలో కలెక్టరేట్‌లోని హోటల్‌లో పనిచేసి మానుకున్నారు. ప్రతిరోజు రూ.500 చెల్లించేలా కానిస్టేబుల్ వద్ద మహేష్ రూ.50 వేలు అప్పు తీసుకున్నారు. కొన్నిరోజుల పాటు అప్పు చెల్లించకపోవడంతో కానిస్టేబుల్ ఎ.క్యాంపులోని ఆలయంలో ఉన్న శివమాల ధరించిన మహేష్ వద్దకు వెళ్లి దుర్భాషలాడారు. ఈ గొడవను కొందరు చరవాణిలో చిత్రీకరించడంతో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.



ఈనాడు నంద్యాల
శుక్రవారం డిసెంబరు 26, 2025

మోహినీ.. దివ్య స్వరూపం

అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం పగల్పత్తు శాత్తుమురై కార్యక్రమం చేపట్టారు. ప్రహ్లాద వరదస్వామి మోహినీ అలంకరణలో దర్శనమిచ్చారు. స్వామి ఆలయ తిరువీధుల్లో విహరించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలన్ తదితరులు ఉన్నారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

గెలుపు సంబరం

ఆటగాళ్ల విజయోత్సాహం

కర్నూలు నగరంలో ఈఎస్‌ఎల్ క్రికెట్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. దనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' క్రికెట్ పోటీలు రెండోరోజుకు చేరాయి. బ్యాటర్లు పరుగుల హోరు పారిస్తున్నారు. వికెట్లు తీసేందుకు బౌలర్లు శ్రమిస్తున్నారు. - ఈనాడు, కర్నూలు

అమ్మా అనలేదు.. నాన్నతో ఆడలేదు!

ఆడుతూ పాడుతూ బాల్యాన్ని గడపాల్సిన ఆ చిన్నారి కదల్లేని స్థితిలో ఆరేళ్ల రిషిక మంచానికే పరిమితమైంది.. అమ్మా అనలేదు.. నాన్నతో ఆడలేదు.. అమ్మమ్మ తాతలే సపర్యలు చేస్తున్నారు.. ఆ చిన్నారి వైద్యం కోసం వృద్ధులు ఇప్పటికే రూ.3 లక్షల వరకు అప్పులు చేశారు.. ప్రస్తుతం పూటగడవడం కష్టంగా మారింది. చిన్నారికి సదరం(దివ్యాంగుల) పత్రం ఉన్నా పింఛన్ ఇవ్వడం లేదు.. కనీసం పింఛనైనా అందిస్తే చిన్నారి నెలవారి ఔషధాలకు అక్కరకొస్తాయని ఆ వృద్ధులు విన్నవిస్తున్నారు.

● బేతంచెర్ల పట్టణంలో బేగరిపేట కాలనీకి చెందిన ఆ చిన్నారికి ప్రస్తుతం ఆరేళ్లు.. తల్లి చిన్నప్పుడే మృతిచెందింది. తండ్రి ఊరొదిలి వెళ్లిపోయారు. నోటమాటరాని ఆ చిన్నారి ఆలనాపాలనా అమ్మమ్మతాతలైన మల్లేశ్వరి, వెంకటేశ్వర్లు చూస్తున్నారు. వీరు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. చిన్నారి మెదడు ఎదుగుదల లేదు.. కాళ్లూ చేతులు వంకర్లు పోయి ఎదుగుదల లేక మంచానికే పరిమితమైంది. ఆకలైనా, బాధకలిగినా నోరు తెరిచి చెప్పలేని పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో కూలీనాలీ చేసుకునే ఆ వృద్ధులకు చిన్నారి వైద్య ఖర్చులు భరించడం భారంగా మారింది. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

గాడితప్పిన పాఠం!

▸▸ పుట్టగొడుగుల్లా డ్రైవింగ్ స్కూళ్లు ▸▸ వేలల్లో డబ్బుల వసూళ్లు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో డ్రైవింగ్ స్కూళ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నాలుగు చక్రాల వాహన శిక్షణ పేరుతో వ్యాపారం చేస్తున్నాయి. చాలావాటికి రిజిస్ట్రేషన్లు కూడా ఉండడం లేదు. కేవలం ఆర్టీఏ కార్యాలయాల్లో ముందస్తుగా చేసుకున్న ఒప్పందంతోనే ఇవి ఏర్పాటవుతున్నాయి. జనం ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి.

రోడ్డుపైన శిక్షణ వాహనం

నిబంధనలు ఏం చెబుతున్నాయ్

● డ్రైవింగ్ స్కూళ్లు నిర్వహించేవారికి విశాలమైన ప్రాంగణాలు ఉండాలి. ఫోర్ వీలర్ శిక్షణ ఇచ్చేవారికి ఎకరా స్థలం ఉండాలి. తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు ఉండాలి. శిక్షకుడు కనీసం డిప్లొమా గానీ. ఆ రంగంలో కనీసం ఐదేళ్ల అనుభవం ఉంటేనే లైసెన్సు ఇస్తారు.

● డ్రైవింగ్ స్కూల్ నిర్వహించాలంటే ట్రేడ్ మార్కు నమోదు చేసుకోవాలి. ఎంఎస్ఎంఈ, బీమా పాలసీ, పాన్, టాన్‌లతో పాటు సంబంధిత ఆర్టీవో నుంచి డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ లైసెన్సు పొందాలి.

● తరగతుల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలి. ముందుగా వారం పాటు తరగతులు నిర్వహించాలి. థియరీ కోసం కనీసం 8 గంటలైనా కేటాయించాలి.

● క్లచ్, బ్రేక్, యాక్సిలేటర్ తదితరాలు ఎలా ఉపయోగించాలో వివరించాలి. శిక్షణ తరగతుల్లో వాటిని చూపాలి. సిగ్నల్స్, రోడ్ మార్కింగ్, సైన్ బోర్డుల గురించి శిక్షణ తరగతుల్లో వివరించాలి.

రహదారులపైకి తీసుకొచ్చేస్తున్నారు..

● చాలా డ్రైవింగ్ స్కూళ్లలో ఇవేమీ ఉండవు. చిన్నపాటి గదుల్లో కార్యాలయాలు నడుపుతున్నారు. థియరీ తరగతులు మమ అనిపించి డ్రైవింగ్ నేర్పిస్తున్నారు. వాహనంలో శిక్షకుడు ముందుండి నడిపే విధానాన్ని మాత్రమే వివరిస్తుంటారు. నెల రోజుల్లో శిక్షణ పూర్తి చేసుకుంటున్న వారికి పది పేజీల మెటీరియల్ ఇచ్చి ఎల్ఎల్ఆర్ ఉత్తీర్ణత సాధించేలా చూసుకుంటున్నారు.

● ముందుగా ఖాళీ స్థలంలో శిక్షణ ఇవ్వాలి. డ్రైవింగ్ బాగా వచ్చిన తర్వాతే రోడ్డుపైకి రావాలి. ఉమ్మడి జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా రోడ్లపైనే శిక్షణ వాహనాలు కనపడుతుంటాయి. మరోవైపు పాత వాహనాల్లో ప్రమాదకరంగా శిక్షణ ఇస్తున్నారు.

● సాధారణంగా శిక్షణ ఇచ్చే సమయంలో కనిష్ఠంగా ఇద్దరు.. గరిష్ఠంగా ముగ్గురు మాత్రమే వాహనంలో ఉండాలి. శిక్షణ వాహనాల్లో ఐదుగురు, ఆరుగురు అభ్యర్థులు ఉంటుండటం గమనార్హం.

అనుమతులు లేకనే ఏర్పాటు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో డ్రైవింగ్ స్కూళ్లను పరిశీలిస్తే కర్నూలు డివిజన్‌లో 10, నంద్యాల డివిజన్‌లో ఎనిమిది, ఆదోని డివిజన్‌లో ఆరింటికి మాత్రమే ప్రభుత్వ అనుమతులున్నాయి. ఎమ్మిగనూరు, ఆళ్లగడ్డ, బనగానపల్లె, ఆత్మకూరు, నందికొట్కూరు, ఆలూరు తదితర ప్రాంతాల్లో ఏర్పాటైన వాటికి అనుమతులు లేవు. మరికొన్నింటికి రెన్యూవల్ లేవు. నిబంధనల మేరకు డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు కనీసం 45 రోజుల నుంచి 60 రోజుల పాటు వివిధ రకాల శిక్షణ ఇవ్వాలి. శిక్షణ థియరీ, ప్రాక్టికల్స్ చేయించాలి. కానీ చాలా ప్రాంతాల్లో పైపై పాఠాలు చెప్పి స్టీరింగ్ పట్టిస్తున్నారు.

ఇష్టానుసారంగా రుసుములు

ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ లైసెన్సులకు రూ.3 వేల వరకు ఖర్చవుతుంటుంది.. శిక్షణనిచ్చే సంస్థలు రూ.8 వేల వరకు వసూలు చేస్తున్నాయి. కచ్చితమైన లైసెన్సు ఇప్పిస్తామని చెబుతూ అదనంగా మరో రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నారు. ముందుగానే ఆర్టీఏ కార్యాలయాల్లో ఒప్పందం చేసుకుని లెర్నింగ్ పరీక్షకు సంబంధించి కంప్యూటర్ ముందు కూర్చోబెట్టి కొంతమంది సిబ్బంది ద్వారానే రాయిస్తున్నారు. డ్రైవింగ్ పరీక్ష సమయంలో కారులో కూర్చుని కొద్దిదూరం నడిపితే చాలు అన్నట్లు చేస్తున్నారు. ఇలా పెద్దఎత్తున అక్రమాలు జరుగుతున్నా తనిఖీలు కానరావడం లేదు.

వసతి ఎలా ఉంది

- విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించింది. వసతి గృహాల్లో విద్యుత్తు, మూత్రశాలలు, ఫ్లోరింగ్, తాగునీరు, ప్రహరీలు బాగుచేయించి మౌలిక వసతులు కల్పించింది. పౌష్టికాహారం కోసం విద్యార్థులకు ముఖ గుర్తింపు తప్పనిసరి చేసింది. విద్యార్థుల పరిశుభ్రత కోసం 'ముస్తాబు'కు శ్రీకారం చుట్టింది. అక్కడి వసతులపై విద్యార్థుల తల్లిదండ్రులను ఐవీఆర్ఎస్ ద్వారా ఫోన్ చేసి ఆరా తీస్తున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా.. స్వచ్ఛమైన తాగునీరు సమకూర్చారా.. భవనాల పరిస్థితి ఎలా ఉంది.. వార్డెన్ సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా.. పారిశుద్ధ్యం ఎలా ఉంది తదితర ప్రశ్నలు అడుగుతున్నారు. నంద్యాల పట్టణంలోని ఎస్సీ బాలుర పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో ముస్తాబు కార్యక్రమం చేపట్టలేదని విద్యార్థులు చెబుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలు 172 ఉన్నాయి. వాటిలో 2,719 మంది విద్యార్థులు ఉంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉన్నతాధికారులు ఫోన్లు చేస్తుండటంతో వార్డెన్లు అప్రమత్తమయ్యారు.

- న్యూస్‌టుడే, నంద్యాల రైతు నగరం

ఏసుమార్గం.. అనుసరణీయం

క్రిస్మస్‌ను పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని ఆయా చర్చిల్లో సందడి వాతావరణం నెలకొంది. క్రైస్తవులు పెద్దఎత్తున హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఏసు చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

హోలీక్రాస్ సెంటినరీ చర్చిలో ప్రసంగిస్తున్న నంద్యాల డయాసిస్ బిషప్ సంతోష్ ప్రసన్నరావు

పట్టణంలోని చేపలనగరులో ఉన్న ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరంలో హాజరైన క్రైస్తవులు

శిలువను తీసుకొస్తూ..

బరువు పెరిగితే బజర్

▸▸ వినూత్న ప్రాజెక్టు రూపకల్పన
▸▸ రాష్ట్రస్థాయిలో మెరిసిన ఆత్మకూరు విద్యార్థి
▸▸ దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

నిత్యం రోడ్డు ప్రమాదాలు ఆ బాలుడిని కలిచివేశాయి.. వాహనదారులకు 'ఊపిరి' నిచ్చే ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎ.ఎస్. జహీర్. ఒకేషనల్ ఆటోమోటివ్ గైడ్ అబ్దుల్ కలాం నేతృత్వంలో 'ఓవర్‌లోడ్ అండ్ రిపోర్టింగ్ సిస్టం ఇన్ టూవీలర్ ప్రాజెక్టు' రూపొందించారు.

ఉద్దేశం: రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వాహనదారులను అప్రమత్తం చేసేలా ప్రాజెక్టును తీర్చిదిద్ది విజయవాడలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉంచాడు. ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపికైంది. జనవరిలో 19 నుంచి 23వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో దీనికి స్థానం లభించడం విశేషం.

పనిచేసే విధానం: ద్విచక్ర వాహనం వెనక భాగంలో ఉన్న షాక్ అబ్జర్వర్‌కు ఒక లిమిట్ స్విచ్‌ను అనుసంధానించారు. వాహనంపై నిర్ణీత బరువు 130-140 కిలోలు దాటినప్పుడు ఈ స్విచ్ యాక్టివేట్ అయ్యేలా చేశారు.

● బరువు దాటిన వెంటనే స్విచ్ ఆన్ అయ్యి రైడర్‌కు శబ్ద హెచ్చరిక (బజర్), దృశ్య హెచ్చరిక (మెరిసే ఎరుపు రంగు ఎల్ఈడీ లైట్)లు ఇస్తుంది.

● జీపీఎస్ లేదా జీఎస్ఎం మాడ్యూల్‌ను వినియోగించడం ద్వారా నిబంధనల ఉల్లంఘన జరిగినప్పుడు వాహన స్థానం, వాహన రిజిస్ట్రేషన్ వివరాలు, రియల్ టైం డేటాను ట్రాఫిక్ అధికారులకు ఎస్ఎంఎస్ రూపంలో పంపుతుంది.

- న్యూస్‌టుడే, ఆత్మకూరు, ఆత్మకూరు పట్టణం

విన్నపం వినిపించుకోరు కాసులిస్తే కాదనరు

☛ సరిదిద్దని రెవెన్యూ అధికారులు ☛ నాలుగో విడత సర్వేకు సన్నద్ధం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గత వైకాపా సర్కారు రీసర్వే పేరుతో భూమాయ చేసింది.. విస్తీర్ణాలు తగ్గించి రైతుల మధ్య తగాదాలు పెట్టింది.. 'కూటమి' ప్రభుత్వం వచ్చిన తర్వాత రీసర్వే 2.0కు శ్రీకారం చుట్టింది. గత తప్పులు సరిదిద్దకుండా అధికారులు ఇష్టానుసారంగా ముందుకెళ్తున్నారు. విస్తీర్ణంలో తేడాలు రావడం.. ఒకరి భూమి మరొకరిపై నమోదు చేయడం.. రైతుల మధ్య చిచ్చుపెట్టేలా సర్వేయర్లు వ్యవహరిస్తున్నారు. 75 శాతం మందికి పైగా బాధితులు అసంతృప్తితో ఉన్నారంటే సర్వే ఏస్థాయిలో ఉందో అర్థమవుతోంది.

ముగింపు దశలో మూడో విడత

● ఈ ఏడాది జనవరి నుంచి రీసర్వే 2.0 చేపడుతున్నారు.. ప్రస్తుతం మూడో విడత కొనసాగుతోంది. గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ పూర్తై ఎల్పీఎంలను జనరేట్ చేస్తున్నారు. కర్నూలులో 32 గ్రామాలకుగాను 26 ప్రాంతాల్లో 60,710 ఎల్పీఎంలు, నంద్యాలలో 35 గ్రామాలకుగాను 19 ప్రాంతాల్లో 55,753 ఎల్పీఎంలను జనరేట్ చేశారు. ఎల్పీఎంల మ్యుటేషన్, డేటా ఎంట్రీ ప్రక్రియను నెలాఖరుకు పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు.

రీసర్వే 2.0
(విడతల వారీగా ఎంపిక చేసిన పల్లెలు)

విడత	కర్నూలు	నంద్యాల
మొదటి	25	28
రెండు	24	30
మూడు	32	35

● ఇదిలా ఉండగా జనవరి నుంచి జూన్ వరకు నాలుగో విడత రీసర్వే ప్రారంభం కానుంది. కర్నూలులో 60 గ్రామాల పరిధిలో 2,68,201.8 ఎకరాలు, నంద్యాలలో 53 గ్రామాల్లో 2,73,539.92 ఎకరాలు సర్వే చేయాలని నిర్ణయించారు. ఇందుకు 241 రోవర్లు, 482 మంది విలేజ్ సర్వేయర్ల సేవలు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు.

పరిష్కరించినట్లు రాసేసుకుని..

● గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లాలో 459 గ్రామాల్లో రీసర్వే పూర్తైంది. ప్రక్రియ మొత్తం తప్పుల కుప్పలా మారింది. సరిదిద్దేందుకు గతేడాది అక్టోబరు నుంచి నవంబరు వరకు గ్రామసభలు నిర్వహించగా 32,659 అర్జీలు వచ్చాయి. ఇందులో సర్వే శాఖకు సంబంధించి 24,432, రెవెన్యూ విభాగానివి 8,227 వరకు ఉన్నాయి.

● గతేడాది డిసెంబరు 6 నుంచి ఈ ఏడాది జనవరి 8వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ గ్రామసభలు జరగ్గా 11,566 దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటినీ పరిష్కరించినట్లు రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు రాసేసుకున్నారు.

● రీసర్వేలో తలెత్తిన తప్పులను సరిదిద్దే ప్రక్రియలో కాసుల పంట పండుతోంది. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్‌లో అర్జీలిచ్చినా ముడుపులు ముట్టజెప్పాల్సిందే. లేకుంటే ఏదో ఒక సాకుతో సిబ్బంది ముప్పతిప్పలు పెడుతున్నారు. ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు సర్వేయర్లు అడుగుతున్నారని రైతులు పేర్కొంటున్నారు.

వ్యాధి నిర్ధారణ పరీక్షే

■ ఆరోగ్య కేంద్రాల్లో రసాయనాల కొరత ■ రీఏజెంట్లు సరిపోక రోగుల అవస్థ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రుద్రవరంలో మండలంలోని ఓ పీహెచ్‌సీకి 'బయో కెమిస్ట్రీ అనలైజర్' యంత్రం మంజూరైంది. దీని ద్వారా రోగి శరీరంలో గుండె పనితీరు, రక్తంలో కొవ్వుశాతం, చెడు- మంచి కొవ్వు స్థాయి(లిక్విడ్ ప్రొఫైల్)లను తెలుసుకోవచ్చు. వ్యాధి నిర్ధారణకు కీలకమైన రీఏజెంట్స్(రసాయనాలు) నిల్వ లేకపోవడంతో లిక్విడ్ ప్రొఫైల్ పరీక్ష చేయలేకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ పంపిణీ చేసే రసాయనాలు ఈ యంత్రంలోని ప్రొగ్రామ్‌కు సరిపోక పోవడంతో ప్రధాన సమస్యగా మారింది. యూపీహెచ్‌సీల్లో ఉన్న యంత్రాలకు మాత్రమే ఈ రీఏజెంట్స్ సరిపోతున్నాయి. ఈ సమస్య చాలా పీహెచ్‌సీల్లో నెలకొంది.

బయోకెమిస్ట్రీ అనలైజర్ యంత్రం

పీహెచ్‌సీలు: 87
యూపీహెచ్‌సీలు: 47
మొత్తం ఓపీ(రోజుకు): 6 నుంచి 8 వేలు

ప్రోగ్రామ్ సరిపోక ఇబ్బందులు

గత ప్రభుత్వ హయాంలో ఎర్బా కంపెనీ పీహెచ్‌సీలకు రక్త పరీక్షలు చేసే యంత్రాలు, రీఏజెంట్లు సరఫరా చేసేవారు. ప్రభుత్వం మారిన తర్వాత రీఏజెంట్ల సరఫరా సరిగా జరగడం లేదు. ప్రభుత్వమే కొత్త కంపెనీకి చెందిన రీఏజెంట్లను కొనుగోలు చేసి సరఫరా చేస్తోంది. ఇవి ప్రస్తుతం పీహెచ్‌సీల్లో ఉన్న యంత్రాల ప్రోగ్రామింగ్‌కు సరిపోని కారణంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు సక్రమంగా చేయలేకపోతున్నారు.

నిండుకున్న డెంగీ కిట్లు

● కౌతాళం పీహెచ్‌సీకి పక్కనున్న కేంద్రాల నుంచి అరువు తెచ్చుకొంటున్నారు.

● ఆదోని యూపీహెచ్‌సీలో రీఏజెంట్స్ కొరత కారణంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు సక్రమంగా చేయలేకపోతున్నారు.

● అహోబిలం పీహెచ్‌సీ, ఆళ్లగడ్డ యూపీహెచ్‌సీలో డెంగీ నిర్ధారణ కిట్లు లేవు.

● రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రీఏజెంట్ల కొరత కారణంగా కామెర్లు(బైల్ రూబిన్) పరీక్షలు చేయలేకపోతున్నారు.

సైబర్ నేరగాళ్ల నూతన ఎత్తుగడ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం సమీపిస్తుండటంతో సైబర్ నేరగాళ్లు పలు పంథాల్లో మోసాలకు యత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసు అధికారులు ముందస్తు అవగాహన సదస్సులు నిర్వహించి అప్రమత్తం చేస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉచితంగా కానుకలు పంపుతున్నామని లింకులు పంపటం, పలు బ్రాండెడ్ ఉత్పత్తులను భారీ రాయితీకి ఇస్తున్నట్లు ఎర వేయటం, చరవాణి నంబరుకు లాటరీ ద్వారా బహుమతి తగిలిందని ఫోన్ చేయటం, ప్రముఖ సంస్థల పేరుతో నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి పలు రూపాల్లో మోసాలకు పాల్పడుతున్నారు.

రూ.35.50 లక్షల స్వాహా

గతంలో కృష్ణగిరి మండలానికి చెందిన ఓ వ్యక్తికి మీషో సంస్థ నుంచి రూ.15.51 లక్షలు మొదటి బహుమతి తగిలినట్లు సైబర్ నేరగాళ్లు నమ్మించారు. సదరు మొత్తం పొందేందుకు ముందుగా రూ.15,510 పంపాలని చెప్పారు. దీంతో సదరు వ్యక్తి గుడ్డిగా నమ్మి ఫోన్‌పే చేశారు. చివరికి ఆయన ఖాతా నుంచి ఏకంగా రూ.35.50 లక్షలు కాజేశారు.

1930కు ఫోన్ చేయండి

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేవారు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే నకిలీ లింకులను పొరపాటున కూడా క్లిక్ చేయొద్దని సూచిస్తున్నారు. నగదు బహుమతి తగిలిందని నమ్మించి బ్యాంకు ఖాతా, ఓటీపీ, ఇతరత్రా వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వొద్దని హెచ్చరిస్తున్నారు. ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడు చేసుకోవద్దని, తెలియని యాప్‌లు ఇన్‌స్టాల్ చేసుకోవద్దని సూచిస్తున్నారు. గిఫ్ట్ కార్డు గెలుచుకున్నారని, ఆఫర్ క్లెయిమ్ చేసుకోవాలంటూ వచ్చే మోసపూరిత సమాచారాన్ని నమ్మొద్దని పేర్కొన్నారు. మోసపోయిన బాధితులు వెంటనే టోల్‌ఫ్రీ నంబరుకు 1930కు ఫోన్ చేయాలన్నారు.

స్టాండ్లు మూలేసి.. కష్టాలు మిగిల్చి

నంద్యాల సర్వజన ఆసుపత్రి ఆవరణలో ఇనుప మంచాలు, స్టాండ్లను ముళ్ల కంపల్లో పడేశారు. వీటికి చిన్నపాటి మరమ్మతులు చేస్తే అందుబాటులోకి వచ్చే అవకాశమున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఎండకు ఎండి.. వానకు తడిసి తుప్పు పట్టి ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. మరోవైపు కొందరు వీటిని అపహరించి అమ్ముకుంటున్నారు. ఇకనైనా ఆస్పత్రి అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలు పొడిగింపు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: గుంటూరు- డోన్ ఎక్స్‌ప్రెస్ రైలును నరసాపురం నుంచి ధర్మవరం వరకు పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వేశాఖ నుంచి గురువారం ఉత్తర్వులు వచ్చాయని స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

■ నరసాపురంలో ఉదయం 6.15 గంటలకు బయల్దేరి డోన్‌కు సాయంత్రం 7.50 గంటలకు వస్తుందన్నారు. మళ్లీ ధర్మవరంలో తెల్లవారుజామున 4.30 గంటలకు బయల్దేరి డోన్‌కు ఉదయం 8.10 గంటలకు చేరుకుంటుందన్నారు. పొడిగింపు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందో త్వరలో ఉత్తర్వులు వెలువడుతాయన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. బనగానపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వయంగా పరిశీలించారు. కొన్నింటికి అక్కడి నుంచే సంబంధిత శాఖ అధికారులకు మంత్రి ఫోన్ చేసి మాట్లాడారు. ప్రతి అర్జీని చదివి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని చెప్పారు.

ప్రజల సమస్యలు వింటున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

పుర భవనం 14 ఏళ్ల కిందట పునాది

జిల్లాలో 14 ఏళ్ల కిందట అయిదు కొత్త పురపాలికలు ఏర్పాటు కాగా, వాటికి ఎక్కడా సొంత భవనాలు లేవు. దశాబ్దాలుగా పాత, అద్దె కార్యాలయాల్లోనే కొనసాగుతున్నాయి. ఆళ్లగడ్డ, నందికొట్కూరు, ఆత్మకూరు, గూడూరు మున్సిపాలిటీలు 2011లో. బేతంచెర్ల నగర పంచాయతీ 2020లో ఏర్పాటైంది. ఏదైనా పురపాలక సంఘాన్ని కొత్తగా ప్రకటిస్తే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంది. స్టార్టప్ గ్రాంట్స్ కింద ఒక్కో పురపాలికకు రూ.2 కోట్లు మంజూరు చేస్తారు. ఇవి మంజూరైనా జిల్లాలో ఆళ్లగడ్డ, ఆత్మకూరు, నందికొట్కూరు, గూడూరు పురపాలక సంఘాలకు కొత్త భవనాలు నిర్మించలేదు. వేల జనాభాకు ప్రాతినిధ్యం వహించే పురపాలక సంఘాలు ఏళ్లు గడుస్తున్నా అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

గూడూరులో అసంపూర్తిగా పురపాలక భవనం

సిబ్బందికి ఇబ్బంది

● ఆళ్లగడ్డలో కొత్త భవనానికి 2017లో ప్రతిపాదనలు సిద్ధం చేయగా రూ.2.25 కోట్లు అవసరమని ఇంజినీరింగ్ అధికారులు అంచనా వేస్తే.. అంత మొత్తాన్ని ఇవ్వలేమని అప్పటి అధికారులు తేల్చి చెప్పేశారు. దీంతో కొత్త భవన నిర్మాణం ప్రతిపాదన మూలకు చేరింది. ఆళ్లగడ్డలో కౌన్సిల్ సమావేశ గది 9 అడుగుల వెడల్పు 20 అడుగుల పొడవుతో ఉంది. ఇక్కడ 27 మంది కౌన్సిల్ సభ్యులు, ముగ్గురు కోఆప్షన్ సభ్యులు, కమిషనర్, ఆరుగురు పురపాలక సిబ్బంది.. ఇలా కనీసం 10 నుంచి 20 మంది వరకు ఇతరులు హాజరవుతుంటారు. ఇంత చిన్న గదిలోనే అంత మంది కూడా ఇబ్బందిగా కూర్చొనే పరిస్థితులు నెలకొన్నాయి.

● నందికొట్కూరులో కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభించకపోవడం గమనార్హం. గూడూరులో కొత్త భవన నిర్మాణం ప్రారంభించినా అసంపూర్తిగా నిలిచిపోయింది.

కొరవడిన సమన్వయం

● మేజరు పంచాయతీల నుంచి పురపాలికగా మారిన వెంటనే కొత్త శాఖలు అందుబాటులోకి వస్తాయి. రెవెన్యూ, ఇంజినీరింగ్, పారిశుద్ధ్య, వీధి దీపాలు, మెప్మా, పట్టణ ప్రణాళిక, తాగునీరు, గృహ నిర్మాణం ఇలా పలు విభాగాలు ఉంటాయి. ఇవేవీ లేకపోవడంతో పాత కార్యాలయాల్లోనే ఇరుకు గదుల్లోనే విధులు నిర్వహిస్తున్నారు.

● స్టార్టప్ గ్రాంట్లలో వచ్చిన రూ.2 కోట్లలో రూ.50 లక్షలతో కొత్త కార్యాలయం నిర్మించాలి. 14 ఏళ్ల కిందట విడుదలైన ఈ డబ్బులకు ప్రస్తుతం కొత్త భవనం నిర్మించడం సాధ్యం కాదు. కనీసం రూ.4 కోట్లు నుంచి రూ.5 కోట్ల నిధుల అవసరం ఉంది.



(c) eenadu

బ్యాటర్ల జోరు.. పరుగుల హోరు

ఉత్కంఠగా సాగుతున్న ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

★ వంశీకృష్ణ (42 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్స్‌లతో 101 పరుగులు)

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' క్రికెట్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. మూడోరోజు గురువారం పలు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఫోర్లు, సిక్స్‌లు హోరెత్తించారు. కర్నూలు మెడికల్ కళాశాల జట్టు ఆటగాళ్ల విజృంభణతో రన్‌రేట్ ఓవర్‌కు 15కు చేరడం గమనార్హం. ఈ జట్టు ఆటగాడు 42 బంతుల్లోనే సెంచరీ చేయడం విశేషం. మొదట బ్యాటింగ్ చేసిన జట్లు పరుగుల వరద పారించాయి. లక్ష్య ఛేదనకు దిగిన జట్లు తడబడ్డాయి. తక్కువ పరుగులకే కుప్పకూలాయి.

కేఎంసీ మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ముఖ్యఅతిథి, కీర్తి సోలార్ పవర్ ఏజెన్సీస్ ఎండీ ఎస్.జనార్దన్‌రెడ్డి

ఎస్వీఆర్ డిప్లొమా కళాశాల దూకుడు

పుల్లారెడ్డి కళాశాల మైదానంలో.. ఉదయం మొదటి మ్యాచ్ ఎస్వీఆర్ డిప్లొమా కళాశాల (నంద్యాల), శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల (బనగానపల్లి) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఎస్వీఆర్ కళాశాల జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది. నందకిషోర్ 13 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో 29 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీ సాయి సిద్ధార్థ్ కళాశాల జట్టు ఐదు వికెట్లు కోల్పోయి 85 పరుగులే చేయగలిగింది. ఈ జట్టులో మహమ్మద్ 15 బంతుల్లో 4 ఫోర్లతో 26 పరుగులు చేశాడు. నంద్యాల ఎస్వీఆర్ డిప్లొమా కళాశాల జట్టు 12 పరుగుల తేడాతో గెలుపొందింది.

కర్నూలు మెడికల్ కళాశాల తడాఖా

కర్నూలు మెడికల్ కళాశాల జట్టు విజయానందం

రెండో మ్యాచ్.. కర్నూలు మెడికల్ కళాశాల, శాంతిరామ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (నంద్యాల) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన కర్నూలు వైద్య కళాశాల జట్టు బ్యాటర్లు చెలరేగిపోయారు. ఓవర్‌కు 15 నెట్ రన్‌రేట్ తగ్గకుండా ఆడారు. ఈ జట్టు రెండు వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. వంశీకృష్ణ 42 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్స్‌లతో సెంచరీ పూర్తి చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన శాంతిరామ్ ఫార్మసీ కళాశాల జట్టు 36 పరుగులకే ఆలౌటైంది. కేఎంసీ జట్టు బౌలర్లు దినేష్, గోకుల్ చెరో మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. కర్నూలు వైద్య కళాశాల జట్టు 114 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.

నేటి మ్యాచ్‌లు

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో..

- ఉదయం 8 గంటలకు : ఉస్మానియా డిగ్రీ కళాశాల (కర్నూలు) Vs కర్నూలు వైద్య కళాశాల
- ఉదయం 10 గంటలకు : ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ (కర్నూలు) Vs ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల బేతంచెర్ల
- మధ్యాహ్నం 12 గంటలకు : సాయిశ్రీ డిగ్రీ కళాశాల (డోన్) Vs శ్రీ సాయిసిద్ధార్థ డిగ్రీ కళాశాల (కర్నూలు)

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో..

- ఉదయం 8 గంటలకు : డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం (కర్నూలు) Vs ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల (కర్నూలు)
- ఉదయం 10 గంటలకు : మహానంది వ్యవసాయ కళాశాల Vs శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (నంద్యాల)
- మధ్యాహ్నం 12 గంటలకు : సిల్వర్ జూబ్లీ కళాశాల (కర్నూలు) Vs సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల (కర్నూలు)

సాయిసుధ కళాశాల సత్తా

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో.. ఉదయం మొదటి మ్యాచ్ కృష్ణవేణి బీఈడీ కళాశాల (కర్నూలు), సాయిసుధ జూనియర్ కళాశాల (డోన్) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సాయిసుధ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. బావవీర్ 15 బంతుల్లో 1 ఫోర్‌తో 20 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కృష్ణవేణి బీఈడీ కళాశాల జట్టు 3 వికెట్లు కోల్పోయి 42 పరుగులే చేసింది. సాయిసుధ జట్టు 41 పరుగుల తేడాతో గెలిచింది.

సాయిసుధ జూనియర్ కళాశాల జట్టు సంబరం

విజేతగా నిలిచిన బృందావన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ జట్టు

బృందావన్ కాలేజ్ జట్టు బాదుడు

మరో మ్యాచ్ బృందావన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కర్నూలు), కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల (ఆళ్లగడ్డ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బృందావన్ కళాశాల జట్టు 6 వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసింది. ఫయాజ్ 25 బంతుల్లో 2 ఫోర్లతో 29 పరుగులు చేశాడు. ప్రత్యర్థి జట్టు బౌలర్ అలీ 24 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల జట్టు 8 వికెట్లు కోల్పోయి 63 పరుగులు చేసింది. బృందావన్ కళాశాల జట్టు 19 పరుగుల తేడాతో విజయం సాధించింది.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY — MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

మంత్రాలయానికి పోటెత్తిన భక్తులు

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రాలయానికి భక్తులు పోటెత్తారు. వరుస సెలవులు కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలొస్తున్నారు. దీంతో ఆలయం, శ్రీమఠం మధ్వకారిడార్, రాయచూరు, ఎమ్మిగనూరు, నందవరం రహదారుల్లో కి.మీ. మేర వాహనాలు బారులుతీరాయి. ఈ నేపథ్యంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు పర్యవేక్షించారు. గురువారం రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు. మృత్తికా బృందావనాన్ని స్వర్ణ పల్లకిలో ఉంచి ఊరేగించారు. భక్తులను సుబుదేంద్రతీర్థులు ఆశీర్వదించారు.

భక్తులతో కిక్కిరిసిన శ్రీమఠం మధ్వకారిడార్

అలంకరణలో రాఘవేంద్రస్వామి

ప్రకృతి అభిమానులు

పత్తికొండ ప్రధాన రహదారిలో ఓ ఇంటి ఆవరణ తొలగించకుండా ఉంచిన భారీ వేప వృక్షం

తేరుబజారు వీధిలో ఇంటి నిర్మాణం లోనూ తొలగించని మరో చెట్టు

ప్రకృతి సంపదపై పత్తికొండ వాసులు ఎనలేని ప్రేమాభిమానాలు 'పెంచుకున్నారు'. ఇళ్ల నిర్మాణాల్లో అడ్డుగా ఉన్నా.. వాటిని తొలగించేందుకు మనసు రాక వాటిని రక్షించుకుంటున్నారు. చెట్లకు అనుగుణంగా ఇంటి ఆకృతి మార్చుకొని నిర్మించుకున్నారే తప్ప.. కనీసం చెట్ల కొమ్మలు సైతం కొట్టలేదని ఈ ప్రాంత వాసులు చెపుతున్నారు. పత్తికొండలోని ప్రధాన రహదారిలో ప్రతి ఇంటి ఆవరణలో ఇలాంటి భారీ వృక్షాలు నేటికీ ఉండటమే ఇందుకు నిదర్శనం. **- న్యూస్‌టుడే, పత్తికొండ**

శ్రీగిరిలో పోటెత్తిన భక్తజనం

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే: ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రానికి గురువారం భక్తులు పోటెత్తారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ప్రధాన వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల వాహనాలు వలయ రహదారితోపాటు నంది సర్కిల్, ఆర్టీసీ బస్టాండు, సత్రాల సమీపంలో నిలిచిపోయాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. వసతిగదులు దొరక్క భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్వామి అమ్మవార్ల దర్శనాలకు గంటల సమయం పట్టింది. చరవాణులు, బ్యాగులు, చెప్పుల కౌంటర్ల వద్ద సైతం భక్తులకు గంటల కొద్దీ వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కళాకారుల నృత్య ప్రదర్శన

ప్రధాన వీధుల్లో భక్తుల సందడి

2 నుంచి కొత్త పాసు పుస్తకాల పంపిణీ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రీసర్వే చేసిన గ్రామాల్లో వచ్చే జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ డా.ఎ.సిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్దేశించిన రోజున రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించి గతంలో పంపిణీ చేసిన భూహక్కు పత్రాలను వెనక్కి తీసుకుని రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. గ్రామసభల తేదీలను రెవెన్యూ అధికారులు ముందుగానే తెలియజేస్తారని, ఆ రోజున రైతులు హాజరవ్వాలని కోరారు.

* గత ప్రభుత్వంలో కర్నూలు జిల్లాలో 255, నంద్యాల జిల్లాలో 204 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశారు. మొత్తం 1.45 లక్షల మందికి రాజముద్రతో పాసు పుస్తకాలు ఇవ్వాల్సి ఉంది.

పెద్దపులి ఆనవాళ్లపై ఆరా

కొత్తపల్లి, ఆత్మకూరు, న్యూస్‌టుడే: కొత్తపల్లి మండలంలోని అటవీ ప్రాంతం నుంచి కృష్ణానదిలో ఓ పెద్దపులి రెండు కి.మీ ఈత కొట్టుకుంటూ తెలంగాణలోని ఆమ్రబాద్ అభయారణ్య ప్రాంతానికి వెళ్లిందంటూ ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. దీంతో నాగర్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్, ఆమ్రాబాద్ అభయారణ్యంలో తరచూ పులుల కదలికలు ఉండటంతో అటవీ అధికారులు క్షేత్రస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఆత్మకూరు రేంజ్, తెలంగాణలోని కొల్లాపూర్ రేంజ్ సిబ్బంది సంయుక్తంగా గురువారం కృష్ణానదిలో బోటులో ప్రయాణించి సంగమేశ్వరం, సోమశిల ప్రాంతాల్లో నదితీరాన నివసించే జనంతో పులి ఆనవాళ్లపై ఆరా తీశారు. పులుల సంరక్షణ, కదలికలపై అవగాహన కల్పించారు. సంగమేశ్వరం తీరాన పులి ఆనవాళ్లు కనిపించలేదని ఆత్మకూరు ఎఫ్ఆర్వో ప్రణిత తెలిపారు. ఆ వీడియో గురించి పరిశీలిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రాంతంలో పులి ఆనవాళ్లు గుర్తించినట్లు అక్కడి సిబ్బంది చెబుతున్నారు. దాంతో ఇరు రాష్ట్రాల్లో నది తీర ప్రజల్లో భయాందోళన నెలకొంది.

కృష్ణా నదిలో పులి సంచార ఆనవాళ్లను పరిశీలిస్తున్న అధికారులు

9 మంది ఎస్సైలు బదిలీలు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లాలో 9 మంది ఎస్సైలు బదిలీ అయినట్లు ఎస్పీ సునీల్ షొరాణ్ ఉత్తర్వులు జారీచేశారు.

పేరు	ప్రస్తుతం	బదిలీస్థానం
ధనుంజనేయులు	వీఆర్ నంద్యాల	రేవనూర్
బత్తుల భూపాలుడు	రెవనూర్	నందివర్గం
తిరుపాల్	బ్రహ్మణకొట్కూరు	పాములపాడు
వెంకటనారాయణ	ఆత్మకూరు	ఆత్మకూరు
రాజారెడ్డి	అవుకు	నంద్యాల మూడో పట్టణ పీఎస్
వెంకటసుబ్బయ్య	నందివర్గం	సీసీఎస్, నంద్యాల
చంద్రశేఖర్‌రెడ్డి	వీఆర్ నంద్యాల	నంద్యాల ఒకటో పట్టణ పీఎస్
నాగరాజు	వీఆర్ నంద్యాల	నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్
దాదాపీర్	వీఆర్ నంద్యాల	డీఎస్‌బీ, నంద్యాల

చిక్కులకు చికిత్స.. వైద్యానికి రక్ష

ఆదోని వైద్య కళాశాలకు మోక్షం

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే: పశ్చిమ పల్లెలకు అత్యవసర చికిత్స అందాలంటే చిక్కులే. అపాయం తప్పించాలంటే.. వంద కి.మీ. ప్రయాణించాల్సిందే. ఆసుపత్రికి చేరుకునేలోగా దారిలోనే పలువురు మృత్యుఒడికి చేరిన ఘటనలెన్నో. ఇలాంటి చిక్కుముడులు విప్పేస్తూ.. ఆటంకాలను తప్పిస్తూ.. వైద్యవిద్య కళాశాల భవన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.

ప్రస్తుతం వంద కి.మీ. వెళ్లాల్సిందే

- ఆదోని డివిజన్ పరిధిలోని 17 మండలాలు.. 14 లక్షల మందికి ఆదోని ప్రభుత్వ ఆస్పత్రే ఆధారం. వైద్యాలయంలో రోజువారీ ఓపీ 700-800, ఐపీ 30 వరకు ఉంటుంది. గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, మెదడు, కాలేయ వ్యాధుల బారిన పడిన వారితోపాటు రహదారి, అగ్నిప్రమాదాలు, పురుగు మందు, పాము కాటు ప్రభావిత తదితర కేసులు.. నిత్యం 10-15 వస్తుంటాయి. వైద్య నిపుణుల కొరతతో పలువురిని ఇతర ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారు.
- ఇక్కడి నుంచి మరో వంద కి.మీ. దూరంలోని కర్నూలు, 80 కి.మీ. దూరంలోని బళ్లారికి వ్యయప్రయాసాలకోర్చి తీసుకెళ్లాల్సి వస్తోంది. ఈ క్రమంలో ప్రాణాలు పోయిన ఘటనలున్నాయి.

మధ్యలో ఆగిపోయిన వైద్య కళాశాల పనులు

వైద్య కళాశాల మంజూరు : 2022 డిసెంబరు
పనులు పూర్తి చేయాల్సింది : 2025 జూన్
నిర్మాణ నిధులు : రూ.355 కోట్లు

ఆధునిక సేవలు అందించేలా..

- వైద్య కళాశాల నిర్మాణం పూర్తిచేయాలని 'కూటమి' ప్రభుత్వం సంకల్పించింది. పీపీపీ (పబ్లిక్-ప్రైవేటు-పార్టనర్) విధానంలో పనులు చేపట్టాలని భావించింది.
- హైదరాబాద్‌కు చెందిన కిమ్స్ సంస్థ ఆదోని వైద్య కళాశాల నిర్మాణ పనులు దక్కించుకుంది.
- త్వరలో సంస్థ బృందాలు ఆదోనిలో పర్యటించి పనులు ముమ్మరం చేసే అవకాశం ఉంది.

ఆర్భాటం చేసి వదిలేసిన వైకాపా

- వైద్య కళాశాల నిర్మాణానికి ఆదోని మండలం అరెకల్లు గ్రామ సమీపంలో 167వ జాతీయ రహదారి పక్కనే 58.44 ఎకరాలను గత వైకాపా ప్రభుత్వం సేకరించింది. ఇందులో రూ.355.59 కోట్లతో ఎన్నికల ముందు హడావుడిగా ఆస్పత్రి, పరిపాలన విభాగం, వైద్య కళాశాల, విద్యార్థి, వైద్యుల వసతిగృహాల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.
- ఏడాదిన్నరగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం, రాష్ట్ర వాటా సర్దుబాటు చేయకపోవడం, ఇచ్చిన నిధులు ఇతరత్రా వాటికి మళ్లించడంతో వైద్య కళాశాల నిర్మాణంపై ప్రభావం చూపింది.
- భవన నిర్మాణం పూర్తికాక మునుపే వైద్య కళాశాలకు ప్రొఫెసర్లు, సహాయ ప్రొఫెసర్లను నియమించింది. వీరికి వసతి లేకపోవడంతో స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిని జీజీహెచ్‌గా మార్చి అందులోని గదులు కేటాయించింది. ఏడాదిపాటు తరగతులు లేకుండా రూ.లక్షల జీతాలు చెల్లించింది. ఇటు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం ఆదోని కళాశాలను సందర్శించి అసంతృప్తి వ్యక్తం చేసింది.

క్రైస్తవుల సంక్షేమానికి కృషి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: క్రైస్తవుల సంక్షేమం కోసం ప్రభుత్వం నుంచి మరిన్ని పథకాలు అందేలా చూస్తామని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. క్రిస్మస్ సందర్భంగా గురువారం హోలి క్రాస్ కేథడ్రల్, హోలిక్రాస్ సెంటనరి చర్చి, రాయల్ కాంపౌడ్‌లోని హోసన్నా ప్రార్థన మందిరంలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేకు కోసి సంబరాలు ప్రారంభించారు. ప్రభుత్వం అన్ని మతాల సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పారు. మత గురువుల ఆశీస్సులు తీసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న మాజీ కౌన్సిలర్ కృపాకర్, ప్రభుదాసు, జోసఫ్, సీఎస్ఐ డయాసిస్ సహాయ కార్యదర్శి స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.



మత గురువులకు నమస్కరిస్తున్న మంత్రి ఫరూక్

క్రమశిక్షణతో పనిచేస్తేనే గుర్తింపు

బనగానపల్లి, న్యూస్‌టుడే: తెదేపా కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇస్తామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. కోవెలకుంట్ల మండలం వల్లంపాడుకు చెందిన సీహెచ్ రామమద్దిలేటి ఇటీవల ఏపీ సీడ్స్ సర్టిఫికేషన్ బోర్డు సభ్యుడిగా ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన గురువారం క్యాంపు కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని కలిసి ధన్యావాదాలు తెలిపారు. మంత్రి బీసీ మాట్లాడుతూ.. పార్టీలో క్రమశిక్షణతో పనిచేస్తే తప్పకుండా పదవులు వస్తాయన్నారు. నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో బి.నారాయణరెడ్డి, బాలతిమ్మయ్య, బాలమద్దిలేటి, లక్షుమయ్య, గోపాల్ పాల్గొన్నారు.

మంత్రి బీసీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న రామమద్దిలేటి ఇతర నాయకులు

మల్లన్నసేవలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను గురువారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మహాద్వారం వద్ద ఏఈవో కె.వెంకటేశ్వరరావు, ప్రధానార్చకులు వీరన్నస్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి దంపతులు శ్రీస్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వేదాశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

స్వామివార్ల దర్శనానికి వస్తున్న జస్టిస్ మల్లికార్జున రావు దంపతులు

మహానందీశునికి న్యాయమూర్తి పూజలు

మహానంది, న్యూస్‌టుడే: నంద్యాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు మహానంది పుణ్యక్షేత్రానికి గురువారం దైవదర్శనానికి వచ్చారు. ఆయన మహానందీశ్వర సహిత కామేశ్వరీదేవి అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు చేసుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు నాగేశ్వరశర్మ తీర్థప్రసాదాలు అందజేసి జ్ఞాపిక బహూకరించారు.

జడ్జి శ్రీనివాసులుకు జ్ఞాపికను బహూకరిస్తున్న వేదపండితులు నాగేశ్వరశర్మ

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: కారు, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు(25) దుర్మరణం చెందగా.. మరొకరికి స్వల్పగాయాలయ్యాయి. ఈ ఘటన ప్యాలకుర్తి సమీపంలోని ఎర్రచందనం పార్కు వెళ్లే దారిలో గురువారం చోటుచేసుకుంది. కోడుమూరు పట్టణ ఎస్సై డీవై స్వామి వివరాల మేరకు.. కోడుమూరు మండలంలోని ప్యాలకుర్తి గ్రామానికి చెందిన రెడ్డిపోగు యశ్వంత్ చిత్తూరు జిల్లాలోని టోల్‌గేటులో ఉద్యోగం చేస్తున్నాడు. క్రిస్మస్ సందర్భంగా తన సొంత గ్రామం ప్యాలకుర్తి వచ్చాడు. పండుగ రోజు కొత్త దుస్తులు తెచ్చుకోవడం కోసం తన మిత్రుడు నాగేష్‌తో కలిసి ద్విచక్రవాహనంపై కోడుమూరుకు బయలుదేరాడు. ప్యాలకుర్తి సమీపంలో ద్విచక్రవాహనం, కర్ణాటక రాష్ట్రం నుంచి శ్రీశైలం వెళుతున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో యశ్వంత్‌కు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గ్రామానికి వెళ్లేలోపే మృత్యు ఒడికి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: పనులు ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా మార్గం మధ్యలో కుక్క అడ్డు రావడంతో ద్విచక్రవాహనం అదుపు తప్పి ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన గంజహళ్లి- గోనెగండ్ల రోడ్డులోని ప్రమాదకర మలుపు వద్ద బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గోనెగండ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన జి.నాగేష్(35) సుశీల దంపతులది నిరుపేద కుటుంబం. గ్రామంలో విద్యుత్తు, పెయింటింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. బుధవారం దేవనకొండ మండలంలోని లక్కందిన్నె గ్రామంలో ఓ చర్చికి రంగులు వేయడానికి అతడు, ప్రభు అనే యువకుడు ద్విచక్రవాహనంపై బయలుదేరి వెళ్లారు. రాత్రి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా వాహనం అదుపుతప్పి కిందకు పడ్డారు. జి.నాగేష్ తలకు తీవ్రగాయాలు కావడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక గురువారం అతడు మృతి చెందాడు. మృతునికి నలుగురు కుమార్తెలు, కుమారుడు. మృతుని భార్య మూడు నెలల గర్భిణి. ప్రభు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ చిరంజీవి తెలిపారు.

నాగేష్ (పాతచిత్రం)

మద్యం మత్తులో వ్యక్తిపై కత్తితో దాడి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాగ్వాదం తలెత్తడంతో ఓ వ్యక్తి మరో వ్యక్తిపై కత్తితో దాడి చేశాడు. మూడో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల కథనం ప్రకారం.. నంద్యాల పట్టణం దేవనగర్‌లో మద్యం మత్తులో అదే కాలనీకి చెందిన సుంకన్న, విజయ్ మధ్య వాగ్వాదం తలెత్తింది. దీంతో కోపానికి గురైన విజయ్ సుంకన్నపై కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వ్యక్తిని జీజీహెచ్‌లో చేర్పించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీశైలంలో మాంసం, మద్యం పట్టివేత

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైలంలోని టోల్‌గేటు సమీపంలో గురువారం దేవస్థానం ముఖ్యభద్రతాధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సుమారు 200 కిలోల మాంసాన్ని స్థానికులు తీసుకువస్తుండగా పట్టుకున్నారు. పలువురు యాత్రికుల వద్ద మద్యం సీసాలను సెక్యూరిటీ, హోంగార్డు సిబ్బంది స్వాధీనం చేసుకొని పారబోశారు.

EENADU Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.
JOBS
ఇనోవిజన్ సంస్థ నందు పని చేయుటకు ఆఫీస్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, సర్వర్స్ కావలెను. ✆ 63090 10779, 80088 69176, 99896 85272.
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

మసీదుపురంలో రహదారి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

మసీదుపురం(మహానంది): ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం మసీదుపురం గ్రామంలో మండల తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి, మాజీ సర్పంచి నరాల జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రహదారిని ఆయన ప్రారంభించారు. ఆయన వెంట నంద్యాల జిల్లా కేసీ కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, సీనియర్ నాయకులు బుడ్డా రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, డీఈఈ మురహరిరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాములపాడు ఎస్సైగా తిరుపాలు

నందికొట్కూరు గ్రామీణం: పాములపాడు ఎస్సైగా తిరుపాలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. బ్రాహ్మణకొట్కూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై పాములపాడుకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై సురేశ్‌బాబు అనంతపురం జిల్లాకు బదిలీ పై వెళ్లారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్సై తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

పగిడ్యాల : ?: మండల పరిధిలోని నెహ్రూనగర్ గ్రామంలో జడ్పీ పాఠశాలకు వెళ్లే రహదారిలో ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. - **రవికిరణ్** ✓: పారిశుద్ధ్య సిబ్బందికి సూచించి శుభ్రం చేయిస్తాం. - **కూరకుల రాజేశ్వరి, గ్రామ సర్పంచి**

?:మండల పరిధి లక్ష్మాపురం గ్రామంలోని పలు కాలనీల్లో రహదారులు వ్యర్థాలతో అపరిశుభ్రంగా మారాయి. - **ముగ్గు స్వామన్న** ✓: వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తాం. - **గురు తరుణ్, పంచాయతీ కార్యదర్శి**

పాణ్యం గ్రామీణం:?: మండలంలోని ఆలమూరు గ్రామంలో పలుచోట్ల వీధిలైట్లు వెలగడం లేదు. - **రసూల్** ✓: వీధిలైట్లను పరిశీలించి వెలగని వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తాం. - **వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో, పాణ్యం**

ఆత్మకూరుపట్టణం:?:ఇస్లాంపేటలో డివైడరు ప్రాంతం ప్రమాదకరంగా ఉంది. రహదారిపై గుంత తవ్వటంతో రాళ్లతేలి ప్రమాదకరంగా మారింది. - **సుల్తాన్** ✓: డివైడరు గుంతలో మట్టి తరలిస్తాం. - **రమేష్‌బాబు, కమిషనరు.**

?:రహ్మత్‌నగర్‌లో పాఠశాల సమీపంలో ఉన్న చేతి పంపు పనిచేయటం లేదు. కుళాయిలకు నీళ్లురాని వేళల్లో ప్రయోజనకరంగా ఉండేది. **-షబ్బీర్** ✓:చేతిపంపునకు మరమ్మతులు చేయిస్తాం. **-షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.**

విద్యార్థుల మేధస్సుకు పదును

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ప్రతిభా పోటీలు విద్యార్థుల మేధస్సుకు పదును పెడతాయని శ్రీనవనంది పాఠశాల డైరెక్టర్ బద్దుల శ్రీధర్ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీనవనంది పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. శ్రీశాంత్, సన, పూర్ణిమలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల డైరెక్టర్ బద్దుల శ్రీధర్ బహుమతులు అందజేశారు.

పోటీలో పాల్గొన్న శ్రీనవనంది పాఠశాల బాలబాలికలు

విజేతలతో పాఠశాల డైరెక్టర్ బద్దుల శ్రీధర్

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో జరిగాయి. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఆనంద్‌కుమార్, ఆరిఫ్‌బాషా, శ్రీమంత్ వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి ఎంఈవో రామిరెడ్డి, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, వేణులు బహుమతులు అందజేశారు.

పరీక్ష రాస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

బహుమతులు అందుకున్న విజేతలు

విస్తరించక.. ట్రాఫిక్ చిక్కులు

★ పాత పట్టణంలో రాకపోకలకు పాట్లు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ పెరిగిపోతోంది. 2017 తెదేపా హయాంలో గాంధీచౌక్ నుంచి పెద్దాసుపత్రి వరకు రహదారుల విస్తరణ జరిగింది. అనంతరం వైకాపా ప్రభుత్వంలో ఎలాంటి రహదారి విస్తరణ చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రధానంగా బైరమల్ వీధి, బంగారు అంగళ్ల ప్రాంతాలు కుచించుకుపోయాయి. కొన్నేళ్ల నుంచి ప్రజలు ఈ దారులను విస్తరణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

బైర్మల్ వీధిలో నిలిచిన వాహనాలు

● పట్టణవ్యాప్తంగా 42 వార్డులుండగా.. 3లక్షలకు పైగా జనాభా ఉంది. జిల్లాగా ఏర్పడిన తర్వాత ఇతర ప్రాంతాల నుంచి వివిధ పనుల కోసం ప్రజలు ప్రయాణాలు సాగిస్తుంటారు. వ్యాపారాలకు జిల్లాకు పెట్టింది పేరు. ప్రధానంగా బైర్మల్ వీధి, గాంధీ చౌక్, బంగారు అంగళ్ల వీధులు వ్యాపార కేంద్రాలుగా ఉన్నాయి. ప్రధాన కూడళ్లు ఇరుకుగా ఉండడం, రోడ్లను వెడల్పు చేయకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు. రోడ్లు బాగు చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని పలువురు ఉద్ఘాటిస్తున్నారు.

తగ్గిన వ్యాపారాలు

● ఈ ప్రాంతంలో వ్యాపారం చేస్తున్న వ్యాపారులు సైతం రహదారులను విస్తరణ చేస్తే వ్యాపారాలు బాగుంటాయని అభిప్రాయపడుతున్నారు. పదేళ్ల నుంచి బైరమల్ వీధిలో వ్యాపారం తగ్గిందని చెబుతున్నారు.

● గాంధీచౌక్‌లోని కూరగాయాల మార్కెట్‌కు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎదురుగా ఉన్న రహదారిపైనే వాహనాలు నిలుపుతుండడంతో అవస్థలు తప్పడం లేదు. పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారు.

బైర్మల్ వీధిలో ఇరుక్కోవాల్సిందే

బైర్మల్ వీధిలో ప్రయాణం చేయాలంటే కష్టతరంగా మారింది. ప్రధానంగా వస్త్ర దుకాణాలు, ఆసుపత్రులు, బ్యాంకులు, ఇతర గృహోపకరణాలకు సంబంధించిన వ్యాపారాలు అధికంగా ఉన్నాయి. ఇక్కడికి రోజూ అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. ఇరుకైన రహదారులు, రోడ్డు మధ్యలో తోపుడు బండ్లు, దుకాణాల ఎదుటే వాహనాల పార్కింగ్‌తో ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయి. కేవలం ఐదు నిమిషాల ప్రయాణానికి గంటల తరబడి ఎండలో ఎదురు చూసే దుస్థితి నెలకొందని ప్రయాణికులు వాపోతున్నారు.

నడవలేకుండా.. బంగారు అంగళ్ల వీధి

పట్టణంలో మరో ప్రధాన ప్రాంతం బంగారు అంగళ్ల వీధి. ఒక వాహనం వెళ్తే మరో వాహనం వెళ్లడానికి చోటులేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ ప్రాంతంలో బంగారు, వస్త్ర దుకాణాలు, నిత్యావసర సరకుల అంగళ్లు అధికంగా ఉన్నాయి. పండగ, సెలవు, పెళ్లిళ్ల సీజన్‌లలో ఈ ప్రాంతం అత్యంత రద్దీగా మారుతోంది. నడిచేందుకు వీలులేక పాదచారులు ఇబ్బంది పడుతున్నారు.

రహదారికి మరమ్మతులు చేయండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం డేనియల్‌పురంలో రహదారి దెబ్బతిని పగుళ్లు ఏర్పడ్డాయి. ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గతంలో పైపులైన్ పనుల కోసం రోడ్డును పగులగొట్టారు. పనులు పూర్తయ్యాక రోడ్డుపై కంకర వేసి పూడ్చివేయడంతో భారీ వాహనాలు ప్రయాణించినప్పుడు పగుళ్లు ఏర్పడ్డాయి. అధికారులు చర్యలు చేపట్టి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి. – సత్యం, డేనియల్‌పురం

పౌర పాత్రికేయం

నందికొట్కూరు గ్రామీణం: విజనవేముల చర్చిలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరు: మాసంతో చర్చిలోకి ప్రవేశిస్తున్న పాదర్లు

బండిఆత్మకూరు: పార్నపల్లెలో చర్చిలో క్రైస్తవులు

పట్టణంలోని హోలీక్రాస్ సెంటినరీ చర్చిలో క్రైస్తవులకు ద్రాక్షరసం ఇస్తున్న పాస్టర్లు


వెలుగోడు: చర్చి ఆవరణలో పశువుల పాక

మహానంది: గోపవరం సెయింటాన్స్ మనోవికాస కేంద్రంలో ఏసు జనన వృత్తాంతం

లోక రక్షకుడు ఏసుక్రీస్తు

ఏసుక్రీస్తు లోక రక్షకుడని ఆయా చర్చిల్లో పాదర్లు అన్నారు. క్రీస్తు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆయా చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో శిలువను ధరించి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. గురువారం తెల్లవారుజాము వరకు క్రైస్తవుల ఇళ్ల వద్దకు వెళ్లి ఆశీర్వదించారు. క్రీస్తు జనన సమయాన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నుంచి క్రైస్తవులు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొంటూ, ప్రార్థనలు నిర్వహించి ఆనందోత్సాహాలతో గడిపారు.

– న్యూస్‌టుడే బృందం

నంద్యాల గ్రామీణం: పట్టణంలోని ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో ప్రత్యేక ప్రార్థనలు

వైభవంగా తిరుప్పావడ సేవ

నందికొట్కూరు, న్యూస్‌టుడే : పట్టణంలోని శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మనంగా తిరుప్పావడ సేవ నిర్వహించారు. ఈనెల 16వ తేదీ నుంచి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాస వ్రత మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం తిరుప్పావడ సేవ నిర్వహించారు. వేంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలం తమడపల్లె గ్రామానికి చెందిన సీనియర్ తెదేపా నాయకులు శ్యామల జనార్దన్‌రెడ్డిని రాష్ట్ర పార్టీ నంద్యాల తెదేపా పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులుగా ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే గురువారం ఆయన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిని నంద్యాలలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి పాటుపడుతున్న విషయాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషిచేయాలని సూచించారు.

అన్నదాన పథకానికి విరాళాలు

దాతకు విరాళం బాండు అందజేస్తున్న పర్యవేక్షకులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణ పథకానికి గురువారం భక్తులు విరాళాలు సమర్పించారు. నంద్యాలకు చెందిన కె.సావిత్రమ్మ రూ.లక్ష, కె.నాగేశ్వరమ్మ రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. దాతలకు పర్యవేక్షకులు శివప్రసాద్ స్వామివార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

తెదేపాలో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యం

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగు దేశం పార్టీలో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యమిస్తున్నట్లు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ క్లబ్, నవనంది క్లబ్ అధ్యక్షుడు కురాకుల శ్రీనివాసదత్తాత్రయ పేర్కొన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ క్లబ్, నవనంది క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నంద్యాలలోని కాళికాంబదేవి ఆలయంలో జిల్లా తెదేపా అధికార ప్రతినిధిగా ఎన్నికైన శ్యాంసుందర్‌గుప్తాను సన్మానించారు. పలువురు మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులకు తెదేపాలోనే భవిష్యత్తు ఉంటుందని, ఇచ్చిన పదవులతో పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఖండే శ్యాంసుందర్‌లాల్, కాల్వ విజయశేఖర్, కొత్త సుబ్బయ్య, బొగ్గారపు పుష్పలత, ఎలిశెట్టి తేజ తదితరులు పాల్గొన్నారు.

శ్యాంసుందర్‌గుప్తాను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

అధిక దిగుబడి ఇచ్చే రకాలపై పరిశోధనలు

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: తెగుళ్లను తట్టుకుని అధిక దిగుబడినిచ్చే శనగ విత్తన రకాలపై పరిశోధనలు సాగుతున్నట్లు ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ జాన్సన్, శనగ ప్రధాన శాస్త్రవేత్త నీలిమ అన్నారు. నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో సాగవుతున్న శనగ రకాలను గురువారం అఖిల భారత రబీ అపరాల(శనగ) సమన్వయ పథకం, ప్రాజెక్టు సమన్వయకర్త ఐసీఏఆర్, ఐఐపీఆర్ కాన్పూర్ నుంచి శైలేష్‌త్రిపాఠి పరిశీలించారు. మిషన్ కోతకు అనువుగా ఉంటూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడినిచ్చే రకాలు, వివిధ పరిశోధనలపై చర్చించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం హుసేనాపురంలో సాగవుతున్న శనగ పంటను సందర్శించారు. షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో ఎంపిక చేసిన ఉప్పలపాడు గ్రామంలో నంద్యాల గ్రామ్ 776 ప్రథమశ్రేణి ప్రదర్శనా క్షేత్రాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. రైతులతో శనగ యాజమాన్య పద్ధతులపై చర్చించారు.

ఆర్ఏఆర్ఎస్‌లో శనగ పంటను పరిశీలిస్తున్న అధికారులు, శాస్త్రవేత్తలు

ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను గౌరవించాలి

శేషఫణిని సన్మానిస్తున్న సాహితీ స్రవంతి సభ్యులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యావ్యవస్థలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను గౌరవించడం సమాజానికి స్ఫూర్తినిచ్చే అంశమని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. నందిరైతు సమాఖ్య కార్యాలయంలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న బలపనూరు జడ్పీ స్కూల్‌లో ఆంగ్లభాషోపాధ్యాయులు అవ్వారి శేషఫణిని గురువారం సన్మానించారు. విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త కాదరబాద్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ..విద్యార్థులకు విలువలతో కూడిన విజ్ఞానాన్ని అందిస్తున్న శేషఫణి విజ్ఞానదీప్తిగా నిలిచారన్నారు. మహానంది ఎంఈవో రామసుబ్బయ్య, ఎన్‌జీవో సంఘం అధ్యక్షుడు ఉస్సేన్‌రెడ్డి, సాహితీ సంస్థల ప్రతినిధులు అన్నెం శ్రీనివాసరెడ్డి, డా.కిశోర్‌కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతోనే ప్రతిభ

గాజులపల్లె, (మహానంది), న్యూస్‌టుడే: ఏ వ్యక్తిలోని ప్రతిభనైనా వెలికిరావాలంటే అందుకు పోటీ పరీక్షలే కొలమానమని మౌలానా ఫిర్దోస్ పేర్కొన్నారు. మహానంది మండలం గాజులపల్లెమెట్టలోని మస్జీద్ రహ్మతులిల్ ఆలమీన్ ఆధ్వర్యంలో హాదియా మకాతిబ్ నిర్వహించారు. మదర్సాలోని విద్యార్థులతో గురువారం ఖురాన్‌లోని హదీసులు, ఆయతులు, కార్యాచరణలపై మౌఖిక కార్యక్రమాలపై పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు బహుకరించారు. మౌలానాలు కరీముల్లా, ఉమ్మర్ రషాది, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

అప్పలరాజుపై కేసు ఉపసంహరించాలి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్టు, అక్రమ కేసులు ఉపసంహరించాలని సీపీఎం సీనియర్ నాయకులు రాజశేఖర్ స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్టాండు ఎదురుగా గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. ఉమ్మడి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో ప్రజాసమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తున్న అప్పలరాజును చట్టవిరుద్ధంగా నిర్బంధించటం అన్యాయమన్నారు. ప్రజల, ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో భాగంగా ఉద్యమాలు చేస్తున్నందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని, వాటిని తొలగించే వరకు రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రణధీర్, సుధాకర్, రాంనాయక్, సురేంద్ర, భాస్కర్, రఫిక్ పాల్గొన్నారు.

బస్టాండు ఎదురుగా ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

అమ్మవారికి ధనుర్మాస పూజలు

మిడుతూరులోని అమ్మవారి ఆలయంలో ధనుర్మాస పూజల్లో పాల్గొన్న భక్తులు

మిడుతూరు, న్యూస్‌టుడే : మండల కేంద్రం మిడుతూరులోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ధనుర్మాస పూజలను మహిళలు వైభవంగా నిర్వహించారు. కర్నూలుకు చెందిన శ్రీహరి తోషిణి మహిళా భక్తబృందం, స్థానిక మహిళలు కన్యకాదేవికి లలిత, విష్ణు సహస్రనామం, అభిషేకం, కుంకుమార్చన, తదితర ప్రత్యేక పూజలు గురువారం చేశారు. కర్నూలుకు చెందిన అనురాధ ఆధ్వర్యంలో మహిళా భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం తెచ్చారు. కార్యక్రమంలో కృష్ణమోహన్, సత్యమయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నంద్యాల పట్టణం: ఉర్దూ అకాడమీ నియమావళి ప్రకారం ఉర్దూ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని జిల్లా ఉర్దూ సాహిత్య కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సమద్, జిల్లా కన్వీనర్ సి.అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. వారు గురువారం మాట్లాడుతూ.. అకాడమీ లక్ష్యాల అమలు, పరిపాలన, విధాన నిర్ణయాలు అన్ని బోర్డు ద్వారానే జరగాల్సి ఉంటుందని తెలిపారు. ఈనెల 29న విజయవాడలో నిర్వహిస్తున్న సూరారె ఉర్దూ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ లోగోలో ఆంగ్ల, తెలుగు భాషలతో పాటు ఉర్దూ భాషను నమోదు చేసి ఆవిష్కరించాలని సూచించారు.

పాణ్యం గ్రామీణం: మండలంలోని ఎస్ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. డోన్ ఆర్డీవో నరసింహులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నట్లు ఈవో రామకృష్ణ తెలిపారు.

పాణ్యం గ్రామీణం: పాణ్యం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. కర్నూలు నుంచి పాణ్యంకు వస్తూ సర్వీస్ రహదారిలోకి దిగే సమయంలో అదుపు తప్పి పక్కకు దూసుకెళ్లి బోల్తా పడింది. కారులో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలు కావడంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

హరీశ్.. శెభాష్

★ క్యాన్సర్, ఇతర రోగులకు కేశ, రక్తదానం చేస్తున్న యువకుడు

తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే: క్యాన్సర్ బారిన పడి చికిత్స పొందుతున్న వారిని చూసి చలించిపోయాడు. చికిత్స సమయంలో జుట్టు ఊడిపోయి కళావిహీనంగా కనిపిస్తారు. ఇలాంటి వారికి తన కేశాలు దానం చేసేందుకు ఓ యువకుడు ముందుకు వచ్చాడు. దీంతోపాటు అరుదైన తన రక్తాన్ని దానం చేస్తూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలిస్తున్నాడు సున్నం వెంకటహరీశ్. మహానంది మండలం ఎం.తిమ్మాపురం గ్రామానికి చెందిన వెంకటశేషయ్య, వెంకటసుబ్బమ్మ దంపతుల పెద్ద కుమారుడు. ప్రస్తుతం ఆయన దిల్లీలో పోస్టుమాస్టర్‌గా పనిచేస్తున్నాడు.

రక్తదానం చేస్తున్న సున్నం వెంకటహరీశ్

స్నేహితుని సోదరుని మరణంతో..

వెంకటహరీశ్ స్నేహితుడి సోదరుడు క్యాన్సర్‌తో మరణించాడు. అతనికి చికిత్స ఇచ్చే పద్ధతులు, ఆ సమయంలో జుట్టు ఊడిపోయి అందవిహీనంగా మారడం వంటి ఘటనలను స్వయంగా చూసిన హరీశ్ చలించిపోయాడు. కొందరు క్యాన్సర్‌ను జయించినా వారి వెంట్రుకలు ఊడిపోయి మనోవ్యథ చెందుతున్న తీరును గమనించి తాను కేశాలు దానం చేయడానికి ముందుకు వచ్చాడు.

● కర్నూలులోని యువభారత్ సంస్థ అధ్యక్షుడు రమేష్‌ను హరీశ్ సంప్రదించి.. తాను పెంచి దానంగా ఇచ్చిన కేశాలను హైదరాబాద్‌లోని కోట సంపత్‌కుమార్ ద్వారా ముంబయికి పంపిస్తాడు. అక్కడ తయారయ్యే విగ్గులు బాధితులకు అందేలా కృషిచేస్తున్నాడు. ఇప్పటి వరకు మూడుసార్లు తన జుట్టును దానం చేశాడు.

● వెంకటహరీశ్‌ది అరుదైన ఏబీ పాజిటివ్ టైప్2 బ్లడ్ గ్రూపు. ఆపద, అత్యవసర సమయంలో ఈ రక్త గ్రూపునకు చెందినవారు పడుతున్న ఇబ్బందులు గమనించాడు. వారికి అండగా నిలవాలని నిర్ణయించుకొని.. క్రమం తప్పకుండా తన రక్తాన్ని దానం చేస్తున్నాడు. ఇప్పటి వరకు 30సార్లు రక్తదానం చేశాడు.

● తన వివాహం రోజున కూడా రక్తదాన శిబిరం నిర్వహించాడు. కొవిడ్ సమయంలో ప్లాస్మా దానం కూడా చేశాడు.

మానవత్వం పెరగాలి - సున్నం వెంకట హరీశ్

మనం మనుషులం. మనలో మానవత్వం పెరగాలి. అందుకే చుట్టూ బాధలతో కనిపించే రోగులను ఆదుకోవడానికి ముందుకు వచ్చాను. కుటుంబ సభ్యులతోపాటు మిత్రుల సహకారంతో కేశదానం, రక్తదానం చేయడం ఆనందంగా ఉంది. ఇప్పటికి 30 పర్యాయాలు రక్తదానం, 3 పర్యాయాలు కేశదానం చేశాను.

హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

మహానంది, న్యూస్‌టుడే: ఎం.తిమ్మాపురంలోని అంకాలపరమేశ్వరీదేవి ఆలయం ఆవరణలో ఈనెల 29వ తేదీన జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, సమరసత సేవా నాయకులు విజ్ఞప్తి చేశారు. మహానందితోపాటు బుక్కాపురం గ్రామాల్లో గురువారం ర్యాలీలతో కరపత్రాల పంపిణీ, బుక్కాపురంలో ఇంటింటికీ తిరిగి ఆహ్వానించారు. మార్తల జనార్దన్‌రెడ్డి, లక్కాకుల చిన్నకాశయ్య, భూమా గోపాలకృష్ణ, చింతకుంట్ల శ్రీనివాసులు, గోపవరం శ్రీనివాసులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో ఆహ్వాన పత్రాలతో ర్యాలీ చేస్తున్న వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ నాయకులు

వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు

ఆత్మకూరు పట్టణం: వాజ్‌పేయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మోమిన్ షబానా

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే : భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాల కార్యక్రమం భాజపా నియోజకవర్గం బాధ్యులు మోమిన్ షబానా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. భాజపా కార్యాలయంలో వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. భాజపా పట్టణాధ్యక్షుడు రవీంద్రరెడ్డి, వెంకటరామిరెడ్డి, మహానంది మండలాధ్యక్షుడు కిరణ్‌కుమార్‌గౌడు పాల్గొన్నారు.

ఆత్మకూరు: వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను ఆత్మకూరులో భాజపా సీనియర్ నాయకులు మల్లెల కృష్ణారెడ్డి, విశ్వరూపాచారి నిర్వహించారు. గౌడ్‌సెంటర్‌లో వాజ్‌పేయి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కరివేన వృద్ధాశ్రమంలో వృద్ధులకు, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

మిడుతూరు: మండల కేంద్రం మిడుతూరులో వాజ్‌పేయి జయంతి వేడుకలు నిర్వహించారు. నాయకుడు చిట్టిబాబు మాట్లాడుతూ.. వాజ్‌పేయి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల భాజపా అధ్యక్షుడు రాజారెడ్డి, రామ్మోహన్, రామకృష్ణనాగరాజు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు: మిడుతూరులో నివాళి అర్పిస్తున్న భాజపా నాయకులు

(c) eenadu

పోటీతత్వంతోనే విద్యార్థులు రాణిస్తారు

పోటీలకు హాజరైన విద్యార్థులు

బహుమతులు ఇస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలంటే పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ అన్నారు. కోవెలకుంట్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో మౌనాచారి (ఎనిమిదో తరగతి), షాకీర్ (ఏడో తరగతి), సాజిద్ (ఏడో తరగతి) వరుస స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధీర్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పరీక్ష రాస్తున్న బాలబాలికలు

విజేతలతో ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు

బనగానపల్లి (గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం ఇల్లూరుకొత్తపేట గ్రామంలోని పెండేకంటి వ్యాస్ స్కూల్‌లో ప్రిన్సిపల్ గజేష్ సురేంద్ర, ఏవో సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్ విభాగంలో పోటీలు జరిగాయి. పోటీల్లో చత్రుషే (ఎనిమిదో తరగతి), ప్రత్యూష (తొమ్మిదో తరగతి), జస్విత (తొమ్మిదో తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

యువత చేతుల్లోనే దేశ భవిత

వెంగళాంపల్లె (ప్యాపిలి), న్యూస్‌టుడే: యువత చేతుల్లోనే దేశ భవిత ఉందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నవీనపాటి పేర్కొన్నారు. జాతీయ సేవా పథకంలో భాగంగా గురువారం మండలంలోని వెంగళాంపల్లె గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రోడ్డు భద్రతా నియమాలు, ఓటర్ నమోదు వంటి పలు అంశాలపై ప్లకార్డులతో వీధుల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మెప్పును పొందాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

స్వామిత్వ సర్వే పూర్తి చేయాలి

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో స్వామిత్వ సర్వేను సకాలంలో ఉద్యోగులు పూర్తి చేయాలని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప గురువారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. మండలంలోని కోటపాడు, బోయలకుంట్ల, జీనేపల్లి, యర్రగుంట్ల, గుంప్రమానదిన్నె గ్రామాల్లో స్వామిత్వ సర్వే కొనసాగుతుందన్నారు.

అడ్డదిడ్డం.. అడిగేదెవరు!

డోన్‌లో అనధికారికంగా పార్కింగ్

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ పట్టణ జనాభాతో పాటు వివిధ పనుల నిమిత్తం ఆయా గ్రామాల నుంచి వచ్చే జనంతో ప్రధాన ప్రాంతాలు కిక్కిరిసి పోతున్నాయి. దీంతో పాటు వాహనాల రద్దీ పెరిగిపోతోంది. పట్టణంలోని ప్రధాన రహదారులు, వీధుల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. ఈ నేపథ్యంలో ప్రజలతో పాటు వాహనాల చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకైన దారుల్లో ద్విచక్రవాహనాలు, ఆటోలను ఆపేస్తుండటంతో వాహన రాకపోకలు, పాదచారులు నడిచేందుకు అవస్థలు పడాల్సిన పరిస్థితి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకునే దిక్కే లేకుండాపోయింది.

మార్కెట్ ప్రాంతంలో అడ్డంగా నిలిపిన ఆటోలు

పట్టించుకోని యంత్రాంగం

☛ మున్సిపల్ పరిధిలో ఆటోలు, ద్విచక్రవాహనాలు, కార్లను ఎక్కడ పడితే అక్కడ నిలుపుతూ రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారు. పట్టణంలో 35 వేలకు పైగా పలు రకాల వాహనాలు నిత్యం ప్రధాన రహదారుల్లో రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనాల రద్దీ పెరిగిపోవడంతో వాటిని నిలిపేందుకు అనువైన స్థలాలు లేక రోడ్లపైనే నిలపడంతో పాదచారులకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన మార్గాల్లో బ్యాంకులు, వ్యాపార దుకాణాల వద్ద వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు చోటు లేక చోదకులు ఇక్కట్లు పడాల్సి వస్తోంది.

☛ ఉపరితల వంతెన కింద పోలీసుశాఖ వారు ఉపరితల వంతెన కింద పలు చోట్ల ఐదు పిల్లర్ల వరకు వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలాలు చూపించినా గానీ.. మరెక్కడా లేదు. ప్రధాన ప్రాంతాల్లో పార్కింగ్ చేసేందుకు అనువైన స్థలం లేక రోడ్లపైనే వాహనాలను అడ్డంగా నిలుపుతున్నారు.

☛ పాతబస్టాండులో కూరగాయల మార్కెట్‌కు వచ్చే వారు వాహనాలను నిలిపేందుకు సెల్లార్ ఉన్నా.. అక్కడ కాకుండా రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా అడ్డదిడ్డంగా నిలుపుతున్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

☛ పట్టణంలో రైల్వే గేట్ల మధ్యలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద, మెయిన్‌బజార్‌లో వ్యాపార సముదాయాల వద్ద, పంచాయతీరాజ్ అతిథి భవనం సమీపంలోని రోడ్డుపై, కొత్త ఎల్ఐసీ కార్యాలయం ఎదుట, రాజారెడ్డి సెంటర్ వెనుక వీధిలో, కంబాలపాడు సర్కిల్ నుంచి ప్రధాన రహదారి మలుపు వరకు, పాతబస్టాండులో ఎరువుల దుకాణం వీధిలో, ఉపరితల వంతెనకు ఇరువైపులా, యూనియన్ బ్యాంకు ప్రాంతం తదితర ప్రాంతాల్లో అడ్డంగా నిలిపేస్తున్నారు.

☛ మార్గాలు, హోటళ్లు, బ్యాంకులు, ఆసుపత్రులు, కిరాణా దుకాణాల వద్ద ఎక్కువగా ఈ పరిస్థితి నెలకొంటోంది. ఇరుకైన దారులపై ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లను నిలపడంతో ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రజలకు ఇబ్బంది మారుతోంది.

☛ పాతబస్టాండులో కూరగాయల మార్కెట్ వద్ద రోడ్లకు ఇరువైపులా తోపుడుబండ్లు నిలపడం పరిపాటిగా మారింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లె: 80085 73763

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ఐదవమ్మ కాలనీలో అంతర్గత వీధుల్లో సీసీ రహదారులు, మురుగు కాల్వలు లేక ఇబ్బంది పడుతున్నాం. - సుబ్బరాయుడు.

✔: త్వరలో పనులు కల్పిస్తాం. -ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

?: పట్టణంలోని అంకాలమ్మ గుడి వెళ్లే దారిలో మురుగు కాల్వ అధ్వానంగా మారింది. -వెంకటయ్య, సాలకుడు.

✔: పరిశీలించి పరిష్కరిస్తాం పనులు చేయిస్తాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని వనికెదిన్నె బీసీ కాలనీలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలి. - ప్రవల్లిక.

✔: వీధిదీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - షరీఫ్ ఉన్నీసా, పంచాయతీ కార్యదర్శి.

అహోబిలం (ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: అహోబిలం గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాల పరిసరాల్లో ప్రధాన రోడ్డులో వీధి దీపాలు లేక అంధకారం నెలకొంది. - రమణ, అహోబిలం.

✔: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - సుదర్శన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి.

సంజామల, న్యూస్‌టుడే: ?: ముదిగేడు గ్రామంలోని చాలా వీధుల్లో మురుగు కాల్వలు శుభ్రం చేయక పోవటంతో దోమలతో ఇబ్బంది పడుతున్నాం. - వెంకటేశ్వర్లు.

✔: మురుగు నిల్వ ఉండకుండా శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటాం. -రామసుబ్బయ్య, ఇన్‌ఛార్జి ఎంపీడీవో.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: పాతబస్టాండు సర్కిల్ సమీపంలో కాల్వలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ప్రవహించడం లేదు. -నారాయణ, పాతబస్టాండు ఏరియా.

✔: సిబ్బందితో వ్యర్థాలను తొలగించి పరిష్కరిస్తాం. - సునీల్, శానిటరీ ఇన్‌ఛార్జి అధికారి.

?: తారకరామానగర్‌లో ఉలిగమ్మ గుడి పక్కనున్న వీధిలో 'హెచ్చు' తక్కువగా [illegible] వేశారు. చదును చేయించాలి. - దస్తగిరి, తారకరామానగర్.

✔: చదును చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. - సురేష్, మున్సిపల్ ఏఈ.

కష్టపడేవారికే పార్టీలో గుర్తింపు


ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న శ్రీనివాసులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: కష్టపడేవారికే పార్టీలో గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. తెదేపా నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన నర్సింహ శ్రీనివాసులు యాదవ్ గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోట్లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. తన నియామకానికి తోడ్పాటునందించిన ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, నాయకులు లక్ష్మీనారాయణయాదవ్, హరున్, శ్రీరాములు, గోవిందు, గురుస్వామి పాల్గొన్నారు.

దారి అధ్వానం.. అవస్థలు అధికం

ఆళ్లగడ్డ మండలంలోని ఎస్.లింగందిన్నె గ్రామంలోని స్వామియార్ల రస్తాలో జగనన్న కాలనీలో రోడ్డు అధ్వానంగా మారింది. మట్టి రోడ్డు కావడంతో వర్షాలకు గుంతలు పడ్డాయి. ద్విచక్రవాహనాలు తిరిగేందుకు వీలులేకపోవడంతో కాలనీలో నివాసం ఉంటున్న వారు దూరాన వాహనాలు నిలిపి వెళ్తున్నారు. వానలు పడితే కనీసం నడిచేందుకు కూడా వీలుపడటం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. రోడ్డు నిర్మించి సమస్య తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఎస్.లింగందిన్నె(ఆళ్లగడ్డ గ్రామీణం)

వృథాగా విద్యుత్తు స్తంభాలు

డోన్ మున్సిపాలిటీ పరిధిలోని కొండపేటలో నీటి ట్యాంకుల సమీపంలోని వీధిలో విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు తీసుకువచ్చారు. వాటిల్లో కొన్ని ఏర్పాటు చేయగా.. మరి కొన్నింటిని ఏర్పాటు చేయకుండా వృథాగా ఉంచారు. ఆ సరైన ప్రాంతంలో స్తంభాలను ఏర్పాటు చేసి తీగలను అమర్చాలని పుర ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా విద్యుత్తు శాఖ, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటే ఆ వీధిలోని ప్రజలకు మేలు చేకూరుతుంది.
– న్యూస్‌టుడే, డోన్ పట్టణం

నిరుపయోగంగా బస్సు ప్రాంగణం

రుద్రవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద 2006లో నిర్మించిన బస్సు ప్రాంగణం అలంకారప్రాయంగా మారింది. గ్రామానికి బయట నిర్మించడంతో ప్రయాణికులు అక్కడికి వెళ్లడం లేదు. ప్రయాణికులు రాకపోవడంతో ప్రాంగణానికి బస్సులు రావడం లేదు. బస్సులు గ్రామంలోని ప్రధాన కూడలిలో ఆపడంతో ప్రజలు సైతం అక్కడే నిరీక్షిస్తున్నారు. అధికారులు స్పందించి ప్రయాణ ప్రాంగణాన్ని గ్రామంలోని ప్రధాన కూడలిలో నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రుద్రవరం

ప్రమాదాల నివారణకు కంచె

ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో మద్దిలేటి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలోని గుండంలో ప్రమాదాల నివారణకు ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. స్వామి, అమ్మవారి దర్శనం కోసం వచ్చిన వారు ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురయ్యేవారు. పోలీసుల సూచనల మేరకు ఆలయ ఈవో, ఉప కమిషనర్ రామాంజనేయులు నీటి గుండం చుట్టూ ఎవరూ ఈతకు వెళ్లకుండా రక్షణ కంచెను ఏర్పాటు చేసి ప్రమాద సూచికను ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, ఆర్ఎస్ రంగాపురం(బేతంచెర్ల)

బస్సు, కారు ఢీ.. నలుగురికి గాయాలు

పేరాయిపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని పేరాయిపల్లె మెట్ట వద్ద 40వ జాతీయ రహదారిపై గురువారం నంద్యాల నుంచి ఆళ్లగడ్డ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును కారు ఢీకొట్టింది. హైదరాబాద్ నుంచి పుదుచ్చేరికి వెళ్తున్న కారు బస్సును దాటే క్రమంలో అదుపు తప్పి ఢీ కొట్టడంతో కారులో ఉన్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

క్రైం కార్నర్

కానిస్టేబుల్‌పై యువకుడి దాడి

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని తారకరామనగర్‌లో గంజాయి మత్తులో ఓ యువకుడు కానిస్టేబుల్‌పై దాడికి యత్నించిన ఘటన గురువారం చోటుచేసుకుంది. తారకరామానగర్‌కు చెందిన సిద్ధు అనే యువకుడు కారును అతివేగంగా నడుపుతూ కాలనీ వాసులను భయభ్రాంతులకు గురిచేశాడు. కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు ఒక కానిస్టేబుల్, ఒక హోంగార్డు అక్కడికి వెళ్లారు. అదుపులో తీసుకునేందుకు ప్రయత్నించగా గంజాయి మత్తులో ఉన్న సిద్ధు.. కానిస్టేబుల్‌పై దాడి చేశాడు. మరికొందరు పోలీసులు వచ్చి అతన్ని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

ప్యాపిలిలో రెండు ఇళ్లలో చోరీ

ప్యాపిలి, న్యూస్‌టుడే: పట్టణంలోని హుస్సేనాపురం వీధిలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న సీఐ వెంకట్రామిరెడ్డి, ఎస్సై నాగార్జున సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బాధితులు సాయికిరణ్‌రెడ్డి, పెద్దయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడగా.. జె.ధరణి, ఆర్.నీలమ్మ ఇంట్లో చోరీ యత్నానికి పాల్పడినట్లు తెలిపారు. సాయికిరణ్‌రెడ్డి ఇంట్లో 2.5 తులాల బంగారు నగలు, 20 తులాల వెండి, పెద్దయ్య ఇంట్లో అరతులం బంగారం, 10 తులాల వెండి చోరీ చేసినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలో శుక్రవారం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి గురువారం తెలిపారు. ఆస్థానం రోడ్డు, లాల్‌మసీదు వీధి, ఖాజీవాడ, గోపాల్‌నగర్‌లో రూ.2 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ కాల్వలు ప్రారంభిస్తారని తెలిపారు.

ముక్కోటి ఉత్సవాలకు ఏర్పాట్లు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులోని మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో ఈనెల 28 నుంచి 31 వరకు ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ రంగాపురం ముఖ ద్వారం వద్ద, పట్టణంలో స్టేట్‌బ్యాంకు ఎదుట మద్దిలేటి నరసింహస్వామి చిత్రాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: మండలంలోని లక్షుంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గోడలకు రంగు కోల్పోయి అధ్వానంగా మారింది. ఇక్కడ 50 మంది విద్యార్థులు చదువుతున్నారు. స్పందించిన వివేకానంద సేవా సమితి సభ్యులు దాతల సహకారంతో పాఠశాలకు రంగులు వేయించారు. అలాగే పైకప్పునకు మరమ్మతులు చేయించారు. దాతల సాయంతో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు సమితి స్థాపకుడు జగన్‌మోహన్ తెలిపారు.

డోన్ పట్టణం బైబిల్ మిషన్ చర్చిలో..

ఆళ్లగడ్డ: జనసేన కార్యాలయంలో..

బేతంచెర్ల పట్టణం సిమెంట్‌నగర్‌లో..

క్రీస్తు సందేశం.. మానవాళికి సన్మార్గం

చాగలమర్రి పట్టణంలో..

ఏసు క్రీస్తు చూపిన మార్గం లోకానికి శ్రేయస్కరమని, మానవాళికి అనుసరణీయం క్రైస్తవ బోధకులు పేర్కొన్నారు. ఆళ్లగడ్డ, డోన్, బనగానపల్లి నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్ పట్టణం, కొలిమిగుండ్ల.

ప్యాపిలి: సందేశాన్ని వినిపిస్తున్న పాస్టర్

శిరివెళ్ల: యర్రగుంట్ల మార్తోమా చర్చిలో..

బనగానపల్లి సీఎస్ఐ చర్చిలో..

బనగానపల్లి మండలం అమడాలలో..

ఆళ్లగడ్డ మండలం బత్తలూరు గ్రామంలో..

మోక్షధామం నిర్మాణానికి విరాళం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: మోక్షధామం నిర్మించేందుకు డోన్‌కు చెందిన ఆర్యవైశ్య గుర్రప్పస్వామి సంఘం సభ్యులు ముందుకు వచ్చారు. గురువారం స్థానిక పాతపేటలోని అమ్మవారిశాలలో రూ.1,01,116 నగదును డోన్ ఆర్యవైశ్య మోక్షధామం కమిటీకి విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మోక్షధామం కమిటీ సభ్యులు కొత్రికె హరికిషన్, బైసాని రాజు, జొన్నలగడ్డ విశ్వనాథం, కేతపల్లి సుదర్శన్‌గుప్తా, జొన్నలగడ్డ శ్రీధర్, శివపురం రాజేష్, గుర్రప్ప స్వామి కమిటీ సభ్యులు శ్రీనివాసులు, పార్థసారథి పాల్గొన్నారు.

నిర్వాహకులకు విరాళాన్ని అందిస్తున్న సంఘం సభ్యులు

రుణం సద్వినియోగం.. ఉపాధికి ఊతం

మనిషి అభివృద్ధి చెందాలంటే పొదుపు అవసరం. సంపాదించే దాంట్లో కొంత ఆదాయం మనది కాదని ఆదా చేస్తే అత్యవసరాలకు భవిష్యత్తు తరాలకు భరోసా ఉన్నట్లే. పొదుపు సంఘంలో చేరినంత వరకు వారు సాధారణ మహిళలు. కానీ అందులో చేరాక వారికి లోకరీతి తెలిసింది. సంఘటితంగా ఆలోచించి.. రూపుదిద్దుకొన్నవే ఈ వ్యాపారాలు. తొలుత తక్కువ మొత్తంలో ప్రారంభించి.. వారి స్వయం శక్తి సామర్థ్యాలతో ఒక్కో మెట్టుతో అభివృద్ధి చెందారు. చిరు వ్యాపారాలు చేపట్టి ఆర్థిక స్వావలంబన సాధించిన వారు ఇప్పుడు పొదుపు గ్రూపుల సభ్యులకు మార్గదర్శకంగా నిలుస్తున్నారు.

కుటుంబానికి అండగా..

బనగానపల్లి పట్టణానికి చెందిన పి.లక్ష్మీదేవి అనే పొదుపు మహిళ మిఠాయిల దుకాణం ఏర్పాటు చేసి రాణిస్తూ లాభాలు గడిస్తున్నారు. పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వర పొదుపు గ్రూపులో సభ్యురాలిగా ఎనిమిదేళ్ల క్రితం చేరారు. వివిధ బ్యాంకుల ద్వారా రూ.8 లక్షల పొదుపు రుణం తీసుకుని వ్యాపారం ప్రారంభించింది. వ్యాపారం సాగుతుండటంతో నెలకు రూ.12 వేలు ఆదాయం వస్తున్నట్లు మహిళ తెలిపారు. ప్రతి రోజు రూ.400-500లు కూలీ వస్తుందన్నారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా వ్యాపారం సాగుతున్నట్లు చెప్పారు. పలువురు మహిళలకు స్ఫూర్తిగా నిలిచారు.
– న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

స్వశక్తితో ముందడుగు

బేతంచెర్ల పట్టణంలోని అల్లాబకాష్ దర్గా కాలనీకి చెందిన షేక్ నూర్జహాన్ 15 ఏళ్ల కిందట పొదుపు సంఘంలో చేరారు. బ్యాంకు రుణం రూ.లక్ష, స్త్రీనిధిలో రూ.లక్ష, పొదుపు అంతర్గత రుణం రూ.50 వేలు తీసుకున్నారు. దీంతో దుస్తుల దుకాణం ఏర్పాటు చేసుకున్నారు. వచ్చిన పొదుపును సద్వినియోగం చేసుకుంటూ పెద్ద కుమార్తె వివాహం చేశారు. రెండో కుమార్తెను పీజీ వరకు చదివించారు. దుస్తుల వ్యాపారం ద్వారా నెలకు రూ.25 వరకు ఆదాయం సంపాదిస్తున్నారు. దుస్తుల వ్యాపారంతో పాటు కిరాణా సరకులు సైతం విక్రయిస్తూ ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు.
– న్యూస్‌టుడే, బేతంచెర్ల

సనాతన ధర్మం గొప్పది

ప్రసంగిస్తున్న రామకృష్ణానందస్వామి

మాయలూరు(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: సనాతన ధర్మం చాలా గొప్పదని ఆళ్లగడ్డ శంకరానందాశ్రమ నిర్వాహకులు రామకృష్ణానంద స్వామి అన్నారు. మాయలూరు చెన్నకేశవస్వామి ఆలయ ఆవరణలో గురువారం ఏర్పాటైన హిందూ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేశ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. ఛత్రపతి శివాజీ, రామకృష్ణ పరమహంస లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆళ్లగడ్డ న్యాయవాది నీలకంఠం, ఆళ్లగడ్డ ఆర్ఎస్ఎస్ సహాయ కార్యదర్శి గంగాధర్, మాయలూరు శివట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఎరువు, పురుగు మందుల దుకాణాల్లో రైతులు కొనుగోలు చేస్తే వాటి రసీదులను తీసుకోవాలని ఏవో సుధాకర్ సూచించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: యర్రగుంట్ల ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉర్దూ, జడ్పీ పాఠశాలలు రాత్రి సమయాల్లో మందుబాబులకు అడ్డాగా మారాయని విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన హరికృష్ణ యర్రగుంట్ల గ్రామానికి చెందిన 30 మంది కార్పెంటర్లకు స్థానిక పోస్టాఫీసులో ప్రమాద బీమా చేయించేందుకు అవసరమైన నగదును అందించారు.

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: డోన్ గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 30 కేసుల్లో స్వాధీనం చేసుకున్న మద్యాన్ని ఎక్సైజ్ అధికారులు గురువారం ధ్వంసం చేశారు.

బాచేపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె గ్రామం నుంచి కొండంపల్లె వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. రోడ్డు ధ్వంసమై గతుకులతో నిండటంతో ప్రయాణాలకు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు.

శాంతినగరం(ఆళ్లగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే: మండలంలోని శాంతినగరం గ్రామంలో డ్రైనేజీ నిర్మాణాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధుల్లో సీసీ రోడ్లు లేక దెబ్బతిన్న మట్టి దారుల్లో అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు.

అవుకు, న్యూస్‌టుడే: అవుకు గ్రామ పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు క్రిస్మస్ సందర్భంగా స్థానిక రైస్‌మిల్లు యజమాని శంకర్ ఉచితంగా బియ్యం అందజేశారు. ఒకోవ్యక్తికి 25 కిలోల ప్రకారం 23 మందికి పంపిణీ చేశారు.

సంజామల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు డా.బీఆర్.అంబేడ్కర్ చూపిన మార్గంలో నడవాలని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు ఓబయ్య అన్నారు. పేరుసోముల ఎస్సీ కాలనీలో గురువారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రైతుల తరఫున గళం ఎత్తిన రైతు సంఘం నాయకుడిపై పీడీ యాక్టు పెట్టడం సిగ్గుచేటని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అనకాపల్లిలో బల్క్ డ్రగ్స్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం రైతుల భూముల్ని లాక్కోవడాన్ని నిరసిస్తూ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజుపై పీడీ యాక్టు నమోదు చేశారన్నారు.

అవుకు, న్యూస్‌టుడే: అవుకు పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై రాజారెడ్డిని నంద్యాలకు బదిలీ చేశారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చాయి.

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని 3వ వార్డు వైకాపా నాయకుడు రాజాకు చెందిన రెండు కార్ల అద్దాలు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని బాధితుడు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఏకమైన బావితరం

బావిలో పూడిక తీస్తున్న సేవకులు

స్పందనకు వందనం

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: కొలిమిగుండ్ల మండలంలోని నందిపాడు గ్రామంలో పురాతన సుద్దబావి పూడికతో నిండి నిరుపయోగంగా మారింది. సమస్యను తెలియజేస్తూ.. 'ఈనాడు'లో ఈనెల 21వ తేదీన 'అలనాటి బావి.. ఆదరణ కోల్పోయి' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. కథనానికి నందిపాడు గ్రామస్థులతో పాటు ఆర్ఎస్ఎస్, పూర్వసంపద రక్షణ సేవకులు, మన ఊరు- మన బడి- మన బాధ్యత సేవకులు, చింతలాయపల్లె గ్రామస్థులు దాదాపు వంద మంది దాకా స్పందించారు. అందరూ కలిసి గురువారం పూడిక తీత పనులు చేపట్టారు. వీరందరికీ భోజన సదుపాయాలను గ్రామానికి చెందిన రామాంజనేయులురెడ్డి, శంకర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, లోక్‌నాథ్‌రెడ్డి సమకూర్చారు.

ఉత్సవాలకు సర్వం సిద్ధం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని జమ్మలమడుగు రోడ్డులో వెలసిన అష్టలక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 30న వైకుంఠ ఏకాదశి భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఆలయంలో ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు.

(c) eenadu

పిడుగురాళ్ల లూథరన్ చర్చిలో ప్రార్థనలు

రెంటచింతలలోని కానుక మాత చర్చిలో సందేశం ఇస్తున్న గురువు జోజిరెడ్డి

కరుణామయుడికి జేజేలు

క్రీస్తు బోధనలు అనుసరణీయమని.. ప్రేమ, దయ, కరుణతో తోటివారికి తోడ్పాటు అందించాలని పలువురు వక్తలు సూచించారు. గురువారం జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేకులు కోసి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. మత గురువులు ఏసు జననం, పండగ విశిష్టతను వివరించారు. ఏసుక్రీస్తును స్తుతిస్తూ గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. **- న్యూస్‌టుడే, బృందం**

సాగర్‌మాత ఆలయంలో కేక్ కోస్తున్న ఫాదర్ జోసెఫ్ బాలసాగర్ తదితరులు

చిలకలూరిపేట నిరీక్షణ ప్రార్థనమందిరంలో..

వినుకొండ మండలం నరగాయ పాలెం చర్చిలో..

వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో ఈ నెల 30న జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవం సందర్భంగా నిర్వహించే ఉత్తర ద్వార దర్శనానికి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ మాడ వీధుల్లో, బంగారు దక్షిణావృత శంఖం తీర్థం తీసుకునేందుకు వెళ్లేందుకు అవసరమైన క్యూలైన్లు నిర్మించారు. క్యూలైన్లో వచ్చే భక్తులకు ఎండ పడకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు క్యూలైన్లో నిలబడకుండా ఉండేలా ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చారు. ఇప్పటికే సుమారు 300 మంది రూ.500 ఆన్‌లైన్లో చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు. ఉదయం 5 గంటల నుంచి 6 గంటల మధ్య ప్రతి అరగంటకు ఒక స్లాట్‌ను ఆన్‌లైన్ భక్తులకు కేటాయించారు. 30వ తేదీ తెల్లవారుజామున 4 గంటలకు స్వామివారు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిస్తారు. భక్తులు 29వ తేదీ రాత్రి జాగరణ నిర్వహించి వేకువజామునే స్వామివారి దర్శనం చేసుకుంటారు.

66 గ్రామాలు.. 3,01,798 ఎకరాలు

నాలుగో విడత రీసర్వేకు రంగం సిద్ధం

నరసరావుపేట, న్యూస్‌టుడే

జిల్లాలో నాలుగో విడత రీసర్వేకు రంగం సిద్ధమైంది. వచ్చే నెల 2వ తేదీ నుంచి 66 గ్రామాల.. 3,01,798 ఎకరాల భూమి రీసర్వే చేసేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో రీసర్వే తప్పుల తడకగా జరిగింది. ఆ సమస్యలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తే వేలాది ఫిర్యాదులందాయి. వాటిని పరిష్కరిస్తూనే కూటమి ప్రభుత్వం రీసర్వే చేపట్టింది. మూడో విడత రీసర్వే ప్రస్తుతం తుది దశకు చేరింది. రైతుల సమక్షంలో కొలతలు వేస్తుండటంతో అభ్యంతరాలు లేకుండానే ప్రక్రియను పూర్తి చేస్తున్నారు.

మూడు రెవెన్యూ డివిజన్లలో.. జిల్లాలో నాలుగో విడత రీసర్వేకు ఎంపిక చేసిన గ్రామాలన్నీ రెవెన్యూపరంగా అధిక విస్తీర్ణం ఉన్నవి. నరసరావుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని రొంపిచర్ల మండలం విప్పర్లలో 10,486 ఎకరాలు, బొల్లాపల్లి మండలం గరికపాడులో 7,965, మేళ్లవాగులో 5,028 ఎకరాలు, పసుమర్రు(చిలకలూరిపేట)లో 7,343, ఇనిమెళ్లలో 5,201, కొండ్రముట్ల(ఈపూరు)లో 7,010, నూజండ్లలో 6,003, కొప్పుకొండ(వినుకొండ)లో 6,014 ఎకరాల భూమి ఉంది. గురజాల రెవెన్యూ డివిజన్ భట్రుపాలెం(దాచేపల్లి మండలం)లో 7,182 ఎకరాలు, కొలగుట్ల(దుర్గి)లో 5,099, గురజాల మండలం వ్వగురపాడులో 5,531, గొట్టిముక్కలలో 5,918, మాచవరం మండలం పిన్నెల్లిలో 10,214, వేమవరంలో 9,186, నాగులవరం(మాచర్ల)లో 5,491, పిడుగురాళ్ల మండలం జానపాడులో 6,471, గుత్తికొండలో 6,422, రెంటచింతలలో 5,385, గోలిలో 6,739, వెల్దుర్తిలో 7,820, పట్టెపీడులో 6,694 ఎకరాల విస్తీర్ణం ఉంది. సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ముప్పాళ్ల మండలం మాదలలో 7,796 ఎకరాలు, గుండ్లపల్లి(నకరికల్లు)లో 6,026, నెమలిపురి(రాజుపాలెం)లో 5,014, పణిదం(సత్తెనపల్లి)లో 5,076 ఎకరాల భూమిని రీసర్వే చేయనున్నారు.

బృందాల నియామకం.. గురజాల రెవెన్యూ డివిజన్లో 24, నరసరావుపేట డివిజన్లో 16, సత్తెనపల్లి డివిజన్లో 26 గ్రామాల్ని ఎంపిక చేశారు. మొత్తం 66 గ్రామాల్లో రీసర్వేకు 88 రోవర్లు అవసరమని గుర్తించారు. 3,01,798.58 ఎకరాల భూమి కొలతలు నిర్వహించేందుకు గ్రామాల వారీగా బృందాలను నియమించారు. 5 వేలకు పైబడి భూమి విస్తీర్ణమున్న గ్రామాల్లో రెండు చొప్పున బృందాలు రీసర్వే చేస్తాయని రెవెన్యూ అధికారులు తెలిపారు.

భూమి కొలతల్లో సర్వే, రెవెన్యూ శాఖ ఉద్యోగులు

సాంకేతిక దన్ను.. అక్రమాలపై కన్ను

స్త్రీనిధి రుణాలు దుర్వినియోగం కాకుండా చర్యలు

రామకృష్ణాపురం (సత్తెనపల్లి), పెదకూరపాడు, న్యూస్‌టుడే

స్త్రీనిధి రుణాల మంజూరులో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని అమల్లోకి తెచ్చింది. మొన్నటివరకు స్త్రీనిధి బ్యాంకు వరకే ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ వినియోగం ఉండేది. దీన్ని మండల సమాఖ్యలు, సంఘాలకు అనుసంధానం చేశారు. సభ్యులు తీసుకున్న రుణాలకు సంబంధించి అసలు ఎంత, వడ్డీ రూపంలో ఎంత కట్టాలనేది ఇది లెక్కించి చూపిస్తుంది. తద్వారా అక్రమాలకు అడ్డుకట్ట పడి పారదర్శకత, జవాబుదారీతనం పెరగబోతోంది.

రుణాల సద్వినియోగంపై చైతన్య ప్రదర్శన

డ్వాక్రా సంఘాలు: 35,948 సభ్యుల సంఖ్య: 3,59,000

ఈ ఏడాది స్త్రీనిధి రుణ పంపిణీ లక్ష్యం: రూ.486 కోట్లు (17,713 సంఘాలకు)

✦ వైకాపా ప్రభుత్వంలో అమరావతి, అచ్చంపేట మండలాల్లో స్త్రీనిధి రుణాలు రూ.కోట్లు పక్కదారి పట్టాయి. విచారణ చేసి కొందరిపై చర్యలు తీసుకున్నారు. స్త్రీనిధి రుణాలు జేబుల్లో వేసుకున్న వారి ఆస్తులు జప్తు చేసి బాధిత డ్వాక్రా సంఘాలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించడంతో పకడ్బందీగా విచారణచేసి బాధ్యులపై చర్యలకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది.

✦ సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లోని మిగిలిన మండలాల్లోనూ స్త్రీనిధి రుణాలను డ్వాక్రా మహిళలకు తెలియకుండా చాలామంది యానిమేటర్లు (వీవోఏ) తీసుకుని వాటిని తమ అవసరాలకు వాడుకున్నారు. చెల్లింపులకు వచ్చేసరికి రూ.కోట్లు బకాయి ఉండటంతో నూతన సంఘాలకు రుణాలు అందని దుస్థితి ఏర్పడింది. డ్వాక్రా మహిళలకు తెలియకుండా వారి పేరిట యానిమేటర్లు, డీఆర్‌డీఏ ఉద్యోగులు రుణాలు తీసుకునేందుకు ఆఫ్‌లైన్ పద్ధతిలో లావాదేవీలు కారణమయ్యాయని కూటమి ప్రభుత్వం గుర్తించింది.

రుణ పరిమితి.. నిబంధనలు ఇలా.. మండల సమాఖ్యల నిధుల ప్రామాణికంగా రుణాలిస్తారు. ఒక సమాఖ్య రూ.10 లక్షలు స్త్రీనిధి నోడల్ ఖాతాకు జమచేస్తే అంతే మొత్తం రుణంగా తీసుకునే వీలుంటుంది. మండలానికి రూ.18 నుంచి రూ.25 కోట్ల వరకు స్త్రీనిధి రుణాలు ఇవ్వాలనేది లక్ష్యం. గతంలోని 12 శాతం వడ్డీని 9 శాతానికి తగ్గించారు.

☛ ఇకనుంచి రుణాలకు వీవోఏలు సెర్ప్ ఎస్‌హెచ్‌జీ యాప్‌లో సీఐఎఫ్ లోన్ రిక్వెస్ట్ ద్వారా సీసీ లాగిన్‌కు ప్రతిపాదించాల్సి ఉంటుంది. సభ్యురాలి బయోమెట్రిక్ తీసుకున్న తర్వాతే రుణం మంజూరు చేస్తారు. రుణ అర్హత ఉన్న అన్ని సంఘాలకు రుణాలు అందజేయనున్నట్లు స్త్రీనిధి ఏజీఎం నరసింహారావు తెలిపారు.

ఎరువు.. బరువు

● పెరిగిన ధరలు ● రబీ పంటల సాగుపై ప్రభావం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

రబీలో పంటలు సాగు చేస్తున్న అన్నదాతలపై ఎరువుల ధరల పెరుగుదల ప్రభావం పడనుంది. బస్తాకు రూ.100 నుంచి రూ.150 వరకు పెరగడంతో జిల్లాలోని రైతులు రూ.కోట్ల భారం మోయాల్సి వస్తోంది. ముడి సరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి రావడం, అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరగడం దీనికి కారణమని వ్యాపారులు చెబుతున్నారు. యూరియా, డీఏపీ ధరల్లో మార్పు లేకున్నా.. మిగిలిన ఎరువుల ధరలు పెరిగాయి.

జిల్లాలో రబీ సీజన్లో సుమారు 59 వేల హెక్టార్లలో వివిధ పంటలు, సుమారు 20 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగు చేశారు. మొక్కజొన్న, వరి, కంది, శనగ, మినుము, పొగాకు, కూరగాయలు, పండ్లతోటలు వేశారు. ఆయా పంటలకు ఎరువుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఎకరానికి ఆరు నుంచి 10 బస్తాల వరకు ఎరువులు వేయాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. ఇందులో యూరియా 30 శాతం, పొటాష్, సూపర్ ఫాస్ఫేట్, మిశ్రమ ఎరువులు 70 శాతం వినియోగిస్తారు. మిశ్రమ ఎరువుల్లో పొటాష్, ఫాస్పరస్ వంటివి ఎక్కువగా ఉంటాయి. దేశీయంగా వీటి లభ్యత లేక ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు. వీటి ధరలు బాగా పెరగడంతో అన్ని రకాల ఎరువులపై ప్రభావం పడుతోంది. మరోవైపు యూరియా కావాలంటే వేరే ఎరువులు కూడా కొనుగోలు చేయాలని వ్యాపారులు లింకు పెట్టి రైతులపై అదనపు భారం వేస్తున్నారు. వ్యాపారులు ఎమ్మార్పీకే ఎరువుల్ని విక్రయించేలా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు.

ధరల పెరుగుదల ఇలా (రూపాయల్లో)..

ఎరువు	ఖరీఫ్‌లో	ప్రస్తుతం
పొటాష్	1700	1800
10:26:26	1720	1950
28:28:0	1800	1900
14:35:14	1800	1950
20:20:0.13	1350	1450
15:15:15 16:16:16	1450	1600

లేత గులాబీ వర్ణుడు.. వామనరూపుడు



ప్రత్యేకాలంకరణలో స్వామి

శ్రీమహావిష్ణువు అవతారాల్లో వామన అవతారానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. గొప్ప దానశీలి బలిచక్రవర్తిని పాతాళానికి తొక్కిన గాథను పురాణాల్లో వినే ఉంటాం. స్వయంగా ఆ గాథను తెలియజేసేలా ఆ వామన రూపంతో ఆ మహావిష్ణువు కొలువై, లేత గులాబీ వర్ణంతో శ్రీ త్రివిక్రమస్వామిగా అవతరించిన స్వయంభూ ఆలయం ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఒకే ఒక్కటి జిల్లాలోని పర్చూరు మండలం చెరుకూరులో ఉంది. ఇక్కడ స్వామివారు 9.30 అడుగుల ఎత్తున నాలుగున్నర అడుగుల వెడల్పుతో మూడు పాదాలతో ఏకశిలపై దర్శనమిస్తారు. ఈ శిలపై ఎందరో దేవతామూర్తులు, గురువులు కొలువై ఉన్నారు. ఆలయంలో స్వామి వారి గర్భ గుడి వెలుపల రామాయణం, భాగవతంలోని ముఖ్యఘట్టాల శిల్పాలు చెక్కారు. గర్భాలయాన్ని పూర్తిగా రాళ్లతో నిర్మించారు. నిత్యం వైఖానస ఆగమనం ప్రకారం పూజలు చేయడంతో పాటు వామన జయంతి, వైకుంఠ ఏకాదశి, శ్రీరామనవమి, ధనుర్మాస పూజలను రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిపిస్తోంది.

- న్యూస్‌టుడే, చెరుకూరు (పర్చూరు)

పల్లె పద్దుపై ప్రభుత్వ నిఘా!

నిధుల స్వాహాను అడ్డుకునేందుకు చర్యలు

పంచాయతీల ఖాతాలకు చేరిన ఆర్థిక సంఘం నిధుల్ని స్వాహా చేసేందుకు కొందరు సర్పంచులు సిద్ధమైనట్లు తెలుస్తోంది. పదవి నుంచి దిగిపోయే ముందు ఇంజినీర్లు, కార్యదర్శులతో కుమ్మక్కై పల్లె పద్దు ఖాళీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. పంచాయతీల నుంచి చెల్లించేందుకు పెట్టిన బిల్లుల్లో ఎక్కువగా నిధులను పక్కదారి పట్టించేవే ఉన్నట్లు గుర్తించి కూటమి ప్రభుత్వం నిఘా పెట్టింది.

నరసరావుపేట, న్యూస్‌టుడే

జిల్లాలో 527 గ్రామ పంచాయతీలు ఉండగా 519 పంచాయతీలకు తాజాగా 15వ ఆర్థిక సంఘం తొలివిడత బేసిక్, టైడ్ గ్రాంట్లు కలిపి రూ.30.78 కోట్లు జమచేశారు. జనాభాను బట్టి ఒక్కో గ్రామానికి రూ.6 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు సర్దుబాటు చేశారు. 2021లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైకాపా మద్దతుదారులు సింహభాగం గ్రామాల్లో సర్పంచులుగా ఎన్నికయ్యారు.

కొనసాగుతున్న విచారణలు.. నాలుగు నెలల కిందట పంచాయతీలకు జమైన ఆర్థిక సంఘం నిధుల్ని చాలాచోట్ల స్వాహా చేశారు. ఏఈలు, కార్యదర్శులతో కలిసి చిన్న పనులకు పెద్ద బిల్లులు చేసినట్లు రొంపిచర్ల, నూజండ్ల, వినుకొండ, రాజుపాలెం, అమరావతి, చిలకలూరిపేట, దాచేపల్లి, కారంపూడి మండలాల్లో చేసిన తనిఖీల్లో నిఘా విభాగంవారు గుర్తించారు. రూ.50 వేలకు పైబడిన పనులు చేసినా, కొనుగోళ్లు చేపట్టినా టెండర్లు పిలవాల్సి ఉండగా అదేమి లేకుండానే నిధులు డ్రాచేసినట్లు పీఆర్ కమిషనరేట్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. జిల్లాలో 64 మంది సర్పంచులపై ఫిర్యాదులు వెళ్లగా 12 మందిపై విచారణ జరుగుతోంది. మరో ఇద్దరి చెక్ పవర్ రద్దు చేశారు.

✦ పారిశుద్ధ్య పనులకు సాధారణ నిధులు (జనరల్ ఫండ్) 15 శాతం, ఆర్థిక సంఘం నుంచి 50 శాతం వరకు ఖర్చు చేసుకునే వెసులుబాటు ఉంది. దీన్ని అవకాశంగా చేసుకుని స్పెషల్ శానిటైజేషన్ పేరుతో రూ.లక్షలు కాజేసేందుకు తప్పుడు బిల్లుల్ని కొందరు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

అన్నింటికి నిధులు ఖర్చు చేసేలా చర్యలు.. పంచాయతీల్లో అన్ని హెడ్‌లకు (తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, సిబ్బంది జీతభత్యాలు) 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు డీపీవో నాగేశ్వరరావు నాయక్ తెలిపారు. ఒకే హెడ్‌కు సింహ భాగం నిధులు డ్రాచేసే పరిస్థితి ఉంటే అవకతవకలకు ఆస్కారం ఉంటుందన్నారు. ఆర్థిక సంఘం నిధులు పక్కదారి పట్టకుండా నిఘా పెట్టామని, ప్రతిపైసా ఖర్చును పర్యవేక్షిస్తామని ఆయన వివరించారు.

పోలీసుల అదుపులో జంట హత్యల కేసు నిందితులు?

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: దుర్గి మండలం అడిగొప్పల జంట హత్యల కేసు నిందితులు పోలీసులకు చిక్కినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. అడిగొప్పల గ్రామానికి చెందిన అన్నదమ్ములు కొత్త శ్రీరామ్మూర్తి, కొత్త హనుమంతు ఈ నెల 21న దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. గ్రామంలో ఆధిపత్యం కోసం వరుసకు బావ అయిన యాగంటి నరేశ్ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ హత్యలో మొత్తం 11 మంది ప్రమేయం ఉన్నట్లు నిర్ధారించి, కేసులు నమోదు చేశారు. ఇప్పటికే ఇద్దరు పోలీసుల అదుపులో ఉండగా.. ప్రధాన నిందితుడు యాగంటి నరేశ్ సహా మిగతా వారిని హైదరాబాద్‌లో గురువారం పల్నాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. రెండు రోజుల్లో అరెస్టు చూపించే అవకాశం ఉంది.

రైల్వేలో సౌర వెలుగులు

గుంటూరు రైల్వే డివిజన్ ఏర్పాటు: 2003

దీని పరిధిలోని స్టేషన్లు: 30కుపైగానే

నిత్యం రాకపోకలు సాగించే రైళ్లు: 90+

ఈనాడు – అమరావతి

సంప్రదాయ ఇంధన వనరులైన సౌర, పవన విద్యుత్తు ఉత్పత్తిని పెంచుకునే దిశగా రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. ఎల్ఈడీ దీపాల వినియోగం ద్వారా బిల్లుల భారం తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే అన్ని రైల్వే డివిజన్లకు సమాచారం అందగా.. గుంటూరు రైల్వే డివిజన్ అధికారులు ఆ దిశగా దృష్టి పెట్టారు. ప్రధాన రైల్వేస్టేషన్లు, జంక్షన్ల వద్ద భవనాలు, ప్లాట్‌ఫామ్‌ల పైకప్పుపై విరివిగా సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేస్తున్నారు. వీటిని దశలవారీగా విస్తరించనున్నారు.

గుంటూరు రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సౌర విద్యుదుత్పత్తి ప్లాంటు

గుంటూరు రైల్వేస్టేషన్‌లో...

● 500 కేడబ్ల్యూపీ ఆన్-గ్రిడ్ సౌర విద్యుత్తు ప్లాంటును ఇటీవల డీఆర్ఎం సుధేష్ణసేన్ ప్రారంభించారు. ● ఇది ఏడాదికి సుమారు 8.10 లక్షల యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. తద్వారా ఏటా ఆదా అయ్యే మొత్తం సుమారు రూ.61.96 లక్షలు. ● నెలవారీ ఖర్చులో సుమారు 45% తగ్గుతుందని భావిస్తున్నారు. ● దీనిద్వారా ఏడాదికి సుమారు 4,882 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని, ఏటా 2.19 లక్షల చెట్లను పెంచినంత ప్రయోజనమని చెబుతున్నారు. ● ఈ స్టేషన్‌ను పూర్తిగా ఎనర్జీ న్యూట్రల్ చేసే క్రమంలో అదనంగా మరో 600 కేడబ్ల్యూపీ సౌర విద్యుత్తు ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటుకు ప్రతిపాదించారు. ● రేపల్లె, తెనాలి సహా పల్నాడు జిల్లాలోని అనేక స్టేషన్లలో విస్తరించనున్నారు.

ఎల్ఈడీ దీపాల వాడకం.. అన్ని స్టేషన్లలోనూ ఎక్కువ మొత్తంలో విద్యుత్తును వినియోగించుకునే దీపాలకు స్వస్తి పలికి.. ఎల్ఈడీ లైట్లను వాడుతున్నారు. కార్యాలయాలు, రైల్వేస్టేషన్లు, ప్లాట్‌ఫామ్స్, కోచెస్‌లో ఇలా అన్నిచోట్లా ఈ మార్పులు చేస్తున్నారు.

సాగర్ నీటిమట్టం 566 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం సాయంత్రం 7 గంటలకు 566.40 అడుగులకు చేరింది. ఇది 247.5422 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి సాగర్‌కు 51,426 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 30,597 క్యూసెక్కులు, సాగర్ కుడి కాలువకు 9500, ఎడమ కాలువకు 8629, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 2400, లోలెవల్ కెనాల్‌కు 300 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.

WANTED
JAAT DEFENCE ACADEMY A/C
C\0 INTERNATIONAL DELHI PUBLIC SCHOOL MARKAPURAM ROAD, DOLLARS CITY, NEAR CHANDAMAMA CAFE, VINUKONDA. CONTACT: 7095566881,7095566882.
1. EX-ARMY, NAVY, AIR FORCE STAFF
2. PET AND PDS All CATAGERIES
3. SENIOR LECTURERS } ENGLISH, SANSKRET, MATHS, PHISICS, CHEMISTRY
4. JUNIOR LECTURERS }
5. RECEPTION/FRONT OFFICE INCHARGES,TELECALLRS
6. AGMS, PROS, MARKETING EXECUTIVES, MANAGERS
INTERVIEW: DATE: 28-12-2025 (SUNDAY 9AM TO 5PM)
PLACE: JAAT DEFENCE ACADEMY A/C, VINUKONDA

JAYABHERI AUTOMOTIVES PVT. LTD. MARUTI SUZUKI ARENA
WALK-IN-INTERVIEW
WE ARE HIRING FOR THE BELOW DESIGNATIONS:
❖RELATIONSHIP MANAGERS: Minimum 01 yrs experience in Automobile Sales. Qualification: Any Graduate
❖TECHNICIANS: Minimum 01 yrs experience. Qualification: ITI Motor Mechanic or Diesel Mechanic
Walk in interview on 26th & 27th Dec 2025
LOCATION: Gorantla, Near Hossana Mandir, Opp: Canara Bank, Amaravathi Road, Guntur- 522034. Email: hrhead-ap@jayabheriauto.com
Contact: 8008333229, 8977796685

మూత రంగులో నీటి గుట్టు

మీకు తెలుసా?

నరసరావుపేట, న్యూస్‌టుడే: మంచినీటి కోసం గతంలో చెరువులు, బావులు, బోర్లపై ఆధారపడేవాళ్లం. ఇప్పుడు మార్కెట్లో ఎక్కడ చూసినా నీళ్ల డబ్బాలు, సీసాలే కనిపిస్తున్నాయి. ఇంటికే డబ్బాలు వచ్చేస్తున్నాయి. శుభ కార్యాలు, పండగల్లో డబ్బా నీళ్లు పెట్టడం ఫ్యాషన్‌గా మారింది. ప్రయాణాలు, ఇతర సందర్భాల్లోనూ డబ్బా నీళ్లపైనే ఆధారపడుతున్నాం. ఇలా జిల్లాలో రోజూ నీళ్ల వ్యాపారం రూ.కోట్లలో ఉంటోంది. అయితే నీటి గుట్టు.. మూత రంగులో ఉందనే విషయం చాలామందికి తెలియదు. మనం కొనే సీసాల మూతలు వివిధ రంగుల్లో కనిపిస్తుంటాయి. ఆ మూతల రంగు అర్థం తెలుసుకుని తాగితే ఆరోగ్యానికి మంచిది.

రంగు ప్రత్యేకత, ప్రయోజనాలు ఇలా..

నీలం సహజ మినరల్స్ ఉన్న వనరుల నుంచి తీసుకొచ్చిన నీరు. ఆరోగ్యానికి ఈ నీరు మంచిదిగా పరిగణిస్తారు. జిల్లాలో ఈ రంగు మూత ఉన్న నీటి వాడకం ఎక్కువ.

నలుపు ఆల్కలైన్ నీరు. ఇందులో ఎక్కువ మినరల్స్ ఉంటాయి. ఇవి ఖరీదెక్కువ. కిడ్నీ, మూత్రపిండాల సమస్యలున్న వారు వైద్యుల సిఫార్సుతో వీటిని తాగాల్సి ఉంటుంది.

ఆకుపచ్చ ఫ్లేవర్ నీరు ఉందని అర్థం. రుచి కోసం ఈ నీటిని తాగుతారు. ఇది కూడా సురక్షిత నీరే.

పసుపు విటమిన్లు, ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉన్న ఈ జలం శరీరానికి శక్తిని ఇస్తుంది.

తెలుపు ఆర్వో ప్లాంటు ద్వారా ఫిల్టర్ చేసిన ఈ నీటిలో ఖనిజాలు తక్కువగా ఉంటాయి.

రాజధానిలో సుపరిపాలన సంబరం

భారీగా తరలి వచ్చిన కూటమి శ్రేణులు, ప్రజలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి కమలనాథుల కోలాహలంతో కొత్త కళ సంతరించుకుంది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా వెంకటపాలెం సమీపంలో గురువారం నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం, వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భాజపా శ్రేణులతో పాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. సభా ప్రాంగణంలో వాజ్‌పేయి జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మంగళగిరి చేనేత వస్త్రాల స్టాల్‌ను శివరాజ్‌సింగ్ చౌహాన్ సందర్శించి పట్టు వస్త్రాలు కొనుగోలు చేశారు. తొలుత వారు వాజ్‌పేయీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. రాజధానిలో ఏర్పాటు చేసే అటల్ స్మృతి వనం నిర్మాణ వివరాలు, ఆయన జీవిత విశేషాలతో కూడిన వీడియోలు ఆకట్టుకున్నాయి. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను సీఎం చంద్రబాబు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌లు శాలువ కప్పి సత్కరించారు.

వాజ్‌పేయీ జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు

దేశంలో సుపరిపాలనకు ఆద్యుడు.. బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. సత్యనిష్ఠతో దేశంలో సుపరిపాలనకు పునాది వేసిన నేత వాజ్‌పేయీ అని కొనియాడారు. చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో జాతీయ రహదారులు, టెలికం, అణు శక్తి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. ఆయన జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ■ కేంద్ర సహాయ మంత్రులు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ సి.ఎం రమేష్, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్‌యాదవ్, పొంగూరు నారాయణ, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, బూర్ల రామాంజనేయులు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

మా ఇంటి ఇలవేల్పు,
వైద్యురాలిగా ఎంతో మందికి ఎనలేని సేవలందించిన
డా॥ వీరగంధం సువర్ణ పద్మావతి గారు
ది.24-12-2025 బుధవారం స్వర్గస్థులైనారని
తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి పవిత్ర ఆత్మకు
శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీమతి డా॥ వీరగంధం సువర్ణ పద్మావతి గారు
పద్మావతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు.
జననం : 01-07-1937 మరణం : 24-12-2025

అంతిమయాత్ర :
ది.27-12-2025 శనివారం
మధ్యాహ్నం 01 గం.లకు గుంటూరు, కొత్తపేట, పెదపోస్టాఫీస్ ఎదురుగాగల మా స్వగృహము నుండి స్తంభాలగరువు మహాప్రస్థానమునకు బయలుదేరును. కావున తెలియజేయడమైనది.

భర్త: డా॥ వీరగంధం వెంకట సుబ్బారావు
కుమారుడు - కోడలు : డా॥ VSV. రమేష్ - డా॥ సుమన్.PV
మనుమరాండ్రు, మనుమడు: V.శృతి, V.ప్రీతి, V.కృష్ణ
కుమార్తె - అల్లుడు : డా॥ YS.లక్ష్మి - డా॥ Y.శ్రీనివాస్
మనుమడు : డా॥ Y.విజయ్-డా॥ Y.విద్య
మనుమరాలు : డా॥ స్వాతి - మాధ్యూ
ముని మనుమలు, ముని మనుమరాలు : Y.రిషికృష్ణ, Y.మీరాపార్వతి, జోసఫ్ రవి, క్రిష్టఫర్ నిఖిల్

(c) eenadu


క్రిస్మస్ సందేశం ఇస్తున్న బిషప్ భాగ్యయ్య

ప్రేమ, దయతో మెలగండి

తాళ్లచెరువు(అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రీసు ప్రభువు చూపిన ప్రేమ, దయ గుణాలతో మెలగాలని ఆర్‌సీఎం గుంటూరు బిషప్ చిన్నాబత్తిన భాగ్యయ్య తెలిపారు. గురువారం ఆయన అచ్చంపేట మండలం తాళ్లచెరువు బాల యేసు ఆలయంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని సందేశం ఇచ్చారు. ఫాదర్ అరుళానందస్వామి, స్థానిక విచారణ గురువులు ఫాదర్ తుమ్మా మర్రెడ్డి, ఫాదర్ రేపూడి రాయప్ప, కరుణాకర్, థామస్, మరియపవన్ దివ్యబలిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం విశ్వాసులు కొవ్వొత్తులు సమర్పించారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. తేరు ప్రదక్షిణ బాణసంచా మోతల మధ్య సాగింది.

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
SSD SRI SAI DEVELOPERS
11 ANNIVERSARY CELEBRATING
భూమి మీద పెట్టుబడి... ఓ ఖచ్చితమైన రాబడి...
11 సంవత్సరాలుగా మమ్ములను ఆదరించి, మా వెన్నంటి నిలిచిన మా కస్టమర్లకు, మార్కెటింగ్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు
శ్రీసాయి డెవలపర్స్ వారి
శ్రీలక్ష్మీ నివాసము @ నంబూరు
LP NO.129/2025


కాకుమాను కృష్ణ చైర్మన్
కాకుమాను రాజేష్ మేనేజింగ్ డైరెక్టర్
శ్రీ షిరిడి సాయి బృందావనము ఎవెన్యూస్ ప్రై. లిమిటెడ్
3-1-236, 3వ ఫ్లోర్, గార్లపాటి శ్రీశ్రీ హైట్స్, పట్టాభిపురం, హోండా షోరూమ్ ప్రక్కన, 10వ లైను, కృష్ణనగర్, గుంటూరు.
ఇంద్రప్రస్థ అపార్ట్‌మెంట్, 6/14, బ్రాడీపేట, గుంటూరు.

ద్వాక్రా రుణ సొమ్ము రూ.1.30 లక్షలు చోరీ

లబోదిబోమంటున్న బాధితురాలు

గురజాల, న్యూస్‌టుడే: అజాగ్రత్త ఆ కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టింది. డ్వాక్రా సంఘం ద్వారా బ్యాంకు నుంచి అప్పుగా తీసుకున్న రూ.1.30 లక్షలు చోరీకి గురికావడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. గురజాలలో నివాసం ఉంటున్న పూసపాటి కృష్ణమూర్తి, ఆయన కూతురు లక్ష్మీ త్రివేణి రావిపాడు బ్యాంకులో డ్వాక్రా రుణం కోసం బుధవారం ఉదయం వెళ్లారు. రుణం రూ.1.30 లక్షలు తీసుకుని పిడుగురాళ్ల వరకు ఆర్టీసీ బస్సులో వచ్చారు. అక్కడి నుంచి గురజాలకు ఆటోలో బయలుదేరారు. డబ్బును లగేజీ బ్యాగ్‌లో ఉంచి కృష్ణమూర్తి ఆటో వెనుక కూర్చున్నాడు. ఆయన కుమార్తె ఆటో లోపల కూర్చుంది. గురజాలలో ఆటో దిగి ఇంటికి వెళ్లి బ్యాగు పరిశీలించగా డబ్బు కనిపించలేదు. బ్యాగు అడుగు భాగాన ఓవైపు కత్తిరించి ఉంది. దీంతో సొమ్ము చోరీకి గురైనట్లు తెలుసుకుని తండ్రి, కూతురు బోరున విలపించారు. బుధవారం రాత్రి స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజీ పరిశీలించగా సాయంత్రం 6 గంటల సమయంలో ఆటో గురజాలకు చేరుకున్నట్లు గుర్తించారు. ఆటో వెనుక బాధితుడితో పాటు మరో ముగ్గురు కూర్చున్నారు. వారి ముఖాలు స్పష్టంగా కనిపించడం లేదు. ముగ్గురు బస్టాండ్‌లో దిగి ఖాళీ పెరుగు బకెట్‌లు తీసుకుని హైదరాబాద్ వెళ్లే బస్సు ఎక్కినట్లు బాధితులు చెబుతున్నారు. బస్టాండ్ ప్రాంతంలోని సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పోలీసులు నిందితులను పట్టుకుని, సొమ్ము ఇప్పించాలని బాధితులు వేడుకుంటున్నారు.

రైతుల్లో ఉత్సాహం నింపేందుకే పోటీలు

పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు కన్నా, చదలవాడ తదితరులు

నరసరావుపేట వ్యవసాయం,న్యూస్‌టుడే: పందెపు ఎడ్లను పోషించే రైతులకు భరోసాగా ఉండేందుకు, వారిలో ఉత్సాహం నింపేందుకు బండ లాగుడు పోటీలు దోహదపడతాయని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలో అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల బండలాగు పోటీలను గురువారం ఆయన స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల కాలంలో అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పశుసంపదను పెంచి పోషించుకోవడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయశాఖ, పశుసంవర్ధక శాఖలు స్టాల్స్ ఏర్పాటు అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పశు సంపదను పోషించటం, తెలుగువారి సాంస్కృతి, సంప్రదాయాలను దేశవ్యాప్తంగా తెలియజేయటానికి ఈ పోటీలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో కొల్లి బ్రహ్మయ్య, వేమూలపల్లి నర్సయ్య, సుబ్బ రాయుడు, పాల్గొన్నారు.

గోంగూర సాగుతో జీవనోపాధి

న్యూస్‌టుడే, చినగంజాం, వేటపాలెం

చినగంజాం, వేటపాలెం మండలాల్లోని ఇసుక భూముల్లో విస్తారంగా గోంగూర సాగు చేస్తున్నారు. ఏడాది పొడవునా రెండు మండలాల్లో సుమారు 40 ఎకరాల్లో వందలాది మంది చిన్నచిన్న కమతాల్లో సాగు చేస్తుంటారు. చినగంజాం మండలంలోని పూలవారిపాలెం, కడవకుదురు, రాజుబంగారుపాలెం, కొత్తపాలెం, మున్నంవారిపాలెం, మూలగానివారిపాలెం, మోటుపల్లి, వేటపాలెం మండలంలోని కొత్తరెడ్డిపాలెం తదితర గ్రామాల్లో ఇది ఎక్కువ. సెంటు భూమిలో కిలో విత్తనాలకు రూ.150, దుక్కి, ఎరువులు ఇతర ఖర్చులు రూ.200 కలిపి రూ.350 అవుతుంది. సెంటు విస్తీర్ణంలో 300 కట్టలు పీకుతారు. ఒక కట్ట సరాసరిన మూడు రూపాయల వంతున రూ.900 ఆదాయం వస్తుంది. అన్ని ఖర్చులుపోగా రూ.550 ఆదాయం మిగులుతుంది. రెండు మండలాల

గోంగూర తోటపై నీరు కొడుతున్న రైతు కోటేశ్వరరావు

నుంచి ఒక్క ఏలూరు మార్కెట్‌కు రోజుకు సుమారు ఐదు వేల గోంగూర కట్టలు ఎగుమతి అవుతాయని రైతులు తెలిపారు. శనివారం రోజున పది వేల కట్టలు ఎగుమతి జరుగుతుందన్నారు. అలాగే చీరాల, ఒంగోలు తదితర పట్టణాల్లోని మార్కెట్లకు తీసుకెళ్లి అమ్ముతారు. వీటితో పాటు ఇంటింటికి తిరిగి మహిళలు నెత్తిమీద తట్టలో పెట్టుకుని విక్రయిస్తుంటారు. వీరు కట్ట రూ.5కు అమ్ముతుంటారని రైతులు తెలిపారు. ఇలా చాలా మంది మహిళలు జీవనోపాధి పొందుతున్నారు.

ప్రస్తుతం ధర తక్కువ.. 'పేరు యు.కోటేశ్వరరావు. మాది చినగంజాం. పూలవారిపాలెంలో సొంత భూమి ఉంది. విద్యుత్తు మోటారు కింద అరెకరం భూమిలో గోంగూర సాగు చేశాను. ప్రస్తుతం తక్కువ ధర ఉంది. ఒక కట్ట మూడు రూపాయలు నడుస్తోంది. అన్ని ఖర్చులుపోగా ఆదాయం బాగానే వస్తుంది. చాలా మంది గోంగూర సాగుతో జీవనోపాధి పొందుతున్నారు.

రైతేరాజు

బొప్పాయికి ప్రభుత్వ తోడ్పాటు

కొమ్మాలపాడు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: బొప్పాయి సాగుకు ప్రభుత్వం తోడ్పాటు ఇస్తోంది. బాపట్ల జిల్లాలో 535 ఎకరాలు సాగు కాగా అందులో సింహ భాగం సంతమాగులూరు మండలంలో 335 ఎకరాల్లో సాగైంది. బల్లికురవలో 85, మార్టూరులో 28 ఎకరాలు ఈ ఏడాది సాగైంది. రైతులకు ప్రోత్సాహక మందించేందుకు, సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు హెక్టారుకు సాధారణ సాగు విధానంలోనైతే రూ.18 వేలు, మల్చింగ్ విధానంలోనైతే రూ.20 వేల వంతున ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నట్లు మార్టూరు ఉద్యాన అధికారి బి. హనుమంత్‌నాయక్ తెలిపారు. ఈ ఏడాది బల్లికురవ మండలంలో సాగు చేసిన బొప్పాయి రైతులకు సర్కారు ఆర్థిక తోడ్పాటు అందించినట్లు చెప్పారు. 90 రోజుల్లో పంట చేతికొస్తోందని, ఎకరానికి 30 నుంచి 40 టన్నుల కాయ దిగుబడి వస్తుందని ఆయన చెప్పారు. ఉద్యాన శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలతో అనుకూలమైన నేలల ఎంపిక, యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక లాభాలు గడించవచ్చని సూచించారు. నాణ్యమైన బొప్పాయి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే అవకాశం ఉండటం వల్ల టన్ను ధర రూ.50 వేల నుంచి రూ.1.20 లక్షలు వరకు దక్కే అవకాశముందని తెలిపారు. రైతులు బొప్పాయి సాగు విస్తరణ పెంచేందుకు ఉపక్రమించాలని ఆయన సూచించారు.

బొప్పాయి తోటను పరిశీలిస్తున్న ఉద్యాన శాస్త్రవేత్తలు

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

? వరిలో ఆకుముడత తెగులు వస్తే ఏమందు పిచికారీ చేయాలి. – జనార్దన్, జంగమహేశ్వరపురం

✔ ఎకరానికి అరలీటరు క్లోరిఫైరిఫాస్ పిచికారీ చేయాలి

? శనగ పంటలో కొమ్ములపై గోధుమ రంగు మచ్చలు కనిపిస్తున్నాయి. నివారణకు ఏం వాడాలి. – సాంబయ్య, గురజాల

✔ ఎకరానికి హెక్సాకొనజోల్ 400 మిల్లీ లీటర్లు లేదా ప్రొపికొనజోల్ 200 మి.లీ పిచికారీ చేయడంతో తెగులు నివారించే అవకాశం ఉంది.

? బీర పంటలో బూడిద తెగులు ఆశించడంతో పూత, పిందె రాలిపోతున్నాయి. ఎలా నివారించాలి. – శ్రీను, గురజాల

✔ బీర పంటలో బూడిద తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 5 శాతం, ప్రొపికొనజోల్ 0.4మి.లీ, క్లోరోథలోనిల్ 40 శాతం లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఏడీఏ, పిడుగురాళ్ల

– గురజాల గ్రామీణం, న్యూస్‌టుడే

బహుళ పంటల సాగు.. ఆదాయం బాగు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

తెనాలి మండలం కొలకలూరుకు చెందిన అల్లంశెట్టి వెంకట నాగరాజు పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన వ్యవసాయాన్నే నమ్ముకున్నారు. సొంతంగా ఉన్న ఎకరన్నర పొలానికి తోడు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని సేద్యం చేస్తున్నారు. రెండున్నర ఎకరాల మాగాణిలో వరి, మొక్కజొన్న, మిగిలిన మూడెకరాల మెట్టలో విభిన్న పంటలు వేస్తున్నారు. అరటి, పసుపు, కూరగాయలు, ఆకుకూరలకు తోడు ఏడాది పొడవునా బంతిపూలు వేస్తున్నారు. వరి, మొక్కజొన్న, పసుపు, అరటి పంటలు దీర్ఘకాల ఆదాయ వనరుగా కౌలు చెల్లింపులు, ఇతర ఖర్చులకు ఉపయోగిస్తున్నారు. ఇక సుమారు 30 నుంచి 40 రోజుల్లో కోతకు వచ్చే పూలు, ఆకుకూరలు, కూరగాయలతో నిత్యం ఆదాయం పొందుతున్నారు. బహుళ పంటల ఆదాయం ఇటు కుటుంబం, అటు ప్రధాన పంటల ఖర్చులకు ఉపయోగపడుతుందని, ఏడాది మొత్తం మీద అన్ని ఖర్చులు పోను ఎకరానికి రూ.50 వేల వరకు మిగులుతుందని రైతు వెంకటనాగరాజు తెలిపారు.

దోస తోట

వరిలో ప్రధాన పోషకం నత్రజని

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వరి సాగుకు నత్రజని ప్రధాన పోషకమని, నత్రజని దాతువు మొక్కలు పెరిగేందుకు, దుబ్బులు కట్టేందుకు గింజల్లో మాంసకృత్తుల వృద్ధికి ఉపయోగపడుతుందని వినుకొండ మండల వ్యవసాయాధికారి వరలక్ష్మి తెలిపారు. వరిలో నత్రజని లోపం, ఎదురయ్యే సమస్యలు, ఎరువు వాడకం గురించి వివరించారు. నత్రజని లోపిస్తే మొక్క ఎదుగుదల తగ్గి పసుపు పచ్చగా మారి ఆకులు ఎండిపోతాయి. ఎక్కువైతే పైరు ఏపుగా పెరిగి, ఆకులు నీలి రంగుతో కూడిన ముదురు ఆకుపచ్చ రంగు కలిగి ఉంటాయి. దీంతో పంట ఆలస్యంగా కోతకు వస్తుంది. రోగనిరోధక శక్తి తగ్గి పురుగులు, తెగుళ్లు ఆశిస్తాయి. సేంద్రియ ఎరువుల రూపంలో 50 శాతం, మిగిలినది రసాయన ఎరువుల రూపంలో అందించాలి. సార్వాలో ఎకరాకు 24-36 కిలోల నత్రజని ఇచ్చే ఎరువు వేయడం ద్వారా ఆశించిన దిగుబడి పొందవచ్చు. ఈ ఎరువును మూడు కీలక దశలో వేయాలి. వేయాల్సిన మొత్తాన్ని మూడు భాగాలుగా విడదీసుకుని మొదటి భాగం ఆఖరి దమ్ము లేదా నాటే సమయంలో, మరో భాగం పిలక తొడిగి దుబ్బు చేసే సందర్భంలో, మిగిలిన వంతు అంకురం ఏర్పడిన దశలో వేయాలి. దీనివల్ల బాగా దుబ్బులు కట్టి వెన్నుల సంఖ్య, గింజల సంఖ్య పెరిగి దిగుబడులు బాగుంటాయని వివరించారు.

సమరానికి సై

ఈనాడు క్రికెట్ స్పోర్ట్స్ లీగ్ టోర్నమెంట్

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే

ఈనాడు ఆధ్వర్యంలో మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 క్రికెట్ మ్యాచ్‌లు ఒక్కరోజు విరామం అనంతరం శుక్రవారం జరగనున్నాయి. మొత్తం ఆరు మ్యాచ్‌ల్లో 12 కళాశాలల జట్లు తలపడనున్నాయి.

Aster Ramesh HOSPITALS We'll Treat You Well
EENADU SPORTS LEAGUE 2025
Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Regional Sponsor: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

నేడు జరిగే మ్యాచ్‌లు.. వేదిక: చలపతి హిల్‌వ్యూ స్టేడియం

గ్రౌండ్-1: ★ **ఉదయం 8 గంటలకు** ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట)- హిందూ డిగ్రీ కళాశాల (గుంటూరు)
★ **ఉదయం 11 గంటలకు** సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల (చీరాల)- యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల (డోకిపర్రు)
★ **మధ్యాహ్నం 2 గంటలకు** చలపతి ఇంజినీరింగ్ కళాశాల (మోతడక)-కేబీఆర్ డిగ్రీ కళాశాల (నరసరావుపేట).

గ్రౌండ్-2: ★ **ఉదయం 8 గంటలకు** చిప్స్ కళాశాల (చౌడవరం)- ఎన్నారైటీ ఇంజినీరింగ్ కళాశాల (విశదల).
★ **ఉదయం 11 గంటలకు** ఆర్వీఆర్‌అండ్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల(చౌడవరం)-జేకేసీ డిగ్రీ కళాశాల (గుంటూరు).
★ **మధ్యాహ్నం 2 గంటలకు** ఎన్ఈసీ కళాశాల(నరసరావుపేట) -కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(దాసరిపాలెం).

మినీలారీ బీభత్సం

విద్యార్థి మృతి, ముగ్గురికి గాయాలు

శ్రీహరి (పాత చిత్రం)

ప్రమాదంలో ధ్వంసమైన వాహనాలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండలో మినీ లారీ అతి వేగంగా వచ్చి రోడ్డు పక్కన ఆగి ఉన్న ద్విచక్ర వాహనాలతో పాటు అల్పాహారం బండిపైకి దూసుకెళ్లి బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో 9వ తరగతి విద్యార్థి మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం మారెళ్ల గ్రామానికి చెందిన అన్నదమ్ములు గుంజి శ్రీహరి (14), శ్రీకాంత్, వీరి బంధువులు దేరంగుల అంకమరావు, రేణుక దంపతులు తెనాలి వెళ్లి వస్తూ వినుకొండ రైల్వే స్టేషన్‌లో దిగారు. అక్కడ వీరి ద్విచక్ర వాహనాలు ఉండటంతో వాటిపై స్వగ్రామం బయలుదేరారు. చెక్‌పోస్టు సెంటర్‌లో అల్పాహారం చేయడానికి రోడ్డు పక్కన బండి వద్ద వాహనాలు నిలిపారు. అదే సమయంలో నూజండ్ల మండలం అప్పాపురం ఎస్సీ కాలనీకి చెందిన కొత్త అంకమరావు నాలుగు చక్రాల మినీ లారీతో వెనుక నుంచి వేగంగా వచ్చి రోడ్డు పక్కన ఆపి ఉన్న ఐదు ద్విచక్ర వాహనాలను ఢీకొంటూ వచ్చి అల్పాహారం బండిని ఢీకొట్టాడు. అక్కడే ఉన్న శ్రీహరి తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయాడు. శ్రీకాంత్, రేణుక, అంకమరావుకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే శ్రీహరి మృతి చెందాడని వైద్యులు తెలిపారు. గాయపడిన ముగ్గురు చికిత్స పొందుతున్నారు. స్థానికులు మినీలారీ డ్రైవర్‌ను పోలీసులకు పట్టించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని కార్మికుడి మృతి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ముగ్గుమిల్లులో పనిచేసే కార్మికులు రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడిన ఘటన బుధవారం రాత్రి పట్టణంలోని గుంటూరు రోడ్డులోని విద్యుత్తు సబ్‌స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. కారంపూడి మండలం పేటసన్నెగండ్లకు చెందిన కె.జానానందం(64) కోనంకి గ్రామానికి చెందిన ఇర్ల వీరస్వామి ముగ్గు మిల్లులో పనిచేస్తున్నారు. వారిద్దరూ రోడ్డు దాటుతుండగా కొండమోడు వైపు నుంచి పిడుగురాళ్లకు వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. జానానందానికి తీవ్రగాయాలు, వీరస్వామికి స్వల్ప గాయాలు కావటంతో సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ జానానందం మృతిచెందాడు. మృతుడి భార్య జ్ఞానమ్మ గురువారం పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై శివనాగరాజు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు.

పెళ్లి విషయం దాచి యువతితో కానిస్టేబుల్ ప్రేమాయణం

గుంటూరు: వివాహమైన విషయాన్ని దాచి పెట్టి ఒక యువతితో ప్రేమాయణం నడిపి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కానిస్టేబుల్‌పై అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. నాదెండ్లకు చెందిన కత్తి శ్రీను గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. దాచేపల్లికి చెందిన ఓ యువతి బ్రాడీపేటలో హాస్టల్‌లో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. మూడేళ్ల క్రితం వారి మధ్య పరిచయం ఏర్పడింది. తనకు పెళ్లి కాలేదని కానిస్టేబుల్ మాయమాటలు చెప్పి దగ్గరయ్యాడు. అనంతరం పెళ్లి చేసుకోవాలని యువతి ఒత్తిడి తీసుకురావడంతో వాయిదాలు వేస్తూ వచ్చాడు. ఆమె ఆరా తీయగా అతడికి వివాహం జరిగినట్లు తేలింది. దీంతో ఆమె కానిస్టేబుల్‌కు దూరంగా ఉండడానికి ప్రయత్నించినా వేధిస్తున్నాడు. ఇటీవల హాస్టల్ వద్దకు వచ్చి ఆమెతో గొడవ పడి దాడి చేశాడు. అతడి వేధింపులు తాళలేక యువతి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

యువకుడి దుర్మరణం

వెంకట్రావు (పాత చిత్రం)

పెదపాలెం(అచ్చంపేట): బైకుపై వస్తూ అదుపుతప్పి కాలువ గుంతలో పడి యువకుడు మృతి చెందిన ఘటన ఇది. పెదపాలెం ఎస్టీకాలనీకి చెందిన వెంకట్రావు(26) బుధవారం అర్ధరాత్రి తన స్నేహితుడిని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లి, క్రోసూరు మండలం 88త్యాళ్లూరులో వదిలి వస్తుండగా మార్గమధ్యలో మిట్టపాలెం సమీపంలో అదుపుతప్పి కాలువ గుంతలో పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సీఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల అదుపులో వైకాపా నాయకులు

రెంటచింతల, న్యూస్‌టుడే: మల్లవరంలో బుధవారం రాత్రి జరిగిన దాడి కేసులో సుమారు 10 మందిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. స్వల్ప వివాదానికే వైకాపా నాయకులు కర్రలు, రాళ్లు, గొడ్డళ్లతో తెదేపా నేతలపై దాడికి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు 10 మంది వైకాపా నాయకులను అదుపులోకి తీసుకున్నారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

మంచిరన్నింగ్‌లో ఆదాయం వున్న ప్రముఖ కిచెన్ అప్లయన్సెస్ డీలర్‌షిప్ మంగళగిరి నందు అమ్మకము. ఇన్వెస్ట్‌మెంట్ 25L-30L. ✆ 84649 33085.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

970sft Sri Raja Rajeswari Towers Flat No 106 Undivided Share 39.77 Sqyards SVN College Extension 4th Line Vaishnavi Nagar Guntur. Contact : 8008156709.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

LEASE/ RENT

GENERAL

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +9187909 45555, +9187123 45233.

TO LET

COMMERCIAL

పేరేచర్ల, క్రికెట్ స్టేడియం ఎదురు, 25000 బాయిలర్ కోళ్ల సామర్థ్యం గల పౌల్ట్రీ 5 షెడ్స్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. 98662 50965.

JOBS

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్లు కావలెను. కంప్యూటర్‌నాలెడ్జి ఉండి ఇంటర్ ఆపైన. అనుభవంబట్టి జీతం: 98486 52221. గుంటూరు.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ ఫుల్ టైం బిజినెస్ పార్టనర్‌గా చేరండి అధిక కమిషన్ పొందండి. అ: 10th, వ: 30-65 సం||. 79892 46788.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము : 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు : ఇంటర్ నుండి పి.జి వరకు. వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర|| 91000 69089.

గుంటూరు జిల్లాలోని మా కంపెనీ వర్క్‌సైట్‌లకు అనుభవం గల సూపర్‌వైజర్లు/సివిల్ సూపర్‌వైజర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 86869 35606.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్ లేదు, కనీస జీతం 10K+ ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. ✆ 91770 56787.

గుంటూరు, RTO ఆఫీసు దగ్గర ఇంట్లో 8AM-2PM పనిచేయుటకు పనిమనిషి(F) కావలెను. (హిందువులు మాత్రమే) వయస్సు: 25-40 సం||లోపు ✆ 9849955558.

డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్, నర్సింగ్ స్టాఫ్ (MPHW), వాచ్‌మెన్ కావలెను. కొత్తవారికి కూడ ప్రాధాన్యత. అహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 9246427459.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం: అర్హత, అనుభవమునుబట్టి 16-35 వేల వరకు. 9394667788.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

ఇంధన పొదుపులో ఆదర్శం


అవార్డుతో డీఎం విజయ్ కుమార్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఇంధన పొదుపులో సత్తెనపల్లి ఆర్టీసీ డిపో ఆదర్శంగా నిలిచింది. వరుసగా రెండో ఏడాది రాష్ట్రస్థాయి అవార్డు అందుకుంది. రాష్ట్ర ఇంధన పొదుపు మిషన్ అందజేసిన అవార్డును సీఎస్ విజయానంద్ నుంచి డిపో మేనేజర్ విజయ్‌కుమార్ ఇటీవల అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

తెదేపా నాయకులకు పదవులు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీలో చురుగ్గా పనిచేస్తున్న నాయకులను పదవులు వరించాయి. కారంపూడి మండలం ఒప్పిచర్లకు ఓగూరి వెంకటేశ్వర్లును పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా నియమించారు. మాచర్లకు చెందిన షేక్ జానీబాషాను పార్టీ పార్లమెంటరీ కార్యదర్శిగా నియమించారు.

క్రీడాకారిణికి అభినందన

లక్ష్మీరోహితారెడ్డిని అభినందిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

రెంటచింతల, న్యూస్‌టుడే: స్థానిక కరాటే క్రీడాకారిణి గొంటు లక్ష్మీరోహితారెడ్డిని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అభినందించారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ జోనల్ పోటీల్లో ఆమె బంగారు పతకం సాధించింది. త్వరలో దుబాయిలో జరగనున్న ప్రపంచ యూత్ లీగ్ పోటీలకు అర్హత సాధించింది. మరిన్ని బంగారు పతకాలు సాధించాలని వారిద్దరూ సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో మీ-సేవ వెనుక నుంచి దోబీఘాట్‌కు వెళ్లే దారిపై చెత్త, వ్యర్థాలు వేసి నిప్పు పెడుతున్నారు. పొగతో తారకరామసాగర్‌పై వాకింగ్ చేస్తున్న వారితో పాటు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. **- స్థానికులు, నాలుగోవార్డు**

✔ చెత్త, వ్యర్థాలు రోడ్డుపై లేకుండా స్వచ్ఛత చర్యలు చేపడతాం. చెత్తకు నిప్పు పెట్టకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటాం. **- విజయసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ - న్యూస్‌టుడే, సత్తెనపల్లి**

వృద్ధులకు దుస్తులు పంపిణీ

దుస్తులు అందజేస్తున్న అంజిబాబు, చంద్రశేఖర్

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతిలోని అంజిబాబు ఆసుపత్రి వ్యవస్థాపకుడు అంజిబాబు జన్మదినం సందర్భంగా జూపూడి, మల్లాది గ్రామాల్లో వృద్ధులకు గురువారం వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. జూపూడి, మల్లాది గ్రామాల్లో చర్చి అభివృద్ధికి విరాళాలు అందజేశారు. ఆసుపత్రి ఛైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు భళా

ముప్పాళ్ల, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహం, కఠోర సాధనతో మాదల జ్యోతిబాపులే బీసీ బాలికల గురుకుల విద్యార్థినులు క్రీడల్లో రాణిస్తున్నారు. క్రీడా మైదానం లేనప్పటికీ అందుబాటులో ఉన్న వనరుల సద్వినియోగంతో ఆటపాటల్లో వారు సత్తా చాటుతున్నారు. ఉన్నత లక్ష్యాలతో విద్యాభ్యాసం చేస్తున్నారు. ప్రిన్సిపల్ లక్ష్మీ సునీత, వ్యాయామోపాధ్యాయిని అనూష వారిని ప్రోత్సహిస్తున్నారు.

కబడ్డీ.. ఖోఖో

తొమ్మిదో తరగతి విద్యార్థిని **ఎ. వెంకట హారిక** కబడ్డీ, ఖోఖో పోటీల్లో పతకాలు సాధిస్తోంది. సత్తెనపల్లి జోనల్ పోటీల్లో విజేతగా నిలిచి అనంతపురం జిల్లా ఉరవకొండలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చింది. జాతీయస్థాయి పోటీల్లో రాణించేందుకు సాధన చేస్తోంది. సైన్యంలో అధికారిణిగా సేవ లందించడం లక్ష్యమని చెబుతోంది.

మూడు ఆటల్లో ముచ్చటగా

చదువుతో పాటు క్రీడల్లో పదో తరగతి విద్యార్థిని **కేవీ ప్రశాంతి** ప్రతిభ చాటుతోంది. కబడ్డీ, ఖోఖో, పరుగు పందెంలో జోనల్‌స్థాయి పోటీల్లో సత్తా చాటింది. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ మెరిసింది. రాష్ట్ర జట్టు ఫైనల్‌కు వెళ్లడంలో కీలక పాత్ర పోషించింది. మూడు ఆటల్లో ముచ్చటగా బహుమతులు సాధిస్తోంది. ఐపీఎస్ కావాలన్నది లక్ష్యమని చెబుతోంది.

తక్కువ కాలంలోనే ప్రతిభ

పదో తరగతి విద్యార్థిని **వై.రామలక్ష్మి** కఠోర సాధనతో తక్కువ కాలంలోనే కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్‌లో పట్టు సాధించింది. ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొని ప్రతిభ చాటుతోంది. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించింది. ఐపీఎస్‌గా దేశానికి సేవ చేయాలన్నది తన లక్ష్యమని తెలిపింది.

జాతీయ పోటీలే లక్ష్యం

తొమ్మిదో తరగతి చదువుతున్న **పి.అఖిల, కె.గీతిక** లు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్నారు. ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరుస్తున్నారు. జోనల్, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో వారు సత్తా చాటారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా సాధన చేస్తున్నారు. దేశ రక్షణ విధుల్లో పాల్గొంటానని అఖిల చెబుతుంటే, ఐపీఎస్‌గా ప్రజలకు సేవలందించడమే జీవిత లక్ష్యమని గీతిక చెబుతోంది.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

ప్రార్థనల్లో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి తదితరులు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: ప్రేమ, శాంతి ప్రబోధనలతో ఏసు క్రీస్తు మానవాళికి దివ్య సందేశాలిచ్చారని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరించి తోటివారిని ప్రేమించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం క్రిస్మస్ పురస్కరించుకుని మాచర్ల లూథరన్ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల్లో కూటమి నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. కేకు కోసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. చిన్నారుల నాటిక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

పెదకూరపాడు: ఏసుక్రీస్తు చూపిన ప్రేమ మార్గంలో అందరూ పయనించాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. క్రిస్మస్ పురస్కరించుకుని గురువారం గుంటూరు క్యాంపు కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి కేకు కట్ చేశారు.

కేకు కోస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

క్రోసూరు ఏఈఎల్‌సీ చర్చిలో కేకు కోస్తున్న తెదేపా నాయకులు

అచ్చంపేటలో..

గురజాలలో..

దైదలోని లూథరన్ చర్చిలో ప్రార్థనలు

క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసు జనన వృత్తాంతం, పండగ విశిష్టతను పాస్టర్లు వివరించారు. చిన్నారులు భక్తి గీతాలు ఆలపించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. **- న్యూస్‌టుడే, బృందం**

మాచవరంలో ప్రసంగిస్తున్న పాస్టర్ జీవిత్ ప్రకాష్

ముటుకూరు చర్చిలో..

మాచర్లలో క్రీస్తు జననంపై చిన్నారుల నాటిక ప్రదర్శన

60వ వసంతంలోకి జూలకల్లు పాఠశాల

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

విద్య అనే వెలుగును తరతరాలకు అందిస్తూ అనేక మందిని తీర్చిదిద్దిన జూలకల్లు జడ్పీ ఉన్నత పాఠశాల 60వ వసంతంలోకి అడుగిడింది. వేలాది మంది విద్యార్థుల జీవితాలకు ఈ పాఠశాల బాటలు వేసింది. అక్షరజ్ఞానం మాత్రమే కాకుండా దేశభక్తి, మానవతా విలువలను అందించింది. ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషితో నేటికీ విరాజిల్లుతోంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1966లో ఏర్పాటైంది. దాత, అప్పటి పిడుగురాళ్ల సమితి అధ్యక్షుడు నంద్యాల ఆంజనేయులు రెడ్డి అయిదెకరాలు దానంగా ఇచ్చారు. తొలినాళ్లలో పందిటివారిపాలెం, గుత్తికొండ, గుళ్లపల్లి, జూలకల్లు గ్రామాల విద్యార్థులు ఇక్కడ చదివారు. ఎంతోమంది విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కూడా ఇక్కడే చదివారు. పూర్వ విద్యార్థులు కమిటీగా ఏర్పడి 60 ఏళ్ల వేడుకలను ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించారు.

జడ్పీ ఉన్నత పాఠశాల

27, 28 తేదీల్లో వేడుకలు

ఉపాధ్యాయుల అంకితభావం

ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేశారు. వారి మార్గదర్శనంతోనే ఉన్నతస్థాయికి చేరుకున్నా. 1987-88 పదోతరగతి బ్యాచ్‌లో ప్రథమ ర్యాంకు సాధించా. నాటి ఉపాధ్యాయులు కృష్ణారావు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు తనను ఎంతో ప్రోత్సహించారు. విలువలతో కూడిన విద్య బోధించారు. ప్రస్తుతం తాను హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ జాయింట్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నా. **- ఆనందపు శ్రీనివాసరావు, జాయింట్ రిజిస్ట్రార్, సెంట్రల్ యూనివర్సిటీ**

విద్యతోపాటు క్రమశిక్షణ

మాది పందిటివారిపాలెం గ్రామం. ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి వరకు చదివా. క్రమశిక్షణ, విలువలకు బలమైన పునాది అందించింది. ఉపాధ్యాయులు సరళమైన బోధన విధానాలతోపాటు కష్టపడి పనిచేయాలని ప్రోత్సహించారు. ప్రస్తుతం యూరప్‌లోని ఎన్‌ల్యాబ్స్ కంపెనీలో సీనియర్ ప్రోగ్రామర్‌గా పనిచేస్తున్నాను. **- నాగిరెడ్డి పందిటి**

వారి ప్రోత్సాహంతోనే

జూలకల్లు పాఠశాల ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపింది. ఉపాధ్యాయుల బోధన, వారు నేర్పిన క్రమశిక్షణ ఎంతో ఉపయోగపడింది. పాఠశాలలో ఆరు నుంచి పదోతరగతి వరకు చదివాను. ప్రస్తుతం విజయవాడలోని సిద్దార్థ కళాశాలలో ఎండీ గైనకాలజీ చదువుతున్నా. పాఠశాల 60 ఏళ్ల వేడుకలు నిర్వహించడం సంతోషాన్ని ఇస్తుందని భావిస్తున్నా. **- పాశం మౌనిక**

వాజ్‌పేయీ గొప్ప నేత

బస్సును ప్రారంభిస్తున్న కూటమి నాయకులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని వాజ్‌పేయీ గొప్ప నాయకుడని మండల తెదేపా అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. సుపరిపాలన దివస్, అటల్-మోదీ సుపరిపాలన యాత్ర ముగింపు సందర్భంగా రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో ఏర్పాటుచేసిన 13 అడుగుల వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ తిలకించేందుకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో 50 ప్రత్యేక బస్సులు, వెలుగు, ఉపాధి హామీ ద్వారా మరో 30 బస్సుల్లో ప్రజలు, డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ కార్మికులు పెద్దసంఖ్యలో బయలుదేరివెళ్లారు. ప్రత్యేక బస్సులను గురువారం ఎంపీడీవో సాయిలీల, ఏపీఎం జయరామ్, కూటమి నేతలు గోపాలరావు, అప్పారావు, ఆంజనేయులు, గళ్లా బాబు, ముంతాజ్ ప్రారంభించారు.

శ్రీవారి నిజపాద దర్శనం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారు గురువారం భక్తులకు నిజపాద రూపంలో దర్శనమిచ్చారు. శ్రీవారి పాదాలను భక్తులు దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

గడ్డివామి దగ్ధం

గురజాల, న్యూస్‌టుడే: పట్టణంలోని రెడ్డి బండ్ల సెంటరులో కోటేశ్వరరావుకు చెందిన గడ్డివామి అగ్నికి ఆహుతి అయ్యింది. గురువారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. 6 ఎకరాలలోని 320 కట్టలు బూడిద అయ్యాయని, రూ.40 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. ప్రమాదవశాత్తు కాలిందా, ఎవరైనా నిప్పంటించారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

పిచ్చికుక్క స్వైరవిహారం

సత్తెనపల్లి: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గురువారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. రవీంద్రనాథ్, నరసింహారావులపై దాడి చేసింది. వారిద్దరూ స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స పొందారు.

ఆసుపత్రిలో బాధితులు

భట్రాజు కార్పొరేషన్‌కు రూ.50 కోట్లు ఇవ్వండి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర భట్రాజు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్‌కు రూ.50 కోట్ల నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కార్పొరేషన్ ఛైర్మన్ సరికొండ వెంకటేశ్వరరాజు కోరారు. గత వైకాపా ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును గురువారం ఆయన కలిశారు. రాజధాని అమరావతిలో భట్రాజు భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. శ్రీశైలంలో అన్ని కులాలకు సత్రాలు ఉన్నాయని, భట్రాజుల సత్రం నిర్మాణానికి స్థలం కేటాయిస్తే తమ సామాజిక వర్గం తరఫున రూ.50 లక్షలు ప్రభుత్వానికి డిపాజిట్ చేస్తామని విన్నవించారు. వీటిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన విలేకర్లతో చెప్పారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నవిస్తున్న వెంకటేశ్వరరాజు

బిల్లు చేయాలంటే.. చేయి తడపాల్సిందే

దాచేపల్లి, న్యూస్‌టుడే: పాడి రైతుల కోసం మినీ గోకులాలు నిర్మించారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ పథకాన్ని స్థానికంగా కొందరు అధికారులు పక్కదారి పట్టిస్తున్నారు. రైతుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారు. బిల్లు మంజూరు కావాలంటే చేయి తడపాల్సిందేనంటూ హెచ్చరిస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి దాచేపల్లి మండలానికి 25 మినీ గోకులాలు మంజూరు చేశారు. ఇప్పటివరకు 23 నిర్మాణాలు పూర్తయ్యాయి. పాడి పశువులు 6 ఉంటే రూ.2.30 లక్షల చొప్పున రైతుకు ఇస్తున్నారు. ప్రస్తుతం మొదటి బిల్లు కింద రూ.1.45 లక్షల చొప్పున విడుదల చేశారు. మండలానికి చెందిన ఓ ఉపాధి పథకం అధికారి స్వయంగా రైతుల వద్దకు వెళ్లి బిల్లు మంజూరు కావాలంటే ఒక్కో షెడ్డుకు రూ.10 వేలు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. లంచం ఇవ్వడానికి నిరాకరించిన రైతులకు బిల్లులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అప్పులు చేసి గోకులాల నిర్మాణం చేపట్టామని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

గోకులం షెడ్డు

మదర్సాకు నిత్యావసరాలు

బియ్యం బస్తాలతో తితిదే బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి, సర్పంచి సురేష్ తదితరులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లిలోని మదర్సా అరబిక్ పాఠశాలలో చదువుతున్న బాలికలకు ఆరు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరకులను గామాలపాడు సర్పంచి జంగా సురేష్ ఆధ్వర్యంలో సమకూర్చారు. తితిదే బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి చేతులమీదుగా గురువారం మదర్సా నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పేద ముస్లిం బాలికల విద్యకు మదర్సా అరబిక్ స్కూల్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షరీఫ్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ నిమ్మయ్య, అంజుమన్ కమిటీ సభ్యుడు మౌలానా ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

సృజన చాటి.. బహుమతి పట్టి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటుతున్నారు. పట్టణంలోని నారాయణ పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలో ఎ.జాహ్నవి (8వ తరగతి), ఎస్ఎం ఇశ్రాత్ (9వ తరగతి), కె.హాసిత (ఆరో తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రోత్సాహక బహుమతులను ప్రిన్సిపల్ ఎం.నరసింహారావు, ఐసీవో ఎస్.వీరభద్రారెడ్డి అందజేశారు. నాగార్జున నగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థినులు ఆర్.చైత్రశ్రీ (పదో తరగతి), ఎం.తులసి (9వ తరగతి), డి.శర్మద (పదో తరగతి) వరుసగా మొదటి మూడుస్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ కేకే విశ్వనాథం బహుమతులు అందించారు.

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ఏబీసీ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు వర్తమాన వ్యవహారాలపై క్విజ్ పోటీలను నిర్వహించారు. పి.నీరజ్‌కుమార్, టి.మేధా, ఎం.విశ్వనాథ్ తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ వి.రమాదేవి బహుమతులు అందజేశారు.

నారాయణ పాఠశాలలో విజేతలకు బహుమతుల అందజేత

శ్రీచైతన్య పాఠశాలలో విజేతలు

పిడుగురాళ్ల: విజేతలతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

విజేత జట్టుకు కప్పు అందజేస్తున్న తెదేపా నాయకులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలో లెనిన్‌నగర్ యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతో క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన ఓపెన్ కబడ్డీ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. ఈ పోటీలు మూడురోజులు పోటాపోటీగా సాగాయి. నకరికంటి శివ యూత్ జట్టు విజేతగా నిలిచింది. ద్వితీయ బహుమతి ఎస్.ఎం.యూత్ లెనిన్‌నగర్, తృతీయ బహుమతి డి.మస్తాన్ జట్టు అందుకుంది. బహుమతి ప్రధానోత్సవంలో తెదేపా నాయకులు గొంట్ల శ్రీనివాసరావు, వడ్డవల్లి సాంబశివరావు, కామిశెట్టి రమేష్, నకరికంటి శివ, వల్లెపు రామకృష్ణ, దేవళ్ల కామేశ్వరరావు పాల్గొన్నారు.

దుస్తులు మార్చుకునేదెలా?

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతి అమరేశ్వరాలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ప్రధానంగా మహిళా భక్తులు కృష్ణానదిలో స్నానాలు చేసిన తర్వాత దుస్తులు మార్చుకునే గదులు లేక ఇబ్బంది పడుతున్నారు. స్నానాలు చేసిన మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు ఘాట్‌లో చెక్కతో తయారు చేసిన గదులు కొన్నేళ్ల కిందట ఏర్పాటు చేశారు. అవి ఎండకు ఎండి వానకు తడిచి, వరదకు మునిగి పూర్తిగా దెబ్బ తిన్నాయి. తలుపులు ఊడిపోయాయి. ఉత్సవాల సమయంలో తాత్కాలికంగా ఏర్పాట్లు చేసి అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత గదులు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

అరకొర వసతులు.. అవస్థల్లో విద్యార్థులు

అచ్చంపేట, క్రోసూరు, న్యూస్‌టుడే: అచ్చంపేట, క్రోసూరు మండలాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో అరకొర వసతులతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు నేడు కార్యక్రమం ద్వారా పలు పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం చేపట్టినా, అసంపూర్తిగా మిగిలాయి. కొన్నిచోట్ల వరండాలు, ఆరుబయట తరగతులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. ఇక ఆట స్థలాల ఊసేలేదు. అచ్చంపేట మండలం పెదపాలెం, కొండూరు, వేల్పూరు జడ్పీ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. పెదపాలెం, వేల్పూరులో రెండు గదుల చొప్పున నిర్మాణం పునాది దశలోనే నిలిచింది. కొండూరులో వంట గది పక్కనే రేకుల షెడ్డులో 6వ తరగతి నిర్వహిస్తున్నారు. పెదపాలెంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు గదులు లేవు. స్టోర్‌రూమ్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కోనూరులో ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలు ఒకే ఆవరణలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ గదుల కొరత ఉంది.

★ క్రోసూరు మండలం హసనాబాద్ జడ్పీ పాఠశాలలో 7 సెక్షన్లలో 260 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ నాలుగు గదులే ఉన్నాయి. నాడు నేడు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నాలుగు గదుల నిర్మాణం మధ్యలో నిలిచింది. ఇటీవల గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.

★ గుడిపాడు జడ్పీ పాఠశాలలో కొన్ని తరగతులు ఆరుబయటే నిర్వహిస్తున్నారు. పీఈటీ ఉన్నా ఆటస్థలం బాగుచేయాల్సి ఉంది. విద్యార్థులకు మరుగుదొడ్లు లేవు. తాగునీరు సౌకర్యం లేదు. అన్నింటికీ ప్రాథమిక పాఠశాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఉయ్యందన యూపీ పాఠశాలలోని రేకుల షెడ్డు ఇటీవల తుపానుకు దెబ్బతింది. పీసపాడు ఎస్సీ, బాలెమర్రు ఎస్సీ, ఎర్రబాలెం ప్రాథమిక పాఠశాలల్లోని తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి.

హసనాబాద్ జడ్పీ పాఠశాలలో అసంపూర్తిగా భవనం

ఆటో బోల్తా

పిడుగురాళ్ల: వేగంగా వస్తున్న ఆటో మలుపు వద్ద బోల్తా పడటంతో ఓ ప్రయాణికుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన గురువారం కరాలపాడు సమీపంలో చోటుచేసుకుంది. కరాలపాడుకు చెందిన ఆటో నలుగురు ప్రయాణికులతో బ్రాహ్మణపల్లి వైపు వెళుతుండగా.. మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. చిన అంకారావు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

కోడిపందేల స్థావరంపై దాడి

సత్తెనపల్లి గ్రామీణ: కొమెరపూడిలో కోడిపందేల స్థావరంపై గురువారం పోలీసులు దాడి చేశారు. తొమ్మిది మంది పందెంరాయుళ్లను అదుపులోకి తీసుకుని, రూ.7 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

అబ్బరాజుపాలెంలో చోరీ

పెదకూరపాడు: మండలంలోని అబ్బరాజుపాలెంలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. దొంగలు చొరబడి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఎస్సై గిరిబాబు వివరాల మేరకు.. గ్రామానికి చెందిన నర్రా వెంకట్రావమ్మ ఇంటికి తాళం వేసి, గత నవంబరులో హైదరాబాద్‌లోని కుమార్తె వద్దకు వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చిన ఆమె చోరీ జరిగినట్లు గుర్తించింది. బీరువాలో దాచిన తొమ్మిది సవర్ల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఇంటిని పరిశీలించి, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

సస్యరక్షణ.. తెగుళ్ల నివారణ

మండలంలోని బొప్పూడి, మురికిపూడి, పసుమర్రు, ఈపూరిపాలెం, నాగభైరవారిపాలెం, మిట్టపాలెం, గొట్టిపాడు, దండమూడి, మానుకొండవారిపాలెం, వేలూరు, కుక్కపల్లివారిపాలెం తదితర గ్రామాల్లో రబీలో సెనగసాగు చేపట్టారు. వ్యవసాయశాఖ అధికారులు సెనగలో సస్యరక్షణ చర్యలతో పంటకు సోకే తెగుళ్లు నుంచి నివారణ చేపట్టవచ్చునని సూచించడంతో రైతులు చర్యలు చేపట్టారు. బొప్పూడి వద్ద ఓ రైతు ట్రాక్టర్ ద్వారా పంటకు పురుగు మందు పిచికారి చేస్తుండగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది. – న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ

అల్లుకున్న నిర్లక్ష్యం

నరసరావుపేట పరిధిలోని యల్లమంద గ్రామ బైపాస్‌రోడ్డు వద్ద కరెంట్ స్తంభం చుట్టూ తీగలు అల్లుకున్నాయి. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై విద్యుత్తు శాఖ ఏఈ మాట్లాడుతూ సిబ్బందిని పంపి స్తంభం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, కాకతీయనగర్ (నరసరావుపేట)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణం గాంధీపేటలో రహదారులపై గుంతలు ఏర్పడ్డాయి. ప్రయాణికులు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందిగా మారింది. - **ప్రమీల**

✔ గాంధీపేటలోని రహదారులను మరమ్మతులు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - **అన్సర్, పురపాలక సంఘ ఏఈ.** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం.

? చిలకలూరిపేట ఎన్టీఆర్ నగర్ టిడ్కో గృహ సముదాయంలో పగటిపూటే విద్యుద్దీపాలు వెలుగుతున్నాయి. - **హరికృష్ణ** ✔ పరిశీలించి పగటిపూట వెలగకుండా చర్యలు తీసుకుటాం. - **అల్తాఫ్, పురపాలకసంఘ ఏఈ.** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

స్పందన: ముళ్ల పొదలు తొలగింపు.. **వినుకొండ రూరల్:** వినుకొండలోని డిగ్రీ కళాశాల పక్కన స్టేడియం గోడ పక్క నుంచి పద్మావతినగర్ వెళ్లే దారి పిచ్చిచెట్లు, ముళ్ల పొదలతో మూసుకుపోయింది. ఎదురెదురుగా వాహనాలు వస్తే పక్కకు తప్పుకునేందుకు కూడా స్థలం లేదు. 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పురపాలక అధికారులు స్పందించి ముళ్ల పొదలు తొలగించారు.

యాజమానికి జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

ఆకట్టుకున్న ఎడ్ల బలప్రదర్శన పోటీలు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: నరసరావుపేటలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు పాలపాళ్ల విభాగంలో పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి 25 జతల ఎద్దులు పోటీకి వచ్చాయి. రాత్రి 8 వరకు 22 జతలకు సంబంధించిన పోటీలు ముగిశాయి. ఎడ్ల జత యాజమానులను జ్ఞాపిక, త్రికోటేశ్వరస్వామి ప్రసాదం అందజేశారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు అధిక సంఖ్యలో తిలకించటానికి తరలివచ్చారు. ఎమ్మెల్యే అరవిందబాబు తన కుమారుడు, కోడలు, మనవడితో పోటీలను తిలకించారు.

వాహనాలు నిలపకుండా చర్యలు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను సైతం పట్టించుకోకుండా తోపుడు బండ్లను రోడ్డు మీద పెట్టడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. దీనిపై 'ఈనాడు'లో కథనం ప్రచురితమవగా స్పందించిన అధికారులు రోడ్డుపైన తోబుడుబండ్లు, వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకున్నారు.

చిన్నారికి కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

వినుకొండ: చిన్నారుల నృత్య ప్రదర్శన

నరసరావుపేట: మహిళలకు చీరల పంపిణీ

దయామయుణ్ణి స్మరించి.. తోటివారిని ప్రేమించి

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

విశ్వాసుల సేవాకార్యక్రమాలు

న్యూస్‌టుడే, బృందం: చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ నియోజకవర్గాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని విశ్వాసులు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రైస్తవ ప్రార్థనా మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించారు. బుధవారం రాత్రి ప్రారంభమైన ప్రార్థనలు క్రీస్తు జన్మదినం అందరికీ శుభోదయం అంటూ కేకు కోసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సామూహిక ప్రార్థనలు చేసి బైబుల్ పఠనం చేశారు. దేవుని గీతాలాపనలు చేశారు. క్రిస్మస్ చెట్లు ప్రత్యేకంగా అలంకరించారు. మిఠాయిలు, క్యాలెండర్లు పంపిణీ జేశారు. పేదలకు పండ్లు పంచిపెట్టారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మత పెద్దలు, రాజకీయ నాయకులు పాల్గొని ఏసు క్రీస్తు చూపిన శాంతి మార్గంలో అందరూ నడవాలని సూచించారు. ✦ శావల్యాపురంలో ఒంటరి మహిళలకు ప్రార్థన మందిరం కార్యదర్శి కస్తూరి దుస్తులు పంపిణీ చేశారు. ✦ యడ్లపాడు లూథరన్ చర్చిలో క్రీస్తు గీతాలు ఆలపించారు.

పమిడిపాడు: బాల ఏసుతో పునీత మరియమ్మ

కనపర్రు: బైబిల్ సందేశం ఇస్తున్న ఆలయ వ్యవస్థాపక గురువు ఫాదర్ అల్ఫోన్స్‌రాజు, విచారణ గురువు జోజియ్య

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ✦ చిలకలూరిపేటలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలువురు సేవాకార్యాక్రమాలు నిర్వహించారు. ✦ వినుకొండలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు కోటప్పనగర్ చర్చిలో కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ✦ గుమ్మడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అరుణ్‌జ్యోతి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు పండ్లు, రొట్టెలు, మందులు అందజేశారు. ✦ ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు తలపెట్టిన పేదల సేవ(పీ4)లో కార్యక్రమంలో భాగంగా పేద మహిళలు 450 మంది చీరలు పంపిణీ చేశారు. ✦ నాదెండ్ల మండలం కనపర్రు బావి కూడలిలోని బాలయేసు పుణ్యక్షేత్రంలో ఆలయ వ్యవస్థాపక గురువు ఫాదర్ నరిశెట్టి అల్ఫోన్స్‌రాజు, విచారణ గురువు దాసరి జోజియ్య క్రీస్తు జయంతి వేడుకలను పురస్కరించుకుని బైబిల్ సందేశమిచ్చారు. ✦ వినుకొండ నరసరావుపేట రోడ్‌లోని తెలుగు బాప్టిస్టు మిషన్ చర్చిలో పాస్టర్ సృజన్‌కుమార్ బైబిల్ సందేశం ఇచ్చారు. ✦ రొంపిచర్లలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ✦ ఈపూరు మండలంలో చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించి వేడుకలు జరుపుకున్నారు. ✦ చిలకలూరిపేట పట్టణం తూర్పుమాలపల్లెలోని లూథరన్ చర్చిలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు. ✦ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ నివాసంలో సాతులూరి కోటి మిత్రమండలి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

ఈపూరు లూథరన్ చర్చిలో..

రొంపిచర్లలో..

గణపవరంలో రథం ఊరేగింపు

వైద్యసేవలు ఎప్పుడో?

పోట్లూరు(శావల్యాపురం), న్యూస్‌టుడే: గ్రామీణులకు విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్న గత పాలకులు శాశ్వత భవన నిర్మాణాలు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. చిత్తశుద్ధి లేమితో చాలా చోట్ల భవననిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి. శావల్యాపురం మండలం పోట్లూరు పంచాయతీల్లో రూ.21 లక్షల వ్యయంతో నిర్మించిన భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచింది. గుత్తేదారు బిల్లులు రాక మధ్యలోనే పనులు ఆపేశారు. సంబంధిత అధికారులు స్పందించి అసంపూర్తిగా ఆగిపోయిన భవనం నిర్మాణ పనులు పూర్తి చేసి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఏఈ మర్రి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. నిధులు మంజూరు కాగానే పనులు చేపట్టి పూర్తిచేస్తామన్నారు.

ఇంధన పొదుపులో ఆదర్శం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఇంధన పొదుపులో సత్తెనపల్లి ఆర్టీసీ డిపో ఆదర్శంగా నిలిచింది. వరుసగా రెండో ఏడాది రాష్ట్రస్థాయి అవార్డు అందుకుంది. రాష్ట్ర ఇంధన పొదుపు మిషన్ అందజేసిన అవార్డును సీఎస్ విజయానంద్ నుంచి డిపో మేనేజర్ విజయ్‌కుమార్ ఇటీవల అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

మురుగుతో దోమల బెడద

నరసరావుపేట పరిధిలోని పెద్దతురకపాలెం గ్రామంలోని ఆర్బీకే వీధిలో రోడ్డుపై మురుగు చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడద ఎక్కువగా ఉందని, కాలువలు లేకపోవడంతో మురుగు నుంచి దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సచివాలయం కార్యదర్శి మాట్లాడుతూ సిబ్బందిని పంపి మురుగు నీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కాకతీయనగర్ (నరసరావుపేట)

కార్డుదారులకు నూతన కానుక

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: రేషన్ కార్డుదారులకు బియ్యం, పంచదార, జొన్నలతో పాటు గోధుమ పిండి అందజేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 2న ప్రారంభించేందుకు సన్నాహాలు చేపట్టింది. పల్నాడు జిల్లాలో 1289 రేషన్ దుకాణాలుండగా 6,43,453 కార్డులున్నాయి. నెలకు సగటున 8803.175 మెట్రిక్ టన్నుల బియ్యం, 308.602 టన్నుల పంచదార, 1913.634 టన్నుల జొన్నలు అందిస్తున్నారు. బియ్యం, పంచదార, జొన్నలతో పాటు కొత్త ఏడాది కానుకగా కిలో గోధుమ పిండి పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

గోధుమపిండి కిలో రూ.20..

బహిరంగ మార్కెట్లో కిలో గోధుమ పిండి ధర రూ.60 పలుకుతోంది. ప్రభుత్వం కిలో రూ.20కే తొలుత జిల్లా కేంద్రాల్లోని చౌకదుకాణాల ద్వారా కార్డుదారులకు అందజేయనుంది. నరసరావుపేటలో గోధుమ పిండి పంపిణీని జనవరి 2న ప్రజాప్రతినిధులు, పౌరసరఫరాల శాఖాధికారులు ప్రారంభించనున్నారు. పట్టణంలోని రేషన్ కార్డుదారులకు జనవరి నెలకు సంబంధించి 42 టన్నుల గోధుమపిండి దిగుమతి అయినట్లు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నారదముని తెలిపారు.

భట్రాజు కార్పొరేషన్‌కు రూ.50 కోట్లు ఇవ్వండి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర భట్రాజు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్‌కు రూ.50 కోట్ల నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కార్పొరేషన్ ఛైర్మన్ సరికొండ వెంకటేశ్వరరాజు కోరారు. గత వైకాపా ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును గురువారం ఆయన కలిశారు. రాజధాని అమరావతిలో భట్రాజు భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. శ్రీశైలంలో అన్ని కులాలకు సత్రాలు ఉన్నాయని, భట్రాజుల సత్రం నిర్మాణానికి స్థలం కేటాయిస్తే తమ సామాజికవర్గం తరపున రూ.50 లక్షలు ప్రభుత్వానికి డిపాజిట్ చేస్తామని విన్నవించారు. వీటిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన విలేకర్లతో చెప్పారు.

కలుషిత నీటితో అవస్థలు

నరసరావుపేట రూరల్ పరిధిలోని కొత్తపాలెం గ్రామం పరిధిలోని మంచి నీటి చెరువులో ఫిల్టర్ బెడ్ నాలుగేళ్లుగా పనిచేయడం లేదు. ఆనీరే తాగడం వల్ల అనారోగ్యం పాలవుతున్నా మని అధికారుల దృష్టికి పలు మార్లు తీసుకెళ్లినా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. వాటర్ ఫిల్టర్‌లో పాచి పట్టి, నీరు రంగుమారి, వాసన వస్తోందంటున్నారు. ఈ చెరువు నీళ్లు మూడు గ్రామాల్లోని దాదాపు 2వేల మంది తాగుతున్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జానీబాషాను వివరణ కొరగా మరమ్మతులకు ప్రభుత్వ రూ.8 లక్షలు కేటాయించిందని, టెండర్లు పిలిచి త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. –న్యూస్‌టుడే, కాకతీయనగర్ (నరసరావుపేట)

రూ.8 కోట్ల రహదారి.. మూడేళ్లకే పగిలింది

చిలకలూరిపేట మండలం పోతవరం నుంచి లింగంగుంట్ల అప్పాపురం మీదుగా నాదెండ్ల వరకు 12.60 కి.మీ. దూరం రూ.8.02 కోట్లతో వేసిన రహదారి మూడేళ్లకే పగుళ్లిస్తోంది. సీసీ రోడ్డు నిలువగా పగుళ్లు వచ్చాయి. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడుతోంది. 2021 వైకాపా ప్రభుత్వంలో ఈ రహదారి నిర్మించారు. రోడ్డు దెబ్బతింటున్నా అధికారులు తొంగిచూడటం లేదని, ఇప్పటికైనా చర్యలు తీసుకుని వెంటనే మరమ్మతులు చేపట్టి గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ

టిడ్కో సముదాయంలో నీటి వృథా

చిలకలూరిపేట టిడ్కో గృహ సముదాయంలో 9వ లైన్ చెట్ల బజారు మురుగునీటి శుద్ధి కేంద్రం సమీపంలో పైపు వాల్ వద్ద నీరు లీకై మురుగు కాలువల ద్వారా వృథాగా పోతోంది. దీంతో గృహ సముదాయం పక్కన పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. గుబురుగా పెరిగిన చెట్ల మధ్య పాములు సంచరిస్తున్నాయని గృహలబ్ధిదారులు వాపోతున్నారు. సమస్యను పురపాలకసంఘ డీఈ రహీం దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించిమరమ్మతులు చేయిస్తామని, నీటి వృథాను అరికడతామన్నారు. – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

పాఠశాలకు ప్రవాసాంధ్రుల చేయూత

ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా తమ గ్రామంలోని పాఠశాలలో ఇబ్బందులు తెలియడంతో పూర్వ విద్యార్థులు, ప్రవాసాంధ్రులు చేయూతనిచ్చారు. మండలంలోని పోట్లూరు ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల తరగతి గదులు వర్షానికి కారుతుండటంతోపాటు, పెచ్చులు ఊడిపోయాయి. ప్రధానోపాధ్యాయిని సుశీల తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు గడుపూడి పేరయ్య దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆయన గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు గడుపూడి నాగేశ్వరరావు, వీరవల్లి ప్రతాప్‌బాబు, నన్నూరి వీరరాఘవులు, అబ్బూరి శ్రీనివాసరావు, యలవర్తి వీరాంజినేయులు దృష్టికి తీసుకుని వెళ్లారు. వారి సాయంతో మరమ్మతులు చేయించారు. –న్యూస్‌టుడే, పోట్లూరు(శావల్యాపురం)

ఉత్సవాలు విజయవంతానికి వినతి

స్థానికులతో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: ఖమ్మంలో జనవరి 18న జరిగే సీపీఐ శతజయంతి ఉత్సావాలను జయప్రదం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు గురువారం తెలిపారు. పట్టణంలోని జాగుపాలెంలో సీపీఐ జెండాను ఎగురవేసి మాట్లాడారు. శతజయంతి వేడుకలలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వాడవాడలా సీపీఐ పతాకాలు ఆవిష్కరించుకొని నూతన ఉత్సాహంతో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు చెరుకుపల్లి నిర్మల, సీఆర్ సృజన్, నరసింహ భారతి, శనం యలమంద, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తాడు

గోనుగుంట్ల కోటేశ్వరరావును కేంద్రమంత్రికి పరిచయం చేస్తున్న సీఎం చంద్రబాబు

నరసరావుపేట వ్యవసాయం: తెదేపా ఆవిర్భావం నుంచి అంకితభావంతో పని చేసే వ్యక్తి గోనుగుంట్ల కోటేశ్వరరావు అని.. ఎన్టీఆర్‌తో తనకు కూడా ఫైలట్‌గా రాష్ట్రమంతా పర్యటన చేసిన నాయకుడు కోటేశ్వరరావు అని సీఎం చంద్రబాబునాయుడు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పరిచియం చేశారు. గురువారం సుపరిపాలన దినోత్సవంలో పాల్గొనేందుకు అమరావతికి వచ్చిన కేంద్రమంత్రికి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు గురించి సీఎం ప్రత్యేకంగా చెప్పటంతో కేంద్ర మంత్రి అభినందించారని గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలిపారు.

వాజ్‌పేయీ అందరివాడు

నివాళి అర్పిస్తున్న భాజపా నేతలు

వినుకొండ, యడ్లపాడు, న్యూస్‌టుడే: అటల్-మోదీ సుపరిపాలన యాత్ర ముగింపు సందర్భంగా గురువారం ఆపార్టీ కార్యాలయంలో నాయకులు వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళి అర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్బారావు పూలమాలవేసి, కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు జి.సుజాత, పట్టణ అధ్యక్షుడు కోట సుధాకర్, న్యాయవాది అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ✦ యడ్లపాడు మండలంలోని బోయపాలెంలో భాజపా ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కార్యక్రమంలో భాజపా నేతలు తులాబందుల సత్యనారాయణ, దాట్ల వెంకటేశ్వరరాజు, పోపూరి సుబ్బారావు, బందెల శ్రీనివాసరావు, మల్లా కోటేశ్వరరావు, నేలటూరి ఏసురత్నం, వెంకటదుర్గ, తెదేపా నేత కామినేని సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యకు పరిష్కారం

నూజండ్ల, న్యూస్‌టుడే: ప్రజాదర్బార్‌లో వచ్చిన తలార్లపల్లె నీటి సమస్యకు ప్రభుత్వ చీఫ్‌విప్ పరిష్కారం చూపారని మార్కెట్ యార్డు ఛైర్మన్ మీసాల మురళీకృష్ణ అన్నారు. తలార్లపల్లెలో తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు ప్రజా దర్బార్‌లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులకు విన్నవించారు. గురువారం బోరు వేయడానికి మార్కెట్ యార్డు ఛైర్మన్ కొబ్బరి కాయ కొట్టి దగ్గరుండి బోర్లు వేయించారు. యూనిట్ ఇన్‌ఛార్జి కుంటా కోటిరెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వీరాచారి, మాజీ సర్పంచి ఆళ్ల గురవారెడ్డి, అబ్బిరెడ్డి, తులసీరావు, యలమంద, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

కేకు కోసి తినిపిస్తున్న వెంకట్రావు

పేదలకు అన్నదానం

వినుకొండ: సినీ నిర్మాత, తెలుగు యువత అధికార ప్రతినిధి లగడపాటి శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా గురువారం పేదలకు అన్నదానం నిర్వహించారు. నివాసం వద్ద ఆయన తండ్రి డీఎల్‌డీఏ మాజీ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సాగు నీటి సంఘాల డీసీ ఛైర్మన్ గంగినేని రాఘవరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి షేక్ జాని, నియోజకవర్గ అధ్యక్షులు నర్రా కిషోర్ పాల్గొన్నారు.

ఐఈఎస్‌లో సత్తా

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండకు చెందిన తానికొండ వెంకటేష్ ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ పరీక్షలో సత్తాచాటాడు. పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు తానికొండ శ్రీనివాసరావు, వెంకటరమణల కుమారుడు వెంకటేష్ చిన్నప్పటి నుంచి చదువులో చురుకైన విద్యార్థిగా గుర్తింపు పొందాడు. రాజస్థాన్‌లోని బిట్స్ పిలానీలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన అతను పట్టుదలతో ఐఈఎస్‌లో ప్రతిభ చాటాడు. తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

ఆధునికీకరణ మరిచి.. అవస్థలు మిగిల్చి

అధ్వానంగా శ్మశాన వాటికల నిర్వహణ ★ అంతిమ సంస్కరణలకు తప్పని కష్టాలు

కళామందిర్‌సెంటర్ (చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే

మృతిచెందిన వ్యక్తికి అంతిమ సంస్కరణ గౌరవప్రదంగా నిర్వహించాలని కుటుంబసభ్యులు అనుకుంటారు. శ్మశాన వాటిక పరిశుభ్రంగా ఉండాలని కోరుకుంటారు. చిలకలూరిపేటలో ఇందుకు భిన్నంగా పరిస్థితులున్నాయి. పట్టణంలో మృతుల కుటుంబ సభ్యులు అంత్యక్రియల సమయంలో నరకయాతన పడుతున్నారు. శారదా జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న వాటిక పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉంది. పాములు సంచరిస్తున్నాయి. సరైన వసతులు లేవు. పరిసరాలు పిచ్చి మొక్కలు, వ్యర్థాలతో అపరిశుభ్రంగా మారాయి. విద్యుత్తు దహన వాటిక ఏర్పాటు చేయడానికి భవన నిర్మాణం చేపట్టారు. దీని కోసం తెచ్చిన పరికరాలు బిగించకుండా పడేశారు. అవి నిరుపయోగంగా ఉండి వానకు నాని తుప్పుపట్టి పాడైపోతున్నాయి. ఎంజీఆర్ సంస్థ పక్కన ఉన్న శ్మశానవాటికలో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడూ నీరు నిలబడి ఉంటోంది. ప్రహరీగోడకు ఆనుకుని విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా ఉంది. చేతిపంపు చుట్టూ వ్యర్థాలు పేరుకుపోయాయి. అంత్యక్రియలకు వచ్చేవారు చర్చించి చావే అని వాపోతున్నారు.

తుప్పుపట్టిన విద్యుత్తు దహన వాటిక పరికరాలు

గృహాల మధ్య.. అరకొర వసతులు

పట్టణంలోని రాగన్నపాలెంలో గృహాల మధ్య శ్మశానవాటిక ఉంది. ఇక్కడ ప్రహరీగోడ కూడా లేకపోవడంతో ఏపుగా ముళ్ల చెట్లు మొలిచాయి. అంత్యక్రియలకు వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారు. బొందిపాలెంలో ఓగేరు వద్ద ఉన్న శ్మశాన వాటికకు వెళ్లేందుకు దారి కూడా లేదు. ఓగేరు వాగు పక్కనే ఎక్కువ వర్షపాతం వస్తే అక్కడ దహన సంస్కరణలు చేస్తున్నారు. దీంతో చుట్టుపక్కల వారికి ఇబ్బందిగా మారింది. వెంగళరెడ్డినగర్, ఆదిఆంధ్రాకాలనీ శ్మశాన వాటికలు అధ్వానంగా ఉన్నాయి.

✦ శ్మశాన వాటికల్లో సమస్యలపై పురపాలక కమిషనర్ శ్రీహరిబాబును వివరణ కోరగా జంగిల్ క్లియరెన్స్ చేయిస్తున్నామన్నారు. శారదా స్కూలు వద్ద ఉన్న శ్మశాన వాటికలో విద్యుత్తు దహన వాటిక నిర్మాణ పనులు నిధుల లేమితో ఆగిపోయాయన్నారు. నిధులు మంజూరుకాగానే పూర్తి చేస్తామన్నారు. అన్ని శ్మశాన వాటికల్లో సౌకర్యాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొని గాయాలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొని ద్విచక్ర వాహన చోదకుడికి గాయాలయ్యాయి. నూజండ్ల మండలం మూర్తిజాపురానికి చెందిన ముంద్రు సుబ్బారావు వినుకొండ నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళ్తున్నాడు. పసుపులేరు వంతెన వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడ్డాడు. 108 ద్వారా వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు వైద్యశాలకు వెళ్లారు.

పెరిగిన స్వర్ణకారుడి బాధితులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: యడ్లపాడుకు చెందిన స్వర్ణకారుడు(ఆభరణాలు తయారు చేసే వ్యక్తి) ఏలూరి కామేశ్వరరావు చేతివాటంతో మోసపోయిన బాధితుల సంఖ్య పెరుగుతోంది. గురువారం మరో ఇద్దరు బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రూ.20 లక్షలు అప్పుగా ఇచ్చామని, నగదు ఇవ్వటం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

కుక్కల దాడిలో దూడ మృతి

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని సొలసలో పశువుల షెడ్డులోని రైతు నాగళ్ల ఆశోక్‌కు చెందిన గేదె దూడపై వీధి కుక్కలు దాడి చేసి చంపేశాయి. సమస్యపై గ్రామ పంచాయతీ కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ వీధి కుక్కల సమస్యను పరిష్కరిస్తామన్నారు.

(c) eenadu

ఈనాడు పార్వతీపురం మన్యం

గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పురాతన వస్తువులను పరిశీలిస్తున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్, ప్రభుత్వ విప్ జగదీశ్వరి, ఎస్పీ మాధవరెడ్డి తదితరులు

యువత జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీహెచ్.మానవేంద్రనాథ్‌రాయ్ సూచించారు. గుమ్మలక్ష్మీపురం మండలం గొరడలో గురువారం వావిలాల-బాపూజీ స్మారక వ్యవసాయ విజ్ఞాన సమాచార కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డప్పుల సందడితో గిరిజనులు ఘన స్వాగతం పలికారు. రిబ్బను కత్తిరించిన ఆయన స్టాల్‌ను పరిశీలించి.. మాట్లాడారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి మెచ్చుకున్నారని, విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలలకు జిల్లా న్యాయమూర్తులను పంపించి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా మానవేంద్రనాథ్‌రాయ్‌కు వావిలాల- బాపూజీ స్ఫూర్తి పతకాన్ని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రదానం చేసి, సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ఎం.బబిత, జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి ఎస్.దామోదర్‌రావు, ఎస్పీ మాధవరెడ్డి, జట్టు సంస్థ వ్యవస్థాపకుడు పారినాయుడు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రామకృష్ణ తదితరులున్నారు.

చలి కాటు.. చెవి పోటు..!

జిల్లాలో పెరుగుతున్న బాధితులు

● పార్వతీపురం పట్టణంలోని జగన్నాథపురానికి చెందిన పదో తరగతి విద్యార్థిని జ్యోతి చదువుతూ ఒక్కసారిగా చెవినొప్పితో తల్లడిల్లింది. కుటుంబీకులు ఆసుపత్రికి తీసుకెళ్లగా.. చల్ల గాలి ప్రభావంతో సమస్య వచ్చిందని వైద్యులు మందులు ఇచ్చారు.

● బెలగాం ప్రాంతానికి చెందిన ఆరేళ్ల బాలుడు నరేష్ తీవ్ర గొంతునొప్పితో అన్నం తినేందుకు కూడా ఇబ్బంది పడుతుండేవాడు. తల్లిదండ్రులు వైద్యులను సంప్రదించారు. గొంతులో టాన్సిల్స్ చల్లగాలికి వాచి ఇన్‌ఫెక్షన్ వచ్చిందని, మందులు వాడాలని సూచించారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

జిల్లాలో వేలాది మంది చెవి, ముక్కు, గొంతు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. చలి తీవ్రతతో ఉదయం 9 గంటల వరకు మంచు కురుస్తోంది. మన్యంలో కనిష్ఠంగా 11, గరిష్ఠంగా 27 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. దీంతో అన్నివర్గాల వారి ఆరోగ్యంపై ప్రభావం కనిపిస్తోంది. పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రిలో ఉన్న ఈఎన్‌టీ విభాగానికి రోజూ పదుల సంఖ్యలోనే బాధితులు చికిత్సకు వస్తున్నారు. పీహెచ్‌సీలు, ప్రాంతీయ, సీహెచ్‌సీలు, ప్రైవేటు ఆసుపత్రులు రద్దీగా కనిపిస్తున్నాయి.

జిల్లాలో ఈఎన్‌టీ బాధితులు ఇలా..

తేదీ	చెవి, ముక్కు, గొంతు సమస్యలు
18	870
19	998
20	948
21	1,026
22	978
23	1,020
24	1,110



యంత్రంతో చెవిని పరిశీలిస్తున్న వైద్యుడు

ఈ జాగ్రత్తలు అవసరం

- ★ ఈ సీజన్‌లో పిల్లలకు చల్లని ఆహార పదార్థాలు ఇవ్వకూడదు. వేడి నీరు తాగాలి.
- ★ ఉదయం, సాయంత్రం వేళల్లో ఆరుబయట ఆడకూడదు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం సరికాదు.
- ★ గదిలో వెచ్చని వాతావరణం ఉండేలా చూసుకోవాలి.
- ★ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేవారు ఉదయం, సాయంత్రం వేళల్లో చెవులు పూర్తిగా మూసి ఉండేలా చూసుకోవాలి.

రక్షణ సాధనాలు వాడాలి

ప్రస్తుతం చెవి, ముక్కు, గొంతు సమస్యలతో ఇబ్బంది పడేవారు ఎక్కువగా ఉన్నారు. చల్లగాలి పీల్చడం వల్ల ఈ పరిస్థితి కనిపిస్తోంది. లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రులను సంప్రదించాలి. లేకపోతే జ్వరాల బారినపడే ప్రమాదముంది.

– కోటేశ్వరరావు, ఈఎన్‌టీ వైద్య నిపుణుడు

దేవుడి సొమ్మేగా.. దోచేద్దాం!!

ఆలయాల్లో పెద్దఎత్తున చోరీలు

కానరాని నివారణ చర్యలు

● పాలకొండ మండలం కొండాపురం గ్రామ పరిధిలోని గాయత్రీ మంత్రాలయంలో ఇటీవల పట్టపగలే చోరీ జరిగింది. 24 గ్రాముల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాలున్నా పనిచేయడం లేదు

● రెండు నెలల కిందట వీరఘట్టం మండల కేంద్రంలోని కోటదుర్గమ్మ ఆలయంలో దొంగతనం చోటుచేసుకుంది. అమ్మవారి విగ్రహంపై ఉన్న అరతులం బంగారాన్ని తస్కరించారు. దుండగులు సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ఇదే మండలం వండువలోనూ గతంలో హుండీని ఎత్తుకెళ్లారు.

– న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

జిల్లాలోని పలు ఆలయాల్లో వరుసగా చోరీలు జరుగుతున్నాయి. దొరికినకాడికి ఎత్తుకెళ్లిపోతున్నారు. శఠగోపాలనూ వదలడం లేదు. ఇంత జరుగుతున్నా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని నిర్వాహకులు, భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు నియోజకవర్గాల్లో దేవాదాయ శాఖ పరిధిలో 360 వరకు దేవాలయాలున్నాయి. ఇందులో తోటపల్లి, శంబర పోలమాంబ, పాలకొండ కోటదుర్గ దేవస్థానాలు కీలకమైనవి. ఇక్కడ మాత్రమే పూర్తిస్థాయిలో సిబ్బంది, రాత్రి కాపలాదారులున్నారు. మిగిలిన చోట్ల కానరావడం లేదు. దీంతో చోరీలు జరుగుతున్నాయి.

లివిరి గోపీనాథ ఆలయంలో దొంగలు పగలగొట్టిన తాళాలు

పనిచేయని కెమెరాలు..

శాఖ ఆధ్వర్యంలో చాలాచోట్ల సీసీ కెమెరాలు పెట్టారు. ఇందులో పనిచేస్తున్నవి కొన్నే. మరమ్మతులు లేకపోవడంతో మూలకు చేరాయని అర్చకులు చెబుతున్నారు. శాఖ పరిధిలో కాకుండా ఒక్కో గ్రామంలో రెండు నుంచి మూడు వరకు ఆలయాలున్నాయి. వాటిల్లో హుండీలకు రక్షణ కరవవుతోంది. నిర్వాహకులు కెమెరాలు పెట్టుకోవాలని గతంలో పోలీసులు సూచించి, వదిలేశారు. గత రెండేళ్లలో జిల్లా వ్యాప్తంగా 235 దొంగతనాలు జరగ్గా.. ఇందులో 15 శాతం వరకు ఆలయాల్లోనే చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.

చర్యలు తీసుకుంటున్నాం

దేవాదాయశాఖ పరిధిలో ఉన్న ఆలయాలకు సంబంధించి పూర్తిస్థాయి భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. అన్ని ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాం. వాటి పనితీరును స్థానిక అధికారులు పర్యవేక్షించాలి. ఎలాంటి ఘటనలు జరగకుండా చూస్తాం.

– రాజారావు, సహాయ కమిషనర్, దేవాదాయశాఖ

జాకారమ్మ

కొండగూటికి కందికొత్తలు

పక్షుల కిలకిలలు.. కొండలపై నుంచి జాలువారే జలపాతాలు.. పచ్చని సోయగాల నడుమ అడవితల్లి ఒడిలో బతికే ఆదివాసీలు ఆచార సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారు. ఇందుకు నిదర్శనమే ఏటా డిసెంబరులో గిరిజన గూడెంలో వైభవంగా నిర్వహించే కంది కొత్తల ఉత్సవాలు. శుక్రవారం నుంచి వేడుకలు ప్రారంభం కానున్నాయి. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

గొడ్డలమ్మకు పూజలు చేస్తున్న గిరిజనులు

సంక్రాంతికి ధీటుగా..

మైదాన ప్రాంతాల్లో సంక్రాంతిని మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు. ఏజెన్సీలో మాత్రం కంది కొత్తలను అయిదు రోజులపాటు జరుపుకొంటారు. కొత్త దుస్తులు ధరించి, పిండి వంటలతో పిల్లాపాపలు ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల్లో స్థిరపడినవారు సైతం స్వగ్రామాలకు చేరుకుని సందడి చేస్తారు. ఏ గిరిజన గ్రామాన్ని సందర్శించినా డప్పుల సందడితో సంప్రదాయ నృత్యాలు అలరిస్తాయి.

ఆ తరువాతే ఆరగింపు..

కొండపోడు కింద కందిచేను ఎక్కువగా కనిపిస్తుంది. నవంబరు నుంచి పంట చేతికొస్తుంది. అయినప్పటికీ ఒక్క గింజ కూడా తీసుకోరు. కొత్తల సమయంలో కందులను అమ్మవారికి నైవేద్యంగా పెట్టి, అనంతరం కందులతో పాటు జొన్నలు, గంటెలు, సామలు తదితర చిరుధాన్యాలతో తయారైన ఆహార పదార్థాలను ఆరగిస్తారు. పొడిబియ్యం సేకరించి, అనుపోత్సవం రోజు సహపంక్తి భోజనాలు చేస్తారు.

హాని జరగకుండా ఉండాలని..

గిరిజనులకు అటవీ ప్రాంతంతో విడదీయరాని అనుబంధం ఉంటుంది. వన్య, విష సర్పాల నుంచి హాని కలగకుండా ఉండాలన్న ఉద్దేశంతో అడవి తల్లికి ప్రత్యేక పూజలు చేస్తుంటారు. గొడ్డలమ్మ, చెతరమ్మ, కప్పరమ్మను గ్రామాల్లోని జాకరమ్మ దగ్గరకు తీసుకొచ్చి ఉత్సవాలు చేస్తారు. కోళ్లు, మేకలు, చీరలతో మొక్కులు చెల్లిస్తారు. పూజల అనంతరం దేవతలను అటవీ ప్రాంతంలోని ఆయా స్థానాల్లో ఏడాది వరకు భద్రపరుస్తారు.

సాలూరులోని మేరీనగర్ చర్చిలో కేకు కోసి, పంచిపెడుతున్న మంత్రి సంధ్యారాణి

జియ్యమ్మవలస: చినమేరంగిలో పశువుల పాక

ప్రేమ, దయతో మెలగాలి

ఎదుటివారి పట్ల ప్రేమ, దయతో ఉండాలని గిరిజన శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సాలూరులోని మేరీనగర్ ఆర్సీఎం, లూథరన్ చర్చిలలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కేకు కోసి పంచిపెట్టారు. క్రిస్మస్ అంటే కేవలం పండగ మాత్రమే కాదని ప్రేమ, శాంతి సందేశమన్నారు. ఫాదర్ థామస్ తదితరులు పాల్గొన్నారు. ★ చినమేరంగి, పెదమేరంగిలో క్రిబ్‌లు ఆకట్టుకున్నాయి.

– న్యూస్‌టుడే, సాలూరు

సాలూరులో కిలో 800 గ్రాములే

మాంసం, చేపల దుకాణాలపై కేసులు

సాలూరులోని పలు దుకాణాల్లో గురువారం తూనికలు, కొలతలు శాఖ అధికారులు దాడులు చేపట్టారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా, పెదబజారులోని చేపలు, మాంసం అమ్మకపు కేంద్రాల్లోని కాటాలు తనిఖీ చేశారు. కిలోకి 200 గ్రాములు తక్కువగా తూస్తున్నట్లు గుర్తించారు. వినియోగదారులను మోసం చేస్తున్న ఆరుగురిపై, ధర, తయారీ తేదీ తదితర వివరాలు లేకుండా సరకులు విక్రయిస్తున్న మరో అయిదుగురిపై కేసులు నమోదు చేసినట్లు శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ పీవీ.రంగారెడ్డి తెలిపారు. పార్వతీపురంలోనూ దాడులు నిర్వహించామన్నారు. 19 మందిపై కేసులు పెట్టామన్నారు. ఇన్‌స్పెక్టర్లు రత్నరాజు, ఉమాసుందరి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సాలూరు, పార్వతీపురం

(c) eenadu

రెండో రోజూ అదే జోరు

రసవత్తరంగా ఈనాడు క్రికెట్ పోటీలు

ప్రభుత్వ జూనియర్ కళాశాల (పాచిపెంట), శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ (విజయనగరం) (జూనియర్స్) మధ్య పోటీ

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: విజ్జీ క్రీడా మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ప్రజెంట్స్- ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)2025 ఛాంపియన్‌షిప్ క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. సీనియర్స్‌లో జేఎన్‌టీయూ(విజయనగరం), ఆర్‌ఎస్‌ఆర్‌కే రంగారావు (బొబ్బిలి), మిమ్స్(నెల్లిమర్ల)లు, జూనియర్స్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల(గజపతినగరం), శ్రీచైతన్య జూనియర్ రామన్‌భవన్ (విజయనగరం) జట్లు విజయం సాధించాయి.

సిద్దార్థ కాలేజీ గజపతినగరం, జేఎన్‌టీయూ విజయనగరం (సీనియర్స్) మ్యాచ్‌కు టాస్ వేస్తున్న ఎన్ సొల్యూషన్స్ అధినేత సీహెచ్.రాజు

విజయం సాధించిన జేఎన్‌టీయూ విజయనగరం (సీనియర్స్) జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వీరే

సాధించిన వంశీ

కె.శ్రీశాంత్

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

జూనియర్ విభాగంలో.. — 26.12.2025 నేడు

★ ఉదయం 11 గంటలకు: ప్రభుత్వ జూనియర్ కళాశాల (సాలూరు) V/s శ్రీ వేద జూనియర్ కళాశాల (గరివిడి).

సీనియర్ విభాగంలో.. విజ్జీ గ్రౌండ్-I

★ ఉదయం 8.30 గంటలకు: అవంతీ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ అకాడమీ (భోగాపురం) V/s సత్యరామ డిగ్రీ కాలేజీ (చీపురుపల్లి)

★ ఉదయం 11 గంటలకు: శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ (మన్యం) V/s గాయత్రి డిగ్రీ కళాశాల (మన్యం)

★ మధ్యాహ్నం 1 గంటకు: మహారాజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ సైన్స్ అండ్ టెక్నాలజీ (విజయనగరం) V/s శ్రీ జి.సి.ఎస్.ఆర్. కాలేజీ (రాజాం)

సీనియర్ విభాగంలో.. విజ్జీ గ్రౌండ్-II

★ ఉదయం 8.30 గంటలకు: మిరాకిల్ ఇంజినీరింగ్ కాలేజీ (భోగాపురం) V/s రాజా ఆర్.ఎస్.ఆర్.కె. రంగారావు డిగ్రీ కళాశాల (బొబ్బిలి)

★ మధ్యాహ్నం 1 గంటకు: లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (జొన్నాడ) V/s రాజా ఆర్.ఎస్.ఆర్.కె. రంగారావు పి.జి. కాలేజీ(బొబ్బిలి)

SUKHIBHAVA Hospitals CARING FOR LIVES 17-15-90, Jonnaguddi Road, Beside Reliance Mall, BALAJI JUNCTION, VIZIANAGARAM A.P 535002 Contact: 7901224433

జేఎన్‌టీయూ భారీ విజయం

విజ్జీ మైదానంలో గురువారం సీనియర్స్ విభాగంలో సాయి సిద్దార్థ డిగ్రీ కళాశాల(గజపతినగరం)పై జేఎన్‌టీయూ(విజయనగరం) జట్టు 128 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. తొలుత టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన జేఎన్‌టీయూ నిర్ణీత ఓవర్లలో వికెట్లేమీ కోల్పోకుండా 161 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు వినయ్ (60), భరత్ (64) పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. అనంతరం 162 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన సాయి సిద్ధార్థ జట్టు ఏ దశలోనూ పోటీ చూపలేదు. చివరకు 32 పరుగులకే కుప్పకూలింది. జేఎన్‌టీయూ జట్టు బౌలర్ వంశీ కేవలం 4 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు తీసుకుని జట్టుకు విజయాన్ని అందించడమే కాకుండా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

పోటీలో బొబ్బిలి సత్తా

రెండో మ్యాచ్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(గజపతినగరం) జట్టుపై ఆర్‌ఎస్‌ఆర్‌కే రంగారావు పీజీ కళాశాల(బొబ్బిలి) జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందు టాస్ గెలిచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 66 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ జట్టులో ఇద్దరు మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఆర్‌ఎస్‌ఆర్‌కే రంగారావు జట్టు 5 వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేసి విజయం సాధించింది. ఆర్‌ఎస్‌ఆర్‌కే రంగారావు జట్టు బౌలర్ భరత్ 9 పరుగులిచ్చి 3 వికెట్లు తీసుకున్నారు. ఇదే జట్టుకు చెందిన వినయ్‌కుమార్ 26 పరుగులు చేశారు.

ఆర్‌ఎస్‌ఆర్‌కే రంగారావు పీజీ కళాశాల జట్టు

మిమ్స్ జట్టు మెరుపులు

మూడో పోటీ ఎంఆర్ డిగ్రీ కళాశాల(విజయనగరం), మిమ్స్ మెడికల్ కళాశాల (నెల్లిమర్ల) జట్ల మధ్య జరిగింది. దీనిలో టాస్ గెలిచిన మిమ్స్ కళాశాల ముందుగా బౌలింగ్ తీసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఎంఆర్ జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 57 పరుగులు చేసింది. దీనిలో ఉత్తేజ్(17), శంకర్(17) పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన మిమ్స్ జట్టు 5 వికెట్లు కోల్పోయి 61 పరుగులు చేసి విజయం అందుకుంది. ఈ జట్టులో ప్రదీప్(24), సంతోష్(14) పరుగులు చేశారు.

విజయం సాధించిన నెల్లిమర్ల మిమ్స్ కళాశాల జట్టు

గజపతినగరం ప్రతిభ భళా

జూనియర్స్ విభాగంలో జరిగిన పోటీలో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యాభవన్(విజయనగరం)పై ప్రభుత్వ జూనియర్ కళాశాల(గజపతినగరం) జట్టు 13 పరుగుల ఆధిక్యంతో విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన గజపతినగరం జట్టు నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 74 పరుగులు చేసింది. దీనిలో ప్రవీణ్ (17) పరుగులు చేశాడు. సీహెచ్ రామకృష్ణ 14 పరుగులు, ఒక వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీచైతన్య జట్టు 61 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. గజపతినగరం జట్టు విజయం సాధించింది.

గెలిచిన గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు

శ్రీచైతన్య జట్టు విజయ విహారం

జూనియర్స్ విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (పాచిపెంట) జట్టుపై శ్రీచైతన్య జూనియర్ కళాశాల రామన్‌భవన్(విజయనగరం) 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన పాచిపెంట జట్టు శ్రీచైతన్యను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. శ్రీచైతన్య జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. ఈ జట్టులో శ్రీశాంత్(36) అత్యధిక పరుగులు చేశాడు. అనంతరం 91 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన పాచిపెంట జట్టు 70 పరుగులకే ఆలౌట్ అయ్యింది. 21 పరుగుల తేడాతో ఓడింది. శ్రీచైతన్య జట్టు క్రీడాకారుడు కె.శ్రీశాంత్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు.

విజయనగరం శ్రీచైతన్య జూనియర్ కళాశాల జట్టు

వాక్ ఓవర్‌తో.. జీసీఎస్ఆర్ కళాశాలకు విజయం

విజ్జీ మైదానం-2లో శ్రీ జీసీఎస్ఆర్ జూనియర్ కళాశాల (రాజాం), శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల (గజపతినగరం) జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల జట్టు మైదానంలోకి రాని కారణంగా జీసీఎస్ఆర్ కాలేజీ జట్టుకు వాక్ ఓవర్ లభించింది. దీంతో ఈ జట్టును విజేతగా ప్రకటించారు.

భారత్ గర్వించే నేత వాజ్‌పేయీ

విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: భారత జాతి గర్వించదగ్గ నేత మాజీ ప్రధాని వాజ్‌పేయీ అని, దేశాభివృద్ధి, ప్రజాస్వామ్య విలువలు, సమన్వయ రాజకీయాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని భాజపా జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్‌వర్మ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయం, వీటీ అగ్రహారం వైకుడలిలో వాజ్‌పేయీ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుడలిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా రాజేష్‌వర్మ మాట్లాడుతూ దేశానికి శాంతి మంత్రమే కాదు.. యుద్ధతంత్రం కూడా తెలుసని నిరూపించిన మహానేత వాజ్‌పేయీ అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా..

జిల్లాలోని ఏడు సెంటర్లను అత్యుత్తమ శిక్షణ కేంద్రాలుగా మార్పు

కొత్తవలస, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా జిల్లాలో ఒక్కొక్క గ్రామాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎనిమిది ప్రాంతాల్లోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను స్థానిక శిక్షణ కేంద్రాలు(లోకల్ ట్రైనింగ్ సెంటర్లు)గా నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రాలున్న పంచాయతీలను చెత్త రహిత పంచాయతీలుగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది. దీనిలో భాగంగా విజయనగరంలోని ద్వారపూడిని చెత్త రహిత గ్రామంగా ఇప్పటికే తీర్చిదిద్దారు. మిగిలిన ఏడింటిని అత్యుత్తమమైన స్థానిక శిక్షణ కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం(డీపీఆర్సీ) సిబ్బందికి స్థానిక శిక్షణ కేంద్రాలను జిల్లా పంచాయతీ అధికారి డి.వి. మల్లికార్జునరావు కేటాయించారు. ప్రస్తుతం జిల్లాలో బాడంగి మండలం కోటిపల్లి, భోగాపురంలోని నందిగాం, గజపతినగరం, కొత్తవలసలోని నిమ్మలపాలెం, ఎస్.కోట, చీపురుపల్లి మండలంలోని కర్లాం గ్రామాల్లోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను(స్థానిక శిక్షణ కేంద్రాలు) అత్యుత్తమమైన స్థానిక శిక్షణ సెంటర్లుగా మారుస్తున్నారు. ఇవి ఉన్న గ్రామాల్లో పలు కార్యక్రమాలకు ప్రణాళిక వేశారు.

నిమ్మలపాలెంలో నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రం

సిబ్బంది నిర్వహించే బాధ్యతలు

- జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం సిబ్బందికి కేటాయించిన శిక్షణ కేంద్రాల పరిధిలోని క్లాప్ మిత్రాలు, సీఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి తడి, పొడి చెత్తను బిన్ బ్యాగ్ విధానం ద్వారా వేరుచేసి ఇచ్చేలా అవగాహన కల్పిస్తారు.
- గ్రామంలో రోడ్డు పక్కన చెత్త నిల్వ ఉండే ప్రదేశాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి వాటిని తొలగించడానికి, అక్కడ చెత్త వేయకుండా ప్రజలకు చైతన్యం కలిగిస్తారు.
- సంపద సృష్టి కేంద్రంలో వర్మీ కంపోస్టు తయారీకి, నాడెప్ కుండీలు నింపడంపై సిబ్బందికి సూచనలు ఇస్తారు.
- సంపద సృష్టి కేంద్రంలో తయారు చేసిన వానపాముల ఎరువును ప్రత్యేక కౌంటర్ ఏర్పాటుచేసి రైతులకు సేంద్రియ ఎరువు అమ్మేందుకు చర్యలు తీసుకుంటారు.
- కేటాయించిన స్థానిక శిక్షణ కేంద్రాలకు ప్రతి రోజూ హాజరై క్లాప్ మిత్రాలు, సీఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో కలిసి అత్యుత్తమమైన స్థానిక శిక్షణ కేంద్రాలుగా మార్చడానికి కృషి చేస్తారు.
- ఈ కార్యక్రమాలు అమలుకు స్థానిక శిక్షణ కేంద్రం ఉన్న పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. సంబంధిత పంచాయతీల సహకారంతో ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, డీపీఆర్సీ సిబ్బంది తగిన చర్యలు తీసుకుంటారు. ఈ కేంద్రాలకు పరిసర గ్రామ పంచాయతీల సిబ్బందిని తీసుకొచ్చి శిక్షణ ఇస్తారు.

జాతీయ స్థాయిలో గిరిజన సంక్షేమాభివృద్ధి కార్యక్రమం

మాట్లాడుతున్న సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు

వీరఘట్టం, న్యూస్‌టుడే: పుట్టపర్తి ప్రశాంతి నిలయం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో గిరిజన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యాచరణ ప్రారంభించామని గురువారం సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు అన్నారు. చిట్టపుడివలస కూడలి వద్ద శ్రీ సత్యసాయి నిత్య అన్నపూర్ణ సేవా సంస్థలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్న పాలకొండ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న లావేటి రుషితకు ఆయన ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందించారు. సత్యసాయి భక్తుల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో 500 గ్రామాలు, మన్యం జిల్లాలో 100 గ్రామాల్లో ఈ కార్యక్రమం అమలుకు సన్నాహాలు పూర్తయ్యాయన్నారు. జిల్లా అధ్యక్షుడు నేతాజీనాయుడు, స్థానిక శ్రీ సత్యసాయి నిత్య అన్నపూర్ణ సేవా సంస్థ కార్యదర్శి నడిమింటి సీతంనాయుడు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	260	270

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

MISSING

MISSING
తే 10-12-2025దీన జమ్మునారాయణపురం H.P. Petrol Bunk నుండి Bank Colony వెళ్తున్న మార్గ మధ్యలో కంఠమనేని వెంకట సురేష్ S/o సాంబశివరావు.. మా సైట్ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 2467/2002 పోయినవి. Police Complaint No. MLD. 012500607416. ఎవరికైనా దొరికిన యెడల దయచేసి ఈ క్రింద నెంబరుకు తెలియజేయగలరు. వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.
Suresh - 9063672276
Manyam - 7893819700

REAL ESTATE

PLOT FOR SALE
160 to 600 SqYds VUDA Approved Plots Nr. PydiBhemavaram, Per SqYd: 7200/- Ready for Construction. ✆ 9849123546, 9849361666

LEASE
విజయనగరం టౌన్, RKటౌన్‌షిప్ నందు 980 S.Yd., 880 S.Yd. లీజుకు ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్రదించగలరు ✆ 7382941809.

JOBS
Wanted Sales Executives with minimum 3 yrs experience. Qlf: Degree, 2 Whlr must. Hanuman Trading, Nr. Satyam Jn., VSP. ✆ 9951612567, 9182880239.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

వైభవంగా తిరుప్పావడ సేవ

వేపాడ కల్యాణ వేంకటేశ్వర ఆలయంలో తిరుప్పావడ సేవలో పాల్గొన్న భక్తులు

వేపాడలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుప్పావడ సేవ గురువారం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త రాపర్తి ప్రసాద్ సారథ్యంలో స్వామికి అష్టోత్తర గద్య పూజలు నిర్వహించారు. పులిహోర, వడలు, పళ్లు నివేదించి, పూలతో అలంకరించారు. పట్టు వస్త్రాలతో అలంకరించి నక్షత్ర హారతి ఇచ్చారు. ఎస్.కోట, బానాది, ఆనందపురం, వేపాడ, వల్లంపూడి ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

– న్యూస్‌టుడే, వేపాడ

ఘంటసాల పాటల పోటీలు

బహుమతి అందుకుంటున్న సోనాలిక

పాలకొండ, న్యూస్‌టుడే: ప్రముఖ గాయకుడు ఘంటసాల 104వ జయంతి మహోత్సవం సందర్భంగా పట్టణంలోని కోటదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో కోటదుర్గ కళాకారుల సమితి ఆధ్వర్యంలో గురువారం ఉత్తరాంధ్ర స్థాయి పాటల పోటీలు జరిగాయి. వీటిలో నరసన్నపేటకు చెందిన బి.సోనాలిక మొదటి బహుమతి రూ.3 వేలు, ఆమదాలవలసకు చెందిన సూర్యప్రకాశరావుకు ద్వితీయ బహుమతి రూ.2 వేలు, శ్రీకాకుళానికి చెందిన గొల్లపల్లి సుబ్రహ్మణ్యం తృతీయ బహుమతి రూ.వెయ్యితోపాటు జిల్లాకి చెందిన అన్నపూర్ణ, ఎస్.కోటకు చెందిన శంకరరావు కన్సోలేషన్ బహుమతులు సాధించారు. వీరికి నిర్వాహకులు కె.సూరన్నాయుడు, సమితి అధ్యక్షుడు సీహెచ్ భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ దైనందిని ఆవిష్కరణ

ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ రఘువర్మ పక్కన ఏపీటీఎఫ్ నాయకులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ నూతన సంవత్సర కాలమానిని, దైనందినిని గురువారం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ బుఖారీబాబు, పాల్తేరు శ్రీనివాస్, కర్రి రవి, సింహాచలం, వావిలాపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన పూసపాటిరేగ మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. విశాఖపట్నంలోని అక్కయ్యపాలేనికి చెందిన పసుపులేటి దక్షిణామూర్తి(52) బుధవారం రాత్రి కారులో శ్రీకాకుళం నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా పూసపాటిరేగ మండలం గుణపురెడ్డిపాలెం జాతీయ రహదారి వద్ద ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టారు. తీవ్ర గాయాలవడంతో విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. కుమారుడు పసుపులేటి రఘువీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైలు కింద పడి ఒకరి మృతి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: రైలు కింద పడి బుధవారం ఒక వ్యక్తి మృతి చెందాడు. శ్రీకాకుళం జీఆర్పీ ఎస్సై మధుసూదనరావు వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని అద్దెపల్లివారి వీధికి చెందిన కె.రమేష్(26) నగరంలోని ఒక స్టీలు వెల్డింగ్ దుకాణంలో పనిచేస్తున్నాడు. అతనికి మద్యం తాగే వ్యసనం ఉంది. పైగా అప్పులపాలయ్యాడు. ఆర్థిక భారం తట్టుకోలేక వైఎస్ఆర్ నగర్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. అతని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మందుల దుకాణంలో అగ్ని ప్రమాదం

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడ మండలం విక్రాంపురం ప్రధాన రహదారి పక్కన ఉన్న మెడికల్ అండ్ జనరల్ స్టోర్‌లో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికులు గుర్తించి అగ్నిమాపక శాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. వారు చేరుకుని తలుపులు తెరిచి మంటలను అదుపు చేశారు. రాత్రి 8.30 గంటల సమయంలో దుకాణం మూసి ఇంటికి వెళ్లానని, అర్ధ గంటలోనే ప్రమాదం జరిగిందని యజమాని కె.కృష్ణప్రసాద్ చెప్పారు. జిరాక్స్ మిషన్, ఫ్రిడ్జ్‌తోపాటు రూ.4 లక్షల విలువైన సామగ్రి దగ్ధమైనట్లు వాపోయారు. విద్యుదాఘాతం వల్ల ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు.

సంక్రాంతికి సరికొత్త దారులు!

న్యూస్‌టుడే- రాజాం

జిల్లాలో 777 కి.మీ. రోడ్ల పనులకు నిధులు

రహదారుల రూపును పూర్తిగా మార్చేలా రోడ్లు భవనాల శాఖ శ్రీకారం చుట్టింది. వందల కిలో మీటర్ల మేర రోడ్లపై ఉన్న గోతులు పూడ్చించి, తారువేసే పనులు వేగవంతం చేసింది. సంక్రాంతి నాటికి పనులన్నీ పూర్తి చేయించాలని ఇటీవల జిల్లాలో పర్యటించిన ఆ శాఖ ప్రధాన ఇంజినీరు రామచంద్ర యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆలోగా పనులు పూర్తి చేసి బిల్లులు పెడితేనే మంజూరు చేస్తామని, లేకుంటే ఇబ్బందేనని చెప్పడంతో గుత్తేదారులు పనుల్లో వేగం పెంచారు. దేశ విదేశాల్లో ఉన్నవారంతా సంక్రాంతికి సొంత పల్లెలకు చేరేటప్పటికి రహదారులు అద్దంలా మెరవాలని యోచిస్తున్నారు.

రాజాం- జీఎస్‌పురం రహదారిలో చేపడుతున్న పనులు

సాస్కి నిధులు..: జిల్లాకు కేంద్ర ప్రభుత్వ పథకం స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్స్ (సాస్కి) నిధులు వరంగా మారనున్నాయి. రూ.84.62 కోట్లతో 67 పనులు చేపట్టేందుకు పాలనా అనుమతులు ఇచ్చింది. రాజాం నియోజకవర్గంలో 6, విజయనగరం 12, ఎస్.కోట 7, బొబ్బిలిలో 8, చీపురుపల్లిలో 10, గజపతినగరం 7, నెల్లిమర్ల 17 పనులు మంజూరయ్యాయి. రహదారులు, వంతెనల నిర్మాణాలకు మోక్షం కలగనుంది. రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధి (ఏపీఆర్ఆర్ఎస్పీ) పథకం కింద ఈ పనులు చేపడతారు.

ఇదీ పరిస్థితి..

- ★ నవీకరిస్తున్న రహదారులు: 777 కి.మీ.
- ★ కేటాయించిన నిధులు: రూ.24.92 కోట్లు
- ★ ఇంత వరకు పూర్తయింది: 223 కి.మీ.

36 ప్యాకేజీలు..: నవీకరిస్తున్న పనులను 36 ప్యాకేజీలుగా చేపడుతున్నారు. ఇంకా 554 కి.మీ. పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇవి కాకుండా ప్రధాన పనులకూ నిధులు మంజూరయ్యాయి. 37.23 కి.మీ. మేర రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు రూ.13.85 కోట్లు నిధులు మంజూరయ్యాయి.

పనులన్నీ పూర్తి చేస్తాం.. ప్రభుత్వ లక్ష్యం మేరకు పండగలోగా గుంతలు లేని రహదారులుగా మార్చుతాం. ఇప్పటికే చాలా వరకు పూర్తయ్యాయి. మిగిలనవీ వేగవంతం చేశాం. అన్ని పథకాల కింద మంజూరైన పనులపైనా దృష్టి పెట్టాం. టెండర్లు పిలిచి పనులు చేపట్టాలి.

– కాంతిమతి, ఎస్ఈ, రోడ్లు భవనాల శాఖ, విజయనగరం

(c) eenadu

నిధులున్నా.. కష్టాలేనా?

దుర్గసాగరం రహదారి అధ్వానంగా తయారైంది. గత ప్రభుత్వ హయాంలో రోడ్డును బాగు చేయాలని గ్రామస్థులు విన్నవించినా ఫలితం లేదు. కూటమి రాకతో రహదారి నిర్మాణానికి నిధులు విడుదల చేసింది. ఇంకా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. రాకపోకలకు అవస్థలు పడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టెండర్ దశలో ఉందని ఏఈ శంకరరావు చెప్పారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

ఏదీ శుభ్రత.. ఎక్కడ స్వచ్ఛత

పాలకొండ నగర పంచాయతీ పరిధిలో శుభ్రత కానరావడం లేదు. 59 మంది పారిశుద్ధ్య కార్మికులున్నా.. ఏటా రూ.కోట్లలో వెచ్చిస్తున్నా ఎటువంటి మార్పు లేదు. శాశ్వత డంపింగ్‌యార్డు, డంపర్ బిన్లు పూర్తిస్థాయిలో లేకపోవడం, పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ లేకపోవడంతో అడుగడుగునా చెత్తే కనిపిస్తోంది. కొత్తవీధి, కల్యాణి కోనేరు, రాయుడు కోనేరు, లుంబూరువారి వీధి, గేదెల వారి వీధుల్లో ఈ సమస్య వెంటాడుతోంది. కొత్త

డంపర్‌బిన్లు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

నిర్మించి.. వదిలేశారే?

పాలకొండ నగర పంచాయతీ పరిధిలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. 7 ఏళ్ల కిందట రూ.40 లక్షలతో గారమ్మకాలనీ ఆర్చి వద్ద, సెగిడివీధి, పెదకాపువీధి ఉన్నత పాఠశాల సమీపం, రెల్లివీధి తదితర చోట్ల నిర్మించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహణ లోపం వల్ల వినియోగానికి దూరమయ్యాయి. చుట్టూ పరిసరాలు పారిశుద్ధ్య కూపాలుగా మారాయి. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

నమ్మండి.. ఇది రహదారేనండీ!

గుమ్మలక్ష్మీపురం మండలం మండ నుంచి బొద్దగూడకు వెళ్లే రహదారి దుస్థితి ఇది. రెండు గ్రామాల వైపు రోడ్డు నిర్మించిన అధికారులు మధ్యలోని మూడు ప్రాంతాన్ని పట్టించుకోక పోవడంతో పూర్తిగా రాళ్లు తేలి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ దారిలో రాకపోకలు లేకపోవడంతో ఇలా మొక్కలు ఏపుగా పెరిగి దారి ఆనవాళ్లు లేకుండా పోయాయి. పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

ఇంకెన్నాళ్లో ఎదురుచూపులు..

పాలకొండ నగర పంచాయతీలో పరికరాలు మూలకే పరిమితం అయ్యాయి. వాటికి మరమ్మతులు చేయకపోవడంతో పారిశుద్ధ్య విభాగానికి చెందిన యంత్రాలు వినియోగానికి దూరమయ్యాయి. కొన్ని నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఎందుకూ పనికి రాకుండా, నెలల తరబడి నిరుపయోగంగా కనిపిస్తున్నాయి. మట్టిలో ఉండి తుప్పుపట్టే స్థితికి చేరుకుంటున్నాయి. చర్యలు చేపడతామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? పనసలపాడు గ్రామం నుంచి పి.కోనవలస జాతీయ రహదారి వరకు రోడ్డు పనుల నిర్మాణంలో భాగంగా వెట్‌మిక్స్ వేసి మధ్యలోనే వదిలేశారు. రాళ్లు తేలి ఇబ్బంది పడుతున్నాం. - **గ్రామస్థులు** ★ బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో పనులు నిలిపేశారు. రోడ్డు పూర్తికి చర్యలు చేపడతాం. - **శ్యామ్‌ప్రసాద్, జేఈ ఐటీడీఏ** – న్యూస్‌టుడే, పాచిపెంట

? నర్సిపురం నుంచి కారాడవలస వెళ్లే మార్గంలో చెరువు మలుపు వద్ద విద్యుత్తు స్తంభం వంగిపోయింది. - **రైతులు** ★ పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - **రామారావు, ఏఈ, ట్రాన్స్‌కో** – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? అంపావల్లి గ్రామంలోని హరిజన వాడకు వెళ్లే మార్గంలో రహదారిపై పశువులను కడుతున్నారు. అసౌకర్యంగా ఉంటోంది. - **హరిజనవాడ ప్రజలు** ★ పంచాయతీ కార్యదర్శికి తెలియజేసి.. మార్గానికి అడ్డంగా పశువులు లేకుండా చూస్తాం. - **పుష్పరాజు, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, బలిజిపేట

? బూర్జ గ్రామ రక్షిత మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంకు శిథిలం కావడంతో నీటి సరఫరా అరకొరగా ఉంది. - **రామారావు, స్థానికుడు** ★ నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించాం. - **పవన్‌కుమార్, ఏఈ** – న్యూస్‌టుడే, సీతానగరం

రోడ్డు నిర్మాణం ప్రారంభం

స్పందనకు వందనం

పార్వతీపురం గ్రామీణం: పార్వతీపురం నుంచి కొరాపుట్ వెళ్లే మార్గంలో వెంకంపేట కూడలి నుంచి తారురోడ్డు పనులు మొదలయ్యాయి. ఐదేళ్లుగా నిర్వహణ కొరవడి రోడ్డు రాళ్లు తేలి రవాణాకు ఇబ్బందిగా మారింది. దీనిపై అక్టోబరు 20, నవంబరు 16న 'ఈనాడు'లో వచ్చిన కథనాలకు ర.భ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. కొత్త రోడ్డు వేస్తున్నామని డీఈఈ అప్పాజీ తెలిపారు.

ఆస్తులెంతో ఎవరికెరుక?

పాలకొండలో కానరాని రికార్డులు

యథేచ్ఛగా ఆక్రమణలు

–న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

ఆక్రమణలకు గురైన పీతలవాని బంద

పాలకొండ నగర పంచాయతీగా ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా దీనికి సంబంధించిన ఆస్తుల వివరాలు అధికారులు వద్ద లేవంటే అతిశయోక్తి కాదు. సరైన రికార్డులు లేక ఏవి ప్రభుత్వానికి చెందినవో. ఏవి ప్రైవేటు వ్యక్తులవో తెలియడం లేదు. దీంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పట్టణంలోని పలు స్థలాలు ఆక్రమించుకుంటున్నారు. కొందరు అధికారులకు డబ్బు ముట్టజెప్పి పత్రాలు సృష్టించి చేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం కావాలన్నా లభించడం లేదు. దీనికితోడు తనిఖీలు అంతంతమాత్రమేనని విమర్శలు వస్తున్నాయి.

ఇదీ పరిస్థితి..

★ పాలకొండ నగర పంచాయతీ పరిధిలో రెల్లివీధి సమీపంలో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైంది. గతంలో ఇక్కడ అధికారులు ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టినా, అది తమదంటూ కొందరు లాగేసుకున్నారు. ★ పట్టణ శివారు తెలకలవాని చెరువు వద్ద స్థలం, ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలో వరదగెడ్డ ఆక్రమించుకున్నారు. ★ పట్టణ నడిబొడ్డున ఉన్న పీతలవాని బందలో ఇష్టానుసారం నిర్మాణాలు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద భవంతులు వెలిశాయి. ★ ప్రభుత్వ ఆసుపత్రి సమీపాన రోడ్డు పోరంబోకుగా రెవెన్యూ రికార్డుల్లో ఉన్న స్థలంలో కొందరు వ్యక్తులు తమదేనంటూ బోర్డు ఏర్పాటు చేసుకున్నారు. ★ పోతులగెడ్డ ఖానాను ఆనుకుని స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. ★ రామకళామందిర్ గోడ నుంచి రెల్లివీధి వరకు ఉన్న స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. ★ కొత్తవీధిలో ప్రభుత్వ స్థలం తమదేనంటూ కొందరు పోరాటం చేస్తున్నారు. ★ పాతబస్టాండ్‌లో పలువురు నిర్మాణాలు చేపట్టారు. ★ జగన్నాథస్వామి ఆలయ వద్ద ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయి.

చర్యలు తీసుకుంటాం: నగర పంచాయతీ పరిధిలో ఆస్తుల వివరాలకు సంబంధించి ప్రత్యేక రికార్డులు లేవు. గతంలో సర్వే చేసి ఇచ్చిన ఆస్తులవి ఉన్నాయి. ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు. – రత్నరాజ్, కమిషనర్, పాలకొండ

రికార్డుల్లోనే కేంద్రాలు!

పాలకొండ, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతులకు సేవలందించేందుకు పాలకొండ, ఎన్‌కేరాజపురంలో రెండు కేంద్రాలు ఉన్నట్లు రికార్డుల్లో మాత్రమే ఉన్నాయి. వాస్తవానికి ఈ కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. అవసరమైన సిబ్బంది నియామకం జరగలేదు. పట్టణ పరిధిలో పాలకొండ, వడమ, ఎన్‌కేరాజపురం గ్రామాల పరిధిలో 1,100 మంది రైతులుండగా 600 ఎకరాల పంటభూములున్నాయి. ప్రస్తుతం ఖరీఫ్ సాగు ముగిసిన నేపథ్యంలో పంట విక్రయానికి సింగన్నవలస, కొండాపురం గ్రామాల్లోని ఆర్‌ఎస్‌కేలకు రైతన్నలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉద్యోగిని నియమిస్తామని వ్యవసాయశాఖ ఏడీ రత్నకుమారి తెలిపారు.

తెరపై ఈనాడు

★ శ్రీ సినిమా(ఎస్‌వీబీ): **ఛాంపియన్, ఈషా**
★ టీబీఆర్: **అఖండ-2, అనకొండ, వృషభ**

కూరగాయల ధరలు

పార్వతీపురం రైతు బజారు: గురువారం సాయంత్రానికి కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. (కిలో రూపాయిల్లో..) ★టమాటా: 42, ★ వంకాయలు: 36, ★ బెండ: 47, ★ బీర: 48, ★ దొండ: 47, ★ చిక్కుడు: 40, ★ పచ్చిమిర్చి: 58, ★ కాకర: 34, ★ క్యారెట్: 56, ★ బీట్‌రూట్: 48, ★ ఉల్లి: 23, ★బంగాళాదుంపలు: 20, ★అల్లం: 77, ★ వెల్లుల్లి: 76, ★ క్యాప్సికమ్: 83, ★అరటి కాయ: 5, ఆనపకాయ: 15 – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

ఏనుగులతో భయం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ఎనిమిది ఏనుగుల గుంపు కుదమ గ్రామానికి సమీపంలో సంచరిస్తోంది. గురువారం తామర చెరువులో సేదతీరాయి. సమీప అరటి పంటలు ధ్వంసం చేశాయి. ప్రధాన రహదారులు దాటుతూ గ్రామాల సమీపంలోకి రావడంతో చోదకులు, పాదచారులు, పొలాలకు వెళ్లే రైతులు భయపడ్డారు. ట్రాకర్లు పర్యవేక్షిస్తూ అప్రమత్తం చేస్తున్నారు.

క్రీస్తు జననం శాంతికి సంకేతం

బలిజిపేట: చిలకలపల్లి చర్చిలో ప్రార్థనలు

సీతానగరం: చినభోగిలలో మేరీమాత ఊరేగింపు

క్రిస్మస్‌ను పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. క్రీస్తును ప్రార్థిస్తూ.. గీతాలు ఆలపించారు. చాలాచోట్ల ఏసు జననాన్ని వర్ణిస్తూ వేసిన సెట్లు ఆకట్టుకున్నాయి. గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్‌పేటలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి హాజరై చిన్నారులతో కలిసి కేకు కోశారు. పాలకొండ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే బృందం



పార్వతీపురంలో మేరీమాత తిరువీధి ఉత్సవం

ఎల్విన్‌పేటలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగదీశ్వరి

విద్యుత్తు కాంతులతో పాలకొండ ఆర్సీఎం చర్చి

పన్ను వసూలుకు ప్రత్యేక చర్యలు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో ఇంటి పన్ను బకాయిలు కొండలా పేరుకుపోయాయి. సుమారు 9 నెలలు పూర్తవుతున్నా 15 శాతం లోపే వసూలయ్యాయి. బకాయిలు రూ.కోట్లలో ఉంటే వసూళ్లు రూ.లక్షల్లో ఉన్నాయి. జిల్లాలో 2025-26కి సంబంధించి ఇంటి పన్ను బకాయిలు రూ.5.74 కోట్లు ఉన్నాయి. డిసెంబరు 15 నాటికి కేవలం రూ.90 లక్షలు మాత్రమే వసూలైంది. దీనిపై జిల్లా గ్రామ పంచాయతీ అధికారి(డీజీపీవో) టి.కొండలరావు మాట్లాడుతూ.. వసూళ్లు వేగవంతం చేస్తామని చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెలాఖరికి రూ.2 కోట్లు వసూలు లక్ష్యంగా సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో మిగిలిన మొత్తం వసూలు అయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. ఈ మేరకు ఈనెలలో మొదటి సమావేశం నిర్వహించి పార్వతీపురం, పాలకొండ డివిజన్లలో పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గాలకు తగిన సూచనలు చేశామన్నారు. ఉప ఎంపీడీవోలు, డీఎల్‌పీవోలు పరిశీలించి.. పన్నుల వసూళ్లను పెంచేలా ఆదేశాలు జారీ చేశామని ఆయన పేర్కొన్నారు. ఖరీఫ్ పనులు ముగిశాయని, వసూళ్లు పెంచి లక్ష్యాన్ని చేరుకుంటామని చెప్పారు.

తోటపల్లి వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని మానవేంద్రనాథ్‌రాయ్‌కు అందిస్తున్న దేవస్థానం ఛైర్మన్

వెంకన్నను దర్శించుకున్న జస్టిస్

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: తోటపల్లి వేంకటేశ్వరస్వామిని హైకోర్టు న్యాయమూర్తి చీకటి మానవేంద్రనాథ్ రాయ్ గురువారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వీవీ అప్పలాచార్యులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. దేవస్థానం ఛైర్మన్ ఎం.పకీరునాయుడు, కమిటీ సభ్యులు స్వామి చిత్రపటాన్ని అందజేశారు. విజయనగరం ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, పార్వతీపురం రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.దామోదర్‌రావు, తోటపల్లి అభివృద్ధి కమిటీ సభ్యుడు పారినాయుడు తదితరులు ఉన్నారు.

కేజీబీవీలో నిఘా నేత్రాలు

విద్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కరాసువలస కేజీబీవీలో గురువారం సీసీ కెమెరాలను అమర్చారు. ఇటీవల విద్యార్థుల భద్రతే లక్ష్యంగా కేజీబీవీలకు ప్రభుత్వం కొత్తగా సీసీ కెమెరాలను అందించింది. ఈ కేజీబీవీలో 250 మంది వరకు విద్యార్థులు ఉన్నారు. వీటిని 9 చోట్ల ఏర్పాటు చేశారు. వీటి విలువ రూ.50 వేల వరకు ఉంటుందని అంచనా.

నేడు వీర్‌బాల దివస్

పార్వతీపురం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నిర్వహించే వీర్‌బాల దినోత్సవాన్ని శుక్రవారం జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఏటా డిసెంబరు 26న వీరబాలల దినోత్సవాన్ని నిర్వహించి, పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా పార్వతీపురం ఆర్సీఎం పాఠశాల నుంచి కలెక్టరు కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహిస్తారు. తర్వాత కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం జరుగుతుంది. జిల్లాలోని శాసనసభ్యులు, కలెక్టరు ప్రభాకర రెడ్డి, మంత్రి సంధ్యారాణి పాల్గొంటారు.

గుడ్డు.. రికార్డు

ఉత్పత్తి తగ్గడంతో డిమాండు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: కోడి గుడ్డు రికార్డు ధరకు చేరింది. జిల్లాలో గుడ్డు ధర కోళ్లఫారం వద్ద ఒకటి రూ.7.06గా ఉంది. సాధారణంగా కార్తిక మాసంలో ధర ఒకింత తక్కువగా ఉంటుంది. తర్వాత పెరిగి మళ్లీ యథాస్థితికి వచ్చేది. ఈసారి మాత్రం రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. మార్కెట్‌లో విడిగా గుడ్డు రూ.8 పలుకుతోంది. ఉమ్మడి జిల్లా పరిధిలో రోజుకు 50-60 లక్షల వరకు గుడ్ల ఉత్పత్తి జరగ్గా.. ప్రస్తుతం 40 లక్షలు కూడా ఉత్పత్తికాని పరిస్థితి. దీంతో డిమాండుకు తగ్గ సరఫరా లేక ధర పెరుగుతోందని వ్యాపారులు చెబుతున్నారు. కొన్నాళ్ల క్రితం వరకు గుడ్డు రూ.5.60-5.80 వరకు పలికింది. ప్రస్తుతం రూ.8కు చేరడంతో సామాన్యులపై భారం పడుతోంది. వచ్చేది పండగ రోజులు. ఇటువంటి తరుణంలో గుడ్ల వినియోగం మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ సీజన్‌లో గుడ్ల ఉత్పత్తి కూడా తక్కువగా ఉంటుందని వ్యాపారులు అంటున్నారు.

గోబాల సంబరాలు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో పశువుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా శుక్రవారం పార్వతీపురం మండలం ఎమ్మార్‌నగరంలో మన్యం గోబాల సంబరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ఎస్.మన్మథరావు గురువారం విలేకరులతో అన్నారు. ఇందులో భాగం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరమైన పశువులకు శస్త్రచికిత్సలు చేస్తామన్నారు. లేగదూడలు, పొట్టేళ్ల ప్రదర్శన, మహిళా పాడి రైతులకు ముగ్గుల పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలో విద్యుత్తు శాఖ ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ పాలకొండ డివిజన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా శంకరరావు, కార్యదర్శిగా ఎం.భాస్కరరావు, కోశాధికారిగా అప్పలస్వామి, ప్రధాన సలహాదారులుగా రవికుమార్, గోపన్నదొర ఎన్నికయ్యారు.

వాహనాల తనిఖీలు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మండలంలోని మెట్టుగూడ వద్ద ఎస్సై వై.అమ్మన్నరావు ఆధ్వర్యంలో గురువారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ప్రయాణికులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. మద్యం తాగి బండి నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సామాజిక వేత్త కన్నుమూత

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ ప్రముఖుడు, వ్యాపారి, సామాజికవేత్త బొంపాడ చంద్రశేఖరరావు(80)గురువారం సాయంత్రం కన్నుమూశారు. పట్టణంలో అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని, చేయూత అందించిన ఆయన మృతితీరని లోటని పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.

వివాహిత అదృశ్యం

సీతానగరం, న్యూస్‌టుడే: మండలానికి చెందిన వివాహిత(21) ఈనెల 24న మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ గురువారం తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

రగ్గులు అందిస్తున్న దామోదరరావు తదితరులు

పాలకొండ, న్యూస్‌టుడే: పనుకువలస గ్రామంలో మాజీ జడ్పీటీసీ సామంతుడు దామోదరరావు పుట్టిన రోజు సందర్భంగా 100 మంది పేదలకు దుప్పట్లు, ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక సభలో సాధు హిందూ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసనంద సరస్వతి, ఆనందాశ్రమం ఉత్తరాధికారి కమలాత్మానంద ప్రవచనాలు చెప్పారు. ★ **వీరఘట్టం:** పార్వతీపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కె.కృష్ణమూర్తి కొంచ గ్రామంలో 50 మంది వృద్ధులు, దివ్యాంగులకు సుమారు రూ.25,000 విలువైన రగ్గులు పంపిణీ చేశారు.

కంది కొత్తల పండగ

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మండలంలోని గాడిదిపాయిలో కంది కొత్తల పండగ నిర్వహించారు. జాకరమ్మ, గొడ్డలమ్మ కొండ దేవతలకు మహిళలు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు.

పూజలు చేస్తున్న మహిళలు

కర్షకుల కష్టాలు పట్టడం లేదా?

పాలకొండ, న్యూస్‌టుడే: రైతుల నుంచి మిల్లర్ల దోపిడీని అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు గురువారం నిర్వహించిన సమావేశంలో డిమాండ్ చేశారు. 82 కిలోలు కాకుండా పలు కారణాలు చూపుతూ.. 84 నుంచి 88 కిలోలు రైతుల నుంచి మిల్లర్లు దోచేస్తున్నారన్నారు. బీజీలు పూర్తయ్యాయనే సాకుతో దళారీల ధాన్యం కొనుగోలు చేస్తూ రైతుల పంటను నిరాకరిస్తున్నారన్నారు. ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అప్పలనాయుడు

ఆహ్లాదం పంచి.. ఆకలి తీర్చి..

కోనేరు గట్టుపై పచ్చదనం

భోజనాలు చేస్తున్న వృద్ధులు

పాలకొండ వెంకటరాయుడు కోనేరు గట్టు ఆహ్లాదం పంచడంతోపాటు పలువురి ఆకలిని సైతం తీర్చుతోంది. పట్టణానికి చెందిన పలువురు పూర్వ విద్యార్థులు సంఘంగా ఏర్పడి కోనేరును అభివృద్ధి చేశారు. మొక్కలు నాటి నిత్యం సంరక్షిస్తుండడంతో పచ్చదనం వ్యాపిస్తోంది. కూర్చునేందుకు వీలుగా సిమెంటు బెంచీలు నిర్మించారు. ఇక్కడ ప్రతిరోజూ అన్నసంతర్పణ నిర్వహిస్తున్నారు. 150 మందికి భోజనాన్ని సమకూరుస్తున్నారు. నాలుగేళ్లుగా క్రమం తప్పకుండా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. పట్టణంలో చిన్న చిన్న పనులు చేస్తున్న వారంతా ఇక్కడకు మధ్యాహ్న సమయంలో వచ్చి కడుపు నిండా తిని కాసేపు సేదతీరుతుంటారు. దాతల సహకారంతో ఈ సేవలు అందిస్తున్నామని సంస్థ కార్యదర్శి, విశ్రాంత ఉపాధ్యాయుడు ఎస్వీ ప్రసాదరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

అటవీ ఫలాలకు ధర లేక దిగాలు!

సీతంపేట, న్యూస్‌టుడే

సీతంపేట మన్యంలో గిరిజనులు పండిస్తున్న ఫలాలను సంతలకు, మార్కెట్‌లకు భారీగా తీసుకువస్తున్నారు. పనస కాయలను ప్రస్తుతం తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. ఐటీడీఏ పరిధిలో పనస సుమారు 500 ఎకరాల్లో పండిస్తే.. 5,500 టన్నుల దిగుబడి వస్తుంది. కాయ దశలో ఉన్నప్పుడే కోసి అమ్ముతున్నారు. సీజన్ ఆరంభంలో కిలో రూ.30 వరకు అమ్ముడుపోతుంది. తర్వాత వారంలో రూ.28కి పడిపోగా, ఆది వారం కిలో రూ.25 చొప్పున కొనుగోలు చేశారు. పశ్చిమబంగా, బిహార్, ఒడిశా ప్రాంతాలకు మన్యం నుంచి ఈ పంట ఎగుమతి చేస్తున్నారు. వీటిని వివిధ వంటకాల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ప్రస్తుతం శుభకార్యాలు లేకపోవడంతో ధర తగ్గుతుందని, ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పితే గిట్టుబాటు ధర వస్తుందని వ్యాపారులు ఆశిస్తున్నారు.

సీతంపేట సంతలో ఉసిరికాయలను సంచులకు నింపుతున్న దృశ్యం

ఇదీ పరిస్థితి

గిరిజన ప్రాంతంలో అధిక సంఖ్యలో ఉసిరి చెట్లు ఉన్నాయి. తుపాన్ల కారణంగా దిగుబడి తగ్గుముఖం పట్టింది. 50 కిలోల ఉసిరికాయల బస్తా నాణ్యతను బట్టి రూ.1,200 నుంచి రూ.1,400 వరకు చెల్లుబాటు అవుతుంది. ఈ లెక్కన కిలో రూ.24 నుంచి రూ.30 లోపే పలుకుతోందని.. గిట్టుబాటు కావడం లేదని గిరిజనం వాపోతున్నారు. పచ్చళ్ల తయారీకి వీటిని ఎక్కువగా వినియోగిస్తారు. ఉసిరికాయలను ఎండబెట్టి పప్పు చేస్తే గిరిజన సహకార సంస్థ(జీసీసీ) కిలో రూ.90 చొప్పున కొనుగోలు చేస్తుందని సీతంపేట జీసీసీ మేనేజర్ దాసరి కృష్ణ తెలిపారు. అయితే పచ్చి కాయలను సంతలు, మార్కెట్‌లలో అమ్మేస్తున్నారు తప్పా.. పప్పుగా తయారు చేయడం లేదన్నారు.

హిందూ సమ్మేళనం

ప్రసంగిస్తున్న శ్రీనివాసానంద సరస్వతి

సీతానగరం, సీతంపేట, న్యూస్‌టుడే: ఆర్‌ఎస్‌ఎస్ శతాధిక ఉత్సవాల్లో భాగంగా సీతానగరం కృషి విద్యానికేతన్ ఆవరణలో గురువారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీనివాసనంద సరస్వతి హాజరై హిందూ ధర్మంపై ప్రసంగించారు. కె.జగన్నాథం, బీకే పురం, బగ్గందొరవలస, గెడ్డలుప్పి, తామరకండి, చినభోగిల గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బక్కుపేట చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది. సీతంపేట మండలంలోని దోనుబాయి గ్రామంలోనూ హిందూ సమ్మేళనం జరిగింది.

చలో విశాఖకు తరలిరండి

కరపత్రాలు విడుదల చేస్తున్న అఖిలపక్ష నాయకులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ము కాసి కార్మిక ఉద్యమాలు అణచివేసేలా జీవోలు తీసుకొస్తున్నాయని సిటు, ప్రజా సంఘ నాయకులు అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో కరపత్రాలు విడుదల చేశారు. లేబర్ కోడ్‌లు రద్దు అయ్యే వరకు పోరాడతామన్నారు. జనవరి 4న విశాఖలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. డి.రమణారావు, వై.మన్మథరావు, కె.గంగునాయుడు, శ్రీదేవి, లక్ష్మి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

† 9వ వర్ధంతి †

"నీతి మార్గమునుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రము వలె నిరంతరమును ప్రకాశించెదరు" దానియేలు 12:3

మమతానురాగాలకు మారు పేరయిన మీరు మానుండి భౌతికంగా దూరమై 9 సం॥లు గడిచినందులకు చింతిస్తూ మీ పవిత్ర ఆత్మకు ప్రభువు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ..

దైవజనులు శ్రీ గర్భాపు రాములు గారు Rtd HM

ఇమ్మానుయేలు బాప్టిస్టు చర్చి స్థాపకులు, చిలకలపల్లి

జననం: 4-7-1925 ప్రభువుపిలుపు: 26-12-2016

భార్య: గర్భాపు రత్నమ్మ Rtd HM

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

జ్ఞాపకార్థకూటమి: తేది 26-12-25న ఉ॥ 10 గం॥లకు చిలకలపల్లిలో ఇమ్మానుయేలు బాప్టిస్టు చర్చి నందు జరుగును.

పాలేరు.. పోలేరు

జరుగుమల్లి పరిధిలోని ఓ రొయ్యల ప్రాసెసింగ్ కర్మాగారం నుంచి విడుదలవుతున్న రసాయన వ్యర్థాలను నేరుగా పాలేరు నదిలోకి విడిచిపెడుతుండడంతో కలుషితమవుతోంది. నీటిని తాగుతున్న పశువులకు ముప్పు తలెత్తుతుండడంతోపాటు తమ ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతోందని, పంటలకు నష్టం వాటిల్లుతోందని ప్రజలు, రైతులు వాపోతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదని ఆవేదన చెందుతున్నారు. **- న్యూస్‌టుడే, జరుగుమల్లి**

వేడుకగా తిరుప్పావై సేవ

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చీమకుర్తి హరిహరక్షేత్రం వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం తిరుప్పావై సేవ వైభవంగా నిర్వహించారు. 51 కిలోల పులిహోర, 616 మినప గారెలు, ఎండు ఫలాలు, వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి చేసిన సేవ ప్రత్యేకంగా నిలిచింది. పూజల్లో మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, చీమకుర్తి

చెట్టాపట్టాలేసుకుని దోచేశారు!

- ముడుపులందుకుని అక్రమార్కులకు అధికారుల వత్తాసు
- కనిగిరిలో అనర్హులు, స్థానికేతరులకు భూముల పందేరం

అనర్హులు పట్టాలు పొందిన బల్లిపల్లి ప్రాంతంలోని పశువుల బీడు

- కనిగిరి మండలం ఈదలవాగు పోరంబోకు భూమిలో కనిగిరి పట్టణానికి చెందిన 12 మంది అనర్హులకు అధికారులు పట్టాలు రాసిచ్చేశారు. ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష చొప్పున తీసుకున్నారు.
- కనిగిరి మండలం బల్లిపల్లి సమీపంలోని పశువుల బీడులో ఎకరాకుపైగా భూమిని 21 మందికి పట్టాల రూపంలో అధికారులు కట్టబెట్టేశారు. ఇందుకు ఒక్కొక్కరి నుంచి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేశారు.
- కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని పొగాకు వేలం కేంద్రం సమీపంలో జాతీయ రహదారి పక్కన అసైన్డ్ భూమిలో 2012లో వేసిన లేఅవుట్‌లో 20 ప్లాట్లను ఇటీవల సస్పెండైన ఓ అధికారి సాయంతో పలువురు పట్టాలుగా పొందారు.
- కనిగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో అసైన్డ్ భూమిలోని 15 ప్లాట్లను కొందరు అనర్హులు ఇటీవల సస్పెండైన ఓ తహసీల్దారు సాయంతో పట్టాలుగా రాయించేసుకున్నారు

- న్యూస్‌టుడే, కనిగిరి

స్థానికేతరులకు పట్టాలిచ్చిన ఈదలవాగు పోరంబోకు భూమి ఇదే

కంచె చేను మేసిన చందంగా తయారైంది కనిగిరి రెవెన్యూశాఖ అధికార యంత్రాంగం తీరు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు నిలువరించాల్సిన అధికారులే కబ్జా దారులకు అమ్ముడుపోయి అడ్డగోలుగా భూములను కట్టబెట్టేశారు. ఆక్రమణలకు ఊతమివ్వడమే కాకుండా వాగు పోరంబోకు, పశువులబీడు, అసైన్డ్ భూములను అనర్హులు, స్థానికేతరులకు పట్టాలుగా రాసిచ్చేయడం ఇక్కడ అవినీతి, అక్రమాలకు అద్దం పడుతోంది. కేవలం ఏడాది కాలంలోనే వంద ఎకరాలకుపైగా అనర్హులకు దోచిపెట్టి కొందరు రెవెన్యూశాఖాధికారులు రూ.కోట్లు దండుకున్నారు. అది చాలదన్నట్లు అడ్డరోడ్డు, బల్లిపల్లి, ఈదలవాగు, పోలవరం, అర్బన్ కాలనీ, పొగాకు వేలం కేంద్రం తదితర ప్రాంతాల్లోని స్థలాలను స్థానికేతరులకు పట్టాల కింద రాసివ్వడం గమనార్హం.

అడ్వాన్స్‌లు తిరిగిచ్చేయాలని...

అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఏడాది కాలంలోనే ఇద్దరు తహసీల్దార్లు సస్పెండయ్యారు. ఇటీవల సస్పెండైన ఓ తహసీల్దారు ట్రిపుల్‌ఐటీ, పోలవరం రైలునిలయం, పొగాకు వేలం కేంద్రం, అర్బన్ కాలనీలో ప్రభుత్వ భూములున్నాయని, వాటికి పట్టాలిస్తానని అక్రమార్కులు, అనర్హులు, నాయకుల నుంచి రూ.2 కోట్ల వరకు అడ్వాన్స్‌లు తీసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడ్డరోడ్డు, గురవాజీపేట, మాచవరం, చల్లగిరల ప్రాంతాల్లో పట్టాలు పొందేందుకు అడ్వాన్స్‌లు ఇచ్చినవారు తహసీల్దారు ఇంటికెళ్లి మా అడ్వాన్సులు మాకివ్వండని డిమాండు చేస్తున్నారు. ఈ విషయమై ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అవినీతి, ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతోందన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఒంగోలు నగరంలోని జేఎంబీ చర్చిలో క్రైస్తవ సోదరుల ప్రార్థనలు

జిల్లావ్యాప్తంగా గురువారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఒంగోలుతోపాటు మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, చీమకుర్తి, దర్శి, పొదిలి తదితర ప్రాంతాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒంగోలులోని జువెట్ మెమోరియల్ బాప్టిస్టు చర్చిలో మతపెద్దలు క్రీస్తు సందేశం వినిపించారు. మహిళా బృందాలు క్రైస్తవ కీర్తనలు ఆలపించారు. సెయింట్‌థెరిసా, క్లౌపేట, కబాడీపాలెం, భాగ్యనగర్, రామనగర్, గద్దలగుంట, మామిడిపాలెం చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు.

- న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

ఉదయం 6కు వందేమాతరం... రాత్రి 9 గంటలకు జనగణమన



- న్యూస్‌టుడే, చీమకుర్తి

చీమకుర్తి బస్టాండు కూడలిలోని రోటరీ బస్సు షెల్టరులో ప్రయాణికులకు ప్రతిరోజు ఉదయం 6 గంటలకు వందేమాతరం, రాత్రి 9 గంటలకు జనగణమన వినిపిస్తున్నారు. స్థానిక అమ్మ క్యాటరింగ్ నిర్వాహకుడు వెల్లంపల్లి రంగారావు స్పీకర్లు ఏర్పాటు చేసి గత ఆరు నెలలుగా ప్రయాణికులకు వినిపిస్తున్నారు. ఇక్కడే ఓ బోర్డు ఏర్పాటు చేసి ప్రతి రోజు ముఖ్యమైన వార్తలు రాస్తుండటంతో ప్రజలు ఆసక్తిగా చదువుతున్నారు. ప్రజల్లో పఠనాసక్తితోపాటు జాతీయభావాన్ని పెంపొందించేందుకే ధ్యేయమని ఆయన తెలిపారు.

రాళ్ల వాగు... కనుమరుగు

ఇది యర్రగొండపాలెం పట్టణంలోని రాళ్లవాగు. దీనిని కొంతమంది కబ్జాదారులు ఆక్రమించుకోవడంతో నామరూపాల్లేకుండా పోయింది. వందల అడుగుల వెడల్పు ఉండే ఈ వాగు ప్రస్తుతం పూర్తిగా కుదించుకునిపోయింది. కొద్దికొద్దిగా పూడ్చుకుంటూ ఏకంగా నీటి ప్రవాహం వెళ్లకుండా చేయడం గమనార్హం. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారు. పట్టణాన్ని ఆనుకుని ఉన్న రాళ్లవాగు దాదాపు 60 ఎకరాల్లో విస్తరించి ఉంది. దీన్ని స్థిరాస్తి వ్యాపారులు కొద్దికొద్దిగా పూడ్చేసి చదును చేశారు. మిల్లంపల్లె ఆలయానికి వెళ్లే దారిలో సుమారు 150 అడుగుల వెడల్పు ఉండే వాగు కాస్త ప్రస్తుతం 60 అడుగులకు మించి లేదు. రహదారి వెంబడి భూముల ధరలు పెరగడంతో వాగు ఒడ్డును పూడ్చేశారు. కొందరు స్థిరాస్తి వ్యాపారులు ఏకంగా ప్లాట్లు వేసి అమ్మకాలు సాగిస్తున్నారు. వాగు ఒడ్డునున్న శ్మశానవాటిక పక్కనే సుమారు 70 సెంట్ల భూమి ఆక్రమించి కంచె సైతం వేశారు. గతంలో భూమిని సర్వే చేసిన రెవెన్యూశాఖాధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టి చేతులు దులిపేసుకున్నారు. ఒడ్డు వెంట పదెకరాల వరకు కబ్జాకు గురైంది. ప్రభుత్వ పార్కు పక్కన సర్వే నంబరు 32లోని వాగులో నిర్మాణాలు చేస్తున్నా రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తోంది. మిల్లంపల్లె ఆలయానికి వెళ్లే చప్టా వద్ద రాళ్లవాగును మూసేసి నీటి ప్రవాహం కిందకు వెళ్లకుండా మట్టితో అడ్డుకట్టలు వేశారు. ఈ విషయమై తహసీల్దారు మంజునాథరెడ్డి మాట్లాడుతూ ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, వైపాలెం**

పీపీపీ విధానంలో దుకాణ సముదాయాలు

ఒంగోలు నగరపాలక సంస్థ ఆదాయం పెంపునకు నగరంలోని నాలుగు వాణిజ్య ప్రదేశాల్లో దుకాణ సముదాయాలు నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. నాలుగంతస్తులు నిర్మాణాలు జరిపి వేలంలో కేటాయించడం ద్వారా ఏడాదికి రూ.10 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. ఈ మేరకు ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో తీర్మానాన్ని ఆమోదించారు. ముందుగా పాత మార్కెట్ స్థలంలో సముదాయం నిర్మాణానికి ఆమోదం రావడంతో అధికారులు గుత్తేదారులను ఆహ్వానించారు. దీంతో ఆరుగురు ముందుకు రాగా, వారిలో కొందరు 30 ఏళ్లకు లీజు పద్ధతిన ఇవ్వాలని కోరారు. ట్రంక్ రోడ్డు విస్తరణలో 70 మంది వ్యాపారులు తమ దుకాణాలు కోల్పోనుండగా, వీరిలో 39 మంది విస్తరణకు వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించారు. కోర్టుకు వెళ్లనివారికి పాత మార్కెట్‌లో నిర్మించే సముదాయంలోని దుకాణాలను లీజు పద్ధతిన కేటాయించాలని ప్రతిపాదించారు. దీంతో పాటు నగరంలోని అద్దంకి బస్టాండు, లాయర్‌పేట రైతు బజారు, నెల్లూరు బస్టాండు సమీపంలోని అమరజీవి కాంప్లెక్స్‌లో ఖాళీ స్థలంలో దుకాణ సముదాయాల నిర్మాణానికి ప్రతిపాదించారు. నగరంలో హౌసింగ్ బోర్డు రోడ్డుకు ఉత్తరం వైపున కొండ పక్కనున్న ఐడీఎస్‌ఎంటీ స్థలాల్లో మిగిలిన ప్లాట్లను వేలం ద్వారా విక్రయానికి అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఆమోదం రాగానే వేలం ప్రక్రియ చేపడతామని అధికారులు చెబుతున్నారు. ప్లాట్ల విక్రయం ద్వారా రూ.30 కోట్ల మేర ఆదాయం వస్తుందని అంచనా వేశారు.

ఒంగోలులోని పాత మార్కెట్ స్థలం

- న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

దుమ్మురేపుతున్న నిర్లక్ష్యం

చిత్రంలో కనిపిస్తోంది మార్కాపురం మండలం దరిమడుగు సమీపంలోని మార్కాపురం-శ్రీశైలం జాతీయ రహదారి. దీని పక్కనున్న మహమ్మద్ సాహెబ్ కుంటలో పగలు, రాత్రి తేడా లేకుండా అక్రమార్కులు మట్టి తరలిస్తుండడంతో దుమ్ము లేస్తోంది. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ము ధాటికి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల వాహనం ఢీకొని రెండు గేదెలు మృతిచెందాయని వారంతా ఆందోళన చెందుతున్నారు. సమస్యపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్**

90 నుంచి 100 దిశగా..!

- ఇంటర్ పరీక్షలకు 44 వేలమంది సన్నద్ధత
- 'న్యూస్‌టుడే'తో ఆర్ఐవో కె.ఆంజనేయులు

స్టడీ అవర్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థులు

వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోగపరీక్షలు జరగనున్నాయి. అదే నెల 23వ తేదీ నుంచి మార్చి 24వ తేదీ వరకు థియరీ పరీక్షలు కొనసాగుతాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థలో కొన్ని సంస్కరణలు చేపట్టింది. ఈ ఏడాది మొదటి సంవత్సరం విద్యార్థులు నూతన సిలబస్ ప్రవేశపెట్టింది. మొదటి సంవత్సరం విద్యార్థులు అయిదు, రెండో సంవత్సరం విద్యార్థులు ఆరు పరీక్షలు రాయాల్సి ఉంది. మొదటి సంవత్సరంలో గణితం రెండు ప్రశ్నపత్రాలు కలిపేయడంతో ఈ మార్పు జరిగింది. కొత్త సిలబస్ బోధన అధ్యాపకులకు పరీక్షగా మారింది. అవగాహన కోసం వారికి ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ప్రశ్నపత్రం ఎలా ఇస్తారు, ఏ ప్రశ్నకు ఎన్ని మార్కులు అనేది అవగాహన కల్పించే కార్యక్రమం తరగతి గదిలో కొనసాగుతోంది. ప్రథమ సంవత్సరం విద్యార్థులు కొత్త సిలబస్‌తో, రెండో సంవత్సరం విద్యార్థులు పాత సిలబస్‌తో పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల సన్నద్ధతపై **ఆర్ఐవో కె.ఆంజనేయులు** 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

- న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

సి-గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

గతేడాది సప్లిమెంటరీ పరీక్షలతో కలిపి 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ సారి వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పెట్టుకుని కృషి చేస్తున్నాం. ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో అర్ధసంవత్సర పరీక్షల్లో వచ్చిన మార్కులను బట్టి ఎ, బి, సి గ్రేడులుగా విభజించారు. కళాశాలల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 4,200 మంది విద్యార్థులు ఉండగా, వీరిలో సి-గ్రేడ్ విద్యార్థులు 700 మంది ఉంటారని అంచనా. వీరిపై అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ వీరి ఉత్తీర్ణతకు అవసరమైన శిక్షణనివ్వనున్నారు.

అతిథి అధ్యాపకుల నియామకం

కళాశాలల్లో ఎక్కడా అధ్యాపకుల కొరత లేదు. విద్యాసంవత్సరం ప్రారంభమైన వెంటనే ఖాళీల భర్తీకి అతిథి అధ్యాపకులను నియమించాం. పదోతరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక మాదిరిగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు 50 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. సంకల్ప్ పేరుతో నవంబరు 24న మొదలైన కార్యక్రమం ఫిబ్రవరి 20వ తేదీ వరకు కొనసాగుతుంది. నమూనా ప్రశ్నపత్రాలతో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి గ్రేడ్ల వారీగా విభజించి వారిపై దృష్టి సారించనున్నారు.

షాట్‌పుట్ విసురుతున్న పీఈటీ మహమ్మద్ అజీరాబేగం

పిల్లలకు బోధిస్తూ.... పతకాలు సాధిస్తూ..

క్రీడాపోటీల్లో రాణిస్తున్న వ్యాయామోపాధ్యాయిని మహమ్మద్ అజీరాబేగం

విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తుండడంతోపాటు క్రీడలపై మక్కువతో వయసుపైబడినా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటూ పతకాలు సాధిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు ఒంగోలు మండలం త్రోవగుంట జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయిని మహమ్మద్ అజీరాబేగం. ఇటీవల బాపట్లలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో రెండు బంగారు పతకాలు సాధించి తన సత్తా చాటారు. వచ్చే ఏడాది జనవరి 30వ తేదీ నుంచి రాజస్థాన్‌లో జరగనున్న జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.

- పొన్నలూరుకు చెందిన అజీరాబేగం తనకు ఆటలపై ఉన్న ఆసక్తితో 2020 నుంచి సాధన చేయడం ప్రారంభించారు. విశాఖపట్నంలో నిర్వహించిన మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో షాట్‌పుట్, డిస్కస్‌త్రో విభాగాల్లో రెండు వెండి పతకాలతోపాటు ఒక కాంస్య పతకం సాధించారు. అనంతరం కరోనా కారణంగా కొంత కాలంపాటు విరామమిచ్చారు. 2022లో గుంటూరులో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్‌లో అండర్-45 విభాగంలో వెండి, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఆ తరువాత హైదరబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రెండు పతకాలు సాధించారు. 2023, మేలో దక్షిణ కొరియాలో జరిగిన అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని తన ప్రతిభ చాటుకున్నారు. **- న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం**

కార్డుదారులకు సంక్రాంతి కానుక

బియ్యం, పంచదార... ఈ రెండింటితోనే రేషన్ కార్డుదారులు ఏడాదికిపైగా సర్దుకుపోతున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కందిపప్పు, వంట నూనె, గోధుమలు, రాగులు, జొన్నలు పంపిణీ చేయాలనే ఆలోచన కూటమి ప్రభుత్వం చేస్తున్నా క్షేత్రస్థాయిలో ప్రకటనలకే పరిమితమైంది. ఎట్టకేలకు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ రేషన్ కార్డుదారులకు వివిధ రకాల నిత్యావసర సరకులన్నీ రాయితీపై అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. తొలివిడతగా డిసెంబరు నుంచి చౌక ధరల దుకాణాల ద్వారా జొన్నల పంపిణీకి శ్రీకారం చుట్టింది. తాజాగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్రాంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలోని కార్డుదారులకు గోధుమ పిండి సరఫరా చేయనుంది. కార్డుకు కిలో చొప్పున రాయితీపై రూ.20లకే అందించనుంది. జనవరి కోటా కింద ఒంగోలు నగర పరిధిలోని 82 దుకాణాలకు గోధుమ పిండి ప్యాకెట్లు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. జనవరి 2న రాష్ట్రస్థాయిలో అధికారికంగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఆ రోజు నుంచి కార్డుదారులకు పంపిణీ చేయనుంది.

- న్యూస్‌టుడే, కలెక్టరేట్

200 మెట్రిక్ టన్నుల కేటాయింపు

జిల్లాలో 1,392 చౌక ధరల దుకాణాలుండగా, వాటి పరిధిలో 6.51 లక్షల బియ్యం కార్డులున్నాయి. జనవరిలో పంపిణీకి 200 మెట్రిక్ టన్నుల జొన్నలు తరలించారు. గతంలో కిలో బియ్యానికి బదులు కిలో జొన్నలు ఇచ్చారు. తాజాగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల నుంచి ఒక్కో కార్డుదారుడికి అత్యధికంగా 3 కిలోల చొప్పున ఇస్తున్నారు. ప్రస్తుతం బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్న నేపథ్యంలో జొన్నలు తీసుకున్న వారికి మూడు కిలోల మేర బియ్యం తగ్గించనున్నారు.

చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా చేయనున్న గోధుమ పిండి ప్యాకెట్

- తొలివిడతగా ఒంగోలులో గోధుమ పిండి సరఫరా

కందిపప్పునకు నిరీక్షణే

వరస పండగలైనా కార్డుదారులకు కందిపప్పు ఇవ్వకపోవడంతో పేదింట ఉడకడంలేదు. జనవరిలోనూ సరఫరా నిలిచిపోయింది. జిల్లాలోని కార్డుదారులకు నెలకు 650 టన్నుల డిమాండు ఉండగా, ఈ నెలలోనూ కేటాయింపులు జరగలేదు. కిలో కందిపప్పు బయట మార్కెట్‌లో నాణ్యత ఆధారంగా ధర రూ.110 నుంచి రూ.120 వరకు ఉండగా, పౌరసరఫరాలశాఖ ద్వారా రూ.67కే అందిస్తున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నుంచే కేటాయింపులు లేకపోవడంతో రేషన్ డీలర్లు డీడీలు తీయడం లేదు. జిల్లావ్యాప్తంగా బియ్యం, పంచదారతోపాటు ఆసక్తి ఉన్న వారికి జొన్నలు పంపిణీ చేయనుండగా, ఒంగోలు నగరంలోని కార్డు దారులకు అదనంగా గోధుమ పిండి అందజేయనున్నారు.

దారంతా పాచి.. చూస్తేనే ఛీఛీ

చిత్రంలో కనిపిస్తోంది సీఎస్‌పురం మండలం బోయమడుగుల పంచాయతీ వెంకటాయచెరువులోని ప్రధాన సీసీ రహదారి. దీనిపై మురుగునీటి నిల్వలు పేరుకుపోవడంతో ఇలా అధ్వానంగా తయారైంది. దీంతో రాకపోకలు సాగించేందుకు పాదచారులు, వాహన చోదకులు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. ఇళ్లల్లోని వృథానీటితోపాటు వీధి కుళాయిల నుంచి లీకుల నీరు చేరుతుండడంతో పాచిపట్టి కనీసం నడిచేందుకు కూడా వీల్లేకుండాపోయింది. రెండు రోజుల్లో రహదారిపై మురుగు తొలగించి శుభ్రం చేయిస్తామని అధికారులు తెలిపారు. ఇళ్లల్లోని వృథా నీటిని రహదారిపైకి వదల రాదని హెచ్చరించారు.

-న్యూస్‌టుడే, సీఎస్‌పురం

కళ్లెదుటే ముప్పు ఏదీ కనువిప్పు?

చిత్రంలో కనిపిస్తోంది మార్కాపురం మండలం తిప్పాయపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని పూర్తిగా ఎండిపోయిన భారీ వృక్షం. బడిలో 100 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. చెట్టు కిందే విద్యార్థులకు ఉపాధ్యాయులు స్టడీ అవర్స్ నిర్వహిస్తుంటారని, ప్రమాదం పొంచి ఉందని సర్వత్రా భయాందోళన వ్యక్తమవుతోంది. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

గృహమే గ్రంథాలయం

- రూ.20 లక్షల విలువైన 4 వేల పుస్తకాల సేకరణ
- ప్రభుత్వ ఉపాధ్యాయుడు భూపతి మణిరాజ్ కృషి

తన ఇంట్లోని పుస్తకాలతో ఉపాధ్యాయుడు మణిరాజ్

మనిషిలోని ఆలోచనా విధానాన్ని మార్చే ఏకైక సాధనం పుస్తకం. ఇంతటి విలువైన విజ్ఞాన గనిని తన ఇంట్లో భద్రంగా దాచుకుంటున్నారు. పుస్తకాలు అడిగినవారికి కాదనకుండా ఇస్తూ తన ఇంటిని పుస్తక నిధిగా మార్చేశారు ఆంగ్ల ఉపాధ్యాయుడు భూపతి మణిరాజ్. కనిగిరి పట్టణానికి చెందిన ఈయన కనిగిరి మండలం కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు. ఈయన ఇంట్లోకి అడుగుపెట్టగానే ఎటుచూసినా వేలాది పుస్తకాలు కనిపిస్తాయి. గత 27 ఏళ్లుగా రూ.20 లక్షల విలువైన 4 వేలకుపైగా పుస్తకాలు కొనుగోలు చేశారు. తాను సేకరించిన పుస్తకాల్లో చాలా వరకు సింగరాయకొండ, కంభం, కనిగిరి గ్రంథాలయాలకు ఉచితంగా అందజేశారు. తాను ఉపాధ్యాయుడిగా పనిచేసిన నందనమారెళ్ల, మహ్మదాపురం, కంచర్లవారిపల్లి పాఠశాలలకు వందలాది పుస్తకాలు వితరణ చేశారు. 'నా వద్ద వందేళ్ల నాటి పుస్తకాలు కూడా ఉన్నాయి. ప్రతిరోజు నేను ఓ గంటపాటు పుస్తకం చదువుతాను. పాఠశాలలు, గ్రంథాలయాలకు ఉచితంగా పుస్తకాలు ఇవ్వడం నాకు అలవాటు. నా సతీమణి ఉమామహేశ్వరి కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలే. ఆమె ప్రోత్సాహంతో ఏటా పుస్తకాల కొనుగోలుకు కొంత డబ్బులు ఖర్చు చేస్తున్నాను.' అని మణిరాజ్ చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, కనిగిరి**

3న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలోని దక్షిణ బైపాస్‌లోని పాత జడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో జనవరి 3న ఉదయం 10 గంటలకు జిల్లా ప్రజాపరిషత్తు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో చిరంజీవి తెలిపారు. సమావేశానికి ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, జిల్లా అధికారులు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

WANTED
JAAT DEFENCE ACADEMY A/C
C\0 INTERNATIONAL DELHI PUBLIC SCHOOL MARKAPURAM ROAD, DOLLARS CITY, NEAR CHANDAMAMA CAFE, VINUKONDA. CONTACT: 7095566881,7095566882.
1. EX-ARMY, NAVY, AIR FORCE STAFF
2. PET AND PDS All CATAGERIES
3. SENIOR LECTURERS } ENGLISH, SANSKRET, MATHS, PHISICS, CHEMISTRY
4. JUNIOR LECTURERS }
5. RECEPTION/FRONT OFFICE INCHARGES,TELECALLRS
6. AGMS, PROS, MARKETING EXECUTIVES, MANAGERS
INTERVIEW: DATE: 28-12-2025 (SUNDAY 9AM TO 5PM)
PLACE: JAAT DEFENCE ACADEMY A/C, VINUKONDA

(c) eenadu

నిరసన ప్రదర్శనలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

మనుస్మృతి ప్రతుల దహనాన్ని అడ్డుకున్న పోలీసులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మనుస్మృతి దహన దినోత్సవం సందర్భంగా కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం చేపట్టిన మనుధర్మ శాస్త్ర ప్రతుల దహనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఒంగోలు రెండో పట్టణ సీఐ ఎం.శ్రీనివాసరావు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని నిరసనకారులను పోలీసు వాహనాల్లో స్టేషన్‌కు తరలించేందుకు యత్నించారు. అందుకు వారు నిరాకరించారు. దీంతో అంబేడ్కర్ విగ్రహం నుంచి చర్చి సెంటర్, ట్రంక్‌రోడ్డు, మిరియాలపాలెం సెంటర్ మీదుగా రెండో పట్టణ పోలీసుస్టేషన్ వరకు ఫ్లెక్సీలతో ప్రదర్శన చేపట్టారు. బీఆర్.అంబేడ్కర్ స్ఫూర్తితో ఆధునిక మనువాదాన్ని ఓడిద్దాం..సమ సమాజాన్ని నిర్మిద్దామంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకరరావు, ప్రజా సంఘాల నాయకులు ఎం.జార్జి, డి.అంకయ్య, ఎం.రాంబాబు, టి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయీ సేవలు చిరస్మరణీయం

ఒంగోలు, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ దేశానికి అందించిన సేవలు నిరుపమానం, చిరస్మరణీయమని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కొనియాడారు. వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పాత బైపాస్ వెంగముక్కపాలెంలోని వాజ్‌పేయీ విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వాజ్‌పేయీ చేపట్టిన స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, విద్యారంగ సంస్కరణలు, అణుశక్తి ప్రాజెక్టు, సమతుల్య విదేశాంగ విధానం వంటి అంశాలను గుర్తుచేశారు. ఆయా అంశాల్లో వాజ్‌పేయీ తమ పాలనాకాలంలో చెరగని ముద్రవేశారని కొనియాడారు. గొప్ప నాయకుడు మాత్రమే కాకుండా కవి, మానవతావాది, దేశభక్తుడని, ఆయన ఆలోచనలు నేటితరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు సెగ్గెం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాకినేని అమరసింహం, పి.వి.కృష్ణారెడ్డి, కొమ్మి నరసింహారావు, బొద్దులూరి అంజనేయులు, వై.యోగయ్య యాదవ్, రావులపాటి నాగేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు

ఖాళీ స్థలం.. వేసెయ్ గ్రానైట్ వ్యర్థం!

▸ రాకపోకలకు ప్రజల అవస్థలు

సాగర్ కాలువల కట్టలు, రోడ్ల అంచులు, వాగులు వంకలు, చెరువు గట్లు ఇలా.. ఎక్కడ కాస్తంత ఖాళీ ప్రదేశం కనిపించినా గ్రానైట్ వ్యర్థాలు తెచ్చి పారబోస్తున్నారు. పరిశ్రమల నుంచే వ్యర్థాల కోసం ప్రత్యేకంగా డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తామని చెబుతున్న అధికారుల మాటలు ఏళ్లకాలంగా నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. ఫలితంగా చీమకుర్తి పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. -న్యూస్‌టుడే, చీమకుర్తి

చీమకుర్తి వద్ద సాగర్ ఒంగోలు బ్రాంచి కాలువ కట్టపై వేసిన గ్రానైట్ వ్యర్థాలు

వెయ్యి వరకు పాలిషింగ్ యూనిట్లు..

చీమకుర్తి, ఆర్ఎల్‌పురం, బూదవాడ పంచాయతీల పరిధిలో సుమారు వెయ్యి వరకు గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లు ఉన్నాయి. క్వారీల నుంచి తెచ్చిన ముడిరాళ్లను పాలిష్ చేసే సమయంలో ఘన, ద్రవ వ్యర్థాలు పోగవుతుంటాయి. నిబంధనల ప్రకారం వీటిని ప్రత్యేకంగా కేటాయించిన డంపింగ్ యార్డుకు తరలించాలి. ఈ ప్రాంతంలో యార్డులేక పోవడంతో ఎక్కడైనా ఖాళీ స్థల కనిపిస్తే చాలు వ్యర్థాలను తెచ్చి వేస్తున్నారు. చివరకు మర్రిచెట్లపాలెం, పొదిలి మండలం ఉప్పలపాడు ప్రాంతాల్లోని ముసినది గర్భం, పరివాహక ప్రాంతాల్లో సైతం పెద్ద ఎత్తున గ్రానైట్ వ్యర్థాలు కుప్పలుగా కనిపిస్తున్నాయి. సంతనూతలపాడు-మైనంపాడు మధ్య గుళ్లవాగు అంచుల్లోనూ ఇదే రీతిలో వ్యర్థాలను పారబోస్తున్నారు.

చర్చలు జరిగినా.. డంపింగ్‌యార్డు ఏర్పాటు కాలేదు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య రామతీర్థం ప్రాంతంలో పర్యటించినప్పుడు గ్రానైట్, అనుబంధ పరిశ్రమల వ్యర్థాల వల్ల తలెత్తుతున్న కాలుష్య సమస్యలను గుర్తించారు. వ్యర్థాల కోసం తక్షణం ప్రత్యేకంగా స్థలం కేటాయించేలా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను కోరారు. ఆ మేరకు కాలుష్యనియంత్రణ మండలి, గనుల శాఖ అధికారులు బూదవాడ ప్రాంత గ్రానైట్‌పరిశ్రమల యజమానులతో మూడు నెలల కిందట సమావేశం నిర్వహించారు. బూదవాడ పంచాయతీ పరిధిలోని సర్వేనంబరు ఒకటిలో గల ఎర్రకొండలో వ్యర్థాలు పోసేందుకు స్థలం కేటాయించేలా చర్యలు చేపడతామని, సంబంధిత భూమికి కనీస మద్దతు ధర చెల్లించేందుకు యజమానులు ముందుకు రావాలని అధికారులు కోరారు. ఆ మేరకు తాము సిద్ధంగా ఉన్నామని ఫ్యాక్టరీ యజమానులు స్పష్టం చేసినా.. ఆ తర్వాత అడుగు ముందుకు పడలేదు.

సావిత్రి మేడం.. సేవలు నిరుపమానం

విద్యార్థిలో అజ్ఞానం అనే చీకటిని తొలగించి, విజ్ఞానం అనే వెలుగును ప్రసాదించేవారే నిజమైన గురువులు. అలాంటి కోవకు చెందిన ఉపాధ్యాయురాలు కనమర్లపూడి సావిత్రి. ఆమె ఎక్కడ పనిచేసినా తాను సంపాదించిన జ్ఞానంతో పిల్లలను మెరికల్లా తయారు చేయడం ఆమె ప్రత్యేకత. విద్యా, సాహితీ రంగాల్లో విశేష కృషి చేసిన ఆమెకు ఈ ఏడాది నవంబర్‌లో వాసవీ ఇంటర్నేషనల్ సంస్థవారు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం. -న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి చేతుల మీదుగా లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయురాలు సావిత్రి

తెలుగు పదాలు గుర్తుపెట్టుకునేలా శిక్షణ..

ఉపాధ్యాయ కొలువు రాగానే చాలామంది చదువు ఆపేస్తారు. సావిత్రి మాత్రం అలా అనుకోలేదు. 2000వ సంవత్సరంలో ఎస్జీటీగా ఉద్యోగం సాధించినప్పటికీ తన విద్యార్హతను పెంచుకున్నారు. దూర విద్యలో మూడు డిగ్రీలు, ఒక పీజీ, బీఈడీ, ఎంఈడీ చేశారామె. నాగులుప్పలపాడు మండలంలోని ఒమ్మెవరం ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం ఆమె పనిచేస్తున్నారు. విద్యా రంగంలో నూతన బోధనా విధానాలతో 25 సంవత్సరాలుగా విద్యార్థులను తీర్చుదిద్దుతున్నారు. ఒక సాధారణ విద్యార్థి రెండు వేల తెలుగు పదాలను సులువుగా గుర్తుపెట్టుకొనేలా తర్ఫీదు ఇస్తున్నారు. మరో వైపు కవయిత్రిగా అనేక సాహితీ సభల్లో పాల్గొని ప్రశంసలందుకున్నారు.

మరోవైపు ఉత్తమ ఉపాధ్యాయునిగానూ అవార్డు పొందారు. వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ సుమారు 15 రంగాల్లో ప్రతిభాత్మక వ్యక్తులను ఈ ఏడాది ఎంపిక చేసింది. అందులో ఉపాధ్యాయురాలు సావిత్రి ఒకరు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి చేతుల మీదుగా నవంబర్ 28న జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. ఇంకా ఆమె తన విద్యార్థులకు పాఠాలు, ఇతర విషయాలను నేర్పించడమే కాకుండా వ్యర్థాలతో అనేక అలంకరణ వస్తువులను కూడా తయారు చేసేలా శిక్షణ ఇస్తున్నారు.

ప్రశంసలు పొందారిలా...

ఉపాధ్యాయురాలు సావిత్ర 2011లో ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో పాల్గొని సత్కారం అందుకొన్నారు. 2015లో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, 2017లో భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. 2015లో మద్రాస్ విశ్వవిద్యాలయంలో జాతీయ తెలుగు కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. 2018లో మద్రాస్ విశ్వవిద్యాలయంలో తాళపత్రాలపై పరిశోధన పత్రం సమర్పణ చేశారు. సంకల్పం నీదే అనే పుస్తకాన్ని రచించి పలువురి మన్ననలు పొందారు. ఈ ఏడాది జేసీఐ వారిచే నారీశక్తి పురస్కారాన్ని అందుకున్నారు. తన భర్త శ్రీనివాసరావు తెలుగు ఉపాధ్యాయులు అని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ముందుకు సాగుతున్నట్లు సావిత్రి మేడం చెబుతున్నారు.

గొలుసు దుకాణాలపై మెరుపు దాడులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మద్యం గొలుసు దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని పలుచోట్ల గురువారం తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మహిళా పీఎస్ ఎస్సై సుధాకర్, టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు సుదర్శన్, శివరామయ్య, ఏఎస్సై మహబూబ్ బాషా ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ● నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు హైవే వద్ద గొలుసు దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి ఆరు బీరుసీసాలు, అయిదు క్వార్టర్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని తాలూకా పోలీసులకు అప్పగించారు. ● చదలవాడలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి పది బీరుసీసాలు, ఆరు క్వార్టర్ బాటిళ్లను సీజ్ చేసి నిందితుడిని నాగులుప్పలపాడు పోలీసులకు అప్పగించారు. ● గుండ్లాపల్లి వద్ద నిర్వహించిన దాడుల్లో ఒక వ్యక్తి వద్ద 45 క్వార్టర్ బాటిళ్లు, మరొకరి వద్ద 18 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని మద్దిపాడు స్టేషన్‌లో అప్పగించారు. ● కొత్తపట్నం మండలం అల్లూరులో గొలుసు దుకాణం నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని నుంచి 31 సీసాలను స్వాధీనం చేసుకుని నిందితుడిని కొత్తపట్నం పోలీసులకు అప్పగించారు. టాస్క్‌ఫోర్స్ నిర్వహించిన ఈ దాడుల్లో అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారివద్ద నుంచి 94 క్వార్టర్ బాటిళ్లు, 16 బీరు బాటిళ్లు, 11 (90 ఎం.ఎల్) బాటిళ్లు తీసుకున్నట్లు జిల్లా పోలీసు కార్యాలయం గురువారం రాత్రి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. జిల్లాలో ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. ఇటువంటి అక్రమాలపై ప్రజలు డయల్-112కు సమాచారం ఇస్తే తక్షణం స్పందించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

అల్లూరులో గొలుసు దుకాణదారుడి నుంచి మద్యం సీసాలు స్వాధీనం చేసుకుంటున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

వేడుకలకు ఊరెళ్లగా... బ్యాంకు మేనేజర్ ఇంట్లో చోరీ

ఒంగోలు నేరవిభాగం, న్యూస్ టుడే: ప్రైవేటు బ్యాంకు మేనేజర్ ఇంట్లో చోరీ జరిగిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ సంఘటన స్థానిక రామ్‌నగర్ పదో లైనులో జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు.. చెన్నైలోని ఒక ప్రైవేటు బ్యాంకులో మేనేజర్‌గా పనిచేసే గంగుల వెంకట్రావు రామ్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. ప్రతి వారం తన ఇంటికి వచ్చి వెళుతుంటారు. ఈ నెల 23న ఆయన కుటుంబీకులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందుకు గుంటూరు జిల్లా పొన్నూరు వెళ్లారు. వెంకట్రావు బుధవారం ఒంగోలులోని తన ఇంటికి వచ్చారు. ఆ సమయంలో ప్రధాన ద్వారం పగలగొట్టి ఉంది. ఇంటిలోపలి బీరువాలు, డ్రెస్సింగ్ రూముల్లో వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. దీంతో దొంగతనం జరిగిందని నిర్ధారించుకున్నారు. కుటుంబ సభ్యులు గురువారం ఊరి నుంచి వచ్చిన తర్వాత ఈ విషయంపై ఒంగోలు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ విజయ్‌కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

త్రిపురాంతకేశ్వరునికి హైకోర్టు న్యాయమూర్తి పూజలు

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు దంపతులకు ఆశీర్వచనం అందిస్తున్న ప్రధాన అర్చకులు ప్రసాద్‌శర్మ

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్ టుడే : హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు కుటుంబ సమేతంగా గురువారం త్రిపురాంతకం ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈవో అనిల్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనారాయణ శాస్త్రి, ప్రసాద్ శర్మ వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం త్రిపురాంతకేశ్వరునికి అభిషేకం, బాలాత్రిపురసుందరీదేవికి కుంకుమార్చనలు నిర్వహించారు. పూజల తర్వాత ఈవో అనిల్ కుమార్ వారికి శేషవస్త్రాన్ని అందించగా, అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనం పలికారు.

ఎయిడెడ్ టీచర్లకు పదోన్నతులు కల్పించాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశంలోని 34 ఉన్నత, 22 ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న తెలుగు, హిందీ, సంస్కృత, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని ఎయిడెడ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వెంకట్రావు, ప్రభాకరరెడ్డి కోరారు. ఈ మేరకు విద్యాశాఖ కమిషనర్‌కు లేఖ రాశారు. ప్రభుత్వ యాజమాన్యాల కింద పనిచేస్తున్న ఇతర ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించారన్నారు. ఎయిడెడ్ పదోన్నతులు లేకుండానే ఉద్యోగ విరమణ చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. జీవో ఒకటి ప్రకారం ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చిన టీచర్లకు, మిగులుగా ఉన్నవారికి కౌన్సెలింగ్ జరిపి శాశ్వత పోస్టులు కేటాయించాలని కోరారు.



పెద్దదోర్నాలలో దొంగల హల్‌చల్

▸ రూ. 32 లక్షల సొత్తు చోరీ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాలలోని ఇందిరా నగర్‌లో బుధవారం దొంగలు హల్‌చల్ చేశారు. అర్ధరాత్రి నాలుగు గృహాల్లోకి చొరబడి తలుపులు, బీరువాల తాళాలు పగులగొట్టి బీభత్సం సృష్టించారు. దాదాపు రూ.32 లక్షల విలువైన సొత్తు చోరీకి గురైందని బాధితుడు వాపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఇందిరానగర్‌లోని రెండు వేర్వేరు వీధుల్లో నివసిస్తున్న యు.బాలకృష్ణ, ఎస్.సుబ్బయ్య, రమేష్, పల్లా శివ ఇళ్లకు తాళాలు వేసి ఊరెళ్లారు. బుధవారం అర్ధరాత్రి ఇద్దరు దొంగలు గృహాల తలుపుల తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. పల్లా శివ ఇంట్లోని బంగారం, నగదు చోరీ చేశారు. మిగిలిన ముగ్గురి ఇళ్లలో బంగారం, నగదు లేకపోవడంతో వస్తువులు చెల్లాచెదురు చేసి వెళ్లిపోయారు. గురువారం ఉదయం పోలీసులకు సమాచారం అందడంతో సీఐ అజయ్‌కుమార్, ఎస్సై వెంకటరమణయ్య, క్లూస్ టీమ్ సభ్యులొచ్చి చోరీకి గురైన ఇళ్లను పరిశీలించారు. పల్లా శివ ఇంటి సమీపంలో ఉన్న సీసీ కెమెరాలో బుధవారం అర్ధరాత్రి నమోదైన దృశ్యాలను చూశారు. ఇద్దరు వ్యక్తులు ముసుగులు వేసుకుని ఇంట్లోకి ప్రవేశించి అర్ధ గంట తర్వాత బయటకు వచ్చిన దృశ్యాలు రికార్డయ్యాయి. తన ఇంట్లో బీరువా పగులగొట్టి 26 తులాల బంగారం, రూ.2.50 లక్ష నగదును దోచుకున్నారని పల్లా శివ దంపతులు వాపోయారు. వాటి విలువ దాదాపు రూ.32 లక్షలుంటుందన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రికార్డయిన దృశ్యాలు పరిశీలిస్తున్న సీఐ అజయ్‌కుమార్

అనుమానితులు వీరే

ద్విచక్ర వాహనం చోరీ

పెద్దదోర్నాలలోని గిరిజన స్టోర్ వీధిలో ఆర్ఎంపీ వైద్యుడు బాదుల్లాకు చెందిన ద్విచక్ర వాహనం బుధవారం రాత్రి అపహరణకు గురైంది. రాత్రి ఇంటి ముందు ఉంచిన ద్విచక్ర వాహనం ఉదయం లేచి చూసేసరికి లేదని ఆయన పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

జిల్లా పరిషత్తులో ఉద్యోగోన్నతులపై కసరత్తు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా ప్రజా పరిషత్‌లో ఉద్యోగోన్నతులపై కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే సీనియారిటీ ప్రాతిపదికన జడ్పీ, మండల పరిషత్ కార్యాలయాల ఏవో (సూపరింటెండెంట్)లకు ఎంపీడీవోలుగా ఉద్యోగోన్నతి కల్పించారు. దీంతో పలు చోట్ల ఏవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు, టైపిస్టులు, అటెండర్లకు కూడా ఉద్యోగోన్నతులు రానున్నాయి. అందులో భాగంగా తొలివిడతగా ఏడుగురు సీనియర్ సహాయకులకు ఏవోలుగా ఉద్యోగోన్నతి కల్పించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే కసరత్తు చేస్తున్నారు. మరో 12 మంది అటెండర్లకు జూనియర్ సహాయకులుగా పదోన్నతి రానుంది. మరో వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తికి సీఈవో చిరంజీవి దృష్టి సారించారు.

క్రిస్మస్‌కు ఇంటికొచ్చిన యువకుడి దుర్మరణం

మర్రిపూడి, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగ కోసం ఇంటికి వచ్చిన ఓ యువకుడు... ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. మర్రిపూడి మండలం తంగెళ్లలో గురువారం రాత్రి ఈ విషాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జడా డేవిడ్ (23), మాతంగి రాఖీ ద్విచక్ర వాహనం వెళ్తున్నారు. పొగనారుతో నర్సరాజుపాలెం వైపు వెళ్తున్న ట్రాక్టర్ వీరిని ఢీకొనడంతో డేవిడ్ తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. రాఖీకి తీవ్రగాయాలు కావడంతో 108లో కొండపి వైద్యశాలకు తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడు నెల్లూరులో బేల్దారీ పనులు చేస్తుంటారు. క్రిస్మస్ పండగ కోసం స్వగ్రామానికి వచ్చి ఇలా దుర్మరణం పాలయ్యారు. సోదరుడు రోశయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సలీమ్ తెలిపారు.

ప్రమాదంలో ధ్వంసమైన వాహనాలు

శ్రీహరి (పాత చిత్రం)

మినీలారీ బీభత్సం

▸ మారెళ్లకు చెందిన విద్యార్థి మృతి

వినుకొండ రూరల్, ముండ్లమూరు, న్యూస్‌టుడే: వినుకొండలో మినీ లారీ అతి వేగంగా వచ్చి రోడ్డు పక్కన ఆగి ఉన్న ద్విచక్ర వాహనాలతో పాటు అల్పాహారం బండిపైకి దూసుకెళ్లి బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో 9వ తరగతి విద్యార్థి మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. ముండ్లమూరు మండలం మారెళ్ల గ్రామానికి చెందిన అన్నదమ్ములు గుంజి శ్రీహరి (14), శ్రీకాంత్, వీరి బంధువులు దేరంగుల అంకమరావు, రేణుక దంపతులు తెనాలి వెళ్లి వస్తూ వినుకొండ రైల్వే స్టేషన్‌లో దిగారు. అక్కడ వీరి ద్విచక్ర వాహనాలు ఉండడంతో వాటిపై స్వగ్రామం బయలుదేరారు. చెక్‌పోస్టు సెంటర్‌లో అల్పాహారం చేయడానికి రోడ్డు పక్కన బండి వద్ద వాహనాలు నిలిపారు. అదే సమయంలో నూజండ్ల మండలం అప్పాపురం ఎస్సీ కాలనీకి చెందిన కొత్త అంకమరావు మినీలారీతో వెనుక నుంచి వేగంగా వచ్చి రోడ్డు పక్కన ఆపి ఉన్న అయిదు ద్విచక్ర వాహనాలను ఢీకొంటూ అల్పాహారం బండిపైకి దూసుకొచ్చాడు. అక్కడే ఉన్న శ్రీహరి తీవ్రంగా గాయపడ్డాడు. శ్రీకాంత్, రేణుక, అంకమరావుకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే శ్రీహరి మృతి చెందాడని వైద్యులు తెలిపారు. గాయపడిన ముగ్గురు చికిత్స పొందుతున్నారు. స్థానికులు డ్రైవర్‌ను పోలీసులకు పట్టించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 140, రిటైల్ లైవ్ - 167, చికెన్ విత్ స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్- 276

పండగ పూట పేదింట విషాదం!

▸ కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం
▸ న్యాయం చేయాలని స్థానికుల ఆందోళన

జరుగుమల్లి, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగను సంతోషంగా నిర్వహించుకోవాల్సిన తరుణంలో ఆ ఇంట విషాదం నెలకొంది. యజమాని మరణంతో ఆ కుటుంబం అనాథగా మిగిలింది. జరుగుమల్లి మండలం వావిలేటిపాడులో ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గుంటుపల్లి రాజేంద్ర (26)... అదే ప్రాంతంలోని ఓ ఇటుక బట్టీ వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. బుధవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తుండగా... గ్రామ సమీపంలోని పెట్రోలు బంకు వద్ద చింతలపాలెం గ్రామానికి చెందిన బెల్లం పట్టాభిరామయ్య అలియాస్ బాబి కారు ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న ఆయన భార్య దైవకృప, కుటుంబీకులు అక్కడకు చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఇక తమకు దిక్కెవరంటూ రోదించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఈ దంపతులకు ఓ కుమారుడు ఉన్నాడు.

గుంటుపల్లి రాజేంద్ర

ఆందోళనకారులతో మాట్లాడుతున్న సీఐ హజరత్తయ్య

కుటుంబాన్ని ఆదుకోవాలని నిరసన

పోస్టుమార్టం అనంతరం గురువారం సాయంత్రం నాలుగున్నర గంటలకు మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించే క్రమంలో... బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ వావిలేటిపాడు అడ్డరోడ్డు కూడలిలో బంధువులు, స్థానికులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఎమ్మార్పీఎస్ నాయకులూ వారికి మద్దతు పలికారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయి పరిస్థితి గందరగోళంగా మారింది. పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. సీఐ హజరత్తయ్య ఆందోళనకారులతో మాట్లాడి... బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పడంతో నిరసన విరమించారు. కొండపి సీఐ సోమశేఖర్, సీసీఎస్ సీఐ భీమ్లా నాయక్, సీఐ జగదీష్, ఎస్సైలు మహేంద్ర, డి.శ్రీనివాసరావు అక్కడకు చేరుకు పరిస్థితిని చక్కదిద్దారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

LEASE/ RENT

G+1 (3500 చదరపు అడుగులు) వేర్‌హౌస్ భవనం గోడౌన్, ఆఫీస్, షోరూంలకు అద్దెకు కలదు. గోవర్ధన్ కాటా దగ్గర, ఆటోనగర్ ఫేజ్ 3, గుంటూరు. సంప్రదింపు నెంబరు: +918790945555, +918712345233

JOBS

కావేరి గ్రాండ్ హోటల్ ఒంగోలు నందు పనిచేయుటకు అనుభవం గల లేడి రిసెప్షనిస్ట్ & నైట్ డ్యూటి రిసెప్షనిస్ట్ (Male) కావలెను. ✆ 75692 35857.

రజా హిందూస్తాన్ నిధి బ్యాంకు ఒంగోలు బ్రాంచ్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, అసిస్టెంట్ లోన్ ఆఫీసర్ కావలెను. ✆ 83282 81861

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to ఏదేని డిగ్రీ. జీతం:అర్హత, అనుభవమునుబట్టి 16-35 వేల వరకు. 9394667788.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

దేశాభివృద్ధికి పాటుపడిన వాజ్‌పేయీ

● వాడవాడలా జయంతి వేడుకలు

మార్కాపురం పట్టణం: మాజీ ప్రధాని వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయీ పాటుపడ్డారని తెదేపా, భాజపా నాయకులన్నారు. తెదేపా కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పలువురు ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెదేపా, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

◗ **కంభం:** మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతిని పురస్కరించుకొని స్థానిక భాజపా కార్యాలయం, చౌక్ సెంటర్‌లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు బాదం కిశోర్, మనోహర్, శ్రీను, మురళి పాల్గొన్నారు.

◗ **మార్కాపురం పట్టణం:** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ సేవలు మరువలేనివని నియోజకవర్గ భాజపా ఇన్‌ఛార్జి పి.వి.కృష్ణారావు అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని గాంధీపార్కు వద్ద వాజ్‌పేయీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.లక్ష్మి, సుబ్బారావు, కిరణ్, సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ◗ **పొదిలి:** ప్రజాసేవయే నిజమైన దేశసేవగా పనిచేసిన నాయకుడు దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ అని భాజపా నాయకులు అన్నారు. వాజ్‌పేయీ జయంతి సందర్భంగా పొదిలిలోని భాజపా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్ష, కార్యదర్శి డి.రమణారెడ్డి, ఖాదర్ బాషా, నాయకులు మాగులూరి రామయ్య, కె.సుబ్బారెడ్డి, ఎ.లక్ష్మణ్, సురేష్‌బాబు, కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కంభంలో వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న భాజపా నాయకులు

మాట్లాడుతున్న తెదేపా నేత గోన చెన్నకేశవులు

కేసులు బనాయించడం వైకాపా సంస్కృతి

కంభం, న్యూస్‌టుడే: మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కుందురు నాగార్జునరెడ్డి వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సరికాదని రాష్ట్ర ఎడ్యుకేషన్ కార్పొరేషన్ డైరెక్టర్, తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన చెన్నకేశవులు అన్నారు. స్థానిక తెదేపా పార్టీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ టీ దుకాణంలో ఫ్లెక్సీ విషయంలో జరిగిన గొడవ విషయం పూర్తిగా తెలుసుకోకుండా దళితుడిపై దాడి చేయడం ఎంత వరకూ సమంజసమని ప్రశ్నించారు. తెదేపా ఎప్పటికీ అక్రమ కేసులు పెట్టదన్నారు. వైకాపాకే అక్రమ కేసులు పెట్టే సంస్కృతి ఉందన్నారు. తెదేపా ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా సాగుతోందన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు తోట వెంకట శ్రీనివాసరావు, ఎస్సీ నాయకులు దానియేల్, సంజయ్, ఆరేపల్లి మల్లికార్జున, కోటయ్య, శ్రీను, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

కొత్త జిల్లాపై అభ్యంతరాలు తెలపండి

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లాపై అభ్యంతరాలుంటే ఈ నెల 28వ తేదీ వరకు జిల్లా కలెక్టర్‌కు వాట్సాప్ ద్వారా పంపించవచ్చని మార్కాపురం విద్యావంతులు- వేదావంతుల వేదిక నాయకులు ఓరుగంటి మల్లిక్, అన్నపూరెడ్డి వీరారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వాట్సాప్ నెంబరు 888661 6001కు పంపించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని మార్కాపురం ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గాన్ని కలపాలని ఇప్పటికే సుమారు వెయ్యికి పైగా వినతులు వచ్చినట్లు వారు తెలిపారు.

సామాజిక సేవ.. ఆధ్యాత్మిక తోవ

తరుణి

సామాజిక సేవా కార్యకర్తగా, మానవతా సేవాసంస్థ ప్రతినిధిగా, కోలాటం శిక్షకురాలిగా రాణిస్తున్నారు మార్కాపురం పట్టణానికి చెందిన గుంటక వనజాక్షి. మహిళలు వంటింటికే పరిమితం కారాదని.. ప్రతి విజయం వెనుక తమ పాత్ర ఉంటుందని ఆమె చాటిచెబుతున్నారు. పలువురు విద్యార్థులు, యువతులకు శిక్షణలిస్తూ.. ఆలయాల్లో ఉచిత ప్రదర్శనలిస్తూ ముందుకు సాగుతున్నారు. - న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

శ్రీశైలంలో బృంద సభ్యులతో కలసి కోలాట ప్రదర్శన

వనితలకు ఆదర్శంగా వనజాక్షి

మానవతా కమిటీ సభ్యులతో కలిసి పేద విద్యార్థికి ల్యాప్‌ట్యాప్ అందిస్తూ..

మార్కాపురానికి చెందిన వనజాక్షి 'లక్ష్మీనారాయణస్వామి కోలాట సేవా బృందం' స్థాపించి మహిళలకు శిక్షణ ఇస్తున్నారు. తద్వారా శారీరక, మానసిక ఒత్తిళ్ల నుంచి తాము బయట పడుతున్నామని తర్ఫీదు పొందిన వారు చెబుతున్నారు. ఇప్పటికే వందల మందికి శిక్షణ ఇచ్చారు. ఆమె బృందంలో ప్రస్తుతం 350 మంది సభ్యులున్నారు. భారతీయ సంస్కృతికి అద్దంపట్టేలా ఆమె ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. జాతర్లు, పండుగలు, తిరునాళ్ల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల ఈమె బృందం చేసే కోలాట ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

ఏటా వందలాది ప్రదర్శనలు..

40 మంది మహిళల చొప్పున 9 బృందాలుగా ఏర్పాటుచేసి సంవత్సరం పొడవునా ఉచితంగా దాదాపు 150 కోలాట ప్రదర్శనలిస్తున్నారు. బృంద సభ్యుల్లో ఈమెకు జి.అరుణ, పి.స్వప్న, ఎం.మల్లీశ్వరి, ఆర్.చంద్రకళ, కె.విజయలక్ష్మి సహకారం అందిస్తున్నారు. వైష్ణవ క్షేత్రాల్లో జరిగే తిరుప్పావై ప్రవచనాల్లో కూడా ఈమె బృందం ప్రత్యేక స్థానం సంపాదించింది. మానవతా సంస్థలో సభ్యురాలిగా ఉంటూ దాతృత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పేద విద్యార్థులకు తనవంతు సాయం అందిస్తున్నారు. గో సంరక్షణకు కృషి చేస్తున్నారు.

సంప్రదాయాలు కాపాడుకోవాలి

సంపాదించిన డబ్బులో కొంతభాగమైన సమాజం కోసం ఖర్చు పెట్టాలన్నది నా భావన. అదే సమయంలో కనుమరుగవుతున్న మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి. దీనికోసం కృషి చేస్తున్నా. - జి.వనజాక్షి

సమైక్యంగా ఉద్యమిస్తే హక్కుల సాధన

ప్రమాణస్వీకారం చేయిస్తున్న హంపీ హేమకూట గాయత్రీ పీఠాధిపతి దయానందపురి మహాస్వామిజీ

బేస్తవారపేట, న్యూస్‌టుడే: సమైక్యంగా ఉద్యమిస్తే హక్కులు సాధించుకోగలమని వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారపేటలో జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. మాజీ ఎంపీ నిమ్మల కృష్ణప్ప, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బీరక సురేంద్ర, తెలంగాణ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు చోళ రాజేశ్వర్, రాష్ట్ర ఆప్కో ఛైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత, తెలంగాణ, ఏపీ దేవాంగ రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగించారు. ముఖ్య అతిథిగా హంపీ హేమకూట గాయత్రీ పీఠాధిపతి దయానందపురి మహాస్వామిజీ హాజరయ్యారు. అనంతరం ఆయన నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని దేవాంగ సామాజిక వర్గం, చౌడేశ్వరీదేవి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చేయూతతోనే పేదల జీవితాల్లో వెలుగు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పేదరికంలో మగ్గుతున్న వారికి చేయూత నివ్వడం వల్ల వారి జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తాయని మానవతా సంస్థ ప్రతినిధులన్నారు. మండలంలోని మన్నెవారిపల్లి గ్రామంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామానికి చెందిన ఆదాంబీ అనే మహిళ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులిచ్చిన సమాచారం మేరకు గురువారం నెలకు సరిపడా నిత్యావసర సరకులు అందించామని వారు తెలిపారు. కార్యక్రమంలో రాము, ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం, చెన్నకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుంగిన దారి.. కర్రతో సరి

కంభం నుంచి రావిపాడు వెళ్లే ప్రధాన రహదారి అంచులో కుంగిపోయి భారీ గుంత పడింది. నిత్యం వందలాది వాహనాలు వెళ్లే ఆ మార్గంలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కంభం నుంచి ఒంగోలు వైపు వెళ్లే వాహనదారులు ఇదే మార్గంలో వెళుతుంటారు. అయితే అక్కడ ఓ కర్రకు మైకా సంచి కట్టి వదిలేశారు. సిబ్బందిని పంపించి గుంతను పూడ్చించేందుకు చర్యలు తీసుకుంటామని రహదారులు భవనాల శాఖ జేఈ పాపారావు తెలిపారు. - కంభం, న్యూస్‌టుడే

కాలువలు లేక.. మురుగునీరు పారక..

పొదిలి బృందావనం అపార్ట్‌మెంట్ లైనులో మురుగునీటి కాలువలు లేవు. దీంతో ఆ ప్రాంతంలోని గృహాలు, అపార్ట్‌మెంట్ల నుంచి వచ్చే వ్యర్థ జలాలు బయటకు వెళ్లేమార్గం లేక రోడ్డు పక్కనే నిలిచిపోతున్నాయి. దీంతో దుర్వాసన వస్తోంది. దోమల బెడద పెరిగింది. చిన్నపిల్లలు ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని స్థానికులు చెబుతున్నారు.
- పొదిలి, న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే

?: పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో ఉన్న విద్యుత్తు కార్యాలయానికి సమీపంలో ఓ చోట వ్యర్థాలతో నిండి మురుగు కాలువ ముందుకు పారడం లేదు. దీంతో అక్కడ దుర్వాసన వెదజల్లుతోంది. సమస్యను పరిష్కరించగలరు
– బి.శేఖర్‌బాబు, పట్టణవాసి

✓: సమస్య మా దృష్టికి రాలేదు. వెంటనే సిబ్బందిని అక్కడకు పంపించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.
–డీవీఎస్.నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం

కొనకనమిట్ల, న్యూస్‌టుడే

?: కొనకనమిట్ల నుంచి చింతగుంట రోడ్డు చిల్ల చెట్లతో మూసుకుపోయింది. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి పూట మూలమలుపులు తెలియక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – రమణయ్య, చింతగుంట

✓: రహదారి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే సమస్య పరిష్కరిస్తాం. –శ్రీనివాసరెడ్డి, పీఆర్ఏఈ

కురిచేడు, న్యూస్‌టుడే

?: మండలంలోని చినారికట్ల కాలువలు వ్యర్థాలతో నిండి అధ్వానంగా ఉన్నాయి. నీరు ముందుకు పారకుండా ఇళ్లలోకి వస్తున్నాయి.
– రామయ్య, చినారికట్ల

✓: గ్రామంలోని కాలువలన్నీ వారంలో శుభ్రం చేయిస్తాం. – శ్రీదేవి, ఈవోపీఆర్డీ

?: పడమర నాయుడుపాలెం పంచాయతీలోని ఎస్సీ కాలనీలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. – అనిల్, స్థానికుడు

✓: వెలగని వీధిదీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటుచేసి సమస్య పరిష్కరిస్తాం.
– మహేష్, సర్పంచి

నీటి పైపునకు మరమ్మతులు

స్పందనకు వందనం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రాయవరం కొమురంభీం ఎస్టీ కాలనీలోని నీళ్ల ట్యాంకు వెళ్లే పైపు మరమ్మతులకు గురై నీరు వృథా అవుతోంది. దీనిపై బుధవారం 'ఈనాడు'లో వచ్చిన వార్తకు స్పందించిన పంచాయతీ సిబ్బంది నీటి పైపునకు మరమ్మతులు చేసి వాల్వు బిగించారు. దీంతో కాలనీవాసుల కష్టాలు దూరమయ్యాయి.

పరిశుభ్రత అందరి బాధ్యత

కంభం, న్యూస్‌టుడే: పరిశుభ్రత అందరి బాధ్యతని తురిమెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాసులు అన్నారు. జాతీయ సేవా పథకం ప్రత్యేక క్యాంపులో భాగంగా విద్యార్థులు పెద్దనల్లకాలువలో గురువారం సచివాలయం, ప్రభుత్వ పాఠశాల తదితర ప్రాంతాల్లోని పరిసరాలను శుభ్రం చేశారు. శుభ్రతపై అవగాహన కోసం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పూర్ణచంద్రుడు, మాధవరావు, సిబ్బంది ఆంజనేయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేస్తున్న విద్యార్థులు

తెదేపా బలోపేతానికి కృషి

మార్కాపురం, న్యూస్‌టుడే: తెదేపా బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ నాయకుడు రాచకొండ మల్లికార్జున అన్నారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా సోషల్ మీడియా కో- ఆర్డినేటర్‌గా తనను నియమించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్త నుంచి పార్టీలో నాయకుడిగా ఎదిగిన మల్లికార్జునను బీసీ సెల్ నాయకులు అభినందనలు తెలిపారు. తనపై పార్టీ పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుని మరింత బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు.

తీరింది కలత.. చిన్నారులకు భవిత

న్యూస్‌టుడే, బేస్తవారపేట

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు భవిత కేంద్రాలు వరంగా మారాయి. విద్యాశాఖ సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కేంద్రాలపై గత వైకాపా ప్రభుత్వం శ్రద్ధ చూపలేదు. బోధకులు, పిల్లలకు బకాయిలను సకాలంలో చెల్లించకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీంతో 21 రకాల వైకల్యాలతో ఉన్న చిన్నారులు పలు సేవలకు దూరమయ్యారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఫిజియోథెరపీ సేవలను పునరుద్ధరించడంతో పాటు రవాణా భత్యాలను విడుదల చేసి అందజేసింది.

జిల్లాలో 38 భవిత కేంద్రాలున్నాయి. వాటి ద్వారా 760 మంది చిన్నారులు లబ్ధి పొందుతున్నారు. దీంతో పాటు ఉన్నత పాఠశాలల్లోనూ కొంతమంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు చదువుతుండగా వారికి ప్రత్యేక ఉపాధ్యాయులు సైతం ఉన్నారు. మరికొంత మంది ఇంటి వద్దనే ఉంటూ తగిన సేవలను పొందుతున్నారు. అయితే ఈ భవిత కేంద్రాల నిర్వహణకు ఒక్కొక్క కేంద్రంలో ఇద్దరేసి చొప్పున ఐఈఆర్పీలు ఉండాలి. కాగా జిల్లావ్యాప్తంగా మొత్తం 76 మంది ఐఈఆర్పీలు ఉండాల్సి ఉండగా 71 మంది మాత్రమే ఉన్నారు. 5 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సాధారణ కదలికలు, కండరాల్లో వైకల్యంతో మెదడు పక్షవాతం, నరాల బలహీనత బారిన పడిన పిల్లలకు కేంద్రాల్లో ఫిజియోథెరపీ సేవలందుతున్నాయి. మూడేసి మండలాలు ఒక క్లస్టర్‌గా చేసి వారంలో ఒక రోజు కండరాల వ్యాయామాలు చేయిస్తున్నారు.

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఫిజియోథెరపీ

ఆ సేవలపైనా..

కూటమి ప్రభుత్వం వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా అర్హులందరికీ అన్ని రకాల భత్యాలు ఇచ్చే ప్రణాళిక చేస్తోంది. భవిత కేంద్రాలకు వచ్చే చిన్నారుల్లో ఎక్కువమందికి స్పీచ్‌థెరపీ అవసరం. ఆ వ్యవస్థ జిల్లాలో ఎక్కడా అందుబాటులో లేదు. ఈ సేవలపై ప్రభుత్వం దృష్టి సారించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. వినికిడి యంత్రాలు, మూడు చక్రాల సైకిళ్లు, కంటి లోపాలున్న వారికి కళ్లజోళ్లు, బుద్ధి మాంద్యంతో ఉన్న వారికి ఎం.ఆర్ కిట్లు సమకూర్చాల్సి ఉంది. ఈ ఏడాది ఆగస్టు నెలలో ఉచిత నిర్ధారణ పరికరాల పరీక్షలు నిర్వహించినా ఇప్పటికీ ఉపకరణాలు చిన్నారులకు అందలేదు.

ఆటిజం కేంద్రాల ఏర్పాటు

వచ్చే ఏడాది జిల్లాలో మున్సిపల్ కేంద్రాల్లోని 7 ప్రాంతాల్లో ఆటిజం కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. అందులో స్పీచ్‌థెరపీతో పాటు, ఆక్యు థెరపీ, ఫిజియోథెరపీ వంటి పలు రకాల సేవలు పిల్లలకు అందుబాటులోకి రానున్నాయి. రవాణా భత్యాలు ఇప్పటికే గత అయిదు నెలలవి జమ అయ్యాయి. మిగిలినవి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో విడుదలయ్యే అవకాశం ఉంది.
పి.నాగేంద్రనాయక్, సహిత విద్య జిల్లా సమన్వయాధికారి

ఎంపీ చెరువులో పోలీసుల దాడులు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: ఎంపీ చెరువు సమీపంలోని కోడిపందేల స్థావరంపై గురువారం స్పెషల్ బ్రాంచి పోలీసులు దాడులు నిర్వహించినట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకుని రూ.8,100 నగదు, రెండు ద్విచక్రవాహనాలు, ఆరు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

భైరవకోనలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ పూజలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రం భైరవకోనను ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ షేక్ ఆయేషాబేగం దంపతులు గురువారం సందర్శించారు. కోనలోని జలపాతాన్ని వీక్షించి కాల భైరవేశ్వరస్వామి, త్రిముఖ దుర్గాంబ, శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎం.కార్తిక్, ఎం.వెంకటరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొండచిలువల పట్టివేత

ముండ్లమూరు, న్యూస్‌టుడే:: వేంపాడు సమీపంలో స్థానికులు వలలో బంధించిన రెండు కొండచిలువలను అటవీ సిబ్బంది గురువారం స్వాధీనం చేసుకున్నారు. మార్కాపురం అటవీ ప్రాంతంలో వాటిని విడిచిపెట్టనున్నట్లు ఎఫ్‌బీవో పూజా అమర, సిబ్బంది నిరంజన్ తెలిపారు.

టంగుటూరులో జాతీయరహదారిపై బస్తాలు

హైవేపై జారిపడిన బస్తాలు

టంగుటూరు సమీపంలో పదహారో నంబరు జాతీయ రహదారిపై గురువారం కనిపించిన దృశ్యమిది. నెల్లూరు జిల్లా కందుకూరు నుంచి విజయవాడ వైపు లారీలో తరలిస్తున్న వంట చెరకు బస్తాలు ప్రమాదవశాత్తు జారి పడ్డాయి. వాటిని అలాగే వదిలేయడంతో అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. సమాచారం తెలుసుకున్న హైవే సిబ్బంది... చోదకులను అప్రమత్తం చేస్తూ రెడ్ కోన్‌లు ఏర్పాటు చేశారు.
- న్యూస్‌టుడే, టంగుటూరు

పర్వదినం వేళ పరవశం

మార్కాపురం, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినం వేళ.. విశ్వాసుల ప్రార్థనలతో చర్చిల్లో సందడి నెలకొంది. పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. దయామయుడు చూపిన బాటలో పయనించాలని ప్రేమ, శాంతిని పంచాలని కోరారు. మార్కాపురంలో ఇన్‌ఛార్జి ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి బుధవారం రాత్రి కేక్ కోసి క్రిస్మస్ వేడుకలకు శ్రీకారం చుట్టారు. పరిపాలనా అధికారి రవీంద్రారెడ్డి, తహసీల్దారు చిరంజీవి పాల్గొన్నారు.

◗ **కంభం:** పట్టణంలోని ఏబీఎం, ఆర్‌సీఎం, సెయింట్ పీటర్స్ తదితర చర్చిల్లో పాస్టర్లు, మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తురిమెళ్ల, పెద్దనల్లకాలువ, యర్రబాలెం, చిన్నకంభం, రావిపాడు, జంగంగుంట్ల, ఎల్.కోట తదితర గ్రామాల్లో పండగను జరుపుకున్నారు.

◗ **రాచర్ల:** రాచర్ల, చోళ్లవీడు, జేపీ చెరువు, ఆకవీడు, అనుమలవీడు, సోమిదేవుపల్లి, గుడిమెట్ట తదితర గ్రామాల్లోని చర్చిలలో పాస్టర్లు, సంఘ కాపరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

◗ **బేస్తవారపేట:** స్థానిక అంబేడ్కర్ కాలనీలో బిలీవర్స్ ఈస్టర్న్‌చర్చి, తెలుగు బాప్టిస్ట్ చర్చి, సీఎస్ఐ చర్చిల్లో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దైవ సందేశాన్ని ఫాదర్ గుర్రం జాన్ రంగయ్య వినిపించారు.

◗ **యర్రగొండపాలెం పట్టణం:** పట్టణంలోని ఎఫ్రాతా, లూథరన్, హోసన్న, సెవెన్త్ డే, తెలుగు బాప్టిస్టు తదితర చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు బైబిల్ సందేశాన్ని వినిపించారు. ఏసు క్రీస్తు చూపిన ప్రేమ మార్గంలో నడవాలన్నారు.

◗ **త్రిపురాంతకం గ్రామీణం:** త్రిపురాంతకంలోని ఏఈఎల్సీ, బాప్టిస్టు, ఆర్సీఎం హోసన్నా, లూథరన్, బేతేలు, పెంతకోస్తు, హెబ్రోన్, షారోన్, బిలీవర్స్, సెవెంత్‌డే చర్చిలలో పాటు అన్ని చర్చిలలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. వీధుల్లో భారీ నక్షత్రాలను ఏర్పాటు చేశారు.

◗ **మార్కాపురం పట్టణం:** పట్టణంలోని వివిధ చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనాలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. ◗ **పొదిలి:** బుధవారం అర్ధరాత్రి నుంచే కొవ్వొత్తులు చేతబట్టి వేడుకలను ప్రారంభించారు. చారిత్రక సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చిలో పాస్టర్ రెవ.టి.జాన్‌విక్టర్ సందేశమిచ్చారు. మార్కాపురం అడ్డరోడ్డులోని ఆర్‌సీఎం మంచికాపరి చర్చి, హోలీ స్పిరిట్‌చర్చి, పిచ్చిరెడ్డి కాలనీలో ఇమ్మానియేలు చర్చి, నేతపాలెం, బాప్టిస్టుపాలెం ప్రాంతాల్లోని చర్చిల్లో సంఘ కాపరులు, ప్రార్థనలు చేశారు.

కంభం : ప్రార్థనల్లో మహిళలు

బేస్తవారపేటలో కేకు కోస్తున్న ఫాదర్ జాన్‌రంగయ్య

క్రిస్మస్ కేక్ కోస్తున్న ఇన్‌ఛార్జి ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, అధికారులు

పొదిలి : ప్రసంగిస్తున్న పాస్టర్ జాన్ విక్టర్, సీటీబీసీలో జరిగిన ప్రార్థనల్లో క్రైస్తవ సోదరులు

మార్కాపురం పట్టణం: చర్చిలో గీతాలాపన

(c) eenadu

కనిగిరి

•కనిగిరి • దర్శి • కొండపి

దర్శి బస్టాండులో వసతుల కల్పన

ఈనాడు కథనానికి స్పందన

దర్శి, న్యూస్‌టుడే: దర్శి ఆర్టీసీ బస్టాండులో వసతుల కల్పనకు అధికారులు చర్యలు తీసుకున్నారు. 'ప్రయాణ ప్రాంగణం... కానవి హీనం' శీర్షికన ఈ నెల 12న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి వారు స్పందించారు. తెదేపా నియోజకవర్గ బాధ్యులు గొట్టిపాటి లక్ష్మి సైతం ఆర్ఎం, పొదిలి డీఎంలతో మాట్లాడారు. దీంతో ప్రత్యేకంగా తాగునీటి ట్యాంకు ఏర్పాటు చేసి కుళాయిలు బిగించారు. నీరు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. మూత్రశాలకు తలుపులు ఏర్పాటు చేయించి, ఇతర మరమ్మతులు చేశారు. నీటి సౌకర్యం కల్పించి వినియోగంలోకి తెచ్చారు. బస్టాండు పరిసరాలను శుభ్రం చేశారు.

భైరవకోనలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ పూజలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రం భైరవకోనను ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ షేక్ ఆయేషాబేగం దంపతులు గురువారం సందర్శించారు. కోనలోని జలపాతాన్ని వీక్షించి కాలభైరవేశ్వరస్వామి, త్రిముఖ దుర్గాంబ, శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎం.కార్తిక్, ఎం.వెంకటరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవార్లకు పొంగళ్ల సమర్పణ

పీసీపల్లి: పోతవరంలో నూతనంగా నిర్మించిన బంగారమ్మ, పోలేరమ్మ ఆలయాల్లో నెల పొంగళ్ల ఉత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పొంగళ్ల నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అమ్మవార్లను దర్శించుకున్నారు. సర్పంచి తిరుపతమ్మ, మురుగమ్మ ఎంపీటీసీ సభ్యుడు చెరుకూరి సతీష్, నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్తు వెలుగుల్లో దర్శిలోని జేవియర్స్ చర్చి

లక్కవరంలో క్రైస్తవ సోదరుల ప్రార్థనలు

కంభాలదిన్నెలో చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

హెచ్.ఎం.పాడు ఆర్సీఎం చర్చిలో ఏర్పాటు చేసిన క్రిబ్

మంత్రి స్వామికి కేకు తినిపిస్తున్న పోలీసులు, నాయకులు

క్రీస్తు జననం... లోక సంబరం

కనిగిరి, దర్శి, కొండపి నియోజకవర్గాల్లో క్రిస్మస్ పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి నుంచే ప్రార్థనా మందిరాల్లో వేడుకలు ఆరంభమయ్యాయి. సంఘకాపరులు దైవ సందేశం వినిపించడంతో పాటు... విశ్వాసులతో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. చర్చిలు విద్యుద్దీపాలంకరణలతో వెలుగులీనాయి. వీధుల్లో ఏర్పాటు చేసిన నక్షత్రాలు కనువిందు చేశాయి. దేవదూతలు, శాంతాక్లాజ్ వేషధారణలతో పిల్లలు అలరించారు. క్రీస్తు జననం తెలియజేస్తూ పలు చోట్ల ఏర్పాటు చేసిన క్రిబ్‌లు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ❖ క్రిస్మస్ కానుకగా పాస్టర్లకు ప్రభుత్వం రూ.51 కోట్ల గౌరవ వేతనం విడుదల చేసినట్లు మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో పోలీసులు, తెదేపా నాయకులతో కలిసి కేకు కోశారు. ❖ పామూరు మండలం కంభాలదిన్నెలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి చేతుల మీదుగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. మోపాడు రిజర్వాయర్ ఛైర్మన్ కొండయ్య, నాయకులు పాల్గొన్నారు. ❖ ముండ్లమూరు మండలం పసుపుగల్లులో తెదేపా దర్శి నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చిన్నారులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ❖ డీజీపేట ఎస్సీపాలెంలో కృష్ణంనాయునిపల్లికి చెందిన తులబందుల సురేంద్ర, రవీంద్ర; దర్శిలో చందలూరులో పీహెచ్‌సీ ల్యాబ్ టెక్నీషియన్ వసంత్; దోసకాయలపాడులో బ్యాంక్ ఆఫ్ బరోడా సహాయ మేనేజర్ నాగార్జునబాబు దంపతులు... పేదలకు దుస్తులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు.- న్యూస్‌టుడే, బృందం

కనిగిరి దుర్గం బాప్టిస్ట్ చర్చిలో దైవ సందేశం వినిపిస్తున్న రెవరెండ్ రాజ్‌కుమార్

పసుపుగల్లులో కేకు కోస్తున్న గొట్టిపాటి లక్ష్మి

సీపీఆర్‌తో ప్రాణాపాయం నుంచి రక్షణ

❖ 'ఈనాడు-ఈటీవీ' అవగాహన సదస్సులో డాక్టర్ కృష్ణ చైతన్య

సీపీఆర్ చేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కృష్ణచైతన్య, చిత్రంలో సీఐ శ్రీనివాసరావు తదితరులు

కనిగిరి, న్యూస్‌టుడే: కార్డియాక్ అరెస్టయిన వారికి సకాలంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు నిలపవచ్చని ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ బి.ఎం.వి.కృష్ణచైతన్య తెలిపారు. 'ఈనాడు-ఈటీవీ', ఒంగోలు చైతన్య కార్డియాక్ సెంటర్ ఆధ్వర్యంలో కనిగిరి పోలీసు స్టేషన్ ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం కార్డియాక్ అరెస్టుతో ప్రతి పది మందిలో ఒకరు మాత్రమే బతుకుతున్నారు... తక్షణ సీపీఆర్ చేస్తే కనీసం అయిదుగురిని కాపాడటానికి వీలుంటుందని పేర్కొన్నారు. గుండె జబ్బులు, ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోవడం, కరెంట్ షాక్, పాముకాటు, భయం తదితరాలు కార్డియాక్ అరెస్టుకు దారితీస్తాయని వివరించారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఏ సమయంలోనైనా ఇది సంభవించవచ్చన్నారు. ఎవరైనా ఆకస్మికంగా కుప్పకూలితే 108కు సమాచారం ఇవ్వడంతో పాటు వెంటనే సీపీఆర్ చేయాలన్నారు. ఒత్తిడి నుంచి ఉపశమనం, జీవనశైలి మార్పులతో గుండెపోటు ముప్పును చాలావరకు నివారించవచ్చని పేర్కొన్నారు. రోజువారీ వ్యాయామం, తక్కువ కొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. సీఐ ఉప్పు శ్రీనివాసరావు మాట్లాడుతూ... పోలీసు ఉద్యోగం అంటేనే ఒత్తిడితో కూడుకున్నదన్నారు. కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించడం, మంచి ఆహారం, వ్యాయామంతో దానిని అధిగమించవచ్చన్నారు. సీపీఆర్ ఎలా చేయాలన్న విషయాన్ని డాక్టర్ కృష్ణచైతన్య ప్రయోగాత్మకంగా చేసి చూపారు. కనిగిరి, హనుమంతునిపాడు ఎస్సైలు టి.శ్రీరామ్, కె.మాధవరావు, ఏబీ సూపర్ స్పెషాలిటీ ల్యాబ్ నిర్వాహకుడు షేక్ నాయబ్‌రసూల్, ఓబీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు తదితరులు పాల్గొన్నారు.

అతివల ఆర్థిక స్వావలంబన

❖ మెప్మా రుణాల సద్వినియోగంతో ముందడుగు

మెప్మా రుణాలను సద్వినియోగం చేసుకుంటూ స్వశక్తితో ముందడుగు వేస్తున్నారు కనిగిరి పట్టణానికి చెందిన పలువురు మహిళలు. వచ్చిన మొత్తాన్ని వృథా చేయకుండా ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకుని విజయవంతంగా సాగుతున్నారు. నెలవారీ కిస్తీలు సక్రమంగా చెల్లిస్తూ తమ పరపతి పెంచుకుంటున్నారు. కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకుంటూ... మరి కొందరికి అవకాశాలు కల్పిస్తున్నారు. అటువంటి కొందరి పరిచయమిది.

– న్యూస్‌టుడే, కనిగిరి

పిండివంటలతో ఉపాధి...

ఏడేళ్ల క్రితం ఓంసాయి పొదుపు గ్రూపు సభ్యురాలిగా చేరారు సింగనబోయిన తిరుపతమ్మ. పిండి వంటలు చేయడంలో అనుభవం ఉండడంతో దానినే ఉపాధి మార్గంగా ఎంచుకున్నారు. మెప్మా ద్వారా బ్యాంకు నుంచి రూ.లక్ష రుణం తీసుకుని... పట్టణంలోని కొత్తపేటలో సంప్రదాయ వంటలైన అరిసెలు, చక్రాలు, కజ్జికాయలు తదితర వంటల తయారీ దుకాణం ఏర్పాటు చేశారు. రోజువారీ అమ్మకాలతో పాటు పండగలు, శుభకార్యాలకు ఆర్డర్లు తీసుకుంటున్నారు. రుచి, నాణ్యత బాగుండడంతో క్రమంగా అమ్మకాలు పెరిగాయి. ప్రస్తుతం మరో ఇద్దరు మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. ఆమె భర్త వ్యాపారంలో అండగా నిలుస్తున్నారు. ఖర్చులన్నీ పోనూ నెలకు రూ.25 వేల మేర ఆదాయం లభిస్తున్నట్లు చెప్పారామె.

వస్త్ర దుకాణంతో రాణింపు

గార్లపేట రోడ్డులో ఉంటున్న పైడిమర్రి వెంకటలక్ష్మీ కళావతి... తొమ్మిదేళ్లుగా వాసవీ మహిళా సంఘంలో సభ్యురాలిగా కొనసాగుతున్నారు. మెప్మా ద్వారా వచ్చిన రూ.లక్ష రుణంతో పాటు తన వద్ద ఉన్న మరికొంత మొత్తం కలిపి ఇంటి ముందు భాగంలో వస్త్ర దుకాణం ఏర్పాటు చేశారు. భర్త అంజనేయులు సహకారంతో దూర ప్రాంతాల నుంచి తక్కువ ధరకు దుస్తులు తెచ్చి... నామమాత్రపు లాభానికే ఇక్కడ అమ్మకానికి పెడుతున్నారు. క్రమంగా వినియోగదారుల నుంచి ఆదరణ పెరగడంతో... దుకాణంలో మరో ఇద్దరిని నియమించారు. నెలకు సగటున రూ.30 వేల మేర ఆదాయం వస్తోందని... ఉన్నంతలో సంతోషంగా జీవిస్తున్నామని ఆమె తెలిపారు.

పీటల తయారీతో ఆదాయం

మిగతావారికి భిన్నంగా పీటల తయారీని ఉపాధి మార్గంగా ఎంచుకుని రాణిస్తున్నారు... కనిగిరి పట్టణం సుభాష్ రోడ్డుకు చెందిన ఎన్.సుబ్బరత్నం. పదేళ్ల క్రితం సిద్ధేశ్వర గ్రూపులో చేరి బ్యాంకు ద్వారా రూ.2 లక్షల మేర రుణం తీసుకున్నారు. ఇంట్లోనే పెళ్లి పీటలు, అప్పడాల తయారీ, సాధారణ అవసరాలకు వినియోగించే పీటల తయారీ ప్రారంభించారు. స్థానికంగా విక్రయించడంతో పాటు... ఇతర ప్రాంతాల్లో విక్రయించే వ్యాపారులకు టోకుగా అందజేస్తున్నారు. భర్త కష్టానికి తన సంపాదన జత చేస్తూ కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. మరో మహిళకూ ఉపాధి కల్పిస్తున్నారు. నెలకు రూ.20 వేల మేర ఆదాయం లభిస్తున్నట్లు ఆమె చెప్పారు.

కొండచిలువల స్వాధీనం

ముండ్లమూరు: వేంపాడు సమీపంలో స్థానికులు వలలో బంధించిన రెండు కొండచిలువలను అటవీ సిబ్బంది గురువారం స్వాధీనం చేసుకున్నారు. మార్కాపురం అటవీ ప్రాంతంలో వాటిని విడిచిపెట్టనున్నట్లు ఎఫ్‌బీవో పూజా అమర, సిబ్బంది నిరంజన్ తెలిపారు.

వరిగడ్డి దగ్ధం

దొనకొండ: చందవరంలో వరిగడ్డివామి దగ్ధమైంది. గ్రామానికి చెందిన రైతు లాగా రామయ్య ఇటీవలే మూడు ట్రక్కుల గడ్డిని రూ.50 వేలకు కొనుగోలు చేసి కుప్పగా వేశారు. గురువారం మధ్యాహ్నం దానికి నిప్పు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న మార్కాపురం అగ్నిమాపక సిబ్బంది మంటలు మరింత విస్తరించకుండా అదుపు చేశారు.

దర్శిలో గాయత్రీ మహాయజ్ఞం

దర్శి, న్యూస్‌టుడే: అఖిల విశ్వగాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో గురువారం దర్శి పుచ్చలమెట్టలో గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించారు. సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ క్రతువు లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి గాయత్రీ మహామంత్ర పుస్తకాలను అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114, దర్శి: 9848671678, కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?:**హనుమంతునిపాడు:** లింగారెడ్డిపల్లిలో డీప్ బోర్లు పనిచేయక నీటి కోసం స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.– **ఆర్.రాజయ్య**

✓: వీలైనంత త్వరగా మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరిస్తాం.

– **శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

?: **కొండపి గ్రామీణం:** కొండపి పంచాయతీలో దోమల సమస్య తీవ్రంగా ఉంది. రాత్రీ పగలన్న తేడా లేకుండా దండయాత్ర చేస్తున్నాయి.– **మహేష్**

✓: దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం.

– **రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి**

?: **సింగరాయకొండ గ్రామీణం:** సింగరాయకొండ ప్రధాన రహదారి విభాగినిపై సమీప దుకాణదారులు వ్యర్థాలు పోస్తున్నారు. కుక్కలు వాటిని చిందరవందర చేస్తుండడంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.– **శ్రీకాంత్**

✓: పారిశుద్ధ్య కార్మికులు పూర్తిస్థాయిలో విధులకు హాజరు కాక సమస్య నెలకొంది. వెంటనే రోడ్డు వెంబడి చెత్త తొలగించి సంపద కేంద్రానికి తరలిస్తాం.

?:**సింగరాయకొండ గ్రామీణం:** గోపాలనగర్‌లో రాత్రీపగలన్న తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతున్నాయి.– **రమేష్**

✓: పరిశీలించి... తగిన చర్యలు తీసుకుంటాం.

– **రమేష్, ఈవోపీఆర్డీ**

?:**మర్రిపూడి:** వేమవరం ఎస్సీ కాలనీలో బోరు పాడవడంతో నీటికి ఇబ్బంది పడుతున్నాం.

– **రమేష్**

✓: మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం.

– **నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి**

విజేతలతో పాఠశాల ఉపాధ్యాయులు

క్విజ్‌లో ప్రతిభ చాటారు

దర్శి, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా తూర్పువెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులు పాల్గొని ఇచ్చిన ప్రశ్నావళికి చక్కగా సమాధానాలిచ్చారు. సీహెచ్.అర్చన, టి.వర్షిణి, జె.గురుహేమలత ప్రతిభ చాటి తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపధ్యాయుడు ప్రకాశరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు అనిల్ కుమార్, రమణ, ప్రమీలారాణి, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, పిచ్చయ్య, రామకృష్ణ, నారాయణ పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ

పామూరు, న్యూస్‌టుడే: ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.9 లక్షలతో ఇనిమెర్లలో ఏర్పాటు చేయనున్న ఆర్వో ప్లాంట్‌కు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్, సర్పంచి సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి గురువారం భూమి పూజ చేశారు. పనులు పూర్తయితే గ్రామస్థులకు శుద్ధ జలాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామానికి చెందిన నెల్లూరు మున్సిపల్ కమిషనర్ ఎద్దుల ఓబులేసు, స్థానికులు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయ హుండీ చోరీ

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: సీతారామపురంలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ ఆలయం హుండీని దొంగలు పగలగొట్టి నగదు దోచుకుపోయారు. గురువారం ఉదయం గ్రామస్థులు గుర్తించారు. ఎంత మొత్తం ఉన్నదీ తెలియదని స్థానికులు తెలిపారు.

వాజ్‌పేయీకి నివాళి

దర్శి, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాడపాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో దర్శి ఉప కారాగారంలోని ఖైదీలకు గురువారం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. భాజపా నాయకులు ఆంజనేయులు, అమరేశ్వరరావు, శివరోటాచారి, జైలర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పామూరు, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు వీధిలోని భాజపా కార్యాలయంలో వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకుడు కొండిశెట్టి వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పామూరులో వాజ్‌పేయీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

దర్శి, న్యూస్‌టుడే: ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. దర్శి ఏఎంసీ వద్ద గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఎర్రఓబనపల్లికి చెందిన బాదం గురవారెడ్డి పశువుల దాణా కోసం ద్విచక్ర వాహనంపై దర్శి వచ్చారు. తిరుగు ప్రయాణంలో సీతారామపురానికి చెందిన పుల్లయ్యను ఎక్కించుకుని వెళ్తున్నారు. ఇదే సమయంలో దర్శి వైపు వస్తున్న ఆటో ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. 108లో దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళి తెలిపారు.

ద్విచక్రవాహనం ఢీకొని...: టంగుటూరు: టంగుటూరుకు చెందిన పి.సూర్యనారాయణ హైవే సర్వీసు రోడ్డులో నడిచి వెళ్తుండగా... ఒంగోలు నుంచి చింతలపాలెం వెళ్తున్న ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టింది. గురువారం సాయంత్రం చోటుచేసుకున్న ఘటనలో ఆయన కాలికి తీవ్ర గాయాలయ్యాయి. హైవే సిబ్బంది అంబులెన్స్‌లో ఒంగోలు తరలించారు.

ప్రజల మనిషి పోతుల చెంచయ్య

చెంచయ్య విగ్రహం వద్ద అంజలి ఘటిస్తున్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, మాజీ ఎమ్మెల్యే రామారావు

టంగుటూరు, న్యూస్‌టుడే: ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పోతుల చెంచయ్య అని వక్తలు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు నివాసంలో గురువారం నిర్వహించిన 29వ వర్ధంతి కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆదెన్న తదితరులు హాజరయ్యారు. టంగటూరు బొమ్మల కూడలి, జమ్ములపాలెం, కాకుటూరిపాలెం గ్రామాల్లోని విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. చెంచయ్యతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఎంపీ మాగుంట గుర్తుచేసుకున్నారు. ఆయనకు తగ్గ వారసుడు రామారావు అని మంత్రి స్వామి పేర్కొన్నారు. చదలవాడ వేణు, చిడిపోతు కోటేశ్వరరావు, రావూరి సతీష్‌బాబు, లక్ష్మయ్య, కామినేని కోటేశ్వరరావు, పోతుల చెంచయ్య ఫౌండేషన్ ప్రతినిధి కసుకుర్తి శ్రీధర్, కామని నాగశ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర, నాయకులు

తెదేపా క్యాలెండర్ ఆవిష్కరణ

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గురువారం ఆవిష్కరించారు. జిల్లా షీప్ సొసైటీ ఛైర్మన్ తోడేటి గోపి, తెదేపా మండల అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, నాయకుడు గుంటిమడుగు శ్రీనివాసవర్మల సహకారంతో వీటిని ముద్రించారు. మాజీ ఎంపీపీ టి.పెదఅల్లూరయ్య, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు బి.వెంకటేశ్వర్లు, సర్పంచి ఎస్.పద్మావతి, ఉప సర్పంచి పి.నరసయ్య, సొసైటీ ఛైర్మన్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కృష్ణయ్య కుటుంబానికి మంత్రి పరామర్శ

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కట్టవారిపాలెంలో గురువారం నిర్వహించిన కొల్లా కృష్ణయ్య వర్ధంతి సభలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, తెదేపా నేత దామచర్ల పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి... పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. తెదేపా ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రామయ్య చౌదరి, మండల అధ్యక్షడు వసంతరాయుడు పాల్గొన్నారు.

తెదేపా పార్లమెంట్ కమిటీలో చోటు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: తెలుగుదేం పార్టీ రాష్ట్ర అధిష్టానం ప్రకటించిన తెదేపా ఒంగోలు పార్లమెంట్ కమిటీలో సి.ఎస్.పురం మండలానికి చెందిన ఇద్దరికి చోటు దక్కింది. ఉపాధ్యక్షుడిగా కొండబోయినపల్లికి చెందిన బొర్రాజు శ్రీను, కార్యనిర్వాహక కార్యదర్శిగా వి.బైలుకు చెందిన మాజీ సర్పంచి మాలకొండయ్య సతీమణి నాగిశెట్టి చెన్నమ్మ ఎంపికయ్యారు. తమకు అవకాశం కల్పించిన పార్టీ నేతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

గుంతల దారితో చింత

'తాళ్లూరు - తూర్పుగంగవరం' ప్రధాన రహదారిలో కొత్తపాలెం చెరువు వద్ద పరిస్థితి ఇది. కల్వర్టుకు పశ్చిమం వైపు పెద్ద పెద్ద గోతులు ఏర్పడి... దగ్గరగా వచ్చేవరకు కనిపించక పోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్ అండ్‌బీ డీఈ గోపీకృష్ణను సంప్రదించగా... వీలైనంత త్వరలో మరమ్మతులు చేపడతామని తెలిపారు.

– న్యూస్‌టుడే, తాళ్లూరు

రోడ్డుపైనే మురుగు

దర్శి నుంచి టీఎస్ పురం, బొద్దికూరపాడు వెళ్లే ప్రధాన మార్గంలో కొర్లమడుగు వద్ద పరిస్థితి ఇది. కాలువలు సరిగా లేక రహదారికి ఇరువైపులా మురుగు చేరి అటుగా వెళ్లే పాదచారులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాల సమయంలో పరిస్థితి మరింత దిగజారుతోంది. గ్రామంలోని ఇతర దారులూ ఇలానే ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. సమస్యను మండల పరిషత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా... కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, దర్శి

హైవేపై జారిపడిన బస్తాలు

టంగుటూరు సమీపంలో పదహారో నంబరు జాతీయ రహదారిపై గురువారం కనిపించిన దృశ్యమిది. నెల్లూరు జిల్లా కందుకూరు నుంచి విజయవాడ వైపు లారీలో తరలిస్తున్న వంట చెరకు బస్తాలు ప్రమాదవశాత్తు జారి పడ్డాయి. వాటిని అలాగే వదిలేయడంతో అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. సమాచారం తెలుసుకున్న హైవే సిబ్బంది... చోదకులను అప్రమత్తం చేస్తూ రెడ్ కోన్‌లు ఏర్పాటు చేశారు.

– న్యూస్‌టుడే, టంగుటూరు

ప్రహరీ లేక చిక్కులు

తాళ్లూరు మండలం నాగంబొట్లపాలెం ప్రాథమిక పాఠశాల (ఏఏ)కు ప్రహరీ లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక్కడ ఒకటి, రెండు తరగతులతో పాటు అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. ప్రహరీ లేకపోవడంతో కొందరు వ్యక్తులు తమ వాహనాలను పాఠశాల ఆవరణలోనే నిలుపుతుండడం, పశువులు లోపలకు వస్తుండడంతో చిన్నారులు అవస్థలు పడుతున్నారు. రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, తాళ్లూరు

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

భైరవకోనలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ పూజలు

ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో ఆయేషాబేగం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రం భైరవకోనను ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ షేక్ ఆయేషాబేగం దంపతులు గురువారం సందర్శించారు. కోనలోని జలపాతాన్ని వీక్షించి కాలభైరవేశ్వరస్వామి, త్రిముఖ దుర్గాంబ, శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎం.కార్తిక్, ఎం.వెంకటరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటితో సీపీఐ ఉత్సవాల ముగింపు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సీపీఐ శత వార్షిక ఉత్సవాల ముగింపు సందర్భంగా ఒంగోలులోని పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం 9 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ తెలిపారు. అనంతరం నగరంలో ద్విచక్ర వాహన ర్యాలీ చేపడతామని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని కోరారు.

బాలసదన్‌లో కేకు కోస్తున్న కలెక్టర్ రాజాబాబు సతీమణి సుజాత, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి సువర్ణ

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులు

ఒంగోలు మండలం ఉలిచిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు

ఒంగోలు జేఎంబీ చర్చిలో పాటలు పాడుతున్న మహిళలు

సుజాతనగర్‌లోని మన్నా చర్చిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

జేఎంబీ చర్చిలో ప్రార్థనల్లో నిమగ్నమై....

ఏసుక్రీస్తు మార్గం.. అనుసరణీయం

● ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ పండగ సందర్భంగా గురువారం ఒంగోలు నగరం, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో పట్టణాలు, గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని వివరించారు. శాంతి దూతగా భూమి మీద అవతరించిన ఏసుక్రీస్తు బోధనలను ప్రజలంతా స్వీకరించి సుఖమయ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. మహిళా బృందాలు క్రైస్తవ కీర్తనలను ఆలపించాయి. పలుచోట్ల దుస్తుల పంపిణీ, ఇతర సేవాకార్యక్రమాలు చేపట్టారు. ● సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ తన కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. నియోజకవర్గంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ కేకులను కత్తిరించారు. ఒంగోలులో ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలను జరుపుకొన్నారు. కలెక్టర్ రాజాబాబును ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతినిధి జెస్సీ బాబు పర్యవేక్షణలో సంఘస్థులు కొప్పోలు శ్రీనివాసరావు, సుమంత్‌లు నలుగురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు ● మద్దిపాడులోని విలియం కేరీ మెమోరియల్ తెలుగు బాప్టిస్టు చర్చిలో జరిగిన వేడుకల్లో మాజీమంత్రి మేరుగ నాగార్జున పాల్గొన్నారు. ● ఒంగోలు రామనగర్‌లోని బాలసదన్‌ను కలెక్టర్ రాజాబాబు సతీమణి సుజాత సందర్శించి పిల్లలతో కలిసి క్రిస్మస్ వేడుకలను జరుపుకొన్నారు. కేకు కోసి, పిల్లలకు మిఠాయిలు అందజేశారు. బాలసదన్‌లో ఉంటున్న పిల్లలు బాగా చదువుకుని జీవితంలో పైకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి సువర్ణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ● ఒంగోలు నగరంలోని ప్రధానమైన జేఎంబీ చర్చితోపాటు, ఇతర ప్రార్థనాలయాల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహిళలు, యువతులు, చిన్నారులు క్రిస్మస్ గీతాలు ఆలపించారు. ● సుజాత నగర్‌లోని మన్నా చర్చిలో జరిగిన వేడుకల్లో పాస్టర్ సుదర్శన్‌రావు క్రిస్మస్ సందేశాన్ని వివరించారు. అనంతరం చిన్నారులతో కలిసి కేకే కోశారు. సంఘస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బృందం

ఒంగోలు పునీత చిన్నతేరీసమ్మ దేవాలయంలో...

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?:నాగులుప్పలపాడులో మురుగు కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. దీంతో మురుగు నీరు ముందుకు సాగని పరిస్థితి.
– వెంకట్రావు, గ్రామస్థుడు

✓: వెంటనే పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. – శరత్, పంచాయతీ కార్యదర్శి

?:మద్దిపాడు మండలం లింగంగుంట నుంచి ఏడుగుండ్లపాడు వెళ్లే మార్గంలో వ్యర్థాలు పారబోస్తున్నారు. గాలి వీచినప్పుడు అవి రహదారి మీదకు వస్తున్నాయి. ఆ మార్గంలో ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – బి.శ్రీకాంత్ గ్రామస్థుడు

✓:పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి తక్షణమే చెత్తను తొలగింపజేయిస్తాం. మళ్లీ అక్కడ ఎవరూ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. – లావణ్య, పంచాయతీ కార్యదర్శి, లింగంగుంట

?:ఒంగోలు నగరంలో 2018లో సైన్స్ సెంటర్, ప్లానిటోరియం నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పనులు జరగలేదు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చినందున వాటి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.
– కొల్లా మధు, సిటిజన్ ఫోరం అధ్యక్షుడు

✓: ఈ విషయాన్ని ఎమ్మెల్యే దామచర్ల దృష్టికి తీసుకెళ్లి వాటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాము. – కె.వెంకటేశ్వరరావు, కమిషనర్

?:మంగమూరు రోడ్డు నుంచి సమతానగర్‌కు వెళ్లే మార్గంలో దుర్గమ్మ గుడి వెనుక గల ఇళ్ల మధ్య రెండు వీధి దీపాలు వెలగడం లేదు.
– కోటేశ్వరరావు

✓: రెండు రోజుల్లో విద్యుత్తు విభాగం సిబ్బందిని పంపించి వీధిదీపాలకు మరమ్మతులు చేయిస్తాం. –ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

?: కొత్తపట్నం మండలం మడనూరు బీచ్‌లో ఎంతో కాలం నుంచి వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దీంతో తీరంలో ఉండలేకపోతున్నాం. దుర్వాసన వస్తుండడంతో ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి. అధికారులు స్పందించి వ్యర్థాలను వెంటనే తొలగించాలి.
–విక్రమ్, పర్యాటకుడు

✓: తీరప్రాంతంలో వ్యర్థాలను జేసీబీ సహాయంతో వెంటనే తొలగింపజేయిస్తాం. స్థానికులు, పర్యాటకులు మళ్లీ తీరంలో చెత్తవేయకుండా అవగాహన కల్పిస్తాం.
–బాలాజీనాథ్, పంచాయతీ కార్యదర్శి

-న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు, మద్దిపాడు,ఒంగోలు నగరం, కొత్తపట్నం

తాగునీరు వృథా

ఒంగోలు నగరంలోని కొత్తపట్నం బస్టాండ్ నుంచి మిరియాలపాలెం సెంటర్‌కు వెళ్లే మార్గంలో కూడలి వద్ద చిత్రమిది. పైపు లైన్ వాల్వ్ లీకేజీ కారణంగా తాగు నీరు వృథాగా పోతున్న పరిస్థితి. రోజుల తరబడి సమస్య ఇలాగే ఉన్నా సిబ్బంది పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

ధనుర్మాసం.. ఆధ్యాత్మిక వైభవం

చీమకుర్తిలోని పలు ఆలయాల్లో ధనుర్మాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. రోజూ వేకువ జామునే మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకుని పూజల్లో పాల్గొంటున్నారు. ఆయా క్షేత్రాల్లో గోదాదేవి వ్రతాలు నిర్వహిస్తున్నారు. సామూహిక విష్ణు సహస్ర పారాయణం జరుగుతోంది. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నారు. చీమకుర్తి వేణుగోపాల స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలను చిత్రంలో చూడవచ్చు. -న్యూస్‌టుడే, చీమకుర్తి

రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మనుస్మృతి దహన దినోత్సవం సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఒంగోలులోని కార్యాలయం వద్ద గురువారం మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ.. మనువాదాన్ని మట్టుబెట్టేందుకే మనుస్మృతిని దహనం చేస్తున్నట్లు తెలిపారు. అంటరాని తనం, కుల, స్త్రీల పట్ల వివక్షకు వ్యతిరేకంగా మనుస్మృతిని బీఆర్ అంబేడ్కర్ బహిరంగంగా దహనం చేశారని తెలిపారు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సమితి నాయకులు దారా అంజయ్య, రఘురామ్, వి.శ్రీనివాసరావు, డి.రమణయ్య పాల్గొన్నారు.● చీమకుర్తి: కులనిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రాంబాబు, పి.కొండలు, పి.గంగయ్య, బి.మల్లికార్జున, సీహెచ్.బాబు, ఇ.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి ప్రతులు దహనం చేస్తున్న దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు

కాలనీలు.. సమస్యలకు నిలయాలు

● దుర్వాసన, దోమలతో ప్రజల ఇక్కట్లు ● అధికారులు పట్టించుకోవాలని వినతి

న్యూస్‌టుడే, మద్దిపాడు

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2004-2009 మధ్య కందుల ఓబుల్‌రెడ్డి(గుండ్లకమ్మ) జలాశయం నిర్మించడంతో మద్దిపాడు మండల పరిధిలోని గార్లపాడు, మడియాపూడి, బూరేపల్లి ముంపు గ్రామాలుగా మిగిలాయి. 16వ జాతీయ రహదారి పక్కనున్న గుండ్లపల్లి సమీపంలో గార్లపాడు, మడియాపూడి గ్రామాల వారికి, పారిశ్రామిక వాడ సమీపంలో బూరేపల్లి వాసులకు ప్రభుత్వ నిధులతో పునరావాస కాలనీలు ఏర్పాటు చేశారు. పాఠశాల, దేవాలయం, రహదారులు, కాలువలు, సామాజిక భవనాలు, రక్షిత మంచినీటి పథకం తదితర వసతులు కల్పించారు. అనంతరం వాటి నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యంతో పునరావాస కాలనీల్లో సమస్యలు తిష్ట వేశాయి.

పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తం..

గార్లపాడు, మడియాపూడి, బూరేపల్లి పునరావాస కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. పలు చోట్ల కాలువలు ఆక్రమణలకు గురయ్యాయి. మరికొన్ని చోట్ల పూడిపోయి చెట్లు మొలిచాయి. రహదారులపైనే రాకపోకలకు అడ్డంకిగా గేదెలు కట్టివేయడంతో పాటు, పేడ దిబ్బలు పోయడంతో దుర్వాసన వస్తోంది. దోమల బెడదతో నిద్ర లేకుండా చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. అంతర్గత రహదారుల్లో కంప చెట్లు అల్లుకుపోయి రాకపోకలకు అడ్డంకిగా మారాయి. పాఠశాల ముందే డ్రైనేజీ మురుగు నీరు నిలిచి దుర్వాసన వస్తోంది. చిన్న వర్షానికి సైతం మడియాపూడి కాలనీ పాఠశాలలో నీరు చేరి తరగతులకు ఆటంకం కలుగుతుంది. ప్రజలకు మంచినీరు అందించేందుకు రక్షిత నీటిపథకాలను నిర్మిస్తే వాటి నిర్వహణను మరిచారు. 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయాలనే నిబంధనను ఎవరూ పట్టించుకోవడం లేదు. పునరావాస కాలనీల్లో సమస్యలు తిష్ట వేయడంతో కాలనీ వాసులు పీజీఆర్ఎస్‌లో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన జేసీ రోణంకి గోపాలకృష్ణ అక్టోబరు 24న పర్యటించి పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన చేయాలని అధికారులను ఆదేశించారు. వాటిలో కొన్ని పరిష్కారమైనా ఘడియాపూడి కాలనీ శ్మశాన వాటిక సమస్యపై నేటికీ అడుగు ముందుకు పడలేదు.

ఘడియాపూడి కాలనీలో పిచ్చి మొక్కలతో మురుగు కాలువ

గృహిణి.. కోలాట కళాకారిణి!

న్యూస్‌టుడే, చీమకుర్తి

చీమకుర్తి హరిహర క్షేత్రంలో వేంకటేశ్వరుని చెంత మహిళల కోలాట బృందం

వారి లక్ష్యం ఎలాగైనా తిరుమల వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద కోలాట ప్రదర్శన చేయడం. అనుకున్నదే తడవుగా మహిళలంతా కలిసి బృందంగా ఏర్పడ్డారు. ప్రత్యేకంగా శిక్షకురాలిని పిలిపించుకుని నేర్చుకున్నారు. తమ బృందానికి శ్రీకృష్ణ కోలాట బృందంగా పేరు పెట్టుకున్నారు. చీమకుర్తికి చెందిన ఈ మహిళల కోలాట బృందం ప్రస్తుతం తమ ప్రదర్శనలతో పలువురి ప్రశంసలందుకుంటుంది.

ఆధ్యాత్మిక భావం.. మానసిక ఆనందం..

చీమకుర్తి పురపాలక సంఘం పరిధిలోని 12, 13 వార్డుల్లోని సుమారు 30 మంది గృహిణులు ఓ బృందంగా ఏర్పడి 40 రోజులపాటు కోలాటం నేర్చుకున్నారు. కందుకూరుకు చెందిన హైమావతి వద్ద ప్రత్యేక శిక్షణ పొందారు. కలియుగ దైవమైన శ్రీనివాసుని వద్ద తమ కళను ప్రదర్శించాలని ఆశయంతో రెండేళ్లుగా పండగలు, గ్రామదేవతల ఉత్సవాలు, ఆలయ వార్షికోత్సవాల్లో ప్రదర్శనలిస్తున్నారు. కోలాటం వల్ల ఆధ్యాత్మిక భావనతోపాటు, శారీరక ఆరోగ్యం, మానసిక ఆనందం కలుగుతుందని చెబుతున్నారు. స్నేహభావం సైతం పెంపొందుతుందని కారణంతో ఈ కళారూపం వైపు మొగ్గుచూపినట్లు ఈ బృందానికి నాయకత్వం వహిస్తున్న గోరంట్ల అంజని చెబుతున్నారు. ఇప్పటి వరకు సుమారు పది ప్రదర్శనలు ఇచ్చారు. శివరాత్రి సందర్భంగా పరమేశ్వరుని నగరోత్సవం, గురుపౌర్ణమి రోజున సాయిబాబా ఊరేగింపులో వీరు కోలాటం ప్రదర్శించారు. ఈ నెల 19న జరిగిన చీమకుర్తిలో వేంకటేశ్వర స్వామి నగరోత్సవంలోను కోలాటంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు, యువతులు సైతం కోలాటం నేర్చుకునేలా వారిలో స్ఫూర్తి నింపుతామని మహిళలు చెబుతున్నారు.

జూదరుల అరెస్టు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి క్రిష్టియన్ పాలెం శివారులో గురువారం జూదం ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు. వారి వద్ద నుంచి రూ.3,060 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

అధిక లోడు వాహనాలపై నిఘా

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి పరిసర ప్రాంతాల్లోని గ్రానైట్ క్వారీల నుంచి నిత్యం అనుమతికి మించిన బరువులతో వెళ్తున్న వాహనాల వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, రహదారులు సైతం దెబ్బతింటున్నాయని చీమకుర్తికి చెందిన శ్రీనివాసరావు అనే వ్యక్తి రవాణా శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఓవర్ టన్నేజీని అరికట్టేందుకు ఆయా ప్రాంతాల్లో ఈ నెల 24 నుంచి 31 వరకు తనిఖీలు చేపట్టేందుకు నిఘా ఏర్పాటు చేశారు. నిత్యం ప్రత్యేక తనిఖీలు చేస్తామని రవాణాశాఖ అధికారులు తెలిపారు. ఈ తనిఖీలు ఒంగోలు వద్ద కాకుండా చీమకుర్తి ప్రాంతంలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని శ్రీనివాసరావు కోరుతున్నారు.

చేయి లేదని.. చేయలేననుకోలేదు!

ఒంగోలు నగరంలోని ట్రంకు రోడ్డులో సైకిల్ షాపు నిర్వహిస్తున్న ఇతడి పేరు ప్రసాద్. పుట్టుకతోనే ఒక చెయ్యి చిన్నగా మోచేతి వరకే ఉంది. ఒక చేయి ఇలా ఉందని, పని చేయలేనని మాత్రం ఎప్పుడూ ఆయన అనుకోలేదు. స్వయం శక్తితో ఒంటిచేత్తోనే సైకిల్ రిపేరు దుకాణాన్ని నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. సైకిల్ భాగాలన్నీ వేరు చేసి మళ్లీ బిగించడం, పంక్చర్లు వేయడం, మరమ్మతులు చేయడం లాంటి పనులు అందరికన్నా వేగంగా చేస్తున్నారు. దశాబ్దాలుగా సైకిల్ దుకాణం నిర్వహిస్తూ ఎంతోమందికి పని నేర్పించాడు. కుటుంబాన్ని పోషిస్తూ.. తమ పిల్లలను సైతం మంచి చదువులు చదివించి ప్రయోజకులుగా చేశారు. మలి వయసులోకూడా ఖాళీగా ఉండకుండా నిత్యం ఏదోపనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. –ఈనాడు, ఒంగోలు

దుస్తులు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

పేదలకు దుస్తుల పంపిణీ

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్, డాక్టర్ ఎంవీఎల్ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 150 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్లబ్ జోనల్ ఛైర్మన్ చలువాది బదరీనారాయణ, అధ్యక్షుడు పార్థసారథి, కోశాధికారి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● చీమకుర్తి క్రిస్టియన్ పాలెం చర్చి వద్ద కౌన్సిలర్ పి.గంగయ్య, పి.రాజసులోచన ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మండలంలోని పలు క్రైస్తవ ప్రార్థనాలయాల వద్ద క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నీటి స్వచ్ఛత.. పంటల నాణ్యత

వ్యవసాయ బోర్ల నుంచి వస్తున్న నీటిలో క్లోరిన్ శాతం, కాఠిన్యతను తగ్గించేందుకు చీమకుర్తి మండలం బండ్లమూడికి చెందిన రైతు పెమ్మా నాగేశ్వరరావు వినూత్నంగా ఆలోచించారు. బండ్లమూడి, పల్లామల్లిల మధ్య తనకు ఉన్న ఆరు ఎకరాల పొలంలో డ్రాగన్ ఫ్రూట్, తైవాన్ జామతోటలు సాగు చేశారు. ఈతోటలకు అందించే నీటి స్వచ్ఛతపై పండ్ల నాణ్యత ఆధారపడి ఉంటుందని భావించిన రైతు వ్యవసాయ బోర్ల నీటిని నేరుగా పంటకు పెట్టకుండా ముందుగా ఓతొట్టిలోకి నింపుతున్నారు. ఈతొట్టిలో నీరు బాగా తేరుకున్న తర్వాత మరో మోటారు సాయంతో పంటకు పెడుతున్నారు. ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ అధికంగా ఉన్నందున ఇలా చేస్తున్నట్లు రైతు తెలిపారు. ఇలా చేయడం వల్ల నీటిలోని ఫ్లోరైడ్ ఇతర అంశాల సాంద్రతను బాగా తగ్గించ వచ్చని ఆయన తెలిపారు.

-న్యూస్‌టుడే, చీమకుర్తి

అధికారమే అండగా.. అక్రమాలు దండిగా..!

● పేదల ఇళ్ల స్థలాలను కొట్టేసిన వైకాపా నాయకులు ● కొత్తపట్నం మండలం పాదర్తిలో కబ్జాల పర్వం

న్యూస్‌టుడే, ఒంగోలు కర్నూలు రోడ్డు

నిఘా

గత వైకాపా ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికీ పక్కా ఇంటి స్థలం ఇస్తామని చెప్పి జగనన్న కాలనీల పేరుతో లేవుట్లు వేశారు. తీరా అరకొరగానే లబ్ధిదారులను ఎంపిక చేసి మిగతా ప్లాట్లను నాటి వైకాపా నాయకులు కొట్టేశారు. కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామంలో జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనం.

స్థలాలు ఎక్కడున్నాయో తెలియక ఆందోళన..

పాదర్తిలో అనధికారికంగానే జగనన్న కాలనీ లేవుట్ వేశారు. అందులో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి పొజిషన్ పత్రాలు సైతం ఇచ్చారు. తీరా వారి అడిగితే స్థలాలు చూపించకుండానే వదిలేశారు. దీంతో లబ్ధిదారులు తమకు ఎక్కడ స్థలం కేటాయించారో తెలియక అయోమయంలో ఉండిపోయారు. ఖాళీగా ఉన్న స్థలాలను వైకాపా నాయకులు ఆక్రమించి అమ్మకాలు చేపట్టారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా గాని, పట్టించుకోవడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చిన తమకు స్థలం చూపించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఒక్కో ప్లాటు రూ.లక్షన్నర చొప్పున..

2024 సార్వత్రిక ఎన్నికల ముందు హడావుడిగా అనధికారికంగా జగనన్న లేవుట్ వేశారు. పాదర్తిలోని సర్వే నంబర్ 465/1లో నాలుగున్నర ఎకరాల భూమిలో రెండు సెంట్లు చొప్పున 127 ప్లాట్లు వేశారు. లబ్ధిదారులకు జగనన్న కాలనీ పేరుతో ముద్రించిన పత్రాలను ఇవ్వకుండా, పొజిషన్ పత్రాలను మాత్రమే అందజేశారు. అందులో అసలైన లబ్ధిదారులకు 70 మందికి మాత్రమే వీటిని అందజేశారు. వారికి కూడా స్థలాలు చూపించకుండా.. ప్లాట్లను కొట్టేసిన నాటి వైకాపా నాయకులు వాటి అమ్మకాలు చేపడుతున్నారు. ఒక్కొక్క నాయకుడు సుమారు అయిదు ప్లాట్లు తీసుకున్నట్లు సమాచారం. దీంతోపాటు ఖాళీగా ఉన్న స్థలాలను కూడా దొంగపత్రాలు సృష్టించి అమ్మేస్తున్నారు. ఒక్కో ప్లాటును సుమారు రూ.లక్షన్నర చొప్పున అమ్మకాలు చేస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. మరికొందరు నాయకులు పక్కపక్కనే అయిదారు ప్లాట్లు ఆక్రమించి చుట్టూ ప్రహరీల నిర్మాణాలు చేపడుతున్నారు.

పాదర్తి గ్రామంలో వేసిన జగనన్న కాలనీ లేవుట్

ఉత్తుత్తి ప్లాటు నంబర్లు వేసి..

నిజమైన లబ్ధిదారులు మాత్రం తమ స్థలం ఎక్కడుందో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. పొజిషన్ పత్రంలో ఉన్న ప్లాటు నంబర్ వద్దకు వెళ్తే తాము ఆ స్థలాన్ని కొనుగోలు చేశామని అక్కడివారు చెబుతున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి అక్రమంగా అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని నిజమైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. దీనిపై తహసీల్దార్ శాంతిని వివరణ కోరగా.. పాదర్తిలోని జగనన్న కాలనీ భూమి గ్రామ కంఠం పేరున ఉందన్నారు. ఇది పంచాయతీ పరిధిలో ఉన్నందున వారే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు.

ఒంగోలు నగర పరిసర ప్రాంత ప్రజలకు, "బాంబేటెక్స్" వారి శుభవార్త

బాంబేటెక్స్ జెంట్స్ క్లాత్ & కట్ పీసెస్ షోరూం
బాక్సింగ్ డే శుభాకాంక్షలు

బాంబేటెక్స్ వారి క్రిస్మస్, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో ఆఫర్.. ఆఫర్...

Raymond Phant	1.30 cut	Rs. 500/-
Cotton shirt	1.60 Cut	Rs. 300/-
BSL Phant	1.30 cut	Rs. 500/-
Cotton shirt	1.60 Cut	Rs. 300/-
OCM Phant	1.30 cut	Rs. 500/-
Cotton shirt	1.60 Cut	Rs. 300/-.
Vimal Phant	1.30 cut	Rs. 350/-
Cotton shirt	1.60 Cut	Rs. 300/-

Cotton Shirt 1.60 Cut 2+2=4 Shits Rs. 1000/-

Special Offer Linen Cotton Shirt 1.60 Cut Rs. 600/-

మా కసమర్స్, శ్రేయోభిలాషులు మరియు మిత్రులకు, ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని ఎప్పటివలె మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాము.

సరికొత్త స్టాకు వచ్చియున్నది

BOMBAYTEX
GENTS CLOTH & CUT PIECES SHOW ROOM
SHOP NO. 134 & 135, S.B.M.C. ONGOLE.
PROP:- K.V. SUBBA RAO, CELL:- 9966003542

చెరువుకు చెర

సుమారు 1700 ఎకరాల విస్తీర్ణం ఉన్న అనంతసాగరం చెరువు ఆక్రమణలకు గురవుతోంది. ఎంతలా అంటే.. చెరపట్టి ఏకంగా కంచె వేసేటంత! మంచాలపల్లి గ్రామం వద్ద సుమారు 20 ఎకరాలను కబ్జా చేసి హద్దులు ఏర్పాటు చేయగా.. చెరువు భూముల్లో మరికొందరు ఏకంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ఇంకొందరు దున్ని సాగుకు సన్నాహాలు చేస్తున్నారు. భారీ వర్షాల వేళ ఆక్రమణ భూములు ముంపునకు గురవుతున్నా వెనక్కు తగ్గడం లేదు. దీనిపై తహసీల్దారు జయవర్ధన్ మాట్లాడుతూ.. ఇరిగేషన్ అధికారులతో చర్చించి చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, అనంతసాగరం

బాల ఏసు మహోత్సవంలో క్రైస్తవ సోదరులు

అంబరం.. క్రిస్మస్ సంబరం

జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. పాస్టర్ల ఆధ్వర్యంలో ఆయా చర్చిల్లో ఉదయం నుంచి రాత్రి వరకు విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యువత కొవ్వొత్తులు వెలిగించగా... మహిళల క్రీస్తు గీతాలాపనలు ఆధ్యాత్మికతను ఇనుమడింపజేశాయి. బిషప్ డాక్టర్ ఎండీ ప్రకాశం నెల్లూరు సంతపేటలోని పునీత జోసఫ్ చర్చిలో బాల ఏసు సప్త మహోత్సవాన్ని ప్రారంభించారు. విచారణ గురువు వైడీ హృదయరాజ్, సహాయక గురువులు అలెక్స్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(ఏసీనగర్)

కొవ్వొత్తులు వెలిగిస్తున్న యువతులు

అందరి సహకారంతో అభివృద్ధికి కృషి

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌తో పాటు జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను అభివృద్ధి చేస్తామని నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు. గురువారం నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో వారు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. బాధ్యతలు చేపట్టిన వారిద్దరికి ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వక్ఫ్‌బోర్డు రాష్ట్ర ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, జడ్. శివప్రసాద్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీద రవిచంద్ర, వెంకటేశ్వర్లురెడ్డి, సోమిరెడ్డి, అబ్దుల్ అజీజ్, రూప్‌కుమార్ తదితరులు

తెల్లరాయా.. దోచేయ్!

ప్రభుత్వ, అటవీ భూముల్లో యథేచ్ఛగా తవ్వకాలు

న్యూస్‌టుడే, దుత్తలూరు

కొందరు అక్రమార్కులు ఉదయగిరి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో లభించే తెల్లరాయిపై కన్నేశారు. ప్రభుత్వ, అటవీ భూములు అన్న తేడా లేకుండా అక్రమంగా తవ్వి.. తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. దుత్తలూరు మండలం నర్రవాడ, తెడ్డుపాడు మెట్ట ప్రాంతాల్లో కొనసాగుతున్న దందాకు ఇదే నిదర్శనంగా నిలుస్తోంది.

నర్రవాడలో అక్రమంగా తీసిన తెల్లరాయి

వందల ఎకరాల్లో.. నర్రవాడ, తెడ్డుపాడు రెవెన్యూల్లో వందల ఎకరాల్లో ప్రభుత్వ, అటవీ భూములు ఉండగా.. వీటిల్లో తెల్లరాయి నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి. గతంలో ఇక్కడ అక్రమ తవ్వకాలు తెరలేపగా.. గ్రామస్థులు అడ్డుకున్నారు. అధికారులకు ఫిర్యాదు చేయడంతో మిన్నకుండిపోయారు. వైకాపా ప్రభుత్వ హయాంలో.. ఆ పార్టీ నాయకుల జోక్యంతో అడ్డే లేకుండా పోయింది. అధికారులు సైతం నాడు చూసీ చూడనట్లు వ్యవహరించారు. రూ. కోట్ల విలువైన ఖనిజం సరిహద్దులు దాటిపోయింది. ప్రస్తుతం మళ్లీ కొందరు పెట్రేగిపోతున్నారు. సెలవు దినాల్లో గుట్టుచప్పుడు కాకుండా లారీల్లో బయటకు తరలిస్తున్నారు.

● దీనిపై దుత్తలూరు తహసీల్దారు నాగరాజు వివరణ కోరగా.. ప్రభుత్వ, మేత పోరంబోకు భూముల్లో రాయి తీసేందుకు ఎవరికీ అనుమతులు లేవు. సిబ్బందిని పంపి పరిశీలన చేయిస్తాం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎరువులున్నా.. అసంతృప్తి ఎందుకు?

ఎకరాకు మూడు బస్తాలు ఒకేసారి ఇవ్వకపోవడంపై విమర్శలు

ఈనాడు, నెల్లూరు

'ప్రస్తుత సీజన్‌కు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయి. ఆందోళనకు గురికావద్దు. డిమాండ్‌ను బట్టి ఇండెంట్ పెట్టి తెప్పిస్తున్నాం. ఎప్పటికప్పుడు ఆర్ఎస్‌కే, పీఏసీఎస్‌లలో నిల్వలు పర్యవేక్షిస్తున్నామ'ని జిల్లా వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. రైతులు మాత్రం సక్రమంగా ఎరువులు అందడం లేదన్న అసంతృప్తిలో ఉన్నారు. నాట్లు ప్రారంభమై 20 రోజులు దాటినా సరిపడా యూరియా ఇవ్వడం లేదని ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు. లోడ్ ఎప్పుడొస్తుందో తెలుసుకునేందుకు ఆర్ఎస్‌కేల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఎరువుల తీరుపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో.. జిల్లాలో 64.8 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేయగా.. 35.2 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి పెడితేనే రైతులకు మేలు జరుగుతుందని, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నదాతలు అంటున్నారు.

42వేల టన్నుల విక్రయం

జిల్లాలో 2025-26 రబీకి.. అన్ని పంటలకు 94,383 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని భావించిన అధికారులు.. ఆ మేరకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ ఏడాది అక్టోబరు నాటికి 3,593 టన్నుల ప్రారంభ నిల్వ ఉండగా.. డిసెంబరు 31కి 52902 టన్నులు అవసరమని అంచనా వేశారు. ఇప్పటికి 56546 టన్నులు రైతులకు అందుబాటులో ఉంచగా.. నెలాఖరుకు మరో 22వేల టన్నులు రానున్నట్లు చెబుతున్నారు.

వవ్వేరు పీఏసీఎస్ దగ్గర రైతుల ఎదురుచూపు

అధిక ధర.. అవసరమైనప్పుడు.. వరి సాగు రైతులకు ఎకరాకు మూడు బస్తాలు.. మూడు విడతల్లో ఇస్తున్నారు. మొదటిసారి తీసుకున్న తర్వాత.. మళ్లీ అవసరమైనప్పుడు ఆర్ఎస్‌కేలో నిల్వలు లేకపోవడం సమస్యగా మారింది. పోనీ.. అధికారులు రాసిచ్చిన బస్తాకు రూ. 40 నుంచి రూ.60 వరకు అదనంగా తీసుకుంటున్నారని, లేదంటే గుళికలు, ఇతర ఎరువులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని చెబుతున్నారు. దీనికితోడు తమపై రవాణా భారం సైతం పడుతుండటం.. మొత్తంగా అధికారుల పర్యవేక్షణ లోపం రైతులకు శాపంగా మారుతోంది.

ఇప్పటికే 42,710 టన్నులు విక్రయించారు. అయినా రైతుల్లో అసంతృప్తి ఉంది. ఇటీవల జిల్లాలో మీ అవసరాలకు తగినంత ఎరువులు లభ్యమవుతున్నాయా..? అన్ని రైతులను ప్రశ్నించగా.. దాదాపు 40 శాతం అందడం లేదనే సమాధానం చెప్పడంతో ప్రభుత్వం దృష్టి సారించింది.

ప్రశ్నావళి	అవును	కాదు
మీ అవసరాలకు తగినంత ఎరువులు మీ ప్రాంతంలో లభ్యమవుతున్నాయా?	57.3	42.7
మీకు లభ్యమైన ఎరువులు నాణ్యంగా ఉన్నాయా?	64.8	35.2

అసంతృప్తి జాబితాలో జిల్లాలో స్థానం: 6

ప్రయోగం.. ఇక్కట్లే ఫలితం!

జనవరి 27 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

విద్యార్థుల భవిష్యత్తును మలుపు తిప్పేది ఇంటర్ విద్య. లక్ష్య సాధనకు బాటలు పడేదీ ఇక్కడే. ఆ క్రమంలో ఎక్కువ మార్కులు తెచ్చుకునేందుకు కష్టపడుతుంటారు. కానీ, థియరీలో మంచిగా తెచ్చుకున్నా.. ప్రాక్టికల్స్‌లో వెనుకబడుతున్నారు. కారణం.. పలు కళాశాలల్లో ప్రయోగ పరీక్షలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడమే.. ఇక కొన్ని కస్తూర్బా విద్యాలయాల్లో ప్రయోగశాలలే లేవు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఒకేషనల్, ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు జనరల్ (ఎంపీసీ, బైపీసీ) విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది.

ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు

కళాశాలల వైపు పరుగులు

కస్తూర్బాల్లో చదువుతున్న బైపీసీ, ఎంపీసీ, ఒకేషనల్ విద్యార్థినులు ప్రయోగాలు చేసేందుకు సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ ప్రభావం మార్కులపై పడుతుందని అధ్యాపకులు, అధికారులు సైతం భావిస్తున్నారు. ప్రతి కేజీబీవీలోనూ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఆర్ఐవో టి. వరప్రసాద్‌రావు మాట్లాడుతూ.. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ల్యాబ్‌ల ఏర్పాటుపైనా దృష్టిసారిస్తామన్నారు.

ఇదీ సంగతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలు: 26 ప్రైవేటు: 184
ద్వితీయ సంవత్సరం విద్యార్థులు: 28వేలు / ప్రభుత్వ కళాశాలల్లో.. 3,104 మంది

లోపాలు అధిగమిస్తే... సెన్సార్ పరీక్షల్లో ఉత్తీర్ణులే!

న్యూస్‌టుడే, నెల్లూరు(రవాణా)

నిబంధనలు తెలియక కొందరు.. సరిగా ఆచరించక మరికొందరు.. నూతన డ్రైవింగ్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేకపోతున్నారు. మరి అలా ఎందుకు జరుగుతోంది? అత్యధికులు చేస్తున్న పొరపాట్లు ఏమిటి? వాటిని సరిదిద్దుకోవడం ఎలాగో తెలుసుకుంటే.. అధిగమించడం సులువే కదా! చదవండి మరి!!

ఫిబ్రవరి 22 నుంచి...

జిల్లా ఉప రవాణా కమిషనర్ ప్రధాన కార్యాలయం ఆవరణలో ఈ ఏడాది ఫిబ్రవరి 21 వరకు డ్రైవింగ్ సామర్థ్య పరీక్షలు మాన్యువల్‌గా జరిగేవి. నానాటికి పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలను కట్టడి చేసేందుకు ప్రభుత్వాలు ఫిబ్రవరి 22వ తేదీ నుంచి సెన్సార్ ద్వారా డ్రైవింగ్ తనిఖీ పరీక్షలు ప్రారంభించాయి. ఈ నూతన విధానంలో ఎక్కువ మంది అనుత్తీర్ణులు అవుతున్నారు. రోజుకు వంద మంది ద్విచక్ర వాహనదారులు పరీక్షకు హాజరైతే.. 30 మందే ఉత్తీర్ణులవుతున్న పరిస్థితి. ఇక కారు డ్రైవింగ్ చేసే వారు వందకు 15 మంది కూడా గట్టెక్కలేని పరిస్థితి. ఈ క్రమంలో తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

సెన్సార్ డ్రైవింగ్ కేంద్రంలో కారు నడుపుతున్న వాహనదారుడు

ఇవి సరిదిద్దుకుంటే..

● ద్విచక్ర వాహనదారులకు పరీక్ష కేంద్రంలో నాలుగు సెన్సార్లు ఉంటాయి. రవాణాశాఖ ఇచ్చిన పాస్‌ను ప్రతి చోటా చూపించాలి. డ్రైవింగ్ సక్రమంగా చేసినా.. నాలుగు చోట్లా పాస్ చూపించకపోవడంతో విఫలమవుతున్నారు. ● కాళ్లు కింద పెట్టడం.. ఇంజిన్ ఆగిపోవడం.. రెడ్ సిగ్నల్ ఉన్నా ఆగకుండా వెళ్లడం.. నెట్‌వర్క్ సక్రమంగా లేకపోవడం మరో ప్రధాన కారణంగా తెలుస్తోంది. ● వాహనం సైడు ఇండికేటర్లు ఆన్‌చేసి ఆపకపోవడం మరో కారణమని రవాణాశాఖ అధికారులు చెబుతున్నారు. వీటన్నింటినీ అధిగమిస్తే నెగ్గడం సులువేనని స్పష్టం చేస్తున్నారు. ● కార్ల విషయానికి వస్తే.. అయిదు సెన్సార్లు ఉండగా.. ఇక్కడా అన్నిచోట్లా పాస్‌లు చూపించకపోవడమే విఫలమవుతున్నట్లు తెలుస్తోంది.

ఆయకట్టు రోడ్లు.. అవస్థలు పట్టించుకోరు

అన్నదాతలకు ఆయకట్టు రోడ్లు ఎంతో అవసరం. పంట దిగుబడులను ఇంటికి చేర్చుకునేందుకు ఇవి ఎంతో కీలకం. ఇవి సక్రమంగా లేని కారణంగా అన్నదాతలు సాహసమే చేయాల్సి వస్తోంది. ఆయకట్టు రోడ్లపై 'ఈనాడు-ఈటీవీ' పరిశీలన కథనం.

మరమ్మతులపై దృష్టిసారించని అధికారులు

న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతిసెంటర్)

నెల్లూరు రూరల్, కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, విడవలూరు, కొడవలూరు, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు, ఇందుకూరుపేట, వెంకటాచలం, మనుబోలు, సంగం మండలాల పరిధిలో 250 వరకు ఆయకట్టు రోడ్లు ఉండగా- ఇటీవల కురిసిన మొంథా, దిత్వా తుపాన్ల ప్రభావంతో కురిసిన వర్షాలకు 150 వరకు గుంతలు పడి దెబ్బతిన్నాయి. రబీ సీజన్ మొదలైన నేపథ్యంలో పొలాలకు విత్తనాలు, ఎరువులు తీసుకువెళ్లాలంటే.. వాహనాలు వెళ్లే వీలులేక.. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను జలవనరులశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.

కావలి రూరల్‌లో దెబ్బతిన్న ఆయకట్టు రహదారి

కాలువ కట్టలూ.. అధ్వానం

పెన్నా డెల్టా ఆయకట్టు పరిధిలో మేజర్ కాలువలు 85, డిస్ట్రిబ్యూటరీ కాలువలు 172 వరకు ఉండగా.. వీటిపై ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు పొలాల వరకు వెళ్లేందుకు వీలుగా కాలువల నిర్మాణ సమయంలోనే రోడ్లు వేశారు. ప్రస్తుతం చాలా చోట్ల అవి చెట్లు పెరిగి.. మట్టి కొట్టుకుపోయాయి. చెప్పాలంటే 80 శాతం దెబ్బతిన్నాయి. దీంతో కాలువల్లో పూడికతీతపై ఉన్న శ్రద్ధ.. రోడ్లపై లేదన్న విమర్శలు రైతుల నుంచి వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

రూ. 2 కోట్లతో ప్రతిపాదనలు

– దేశినాయక్, జలవనరులశాఖ ఎస్ఈ

ఇటీవల కురిసిన వర్షాలకు ఆయకట్టు రోడ్లు దెబ్బతిన్నాయి. వాటిని పరిశీలించి ప్రభుత్వానికి రూ.2కోట్లతో ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే పనులు ప్రారంభిస్తాం. రబీలో రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తాం.

బాబోయ్.. మళ్లీ పెద్దపులి

వణికిపోతున్న ఉదయగిరి ప్రజలు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి-బండగానిపల్లి ఘాట్ రోడ్డులో మరోసారి పెద్దపులి కనిపించింది. గ్రామంలోని ఎస్టీ కాలనీకి చెందిన ఇండ్ల చిన్న వెంగయ్య గురువారం మేకలను మేత నిమిత్తం అడవికి తోలుకువెళ్లారు. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో కనుమ బావి సమీపంలో దుప్పి పరుగులు పెడుతుండగా.. దూరం నుంచి పెద్దపులి చెట్లలో నుంచి రావడం కనిపించింది. భయంతో మేకలను అక్కడే వదిలేసి గ్రామానికి పరుగున వచ్చారు. వణికిపోతూనే స్థానికులకు విషయం చెప్పారు. బుధవారం రాత్రి కూడా గాండ్రింపులు వినిపించాయని గ్రామస్థులు అధికారులకు తెలిపారు.

అటవీ అధికారుల పరిశీలన: ఉదయగిరి అటవీశాఖ రేంజ్ అధికారి బీఎస్ కుమారరాజా గురువారం ఉదయం బేస్ క్యాంపు, స్ట్రైక్ ఫోర్సు సిబ్బందిని ఘాట్ రోడ్డుకు పంపారు. కనుమ బావికి దిగువ ప్రాంతంలో.. బండగానిపల్లి నుంచి ఉదయగిరి వైపు వచ్చే మార్గంలో సంచరించిన ఆనవాళ్లను గుర్తించారు. ఏబీవో వెంకటేశ్వర్లు పాదముద్రలు సేకరించారు. ఘాట్ రోడ్డులో ఒంటరిగా వెళ్లవద్దని అటవీశాఖ సిబ్బంది వాహనదారులను హెచ్చరించారు. రాత్రిళ్లు అసలు వెళ్లొద్దని సూచించారు. కొండ కింద గ్రామాల్లో దండోరా వేయించారు. వరుసగా రెండు రోజులు పులి కనిపించడంతో ఉదయగిరి ప్రాంతంలోని పల్లెల్లో ప్రజలు వణికిపోతున్నారు. ఇళ్లకే పరిమితమవుతున్నారు.

పెద్దపులి సంచరించిన పాదముద్రలను పరిశీలిస్తున్న అటవీ శాఖ సిబ్బంది

రంగనాథుడికి పుష్పాలంకరణ సేవ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో పగల్‌పత్తు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం ఆరోరోజు నిర్వహించిన పుష్పాలంకరణ సేవ కమనీయంగా సాగింది. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామికి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

విసిరే.. విహంగమై..!

కావలి, న్యూస్‌టుడే: దేశంలోనే ఇప్పటి వరకు డిస్కస్ త్రోలో అత్యధిక దూరం 56 మీటర్లు కాగా- 53 మీటర్లతో రెండో స్థానంలో నిలిచారు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రస్తుత ఛాంపియన్ దాసరి వికాశ్. ఆసియా క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో ఉన్న ఈయన.. వచ్చే నెల 12 నుంచి బెంగళూరు రాజీవ్‌గాంధీ విశ్వవిద్యాలయంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో దేశీయ రికార్డును అధిగమిస్తాననే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అందుకు అనుగుణంగా హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు.

వికాశ్

15 పాయింట్లతో..

స్థానిక జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో బీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న వికాశ్.. పీడీ ప్రసాద్‌రెడ్డి ప్రోత్సాహంతో ఆటల్లో మెలకువలు ఒడిసిపట్టారు. వీఎస్‌యూ అంతర్ కళాశాలల పోటీల్లో డిస్కస్ త్రో, హేమర్‌త్రో, షాట్‌పుట్ విభాగాల్లో స్వర్ణ పతకాలతో 15 పాయింట్లు సాధించి.. ఛాంపియన్‌గా నిలిచాడు. 2019లో అండర్-17 జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌లో కాంస్య పతకం, 2021లో ఆలిండియా జూనియర్ నేషనల్స్‌లో నాలుగో స్థానం, 2022లో రజిత పతకం, దక్షిణ జోనల్ పోటీల్లో మూడు స్వర్ణాలు, రెండు రజిత, ఒక కాంస్య పతకంతో భళా అనిపించుకున్నారు. దేశానికి ప్రాతినిధ్యం వహించాలన్నదే తన లక్ష్యమని చెబుతున్నారు.

కంది.. భలే పెరిగింది..

సుమారు 12 అడుగుల ఎత్తులో కనిపిస్తున్న ఈ చెట్టు కంది. సాధారణంగా ఆరు నుంచి ఏడు అడుగుల వరకే పెరుగుతుంది. కానీ కందుకూరు మండలం లోని చుట్టుగుంటలో మందలపు వెంకట్రావు ఇంటి ముందు ఉన్న ప్రహరీని అనుకొని పెద్ద చెట్టులా పెరిగింది. ఇది చూసిన స్థానికులు ఆశ్చర్యంగా చూస్తున్నారు. నల్ల మట్టి కావడం, పోషకాలు బాగా అందడంతోనే అంత ఎత్తు పెరిగిందని వ్యవసాయాధికారి ఏవో విజయకుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఉలవపాడు

సౌర పథకం.. నీరివ్వక నిరుపయోగం!

పల్లె ప్రజల దాహార్తి తీర్చేందుకు సోలార్ సాంకేతిక వ్యవస్థతో కూడిన పథకాలు తీసుకొచ్చారు. వాటిపై పర్యవేక్షణ కొరవడి.. జిల్లా వ్యాప్తంగా 80 శాతం మూలనపడ్డాయి.

– న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

2017 సంవత్సరంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అప్పటి తెదేపా ప్రభుత్వ సోలార్ డీఎల్ పంపుల విధానాన్ని తీసుకొచ్చింది. అప్పటి ఉమ్మడి జిల్లా ప్రకారం దాదాపు 2,622 హ్యాబిటేషన్లు ఉండగా అందులో మొదటి దశగా 107 చోట్ల సమస్యను తీర్చేందుకు ప్రయోగాత్మకంగా సోలార్ డీఎల్ పంపుల విధానాన్ని కొన్ని బోర్ల వద్ద అమలు చేశారు. విద్యుత్తు సరఫరాలో తీవ్ర అవస్థలు పడుతున్న బోగోలు, కొండాపురం, వింజమూరు, విడవలూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి, చిట్టమూరు తదితర మండలాల పరిధిలో ఉన్న ఈ 107 హ్యాబిటేషన్లలో బోర్‌వెల్స్‌కు సోలార్ డీఎల్ పంపుల కోసం రూ.5.24 కోట్లు మంజూరయ్యాయి. వ్యవస్థ తీసుకొచ్చిన తరువాత నీటి సరఫరా కూడా చక్కగా సాగింది. అధికారులు అప్పట్లో రూ.5.13 కోట్లు ఖర్చు పెట్టినట్లు జడ్పీలో ప్రకటించారు. విద్యుత్తు కోతలు ఉన్నా.. గొంతులు ఎండడం లేదంటూ గ్రామీణులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్న చిన్న లోపాలున్నా, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు దృష్టిని సారించకలేకపోయారు. సోలార్ పలకలు పనిచేయకపోవడం.. వాటికి చెట్లు అడ్డువచ్చినా తొలగించకపోవడం, పైపులు దెబ్బతినడం వంటి సమస్యలతో దాదాపు 80 శాతం పథకాలు మూలనపడ్డాయి. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

అన్ని మండలాల నుంచి నివేదిక తెప్పిస్తాం

– విజయభాస్కర్, ఎస్ఈ, ఆర్‌డబ్ల్యూఎస్

సోలార్ వ్యవస్థ మంచి ప్రయోజనాలు ఇచ్చింది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి.. వారి సలహామేరకు తదుపరి నిర్ణయం తీసుకుంటాం.



(c) eenadu

భగవద్గీత శ్లోక పోటీల్లో ప్రతిభ

సృజన సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు పుర మందిరంలో జరిగిన భగవద్గీత శ్లోక పోటీలకు విశేష స్పందన లభించింది. జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్లోకాలను శ్రావ్యంగా ఆలపించి ఆకట్టుకున్నారు. విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయరెడ్డి, డాక్టర్ మధుసూదన్, సుజితరెడ్డి, గీత వైభవ్ ట్రస్ట్ ఛైర్మన్ నజీర్‌బాషా, వేదిక అధ్యక్షుడు దగ్గుపాటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

నీళ్లల్లో ఇళ్లు.. కదలలేక కన్నీళ్లు

నెల్లూరు నగర శివారులోని వావిలేటిపాడు సత్యంజీనగర్ ఇళ్లు నీళ్లలో నానుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఖాళీ ప్లాట్లలో నీరు భారీగా చేరింది. నీరు బయటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో వీధిలోకి నీరు పొంగి పొర్లుతోంది. రోడ్లపై నీరు నిలవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

కాలువ ఇలా.. సాగుకు నీరెలా..!

ముత్తుకూరు మండలం తాళ్లపూడిలోని పంట కాలువ అధ్వానంగా ఉందని రైతులు వాపోతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలతో నిండిపోయింది. చివరి ఆయకట్టుకు నీరందక సాగుదారులు ఇబ్బందులు పడుతున్నారు. గతంతో పలుమార్లు నాయకులకు, అధికారులకు విన్నవించినా కనీసం పూడిక తీయలేదని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూడిక తీయించాలని విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు

గుంత.. చింత

కోవూరు మండలం పడుగుపాడులోని లారీ స్టాండ్ వద్ద ప్రమాదకరంగా గుంతలున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు గుంతలో చేరాయి. రోడ్డు పక్కనే భారీ గుంత ఉండడంతో వాహనాలు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా గుంతలో పడే ప్రమాదముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

ఈ దారులు.. నడవలేరు!

ప్రధాన గ్రామాల్లో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. ఎప్పుడో వేయగా.. రూపుకోల్పోయాయి. రాళ్లు లేచిపోయి.. గుంతలు పడి నడిచేందుకు ప్రజలు నానాఇబ్బందులు పడుతున్నారు. రాత్రిళ్లు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్నిప్రాంతాల్లో అసలు రోడ్లు వేయనే లేదు. ఫలితంగా ప్రజలు రాకపోకలకు పడే అవస్థలు అన్నీఇన్నీ కాకుండా ఉన్నాయి. అయినా బాగు చేయడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కావలి, ఉదయగిరి నియోజకవర్గాల్లో దారులపై 'న్యూస్‌టుడే' బృంద కథనం.

–న్యూస్‌టుడే, కావలి, వింజమూరు, ఉదయగిరి, అల్లూరు

శివారు.. బేజారు

కావలి శివారు ప్రాంతాల్లో అంతర్గత రహదారుల ఊసే లేదు. తుపాన్‌నగర్, బాలకృష్ణారెడ్డినగర్, ఇందిరమ్మ కాలనీ, తదితర ప్రాంతాల్లో ఇప్పటికే అన్నీ మట్టి రోడ్లు కనిపిస్తున్నాయి. వర్షాల సమయంలో పాదచారులు, వాహనచోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోజుల తరబడి వాహనాలు బురదలో కూరుకుపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఆ ప్రాంతాల్లో కనీసం మురుగుకాలువల వ్యవస్థ లేకపోవడంతో చాలా నివాసాల నుంచి రోడ్లపైకి వ్యర్థజలాలు వదిలేస్తున్నారు. త్వరలో సీసీ రోడ్లు నిర్మిస్తామని పురపాలక కమిషనర్ శ్రావణ్‌కుమార్ వివరించారు.

కావలి పట్టణం: బాలకృష్ణారెడ్డి నగర్‌లో మట్టిరోడ్డు

పాతకాలం నాటివే..

పోలేరమ్మ వీధిలో..

అల్లూరును నగర పంచాయతీగా ఉన్నతీకరించారు. అయినా సౌకర్యాలు కలగడం లేదు. పంచాయతీ కాలంలో వేసిన రహదారులు న్నాయి. కొత్తగా వేసిన దాఖలాలు లేదు. 20 ఏళ్ల క్రితం వేసినవి కావడంతో అధ్వానంగా తయారయ్యాయి. అల్లూరు, నార్తుమోపూరు, సింగపేట పరిధిలో సుమారు 60 కి.మీ.లకు పైగా అంతర్గత రోడ్లున్నాయి.

అడుగడుగునా గుంతలు

ఉదయగిరిలో ఎక్కడ చూసినా అడుగుకో గుంత రోడ్లపై కనిపిస్తున్నాయి. దేవలాలగడ్డ, సినిమా హాల్ రోడ్డు, కోళ్ల వీధి, యాదవ వీధి, నాగులబావి వీధి తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు గుంతలు పడి దారుణంగా ఉన్నాయి. షబ్బీర్ కాలనీ, దిలావర్‌భాయ్ వీధి, బాలాజీనగర్ ప్రాంతాల్లో గతంలో వేసిన సీసీ రోడ్లు కంకర తేలి ప్రజలు నడిచేందుకు కూడా వీలు కావడం లేదు.

దేవలాలగడ్డ వీధిలో

ఎక్కడ చూసినా గోతులే!

వింజమూరు పట్టణంలో అంతర్గత రహదారులు గోతులమయంగా మారాయి. వింజమూరు- ఆత్మకూరు రోడ్డు నుంచి బైపాస్‌కు వెళ్లే మార్గం గుంతలతో నిండిపోయింది. బీసీ కాలనీ, జీబీకేఆర్ గిరిజన కాలనీ, గంగమిట్ట, నడిమూరు లోనూ ఛిద్రమయ్యాయి. కావలి- ఉదయగిరి రోడ్డు నుంచి ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలకు వెళ్లే రోడ్డుకూడా దెబ్బతింది. ఇది బాగుపడితే వింజమూరు పాతూరుకు బైపాస్ రోడ్డులా ఉపయోగపడుతుంది. వింజమూరు నడిమూరునుంచి యర్రబల్లిపాలెం వరకు సిమెంట్ రోడ్డు పలుచోట్ల దారుణంగా దెబ్బతింది.

బైపాస్ రోడ్డులో గోతులు

చిన్నారుల భవిష్యత్తుకు అండగా ఉంటా: మంత్రి ఆనం రామనారాయణ

ఆత్మకూరు, న్యూస్‌టుడే: తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల భవిష్యత్తుకు అండగా ఉంటానని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఈ నెల 14న జరిగిన రోడ్డు ప్రమాదంలో బోయిళ్ల చిరువెళ్లకు చెందిన మాధవ, మనోజ దంపతులు మృతిచెందారు. గురువారం మంత్రి ఆ గ్రామానికి వెళ్లి వారి ఇద్దరి కుమార్తెలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇద్దరు తెదేపా కార్యకర్తలని.. పార్టీ తరఫున చిన్నారులకు బీమా సాయం అందజేస్తామన్నారు. పక్కా గృహాలు మంజూరు చేస్తామన్నారు. ఉద్యోగాలు పొందే వరకు సాయం చేస్తామన్నారు. అనంతరం నియోజకవర్గంలోని పలువురు నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చిన్నారులకు భరోసా ఇస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక

కొడవలూరు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు యల్లాయపాళెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు **శరణ్య, హేమేంద్రలు** ఎంపికయ్యారని హెచ్ఎం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 26, 27న తేదీల్లో కావలిలో జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

జలాశయానికి 5,671 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో గురువారానికి ఎగువ ప్రాంతాల నుంచి 5,671 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.9888 74.361 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 328.363 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, క్రెస్ట్‌గేట్ లీకేజీల ద్వారా 50, పవర్ టన్నెల్ ద్వారా 2,600 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. నార్త్‌ఫీడర్ కెనాల్ ద్వారా కండలేరుకు 2,000, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 100 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 277 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

పెన్నానదిలో చిక్కుకున్న పశువుల కాపరి
కాపాడిన కోవూరు పోలీసులు

కోవూరు, న్యూస్‌టుడే: పెన్నానదిలో చిక్కుకున్న పశువుల కాపరిని కోవూరు పోలీసులు సురక్షితంగా కాపాడిన ఘటన గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. కోవూరు మండలం జమ్మిపాళేనికి చెందిన వెల్లకొలును కిష్టయ్య పెన్నానదిలో పశువులు మేపేందుకు వెళ్లారు. ఉన్నట్టుండి ప్రవాహం ఎక్కువ కావడంతో నదిలో చిక్కుకున్నారు. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారమివ్వడంతో డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై ముత్యాలరావు అక్కడికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో నదిలో చిక్కుకున్న కిష్టయ్యను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

పర్యాటకం.. ఉపాధి అవకాశాలు పుష్కలం

వెంకటాచలం, న్యూస్‌టుడే: సమాజంలో వేగంగా వస్తున్న మార్పులు... పర్యాటక రంగానికి పెరుగుతున్న గిరాకీ... దేశ, విదేశాల్లో విస్తృత అవకాశాలున్నాయి.. వాటిని యువకులు అందిపుచ్చుకొని.. ఉన్నత ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా గొలగమూడి వద్ద ఉన్న ఐజీటీయూ కళాశాల ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేశారు. నేరుగా కళాశాలకు రాకున్నా.. బయట ప్రాంతాల్లో ఉంటూ, ఉద్యోగాలు చేసుకుంటున్నా వారికి కూడా సౌకర్యం ఉండేలా ఇంటి వద్దనే చదువుకునేలా ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులు ప్రవేశపెడుతున్నారు.

● టూరిజం విభాగంలో దేశ, విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి. కళాశాలలో నేరుగా నిర్వహించే డిగ్రీ, పీజీ కోర్సులతో పాటు త్వరలో ఆన్‌లైన్ కోర్సులు నిర్వహించనున్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి ఇచ్చే ధ్రువీకరణ పత్రానికి గుర్తింపు ఉంటుంది. వీటిని పూర్తి చేస్తే.. టూరిజం ప్రతినిధులు, ట్రావెల్ ఏజెన్సీలు, ట్రావెల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయి. దరఖాస్తు తేదీలను త్వరలో ప్రకటిస్తామని ఐజీటీయూ నోడల్ అధికారి సంజీవరెడ్డి తెలిపారు.

కోర్సులివిగో..
డిమాండ్ ఉన్న విభాగాల్లో ఆన్‌లైన్ కోర్సులు నిర్వహించాలని కళాశాల ప్రతినిధులు నిర్ణయించారు. ఇందులో భాగంగా... ట్రావెల్ ఏజెన్సీ, టూర్ గైడెన్స్, ఈవెంట్ ఏజెన్సీ, అడ్వెంచర్ టూర్స్ వంటి కోర్సులు నిర్వహించనున్నారు

పెంచలకోన కాలమానిని ఆవిష్కరణ

ఆవిష్కరిస్తున్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెంచలకోన ఆలయానికి సంబంధించిన నూతన సంవత్సర కాలమానిని గురువారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోనలో భక్తులకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్, సిబ్బంది పాల్గొన్నారు.

అత్యవసర వైద్యం.. అల్లంత దూరం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స రోగులకు అందడం లేదు. కరోనా మహమ్మారి సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన 30 వెంటిలేటర్లను మూలన వేసేశారు. ప్రస్తుతం 12 పడకల స్థాయిలో పనిచేయాల్సిన ఐసీయూ కూడా కదలని పరిస్థితి. ఇందుకు ప్రధాన కారణం ఆక్సిజన్ ప్లాంటు పనిచేయకపోవడమే. రెండు ప్లాంటున్నా, వాటి బాగోగులు పట్టించుకోకపోవడంతో సెంట్రల్ ఆక్సిజన్ విధానం అందుబాటులో లేదు. ఆక్సిజన్ కాన్సంట్రేటర్లతో ఐసీయూ, వెంటిలేటర్ల వంటి అత్యవసర చికిత్స నిర్వహించాలంటే కష్టమే. నిబంధనల ప్రకారం కొసులో ... నియమ కొంత చూపుతున్నారు. ఇలాంటి అత్యవసర సేవల్లో విజిటింగ్ సేవలు కీలకం. స్థానికంగా పనిచేస్తున్న ఫిజిషియన్‌ను బదిలీ చేయడంతో రోగులకు కష్టాలు తప్పడం లేదు. అత్యవసర అనారోగ్యంతో 'రెఫర్ టూ నెల్లూరు' అని వైద్యులు సెలవిస్తున్నారు. ఏమైనా ప్రమాదాల్లో క్షతగాత్రులకైనా ఇదే దుస్థితి నెలకొంటోంది.

కావలిలో నామమాత్రపు సేవలకే పరిమితమైన అత్యవసర విభాగం

అమలు కాని ఆన్‌కాల్

ఎక్స్‌రే విభాగం కేవలం ఓపీ సమయంలో మాత్రమే పని చేస్తుంది. నలుగురికి ఒక్కరు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇతర సమయాల్లో సమాచారం అందగానే ఎక్స్‌రే, లేబరేటరీల సిబ్బంది వచ్చి విధులు నిర్వహించి వెళ్లాలి. అలా ఎప్పుడూ విధులు నిర్వహిస్తున్న దాఖలాలే లేవు. ట్రామాకేర్ విధానం అందుబాటులోకి వస్తే ఇలాంటి వివిధ సమస్యలు పరిష్కారానికి నోచుకునే అవకాశాలున్నాయి.

అందుబాటులోకి తీసుకొస్తాం

ఉషాబాల, సూపరింటెండెంట్, కావలి ప్రాంతీయాసుపత్రి

ఐసీయూ, వెంటిలేటర్‌ను అందుబాటులోకి తీసుకొస్తాం. గతంలో ఇవి అమలులో ఉండేవి. నేను కొత్తగా బాధ్యతలు స్వీకరించాను. వాటిపై పరిశీలన చేసి తిరిగి రోగులకు అందుబాటులోకి తీసుకొస్తాం.

కావలి డీబీఎస్ కళాశాల ప్రాంగణంలో షూటింగ్ బాల్ పోటీలు

ఆటల్లో రాణిస్తే ఉన్నత స్థానం: డీఎస్‌డీవో

కావలి, న్యూస్‌టుడే: ఆటల్లో రాణించే వారికి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని డీఎస్‌డీవో పాండురంగారావు సూచించారు. గురువారం పట్టణంలోని డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్ జిల్లాల ఎనిమిదో సీనియర్ షూటింగ్‌బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వీటిలో ప్రతిభ చాటిన వారిని వచ్చే నెలలో మహారాష్ట్రలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. ఏవో రమేశ్‌బాబు, టీవీ రావు, షూటింగ్ బాల్ ఆటగాళ్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమణయ్య, కార్యదర్శి పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన ఘటన గురువారం రాత్రి సుందరయ్య కాలనీ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు.. స్థానికంగా నివాసం ఉంటున్న సాధన కృష్ణమ్మ(72) రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని స్కూటీ ఢీకొంది. ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న సౌత్ ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి తెలిపారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 13,148
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,05,184
వెండి గ్రాము :	రూ. 231.00

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	160
లేయర్	118
బ్రాయిలర్స్	278
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	306
లేయర్ మాంసం	200

రైతన్నా క్లిక్ చెయ్.. సమాచారం తెలుసుకో

సీతారామపురం, న్యూస్‌టుడే: క్లిక్ చేస్తే సమాచారం తెలిసేలా రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం యాప్ తీసుకొచ్చింది. ఇందులో అధికారులు, పథకాలు, పంటలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర వివరాలన్నీ పొందుపరిచారు. దీనిపై రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. దీన్ని ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకోవాలని వివరిస్తున్నారు.

యాప్‌లో కనిపించే సేవలు ఇలా.. రైతుకు ఎన్ని ఎకరాల భూమి ఉందో సర్వే నంబర్ల వారీగా కనిపిస్తోంది. తాజా వ్యవసాయ సమాచారం, పంటల చీడపీడల సమాచారం, పంటల ధరలు, ముఖ్యమైన అధికారుల వివరాలు, పంట నష్టం, పశువుల సర్వే, ప్రభుత్వ పథకాలు తదితర వాటిని పరిశీలించుకోవచ్చు. గ్రామస్థాయి నుంచి జిల్లా అధికారుల ఫోన్ నంబర్లు, యంత్ర పరికరాలు ఉంటాయి. పంటల మద్దతు ధరలు కనిపిస్తాయి. అన్నదాత సుఖీభవ నగదు వివరాలు చూడొచ్చు. పశువుల సమాచారం తెలుసుకోవచ్చు. అందుకు ముందుగా రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాల్సి ఉంటుంది. రైతులు పండించే పంటలకు సంబంధించి వ్యవసాయ, ఉద్యాన పంటలకు చెందిన పదుల సంఖ్యలో వీడియోలు సైతం యాప్‌లో పొందుపరిచారు.

ఎంతో ప్రయోజనకరం

చెన్నారెడ్డి, ఇన్‌ఛార్జి ఏడీఏ, ఉదయగిరి

ఏపీఏఐఎంఎస్- 2.0 యాప్ రైతులకు ఎంతో ప్రయోజనం. ఇప్పటికే రైతులకు అవగాహన కల్పించి వారిసెల్‌ఫోన్లలో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నాం. పొలాలు ఉండి, ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ ఉన్న వారు దీన్ని ఇన్‌స్టాల్ చేసుకోవాలి.

కోడూరు తీరంలో సందర్శకుల సందడి

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా మండలంలోని కోడూరు సముద్రతీరం గురువారం సందర్శకుల తాకిడితో రద్దీగా మారింది. పండగ రోజు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. స్థానిక వేళాంగణి మందిరంలో ప్రార్థనలు చేసుకుని సముద్రస్నానాలు చేశారు. యువకులు, చిన్నారుల సందడితో తీరంలో కోలాహలంగా మారింది.

తిరుమల శ్రీవారి ఆలయం ముందు కలెక్టర్, జిల్లా జడ్జి

తిరుమలలో కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నెల్లూరు(కలెక్టరేట్): తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్, కలెక్టర్ హిమాన్షు శుక్లా దర్శించుకున్నారు. గురువారం తిరుమలలో స్వామి వారి దర్శనం సందర్భంగా ఇద్దరూ కలుసుకున్నారు.

EENADU Classifieds

JOBS

WANTED STAFF for fast growing Logistics Company (IOS and Android Plot Forms), Logistics Co-Ordinators, Accounts Executive, Operations Executive. Experience in Logistics is preferred Freshers with B.Tech or B.Sc., with Computers and Mobile Apps Knowledge can Apply Salary 3,00,000 per Annum. Location TADA, Tirupati (Dist.). Cont: 94409 81322, 80508 18325.

Wanted Marketing Executive (Male) active person Nellore Town. Age : 30+ Attractive Salary. Cont : 88854 23099

ప్రముఖ కంపెనీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు మహిళలు కావలెను. నారాయణరెడ్డిపేట (డేవిస్‌పేట), నెల్లూరు. 91005 74129, 76759 74297

ఉష కుట్టుమిషన్ కంపెనీలో 30 సం||లోపు M/F కావలెను. జీతం:10000 to 12000. ఆంధ్రా సీవింగ్ మిషన్, Opp.R.S. బ్రదర్స్, NLR. 9949403526

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...

B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

వివరాలకు..

నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

శుద్ధజల కేంద్రం మూత.. తాగునీటికి తప్పని అవస్థ

గుడ్లూరు మండలంలోని పోట్లూరు ఎస్సీ, ఎస్టీ కాలనీలోని ఆరు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన శుద్ధ జలకేంద్రం ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. దీంతో గత ఏడాది నుంచి కాలనీలోని సుమారు 140 గృహాల వారు రోజూ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ, మండల పరిషత్తు సిబ్బంది పట్టించుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మరమ్మతులు చేసి నీటిని సరఫరా చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కందుకూరు, గుడ్లూరు

కూలీ పనులు దొరకలేదని యువకుడి ఆత్మహత్యాయత్నం

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: నగరంలో పనులు దొరక్కపోవడంతో యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన నెల్లూరు నగరంలో చోటు చేసుకుంది. సంతపేట పోలీసుల కథనం మేరకు. . గుంటూరు జిల్లా మంగళగిరి మండలం వడ్డేశ్వరం గ్రామానికి చెందిన అమీర్ వలి బేల్దారీ పనులు చేస్తుంటారు. అక్కడ పనులు లేకపోవడంతో మూడు రోజుల క్రితం నెల్లూరుకు వచ్చారు. నగరంలో తిరిగినా ఎవరూ పని ఇవ్వలేదు. దీంతో మనస్తాపం చెంది గురువారం స్థానిక కనకమహల్ సెంటరు వద్ద చిన్న కత్తితో మెడ, కడుపు భాగాల్లో కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అపస్మారక స్థితికి చేరి పడిపోవడంతో స్థానికులు గుర్తించి డయల్ 112కు సమాచారం అందించారు. సంతపేట పోలీసులు వచ్చి జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి నిలకడగా ఉందని, ప్రాణాపాయం లేదని ఇన్‌స్పెక్టర్ వైవీ సోమయ్య తెలిపారు. బాధితుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

యాగర్ల కూడలి.. ప్రమాదాల లోగిలి

● ఈ నెల 22న ముగ్గురు స్నేహితులు కారులో మైపాడు బీచ్‌కు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఇందుకూరుపేట యాగర్ల కూడలి వద్దకు రాగానే కారు అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లింది. త్రుటిలో పెను ప్రమాదం తప్పింది

● 23న మదనపల్లికి చెందిన ఓ కుటుంబం మైపాడు తీరానికి వెళ్లారు. అక్కడి నెల్లూరు వైపు వస్తుండగా కూడలి మలుపు వద్ద ఒక్కసారిగా అదుపు తప్పి కాలువలో పడింది. అదృష్టవశాత్తు ఎవరికీ గాయాలు కాలేదు.

డేవిస్‌పేట సమీపంలో ప్రమాదకరంగా ఉన్న మలుపు

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ఇందుకూరుపేట

రెండు రోజుల వ్యవధిలో యాగర్ల కూడలి వద్ద జరిగిన వరుస ప్రమాదాలతో ప్రయాణికులు హడలిపోతున్నారు. నెల్లూరు నుంచి మైపాడు, కొత్తకోడూరు బీచ్‌లకు వెళ్లేందుకు ఈ కూడలి మార్గం అనుకూలం. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. గతంలో లారీలు ఇరుకొన్ని ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమీప మండలాలైన ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు మండలాలకు సైతం ఈ మార్గం మీదుగా ప్రయాణిస్తుంటారు. ప్రస్తుతం కూడలి వద్ద గల కాలువపై రోడ్డు అంచులు ధ్వంసమై పిచ్చి మొక్కలు రోడ్డుపైకి వ్యాపించడంతో గుంతలు కనిపించడం లేదు.

● సింగిల్ రోడ్డు కావడంతో ఎదురెదురుగా రాకపోకలు సాగించే పరిస్థితి లేదు. కొన్ని నెలలుగా పరిస్థితి ఇలాగే ఉన్నా..కనీసం ప్రమాద హెచ్చరికలు సైతం ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ఇంతటి ప్రాధాన్యమున్న ప్రాంతంలో రోడ్డు విస్తరణకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కూడలి వద్ద ఇరుకు రోడ్డు కావడం, రక్షణ గోడలు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కూడలి వద్ద రోడ్డు కనిపించక వేగాన్ని నిరోధించుకునే సమయంలో వాహనాలు అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలో పడుతున్నాయి. అధికారులు స్పందించి కాలువకు రక్షణ గోడను నిర్మించి, తక్షణం రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నారు.

స్పందించకుంటే ప్రయాణం కష్టమే..

తోటపల్లిగూడూరు మండలం పాపిరెడ్డిపాలెం వద్ద కలుజు వద్ద కల్వర్టు దెబ్బతింది. నిత్యం వాహనాలు ఈ రోడ్డుపై తిరుగుతూ కల్వర్టు కుంగిపోయింది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పూర్తిగా ధ్వంసమైతే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తోటపల్లిగూడూరు, ఇస్కపాలెం, ఈదూరు, మండపం, వరకవిపూడి, చిన్నచెరుకూరు తదితర గ్రామాలకు వెళ్లే వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు.

– న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

ఘనంగా వాజ్‌పేయీ జయంతి

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయీ జయంతి వేడుకలను గురువారం భాజపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మల్లారెడ్డిపల్లి గిరిజన కాలనీలో గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాజపా మండల కన్వీనరు విజయలక్ష్మి, నాయకులు హరిగోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, మాదవరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శ్రీహరి, కార్తిక్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు. **కావలి :** పట్టణంలోని పలు ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించారు. వీటిలో భాజపా కావలి ఒకటి, రెండు పట్టణ కమిటీల అధ్యక్షులు మండా కిరణ్, ఎల్.భాస్కర్ వాజ్‌పేయీ సేవలను వివరించారు. నాయకులు కట్టుబోయిన బ్రహ్మానందం, సీవీస్ సత్యం, వింత రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌరసరఫరాల శాఖ అధికారి విచారణ

బిట్రగుంట: అధిక ధరలకు వంట గ్యాస్ విక్రయాలపై పౌరసరఫరాల శాఖ జిల్లా సహాయ అధికారి చల్లా లక్ష్మీనారాయణరెడ్డి బోగోలులో విచారణ నిర్వహించారు. గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన 'పండగల వేళ.. బండ బాదుడు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించారు. బోగోలు, విశ్వనాథరావుపేట మేజర్ పంచాయతీల్లో వంట గ్యాస్ కొనుగోలుపై వినియోగదారుల అభిప్రాయాలను సేకరించారు. **దగదర్తి:** మండలంలోని తురిమెర్లలో రోడ్ల వెంబడి వేసిన చెత్తను పంచాయతీ సిబ్బంది ఎట్టకేలకు తొలగించారు. ఆదివారం 'ఈనాడు'లో ప్రచురించిన 'చెత్త తీయరు - దోమలు వదలవు' కథనానికి పంచాయతీ కార్యదర్శి శివకుమార్ స్పందించారు. సిబ్బంది ద్వారా చెత్తను తొలగించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధి పనులు కల్పించాలని ఆందోళన

ఆందోళన చేస్తున్న ప్రజలు

ఉదయగిరి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండలంలోని బిజ్జంపల్లిలో ప్రజలు గురువారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు వెంకటయ్య మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో సరిగా పనులు కల్పించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం

సీతారామపురం: గ్రామంలోని బెస్త కాలనీలోని అంకాళమ్మ ఆలయం వద్ద ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు.

బీదకు మేకపాటి దంపతుల శుభాకాంక్షలు

ఉదయగిరి, న్యూస్‌టుడే : తెదేపా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ బీద రవిచంద్రను గురువారం నెల్లూరులోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి మేకపాటి శైలజ మర్యాదపూర్వకంగా కలిశారు. మూడోసారి జిల్లా అధ్యక్షుడిగా నియామకం కావడంపై హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

అనిపేటి మండప నిర్మాణానికి విరాళం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని అంకమ్మ ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న అనివేటి మండప నిర్మాణానికి గురువారం దాతలు విరాళాలు అందజేశారు. కల్లూరి విజయకుమార్ రూ.51,116, బిరిశెట్టి వెంకటేశ్వర్లు రూ.25,116 విరాళాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు, ఎం.మురళీమోహన్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు: 70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: తెట్టు దర్గా సర్వీసు రహదారి పక్కన వ్యర్థాలు పోస్తున్నారు. పాదచారులకు ఇబ్బంది దిగా మారింది. - అస్నా, స్థానికులు

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందికి తెలిపి సరిచేయిస్తాం. - మార్టిన్, పంచాయతీ కార్యదర్శి

? కేవీఎన్ రహదారి నుంచి శింగమనేనిపల్లె వరకు తారురోడ్డు మరమ్మతులకు గురయింది. - వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓ నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభమవుతాయి. - శ్రీనివాసులు, పీఆర్ ఏఈ - న్యూస్‌టుడే, సత్యవోలు

? ఉత్తర జనతాపేట, వైకుంఠపురం, వడ్డిపాలెం, తదితర ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. - వీరపురెడ్డి శేషారెడ్డి, జనతాపేట

✓ త్వరలో ఈ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. - శ్రావణ్‌కుమార్, కమిషనర్, కావలి - న్యూస్‌టుడే, కావలి

చేయి తడిపితేనే చేలోకి టేపు

సర్వేయర్ల చేతివాటంతో రైతుల అగచాట్లు

పొలం సర్వే చేయాలని అడుగుతుంటే, పుటకి రూ.10 వేలు ఇవ్వాలని సర్వేయర్లు డిమాండ్ చేస్తున్నారు. ఇంత చెల్లించాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - కంచర్ల కృష్ణమూర్తి, చలంచర్ల

ప్రభుత్వం ఇచ్చిన నివేశన స్థలాన్ని కబ్జా చేస్తున్నారని, సర్వే చేయాలని చలానా కట్టినా పట్టించుకోవడంలేదు. ఎన్నిసార్లు అడిగినా స్పందన లేదు. - పైడి సునంద, కావలి

నాకున్న అర ఎకరాలో 30 సెంట్లు ఆక్రమించారు. సర్వే చేసి హద్దులు చూపాలంటున్నా సర్వేయర్ పట్టించుకోవడం లేదు. - డి.నాగయ్య, దివ్యాంగుడు, చామదల

ఇలా కొన్నాళ్లుగా కావలి ఆర్డీవో ఎం.వంశీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న ఫిర్యాదులు

న్యూస్‌టుడే, కావలి

రెవెన్యూ శాఖలో కీలకమైన సర్వే విభాగం అవినీతిమయంగా మారింది. దళారులుగా ఒకే చోట తిష్టవేశారు. బదిలీ అయినా అనతికాలంలోనే తిరిగి కావలికే వచ్చేస్తున్నారు. ప్రతి గ్రామ సచివాలయంలోనూ సర్వే సిబ్బంది ఉంటున్నా, వారికి స్వతంత్రత లేదు. మండల

సర్వే చేస్తున్న సిబ్బంది

తహసీల్దార్ కార్యాలయంలో ఉండే సర్వేయర్ కనుసన్నల్లో నడుస్తుంది. మరోవైపు కావలి పురపాలక సంఘానికి సర్వేయర్ లేకపోవడంతో వీరు టేపు పట్టాలంటే అడిగినంత ఇవ్వాల్సిందే. తహసీల్దార్ కార్యాలయాలో ఉండే సర్వేయర్ కనుసన్నల్లో నడుస్తుంది. చలానా చెల్లించిన, కనీసం కరవే. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం సేకరించిన సంతృప్తి స్థాయి నివేదికలకు సంబంధించి సర్వే వ్యవహారంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి సోమవారం మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో వచ్చే అర్జీల్లోనూ సర్వేయర్లపైనే ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి.

వైకాపా పాపంతో..: గత వైకాపా ప్రభుత్వంలో రీసర్వే సజావుగా లేకపోవడంతో రైతుల్లో తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఇప్పటికీ బాధితులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సాగు విస్తీర్ణం తగ్గింపు, పట్టా భూముల్లో అసైన్డ్‌గా చూపడం, జాయింట్ ఎల్పీఎం సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఒక సర్వే సంఖ్య ఉన్న చోట ఆ భూమి అంతా ఒకే రైతు పేరిట చూపడంతో సంక్షేమాలకు నోచుకోలేకపోతున్నారు. అలాంటి జాయింట్ ఎల్పీఎంను సబ్ డివిజన్ చేయడానికి కూటమి పాలనలో అవకాశం కల్పించింది. దీన్ని అవకాశంగా తీసుకుని అక్రమ సంపాదనకు ఐవ్వుతుంది. చలానా చెల్లించిన 15 రోజుల్లో సర్వే చేయాలని కావలి ఆర్డీవో ఎం. వంశీకృష్ణ తెలిపారు. జాయింట్ ఎల్పీఎంల సబ్‌డివిజన్ సంబంధించి ఇరువైపులా రైతులు అంగీకరించాల్సి ఉంటుందన్నారు. రీసర్వేలో విస్తీర్ణం తగ్గిందని ఫిర్యాదులపై ఏమీ చేయలేమని వివరించారు.

అన్న, వస్త్రదానం

బిట్రగుంట: బోగోలు మండలంలో గురువారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పలువురు సామాజిక సేవలు చేశారు. కప్పరాళ్లతిప్ప, బోగోలు, విశ్వనాథరావుపేటలో వస్త్ర, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. **కందుకూరు:** శివసత్యశ్రీ దివ్యాంగ వికాస సేవాసమితి ఆధ్వర్యంలో దాతలు జాన్సీ, చంద్రహాస్ సహకారంతో పేదలకు రగ్గులు, బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. గుమ్మడి నాగేశ్వరరావు పట్టణంలోని అనాథ ప్రజలకు అన్న, వస్త్రదానం చేశారు. గుడ్లూరు మండలంలోని అద్దాపుకాలం ఏసుబాబు ఆధ్వర్యంలో నాగమణి దంపతులు పేదలకు దుప్పట్లు, దుస్తులు అందించారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్

న్యూస్‌టుడే బృందం, కావలి, కందుకూరు, ఉదయగిరి : క్రిస్మస్ పండగను క్రైస్తవులు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. కేకులు కోసి సంబరాలు చేసుకొన్నారు. పాస్టర్లు బైబిల్ సందేశమిచ్చారు. చర్చిలను ప్రత్యేక విద్యుద్దీపాలంకరణతో శోభాయమానంగా అలంకరించారు.

కావలి: క్రిస్మస్ కేకు కోస్తున్న దివాకర్, శ్రీహరినాయుడు తదితరులు .. ఉదయగిరి చర్చిలో తెదేపా నాయకులు.. ప్రార్థనలు నిర్వహిస్తున్న ఫాదర్.. జలదంకి: సందేశం వినిపిస్తున్న పాస్టర్ పరంజ్యోతి.. కందుకూరు పట్టణం: రగ్గులు, పండ్లు పంపిణీ చేస్తున్న దాతలు

వంతెన శిథిలం.. రక్షణ శూన్యం

మండలంలోని వెలుపోడుకు వెళ్లే రహదారిలో డీఎం కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. జరుగుతున్నాయి. కొద్ది నెలల క్రితం వెలుపోడుకు చెందిన యువకుడు ద్విచక్రవాహనంపై వెళుతూ మైలురాయిని ఢీకొట్టి కాలువలో పడి మృతి చెందాడు. ఈవిషయమై ఎంపీడీవో వెంకటేశ్వర్లును వివరణ కోరగా ఉన్నతాధికారులకు నివేదించి చర్యలు తీసుకుంటానని తెలిపారు. - న్యూస్‌టుడే, దగదర్తి

యంత్రం నిరుపయోగం.. శుభ్రత కనం

స్థానిక పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అందజేసిన మినీ డోజర్ నిరుపయోగంగా ఉంది. 2018 నుంచి ఉపయోగించిన ఈ యంత్రం 2024 డిసెంబరు నుంచి నిలిచిపోయింది. కాంట్రాక్టు గడువు తీరిపోవడంతో యంత్రం నిలిచిపోయింది. పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం మెరుగుకు ఈ యంత్రం ఉపయోగపడిందని పంచాయతీ కార్యదర్శి కె. రామారావు తెలిపారు.

- న్యూస్‌టుడే, వింజమూరు

మాదే రాజ్యం.. ట్రాఫిక్‌కు కష్టం

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు ప్రైవేట్ బస్సులు అడ్డదిడ్డంగా నిలిపేస్తున్నారు. దీంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వాహనాల డ్రైవర్లు ఎంత హారన్ మోగించినా వీరు ఖాతరు చేయడం లేదు. ఆర్టీసీ ప్రాంగణానికి అర కిలోమీటర్ దూరంలో ప్రైవేట్ బస్సులు నిలపాలన్న నిబంధన అమలవడం లేదు. ఈ విషయమై కావలి ఒకటో పట్టణ ఎస్సై ఎస్.సుమన్ స్పందిస్తూ ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా చూస్తామన్నారు. - న్యూస్‌టుడే, కావలి

సీతారామపురంలో క్రికెట్ పోటీలు

గ్రామంలో గురువారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. పది ఓవర్ల మ్యాచ్ పోటీలు నిర్వహించారు. విజేత జట్టుకు రూ.5 వేలు, రన్నర్ జట్టుకు రూ.3 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేశారు. మండలంలోని పలుగ్రామాల్లో జరిగాయి. - న్యూస్‌టుడే, సీతారామపురం

మత్స్యరేవు.. తీరానికి వెలుగు

బోగోలు ప్రాంతానికి చేపలరేవు వెలుగు తెచ్చింది. 115 ఎకరాల్లో రూ. 288 కోట్లతో చేపట్టిన ఈ రేవు త్వరలో వినియోగంలోకి రానుంది. ప్రత్యక్ష, మరోక్షంగా పది వేల మందికి ఉపాధి కలగనుంది. ఏడాదికి రూ.800 కోట్లకు పైగా మత్స్య వ్యాపారానికి వేదిక కానుంది. పొట్టిశ్రీరాములు నడయాడిన జువ్వలదిన్నె కావడంతో పర్యాటక శోభ రానుంది. - న్యూస్‌టుడే, బిట్రగుంట

పల్లె రహదారులకు మహర్దశ

వింజమూరు, సీతారామపురం, న్యూస్‌టుడే : వైకాపా ఐదేళ్ల పాలనలో గ్రామీణ రహదారులకు మరమ్మతులు చేయక గోతుల రోడ్లతో గ్రామీణులు అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గతేడాది ఆర్అండ్‌బీ రహదారుల గోతులు పూడ్చి తారు వేసి బాగు చేశారు. తాజాగా గ్రామీణ రహదారులపై దృష్టి సారించింది. కేంద్రం నుంచి తొలిసారిగా సాస్కీ నిధులు నియోజకవర్గానికి మంజూరయ్యాయి.

ఎక్కడెక్కడంటే..

● వింజమూరు మండలం రావిపాడు అప్రోచ్ రోడ్డుకు 1.50 కి.మీ నిడివితో తారు రోడ్డు వేసేందుకు రూ. 0.88 లక్షలు ● సీతారామపురం మండలంలో కావలి- ఉదయగిరి- సీతారామపురం రోడ్డు నుంచి అయ్యావారిపల్లె మీదుగా దేవిశెట్టిపల్లికి 1.87 కి.మీ. తారు రోడ్డు నిర్మాణానికి రూ. 1.05 కోట్లు ● కొండాపురం మండలంలో నేకూనాంపేట రోడ్డు నుంచి కొమ్ముపాలెం, ఇస్కపాలెం వరకు 5.84 కి.మీ తారు రోడ్డు నిర్మాణానికి రూ. 3.85 కోట్లు ● దుత్తలూరు మండలంలో డీకేడీ రోడ్డు నుంచి నర్రవాడ మీదుగా కొత్తపేట వరకు 6.48 కి.మీ తారు రోడ్డు నిర్మాణానికి రూ. 2.95 కోట్లు

త్వరలో పనులు చేయిస్తాం

పీఆర్ పీఐయూ డీఈఈ సీహెచ్ మణికుమార్

నియోజకవర్గంలో నాలుగు పీఐయూ (ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్) రోడ్లకు రూ. 8.73 కోట్లు విడుదలయ్యాయి. త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి గుత్తేదారులను ఖరారు చేస్తాం. వెంటనే పనులు చేయిస్తాం.

చేప.. ఎటుపోతుందో!

అల్లూరు చెరువు

న్యూస్‌టుడే, అల్లూరు

పంచాయతీకి రూ.లక్షల్లో ఆదాయమిచ్చే చెరువులో మత్స్య సంపద పక్కదారి పడుతోంది. ఇందులో పెరిగే చేపలన్నీ మాయమవుతున్నాయి. ఒక్కపైసా కూడా సర్కారుకు రావడం లేదు. ఇదంతా మాయాజాలంగా మారింది.

అల్లూరు చెరువులో చేపల వేట హక్కు అంతుచిక్కని రహస్యంగా మారింది. ప్రస్తుతం ఫసలీ కట్టామని కొంత మంది నాయకులు చేపల వేట చేస్తున్నారు. ఏడాదికి రూ.లక్షల విలువైన ఆదాయం పక్కదారి పడుతోంది. అల్లూరు నగర పంచాయతీలో నార్తుమోపూరు చెరువులో చేపల వేటకు బహిరంగ వేలం నిర్వహించేవారు. అలాగే ఇందులోని సంపదకు బహిరంగ వేలం ద్వారా ఇస్తే నగర పంచాయతీకి ఆదాయం వస్తోంది. కానీ కొంతమంది నాయకులు అనధికారికంగా వేట సాగించి సొమ్ము చేసుకుంటున్నారు. పది సంవత్సరాలుగా అనధికారికంగా సాగుతుంది. ఈ విధంగా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి రూ.కోట్లలో గండిపడుతోంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. గత వైకాపా ప్రభుత్వంలో అధికారులు నాలుగుసార్లు వేలం నిర్వహించేందుకు హడావుడి చేసి వదిలేశారు. చెరువులో చేపలు పట్టేందుకు సొసైటీని ఏర్పాటుచేశామని

రూ.లక్షల సంపద పక్కదారి

ప్రకటించారు. దీన్ని బినామీ పేర్లతో కొందరు నాయకులు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

నగర పంచాయతీకిస్తే ఆదాయమే

అల్లూరు చెరువు సుమారు రెండు వేల ఎకరాల్లో ఉంది. ఇందులో రూ.లక్షల విలువైన చేపలు పెరుగుతున్నాయి. వీటిని వేలం వేసే హక్కు నగర పంచాయతీకి కల్పిస్తే ఆదాయం వస్తోంది. కానీ అలా చేయడం లేదు. దీంతో సిబ్బందికి వేతనాలు చెల్లించే స్థితిలో లేకుండా ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నగర పంచాయతీకి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రహరీ నిర్మాణం నిలిపివేత

కలిగిరి, న్యూస్‌టుడే: మాగుంట రాఘవరెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ఆధీనంలో ఉన్న పొలంలోని జామాయిల్‌ను కొట్టనివ్వమని జిర్రావారిపాలెం గ్రామస్థులు ట్రస్టు సభ్యులకు తేల్చిచెప్పారు. పొలానికి వెనుక వైపు ప్రహరీ నిర్మాణ పనులను గురువారం అడ్డుకున్నారు. కలిగిరి సమీపంలో జాతీయ రహదారి పక్కన ట్రస్టు ఆధీనంలో ఉన్న సర్వే నంబర్ 1,012-1లోని 3.22 ఎకరాల్లో జామాయిల్ చెట్లు కొట్టి, పొలం ఎందుకు చదును చేస్తున్నారో తెలపాలని స్థానికులు పట్టుబట్టారు. అమ్మకాలు చేయకుంటే స్థిరాస్తి వ్యాపారి ఎందుకు జోక్యం చేసుకుంటున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు. పొలం అమ్మలేదని, ఆక్రమణలు జరగకుండా ప్రహరీ ఏర్పాటు చేస్తున్నామని ట్రస్టు సభ్యులు చెప్పగా సమ్మతించలేదు. ఇందులో ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. దీంతో నిర్మాణ పనులు నిలిపేశారు.

ఆకతాయిలకు దేహశుద్ధి

కావలి, న్యూస్‌టుడే: ఒంటరిగా ఉన్న ఓ మహిళను వేధించిన ఆకతాయిలకు స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన వైనమిది. గురువారం పట్టణంలోని దక్షిణ జనతాపేటలో ఈ ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని బాలకృష్ణారెడ్డినగర్, కచ్చేరిమిట్ట ప్రాంతాలకు చెందిన మద్దెల మహేశ్, ఆవుల శ్రీను మద్యం మత్తులో ఓ మహిళ ఇంటికెళ్లి వీరంగం సృష్టించారు. కేకలు వేసి నానాయాగీ చేశారు. దీంతో ఇరుగుపొరుగు వారు వారిని పట్టుకుని దేహశుద్ధి చేసి రెండో పట్టణ సీఐ గిరిబాబుకు అప్పగించారు.

అక్షర పునాది

చిన్నారుల పఠన, గణన నైపుణ్యాల సాధనపై దృష్టి

విద్యార్థులతో సాధన చేయిస్తున్న ఉపాధ్యాయుడు

న్యూస్‌టుడే, జలదంకి

విద్యాభివృద్ధిలో భాగంగా ప్రాథమిక తరగతుల చిన్నారులకు సైతం పఠన, గణన నైపుణ్యాల సాధన హామీ (గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్) పేరిట 75 రోజుల ప్రణాళికను ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రతి రోజూ మధ్యాహ్న భోజన విరామం తరువాత చదవడం, రాయడం, అర్థం చేసుకుని చెప్పగలగడంతో పాటు లెక్కలు సులభంగా చేసేలా చిన్నారులను తీర్చిదిద్దడమే దీని ముఖ్య ఉద్దేశం. జిల్లాలో 2,033 ప్రాథమిక పాఠశాలలతోపాటు 256 ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి. వీటిలో 90,056 మంది చదువుకుంటున్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి మూడు గ్రూపులుగా విభజించి బోధన చేస్తున్నారు. అక్షరాలతో మొదలయ్యే సాధన చివరి రోజు నాటికి విద్యార్థులు సొంతంగా చదవడం, రాయడం, మాట్లాడే నైపుణ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

అమలు ఇలా...

● మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 1.10 వరకు ప్రశాంతత అలవర్చుకొనేలా సాధన. ● 1.10 నుంచి 1.40 వరకు తెలుగు అక్షరాలు, పదాలు చదివించడం. ● 1.40 నుంచి 2.10 వరకు ఆంగ్లంలో పదాల పలుకుబడి (ఫోనిక్స్)ని, అక్షరాలు రాయడం, కలిపి పదాలుగా చదవడంపై తర్ఫీదు. ● 2.15 నుంచి 2.55 వరకు గణితంలో అంకెలు, సంఖ్యలను గుర్తించడం, కృత్యాధార బోధనతోపాటు కూడికలు, తీసివేతలు, గుణకార, భాగహారాలు నేర్పడం.● 2.55 నుంచి 3.20 వరకు చిన్న చిన్న పరీక్షలు నిర్వహించి అభ్యసనను మదింపు చేస్తారు. అనంతరం 3.20- 3.35 వరకు ఫలితాలపై సమీక్షతోపాటు పునశ్చరణ ఉంటుంది.

పకడ్బందీగా అమలు

- వెంకట సుబ్బయ్య, ఏపీసీ, సర్వశిక్షా అభియాన్

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 75 రోజుల ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేసేలా తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే బేస్‌లైన్ పరీక్ష నిర్వహించాం. 75 రోజుల ప్రణాళిక పూర్తయిన తరువాత మరోసారి పరీక్ష నిర్వహిస్తాం. ఫలితాలను బట్టి తదుపరి కార్యాచరణ ఉంటుంది.

భాజపాలో చేరిక

కండువా కప్పుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: వాజ్‌పేయీ శతజయంతి సందర్భంగా జిల్లా భాజపా కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాస చక్రవర్తి పార్టీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస చక్రవర్తి వంటి కళాకారులు పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఆయనతో పాటు తోటి కళాకారులు పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం హరనాథపుం జంక్షన్ వద్ద ఉన్న వాజ్‌పేయీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముక్క రాధాకృష్ణ గౌడ్, పార్టీ మహిళా మోర్చా నాయకురాలు సుభాషిణి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలకపాటి శ్రీనివాసులు సింగంసెట్టి మురళీమోహన్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇళ్లలో చోరీ!

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని వైకుంఠపురం రైల్వేలైన్ సమీపంలో తాళాలు వేసిన రెండు ఇళ్లలో చోరీ జరిగినట్లు సమాచారం. ఇరుగుపొరుగున ఉంటున్న కందవరపు తిరుపతయ్య, వల్లూరు శివ శబరిమలకు వెళ్లారు. కుటుంబ సభ్యులు కూడా ఊరెళ్లడంతో దొంగలు పడినట్లు స్థానికులు తెలిపారు. ఇళ్ల తలుపులు ధ్వంసం చేశారు. చోరీ వివరాలు తెలియలేదు. ఫిర్యాదు అందలేదని రెండో పట్టణ పోలీసులు చెబుతున్నారు.

కోడి పందెం స్థావరంపై దాడులు

దగదర్తి,న్యూస్‌టుడే: మండలంలోని కామినేనిపాలెం అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న కోడి పందెం స్థావరంపై ఎస్సై జంపాని కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ఒకరిని అదుపులోకి తీసుకుని కోడి, రూ.1120 నగదును స్వాధీనం చేసుకున్నారు. మండలంలో కోడి పందెం, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైద్య సిబ్బందిపై ఫిర్యాదు

ఉలవపాడు, న్యూస్‌టుడే: తన భర్త మృతికి ఉలవపాడు సీహెచ్‌సీ వైద్య సిబ్బందే కారణమంటూ దార్ల కోటేశ్వరి గురువారం పోలీసులకు స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఎస్సై సుబ్బారావు అందించిన ఆ వివరాల మేరకు.. కోటేశ్వరి భర్త మల్లికార్జున శరీరంలో నలతగా ఉండడంతో బుధవారం మధ్యాహ్నం ఆసుపత్రికి వెళ్లారు. ఈసీజీ తీసిన వైద్యుడు అంతా బాగుంది అంటూ మందులు ఇచ్చి పంపారు. సాయంత్రానికి గుండెల్లో ఇబ్బందిగా ఉండడంతో మరోసారి ఆసుపత్రికి వెళ్లారు. డాక్టర్లు లేరని కొంతసేపటికి వస్తారని సిబ్బంది చెప్పడంతో గంట సేపు వేచి చేశారు. ఆ తర్వాత వచ్చిన వైద్యుడు మల్లికార్జున చనిపోయారని తెలిపారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తన భర్త మృతి చెందారని, వారిపై చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై వెల్లడించారు.

రూ.8.5 కోట్ల ఖర్చు.. పూర్తయితే ఒట్టు!

న్యూస్‌టుడే, దుత్తలూరు

ప్రజల వద్దకే అన్ని రకాల సేవలు తీసుకొస్తామంటూ గత వైకాపా ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. వీటికి అనుబంధంగా రైతు భరోసా కేంద్రాలు (ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలు), విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటుచేసింది. వీటికి ఉపాధి హామీ నిధులతో సొంత భవనాలు నిర్మించేందుకు పూనుకుంది. వాటిని పూర్తి చేయించడంలో నిర్లక్ష్యం చూపింది. ఫలితంగా ఏళ్ల తరబడి అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఇందుకోసం రూ. 8.5 కోట్లు ఖర్చు చేసినా ఉపయోగంలోకి రాలేదు.

దుత్తలూరు: బోడవారిపల్లిలో నిలిచిన సచివాలయం, ఆర్ఎస్‌కే భవనం

ఉదయగిరి నియోజకవర్గంలో ఎనిమిది మండలాలుండగా వాటి పరిధిలో 143 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత వైకాపా ప్రభుత్వం 95 గ్రామాల్లో సచివాలయాలతో పాటు వాటికి అనుబంధంగా రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు భవనాలను మంజూరు చేసింది. ఈ పనులు దక్కించుకున్న గుత్తేదారులు హడావుడిగా ప్రారంభించారు. మొదట్లో బిల్లులు సక్రమంగా విడుదల చేసిన జగన్ సర్కార్ తరువాత ఆపేసింది. దీంతో పలు మండలాల్లో భవనాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి.

మంజూరు ఎన్నంటే..

నియోజకవర్గంలో 95 చొప్పున సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలతోపాటు 87 విలేజ్ హెల్త్‌క్లినిక్‌లకు భవనాలను గత ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో 79 చోట్ల సచివాలయాలు, 74 రైతు భరోసా కేంద్రాలు, 73 విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు పూర్తయ్యాయి. మిగిలిన చోట్ల అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. అరకొర వసతుల మధ్య సిబ్బంది విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. వీటిపై ఇప్పటివరకు రూ. 8.5 కోట్లు ఖర్చు చేశారు. పూర్తి కాకపోవడంతో ఈ నిధులు వృథాగా మారుతున్నాయి. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ అధికారి హజరత్‌ను అడగ్గా విలేజ్ హెల్త్ క్లినిక్‌లను పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. మిగిలిన వాటి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని వివరించారు.

బస్టాండ్‌లోకి బస్సులు వచ్చేలా చర్యలు

కలిగిరి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కలిగిరి బస్‌స్టేషన్‌లోకి బస్సులన్నీ లోనికి వచ్చేలా చర్యలు చేపట్టామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. కలిగిరి బస్‌స్టేషన్‌లోకి కొన్ని బస్సులు రాకపోవడం, మంగళవారం జరిగిన పామూరు బస్సు డ్రైవర్‌తో వాచ్‌మ్యాన్ వాగ్వాదం నేపథ్యంలో గురువారం వారు ఇక్కడకు వచ్చారు. స్థానికులతో మాట్లాడారు. అన్ని బస్సులు బస్‌స్టేషన్‌లోకి వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు.

In the Court of the Civil Judge (Junior Division) Kavali

O.S.No. 23 / 2013

Sk.Akhila Begam - Plaintiff

Vs

Kaku Madhavi Latha and Others - Defendants

To

D7) P.Kumudwathi Devi W/o Late Petluri Venkata Rao

D8) P.Sameer Kumar S/o Late Petluri Venkata Rao

D9) P.Jyothirmai D/o Late Petluri Venkata Rao

All are residents at Door No. 5-1-26, Gurramvari Street, Kavali - 524201, SPSR Nellore District. అనువారికి

ఈ నంబరున వాది మీపై దావా అర్జీ దాఖలు చేసియున్నందున మీకు నోటీసు నిమిత్తం తేది 02-01-2026 వాయిదా వేయబడి ఉన్నది. ఆ దినం పగలు 10-30 గంటలకు పై కోర్టువారి ఎదుట మీరు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమునందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

యన్.రిషికుమార్, ఎం.కాం., ఎల్.ఎల్.ఎం., వాది తరఫు న్యాయవాది, కావలి ఎస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా

(c) eenadu

మేయర్‌ను కలిసిన తెదేపా నాయకులు

కోవూరు, న్యూస్‌టుడే: నెల్లూరు నగర మేయర్ రూప్‌కుమార్‌ను కోవూరు తెదేపా నాయకులు నాటకరాణి వెంకట్, మసిలి సుధాకర్, చెంబేటి పెంచలయ్య, దివ్యయ్య, బాల రవి, చంద్ర మర్యాద పూర్వకంగా కలిసి ఆయన్ను శాలువాతో సన్మానించి, మొక్కను బహూకరించారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు.

పీటర్ కాలువ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు పట్టణ పరిధిలోని పీటర్ కాలువ వంతెన ఈనెల 31న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గత నెలలో ప్రారంభించిన వంతెన నిర్మాణం శరవేగంగా పనులు చేపట్టి పూర్తిచేశారు. రోడ్డు అనుసంధాన పనులు చివరి దశలో ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

తెదేపా బలోపేతానికి కృషి

కలువాయి, న్యూస్‌టుడే: తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ తెదేపా అధికార ప్రతినిధిగా కలువాయి మండలం దాచూరు గ్రామానికి చెందిన రాజుల ఆనారాధ నియమితులయ్యారు. దాచూరు సర్పంచిగా ఉన్న ఆమెను వెంకటగిరి నియోజకవర్గం నుంచి స్థానం కల్పించారు. ఆమె నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నాపై నమ్మకం ఉంచినందుకు... పార్టీ బలోపేతానికి నా వంతు కృషిచేస్తానని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : సంగం మండలం తరుణవాయిలోని పొలాలకు దోర్నాల రెగ్యులేటరు వద్ద నుంచి రాకపోకలు సాగించే మార్గం తుపానుకు దెబ్బ తింది. **– వేమామల్లికార్జునరావు, సంగం**

సమాధానం : పరిశీలించి పనులకు ప్రతిపాదిస్తాం. **– వినయ్‌కుమార్, ఏఈ, ఇరిగేషన్**

? పొదలకూరు మండలం కనుపర్తి, బిరదవోలు, తదితర గ్రామాలకు సాగునీటి కాలువలు దెబ్బతిని నీరు సరిగా పొలాలకు చేరడం లేదు. **– రమణయ్య, రైతు**

✓ సమస్య పరిశీలించి సిబ్బందికి చెప్పి చర్యలు తీసుకుంటాం. **- అనిల్, ఇరిగేషన్ ఏఈ**

? పొదలకూరు రూరల్ పరిధిలోని టీచర్స్ కాలనీ ప్రధాన వీధిలో విద్యుత్తు దీపాలు మరమ్మతులకు గురై పది రోజులుగా వెలగడం లేదు. **- మస్తాన్, స్థానికుడు**

✓ సరి చేయిస్తాం. **– నరసింహారావు, ఎంపీడీవో**

? తోటపల్లిగూడూరు మండలం కాటేపల్లి సముద్రతీరానికి వెళ్లే రోడ్డు మార్గంలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానికుల్లో అవగాహన కోసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. **– హరిబాబు, స్థానికుడు**

✓ పరిశీలించి మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం.

- రమేశ్, పంచాయతీరాజ్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం మల్లికార్జునపురం వద్ద పారుదల కాలువలో గుర్రపుడెక్క, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. కాలువ మరమ్మతులు చేసి సాగునీటి పారుదలకు ఇబ్బంది లేకుండా చూడాలి. **- రమణయ్య, స్థానికుడు**

✓ వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. నీటి పారుదలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. **– అలీ, ఇరిగేషన్ ఏఈ**

? ఏఎస్‌పేట మండలం తెల్లపాడు పాఠశాల నుంచి గ్రామంలోకి వెళ్లే మార్గంలో ఉన్న కంప చెట్లను తొలగించాలి. అలాగే సిమెంట్ రోడ్డు వేయాలి. **– శ్రీనివాసులురెడ్డి, గ్రామస్థుడు**

✓ కంప, చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. **- మహబూబ్‌బాషా, కార్యదర్శి**

? అనంతసాగరం మండలంలోని బెడుసుపల్లి గ్రామంలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. మురుగు కాలువలు లేవు.

– రాఘవయ్య, గ్రామస్థుడు

✓ పరిశీలించి తగిన చర్యలు చేపడతాం.

- రమణరావు, పంచాయతీ కార్యదర్శి

విద్యార్థులు.. ప్రతిభావంతులు

ఆత్మకూరు, పొదలకూరులో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రియదర్శిని జూనియర్ కళాశాల, సెంట్ మేరీస్ పాఠశాలలో ప్రతిభ పాటవ పోటీలు జరిగాయి. సమకాలీన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. – ఆత్మకూరు, పొదలకూరు, న్యూస్‌టుడే

ఆత్మకూరు: విజేతలకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపల్‌లు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో జరిగిన పోటీలో కె.లావణ్య (ప్రథమ), ఎం.వి సాత్విక (ద్వితీయ), కె.తేజ (తృతీయ) విజేతలుగా నిలిచారు. వీరికి కరస్పాండెంట్ శ్రీనివాసులురెడ్డి, ప్రిన్సిపల్ ఎన్ వెంకటేశ్వర్లురెడ్డిలు బహుమతులు అందజేశారు.

సెంట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో యు.పాల్‌రోహన్(ప్రథమ), జి.అభినవ్‌కార్తీక్(ద్వితీయ), ఎస్‌డీ.అనస్బలేహలు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఫ్లోరా మేరీ, ఒ.మల్లికార్జున, వరలక్ష్మిలు బహుమతులు అందజేశారు.

పొదలకూరులో విజేతలతో కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు

పొదలకూరు మండలం తాటిపర్తి పంచాయతీ పరిధిలోని వరదాపురంలోని సాయినాథ్ హైస్కూల్‌లో జరిగిన పోటీల్లో అనిల్‌రెడ్డి (ప్రథమ), జతిన్‌సూర్య (ద్వితీయ), హర్షిణి (తృతీయ) స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ మురళీకృష్ణారెడ్డి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాన్పులు గగనం.. గర్భిణుల దైన్యం..!

పీహెచ్‌సీ,సీహెచ్‌సీల్లో తనిఖీలు చేయని జిల్లా వైద్యాధికారులు

సైదాపురం మండలం గిద్దలూరు ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన రోగులు

న్యూస్‌టుడే, సైదాపురం, కోవూరు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు సంతృప్తికరంగా లేవు. జీవీఎల్ ఐవీఆర్‌ఎస్ ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల అభిప్రాయం కోరగా ఎక్కువ మంది నుంచి అసంతృప్తి ఎక్కువగా ఉందని తేలింది. దీంతో ఎక్కువ మంది మెరుగైన వైద్యసేవలందక ఎక్కువ మంది ప్రైవేట్ ఆసుపత్రులకు వెళుతున్నారు.. వైద్యులు సకాలంలో రాకపోవడం.. రక్త పరీక్షలు బయట చేయించుకోవాలని.. మందులు బయట తీసుకోవాలని చెబుతుండడంతో ఎక్కువ మంది ఆర్ఎంపీలు... లేకుంటే అప్పులు చేసి సమీప పట్టణాలకు వెళుతున్నారు. కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో వైద్యాధికారుల పర్యవేక్షణ సరిగాలేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది.

సైదాపురం మండలంలోని గిద్దలూరులో 24 గంటల పీహెచ్‌సీ ఉన్నా అందరూ పట్టణ ప్రాంతాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి. సైదాపురం పీహెచ్‌సీలో జీవీఎల్ సకాలంలో వైద్యసేవలందక మృతిచెందిన ఘటనలున్నాయి. ఆసుపత్రి పరిధిలో గర్భిణులకు ప్రసవాలు నామమాత్రమయ్యాయి. కనీసం నెలలో ఒక్క ప్రసవమూ జరగడంలేదంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అవగతమవుతోంది.

● వైద్యాధికారిణి దీప్తి మాట్లాడుతూ... గిద్దలూరు ఆసుపత్రిలో ఇద్దరు వైద్యులున్నారన్నారు. సిబ్బంది, మందుల కొరత లేదని, పగటి వేళల్లో రోగులకు అన్ని రకాల సేవలందిస్తున్నామన్నారు.

నెలలో ఒక్క ప్రసవం జరిగితే ఒట్టు..

ప్రజలకు 24 గంటలు వైద్యసేవలందించే ఆసుపత్రుల్లో సాయంత్రం అయిందంటే దాటితే సిబ్బంది లేకపోవడంతో రోగులు రావడం లేదు. రాత్రి సమయాల్లో అధికారులు తనిఖీలు చేసే వ్యవస్థలు వచ్చే అవకాశం ఉంది. జిల్లాలో మారుమూల ప్రాంతాలైన కలువాయి, కలిగిరి, సైదాపురం, వెంకటగిరి, రాపూరు, గిద్దలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో రోగులు ఎక్కువ మంది గూడూరుకు వెళుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి గర్భిణులకు వివిధ రకాల వైద్యసేవలతోనే ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయాల్సి ఉన్నా ఎక్కడా చేయడం లేదు. కొడవలూరు, గండవరం, జొన్నవాడ, విడవలూరు, రామతీర్థం, ఇస్కపల్లి, కసుమూరు, మనుబోలు, మహ్మదాపురం, కొడవలూరు, తోటపల్లిగూడూరు, జగదేవిపేట, వరిగొండ పీహెచ్‌సీల్లో కాన్పునకు వెళితే ఎక్కువ కేసులు నెల్లూరు ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు.

కోవూరులో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ..

కోవూరు, బుచ్చి, ఇందుకూరుపేట, ముత్తుకూరు, వెంకటాచలం, పొదలకూరు, రాపూరు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లోనూ సేవలు నామమాత్రంగా ఉన్నాయి. డీసీహెచ్‌ఎస్ కనీసం వారానికి ఒక సీహెచ్‌సీ తనిఖీ చేయకపోవడంతో రోగులు అల్లాడుతున్నారు. ఇటీవల కోవూరు సీహెచ్‌సీలో సరైన వైద్యసేవలందడం లేదని ఫిర్యాదులు రావడంతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందికి ముందస్తుగా సమాచారం అందడంతో అప్రమత్తమయ్యారు. నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారుల పనితీరు సరిగా లేదనే విమర్శలున్నాయి.

పొదలకూరు, అనంతసాగరంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న భాజపా నాయకులు

వాజ్‌పేయి.. జీవితం దేశానికి అంకితం

పొదలకూరు, ముత్తుకూరు, ఇందుకూరుపేట, బుచ్చి, అనంతసాగరం, న్యూస్‌టుడే : దేశ రాజకీయాల్లో నవశకానికి నాంది పలికిన మాజీ ప్రధాని వాజ్‌పేయి అని భాజపా నాయకులు అన్నారు. గురువారం పొదలకూరులో జరిగిన కార్యక్రమంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భాజపా నాయకులు ప్రశాంత్, ధనుంజయరావు, కృష్ణయ్య, రంగారావు తదితరులు పాల్గొన్నారు. ముత్తుకూరులో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కొత్తూరులోని భాజపా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పాటు మౌనం పాటించారు. నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతసాగరంలోని భాజపా కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

అర్హులైన ప్రతి మహిళకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇస్తామని భాజాపా నాయకులు తెలిపారు. బుచ్చిలోని అంబేడ్కర్ భవన్‌లో ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందించారు. వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశం కోసం పనిచేసిన ప్రధానిగా కొనియాడారు. స్థానిక భాజపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

కోవూరు: ప్రార్థనలు చేస్తున్న భక్తులు..

కావలిఎడవల్లిలో దుస్తుల పంపిణీ

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో క్రిస్మస్ పండగను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. కోవూరులోని సెంటినరి తెలుగు బాప్టిస్టు చర్చి రెవరెండ్ రమణయ్య, రాజేష్, కాకాణి రత్నానందరావు ప్రత్యేక ప్రార్థ

సంగం మండలం చెర్లోవంగల్లులో..

నలు చేసి క్రీస్తు సందేశం చదివి వినిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ● విడవలూరు మండలంలో ప్రార్థనా మందిరాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ● తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరు, నరుకూరు, కోడూరు, చింతోపు, పేడూరు, వరిగొండ, తోటపల్లిగూడూరు తదితర గ్రామాల్లోని మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు చోట్ల అన్నదానం చేశారు. దైవసేవకులు సందేశం ఇచ్చారు. ● రాపూరు, ముత్తుకూరు, ఇందుకూరుపేట, బుచ్చి, కొడవలూరు, కలువాయి, సైదాపురంతో పాటు మర్లపూడి, చాగణం, ఊటుకూరు, కలిచేడు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. కలువాయిలోని కరెంట్ ఆఫీస్ పక్క వీధిలో ఉన్న చర్చిలో కూటమి నాయకులు పలువురికి దుస్తులు అందజేశారు. ● పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని పిడూరు, చెర్లోపల్లి, కొమ్మలపూడి, మనుబోలు, గురివిందపూడి తదితర గ్రామాల్లోని చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. శ్రీసేవానాదం ట్రస్టు ఫౌండర్ మాచిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి చొరవతో స్థానిక అంబేడ్కర్‌నగర్, చంద్రమౌళినగర్‌లోని చర్చిల్లోని వారికి ట్రస్ట్ సభ్యులు మిఠాయిలు పంపిణీ చేశారు.

మనుబోలు చర్చిలో ..

ఆత్మకూరు పట్టణంలోని సెంటనరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమశిలలోని క్రీస్తు సంఘం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మర్రిపాడు, సంగం, ఏఎస్‌పేట, చేజర్ల మండలాల్లో భక్తిగీతాలు ఆలపించారు.

వైద్య సిబ్బందిపై ఫిర్యాదు

ఉలవపాడు, న్యూస్‌టుడే: తన భర్త మృతికి ఉలవపాడు సీహెచ్‌సీ వైద్య సిబ్బందే కారణమంటూ దార్ల కోటేశ్వరి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై సుబ్బారావు అందించిన ఆ వివరాల మేరకు.. కోటేశ్వరి భర్త మల్లికార్జున శరీరంలో నలతగా ఉండడంతో బుధవారం మధ్యాహ్నం ఆసుపత్రికి వెళ్లారు. ఈసీజీ తీసిన వైద్యుడు అంతా బాగుంది అంటూ మందులు ఇచ్చి పంపారు. సాయంత్రానికి గుండెల్లో ఇబ్బందిగా ఉండడంతో మరోసారి ఆసుపత్రికి వెళ్లారు. డాక్టర్లు లేరని కొంత సేపటికి వస్తారని సిబ్బంది చెప్పడంతో గంట సేపు వేచి చేశారు. ఆ తర్వాత వచ్చిన వైద్యుడు మల్లికార్జున చనిపోయారని తెలిపారు.

సూచికను సరిచేయరూ

రాపూరు-గూడూరు మార్గంలోని చెర్లోపల్లి ప్రధాన రోడ్డులో ఏర్పాటు చేసిన సూచిక ధ్వంసమై వాలిపోయింది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో రోడ్డు అంచుకు వ్యాపించి ప్రమాదకరంగా ఉంది. నిత్యం రాపూరు నుంచి సైదాపురం, గూడూరు, నెల్లూరుకు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి సమయాల్లో ఏ కొంచెం అదుపు తప్పినా ప్రమాదం జరిగే అవకాశముంది. అధికారులు స్పందించి సూచికను సరిచేయాలని విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

ప్రమాదకరంగా గుట్టలు

సైదాపురం ప్రధాన రహదారిలోని రోడ్డు సమీపంలో నూతన భవనం నిర్మాణానికి అవసరమైన మట్టిని యజమాని నిర్లక్ష్యంగా గుట్టలుగా వేయడంతో రాకపోకల సమయంలో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎదురెదురుగా ప్రయాణించే సమయాల్లో ఏ కొంచెం అదుపు తప్పినా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

చెత్త రిక్షాలకు తుప్పు

కోవూరు పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో చెత్త రిక్షాలు తుప్పు పట్టడంతో మూలకు చేరాయి. వాటిని కోర్టు సుముదాయం పక్కన మూలన పడేశారు. ఇక్కడి నుంచి తొలగించాలని స్థానికులు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదు. వాటిని బాగు చేయడమా లేదా ఇతర అవసరాలకైనా వినియోగించాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

పరిసరాలు అధ్వానం..

తోటపల్లిగూడూరు తహసీల్దారు కార్యాలయం వద్ద అపరిశుభ్ర వాతావరణం ఉంది. నిత్యం అధికారులు ఉండే ప్రాంతంలో పరిసరాలు అధ్వానంగా ఉన్నా పట్టించుకునే వారు లేరు. సిబ్బంది భోజనం చేసిన ప్లేట్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు అక్కడే పడేస్తున్నారు. వాటిని పంచాయతీ సిబ్బంది శుభ్రం చేయకపోవడంతో అధ్వానంగా మారింది.

– న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

యథేచ్ఛగా మట్టి తరలింపు

కోవూరు నుంచి వివిధ ప్రాంతాలకు మట్టి తరలిపోతోంది. కొందరు అక్రమార్కులు యథేచ్ఛగా జాతీయ రహదారిపై మట్టి తరలిస్తున్నా ఎంవీఐ, రెవెన్యూ, పోలీసులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆ మట్టి రోడ్డుపై కుప్పలుగా పడుతున్నాయి. వెనుక వస్తున్న వాహనాలు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కోవూరు

ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోండి

కలువాయి, న్యూస్‌టుడే: ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వచ్చేంత వరకు మా పోరాటం ఆగదని ఐకాస సభ్యులు పేర్కొన్నారు. కలువాయిలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలో మండలంలోని ఫొటోగ్రాఫర్లు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఐకాస సభ్యులు బజారు వీధిలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ● ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాల విభజన జరగాలని జిల్లా యూటీఎఫ్ నాయకులు పి.హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. దీక్ష చేస్తున్న వారికి పలువురు సంఘీభావం తెలిపారు. ● రాపూరు ఐకాస నాయకులు మంత్రి ఆనం రామనారాణరెడ్డిని నెల్లూరులో కలిసి వినతిపత్రం అందజేశారు.

కలువాయిలో దీక్షలో పాల్గొన్న సభ్యులు

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

మర్రిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని గంగుంట సమీపంలో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై గురువారం ఓ వ్యక్తి గాయపడ్డారు. వివరాల మేరకు చుంచులూరుకు చెందిన వెంకటబాబు ద్విచక్రవాహనంపై మర్రిపాడు నుంచి ఇంటికి వెళుతున్నారు. ఆ క్రమంలో అదుపు తప్పి కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని గోనుపల్లి సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. గోనుపల్లికి చెందిన పెంచలయ్య ద్విచక్రవాహనంపై గోనుపల్లి నుంచి పెంచలకోన మార్గంలో పోతుండగా ఎదురుగా వచ్చే గేదెను ఢీకొని బైకు కిందపడింది. ప్రమాదంలో పెంచలయ్యకు స్వల్ప గాయాలు కావడంతో వైద్యం కోసం రాపూరు తరలించారని స్థానికులు తెలిపారు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

భాజపాలో చేరిక

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా జిల్లా భాజపా కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాస చక్రవర్తి పార్టీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస చక్రవర్తి వంటి కళాకారులు పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఆయనతో పాటు తోటి కళాకారులు పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం హరనాథపురం జంక్షన్ వద్ద ఉన్న వాజ్‌పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వివాదాలకు దిగితే కఠిన చర్యలు

న్యూస్‌టుడే, రాపూరు, పొదలకూరు

రాపూరు సర్కిల్ పరిధిలోని నాలుగు పోలీసు స్టేషన్లలో నూట అరవై కేసులు నమోదయ్యాయని **సీఐ సత్యనారాయణ** అన్నారు.

సమస్యాత్మకమైన కేసులపైనా స్థానిక పోలీసు స్టేషన్ అధికారులతో చర్చించి పెండింగ్ లేకుండా చూస్తున్నామన్నారు. గ్రామాల్లో గంజాయి విక్రయిస్తున్న వారు, వివాదాలు సృష్టిస్తున్న వారిపై నిఘా పెట్టామని, నిబంధనలు అతిక్రమిస్తే ఎక్కడైనా ప్రజలకు నష్టం వాటిల్లేలా వ్యవహరించడం, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతుంటే పోలీసులకు సమాచారమివ్వాలని ఆయన పేర్కొన్నారు. 'న్యూస్‌టుడే-ముఖాముఖి'లో పలు విషయాలపై మాట్లాడారు.

● సర్కిల్ పరిధిలోని రాపూరు, సైదాపురం, కలువాయి మండలాల్లో సుమారు 120 వరకు నిఘా నేత్రాలు ఏర్పాటు చేశాం. వీటిని ప్రధాన ప్రాంతాల్లో ఏడాది క్రితం అమర్చాం. ఆర్టీసీ, పోలీస్‌స్టేషన్, పార్కులు, జాతీయ రహదారులు, అలాగే మండల కేంద్రాల్లోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశాం.

● నాలుగు పోలీసు స్టేషన్ల పరిధిలో భూవివాదాలకు సంబంధించిన కేసులే ఎక్కువగా నమోదవుతున్నాయి.

● రాపూరు శివారు ప్రాంతాలు బాగా విస్తరిస్తున్నాయి. ఆర్టీసీ కూడలితో పాటు తిక్కన పార్కు, ప్రధాన కూడళ్లల్లో 15 నిఘా నేత్రాలు ఏర్పాటు చేసి నిఘా పెట్టాం.

● సిద్ధలేశ్వరకోన, పెంచలకోనలో ఉన్న నీటి గుండాల వద్దకు యువత పోకుండా బోర్డులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం. పండగ దినాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం

● సర్కిల్‌లో సిబ్బంది కొరత ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసేందుకు సిబ్బంది ముందుకు రావడం లేదు. అందువల్ల ఈ పరిస్థితి ఉంది. దీనిపై ఉన్నతాధికారులకు నివేదించాం.

● పర్లకొండ హత్యకేసు కొలిక్కి రాలేదు. విచారణ దశలోనే ఉంది. దేవాలయాల పరిధిలో చోరీలు లేవు. సిబ్బంది పూర్తి స్థాయిలో లేకున్నా ఉన్న సిబ్బందితోనే నైట్ బీట్‌లు నిర్వహిస్తున్నాం.

ఆకతాయిలకు దేహశుద్ధి

కావలి, న్యూస్‌టుడే: ఒంటరిగా ఉన్న ఓ మహిళను వేధించిన ఆకతాయిలకు స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన వైనమిది. గురువారం పట్టణంలోని దక్షిణ జనతాపేటలో ఈ ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని బాలకృష్ణారెడ్డినగర్, కచ్చేరిమిట్ట ప్రాంతాలకు చెందిన మద్దెల మహేశ్, ఆవుల శ్రీను మద్యం మత్తులో ఓ మహిళ ఇంటికెళ్లి వీరంగం సృష్టించారు.

తహసీల్దార్ కార్యాలయం.. విషసర్పాలకు నిలయం

పొదలకూరు రూరల్, న్యూస్‌టుడే: నిత్యం జన సంచారంతో రద్దీగా ఉండే పొదలకూరు తహసీల్దార్ కార్యాలయంలో ఎటు చూసినా పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. ప్రాంగణంలో ముళ్ల చెట్లు పెరిగి విషసర్పాలకు నిలయంగా మారింది. విధులకు వచ్చే అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గ్రామాల నుంచి వివిధ సేవల నిమిత్తం కార్యాలయానికి వచ్చేవారు విషపురుగుల సంచారంతో భయాందోళనకు గురవుతున్నారు. భవనంపై సైతం చెట్లు పెరుగుతున్నాయి. 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' పేరిట కార్యాలయాల శుభ్రతకు పిలుపునిస్తున్నా కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలోని మండలాల్లో కేవలం ర్యాలీ నిర్వహించి మమ అనిపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు విన్నవిస్తున్నారు.

ప్రాంగణంలో పెరిగిన చెట్లు

ఎంవీఐ అధికారుల తనిఖీలేవీ..!

పొదలకూరు రూరల్, న్యూస్‌టుడే: జిల్లాలో ఇసుక, మట్టిని తరలించే వాహనాలు ప్రమాదకర రీతిలో ప్రయాణిస్తున్నాయి. కొన్ని చోట్ల నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వెళుతుండగా..మరికొన్ని చోట్ల కూలీలు వాహనాలపై కూర్చొని రాకపోకలు సాగిస్తున్నారు. ఏ మాత్రం వాహనం అదుపుతప్పినా ప్రమాదం జరిగే అవకాశముంది. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నా ఎంవీఐ అధికారులు కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో ఎక్కడా తనిఖీలు చేయడం లేదు. ఇటీవలి కాలంలో జరిగిన వరుస ఘటనల్లో పలురువు మృతి చెందినప్పటికీ రవాణాశాఖ అధికారులు ఏమాత్రం తనిఖీలు చేయడం లేదు.

దాడి చేశారని ఫిర్యాదు

సైదాపురం, న్యూస్‌టుడే: ఇటీవల హైదరాబాద్‌లో ప్రేమ వివాహం చేసుకున్న తనపై తన భార్య తరపున బంధువులు దాడిచేసి కొట్టారంటూ మండలంలోని కొత్తరాజుపాళెం గ్రామానికి చెందిన శివశంకర్ గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలమేరకు.. అనంతమడుగు కొత్తరాజుపాళెం గ్రామానికి చెందిన శివశంకర్ ఈనెల 15న కందుకూరు మండలానికి చెందిన మైత్రి అనే అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నారు. స్వగ్రామానికి తీసుకురావడంతో బంధువులు వచ్చి తనపై దాడిచేసి తీసుకెళ్లారని భర్త ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కాంతికుమార్ తెలిపారు.

జూద స్థావరంపై దాడులు

సైదాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెరుమాళ్లపాడు గ్రామానికి సమీపంలో కోడిపందేలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు గురువారం దాడులు నిర్వహించినట్లు ఎస్సై కాంతికుమార్ తెలిపారు. తొమ్మిది మంది జూదగాళ్లను అదుపులోకి తీసుకొని రూ.3320 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న బలిజ సంఘం నాయకులు

ప్రోత్సాహకాలు అందిస్తాం

సంగం, న్యూస్‌టుడే: బలిజ సామాజిక వర్గానికి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు బలిజ సేవా ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రవికుమార్, కె.సుబ్బారావు అన్నారు. గురువారం సంగంలో కరపత్రాలు ఆవిష్కరించారు. వచ్చే ఏడాది జనవరి4న నెల్లూరులోని బలిజ భవనంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. తమ సామాజికవర్గంలో తల్లి లేదా తండ్రి లేని పేద విద్యార్థులు.. పదో తరగతి పరీక్షల్లో 575, ఇంటర్మీడియట్‌లో 970మార్కులపైగా సాధించిన వారికి రూ.అయిదువేల నగదుతో పాటు పురస్కారం ఇస్తామన్నారు.

(c) eenadu

నెల్లూరు
• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

మందిరంలో సాయి నాథుడు

సాయినాథుడికి పుష్పాలంకరణ

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం నజీర్ తోటలోని సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం క్షీరాభిషేకం, పంచామృతాభిషేకాలు వేడుకగా జరిగాయి. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆలయ గౌరవాధ్యక్షుడు శేగు షణ్ముఖరావు, కార్యదర్శి మహేంద్ర కుమార్ తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

వాజ్‌పేయీ సేవలు మరువలేనివి

వాజ్‌పేయీ విగ్రహానికి నివాళులర్పించిన జనసైనికులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో వాజ్‌పేయీ సేవలు మరువలేమని జనసైనికులు అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని గురువారం నెల్లూరులోని విగ్రహానికి జనసేన నాయకులు నూనె మల్లికార్జునయాదవ్, గునుకుల కిషోర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థ రాజకీయాలకు ఆయన నిదర్శనమని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సురేష్, నాయకులు శివకృష్ణ, పవన్‌యాదవ్, శ్రీకాంత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా క్రిస్మస్

నగర చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు

పేదలకు వస్త్రదానం చేస్తున్న పాస్టర్ జాకబ్.. నగరంలోని చర్చిలో ప్రార్థనలు

నెల్లూరు(ఏసీ నగర్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలో క్రిస్మస్ పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని సంతపేట పునీత జోసప్ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో క్రైస్తవ సోదరులు, యువత పాల్గొన్నారు. ఆర్సీఎం చర్చి ఆవరణలో బాల ఏసు పుట్టుకను తెలుపుతూ ఏర్పాటు చేసిన పశువుల పాక, నగరంలోని పలు కూడళ్లలో ఏసుక్రీస్తు పుట్టుక తెలుపుతూ ఏర్పాటు చేసిన సెట్టింగ్స్, స్టార్స్ ఆకట్టుకున్నాయి. సుజేదారుపేటలోని సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి, సంతపేటలోని ది లోన్‌స్టార్ తెలుగు బాప్టిస్టు చర్చి, జేమ్స్ గార్డెన్, వేదాయపాళెంలోని పెంతెకోస్తు చర్చి, వీఆర్‌సీ సెంటర్‌లోని జానీపేట్ చర్చి, పత్తేఖాన్‌పేటలోని పునీత అంతోనివారి చర్చి, బాలాజీ నగర్ చర్చి, మూలాపేటలోని తెలుగు బాప్టిస్టు చర్చి, మద్రాసు బస్టాండు సమీపంలోని లండన్ చర్చి, చింతారెడ్డి పాళెంలోని రోమన్ క్యాథలిక్, హోసన్నా, షకీనా, దర్గామిట్టలోని సాల్వేషన్ ఆర్మీ చర్చి, పొదలకూరురోడ్డులోని పాస్టర్ గున్నయ్య చర్చి, వెంగళరావునగర్‌లోని పాస్టర్ వినోద్ చర్చి, బృందావనంలోని పెంతెకోస్తు చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు జరిగాయి. క్రైస్తవ యువత క్రీస్తు పుట్టుక గీతాలు ఆలపించారు.

పేదలకు వస్త్రదానం

క్రిస్మస్ పండగను పురస్కరించుకొని మాదరాజు గూడూరులోని అంత్యాలయ సువార్త మందిరం ఆధ్వర్యంలో నెల్లూరు గ్రామీణ మండలంలోని పలు ప్రాంతాల్లో పేదలకు వస్త్రాలు పంపిణీ, అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో పాస్టర్ జాకబ్, క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

తాత్కాలికం.. ఆపై శాశ్వతం

- కొత్త తరహా ఆక్రమణ
- రోడ్ల వెంట గదుల నిర్మాణాలు

నెల్లూరు నగరం విస్తరిస్తోంది. గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. నగరవ్యాప్తంగా భవన నిర్మాణాలు ఊపందుకున్నాయి. దాంతో స్థలాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. నగరపాలకసంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నుంచి తీసుకున్న అనుమతులకు.. నిర్మించే భవనాలకు పొంతన ఉండటం లేదు. దీంతో పాటు భవన నిర్మాణ సమయంలో వీధులను ఆక్రమించి ప్రత్యేకంగా గదులను నిర్మిస్తున్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

నెల్లూరు నగరంలో నూతన భవన నిర్మాణ సమయంలో సమీపంలోని రోడ్డు పక్కన చిన్నపాటి గదులు నిర్మిస్తున్నారు. అందులో సిమెంటు, ఇంటి వస్తువులు ఉంచుతారు. ఇళ్లు పూర్తయిన తరువాత గదులను తొలగించాల్సి ఉంది. కానీ భవన యజమానులు వాటిని వాచ్‌మెన్ నివాసం ఉండేందుకు ఉపయోగిస్తున్నారు. కొందరు అద్దెకు ఇస్తున్నారు. ప్రాంతాన్ని బట్టి రూ.3వేల నుంచి రూ.5వేల వరకు ప్రతి నెలా అద్దెలు వసూలు చేస్తున్నారు. నగరంలోని

పోలీసు కాలనీలో రోడ్డు వెంబడి నిర్మించిన రేకుల గది

పోలీసు కాలనీ, బీవీనగర్, వేదాయపాలెం, గాయత్రి నగర్, కోటమిట్ట మెక్లిన్స్‌రోడ్డు, మనుమసిద్ధినగర్, మాగుంట లేఅవుట్ తదితర ప్రాంతాల్లో రోడ్ల పక్కన నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన గదులే దర్శనమిస్తాయి.

రెండు ప్రాంతాల్లోనే తొలగింపు: బీవీ నగరలో ఇదే తరహాలో నిర్మించిన గదులు కూల్చకుండా అద్దెకు ఇవ్వగా గత సంవత్సరం అప్పటి కమిషనర్ గుర్తించి కూల్చివేయించారు. ఆయన బదిలీ అయిన తరువాత ఏ అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవు. అందుకే వాటి సంఖ్య పెరుగుతోంది. నగరంలో చేపడుతున్న భవన నిర్మాణాలను ప్రతిరోజూ పరిశీలించాలని కమిషనర్ ఆదేశాలు ఇస్తున్నా.. క్షేత్రస్థాయిలో సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారులు స్పందించి ఆక్రమణలు అడ్డుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

'నగరంలో అక్రమంగా నిర్మించిన గదులను సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలతో పరిశీలన చేయిస్తాం. ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటే కూల్చివేయిస్తాం' అని నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: చింతారెడ్డిపాలెంలో పందుల బెడద ఎక్కువగా ఉంది. ఇళ్లలోకి వస్తున్నాయి. చిన్నారులు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయి. - రత్నమ్మ, స్థానికురాలు

సమాధానం: పందులను పట్టించేందుకు చర్యలు వెంటనే చేపడతాం. - డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? సుజాతమ్మ కాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. - విజయలక్ష్మి, స్థానికురాలు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. - డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి

-న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

తెదేపా మరింత బలోపేతం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో తెదేపా మరింత బలోపేతం అవుతుందని, జిల్లాలో 2029లో కూడా 2024 ఫలితాలే వస్తాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం నెల్లూరులోని తెదేపా జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అయిదేళ్లపాటు అబ్దుల్ అజీజ్ బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించారన్నారు. కష్టపడేతత్వం కలిగిన రవిచంద్ర తెదేపా బలోపేతం కోసం అంకితభావంతో పని చేస్తున్నారన్నారు. పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

భాజపాలో చేరిక

శ్రీనివాస చక్రవర్తికి పార్టీ కండువా కప్పుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: వాజ్‌పేయీ శతజయంతి సందర్భంగా జిల్లా భాజపా కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాస చక్రవర్తి పార్టీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస చక్రవర్తి వంటి కళాకారులు పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఆయనతో పాటు తోటి కళాకారులు పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం హరనాథపుం జంక్షన్ వద్ద ఉన్న వాజ్‌పేయీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముక్క రాధాకృష్ణ గౌడ్, పార్టీ మహిళా మోర్చా నాయకురాలు సుభాషిణి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలకపాటి శ్రీనివాసులు సింగంసెట్టి మురళీమోహన్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత

ఆర్థిక సాయం అందుకున్న విద్యార్థులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్): కళాశాల విద్యను అభ్యసించే పేద విద్యార్థులకు చక్రాల వారి, స్వయంపాకుల వారి ట్రస్ట్‌లు చేయూతను అందించాయి. నెల్లూరు పొగతోటలోని ఆదిశంకర ధ్యాన మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో గురువారం విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. ట్రస్ట్ నిర్వాహకులు చక్రాల ఆనందకుమార్, రాధాకాంత్ పలువురు దాతల సహకారంతో 36 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేల వంతున రూ.3.60లక్షల అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా సాయం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ధ్యాన మందిర కమిటీ అధ్యక్షుడు రామసుబ్రహ్మణ్యం శర్మ, గౌరవాధ్యక్షుడు వెంకట శ్రీధర్‌శర్మ, ఇందుకూరుపేట శ్రీలలితా ఆశ్రమం పీఠాధిపతి మహేష్‌స్వామి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ భువనేశ్వరి ప్రసాద్ పాల్గొన్నారు.

జేసీఐ కార్యవర్గం ఏర్పాటు

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన అధ్యక్షుడు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ హోటల్‌లో గురువారం నెల్లూరు టౌన్, జేసీఐ నెల్లూరు ఏంజిల్స్, జేసీఐ నెల్లూరు డైమండ్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. జేసీఐ నెల్లూరు అధ్యక్షుడు రావూరి జగన్‌మోహన్ తన పదవీ కాలంలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. నూతన జేసీఐ నెల్లూరు అధ్యక్షుడు సాధు నాగార్జున, నెల్లూరు ఏంజిల్స్ అధ్యక్షురాలు సాధు అఖిల, నెల్లూరు డైమండ్స్ అధ్యక్షురాలు ఎం.ప్రశాంతి తమ కార్యవర్గాల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సెనేటర్ మనోహర్, జోన్ ప్రెసిడెంట్ ప్రమోద్, వైస్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, కోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

నెల్లూరు(విద్యుత్): ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటాలు చేస్తోందని పార్టీ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి తెలిపారు. గురువారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం జరగనున్న సీపీఐ శత జయంత్యుత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

చెత్త డబ్బాలేక అవస్థలు

నగరంలోని కోటమిట్ట మెక్లిన్స్‌రోడ్డులో చెత్త పేరుకుపోయింది. కూడలిలో చెత్త డబ్బా లేకపోవడంతో స్థానికులు వ్యర్థాలను తెచ్చి రోడ్డుపై వేస్తున్నారు. వాటిని పశువులు కలియబెడుతున్నాయి. చెత్తలోని ప్లాస్టిక్ కవర్లను ఆవులు తింటున్నాయి. అధికారులు స్పందించి చెత్త డబ్బాను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

నమ్మండి.. ఇది రైల్వేస్టేషన్ రోడ్డే!

నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ రోడ్డు కంకరరాళ్లతో రాకపోకలకు ఆటంకం కలిగిస్తోంది. కొన్ని నెలలుగా దారుణంగా ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగనాయకులపేటతో పాటు వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(రైల్వే)

సరిచేస్తే ప్రమాదం తప్పుతుంది

నెల్లూరు నగరంలోని ఆచారివీధిలో కలెక్టరేట్ సమీపాన యడ్లవారి వీధికి వెళ్లే మార్గంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మలుపు మార్గంలో ఉండటంతో పాటు తీగలు కిందకు ఉన్నాయి. ఆదమరిచి ఎవరైనా అక్కడకు వెళితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి తీగలు సరిచేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(బారకాసు)

నిరంతరం మూతే..

నగరంలోని పొదలకూరురోడ్డులో ఏపీఎస్పీడీసీఎల్ విద్యుత్తు బిల్లుల చెల్లింపు కేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలకు ఇది ఎంతో సదుపాయంగా ఉండేది. కొంతకాలంగా మూసి ఉంచారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు బిల్లులు చెల్లించడానికి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి కేంద్రం పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

ఎవరికోసం ఈ అవుట్ పోస్టు!

నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ముఖ్యమైన కూడళ్లలో ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్టులు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాయి. వీటిని పోలీసులు వినియోగించక పోవడంతో స్థానిక ఫుట్‌పాత్ వ్యాపారులకు స్టోరేజీగా, యాచకులకు ఆవాసాలుగా ఉపయోగపడుతున్నాయి. అధికారులు స్పందించి వీటిని వినియోగంలోకి తీసుకురావాలని నగర ప్రజలు కోరుతున్నారు. - ఈనాడు, నెల్లూరు

వంతెన శిథిలం.. రాకపోకలకు ఆటంకం

పెన్నా వంతెనపై దెబ్బతిన్న రోడ్డు

న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

నెల్లూరు నగరానికి ప్రధానమైన పెన్నా వంతెన అధ్వానంగా తయారైంది. నిర్వహణ పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుతోంది. రూ.34 లక్షలతో నిర్మించిన ఈ వంతెన 1954లో ప్రారంభమైంది. బ్రిటీషు కాలంనాటి వంతెన ఒకటిన్నర శతాబ్దానికి పైగా ప్రజలకు సేవలందిస్తోంది. భారీ వాహనాల రాకపోకలు సాగించడంతో ఇటీవల కాలంలో బ్రిడ్జి దెబ్బతినింది. విజయవాడ, కడప మార్గాల నుంచి నగరానికి వచ్చే వాహనాలన్నీ దీని మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. వంతెనపై రహదారి దెబ్బతిని అడుగడుగునా గోతులు ఏర్పడ్డాయి. కొన్ని చోట్ల బ్రిడ్జి కమ్ములు సైతం బయటపడ్డాయి. గోతుల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటివల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గోతులకు గుర్తించలేని వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాలు సైతం మరమ్మతులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో వంతెన జాయింట్లు దెబ్బతిన్నాయి. ఫుట్‌పాత్‌పై ఉన్న సిమెంట్ పలకలు అనేక చోట్ల విరిగిపోయాయి. వంతెనపై పెరుగుతున్న మొక్కలు, భారీ వృక్షాలు అవుతున్నా పట్టించుకున్న నాథుడే లేడు. అధికారులు స్పందించి బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బ్రిడ్జి గోడపై పెరుగుతున్న మొక్కలు

ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోండి

కలువాయి, న్యూస్‌టుడే: ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వచ్చేంత వరకు మా పోరాటం ఆగదని ఐకాస సభ్యులు పేర్కొన్నారు. కలువాయిలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలో మండలంలోని ఫొటో గ్రాఫర్లు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఐకాస సభ్యులు బజారు వీధిలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ● ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని జిల్లాల విభజన జరగాలని జిల్లా యూటీఎఫ్ నాయకులు పి.హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. దీక్ష చేస్తున్న వారికి పలువురు సంఘీభావం తెలిపారు.

పన్నులపైనే దృష్టి..

వసతులు విస్మరిస్తున్న అధికారులు

పోలీసు కాలనీ నాలుగో వీధిలో శిథిలావస్థకు చేరిన చెత్త డబ్బా

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

నగరపాలకసంస్థ అధికారులు పన్ను వసూళ్లపై చూపుతున్న శ్రద్ధ మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించడం లేదు. గత తెదేపా హయాంలో నగరంలోని కూడళ్లలో అత్యాధునిక కాంపాక్టర్ బిన్లు ఏర్పాటు చేసి అవి నిండి తర్వాత వాహనాల ద్వారా వ్యర్థాలను తొలగించేవారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఇంటింటి చెత్త సేకరణ పేరుతో క్లాప్ వాహనాలను తీసుకొచ్చింది. ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరిస్తున్నామని చెబుతున్నా.. ఎక్కడా ఆ పరిస్థితి కన్పించలేదు. ప్రజలు వ్యర్థాలను తీసుకొచ్చి చెత్త డబ్బాల్లోనే వేస్తున్నారు. గత అయిదేళ్లలో ప్రభుత్వం ఒక్కచోట కూడా కొత్తగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. పాతవి చాలాచోట్ల పాడైపోయి ఎందుకూ పనికిరాని విధంగా తయారయ్యాయి.

పలుచోట్ల శిథిలం

నగరంలోని ఇళ్ల సముదాయాల వద్ద కాంపాక్టర్ బిన్లు ఏర్పాటు చేశారు. ఇవి సగం తుప్పుపట్టి పాడయ్యాయి. అడుగుభాగాలు విరిగిపోవడంతో కదల్చలేకపోతున్నారు. ప్రస్తుతం నగరంలో ట్రాక్టర్ల ద్వారా చెత్తను సేకరిస్తున్నారు. కార్మికులు వాటిలో నుంచి చెత్తను తీసి ట్రాక్టరులో వేసేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. పోలీసుకాలనీ, ఏకే నగర్, కోటమిట్ట, వహాబ్‌పేట, బీవీనగర్, పొదలకూరురోడ్డు తదితర ప్రాంతాల్లో చెత్త డబ్బాలు తుప్పుపట్టిపోయాయి. అధికారులు స్పందించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

● ఇప్పటికే చాలాచోట్ల కాంపాక్టర్ బిన్లు ఏర్పాటు చేశాం. ఎక్కడెక్కడ అవసరమో తెలుసుకుని కొత్తవి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు.

మొత్తం డివిజన్లు: 54	జనాభా: దాదాపు 10 లక్షలు	ప్రతిరోజూ ఉత్పత్తయ్యే చెత్త: 320 మెట్రిక్ టన్నులు	సిబ్బంది: 1477 మంది

తెరపై ఈనాడు

పార్వీ సినిమాస్ (ఎం.ఐ) : షెడ్యూల్ స్క్రీన్ 1.. అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి (తెలుగు) స్క్రీన్ 2.. ఛాంపియన్ (తెలుగు) స్క్రీన్ 3 .. అఖండ 2 (తెలుగు) **పార్వీ సినిమాస్ (స్పైస్) :** స్క్రీన్..1 . వృషభ (తెలుగు), అఖండ 2 (తెలుగు) స్క్రీన్ 2. ధురంధర్ (హిందీ), దండోరా (తెలుగు), ఈషా (తెలుగు) స్క్రీన్ 3 అనకొండ (తెలుగు, ఇంగ్లిష్), శంబాలా (తెలుగు) స్క్రీన్.4.. ఈషా (తెలుగు), అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి (తెలుగు) స్క్రీన్.5.. ఛాంపియన్ (తెలుగు) **రెయిన్ సినిమా:** స్క్రీన్..1.. అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి, శంబాలా (తెలుగు) స్క్రీన్..2. . ఛాంపియన్ , అఖండ 2 (తెలుగు) స్క్రీన్..3. .వృషభ, అనకొండ, ఈషా (తెలుగు) స్క్రీన్ 4.. దండోరా, ఈషా, వృషభ (తెలుగు)

ఇలా ఉంటే అధికారులు పట్టించుకోరా!

నగరంలోని సరస్వతి నగర్ సర్కిల్ వద్ద శ్రీనివాస టవర్ వెళ్లే మార్గాల్లో విద్యుత్ స్తంభాలు వంగిపోతున్నాయి. విద్యుత్ తీగలు భవనాలకు కట్టి స్తంభాలు పడిపోకుండా చూస్తున్నారు. మరోచోట స్తంభాలను గృహ నిర్మాణంలోనే కలిపి నిర్మించారు. ప్రమాదకరమైన స్తంభాలను ఎవరి అవసరానికి అనుగుణంగా వారు ఏర్పాటు చేసుకోవడంతో ప్రమాదాలు జరిగినప్పుడు బాధ్యులెవరనే ప్రశ్న తలెత్తుతోంది. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. - ఈనాడు, నెల్లూరు

పీటర్ కాలువ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు పట్టణ పరిధిలోని పీటర్ కాలువ వంతెన ఈనెల 31న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గత నెలలో ప్రారంభించిన వంతెన నిర్మాణం శరవేగంగా పనులు చేపట్టి పూర్తిచేశారు. రోడ్ల అనుసంధాన పనులు చివరి దశలో ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

కార్యాలయాల కూడలిలో సమస్యల తిష్ఠ

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

నెల్లూరు గ్రామీణ పరిధిలో మూడు జిల్లాలకు సంబంధించిన ప్రజా ఆరోగ్యశాఖ కార్యాలయం చుట్టూ సమస్యలు నెలకొన్నాయి. నెల్లూరులోని మూలాపేటలో కార్యాలయం ఉంది. నిత్యం వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో రోడ్డు పక్కల మట్టి, చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇటీవల ఆ ప్రాంతంలో చెట్లను తొలగించి. . భారీ చెట్ల కాండాలు రోడ్డు పక్కన అలాగే వదిలేశారు.

రాకపోకలకు అడ్డుగా రోడ్డు పక్కన స్తంభాలు

స్థానికంగా టెలికామ్ ఉద్యోగుల భవన సముదాయం ఉంది. ఇక్కడకు వెళ్లే మార్గం చూస్తే మట్టి దిబ్బలు కనిపిస్తున్నాయి. అక్కడి కాలనీ ప్రహరీ కూలిపోయి నెలలు గడుస్తున్నా. . ఆ శాఖ అధికారుల్లో స్పందన లేదు. ప్రధానంగా ప్రజారోగ్య శాఖ కార్యాలయంలో లోపల నగరంలోని కొన్ని ప్రాంతాలకు మంచినీటి సరఫరా చేసే ప్రధాన రిజర్వాయర్లు ఉన్నాయి. వీటికి సంబంధించిన వాల్వ్‌ను తిప్పే సమయంలో కొంత మురుగునీరు వస్తోంది. ఈ నీటిని గుంతల్లో వదిలేస్తున్నారు.

ఆక్రమణలు : ఈ ప్రాంతంలో ఉన్న నెల్లూరు చెరువును స్వర్ణాల చెరువుగా పిలుస్తారు. నెల్లూరు గ్రామ దేవత శ్రీ ఇరుకళల అమ్మవారి దేవస్థానం ఈ చెరువు ఒడ్డున ఉంది. ఇక్కడ ఉన్న రజక రేవు ముందు నుంచి దేవస్థానం వాకిలి వరకు చెరువు ప్రధాన మార్గంలో ఆక్రమణల సంఖ్యరోజు రోజుకు పెరిగిపోతున్నాయి. అయినా ఇరిగేషన్, కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

పూడిక తీయక.. సాగునీరు అంగక

గుర్రపు డెక్కతో పంట కాలువలు

న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతిసెంటర్)

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సాగునీటి కాలువల్లో పూడిక తీయకపోవడంతో పంటలకు సకాలంలో నీరు అందక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. చివరి ఆయకట్టు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. నియోజకవర్గంలోని కొత్త వెల్లంటి గ్రామంలోని బండారు చెరువు తిప్ప, ఆరింట కాలువలో గడ్డి, చెట్లు, గుర్రపు డెక్క, పూడికతో నిండిపోయి చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదు. కలివెలపాలెం చెరువు పరిధిలో ఉన్న మూడు కాలువల్లో ఇదే సమస్య నెలకొంది. దీని పరిధిలో చనమతి కాలువ, బ్రహ్మదేవి, కలివెలపాలెం తూము కాలువలు గుర్రపు డెక్కతో నిండి ఉండగా.. దిత్వా తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి కాలువల్లో నీరు వెళ్లక వరి పంట పొలాల్లోకి చేరడంతో రైతులకు భారీ నష్టం వాటిల్లింది. కలివెలపాలెం, పెనుబర్తి గ్రామాల పరిధిలో మూడు వేల ఎకరాల్లో వరి పంట సాగుచేసిన రైతులు నీరు అందక నాన తంటాలు పడుతున్నారు.

గుర్రపు డెక్కతో కలివెలపాలెం చెరువు తూము కాలువ

పక్క మండలాల్లో ఇదే సమస్య

కోవూరు, కొడవలూరు, విడవలూరు మండలాల్లోని పంట కాలువల్లో పూడిక తీయకపోవడంతో సమస్యలు ఎదుర్కొంటున్నారు. జాఫర్ సాహెబ్, సర్వేపల్లి, కృష్ణపట్నం కాలువల్లో కూడా పూర్తిస్థాయిలో తీయలేదని రైతులు మండిపడుతున్నారు. తోటపల్లి గూడూరులో మండలంలోని మాచర్లవారిపాలెం కాలువ, జంగాల కాలువ, పాపిరెడ్డిపాలెం కాలువలు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి. అధికారులు స్పందించి కాలువలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వరినాట్లు సాగు చేయలేక..

కాలువల్లో పూడిక తీయకపోవడంతో నీరు చివరి ఆయకట్టు రైతులకు అందక వరి నాట్లు వేయలేక పోతున్నారు. అధికారులు కాలువలు పరిశీలించాలి. రబీ పంటల సాగుకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలి.

- గంగపట్నం రమణయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి

జూద స్థావరంపై దాడి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న జూద స్థావరంపై నెల్లూరుగ్రామీణ పోలీసులు దాడులు చేసి జూదరులను అరెస్టు చేశారు. నెల్లూరుగ్రామీణంలోని గుడిపల్లిపాడు దగ్గర రహస్యంగా జూదం నిర్వహిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ జి. వేణుకు సమాచారం అందింది. సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా ఆరుగురు జూదరులతో పాటు రూ. 8,090 నగదును స్వాధీనం చేసుకున్నారు.

In The Court of the Ist Addl. Junior Civil Judge, Nellore.
O.S. No. 44 / 2022
Pigilam Ramakrishnaiah .. Plaintiff
Vs
Chitta Mahesh Kumar .. Defendant
Notice to Defendant
Chitta Mahesh Kumar
S/o Late Chitta Seshaiah
C/o. Vilasanamma, D.No. 25-13-987, Ummareddygunta, Kondayapalem Gate, Nellore City, SPSR Nellore Dist.
పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే: 31-12-2025దికి వాయిదా వేసి యున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
వేళ్ళ ఉపేంద్రరావు, B.Com., B.L., వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

PASSPORT LOST
I, **Shaik Dawood Ahamed** S/o **Shaik Rahamatulla,** Residing at Dilarbavi Street, Udayagiri (Vi), Udayagiri (M), SPSR Nellore Dt., AP. I Have Lost my Passport bearing **No. S4652130**, While I was Travelling From 3rd Mile to Atmakur Busstand, Nellore by auto on 2-12-2025. If any one found please inform at the above address.
Cont: **73966 89608**

(c) eenadu

బ్యాటర్ల విజృంభణ

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సమర్పణలో కొనసాగుతున్న ఈఎస్ఎల్-2025 సీనియర్ విభాగం క్రికెట్ పోటీల్లో పలు జట్లలోని బ్యాటర్లు సిక్సర్లు, బౌండరీలతో సత్తా చాటుతున్నారు. జట్టు విజయంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. గురువారం అనంత క్రీడాగ్రామంలో క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగాయి.
-న్యూస్‌టుడే, అనంతపురం క్రీడలు

వివరాలు 6లో

కాస్మెటిక్ ఛార్జీల విడుదల

బుక్కపట్నం, కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలోని కస్తూర్బా విద్యాలయాల్లో చదువుతున్న బాలికలకు కాస్మెటిక్, ప్రయాణ ఛార్జీలు విడుదలైనట్లు సమగ్రశిక్షా ఏపీసీ దేవరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 30 కేజీబీవీల్లో 7735 మంది పిల్లలు ఉన్నట్లు పేర్కొన్నారు. వీరిలో 6 నుంచి 12వ తరగతి వరకు చదివే ఒక్కో బాలికకు రూ.100 చొప్పున పది నెలలకు రూ.77.35 లక్షలు, పదోతరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు చదివే పిల్లలకు పబ్లిక్ పరీక్షల రవాణ ఛార్జీలు ఒక్కొక్కరికి రూ.350 చొప్పున 2,927 మందికి రూ.10.24 లక్షలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ మొత్తాలను ప్రభుత్వం నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేస్తుందని ఏపీసీ పేర్కొన్నారు.

ముక్కోటి ఏకాదశికి పటిష్ఠ బందోబస్తు

కదిరి, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఇబ్బంది లేకుండా బందోబస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఈనెల 30న ముక్కోటి ఏకాదశికి వైకుంఠ ద్వారంలో ఖాద్రీశుని దర్శనం కల్పిస్తారు. పెద్దఎత్తున భక్తులు హాజరవుతారు. వేకువజాము నుంచే దర్శనం మొదలు కానుంది. అందుకే క్యూలైన్లు, కిక్కిరిసిన జనం తొక్కిసలాట, ఇతర ఇబ్బందులు లేకుండా బారికేడ్ల ఏర్పాటుపై ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డితో చర్చించారు. తగిన ఏర్పాట్లతో ప్రశాంత దర్శనం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ, ఈవో తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ, సీఐలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పాట్లపై ఆరాతీస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

ఆటంకమే అజెండా.. ప్రగతికేదీ అండ!

■ ధర్మవరం, పుట్టపర్తి పురపాలికల్లో ముందుకు సాగని పనులు

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం: పురపాలికల్లో జరగాల్సిన అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే కౌన్సిల్ సమావేశాలు కొన్నిచోట్ల సక్రమంగా జరగడం లేదు. కౌన్సిల్‌లో నివేదించిన అజెండాలోని అంశాలకు ఆమోదం తెలపకపోవడంతో పట్టణాల ప్రగతి కుంటుపడుతోంది. ముఖ్యంగా ధర్మవరం, పుట్టపర్తి మున్సిపాలిటీల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది.

కాలనీల విలీన విషయంలో వివాదం

ధర్మవరం పురపాలికలో 40 వార్డులున్నాయి. ఇక్కడ మొత్తం వార్డుల్లో వైకాపా కౌన్సిలర్లు ఉండేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఐదారుగురు తెదేపా, భాజపాకు మద్దతు తెలిపారు. మెజారిటీ కౌన్సిలర్లు వైకాపా పక్షాన ఉండటంతో అజెండాలోని అంశాలకు ఆమోదం తెలపడం లేదు. ధర్మవరం మండల పరిధిలోని పోతులనాగేపల్లిలో రెండు కాలనీలు, కుణుతూరు, రేగాటిపల్లిలో ఒక్కొక్క కాలనీలను మున్సిపాలిటీలో కలపాలని సెప్టెంబరు 15న మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఇదే అంశాన్ని అజెండాలో చేర్చి తీర్మానం చేయాలన్నారు. ఇందుకు కమిషనర్ నిరాకరించారు. పంచాయతీలను మున్సిపాలిటీల్లో విలీనం చేయాలంటే.. ప్రత్యేక నిబంధనలు ఉంటాయని, ఆ అధికారం తమకు లేదని తెలిపారు. మున్సిపల్ సమావేశంలో తీర్మానం చేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని వైకాపా కౌన్సిలర్లు కోరుతున్నారు. అంతవరకు బాగానే ఉన్నా.. ఇతర అజెండా అంశాలకు ఆమోదం తెలపడం లేదు. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలలకు సంబంధించి సమావేశాల్లో అలానే జరిగింది. ఫలితంగా చెత్త తరలించే ట్రాక్టర్ల అద్దెకు తీసుకోవడం, రహదారులు, డ్రైనేజీల నిర్మాణం, వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణకు అవసరమైన బిల్లుల మంజూరులో జాప్యంతో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ఠ వేశాయి. రాజకీయ లబ్ధికోసమే కాలనీల విలీన అంశాన్ని అధికార పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని వైకాపా కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం

- సాయికృష్ణ, ధర్మవరం మున్సిపల్ కమిషనర్

మూడు పంచాయతీల్లోని నాలుగు కాలనీలను మున్సిపాలిటీలో కలపాలని వైకాపా నాయకులు కోరుతున్నారు. అది మా పరిధిలో లేదు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రగతి పనులకు ఇబ్బందిగానే ఉంది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటాం.

కౌన్సిలర్ల గైర్హాజరుతో..

పుట్టపర్తి మున్సిపాలిటీలో కౌన్సిల్ సమావేశాలకు కొందరు వైకాపా కౌన్సిలర్లు హాజరుకాకపోవడంతో.. తీర్మానాలు చేయడానికి అడ్డంకిగా మారుతోంది. అక్టోబరు, నవంబరులో జరిగిన సమావేశాలకు వారి హాజరు అంతంతమాత్రమే. నవంబరులో జరిగిన సత్యసాయి శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లు, అభివృద్ధి పనుల బిల్లుల మంజూరుపై ఈనెల 19న నిర్వహించిన సమావేశానికి తెదేపాకు చెందిన ఆరుగురు కౌన్సిలర్లు, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ ఛైర్మన్ కౌన్సిల్ హాల్‌లోకి ముందుగానే వచ్చి సంతకం చేసి వెళ్లిపోయారు. 16 మంది గైర్హాజరయ్యారు. దీంతో పట్టణ ప్రగతిపై తీవ్ర ప్రభావం పడుతోంది. భూగర్భ మురుగు పారుదల వ్యవస్థకు మరమ్మతులు, చెత్త తరలించే వాహనాల అద్దె చెల్లింపు తదితర పనులు ముందుకు సాగడం లేదు.

ప్రశాంతినిలయానికి క్రిస్మస్ కళ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రశాంతినిలయంలోని సత్యసాయి సన్నిధిలో క్రిస్మస్ వేడుకలు కనులపండువగా జరిగాయి. గురువారం సాయికుల్వంత్ మందిరంలో లోకరక్షకుడు యేసు జన్మదినాన్ని ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్, సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ సభ్యులు బాబా మహాసమాధి చెంతన కొవ్వొత్తులు వెలిగించి, కేక్ కోసి ఘనంగా ప్రారంభించారు. జీసస్, సాయి నామస్మరణతో ప్రశాంతినిలయం పులకించిపోయింది. సత్యసాయి విద్యార్థులు సంగీత కచేరి నిర్వహించి భక్తులను పరవశింపజేశారు. భక్తులు సంయుక్తంగా క్రిస్మస్ కోయర్స్ ఆలపించారు. శాంతాక్లాస్ వేషధారణలో విద్యార్థులు ప్రసాదాలను పంపిణీ చేశారు. వివిధ దేశాలకు చెందిన భక్తులు సాయి, యేసును కీర్తిస్తూ నగర సంకీర్తన నిర్వహించారు. పూర్వ క్రిస్మస్ వేడుకల్లో సత్యసాయి దివ్య సందేశాన్ని తెరపై ప్రదర్శించడంతో భక్తులు తరించిపోయారు. విదేశీ భక్తులకు రత్నాకర్ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

కేకు కోస్తున్న ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్, భక్తులు

విద్యార్థుల సంగీత కచేరి

కొలువుదీరిన నకిలీలు!

■ వైకాపా హయాంలో పోస్టుల భర్తీ

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: అక్రమమార్గంలో కొలువు దక్కించుకున్న వారు దర్జాగా పని చేసుకుంటున్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఉద్యోగం చేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవటంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో డీసీహెచ్ఎస్ పరిధిలోని ప్రాంతీయ ఆసుపత్రులు, సీహెచ్‌సీ కేంద్రాలలో పని చేసేందుకు 2021, 2022లో రెండు నోటిఫికేషన్లు ఇచ్చారు. వివిధ రకాల పోస్టులు 242 మేరకు భర్తీ చేశారు. వాటిలో ల్యాబ్‌టెక్నీషియన్, ఫార్మసిస్ట్, ఈసీజీ టెక్నీషియన్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్ తదితర పోస్టులను భర్తీ చేశారు. సదరు కొలువులకు దరఖాస్తు చేసుకున్న కొందరు కొవిడ్ సమయంలో కర్నూలు, అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పని చేసినట్లు నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి ఉద్యోగాలు పొందారు. మరికొందరు నకిలీ విద్యార్హత, వికలత్వ ధ్రువపత్రాలతో దక్కించుకోవడం గమనార్హం.

★ ధర్మవరం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ వ్యక్తి నకిలీ ధ్రువపత్రం సమర్పించి ఉద్యోగం పొందాడు. ఈ విషయంపై కొందరు ఆధారాలతో అధికారులకు ఫిర్యాదు చేశారు. సదరు ఉద్యోగిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

★ గుంతకల్లు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో పని చేసే మరొకరిది అదే తీరు. సదరు ఉద్యోగికి అధికారులు నోటీసు ఇచ్చినా ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం.

నిబంధనలకు నీళ్లు..

అప్పట్లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో ల్యాబ్ టెక్నీషియన్‌కు ఇంటర్మీడియట్‌లో కెమిస్ట్రీ సబ్జెక్ట్ పూర్తిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని ఉన్నప్పటికీ.. . నిబంధనలకు విరుద్ధంగా కొందరికి పోస్టులు కట్టబెట్టేశారు. మరికొందరి నుంచి రూ.లక్షలు దండుకుని ఉద్యోగాలు ఇచ్చారని వెలుగులోకి వచ్చింది. దీంతో కొలువుల భర్తీలో కీలకంగా వ్యవహరించిన ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. కొన్ని నెలల తరువాత వారు తిరిగి ఉద్యోగం చేస్తూ పదోన్నతులు పొందటం గమనార్హం. నకిలీ ధ్రువపత్రాలు అందించి ఉద్యోగం పొందిన ఆరుగురు తమపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనే భయంతో రాజీనామా చేశారు. మిగిలిన వారు అలాగే కొనసాగుతున్నారు.

● ఈ అంశంపై అర్హత ఉన్నప్పటికీ ఉద్యోగాలు రాని కొందరు అభ్యర్థులు సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలను సేకరించారు. దీంతో నకిలీల బాగోతం వెలుగులోకి వచ్చింది. ఆధారాలు సమర్పించి ఆరు నెలలు గడుస్తున్నా అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పోస్టుల భర్తీ ప్రక్రియలో కొందరు అధికారులు, ఉద్యోగుల పాత్ర కూడా ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి.

ఐదుగురికి తొలగింపు ఉత్తర్వులు ఇచ్చాం

-డాక్టర్ డేవిడ్ సిల్వరాజ్,
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయకర్త

కొందరు నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందినట్లు ఫిర్యాదులు అందిన మాట వాస్తవమే. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టాం. కొవిడ్ సమయంలో కర్నూలు ప్రభుత్వ వైద్యకళాశాలలో పని చేసినట్లు కొందరు నకిలీ ధ్రువపత్రాలు సృష్టించినట్లు గుర్తించాం. ఈమేరకు ఐదుగురికి తొలగింపు ఉత్తర్వులు ఇచ్చాం. ఇతరులకు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటాం.

సిబ్బందికి బహుమతి అందజేస్తున్న నరసింహులు

డయాలసిస్ కేంద్రంలో మెరుగైన సేవలు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు వల్ల స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు డా.నరసింహులు అన్నారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి ఏడాది అయిన సందర్భంగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకొని ధర్మవరంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. కేంద్రం వైద్య సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డా.సోనియా, గుండా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నగర వనాలతో ఆహ్లాదం.. ఆనందం

కదిరి, తలుపుల, న్యూస్‌టుడే: బడలికకు విశ్రాంతి.. ఒత్తిడికి ప్రశాంతత.. వారాంతాల్లో ఆనందంగా గడపటానికి ఆహ్లాదం ఎంతో అవసరం. అలాంటి వాతావరణాన్ని కల్పించేందుకు అటవీశాఖ నగరవనాలను (ఎకో పార్కులు) ఏర్పాటు చేస్తోంది. ఇందుకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేసి పనులు ప్రారంభించారు. శ్రీసత్యసాయి జిల్లాలో బుక్కపట్నం అటవీ రేంజీ పరిధి అమగొండపాళెంలో నగరవనం పూర్తయి అందుబాటులోకి తీసుకొచ్చారు. మరో నాలుగు నగర వనాల పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇందులో కదిరి సమీపంలోని బత్రేపల్లి జలపాతం వద్ద, పెనుకొండ, పరిసర ప్రదేశాల్లో మూడు చోట్ల ఏర్పాటు చేస్తున్నారు.

రూ.2 కోట్లతో వందల ఎకరాల్లో..

జిల్లాలోని ఒక్కో నగరవనానికి (ఎకో పార్కు) రూ.2 కోట్లు అంచనా తయారు చేశారు. ఒక్కోదానికి రూ.1.40 కోట్లు విడుదల కాగా పనులు చేపట్టారు. బత్రేపల్లి అటవీ ప్రాంతంలో సుమారు 125 ఎకరాల విస్తీర్ణంలో పార్కు పనులు చేస్తున్నారు. అంతేస్థాయిలో పెనుకొండ ప్రాంతంలో నగరవనాలను తీర్చిదిద్దుతున్నారు. కదిరిలో శ్రీఖాద్రీశుడు వెలసిన ఆధ్యాత్మిక కేంద్రంతోపాటు యోగివేమన, తిమ్మమ్మమర్రిమాను, బత్రేపల్లి జలపాతం పరిసర ప్రాంతాలు చారిత్రక, పర్యాటక ప్రాంతాలుగా ఉన్నాయి. శ్రీకృష్ణదేవరాయల పాలనకు కేంద్రమైన పెనుకొండ చారిత్రక ప్రదేశం. ఇక్కడ నగర వనాలు యాత్రికులు, సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచనున్నాయి.

బత్రేపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న నగరవనం

వసతులివీ..

అటవీ ప్రాంతంలో చుట్టూ దట్టంగా పచ్చని వృక్షాలు. ఆకర్షణీయమైన స్వాగత ద్వారం నిర్మిస్తున్నారు. వనమంతా చూసేలా వ్యూ పాయింట్, వాచ్ టవర్, లోపలికి వెళితే చుట్టూ కంచెతో కొలనులో నీటి వసతి, కాటేజీలు, పగోడసాస్, ఫుడ్‌కోర్టులు, మలమూత్ర విసర్జనశాలలు, నడకదారులు, ఆకర్షించేలా అందమైన మొక్కలు, పిల్లలకు ఆటస్థలంతో ఆహ్లాదం, ఆనందం పొందేలా వసతులు కల్పిస్తున్నారు.

వేసవికల్లా అందుబాటులోకి తెస్తాం

- చక్రపాణి, జిల్లా అటవీశాఖాధికారి

జిల్లావ్యాప్తంగా నాలుగు ఎకో పార్కులను ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే సుమారు 60 శాతానికిపైగా పనులు పూర్తయ్యాయి. వేసవి ప్రారంభానికల్లా వాటిని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నంతో అందరికీ ఆనందం పంచుతాం.

పెళ్లిచూపులు.. విపత్కర పరిణామాలు!

■ మ్యాట్రిమోని వెబ్‌సైట్లతో జాగ్రత్త

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలో పెళ్లి సంబంధం ఖాయమైంది. జంట ఫోన్ నంబర్లు ఇచ్చి పుచ్చుకున్నారు. ఆమె ఫోన్ ఎప్పుడూ బిజీగా ఉన్నా, కాల్ ఎంగేజ్ వచ్చినా యువకుడు అనుమానించేవాడు. ఈ విషయాన్ని యువతి తమ ఇంట్లో చెప్పడంతో పెళ్లి రద్దు అయింది. పరిణామన్ని అవమానంగా భావించిన పెళ్లి కొడుకు వాట్సప్ గ్రూపుల్లో ఆమె గురించి అసభ్యకరంగా పోస్టులు పెట్టాడు. అంతటితో ఆగకుండా విషప్రచారానికి దిగడంతో యువతి నవ్వుల పాలైంది. చివరికి యువతి సోదరుడి ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగి కేసు నమోదు చేశారు.

ధైర్యంగా ఫిర్యాదు..

ఇలా పెళ్లి చూపులు పూర్తవగానే అలా అన్ని వివరాలు ఇచ్చు కోవాల్సిన అవసరం లేదని పోలీసులు సూచిస్తున్నారు. అమ్మాయి తరపు కుటుంబీకులు వ్యక్తిగత వివరాలు, కుటుంబ విషయాలు, ఫోన్ నంబర్లు ఇవ్వొద్దని చెప్తున్నారు. తల్లిదండ్రుల ఇచ్చిన స్వేచ్ఛ దుర్వినియోగం చేసుకోవద్దని, పెళ్లి ముసుగులో కొందరు ప్రదర్శించే వికృతాలను గుర్తించినపుడు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని భరోసా ఇస్తున్నారు.

ముంచుతున్నాయ్.. ప్రీ వెడ్డింగ్ షూట్లు

● అనంతపురం నగరానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినికి తల్లిదండ్రులు అమెరికా సంబంధం చూశారు. మధ్యవర్తి ద్వారా ఓ యువకుడితో పెళ్లి చూపులు ఏర్పాటు చేశారు. పెళ్లికి ముందు వెడ్డింగ్ షూట్‌లో అతడు అసభ్యకరంగా ప్రవర్తించటం యువతికి నచ్చలేదు. పైగా రెండ్రోజులు లాంగ్ రైడ్ వెళ్దామంటూ ఒత్తిడి చేయడంతో ఆమె భయపడిపోయింది. విషయం ఇంట్లో చెప్పగానే ఇద్దరి అభిప్రాయాలు వేర్వేరుగా ఉన్నాయని, జోడీ కలవదంటూ అమ్మాయి తల్లిదండ్రులు పెళ్లికి నిరాకరించారు. అతడు కోపంతో వెడ్డింగ్ షూటులో తీసుకున్న ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా, పోర్న్‌సైటులో పెట్టడంతో పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది.

● పై రెండు ఉదంతాలే కాదు.. ఉమ్మడి జిల్లాలో ఈ తరహా ఘటనలు తరచూ వెలుగు చూస్తున్నాయి. ఇలాంటి ఫొటో మార్ఫింగ్ కేసులు ఇటీవల జిల్లాలోని పలు స్టేషన్లలో నమోదయ్యాయి. ఫిర్యాదులు కూడా ఎక్కువగానే వస్తున్నాయని పోలీసు అధికారులు వెల్లడిస్తున్నారు.

● అమ్మాయి తరపు కుటుంబం వివిధ కారణాలతో పెళ్లిని తిరస్కరిస్తే కొందరు జీర్ణించుకోలేక దారుణాలకు ఒడిగడుతున్నారు. ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధపడుతూ నేరాలకు పాల్పడుతున్నారు. యువతీ యువకులు ఓ అభిప్రాయానికి రాకముందే ఫోన్ నంబర్లు మార్చుకుంటున్నారు. ఒకరి మనసు ఒకరు తెలుసుకుంటారనే అభిప్రాయంతో తల్లిదండ్రులు ఏర్పాటు చేస్తున్న ప్రీ వెడ్డింగ్ షూట్లు అసలు విషయాన్ని పక్కన పెట్టేలా సాగుతున్నాయి.

ఇలా మోసగిస్తారు..

మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో నకిలీ డీపీలు యువతీ యువకులకు శాపంగా మారాయి. వ్యక్తిగత వివరాలతోపాటు ఉద్యోగం, ఆస్తి గురించి కూడా సమాచారం ఇస్తూ.. పెళ్లి సంబంధాల కోసం ఎదురు చూస్తున్న వారిని కొందరు నిలువునా ముంచుతున్నారు. విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నామంటూ గొప్పలు చెబుతున్నారు. కొంతమంది తెలివిగా అందమైన చిత్రాలను డీపీలుగా పెట్టి మోసగిస్తున్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరుడి కల్యాణం

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్ఎల్‌వీ మార్కెట్‌లో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరుల కల్యాణోత్సవం కనుల పండువగా జరిపారు. సుబ్రహ్మణ్య షష్ఠి పురస్కరించుకొని రెండు రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. శుక్రవారం రథోత్సవం నిర్వహించనున్నారు.

ఇస్తెమా ఏర్పాట్ల పరిశీలన

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి మండలం సున్నపుగుట్టతండా వద్ద బాహ్యవలయ రహదారి సమీపంలో ఈనెల 27, 28న నిర్వహించనున్న ఇస్తెమా ఏర్పాట్లను ఎస్పీ సతీష్‌కుమార్ పరిశీలించారు. నిర్వాహకులతో వివరాలను అడిగి తెలుసుకున్న ఎస్పీ ఏర్పాట్లపై ఆరా తీశారు. ఎస్పీ వెంట ఆర్డీఓ వీవీఎస్‌శర్మ, డీఎస్పీ శివనారాయణస్వామి, సీఐలు నారాయణరెడ్డి, నాగేంద్ర, నిరంజన్‌రెడ్డి ఉన్నారు.

ఆదమరిస్తే అంతే సంగతులు

జిల్లా కేంద్రంలోని ప్రశాంతి గ్రామ్ పరిధిలో నడిరోడ్డుపై డ్రైనేజీపై మూత లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఏమాత్రం ఆదమరిచినా ప్రాణాలకే ముప్పు ఉంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గమనించకుండా వెళితే ప్రమాదం జరిగే అవకాశముంది. సంబంధిత అధికారులు డ్రైనేజీపై మూత ఏర్పాటు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం



కదిరి విద్యార్థులు అదుర్స్

■ టీటీ, పద్యరచన పోటీల్లో విజయాలతో ప్రశంసలు

కదిరి, న్యూస్‌టుడే: కదిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్నారు. టేబుల్ టెన్నిస్, పద్యరచన పోటీల్లో విజయాలతో ప్రశంసలు అందుకున్నారు. అంతర్ కళాశాలల టీటీ పోటీల్లో వరుస విజయాలతో విశ్వవిద్యాలయ స్థాయిలో కదిరిని విజేతగా నిలిపారు. విజయవాడలో జరిగిన యువజనోత్సవంలో పాల్గొని పద్యరచనలో చక్కటి ప్రతిభ చూపి ప్రశంసలు అందుకున్నారు. ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతున్న విద్యార్థుల గురించి కథనం.

కదిరి ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లక్ష్మీ, శ్రావణి ఫైనల్ ఇయర్, సింధు ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. వీరు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. ఈనెల 7న ఎస్కేయూలో జరిగిన టేబుల్ టెన్నిస్‌లో పోటీపడ్డారు. ఎనిమిది కళాశాలల క్రీడాకారులను ఓడించి విజేతలుగా నిలిచి కప్పును అందుకున్నారు. సామాన్య కుటుంబాలకు చెందిన అమ్మాయిలు టీటీలో జాతీయస్థాయిలో రాణించి గుర్తింపు సాధిస్తామంటున్నారు. క్రీడా కోటాలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వారు చెబుతున్నారు.

ఉస్మాన్‌గని కదిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి తెలుగుపై మమకారం పెంచుకున్నాడు. ఇంటర్మీడియట్ నుంచి తెలుగు భాషపై మరింత శ్రద్ధ పెట్టాడు. ఇందుకు ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. చిన్నపాటి కథలు, కవితలు రాయటం అలవాటు చేసుకున్నాడు. అదే రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో రాసిన పద్యరచనకు తృతీయ బహుమతి పొందేలా చేసింది. తెలుగు మాట్లాడితే అపరాధం విధించేలా ప్రవర్తిస్తున్న పాఠశాలలకు గుణపాఠం చెప్పేలా కథలు రాయాలన్నదే తన ఆలోచన అని ఉస్మాన్‌గని చెబుతున్నాడు.

శ్మశానవాటిక కబ్జా

వైకాపా నాయకుడి దందా

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్మశానవాటికకు కేటాయించిన స్థలాన్ని ఓ వైకాపా నాయకుడు దర్జాగా కబ్జా చేశాడు. యంత్రాలతో ఆ ప్రదేశాన్ని చదును చేయించాడు. కళ్యాణదుర్గం మండలం నారాయణపురం గ్రామంలోని సర్వేనంబరు 75లో ఐదెకరాల స్థలాన్ని ఎనిమిదేళ్ల క్రితం శ్మశానవాటికకు కేటాయిస్తూ పంచాయతీలో తీర్మానం చేశారు. అప్పటి నుంచి అక్కడ అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన ఓ వైకాపా నాయకుడి కన్నుపడింది. ఇటీవల రాత్రికిరాత్రే యంత్రాలతో ఆ ప్రాంతంలోని సమాధులను తొలగింప చేసి చదును చేయించడం గమనార్హం. దీంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలను ఖననం చేసే స్థలాన్ని కూడా వదలరా అని ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై తహసీల్దారు భాస్కర్‌ను వివరణ కోరగా శ్మశానవాటిక కబ్జా అయినట్లు తమ దృష్టి వచ్చింది. బాధ్యులపై చర్యలు తప్పవు. సర్వే చేయించి... కంచె ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటాం.

చదును చేశాడిలా..

(c) eenadu

హోరాహోరీగా ఈఎస్‌ఎల్ సీనియర్ క్రికెట్ పోటీలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సమర్పణలో నిర్వహిస్తున్న ఈఎస్‌ఎల్-2025 సీనియర్ విభాగం క్రికెట్ పోటీల్లో బ్యాటర్ల జోరు కొనసాగుతోంది. వివిధ కళాశాలల జట్లు అనంత ఆటతీరుతో ఆకట్టుకుని ప్రీక్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాయి. గురువారం అనంత క్రీడాగ్రామంలో జరిగిన కొన్ని పోటీలు ఏకపక్షంగా ముగియగా.. మరికొన్ని పోటీలు ఉత్కంఠను రేకెత్తించాయి. బ్యాటర్లు సిక్సర్లు, బౌండరీలతో జోరుగా బౌలర్లను హడలెత్తించారు.

సునాయాసంగా నెగ్గిన ఆర్ట్స్ కళాశాల, తాడిపత్రి జట్లు

గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ కళాశాల జట్టు విజయానందం

● హాకీ మైదానంలో జరిగిన పోటీలో అనంతపురం ఆర్ట్స్ కళాశాల జట్టు బుక్కపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టుపై 63 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్ట్స్ కళాశాల జట్టు శంకరనారాయణ (24 పరుగులు; 2 వికెట్లు) ప్రతిభతో నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్లకు 122 పరుగులు చేసింది. తర్వాత బుక్కపట్నం కళాశాల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 59 పరుగులు చేసి ఇంటిదారి పట్టింది. ● ఇదే మైదానంలో జరిగిన మరో పోటీలో తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాల జట్టు 36 పరుగుల తేడాతో కదిరి మాతా జయలక్ష్మి డిగ్రీ కళాశాల జట్టుపై ఘనవిజయం సాధించింది. తాడిపత్రి జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్లకు 109 పరుగులు చేసింది. బ్యాటర్ జయవర్ధన్ 42 పరుగులు, 4 వికెట్లు పడగొట్టి ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కదిరి జట్టు 6 వికెట్లకు 73 పరుగులు చేసి ఓడింది. అమరేశ్వరనాయక్ (25) బ్యాటింగ్‌లో ఒంటరిపోరు కొనసాగించినా ప్రభావితం చేయలేకపోయాడు. ● మరో పోటీలో జేఎన్‌టీయూ ఓటీపీఆర్ఐ జట్టు హిందూపురం సప్తగిరి డిగ్రీ కళాశాల జట్టును 8 పరుగుల తేడాతో మట్టి కరిపించింది. తొలుత బ్యాటింగ్ చేసిన జేఎన్‌టీయూ జట్టు హరికృష్ణ (46), చైతన్య (25) చక్కటి బ్యాటింగ్‌తో 10 ఓవర్లలో 6 వికెట్లకు 106 పరుగులు చేసింది. హిందూపురం జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 98 పరుగులు చేసి పోటీల నుంచి నిష్క్రమించింది. బ్యాటర్లు శివ (26), ముఖేష్ (23) కాస్తా పోరాడినా ఫలితాన్ని ప్రభావితం చేయలేకపోయారు.

హరిత

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్

జయవర్ధన్ (25 బంతుల్లో 42 పరుగులు, 4 వికెట్లు)

వివేకానంద, ఎస్ఎస్‌జీఎస్, ఎస్ఎస్‌బీఎం డిగ్రీ కళాశాలలు విజయకేతనం

● క్రికెట్ మైదానంలో ఉదయం జరిగిన పోటీలో కళ్యాణదుర్గం వివేకానంద డిగ్రీ కళాశాల జట్టు అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల జట్టును 8 వికెట్ల తేడాతో చిత్తుచేసింది. అనంతలక్ష్మి కళాశాల జట్టు 10 ఓవర్లలో 52 పరుగులకే కుప్పకూలింది. వివేకానంద జట్టు కేవలం 4.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అధిగమించింది. ఓపెనర్ రాము (32, 12 బంతుల్లో) కదంతొక్కడంతో విజయం ఖరారైంది. ● ఇదే పోటీలో గుంతకల్లు ఎస్‌ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల జట్టు 82 పరుగుల భారీ తేడాతో అనంతపురం వివేకానంద డిగ్రీ కళాశాల జట్టును చిత్తుచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన గుంతకల్లు జట్టు పి.వినోద్ (71), ఎం.పోషణ్ (51) బ్యాటింగ్‌లో చెలరేగడంతో 10 ఓవర్లలో 2 వికెట్లకు 154 పరుగులు చేసింది. భారీ లక్ష్యాన్ని ఛేదించలేక వివేకానంద జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 72 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. ● మరో పోటీలో కళ్యాణదుర్గం ఎస్‌వీజీఎం డిగ్రీ కళాశాల జట్టు 45 పరుగుల తేడాతో కదిరి వివేకానంద డిగ్రీ కళాశాల జట్టును మట్టి కరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన కళ్యాణదుర్గం జట్టు అరవింద్ (40), సాయివివేక్ (33) చక్కటి బ్యాటింగ్ చేయడంతో 10 ఓవర్లలో 3 వికెట్లకు 129 పరుగులు సాధించింది. కదిరి వివేకానంద జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లకు 84 పరుగులు చేసి నిష్క్రమించింది.

అనంతలక్ష్మి ఎంబీఏ కళాశాల జట్టు..

హాకీ మైదానంలో నేటి ప్రీక్వార్టర్ ఫైనల్ పోటీల వివరాలు ఇలా....

● ఉదయం 9 గంటలకు జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల × రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల, ● ఉదయం 11 గంటలకు శింగనమల ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాల × అనంతపురం ఎస్‌కేయూ డిగ్రీ కళాశాల, మధ్యాహ్నం 1 గంటకు అనంతపురం శ్రీసాయి డిగ్రీ కళాశాల × పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురం ఆర్ట్స్ కళాశాల × జేఎన్‌టీయూ ఓటీపీఆర్ఐ

ఫుట్‌బాల్ మైదానంలో..

● ఉదయం 9 గంటలకు తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాల × ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ● అనంతలక్ష్మి ఎంబీఏ కళాశాల × కదిరి బ్లూమూన్ డిగ్రీ కళాశాల, ● కళ్యాణదుర్గం శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల × గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల, ● ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల × కళ్యాణదుర్గం ఎస్‌వీజీఎం డిగ్రీ కళాశాల

ఉరవకొండ, అనంతలక్ష్మి, బ్లూమూన్ డిగ్రీ కళాశాలల జట్లు ఘనవిజయం

● ఫుట్‌బాల్ మైదానంలో ఉదయం జరిగిన పోటీలో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు నలంద డిగ్రీ కళాశాల జట్టుపై 33 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఉరవకొండ జట్టు వన్నూరుస్వామి (31) బ్యాటింగ్ నైపుణ్యంతో 10 ఓవర్లలో ఏడు వికెట్లకు 131 పరుగులు సాధించింది. అనంతపురం నలంద డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 98 పరుగులు చేసి ఓటమిపాలైంది. ● ఇదే మైదానంలో జరిగిన మరో పోటీలో అనంతలక్ష్మి ఎంబీఏ కళాశాల జట్టు 23 పరుగుల తేడాతో పెనుకొండ శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాల జట్టుపై గెలిచింది. అనంతలక్ష్మి కళాశాల జట్టు మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 3 వికెట్లకు 111 పరుగులు చేసింది. వంశీ (62), గణేష్‌బాబు (26) అద్వితీయమైన బ్యాటింగ్‌తో జట్టు స్కోరును మూడంకెలు దాటించారు. పెనుకొండ జట్టులో సురేష్‌నాయక్ (27) రాణించినా 5 వికెట్లకు 88 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలైంది. ● మధ్యాహ్నం జరిగిన పోటీలో కదిరి బ్లూమూన్ డిగ్రీ కళాశాల జట్టు రాయదుర్గం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టుపై 21 పరుగుల తేడాతో పోరాడి గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన కదిరి జట్టు షాదన్ (75) అద్భుత బ్యాటింగ్‌తో నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్లకు 126 పరుగులు చేశాడు. ఈ బ్యాటరు ఏడు సిక్సర్లు, ఏడు బౌండరీలు కొట్టడం విశేషం. అనంతరం బ్యాటింగ్ చేసిన రాయదుర్గం జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 105 పరుగులు చేసి స్వల్ప తేడాతో ఓడింది. చివర్లో చరణ్ (27) బ్యాట్ ఝుళిపించినా పరిస్థితి చేయిదాటింది.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY, MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

FLAT FOR SALE

క్రిస్మస్, నూతన సంవత్సర స్పెషల్ ఆఫర్ 3 BHK, 2BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111

HOUSE FOR SALE

ATP అనంతటౌన్ షిప్ నందు పంగళ్ రోడ్డు దగ్గర (Opp శిల్పా లేపాక్షినగర్) 2 BHK గల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 8008538019

PLOT FOR SALE

హిందూపురంలో వెల్‌డెవలప్ ఓపెన్ ప్లాట్స్ బెంగళూరు రోడ్‌లో, లేపాక్షి రోడ్‌లో, సేవమందిర్ రోడ్‌లో కావాలనుకునే వారు 8143917999కి కాల్ చేయ్యండి.

JOBS

Required accountants with experience in Manufacturing Industry will more than 3 years in Tally and MS Office. Work Location Anantapur. Contact: 9989700050 Email: gudipatiandco@gmail.com

Mypatta: Hiring for Business Development Executive role (BDE) in Dharmavaram, Qualification: MBA & Sales Experience is Mandatory Cell: 9177458818.

FACULTY/ TEACHERS

Wanted: JL's (Mat, Phy, Che), Floor Incharges. Montessori Elite Junior College, Jesus Nagar, Anantapur. Contact: 9848359069.

ముగిసిన అంతర్ కళాశాలల క్రీడా పోటీలు

విజేతకు జ్ఞాపిక అందజేస్తున్న డాక్టర్ హరిప్రసాద్

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండల పరిధిలోని కమ్మలవాండ్లపల్లి సమీపంలో ఉన్న భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో ఆస్ట్రా- 2025 పేరుతో అంతర్ కళాశాలల క్రీడా, సాంస్కృతిక పోటీలు గురువారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా అబ్బా టీవీ హరిప్రసాద్ పాల్గొన్నారు. మన రాష్ట్రంతో పాటు కర్ణాటకలో వివిధ ప్రాంతాలకు చెందిన 35 కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వాలీబాల్, త్రోబాల్, టగ్‌ఆఫ్‌వార్, క్రికెట్, డ్యాన్స్, ఫేస్‌పెయింటింగ్, క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు కొనసాగాయి. ఛైర్మన్ భరత్‌లాల్ మీనా, సీఈవో శ్రీకాంత్ చేతుల మీదుగా విజేతలకు జ్ఞాపికలు, ప్రోత్సాహక నగదు అందజేశారు.

బంగ్లాదేశ్‌లో అల్లర్లపై నిరసన జ్వాల

దిష్టిబొమ్మ దహనం చేసి నినాదాలు చేస్తున్న నాయకులు

హిందూపురం, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో హిందూ సోదరులకు రక్షణ కరవైందని వెంటనే అక్కడి ప్రభుత్వం చొరవ తీసుకొని అక్కడున్న హిందూవులకు రక్షణ కల్పించాలని విశ్వహిందూపరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో రెండు రోజుల కింద హిందూ సామాజిక వర్గానికి చెందిన దీపుచంద్రదాస్‌ను అతి దారుణంగా హతమార్చిన ఘటనపై పట్టణంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ చేపట్టారు. అంబేడ్కర్ కూడలిలో బంగ్లాదేశ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నిరసనలో సెంట్రల్ సీడ్ బోర్డు డైరెక్టర్ రమేశ్‌రెడ్డి, చారుకీర్తి, బాబు, రవితేజారెడ్డి, రాము తదితరులు పాల్గొని మాట్లాడారు. ఇలాంటి సంఘటనతో స్థానికంగా ఉన్న హిందూ సామాజిక వర్గానికి చెందిన వారు భయాందోళన చెందుతున్నారని, వెంటనే స్థానిక ప్రభుత్వం చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

'అజయ్‌దేవ్ తన్నలేదని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది'

తనకల్లు, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్ జన్మదినం సందర్భంగా ఇంటి ముందు బాణాసంచా కాల్చొద్దన్నందుకు గర్భవతి అని కూడా చూడకుండా వైకాపా కార్యకర్త అజయ్‌దేవ్ నా కడుపుపై తన్నాడు. అయితే అతడు తన్నలేదని వైకాపా దుష్ప్రచారం చేస్తోందని గర్భిణి సంధ్యారాణి కన్నీటిపర్యంతమయ్యారు. వైకాపా చేస్తున్న అసంబద్ధ ఆరోపణలపై ఆమె గురువారం ఓ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. 'ఒక బిడ్డను పోగొట్టుకొని దుఃఖంలో ఉన్నాము. ఈ ఘటనతో మళ్లీ బిడ్డను కోల్పోతామని తీవ్ర ఆందోళన చెందాము. అజయ్‌దేవ్ జనసేన పార్టీ కార్యకర్త అని కొందరు వైకాపా నాయకులు ప్రచారం చేస్తున్నారు. మాపై ఎందుకు ఇంత కక్షగట్టారో తెలియడం లేదు. అతడు తన్నకున్నా తన్నాడని చెప్పాల్సిన అవసరం నాకేముంది. ఆస్పత్రికి వెళ్తే బిడ్డ కదలికలు లేవని వైద్యులు చెప్పడంతో కుమిలిపోయానని ఆమె విలపించారు.

నసనకోటలో పురాతన శాసనం వెలుగులోకి

శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం నసనకోటలో గుర్తించిన విజయనగర సామ్రాజ్య చక్రవర్తి సంగమవంశానికి చెందిన మొదటి బుక్కరాయల కాలం నాటి రాగి పలక శాసనాన్ని గుర్తించినట్లు చరిత్రకారుడు మైనాస్వామి వెల్లడించారు. చరిత్ర అధ్యాపకుడు ప్రతాప్ ఆహ్వానం మేరకు గురువారం పరిశోధకుడు శ్రీధర్‌తో కలసి మైనాస్వామి నసనకోటలో పర్యటించారు. 1352లో నసన గ్రామం, పరిసర గ్రామాలకు గౌడ, దేశిగౌడ అనే గ్రామాధికారులను నియమిస్తూ చక్రవర్తి బుక్కరాయలు రాగి పలక శాసనాన్ని రాయించారన్నారు. గుత్తి రాజ్యం పాలెజ స్థలం కనగానపల్లి పరిధి నసన గ్రామం గౌడగా చోడమరెడ్డిని రాజు నియమించారు. పేరూరు కొమర గుండు, భైరవతిప్ప, ముష్టికోవెల, వల్లూరు, వకజంక, కేతగానిచెర్ల, వరగెర, తిరుమణి, బల్ల సముద్రం తదితర గ్రామాలకు దేశి గౌడలను గ్రామాధికారులుగా పేర్కొంటూ వారందరికీ పెద్ద గౌడగా పెద్ద చోడమరెడ్డిని నియమించినట్లు శాసనం చెబుతోందని మైనాస్వామి తెలిపారు. పెన్నా నది పరిసర గ్రామాల భూముల దానం చేయడం, కాలువల ద్వారా పెన్నా నీటిని మళ్లించి వ్యవసాయ అభివృద్ధికి విజయనగర పాలకులు ఎంతగానో పాటుపడినట్లు శాసనం తెలుపుతోందన్నారు. - న్యూస్‌టుడే, రామగిరి

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధనుర్మాసంలో భాగంగా నేడు(శుక్రవారం) వేకువజామునే పూజలు మొదలవుతాయి. ఉదయం 5 నుంచి 7 గంటల వరకు, 8 గంటల నుంచి పది గంటల వరకు రెండు పర్యాయాలు అభిషేకాలు. తర్వాత పది నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామి వారి దర్శనం ఉంటుంది.

ఖాద్రీశుని సేవలో హైకోర్టు జడ్జి

న్యాయమూర్తికి చిత్రపటం అందిస్తున్న ఈవో శ్రీనివాసరెడ్డి

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని హైకోర్టు జడ్జి జస్టిస్ కిరణ్మయి మండవ గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన జడ్జికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గర్భాలయ ప్రదక్షిణల అనంతరం శ్రీవారికి జరిపిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అమృతవల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ ప్రాశస్త్యాన్ని, నృసింహస్వామి విశిష్టతలను వివరించారు. స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం, లడ్డూ ప్రసాదాలను అర్చకులు, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి అందజేశారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ ప్రార్థనలు

పెనుకొండలోని బైబిల్‌మిషన్ చర్చిలో మంత్రికి స్వాగతం పలుకుతున్న క్రైస్తవులు, పాస్టర్ తదితరులు

పెనుకొండ, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగను పురస్కరించుకుని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత గురువారం స్థానిక సీఅండ్ఐజీ మిషన్‌చర్చి, బైబిల్‌మిషన్ తదితర చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా చర్చిల పాస్టర్లు మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. మంత్రి కేకుకోసి మిఠాయిలు పంచిపెట్టి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా చర్చిలో పాస్టర్లు బైబిల్ గ్రంథంలో బోధనలు చదివివినిపించారు. అనంతరం యువత గీతాలాపన చేశారు.

అనంతపురం వాసికి ఆటా పురస్కారం

అనంత సాంస్కృతికం: అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) అనంత నగరానికి చెందిన డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డికి ఆటా ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రకటించారు. రెండు దశాబ్దాలుగా సాహితీ, సాంస్కృతిక రంగాల్లో ఆయన చేస్తున్న కృషిని ఆటా గుర్తించి అవార్డును ప్రకటించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈనెల 27న అవార్డు అందుకోనున్నారు. డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి రాయలసీమ ప్రాంతాల్లో వెలుగులోకి రాని అనేక సాహితీ సాంస్కృతిక అంశాలను, పత్రికలను వెలుగులోకి తెచ్చారు. సాధన పత్రికపై ఈయన వెలువరించిన పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ వారి పురస్కారం అందుకున్నారు. సాహిత్య పరిశోధనతో పాటు నిరంతరం రాయల సామాజిక సమకాలీన విషయాలపై ఎన్నో వ్యాసాలు రాశారు. సాహిత్య పరిశోధనలకే పరిమితం కాకుండా వేమన అధ్యయన, అభివృద్ధి కేంద్రం, రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన ఫౌండేషన్ తదితర సంస్థలు స్థాపించి విస్తృతంగా సాహితీ కార్యక్రమాలు, రాయలసీమ సాంస్కృతికోద్యమ కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారు.

పెళ్లికి అంగీకరించలేదని.. బాలుడి దారుణ హత్య

వీరేశ్(13)

మడకశిర, అగళి, న్యూస్‌టుడే : పెళ్లికి యువతి కుటుంబ సభ్యులు అంగీకరించలేదని కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి ఆంధ్రాకు చెందిన మేనల్లుడిని దారుణ హత్య చేసిన ఘటన పావగడ తాలుకాలో ఆలస్యంగా వెలుగుచూసింది. అగళి మండలం నందరాజనపల్లి గ్రామానికి చెందిన ఈరన్న, లక్ష్మమ్మలకు కూతురు ఇంచన, కుమారుడు వీరేశ్(13) ఉన్నారు. బాలుడు వీరేష్ హిందూపురంలోని సరస్వతి విద్యా మందిరంలో 6వ తరగతి చదువుతున్నాడు. వీరి కుటుంబం కర్ణాటక రాష్ట్రం గౌడనహట్టిలో నివాసం ఉంటున్నారు. తండ్రి ఈరన్న గొర్రెలు మేపుకొంటూ వలస వెళ్తూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన వరుసకు మేనమామ అయిన దొడ్డయ్య మృతుడి అక్క ఇంచనను తనకు ఇచ్చి పెళ్లి చేయాలని ఆమె తల్లిదండ్రులతో పలుమార్లు గొడవ చేసేవాడు. ఆమె మైనర్ అని నీకు ఇచ్చి పెళ్లి చేయడం కుదరదని వారు తెగేసి చెప్పారు. 25 రోజుల క్రితం వీరేశ్ జాతర ఉందని గౌడనహట్టి వచ్చాడు. దీంతో ఈ నెల 1వ తేదీన దొడ్డయ్య పగ పెంచుకొని వీరేశ్ కుటుంబ సభ్యులందరూ జాతరకు వెళ్లగా ఇంట్లో ఒక్కడే ఉన్నాడని గమనించి అతడిని రోకలితో తలపై బలంగా కొట్టాడు. బాలుడి అరుపులు వినిపించడంతో చుట్టుపక్కల వారు గమనించి కేకలు వేయడంతో నిందితుడు పారిపోయాడు. ఇంట్లోకి వెళ్లి చూస్తే బాలుడి తలకు బలమైన గాయాలు కావడంతో వెంటనే ప్రయివేటు వాహనంలో బెంగళూరులోని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అక్కడి నుంచి తుమకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తుండగా బుధవారం రాత్రి మృతి చెందాడు. పావగడ తాలుకా అరసికెర పోలీస్‌స్టేషన్‌లో బాలుడి తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి నిందితుడు దొడ్డయ్యను అరెస్టు చేసి మధుగిరి సబ్‌జైలుకు తరలించామని పోలీసులు తెలిపారు.

సెల్‌ఫోన్ గొడవలో ఒకరి హతం

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణం అంబేడ్కర్ కూడలిలోని ఓ బెడ్డింగ్ కేంద్రంలో గురువారం రాత్రి కర్ణాటక ప్రాంతం మిడిగేసి మండలం కేతగానిచెరువుకు చెందిన మహిపాల్(40) సెల్‌ఫోన్ విషయంలో హత్యకు గురైనట్లు పట్టణ వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. స్థానిక మార్కెట్‌లో పనిచేస్తున్న మహిపాల్ సురేశ్, వాసు, మరో ముగ్గురు ఉదయం సెల్‌ఫోన్ విషయంలో గొడవపడ్డారు. రాత్రి బెడ్డింగ్ కేంద్రంలో మరోసారి గొడవపడ్డారు. మహిపాల్ తలపై బలంగా కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటన జరిగిన వెంటనే నిందితులు అక్కడి నుంచి పారిపోగా పోలీసులు సురేశ్, వాసులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లారీ ఢీకొని క్లీనర్ దుర్మరణం

నాగరాజు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిపట్టణం కుటాగుళ్ల వద్ద జాతీయరహదారి-42పై ద్విచక్రవాహనం, లారీ ఢీకొన్న ప్రమాదంలో కాళసముద్రంకు చెందిన నాగరాజు(44) దుర్మరణం చెందారు. తలుపులకు చెందిన శివశంకర్ గాయపడ్డారు. ప్రత్యక్ష సాక్షులు, పట్టణ పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. నాగరాజు, శివశంకర్ ఓ ప్రైవేటు పాఠశాలలో బస్సు క్లీనర్లుగా పని చేస్తున్నారు. వీరిద్దరు వ్యక్తిగత పనిమీద కదిరికి వచ్చి తిరిగి వెళ్లే సమయంలో కుటాగుళ్ల వద్ద వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొంది. ప్రమాదంలో నాగరాజు అక్కడికక్కడే మృతిచెందగా శివశంకర్ తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని స్థానికులు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని కదిరి అర్బన్ సీఐ నారాయణరెడ్డి పరిశీలించారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

బస్సుల్లో చోరీలకు పాల్పడే అంతర్‌జిల్లా ముఠా అరెస్ట్

12 తులాల ఆభరణాలు స్వాధీనం

కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హేమంత్‌కుమార్

బత్తలపల్లి, న్యూస్‌టుడే: బస్సులు ఎక్కుతున్న సమయంలో మహిళల బ్యాగుల్లోని బంగారు ఆభరణాలను గుర్తించి దొంగిలించే అంతర్‌జిల్లా ముఠాను బత్తలపల్లి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 12 తులాల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. బత్తలపల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్, సీఐ ప్రభాకర్, ఎస్ సోమశేఖర్‌తో కలసి కేసు వివరాలు వెల్లడించారు. ఆదోని పట్టణంలోని భారత్‌నగర్‌లో నివాసం ఉంటున్న వనర్సీ కోటయ్య, వనర్సీ పిలీషా, సంధ్య, శాంతితో పాటు మరో ముగ్గురు బాలురు బస్సుల్లో ప్రయాణికుల వద్ద నుంచి బంగారు ఆభరణాల చోరీలకు పాల్పడేవారు. వీరంతా బత్తలపల్లిలోని ధర్మవరం రోడ్డులో ఉన్నారని సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 23న బత్తలపల్లి మండలం కాటంకుంట్ల గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి బస్సు ఎక్కుతున్న సమయంలో 4 తులాల బంగారు గొలుసును దొంగలు ఎత్తుకెళ్లారు. అలాగే తాడిపత్రి రోడ్డులో బస్సు ఎక్కుతున్న మరో మహిళా బ్యాగులో 4 తులాల బంగారు గాజులు, ఈ నెల 12న ధర్మవరం నుంచి అనంతపురం వెళ్తున్న బస్సులో ఓ మహిళా బ్యాగులో బంగారు గొలుసు, ఉంగరం, జత కమ్మలు, డాలర్ చోరీకి గురికావడంతో కేసు నమోదైంది. దొంగలను పట్టుకొని కేసులను ఛేదించిన ఎస్ఐ సోమశేఖర్, కానిస్టేబుల్ సుదర్శన్‌నాయుడు, అనిల్‌కుమార్, నాగార్జున, హోంగార్డ్ అస్మాను డీఎస్పీ అభినందించారు.

COACHES AND INSTRUCTORS REQUIRED

National Academy of Customs, Indirect Taxes & Narcotics (NACIN), Palasamudram, invites applications from eligible and experienced candidates for empanelment of Part-Time Coaches / Instructors on a purely temporary and need-based basis in the following disciplines:
Gym Trainer (2), Tennis (1), Football (1), Badminton (1), Volleball (1), Vocal Music (1), Instrumental Music (2), Classical Dance (1), Modern/Contemporary Dance (1), Zumba (1), Yoga (1). Eligible candidate may submit their applications by 15-01-2026 to the Additional Director General, NACIN, Palasamudram, Sri Satyasai Dist., AP - 515 241. For detailed Notice pls visit www.nacin.gov.in or www.cbic.gov.in.
Sd/- Joint Director (Admin), NACIN, Palasamudram.

లక్ష్యంతో పని చేశారు.. లక్షాధికారులయ్యారు!

రుణాలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతిలో మహిళలు

అమరాపురం, న్యూస్‌టుడే: అమరాపురం మండలంలో హేమా మండల సమాఖ్య కింద సభ్యులుగా ఉన్న మహిళలు బ్యాంకులు, సంఘాలు, శ్రీనిధి తదితర వాటిలో రుణాలు తీసుకుని వాటితో చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ కుటుంబ పోషణతో పాటు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులను చేస్తున్నారు. వీరిలో సుమారు వెయ్యి మందికిపైగా సభ్యులు ఏడాదికి రూ.2లక్షలకు పైగానే ఆదాయం పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఏడాదికి రూ. 8 లక్షల ఆదాయం

సిద్దేశ్వర స్వామి మహిళా సంఘంలో 25 ఏళ్ల క్రితం లక్ష్మి సభ్యురాలిగా చేరాను. ప్రారంభంలో రూ. 5, 10వేలు అప్పులు తీసుకుని చిన్న చిన్న వ్యాపారాలు చేశాను. సంఘంలో చేరక ముందు కూలీ పనులకు వెళ్లేదాన్ని. ఇప్పటి వరకు రూ.20 లక్షలకు పైగా రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించాను. రూ. 4లక్షలు వెచ్చించి టైలరింగ్ షాపు నాభర్త తిప్పేస్వామికి ఏర్పాటు చేశాను. కుమారుడికి హర్డ్‌వేర్ షాపు ఏర్పాటు చేయించాను. మండల కేంద్రంలో కూరగాయల మార్ట్ ఏర్పాటు చేసి నేరుగా ఇంటింటికి కూరగాయలు తీసుకెళ్లి అమ్ముతున్నాను. వీటన్నింటి ద్వారా ఖర్చులు పోను నెలకు రూ.70వేలు లాభం వస్తుంది. ఏడాదికి రూ. 8లక్షలుపైగా సంపాదిస్తున్నాను. - లక్ష్మి, అమరాపురం.

మండలం	అమరాపురం
గ్రామ సమాఖ్యలు	46
మహిళా సంఘాలు	1096
మొత్తం సభ్యులు	13.500
ఈ ఏడాది తీసుకున్న రుణాలు	రూ.20.5కోట్లు

వక్క మిషన్‌తో ఉపాధి పొందుతున్నా

నా స్వగ్రామం నాగోనపల్లి. 2014లో మల్లేశ్వరీ మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరాను. సంఘం, బ్యాంకులో రుణాలు తీసుకుని నేను, నాభర్త వక్క వ్యాపారం చేస్తున్నాను. ఏడాది క్రితం మూడు లక్షల రుణం తీసుకుని వక్క వలిచే యంత్రాన్ని కొనుగోలు చేశాను. మాతోటలో ఉన్న వక్కతో పాటు ఇతర రైతుల వద్ద నుంచి పంటను మిషన్‌లో వలిచి బస్తాకు రూ.40 వంతున వసూలు చేస్తున్నాను. దీంతో వచ్చిన ఆదాయంతో ట్రాక్టర్ కొని దాన్ని వ్యవసాయ పనులకు బాడుగకు పంపిస్తున్నాను. ఏడాదికి అన్ని ఖర్చులు పోను రూ.5లక్షల వరకు వస్తుంది. ప్రతి మహిళా రుణాలను సద్వినియోగం చేసుకోవాలి. - శారదమ్మ, నాగోనపల్లి.

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

గురువుల రుణం తీర్చుకోలేనిది

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

హిందూపురం, న్యూస్‌టుడే: విద్యాబుద్ధులు నేర్పిన గురువుల రుణం తీర్చుకోలేదని పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో పలువురు పేర్కొన్నారు. హిందూపురంలోని ఎంజీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 1977, 78, 79 బ్యాచ్‌లకు చెందిన పదోతరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళనం గురువారం పాఠశాలలో ఆత్మీయంగా సాగింది. తెలుగు ఉపాధ్యాయుడు నారాయణశెట్టిని పూర్వవిద్యార్థులు ఘనంగా సత్కరించారు. విద్యార్థి దశలో గడిపిన మధుర క్షణాలు, జ్ఞాపకాలను వారు గుర్తుచేసుకొని సంబరంగా గడిపారు.

అలరించిన సంగీత కచేరి

సంగీత కచేరి చేస్తున్న ఆర్యవైశ్య మహిళలు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని సూగూరు రోడ్డు నుంచి పోచనపల్లి వెళ్లే రహదారిలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర సన్నిధానంలో గురువారం సంగీత కచేరి నిర్వహించారు. బెంగళూరు నుంచి వచ్చిన వాగ్దేయి నృత్య కళానిలయం నిర్వాహకురాలు సుష్మనందిని ఆధ్వర్యంలో 24మంది ఆర్యవైశ్య మహిళలు కార్తీకేయ, వాసవిమాత, రామాయణం, అన్నమాచార్య తదితర భక్తిగీతాలకు చేసిన సంగీత కచేరి ఆకట్టుకుంది.

కార్యనిర్వాహక కార్యదర్శిగా షాబీరాబాను

పెనుకొండ, న్యూస్‌టుడే: హిందూపురం పార్లమెంట్ తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శిగా పెనుకొండలోని 8వవార్డు ఇన్‌ఛార్జి షఫీక్ భార్య ఎస్.షాబీరాబానుని నియమిస్తూ జిల్లా కమిటీలో చోటు కల్పించారు. ఈ సందర్భంగా గురువారం మైనార్టీ నాయకులు మంత్రి సవితను పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ కన్వీనర్ శ్రీరాములు, పార్టీ శ్రేణులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండలో మంత్రి సవితను సత్కరిస్తున్న షాబీరాబాను, మైనార్టీలు

కంది కొనుగోలుకు శ్రీకారం .. రైతన్నల హర్షం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: కర్షకుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం ఖరీఫ్‌లో సాగుచేసిన కంది పంటకు మద్దతు ధర కల్పించి కొనుగోలుకు శ్రీకారం చుట్టింది. అష్ట కష్టాలు పడి సాగుచేసిన కంది కోతదశలో ఉంది. ఇప్పటికే 50 శాతం మంది రైతులు కంది పంటను తొలగించి కల్లాల్లో నూర్పిడి చేసి విత్తనాలను సిద్ధం చేసుకున్నారు. ప్రతి ఏటా దళారుల చేతుల్లో మోసపోతున్న రైతులకు ఈ సంవత్సరం అలాంటి ఇబ్బందులు లేకుండా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుండడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

చందచకర్ల గ్రామంలో ఆరబెట్టిన కందులు

8వేల ఎకరాల్లో కంది సాగు

మడకశిర నియోజకవర్గంలోని రొళ్ల, అగళి, గుడిబండ, అమరాపురం, మడకశిర మండలాల్లో 8వేల ఎకరాల్లో రైతులు కంది పంట సాగు చేశారు. అధికారుల గణాంకాల మేరకు ఒక మడకశిర మండలంలోనే 6వేల ఎకరాల్లో సాగైంది. పంటకు ఎలాంటి చీడపీడలు ఆశించకపోవడంతో నాణ్యమైన దిగుబడి వచ్చింది. ఎకరాకు 2 నుంచి 2.5 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తున్నట్లు రైతులు అంటున్నారు.

క్వింటాల్ రూ.8వేలతో కొనుగోలు

గత ఏడాది రూ.7వేలలోపే క్వింటాల్ ధర ఉండేది. ఈసారి కంది కోత మొదలవగానే రైతులు కందుల అమ్మకానికి ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వమే నేరుగా కొనుగోలుచేసేందుకు చర్యలు చేపట్టింది. బయట మార్కెట్‌లో రూ.7వేల వరకు ధర ఉండగా ప్రభుత్వం కందికి రూ.8వేలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేస్తోంది. ఈ ధరతో రైతులకు మంచి ఆదాయం చేకూరుతోంది. వేరుసెనగ దిగుబడి లేకపోయినా కందితోనైనా ఉపశమనం పొందేందుకు అవకాశం ఏర్పడింది.

ఆర్‌ఎస్‌కేల్లో నమోదు చేసుకోవాలి

ఆర్‌ఎస్‌కేల్లో కందులు కొనుగోలుచేయడం జరుగుతుందని, రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ తీసుకు వెళ్లి నమోదుచేసుకోవాలని కోరారు. **-తిమ్మప్ప, వ్యవసాయాధికారి, మడకశిర**

20వేల క్వింటాళ్ల దిగుబడి: నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 20వేల క్వింటాళ్ల కంది దిగుబడి రానుంది. క్వింటాల్ రూ.8వేలతో రూ.16 కోట్ల వరకు రైతులకు ఆదాయం చేకూరేందుకు ఆస్కారముందని అధికారులు పేర్కొంటున్నారు.

ఇనుప కుళాయిలకు తుప్పు

వివేకానంద నగర్‌లో తుప్పుపట్టిన కుళాయిల వద్ద నీరు పట్టుకొంటున్న మహిళ

స్థానిక వివేకానంద నగర్ లోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఉన్న తాగునీటి ఇనుప కుళాయిలు తుప్పు పట్టి దెబ్బతిన్నాయి. పదేళ్ల కిందట ఏర్పాటు చేసిన రెండు కుళాయిల్లో ఒకటి విరిగిపోవడంతో పైపులోకి ఒక కర్రను ఉంచారు. దీంతో వాటినుంచి నిత్యం నీరు వృథా అవుతుండటంతో అక్కడ పాచిపట్టి..అపరిశుభ్రంగా మారింది. నీటికోసం వస్తున్న మహిళలు, యువతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఉప ఎంపీడీవో, గ్రామ ఇన్‌ఛార్జి కార్యదర్శి ప్రేమ్‌కుమార్‌ను వివరణ కోరగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. **-న్యూస్‌టుడే, సోమందేపల్లి**

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: గుణేమోరుబాగల్ ఇందిరమ్మకాలనీలో వీధి దీపాలు లేవు. **-ఓబులేసు**
సమాధానం: త్వరలో ఏర్పాటు చేస్తాం. **-నారాయణప్ప, సర్పంచి, గుణేమోరుబాగల్**
సమస్య: ఎస్ఎస్ గుండ్ల ప్రధాన రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. **-గోపాల్**
సమాధానం: హరితరాయబారుల ద్వారా తొలగిస్తాం. **-కవిత, సర్పంచి, కొంకల్లు**
సమస్య: భీమరాయునిపల్లి వీధుల్లో మురుగు ప్రవహిస్తోంది. **-నాగరాజు**
సమాధానం: హరితరాయబారులతో తొలగిస్తాం. **-వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి**
సమస్య: టీడీపల్లి ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **-హనుమంతరాయప్ప**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **-విష్ణువర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి.**
–న్యూస్‌టుడే, గుడిబండ, మడకశిర గ్రామీణం

పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత అంగన్‌వాడీలదే

మడకశిర, న్యూస్‌టుడే: పిల్లలను ఆదర్శవంతంగా తయారు చేసేలా స్థానికంగా ఉండే అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే సిబ్బందిదేనని, దీన్ని ఒక బాధ్యతగా చేసుకుని పని చేయాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సీడీపీఓ నాగమల్లీశ్వరితో కలిసి గురువారం 438 అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం సరఫరా చేసిన చరవాణులను పంపిణీ చేశారు. అదే విధంగా మినీ నుంచి మెయిన్‌కు పదోన్నతి పొంది 44 కేంద్రాలకు సంబంధించి పదోన్నతి పత్రాలను అందజేశారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలను సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రభుత్వం అనేక పౌష్టికాహారాలను అందిస్తోందని వాటిని సక్రమంగా అందజేయాలన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఎమ్మెల్యే అంగన్‌వాడీల పోస్టుల కోసం రూ.5లక్షల వరకు తీసుకున్నారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితులు ఉండవన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు నాగరాజు, కృష్ణమూర్తి, సింగిల్‌విండో ఛైర్మన్లు, నాయకులు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

చరవాణుల పంపిణీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, చిత్రంలో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మడకశిర, న్యూస్‌టుడే : పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 100మంది లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి రూ.35.56లక్షలు విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పేదలు ఆనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటే అలాంటి వారికి సీఎం సహాయనిధి భరోసాగా నిలుస్తోందన్నారు. ఏడాదిన్నరలోనే దాదాపు రూ.7కోట్లకుపైగా లబ్ధిదారులకు అందించామన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

గోరంట్ల: మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్తు సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ప్రమీళ, ఎంపీడీవో కమలాబాయి పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు. అన్ని శాఖల మండల అధికారులు తమ ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

కనుల పండువగా సుబ్రహ్మణ్యేశ్వర రథోత్సవం

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీనివాసనగర్, ఏటిగడ్డలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లో గురువారం పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించిన పూల రథంలో శ్రీవల్లి, దేవయాని సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని ఉత్సవ మూర్తులను ఉంచి రథం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగారు. పాల్గొన్న వారికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జేపీకే రాము, ప్రధాన అర్చకులు మంజునాథశర్మ, చంద్రమౌళి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవమూర్తులు తీసుకొస్తున్న ఛైర్మన్, భక్తులు

పరిగిలో రథాన్ని లాగుతున్న భక్తులు

చిలమత్తూరు: చేనేపల్లి గ్రామంలో వెలసిన నాగసుబ్రహ్మణ్యేశ్వరస్వామి (సుబ్బరాయషష్ఠి) వేడుకలను భక్తులు, అర్చకులు, గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు.

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: హిందూపురం సమీపంలోని కర్ణాటక సరిహద్దులో మధుగిరి తాలూకాలోని తెరియూరు గ్రామంలో వెలసిన అన్నదాన శ్రీసుబ్రహ్మణ్యేశ్వర ఆలయ ప్రాంగణంలో షష్ఠి మహోత్సవంలో భాగంగా స్వామి వారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు.

పరిగి, న్యూస్‌టుడే: పరిగి మండలంలోని పైడేటి పరిగి గ్రామాల్లో శ్రీసుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా స్వామి రథోత్సవాన్ని నిర్వహించారు.

సుపరిపాలన సృష్టికర్త వాజ్‌పేయీ

గోరంట్లలో నివాళి అర్పిస్తున్న భాజపా నాయకులు

సుపరిపాలన అందించి దేశం సర్వతోముఖాభివృద్ధి చెందేందుకు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ ఎంతో కృషి చేశారని భాజపా నాయకులు పేర్కొన్నారు. వాజ్‌పేయీ జయంతి సందర్భంగా గురువారం అన్ని ముఖ్యపట్టణాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిందూపురంలో భాజపా పట్టణ అధ్యక్షురాలు అంజలి, భాజపా, వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు. గోరంట్లలో మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, గంగాధర్, రామాంజనమ్మ, శంకరరెడ్డి, నాగరాజుయాదవ్, వెంకటాచలం, అశ్వర్థ, కాటేపల్లి నరేష్, బాలకృష్ణ, చంద్ర తదితరులు పాల్గొన్నారు. పెనుకొండలో భాజపా జిల్లా ఎస్సీమోర్చా అధ్యక్షుడు కె.గోపీనాథ్, పార్టీనాయకులు రామకృష్ణ, వేదవ్యాస్, హనుమంతు, మమత, హరీశ్ తదితరులు పాల్గొన్నారు. అగళిలో నాయకులు ఈరచిక్కప్ప, కళ్లప్ప, దొడ్డరంగేగౌడ్, మాజీ సర్పంచి రవికుమార్, కృష్ణప్ప, తిమ్మప్ప, దేవరాజు, మంజునాథ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే బృందం**

పెనుకొండలోని అంబేడ్కర్ కూడలిలో భాజపా శ్రేణులు

నేడు ఫిర్యాదుల దినోత్సవం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: 'పురం' ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఫిర్యాదుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10గం.ల నుంచి సాయంత్రం 5గం.ల వరకు అన్ని శాఖల అధికారులు ఇక్కడే ఉండి ఫిర్యాదులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. వాటిని ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఒకరి ఆత్మహత్య

రొద్దం, న్యూస్‌టుడే : రొద్దంలోని మసీద్ వీధిలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న నాగార్జున(37) కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మనస్తాపం చెంది బుధవారం అర్ధరాత్రి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రొద్దంలో సెలూన్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగించేవాడు. అతడికి లేపాక్షి మండలంలోని కంచిసముద్రం గ్రామానికి చెందిన వనజతో పదేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, 20 రోజుల క్రితం ఒక కుమారుడు జన్మించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతూ చికిత్స తీసుకున్నా నయం కాలేదని మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు వివరాలు సేకరించి శవపరీక్షల కోసం మృతదేహాన్ని పెనుకొండ వైద్యశాలకు తరలించారు. ఇంటి పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

'మందకృష్ణ మాదిగ ఆశయ సాధనకు కృషి'

మడకశిర, న్యూస్‌టుడే : దళితుల అభివృద్ధి కోసం పోరాటాలు చేసిన మందకృష్ణ మాదిగ ఆశయ సాధనకు మాదిగ ఉద్యోగులు కృషి చేయాలని ఎంఆర్‌పీఎస్(మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్) జిల్లా అధ్యక్షుడు కె.భూతన్న తెలిపారు. గురువారం పట్టణంలో ఎంఆర్‌పీఎస్ ఉద్యోగుల జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. దళితులు అన్ని రంగాల్లో రాణించేందుకు ఎంఆర్‌పీఎస్ ఉద్యోగులు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి ముందుంటున్నారు. అనంతరం తెదేపా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజును సత్కరించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రనాథ్‌మాదిగ, ప్రధాన కార్యదర్శి పోతులయ్య, రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌సాకే, ఆనంద్, శివకుమార్, మారెన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న ఎంఆర్‌పీఎస్ ఉద్యోగులు

బూదిలివాండ్లపల్లిలో చోరీ

గోరంట్ల, న్యూస్‌టుడే: బూదిలివాండ్లపల్లిలో బుధవారం రాత్రి రంగప్ప అనే రైతు ఇంటిలో నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి రూ.60వేలు విలువ చేసే బంగారు, నగదు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యులను కట్టేసి చోరీకి పాల్పడినట్లు బాధిత రైతు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈమేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండరును ఆవిష్కరిస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని బెంగళూరురోడ్డులో ఉన్న వాల్మీకి దేవాలయంలో గురువారం వాల్మీకి చిత్రపటంతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం గౌరవాధ్యక్షుడు ఆదినారాయణ, అధ్యక్షుడు వెంకటేశ్, కార్యదర్శులు నరసింహమూర్తి, లోకేశ్, ట్రెజరర్ కే సూర్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

పరిశ్రమల శాఖ మంత్రికి సత్కారం

మంత్రి భరత్‌తో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు

సోమందేపల్లి: రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి టీజీ భరత్‌ను గురువారం సోమందేపల్లి ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు, నాయకులు ఘనంగా సత్కరించారు. కర్ణాటకలోని నాగలమడకలో సుబ్రహ్మణ్య షష్టి పూజలు, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కల్యాణ మండపం నిర్మాణ పనుల పరిశీలన కోసం మంత్రి బెంగళూరు నుంచి కారులో వెళ్తున్న విషయం తెలుసుకొని నలగొండ్రాయనపల్లి కూడలికి నాయకులు చేరుకొన్నారు. మంత్రిని కలిసి పలు విషయాలను చర్చించారు. ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవాధ్యక్షుడు రాము, అధ్యక్ష, కార్యదర్శులు అశ్వర్థనారాయణ, ఆదినారాయణమూర్తి, నాయకులు రత్నయ్య సత్యనారాయణ, బాలాజి, రాజేశ్, రాధాకృష్ణ, నటరాజ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పైపు పగిలి తాగునీరు వృథా

నాగోనపల్లి వడ్డెర కాలనీ ప్రధాన రోడ్డులో పైపు పగిలి నెలరోజులుగా నీరు వృథాగా రోడ్డుపై ప్రవహిస్తున్నట్లు గ్రామస్థులు వాపోతున్నారు. విద్యుత్తు సరఫరా ఉన్న సమయంలో నీరంతా వృథా కావడంతో ఎగువ ప్రాంతంలో ఉన్న వారికి నీరు రావడం లేదని మహిళలు తెలిపారు. సర్పంచి గిరిజమ్మను వివరణ కోరగా మరో మూడు రోజుల్లో మరమ్మతు చేయిస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, అమరాపురం**

రోడ్డుపై మొక్కజొన్న ఆరబోత

కల్లుకుంట నుంచి పెద్దగువ్వలపల్లికి కొత్తగా వేసిన తారు రోడ్డుకు అడ్డంగా కట్టెలు ఉంచి మొక్కజొన్న దిగుబడిని ఆరబోశారు. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు వాహన చోదకులు వాపోతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ఆనంద్ ప్రసాద్‌ను వివరణ కోరగా సంబంధిత సిబ్బంది ద్వారా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. **-న్యూస్‌టుడే, రొద్దం**

యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువగలది. కీర్తన 116:15
మంచి పోరాటము పోరాడితిని నా పరుగు కడముట్టించితిని విశ్వాసము కాపాడుకొంటిని. 2 తిమోతి 4:7

ప్రథమ వార్షిక జ్ఞాపకార్థ కూడిక
చెరగని చిరునవ్వుతో ప్రేమను పంచుతూ మంచితనానికి మారుపేరుగా నిలిచి ఆత్మీయులుగా అందరి మనసులో నిలిచి.. మా హృదయాల్లో చెరగని ముద్రవేసి భౌతికంగా మా నుండి దూరమై దైవసన్నిధికి చేరుకున్న మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...
- మీ కుటుంబ సభ్యులు
వి.విక్టర్ జాషువా గారు
జననం: 20-10-1960 మరణం: 26-12-2024
ప్రథమ వార్షిక జ్ఞాపకార్థ కూడిక
26-12-2025 మధ్యాహ్నం 12 గంటలకు మా స్వగృహం ఆబాద్‌పేట, హిందూపురం నందు జరుగును.

IN THE COURT OF HON'BLE PRL. DISTRICT JUDGE, ANANTHAPURAMU
G.O.P.No. 66/2025

Between:-
P.Anitha ....Petitioner
Vs
To whomsoever it may concern ....Respondent

బహిరంగ ప్రకటన
ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పైకేసులో మైనర్లు అయిన P.పల్లవి మరియు P.ప్రణవి లకు సంబంధించిన ఆస్తిని అమ్ముటకు పర్మిషన్ కోసం అర్జీదారురాలు అర్జీదాఖలు చేసియున్నారు. సదరు కేసును 05-01-2026వ తేదీ ఉదయం 10 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు క్రింద తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తి విషయంలో ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా కానీ, వకీలు ద్వారా కానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు అర్జీదారురాలి పరంగా తీర్మానించబడునని తెలుపడమైనది.

SCHEDULE
Property situated at Kotnur village polam within the 25th Ward of Hindupur Municipal area within the SRD Hindupur and RD of Hindupur (Now RD of Sri Sathyasai) of Anantapur District (Now Sri Sathyasai District) with the folliwing description:

Babu	Sy.No.L	Extent	Hec	Sq.Yards
Govt.Dry	398-3	Ac.0.30 Cents	0.121	1452 FULL Bounded

by East : Dandu Road, West: Land in Sy.No.390, North : Land in Sy.No.388, South : Land belongs to Anjaneyaswamy Temple (Manyam).

A.GOPALA KRISHNA, Advocate, Hindupur. Cell : 9949157054,
M.SUDHAKAR, Advocate, Anantapuramu

న్యూజెరూసలేం ప్రార్థనామందిరంలో కేక్ కోస్తున్న బిషప్ రంగరాజు, తెదేపా నియోజకవర్గం సమన్వయకర్త శ్రీనివాసరావు, కార్యదర్శులు

హిందూపురంలో పాల్గొన్న క్రైస్తవులు

సీఅండ్ఐజీ చర్చిలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

హిందూపురం, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకలను హిందూపురంలో గురువారం క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని సీఅండ్ఐజీ, సీఅండ్ఐజీ మిషన్ కాంపౌండ్ చర్చి, న్యూజెసలేం, పలు క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో కేక్ కోసి ప్రత్యేక ప్రార్థనలు, యేసుబోధనలు వివరించి శాంతి, స్నేహభావంతో మెలగాలన్నారు. లేపాక్షి, పరిగి, చిలమత్తూరు తదితర మండలాల్లో క్రిస్మస్ సంబరాలు చేసుకున్నారు. సోమందేపల్లి సీఎస్ఐ చర్చిలో పెనుకొండ ఏజీపీ భాస్కర్ రెడ్డి, పాస్టర్ మేరీ సువార్త, మాజీ ఉప సర్పంచి కుళ్లాయప్ప తదితరులు కలిసి కేకును కోసి పంచిపెట్టారు. అమరాపురం సాలోమా, కపెర్నహోం ప్రార్థనా మందిరాల్లో పాస్టర్లు ఏసు జీవిత చరిత్ర, త్యాగాలను తెలియజేశారు. **-న్యూస్‌టుడే బృందం**

గోరంట్లలో చిన్నారులతో కలిసి కేకు కోస్తున్న ఫాదర్

కే.బ్యాడిగెరలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవ సోదరులు

మద్యం దుకాణంలో దొంగతనం

హిందూపురం, న్యూస్‌టుడే: పట్టణం చౌడేశ్వరి కాలనీలోని సూర్యా వైన్స్ దుకాణంలో చోరీ జరిగిందని వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. దొంగలు గురువారం వేకువజామున ఎవ్వరికి అనుమానం రాకుండా దుకాణం ముందు షెట్టర్ వద్ద మనిషి పడుకొన్నట్లు దుప్పటి కప్పి చోరీకి పాల్పడినట్ల సీసీ కెమెరాలో నమోదైందని వన్‌టౌన్ పోలీసులు వివరించారు. చోరీలో రూ.40 వేల నగదు, రూ.17వేలు విలువ చేసే మద్యాన్ని దొంగలు తీసుకెళ్లినట్లు దుకాణం మేనేజర్ ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం
ప్రథమ వార్షికోత్సవం మరియు
మండల పూజ మహోత్సవ ఆహ్వానము

ముద్దిరెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మరియు మండల పూజ మహోత్సవము, అర్చనలు, భజనలు, అభిషేకములు జరుగును.
ఈ కార్యక్రమంలో అయ్యప్పలు మరియు భక్త మహాశయలు, ప్రజలు అందరూ విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మనవి.

కార్యక్రమ వివరములు: 26-12-2025వ తేది శుక్రవారం ఉదయం 6.00 గంటల నుండి స్వస్తవాచన, నవగ్రహారాధన, కళశస్థాపన, అభిషేకములు 11.00 గంటలకు పూర్ణాహుతి, మంగళహారతి, తీర్థప్రసాద వినియోగములు, సాయంత్రం 5.00 గంటలకు స్వామి వారి నగరోత్సవం జరుగును.

అధ్యక్షులు: పల్లా కుమారస్వామి
గౌరవాధ్యక్షులు: పురిడి మంజునాథ్, బండారు ప్రవీణ్
గురుస్వాములు: పూజారి సుబ్బరాయుడు, ఆకుల రామాంజనేయులు, కాశీవిశ్వనాథ్, నారాయణస్వామి
ఉపాధ్యక్షులు: సురువు రవీంద్రనాథ్

ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్త బృందం
శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం,
ముద్దిరెడ్డిపల్లి

పుట్టపర్తి
•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

చలో రాజ్‌భవన్ జయప్రదం చేద్దాం

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు నిరసనగా ఈనెల 27న చలో రాజ్‌భవన్ కార్యక్రమం చేపట్టనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరప్ప తెలిపారు. గురువారం కదిరి ఆర్‌అండ్‌బీ బంగ్లాలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. నాయకులు బాలస్వామి, కుళ్లాయప్ప, వెంకటనారాయణ, రమణ, అశోక్, చరణ్, సిద్దయ్య, బాలాజీ పాల్గొన్నారు.

ఎస్‌ఐకి సన్మానం

సుమతిని సన్మానిస్తున్న తెదేపా నాయకులు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: గాండ్లపెంట పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్‌ఐ సుమతిని తెదేపా నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ ప్రసాద్, మాజీ కన్వీనర్లు కొండయ్య, వెంకటసుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామాంజులరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సిద్దారెడ్డి, కోశాధికారి ఆసిఫ్, నాయకులు అక్రంబాషా, పవన్, ఆనంద్, సికిందర్, దాసిరెడ్డి, లోకేష్, నరసింహులు, రియాజ్, బాబా, లక్ష్మీనరసారెడ్డి తదితరులు ఎస్సైకి శాలువా, పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు.

కొండారెడ్డిచెరువులో నీరు తగ్గుముఖం

ఆందోళనలో రైతులు

చెరువులో అరకొరగా జలాలు

తలుపుల, న్యూస్‌టుడే: తలుపుల కొండారెడ్డి చెరువులో జలాలు సగానికిపైగా తగ్గిపోయాయి. చెరువు కింద ప్రత్యక్షంగా సాగు లేదు. కాలువలు, తూములేవీ లేవు. పెర్కొలేషన్ ట్యాంకుగా పేరుంది. ఏటా భూగర్భజలాలతో చెరువును నింపుతారు. ఈసారి కూడా నీరు వదలడంతో మరువ పారింది. ఆ మరువనీటితో కొత్తచెరువు సైతం నిండింది. అలాంటి చెరువులో నెలన్నరకే నీరు సగానికిపైగా ఇంకిపోయాయి. నీటిని వదలకపోతే వచ్చే వేసవిలో సాగు, తాగునీటికి ఇబ్బందులు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువుపైనే ఉన్న హంద్రీనీవా కాలువలో నీరు పుష్కలంగా ప్రవహిస్తున్నాయి. ఆ నీటిని వదిలితే చెరువు నిండి వేసవిలో తాగునీటికి డోకా ఉండదని రైతులు చెబుతున్నారు. ఆ దిశగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని వారు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం
- వనజ, హంద్రీనీవా 14వ ప్యాకేజీ డీఈ

చెరువును ఇదివరకే కృష్ణాజలాలతో నింపాం. ఇంకా నింపాల్సిన చెరువులు ఉన్నాయి. పైగా ఆ చెరువు పెర్కొలేషన్ ట్యాంకు. అప్పుడే సగం ఖాళీ అయినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశానుసారం మరోసారి నింపే ప్రయత్నం చేస్తాం.

దారి రూపురేఖలు.. మార్చారు నాయకులు

కనగానపల్లి, న్యూస్‌టుడే: అధ్వాన స్థితిలో ఉన్న ధర్మవరం నుంచి కనగానపల్లి మీదుగా కళ్యాణదుర్గం, రాయదుర్గం వెళ్లే రహదారికి ఒక రూపు వచ్చింది. రోడ్డు అంతా గుంతలు ఏర్పడి గుల్లగా మారటంతో వాహనచోదకులకు నిత్యం నరకం కనిపించేది. కనగానపల్లి మండలం భానుకోట పుట్లక నుమ రహదారి కిలోమీటరు మేర వర్షానికి తీవ్రస్థాయిలో దెబ్బతింది. తగరకుంటకు చెందిన తెదేపా సర్పంచి మావడరాజు, వేపకుంటకు చెందిన మార్కెట్ యార్డు ఛైర్మన్ సుధాకరనాయుడు సొంతంగా రూ.1.50 లక్షలు వెచ్చించి కిలోమీటరు మేర రోడ్డు అంతటా రాళ్లు పేర్చి మట్టి వేసి చదును చేయడంతో ప్రయాణానికి అనువుగా మారింది. అందరి నోటా హర్షం వ్యక్తం అవుతోంది.

మట్టి వేసి చదును చేశాక..

● రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత తీసుకున్న చొరవ అభినందనీయమని కనగానపల్లి గ్రామ తెదేపా నాయకులు బాలయ్య, చల్లా సోమశేఖర్, నాగభూషణ పేర్కొన్నారు. మండల కేంద్రం ముక్తాపురం మసనమ్మ కట్ట నుంచి తిరుమల దేవర ఆలయం వరకు మట్టితో రోడ్డును చదును చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక చొరవ తీసుకుని సొంత సొమ్ము రూ.2 లక్షలు వెచ్చించి మట్టితో రోడ్డును ఏర్పాటు చేయించి చదును చేయించారని తెలిపారు.

ఓవర్‌హెడ్ ట్యాంకు నిరుపయోగం

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని తలమర్ల పంచాయతీ కేంద్రంలో ఓవర్‌హెడ్ ట్యాంకు రెండేళ్లుగా నీటి సరఫరా లేక నిరుపయోగంగా మారింది. నాలుగువేల జనాభా కలిగిన గ్రామ నడిబొడ్డున 40 వేల లీటర్ల సామర్థ్యంతో గతంలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించారు. దీనికి సత్యసాయి తాగునీటి పథకం నుంచి నీటిని సరఫరా చేసేవారు. దీంతో గ్రామానికి సమృద్ధిగా తాగునీరందేది. అయితే ట్యాంకు దగ్గర దెబ్బతిన్న గేటువాల్వుకు మరమ్మతులు చేయక రెండేళ్లుగా నీటి సరఫరాను నిలిపేశారని గ్రామస్థులు వాపోతున్నారు. వచ్చే వేసవి కాలంలోపు మరమ్మతులు పూర్తి చేసి నీటి సరఫరాను కొనసాగించాలని కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో నటరాజ్‌ను వివరణ కోరగా ట్యాంకు నిరుపయోగంపై విచారించి నీటిని సరఫరా చేసేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రెండేళ్లుగా వినియోగంలో లేని ట్యాంకు

దెబ్బతిన్న గేటు వాల్వ్ పైపు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: మండలకేంద్రంలోని బీసీకాలనీకి చెందిన తెదేపా కార్యకర్త రామాంజనేయులు (38) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి బాధిత కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించారు. మండల తెదేపా కన్వీనర్ జయచంద్ర ద్వారా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో గురువారం 56 మంది లబ్ధిదారులకు రూ.30.49 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్ బాబు పంపిణీ చేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసాను సీఎం సహాయనిధి ద్వారా కల్పిస్తున్నామన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబిలేసు పాల్గొన్నారు.

కదిరి సీఎస్ఐ చర్చిలో కేక్ కోస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తదితరులు

ముదిగుబ్బలో..

తాడిమర్రి చర్చిలో..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పుట్టపర్తి పట్టణం: ప్రార్థన చేస్తున్న చర్చి సభ్యులు

రామగిరిలో..

క్రీస్తు జన్మదినం సందర్భంగా గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధర్మవరం, కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ ప్రత్యేక గేయాలను ఆలపించారు. ప్రభువు సందేశాలను వివరిస్తూ ర్యాలీలు నిర్వహించారు. కేకులు కోశారు. క్రిస్మస్ విశిష్టతను పాస్టర్లు వివరించారు. యేసుక్రీస్తు నేర్పిన విధేయత, ప్రేమ, శాంతి, దయ గుణాలను ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. **- న్యూస్‌టుడే, ధర్మవరం, కదిరి, పుట్టపర్తి బృందం**

తెదేపా జిల్లా కార్యదర్శికి సత్కారం

నల్లమాడ, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా కార్యదర్శిగా నల్లమాడకు చెందిన మైనార్టీ నాయకుడు అబ్బాస్‌ఖాన్‌కు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు గురువారం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పఠాన్‌బాబావలి, డా.నాగభూషణనాయుడు, రవీంద్ర, సొసైటీ డైరెక్టర్ నాగేనాయక్, మంజునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అబ్బాస్‌ఖాన్‌ను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

ఏ ఆధారం లేక.. జీవనం సాగక

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టుకతోనే అతడికి అంగవైకల్యం. ఓ హోటల్‌లో పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతిచెందారు. 2009లో సీకేపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆసుపత్రికి వెళ్లగా ఒక కాలు పూర్తిగా తొలగించారు. అప్పటి నుంచి మంచానికే పరిమితం అయ్యాడు. స్థానికులు ఇచ్చే భోజనంతో ఆకలి తీర్చుకుంటూ కాలం వెళ్లదీస్తున్నాడు. కొత్తచెరువు మండలం గుంటిపల్లికి చెందిన శంకర్ పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని వడ్డిపల్లి వద్ద బైపాస్ రహదారి పక్కన పూరి గుడిసెలో 25 ఏళ్లుగా నివాసం ఉంటున్నాడు. ఆ మార్గంలో వెళ్లేవారు.. స్థానికులు అతని ఆకలి తీరుస్తున్నారు. దొరికిన రోజే అన్నం.. లేకుంటే ఉపవాసమే. ఎండా, వాన వచ్చినా అక్కడే ఉంటున్నాడు. కాలు పూర్తిగా కోల్పోయినా పింఛన్ అందలేదు. ఆధార్, రేషన్‌కార్డులు పట్టుకుని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసినా లాభం లేకపోయింది. పింఛన్ వస్తుందనే ఆశ లేక వదిలేసుకున్నాడు. ప్రభుత్వం, అధికారులు స్పందించి పింఛన్ మంజూరు చేయాలని వేడుకుంటున్నాడు.

మంచానికే పరిమితమైన దివ్యాంగుడు శంకర్

నేత్రపర్వం.. అయ్యప్పస్వామి రథోత్సవం

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని ఎం.కొత్తపల్లి బండపై వెలసిన అయ్యప్పస్వామి ఆలయంలో రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేసిన రథంపై కొలువుదీర్చి మాలధారులు, భక్తులు ముందుకు లాగారు. తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి అయ్యప్పస్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ ఆవరణలో అన్నదానం చేశారు.

రథాన్ని లాగుతున్న భక్తులు

బీడి కార్మికుల సంక్షేమానికి చట్టం తీసుకురావాలి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: బీడికార్మికులను ఆదుకునేలా సంక్షేమ చట్టం తీసుకురావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు విజ్ఞప్తి చేశారు. ఈనెల 31 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న సీఐటీయూ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ఆయన కదిరి నిజాంవలి కాలనీలో పర్యటించారు. మహాసభల్లో కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చ జరుగుతుందన్నారు. కేంద్రం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. జనవరి 4వతేదీ విశాఖ మున్సిపల్ మైదానంలో జరిగే ర్యాలీ, బహిరంగసభకు కార్మికులు, కర్షకులు తరలిరావాలని కోరారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఓబులు, సీఐటీయూ నాయకులు, బీడి కార్మికులు

గొడవలకు దూరంగా ఉండాలి

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మహిళలు, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని ముష్టూరులో గ్రామసభ నిర్వహించారు. మహిళల భద్రత, మాదక ద్రవ్యాలు, సైబర్‌నేరగాళ్లు, శక్తియాప్, డిజిటల్ మోసాలు, మహిళలు, బాలికలపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు, పోక్సో కేసులు, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు సూచించారు. గొడవలకు దూరంగా ఉండాలని, గ్రామంలో అందరూ ప్రశాంతంగా జీవించాలన్నారు. కార్యక్రమంలో ధర్మవరం గ్రామీణ సీఐ ప్రభాకర్, ఎస్‌ఐ సోమశేఖర్ పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక గ్రామసభలు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ యాక్ట్-2025 (వీబీ జీ రామ్ జీ) గురించి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అవగాహన కల్పించడానికి శుక్రవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పోలప్ప ఒక ప్రకటనలో తెలిపారు. మేట్లు, శ్రమశక్తి సంఘాల సభ్యులు, ఎస్సీ, ఎస్టీ మహిళలు, మహిళా సంఘాల సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వీబీ జీ రామ్ జీ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

నూతన కార్యవర్గం ఎంపిక

నల్లమాడ, న్యూస్‌టుడే: జిల్లా గాండ్ల కుల సంఘం ప్రధాన కార్యదర్శిగా నల్లమాడ మండలానికి చెందిన గార్లదిన్నె మల్లికార్జునను, కోశాధికారిగా పుట్టపర్తి నరసింహులు, గాండ్ల యువజన సంఘం కన్వీనర్‌గా జగదీష్, పాళ్యం రామసుబ్బమ్మ, బి.గంగులప్పను ఎన్నుకున్నారు. వీరిని నల్లమాడ గంగులప్ప నివాసంలో గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర కాలమానినిని ఆవిష్కరించారు.

ముళ్లపొదల తొలగింపు

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పత్రవాండ్లపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో ముళ్లపొదలు అడ్డుగా ఉండటంతో గ్రామస్థులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముళ్లపొదలను తొలగించాలని గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి నరేష్‌కుమార్, సర్పంచి పంచరత్నమ్మ దృష్టి తీసుకెళ్లారు. స్పందించిన సర్పంచి గురువారం పొక్లెయిన్ సాయంతో వాటిని తొలగించారు.

'మందకృష్ణ ఆశయ సాధనకు కృషి'

మడకశిర, న్యూస్‌టుడే : దళితుల అభివృద్ధి కోసం పోరాటాలు చేసిన మందకృష్ణ ఆశయ సాధనకు మాదిగ ఉద్యోగులు కృషి చేయాలని ఎంఈఎఫ్(మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్) నాయకుడు కె.భూతన్న తెలిపారు. గురువారం పట్టణంలో ఎంఈఎఫ్ ఉద్యోగుల జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. దళితులు అన్ని రంగాల్లో రాణించేందుకు ఎంఈఎఫ్ ఉద్యోగులు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి ముందుంటుందన్నారు. అనంతరం తెదేపా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజును సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రనాథ్‌మౌర్య, ప్రధాన కార్యదర్శి పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: వాజ్‌పేయీ విగ్రహానికి పూలమాల వేసి నినాదాలు చేస్తున్న భాజపా నాయకులు

తాడిమర్రిలో నివాళి అర్పిస్తున్న నాయకులు

వాజ్‌పేయీ పాలన ఆదర్శం

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పాలన ఆదర్శప్రాయమని భాజపా నాయకులు తెలిపారు. అటల్ శతజయంతిని ధర్మవరం, కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయీ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలతో నివాళి అర్పించారు. ప్రధానిగా ఆయన అందించిన సేవలు, విలువలతో కూడిన రాజకీయాలతో పాటు పారదర్శక పాలన చేశారని కొనియాడారు. **- న్యూస్‌టుడే, ధర్మవరం, కదిరి, పుట్టపర్తి బృందం**

కొత్తచెరువులో..

కదిరిలో..

పాము ఉందా.. పట్టేస్తా

కదిరి, న్యూస్‌టుడే: పాములంటే అందరికీ భయం. వాటికి ఆయనంటే భయం. సర్పాలను పట్టుకుని విన్యాసాలు చేయించటం అతనికి సరదా.. కదిరికి చెందిన ఖాజాపీర్ కరాటే మాస్టర్. కొన్నేళ్ల క్రితం పాములు కనిపిస్తే సరదాగా పట్టేవాడు. నివాసాల్లోకి ఎక్కడ పాములు చేరినా వెళ్లి పట్టుకోవటం, నిర్జన ప్రదేశాల్లో వదలటం అలవాటైంది. ఆవాసాల్లో పాము కనిపిస్తే చాలు ఖాజాపీర్‌ను పిలవండి అనే గుర్తింపు పొందారు. ఇంట్లోకి పాము వచ్చిందని భయపడే వారికి తానున్నానంటూ ధైర్యం కల్పిస్తున్నారు. ఇటీవల తలుపుల మండలం పెద్దన్నవారిపల్లిలో ముఖ్యమంత్రి పేదల సేవలో కార్యక్రమానికి అతనిని వినియోగించుకున్నారు.

నాగుపామును పట్టుకున్న ఖాజాపీర్

ప్రభుత్వం సాయమందిస్తే మేలు..

ఈ విషయంపై ఖాజాపీర్ మాట్లాడుతూ విషకీటకాలతో ప్రజలను కాపాడేలా చేస్తున్న పనిని అటవీ అధికారులు ప్రశంసించటం సంతోషంగా ఉంది. సర్పాలను పట్టుకోవటం సాహసంతో కూడినదని అభినందించారు. అయితే అటవీశాఖ ఆధ్వర్యంలో నా సేవలకు అవకాశం కల్పిస్తే బాగుంటుంది. తన అవసరం వచ్చినప్పుడు అందించే సేవలకు కొంత సాయం పొందేలా సహకరించాలని కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: చెన్నేకొత్తపల్లి మండలం చిన్నపల్లిలో మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసనతో అసౌకర్యానికి గురవుతున్నారు. **- కృష్ణమోహన్, స్థానికుడు**

సమాధానం: గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. **- అశోక్, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, చెన్నేకొత్తపల్లి**

సమస్య: చెన్నేకొత్తపల్లి మండలం సుబ్బరాయునిపల్లిలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో పశువుల వ్యర్థాలు వేస్తున్నాడు. విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు. **- రామాంజనేయులు, స్థానికుడు**

సమాధానం: సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం **- ప్రసూన్‌కుమార్‌నాయుడు, ఎంఈఓ**

– న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

గిజిగాడు.. అల్లెను గూడు

గిజిగాని గూడు అంటే అందరికీ తెలిసిందే. ఇరుగుపొరుగు గూళ్లకు దగ్గరగా ఉండేలా చూడముచ్చటగొలిపేలా గూళ్లను నిర్మించుకున్నాయి. ముదిగుబ్బ మండలంలోని గుంజేపల్లి గ్రామంలోని కన్యకలగొంది ఆలయం దగ్గర ఈతచెట్టుకు గిజిగాడు ఎంతో అందంగా గూళ్లు కట్టుకుంది. ఆలయానికి వచ్చే భక్తులు, ఈ మార్గంలో వెళ్లేవారు గూళ్లను ఆసక్తిగా చూస్తున్నారు.
– న్యూస్‌టుడే, ముదిగుబ్బ

అప్రమత్తతతోనే విద్యార్థినులకు భద్రత

కదిరి, న్యూస్‌టుడే: విద్యార్థినులు అప్రమత్తంగా ఉంటే భద్రత పొందగలరని శక్తి బృందం సభ్యులు చలపతి, షౌకత్‌ఖాన్ తెలిపారు. కదిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు, సైబర్ నేరాలు, పోక్సో కేసుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళ రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత కల్పిస్తోందన్నారు. ఆపద సమయాల్లో 100, 112, 181, 101, 1930, 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేసి సాయం పొందవచ్చన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

బుక్కపట్నం, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతమయ్యేలా శక్తివంచన లేకుండా పని చేస్తామని సాకే యశోద తెలిపారు. తనకు పార్లమెంటు కమిటీలో కార్యనిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు ఇవ్వటం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే పశువుల ఉత్పాదక సంస్థ రాష్ట్ర డైరెక్టరుగా అవకాశం ఇచ్చారన్నారు. తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్.రాజుకు ధన్యవాదాలు తెలిపారు.

బలిజసేవా సంఘం కాలమానిని విడుదల

కాలమానినిలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట, సంఘం నాయకులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి పట్టణ బలిజ సేవా సంఘం రూపొందించిన నూతన కాలమానినిని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆవిష్కరించారు. స్థానిక సంఘం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బలిజలు మరింత అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పుల్లయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బరిలో దిగితే పతకమే..

జూడోలో సత్తా చాటుతున్న విద్యార్థినులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణానికి చెందిన సుస్మిత, దాక్షాయని జూడో క్రీడలో సత్తా చాటుతూ బంగారు పతకాలు సాధిస్తున్నారు. వేదిక ఏదైన సరే.. బరిలోకి దిగితే పతకం ఖాయం చేసుకుంటున్నారు. భవిష్యత్తులో జూడో ఒలింపిక్‌లో పాల్గొని దేశానికి బంగారు పతకం సాధించాలన్న లక్ష్యంతో ఇద్దరు ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. ఇటీవల జరిగిన జూడో క్యాడెట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకాలు కైవసం చేసుకుని జాతీయస్థాయి పోటీలకు ఎంపికకావడం విశేషం.

దేశానికి పతకం సాధించడమే లక్ష్యం

అమ్మ ఉషారాణి వ్యాయామ ఉపాధ్యాయురాలు. విద్యార్థులకు పలు క్రీడల్లో తర్ఫీదునిచ్చేది. వాటిని చూస్తూ పెరిగాను. నేను కూడా ఏదైన ఆటలో ప్రావీణ్యం సంపాదించాలని అనుకున్నా. జూడో నేర్చుకుంటానని ఇంట్లో చెప్పాను. కళాజ్యోతి ప్రభుత్వ పాఠశాలలో కోచ్ ఇనాయత్‌బాషా వద్ద శిక్షణ తీసుకున్నా. తొమ్మిదో తరగతి చదువుకుంటూనే క్రమం తప్పకుండా ఆటలో సాధన చేశాను. అనంతపురంలో జరిగిన జూనియర్ రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో అండర్-14 36 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించాను. సౌత్‌జోన్ మైనస్ 38 కిలోల విభాగంలో తిరుపతిలో జరిగిన పోటీల్లో రజత పతకం అందుకున్నా. ఈ ఏడాది స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జూడో పోటీల్లో 36 కిలోల విభాగంలో అన్నింటా విజయం సాధించడంతో పంజాబ్‌లోని లూధియానాలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఒలింపిక్స్‌లో దేశానికి పతకం సాధించాలన్నదే నా కల. **- దాక్షాయిని**

శిక్షణ ఇచ్చి మరింత మందిని తీర్చిదిద్దుతా..



అమ్మానాన్న రాజేశ్వరి, వెంకటరమణ. నాన్న మున్సిపాలిటీలో వాటర్‌మెన్. వారిద్దరూ కష్టపడి నన్ను చదివిస్తున్నారు. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించి వారిని బాగా చూసుకుంటా. గతేడాది జరిగిన జూనియర్ క్యాడెట్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం సాధించాను. అనంతపురంలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ జూడో పోటీల్లో అండర్-14, 34 కిలోల విభాగంలో బంగారు పతకం అందుకున్నా. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో అన్ని విభాగాల్లోనూ పోటీపడి కాంస్య పతకాలు కైవసం చేసుకున్నా. 48 కిలోల విభాగంలో రాష్ట్రస్థాయిలో పతకం సాధించడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. భవిష్యత్తులో జూడోలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి మరింత మందిని తీర్చిదిద్దడమే లక్ష్యం. **- సుస్మిత**

ఇరువర్గాల ఘర్షణ.. పలువురికి గాయాలు

తాడిమర్రి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పుల్లపల్లి గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. గురువారం క్రిస్మస్‌ను పురస్కరించుకుని ఓ వర్గం లౌడ్‌స్పీకర్ ఏర్పాటు చేసింది. పాటలకు ఎక్కువ శబ్దం చేస్తుండటంతో కొందరు యువకులు కాస్త సౌండ్ తగ్గించమని వారిని అడిగారు. దీంతో ఇద్దరి మధ్య మాటమాటా పెరిగి గొడవకు దారితీసింది. ఇరువర్గాలు కొట్టుకోవడంతో ధనుంజయ్య, ఓబుళపతి, మరో మహిళ గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఇరువర్గాల ఫిర్యాదులు స్వీకరించి కేసులు నమోదు చేశారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మహిళను దూషించిన వ్యక్తిపై బత్తలపల్లి పోలీస్‌స్టేషన్‌లో అట్రాసిటీ కేసు నమోదైంది. సంగాల గ్రామానికి చెందిన గాయత్రి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. వారం రోజుల కిందట మండలంలోని వరదాపురం గ్రామానికి చెందిన రైతు వెంకటరాముడు పొలంలో పనులకు వెళ్లిన ఆమెను కులం పేరుతో దూషించి, అసత్య ప్రచారం చేయడమే కాక కరపత్రాలు ముద్రించి గ్రామంలో పడేసి వెళ్తున్నారని బాధితురాలు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వెంకటరాముడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సోమశేఖర్ తెలిపారు.

IN THE COURT OF THE Ist ADDL. DISTRICT JUDGE, ANANTHAPURAMU
E.P. No:138/2025 in Arbitration Case No. 2237/2024

Between:
M/s. Five Star Business Finance Limited, Chennai Represented by its Authorized Signatory G.Giddaiah, Kurnool.
.........Petitioner/ D.Hr
V/s
Mude Vinoda Bai and another
.....Respondents /J.Drs

J.Dr 1కి Order 21 Rule 64 and 66 CPC Notice

J.Dr. 1. Mude Vinoda Bai W/o Mude Narayana Naik, H.No.8-19, Golola Cheruvu, Kadiri, Sri Sathyasai Dist.

డిక్రీహోల్డరుకు రావలసిన E.P. మొత్తము వసూలు చేయుటకు గాను E.P లోని షెడ్యూలు ఆస్తిని జప్తు చేసియున్నారు. సదరు E.P వేలము షరతులు నిర్ణయించుటకు మీ యొక్క హాజరు నిమిత్తం 23-01-2026వ తేదీన వాయిదా వేసినారు. అందుకు మీకు ఆక్షేపణలున్న యెడల సదరి దినం ఉదయం 10.30 గం॥లకు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టు యందు హాజరు కావలెను లేని యెడల మీ పరోక్షము నందు పై అర్జీని విచారించి తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

M.SURESH KUMAR, Advocate
Ananthapuramu. Cell: 9441168233

వారు కదలాలంటే.. నేను కూలాలేమో..!



– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

ఈ చిత్రంలో పాడుబడిన భవంతిలా కనిపిస్తోంది ఏంటో అనుకుంటున్నారా.. అందులో ఉన్నది నేనే. దాదాపు 40 ఏళ్ల నుంచి సేవలందిస్తున్నాను. సుదీర్ఘ సముద్రతీరం ఉన్న జిల్లాలో వేల మంది మత్స్యకారులకు సాయపడుతున్నాను. అనేక సంక్షేమ పథకాలను వారికి చేరువ చేస్తున్నాను. అలాంటి నా పరిస్థితి ఇప్పుడు అత్యంత దయనీయంగా మారింది. భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. గోడలు పట్టుకుంటే పడిపోయే స్థితిలో ఉన్నాయి. డీడీని కలిసేందుకు మేడపైకి వెళ్లాలన్నా మెట్లు కూడా దారుణంగానే ఉన్నాయి. గదుల్లో ఏ క్షణాన పైకప్పు పెచ్చులూడి పడతాయోనని భయమేస్తోంది. గోడలు సైతం బీటలు వారి.. అందులో నుంచి మొక్కలు మొలుస్తున్నాయి. చినుకు పడితే చాలు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వణుకు పుడుతోంది. సిబ్బంది కూడా ప్రాణాలు అరచేతిలో పెట్టుకునే విధులు నిర్వర్తిస్తున్నారు. అధికారులేమో మరమ్మతులు చేయడానికి వీలుకుదరదని, కొత్త కలెక్టరేట్ సముదాయంలోకి మారుస్తామని చెబుతున్నారు. అదెప్పుడు అందుబాటులోకి వస్తుందో తెలియట్లేదు. వారు కదలాలంటే నేను కూలిపోవాలేమోనని అనిపిస్తుంటుంది. ఉన్నతాధికారులైనా స్పందించి ప్రత్యామ్నాయం చూపించాలని కోరుకుంటున్నాను.

ఇట్లు
మత్స్యశాఖ డీడీ కార్యాలయం

ఏప్రిల్ నుంచి అందుబాటులోకి పలాస రైల్వే వంతెన

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వచ్చే ఏప్రిల్ నాటికి పలాస-కాశీబుగ్గ రైల్వే వంతెన అందుబాటులోకి రానుందని కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో పాటు తాళభద్ర రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్‌వోబీ) నిర్మాణంపైనా సంబంధిత అధికారులతో సమీక్షించారని, భూసమస్యల పరిష్కారం దిశగా చర్యలు వేగవంతం చేసినట్లు తెలిపింది.

క్రిస్మస్ సంబరాలు

జిల్లావ్యాప్తంగా గురువారం క్రిస్మస్ సంబరాలు అంబరాన్నంటాయి. చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో బుధవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆధ్యాత్మిక గీతాలాపనలు, సాంస్కృతిక ప్రదర్శనలతో యువత, చిన్నారులు ఆనందంగా వేడుక జరుపుకొన్నారు. మతపెద్దలు దైవ సందేశాన్ని వినిపించారు. పండగను పురస్కరించుకుని కేకులు కోసి.. సందడి చేశారు. జిల్లా కేంద్రంలోని క్రీస్తు ఆరాధన కేంద్రంలో కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థన చేశారు. అదే ఈ చిత్రం.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

రండి.. పరిష్కరించుకుందాం..!

భూసమస్యలపై నేడు ప్రత్యేక గ్రీవెన్స్

– ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

రీసర్వే పేరుతో వైకాపా హయాంలో అధికారులు భూముల వివరాలను ఇష్టానుసారం మార్చేశారు. వారి నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. న్యాయం చేయాలని కోరుతూ ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లోనూ భూసమస్యలపై ఫిర్యాదులే అధికంగా వస్తున్నాయి. వాటి పరిష్కారానికి మంత్రి అచ్చెన్నాయుడు చొరవ తీసుకున్నారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించనున్నారు.

జడ్పీ కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో సాయిప్రత్యూష

- అన్ని డివిజన్లలోనూ ఇదే సమస్య నెలకొంది. పలాస డివిజన్ నుంచి అత్యధిక ఫిర్యాదులు రాగా.. ఆ తర్వాత స్థానంలో టెక్కలి, శ్రీకాకుళం డివిజన్లు ఉన్నాయి. భూములను నిషేధిత జాబితాలో చేర్చడంతో వేల మందికి ముప్పు తిప్పలు తప్పట్లేదు.
- పిల్లల చదువులు, పెళ్లిళ్లు, ఇతర అత్యవసరాలకు భూమి అమ్ముకునే పరిస్థితి లేక కొందరు, రుణాలు పొందలేక రైతులు సతమతమవుతున్నారు. ఈ సమస్యలన్నింటికీ ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా తెరదించనున్నారు.

22ఏ నుంచి తొలగించేందుకు ప్రాథమికంగా గుర్తించిన భూముల వివరాలు..

డివిజన్	కేసులు	విస్తీర్ణం (ఎకరాల్లో..)
శ్రీకాకుళం	1,523	1,721.65
పలాస	2,054	3,339.85
టెక్కలి	1,920	2,834.90

జిల్లాలో వివరాలిలా..

- మండలాలు: 30
- రెవెన్యూ డివిజన్లు: 3 (శ్రీకాకుళం, టెక్కలి, పలాస)
- కేసులు: 5,497
- 22ఏ జాబితాలో చేర్చిన జిరాయితీ భూములు: 7,896 ఎకరాలు

అందరికీ న్యాయం చేస్తాం...

వైకాపా హయాంలో 22ఏ జాబితాలోకి పేదల భూములను చేర్చారు. ప్రజాదర్బార్‌లో జిల్లాలోని అనేక ప్రాంతాల నుంచి ఎక్కువగా ఈ సమస్యలపై బాధితులు వస్తున్నారు. అందుకే ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. రెవెన్యూ అధికారులందరూ అందుబాటులో ఉంటారు. బాధితులందరికీ న్యాయం చేస్తాం.

– కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర మంత్రి

ఒకట్లో ఇద్దరు.. మొత్తం ముగ్గురు..!



పోలాకి మండల పరిధి కమ్మరిపేట ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఒకటో తరగతి విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. గ్రామంలో సుమారు 150 కుటుంబాలుండగా కొందరు ఉపాధికి వలస వెళ్లారు. మరికొందరు పిల్లల్ని ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించడంతో ఈ పరిస్థితి వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయమై ఎంఈవో రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రవేశాలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, పోలాకి

పంట చుట్టూ.. చీర కట్టు..!

పంటలను కాపాడుకునేందుకు రైతులు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లో ప్రస్తుత రబీలో మినుము, పెసర, వేరుశనగ తదితర పంటలను వేశారు. అడవి పందులు, పశువుల నుంచి రక్షించుకునేందుకు తెలుకుంచి గ్రామ సమీపంలో కొందరు కర్షకులు ఇలా చీరలతో కంచెను ఏర్పాటు చేశారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

లెక్క తేలనుంది..!

చివరి దశకు చిన్నతరహా నీటి వనరుల గణన

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో చిన్నతరహా నీటి వనరుల గణన చురుగ్గా సాగుతోంది. గ్రామాల్లోని తాగు, సాగునీటి వనరుల పరిస్థితిని యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఇప్పటికే 98 శాతం ప్రక్రియ పూర్తయింది. చెరువులు, పంట కాలువలు, భూగర్భజలాలు, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, గొట్టపు బావుల వివరాలతో పాటు ఆయకట్టు, సాగు విస్తీర్ణం లెక్కిస్తున్నారు.

ఇది ఏడో విడత..

ఐదేళ్లకోసారి కేంద్ర ప్రభుత్వం ఈ గణన చేయిస్తోంది. గతంలో ఆరు విడతలు జరిగాయి. కొవిడ్ కారణంగా రెండేళ్లు ఆలస్యమైంది. ఏడో విడతలో ప్రస్తుతం నీటి వనరుల భౌగోళిక పరిస్థితులు, ఇతర స్థితిగతులను పొందుపరుస్తున్నారు. అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, ఆయకట్టు కింద పండించే పంటల వివరాలు, భూగర్భ జలాల తగ్గుదలకు కారణాలు, చెరువుల పాత, కొత్త విస్తీర్ణం, పంట కాలువల స్థితిగతులను నమోదు చేస్తున్నారు.

బూర్జ మండలం కొల్లివలస వద్ద ప్రక్రియను పరిశీలిస్తున్న సీపీవో లక్ష్మీప్రసన్న

ఆక్రమణలపై నివేదిక..

గ్రామాల్లో పెద్ద ఎత్తున నీటి వనరుల ఆక్రమణలు జరిగాయి. చాలా చోట్ల చెరువుల్లో లేఅవుట్లు వేసి నివాస స్థలాలుగా మార్చేశారు. గణనలో భాగంగా వీఆర్వో, మండల గణాంకశాఖాధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అలాంటి ఆక్రమణలు గుర్తిస్తారు. వాటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక అందించనున్నారు. 'మరో 28 గ్రామాల్లో గణన చేపట్టాల్సి ఉంది. నెలాఖరులోగా పూర్తి చేస్తాం' అని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు.

రెవెన్యూ గ్రామాలు	గణన పూర్తి చేసినవి	చేయాల్సినవి	చిన్న నీటి వనరులు	బోర్లు, బావులు	చెరువులు	ఇతర
1,466	1,438	28	58,652	44,107	7,272	7,273

30న ఎచ్చెర్లలో మెగా జాబ్ మేళా

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఎచ్చెర్లలో ఈ నెల 30న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ఉదయం 9 గంటలకు మేళా ప్రారంభమవుతుందని, వివిధ కంపెనీల్లో 400కు పైగా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ చదివిన 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగులు అర్హులని పేర్కొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం రద్దు: రథసప్తమి వేడుకల నిర్వహణపై శ్రీకాకుళం నగరంలోని జడ్పీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించాల్సిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు.

ఆధ్యాత్మిక కాంతులు

వైకుంఠ ఏకాదశి, రథసప్తమి వేడుకల సందర్భంగా అరసవల్లిలో సూర్యనారాయణస్వామి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. రంగులు వేసి గోపురానికి విద్యుద్దీపాలు ఏర్పాటు చేయడంతో నూతన శోభ సంతరించుకుంది. రథసప్తమి వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో కేవీ డీవీ ప్రసాద్ తెలిపారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

నైపుణ్యాలకు నెలవు.. పరిశోధనల కొలువు...

KL (DEEMED TO BE UNIVERSITY) VIJAYAWADA | KLH (DEEMED TO BE UNIVERSITY) HYDERABAD • Azeez Nagar • Bowrampet

ఆధునిక సాంకేతిక విద్యా సౌరభం
కెఎల్ విశ్వవిద్యాలయం

ప్రపంచ సాంకేతిక సవాళ్లకు అనుగుణంగా... సమగ్ర నైపుణ్యాల అభివృద్ధి దిశగా కెఎల్ యూనివర్సిటీ విద్యా ప్రణాళిక

ఉన్నత విద్యా రంగంలో మేరు శిఖరం 46 వసంతాల కెఎల్ యూనివర్సిటీ

PROUDLY ANNOUNCING 8000+ PLACEMENT OFFERS IN 2025

75 LAKHS CTC HIGHEST PACKAGE OFFERED BY TOP MNC

8.1 LAKHS CTC MEDIAN PAY PACKAGE

5000+ Unique Placements in 500+ Companies During 2025 Academic Year

IMPECCABLE PLACEMENT TRACK RECORD SINCE 2005

Marquee Companies with Salaries around	60 Lakhs
Super Dream Companies with Salaries around	40 Lakhs
Dream Companies with Salaries around	10 Lakhs

ENGINEERING PROGRAMS
CSE | CS&IT | AI&DS | ME | CE | EEE | ECE | IOT | BT
M.TECH PROGRAMS: ALL ENGINEERING PROGRAMS
B.TECH - LATERAL ENTRY : ALL ENGINEERING PROGRAMS

MHS PROGRAMS:
BBA | BCA (HONS) | B.COM (HONS) | BBA-LL.B.(HONS) | BA WITH CIVIL SERVICES ORIENTATION | B.ARCH | B.SC ANIMATION & GAMING, FOOD TECHNOLOGY (HONS) | B.SC (HONS) AGRICULTURE | B.PHARMACY | PHARM-D | MCA | MBA

RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC, STATUTORY BODY OF MHRD
nirf 26 AMONG ALL UNIVERSITIES

నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పన దిశగా క్యాంపస్‌లోనే పరిశ్రమల ఏర్పాటు..

- పరిశోధనలకు అగ్ర ప్రాధాన్యం
- 75 లక్షల అత్యధిక ప్యాకేజీతో రికార్డు
- 16 సంవత్సరాలుగా అర్హులైన విద్యార్థులకు 100% క్యాంపస్ ప్లేస్‌మెంట్స్
- 2025 విద్యా సంవత్సరంలో 8000 మందికి పైగా విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఆఫర్స్
- శాటిలైట్స్ ప్రయోగాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు..
- విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకులలో జాతీయ స్థాయిలో 26వ ర్యాంకు
- విద్యార్థులకు నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన దిశగా క్యాంపస్ ప్రాంగణంలోనే కంపెనీల ఏర్పాటు..
- మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా 100 కోట్ల రూపాయల విలువైన స్కాలర్‌షిప్స్ ద్వారా ఫీజులో రాయితీ..
- జె ఇ ఇ మెయిన్స్ లో 98 పర్సెంటైల్ దాటిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ కింద 100% ఫీజు మినహాయింపు..
- విదేశాల్లోనూ ప్రఖ్యాత కంపెనీలలో ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్న విద్యార్థులు..
- విద్యార్థులకు అనువైన, సౌలభ్యకరమైన విద్యా విధానం..
- పారిశ్రామిక, పరిశోధనాత్మక శిక్షణ
- విద్యా ప్రణాళిక, ప్లేస్‌మెంట్స్ అంశాల్లో విదేశీ యూనివర్సిటీలు, కంపెనీలతో ఒప్పందాలు



మెరిట్ విద్యార్థుల కోసం కె ఎల్ యూనివర్శిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కె ఎల్ యూనివర్శిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారధి వర్మ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు

Pre-Placement offer for 2026 batch
B. Lakshmi Sailaja
B.Tech-CSE
Secured Super Dream Offer in a reputed MNC with
CTC: 58 Lakhs
internship stipend of 1.25 Lakhs per month

నింగిలోకి 3 శాటిలైట్స్
కె ఎల్ యూనివర్శిటీ విద్యార్థుల ఆవిష్కరణ

DIRECTOR OF ADMISSIONS 949 036 1111
KL Engineering Entrance Exam -Phase 2 JAN 3rd, 4th, 5th 2026
100 CRORES SCHOLARSHIP FOR MERIT STUDENTS
Apply Now www.kluniversity.in
ADVERTISEMENT

(c) eenadu

బౌండరీల మోత..!

రెండో రోజు ఉత్సాహంగా ఈఎస్ఎల్-2025 క్రికెట్ టోర్నమెంట్

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)- 2025 క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. పలు జట్ల మధ్య పోటీ నువ్వా..నేనే అనే రీతిలో క్రీడాకారులు గెలుపే ధ్యేయంగా పోటీ పడుతున్నారు. గురువారం శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో రెండో రోజు క్రికెట్ పోటీలను డా.శశిధర్ హాస్పిటల్ అధినేత డా. అన్నెపు శశిధర్ ప్రారంభించి మాట్లాడారు. 'ఈనాడు' సంస్థ అందించిన అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని రాణించాలని సూచించారు.

జెమ్స్‌హాస్పిటల్ రాగోలు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డా.శశిధర్ హాస్పిటల్ అధినేత డా.అన్నెపు శశిధర్

ఉత్కంఠగా సాగుతున్న మ్యాచ్

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.net
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ఎనిమిది వికెట్ల తేడాతో విజయం

విజయం సాధించిన శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల జట్టు

ఎచ్చెర్ల శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల.. పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్లు తలపడ్డాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల జట్టు 7 వికెట్లు కోల్పోయి. 87 పరుగులు సాధించింది. పాతపట్నం జీడీసీ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 79 పరుగులు చేసింది. శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల జట్టు 8 పరుగుల తేడాతో విజయం సాధించినట్లు న్యాయనిర్ణేతలు ప్రకటించారు.

26.12.2025 నేడు

శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) మైదానంలో (సీనియర్స్)

★ ఉదయం 8:30 గంటలకు: శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాల (చిలకపాలెం) V/s హెచ్.పి.ఎన్. డిగ్రీ కళాశాల (శ్రీకాకుళం)

★ ఉదయం 10:30 గంటలకు: ఆర్.జి.యు.కె.టి. (ఎచ్చెర్ల) V/s శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల (ఎచ్చెర్ల)

★ మధ్యాహ్నం 12:30 గంటలకు : సాయి డెంటల్ కాలేజ్ (శ్రీకాకుళం) V/s శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాల (హిరమండలం).

శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాల(చిలకపాలెం) మైదానంలో(జూనియర్స్)

★ ఉదయం 8:30 గంటలకు: గవర్నమెంట్ జూనియర్ కళాశాల (రణస్థలం) V/s గవర్నమెంట్ జూనియర్ కళాశాల (శ్రీకాకుళం)

★ ఉదయం 10:30 గంటలకు: పి.పి.ఆర్. కౌముది జూనియర్ కళాశాల (రణస్థలం) V/s ఐతమ్ కాలేజ్ (టెక్కలి)

★ మధ్యాహ్నం 12:30 గంటలకు: శ్రీ శివానీ పాలిటెక్నిక్ కళాశాల (చిలకపాలెం) V/s పద్మావతి జూనియర్ కళాశాల (నరసన్నపేట)

మహేంద్ర డిగ్రీ కళాశాల సత్తా

గెలుపొందిన పాతపట్నం మహేంద్ర డిగ్రీ కళాశాల బృందం

పాతపట్నం మహేంద్ర డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన మహేంద్ర డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 94 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 83 పరుగులు చేసింది. 11 పరుగుల తేడాతో మహేంద్ర డిగ్రీ కళాశాల జట్టు విజయం సాధించింది.

3 సిక్సర్లు..6 ఫోర్లు

హిరమండలం శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాల, సోంపేట కొంచాడ రాజేశ్వరరావు డిగ్రీ కళాశాల జట్లు తలపడ్డాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కొంచాడ రాజేశ్వరరావు డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీరామేశ్వరి డిగ్రీ కళాశాల జట్టు కేవలం 7 ఓవర్లలో 14 బౌండరీలు దాటించి 91 పరుగులతో విజయకేతనం ఎగురవేసింది. ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ ఎస్. వంశీ మూడు సిక్సర్లు, ఆరు ఫోర్లు కొట్టి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

విజయం సాధించిన హిరమండలం శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

ఎస్.వంశీ

టాస్ వేసి పోటీలను ప్రారంభిస్తున్న శ్రీ శివాని గ్రూప్ కళాశాలల యాజమాన్య సభ్యుడు దుర్గాప్రసాద్‌రాజు, చిత్రంలో శ్రీకాకుళం ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషావలి

జోరుగా.. హుషారుగా..

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)- 2025 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఎచ్చెర్ల మండలం చిలకపాలెం సమీపంలోని శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జూనియర్ విభాగంలో వివిధ జూనియర్ కళాశాలల నుంచి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండో రోజు (గురువారం) పోటీలను శ్రీ శివానీ గ్రూప్ కళాశాలల యాజమాన్య సభ్యుడు దుర్గాప్రసాద్‌రాజు, 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషావలి పాల్గొన్నారు. దుర్గాప్రసాద్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు వచ్చేలా రాణించాలని ఆకాంక్షించారు.

హోరాహోరీ

నరసన్నపేట పద్మావతి జూనియర్ కళాశాల, పాతపట్నం మహేంద్ర జూనియర్ కళాశాల జట్లు పోటీ పడ్డాయి. టాస్ గెలిచిన మహేంద్ర జూనియర్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 80 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన పద్మావతి జూనియర్ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 80 పరుగులు చేయడంతో మ్యాచ్ టై అయింది. హోరాహోరీ పోటీలో పద్మావతి జూనియర్ కళాశాల జట్టు సభ్యుడు సాగర్ నాలుగు వికెట్లు తీసి కీలకంగా నిలిచాడు. అంపైర్లు ఇరు జట్లకు సూపర్ ఓవర్ ఆడటానికి అవకాశమిచ్చి పోటీ కొనసాగించారు. తొలుత బ్యాటింగ్ చేసిన పద్మావతి జూనియర్ కళాశాల ఒక ఓవర్‌లో 21 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మహేంద్ర జూనియర్ కళాశాల ఒక ఓవర్‌లో 6 పరుగులు చేసి ఓటమి పాలైంది. సూపర్ ఓవర్‌లోనూ పద్మావతి జూనియర్ కళాశాల జట్టు సభ్యుడు సాగర్ ఓ వికెట్ తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

విజేతగా నిలిచిన నరసన్నపేట పద్మావతి జూనియర్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

పద్మావతి జూనియర్ కళాశాల జట్టులో ఐదు వికెట్లు తీసిన సాగర్

● చిలకపాలెం శ్రీ శివానీ పాలిటెక్నిక్ కళాశాల, సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్లు పోటీ పడాల్సి ఉండగా సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు సభ్యులు పూర్తి స్థాయిలో హాజరు కాలేదు. అంపైర్లు శ్రీ శివానీ పాలిటెక్నిక్ కళాశాల జట్టును విజేతగా ప్రకటించింది.

నైతిక విలువలు పెంచడమే హిందూ సమ్మేళన ధ్యేయం

మాట్లాడుతున్న స్వామి స్థైర్యానంద సరస్వతి

సోంపేట, న్యూస్‌టుడే: బాలల్లో నైతిక విలువలు పెంచి దేశం, సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడమే హిందూ సమ్మేళనం ప్రధాన కర్తవ్యమని స్వామి స్థైర్యానంద సరస్వతి, స్వామి ప్రకాశానంద సరస్వతి అన్నారు. సోంపేటలో గురువారం నిర్వహించిన హిందూ సమ్మేళనంలో వారు పాల్గొని దేవాలయాల ఆస్తులు సంరక్షించాలని, పంచ్‌పరివర్తనలో అంతా భాగస్వాములు కావాలని కోరారు. కులాలు, ప్రాంతాలకు అతీతంగా హిందువులు అంతా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. బాల గురుకులాల పిల్లలు భగవద్గీత శ్లోకాల పారాయణం, సంప్రదాయ నృత్యాలు, కోలాటం, దేశభక్తి గీతాలతో అలరించారు. హిందూ సంఘాల ప్రతినిధులు రవికుమార్, బాలకృష్ణ, ధర్మరాజు, సాయిరాం, నారాయణ, శంకరరావు పాల్గొన్నారు.

డీసీసీబీ కాలమానిని ఆవిష్కరణ

జిల్లా కేంద్రసహకార బ్యాంకు నూతన కాలమానిని గురువారం రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. నిమ్మాడలో మంత్రి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ సూర్యనారాయణ, సీఈవో సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు. డీసీసీబీ స్థాపించి 89 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కొత్త డిపాజిట్ పథకం 'నవతి'ని లోగోతో మంత్రి ప్రారంభించారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

మనువాద సంస్కృతికి వ్యతిరేకంగా పోరాటాలు అవసరం

మాట్లాడుతున్న న్యాయవాది జహా ఆరా

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: దేశంలో దళిత, ఆదివాసీ, ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా మనువాద సంస్కృతి పాలన సాగుతోందని.. దీనికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని విశాఖకు చెందిన న్యాయవాది జహా ఆరా అన్నారు. గురువారం శ్రీకాకుళం నగరంలోని అంబేడ్కర్ విజ్ఞాన మందిరంలో గురువారం జిల్లా దళిత, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మను సంస్కృతి దహనం కార్యక్రమంలో భాగంగా సనాతన సంస్కృతి-ప్రజాస్వామ్యం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మను సంస్కృతిని విస్మరిస్తేనే దళిత, ఆదివాసీ, ముస్లిం మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. జిల్లా దళిత, ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు కె.ధర్మారావు, డి.గణేశ్, ఎం.కృష్ణయ్య. ఎస్. రాజశేఖర్, పి.కృష్ణారావు, జి.గిరిధర్, కె.రాంగోపాల్, బి.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ అధికారుల విచారణ

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: బందపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినులపై ఏడాది కిందట వ్యాయామోపాధ్యాయురాలు దాడి చేసినట్లు ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తుండటంపై సీతంపేట ఐటీడీఏ డీడీ అన్నదొర, ఏటీడబ్ల్యూవో సూర్యనారాయణ గురువారం విచారణ చేపట్టారు. జనవరిలో వ్యాయామోపాధ్యాయురాలికి సంబంధించిన డబ్బులు చోరీకి గురవడంతో తనతోపాటు ఆమె అక్కపై సదరు ఉపాధ్యాయిని భర్తతో కలిసి దాడి చేసిందని వీడియోలో బాలిక పేర్కొనడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఐటీడీఏ అధికారులు బందపల్లి పాఠశాలను సందర్శించారు. అప్పటి ప్రధానోపాధ్యాయురాలు లలిత, ప్రస్తుత హెచ్ఎం ప్రశాంతికుమారిల నుంచి నివేదికలు తీసుకున్నారు. ఈ అంశంపై గిరిజన సంఘ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బాలికపై దాడిచేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

Easy Loans.. Easy Cash.. మీకు అవసరమైన అన్ని రకముల లోన్స్ ఇప్పించబడును. సంతోషిమాత లోన్స్ కన్సల్టింగ్ సర్వీసెస్. చిన్నబజార్ రోడ్డు, శ్రీకాకుళం ✆ 9063568887.

REAL ESTATE

PLOT FOR SALE

160 to 600 SqYds VUDA Approved Plots Nr. PydiBhemavaram, Per SqYd: 7200/- Ready for Construction. ✆ 9849123546, 9849361666

SAN గ్రూప్ వారి శ్రీకాకుళం ధర్మవరం నరసన్నపేట సుభద్రాపురం భోగాపురం బీచ్ హైవేపేస్ లేఅవుట్స్‌లో స్థలములు అందుబాటు ధరలో కలవు. ✆ 9032422525

JOBS

Wanted Sales Executives with minimum 3 yrs experience. Qlf: Degree, 2 Whlr must. Hanuman Trading, Nr. Satyam Jn., VSP. ✆ 9951612567, 9182880239.

అమృత పికిల్స్ సేల్స్ చేయుటకు సేల్స్ మెన్స్/ సేల్స్ గర్ల్స్ కావలెను. టూవీలర్ తప్పనిసరి జీతం: 20,000/- & పెట్రోల్ ఇవ్వబడును. 9491474821 (వాట్సాప్ ఓన్లీ).

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80081 11237

నిత్య వధువు గుట్టురట్టు!

పెళ్లి కాని యువకులే లక్ష్యం

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పెళ్లి కాని యువకులే లక్ష్యంగా మధ్యవర్తుల సహకారంతో వరుస పెళ్లిళ్లకు జెండా ఊపుతున్న నిత్య వధువు గుట్టు రట్టయింది. పెళ్లి చేసుకోవడం కొద్దిరోజులకు అక్కడి నుంచి తప్పించుకొని మరో పెళ్లికి సిద్ధం కావడం నిత్యకృత్యంగా మారిన ఇచ్ఛాపురానికి చెందిన ఓ యువతి మోసం చివరికి బయటపడింది. దీంతో బాధిత పెళ్లికొడుకు న్యాయం కోసం పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కాడు. వివరాల్లోకి వెళ్తే.. ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన 19 ఏళ్ల యువతి తన తల్లి చనిపోవడం, తండ్రి రోడ్డు పాలు కావడంతో బంధువులు దగ్గర ఉంటూ పెరిగింది. ఇతర ప్రాంతాలకు చెందిన పెళ్లి కాని యువకులను వెతికి ఆమెకు వారితో పెళ్లి చేసి రూ.లక్షలు వసూలు చేసే కార్యక్రమానికి ఇచ్ఛాపురానికి చెందిన ముగ్గురు మహిళలు తెర తీశారు. పెళ్లయిన కొంతకాలం తర్వాత యువతి అత్తవారి ఇంటి నుంచి జారుకుంటోంది.

● కర్ణాటకలో కోలార్ జిల్లాకు చెందిన యువకుడు ఈ యువతికి ఎదురు కట్నం ఇస్తూ ఈనెల 17న సోంపేటలో వివాహం చేసుకున్నారు. పెళ్లి జరిగిన రోజు రాత్రి పెళ్లి కుమారుడు స్వగ్రామానికి వెళ్తుండగా.. పెళ్లి కుమార్తె విజయనగరంలో దిగి పరారైంది. ఈ విషయమై పెళ్లి కుమారుడు తరఫు వాళ్లు ఇచ్ఛాపురంలో ఉన్న మధ్యవర్తులను ఆశ్రయించారు. పూర్తి విషయం తెలుసుకొని పెళ్లి చేసుకున్న సమయంలో పెళ్లి కుమార్తెకు ఇచ్చిన సొమ్మును తిరిగి ఇవ్వాలని కోరారు. దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. పోలీసులు యువతిని పిలిపించి కౌన్సిలింగ్ చేశారు. తాను గతంలో ఒక పెళ్లి మాత్రమే చేసుకున్నానని మరో రెండు నిశ్చితార్థాలు చేసుకున్నానని, మధ్యవర్తుల సహకారంతో డబ్బుకు ఆశపడి పెళ్లిళ్లు చేసుకున్నట్లు ఆమె పోలీసులు వద్ద అంగీకరించింది. బాధితులు ఆరోపిస్తున్నట్లు 8 వివాహాలు చేసుకోలేదని వివరించింది. తమ వద్ద తీసుకున్న డబ్బులు ఇప్పించాలని బాధిత పెళ్లికొడుకు పోలీసులను అభ్యర్థించాడు. దీనికి పెళ్లి కుమార్తె అంగీకరించినట్లు సమాచారం.

బావిలో దూకి ఆత్మహత్య

నల్లి సురేష్ (పాత చిత్రం)

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు పట్టణం నాయుడు వీధికి చెందిన నల్లి సురేష్ (42) బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లి సత్యనారాయణ, భద్రమ్మ కుమారుడు సురేష్. ఇతనికి వివాహమైంది. భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవల కారణంగా భార్య రాజేశ్వరి ఆయనకు దూరంగా ఉంటూ శ్రీకాకుళంలో పిల్లలను చదివిస్తున్నారు. కుటుంబం దూరం కావడంతో సురేష్ మద్యానికి బానిసయ్యాడు. సోమవారం ఇంటి నుంచి వెళ్లిపోయిన సురేష్ తిరిగి రాకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. గురువారం సమీపంలో ఉన్న బావిలో మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. సత్యనారాయణ చెప్పారు.

మహిళ మృతదేహం లభ్యం

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మండల కేంద్రం మెళియాపుట్టిలోని ఓ బావిలో మహిళ మృతదేహం లభ్యమైన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, పోలీస్‌లు తెలిపిన వివరాల మేరకు.. మెళియాపుట్టికి చెందిన మహిళ కె. మాణిక్య(74) మతిస్థిమితం లేక ఒంటరిగా ఉంటోంది. ఈ నెల 23న మధ్యాహ్నం నుంచి కనిపించికపోవడంతో స్థానికులు గాలించగా గురువారం మధ్యాహ్నం స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి ఎదురుగా ఉన్న బావిలో ఆమె మృతదేహం కనిపించింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత మాయలోపడి రూ.3 లక్షలు పోగొట్టుకున్న యువకుడు

సీపీ చొరవతో తిరిగి రాబట్టిన వైనం

సింధియా, న్యూస్‌టుడే : వివాహిత మాయలో పడి పోగొట్టుకున్న రూ.3లక్షలను నగర సీపీ చొరవతో తిరిగి దక్కించుకున్న విషయం గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాకు చెందిన సురేంద్రరెడ్డి విశాఖ పారిశ్రామిక ప్రాంతంలో తన అక్క ఇంట్లో ఉంటున్నాడు. రోజూ అక్క పిల్లలను స్కూల్‌కు తీసుకెళుతుండగా అక్కడ ఓ మహిళ పరిచయం అయ్యింది. క్రమంగా ఫోన్‌లో మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. అయితే వారిద్దరు ఫోన్లలో మాట్లాడుకోవడం ఆమె భర్తకు తెలిసిపోయిందంటూ ఆ మహిళ బ్లాక్ మెయిల్ చేయటం మొదలుపెట్టింది. ఈ విధంగా రూ. 3 లక్షల వరకు దంపతులిద్దరూ కలిసి యువకుడి నుంచి కాజేశారు. ఇంకా మరికొంత మొత్తం ఇవ్వాలని డిమాండు చేయగా సదరు బాధితుడు నగర సీపీ శంఖబ్రత బాగ్చీని కలిశాడు. ఆయన ఆదేశాల మేరకు పోలీసులు మోసం చేసిన వారిని గుర్తించి రూ. 3 లక్షలు వసూలు చేసి యువకుడికి ఇప్పించారు.

జిల్లా ఆసుపత్రిలో నాగుపాము కలకలం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలిలోని జిల్లా ఆసుపత్రిలో నాగుపాము గురువారం కలకలం రేపింది. ఉదయం 8 గంటల సమయంలో షిఫ్ట్ మారుతున్న సిబ్బంది టీబీ ల్యాబ్ వెలుపల నాగుపామును గుర్తించి భయభ్రాంతులకు గురయ్యారు. సమీప గదుల్లోకి ప్రవేశించకుండా దానిని పట్టుకుని సమీప రైల్వేట్రాక్ వద్ద విడిచిపెట్టారు. గర్భిణులు, చిన్నారుల వార్డులు దాటుకుని మొదటి అంతస్తుకు పాము చేరడంతో అంతా ఆందోళన చెందారు. ఈ ఘటనపై సూపరింటెండెంట్ బి.సూర్యారావు స్పందిస్తూ ఆసుపత్రి ఆవరణలో రసాయనాలు పిచికారీ చేయించామని, సమీపంలోని కలుపు మొక్కల తొలగింపునకు చర్యలు చేపడతామని తెలిపారు.

ఇక ముస్తాబు కిట్లు..!

న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం, పొందూరు

వసతిగృహ విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు చెల్లించే విధానానికి స్వస్తి

జిల్లాలోని సంక్షేమ వసతిగృహాలు, గురుకుల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీల్లో చదువుతున్న విద్యార్థులు కాస్మొటిక్ ఛార్జీల కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదు. ఈ విధానానికి కూటమి ప్రభుత్వం స్వస్తి పలికింది. బాలలకు ముస్తాబు పేరిట సామగ్రితో కూడిన కిట్లు అందజేయనున్నారు. ఈమేరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు నెలలకొకసారి విద్యార్థులకు పంపిణీ చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

వేల మందికి ప్రయోజనం

● జిల్లాలో 81 ప్రభుత్వ వసతిగృహాల్లో 6,500 మంది, 25 కేజీబీవీల్లో 5,079 మంది, గురుకుల విద్యాయాలు, 13 ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది.

● ప్రభుత్వం అందజేస్తున్న కాస్మొటిక్ ఛార్జీలను తరగతుల ప్రకారం మూడు కేటగిరీలుగా విభజించారు.

● 5, 6 తరగతులకు 11 రకాలు, 7 నుంచి ఇంటర్ వరకు 12 రకాల వస్తువులతో కూడిన కిట్లు సరఫరా చేస్తారు.

● బాలురకు హెయిర్ కటింగ్‌కు రూ.50 చొప్పున రెండు నెలలకు కలిపి రూ. 100 ఇవ్వనున్నారు.

జి.సిగడాం మండలం సంతవురిటి బీసీ వసతిగృహంలో విద్యార్థులకు ముస్తాబు కిట్లపై అవగాహన కల్పిస్తున్న సంక్షేమాధికారి అప్పారావు

వైకాపా పాలనలో సమస్యలు

● గతంలో వసతిగృహ విద్యార్థులకు ప్రతి నెల కాస్మొటిక్ ఛార్జీలు నగదు రూపంలో చెల్లించేవారు.

● వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత తల్లుల ఖాతాలకు జమ చేసేవారు. కొందరికి డబ్బులు రాక ఇబ్బందులు పడేవారు. ఈక్రమంలో వారిపై ఆర్థిక భారం పడేది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కిట్ల రూపంలో అవసరమైన కాస్మొటిక్ సామగ్రి అందించాలని నిర్ణయం తీసుకుంది.

చర్యలు తీసుకుంటాం..

వసతిగృహాల విద్యార్థుల వివరాలు ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే ముస్తాబు కిట్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటాం. – అనురాధ, జిల్లా బీసీ వసతిగృహాల సంక్షేమాధికారిణి, శ్రీకాకుళం

27న చలో లోక్‌భవన్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టంలో సవరణలు వ్యతిరేకిస్తూ ఈ నెల 27న నిర్వహించనున్న చలో లోక్‌భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగరాపు సింహాచలం గురువారం ఓ ప్రకటనలో కోరారు. వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు, దళితులు, గిరిజనులు భారీగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 26న ప్రభుత్వం నిర్వహించనున్న గ్రామ సభల్లో నిరసన తెలపాలని సూచించారు. కేంద్రం ఇటీవల వీబీ జీ రామ్‌జీ పేరిట తీసుకొచ్చిన బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

11న ఎన్జీవో సంఘ జిల్లా కార్యవర్గ ఎన్నిక

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: వచ్చే నెల 11న ఎన్జీవో సంఘ జిల్లా కార్యవర్గ ఎన్నిక నిర్వహించడానికి రాష్ట్ర నాయకత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30న నామినేషన్లు స్వీకరిస్తారని పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఎన్జీవో హోంలో ఎన్నిక జరుగుతుందని తెలిపారు. ఎన్నికైన కార్యవర్గం మరుసటి రోజు ప్రమాణ స్వీకారం చేస్తుందని పేర్కొన్నారు

జిల్లా రగ్బీ జట్ల ఎంపిక

టెక్కలి, న్యూస్‌టుడే: జిల్లా రగ్బీ జట్లు ఎంపికను రగ్బీ అసోసియేషన్ గురువారం నిర్వహించింది. 15 ఏళ్ల విభాగంలో బాలురు, బాలికల జట్ల ఎంపికను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డి.రామకృష్ణ, పి.పార్వతీశం పారంభించారు. దీనికి 225 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ నెల 29, 30 తేదీల్లో అంతర జిల్లాల పోటీలు కర్నూలు జిల్లాలో జరుగుతాయని చెప్పారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	160	275	295

వడివడిగా.. ప్రారంభ దిశగా..

ఎల్ఎన్‌పేట మండలం ఏర్పాటై 25 ఏళ్లయినా ఇప్పటివరకు పోలీసుస్టేషన్ లేదు. ఈ విషయమై 'ఈనాడు'లో పలుమార్లు వచ్చిన కథనాలపై ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, ఎస్పీ మహేశ్వరరెడ్డి స్పందించారు. కొన్ని నెలల కిందట మండల కేంద్రంలో పోలీసు అవుట్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఆ పనులు శరవేగంగా సాగుతున్నాయి. నిర్మాణం చివరి దశలో ఉందని, త్వరలో ప్రారంభిస్తామని సరుబుజ్జిలి ఎస్సై హైమావతి తెలిపారు. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

అసలే ఇరుకు.. ఆపై వాహనాల నిలుపు

నిత్యం జనసంచారం ఎక్కువగా ఉండే బజారురోడ్డు పరిస్థితి ఇది. పాతబజారు నుంచి హరి బజారు మామిడి నుంచి రథంవీధిని కలిపే కీలక మార్గం. రోడ్డుపైనే వాహనాలు నిలిపి సరుకులు ఎత్తి, దింపడంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. దీన్ని పుర కమిషనర్ రమేష్ వద్ద ప్రస్తావించగా పోలీసుల సహకారంతో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

రాళ్ల ఆకృతులు మనోహరం

అక్కుపల్లి శివసాగర తీరం పర్యాటకంగా ఎంతో గుర్తింపు పొందింది. సుందరమైన ఇసుక తిన్నెలు.. కెరటాల ఆయన ఆకర్షణీయంగా నిలువెత్తు శిరమాన రాళ్లు.. ఒడ్డున అక్కడక్కడ పైమొనదేలిన రాళ్ల ఆకృతులు.. మనసుకు హాయి గొలిపే అలల జోరు.. పిల్లల హోరు.. తీరం దరి పొడవునా పచ్చని వనాలతో ఆనంద సాగరంగా సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

లోక రక్షకుడు ఏసు

పాత్రియాలోని వేడుకల్లో నృత్యాలు చేస్తున్న బాలికలు

ఏసు క్రీస్తు లోక రక్షకుడు. శాంతి స్వరూపుడని వక్తలు అన్నారు. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో ప్రతి గ్రామంలో క్రైస్తవులు గురువారం క్రిస్మస్ పండగను ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో, ప్రార్థనా మందిరాల్లో ఆరాధన ప్రార్థనలు చేశారు. అనంతరం కేకులు కోసి అందరికీ పంచిపెట్టారు. సంఘకాపరులు ఏసు జనన వృత్తాంతాన్ని వివరించారు. క్రీస్తు బోధనలు ఆచరించడం ద్వారా సమాజంలో ప్రేమ, శాంతి అందించొచ్చన్నారు. అనంతరం కళాకారులు క్రీస్తు కీర్తనలు ఆలపించారు. చిన్నారులు నృత్యాలతో ఆకట్టుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం సామూహిక భోజనాలు చేశారు. సంఘ విశ్వాసులైన పేదలకు వస్త్రదానం చేశారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, కాశీబుగ్గ, కవిటి గ్రామీణం, పలాస గ్రామీణం, సోంపేట, వజ్రపుకొత్తూరు, మందస, ఇచ్ఛాపురం గ్రామీణం

మందస చర్చిలో గీతాలు ఆలపిస్తున్న క్రైస్తవులు

కాశీబుగ్గ దరి చిన్నబాడాం చర్చిలో కొవ్వొత్తుల ఆరాధన

ఇచ్ఛాపురం బాప్టిస్ట్ చర్చి ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు

యువనేస్తం ఆపన్నహస్తం..

- న్యూస్‌టుడే, కంచిలి, ఇచ్ఛాపురం గ్రామీణం

కష్టాల్లో ఉన్న వారిని చూసి అయ్యో.. పాపమని అనుకోకుండా కలిసికట్టుగా సంఘాలుగా ఏర్పడి చేయూతనందించేందుకు యువత ముందుకొస్తోంది. కోవిడ్ నుంచి ఇది మరింత ఊపందుకుంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, అనారోగ్యం, ప్రమాదాలు, తుపానుల సమయంలో ఇబ్బందులు పడేవారికి తమకు తోచిన సాయం అందజేస్తున్నారు. వీటికి తోడు రక్తదానం, వైద్య శిబిరాలు, పలు 'సేవా' కార్యక్రమాలు చేపడుతూ ఎంతో మందికి అండగా నిలుస్తున్నారు.

సామాజిక బాధ్యతగా ముందుకొస్తున్న యువత

✦ ఎం.సాయికృష్ణ, రాజు రెడ్డి, కె.భీమేష్, భూషణ్, మంగరాజు, దట్టి మహేష్ 'స్పెషల్ గయ్స్ ఫౌండేషన్(ఎస్‌జీఎఫ్)' పేరుతో 2016లో బృందంగా ఏర్పడ్డారు. ప్రస్తుతం ఇందులో సుమారు 5 వేల మంది భాగస్వాములయ్యారు. ఇప్పటివరకు 500 కుటుంబాలకు రూ.50 లక్షలకు పైగా ఆర్థిక సాయం చేశారు. సభ్యులు ప్రతినెల రూ.100 నుంచి ఆపై తోచిన మేర చందాలు వేసుకుని దుస్తులు పంపిణీ, మొక్కలు నాటడం, రక్తదానం, వైద్య శిబిరాలు తదితర కార్యక్రమాలు చేపడుతున్నారు.

✦ ఎస్.గణేష్, డి.రవి, పి.నరేంద్ర, ఎస్.దుర్గాప్రసాద్, ఎన్.బాలకృష్ణ మరి కొంతమంది 2019లో మనదేశం 'హెల్పింగ్ హ్యాండ్స్' సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 137 కుటుంబాలకు రూ.15 లక్షలు అందించారు. ఈ గ్రూప్‌లో సుమారు 60 మంది సభ్యులున్నారు. వీరిలో ఉద్యోగం చేస్తున్న వారైతే ప్రతి నెల రూ.500 చొప్పున చందాలు ఇస్తారు.

✦ డి.మాధవరెడ్డి, కె.జగన్, వై.హేమరాజు, బి.ధర్మరాజు, ఎన్.మధు, బి.రామ్మూర్తి తోపాటు 40 మంది 2020లో మృత్యుంజయేశ్వర ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఇప్పటివరకు రూ.5లక్షలు అందించడంతోపాటు రూ.80వేల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

సేవలు..

✦ కవిటి మండలం దూగానపుట్టుగకు చెందిన దంపతులు ఇటీవల మృతిచెందారు. దీంతో వారి పిల్లలు రితేష్, నితీష్ అనాథలయ్యారు. 'ఎస్‌జీఎఫ్' సభ్యులు రూ.1లక్షలు సేకరించి ఆ చిన్నారుల పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆసరాగా నిలిచారు.

✦ ఇటీవల పొందూరుపుట్టుగకు చెందిన తండ్రి, కుమారుడు వాహన ప్రమాదానికి గురయ్యారు. ఇందులో ఒకరు మృతి చెందగా.. మరొకరు ఆసుపత్రి పాలయ్యారు. వైద్య ఖర్చులకు యువకుల సంఘాలతోపాటు కంచిలి, సోంపేట ఇచ్ఛాపురం మండలాలకు చెందిన పలు సేవా సంఘాలు ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతనందిస్తున్నాయి.

కొందరికైనా ఆదుకోవాలనే..

మా ప్రాంతంలో ఏటా తుపానులు, కిడ్నీ వ్యాధి, ఇతర ఆరోగ్య సమస్యలతో ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారు. మా కళ్లెదుట జరిగిన కొన్ని ఘటనలు చూసి చలించిపోయాం. వారిలో కొందరినైనా ఆదుకోవాలనే ఉద్దేశంతో స్నేహితులమంతా కలిసి దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం. - ఎస్.గణేష్ రెడ్డి, హెల్పింగ్ హ్యాండ్స్, సన్యాసిపుట్టుగ, సర్దు సాయికృష్ణ, ఎస్‌జీఎఫ్, బైరిపురం, డి.మాధవరెడ్డి, మృత్యుంజయేశ్వర ఫౌండేషన్, పేటూరు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: ఇచ్ఛాపురం పుర పరిధి మంగళవారంపేటలో కాలువ సరిగా లేక ఇబ్బంది పడుతున్నాం. - బి.సురేష్, ఇచ్ఛాపురం

సమాధానం: రహదారి నిర్మాణం అనంతరం నిధుల లభ్యత మేరకు ఈ పనులు కూడా జరిపిస్తాం. - ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సమస్య: కంచిలి మండలం జాడుపూడి కాలనీ వద్ద రహదారి పక్కన చెత్త నిల్వలు పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది. - నాగు, జాడుపూడి కాలనీ

సమాధానం: పరిశీలించి తొలగిస్తాం. మళ్లీ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. - ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, జాడుపూడి - న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

సమస్య: ఇచ్ఛాపురం మండలంలోని బొడ్డ కాళి గ్రామానికి వెళ్లే రోడ్డు ఇరుకుగా ఉండటంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. - జయంత్, స్థానికుడు

సమాధానం: రోడ్డును పరిశీలించి, అంచనాలు పంపిస్తాం. నిధులు మంజూరు కాగానే రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - విక్రమ్, జేఈ, ఆర్‌అండ్‌బీ, ఇచ్ఛాపురం - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

పాడయ్యాయి.. పక్కన పడ్డాయి..

పలాస జూనియర్ కళాశాల మైదానంలో పుర పాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ వ్యాయామ కేంద్రంలోని పలు పరికరాలు పాడయ్యాయి. నెలలు కావసున్నా వాటిని పట్టించుకునే వారే కరవయ్యారు. దీంతో వ్యాయామం చేయడానికి వచ్చే వారు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దీనిపై పుర డీఈ కనకరాజును వివరణ కోరగా.. విడి భాగాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కాశీబుగ్గ

అనధికారిక నిర్మాణం.. అవస్థలమయం

మందస మండలం బుఖారం సమీపంలో పాత జాతీయ రహదారి పక్కన అనధికారికంగా స్టోన్ క్రషర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. దీనిపై గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. శబ్ద, వాయు కాలుష్యాల వల్ల ప్రజారోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ఎం.శ్రీకాంత్ తెలిపారు. - న్యూస్‌టుడే, హరిపురం (మందస)

శునకాలతో బెంబేలు

చినవంక, పల్లిసారథి, జోగులపాడు, బాతుపురం, బైపల్లి, అక్కుపల్లి గ్రామాల్లో శునకాల బెడద అధికంగా ఉంది. ప్రధాన రహదారులపై తిష్ఠ వేస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. చిన్నారులు, బాటసారులు, వాహనదారులను వెంబడిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. దీంతో పలువురు గాయాలపాలవుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రమేష్‌నాయుడిని వివరణ కోరగా నియంత్రణ చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

రోడ్డుపైనే మురుగు.. అందులోనే పరుగు

సోంపేట సామాజిక ఆసుపత్రి పక్కనే ఉన్న కాలువ నుంచి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాకపోకలకు అవస్థలు పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. కాలువ నిర్మాణ లోపంతో తరచూ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఈవో ఎం.శంకరమూర్తి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, సోంపేట

తాగునీటి కష్టాలు..

వీరభద్రాపురంలో ఇంటింటికీ కుళాయిలున్నా నీరు ఎప్పుడొస్తుందో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రెండు, మూడు రోజులకోసారి వదులుతున్నారని, సమయపాలన ఉండటం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు కొన్ని పైపులకు మూతలు లేకపోవడంతో తాగునీరు వృథాగా పోతోంది. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి రేవతీపతి దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

సీపానకు అభినందనల వెల్లువ

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కవిటి మండలానికి చెందిన సీనియర్ నాయకులు సీపాన వెంకటరమణను నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు. రామయ్యపుట్టుగలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నాలుగు మండలాల కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందన్నారు. 20 ఏళ్లుగా వెంకటరమణ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు.

రామయ్యపుట్టుగలో ప్రభుత్వ విప్ అశోక్ సమక్షంలో సీపాన వెంకటరమణను అభినందిస్తున్న కార్యకర్తలు

పార్లమెంటరీ కమిటీ సభ్యుల్ని సత్కరిస్తున్న పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్నచౌదరి

తెదేపా బలోపేతానికి కృషి

పలాస/గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీని మరింతగా బలోపేతం చేసేలా పనిచేయాలని పలాస నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకన్నచౌదరి అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో పార్లమెంటరీ కమిటీలో ఎంపికైన గాలి కృష్ణారావు, ఉప్పాడ పాండురంగారావులను గురువారం సత్కరించారు. రాత్రి కార్యాలయం వద్ద క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అనంతరం వీరరామచంద్రాపురానికి చెందిన పి.తారకేశ్వరరావు, పెద్దనారాయణపురంలో నిమ్మాన సాయమ్మ కుటుంబాల ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ విఠల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు, మండల కార్యదర్శి సంతోష్‌నాయుడు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

కాశీబుగ్గలో కాలమానిని ఆవిష్కరిస్తున్న వైద్యుడు బాలకృష్ణ, ఉపాధ్యాయులు

కాశీబుగ్గ, పలాస, న్యూస్‌టుడే: పలాస రైల్వేకాలనీ శిర్డీసాయి ధ్యానమందిరంలో కాలమానిని ఆవిష్కరణ గురువారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో క్యాలెండర్లను బాబా పాదాల వద్ద పెట్టి పూజలు చేశారు. ప్రముఖ వైద్యులు ఎం.మల్లేశ్వరరావు, సీతారామాలయ కాంప్లెక్స్ అధ్యక్షుడు కొంచాడ భీమారావుల చేతుల మీదుగా వీటిని విడుదల చేశారు. ఆలయ కార్యదర్శి జి.జె.ఎస్.రెడ్డి, టి.నర్సింహమూర్తి, జి.శివశంకర్, పి.శ్రీనివాసరావు, కె.హరిప్రసాద్, ఆర్.వెంకటరావు పాల్గొన్నారు. ★ ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్‌టీఏ)కు సంబంధించిన క్యాలెండర్‌ను కాశీబుగ్గలో గురువారం ఆవిష్కరించారు. ప్రముఖ వైద్యుడు టి.బాలకృష్ణ, వైద్యురాలు జ్యోత్స్న, సంఘ నాయకులు టి.చందనరావు, విష్ణుమూర్తి, చక్రపాణి, శ్రీనివాస బాబ్జీ, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పలాస రైల్వేకాలనీ శిర్డీసాయి ధ్యానమందిరంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వైద్యులు మల్లేశ్వరరావు, శిర్డీసాయి, సీతారామాలయ కమిటీ ప్రతినిధులు

గాలిగోపురం నిర్మాణానికి వితరణ

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటిలోని బీచ్ రోడ్డులో దాతల సహకారంతో నిర్మిస్తున్న వేంకటేశ్వర ఆలయం గాలిగోపుర నిర్మాణానికి శ్రీవాణి గౌరవ అధ్యక్షుడు పండి దేవేంద్రమూర్తి రూ.10 వేలు విలువ చేసే ఇటుకలను కమిటీ సభ్యులకు అందజేశారు. శ్రీవాణీ కళాసమితి సభ్యులు బచ్చు పాపయ్య రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా ఏర్పాటుకు మద్దతు అవసరం

పలాస, న్యూస్‌టుడే: పలాస కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ కోరారు. ఈ మేరకు పలాస ఇందిరాచౌక్ కూడలి వద్ద గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. పలాస కేంద్రంగా జిల్లా ఏర్పాటైతే భవిష్యత్తు తరాలకు మేలు చేకూరుతుందని అవగాహన కల్పించారు. కాలమానిని, శిర్డీ సాయిబాబా ఫొటోలు పంచారు.

పలాస ఇందిరాచౌక్ వద్ద కరపత్రాలు అందజేస్తున్న సాధనకమిటీ కన్వీనర్ శ్రీధర్

వాజ్‌పేయీ ఆశయాలు యువతకు ఆదర్శం

ఇచ్ఛాపురం, సోంపేట, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ ఆశయాలను నెరవేర్చేందుకు అందరూ కృషిచేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని భాజపా నాయకులు గురువారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ 101వ జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోంపేటలో భాజపా మండలాధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. మొక్కలు నాటారు. జిల్లా ఉపాధ్యక్షుడు పి.వైకుంఠరావు, జిల్లా కోశాధికారి కృష్ణప్రసాద్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి, పలాస నియోజకవర్గ కన్వీనర్ రామానందస్వామి పాల్గొన్నారు.

సోంపేటలో వాజ్‌పేయీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కాశీబుగ్గలో..

28న సోంపేటలో మెగా వైద్యశిబిరం

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేటలో ఈనెల 28న మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు 1995-96 పదోతరగతి విద్యార్థుల బృందం ప్రతినిధులు తెలిపారు. గాంధీమండపం కూడలి వద్ద ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరగనుందని, కార్డియాలజిస్టు, జనరల్ సర్జరీ, ఆర్థో, జనరల్ మెడిసిన్ ఇతర విభాగాలకు చెందిన వైద్యులు సేవలందిస్తారని పేర్కొన్నారు.

మరమ్మతులు చేశారు..

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో పైపులైన్ల లీకులను పుర కమిషనర్ ఇ.శ్రీనివాసులు పరిశీలించారు. దీనిపై బుధవారం 'వృథాగా పోతోంది' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. పైపులైన్ల వద్ద లీకవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి, ఎయిర్‌వాల్వ్ దొంగిలించినట్లు గుర్తించారు. లీకవుతున్న ప్రదేశంలో గుంతను తవ్వి నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు ప్రారంభించారు. - న్యూస్‌టుడే, పలాస

అమరిక పనులు ప్రారంభం

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం పట్టణంలో మధ్యదీపస్తంభాల అమరిక పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. గతనెలలో ప్రారంభమైన ఈ పనులు తుపాను కారణంగా నిలిపివేశారు. ఈ విషయమై గతనెల 24న 'పనుల స్తంభన.. నరకయాతన' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. సుడా ఇంజినీరింగ్ అధికారుల హెచ్చరికతో గుత్తేదారు పనులు ప్రారంభించారు. ఇచ్ఛాపురం బస్టాండు వరకు స్తంభాలు అమర్చే గుంతలు తవ్వించారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

నిర్లక్ష్యపు నీడలో విద్యాశాఖ కార్యాలయం

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పురపాలకసంఘం, మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను పర్యవేక్షించే అధికారి కార్యాలయం ఇది. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, వంటల నిర్వాహకులకు ఏ సమావేశం నిర్వహించాలన్నా, శిక్షణ ఇవ్వాలన్నా ఇదే వేదిక. ప్రధాన మందిరంతోపాటు కార్యాలయం, ఎంఈవో గదులు, స్టోర్ రూం మాత్రమే ఉన్నాయి. అన్నింటికీ ఇవే ఆధారం.

★ స్థలం సరిపోక, రక్షణ లేకపోవడంతో చాలా కార్యక్రమాలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలు, వెలుగు కార్యాలయ సమావేశ మందిరాలను వినియోగిస్తున్నారు. నాడూ-నేడు అంటూ హడావుడి చేసిన గత ప్రభుత్వం రెండో విడతలో మండల విద్యాశాఖ కార్యాలయాలను పరిగణనలోకి తీసుకుంటామని ప్రకటించింది. అది అమలు కాలేదు. కొన్నేళ్లుగా ప్రహరీ కోసం ప్రతిపాదనలు, వినతులు పంపిస్తున్నా ఎలాంటి ఫలితం ఉండటం లేదు.

నిర్మాణ దశలోనే ఆగిపోయిన అదనపు భవనం

★ ఇప్పటి వరకు ఒక్క ఎంఈవోతోనే కార్యాలయ సేవలు సాగేవి. ఈ ఏడాది రెండో మండల విద్యాశాఖాధికారి బాధ్యతలు స్వీకరించడంతో కార్యాలయం మరింత ఇరుకుగా మారింది. ఎంఈవోలకు పని విభజన మేరకు వారు విధులు నిర్వర్తించేందుకు కార్యాలయ గదులు అవసరం. భవనం ముందు విశాలమైన ప్రాంగణం ఉన్నా ప్రహరీ లేకపోవడంతో అన్నీ అవస్థలే. వివిధ పాఠశాలల నుంచి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వస్తుంటారు. ప్రహరీ ఉంటే షెడ్ లాంటిది ఏర్పాటు చేసుకుని, చిన్నపాటి సమావేశాల నిర్వహణకు వీలవుతుందని ఉపాధ్యాయుల అభిప్రాయం.

★ 2014లో అప్పటి తెదేపా ప్రభుత్వం అదనపు గదిని మంజూరు చేసింది. రూ.2.50లక్షలతో దీనిని నిర్మించేందుకు ప్రతిపాదించారు. బాలారిష్టాలు దాటుకుని, పునాదులు, పిల్లర్ల వరకు పనులు జరిగాక అదనపు నిధులు అవసరమయ్యాయి. ఈ లోగా ప్రభుత్వం మారింది.. అప్పటి నుంచి ఆ కట్టడం అలానే నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేసి, భవనాన్ని పూర్తి చేయించాలని, పాత భవనంపై మెట్లు, గదుల నిర్మించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. 'మండల విద్యాశాఖ కార్యాలయ ఇబ్బందులు పరిశీలించి కలెక్టర్‌తో చర్చిస్తాం. అవసరమైన నిధులు సమీకరించి, ప్రణాళికగా అన్ని సమస్యలూ పరిష్కరిస్తామ'ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు.

చిక్కని చేపలు.. తప్పని తిప్పలు!

చిత్రంలో మత్స్యకారులను చూస్తే వారి కష్టాలు అర్థమవుతాయి. ఇటీవల వరుస తుపానులు, వాయుగుండాల కారణంగా కనీసం వేట సాగని దుస్థితి. సముద్రం ప్రశాంతంగా ఉండే డిసెంబరు, జనవరిలోనైనా పెద్ద కాముటి సంచుల లేదా కలివింద చేపల (కటిల్‌ఫిష్) వేటతో కొంతమేర కష్టాలు తప్పుతాయకుంటే.. ఇంకా పెరిగాయి. తెల్లవారుజామున సాగే ఈ వేటలో మంచి ధర పలికే కాముటి సంచుల చేపల కంటే పీతలు, సముద్ర కప్పలు అధికంగా లభ్యమవుతున్నాయి. ఇవి వలలను కొరికి నాశనం చేస్తుండటంతో మత్స్యకారులు నానా తిప్పలు పడుతున్నారు. ఆదాయం కన్నా ఖరీదైన వలలు నష్టపోతున్నట్లు ఆవేదన చెందుతున్నారు. కొత్తవి కొనలేక చిరిగిన వాటినే మళ్లీ మరమ్మతులు చేసి వేట సాగించాల్సి వస్తోందని వాపోయారు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

మత్తుతో జీవితాలు చిత్తు

హరిపురంలో ప్రచారం చేస్తున్న చిన్నారులు

హరిపురం (మందస), న్యూస్‌టుడే: మత్తు పదార్థాలు వాడొద్దు.. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.. అని రాష్ట్ర తెలుగు ఫిలిం ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌నాయక్ అన్నారు. హరిపురం ఝూన్కర్ స్టూడియో డాన్స్ అకాడమీ డైరెక్టర్ రిషి సామల్ నేతృత్వంలో మాదక ద్రవ్యాల నిషేధంపై గురువారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సినిమాల్లోనూ ఈ రకమైన దృశ్యాలు లేకుండా చూడాలన్నారు. మందస ఎస్సై కృష్ణప్రసాద్, తెదేపా నాయకులు దుర్యోధనరావు, నవీన్‌యాదవ్ పాల్గొన్నారు.

కళాకారుల ఆత్మీయ కలయిక

కవిటికి చెందిన శ్రీవాణిగాన కళాసమితి సంగీత కళాకారులు 110 మంది గురువారం పుక్కళ్లపాలెం బీచ్‌లో ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు అక్కడే వంటలు చేసుకుని సామూహిక భోజనాలు చేశారు. అనంతరం కళాసమితిలో గురువులు, సీనియర్ కళాకారులైన బొంతలకోటి కృష్ణారావు, లోళ్ల కృష్ణారావు, గొనప చందనం, పండి దేవేంద్రమూర్తులను సీనియర్ కళాకారుడు పండి తిరుపతి ఆధ్వర్యంలో సత్కరించారు.

- న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ధనుర్మాసం విశిష్టమైనది

సూరిపుట్టుగలో కరపత్రాలు అందజేస్తున్న వికాస తరంగిణి ప్రతినిధి రమణమూర్తి

కవిటి, న్యూస్‌టుడే: ధనుర్మాసం విష్ణుమూర్తికి ఎంతో పవిత్రమైనదని జిల్లా వికాస తరంగణి ప్రతినిధి రమణమూర్తి అన్నారు. గురువారం ఆయన సూరిపుట్టుగలో గోదాదేవి వైభవం, ధనుర్మాస విశిష్టతలను ప్రజలకు వివరించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ధనుర్మాసంలో 30 రోజులు అమ్మవారిని కొలిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. సూరి రుక్మాంగధర్, ఉమాపతి, మహిళలు పాల్గొన్నారు.

పతంజలి యోగాశ్రమంలో శాంతిహోమం

అవతార్ బాబాజీ క్రియాయోగ సాధన 41రోజులు నిర్వహించిన పతంజలి యోగాశ్రమ గురువు కర్రి సంజీవరెడ్డి గురువారం శాంతిహోమాన్ని నిర్వహించారు. భక్తులతో కలిసి గాయత్రి, మృత్యుంజయ, ఆదియోగి మంత్రాలతో హవిస్సులు అగ్నిహోత్రానికి సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు పాల్గొని హోమంలో సమిధలు సమర్పించారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పోటీ పరీక్షలతో ప్రతిభ

పోటీ పరీక్షలతోనే విద్యార్థులు మరింత ప్రతిభను పెంపొందించుకోగలరని ప్రిన్సిపల్ అర్జున చక్రవర్తి అన్నారు. గరుడభద్ర గాయత్రి విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు గురువారం పలాస నియోజకవర్గం స్థాయి ప్రతిభా పోటీలు నిర్వహించారు. ఇందులో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల నుంచి 280 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

- న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఢిల్లీ ఫ్యాకల్టీచే సోంపేటలో కాంపిటీటివ్ కోచింగ్
SSC - GD కానిస్టేబుల్స్
DSC - SGT SA (All Subjects)
రైల్వే NTPC
Bank జాబ్స్
ఒక్కసారి ఫీజు చెల్లిస్తే జాబ్ వచ్చేవరకు కోచింగ్
NCC NARGITA COMPETITIVE CLASSES
SOMPETA, Ph: 9938583230

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

నాణ్యత మూణ్నాళ్ల ముచ్చట

కొత్తూరు మండలంలోని ఆర్అండ్‌బీ రహదారుల నిర్వహణ పనుల్లో నాణ్యత పాటించడం లేదు. కొత్తూరు నుంచి హిరమండలం మధ్య ఏబీ రోడ్డుపై మరమ్మతు పనులను రూ.7లక్షలతో చేపడుతున్నారు. మూడు రోజుల కిందట కలిగాం సమీపంలోని శ్రీరామ్‌నగర్‌కాలనీ, మెట్టూరు, ఎన్నిరామన్నపేట వద్ద వేసిన తారు ఊడిపోయింది. దీంతో వాహనదారులు మండిపడుతున్నారు. ఆర్అండ్‌బీ డీఈఈ సాగర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

జలుమూరు, సారవకోట, కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: బుడితి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సూర్యారావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీముఖలింగం, అచ్యుతాపురం, నగిరికటకం, యలమంచిలి, కొమనాపల్లి, అక్కురాడ, మర్రివలస, అంధవరం, పర్లాం తదితర గ్రామాల విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు. సారవకోట మండల పరిధిలో అవలంగి, చీడిపూడి, లక్ష్మీపురం, తొగిరి, బద్రి, గుమ్మపాడు, కిన్నెరవాడ, బైదలాపురం పంచాయతీలకు సరఫరా ఉండదన్నారు. కోటబొమ్మాళి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో కోటబొమ్మాళి, కొత్తపేట, గంగరాం, కిష్టుపురం, నీలంపేట, మాసాహెబ్‌పేట తదితర గ్రామాల్లో విద్యుత్తు ఉండదని అధికారులు పేర్కొన్నారు.

వాజ్‌పేయీ సేవలు ఎనలేనివి

పాతపట్నం, హిరమండలం, న్యూస్‌టుడే: దేశ ప్రగతికి మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయీ చేసిన సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వాజ్‌పేయీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

చిరస్మరణీయుడు డోల

డోల విగ్రహం వద్ద ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నివాళి

పోలాకి, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే డోల సీతారాములు చిరస్మరణీయుడని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం ఉదయం మండల కేంద్రం పోలాకి సచివాలయ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచి నుంచి ఎమ్మెల్యే వరకు పదవులు పొంది అందరి గుండెల్లో నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో పలువురు అభిమానులు, తెదేపా, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతలతో గుబులు

కళింగపట్నం - పాతపట్నం 326ఎ మార్గం ఆనుకొని గంగాధరపేట- తలతరియా నుంచి ఎర్రన్నపేట వెళ్లే మార్గం గుంతలతో దర్శనమిస్తోంది. పదేళ్ల కిందట నాబార్డు నిధులతో ఈ రోడ్డును తెదేపా ప్రభుత్వం నిర్మించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో రాళ్లు తేలి గుంతలు ఏర్పడ్డాయి. వాహన చోదకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ప్రాజెక్టు జేఈ లావణ్య వద్ద ప్రస్తావించగా త్వరలోనే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, జలుమూరు

రూ.10 కోట్లతో సమస్యలకు మోక్షం

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

టెక్కలి నియోజకవర్గంలో ఏళ్ల నాటి సమస్యలకు మోక్షం లభిస్తోంది. పంచాయతీరాజ్, ఇంజినీరింగుశాఖ ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ ద్వారా పనులు యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతోంది. నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల్లో రహదారులు, మరమ్మతులకు గురైన ఉన్న వంతెనలు కొత్తరూపు సంతరించుకుంటున్నాయి. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో రూ.10 కోట్లకు పైగా నిధులు మంజూరుకావడంతో ఆయాచోట్ల పనులు కొనసాగుతున్నాయి.

మండలాల్లో జోరుగా రహదారి, వంతెన నిర్మాణ పనులు

★ నందిగాం మండలం సింగుపురం సమీపంలో సండెమ్మగెడ్డపై వంతెన లేకపోవడంతో కాపుతెంబూరుతో పాటు అనేక గ్రామాల ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. విద్యార్థులు చుట్టూ తిరిగి వెళ్లే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అక్కడ పీఎంజేఎస్‌వై నిధులు రూ.3.96 కోట్లతో ఇప్పటికీ సుమారు 60 శాతం పనులు పూర్తయ్యాయి.

మండలం	పనులు	నిధులు (రూ.కోట్లు)
నందిగాం	సండెమ్మగెడ్డపై వంతెన	3.96
కోటబొమ్మాళి	రెండు రహదారులు	2.26
సంతబొమ్మాళి	నాలుగు రోడ్లు	3.84

నిర్మాణమవుతున్న గంగరాం- పాల్తలగాం రహదారి

★ కోటబొమ్మాళి మండలంలో గతంలో తెదేపా హయాంలో భూమి పూజలు జరిగిన పనులు గత ప్రభుత్వ పట్టించుకోకపోవడంతో గ్రామీణ ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ఇప్పుడు నాబార్డు నిధులు రూ.1.69 కోట్లతో దంతకూడలి నుంచి రామ్మూర్తిపేట మీదుగా పులిబంద వరకు, రూ.57.78 లక్షలతో ఎన్‌హెచ్ నుంచి కన్నేవలస-నారాయణపురం రహదారి పనులు ప్రారంభమయ్యాయి.

★ సంతబొమ్మాళి మండలంలో రూ.87.53 లక్షలతో డీపీఎన్ రహదారి నుంచి ఉదండపాలెం, రూ.1.87 కోట్లతో డీపీఎన్ రహదారి నుంచి గంగరాం, పాల్తలగాం రోడ్లు పూర్తయ్యాయి. రూ. 1.41 కోట్లతో బోరుభద్ర- మలగాం రహదారి పనులు జరుగుతుండగా, రూ.54.84 లక్షలతో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి కూడలి నుంచి కాపుగోదాయవలస, లక్ష్మీపురం రహదారి పనులు ప్రారంభం కావాల్సి ఉంది. ఏళ్ల నుంచి ఉన్న సమస్యలు పరిష్కారం కావడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

త్వరితగతిన పనులు.. మంజూరైన వంతెన రహదారుల పనులు త్వరితగతిన పూర్తిచేస్తాం. మరోవైపు జరుగుతున్న పనులను ఉన్నతాధికారులు, నాణ్యతావిభాగం పరిశీలిస్తోంది. కొద్ది రోజుల్లో సంతబొమ్మాళి మండలంలో కాపుగోదాయవలస- లక్ష్మీపురం రహదారి పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. – అల్లు చంద్రునాయుడు, డీఈఈ, పీఆర్ (పీఐయు), కోటబొమ్మాళి

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

సమస్య: కోటబొమ్మాళిలోని పలు వీధుల్లో తాగునీటికి ఇబ్బందులు తప్పలేదు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి. **- బెహరా రాజేష్, శివాలయంవీధి**

సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- కిల్లారి నారాయణ రావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో, కోటబొమ్మాళి** – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

? నందిగాం మండలం కాపుతెంబూరు పంచాయతీ లట్టిగాం అంగన్‌వాడీ కేంద్రం ఎదురుగా ఉన్న బోరుబావి గత 5 నెలలుగా మరమ్మతులకు గురైంది. **- దుపల వాలి, స్థానికుడు**

● క్షేత్రస్థాయిలో పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **- వర్ధన్, పంచాయతీ కార్యదర్శి, కాపుతెంబూరు** – న్యూస్‌టుడే, నందిగాం

నియోజకవర్గ నాయకుల వైఖరి నచ్చలేదు

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ నాయకులు వైఖరితో విసిగి రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు తెదేపా సీనియర్ నాయకుడు, ఆ పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి జల్లు చంద్రమౌళి తెలిపారు. ఉర్లాంలోని తన స్వగృహంలో గురువారం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సీనియర్లకు పార్టీలో సముచిత స్థానం, గౌరవం లభించడం లేదన్నారు. తనకు పార్టీపై గౌరవం ఉందని స్పష్టం చేశారు.

కాలుజారి పడుతున్నారు..

హిరమండలం మేజరు పంచాయతీ గాంధీనగర్-2 వీధిలో సీసీ కాలువలు లేకపోవడంతో మురుగు రోడ్డుపైకి చేరుతోంది. సీసీ రోడ్డు ఉన్నప్పటికీ ఇరువైపులా కాలువలు లేకపోవడంతో కుళాయిల నీరు నిల్వ ఉండి బురదగా మారి కాలుజారి పడుతున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అధికారులకు సమస్య విన్నవించినా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఎం.గోవిందరావు మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, హిరమండలం

ప్రమాదకర ప్రయాణం!

కొత్తూరు మండలం గొట్టిపల్లి, అడ్డంగి ప్రాంతాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు లగేజీ వాహనాల్లో ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. కొన్నిసార్లు వాహనాలు అదుపు తప్పితే పరిస్థితి ఏంటని పలువురు పేర్కొంటున్నారు. ఇలాంటి ప్రయాణాలపై అధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎస్సై వెంకటేశ్ వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

స్తంభాన్ని మార్చండి..

పాతపట్నం మేజరు పంచాయతీ అచ్యుతాపురం ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్తు స్తంభం శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి స్తంభాన్ని అక్కడి నుంచి తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని విద్యుత్తు శాఖ ఏఈ వద్ద ప్రస్తావించగా పరిశీలించి తగు చర్యలు చేపడతామన్నారు.– న్యూస్‌టుడే, పాతపట్నం

వ్యర్థాలతో నిండింది..

నరసన్నపేట మండలం ఉర్లాం మార్కెట్ కూడలి మీదుగా చింతపుట్టి సాగునీటి కాలువను స్థానికులు, వ్యాపారులు చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో నింపేస్తున్నారు. దీంతో సీజన్‌లో సాగునీరు సజావుగా సాగేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఉర్లాం పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

ప్రహరీ నిర్మించండి..

నందిగాం మండలం నరేంద్రపురం సమీపంలో వేణుగోపాలపురం గ్రామానికి వెళ్లిన రహదారి పక్కనే రైస్ మిల్లు నుంచి వస్తున్న ఊక కళ్లల్లో పడుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మిల్లుకు ప్రహరీ నిర్మిస్తే ఊక రహదారిపైకి చేరదని డిమాండ్ చేస్తున్నారు. రైస్ మిల్లు యజమానికి ప్రహరీ నిర్మించాలని ఆదేశిస్తామని తహసీల్దార్ పి.సోమేశ్వరరావు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

వాడవాడలా క్రిస్మస్ సంబరాలు

సారవకోట: ధర్మలక్ష్మీపురం చర్చిలో కొవ్వొత్తుల వెలుగులతో ఆరాధన

టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం క్రిస్మస్ వేడుకలు సందడిగా సాగాయి. ఉదయం నుంచే క్రైస్తవ సోదరులు చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు పాటలు ఆలపించారు. మత పెద్దలు ఆయన లోకానికి చెప్పిన సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం కేకులు కోశారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బాలలు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. పలుప్రాంతాల్లో మధ్యాహ్నం అన్నదానం చేశారు. – న్యూస్‌టుడే, బృందం

పోలాకి: రాళ్లపాడులో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

నందిగాం: ప్రార్థనలో పాల్గొన్న మత విశ్వాసులు

కొత్తూరు: విద్యుద్దీపాల వెలుగుల్లో పారాపురం ఆర్సీఎం చర్చి

సాగుకు అందని సహకారం

– న్యూస్‌టుడే, మెళియాపుట్టి,

వ్యవసాయ రంగంలో రైతులకు ఆర్థిక సహకారంతోపాటు యంత్ర పరికరాలను అద్దె ప్రాతిపదికగా అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి తుప్పు పట్టింది. పీఏసీఎస్‌ల పరిధిలో సన్న, చిన్నకారు రైతులు చేపట్టే సేద్యానికి యంత్రా పరికరాలు తోడ్పాటునివ్వాలని రూ.లక్షల విలువైన పరికరాలు మంజూరు చేశారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది నిర్వహణ భారంగా భావించి వాటిని మూలన పెట్టేయడంతో నిరుపయోగంగా మారాయి.

పీఏసీఎస్ పరిధిలో నిరుపయోగంగా వ్యయసాయ పరికరాలు

★ పీఏసీఎస్ పరిధి ఉండే సన్న, చిన్నకారు రైతులకు తక్కువ అద్దెకు పరికరాలు అందించాలని రూ.లక్షలు వ్యయంతో ట్రాక్టర్, దుక్కి సెట్, విత్తనాలు వేసే పరికరాలను కేటాయించారు. పదేళ్ల కిందట మంజూరైన యంత్రపరికరాల నిర్వహణను క్షేత్ర స్థాయి సిబ్బంది సాంకేతిక సమస్యల సాకుతో పట్టించుకోవడం లేదు.

మెళియాపుట్టిలో ట్రాక్టర్, వ్యవసాయ పరికరాలు

★ మెళియాపుట్టి మండలం కొసమాల పీఏసీఎస్ ఆవరణలో వినియోగానికి దూరంగా ఉన్న ట్రాక్టర్, విత్తన యంత్రం, దమ్ము సెట్, కొత్తూరు, హిరమండలం పీఏసీఎస్ పరిధిల్లో తుప్పు పట్టిన యంత్ర పరికరాలు దర్శనమిస్తున్నాయి. దీంతో అధికార యంత్రాగం పనితీరుకు అద్దం పడుతోంది.

చర్యలు తీసుకుంటాం.. గతంలో పీఏసీఎస్‌లకు యంత్ర పరికరాలు మంజూరు చేశాం. ప్రస్తుతం వాటి పరిస్థితి పరిశీలించి వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటాం. -సత్యనారాయణ, సీఈవో, డీసీసీబీ శ్రీకాకుళం

శ్రీవారికి నవనీత పూజలు

పాతపట్నంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. పది రోజులుగా స్వామి వారికి వివిధ రకాల పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. రోజూ నృత్య సంగీతం, కోలాటం, పల్లకీ సేవ, తిరువీధోత్సవం చేపడుతున్నారు గురువారం స్వామి వారికి నవనీతలేపనంతో అభిషేకం చేశారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

వేతనాలు పెంచాలని నిరసన

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట సమీప అర్లి టోల్ ప్లాజా సిబ్బంది వేతనాలు పెంచాలని, సౌకర్యాలు కల్పించాలని కోరుతూ గురువారం నిరసన దిగారు. పలువురు సిబ్బంది మాట్లాడుతూ యాజమాన్యం కనీస వేతనాలు చెల్లించడం లేదని, నెలకు అందిస్తున్న వేతనం సరిపోవడం లేదన్నారు. ఒక షిఫ్ట్‌లో గతంలో 11 మంది ఉండేవారని ప్రస్తుతం 8 మందితో పనిచేయిస్తున్నారని చెప్పారు. మౌలిక వసతుల లేక ఇబ్బంది పడుతున్నామన్నారు. ఏకరూప దుస్తులు ఇవ్వడం లేదని, విరిగిన కుర్చీల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయడం లేదన్నారు. వీరిపై సమస్యలపై కొంతమంది గుత్తేదారు లక్కీ భాస్కరరావుతో చరవాణిలో మాట్లాడారు. వేతనం పెంచుతామని హామీ ఇవ్వడంతో విధుల్లో చేరారు.

టోల్ ప్లాజా వద్ద ఆందోళన చేస్తున్న సిబ్బంది

కరెంటు తీగలు తాకుతున్నాయ్

నరసన్నపేట మండలం లుకులాం సమీపంలో రహదారి పక్కనే పనికి రాని మొక్కలు గుబురుగా పెరిగి విద్యుత్తు తీగలకు తాకుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. గాలులు వీచే సమయంలో కొమ్మలు తీగలకు తగిలి నిప్పు రవ్వలు పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని ఉర్లాం విద్యుత్తు ఉపకేంద్రం ఏఈ బాలకృష్ణ వద్ద ప్రస్తావించగా పరిశీలించి తగు చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. తెదేపా జిల్లా కార్యదర్శిగా నియమితులైన మాజీ ఎంపీపీ, గిరిజన సంఘ నాయకుడు బైరిసింగి లక్ష్మీనారాయణ గురువారం నిమ్మాడలోని మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనను అభినందించారు.



బైరిసింగిని అభినందిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

ఆదర్శనీయుడు టీఎస్ గుప్త

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు టీఎస్ గుప్త ఆదర్శనీయుడని పలువురు వక్తలు అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని స్థానిక గోరువాని చెరువు గట్టుపై ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా మిల్లర్ల సంఘ ప్రతినిధి తంగుడు జోగారావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల స్వేచ్ఛ హరించడం తగదు

కొత్తూరు, న్యూస్‌టుడే: మహిళల స్వేచ్ఛ హరించడం తగదని దళిత మహాసభ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టొంపల తిరుపతిరావు, పడాల నాగభూషణరావు అన్నారు. ఈమేరకు స్థానిక నాలుగు రహదారుల కూడలిలో ప్రతులను దహనం చేశారు.

ఎంఐఎస్ కోఆర్డినేటర్ల కార్యవర్గ ఎన్నిక

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: మండల విద్యాశాఖాధికారి కార్యాలయాల్లో పనిచేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్ల నూతన కార్యవర్గాన్ని టెక్కలిలో గురువారం ఎన్నుకున్నారు. పి.బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడిగా పి.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కె.ఉపేంద్ర, కోశాధికారిగా బి.రాంప్రసాద్, ఉపాధ్యక్షునిగా శశిరేఖ, సహాయకార్యదర్శిగా ఆర్.సంతోష్‌కుమార్, గౌరవ సలహాదారుగా ఎస్.గౌరీశంకర్‌లను ఎన్నుకున్నారు.

వైభవంగా మండల పూజ

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక సిద్ధాశ్రమంలో గురువారం మండల పూజ ఘనంగా జరిగింది. వేలాది మంది భక్తులతో ఆశ్రమం కిటకిటలాడింది. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సిద్ధాశ్రమ ప్రతినిధులు బోయిన ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే ఆనందం

కొత్తూరు, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక భావనతోనే ఆనందమని ప్రవచనకర్త యాలాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక విజ్ఞానభారతి పాఠశాల ఆవరణలో హిందూసమ్మేళనాన్ని నిర్వహించారు. హిందూధర్మం, ఔన్నత్యాన్ని వివరించారు. వైస్ ఎంపీపీ తులసీవరప్రసాద్, ప్రిన్సిపల్ కలమట శ్రీరాములు పాల్గొన్నారు.

అవస్థల నడుమ చదువులు

– న్యూస్‌టుడే, పాతపట్నం

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యను మెరుగుపరుస్తామన్న పాలకులు, అధికారుల మాటలు ఇక్కడ చెల్లడంలేదు. ఏడు దశాబ్దాలుగా వందల సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పూర్తి స్థాయిలో తరగతి గదులు, బెంచీలు, మరుగుదొడ్లు లేక అరకొర వసతులతో తప్పక విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా తమకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అన్నీ సమస్యలే

★ పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 780 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో బాలికలే 385 మంది వరకు ఉన్నారు. ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది 52 మంది ఉన్నా ఇక్కడ కేవలం 25 గదులు మాత్రమే ఉన్నాయి. మరో పది అదనపు తరగతి గదులు కావాల్సి ఉన్నప్పటికీ ఏడాది కాలంగా పనులు నిలిచిపోయాయి.

బెంచీలు లేక నేలపై కూర్చున్న విద్యార్థులు

★ పాఠశాలలో బెంచీలు లేకపోవడంతో విద్యార్థులు రోజంతా కింద కూర్చునే తరగతులు వింటున్నారు. ప్రధానంగా బాలికలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యాప్రగతిలో మంచి ఫలితాలు వస్తున్న కారణంగా పాతపట్నంతోపాటు సమీప గ్రామాల నుంచి విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. గతేడాది 10వ తరగతిలో ఒడియా విద్యార్థి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు.

★ పీఎంశ్రీలో మంజూరైన కిచెన్ షెడ్ నిర్మాణానికి కనీసం స్థలం లేని పరిస్థితి ఉంది. వంట నిర్వాహకులకు ఒక్క గదే ఉంది. బాలురకు ఇరుకైన మరుగుదొడ్లు, వందల మంది ఉన్నప్పటికీ క్రీడా మైదానం లేకపోవడంతో ఆటలకు దూరమయ్యారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.. పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించాం. స్థానిక ప్రధానోపాధ్యాయుల ద్వారా ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా వినతి పత్రాలు సమర్పించాం. త్వరలో సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. – సీహెచ్.తిరుమలరావు, ఎంఈవో, పాతపట్నం

క్రీడలతో మానసిక ఉల్లాసం

కొత్తూరు, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసం పొందుతారని కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్, ఎంపీడీవో బి.రాంబాబు అన్నారు. ఓండ్రుజోల గ్రామంలో సామాజికవేత్త బామిడి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను గురువారం వారు ప్రారంభించారు. ప్రారంభ మ్యాచ్‌లో బిసిరింగిపై కొత్తూరు జట్టు విజయం సాధించింది. ఈ టోర్నీలో వంద జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. స్థానిక నాయకులు బామిడి సుందరరావు, కృష్ణమూర్తి, వాలిపిల్లి వెంకటరమణ, దశరథరావు, కమలాకర్, నాగేంద్ర తదితరులున్నారు.

అధికారులు చొరవ చూపండి

పాతపట్నం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పలువురు తమ సమస్యలను తెలియజేస్తూ వినతి పత్రాలను ఎమ్మెల్యేకు అందించారు.

(c) eenadu

కూరగాయల ధరలు

కూరగాయల ధరలు: శ్రీకాకుళం రైతుబజారులో కూరగాయల నిన్నటి ధరలు (కిలో రూపాయల్లో) ★ టమాటాలు 50 ★ వంకాయలు 30/40 ★ బెండ 56 ★ పచ్చిమిర్చి 56 ★ కాకర 50 ★ బీర 54 ★ క్యాలీఫ్లవర్ 25/30 ★ క్యాబేజీ బుట్ట 30 ★ క్యారెట్ 36 ★ దొండ 30 ★ బంగాళదుంపలు 20 ★ ఉల్లిపాయలు 23/27 ★ గోరుచిక్కుడు 50 ★ ఆనప 20 ★ అరటికాయ(జత) 18 ★ గోల్కొండ చిక్కుడు 36 ★ అల్లం 90 ★ వెల్లుల్లి 140 ★ బీట్‌రూట్ 36 ★ క్యాప్సికమ్ 76 ★ కీరదోస 36 ★ పప్పుదోస 36 ★ కర్రపెండలం 30 ★ ముల్లంగి 30 –న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ పరిధిలోని మన్మథపురం, మెట్టక్కివలస ఫీడర్ మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ పి.యోగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

చెట్టు కొమ్మల తొలగింపు

శ్రీకాకుళం నగరం పీఎన్‌కాలనీ రోడ్డులో ఆర్‌అండ్‌బీ శాఖ సర్కిల్ కార్యాలయం ఆవరణలో చెట్టు కొమ్మలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు పర్యవేక్షక ఇంజినీరు పి.సత్యనారాయణ చెట్టు కొమ్మల్ని తొలగించాలని ఆదేశించారు. గురువారం యంత్రంతో పనులు చేపట్టారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

దేశ సమగ్రాభివృద్ధిలో వాజ్‌పేయీది చెరగని ముద్ర

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: దేశ సమగ్రాభివృద్ధిలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ చెరగని ముద్ర వేశారని భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు కొనియాడారు. వాజ్‌పేయీ జయంతి సందర్భంగా శ్రీకాకుళం నగరం సూర్యమహల్ కూడలిలో ఆయన విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతి గర్వించదగిన నాయకుడని ప్రశంసించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవిబాబ్జీ, జిల్లా మాజీ అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, కార్యదర్శి సింతు పాపారావు, చల్లా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వాజ్‌పేయీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, నాయకులు

దేవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు

శ్రీకాకుళం నగరం పాలకొండ రోడ్డు కోదండ రామాలయంలో పూజలందుకున్న ఉత్సవ విగ్రహాలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని పలు దేవాలయాల్లో ధనుర్మాసోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రత్యేక పూజల అనంతరం తిరుప్పావై, విష్ణు సహస్ర నామ పారాయణం చేస్తున్నారు. పాలకొండ రోడ్డులోని కోదండ రామాలయం, పీఎన్ కాలనీలోని నారాయణ తిరుమల, కలెక్టర్ బంగ్లా వద్ద కల్యాణ వెంకటేశ్వరాలయంలో క్రతువులు వైభవంగా సాగుతున్నాయి. చిన్న బజారు, డీసీసీబీ కాలనీ, మెండేటి వీధి, అరసవల్లి రహదారిలో రమ్యతిరుమల, జలగ రామమందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

బడుల్లో భయం.. భయం..

★ శిథిలావస్థకు చేరిన భవనాలు ★ తొలగించని అధికార యంత్రాంగం

– న్యూస్‌టుడే, పొందూరు, సరుబుజ్జిలి

చదువుల గుడిలో చిన్నారుల భవిత బిక్కుబిక్కుమంటూ సాగుతోంది. దశాబ్దాల కిందట నిర్మించిన పాఠశాల భవనాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటిని కూల్చకపోవడం, చిన్నారులు నిత్యం అక్కడే ఆడుకోవడంతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే భవనాలు కూల్చివేయాలని పంచాయతీరాజ్ అధికారులు నివేదికలిచ్చినా చర్యలు తీసుకోలేదు. ఆమదాలవలస నియోజకవర్గంలో శిథిలమైన భవనాల పరిస్థితిపై కథనం.

సరుబుజ్జిలి మండలం పెద్దపాలెం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో శిథిల భవనం

మండలాల్లో పరిస్థితి..

మండలం	ప్రభుత్వ బడులు	శిథిలమైన భవనాలు
పొందూరు	70	18
ఆమదాలవలస	99	37
బూర్జ	63	16
సరుబుజ్జిలి	53	15

నాడు - నేడుతో మూలకు..

గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు కింద కొన్ని భవనాలు మూలకు చేరాయి. కొత్తవి మంజూరు చేయడంతో పాతవి మూలకు చేరడంతో ప్రస్తుతం అవి కూలేదశకు సిద్ధంగా ఉన్నాయి. గతంలో వదిలేసిన భవనాల నిర్మాణాలు అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు అంటున్నారు.

నియోజకవర్గంలో పరిస్థితి

★ పొందూరు మండలం: లక్ష్మీపేట, గోరింట, తేలాపి, పొందూరు-12, తండ్యాం, దల్లవలస, బాణాం గ్రామాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల భవనాలు శిథిలమై అధ్వానంగా తయారయ్యాయి.

★ సరుబుజ్జిలి: మండలంలో 15 పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థకు చేరాయి. దీంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

★ ఆమదాలవలస: 43 పాఠశాలల్లో నిర్మాణాలు శిథిలావస్థకు చేరగా కేవలం ఐదుచోట్ల మాత్రమే తొలగించారు.

★ బూర్జ: నరేంద్రపురం, పీఎల్‌దేవిపేట, నారాయణపురంలో భవనాలు ప్రమాదకరంగా మారాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

శిథిలమైన భవనాల వివరాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచనలు అందించాం. – రాజారావు, డి.బాలరాజు, రాములు, ధనుంజయరావు, పొందూరు, సరుబుజ్జిలి, ఆమదాలవలస, బూర్జ మండల విద్యాశాఖాధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

?: శ్రీకాకుళం నగరంలో గుడి వీధికి వెళ్లే మార్గంలో కాలువపై పలకలు విరిగిపోయి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు, గుడివీధి ● కొత్త పలకలు అమర్చి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - పీవీవీడీ ప్రసాదరావు, కమిషనర్, శ్రీకాకుళం నగరపాలక సంస్థ – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

?: ఆమదాలవలస పురపాలక సంఘం పరిధి చింతాడ ఎస్సీ కాలనీ శివారు వీధిలో కాలువలు లేక మురుగునీరు రహదారిపై నిలిచిపోతోంది. - రాము, స్థానికుడు ●: త్వరలోనే మురుగుకాలువలు ఏర్పాటు చేస్తాం. - జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

?: ఆమదాలవలస పురపాలక సంఘం పరిధి కృష్ణాపురం వెళ్లే ప్రధాన రహదారిలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. - శ్రీను, స్థానికుడు. ●: పరిశీలించి, విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు చేపడతాం. - టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస. - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

?: మండల కేంద్రం బూర్జ ప్రధాన వీధితోపాటు పలు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలకు అమర్చిన దీపాలు వెలగడం లేదు. - స్థానికులు, బూర్జ ●: పరిశీలించి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, బూర్జ - న్యూస్‌టుడే, బూర్జ

పూడిక తీశారు.. వదిలేశారు

శ్రీకాకుళం నగరంలోని వనవే ట్రాఫిక్ రహదారి నుంచి డీసీసీబీ కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డుకు ఆనుకుని ఉన్న కాలువలో ఇటీవల నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బంది పూడిక తీసి బయట వేశారు. అక్కడి నుంచి తొలగించకపోవడంతో రహదారి అపరిశుభ్రంగా మారడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

గుంతలు లేవనుకున్నారా..!

మండలంలోని తుద్దలి నుంచి కొల్లివలస మధ్య ప్రధాన రహదారిలో గుంతలు ప్రయాణికులను భయపెడుతున్నాయి. ఇటీవల ఉన్నివలస నుంచి కొల్లివలస మధ్య ప్రధాన రహదారిలో గుంతలను పూర్తి మరమ్మతు అనిపించారు. టీటీరామాపేట, నీలాదేవిపురం కూడలి, అప్పలపేట, మదనాపురం కూడలి, కొండపేట, పాలవలస, లక్కుపురం, మర్రిపాడు, కూడళ్ల వద్ద పెద్దపెద్ద గుంతలున్నా పూడ్చలేదు. ఇందుకోసం ప్రభుత్వం రూ.5లక్షల నిధులు మంజూరు చేసినా చర్యలు తీసుకోలేదు. దీనిపై ఆర్‌అండ్‌బీ జేఈ ఆంజనేయ నాయక్‌తో ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బూర్జ

శిథిలమైంది.. కూల్చేయండి సారూ..!

ఆమదాలవలస పట్టణ పారిశ్రామిక వాడలో సుమారు 60 ఏళ్ల కిందట నిర్మించిన తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది. పిల్లర్లు బీటలు వారి, పెచ్చులూడి ఓ వైపు ఒరిగి ఉండటంతో ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి కూల్చివేయాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ టి.రవి వద్ద ప్రస్తావించగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, ఆమదాలవలస

వీరు మారరు.. ట్రాఫిక్ సమస్య తీరదు..

ఆమదాలవలస పట్టణ ప్రధాన రహదారి వద్ద వ్యాపారులు ఇష్టానుసారంగా సరకు లారీలను గంటల కొద్దీ రోడ్డుపై నిలిపి వస్తువులు, బస్తాలు దింపుతున్నారు. అసలే ఇరుకు రోడ్లతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రైళ్లు ఎక్కాల్సిన వారు సమయానికి రైల్వేస్టేషన్‌కు చేరుకోలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. దగ్గర్లోనే పోలీస్ సర్కిల్ కార్యాలయం ఉన్నా ట్రాఫిక్ నియంత్రించలేకపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ విషయమై ఎస్‌ఐ బాలరాజు వద్ద ప్రస్తావించగా సమస్యను పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

నమ్మండి.. ఇది మురుగు కాలువే

పొందూరు మండలం లైదాం పంచాయతీ కొల్లిపేటలో మురుగుకాలువ ధ్వంసమై అధ్వానంగా మారింది. దీంతో ఇళ్లలోని వాడుకనీరు రహదారిపైకి చేరి దుర్వాసన, దోమల బెడద పెరిగిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువ నిర్మాణం చేపట్టాలని వారు కోరుతున్నారు. విషయాన్ని ఎంపీడీవో వాసుదేవరావు దృష్టికి తీసుకెళ్లగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు

3న రేలారే రేలా..

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని బాపూజీ కళా మందిరంలో వచ్చే నెల 3న గాయకుడు పి.రఘు ఆధ్వర్యంలో రేలారే రేలా పేరిట ఉత్తరాంధ్ర పల్లె జానపదాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీకాకుళ రంగస్థల కళాకారుల సమాఖ్య ప్రతినిధులు రామలింగస్వామి, పన్నాల నరసింహమూర్తి, బి.రామచంద్రదేవ్ తెలిపారు. ఇందులో భాగంగా పింఛన్లు, వస్త్రాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

జూదరుల అరెస్టు

గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: గార మండలం శ్రీకూర్మం పంచాయతీ చింతువలస సమీపంలో గురువారం జూదమాడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నామని ఎస్సై సీహెచ్ గంగరాజు తెలిపారు. వారి వద్ద రూ.7,300 స్వాధీనం చేసుకున్నామన్నారు.

పొందూరు: సీఎంసీ చర్చిలో ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రార్థనలు

శ్రీకాకుళం: సెయింట్ లూథరిన్ చర్చిలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

రణస్థలం: డబ్ల్యూఎంఈ చర్చిలో జరిగిన వేడుకల్లో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

ఏసయ్య జననం.. ఆనంద పరవశం..

శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల పరిధిలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం మత పెద్దలు వాక్యోపదేశం చేశారు. కేకులు కోసి శుభాకాంక్షలు తెలిపారు. శాంతాక్లాజ్ వేషధారణలో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాకుళం నగరంలోని ట్రినిటీ బాప్టిస్టు, తెలుగు బాప్టిస్టు, కీస్టోన్ చర్చిల్లో సంబరాలు కనుల పండువగా జరిగాయి. సహాయమాతాలయం, సెయింట్ జాన్ లూథరిన్, సెయింట్ థామస్ చర్చిల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. క్రైస్తవ ఆరాధన కేంద్రం, లివింగ్ వాటర్స్ పెంతెకోస్తు పరిశుద్ధత మందిరం, ఫెయిత్ హోం చర్చిల్లో వేడుకలు వైభవంగా సాగాయి. పెనుయేలు ప్రార్థనా సహవాస మందిరం, క్రైస్తవ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

శ్రీకాకుళం నగరం సహాయ మాతాలయంలో వాక్యోపదేశం చేస్తున్న మత పెద్ద

వైద్య శిబిరానికి స్పందన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

పొందూరు, న్యూస్‌టుడే: ఉచిత వైద్య సేవలు ప్రజలకు ఉపయోగకరమని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పట్టణంలోని వేద స్కూల్ ఆవరణలో గురువారం ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జెమ్స్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన మెగా వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ట్రస్టు ఛైర్మన్ సప్పటి అన్నపూర్ణ, తెదేపా మండలాధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహనరావు, సర్పంచి రేగిడి లక్ష్మి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

వాండ్రంగి కూడలి వద్ద వాహనాలను పరిశీలిస్తున్న ఎస్.ఐ. సందీప్‌కుమార్

జి.సిగడాం, న్యూస్‌టుడే: వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. సందీప్‌కుమార్ తెలిపారు. జి.సిగడాం మండలం వాండ్రంగి, పాలకండ్యాం, మెట్టవలస కూడళ్ల వద్ద గురువారం పలు వాహనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన పత్రాలు పక్కాగా ఉండాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు.

జలాశయాలు.. తీరుతాయా రైతుల ఆశలు..!

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం, సరుబుజ్జిలి

కర్షకులకు అందని సాగునీరు

మెట్ట ప్రాంతాల్లో సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జలాశయాలను ఏర్పాటు చేసింది. కానీ వాటి నుంచి చుక్క నీరు కూడా అందడం లేదు. గత వైకాపా సర్కారు వాటివైపే చూడలేదు. కనీసం కూటమి ప్రభుత్వంలోనైనా వీటిని అభివృద్ధి చేసి, రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందిస్తారని ఆశతో కర్షకులు ఎదురు చూస్తున్నారు.

వెన్నెలవలస జలాశయం

వెన్నెలవలస..

సరుబుజ్జిలి మండలంలోని వెన్నెలవలస జలాశయం రైతులకు ఉపయోగపడటం లేదు. సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ జలాశయం గిరిజన గ్రామం ఎగువ ప్రాంతంలో నిర్మించారు. ఐరోపా ఆర్థిక సహాయంతో రూ.64 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో 1987 ఆగస్టు 24న అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి కృష్ణమూర్తి శంకుస్థాపన చేశారు. 7 కిలోమీటర్ల పొడవున ఉన్న అటవీశాఖ ప్రాంతంలో కురిసిన వర్షపు నీటిని జలాశయానికి మళ్లించి 10 నుంచి 12 గ్రామాల రైతులకు సాగునీరు అందించాలన్నది ఈ పథకం ముఖ్య ఉద్దేశం. వెన్నెలవలస, శ్రీరామవలస కొండ నడుమ గట్టును నిర్మించి జలాశయానికి రెండువైపులా కాలువలు నిర్మించారు. కొంత కాలం తరువాత జలాశయంవైపు ఏ ప్రభుత్వం చూడకపోవడంతో మరుగునపడింది.

గజ్జిలిగెడ్డ..

బూర్జ మండలం పెద్దపేట పంచాయతీ పరిధి బొమ్మిక గజ్జిలిగెడ్డ జలాశయం నిర్మాణం చేపట్టారు. దీంతో నాలుగు పంచాయతీల్లో 12 గ్రామాలకు చెందిన రైతులకు చెందిన 1000 ఎకరాలకు సాగునీరు అందుతోంది. ప్రధాన ద్వారం వద్ద షట్టరు మరమ్మతులకు గురవడంతో నీరు దిగువకు వెళ్లిపోతోంది. ఇది ఉన్నా ఉపయోగపడటం లేదని, ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సాగునీరు అందించాలని కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం..

సరుబుజ్జిలి, బూర్జ మండలాల్లో ఉన్న జలాశయాల అభివృద్ధి చేపట్టేందుకు ప్రభుత్వానికి నివేదిక అందించాం. నిధులు మంజూరైన వెంటనే వీటిని అభివృద్ధి చేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందిస్తాం. – దాలయ్య, ఏఈ, నీటిపారుదల శాఖ

ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా..?

అధ్వాన రోడ్లు, మితిమీరిన వేగం, పరిమితికి మించిన ప్రయాణాలతో ప్రమాదాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. అయినా చాలామందిలో మార్పు మాత్రం రావడం లేదు. ఇందుకు ఉదాహరణ ఈ చిత్రమే.. బూర్జ మండలం ఓవీపేట ఆదర్శ పాఠశాలకు ఆటో వెనుక ఇలా వేళాడుతూ ప్రమాదకరంగా విద్యార్థులు ప్రయాణం సాగిస్తున్నారు. పదుల సంఖ్యలో విద్యార్థులను కుక్కేస్తున్నారు. ప్రత్యామ్నాయం లేక విద్యార్థులు తప్పనిసరై ఇలా ప్రయాణించాల్సి వస్తోంది. పోలీసులు సైతం చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ఈ విషయమై ఎస్సై ఎం.ప్రవల్లిక మాట్లాడుతూ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లేవారిపై చర్యలు తప్పవన్నారు. – న్యూస్‌టుడే, బూర్జ



దుర్వాసనతో స్వాగతం

పొందూరు మండలం మొదలవలస గ్రామంలోకి వెళ్లే రహదారి పక్కన చెత్త నిల్వలతో దుర్వాసన వ్యాపిస్తోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గ్రామంలో చెత్త నుంచి సంపద కేంద్రం ఉన్నప్పటికీ వ్యర్థాలను రోడ్డు పక్కన పడేస్తున్నారని వాపోతున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు చేపడతామని తెలిపారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు పనులకు శంకుస్థాపన

రణస్థలం, న్యూస్‌టుడే: మండలంలోని బండిపాలెంలో అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు, రణస్థలం సర్పంచి పిన్నింటి భానోజీనాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహం నిర్మించడం సంతోషకరమన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న భానోజీనాయుడు, ఇతర ప్రతినిధులు

పొంచి ఉన్న ప్రమాదం..



పొందూరు మండలం చిన్న బొడ్డేపల్లి రైల్వే అండర్ పాసేజ్ పక్కన ఉన్న హైవోల్టేజీ విద్యుత్తు స్తంభానికి పనికిరాని మొక్కలు వ్యాపించాయి. విద్యుత్తు తీగలు తగిలి ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వీటిని తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. విద్యుత్తుశాఖ ఏఈ సుధీర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

కందివలస గెడ్డ కనుమరుగు..!

నిర్మాణాలతో ఎక్కడికక్కడే ఆక్రమణలు

– న్యూస్‌టుడే, రణస్థలం

జిల్లా ముఖద్వారమైన రణస్థలం మండలంలో భూముల విలువ అమాంతం పెరిగింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ నగరాలకు సమీపంలో ఉండటం, జాతీయ రహదారి ఆనుకుని ఉండటంతో ప్రభుత్వ స్థలాలు పరులపాలవుతున్నాయి. ఎక్కడ చిన్న జాగా కనిపించినా ఆక్రమించేసి శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారు. పంట పొలాల్ని ఇళ్ల స్థలాలుగా మార్చి స్థిరాస్తి వ్యాపారులు వెంచర్ల పక్కనే ఉన్న గెడ్డలు, వాగులు, చెరువులు, రహదారులను కప్పేసి కబ్జా చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణ కందివలస గెడ్డ ఆక్రమణలే..

● పైడిభీమవరం, చిట్టివలస రెవెన్యూ పరిధిలోని కందివలస గెడ్డ పూర్తిగా ఆక్రమణకు గురైంది. జిల్లా సరిహద్దు ప్రాంతమైన గెడ్డ పక్క నుంచి భారీ రహదారి నిర్మించి రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో గెడ్డ ఆక్రమణకు గురైంది. ఇందులో నిర్మాణాల కారణంగా వర్షాకాలంలో నీటి ఉద్ధృతికి జాతీయ రహదారిపైకి వచ్చే ప్రమాదముంది. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలంలోని గెడ్డ పరీవాహక గ్రామాలకు నీరు పోటెత్తే ఆస్కారం ఉంది. దోనిపేట పరిధిలో మెంటాడ సమీపంలో సముద్ర తీరం అంచువరకు ఆక్రమించి చదును చేసేస్తున్నారు. డి.పట్టాల పేరుతో ఇష్టం వచ్చినట్లు ఆక్రమించేస్తున్నారు. సీఆర్‌జెడ్ నిబంధనలు పాటించడం లేదు. 'కందివలస గెడ్డ అంచున రహదారి నిర్మాణానికి జలవనరుల శాఖ అనుమతినిచ్చింది. తీరంలో ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని రెవెన్యూ సిబ్బందితో పరిశీలన చేయిస్తాం' అని తహసీల్దారు కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.

కందివలస గెడ్డను ఆక్రమించి నిర్మాణం జరిపిన రహదారి

వసతిగృహం కూల్చివేత

శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఆవరణలో శిథిలావస్థకు చేరిన వసతిగృహ కూల్చివేత పనులు పొక్లెయిన్ సాయంతో ప్రారంభించారు. గతంలో ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుండటంతో ప్రిన్సిపల్ పోలీసులు, అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై 'ఈనాడు'లో కథనం ప్రచురితమవడంతో కదలిక వచ్చింది. వసతిగృహం నిర్వహించడానికి వీలుగా కొత్త భవన నిర్మాణం చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

(c) eenadu

ఈనాడు
తిరుపతి
శుక్రవారం డిసెంబరు 26, 2025

నేడు సీఎం చంద్రబాబు పర్యటన



తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నాయుడు ఒకరోజు పర్యటన నిమిత్తం శుక్రవారం తిరుపతికి రానున్నారు. ఉదయం 8.10 గంటలకు ఉండవల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 9.35 గంటలకు ఎస్వీ వ్యవసాయ కళాశాలకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి 10.05 గంటలకు సంస్కృత విద్యాపీఠానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు భారతీయ విజ్ఞాన సమ్మేళనం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.10 గంటలకు జిల్లా పోలీసు నూతన కార్యాలయం ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1.35 గంటలకు బైరాగిపట్టెడలోని తెదేపా మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ నివాసానికి వెళ్లి ఎన్టీఆర్ రాజు కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. మధ్యాహ్నం 2.05 గంటలకు తిరుగు ప్రయాణం కానున్నారు. నగరంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.

ఏడుకొండల వాడా..!

భూదేవి కాంప్లెక్స్ వద్ద రద్దీ

క్యూలైన్లో ఇబ్బంది పడుతున్న బాలుడు

వరుస సెలవులతో తిరుమలకు భక్తులు పోటెత్తారు. స్వామి దర్శనానికి టోకెన్లు పొందడానికి తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. భక్తులు భారీగా తరలిరావడంతో భూదేవి కాంప్లెక్స్ వద్ద స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. – న్యూస్‌టుడే, తిరుపతి (తితిదే)

అలిపిరి వద్ద బారులు తీరిన వాహనాలు

రోదిస్తున్న చిన్నారి

15 ఏళ్ల తర్వాత పోలీసు సొంత భవనం

నేడు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

నూతనంగా నిర్మించిన జిల్లా కార్యాలయం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: పోలీసుశాఖ పాలన ఇకపై సొంత భవనం నుంచి సాగనుంది. పోలీసు కవాతు మైదానంలో జిల్లా పోలీసు కార్యాలయాన్ని రూ.6.41 కోట్లతో నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎస్పీ కార్యాలయం, దాదాపు 120 మంది కూర్చొనేలా ఆడిటోరియం, ఎస్పీ కార్యాలయం, ప్రముఖులు వేచి ఉండే హాల్ ఏర్పాటు చేశారు. మొదటి అంతస్తులో అదనపు ఎస్పీ, పరిపాలన కార్యాలయం ఉంటుంది. రెండో అంతస్తులో డీసీఆర్‌బీ, ఐటీ కోర్ టీమ్ కార్యాలయాలు ఉంటాయి. అక్కడే మినీ కాన్ఫరెన్స్ హాల్ నిర్మించారు. ఆ భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించనున్నారు.

కొత్త వ్యాపారానికి ఆర్‌సీ పొందొచ్చిలా..!

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కొత్తగా వ్యాపారం చేయాలని భావించే వారికి ఏ విధంగా ప్రారంభించాలన్న విషయమై ఎన్నో సందేహాలుంటాయి. ప్రధానంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ) ఎక్కడ పొందాలి..? ఎలా పొందాలన్న వివరాలు తెలియక పడుతుంటారు. జీఎస్టీ అమలుకు ముందు వీటి కోసం నానా తంటాలు పడాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఆర్‌సీ పొందే ప్రక్రియను కేంద్రం మరింత సులభతరం చేసింది. ● ఆధార్, పాన్ నంబర్లతో పాటు ఇంటి యజమాని ఆధార్ నంబరు, ఇంటి మున్సిపల్ పన్ను రసీదు వివరాలను జీఎస్టీ రిజిస్ట్రేషన్ సైట్‌లో నమోదు చేయాలి. ● అనంతరం దరఖాస్తుదారుని ఫోన్ నంబరుకు వచ్చిన ఓటీపీని నమోదు చేయాలి. ● నెలకు రూ.2.50 లక్షలలోపు ఐటీసీ (ఇన్‌పుట్ క్రెడిట్) కోరే వ్యాపారులైతే కాంపోజిషన్ డీలరు.. రూ.2.50 లక్షలు మించి, ఐటీసీ కోరే వారైతే రెగ్యులర్ డీలరు(జీఎస్టీ)గా లైసెన్సు తీసుకోవాలి. ● ఏ తరహా వ్యాపారం చేయనున్నారో, విక్రయించే సరుకులు, దుకాణ చిరునామా వివరాలు పొందుపరచాలి. ● దరఖాస్తు చేసిన వారంలోగా లైసెన్సు మంజూరవుతుంది. ● కాంపోజిషన్ డీలర్ అయితే ప్రతి మూడు నెలలకోసారి అమ్మకాలపై ఒక శాతం పన్ను చెల్లిస్తూ రిటర్న్స్ దాఖలు చేయాలి. ● రెగ్యులర్ డీలర్ అయితే ప్రతి నెల 20వ తేదీలోగా గత నెలలో అమ్మకాలు, కొనుగోళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచి జీఎస్టీ చెల్లిస్తూ రిటర్న్స్ దాఖలు చేయాలి. లేకుంటే రూ.2500 వరకు జరిమానా విధిస్తారు.

పునాదుల్లో వదిలేశారు.. పూర్తయ్యాక మేల్కొన్నారు..

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతిలోని న్యూ మారుతీనగర్‌లో ఇటీవల నిర్మిస్తున్న ఆరు అంతస్తుల భవనమిది. ఇంకా పనులు పూర్తి కాకముందే సున్నం వేసి నగరపాలిక రెవెన్యూ విభాగాన్ని సంప్రదించి పన్ను కూడా వేసుకున్నారు. ఇప్పుడు ప్రణాళిక విభాగం అధికారులు వచ్చి నిబంధనలకు విరుద్ధంగా భవనం నిర్మించారని గోడలపై బీపీఎస్ అని రాశారు.

ఇలా ఈ ఒక్క భవనమే కాదు.. నగరంలో సుమారు 3 వేల ఇళ్లను గుర్తించి బీపీఎస్ అని రాస్తున్నారు.

3 వేల భవనాలకు బీపీఎస్ రాతలు

● నగరంలో ఎన్జీవో కాలనీలో ఓ భవనం అదనపు అంతస్తు నిర్మించారని ఇటీవల ప్రణాళిక విభాగపు అధికారులు గుర్తించారు. సిబ్బందితో వెళ్లి సెలవు రోజున పైఅంతస్తును కూల్చివేశారు. యజమాని బీపీఎస్ కోసం దరఖాస్తు చేసినా.. ఖాతరు చేయకుండా కూల్చేయడంతో ఆయన రూ.15లక్షల నష్టపోవాల్సి వచ్చింది.

ఈ రెండు ఉదాహరణలే తిరుపతి నగరపాలిక పట్టణ ప్రణాళిక విభాగం పనితీరుకు అద్దంపడుతున్నాయి. అక్రమ భవనాల విషయంలో తీసుకుంటున్న చర్యలు సరైనవే అయినా.. పునాదుల దశలో గుర్తించకుండా.. పూర్తయ్యాక రంగంలోకి దిగడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అక్రమ భవనాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ప్రభుత్వం వీటి విషయంలో కఠినంగా వ్యవహరిస్తుండటంతో ఇప్పుడు కూల్చివేతలు, బీపీఎస్ కోసం పరుగులు పెడుతున్నారు. అప్పుడు మామూళ్లు తీసుకొని.. ఇప్పుడు కూల్చివేతలు చేపట్టడంతో యజమానులు తలలు పట్టుకుంటున్నారు. పునాదుల దశలో భవన నిర్మాణదారులను తప్పుదోవ పట్టించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్ములో 10 శాతం తమకు ఇస్తే నిరభ్యంతరంగా ఇళ్లు కట్టుకోవచ్చని ఏమార్చుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

న్యూమారుతీనగర్‌లో నిర్మించిన భవనం

బీపీఎస్ అని ముద్రించిన అధికారులు

ఆ అధికారి కనుసన్నల్లోనే..

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేసే పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు, ఉద్యోగులు ఒక మాఫియాగా మారి దందాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నగరంలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న భవనాలు, నిర్మాణ అనుమతులకు దరఖాస్తు చేయకుండానే అపార్ట్‌మెంట్‌లు, వాణిజ్య భవనాల నిర్మాణాలు శరవేగంగా జరిగిపోయాయి. అప్పటి నేతలు, కార్పొరేటర్ల అనుమతితో వేల సంఖ్యలో అనధికారిక భవనాలు వెలిశాయి. ఈ వ్యవహారంలో అప్పట్లో పనిచేసిన ఓ పట్టణ ప్రణాళికాధికారి మాఫియాకు సారథ్యం వహించినట్లు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయనపై విచారణకు ఆదేశించి బదిలీ చేశారు. అయినా తన కంచుకోటను కాపాడుకోవడానికి తనకు అనుకూలంగా ఉన్న అధికారుల్ని నగరపాలికకు రప్పించుకుని సాగిస్తున్నట్లు చెబుతున్నారు.

ఏసు జననం.. లోక పావనం

తిరుపతి ఖాదీకాలనీలోని జగన్మాత చర్చిలో ప్రార్థనలు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం రాత్రి నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తిరుపతి ఖాదీ కాలనీలోని జగన్మాత చర్చి, రాజన్న పార్కు వద్ద ఉన్న సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి, అమరావతి నగర్‌లోని వెస్ట్ చర్చి, సింగాలగుంట, చెన్నారెడ్డి కాలనీ, జీవకోన, కొర్లగుంట తదితర ప్రాంతాల్లోని చర్చిలను సుందరంగా ముస్తాబు చేశారు. పాస్టర్లు ఏసు బోధనలు వినిపించారు. భక్తి గీతాలు, ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి నెలకొంది. – న్యూస్‌టుడే, తిరుపతి (బైరాగిపట్టెడ)

తడలోని సెయింట్ జాన్స్ లూథరన్ చర్చిలో ఏసు జనన వృత్తాంతం

మహా.. ఆశలు

చర్చంతా గ్రేటర్ తిరుపతిపైనే..

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి మహానగరం దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయి. సీఎం చంద్రబాబు ఆదేశాలతో నగరపాలక కౌన్సిల్ ఆమోదించిన గ్రేటర్ ప్రతిపాదనలను ఈనెల 4న రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కోసం అమరావతికి దస్త్రం వెళ్లినట్లు తెలుస్తోంది. ఇప్పటికే గ్రేటర్ ఆలోచన ఆలస్యమైందని, ముఖ్యమంత్రి చొరవతో త్వరగా గ్రేటర్ ప్రకటన వెలువడాలన్న ఆశ జిల్లా వాసుల్లో కనిపిస్తోంది.

ప్రతిపాదిత గ్రేటర్ పరిధి

అభివృద్ధి అవకాశాలు

ఆధ్యాత్మిక నగరంగా ఉన్న తిరుపతిని కేంద్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటీగా ప్రకటించి చేయూతనిస్తుండటంతో శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. వ్యాపార, వాణిజ్య, విద్య, ఉద్యోగ, ఉపాధి, పారిశ్రామిక, పర్యాటక, అధ్యాత్మిక అవకాశాలు అపారం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉండటంతో వలసజీవుల సంఖ్య నానాటికీ పెరిగి ఇది మరింత పెరగనుంది. నగరంలో ఇళ్లు, ఇంటి స్థలాల లభ్యత కష్టతరంగా మారడంతో ఇప్పటికే 30 శాతం మంది శివారు, నగర పొలిమేరల్లోని పంచాయతీలకు తరలి వెళ్తున్నారు. శివారు పంచాయతీల్లోని 95 శాతం మంది తిరుపతిలో వృత్తి, వ్యాపారం, ఉద్యోగం చేస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. రానున్న రోజుల్లో యాత్రికుల సంఖ్య లక్షన్నరకు చేరనున్న నేపథ్యంలో 'గ్రేటర్' వసతులు తప్పనిసరి.

నగర జనాభా పెరుగుదల ఇలా

ఏడాది	జనాభా	శాతం
1971	65,843	--
1981	1,15,244	57
2001	2,28,202	50
2011	3,74,260	61
2025	5,00,000	74

జనసాంద్రత చ.కి.మీ.కు 14 వేలమంది

విస్తరణ చ.కి.మీ.లలో

- పురపాలిక ఏర్పాటు (1886) సమయంలో 16.79
- 2013లో మూడు పంచాయతీల విలీనంతో 27.44
- ఇటీవల శెట్టిపల్లె విలీనంతో 30.17

ప్రతిపాదనలు ఇలా..

ఇరుకు రోడ్లు, భవనాలతో నగర పరిధి విస్తరణే శరణ్యం అవుతోంది. తాజాగా తిరుపతి గ్రామీణ, రేణిగుంట, చంద్రగిరి, ఏర్పేడు, రామచంద్రాపురం మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలను కలుపుతూ 284 చ.కి.మీ. విస్తరణకు ప్రతిపాదించారు. హంద్రీనీవా, బాలాజీ రిజర్వాయర్, మల్లెమడుగు నీటి సరఫరా ఆలోచనలు కలిసిరానున్నాయి.

ఆధ్యాత్మికత.. ఆధునికత.. విజ్ఞాన వీచిక

ముస్తాబైన సభా ప్రాంగణం

ఈనాడు డిజిటల్, తిరుపతి; తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్రాచీన భారతీయ జ్ఞాన సంపదకు, ఆధునికశాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలకు మధ్య వారధిని నిర్మిస్తూ.. దేశ వైజ్ఞానిక సత్తాను ప్రపంచానికి చాటేందుకు తిరుపతి వేదిక సిద్ధమైంది. 'విజ్ఞాన భారతి' ఆధ్వర్యంలో కేంద్రం సహకారంతో నిర్వహిస్తున్న 'భారతీయ విజ్ఞాన సమ్మేళనం (బీవీఎస్) - 2025' ఈనెల 26 నుంచి 29 వరకు తిరుపతిలోని సంస్కృత విశ్వవిద్యాలయంలో జరగనుంది. 'సమగ్ర వికాసానికి భారతీయ దృక్పథం' అనే ప్రధాన లక్ష్యంతో ఆధ్యాత్మిక నగరిలో ఈ వైజ్ఞానిక కుంభమేళా కొలువుదీరనుంది.

స్టాల్‌లో సిద్ధమవుతోన్న యుద్ధ ట్యాంక్ నమూనా

చర్చించనున్న 12 విభిన్న అంశాలు

● నిరామయత్వం (వన్‌హెల్త్): ఆయుర్వేదం, వృక్ష, పశు ఆయుర్వేదాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం. ● గణితం – ఖగోళశాస్త్రం: సున్నా, దశాంశ పద్ధతి వంటి భారతీయుల గొప్పతనంపై విశ్లేషణ. ● వాస్తు విజ్ఞానం: ప్రకృతికి అనుగుణంగా భవన నిర్మాణ శాస్త్రం. ● భాషా విజ్ఞానం: భారతీయ భాషల పరిణామం, శాస్త్రీయత. ● కృషి–పశుపాలన: సంప్రదాయ వ్యవసాయం, పశుసంవర్ధకంలో మెలకువలు. ● ధాతు విజ్ఞానం (మెటలర్జీ): లోహశాస్త్రంలో భారతదేశం సాధించిన ప్రగతి. ● పర్యావరణ పరిరక్షణ: ప్రకృతిని కాపాడుకునే ప్రాచీన జీవన విధానాలు. ● వాయుమండల – సాగర విజ్ఞానం: వాతావరణం, సముద్ర శాస్త్రాల్లో భారతీయ వారసత్వం. ● కళా విజ్ఞానం: నృత్యం, సంగీతం వెనుక ఉన్న భౌతికశాస్త్ర సూత్రాలు. ● లోక పరంపర: గ్రామీణ వృత్తులు, హస్తకళల్లో దాగి ఉన్న విజ్ఞానం. ● అక్షయ శక్తి: పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం. ● నీతి – వార్త: శాస్త్ర సాంకేతిక విధానాలు, మేధో సంపత్తి హక్కులు.

ప్రత్యేక ఆకర్షణలు ఇలా

● బి.వి.ఎస్. ఎక్స్‌పో: ఇస్రో, డీఆర్డీఓ, సీఎస్ఐఆర్, ఐఐటీల నుంచి ఆధునిక సాంకేతిక ప్రదర్శనలు

● సైన్స్ బుక్ ఫేర్: వెయ్యికి పైగా శాస్త్రీయ గ్రంథాలతో నిర్వహించే ఈ ప్రదర్శన పుస్తకప్రియులకు కనువిందు చేయనుంది.

● సైన్స్ మ్యాజిక్ షో: నిత్యజీవితంలో సైన్స్ గొప్పతనాన్ని వివరించే అద్భుత ప్రయోగాలు.

● దేశవ్యాప్తంగా 6 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం 'నో యువర్ హెరిటేజ్' పేరుతో పోటీలు

● భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలనుకునే విద్యార్థులకు, పరిశోధకులకు ఈ సమ్మేళనం ఒక అద్భుతమైన వేదికగా నిలవనుంది.

సంచార వైద్య సేవలకు జబ్బు

మూలకు చేరిన మొబైల్ వెటర్నరీ వాహనాలు

నాయుడుపేటలో నిరుపయోగంగా వాహనం

నాయుడుపేట, న్యూస్‌టుడే: పశువులకు వైద్య సేవలందించడానికి ఏర్పాటు చేసిన మొబైల్ వెటర్నరీ వైద్య సేవలు మారుమూల పల్లెల్లో రైతులకు అందని ద్రాక్షగా మారింది. పలుచోట్ల వాహనాలు మరమ్మతులకు గురికావడం, మరికొన్నిచోట్ల వైద్యులు లేకపోవడం, సిబ్బంది, మందుల కొరత వంటి కారణాలు వల్ల సంచార పశువైద్య సేవలు ఆశించిన స్థాయిలో అందడం లేదు.

వివరాలిలా..

- జిల్లాలో పశువుల సంఖ్య: 2.59 లక్షలు
- జీవాలు: 11.34 లక్షలు
- ఎంవీయూ వాహనాలు: 13
- పల్లెల్లో తిరుగుతున్నవి: 07

మరమ్మతులకు గురైనా..: నాయుడుపేట కేంద్రంగా ఏర్పాటు చేసిన మొబైల్ వాహనం డాక్టర్ దీర్ఘకాలంగా సెలవులో ఉండటం, వాహనం మరమ్మతులకు గురికావడంతో కొన్ని నెలలుగా నిరుపయోగంగా ఉంది. సూళ్లూరుపేట, వాకాడు, వెంకటగిరి, గూడూరు గ్రామీణంలో ఏర్పాటు చేసిన వాహనాలది ఇదే పరిస్థితి.

స్పందించని సిబ్బంది

కేంద్ర పశుసంవర్ధకశాఖ సహకారంతో గత ప్రభుత్వంలో మొబైల్ వెటర్నరీ వాహన సేవలు ప్రారంభించారు. సూళ్లూరుపేట. గూడూరు, వెంకటగిరి, సత్యవేడు, శ్రీకాళహస్తి, తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాలకు ఆధునిక సౌకర్యాలతో కూడిన రెండేసి మొబైల్ వెటర్నరీ యూనిట్ వాహనాలు కేటాయించారు. వీటిలో ఒక పశువైద్యుడు, సహాయకులు, వాహన డ్రైవర్‌ను నియమించి, 1962 అనే టోల్‌ఫ్రీ నంబరు కేటాయించారు. రైతులు టోల్ ఫ్రీకి ఫోన్ చేస్తే సిబ్బంది స్పందించడం లేదు.

నీరుగార్చిన వైకాపా

కేంద్ర నిధులతో చేపట్టిన సంచార పశువైద్య సేవలను వైకాపా ప్రభుత్వం నీరుగార్చింది. ఇందుకు సంబంధించిన వైద్యులు, సిబ్బంది, వాహనాల నిర్వహణ పశుసంవర్ధక శాఖ ద్వారా కాకుండా నిర్వహణ పనులన్నీ ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. వీరు వైద్య సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం, అవసరమైన మందులు సరఫరా చేయకపోవడం, వాహనాల నిర్వహణపై పర్యవేక్షణ కొరవడటంతో సంచార వైద్య సేవలు మొక్కుబడిగా మారాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహణ బాధ్యతలను మరో సంస్థకు అప్పగించినప్పటికీ మొబైల్ వెటర్నరీ సేవలు మెరుగుపడలేదు.

వాట్సప్‌లోనే ఆర్టీసీ టికెట్ల బుకింగ్

పలమనేరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు టికెట్లను ఇకపై వాట్సప్‌లోనే బుక్ చేసుకోవచ్చని పలమనేరు ఆర్టీసీ డీఎం అల్తాఫ్ తెలిపారు. గురువారం ఆయన పట్టణంలోని డిపో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రయాణికులు ఇక కౌంటర్ల వద్ద వేచి ఉండాల్సిన పని లేదన్నారు. వాట్సప్ నంబరు 95523 00009కు సందేశం పంపి టికెట్ బుక్ చేసుకోవచ్చన్నారు. కార్గో సర్వీసు కూడా ఇంటి వద్దకే వస్తుందని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుడి ఇంట్లో భారీ చోరీ

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని తొలిమిట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు కృష్ణయ్య ఇంట్లో బుధవారం రాత్రి భారీ చోరీ జరిగిందని ఎస్సై ఏడుకొండలు తెలిపారు. గురువారం ఇంటి తలుపులు తెరచి ఉండటాన్ని స్థానికులు గమనించి ఉపాధ్యాయుడికి చెప్పారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. కృష్ణయ్య బుధవారం తిరుపతిలో చదువుతున్న కుమార్తె వద్దకు వెళ్లారు. ఇదే అదనుగా దొంగలు ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉంచిన 63 సవర్ల బంగారు ఆభరణాలు, అర కిలో వెండి, రూ.2.50 లక్షల నగదు చోరీ చేశారు.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

28న ర్యాలీ

తిరుపతి (భవానీనగర్): బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 28న తిరుపతి నగరంలో భారీ ర్యాలీ జరగనుందని సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో టిప్కో ఛైర్మన్ వేణుగోపాల రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. టిప్కో అధ్యక్షులు వై.ఎస్.బాబు, ఉపాధ్యక్షులు బుజ్జిబాబు నాయుడు, చింతకాయల కృష్ణయ్య పాల్గొన్నారు.

సమయం లేదు మిత్రమా.. ఉన్నదంతా ఊడ్చేద్దామా..!

జేబులు నింపుకొనే పనిలో కొందరు సర్పంచులు

తిరుపతి భవానీనగర్, న్యూస్‌టుడే: పదవీ కాలం ముగింపు దశకు చేరుకోవడంతో ఉన్న నిధులు ఖర్చు చేసి అవకాశం ఉన్న మేరకు జేబులు నింపుకోవాలని కొందరు సర్పంచులు ఆరాటపడుతున్నారు. అవసరం లేని పనులు చేపడుతున్నారు. లెక్కకు మించి బిల్లులు పెట్టాలని పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి చేస్తున్నారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మొదట విడత 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. తిరుపతి జిల్లాలోని 774 పంచాయతీల్లో ఎన్నికలు జరగని 30 పంచాయతీలను మినహాయించి మిగిలిన వాటికి సాధారణ నిధి (అన్‌టైడ్) కింద రూ.12,89,79,526; టైడ్ నిధి కింద రూ.19,34,69,270.. మొత్తంగా తిరుపతి జిల్లాకు రూ.32,24,48,796లు విడుదల చేశారు.

యాదమరి మండలం భూమిరెడ్డిపల్లి పంచాయతీలో వెలగని వీధి దీపాలు

పంచాయతీల్లో నిధులిలా..

● ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.2 లక్షల నుంచి రూ.20 లక్షల వరకూ నిధులు అందాయి. వీటితో పాటు ఇది వరకు విడుదలైన నిధులు, స్థానిక ఆదాయ వనరులతో సమకూరిన మొత్తాలు ఆయా పంచాయతీల ఖాతాల్లో ఉన్నాయి.

● కేవీబీపురం మండలంలో ఓ పంచాయతీలో ఆర్థిక సంఘం నిధులకు సరిపడా పనులు చేసినట్లు బిల్లులు రూపొందించాలని, పనులు మెల్లగా చేపడుతామని, ఈలోగా బిల్లులు మంజూరయ్యేలా ఎం.బుక్ రికార్డు చేయాలని ఆ పంచాయతీ కార్యదర్శిపై సర్పంచి ఒత్తిడి చేయడంతో అలా చేయలేనని తేల్చి చెప్పినట్లు కార్యదర్శి స్పష్టం చేయడంతో వారి మధ్య విభేదాలు తలెత్తాయి.

● నారాయణవనం మండలంలోని ఓ పంచాయతీలో ఇదే తరహాలో నిధులు డ్రా చేసేందుకు యత్నించిన సర్పంచికి కార్యదర్శి సహకరించకపోవడంతో ఈ పంచాయితీ నాయకుల చెంతకు చేరింది.

చేయాల్సిన పనులివీ..

● అన్‌టైడ్ నిధులను విద్యుత్ ఛార్జీలు, ఎల్ఈడీ లైట్ల నిర్వహణ, సీసీ రోడ్ల నిర్మాణం, శ్మశానవాటికల అభివృద్ధి, ఇతర అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

● టైడ్ నిధులను 50 శాతం పారిశుద్ధ్య కార్యక్రమాలకు, మిగిలిన 50 శాతం నిధులను తాగునీటి అవసరాలకు వెచ్చించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

నిబంధనల ప్రకారమే వ్యయం చేయాలి

నిబంధనల ప్రకారమే నిధులు ఖర్చు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదని పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం. నిధులు దుర్వినియోగమైనట్లు మా దృష్టికి వస్తే సంబంధిత పంచాయతీ కార్యదర్శి, సర్పంచులపై చర్యలు తీసుకుంటాం.
– సుశీలాదేవి, డీపీవో

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు, ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...
పూర్తి వివరాలకు:
80085 13290

(c) eenadu

ఈఎస్‌ఎల్ క్రీడా సంబరానికి సై

నేటి నుంచి క్రికెట్ పోటీలు

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్)- 2025'కు రంగం సిద్ధమైంది. క్రికెట్‌లో ప్రతిభావంతుల్ని వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'ఈఎస్‌ఎల్' పండగకు సమయం ఆసన్నమైంది. వర్ధమాన క్రికెటర్ల ప్రతిభకు వేదికగా నిలుస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం దక్కించుకున్న 'ఈనాడు' క్రికెట్ శుక్రవారం ప్రారంభం కానుంది.

● తిరుపతి జిల్లా సీనియర్, జూనియర్ జట్ల మధ్య పోటీలకు శ్రీవేంకటేశ్వర ఉన్నత పాఠశాల మైదానం, ఎస్వీయూ స్టేడియం వేదిక కానున్నాయి. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ విభాగంలో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, మెడికల్, ఫార్మా కళాశాలల జట్లు తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. తొలుత జిల్లాస్థాయిలో మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం ప్రాంతీయ స్థాయిలో మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు. చివరి అంచె పోటీలు రాష్ట్రస్థాయిలో జరగనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (NECC) (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Regional Sponsor: MITS Deemed to be University, www.mits.ac.in, Madanapalle Institute of Technology & Science

Digital Partner: ఈనాడు.నెట్ FM Partner TV Partner: ఈటీవీ భారత్, ఈ FM Mee FM, ఈటీవీ ఆంధ్రప్రదేశ్

Beverage Partner: CMR Shopping Mall, The joy of life, ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక

Gift Partner: KL (Deemed to be University)

Organised by: ఈనాడు ఉత్సాహం

26.12.2025 నేడు

గ్రౌండ్-1: ఎస్వీ ఉన్నత పాఠశాల మైదానం (సీనియర్స్)

■ **ఉదయం 8.00 గంటలకు:** శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల, తిరుపతి × ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల,తిరుపతి. ■ **ఉదయం 10.30 గంటలకు:** ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి. × సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, పుత్తూరు.

■ **మధ్యాహ్నం 2.00 గంటలకు:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాకాల × శ్రీవిద్యానికేతన్ ఇంజినీరింగ్ కళాశాల, తిరుపతి.

గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం (సీనియర్స్)

■ **ఉదయం 8.00:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కుప్పం × ఎస్వీయూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీ ఇన్ ఎడ్యుకేషన్, తిరుపతి.

■ **ఉదయం 10.30:** వేము డిగ్రీ కళాశాల, పి.కొత్తకోట × శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, చిత్తూరు.

■ **మధ్యాహ్నం 2.00:** శ్రీవెంకటేశ పెరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ, పుత్తూరు × ఎన్‌బీకేఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, విద్యానగర్.

27.12.2025 రేపు

గ్రౌండ్-1: ఎస్వీ ఉన్నత పాఠశాల మైదానం (సీనియర్స్)

■ **ఉదయం 8.00:** ఎస్వీ వైద్య కళాశాల, తిరుపతి× అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, తిరుపతి. ■ **ఉదయం 10.30:** శ్రీపద్మావతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, తిరుపతి × ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల, తిరుపతి ■ **మధ్యాహ్నం 2.00 :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కార్వేటినగరం × పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చిత్తూరు.

గ్రౌండ్-2: ఎస్వీయూ స్టేడియం (సీనియర్స్)

■ **ఉదయం 8.00:** కృష్ణతేజ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, తిరుపతి× గేట్ డిగ్రీ కాలేజ్, తిరుపతి. ■ **ఉదయం 10.30:** మదర్‌థెరిసా డిగ్రీ కళాశాల, పలమనేరు× ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి. ■ **మధ్యాహ్నం 2.00 :** సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, సి.గొల్లపల్లి × కుప్పం ఇంజినీరింగ్ కళాశాల, కుప్పం.

హెచ్‌ఎస్‌ఆర్‌పీతో వాహనాలు భద్రం

'హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్' (హెచ్‌ఎస్‌ఆర్‌పీ).. ఇది నిజంగా మన వాహనాలకు కవచమే అని చెప్పాలి.. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన ఈ విధానం చాలా అద్భుతం. నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. దీని గురించి తెలుసుకుందామా..! **న్యూస్‌టుడే, రేణిగుంట**

వాహన చోరీలు, నకిలీ నంబర్ ప్లేట్లతో నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో వీటి కట్టడికి కేంద్ర రవాణా శాఖ ప్రతి వాహనానికి ఈ హెచ్‌ఎస్‌ఆర్‌పీని తప్పనిసరి చేసింది. 2019 ఏప్రిల్ 1వ తేదీకి ముందు రిజిస్ట్రేషన్ చేసిన వాహనాలకు కూడా వీటిని అమర్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది. రవాణా శాఖ అధికారులు కూడా వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా 15 ఏళ్లలోపు రిజిస్ట్రేషన్ చేసిన వాహనాలకు వెబ్‌సైట్ ద్వారా ఈ తరహా నంబర్ ప్లేట్లు పొందేలా అవకాశం కల్పించింది.

ఇవీ ప్రయోజనాలు

■ వాహనాల దొంగతనం, క్లోనింగ్ తగ్గుముఖం పట్టడానికి..

■ అధికారులు వాహనాలను సులభంగా ట్రాక్ చేయడానికి ఉపయోగపడుతుంది.

ప్రత్యేకతలు ..

■ **ట్యాంపర్-ప్రూఫ్:** రిఫ్లెక్టివ్ షీటింగ్‌తో అల్యూమినియంతో తయారు చేసిన దీనిని నకిలీ చేయడం కష్టం.

■ **లేజర్ కోడ్:** ప్రతి ప్లేట్‌పై యూనిక్ లేజర్ ఐడీ ఉంటుంది.

■ **క్రోమియం హోలోగ్రామ్:** నకిలీగా మార్చలేని విధంగా దీన్ని రూపొందించారు.

■ **నాన్-రిమూవబుల్ స్నాప్ లాక్:** ఒకసారి అమర్చితే ఇక తొలగించడం సాధ్యం కాదు.

■ **ప్రత్యేక ఐడీ:** 10-అంకెల లేజర్-చెక్కబడిన సీరియల్ నంబర్ వాహన రిజిస్ట్రేషన్‌కు లింక్ చేస్తుంది. నేర విచారణలో పోలీసులకు పూర్తి సమాచారం అందుతుంది.

■ **ఐఎన్‌డీ, బ్లూబ్యాండ్:** దేశవ్యాప్తంగా ఏకరూపత.

పొందడం ఎలా?

bookmyhsrp.com లేదా www.siam.in వెబ్‌సైట్‌లో పేరు, మెయిల్ ఐడీ, రాష్ట్రం, వాహన రిజిస్ట్రేషన్ నంబర్, ఫోన్ నంబర్, జిల్లా వివరాలు నమోదు చేయాలి. ■ ఆపై వాహనం నంబర్, ఛాసిస్ నంబర్ లేదా ఇంజిన్ నంబర్ వివరాలు నింపాలి. ■ కంపెనీలను బట్టి నంబర్ ప్లేట్లు ద్విచక్ర వాహనాలకు రూ.320 నుంచి రూ.500 వరకు, నాలుగు చక్రాల వాహనాలకు రూ.600 నుంచి రూ.3 వేల వరకు ఉన్నాయి. ■ వీటిలో కావాల్సింది ఎంపిక చేసుకుని ఓటీపీ ద్వారా ఆన్‌లైన్‌లోనే నగదు చెల్లించాలి. 15 రోజుల తర్వాత ఎంపిక చేసిన షోరూమ్‌కు వెళితే ఈ ప్లేట్‌ను బిగిస్తారు. నిర్దేశిత సమయంలో ప్లేట్లను అమర్చుకోకపోతే తనిఖీల సమయాల్లో వాహనాన్ని బట్టి రూ.500 నుంచి రూ.5 వేల వరకు జరిమానా వసూలు చేసే అవకాశం ఉంటుంది.

▶ శ్రీవారి ఆలయం ఎదుట ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ వి.ఎస్.ఎస్.శ్రీనివాసశర్మ

▶ కుటుంబసభ్యులతో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరుణ్‌కుమార్ సింగ్

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరుణ్‌కుమార్ సింగ్ గురువారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని కుటుంబసభ్యులతో కలిసి న్యాయమూర్తి దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ వి.ఎస్.ఎస్.శ్రీనివాసశర్మ, సినీ దర్శకుడు మెహర్ రమేష్ తదితరులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వెలుపల దర్శకుడు మాట్లాడుతూ.. తితిదే శ్రీవారి భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేసిందని, రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని చెప్పారు.

మ్యాన్‌హోల్.. గుండెలు హడల్..!

చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శివాలయం వీధికి వెళ్లే మార్గంలో ప్రమాదం పొంచి ఉంది. నాలుగు రోడ్ల కూడలిలోని మ్యాన్‌హోల్ స్థానికులు సహా వాహన చోదకులను హడలెత్తిస్తోంది. చిన్నారులు అటుగా వెళ్లారంటే పెద్దల గుండెలు గుభేల్‌మంటున్నాయి. ద్విచక్ర వాహన చోదకులు రాత్రివేళ ఈ గొయ్యి కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ వీధిలో పాఠశాలలు సైతం ఉండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. **- ఈనాడు, చిత్తూరు**

గణనాథుడి సేవలో ఉత్తరాఖండ్ హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఉత్తరాఖండ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్‌కుమార్ తివారీ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం రాత్రి దర్శించుకున్నారు. ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శనం అనంతరం వారికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ రవి పాల్గొన్నారు.

COACHES AND INSTRUCTORS REQUIRED

National Academy of Customs, Indirect Taxes & Narcotics (NACIN), Palasamudram, invites applications from eligible and experienced candidates for empanelment of Part-Time Coaches / Instructors on a purely temporary and need-based basis in the following disciplines:

Gym Trainer (2), Tennis (1), Football (1), Badminton (1), Volleyball (1), Vocal Music (1), Instrumental Music (2), Classical Dance (1), Modern/Contemporary Dance (1), Zumba (1), Yoga (1). Eligible candidate may submit their applications by 15-01-2026 to the Additional Director General, NACIN, Palasamudram, Sri Satyasai Dist., AP - 515 241. For detailed Notice pls visit www.nacin.gov.in or www.cbic.gov.in.

Sd/- Joint Director (Admin), NACIN, Palasamudram.

వైకుంఠ దర్శనాలకు తితిదే విస్తృత ఏర్పాట్లు

శ్రీవారి ఆలయం ఎదుట ఏర్పాటు చేస్తున్న ఆలయ సెట్టింగ్

తిరుమల: శ్రీవారి ఆలయంలో ఈనెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాలను వైభవంగా నిర్వహించేందుకు తితిదే విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. శ్రీవారి ఆలయం ఎదుట ఆధ్యాత్మిక ఉట్టిపడేలా పలు నమూనాలతో సెట్టింగ్ నిర్మిస్తున్నారు.

కాటేజీ నిర్మాణానికి రూ.9.5 లక్షల విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి సంబంధించి వినాయక సదన్‌లో ఓ కాటేజీ నిర్మాణానికి యాదమరి మండలం లక్ష్మయ్యకండ్రిగకు చెందిన షణ్ముఖ పౌల్ట్రీ ఫార్మ్స్ యజమాని పూల జయలక్ష్మి, సుబ్రహ్మణ్యం రూ.9.5 లక్షల డీడీని ఏఈవో రవీంద్రబాబుకు గురువారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు, పండితులు వేదాశీర్వచనం చేశారు. సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న పూల జయలక్ష్మి, సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు

సమీక్ష సమావేశం వాయిదా

కాణిపాకం, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు కల్పించాల్సిన వసతులపై జిల్లా స్థాయి అధికారులతో శుక్రవారం నిర్వహించాల్సిన సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు శనివారానికి మార్పు చేశారు. ఈ విషయాన్ని ఆలయ ఈవో పెంచల కిశోర్ గురువారం తెలిపారు.

బహిరంగ ప్రకటన

[illegible] O.S.No.59/2024 [illegible] I.A.No.180/2024 [illegible]

SCHEDULE: ITEM No.1: Present Tirupati District, erstwhile Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Chandragiri Sub District, Tirupati Rural Mandal, C.Mallavaram Gram Panchayat, No.22, Gollapalli Group, No.56, Sarkar Dry, Kaluru Village Accounts, Sy.No.5/6, land total an extent of Ac.0.98 cents or 0.397 hectors bounded on East: Land of Padiri Muthyalu Reddy (not 1st defendant) (SKS Venture); West: Cattle Road; North: Land of Padiri Varranna Reddy and Others (The land in item No.2); and South: Land of Kuppireddigari Venkata Reddy and others (The land in item No.3) (As per the partition deed No.1584 of 1999 dt.09.12.1999 between the 1st defendant and his brother Padiri Ramachandra Reddy)

ITEM No.2: Present Tirupati District, erstwhile Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Chandragiri Sub District, Tirupati Rural Mandal, C.Mallavaram Gram Panchayat, No.22, Gollapalli Group, No.56, Sarkar Dry, Kaluru Village Accounts, Sy.No.6/7, land total an extent of Ac.0.92 cents or 0.372 hectors bounded on East: Land of Padiri Muthyalu Reddy (not 1st defendant) (SKS Venture); West: Cattle Road; North: SKS Venture and others residential plots; and South: The land in item No.1

ITEM No.3: Present Tirupati District, erstwhile Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Chandragiri Sub District, Tirupati Rural Mandal, C.Mallavaram Gram Panchayat, No.22, Gollapalli Group, No.56, Sarkar Dry, Kaluru Village Accounts, Sy.No.5/5A, land an extent of Ac.0.7575 or 0.306 hectors out of total extent of Ac.0.93 cents bounded on East: Land of Padiri Ramachandra Reddy; West: Cattle Road; North: The land in item No.1; and South: House plots in SKS Venture. Note: Originally the 1st defendant purchased an extent of Ac.0.93 cents and exchanged an extent of Ac.0.1725 cents in favour of Padiri Ramachandra Reddy and the 1st defendant acquired item No.4.

ITEM No.4: Present Tirupati District, erstwhile Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Chandragiri Sub District, Tirupati Rural Mandal, C.Mallavaram Gram Panchayat, No.22, Gollapalli Group, No.56, Sarkar Dry, Kaluru Village Accounts, Sy.No.13/2 after Sub Division as per ROR Sy.No.13/2A and it is mentioned in 1B as 13/2A2, land an extent of Ac.0.30 cents or 0.121 hectors out of total extent of Ac.0.68 cents bounded on East: Land of Padiri Ramachandra Reddy; West: Land sold by Gundluru Muniratham; North: Road leading from Cherlopalli to Srinivasamangapuram; and South: The lands P. Dhanamma and K. Padmavathi.

ITEM No.5: Present Tirupati District, erstwhile Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Chandragiri Sub District, Tirupati Rural Mandal, C.Mallavaram Gram Panchayat, No.22, Gollapalli Group, No.56, Sarkar Dry, Kaluru Village Accounts, Sy.No.13/3 land an extent of Ac.0.45 cents or 0.182 hectors out of total extent of Ac.1.13 cents bounded on East: Cattle Road; West: Land of P. Ramachandra Reddy; North: Road; and South: Land sold to O. Lakshmamma and P. Kamalamma.

ITEM No.6: Present Tirupati District, erstwhile Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Chandragiri Sub District, Tirupati Rural Mandal, C.Mallavaram Gram Panchayat, No.22, Gollapalli Group, No.56, Sarkar Dry, Kaluru Village Accounts, Sy.No.5/5 land an extent of Ac.0.43 cents or 0.174 hectors bounded on East: Land of Padiri Venkata Reddy; West: Land of Katari Pullaiahsetty; North: Item No.8 and 9; and South: Land of Palapati Narayana Reddy.

ITEM No.7: Present Tirupati District, erstwhile Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Chandragiri Sub District, Tirupati Rural Mandal, Perumallapalli Gram Panchayat, No.55, Pudipatla Village, Kopparavandlapalli Grama Kantam Sy.No.278, house site East to West: 21 foot or 6.405 meters North to South: 18 feet or 5.490 meters total an extent of 378 square feet or 42 square yards, in which thatched house door No.1-56, measuring East to West: 12 feet or 3.660 meters, North to South: 18 feet or 5.490 total an extent of 216 square feet consisting of doors, door frames, Panchayathi water taps, electricity service connection and other all appurtenance thereto bounded on East: House of Padiri Krishna Reddy; West: House site in Item No.8; North: Sites of Padiri Subramanyam Reddy and others; and South: Lane.

ITEM No.8: Present Tirupati District, erstwhile Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Chandragiri Sub District, Tirupati Rural Mandal, Perumallapalli Gram Panchayat, No.55, Pudipatla Village, Kopparavandlapalli Grama Kantam Sy.No.278, house site East to West: 16½ feet or 5.032 meters North to South: 18 feet or 5.490 meters total an extent of 297 square feet or 33 square yards and another vacant site measuring East to West: 9 feet or 2.745 meters, North to South: 15 feet or 4.575 meters total an extent of 135 square feet or 15 square yards consisting of two stored building bounded on East: House in item No.7; West: House Sites of Padiri Muthyala Reddy (Not 1st Defendant); North: Lane; and South: Lane.

GALI SREENIVASULU
V. YAMUNA, P. GIRISH BABU
M. ELLORA BABU, S. SRISA SARADA
ADVOCATES, TIRUPATI

ఆలస్యం.. తప్పని సంకటం

ముక్కంటి ఆలయానికి భారీగా తరలివచ్చిన జనం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తజన సంద్రంగా మారింది. గురువారం ఉదయం నుంచి రాత్రి ఆలయం మూత వేసే సమయానికి ముప్పై వేలకు పైగా భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. రాహు, కేతు పూజలు, ప్రవేశ దర్శనం, ప్రసాద విక్రయ టికెట్లు భారీగా అమ్ముడుపోయాయి. ఆన్‌లైన్ సేవలను భక్తులు మరింతగా ఉపయోగించుకున్నారు.

ముక్కంటి దర్శనార్థం వచ్చిన భక్తులతో గురువారం ఆలయంలోని అన్ని క్యూలైన్లు నిండిపోయాయి. దర్శనానికి భక్తులు భారీగా తరలివెళ్తున్నా ఆలయం నుంచి బయటకు వచ్చే వాళ్లు తక్కువగా ఉండటం, వీలైనంత మేర ఆలయంలోనే ఉండి పోవడంతో రద్దీ నెలకొంటోంది.

ముక్కంటి ఆలయ క్యూలైన్లలో భక్తుల నిరీక్షణ

దర్శనం పూర్తయిన భక్తులను వీలైనంత త్వరగా బయటకు పంపే దిశగా చర్యలు చేపట్టకపోవడంతో రద్దీ నెలకొంది. దీనికి తోడు అంతరాలయ దర్శనాలు, వీఐపీ దర్శనాలతో రద్దీ కొనసాగుతూనే వచ్చింది.

తగ్గని మహిళల రద్దీ..: గతంలో భక్తుల రాకకు తగ్గట్టుగా రాహు, కేతు పూజలు రికార్డు స్థాయిలో నమోదయ్యేవి. రాష్ట్రంలో శ్రీశక్తి పథకం అమల్లోకి రావడంతో ఆలయానికి రద్దీ పెరిగినా దోష నివారణ పూజలు సాధారణంగా ఉన్నాయి. ప్రస్తుతం వారంలో నాలుగైదు రోజులు రద్దీ తగ్గుముఖం పట్టడం లేదు. ఈ పరిస్థితుల్లో భక్తులకు సంతృప్తికర దర్శనం ప్రధాన లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాల్సి ఉంది.

కాణిపాకానికి పోటెత్తిన భక్తులు

దర్శనానికి ఐదు గంటలు

కాణిపాకం వినాయకుడి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దర్శనానికి భక్తులు గురువారం పోటెత్తారు. ఉదయం నుంచే వేలాది మంది క్యూలైన్లలో బారులు తీరారు. దర్శనానికి సుమారు ఐదు గంటల సమయం పట్టింది. వసతులను ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

వృద్ధులు.. చిన్నారులకు ఇక్కట్లు: స్వామివారి దర్శనానికి ఉచితం, రూ.100, రూ.150 వేర్వేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అయితే చిన్నారులు, వృద్ధులకు వేరుగా ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. ఫలితంగా భక్తుల రద్దీతో వారు చాలా ఇబ్బంది పడ్డారు. గతంలో ఆలయం వద్ద వీరి కోసం ప్రత్యేక క్యూలైన్లు ఉండేవి. వీటిని మూసేయడంతో తిప్పలు తప్పలేదు. వాటిని తెరవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా కూరపాటి శంకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

అన్నదానం చేస్తున్న కూరపాటి శంకర్‌రెడ్డి

పిచ్చాటూరు, నారాయణవనం, న్యూస్‌టుడే: తెదేపా నియోజకవర్గ కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి పుట్టినరోజును నియోజకవర్గం అన్ని మండలాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో కేకులను కోయటంతో పాటు కార్యకర్తలు, స్థానికులకు అన్నదానం నిర్వహించారు. పిచ్చాటూరులో శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో పల్లికొండేశ్వరాలయ ఛైర్మన్ పద్మనాభరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్‌నాయుడు, పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ జయచంద్రనాయుడు, కీళపూడి మాజీ సర్పంచి లక్ష్మణరాజు, మాస్టర్స్ స్కూల్ అధినేత శ్రీనివాసులురెడ్డి, పరుచూరి శివకుమార్, యుగంధర్‌రెడ్డి, పల్లికొండేశ్వరాలయ పాలకవర్గ సభ్యుడు శ్రీనివాసులునాయుడు, ఐటీడీపీ అధ్యక్షుడు సంతోష్‌నాయుడు, నేతలు పరమశివం, తిరునీలకంఠన్, ప్రణీత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మురళీరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా శ్రవణంతో

సకల పాప హరణం

కాణిపాకం, న్యూస్‌టుడే: హనుమాన్ చాలీసా శ్రవణంతో సకల పాపాలు హరిస్తాయని వరసిద్ధి వినాయకస్వామి ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఎం.మణినాయుడు తెలిపారు. ఆలయ ఆస్థాన మండపంలో 11వ వార్షిక హనుమాన్ చాలీసా మహాయజ్ఞ భజన గానామృతాన్ని గురువారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఉదయ్‌కుమార్‌శర్మ, జగదీశ్, భాస్కరరావు, భక్తులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా ఆలపిస్తున్న భక్తబృందం

సీఎం సారూ.. మా మొర ఆలకించండి

తిరుపతి (నగరపాలిక): తిరుపతిలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఎస్ఐహెచ్‌ఎం)లో పొరుగుసేవల ఉద్యోగులకు 22 నెలలుగా జీతాలు రావడం లేదు. వారు నవంబరు 14 నుంచి విధులు బహిష్కరించి కళాశాల ఎదుట సమ్మె చేస్తున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో మా మొర ఆలకించి నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు. పర్యాటకశాఖ ఆర్డీగా వైకాపా నేతల మద్దతుతో గత ప్రభుత్వ హయాంలో నియమితులైన రమణప్రసాద్ డెప్యూటేషన్ కాలాన్ని రెండు దఫాలు కొనసాగేలా చేసుకుని.. సిబ్బంది పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు సిబ్బంది ఆరోపిస్తున్నారు. పలువురు ఉద్యోగాలు వదులుకున్నారని.. సీఎం తమ సమస్యకు పరిష్కారం చూపాలని వారు ప్రార్థిస్తున్నారు.

తిరుమలకు వెళ్తూ కానరాని లోకాలకు

చౌడేపల్లె: తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న వృద్ధుడిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మృతి చెందిన ఘటన మండలంలో గురువారం జరిగింది. ఎస్సై నాగేశ్వరరావు వివరాల మేరకు.. పుంగనూరు మండలం ప్రసన్నయ్యగారిపల్లెకు చెందిన గుండ్లపల్లె శ్రీరాములు(62) తిరుమలకు భక్తుల సహకారంతో పాదయాత్రగా బయలుదేరారు. పుంగనూరు-చౌడేపల్లె ప్రధాన రహదారిలో వెళ్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొంది. ఘటనలో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

వంద ఎకరాల్లో దివ్య వృక్షాలు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ఆలయాలతో పాటు దేశవ్యాప్తంగా నిర్మించే ఆలయాలకు ధ్వజస్తంభాలు, రథాల నిర్మాణం కోసం అవసరమైన దివ్య వృక్షాలు పెంచడానికి కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో సభ్యులు ఈ ప్రాజెక్టును తీర్మానించి ఆమోదించారు. దేశంలో తొలిసారిగా ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా దివ్య వృక్షాల పెంపకాన్ని తితిదే ప్రారంభించనుంది.

పరీక్షలు చేసి.. పలమనేరులోని తితిదే గోశాల ప్రాంగణం ఐదు వందల ఎకరాలు ఉంది. ఈ ప్రాంతం వృక్షాలు పెంచడానికి అనువైందా? కాదా? అని గుర్తించేందుకు అటవీశాఖ డీఎఫ్‌వో ఫణికుమార్ నాయుడు ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించారు. అన్ని విధాలా ఇది అనుకూలమైనదని తేలడంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టారు. మొదట వంద ఎకరాల్లో వీటిని నాటనున్నట్లు అధికారులు తెలిపారు.

పలమనేరులోని గోసంరక్షణ కేంద్రం

శాస్త్రీయంగా.. ప్రస్తుతం తితిదే పెంచనున్న దివ్య వృక్షాలను ఆధ్యాత్మిక, జ్యోతిష విధానాలకు అనుగుణంగా ఎంపిక చేస్తారు. ధ్వజస్తంభాల కోసం టేకు, అగిశ లేదా ఇండియన్ కినో, టెర్మినేలియా, షోరియా జాతికి చెందిన వృక్షాలను పెంచుతారు.. ఇవి నిటారుగా, బలంగా, ఎక్కువ కాలం ఉండే స్వభావం కలిగి ఉంటాయి.

తగ్గిపోతున్న వృక్ష సంపద.. ప్రస్తుతం అడవుల్లో ధ్వజస్తంభం ఏర్పాటు చేసేందుకు అవసరమైన వృక్షాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కొన్ని అడవుల్లో ఉన్నా వాటిని తీసుకురావడం కష్టంగా ఉంది. పెరిగిన భవన నిర్మాణ అవసరాలకు వృక్షాలను పెద్దయెత్తున వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవారి ఆలయంతో పాటు తితిదే పరిధిలోని 60కి పైగా ఉన్న ఆలయాల అవసరాలకు వీలుగా ఈ వృక్షాల పెంపకాన్ని చేపట్టనుంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ తిరుపతి & అనంతపురం జిల్లాల్లో ఫీల్డ్ నందు Filed Technician - ITI Electrician/ Elec Mechanics/ Electr & Welder కావలెను. Q: 2 వీలర్, డ్రైవింగ్ లైసెన్స్, జీతం, TA, DA, PF, ESI & Bonus, career@shreejamilk.com. ☎ 91542 82113.

Primary and Pre Primary Teachers all సబ్జెక్ట్స్, వార్డెన్, ఆయాలు కావలెను. [illegible] 94407 29853.

BUSINESS OFFER

న్యూ ప్రాజెక్ట్: [illegible] ☎ 9959974159.

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ☎ 93812 87629.

REAL ESTATE

LEASE/ RENT

GENERAL

హౌస్ ఓనర్స్ [illegible] skbvrealestate@gmail.com. ☎ 98664 37896.

JOBS

TELECALLERS in Tirupati, Freshers Only. Salary + Incentives Confident in Communication & Target Oriented. ☎ 83318 15717.

Wanted Male Counselors as Admin Staff Qualification any Degree, Age Limit: 25 to 45 years (Must be Married) having experience in Educational organisations will be preferable. Salary upto: 18,000/-. Working Location. Master Minds College, Tirupati. Contact: 89781 80843.

TELE CALLERS Female Qua: Any Degree & Basic System Knowledge. N Sreenath Reddy Recovery Agency, Bairagi patteda, TPT. 9032801545.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు..
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తింపబడు

గమనిక
[illegible]

(c) eenadu

తిరుపతి
• తిరుపతి • చంద్రగిరి

పట్టువస్త్రాల సమర్పణ

తిరుపతి (తితిదే): అలిపిరిలోని శ్రీవారి పాదాల మండపంలో కొలువైన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి, శ్రీ గోదాదేవి, శ్రీ పెరియాళ్వార్, ఆంజనేయస్వామికి గురువారం పట్టువస్త్రాలు సమర్పించారు. సరోజినీదేవి రోడ్డులోని కుటుంబం 27 సంవత్సరాలుగా వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని నూతన పట్టువస్త్రాలు సమర్పిస్తోంది. శుక్రవారం అభిషేకం అనంతరం వాటిని అలంకరించనున్నారు. షరాబు పురుషోత్తమరెడ్డి, మురళీకృష్ణ, బాలాజీ పాల్గొన్నారు.

నాగేటి తడి కవితా సంపుటి ఆవిష్కరణ

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ సెనెట్ హాల్లో వర్సిటీ విశ్రాంత ఆచార్యులు నాగోలు కృష్ణారెడ్డి రాసిన కవితా సంపుటి నాగేటి తడి పుస్తకాన్ని యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థ సంచాలకులు ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు, రచయితలు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

పల్లె పండగతో మహర్దశ

రేణిగుంట: పల్లె పండగతో గ్రామాలకు మహర్దశ అని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గురవరాజుపల్లెలో రూ.6.25 లక్షల అంచనాతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మునిచంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు సుబ్రహ్మణ్యంరెడ్డి, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వక్త శివకుమార్

సంపూర్ణ జీవన విధానం.. సనాతన ధర్మం

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: విశ్వవ్యాప్తమైన శాశ్వత సత్యాలు, మానవత్వానికి అవసరమైన నైతిక, ఆధ్యాత్మిక మార్గాలు అందించే సంపూర్ణ జీవన విధానం సనాతన ధర్మమని శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భువనేశ్వరిదేవి తెలిపారు. కళాశాలలో గురువారం సనాతన ధర్మంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వక్త, తితిదే సూపరింటెండెంట్ శివకుమార్ మాట్లాడుతూ భగవద్గీతలో శ్రీ కృష్ణుడు సనాతన ధర్మం గొప్పతనాన్ని తెలియజేశాడని చెప్పారు. వార్డెన్ స్నేహలత పాల్గొన్నారు.

యశ్వంత్‌రెడ్డి, వెంగయ్యయాదవ్‌ను సత్కరిస్తున్న తెదేపా నేతలు

పని చేసేవారికి తగిన గుర్తింపు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: పార్టీ కోసం పని చేసే వారికి తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ కమిటీలో పదవులతో మంచి గుర్తింపు లభించిందని ఉప మేయర్ ఆర్సీ మునికృష్ణ అన్నారు. గురువారం నగరంలోని తన కార్యాలయంలో కమిటీలో ఉపాధ్యక్షుడు స్థానం దక్కించుకున్న యశ్వంత్‌రెడ్డి, కార్యాలయ కార్యదర్శి వెంగయ్యయాదవ్‌ను సత్కరించి మాట్లాడారు. రవిశంకర్‌యాదవ్, సురేష్‌రాయల్ పాల్గొన్నారు.

పట్టు వీడక ఎస్సైగా ఎంపిక

లోకేశ్

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: పట్టుదల ఉంటే ఏదీ అసాధ్యం కాదని నిరూపించారు ఎస్సై లోకేశ్. నిరుపేద కుటుంబంలో జన్మించిన తాను తల్లిదండ్రుల కష్టాన్ని గమనించి చిన్నతనం నుంచే చదువుల్లో చురుగ్గా ఉండేవారు. నవోదయ పోటీ పరీక్షల్లో రాణించి మదనపల్లిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సంపాదించారు. అక్కడే ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యను అభ్యసించారు. తిరుపతిలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ పూర్తిచేశారు. అనంతరం ప్రభుత్వ కొలువు సాధించాలనే లక్ష్యంతో సిద్ధమయ్యారు. 2020లో ఎస్సై ఉద్యోగానికి ప్రయత్నించినా అవకాశం చేజారింది. అనంతరం కానిస్టేబుల్‌గా ఎంపికై పాకాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించారు. ఎలాగైనా ఎస్సై ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో శ్రమించి ఎస్సైగా ఎంపికయ్యారు. ఇటీవల పీఎస్సై శిక్షణ పూర్తిచేసుకుని యర్రావారిపాలెంలో మొదటి బాధ్యతలు చేపట్టారు. విధులు నిర్వహిస్తూనే గ్రూప్-1 సర్వీసుల కోసం సన్నద్ధమవుతున్నట్లు వెల్లడించారు.

భవిత రాస్‌తోంది.. గీత మారుస్తోంది

ప్రజాసేవలో రాష్ట్రీయ సేవా సమితి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: మానవసేవే మాధవ సేవ అంటారు. దీని కోసం పలు సంస్థలు నిరంతరం కృషి చేస్తుంటాయి. అలాంటి వాటిలో తిరుపతిలోని రాష్ట్రీయ సేవాసమితి (రాస్) నాలుగు దశాబ్దాలుగా పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రభుత్వ సహకారంతో సేవలందిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయిలో పురస్కారాలు అందుకుంది. పలు సేవాసంస్థలకు ఆదర్శంగా నిలుస్తోంది.

నగరంలోని సంస్థ ప్రధాన కార్యాలయం

ప్రత్యేక ప్రతిభావంతుల నుంచి..

ప్రత్యేక ప్రతిభావంత పిల్లలకు (బుద్ధిమాంద్యం) స్కూల్ నిర్వహిస్తున్నారు. ప్రధాన కార్యాలయంలో డే స్కూల్, కరకంబాడి దగ్గర ఆంజనేయపురం వద్ద ప్రత్యేక ప్రతిభావంత పిల్లలకు వసతిగృహంతో కూడిన పాఠశాల ఉంది. ఇక్కడ ఉచితంగా పిల్లలకు పాఠశాల నిర్వహిస్తున్నారు.

వ్యసనాలు తగ్గించే దిశగా

మత్తుపదార్థాలకు అలవాటుపడిన వారికి రాస్ సంస్థ ప్రభుత్వ సహకారంతో పాపానాయుడుపేటలో డ్రగ్ అడిక్షన్ సెంటర్ నిర్వహిస్తోంది. ఇక్కడ ఏడాదికి సుమారు 300 మందికి సేవలు అందిస్తున్నారు. వ్యసనాలకు అలవాటుపడిన వారికి వసతి కల్పించి, వారికి వైద్యుని పర్యవేక్షణలో చికిత్స అందించి సాధారణ పౌరులుగా మార్చుతున్నారు.

స్పెషల్ డీఎడ్, నర్సింగ్ స్కూల్

ప్రభుత్వ సహకారంతో నగరంలో ఎంపీహెచ్‌డబ్ల్యూ స్కూల్ (నర్సింగ్ స్కూల్), ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు బోధన అందించడానికి స్పెషల్ డీఎడ్ కోర్సు అందిస్తోంది. ఇక్కడ చదివిన పలువురు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి పొందారు.

పొదుపు సంఘాలు.. చేతివృత్తులు

పొదుపు సంఘాల సభ్యులు రుణాలు చెల్లించడానికి ఇబ్బంది పడకుండా చిరువ్యాపారాల్లో శిక్షణ ఇస్తున్నారు. రాస్ జన్ శిక్షణ్ సంస్థాన్ ద్వారా టైలరింగ్, ఎంబ్రాయిడరీ, చేతివృత్తుల్లో నైపుణ్యం పంచుతున్నారు.

రైతులకు శిక్షణ

రైతులు ఆధునిక పద్ధతుల్లో పంటలు సాగుచేసి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించడానికి కరకంబాడి వద్ద రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని (కేవీకే) నిర్వహిస్తున్నారు. రాయితీపై విత్తనాలు అందిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నారు.

వృద్ధాశ్రమాలతో ఆసరా..

సమాజంలో నిరాదరణకు గురైన వృద్ధులు, ఇతరులకు సేవలందించడానికి ప్రభుత్వ సహకారంతో తిరుపతి, చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాల్లో 12 వృద్ధాశ్రమాలు నిర్వహిస్తున్నారు. వారికి అన్నీ తామై అండగా నిలుస్తున్నారు.

ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్..

సమాజంలో వివిధ కారణాలతో కుటుంబంలోని భార్యాభర్తలు చిన్న చిన్న విషయాలకే విడిపోతుంటారు. ఇటువంటి వారిని ఒక్కటి చేయడానికి రాస్ ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** గిరిపురం యూడీఎస్ వ్యవస్థలో లోపంతో మురుగు పొంగి నిలిచింది. 10 రోజులుగా నగరపాలిక సిబ్బందికి ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. **- సుజాత, గిరిపురం**

సమాధానం: పరిశీలించి వెంటనే పరిష్కరిస్తాం.
- డా.యువ అన్వేష్, వైద్యాధికారి, నగరపాలిక

సమస్య: పోస్టల్‌కాలనీ నాలుగో క్రాస్ ప్రారంభంలో యూడీఎస్ మ్యాన్‌హోల్ పైకప్పు విరిగి మురుగు పొంగి రోడ్డంతా పారుతుంది. విద్యార్థులు, పాదచారులకు ఇబ్బందిగా ఉంది. **- రాధాకృష్ణ, పోస్టల్ కాలనీ**

సమాధానం: శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను పంపి ఆదేశించి సమస్యను పరిష్కరిస్తాం.
- డా.యువ అన్వేష్, వైద్యాధికారి, నగరపాలిక

తప్పుడు ప్రచారం నమ్మొద్దు : ఎస్పీ

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులపై పోలీసులు లాఠీఛార్జి చేశారంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ప్రచారం అవాస్తవమని.. ఇలాంటివి నమ్మవద్దని ఎస్పీ సుబ్బరాయుడు కోరారు. శ్రీవారి సర్వదర్శన టోకెన్ల కోసం భక్తులు పెద్దసంఖ్యలో భూదేవి కాంప్లెక్స్ వద్దకు చేరుకున్నారని.. పోలీసులు అప్రమత్తమై వారిని క్యూలైన్‌లోకి పంపినట్లు ఆయన వెల్లడించారు. సున్నితమైన అంశాల్లో తప్పుడు ప్రచారం చేసేవారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

తిరుపతి: కె.బి.లేఅవుట్‌లో సీనియర్ పాస్టర్ అరుల్ అరుసు ప్రార్థనలు

రాజన్న పార్కు వద్దనున్న చర్చిలో సుగుణమ్మ, పరసారత్నం తదితరులు

వెస్ట్ చర్చిలో కేక్ కోసి పాస్టర్ జాన్సన్‌కు తినిపిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

క్రీస్తును పిలిచి.. కీర్తిని కొలిచి

క్రిస్మస్‌ను పురస్కరించుకుని గురువారం క్రైస్తవ సోదరులు పెద్దఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నుంచి ఆయా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రార్థనా మందిరాలు ప్రత్యేక శోభతో విరాజిల్లాయి. భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.
- న్యూస్‌టుడే బృందం

చంద్రగిరి : కల్వరి చర్చిలో దీవిస్తున్న పాస్టర్ సువర్ణపాల్‌రాజ్

చిగురువాడ వద్దనున్న చర్చిలో ❖ చంద్రగిరి : మహిళలకు దుస్తులు పంపిణీ చేస్తున్న పాస్టర్ ప్రభు ప్రేమ్‌కుమార్ ❖ పాకాల సీఎస్సై చర్చిలో ఎమ్మెల్యే పులివర్తి నాని

జన్మదిన వేడుక

తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: ప్రముఖ పారిశ్రామికవేత్త సైకం శివచైతన్యరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక ధనలక్ష్మినగర్‌లోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య భారీ కేక్‌ను కోసి సంతోషాన్ని పంచుకున్నారు. కుటుంబ సభ్యులు సైకం జయచంద్రారెడ్డి, సైకం రమణి, సువనరెడ్డి, శ్వేత, రాకేష్, హర్షివ, విశ్వ, వీర, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, భాజపా సీనియర్ నాయకురాలు శాంతారెడ్డి, తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

28న ఆత్మీయ సమ్మేళనం

రేణిగుంట: మండలంలోని జీవగ్రామ్‌లోని కేఆర్‌సీ కళాశాల మైదానంలో చేపట్టిన బహుజన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చిస్తామని తెలిపారు.

నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తం

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: నగరంలో గురువారం ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. అలిపిరి - కపిలతీర్థం ప్రధాన మార్గం, రుయా - అన్నారావు కూడలి వరకు రోడ్లపై కార్లు, ద్విచక్ర వాహనాలు అడ్డదిడ్డంగా నిలిపేశారు. వైకుంఠ ద్వార దర్శన టికెట్ల నిమిత్తం భూదేవి కాంప్లెక్స్‌కు వచ్చిన భక్తులు ఇలా వాహనాలు నిలబెట్టారు. దీంతో సాధారణ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తిరుమలకు వెళ్లే యాత్రికులు ట్రాఫిక్ అవస్థలు ఎదుర్కొన్నారు. అదే సమయంలో కపిలతీర్థం కూడలిలో, గరుడ వారధి చివర నుంచి - కపిలతీర్థం వరకు వాహనాలు నిలిపేశారు.

నేడు సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: స్థానిక బైరాగిపట్టెడలోని సీపీఐ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరగనున్న శతాబ్ది ఉత్సవాలను పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని ఆపార్టీ నగర కార్యదర్శి విశ్వనాథ్ గురువారం పిలుపునిచ్చారు. రాయలసీమ కళాశాల నుంచి గంధంనేని శివయ్య భవనం వరకు ర్యాలీ జరుగుతుందని, అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. సీపీఐ అగ్రనేత నారాయణ, హరినాథరెడ్డి తదితర ముఖ్యనాయకులు పాల్గొంటారన్నారు.

గోశాలలో మోహన్ భాగవత్ పూజలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్ గురువారం సాయంత్రం అలిపిరి సప్త గో ప్రదక్షిణ గోశాల వద్ద ప్రత్యేకంగా గోమాతలకు ఆహారాన్ని తినిపించి, పూజలు చేశారు. మండపంలో ప్రత్యేకంగా ఉన్న శ్రీకృష్ణ భగవానుడి విగ్రహానికి హారతులు ఇచ్చారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మోహన్ భగవత్‌కు ఘనంగా స్వాగతం పలికారు. గోశాలలో తీర్థప్రసాదాలు అందజేశారు.

మనుధర్మ శాస్త్ర ప్రతుల దహనం

పాకాల, న్యూస్‌టుడే: అంటరానితనం, అసమానతలను మనుధర్మశాస్త్రం ప్రోత్సహించేలా ఉందని అంబేడ్కర్ భవన్ కార్యదర్శి డీఆర్ ప్రకాష్(గణేష్) పేర్కొన్నారు. స్థానిక అంబేడ్కర్ భవన్ వద్ద గురువారం దళిత సంఘాల నేతలతో కలిసి మనుధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేసి మాట్లాడారు. ఎంఈవో బాబ్జీ, నాగరాజ, శివప్రసాద్ పాల్గొన్నారు.

కలుజు కాలువ ఆక్రమణ తొలగించండి

తిరుపతి(భవానీనగర్): పాడిపేట చెరువు కలుజు ఆక్రమించి, పారే నీటిని పట్టా భూమి వైపు మళ్లించి మాలేపాటి భాస్కర్ నాయుడు, ఆయన తండ్రి మొగలి నాయుడు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని బి.మునికృష్ణమ నాయుడు ఆరోపించారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ తీసుకోవాలన్నారు. కోదండ రామిరెడ్డి, దామోదర నాయుడు, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వాజ్‌పేయీ జయంతి

చంద్రగిరి, న్యూస్‌టుడే: మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయీ జయంతిని చంద్రగిరి బస్టాండు కూడలిలో భాజపా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి పాదచారులకు పంపిణీ చేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని, మండల అధ్యక్షుడు కాకిమాను మునిరాజ, సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యంయాదవ్, సునీల్‌యాదవ్, శశికుమార్, ఇందుశేఖర్, పుష్పలతబాయి, పురుషోత్తంరెడ్డి, నరేష్ కుమార్, ప్రసాద్, మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ.. విలాపం

స్వర్ణముఖి కాలుష్య కాసారంగా మారుతోంది. చంద్రగిరితోపాటు నరశింగాపురం, మిట్టపాలెం పంచాయతీల చెత్తను తీసుకువచ్చి హిందూ శ్మశానవాటిక పక్కన నదిలో పడేస్తున్నారు. దీంతో పరిసరాలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. చేపలు, చికెన్‌సెంటర్ల నిర్వాహకులు వ్యర్థాలు వేస్తుండటంతో సమస్యలు ఎదురవుతున్నాయి. నదిని పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, చంద్రగిరి

సర్వ.. భద్రత



వైకుంఠ ద్వార దర్శనాలకు వచ్చే భక్తులకు తితిదే భద్రత ఏర్పాట్లు విస్తృతం చేసింది. భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో రింగ్‌రోడ్డులో ప్రత్యేకంగా క్యూలైన్లు, జిగ్‌జాగ్‌లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. క్షేత్రపాలకుడి ఆలయం వరకు వాటిని ఉంచారు. రద్దీ నియంత్రణకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. **- న్యూస్‌టుడే, తిరుమల**

రాకపోకలు రద్దు చేయించండి

శ్రీకాళహస్తి: గిరిప్రదక్షిణ ఉత్సవం సందర్భంగా నడక మార్గంలో వాహనాల రాకపోకలకు అవకాశం లేకుండా చూడాలని హిందూ ధార్మిక మండలి సభ్యులు ఈవో బాపిరెడ్డి, ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్‌లకు విన్నవించారు. గురువారం వారిని కలసి వినతి పత్రాలు అందజేశారు. ధార్మిక మండలి కన్వీనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ కైలాసగిరి ప్రదక్షిణ ఉత్సవానికి వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారన్నారు. అయితే భక్తులు వెళ్లే మార్గంలో కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలను అనుమతించడం వల్ల భక్తులు భయాందోళనలకు గురికావాల్సి వస్తోందన్నారు. కొందరు అల్లరిమూకలు ఉద్దేశపూర్వకంగా హారన్లు మోగిస్తూ వెళ్లడంతో ప్రదక్షిణోత్సవంలో పాల్గొనే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

మాట్లాడుతున్న బత్తెన మధుబాబు

పవన్ కల్యాణ్‌పై వ్యాఖ్యలు తగవు

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, అవహేళనగా మాట్లాడితే తీవ్రంగా స్పందిస్తామని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు బత్తెన మధుబాబు పేర్కొన్నారు. గురువారం తిరుపతిలో ఆయన మాట్లాడారు. పవన్ కల్యాణ్ రైతులు, దివ్యాంగులు, క్రీడాకారులు, పేదలకు ఆర్థిక సహాయం అందించి, మాట నిలబెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. హిమవంత్, కృష్ణయ్య, విశ్వ పాల్గొన్నారు.

నిత్య నీటి సరఫరాకు కసరత్తు

రూ.119 కోట్లతో శాశ్వత పరిష్కారం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి, తిరుమలకు శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రూ.127 కోట్లతో హంద్రీనీవా నీటిని తిరుపతి, తిరుమలకు తరలించే మహత్తర కార్యక్రమానికి అనుమతులు లభించగా.. మల్లిమడుగు, బాలాజీ రిజర్వాయర్ల నుంచి భవిష్యత్తు నీటి అవసరాలు తీర్చేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. ప్రస్తుతం తిరుపతి నీటి అవసరాలు తీర్చుతున్న తెలుగుగంగ, కళ్యాణి జలాశయాలకు అదనంగా మరిన్ని నీటి వనరులు సమకూర్చే యజ్ఞం ఆరబించింది ప్రభుత్వం.

ఇంటింటికీ కుళాయి.. 22వేల మందికి దూరం

నగరంలో ప్రస్తుతం రోజు మార్చి రోజు నిర్దేశిత సమయం మాత్రమే నీటి సరఫరా జరుగుతోంది. ప్రతి రోజూ సరఫరా చేయాలంటే అవసరమైన 80 ఎంఎల్‌డీల నీటివనరులు సమకూర్చేందుకు హంద్రీనీవా, బాలాజీ రిజర్వాయర్, మల్లిమడుగు ద్వారానే సాధ్యం అవుతుంది. అందుకు తగ్గ పంపింగ్ పైప్‌లైన్ వ్యవస్థలు, డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్ వ్యవస్థలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, భూగర్భ ట్యాంకులు, పంపింగ్ స్టేషన్‌లు, సంపు హౌస్‌లు, విద్యుత్ సరఫరా వ్యవస్థ సమకూర్చు కోవడం చాలా ముఖ్యం. నగరంలో ప్రస్తుతం 45వేల వరకు తాగునీటి కుళాయిలు ఉండగా.. మరో 22 వేల కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. రానున్న మూడునాలుగేళ్ల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు నగరపాలక సంస్థ అధికారులు.

పరిష్కార మార్గాలివే..

- లీలామహల్ ఫిల్టర్ హౌస్ నుంచి లీలామహల్ పంపింగ్ స్టేషన్ వరకు ఆరు కి.మీ మేర 800 మి.మీ వ్యాసార్థం గల పైప్‌లైన్, ఎం.డి.పుత్తూరు వద్ద పంప్‌హౌస్, ఎం.డి.పుత్తూరు, మంగళం వద్ద సంపుహౌస్, పంప్‌హౌస్‌ల నిర్మాణం, లీలామహల్ వద్ద శుద్ధి చేసిన నీటి సంపు, పంప్‌హౌస్ అవసరం.
- 500 కె.వి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, ఎలక్ట్రిసిటీ యార్డ్, కల్యాణిడ్యాం నుంచి అలిపిరి ఫిల్టర్ హౌస్ వరకు 18 కి.మీ 500 మి.మీ. వ్యాసార్థం గల పైప్‌లైన్, భూపాల్ హౌసింగ్ కాలనీలో సంపుహౌస్, పళని థియేటర్ వద్ద, నారాయణపురంలో మూడు ఈఎస్ఎల్ఆర్ ట్యాంకులు చేపట్టాలి.
- 1, 2, 44, 45, 46, 47, 48 డివిజన్లలో 22 కి.మీ. నీటి సరఫరా పైప్‌లైన్ వ్యవస్థ కోసం రూ.86 కోట్లు అంచనాలు తయారు చేశారు. తాగునీటి సరఫరాను గాడిలో పెట్టేందుకు రూ.33 కోట్లతో బోరుబావుల ద్వారా సరఫరా అవుతున్న శివారు ప్రాంతాల్లో 24 కి.మీ పైప్‌లైన్‌లు, మున్సిపల్ పార్కు పంప్‌హౌస్ నుంచి మెడికల్ కళాశాల కళాశాల జి.ఎల్.బి.ఆర్. వరకు 3.2 కి.మీ మేర పంపింగ్ పైప్‌లైన్, వినాయక సాగర్‌లో ఈఎస్ఎల్ఆర్ నిర్మాణం, డిమార్ట్ వరకు 5 కి.మీ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

నగర జనాభా	4.57 లక్షలు
నిత్యం వచ్చే యాత్రికుల సంఖ్య	లక్షమంది
తిరుపతికి నిత్యం అవసరమైన నీరు	80 ఎం.ఎల్.డి.లు
రోజుకు ఒక్కో వ్యక్తికి అందించాల్సిన నీటి పరిమాణం	135 లీటర్లు

అన్నదానం చేస్తున్న ఆర్సీ మునికృష్ణ, గుండాల గోపీనాథ్

పేదలకు అన్నదానం

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంకు మాజీ ఛైర్మన్ పులుగోరు మురళీకృష్ణారెడ్డి తల్లి నాగరత్నమ్మ 24వ వర్ధంతి సందర్భంగా గురువారం నగరంలో అన్నదానం నిర్వహించారు. ఉప మేయర్ ఆర్సీ మునికృష్ణ, తాతయ్యగుంట ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహంతు పగ్గాల కోసం అర్జున్‌దాస్ ప్రయత్నం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: హథీరాంజీ మఠం కస్టోడియన్‌గా బాధ్యతలు చేపట్టడానికి మహంతు అర్జున్‌దాస్ తిరిగి ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. గతంలో ధర్మప్రచార పరిషత్ ఫిర్యాదు మేరకు ఆయన్ను తొలగించగా సుప్రీంకోర్టు నుంచి స్టే ఉత్తర్వులు పొందినట్లు తెలుస్తోంది. అమరావతి కేంద్రంగా దేవాదాయ శాఖలో ఆయనకున్న పరిచయాలు, పలుకుబడితో న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా తనను మహంతుగా నియమించాలని ఆయన కోరినట్లు సమాచారం. 2006లో మఠం మహంతుగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 2018 వరకు పనిచేశారు. తదనంతరం మఠానికి సంబంధించిన భూములతోపాటు బంగారం, నగలు, వజ్రాలు, విలువైన వస్తువులను లెక్కల్లో చూపలేదంటూ ఆయనపై అభియోగాలు నమోదు చేశారు. ధార్మిక పరిషత్ ఫిర్యాదు, న్యాయస్థానం ఆదేశానుసారం ఆయనను 2023 జూన్ 7వ తేదీన అప్పటి ప్రభుత్వం పదవి నుంచి తొలగించింది. అప్పటి నుంచి రాష్ట్ర దేవాదాయశాఖ ఆధీనంలో మఠం పాలనా వ్యవహారాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అర్జున్‌దాస్ తిరిగి వచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు మఠం ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఆయనకు బాధ్యతలు అప్పజెప్పేందుకు కొందరు నేతలు వెనకుండి చక్రం తిప్పుతున్నట్లు సమాచారం.

నూతనంగా నిర్మించిన శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాల ఆసుపత్రి భవనం

కోవెల కాదు.. దవాఖానా

గోపురం నమూనా

ఆలయాన్ని తలపిస్తున్న ఈ నమూనా స్విమ్స్‌లోనిది. శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ఆసుపత్రి నూతన బహుళ అంతస్తులు ఇక్కడ నిర్మిస్తున్నారు. నిత్యం వివిధ ప్రాంతాల నుంచి రోగులు పెద్దసంఖ్యలో ఆసుపత్రికి వస్తుంటారు.. ఆధ్యాత్మిక భావం పెంపొందించేలా ఈ నిర్మాణం చేపట్టారు. ఇప్పటికే శ్రీపద్మావతి అమ్మవారి నమూనా, ఆలయ గోపురం, శంఖుచక్ర నామాల నమూనాలు పూర్తికాగా రంగులు వేసే పనులు జరుగుతున్నాయి. **- ఈనాడు, తిరుపతి**

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు

ముక్కంటిని దర్శించుకున్న దర్శకుడు మెహర్ రమేష్

సినీ దర్శకుడు మెహర్ రమేష్, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సినీ దర్శకుడు మెహర్ రమేష్ వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చారు. కుటుంబ సభ్యులతో వచ్చిన వీరికి గురువారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ దగ్గరుండి స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం జ్ఞాపికతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు పగడాల మురళి, ఆలయ ఈవో మోహన్, కూటమి నేతలు చందు, రమణ, మహేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీపరశురామేశ్వరస్వామి సేవలో పురావస్తుశాఖ అధికారి

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని గుడిమల్లం శ్రీపరశురామేశ్వర స్వామి ఆలయాన్ని అమరావతి సర్కిల్ విభాగానికి చెందిన కేంద్ర పురావస్తుశాఖ అధికారి దేవేంద్రనాథ్‌బోయ్‌బాబు గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు స్వాగతం పలికి శ్రీఆనందవల్లీదేవి సమేత శ్రీపరశురామేశ్వరస్వామి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి అడిగి తెలుసుకున్నారు.

ఆలయాన్ని దర్శించుకుని వస్తున్న దేవేంద్రనాథ్‌బోయ్‌బాబు

ప్రాంగణాలు లేక
పడకేస్తున్న క్రీడలు

సత్యవేడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలకు ఆదరణ కరవైంది. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో తర్ఫీదు ఇవ్వాల్సి ఉండగా ఆట స్థలాలు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలల ఆవరల్లో రాళ్లగుట్టలు, పిచ్చి మొక్కలు పెరిగినా పట్టించుకున్న పాపాన పోవడంలేదు. ప్రభుత్వం పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలకు, విద్యార్థులు ఆడుకోడానికి ఆట స్థలాలు, క్రీడా పరికరాలు సమకూర్చే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లితండ్రులు కోరుతున్నారు.

● సత్యవేడు మండలంలోని రాజగోపాలపురం, దాసుకుప్పం, మాదనపాళెం స్కూల్స్‌కు గ్రౌండ్ లేక విద్యార్థులు విరామ సమయాల్లో ఆటలు ఆడుకునేందుకు అవస్థలు పడుతున్నారు. ● వరదయ్యపాళెం మండలంలో గోవర్ధనపురం, పాండూరు, సంతవేలూరు, హైస్కూలకు తప్ప వరదయ్యపాళెం ప్రధాన పాఠశాలకు ఆటస్థలం లేక పోవడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. కారిపాకం హైస్కూల్ ప్రాంగణం ఆక్రమణకు గురైంది. బత్తలవరం హైస్కూల్‌కు వాలీబాల్, కబడ్డీ, కోకో వంటి క్రీడలు తప్ప పరుగుపందెం వంటి ఆటలు ఆడడానికి స్థలం లేదు. ● నాగలాపురం మండల కేంద్రంలోని ప్రధాన పాఠశాలకు ఆట స్థలం లేదు. దీంతో విద్యార్థులు వేద నారాయణ స్వామి దేవాలయ ఆవరణలో ఆడుతున్నారు. వేబాకం హైస్కూల్ విద్యార్థులకు గ్రౌండ్ లేక సుమారు కిలో మీటరు దూరం వెళ్లాల్సిన పరిస్థితి. బీరకుప్పం హైస్కూల్ గ్రౌండ్‌లో కొంత భాగం ఇటీవల నూతన భవనాలు నిర్మించారు. దీంతో విద్యార్థులు ఆడుకోవడానికి సరిపడా చోటు లేక అగచాట్లు పడుతున్నారు. పులిగుండ్రం, ఎస్ఎస్‌పురం పాఠశాలలకు గ్రౌండ్ లేదు.

సత్యవేడు మండలం దాసుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 400మంది విద్యార్థులు ఉన్నారు. ఉదయం ప్రార్థన చేయడానికి తప్ప మిగిలిన స్థలంలో పిచ్చి మొక్కలు, రాళ్ల గుట్టలతో దర్శనమిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉంది.

● పిచ్చాటూరు మండల కేంద్రంలో తప్ప సిద్దిరాజులకండ్రిగ హైస్కూల్‌కు గ్రౌండ్ లేక సమీప ఖాళీ స్థలాల్లో విద్యార్థులను ఉపాధ్యాయులు ఆడిస్తున్నారు. పులిగుంట హైస్కూల్‌కు ఆటస్థలం లేదు. ● బుచ్చినాయుడు కండ్రిగ ప్రధాన పాఠశాల, పల్లమాల పాఠశాలకు ఆటస్థలం ఉన్నా కొంత భాగం పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో పాములు, విషపురుగులు, కీటకాలతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. బుచ్చినాయుడుకండ్రిగ ప్రధాన పాఠశాలలో స్టేడియం నిర్మాణానికి గతంలో ప్రతిపాదనలు పంపారు. కల్లివెట్టు స్కూల్ విద్యార్థులు సుమారు 200మందికి ఆడుకోవడానికి స్థలం లేదు, నెలవాయి హైస్కూల్ పరిస్థితి అంతే. ● కేవీబీపురం మండలం ప్రధాన పాఠశాలకు తప్ప మిగత హైస్కూల్‌లకు క్రీడా ప్రాంగణాలు ఉన్నాయి.

ఆటలు ఆడడమే మానేశాం

నాకు చదువుతో పాటు ఆటలు అంటే ఇష్టం. కాని సరైన స్థలం లేక ఆటలు ఆడడమే మానేశాం. ఉదయం ప్రార్థన చేసేందుకు మా పాఠశాలలో ఇబ్బందిగా ఉంటుంది.

- స్టెఫన్, 9వ తరగతి, వరదయ్యపాళెం

ఆటలకు చోటేది

నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సత్యవేడు, పిచ్చాటూరు మండలాలు తప్ప మిగిలిన ఐదు మండలాల్లోని ప్రధాన పాఠశాలలకు క్రీడా ప్రాంగణాలు అవసరం మేరకు లేవు. పాఠశాల సమీప ఖాళీ స్థలాల్లో, ప్రార్థన స్థలాల్లో ఆటలు ఆడిస్తున్నాం. దీంతో విద్యార్థులకు ఆటలపై ఆసక్తి తగ్గుతుంది.

- బి.కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ నియోజకవర్గ కార్యదర్శి

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

రేణిగుంట, న్యూస్‌టుడే: సమస్య: రేణిగుంట పంచాయతీలోని మంచినీళ్లగుంట వద్ద పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. వెంటనే శుభ్రం చేయించాలి. - **రాజేష్**

సమాధానం: వెంటనే శుభ్రత పనులు చేయిస్తాం.

- **రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమస్య: కర్మాలవీధిలోని పోస్టాఫీసు వీధిలో చెత్త తొలగించడం లేదు. - **రామయ్య**

సమాధానం: తొలగింపు చర్యలు తీసుకుంటాం.

- **మోతీలాల్, పారిశుద్ధ్య విభాగ అధికారి, పురపాలక సంఘం**

శ్రీకాళహస్తి (గ్రామీణం(ఏర్పేడు)): సమస్య: శ్రీకాళహస్తి మండలంలోని రామానుజపల్లెలో విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో అంధకారంలో మారుతుంది. - **చెంచయ్య**

సమాధానం: సంబంధిత పంచాయతీ కార్యదర్శితో చర్చించి వెంటనే సమస్యను పరిష్కరిస్తాం.

- **వర్మజ, డిప్యూటీ ఎంపీడీవో, శ్రీకాళహస్తి**

నారాయణవనం, న్యూస్‌టుడే: సమస్య: నారాయణవనం బాలుర వసతి గృహానికి వెళ్లే మార్గంలో చెత్త కుప్పలు తొలగించక పోవడంతో దుర్గంధంతో దోమల బెడదతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. - **యుగంధర్**

సమాధానం: చెత్త కుప్పలను తొలగించి మెరుగైన పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటాం. - **అరుణ, ఎంపీడీవో**

నాగలాపురం: సమస్య: గాంధీ వీధిలో తాగునీటి కుళాయి దెబ్బతిని నిత్యం తాగునీరు వృథాగా కాలువల్లోకి చేరుతోంది. పైపులు బిరడాలు ఏర్పాటు చేసి నీరు వృథా కాకుండా చూడాలి. - **లోకేష్**

సమాధానం: రెండు రోజుల్లో కుళాయిలకు మరమ్మతులు చేయిస్తాం. - **రాధిక, ఈవో**

సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

రేణిగుంట: మండలంలోని జీవగ్రామ్‌లోని కేఆర్‌సీ కళాశాల మైదానంలో చేపట్టిన బహుజన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల సుబ్బమూర్తి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చిస్తామని తెలిపారు.

పల్లె పండగతో మహర్దశ

రేణిగుంట: పల్లె పండగతో గ్రామాలకు మహర్దశ అని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గురవరాజుపల్లెలో రూ.6.25 లక్షల అంచనాతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మునిచంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దారుగా లక్ష్మీనారాయణ

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దారుగా లక్ష్మీనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న శ్రీదేవి గూడూరు ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా బదిలీపై వెళ్లడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్న లక్ష్మీనారాయణ బీఎన్‌కండ్రిగకు వచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

మొక్కల తొలగింపుపై విచారణ

శ్రీకాళహస్తి(గ్రామీణం(ఏర్పేడు)), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి మండలం సింహాచలకండ్రిగ సమీపంలోని అభయారణ్యం(రిజర్వు ఫారెస్టు)లో మొక్కలు తొలగింపుపై అధికారులు విచారణ చేపట్టారు. ఇప్పటికే 27మంది స్థానికులపై అటవీశాఖ, పోలీసులు వేర్వేరుగా కేసులు నమోదు చేశారు. అటవీశాఖ భూమి అని న్యాయ స్థానాలు తీర్పు ఇచ్చినప్పటికీ కొందరు స్థానికులు అటవీశాఖ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తుండటం, మొక్కల పెంపకానికి అడ్డుతగులుతుండటం వంటివి చేస్తుండటంతో స్థానికులకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు. రెండు రోజుల్లో అధికారులు, స్థానికులతో సమావేశం ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో చర్చించేందుకు శ్రీకారం చుట్టారు.

ప్రైవేటు వాహనాలతో తిప్పలు

కాలమనాయుడుపేట రైతు సేవా కేంద్ర పరిసర ప్రాంతం పిచ్చి మొక్కలతో అధ్వానంగా మారింది. కొందరు ప్రైవేటు వాహనాలు సేవా కేంద్రం ఎదుట పార్కింగ్ చేయడంతో విధులకు వచ్చే సిబ్బంది, రైతులు అవస్థలు పడుతున్నారు. భయభ్రాంతులకు గురవుతున్నారు. - **న్యూస్‌టుడే, సత్యవేడు**

పైకప్పు దెబ్బతింటోంది

నాగలాపురం ఏఎంసీ ఆవరణలో గతంలో వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని పది సంవత్సరాలుగా కార్యాలయ మిద్దెపైనే నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో వాహనం పూర్తిగా దెబ్బతిని తుప్పుపట్టిపోయింది. వాహనం చుట్టూ నీటితడి, వ్యర్థాల ధాటికి కార్యాలయ పైకప్పు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. ద్విచక్ర వాహనాన్ని ఎలాగూ వినియోగించే పరిస్థితి లేనందున కనీసం పాతసామన్లకైనా వేసి పైకప్పు దెబ్బతినకుండా ఉండేలా చూడాలని రైతులు సూచిస్తున్నారు. - **న్యూస్‌టుడే, నాగలాపురం**

మూడునాళ్ల ముచ్చట

ప్రతి పంచాయతీలో పశువులకు నీటి దాహార్తి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత తొట్టెలు నిర్మించారు. ఉపాధి హామీ పథకం నిధులతో వీటి నిర్మాణాన్ని హడావుడిగా చేపట్టారు. మండలంలోని శ్రీనివాసా ఉదాసీనపురం గ్రామంలో నిర్మించిన ఈ తొట్టెలో చుక్క నీరు నింపిన పాపాన పోలేదు. వెంటనే నీరు నింపాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, రేణిగుంట**

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయానికి సమీపంలోని 'ద ఇంగ్లిష్ మీడియం స్కూలు' ఎదురుగా ఉన్న మలుపు ప్రమాదకరంగా మారింది. రోడ్డు ఎత్తుగా ఉండటం, ఇరుకుగా ఉండటం అందులోనూ మలుపు కావడంతో ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రమాదాలకు గురవుతున్నాయి. భారీ ప్రమాదాలు జరగకముందే సమస్యను గుర్తించి అధికారులు లోతట్టు ప్రాంతాన్ని సరిచేసే విధంగా శ్రద్ధ చూపాల్సి ఉంది. - **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

మురుగు.. రోగాల కొలువు

స్థానిక పంచాయతీ గోవర్ధనపురంలో వీధుల పక్కన పలుచోట్ల మురుగు కాలువలు లేక పోవడం, కాలువలు ఉన్న చోట మురుగునీరు ప్రవహించడానికి వీలు లేక పోవడంతో మురుగు నిలుస్తోంది. దీంతో దోమలకు నివాస కేంద్రాలుగా మారాయి. ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. జ్వరాలతో ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ వందలాది రూపాయలు జేబులకు చిల్లులు పడుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని స్థానికులు వేడుకుంటున్నారు. - **న్యూస్‌టుడే, వరదయ్యపాళెం**

పంట కాలువలు.. కనిపించని రూపురేఖలు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: సాగునీటి చెరువుల కింద పంట కాలువలు రూపురేఖలు కోల్పోయాయి. ఐదేళ్లల్లో వాటిని గత పాలకులు పట్టించుకున్న పరిస్థితి క్షేత్ర స్థాయిలో కనిపించటం లేదు. పూడిక మట్టితో పాటు తీగజాతి మొక్కలతో అధ్వానంగా మారాయి. దుస్థితిలో ఉన్న పంట కాలువలతో సాగు నీటి ప్రవాహం సజావుగా సాగేందుకు వీలులేకుండా పోతుంది. ఈ ఏడాది పంటలు సాగు చేయడానికి సిద్ధమైన రైతులు అవస్థలు పడాల్సి వస్తోంది.

పూడిక తీయక పిచ్చిమొక్కలతో..

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధిక శాతం రైతులు వరి వైపే మొగ్గుచూపుతారు. ఈ పంటకు నీటి వినియోగం ఎక్కువే. మొంథా, దిత్వా తుపానుల ప్రభావంతో చెరువులన్నీ పూర్తిగా నిండాయి. దీంతో రైతాంగం ఆనందంగా సాగు చేపట్టారు. ఇప్పటికే సగానికిపైగా ఆయకట్టులో వరి నాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గంలో అనేక చెరువుల కింద పంట కాలువలు దారుణంగా ఉన్నాయి. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు విమర్శిస్తున్నారు. పాలకుల నిర్లక్ష్యంతో నాట్లు వేస్తున్న రైతులు పడుతున్న బాధలు అన్నీఇన్నీ కావు. తప్పని పరిస్థితుల్లో రైతులే వాటిని బాగు చేసుకునేందుకు శ్రమదానం చేస్తున్నారు.

అధ్వానంగా బోనుపల్లి చెరువు పంట కాలువ

సాగని ప్రవాహం

కాలువల్లో ఎక్కడ చూసినా పూడిక, తీగజాతి మొక్కలు, గడ్డితో తూముల నుంచి వస్తున్న నీరు ముందుకు సాగడం లేదు. చెరువులకు దగ్గర్లోని పొలాలకు నీరందుతున్నా.. కాలువలు అధ్వానంగా ఉండటంతో చివరి భూములకు నీరు చేరే పరిస్థితి లేదు. ఏటా ఇదే పరిస్థితి ఉన్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ.. రానున్న రోజుల్లో ఎండలు పెరిగేకొద్దీ వరికి నీటి అవసరాలు ఎక్కువ కానున్న నేపథ్యంలో చెరువు జలాలనే నమ్ముకుని సాగు చేపట్టిన రైతులకు ఇబ్బందులు తప్పవు. కాలువల్లో పూడిక తొలగిస్తే సమస్యలు తొలగుతాయని రైతాంగం కోరుతున్నారు.

తలకుమించిన భారమే

ఏళ్లుగా కాలువలు మరమ్మతులకు నోచుకోక పోవడంతో అనేక చోట్ల గండ్లు పడి అధ్వానంగా ఉండటంతో వాటిని బాగు చేసుకునేందుకు రైతులే సన్నద్ధమవుతున్నారు. పూడిక, తీగజాతి మొక్కలు, గడ్డితో నిండిన కాలువల్లో రైతులు పూడికతీసేందుకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. చెరువు నీటిని ఆధారం చేసుకుని సాగు చేపట్టిన రైతులు కాలువలను బాగు చేసుకునేందుకు ఒక్కొక్కరికి రూ.800 ఇవ్వాల్సి వస్తోంది. ఈ లెక్కన వాటి పరిధిలోని రైతులు ఒక్కొక్కరు సుమారు రూ.3వేల నుంచి రూ.5 వేలు వెచ్చిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇదే పరిస్థితి తలెత్తడంతో వరి సాగు ప్రశ్నార్థకమైన ప్రస్తుత రోజుల్లో అదనపు పెట్టుబడి వారికి తలకుమించిన భారమవుతోంది.

రేణిగుంట: జెరూసలేం చర్చిలో బోధిస్తున్న పాస్టర్ డేవిడ్

ఏర్పేడు: వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ డా.సిపాయి సుబ్రహ్మణ్యం, మతపెద్దలు

క్రీస్తు బోధనలు అనుసరణీయం

న్యూస్‌టుడే బృందం: క్రిస్మస్ వేడుకలను శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లోని చర్చిలలో ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి నుంచే ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం అన్ని చర్చిల్లో క్రైస్తవులు భారీగా చేరుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. బోధకులు లోక రక్షకుడు ఏసు క్రీస్తు పంచిన ప్రేమను వివరించారు. రాగద్వేషాలను వీడి శాంతియుతంగా ఉండాలని సూచించారు. వైకాపా నియోజక వర్గ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్‌రెడ్డి లూథరన్ చర్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: చిన్నపాండూరులో సంబరాలు

నాగలాపురం: వేంబాకంలో క్రైస్తవులకు కానుకలు అందిస్తున్న రాజ్‌కుమార్

వాజ్‌పేయీ విగ్రహం వద్ద ఎమ్మెల్యేలు తదితరులు

ఘనంగా వాజ్‌పేయీ జయంతి

రేణిగుంట, న్యూస్‌టుడే: దేశాభివృద్ధికి దివంగత ప్రధాన మంత్రి, భారతరత్న వాజ్‌పేయీ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రేణిగుంట మండలంలోని వాజ్‌పేయీ కూడలి వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, హస్తకళల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, భాజపా జిల్లా అధ్యక్షుడు సామాంచి శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు మునిసుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌ల ఏర్పాటు అవశ్యం

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లోపు శ్రీకాళహస్తీశ్వరాలయ దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా గురువారం జలవినాయక స్వామి ఆలయం నుంచి పొన్నాలమ్మ ఆలయం వరకు భక్తుల నడకమార్గం ఏర్పాటు విషయమై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆలయ ఈవో బాపిరెడ్డి, పురపాలక సంఘ కమిషనర్ భవానీప్రసాద్‌లకు సూచించారు. ● పట్టణంలోని అత్యంత పురాతనమైన లూథరన్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టియన్లు పలువురు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. తొట్టంబేడు: కూటమి ప్రభుత్వం అభివృద్ధిని ప్రత్యక్షంగా చేసి చూపిస్తోందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. చేమూరులో గురువారం ఆయన కూటమి నేతలతో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. తెదేపా మండలాధ్యక్షుడు మునిరాజానాయుడు, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు, నేతలు పాల్గొన్నారు.

పల్లికొండేశ్వరాలయ కాలమానిని ఆవిష్కరణ

నూతన కాలమానిని ఆవిష్కరిస్తున్న శంకర్‌రెడ్డి, పద్మనాజురాజు

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయ 2026వ సంవత్సర కాలమానిని తెదేపా నియోజకవర్గ కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి, ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజు, ఈవో లత, పాలకవర్గ సభ్యులు, తెదేపా నేతలు గురువారం ఆలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఆలయంలోని మాడవీధుల అభివృద్ధికి జరుగుతున్న పనులను రూ.15 లక్షలు విరాళంగా అందించిన శంకర్‌రెడ్డి పరిశీలించారు.

దళారి బెదిరింపు.. సిబ్బంది అసంతృప్తి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: టికెట్ లేకుండా దర్శనాలకు అనుమతించబోమని చెప్పిన సిబ్బందిపై దళారీ బెదిరింపులకు దిగడం చర్చనీయాంశమైంది. వాయులింగేశ్వరుని దర్శనార్థం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అయితే గురువారం ఓ దళారీ 12 మంది భక్తులను దర్శనాలకు అనుమతించమని మహద్వారం వద్ద సిబ్బందిపై ఒత్తిడి తీసుకువచ్చారు. దీనిపై వాళ్లు పంపమని చెప్పడంతో వాళ్లను బెదిరింపులకు గురిచేసినట్లు తెలిసింది. దీంతో సిబ్బంది అసంతృప్తికి గురయ్యారు. దళారుల ఆట కట్టించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

రాకపోకలు రద్దు చేయించండి

శ్రీకాళహస్తి: గిరిప్రదక్షిణ ఉత్సవం సందర్భంగా నడకమార్గంలో వాహనాల రాకపోకలకు అవకాశం లేకుండా చూడాలని హిందూ ధార్మిక మండలి సభ్యులు ఈవో బాపిరెడ్డి, ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్‌లకు విన్నవించారు. ఈ సందర్భంగా గురువారం వారిని కలసి వినతి పత్రాలు అందజేశారు. ధార్మిక మండలి కన్వీనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ కైలాసగిరి ప్రదక్షిణ ఉత్సవానికి వేల సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారన్నారు. అయితే భక్తులు వెళ్లే మార్గంలో కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలను అనుమతించడం వల్ల భక్తులు భయాందోళనలకు గురికావాల్సి వస్తోందన్నారు. కొందరు అల్లరిమూకలు ఇదే పనిగా వాహనాలను మితిమీరిన వేగంతో నడపడం, ఉద్దేశపూర్వకంగా హారన్లు మోగిస్తూ వెళ్లడంతో ప్రదక్షిణోత్సవంలో పాల్గొనే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధార్మిక మండలి సభ్యులు రమేష్‌బాబు, రంగయ్య, గోపాలయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అన్నీ సమస్యలే

● గుట్టలుగా దస్త్రాలు ● వృథాగా కలప

శ్రీకాళహస్తి: తహసీల్దార్ హోదా అన్నది ఎంతో కీలకం. నెల రోజులుగా అధికారి లేక పోవడంతో శాఖా పరంగాను, ప్రజా సమస్యల పరిష్కారానికి నానా అవస్థలు తప్పడం లేదు. ఆలస్యం అయ్యే కొద్దీ అవస్థలే. వీలైనంత త్వరలో తహసీల్దార్ నియామకంపై పాలకులు, ఉన్నతాధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది.

పరిధి విస్తృతం.. సమస్యలనేకం

శ్రీకాళహస్తి మండలం పరిధి 44 గ్రామాలు. పట్టణ జనాభా 94 వేలకు పైమాటే. రెవెన్యూ పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించాల్సింది తహసీల్దార్ మాత్రమే. దీంతో పాటు ముక్కంటి ఆలయం ఉండటంతో ప్రత్యేకించి ప్రొటోకాల్ విధులు తప్పనిసరి. ఇక్కడ పని చేస్తూ వచ్చిన జనార్దన్‌రాజు బదిలీపై తిరుపతి గ్రామీణకు వెళ్లిపోయారు. ఇక్కడ తహసీల్దార్ పోస్టు ఖాళీగా ఉంది. అయినా చేరేందుకు అధికారులైతే పోటీలు పడుతున్నా.. నియామకం ఆలస్యం అవుతుండటం విమర్శలకు కారణమవుతోంది.

రోజులు గడిచిపోతున్నాయి

రెవెన్యూ పరంగా వచ్చే సమస్యలు, కుల, ఆదాయ, కుటుంబ తదితర ధ్రువీకరణ పత్రాలు ఏమైనా తహసీల్దార్ ద్వారా లబ్ధిదారులకు అందాల్సినవే. ఇలా రోజులు గడిచి పోతున్నా అధికారి నియామకం చేపట్టక పోవడంతో కార్యాలయానికి వచ్చే దస్త్రాలు పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం ఉన్న అధికారులు తహసీల్దార్ వచ్చాక సమస్యలు పరిష్కరిస్తామని చెప్తుండటంతో అర్జీదారులు మరింత ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

వృథాగా..

తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని కలపగుట్టలు ప్రమాదకరంగా మారుతున్నాయి. బ్రిటీష్ కాలం నాటి తహసీల్దార్ కార్యాలయాన్ని కూల్చివేత సమయంలో సేకరించిన బర్మా టేకు దుంగలు ఇవి. ఏళ్ల గడిచిపోతున్నాయి. పదుల సంఖ్యలో తహసీల్దార్లు మారిపోయారు. కానీ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ దుంగలు కార్యాలయ ఆవరణలోనే ఉండిపోయాయి. ఏళ్లుగా ఉండటంతో పాములు, తేళ్లకు ఆవాసంగా మారాయి. ఆలస్యం అయ్యే కొద్దీ పూర్తిగా మాయమైపోయినా ఆశ్చర్యం లేదు. ఇలాంటి విమర్శలకు అవకాశం లేకుండా వీలైనంత త్వరలోనే టేకు దుంగలు వేలం వేయడం ఉత్తమం. ఇలాంటి సమస్యలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ పరిష్కారం కావాలంటే తహసీల్దార్ ఉంటేనే. ఆ దిశగా పాలకులు, అధికారులు కనీసం కొత్త ఆంగ్ల సంవత్సర ప్రారంభానికి అయినా తహసీల్దార్‌ను నియమించే దిశగా శ్రద్ధ చూపాల్సి ఉంది.

వృథాగా పడిఉన్న బ్రిటీష్ కాలం నాటి బర్మా టేకు

మురుగునీటి సమస్యకు పరిష్కారం

స్పందనకు వందనం

శ్రీకాళహస్తి (గ్రామీణం(ఏర్పేడు)): శ్రీకాళహస్తి మండలంలోని రామాపురంలో మురుగు నీటి సమస్యను అధికారులు పరిష్కరించారు. ఈనాడులో ఇటీవల 'మేమున్నాం- మీకుతోడుగా' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పంచాయతీ అధికారులు నివాసాల్లో నీరు వీధుల్లో ప్రవహించకుండా చర్యలు చేపట్టారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, తిరుపతి - 1 మేనేజర్ వారు ఇచ్చిన లోగట్టు ప్రకారము ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి చేయూరు జిల్లా, రాజంపేట BHEL Township D.No: C-403, కాపురముండు లేట్ ఆర్.సుబ్బయ్య కుమారుడు ఆర్.ఎస్.బాలాజీ గారికి చెందినదనియు, సదరు ఆస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని సదరు బి.మనోహర్ గారి భార్య కె.ప్రద్యుమతి గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి అప్పులు, ఛార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 5 దినములలోగా ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

షెడ్యూలు

Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Chandragiri Sub-Dist., Chandragiri Mandal, Thondavada Grama Panchayat, No.63 Chandragiri Village accounts, **Dry Survey No.4-2A/1** an extent of Ac 60 cents and **Survey No.4-2A/2** an extent of Ac 60 cents total extent of **Ac 1-20 cents** Out of which the **Plot No.13 and 14** bounded on :
East by: Road leads to Bakra Agraharam village
West by: Plot No.12
North by: 40 ft wide Road
South by: Land in Survey No.4-2A/3
in between this **1st measurement for Plot 13**
East to West on Northern side: 77-9 feet or 23.713 mts
East to West on Southern side: 62 feet or 18.910 mts
North to South on Eastern side: 30 feet or 9.150 mts
North to South on Western side: 30 feet or 9.150 mts
Total **2096.25** Sq.ft or **232.91** sq.yards and
2nd measurement for Plot No: 14
East to West on Northern side: 62 feet or 18.910 mts
East to West on Southern side: 48 feet or 14.640 mts
North to South on Eastern side: 30 feet or 9.150 mts
North to South on Western side: 30 feet or 9.150 mts
Total **1650** Sq.ft or **183.33** sq.yards
Total Two measurement is 416.24 sq.yards of site. Out of which an extent of 33.33 sq.yds of site was gifted to the Thondavada Grama Panchayat the remaining site 383 sq.yds of site only.

జి.వి.సుబ్బయ్య, బి.ఎ., బి.ఎల్., అడ్వకేట్,
డి.నెం.8/114/2, రాయల్ నగర్, ఆర్.సి.రోడ్డు,
తిరుపతి. సెల్. నెం. 94402 02564

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

గుర్తుందా సునామీ!

❖ నేటికి సరిగ్గా 21 ఏళ్లు

2004 డిసెంబరు 26.. సమయం ఉదయం 9 గంటలు.. ప్రశాంతంగా ఉన్న తీర గ్రామాలపై సముద్రం ఉప్పొంగింది. రాకాసి అలలు ఉవ్వెత్తున ఎగసి ఊళ్లను మింగేశాయి. మత్స్యకారుల పడవలు, వలలు నీటిలో కలిసిపోయాయి. ఆ ఉప్పెనను మత్స్యకారులు నేటికీ మరువలేకున్నారు. ఆ చేదు జ్ఞాపకాలు వారి కళ్ల ముందు మెదులుతూనే ఉన్నాయి. సునామీ బీభత్సానికి నేటికి సరిగ్గా 21 ఏళ్లు. చిల్లకూరు, కోట, వాకాడు, సూళ్లూరుపేట, తడ మండలాల్లో అప్పట్లో ఎలాంటి ప్రాణ నష్టం లేకపోయినా తీర ప్రజలు సర్వం కోల్పోయారు.

రూ.10 కోట్లకు పైగా సాయం

సునామీ తర్వాత ప్రభుత్వంతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు తీరం వాసులకు సాయం అందించేందుకు అప్పట్లో పోటీ పడ్డాయి. తీరం వెంబడి ప్రభుత్వ పాఠశాలల్లో జర్మనీకి చెందిన యూనిసెఫ్ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల విద్యాసామగ్రి అందించారు. తైవాన్ దేశస్థులు అంజలాపురంలో రూ.కోటితో 82 పక్కా గృహాలు నిర్మించారు. దీంతో కాలనీకి తైవాన్ గ్రామంగా

అంజలాపురం వద్ద తైవాన్ వారు నిర్మించిన మత్స్యకారుల కాలనీ

నామకరణం చేశారు. ఏఆర్డీ సంస్థ జర్మనీ ఆర్థికసాయంతో రూ.5 కోట్ల పైగా నిధులతో వాకాడు, కోట, చిల్లకూరు మండలాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ భవనాలు, పలు నిర్మాణాలు చేపట్టింది. మత్స్యకారులకు పడవలు, వలలు పంపిణీ చేశారు. కొండూరుపాలెంలోనూ ప్రత్యేకంగా ఓ కాలనీ ఏర్పడింది. స్వచ్ఛంద సంస్థలు, దాతల ఉదారత బాధితులకు ఊరటనిచ్చింది.

అమలు కాని నేతల హామీ

సునామీ సమయంలో వాకాడు మండలం తూపిలిపాలెం గ్రామంలో తీరం అంచున ఉన్న పొర్లుకట్టలు ధ్వంసమయ్యాయి. వాటిని మళ్లీ నిర్మిస్తామని అప్పటి పాలకులు హామీ ఇచ్చినా నేటికీ అమలుకు నోచుకోలేదు. -న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం, వాకాడు

గూడూరులో నిమ్మ ధరలు
మొదటి రకం: కేజీ రూ. 16 నుంచి రూ. 20 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 15 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	160
లేయర్	118
బ్రాయిలర్స్	278
బ్రాయిలర్‌స్కిన్‌లెస్	306
లేయర్ మాంసం	200

సాయిబాబాకు అభిషేకం

వాకాడు, న్యూస్‌టుడే: శ్రీశిర్డీసాయి మందిరంలో గురువారం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలను నిర్వహించారు. ఆంజనేయస్వామి సన్నిధిలో రుద్రహోమం, మృత్యుంజయ, నవగ్రహ, లక్ష్మీ గణపతిమాలను పండితులు కుందుర్తి సుధాకరశర్మ బృందం చేపట్టారు.

అందరి క్షేమం కోరి.. తాను జబ్బుపడి

✦ పారిశుద్ధ్య కార్మికులకు కొరవడిన రక్షణ

నాయుడుపేట పట్టణం, వెంకటగిరి, సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య సైనికుడికి రక్షణ కరవు అవుతోంది. విధి నిర్వహణలో భాగంగా ఎటువంటి భద్రతా చర్యలు లేకుండా పనుల్లో నిమగ్నమవుతున్నారు. మురుగు కాలువల్లో పూడికతీసే సమయంలో ప్రమాదకరంగా పనిచేస్తూ రోగాల బారిన పడుతున్నారు. ఒక్కో పురపాలికలో వీధులు, డ్రైనేజీ కాలువల పొడవు 50- 80 కి.మీలకు పైగా ఉంది.

వివరాలిలా..	
పురపాలిక	సిబ్బంది
నాయుడుపేట	152
వెంకటగిరి	138
సూళ్లూరుపేట	121
గూడూరు	258

వీధి శుభ్రం చేస్తున్న మహిళా సిబ్బంది

కారులు, మేస్త్రీల పెత్తనం పెరుగుతోంది. మాట్లాడితే విధుల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారు. విధులు లేని సమయంలో బయట పనులు చేస్తే వేతనాన్ని సక్రమంగా సిబ్బందికి ఇవ్వడం లేదు. ఆప్కాస్‌లో పేర్లు నమోదు చేయకుండా కార్మికులను వేధిస్తున్నారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసే సిబ్బంది ఎక్కువగా ఉండటంతో వారిని ప్రలోభాలకు గురిచేస్తున్నారు.

వ్యాధులతో సహవాసం

పురపాలికల్లో సగం మంది కార్మికులు ఏదో ఒక వ్యాధితో బాధ పడుతున్నారు. వీరికి సకాలంలో దుస్తులు, పాదరక్షలు, బూట్లు, చేతికి గ్లౌజులు, మాస్క్‌లు, నూనెలు ఇవ్వడంలేదు. గత వైకాపా హయాంలో పాలకులు, అధికారులు ఇష్టమొచ్చినట్లుగా చేశారు. ప్రశ్నిస్తే సిబ్బందిని తొలగిస్తామని బెదిరించే వారు.

నిబంధనలు ఏం చెబుతున్నాయంటే

పారిశుద్ధ్య కార్మికులకు ఆరు నెలలకు ఒకసారి రెండు జతల వస్త్రాలు, బూట్లు, రెండు జతల పాదరక్షలు, మహిళలకు మూడు చీరలు, పురుషులకు సబ్బులు ఇవ్వాల్సి ఉంది. కానీ నిబంధనల మేరకు పంపిణీ జరగడం లేదు. కార్మికులపై అధి

ఆరోగ్య పరీక్షలేవీ?

పనిచేసే చోట దుర్వాసన వెదజల్లడం, ప్రమాదకరంగా విధులు నిర్వహిస్తుండటంతో పారిశుద్ధ్య కార్మికులు కొందరు వ్యసనాలకు లోనవుతున్నారు. వీరికి ఆరోగ్య పరీక్షలు చేయాల్సి ఉంది. నాయుడుపేట పురపాలికలో ఇటీవల దుస్తులు, బూట్లు, నూనెలిచ్చారు. వైకాపా హయాంలో దాతల ద్వారా ఇప్పించేవారు. సూళ్లూరుపేట పురపాలిక పరిధిలో సిబ్బందికి ఇంకా దుస్తులు, వస్తుసామగ్రి పంపిణీ చేయలేదు. నామమాత్రంగా ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు. దీనిపై సూళ్లూరుపేట కమిషనర్ చిన్నయ్యను వివరణ కోరగా కొత్త ఏడాదిలో పంపిణీ చేస్తామని తెలిపారు. నాయుడుపేట కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లాతో మాట్లాడగా ఇటీవలే వస్తుసామగ్రి, దుస్తులు ఇచ్చామని చెప్పారు.

బీద రవిచంద్రను అభినందిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

విధేయులకు ఎప్పటికీ మంచి అవకాశాలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా లోక్‌సభ అధ్యక్షుడు బీద రవిచంద్రను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అభినందించారు. గురువారం నెల్లూరులోని తెదేపా కార్యాలయంలో రవిచంద్ర బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో తెదేపా శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ విధేయులుగా ఉన్న వారికి ఎప్పటికీ మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. బీద రవిచంద్ర అధ్యక్షుడిగా గతంలోనూ సమర్థవంతంగా పనిచేశారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమదే విజయమన్నారు.

దారి కోత.. పడితే గుండెకోత

వెంకటగిరి మండలం అమ్మపాళెం రహదారిలో బంగారు కాలువ కల్వర్టు వద్ద తారురోడ్డు కోసుకుపోయి అధ్వానంగా మారింది. ఈ మార్గంలో అమ్మపాళెం, లక్ష్మీరాంపల్లి, కుప్పంపల్లి, పాపమాంబాపురం గ్రామాలకు రాకపోకలు ఉంటాయి. రాత్రిళ్లు కల్వర్టు వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని ఈ తారురోడ్డు గతుకులకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. -న్యూస్‌టుడే, వెంకటగిరి గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046	సమయం	
నాయుడుపేట: 80085 73970	10 AM	
సూళ్లూరుపేట: 88979 08890	TO	
వెంకటగిరి: 80085 73966	1 PM	

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని సిరామిక్‌రోడ్డు వద్ద చెత్తాచెదారాలతో దుర్వాసన వస్తోంది. అధికారులు చర్యలు తీసుకోవాలి.- రవికుమార్, గూడూరు

సమాధానం: చెత్తా చెదారాలను సిబ్బంది ద్వారా వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

-వెంకటేశ్వర్లు, కమిషనర్, గూడూరు పురపాలిక సంఘం

కష్టం చూసి.. కన్నీరు తుడిచి

స్పందనకు వందనం

నాయుడుపేట, న్యూస్‌టుడే: 'మేమున్నాం మీకుతోడుగా' శీర్షికన ఇటీవల 'ఈనాడు'లో వచ్చిన సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించారు. ◆ పెళ్లకూరు మండలం చెంబేడు చెరువుకట్ట కట్ట తెగకుండా జలవనరులశాఖ అధికారులు మరమ్మతులు చేయించారు. ◆ టెంకాయతోపు సమీపంలో అంతర్గత వీధులు మరమ్మతులు చేయించారు. ◆ నాయుడుపేట మండలం మేనకూరు పారిశ్రామికవాడ పరిధిలో ఆక్రమణలపై వచ్చిన వార్తకు స్పందించిన రెవెన్యూ అధికారులు సర్వే చేసి కొనేటిరాజపాళెం శ్మశానవాటిక, గ్రామకంఠం భూములకు హద్దులు చూపారు. ◆ ఓజిలి మండలం వీర్నపాడు గ్రామం వద్ద, అర్లేసుపాడు సమీపంలో దెబ్బతిన్న రోడ్డును మరమ్మతు చేయించారు. ◆ నాయుడుపేట ఎంపీడీఓ కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న ఏఎంసీ భవనం సమస్యను డీసీ పరిశీలించి వినియోగంలోకి తెస్తామన్నారు. ◆ ముకాంబికావీధిలో జడ్పీ ఉన్నత పాఠశాల వీధి దీపాలు మరమ్మతులు చేశారు. ◆ కొనేటిరాజుపాళెం రహదారి అపరిశుభ్రతను పంచాయతీ సిబ్బంది తొలగించి శుభ్రం చేయించారు. ◆ చిగురుపాడు స్వర్ణముఖి వద్ద ప్రమాదకరంగా ఉన్న పొర్లుకట్టలను అధికారులు పూడ్చారు.

రాకపోకలు రద్దు చేయించండి

శ్రీకాళహస్తి: గిరిప్రదక్షిణ ఉత్సవం సందర్భంగా నడకమార్గంలో వాహనాల రాకపోకలకు అవకాశం లేకుండా చూడాలని హిందూ ధార్మిక మండలి సభ్యులు ఈవో బాపిరెడ్డి, ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా గురువారం వారికి వినతి పత్రాలు అందజేశారు. ధార్మిక మండలి కన్వీనర్ రమేష్ బాబు మాట్లాడుతూ కైలాసగిరి ప్రదక్షిణ ఉత్సవానికి వేల సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. అయితే భక్తులు వెళ్లే మార్గంలో కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలను అనుమతించడం వల్ల భక్తులు భయాందోళనకు గురికావాల్సి వస్తోందన్నారు. కొందరు అల్లరిమూకలు ఇదే పనిగా వాహనాలు మితిమీరిన వేగంతో నడపడం, ఉద్దేశపూర్వకంగా హారన్లు మోగిస్తూ వెళ్లడంతో ప్రదక్షిణోత్సవంలో పాల్గొనే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధార్మిక మండలి సభ్యులు రమేష్‌బాబు, రంగయ్య, గోపాలయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాయుడుపేటలో ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ, క్రైస్తవులు ✧ గూడూరులో ప్రార్థనలు ✧ వెంకటగిరి: లూథరన్ చర్చిలో..

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్

క్రిస్మస్ పర్వదినాన్ని గురువారం క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. ప్రధాన కేంద్రాల్లో తెల్లవారుజాము నుంచే చర్చిల్లో ప్రార్థనలు చేశారు. కేకులు కోసి సంబరాలు చేసుకున్నారు. పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని బోధించారు. పలుచోట్ల ఎమ్మెల్యేలు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కొవ్వొత్తులు చేతపట్టి ర్యాలీ చేసి దైవ కీర్తనలు పాడారు. వృద్ధులకు దుప్పట్లు, ఆహారం పంపిణీ చేశారు. - న్యూస్‌టుడే బృందం

తడలో బాల ఏసు విద్యానగర్‌లో సందేశమిస్తున్న పాస్టర్

హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌కు సత్కారం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: జనసేన నాయకుడు, రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కల్యాణం శివశ్రీనివాస్‌ను గురువారం నాయుడుపేటలో స్థానిక జనసేన నియోజకవర్గ నాయకుడు అట్ల కృష్ణారావు, కార్యకర్తలు కలిసి సన్మానించారు. తిరుపతిలో సీఎం చంద్రబాబునాయుడు పర్యటనకు వెళ్తూ పెళ్లకూరు నుంచి వెళ్తుండగా ఆయనకు వీరు స్వాగతం పలికారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

కోట, న్యూస్‌టుడే: చెందోడులో గురువారం ఎంపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివంగత ఆదిలక్ష్మి వర్ధంతిని పురస్కరించుకుని పేదలకు దుప్పట్లు అందజేశారు. ఛైర్‌పర్సన్ లీలామోహన్ కృష్ణ, కార్యదర్శి విజయలక్ష్మి, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌ల ఏర్పాటు అవశ్యం

శ్రీకాళహస్తి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లోపు భక్తుల సౌకర్యార్థం ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సూచించారు. గురువారం జలవినాయక స్వామి ఆలయం నుంచి పొన్నాలమ్మ ఆలయం వరకు భక్తుల నడక మార్గం ఏర్పాటు విషయమై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

వాలిన స్తంభం.. జర భద్రం

గ్రద్దగుంట బీసీ కాలనీకి వెళ్లే మార్గంలో జాతీయ రహదారి పక్కన 11కేవీ విద్యుత్తు స్తంభం ఇటీవల తుపాను సమయంలో వీచిన గాలులకు పక్కకు వాలింది. బస్సులు, ఆటోల కోసం ప్రయాణికులు, కార్మికులు వేచి ఉండే కూడలి ప్రదేశం కావడంతో ఎప్పుడు మీద పడుతుందోనని స్థానికులు హడలిపోతున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏఈ మురళి వద్ద ప్రస్తావించగా, వాలిన స్తంభాలను త్వరలోనే సరిచేస్తామని చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, తడ

బోర్డా.. మాకు కనిపించదు

నాయుడుపేట మార్కెట్ సమీపంలో రహదారి మధ్య ద్విచక్ర వాహనాలు తప్ప భారీ వాహనాలు, కార్లు ఉంచరాదని పురపాలిక సంఘం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా కొందరు బేఖాతరు చేస్తున్నారు. దీంతో రాకపోకలు ఇబ్బందిగా మారింది. ఇవికాకుండా కోళ్ల బుట్టలు, యంత్రాలు శాశ్వతంగా ఉంచడంతో భారీ వాహనాలు రాకపోకలు సాగించే అవకాశం లేకుండా ఉంది. కొందరు ఏకంగా నిరంతరం వాహనాలు ఉంచుతున్నారు.

–న్యూస్‌టుడే, నాయుడుపేట

పూర్తి సరే.. ప్రారంభమెప్పుడో?

పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు గ్రామంలో రూ.లక్షలు ఖర్చు చేసి నిర్మించిన నూతన సచివాలయం భవనం రెండేళ్లుగా ప్రారంభానికి నోచుకోలేదు. భవన నిర్మాణం పూర్తయినా లోపల భాగంలో విద్యుత్తు పనులు చేయాల్సి ఉంది. ఇందుకు అవసరమైన నిధుల మంజూరులో వైకాపా ప్రభుత్వంలో జాప్యం చేయడంతో భవనం వినియోగంలోకి రాలేదు. సచివాలయ సిబ్బందికి భవన వసతి లేక ఇరుకైన భవనంలో అతికష్టం మీద విధులు నిర్వహిస్తున్నారు. –న్యూస్‌టుడే, పెళ్లకూరు

రేపోమాపో కూలేందుకు సిద్ధం

సూళ్లూరుపేట మండలంలో పెద్దపడవ గ్రామం నుంచి కొమ్మినేనిపల్లికి వెళ్లే మార్గంలో పొలంలో ఉన్న విద్యుత్తు స్తంభం వాలిపోయి తీగల మీద ఆధారపడి ఉంది. ఈ చుట్టుపక్కల వ్యవసాయం చేసుకునే రైతులు దీని వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని.. వెంటనే విద్యుత్తు శాఖ అధికారులు చర్యలు తీసుకుని స్తంభాన్ని మార్చాలని కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

దుర్వాసన భరించాల్సిందేనా?

సూళ్లూరుపేట పట్టణంలోని రాఘవయ్య పేట, స్వతంత్రపురం నుంచి షార్ బస్టాండ్‌కి వెళ్లే రోడ్డుపై చెత్త వేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు మూడు రోజులైనా చెత్త తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తొలిగించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. –న్యూస్‌టుడే, సూళ్లూరుపేట

పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

కొనసాగుతున్న రిలే దీక్ష

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరును జిల్లా చేయాలి, లేకుంటే నెల్లూరులో విలీనం చేయాలని ఐకాస నాయకులు చేపట్టిన రిలే దీక్షలు 19వ రోజుకు చేరాయి. గురువారం దీక్షలకు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గూడూరు ప్రజలకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని చెప్పారు.

అండర్ బ్రిడ్జి.. గోతులకే పరిమితం

పూడి గ్రామం వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి పనులు మూడేళ్లగా సాగుతూనే ఉన్నాయి. అవతలి వైపు ఉన్న పొలాల్లోకి రైతులు రైల్వే గేటు మార్గంలో వెళ్లేవారు. రైల్వే అండర్ బ్రిడ్జి పేరుతో ఇక్కడ గోతులు తవ్వి వదిలేశారు. దాంతో గేటు మార్గంలో రాకపోకలు ఆగిపోయాయి. రైతులు పొలాల్లోకి ఎరువులు, ఇతరత్రా వ్యవసాయ పరికరాలు తరలించాలంటే మూడు కి.మీ మేర చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైల్వే అధికారులు స్పందించి అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, తడ

వాజ్‌పేయీ ఆశయ సాధనకు కృషి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని వాజ్‌పేయీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భాజపా నేత బాలకృష్ణంనాయుడు పిలుపునిచ్చారు. గూడూరు పట్టణంలోని భాజపా కార్యాలయంలో వాజ్‌పేయీ జయంతి పురస్కరించుకుని గురువారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు దయాకర్, శ్రీనివాస్‌యాదవ్, బాలకృష్ణగౌడ్, రవీంద్ర, నిరంజన్, సురేష్ పాల్గొన్నారు. **కోట:** కోట, చిట్టమూరు మండలాల్లోని భాజపా కార్యాలయాలు వద్ద వాజ్‌పేయీ జయంతి నిర్వహించారు. నాయకులు కోటేశ్వరరావు, అంబరీష, రమేష్‌బాబు, వెంకటేశ్వర్లు, సాయి పాల్గొన్నారు. **నాయుడుపేట పట్టణం:** కలిపేడులో దక్షిణ రైల్వే కమిటీ మాజీ సభ్యుడు రవీంద్రయ్య, నాయకులు రవి, వేణయ్య వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళి అర్పించారు. నాయుడుపేట గడియారం సెంటర్‌లో భాజపా, యువమోర్చా నాయకులు అన్నదానం చేశారు. **తడ:** బస్టాండు సెంటరులో వాజ్‌పేయీ చిత్రపటానికి నాయకులు చిల్లకూరు తేజారెడ్డి, రమేష్, దయాలన్, చెంగారెడ్డి నివాళులర్పించారు. **సూళ్లూరుపేట గ్రామీణం:** బస్టాండ్ ఎదురుగా జయంతి కార్యక్రమం నిర్వహించారు. నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, విజయమ్మ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. **వెంకటగిరి:** పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయీ చిత్రపటానికి నేతలు ఎస్ఎస్ఆర్ నాయుడు, కృష్ణమూర్తి నివాళులర్పించారు.

గూడూరులో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

సూళ్లూరుపేటలో అన్నదానం

స్వయం ఉపాధికి ఊతం..

✦ పైలట్ ప్రాజెక్టుగా మహిళా మార్ట్

వ్యాపారంలో భాగస్వామ్యం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట, పెళ్లకూరు పరిసర మండలాల్లో రైతులు పండించే కూరగాయలు, పండ్లు, ఆకుకూరల్ని సేకరించి మహిళలు మార్ట్‌లో విక్రయిస్తున్నారు. పట్టణానికి చెందిన బాలజ్యోతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కేంద్ర నిధులతో బెయిర్ కంపెనీ పర్యవేక్షణలో 150 మంది మహిళలు మార్ట్‌ను నిర్వహిస్తున్నారు.

బయట మార్కెట్‌లోని ధరల కంటే మహిళా మార్ట్‌లో కేజీపై 20 వరకూ తక్కువగా అమ్ముతున్నారు. చెన్నైలోని కోయంబేడు మార్కెట్ ధరలకు అనుగుణంగా రైతుల నుంచి కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు కొని, కేజీపై రూ.10 ధర పెంచి విక్రయిస్తున్నారు. ఈ నగదుతో మార్ట్ నిర్వహణ, రవాణా, సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్నారు. మహిళలకు స్వయం ఉపాధి, వ్యవసాయ ఉత్పత్తులు పండించడం, వ్యాపారంలో భాగస్వాముల్ని చేసేలా అడుగులు వేస్తున్నారు.

రైతుల నుంచి కూరగాయల సేకరణ

రైతులు పండించిన కూరగాయలను సేకరించి ఎక్కువ మోతాదులో ఉంటే వాటిని చెన్నై, ఇతర

బ్రాహ్మణ వీధిలోని మార్ట్

మార్కెట్లకు పంపుతారు. స్థానిక శీతల గిడ్డంగిలో గ్రేడింగ్ చేసి తర్వాత విక్రయిస్తారు. ఇలా రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, ప్రజలకు తక్కువ ధరలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరల్ని అందిస్తున్నారు. ఇక్కడ అందుబాటులో లేని కూరగాయలు, పండ్లను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. పైలట్ ప్రాజెక్టుగా నాయుడుపేటలో ఏర్పాటుచేశారు. ఇక్కడ విజయవంతమైతే భవిష్యత్తులో ప్రధాన పట్టణాల్లో అమలు చేయనున్నారు. వ్యవసాయ, ఉద్యాన, ఇతర శాఖల అధికారుల సూచనతో కొనసాగిస్తున్నారు.

నాణ్యమైన కూరగాయలు



కూరగాయల ధరలతో ప్రజలు అల్లాడుతున్నారు. మార్ట్‌లో ప్రజలకు అనువైన ధరలతో నాణ్యమైన కూరగాయలు అమ్ముతున్నారు. కేజీపై రూ.10 నుంచి రూ.15 వరకూ ఆదా అవుతోంది. సామాన్యుడికి రోజుకు రూ.100 కలిసివస్తోంది. – రమణయ్య, కొనుగోలుదారుడు

తక్కువ ధరకే

కూరగాయల ధరలు బయట మార్కెట్ కంటే తక్కువగా ఇస్తున్నారు. రైతులు పండించే వాటికి ధర దక్కడంతో పాటుగా మార్ట్‌లో పది మంది పని చేస్తున్నారు. కంపెనీల్లో పనిచేసే సిబ్బంది, ప్రజలు ఎక్కువగా వచ్చి కొంటున్నారు. – శ్రీనివాసులు, బెల్దారి

మార్ట్‌లో మహిళల సంఖ్య : 150 మంది	మండలాలు: నాయుడుపేట, పెళ్లకూరు	నిర్వహణ : బాలజ్యోతి స్వచ్ఛంద సంస్థ, బెయిర్ కంపెనీ పర్యవేక్షణలో	నిధులు : మార్ట్‌కు రూ.6 లక్షలు, శీతల గిడ్డంగికి రూ.20 లక్షలు	రోజుకు కొనుగోలుదారులు : 150 - 200 మంది	రోజుకు టర్నోవర్ : రూ.25- రూ.35 వేలు

దూసుకెళ్లిన ఆటో: తప్పిన ప్రమాదం

చిట్టమూరు: కొత్తగుంట నుంచి ఎల్లూరుకు గురువారం ప్రయాణికురాలితో వెళ్తున్న ఆటో పేరంటామిట్ట సమీపంలో నిలిపి ఉండగా.. ప్రమాదవశాత్తు సమీపంలోని కాలువలోకి దూసుకెళ్లింది. ప్రయాణికురాలు ఆటోలో నుంచి దూకేసి ప్రమాదం నుంచి తప్పించుకుంది.

టిప్పర్‌ను ఢీకొన్న కారు

చిల్లకూరు, న్యూస్‌టుడే: వరగలి అడ్డరోడ్డు కూడలి వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి కారు అదుపుతప్పి ముందు వెళ్తున్న టిప్పర్‌ను ఢీకొట్టింది. ఇక్కడ సాగరమాల రహదారిపై వంతెన పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వాహనాలు ఒక్కసారిగా చేరుకోవడంతో నెల్లూరుకు వెళ్లే మార్గంలో ఘటన చోటుచేసుకుంది. కారు ముందుభాగం దెబ్బతింది. ఎవరూ గాయపడక పోవడంతో ప్రమాదం తప్పింది.

ద్విచక్ర వాహనాల ఢీ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: అగ్రహారపేట వద్ద జాతీయ రహదారిపై గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వేగంగా ఢీకొనడంతో బాగా దెబ్బతిన్నాయి. ద్విచక్రవాహనాలపై ఉన్న యువకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

ఎత్తు పెంచి.. ముప్పు తెచ్చి

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో పురపాలిక సంఘం ఇంజినీరింగ్ అధికారులు నిర్మించే రోడ్లు, మురుగు కాలువలన్నీ పౌరుల ప్రయోజనాల కంటే ఇబ్బందులే ఎక్కువగా ఉంటున్నాయి. పలుచోట్ల రోడ్డుకు మధ్యలో కాలువల కల్వర్టులు అడ్డంగా రెండు మూడు అడుగుల ఎత్తు పెంచి నిర్మించడంతో వాహనదారులు ఎక్కిదిగడానికి సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తోంది. అతివేగంగా వెళ్లే ద్విచక్ర వాహనదారులు గుర్తించలేక ప్రమాదాలు బారిన పడుతున్నారు. ఇళ్ల యాజమానులు రోడ్డుపై ప్లాస్టిక్ పైపు ఉంచి అడ్డంగా కట్టలు నిర్మిస్తున్నారు. ప్రతి వీధిలో ఇంటి దగ్గర వేగ నియంత్రికల తరహాలో దిమ్మెలు ఉన్నాయి.

ఇదిగో ఇక్కడే

అగ్రహారపేటలో పాత ట్రెజరీ కార్యాలయం వద్ద 4 అడుగుల ఎత్తులో కల్వర్టు నిర్మించారు. మేనకూరు పారిశ్రామికవాడకు వెళ్లే కంటైనరు వాహనాలు కల్వర్టు ఎక్కే సమయంలో ఇంజిన్ సామగ్రి దెబ్బతింటోంది. రోజుల తరబడి ఇక్కడ వాహనాలు వెళ్లే అవకాశం లేక నిలిచి పోతున్నాయి. అగ్రహారపేట వీధిలో వినాయక గుడి దగ్గర ఇదే తరహా కల్వర్టు నిర్మించి వదిలేయడంతో ద్విచక్ర వాహనాలతో ఇక్కడ సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తోంది. ✦ లక్ష్మణ్‌నగర్‌లో వినాయకగుడి దగ్గర రోడ్డుకు అడ్డంగా మురుగునీరు వెళ్లడానికి పైపు ఏర్పాటు చేసి 3 అడుగులు ఎత్తు దిమ్మె నిర్మించి వదిలేశారు. దీనికి దగ్గరగా మలుపు వద్ద ఇదే తరహాలో ఎత్తుగా కల్వర్టు నిర్మించారు. మరో వీధిలో ప్రధాన రహదారి నుంచి లక్ష్మణ్‌నగర్‌కు వెళ్లే రోడ్డుకు అనుసంధానం చేయకుండా వదిలేయడంతో ఈ మార్గంలో వాహనాలు సాఫీగా తిరగలేకున్నాయి. ✦ రోడ్డుకు అడ్డంగా ఉన్న దిమ్మెలు ఎక్కించబోయి అనేక మంది ప్రమాదాలకు గురైన సందర్భాలున్నా పుర అధికారుల నుంచి స్పందన లేకుండా ఉంది. దీనిపై ఏఈ చంద్రతో ప్రస్తావించగా వాహనాలు సాఫీగా తిరిగేలా చేస్తామన్నారు.

అగ్రహారపేటలో ఎత్తుగా కల్వర్టు

(c) eenadu

క్రీస్తును స్మరించి.. గీతాలు ఆలపించి..

విశాఖ నగరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం చర్చిల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో భక్తులు పాల్గొన్నారు. క్రీస్తును స్మరిస్తూ భక్తిగీతాలను ఆలపించారు. రైల్వేన్యూకాలనీలోని ఓ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులను చిత్రంలో చూడొచ్చు. –ఈనాడు, విశాఖపట్నం

'భవన, లేఅవుట్ క్రమబద్ధీకరణ'పై సందేహాలా?!

రేపు 'ఈనాడు' డయల్ యువర్ సీసీపీ | ఈనాడు తోడు

రాష్ట్ర ప్రభుత్వం బీపీఎస్ (భవన క్రమబద్ధీకరణ పథకం), ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం) ప్రకటించింది. ఈ నేపథ్యంలో జీవీఎంసీ పరిధిలో అనధికార లే-అవుట్లు, ప్లాన్ లేకుండా నిర్మించిన భవనాలు, ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు అవకాశం ఉంటుంది. అయితే ఈ పథకాలకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి..? ఎవరిని సంప్రదించాలి..? ఇలా పలు అంశాలపై నగర ప్రజల్లో ఉన్న అనుమానాలను నేరుగా జీవీఎంసీ ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి(సీసీపీ) ఎ.ప్రభాకరరావు దృష్టికి తీసుకెళ్లి, నివృత్తి చేసుకునేందుకు 'ఈనాడు' తోడుగా నిలుస్తోంది. అవసరమైన వారు ఫోన్ చేసి ఆయా సమస్యలకు పరిష్కారం పొందొచ్చు. – న్యూస్‌టుడే, కార్పొరేషన్

తేదీ:	సమయం:	ఫోన్ నంబరు:
27-12-25, శనివారం	ఉదయం 10 నుంచి 11 గంటల వరకు	80085 66543

'స్వయం'గా నేర్చుకోవచ్చు..!

ఉచితంగా నైపుణ్య కోర్సులు

ఈనాడు, విశాఖపట్నం: పరీక్షల్లో ఎన్ని మార్కులు సాధించినా.. అదనంగా నైపుణ్యాలు నేర్చుకోవాల్సిందే. విద్యార్థులు సొంతంగా నైపుణ్య కోర్సులు నేర్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వం 'స్వయం' వెబ్‌సైట్, యాప్‌ను తీసుకొచ్చింది. స్టడీ వెబ్స్ ఆఫ్ యాక్టివ్-లెర్నింగ్ ఫర్ యంగ్ ఆస్పైరింగ్ మైండ్స్‌కు సంక్షిప్త రూపమే 'స్వయం'. తొమ్మిదో తరగతి నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు తరగతి గదుల్లో బోధించే అన్ని కోర్సులు ఇందులో అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా, ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా వీటిని నేర్చుకోవచ్చు. దేశంలోని 1000 మందికి పైగా ఉత్తమ ఉపాధ్యాయులు వీటిని రూపొందించారు.

అవసరాలకు తగ్గట్టుగా ఎంపిక: కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ తొమ్మిది మంది సమన్వయకర్తలను నియమించింది. యూజీసీ, ఎన్‌పీటీఈఎల్, ఏఐసీటీఈ తదితర విభాగాలు ఆయా రంగాలకు సంబంధించిన ఆన్‌లైన్ కోర్సులు రూపొందించాయి. అధికారిక వెబ్‌సైట్‌లో విద్యార్థి విభాగంలో పేరు, ఈమెయిల్ ఐడీ తదితర వివరాలతో నమోదు చేసుకోవాలి. విద్యార్థులు తమ విభాగం, అవసరమైన నైపుణ్యాలకు తగ్గట్టుగా ఆసక్తి గల కోర్సులను ఎంపిక చేసుకోవచ్చు. ఏమైనా సందేహాలున్నా నివృత్తి చేసుకునే వీలుంది.

★ 'స్వయం-ఎన్‌పీటీఈఎల్' పాయింట్‌లో జిల్లాలోని 37 ఇంజినీరింగ్ కళాశాలలు నమోదు చేసుకున్నాయి.

★ **ఈ భాషల్లో:** తెలుగు, ఇంగ్లిష్, హిందీ సహా 17 భాషల్లో కోర్సులున్నాయి.

1 కోర్సులకు క్రెడిట్లు: యూజీసీ, ఏఐసీటీఈ నిబంధనల మేరకు పాక్షిక ప్రాతిపదిక ఆధారంగా క్రెడిట్లు సాధించవచ్చు. కోర్సు పూర్తయిన తర్వాత పరీక్ష నిర్వహించి, మార్కులు కేటాయిస్తారు. తర్వాత విద్యార్థి చదివే యూనివర్సిటీ లేదా కళాశాల జారీ చేసిన మార్కుల ధ్రువపత్రంలో క్రెడిట్లను జమ చేసుకోవచ్చు. దీనికి ముందుగా కళాశాల ప్రతినిధులతో మాట్లాడి వివరాలు తెలుసుకోవాలి.

2 ధ్రువపత్రం కావాలంటే..: ఇందులో అన్ని కోర్సులు ఉచితం. స్వయం ధ్రువపత్రం కావాలంటే అభ్యాసకులు కొంత రుసుము చెల్లించి, తుది ప్రొక్టర్డ్ పరీక్షలకు నమోదు చేసుకోవాలి. ప్రతి వారం ఎసైన్‌మెంట్లు పూర్తి చేసి, కేటాయించిన కేంద్రంలో పరీక్షలు రాస్తే ధ్రువపత్రం అందుకోవచ్చు.

3 ఇంటర్న్‌షిప్‌లు: 'స్వయం ప్లస్' పోర్టల్ ద్వారా విద్యార్థులు ఇంటర్న్‌షిప్ సమాచారం తెలుసుకోవచ్చు. విశాఖ పరిధిలో అందుబాటులో ఉన్న ఇంటర్న్‌షిప్‌లు, స్టైపెండ్, వాటికి దరఖాస్తు విధానం తదితర వివరాలు అందుబాటులో ఉన్నాయి.

టమాటా కేజీ ₹ 52

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ఎప్పుడూ డిమాండ్ ఉండే టమాటా ధర రోజురోజుకూ పెరుగుతోంది. రైతుబజార్‌లో పదిహేనురోజుల వ్యవధిలో కేజీకి రూ.15 పెరిగింది. ఈనెల 10వ తేదీన కేజీ రూ.37 పలికిన టమాటా.. 25వ తేదీ నాటికి రూ.52కు చేరింది. బహిరంగ మార్కెట్‌లో రూ.80 వరకు పలుకుతోంది. పర్వదినాలు కావడం, పంట దిగుబడి తగ్గడంతో ధర పెరుగుతోందని వ్యాపారులు చెప్తున్నారు. ప్రజలు ధరలను చూసి ఆందోళన చెందుతున్నారు. టమాటాతోపాటు పచ్చిమిర్చి, ఇతర కూరగాయల ధరలు కూడా పెరుగుతున్నాయి.

విద్యుత్తు వాహనాలు రయ్‌రయ్!

ఈ ఏడాది పెరిగిన కొనుగోళ్లు

మాధవధార, న్యూస్‌టుడే: వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న పలు నిర్ణయాలు, పన్నుల మినహాయింపులతో విద్యుత్తు వాహనాల (ఈవీ) వినియోగం పెరుగుతోంది. జిల్లాలో గత ఏడాదికంటే ఈ ఏడాది వీటి కొనుగోళ్లలో వృద్ధి కనిపించింది. ★ గతేడాది సుమారు 19,000 ఈ-వాహనాలు కొనుగోలు చేయగా ఈ ఏడాది ఇప్పటి వరకు సుమారు 27 వేలకు పైగా కొనుగోలు చేశారు. ఏపీలో రిజిస్ట్రేషన్ అయిన ఐదు రకాల ఈవీ వాహనాలకు మాత్రమే పన్నుల మినహాయింపులు ఇచ్చారు.

జనవరి నుంచి ఇప్పటివరకు కొనుగోళ్లు ఇలా..

కార్లు:	2,622
ఆటోలు (గూడ్స్):	292
ఆటోలు (ప్యాసింజర్):	414
ద్విచక్ర వాహనాలు:	22,297
బస్సులు, క్యాబ్‌లు, గూడ్స్, దివ్యాంగుల వాహనాలు:	1820
మొత్తం:	27,445

ఉచిత విద్యుత్తుకు.. దరఖాస్తు ఇలా!

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు ఆర్థిక ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకుంది. సెలూన్లు నిర్వహించే నాయీ బ్రాహ్మణులకు నెలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉపయోగిస్తే బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదు. నవంబరు నుంచే జీవో అమల్లోకి వచ్చింది.

★ ఈ పథకానికి ఎలా దరఖాస్తు చేయాలి? ఎవరికి దానిని ఇవ్వాలో తెలియక పలువురు దుకాణ నిర్వాహకులు సంబంధం లేని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అర్హులైన వారు అనుసరించాల్సిన విధానాలివే తెలుసుకుందాం.

★ లబ్ధిదారులు తనకు ఈ పథకం వర్తింపచేయాలంటూ తాను దుకాణం నిర్వహిస్తున్న ప్రాంత విద్యుత్తు శాఖ ఏఈకి అభ్యర్థన (దరఖాస్తు) తయారు చేసి ఇవ్వాలి. దానికి దుకాణ లేబర్ లైసెన్సు, దుకాణం ఎదుట లబ్ధిదారు నుంచున్న ఫొటో, అప్పటి వరకు వచ్చిన విద్యుత్తు బిల్లు నకలు, తహసీల్దారు కార్యాలయం నుంచి పొందిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, రేషన్‌కార్డు నకలు, అద్దె ఒప్పందం జత చేయాలి. అద్దెలో లేనివారు.. తాను సొంత భవనంలో నిర్వహించుకుంటున్నట్లు అఫిడవిట్ పొందుపరచాలి.

★ విద్యుత్తుశాఖ ఏఈకి అందిన దరఖాస్తు అడ్మినిస్ట్రేటివ్ అధికారులకు పంపిస్తారు. వారు ఆమోదించాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం వర్తిస్తుంది.

చూసే వదిలేస్తున్నారా..!

టెండర్ల గడువు ముగిసినా..

★ ప్రకటనల బోర్డులపై అధికారుల నిర్లక్ష్యం
★ జీవీఎంసీ ఆదాయానికి గండి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీకి ఆస్తి పన్నుల ద్వారా కాకుండా, ఇతర మార్గాల్లో వచ్చే ఆదాయంపై అధికారులు దృష్టి కేంద్రీకరించడం లేదు. ఏటా కోట్లాది రూపాయలు వచ్చే వీలున్నా.. కొందరు అధికారులు క్షేత్రస్థాయిలో అక్రమార్కులతో చేతులు కలిపి, ఆదాయానికి గండి కొడుతున్నారు.

ఇదీ పరిస్థితి..! ★ నగరంలో అత్యంత కీలకమైన, రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ప్రకటనల బోర్డుల ద్వారా జీవీఎంసీకి ఏటా రూ.20 కోట్ల వరకు ఆదాయం వస్తోంది.

★ రెండు లేదా మూడేళ్లకోసారి టెండర్లు పిలిచి, కొత్తవారికి నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తే ఆదాయం మరింత పెరుగుతుంది. కాని జీవీఎంసీ పట్టణ ప్రణాళికాధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.

★ గత ప్రభుత్వ హయాంలో జీ-20 సదస్సు సందర్భంగా బీచ్‌రోడ్డులో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేశారు. వాటికి టెండర్లు పిలవకుండా, నామినేషన్ పద్ధతిలో వైకాపా నాయకులు సూచించిన వారికి బాధ్యతలు అప్పగించారు.

★ రెండేళ్ల క్రితం కొన్ని ప్రకటనల బోర్డులను, భారీ హోర్డింగ్‌లను కొందరు గుత్తేదారులకు అప్పగించారు. ప్రస్తుతం వాటి గడువు ముగిసినా, నేటికీ టెండర్లు పిలవలేదు.

పోటీ ఉన్నా..: ప్రకటనల బోర్డులు, హోర్డింగ్‌లు, రహదారి మధ్యలో విభాగినిపై ఉండే లాలిపప్స్‌కు విపరీతమైన పోటీ ఉంది. వాటిని దక్కించుకోవడానికి గుత్తేదారులు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ★ గడువు ముగిసిన వాటికి కొత్తగా టెండర్లు పిలిస్తే... ప్రస్తుతం సమకూరుతున్న రూ.20 కోట్ల ఆదాయం కాస్త, రూ.30 కోట్ల వరకు పెరిగే అవకాశాలు ఉన్నాయి. అయినా ప్రణాళికాధికారులు పట్టించుకోవడం లేదు.

★ ఈ అంశంపై పట్టణ ప్రణాళిక విభాగం ఉన్నతాధికారి వివరణ కోరగా.. 'జీవీఎంసీ పరిధిలో అన్ని ప్రకటన బోర్డులకు టెండర్లు పిలవాలని నిర్ణయించాం. ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించాం. ఈ అంశంపై ఇప్పటికే మేయర్‌తో చర్చించాం..' అన్నారు.

అప్పన్నా... నీవే దారి చూపాలి!!

సింహాచలం అప్పన్న దర్శనానికి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. బస్టాండ్లు, సింహగిరిపై మాడవీధులు, ప్రసాదాల విక్రయశాలలు, క్యూలైన్లు రద్దీగా మారాయి. వందలాదిగా కార్లు, ఇతర వాహనాలు రావడంతో పార్కింగ్ ప్రాంగణాలన్నీ నిండిపోయాయి. సింహగిరిపై బస్టాండు సమీపంలోని లోవతోట ప్రాంతంలోనూ పార్కింగ్ చేశారు. దీంతో ఘాట్‌రోడ్డులో పలుమార్లు ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడ్డాయి. –న్యూస్‌టుడే, సింహాచలం

కొత్తపల్లి కళకళ

జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతం వద్ద గురువారం సందడి వాతావరణం నెలకొంది. క్రిస్మస్ సెలవు కావడంతో అధిక సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. కుటుంబాలు, స్నేహితులతో వచ్చి ఇక్కడ ఆనందంగా గడిపారు. ఫొటోలు దిగుతూ సందడి చేశారు. – న్యూస్‌టుడే, జి.మాడుగుల

సౌకర్యాలు భక్తులకు కాదా..?!

ఈనాడు, విశాఖపట్నం: సింహాచలం అప్పన్న స్వామి దర్శనానికి వచ్చే వృద్ధులు, దివ్యాంగులు కొన్నిసార్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు వృద్ధులు, దివ్యాంగులు క్యూలైన్లలో వెళ్లలేక రాజగోపురం వద్దకు వచ్చి లిఫ్టులో వెళ్లి స్వామిని దర్శించుకోవాలనుకున్నా కుదరడం లేదు. అక్కడ రూ.300 టికెట్ చూపించాలని సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకుంటున్నారు. ముగ్గురు వెళ్తే కనీసం రెండు టికెట్లయినా తీసుకోవాలంటున్నారు. గతంలో ప్రశాంతంగా లిఫ్టు సౌకర్యం ఉపయోగించుకొని దర్శనం చేసుకునేవాళ్లమని ఇప్పుడు దరిదాపుల్లోకైనా పంపడం లేదని వృద్ధులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

బ్యాటరీ వాహనం ఎవరి కోసం..

ఆలయం ప్రాంగణంలో సేవలందించడానికి బ్యాటరీ వాహనాన్ని అందుబాటులో ఉంచినా దాన్ని కొందరికే పరిమితం చేస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగులు కోరినా తీయడం లేదు. చాలా మంది బ్యాటరీ వాహనం దగ్గరకి వచ్చి సంప్రదిస్తున్నా పట్టించుకునే వారే ఉండడం లేదు. దాతల సహకారంతో అందుబాటులో ఉంచిన వాహనాన్ని భక్తుల కోసం కాకుండా మరెవరి కోసం ఉపయోగిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితులపై అధికారులు దృష్టిసారించాలని భక్తులు కోరుతున్నారు.

దేవాలయ ప్రాంగణంలో ఉంచిన బ్యాటరీ వాహనం

'స్మార్ట్' అంటే.. ఇంతే మరి!

పద్మనాభం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్‌మీటర్లపై వినియోగదారులకు అవగాహన లేక ఒక్కోసారి విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. మొదట విడతలో కేటగిరీ-2 (వాణిజ్య) మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేశారు. ఇందులో వినియోగదారులకు నెలవారీ రీడింగ్ తీయాల్సిన అవసరం ఉండదు. ప్రతి నెలా 2వ తేదీన లింక్ చేసుకున్న ఫోన్ నంబర్‌కు బిల్లు వివరాలతో సంక్షిప్త సమాచారం వస్తుంది. ఆ తర్వాత 14 రోజుల్లో చెల్లించాలి. 25 రోజుల్లోపు బిల్లు చెల్లించకపోతే విద్యుత్ సరఫరా ఆటోమేటిక్‌గా నిలిచిపోతుంది. సాధారణ మీటర్ల వలె విద్యుత్ శాఖ సిబ్బంది వచ్చి కనెక్షన్ తొలగించరు. సబ్‌స్టేషన్ నుంచే ఆగిపోతుంది. బిల్లు మొత్తం చెల్లించిన పది నిమిషాల వ్యవధిలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తారు.

కండలు.. పతకాల దండలు..!

పోటీల్లో రాణిస్తున్న బాడీబిల్డర్లు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని బుల్లయ్య కళాశాలలో ఇటీవల జరిగిన ఏయూ అంతర్ కళాశాలల బాడీబిల్డింగ్ పోటీల్లో పలువురు ప్రతిభ చూపి, పతకాలు సొంతం చేసుకున్నారు. విశాఖలో సుమారు 400 మంది బాడీబిల్డర్లు ఉన్నారు. వారంతా నిత్యం సాధన చేస్తూ, పలు పోటీల్లో పాల్గొని పతకాలు సొంతం చేసుకుంటున్నారు. కొందరు బౌన్సర్లుగా, ఫిట్‌నెస్ కోచ్‌లుగా ఉపాధి పొందుతున్నారు.

బాడీబిల్డర్ల ప్రదర్శన

'మిస్టర్ ఏయూ'తో ఆనందం: ఏయూ అంతర్ కళాశాలల బాడీబిల్డింగ్ పోటీల్లో 'మిస్టర్ ఏయూ' టైటిల్ రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇప్పటికే 8సార్లు మిస్టర్ ఆంధ్ర టైటిల్స్ సాధించా. రోజూ ఉదయం, సాయంత్రం కసరత్తులు చేస్తూ, పోషకాహారం తీసుకుంటూ, శరీర ఆకృతిని పెంపొందిస్తున్నా. త్వరలో జరిగే ఆల్ ఇండియా అంతర్ వర్సిటీ పోటీల్లో ఏయూ జట్టుకు ప్రాతినిధ్యం వహించి, స్వర్ణ పతకం సాధిస్తా. –వి.జగదీష్, తాటిచెట్లపాలెం

స్వర్ణం సొంతం చేసుకున్నా..: ఏయూ అంతర్ కళాశాలల పోటీల్లో 80 కిలోల పైబడిన విభాగంలో స్వర్ణ పతకం సాధించా. మూడేళ్ల నుంచి క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ, వివిధ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నా. జాతీయస్థాయి పోటీల్లో రాణించడమే లక్ష్యం. –గోపీచంద్ర, సింహాచలం

అంతర్జాతీయస్థాయిలో రాణిస్తా..: మూడేళ్లుగా బాడీబిల్డింగ్‌లో సాధన చేస్తున్నా. విజయవాడ, విజయనగరంలో జరిగిన పోటీల్లో మిస్టర్ ఆంధ్ర టైటిల్స్ సాధించా. ఇటీవల జరిగిన ఏయూ అంతర్ కళాశాలల పోటీల్లో 65 నుంచి 70 కిలోల విభాగంలో స్వర్ణ పతకం సొంతం చేసుకున్నా. అంతర్జాతీయస్థాయిలో నిర్వహించే 'మిస్టర్ యూనివర్స్' టైటిల్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా. –సందీప్‌కుమార్, విశాఖ

తండ్రి బాటలోనే..: మా నాన్న గోపాలకృష్ణ బాడీబిల్డర్. ఆయన్ను చూసే కసరత్తులు ప్రారంభించా. ఏయూ అంతర్ కళాశాలల పోటీల్లో 107 కిలోల విభాగంలో స్వర్ణం గెలుపొందా. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో సత్తా చాటి, మంచి బాడీబిల్డర్‌గా గుర్తింపు తెచ్చుకోవడమే లక్ష్యం. –రిషికేష్, నాయుడుతోట

ఉపకారం.. ఒడిసిపడితే ఉపయోగం

విద్యార్థులకు అందుబాటులో 'కార్పొరేట్' స్కాలర్‌షిప్‌లు

పెందుర్తి, న్యూస్‌టుడే: దేశంలోని ప్రముఖ కార్పొరేట్ సంస్థలు.. బడుగు, బలహీనవర్గాలు, దివ్యాంగులు, ఉన్నత చదువులు చదువుతున్న అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అందిస్తున్న ఈ సాయాన్ని అందిపుచ్చుకుంటే చదువులకు ఊతంగా ఉంటుందని విద్యారంగ నిపుణులు సూచిస్తున్నారు. ఆయా ఉపకార వేతనాలను www.buddy4study.com. వేదికగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ప్రతిభ, ఎంపిక ఆధారంగా ఈ సాయం అందించనున్నారు.

మహీంద్ర అండ్ మహీంద్ర

ఎంత: ఏడాదికి రూ.10వేలు

దరఖాస్తుకు గడువు: ఈనెల 31

ఎవరికి: ట్రక్ డ్రైవర్ల కుమార్తెలకు ('మహీంద్ర సార్థి అభియాన్' పేరిట)

అర్హులు: 11, 12 తరగతులు, వృత్తి విద్యా కోర్సులు, పాలిటెక్నిక్, డిప్లొమా, ఐటీఐ, డిగ్రీ, పీజీ చదువుతున్న బాలికలు అర్హులు.

ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ ('ఆధార్ కౌశల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం')

ఎవరికి: అండర్ గ్రాడ్యుయేషన్ దివ్యాంగ విద్యార్థులకు

ఎంత: కళాశాల ఫీజు ఆధారంగా రూ.10 వేల నుంచి రూ.50వేల వరకు

దరఖాస్తుకు గడువు: జనవరి 13, 2026

కొటక్ మహీంద్ర గ్రూపు ('కొటక్ కన్య స్కాలర్‌షిప్')

అర్హులు: ఏ విభాగంలో అయినా డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న బాలికలు. 12వ తరగతిలో కనీసం 75 శాతం మార్కులు సాధించి ఉండాలి.

ఎంత: ఏడాదికి రూ.1.5 లక్షల చొప్పున... డిగ్రీ పూర్తయ్యే వరకు

గడువు: ఈ నెల 31

టాటా క్యాపిటల్ సంస్థ (టాటా క్యాపిటల్ పంఖ్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం)

అర్హులు: ఆర్థికంగా వెనుకబడిన ఉత్తమ విద్యార్థులకు.

ఎంత: గుర్తింపు పొందిన విద్యాలయాల్లో 11, 12 తరగతులు, డిగ్రీ, పాలిటెక్నిక్, డిప్లొమా, ఐటీఐ చేస్తున్న వారికి ట్యూషన్ ఫీజులో 80 శాతం అందిస్తారు. ఇది రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు ఉండొచ్చు. భారతీయ విద్యార్థులెవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. **గడువు:** ఈ నెల 26

10వ వర్ధంతి



కీ.శే. శ్రీ ఆళ్ళ నరసింహ గోవిందరాజు గారు
INAS DGM NAD (VSP)
మరణం: 26-12-2015

మంచికి మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మాకు పూలబాట పరిచిన మీరు మానుండి భౌతికంగా దూరమై నేటికి 10 సం॥ గడిచినను మీ మధుర స్మృతులు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

భార్య: ఆళ్ళ సత్యవతి | మరియు
కుమార్తె: ఆళ్ళ గాయత్రి | కుటుంబ సభ్యులు

బుద్ధం శరణం గచ్ఛామి

భీమిలి మండలం తిమ్మాపురంలోని బావికొండ, మంగమారిపేట వద్ద ఉన్న తొట్లకొండలోని ప్రసిద్ధ బౌద్ధారామాల వద్ద గురువారం ధ్యానం, సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. బర్మాకి చెందిన అంతర్జాతీయ బౌద్ధ భిక్షువు డా.అయుపాల బాంతేజీ మాట్లాడారు. బుద్ధుని బోధనల ఆచరణ అవసరాన్ని, ఆరామాల సంరక్షణను వివరించారు. బుద్ధిస్ట్ సొసైటీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతం, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.
–న్యూస్‌టుడే, తిమ్మాపురం (భీమిలి గ్రామీణం)



శ్రద్ధాంజలి

కీ.శే. శ్రీ మందపాటి VSSN. రాజు గారు
Retd. AIR FORCE
DOB: 14-10-1964
DOD: 17-12-2025

మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీరు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ....

భార్య: విజయలక్ష్మి
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: తేది. 26-12-2025 గాజువాక, శ్రీనగర్ మా స్వగృహమందు.

We're HIRING

SRI DHANALAKSHMI JEWELLERY Leader in TUNI Region Lookiing for Talented & Dynamic Youngsters. Please attend for Walk-In-Interview with Original Certificates and resume on 28-12-2025 10 AM to 4 PM

BRANCH MANAGER (M)
Min. 10 yrs Experience in Jewellery
ASSISTANT MANAGERS (M/F)
Min. 5 yrs Experience in Jewellery
SALES EXECUTIVES (M)
Min. 3 yrs Experience in Jewellery
RECEPTIONISTS (F)

SRI DHANALAKSHMI JEWELLERY
Main Road, Tuni - Kakinada District,
Cont: 99494 19777
Mail ID: dnl916.vc@gmail.com

'స్వర్ణభారతి'... ప్రైవేటుకేనా..?

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థకు చెందిన స్వర్ణభారతి ఇండోర్ స్టేడియాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.18.50 కోట్లతో స్టేడియాన్ని అభివృద్ధి చేశారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అప్పటి ప్రతిపక్ష నాయకులు, ప్రస్తుత కూటమి నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. కొత్త ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.20 కోట్లు ఖర్చు అవుతుండగా, పాత దాన్ని పునరుద్ధరించేందుకు రూ.18.50 కోట్లు ఖర్చు చేయడం ఏంటని ప్రస్తుత మేయర్ పీలా శ్రీనివాసరావు అప్పట్లో కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించారు. అభివృద్ధి పనులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

★ ఇప్పుడు కూటమి నాయకులు అధికారంలోకి వచ్చినా.. ప్రైవేటు ప్రయత్నాలను అడ్డుకోలేక పోతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. జీవీఎంసీ నిధులతో అభివృద్ధి చేసిన బీచ్‌రోడ్డులోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎంవీపీకాలనీలో స్పోర్ట్స్ ఎరీనా ఇప్పటికే 'ప్రైవేటు' వ్యక్తులకు ఇవ్వడంతో ఫీజులు చెల్లించలేని సామాన్యులు వాటిని ఆశ్రయించలేకపోతున్నారు. ఇప్పుడు స్వర్ణభారతిని కూడా అప్పగించేస్తే పేద, మధ్యతరగతి పిల్లలకు క్రీడలు దూరమవుతాయి.

★ ఎంవీపీ స్పోర్ట్స్ ఎరీనా నిర్వహణ చూస్తున్న గుత్తేదారు రూ.1.20 కోట్లు జీవీఎంసీకి చెల్లించాల్సి ఉన్నా... అధికారులు ఆ ఒప్పందాన్ని రద్దు చేయకుండా, మరిన్ని రాయితీలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుండటం గమనార్హం.

మీ వాహన చలానాలు.. తెలుసుకోండిలా..!

మాధవధార, న్యూస్‌టుడే: రహదారి భద్రత నిబంధనలు ఉల్లంఘించే వాహన చోదకులపై రవాణా శాఖ అధికారులు వివిధ రకాల చలానాలు విధిస్తుంటారు. వీటి గురించి తెలుసుకునేందుకు కొందరు వాహనదారుల్లో అవగాహన కొరవడుతోంది. దీంతో తమ వాహనాలను ఇతరులకు బదిలీ, రీరిజిస్ట్రేషన్, పేరు మార్పు చేసేటప్పుడు వాహనానికి సంబంధించి చలానాలు పెండింగ్‌లో ఉన్నాయని చూపిస్తుంది. దీంతో తమ పనులకు ఆటంకం ఏర్పడుతుంది. చలానాలు ఎన్ని ఉన్నాయో రవాణా శాఖ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు.

మీకు తెలుసా?

ఇలా గుర్తించండి..

parivahan.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి, ఆన్‌లైన్ సర్వీసెస్ ఆప్షన్‌పై క్లిక్ చేస్తే అందులో ఇ-చలాన్ పేమెంట్‌పై క్లిక్ చేయాలి. అందులో వాహనం నంబరు నమోదు చేయాలి. వెంటనే మీ వాహనంపై ఎన్ని చలానాలు ఉన్నాయి, ఎప్పుడు నమోదయ్యాయి, తేదీలు, ఏరియా, ఫొటోలు కనిపిస్తాయి. పేమెంట్ ఆప్షన్ ద్వారా ఆన్‌లైన్‌లో నగదు చెల్లించవచ్చు.

(c) eenadu

సాగర అన్వేషణకు రంగం సిద్ధం

చివరిదశకు సముద్ర అధ్యయన భవన నిర్మాణ పనులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే

సముద్రంలో ఖనిజాల అన్వేషణ, మత్స్యసంపద, ఔషధ మూలాలు కనుగొనడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఇండస్ట్రియల్ రీసెర్చి వంటి అంశాలను అధ్యయనం చేయడానికి సీఎస్ఐఆర్ - నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషినోగ్రఫీ (సముద్ర అధ్యయన సంస్థ) లేబొరేటరీని రుషికొండ బీచ్‌రోడ్డుకు ఆనుకుని నిర్మిస్తున్నారు. సుమారు రూ.30 కోట్ల వ్యయంతో రెండంతస్తుల్లో చేపడుతున్న ఈ పనులు చివరి దశకు చేరుకున్నాయి. మరో నెలరోజుల్లో పూర్తికానున్నట్లు అధికారులు చెబుతున్నారు.

★ గత తెదేపా ప్రభుత్వ హయాంలో సముద్ర తీరానికి ఎదురుగా కొండవాలు ప్రాంతంలోని మూడెకరాల ప్రభుత్వ భూమిని సదరు సంస్థకు రెవెన్యూ అధికారులు కేటాయించారు. 2015 జనవరిలో అప్పటి కేంద్ర, రాష్ట్ర మంత్రులు సుజనాచౌదరి, గంటా శ్రీనివాసరావు, ఎంపీ డాక్టర్ కె.హరిబాబు భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. తదనంతరం 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడంతో పనులు ప్రారంభానికి నోచుకోలేదు.

రుషికొండలో నిర్మిస్తున్న భవనం

★ 2024లో కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరంభంలోనే పనులు ఊపందుకున్నాయి. అత్యాధునిక హంగులతో భవన సముదాయాలను నిర్మిస్తున్నారు. మూడు నెలల క్రితం ఎన్ఐఓ ప్రధాన కేంద్రం (గోవా) డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్‌కుమార్ సింగ్, దిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చి (సీఎస్ఐఆర్) చీఫ్ ఇంజినీర్ అతుల్‌కుమార్ గోయల్ క్షేత్రస్థాయిలో నిర్మాణ తీరుతెన్నులను పరిశీలించారు. చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ వీవీఎస్ఎస్ శర్మకు పలు సూచనలు చేశారు. ఈ మేరకు పనులు చకచకా కొనసాగించారు. మరికొద్ది రోజుల్లో భవనాలను ప్రారంభించి కార్యకలాపాలు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఉక్కు ఎస్ఎంఎస్‌లో రికార్డుస్థాయి ఉత్పత్తి నమోదు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారంలోని స్టీల్ మెల్టింగ్ షాప్(ఎస్ఎంఎస్)-1, 2లలో గురువారం రికార్డు స్థాయి ఉత్పత్తి నమోదు చేసినట్లు గుర్తింపు సంఘం నాయకులు తెలిపారు. ఎస్ఎంఎస్-1లో 70 హీట్లు, ఎస్ఎంఎస్-2లో 73 హీట్లు.. మొత్తం 143 హీట్లు సాధించినట్లు తెలిపారు. గతంలో ఇదే విభాగంలో 142 హీట్లు సాధించి రికార్డు సృష్టిస్తే. . ఆ రికార్డును బ్రేక్ చేసి గురువారం 143 హీట్లు సాధించడం పట్ల విభాగం ఉద్యోగులకు నాయకులు డి.ఆదినారాయణ, కె.ఎస్.ఎన్.రావు అభినందనలు తెలుపుతున్నారు.

మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

క్రైస్తవుల సంక్షేమానికి ప్రాధాన్యం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. జగదాంబకూడలి సమీప ట్రినిటి లూథరన్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. క్రీస్తు బోధనలు అనుసరణీయమని, ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో పయనించాలని సూచించారు. చర్చిల నిర్మాణానికి చేయూత ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో చర్చి పాదర్ ఎన్. జేసు రత్నకుమార్, కో-కన్వీనర్ వీఎన్.మూర్తి, కమిటీ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

నేటి నుంచి మళ్లీ ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025' టోర్నీలో గురువారం విరామం తరువాత.. శుక్రవారం నుంచి క్రికెట్ మ్యాచ్‌లు మళ్లీ జరగనున్నాయి.

నేడు జరిగే మ్యాచ్‌లు: ★ **ఉదయం 8 గంటలకు :** గాయత్రీ విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ పీజీ కోర్సెస్- అటానమస్(ఎంవీపీకాలనీ) × అలెయన్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్. ★ **10 గంటలకు :** డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ × అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ. ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ × ఉషోదయ డిగ్రీ కాలేజ్ (చోడవరం).

27న జరిగే మ్యాచ్‌లు: ★ **ఉదయం 8 గంటలకు :** సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్ × గీతం యూనివర్సిటీ. ★ **10 గంటలకు :** గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్(రుషికొండ) × విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నరవ). ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** ఎన్ఎస్ఆర్ఐటీ కాలేజ్ (శొంఠ్యాం) × ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ (పెందుర్తి).

డాక్యుమెంట్లు తీసుకొని బెదిరిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : ప్రామిసరీ నోట్లు, చెక్కులు తీసుకొని తిరిగి ఇవ్వకుండా వేధిస్తున్న ఓ వ్యక్తిపై చీటింగ్ కేసు నమోదైంది. దీనికి సంబంధించి దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉక్కు నిర్వాసిత ప్రాంతమైన అప్పికొండకాలనీకి చెందిన వర్రె వరలక్ష్మి చీటీలు నిర్వహిస్తున్నారు. ఆమె వద్ద పూడి ఆనంద్ చీటీ వేశారు. వరలక్ష్మికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో చీటీ డబ్బులు ఇవ్వలేకపోయారు. అయితే రూ.30 లక్షలు అప్పుగా ఇప్పిస్తానని ఆనంద్ చెప్పడంతో.. ఆమె కొన్ని ప్రామిసరీ నోట్లు, చెక్కులు పలువురు ఉద్యోగులతో అతనికి ఇప్పించారు. అయితే ఆ రూ. 30 లక్షలు ఇవ్వకపోగా.. తమ ప్రామిసరీ నోట్లు తీసుకొని ఇవ్వలేదని ఆమె సోదరుడు నారాయణరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇచ్చిన డాక్యుమెంట్లు తిరిగి ఇవ్వాలంటే రూ.3 లక్షలు ఇవ్వాలని ఆనంద్ డిమాండ్ చేయడంతో పెద్దల సమక్షంలో ఒకసారి రూ.1.25 లక్షలు, ఇంకోసారి రూ.60 వేలు చెల్లించారు. ఆ డబ్బులకు ఒక ప్రామిసరీ నోటు, రెండు చెక్కులు మాత్రమే ఇచ్చాడని.. పైగా బెదిరింపులకు పాల్పడ్డాడంటూ పోలీసులకు అతనిపై ఫిర్యాదు చేశారు. తమ డబ్బులు.. డాక్యుమెంట్లు ఇప్పించాలని పోలీసులను కోరారు. దీంతో పోలీసులు ఆనంద్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆనంద్ వైకాపాలో చోటా నాయకుడిగా ఉన్నాడు.

LIC HFL LIC HOUSING FINANCE LTD

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ : 0891-2746480.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆర్థిక ఆస్తుల యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అవదించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

ఋణగ్రహీత పేరు : శ్రీ అశోక్ బాదం & సహ-ఋణగ్రహీత : శ్రీమతి లంక వేదుల.

లోన్ ఖాతా నెం : 711500011624 ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం

ఆస్తి వివరములు : [illegible]

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : Account Number : LHFLVK711500011624, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP Beneficiary Name : LIC Housing Finance Ltd Collections AC CMS1 Visakhapatnam

రిజర్వు ధర రూ. 22,50,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ. 2,25,000/-

ఋణగ్రహీత పేరు : శ్రీ శ్రీనివాస్ సూరిశెట్టి.

లోన్ ఖాతా నెం : 711500007970, ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం

ఆస్తి వివరములు : [illegible]

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : Account Number : LHFLVK711500007970, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP Beneficiary Name : LIC Housing Finance Ltd Collections AC CMS1 Visakhapatnam

రిజర్వు ధర రూ. 20,10,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ. 2,01,000/-

ఋణగ్రహీత పేరు : శ్రీ ప్రతీక్ భాస్కర్ విల్లా మరియు శ్రీ రామ మోహన్ కుమార్ విల్లా.

లోన్ ఖాతా నెం : 711700004004 ఏరియా ఆఫీస్ : గాజువాక

ఆస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్-జిల్లా, అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, పరవాడ మండలం, పాయకరావు బోనంగి యొక్క పంచాయితీ పరిధి, పెంటసీమ బోనంగి రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నెంబు.38/1, 38/2 & 42/2 ప్రకారం ఉడా చే ఆమోదించబడిన లే-అవుట్ VKPCPIR-SDA ఎల్.పి. నెం.6/2013 (ఫైల్RC No.20720/2011/L6, తేదీ.16.11.2013) ప్రకారం ప్లాట్ నెం.29 నందు విస్తీర్ణం 219.55 చ॥గ॥లు లేదా 183.57 చ॥మీ॥లు స్థలంలోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ డూప్లెక్స్ ఇల్లు 2457 చ॥అ॥తో కలదు. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1972/2016 తేదీ.23.06.2016 ప్రకారం మొత్తం ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.50 స్థలం, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.30 స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.28 స్థలం.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : Account Number : LHFLVK711700004004, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP Beneficiary Name : LIC Housing Finance Ltd Collections AC CMS1 Visakhapatnam

రిజర్వు ధర రూ. 55,50,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ. 5,55,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	22-01-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల మధ్యన
ఆన్‌లైన్ టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	29-01-2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	30-01-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తి (SARFAESI, ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వార్తు సీల్డ్ కవరు/లు లేదా ఆన్లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం LIC హౌసింగ్ ఫైనాన్స్ లి., ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. C1 India Pvt Ltd" వారిచే నిర్వహించబడును.

2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను మరియు https://www.bankeauctions.com వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడర్లు "M/s. C1 India Pvt Ltd" ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం-122003, హెల్ప్ లైన్ సపోర్ట్ టీమ్ : 91-7191981124/25/26, శ్రీ ధరణీ కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com సంప్రదించగలరు.

3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగించబడును.

4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అనుమతి తీసుకుని పైన పేర్కొన్న ఆస్తులను తనిఖీ చేసుకోవచ్చు. మరిన్ని ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం : 9392222077 & 94907 38398.

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. C1 India Pvt Ltd" వారి వెబ్‌సైట్ https://www.bankeauctions.com దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది: 25.12.2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

'రుషికొండ భవనాలపై పర్యాటకుల అభిప్రాయాలు తీసుకోవాల్సింది'

ఈనాడు-విశాఖపట్నం: 'తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా వంటి సంస్థలకు రుషికొండ ప్యాలెస్ ఇద్దామని సూచనప్రాయంగా మంత్రుల కమిటీ తెలిపింది. రుషులు తపస్సు చేసిన నేపథ్యంలో రుషికొండకు ఆ పేరు వచ్చింది. సామాన్యులు అక్కడికి వెళ్లి ప్రకృతిని ఆస్వాదించేవారు. పర్యాటకులకు అతి తక్కువ ధరలకు అన్నీ దొరికేవి. స్టార్ హోటల్స్‌కు ఇప్పుడు రుషికొండ ప్యాలెస్ ఇస్తే.. సామాన్యులకు వెళ్లడానికి అవకాశం ఉండదు' అని విశాఖ ఉత్తరం భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యానించారు. ఇది పార్టీ పరంగా చెప్పడం లేదని, తన వ్యక్తిగత అభిప్రాయమని గురువారం పేర్కొన్నారు. 'రుషికొండకు ఎదురుగా తిరుమల, తిరుపతి దేవస్థానం ఉంది. రుషికొండపై భవనాలు భక్తులకు కల్యాణ మండపం, కన్వెన్షన్‌లకు ఉపయోగపడేలా ఇవ్వొచ్చు. నిర్వహణ ఇబ్బంది అనుకుంటే తితిదేకు అప్పగించవచ్చు. తెలుగు సంప్రదాయం తెలిసేలా కొన్ని భవనాలు మ్యూజియంగా మార్చొచ్చు. ఈ నిర్ణయంతో ఆధ్యాత్మిక హబ్‌గానూ మార్చవచ్చు. మంత్రుల కమిటీ ప్రజల నుంచి ఎలాంటి అభిప్రాయ సేకరణ చేయలేదు. కనీసం స్థానిక ఎమ్మెల్యేల అభిప్రాయాలే తీసుకోలేదు. బీచ్ రోడ్డులో పర్యాటకుల అభిప్రాయాలు సేకరించి ఓ నిర్ణయం తీసుకోవాల్సింది. రుషికొండను భవిష్యత్‌లో సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయం తీసుకోవాలి' అని పేర్కొన్నారు.

నేటి నుంచి ఆన్‌లైన్‌లో ఉత్తరద్వార దర్శనం టికెట్లు

సింహాచలం, న్యూస్‌టుడే: ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహగిరిపై జరగనున్న అప్పన్న స్వామి దర్శన ద్వార దర్శనానికి సంబంధించిన టికెట్లు శుక్రవారం నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయని ఈవో ఎన్.సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. రూ.100, రూ.300, రూ.500 టికెట్లు ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో లభిస్తాయని వివరించారు. భక్తులు www.aptemples.ap.gov.in వెబ్‌సైట్‌తో పాటు మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా పొందవచ్చని తెలియజేశారు. ఉత్తర ద్వార దర్శనం టికెట్లు కౌంటర్లలో అందుబాటులో ఉండవని పేర్కొన్నారు. 30న ఉత్తర ద్వార దర్శనం ముగిసిన తర్వాత సాధారణ దర్శనం టికెట్లు సింహగిరిపై కౌంటర్లలో లభ్యమవుతాయని వివరించారు.

రోజూ... రూ.10 కోట్లు..!

విశాఖ చేపలరేవు టర్నోవర్ ఇదీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే

విశాఖ చేపలరేవులో రోజుకు రూ.10 కోట్ల మేర వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు పది వేల మంది ఉపాధి పొందుతున్నారు.

విక్రయానికి సిద్ధంగా ఉన్న మత్స్య సంపద

50 నుంచి 60 రకాలు...

★ తూర్పు తీరంలో లభ్యమయ్యే 50 నుంచి 60 రకాల చేపలు, రొయ్యలను మత్స్యకారులు వేటాడుతారు. రోజూ 200 నుంచి 250 టన్నుల మత్స్యసంపదను చేపలరేవుకు తీసుకొచ్చి విక్రయిస్తుంటారు.

★ రొయ్యలు ఎక్కువగా విదేశాలకు ఎగుమతి అవుతాయి. కొన్ని రకాల రొయ్యలు, చేపలు దేశంలోని ముంబయి, కోల్‌కతా, చెన్నై, కొచ్చిన్, హైదరాబాద్ వంటి నగరాలకు ఎగుమతి అవుతాయి.

పది నెలల పాటు..

★ ఏటా జూన్ 15న ప్రారంభమయ్యే సీజన్ పది నెలల పాటు కొనసాగి ఏప్రిల్ 15న ముగుస్తుంది. ఐదు ఎకరాల విస్తీర్ణంలో 11 జెట్టీలతో ఉన్న చేపలరేవు నిర్వహణ బాధ్యతలను విశాఖ పోర్టు నిర్వహిస్తోంది. ★ చిన్నా, పెద్ద వ్యాపారులు, ఎగుమతిదారులు కలిపి 1200 మంది వరకు చేపలరేవుపై ఆధారపడి రోజూ క్రయ విక్రయాలు జరుపుతున్నారు. ఆదివారం, ఇతర సెలవు రోజుల్లో వినియోగదారుల రద్దీ ఎక్కువగా ఉంటోంది. ★ ఇక్కడి రేవులో 700 మర పడవలు, 1000 ఇంజిన్ బోట్లు ఉన్నాయి.

చకచకా నవీకరణ

★ కేంద్ర ప్రభుత్వం సహాయంతో చేపట్టిన చేపలరేవు నవీకరణ పనులు చకచకా సాగుతున్నాయి. ఆరు నెలల్లో ఆయా పనులు పూర్తయితే మరో రెండు జెట్టీలు అందుబాటులోకి వస్తాయి. ★ అప్పుడు దిగుబడులు మరింత పెరిగే అవకాశం ఉంటుందని విశాఖ జిల్లా మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు వివరించారు.

ఫార్మసీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు జోన్-1 విశాఖ పరిధిలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 9 ఫార్మసీ అధికారుల పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయడానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకుని కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. అర్హత గల అభ్యర్థులు ఈనెల 26వ తేదీ నుంచి 2026 జనవరి 9వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో జోన్-1 కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని ప్రకటనలో కోరారు.

అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సింహాచలం దేవస్థానం పూర్వ అనువంశిక ధర్మకర్త పీవీజీ రాజు సతీమణి మాధురి గజపతిరాజు 90వ పుట్టినరోజు సందర్భంగా ఆలయానికి విచ్చేశారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ [illegible]

కప్ప స్తంభం వద్ద కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ దంపతులు

మాధురి గజపతిరాజుకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఏఈవో తిరుమలేశ్వరరావు

సతీసమేతంగా అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. వీరికి ఏఈఓ తిరుమలేశ్వరరావు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకొని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ప్రముఖులను ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాలు అందజేశారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందండిలా..

కొమ్మాది, న్యూస్‌టుడే: పేద, మధ్యతరగతి మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసేందుకు కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం తీసుకొచ్చింది. అర్హులకు తొలి సిలిండర్‌ను ఉచితంగా అందజేయనుంది. ఆ తర్వాత లబ్ధిదారులు తీసుకునే ప్రతి సిలిండర్‌కు రూ.300 రాయితీ సైతం లభిస్తుంది. గతంలో అమలు చేసిన ఈ పథకాన్ని పునఃప్రారంభించారు. కనెక్షన్ల మంజూరుకు అర్హులైన లబ్ధిదారులు గ్యాస్ ఏజెన్సీలను సంప్రదించాలని పౌరసరఫరాల శాఖ ఏఎస్‌వో కల్యాణి పేర్కొన్నారు. రేషన్‌కార్డులో పేర్కొన్న పేరుపై గతంలో ఎటువంటి గ్యాస్ కనెక్షన్ ఉండకూడదన్నారు. తహసీల్దార్ జారీ చేసిన ఆదాయ ధ్రువపత్రం, రేషన్‌కార్డు, ఆధార్, బ్యాంకు ఖాతాల జిరాక్స్ పత్రాలతో ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దంపతుల పన్నాగం

★ యువకుడి నుంచి రూ.3 లక్షలు స్వాహా

★ సీపీ చొరవతో తిరిగి రాబట్టిన వైనం

సింధియా, న్యూస్‌టుడే : వివాహిత మాయలో పడి పోగొట్టుకున్న రూ.3లక్షలను నగర సీపీ చొరవతో తిరిగి దక్కించుకున్న విషయం గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన సురేంద్రరెడ్డి విశాఖ పారిశ్రామిక ప్రాంతంలో తన అక్క ఇంట్లో ఉంటున్నాడు. రోజూ అక్క పిల్లలను స్కూల్‌కు తీసుకెళుతుండగా అక్కడ ఓ మహిళ పరిచయం అయ్యింది. క్రమంగా ఫోన్‌లో మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. అయితే ఈ విషయం తన భర్తకు తెలిసిపోయిందంటూ ఆ మహిళ బ్లాక్‌మెయిల్ చేయటం మొదలుపెట్టింది. ఈ విధంగా రూ. 3 లక్షల వరకు దంపతులిద్దరూ కలిసి యువకుడి నుంచి కాజేశారు. ఇంకా మరికొంత మొత్తం ఇవ్వాలని డిమాండు చేయగా సదరు బాధితుడు నగర సీపీ శంఖబ్రత బాగ్చీని కలిశాడు. ఆయన ఆదేశాల మేరకు పోలీసులు మోసం చేసిన వారిని గుర్తించి రూ. 3 లక్షలు వసూలు చేసి యువకుడికి ఇప్పించారు.

వాజ్‌పేయీ హయాంలో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ హయాంలో దేశంలోని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు అన్నారు. బీచ్‌రోడ్డు పార్కుహోటల్ కూడలిలో గురువారం ఉదయం వాజ్‌పేయీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ రాష్ట్ర కార్యదర్శి కాశీవిశ్వనాథరాజు, మాజీ జిల్లా అధ్యక్షులు పి.వి.నారాయణరావుతో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భాజపా జిల్లా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వాజ్‌పేయీ హయాంలో విద్య, వైద్యం, మౌలిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు జరిగాయన్నారు. అటల్ స్ఫూర్తితో ప్రధాని మోదీ పాలన కొనసాగిస్తున్నారన్నారు. భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాజ్‌పేయీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న భాజపా శ్రేణులు

అక్రమంగా తరలిస్తున్న పశువుల స్వాధీనం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ అప్పన్న కథనం ప్రకారం.. అనుమతి లేకుండా పశువులను తరలిస్తున్న రెండు వాహనాల్లో 27 ఆవులను గోశాలకు అప్పగించామన్నారు. పి.ఎల్.పురం మార్కెట్ యార్డులో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక ఋణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE

15x10 **కంటైనర్** గ్లాస్ డోర్ అమ్మకానికి కలదు. సిరిపురంలో మిలినియం HP పెట్రోల్ బంక్ వద్ద కంటైనర్ అందుబాటులో ఉంది. ✆ 9949351351.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లోGovt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీవడ్డీకి పర్సనల్‌లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి 7386201191

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

నేను ABDULLA, s/o. SHAIK.ALI అను నేను నా పేరు SHAIK . ABDULLA , s/o. SHAIK . ALI గా మార్చుకొనుచున్నాను. చిరునామా : 45-2-27/11, ముస్లిం తాటిచెట్లపాలెం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 530016.

REAL ESTATE

PLOT FOR SALE

BHOGAPURAM

160 to 600 SqYds VUDA Approved Plots Nr. Pydi Bhemavaram, Per SqYd: 7200/- Ready for Construction. ✆ 9849123546, 9849361666

JOBS

Wanted Salesman for Dawaat Basmati Rice Sales experience must. Venkata Lakshmi Enterprises, NAD, VSP. ✆ 9849566813, 9154102137.

JOBS: PART TIME/ FULL-TIME A well reputed company is looking for experienced people as PROJECT MANAGERS (M/F), preferably Rtd/ Insurence Agents/ Home makers above 30yrs, monthly income 80k and above ✆ 9347777899/ 9030030411.

JOB MELA On FRIDAY & SATURDAY for
❖ADMINISTRATIVE OFFICERS - 5 No's
❖OFFICE INCHARGES - 2 No's
❖FIELD OFFICERS - 10 No's
❖PART TIME JOBS - 20 No's
Age and experience no bar
Priority given to persons in any dept.
Package: 30,000 to 1,00,000 PM
Above packages & Posts will be declared same day
Interviews on 26th & 27th Dec. 25
C. RAMA KRISHNA, DGM SEETHAMMADHARA, VIZAG ✆ 9676811666

అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్ వైజాగ్‌లో పనిచేయుటకు * లోన్ ఆఫీసర్స్ M/F కావలెను. కంప్యూటర్‌లో అనుభవం కలిగిన Female అభ్యర్థినులు కావలెను. జీతం: 18,000 to 25,000 టార్గెట్స్, ఇన్సెంటివ్. 2 వీలర్ మస్ట్ ✆ 7093267891

ప్రముఖ పేరుపొందిన సంస్థలో పనిచేయుటకు 10th classఆపై విద్యార్హత కలిగిన యువతి యువకులు కావలెను ఆసక్తి కలవారు వెంటనే ✆ 7702277711

SECURITY GUARDS

మధురవాడలో ప్రముఖ డిగ్రీ కాలేజ్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూ॥ 12 గం॥. జీ॥ 14,000/-, 10th క్లాస్, వ॥ 45 సం॥లోపు & వైజాగ్ సిటీ ఏరియాలో గార్డ్స్ కావలెను. 7997895389, 6303364553, 7893197794.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బాలికపై వ్యాపారి అత్యాచారం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: తొమ్మిదో తరగతి బాలికపై ఓ వ్యాపారి అత్యాచారం చేసిన ఘటన విశాఖపట్నంలో చోటుచేసుకుంది. ఈ మేరకు మూడోపట్టణ పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి నిందితుడ్ని అరెస్టు చేశారు. సి.ఐ పైడయ్య తెలిపిన వివరాలిలా .. రాజమహేంద్రవరంలో నివాసముంటున్న వ్యాపారి దార వెంగళనాయుడు (57) అదే ప్రాంతానికి చెందిన 9వ తరగతి చదువుతున్న బాలికను బుధవారం విశాఖకు తీసుకొచ్చాడు. బీచ్‌రోడ్డులోని ఓ హోటల్‌లో గది అద్దెకు తీసుకున్నాడు. అక్కడ బాలికపై అత్యాచారం చేయగా.. సమాచారం మేరకు మూడో పట్టణ పోలీసులు దాడులు చేసి నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా బాలిక బంధువుతో వెంగళనాయుడుకు వివాహేతర సంబంధం నడుస్తోంది. దీంతో ఆయన దఫదఫాలుగా సుమారు రూ.2.40 కోట్లు ఆమెకు అప్పుగా ఇచ్చాడు. వాటిని తిరిగి ఇవ్వకపోవడంతో ఆమె బంధువైన బాలికపై కన్నేశాడు. ఈ క్రమంలో బాలికతో పాటు ఆమెను రాజమహేంద్రవరం నుంచి విశాఖకు తీసుకొచ్చాడు. హోటల్‌లో బాలికను వెంగళనాయుడు వద్ద విడిచిపెట్టి ఆమె బయటకు వెళ్లగా అత్యాచారానికి పాల్పడ్డాడు. అలాగే తనకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని వెంగళనాయుడు కూడా ఫిర్యాదు చేయడంతో ఇరువర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన పూసపాటిరేగ మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. విశాఖపట్నంలోని అక్కయ్యపాలేనికి చెందిన పసుపులేటి దక్షిణామూర్తి(52) బుధవారం రాత్రి కారులో శ్రీకాకుళం నుంచి విశాఖ వెళ్తుండగా పూసపాటిరేగ మండలం గుణపురెడ్డిపాలెం వద్ద జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టాడు. తీవ్ర గాయాలవడంతో విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. కుమారుడు పసుపులేటి రఘువీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నెయ్యి కంటైనర్ పట్టివేత

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: మార్కెటింగ్ సెస్ చెల్లించకుండా తరలిస్తున్న నెయ్యి కంటైనర్‌ను బలిఘట్టం వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్‌పోస్టు వద్ద సిబ్బంది గురువారం రాత్రి పట్టుకున్నారు. నర్సీపట్నం నుంచి అస్సాం రాష్ట్రానికి తరలిస్తున్న ఈ నెయ్యి విలువ రూ. 1.2 కోట్లుగా అంచనా వేసిన సిబ్బంది సెస్ చెల్లించి తీసుకువెళ్లాలని వ్యాపారికి స్పష్టం చేశారు. దీంతో అప్పటికప్పుడు రూ.1,20,458 సెస్‌ను ఆన్‌లైన్‌లో చెల్లించడంతో కంటైనర్‌ను విడుదల చేసినట్లు సిబ్బంది చెప్పారు.

విద్యుదాఘాతంతో వాచ్‌మెన్ మృతి

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస-భీమిలి రోడ్డులోని రేఖవానిపాలెం పంచాయతీ కీటీన్‌పేటలో విద్యుదాఘాతానికి గురై వాచ్‌మెన్ మృతి చెందిన ఘటన ఇది. భీమిలి సీఐ తిరుమలరావు తెలిపిన వివరాలిలా.. ఇక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటీకి సమీపంలోని జీపీఆర్ లేఅవుట్‌లో సమ్మిడి గడ్డప్ప (63) వాచ్‌మెన్‌గా పని చేస్తున్నారు. బుధవారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో ఆయన బావమరిది సురేశ్ భోజనం క్యారేజ్ పట్టుకుని లేఅవుట్‌కి వచ్చారు. అయితే అప్పటికే ఆయన విద్యుత్తు తీగ చేతితో పట్టుకుని అచేతనంగా పడి ఉన్నారు. వెంటనే కుటుంబీకులకు తెలియజేశారు. తగరపువలస ప్రాంతంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



గడ్డప్ప (పాతచిత్రం)

'స్థానికంలోనూ విజయబావుటా ఎగరేస్తాం'

అనకాపల్లి, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో విజయబావుటా ఎగురవేస్తామని తెదేపా అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు ధీమా వ్యక్తం చేశారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడుతో కలిసి గురువారం మాట్లాడారు. 'సార్వత్రిక ఎన్నికలకు ముందు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పనిచేశాం. అధిష్ఠానం మరోసారి అవకాశం ఇచ్చింది. కూటమిలో భాగంగా మూడు ఎమ్మెల్యే స్థానాలు జనసేనకు, ఎంపీ సీటు భాజపాకు ఇచ్చాం. అందర్నీ సమన్వయం చేసుకుని అన్ని స్థానాలను కైవసం చేసుకున్నాం. స్థానిక సంస్థల ఎన్నికలలోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించేలా కృషి చేస్తాం. ఇప్పటివరకు జిల్లా కమిటీలో 34 మంది సభ్యులు ఉండే వారు. ఇప్పుడు ఆ సంఖ్య 42కి పెరిగింది. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది. తెదేపా జిల్లా కార్యాలయ భవనానికి ప్రభుత్వం రెండు ఎకరాల స్థలం కేటాయించింది. త్వరలోనే మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేస్తార'ని చెప్పారు. కార్యాలయ కార్యదర్శి సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రయ్యనాయుడు, శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ ప్రవంతి పాల్గొన్నారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	126	125
లైవ్	153	145
డ్రెస్డ్	222	260
స్కిన్‌లెస్	252	270

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **శంబాలా** (మార్నింగ్, ఫస్ట్ షో), **ఈషా** (మ్యాట్నీ, సెకెండ్ షో)

స్క్రీన్-2: **ఛాంపియన్**

మొగలిపురంలో 'మన పల్లెకు మన ఎమ్మెల్యే'

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మొగలిపురంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు 'మన పల్లెకు మన ఎమ్మెల్యే' కార్యక్రమం జరుగుతుందని సబ్బవరం జనసేన అధ్యక్షుడు కర్రి కనకరాజు, సబ్బవరం ఎంపీడీవో పి. పద్మజ తెలిపారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరవుతారన్నారు. తర్వాత బాటజంగాలపాలెం, అంతకాపల్లి గ్రామాల్లో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం వంగలి సమీపంలోని మారిటైం, పెట్రో యూనివర్సిటీలకు వెళ్లే దారి అధ్వానంగా ఉంది. -హేమంత్, వంగలి ✓: అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. -ఆకుల శ్రీ హేమ, సర్పంచి, సబ్బవరం

?: సబ్బవరం చింతల్‌నగర్ కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన, దోమల బెడద వెంటాడుతోంది. -జి.వెంకటేశ్వరరావు, చింతల్‌నగర్ కాలనీ, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 95వవార్డు చీమలాపల్లి ప్రధాన కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నాం. -అప్పారావు, వెంకటరావు, స్థానికులు ✓: కాలువల్లో మురుగు తొలగించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -రమణమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం పరిసర గ్రామాల్లో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ తెలిపారు. దీనివల్ల గండివానిపాలెం, నక్కవానిపాలెం, విజయరాంపురం, పచ్చికోరువానిపాలెం, ఈ.మర్రిపాలెం, గొన్నవానిపాలెం, ఫార్మాసిటీ పునరావాసకాలనీ, కన్నూరు, మంత్రిపాలెం, లంకెలపాలెం, వినాయకనగర్, శ్రీరామ్‌నగర్‌కాలనీ, గంజిపేట, శ్రీరంగనగర్, గొల్లపేట, గంగిరెడ్లకాలనీ తదితర గ్రామాలకు ఆయా సమయాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు.

తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం గొర్లెవానిపాలెం తెదేపా కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు మండల తెదేపా అధ్యక్షుడు కన్నూరు వెంకటరమణ తెలిపారు. నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

నూతన నియామకం

వేపగుంట, సబ్బవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల తెదేపా కమిటీలను ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రకటించిన సంగతి తెలిసిందే. అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెదేపా ఉపాధ్యక్షులుగా **గవర సత్తిబాబు**ను రాష్ట్ర కమిటీ నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. నాయకులు మొల్లి ముత్యాలనాయుడు, కర్రి కోటీశ్వరరావు తదితరులు సత్తిబాబును అభినందించారు.

★ పెందుర్తి నియోజకవర్గం నుంచి తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శిగా సబ్బవరం మండలం మొగలిపురం గ్రామానికి చెందిన **అంగటి లక్ష్మి** నియమితులయ్యారు. ఈమేరకు ఆమె పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, యువనేత గండి వంశీదీప్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

సీపీఐ ర్యాలీ విజయవంతానికి పిలుపు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా శుక్రవారం నగరంలో జరగనున్న ర్యాలీని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం సుజాతనగర్ సమీప గిరిప్రసాద్‌నగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సమాజంలో హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ అంకితం కావాలని, అప్పుడే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని ఆర్‌ఎస్‌ఎస్ నగర ప్రధాన కర్త పీవీఎల్ఎన్ రాజు అన్నారు. గురువారం ఆర్‌ఎస్‌ఎస్ గంట్యాడనగర్ ఆధ్వర్యంలో హౌసింగ్‌బోర్డుకాలనీ సూర్యదేవాలయ ప్రాంగణంలో హిందూ ధర్మ సమ్మేళనం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాజు మాట్లాడుతూ.. హిందూ ధర్మమంటే ఒక కులం, మతం కాదని అది భారతీయుల జీవనవిధానమని గుర్తుచేశారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు వీవీఎల్ శ్రీనివాస్, వినోద్‌కుమార్, శంకరరావు, ప్రమోద్‌కుమార్ సారంగి, గొందేశి గురప్పరెడ్డి, పద్మావతి, యాదవ్, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని శివాజీపాలెం ప్రాంతానికి చెందిన కాశిన వెంకటేశ్వరరావు కుటుంబం గురువారం రూ.1,00,116 విరాళంగా సమర్పించింది. విరాళాన్ని నగదు రూపంలో పీఆర్వో కార్యాలయంలో సీనియర్ సహాయకుడు వి. సూర్యనారాయణకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

బరిలోకి దిగితే పతకాలే..

బాక్సింగ్‌లో రాణిస్తున్న విద్యార్థినులు

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్‌స్కూల్ విద్యార్థులు బాక్సింగ్ క్రీడ పట్ల ఆసక్తి పెంచుకుని సత్తా చాటుతున్నారు. తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది ప్రోత్సాహంతో కోచ్‌ల వద్ద క్రమం తప్పకుండా సాధన చేస్తూ...చిచ్చర పిడుగుల్లా దూసుకుపోతున్నారు. నైపుణ్యాలు పెంచుకుని పోటీల్లో పతకాలు సాధిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబరులో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పలువురు విజేతల మనోగతం వారి మాటల్లోనే..

సాధన చేస్తున్న క్రీడాకారిణులు

మా స్వస్థలం శ్రీకాకుళం. చదువుతో పాటు క్రీడలు అవసరమని బాక్సింగ్ పట్ల ఆసక్తి పెంచుకున్నా. ఈఏడాది విశాఖలో జరిగిన సబ్‌జూనియర్ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించి దిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా. గతేడాది విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పసిడి పతకం సొంతం చేసుకుని మహారాష్ట్రలో జరిగిన ఆలిండియా మహిళా బాక్సింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించా. -కె.కోవిద, 9వతరగతి

◆ బాక్సింగ్ పట్ల ఉన్న ఆసక్తితో మూడేళ్లుగా కోచ్ వద్ద తర్ఫీదు పొందుతున్నా. స్వగ్రామం ఝార్ఖండ్. ప్రతిరోజు గంట పాటు సాధన చేస్తున్నా. ఈ ఏడాది అక్టోబరులో రాజమహేంద్రవరంలో జరిగిన పోటీల్లో పసిడి పతకం సాధించి వచ్చే ఏడాది జనవరిలో బెంగళూరులో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. గతేడాది ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించి జాతీయ మహిళా పోటీల్లో పాల్గొన్నా. జిల్లా స్థాయి పోటీల్లో రెండు పసిడి పతకాలు సాధించా. -శ్రిష్టి పర్మార్, 11వ తరగతి

◆ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆత్మరక్షణ కోసం బాక్సింగ్ శిక్షణ తీసుకుంటున్నా. స్వగ్రామం పిఠాపురం. ఈఏడాది అక్టోబరులో విశాఖలో జరిగిన పోటీల్లో బంగారు పతకం, రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పసిడి పతకం సాధించి జనవరిలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించా. గతేడాది జిల్లా స్థాయిలో రజత పతకం సాధించా. తొలిసారిగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉంది. -మధురిమ, 11వ తరగతి

◆ చదువుతో పాటు బాక్సింగ్ లోనూ రాణిస్తున్నా. ప్రపంచ క్రీడాకారిణి మేరీకోమ్‌ను ఆదర్శంగా తీసుకుని ఆసక్తి పెంచుకున్నా. తొలుత కొంత భయపడ్డా. కోచ్‌లు ధైర్యం చెప్పడంతో ముందడుగు వేశా. ఈఏడాది రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ పోటీల్లో బంగారు పతకం సాధించి అరుణాచల్‌ప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా. గతేడాది జిల్లా, రాష్ట్ర స్థాయిలో పసిడి పతకాలు సాధించి తర్వాత జాతీయస్థాయి పోటీల్లో రజత పతకం కైవశం చేసుకున్నా. -క్రితిపర్మార్, 10వ తరగతి

శునకాల స్వైర విహారం.. యంత్రాంగం నిస్తేజం

పెందుర్తి, న్యూస్‌టుడే

దొగ్గవానిపాలెంలో గుంపుగా సంచరిస్తున్న వీధికుక్కలు

పెందుర్తి మండలంలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామీణ, జీవీఎంసీ వార్డు పరిధిలో ఏ వీధిలో చూసినా శునకాల సంచారం ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. కుక్కలన్నీ గుంపులుగా సంచరిస్తూ దాడులకు పాల్పడుతున్నాయి. ఈ క్రమంలో బాధితుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇంత జరుగుతున్నా యంత్రాంగం మాత్రం నిస్తేజంగా వ్యవహరిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు.

★ పెందుర్తి మండలం గుర్రమ్మపాలెం పంచాయతీ అక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన అనుపోజు వరహాలమ్మ (55) కుక్క కాటుకు గురై చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మరణించినట్లు గ్రామస్థులు తెలిపారు. పదిహేను రోజుల క్రితం పిచ్చికుక్క ఆమెపై దాడి చేయడంతో తల, కంటికి తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు చికిత్స పొందుతూనే పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు కేజీహెచ్‌లో చేర్పించారు. అక్కడ వైద్యం పొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయింది. గ్రామంలో వీధికుక్కల సంచారం విపరీతంగా ఉన్నా పట్టించుకునే నాథుడు లేకపోయాడని గ్రామస్థులు వాపోయారు.

కుక్కకాటు చికిత్స పొందిన వారు

ఆసుపత్రి	సంఖ్య
పెందుర్తి సీహెచ్‌సీ	1741
పెందుర్తి యూపీహెచ్‌సీ	104
చినముషిడివాడ యూపీహెచ్‌సీ	93
పురుషోత్తపురం యూపీహెచ్‌సీ	89
మొత్తం	2,027

ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటి వరకు పెందుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో 1741 మంది కుక్కకాటుతో వ్యాక్సిన్లు తీసుకున్నారు. వీరు కాకుండా 3,122 మందికి చికిత్స కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు పదుల సంఖ్యలో కుక్కకాటు బాధితులు ఆసుపత్రులకు వస్తున్నారు. ఈ గణాంకాలను పరిశీలిస్తే తీవ్రత ఎలా ఉందో అర్థమవుతోంది.

నియంత్రణ అంతంత మాత్రమే..: జీవీఎంసీ వార్డు పరిధిలో కాస్తో కూస్తో శునక నియంత్రణ చర్యలు అడపాదడపా కనిపిస్తున్నా.. పంచాయతీల పరిధిలో కానరావడం లేదు. దీంతో శునకాల సంతతి దినదినాభివృద్ధి చెందుతోంది. ఏ గ్రామంలో చూసినా పదుల సంఖ్యలో వీధి కుక్కలు సంచరిస్తున్నాయి. పిల్లలు, ఒంటరి వ్యక్తులపై దాడి చేస్తున్నాయని నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల నేపథ్యంలో వీధికుక్కల నియంత్రణపై జీవీఎంసీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు దృష్టి సారించకుంటే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రంగా వర్ధంతికి ఏర్పాట్లు

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం జింక్ ఆంజనేయస్వామి గుడి వద్ద ఉన్న వంగవీటి రంగా విగ్రహం వద్ద రంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏడు వార్డుల సమన్వయకర్త విశ్వనాథుల దినకర్ తెలిపారు. ఈనెల 26న ఉదయం 10 గంటలకు విగ్రహం వద్ద నివాళి అర్పించి అనంతరం పేదలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఏడు వార్డుల నుంచి కృష్ణదేవరాయ సేవా సంఘాల ప్రతినిధులు, సభ్యులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు పంచకర్ల ప్రసాద్ తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాసకాలనీ కొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు తన సొంత నిధులు రూ.5లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు రహదారి నిర్మాణ పనులకు జనసేన పార్టీ మండల ఇన్‌ఛార్జి పంచకర్ల ప్రసాద్, స్థానిక నాయకులు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొద్దపు శ్రీనివాసరావు, మోటూరు సన్యాసినాయుడు, కూటమి నాయకులు అట్టా సన్యాసిఅప్పారావు, గోవింద, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అంతకాపల్లి శివారు రావులమ్మపాలెంలో సబ్బవరపు రామునాయుడు ఇంటి నుంచి గెడ్డ వరకు మండల పరిషత్ నిధుల నుంచి రూ.5లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి భాజపా నేత చొక్కాకుల వెంకట్రావు గురువారం శంకుస్థాపన (భూమిపూజ) చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు ఊపందుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రొంగలి దేముడు, ఎంపీటీసీ సభ్యులు చొక్కాకుల గోవింద, గొంప రమణ, జక్కాన శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజలో పాల్గొన్న స్థానిక నాయకులు, ప్రజలు

వాజ్‌పేయీ సేవలు మరువలేనివి

సబ్బవరం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని ఎ.బి. వాజ్‌పేయీ దేశానికి అందించిన సేవలు మరువలేనివని భాజపా నేత చొక్కాకుల వెంకట్రావు అన్నారు. వాజ్‌పేయీ శత జయంత్యుత్సవాల్లో భాగంగా సబ్బవరంలో గురువారం ఏర్పాటు చేసిన పెందుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా వాజ్‌పేయీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. శంకరరావు, ముమ్మన దేముడు తదితర నాయకులు పాల్గొన్నారు.

సందడిగా రుషికొండ బీచ్

సాగర్‌నగర్: క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో రుషికొండ బీచ్‌కు గురువారం అధిక సంఖ్యలో సందర్శకులు తరలిరావడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. మత్స్యరాశుల పార్కు, పోలీసు టవర్, బోటింగ్ కేంద్రం తదితర ఆహ్లాదకర ప్రదేశాల్లో ఉత్సాహంగా గడిపారు. సముద్ర స్నానాలు చేసేవారిని లోపలికి వెళ్లరాదంటూ మెరైన్ పోలీసులు, టూరిజం బ్లూఫ్లాగ్ బీచ్, జీవీఎంసీ లైఫ్‌గార్డులు ప్రచారమాధ్యమాల ద్వారా అప్రమత్తం చేశారు.

విజేతకు అభినందన

పిట్టవానిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వవార్డు పరిధి పిట్టవానిపాలెం గ్రామానికి చెందిన యువకుడు డి.గంగరాజు ఇటీవల తగరపువలసలో జరిగిన మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో 55 కేజీల విభాగంలో పాల్గొని ప్రథమస్థానం సాధించి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నాడు. ఈమేరకు గురువారం రాత్రి నమ్మిదొడ్డిలో జరిగిన కార్యక్రమంలో గంగరాజును వార్డు తెదేపా సీనియర్ నాయకుడు యలమంచిలి రాజేశ్ తదితర నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత పాల్గొన్నారు.

గంగరాజును అభినందిస్తున్న రాజేశ్ తదితర నాయకులు

క్రీస్తు మార్గం ప్రపంచానికి ఆదర్శం

మాట్లాడుతున్న రౌతు శ్రీనివాసరావు

పరవాడ, న్యూస్‌టుడే: లంకెలపాలెం చర్చిలో జరిగిన వేడుకల్లో 79వవార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కోసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పందివానిపాలెం, తానాం, పరవాడ, చింతలగొర్లెవానిపాలెం, దీపాంజలినగర్, జాజులవానిపాలెం, దేశపాత్రునిపాలెం, పి.భోనంగి తదితర గ్రామాల్లోని చర్చిలను సుందరంగా తీర్చిదిద్దారు. చిన్నారులు వివిధ వేషధారణల్లో సందడి చేశారు. పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం కల్వరీ అపోస్టలిక్ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ప్రార్థనలు చేపట్టారు. అనంతరం పాస్టర్ ఎం.జాన్‌పాల్ కేక్ కోసి అందరికీ తినిపించారు. తర్వాత వృద్ధులకు, వితంతువులకు, అనాథలకు చీరలు పంపిణీ చేశారు.

సబ్బవరం రోమన్ క్యాథలిక్ చర్చిలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

పందివానిపాలెం చర్చిలో..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అంతకాపల్లి శివారు రావులమ్మపాలెం గ్రేస్ ఆఫ్ గాడ్ చర్చిలో పాస్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. భాజపా నేత చొక్కాకుల వెంకట్రావు, చొక్కాకుల గోవింద అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. కేకు కోసి అందరికీ తినిపించారు. అనంతరం అతిథులను సత్కరించారు. అంతకుముందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందించారు.

★ సబ్బవరం రోమన్ క్యాథలిక్ చర్చిలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కోసి అందరికీ తినిపించారు. పి. మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కోస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు ప్రపంచానికి అందించిన ప్రేమ, దయ, క్షమాగుణం అందరికీ ఆదర్శనీయమని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. పెందుర్తిలోని పెంతుకోస్తు చర్చిలో గురువారం ఫాదర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవులు క్రీస్తు బోధనలను అనుసరిస్తూ ప్రపంచ శాంతికి కృషి చేయాలన్నారు. క్రిస్మస్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

వేడుకల్లో పాల్గొన్న గండి బాబ్జీని సత్కరిస్తున్న నిర్వాహకులు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర ప్రాంతాల్లోనూ ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. వేపగుంట సూర్యచంద్రనగర్ కొండపై, ముత్యమాంబ కాలనీలో, ఎరుసలేం, వేపగుంట హైస్కూలు వద్ద, నాయుడుతోట, వేపగుంట కూడలి, బంటా కాలనీ, వరలక్ష్మీనగర్, అప్పలనర్సయ్యకాలనీల్లోని చర్చిల్లో ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ వేడుకల్లో నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

★ మొగలిపురంలో పాస్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో స్థానిక నాయకులు గండి రవికుమార్, యడ్ల నాయుడు, వాసు, పాస్టర్లు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న పాస్టర్ జాన్‌పాల్

సేవలకు గుర్తింపు

బండారు దత్తాత్రేయతో సరస్వతి

పెందుర్తి, న్యూస్‌టుడే: విజయవాడకు చెందిన ప్రచారం మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్త్రీ శక్తి పురస్కారాల ప్రదానం కార్యక్రమంలో పెందుర్తికి చెందిన నార సంచుల తయారీ సంస్థ వ్యవస్థాపకురాలు వానా సరస్వతిని ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఈనెల 22, 23 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హిమాచల్‌ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు అతిథులుగా పాల్గొని సరస్వతికి సంబంధిత పురస్కారం అందజేశారు. మహిళల స్థిరమైన అభివృద్ధికి నార సంచుల ఉత్పత్తి ద్వారా చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారం అందించినట్లు సరస్వతి పేర్కొన్నారు.

ఘనంగా విశ్వవిజ్ఞాన పీఠం వార్షికోత్సవం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం భీమిలి శాఖ వార్షికోత్సవం గురువారం భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. పిఠాపురానికి చెందిన ఈ పీఠం పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా భక్తులనుద్దేశించి మాట్లాడుతూ యాంత్రిక జీవనంలో ప్రతీ వ్యక్తి ఆధ్యాత్మిక తత్వాన్ని అలవర్చుకున్నట్లయితే ఆనందమయమైన జీవనాన్ని సాగించవచ్చని అనుగ్రహ భాషణం చేశారు. 40 మంది పేదలకు నిత్యావసరాలు, దుప్పట్లను పంపిణీ చేశారు. సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ జి.ఎస్.ఎన్.రాజు, పరవస్తు ఫణిశయన సూరి, ఆచార్య డి.వెంకటరావు ప్రసంగించారు. అనంతరం పండితుడు గోరుగొంతు అక్కుబొట్లు శర్మకు హుస్సేన్ షా కవి స్మారక పురస్కారాన్ని అందించారు.

పేదలకు నిత్యావసరాలు అందిస్తున్న పిఠాపురం పీఠాధిపతి డా.ఉమర్‌ఆలీషా

విజేతకు ఘన స్వాగతం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్‌స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి జంగం జయదీప్ ఈనెల 21వ తేదీన కర్ణాటక రాష్ట్రం మంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి ఫిన్ స్విమ్మింగ్ పోటీల్లో రజత పతకం కైవసం చేసుకుని కోచ్ హరినాథ్‌రెడ్డితో కలిసి గురువారం దువ్వాడ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. ఈమేరకు స్పోర్ట్స్ డైరెక్టర్ మధుబాబు, అధ్యాపకులు, విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. దువ్వాడ స్టేషన్ నుంచి పాఠశాల వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కోచ్‌లు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో జయదీప్, కోచ్ హరినాథరెడ్డితో వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు

'లోకావలోకనం' పుస్తకావిష్కరణ

గాజువాక, న్యూస్‌టుడే: కలం స్నేహితులు కళావేదిక ఆధ్వర్యంలో రచయిత శేఖరమంత్రి ప్రభాకర్ రచించిన 'లోకావలోకనం' కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఈమేరకు గాజువాక కళావేదిక సభ్యులు హైదరాబాద్‌లో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పుస్తకాన్ని విడుదల చేశారు. ప్రతినిధులు బలివాడ సత్యారావు, డబ్బీరు గోవిందరావు, కె.గౌరీ ప్రసాద్, హరిబాబు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యవారి సేవలో తరించిన భక్తజనం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా గురువారం అయ్యవారి సేవ, అమ్మవారి తిరువీధి శోభాయమానంగా జరిగాయి. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని దేవేరుల సమేతంగా పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో అలంకరించి బంగారు తొళక్కియాన్ పల్లకీలో అధిష్ఠింపజేశారు. అధ్యాపకుల పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడామండపంలో దేవతామూర్తులను వయ్యారి నడకలతో ఊరేగించారు. భక్తజనం స్వామిని దర్శించుకున్నారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా తిరుప్పావై సేవాకాలం వేడుకగా జరిగింది. అర్చకులు ధూపదీప సేవలు జరిపి విశేష నివేదనలు సమర్పించారు.

శ్రీనివాసుడి దర్శనం.. భక్తజన పరవశం

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చక పరివారం వేకువజామున శ్రీవారికి ప్రాతఃకాల పూజలు జరిపారు. తిరుప్పావై సేవాకాలం నిర్వహించి పదవ పాశుర విన్నపం చేశారు. అశేష భక్తజనం సేవాకాలంలో పాల్గొని సామూహిక తిరుప్పావై పారాయణం చేశారు. అనంతరం సామూహిక ప్రసాద వితరణ చేపట్టారు.



పూజలందుకున్న శ్రీనివాసుడు, ఆండాళ్ అమ్మవారు

అలంకరణలో గోదాదేవి

ఘనంగా ధనుర్మాసోత్సవాలు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాసోత్సవ పూజలు ఘనంగా జరిగాయి. లక్ష్మీపురం పోర్టుకాలనీ కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో, వేపగుంట, సింహపురికాలనీ ఆలయాల్లోనూ ఈ వేడుకలు జరిగాయి. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు పవన సుతునికి ప్రత్యేక పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జేఎన్‌ఫార్మాసిటీలోని కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ తెలిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, మన్యుసూక్త హోమం, గోత్రనామాలతో అర్చనలు ఉంటాయన్నారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

అమ్మవారి ఆలయానికి ఊయల బహూకరణ

ముత్యమాంబ ఆలయంలో దాతలు ఏర్పాటు చేసిన ఊయల

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట ముత్యమాంబ అమ్మవారి ఆలయానికి దాతలు ఊయల బహూకరించారు. పావడ గ్రామానికి చెందిన ముకుంద, హిమజ దంపతులకు కుమారుడు జన్మించడంతో మొక్కు తీర్చుకునే క్రమంలో దీన్ని తయారు చేయించి అర్చకులు శేషాద్రిశర్మకు అందజేశారు. వారు తమ కుమారుడిని గురువారం సాయంత్రం సంబంధిత ఊయలలో వేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ భక్తులెవరైనా తమ చిన్నారులను ఆలయ ప్రాంగణంలోని ఊయలలో వేసి అమ్మవారి అనుగ్రహం పొందవచ్చునని పేర్కొన్నారు.

ఘనంగా శ్రీ సత్యసాయి సేవాసదన్ వార్షికోత్సవం

మల్కాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 40వ వార్డు హిందుస్థాన్ షిప్‌యార్డుకాలనీలో శ్రీ సత్యసాయి మందిరం 19వ వార్షికోత్సవాన్ని గురువారం ట్రస్ట్ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బాలవికాస్ పిల్లలతో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గజేశ్: **అఖండ-2** (ఉదయం, సాయంత్రం), శంకర్‌ (మధ్యాహ్నం, రాత్రి), **ఛాంపియన్**...

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

పద్మనాభం, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు మండల తెదేపా అధ్యక్షుడు కె.రమణ, మాజీ మండల తెదేపా అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్ తెలిపారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మండల సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే గంటా నేతృత్వంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

శ్రీచాగంటి పురస్కారం అందజేత

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాది సమీపంలో ఉన్న ఆర్కిడ్ గార్డెన్స్‌లో శ్రీచాగంటి పురస్కార ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. సనాతన ధర్మాన్ని సంరక్షిస్తూ ఆధ్యాత్మిక, సంస్కృతిక సంప్రదాయాలను కాపాడుతున్న వ్యక్తులకు ఏటా ఈ పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు అందిస్తున్నారు. ఈ ఏడాది కొమ్మాది లక్ష్మీదేవాలయ ధర్మకర్త అన్నంరాజు సత్యనారాయణ, రమాదేవి దంపతులను ఎంపిక చేసి చాగంటి కోటేశ్వరరావు చేతులమీదుగా సత్కరించి 'ధర్మానుష్ఠాన ప్రవీణ' బిరుదును ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏకాల శివాజీబాబు, 6వ వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్, మాజీ కార్పొరేటర్ మన్యాల సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: పీఎంపాలెం ఆఖరి బస్‌స్టాప్ శారదా అపార్ట్‌మెంట్ పరిసరాల్లో ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోతోంది. - కాలనీవాసులు ✓: కాలువల్లో పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - సాయికుమార్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: హిమగిరి ఎన్‌క్లేవ్(మిథిలాపురివుడా కాలనీ)లోని కాలువల్లో పూడిక తీయక దుర్వాసన వెదజల్లుతోంది. - అపార్ట్‌మెంట్ వాసులు ✓: కాలువల్లో పూడిక తొలగిస్తాం. - రవి, వార్డు ఇన్‌స్పెక్టర్

?: ఎస్టీఓఎస్ కాలనీ(మధురవాడ)లో రాజరాజేశ్వరి ఆలయం రోడ్డు గతుకులమయంగా ఉంది. - కాలనీవాసులు ✓: క్షేత్రస్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకుంటాం. - కనకమహాలక్ష్మి, జెడీ

ఏపీ శిల్పారామాల చైర్‌పర్సన్ మంజులారెడ్డిని ఆహ్వానిస్తున్న రమేష్‌రెడ్డి తదితరులు

భవనం అక్రమమా.. సక్రమం చేసుకోండి

క్రమబద్ధీకరణకు 'బీపీఎస్' గొప్ప అవకాశం

కొమ్మాది, న్యూస్‌టుడే

ప్రభుత్వ అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు బీపీఎస్ (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్) జీవోను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఇప్పటికే జోన్-2 పరిధిలో 5 నుంచి 13 వార్డుల్లో వందలాది అక్రమ కట్టడాలు వెలిశాయి. బీపీఎస్ అమలు చేస్తే రూ.కోట్ల ఆదాయం జీవీఎంసీకి సమకూరుతుంది. ఈ మేరకు జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. జోనల్ కార్యాలయాలు, సచివాలయాల్లో గోడపత్రికలు అతికిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికే జోనల్ పరిధిలో 165 మంది బీపీఎస్‌కు దరఖాస్తులు చేసుకున్నారు.

★ **అర్హతలు ఇవే..** ★ 01.01.1985 నుంచి 31.08.2025 మధ్య నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవచ్చు. ప్రభుత్వ, దేవాదాయ, వాగులు ఆక్రమించి చేసిన నిర్మాణాలు, మాస్టర్‌ప్లాన్‌లో రోడ్లు, పార్కులు వినియోగించే స్థలంలో కట్టినవాటిని అనుమతించరు. ★ స్కీము అమల్లోకి వచ్చిన నాటి నుంచి రూ.10 వేలు చెల్లించి 120 రోజుల్లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

★ బిల్డింగ్ ప్లాన్, రిజిస్ట్రర్డు డాక్యుమెంట్లు, లేటెస్ట్ ఈసీ, ఇండెమ్నిటీ బాండ్, స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్లు ఉండాలి.

★ గడువులోగా www.bps.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే అర్హత కలిగిన ఎల్‌టీపీ సర్వేయర్ల ద్వారా దరఖాస్తులు సమర్పించాలి. మరిన్ని వివరాలకు హెల్ప్‌డెస్క్ సెల్ 180042500009 నెంబరును సంప్రదించవచ్చు.

★ **బీపీఎస్ పొందితే ప్రయోజనాలు ఇలా..:** బీపీఎస్‌లో భవనాలు క్రమబద్ధీకరిస్తే బ్యాంకుల నుంచి సులభతరంగా రుణాలు పొందవచ్చును. ఆ భవనాలకు తదుపరి ఏ విధమైన నిర్మాణాలు చేసుకున్నా అనుమతులు సులభంగా మంజూరు చేస్తారు. ఇంటి పన్నులు సరళీకరిస్తారు.



★ **దరఖాస్తులు చేయిస్తున్నాం..:** జోన్‌లో ఉన్న 91 సచివాలయాల పరిధిలో ప్లానింగ్ సెక్రటరీలతో అక్రమకట్టడాలను గుర్తించే ప్రక్రియ చేపడుతున్నాం. నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన భవన యాజమానులందరికీ బీపీఎస్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశాం. నవంబరు 12 నుంచి 120 రోజుల వరకు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశముంది. ఆ గడువు పూర్తయ్యేసరికి బీపీఎస్ ద్వారా అనుమతులు తీసుకోవాలి అక్రమ భవనాలను కూల్చివేస్తాం. - ఎస్.శాస్త్రి శర్మాన్, ఏసీపీ, జోన్-2

చేపలుప్పాడలో హిందూ సమ్మేళనం

వివిధ రంగాల కులవృత్తుల వారిని సత్కరిస్తున్న ఆర్‌ఎస్ఎస్ ప్రముఖులు, నాయకులు

చేపలుప్పాడ(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ దిబ్బపాలెం శాఖ ఆధ్వర్యంలో చేపలుప్పాడ కూడలిలోని బంజారామైదానంలో హిందూ సమ్మేళనం గురువారం జరిగింది. ఆధ్యాత్మిక గురువు, శక్తిపీఠం నిర్వాహకులు విశ్వసాయి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశం కోసం, ధర్మం కోసం హిందువులందరూ ఐక్యంగా ముందడుగు వేయాలన్నారు. ప్రధానవక్తగా విచ్చేసిన విశాఖ విభాగ్ ప్రచారక్ వెంకటరమణ మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. అనంతరం తెదేపా వార్డు అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ పాసి నర్సింగరావు, మాజీ సర్పంచి కారి అప్పారావు, వార్డు కార్పొరేటర్ దౌల... పల్లి కొండబాబు, తదితరులతో కలిసి వివిధ రంగాలకు చెందిన కులవృత్తుల వారిని ఘనంగా సత్కరించారు. నిర్వాహక సమితి కన్వీనర్ కురందాసు మల్లయ్య, సమరసత ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు కోరుకొండ రామలక్ష్మి, ఆర్‌ఎస్ఎస్ జిల్లా సహ కార్యవాహ తమ్మిన నర్సింగరావు, దిబ్బడి పాలెం సంఘ ప్రముఖులు కురందాసు రాము, ఉప్పిడి మహేష్, వాసుపల్లి శ్రీహరి, పుక్కెళ్ల అప్పలరాజు, వాసుపల్లి బోడియ్య పాల్గొన్నారు.

ఎంపీపీని సత్కరించిన మహిళలు

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం ఎంపీపీ కె.రాంబాబును శ్రీఅనంత పద్మనాభ స్వామివారి సేవకులు (మహిళలు) గురువారం సత్కరించారు. కొండపైన ఉన్న శ్రీఅనంత పద్మనాభస్వామి, కొండ దిగువన ఉన్న కుంతీ మాధవస్వామి ఆలయాల అభివృద్ధికి పలు విధాలుగా ఎంపీపీ తోడ్పాటునందించారు. తన సొంత నిధులు, పలువురు దాతల సాయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో కుంతీమాధవ స్వామి ఆలయంలో గురువారం స్వామివారి సేవకులంతా ఎంపీపీ రాంబాబును సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

శిల్పారామాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడ మనోహర పర్యాటక గుర్తింపు పొందిన శిల్పారామాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ శిల్పారామాల ఛైర్‌పర్సన్ సి.హెచ్.మంజులారెడ్డి పేర్కొన్నారు. మధురవాడ శిల్పారామం (జాతర)ను గురువారం ఛైర్‌పర్సన్ మంజులారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించిన కల్యాణమండపంతో పాటు పిల్లల ఆటవిడుపుకోసం ఏర్పాటుచేసిన వివిధ క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. పద్మవనంలో జాతర ప్రాంగణం కుడివంక వేసేలా గ్రీనరీ ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ★ చంద్రంపాలెం జాతరగుట్టపై వెలసిన శ్రీరుద్రాణమ్మ వారిని ఆంధ్రప్రదేశ్ శిల్పారామాల ఛైర్‌పర్సన్ సి.హెచ్.మంజులారెడ్డి, కోటిరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పట్నా హరిప్రసాద్‌శర్మ, హరిచరణ్‌లు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

అశ్రునయనాలతో అప్పలనాయుడు అంత్యక్రియలు

భీమునిపట్నం: భీమిలికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు, రాష్ట్ర నాగవంశం సంఘం అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు భౌతికకాయానికి గురువారం అశ్రునయనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. గుండెపోటుతో బుధవారం ఆకస్మికంగా మృతిచెందిన ఆయన పార్థివదేహాన్ని పలువురు సందర్శించి నివాళి అర్పించారు. ఆయన నివాసం గాడువీధి నుంచి అంతిమ యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సతీమణి శారద, తెదేపా నాయకులు విజయబాబు, కోరాడ రాజబాబు, వైకాపా నాయకులు మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని శివాజీపాలెం ప్రాంతానికి చెందిన కాకిన వెంకటేశ్వరరావు కుటుంబం గురువారం రూ.1,00,116 విరాళంగా సమర్పించింది. విరాళాన్ని నగదు రూపంలో పీఆర్వో కార్యాలయంలో సీనియర్ సహాయకుడు వి.సూర్యనారాయణకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

దాతలకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న సీనియర్ సహాయకుడు సూర్యనారాయణ

ఘనంగా విశ్వవిజ్ఞాన పీఠం వార్షికోత్సవం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం భీమిలి శాఖ వార్షికోత్సవం గురువారం భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. పిఠాపురానికి చెందిన ఈ పీఠం పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా భక్తులనుద్దేశించి మాట్లాడుతూ యాంత్రిక జీవనంలో ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక తత్వాన్ని అలవర్చుకున్నప్పుడే ఆనందమయమైన జీవనాన్ని సాగించవచ్చని అనుగ్రహ భాషణ చేశారు. 40 మంది పేదలకు నిత్యావసరాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి.ఎస్.ఎన్.రాజు, పరవస్తు పణిశయన సూరి, ఆచార్య డి.వెంకటరావు ప్రసంగించారు. పండితుడు గొరుగొంతు అక్కుబొట్టు శర్మకు హుస్సేన్ షా కవి స్మారక పురస్కారాన్ని అందించారు. ఉమర్ ఆలీషా, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ కన్వీనర్ డా.పింగళి ఆనందకుమార్, ఎన్.టి.వి.ప్రసాద్ వర్మ, డి.వి.నారాయణరావు, పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాలు అందిస్తున్న పిఠాపురం పీఠాధిపతి డా.ఉమర్‌ఆలీషా

క్రికెట్ విజేతగా పోలమాంబ ఎలెవెన్స్

సంగివలస(తగరపువలస), న్యూస్‌టుడే: సంగివలసలో జరిగిన మెండిప్ కప్ క్రికెట్ పోటీల్లో పోలమాంబ ఎలెవెన్స్ జట్టు విజయం సాధించింది. గురువారం జరిగిన ఫైనల్‌లో పోలమాంబ ఫైటర్స్‌పై ఆయుధ విజేత తేడాతో విజయం సాధించింది. కార్యక్రమానికి తగరపువలస వర్తక సంఘం ఉపాధ్యక్షులు, ఆధ్యాత్మికవేత్త మణికంఠ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై విజేత జట్టుకు రూ.8 వేల నగదు, ట్రోఫీ, రన్నరప్ టీంకి రూ.5 వేలు, ట్రోఫీ అందించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు వెంపాడ శ్రీనివాసరెడ్డి, ఇతర ప్రతినిధులు అక్కిరాజు నారాయణరావు, లోవరాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు బహుమతులు అందిస్తున్న అతిథులు, నిర్వాహకులు

గంభీరం గెడ్డ కాలుష్యంపై ఆందోళన

కె.నగరపాలెం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని చేపలుప్పాడ- మంగమారిపేట మత్స్యకార గ్రామాల మధ్యనున్న గంభీరం గెడ్డలో కాలుష్యం ఆందోళన కలిగిస్తోందని భాజపా విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎం.రవీంద్రరెడ్డి అన్నారు. స్థానిక కాపుల దిబ్బడిపాలెం మత్స్యకారుల అభ్యర్థన మేరకు స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ సుభాష్‌తో కలిసి గెడ్డలోని కాలుష్యాన్ని గురువారం పరిశీలించి మాట్లాడారు. ఎగువ ప్రాంతాలైన మారికవలస, బోయిపాలెం, పరదేశిపాలెం ప్రాంతాల్లోని ఫ్లైవుడ్, ఐస్‌ఫ్యాక్టరీ, సీఫుడ్ కంపెనీలు విడిచిపెడుతున్న రసాయన వ్యర్థాలతో గెడ్డ కలుషితమైందన్నారు. ఈ గెడ్డలో చేపలతో పాటు కలసి సముద్రంలో కలిసే అందులోని జలచరాలు మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు ఆవేదన చెందారు. అనంతరం చేపల రెడ్డిపురం-రుషికొండ మధ్యలో తీరానికి కొట్టుకొస్తున్న తాబేళ్ల కళేబరాలను స్థానికులతో కలిసి పూడ్చిపెట్టారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ సుభాష్, మత్స్యకార నాయకులు వాసుపల్లి రాంబాబు, దాసరి గోపి, వాసుపల్లి ఎల్లాజీ, వాసుపల్లి శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులతో మాట్లాడుతున్న రవీంద్ర

తగరపువలస బైపాస్‌లో ఏర్పాటు చేసిన ప్రదర్శన

సీఐటీయూ మహాసభల ఎగ్జిబిషన్

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: నగరంలో ఈనెల 31వ తేదీ నుంచి వచ్చేనెల నాల్గోతేదీ వరకు నిర్వహించనున్న అఖిలభారత సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ తగరపువలస జాతీయరహదారి బైపాస్ కూడలిలో గురువారం ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్‌ఎస్ఎన్ మూర్తి, జోన్ కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు ఈ ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. స్వాతంత్ర్యం తర్వాత దేశంలో జరిగిన ముఖ్య కార్మికపోరాటాలు, విజయాలను ఇందులో ప్రదర్శించారు. నాయకులు పంపాన సూర్యనారాయణ, రాము, పెంటరాజు, రమణ, నమ్మి నాయుడు, పోతరాజు, రమణ, ఈశ్వరరావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

దివీస్ ఛాలెంజర్స్ క్రికెట్ పోటీలు ప్రారంభం

చిప్పాడ (తగరపువలస), న్యూస్‌టుడే: చిప్పాడ దివీస్ ఛాలెంజర్స్ ట్రోఫీ మెగా క్రికెట్ పోటీలు పాత మూలకుద్దు మైదానంలో గురువారం ప్రారంభమయ్యాయి. దివీస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకృష్ణ దివి రిబ్బన్ కత్తిరించి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. భీమిలి, భోగాపురం పరిసర మండలాల్లోని 32 జట్లు పాల్గొని 48 లీగ్, 15 నాకౌట్ మ్యాచ్‌లు ఆడనున్నాయన్నారు. యువతను ప్రోత్సహించేందుకు సీఎస్ఆర్ కింద రూ.25 లక్షల క్రికెట్ టోర్నీకి వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జట్లకు క్రికెట్ కిట్లు, ఆటగాళ్లకు క్రీడా దుస్తులు, జెర్సీలు, బూట్లు, తదితర సామగ్రిని ఉచితంగా అందించారు. కార్యక్రమంలో దివీస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్వీ రమణ, జనరల్ మేనేజర్లు వైఎస్ కోటేశ్వరరావు, ఎంఎస్ఎన్ రావు, డీజీఎం జగదీష్, వివిధ విభాగాల మేనేజర్లు గోపినాథ్, విజయభాస్కర్, సురేశ్‌కుమార్ దేవళ్ల, లైజనింగ్ అధికారులు శ్రీనివాస్, నర్సింహ, ఆర్గనైజర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దివీస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకృష్ణ దివి

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

స్వామివారి భజన గీతాలు ఆలపిస్తున్న భక్తులు

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభంలోని కుంతీ మాధవ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 4 గంటలకు శ్రీ అనంత పద్మనాభ ఉత్సవ కమిటీ ప్రతినిధుల నేతృత్వంలో వందలాదిగా తరలి వచ్చిన భక్తుల హరినామ స్మరణతో స్వామివారి ఉత్సవమూర్తుల ఆలయ ప్రదక్షిణ, నగర సంకీర్తన నిర్వహించి స్వామివారి భజన గీతాలు ఆలపించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.

అయ్యవారి సేవలో తరించిన భక్తజనం

బేడామండపంలో స్వామివారి తిరువీధి వేడుక

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా గురువారం అయ్యవారి సేవ, అమ్మవారి తిరువీధి శోభాయమానంగా జరిగాయి. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని దేవేరుల సమేతంగా పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో అలంకరించి బంగారు తొళక్కియాన్ పల్లకిలో అధిష్ఠింపజేశారు. ఆలయ బేడామండపంలో దేవతామూర్తులను వయ్యారి నడకలతో ఊరేగించారు. భక్తజనం స్వామిని దర్శించుకుని ధన్యులయ్యారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా తిరుప్పావై సేవాకాలం వేడుకగా జరిగింది. గోదాదేవి అమ్మవారిని పల్లకిలో ఊరేగించారు.

యథావిధిగా బీచ్‌రోడ్డులో మూడు 'డబుల్‌డెక్కర్'లు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: భీమిలి బీచ్‌రోడ్డులో ఆర్కేబీచ్ నుంచి తొట్లకొండ వరకు గురువారం నుంచి యథావిధిగా మూడు డబుల్‌డెక్కర్ బస్సులను నడుపుతున్నారు. బీచ్‌రోడ్డు పరిసరాల్లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించే విధంగా రెండు డబుల్‌డెక్కర్ బస్సులతో పాటు ఓపెన్‌టాప్ డబుల్ డెక్కర్ బస్సును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆశించిన స్థాయిలో ఆదరణ లేకపోవడంతో ఒక బస్సును ఈ నెల 11వ తేదీ నుంచి సింహాచలం వరకు నడిపేవారు. ఈ సర్వీసుకు సైతం ఊహించని స్థాయిలో ఆక్యుపెన్సీ లేకపోవడంతో అధికారులు ఎప్పటిలాగే దీనిని బీచ్‌రోడ్డులో నడిపేందుకు చర్యలు తీసుకున్నారు.

సాగర్‌నగర్ కాలనీలో సమస్యల తిష్ఠ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ కాలనీలో మౌలిక సదుపాయాలకు సంబంధించి సమస్యలు తిష్ఠవేశాయి. దీంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. వేల సంఖ్యలో జనాభా నివాసముండే ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు జరగలేదనడానికి స్థానికంగా చోటుచేసుకున్న పరిణామాలే నిదర్శనమని కాలనీవాసులు వాపోతున్నారు.

● ఇక్కడి ఎల్ఐజీ, ఎమ్ఐజీ, హెచ్ఐజీ గృహ సముదాయాల్లోని ఏడు పార్కులు అభివృద్ధికి నోచుకోక కళావిహీనంగా దర్శనమిస్తున్నాయి. ఒకప్పుడు ఆహ్లాదానికి చిరునామాగా ఉండే సదరు ఉద్యానవనాలు అధ్వానంగా మారాయి.

ఎల్ఐజీ-సీ నివాసాల నుంచి గుడ్లవానిపాలెం వెళ్లే మార్గం ఇలా

● దశాబ్దాల క్రితం పంచాయతీల హయాంలో నిర్మించిన అంతర్గత రోడ్లు పలుచోట్ల ధ్వంసమవడంతో రాత్రివేళ రాకపోకలు సాగించే ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

● ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ప్రధాన నీళ్లట్యాంక్ వైపు వెళ్లే మార్గంలో వీధి దీపాలు మరమ్మతులకు గురై వెలగడం లేదు. సమస్యను నాలుగు నెలలుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమని నివాసితులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

● గ్రంథాలయం, సామాజిక భవనం ప్రాంగణంలోని ప్రజా మరుగుదొడ్లలో నీటి సదుపాయం లేకపోవడం, పరిసరాల్లో పిచ్చి మొక్కలు పేరుకుపోవడం వంటి కారణాలతో నిరుపయోగంగా మారాయి. దీంతో ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా నిర్మించిన వీటికి ఇలాంటి దుస్థితి తలెత్తడం శోచనీయమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

● కూటమి ప్రభుత్వం అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో ప్రజాప్రయోజనాల దృష్ట్యా సదరు సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సాగర్‌నగర్ వాసుల.. ప్రజాప్రతినిధులు, జీవీఎంసీ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన దివంగత స్వర్ణ రామసుబ్బారెడ్డి మరియు దివంగత స్వర్ణ గౌరికుమారి గారల ద్వితీయ సంతానమైన జాగర్లమూడి విద్యుల్లత ప్రస్తుతము నెం.14, సెకండ్ క్రాస్ స్ట్రీట్, సన్‌రైజ్ అవెన్యూ, నీలాంకరై, చెన్నై - 600115 నందు నివసించుచున్నారు. నా క్లయింట్ తండ్రి గారైన స్వర్ణ రామసుబ్బారెడ్డి గారికి, బాపట్ల జిల్లా, చీరాల టౌన్ మరియు కొత్తపేట గ్రామములో యున్న వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలములు మరియు భవనాలతో కూడిన అనేక స్థిరాస్తులు తే. 04-11-1957 (దా.నెం. 2270/1057) రిజిస్టర్ విభజన దస్తావేజు ద్వార సంక్రమించడమైనది. వివిధ రిజిస్టర్ సేల్ డీడ్ల మూలమున బాపట్ల జిల్లా, కారంచేడు గ్రామం మరియు విశాఖ జిల్లా గుడిలోవ గ్రామములోని వ్యవసాయ భూములు నా క్లయింట్ తల్లి గారి స్వార్జితములు. అమెకు బంగారం, వెండి, ప్రామిసరీ నోట్లు కూడ కలవు. పై విభజన దస్తావేజుతో పాటు, పార్టీలు (మా క్లయింట్ బంధువులు వగైరా) గతంలో అనగా 28-2-1984న అవగాహన ఒప్పందాన్ని ఒంగోలులో నోటరీ చేయగా, అందు వివరించిన కొన్ని వ్యవసాయ భూముల విభజన మరియు కేటాయింపులకు సంబంధించి వారి పరస్పర ఒప్పందాన్ని రుజువు చేయుచున్నది. మా క్లయింట్ తండ్రి గారు 16-10-1967న, నా క్లయింట్ తల్లి గారు 22-9-2025న మరణించిన పిదప వారి సంతానమైన నా క్లయింట్ సోదరుడు స్వర్ణ రామకోటారెడ్డి, ద్వితీయ సంతానమైన జాగర్లమూడి విద్యుల్లత, వారి సోదరి రెండాంగట్ల సుహాసిని వారసులై ఉన్నారు. అందువలన నా క్లయింట్ జాగర్లమూడి విద్యుల్లత యొక్క తల్లిదండ్రులకు చెందిన స్థిరచరాస్తులన్నిటిలో జాగర్లమూడి విద్యుల్లతకు 1/3 అవిభక్త వాటా యున్నది. కానీ నా క్లయింట్ యొక్క సోదరుడు స్వర్ణ రామకోటారెడ్డి మరియు ఆయన బంధువులు, పట్టా మరియు రెవెన్యూ రికార్డులను అసత్య సమాచారం ఆధారముగా చూపి, వారి పేరున బదిలీ చేయుటకు ప్రయత్నిస్తున్నట్లు, నా క్లయింట్ జాగర్లమూడి విద్యుల్లత ప్రమేయము లేకుండా ఆస్తులను మూడవ వ్యక్తికి విక్రయించబోతున్నట్లు తెలియడమైనది.

పైన సూచించిన నా క్లయింట్ తండ్రి, మరియు తల్లిగార్లకు చెందిన అన్ని స్థిరచరాస్తులలో జాగర్లమూడి విద్యుల్లతకు 1/3 అవిభక్త భాగమున్నదనియు, ఇతరులెవరైన కొనుగోలు చేసిన యెడల చట్టప్రకారము సదరు కొనుగోలు చెల్లదనియు హెచ్చరించడమైనది. విభజన సామరస్య పూర్వకంగా జరుగని పక్షములో నా క్లయింటు న్యాయస్థానం ద్వారా విభజన చేసుకొంటుందని ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

కౌంటర్ సంతకం

జాగర్లమూడి విద్యుల్లత

చెన్నై. సెల్: 9840247046

సం/- పి.హర్షవర్ధన్‌రెడ్డి, B.A., LLB., అడ్వకేట్, డో.నెం. 16/3/264-I, రామ్మూర్తినగర్, మినిబైపాస్, నెల్లూరు - 524003 ఫోన్: 2333632, సెల్: 9440242656

PUBLIC NOTICE

To the generality of public, we hereby inform that our client **Sri Chilla Thogulu Reddy,** S/o Late Chilla Yella Rao, resident of D.No.2-48, Yerusupeta, Tallavalasa Village, Bheemunipatnam Mandal, Visakhapatnam District-531 162, Andhra Pradesh, has **revoked and cancelled** the following General Powers of Attorney:

1. GPA registered as Document No. **12425 of 2025,** dated 11.12.2025, executed in favour of **Sri Bammidipati Suresh Kumar** for Northern portion of schedule property; and
2. GPA registered as Document No. **12426 of 2025,** dated 11.12.2025, executed in favour of **Sri Chelluri Suresh** for Southern portion of schedule property.

The said revocations have been duly recorded through registered Deeds of Cancellation bearing Document Nos. **7707/2025** and **7708/2025,** both dated 24.12.2025 and registered at the office of the Sub-Registrar, Bheemunipatnam.

The said revocations were effected due to absence of consideration, misrepresentation and misdescription of powers, and because the said documents do not attract the protection of Section 202 of the Indian Contract Act, 1872. No interest has been created in favour of the said Attorneys. The general public is hereby **cautioned not to deal with the said Attorneys** in any manner in respect of the schedule property covered under Sy. No. 31/4A of Bodamettapalem Village, Bheemunipatnam Mandal.

SCHEDULE OF PROPERTY

All the part and parcel of vacant zeroyati dry land admeasuring 8,276.4 sq yds or 6,919.28 sq.mts (Ac.1.71 Cts) covered by Sy no.31/4A of Bodamettapalem village, Bheeminipatnam mandal, falling under the Sub District of Bheemunipatnam, Visakhapatnam Registration District bounded by: **East:** Zeroyati dry land of Chelluri Pydappadu; **South:** Zeroyati dry land of Vineet Agarwal; **West:** Others Mango tope; **NORTH:** Zeroyati dry land of Chelluri Pydappadu

Any person dealing with them shall be doing so at their own **risk and peril.** For verification, copies of the cancellation deeds are available with my client.

C.KAMESWARA RAO (AP/912/1993)
ANAND KUMAR POOTHI (AP/1712/1994)
Advocates
Flat No. 501, Venkat Sai Residency,
Door No. 30-3-2, Assam Gardens, Visakhapatnam
Contact nos. +91 9848433163, +91 9885644300

Visakhapatnam
Date: 25-12-2025

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

తగరపువలసలో..

తగరపువలస, గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: చిట్టివలస లండన్ మిషన్ చర్చి, జీవం గల దేవుని సంఘం, తగరపువలస కొండపేట ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి, చిల్లపేట, సంగివలస, బంగ్లామెట్ట చర్చిల్లో క్రిస్మస్ సంబరాలు గురువారం జరిగాయి. ఆయా మందిరాల్లో క్రైస్తవ సోదరులు ప్రార్థనలు నిర్వహించి కేకులు కోసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కేటీన్‌పేటలోని సెయింట్ పీటర్స్ చర్చి, మంగమారిపేటలోని ఎల్ఎఎఫ్ బెతస్థా చర్చి, కొత్తూరు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్రాబాప్టిస్ట్ చర్చిలో చర్చి సంఘం అధ్యక్షుడు కె.ఎస్.ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జాషువా జార్జి క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. పాస్టర్ గిడియన్ విజయకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రోమన్ క్యాథలిక్ చర్చి, సెయింట్ పీటర్స్ చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు.

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డు శివశక్తి నగర్ రహదారిలో ఉన్న బేతేల్ చర్చిలో పాస్టర్ పి.వి.ఆర్.తిమోతి, పరదేశిపాలెంలో నేతన్య చర్చిలో బిషప్ డాక్టర్ కె.ఆర్.సింగ్, రాజీవ్‌గృహకల్ప కాలనీలో మేరీ టెబర్నల్ ఫెలోషిప్ చర్చిలో, స్వయంకృషినగర్‌లో పెంతకొస్తు ప్రార్థనా మందిరంలో పాస్టర్ విజయరాజు, బంక అప్పారావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథులుగా తెదేపా 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, నమ్మిరమణలు పాల్గొన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు దుప్పట్లు, రగ్గులు, చీరలు పంపిణీ చేశారు.

భీమిలి ఆంధ్రబాప్టిస్ట్ చర్చిలో..

స్వయంకృషినగర్‌లోని ప్రార్థన మందిరంలో వృద్ధులకు దుప్పట్లు అందిస్తున్న కార్పొరేటర్ హేమలత

వాజ్‌పేయీ సేవలు ఎనలేనివి

ఆనందపురం, న్యూస్‌టుడే: వెల్లంకి భాజపా పార్టీ కార్యాలయంలో ఉప్పాడ అప్పారావు, ప్రసాదరావు పట్నాయిక్ ఆధ్వర్యంలో వాజ్‌పేయీ జయంతి నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఆనందపురం కూడలిలో వృద్ధులకు రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షురాలు పిల్లా విజయ, కోట్యాడ గోపి, తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం, న్యూస్‌టుడే: అనంతవరం గ్రామంలో మండల భాజపా అధ్యక్షురాలు టి.నాగమణి వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. భాజపా నాయకులు కె.పేర్రాజు, ఎస్.వెంకటరావు, ఎం.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ పీహెచ్‌సీ వద్ద మండల భాజపా అధ్యక్షులు ఎండ అప్పారావు ఆధ్వర్యంలో వాజ్‌పేయీ జయంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శి తాతపూడి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ వాజ్‌పేయీ సేవలను కొనియాడారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.సుబ్బరాజు, ఎం.యు.భాస్కర్, ఎన్.తులసిరామ్‌రెడ్డి, ఎన్.వెంకటరమణ, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అనంతవరం గ్రామంలో..

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెంలో ఎండాడ మండలం భాజపా అధ్యక్షులు చోడవరపు నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర సీనియర్ నాయకులు కె.ఎన్.పి.చక్రవర్తి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ వాజ్‌పేయీ సేవలను కొనియాడారు. నాయకులు సురేంద్రకుమార్, చంద్రశేఖర్‌రాజు, రవిశంకర్, సుబ్బరాజు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

కె.నగరపాలెం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: బీచ్ రోడ్డులోని జీవీఎంసీ నాల్గోవార్డు మంగమారిపేటలో భాజపా మత్స్యకార సెల్ జిల్లా కన్వీనరు వాసుపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో కార్యకర్తలకు వాజ్‌పేయీ చిత్రపటాల ఫొటో ఫ్రేంలను ఉచితంగా అందించారు. నేతలు గరికిన రామారావు, కుంది పరిమళ, సూరాడ ఎల్లారావు, గరికిన నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురంలో వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న భాజపా నాయకులు, కార్యకర్తలు

(c) eenadu

విశాఖ తూర్పు

కనకమహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

క్యూలైన్‌లో నిరీక్షిస్తున్న భక్తులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి ఆలయంలో గురువారం రద్దీ నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్లలో ఎక్కువ సేపు నిరీక్షించాల్సి రావడంతో పలువురు ఇబ్బందులు పడ్డారు. ఆలయంలో ఏర్పాట్లను ఈఓ శోభారాణి పర్యవేక్షించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా 55వ వార్డు గంగానగర్‌లో విద్యుత్తు తీగలు తెగి పడి బత్తిన ఈశ్వరరావు మృతి చెందారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వ విపత్తు నిధుల నుంచి రూ.4 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ చెక్కును ఎంపీ శ్రీభరత్ గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

యథావిధిగా మూడు 'డబుల్‌డెక్కర్'లు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: పర్యాటకశాఖ, జీవీఎంసీ స్మార్ట్ సిటీ విభాగాల ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో ఆర్కేబీచ్ నుంచి తొట్లకొండ వరకు గురువారం నుంచి యథావిధిగా మూడు డబుల్ డెక్కర్ బస్సులను నడుపుతున్నారు. బీచ్‌రోడ్డు పరిసరాల్లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించే విధంగా రెండు డబుల్‌డెక్కర్ బస్సులతో పాటు ఓపెన్‌టాప్ డబుల్ డెక్కర్ బస్సును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆశించిన స్థాయిలో ఆదరణ లేకపోవడం వంటి కారణాలతో ఆదాయం పెంచుకునే దిశగా వీటిల్లో ఓ బస్సును ఈ నెల 11వ తేదీ నుంచి సింహాచలం వరకు నడిపేవారు. ఈ సర్వీసుకు సైతం ఊహించిన స్థాయిలో ఆక్యుపెన్సీ లేకపోవడంతో అధికారులు ఎప్పటిలాగే బీచ్‌రోడ్డులో నడిపేందుకు చర్యలు తీసుకున్నారు.

కిక్కిరిసిన బీచ్‌రోడ్డు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం బీచ్‌రోడ్డు సందర్శకులతో కిక్కిరిసిపోయింది. ట్రాఫిక్ రద్దీగా మారి, ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలువురు తీరం అందాలు తిలకించారు.

పూడికలు తొలగించరు.. వ్యర్థాలు తరలించరు..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 16వ వార్డులోని ఆటోమోటివ్ కూడలి ప్రాంతం, ఇసుకతోట, అంబేడ్కర్‌కాలనీ, రజకవీధి ప్రాంతాల్లో సమస్యలు రాజ్యమేలడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఆటోమోటివ్ కూడలిలోని గెడ్డలో పిచ్చిమొక్కలు పెరిగి మురుగు ముందుకు పారడం లేదు. దుర్వాసన, దోమలతో సతమతమవుతున్నారు. ఇసుకతోట, శివాలయం ప్రాంతాల్లోని కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. ఇసుకతోట పశు వైద్యశాల సమీపంలోని గెడ్డలో పూడికలు తీసి రహదారిపై రోజుల తరబడి వదిలేస్తున్నారు. రెల్లివీధి, కృష్ణా కాలనీల రహదారి మార్గంలో కుక్కలు వాహన చోదకులను, పాదచారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. అబ్దుల్‌కలాం పార్కు, అంబేడ్కర్‌కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. తక్షణమే సంబంధిత అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇసుకతోట పశు వైద్యశాల ప్రాంతంలో రహదారిపై వ్యర్థాలు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంపీవీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

న్యూస్‌టుడే, ఆరిలోవ : ?: జీవీఎంసీ 11వ వార్డు కైలాస్‌నగర్ కొండవాలులో కుళాయిల నీరు సన్నగా వస్తుంది. సరిపడా నీరు అందక నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. –సత్యనారాయణ, కైలాష్‌నగర్. ✓: సిబ్బందితో పైపులైన్లను పరిశీలన చేయించి, సమస్య పరిష్కరిస్తాం. –చంద్రశేఖర్, నీటి సరఫరా అధికారి.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: తెన్నేటి పార్కు నుంచి సీతకొండ మలుపు వరకు ఉన్న బీచ్‌రోడ్డు కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ఉదయం, సాయంత్రం నడకకు వెళ్లే వాకర్స్ ఇబ్బంది పడుతున్నారు. –ఆర్.సుందర్రావు, తెన్నేటిపార్కు నడకదారుల సంఘం ప్రతినిధి. ✓: సిబ్బందిని పంపి, కుక్కల నియంత్రణ చర్యలు చేపడతాం. –డాక్టర్ రాజా రవి కుమార్, జీవీఎంసీ అధికారి.

న్యూస్‌టుడే, ఇందిరానగర్(విశాలాక్షినగర్): ?: పాతడెయిరీఫారం కూడలిలో ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ రద్దీ ఉంటున్నా, వాహనాల క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ పోలీసులు అందుబాటులో ఉండడం లేదు. –నారాయణ పండా, విశ్రాంత ఉక్కు ఉద్యోగి. ✓: సిబ్బందిని ఏర్పాటు చేసి, సమస్య పరిష్కరిస్తాం. –ధర్మేంద్ర, ట్రాఫిక్ ఎస్సై, ఆరిలోవ జోన్.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 22వ వార్డు మంగాపురంకాలనీలోని రహదారిపై వ్యర్థాలు తొలగించడం లేదు. దుర్వాసన వస్తోంది. రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడుతున్నాం. – హరీష్ ✓: సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – శ్రీనివాసరావు, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందన

దోమల నివారణ చర్యలు షురూ..!

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : కైలాసగిరి రోప్‌వే నుంచి ఎంవీపీకాలనీ మెడికవర్ ఆసుపత్రి వరకు ఉన్న పరిసరాల్లో దోమల బెడద ఎక్కువగా ఉందని ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తలకు జీవీఎంసీ మలేరియా విభాగం అధికారి బి.శ్రీనివాస్ స్పందించారు. తమ సిబ్బందితో దోమల నివారణ మందు చల్లించారు.

వ్యర్థాలు తొలగించారు: మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 20వ వార్డు రామలక్ష్మి అపార్టుమెంట్ ప్రాంతంలోని కాలువల్లో పూడికలు తొలగించడం లేదని గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్ స్పందించారు. సిబ్బందితో వ్యర్థాలు తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

నిష్ణాతులకు అవార్డులు అందజేయడం అభినందనీయం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సామాజిక, సాంస్కృతిక కళా రంగాల్లో నిష్ణాతులైన వారికి అవార్డులు అందజేయడం అభినందనీయమని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్శిటీ మాజీ వీసీ ఎస్వీ సుధాకర్ అన్నారు. ఎంవీపీకాలనీలోని ఐఏఎం కళాశాల ప్రాంగణంలో వసంత మోహన ఫౌండేషన్ అవార్డుల ప్రదానం కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత ఉండాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణా యూనివర్శిటీ మాజీ వీసీ ఎస్. రామకృష్ణారావు, నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వీసీ బాలమోహన్‌దాస్, ఏయూ మాజీ రిజిస్ట్రార్ కృష్ణమోహన్, ఆళ్వార్ దాస్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఎస్.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మస్తాన్‌రెడ్డికి వసంత మోహన ఫౌండేషన్ అవార్డు అందజేస్తున్న ఎస్వీ సుధాకర్ తదితరులు

దివీస్ ఛాలెంజర్స్ క్రికెట్ పోటీల ప్రారంభం

చిప్పాడ (తగరపువలస), న్యూస్‌టుడే: చిప్పాడ దివీస్ ఛాలెంజర్స్ ట్రోఫీ మెగా క్రికెట్ పోటీలు పాత మూలకుద్దు మైదానంలో గురువారం ప్రారంభమయ్యాయి. దివీస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకృష్ణ దివి రిబ్బన్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. భీమిలి, భోగాపురం పరిసర మండలాల్లోని 32 జట్లు పాల్గొని 48 లీగ్, 15 నాకౌట్ మ్యాచ్‌లు ఆడనున్నాయన్నారు. యువతను ప్రోత్సహించేందుకు సీఎస్ఆర్ కింద రూ.25 లక్షల క్రికెట్ టోర్నీకి వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జట్లకు క్రికెట్ కిట్లు, ఆటగాళ్లకు క్రీడా దుస్తులు, జెర్సీలు, బూట్లు, తదితర సామగ్రిని ఉచితంగా అందించారు. కార్యక్రమంలో దివీస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్వీ రమణ, జనరల్ మేనేజర్లు వైఎస్ కోటేశ్వరరావు, ఎంఎస్ఎన్ రావు, డీజీఎం జగదీశ్, వివిధ విభాగాల మేనేజర్లు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దివీస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకృష్ణ దివి

విద్యార్థులు మానసికంగా బలంగా ఉండాలి

సీతంపేట, న్యూస్‌టుడే: శ్రీ విశ్వ విద్యా కళాశాల ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు- 2025లో ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన నేపథ్యంలో గురువారం సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహించినట్లు విద్యా సంస్థ డైరెక్టర్ పి.సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించిన మాట్లాడినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థి శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా బలంగా ఉండాలని, ఒత్తిడి లేని విద్యను అభ్యసించాలని తెలియజేశారన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ పీవీ సుధాకర్, డాక్టర్ పి.ఉషాపద్మశ్రీ, డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్.రావు, డాక్టర్ కె.స్వామి తదితరులు విద్యార్థులను సత్కరించినట్లు తెలిపారు. విద్యార్థుల ఘనతకు కారణమైన కళాశాల అధినేత కర్రి ధర్మరాజు, డైరెక్టర్లు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీవిశ్వ కళాశాల విద్యార్థులు

విశాఖకు రవీంద్ర భారతి తరహా ఆడిటోరియం తీసుకొస్తాం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని రవీంద్రభారతి తరహా ఆడిటోరియాన్ని విశాఖలో అందుబాటులోకి తీసుకొస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నలుగురికి జీవిత సాఫల్య పురస్కారాలు అందజేశారు. అనంతరం కన్యాశుల్కం సంక్షిప్త నాటికను ప్రదర్శించారు. థింసా నృత్యం చేసి ఆహూతులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ కళారూపాలకు వేదికగా విశాఖ నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా నాటక రంగంలో విశేష సేవలందిస్తున్న బగాది వెంకట అప్పలనాయుడు, బొట్టా వేణు గోపాలరావు, నక్కా పట్టాభిరామారావు, కె.మంగాదేవికి జీవిత సాఫల్య పురస్కారాలు అందజేసి ఒక్కొక్కరికి రూ. 25వేల చొప్పున ప్రోత్సాహకాలు అందజేశారు. సామాజిక మాధ్యమాల్లో పేరు గాంచిన శరత్ నల్లా, నిషా శరత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



కె.మంగాదేవికి జీవితసాఫల్య పురస్కారం అందజేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు

చిన్నారుల నాటకంలో ఓ సన్నివేశం

ఘనంగా వాజ్‌పేయీ జయంతి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి బీచ్‌రోడ్డు పార్కుహోటల్ కూడలి వద్ద గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళి అర్పించారు. 21వ వార్డు తెదేపా సీనియర్ నాయకులు పీతల అమరేంద్ర, వార్డు అధ్యక్షులు నక్కాన వినయ్, వార్డు ఇన్‌ఛార్జి పీతల అవనీష్, వార్డు కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాజ్‌పేయీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణబాబు, నాయకులు

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని శివాజీపాలెం ప్రాంతానికి చెందిన కాశిన వెంకటేశ్వరరావు కుటుంబం గురువారం రూ.1,00,116 విరాళంగా సమర్పించింది. విరాళాన్ని నగదు రూపంలో పీఆర్వో కార్యాలయంలో సీనియర్ సహాయకుడు వి.సూర్యనారాయణకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామి వారి దర్శనం కల్పించారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

దాతలకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న సీనియర్ సహాయకుడు సూర్యనారాయణ

నేటి నుంచి కళాభారతిలో నృత్యోత్సవాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ (కళాభారతి) నృత్యోత్సవాలు శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడురోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఎం.ఎస్.ఎన్.రాజు, జీఆర్కే ప్రసాద్ (రాంబాబు) తెలిపారు. మొదటిరోజు శుక్రవారం ప్రఖ్యాత ఆంధ్ర నాట్య, కూచిపూడి, భరతనాట్య కళాకారుడు కళాకృష్ణకి 'నృత్య కళాభారతి' బిరుదుతో సత్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన బృందంచే నృత్యప్రదర్శన ఉంటుందన్నారు. రెండోరోజు శనివారం కళాభారతి స్కూల్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులచే 'కృష్ణం వందే జగద్గురం' కూచిపూడి నృత్యరూపకం, ఆదివారం గాజువాక సంగీత కళాశాల విద్యార్థులచే శ్రీనివాస కల్యాణం కూచిపూడి నృత్యరూపకం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పని చేసే వారికి గుర్తింపు

ఆరిలోవ, న్యూస్‌టుడే : తెదేపాలో పని చేసే వారికి గుర్తింపు దక్కుతుందని నాయకులు పేర్కొన్నారు. 12వ వార్డుకు చెందిన **ఒమ్మి పోలారావు** విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా గురువారం విలేకరులతో మాట్లాడారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నెరవేర్చుతానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణబాబుకు, ఎంపీ శ్రీభరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 13వ వార్డుకు చెందిన పి.ధర్మారావు పార్టీ స్పోక్స్‌పర్సన్‌గా నియమితులయ్యారు. ఆరిలోవ ప్రాంతానికి చెందిన ఇద్దరు నాయకులకు పార్టీ కమిటీలో చోటు దక్కిందని, మరో ఇద్దరికి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పదవులు దక్కాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

శ్రీవారికి ధనుర్మాస పూజలు

హెచ్‌బికాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: కొత్తవెంకోజీపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు కిషోర్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని విద్యుత్తు కాంతులతో సుందరంగా తీర్చిదిద్దారు.

27న శ్రామిక్ ఉత్సవ్ : సిటూ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు విశాఖ నగరంలో జరిగే సీఐటీయూ (సిటూ) అఖిల భారత మహాసభల సందర్భంగా 27న నిర్వహించే శ్రామిక్ ఉత్సవ్‌ను విజయవంతం చేయాలని సిటూ ఆరిలోవ జోన్ కార్యదర్శి వి.నరేంద్రకుమార్ కోరారు. గురువారం పదో వార్డు రవీంద్రనగర్ చివరి బస్‌స్టాపు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్మిక సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పి. శంకర్, నాగరాజు, రమణ, కృష్ణవేణి, రాము, చిన్న తదితరులు పాల్గొన్నారు.

చేపలుప్పాడలో హిందూ సమ్మేళనం

చేపలుప్పాడ(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ దిబ్బడిపాలెం శాఖ ఆధ్వర్యంలో చేపలుప్పాడ కూడలిలోని బంతాట మైదానంలో హిందూ సమ్మేళనం గురువారం జరిగింది. ఆధ్యాత్మిక గురువు, శక్తిపీఠం నిర్వాహకులు విశ్వసాయి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశం కోసం, ధర్మం కోసం హిందువులంతా ఐక్యంగా ముందడుగు వేయాలన్నారు. హిందుత్వంతోనే మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ సాధ్యమన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన విశాఖ విభాగ్ ప్రచారక్ వెంకటరమణ మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. అనంతరం తెదేపా వార్డు అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ పాసి నర్సింగరావు, మాజీ సర్పంచి కారి అప్పారావు, వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, తదితరులతో కలిసి వివిధ రంగాలకు చెందిన కులవృత్తుల వారిని ఘనంగా సత్కరించారు. బాలల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వహణ సమితి కన్వీనరు కురందాసు ముల్లయ్య, సమరసత ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు కోరుకొండ రామలక్ష్మి, ఆర్ఎస్ఎస్ జిల్లా సహ కార్యవహ తమ్మిన నర్సింగరావు, దిబ్బడిపాలెం సంఘ్ ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీచాగంటి పురస్కారం అందజేత

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాది సమీపంలో ఉన్న ఆశీర్వాద్ గార్డెన్స్‌లో శ్రీచాగంటి పురస్కార ప్రదానం గురువారం నిర్వహించారు. సనాతన ధర్మాన్ని సంరక్షిస్తూ ఆధ్యాత్మిక, సంస్కృతిక సంప్రదాయాలను కాపాడుతున్న వ్యక్తులకు ఏటా ఈ పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు అందిస్తున్నారు. ఈ ఏడాది కొమ్మాది అష్టలక్ష్మీదేవాలయ ధర్మకర్త అన్నంరాజుసత్యనారాయణ, రమాదేవి దంపతులను ఎంపిక చేసి చాగంటి కోటేశ్వరరావు చేతులమీదుగా సత్కరించి 'ధర్మానుష్ఠాన వరిష్ఠ' బిరుదును ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, చిక్కాల విజయ్‌బాబు, 6వ వార్డు అధ్యక్షులు గరే గురునాథ్, మాజీ కార్పొరేటర్ మన్యాలసోంబాబు పాల్గొన్నారు.

క్రీస్తు జననం.. శుభకరం..!

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ ప్రార్థనలు

గాంధీనగర్ జేకేఎం చర్చిలో..

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : తూర్పు నియోజకవర్గంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్నానగర్ బేతేల్ అసెంబ్లీ చర్చిలో పాస్టర్ గండి ఐజాక్ భూషణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. రవీంద్రనగర్ మోషేన్‌చర్చి, ఇందిరానగర్ ట్రినిటీ లూథరన్ చర్చి, హనుమంతువాక పెంతెకోస్తు చర్చి, జోడుగుళ్లపాలెం ఇమ్మానుయేల్ చర్చిలో కార్యక్రమాలు జరిగాయి. పలు చోట్ల పేదలకు వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. విశాలాక్షినగర్ మిరాకిల్ చర్చిలో ఫాదర్ శ్యామ్యూల్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే : పెదగదిలి ఇమ్మానుయేల్, గాంధీనగర్ జేకేఎం చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించి, అన్నదానం చేశారు. స్థానిక నాయకులు కె.గంగరాజు, జి.సత్యం, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 16వ వార్డు భానునగర్ సీయోను మందిరంలో పాస్టర్ వంక శివశంకర్ లాజరస్ నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, కళా ఆసుపత్రి అధినేత డాక్టర్ పి.వి.రమణమూర్తి పాల్గొని వృద్ధులకు దుప్పట్లు, వంట సామగ్రి పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు రమణ, సూరిబాబు, పెంటారావులను సత్కరించి ఒక్కొక్కరికి రూ.3 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఎంవీపీకాలనీ సెక్టార్-1లో ఉన్న అపోస్తలిక్ ఫెయిత్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని విశ్వాసులకు శుభాకాంక్షలు తెలియజేశారు. 22వ వార్డు న్యూరేసపువానిపాలెంలోని క్యూఎంబీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎంవీపీకాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని క్రిస్మస్ కేక్ కోసి అభిమానులకు పంచిపెట్టారు. నాయకులు సెల్వరాజ్, కాళ్లశంకర్, కె.సతీష్, బోర ధనరెడ్డి, బుగత సత్యనారాయణ, సుబ్బారావు, బొట్టా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఎంవీపీ కాలనీ సత్యసాయి విద్యా విహార్‌లోని విద్యార్థులు ప్రత్యేక వేషధారణతో అలరించారు.

అన్నానగర్ చర్చిలో చిన్నారులు

భానునగర్ సీయోను మందిరంలో దుప్పట్లు, వంట సామగ్రి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

క్రిస్మస్ వేడుకల్లో సత్యసాయి విద్యా విహార్ మందిరం విద్యార్థులు

గురజాడ కళాక్షేత్రంలో మిరాకిల్ చర్చి సభ్యులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: టాస్క్‌ఫోర్స్ పోలీసు స్టేషన్ దరి హోలీవే ప్రేయర్ టవర్‌లో గురువారం ఉదయం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. నగర వీధుల్లో భక్తి పాటలు పాడుతూ సంకీర్తనలు చేశారు. డాక్టర్ సత్యానంద్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. పండ్లు, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ★ సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో మిరాకిల్ చర్చి సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అంతర్జాతీయ ప్రసంగికులు బ్రదర్ శ్యామ్యూల్ కర్మోజీ మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టిన సారాంశాన్ని వివరించారు. సిస్టర్ సుస్మిత కర్మోజీతో కలిసి బహుమతులు అందజేశారు.

పొంచి ఉన్న ప్రమాదం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం నుంచి ఏయూలోకి ప్రవేశించే చోట పెద్ద గొయ్యి పడింది. దీన్ని బాగు చేయాలని విద్యార్థులు, ఉద్యోగులు కోరుతున్నారు.

ఏయూ ప్రధాన గేటు సమీపంలో గొయ్యి

నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: విశాఖ ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం గురువారం జగదాంబకూడలి సమీప థియేటర్‌లో నిర్వహించారు. దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యక్షుడిగా ఎం.లోకేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్.నూకరాజు, మరో 40 మంది కార్యవర్గ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు.

అలా తీసి.. ఇలా వదిలేసి..

పాతడెయిరీఫారం కూడలిలో..

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : జీవీఎంసీ పదో వార్డు పరిధి పాతడెయిరీఫారం కూడలి- ఇందిరానగర్ కూడలి రహదారి పక్కన ఉన్న గెడ్డలో ఇటీవల పూడిక వ్యర్థాలు తొలగించారు. ఆ వ్యర్థాలు తరలించకపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు చెబుతున్నారు. పశువులు అక్కడకు చేరి, వ్యర్థాలను చెల్లాచెదురు చేయడంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయని నివాసితులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై అధికారులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

సీలింగ్ బాగు చేయరూ?

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని టీఎల్ఎన్ సభాహాలులో తరచూ సదస్సులు జరుగుతుంటాయి. జాతీయ స్థాయి ప్రముఖులెందరో ఇక్కడికి వస్తుంటారు. ఎంతో ప్రాధాన్యం గల ఈ భవనంలోని సమావేశ మందిరంలో సీలింగ్ దెబ్బతింది. కొన్ని నెలలుగా ఇక్కడి సమస్య వెంటాడుతున్నా ఏయూ అధికారులెవరూ పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో తక్షణమే అవసరమైన మరమ్మతులు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు.

ఏయూ టీఎల్‌ఎన్ సభాహాలులో ఇలా..

ఎట్టకేలకు అందుబాటులోకి శౌచాలయం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎట్టకేలకు మూత్రశాల/మరుగుదొడ్ల తలుపులు తెరుచుకున్నాయి. ఇటీవల 'ప్రారంభానికి మీనమేషాలు' శీర్షికన 'ఈనాడు'లో వెలువడిన కథనానికి ఏయూ అధికారులు స్పందించారు. బాగు చేసిన తర్వాత కూడా తలుపులు తెరవకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ సమస్యపై ప్రచురితమైన కథనానికి సంబంధిత విభాగాధికారులు స్పందించి తలుపులు తెరిపించారు. ఇకనైనా వీటిని సక్రమంగా నిర్వహించి అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా విశ్వవిజ్ఞాన పీఠం వార్షికోత్సవం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం భీమిలి శాఖ వార్షికోత్సవం గురువారం భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. పిఠాపురానికి చెందిన ఈ పీఠం పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా భక్తులనుద్దేశించి మాట్లాడుతూ యాంత్రిక జీవనంలో ప్రతీ వ్యక్తి ఆధ్యాత్మిక తత్వాన్ని అలవర్చుకున్నట్లయితే ఆనందమయమైన జీవనాన్ని సాగించవచ్చని అనుగ్రహ బాషణ చేశారు. 40 మంది పేదలకు నిత్యావసరాలు, దుప్పట్లను పంపిణీ చేశారు. సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి.ఎస్.ఎన్.రాజు, పరవస్తు ఫణిశయన సూరి, ఆచార్య డి.వెంకటరావు ప్రసంగించారు. పండితుడు గోరుగొంతు అక్కుబొట్లు శర్మకు హుస్సేన్ షా కవి స్మారక పురస్కారాన్ని అందించారు. ఉమర్ ఆలీషా, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ కన్వీనర్ డా. పింగళి ఆనందకుమార్, ఎన్.టి.వి.ప్రసాద్ వర్మ, డి.వి.నారాయణ రావు, పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాలు అందిస్తున్న పిఠాపురం పీఠాధిపతి ఉమర్‌ఆలీషా

(c) eenadu

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

కనకమహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

క్యూలైన్‌లో నిరీక్షిస్తున్న భక్తులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి ఆలయంలో గురువారం రద్దీ నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్లలో ఎక్కువ సేపు నిరీక్షించాల్సి రావడంతో పలువురు ఇబ్బందులు పడ్డారు. ఆలయంలో ఏర్పాట్లను ఈఓ శోభారాణి పర్యవేక్షించారు.

కథనాలతో కదిలించి.. పరిష్కారం చూపించి..

విశాఖ ఉత్తరం నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను 'ఈనాడు'లో ప్రచురించడంతో పాటు వాటిని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపింది. గతేడాది కాలంలో ఈనాడులో వచ్చిన కథనాలకు స్పందనలు రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వాటిలో కొన్ని ముఖ్యమైన స్పందనల వివరాలు ఇలా.. - న్యూస్‌టుడే, మాధవధార

ఈనాడు తోడు సింహావలోకనం-2025

ఆర్‌అండ్‌బీ గ్రీన్‌బెల్ట్‌లో రూపుదిద్దుకున్న పార్కు

సమస్య: జాతీయ రహదారి పక్కనున్న గ్రీన్‌బెల్ట్‌ను పలువురు ఆక్రమించి అనధికారిక దుకాణాలను ఏర్పాటు చేయడంతో పాటు పార్కింగ్ స్థలాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ సమస్యపై ఈ ఏడాది జనవరి 4న 'హరితవనంలో ఆక్రమణలు' శీర్షికతో కథనం ప్రచురితమైంది.

పరిష్కారం: అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలను పరిశీలించి ఆర్‌అండ్‌బీ, పార్వతీనగర్, జ్యోతినగర్ ప్రాంతాల్లోని గ్రీన్‌బెల్ట్‌లు ఆక్రమణలకు గురి కాకుండా రూ.69.63 లక్షలతో ప్రజలకు ఉపయోగపడేలా వాకింగ్ ట్రాక్‌లు, చిన్న పిల్లలకు పలు రకాల ఆట వస్తువులు ఏర్పాటు చేసి ఉద్యానవనాలుగా తీర్చిదిద్దారు.

సమస్య: రవాణా శాఖలో దస్త్రాల పెండింగ్, ఏజెంట్ల ద్వారా వెళ్తేనే పనులు చేయడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై జనవరి 28న 'ఏజెంట్లు హవా' శీర్షికతో కథనం ప్రచురితమైంది.

పరిష్కారం: స్పందించిన రవాణాశాఖ కమిషనర్ జేటీసీతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి, ఏజెంట్లు కార్యాలయంలోకి రాకుండా చర్యలు తీసుకున్నారు. మొత్తం పెండింగ్ దరఖాస్తులను మూడు రోజులు పాటు ప్రత్యేకంగా నిఘా పెట్టి పరిష్కరించారు.

మురళీనగర్‌లో నిర్మిస్తున్న విద్యుత్తు సబ్‌స్టేషన్

సమస్య: మాధవధార - మురళీనగర్ జంట కాలనీల్లో విద్యుత్తు హెచ్చుతగ్గులతో స్థానికులు తరచూ ఇబ్బందులు పడుతున్నారు. దీనికోసం సత్యానగర్ వద్ద చేపట్టిన సబ్‌స్టేషన్ పనులు కొన్ని అనివార్య కారణాల వల్ల నిలిచిపోయాయి. దీంతో అవస్థలు మళ్లీ మొదటికొచ్చాయి. ప్రజల ఇబ్బందులపై మే నెలలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి.

పరిష్కారం: వరుస కథనాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారు. జూన్ 6న రూ.3.50 కోట్లతో సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు. ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి.

జీవీఎంసీ 53వ వార్డు ఆంధ్రకేసరి నగర్‌లో శ్మశానవాటిక

సమస్య: జీవీఎంసీ 53వ వార్డు ఆంధ్రకేసరినగర్ శ్మశానవాటికలో జీవీఎంసీ చెత్త తరలింపు వాహనాలను నిలిపివేయడంతో శ్మశానం అభివృద్ధికి నోచుకోవడం లేదు. దీంతో దహన సంస్కారాల సమయంలో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై మే 4న 'నోచుకోని శ్మశానవాటిక' శీర్షికతో కథనం ప్రచురితమైంది.

పరిష్కారం: సంబంధిత అధికారులు స్పందించి చెత్త వాహనాలను తొలగించి రూ.1.90 కోట్లతో శ్మశానవాటికను అభివృద్ధి చేస్తున్నారు. మరి కొద్ది రోజుల్లో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నారు.

మాధవధార వుడాకాలనీలో నిర్మిస్తున్న జోన్-5 కార్యాలయం

సమస్య: జీవీఎంసీ జోన్-5 పరిధిలో అత్యధిక వార్డులు ఉత్తరం నియోజకవర్గంలోనే ఉన్నాయి. కార్యాలయం మాత్రం దక్షిణం నియోజకవర్గంలోని జ్ఞానాపురం వద్ద ఉండటంతో తమ సమస్యలను విన్నవించేందుకు ఉత్తరం ప్రజలు వ్యయప్రయాసలు పడుతూ జ్ఞానాపురం వెళ్లేవారు. మాధవధార ఉడా కాలనీలో జోన్-5 కార్యాలయం పనులు నిధుల లేమి కారణంగా నిలిచిపోయాయి. వీరి సమస్యలపై అక్టోబర్ 11న 'నిధులు లేక నిలిచిన జోనల్ కార్యాలయం' శీర్షికతో కథనం ప్రచురితమైంది.

పరిష్కారం: స్పందించిన అధికారులు నెల రోజుల్లో రూ.2 కోట్లు నిధులు విడుదల చేసి పనులను వేగవంతంగా నిర్వహిస్తున్నారు. త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: గత అక్టోబరులో సంభవించిన మొందా తుపాను కారణంగా 55వ వార్డు గంగానగర్ ప్రాంతంలో విద్యుత్తు తీగలు తెగి పడి బత్తిన ఈశ్వరరావు మృతి చెందారు. దీంతో ఆతని కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిధుల నుంచి రూ.4 లక్షల ప్రభుత్వం మంజూరు చేసింది. ఎంపీ శ్రీభరత్ గురువారం తన కార్యాలయంలో వీటికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మృతుని కుటుంబానికి తెదేపా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా వార్డు అధ్యక్షుడు బండి రంజిత్, మాజీ కార్పొరేటర్ ఎస్.అప్పారావు, వార్డు కార్యదర్శి రమణ అప్పారావు, గోవింద్, కోటేశ్వరరావు, పొట్నూరి యమున కుమారి, డి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎంపీ శ్రీభరత్

నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ ఫొటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్ల నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం గురువారం జగదాంబ కూడలి సమీప థియేటర్‌లో నిర్వహించారు. దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యక్షుడిగా ఎం.లోకేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్.నూకరాజు, మరో 40 మంది కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకట రమణమూర్తిరాజు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విద్యార్థులు మానసికంగా బలంగా ఉండాలి

శ్రీవిశ్వ కళాశాల విద్యార్థులు

సీతంపేట, న్యూస్‌టుడే: శ్రీ విశ్వ విద్యా కళాశాల ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు-2025లో ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన నేపథ్యంలో గురువారం సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహించినట్లు విద్యా సంస్థ డైరెక్టర్ పి.సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ [illegible] పేర్కొన్నారు. విద్యార్థి శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా బలంగా ఉండాలని, ఒత్తిడి లేని విద్యను అభ్యసించాలని తెలియజేశారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ పీవీ సుధాకర్, డాక్టర్ పి.ఉషాపద్మశ్రీ, డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్.రావు, డాక్టర్ కె.స్వామి తదితరులు విద్యార్థులను సత్కరించినట్లు తెలిపారు. [illegible] పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 37వ వార్డు రెల్లివీధిలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - రమణమ్మ. స్పందన: ✓ సిబ్బందితో ప్రత్యేక డ్రైవ్ ద్వారా కుక్కల్ని పట్టించి, తరలిస్తాం. -మల్లయ్యనాయుడు, జోన్-4 జేడీ.

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 ప్రధాన రహదారిలో గత వారం రోజులుగా వ్యర్థాలు తొలగించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. - ఎం.నాగమణి ✓: సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. - సుధాకర్, 50వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 50వ వార్డు వంశీనగర్ గెడ్డ చుట్టూ పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి, వ్యర్థాలతో నిండిపోయింది. - అప్పారావు ✓: సిబ్బందితో గెడ్డను శుభ్రం చేయిస్తాం. - వి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

ఎట్టకేలకు కాలువలకు మరమ్మతులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: అక్కయ్యపాలెం మహారాణి పేట ఎదురుగా ప్రధాన రహదారి పక్కనున్న కాలువ శిథిలావస్థకు చేరుకోవడంతో ముఖ్యంగా [illegible] ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యపై ఈ నెల 9న 'ఈనాడు'లో 'తప్పని పడిలేసే..' అవస్థలు 'పెంచి' శీర్షికతో ప్రచురించిన వార్తకు జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు స్పందించి కాలువలకు మరమ్మతులు చేశారు.

మరియతనయ.. కరుణామయ..!!

సెయింట్ జేవియర్ ఆర్‌సీఎం చర్చిలో ఏసు జనన వృత్తాంతం

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 ప్రధాన రహదారిలోని సెయింట్ జేవియర్ ఆర్‌సీఎం చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి 10 నుంచి ప్రారంభమైన ప్రార్థనలు గురువారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగాయి. విశాఖపట్నం పాస్టర్ మైక్రల్ జేసుదాసు క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. పక్కబిడ్డీతోట, బీర్ల కాలనీ, ఎన్‌జీజీఓకాలనీ, బాలాజీనగర్ ప్రాంతాల్లోని చర్చిల్లోనూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మాధవధార, న్యూస్‌టుడే: మాధవధార, మర్రిపాలెం పరిసర ప్రాంతాల్లో చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ సమాజంలో శాంతి నెలకొనేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని పాస్టర్లు పిలుపునిచ్చారు. పలు చర్చిల వద్ద సేవా కార్యక్రమాలు చేశారు. చిన్నారులు బాల ఏసు జననం గురించి నాటికలు ప్రదర్శించి, గీతాలను ఆలపించారు.

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: రైల్వే న్యూకాలనీ, తాటిచెట్లపాలెం, వరహాగిరికాలనీ ప్రాంతాల్లోని చర్చిల్లో క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు పాస్టర్ [illegible] చర్చిలో చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కైలాసపురం రోడ్డులోని జోసెఫ్ చర్చిలో పాస్టర్ జోసెఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.

సీతంపేట, న్యూస్‌టుడే: రామాటాకీస్ కూడలిలోని క్రైస్ట్ ఫస్ట్ చర్చిలో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చి నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఏసు మార్గం అందరికీ అనుసరణీయమన్నారు. కార్యక్రమంలో పాస్టర్ కిరణ్, పలువురు కార్పొరేటర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణకు దీవెనలు అందిస్తున్న ఫాదర్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నగర తెదేపా కార్యాలయంలో గురువారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు, పళ్లు పంచారు. నాయకులు పాడురు కుమార్, కీర్తి ప్రసాద్, బండారు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్(వన్‌టౌన్), న్యూస్‌టుడే : పాతనగరం ఆసిపాప వీధిలో హ్యుమానిటేరియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీస్తు వెలుగు సంఘం చర్చిలో పేదలకు దుప్పట్లు, చీరలు, పండ్లు పంపిణీ చేశారు. విశాఖ న్యాయమూర్తి పైలా సన్నిబాబు, 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

జగదాంబకూడలి: క్రీస్తు బోధనలు ప్రపంచానికి మార్గం చూపాయని ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన 30, 39 వార్డుల పరిధిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని, కేక్ కట్ చేశారు.

మర్రిపాలెం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

కైలాసపురంలోని జోషఫ్ చర్చిలో విశ్వాసుల ప్రార్థనలు

జగదాంబకూడలి ట్రినిటీ లూథరన్ చర్చిలో క్రీస్తు సందేశం అందిస్తున్న ఫాదర్లు, హాజరైన క్రైస్తవ విశ్వాసులు

నగర తెదేపా కార్యాలయంలో..

ఆసిపాపవీధిలో చీరలు, పండ్లు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

రామాటాకీస్ కూడలిలోని క్రైస్ట్ ఫస్ట్ చర్చిలో క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నేతలు

బీచ్‌రోడ్డులో యథావిధిగా తిరగనున్న 'డబుల్‌డెక్కర్'

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: పర్యాటకశాఖ, జీవీఎంసీ స్మార్ట్ సిటీ విభాగాల ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో ఆర్కేబీచ్ నుంచి తొట్లకొండ వరకు గురువారం నుంచి యథావిధిగా మూడు డబుల్‌డెక్కర్ బస్సులను నడుపుతున్నారు. బీచ్‌రోడ్డు పరిసరాల్లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించే విధంగా రెండు డబుల్‌డెక్కర్ బస్సులతో పాటు ఓపెన్‌టాప్ డబుల్ డెక్కర్ బస్సును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆశించిన స్థాయిలో ఆదరణ లేకపోవడం వంటి కారణాలతో ఆదాయం పెంచుకునే దిశగా వీటిల్లో ఓ బస్సును ఈ నెల 11వ తేదీ నుంచి ఆర్కేబీచ్ నుంచి వీఎంఆర్‌డీఏ పార్కు, కైలాసగిరి రోప్‌వే, తెన్నేటిపార్కు, సీతకొండ, విశాఖ వ్యాలీ స్కూల్ జాతీయరహదారి, హనుమంతువాక, ముడసర్లోవ, ఆదవివరం మీదుగా సింహాచలం వరకు నడిపేవారు. ఈ సర్వీసుకు సైతం ఊహించిన స్థాయిలో ఆక్యుపెన్సీ లేకపోవడంతో అధికారులు ఎప్పటిలా దీనిని బీచ్‌రోడ్డులో నడిపేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో ఈ మూడు బస్సులు బీచ్‌రోడ్డులో తిరుగుతున్నాయని ఏపీటీడీసీ అధికారులు పేర్కొన్నారు.

నేటి నుంచి కళాభారతిలో నృత్యోత్సవాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ(కళాభారతి) నృత్యోత్సవాలు శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడురోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఎం.ఎస్.ఎన్.రాజు, జీఆర్కే ప్రసాద్(రాంబాబు) తెలిపారు. మొదటిరోజు శుక్రవారం ప్రఖ్యాత ఆంధ్ర నాట్య కూచిపూడి, భరతనాట్య కళాకారుడు కళాకృష్ణతో 'నృత్య కళాభారతి' వేదుదురు సత్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన బృందంచే నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు.

'లోకావలోకనం' పుస్తకావిష్కరణ

గాజువాక, న్యూస్‌టుడే: కలం స్నేహితులు కళావేదిక ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత శేఖర మంత్రి ప్రభాకర్ రచించిన 'లోకావలోకనం' కవితా సంపుటిని ఆవిష్కరించారు. గాజువాక కళావేదిక సభ్యులు హైదరాబాద్‌లో గురువారం ప్రత్యేక కార్యక్రమంలో ఈ పుస్తకాన్ని విడుదల చేశారు. ప్రతినిధులు బలివాడ సత్యారావు, డబ్బీరు గోవిందరావు, కె.గౌరీ ప్రసాద్, హరిబాబు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల కబడ్డీ విజేత విశాఖపట్నం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా జె.పంగులూరు మండలం కొండమంజులూరు వేదికగా మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి మహిళ కబడ్డీ పోటీల్లో విశాఖపట్నం జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్స్‌లో ప్రకాశం, విశాఖపట్నం జట్లు తలపడగా ప్రకాశం ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. తృతీయ స్థానంలో చిత్తూరు, విజయనగరం జట్లు సంయుక్తంగా నిలిచాయి. పోటీలకు న్యాయనిర్ణేతలుగా పుల్లయ్య, వెంకయ్య, సురేష్‌బాబు వ్యవహరించగా వ్యాఖ్యాతగా సందిపోగు శరత్ వ్యవహరించారు. విజేతలకు గ్రామ పెద్ద చింతల సహదేవుడు, తెదేపా మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బహుమతులు అందజేశారు. బత్తుల వెంకట్రావు, బొబ్బ వెంకటేశ్వర్లు, బొప్పూడి రాజేష్, సందిపోగు శరత్, కొలకలూరి సుబ్బయ్య, కుక్కపల్లి ఏడుకొండలు, రావూరి రమేష్ పాల్గొన్నారు.

విజేతకు బహుమతి ప్రదానం చేస్తున్న నేతలు

కిక్కిరిసిన వైభవుడి ఆలయం

మురళీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌జీజీఓస్‌కాలనీ కప్పరాడ వైభవ వేంకటేశ్వరుడి దివ్యక్షేత్రంలో గురువారం నిర్వహించిన తిరుప్పావై సేవాకాలంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై పాశుర విన్నపం ఆలకించారు. ప్రధాన అర్చకులు శేషాచార్యులు గోదాదేవి ఆలపించిన 10వ పాశుర విన్నపాన్ని అర్థవంతంగా వివరించారు. అనంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

అందుబాటులోకి వాకింగ్ ట్రాక్

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 వాకర్స్ పార్కులో నడిచేందుకు అనువుగా వాకింగ్ ట్రాక్‌ను పునర్నిర్మించారు. ఇందుకోసం జీవీఎంసీ సుమారు రూ.20 లక్షలు మంజూరు చేసింది. నూతన ట్రాక్‌ను శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మేయర్ పీలా శ్రీనివాసరావు చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.భానుప్రకాష్ తెలిపారు. కాలనీవాసులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరారు.

నడవడానికి వీలుగా నిర్మించిన ట్రాక్

అయ్యవారి సేవలో తరించిన భక్తజనం

స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా గురువారం అయ్యవారి సేవ, అమ్మవారి తిరువీధి శోభాయమానంగా జరిగాయి. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని దేవేరుల సమేతంగా పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో అలంకరించి బంగారు తొళక్కియాన్ పల్లకిలో అధిష్ఠింపజేశారు. అధ్యాపకుల పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడామండపంలో దేవతామూర్తులను వయ్యారి నడకలతో ఊరేగించారు. భక్తజనం స్వామిని దర్శించుకుని ధన్యులయ్యారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా తిరుప్పావై సేవాకాలం వేడుకగా జరిగింది. అర్చకులు ధూపదీప సేవలు జరిపి విశేష నివేదనలు సమర్పించారు. గోదాదేవి అమ్మవారిని పల్లకిలో ఊరేగించారు.

బేడామండపంలో స్వామివారి తిరువీధి వేడుక

శుభ్రతకు ఆమడదూరం

గెడ్డలో పేరుకుపోయిన వ్యర్థాలు

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 53వ వార్డు శివనగర్ ప్రధాన గెడ్డ గత కొన్నాళ్లుగా శుభ్రతకు నోచుకోకపోవడంతో వ్యర్థాలతో నిండిపోయింది. దీంతో మురుగు ప్రవాహం నిలిచిపోయింది. దుర్వాసన, దోమలతో తరచూ అనారోగ్య బారిన పడుతున్నామని గెడ్డ చుట్టుపక్కల ఉండే నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎటువంటి ఫలితం లేదని ఉన్నతాధికారులు స్పందించి గెడ్డ శుభ్రతకు చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

సీపీఐ శత వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

మల్కాపురం, న్యూస్‌టుడే: పేద, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం అలుపెరగని పోరాటాలు, ఉద్యమాలు చేసిన ఘనత సీపీఐకే దక్కుతుందని పశ్చిమ సీపీఐ కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ అన్నారు. జీవీఎంసీ 63వ వార్డు కాకరలోవ, చింతలోవ కొండవాలు ప్రదేశాల్లో గురువారం సత్యాంజనేయ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. 26వ తేదీ జరగనున్న పార్టీ శతవార్షికోత్సవంలో పాల్గొనాలని కోరారు. సీపీఐ నాయకులు గుడాల రాంబాబు, త్రినాథ్, కామేశ్వరరావు, కనకరాజు, గోపి, త్రినాథ్ పాల్గొన్నారు.

'దేశాభివృద్ధికి వాజ్‌పేయీ కృషి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మాజీ ప్రధాని, దివంగత వాజ్‌పేయీ దేశాభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని భాజపా వైద్య విభాగం సమన్వయకర్త ఆర్.రవికుమార్ అన్నారు. వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ గాయత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి ఛారిటబుల్ ట్రస్ట్, భాజపా ఆధ్వర్యంలో మహారాణిపేట నేచర్‌క్యూర్ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.లక్ష్మీనారాయణ, పల్లా చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ప్రతినిధులు

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డితోటలో గురువారం దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతిని ఘనంగా నిర్వహించారు. భాజపా వార్డు అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు ముందుగా వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. నాయకులు ఒమ్మి నారాయణరావు, కె.జగదీష్, పులిగి శ్రీనివాస్, మంత్రి సంతోష్, దుంప పద్మ, ఎర్ర సూర్యభాస్కర్, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పట్టాభిరెడ్డితోటలో అంజలి ఘటిస్తున్న భాజపా నాయకులు

(c) eenadu

గాజువాక

● గాజువాక ● విశాఖ పశ్చిమం

ఎంపీ శ్రీభరత్‌ను కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు

అంకితభావంతో పనిచేయాలి

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: విశాఖ లోక్‌సభ నియోజకవర్గ తెదేపా నూతన కార్యవర్గం సభ్యులుగా ఎన్నికైన వారు పార్టీకి అంకితభావంతో పనిచేయాలని నగర ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. విశాఖపట్నం విమానాశ్రయంలో నగర ఎంపీని నూతన కార్యవర్గం సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె.నరేశ్, కె.ఏడుకొండలు, బి.అప్పారావు, పి.శ్రీదేవి, బాబ్జీ, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

'లోకావలోకనం' పుస్తకావిష్కరణ

గాజువాక, న్యూస్‌టుడే: కలం స్నేహితులు కళావేదిక ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత శేఖరమంత్రి ప్రభాకర్ రచించిన 'లోకావలోకనం' కవితా సంపుటిని ఆవిష్కరించారు. గాజువాక కళావేదిక సభ్యులు హైదరాబాద్‌లో గురువారం ప్రత్యేక కార్యక్రమంలో ఈ పుస్తకాన్ని విడుదల చేశారు. ప్రతినిధులు బలివాడ సత్యారావు, డబ్బీరు గోవిందరావు, కె.గౌరీ ప్రసాద్, హరిబాబు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణలో కలం స్నేహితుల కళావేదిక ప్రతినిధులు

మురుగు పారదు.. మెరుగు పడదు..

దర్పణం

చినగంట్యాడ (గాజువాక), న్యూస్‌టుడే: ఎక్కడికక్కడ డ్రైనేజీలు జామైనా పునరుద్ధరణకు జీవీఎంసీ ఇంజినీరింగ్ సిబ్బంది మీనమేషాలు లెక్కించడంపై విమర్శలు వస్తున్నాయి. గాజువాక శివారు కాలనీలు, మురికివాడల్లో అస్తవ్యస్త కాలువలు మురుగు సమస్యను పెంచి పోషిస్తున్నాయి. కొద్దిపాటి వర్షాలకే పూడిక నిండిన కాలువలు పొంగి నివాసాలను ముంచెత్తుతున్నాయి. దయాల్‌నగర్, సిద్ధేశ్వరం, చినగంట్యాడ, ఉక్కు నిర్వాసితకాలనీల్లో ధ్వంసమైన, పూడిక నిండిన కాలువల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. వాటిని పునరుద్ధరణకు తగిన నిధులు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

డ్రైనేజీ దుస్థితి

కలం కదిలించే.. సాంత్వన కలిగించే..

ఈనాడు తోడు సింహావలోకనం-2025

కొత్తపాలెం అండర్‌పాస్ బ్రిడ్జి

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే: ఎంతోకాలంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులకు 'ఈనాడు' వార్తలతో సాంత్వన లభించింది. 2025లో సంబంధిత సమస్యలపై ప్రచురితమైన వార్తలకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీల నిర్మాణం వంటి పనులు చేపట్టారు. సుమారు రూ. 40 లక్షల పనులు ఈ విధంగా జరిగాయి. దీంతో ఆయా ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

★ జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం రైల్వే అండర్‌పాస్ వద్ద మురుగుకాలువపై రెయిలింగ్ గ్రిల్స్ మరమ్మతులకు వచ్చాయి. ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యేవి. 'ఈనాడు'లో వచ్చిన వార్తలకు స్పందించిన స్థానిక పీఏసీఎస్ ఛైర్మన్ బి.విజయ్‌కుమార్ **నవంబర్ 17న..** రూ. 2 లక్షలతో కాలువలో రెయిలింగ్ గ్రిల్స్ తొలగించి, మురుగునీరు మళ్లించారు. సీసీరోడ్డు, పెయింటింగ్ పనులు చేశారు.

★ జీవీఎంసీ 89వ వార్డు ఎల్లపువానిపాలెం శ్మశానవాటికకు వెళ్లే మార్గంలో మురుగు కాలువలు లేవు. దీంతో ఇళ్ల వాడుక నీరు దహన సంస్కరణలకు వెళ్లే మార్గంలో స్తంభించేది. దీనిపై ఏప్రిల్ నెల 10న 'అంతిమయాత్రకు కష్టాలే' శీర్షికతో 'ఈనాడు' పత్రిక ద్వారా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లింది. స్థానిక వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, పనుల విభాగం అధికారులు స్పందించారు. సుమారు రూ. 5లక్షల జీవీఎంసీ నిధులతో కాలువ నిర్మాణ పనులు చేపట్టారు.

బాగుపడిన ఎల్లపువానిపాలెం శ్మశానవాటిక రోడ్డు

★ సింహాచలం గిరిప్రదక్షిణకు భక్తులు వెళ్లే బీఆర్టీఎస్ మార్గంలో ఉన్న గోతులపై జులై 7న 'ఈనాడు'లో 'ప్రదక్షిణకు ముందే పట్టించుకోండి' శీర్షికన వార్త ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించారు. ఆ మార్గంలో గోతులకు మరమ్మతులు చేశారు. దీంతో భక్తులు హర్షం వ్యక్తంచేశారు.

★ గోపాలపట్నం బీఆర్టీఎస్‌రోడ్డు నుంచి నరసింహనగర్‌కు వెళ్లే రోడ్డులో కాలువలో మురుగునీటితో నిండి రోడ్డుపై మురుగునీరు వచ్చేసేది. **జనవరి 9న** 'ఈనాడు'లో 'దుర్గంధమయం' శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించి.. సుమారు రూ.5 లక్షలతో శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.

ఏడాది ఇబ్బందులకు మోక్షం

న్యూస్‌టుడే, సింధియా: గడచిన ఏడాది ఆగస్టు నుంచి డాక్‌యార్డు వంతెన మూసివేత వల్ల దగ్గర దారిగా ఉన్న ములగాడ శివారు నుంచి శ్రావణ్ షిప్పింగ్ గోదాముల మీదుగా మారుతి సర్కిల్ వరకు గోతుల దారితో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 'ఈనాడు'లో ఈ సమస్యపై వచ్చిన కథనానికి అధికారులు స్పందించి రూ. 28 లక్షల నిధులు మంజూరు చేశారు. ఇటీవల గోతుల దారి నుంచి మోక్షం లభించింది.

పైపులైన్ల లీకులకు అడ్డుకట్ట

కాలంచెల్లిన లైన్ల మార్పిడి

గాజువాక, న్యూస్‌టుడే: పట్టణంలో తాగునీటి పైపులైన్ల లీకేజీలకు అడ్డుకట్ట వేయడానికి జీవీఎంసీ నీటి సరఫరా విభాగం అధికారులు చర్యలు చేపట్టారు. ఎప్పుడో మున్సిపాలిటీ హయాంలో వేసిన జీఐ, హెచ్‌డీపీ, కాస్ట్ ఐరన్ పైపుల వల్ల ప్రతిరోజు ఎక్కడో ఒక చోట లీకులు సర్వసాధారణమయ్యాయి. గాజువాక ప్రజల దాహార్తిని తీర్చే కేబీఆర్, మేహాద్రిగెడ్డ వన్ ఎంజీడీ నీటి పథకాల పరిధిలో కుళాయిలు వదిలేసరికి నీటి ఒత్తిడికి లైన్లు పుటుక్కుమంటున్నాయి. ఈ కారణంగా నీరు వృథాగా పోవడంతోపాటు దిగువ, ఎగువ ప్రాంతాలకు బొటాబొటిగా నీరందిస్తున్నారు. తరచూ ఫిర్యాదులు వస్తుండడంతో లైన్ల మరమ్మతులు, కొత్త పైపుల పునరుద్ధరణకు సిబ్బంది శ్రీకారం చుట్టారు. తాత్కాలికంగా లీకులకు అడ్డుకట్ట పడుతుండడంతో నివాసితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పైపుల మరమ్మతు పనిలో సిబ్బంది

వాజ్‌పేయీ మార్గం అనుసరణీయం

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: రాజకీయాల్లో సరికొత్త సంస్కరణలు తీసుకొచ్చిన భారత మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయీ జీవితం ఆదర్శనీయమని తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. గురువారం గాజువాక పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయీ 101వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నేతలు నివాళులర్పించారు. తెదేపా బీసీసెల్ అధ్యక్ష కార్యదర్శులు తమిరె శివప్రసాద్, దొడ్డి సత్యారావు, సింగూరి అనంత్, గణపతి, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

★ పెదగంట్యాడ భవిత కేంద్రంలో వికలాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో దివ్యాంగ బాలలకు పోషకాహారం, పండ్లు, పుస్తకాలను పంచిపెట్టారు. సంఘం ప్రతినిధి జీలకర్ర రమణ, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ హేమలత, భాజపా మహిళా మోర్చా సభ్యురాలు జీలకర్ర భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

★ గాజువాక 70వ వార్డు విష్ణుప్రియ ఫంక్షన్‌హాల్లో భాజపా కమిటీ ఆధ్వర్యంలో వాజ్‌పేయీ జయంతి ఘనంగా నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు, వార్డు అధ్యక్షురాలు పావనీ, నాయకులు బాటా శ్రీనివాస్, శ్రీరామ్మూర్తి, వెంకటరావు,శంకరరావు మాట్లాడారు.

వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

సీపీఐ శత వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

మల్కాపురం, న్యూస్‌టుడే: పేద, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం అలుపెరగని పోరాటాలు, ఉద్యమాలు చేసిన ఘనత సీపీఐకే దక్కుతుందని పశ్చిమ సీపీఐ కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ అన్నారు. జీవీఎంసీ 63వ వార్డు కాకరలోవ, చింతలోవ కొండవాలు ప్రదేశాల్లో గురువారం సత్యాంజనేయ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. 26వ తేదీ జరగనున్న పార్టీ శతవార్షికోత్సవంలో పాల్గొనాలని కోరారు. సీపీఐ నాయకులు గుడాల రాంబాబు, త్రినాథ్, కామేశ్వరరావు, కనకరాజు, గోపి, త్రినాథ్ పాల్గొన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న పశ్చిమ సీపీఐ నాయకులు కాండ్రేగుల సత్యాంజనేయ

ఘనంగా శ్రీ సత్యసాయి సేవాసదన్ వార్షికోత్సవం

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 40వ వార్డు హిందుస్థాన్ షిప్‌యార్డుకాలనీలో శ్రీ సత్యసాయి మందిరం 19వ వార్షికోత్సవాన్ని గురువారం ట్రస్ట్ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బాలవికాస్ పిల్లలతో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గాజువాక సమితి భజన మండలి కన్వీనర్లు నాయక్, ఉమాశంకర్, ఆదిరెడ్డి, గ్రూప్ లీడర్ దుంగా మోహన్‌రావు, ప్రముఖ సేవాదళ్ పి.శంకర్, కన్నబాబు, గాజువాక సమితి యూత్ కోఆర్డినేటర్లు తులసీదాస్, నాయుడు, సేవాదళ్ సమితి మహిళా ఇన్‌ఛార్జీలు, బాలవికాస్ గురువులు, హిందుస్థాన్ షిప్‌యార్డు అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాలవికాస్ చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

పారదర్శక పాలనతో అభివృద్ధి సాధ్యం

సింధియా, న్యూస్‌టుడే: సమాజంలో అన్ని వ్యవస్థలు పారదర్శక పాలన సాగిస్తేనే దీర్ఘకాలిక మనుగడ, అభివృద్ధి సాధించగలవని జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. సెయింట్ ఆన్స్ మహిళా కాలేజీ ఆధ్వర్యంలో మూడు ఎన్ఎస్ఎస్ యూనిట్లకి కొనసాగుతున్న ప్రత్యేక శిబిరంలో ఆమె ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం 60, 61 వార్డుల్లో సామాజిక సమస్యలపై ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు సర్వే చేశారు. ఎన్ఎస్ఎస్ పీవోలు అనసూయాదేవి, అంజలీదేవి, సంధ్యారాణిలు పర్యవేక్షించారు.

ఇంటింటి సర్వేలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సమాజంలో హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ అంకితం కావాలని, అప్పుడే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని ఆర్ఎస్ఎస్ నగర ప్రధానకర్త పీవీఎల్ఎన్ రాజు అన్నారు. గురువారం ఆర్ఎస్ఎస్ గంట్యాడనగర్ ఆధ్వర్యంలో హౌసింగ్‌బోర్డుకాలనీ సూర్యదేవాలయ ప్రాంగణంలో హిందూ ధర్మ సమ్మేళనం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాజు మాట్లాడుతూ.. హిందూ ధర్మమంటే ఒక కులం, మతం కాదని అది భారతీయుల జీవనవిధానమని గుర్తుచేశారు. ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు వీవీఎల్ శ్రీనివాస్, వినోద్‌కుమార్, శంకరరావు, ప్రమోద్‌కుమార్ సారంగి, గొందేశి గురప్పరెడ్డి, పద్మావతి, యాదవ్, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ ప్రధానకర్త రాజు

శ్మశాన వాటిక సుందరీకరణ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నిరాదరణకు గురైన గాజువాక 75వ వార్డు పెదగంట్యాడ శ్మశానవాటికకు మంచి రోజులు వచ్చాయి. జీవీఎంసీ ఉద్యాన విభాగం ఆధ్వర్యంలో శ్మశానంలో ఇరువైపులా నీడనిచ్చే మొక్కలు నాటారు. మట్టి దిబ్బలు, చెత్త కుప్పలతో అధ్వానంగా ఉన్న పరిసరాలను తీర్చిదిద్ది అదనపు వసతులు కల్పిస్తున్నారు. నీటి సదుపాయం, నూతన షెడ్ల పనులను గురువారం వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, తెదేపా నగర ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డిలు పరిశీలించారు.

శ్మశానంలో నాటిన మొక్కలు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య	గాజువాక: 98494 65088
	పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: గాజువాక వుడాకాలనీ గెడ్డలో పూడిక తీయాలి. అలాగే 76వ వార్డులోని గోపాలరెడ్డినగర్ గెడ్డ వ్యర్థాలతో నిండిపోయింది. –పీవీ రావు, వుడాకాలనీ, –నరేంద్ర, గోపాలరెడ్డినగర్, **సమాధానం:** అదనపు సిబ్బందితో వ్యర్థాలను వెలికితీస్తాం. –కిరణ్ కుమార్, ఏఎంఓహెచ్ **?:** పెదగంట్యాడ ఉక్కు నిర్వాసితకాలనీల్లో వేళకు కుళాయినీరు ఇవ్వడం లేదు. ఎప్పుడు నీరిస్తారో తెలియడం లేదు. –సన్యాసమ్మ, 74వ వార్డు, **✔:** నియమిత వేళలు పాటించేలా చర్యలు తీసుకుంటాం. –కేదార్‌నాథ్, ఏఈ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: **?:** జీవీఎంసీ 92వ వార్డు కంపరపాలెంకాలనీలో బోరు మరమ్మతులకు వచ్చింది. –సుజాత, కంపరపాలెం **✔:** బోరు మరమ్మతులు చేపడతాం. – కె.గోవిందరావు, మంచినీటి విభాగం సూపర్‌వైజర్, **?:** జీవీఎంసీ 89వ వార్డు చంద్రనగర్‌లో ఇంటింటా చెత్తసేకరణలో అలసత్వం జరుగుతోంది. – నక్కా సూరి, చంద్రనగర్ **✔:** పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం – రామకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

చెత్త గుట్టల తరలింపు షురూ..!

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: స్వతంత్రనగర్‌లోని చెత్త డంపింగ్ యార్డులో కొండల్లా పేరుకుపోయిన వ్యర్థాలను ఖాళీ చేయించడానికి జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులు కదిలారు. జనావాసాల మధ్యనున్న యార్డులో సుమారు 700 టన్నుల మేర చెత్త పోగవడంతో రెండు రోజులుగా నివాసితులు తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి తీవ్రతను తెలుసుకున్న జోన్-6 ఏఎంఓహెచ్ డాక్టర్ కిరణ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నర్సింగరావులు యార్డును పరిశీలించి నాలుగు టిప్పర్లలో చెత్తను కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించడంతో నివాసితులు ఊపిరిపీల్చుకున్నారు.

గోపాలపట్నంలో సినిమాలు

శ్రీనరసింహ: **ఛాంపియన్**, నరసింహ: శంబాల
మౌర్య : **అఖండ–2**
ఎస్టీబీఎల్‌లో: స్క్రీన్-1: **అనకొండ**
స్క్రీన్-: .**ఛాంపియన్**, స్క్రీన్-3: **అఖండ–2**
స్క్రీన్-4: **ఈషా**

ఎటూ తేలక.. వసతులూ లేక..

శిథిలమవుతున్న ఏకేసీకాలనీలోని షెడ్లు

2010లో నిర్మించిన రేకుల షెడ్లు

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 40వ వార్డు పరిధి మల్కాపురం పోలీసుస్టేషన్‌కు అనుకొని ఉన్న ఏకేసీకాలనీ రెండు ఎకరాల్లో 436 రేకుల షెడ్లతో విస్తరించి ఉంది. 2010లో ఈ స్థలంలో పూరి గుడిసెలు ఉండేవి. అప్పుడు జరిగిన అగ్ని ప్రమాదంలో ఈ ఇళ్లన్నీ కాలిపోయాయి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి విరాళాలు సేకరించి అప్పటికప్పుడు కాలి బూడిదైన స్థలంతో పాటు మరికొంత స్థలాన్ని కలిపి దాదాపుగా రెండు ఎకరాల్లో 436 రేకులషెడ్లను అప్పట్లో తాత్కాలికంగా ఆరునెలల కోసం నిర్మించారు.

పదిహేనేళ్లు..: ఈ రేకుల షెడ్లను కేవలం ఆరు నెలల కోసం 12 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు చొప్పున నిర్మించారు. మహిళల కోసం బయట వేరేగా 12 స్నానాల గదులు, 12 యూనిట్ల ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. అయితే ఆరు నెలల కోసం వీటిని నిర్మించినా ఇప్పటికి పదిహేనేళ్లు గడిచింది. దీంతో ఈ ఇళ్లన్ని శిథిల దశకు చేరుకుంటున్నాయి. వర్షాకాలంలో వీరి ఇబ్బందులు చెప్పనలవి కావు. ఇటీవల కురిసిన వర్షానికి ఇళ్లలోకి నీరు చేరింది.

శాశ్వత పరిష్కారం ఎప్పుడో..: ప్రస్తుతం ఈ షెడ్లన్నీ పోర్టు స్థలంలో ఉన్నాయి. వీరికి శాశ్వత ప్రాతిపదికన ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నా పోర్టు వారికి ప్రత్యామ్నాయం చూపించాల్సి ఉంటుంది. గతంలో రెండుచోట్ల పోర్టుకు ప్రత్యామ్నాయం చూపినా ఆ ప్రాంతం వారికి సుముఖంగా లేకపోవడంతో సమస్య మొదటికి వచ్చింది. ఎన్నికల సమయంలో పార్టీలు వీరికి పక్కాగృహాల నిర్మాణానికి హామీలు ఇస్తున్నాయి. తర్వాత మళ్లీ దీనిపై ఎవరూ దృష్టిపెట్టడం లేదు.

ఊడిపోయిన స్నానాల గదుల తలుపులు

కనీస వసతులు లేవు..: కేవలం ఆరునెలల కోసం నిర్మించిన షెడ్లు కావడంతో అన్నీ శిథిలమయ్యాయి. ఇరుకు గదుల్లోనే ఉండాల్సి వస్తోంది. తలుపులు ఊడిపోతున్నాయి. వర్షం వస్తే ఇళ్లు మునిగిపోతున్నాయి. శాశ్వత నిర్మాణాలు చేస్తే సమస్యకు ఓ పరిష్కారం దొరుకుతుంది. ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలి.
– విజయలక్ష్మి, జానకమ్మ

పోర్టు స్థలం కావడంతో..: పోర్టు స్థలం కావడం వల్లే పక్కా గృహాలకు ఆటంకం ఏర్పడుతోంది. రేకులషెడ్లలో ఉంటున్న వారి సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు కలెక్టర్లను కలిసిన ప్రయోజనం లేకపోయింది. పోర్టువారికి దీనికి బదులుగా నగర పరిధి మధురవాడలో రెండు మూడు చోట్ల స్థలాలను చూపించిన వారు తీసుకోవడానికి ఇష్టపడలేదు. దీంతో సమస్య మొదటికొచ్చింది.
– గుండపు నాగేశ్వరరావు, 40వ వార్డు కార్పొరేటర్

ఇది తాగునీరేనా..!

అగనంపూడి, న్యూస్‌టుడే: నగర శివారు కాలనీలకు జీవీఎంసీ సరఫరా చేస్తున్న తాగు నీరు రంగుమారుతోంది. 85వ వార్డు పరిధి ఫార్మాసిటీ పునరావాస కాలనీకి గురువారం సరఫరా అయిన నీరు బురదగా ఉండడంతో వినియోగించడానికి ప్రజలు వెనుకాడారు. గత కొద్ది రోజులుగా కుళాయిల నుంచి ఇదే మాదిరిగా నీరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ నీటి సరఫరా విభాగం అధికారులు తక్షణం స్పందించి స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఫార్మా కాలనీలో రంగు మారిన తాగునీరు

తల్లిదండ్రులకు బాలిక అప్పగింత

సింధియా: పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఓ బాలిక (16) తల్లిదండ్రులతో విభేదించి ఈనెల 18న ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీనిపై ఫిర్యాదు అందుకున్న మల్కాపురం పోలీసులు సాంకేతిక సాయంతో గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాలిక ఒడిశాలో ఉండగా పోలీసులు అక్కడకు వెళ్లి తీసుకువచ్చారు. సీఐ గొలగాని అప్పారావు కేసు పర్యవేక్షించారు.

అయ్యవారి సేవలో తరించిన భక్తజనం

సింహాచలం: సింహగిరిపై జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా గురువారం అయ్యవారి సేవ, అమ్మవారి తిరువీధి శోభాయమానంగా జరిగాయి. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని దేవేరుల సమేతంగా పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో అలంకరించి బంగారు తొళక్కియాన్ పల్లకిలో అధిష్ఠింపజేశారు. అధ్యాపకుల పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడామండపంలో దేవతామూర్తులను వయ్యారి నడకలతో ఊరేగించారు. భక్తజనం స్వామిని దర్శించుకుని ధన్యులయ్యారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా తిరుప్పావై సేవాకాలం వేడుకగా జరిగింది. అర్చకులు ధూపదీప సేవలు జరిపి విశేష నివేదనలు సమర్పించారు. గోదాదేవి అమ్మవారిని పల్లకిలో ఊరేగించారు.

బాబోయ్..! చక్రబంధం..

గాజువాక, న్యూస్‌టుడే: బీసీరోడ్డులో భూగర్భ విద్యుత్తు తీగల పనులు పాదచారులు, వాహనచోదకులకు చుక్కలు చూపిస్తున్నాయి. కేబుళ్లు వేసే క్రమంలో వాటి రోల్స్‌ను రోడ్ల పక్కన నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. అవి ఏమాత్రం దొర్లినా పెను ప్రమాదమని తెలిసినా రోడ్ల పక్కన ఎక్కడ పడితే అక్కడ ఈ చక్రాలు ఇష్టానుసారంగా పడేశారు. అవి జారకుండా చిన్న చిన్న రాళ్లను అడ్డుగా పెడుతున్నారు.

బీసీరోడ్డులో ప్రమాదకరంగా కేబుల్ రోల్

ఫోకస్

అయితే పశువులు అక్కడే తిష్ఠవేసి వాటిని ముందుకీ, వెనక్కి జరుపుతుంటే ఎవరి మీదకొచ్చి పడతాయోనని అంతా ఆందోళన చెందుతున్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకముందే సురక్షిత ప్రదేశంలో వీటిని భద్రపర్చాలని వీరంతా కోరుతున్నారు.

కనకమహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి ఆలయంలో గురువారం రద్దీ నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్లలో ఎక్కువ సేపు నిరీక్షించాల్సి రావడంతో పలువురు ఇబ్బందులు పడ్డారు. ఆలయంలో ఏర్పాట్లను ఈఓ శోభారాణి పర్యవేక్షించారు.

క్యూలైన్‌లో నిరీక్షిస్తున్న భక్తులు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాసకాలనీ, లంకెలపాలెం పరిసర గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎస్.రామకృష్ణ తెలిపారు. పెదముషిడివాడ ఉప కేంద్రంలో నిర్వహణ పనుల కారణంగా విద్యుత్తు సరఫరాను నిలుపుదల చేస్తామని తెలిపారు.

మృతుని కుటుంబానికి సాయం

అగనంపూడి, న్యూస్‌టుడే: ఇటీవల ఉక్కులో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన డి.గోపాలకృష్ణ కుటుంబానికి అగనంపూడి సర్వహిత ఛారిటబుల్ ట్రస్టు సాయం అందించింది. గురువారం మృతుని కుటుంబ సభ్యులకు నెలకు సరిపడా నిత్యావసర సరకులు అందించారు. ట్రస్టు వ్యవస్థాపకుడు గుడే సుశీల గజేంద్రరావు, ప్రతినిధులు పట్టా రామఅప్పారావు, ఎం.మస్తాన్‌రెడ్డి, కె.హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

నేడు రంగా వర్ధంతి

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం జింక్ ఆంజనేయస్వామి గుడి వద్ద ఉన్న వంగవీటి రంగా విగ్రహం వద్ద రంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఏడు వార్డుల సమన్వయకర్త విశ్వనాథుల దినకర్ తెలిపారు. ఈనెల 26న ఉదయం 10 గంటలకు విగ్రహం వద్ద నివాళి అర్పించి అనంతరం పేదలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఏడు వార్డుల నుంచి కృష్ణదేవరాయ సేవా సంఘాల ప్రతినిధులు, సభ్యులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

వాడవాడలా క్రిస్మస్ సందడి

షీలానగర్ చర్చిలో..

పారిశ్రామిక ప్రాంతంలో..

క్రైస్ట్ ద సేవియర్ సంఘం చర్చి ప్రార్థనల్లో క్రైస్తవులు

57వ వార్డు గౌరీనగర్‌లో..

గాజువాక, పెదగంట్యాడ, కరాస, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకలు గురువారం గాజువాక, పశ్చిమ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. చర్చిలు ముస్తాబు చేశారు. తెల్లవారు జాము నుంచీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి పరిధి పినమడక కల్వరి ప్రార్థన మందిరంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. తెదేపా క్రైస్తవ, మైనార్టీ విభాగం అధ్యక్షురాలిగా నియమితులైన గొడ్డి సంధ్యను ఘనంగా సత్కరించారు. పాస్టర్ మోహనరాజు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కునగరం: ఉక్కునగరంలోని పలు చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో రెవరెండ్ రవికుమార్, ఎ.గోవింద్, కె.రవికుమార్, కె.ఆనందకుమార్, రెవరెండ్ థోమస్ కింపిస్, పాస్టర్ శ్యామ్‌కుమార్, పీసీసీ ఛైర్మన్ కె.ఎన్.డేవిడ్ పాల్గొన్నారు.

ఎన్ఏడీకూడలిలోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ బెస్లీ

జైఆంధ్రాకాలనీ చర్చిలో క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతున్న వార్డు కార్పొరేటర్ చిన్నా

గోపాలపట్నం చర్చిలో..

(c) eenadu

భలే ఎదిగావ్ బాస్

- కష్టాల నుంచి 'కామన్‌మ్యాన్'గా
- కళ్యాణ్ పడాల విజయమిదీ..

సుందరపేటలో అభిమానులకు అభివాదం చేస్తున్న కళ్యాణ్ పడాల

పేద దంపతులు వారు. తినుబండారాలు అమ్ముకుంటూ జీవనం సాగించేవారు. వాటిని ఎవరైనా కొంటేనే ఆ పూట గడిచేది. ఇంతలో ఓ కుమారుడు పుట్టాడు. ఆర్థిక ఇబ్బందులు అధికమయ్యాయి. దీంతో ఇద్దరూ పొద్దుపోయే వరకు కష్టపడాల్సి వచ్చేది. మరో మూడేళ్ల తరువాత మరో కొడుకు. అంతే.. ఇంట్లో తిన డానికి కూడా ఏమీ లేని పరిస్థితి. ఈక్రమంలో పెద్దవాడిని బంధువుల ఇంటికి పంపించారు. తన పరిస్థితిని తెలుసుకున్న ఆ బాలుడు చిన్ననాటి నుంచే ఇష్టంగా చదివాడు. అంచె లంచెలుగా ఎదిగి 'బిగ్‌బాస్' అయ్యాడు. అతడే మన పడాల కళ్యాణ్. జిల్లాకు వచ్చిన ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

'మాది భోగాపురం మండలం సుందరపేట. తల్లిదండ్రులు లక్ష్మణరావు, తులసి. చిరు దుకాణం నడిపేవారు. నాన్న ఒక్కోసారి క్యాబ్ తోలేవాడు. నేను పుట్టిన మూడేళ్లకు ఇంట్లో ఆర్థిక కష్టాలు అధికమయ్యాయి. దీంతో విశాఖలో ఉంటున్న మా అత్తయ్య రమాదేవి వద్దకు పంపించారు. వెల్లంకిలో 4వ తరగతి వరకు, ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో కోనసీమ జిల్లా రామచంద్రాపురంలో 10వ తరగతి.. ఇంటర్, డిగ్రీ విజయనగరంలో చదివా. మా నాన్న కోరిక మేరకు సీఆర్పీఎఫ్ ఉద్యోగం సాధించా. బిగ్‌బాస్- 9లో కామన్‌మ్యాన్‌గా అడుగుపెట్టి, విజయం సాధించడం ఆనందంగా ఉంది. తమ్ముడు బాలు ఐటీఐ చేశాడు. నాకు సినిమాల్లో నటించాలని ఆశ. మంచి కథలు దొరికితే చేస్తా. బిగ్‌బాస్ హౌస్‌లో ఇచ్చిన హామీ మేరకు ముగ్గురు బాలలను దత్తత తీసుకున్నా' అని మన విజేత తెలిపాడు.

– న్యూస్‌టుడే, భోగాపురం

తీరంలో హామీల గుట్ట

ప్రకటనకే పరిమితమైన ఓడరేవు • మిగిలిన పనులదీ అదే తీరు

– న్యూస్‌టుడే, పూసపాటిరేగ

జిల్లాలో విశాలమైన సముద్రతీరముంది. పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు అవకాశాలు బోలెడు. చేపలు దొరికే ప్రాంతాలు, దీవులను సైతం మత్స్యకారులు సులువుగా చేరుకోవచ్చు. అయితే సరైన ప్రోత్సాహం, మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా హామీలకే పరిమితమవుతోంది తప్ప.. పనులు చేయడం లేదనే ఆరోపణలున్నాయి.

చింతపల్లిలో ఫిష్ ల్యాండింగ్ నిర్మాణానికి సేకరించిన స్థలం

జిల్లాలో ఇలా..

తీరం:	29 కి.మీ.
గ్రామాలు:	16
మత్స్యకార జనాభా:	27 వేలు
వేటపై ఆధారపడిన కుటుంబాలు:	6 వేలు
మోటరైజ్డ్ బోట్లు:	714
చింతపల్లిలో:	487
సంప్రదాయ వేట పడవలు:	361

ఇదీ పరిస్థితి..

పూసపాటిరేగ మండలం చింతపల్లి తీరంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్(జెట్టీ) నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో ఆమోదం తెలిపారు. చింతపల్లి వద్ద ఆరు ఎకరాలు సేకరించారు. ఇక్కడి నుంచి బోట్లను దించేందుకు, ఉత్పత్తుల తరలింపునకు వీలు కలుగుతుందని భావించారు. అప్పట్లో అదిగో ఇదిగో అన్నారే తప్ప.. పనులు చేపట్టలేదు.

అందుబాటులోకి వస్తే..

కూటమి ప్రభుత్వం రాకతో తీర ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తోంది. మత్స్యకారుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంతో పాటు, ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌కు తరలించే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఫిషింగ్ హార్బర్ ప్రణాళికను తెరపైకి తెచ్చింది. ఈమేరకు 22 ఎకరాలు అవసరమని భావిస్తోంది. ఇప్పటికే సంబంధిత అధికారులు పరిశీలించారు. తదుపరి ప్రక్రియ ఆగిపోయింది.

నెరవేరేనా..?

ప్రస్తుతం జిల్లా నుంచి ఏటా వేల మంది విశాఖ, చెన్నై, గుజరాత్ తదితర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. చాలామంది మృత్యువాత పడుతున్నారు. ఫిషింగ్ హార్బర్ వస్తే ఇక్కడే ఉండే అవకాశం ఉంది. భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానిస్తే మరింత మేలు జరగనుంది.

అనుమతులు రావాలి..

'ఇటీవల సెంట్రల్ ఇనిస్టిట్యూట్ కోస్టల్ ఇంజినీరింగ్ ఆఫ్ ఫిషరీస్ అధికారులు చింతపల్లిలోని స్థలాన్ని పరిశీలించి వెళ్లారు. ఆ నివేదిక ఇంకా ప్రభుత్వానికి చేరలేదు. అనుమతులు వస్తే ముందుకెళతాం' అని మత్స్యశాఖ డీడీ విజయ్‌కుమార్ అన్నారు.

భవిష్యత్తుకు ముస్తాబు

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

చిన్నప్పటి నుంచే బాలల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, బడికి పంపించడం, పరిశుభ్రత గురించి తెలియజేసేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో 'ముస్తాబు' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. మన్యం జిల్లాలో ప్రారంభమైన ఈ ప్రక్రియ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో చేపట్టాలని ఇటీవల ఆదేశించింది. దీంతో స్థానికంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు.

ఇవి చేయిస్తారు..

రోజూ చిన్నారుల వ్యక్తిగత శుభ్రతతో కార్యక్రమం మొదలవుతుంది. గోళ్లు కత్తిరించుకోవడం, స్నానం చేయడం, శుభ్రమైన దుస్తులు ధరించడం నేర్పిస్తారు. తల దువ్వుకోవడం, ముఖానికి పౌడర్ రాసుకోవడం వంటి చిన్న చిన్న పనుల ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తారు. క్రమం తప్పకుండా కేంద్రానికి వచ్చేలా చూస్తారు.

అమలు ఇలా..

అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే ప్రతి బిడ్డనూ ఆరోగ్యంగా, అందంగా సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. పరిశుభ్రతపై అవగాహన, ఆరోగ్య ప్రభావం, చర్మవ్యాధులు, ఇన్‌ఫెక్షన్ల నివారణ, సామాజిక మార్పు, గ్రామీణ ప్రాంతాల్లో శుభ్రతపై చైతన్యం కల్పిస్తారు. కేవలం పౌష్టికాహారం అందించడమే కాకుండా, వారి జీవనశైలిలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తారు.

బొండపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ముస్తాబవుతున్న చిన్నారులు

వారే కీలకం..

ఇప్పటికే అన్ని కేంద్రాల్లో ప్రక్రియ సాగుతోంది. కార్యకర్తలు, సహాయకులకు కీలకమైన బాధ్యతలు అప్పగించారు. పిల్లలను సాదరంగా ఆహ్వానిస్తున్నారు. దువ్వెన, అద్దం, పౌడర్, నెయిల్ కట్టర్ తదితరాలతో కూడిన కిట్లను వినియోగిస్తున్నారు. ముస్తాబు చేసి, మిగిలిన కార్యక్రమాలు, తరగతులు నిర్వహిస్తున్నట్లు **ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి** తెలిపారు. ఆరోగ్యకర సమాజం నిర్మాణానికి దోహదపడుతుందని **కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి** పేర్కొన్నారు.

జిల్లాలో పరిస్థితి ప్రాజెక్టులు: 11 కేంద్రాలు: 2499 గర్భిణులు: 7093 బాలింతలు: 6457 చిన్నారులు: 58,493

క్రిస్మస్.. క్రిస్మస్.. క్రిస్మస్

జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. బుధవారం రాత్రి నుంచి ప్రారంభమై.. ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా చర్చిలన్నీ విద్యుత్తు దీపాలతో కాంతులీనాయి. క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

మంగళపాలెంలో ఏర్పాటైన క్రిబ్

రామభద్రపురంలో కొవ్వొత్తులతో క్రైస్తవులు

రామభద్రపురంలో యువత, బాలలు, మహిళలు కొవ్వొత్తులతో సందడి చేశారు. పలు గ్రామాలు, కూడళ్లలో ఏర్పాటు చేసిన క్రిబ్‌లు ఆకట్టుకున్నాయి.

– న్యూస్‌టుడే, రామభద్రపురం, కొత్తవలస

30న రామతీర్థం గిరి ప్రదక్షిణ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానంలో ఈనెల 30న గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నట్లు రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకుడు జ్యోతిప్రసాద్ తెలిపారు. సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతీ ఆధ్వర్యంలో ఏటా జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. ఆరోజు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి 7.30 వరకు ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని, కొండ మెట్ల వద్ద మెట్లోత్సవం, గిరి ప్రదక్షిణ ప్రారంభమవుతాయని చెప్పారు. పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పరిషత్ సభ్యులు

వేణుగోపాలుడి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలిలో కొలువుదీరిన వేణుగోపాల స్వామి ఆలయాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీహెచ్.మానవేంద్రనాథ్ రాయ్ గురువారం దర్శించుకున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్తల మండలి సభ్యులు, ఎమ్మెల్యే బేబినాయన, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి చరిత్రను తెలియజేశారు. ఏటా నిర్వహించే ఉత్సవాల గురించి వివరించారు. అనంతరం న్యాయమూర్తిని సత్కరించారు. ఆయన వెంటన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, పార్వతీపురం జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి దామోదరరావు, జూనియర్ సివిల్ జడ్జి రోహిణీరావు తదితరులున్నారు.

జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్‌ను సత్కరించిన ఆలయ అనువంశిక ధర్మకర్తలు, అర్చకులు, చిత్రంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, న్యాయమూర్తి దామోదరరావు, ఎమ్మెల్యే బేబినాయన తదితరులు

2.71 లక్షల మందికి రూ.116.25 కోట్లు

రాజాం, న్యూస్‌టుడే: జిల్లాలో జనవరి నెలకు సంబంధించి 2,71,697 ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరయ్యాయి. ప్రతినెలా 1న సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తున్నారు. ఆరోజు కొత్త సంవత్సరం వేడుకలు జరగనుండడంతో ముందు రోజే నగదు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 96 పట్టణ, 530 గ్రామ సచివాలయాల వారీగా ప్రభుత్వం నిధులు కేటాయించగా.. రూ.116.25 కోట్ల మేర లబ్ధిదారులకు అందించనున్నారు.



నైపుణ్యాలకు నెలవు..
పరిశోధనల కొలువు...

KL (DEEMED TO BE UNIVERSITY) VIJAYAWADA | KLH (DEEMED TO BE UNIVERSITY) HYDERABAD • Azeez Nagar • Bowrampet

ఆధునిక సాంకేతిక విద్యా సౌరభం
కెఎల్ విశ్వవిద్యాలయం

ప్రపంచ సాంకేతిక సవాళ్లకు అనుగుణంగా... సమగ్ర నైపుణ్యాల అభివృద్ధి దిశగా కెఎల్ యూనివర్సిటీ విద్యా ప్రణాళిక

ఉన్నత విద్యా రంగంలో మేరు శిఖరం
46 వసంతాల కెఎల్ యూనివర్సిటీ

PROUDLY ANNOUNCING 8000+ PLACEMENT OFFERS IN 2025

75 LAKHS CTC HIGHEST PACKAGE OFFERED BY TOP MNC
8.1 LAKHS CTC MEDIAN PAY PACKAGE

5000+ Unique Placements in 500+ Companies During 2025 Academic Year

IMPECCABLE PLACEMENT TRACK RECORD SINCE 2005

Marquee Companies with Salaries around	60 Lakhs
Super Dream Companies with Salaries around	40 Lakhs
Dream Companies with Salaries around	10 Lakhs

ENGINEERING PROGRAMS
CSE | CS&IT | AI&DS | ME | CE | EEE | ECE | IOT | BT
M.TECH PROGRAMS: ALL ENGINEERING PROGRAMS
B.TECH - LATERAL ENTRY : ALL ENGINEERING PROGRAMS

MHS PROGRAMS:
BBA | BCA (HONS) | B.COM (HONS) | BBA-LL.B.(HONS) | BA WITH CIVIL SERVICES ORIENTATION | B.ARCH | B.SC ANIMATION & GAMING, FOOD TECHNOLOGY (HONS) | B.SC (HONS) AGRICULTURE | B.PHARMACY | PHARM-D | MCA | MBA

RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC, STATUTORY BODY OF MHRD
nirf 26 AMONG ALL UNIVERSITIES

నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పన దిశగా
క్యాంపస్‌లోనే పరిశ్రమల ఏర్పాటు..

- పరిశోధనలకు అగ్ర ప్రాధాన్యం
- 75 లక్షల అత్యధిక ప్యాకేజీతో రికార్డు
- 16 సంవత్సరాలుగా అర్హులైన విద్యార్థులకు 100% క్యాంపస్ ప్లేస్‌మెంట్స్
- 2025 విద్యా సంవత్సరంలో 8000 మందికి పైగా విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఆఫర్స్
- శాటిలైట్స్ ప్రయోగాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు..
- విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకులలో జాతీయ స్థాయిలో 26వ ర్యాంకు
- విద్యార్థులకు నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన దిశగా క్యాంపస్ ప్రాంగణంలోనే కంపెనీల ఏర్పాటు..
- మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా 100 కోట్ల రూపాయల విలువైన స్కాలర్‌షిప్స్ ద్వారా ఫీజులో రాయితీ..
- జె ఇ ఇ మెయిన్స్ లో 98 పర్సెంటైల్ దాటిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ కింద 100% ఫీజు మినహాయింపు..
- విదేశాల్లోనూ ప్రఖ్యాత కంపెనీలలో ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్న విద్యార్థులు..
- విద్యార్థులకు అనువైన, సౌలభ్యకరమైన విద్యా విధానం..
- పారిశ్రామిక, పరిశోధనాత్మక శిక్షణ
- విద్యా ప్రణాళిక, ప్లేస్‌మెంట్స్ అంశాల్లో విదేశీ యూనివర్సిటీలు, కంపెనీలతో ఒప్పందాలు

మెరిట్ విద్యార్థుల కోసం కె ఎల్ యూనివర్శిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కె ఎల్ యూనివర్శిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారథి వర్మ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు

నింగిలోకి 3 శాటిలైట్స్
కె ఎల్ యూనివర్శిటీ విద్యార్థుల ఆవిష్కరణ

Pre-Placement offer for 2026 batch
B. Lakshmi Sailaja
B.Tech-CSE
Secured Super Dream Offer in a reputed MNC with
CTC: 58 Lakhs
internship stipend of 1.25 Lakhs per month

DIRECTOR OF ADMISSIONS 949 036 1111
KL Engineering Entrance Exam -Phase 2 JAN 3rd, 4th, 5th 2026
100 CRORES SCHOLARSHIP FOR MERIT STUDENTS
Apply Now www.kluniversity.in
ADVERTISEMENT

(c) eenadu

రెండో రోజూ అదే జోరు

రసవత్తరంగా ఈనాడు క్రికెట్ పోటీలు

ప్రభుత్వ జూనియర్ కళాశాల (పాచిపెంట), శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ (విజయనగరం) (జూనియర్స్) మధ్య పోటీ

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: విజ్జీ క్రీడా మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ (ప్రజెంట్స్)- ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)2025 ఛాంపియన్‌షిప్ క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. సీనియర్స్‌లో జేఎన్‌టీయూ(విజయనగరం), ఆర్ఎస్ఆర్‌కే రంగారావు (బొబ్బిలి), మిమ్స్(నెలిమర్ల)లు, జూనియర్స్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల(గజపతినగరం), శ్రీచైతన్య జూనియర్ రామన్‌భవన్ (విజయనగరం) జట్లు విజయం సాధించాయి.

సిద్ధార్థ కాలేజీ గజపతినగరం, జేఎన్‌టీయూ విజయనగరం (సీనియర్స్) మ్యాచ్‌కు టాస్ వేస్తున్న ఎన్ సొల్యూషన్స్ అధినేత సీహెచ్.రాజు

విజయం సాధించిన జేఎన్‌టీయూ (విజయనగరం) (సీనియర్స్) జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వీరే

సాధించిన వంశీ

కె.శ్రీశాంత్

SUKHIBHAVA Hospitals CARING FOR LIVES 17-15-90, Jonnaguddi Road, Beside Reliance Mall, BALAJI JUNCTION, VIZIANAGARAM AP 535002 Contact : 7901224433

జేఎన్‌టీయూ భారీ విజయం

విజ్జీ మైదానంలో గురువారం సీనియర్స్ విభాగంలో సాయి సిద్ధార్థ డిగ్రీ కళాశాల(గజపతినగరం)పై జేఎన్‌టీయూ(విజయనగరం) జట్టు 128 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. తొలుత టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన జేఎన్‌టీయూ నిర్ణీత ఓవర్లలో వికెట్లేమీ కోల్పోకుండా 161 పరుగులు భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు వినయ్ (60), భరత్ (64) పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. అనంతరం 162 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన సాయి సిద్ధార్థ జట్టు ఏ దశలోనూ పోటీ చూపలేదు. చివరకు 32 పరుగులకే కుప్పకూలింది. జేఎన్‌టీయూ జట్టు బౌలర్ వంశీ కేవలం 4 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు తీసుకుని జట్టుకు విజయాన్ని అందించడమే కాకుండా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

పోటీలో బొబ్బిలి సత్తా

రెండో మ్యాచ్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(గజపతినగరం) జట్టుపై ఆర్ఎస్ఆర్‌కే రంగారావు పీజీ కళాశాల(బొబ్బిలి) జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందు టాస్ గెలిచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 66 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ జట్టులో ఇద్దరు మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఆర్ఎస్ఆర్‌కే రంగారావు జట్టు 5 వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేసి విజయం సాధించింది. ఆర్ఎస్ఆర్‌కే రంగారావు జట్టు బౌలర్ భరత్ 9 పరుగులిచ్చి 3 వికెట్లు తీసుకున్నారు. ఇదే జట్టుకు చెందిన వినయ్‌కుమార్ 26 పరుగులు చేశారు.

ఆర్ఎస్ఆర్‌కే రంగారావు పీజీ కళాశాల జట్టు

Title Sponsor Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Gift Partner KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner ఈనాడు.net TV Partner ETV Bharat ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

జూనియర్ విభాగంలో.. 26.12.2025 నేడు

★ ఉదయం 11 గంటలకు: ప్రభుత్వ జూనియర్ కళాశాల (సాలూరు) V/s శ్రీ వేద జూనియర్ కళాశాల (గరివిడి)

సీనియర్ విభాగంలో.. విజ్జీ గ్రౌండ్-II

★ ఉదయం 8.30 గంటలకు: మిరాకిల్ ఇంజినీరింగ్ కళాశాల (భోగాపురం) V/s రాజా ఆర్.ఎస్.ఆర్.కె. రంగారావు డిగ్రీ కళాశాల (బొబ్బిలి)

★ మధ్యాహ్నం 1 గంటకు: లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (జొన్నాడ) V/s రాజా ఆర్.ఎస్.ఆర్.కె. రంగారావు పి.జి. కాలేజీ(బొబ్బిలి)

సీనియర్ విభాగంలో.. విజ్జీ గ్రౌండ్-I

★ ఉదయం 8.30 గంటలకు: అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజీ అకాడమీ (భోగాపురం) V/s సత్యరామ డిగ్రీ కాలేజీ (చీపురుపల్లి)

★ ఉదయం 11 గంటలకు: శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ (మన్యం) V/s గాయత్రి డిగ్రీ కళాశాల (మన్యం)

★ మధ్యాహ్నం 1 గంటకు: మహారాజా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ సైన్స్ అండ్ టెక్నాలజీ (విజయనగరం) V/s శ్రీ జి.సి.ఎస్.ఆర్. కాలేజ్ (రాజాం)

మిమ్స్ జట్టు మెరుపులు

మూడో పోటీ ఎంఆర్ డిగ్రీ కళాశాల(విజయనగరం), మిమ్స్ మెడికల్ కళాశాల (నెల్లిమర్ల) జట్ల మధ్య జరిగింది. దీనిలో టాస్ గెలిచిన మిమ్స్ కళాశాల ముందుగా బౌలింగ్ తీసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఎంఆర్ జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 57 పరుగులు చేసింది. దీనిలో ఉత్తేజ్(17), శంకర్(17) పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన మిమ్స్ జట్టు 5 వికెట్లు కోల్పోయి 61 పరుగులు చేసి విజయం అందుకుంది. ఈ జట్టులో ప్రదీప్(24), సంతోష్(14) పరుగులు చేశారు.

విజయం సాధించిన నెల్లిమర్ల మిమ్స్ కళాశాల జట్టు

గజపతినగరం ప్రతిభ భళా

జూనియర్స్ విభాగంలో జరిగిన పోటీలో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యాభవన్(విజయనగరం)పై ప్రభుత్వ జూనియర్ కళాశాల(గజపతినగరం) జట్టు 13 పరుగుల ఆధిక్యంతో విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన గజపతినగరం జట్టు నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 74 పరుగులు చేసింది. దీనిలో ప్రవీణ్ (17) పరుగులు చేశాడు. సీహెచ్ రామకృష్ణ 14 పరుగులు, ఒక వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీచైతన్య జట్టు 61 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. గజపతినగరం జట్టు విజయం సాధించింది.

గెలిచిన గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు

శ్రీచైతన్య జట్టు విజయ విహారం

జూనియర్స్ విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (పాచిపెంట) జట్టుపై శ్రీచైతన్య జూనియర్ కళాశాల రామన్‌భవన్(విజయనగరం) 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన పాచిపెంట జట్టు శ్రీచైతన్యను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. శ్రీచైతన్య జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. ఈ జట్టులో శ్రీశాంత్(36) అత్యధిక పరుగులు చేశాడు. అనంతరం 91 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన పాచిపెంట జట్టు 70 పరుగులకే ఆలౌట్ అయ్యింది. 21 పరుగుల తేడాతో ఓడింది. శ్రీచైతన్య జట్టు క్రీడాకారుడు కె.శ్రీశాంత్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు.

విజయనగరం శ్రీచైతన్య జూనియర్ కళాశాల జట్టు

వాక్ ఓవర్‌తో.. జీసీఎస్ఆర్ కళాశాలకు విజయం

విజ్జీ మైదానం-2లో శ్రీ జీసీఎస్ఆర్ జూనియర్ కళాశాల (రాజాం), శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల (గజపతినగరం) జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల జట్టు మైదానంలోకి రాని కారణంగా జీసీఎస్ఆర్ కాలేజీ జట్టుకు వాక్ ఓవర్ లభించింది. దీంతో ఈ జట్టును విజేతగా ప్రకటించారు.

భారత్ గర్వించే నేత వాజ్‌పేయీ

విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: భారత జాతి గర్వించదగ్గ నేత మాజీ ప్రధాని వాజ్‌పేయీ అని, దేశాభివృద్ధి, ప్రజాస్వామ్య విలువలు, సమన్వయ రాజకీయాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని భాజపా జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్‌వర్మ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయం, వీటీ అగ్రహారం వైకూడలిలో వాజ్‌పేయీ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైకూడలిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా రాజేష్‌వర్మ మాట్లాడుతూ దేశానికి శాంతి మంత్రమే కాదు.. యుద్ధతంత్రం కూడా తెలుసని నిరూపించిన మహానేత వాజ్‌పేయీ అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా..

జిల్లాలోని ఏడు సెంటర్లను అత్యుత్తమ శిక్షణ కేంద్రాలుగా మార్పు

కొత్తవలస, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా జిల్లాలో ఒక్కొక్క గ్రామాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎనిమిది ప్రాంతాల్లోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను స్థానిక శిక్షణ కేంద్రాలు(లోకల్ ట్రైనింగ్ సెంటర్లు)గా నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రాలున్న పంచాయతీలను చెత్త రహిత పంచాయతీలుగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది. దీనిలో భాగంగా విజయనగరంలోని ద్వారపూడిని చెత్త రహిత గ్రామంగా ఇప్పటికే తీర్చిదిద్దారు. మిగిలిన ఏడింటిని అత్యుత్తమమైన స్థానిక శిక్షణ కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం(డీపీఆర్సీ) సిబ్బందికి స్థానిక శిక్షణ కేంద్రాలను జిల్లా పంచాయతీ అధికారి డి.వి. మల్లికార్జునరావు కేటాయించారు. ప్రస్తుతం జిల్లాలో బాడంగి మండలం కోటిపల్లి, భోగాపురంలోని నందిగాం, గజపతినగరం, కొత్తవలసలోని నిమ్మలపాలెం, ఎస్.కోట, చీపురుపల్లి మండలంలోని కర్లాం గ్రామాల్లోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను(స్థానిక శిక్షణ కేంద్రాలు) అత్యుత్తమమైన స్థానిక శిక్షణ సెంటర్లుగా మారుస్తున్నారు. ఇవి ఉన్న గ్రామాల్లో పలు కార్యక్రమాలకు ప్రణాళిక వేశారు.

నిమ్మలపాలెంలో నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రం

సిబ్బంది నిర్వహించే బాధ్యతలు

● జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం సిబ్బందికి కేటాయించిన శిక్షణ కేంద్రాల పరిధిలోని క్లాప్ మిత్రాలు, సీఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి తడి, పొడి చెత్తను బిన్ బ్యాగ్ విధానం ద్వారా వేరుచేసి ఇచ్చేలా అవగాహన కల్పిస్తారు. ● గ్రామంలో రోడ్డు పక్కన చెత్త నిల్వ ఉండే ప్రదేశాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి వాటిని తొలగించడానికి, అక్కడ చెత్త వేయకుండా ప్రజలకు చైతన్యం కలిగిస్తారు. ● సంపద సృష్టి కేంద్రంలో వర్మీ కంపోస్టు తయారీకి, నాడెప్ కుండీలు నింపడంపై సిబ్బందికి సూచనలు ఇస్తారు. ● సంపద సృష్టి కేంద్రంలో తయారు చేసిన వానపాముల ఎరువును ప్రత్యేక కౌంటర్ ఏర్పాటుచేసి రైతులకు సేంద్రియ ఎరువు అమ్మేందుకు చర్యలు తీసుకుంటారు. ● కేటాయించిన స్థానిక శిక్షణ కేంద్రాలకు ప్రతి రోజూ హాజరై క్లాప్ మిత్రాలు, సీఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో కలిసి అత్యుత్తమమైన స్థానిక శిక్షణ కేంద్రాలుగా మార్చడానికి కృషి చేస్తారు. ● ఈ కార్యక్రమాలు అమలుకు స్థానిక శిక్షణ కేంద్రం ఉన్న పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. సంబంధిత పంచాయతీల సహకారంతో ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, డీపీఆర్సీ సిబ్బంది తగిన చర్యలు తీసుకుంటారు. ఈ కేంద్రాలకు పరిసర గ్రామ పంచాయతీల సిబ్బందిని తీసుకొచ్చి శిక్షణ ఇస్తారు.

పెనిమిటి కోసం ప్రాణాలు పణం

ఎమ్మెల్యే నుంచి చెక్కులు అందుకుంటున్న భార్యాభర్తలు

ఎల్.కోట, జామి, న్యూస్‌టుడే: తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కాలేయాన్ని ఇచ్చి పెనిమిటి ఆరోగ్యాన్ని కాపాడుకుని ఆదర్శ మూర్తిగా నిలిచింది ఆ మహిళ. జామి గ్రామానికి చెందిన ఎస్వీ శ్రీనివాసరావు కెమిస్ట్రీ ఫ్యాకల్టీగా పలు కళాశాలల్లో పని చేస్తున్నారు. ఇటీవల ఆరోగ్యం బాగోలేక పోవడంతో ఆసుపత్రికి వెళ్లి పరీక్షించుకోగా కాలేయం దెబ్బతిందని, మార్పు చేసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో ఆయనకు తన కాలేయం ఇచ్చేందుకు తన భార్య సునీత ముందుకొచ్చి పతిభక్తిని చాటుకుంది. వైద్యానికి రూ.75 లక్షలు ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో, ఇల్లు అమ్మి కొంత, బంధువుల నుంచి కొంత సొమ్ముతో సెప్టెంబర్ 30న వీరికి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆ దంపతులకు ఒక కుమార్తె ఉంది. వీరి బాగోగులు ప్రస్తుతం ఇరు కుటుంబాలు చూస్తున్నారు. ఈ కుటుంబ పరిస్థితిని పలువురు ఎమ్మెల్యే లలితకుమారికి వివరించారు. ఆమె సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి ఇరువురికి రూ.13 లక్షలు మంజూరు చేశారు. బుధవారం సాయంత్రం చెక్కులు వారికి అందజేశారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	260	270

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

MISSING

MISSING
తే 10-12-2025దీన జమ్మునారాయణపురం H.P. Petrol Bunk నుండి Bank Colony వెళ్తున్న మార్గ మధ్యలో కంఠమనేని వెంకట సురేష్ S/o సాంబశివరావు.. మా సైట్ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 2467/2002 పోయినవి. Police Complaint No. MLD. 012500607416. ఎవరికైనా దొరికిన యెడల దయచేసి ఈ క్రింద నెంబరుకు తెలియజేయగలరు. వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.
Suresh - 9063672276
Manyam - 7893819700

REAL ESTATE

PLOT FOR SALE
160 to 600 SqYds VUDA Approved Plots Nr. PydiBhemavaram, Per SqYd: 7200/- Ready for Construction. ✆ 9849123546, 9849361666

LEASE
విజయనగరం టౌన్, RKటౌన్‌షిప్ నందు 980 S.Yd., 880 S.Yd. లీజుకు ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్రదించగలరు ✆ 7382941809.

JOBS
Wanted Sales Executives with minimum 3 yrs experience. Qlf: Degree, 2 Whlr must. Hanuman Trading, Nr. Satyam Jn., VSP. ✆ 9951612567, 9182880239.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

వైభవంగా తిరుప్పావడ సేవ

వేపాడ కల్యాణ వేంకటేశ్వర ఆలయంలో తిరుప్పావడ సేవలో పాల్గొన్న భక్తులు

వేపాడలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుప్పావడ సేవ గురువారం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త రాపర్తి ప్రసాద్ సారథ్యంలో స్వామికి అష్టోత్తర గద్య పూజలు నిర్వహించారు. పులిహోర, వడలు, పళ్లు నివేదించి, పూలతో అలంకరించారు. పట్టు వస్త్రాలతో అలంకరించి నక్షత్ర హారతి ఇచ్చారు. ఎస్.కోట, బానాది, ఆనందపురం, వేపాడ, వల్లంపూడి ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

– న్యూస్‌టుడే, వేపాడ

ఘంటసాల పాటల పోటీలు

బహుమతి అందుకుంటున్న సోనాలిక

పాలకొండ, న్యూస్‌టుడే: ప్రముఖ గాయకుడు ఘంటసాల 104వ జయంతి మహోత్సవం సందర్భంగా పట్టణంలోని కోటదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో కోటదుర్గ కళాకారుల సమితి ఆధ్వర్యంలో గురువారం ఉత్తరాంధ్ర స్థాయి పాటల పోటీలు జరిగాయి. వీటిలో నరసన్నపేటకు చెందిన బి.సోనాలిక మొదటి బహుమతి రూ.3 వేలు, ఆమదాలవలసకు చెందిన సూర్యప్రకాశరావుకు ద్వితీయ బహుమతి రూ.2 వేలు, శ్రీకాకుళానికి చెందిన గొల్లపల్లి సుబ్రహ్మణ్యం తృతీయ బహుమతి రూ.వెయ్యితోపాటు జిల్లాకి చెందిన అన్నపూర్ణ, ఎస్.కోటకు చెందిన శంకరరావు కన్సోలేషన్ బహుమతులు సాధించారు. వీరికి నిర్వాహకులు కె.సూరన్నాయుడు, సమితి అధ్యక్షుడు సీహెచ్ భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ దైనందిని ఆవిష్కరణ

ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ రఘువర్మ, పక్కన ఏపీటీఎఫ్ నాయకులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ నూతన సంవత్సర కాలమానిని, దైనందినిని గురువారం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ బుఖారీబాబు, పాల్తేరు శ్రీనివాస్, కర్రి రవి, సింహాచలం, వావిలాపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన పూసపాటిరేగ మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. విశాఖపట్నంలోని అక్కయ్యపాలేనికి చెందిన పసుపులేటి దక్షిణామూర్తి(52) బుధవారం రాత్రి కారులో శ్రీకాకుళం నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా పూసపాటిరేగ మండలం గుణపురెడ్డిపాలెం జాతీయ రహదారి వద్ద ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టారు. తీవ్ర గాయాలవడంతో విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. కుమారుడు పసుపులేటి రఘువీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైలు కింద పడి ఒకరి మృతి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: రైలు కింద పడి బుధవారం ఒక వ్యక్తి మృతి చెందాడు. శ్రీకాకుళం జీఆర్‌పీ ఎస్సై మధుసూదనరావు వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని అద్దేపల్లివారి వీధికి చెందిన కె.రమేష్(26) నగరంలోని ఒక స్టీలు వెల్డింగ్ దుకాణంలో పనిచేస్తున్నాడు. అతనికి మద్యం తాగే వ్యసనం ఉంది. పైగా అప్పులపాలయ్యాడు. ఆర్థిక భారం తట్టుకోలేక వైఎస్ఆర్ నగర్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. అతని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మందుల దుకాణంలో అగ్ని ప్రమాదం

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడ మండలం విక్రాంపురం ప్రధాన రహదారి పక్కన ఉన్న మెడికల్ అండ్ జనరల్ స్టోర్‌లో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికులు గుర్తించి అగ్నిమాపక శాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. వారు చేరుకుని తలుపులు తెరిచి మంటలను అదుపు చేశారు. రాత్రి 8.30 గంటల సమయంలో దుకాణం మూసి ఇంటికి వెళ్లానని, అర్ధ గంటలోనే ప్రమాదం జరిగిందని యజమాని కె.కృష్ణప్రసాద్ చెప్పారు. జిరాక్స్ మిషన్, ఫ్రిడ్జ్‌తోపాటు రూ.4 లక్షల విలువైన సామగ్రి దగ్ధమైనట్లు వాపోయారు. విద్యుదాఘాతం వల్ల ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు.

సంక్రాంతికి సరికొత్త దారులు!

న్యూస్‌టుడే- రాజాం

జిల్లాలో 777 కి.మీ. రోడ్ల పనులకు నిధులు

రహదారుల రూపును పూర్తిగా మార్చేలా రోడ్లు భవనాల శాఖ శ్రీకారం చుట్టింది. వందల కిలోమీటర్ల మేర రోడ్లపై ఉన్న గోతులు పూడ్చించి, తారువేసే పనులు వేగవంతం చేసింది. సంక్రాంతి నాటికి పనులన్నీ పూర్తి చేయించాలని ఇటీవల జిల్లాలో పర్యటించిన ఆ శాఖ ప్రధాన ఇంజినీరు రామచంద్ర యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆలోగా పనులు పూర్తి చేసి బిల్లులు పెడితేనే మంజూరు చేస్తామని, లేకుంటే ఇబ్బందేనని చెప్పడంతో గుత్తేదారులు పనుల్లో వేగం పెంచారు. దేశ విదేశాల్లో ఉన్నవారంతా సంక్రాంతికి సొంత పల్లెలకు చేరేటప్పటికి రహదారులు అద్దంలా మెరవాలని యోచిస్తున్నారు.

రాజాం- జీఎస్‌పురం రహదారిలో చేపడుతున్న పనులు

సాస్కి నిధులు..: జిల్లాకు కేంద్ర ప్రభుత్వ పథకం స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్స్ (సాస్కి) నిధులు వరంగా మారనున్నాయి. రూ.84.62 కోట్లతో 67 పనులు చేపట్టేందుకు పాలనా అనుమతులు ఇచ్చింది. రాజాం నియోజకవర్గంలో 6, విజయనగరం 12, ఎస్.కోట 7, బొబ్బిలిలో 8, చీపురుపల్లిలో 10, గజపతినగరం 7, నెల్లిమర్ల 17 పనులు మంజూరయ్యాయి. రహదారులు, వంతెనల నిర్మాణాలకు మోక్షం కలగనుంది. రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధి (ఏపీఆర్ఆర్ఎస్‌పీ) పథకం కింద ఈ పనులు చేపడతారు.

ఇదీ పరిస్థితి..

★ నవీకరిస్తున్న రహదారులు: 777 కి.మీ.

★ కేటాయించిన నిధులు: రూ.24.92 కోట్లు

★ ఇంత వరకు పూర్తయింది: 223 కి.మీ.

36 ప్యాకేజీలు..: నవీకరిస్తున్న పనులను 36 ప్యాకేజీలుగా చేపడుతున్నారు. ఇంకా 554 కి.మీ. పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇవి కాకుండా ప్రధాన పనులకూ నిధులు మంజూరయ్యాయి. 37.23 కి.మీ. మేర రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు రూ.13.85 కోట్లు నిధులు మంజూరయ్యాయి.

పనులన్నీ పూర్తి చేస్తాం.. ప్రభుత్వ లక్ష్యం మేరకు పండగలోగా గుంతలు లేని రహదారులుగా మార్చుతాం. ఇప్పటికే చాలా వరకు పూర్తయ్యాయి. మిగిలనవీ వేగవంతం చేశాం. అన్ని పథకాల కింద మంజూరైన పనులపైనా దృష్టి పెట్టాం. టెండర్లు పిలిచి పనులు చేపట్టాలి.

– కాంతిమతి, ఎస్ఈ, రోడ్లు భవనాల శాఖ, విజయనగరం

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? రాజాంలోని పాత బస్టాండు సమీపంలో రోడ్డు పక్కన కాలువ అధ్వానంగా ఉంది. నిర్వహణ లేక దుర్వాసన వస్తోంది. - **స్థానికులు**
★ కాలువలోని వ్యర్థాలు తొలగిస్తాం. ప్రజలు ఇబ్బంది లేకుండా చూస్తాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** - రాజాం పట్టణం

? కుసుమూరు నుంచి వంతరాం, దిసవతరాం, అంట్లవర గ్రామాలకు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. - **గ్రామస్థులు**
★ నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాం. - **రుక్మాంగదనాయుడు, పీఆర్ ప్రాజెక్ట్స్ ఏఈ** - [illegible]

? నీలావతి గ్రామంలోని ప్రధాన కాలువలో మురుగు పేరుకుపోయింది. - **స్థానికులు**
★ మురుగు తొలగింపజేస్తాం. - **విజయకుమార్, డిప్యూటీ ఎంపీడీవో** - గంట్యాడ గ్రామీణం

? రాజాం పట్టణ పరిధి ఎస్సీ వీధి చివర చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. పరిసరాలు అధ్వానంగా మారాయి. దోమల బెడద ఎక్కువగా ఉంది. - **స్థానికులు**

★ చర్యలు తీసుకుంటాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? నీలావతిలో తాగునీటి పైపులైను మురుగులో ఉంది. - **స్థానికులు**
★ తక్షణమే చర్యలు చేపడతాం. - **నానిబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ** - న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

వరద బాధ తప్పింది

స్పందించిన ఈనాడు

గంట్యాడ గ్రామీణం: గంట్యాడ మండలం మదనాపురం ఆదర్శ పాఠశాల క్రీడా ప్రాంగణంలో వరద నీరు నిల్వ ఉండి, ఆటలు ఆడడానికి విద్యార్థులు అవస్థలు పడేవారు. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. అధికారులు స్పందించి, చర్యలు తీసుకున్నారు.

ధాన్యం మిల్లుల పరిశీలన

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం కలవరాయిలో రెండు ధాన్యం మిల్లులను తహసీల్దారు శ్రీను, సీఎస్‌డీటీ సాయిక్రిష్ణ పరిశీలించారు. గురువారం 'ఈనాడు'లో 'వరుస కట్టాయ్.. వెతలు పెంచాయ్' శీర్షికతో ప్రచురితమైన వార్తకు స్పందించారు. మిల్లును తనిఖీ చేశారు. ట్రక్ సీట్లు జనరేట్ చేసినట్లు తెలిపారు. సాయంత్రానికి రైతులకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు.

పుర సమస్యలపై ఎమ్మెల్యే గ్రీవెన్స్ నేడు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పురపాలక సమస్యలపై శుక్రవారం ఎమ్మెల్యే బేబీనాయన గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వర్గాలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 31 వార్డుల్లోని సమస్యలపై అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారని, ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారన్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అందుబాటులో ఉండనున్నట్లు చెప్పారు.

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో గురువారం కూరగాయల ధరలు (కి.లో రూ.ల్లో).. ✦ టమాటా: 60 ✦ వంకాయలు: 40 ✦ దొండ: 35 ✦ బీర: 60 ✦ బెండ: 60 ✦ కాకర: 50 ✦ చిక్కుడు: 40 ✦ ఆనపకాయ (ఒకటి): 30 ✦ అరటి (జత): 20 ✦ మునగ: 100 ✦ ఉల్లి: 35 ✦ బంగాళదుంపలు: 25 ✦ అల్లం: 80 ✦ వెల్లుల్లి: 120 ✦ పచ్చిమిర్చి: 70 ✦ క్యాబేజీ: 30/35 - న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

★ ఎస్‌వీసీ సీతారామా: **ఛాంపియన్** ★ ఎస్‌వీసీ సీతారామ మిని: **వృషభ** ★ ఎస్‌వీసీ అప్సర: **అఖండ-2** - న్యూస్‌టుడే, రాజాం
బొబ్బిలిలో.. ★ లక్ష్మీ థియేటర్: **ఛాంపియన్** ★ వాసవి: **ఈషా** ★ టీబీఆర్ ట్రిపుల్-1: **అఖండ-2** ★ టీబీఆర్ ట్రిపుల్-2: **వృషభ** - న్యూస్‌టుడే, బొబ్బిలి

కాలువలు నిర్మిస్తాం.. కష్టాలు తీరుస్తాం

'ఈనాడు' ఆధ్వర్యంలో కమిషనర్ వార్డుల పర్యటన

న్యూస్‌టుడే- రాజాం

రాజాం పట్టణంలోని సమస్యల పరిష్కారానికి 'ఈనాడు' చొరవ చూపింది. పురపాలక కమిషనర్ ఆకురాతి రామచంద్రరావును సంప్రదించింది. 'ఈనాడు' ఆధ్వర్యంలో కమిషనర్ వార్డుల పర్యటన చేపడుతున్నారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు వింటున్నారు. సాధ్యమైనంత వరకు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. జోన్ల వారీ ప్రాంతంలో గురువారం నిర్వహించిన వార్డుల పర్యటనలో పలు సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయి.

కట్ల వీధిలో కమిషనర్‌కు సమస్యలు వివరిస్తున్న స్థానికులు

పూడికలు తీయించేందుకు చర్యలు..

పురుషోత్తమనగర్ మొదటి లైనులో ఇళ్ల వెనుక కాలువలు ఉండడంతో పూడికలు తీసేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెసులుబాటును బట్టి నిధులు కేటాయిస్తామని కమిషనర్ బదులిచ్చారు. కల్వర్టులపై సిమెంటు పలకల మధ్య ఖాళీలు సరిచేస్తామన్నారు. ◆ కట్ల వీధిలో దీపాలు వెలగడంలేదని, రహదారి, కాలువల సమస్య వేధిస్తోందని స్థానికులు తెలిపారు. కాలువల్లోని పూడికలు తీయించాలని శానిటరీ కార్యదర్శిని ఆదేశించారు. ◆ కోమటిలాన్ రెండో వీధిలో కాలువను శుక్రవారం ఉదయానికి శుభ్రం చేయిస్తామని, రహదారి నిర్మాణ విషయం పరిశీలిస్తామన్నారు.

వ్యర్థాల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్..

కోవెలవీధిలో కాలువల వ్యవస్థ నిర్వహణలోపించడంతో రహదారిపై మురుగు వస్తోంది. తక్షణమే కల్వర్ట్ కాలువ నిర్మాణం చేపట్టాలని కోరారు. సమస్య పరిష్కరించాలని శానిటరీ కార్యదర్శికి సూచించారు. ◆ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారి, ప్రహరీ నిర్మాణం విషయం పరిశీలిస్తామని కమిషనర్ చెప్పారు. ◆ కొత్తచెరువులోని చెత్త తీయించి, శుభ్రం చేయిస్తామని, మళ్లీ వేయకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ◆ పెద్ద వీధి చివర పేరుకుపోయిన పాలిథిన్ వ్యర్థాలను శుభ్రం చేయిస్తామన్నారు. ◆ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పెద్ద వీధి వెనుక కాలువలో పూడికలు తీయిస్తామని పేర్కొన్నారు.

రహదారికి మరమ్మతులు..

రాజాం- పాలకొండ ప్రధాన రహదారి నుంచి జీఎంఆర్ కేర్ ఆసుపత్రి రోడ్డు సమీపంలోని శ్మశానవాటిక వరకు రహదారి అధ్వానంగా ఉంది. లిఖితపూర్వకంగా ఇస్తే, తాత్కాలిక మరమ్మతులు చేపట్టి, గోతులు పూడ్చుతామని వారికి చెప్పారు. మినిలిన్ దారి నిర్మాణానికి అంచనాలు వేయాలని ఏఈకి చెప్పారు. ◆ పాలిటెక్నిక్ కోనేరు అభివృద్ధిపై ప్రణాళిక రూపొందిస్తామని, అంతలోగా నిల్వ నీటిని ఇంజిన్‌తో తోడించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ◆ గాంధీనగర్‌లో ఇళ్ల కూలుకుని ఒకేసారి పెద్ద ఎత్తున బిల్లులు వస్తున్నాయని, రాయితీ ఇవ్వాలని స్థానికులు కోరారు. పన్నుల అస్సెస్‌మెంట్ విషయమై పరిశీలిస్తామని పేర్కొన్నారు. ◆ చెరువుగట్టు- కోవెలవీధి కూడలి వద్ద నిలిచిపోయిన కొత్తపేట కాలువ నిర్మాణం పూర్తికి నిధులు మంజూరు చేస్తామన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నేతలు

గరివిడి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్న తీరును కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ నూతన కమిటీలు పాటుపడాలని ఎమ్మెల్యే కళా వెంకటరావు అన్నారు. తెదేపా జిల్లా కమిటీలో గరివిడి మండలం నుంచి నియమితులైన విజయనగరం పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు వెంపడాపు రమణమూర్తి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ముల్లు రమాదేవి గురువారం రాజాంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలతో మమేకమై పార్టీ ప్రతిష్ఠ పెంపు కోసం కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న పట్టణవాసులు

రాజాం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ తెలిపారు. గురువారం రాజాంలోని పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. సారధి గెడ్డ వద్ద శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని పట్టణవాసులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మొత్తం 20 వినతులు అందాయి. పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం కార్యకర్తే అధినేత కార్యక్రమంలో మాట్లాడారు. నాయకులు గురవాన నారాయణరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, వంగా వెంకటరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

కె.శ్రీను ఐ.సుమంత్ కె.లోకేష్ సీహెచ్.మరళీ

రాజాం, న్యూస్‌టుడే: కర్నూలులోని పంచలింగాల గ్రామంలో ఈనెల 26 నుంచి మూడురోజుల పాటు రాష్ట్రస్థాయి 72వ సీనియర్ మెన్ స్టేట్ మీట్ జరగనుంది. దీనిలో విజయనగరం జిల్లా జట్టు తరఫున కబడ్డీ పోటీలకు రాజాంకు చెందిన కె.శ్రీను, ఐ.సుమంత్, కె.లోకేష్, సీహెచ్.మరళీ ఎంపికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

ఘనంగా శ్రీవారి సేవ.. గజపతినగరం: ధనుర్మాసం అన్నకూటోత్సవంలో భాగంగా గురువారం గజపతినగరం బజారు కూడలిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుప్పావడ సేవ నిర్వహించారు. స్వామిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రసాదంపై ఏడు కొండల ఆలయాల నమూనా ఏర్పాటు చేశారు.

చీపురుపల్లి: ఆంధ్రా బాప్టిస్టు చర్చిలో క్రీస్తు జననంపై బొమ్మల కొలువు

రాజాం: ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

బొబ్బిలి: బాల ఏసు జననం

ఏసు మార్గం అనుసరణీయం

రాజాం: గాయత్రీ కాలనీలో కొవ్వొత్తులతో..

న్యూస్‌టుడే బృందం: ఏసు మార్గం అనుసరణీయమని వక్తలు పేర్కొన్నారు. క్రిస్మస్ సందర్భంగా గురువారం బొబ్బిలి, రాజాం, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని వాడవాడలా వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు ఏసు జననం గురించి వివరించారు. చర్చిలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. ఏసు జననంపై ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులు ఆకట్టుకున్నాయి.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి డివిజన్ పరిధిలోని 33 కేవీ లైన్‌లో విద్యుత్తు నిర్వహణ పనులు చేపడుతున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ రఘు తెలిపారు. రంగరాయపురం, ఎం.బూర్జివలస, జి.రంగరాయపురం, చల్లరాయవలస గ్రామాలకు అంతరాయం కలుగుతుందన్నారు. ★ మెంటాడ: ఇద్దనవలస ఉపకేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా ఉండదని ఈఈ రఘు, డీఈఈ శివకుమార్ తెలిపారు. ఉపకేంద్రం పరిధిలోని 33/11 కేవీ లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగించే ప్రక్రియ చేపట్టనున్నట్లు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఏళ్లుగా.. అసంపూర్తిగా..!

గుర్ల మండలం జమ్ము గ్రామంలో ఏళ్ల క్రితం ప్రారంభించిన అంగన్‌వాడీ భవన నిర్మాణం నేటికీ అసంపూర్తిగా మిగిలిపోయింది. గతంలో రూ.4 లక్షలతో పనులు మొదలు పెట్టారు. బిల్లుల జాప్యం కారణంగా గుత్తేదారు నిర్మాణాన్ని మధ్యలోనే ఆపేశారు. ప్రస్తుతం గోడలపై మొక్కలు పెరిగిపోయాయి. విషయం సీడీపీవో ఆరుద్ర వద్ద ప్రస్తావించగా.. అవసరమైన నిధుల గురించి జిల్లా అధికారులకు తెలియజేశామన్నారు. - న్యూస్‌టుడే, గుర్ల

ఆదమరిస్తే.. అంతే సంగతి

రేగిడి మండలంలోని మద్దువలస కుడి ప్రధాన కాలువపై ఏపీపురం వద్ద ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. దీని రైలింగ్ కొంతమేర విరిగిపోయింది. పోరాం, ఉనుకూరు గ్రామాలకు చెందిన విద్యార్థులు నిత్యం దీనిపైనుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం సంభవిస్తుంది. గతంలో ఇక్కడ స్నానానికి దిగి మృత్యువాత పడిన ఉదంతాలూ ఉన్నాయి. మరమ్మతులు చేపట్టి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. విషయాన్ని మద్దువలస డీఈ నాగేశ్వరరావు వద్ద ప్రస్తావించగా.. చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, రేగిడి

దయగలగోడ నిర్వహణ గొప్పవిషయం

దుస్తులు అందజేస్తున్న నాగపూర్ ఉపాధ్యాయులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని పాత బొబ్బిలి బస్టాండ్ వద్ద నున్న యంగ్ మెన్ హ్యాపీ క్లబ్ అధ్యక్షుడు, గ్రామ యువత ఏర్పాటు చేసిన దయగలగోడ నిర్వహణను నాగపూర్‌కు చెందిన పలువురు ఉపాధ్యాయులు మెచ్చుకున్నారు. ఒకరికి పనికిరాని వస్తువులు మరొకరికి ఉపయోగపడేలా ఆరేళ్లుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతుండడం గొప్పవిషయమన్నారు. ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, అనీల్, సుజయ్, సారిక, పుష్ప కుటుంబాలతో పార్వతీపురం వెళ్తూ మార్గం మధ్యలో బొబ్బిలిలోని దయగలగోడను సందర్శించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకుని వచ్చామని తెలిపారు. వారి వద్ద ఉన్న కొన్ని దుస్తులను అందజేశారు.

మానవతా విలువలపై అవగాహన

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో భాగంగా గురువారం పూడివలసలో మానవతా విలువలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పలు కుటుంబాలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్యం, ఉపాధికి సంబంధించిన వివరాలు సేకరించారు. ఎన్‌ఎస్‌ఎస్ పీవో సూర్యనారాయణ, గ్రంథాలయాధికారి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

భూముల సమస్య పరిష్కారానికి చర్యలు

వంగర, న్యూస్‌టుడే: వంగర మండలంలో ఇనాం భూముల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు తహసీల్దారు పిన్నింటి రామారావు గురువారం తెలిపారు. వంగర మండలం సీతాదేవిపురంలోని భూములను పరిశీలించి, రైతులతో మాట్లాడారు.

అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలతో పాటు రైస్ మిల్లుల్లో ఎటువంటి అక్రమాలు జరిగినా ఉపేక్షించేది లేదని గంట్యాడ తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి అన్నారు. గురువారం గంట్యాడ సీఎస్‌డీటీ మూర్తి ఆధ్వర్యంలో మండలంలోని పలు చోట్ల రైస్‌మిల్లులు, రైతు సేవాకేంద్రాలను పరిశీలించారు.

తిరుపతిరావుకు నేతల నివాళులు

రామభద్రపురం, న్యూస్‌టుడే: సాలూరు సమితి మాజీ అధ్యక్షుడు గంట తిరుపతిరావు అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. గురువారం బూసాయివలసలో అంత్యక్రియలు జరిగాయి. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే బేబీనాయన, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర, మాజీ ఎమ్మెల్యేలు శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, ఆర్.పి.భంజ్‌దేవ్, మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, మాజీ జడ్పీ ఛైర్మన్ వాకాడ నాగేశ్వరరావు తదితరులు తిరుపతిరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి పట్టణంలోని జి.అగ్రహారంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయానికి సర్పంచి మంగళగిరి సుధారాణి, శ్రీనివాస్ దంపతులు రూ.10 వేలు విరాళాన్ని అందజేశారు. గురువారం చీపురుపల్లిలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

ఉపాధ్యక్షుడికి అభినందన

వంగర, న్యూస్‌టుడే: విజయనగరం పార్లమెంటు తెదేపా ఉపాధ్యక్షుడిగా బొత్స వాసుదేవరావునాయుడు నియమితులయ్యారు. కష్టానికి తగ్గ ఫలితం లభించిందని తెదేపా మండలాధ్యక్షుడు పిన్నింటి మోహనరావు, ఎల్.కృష్ణమూర్తి, ఉదయాన మురళీకృష్ణ, సాదెం అప్పలనాయుడు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం వాసుదేవరావునాయుడును అభినందించారు.

రూ.3.74 కోట్లు.. 18 వాణిజ్య సముదాయాలు

న్యూస్‌టుడే- బొబ్బిలి

గత ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. అయిదేళ్లూ కనీసం పట్టించుకోలేదు. దీంతో రైతులకు తిప్పలు తప్పలేదు. పొలాలకు వెళ్లేందుకు ప్రతిపాదించిన అనుబంధ రహదారులు కూడా కార్యరూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వం ఏఎంసీలను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తోంది. బొబ్బిలి ఏఎంసీ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు పాలకవర్గం అడుగులు వేసింది.

రైతులకు ఉపయోగపడేలా సుమారు రూ.3.74 కోట్లతో పనులు చేసేందుకు ప్రతిపాదించారు. మార్కెట్ కమిటీ ప్రహరీని అనుసరించి 18 వాణిజ్య సముదాయాల నిర్మాణం చేపట్టనున్నారు. అయిదు గోదాములకు మరమ్మతులు చేస్తారు. భవిష్యత్తులో తెర్లాంలో వెయ్యి మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణం.. రామభద్రపురం యార్డులోని గోదాము ఆధునికీకరణ పనులకు మరో రూ.2 కోట్లతో ప్రతిపాదనలు చేయనున్నారు.

రైతుబజారు కీలకం..

బొబ్బిలిలో రైతు బజారు లేదు. పట్టణం అభివృద్ధి చెందుతున్నా.. వినియోగదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. నిధులున్నా స్థలం లేక నిర్మించలేకపోతున్నామని మార్కెట్ కమిటీ అధికారులు చెబుతున్నారు.

రైతు బజారుకు ప్రతిపాదించిన స్థలం

ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించాలి. వ్యవసాయ శాఖ ఏడీ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. మార్కెట్ కమిటీ నిధులతో నిర్మించాలని ఎమ్మెల్యే బేబినాయన గతంలో ప్రతిపాదించారు. రామభద్రపురం కూరగాయల మార్కెట్‌లోనూ రైతుబజారు నిర్మాణానికి గతంలో ప్రతిపాదించారు.

ఉన్నతాధికారులు ఆమోదించాలి..

మార్కెట్ కమిటీల ఆదాయం రైతుల సౌకర్యాలకు ఖర్చు చేయాలి. ఆ దిశగా కొన్ని ప్రతిపాదించాం. కమిటీ ఆదాయ వనరులు పెంచుకునేందుకు వాణిజ్య సముదాయాల నిర్మాణం, గోదాముల మరమ్మతులకు రూ.3.74 కోట్లతో ప్రతిపాదించాం. ఉన్నతాధికారులు ఆమోదిస్తే పనులు ప్రారంభిస్తాం. - **ఎం.కాళీశ్వరరావు, కార్యదర్శి, మార్కెట్ కమిటీ, బొబ్బిలి**

వాజ్‌పేయీ ఆశయ సాధనకు కృషి

వాజ్‌పేయీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

గజపతినగరం, న్యూస్‌టుడే: వాజ్‌పేయీ ఆశయ సాధనకు భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని, కార్యకర్తలు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దొగ్గ దేముడు అన్నారు. గురువారం వాజ్‌పేయీ జయంతి సందర్భంగా గజపతినగరంలో చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. మండలాధ్యక్షుడు భాస్కరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఏడుకొండలు పాల్గొన్నారు. ★ బొబ్బిలి: వాజ్‌పేయీ పారదర్శకపాలన అందించారని భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుల్లెల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ముగడ అనిల్‌కుమార్ అన్నారు. బొబ్బిలిలోని భాజపా కార్యాలయంలో వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆర్‌ఎస్‌ఎస్ మాజీ జిల్లా సంఘ చాలక్ పెంట స్వామినాయుడు, చెలికాని కేశవ, ఓబీసీ కార్యదర్శి కృష్ణమాచారి, లీగల్ సెల్ ప్రతినిధి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

తెంటు కుటుంబానికి ఎంపీ పరామర్శ

బాడంగి, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే తెంటు జయప్రకాశ్ భార్య, బుడా ఛైర్మన్ లక్ష్మణనాయుడు తల్లి సత్యవతమ్మ ఇటీవల మృతి చెందారు. గురువారం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు బాడంగి మండలం ముగడ గ్రామంలో తెంటు కుటుంబసభ్యులను పరామర్శించారు. ★ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ అన్నారు. విలేకరులతో మాట్లాడారు. అయిదేళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి వేట కొడవళ్లతో కేకు కోయడమేంటని ప్రశ్నించారు.

విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడ మండలం పెణసాం గ్రామంలో విద్యుత్తు నియంత్రిక ఏర్పాటుతో లోఓల్టేజీ సమస్య పరిష్కారమైందని గంట్యాడ విద్యుత్తుశాఖ ఏఈ శ్రీనివాసరావు అన్నారు. గత కొంత కాలంగా గ్రామస్థులు లోఓల్టేజీ సమస్యతో తీవ్ర అవస్థలు పడేవారని, విద్యుత్తు శాఖ అధికారులకు ఫిర్యాదు ఇవ్వడంతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో 23 కేవీ నియంత్రిక ఏర్పాటు చేశామన్నారు.

గోశాలకు పశువుల తరలింపు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని రహదారులపై తిరుగుతున్న పశువులను ప్రత్యేక వాహనంలో సింహాచలంలోని గోశాలకు గురువారం తరలించినట్లు పురపాలిక కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు అన్నారు. ఈనెల 23న కొన్నింటిని గోశాలకు తరలించినప్పటికీ యజమానుల్లో మార్పు రావడంలేదన్నారు. ఇకపై రోడ్లపై వదిలితే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకనైనా యజమానులు ఆవులను కట్టడి చేయాలని సూచించారు.

సర్వీసు రహదారి నిర్మాణం పూర్తి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: విజయనగరం- పాలకొండ ప్రధాన రహదారిలో చీపురుపల్లి ఆర్వోబీ వద్ద సర్వీసు రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేశారు. వంతెన నిర్మాణంలో భాగంగా చీపురుపల్లి వైపు కాంక్రీటు గోడ నిర్మిస్తే కొత్తఅగ్రహారం, రిక్షాకాలనీకి వెళ్లేందుకు మార్గం మూసుకుపోతుందంటూ స్థానికులు కొన్నాళ్ల కిందట ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పనులకు ఆటంకం కలిగింది. ఎమ్మెల్యే చొరవతో ర.భ.శాఖ అధికారులు స్పందించారు. రైల్వే నిధులతో కరూర్ వైశ్యా బ్యాంకు నుంచి సర్వీసు రోడ్డు నిర్మించారు.

దారి ఇలా.. గమ్యం చేరేదెలా?

గంట్యాడ మండలం పెణసాం, నీలావతి మీదుగా విజయనగరం వెళ్లే ప్రధాన రహదారి భారీ గుంతలతో అధ్వానంగా దర్శనమిస్తోంది. మలుపుల వద్ద మరింత దారుణంగా ఉంది. కొన్ని చోట్ల కల్వర్టులు పూర్తిగా శిథిలమయ్యాయి. రాకపోకలు సాగించే సమయంలో తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగక ముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం పీఆర్ ఏఈ కృష్ణమూర్తి వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా.. ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

నూతన కార్యవర్గం ఎన్నిక

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించారు. సంఘం అధ్యక్షుడిగా బి.ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్.తారకేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా జె.రాజేశ్వరి, కోశాధికారిగా ఎం.కిశోర్, సంయుక్త కార్యదర్శిగా పి.అప్పలరాజు ఎన్నికయ్యారు. ఏపీపీఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సింహాచలం, రాష్ట్ర కార్యదర్శి కె.మన్మథరావు, సమన్వయకర్త రామ్మోహనరావు, జిల్లా అధ్యక్షుడు గట్టి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

రవికుమార్‌ను సత్కరిస్తున్న సంఘ నేతలు

గరివిడి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యూటీఎఫ్ పనిచేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు అన్నారు. గరివిడిలో గురువారం మండల నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా కోట్ల రమణ, గౌరవాధ్యక్షుడిగా ఎ.కనకేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఐక్య సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా జి.పద్మజ, పి.బాబ్జీ ఎన్నికయ్యారు. సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.సత్యశ్రీనివాస్, గొర్లె పద్మావతి, జిల్లా ఎన్నికల పరిశీలకులు రఘునాథరాజు, ఎం.అప్పలనాయుడు పాల్గొన్నారు.

పట్టణం.. దోమలకు ఆవాసం

రాజాం పట్టణ పరిధిలోని ఆదర్శనగర్ రెండో లైనులో మురుగు కాలువలు లేక పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. కాలువల నిర్వహణ లేకపోవడంతో ఇళ్ల ముందే మురుగు నిలిచిపోతోంది. దీని వల్ల దోమల బెడద ఎక్కువై అనారోగ్యాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. విషయాన్ని కమిషనర్ రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

వేణుగోపాలుడికి తిరుప్పావడ సేవ

జామి, న్యూస్‌టుడే: మండలంలోని అన్నమరాజుపేట పంచాయతీ పుష్పగిరి వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా తిరుప్పావడ సేవ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు రవి స్వామి 108 కిలోల చిత్రాన్నం రాసిగాపోసి నివేదించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం గోదాదేవిని పల్లకీలో గ్రామ తిరువీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

● ఎన్సీఎస్ : ఛాంపియన్ ● శ్రీకృష్ణ : ఈషా ● ఆదిత్య : దండోరా ● లీలా మహల్ : వృషభం ● రంజనీ స్క్రీన్- 1 : అవతార్ ● శివరంజనీ స్క్రీన్-2 : అఖండ 2, ఫెయిల్యూర్ బాయ్స్ ● హిమగిరి : శంబాల ● సప్తగిరి : అఖండ 2 – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

వచ్చే నెలలో ఎన్జీజీవో జిల్లా శాఖ ఎన్నికలు

విజయనగరం అర్బన్: ఏపీఎన్జీజీవో జిల్లా శాఖ ఎన్నికలు వచ్చే జనవరి 11న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి ఎం.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈనెల 30న సంఘం కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసులు, డా.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి కృష్ణ పరిశీలకుడిగా వ్యవహరిస్తారని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

? దుప్పాడ నుంచి జొన్నవలస వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. - స్థానికులు
● చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ
– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

? నగరంలోని పాల్‌నగర్ చివరి లైన్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. - స్థానికులు
● సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. - కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

గోదాదేవికి కుంకుమ పూజలు

కొత్తవలస, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా పట్టణంలోని కుమ్మరవీధి ఆనందాశ్రమం వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవికి గురువారం కుంకుమ పూజలు నిర్వహించారు. ఆశ్రమం నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు పి.శ్రీనివాస్, ప్రశాంత్ భక్తులతో పూజలు చేయించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కొత్త ప్రతిపాదనలు.. ప్రగతి పరుగులు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో 15వ ఆర్థిక సంఘ నిధులతో ప్రతిపాదించిన పనులు వివిధ కారణాలతో చేపట్టలేదు. గతంలో మార్గదర్శకాలకు అనుగుణంగా లేక ఆగిపోయాయి. మళ్లీ కొత్తగా కొన్ని పనులకు ప్రతిపాదించారు. దీంతో నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టనుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వీటికి సంబంధించిన యాక్షన్ డెవలప్‌మెంట్ ప్లాన్ (ఏడీపీ)ని నగర పాలక సంస్థ తయారు చేసి ఎస్ఈ ద్వారా ఈఎన్‌సీకి, అక్కడి నుంచి డీఎంఏకు పంపించేందుకు ఇటీవల జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆమోదం తీసుకున్నారు.

ఆమోదానికి పంపించనున్నాం..

15వ ఆర్థిక సంఘ నిధులకు సంబంధించి రద్దయిన, నిలిచిపోయిన వాటికి కొత్త ప్రతిపాదనలకు కౌన్సిల్ ఆమోదం తీసుకుంది. మొత్తం రూ.6.79 కోట్ల విలువైన పనులకు ఏడీపీ తయారు చేసింది. దీనిని ఎస్ఈపీహెచ్ ద్వారా డీఎంఏకు పంపించనున్నాం. త్వరలో టెండర్లు పిలిచి పూర్తి చేస్తాం. – పి.నల్లనయ్య, కమిషనర్

తోటపాలెంలో ప్రతిపాదించిన కాలువ

ఇవీ మార్పులు..

15వ ఆర్థిక సంఘం 2020-21 ఏడాది రెండో విడత అన్‌టైడ్ గ్రాంట్ కింద 17వ డివిజన్ పార్కు గేట్ కూడలి రిటైనింగ్ గోడ నిర్మాణానికి రూ.6 లక్షలతో ప్రతిపాదించారు. ఇప్పుడు దాని స్థానంలో తోటపాలెం ఎంపీయూపీ పాఠశాల నుంచి స్వర్గధామం వరకు సీసీ డ్రైన్‌ను నిర్మించనున్నారు. ● 2020-21 రెండో ఇన్‌స్టాల్‌మెంట్ టైడ్ గ్రాంటు నిధులు రూ.1.25 కోట్లతో రద్దు చేసిన వాటి స్థానంలో వేరేవాటికి సిఫార్సు చేశారు. ● 2024-25కి ఒకటో విడతగా విడుదలైన టైడ్, అన్‌టైడ్ రూ.3,42,48,026 నిధులతో 24 పనులకు సంబంధించిన కొత్త వాటికి ఏడీపీ తయారు చేసి పంపించనున్నారు.

➤ 2022-23 ఒకటో విడత అన్‌టైడ్ గ్రాంట్ కింద రూ.58.64 లక్షలతో 12 పనులు మంజూరు కాగా కొత్తగా ఆరింటికి ప్రతిపాదించారు. రెండో విడతలో రూ.13 లక్షలతో ఒక దానికి, 2023-24 ఒకటో విడతలో 3 పనుల్లో రెండింటికి, 2021-22 ఒకటి, రెండో విడతలో రూ.3 లక్షలతో ఒకదానికి, 2020-21 రెండో విడత అన్‌టైడ్ గ్రాంట్ కింద రూ.41 లక్షలతో ప్రతిపాదించిన ఒక పని ఉంది. ఈ విధంగా రూ.1,22,42,718తో కొత్తగా ఏడీపీ తయారు చేసి పంపించనున్నారు. 2023-24 అన్‌టైడ్ నిధులు రూ.56.87 లక్షలతో అయిదింటిని ఏడుకు మార్చారు. మరో రూ.30 లక్షలతో కొన్ని మారాయి. ఇవన్నీ కూడా 2026 మార్చిలోగా పూర్తి చేయాల్సి ఉంది.

గురజాడ గృహ మరమ్మతులకు సహకరించండి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు సమస్య వివరిస్తున్న గురజాడ వారసులు

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: భవిష్యత్తు తరాల తలరాత మార్చే దిశగా తన కలంతో దిశానిర్దేశం చేసిన మహాకవి గురజాడ వెంకట అప్పారావు గృహం నిరాదారణకు గురవుతోంది. ఇటీవల ఇక్కడ దొంగలు పడి తలుపులు, సామగ్రి ధ్వంసం చేశారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఈ భవనం శిథిలం కావడంపై రచయితలు, సాహితీవేత్తలు, పండితులు, నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం గృహం నిర్వాహకులు, అప్పారావు వారసులు గురజాడ ఇందిర, ప్రసాద్ నగరంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కలిసి మరమ్మతులు చేయించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

ఉద్యోగులు సమాజాభివృద్ధికి కృషి చేయాలి

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు, సభ్యులు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉన్నతోద్యోగాల్లో ఉన్నవారు పద్మశాలీల సమాజాభివృద్ధికి కృషి చేయాలని పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం(పీఈడబ్ల్యూఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి వెంకటరావు కోరారు. గురువారం బడుకొండపేటలో డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. వెనుకబడిన వర్గాలకు చేయూతనివ్వాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగార్రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి ఆనందరావు, నాయకులు అప్పారావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పాలనాదక్షుడు వాజ్‌పేయీ

లక్కవరపుకోట, శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయీ శతజయంత్యుత్సవాలు మండలంలోని గనివాడలో గురువారం నిర్వహించారు. భాజపా మండలాధ్యక్షుడు కోన మోహన్ ఆధ్వర్యంలో నేతలు జి.సత్యనారాయణ, బొడ్డు సత్యనారాయణ, అప్పారావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ● ఎస్.కోటలో సీనియర్ నాయకుడు దొడ్డి సూర్యారావు, చిరంజీవి యాదవ్, వేపాడ మండలాధ్యక్షుడు ఎల్.పవన్‌శర్మ నివాళులర్పించారు.

ఉపన్యాస పోటీల్లో ప్రతిభ

అధికారుల చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న బెరెఖ్య షారూన్

కొత్తవలస, న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయనగరం మహారాజా ప్రభుత్వ సంస్కృత పాఠశాలలో బుధవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆంగ్ల ఉపన్యాస పోటీలో ఆదర్శ పాఠశాల/కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థిని బెరెఖ్య షారూన్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ జి.ప్రసన్నలక్ష్మి గురువారం తెలిపారు. జిల్లా వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి ఆర్.నాగ రామ సుందరం, జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.సేధుమాధవన్ నుంచి ప్రశంస పత్రం, రూ.3 వేలు నగదు అందజేశారు.

అపూర్వ కలయిక.. ఆనంద వేడుక

జామి, న్యూస్‌టుడే: జామి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1979-80 ఏడాదిలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం భీమసింగి సమీపంలోని ఒక మామిడితోటలో కలిశారు. రొంగలి ఎర్నాయుడు సారథ్యంలో 46 ఏళ్ల తర్వాత వారంతా చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడిపారు. పెదతాడివాడ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం వి.వి.ఎ.నరసింగరావు, లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, రిటైర్డ్ ఆర్మీ అధికారి రొంగలి ఎర్నాయుడు సహా సుమారు 30 మంది హాజరయ్యారు.

మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలి

అవగాహన కల్పిస్తున్న సైకాలజిస్టు సూర్యనారాయణ

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని సీనియర్ సైకాలజిస్టు డాక్టర్ సూర్యనారాయణ అన్నారు. గురువారం పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పొందుతున్న మహిళా కానిస్టేబుల్ అభ్యర్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మానసిక ఆరోగ్యం బలంగా ఉన్నప్పుడే సమర్థమైన పోలీసింగ్ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామచంద్రరాజు, వైస్ ప్రిన్సిపల్ అప్పారావు, సీఐ మంగవేణి, ఆర్ఐ గ్రౌండ్ అధికారి శ్రీరామ్ పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: కార్యకర్తల సంక్షేమానికి అహర్నిశలు పనిచేస్తామని అండగా ఉంటామని ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. గురువారం ఎల్.కోటలో 'నా కార్యకర్త' కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి కేవీ రామ్‌ప్రసాద్, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ రత్నాజీ, పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే లలితకుమారి

బాలాజీనగర్‌లో సమస్యల కుప్పలు

బాలాజీనగర్‌లో కుప్పలుగా చెత్త

నగరంలోని 33వ డివిజన్ పరిధి బాలాజీనగర్‌లో సమస్యలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ● ఒకటి, రెండో లైన్లలోని ప్రధాన రహదారుల్లో కల్వర్టు పలకలు విరిగిపోయాయి. పాదచారులు, వాహన చోదకులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ● ఇందిరానగర్ దారిలో ఇటీవల వేసిన ప్యాచ్ వర్కు చేసినా పెచ్చులూడి రాళ్లు తేలిపోయాయి. వానొస్తే గుంతల్లో నీరు నిలుస్తోంది. ● న్యూసెంట్రల్ స్కూల్, బాలాజీనగర్ సచివాలయం, బాలాజీనగర్-2 మార్గాల్లో కల్వర్టు, కాలువలపైన పలకలు లేవు. ● బాలాజీనగర్ నుంచి శ్రీనివాస కళాశాల దారిలో తూనికలు, కొలతల శాఖ కార్యాలయం వద్ద చెత్తగుట్టలు పోగయ్యాయి. ● శ్రీచైతన్య కళాశాల మార్గంలోని ఉద్యానవనం అధ్వానంగా తయారైంది. ఆర్థిక పరమైన సమస్యలు వచ్చే ఏడాది బడ్జెట్‌లో పెట్టి చేస్తామని, ఆర్థికేతరమైనవి తక్షణమే పరిష్కరిస్తామని కమిషనర్ పి.నల్లనయ్య తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

మురుగు పరుగు.. నిర్వహణ కనుమరుగు

శ్రీనివాసనగర్‌లో కాలువల పరిస్థితి

నగరంలోని 29వ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ ప్రాంతంలో అపార్టుమెంట్‌లు, ఇళ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నా అందుకు తగ్గట్టు సౌకర్యాలు లేవు. నాలుగు లైన్లలో డ్రైనేజీ సమస్య వేధిస్తోంది. ఆయా భవనాలకు సంబంధించిన కాలువలు ఎవరికి వారే నిర్మించుకుంటున్నారు. ప్రధాన కాలువకు అనుసంధానం జరగక ఖాళీ స్థలాల్లోకి మురుగు చేరుతోంది. దోమలు పెరిగి రోగాలు వ్యాపిస్తున్నాయి. ● కుక్కలు, పందుల బెడద ఉంది. డెబ్రిస్, చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. శ్రీనివాసనర్‌లో వీధి దీపాల నుంచి వెలుతురు తక్కువ వస్తోంది. ● టౌన్‌సెంటర్ లేఅవుట్, కృష్ణరాజపురం, శార్వాణీ నగర్‌లోని పార్కులు అభివృద్ధి చేయాల్సి ఉంది. శ్రీనివాసనగర్‌లో బీటీ దారులు నిర్వహణ లేక పాడయ్యాయి. ● పీఎస్ఆర్ కాలనీ, ఎంఎస్ఎన్ కాలనీల్లో పాత కాలువలే ఉన్నాయి. కొత్తవి నిర్మించాలి. పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పి.నల్లనయ్య తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

లోకరక్షకుడు.. కరుణామయుడు

నెల్లిమర్లలో విద్యుత్తు కాంతుల్లో..

మంగళపాలెంలో ఏర్పాటు చేసిన భారీ క్రిబ్

చిన్నారులకు కేకు తినిపిస్తున్న ఫాదర్లు

లోకరక్షకుడు, శాంతిదూత ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను క్రైస్తవ సోదరులు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. బుధవారం అర్ధరాత్రి నుంచే పలు చర్చిల్లో ప్రార్థనలు, ప్రత్యేక ప్రార్థనలు, సువార్త సందేశాలు చేపట్టారు. ర్యాలీలు, పాటలు, వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. పలు చర్చిలు విద్యుద్దీప కాంతుల సోయగాలు విరజిమ్మాయి. – న్యూస్‌టుడే బృందం

ఎస్.కోట: ఆర్సీఎం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవ సోదరులు

విద్యుత్తు అలంకరణలో రోమన్ కేథలిక్ చర్చి

క్రీస్తు సందేశమిస్తున్న క్రైస్తవ పెద్దలు

వేపాడలో బాలయేసు ప్రతిమలు

స్పందనకు వందనం

రూ.91 లక్షలతో కల్వర్టు పనులు

వేపాడ, న్యూస్‌టుడే: కొత్తవలస - ఆనందపురం రహదారిలో కేఆర్‌పేట వద్ద కల్వర్టు పనులను జీవీఎంసీ అధికారులు గురువారం ప్రారంభించారు. ఇది శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికుల ఇబ్బందులపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు వెలువడ్డాయి. స్పందించిన అధికారులు రూ.91 లక్షలు మంజూరు చేశారు.

చెత్త తొలగింపు

విజయనగరం పట్టణం: స్థానిక పాతబస్టాండ్ ప్రధాన దారి పాత పెట్రోల్ బంకు వద్ద గుట్టలుగా పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. 'ఈనాడు'లో ఈ నెల 21న 'సమస్యల వలయం.. పాత బస్టాండ్ ప్రాంతం' శీర్షికతో ప్రచురితమైన కథనానికి ప్రజారోగ్య అధికారి కె.సాంబమూర్తి స్పందించి చర్యలు తీసుకున్నారు.

దీపాలు సరిచేశారు

లక్కవరపుకోట: కళ్లేపల్లి, పూడివానిపాలెం, లింగంపేట, మార్లాపల్లి, సంతపేట, ఎల్.కోట గ్రామాల్లో వీధి దీపాలను ఆ శాఖ ఇంజినీరింగు అధికారి జి.వెంకటసత్యం సరి చేయించారు. సమస్యపై 'నిత్యం వెలుగులు.. పట్టించుకునే వారెవరు' శీర్షికతో ఈనాడులో చిత్రవార్త ప్రచురితమవడంతో స్పందించి చర్యలు చేపట్టారు. అవసరమైన చోట కొత్తతీగలు, సామగ్రి అమర్చారు.

మంచినీటి పథకానికి మరమ్మతులు

జామి: లక్ష్మీపురంలోని రక్షిత మంచినీటి పథకం ట్యాంకు మెట్లు బాగు చేశారు. సమస్యపై ఈనాడులో చిత్ర వార్త ప్రచురితం కావడంతో స్పందించిన అధికారులు నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేశారు. తాగునీరు సరఫరా చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ పార్వతి తెలిపారు.

రహదారి నిర్వహణకు రూ.1.81లక్షలు

ఎల్.కోట: సంతపేట నుంచి ముసిరాం రహదారికి ఎట్టకేలకు నిర్వహణ పనులకు శ్రీకారం చుట్టారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో పలుమార్లు ఈనాడులో కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన అధికారులు రూ.1.81 లక్షలు మంజూరు చేసినట్లు ఇంజినీరింగు అధికారిణి ఎల్లమ్మ తెలిపారు. పనులు చేపడతామన్నారు.

ఆర్థిక చేయూత

పూసపాటిరేగ: మండలంలోని ముంజేరుకు చెందిన డి.రామారావు మృతి చెందగా గురువారం ఆయన అంత్యక్రియల నిమిత్తం కొవ్వాడ సర్పంచి కె.రఘు రూ.20 వేలు నగదును ఆయన కుటుంబసభ్యులకు అందజేశారు. జనసేన కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదంపై కేసు

కొత్తవలస: గాంధీనగర్‌కి చెందిన గాడి అప్పారావును ఈనెల 23న ఎల్.కోట మండలం జమ్మాదేవిపేటకు చెందిన ద్విచక్ర వాహనదారుడు విశాఖపట్నం -అరకు రహదారిలో ఢీకొట్టడంతో కాలు, చేయి విరిగాయి. బాధితుడి కుమారుడు సురేష్ ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు సీఐ సీహెచ్.షణ్ముఖరావు తెలిపారు.

మరో ఘటనలో.. చింతలపాలేనికి చెందిన నూనెల సింహాచలం(69) గతనెల 22న ఉదయం టీ తాగడానికి వెళ్తుండగా వేపాడ మండలం బల్లంకికి చెందిన యువకుడు ద్విచక్ర వాహనంపై వస్తూ ఢీకొట్టాడు. ప్రమాదంలో గాయపడి వృద్ధుడు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాదరావు గురువారం తెలిపారు. సీసీ కెమెరాల ఆధారంగా యువకుడ్ని గుర్తించామన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

జామి: శ్రీవెంకటేశ్వర పుష్పగిరి కంటాసుపత్రి ఆధ్వర్యంలో భీమసింగిలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సభ్యులు మురళి, వెంకటరమణ తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. ● కొత్తవలస: శ్రీగురుదేవ మల్టీ సూపర్‌స్పెషాల్టీ ఆసుపత్రి ప్రాంగణంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక

విజయనగరం అర్బన్: తెదేపా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిమిడి నాగార్జున, ప్రసాదుల వరప్రసాద్ సోమవారం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. కొండపల్లి భాస్కర నాయుడు ఉన్నారు.

శ్రీనివాసరావుకు అభినందన

జామి: విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ తెదేపా అధికార ప్రతినిధిగా నియమితులైన మండలంలోని విజినిగిరికి చెందిన కొమ్మినేని శ్రీనివాసరావును మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అభినందించారు. తెదేపా సీనియర్ నాయకుడు కొండపల్లి కొండబాబు, తెదేపా మండల అధ్యక్షుడు పి.స్వామినాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పైడిరాజు తదితరులు అభినందనలు తెలియజేశారు.

లక్ష్మీనరసింహరాజు మృతికి సంతాపం

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా కార్యాలయ కార్యదర్శి రాజేష్‌బాబు తండ్రి పూసపాటి లక్ష్మీనరసింహరాజు(81) గురువారం జొన్నవలసలో మృతిచెందారు. గురువారం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు తదితరులు సంతాపం తెలిపారు.

కాలనీలు.. సమస్యల వాకిళ్లు

నగరంలోని స్థానిక భగవాన్‌నగర్, వినాయకనగర్, సంపత్ వినాయకనగర్, నాయుడు కాలనీ నటరాజ్ కాలనీ, షిర్డీసాయి కాలనీ, సింహాద్రినగర్‌లో సమస్యలు తిష్ఠ వేశాయి. పెద్దచెరువు అదనపు నీటి పారుదల కాలువ వద్ద రక్షణ గోడలు లేవు. రహదారులపై వేగనియంత్రికలు లేవు. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతోంది. వీధిదీపాలు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల మట్టిదారులే దర్శనమిస్తున్నాయి. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పి.నల్లనయ్య తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ఇంటింటి కుళాయిలు ఎప్పుడో?

నగరంలోని కాళీఘాట్, దండుమారమ్మ, కామాక్షినగర్ తదితర కాలనీల్లో మౌలిక సదుపాయాల్లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇంటింటి కుళాయిలు లేవు. కాళీఘాట్ కాలనీలో పార్కు నిర్వహణ లేక దారుణంగా మారింది. దండుమారమ్మ రెసిడెన్సీలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వీధి దీపాలు వెలగడం లేదు. కుక్కలు, పందుల బెడద ఎక్కువగా ఉంది. దండుమారమ్మ కోవెల వెనక కల్వర్టు విరిగిపోయింది. ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని కమిషనర్ పి.నల్లనయ్య తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ట్యాంకు శిథిలం.. అనుక్షణం భయం

జామి మాధవరాయమెట్ట మంచినీటి ట్యాంకు ఏళ్ల నాటిది కావడంతో శిథిలావస్థకు చేరుకుంది. మెట్లు పాడై ట్యాంకు శుభ్రం చేసేందుకు వెళ్లలేని పరిస్థితి. దీనివల్ల కలుషిత నీరు సరఫరా అయ్యే అవకాశం ఉంది. కాలనీవాసులకు ఇదే ఆధారం కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. బాగు చేసి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. సిమెంట్ లైనింగ్ సైతం పాడైంది. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పార్వతి వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, నిధులొస్తే మరమ్మతులు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, జామి

కనకమహాలక్ష్మికి కుంభాభిషేకం

విజయనగరంలోని సిటీబస్టాండ్ అభయాంజనేయ స్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి గురువారం కుంభాభిషేకం నిర్వహించారు. మార్గశిర మాస ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి వేకువజామున పంచామృతాభిషేకాలు అనంతరం మహిళలతో అన్నంతో కుంభాభిషేకం వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల మహిళలు వచ్చి పూజించారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

నీరు నిలిచి అవస్థలు

ఎస్.కోట మండలం కిల్తంపాలెం పంచాయతీ శివారు భర్తాపురం కాలనీలో సచివాలయం ఎదురు వీధిలో మురుగు కాలువ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాడుక, మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయని, దుర్వాసన, దోమలతో అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి కాలువ నిర్మించలేదన్నారు. పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడుతూ మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదిస్తామన్నారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

(c) eenadu

పల్లె ఆరోగ్యానికి పండగ

మెరుగవనున్న సేవలు

131 భవనాల నిర్మాణానికి నిధులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: గత పాలనలో జిల్లాలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ పేరుతో ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టారు. అప్పట్లో ప్రభుత్వం గుత్తేదారులకు సకాలంలో నిధులు ఇవ్వకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని పూర్తి చేయడంతో పాటు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు నిధులు ఇచ్చింది.

రాయకుదురులో మధ్యలో నిలిచిపోయిన ఆరోగ్య కేంద్రం. దీని పూర్తికి రూ.10.50 లక్షలు విడుదల అయ్యాయి.

ప్రభుత్వం జిల్లాలో మధ్యలో నిలిచిపోయిన 104 ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలకు జాతీయ హెల్త్ మిషన్ నిధులు రూ.14.34 కోట్లు విడుదల చేసింది. వీటితో పాటు అవసరమైన గ్రామాల్లో ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌లో 12 భవనాలు మంజూరయ్యాయి. ఒక్కొక్కటి రూ.42 లక్షలతో నిర్మించనున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో మరో 15 భవనాలను రూ.36 లక్షలు చొప్పున నిర్మించనున్నట్లు జిల్లా పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఈఈ వెంకటరత్నం తెలిపారు. మార్చి చివరి నాటికి పనులు పూర్తి చేస్తామని చెప్పారు.

కొత్త భవనాలు అందుబాటులోకి వస్తే రోగులకు సౌకర్యాలు మెరుగవుతాయి. గర్భిణులు, బాలింతలు సేద తీరేందుకు అవకాశం ఉంటుంది. ప్రతి వారం నిర్వహించే ఇమ్యునైజేషన్ కార్యక్రమం, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు జనరల్ ఓపీ, బీపీ, మధుమేహం, ప్రాథమిక చికిత్సలు చేసేందుకు సిబ్బంది ఇబ్బందికి గురి కావాల్సిన అవసరం ఉండదు. విలువైన పరికరాలు, ఔషధాలకు భద్రత ఉంటుంది.

రైతన్నగా రామానాయుడు

పారతో గట్టు కొడుతున్న మంత్రి

పాలకొల్లు, న్యూస్‌టుడే: క్రిస్మస్ సెలవు కావడంతో మంత్రి నిమ్మల రామానాయుడు స్వగ్రామం పాలకొల్లు మండలం ఆగర్తిపాలెంలో గురువారం తన పొలంలో పార చేతబట్టి పనులు చేశారు. పవర్ టిల్లర్‌తో దమ్ము చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరూ ఖాళీ సమయంలో వ్యవసాయ పనులు చేస్తే.. రైతుల కష్టం ఏమిటో అర్థమవుతుందని అభిప్రాయపడ్డారు.

మువ్వల సవ్వడులై.. మురిపించే రవళై!

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం సందర్భంగా ఏలూరు వైఎంహెచ్ఏ హాలులో గురువారం పంచరత్న కృతులకు సేవా శాస్త్రీయ సంగీత, నృత్య మహోత్సవం నిర్వహించారు. తొలుత త్యాగరాజ స్వామి చిత్రపటానికి నిర్వాహకులు పుష్పాంజలి ఘటించారు. కళాదీపిక నృత్య అకాడమీ బాలికలు పంచరత్న కీర్తనలకు నృత్య ప్రదర్శనలిచ్చి ప్రేక్షకులను రంజింపజేశారు. వారి హావభావాలు, ముఖకవళికలు మంత్రముగ్ధుల్ని చేశాయి.

\- న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ

రైతేరాజు సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా! 6లో

అనుమతేనా.. ఆ ఒక్కటే అడగొద్దు

అనధికార లేఅవుట్లతో మోసపోతున్న సామాన్యులు

ఈనాడు డిజిటల్, భీమవరం, అత్తిలి గ్రామీణ, నరసాపురం, తణుకు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరి కల సొంతిల్లు.. అందుకే ఏళ్ల తరబడి పైసా పైసా కూడబెట్టుకుని ఓ స్థలం కొని తర్వాత ఇల్లు కట్టుకుందామనుకుంటున్నారు. కొందరు ఎలాంటి అనుమతుల్లేని లేఅవుట్ల యజమానులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి తలలు పట్టుకుంటున్నారు సామాన్యులు.

జిల్లాలోని లేఅవుట్లకు, వాణిజ్య సముదాయాల నిర్మాణానికి ఇడా అనుమతి పొందాలి. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా అక్రమ లేఅవుట్లు వెలిశాయి. గతంలో ఇడా పరిధిలో 72 చోట్ల 150 ఎకరాలకు పైగా అనధికార లేఅవుట్లు ఉన్నట్లు గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. వాటిని, అక్రమ లేఅవుట్లను పట్టించుకునే అధికారులు లేకపోవడంతో స్థలాల క్రయవిక్రయాలు జరిగిపోతున్నాయి. అవి కొన్న బాధితులు లబోదిబోమంటున్నారు.

అత్తిలి మండలంలోని 18 గ్రామాల్లో 70 లేఅవుట్లు ఉండగా 25 చోట్లే అనుమతులు ఉన్నాయి. మిగిలినవి అనధికారం. వాటిలో కొంతమంది స్థలాలు కొని ఇళ్లు కట్టుకుని నివాసముంటున్నారు. కొన్నింటికి అనుమతులు లేకపోవడంతో మురుగు డ్రెయినేజీలు, విద్యుద్దీపాలు, మంచినీరు, ఇతర సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

మొగల్తూరు మండలం పేరుపాలెంలో ఓ వ్యాపారి సెంటు రూ.4 లక్షల చొప్పున స్థలం కొని ఇల్లు కట్టారు. కరెంటు మీటరు కోసం విద్యుత్తు కార్యాలయంలో సంప్రదించగా లేఅవుట్‌కు అనుమతి లేనందున ఇవ్వలేదని చెప్పడంతో కంగుతిన్నారు. ఇల్లు పూర్తయి ఐదారు నెలలైనా గృహప్రవేశం చేయకుండా వదిలేశారు.

అత్తిలిలో లేఅవుట్

పెండింగ్‌లో ఉన్నాయంటూ.. ఏలూరులో ఉమ్మడి జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ఉంది. ఉన్నతాధికారులు రెండు మూడు అథారిటీలకు ఇన్‌ఛార్జులుగా ఉండటంతో కొంతకాలంగా సుమారు 80 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇదే అదనుగా ఇష్టానుసారంగా లేఅవుట్లు వేస్తున్నారు. తణుకు శివారులోని లేఅవుట్‌లో స్థలం కొనుగోలు చేసి అడ్వాన్స్ కూడా చెల్లించారు. ఇల్లు నిర్మించేందుకు రుణం కోసం బ్యాంకుకు వెళ్లగా అనుమతులు లేవని చెప్పడంతో చేసేది లేక, అడ్వాన్స్ తిరిగి ఇమ్మని అడగలేక మిన్నకుండిపోయినట్లు ఓ ఉద్యోగి వాపోయారు.

దారిలోకి వస్తాయి

అభివృద్ధికి రూ.32.33 కోట్లు

ఈనాడు డిజిటల్, భీమవరం, అత్తిలి గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో గుంతలమయంగా మారిన రహదారులకు మోక్షం కలగనుంది. రాష్ట్రంలో దారుల ఉన్నతీకరణ, గుంతలు పూడ్చేందుకు రూ.500 కోట్లు కేటాయించగా, అందులో జిల్లాకు రూ.32.33 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

జిల్లాలో 2022లో వచ్చిన వరదలకు 438 కి.మీ. మేర రహదారులు ఛిద్రమయ్యాయి. కొన్ని రోడ్లపై అడుగడుగునా గుంతలు పడటంతో తక్షణం మరమ్మతులు చేయాల్సి ఉన్నా.. గత పాలనలో తట్టెడు మట్టి కూడా వేయలేదు. జిల్లావ్యాప్తంగా 1569 కి.మీ. మేర ఉన్న రహదారుల్లో కూటమి ప్రభుత్వం వచ్చాక గతేడాది 51 ప్రధాన రహదారుల్లో 150.36 కిలోమీటర్ల మేర పనులు చేపట్టారు. రెండు నెలల కిందట రూ.46.50 కోట్లతో 544 కి.మీ. గుంతలు పూడ్చేందుకు అనుమతులు రావడంతో పనులు జరుగుతున్నాయి. తాజాగా రూ.32.33 కోట్లతో 71.11 కి.మీ పరిధిలోని 16 పనులకు నిధులు మంజూరు చేసింది.

వీటికి మోక్షం.. భీమవరం-ఎల్‌వీఎన్‌పురం (కొమరాడ, అనాకోడేరు మీదుగా), కొల్లేరు-భీమవరం, గొల్లలకోడేరు - నౌడూరు, మొగల్తూరు-బేతపూడి, యలమంచిలి-సిరగాలపల్లి, పాలకొల్లు-కాజా, మంచిలి-కోడూరు, కొలమూరు-కొండేపూడి, కవిటంపాకల-మాలవానితిప్ప, కొమ్ముచిక్కాల-మాడుగుపోలవరం, కాజా-కలగంపూడి, మార్టేరు-వడలి, పెనుమంట్ర-వీరవాసరం నుంచి పడమటిపాలెం (పీవీ రోడ్ - పీఎన్ రోడ్) వయా తోలేరు, కోనాల-రాచెర్ల (దర్శిపర్రు మీదుగా), మాధవరం-కంసాలిపురం, ఎన్‌పీ-బోడపాడు, అత్తిలి-అలంపురం, నవాబ్‌పాలెం-దండగర్ర, మామూడూరు-ముప్పర్తిపాడు, ఏనుగువానిలంక-బాడవ.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో నస్రత్ ఎం.మండ్రూపాకర్ తెలిపారు. జనవరి 12న నాందేడ్- కాకినాడ టౌన్ (07452), 13న కాకినాడ టౌన్- నాందేడ్ (07453), 19న కాకినాడ టౌన్- వికారాబాద్ (07450), 20న వికారాబాద్- కాకినాడ టౌన్(07451) రైళ్లు నడుస్తాయని చెప్పారు.

సేవల పొడిగింపు.. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగించినట్లు నస్రత్ ఎం.మండ్రూపాకర్ చెప్పారు. జనవరి 16, 19, 23, 30 తేదీల్లో కాకినాడ టౌన్- మైసూర్(07033); 17, 20, 24, 27, 31 తేదీల్లో మైసూర్- కాకినాడ టౌన్ (07034) రైళ్లు నడుస్తాయని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వేదాల్లోనే కాదు.. క్రికెట్‌లోనూ పండితులమే..

స్ఫూర్తి

భీమవరం సాంస్కృతికం, కాళ్ల, న్యూస్‌టుడే

వారంతా పండితులు.. వేదాల్లో ఆరితేరిన ఘనులు. నిత్యం పూజలు, హోమాలు చేస్తూనే ఇష్టమైన క్రికెట్లో రాణిస్తున్నారు. కోహ్లీ, రోహిత్‌లా బ్యాటింగ్‌లో తమదైన శైలిలో పరుగుల వరద పారిస్తున్న వారు కొందరైతే.. బుమ్రా, హార్దిక్ పాండ్యాలా మెరుపు వేగమైన బంతులతో వికెట్లను కుప్పకూలుస్తున్నారు మరికొందరు. అంతే కాదండోయ్ కప్‌లు కూడా అందుకున్నారు.

భీమవరం గన్నాబత్తుల వారి క్రీడా మైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రికెట్ (సీజన్-3) లీగ్ పోటీల్లో ఆంధ్రా, తెలంగాణ, తమిళనాడుకు చెందిన పురోహితులు.. వేద పండితులు.. అర్చకులు తమ ఆటతో మెరిపిస్తున్నారు.

ప్రతిష్ఠా కల్ప పూర్తి చేశా

ఇప్పటికే 60 మ్యాచ్‌లు ఆడా. కెప్టెన్‌గా 4 కప్‌లు అందుకున్నా. వాలీబాల్‌లో జోనల్ స్థాయిలో సుమారు 50 మ్యాచ్‌ల్లో ఆడా. అంతర్జాతీయ స్థాయిలో ఒక కప్ సాధించా. బీఎస్సీ పూర్తి చేసి వేదంలో 'ప్రతిష్ఠా కల్ప' పూర్తి చేశా. ఏడు గ్రామాల్లో పురోహితుడిగా సేవలు అందిస్తున్నా.
\- ఆర్.వెంకటసాయికుమార్, పార్వతీపురం మన్యం కెప్టెన్

నాలుగు కప్‌లు సాధించా

వేదంలో తిరుపతి శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో స్మార్త ఎంఏ పూర్తి చేశా. సచిన్ అంటే అభిమానం. దాంతో క్రికెట్‌పై ఆసక్తి పెంచుకున్నా. 10 టోర్నమెంట్లు, సుమారు 40 మ్యాచ్‌లు ఆడా. 4 కప్‌లు అందుకున్నా. ఆల్‌రౌండర్‌గా గుర్తింపు పొందా. అంతర్జాతీయ క్రీడాకారుడిగా గుర్తింపు పొందాలనేది నా ఆకాంక్ష. - నౌడూరు సుబ్రహ్మణ్య శర్మ, హైదరాబాద్

విదేశాల్లో పూజలు చేయిస్తా

పురోహితుడిగా జీవనం సాగిస్తూనే క్రికెట్‌ను ఆరోప్రాణంగా భావిస్తా. నేను స్మార్త విద్య పూర్తి చేశా. యూఎస్ఏ, యూకే వెళ్లి సీతారామ కల్యాణం, హోమాలు చేయిస్తుంటా. 12 టోర్నమెంట్లలో పాల్గొని నాలుగు కప్‌లు సాధించా. మూఢం, అధిక మాసంలో పురోహితులకు ఖాళీ. ఆ సమయంలో క్రికెట్‌లో గుర్తింపు పొందాలని ఆడుతుంటాం.
\- ముక్కరాల సిద్ధార్థశర్మ, హైదరాబాద్ జట్టు కెప్టెన్

బ్యాటింగ్ అంటే ఇష్టం

వేదంలో కృష్ణ యజుర్వేదం పూర్తి చేశా. ఎల్ఎల్‌బీ చదువుతున్నా. క్రికెట్‌పై ఆసక్తితో ఖాళీ సమయాల్లో నేర్చుకున్నా. సుమారు 40 మ్యాచ్‌లు, 3 టోర్నమెంట్లలో పాల్గొని రెండు కప్‌లు సాధించా. బ్యాటింగ్ అంటే ఇష్టం.
\- గంగాధర గౌతమకుమార్ శర్మ అవధాని, నాగోలు

భీమవరం డీఎస్పీ జయసూర్య బదిలీ

సాధారణ సానచలనమా.. వేటా అంటూ సర్వత్రా చర్చ

ఈనాడు డిజిటల్, భీమవరం, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వివిధ ఫిర్యాదుల నేపథ్యంలో భీమవరం డీఎస్పీ ఆర్.జి.జయసూర్యపై బదిలీ వేటు పడింది. ఆయన స్థానంలో రఘువీర్‌విష్ణుని నియమించారు. జయసూర్యను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

భీమవరం సబ్ డివిజన్ పరిధిలో జూద శిబిరాలు పెరిగాయని, సివిల్ వివాదాల్లో ఆయన జోక్యం చేసుకుంటున్నారని, కొందరిపట్ల పక్షపాతం చూపుతున్నారని కొంతమంది కూటమి నాయకులు అక్టోబరులో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై స్పందించిన పవన్ ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి ఫోన్‌చేసి మాట్లాడారు. ఫిర్యాదుల నేపథ్యంలో విచారణ చేసి నివేదిక పంపించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా ఇప్పుడు బదిలీ చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగానే జరిగిందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. మరో వైపు విచారణ చేసేందుకు సమయం పట్టిందని, స్థానిక సిబ్బందితో పాటు డీజీపీ కార్యాలయం నుంచి ఒకటి రెండు బృందాలు విచారణ చేసి నివేదికను పంపాయనే వాదనలూ వినిపిస్తున్నాయి.



జయసూర్య

రఘువీర్ విష్ణు

మర్చిపోయాక.. డీఎస్పీ జయసూర్యకు పనితీరులో మంచి ట్రాకు రికార్డు ఉందని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు అనడం, దాన్ని భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమర్థించడంతో అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. తర్వాత చెక్కపెట్టెలో శవం కేసును అతి తక్కువ సమయంలో ఛేదించినందుకు జాతీయ పురస్కారం అందుకున్న బృందంలో ఈయన ఉండటం, సైబర్ నేరాలకు సంబంధించిన కాంబోడియాలో ఉన్న ముఠాను పట్టుకోవడం వంటివి వెంటనే జరగడంతో అంతా విచారణ విషయాన్ని మరిచిపోయారు. ఇదిలా ఉండగా.. జూదాలకు అనుమతులు, సివిల్ వ్యవహారాలకు దూరంగా ఉండాల్సి ఉన్నా అవేమీ పట్టనట్లు వ్యవహరించడంతో విషయం పెద్దలకు చేరిందని, ఓ క్లబ్‌లో జూదాల నిర్వహణకు ఆయన సహకరించారని, ఇవన్నీ జయసూర్య కొంప ముంచాయని సొంత శాఖలో కొందరు గుసగుసలాడుకుంటున్నారు.

బతికొస్తావా చిన్నా.. ఆడుకుందాం నాన్నా

కన్నా.. పుట్టగానే నిన్ను చూసి.. వంశోద్ధారకుడని మురిసిపోయా.. నడుస్తూ.. నువ్వు కింద పడితే.. నేను కుమిలిపోయా..

నాన్నా.. చదువులో ముందుంటే.. సంబర పడ్డా.. జీవితం చక్కగా ఉంటుందని సంతోషించా..

చిన్నా.. సెలవు కదా నీతో వస్తా అంటే.. వెంట తీసుకెళ్లా.. వెన్నంటే ఉండాల్సిన నేనే.. పనిలో పడి నిన్ను మరిచిపోయా..

చిన్నా.. నువ్వు ఆడుకుంటూ.. ఉంటావనుకున్నా.. అంతే గానీ.. నన్నొదిలి వెళ్లిపోతావనుకోలేదు.

\- న్యూస్‌టుడే, పెనుగొండ, ఇరగవరం

* పార్కులోని చెరువులో మునిగి బాలుడి మృతి
* పెనుగొండలో విషాద ఘటన

ఇరగవరం మండలం కె.కుముదవల్లి శివారు ఆర్.ఖండ్రిక గ్రామానికి చెందిన జొన్నల ధనరాజు పెనుగొండ పంచాయతీ పార్కు వద్ద బేకరీని నిర్వహిస్తూ జీవనం సాగిస్తుంటారు. గురువారం క్రిస్మస్ సెలవు కావడంతో కుమారుడు ఈశ్వర దుర్గా సత్య వెంకటేశ్ (ఈశ్వర్) (05)ను తీసుకుని దుకాణానికి వచ్చారు. బేరాలు ఏం లేకపోవడంతో కుమారుడ్ని దుకాణం ఎదురుగా ఉన్న పార్కులోకి తీసుకెళ్లి.. కాసేపు ఆడించి వద్దామని వెళ్లారు. ఇంతలో బేకరీలో బేరం రావడంతో ఈశ్వర్‌ను ఆడుతూ ఉండమని అక్కడకు వెళ్లారు. తిరిగి వచ్చి చూసేసరికి కుమారుడు కనిపించలేదు. పార్కు మొత్తం వెతికినా ఆచూకీ దొరకలేదు. పోలీసులను ఆశ్రయించడంతో పెనుగొండ ఎస్సై కె.గంగాధర్, సిబ్బంది పార్కులోని చెరువులో జాలర్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టగా ఈశ్వర్ మృతదేహం లభ్యమైంది. దీంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

ఈశ్వర్(పాత చిత్రం)

కిడ్నాపు అంటూ కలకలం.. ఈశ్వర్ కనిపించకపోవడంతో పెనుగొండలో బాలుడు కిడ్నాపు అంటూ కొందరు ప్రచారానికి తెరలేపారు. తల్లిదండ్రులు, బంధువులు బాలుడు తప్పిపోయి ఉంటాడని గ్రామమంతా వెతికారు. ఎక్కడా ఆచూకీ కనిపించక ఆందోళనలో ఉండగా.. కిడ్నాపు అంటూ ప్రచారం చేయడంతో తల్లిదండ్రుల్లో భయం నెలకొంది. చివరికి ఎక్కడా కనిపించకపోవడంతో.. అనుమానంతో పార్కులోని చెరువులో గాలించారు. బాలుడి మృతదేహం కనిపించడంతో కిడ్నాపు ప్రచారానికి తెరపడింది. బాలుడు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు చెరువులో పడి ఉంటాడని, మృతిపై ఎటువంటి అనుమానాలు లేవని తల్లిదండ్రులు, బంధువులు తెలిపారు. ధనరాజు దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

ఏసు జననం.. లోకపావనం..

తాడేపల్లిగూడెంలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు

జిల్లావ్యాప్తంగా క్రిస్మస్ వేడుకల్ని గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో విశ్వాసులు కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తాడేపల్లిగూడెం జూబ్లీ రోడ్డులోని లూథరన్ చర్చిలో విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం వన్‌టౌన్

పాల్గొన్న విశ్వాసులు

పాపం నమ్మారు!!

అక్కరకు రాని బాలికా సంరక్షణ పథకం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆడ పిల్ల పుడితే భయపడాల్సిన పని లేదు.. వారి ఉన్నతికి ఆర్థికంగా సహకారం అందిస్తామని అప్పటి ప్రభుత్వం చెప్పుకొచ్చింది. అందుకు అనుగుణంగా 2005లో బాలికా సంరక్షణ పథకం ప్రారంభించింది. ఒకరు, ఇద్దరు పిల్లలు ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. తర్వాత వచ్చిన సర్కారు 2013లో ఆ పథకం పేరు 'బంగారు తల్లి'గా మార్చింది. కానీ ఒక్కరికి కూడా రూపాయి అందలేదు. కాలక్రమంలో ఆ పథకమే ఎత్తివేశారు.

బాలికా సంరక్షణ పథకం ద్వారా ఒక ఆడపిల్ల ఉంటే 20 సంవత్సరాలు నిండిన తర్వాత రూ.లక్ష అందుతుంది. అదే ఇద్దరు బాలికలు అయితే ఒక్కొక్కరికీ రూ.30 వేల చొప్పున వస్తుంది. అమ్మాయి తల్లి లేదా తండ్రి సహజ మరణం పొందితే రూ.30 వేలు, ప్రమాదవశాత్తు మరణించినా లేదా శాశ్వత వైకల్యం కలిగితే రూ.75 వేలు, ప్రమాదవశాత్తు కొంత భాగం శాశ్వత వైకల్యం అయితే రూ.37 వేలు బీమా నగదు జమ అవుతుంది. బాలికలు 10వ తరగతి నుంచి ఇంటర్ రెండో సంవత్సరం విద్య పూర్తయ్యే వరకు ఏటా ఒక్కొక్కరికీ రూ.1200 చొప్పున ఉపకార వేతనం పొందవచ్చు. పథకం లబ్ధి ఇదీ. ఇంత వరకు బాగున్నా.. ఇంత వరకు ఏ ఒక్క లబ్ధి కూడా పిల్లలకు అందలేదు. దీంతో నిర్ణీత కాలపరిమితి పూర్తయిన బాండ్లు పట్టుకుని కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

వేలల్లో లబ్ధిదారులు.. నిబంధనల మేరకు ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిలో బాండ్లు కాలపరిమితి పూర్తయిన లబ్ధిదారులు వేలల్లో ఉన్నారు. ఒక ఆడపిల్ల ఉన్న లబ్ధిదారులు 2,357 మంది, ఇద్దరు పిల్లలు 26,731 మంది ఉన్నారు. ఇందులో పథకం కాల పరిమితి పూర్తయిన ఒక ఆడపిల్లలు 812, ఇద్దరు 3,679 మంది ఉన్నారు.

ఆకివీడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆకివీడు, ఉండి, కాళ్ల, పాలకోడేరు మండలాల పరిధిలో ఒకరు 183 మంది, ఇద్దరు 3,019 మంది ఉన్నారు. వీరిలో కాలపరిమితి అయిపోయిన ఒక ఆడపిల్లలు-74, ఇద్దరు అమ్మాయిలు-152 మంది కాగా వీరికి సుమారు రూ.3 కోట్లు రావాలి.

ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం.. బాలికా సంరక్షణ పథకానికి సంబంధించి కాలపరిమితి పూర్తయిన బాండ్లు, లబ్ధిదారుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేసి పంపుతున్నాం. త్వరలోనే నగదు అందే అవకాశం ఉంది. - వాణీవిజయరత్నం, సీడీపీవో, ఆకివీడు

28న కేంద్రమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: పీఎంలంకలో ఈ నెల 28న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ పర్యటనకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామంలో చేపట్టిన సభావేదిక, ఇతర ఏర్పాట్లను జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో దాసి రాజు పర్యవేక్షించారు. మంత్రి ఉదయం 11 గంటలకు పీఎంలంక చేరుకుంటారు. ప్రధాని నరేంద్రమోదీ నిర్వహించనున్న మన్‌కీబాత్‌లో ప్రజలతో మమేకమవుతారు. డిజిటల్ భవనంలో సైయంట్ సంస్థ ఏర్పాటు చేయనున్న కృత్రిమ మేధ, డ్రోన్ వినియోగంపై శిక్షణ తరగతులు ప్రారంభిస్తారు. అనంతరం గ్రామస్థులతో మంత్రి సమావేశం కానున్నారు. వందేమాతర గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇప్పటికే ఎంపిక చేసిన విద్యార్థులతో చిత్రలేఖనం, గీతాలాపన పోటీలు నిర్వహించనున్నారు. రూ.13 కోట్లతో చేపట్టిన సముద్ర అలల నుంచి తీరానికి రక్షణ గోడ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం మంత్రి నరసాపురంలోని పురపాలక వసతి గృహానికి చేరుకుంటారని జేసీ తెలిపారు.



ఆలోచన అదిరే.. ప్రాజెక్టు మెరిసే

వీరవాసరం, పెనుమంట్ర, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈనెల 23, 24వ తేదీల్లో విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో 400కు పైగా ప్రాజెక్టులు పోటీపడ్డాయి. వాటిలో వీరవాసరం మండలం రాయకుదురు జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు మామిడిశెట్టి వినయ్ భాస్కర్, నిల్లా లక్ష్మణ శ్రీసాయికుమార్‌లు 'నీటి సంరక్షణ' విభాగంలో రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయి, దక్షిణ భారత స్థాయిలో రెండు ప్రథమ బహుమతులు సాధించింది. గైడ్ ఉపాధ్యాయులుగా ఎన్‌ఏవీ.లక్ష్మీదుర్గ, పి.గజేంద్ర గడ్కర్ వ్యవహరించారు.

ప్రాజెక్టుతో రాయకుదురు విద్యార్థులు, ఉపాధ్యాయులు

✪ పెనుమంట్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన (జాతీయ స్థాయి)కు ఎంపికైంది. విద్యార్థులు పి.పావని కల్యాణి, పి.శ్రీవిద్య రిక్రియేషనల్ మ్యాథమెటిక్స్ మెడలింగ్-ప్యారబోలా అద్భుతాలపై తయారు చేసిన ప్రాజెక్టు ఆలోచింపజేసింది. అందరి మన్ననలు పొంది రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. గణితమంటే భయపడేలా కాకుండా ఆటలు, ప్రయోగాలు, రోజువారీ జీవిత ఉదాహరణలతో ఎలా చేయొచ్చో ఇందులో చూపించారు. ఈ మేరకు ఎస్ఈఆర్‌టీ డైరెక్టర్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

ప్రశంసాపత్రాలు అందుకుంటున్న పెనుమంట్ర విద్యార్థులు పావని కల్యాణి, శ్రీవిద్య

ప్రతిభ చూపారు.. బహుమతి పట్టారు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భారత రత్న వాజ్‌పేయీ జయంతి, సుపరిపాలన దినోత్సవం సందర్భంగా నరసాపురం పార్లమెంటు పరిధిలోని సంసద్ ఖేల్ మహోత్సవ్ ముగింపు వేడుకలను భీమవరం విష్ణు కళాశాల ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేశవ్యాప్తంగా 300కు పైగా పార్లమెంటు స్థానాల్లో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులతో ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఆధ్వర్యంలో నరసాపురం పార్లమెంటు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఈ నెల 23 నుంచి జరిగిన చదరంగం, వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జేసీ బహుమతులను అందజేశారు.

క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి

(c) eenadu

తణుకులో ఫ్లెక్సీ వివాదం

తణుకు, న్యూస్‌టుడే: తణుకు, తేతలి వైజంక్షన్‌లో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఎదుట దిమ్మపై ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ వివాదానికి దారి తీసింది. క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ రెండు రోజుల కిందట స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ఫొటోలతో కూడిన బ్యానర్‌ను కూటమి నాయకులు ఏర్పాటు చేశారు. దీనిపై వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కూటమి ఫ్లెక్సీ ఎందుకు ఏర్పాటు చేశారంటూ గురువారం సాయంత్రం నుంచి స్థానిక వైకాపా నాయకులు నిరసనకు దిగారు. కొంతసేపటికి మాజీ మంత్రి కారుమూరితో పాటు మరి కొంతమంది అక్కడకు చేరుకుని ఫ్లెక్సీని వెంటనే తొలగించాలని ఆందోళన నిర్వహించారు. కారుమూరి మాట్లాడుతూ ఫ్లెక్సీని తొలగించకపోతే ఎన్టీఆర్ విగ్రహం వద్ద వైకాపా ఫ్లెక్సీలను ఏర్పాటుచేస్తామని హెచ్చరించారు. బ్యానర్‌ను తొలగించే వరకు రాత్రంతా ఇక్కడే ఉంటామని రోడ్డుపైనే బైఠాయించారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ విశ్వనాథ్ పోలీసులను మోహరించడంతో పోలీసులకు, వైకాపా శ్రేణుల మధ్య కొంత వాగ్వివాదంతో పాటు తోపులాట చోటుచేసుకుంది. స్థానిక ఎన్టీఆర్ విగ్రహాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసేందుకు వైకాపా శ్రేణులు సిద్ధమవడంతో వారిని నిలువరించేందుకు విగ్రహాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. రాత్రి 10.30 గంటలు దాటాక కూటమి నాయకుల ఫ్లెక్సీ ముందు వైకాపా ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో తాత్కాలికంగా నిరసన విరమింప చేశారు. జనవరి 5న విగ్రహావిష్కరణ ఉందని, ఇక్కడ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించాలని కారుమూరి పోలీసులను కోరారు.

బౌలర్లదే హవా

నాలుగో రోజు ఉత్కంఠభరితంగా మ్యాచ్‌లు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ పోటీలు భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడామైదానంలో గురువారం కొనసాగాయి. నాలుగోరోజు మ్యాచ్‌లన్నీ ఉత్కంఠభరితంగా సాగాయి. ఓ మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లింది. ఎ.రాంప్రసాద్, సీహెచ్ శ్రీను, ఎ.సురేష్ అంపైర్లుగా వ్యవహరించారు.

బౌలర్ల సత్తా.. తొలిమ్యాచ్‌లో భీమవరం కేజీఆర్ఎల్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 10 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 60 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన స్వర్ణాంధ్ర జట్టు 7.1 ఓవర్లకే 3 వికెట్లు నష్టపోయి విజయాన్ని అందుకుంది. లీల ఉత్తమ ప్రతిభతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కించుకున్నాడు. ఇరు జట్లలో బౌలర్ల హవా కొనసాగింది. దాంతో తక్కువ పరుగులతోనే మ్యాచ్ ఫలితం తేలింది.

నువ్వా..నేనా.. రెండో మ్యాచ్‌లో తొలుత భీమవరం విష్ణు ఇంజినీరింగ్ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసింది. 7 వికెట్ల నష్టానికి 92 పరుగులు చేయగా తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఎస్ఆర్‌కేఆర్ 10 ఓవర్లు ముగిసే సమయానికి సమాన స్కోర్ చేసింది. దాంతో ఫలితం నిర్ణయించడానికి సూపర్ ఓవర్ వేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌కేఆర్ జట్టు 6 బంతులు ఎదుర్కొని 19 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన విష్ణు జట్టు ఆఖరి బంతికి రెండు పరుగులు అవసరం కాగా ఫోర్‌కొట్టి ఉత్కంఠకు తెరదించారు. ఈ మ్యాచ్‌లో హర్ష 61 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కించుకున్నారు

చేజేతులా వికెట్లు కోల్పోతూ.. మూడో మ్యాచ్‌లో తాడేపల్లిగూడెం శ్రీవాసవి ఇంజినీరింగ్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 8 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. 91 పరుగుల లక్ష్యంతో రెండో బ్యాటింగ్‌కు దిగిన భీమవరం డీఎన్నార్ డిగ్రీ జట్టు వరుసగా కీలక వికెట్లను కోల్పోయి పీకల్లోతు కష్టాల్లోకి చేరింది. 9 వికెట్లు నష్టపోయి 41 పరుగులకు పరిమితం కావడంతో శ్రీవాసవిజట్టు విజయం కేతనం ఎగురవేసింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే పి.డి.పి.హర్ష

విజేతలు మ్యాచ్‌లవారీగా...

నరసాపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ జట్టు

భీమవరం విష్ణు ఇంజినీరింగ్ జట్టు

తాడేపల్లిగూడెంలోని శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల జట్టు

మ్యాచ్‌ల వివరాలు

26-12-2025 (శుక్రవారం) ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం (గ్రౌండ్‌లో)

ఉదయం 8 గంటలకు: స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కాలేజ్, నరసాపురం X శ్రీవాసవి ఇంజినీరింగ్ కాలేజ్, తాడేపల్లిగూడెం

ఉదయం 11.00 గంటలకు: డీఎన్నార్ కాలేజ్, భీమవరం X విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం

మధ్యాహ్నం 2 గంటలకు: కె.జి.ఆర్.ఎల్. జూనియర్ కాలేజ్, భీమవరం X ఇంపల్స్ జూనియర్ కాలేజ్, తణుకు

27-12-2025 (శనివారం) ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం (గ్రౌండ్‌లో)

ఉదయం 8 గంటలకు: శ్రీ మారుతి జూనియర్ కాలేజ్, తణుకు X శ్రీమతి బి.సీత పాలిటెక్నిక్ కాలేజ్, భీమవరం

ఉదయం 11.00 గంటలకు: 26వ తేదీ ఉదయం 8 గంటలకు గెలిచిన జట్టు X 26వ తేదీ ఉదయం 11 గంటలకు గెలిచిన జట్టు

మధ్యాహ్నం 2 గంటలకు: 26వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గెలిచిన జట్టు X 27వ తేదీ ఉదయం 8 గంటలకు గెలిచిన జట్టు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR Shopping Mall
Gift Partner: KL University
Regional Sponsor: Chalapathi Institute of Technology, Autonomous, Mothadaka Campus
District Sponsor: Tirumala విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

నైపుణ్యాలుంటేనే.. కొలువులు మీ వెంటే

నిట్ శిక్షణ, ఉపాధి కల్పన విభాగాధిపతి వీరేశ్‌కుమార్

ఈనాడు డిజిటల్, భీమవరం - న్యూస్‌టుడే, ఏపీ నిట్ (తాడేపల్లిగూడెం అర్బన్)

పుస్తకాల్లోని అంశాలను బట్టీ పడితే మార్కులొస్తాయి.. ఉద్యోగాలు రావు. వాటిలోని విజ్ఞానంతోపాటు మారుతున్న సాంకేతికతను తెలుసుకొని వ్యక్తిగత నైపుణ్యాలు మెరుగుపరుచుకుంటేనే మనమేంటనేది తెలుస్తుంది. అలాంటప్పుడే పరిశ్రమలే యువతను వెతుక్కుంటూ వస్తాయంటున్నారు జాతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ (నిట్-ఆంధ్రప్రదేశ్) శిక్షణ, ఉపాధి కల్పన సెల్ విభాగాధిపతి డాక్టర్ వీరేశ్‌కుమార్ జీబీ. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అవకాశాలను నేటి యువతరం అందిపుచ్చుకోవాలని ఆయన సూచిస్తున్నారు.

మార్కెట్ అవసరాలు గుర్తించాలి..

ఎంచుకున్న కోర్సుల్లో వ్యక్తిగత నైపుణ్యం మెరుగుపర్చుకోవాలి. ప్రపంచం అరచేతిలో గ్యాడ్జెట్లా మారిపోయింది. మార్కెట్ అవసరాలు గుర్తించి వాటికనుగుణంగా మన ప్రయత్నాలు సాగాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆలోచించాలి. సివిల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, బయో టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్. ఇలా ఏ గ్రూపు చూసినా అన్నింటా సాంకేతికత ముడిపడి ఉంది. వాటిపై అవగాహన పెంచుకొని పట్టు సాధించాలి.

లోపాలు సరిచేసుకోవాలి

ప్రాంగణ నియామకాలకు వచ్చే సంస్థల గురించి పూర్తిగా తెలుసుకోవాలి. రెజ్యూమ్‌లో మీ గురించి ఎలా వివరించారు? వివిధ వేదికలపై మీ సామర్థ్యాలను ఎలా చూపుతున్నారు, నిర్వహణ నైపుణ్యాలు ఎలా ఉన్నాయి, నాయకత్వ లక్షణాలు ఎలా ప్రజెంట్ చేస్తున్నారనే దానిపై దృష్టి సారించాలి. ప్రాంగణ నియామకాలకు సిద్ధమయ్యేనాటికి అన్ని ప్రాథమిక అంశాల్లో దృఢంగా ఉండాలి. అకడమిక్‌గా, నైపుణ్యాలపరంగా లోపాలు సరిదిద్దుకోవాలి.

ఉద్యోగం రాకుండా బయటకెళ్తే..

నిట్‌లో 90 శాతం మంది ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారు. వారిలో కొంతమంది అత్యధిక ప్యాకేజీలు పొందుతున్నారు. ఒకవేళ ఉద్యోగం రాకుండా కళాశాల నుంచి బయటకొచ్చేవారు ఉన్నత చదువుపై దృష్టి సారించాలి. ఎంటెక్ చేస్తే రెండేళ్ల పాటు స్టైపెండ్ వస్తుంది. ఆర్థిక వెసులుబాటు ఉండడంతో లోపాలు అధిగమించాలి. లేదా కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేస్తే అనుభవం వస్తుంది. మంచి ఆలోచన ఉంటే అంకురం మొదలుపెట్టొచ్చు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి హామీ లేకుండానే రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తోంది.

ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా

నిట్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇంక్యుబేషన్ సెంటర్ ఉంది. వారి ఆలోచనలకు ఇక్కడ ప్రాణం పోయొచ్చు. వారికి ఆర్థిక సహకారం కూడా అందుతుంది. నిర్ణీత కాలంలో ప్రాజెక్టు పూర్తయిన తర్వాత వాటిని చెల్లించాలి.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

రైతేరాజు

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

పాలు పోసుకున్న వడ్ల గింజలు

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలిక పాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

★ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

సహ్యాద్రి సిందూర బియ్యం

ప్రశ్న: కోకో పంటలో ఆకులు, పిందెలు పసుపుపచ్చ, తెల్లగా మారుతున్నాయి. నివారణ ఎలా ?

- ఈశ్వర నారాయణ, జంగారెడ్డిగూడెం

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

డా. పి.విజయలక్ష్మి ప్రధాన శాస్త్రవేత్తకృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

మీరూ అడగొచ్చు ✆ చరవాణి 73826 33692

సమాధానం: ఇనుము, జింక్ సూక్ష్మ ధాతు లోపాల వలన ఆకులు, పిందెలు రంగు మారతాయి. నివారణకు ప్రతి చెట్టుకు 25 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ నేలకు అందించాలి. లేదా నిమ్మ ఉప్పుతో కలిపిన 10 శాతం అన్నబేది పిచికారీ చేస్తే ఇనుప ధాతువు లోపాన్ని నివారించవచ్చు. జింకు ధాతు లోప నివారణకు 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

చలిగాలులతో ఆక్వాకు నష్టం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఆక్వాసాగులో వనామీ రొయ్యలపై చలిగాలులు తీవ్ర ప్రభావం చూపి అవి వ్యాధుల బారిన పడి మృతి చెందుతున్నాయి. ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా నష్టాన్ని నివారించవచ్చని ఆక్వా నిపుణుడు అడబాల గోపాలరావు సూచించారు. ప్రస్తుత పరిస్థితిల్లో సాగుకు వేచి చూడటమే మేలని, వాతావరణ పరిస్థితులతో రొయ్యలకు వ్యాధినిరోధ శక్తి సన్నగిల్లి అవి వైరస్ బారిన పడే ప్రమాదం ఉందన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో సాగు చేయాల్సి వస్తే నష్ట నివారణకు పలు జాగ్రత్తలు పాటించాల్సి ఉందన్నారు.

నేల కనబడేలా ఆరబెట్టాలి.. చెరువులో నీరు మొత్తం బయటకు తోడి నేల కనబడేలా చేయాలి. అలా పది నుంచి పదిహేను రోజులు ఆరబెట్టాలి. అనంతరం నేల దున్నించాలి. తర్వాత భూసార పరీక్ష చేయించాలి. నిర్ధారించిన మేర ఎరువులు, ముగ్గు, జింకు తదితర వాటిని నేలపై చల్లాలి. చెరువును నీటితో నింపి జియోలైట్ వంటి వాటిని చల్లాలి. చెరువు నేలపై చల్లిన వాటి ప్రభావం లేదని నిర్ధారించుకున్న అనంతరం రొయ్య పిల్లలు వదలాలి. చెరువులో రొయ్య పిల్లలకు చాలినంత ఆక్సిజన్ అందేందుకు వీలుగా నిరంతరం ఏరియేటర్లు తిప్పాలి. చెరువులో చెక్‌నెట్‌లు ఏర్పాటు చేసి మేత తినేదానికి అనుగుణంగానే అందించాలి. మేత వృథా చేయకూడదు.

మిరప పంటలో సస్యరక్షణ

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: మిరప సాగులో పంటకు తెగుళ్లు, పురుగులు ఎక్కువగా ఆశిస్తుండటంతో అన్నదాతలు అధిక దిగుబడులు సాధించలేకపోతున్నారు. సరైన సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించొచ్చని ఉద్యానశాఖాధికారిణి ప్రసన్న తెలిపారు.

తామర పురుగు.. రెక్కల పురుగులు ఆకుల అడుగున చేరి రసాన్ని పీల్చడం వల్ల ఆకులు పైకి ముడుచుకుంటాయి. పిందెలు రాగి రంగులోకి మారి పూత నిలిచిపోతుంది. దీని నివారణకు లీటరు నీటికి ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు. లేదా డైఫెన్‌థియూరాన్ 1.5 గ్రాములు లేదా స్పైనోసాడ్ 0.25 మి.లీ. చొప్పున కలిపి ఆకుల అడుగు భాగం తడిచేలా పిచికారీ చేయాలి.

నల్ల తామర పురుగు.. ఉద్ధృతి నవంబరు-డిసెంబరు మాసాల్లో ఎక్కువ ఉంటుంది. సిఫార్సు చేసిన మోతాదులో 260 కిలోల యూరియా, 150 సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 48 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి. నత్రజని ఎరువులను సిఫార్సుకు మించి వాడితే ఈ పురుగు ఉద్ధృతి పెరుగుతుంది. ఎకరానికి 20 లేదా 30 జిగురు పూసిన నీలి, పసుపు రంగు అట్టలను పొలంలో అమర్చాలి.

తెల్లనల్లి పురుగు.. రసం పీల్చితే ఆకు పైకి ముడుచుకుంటుంది. ఆకుల కాడలు సాగి ముదురు ఆకుపచ్చగా మారతాయి. మొక్కల పెరుగుదలను దెబ్బ తీస్తుంది. దీని నివారణకు నీళ్లలో కరిగే గంధకం 3 గ్రాములు, ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. పైన, కింది ముడత ఎక్కువగా ఉంటే లీటరు నీటికి స్పైరోమెసిఫెన్ 0.8 మి.లీ లేదా క్లోరోఫెనాపైర్ 2 మి.లీ చొప్పున పిచికారీ చేయాలి.

కొమ్మఎండు, కాయకుళ్లు తెగులు.. ముదురుకొమ్మల బెరడుపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. కొమ్మలు పై నుంచి కిందకు ఎండుతాయి. పండుకాయల మీద నల్లటి మచ్చలు ఏర్పడి కాయలు కుళ్లిపోతాయి. ఈ లక్షణాలు కనపడితే లీటరు నీటికి ప్రొపికొనజోల్ 1 మి.లీ లేదా డైఫెన్‌కొనజోల్ 0.5 మి.లీ లేదా అజాక్సీస్ట్రోబిన్ 1.0 మి.లీ , 5% పైర్లోస్ట్రాబిన్+55% మెటిరమ్(క్రాబ్రియోటాప్ 3 గ్రా) చొప్పున కలిపి పూత, కాయలు పండుబారే సమయంలో పిచికారీ చేయాలి. కాయకుళ్లు తెగులు సోకిన మొక్కల నుంచి విత్తనం సేకరించకూడదు.

మొక్కఎండు.. ఇది సోకిన మొక్కలు వడలిపోయి, ఎండిపోయి, పూత పిందె, ఆకులు రాలిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపిన ద్రావణంతో వడలిపోయిన చెట్టు మొదలు, చుట్టుపక్కల ఉన్న మొక్క మొదలు తడిపి నత్రజని మరియు నీటి తడులు తగ్గించాలి. పంట మార్పిడి తప్పనిసరిగా చేయడంతో ఈ తెగులును నివారించవచ్చు.

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
25న రాత్రి 10గంటల సమయానికి	26న	27న
ధర్మప్పారాయ నిలయం	40	83
తితిదే సత్రం	02	16
రాణి చిన్నమ్మారావు సత్రం	24	26
కాటేజీలు	25	27
బాలాజీ	05	05

సంప్రదించాల్సిన నంబర్లు: **90375 69891, 90375 67892**

ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in

అమ్మవారిని దర్శించుకుంటున్న శ్రీనివాసరావు, చిత్రంలో ఎమ్మెల్యే చంటి తదితరులు

గంగానమ్మ సేవలో పల్లా

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక దక్షిణపు వీధిలో గంగానమ్మ జాతర నేత్రపర్వంగా కొనసాగుతోంది. అమ్మవారిని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే బడేటి చంటి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు జాతర కమిటీ సభ్యులు శ్రీనివాసరావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జ్ఞాపిక అందజేసి శాలువాతో సత్కరించారు.

పగలు బుడగ.. రాత్రి చంద్రుడిలా కనపడగ

ఈ చిత్రం చూస్తుంటే అచ్చం నింగిలో చంద్రుడిలా కనిపిస్తోంది కదూ. కానీ అది చంద్రుడు కాదు. పాలకొల్లులో ఒక వ్యాపార సంస్థకు చెందిన ప్రచార బుడగ ఇది. పగటి సమయంలో సాధారణంగానే కనిపిస్తున్నా.. రాత్రి విద్యుత్తు దీపాలు వెలిగించేసరికి ఇదిగో ఇలా నింగిలో చందమామలా కనిపిస్తూ.. ఆకట్టుకుంటోంది. - **న్యూస్‌టుడే, పాలకొల్లు, సాంస్కృతికం**

శతాధిక వృద్ధురాలి మృతి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెదపాలపర్రుకు చెందిన శతాధిక వృద్ధురాలు కోడూరు రాఘవమ్మ (102) గురువారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆమెకు ఆరుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పలువురు నాయకులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

రాఘవమ్మ (పాతచిత్రం)

దాటే దారేది.. కదిలే చోటేది

భీమవరం జిల్లా కేంద్రం. పైగా పశ్చిమలోనే పెద్ద పురపాలక సంఘం. ఉన్నతాధికారులు అంతా ఇక్కడే ఉంటారు. కానీ పారిశుద్ధ్య నిర్వహణ లోపం గురించి ఈ చిత్రం చూస్తే అర్థమవుతోంది. పీపీ రోడ్డులో భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఉన్న జంట కాలువ వ్యర్థాలతో నిండిపోయి తూము కింది నుంచి నీరు వెళ్లే మార్గం లేకుండా పోయింది. దీంతో స్థానికులు దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నారు.

- **న్యూస్‌టుడే, భీమవరం పట్టణం, కాళ్ల**

ఆంధ్రప్రదేశ్ :: దేవదాయ ధర్మదాయ శాఖ
ఇ. ప్రొక్యూర్‌మెంట్ నోటీసు
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఏలూరు టౌన్ మరియు జిల్లా నందుగల శ్రీ జనార్దన స్వామి & శ్రీ నగరేశ్వర కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవాలయమునకు రీ-ప్లాస్టరింగ్ చేయుటకు రూ. 30.00 లక్షలకు టెండరు పిలుచుట జరుగుచున్నది. ఇతర వివరములకు వెబ్‌సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.
25-12-2025 సం/- కార్యనిర్వహణాధికారి, సెల్: 98665 75779

EENADU Classifieds
BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.
నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.65 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులకు అన్నిరకాలుగా ప్రోత్సాహం కల్పిస్తుందని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ కె.బుచ్చిరామ్‌ప్రసాద్ అన్నారు. భీమవరంలోని గన్నాబత్తుల క్రీడా మైదానం, కేజీఆర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పురోహిత క్రికెట్ లీగ్ పోటీల్లో ఐదో రోజైన గురువారం ఆయన మ్యాచ్‌ని తిలకించి మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో ప్రారంభించిన పోటీల ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవుతారని నిర్వాహకులను అభినందించారు. కార్పొరేషన్ సభ్యులు చెరుకుపల్లి సంతోష్, ఫణికుమార్, క్రికెట్ పోటీల ఆర్గనైజర్లు బ్రహ్మజోశ్యుల సుబ్రహ్మణ్యంశర్మ, సత్యప్రసాద్‌శర్మ, చందూరి కామేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా పోటీలు.. రాష్ట్రస్థాయి పురోహిత క్రికెట్ లీగ్ పోటీల్లో గురువారం అమలాపురం, తిరుపతి జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి.

శ్రీవారి గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలలో ఈ నెల 29న జరిగే శ్రీవారి గిరి ప్రదక్షిణకు ఆలయ అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం కొండ దిగువన దొరసానిపాడు టోల్ గేట్ నుంచి రాళ్లకుంట సెయింట్ గ్జేవియర్ పాఠశాల వరకు ఉన్న మట్టి రోడ్డును అభివృద్ధి చేస్తున్నారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు, గోవింద స్వాములకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు గోతుల్లో మట్టి పోసి చదును చేస్తున్నారు. కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ జరిగే మార్గంలో దాతల సహకారంతో భక్తులకు, గోవింద స్వాములకు అల్పాహారం, పండ్లు, మంచి నీరు, పాలు వంటివి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

దొరసానిపాడులో మట్టి రోడ్డు చదును చేస్తూ..

కొడుకులు పెళ్లి చేసుకోవడం లేదని ఆత్మహత్య

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ముగ్గురు కొడుకుల్లో ఎవరూ పెళ్లి చేసుకోవడం లేదని ఎలుకల మందు తిని తల్లి ఆత్మహత్య చేసుకున్న ఘటన భీమవరం ఒకటో పట్టణంలో చేటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. నేపాల్‌కు చెందిన చారి సుమిత్ర(57) కుటుంబం గత కొన్నేళ్లగా భీమవరంలో నివసిస్తోంది. ముగ్గురు కుమారుల్లో ఎవరూ పెళ్లి చేసుకోవడం లేదని మనస్తాపం చెందింది. ఈ నెల 22న ఎలుకల మందు తిని వాంతులు చేసుకుంది. ఏమీ కాలేదు అనుకుని చికిత్స చేయించుకోలేదు. గురువారం సాయంత్రం అనారోగ్యానికి గురికావడంతో ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. హెడ్ కానిస్టేబుల్ శేషావతారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలోకి దూకి.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండోపట్టణానికి చెందిన డి.పద్మావతి(62) లోసరి- గొల్లపాడు కాలువలో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గత కొంతకాలం నుంచి మానసిక అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. బుధవారం రాత్రి నుంచి కనిపించలేదన్నారు. ఎస్సై రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

శిథిల వంతెన... ప్రమాదం చెంతన

లోతువాగు వద్ద...

వేలేరుపాడు మండలం ఇప్పలగుంపు - కోయమాధారం మధ్యలో ఉన్న లోతు వాగు వంతెన శిథిలావస్థకు చేరింది. రక్షణ గోడలు విరిగిపోయాయి. అశ్వారావుపేటకు వెళ్లే ప్రధాన మార్గంలోని వంతెన కావడంతో.. నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. ఎప్పుడు కూలుతుందోనని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. అలాగే పోలవరం నుంచి తాలూకా ఆఫీసుకి వెళ్లే మార్గంలో బ్రిటిష్‌వారి హయాంలో నిర్మించిన వంతెన గోడలు బీటలు వారాయి. అయిదు పంచాయతీల్లోని 22 గ్రామాల ప్రజలు నిత్యం దీనిపై నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఊహించని ప్రమాదం జరగకముందే కనీసం మరమ్మతులైనా చేసి తమ ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ, పోలవరం**

పోలవరం- తాలూకా ఆఫీసుకు వెళ్లే మార్గంలో వారధి ఇలా...

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

(c) eenadu

భీమవరం

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	భీమవరం గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? యనమదుర్రు పంచాయతీ హరిజనపేటలో డ్రెయినేజీ అధ్వానంగా ఉంది. కచ్చాడ్రెయిన్‌లు తవ్వించాలి. -సురేశ్, స్థానికుడు

✔ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం -వీర్రాజు, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి

దీపాలు వెలిగించారు.. **భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే:** మెంటేవారితోటలో గ్రంధి చల్లారావు నగర్‌లో వీధి దీపాలు గత వారం రోజులుగా వెలగడం లేదు. రాత్రి సమయంలో నానా అవస్థలు పడుతున్నాం అంటూ ఈనెల 24న 'ఈనాడు'లో 'మేమున్నాం..మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు పురపాలక అధికారులు స్పందించారు. పురపాలక ఏఈ సాంబశివ గురువారం సాయంత్రం వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన పథకానికి భీమవరానికి చెందిన గ్రంధి ధర్మారావు, పద్మావతి దంపతులు రూ.40,116 విరాళాన్ని గురువారం సమర్పించారు. వీరికి దేవస్థానం ఈవో ఎన్ఎస్ చక్రధరరావు స్వామివారి చిత్రపటం అందజేసి అభినందించారు.

క్రీడాకారులకు వితరణ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కర్నూలు వేదికగా నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులకు చింతలపూడికి చెందిన కె.నాగు గురువారం టీషర్టులు వితరణ చేశారు. జట్టు సభ్యులు గురువారం రైలులో కర్నూలు బయల్దేరి వెళ్లగా.. వారి రవాణా ఖర్చులను విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడు ఎం.అచ్యుతరావు భరించారు.

నిత్యం నరకమే

గుంతలమయంగా కీలక పల్లెదారులు

భీమవరం గ్రామీణ, ఉండి, న్యూస్‌టుడే: పల్లెల మీదుగా వెళ్లే కీలక రహదారుల్లో రాకపోకలకు ప్రత్యక్ష నరకం చూస్తున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వైకాపా పాలనలో రోడ్ల అభివృద్ధి ఊసే లేకపోవడంతో...గుంతలతో అధ్వానంగా మారాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక కొన్ని చోట్ల అత్యవసరంగా మరమ్మతులు చేపట్టింది. ఇటీవల కురిసిన వర్షాలకు పరిస్థితి మొదటికొచ్చింది. 'కొన్ని రోడ్లకు ఇటీవల నిధులు మంజూరయ్యాయి. టెండర్లు పిలిచి పనులు ఖరారు చేయాల్సి ఉంది. త్వరలోనే ప్రారంభించేలా చూస్తాం. నాగిడిపాలెం, రెడ్డిచెరువు రోడ్లకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు రావాల్సి ఉంది' అని ర.భ.శాఖ ఏఈ రాజశేఖర్ తెలిపారు.

★ ఉండి నుంచి చెబ్రోలు వెళ్లే ప్రధాన రహదారి కోలమూరు, ఆరేడు గ్రామాల మధ్య పూర్తిగా ఛిద్రమైంది. ఇక్కడ రాకపోకలు సాగించాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి. ఈ రోడ్డు అభివృద్ధికి తాజాగా నిధులు మంజూరయ్యాయని అధికారులు తెలిపారు.

దెయ్యాలతిప్ప మలుపు నుంచి నాగిడిపాలెం వరకు 4.67 కి.మీ మేర ఉన్న రహదారి ఐదేళ్లుగా గుంతలమయమై ఉంది. దీని వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు 216 తీర ప్రాంత జాతీయ రహదారికి వెళ్లి అక్కడ నుంచి నరసాపురం, కృత్తివెన్ను, మచిలీపట్నం, రేపల్లె, ఒంగోలు వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు ఇది అనువైన రోడ్డు. ప్రస్తుతం ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గోతులే ఉన్నాయి.

దారుణంగా ఉన్న కాళీపట్నం రోడ్డు ఇది. జిల్లా కేంద్రం నుంచి పర్యాటకప్రాంతమైన పేరుపాలెం వెళ్లే ఈ ప్రధాన రహదారికి గతంలో కొంత మేర మరమ్మతులు చేశారు. అయినా ప్రస్తుతం ఇలా తయారైంది. భీమవరం, మొగల్తూరు మండలాల్లో వేల మందికి ఇదే ముఖ్యమైన మార్గం. చినఅమిరం-గొల్లవానితిప్ప, ఎల్‌వీఎన్‌పురం రోడ్డు, చినఅమిరం-సీసలి, బేతపూడి-వెంప వరకు ఉన్న రోడ్లు దారుణంగా ఉన్నాయి. రాయలం-అనాకోడేరు రహదారిది కూడా ఇదే దుస్థితి.

మారనున్న మార్గాల రాత

శృంగవృక్షం(పాలకోడేరు), న్యూస్‌టుడే

ఉండి నియోజకవర్గ పరిధిలో అధ్వానంగా తయారైన రహదారులకు త్వరలోనే మోక్షం కలగనుంది. ప్రధాన ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ పరిధిలోని అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆర్‌అండ్‌బీ పరిధిలో ఐదు రహదారుల అభివృద్ధికి రూ.16.55 కోట్లు మంజూరయ్యాయి. ఇదే విధంగా పాలకోడేరు మండలం పరిధిలోని పేదల కాలనీల్లోని అంతర్గత రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. మరికొన్ని రహదారులను పంచాయతీ, మండల పరిషత్ నిధులతో బాగు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. నిధులు మంజూరైన పనులకు త్వరలోనే టెండర్ల ప్రక్రియ చేపట్టనున్నట్లు డీఈ రామరాజు తెలిపారు.

పాలకోడేరు మండలం పరిధిలో..

● గొల్లలకోడేరు నుంచి అండలూరు వరకు ఉన్న రహదారి అభివృద్ధికి రూ.2 కోట్లు. ● శృంగవృక్షం పంచాయతీ పరిధిలో పలు ప్రాంతాల్లో అంతర్గత రహదారులకు రూ.35 లక్షలు.

● కొండేపూడి పరిధిలోని రామచంద్రాపురంలో సీసీ రోడ్డు రూ.12 లక్షలు. ● విస్సాకోడేరు వైపుల చెరువు పేదల కాలనీకి వెళ్లే ప్రధాన రహదారికి రూ.20 లక్షలు. ● పాలకోడేరు, మొగల్లులోని పేదల కాలనీలోని అంతర్గత మార్గాలకు రూ.20 లక్షలు. ● గొరగనమూడిలో ఆశ్రమం రోడ్డు విస్తరణకు రూ.82 లక్షలు

సేవలకు గుర్తింపుగా పురస్కారం

ఆకివీడు, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్య పురస్కారం అందుకున్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జరిగిన రాష్ట్ర సదస్సులో వినియోగదారుల వ్యవహారాల, పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ ఎండీ ఢిల్లీరావు, డైరెక్టర్ గోవిందరావు, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

జ్ఞాపిక అందుకుంటున్న బంగారయ్య

బహుమతిని అందుకున్న చిన్నారి

భగవద్గీత పోటీల్లో ప్రతిభ

ఉండి, న్యూస్‌టుడే: విజయవాడలో బుధవారం నిర్వహించిన భగవద్గీత రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉండి చిన్నారి కరిమెరక కున్షితకు ద్వితీయ బహుమతి లభించింది. ఈ అంశాన్ని కున్షిత బాబాయి తెదేపా ఉండి మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

సనాతన ధర్మ రక్షణే హిందువుల లక్ష్యం

పాల్గొన్న రామాంజనేయులు, నాగానంద సరస్వతి, నిర్వాహకులు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: హిందూ సమాజానికి బలమైన ఐక్యత ప్రధానమని శృంగవృక్షం శ్రీదత్త పీఠం 5వ పీఠాధిపతి సాయిదత్త నాగానంద సరస్వతి అన్నారు. శ్రీపద్మదేవరాయ కల్యాణ మండపంలో గురువారం ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. హైందవ సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి హిందువు లక్ష్యంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భక్తి భావంతో దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. కార్యక్రమ నిర్వాహక సమితి అధ్యక్షుడు మెంటే సోమేశ్వరరావు, ఉపాధ్యక్షుడు అడ్డగడ ప్రభాకరగాంధీ, కార్యదర్శి గొంతిన శ్రీనివాస్, కోశాధికారి రావూరి అనంత్ తదితరులు పాల్గొన్నారు.

కుంట రోడ్డుకు కొత్త రూపు

ఉండి, న్యూస్‌టుడే: ఉండి కుంట నుంచి శృంగవాలిక మీదుగా కొత్త కాలనీకి వెళ్లే ప్రాంతంలో సీసీ రహదారి నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. రెండు నెలల కిందట పనులు ప్రారంభించారు. వర్షం కురిస్తే బురదకయ్యలా తయారవుతున్న ఈ ప్రాంతంలో నల్లకంకర, గ్రావెల్ పోసి రోలర్‌తో చదును చేశారు. కూలింగ్ చేసిన తరువాత నల్లగ్రావెల్ పోసి ఎత్తు పల్లాలు లేకుండా తయారుచేశారు. ఇక్కడ సుమారు 350 మీటర్ల పరిధిలో సిమెంటు కాంక్రీటు రహదారి, మిగిలిన భాగంలో బీటీ రహదారి నిర్మాణాన్ని చేపట్టనున్నారు.

ఆర్థిక సాయం అందజేత

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మానసిక ఒత్తిడితో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న వ్యక్తి వివరాలు తెలుసుకున్న పోలీసులు ఆర్థిక సాయం అందజేశారు. పాలకొల్లు మండలానికి చెందిన యువకుడికి మానసిక స్థితి సరిగ్గా లేకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పారు. వివరాలను నమోదు చేసేందుకు ఆసుపత్రికి వెళ్లిన భీమవరం రెండోపట్టణ పోలీసులు మేకా స్వామి, రామయ్య నరేంద్ర, దాసరి సురేష్ వారి పరిస్థితి చూసి చలించి తమవంతుగా వైద్యఖర్చులకు నగదు అందజేశారు.

అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు

మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: తెదేపా బలోపేతం కోసం అంకితభావంతో పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తోందనడానికి జిల్లా కమిటీ నియామకమే ప్రధాన ఉదాహరణ అని తెదేపా మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు తెలిపారు. మహదేవపట్నం గ్రామంలో తెదేపా జిల్లా అధికార ప్రతినిధి వనిమా శ్రీనివాస్, ఉండిలో పార్టీ జిల్లా కార్యదర్శి ఉంద్రు అబ్రహ్మాంను గురువారం సాయంత్రం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

భీమవరంలో కేకు కోస్తున్న సీతారామలక్ష్మి, పాస్టర్

సీజీఎస్ఎస్ చర్చిలో సందడి చేస్తున్న చిన్నారులు

కనుల పండువగా కరుణామయుడి పర్వదినం

ఆకివీడు: ప్రార్థనలు చేస్తున్న విశ్వాసులు

భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ప్రార్థనలు, గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో చర్చిలు కిటకిటలాడాయి.

కాళ్ల, న్యూస్‌టుడే: మండలంలో క్రిస్మస్ వేడుకలు కోలాహలంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు చర్చిల్లో క్రైస్తవ విశ్వాసులు గీతాలు ఆలపించారు.

పాలకోడేరు, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా గురువారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా మొగల్లు, పాలకోడేరు, విస్సాకోడేరు, శృంగవృక్షం, పెన్నాడ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. ● స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి పంచారు.

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: శాంతి, దయ, సోదర భావానికి ప్రతీక క్రిస్మస్ అని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు.

వీరవాసరం, న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శకమని మాజీ మంత్రి, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత అన్నారు.

ఉండి, న్యూస్‌టుడే: లోకరక్షకుడైన క్రీస్తు ఏసు చూపిన సన్మార్గంలో పయనించాలని ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జుత్తిగ నాగరాజు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులతో నృత్య రూపకాలు ప్రదర్శించారు.

గీతాలు ఆలపిస్తున్న సంఘస్థులు

దప్పిక తీరదు.. మురుగు పారదు

పెదపేట ప్రాంతంలో ఇరుకుగా మట్టి రోడ్డు

ఆకివీడు, న్యూస్‌టుడే

నగర పంచాయతీలోని 9వ వార్డు పరిధిలో ప్రజలను పలు సమస్యలు వెంటాడుతున్నాయి. పలు నివాసిత ప్రాంతాలకు తాగునీరు సరఫరా కావడం లేదు. కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసినా వినియోగంలోకి తీసుకురాలేదు. పలు ప్రాంతాల్లో డ్రెయినేజీలు మరమ్మతులు చేయాల్సి ఉంది. కొన్ని చోట్ల కొత్తగా నిర్మించాల్సి ఉంది. వీటికి తోడు రహదారులు, పారిశుద్ధ్యం, దోమలు, వీధి కుక్కలు తదితర సమస్యలు పరిష్కరించాల్సి ఉంది. సమస్యలు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ కృష్ణమోహన్ చెప్పారు.

9వ వార్డు నివేదన

జనాభా: 2,800

ప్రధాన ప్రాంతాలు: పెదపల్లి వీధి, చినపల్లివీధి, పెదపేట, రజకుల వీధి, మెయిన్ రోడ్డు ప్రాంతం

● పెదపల్లి వీధి, చినపల్లి వీధి, రజకుల వీధి ప్రాంతాల్లో తాగునీరు సమస్య పరిష్కరించాలి. ● పైన పేర్కొన్న వీధుల్లో ప్రజలకు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. వీధుల్లోకి ట్రాక్టర్ వెళ్లే పరిస్థితి లేక నీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ● పెదపేట ప్రాంతంలో డ్రెయినేజీ నిర్మించాల్సి ఉంది. మట్టిరోడ్లుగా ఉన్న 5 అంతర్గత రహదారులను సీసీ రోడ్లు నిర్మించాలి. ● మెయిన్ రోడ్డులో డ్రెయినేజీ అభివృద్ధి చేయాలి. ● డ్రెయినేజీల్లో ఆటంకాలను పూర్తిస్థాయిలో తొలగించాలి. ● వీధి కుక్కల సంతతి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ● దోమలు నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి.

సాధికారత దేవుడెరుగు! సమావేశానికే చోటు లేదు

భవనాలు లేక డ్వాక్రా మహిళల అవస్థలు

వీరవాసరం, న్యూస్‌టుడే

గత ప్రభుత్వ హయాంలో మహిళా సాధికారిత మాటలకు పరిమితమైంది. స్వయం సహాయక సంఘాల మహిళలకు అమలయ్యే సంక్షేమ పథకాలు, పలు శిక్షణ కార్యక్రమాల గురించి గ్రామ స్థాయిలో సమావేశాలు, సభలు నిర్వహించడానికి మహిళా సాధికారిక భవనాలు ఎంతో అవసరం. ప్రైవేటు భవనాల్లో ఇలాంటి సమావేశాలు, రోజుల తరబడి శిక్షణ తరగతులు నిర్వహించాలంటే సాధ్యమయ్యే పనికాదు. డ్వాక్రా బృందాల్లోని గర్భిణులు, బాలింతలు ఎండొచ్చినా, వానొచ్చినా సమావేశాలు నిర్వహించుకునేందుకు ఇబ్బంది లేకుండా గ్రామ సమాఖ్య, మండల సమాఖ్య భవనాలు నిర్మించాలని 2014లో అప్పటి తెదేపా ప్రభుత్వం నిర్ణయించింది. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుతం ఈ భవనాలకు నిధులను విడుదల చేయకపోవడంతో ఐదేళ్లుగా భవన నిర్మాణాలు నిలిచిపోయాయి. కూటమి పాలనలోనైనా వీటికి మోక్షం లభిస్తుందేమోనని మహిళలు ఎదురు చూస్తున్నారు.

నియోజకవర్గంలో ఇలా..

మండలం	స్వయం సహాయక సంఘాలు	సభ్యులు	మధ్యలో నిలిచిన నిర్మాణాలు
వీరవాసరం	1,262	12.620	7
భీమవరం	1,480	14,800	5

చర్యలు తీసుకుంటాం.. దీనిపై వీరవాసరం వెలుగు ఏపీఎం జ్యోతిరాణి మాట్లాడుతూ వీవో భవనాల నిర్మాణంపై ఎప్పటి నుంచో ఉన్నతాధికారులు నిధుల మంజూరు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిధులు విడుదల కాగానే భవన నిర్మాణాలు పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటానన్నారు.

ఇదీ పరిస్థితి.. నియోజకవర్గంలోని రెండు గ్రామీణ మండలాల్లో మొత్తం 3,624 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఈ రెండు మండలాల్లోని 48 గ్రామాల్లో గ్రామ సమాఖ్య భవనాలు నిర్మించాలని అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో శంకుస్థాపనలు చేశారు. మండల ప్రధాన కేంద్రాల్లో మండల సమాఖ్య భవనాల నిర్మాణాలు చేయాలని నిర్ణయించారు. నియోజకవర్గంలోని తోలేరు, మత్స్యపురి, వీరవల్లిపాలెం, పంజావేమవరం తదితర గ్రామాల్లో నిర్మాణాలు ప్రారంభించినా నిధులు విడుదల చేయకపోవడంతో మధ్యలో నిలిచిపోయాయి. అప్పట్లో ఒక్కో భవనం నిర్మాణానికి రూ. 13 లక్షలు విడుదల చేయాలని నిర్ణయించారు. ఉపాధి హామీ నుంచి రూ. 7 లక్షలు, డీఆర్‌డీఏ నుంచి రూ. 6 లక్షలు కేటాయించారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

దేశం గర్వించదగ్గ నేత వాజ్‌పేయీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: దేశం గర్వించదగ్గ మహోన్నత నేత అటల్ బిహారి వాజ్‌పేయీ అని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్‌వర్మ అన్నారు. గురువారం వాజ్‌పేయీ జయంతి సందర్భంగా భీమవరం బైపాస్‌రోడ్డు కూడలిలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అరసవల్లి బాలసుబ్రహ్మణ్యం, అల్లూరి సాయిదుర్గరాజు, కోమటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విత్తనాలు, ఎరువుల కేంద్రం ప్రారంభం

ఉండి, న్యూస్‌టుడే: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాముల్లో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం ఉపసభాపతి కనుమూరు రఘు రామకృష్ణరాజు ప్రారంభిస్తారని గురువారం ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

కాళ్ల, న్యూస్‌టుడే: దాళ్వా వరి సాగు కోసం 144.135 మెట్రిక్ టన్నుల ఎరువు అందుబాటులో ఉంచామని వ్యవసాయాధికారి రమేశ్‌నాయుడు తెలిపారు. మండలంలో దాదాపు 4వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారన్నారు. ఇప్పటికే కొంత మేర నారుమళ్లు వేశారని చెప్పారు. రైతులు ఎరువును నిల్వ చేసుకోకుండా అవసరమైన మేరకు వాడుకోవాలని కోరారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు విరాళం

ఉండి, న్యూస్‌టుడే: ఖమ్మంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలు విజయవంతంగా జరగాలని కోరుతూ రాష్ట్ర శాఖకు రూ.50 వేల విరాళాన్ని జిల్లా సమితి నుంచి అందజేశామని జిల్లా కార్యదర్శి కోనాల బీమారావు, ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు తెలిపారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వాడవాడలా పార్టీ జెండాలు ఆవిష్కరించాలని బీమారావు, వెంకట్రావు కోరారు.

అలరించిన నృత్య హేల

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తూర్పువీధి గంగానమ్మ జాతర సందర్భంగా.. గురువారం అభినయ నృత్య భారతి సంస్థ ఆధ్వర్యాన నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు వివిధ రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన నృత్యాలు చేస్తూ.. భక్తులను మంత్రముగ్ధుల్ని చేశారు. అనంతరం నిర్వాహకులు వారిని అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు.

నిర్లక్ష్యంగా కారు డోరు తెరిచిన వ్యక్తిపై కేసు

నరసాపురం, న్యూస్‌టుడే: బాధ్యతారాహిత్యంగా రహదారిపై నిలిపిన కారు డోరు తెరిచి ఓ వ్యక్తి ప్రమాదం బారిన పడటానికి కారకుడైన ఆ వాహన యజమానిపై గురువారం కేసు నమోదు చేశామని పట్టణ ఎస్సై ఎస్ఎన్ ముత్యాలరావు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. రుస్తుంబాద గోగులమ్మ ఆలయ ప్రాంతానికి చెందిన పిండి వెంకట వంశీ పవన్‌కుమార్ ఈ నెల 21న ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. అదే సమయంలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన కారు డోరును మల్లిపూడి సత్యనారాయణ నిర్లక్ష్యంగా తెరిచాడు. దీంతో వెంకటవంశీ పవన్‌కుమార్ రహదారిపై పడి గాయపడ్డారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

తాళాలు పగలగొట్టి చోరీ

మార్టేరు, న్యూస్‌టుడే: తాళాలు పగలగొట్టి ఇంట్లో బంగారం, వెండి వస్తువులు చోరీ చేసిన ఘటన మార్టేరులో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన టి.వెంకటరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 21న విశాఖపట్నంలోని తన బంధువుల ఇంటికి వెళ్లారు. వారంతా గురువారం తిరిగి ఇంటికి చేరేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటంతో ఆందోళన చెంది పరిశీలించగా.. బీరువా, ఇతర ప్రదేశాల్లో ఉంచిన బంగారం, వెండి, ఇతర విలువైన సామగ్రి కనిపించలేదు. చోరీ జరిగినట్లు గుర్తించి.. బాధితుడు వెంకటరెడ్డి పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమ అరెస్టులు ఆపాలి: సీపీఎం

ఆందోళన చేస్తున్న నాయకులు

భీమవరం వన్‌టౌన్, వీరవాసరం, న్యూస్‌టుడే: ప్రజా ఉద్యమాలు చేసే నాయకులపై ప్రభుత్వం అడ్డగోలుగా పీడీయాక్ట్‌లు మోపి అరెస్టు చేయడాన్ని సీపీఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఇటీవల అనకాపల్లిలో రైతు ఉద్యమ నాయకుడు అప్పలరాజుపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ భీమవరం ప్రకాశం చౌక్, వీరవాసరం మార్కెట్ సెంటర్‌ల వద్ద ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి. వాసుదేవరావు, ఎం.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర పురుగు నియంత్రణతో ఉద్ధృతి తగ్గింపు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొబ్బరి సాగులో సమగ్ర పురుగు నియంత్రణ చర్యలతో ఉద్ధృతి తగ్గించవచ్చని జిల్లా ఉద్యాన శాఖాధికారి షాజానాయక్ తెలిపారు. జిల్లాలో మొత్తం 13,650 హెక్టార్లలో కొబ్బరి సాగవుతోందని, ఏడాదికి 2.22 కోట్లు కాయల దిగుబడి అవుతోందన్నారు. ప్రస్తుత రుగోస్ స్పైరలింగ్ వైట్‌ఫ్లై(తెల్లదోమ) పురుగుదాడి తక్కువ ఉందని, రాబోయే మూణ్నెల్లలో వాతావరణంలో ఉష్ణోగ్రత, తేమ ఎక్కువై పురుగు ఉద్ధృతి పెరిగే అవకాశముందన్నారు. ఆకుల దిగువ భాగంలో తెల్లని మైనపు పదార్థం ఏర్పడి. . కిరణ జన్య సంయోగ క్రియ తగ్గే ప్రమాదం ఉందన్నారు. రైతులు ఎప్పటికప్పుడు తోటలను గమనిస్తూ.. ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది సలహాలు, సూచనలు పాటించాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పీడీ కేసు ఎత్తివేయాలి

ఉండి, న్యూస్‌టుడే: సీపీఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అప్పలరాజుపై నమోదు చేసిన పీడీ చట్టాన్ని వెంటనే ఎత్తి వేసి, ఆయనను విడుదల చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జేఎన్‌వీగోపాలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉండిలో పార్టీ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఆయనను నిర్బంధించడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యుడు ధనికొండ శ్రీనివాస్, మండల కార్యదర్శి చీర్ల శేషు, కొట్టాడ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేస్తున్న నాయకులు

విలువైన వాహనం మట్టిలోకి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఇది భీమవరం రెవెన్యూ విశ్రాంతి భవనం సమీపంలో మూలనపడి ఉన్న వాహనం. కొన్ని నెలలుగా ఇక్కడే ఉంచడంతో తుప్పుపట్టిపోతోంది. ఇప్పటికే చాలా వరకు పనికి రాకుండా పోయింది. వీటిని ఏదో రకంగా వినియోగించే అవకాశం ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వీలైనంత త్వరలో మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

పూడిపోయిన పెదపుల్లేరు పంట కాలువ

పెదపుల్లేరు (ఉండి), న్యూస్‌టుడే: ఉండి నుంచి పెదపుల్లేరు గ్రామానికి సాగు, తాగునీరందించే పంట కాలువ తూడు, పిచ్చి మొక్కలు, ఇతర వ్యర్థాలతో పూడిపోయింది. ఇరువైపులా గట్లపై వివిధ రకాల పిచ్చి మొక్కలు దట్టంగా అల్లుకుపోయి ఆనవాళ్లు కూడా కనిపించడంలేదు. సుమారు మూడు కిలోమీటర్ల పరిధిలో ఈ కాలువ నిర్వహణ పూర్తిగా అటకెక్కింది. ఈఅంశంపై జలవనరులశాఖ ఉండి ఏఈ ఫణిశంకర్ స్పందిస్తూ పరిశీలించి తగిన పనులు జరిపిస్తామని తెలిపారు.

చెత్త డ్రెయిన్‌లోకి...మురుగు రోడ్డు మీదకు

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లు అంబేడ్కర్ సెంటర్ నుంచి ఊరి చివరి వరకు విస్తరించిన డ్రెయిన్ చెత్త, వ్యర్థాలతో నిండిపోవడంతో స్థానికులు మురుగు సమస్యతో సతమతమవుతున్నారు. డ్రెయిన్ దిగువ భాగం అంతా పోవడంతో ఇళ్ల నుంచి వస్తున్న మురుగు నీరంతా రోడ్లపై పారుతోందని స్థానికులు వాపోతున్నారు. మరో పక్క ఇళ్ల ముందే కచ్చా డ్రెయిన్లలో మురుగు రోజుల తరబడి నిలిచిపోతోంది పరిశీలించి చర్యలు తీసుకుంటామని కార్యదర్శి రవికుమార్ తెలిపారు.

ప్రజలకు చెప్తారు.. వాళ్లు ఆచరించరు

ఆకివీడు, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో, వ్యవసాయశాఖ, విద్యాశాఖ, వెలుగు కార్యాలయాలు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగిపోతున్నాయి. కొన్ని చోట్ల చెత్త, ఆహారం తిన్న భోజనం ప్లేట్లు తదితర వ్యర్థాలు గుట్టగా పడేసి ఉన్నాయి. దీంతో కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, రైతులు అశుభ్రతను చూసి పెదవి విరుస్తున్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల 3వ శనివారం తప్పకుండా కార్యాలయాలు, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాల్సి ఉంటుంది. కానీ క్షేత్రస్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదు.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

ధనుర్మాస వ్రత మహోత్సవాలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీంట్లో భాగంగా గురువారం స్వామి, అమ్మవార్లను ఆభరణాలు, పూలతో విశేషంగా అలంకరించారు. స్వామి తిరునారాయణుడిగా దర్శనమిచ్చారు.

వారాహి మాతకు.. పెనుమంట్ర, న్యూస్‌టుడే: మల్లిపూడిలోని వారాహి మాతకు గురువారం పంచామృతాభిషేకం నిర్వహించారు. మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు, విశేష అలంకరణ చేశారు.

అందరి సహకారంతో ప్రదర్శన విజయవంతం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: రుస్తుంబాద అంతర్జాతీయ లేసు ట్రేడ్ సెంటర్‌లో ఈ నెల 20 నుంచి 24 వరకు జరిగిన హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శన అందరి సహకారంతో విజయవంతమైందని జాతీయ హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ(న్యూదిల్లీ) సభ్యుడు కల్వకొలను నాగతులసీరావు అన్నారు. రుస్తుంబాదలో గురువారం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని 15 రాష్ట్రాల నుంచి భారతీయ సంప్రదాయాలను ఇనుమడింపజేసి అబ్బురపరిచే ఉత్పత్తులు ప్రదర్శనలో ఏర్పాటు చేశామన్నారు. హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శనకు ఉమ్మడి పశ్చిమ గోదావరి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల నుంచి కొనుగోలు దారులు పెద్ద సంఖ్యలో రావడం ముదావహమన్నారు. హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శనకు గతేడాది కంటే ఎక్కువ స్పందన, సహకారం వ్యక్తం అయిందన్నారు.

బాబాకు పూజలు, అభిషేకాలు

పెనుగొండ, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ సాయిబాబా ఆలయంలో అర్చకుడు కొండవీటి సత్యనారాయణమూర్తి గురువారం పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకున్నారు.

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలో స్వరాజ్య రామం, పార్కు రోడ్డు, వలవల వారి వీధుల్లోని శిర్డీ సాయిబాబా ఆలయాల్లో గురువారం సాయిబాబాకు విభూది అభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

భగవద్గీత పోటీలో ప్రతిభ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: విశ్వ హిందూ పరిషత్తు ఆధ్వర్యంలో గురువారం విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత కంఠస్థ పఠన పోటీలో నరసాపురానికి చెందిన ముగ్గురు పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారని శిక్షకురాలు తాడిమేటి కృష్ణవేణి తెలిపారు. వీరిలో కళాశాల విభాగంలో ప్రథమ బహుమతి శంకరగుప్తం నవ్యశ్రీ, పాఠశాలల విభాగంలో ద్వితీయ బహుమతి చెర్రావూరి అభినవ సాగర్, పురుషుల విభాగంలో ప్రోత్సాహక బహుమతి వల్లభదాసు శ్రీనివాసులు విజేతలుగా నిలిచారు. వీహెచ్‌పీ ముఖ్య సభ్యుల చేతుల మీదుగా వారు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందుకున్నారు.

రేపు ఉపాధి హామీ సామాజిక తనిఖీ

పోడూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ సామాజిక తనిఖీ మండల సభ ఈ నెల 27 ఉదయం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఏపీవో బి.కోటి బాబూరావు తెలిపారు. ఈ సభలో డ్వామా పీడీ కేసీహెచ్ అప్పారావు పాల్గొని 2024-25 సంవత్సరంలో నిర్వహించిన పనులపై తనిఖీ నిర్వహిస్తారన్నారు.

సేవలకు గుర్తింపుగా పురస్కారం

జ్ఞాపిక అందుకుంటున్న బంగారయ్య

ఆకివీడు, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్య పురస్కారం అందుకున్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జరిగిన రాష్ట్ర సదస్సులో వినియోగదారుల వ్యవహారాల, పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ ఎండీ ఢిల్లీరావు, డైరెక్టర్ గోవిందరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

రోజూ సంక్రాంతే!

పండగల నేపథ్యంలో జోరందుకున్న జూద క్రీడలు

☛ రెండు రోజుల కిందట యలమంచిలి మండలం బూరుగుపల్లిలో నిర్వహిస్తున్న జూద స్థావరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు.

☛ ఈ నెల 18న పాలకొల్లు పట్టణంలోని ఓ ఖాళీ స్థలంలో కొంత మంది జూదం ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకుని రూ.1.27 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ వస్తున్న తరుణంలో పట్టణం, గ్రామీణ ప్రాంతాలు అనే తేడా లేకుండా జూద క్రీడలు జోరందుకున్నాయి. పండగ నేపథ్యంలో కోడి పందేలకు కోళ్ల పెంపకం, అమ్మకాలూ ఊపందుకున్నాయి. ఇవి ప్రత్యక్షంగానే కాక, సామాజిక మాధ్యమాల్లో కూడా పెద్ద ఎత్తున విక్రయాలు చేస్తున్నారు. నిర్మానుష్య ప్రదేశాలు, పొలాలు, తోటలు జూదాలకు వేదికలవుతున్నాయి.

సామాజిక మాధ్యమాల్లో అమ్ముతున్న పుంజులు

కాదేదీ అనర్హం అన్నట్లు.. జూదం ఆడడానికి కాదేదీ అనర్హం అన్న చందాన జూదరులు రెచ్చిపోతున్నారు. దీని కోసం వాహనాల నంబర్లను కూడా వదలడం లేదు. చేసే పనిలో కొంత తీరిక లభిస్తే ఆ సమయంలో రోడ్డుపై వచ్చే వాహనాల నంబర్లపై జూదం ఆడుతున్నారు. పాలకొల్లు ఎర్ర వంతెన సమీపంలో ఈ క్రీడలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇటువంటివి నియోజకవర్గంలో నెలకు సుమారు నాలుగు కేసులైనా నమోదు అవుతున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

రెచ్చిపోతూ.. వరుసగా పండగలు ఉండటంతో.. జూదరులు రెచ్చిపోతున్నారు. ఎక్కడికక్కడ శిబిరాలు ఏర్పాటు చేసుకుని రాత్రుళ్లు విచ్చలవిడిగా జూద క్రీడలు జరుగుతున్నాయి. పోలీసు యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నప్పటికీ.. వారి కళ్లుగప్పి.. నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు ఎవరికీ సందేహం రాకుండా రోజుకో చోట పందేలు ఏర్పాటు చేస్తూ.. గుట్టుచప్పుడు కాకుండా జూదం ఆడిస్తున్నారు. పోలీసులు వీటి నివారణకు మరింత గట్టిగా కృషి చేయాల్సి ఉంది.

కఠిన చర్యలు తప్పవు.. 'సంక్రాంతి వస్తున్న నేపథ్యంలో బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నాం. నమోదైన కేసులను మీరి ఎవరైనా దొరికితే రూ.లక్ష జరిమానా విధిస్తాం.' అని పాలకొల్లు గ్రామీణ సీఐ జి.శ్రీనివాస్ తెలిపారు.

స్టేషన్ల వారీగా గడిచిన ఆరు నెలల్లో నమోదైన కేసులు

పాలకొల్లు పట్టణం	పాలకొల్లు గ్రామీణ	పోడూరు	యలమంచిలి
13	10	9	12

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? మండలంలోని పూలపల్లిలో రహదారి పక్కనే చెత్త వేస్తున్నారు. వాహన చోదకుల పైకి ప్లాస్టిక్ కవర్లు ఎగిరి పడుతున్నాయి. **- వీర, స్థానికుడు**

✔ చెత్త తొలగింపజేస్తాం. **- శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని చిక్కాలవారి వీధిలో చెత్త సక్రమంగా తొలగించడం లేదు. **- నరసింహం**

✔ చర్యలు తీసుకుంటాం. **- అంజయ్య, పురపాలక కమిషనర్**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? నం.1 పాఠశాల సమీపంలో తాగునీటి పైపులైను నుంచి జలాలు లీకవుతున్నాయి. **- నాగబాబు**

✔ పంచాయతీ సిబ్బందితో పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తా. **- లోకేశ్, ఇన్‌ఛార్జి ఏఈ, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం**

నరసాపురం, న్యూస్‌టుడే: ? పట్టణ పరిధిలోని నరసాపురం కాలువలో తొలగించిన చెత్తను రహదారి పక్కనే మేటగా వేస్తున్నారు. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. **- రామకృష్ణ**

✔ చర్యలు చేపడతా. **- వెంకటనారాయణ, డీఈ, జలవనరులశాఖ**

నరసాపురం: కేకు కోస్తున్న ఎమ్మెల్యే నాయకర్

కొత్తపాలెంలో..

క్రీస్తు జననం.. అంబరాన్నంటిన సంబరం

పాలకొల్లు: ప్రార్థనలో విశ్వాసులు, సందేశమిస్తున్న పాస్టర్

న్యూస్‌టుడే బృందం: క్రిస్మస్ వేడుక ప్రేమ, త్యాగం, శాంతికి చిహ్నమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. పట్టణంలోని 'ఎ' క్లాస్ వెస్ట్ పారిష్‌లో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చి ప్రారంభోత్సవం, పలు చోట్ల నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో కేకు కోసి ప్రజలకు పంపిణీ చేశారు. ☛ ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లో చర్చిలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. చర్చి ముందు క్రిస్మస్ చెట్టు, పశువుల పాక ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక గీతాలు ఆలపించారు. విశ్వాసులు సామూహిక ప్రార్థనలు చేశారు. ☛ పోడూరు నూతన యెరుషలేము చర్చిలో పాస్టర్ రుద్రరాజు శ్రీనివాసరాజు క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ☛ పెనుగొండ ఆర్సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. ఫాదర్ గుడిపూడి డేవిడ్ విశ్వాసులను ఉద్దేశించి మాట్లాడారు. ☛ సిద్ధాంతం చర్చిలో బ్రదర్ రాజేశ్ కమల్ దేవుని వాక్యాన్ని బోధించారు. ☛ కొత్తపాలెంలోని లూథరన్ చర్చిలో పారిస్ పాస్టర్ రెవరెండ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ☛ పాలకొల్లు పట్టణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకో..

మేడపాడు ప్రధాన కూడలి నుంచి యలమంచిలి మండల కేంద్రం మీదుగా వై.వి.లంక నుంచి నరసాపురం వెళ్లే (ఎస్‌హెచ్-308)రహదారి నిర్మాణానికి ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. నాలుగేళ్ల కిందట ఎన్‌డీబీ పథకంలో ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనా.. వైకాపా హయాంలో రాష్ట్ర వాటా విడుదల చేయలేదు. దీంతో పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్దుబాటు నిధులు మంజూరు చేయడంతో మొదటి విడతలో 4.820 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేసేందుకు రూ.5.30 కోట్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం టెండర్లు పిలుస్తున్నారని, నెల రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని రహదారుల శాఖ నరసాపురం సెక్షన్ ఏఈ ప్రసన్నబాబు తెలిపారు.

- న్యూస్‌టుడే, యలమంచిలి

దేశం గర్వించే దార్శనికుడు వాజ్‌పేయీ

ఆచంట వేమవరం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాధవీలత

ఆచంట, న్యూస్‌టుడే: దేశ ప్రజలు గర్వపడేలా పరిపాలించిన దార్శనికుడు వాజ్‌పేయీ అని భాజపా జిల్లా ఉపాధ్యక్షురాలు బలుసు మాధవీలత అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని ఆచంట వేమవరం పీహెచ్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: భాజపా పాలకొల్లు పట్టణ కార్యాలయంలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతిని గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు కొల్లి కొండ ప్రసాద్, ఉన్నమట్ల కబర్ది, యర్రంశెట్టి పద్మారావు, నాళం బాబీ, తదితరులు పాల్గొన్నారు.

హిందువులకు ఐక్యత ప్రధానం

పాల్గొన్న రామాంజనేయులు, నాగానంద సరస్వతి, నిర్వాహకులు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: హిందూ సమాజానికి బలమైన ఐక్యత ప్రధానమని శృంగవృక్షం శ్రీదత్త పీఠం 5వ పీఠాధిపతి సాయిదత్త నాగానంద సరస్వతి అన్నారు. శ్రీకృష్ణదేవరాయ కల్యాణ మండపంలో గురువారం ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. హైందవ సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి హిందువుకు లక్ష్యంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భక్తి భావంతో దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు.

ఇదేం చెత్త పని?

జిల్లాలోని ప్రధాన కాలువల్లో ఒకటిగా ఉన్న నరసాపురం కాలువ పరిస్థితి దయనీయంగా ఉంది. వందలాది గ్రామాలకు తాగు నీరందించే ఈ పంట కాలువ పొడవునా.. కాలుష్య కాసారాలే కనిపిస్తున్నాయి. కాలువ ప్రవహిస్తున్న గ్రామాల వెంబడి చెత్తను తీసుకొచ్చి ఇందులో వేయడంతో చూసేవారికి కన్నీరు వచ్చే దుస్థితి నెలకొంది. దీనిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పాలకొల్లు**

అధ్వానంగా దారి

రాజుగారితోట నుంచి సీతారాంపురం నార్త్ వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. ఇటుగా రాజుగారితోట, మొగల్తూరు కోట రోడ్డు మీదుగా నౌడురుగర్వు తదితర గ్రామాలకు ప్రజలు, వాహన చోదకులు రాకపోకలు సాగిస్తుంటారు. దారి బాగోక.. నిత్యం నరకం అనుభవిస్తున్నారు. రాళ్లు లేచిన మార్గంలో ప్రయాణించలేక.. ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుంటున్నారు. రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ ఏఈ వైవీఆర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రహదారిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. **- న్యూస్‌టుడే, నరసాపురం గ్రామీణ**

ఎందుకు అనుకున్నారేమో..?

సిద్ధాంతం-పెనుగొండ ప్రధాన రహదారి పక్కనున్న పెద్ద వృక్షం ఇటీవల నేలకొరిగింది. చెట్టును తొలగించి అక్కడ ఏర్పడిన గొయ్యిని మాత్రం అలానే వదిలేశారు. ప్రస్తుతం అది ప్రమాదకరంగా మారింది. ఈ దారిలో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అధికారులు శాశ్వతంగా మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెనుగొండ గ్రామీణ**

వారు మారినా.. వీరు మారరు

సమాచార హక్కు చట్టం విషయంలో యంత్రాంగం నిర్లక్ష్యం వీడటం లేదు. కొయ్యేటిపాడు పంచాయతీ కార్యాలయంలో ఈ చట్టానికి సంబంధించి అధికారుల వివరాలతో ఉన్న బోర్డును చూసి అంతా విస్తుబోతున్నారు. పౌర సమాచార అధికారి రాంప్రసాద్, అప్పిలేటు అధికారి శర్మ ఇరువురు బదిలీ అయి.. సుమారు ఏడాది కావస్తున్నా.. బోర్డులో వారి పేర్లు అలానే ఉన్నాయి. అధికారులు మారిన సందర్భంలో కనీసం వారి పేర్లు మార్చడానికి చొరవ చూపకపోవడంతో చట్టం అమలుపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. **- న్యూస్‌టుడే, మార్టేరు**

ఆచంటలో నిర్మించిన సీసీ రహదారి

పూర్తయిన రోడ్డు, కల్వర్టు నిర్మాణాలు

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట-పాలకొల్లు రహదారి, గమ్ములూరు వద్ద కల్వర్టు పనులు పూర్తయ్యాయి. త్వరలో భారీ వాహనాల రాకపోకలకు అనుమతిస్తారు. ఐదేళ్ల క్రితమే ఆచంట మార్కెట్ నుంచి కచేరీ సెంటర్ వరకూ సీసీ రోడ్డుకు, గమ్ములూరు-పెనుమదం మధ్య కిలోమీటరు మేర రోడ్డు, కాలువకు కాంక్రీట్ కట్టడానికి రూ.3కోట్లు మంజూరైనా.. వైకాపా హయాంలో పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్కో పని పూర్తి చేస్తోంది. ఆచంట పరిధిలో పాత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఇదే రోడ్డులో పాలకొల్లు పట్టణ పరిధిలో కూడా తాజాగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు తుది దశకు చేరాయి. ఈ రహదారిలో గమ్ములూరు వద్ద రూ.25 లక్షలతో కల్వర్టు నిర్మాణం కూడా పూర్తి చేశారు. నిర్మాణాలు కారణంగా 20 రోజులుగా ఆచంట-పాలకొల్లు మధ్య ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాల రాకపోకలు నిలిపివేశారు. నిర్మాణాలు పూర్తి కావడంతో త్వరలోనే వాహనాలకు అనుమతి లభించనుంది. ఈ విషయమై ఆర్ అండ్‌బీ ఏఈ టీఆర్వీ ప్రసాద్ మాట్లాడుతూ.. ఇప్పటికే ఆటోలు, ద్విచక్ర వాహనాలకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. కాంక్రీట్ పనుల కారణంగా 10 రోజులకు పైగా నీటితో తడపాల్సి ఉందన్నారు. త్వరలోనే వాహనాలకు అనుమతిస్తామన్నారు.

ఊరి మంచికే మార్పు

పంచాయతీల అభివృద్ధికి కొత్త విధానం

ఆచంట, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల పాలనలో కూటమి ప్రభుత్వం సమూల మార్పులు తీసుకురానుంది. అస్తవ్యస్తంగా ఉన్న పంచాయతీ పాలనను గాడిలో పెట్టడానికి పంచాయతీరాజ్ వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. రెండు, మూడు పంచాయతీలకు ఒకరే కార్యదర్శి ఉండటం, పాలనా వ్యవహారాలపై అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం, జనాభా, ఆదాయ వనరులున్నా అందుకు అనుగుణంగా అభివృద్ధి జరగకపోవడం వంటి విషయాలను కూటమి ప్రభుత్వం గుర్తించింది. ఇప్పటి వరకూ ఉన్న క్లస్టర్ విధానాన్ని రద్దు చేసి, జనాభా, ఆదాయ వనరుల ఆధారంగా నాలుగు గ్రేడ్‌లుగా పంచాయతీలను వర్గీకరించనున్నారు. దీంతో నరసాపురం డివిజన్‌లో 10 వేల జనాభా కలిగిన గ్రామాల్లో కొన్ని వర్గోన్నతి చెందనున్నాయి.

పట్టణ తరహాలో.. పట్టణ తరహాలో అధిక జనాభా ఉన్న పంచాయతీలు రూరల్ అర్బన్ పంచాయతీలుగా మార్పు చేయనున్నారు. వాటి తరువాత స్థాయిలో ఉన్న వాటిని గ్రేడ్‌ల వారీగా విభజించి కార్యదర్శుల స్థానంలో పంచాయతీ అభివృద్ధి అధికారులను నియమిస్తారు. ఇప్పటికే డివిజన్‌లో పాలకొల్లు, నరసాపురం పురపాలక సంఘాలున్నాయి. మొగల్తూరు, పాలకొల్లు రూరల్ ఆ నియోజకవర్గాల్లో రూర్బన్ పంచాయతీలు కానున్నాయి. ఆచంట నియోజకవర్గంలో ఆచంట, పెనుగొండ కూడా రూర్బన్ పంచాయతీలుగా మార్పు చెందనున్నాయి. మిగిలిన వాటిని జనాభాను బట్టి గ్రేడ్ 2, 3గా విభజించనున్నారు.

నరసాపురం రెవెన్యూ డివిజన్‌లో ఇలా..	
నియోజకవర్గాలు	3
మండలాలు	8
గ్రామ పంచాయతీలు	165
నోటిఫైడ్ గ్రామ పంచాయతీలు	43

ఎన్నికల నాటికి పూర్తి చేసేలా.. ఆచంట, పెనుగొండ, పాలకొల్లు రూరల్, మొగల్తూరు వంటి గ్రామాల్లో పురపాలక సంఘం స్థాయి సమస్యలున్నాయి. వీటి అభివృద్ధి దృష్టిలో ఉంచుకుని అవసరం మేరకు అదనపు సిబ్బందిని నియమిస్తారు. వాటి స్థాయికి తగిన అధికారులను నియమించి డిప్యూటీ ఎంపీడీవో హోదా కల్పిస్తారు. మిగిలిన గ్రామాలకు కార్యదర్శుల స్థానంలో గ్రామాభివృద్ధి అధికారులు వస్తారు. పంచాయతీ ఎన్నికల నాటికి ప్రభుత్వం ఈ ప్రక్రియ పూర్తిచేసే ఆలోచనలో ఉంది. ప్రతి పంచాయతీలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, గ్రామీణ ప్రణాళిక, ఆదాయ విభాగం, ఐటీ, డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ విషయమై డీఎల్పీవో ఐ.జ్యోతిర్మయి మాట్లాడుతూ.. కొత్త విధానంలో విభజన ప్రక్రియ త్వరలోనే అమలులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: తండ్రి చనిపోవడంతో కుమారులు లేక కుమార్తె తలకొరివి పెట్టిన ఘటన పాలకొల్లు పట్టణంలో జరిగింది. స్థానిక గుత్తుల వారిపేటకు చెందిన పంపన నరసింహస్వామి ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నారు. ఆయన కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ.. గురువారం మృతి చెందారు. నరసింహస్వామికి కుమారులు లేకపోవడంతో కుమార్తె రూప కొడుకు స్థానంలో నిలబడి తలకొరివి పెట్టింది. ఈ ఘటన పలువురిని కంటతడి పెట్టించింది.

ఇదేనా స్వచ్ఛత...?

గ్రామాల్లో పంచాయతీలు సరైన ప్రణాళికతో వ్యర్థాల సేకరణ చేయకపోవడంతో మండలంలోని రహదారులన్నీ చెత్తతో దర్శనమిస్తున్నాయి. గ్రామాలకు ఎవరైనా ఉన్నత ప్రజాప్రతినిధులు, అధికారుల పర్యటన సందర్భంలో తప్ప వీటిని పట్టించుకోవడంలేదు. ఆలమూరు-ఓడూరు రోడ్డు, కొయ్యేటిపాడు గ్రామ పరిధిలో, పాలమూరు-బ్రాహ్మణచెర్వు, మాముడూరు రోడ్లల్లో, ఆలమూరులోని గొంతేరు డ్రెయిన్ సమీపానా, పెనుమంట్ర ప్రధాన రోడ్డు, మల్లిపూడిలో చెర్వు వద్ద చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. **- న్యూస్‌టుడే, మార్టేరు**

కాలువలోకి దూకి వృద్ధురాలి ఆత్మహత్య

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రెండో పట్టణానికి చెందిన డి.పద్మావతి(62) లోసరి- గూట్లపాడు కాలువలో పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఆమె కొంతకాలంగా మానసిక అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ చికిత్స పొందుతున్నారు. బుధవారం రాత్రి నుంచి కనిపించలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా.. ఆచూకీ లభించలేదు. గురువారం మృతదేహాన్ని కాలువలో గుర్తించారు. దీనిపై ఎలాంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

అక్రమ అరెస్టులు ఆపాలని ధర్నా

భీమవరం వన్‌టౌన్, వీరవాసరం, న్యూస్‌టుడే: ప్రజా ఉద్యమాలు చేసే నాయకులపై ప్రభుత్వం అడ్డగోలుగా పీడీయాక్ట్‌లు మోపి అరెస్టు చేయడాన్ని సీపీఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఇటీవల అనకాపల్లిలో రైతు ఉద్యమ నాయకుడు అప్పలరాజుపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ భీమవరం ప్రకాశం చౌక్, వీరవాసరం మార్కెట్ సెంటర్‌ల వద్ద ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.వాసుదేవరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంతో దర్జీ దుకాణం దగ్ధం

పాలకొల్లు మార్కెట్, పోడూరు, న్యూస్‌టుడే: అగ్నిప్రమాదంతో దర్జీ దుకాణం దగ్ధమైన సంఘటన పోడూరు మండలం గుమ్ములూరులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బండి రామాశ్యామల టైలరింగ్ దుకాణం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈనెల 23న రాత్రి పని ముగించుకుని దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లారు. బుధవారం ఉదయం దుకాణం నుంచి పొగ వస్తోందని స్థానికులు చెప్పడంతో.. హుటాహుటిన వచ్చి.. చూసే సరికి లోపల ఉన్న చీరలు, వస్త్రాలు, కుట్టు యంత్రాలు, రూ.30వేల నగదు దగ్ధమయ్యాయి. దీనికి సంబంధించి గ్రామానికి చెందిన డి.వి.సత్యనారాయణ అనే వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.సుధాకరరెడ్డి తెలిపారు.

నిర్లక్ష్యంగా కారు డోరు తెరిచిన వ్యక్తిపై కేసు

నరసాపురం, న్యూస్‌టుడే: బాధ్యతారాహిత్యంగా రహదారిపై నిలిపిన కారు డోరు తెరిచి ఓ వ్యక్తి ప్రమాదం బారిన పడటానికి కారకుడైన ఆ వాహన యజమానిపై గురువారం కేసు నమోదు చేశామని పట్టణ ఎస్సై ఎస్ఎన్ ముత్యాలరావు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. రుస్తుంబాద గోగులమ్మ ఆలయ ప్రాంతానికి చెందిన పిండి వెంకట వంశీ పవన్‌కుమార్ ఈ నెల 21న ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. అదే సమయంలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన కారు డోరును మల్లిపూడి సత్యనారాయణ నిర్లక్ష్యంగా తెరిచాడు. దీంతో వెంకటవంశీ పవన్‌కుమార్ రహదారిపై పడి గాయపడ్డారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ద్విచక్ర వాహన చోదకుడికి గాయాలు

నరసాపురం, న్యూస్‌టుడే: కారు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహన చోదకుడు గాయపడిన ఘటనపై గురువారం కేసు నమోదు చేశామని పట్టణ ఎస్సై ఎస్ఎన్ ముత్యాలరావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నరసాపురం గ్రామీణ మండలం రుస్తుంబాద పంచాయతీ గాదివారితోటకు చెందిన గాది రవి బుధవారం పట్టణంలో 216 జాతీయ రహదారిపై వెళ్తుండగా.. థామస్ బ్రిడ్జి సమీపంలో వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. రవి రహదారిపై పడటంతో గాయపడ్డారు. స్థానికులు ఆయన్ను చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వివరించారు.

తాళాలు పగులగొట్టి చోరీ

మార్టేరు, న్యూస్‌టుడే: తాళాలు పగులగొట్టి ఇంట్లో బంగారం, వెండి వస్తువులు చోరీ చేసిన ఘటన మార్టేరులో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన టి.వెంకటరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 21న విశాఖపట్నంలోని తన బంధువుల ఇంటికి వెళ్లారు. వారంతా గురువారం తిరిగి ఇంటికి చేరేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటంతో ఆందోళన చెంది పరిశీలించగా.. బీరువా, ఇతర ప్రదేశాల్లో ఉంచిన బంగారం, వెండి, ఇతర విలువైన సామగ్రి కనిపించలేదు. చోరీ జరిగినట్లు గుర్తించి.. బాధితుడు వెంకటరెడ్డి పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Sri RUDRARAJU SATYANARAYANA RAJU, S/o Late R.SATYANARAYANA RAJU, aged about 75 years, resident of Poolapalle, Palakol, West Godavari District, it is hereby informed that his original registered documents bearing Nos. 59/2008, 81/2008 and 82/2008, registered at SRO, Achanta, were lost while travelling from Palakol to Poduru.

A complaint was lodged at Poduru Police Station, West Godavari District, and after enquiry, the said documents were not traced as per Police Certificate Application No. MLD012500605860 dated 09-12-2025.

If any person has any claim or objection regarding the above documents, they may inform the undersigned within 15 days from the date of this publication. Failing which, my client will proceed to obtain duplicate documents from the concerned authorities.

Dated: 24-12-2025 Sd/- R.V.Suryanarayana
Palakol Advocate, PALAKOL

వేలం ప్రకటన

మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

EP No. 7/2021 in O.S.No. 26/2019

Between:
DHR: Bhimanadhuni Satyanarayana
and
JDR: Uppuluri Venkata Narasimha Chandra Sekhar

పై నెంబరు EP గ్రంథములో DHR కు రావలసిన డిక్రీ బాకీ నిమిత్తము JDR తాలూకు EP షెడ్యూలు ఆస్తిని వేలం వేయు నిమిత్తము ది. 9-1-2026 సం॥ తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి యెదుట పై సమయము లగాయితు పై కోర్టు వారి యెదుట JDR తాలూకు షెడ్యూలు ఆస్తి వేలం వేయబడును. కావున వేలం పాటలో పాల్గొనువారు పాల్గొని పాట పాడుకోవలసినదిగా యావన్మందికి తెలియపర్చడమైనది.

EP Schedule: West Godavari District Mogaltur Mandal, Mogaltur SRO, Kummarapurugu Palem Gram Panchayat area, Kummarapurugupalem village, zeroyati Dry land in R.S.No. 181/1A, in an extent of Ac. 0.15 cents out of Ac. 3.88 cents R.S.No. 181/2A, in an extent of Ac. 0.08 cents out of Ac. 3.88 cents total Two items Ac. 0.23 cents of site and a daba house situated there in bearing Door No. 3-25 with in the flollowing boundaries:- East: Remaining site of the defendant/JDR, West: Remaining site of the defendant/JDR, North: Site Kummarapurugu Manikyalu, South: Remaining site of the defendant/JDR with in the above boundaries Ac. 0.23 cents of site and a daba house bearing Door No. 3-25 with all its accessories, easementary rights etc., లతో సహా వేలం కాబడును.

D.H.R. Value: Rs. 10,00,000/- Amin Value: Rs. 33,00,000/-

నరసాపురం సం/- ఎన్.ఆనంద చక్రవర్తి, అడ్వకేట్,
24-12-2025 నరసాపురం, సెల్: 98491 45267

(c) eenadu

తాడేపల్లిగూడెం
• తాడేపల్లిగూడెం • తణుకు

ముక్కోటికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపో నుంచి ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పి.దానమ్మ తెలిపారు. ఈ నెల 28న రాత్రి గూడెం డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుందని తిరిగి 31న ఉదయం తాడేపల్లిగూడెం చేరుకుంటుందని చెప్పారు. ఈ మూడు రోజుల్లో నందలూరు శివాలయ దర్శనం, 6 నదుల్లో సంగమ స్నానం, కడప వెంకటేశ్వరస్వామి, ఒంటిమిట్ట సీతారాముల వారి దర్శనం చేయిస్తామని చెప్పారు. టికెట్ ఒక్కొక్కరికి రూ.2,250 అని.. ఔత్సాహికులు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

దేశం గర్వించదగ్గ నేత వాజ్‌పేయీ

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

రామారావుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయీ ప్రజల ప్రయోజనాల కోసం పాటుపడిన దేశం గర్వించదగ్గ నాయకుడని వక్తలు కొనియాడారు. రామారావుపేటలోని భాజపా కార్యాలయంలో వాజ్‌పేయీ జయంతిని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతివంతమైన పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టి దేశాన్ని ప్రగతిపథంలో నడిపించిన వాజ్‌పేయీ మహనీయుడని కీర్తించారు. అనంతరం ముత్యాలమ్మవారి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన భాజపా నాయకుడు రామగాని సత్యనారాయణను సత్కరించారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్, పట్టణ ఇన్‌ఛార్జి పుల్లాజీ, రాష్ట్ర కిసాన్ మోర్చా మాజీ కార్యదర్శి గట్టిం మాణిక్యాలరావు, పెంటపాడు, తాడేపల్లిగూడెం మండలాల అధ్యక్షులు ఇమ్మంది శ్రీనివాస్, కాశీవిశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మం కాపాడుకోవడం హిందువుల బాధ్యత

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: హిందూ సమాజానికి బలమైన ఐక్యత ప్రధానమని శృంగవృక్షం శ్రీదత్త పీఠం 5వ పీఠాధిపతి సాయిదత్త నాగానంద సరస్వతి అన్నారు. శ్రీకృష్ణదేవరాయ కల్యాణ మండపంలో గురువారం ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. హైందవ సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి హిందువుకు లక్ష్యంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భక్తి భావంతో దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. కార్యక్రమం నిర్వాహక సమితి అధ్యక్షుడు మెంటే పార్థసారథి, ఉపాధ్యక్షుడు అడ్డగర్ల ప్రభాకరగాంధీ, కార్యదర్శి గొంతిన శ్రీనివాస్, కోశాధికారి రావూరి అనంత్ తదితరులు పాల్గొన్నారు.

భవనాలకు పగుళ్లు.. ఖజానాకు చిల్లులు
సగంలో ఆగిన పనులతో అవస్థలు

న్యూస్‌టుడే, అత్తిలి గ్రామీణం: విత్తనాల పంపిణీ నుంచి పంట ఉత్పత్తుల విక్రయం వరకు అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలవాలనే ఉద్దేశంతో గత వైకాపా ప్రభుత్వం గ్రామ సచివాలయాలు, హెల్త్ క్లినిక్ భవనాలతోపాటు రైతు భరోసా కేంద్రాల(ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలు)ను ప్రవేశపెట్టి ఆచరణలో ఘోరంగా విఫలమైంది. మొదట్లో భవనాల కొరత కారణంగా అద్దె గదుల్లో నిర్వహించేవారు. అనంతరం సొసైటీ భవనాలు, గిడ్డంగులు తదితర ప్రభుత్వ భవనాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నారు. వాటికి సంబంధించి గత వైకాపా ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపనలు చేసి నిర్మాణాలు మాత్రం అసంపూర్తిగా వదిలేసింది. గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడమే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. సర్పంచులు, నాయకుల చొరవతో పలు చోట్ల నిర్మాణాలు పూర్తి చేసినప్పటికీ చాలా చోట్ల సగంలో ఆగిపోయాయి. దీంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు సక్రమంగా అందడం లేదు. కొన్ని చోట్ల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో నిర్మాణాలు పూర్తి చేసినా ప్రారంభించకుండానే బీటలు వారుతున్నాయి. మరో వైపు సిమెంట్ బస్తాలు నిర్లక్ష్యంగా వదిలేయడంతో అవి గడ్డకట్టి ప్రభుత్వ ఖజానాకు చిల్లులు పెట్టారని పలువురు ఆరోపిస్తున్నారు. పలు చోట్ల బేస్‌మెంట్ స్థాయిలో పనులు నిలిపివేయడంతో ఊచలు తుప్పుపట్టాయి. కూటమి ప్రభుత్వంలో అయినా అధికారులు నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

లక్ష్మీనారాయణపురంలో అసంపూర్తిగా రైతు సేవా కేంద్రం

నియోజకవర్గంలో ఇలా..

భవనాలు	మంజూరు	పూర్తయినవి	పూర్తికానివి
రైతు సేవా కేంద్రాలు	55	37	18
సచివాలయాలు	55	41	14
హెల్త్ క్లినిక్‌లు	40	12	28

అయిదున్నరేళ్లు కావస్తున్నా.. తణుకు నియోజకవర్గంలో అత్తిలి, తణుకు, ఇరగవరం మండలాలకు సంబంధించి సచివాలయాలు 55, ఆర్ఎస్కేలు 55, హెల్త్ క్లినిక్‌లు 40 మంజూరు చేశారు. సచివాలయాలకు రూ.40 లక్షలు, ఆర్ఎస్కేలకు రూ.21.80 లక్షలు, హెల్త్ క్లినిక్‌లకు రూ.17.50 లక్షలు చొప్పున కేటాయించి నిర్మాణాలు చేపట్టారు. అయిదున్నరేళ్లు కావస్తున్నా నిర్మాణాలు పూర్తికాకపోవడంతో శిథిల భవనాలు, చాలీచాలని ఇరుకు గదుల్లో సిబ్బంది ఇబ్బంది పడుతూ విధులు నిర్వహించాల్సి వస్తోంది. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ సూర్యనారాయణ మాట్లాడుతూ ఆగిపోయిన నిర్మాణాలకు ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదని తెలిపారు.

నేడు ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

ఇరగవరం, న్యూస్‌టుడే: కత్తవపాడులో మంచినీటి పథకం నిర్మాణానికి ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ శుక్రవారం ఉదయం 9 గంటలకు శంకుస్థాపన చేస్తారని ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు గురువారం చెప్పారు. 'అమరజీవి జలధార' వాటర్ గ్రిడ్ పనుల్లో భాగంగా 60 వేల లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయరు నిర్మిస్తారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM
తాడేపల్లిగూడెం : 99488 53114
తణుకు : 85558 50851
తణుకు గ్రామీణం: 63005 79402
అత్తిలి : 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాళ్లముదునూరుపాడులోని బాలవెంకటేశ్వరస్వామి ఆలయం ఎదురు రోడ్డులో [illegible] స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. - అజయ్
✔ నీటి సమస్యపై [illegible] - [illegible], పురపాలక కమిషనర్
? కొండయ్య చెరువు నుంచి గొల్లగూడెం వెళ్లే రోడ్డులో [illegible] - సురేశ్
✔ మురుగు [illegible] చేస్తాం. - సోమశేఖరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆహ్లాదం కరవై.. అసౌకర్యాలకు నెలవై..

అత్తిలి బస్టాండు నుంచి ప్రధాన రహదారిని ఆనుకొని పెద్ద వంతెన వరకు దేశ నాయకులు, కవులు, మునుల విగ్రహాలతో నిర్మించిన ఉద్యానం అధ్వానంగా తయారైంది. దీని నిర్వహణపై అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రహరీ ఊచలు ఊడిపోయాయి. కొన్ని చోట్ల ప్రహరీ పాడవడంతో కొందరు ఈ ప్రాంగణంలో మల, మూత్రాలు విసర్జిస్తున్నారు. దీంతోపాటు రహదారి వెంబడి ఏర్పాటు చేసుకున్న దుకాణదారులు, తోపుడు బండ్ల వర్తకులు కూడా ఇక్కడే చెత్త పారబోస్తుండడంతో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోందని ప్రయాణికుల, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి జి.భాస్కర్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, అత్తిలి గ్రామీణం

ఇనుప ఊచలు ఊడిపోయిన ప్రహరీ

వ్యర్థాలతో నిండిన ఉద్యానం

గుంత.. ప్రయాణానికి చింత

తాడేపల్లిగూడెం పట్టణంలోని బస్టాండు కూడలి నుంచి జీవిత బీమా కార్యాలయానికి వెళ్లే రహదారి మలుపులో రోడ్డుపై ఏర్పడిన భారీ గుంత వాహన చోదకులకు ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ క్రమంలో పాదచారులను తప్పించే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు, నాయకులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బస్టాండుకూడలి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్)

రహదారి.. అధ్వానంగా మారి..

ఇరగవరం నుంచి ఐనపర్రు మీదుగా గ్రామ ప్రాంతాలను కలిపే కేతావారిపాలెం వెళ్లే రహదారి రాళ్లు లేచి, గుంతలు పడి అధ్వానంగా తయారైంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రహదారుల అభివృద్ధిని విస్మరించడంతో బాగా దెబ్బతిన్నాయి. ఈ మార్గంలో కొబ్బరి, ధాన్యం, అరటి వంటి వ్యవసాయోత్పత్తులు తరలించే వాహనాలు ఎక్కువగా తిరుగుతాయి. పశువుల షెడ్లు, కోళ్ల పరిశ్రమలున్నాయి. పంచాయతీ కార్యాలయాలకు, ఏదైనా పనిమీద గ్రామంలోకి రావాలన్నా ఈ మార్గాన్నే ఆశ్రయిస్తారు. ఇదే మార్గంలో లక్ష్మీనృసింహస్వామి ఆలయం కూడా ఉండడంతో తణుకు, కావలిపురం, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. వాహనాల రాకపోకలకు అనువుగా రహదారిని అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఇరగవరం

పొగ.. పర్యావరణానికి సెగ

తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలులో రైతులు ఖరీఫ్ సీజన్ అనంతరం ముందస్తు మాసూళ్లు చేశారు. అనంతరం మినుము వేశారు. వరి మాసూళ్ల తర్వాత రబీ సాగుకు సమయం చాలక ఎండు దుబ్బులు, కొమ్మలకు నిప్పు పెడుతున్నారు. ఈ పద్ధతి సాగుకు మంచిది కాదని వ్యవసాయాధికారులు చెబుతున్నా రైతులు మానడం లేదు. దీని వల్ల పర్యావరణం కాలుష్యమవడంతో పాటు భూమి సారం కోల్పోతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. - న్యూస్‌టుడే, కొండ్రుప్రోలు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్)

కంతేరులో గడ్డివామి దగ్ధం

తణుకు, న్యూస్‌టుడే: ధూమపానం అనంతరం సిగరెట్ పీకను నిర్లక్ష్యంగా పడేయడంతో గడ్డివామి దగ్ధమైన ఘటన ఇరగవరం మండలం కంతేరులో చోటుచేసుకుంది. ఇప్పతట్టు సుబ్బారావుకు చెందిన పది ఎకరాల ఎండు గడ్డివామి గురువారం అగ్నిప్రమాదానికి గురైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు వెంటనే వచ్చి మంటలను అదుపు చేశారు. సుమారు రూ.50 వేల వరకు నష్టం ఉండొచ్చని అగ్నిమాపక అధికారి అజయ్ తెలిపారు.

ఏసు ఏతెంచెను.. జనులు పులకించెను

తణుకు: వేడుకల్లో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, కూటమి నాయకులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్: ఎల్ఎల్ఎం చర్చిలో పేదలకు దుస్తులు అందజేస్తున్న బాబ్జీ తదితరులు

అత్తిలిలో శాంతాక్లాజ్ వేషధారణలో చిన్నారులు

తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లో క్రైస్తవులు గురువారం క్రిస్మస్ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. కేకులు కోసి మిఠాయిలు, పండ్లు పంచుకొని శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. చర్చిలు, ప్రార్థనా మందిరాలను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. బుధవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు క్రీస్తు సందేశం వినిపించారు. విశ్వాసులు క్రీస్తును స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు చోట్ల శాంతాక్లాజ్‌లు సందడి చేశారు. కొవ్వొత్తులు వెలిగించి భక్తి గీతాలు ఆలపించారు. చిన్నారులు, యువత క్రిస్మస్ పాటలు, నృత్యాలతో పాటు క్రీస్తు జనన వృత్తాంతం వివరిస్తూ ప్రదర్శించిన నాటికలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ నియోజకవర్గంలోని వివిధ చర్చిల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన ప్రేమ, దయ, శాంతిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. - న్యూస్‌టుడే బృందం

తణుకు: దైవ దర్శన ప్రార్థనా మందిరంలో కేకు కోస్తున్న యువత

భూమి, భుక్తికి సీపీఐ పోరాటాలు

తణుకు, న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్యం మొదలుకొని భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఎందరో వామపక్షవాదులు ప్రాణాలు అర్పించారని సీపీఐ ఇరగవరం మండలం కార్యదర్శి నామన వెంకటేశ్వరరావు అన్నారు. సీపీఐ వందేళ్ల ఉత్సవాలు పురస్కరించుకొని గ్రామంలో కుడుపూడి వెంకటరెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సత్యనారాయణ, సూర్యనారాయణ, కోటేశ్వరరావు, రామకోటి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

'అప్పలరాజును విడుదల చేయండి'

తణుకు, న్యూస్‌టుడే: రైతు ఉద్యమ నాయకుడు అప్పలరాజును వెంటనే విడుదల చేయాలని సీపీఎం ఇరగవరం మండల కమిటీ కోరింది. అప్పలరాజు అరెస్టుకు నిరసనగా గురువారం ఇరగవరంలో కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. మండల కమిటీ కన్వీనర్ కామన మునిస్వామి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్కు నిర్మాణం కోసం బలవంతంగా భూములు లాక్కోవడాన్ని ప్రతిఘటించిన సీపీఎం కార్యవర్గ సభ్యుడు ఎం.అప్పలరాజును రాష్ట్ర ప్రభుత్వం పీడీ చట్టం కింద అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. రామాంజనేయులు, కోటేశ్వరరావు, గంగాధర్‌రావు, ముత్యాలరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపుగా పురస్కారం

ఆకివీడు, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్య పురస్కారం అందుకున్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన రాష్ట్ర సదస్సులో వినియోగదారుల వ్యవహారాల, పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ ఎండీ ఢిల్లీ రావు, డైరెక్టర్ గోవిందరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
IP 52/2025

పిటీషనరు: నిమ్మల నాగమణి, భర్త: వెంకట సుబ్బారావు, పెదనిండ్రకొలను గ్రామం, నిడమర్రు మండలం
రెస్పాండెంట్సు: 1) చిలుకూరి అయ్యప్ప మణికంఠ, తండ్రి రాంబాబు, వ్యాపారం, పెదనిండ్రకొలను
2) తమ్మినీడి తరుణ్ వెంకట శివ, తండ్రి కాశీవిశ్వనాథం, పెదనిండ్రకొలను, నిడమర్రు మండలం.

పై నెంబరు పిటీషనులో 1వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటు క్రింద ప్రకటించి, 1వ రెస్పాండెంటు, 2వ రెస్పాండెంటు పేరున ది. 15-7-2025 తేదీన వ్రాయించి ఇచ్చిన పిటీషనుకు A షెడ్యూలు దాఖలా క్రియ దస్తావేజుని రద్దు చేయించమనిన్నీ, పై కోర్టు వార్ని కోరుచూ పిటీషనరు ఇన్‌సాల్వెన్సీ పిటీషను నెంబరు 52/2025 నెంబరున దాఖలు చేసినందున, జనరల్ నోటీసు నిమిత్తం ది. 5-1-2026 తేదీకి వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా రోజు ఉదయం గం. 10.30 ని॥ల లగాయితూ ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నచో పై కోర్టులో హాజరయ్యి తెలుపుకోగలరు.

సం/- **BH.శేషు,** అడ్వకేటు, తాడేపల్లిగూడెం



(c) eenadu

ఈనాడు
వైఎస్సార్ కడప
శుక్రవారం డిసెంబరు 26, 2025

కడప సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు.. టౌన్ చర్చిలో ఆకట్టుకున్న శాంతాక్లాజ్ బొమ్మ

ధ్రువతార అరుదెంచె.. కరుణామృతం జ్వలించె!

కడప (మారుతీనగర్), న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లావ్యాప్తంగా ప్రధాన చర్చిలు ప్రత్యేక ప్రార్థనలు, పాటలతో మార్మోగాయి. క్రిస్మస్ సందర్భంగా అర్ధరాత్రి వరకు మత పెద్దలు క్రీస్తు సందేశాన్ని విన్పించారు. కడప నగరంలోని ప్రధాన చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించడంతో దేదీప్యంగా వెలిగాయి. ఇంటింటా క్రీస్తు జననానికి సూచికగా ధగధగలాడే స్టార్లు ఏర్పాటు చేశారు.

పులివెందులలో పునుగు పిల్లి

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలో అరుదైన పునుగు పిల్లి ప్రత్యక్షమైంది. పులివెందుల పురపాలిక పరిధిలోని చినరంగాపురం గ్రామానికి చెందిన రైతు విశ్వనాథరెడ్డి తన పొలంలో ఎలకల కోసం ఏర్పాటు చేసిన బోనులో గురువారం సాయంత్రం పునుగు పిల్లి చిక్కింది. సమాచారం అందుకున్న ఫారెస్ట్ బీట్ అధికారి గోపాలకృష్ణయ్య దానిని స్వాధీనం చేసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంరక్షణ చర్యలు తీసుకుంటామని, వారి సూచనల మేరకు అడవుల్లో వదులుతామన్నారు.

ఖాళీ జాగా.. కనిపిస్తే పాగా

● పెన్న పేరూరులో ప్రభుత్వ భూమికి ఎసరు

పెన్నపేరూరు (ఒంటిమిట్ట), న్యూస్‌టుడే: మండలంలోని పెన్నపేరూరు రెవెన్యూ గ్రామంలో సర్వే సంఖ్య 296లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిపై ఆక్రమణదారుల కన్నుపడింది. పొరుగున ఉన్న గంగపేరూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రాజకీయ నాయకుల అండతో భూ దందా చేశారు. వారం రోజుల కిందట యంత్రాలను తెప్పించి కంప చెట్లు, ముళ్లపొదలను తొలగించి చదును చేయిస్తున్నారు. ఆక్రమణలను ఇదే పంచాయతీలోని తెప్పలదిబ్బపల్లెకు చెందిన తప్పెట సుబ్బారెడ్డి ఈనెల 22న కడప కలెక్టరేట్, ఒంటిమిట్ట తహసీల్దారు కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు ఫిర్యాదు చేశారు. డీఆర్వో విశ్వేశ్వరనాయుడు వెంటనే స్పందించిన భూ కబ్జాను అడ్డుకోవాలని, ప్రభుత్వ భూమి పరాధీనం కాకుండా కాపాడాలని మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసీల్దారు దామోదర్‌రెడ్డి సూచన మేరకు ఆర్.ఐ భాస్కర్‌రెడ్డి, వీఆర్వో అంజయ్య అదే రోజు ఆక్రమిత భూమిని పరిశీలించారు. ఆక్రమణ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. పొక్లెయిన్ తెప్పించి చదును చేస్తున్న వ్యక్తిని పిలిపించి గంగపేరూరు-నరసన్నగారిపల్లె గ్రామాల మధ్యలో కనుమ దిగువన ప్రధాన రహదారి పక్కన ఖాళీ భూమి ఉండటంతో తమ గుప్పిట్లో తీసుకోవాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ ఎకరా రూ.10 లక్షలు పలుకుతుంది. భూ దోపిడీపై గురువారం మరోసారి డీఆర్వో విశ్వేశ్వరనాయుడుకు టి.సుబ్బారెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై డీఆర్వోను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ప్రభుత్వ భూమిని ఆక్రమణకు గురైనట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. అక్రమార్కులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పెన్నపేరూరులో చదును చేసిన ఆక్రమిత భూమి

పేరు కోడిది.. సొమ్ము కేడీలది

◆ వైకాపా హయాంలో ఎన్నో లీలలు
◆ 42 మందిపై క్రిమినల్ కేసుల నమోదు

ఈనాడు, కడప : కలివికోడి శతాబ్దాల కింద అంతరించిపోయిందని అంతర్జాతీయ పరిశోధన సంస్థ భావించిన తరుణంలో జిల్లాలోని సిద్దవటం రేంజ్‌లో అనుకోకుండా కనిపించింది. పక్షి శాస్త్రవేత్తలు, అటవీ అధికారులను ఊరించి కొన్ని రోజులకే చనిపోయింది. ఆ తర్వాత ఈ పక్షి ఆచూకీ కనుగొనేందుకు దాదాపు 39 ఏళ్లుగా అన్వేషణ కొనసాగుతూనే ఉంది. ఇప్పటి వరకు సుమారు రూ.50 కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించారు. అప్పటి కోడి రక్షణ పార్కు పేరిట భూసేకరణతో ప్రజాధనం పక్కదారి స్వాహా జరుగుతోంది. ప్రభుత్వ భూములకు పరిహారం చెల్లించగా, ఇంకా జమ చేయడానికి సన్నాహాలు జరుగుతూనే ఉన్నాయి. దగాకోరులతో ఆర్థిక, రెవెన్యూ, భూసేకరణ విభాగం, అటవీ, ఉద్యానాధికారులు జతకట్టినట్లు వెలుగులోకి వచ్చింది.

● ఒకే ఆధార్ నంబరుతో రెండు వేర్వేరు వ్యక్తుల పేర్లు ఉండటం సాధ్యంకాదు. అటువంటిది వైకాపాకు చెందిన నేత మాత్రం సాధ్యమని నిరూపించి హైకోర్టు సాక్షిగా దొరికిపోయారు. ఎర్రబల్లి గ్రామ పరిధిలో తెలుగుగంగ ప్రాజెక్టు భూసేకరణ పరిహారం చెల్లింపుల్లో మతలబు చోటు చేసుకుంది. ఎర్రబల్లి గ్రామానికి చెందిన యోహాను కుమారుడు ముసలి గుండ్ల జకరయ్య (ఆధార్ నంబరు 825503332053) కింద రూ.3.69 లక్షలు చెల్లించారు. కిందటి ఆధార్ నంబరుతోనే బద్వేలు విద్యానగర్‌కు చెందిన జకరయ్య కుమారుడు ముసలిగుండ్ల జకరయ్య పేరుతో రూ.4.61 లక్షలు చెల్లించారు. ఆధార్ నంబరు, పరిహారం గ్రహీత పేరు, బద్వేలు సిండికేట్ బ్యాంకు పాసు పుస్తకంలో నామిని పేరు ఒకటే ఉన్నాయి. అప్పటి భూసేకరణ అధికారి అయిన సబ్ కలెక్టర్ పాస్-కీ జారీలో పరిహారం గ్రహీత పేరు ఒకటే ఉన్నా ఫొటోలు వేర్వేరుగా ఉండగా సంతకం చేశారు. ఇది నకిలీ గుర్తింపులతో పరిహారం పొందేందుకు చేసిన పన్నాగంగా తేలింది. ఇలాంటి ఉదంతాలు కోకొల్లలుగా వెలుగులోకి వస్తున్నాయి.



ఒకే నంబరుతో జకరయ్య పేరిట సృష్టించిన ఆధార్ కార్డు

హైకోర్టుకు నకిలీ తహసీల్దార్ పత్రాలు

ప్రభుత్వ భూములకు పరిహారం పొందేందుకు హైకోర్టుకు తహసీల్దార్ సంతకం, రబ్బరు ముద్రను నకిలీగా తయారు చేసిన పత్రాలు సమర్పించిన ఘటన అట్లూరు మండలంలో వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంలో 42 మందిపై అట్లూరు పోలీసులు 2017లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. అప్పటి తహసీల్దార్ జి.ఈశ్వరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు తంబల్లగొంది, ఎర్రబల్లె గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు తహసీల్దార్ పేరుతో నకిలీ పత్రాలు తయారు చేసి వాటిని హైకోర్టులో దాఖలు చేసి ప్రభుత్వ భూములకు పరిహారం పొందినట్లు ఆరోపణలున్నాయి. ఈ నకిలీ పత్రాల ఆధారంగా హైకోర్టు నుంచి పరిహారానికి అనుకూలంగా తీర్పు వెలువడిన అనంతరం రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చింది. తహసీల్దార్ కార్యాలయం నుంచి అలాంటి పత్రాలు ఎప్పుడూ జారీ చేయలేదని, సంతకం, ముద్ర పూర్తిగా నకిలీవని అధికారులు నిర్ధారించారు. అప్పటి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో జి.విక్టరయ్యతో సహా 41 మంది నిందితులుగా పేర్కొన్నారు. నకిలీ పత్రాల తయారీ వెనుక ఉన్న వారిని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ భూములకు సంబంధించి హైకోర్టులో నకిలీ పత్రాలు దాఖలు చేసిన ఘటన అప్పట్లో జిల్లాలో సంచలనం సృష్టించింది.

పరిశ్రమిస్తే జిల్లాకు యువసత్వాలు

ఈనాడు, కడప : రాష్ట్రంలో పరిశ్రమల విస్తరణలో భాగంగా జిల్లాలోనూ పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఒప్పందాలు, మంత్రివర్గ ఆమోదిత ప్రతిపాదనల అమలుకు సిద్ధంగా ఉన్నట్లు ఏపీఐఐసీ వర్గాలు తెలిపాయి. ఖనిజ సంపద, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, సిమెంట్, సౌర విద్యుత్ రంగాల్లో పెట్టుబడులకు జిల్లా అనుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నాయి. రానున్న రోజుల్లో పూర్తి స్థాయి పెట్టుబడి, ఉపాధి వివరాలు ఖరారు కానున్నట్లు వివరించాయి. పరిశ్రమలు ఏర్పడితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు జిల్లా ఆర్థికాభివృద్ధికి తోడ్పడనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశాయి.

కొప్పర్తి పారిశ్రామికవాడలో ఎలక్ట్రానిక్ పరిశ్రమ స్థాపనకు ఏర్పాట్లు

● జిల్లాలో బ్యాటరీ స్టోరేజీ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఈ రంగంలో కొత్త సాంకేతికత అందుబాటులోకి రానుంది. ఇప్పటి వరకు సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్రాజెక్టులు మాత్రమే ఉండగా ఇకపై బ్యాటరీ స్టోరేజీ విద్యుత్ ప్రాజెక్టు జమ్మలమడుగులో అందుబాటులోకి రానుంది.

● కొండాపురంలో పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. కొప్పర్తి పారిశ్రామికవాడకు మరిన్ని పరిశ్రమలు రానున్నాయి. ఇప్పటికే కొన్ని నడుస్తుండగా మరికొన్ని స్థాపన దిశగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ పారిశ్రామికవాడను కేంద్ర ప్రభుత్వం గుర్తించడంతో పాటు ఆర్థిక సహాయానికి ముందుకొచ్చింది.

● వైకాపా హయాంలో భయంతో పెట్టుబడిదారులు వెనకడుగు వేయగా కూటమి ప్రభుత్వం ఇస్తున్న భరోసాతో పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. వీటికి తోడుగా ఎంఎస్ఎంఈ పార్కులు నియోజకవర్గాల వారీగా ముమ్మర సన్నాహాలు జరుగుతున్నాయి. స్థల సేకరణ పూర్తి కాగా... యూనిట్ల స్థాపనకు అవకాశం కల్పించనున్నారు. పూర్వోదయ పథకం కింద గుజ్జు పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యాన పంటల రైతుల్ని ఆదుకోవాలనే ప్రయత్నంలో ప్రభుత్వం ఉంది. ఈ మేరకు ప్రణాళికల తయారీ జరుగుతోంది.

● జిల్లాలో సిమెంటు పరిశ్రమలు ఏర్పాటుకు పలువురు పెట్టుబడిదారులు ఆసక్తి చూపిస్తున్నారు. ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులు త్వరలో ముమ్మరం కానున్నాయి. జిందాల్ కంపెనీ పరిశ్రమ నెలకొల్పనుండటంతో పాటు సౌర విద్యుత్ ప్రాజెక్టును సైతం ఏర్పాటు చేయనుంది.

జాతీయస్థాయి క్రికెట్ జట్టుకు ప్రియాంక

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి అండర్-17 ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీలకు జమ్మలమడుగు దిగువపట్నం కాలనీకి చెందిన ప్రియాంక ఎంపికయ్యారు. ఆమె తల్లిదండ్రులు శింగరయ్య, స్వర్ణలత గురువారం మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా పులివెందులకు చెందిన నిత్యానందరెడ్డి వద్ద శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నెల 24వ తేదీన విజయవాడలో గుంటూరు జిల్లా తరఫున ఆడినట్లు తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో చిత్తూరు జట్టును తన బౌలింగ్‌తో చిత్తు చేసి మూడు వికెట్లు తీసుకున్నట్లు చెప్పారు. ఆల్‌రౌండ్ ప్రతిభ చూపినందుకు జాతీయ స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపిక చేశారని సంతోషం వ్యక్తం చేశారు.

శ్రీరామ నీనామం ఎంతో రుచి



వేద పారాయణం చేస్తున్న రుత్వికులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పవిత్ర ధనుర్మాసంలో భాగంగా ఏడో రోజైన గురువారం ఒంటిమిట్ట కోదండ రామాలయంలో అధ్యయనోత్సవాలు తితిదే పాంచరాత్ర ఆగమ శాస్త్రం అనుసరించి శాస్త్రోక్తంగా సాగాయి. రంగమండపంలో సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, పుష్పమాలికలు, ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. రుత్వికులు రుగ్వేదం, యజుర్వేదం, సామ వేదం, అధర్వణ వేదాలను భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు. శ్రీరామ నామం ప్రతి హృదిలో పరమ పావనమై విరాజిల్లుతున్నట్లు వేద పండితులు తెలిపారు. దివ్య మంగళ స్వరూపుడు జగదభిరాముడికి ప్రణమిల్లి మంగళ హారతులు సమర్పించారు. పవిత్రమూర్తులు తేజోవంతంగా ప్రకాశించడంతో సందర్శకులు దర్శించి మురిసిపోయారు. అర్చకులు ఎ.శ్రావణ్ కుమార్, వీణా రాఘవాచార్యులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లపై నిరంతర పర్యవేక్షణ

రుచి.. శుచి పరిశీలనకు నూతన కమిటీ

కడప నగరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శ్రామికులు, సామాన్యులు, కార్మికుల ఆకలి తీర్చేలా అన్న క్యాంటీన్లు పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకొచ్చింది. రూ.5కే రుచికరంగా, శుచిగా ఆహారం అందించేందుకు చర్యలు చేపట్టింది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నారు. నగర, పట్టణాల్లో, మున్సిపల్ కమిషనర్ ఒక్కరే వాటిని పరివేక్షిస్తున్నారు. పాలనాపరమైన విధులు, బాధ్యతలు నిర్వర్తిస్తున్న కమిషనర్లు నామమాత్రంగా క్యాంటీన్లను సందర్శిస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలియడం లేదు. సరైన పరివేక్షణ లేకపోవడంతో క్యాంటీన్ల పరిసరాల శుభ్రతపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్‌లో కొన్ని క్యాంటీన్ల నిర్వహణ సరిగ్గా లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అన్న క్యాంటీన్లను మరింత పటిష్ఠంగా నిర్వహించేందుకు నూతన పరివేక్షణ కమిటీలు ఏర్పాటుకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.

కడపలోని అన్న క్యాంటీన్

● జిల్లా కేంద్రం కడపలో మూడుచోట్ల అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. జడ్పీ కార్యాలయం వద్ద రైతు బజారు సమీపంలో, మునిసిపల్ కార్పొరేషన్, పాతబస్టాండు వద్ద వీటిని ఏర్పాటు చేశారు. ఈ మూడు ప్రాంతాల్లో రోజూ 5 వేల మందికి పైగా భోజనం చేస్తున్నారు.

లోపాలు సరిచేసేలా..

అన్న క్యాంటీన్ల నిర్వహణ సలహాల కమిటీ ఛైర్మన్‌గా మున్సిపల్ ఛైర్మన్, ఆ డివిజన్ కార్పొరేటర్ వ్యవహరిస్తారు. సచివాలయ, పారిశుద్ధ్య కార్యదర్శి, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి, ఎన్జీవో ప్రతినిధి, డ్వాక్రా మహిళా, నోడల్ అధికారి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీలు నిత్యం ఆహార నాణ్యత, శుభ్రత, మెనూ అమలును పరివేక్షించడంతో పాటూ ఆహార పరీక్ష, సీసీ టీవీ ఫుటేజీ, దస్త్రాలు, ఎఫ్ఆర్ఎస్ పరిశీలన, లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తారు. నిశితంగా గమనించి లోపాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి లోపాటు సరిచేసేందుకు చర్యలు చేపడతారు.

బిహార్ గంజాయి.. రాజంపేటలో ఎంజాయ్

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: బిహార్ రాష్ట్రం నుంచి గంజాయి తెచ్చి రాజంపేటలో విక్రయిస్తున్న ముఠాను మన్నూరు పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సీఐ ప్రసాద్ బాబు అందించిన సమాచారం మేరకు.. బిహార్‌కు చెందిన రంజిత్ కుమార్, మహదేవ్‌లు రాజంపేట మండలం బోయనపల్లి క్రాస్ రోడ్డులోని ఓ డాబాలో పనిచేస్తున్నారు. అక్కడి నుంచి గంజాయిని తెప్పించి రాజంపేట పరిసర ప్రాంతాలు, డాబాలోనూ అమ్మకాలు సాగిస్తున్నారు. తిరుపతి, కోడూరు, రాజంపేట, పుల్లంపేట, కడప ప్రాంతాలకు సరకును పంపుతూ మరో అయిదుగురి ద్వారా అమ్మకాలు సాగిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆకస్మిక దాడులు చేసి 10 కిలోల గంజాయి, రూ.3 వేల నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టు ఆదేశాల మేరకు ఏడుగురిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

కాలజ్ఞాని క్షేత్రం.. భవిత సమున్నతం!

రహదారిపై ఏర్పాటు కానున్న స్వాగత తోరణం నమూనా

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి మఠం అభివృద్ధి, మఠం ప్రాంగణంలో ఉన్న వీధులపై గురువారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, హైదరాబాద్‌లోని కార్యాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి మఠం, ఈశ్వరీదేవి అమ్మవారి మఠం, కక్కయ్య స్వామి మఠం, పోలేరమ్మ గుడి, వీరబ్రహ్మేంద్ర స్వామి నివాస గృహం, మఠంలోని వీధులు విస్తరణ, భక్తుల సౌకర్యార్థం వసతి గృహాల నిర్మాణం, కల్యాణకట్ట, గ్రానైట్ ఫ్లోరింగ్, లడ్డూ, ప్రసాదం కౌంటర్లు, భక్తులకు క్యూ లైన్, భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణం, ఐదు రోడ్ల కూడలి అభివృద్ధి, విద్యుత్తు దీపాల ఏర్పాటు, స్వామివారి చరిత్ర తెలియజేస్తూ మ్యూజియం, పలు అభివృద్ధి కార్యక్రమాలపై కేంద్ర ప్రభుత్వ ప్రసాదం పథకంలో రూ.50 కోట్లకు ప్రతిపాదనలకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్)పై జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీతో, బృందాలతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే పలు సూచనలు, సలహాలిచ్చారు. త్వరగా ప్రతిపాదనలు పూర్తిచేసి అందించండని కన్సల్టెన్సీ సంస్థను కోరారు.

అందం చూడరయా.. ఆనందించరయా!



ఈ చిత్రం చూశారా.. శివయ్య వాహనం నందీశ్వరుడు రాళ్లను తనలో పులుముకుని దిట్టంగా కూర్చునట్టు లేదూ! ఈ దృశ్యాన్ని చూసిన వారంతా తమ మస్తిష్కంలో నందీశ్వరుడిని తలచుకుంటూ ఒకింద ఆశ్చర్యానికి గురవుతున్నారు. కడప శివారులోని వాటర్‌గండి వద్ద ఉన్న ఓ కొండ వద్ద కనిపిస్తున్న రూపలావణ్యమిది. ప్రకృతి చెక్కిన ఆ నందిని చూసి మీరూ ఆనందించండి. **- ఈనాడు, కడప**

దయచేసి వినండి.. సీటు ఖాళీ లేదండి!

అన్నింటిలోనూ నిరీక్షణ జాబితానే ◆ తత్కాల్ టికెట్లపైనే రైలు ప్రయాణికుల ఆశలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : సంక్రాంతికీ రైళ్లన్నీ రద్దీగా ఉన్నాయి. దాదాపుగా అన్నీ రైళ్లలో నిరీక్షణ జాబితానే కనిపిస్తోంది. ఈ ఏడాది జులై నుంచి రిజర్వేషన్ సమయం రెండు నెలలకు కుదించడంతో టిక్కెట్లన్నీ నెల రోజుల కిందటే అయిపోయాయి. ఏ రైలు చూసిన చాంతాడంతా వెయిటింగ్ లిస్టే కనబడుతోంది. గతంలో సంక్రాంతికి ప్రత్యేక రైళ్లను నడిపే దక్షిణ మధ్య రైల్వే ఈ ఏడాది ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో రైల్వే ప్రయాణికులు తత్కాల్ టిక్కెట్లపైనే ఆశలు పెట్టుకున్నారు.

నిత్యం రద్దీగా ప్రయాణించే తిరుమల ఎక్స్‌ప్రెస్

● కడప మీదుగా వివిధ ప్రాంతాలకు రోజూవారీ రైళ్లు 26, వారాంతపు రైళ్లు 32 వెళుతున్నాయి. సంక్రాంతి పండగ నేపథ్యంలో జనవరి 10 నుంచి 18 వరకు రైళ్లలో స్లీపర్ టిక్కెట్లన్నీ అమ్ముడుపోయాయి. అలాగే త్రీటైర్ ఏసీ టిక్కెట్లు కూడా దాదాపుగా రిజర్వ్ అయ్యాయి.

ప్రత్యేక రైళ్లపై దృష్టి ఏదీ..! సంక్రాంతి పండగకు ప్రత్యేక రైళ్లను గతంలో నడిపేవారు. కడప, ఎర్రగుంట్ల, కమలాపురం, ప్రొద్దుటూరు, రాజంపేట, నందలూరు, కోడూరు, జమ్మలమడుగు రైలు నిలయాల నుంచి ప్రతి నెల ప్రయాణికుల నుంచి దాదాపు రూ.2.5 కోట్ల ఆదాయం రైల్వేశాఖకు సమకూరుతోంది. ఈ ప్రాంతాల నుంచి సాధారణ రోజుల్లో సుమారుకు ప్రతి రోజూ పది వేల మందికి పైగా ప్రయాణం చేస్తుంటారు. అదే పండుగ వేళలో పదహేను వేల మంది ప్రయాణం సాగిస్తుంటారని రైల్వే అధికారుల అంచనా. ప్రైవేటు ట్రావెల్స్‌లో ఇష్టానుసారంగా ఛార్జీలు వసూలు చేస్తుండడంతో ప్రయాణికులు తీవ్రంగా నష్టపోతున్నారు. కాబట్టి రైల్వేశాఖ సంక్రాంతి పండగ వేళల్లో రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక రైళ్లను నడపాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు. రద్దీ గురించి ఉన్నతాధికారులకు తెలియజేసి.. ప్రత్యేక రైళ్లను నడపాలని ఉన్నతాధికారులను నివేదిస్తామని రైల్వేశాఖ సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. కొన్ని ప్రత్యేక రైళ్లు హైదరాబాదు మీదుగా నడుస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్య చ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప : ✆ 99899 97626

వయ్యారి భామ.. వదిలేస్తే తిప్పలే సుమా!

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: వయ్యారి భామ అనేది ఓ కలుపు మొక్క. శాస్త్రీయ నామం పార్థీనియం. పూలు ఆకర్శణీయంగా ఉంటాయి. చిన్నారులు సరదాగా ముక్కు పుడకలా పెట్టుకుని ముచ్చట పడతారు. చామంతి ఆకులను పోలి ఉంటాయి. గాలికి అటూ ఇటూ ఊగుతూ వయ్యారం ఒలకబోస్తున్నట్లుంటాయి. అందుకే వయ్యారి భామగా పిలుస్తుంటారు. ఈ మొక్కతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతమొందించాలని ఎన్ని ప్రయత్నాలు చేసిన మళ్లీ మళ్లీ పుట్టుకొస్తూనే ఉంది.



వయ్యారి భామ మొక్క

నిలువెల్లా విషం.. ఒంటికి, పంటకూ అనర్థం

వయ్యారి భామ మొక్క అన్ని భాగాల్లో పార్టినిస్ అనే విష పదార్థం ఉంటుంది. తద్వారా మనుషులకే కాకుండా పశువులకూ ఆరోగ్య సమస్యలు తెస్తుంది. సుమారు రెండు మీటర్ల ఎత్తు పెరుగుతుంది. మొలకెత్తిన నాలుగు నుంచి ఆరు వారాల్లోనే పూత దశకు చేరుకుంటుంది. 10 వేల నుంచి 25 వేల విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది. దీని విత్తనాలు గాలిలో సుమారు మూడు కిలో మీటర్ల వరకు వ్యాపిస్తాయి.

ఆరోగ్యానికి హానికరం

మొక్కల పుప్పొడి అనారోగ్య సమస్యలు తెస్తోంది. శ్వాసకోశ, చర్మ వ్యాధులకు కారణమవుతుంది. విష జ్వరాలు, కళ్లు ఎర్రబడటం, ఉబ్బసం, కళ్ల వాపులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. గడ్డితో పాటు మేస్తే పశువుల్లోనూ ఊపిరితిత్తుల వ్యాధులు, తీవ్ర జ్వరంతో పాటు వెంట్రుకలు రాలిపోవడం, పాల ఉత్పత్తి తగ్గడానికి కారణమవుతాయి. రైతులు వయ్యారి భామ మొక్కల నిర్మూలనకు ఏటా చాలా శ్రమిస్తుంటారు. రసాయనాలు వాడినా నిర్మూలన అంతంత మాత్రమే. ఈ మొక్కను పీకేసిన తర్వాత ఎండబెట్టి దహనం చేయాలి. ఎక్కడ కనిపించినా వేర్లతో సహా పీకి కాల్చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

అంత్యక్రియలు

మంచితనానికి మారుపేరుగా, కల్మషం ఎరుగని మంచి మనసుతో ఆప్యాయత, అనురాగాలతో ఎప్పుడూ ఎదుటివారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి చిరునవ్వులు పూయిస్తూ... అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మీరు మా నుండి దూరమైనా మీ మధురస్మృతులు మా మదిలో పదిలం... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో..

భార్య : చాడా సుభద్రమ్మ
కుమారుడు : చాడా లక్ష్మీనారాయణరెడ్డి, చాడా రామనారాయణరెడ్డి
కోడళ్లు : సుధామణి, సునంద
మనవళ్లు : విద్యాధర్‌రెడ్డి, జితేంద్రరెడ్డి
మనవరాళ్లు : ప్రజ్ఞశ్రీ, హేమశ్రీ
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

కీ॥శే॥ చాడా లక్ష్మిరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్
2/890, బుద్ధాయపల్లి, ప్రొద్దుటూరు.
జననం : 21.12.1949 మరణం : 25.12.2025

గమనిక : 26-12-2025వ తేదీ శుక్రవారం మా స్వగృహం నుండి వీరి అంతిమయాత్ర బయలుదేరును. Cell: 9133254848, 9866254848

(c) eenadu

28న అండర్-12 జిల్లా స్థాయి క్రికెట్ ఎంపికలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: కడప వైఎస్‌ఆర్-ఏసీఏ స్టేడియంలోని క్రికెట్ నెట్స్‌లో ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉదయం 7.30 గంటలకు అండర్-12 బాలుర జిల్లా స్థాయి ఎంపికలు చేపడుతున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రెడ్డిప్రసాద్ తెలిపారు. 01-09-2013 తర్వాత పుట్టిన వారు ఎంపికలకు అర్హులన్నారు. ఎంపికలకు హాజరయ్యే వారు తమతో పాటు ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్ (ఫారం-5), మూడు సంవత్సరాల ప్రోగ్రెస్ కార్డు, స్టడీ సర్టిఫికెట్‌తో పాటు ఒక పాస్‌పోర్టు సైజ్ ఫొటో తీసుకు రావాలన్నారు. ఎంపికలకు వచ్చేవారు ఒక సెట్ జెర్సీ కాలితో హాజరు కావాలన్నారు. అలాగే తెల్లటి దుస్తులతో హాజరు కావడంతో పాటు క్రికెట్ కిట్ బ్యాగులను తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

ఆధిక్యం సౌరాష్ట్రకు

మ్యాచ్ గెలిస్తేనే ఆంధ్రా ముందుకు

77 పరుగులు చేసిన ఆంధ్ర బ్యాట్స్‌మెన్ లోహిత్ లక్ష్మీనారాయణ

మూడు వికెట్లు తీసిన సౌరాష్ట్ర బౌలర్ మోహిత్

57 పరుగులు సాధించిన సౌరాష్ట్ర ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ రుద్ర

కడప క్రీడలు, న్యూస్‌టుడే: సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో సాధించిన 286 పరుగులకు దీటుగా ఆంధ్రా ఆటగాళ్లు తమ బ్యాటింగ్ ప్రారంభించారు. ఒక దశలో 200 పరుగులకు ఐదు వికెట్లు మాత్రమే కోల్పోయిన ఆంధ్రా జట్టు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధిస్తుందని అంతా భావించారు. అయితే 47 పరుగుల వ్యవధిలో చివరి ఐదు వికెట్లను ఆంధ్రా జట్టు కోల్పోయింది. దీంతో సౌరాష్ట్రకు 38 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. కడప నగరంలోని వైఎస్‌ఆర్-ఏసీఏ స్టేడియంలో జరుగుతున్న కూచ్ బెహర్ అండర్-19 ఆంధ్రా-సౌరాష్ట్ర స్టేట్ క్రికెట్ మ్యాచ్‌లో రెండో రోజు అయిన గురువారం మ్యాచ్ వివరాలు ఇలా ఉన్నాయి. ■ ఒక వికెట్ నష్టానికి 42 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు బ్యాటింగ్‌ను ఆరంభించిన ఆంధ్రా జట్టు 71 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జట్టు ఓపెనర్ లోహిత్ లక్ష్మీనారాయణ 77, ఆనంద్ జోషియా 40, తోషిత్ యాదవ్ 29 పరుగులు సాధించారు. ■ సౌరాష్ట్ర బౌలర్లు మోహిత్ 3 వికెట్లు తీసుకోగా.. పుష్పరాజ్ జడేజా, పట్నిల్ పటేల్ చెరో రెండు వికెట్లు దక్కించుకున్నారు. ఆపై రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన సౌరాష్ట్ర జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 25 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసింది. ■ సౌరాష్ట్ర ఓపెనర్ రుద్ర అజేయంగా 57 పరుగులు చేశాడు. ఆంధ్రా బౌలర్ తోషిత్ యాదవ్ మరోసారి చక్కగా బౌలింగ్ చేసి రెండు వికెట్లు తీసుకున్నారు. ఇప్పటికే సౌరాష్ట్ర 145 పరుగుల ఆధిక్యం ఉంది. ఈ నేపథ్యంలో మూడో రోజు వీలైనంత త్వరగా సౌరాష్ట్రను ఆలౌట్ చేయాల్సి ఉంది. ఇప్పటికే సౌరాష్ట్ర జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఉండడంతో... ఈ మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు ముందుకు వెళ్లాలంటే తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మూడు మండీల లైసెన్సులు రద్దుకు సిఫారసు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకుండా జాక్‌పాట్ నిర్వహిస్తూ.. అధిక శాతం కమీషన్ వసూలు చేస్తున్న మూడు మండీ లైసెన్స్ రద్దు చేసి, ఆ రాములను స్వాధీనం చేసుకోవాలని కమిషనర్‌కు జిల్లా మార్కెట్ శాఖాధికారులు సిఫార్సు చేసినట్లు సమాచారం. మండీ యజమానులు జాక్‌పాట్, అధిక శాతం కమీషన్ వసూలు చేస్తుండటంతో నిరసిస్తూ.. పలువురు రైతులు రాస్తారోకోలు, జాతీయ రహదారిపై బైఠాయించారు. మండీ యజమానుల తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. వాటిపై విచారణ చేసిన అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. దీంతో మూడు మండీలపై చర్యలకు ఉన్నతాధికారులు ఉపక్రమించారు. అందులో భాగంగా లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేశారు. ఈ విషయంపై మార్కెట్ సీనియర్ సహాయకుడు సునీల్‌ను వివరణ కోరగా అధికారుల నుంచి ఆదేశాలు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

హార్సిలీహిల్స్‌లో పోలీసుల ఆంక్షలు

డీఎస్పీ మహేంద్ర

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హార్సిలీహిల్స్‌లో పోలీసులు ఆంక్షలు విధించినట్లు డీఎస్పీ మహేంద్ర తెలిపారు. గురువారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఈ నెల 31 ఉదయం నుంచి జనవరి 1 తేదీ రాత్రి వరకు ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు కొండపైకి అనుమతి లేదన్నారు. కార్లు, ఆర్టీసీ బస్సులు మాత్రమే అనుమతిస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, హార్సిలీహిల్స్‌లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నిషేధించామన్నారు. పర్యాటకులను ఇబ్బందులకు గురిచేయరాదని, కొత్త సంవత్సర సంబరాలు రాత్రి 12 గంటలకు ముగించాలన్నారు. డ్రోన్, సీసీ కెమెరాలతో నిఘా ఉంటుందన్నారు. హోటల్ గదుల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ మద్యం తాగకుండా యజమానులు చూసుకోవాలన్నారు. పర్యటకులు పోలీసు అధికారులకు సహకరించి నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ కోరారు.

గుర్రంకొండలో ఉద్రిక్తత

● పోలీసుల అదుపులో వైకాపా నాయకులు

పోలీస్‌స్టేషన్ వద్ద పహారా కాస్తున్న పోలీసులు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు కత్తులు తిప్పుతూ కేకు కోసిన వైకాపా నాయకులను గురువారం రాత్రి అదుపులోకి తీసుకోవడంతో గుర్రంకొండ పోలీస్‌స్టేషన్ వద్ద కొంత సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పుట్టిన రోజున కేకు కోయడానికి వైకాపా నేతలు పెద్ద పెద్ద తల్వార్లు లాంటి కత్తులను ఉపయోగించారు. ఆ సమయంలో కత్తులు తిప్పుతూ పురవీధుల్లో తిరిగారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మాజీ సర్పంచి ఫరీద్ అలీఖాన్, మండల కన్వీనర్ ముక్తియార్ అలీఖాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. దీంతో వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పరిస్థితి గమనించిన పోలీసు అధికారులు పీలేరు, కలకడ, వాల్మీకిపురం తదితర ప్రాంతాల నుంచి పోలీసు సిబ్బందిని రప్పించడంతో వైకాపా శ్రేణులు పలాయనం చిత్తగించారు. పోలీసు స్టేషన్ పరిసరాల్లో ఎవరూ ఉండకుండా తరిమివేశారు. దీంతో సద్దుమణిగింది. ● శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తూ, చట్టాన్ని ఉల్లంఘించి మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు కత్తులతో కేకు కోసిన వైకాపా నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలకృష్ణ గురువారం చెప్పారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ, కడప
బాక్స్ షార్ట్ టెండర్ ప్రకటన
లేఖ నెం.AE1/2025-26/షార్ట్ టెండర్ ప్రకటన Dt : 24.12.2025
[illegible] 29.12.2025 Up to 12.00 Noon. [illegible] 29.12.2025 Up to 3.30 PM, [illegible] 29.12.2025 Before 4.00 PM, [illegible] 29.12.2025 At 4.15 PM.
CONDITIONS : 1. The Tender rate should be quoted excluding all taxes only basic rate. 2. Tenderer should be accompanied with Valid GST & Registration. 3. Towards cost of tender schedule : Rs.1,000/- in the shape of DD in favour of "Executive Engineer, RWS & S Division, Kadapa". 4. Contact Phone No. 9100122311, 9100122301.
Sd/- [illegible], కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ కడప, వై.ఎస్.ఆర్.జిల్లా.

చక్కని దస్తూరి...మార్కుల దిక్సూచి

పరీక్షల్లో మెరుగైన ఫలితాలకు విద్యార్థుల సన్నద్ధత

కొండాపురం, న్యూస్‌టుడే: పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించడంపై ప్రస్తుతం అందరి దృష్టి ఉంది. పరీక్షల్లో విద్యార్థుల చేతిరాత కీలక పాత్ర పోషించనుంది. సరైన సమాధానం రాసినా పేపరు దిద్దేవారికి అర్థమైనప్పుడే ఫలితం ఉంటుంది. విద్యార్థులు గజిబిజిగా కాకుండా అర్థమయ్యేలా రాస్తే మంచి మార్కులు సాధించవచ్చని విద్యావేత్తలు సూచిస్తున్నారు. త్వరలో పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు చేతిరాతపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

ఇలా చేస్తే మేలు : ✤ సున్నా, నిలువు గీతలపై సాధన చేయాలి. ✤ ఆంగ్లం, తెలుగు భాషల్లో అపసవ్య, హిందీలో సవ్య దిశలో రాయడంపై సాధన చేయాలి. ✤ ఆంగ్ల అక్షరాలు 3 మి.మీ, హిందీ, తెలుగు అక్షరాలు 4 మి.మీ పొడవు ఉండేలా రాయలి. ✤ అక్షరాల మధ్య స్పేస్ ఇవ్వాలి. ✤ రాసే కొద్ది అక్షరాల ఆకారం మారిపోకుండా నిలకడగా ఉండేలా సాధన చేయాలి. ✤ అందంగా రాస్తూనే వేగం పెంచి రాయడం కూడా కీలకం. ✤ తెలుగు అక్షరాలు గుండ్రంగా ఉంటే ఆకట్టుకుంటాయి. ఆంగ్లంలో అందమైన ఆకారంతో రాయాలి.

చౌటిపల్లె జడ్పీ పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

సాధన చేస్తున్నాం

చౌటిపల్లె జడ్పీ పాఠశాలలో తెలుగు, ఆంగ్లం, హిందీ బాషల్లో దస్తూరి కోసం సాధన చేస్తున్నాం. పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా చక్కగా రాసేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారు. దీనిపై 30 రోజులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. **- యోగేశ్వరి, పదో తరగతి**

అదనపు తరగతులతో మేలు

ప్రతి రోజు చౌటిపల్లె పాఠశాలలో నిర్వహించే అదనపు తరగతుల్లో సందేహాలను నివృత్తి చేసుకుంటున్నాం. ఉపాధ్యాయులు దస్తూరిపై సాధన చేయిస్తున్నారు. ప్రత్యేక శిక్షణతో అక్షరాలు గుండ్రంగా రాయగలుగుతున్నా. దీనివల్ల మార్కులు పెరుగుతాయి. **- జైనబ్‌బాను**

దోష రహితంగా రచన

పరీక్షల్లో అక్షర దోషాలు లేకుండా రాసే విధంగా అవగాహన కల్పిస్తున్నారు. కొట్టివేతలు, దిద్దివేతలు లేకుండా సాధన చేయిస్తున్నారు. తరగతి గదుల్లో చెప్పిన అంశాలను ప్రత్యేక తరగతుల్లో చదువుకోవచ్చు.

- రామలింగేశ్వరి, పదో తరగతి

అవగాహన కల్పిస్తున్నాం

పరీక్షల సమయంలో నెమ్మదిగా రాస్తే సమయం సరిపోదు. వేగంగా రాసేటప్పుడు తప్పులు దొర్లకుండా అక్షరాలు రాసేందుకు సాధన చేయాలి. వాక్య నిర్మాణంలో తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలి. విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం.

- నాగార్జున, సైన్సు ఉపాధ్యాయుడు, శాల, చౌటిపల్లె

సుస్థిర రాజకీయం బిజివేముల వీరారెడ్డి సొంతం

రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

బద్వేలు, గోపవరం, న్యూస్‌టుడే: సుస్థిర రాజకీయం దివంగత మంత్రి బిజివేముల వీరారెడ్డి సొంతం అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కొనియాడారు. బద్వేలులో గురువారం జరిగిన వీరారెడ్డి 25వ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్షామపీడిత నియోజకవర్గానికి తెలుగు గంగ జలాలను తీసుకొచ్చిన ఘనత వీరారెడ్డిదేనని గుర్తు చేశారు. ప్రజల మధ్య నుంచి ఆయన దూరమై పాతికేళ్లు గడిచినా అందరి గుండెల్లో నిలిచి ఆదరాభినాలు పొందారన్నారు. ఇక్కడ విద్యా సంస్థలను స్థాపించి ఎనలేని కృషి చేశారన్నారు. అనంతరం మంత్రి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, డాక్టర్ రవికుమార్‌రెడ్డి, రితేష్‌రెడ్డి కైవల్య కుటుంబ సభ్యులతో కలిసి గజమాలతో వీరారెడ్డి విగ్రహానికి, సమాధికి నివాళులర్పించారు. పలువురు పార్టీ నాయకులు మంత్రిని కలిసి ఘనంగా సత్కరించారు. బీవీఆర్ కళాశాలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలువురు రక్తదానం, అన్నదానం చేశారు.

దివంగత మంత్రి వీరారెడ్డికి గజమాలతో నివాళులర్పిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, డాక్టర్ రవికుమార్‌రెడ్డి, రితేష్‌రెడ్డి కైవల్య దంపతులు, బొజ్జా రోశన్న, నాయకులు

బద్వేలులో మంత్రికి ఘన స్వాగతం

నెల్లూరు నుంచి వచ్చిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి బద్వేలులో తెదేపా ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి పార్టీ శ్రేణులతో బీవీఆర్ కళాశాల నుంచి భారీ ర్యాలీగా నాలుగురోడ్ల కూడలి వద్దకు చేరుకుని ఘన స్వాగతం పలికారు. మంత్రి రాక సందర్భంగా పోలీసు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ కార్యక్రమానికి బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, బద్వేలు, గోపవరం తహసీల్దార్లు ఉదయభాస్కర్ రాజు, త్రిభువన రెడ్డి, సీఐ కృష్ణయ్య, పలు శాఖల అధికారులు, భాజపా నాయకుడు బొజ్జా రోశన్న, తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ ప్రసాదరెడ్డి, తెదేపా నాయకులు హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, అమీర్‌బాబు, లక్ష్మీరెడ్డి, ముక్తియార్, ఎల్ఎస్‌పీ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వెంకటరమణారెడ్డి, మున్నెల్లి రామచంద్రారెడ్డి, రవికుమార్‌రెడ్డి, వెంగళ్‌రెడ్డి, ఏడు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

30 ఎర్రచందనం దుంగల స్వాధీనం

పట్టుబడిన వాహనం, ఎర్రచందనం దుంగలను చూపుతున్న అటవీ అధికారులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: రాయవరం అటవీ పరిధి వాన రాచపల్లి బీట్ తాటిమాను పెంట ప్రాంతంలో బుధవారం రాత్రి వాహనంతో పాటు 30 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు సానిపాయి అటవీశాఖాధికారి వై.సి. రెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల సమాచారం మేరకు బుధవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇద్దరు వాహనాన్ని వదిలి పొదల్లోకి పారిపోయారు. వారి కోసం గాలించినా ఆచూకీ లభించలేదు. వాహనంతో పాటు రూ.11,82,620ల విలువైన 30 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాయవరం డీఆర్వో రమేష్‌బాబు, సానిపాయి సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

టెంపో వాహనం బోల్తా

సంబేపల్లె, న్యూస్‌టుడే: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొని టెంపో వాహనం బోల్తా పడిన ఘటన గురువారం రాత్రి జరిగింది. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలానికి చెందిన 16 మంది అయ్యప్ప భక్తులు ఈ నెల 22న శబరిమలకు టెంపో వాహనంలో వెళ్లారు. అక్కడ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో అన్నమయ్య జిల్లా సంబేపల్లె జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొని టెంపో వాహనం బోల్తా పడింది. అయితే ఇందులో ఉన్న అయ్యప్ప భక్తులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

అక్రమ నిర్మాణాల తొలగింపు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రభుత్వం, ప్రజాప్రయోజనాల నిమిత్తం కేటాయించిన స్థలాల్లో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు అడ్డుకుని తొలగింపు చర్యలు చేపట్టారు. ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం కథనం మేరకు.. పట్టణంలోని బీకేపల్లెలో ఇందిరమ్మకాలనీలో ప్రజాప్రయోజనాల నిమిత్తం కేటాయించిన స్థలంతోపాటు సర్వేనం: 551, 539, 546ల్లోని ప్రభుత్వ స్థలాలను కొందరు ఎటువంటి పట్టాలు లేకుండా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టారు. దీనిపై తహసీల్దారు కిశోర్‌కుమార్‌రెడ్డికి ఫిర్యాదులు వెళ్లాయి. ఆయన ఆదేశాల మేరకు ఆర్ఐతోపాటు వీఆర్వో ప్రవీణ్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. రెవెన్యూ దస్త్రాలు పరిశీలించారు. అక్రమ నిర్మాణాలుగా గుర్తించారు. భవన నిర్మాణాలను పొక్లెయిన్‌తో తొలగింపు చర్యలు చేపట్టారు. నిర్మాణాలు చేపట్టినా, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్నా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరికలు చేశారు.

టమాట మార్కెట్ కార్యదర్శి సస్పెన్షన్

గుర్రంకొండ, న్యూస్‌టుడే : స్థానిక టమాట మార్కెట్ కార్యదర్శి టి. కుమార్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక వ్యవసాయ టమాట మార్కెట్‌లో మండీ యజమానులు జాక్‌పాట్, బుట్టలపై టమాటాలు ఎక్కువగా వేయడం, కమీషన్ 4 శాతానికి బదులు 10 శాతం వసూలు చేస్తున్నా కార్యదర్శి ఉదాసీనంగా వ్యవహరించారు. ఈ క్రమంలో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని కలెక్టరుకు ఫిర్యాదులు వెళ్లాయి. కార్యదర్శి మండీ యజమానులకు అనుకూలంగా వ్యవహరించాడని నిర్ధారించి.. అతన్ని సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు వాల్మీకిపురం మార్కెట్ కమిటీ పరిధిలో సీనియర్ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న సునీల్‌కు ఇన్‌ఛార్జి కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పారు.

పేదల భూములపై భూచోళ్ల కన్ను

✶ యథేచ్ఛగా యంత్రాలతో చదును పనులు ✶ నిరసన బాట పట్టిన నిర్వాసితులు

సిద్దవటం, న్యూస్‌టుడే: దశాబ్దన్నర కాలం కిందట నిర్వాసితులు కేటాయించిన ప్రభుత్వ భూములపై అక్రమార్కుల కళ్లు పడ్డాయి. వాటిని అన్యాక్రాంతం చేసేందుకు పలువురు పలు రకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఈ సారి వాటిపై కొందరి పెద్దల కన్ను పడింది. జాతీయ రహదారి పనుల మాటున యంత్రాలతో చదును పనులు చేసి కబ్జాకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఇదీ పరిస్థితి!

● సోమశిల జలాశయం వెనుక జలాలతో ముంపునకు గురైన ఒంటిమిట్ట మండలంలోని మాధవరానికి చెందిన దళితులు 35 ఏళ్ల కిందట సిద్దవటం మండలం మాధవరం-1 ఎస్‌కేఆర్ నగర్‌లో పునరావాస కాలనీలు నిర్మించుకున్నారు. తమకు జీవనాధారం పనులు లేవని, ప్రభుత్వ భూములు కేటాయించాలని రెవెన్యూ అధికారులను పలుమార్లు కోరగా మాధవరం-1లోని రైలు పట్టాల అవతల సర్వే సంఖ్య 937లో కొండ భూములు కేటాయించారు.

పెళ్లుగా ఇవ్వని పట్టాలు

● 2013లో ఏడో విడత భూ పంపిణీలో భాగంగా అసైన్‌మెంట్ కమిటీ నిర్వహించి 74 కుటుంబాలను ఎంపిక చేశారు. ఎంపిక జాబితాలో కొందరి అర్హుల పేర్లు తొలగించి మరో వర్గానికి చెందిన పేర్లు చేర్చడంతో వివాదం తలెత్తింది. దీంతో వారికి భూ పంపిణీ వాయిదా వేశారు. అనంతరం సర్వే సంఖ్య 937ను సబ్ డివిజన్ చేసి సుమారు 154 ఎకరాలు వారికి కేటాయించినా పట్టాలు మంజూరు చేయలేదు.


మాధవరం-1లో చదును చేసిన భూమి

కాజేసేందుకు యత్నం

మాధవరం-1లోని రైలు పట్టాల అవతల ఉన్న సర్వే సంఖ్య 937లో ఇటీవల కడప-రేణిగుంట జాతీయ రహదారి పనులు చేపట్టారు. మాధవరం-1లోని ఎస్‌కేఆర్‌నగర్‌కు చెందిన నిర్వాసితులకు గతంలో కేటాయించిన భూములు పక్కనే రహదారి పనులు ఇటీవల నిర్వహిస్తుండడంతో ఈ భూములకు అమాంతం విలువ పెరిగింది. దీంతో ఈ భూములపై కన్నేసిన కొందరు వాటిని కాజేయాలని కొందరు ప్రయత్నించారు. ఇటీవల ఓ గుత్తేదారు అనుచరులు ఆ భూములను యంత్రాలతో 40 ఎకరాల వరకు చదును చేసినట్లు నిర్వాసితులు ఆరోపిస్తున్నారు. తమకు కేటాయించిన భూములను జాతీయ రహదారి పనుల పేరుతో కబ్జా చేశారంటూ నిర్వాసితులు ఆరోపిస్తూ ఆందోళన బాట పట్టారు.

విచారణ చేపట్టాం

వివాదాస్పదంగా మారిన ఆ భూములపై నిర్వాసితులకు ఇంకా పట్టాలు ఇవ్వలేదు. చాలాకాలంగా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇటీవల స్థానికులు ఎనిమిది మంది కోర్టు ఆర్డర్ చూపించి సర్వే సంఖ్య 937లో భూములకు తమకు పట్టాలు ఉన్నాయంటూ చెప్పారు. భూములను వారే చదును చేసినట్లుగా చెబుతున్నారు. వారి వద్ద ఉన్న పట్టాలు పరిశీలించేందుకు రెవెన్యూ కార్యాలయానికి తీసుకురావాలని ఆదేశించాం.

- తిరుమలబాబు, తహసీల్దారు, సిద్దవటం

కడప-బెంగళూరు రైల్వేలైన్ వద్దని లేఖ ఇచ్చిన జగన్

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: కడప-బెంగుళూరు రైల్వే ట్రాక్ నిర్మాణాలు వద్దని గతంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రానికి లేఖ ఇచ్చారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. పులివెందులలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ మిథున్‌రెడ్డి కడప-బెంగుళూరు రైల్వే లైన్ పనుల నిర్మాణాల కోసం కేంద్రం వద్దకు వెళ్తే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వలేదని చెప్పిందని.. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను చెల్లించాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వ వైకాపా పాలనలో ఏనాడైనా రైల్వే లైన్ నిర్మాణాల కోసం ఒక్క లేఖ అయినా కేంద్రానికి పంపారా అని ప్రశ్నించారు.

హిందువులు ఐకమత్యంతో మెలగాలి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: సీకేదిన్నెలోని శివాలయంలో గురువారం నిర్వహించిన హిందూ సమ్మేళనానికి విశేష స్పందన లభించింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమాతాంగ పీఠాధిపతి శ్రీమాతానందగిరి హాజరు కావడంతో ఆయనకు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందువులు ఐకమత్యంగా ఉంటే సాధించ లేనిదంటూ ఏమీ లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు 187 గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వేయినూతల కోన వ్యవస్థాపకులు వెంకటపతి రాయలు, హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు దుగ్గిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వైవీయూ శారీరక విద్య హెచ్‌వోడీ రామసుబ్బారెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీఠాధిపతి శ్రీమాతానందగిరి స్వామి

రైలు కింద పడి వ్యక్తి మృతి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి గురువారం రైలు కింద పడి మృతి చెందినట్లు కడప రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడికి 50 ఏళ్ల వయసు ఉంటుందని భావిస్తున్నారు. తెలుపు, నీలం రంగు కలిగిన చొక్కా ధరించి ఉన్నారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాల్లేవు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వృద్ధురాలు..

మృతి చెందిన వృద్ధురాలు

కలసపాడు, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వృద్ధురాలు (80) కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారని ఎస్సై సుభాన్ తెలిపారు. రెండు వారాల కిందట కలసపాడు మండలం చింతలపల్లెలో ఓ చెట్టు కింద గుర్తు తెలియని వృద్ధురాలు అపస్మారక స్థితిలో ఉండగా మహిళా పోలీసు, స్థానికులు ఎస్సై సుభాన్ దృష్టికి తెచ్చారు. ఆయన మానవత్వంతో '108'లో పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని మూడు రోజుల పాటు మార్చురీలోని ఫ్రీజర్‌లో ఉంచుతారని ఎస్సై పేర్కొన్నారు. ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే 91211 00632కు ఫోన్ చేసి తమకు సమాచారం ఇస్తే మృతదేహాన్ని అప్పగించేలా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

కుటుంబ సమస్యలతో యువకుడి ఆత్మహత్య

హరినాథ్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : కుటుంబ సమస్యల కారణంగా వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కోళ్లబైలు పంచాయతీలో బుధవారం రాత్రి జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు... కోళ్లబైలు-1 వైఎస్ఆర్ కాలనీకి చెందిన హరినాథ్ (32)కు తంబళ్లపల్లె మండలం మూలపల్లెకు చెందిన గంగాదేవితో నాలుగేళ్ల కిందట వివాహమైంది. వీరిద్దరూ బెంగళూరులో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. కుటుంబ సమస్యలతో భార్యాభర్తలు మూడేళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు. దీంతో హరినాథ్ వైఎస్‌కాలనీలోని తల్లిదండ్రుల వద్ద ఉంటున్నాడు. దీంతోపాటు ఆర్థిక ఇబ్బందులు, భార్య దూరంగా ఉంటడం వంటి కారణాలతో మనస్తాపం చెందిన అతను బుధవారం రాత్రి ఇంటి వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు తాలూకా ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేసి, అతని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

JOBS

ప్రముఖ కంపెనీలో ఫుడ్ డెలివరీ జాబ్స్, డ్రైవర్స్ కార్ & బైక్ నడుపుటకు అర్జెంటుగా కావలెను. Ph: 8978670153.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే
Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

బలిజ సంఘం కాలమానిని ఆవిష్కరణ

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని శుభారంభంగా స్వాగతిస్తూ గురువారం బలిజ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సాయిపేట స్కూల్ ఆవరణలో 2026 సంవత్సరపు కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల స్ఫూర్తితో బలిజ కులాలవారి ఐక్యతను చాటేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన సంఘ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రితో తెదేపా జిల్లా అధ్యక్షుడి భేటీ

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి భేటీ అయ్యారు. గురువారం బద్వేలులో మంత్రితో కలిసి పలు విషయాలపై మాట్లాడుకున్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించుకున్నారు.

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసిన తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు గ్రామీణ : 94942 94241
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ : 8008573493

?: దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో వీధుల్లో కుక్కల బెడద అధికంగా ఉంది. దీంతో రాత్రి వేళల్లో వీధుల్లో రాకపోకలు సాగించాలంటే భయమేస్తుంది. పంచాయతీ అధికారులు కుక్కలను లేకుండా చర్యలు చేపట్టాలి. **-సుదర్శన్‌రెడ్డి, గుడిపాడు**

✓: గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని ఇప్పుడే మా దృష్టికి వచ్చింది. పంచాయతీలో వీధుల్లో కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. సమస్య పరిష్కరిస్తాం. **-హరికృష్ణ, ఈవోపీఆర్డీ, దువ్వూరు -న్యూస్‌టుడే, దువ్వూరు**

?: ముద్దనూరు పట్టణంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాలువలో చెత్తచెదారం అంతా పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. వ్యాధులు ప్రబలుతాయని ఆందోళన కలుగుతోంది. **-సురేష్, ముద్దనూరు**

✓: వెంటనే పాత వీధిలో ఉన్న కాలువలో పేరుకుపోయిన చెత్తను పూడికతీయిస్తాం. కాలనీలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, కాలనీలో ఫాగింగ్ చేయించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం.

?: చెన్నరెడ్డిపల్లె గ్రామంలో ప్రధాన రహదారిలో అక్కడక్కడ వీధి దీపాలు పగలే వెలుగుతున్నాయి. **-గంగాధర్, చెన్నరెడ్డిపల్లె**

✓: చెన్నరెడ్డిపల్లె గ్రామంలో ప్రధాన రహదారిలో పగలే వెలుగుతున్న వీధి దీపాలకు ఒక స్విచ్‌ను అమర్చి నిరంతరం వెలగకుండా చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం.

?: ముద్దనూరు పట్టణంలోని వెంకటరెడ్డి కాలనీలో ఇళ్ల మధ్య పందులు అధికంగా తిరుగుతున్నాయి. వీటివల్ల కాలనీలో ప్రజలకు జబ్బులు వస్తాయని భయంగా ఉంది. **-చెన్నయ్య, అంకిరెడ్డి కాలనీ**

✓: వెంకటరెడ్డి కాలనీలో తిరుగుతున్న పందులను కాలనీలో తిరగకుండా తగు చర్యలు తీసుకుంటాం **(పై సమస్యలకు ముద్దనూరు పంచాయతీ కార్యదర్శి నరసింహులు సమాధానాలు చెప్పారు.)**

-న్యూస్‌టుడే, ముద్దనూరు

తారు రోడ్డుకు మరమ్మతులు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక పెద్దశెట్టిపల్లె నుంచి కాకిరేనిపల్లె వరకు ఏర్పాటైన 5.50 కి.మీ రహదారి భారీ వర్షాలకు దెబ్బతిన్న బర్మ్‌లను చదును చేసి తారు మిశ్రమంతో మరమ్మతులు చేపట్టారు. దీనిపై గత నెల 28న 'నాణ్యత డొల్ల - రహదారులు గుల్ల' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన పీఆర్ విభాగంలోని పీఐయూ డీఈ సుధాకర్‌రెడ్డి దెబ్బతిన్న తారు రోడ్డు అంచులకు మరమ్మతులు, గుంతలు పూడ్చేయడంతో రాకపోకలకు సౌకర్యంగా ఉందని చోదకులు, పాదచారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గుంతల పూడ్చివేత

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రకేసరి రోడ్డు మీదుగా మడూరు కూడలి వద్ద పాత కల్వర్టు సమీపంలో తారు రహదారి కుంగిపోవడంతో ప్రమాద స్థితిలో ఉన్న గుంతలను ఎట్టకేలకు పూడ్చేశారు. దీనిపై ఈ నెల 16న 'మేమున్నాం.. మీకు తోడుగా'లో భాగంగా సమస్య ప్రచురితమైంది. దీంతో రోడ్లు, భవనాల శాఖ డీఈ నరసింహులు స్పందించి కంకర చదును చేసి గుంతలు పూడ్చేయడంతో వాహనదారులు, పాదచారులు సంతోషం వ్యక్తం చేశారు.

విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు

చాపాడు, న్యూస్‌టుడే: సిద్దారెడ్డిపల్లె పంచాయతీ ద్వారకానగరం ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభాలు దెబ్బతిని శిథిలావస్థకు చేరాయి. ఎక్కడ ప్రమాదం జరుగుతోందని స్థానికులు కొయ్యలు అడ్డు పెట్టుకుని కాలం గడుపుతున్నారు. సమస్యపై 'ఈనాడు'లో ఈ నెల18న 'ముంగిట్లో ముప్పు.. పాలకులకేదీ కనువిప్పు' శీర్షికన ప్రచురితమైంది. మైదుకూరు విద్యుత్తుశాఖ అధికారులు స్పందించారు. వెంటనే కొత్త స్తంభాలు అమర్చేలా చర్యలు చేపట్టారు.

చెట్టు కొమ్మల తొలగింపు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలకలోని సుమిత్రాగనగర్‌లో విద్యుత్తు తీగలమధ్య ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను అధికారులు తొలగించారు. ఈనెల 9వ తేదీన 'పొంచి ఉన్న ప్రమాదం' అన్న శీర్షికన 'ఈనాడు'లో వార్తాంశం ప్రచురితమైంది. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. విద్యుత్తు తీగలకు అడ్డంకిగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించారు. విద్యుత్తు తీగలు రాపిడికి మంటలు రాకుండా చర్యలు తీసుకున్నారు.

గుంతలు పూడ్చివేత

బద్వేలు, న్యూస్‌టుడే: కడప నుంచి బద్వేలు మీదుగా అమరావతికి వెళ్లే రహదారిపై గుంతలను రోడ్లు భవనాల శాఖ అధికారులు పూడ్చారు. ఈనెల 18న 'అడుగడుగునా గుంతలు.. రాకపోకలకు అవస్థలు' అన్న శీర్షికన 'ఈనాడు'లో వార్తాంశం ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. ఈ మార్గంలో అక్కడక్కడ పడిన ప్రమాదకర గుంతలను గుర్తించి కంకర, మట్టి కలిపి పూడ్చారు. వాహనదారులకు రాకపోకలు ఇబ్బంది లేకుండా చేశారు.

మైదుకూరులో వైద్యుడి మృతి

మైదుకూరు, న్యూస్‌టుడే: గుండెపోటుతో మైదుకూరు పట్టణ వైద్యుడు నెమిలిగుండ్ల శశికాంత్ (52) గురువారం మృతి చెందారు. ఉదయం తీవ్రమైన గుండెనొప్పికి గురికాగా కడపలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు మృతి చెందారు. శశికాంత్ తండ్రి నెమిలిగుండ్ల రంగసింహ ఈనెల 1న మృతి చెందగా నెల గడవక ముందే కుటుంబంలో మరొకరు మృతి చెందడంతో విషాదం అలముకుంది. శశికాంత్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

అందుబాటులోకి ఎక్స్‌రే యంత్రం

గోపవరం, న్యూస్‌టుడే: గత 20 సంవత్సరాలుగా ఎక్స్‌రే యంత్రం పరికరం అందుబాటులో లేక రోగులు ఆర్థికంగా నష్టపోయారు. రోగులకు వైద్య పరికరాలు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దగ్గుకుంటూ వెళితే సొంఠి ధర కూడా ఆకాశాన్నంటుతుందన్న చందంగా జబ్బున పడ్డ వారిని చూసి ప్రైవేటు ఆసుపత్రుల్లో వందలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నారు. ల్యాబుల్లో రూ.300 నుంచి రూ.1000 ఖర్చు పెట్టి తీయించుకుంటున్న ఎక్స్‌రే యంత్రం ఇప్పుడు బద్వేల్ సీమాంక ఆసుపత్రికి సమకూరడంతో రోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బద్వేల్ సీమాంక్ ఆసుపత్రికి సమకూరిన యంత్ర పరికరం

కలసపాడు: సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

దువ్వూరులో..

బద్వేలు వేడుకల్లో పాల్గొన్న తెదేపా ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి, ఆర్డీవో చంద్రమోహన్ తదితరులు

ఏసు ప్రభువు లోక రక్షకుడు

లోక రక్షకుడు ఏసు ప్రభువని వక్తలు కీర్తించారు. గురువారం ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గ మండల, పట్టణ ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. చర్చిలను రంగురంగుల విద్యుత్తు దీపాల అలంకరణతో ముస్తాబు చేశారు. బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్డులో ఉన్న సీఎస్సై చర్చిలో తెదేపా ఇన్‌ఛార్జి కె.రితేష్‌రెడ్డి ఆర్డీవో చంద్రమోహన్‌తో కలిసి పాల్గొన్నారు. ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరంలోని సీఎస్ఐ చర్చి రెవరండ్ డాక్టర్ జాకొబ్ ఫ్రాంక్ సందేశమిచ్చారు. ఇంటింటా విద్యుత్తు దీపాలతో, క్రిస్మస్ స్టార్స్‌తో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం వీధుల్లో చిన్నారులు పులి వేషధారణలను ధరించి, రంగులు వేసుకుంటూ ఉత్సాహంగా గంతులేశారు. క్రీస్తు జననంపై పిల్లలు పాడిన ప్రత్యేక గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఫాదర్లు, డీనరీ అధ్యక్షులు, పాస్టర్లు, విచారణ గురువులు, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, వక్తలు మాట్లాడారు. అందరూ క్రీస్తు చూపిన ప్రేమ బాటలోనే నడవాలని, శాంతి సమాధానం కలిగి జీవించాలని సూచించారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని కేకు కోసి భక్తులకు అందజేశారు.

- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు క్లస్టర్ బృందం

చాపాడు మండలం గుంతచీపాడులో కేకు కోస్తున్న పాస్టర్, నేతలు

జమ్మలమడుగులోని సీఎస్ఐ క్రైస్ట్ టౌన్ చర్చిలో జరిగిన సంబరాల్లో పాల్గొన్న పాస్టర్ జనార్దన్ బాబు, తెదేపా రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి తదితరులు

ప్రొద్దుటూరు రామేశ్వరం సీఎస్ఐ చర్చిలో..

వైభవంగా చిత్ర కవితా సౌరభం ఆవిష్కరణ

ముథోల్, (బాసర), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లా పొద్దుటూరు ప్రాంతానికి చెందిన పరిశోధకుడు పొద్దుటూరి వెంకటరమణరాజు రచించిన చిత్ర కవితా సౌరభం మూడు, నాలుగు, అయిదు భాగాల పుస్తకాన్ని గురువారం నిర్మల్ జిల్లా బాసర సరస్వతి క్షేత్రంలో ఆవిష్కరించారు. కర్నూల్‌కు చెందిన కవి పరిశోధక రత్న కంది వేంకటేశ్వరచార్యులు పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. పూసపాటి కృష్ణసూర్యకుమార్, ఓంప్రకాష్, కడారి దశరత్, పీసర శ్రీనివాస్‌గౌడ్, గంగుల చిన్నన్న, జాదవ్ పుండలిక్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కంది వెంకటేశ్వరచార్యులు, కవులు

భూపేష్‌రెడ్డికి సన్మానం

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న తన ఇంటికి గురువారం వచ్చిన తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డిని డీసీసీ బ్యాంక్ ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి శాలువ కప్పి సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు అయిన తరువాత భూపేష్‌రెడ్డి మొదటి సారిగా తన ఇంటికి వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి మాట్లాడారు. పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

దేశ ప్రతిభను చాటిచెప్పిన ధీరోదాత్తుడు

దేశ పౌరుషాన్ని, పరాక్రమాన్ని, ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత అటల్ బిహారీ వాజ్‌పేయీకే దక్కుతుందని భాజపా నాయకులు కొనియాడారు. వాజ్‌పేయీ జయంతిని పురస్కరించుకుని గురువారం పలు ప్రాంతాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ అణు పరీక్షతో అగ్ర దేశాల వెన్నులో వణుకు పుట్టించారని, సుపరిపాలనకు నిలువెత్తు రూపమని అన్నారు. వాజ్‌పేయీ మంచి నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడమే కాకుండా అద్భుత కవి, రచయిత కూడా అని తెలిపారు. **-న్యూస్‌టుడే, బృందం**

వాజ్‌పేయీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రొద్దుటూరు భాజపా పట్టణ అధ్యక్షుడు-2 పాలెం కిరణ్‌కుమార్

జమ్మలమడుగు భాజపా కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రొద్దుటూరు వాజ్‌పేయీ నగర్‌లో రోగులకు చికిత్స చేస్తున్న చాపాడు పీహెచ్‌సీ వైద్యుడు శివప్రసాద్

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న శ్రీవిద్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్రీకాంత్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ రమణారావు, డైరెక్టర్ రామమోహన్

విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న దీప్తి కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్‌రెడ్డి, డైరెక్టర్లు సునీల్‌బాబు, శ్రీనివాసులు

ప్రతిభ చూపారు.. బహుమతులు పొందారు

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పలు విద్యాలయాల్లో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. అంతర్జాతీయ, జాతీయ సంఘటనలతోపాటు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జి అంశాలపై క్విజ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీవిద్య జూనియర్ కళాశాల రెండో సంవత్సరానికి చెందిన మహీంద్ర, మైథిలిరెడ్డి, హేమ విజేతలుగా నిలవగా వారికి కరస్పాండెంట్ శ్రీకాంత్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ రమణారావు, డైరెక్టర్ రామమోహన్‌లు బహుమతులు అందించారు. ● ప్రొద్దుటూరు పట్టణంలోని దీప్తి జూనియర్ కళాశాల మొదటి సంవత్సరానికి చెందిన కార్తికేయరెడ్డి, గిరిధర్, తేజశ్రీలు విజేతలుగా నిలిచారు. ప్రిన్సిపల్ సుదర్శన్‌రెడ్డి, డైరెక్టర్లు సునీల్‌బాబు, శ్రీనివాసులు బహుమతులు ప్రదానం చేశారు

ఉన్నాయ్.. కానీ వెలుగవ్.!

కడప - తాడిపత్రి జాతీయ రహదారిలోని కొండాపురం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలు నెలలు గడుస్తున్నా వెలగక ప్రజలు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. ఈ మార్గం నాలుగు వరుసల రహదారిగా మార్చడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. వాహనదారులు రాత్రి సమయంలో విద్యుత్తు దీపాల కాంతులు లేకపోవడంతో ప్రధాన రహదారికి సర్వీస్ రోడ్డుకు మధ్యలో ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను ఢీ కొట్టిన ఘటనలు ఉన్నాయి. ఒక పక్క నుంచి మరో పక్కకు రోడ్డు దాటుకోవాలంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై ఎన్‌హెచ్ ఏఈ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ విద్యుత్తు దీపాల కోసం నియంత్రికలను ఏర్పాటు చేశాం. మరో రెండు, మూడు రోజుల్లో దీపాలు వెలిగేలా చర్యలు చేపడుతున్నాం. **-న్యూస్‌టుడే, కొండాపురం**

తీగలు ఇలా.. విద్యుత్తు సరఫరా ఎలా?

చాపాడు మండలం ద్వారకానగరం వద్ద జాతీయ రహదారి పక్కన కేసీ కాలువ కట్టపై విద్యుత్తు స్తంభానికి ఉన్న తీగలను తాకుతూ కంపచెట్లు పెరిగాయి. గాలులు వీస్తే కొమ్మల రాపిడికి సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. నిర్వహణ పేరుతో సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేస్తున్నా స్తంభాన్ని చుట్టుముట్టేసిన కంపచెట్లను తొలగించలేదు. సక్రమ విద్యుత్తు సరఫరాకు చర్యలు చేపట్టాల్సి ఉంది. **-న్యూస్‌టుడే, మైదుకూరు**

కాలమానిని ఆవిష్కరిస్తున్న సంఘం పెద్దలు, నాయకులు

దేవాంగుల సంఘం కాలమానిని ఆవిష్కరణ

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు దేవాంగ కల్యాణ మండపంలో గురువారం సాయంత్రం దేవాంగ సంక్షేమ సంఘం, కల్యాణ మండపం సంఘం ఆధ్వర్యంలో నూతన కాలమానినిని సంక్షేమ సంఘం అధ్యక్షుడు వుట్టి నాగశయనం అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వుట్టి నాగశయనం మాట్లాడుతూ వచ్చే ఏడాది సంఘం, సామాజిక వర్గ సభ్యులందరూ ప్రతి రంగంలో ముందు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ, రెడ్డిచంద్రశేఖర సుబ్రహ్మణ్యం, గంగా జలంధర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సమస్యలు పరిష్కరించండి

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలో పార్టీలకు అతీతంగా గ్రామాల్లో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టి పార్టీలకు అతీతంగా సమస్యలు పరిష్కరించాలని ఏపీ రోడ్లు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు రంతూ, తెదేపా కలసపాడు మండల అధ్యక్షుడు జి.వెంకటరామిరెడ్డి తదితరులు ఎస్సై సుభాన్‌ను కోరారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్సైను రంతూ, మండలంలోని తెదేపా నాయకులు కలిసి సన్మానించారు. పలు అంశాలపై మాట్లాడారు. కలసపాడు టౌన్ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ రెడ్డి, నాయకులు పట్టాభిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, భద్రయ్య, వెంకటేశ్వర్లు, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

ఎస్సై సుభాన్‌ను సన్మానిస్తున్న ఏపీఆర్‌డీసీ రాష్ట్ర డైరెక్టరు రంతూ, తెదేపా మండలాధ్యక్షుడు వెంకటరామిరెడ్డి తదితరులు

ఎమ్మార్పీఎస్ కార్యాలయం ప్రారంభం

మైదుకూరు: మైదుకూరులోని నంది జూనియర్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ కార్యాలయాన్ని గురువారం మాదిగ ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు లక్కినేని బాబు ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్పీల ఆధ్వర్యంలో నిర్వహించి కార్యాలయ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షుడు జీవనమాదిగ అధ్యక్షత వహించారు. ఎస్సీల హక్కుల కోసం ఉద్యమాల ఆవశ్యకతపై చర్చించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్నం సుబ్బయ్య యాదవ్, ఎమ్మార్పీఎస్‌తోపాటు అనుబంధ సంఘాల ప్రతినిధులు వెంకటేష్, రాజు, కొల్లతాటి మాతయ్య, సంజీవ్, ఓబన్న పాల్గొన్నారు.

కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనుబంధ సంఘాల ప్రతినిధులు

ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్గో పార్శిల్ బుకింగ్, రవాణా, డోర్ డెలివరీ సేవలను ప్రయాణికులు వినియోగించుకోవాలని జమ్మలమడుగు డీఎం సుబ్బమ్మ కోరారు. కొరియర్, పార్శిల్ సర్వీసు డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాల సందర్భంగా ఆర్టీసీ కార్మికులతో మాట్లాడారు. డోర్ డెలివరీ సేవలు మరింత విస్తృత పరిచేందుకు అవగాహన కార్యక్రమాలను జనవరి 19వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు.

రక్తదాతకు ప్రశంసలు

కలసపాడు, న్యూస్‌టుడే: కలసపాడు తెదేపా టౌన్ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్‌రెడ్డి, అభిమాని రంగస్వామి గురువారం బద్వేలులో దివంగత మంత్రి బిజివేముల వీరారెడ్డి వర్ధంతిలో రక్తదానం చేశారు. వీరిని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తెదేపా నాయకుడు రితేష్‌రెడ్డి అభినందించారు.

అన్నదాన కార్యక్రమానికి వితరణ

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో గురువారం నిత్యాన్నదానానికి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు చెందిన గుమ్మినేని రామకృష్ణయ్య, రమాదేవి దంపతులు రూ.1,08,000 విరాళాన్ని వీరబ్రహ్మేంద్రస్వామి మఠం సిబ్బందికి అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను చేసి, తీర్థప్రసాదాలను అందుకున్నారు.

ప్రకటన

నా క్లయింట్స్: నారపురెడ్డి రామచంద్రారెడ్డి గారి కుమారుడు నారపురెడ్డి గౌతమ్‌రెడ్డి (1), రాయన భార్యయున్ను పాలగిరి రఘురామిరెడ్డి గారి కుమార్తె పాలగిరి చాముండేశ్వరి (2) వారి సంజాయిషీ మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించిన యాజమాన్య బదిలీలు సదరు దస్తావేజు నెంబర్లు 4649/2013, 2409/2025, 3524/2022, 915/2017 జరిగినాయి. అయితే దస్తావేజు నెం. 4649/2013 ప్రయాణంలో పోయినది. ఈ దస్తావేజుకు సంబంధించి పోలీసు ఫిర్యాదు దొరకబడాన్ని ధ్రువీకరణ నెం. ఎం.ఎల్.డి. 012500611847గా నమోదు జరిగినది. సదరు ఆస్తికి సంబంధించి ముటేషన్ హక్కులు నారపురెడ్డి గౌతమ్‌రెడ్డి (1), పాలగిరి చాముండేశ్వరి (2) గారల పేర కలదు. **షెడ్యూలు ఆస్తి వివరాలు :** కడప డి॥, ప్రొద్దుటూరు సబ్ డి॥, ప్రొద్దుటూరు మండలం, కొత్తపల్లె పంచాయతీ, వార్డు నెం.10 గల జెమ్స్‌పేట ఏరియా, మోడమీదపల్లె గ్రామ పొలంలోని ప్లాటు నెం.17 గల జాగా, సర్వే నెం. 244, 247/1, 246/1, 296, 297, 454/1, 455 యీ నెంబర్లపైకి య 8.32 సెంట్లు పైకి 32 1/2 x 40 అడుగులు గల జాగాకు దిశలు : **తూర్పు** : పెద్దిరెడ్డి శివారెడ్డి, భూమిరెడ్డి గంగిరెడ్డి గార్ల భూమి, **పడమర :** 30 అడుగులు వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** ప్లాటు నెం.16 గల జాగా, **దక్షిణం :** ప్లాటు నెం.18 గల జాగా. పైన తెలిపిన నారపురెడ్డి గౌతమ్‌రెడ్డి (1), పాలగిరి చాముండేశ్వరి (2) గారలు హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ గృహ ఋణం పొందుతున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న యెడల ఏడు దినములలోపు ఈ నా/మా సంతకందారుల అడ్రస్‌లకు తెలియచేయగలరు. లేని యెడల ఎవరికీ ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తరువాత ఏ విధమైన క్లెయిములు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా ఋణ దాతను గానీ ఏ విధమైన స్వీకరించబడవని యావన్మందికీ తెలియజేస్తున్నాను.

ఇట్లు : సం/- మెట్టుపల్లి సుధాకర్‌రెడ్డి, ఎల్.ఎల్.బి., అడ్వకేట్, 2/475, సుభాష్‌నగర్, ప్రొద్దుటూరు. సెల్ : 9849226642

అడుగు ముందుకు.. నాలుగడుగులు వెనక్కి

• సగిలేరు పరిహారం అందక రైతుల అవస్థలు
• గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం

–న్యూస్‌టుడే, బద్వేలు

గత వైకాపా ప్రభుత్వం హయాంలో కమలకూరు ఆనకట్ట ముంపు రైతుల సమస్యలకు పరిష్కారం చూపలేదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిహారం చెల్లింపు ప్రక్రియ పూర్తవుతుందని రైతులు ఆశలు పెట్టుకున్నారు. క్షేత్రస్థాయి అధికారుల ఉదాసీనత కారణంగా ఈ ప్రక్రియ ముందుకు సాగడంలేదు. దీంతో అట్లూరు మండలం కమలకూరు పికప్ ఆనకట్ట రైతుల పరిహారం చెల్లింపు ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు అరకొరగా చెల్లింపులతో అన్నదాతలు పంటలను సాగుచేసుకునే వీలులేక నష్ట పోతున్నారు. పరిహారం కోసం పదిహేనేళ్లుగా అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగి వేశారిపోయారు. 2012లో సగిలేరుకు అడ్డంగా ఆనకట్టను రూ.16 కోట్ల వ్యయంతో నిర్మించారు. బద్వేలు మండలంలోని పుట్టాయపల్లె, రాజుపాళెం గ్రామాలకు చెందిన రైతుల భూములు మొదట 100 ఎకరాలు మునకకు గురికాగా మరో 80 ఎకరాల విస్తీర్ణం పెరిగింది. డీకేటీ భూములకు ఎకరాకు రూ.1.25 లక్షలు, రిజిస్ట్రేషన్ భూములకు రూ.2.50 లక్షల వంతున 2013లో రూ.2 కోట్ల మేర పరిహారం చెల్లించారు. మిగిలిన 80 ఎకరాలకు పరిహారం చెల్లించకుండా నీటిపారుదలశాఖ అధికారులు రైతులను తిప్పుతున్నారు. ఇప్పుడు భూముల ధరల ప్రకారం ఎకరా పొలం రూ.15 లక్షల వరకు ధర పలుకుతోంది. ఈ ప్రకారం రూ.12 కోట్ల వరకు పరిహారం చెల్లిస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. అక్టోబరు ఏడో తేదీన విజయవాడలో మంత్రి నారా లోకేశ్ ముంపు బాధితులు, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పదిరోజుల్లో పరిహారం చెల్లించాలని అధికారులను ఆదేశించారు. ఇంతవరకు ఆ శాఖ అధికారులు పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు. దీర్ఘకాలంగా అసంపూర్తిగా ఉన్న రైతుల భూముల పరిహారం చెల్లింపు విషయాన్ని బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్‌తో 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా నీటి పారుదలశాఖ ఇంజినీర్ల నుంచి భూములకు రిక్వేషన్ అడిగామని ఇంతవరకు రాలేదన్నారు. వారు ఇస్తే పరిహారం చెల్లించేందుకు వీలవుతుందని చెప్పారు.

అట్లూరు మండలం కమలకూరు పికప్ ఆనకట్ట కింద బద్వేలు మండలం పుట్టాయపల్లెలో మునిగిన పండ్ల తోటలు

ఆనకట్టకు కరకట్ట నిర్మాణమెప్పుడు?

మూడు ఎకరాల్లో మామిడి, టెంకాయ చెట్లు నాటాను. ఆనకట్టకు కరకట్టలు పూర్తి చేయలేదు. దీంతో నీటమునిగి పనికి రాకుండా పోయాయి. పరిహారం చెల్లించాలని నీటి పారుదలశాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఇప్పటికైనా న్యాయం చేయాలి.
-బీరం నరసింహారెడ్డి, రైతు, పుట్టాయపల్లె

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

పాత బస్టాండ్‌లో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

పకడ్బందీగా వాహనాల తనిఖీలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అన్ని ఠాణాల పరిధిలోని పోలీసులు గురువారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహనదారుల పత్రాలు పరిశీలించారు. పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారి వాహనాలను జప్తు చేశారు. గంజాయి, డ్రగ్స్‌పై గట్టి నిఘా ఉంచారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనవసరమైన లింకులు తెరవొద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని చెప్పారు. చరవాణి చూస్తూ వాహనాలు నడపరాదని.. శిరస్త్రాణం ధరించి వాహనాలు నడపాలన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని శిల్పారామంలో గురువారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా పులివెందులకు చెందిన బీఆర్ డ్యాన్స్ స్టూడియో డ్యాన్స్ మాస్టర్లు శ్రీనంద, ఉమాదేవిల ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. పరిపాలన అధికారి విశ్వనాథరెడ్డి పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

నృత్యం చేస్తున్న బాలికలు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
కడప: 8008573428, 8074174832
పులివెందుల : 8008573466
కమలాపురం : 8008573475

?: సీకేదిన్నెలో రూ.లక్షలతో నిర్మించిన తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయి. వీటి ద్వారా తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలి. **- సుబ్బయ్య, సీకే దిన్నె**

✓: నిరుపయోగంగా ఉన్న తాగునీటి ట్యాంకులను వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం. **- కుళాయిబాబు, ఎంపీడీవో, సీకేదిన్నె - న్యూస్‌టుడే, చింతకొమ్మదిన్నె**

మాట్లాడుతున్న పాస్టర్ జీవన్ సుకుమార్

లింగాల: సందేశం ఇస్తున్న పాస్టర్ క్రిష్టఫర్

కమలాపురంలో ప్రార్థనలకు హాజరైన క్రైస్తవ సోదరులు

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

క్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పలువురు వక్తలు, పాస్టర్లు సూచించారు. కడప, కమలాపురం, పులివెందుల నియోజకవర్గాల్లోని పలు చర్చిల్లో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమలాపురంలోని టీసీసీ, షాలెం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు చోట్ల కేకు కోసి శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కేకు కోసి పంచారు. కడప నగరంలోని ప్రముఖ చర్చిల్లో బాల ఏసు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేకులు కోసి సంబరాలు చేసుకున్నారు. గురువులు ప్రార్థనల్లో పాల్గొని విశ్వాసులకు ఆశీర్వాదం అందించారు.

కమలాపురంలో చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి.. మరియాపురం చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు

రాములోరి సేవలో చిత్తూరు జిల్లా న్యాయమూర్తి

రామయ్య దర్శనానికి విచ్చేసిన చిత్తూరు జిల్లా న్యాయమూర్తి అరుణ సారిక.. చిత్తూరు డీఆర్వో మోహన్‌కుమార్

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని చిత్తూరు జిల్లా న్యాయమూర్తి అరుణ సారిక, డీఆర్వో కె.మోహన్‌కుమార్ వేర్వేరుగా గురువారం సందర్శించారు. రామయ్య క్షేత్రానికి విచ్చేసిన న్యాయమూర్తి, డీఆర్వోకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భాలయంలో సీతారామ లక్ష్మణమూర్తులను దర్శించారు. ఆలయ చారిత్రక వైభవం, ప్రాశస్త్యాన్ని అర్చకులు వివరించారు. అనంతరం వేదాశీర్వచనం చేశారు. రాములోరి సన్నిధిలో శిల్ప సంపద చాలా అద్భుతంగా ఉందని వారు చెప్పారు.

సిద్దవటంలో భాజపా ర్యాలీ

సిద్దవటం, న్యూస్‌టుడే: దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయీ శత జయంతి సందర్భంగా సిద్దవటంలో గురువారం భాజపా ప్రతినిధులు, ప్రజలు ర్యాలీ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయాదవ్, మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వాజ్‌పేయీ అందించిన సేవలను వారు గుర్తు చేస్తూ కొనియాడారు. సిద్దవటంలోని ప్రధాన బస్టాప్ నుంచి పోలీసు స్టేషన్ క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కలెక్టర్ జోక్యంతో పూజారి వేతనం చెల్లింపు

అర్చకుడికి చెక్కు అందిస్తున్న ఈవో హనుమంతరావు

వేముల, వేంపల్లె, న్యూస్‌టుడే: కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ జోక్యంతో వేముల మండలంలోని ఓ ఆలయ అర్చకుడికి ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న వేతనాన్ని అధికారులు చెల్లించారు. వేముల మండలంలోని వి.కొత్తపల్లె లోని నరసింహస్వామి ఆలయంలో వెంకటరెడ్డి అనే వ్యక్తి పూజారిగా పని చేస్తున్నారు. పలు కారణాలతో సదరు పూజారికి ఏడాదిగా వేతనం అందలేదు. దీంతో ఆయన ఇటీవల కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలతో కడప దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శంకర్‌బాలాజీ వేతనం మంజూరు చేయించారు. వేంపల్లె వృషభాచలేశ్వర దేవస్థాన ఈవో హనుమంతరావు వేంపల్లెలో గురువారం వేతనం చెక్కును అందించారు.

పెద్దపల్లెలో నిరసన

సిద్దవటం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దపల్లె ఎగువ హరిజనవాడలో గురువారం ప్రజలతో కలిసి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు నిరసన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, మండల కార్యదర్శి సురేష్‌బాబు మాట్లాడుతూ.. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేసి జీరామ్‌జీ పేరిట చట్టం చేయడం తగదన్నారు. ఈ చట్టాన్ని రద్దు చేసి పాత పేరును పునరుద్ధరిస్తూ చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.

నవభారత నిర్మాత వాజ్‌పేయీ

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న భాజపా జిల్లా నేతలు

వేంపల్లె, న్యూస్‌టుడే : మాజీ ప్రధాని వాజ్‌పేయీ నవభారత నిర్మాత అని భాజపా జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు సుష్మ అన్నారు. వేంపల్లెలో గురువారం ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక నేతలతో కలిసి ఆమె వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాజపా నాయకులు అంజన్‌కుమార్, శంకర్‌రెడ్డి, సునీల్, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెండ్లిమర్రి : పెండ్లిమర్రిలో గురువారం దివంగత ప్రధాని వాజ్‌యీ శత జయంతి వేడుకలను భాజపా నాయకులు ఘనంగా నిర్వహించారు. భాజపా మండల ఇన్‌ఛార్జి ఓబులేసు, మండల కమిటీ అధ్యక్షుడు గౌతంరెడ్డిలు మాజీ ప్రధాని వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

చక్రాయపేట: మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతి వేడుకలు మండల పరిధిలోని నాగలగుట్టపల్లె గ్రంథాలయం వద్ద గురువారం భాజపా నేషనల్ కౌన్సిల్ మెంబర్ కె.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సురభి పంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు.

సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో..
చెదలు పడుతున్న పాత పేపర్లు

నిల్వ ఉన్న సామగ్రి

వైవీయూ, న్యూస్‌టుడే : సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో గోడలు చెదలుపట్టి పాత పేపర్లు గుట్టలు గుట్టలుగా పడి ఉన్నాయి. 13 మంది సిబ్బంది ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడం విచారకరం. బ్రౌన్ శాస్త్రీ విగ్రహం వెనుకనున్న గదిలో, తెలుగు పుస్తకాలు ఉన్న కింది హాలులో, రాయలసీమ సాహిత్య అధ్యయన కేంద్రం గదుల్లో చెదలు పట్టి పుస్తకాలు పాడవకముందే అధికారులు నిద్ర మేల్కోవాలని పుస్తకప్రియులు కోరుతున్నారు. ఈ విషయంపై సీపీ బ్రౌన్ సంచాలకులు పార్వతిని వివరణ కోరగా సీపీబ్రౌన్‌లో గత పదేళ్లుగా నిల్వ ఉన్న పాత సామాన్లు ఉన్నాయన్నారు. తాను వచ్చి ఏడాది కావస్తుందని, పాత సామాన్లు అమ్మడం కోసం విశ్వవిద్యాలయ అధికారులకు లేఖ రాశామని, వారి నుంచి ఆదేశాలు రాగానే అన్నింటినీ తొలగించి శుభ్రం చేయిస్తామన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-40, క్యాబేజీ-28, క్యారెట్-68, బీన్స్-65, బీట్‌రూట్-40, కీర-40, దోస-40, దొండకాయలు-60, ముల్లంగి-35, అల్లం-80, కాలీఫ్లవర్-38, క్యాప్సికం-70, టమాట-34, మిరపకాయలు 40, వంకాయలు-40, బెండకాయలు-45, బీర-40, నాటుకాకర-55, హెచ్‌బి కాకర-40, మటిక్కాయ-40, చిక్కుడు-35, అలసందకాయలు-40, అనపకాయలు-45, ఉల్లిపాయలు-20, 25.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

లిఫ్టు పని చేయక అవస్థలు
రిమ్స్‌లో రోగులకు తప్పని తిప్పలు

సర్వజన ఆసుపత్రి ఐపీ విభాగంలో పని చేయని లిఫ్టు

కర్ర సాయంతో కిందికి దిగుతున్న రోగి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఐపీ విభాగంలో లిఫ్టు పని చేయక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్యం కోసం పై అంతస్తుకు వెళ్లాలంటే నడవలేని వారు నరకయాతన పడుతున్నారని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం లిఫ్టు పని చేయకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, శస్త్ర చికిత్స చేయించుకున్న వారు, బాలింతలు, గర్భిణులు పైఅంతస్తులకు వెళ్లాలంటే మెట్లపై.. నడకదారిలో వెళ్లాలి. నడకదారి ఏటవాలుగా ఉంటోంది. ఇక్కడ ఏమాత్రం పట్టు తప్పినా కింద పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవాల్సిందేనని రోగులు వాపోతున్నారు. రెండు నెలల నుంచి లిఫ్టు పని చేయకపోతే అధికారులు ఏం చేస్తున్నారని రోగులు వారి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించి రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు.

హిందూ ధర్మ సమ్మేళనానికి తరలి రావాలి

కరపత్రాలను విడుదల చేస్తున్న జేఏసీ నాయకులు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలో ఈ నెల 28న జరిగే హిందూ ధర్మ సమ్మేళనం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని హిందూ ధర్మ సమ్మేళన సమితి నాయకులు పిలుపునిచ్చారు. పులివెందులలోని శ్రీవాసవీ కళ్యాణ మండపంలో గురువారం వారు కరపత్రాలు విడుదల చేశారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తయిన సందర్భంగా పులివెందులలోని శ్రీవాసవీ కళ్యాణ మండపంలో సభ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్క హిందువు తరలిరావాలని కోరారు. ఆర్ఎస్ఎస్ నాయకులు, హిందూ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం: హిందువుల ఐక్యత పెరిగితేనే దేశం సురక్షితంగా ఉంటుందని తవాష్మీ ఆకాడమీ ఛైర్మన్ జాహ్నవిరెడ్డి అన్నారు. బలపనూరులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సంఘం ప్రతినిధులు డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి, రాఘవరెడ్డి, అమరాశారదదీప్తి, కోటేశ్వరరావు, బద్రీనాథ్‌శర్మ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

తొండూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మల్లేల విద్యుత్తు సబ్‌స్టేషన్ల పరిధిలోని మల్లేల టౌన్, కోరవానిపల్లి, బూచుపల్లె గ్రామాల్లో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ బాలసంజీవులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సింహాద్రిపురం: మండలంలోని జంగంరెడ్డిపల్లె విద్యుత్తు కేంద్రం పరిధిలోని 33కేవీ సరఫరా కేంద్రంలో లైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఇన్‌ఛార్జి ఏఈ దినేష్ తెలిపారు. అంకాళమ్మగూడూరు, కోవరగుంటపల్లె, జంగంరెడ్డిపల్లె, రావులకోలగ్రామాల వినియోగదారులు సహకరించాలన్నారు.

ఊడవగండ్ల వాసికి డాక్టరేట్ ప్రదానం

తొండూరు, న్యూస్‌టుడే: ఊడవగండ్ల గ్రామానికి చెందిన సిరిగిరెడ్డి రామమోహన్‌రెడ్డి యోగివేమన యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఆయన రసాయన శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.సి.గంగిరెడ్డి పర్యవేక్షణలో 'డెవలప్‌మెంట్ ఆఫ్ గ్రీన్ సింథటిక్ మెథడాలజీ అండ్ ఆప్టో-ఎలక్ట్రానిక్ ప్రాపర్టీస్' అంశంపై ఆయన పరిశోధన నిర్వహించారు. పర్యావరణహిత పరిశోధనలపై ఆరు పత్రాలు సమర్పించారు. ప్రస్తుతం ఆయన ఓబుళవారిపల్లె ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నారు.

మురుగు కుంట.. దోమలతో తంట

కడప శివారులోని రామకృష్ణనగర్‌కు వెళ్లే దారి ప్రారంభంలో ఖాళీ ప్రదేశం మురుగు కుంటను తలపిస్తోంది. సమీప నివాసాల నుంచి వచ్చే మురుగంతా ఇక్కడ చేరుతోంది. దోమలు స్వైర విహారం చేయడంతో రామకృష్ణనగర్ వాసులకు కంటి నిండా నిద్ర కరవవుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కడప (చిన్నచౌకు)**

జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడిగా రామగంగిరెడ్డి

వేంపల్లె : తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడిగా నందిపల్లెకు చెందిన పందిర్లపల్లె రామగంగిరెడ్డి నియమితులయ్యారు. ఈయన మండలంలో తెదేపా బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన్ను రెండోసారి జిల్లా తెదేపా ఉపాధ్యక్షునిగా తెదేపా అధిష్ఠానం నియమించింది.

వెండి నాణేలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

పులివెందుల, న్యూస్‌టుడే: తమ వద్ద వెండి నాణేలు ఉన్నాయని విక్రయిస్తామని ఓ వైద్యుడిని పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు సంప్రదించగా ఆయన వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీఐ సీతారామిరెడ్డి తన సిబ్బందిని పంపించగా ఒకరు పరారు కాగా.. మరొకరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన పులివెందులలోని అంబకపల్లె రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రి వద్ద గురువారం చోటుచేసుకుంది. అతని వద్ద ఉన్న పాత వెండి నాణేలను స్వాధీనం చేసుకుని విచారిస్తున్నారు.

వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

రామయ్య క్షేత్రం మాడ వీధిలో క్యూలైన్ ఏర్పాటు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఉమ్మడి కడప జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానాల అనుబంధ, విలీన ఆలయాల్లో ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి పర్వదినం వేళ భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తితిదే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు, బారికేడ్లు, చలువ పందిళ్లు, రంగవల్లులు, పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. అన్ని చోట్ల సందర్శకులకు తెల్లవారుజామున 1.35 గంటల నుంచి ఉత్తర ద్వారం మార్గం నుంచి దర్శనానికి అనుమతి ఇస్తామని వివరించారు. ● ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఉదయం గరుడ వాహనంపై శ్రీరామచంద్రమూర్తి ఆశీనులై అనుగ్రహిస్తారని తెలిపారు. ఆ తర్వాత ఉదయం 8.30 గంటలకు పుర వీధుల్లో వైభవంగా గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 4.30 నుంచి 6 గంటల వరకు అధ్యాయనోత్సవాలు జరుగుతాయని చెప్పారు. ● దేవుని కడపలో లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలోకి వైకుంఠ ద్వారం నుంచి ఆలయంలోకి భక్తులు చేరుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వారి ఊరేగింపు ఉంటుందన్నారు. ఈ నెల 31న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు చక్రస్నానం కార్యక్రమం ఉంటుందన్నారు. ● జమ్మలమడుగు నారాపుర వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేకువజాము నుంచే స్వామి వారి దర్శనం కోసం రానున్న వారికి అనుమతి ఇవ్వనున్నారు. నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయంలో ఉదయం 8.30 గంటలకు లక్ష తులసి అర్చన నిర్వహిస్తారు. ● రాజంపేట మండలం అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక చెన్నకేశవస్వామి, బోయనపల్లిలో 108 అడుగుల అన్నమాచార్యుల విగ్రహం వద్ద వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

వేంకటేశ్వరస్వామికి ధనుర్మాస పూజలు

ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వర స్వామి.. వేంపల్లె మెయిన్ బజార్‌లోని వృషభాచలేశ్వర ఆలయంలో భక్తుల సందడి

వేంపల్లె, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా వేంపల్లెలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, వృషభాచలేశ్వరస్వామి ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు హరిప్రవీణ్, తిరుమల వేణుల ఆధ్వర్యంలో స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి తిరుప్పావై, కాగడ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

కాలనీ.. అసౌకర్యాల కహానీ

● మురుగు కాలువలు లేక అగచాట్లు ● పట్టించుకోని అధికారులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: నగరంలోని పలు కాలనీల్లో మౌలిక సమస్యలు వేధిస్తున్నాయి. గత ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైంది. ఏళ్ల తరబడి స్థానికులు కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడ్డారు. ఇప్పటికీ పలు కాలనీల్లో సరైన మురుగు పారుదల వ్యవస్థ విడ్డూరంగా ఉంది. నగరంలోని కొన్ని కాలనీలు తప్ప చాలా కాలనీల్లో మౌలిక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

● నగరంలో ఖలీల్‌నగర్, గౌస్‌నగర్, తిలక్‌నగర్, బీడీ కాలనీ, బహుజననగర్, పీఎస్ నగర్, ఏఎస్ఆర్ నగర్ శ్రీకృష్ణదేవరాయల కాలనీతో పాటు పలు కాలనీల్లో స్థానికులు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

● పలు ప్రాంతాల్లో నివాసాల మధ్య కేసీ కాలువ ప్రవహిస్తోంది. పిల్లలు కాలువలో పడే అస్కారముందని వాపోతున్నారు. పైపులైన్ మురుగు కాలువలో నుంచే వెళ్తోంది. సమస్యల పరిష్కారానికి స్థానికులు పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదు.

● బీడీ కాలనీ, ఖలీల్ నగర్, తిలక్ నగర్, గౌస్ నగర్ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు లేకపోవడంతో మట్టి రోడ్లే దిక్కవుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే బురదమయంగా మారుతున్నాయి. ఆలంఖాన్‌పల్లెలో మురుగు పారుదల వ్యవస్థ సక్రమంగా లేక స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాలువలు లేకపోవడంతో మురుగు నీరు వీధుల్లో ప్రవహిస్తోంది.

నివాసాల మధ్య పెరిగిన చెట్లు

మురుగు కాలువపై ఉన్న మోరీపై ప్రమాదకరంగా ప్రయాణం

సమస్యలు పరిష్కరించాలి



మాది గౌస్‌నగర్. వెనుకబడిన ప్రాంతం. ఇక్కడ మురుగు కాలువ వ్యవస్థ అంతంత మాత్రంగానే ఉంది. నివాసాల మధ్య ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు పెరిగాయి. దాదాపు ఎనిమిది వేల మంది నివసిస్తున్నారు. వర్షాకాలం వస్తే పరిస్థితి అధ్వానంగా ఉంటుంది. అధికారులు స్పందించి మౌలిక వసతులు కల్పించాలి. **- షేక్ అమానుల్లా, గౌస్‌నగర్, కడప**

దుర్వాసన వస్తోంది

గౌస్‌నగర్ సమీపంలోని కేసీ కాలువలో మురుగు నీరు ప్రవహిస్తోంది. అందులో మంచినీటి పైప్‌లైన్ ఉంది. కొన్ని సమయాల్లో పైప్‌లైన్ లీకవుతోంది. అప్పుడు కుళాయిలకు మురుగు నీళ్లు వస్తున్నాయి. అధికారులు సమస్యలను పరిష్కరించాలి. **- ఖాదర్‌వల్లీ, గౌస్‌నగర్, కడప**